

అల్లూరి సీతారామరాజు

జిల్లా వార్తలు

మరమ్మతులు, రంగులు వేసిన తరువాత అల్లూరి, గంటందొర సమాధులు

తగ్గని వాగుల ఉధృతి

పొంగి ప్రవహిస్తున్న గెడ్డలతో గిరిజనుల అవస్థలు

» రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

పాడేరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కురుస్తున్న వర్షాలకు గెడ్డలు, వాగుల ఉధృతి తగ్గడం లేదు. అలాగే వర్షం నీరుతో పంటపొలాలు నీట మునిగాయి. గురువారం కూడా వర్షం కొనసాగింది. దీంతో పాడేరు మండలంలోని మత్స్యగెడ్డ, రాయిగెడ్డ, చిలకలమామిడి గెడ్డ, పాడేరు, పెదబయలు మండలాలకు సరిహద్దున ఉన్న పరదానిపుట్టు గెడ్డ, జి.మాడుగుల మండలంలోని కోడిమామిడి గెడ్డ, మత్స్యగెడ్డ, ముంచంగిపుట్టు, పెదబయలు, అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లోని గెడ్డల ఉధృతి ఏ మాత్రం తగ్గలేదు. పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, డుంబ్రిగుడ మండలాల్లో గెడ్డలకు అవతల ఉన్న జనం పల్లెలకే పరిమితమవుతున్నారు. తాజా వాతావరణంతో ముఖ్యంగా జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది.

పెదబయలు మండలంలో కాజ్‌వే పైనుంచి ప్రవహిస్తున్న రాయిమామిడి గెడ్డ

డుంబ్రిగుడ మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డను దాటుతున్న గిరిజనుడు

ఉధృతంగా ప్రవహిస్తున్న కొత్తపల్లి జలపాతం

ముంచంగిపుట్టులో అత్యధిక వర్షపాతం

ఏజెన్సీలో ముంచంగిపుట్టులో గురువారం 80.2 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదుకాగా, హుకుంపేటలో 46.8, పెదబయలులో 39.4, జి.మాడుగులలో 37.4, అరకులోయలో 32.6, చింతపల్లిలో 28.8, డుంబ్రిగుడలో 20.8లో మిల్లీమీటర్లు, మిగిలిన మండలాల్లో 20 మిల్లీమీటర్ల లోపు వర్షం కురిసింది.

డుంబ్రిగుడలో..

డుంబ్రిగుడ: మండలంలో వాగులు, గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పోతంగి పంచాయతీ కోసంగి గ్రామ గిరిజనులు నిత్యావసర సరుకులు, అత్యవసర పనులకు గెడ్డ దాటాల్సిన పరిస్థితి ఉంది. గురువారం ఉదయం కురిసిన భారీ వర్షానికి గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తున్నా కోసంగి గ్రామ గిరిజనుడు తప్పనిసరి పరిస్థితి గెడ్డ దాటి ఇవతలి ఒడ్డుకు వచ్చాడు. వంతెన లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పాడు.

ముంచంగిపుట్టులో..

ముంచంగిపుట్టు: మండలంలో గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గెడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో మారుమూల గ్రామాల గిరిజనులు ఇళ్లకే పరిమితమయ్యారు. కుమడ, దొడిపుట్టు, బూసిపుట్టు, వనుగుమ్మ, రంగబయలు, బుంగాపుట్టు గెడ్డలు, వాగులు పొంగాయి. వనగుమ్మ పంచాయతీ తర్లగూడ కల్వర్టు పైనుంచి భారీగా వరద నీరు పారుతుండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ... మిగతా 8వ పేజీలో

అల్లూరి పార్కుకు సొబగులు

స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో పూర్తి స్థాయిలో అభివృద్ధి

- » అల్లూరి, గంటందొర సమాధుల మందిరానికి మరమ్మతులు
- » సీతారామరాజు విగ్రహానికి మెరుగులు
- » నాలుగు పగోడాల పునర్నిర్మాణం
- » విద్యుద్దీప కాంతులతో పార్కు కళకళ
- » గత వైసీపీ పాలనలో పూర్తిగా నిర్లక్ష్యం
- » నిర్వహణపై దృష్టి పెట్టని వైనం
- » తాజాగా చేపట్టిన అభివృద్ధి పట్ల సందర్శకుల హర్షం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అల్లూరి పార్కు ముఖ ద్వారం ఇలా..

తాజాగా అభివృద్ధి చేసిన తరువాత ఇలా..

కృష్ణాదేవిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): **స్థానిక అల్లూరి పార్కు కొత్త అందాలను సంతరించుకుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకుంది. గత వైసీపీ పాలనలో మంత్రులు రూ.1.5 కోట్ల నిధులు ప్రకటించారే తప్ప ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో పార్కుకు మహర్దశ పట్టింది.**

గత వైసీపీ ప్రభుత్వం అల్లూరి పార్కును నిర్లక్ష్యం చేయడంతో పరిస్థితి దారుణంగా ఉండేది. అల్లూరి, గంటందొర సమాధుల మందిరం బీటలువారి, రంగులు వెలిసిపోయి కళావిహీనంగా ఉండేది. అల్లూరి కాంస్య విగ్రహం నిర్వహణను కూడా పట్టించుకోలేదు. పార్కులోని నడక దారిలో టైల్స్ శిథిలమయ్యాయి. సందర్శకులు సేదతీరడానికి ఏర్పాటు చేసిన పగోడాలు ధ్వంసమయ్యాయి. నిర్వహణ దారుణంగా ఉండడంతో సందర్శకులు ఇబ్బంది పడేవారు.

అయ్యన్న చొరవతో..

కూటమి ప్రభుత్వం వచ్చాక స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ పార్కుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన సూచన మేరకు విజయనగరం ... మిగతా 8వ పేజీలో

నేడు అల్లూరి జయంతికి ప్రముఖుల హాజరు

కృష్ణాదేవిపేట: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకుని స్థానిక అల్లూరి పార్కులో శుక్రవారం నిర్వహించే కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, ఎంపీలు సీఎం రమేశ్, కలిశెట్టి అప్పలనాయుడుతో పాటు జిల్లా అధికారులు హాజరుకానున్నారు.

ఉదయం 10 గంటలకు కృష్ణాదేవిపేట రామాలయం వద్ద అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి అల్లూరి సమాధి ఉన్న పార్కు వరకు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు సాంస్కృతి కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించనున్నారు.

విప్లవ జ్యోతి

- » స్వాతంత్ర్యోద్యమంలో చరిత్ర సృష్టించిన అల్లూరి
- » నేడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి

- కథనం 8వ పేజీలో..

వచ్చే నెలాఖరుకు హోమ్ స్టే నిర్మాణాలు పూర్తి చేయాలి

» అధికారులకు కలెక్టర్ ఆదేశం

పాడేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పర్యాటకాభివృద్ధిలో భాగంగా వచ్చే నెలాఖరు నాటికి హోమ్ స్టే నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ఆదేశించారు. జిల్లాలో టూరిజం కమిటీ సభ్యులు, ఎంపీడీవోలతో హోమ్ స్టేపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పర్యాటకుల హోమ్ స్టే కోసం గుర్తించిన గృహాల్లో కనీస వసతులు సమకూర్చాలని, వసతితో పాటు అల్పాహారం, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటలకులకు హోమ్ స్టే ప్యాకేజీ అందించేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఎంపీడీవోలు, తహశీల్దార్లు, పోలీస్, ఇంజనీరింగ్ అధికారులతో మండల స్థాయిలో టూరిజం కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాల్లో హోమ్ స్టే ఏర్పాట్లపై సమావేశాలు నిర్వహించా లన్నారు. పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ వస్తువులు, వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్లను నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. పాడేరు, రంపచోడవరం సబ్ కలెక్టర్లు శౌర్యమన్ పటేల్, కల్పశ్రీ, టూరిజం కార్పొరేషన్ డీఎం జి.కృష్ణబాబు, జిల్లా పర్యాటకాధికారి జి.దాసు, డీఆర్‌డీఏ పీడీ వి.మురళి, డివిజినల్ పంచాయతీ అధికారి పీఎస్.కుమార్, సీపీవో ప్రసాద్, ఎంపీడీవోలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యాన్ని అలక్ష్యం చేస్తే కఠిన చర్యలు

కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ హెచ్చరిక

ఆశ్రమాల్లో సిక్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలి

- » సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం
- » ప్రతి నెలా ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్, హాజరైన వైద్య ఆరోగ్య, మలేరియా, విద్యాశాఖాధికారులు

పాడేరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులందరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ హెచ్చరించారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యం, ప్రజారోగ్యంపై వైద్య, విద్య, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అనారోగ్యంగా ఉన్న వారిని తక్షణమే ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలన్నారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వలన విద్యార్థులు మృతి చెందకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్నిచోట్ల ఆస్పత్రులు, మందులు అందుబాటులో ఉన్నప్పటికీ ఆరోగ్య సమస్యలతో విద్యార్థులు మరణిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై విద్యార్థులు మరణిస్తే సంబంధిత అధికారులపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాలల్లో స్కూల్ హెల్త్ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హెల్త్ రికార్డుపై ఉపాధ్యాయులు, వైద్యులకు అవగాహన ఉండడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతి నెలా నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాల నిర్వహణకు సూక్ష్మ కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలన్నారు. రాష్ట్రీయ బాల సురక్ష పుస్తకంలో విద్యార్థి ఆరోగ్య వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, క్లాస్ టీచర్, డాక్టర్, సూపర్‌వైజరీ అధికారులు ఆర్‌బీఎస్ పుస్తకంలో సంతకం చేయకుంటే షోకాజ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

డీఎంహెచ్‌వో కార్యాలయంలో మోనటరింగ్ సెల్ ఏర్పాటు

విద్యార్థుల ఆరోగ్య సేవలు ... మిగతా 8వ పేజీలో

విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ అమిత్ బర్దార్

రైళ్లలో విస్తృత తనిఖీలు

గంజాయి రవాణాను అడ్డుకునేందుకు చర్యలు

» ఎస్పీ అమిత్ బర్దార్

అరకులోయ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి విశాఖపట్నానికి పలు మార్గాల్లో గంజాయి రవాణా అవుతున్న నేపథ్యంలో రైళ్లలో ముమ్మరంగా తనిఖీ చేస్తున్నామని ఎస్పీ అమిత్‌బర్దార్ తెలిపారు. గురువారం ఆయన అరకు రైల్వే స్టేషన్‌లో కిరండూల్ ఎక్స్‌ప్రెస్ రైలును తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్మగ్లర్లు కోరాపుట్, మల్కన్‌గిరి ప్రాంతాల నుంచి రైలులో విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు గంజాయిని తరలిస్తున్నారని, అక్కడి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు పంపుతున్నట్టు తెలిసిందన్నారు. అన్ని మార్గాల్లో నిఘాను ముమ్మరం చేసి గంజాయి రవాణాను అడ్డుకుంటామని చెప్పారు. ఈ తనిఖీల్లో పాడేరు డీఎస్పీ షేక్ షెహబాజ్ అహ్మద్, అరకు సీఐ ఎల్.హిమగిరి, ఎస్ఐ గోపాలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విమానాశ్రయంలో మాధవ్‌కు స్వాగతం పలుకుతున్న బీజేపీ నేతలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు ఘనస్వాగతం

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత తొలిసారి నగరానికి వచ్చిన పీవీఎన్ మాధవ్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. హైదరాబాద్ నుంచి గురువారం సాయంత్రం విశాఖ చేరుకున్న మాధవ్‌కు నగర బీజేపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ర్యాలీగా నగరంలోని పార్టీ కార్యాలయానికి వెళ్లారు.

కేకే లైన్‌లో కొనసాగుతున్న రైళ్ల రద్దు

- » నేడు కిరండూల్ రైళ్లు అరకు, కోరాపుట్ వరకే
- » కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో కొనసాగుతున్న ట్రాక్ పునరుద్ధరణ పనులు

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కొత్తవలస-కిరండూల్ (కేకే) రైలు మార్గంలో ఒడిశాలోని మల్లిగూడ, జరాటి స్టేషన్ల మధ్య బుధవారం కొండ చరియలు, మట్టి పడిన ప్రదేశంలో వాల్తేరు డివిజన్ డీఆర్ఎం లలిత్ బొహ్రా, రాయగడ డివిజన్ డీఆర్ఎం అమితాబ్ సింఘాల్ పర్యవేక్షణలో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ మార్గంలో గురువారం కొన్ని రైళ్లను రద్దు చేయగా, మరికొన్నింటి గమ్యాలను కుదించారు. జగదల్‌పూర్-రూర్కెల ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (18108), జగదల్‌పూర్-భువనేశ్వర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ (18448) రైళ్లను శుక్రవారం (4న) కూడా రద్దు చేశారు.

నేడు కిరండూల్ రైలు అరకు వరకే...

విశాఖ-కిరండూల్ పాసింజర్ (58501) శుక్రవారం విశాఖలో బయలుదేరి అరకులోయ వరకూ వెళుతుంది. తిరుగు ప్రయాణంలో కిరండూల్-విశాఖ పాసింజర్ (58502) రైలు అరకులోయలో బయలుదేరి విశాఖ చేరుతుంది. అరకులోయ, కిరండూల్ మధ్య రాకపోకలు రద్దు చేశారు. అలాగే కిరండూల్-విశాఖ నైట్ ఎక్స్‌ప్రెస్ (18516) శుక్రవారం కోరాపుట్ నుంచి బయలుదేరి విశాఖ చేరుతుంది. ఇక హౌరా-జగదల్‌పూర్-హౌరా మధ్య రాకపోకలు సాగించే సమలేశ్వర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను (18005/18006) ఈనెల 4, 5 తేదీల్లో హౌరా-కోరాపుట్ మధ్య నడిచే విధంగా చర్యలు చేపట్టారు. కోరాపుట్-జగదల్‌పూర్ మధ్య రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేశారు.

కొనసాగుతున్న ట్రాక్ పునరుద్ధరణ పనులు

గ్రామ కమిటీలతో టీడీపీ బలోపేతం

» సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు వంతాల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న పరిశీలకుడు నాగేశ్వరరావు, మాజీ మంత్రి మణికుమారి, నాయకులు

పాడేరురూరల్: గ్రామ కమిటీలతో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుందని ఆ పార్టీ సంస్థాగత నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వంతాల నాగేశ్వర రావు అన్నారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ అధ్యక్షతన గురువారం మండలంలో గబ్బంగి, కించూరు, గొండెలి పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ కమిటీల ఏర్పాటుతో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రిమణికుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకటరమేశ్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేశ్‌కుమార్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, సర్పంచ్ లకే పార్వతమ్మ, సీనియర్ నేత శోభా శ్రీను, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

సీలేరులో జరిగిన సమావేశంలో పరిశీలకుడు సుబ్బారావు, నాయకులు

ప్రజల్లోకి 'సుపరిపాలనలో తొలి అడుగు'

» పాడేరు టీడీపీ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

పాడేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏడాదిలో కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి, ప్రజలకు చేసిన మేలును 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. నియోజకవర్గంలోని ముఖ్య నేతలు, కార్యకర్తలతో తన నివాసంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు, ప్రతిపక్షమైన వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకువెళ్లకపోవడంతో 2014లో పార్టీ ఓటమిని చవిచూసిందన్నారు. ఈ పరిస్థితి రాకుండా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి తెలపాలన్నారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలుపర్తి గోవిందరావు, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, నియోజకవర్గ పరిశీలకుడు వంతాల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ గంగపూజారి శివకుమార్, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మనస్పర్థలు వీడితేనే స్థానిక సంస్థల్లో విజయం

సీలేరు: మనస్పర్థలు వీడి సమష్టిగా పనిచేస్తే త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధ్యమవుతుందని ఆ పార్టీ పరిశీలకుడు తుడుము సుబ్బారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం మండల అధ్యక్షుడు ముక్కలి రమేశ్ అధ్యక్షతన జీకేవీధి మండలం సీలేరు, ధారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల పంచాయతీల పరిధిలో కొత్త గ్రామ కమిటీల నియామకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిశీలకుడిగా సుబ్బారావు పర్యవేక్షించారు. అనంతరం సీలేరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కార్యకర్తలంతా వ్యక్తుల కోసం కాకుండా పార్టీ కోసం పని చేసినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. సీలేరులో స్థానిక నాయకులు మనస్పర్థలు వీడి కలసి కట్టుగా పని చేయాలని కోరారు. అనంతరం సీలేరులో గ్రామ కమిటీని నియమించారు. ఇందులో అధ్యక్షుడిగా ఎస్‌కే నాగేర్‌మీరా, ప్రధాన కార్యదర్శిగా బండారు మారిబాబు, ఉపాధ్యక్షుడిగా కొప్పోజు కాశీ, కార్యనిర్వాహక కార్యదర్శిగా పి కృష్ణ, కోశాధికారిగా ఎన్‌వీవీ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కిముడు నీతూ, కిల్లో భగవాన్, పెట్ల కృష్ణ, జీపిలోన్, టి నాగేంద్రబాబు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, నాయకులు కొర్రా బలరామ్, పసుపులేటి రామకృష్ణ, చిటికెల రాము, బొర్రా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు

కొయ్యూరు: కూటమి ఏడాది పాలనలోప్రజా సంక్షేమానికి ఎన్నో అద్భుత పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు బోనంగి సత్యవతి, ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు పేర్కొన్నారు. గురువారం మండలంలో డౌనూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ను నిర్వహించిచారు. నేతలు పాటి వెంకటేష్, గోలి దేవి, ఆదిలక్ష్మి, బద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక ప్రదేశంపై శీతకన్ను

» ఆచరణకు నోచుకోని అల్లూరి దాడిచేసిన పోలీసు స్టేషన్ పునరుద్ధరణ

» అమలు కాని ప్రధాని నరేంద్ర మోదీ హామీ

బ్రిటీష్ పోలీసు స్టేషన్, ఖజానా (ప్రస్తుతం ఉప ఖజానా కార్యాలయం)

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాడి వీరోచితంగా దాడిచేసిన చింతపల్లి పోలీసు స్టేషన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి ఏళ్లుగడుస్తున్నా ఆచరణలో మాత్రం అడుగులు పడలేదు. 2023లో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన సీతారామరాజు 125ఏళ్ల జయంతి ఉత్సవానికి హాజరైన ప్రధాన మంత్రి మోదీ.. అల్లూరి జన్మ స్థలం పాండ్రంగి, చింతపల్లి పోలీసు స్టేషన్ పునరుద్ధరణ, మొగల్లులో ధ్యానమందిరం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ప్రస్తావించారు. దీంతో చింతపల్లి పోలీసు స్టేషన్ అభివృద్ధి చెంది, పర్యాటకుల సందర్శనలు పెరుగుతాయని ప్రాంతీయులు ఆశించారు. అలాగే, 2022లో చింతపల్లిలో పర్యటించిన నాటి కేంద్రమంత్రులు అర్జున్ ముండా, కిషన్‌రెడ్డి గ్రామంలో సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు అల్లూరి సీతారామరాజు దాడిచేసిన పోలీసు స్టేషన్ ఆధునికీకరించి సందర్శక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తర్వాత కనీస చర్యలు తీసుకోలేదు. అల్లూరి దాడి చేసిన స్థానిక పోలీసు స్టేషన్ భవనం చింతపల్లిలో నేటికీ చెక్కు చెదరలేదు. ప్రస్తుతం ఈ భవనాన్ని ఓ భాగాన్ని పోలీసులు ఉపయోగించుకుంటున్నారు. మరో భాగాన్ని ఉపఖజానా కార్యాలయంగా వినియోగిస్తున్నారు. ఉప ఖజానా కార్యాలయంలో బ్రిటీష్ అధికారులు ఉపయోగించిన ఇనుప ఖజానా పెట్టే, ఫ్యాన్ తిరిగే రోప్ పదిలంగా ఉన్నాయి. చరిత్రకు చిహ్నంగా నిలిచిన ఈ స్టేషన్‌ని ఆధునికీకరిస్తే అల్లూరి రంప తిరుగుబాటు చరిత్ర భావితరాలకు తెలుస్తోంది.. ఇప్పటికైనా పాలకులు స్పందించి పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

పాల సేకరణ కేంద్రం ప్రారంభం

డెయిరీ నిర్వహణ ప్రతినిధులతో వెటర్నరీ డాక్టర్ రాజేశ్

కొయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహిళలు పాడి పరిశ్రమ ప్రోత్సహించేందుకు ఆర్ .కొత్తూరులో విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో పాల సేకరణ కేంద్రం ప్రారంభించినట్టు మండల పశు వైద్యాధికారి కె. రాజేశ్ తెలిపారు. మండలంలో విశాఖ డెయిరీ ఏజెంటు రామునాయుడు, గ్రామ పెద్దలు శ్రీను తదితరులు ఆధ్వర్యంలో మహిళ పాల కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో సైతం పాడి పరిశ్రమపై మహిళలు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ క్రమంలో మరిన్ని గ్రామాలలో పాలకేంద్రం సెంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. తొలిగా ఆర్. కొత్తూరులో ప్రారంభించామన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే చర్యలు: డీపీవో

దుకాణదారులతో మాట్లాడుతున్న డీపీవో చంద్రశేఖర్

అరకులోయ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే ఉపేక్షించేది లేదని డీపీవో కె.పి. చంద్రశేఖర్ వ్యాపారులను హెచ్చరించారు. గురువారం ఆయన అరకులోయలో ఉన్న పెదలబుడు పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. వర్షాలు కురుస్తున్నందున పంచాయతీ పరిధిలోపారిశుధ్య పనులపై శ్రద్ధ చూపాలని పంచాయతీ అధికారులకు సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, కార్యదర్శి, వార్డు మెంబర్లతో కలిసి అరకులోయలోని కొండవీధి, మెయిన్ రోడ్, హోటల్స్, చికెన్ దుకాణాలను పరిశీలించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పరిసరసరాలు శుభ్రంగా ఉంచాలని దుకాణదారులకు ఆదేశించారు. షాపుల వద్ద తడి, పొడి చెత్త బుట్టలు ఏర్పాటులో నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపై చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేస్తే సహించలేదని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పంచాయతీ ఈవో రాజ్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ, వైస్ సర్పంచ్ చందూ విజయనిర్మల, ఎంపీటీసీ సభ్యుడు భీమరాజు, వార్డు సభ్యులు త్రినాధరావు, లక్ష్మణరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలు సంభవిస్తే చర్యలు

» డీఎంహెచ్‌వో విశ్వేశ్వరనాయుడు

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విశ్వేశ్వరనాయుడు

పాడేరురూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మాతాశిశు మరణాలను అరికట్టాలని డీఎంహెచ్‌వో టి.విశ్వేశ్వరనాయుడు అన్నారు. తన కార్యాలయంలో వైద్య శాఖ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టి మాతా శిశు మరణాలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. అలాగే గర్భిణులను ముందస్తుగా ఆస్పత్రులు లేదా గర్భిణుల వసతి గృహాలకు తరలించాలన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ సేవలను సక్రమంగా అందేలా చూడాలని, సమన్వయంలో వైద్య సేవలు అందించాలన్నారు. సంబంధిత లైన్ డిపార్టుమెంట్ అధికారులు ఈవిషయంలో చక్కని సేవలు అందించాలన్నారు. మాతాశిశువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పారామెడికల్ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు చేపడతామని డీఎంహెచ్‌వో హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జాతీయ ఆరోగ్య మిషన్ డీపీఎం ఎం. కిరణ్‌కుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధి కారి కమలకుమారి, ప్రభుత్వ ఆస్పత్రి గైనికాలజిస్ట్ డాక్టర్ పి.సృజన, వివిధ పీహెచ్‌సీల వైద్యులు పాల్గొన్నారు.

వర్షానికి ఉన్న వసతీ పోయే!

» ఈదురుగాలులకు ఎగిరిపోయిన కిత్తాబులో పాఠశాల రేకుల షెడ్

శిథిలమైన పాఠశాల షెడ్డు

కొయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలగలపాలెం పంచాయతీ కిత్తాబు గ్రామంలో సీపీఎస్ పాఠశాలకు ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు పూర్తిగా శిథిలమైంది. దీంతో పాఠశాల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. గ్రామంలో 15 మంది విద్యార్థులు విద్య నభ్యసించేందుకు వీలుగా గ్రామస్థులు నిర్మించిన రేకుల షెడ్డు గతమూడు రోజులుగా ఈదురు గాలులతో పాటు కురుస్తున్న వర్షానికి బుధవారం సా యంత్రం షెడ్డు రేకులు ఎగిరి కుప్పకూలింది. ఈ పాఠశాలకు భవనానికి నాలుగేళ్ల కిందట అప్పటి జిల్లా కలెక్టరు రూ. 29 లక్షలు మంజూరు చేశారు. అయితే, అప్పట్లో పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు, కాంట్రాక్టరు కలసి పిల్లర్ల స్థాయి వరకు నిర్మించి అనంతరం నిలిపివేశారు. దీంతో గ్రామస్థులు పాఠశాల నిర్వహణకు వీలుగా రేకుల షెడ్డు ఏర్పాటు చేసినట్టు ఉప సర్పంచ్, విద్యార్థుల తల్లితండ్రులు వెంకటేశ్వర్లు, ప్రభాకర్, లక్ష్మణరావు తదితరులు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాల భవన నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బురద రోడ్డులో యాతన

గోమాంగిపాడు రోడ్డులో కూరుకుపోయిన జీపును నెడుతున్న గిరిజనులు

అనంతగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంగడ పంచాయతీ గోమాంగిపాడు గ్రామంలోని కురుస్తున్న వర్షాలకు మట్టిరోడ్డు బురదమయంగా మారడంతో గిరిజనులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. గురువారం ప్రయాణికులతో వెళుతున్న జీపు బురదలోని చిక్కుకుపోవడంతో గిరిజనులు జీపును నెట్టుకుంటూ ముందుకు తోశారు. దీంతో వాహనం ముందుకు వెళ్లడం ప్రయాణించారు.. అధికారులు స్పందించి, గ్రామానికి పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

సీపీఐ సమితి సమావేశం రేపు

కొయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వైఎన్‌పాకలు గ్రామంలో శనివారం సీపీఐ సమితి సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉల్లి సూరిబాబు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ హాజరవుతారన్నారు. పార్టీ కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు విధిగా హాజరు కావాలని కోరారు.

తాగునీటి వనరుల్లో క్లోరినేషన్

డుంబ్రిగుడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గ్రామాల్లో బోర్లకు, బావులకు క్లోరినేషన్ కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. మండలంలో సాగర పంచాయతీలో గురువారం సందర్శించారు. మంచి నీటి ట్యాంక్ నీటి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా మండల వ్యాప్తంగా క్లోరినేషన్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల సమాచారం ఇవ్వండి: ఎస్‌ఐ

ఎస్‌ఐ రామకృష్ణ

ముంచంగిపుట్టు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు ప్రవేశిస్తే తప్పనిసరిగా సమాచారం అందించాలని స్థానిక ఎస్‌ఐ జె.రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఇటీవల జరుగుతున్న దొంగతనాలపై దృష్టిలో పెట్టుకుని, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. రాత్రి 11 నుంచి ఉదయం 5 గంటల వరకు అనవసరంగా రోడ్డుపై ఎవరూ తిరుగవద్దని సూచించారు. దుకాణాలు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

ఆర్టీసీ బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

బీఎస్ఎన్ఎల్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ పనులతో ప్రమాదాలు

(పాడేరు- ఆంధ్రజ్యోతి)

పాడేరు ఘాట్‌లో గురువారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్సుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. బీఎస్ఎన్ఎల్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ పనుల్లో భాగంగా రోడ్డు అంచులోని గోతులు సక్రమంగా పూడ్చకపోవడంతో ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇచ్చే క్రమంలో ఆర్టీసీ బస్సు పక్కకు వెళ్లి ఓఎఫ్‌సీ అందులో కూరుకుపోయింది. అదే మరికొంత ఒరిగితే పెద్ద ప్రమాదమే జరిగేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తంచేశారు. ఏజెన్సీలోని బీఎస్ఎన్ఎల్ సేవలను విస్తరించడంలో భాగంగా మైదాన ప్రాంతం నుంచి పాడేరుకు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఘాట్ రోడ్డుకు ఒక వైపు గోతులు తవ్వి దానిలో కేబుల్ వేస్తున్నారు. అయితే, తర్వాత గోతులు సక్రమంగా పూడ్చడం లేదు. గురువారం పాడేరు నుంచి 30 మంది ప్రయాణికులతో విశాఖపట్నం వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న మరో వాహనానికి దారిచ్చేందుకు పక్కకు వెళ్లగానే ఆ గొయ్యిలో కూరుకుపోయి ఒరిగింది. అదే మరింతగా ఒరిగితే పక్కకు బోల్తా కొట్టేదని ప్రయాణికులు అంటున్నారు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగక ముందే అధికారులు స్పందించి ఘాట్‌లోని కేబుల్ గోతుల సమస్యకు పరిష్కారం చూపాలని డ్రైవర్లు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

ఘాట్‌లో వంట్లమామిడికి సమీపంలో ఓఎఫ్‌సీ గోయిలో ఒరిగిన ఆర్‌టీసీ బస్సు

జిల్లాలో మెటల్ క్వారీలకు 18 దరఖాస్తులు

గంగవరం మండలం పోతన్నదొరపాలెం క్వారీకి 14

పాడేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జూన్ 30 నుంచి మైన్స్‌కు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించడంతో జిల్లాలోని రోడ్ మెటల్ క్వారీల కోసం గురువారం నాటికి 18 దరఖాస్తులు అందాయి. దీంతో దరఖాస్తుల రుసుం, సెక్యూరిటీ డిపాజిట్‌గా రూ.63 లక్షలు మైన్స్ శాఖకు ఆదాయం లభించింది. జిల్లాలో గంగవరం మండలం పోతన్నపాలెంలో మెటల్ క్వారీ కోసం అత్యధికంగా 14 దరఖాస్తులు అందినట్టు మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆనంద్ తెలిపారు. అలాగే అరకులోయ మండలం బట్టివలస, మాదల, హుకుంపేట మండలం కులపాడు, ముంచంగిపుట్టు మండలం అరబీరు ప్రాంతాలకు ఒక్కొక్కటి చొప్పున మొత్తం 18 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వచ్చిన దరఖాస్తులు 76 హెక్టార్లలో పరిధిలోని మెటల్ క్వారీల కోసమని అధికారులు తెలిపారు. జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అధిక సంఖ్యలో రోడ్ల నిర్మాణాలతో రోడ్ మెటల్‌కు అత్యధిక డిమాండ్ ఉంది. ఆన్‌లైన్ దరఖాస్తులకు మరింత సమయం ఉంది.

పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ

ముంచంగిపుట్టు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పారిశుధ్య కార్మికులు వర్షంలోని సైతం తడుస్తూ చెత్తాచెదారం తొలగింపులోని కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ స్థితిలో అలాంటి వారిపై మానత్వం దృక్పథంతో జర్రెల సర్పంచ్ బోరగం భాగ్యవతి తన సొంత నిధుల ఖర్చు చేసి, రెయిన్ కోట్లను సమాకూర్చారు. వీటిని గురువారం అందించారు. ఈ సర్పంచ్ చొరవపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

'హైడ్రో పవర్ ప్రాజెక్టుకు అనుమతులు తగవు'

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అనంతగిరి మండలం పెదకోట గ్రామంలో పెసా గ్రామ సభ తీర్మానం లేకుండగా అదాని హైడ్రో పవర్ ప్రాజెక్టు ని ర్మాణానికి అనుమతి ఎలా ఇస్తారని గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ ప్రశ్నించారు. గురువారం హైడ్రోపవర్ ప్రాజెక్టు అనుమతుల జీవోప్రతులను గిరిజన సంఘం నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రాజెక్టులు నిర్మాణాలకు పెసా గ్రామ సభ తీర్మానం అవసరమన్నారు. రానున్న రోజుల్లో చింతపల్లి మండలంలోని ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టుకి సైతం అనుమతులు ఇచ్చే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గడుతూరి సత్యనారాయణ, వంతల చిన్నమ్మి, రాజు, పాంగి దివ్య, కుమారి, అప్పలరాజు పాల్గొన్నారు.

ఎర్నాపల్లి వాగుపై వంతెన కోసం అధికారులకు లేఖ

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యర్రబొమ్మలు పంచాయతీ ఎర్నాపల్లి వాగు వద్ద వంతెన నిర్మాణానికి గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారులకు లేఖ రాస్తున్నట్టు స్థానిక తహసీల్దార్ టి. రామకృష్ణ తెలిపారు. గురువారం వర్షాలతో ఎర్రాపల్లి వాగు వద్ద ఆదివాసీలు రాకపోకలకు పడుతున్న అవస్థలపై 'ఆంధ్రజ్యోతి' 'పట్టుతప్పితే ప్రమాదమే' శీర్షికన కథనం ప్రచురించింది. స్పందించిన తహసీల్దార్ వీఆర్వో, వీఆర్‌ఏను ఎర్నాపల్లి వాగు వద్దకు పంపించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వాగు ఉధృతంగా ప్రవహించే సమయంలో రాకపోకలు సాగించరాదని స్థానికులకు తెలియజేశామన్నారు. ఈకార్యక్రమంలో వీఆర్వో టి. సింహాచలం పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రైస్తవ దినోత్సవం

చింతపల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జాతీయ క్రైస్తవ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. షారోన్ బృందం, చింతపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్, యూసీడబ్ల్యూఏ ఆధ్వర్యంలో క్రైస్తవులు, పాస్టర్లు హనుమాన్ జంక్షన్ నుంచి పాత బస్‌స్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పాత బస్‌స్టాండ్ వద్ద మానవహారం చేశారు. ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూసీడబ్ల్యూఏ అధ్యక్షులు పాస్టర్ వి. సోమరాజు మాట్లాడుతూ దేశానికి క్రైస్తవ సువార్తను క్రీస్తుశకం 50లో తోమ అనే క్రీస్తు శిష్యుడు తీసుకువచ్చారన్నారు. కేరళలో మొదట క్రైస్తవ మత ప్రచారం చేశారన్నారు. నాటి నుంచి దేశంలో క్రైస్తవ్యం ప్రాచుర్యంపొందిందన్నారు. క్రీస్తు శిష్యుడు తోమ మృతి చెందిన రోజునజాతీయ క్రైస్తవ దినోత్సవంగా జరుపుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ పాస్టర్లు బెనర్జీ, జ్యోతిరాజు, కాలేబు, రాజేశ్, జేమ్స్, రాజు, సైమాన్, కూటమి నాయకుడు రీమల ఆనందరావు హాజరయ్యారు.

అరకులోయలో...

అరకులోయ: అరకులోయలో ఘనంగా క్రైస్తవ దినోత్సవం జరిగింది. అరకులోయలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి బి.ఇ. సంజీవ్‌కుమార్ అధ్యక్షతనఆర్‌టీసీ కాంప్లెక్స్ రోడ్‌లో జీసస్ ప్రెయర్ హౌస్‌లో ఈ వేడుక జరిగింది. ఈ సందర్భంగా పెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ ప్రసాద్‌పాల్, బిషప్ దానియల్‌మోడీ, రెవ.బిజాన్, అరకులోయ క్రైస్తవ ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు ఓలేసి బాబూరావు, ఎంపీటీసీ సభ్యుడు దురియా ఆనందరావు పాల్గొని క్రైస్తవ సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక స్తుతి, ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ ఎక్స్‌క్యూటీవ్ కమిటీ సభ్యులు పాస్టర్ ఏలియారాజు, ఎలీసా, శ్యామలరావు, కన్వీనర్ బాబురావు, ట్రజరర్ శామ్యూల్ పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిలో ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు, పాస్టర్లు

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులకు అవగాహన

పెదబయలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్‌ఐ కొల్లి రమణ సూచించారు. గురువారం సీతగుంట పంచాయితీ లకేపుట్టు వద్ద గల ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థినులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ విద్యార్థినులు వారికి కల్పిస్తున్నప్రత్యేక చట్టాల గురించి పాఠశాల దశ నుంచే తెలుసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలను చేసుకోరాదని కోరారు. లైంగిక నేరాలు, పోక్సో చట్టాలపై వివరించారు. జూనియర్స్ పై రేగింగ్ చేయరాదని చెప్పారు. అత్యవసరాల్లో (112,100,1930,1972) టోల్ ఫ్రీ నంబర్లను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల పరిసరాలు, బోజన సదుపాయాల గురించి విద్యార్థినులను అగిడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమీత్ ఆనంద్, పోలీసు సిబ్బంది వెంకటరావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని కొత్తూరు కేజీబీవీ పాఠశాలలోని గురువారం విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. సమస్యలు వచ్చినప్పుడు విద్యార్థినులు ఆత్మస్థైర్యం కలిగి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ట్రైనీ ఎస్‌ఐలు రాజేశ్వరి, నాగమణి పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోకు సన్మానం

డిప్యూటీ ఎంపీడీవోని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి):బదిలీపై వెళుతున్న డిప్యూటీ ఎంపీ డీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. గురువారం బదిలీపై అచ్యుతాపురం వెళుతున్న డిప్యూటీ ఎంపీడీవోని ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రెండేళ్లపాటు ఈవోఆర్‌డీగా, ఆరు నెలల పాటు ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఆయన ఉత్తమ సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, డిప్యూటీ ఎంపీడీవో సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

ఏఐసీ ఎస్టీ సెల్ చైర్మన్ దృష్టికి గిరిజనుల సమస్యలు

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ ప్రాంతాల గిరిజనుల సమస్యలను ఆలిండియా కాంగ్రెస్ (ఏఐసీ) పార్టీ ఎస్టీసెల్ చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ విక్రాంత్ బురియ దృష్టికి తీసుకువెళ్లినట్టు కాంగ్రెస్ పార్టీ రా ష్ట్ర ఎస్టీసెల్ చైర్మన్ రీమల నవభారత్ అన్నారు. గురువారం విశాఖపట్నం వచ్చిన ఏఐసీ ఎస్టీసెల్ చైర్మన్‌ని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్నతో కలిసి రాష్ట్ర ఎస్టీసెల్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలు శతశాతం ఆదివాసీలకు కేటాయించే జీవో 3 పునరుద్ధరణకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, గిరిజన చట్టాలు పక్కాగా అమలు చేసేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఐదు కోతులు మృతి

మృత్యువాత పడిన వానరాలు

సీలేరు, జూలై 3 , (ఆంధ్రజ్యోతి) : జీకేవీధి మండలం సీలేరులో గురువారం విద్యుదాఘాతంతో ఐదు కోతులు మృతి చెందాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు స్థానిక టీచర్స్ కాలనీ దిగువనున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైర్లపై చెట్టు కొమ్మ లు పడ్డాయి. దీంతో చెట్టుపై ఉన్న ఐదు కోతులకు విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాయి.

మృత్యువులోనూ వీడని మాతృప్రేమ

వీటిలో తల్లి కోతులు మృత్యువులో సైతం పిల్లల్లి విడిచిపెట్టకుండా మాతృప్రేమను చాటుకున్నాయి. ఈ దృశ్యం స్థానికులను కన్నీరు తెప్పించింది. మృతి చెందిన కోతులను గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది భూమిలో పాతిపెట్టారు.

బైక్ మెకానిక్‌లకు స్థలం మంజూరు చేస్తా

▸▸ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి వినతిపత్రం ఇస్తున్న బైక్ మెకానిక్‌లు

నర్సీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బైక్ మెకానిక్‌లు సమావేశాలు పెట్టుకోవడానికి వీలుగా స్థలం మంజూరు చేస్తానని స్పీకర్ అయ్యన్నపాత్రుడు హామీ ఇచ్చారు. గురువారం జాతీయ బైక్ మెకానిక్స్ డే సందర్భంగా శ్రీవరసిద్ధి వినాయక బైక్ మెకానిక్ వర్కర్స్ సంక్షేమ సంఘం సభ్యులు క్యాంప్ కార్యాలయంలో స్పీకర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘంలోని 150 మంది సభ్యులు సమావేశాలు పెట్టుకోవడానికి, వివాహాది శుభకార్యాలు నిర్వహించుకోవడానికి స్థలం మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన అయ్యన్నపాత్రుడు కోటవురట్ల రోడ్డులోని జోగినాధునిపాలెం సమీపంలో సమావేశాలు పెట్టుకోవడానికి వీలుగా స్థలం కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ బైక్ మెకానిక్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సూరిబాబు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు పుష్కలంగా వరి విత్తనాలు

నర్సీపట్నం అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్ సాగుకు సంబంధించి రైతులకు విత్తన కొరత లేకుండా ఏర్పాట్లు చేసినట్టు వ్యవసాయ శాఖ ఏడీ శ్రీదేవి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సబ్ డివిజన్‌లో ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణం 11,799 హెక్టార్లలో వరి పంట సాగు చేస్తారన్నారు. ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా ఉండడంతో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులకు అవసరమైన వరి విత్తనాలను రాయితీపై సరఫరా చేస్తున్నామని, బయోమెట్రిక్ విధానంలోనే పంపిణీ చేస్తామన్నారు. శ్రీకాకుళం సన్నాలు రూ.900లు, సాంబమసూరి రూ.825, స్వర్ణ రూ.960, ఇంద్ర రూ.960, అమర, సోనా మసూరిలు రూ.960, మార్టేరు సాంబ రూ.800లు, నెల్లూరి మసూరి, ఎంటీయూ 1262 మార్టేరు మసూరి రూ.960లు అందిస్తున్నట్టు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ ప్రారంభం

మాకవరపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మాకవరపాలెంలో కుమార్ మెడికల్ సెంటరు వద్ద ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ నిర్వహిస్తున్నట్టు నర్సీపట్నం పీటీడీ డిపో మేనేజర్ ధీరజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల కేంద్రంలోనే పార్శిల్ సేవలను పొందవచ్చునన్నారు. దూర ప్రాంతాల బస్ ప్రయాణం చేసే వారు టిక్కట్లను బుక్ చేసుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

నర్సీపట్నం, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్లపై ఉన్న చెట్లు కొమ్మలు తొలగించడానికి శుక్రవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఏవీఎస్ఎం అప్పారావు తెలిపారు. పెదబొడ్డేపల్లి శ్రీరాంనగర్ కాలనీ సరిసర ప్రాంతాలు, ఓఎల్‌పురం, బలిఘట్టం, బైయపురెడ్డిపాలెంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

అల్లూరి జయంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

▸▸ హాజరుకానున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు... ▸▸ కృష్ణాదేవిపేటలో విద్యార్థులతో భారీ ర్యాలీ

పార్కులో భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

పార్కులో పనులను పరిశీలిస్తున్న ఆర్‌డీవో వీవీ రమణ

కృష్ణాదేవిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కృష్ణాదేవిపేట అల్లూరి పార్కును ముస్తాబు చేశారు. వారం రోజులుగా అల్లూరి, గంటందొరల సమాధులున్న ప్రాంతంలో ఉపాధి కూలీలతో నూతన మొక్కలు ఏర్పాటు, తుప్పల తొలగింపు, తదితర అభివృద్ధి పనులు చేయించారు. ఇప్పటికే పార్కు అంతా పరిశుభ్రంగా చేయించారు. డివిజన్, మండల స్థాయి అధికారులు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు చిటికెల తారకవేణుగోపాల్, టీడీపీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, నాయకులు గురువారం దగ్గరుండి పనులు చేయించారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా శుక్రవారం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. వందలాది మందికి భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నట్టు నర్సీపట్నం ఆర్‌డీవో వీవీ రమణ తెలిపారు. నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, కృష్ణాదేవిపేట ఎస్ఐ వై.తారకేశ్వరరావు పార్కు, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక బలగాలతో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రతీ ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మేరీరోజ్, ఐసీడీఎస్ పీవో శ్రీగౌరీ, అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు ఏర్పాట్లలో భాగస్వాములయ్యారు.

పరాయి పంచన వ్యవసాయ కార్యాలయం

మాకవరపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలో వ్యవసాయ కార్యాలయం పరాయి పంచన కొనసాగుతోంది. ఈ శాఖకు ఉన్న సొంతభవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో కార్యాలయాన్ని ఐదేళ్ల క్రితం వెలుగు భవనంలోకి మార్చారు. అయితే అప్పటి నుంచి విధులు అక్కడ నుంచే నిర్వహిస్తున్నారు. ఈ భవనం కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ భవనం కూడా కారిపోతున్నది. దీంతో వ్యవసాయ సామగ్రి తడిచి ముద్దవుతుందని వ్యవసాయ శాఖాధికారులు అంటున్నారు. శ్లాబ్ నుంచి నీరు కారే చోట బకెట్లు పెట్టి నీటిని బయటకు పారబోస్తున్నారు. వర్షాలు మరింత ఎక్కువయితే గదుల్లో ఉన్న కంప్యూటర్లు తడిచిపోతాయని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కొత్తభవనం మంజూరు చేయాలని వ్యవసాయ సిబ్బంది కోరుతున్నారు.

కారుతున్న వ్యవసాయ కార్యాలయం

గుమ్మిడిగొండలో పనిచేయని విద్యుత్ మోటార్లు

వారం రోజుల నుంచి నిలిచిన విద్యుత్ సరఫరా

గుమ్మిడిగొండలో పనిచేయని వ్యవసాయ మోటారు

నాతవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుమ్మిడిగొండ గ్రామలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వారం రోజుల నుంచి వ్యవసాయ మోటార్లు పనిచేయడం లేదు. దీంతో పశువుల తాగునీటికి, సాగుకు నీరు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఈ గ్రామంలో రైతులు మోటార్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఖరీఫ్‌లో వరి పంట దమ్ములకు సిద్ధమవుతున్న సమయంలో మోటార్లకు విద్యుత్ సరఫరా లేకపోయినా ఏపీఈపీడీసీఎల్ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. స్థానిక సబ్‌స్టేషన్ ఏఈ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కరించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కల్లాల్లో పశువులకు తాగునీరు పెట్టేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. ఏపీఈపీడీసీఎల్ అధికారులు స్పందించి గుమ్మిడిగొండలో మోటార్లకు విద్యుత్ సరఫరా చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ర్యాలీ

బలిఘట్టం జెడ్పీహెచ్ స్కూల్లో విద్యార్థులు ర్యాలీ చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీ పరిధిలోని బలిఘట్టం జెడ్పీహెచ్ స్కూల్‌లో ప్లాసిక్ కవర్లకు వ్యతిరేకంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గురువారం అంతర్జాతీయ ప్లాస్టిక్ కవర్లు రహిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పాలిథిన్ కవర్లు వద్దు.. వస్త్ర సంచులు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐ శ్రీనివాసరావు, శ్రీదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు

▸▸ ఏఎంసీ చైర్మన్ వెంకటరమణ

నర్సీపట్నం అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి) : స్పీకర్ ఆదేశాలతో మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు తెచ్చుకుని క్రయ విక్రయాలు జరుపుకునేందుకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. మూతపడిన భూసార పరీక్షా కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టామన్నారు. మార్కెట్ యార్డులోని సౌకర్యాల కల్పనకు వ్యవసాయ శాఖ అధికారులు రూ.3.5లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రైతుబజారు సముదాయంలో దుకాణాలను కూరగాయలు అమ్ముకునేందుకు రైతులకు కేటాయిస్తున్నామన్నారు.

బీజామృతంతో పంటలపై చీడపీడల నివారణ

గొలుగొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తఎల్లవరం గ్రామంలో గురువారం డ్వాక్రా సభ్యులకు బీజామృతం తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నీమాస్త్రం కషాయాన్ని పంటలపై పిచికారీ చేస్తే రసం పీల్చే చీడపీడలు నివారణ చేపట్టవచ్చునని ట్రైనర్ కె. వరలక్ష్మి వివరించారు. అలాగే ముందస్తుగా పంటలపై చీడపీడల ప్రభావాలను గుర్తించి, వాటిని తగ్గించేందుకు ఈ కాషాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బీజామృతంతో విత్తన శుద్ధి చేపడితే తెగుళ్లు సోకకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో స్థానిక డ్వాక్రా మహిళా రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

మాకవరపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నదని ఎంఈవో మూర్తి అన్నారు. ఇటీవల వెంకయ్యపాలెం పాఠశాలలో ఒకే విద్యార్థి శీర్షిక 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన ఎంఈవో గురువారం వెంకయ్యపాలెం గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంఈవో మూర్తి మాట్లాడుతూ ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యార్థులకు చదువు నేర్పిస్తారన్నారు. ఈ సందర్భంగా ఐదుగురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ఆందోళన రేపు

నాతవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సమస్యలపై పెదబొడ్డేపల్లి సబ్ స్టేషన్ వద్ద ఈనెల 5వ తేదీన ఆందోళన చేపడుతున్నట్టు సీపీఐ మండల కార్యదర్శి అంకంరెడ్డి చిన్నయ్యనాయుడు తెలిపారు. ఈ ఆందోళనలో సీపీఐ కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్మార్టు మీటర్లు తొలగిస్తామని చెప్పినప్పటికీ నేటికీ తొలగించలేదన్నారు. అలాగే కొందరు విద్యుత్ బిల్లులు అధిక సంఖ్యలో వస్తున్నాయన్నారు. ఈ సమస్యలపై ఈనెల 5వ తేదీన పెదబొడ్డేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తామన్నారు.

చారిత్రక ప్రాముఖ్యత కలిగిన స్థలాలను పరిరక్షించాలి

నర్సీపట్నం అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి) : నర్సీపట్నం మునిసిపాలిటీలో సర్వే నంబరు 9లోని 46 సెంట్లు ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని, బ్రిటిష్ ప్రభుత్వ అధికారుల సమాధులున్న స్థలాన్ని పరిరక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు 6ను విడుదల చేసి ఈ స్థలాన్ని పురావస్తు శాఖ వారికి కేటాయించడం జరిగిందన్నారు. అప్పట్లో రెవెన్యూ అధికారులు ఈ స్థలాన్ని ఖాళీ చేయించి పురావస్తుశాఖ వారికి అప్పగించడంలో విఫలమయ్యారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఈ స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా మరిడిమాంబ మహోత్సవం

అమ్మవారికి ఘటాలతో వెళ్తున్న భక్తులు

రావికమతం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):మండలంలోని చినపాచిల గ్రామ దేవత మరిడిమాంబ పండగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. తొమ్మిదేళ్ల తరువాత సాసుబిల్లి వారు (చిన్నప్పడుగారు)కుటుంబీకుల ఆధ్వర్యంలో గ్రామస్థులంతా అమ్మవారి పండగను నిర్వహించారు. గత తొమ్మిది రోజుల కిందట ఈ ఉత్సవాలను ప్రారంభించారు. రోజూ గ్రామంలో ఘటాలతో ఊరేగింపు చేశారు. ఎనిమిదో రోజున ఉంజీడి బండి లాగారు. తొమ్మిదవ రోజు గురువారం అనుపు మహోత్సవం పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున ఘటాలతో ఊరేగి అమ్మవారికి సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. విద్యుత్ దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

'మధ్యాహ్న భోజనాల బిల్లుల బకాయిలు చెల్లిచండి'

ఎంఈవోకు వినతిపత్రమిస్తున్న నిర్వాహకులు

చోడవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకం బిల్లు బకాయిలతోపాటు, ఇతర సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం భోజన పథకం నిర్వాహకులు స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన పథకం బిల్లులు నాలుగు నెలలుగా చెల్లించక నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అప్పుల పాలవుతున్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలని ఆమె డిమాండ్ చే శారు. ఎంఈవోకు వినతిపత్రం సమర్పించారు. నిర్వాహకులు అమ్మా జీ, ఉమ, నాగమణి, వరలక్ష్మి, దేవుడమ్మ, బుచ్చిరాజమ్మ, సత్యవతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట డీటీగా శ్రీరామ్మూర్తి

బుచ్చెయ్యపేట జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా శ్రీరామ్మూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన అనకాపల్లి ఆర్‌డీవో కార్యాలయం నుంచి బదిలీల్లో భాగంగా ఇక్కడకి వచ్చారు. ఇంత వరకు ఇక్కడ పని చేసిన మురళీధర్ మునగపాకకు బదిలీపై వెళ్లారు. శ్రీరామ్మూర్తి తహశీల్దార్ లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి, అనంతరం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో వీఆర్వోలు శ్రీరామ్మూర్తిని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.

మొక్కలు నాటిన బ్యాంకు అధికారులు

చీడికాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కెనరా బ్యాంకు స్థాపించి 120 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జేబీ పురంలో 150 మొక్కలను స్థానిక బ్యాంక్ మేనేజర్, ఇతర సిబ్బంది గురువారం నాటారు. స్థానిక పెద్దలతో కలిసి పాఠశాల ఆవరణ, సచివాలయం, రోడ్డుపక్కన మొక్కలునాటారు. ఈ మొక్కలను అందరూ సంరక్షించాలని బ్యాంకు మేనేజర్ కోరారు. మాజీ సర్పంచ్ గొల్లవిల్లి రాజబాబు, స్థానిక పెద్దలు ధర్మిశెట్టి కొండ బాబు, మిస్కా అప్పారావు యాదవ్, అచ్చిబాబు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వీడిన వర్షం

మాడుగుల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గురువారం వర్షం కాస్త తెరిపిచ్చింది. వేకువజాము నుంచి ఉదయం పది గంటల వరకు చిరుజల్లులు వర్షం పడింది. ఆ తర్వాత సాయంత్రం వరకు జల్లులు పడలేదు. కాస్త పొడి వాతావరణం నెలకొంది.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : బండారు

దేవరాపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని కొత్తపెంట, ములకలాపల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నదీ లేనిది అడిగి తెలుసుకున్నారు. సమస్యలు అక్కడకక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. సమస్యలతో ఎవరూ బాధపడకూదన్నారు. అలాగే, ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని టీడీపీ కార్యకర్తలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యరులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని కోరారు. నియోజక వర్గ పరిధిలోని 111 పంచాయతీలు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటానన్నారు. ఈయన వెంట జలాశయ చైర్మన్ పాత్రునాయుడు, చిరికి గోవిందరావు, నా యకులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

రోలుగుంట: ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందని టీడీపీ నాయకులు కర్రి వెంకటరమణ, అల్లు రామ్‌కుమార్, కేవై నాయుడు తదితరులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. పథకాలను అమలు చేశారు.

కొత్తపెంటలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ

గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు

మాడుగుల రూరల్ : మండలంలోని ఒమ్మలి, జంపెన గ్రామాల్లో గురువారం టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి పుప్పాల రమేశ్, నందారపు సన్యాసిరావుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులందరికీతల్లికి వందనం పథకం ద్వారా పిల్లల చదువులకు చేయూత లభిస్తోందని రమేశ్ అన్నారు. కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

క్వారీల్లో అక్రమాలపై చర్యలు తీసుకోండి: జనసేన

జనసేన నియోజవర్గ ఇన్‌చార్జి రాజు

రోలుగుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 16 చోట్ల క్వారీల్లో జరుగుతున్న అక్రమాలపై గనుల శాఖ విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ తనిఖీలు చేసి ఇచ్చిన నివేదికపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు కలెక్టర్ విజయ్‌కృష్ణన్‌ను కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మండలంలోని రెండు మూడు క్వారీలకు తప్ప మిగతా అన్నింటికీ అనుమతులు లేవన్నారు. అయినా యథేచ్ఛగా తవ్వకాలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆయానికి గండికొడుతున్నారన్నారు. తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఈ క్వారీల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులపై ఆందోళన

దేవరాపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రైవాడ జలాశయ క్యాచ్ మెంటు ఏరియాలో అదాని హైడ్రో పవర్ ప్లాంటుకు అనుమతులు రద్దు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జీవో ప్రతులను బెట్టారు. రాస్తారోకో చేసి నినాదాలు చేశారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న మాట్లాడుతూ, జీవనాడి వంటి రైవాడ రిజర్వాయర్ అని అన్నారు. విశాఖ నగర పాలక సంస్థకు తాగునీరు, మూడు మండలాల ఆయకట్టు భూములకు సాగునీరందించే ఈ జల వనరు హైడ్రోప్రాజెక్టు ఏర్పాటు చేస్తే కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులను ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నో ప్లాస్టిక్ డే

చోడవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో గురువారం అంతర్జాతీయ నో ప్లాస్టిక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఐ.వి. సత్యవతి మాట్లాడుతూ, ప్లాస్టిక్ పర్యావరణానికి కలిగిస్తున్న ముప్పుపై ప్రతి ఒక్కరూ అప్రమత్తం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు రత్నభారతి, బిచ్చమ్మ, మాల్యాద్రి, సమన్వయకర్త నారాయణమూర్తి, లెక్చరర్లు జ్యోతి, లక్ష్మీ మంగమ్మ, కృష్ణారావు, రాధాకృష్ణ, వాసురాజు, సంధ్యశ్రీ, సూర్యవతి, మల్లిబాబు, వెంకటేశ్, రామలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించారు.

దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

కె.కోటపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఇ. నాయుడుబాబు కోరారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో గురువారం గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయుడుబాబు మాట్లాడుతూ కనీస వేతనంగా. 26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయరాదని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయరాదని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాలు కన్వీనర్ యర్రా దేవుడు, ఐకేపీ యానిమేటర్లు, పంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, చిన్నమ్మలు, గంగునాయుడు, సత్యవతి, భవానీ, ముత్యాలనాయుడు, దేవుడమ్మ, రామలక్ష్మి పాల్గొన్నారు.

రావికమతంలో పారిశుధ్య పనులు

రావికమతం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు మండల కేంద్రంలో పేరుకు పోకున్న చెత్త కుప్పల తొలగింపుకు అధికారులు గురువారం చర్యలు చేపట్టారు. ఈ మేకరు తహసీల్దార్ కార్యాలయం, మీసేవ కేంద్రం మధ్యలోని చెత్త కుప్పలను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా ఈఓపీఆర్‌డీ సీతారామ స్వామి వర్షాకాలం కావడతో అన్ని గ్రామ పంచాయతీలో ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం సర్వే చేస్తుందని ఆయన తెలిపారు. గురువారం రావికమతం, గుడ్డిప, తట్టబంద పంచాయతీలలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించామన్నారు. రావికమతంలో చెత్తను రహదారికి దూరంగా తరలిస్తున్నట్టు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఎం.కోడూరులో ..

మాడుగుల రూరల్ : మండలంలోని ఎం.కోడూరులో గురువారం పారిశుధ్యం పనులు చేపట్టారు. కాలువల్లో చేరిన వ్యర్థాలు తొలగించి ట్రాక్టరుపై తరలించారు. వీధుల్లో వర్షంనీరు నిలిచిపోకుండా తగిన చర్యలు చేపట్టారు. తాగునీటికి క్లోరినేషన్ చేయించారు. ఎంపీడీవో అప్పారావు పరిశీలించి తగు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

చెత్త కుప్పలను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న దృశ్యం

అంభేరుపురంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు

కొండ వద్ద గ్రావెల్ తవ్విన దృశ్యం

చోడవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంభేరుపురం పరిధిలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. కొద్దిరోజులుగా గ్రామానికి ఆనుకుని ఉన్న కొండపై గ్రావెల్‌ను కొందరు అక్రమంగా తరలించుకుని పోతున్నారు. వీటిపై రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేసినాతవ్వకాలు ఆగడం లేదని స్థానికులు చెబుతున్నారు.రాత్రి వేళల్లో దర్జాగా గ్రావెల్ తవ్వి తరలించుకుపోతున్నట్టు తెలిపారు. అధికారులు స్పందించి గ్రావెల్ తవ్వకాలు నిరోధించాలని స్థానికులు కోరుతున్నారు.

దేవరాపల్లి సంతలో సౌకర్యాలు కల్పించాలి

దేవరాపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక కూరగాయల మార్కెట్ లో రైతులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని ప్రజాస్వామ్య పరి రక్షణ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి. రమణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రైతులు పడుతున్న ఇబ్బందులు నేరుగా వెళ్లి అడిగి తెలుసుకున్నారు. వర్షమైనా, ఎండయినా, ఆరు బయట అమ్మకాలు చేయాల్సి వస్తోందని రైతులు తెలిపారు. ఈ సమస్యలను కలెక్టర్‌కు, వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని రమణ తెలిపారు.

'తల్లికి వందనం'పై చిత్రలేఖనం పోటీలు

పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

బుచ్చెయ్యపేట జూలై3 (ఆంధ్ర జ్యోతి): మండలంలో గురువారం తురకలపూడి హైస్కూల్‌లో తల్లికి వందనంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు, ఈ సందర్భంగా హెచ్ఎం చంద్ర కళ రాజు మాట్లాడుతు ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనంపై విద్యార్థులు పలు చిత్రాలు వేశారన్నారు. విజేతలకు త్వరలో బహుమతులు అందచేస్తామని తెలిపారు. రాంప్రసాద్ పాల్గొన్నారు.

వెలవెలబోయిన కోనాం సంత

చీడికాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలో కోనాం సంతలో కొనుగోలుదారులు రాకపోవడంతో గురువారం వెలవెలపోయింది. వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో ఏజెన్సీ, మైదాన ప్రాంతాల నుంచి రైతులు, కొనుగోలుదారులు రాలేదు. దీనికితోడు సౌకర్యాలు లేకపోవడంతో చిరువ్యాపారులు టార్పాలిన్‌ల కింద తలదాచుకున్నారు. వ్యాపారాలు లేక నిరాశతో వెనుదిరిగారు.



విప్లవ జ్యోతి

స్వాతంత్ర్యోద్యమంలో చరిత్ర సృష్టించిన అల్లూరి

- పద్మనాభం మండలం పాండ్రంగిలో అమ్మమ్మ ఇంట జననం
- ఆదివాసీలపై బ్రిటిష్ పాలకుల అకృత్యాలను నిలదీసిన మన్యం వీరుడు
- సాయుధ పోరాటంతో ఆంగ్లేయులను వణికించిన ధీరుడు
- రంప తిరుగుబాటుతో స్వాతంత్ర్యోద్యమానికి శ్రీకారం
- **నేడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి**

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

స్వాతంత్ర్యోద్యమంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం చరిత్ర సృష్టించింది. కేవలం రెండేళ్ల ఉద్యమంలో బ్రిటిష్ పాలకులను గడగడలాడించి, వారి వెన్నులో వణుకు పుట్టించాడు. ఆంగ్లేయుల అకృత్యాలు, దురాగతాలను ఎదిరించి, ఆదివాసీలనే అనుచరులుగా మార్చుకుని, రంప తిరుగుబాటుతో ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

పాండ్రంగిలో అల్లూరి సీతారామరాజు జన్మించిన గృహం

చిన్న వయసులో సీతారామరాజు

అల్లూరి సీతారామరాజు అసలు పేరు శ్రీరామ రాజు. కాలక్రమంలో సీతారామరాజుగా స్థిరపడింది. ఉమ్మడి విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగిలోని అమ్మమ్మ ఇంట జన్మించాడు. అతని తండ్రి వెంకటరామరాజుది పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు. ఫొటో స్టూడియో నడిపేవారు. 1890లో అనకాపల్లి వచ్చి కొంతకాలం ఉన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ నుంచి బతుకుదెరువు కోసం పద్మనాభం మండలం పాండ్రంగికి వలస వచ్చిన వెంకటరామరాజు (శ్రీరామరాజు తాత) కుమార్తె సూర్యనారాయణమ్మతో 1895లో వివాహం జరిగింది. ఆమె మొదటి కాన్పు కోసం 1896లో పాండ్రంగి వచ్చింది.

1897 జూలై 4వ తేదీ సాయంత్రం 4.10 గంటలకు పాండ్రంగిలో శ్రీరామరాజు జన్మించారు. అతనికి ఏడాది వయసు వచ్చాక తల్లిదండ్రులు స్వగ్రామం మోగల్లు వెళ్లిపోయారు. వీరికి 1901లో కుమార్తె సీతమ్మ, 1906లో రెండో కుమారుడు సూర్యనారాయణ రాజు జన్మించారు.

మరణం తరువాత బ్రిటిష్ పాలకులు తీసిన అల్లూరి చిత్రం

కలరాతో తండ్రి మృతి..

సీతారామరాజు తండ్రి రామరాజు రాజమండ్రిలో ఫొటో గ్రాఫర్‌గా స్థిరపడ్డారు. 1908లో జరిగిన గోదావరి పుష్కరాల్లో ప్రబలిన కలరా సోకి మృతిచెందారు. ఆ సమయంలో సీతారామరాజు ఆరో తరగతి చదువుతున్నారు. తండ్రి మరణంతో కుటుంబానికి స్థిర ఆదాయంలేక, వివిధ ప్రదేశాలకు వెళ్లాల్సి వచ్చింది. ఇది అతని చదువుపై తీవ్ర ప్రభావం చూపింది.

కృష్ణాదేవిపేటలో మకాం

కొంతకాలం తరువాత శ్రీరామరాజుకు కృష్ణాదేవిపేటలో చిటికెల భాస్కరనాయుడు ఆశ్రయం కల్పించారు. స్నేహితుడు పేరిచర్ల సూర్యనారాయణతో కలిసి 1917లో కాషాయ వస్త్రాలు ధరించి నీలకంఠేశ్వరుని ఆలయంలో మకాం పెట్టారు. ఆదివాసీలపై బ్రిటిష్ పాలకుల దురాగతాలు, అకృత్యాలపై రగిలిపోయి పోరాట పంథాను ఎంచుకున్నాడు. అదే సమయంలో నర్సీపట్నం నుంచి లంబసింగి ఘాట్ రోడ్డు నిర్మాణంలో పనిచేస్తున్న గిరిజనులకు పనికి తగ్గ కూలీ దక్కడం లేదని తెలుసుకున్నాడు. అత్యంత క్రూరుడైన చింతపల్లి తహసీల్దార్ బాస్టియన్ కాంట్రాక్టరుతో కుమ్మక్కై గిరిజనులకు ఆరు అణాలకు బదులుగా రెండు అణాలు చెల్లించేవాడు. ప్రశ్నించిన వారిని కొరడాలతో కొట్టించేవాడు. దీనిపై సీతారామరాజు బ్రిటిష్ పాలకులకు లేఖ రాసినా చర్యలు తీసుకోలేదు. పైగా ఫిర్యాదుచేశాడనే కోపంతో బాస్టియన్ సీతారామరాజు ఉద్యమాన్ని లేవదీస్తున్నాడని ఫిర్యాదు చేశాడు. దీంతో బ్రిటిష్ పాలకులు అడ్డతీగల సమీప పైడిపుట్టి, నర్సీపట్నం ప్రభుత్వ అధికారులతో సీతారామరాజుపై నిఘా పెట్టారు. అప్పటి ప్రభుత్వ ఉద్యోగి ఫజలుల్లాఖాన్ అల్లూరిని అభిమానించి సహాయం చేసేవాడు. దీంతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేయనని అల్లూరి మాట ఇచ్చి కట్టుబడి ఉన్నాడు.

కృష్ణాదేవిపేటలో అల్లూరి సీతారామరాజు, అనుచరుడు గంటన్నదొర సమాధులు

ఉద్యమానికి శ్రీకారం

ఫజులుల్లాఖాన్ 1922 జూలై 27న ఆకస్మికంగా మృతిచెందడంతో సీతారామరాజు ఉద్యమానికి శ్రీకారంచుట్టాడు. గిరిజన ప్రాంతంలోకి ప్రవేశించి గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండుపడాల్, సత్యనారాయణరాజు, అగ్గిరాజు, గోకిరి ఎర్రేసుతో సహా 150 మంది గిరిజనులను పోరాటానికి సమాయత్తం చేశాడు. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి బ్రిటిష్ పాలకులపై పోరాటానికి సిద్ధమయ్యాడు.

చింతపల్లి స్టేషన్‌పై దాడితో నాంది

అల్లూరి సీతారామరాజు 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి సాయుధ పోరాటానికి శ్రీకారం చుట్టాడు. స్టేషన్‌లో 11 తుపాకులు, 5 కత్తులు, 1,390 తుపాకీ గుళ్లు, 11 బాయనెట్లు స్వాధీనం చేసుకుని, వాటి వివరాలను రికార్డులో నమోదు చేశాడు. అదే క్రమంలో 23న కృష్ణాదేవిపేట, 24న రాజవొమ్మంగి పోలీసు స్టేషన్‌లపై దాడిచేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాడు. అత్యంత సాహసోపేతంగా అక్టోబరు 15న ముందస్తు సమాచారం ఇచ్చి మరీ అడ్డతీగల పోలీసుస్టేషన్‌పై దాడిచేశాడు. అదే నెల 19న రంపచోడవరం పోలీసుస్టేషన్‌ని పట్టపగలే ముట్టడించాడు. అదే ఏడాది డిసెంబరు 6 నుంచి రెండో దశ ఉద్యమాన్ని ప్రారంభించి బ్రిటిష్ పాలకులను ముప్పుతిప్పలు పెట్టాడు.

గిరిజనుల ప్రాణాలను రక్షించేందుకు...

సీతారామరాజు చేపట్టిన ఉద్యమాన్ని అణచివేసేందుకు 1924 ఏప్రిల్ 17 మన్యానికి రూథర్‌ఫర్డ్‌ని కలెక్టర్‌గా నియమించారు. అతడు విప్లవాలను అణచివేయడంలో నిపుణుడు. కృష్ణాదేవిపేటలో సభను ఏర్పాటుచేసి వారం రోజుల్లో విప్లవకారుల ఆచూకీ తెలియకపోతే ప్రజలను కాల్చివేస్తామని హెచ్చరించాడు. విషయం తెలుసుకున్న సీతారామరాజు మే 7న పశువులకాపరి ద్వారా తానున్న ప్రాంతాన్ని పోలీసులకు చేరవేసి మంప చెరువులో స్నానంచేస్తూ పట్టుబడ్డాడు. దీంతో సీతారామరాజుపై ఎలాంటి విచారణ లేకుండానే కొయ్యూరులోని చింతచెట్టుకు కట్టి గుడాల్ కాల్చిచంపాడు. మే 8వ తేదీన రాజు మృతదేహాన్ని ఫొటో తీయించి, కృష్ణాదేవిపేటలో దహనం చేశారు.



అల్లూరి సీతారామరాజు దాడిచేసిన అప్పటి చింతపల్లి పోలీసు స్టేషన్

స్మారక ప్రదేశాల్లో అభివృద్ధి పూర్తి కాకుండానే..

- ప్రారంభోత్సవాలకు సన్నాహాలు

కొయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు స్మారక ప్రదేశాలపై పలు చోట్ల నిర్లక్ష్యం వీడడం లేదు. ఇందుకు మంప, రాజేంద్రపాలెం స్మారక ప్రదేశాలను ఉదాహరణగా చెప్పవచ్చు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా ఈ రెండు స్మారక ప్రదేశాలను అభివృద్ధి చేసినట్టుగా చూపించి సాక్షాత్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు చేయించేందుకు రంగం సిద్ధం చేయడం విశేషం.

మంప స్మారక ప్రదేశాల్లో పరిస్థితి ఇలా...

మంప స్మారక ప్రదేశాల విషయానికి వస్తే గడచిన రెండేళ్లుగా విశాఖపట్నానికి చెందిన రాజ్‌కుమార్ అనే వ్యక్తి పర్యవేక్షణలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. అల్లూరి స్నానమాచరించిన కొలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా చేపట్టిన పనులు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. అల్లూరిని పట్టుకున్న అనంతరం కట్టిన ప్రదేశంలో స్థూపానికి తుది మెరుగులు దిద్దకుండా, చరిత్రను పొందుపర్చకుండా ఉంచారు. ఇక కొలను విషయానికి వస్తే గతంలో ఎంపీ (నరసాపురానికి చెందిన రాజ్యసభ సభుడు) నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు మినహాయిస్తే, నూతనంగా కొలను చుట్టూ సీసీ రోడ్డు వేసి కొలను నలువైపులా గోడలు కాంక్రీట్‌తో ప్లాస్టింగ్ చేసి రంగులు వేశారు. కొలను మధ్యలో అల్లూరి ధ్యానం చేస్తున్నట్టుగా విగ్రహం ఏర్పాటు చేశారు. కానీ కొలను అంతర్భాగం కళావిహీనంగా ఉన్న పట్టించుకోలేదు. స్మారక మందిరంలో అల్లూరి విగ్రహం రంగులు వెలసి ఉంది. ఇక పార్కు విషయానికి వస్తే పచ్చదనం కరువైంది. ఇక్కడ అభివృద్ధి పనులు గడచిన రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నప్పటికీ ఇందుకు ఏ మేరకు నిధులు మంజూరయ్యాయి, ఆ నిధులు కేంద్రం ఇచ్చిందా లేక రాష్ట్రం ఇచ్చిందా లేక ఐటీడీఏ నిధులతో చేస్తున్నారా అనే విషయం బహిర్గతం చేయడం లేదు. దీంతో ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు కానిచ్చేస్తున్నారని ప్రచారంలో ఉంది.

మంపలోగల అల్లూరి స్మారక ప్రదేశం

రాజేంద్రపాలెం అల్లూరి స్మారక ప్రదేశం ఆవరణలో ప్రస్తుత దుస్థితి

రాజేంద్రపాలెం స్మారక ప్రదేశాల్లో పరిస్థితి అలా...

రాజేంద్రపాలెం స్మారక మందిరాల విషయానికి వస్తే గత ప్రభుత్వ హయాంలో అల్లూరి శత జయంతి ఉత్సవాల పేరిట ఉన్న భవనాలను కూల్చారు. అల్లూరితో పాటు గంటందొర, మల్లుదొర కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేసి అప్పటి గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర చేతుల మీదుగా ఆవిష్కరింజేశారు. ఆ విగ్రహాలు ఎండకు ఎండి వానకు తడుస్తున్నాయి. స్మారక ప్రాంతంలో అల్లూరిని కాల్చి చంపిన ప్రదేశం వద్ద చరిత్ర ఆనవాళ్లను సైతం తొలగించి అక్కడ విగ్రహం ఏర్పాటు చేశారు. స్మారక ప్రదేశం చుట్టూ ప్రహరీ నిర్మాణం చేసి భూమి చదును చేశారు. పార్కులా అభివృద్ధి చేసినా ఏ విధమైన మొక్కలు నాటిన దాఖలాలు లేవు. దీంతో స్మారక ప్రదేశం పూర్తిగా తుప్పలతో నిండిపోయింది. ప్రహరీ ఏర్పాటు చేయడం వలన ఆ గేటుకు నిత్యం తాళం వేసి ఉంచుతుండటంతో పర్యాటకులు వెళ్లలేని పరిస్థితి. ఇంతలా స్మారక ప్రదేశాలు ఉండగా అల్లూరి 128వ జయంత్యుత్సవాల పేరిట హైదరాబాద్ హైటెక్ సిటీ వద్ద గల శిల్ప కళావేదికను వేదికగా చేసి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా అల్లూరి స్మారక ప్రదేశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినట్టుగా చూపి వర్చువల్‌గా ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేస్తుండడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

పరవాడలో కల్తీ మద్యం తయారీ

- గుట్టురట్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు
- ఇద్దరి అరెస్టు
- 72 లీటర్ల స్పిరిట్, 455 ఖాళీ మద్యం సీసాలు స్వాధీనం

నిందితులతో ఎక్సైజ్ సీఐ తేజో వెంకటకుమార్, సిబ్బంది

ఎలమంచిలి/పరవాడ, జూలై 3(ఆంధ్రజ్యోతి): పరవాడ కేంద్రంగా కల్తీ మద్యం తయారు చేసే ముఠాను అరెస్టు చేసినట్టు ఎలమంచిలి ఎక్సైజ్ సీఐ తేజో వెంకటకుమార్ తెలిపారు. గురువారం ఎలమంచిలిలోని ఎక్సైజ్ పోలీస్ కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఆయన వెల్లడించారు. మాకవరపాలేనికి చెందిన రుత్తల రాము హైదరాబాద్ నుంచి కల్తీ మద్యం తయారు చేసే మెషీన్, స్పిరిట్‌ను దిగుమతి చేసుకున్నాడు. ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందడంతో అచ్యుతాపురంలో అద్దె ఇంట్లో ఉంటున్న రుత్తల రామును అదుపులోకి తీసుకుని ఐదు లీటర్ల స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతనిని విచారించగా తన స్నేహితుడైన ఎలమంచిలి వెంకటేశ్‌తో కలిసి పరవాడ కొత్త కాలనీలో కల్తీ మద్యం తయారు చేస్తున్నట్టు ఒప్పుకున్నాడు. పరవాడ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ ముఠా గుట్టురట్టయింది. పరవాడలో 20 రోజులుగా కల్తీ మద్యం తయారు చేసి అచ్యుతాపురం పరిసర ప్రాంతాల్లో బెల్టు దుకాణాలకు విక్రయిస్తున్నట్టు తేలింది. వీరిద్దరినీ అదుపులోకి తీసుకుని 72 లీటర్ల స్పిరిట్, 455 ఖాళీ మద్యం సీసాలు, 1.389 సీసా మూతలు, ఏసీబ్లాక్ స్టిక్కర్లు, మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి మరో వ్యక్తి గురించి ఆరా తీస్తున్నామని సీఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామన్నారు.

కల్తీ మద్యం సీసా

విద్యార్థుల ఆరోగ్యాన్ని అలక్ష్యం చేస్తే...

... 5వ పేజీ తరువాయి

అందించే అంశాలను పర్యవేక్షించేందుకు స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో మోనటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలపై వైద్యాధికారులను ప్రశ్నించారు. గోమంగి మినీ గురుకులంలో ఎంత మందికి సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేశారని, ఎటువంటి మందులు ఇస్తున్నారని ఆరా తీశారు. సికిల్‌సెల్ ఎనీమియా పిల్లలకు అదనపు పోషకాహారం అందించాలని, సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలు అన్ని పాఠశాలల్లో ఈ నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో సిక్‌రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో ఉన్న విద్యార్థుల వివరాలు, అందించిన మందులు వివరాలు విధిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేశామని, సెల్ సిగ్నల్ అందుబాటులో ఉన్నచోట నుంచి ఉద్యోగులు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలన్నారు. పాఠశాలల్లో హాజరు వేయడానికి అవసరమైన యంత్ర పరికరాలు సరఫరా చేశామని, వాటిని పాఠశాలల్లో ఏర్పాటు చేసి అటెండెన్స్ వేయాలని ఆదేశించారు. పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల పీవోలు టీచర్ల అటెండెన్స్‌ను పర్యవేక్షించాలని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు తక్కువగా ఉంటే మండల విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇంకా 4,500 మంది విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాల్సి ఉందన్నారు. ఈ నెల 5న వారందర్నీ పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. పదవ తరగతి పాసైన విద్యార్థులను జూనియర్ కళాశాలల్లో చేర్పించాలన్నారు. గ్రామాల్లోని తాగునీటి వనరులు క్లోరినేషన్ చేయాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. మలేరియా, డెంగ్యూ , చికెన్‌గున్యాపై అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమల మందు పిచికారీ అందరి సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.విశ్వేశ్వ రనాయుడు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళికలు పక్కాగా అమలు చేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి రోజు గ్రామాల్లో పర్యటించి వైద్య సేవలు అందించాల న్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో రంపచోడవరం ఐటీడీఏ పీవో కె.సింహాచలం, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎల్.రజని, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కె.లక్ష్మి, ఏడీఎంహెచ్‌వో డాక్టర్ టీఎన్.ప్రతాప్, సికిల్ సెల్ ఎనీమియా నోడల్ అధికారి డాక్టర్ బాబ్జీ, జిల్లా మలేరియా అధికారి తులసి, వైద్యాధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అల్లూరి పార్కుకు సొబగులు

గతంలో ధ్వంసమైన పగోడా (నాడు)

నూతనంగా నిర్మించిన పగోడాలు (నేడు)

... 5వ పేజీ తరువాయి

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, రాజ్యసభ సభ్యుడు మస్తాన్‌రావు చెరో రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో పార్కులో అభివృద్ధి పనులు చేపట్టారు. అల్లూరి, గంటందొర సమాధుల మందిరానికి మరమ్మతులు చేపట్టారు. రంగులు వేసి అందంగా తయారు చేశారు. అలాగే అల్లూరి కాంస్య విగ్రహానికి మెరుగులు దిద్దారు. ప్రహరీ గోడలు, భవనాలకు రంగులు వేయించారు. పార్కులో శిథిలమైన టైల్స్‌ను తొలగించి కొత్తవి వేశారు. పలు చోట్ల సోలార్, ఇతర విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. ధ్వంసమైన నాలుగు పగోడాలను తొలగించి కొత్తవి నిర్మించారు. 400 జాతుల మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు. తాజాగా ఈ పార్కును సందర్శించిన వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

క్రైం... crime news

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

పాయకరావుపేట రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి గురువారం పాయకరావుపేట పోలీసులు తెలిపిన వివరాలివి. మండలంలోని సీతారాంపురం గ్రామ శివారు వ్యవసాయ క్షేత్రంలోని మామిడి చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసుకుని మృతిచెందాడు. ఇది చూసిన వారు పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి వెళ్లి పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉంటుందని, నేవీ బ్లూ కలర్ ప్యాంటు, తెలుపు, నీలం రంగు గళ్ల చొక్కా ధరించి ఉన్నాడని, ఇంతకు మించి ఎటువంటి ఆధారాలు లేవని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని నక్కపల్లి ఆసుపత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచామన్నారు. మృతుడి సంబంధీకులు ఉంటే తమను సంప్రదించాల్సిందిగా సూచించారు.

పాముకాటుతో గిరిజనుడు మృతి

వాసు (ఫైల్)

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పాముకాటుకు గురై ఓ గిరిజనుడు మృతి చెందాడు. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలివి. మండలంలోని అంజలి శనివారం పాలమామిడి గ్రామానికి చెందిన గెమ్మెలి వాసు (28) బుధవారం రాత్రి విద్యుత్ స్విచ్ బోర్డు వద్ద సెల్‌ఫోన్‌కు చార్జింగ్ పెట్టాడు. కొంత సమయానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో చార్జింగ్ పెట్టిన ఫోన్ కోసం వెళ్లగా అప్పటికే అక్కడున్న పాము అతడి చేతిపై కాటువేసింది. కుటుంబ సభ్యులు అతనిని తాజంగి పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించగా.. మార్గ మధ్యంలో మృతి చెందాడు. గ్రామానికి రహదారి లేక ద్విచక్ర వాహనంపై తాజంగి పీహెచ్‌సీకి తీసుకువెళ్లడంలో జాప్యం జరిగిందని, అందుకే వాసు మృత్యువాత పడ్డాడని సీపీఎం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

అరకులోయ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సిమిలిగుడ రైల్వే స్టేషన్ సమీపంలో మతిస్థిమితం లేని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందాడని జీఆర్‌పీ ఎస్‌ఐ బాలాజీరావు తెలిపారు. మాదల పంచాయతీ కొత్త బొర్రిగుడ గ్రామానికి చెందిన కిల్లో రత్నాలుకుమార్ (34)కు మతిస్థిమితం లేదన్నారు. గురువారం తెల్లవారుజామున రైలు ఢీకొనడంతో అతడు మృతి చెందినట్టు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నేడు అల్లూరి కాంస్య విగ్రహం ఆవిష్కరణ

తయారు చేయించిన అల్లూరి విగ్రహం, ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి పెదబొడ్డేపల్లి మదుం వద్ద గల పాత, కొత్త వంతెనల మధ్య ఖాళీ స్థలంలో తొమ్మిది అడుగుల అల్లూరి సీతారామ రాజు కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించనున్నారు. నర్సీపట్నం క్షత్రియ పరిషత్ ప్రతినిధులు రూ.20 లక్షల వ్యయంతో దీనిని సిద్ధం చేశారు. అల్లూరి జయంతి సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, కొల్లు రవీంద్ర చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అనకాపల్లి, విజయనగరం ఎంపీలు సీఎం రమేశ్, కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహీన్ సిన్హా హాజరు కానున్నారు. ఇదిలావుంటే, గురువారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు పరిశీలించి, క్షత్రియ పరిషత్ అధ్యక్షుడు గణపతిరాజు బంగార్రాజుని ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

తగ్గని వాగుల ఉధృతి

ముంచంగిపుట్టు మండలం తర్లగూడ కల్వర్టు దాటుతున్న గిరి మహిళలు

... 5వ పేజీ తరువాయి

ఆయా గ్రామాల గిరిజన మహిళలు రాకపోకలు సాగించారు.

పెదబయలులో..

పెదబయలు: మండలంలోని అనేక గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. గుల్లెలు, జామిగూడా, కిముడుపల్లి, కుంతుర్ల పంచాయతీల్లోని పలు గ్రామాల గిరిజనులు ఇళ్లకే పరిమితమయ్యారు.

పొంగి ప్రవహిస్తున్న కొత్తపల్లి జలపాతం

జి.మాడుగుల: మండలంలో కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. గురువారం మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం అయిన కొత్తపల్లి జలపాతం వరద నీటితో పొంగి ప్రవహించింది. మద్దిగరువులో జరిగిన వారపు సంత వినియోగ దారులు లేక వెలవెలబోయింది.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	72.00
లైవ్ ధర	92.00
విత్ స్కిన్	154.00
స్కిన్ లెస్	164.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	585
విజయనగరం	589
శ్రీకాకుళం	589

AJC CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **SANABOYENA PRAKASA RAO** (Old Name) S/o. Sanaboyina Suranna, Resident of: 40-1-16/48/1, Kasthurunagar-1, Kailasapuram, Visakhapatnam. Change my name from SANABOYENA PRAKASA RAO (Old Name) to **SANABOYINA SURYAPRAKASA RAO** (New Name) hence forth I am being Called as **SANABOYINA SURYAPRAKASA RAO** (New Name) for all purposes.
AJV_241692

CHANGE OF NAME

★ I, **PYDI SAI SIREESHA** (Old Name) W/o. Dumpala Vidya Sagar, Resident of: 1-119, Pedda Veedhi, Tholapi, Srikakulam. Change my name from PYDI SAI SIREESHA (Old Name) to **DUMPALA SAI SIRISHA** (New Name) hence forth I am being Called as **DUMPALA SAI SIRISHA** (New Name) for all purposes.
AJV_241693

CHANGE OF NAME

★ I, **CHILAKALAPALLI CHANDRIKA** (Old Name) W/o. Raghupatruni Durgaprasad Patnaik, Resident of : 1-191/1, GF-101, Sarswathi Nilayam, Susarla Col., Gopalapatnam, VSP. Change my name from CHILAKALAPALLI CHANDRIKA (Old Name) to **RAGHUPATRUNI CHANDRIKA** (New Name) hence forth I am Being Called as **RAGHUPATRUNI CHANDRIKA** (New Name) for all purposes.
AJV_241694

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact :
9963231176
9966165093

మరమ్మతులు, రంగులు వేసిన తరువాత అల్లూరి, గంటందొర సమాధులు

కోడూరుకు పారిశ్రామిక శోభ

171 ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు పచ్చజెండా

- రూ.59.47 కోట్లతో మౌలిక వసతుల కల్పన
- చురుగ్గా రోడ్లు, విద్యుత్ లైన్లు, భూగర్భ డ్రైనేజీ పనులు

కోడూరు పారిశ్రామిక పార్కు వద్ద ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ బోర్డు

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

జిల్లాలో చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా అనకాపల్లి మండలం కోడూరులో పారిశ్రామిక పార్కు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇక్కడ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు కోసం ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి 350కిపైగా దరఖాస్తులు అందగా, వాటిని కలెక్టర్ విజయకృష్ణన్ ఆధ్వర్యంలో పరిశీలించిన ఏపీఐఐసీ అధికారులు ఇప్పటికే అన్ని అర్హతలు కలిగిన 171 మందికి స్థలాల కేటాయింపులు జరుపుతున్నారు. ఈ పార్కులో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సంస్థకు స్థలాన్ని కేటాయించనున్నారు. ప్రతి యూనిట్‌కు 300 చదరపు మీటర్ల విస్తీర్ణం చొప్పున ఇప్పటికే 250 ప్లాట్లను సిద్ధం చేశారు. వీటిలో 45 ఎస్సీలకు, 17 ఎస్టీ తెగలకు కేటాయించనున్నారు. మిగిలినవి ఓపెన్ కేటగిరీలో కేటాయింపులు జరుపుతున్నారు. చదరపు మీటరు రూ.5,090 ధరకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

విద్యుత్ లైన్లు, రహదారి నిర్మాణం పూర్తయిన దృశ్యం

చురుగ్గా అభివృద్ధి పనులు

సుమారు 59 ఎకరాల్లో రూ.59.47 కోట్లు కేటాయించి ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ పార్కులో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇటీవల ఈ పనులను కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. విశాలమైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం బోర్లు ఆధారంగా నీరు అందిస్తున్నా, భవిష్యత్తులో ఏలేరు కాలువ నుంచి నీరు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పార్కు ప్రాంతంలో నీటి వసతుల కల్పన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. 171 ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అనుమతులు జారీ చేసిన అధికారులు పార్కులో వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించి, ఆరు నెలల్లో పరిశ్రమలు ప్రారంభించేలా ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు కానున్న ... మిగతా 8వ పేజీలో

శ్రీరామావతారంలో దర్శనమిస్తున్న జగన్నాథుడు

శ్రీరామావతారంలో జగన్నాథుడు

స్థానిక శ్రీకేశవస్వామి ఆలయంలో జగన్నాథుని దశ రూప మహోత్సవాల్లో భాగంగా గురువారం జగన్నాథస్వామి శ్రీరామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానార్చకులు సుదర్శన సీతారామాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

- చోడవరం/ఆంధ్రజ్యోతి

జిల్లాలో తేలికపాటి జల్లులు

అనకాపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్):

జిల్లాలో ముసురు వాతావరణం కొనసాగుతోంది. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు మండలాల్లో తేలికపాటి జల్లులు కురిశాయి. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు జిల్లాలో పలు మండలాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. అనకాపల్లి మండలంలో అత్యధికంగా 45.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. తక్కువగా బుచ్చెయ్యపేట మండలం లో 4.4 మిల్లీమీటర్ల వర్షం పడింది. మునగపాకలో 24.8, నక్కపల్లిలో 24.8, పరవాడ లో 24.2 ... మిగతా 8వ పేజీలో

అల్లూరి పార్కుకు సొబగులు

స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో పూర్తి స్థాయిలో అభివృద్ధి

- అల్లూరి, గంటందొర సమాధుల మందిరానికి మరమ్మతులు
- సీతారామరాజు విగ్రహానికి మెరుగులు
- నాలుగు పగోడాల పునర్నిర్మాణం
- విద్యుద్దీప కాంతులతో పార్కు కళకళ
- గత వైసీపీ పాలనలో పూర్తిగా నిర్లక్ష్యం
- నిర్వహణపై దృష్టి పెట్టని వైనం
- తాజాగా చేపట్టిన అభివృద్ధి పట్ల సందర్శకుల హర్షం

నాడు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అల్లూరి పార్కు ముఖ ద్వారం ఇలా..

నేడు

తాజాగా అభివృద్ధి చేసిన తరువాత ఇలా..

కృష్ణాదేవిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

స్థానిక అల్లూరి పార్కు కొత్త అందాలను సంతరించుకుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకుంది. గత వైసీపీ పాలనలో మంత్రులు రూ.1.5 కోట్ల నిధులు ప్రకటించారే తప్ప ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో పార్కుకు మహర్దశ పట్టింది.

గత వైసీపీ ప్రభుత్వం అల్లూరి పార్కును నిర్లక్ష్యం చేయడంతో పరిస్థితి దారుణంగా ఉండేది. అల్లూరి, గంటందొర సమాధుల మందిరం బీటలువారి, రంగులు వెలిసిపోయి కళావిహీనంగా ఉండేది. అల్లూరి కాంస్య విగ్రహం నిర్వహణను కూడా పట్టించుకోలేదు. పార్కులోని నడక దారిలో టైల్స్ శిథిలమయ్యాయి. సందర్శకులు సేదతీరడానికి ఏర్పాటు చేసిన పగోడాలు ధ్వంసమయ్యాయి. నిర్వహణ దారుణంగా ఉండడంతో సందర్శకులు ఇబ్బంది పడేవారు.

అయ్యన్న చొరవతో..

కూటమి ప్రభుత్వం వచ్చాక స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ పార్కుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన సూచన మేరకు విజయనగరం ... మిగతా 8వ పేజీలో

నేడు అల్లూరి జయంతికి ప్రముఖుల హాజరు

కృష్ణాదేవిపేట:

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకుని స్థానిక అల్లూరి పార్కులో శుక్రవారం నిర్వహించే కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, ఎంపీలు సీఎం రమేశ్, కలిశెట్టి అప్పలనాయుడుతో పాటు జిల్లా అధికారులు హాజరుకానున్నారు.

ఉదయం 10 గంటలకు కృష్ణాదేవిపేట రామాలయం వద్ద అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి అల్లూరి సమాధి ఉన్న పార్కు వరకు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో భారీ ర్యాలీ నిర్వహించను న్నారు. పలు సాంస్కృతి కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించనున్నారు.

విప్లవ జ్యోతి

- స్వాతంత్ర్యోద్యమంలో చరిత్ర సృష్టించిన అల్లూరి
- నేడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి

- కథనం 8వ పేజీలో..

వానొస్తే వణుకు

శిథిలావస్థలో చోడవరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్

- పుచ్చిపోయిన దూలాలు, బీటలువారిన గోడలు
- వర్షమొస్తే కారిపోతున్న గదులు
- ఏ క్షణాన కూలిపోతుందోననే భయంతోనే సిబ్బంది విధులు
- మరమ్మతులు చేయించాలని వేడుకోలు

శిథిలావస్థలో ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్

చోడవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి):

వాన పడితే కారిపోతున్న పైకప్పు. ఏళ్ల క్రితం నాటి పుచ్చిపోయిన దూలాలు, పెంకులు పైనుంచి ఎప్పుడు విరిగి కిందపడతాయో తెలియని పరిస్థితి. బీటలు వారిన గోడలు, శిథిలమైన గదులు.. నేడో రేపో కూలిపోయే భవనాలు. చాలీచాలని గదుల్లో సిబ్బంది విధులు.. ఇదీ స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ దుస్థితి.

ఐదు మండలాలకు కీలకమైన చోడవరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రస్తుతం ఎప్పుడు కూలిపోతుందో తెలియని దయనీయ స్థితిలో ఉంది. చాలా కాలంగా నిర్వహణ కొరవడిన ఈ భవనాల్లో తరచూ పైనుంచి పెంకులు, దూలాలు విరిగి కిందపడుతుండడంతో సిబ్బంది భయాందోళన నడుమ విధులు నిర్వహిస్తున్నారు. ఏళ్ల కాలం నాటి ఈ భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. అన్ని గదుల్లో గోడలు బీటలువారిపోయాయి. వాన పడితే వర్షం నీరు ఈ బీటల నుంచి లోపలకు వచ్చేస్తోంది. భవనాల పైకప్పునకు వేసిన దూలాలు పుచ్చిపోవడంతో అకస్మాత్తుగా విరిగి కింద పడుతున్నాయి. కొన్ని గదులు శిథిలావస్థలో చేరడంతో వాటిని సిబ్బంది వినియోగించడం లేదు. ఇక మిగిలిన నాలుగు గదుల్లోనే సీఐ ... మిగతా 8వ పేజీలో

సిబ్బంది విధులు నిర్వహించే శిథిలావస్థలోని గది

ఉన్నతాధికారులకు వివరించాం

ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ భవనాల పరిస్థితి గురించి ఉన్నతాధికారులకు నివేదించాం. భవనాల పైకప్పులు తరచూ విరిగి పడుతున్నాయి. ఏళ్లనాటి కట్టడం కాబట్టి దీనిని బాగు చేయించవలసిన అవసరం ఉంది. సీ ఎస్ఆర్ నిధులతోనైనా స్టేషన్ భవనాల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశాం. స్టేషన్‌లో వసతి పరిస్థితులు మెరుగుపడతాయని ఆశిస్తున్నాం.

- కేవీపీ నాయుడు, సీఐ, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్

పరవాడలో కల్తీ మద్యం తయారీ

గుట్టురట్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు

- 72 లీటర్ల స్పిరిట్, 455 ఖాళీ మద్యం సీసాలు స్వాధీనం
- ఇద్దరి అరెస్టు

స్పిరిట్‌ను స్వాధీనం చేసుకుని తరలిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

కల్తీ మద్యం సీసా

ఎలమంచిలి/పరవాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

పరవాడ కేంద్రంగా కల్తీ మద్యం తయారు చేసే ముఠాను అరెస్టు చేసినట్టు ఎలమంచిలి ఎక్సైజ్ సీఐ తేజో వెంకటకుమార్ తెలిపారు. గురువారం ఎలమంచిలిలోని ఎక్సైజ్ పోలీస్ కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఆయన వెల్లడించారు. మాకవరపాలేనికి చెందిన రుత్తల రాము హైదరాబాద్ నుంచి కల్తీ మద్యం తయారు చేసే మెషీన్, స్పిరిట్‌ను దిగుమతి చేసుకున్నాడు. ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందడంతో అచ్యుతాపురంలో అద్దె ఇంట్లో ఉంటున్న రుత్తల రామును అదుపులోకి తీసుకుని ఐదు లీటర్ల స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతనిని విచారించగా తన స్నేహితుడైన ఎలమంచిలి వెంకటేశ్‌తో కలిసి పరవాడ కొత్త కాలనీలో కల్తీ మద్యం తయారు చేస్తున్నట్టు ఒప్పుకున్నాడు. పరవాడ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ ముఠా గుట్టురట్టయింది. పరవాడలో 20 రోజులుగా కల్తీ మద్యం తయారు చేసి అచ్యుతాపురం పరిసర ప్రాంతాల్లో బెల్టు దుకాణాలకు విక్రయిస్తున్నట్టు తేలింది. వీరిద్దరినీ అదుపులోకి తీసుకుని 72 లీటర్ల స్పిరిట్, 455 ఖాళీ మద్యం సీసాలు, 1,389 సీసా మూతలు, ఏసీబ్లాక్ స్టిక్కర్లు, మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి మరో వ్యక్తి గురించి ఆరా తీస్తున్నామని సీఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామన్నారు.

నిందితులతో ఎక్సైజ్ సీఐ తేజో వెంకటకుమార్, సిబ్బంది

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

మాధవ్‌కు ఘనస్వాగతం

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత తొలిసారి నగరానికి వచ్చిన పీవీఎన్ మాధవ్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. హైదరాబాద్ నుంచి గురువారం సాయంత్రం విశాఖ చేరుకున్న మాధవ్‌కు నగర బీజేపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ర్యాలీగా నగరంలోని పార్టీ కార్యాలయానికి వెళ్లారు.

విమానాశ్రయంలో మాధవ్‌కు స్వాగతం పలుకుతున్న బీజేపీ నేతలు

జలాశయాలు కళకళ

గరిష్ఠ స్థాయికి పెద్దేరు నీటిమట్టం

- నిండుకుండలా కోనాం రిజర్వాయర్

మాడుగుల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలోని జలాశయాలు వరద నీటితో కళకళలాడుతున్నాయి. మాడుగుల మండలంలోని రావిపాలెం పెద్దేరు జలాశ యం నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరువగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు జలాశయంలోకి వరద నీరు వచ్చి చేరడంతో నీటి నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. దీంతో క్రమంగా నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్నది. గరిష్ఠ నీటిమట్టం 137 మీటర్లు కాగా, గురువారం సాయంత్రం ఇన్‌ఫ్లో 250 క్యూసెక్కులతో నీటిమట్టం 136.40 మీటర్లకు చేరింది. వర్షపాతం 12 మిల్లీమీటర్లుగా నమోదైందని జలాశయం డీఈఈ చిన్నం నాయుడు తెలిపారు. రాత్రి తొమ్మిది గంటలు దాటిన తరువాత మూడో నంబరు గేటు తెరిచి 250 క్యూసెక్కుల నీటిని విడిచిపెడతామన్నారు. జలాశయం పరిసర ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

నిండుగా ఉన్న కోనాం జలాశయం



నిండుకుండలా పెద్దేరు జలాశయం

96 మీటర్లకు చేరిన కోనాం నీటిమట్టం

చీడికాడ: మండలంలో కోనాం జలాశయం నీటిమట్టం గురువారం ఉదయం నాటికి 96 మీటర్లకు చేరింది. జలాశయం గరిష్ఠ స్థాయి నీటిమట్టం 101.25 మీటర్లు కాగా, ప్రస్తుతం 96 మీటర్లకు చేరింది. ఇన్‌ఫ్లో 130 క్యూసెక్కులు కాగా, ఎగువ, దిగువ గేట్లు ద్వారా 50 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తున్నామని ఏఈఈ సత్యనారాయణదొర తెలిపారు.

రోడ్డుపై వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు

▸▸ సమావేశమైన మండల అధికారులు, ప్రజాప్రతినిధులు

కోటవురట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి):ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రధాన రహదారిపై నిలిచిపోయిన వర్షపు నివారణపై మండల అధికారులు చర్యలు తీసుకున్నారు. గురువారం 'ఆంధ్రజ్యోతి'లో 'వర్షం కురిస్తే నరకమే' కథనంపై తహశీల్దార్ తిరుమలబాబు, ఎంపీడీవోచంద్రశేఖర్, ఆర్అండ్‌బీ ఏఈ నారాయణరెడ్డి స్పందించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద అధికారులు, ఎంపీటీసీ సభ్యులు సూర్యారావు, సుంకర్ బాబ్జి, పంచాయతీ కార్యదర్శి డీఎల్ నర్సింహరావులతో మండల అధికారులు సమావేశమయ్యారు. అనంతరం రోడ్డుకు సంబంధించి ఆర్అండ్‌బీ స్థలాన్ని సర్వే చేసి సరిహద్దు రాళ్లు వేయాలని నిర్ణయించారు. రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీలు నిర్మించాలా.. లేక రోడ్డు ఎత్తు చేయాలా అనే అంశంపై చర్చించారు. ఈ సమస్య తక్షణమే పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

విశాఖ తూర్పు టీడీపీ పరిశీలకుడిగా రమేశ్‌కుమార్

వెలగపూడిని కలిసిన రమేశ్‌కుమార్

అచ్యుతాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ పరిశీలకుడిగా అచ్యుతాపురానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రమేశ్‌కుమార్ విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో వెలగపూడితో కలిసి పాల్గొన్నారు.

దోమల నివారణతో డెంగ్యూ

అచ్యుతాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రతతో దోమల బెడదను తగ్గించవచ్చని ఎంఈఓ రజని అన్నారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా గురువారం గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. నీటి నిల్వల కారణంగా దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధు, ఆరోగ్య పర్యవేక్షకులు పి.సన్యాసిరావు, సహాయకులు అప్పలకొండ పాల్గొన్నారు.

పంచాయతీల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ : ఎంపీడీవో

నక్కపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని పంచాయతీల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఎంపీడీవో డీ సీతారామరాజు చెప్పారు. మండలంలోని వేంపాడులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. పలు వీధుల్లో గ్రీన్ అంబాసిడర్లు తడి, పొడి చెత్త ఏరివేతను పరిశీలించారు. గృహ పరిసరాలు పరిశుభ్రంగా వున్నప్పుడే ప్రజలు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్యంతో వుంటారని చెప్పారు. సంపద కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని వేంపాడు గ్రీన్ అంబాసిడర్లను ఆదేశించారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్దండపురం గ్రామంలోని సంపద కేంద్రాన్ని ఎంపీడీవో సీతారామరాజు తనిఖీ చేశారు.

ఎంపీ బాబూరావు పాయకరావుపేటకు రూపాయి ఇస్తే ఒట్టు

▸▸ వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పైల రమేశ్

▸▸ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన జడ్పీ చైర్‌పర్సన్

అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

కోటవురట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాజ్యసభ సభ్యురాలు గొల్ల బాబూరావుకు రాజకీయంగా భవిష్యత్తు ఇచ్చిన పాయకరావుపేట నియోజకవర్గానికి ఎంపీ నిధుల్లో ఒక రూపాయి కూడా కేటాయించలేదని వైసీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు పైల రమేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎంపీ నిధుల్లో ఒక రూపాయి కేటాయించలేదని జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర వద్ద అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సుభద్ర మాట్లాడుతూ జిల్లాపరిషత్ గ్రాంట్స్ నుంచి కోటవురట్ల మండల అభివృద్ధికి రూ.40 లక్షలు కేటాయించామన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుభద్రను ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవోపీఆర్డీ రఘురామ్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, వైస్ ఎంపీపీ సాగి సీతబాబు, వైసీపీ మండల కన్వీనర్ కిల్లాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహిళ మండల అధ్యక్షులకు సన్మానం

తెలుగు మహిళ అధ్యక్షులను అభినందిస్తున్న టీడీపీ నాయకులు

పాయకరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని మూడు మండలాలకు నియమించిన తెలుగు మహిళా అధ్యక్షులను గురువారం టీడీపీ నాయకులు సత్కరించారు. గురువారం రాష్ట్ర హోం మంత్రి అనిత క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల తెలుగు మహిళా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన షేక్ మున్నీషా బేగం, కొమ్మిరెడ్డి నాగలక్ష్మి, పైల రామలక్ష్మిలతోపాటు తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు మల్లవరపు రమాకుమారిని టీడీపీ మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు తదితరులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లవరపు రమాకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతానికి తమ వంతు కృషిచేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొంది కాశీవిశ్వనాథం, కంకిపాటి వెంకటేశ్వరరావు, చిక్కాలశ్రీను, రాజాన ఆది, పిర్ల కల్యాణి పాల్గొన్నారు.

గుడివాడలో కొబ్బరి తోటలను పరిశీలించిన బోర్డు అధికారి

ఎస్.రాయవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడివాడ గ్రామంలో గురువారం కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు ఆఫీసర్ డాక్టర్ బి. హనుమంత్ గౌడ పర్యటించారు. 2024-25 ఆర్అండ్ఆర్ పథకానికి దరఖాస్తు చేసుకున్న రైతుల కొబ్బరి తోటలను హనుమంత్ గౌడ్, మండల ఉద్యాన అధికారిణి సాయిప్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా కొబ్బరి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధూళి శ్రీనుబాబు, ఉప సర్పంచ్ రామకృష్ణరాజు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ఎస్.వెంకటరాజు, సురేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నేతలు బత్తుల తాతయ్యబాబు, పప్పల చలపతిరావు, ప్రగడ నాగేశ్వరరావు

లాలంకోడూరులో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

యర్రవరంలో ఇంటింటికి పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ప్రగడ, నేతలు

రాంబిల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి):సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు కోరారు. గురువారం రాత్రి మండలంలోని లాలంకోడూరులో సుపరిపాలనలో తొలిఅడుగు డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆశించినవిధంగా కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర లక్ష్యంగా సుపరిపాలన అందిస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ లాలం భవాని, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, టీడీపీ మండల అధ్యక్షుడు లాలం భరత్, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు వి.దినబాబు, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనతో ప్రశాంత జీవనం : ప్రగడ

ఎలమంచిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి):ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో సుపరిపాలనతో ప్రజలంతా ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. గురువారం మునిసిపాలిటీ యర్రవరం వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధిపై ముద్రించిన కరపత్రాలను అందజేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం అమలు చేసిన ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం వంటి పథకాల గురించి వివరించారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ, వచ్చే నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి వాటిని అమలు చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గొర్లె నానాజీ, ఆడారి ఆదిమూర్తి, జిల్లా ప్రతినిధి రాజాన సూర్య నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి కరణం రవికుమార్, ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి మరింత ప్రజాదరణ

▸▸ టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు

సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు

రాంబిల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీకి నాయకులు, కార్యకర్తలుతో గ్రామాల్లో మరింత ప్రజాదరణ తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు అన్నారు. మండలంలోని లాలంకోడూరులోని స్వర్గీయ లాలం భాస్కరరావు నివాసంలో గురువారం జరిగిన టీడీపీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. వైసీపీ వారు చేస్తున్న కుతంత్రాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ లాలం భవాని, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు ప్రసంగించారు. అనంతరం టీడీపీ మండల కమిటీని ఎన్నుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడుగా లాలం భరత్, ప్రధాన కార్యదర్శిగా కరెడ్ల ఈశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సూరాడ అప్పలరాజు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అందిబోయిన బాబూరావు, చిన్నినారాయణరావు, కార్యదర్శులుగా సీరా వెంకటరావు, ఉరుకూటి రమేష్, చెల్లూరి నూకన్న, కోశాధికారిగా బద్ది ఈశ్వరరావు. క్లస్టర్-4 కన్వీనర్‌గా సేనాపతి నాగేశ్వరరావు, కో-కన్వీనర్‌గా చొచ్చుపట్ల గంగసాయి, క్లస్టర్-5 కన్వీనర్‌గా చోడిపల్లి సత్యనారాయణ, కో-కన్వీనర్‌గా దర్మాల ఆదిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు వి.దినబాబు, నేతలు ఎరిపల్లి చిట్టిబాబు, ఎరిపల్లి అజయ్, చెల్లూరి ఆనంద్, ఉమ్మిడి నాగేష్, చోడిపల్లి సత్యనారాయణ, అందుకూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సతీష్‌కుమార్ జన్మదిన వేడుకలు

రాంబిల్లి: సోదరుడు సతీష్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్‌ను తినిపిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

మునగపాక: పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న సుందరపు సతీష్‌కుమార్, కాండ్రేగుల పరదేశిరావు, సంధ్య దంపతులు

రాంబిల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి):మండలంలోని హరిపురం జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సోదరుడు జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ కేక్ చేశారు. ఆయనకు ఎమ్మెల్యే విజయకుమార్ కేక్‌ను తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, కూటమి ముఖ్య నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, బైలపూడి శ్రీరామదాసు, వి.దినబాబు, పప్పల నూకన్నదొర, డీఎస్ఎన్‌రాజు, వైస్ ఎంపీపీ కశిరెడ్డి నర్సింగరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభులు, నాయకులు, కార్యకర్తలు సతీష్‌కుమార్‌ను జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం ఆవరణలో భారీ విందును ఏర్పాటు చేశారు.

అనాథలకు నిత్యావసరాలు పంపిణీ

ఎలమంచిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం ఎలమంచిలిలో ఆయన అభిమానులు, జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నేతలు బొద్దపు శ్రీను, పిట్టా శ్రీను, కొఠారు శ్రీను, ఊటకూటి రమేష్, లవుడు లోవరాజు, గుర్రాల శేఖర్ తదితరులంతా కలిసి పట్టణ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం కొక్కిరాపల్లి ప్రేమసమాజంలో అనాథలకు, వృద్ధులకు అన్నదాన సామగ్రి, పండ్లు, రొట్టెలు తదితర నిత్యావసర సరుకులను మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీను, ఊడి బాబులు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు లంక రాజు, బెజవాడ మణికంత నిర్వాహకులకు అందజేశారు.

నిరుపేదలకు చీరల పంపిణీ

మునగపాక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు వస్త్రదానం అభినందనీయమని జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్‌కుమార్ అన్నారు. మునగపాక పాలసొసైటీ మాజీ అధ్యక్షుడు కాండ్రేగుల పరదేశిరావు ఇంటి వద్ద శుక్రవారం సతీష్‌కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరదేశిరావు, సంధ్య దంపతుల ఆధ్వర్యంలో పేదలకు సతీష్‌కుమార్ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోరుకొండ రాంప్రసాద్, ఏవీ.సత్యనారాయణ, వేగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జనసేన నాయకులు బొడ్డేడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో షిర్డీసాయిబాబా ధ్యాన మందిరంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. స్థానిక బైపాస్‌రోడ్డులో కుట్టు శిక్షణ కేంద్రం వద్ద ఆడారి గణేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా వేడుకల్లో కూటమి నాయకులు టెక్కలి పరశురాం, దొడ్డి శ్రీనివాసరావు, బ్రిక్ అధినేత ఆడారి కృష్ణ, సుందరపు ధనలక్ష్మి పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

అచ్యుతాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలో 16 గ్రామాలల్లో శుక్రవారం ఉదయం పది నుంచి సాయంత్రం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఈఈ కె. రాజశేఖర్, అచ్యుతాపురం ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా వెదురువాడ, గొర్లె ధర్మవరం, లంక ధర్మవరం, మెట్ట ధర్మవరం, మార్టూరు రోడ్, దిబ్బపాలెం, భోగాపురం, అచ్యుతాపురం, మోసయ్యపేట, మార్టూరు, చోడపల్లి, రామన్నపాలెం, కొత్తమోసయ్యపేట, భోగాపురం రోడ్డు, బర్మాకాలనీ, ఇందిరమ్మ కాలనీలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

రాంబిల్లిలో..

మండలంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తొమ్మిది గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. కొత్తపేట, రాంబిల్లి, గోవిందపాలెం, నర్సాపురం, చినకవలాపల్లి, పెదకలవలాపల్లి, కేజీపాలెం, వాడపాలెం, కేడీపాలెం గ్రామాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల నరివేత పనులు నిర్వహిస్తామన్నారు.

ఎస్.రాయవరంలో..

మండలంలోని పెట్టుగోళ్లపల్లి, రామయ్యపట్నం, నీలాంద్రిపురం గ్రామాలతో పాటు నక్కపల్లి మండలం పెద బోదిగళ్లం, రామకృష్ణాపురం, పెదదొడ్డుగొల్లు, సీతమ్మపాలెం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ రాజశేఖర్ తెలిపారు. ఆర్‌డీఎస్ఎస్ పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

ఘనంగా మరిడిమాంబ, నల్లమారమ్మ జాతర

రాంబిల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాపురంలో కొలువైన మరిడిమాంబ,నల్లమారమ్మ అమ్మవార్ల జాతర గురువారం ఘనంగా జరిగింది. అమ్మవార్లను స్థానికులే కాకుండా సమీప గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో దర్శించి, మొక్కులను చెల్లించుకున్నారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, వైస్‌ఎంపీపీ కశిరెడ్డి నర్సింగరావు, నేతలు కొటాపు వడ్డీకాసులు, అల్లవరపు బాబ్జి, సన్యాసిరావు అమ్మవారిని దర్శించి పూజలు చేశారు.

ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

అచ్యుతాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురం జంక్షన్‌లో జరుగుతున్న ఫ్లైఓవర్ పనులను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గురువారం పరిశీలించారు. పనుల పురోగతి వివరాలను సైట్ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. పిల్లర్ల నిర్మాణం పనులు పూర్తయ్యాయని, ప్రస్తుతం పుటింగ్ పనులు చేస్తున్నామని ఇంజనీరు తెలిపారు. నిరంతరాయంగా పనులు చేస్తున్నందున సకాలంలో వంతెన నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. అచ్యుతాపురం జంక్షన్‌లో ట్రాఫిక్‌కి అంతరాయం కలుగుతోందని, త్వరగా పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే విజయకుమార్ కాంట్రాక్టర్‌ని ఆదేశించారు.

తోటాడ, గవర్ల అనకాపల్లిని అభివృద్ధి చేస్తా : సర్పంచ్

మునగపాక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తోటాడతో పాటు శివారు గవర్ల అనకాపల్లిని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ దొడ్డి మంగవేణి తెలిపారు. గురువారం తోటాడలో జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో శ్మశానవాటికతో పాటు చేపట్టనున్న అభివృద్ధి పనులు చేపడతామన్నారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు కాండ్రేగుల వెంకటలక్ష్మి, కోటేశ్వరరావు, కార్యదర్శి శ్రీలక్ష్మి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

గల్లంతైన మత్స్యకారుని కోసం గాలింపు చేపట్టాలి

అచ్యుతాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చేపల వేటకు వెళ్లి గల్లంతైన చోడిపల్లి ఎర్రయ్య కోసం ప్రభుత్వం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వారు పూడిమడక తీరంలో ఆందోళన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గల్లంతై రెండు రోజులైనా ఎర్రయ్య ఆచూకీ తెలియలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా గాలింపు జరపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో చేపల తాతలు, చోడిపల్లి వెంకటేష్, సత్తియ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

మునగపాక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలో నాగులాపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 250 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 55 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి, విశాఖపట్నం తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు, జనసైనికులు ఆడారి శ్రీకాంత్, కర్రి వాసు, వేగి కృష్ణ పాల్గొన్నారు.

గురుపౌర్ణమికి షిర్డీసాయి మందిరం ముస్తాబు

▸▸ నేటి నుంచి 10 వరకు సప్తాహం భజన

మునగపాక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సద్గురు షిర్డీసాయి ధ్యాన మందిరం గురుపౌర్ణమి వేడుకలకు ముస్తాబవుతోంది. ఈనెల 4వ తేదీ నుంచి సప్తాహం భజన పూజా కార్యక్రమం మొదలవుతుందని మందిర నిర్వాహకుడు బొడ్డేడ వీరేంద్ర తెలిపారు. ఏడు రోజులుపాటు పగలు, రాత్రి విరామం లేకుండా భజన కొనసాగుతుందన్నారు. ఈనెల 10వ తేదీన గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, అదేరోజు మధ్యాహ్నం అన్నసమారాధన ఉంటుందన్నారు.

విద్యార్థులకు రెయిన్ కోట్స్ పంపిణీ

▸▸ కొడవటిపూడి జడ్పీ హైస్కూల్ టీచర్ల సేవాభావం

విద్యార్థులకు రెయిన్ కోట్స్ పంపిణీ చేసిన టీచర్లు

కోటవురట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొడవటిపూడి జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న సుదూర ప్రాంతాల విద్యార్థులకు ఉపాధ్యాయులు రెయిన్‌కోట్స్‌ను పంపిణీ చేశారు. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కోదండరామపురం, రాచపల్లి గ్రామాలకు చెందిన 20మంది విద్యార్థులకు ఉపాధ్యాయులు తమ సొంత నిధులతో రెయిన్ కోట్స్‌ను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. వర్షంలో విద్యార్థులు తడిస్తే అనారోగ్యం బారిన పడతారని తాము రైన్ డ్రెస్సులు పంపిణీ చేశామని టీచర్లు తెలిపారు. ఉపాధ్యాయులను తల్లిదండ్రులు అభినందించారు.

దేవవరంలో వరి విత్తనాల పంపిణీ

వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ

నక్కపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం అందజేస్తోందని పాయకరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ చెప్పారు. మండలంలోని దేవవరంలో గురువారం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు వరి విత్తనాల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలం తరువాత మరలా సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పరికరాలను తమ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేత కొరిమి సూర్య గణేశ్ సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందుతో వ్యాధి నిరోధక శక్తి

పాయకరావుపేట రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నట్టల నివారణ మందుతో మూగ జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీధర్ అన్నారు. మండలంలోని సత్యవరం పశు వైద్యశాల వద్ద గురువారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందును వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల నివారణ మందు ద్వారా మూగ జీవాలలో మరణాలు తగ్గి, జీవాల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు ఏనుగు చిన్నా, కీర్తి సీతారాం, వడ్డాది వాసు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తులు ఆహ్వానం

ఎలమంచిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎలమంచిలిలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయడానికి అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఎం.ఎస్సీ బోధనకు సంబంధించి ఎనలిటికల్ కెమిస్ట్రీ ఒకటి, డిగ్రీకి సంబంధించి ఫిజికల్ డైరెక్టరు(పీడీ) పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతానికి మించి మార్కులు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 7వ తేదీన ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు.

వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి

▸▸ టూ వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

నక్కపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మోటారు వాహనాలు, బైక్‌లు మరమ్మతుల ద్వారా జీవిస్తున్న తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కొత్తగా వచ్చిన బైక్‌ల రిపేరుపై వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని టూ వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం నక్కపల్లిలో ప్రపంచ మోటారు మెకానిక్‌ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బైక్ మెకానిక్‌లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు బొడ్డా రాం ప్రసాద్, కురందాసు అప్పలరాజు మాట్లాడుతూ తమకు గుర్తింపు కార్డులు అందజేసి, బీమా సదుపాయం కల్పించాలన్నారు. టూ వీలర్లను మరమ్మతులు చేసేందుకు అవసరమైన పనిముట్లను సబ్సిడీపై సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేశ్, వరహాలు, శ్రీను, చిన్న, మదీనా, గంగబాబు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ రేపు

ఎలమంచిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 5వ తేదీన ఎలమంచిలి కోర్టు పరిధిలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి పి. విజయ ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, అన్ని రకాలైన సివిల్ కేసులు, మోటారు వెహికల్ కేసులు, కుటుంబ వివాదా కేసులు, డీవీసీ మనోవర్తి కేసులు, బ్యాంకు బకాయి కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

'డి పట్టా భూములను ఆన్‌లైన్ చేయాలి'

ఎస్.రాయవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద గుమ్ములూరు రెవెన్యూలో దళితులకు ఇచ్చిన డి పట్టా భూములను వెంటనే ఆన్‌లైన్‌లో చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. గురువారం పెదగుమ్ములూరులో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.సత్యనారాయణతో కలిసి ఆయన డి పట్టా భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ 2005లో 23 మంది దళితులకు డి పట్టాలు ఇచ్చారని, వారిలో కొందరికి పాస్ పుస్తకాలిచ్చి మరికొందరికి ఇవ్వలేదన్నారు. రెవెన్యూ అధికారులు ఆ భూములను ఆన్‌లైన్ చేసి, ప్రభుత్వ పథకాల అందజేయాలన్నారు. కార్యక్రమంలో దళిత రైతులు భాస్కర్, అప్పారావు, కృష్ణ, రాజమ్మ, సింహాచలం, సూర్యకాంతం పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

ఎలమంచిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9 వ తేదీన జరగనున్న దేశ వ్యాప్త సమ్మెను అన్ని వర్గాల వారు విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ మండల కార్యదర్శి శివాజీ కోరారు. గురువారం సమ్మె పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ ఈ సమ్మె చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధి రామకృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

పరమేశ్వరీ పార్కు జంక్షన్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బుద్ద

కస్పావీధిలో పథకాలను వివరిస్తున్న దాడి రత్నాకర్

అమృతపురంలో సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందిస్తున్న గండి బాబ్జీ

ఏడాదిలో ఎన్నెన్నో విజయాలు

- తెలుగుదేశం పార్టీ నాయకులు వెల్లడి
- 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా పలు ప్రాంతాల్లో పర్యటన
- అభివృద్ధి, సంక్షేమంపై కరపత్రాల పంపిణీ
- సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ

జీవీఎంసీ 81వ వార్డులో ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న పీలా గోవింద, మళ్ల సురేంద్ర తదితరులు

అనకాపల్లి టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పట్టణంలో గురువారం ఉత్సాహ భరితంగా సాగింది. మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు పరమేశ్వరీ పార్కు జంక్షన్, పీలా వెంకటరెడ్డినాయుడు వీధి, పొలమరశెట్టివారి వీధి, ఉమెన్స్ కళాశాల వీధుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చదరం శివఅప్పారావు, మళ్ల గణేష్, కోట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్మోహనరావు, పొలిమేర నాయుడు తదితరులు పాల్గొన్నారు. అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర 81వ వార్డు పరిధిలోని నెయ్యిల వీధిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. స్థానిక సమస్యలు తెలుసుకొని, అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారికి వివరించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాండ్రేగుల సత్యనారాయణ, సాలాపు నాయుడు, శేఖర్, తిప్పన అప్పారావు, పొలిమేర ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ కస్పావీధిలో ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, కోట్నిపల్లి శ్రీను, మారిశెట్టి శంకర్రావు, రీసు అప్పలాచారి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : ఏడాది పాలనలో 140 సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మేజర్ పంచాయతీ తుమ్మపాలలో ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కర్రి వెంకట సన్యాసినాయుడు, నాయకులు ఆడారి గోవిందరావు, రాపేటి రామ్‌కుమార్, కొణతాల రమణబాబు, బోసుబాబు, సింహాచలం, సందిన చినబాబు, సునీల్‌కుమార్, గోవింద తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి రూరల్ : జీవీఎంసీ 84వ వార్డు పరిధి సిరసపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టీడీపీ వార్డు ఇన్‌చార్జి మాదంశెట్టి నీలబాబు ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గవర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం మండలం అమృతపురంలో..

సబ్బవరం : రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తుందని టీడీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ అన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని అమృతపురంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో ఇంటికీ వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలు వివరించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఏడాది పాలనలో రాష్ట్రంలో ఎనిమిది లక్షల కోట్లు రూపాయలతో వివిధ రకాల ప్రాజెక్టులకు రూపకల్పన జరిగిందన్నారు. వచ్చే రెండు నెలల్లో అన్నదత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి వంటి పథకాలు అమలు చేసేందుకు కృషి జరుగుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గండి వంశీ దీప్, గండి దేముడు, మిడతాడ మహలక్ష్మీనాయుడు, రేసుపూడి రమణ, కొటాన అప్పారావు, పెద్దాడ రమణమ్మ, కొరాడ శ్రీను, రొంగలి దేముడు, దాసరి వెంకటరమణ, గండి రమణబాబు, ఆడారి నాగరాజు, బలిరెడ్డి అప్పారావు, బర్ల రమణ, ఎల్లాజీ, కన్నం నాయుడులతో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనకాపల్లిలో రామావతారంలో స్వామివారు

రామావతారంలో జగన్నాథస్వామి

అనకాపల్లి టౌన్/కశింకోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జగన్నాథ రథోత్సవంలో భాగంగా అనకాపల్లి గూడ్స్ షెడ్డు వద్ద గల ఇంద్రజ్యుమ్న మందిరం, కశింకోట వేణుగోపాల ఆలయంలో కొలువుదీరిన సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథస్వామి గురువారం రామావతారంలో దర్శనమిచ్చారు. తొలుత తెల్లవారుజామున అర్చకులు విశేష అలంకరణలు, పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనకాపల్లి ఆలయంలో ఛైర్మన్ దాడి బుజ్జి, ఈవో మురళీ, సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కశింకోటలో స్వామివారికి భక్తుల పూజలు

లలితా సహిత వారాహీ హోమం

పూజలందుకున్న అమ్మవారు

సబ్బవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలం లోని దేవీపురంలో వారాహీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం లలితా సహిత వారాహీ హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి క్షీరాభిషేకాలు, షోడశోపచార సహిత కుంకుమ పూజలు జరిపారు. గురుపత్ని అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీవిద్య ట్రస్టు నిర్వాహకులు కందర్ప రమా, ప్రభాకర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నూకాంబిక ఆలయంలో ప్రత్యేక పూజలు

అనకాపల్లి టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత నూకాంబిక అమ్మవారిని గురువారం అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన వీరికి నిర్వాహకులు స్వాగతం పలికి బాలాలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

'హరిహర వీరమల్లు' ట్రైలర్ విడుదల సందడి

అభిమానులకు కేక్ తినిపిస్తున్న రాంకీ

అనకాపల్లి టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన హరి హర వీరమల్లు చిత్రం ట్రైలర్ విడుదల గురువారం పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్‌లో అభిమానులు, జనసేన నాయకుల కోలాహలం నడుమ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) ట్రయిలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మెగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. భారీ ఎత్తున అభిమానులు బాణసంచా కాల్చారు. అనంతరం థియేటర్‌లో ట్రయిలర్‌ను తిలకించి అంతా ఆనందం వ్యక్తం చేశారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి : ఎంవీఐ

కార్మికులకు ఐడీ కార్డులు అందజేస్తున్న సీఐ వెంకట నారాయణ

అనకాపల్లి టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్క ద్విచక్ర వాహనచోదకుడు హెల్మెట్‌ను విధిగా ధరించాలని ఎంవీఐ లీలా ప్రసాద్, ట్రాఫిక్ సీఐ ఎం.వెంకటనారాయణలు సూచించారు. అంతర్జాతీయ మోటార్ సైకిల్ మెకానిక్‌ల దినోత్సవం సందర్భంగా అనకాపల్లి మోటార్ సైకిల్ మెకానిక్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం రోటరీ కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. వాహనాలు నడిపేటప్పుడు అతి వేగానికి అవకాశం లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా మెకానిక్‌లు సహకరించాలని కోరారు. కార్మికులకు ఐడీ కార్డులను సీఐ అందజేశారు. ముందుగా కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు డి.రాజు, పసుపులేటి శేషు, మారిశెట్టి శంకర్రావు, శివాజీ, పూడి రాజు, మారిశెట్టి శ్రీనివాసరావు, పాలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పరవాడపాలెంలో పారిశుధ్య పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

కశింకోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పరవాడపాలెం గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో చెత్త సేకరణ పనులను ఎంపీడీవో వి.వి.రవికుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆరుబయట చెత్త లేకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంతేగాకుండా పదిహేను రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకును శుభ్రం చేయించాలని కార్యదర్శి విజయకుమారిని ఆదేశించారు. కాలువల్లో మురుగు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నార. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి, కూటమి నాయకులు బలిజి ముసిలినాయుడు, గొంతిన ఈశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ యువకుడు అదృశ్యంపై కేసు నమోదు

కశింకోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తీడ గ్రామానికి చెందిన దివ్యాంగ యువకుడు అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.లక్ష్మణరావు తెలిపారు. గ్రామానికి చెందిన వాసిరెడ్డి అర్జున్ సుమారు ఏడు నెలల క్రితం ఇంట్లో నుంచి తప్పిపోయాడని అతని తండ్రి నాగరాజు గురువారం ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

గ్రామీణ పేదలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- ఈ దిశగా ప్రభుత్వ చర్యలు
- కమిటీలు ఏర్పాటు చేసి అర్హుల గుర్తింపు
- సమీక్ష సమావేశంలో కలెక్టర్ విజయకృష్ణన్

సమావేశంలోమాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక బృందాల బలోపేతం చేసేందుకు, గ్రామీణ పేదలకు ఆర్థిక సేవలు మెరుగుపరిచి తద్వారా వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృష్టి సారిస్తుందని కలెక్టర్ విజయకృష్ణన్ స్పష్టం చేశారు. సూక్ష్మ రుణాల అమలుపై కలెక్టరేట్‌లో గురువారం గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లాస్థాయి సహకార బృందంతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి అర్హులైనవారిని గుర్తించి పది రోజుల్లో గ్రౌండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. స్వయం సహాయక బృందాలకు డిజిటలైజేషన్‌లో భాగంగా ఆయా సభ్యులకు బయో మెట్రిక్ ప్రామాణికం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. ఈ విధానం వల్ల అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు సహాయం అందుతుందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు శచీదేవి తదితరులు పాల్గొన్నారు.

'లారస్ ల్యాబ్స్'లో మాక్ డ్రిల్

మాక్‌డ్రిల్‌ను వీక్షిస్తున్న అధికారులు, లారస్ ల్యాబ్స్ ప్రతినిధులు

పరవాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఫార్మాసిటీలోని లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ యూనిట్ -3 పరిశ్రమలో గురువారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. దీనిలో భాగంగా మ్యాన్‌ఫ్యాక్చరింగ్ బ్లాక్‌లో స్ప్రే డ్రైయర్ వద్ద పేలుడు సంభవించిన సమయంలో అత్యవసర చర్యలు ఎలా చేపట్టాలో రెస్క్యూ టీమ్ మాక్ డ్రిల్ చేపట్టారు. ఉద్యోగులను సురక్షితంగా బయటకు తరలించి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సమీప వైద్య కేంద్రాలకు పంపించారు. అగ్నిమాపక సిబ్బంది, ఎమర్జన్సీ రెస్పాన్స్ బృందాల సమన్వయంతో మంటలు అదుపులోకి వచ్చే ప్రక్రియను కళ్లకు కట్టినట్టు చూపారు. జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్‌రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ రావు, నరసింహారావు మాక్‌డ్రిల్‌ను పర్యవేక్షించి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లారస్ ల్యాబ్స్‌కు చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

కొత్త తలారివానిపాలెం పాఠశాల డీఈవో సందర్శన

తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో అప్పారావునాయుడు

అనకాపల్లి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గొలగాం పంచాయతీ శివారు కొత్త తలారివానిపాలెంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావునాయుడు సందర్శించారు. ప్రైవేటు పాఠశాల నుంచి ఈ పాఠశాలలో చేరిన పలువురు విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధన, సౌకర్యాలు బాగున్నాయని అందుకే ప్రైవేటు పాఠశాలను వీడి వచ్చేశామని వారు వివరించారు. దీంతో ఆయా విద్యార్థులను డీఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

'లోకేశ్ ప్రజాశక్తి ఫౌండేషన్' బ్రోచర్ ఆవిష్కరణ

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న పీలా గోవింద, మళ్ల సురేంద్ర

అనకాపల్లి టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి టీడీపీ కార్యాలయంలో గురువారం 'లోకేశ్ ప్రజాశక్తి ఫౌండేషన్' బ్రోచర్‌ను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం మంచి కార్యక్రమంగా పేర్కొన్నారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చదరం తులసీరామ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాలను అన్ని జిల్లాల నుంచి కో-ఆర్డినేట్ చేసుకుంటూ అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, చందు రమేష్, గోపిశెట్టి గోపి, పద్మ, శేఖర్, సత్యనారాయణ, చిరంజీవి, కృష్ణ ప్రసాద్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వంద రోజులు ఆరోగ్య శిబిరాలు

కొత్తూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం పాపయ్యపాలెంలో ముక్త భారత్ అభియాన్‌పై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి బి.మంగమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వంద రోజులు గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి బీపీ, షుగర్, పోషకాహార లోపం, క్యాన్సర్ తదితర వ్యాధులు ఉన్నవారి ఇళ్లకు వెళ్లి సర్వే చేయనున్నామన్నారు. అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి చికిత్స అందజేయనున్నట్టు చెప్పారు. దీని వల్ల క్షయ వ్యాధిని ఆదిలోనే గుర్తించి ఇతరులకు సోకకుండా నివారించవచ్చని వివరించారు. అనంతరం గ్రామంలో క్షయవ్యాధిపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ సమన్వయకర్త అయ్యప్ప, సూపర్‌వైజర్ పెంటయ్య, ఎంఎల్‌హెచ్‌పి శాంతికుమారి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లో నిర్మాణాలకు అనుమతులపై అవగాహన

అవగాహన సదస్సు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

సబ్బవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండల సరిహద్దులో వీఎంఆర్‌డీఏ అభివృద్ధి చేసిన ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లో ప్లాట్ల నిర్మాణాలకు సంబంధించిన ఆన్‌లైన్ అనుమతులపై గురువారం ఇక్కడి మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీఎంఆర్‌డీఏ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ ఆఫీసర్లు డి.శ్రీనివాస్, సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌ను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. బిల్డింగ్ ప్లానింగ్‌ను ఆన్‌లైన్‌లో పొందేవిధంగా ప్రభుత్వం సులభ తరం చేసినట్టు చెప్పారు. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ధరలు ఉన్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో కూడా ప్రజలకు ఎంఐజీ ప్లాట్లపై అవగాహన కల్పించాలని సూచించారు. లే అవుట్ ప్లానింగ్, బిల్డింగ్ ఆన్‌లైన్ అనుమతులు ఏ విధంగా పొందవచ్చునో గ్రామ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో పి.పద్మజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేపీవో సునీత, గిరిధర్, పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

వైద్యాలయానికి వీల్‌ఛైర్లు వితరణ

డీసీహెచ్ఎస్‌కు వీల్‌ఛైర్లు అందిస్తున్న దాత

అనకాపల్లి టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వైద్యాలయానికి ఆడారి జగన్నాథరావు ఆర్థిక సహాయంతో ఆయన కుమారుడు రాజా గురువారం వీల్‌ఛైర్లను వితరణగా అందజేశారు. మూడు వీల్‌ఛైర్లు, ఐదు బీపీ ఆపరేటర్స్, ఒకటి స్టెబిలైజర్‌లను డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్‌కు అందజేశారు. వైద్యాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ డీడీ నాయుడు, ఆళ్ల రామచంద్రరావు, తాడి శాంతికుమారి, గొర్లి శేఖర్‌తో పాటు మాజీ కౌన్సిలర్ తాడి రామకృష్ణ పాల్గొన్నారు.

కల్తీ మద్యం తయారీదారులపై చర్యలకు ఐద్వా ఆందోళన

పరవాడ జంక్షన్‌లో ఆందోళన చేపడుతున్న మహిళలు

పరవాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం పరవాడ కొత్తకాలనీలో కల్తీ మద్యం తయారు చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో గురువారం స్థానిక బంగ్లా జంక్షన్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం మాట్లాడుతూ కల్తీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. కల్తీ మద్యం కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కల్తీ మద్యం తయారీ జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవహారం పై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు తుంపాల అన్నపూర్ణ, ఎం.బంగారమ్మ, ఎస్.అలేఖ్య, నాగదేవి, సాయి, వెంకట్, కె.లక్ష్మి, ఆర్.రాజకుమారి, పోలమ్మ, మంగ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

అడ్మిషన్లు జరుగుచున్నవి
SVS ITI
TRADES
ఎలక్ట్రికల్
ఫిట్టర్
వెల్డర్
డీజిల్ మెకానిక్
RTC COMPLEX ROAD, OPP. BAJAJ SHOW ROOM
ANAKAPALLI, Ph.: 9440372116

గ్రామ కమిటీలతో టీడీపీ బలోపేతం

» సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు వంతాల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న పరిశీలకుడు నాగేశ్వరరావు, మాజీ మంత్రి మణికుమారి, నాయకులు

పాడేరురూరల్: గ్రామ కమిటీలతో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుందని ఆ పార్టీ సంస్థాగత నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వంతాల నాగేశ్వర రావు అన్నారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ అధ్యక్షతన గురువారం మండలంలో గబ్బంగి, కించూరు, గొండెలి పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ కమిటీల ఏర్పాటుతో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రిమణికుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకటరమేశ్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేశ్‌కుమార్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, సర్పంచ్ లకే పార్వతమ్మ, సీనియర్ నేత శోభా శ్రీను, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

సీలేరులో జరిగిన సమావేశంలో పరిశీలకుడు సుబ్బారావు, నాయకులు

ప్రజల్లోకి 'సుపరిపాలనలో తొలి అడుగు'

» పాడేరు టీడీపీ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

పాడేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏడాదిలో కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి, ప్రజలకు చేసిన మేలును 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. నియోజకవర్గంలోని ముఖ్య నేతలు, కార్యకర్తలతో తన నివాసంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు, ప్రతిపక్షమైన వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకువెళ్లకపోవడంతో 2014లో పార్టీ ఓటమిని చవిచూసిందన్నారు. ఈ పరిస్థితి రాకుండా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి తెలపాలన్నారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలుపర్తి గోవిందరావు, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, నియోజకవర్గ పరిశీలకుడు వంతాల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ గంగపూజారి శివకుమార్, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మనస్పర్థలు వీడితేనే స్థానిక సంస్థల్లో విజయం

సీలేరు: మనస్పర్థలు వీడి సమష్టిగా పనిచేస్తే త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధ్యమవుతుందని ఆ పార్టీ పరిశీలకుడు తుడుము సుబ్బారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం మండల అధ్యక్షుడు ముక్కలి రమేశ్ అధ్యక్షతన జీకేవీధి మండలం సీలేరు, ధారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల పంచాయతీల పరిధిలో కొత్త గ్రామ కమిటీల నియామకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిశీలకుడిగా సుబ్బారావు పర్యవేక్షించారు. అనంతరం సీలేరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కార్యకర్తలంతా వ్యక్తుల కోసం కాకుండా పార్టీ కోసం పని చేసినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. సీలేరులో స్థానిక నాయకులు మనస్పర్థలు వీడి కలసి కట్టుగా పని చేయాలని కోరారు. అనంతరం సీలేరులో గ్రామ కమిటీని నియమించారు. ఇందులో అధ్యక్షుడిగా ఎస్కే నాగేర్‌మీరా, ప్రధాన కార్యదర్శిగా బండారు మారిబాబు, ఉపాధ్యక్షుడిగా కొప్పోజు కాశీ, కార్యనిర్వాహక కార్యదర్శిగా పి కృష్ణ, కోశాధికారిగా ఎన్‌వీవీ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కిముడు నీతూ, కిల్లో భగవాన్, పెట్ల కృష్ణ, జీపిలోన్, టీ నాగేంద్రబాబు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, నాయకులు కొర్రా బలరామ్, పసుపులేటి రామకృష్ణ, చిటికెల రాము, బొర్రా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు

కొయ్యూరు: కూటమి ఏడాది పాలనలోప్రజా సంక్షేమానికి ఎన్నో అద్భుత పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు బోనంగి సత్యవతి, ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు పేర్కొన్నారు. గురువారం మండలంలో డౌనూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ను నిర్వహించిచారు. నేతలు పాటి వెంకటేష్, గోలి దేవి, ఆదిలక్ష్మి, బద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక ప్రదేశంపై శీతకన్ను

» ఆచరణకు నోచుకోని అల్లూరి దాడిచేసిన పోలీసు స్టేషన్ పునరుద్ధరణ

» అమలు కాని ప్రధాని నరేంద్ర మోదీ హామీ

బ్రిటీష్ పోలీసు స్టేషన్, ఖజానా (ప్రస్తుతం ఉప ఖజానా కార్యాలయం)

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాడి వీరోచితంగా దాడిచేసిన చింతపల్లి పోలీసు స్టేషన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి ఏళ్లుగడుస్తున్నా ఆచరణలో మాత్రం అడుగులు పడలేదు. 2023లో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన సీతారామరాజు 125ఏళ్ల జయంతి ఉత్సవానికి హాజరైన ప్రధాన మంత్రి మోదీ.. అల్లూరి జన్మ స్థలం పాండ్రంగి, చింతపల్లి పోలీసు స్టేషన్ పునరుద్ధరణ, మొగల్లులో ధ్యానమందిరం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ప్రస్తావించారు. దీంతో చింతపల్లి పోలీసు స్టేషన్ అభివృద్ధి చెంది, పర్యాటకుల సందర్శనలు పెరుగుతాయని ప్రాంతీయులు ఆశించారు. అలాగే, 2022లో చింతపల్లిలో పర్యటించిన నాటి కేంద్రమంత్రులు అర్జున్ ముండా, కిషన్‌రెడ్డి గ్రామంలో సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు అల్లూరి సీతారామరాజు దాడిచేసిన పోలీసు స్టేషన్ ఆధునికీకరించి సందర్శక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తర్వాత కనీస చర్యలు తీసుకోలేదు. అల్లూరి దాడి చేసిన స్థానిక పోలీసు స్టేషన్ భవనం చింతపల్లిలో నేటికీ చెక్కు చెదరలేదు. ప్రస్తుతం ఈ భవనాన్ని ఓ భాగాన్ని పోలీసులు ఉపయోగించుకుంటున్నారు. మరో భాగాన్ని ఉపఖజానా కార్యాలయంగా వినియోగిస్తున్నారు. ఉప ఖజానా కార్యాలయంలో బ్రిటీష్ అధికారులు ఉపయోగించిన ఇనుప ఖజానా పెట్టె, ఫ్యాన్ తిరిగే రోప్ పదిలంగా ఉన్నాయి. చరిత్రకు చిహ్నంగా నిలిచిన ఈ స్టేషన్‌ని ఆధునికీకరిస్తే అల్లూరి రంప తిరుగుబాటు చరిత్ర భావితరాలకు తెలుస్తోంది.. ఇప్పటికైనా పాలకులు స్పందించి పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

పాల సేకరణ కేంద్రం ప్రారంభం

డెయిరీ నిర్వహణ ప్రతినిధులతో వెటర్నరీ డాక్టర్ రాజేశ్

కొయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహిళలు పాడి పరిశ్రమ ప్రోత్సహించేందుకు ఆర్ .కొత్తూరులో విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో పాల సేకరణ కేంద్రం ప్రారంభించినట్టు మండల పశు వైద్యాధికారి కె. రాజేశ్ తెలిపారు. మండలంలో విశాఖ డెయిరీ ఏజెంటు రామునాయుడు, గ్రామ పెద్దలు శ్రీను తదితరులు ఆధ్వర్యంలో మహిళ పాల కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో సైతం పాడి పరిశ్రమపై మహిళలు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ క్రమంలో మరిన్ని గ్రామాలలో పాలకేంద్రం సెంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. తొలిగా ఆర్. కొత్తూరులో ప్రారంభించామన్నారు.

బురద రోడ్డులో యాతన

గోమాంగిపాడు రోడ్డులో కూరుకుపోయిన జీపును నెడుతున్న గిరిజనులు

అనంతగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంగడ పంచాయతీ గోమాంగిపాడు గ్రామంలోని కురుస్తున్న వర్షాలకు మట్టిరోడ్డు బురదమయంగా మారడంతో గిరిజనులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. గురువారం ప్రయాణికులతో వెళుతున్న జీపు బురదలోని చిక్కుకుపోవడంతో గిరిజనులు జీపును నెట్టుకుంటూ ముందుకు తోశారు. దీంతో వాహనం ముందుకు వెళ్లడం ప్రయాణించారు.. అధికారులు స్పందించి, గ్రామానికి పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

సీపీఐ సమితి సమావేశం రేపు

కొయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వైఎన్‌పాకలు గ్రామంలో శనివారం సీపీఐ సమితి సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉల్లి సూరిబాబు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ హాజరవుతారన్నారు. పార్టీ కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు విధిగా హాజరు కావాలని కోరారు.

తాగునీటి వనరుల్లో క్లోరినేషన్

డుంబ్రిగుడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గ్రామాల్లో బోర్లకు, బావులకు క్లోరినేషన్ కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. మండలంలో సాగర పంచాయతీలో గురువారం సందర్శించారు. మంచి నీటి ట్యాంక్ నీటి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా మండల వ్యాప్తంగా క్లోరినేషన్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల సమాచారం ఇవ్వండి: ఎస్ఐ



ఎస్ఐ రామకృష్ణ

ముంచంగిపుట్టు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు ప్రవేశిస్తే తప్పనిసరిగా సమాచారం అందించాలని స్థానిక ఎస్ఐ జె.రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఇటీవల జరుగుతున్న దొంగతనాలపై దృష్టిలో పెట్టుకుని, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. రాత్రి 11 నుంచి ఉదయం 5 గంటల వరకు అనవసరంగా రోడ్లపై ఎవరూ తిరుగవద్దని సూచించారు. దుకాణాలు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే చర్యలు: డీపీవో

దుకాణదారులతో మాట్లాడుతున్న డీపీవో చంద్రశేఖర్

అరకులోయ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే ఉపేక్షించేది లేదని డీపీవో కె.పి. చంద్రశేఖర్ వ్యాపారులను హెచ్చరించారు. గురువారం ఆయన అరకులోయలో ఉన్న పెదలబుడు పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. వర్షాలు కురుస్తున్నందున పంచాయతీ పరిధిలోపారిశుధ్య పనులపై శ్రద్ధ చూపాలని పంచాయతీ అధికారులకు సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, కార్యదర్శి, వార్డు మెంబర్లతో కలిసి అరకులోయలోని కొండవీధి, మెయిన్ రోడ్, హోటల్స్, చికెన్ దుకాణాలను పరిశీలించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పరిసరసరాలు శు భ్రంగా ఉంచాలని దుకాణదారులకు ఆదేశించారు. షాపుల వద్ద తడి, పొడి చెత్త బుట్టలు ఏర్పాటులో నిర్లక్ష్యం వహించడంపై ఆ గ్రహం వ్యక్తంచేశారు. ఇకపై చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేస్తే సహించలేదని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పంచాయతీ ఈవో రాజ్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ, వైస్ సర్పంచ్ చందూ విజయనిర్మల, ఎంపీటీసీ సభ్యుడు భీమరాజు, వార్డు సభ్యులు త్రినాధరావు, లక్ష్మణరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలు సంభవిస్తే చర్యలు

» డీఎంహెచ్‌వో విశ్వేశ్వరనాయుడు

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విశ్వేశ్వరనాయుడు

పాడేరురూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మాతాశిశు మరణాలను అరికట్టాలని డీఎంహెచ్‌వో టి.విశ్వేశ్వరనాయుడు అన్నారు. తన కార్యాలయంలో వైద్య శాఖ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టి మాతా శిశు మరణాలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. అలాగే గర్భిణులను ముందస్తుగా ఆస్పత్రులు లేదా గర్భిణుల వసతి గృహాలకు తరలించాలన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ సేవలను సక్రమంగా అందేలా చూడాలని, సమన్వయంలో వైద్య సేవలు అందించాలన్నారు. సంబంధిత లైన్ డిపార్టుమెంట్ అధికారులు ఈవిషయంలో చక్కని సేవలు అందించాలన్నారు. మాతాశిశువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పారామెడికల్ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు చేపడతామని డీఎంహెచ్‌వో హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జాతీయ ఆరోగ్య మిషన్ డీపీఎం ఎం. కిరణ్‌కుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధి కారి కమలకుమారి, ప్రభుత్వ ఆస్పత్రి గైనికాలజిస్ట్ డాక్టర్ పి.సృజన, వివిధ పీహెచ్‌సీల వైద్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

బీఎస్ఎన్ఎల్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ పనులతో ప్రమాదాలు

(పాడేరు- ఆంధ్రజ్యోతి)

పాడేరు ఘాట్‌లో గురువారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్సుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. బీఎస్ఎన్ఎల్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ పనుల్లో భాగంగా రోడ్డు అంచులోని గోతులు సక్రమంగా పూడ్చకపోవడంతో ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇచ్చే క్రమంలో ఆర్టీసీ బస్సు పక్కకు వెళ్లి ఓఎఫ్‌సీ అందులో కూరుకుపోయింది. అదే మరికొంత ఒరిగితే పెద్ద ప్రమాదమే జరిగేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తంచేశారు. ఏజెన్సీలోని బీఎస్ఎన్ఎల్ సేవలను విస్తరించడంలో భాగంగా మైదాన ప్రాంతం నుంచి పాడేరుకు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఘాట్ రోడ్డుకు ఒక వైపు గోతులు తవ్వి దానిలో కేబుల్ వేస్తున్నారు. అయితే, తర్వాత గోతులు సక్రమంగా పూడ్చడం లేదు. గురువారం పాడేరు నుంచి 30 మంది ప్రయాణికులతో విశాఖపట్నం వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న మరో వాహనానికి దారిచ్చేందుకు పక్కకు వెళ్లగానే ఆ గొయ్యిలో కూరుకుపోయి ఒరిగింది. అదే మరింతగా ఒరిగితే పక్కకు బోల్తా కొట్టేదని ప్రయాణికులు అంటున్నారు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగక ముందే అధికారులు స్పందించి ఘాట్‌లోని కేబుల్ గోతుల సమస్యకు పరిష్కారం చూపాలని డ్రైవర్లు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

ఘాట్‌లో వంట్లమామిడికి సమీపంలో ఓఎఫ్‌సీ గోయిలో ఒరిగిన ఆర్టీసీ బస్సు

జిల్లాలో మెటల్ క్వారీలకు 18 దరఖాస్తులు

గంగవరం మండలం పోతన్నదొరపాలెం క్వారీకి 14

పాడేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జూన్ 30 నుంచి మైన్స్‌కు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించడంతో జిల్లాలోని రోడ్ మెటల్ క్వారీల కోసం గురువారం నాటికి 18 దరఖాస్తులు అందాయి. దీంతో దరఖాస్తుల రుసుం, సెక్యూరిటీ డిపాజిట్‌గా రూ.63 లక్షలు మైన్స్ శాఖకు ఆదాయం లభించింది. జిల్లాలో గంగవరం మండలం పోతన్నపాలెంలో మెటల్ క్వారీ కోసం అత్యధికంగా 14 దరఖాస్తులు అందినట్టు మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆనంద్ తెలిపారు. అలాగే అరకులోయ మండలం బట్టివలస, మాదల, హుకుంపేట మండలం కులపాడు, ముంచంగిపుట్టు మండలం అరబీరు ప్రాంతాలకు ఒక్కొక్కటి చొప్పున మొత్తం 18 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వచ్చిన దరఖాస్తులు 76 హెక్టార్లలో పరిధిలోని మెటల్ క్వారీల కోసమని అధికారులు తెలిపారు. జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అధిక సంఖ్యలో రోడ్ల నిర్మాణాలతో రోడ్ మెటల్‌కు అత్యధిక డిమాండ్ ఉంది. ఆన్‌లైన్ దరఖాస్తులకు మరింత సమయం ఉంది.

'హైడ్రో పవర్ ప్రాజెక్టుకు అనుమతులు తగవు'

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అనంతగిరి మండలం పెదకోట గ్రామంలో పెసా గ్రామ సభ తీర్మానం లేకుండగా అదాని హైడ్రో పవర్ ప్రాజెక్టు ని ర్మాణానికి అనుమతి ఎలా ఇస్తారని గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ ప్రశ్నించారు. గురువారం హైడ్రోపవర్ ప్రాజెక్టు అనుమతుల జీవోప్రతులను గిరిజన సంఘం నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రాజెక్టులు నిర్మాణాలకు పెసా గ్రామ సభ తీర్మానం అవసరమన్నారు. రానున్న రోజుల్లో చింతపల్లి మండలంలోని ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టుకి సైతం అనుమతులు ఇచ్చే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గడుతూరి సత్యనారాయణ, వంతల చిన్నమ్మి, రాజు, పాంగి దివ్య, కుమారి, అప్పలరాజు పాల్గొన్నారు.

ఎర్నాపల్లి వాగుపై వంతెన కోసం అధికారులకు లేఖ

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యర్రబొమ్మలు పంచాయతీ ఎర్నాపల్లి వాగు వద్ద వంతెన నిర్మాణానికి గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారులకు లేఖ రాస్తున్నట్టు స్థానిక తహసీల్దార్ టి. రామకృష్ణ తెలిపారు. గురువారం వర్షాలతో ఎర్రాపల్లి వాగు వద్ద ఆదివాసీలు రాకపోకలకు పడుతున్న అవస్థలపై 'ఆంధ్రజ్యోతి' 'పట్టుతప్పితే ప్రమాదమే' శీర్షికన కథనం ప్రచురించింది. స్పందించిన తహసీల్దార్ వీఆర్వో, వీఆర్ఏను ఎర్నాపల్లి వాగు వద్దకు పంపించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వాగు ఉధృతంగా ప్రవహించే సమయంలో రాకపోకలు సాగించరాదని స్థానికులకు తెలియజేశామన్నారు. ఈకార్యక్రమంలో వీఆర్వో టి. సింహాచలం పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ

ముంచంగిపుట్టు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పారిశుధ్య కార్మికులు వర్షంలోని సైతం తడుస్తూ చెత్తాచెదారం తొలగింపులోని కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ స్థితిలో అలాంటి వారిపై మానత్వం దృక్పథంతో జర్రెల సర్పంచ్ బోరగం భాగ్యవతి తన సొంత నిధుల ఖర్చు చేసి, రెయిన్ కోట్లను సమాకూర్చారు. వీటిని గురువారం అందించారు. ఈ సర్పంచ్ చొరవపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా జాతీయ క్రైస్తవ దినోత్సవం

చింతపల్లిలో ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు, పాస్టర్లు

చింతపల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జాతీయ క్రైస్తవ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. షారోన్ బృందం, చింతపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్, యూసీడబ్ల్యూఏ ఆధ్వర్యంలో క్రైస్తవులు, పాస్టర్లు హనుమాన్ జంక్షన్ నుంచి పాత బస్‌స్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పాత బస్‌స్టాండ్ వద్ద మానవహారం చేశారు. ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూసీడబ్ల్యూఏ అధ్యక్షులు పాస్టర్ వి. సోమరాజు మాట్లాడుతూ దేశానికి క్రైస్తవ సువార్తను క్రీస్తుశకం 50లో తోమ అనే క్రీస్తు శిష్యుడు తీసుకువచ్చారన్నారు. కేరళలో మొదట క్రైస్తవ మత ప్రచారం చేశారన్నారు. నాటి నుంచి దేశంలో క్రైస్తవ్యం ప్రాచుర్యంపొందిందన్నారు. క్రీస్తు శిష్యుడు తోమ మృతి చెందిన రోజునజాతీయ క్రైస్తవ దినోత్సవంగా జరుపుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ పాస్టర్లు బెనర్జీ, జ్యోతిరాజు, కాలేబు, రాజేశ్, జేమ్స్, రాజు, సైమాన్, కూటమి నాయకుడు రీమల ఆనందరావు హాజరయ్యారు.

అరకులోయలో...

అరకులోయ: అరకులోయలో ఘనంగా క్రైస్తవ దినోత్సవం జరిగింది. అరకులోయలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిఫ్ ఆధ్వర్యంలో ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి బి.ఇ. సంజీవ్‌కుమార్ అధ్యక్షతనఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్‌లో జీసస్ ప్రెయర్ హౌస్‌లో ఈ వేడుక జరిగింది. ఈ సందర్భంగా పెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ ప్రసాద్‌పాల్, బిషప్ దానియల్‌మోడీ, రెవ.బిజాన్, అరకులోయ క్రైస్తవ ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు ఓలేసి బాబూరావు, ఎంపీటీసీ సభ్యుడు దురియా ఆనందరావు పాల్గొని క్రైస్తవ సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక స్తుతి, ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ ఎక్యుక్యూటీవ్ కమిటీ సభ్యులు పాస్టర్ ఏలియారాజు, ఎలీసా, శ్యామలరావు, కన్వీనర్ బాబురావు, ట్రజరర్ శామ్యూల్ పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి ఉన్న వసతీ పోయే!

» ఈదురుగాలులకు ఎగిరిపోయిన కిత్తాబులో పాఠశాల రేకుల షెడ్

శిథిలమైన పాఠశాల షెడ్డు

కొయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలగలపాలెం పంచాయతీ కిత్తాబు గ్రామంలో సీపీఎస్ పాఠశాలకు ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు పూర్తిగా శిథిలమైంది. దీంతో పాఠశాల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. గ్రామంలో 15 మంది విద్యార్థులు విద్య నభ్యసించేందుకు వీలుగా గ్రామస్థులు నిర్మించిన రేకుల షెడ్డు గతమూడు రోజులుగా ఈదురు గాలులతో పాటు కురుస్తున్న వర్షానికి బుధవారం సా యంత్రం షెడ్డు రేకులు ఎగిరి కుప్పకూలింది. ఈ పాఠశాలకు భవనానికి నాలుగేళ్ల కిందట అప్పటి జిల్లా కలెక్టరు రూ. 29 లక్షలు మంజూరు చేశారు. అయితే, అప్పట్లో పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు, కాంట్రాక్టరు కలసి పిల్లర్ల స్థాయి వరకు నిర్మించి అనంతరం నిలిపివేశారు. దీంతో గ్రామస్థులు పాఠశాల నిర్వహణకు వీలుగా రేకుల షెడ్డు ఏర్పాటు చేసినట్టు ఉప సర్పంచ్, విద్యార్థుల తల్లితండ్రులు వెంకటేశ్వర్లు, ప్రభాకర్, లక్ష్మణరావు తదితరులు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాల భవన నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులకు అవగాహన

పెదబయలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ కొల్లి రమణ సూచించారు. గురువారం సీతగుంట పంచాయితీ లకేపుట్టు వద్ద గల ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థినులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ విద్యార్థినులు వారికి కల్పిస్తున్నప్రత్యేక చట్టాల గురించి పాఠశాల దశ నుంచే తెలుసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలను చేసుకోరాదని కోరారు. లైంగిక నేరాలు, పోక్సో చట్టాలపై వివరించారు. జూనియర్స్ పై రేగింగ్ చేయరాదని చెప్పారు. అత్యవసరాల్లో (112,100,1930,1972) టోల్ ఫ్రీ నంబర్లను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల పరిసరాలు, భోజన సదుపాయాల గురించి విద్యార్థినులను అగిడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమీత్ ఆనంద్, పోలీసు సిబ్బంది వెంకటరావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని కొత్తూరు కేజీబీవీ పాఠశాలలోని గురువారం విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. సమస్యలు వచ్చినప్పుడు విద్యార్థినులు ఆత్మస్థైర్యం కలిగి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ట్రైనీ ఎస్ఐలు రాజేశ్వరి, నాగమణి పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోకు సన్మానం

డిప్యూటీ ఎంపీడీవోని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి):బదిలీపై వెళుతున్న డిప్యూటీ ఎంపీ డీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. గురువారం బదిలీపై అచ్యుతాపురం వెళుతున్న డిప్యూటీ ఎంపీడీవోని ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రెండేళ్లపాటు ఈవోఆర్‌డీగా, ఆరు నెలల పాటు ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఆయన ఉత్తమ సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, డిప్యూటీ ఎంపీడీవో సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

ఏఐసీ ఎస్టీ సెల్ చైర్మన్ దృష్టికి గిరిజనుల సమస్యలు

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ ప్రాంతాల గిరిజనుల సమస్యలను ఆలిండియా కాంగ్రెస్ (ఏఐసీ) పార్టీ ఎస్టీసెల్ చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ విక్రాంత్ బురియ దృష్టికి తీసుకువెళ్లినట్టు కాంగ్రెస్ పార్టీ రా ష్ట్ర ఎస్టీసెల్ చైర్మన్ రీమల నవభారత్ అన్నారు. గురువారం విశాఖపట్నం వచ్చిన ఏఐసీ ఎస్టీసెల్ చైర్మన్‌ని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్నతో కలిసి రాష్ట్ర ఎస్టీసెల్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలు శతశాతం ఆదివాసీలకు కేటాయించే జీవో 3 పునరుద్ధరణకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, గిరిజన చట్టాలు పక్కాగా అమలు చేసేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఐదు కోతులు మృతి

మృత్యువాత పడిన వానరాలు

సీలేరు, జూలై 3 , (ఆంధ్రజ్యోతి) : జీకేవీధి మండలం సీలేరులో గురువారం విద్యుదాఘాతంతో ఐదు కోతులు మృతి చెందాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు స్థానిక టీచర్స్ కాలనీ దిగువనున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైర్లపై చెట్టు కొమ్మ లు పడ్డాయి. దీంతో చెట్టుపై ఉన్న ఐదు కోతులకు విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాయి.

మృత్యువులోనూ వీడని మాతృప్రేమ

వీటిలో తల్లి కోతులు మృత్యువులో సైతం పిల్లల్ని విడిచిపెట్టకుండా మాతృ ప్రేమను చాటుకున్నాయి. ఈ దృశ్యం స్థానికులను కన్నీరు తెప్పించింది. మృతి చెందిన కోతులను గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది భూమిలో0 పాతిపెట్టారు.

బైక్ మెకానిక్‌లకు స్థలం మంజూరు చేస్తా

▸▸ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి వినతిపత్రం ఇస్తున్న బైక్ మెకానిక్‌లు

నర్సీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బైక్ మెకానిక్‌లు సమావేశాలు పెట్టుకోవడానికి వీలుగా స్థలం మంజూరు చేస్తానని స్పీకర్ అయ్యన్న పాత్రుడు హామీ ఇచ్చారు. గురువారం జాతీయ బైక్ మెకానిక్స్ డే సందర్భంగా శ్రీవరనిధి వినాయక బైక్ మెకానిక్ వర్కర్స్ సంక్షేమ సంఘం సభ్యులు క్యాంప్ కార్యాలయంలో స్పీకర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. నర్సీపట్నంలోని 150 మంది సభ్యులు సమావేశాలు పెట్టుకోవడానికి, వివాహది శుభకార్యాలు నిర్వహించుకోవడానికి స్థలం మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన అయ్యన్నపాత్రుడు కోటవురట్ల రోడ్డులోని జోగినాథునిపాలెం సమీపంలో సమావేశాలు పెట్టుకోవడానికి వీలుగా స్థలం కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ బైక్ మెకానిక్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సూరిబాబు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు పుష్కలంగా వరి విత్తనాలు

నర్సీపట్నం అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సాగుకు సంబంధించి రైతులకు విత్తన కొరత లేకుండా ఏర్పాట్లు చేసినట్టు వ్యవసాయ శాఖ ఏడీ శ్రీదేవి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సబ్ డివిజన్‌లో ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణం 11,799 హెక్టార్లలో వరి పంట సాగు చేస్తారన్నారు. ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా ఉండడంతో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులకు అవసరమైన వరి విత్తనాలను రాయితీపై సరఫరా చేస్తున్నామని, బయోమెట్రిక్ విధానంలోనే పంపిణీ చేస్తామన్నారు. శ్రీకాకుళం సన్నాలు రూ.900లు, సాంబమసూరి రూ.825, స్వర్ణ రూ.960, ఇంద్ర రూ.960, అమర, సోనా మసూరిలు రూ.960, మారేరు సాంబ రూ.800లు, నెల్లూరి మసూరి, ఎంటీయూ 1262 మారేరు మసూరి రూ.960లు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ ప్రారంభం

మాకవరపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మాకవరపాలెంలో కుమార్ మెడికల్ సెంటరు వద్ద ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ నిర్వహిస్తున్నట్టు నర్సీపట్నం డిపో మేనేజర్ ధీరజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల కేంద్రంలోని పార్శిల్ సేవలను పొందవచ్చునన్నారు. దూర ప్రాంతాల బస్ ప్రయాణం చేసే వారు టిక్కట్లను బుక్ చేసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

నర్సీపట్నం, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడానికి శుక్రవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఏవీఎస్‌ఎం అప్పారావు తెలిపారు. పెదబొడ్డేపల్లి శ్రీరాంనగర్ కాలనీ సరిసర ప్రాంతాలు, ఓఎల్‌పురం, బలిఘట్టం, బైయపురెడ్డిపాలెంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

అల్లూరి జయంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

▸▸ హాజరుకానున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు... ▸▸ కృష్ణాదేవిపేటలో విద్యార్థులతో భారీ ర్యాలీ

పార్కులో భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

పార్కులో పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో వీవీ రమణ

కృష్ణాదేవిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు 128వ జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కృష్ణాదేవిపేట అధికార పార్టీ నాయకులు ముస్తాబు చేశారు. వారం రోజులుగా అల్లూరి, గంటందొరల సమాధులున్న ప్రాంతంలో ఉపాధి కూలీలతో నూతన మొక్కలు ఏర్పాటు, తుప్పల తొలగింపు, తదితర అభివృద్ధి పనులు చేయించారు. ఇప్పటికే పార్కు అంతా పరిశుభ్రంగా చేయించారు. డివిజన్, మండల స్థాయి అధికారులు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బిటికెల తారకేశ్వరగోపాల్, టీడీపీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, నాయకులు గురువారం దగ్గరుండి పనులు చేయించారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా శుక్రవారం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. వందలాది మందికి భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నట్టు నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణ తెలిపారు. నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, కృష్ణాదేవిపేట ఎస్ఐ వై.తారకేశ్వరరావు పార్కు, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక బలగాలతో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రతీ ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మేరీరోజ్, ఐసీడీఎస్ పీవో శ్రీగౌరీ, అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు ఏర్పాట్లలో భాగస్వాములయ్యారు.

పరాయి పంచన వ్యవసాయ కార్యాలయం

మాకవరపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలో వ్యవసాయ కార్యాలయం పరాయి పంచన కొనసాగుతోంది. ఈ శాఖకు ఉన్న సొంతభవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో కార్యాలయాన్ని ఐదేళ్ల క్రితం వెలుగు భవనంలోకి మార్చారు. అయితే అక్కడ నుంచి విధులు అక్కడ నుంచే నిర్వహిస్తున్నారు. ఈ భవనం కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ భవనం కూడా కారిపోతున్నది. దీంతో వ్యవసాయ సామగ్రి తడిచి ముద్దవుతుందని వ్యవసాయ శాఖాధికారులు అంటున్నారు. శ్లాబ్ నుంచి నీరు కారే చోట బకెట్లు పెట్టి నీటిని బయటకు పారబోస్తున్నారు. వర్షాలు మరింత ఎక్కువయితే గదుల్లో ఉన్న కంప్యూటర్లు తడిచిపోతాయని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కొత్తభవనం మంజూరు చేయాలని వ్యవసాయ సిబ్బంది కోరుతున్నారు.

కారుతున్న వ్యవసాయ కార్యాలయం

గుమ్మిడిగొండలో పనిచేయని విద్యుత్ మోటార్లు

వారం రోజుల నుంచి నిలిచిన విద్యుత్ సరఫరా

గుమ్మిడిగొండలో పనిచేయని వ్యవసాయ మోటారు

నాతవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుమ్మిడిగొండ గ్రామలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వారం రోజుల నుంచి వ్యవసాయ మోటార్లు పనిచేయడం లేదు. దీంతో పశువుల తాగునీటికి, సాగుకు నీరు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఈ గ్రామంలో రైతులు మోటార్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఖరీఫ్‌లో వరి పంట దమ్ములకు సిద్ధమవుతున్న సమయంలో మోటార్లకు విద్యుత్ సరఫరా లేకపోయినా ఏపీఈపీడీసీఎల్ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. స్థానిక సబ్‌స్టేషన్ ఏఈ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కరించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కల్లాల్లో పశువులకు తాగునీరు పెట్టేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. ఏపీఈపీడీసీఎల్ అధికారులు స్పందించి గుమ్మిడిగొండలో మోటార్లకు విద్యుత్ సరఫరా చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ర్యాలీ

బలిఘట్టం జెడ్పీహెచ్ స్కూల్లో విద్యార్థులు ర్యాలీ చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీ పరిధిలోని బలిఘట్టం జెడ్పీహెచ్ స్కూల్‌లో ప్లాసిక్ కవర్లకు వ్యతిరేకంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గురువారం అంతర్జాతీయ ప్లాస్టిక్ కవర్లు రహిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పాలిథిన్ కవర్లు వద్దు.. వస్త్ర సంచులు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐ శ్రీనివాసరావు, శ్రీదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు

▸▸ ఏఎంసీ చైర్మన్ వెంకటరమణ

నర్సీపట్నం అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి) : స్పీకర్ ఆదేశాలతో మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు తెచ్చుకుని క్రయ విక్రయాలు జరుపుకునేందుకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. మూతపడిన భూసార పరీక్షా కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టామన్నారు. మార్కెట్ యార్డులోని సౌకర్యాల కల్పనకు వ్యవసాయ శాఖ అధికారులు రూ.3.5లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రైతుబజారు సముదాయంలో దుకాణాలను కూరగాయలు అమ్ముకునేందుకు రైతులకు కేటాయిస్తున్నామన్నారు.

బీజామృతంతో పంటలపై చీడపీడల నివారణ

గొలుగొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తఎల్లవరం గ్రామంలో గురువారం డ్వాక్రా సభ్యులకు బీజామృతం తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నీమాస్త్రం కషాయాన్ని పంటలపై పిచికారీ చేస్తే రసం పీల్చే చీడపీడలు నివారణ చేపట్టవచ్చునని ట్రైనర్ కె. వరలక్ష్మి వివరించారు. అలాగే ముందస్తుగా పంటలపై చీడపీడల ప్రభావాలను గుర్తించి, వాటిని తగ్గించేందుకు ఈ కాషాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బీజామృతంతో విత్తన శుద్ధి చేపడితే తెగుళ్లు సోకకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో స్థానిక డ్వాక్రా మహిళా రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

మాకవరపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నదని ఎంఈవో మూర్తి అన్నారు. ఇటీవల వెంకయ్యపాలెం పాఠశాలలో ఒకే విద్యార్థి శీర్షిక 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన ఎంఈవో గురువారం వెంకయ్యపాలెం గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంఈవో మూర్తి మాట్లాడుతూ ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యార్థులకు చదువు నేర్పిస్తారన్నారు. ఈ సందర్భంగా ఐదుగురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ఆందోళన రేపు

నాతవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సమస్యలపై పెదబొడ్డేపల్లి సబ్ స్టేషన్ వద్ద ఈనెల 5వ తేదీన ఆందోళన చేపడుతున్నట్టు సీపీఐ మండల కార్యదర్శి అంకంరెడ్డి చిన్నయ్యనాయుడు తెలిపారు. ఈ ఆందోళనలో సీపీఐ కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్మార్టు మీటర్లు తొలగిస్తామని చెప్పినప్పటికీ నేటికీ తొలగించలేదన్నారు. అలాగే కొందరు విద్యుత్ బిల్లులు అధిక సంఖ్యలో వస్తున్నాయన్నారు. ఈ సమస్యలపై ఈనెల 5వ తేదీన పెదబొడ్డేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తామన్నారు.

చారిత్రక ప్రాముఖ్యత కలిగిన స్థలాలను పరిరక్షించాలి

నర్సీపట్నం అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి) : నర్సీపట్నం మునిసిపాలిటీలో సర్వే నంబరు 9లోని 46 సెంట్లు ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని, బ్రిటిష్ ప్రభుత్వ అధికారుల సమాధులున్న స్థలాన్ని పరిరక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు 6ను విడుదల చేసి ఈ స్థలాన్ని పురావస్తు శాఖ వారికి కేటాయించడం జరిగిందన్నారు. అప్పట్లో రెవెన్యూ అధికారులు ఈ స్థలాన్ని ఖాళీ చేయించి పురావస్తుశాఖ వారికి అప్పగించడంలో విఫలమయ్యారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఈ స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా మరిడిమాంబ మహోత్సవం

అమ్మవారికి ఘటాలతో వెళ్తున్న భక్తులు

రావికమతం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):మండలంలోని చినపాచిల గ్రామ దేవత మరిడిమాంబ పండగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. తొమ్మిదేళ్ల తరువాత సానుబిల్లి వారు (చిన్నప్పడుగారు)కుటుంబీకుల ఆధ్వర్యంలో గ్రామస్థులంతా అమ్మవారి పండగను నిర్వహించారు. గత తొమ్మిది రోజుల కిందట ఈ ఉత్సవాలను ప్రారంభించారు. రోజూ గ్రామంలో ఘటాలతో ఊరేగింపు చేశారు. ఎనిమిదో రోజున ఉంజీడి బండి లాగారు. తొమ్మిదవ రోజు గురువారం అనుపు మహోత్సవం పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున ఘటాలతో ఊరేగి అమ్మవారికి సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. విద్యుత్ దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

'మధ్యాహ్న భోజనాల బిల్లుల బకాయిలు చెల్లిచండి'

ఎంఈవోకు వినతిపత్రమిస్తున్న నిర్వాహకులు

చోడవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లోని మధ్యా^హ్నా భోజన పథకం బిల్లు బకాయిలతోపాటు, ఇతర సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం భోజన పథకం నిర్వాహకులు స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన పథకం బిల్లులు నాలుగు నెలలుగా చెల్లించక నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అప్పుల పాలవుతున్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలని ఆమె డిమాండ్ చే శారు. ఎంఈవోకు వినతిపత్రం సమర్పించారు. నిర్వాహకులు అమ్మా జీ, ఉమ, నాగమణి, వరలక్ష్మి, దేవుడమ్మ, బుచ్చిరాజమ్మ, సత్యవతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట డీటీగా శ్రీరామ్మూర్తి

బుచ్చెయ్యపేట జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలం రివెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా శ్రీరామ్మూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన అనకాపల్లి ఆర్‌డీవో కార్యాలయం నుంచి బదిలీల్లో భాగంగా ఇక్కడకి వచ్చారు. ఇంత వరకు ఇక్కడ పని చేసిన మురళీధర్ మునగపాకకు బదిలీపై వెళ్లారు. శ్రీరామ్మూర్తి తహశీల్దార్ లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి, అనంతరం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో వీఆర్వోలు శ్రీరామ్మూర్తిని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.

మొక్కలు నాటిన బ్యాంకు అధికారులు

చీడికాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కెనరా బ్యాంకు స్థాపించి 120 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జేబీ పురంలో 150 మొక్కలను స్థానిక బ్యాంక్ మేనేజర్, ఇతర సిబ్బంది గురువారం నాటారు. స్థానిక పెద్దలతో కలిసి పాఠశాల ఆవరణ, సచివాలయం, రోడ్డుపక్కన మొక్కలునాటారు. ఈ మొక్కలను అందరూ సంరక్షించాలని బ్యాంకు మేనేజర్ కోరారు. మాజీ సర్పంచ్ గొల్లవిల్లి రాజబాబు, స్థానిక పెద్దలు ధర్మిశెట్టి కొండ బాబు, మిస్కా అప్పారావు యాదవ్, అచ్చిబాబు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వీడిన వర్షం

మాడుగుల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గురువారం వర్షం కాస్త తెరిపిచ్చింది. వేకువజాము నుంచి ఉదయం పది గంటల వరకు చిరుజల్లులు వర్షం పడింది. ఆ తర్వాత సాయంత్రం వరకు జల్లులు పడలేదు. కాస్త పొడి వాతావరణం నెలకొంది.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : బండారు

దేవరాపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని కొత్తపెంట, ములకలాపల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నదీ లేనిది అడిగి తెలుసుకున్నారు. సమస్యలు అక్కడకక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. సమస్యలతో ఎవరూ బాధపడకూదన్నారు. అలాగే, ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని టీడీపీ కార్యకర్తలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యరులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని కోరారు. నియోజక వర్గ పరిధిలోని 111 పంచాయతీలు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటానన్నారు. ఈయన వెంట జలాశయ చైర్మన్ పాత్రునాయుడు, చిరికి గోవిందరావు, నా యకులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

రోలుగుంట: ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందని టీడీపీ నాయకులు కర్రి వెంకటరమణ, అల్లు రామ్‌కుమార్, కేవై నాయుడు తదితరులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. పథకాలను అమలు చేశారు.

కొత్తపెంటలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ

గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు

మాడుగుల రూరల్ : మండలంలోని ఒమ్మలి, జంపెన గ్రామాల్లో గురువారం టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి పుప్పాల రమేశ్, నందారపు సన్యాసిరావుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులందరికీతల్లికి వందనం పథకం ద్వారా పిల్లల చదువులకు చేయూత లభిస్తోందని రమేశ్ అన్నారు. కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

క్వారీల్లో అక్రమాలపై చర్యలు తీసుకోండి: జనసేన

జనసేన నియోజవర్గ ఇన్‌చార్జి రాజు

రోలుగుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 16 చోట్ల క్వారీల్లో జరుగుతున్న అక్రమాలపై గనుల శాఖ విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ తనిఖీలు చేసి ఇచ్చిన నివేదికపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్‌ఎన్ రాజు కలెక్టర్ విజయ్‌కృష్ణన్‌ను కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మండలంలోని రెండు మూడు క్వారీలకు తప్ప మిగతా అన్నింటికీ అనుమతులు లేవన్నారు. అయినా యథేచ్ఛగా తవ్వకాలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆయానికి గండికొడుతున్నారన్నారు. తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఈ క్వారీల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులపై ఆందోళన

దేవరాపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రైవాడ జలాశయ క్యాచ్ మెంటు ఏరియాలో అదాని హైడ్రో పవర్ ప్లాంటుకు అనుమతులు రద్దు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జీవో ప్రతులను బెట్టారు. రాస్తారోకో చేసి నినాదాలు చేశారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న మాట్లాడుతూ, జీవనాడి వంటి రైవాడ రిజర్వాయర్ అని అన్నారు. విశాఖ నగర పాలక సంస్థకు తాగునీరు, మూడు మండలాల ఆయకట్టు భూములకు సాగునీరందించే ఈ జల వనరు హైడ్రోప్రాజెక్టు ఏర్పాటు చేస్తే కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులను ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నో ప్లాస్టిక్ డే

చోడవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో గురువారం అంతర్జాతీయ నో ప్లాస్టిక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఐ.వి. సత్యవతి మాట్లాడుతూ, ప్లాస్టిక్ పర్యావరణానికి కలిగిస్తున్న ముప్పుపై ప్రతి ఒక్కరూ అప్రమత్తం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్ఎస్ పీవోలు రత్నభారతి, బిచ్చమ్మ, మాల్యాద్రి, సమన్వయకర్త నారాయణమూర్తి, లెక్చరర్లు జ్యోతి, లక్ష్మీ మంగమ్మ, కృష్ణారావు, రాధాకృష్ణ, వాసురాజు, సంధ్యశ్రీ, సూర్యవతి, మల్లిబాబు, వెంకటేశ్, రామలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించారు.

దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

కె.కోటపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఇ. నాయుడుబాబు కోరారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో గురువారం గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయుడుబాబు మాట్లాడుతూ కనీస వేతనంరూ. 26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయరాదని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయరాదని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాలు కన్వీనర్ యర్రా దేవుడు, ఐకేపీ యానిమేటర్లు, పంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, చిన్నమ్మలు, గంగునాయుడు, సత్యవతి, భవానీ, ముత్యాలనాయుడు, దేవుడమ్మ, రామలక్ష్మి పాల్గొన్నారు.

రావికమతంలో పారిశుధ్య పనులు

రావికమతం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు మండల కేంద్రంలో పేరుకు పోకున్న చెత్త కుప్పల తొలగింపుకు అధికారులు గురువారం చర్యలు చేపట్టారు. ఈ మేకరు తహసీల్దార్ కార్యాలయం, మీసేవ కేంద్రం మధ్యలోని చెత్త కుప్పలను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా ఈఓపీఆర్‌డీ సీతారామ స్వామి వర్షాకాలం కావడతో అన్ని గ్రామ పంచాయతీలో ఐవీఆర్‌ఎస్ ద్వారా ప్రభుత్వం సర్వే చేస్తుందని ఆయన తెలిపారు. గురువారం రావికమతం, గుడ్డిప, తట్టబంద పంచాయతీలలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించామన్నారు. రావికమతంలో చెత్తను రహదారికి దూరంగా తరలిస్తున్నట్టు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఎం.కోడూరులో ..

మాడుగుల రూరల్ : మండలంలోని ఎం.కోడూరులో గురువారం పారిశుధ్యం పనులు చేపట్టారు. కాలువల్లో చేరిన వ్యర్థాలు తొలగించి ట్రాక్టరుపై తరలించారు. వీధుల్లో వర్షంనీరు నిలిచిపోకుండా తగిన చర్యలు చేపట్టారు. తాగునీటికి క్లోరినేషన్ చేయించారు. ఎంపీడీవో అప్పారావు పరిశీలించి తగు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

చెత్త కుప్పలను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న దృశ్యం

అంభేరుపురంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు

కొండ వద్ద గ్రావెల్ తవ్విన దృశ్యం

చోడవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంభేరుపురం పరిధిలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. కొద్దిరోజులుగా గ్రామానికి ఆనుకుని ఉన్న కొండపై గ్రావెల్‌ను కొందరు అక్రమంగా తరలించుకుని పోతున్నారు. వీటిపై రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేసినాతవ్వకాలు ఆగడం లేదని స్థానికులు చెబుతున్నారు.రాత్రి వేళల్లో దర్జాగా గ్రావెల్ తవ్వి త రలించుకుపోతున్నట్టు తెలిపారు. అధికారులు స్పందించి గ్రావెల్ తవ్వకాలు నిరోధించాలని స్థానికులు కోరుతున్నారు.

దేవరాపల్లి సంతలో సౌకర్యాలు కల్పించాలి

దేవరాపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక కూరగాయల మార్కెట్ లో రైతులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని ప్రజాస్వామ్య పరి రక్షణ ఐఖ్య వేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి. రమణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రైతులు పడుతున్న ఇబ్బందులు నేరుగా వెళ్లి అడిగి తెలుసుకున్నారు. వర్షమైనా, ఎండయినా, ఆరు బయట అమ్మకాలు చేయాల్సి వస్తోందని రైతులు తెలిపారు. ఈ సమస్యలను కలెక్టర్‌కు, వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని రమణ తెలిపారు.

'తల్లికి వందనం'పై చిత్రలేఖనం పోటీలు



పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

బుచ్చెయ్యపేట జూలై3 (ఆంధ్ర జ్యోతి): మండలంలో గురువారం తురకలపూడి హైస్కూల్‌లో తల్లికి వందనం పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు, ఈ సందర్భంగా హెచ్‌ఎం చంద్ర కళ రాజు మాట్లాడుతు ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనంపై విద్యార్థులు పలు చిత్రాలు వేశారన్నారు. విజేతలకు త్వరలో బహుమతులు అందచేస్తామని తెలిపారు. రాంప్రసాద్ పాల్గొన్నారు.

వెలవెలబోయిన కోనాం సంత

చీడికాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలో కోనాం సంతలో కొనుగోలుదారులు రాకపోవడంతో గురువారం వెలవెలపోయింది. వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో ఏజెన్సీ, మైదాన ప్రాంతాల నుంచి రైతులు, కొనుగోలుదారులు రాలేదు. దీనికితోడు సౌకర్యాలు లేకపోవడంతో చిరువ్యాపారులు టార్పాలిన్‌ల కింద తలదాచుకున్నారు. వ్యాపారాలు లేక నిరాశతో వెనుదిరిగారు.



విప్లవ జ్యోతి

స్వాతంత్ర్యోద్యమంలో చరిత్ర సృష్టించిన అల్లూరి

- పద్మనాభం మండలం పాండ్రంగిలో అమ్మమ్మ ఇంట జననం
- ఆదివాసీలపై బ్రిటిష్ పాలకుల అకృత్యాలను నిలదీసిన మన్యం వీరుడు
- సాయుధ పోరాటంతో ఆంగ్లేయులను వణికించిన ధీరుడు
- రంప తిరుగుబాటుతో స్వాతంత్ర్యోద్యమానికి శ్రీకారం
- **నేడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి**

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

స్వాతంత్ర్యోద్యమంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం చరిత్ర సృష్టించింది. కేవలం రెండేళ్ల ఉద్యమంలో బ్రిటిష్ పాలకులను గడగడలాడించి, వారి వెన్నులో వణుకు పుట్టించాడు. ఆంగ్లేయుల అకృత్యాలు, దురాగతాలను ఎదిరించి, ఆదివాసీలనే అనుచరులుగా మార్చుకుని, రంప తిరుగుబాటుతో ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

అల్లూరి సీతారామరాజు అసలు పేరు శ్రీరామరాజు. కాలక్రమంలో సీతారామరాజుగా స్థిరపడింది. ఉమ్మడి విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగిలోని అమ్మమ్మ ఇంట జన్మించాడు. అతని తండ్రి వెంకటరామరాజుది పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు. ఫొటో స్టూడియో నడిపేవారు. 1890లో అనకాపల్లి వచ్చి కొంతకాలం ఉన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ నుంచి బతుకుదెరువు కోసం పద్మనాభం మండలం పాండ్రంగికి వలస వచ్చిన వెంకటరామరాజు (శ్రీరామరాజు తాత) కుమార్తె సూర్యనారాయణమ్మతో 1895లో వివాహం జరిగింది. ఆమె మొదటి కాన్పు కోసం 1896లో పాండ్రంగి వచ్చింది.

పాండ్రంగిలో అల్లూరి సీతారామరాజు జన్మించిన గృహం

చిన్న వయసులో సీతారామరాజు

1897 జూలై 4వ తేదీ సాయంత్రం 4.10 గంటలకు పాండ్రంగిలో శ్రీరామరాజు జన్మించారు. అతనికి ఏడాది వయసు వచ్చాక తల్లిదండ్రులు స్వగ్రామం మోగల్లు వెళ్లిపోయారు. వీరికి 1901లో కుమార్తె సీతమ్మ, 1906లో రెండో కుమారుడు సూర్యనారాయణ రాజు జన్మించారు.

మరణం తరువాత బ్రిటిష్ పాలకులు తీసిన అల్లూరి చిత్రం

కలరాతో తండ్రి మృతి..

సీతారామరాజు తండ్రి రామరాజు రాజమండ్రిలో ఫొటో గ్రాఫర్‌గా స్థిరపడ్డారు. 1908లో జరిగిన గోదావరి పుష్కరాల్లో ప్రబలిన కలరా సోకి మృతిచెందారు. ఆ సమయంలో సీతారామరాజు ఆరో తరగతి చదువుతున్నారు. తండ్రి మరణంతో కుటుంబానికి స్థిర ఆదాయంలేక, వివిధ ప్రదేశాలకు వెళ్లాల్సి వచ్చింది. ఇది అతని చదువుపై తీవ్ర ప్రభావం చూపింది.

కృష్ణాదేవిపేటలో మకాం

కొంతకాలం తరువాత శ్రీరామరాజుకు కృష్ణాదేవిపేటలో చిటికెల భాస్కరనాయుడు ఆశ్రయం కల్పించారు. స్నేహితుడు పేరిచర్ల సూర్యనారాయణతో కలిసి 1917లో కాషాయ వస్త్రాలు ధరించి నీలకంఠేశ్వరుని ఆలయంలో మకాం పెట్టారు. ఆదివాసీలపై బ్రిటిష్ పాలకుల దురాగతాలు, అకృత్యాలపై రగిలిపోయి పోరాట పంథాను ఎంచుకున్నాడు. అదే సమయంలో నర్సీపట్నం నుంచి లంబసింగి ఘాట్ రోడ్డు నిర్మాణంలో పనిచేస్తున్న గిరిజనులకు పనికి తగ్గ కూలీ దక్కడం లేదని తెలుసుకున్నాడు. అత్యంత క్రూరుడైన చింతపల్లి తహసీల్దార్ బాస్టియన్ కాంట్రాక్టరుతో కుమ్మక్కై, గిరిజనులకు ఆరు అణాలకు బదులుగా రెండు అణాలు చెల్లించేవాడు. ప్రశ్నించిన వారిని కొరడాలతో కొట్టించేవాడు. దీనిపై సీతారామరాజు బ్రిటిష్ పాలకులకు లేఖ రాసినా చర్యలు తీసుకోలేదు. పైగా ఫిర్యాదుచేశాడనే కోపంతో బాస్టియన్ సీతారామరాజు ఉద్యమాన్ని లేవదీస్తున్నాడని ఫిర్యాదు చేశాడు. దీంతో బ్రిటిష్ పాలకులు అడ్డతీగల సమీప పైడిపుట్టి, నర్సీపట్నం ప్రభుత్వ అధికారులతో సీతారామరాజుపై నిఘా పెట్టారు. అప్పటి ప్రభుత్వ ఉద్యోగి ఫజలుల్లాఖాన్ అల్లూరిని అభిమానించి సహాయం చేసేవాడు. దీంతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేయనని అల్లూరి మాట ఇచ్చి కట్టుబడి ఉన్నాడు.

కృష్ణాదేవిపేటలో అల్లూరి సీతారామరాజు, అనుచరుడు గంటన్నదొర సమాధులు

ఉద్యమానికి శ్రీకారం

ఫజులుల్లాఖాన్ 1922 జూలై 27న ఆకస్మికంగా మృతిచెందడంతో సీతారామరాజు ఉద్యమానికి శ్రీకారంచుట్టాడు. గిరిజన ప్రాంతంలోకి ప్రవేశించి గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండుపడాల్, సత్యనారాయణరాజు, అగ్గిరాజు, గోకిరి ఎర్రేసుతో సహా 150 మంది గిరిజనులను పోరాటానికి సమాయత్తం చేశాడు. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి బ్రిటిష్ పాలకులపై పోరాటానికి సిద్ధమయ్యాడు.

చింతపల్లి స్టేషన్‌పై దాడితో నాంది

అల్లూరి సీతారామరాజు 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి సాయుధ పోరాటానికి శ్రీకారం చుట్టాడు. స్టేషన్‌లో 11 తుపాకులు, 5 కత్తులు, 1,390 తుపాకీ గుళ్లు, 11 బాయనెట్లు స్వాధీనం చేసుకుని, వాటి వివరాలను రికార్డులో నమోదు చేశాడు. అదే క్రమంలో 23న కృష్ణాదేవిపేట, 24న రాజవొమ్మంగి పోలీసుస్టేషన్‌లపై దాడిచేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాడు. అత్యంత సాహసోపేతంగా అక్టోబరు 15న ముందస్తు సమాచారం ఇచ్చి మరీ అడ్డతీగల పోలీసుస్టేషన్‌పై దాడిచేశాడు. అదే నెల 19న రంపచోడవరం పోలీసుస్టేషన్‌ని పట్టపగలే ముట్టడించాడు. అదే ఏడాది డిసెంబరు 6 నుంచి రెండో దశ ఉద్యమాన్ని ప్రారంభించి బ్రిటిష్ పాలకులను ముప్పుతిప్పలు పెట్టాడు.

గిరిజనుల ప్రాణాలను రక్షించేందుకు...

సీతారామరాజు చేపట్టిన ఉద్యమాన్ని అణచివేసేందుకు 1924 ఏప్రిల్ 17 మన్యానికి రూథర్‌ఫర్డ్‌ని కలెక్టర్‌గా నియమించారు. అతడు విప్లవాలను అణచివేయడంలో నిపుణుడు. కృష్ణాదేవిపేటలో సభను ఏర్పాటుచేసి వారం రోజుల్లో విప్లవకారుల ఆచూకీ తెలియకపోతే ప్రజలను కాల్చివేస్తామని హెచ్చరించాడు. విషయం తెలుసుకున్న సీతారామరాజు మే 7న పశువులకాపరి ద్వారా తానున్న ప్రాంతాన్ని పోలీసులకు చేరవేసి మంప చెరువులో స్నానంచేస్తూ పట్టుబడ్డాడు. దీంతో సీతారామరాజుపై ఎలాంటి విచారణ లేకుండానే కొయ్యూరులోని చింతచెట్టుకు కట్టి గుడాల్ కాల్చిచంపాడు. మే 8వ తేదీన రాజు మృతదేహాన్ని ఫొటో తీయించి, కృష్ణాదేవిపేటలో దహనం చేశారు.

అల్లూరి సీతారామరాజు దాడిచేసిన అప్పటి చింతపల్లి పోలీసు స్టేషన్

స్మారక ప్రదేశాల్లో అభివృద్ధి పూర్తి కాకుండానే..

- ప్రారంభోత్సవాలకు సన్నాహాలు

కొయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు స్మారక ప్రదేశాలపై పలు చోట్ల నిర్లక్ష్యం వీడడం లేదు. ఇందుకు మంప, రాజేంద్రపాలెం స్మారక ప్రదేశాలను ఉదాహరణగా చెప్పవచ్చు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా ఈ రెండు స్మారక ప్రదేశాలను అభివృద్ధి చేసినట్టుగా చూపించి సాక్షాత్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు చేయించేందుకు రంగం సిద్ధం చేయడం విశేషం.

మంప స్మారక ప్రదేశాల్లో పరిస్థితి ఇలా...

మంప స్మారక ప్రదేశాల విషయానికి వస్తే గడచిన రెండేళ్లుగా విశాఖపట్నానికి చెందిన రాజ్‌కుమార్ అనే వ్యక్తి పర్యవేక్షణలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. అల్లూరి స్నానమాచరించిన కొలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా చేపట్టిన పనులు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. అల్లూరిని పట్టుకున్న అనంతరం కట్టిన ప్రదేశంలో స్థూపానికి తుది మెరుగులు దిద్దకుండా, చరిత్రను పొందుపర్చకుండా ఉంచారు. ఇక కొలను విషయానికి వస్తే గతంలో ఎంపీ (నరసాపురానికి చెందిన రాజ్యసభ సభుడు) నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు మినహాయిస్తే, నూతనంగా కొలను చుట్టూ సీసీ రోడ్డు వేసి కొలను నలువైపులా గోడలు కాంక్రీట్‌తో ప్లాస్టింగ్ చేసి రంగులు వేశారు. కొలను మధ్యలో అల్లూరి ధ్యానం చేస్తున్నట్టుగా విగ్రహం ఏర్పాటు చేశారు. కానీ కొలను అంతర్భాగం కళావిహీనంగా ఉన్న పట్టించుకోలేదు. స్మారక మందిరంలో అల్లూరి విగ్రహం రంగులు వెలసి ఉంది. ఇక పార్కు విషయానికి వస్తే పచ్చదనం కరువైంది. ఇక్కడ అభివృద్ధి పనులు గడచిన రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నప్పటికీ ఇందుకు ఏ మేరకు నిధులు మంజూరయ్యాయి, ఆ నిధులు కేంద్రం ఇచ్చిందా లేక రాష్ట్రం ఇచ్చిందా లేక ఐటీడీఏ నిధులతో చేస్తున్నారా అనే విషయం బహిర్గతం చేయడం లేదు. దీంతో ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు కానిచ్చేస్తున్నారని ప్రచారంలో ఉంది.

మంపలోగల అల్లూరి స్మారక ప్రదేశం

రాజేంద్రపాలెం అల్లూరి స్మారక ప్రదేశం ఆవరణలో ప్రస్తుత దుస్థితి

రాజేంద్రపాలెం స్మారక ప్రదేశాల్లో పరిస్థితి అలా...

రాజేంద్రపాలెం స్మారక మందిరాల విషయానికి వస్తే గత ప్రభుత్వ హయాంలో అల్లూరి శత జయంతి ఉత్సవాల పేరిట ఉన్న భవనాలను కూల్చారు. అల్లూరితో పాటు గంటందొర, మల్లుదొర కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేసి అప్పటి గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర చేతుల మీదుగా ఆవిష్కరింజేశారు. ఆ విగ్రహాలు ఎండకు ఎండి వానకు తడుస్తున్నాయి. స్మారక ప్రాంతంలో అల్లూరిని కాల్చి చంపిన ప్రదేశం వద్ద చరిత్ర ఆనవాళ్లను సైతం తొలగించి అక్కడ విగ్రహం ఏర్పాటు చేశారు. స్మారక ప్రదేశం చుట్టూ ప్రహరీ నిర్మాణం చేసి భూమి చదును చేశారు. పార్కులా అభివృద్ధి చేసినా ఏ విధమైన మొక్కలు నాటిన దాఖలాలు లేవు. దీంతో స్మారక ప్రదేశం పూర్తిగా తుప్పలతో నిండిపోయింది. ప్రహరీ ఏర్పాటు చేయడం వలన ఆ గేటుకు నిత్యం తాళం వేసి ఉంచుతుండటంతో పర్యాటకులు వెళ్లలేని పరిస్థితి. ఇంతలా స్మారక ప్రదేశాలు ఉండగా అల్లూరి 128వ జయంత్యుత్సవాల పేరిట హైదరాబాద్ హైటెక్ సిటీ వద్ద గల శిల్ప కళావేదికను వేదికగా చేసి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా అల్లూరి స్మారక ప్రదేశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినట్టుగా చూపి వర్చువల్‌గా ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేస్తుండడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

వానొస్తే వణుకు

... 5వ పేజీ తరువాయి

ఎస్‌ఐలు, సిబ్బంది సర్దుకుంటున్నారు. భవనంలోని విద్యుత్ వైరింగ్ పూర్తిగా పాడైపోయింది. ఫ్యాన్లు వేసుకోవడానికి కూడా సిబ్బంది జంకుతున్నారంటే ఈ భవనాల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక వివిధ కేసుల్లో పట్టుబడిన సారా, బెల్లం, ఇతర సామగ్రి దాచి ఉంచే గది కూలిపోవడానికి సిద్ధంగా ఉండడంతో దానికి కర్రలు దన్నుగా పెట్టారు. నిందితులను ఉంచే లాకప్ గది పూర్తిగా దెబ్బతినడంతో సిబ్బంది ఉండే గదిలోనే ఉంచవలసిన దుస్థితి నెలకొంది. భవనం ఎప్పుడు కూలిపోతుందోననే భయంతో విధులు నిర్వహిస్తున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.

భవనం పైకప్పు కూలిపోకుండా దన్నుగా కర్ర ఉంచిన దృశ్యం

కేకే లైన్‌లో కొనసాగుతున్న రైళ్ల రద్దు

- నేడు కిరండూల్ రైళ్లు అరకు, కోరాపుట్ వరకే
- కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో కొనసాగుతున్న ట్రాక్ పునరుద్ధరణ పనులు

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కొత్తవలస-కిరండూల్ (కేకే) రైలు మార్గంలో ఒడిశాలోని మల్లిగూడ, జరాటి స్టేషన్ల మధ్య బుధవారం కొండ చరియలు, మట్టి పడిన ప్రదేశంలో వాల్తేరు డివిజన్ డీఆర్ఎం లలిత్ బొహ్రా, రాయగడ డివిజన్ డీఆర్ఎం అమితాబ్ సింఘాల్ పర్యవేక్షణలో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ మార్గంలో గురువారం కొన్ని రైళ్లను రద్దు చేయగా, మరికొన్నింటి గమ్యాలను కుదించారు. జగదల్‌పూర్-రూర్కెల ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ (18108), జగదల్‌పూర్-భువనేశ్వర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ (18448) రైళ్లను శుక్రవారం (4న) కూడా రద్దు చేశారు.

నేడు కిరండూల్ రైలు అరకు వరకే...

విశాఖ-కిరండూల్ పాసింజర్ (58501) శుక్రవారం విశాఖలో బయలుదేరి అరకులోయ వరకూ వెళుతుంది. తిరుగు ప్రయాణంలో కిరండూల్-విశాఖ పాసింజర్ (58502) రైలు అరకులోయలో బయలుదేరి విశాఖ చేరుతుంది. అరకులోయ, కిరండూల్ మధ్య రాకపోకలు రద్దు చేశారు. అలాగే కిరండూల్-విశాఖ నైట్ ఎక్స్‌ప్రెస్ (18516) శుక్రవారం కోరాపుట్ నుంచి బయలుదేరి విశాఖ చేరుతుంది. ఇక హౌరా-జగదల్‌పూర్-హౌరా మధ్య రాకపోకలు సాగించే సమలేశ్వర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను (18005/18006) ఈనెల 4,5 తేదీల్లో హౌరా-కోరాపుట్ మధ్య నడిచే విధంగా చర్యలు చేపట్టారు. కోరాపుట్-జగదల్‌పూర్ మధ్య రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేశారు.

కొనసాగుతున్న ట్రాక్ పునరుద్ధరణ చర్యలు

అల్లూరి పార్కుకు సొబగులు

గతంలో ధ్వంసమైన పగోడా (నాడు)

నూతనంగా నిర్మించిన పగోడాలు (నేడు)

... 5వ పేజీ తరువాయి

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, రాజ్యసభ సభ్యుడు మస్తాన్‌రావు చెరో రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో పార్కులో అభివృద్ధి పనులు చేపట్టారు. అల్లూరి, గంటందొర సమాధుల మందిరానికి మరమ్మతులు చేపట్టారు. రంగులు వేసి అందంగా తయారు చేశారు. అలాగే అల్లూరి కాంస్య విగ్రహానికి మెరుగులు దిద్దారు. ప్రహరీ గోడలు, భవనాలకు రంగులు వేయించారు. పార్కులో శిథిలమైన టైల్స్‌ను తొలగించి కొత్తవి వేశారు. పలు చోట్ల సోలార్, ఇతర విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. ధ్వంసమైన నాలుగు పగోడాలను తొలగించి కొత్తవి నిర్మించారు. 400 జాతుల మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు. తాజాగా ఈ పార్కును సందర్శించిన వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

క్రైం... crime news

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

పాయకరావుపేట రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి గురువారం పాయకరావుపేట పోలీసులు తెలిపిన వివరాలివి. మండలంలోని సీతారాంపురం గ్రామ శివారు వ్యవసాయ క్షేత్రంలోని మామిడి చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసుకుని మృతిచెందాడు. ఇది చూసిన వారు పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి వెళ్లి పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉంటుందని, నేవీ బ్లూ కలర్ ఫ్యాంటు, తెలుపు, నీలం రంగు గళ్ల చొక్కా ధరించి ఉన్నాడని, ఇంతకు మించి ఎటువంటి ఆధారాలు లేవని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని నక్కపల్లి ఆసుపత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచామన్నారు. మృతుడి సంబంధీకులు ఉంటే తమను సంప్రదించాల్సిందిగా సూచించారు.

పాముకాటుతో గిరిజనుడు మృతి

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పాముకాటుకు గురై ఓ గిరిజనుడు మృతి చెందాడు. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలివి. మండలంలోని అంజలి శనివారం పాలమామిడి గ్రామానికి చెందిన గెమ్మెలి వాసు (28) బుధవారం రాత్రి విద్యుత్ స్విచ్ బోర్డు వద్ద సెల్‌ఫోన్‌కు చార్జింగ్ పెట్టాడు. కొంత సమయానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో చార్జింగ్ పెట్టిన ఫోన్ కోసం వెళ్లగా అప్పటికే అక్కడున్న పాము అతడి చేతిపై కాటువేసింది. కుటుంబ సభ్యులు అతనిని తాజంగి పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించగా.. మార్గ మధ్యంలో మృతి చెందాడు. గ్రామానికి రహదారి లేక ద్విచక్ర వాహనంపై తాజంగి పీహెచ్‌సీకి తీసుకువెళ్లడంలో జాప్యం జరిగిందని, అందుకే వాసు మృత్యువాత పడ్డాడని సీపీఎం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

అరకులోయ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సిమిలిగుడ రైల్వే స్టేషన్ సమీపంలో మతిస్థిమితం లేని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందాడని జీఆర్‌పీ ఎస్‌ఐ బాలాజీరావు తెలిపారు. మాదల పంచాయతీ కొత్త బొర్రిగుడ గ్రామానికి చెందిన కిల్లో రత్నాలుకుమార్ (34)కు మతిస్థిమితం లేదన్నారు. గురువారం తెల్లవారుజామున రైలు ఢీకొనడంతో అతడు మృతి చెందినట్టు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నేడు అల్లూరి కాంస్య విగ్రహం ఆవిష్కరణ

- క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో ఏర్పాటు
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీలు, రాష్ట్ర మంత్రులు హాజరు

తయారు చేయించిన అల్లూరి విగ్రహం, ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి పెదబొడ్డేపల్లి మదుం వద్ద గల పాత, కొత్త వంతెనల మధ్య ఖాళీ స్థలంలో తొమ్మిది అడుగుల అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించనున్నారు. నర్సీపట్నం క్షత్రియ పరిషత్ ప్రతినిధులు రూ.20 లక్షల వ్యయంతో దీనిని సిద్ధం చేశారు. అల్లూరి జయంతి సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, కొల్లు రవీంద్ర చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అనకాపల్లి, విజయనగరం ఎంపీలు సీఎం రమేశ్, కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా హాజరు కానున్నారు. ఇదిలావుంటే, గురువారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు పరిశీలించి, క్షత్రియ పరిషత్ అధ్యక్షుడు గణపతిరాజు బంగార్రాజుని ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బుద్దరాజు చక్రపాణిరాజు, ట్రెజరర్ నాగేంద్రరాజు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, ఏఎంసీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

కోడూరుకు పారిశ్రామిక శోభ

... 5వ పేజీ తరువాయి

ఎంఎస్ఎంఈ పరిశ్రమల ద్వారా సుమారు రూ.100 కోట్ల పెట్టుబడులు రానున్నాయని అంచనా వేస్తున్నారు. చిన్న పరిశ్రమల్లో 70 శాతం స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఇందుకు అవసరమైన ఎంఓయూలు పారిశ్రామికవేత్తలతో చేసుకోనున్నారు. కోడూరు ఎంఎస్ఎంఈ పార్కులో కొత్తగా పరిశ్రమల ఏర్పాటు కోసం ముందుకు వచ్చిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు శిక్షణ కార్యక్రమాలు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్టు ఏపీఐఐసీ అచ్యుతాపురం జోనల్ మేనేజర్ ఎస్.నర్సింహరావు తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు.

జిల్లాలో తేలికపాటి జల్లులు

... 5వ పేజీ తరువాయి

నర్సీపట్నంలో 22.4, రోలుగుంట 22.4, గొలుగొండ 20.8, మాకవరపాలెం 20.6, మాడుగులలో 18.4, కోటవురట్ల లో 18.2, ఎస్.రాయవరంలో 16.6, దేవరాపల్లిలో 15.4, ఎలమంచిలి 15.4, చీడికాడలో 14.6, అచ్యుతాపురం 12.4, రాంబిల్లి 12.4, పాయకరావుపేట 12.2, కె.కోటపాడు 11.2, కశింకోటలో 10.2, సబ్బవరంలో 8.2, చోడవరంలో 7, రావికమతంలో 6.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	72.00
లైవ్ ధర	92.00
విత్ స్కిన్	154.00
స్కిన్ లెస్	164.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	585
విజయనగరం	589
శ్రీకాకుళం	589

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **SANABOYENA PRAKASA RAO** (Old Name) S/o. Sanaboyina Suranna, Resident of: 40-1-16/48/1, Kasthurunagar-1, Kailasapuram, Visakhapatnam. Change my name from SANABOYENA PRAKASA RAO (Old Name) to **SANABOYINA SURYAPRAKASA RAO** (New Name) hence forth I am being Called as **SANABOYINA SURYAPRAKASA RAO** (New Name) for all purposes.

AJV_241692

CHANGE OF NAME

★ I, **PYDI SAI SIREESHA** (Old Name) W/o. Dumpala Vidya Sagar, Resident of: 1-119, Pedda Veedhi, Tholapi, Srikakulam. Change my name from PYDI SAI SIREESHA (Old Name) to **DUMPALA SAI SIRISHA** (New Name) hence forth I am being Called as **DUMPALA SAI SIRISHA** (New Name) for all purposes.

AJV_241693

CHANGE OF NAME

★ I, **CHILAKALAPALLI CHANDRIKA** (Old Name) W/o. Raghupatruni Durgaprasad Patnaik, Resident of : 1-191/1, GF-101, Sarswathi Nilayam, Susarla Col., Gopalapatnam, VSP. Change my name from CHILAKALAPALLI CHANDRIKA (Old Name) to **RAGHUPATRUNI CHANDRIKA** (New Name) hence forth I am Being Called as **RAGHUPATRUNI CHANDRIKA** (New Name) for all purposes.

AJV_241694

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact : 9963231176 9966165093

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

అనంతపురం, రాప్తాడు, శింగనమల :9985411608
తాడిపత్రి, : 7659062646,
గుంతకల్లు, ఉరవకొండ, : 9985411657,
కళ్యాణదుర్గం, :9701120019,
రాయదుర్గం, : 9000406723,
ఏసీఎమ్: 9985411154

అరకొర తడిలో... ఆశల విత్తు

సలకంచెరువు ప్రాంతంలో వేరుశనగ విత్తుతున్న రైతులు

నేలమ్మను నమ్మిన మట్టి మనుషులు
భూదేవికి నాగలితో నమస్కరించి
'ఆశలు' గుప్పిట పట్టి
పుడమితల్లి ఒడిలో పోస్తున్నారు
అదును దాటుతున్న వేళ
అరకొర తడికే విత్తునాటుతున్నారు
అన్నీ అనుకూలిస్తే..
అన్నదాతల ఇంట నవ్వుల పంట
సిరులు ఒలికిస్తుంది.

శింగనమల మండలంలో బుధవారం సాయంత్రం అక్కడక్కడ కొద్దిపాటి వర్షం కురిసింది. దీంతో సలకంచెరువు, చిలేపల్లి, చిన్న మల్లగొంది గ్రామాల్లో రైతులు వేరుశనగ విత్తుకు సమాయత్తమయ్యారు. గురువారం ఉదయం పొలాలలో వేరుశనగ విత్తుతు కనిపించారు.

- ఆంధ్రజ్యోతి, శింగనమల

విత్తన శుద్ధి చేస్తున్న రైతులు

కుదరని ఏకాభిప్రాయం

- కన్వీనర్ పదవుల కోసం తీవ్ర పోటీ
- ఆరు మండలాల్లో అదే పరిస్థితి
- అధిష్టానానికి ఆశావహుల పేర్లు

బుక్కరాయసముద్రం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల కన్వీనర్ల ఎంపికలో టీడీపీ నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. పదవుల కోసం ఆరు మండలాల నుంచి తీవ్ర పోటీ నెలకొంది. శింగనమల మండలానికి సంబంధించి ముఖ్యమైన నేతలతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, టూమెన్ కమిటీ సభ్యులు ఏడీసీసీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, పార్టీ పరిశీలకులు పర్వీన్‌తాజ్ గురువారం మరోసారి భేటీ అయ్యారు. ఆశావహుల పేర్లు ఇవ్వాలని కోరారు. దీంతో 20 మంది టీడీపీ కార్యకర్తలు బరిలో ఉంటామని పైకి లేచారు. ఏకాభిప్రాయంతో ఒకరి పేరు ఇవ్వాలని అడగగా ఎవ్వరూ స్పందించలేదు. దీంతో అన్ని పేర్లను అధిష్టానానికి పంపుతామని, అక్కడ నుంచి ఎవరి పేరు వస్తే వారినే కన్వీనర్‌గా ఎంపిక చేస్తామని పర్వీన్‌తాజ్ వెల్లడించారు. గార్లదిన్నె మండలంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఆ మండలంలో 18 మంది పోటీ పడ్డారు. నార్పల మండలంలో 8 మంది, యల్లనూరు మండలానికి ముగ్గురు, పుట్లూరు మండలానికి ఇద్దరు మాత్రమే పోటీ పడ్డారు. బుక్కరాయసముద్రం మండలం కన్వీనర్ పదవి కోసం సమావేశం నిర్వహించలేదు. మండలంలోనే కార్యకర్తల సమక్షంలో ఎంపిక ప్రక్రియ జరగాలని మండల టీడీపీ నేతలు పట్టుపడుతున్నారు. కన్వీనర్ పదవి కోసం ఇప్పటి వరకు 10 మంది దాకా పోటీ పడుతున్నట్లు సమాచారం.

పార్టీ కోసం పనిచేసినవారికే ప్రాధాన్యం..!

తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ కోసం పోరాడిన వారికే కన్వీనర్ ఎంపికలో తగిన ప్రాధాన్యం కల్పించే అవకాశం ఉన్నట్లు సమాచారం. వైసీపీ హయంలో బాదుడే.. బాదుడే, ఇదేం ఖర్మ, బాబు ష్యూరిటీ...భవిష్యత్తు గ్యారంటీ, చంద్రబాబు అరెస్టు అనంతరం నిరసన కార్యక్రమాలలో పాల్గొన్న వారికే తొలి ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. తీవ్ర పోటీ ఉంటే ఐవీఆర్ఎస్ ద్వారా ఎంపిక చేసే అవకాశం ఉండొచ్చని పార్టీ నేతలు చెబుతున్నారు.

బలవంతపు బదిలీ!

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు

ఐదేళ్ల సర్వీస్ పూర్తయిన గ్రామ, వార్డు మహిళా పోలీసులకు మూడు రోజుల కిందట కౌన్సెలింగ్ నిర్వహించారు. అధికారులు చూపిన స్థానాల్లో తమకు నచ్చిన వాటికి ఆప్షన్ ఇచ్చి వెళ్లారు. 72 గంటల తర్వాత 'మీరు ఎంచుకున్న ప్లేసులు సిబ్బంది తప్పిదం వల్ల డబుల్ ఎంట్రీ పడ్డాయి.. కొత్త ప్లేస్ ఇస్తాం రండి' అన్నారు. ఇలా సుమారు 80 మందికి అన్యాయం చేసేందుకు కుట్ర జరుగుతోంది. మహిళా పోలీసు ఉద్యోగులపై బలవంతపు బదిలీ కత్తి పెట్టి హూంకరిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- మహిళా పోలీసు బదిలీల్లో ఇష్టారాజ్యం
- 'క్లియర్ వేకెన్సీ కాదు'.. 'డబుల్ ఎంట్రీ' నెపంతో వెనక్కు
- మళ్లీ ప్లేసులు ఇస్తామంటూ 80 మందికి పిలుపు
- అధికారుల పైరవీలు, తప్పిదాలకు అర్హులు బలి

అనంతపురం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీస్ శాఖలో పారదర్శకతకు పాతరేశారు. క్రమశిక్షణ పేరుతో బలవంతపు బదిలీలకు తెరతీశారు. ఇచ్చిన ప్లేస్ తీసుకుని వెళ్తావా లేదా అన్నట్టు బెదిరింపులకు పాల్పడినట్టు తెలుస్తోంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే మహిళా పోలీసుల బదిలీల్లో వందలాది మందికి అడ్డగోలుగా బదిలీ చేశారు. తమ అక్రమాలను కప్పిపుచ్చుకోడానికి, అర్హులను సైతం నిండా ముంచేసేలా పావులు కదిపారు. గురువారం సుమారు 80 మంది మహిళా పోలీసులను డీపీఓలోని కాన్ఫరెన్స్ హాల్‌కు రప్పించి, మళ్లీ బలవంతంగా ప్లేసులు కట్టబెట్టేందుకు యత్నాలు చేయడం ఇందుకు నిదర్శనం. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే మహిళా పోలీసుల బదిలీలకు సంబంధించిన గత నెల 30న కౌన్సెలింగ్ నిర్వహించారు. ఐదేళ్ల సర్వీసు పూర్తయిన (కంపల్సరీ) చాలామంది మహిళా పోలీసులు తమకు నచ్చిన ప్లేసులు పోలీసు ఉన్నతాధికారు సమక్షంలో ఆప్షన్ ఇచ్చి వెళ్లారు. కౌన్సెలింగ్ ముగిసిన మూడు రోజుల తర్వాత సుమారు 80 మందిని మళ్లీ అనంతపురంలోని కాన్ఫరెన్స్ హాల్‌కు రావాలంటూ సమాచారం ఇచ్చారు. గురువారం మధ్యాహ్నం అక్కడికి వెళ్తే... మీరు కోరుకున్న ప్లేసులు డబుల్ ఎంట్రీ పడ్డాయి.. మళ్లీ వేరే ప్లేస్ ఇస్తాం అంటూ నెత్తిన పిడుగు వేశారు. ఆ ప్లేసులు క్లియర్ వేకెంట్ (5 ఏళ్లు పూర్తయినవి) కాదని, ఇక్కడి సిబ్బంది తప్పిదం వల్ల డబుల్ ఎంట్రీ పడిందంటూ ఆట మొదలుపెట్టారు. తాము చెప్పిన ప్లేసులు

(మిగతా 7లో..)

ఇరువెందులలో ఘర్షణ

- ఒకరి మృతి, 12 మందికి గాయాలు
- దిబ్బ దారిపై వివాదమే కారణం

ఓఎంసీ గనుల్లో చోరీ

- ఏడుగురి అరెస్ట్

7

10న పాఠశాలల్లో పేరెంట్స్ పండుగ

ఇప్పటికే విద్యార్థులకు విద్యామిత్ర, తల్లికి వందనం..

కొత్తచెరువుకు సీఎం చంద్రబాబు రాక

అనంత జిల్లా యంత్రాంగం అప్రమత్తం

అట్టహాసంగా నిర్వహణకు ఏర్పాట్లు

కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ఇచ్చిన నూతన యూనిఫాంతో బెలుగుప్ప మండలం వెంకటాద్రిపల్లి విద్యార్థినులు

అనంతపురం విద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. మరోవైపు ఆ శాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థుల సంక్షేమంతో పాటు విద్యా ప్రమాణాల పెంపునకు పరుగులు తీయిస్తున్నారు. ప్రభుత్వ బడిలో చదివే పిల్లలను దృష్టిలో పెట్టుకొని కొత్త ప్రణాళికలు రూపొందించి అమలు చేయిస్తున్నారు. అంతటితో ఆగకుండా ప్రభుత్వ బడులపై పిల్లలకే కాదు వారి తల్లిదండ్రులకు కూడా బాధ్యత పెంచాలని ప్రతి విద్యాసంవత్సరం పాఠశాలల్లో మెగా పేరెంట్స్‌డే నిర్వహిస్తున్నారు. గత ఏడాది తొలిసారి ఏర్పాటు చేయగా.. ఈ విద్యా సంవత్సరం ఈనెల 10న మెగా పేరెంట్స్‌డేను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ అధికారులు జిల్లా యంత్రాంగాన్ని సిద్ధం చేశారు. పేరెంట్స్‌డే వేడుకలకు సత్యసాయి జిల్లాలోని కొత్తచెరువుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరవుతున్నారు. దీంతో అనంత జిల్లా యంత్రాంగం మరింత అప్రమత్తమయింది. కలెక్టర్, డీఈఓ, ఏపీసీ వేడుకలను అట్టహాసంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, జూనియర్ కళాశాలలు మొత్తం 1743 ఉన్నాయి. వీటిలో పేరెంట్స్‌డే పండుగ నిర్వహించనున్నారు.

● ఇప్పటికే విద్యామిత్ర కిట్లు, తల్లికి వందనం..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడిపిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇచ్చిన హామీ మేరకు పాఠశాలలు తెరిచిన వెంటనే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, బ్యాగు, బెల్టు, బూట్లు, నోట్ బుక్స్, మూడు జతల యూనిఫామ్, డిక్షనరీ అందజేశారు. అనంత జిల్లాకు 17,88,616 పాఠ్యపుస్తకాలు, 1,40,482 బెల్టులు, 11,23,964 నోట్ పుస్తకాలు, 1,96,330 బూట్లు సరఫరా చేశారు. విద్యామిత్ర కిట్లు మొత్తం విద్యార్థుల చేతికి అందాయి. తల్లికివందనం కింద ప్రతి విద్యార్థికి రూ.13వేలు చొప్పున ఖాతాల్లో జమచేశారు. రెండో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న 2,94,559 మంది విద్యార్థులకు గాను దాదాపు రూ.382 కోట్లకు పైగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి పడ్డాయి. కొత్తగా ఒకటో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఈనెల 10న మెగా పేరెంట్స్‌డే రోజు తల్లికివందనం సొమ్మును జమచేస్తారు.

● పండుగలా మెగా పేరెంట్స్ వేడుకలు

పాఠశాలల్లో విద్యార్థుల చదువుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. అనేక రకాలుగా వసతులు, ఆర్థిక సాయం ఇస్తోంది. మరోవైపు పాఠశాలలపై తల్లిదండ్రుల పాత్ర మరింత మెరుగుపరచాలని ఏటా మెగా పేరెంట్స్‌డేను నిర్వహిస్తున్నాం. మార్గదర్శకాల మేరకు జిల్లాలో అన్ని పాఠశాలల్లోను ఘనంగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నాం.

-ప్రసాద్‌బాబు, డీఈఓ, అనంతపురం

● తల్లిదండ్రులకు బాధ్యత పెరుగుతుంది

ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో ఓ రకమైన భావన ఉంది. పాఠశాలల్లో వసతుల కల్పన, విద్యాబోధనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూ పెద్దఎత్తున డబ్బులు ఖర్చుపెడుతోంది. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నారు. పిల్లలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. మెగాపేరెంట్స్‌డే వంటి కార్యక్రమాల వల్ల విద్యాసంస్కరణలు, పథకాల గురించి చెప్పవచ్చు. దీంతో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రేమ, బాధ్యత పెరిగే అవకాశం ఉంటుంది.

- నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు, జడ్పీహెచ్ఎస్, ముద్దినాయనిపల్లి

హెచ్చెల్సీ మరమ్మతులను పూర్తి చేయండి: కాలవ

హెచ్చెల్సీ మరమ్మతులను పరిశీలిస్తున్న విప్ కాలవ

కణేకల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): హెచ్చెల్సీ మరమ్మతులను ఈనెల 10వ తేదీలోపు పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హెచ్చెల్సీ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. యర్రగుంట వద్ద జరుగుతున్న ఆధునికీకరణ పనులను ఆయన గురువారం పరిశీలించారు. పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 10వ తేదీన హెచ్చెల్సీకి నీరు విడుదల చేయాలని కర్ణాటక అధికారులు తుంగభద్ర బోర్డును కోరారని, ఈ మేరకు అక్కడి అధికారులు సన్నద్ధమవుతున్నారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న యూటీ, బ్రిడ్జి, లైనింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గత ఐదేళ్లలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన హెచ్చెల్సీ కాలువపై తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరమ్మతులకు రూ.35 కోట్లు మంజూరు చేసిందన్నారు. కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాలలో జరుగుతున్న మరమ్మతులు చూస్తే రాయదుర్గం ప్రాంతానికి మంచిరోజులు వచ్చాయని కనపడుతోందన్నారు. కార్యక్రమంలో హెచ్చెల్సీ డీఈ దివాకర్, జేఈ మారుతి, టీడీపీ నాయకులు లాలెప్ప, ఆనంద్‌రాజ్, ఆది, కోకుర్తి సుదర్శన్, వన్నారెడ్డి, బీటీ రమేష్, చాంద్‌బాషా పాల్గొన్నారు.

వైద్యసేవల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆస్పత్రులకు వచ్చే రోగులకు వైద్యసేవల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టరేట్‌లో గురువారం వైద్య ఆరోగ్యశాఖ, అనుబంధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టిన పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇకపై ప్రతినెలా మొదటి గురువారం సమీక్ష ఉంటుందన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆస్పత్రుల పని తీరును పరిశీలిస్తానన్నారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి ఈబీ దేవి, ఇన్‌చార్జి డీసీహెచ్ఎస్ డేవిడ్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ శ్రీనివాసనాయుడు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ షారోస్ సోనియా, వైస్ ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్, సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ ఆత్మారాం, ప్రోగ్రాం ఆఫీసర్లు నారాయణస్వామి, శ్రీనివాసరెడ్డి, విష్ణుమూర్తి, మలేరియా అధికారి ఓబులు పాల్గొన్నారు.

7

కిక్కిరిసిన గూగూడు

భక్తులను నియంత్రించలేని అధికారులు

స్వామిని దర్శించుకోకుండానే వెనుదిరిగిన భక్తులు

7లో

ఆలయ ప్రాంగణంలో పోటెత్తిన భక్తులు

మారని పెద్దాస్పత్రి..!

వృద్ధురాలి వైద్యంపై నిర్లక్ష్యం

బెంగళూరుకు తరలించిన కూతురు

ఆస్పత్రి దుస్థితిని వివరిస్తూ వీడియో

అనంతపురం వైద్యం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఆస్పత్రిలో నిర్లక్ష్యం కొనసాగుతోంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తల్లి గురించి వైద్యులు, సిబ్బంది ఏమాత్రం పట్టించుకోలేదని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. దిక్కుతోచని స్థితిలో బెంగళూరుకు తరలించామని, ఒకే రోజు రూ.2 లక్షలు ఖర్చయిందని వాపోయారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కలెక్టర్ వివరణ కోరడంతో వైద్యులు, సిబ్బంది తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని సమాచారం.

ఏం జరిగింది..?

అనంతపురానికి చెందిన సుంకమ్మ సోమవారం ఉన్నచోటే కింద పడిపోయారు. దీంతో కూతురు గౌరి.. ఆమెను నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు, మెదడులో రక్తం గూడుకట్టిందని, ఆమె కోమాలోకి వెళ్లారని తేల్చారు. ప్రథమ చికిత్స అనంతరం సర్వజన వైద్యశాలకు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో గౌరి తన తల్లిని అత్యవసర విభాగానికి రాత్రి 7.30 గంటలకు తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి, సీటీ స్కాన్ రాయించారు. తానే వీల్‌చైర్‌ను వెతికి తెచ్చుకుని స్కానింగ్ చేయించేసరికి రాత్రి 11 గంటలు దాటింది. రిపోర్ట్ ఆలస్యమౌతుందని చెప్పడంతో రూ.300 చెల్లించి ఫిల్మ్‌ను తీసుకెళ్లి డాక్టర్లకు చూపించారు. వైద్యులు సుంకమ్మను ఎఫ్ఎం వార్డులో అడ్మిషన్ చేశారు. అక్కడ సిబ్బంది, డాక్టర్లు స్పందించలేదు. మరుసటి ఉదయం రక్త పరీక్షల కోసం సిబ్బంది వచ్చారు. రక్తం సేకరించిన తరువాత కాటన్ లేకపోవడంతో గౌరి చేతి రుమాలుతో కట్టుకట్టారు. ఆరోజు మధ్యాహ్నమైనా డాక్టర్లు రాలేదు, నర్సింగ్ సిబ్బంది పట్టించుకోలేదు. నర్సింగ్ సిబ్బందిని 2 గంటల సమయంలో ప్రశ్నించినా ఫలితం లేకపోయింది. దీంతో ఇక్కడే ఉంటే తన తల్లి ప్రాణాలు దక్కవని భావించిన గౌరి.. బెంగళూరుకు తీసుకెళ్లారు. అంబులెన్స్‌లో వెళుతూ.. పెద్దాస్పత్రిలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యాన్ని వివరిస్తూ వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో స్పందించిన కలెక్టర్ వినోద్ కుమార్ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

కేస్ షీట్ మార్చేశారా..?

సుంకమ్మ విషయంపై కలెక్టర్ సీరియస్ కావడంతో వైద్యులు, సిబ్బంది ఆమె కేస్ షీట్‌ను మార్చినట్లు తెలిసింది. అమెకు అన్నిరకాల వైద్యసేవలు అందించినట్లు, సకాలంలో స్పందించినట్లు నివేదిక రూపొందించారు. సుంకమ్మ కూతురు అసత్య ఆరోపణలు చేశారని పేర్కొన్నట్లు సమాచారం. తాను పడ్డ కష్టాలు ఎవరూ పడకూడదనే ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పెడుతున్నానని గౌరి తెలిపారు. పేదలు పెద్దాస్పత్రికి వెళితే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనా అని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు నిర్లక్ష్యం వహించలేదని సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారామ్ అన్నారు. కలెక్టర్ వివరణ అడిగారని, డ్యూటీలో ఉన్న నర్సులకు నోటీసులు ఇచ్చామని తెలిపారు.

పెద్దాస్పత్రిలో ఎదుర్కొన్న ఇబ్బందులను వివరిస్తున్న గౌరి

సారు.. ఎప్పుడొస్తారో..?

- ప్రజలకు తప్పని ఎదురుచూపులు
- సమయానికి రాని ఎంపీడీఓ

శింగనమల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయానికి ఆయనే ఇన్‌చార్జ్. అలాంటి ముఖ్య అధికారే సమయానికి రాకపోతే ఇక సిబ్బంది పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. శింగనమల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నాలుగు నెలలు కిందట ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఆయన ఇంత వరకూ ఏ ఒక్కరోజూ ఉదయం 10 గంటలకు కార్యాలయానికి వచ్చిన సందర్భం లేదనే విమర్శలు ఉన్నాయి. మధ్యాహ్నం 12 గంటల తరువాత వస్తారని మండల ప్రజలు, అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, ప్రజలు పని నియమిత్తం వస్తే ఆ సారు.. వచ్చే వరకు ఎదురు చూడాల్సిందే. సచివాలయాలు, పాఠశాలలకు కూడా మధ్యాహ్నం తరువాతే వెళ్లి హడావుడి చేస్తారని ఆయా శాఖల ఉద్యోగులు వాపోతున్నారు. ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి ఆయన సమయానికి రాకపోవడంతో ఇతర శాఖల అధికారులు ఇబ్బంది పడినట్లు తెలుస్తోంది. కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు, సిబ్బంది పట్ల కూడా అనుచితంగా మాట్లాడుతారని తెలుస్తోంది. రాత్రి 7.30 గంటల వరకు రాజకీయ నాయకులతో పిచ్చాపాటిగా మాట్లాడుకుంటూ కార్యాలయంలో ఉంటారని, ఆయన తీరుతో సిబ్బంది సతమవుతున్నారు.

తనిఖీలకు వెళుతుంటా

ప్రతి రోజూ ఉదయం పూట విధుల్లో భాగంగా సచివాలయలు, పాఠశాలలు, ఇతర కార్యాలయాల తనిఖీలకు వెళుతుంటాను. కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఉండవసిన అవసరం లేదు. విజిట్ చేసిన తరువాత కార్యాలయానికి వచ్చేసరికి మధ్యాహ్నం అవుతుంది. విజిట్‌పై డైరీ కూడా రాస్తున్నాను.

- భాస్కర్, ఎంపీడీఓ, శింగనమల

RAYADURG MUNICIPALITY
e-procurment - Tender Notice
Tender Notice No.35/234/2025/E1 to54/234/2025/E1, Date:03-07-2025

Name of scheme	General Funds & 15th Finance Commission Grant
No.of Works	20 Nos
Total Estimated Amount	109.65 Lakhs
Bid Document download starting date	03-07-2025 @10.00 AM
Name and Address of Concerned Officer	Municipal Commisioner Rayadurg Municipality, Cell:9849905858

Further details can be seen @ e-procurement market place at https://tender.aperpocurement.gov.in

Sd/- Commissioner
Rayadurg Municipality.

మార్కెట్‌కు తరలించడానికి పండ్లను సిద్ధం చేస్తున్న కూలీ

ఆదాయంలో నేరేడు

మూడెకరాల్లో సాగు చేసిన రైతు

ఏడాదికి రూ.ఆరు లక్షల లాభం

ఔషధ గుణాలతో పెరుగుతున్న డిమాండ్

జెకురుపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన రైతు హరిదాస్ చౌదరి అల్లనేరేడు పంటతో అధిక లాభాలు గడిస్తున్నాడు. మూడేళ్ల కాలం కిందట ఆర్టీటీ పంపిణీ చేసిన బహు జేరి రకం అల్లనేరేడు మొక్కలు ఒక్కోటి రూ.40లతో కొనుగోలు చేశాడు. మూడు ఎకరాల్లో 140 మొక్కలను 20-20 దూరంలో నాటి బోరుబావి నీటితో సంరక్షించాడు. ఐదేళ్లకు పంట చేతికొచ్చింది. పూత, కాయలకు పురుగు ఆశించకుండా క్రిమి సంహారక మందులు పిచికారీ చేస్తున్నట్లు తెలిపాడు. మూడు ఎకరాలకు పురుగుమందులు, ఎరువులు, కూలీ ఖర్చు అన్నీ కలిపి ప్రతి ఏటా రూ. 80 వేల నుంచి రూ.90 వేలు పెట్టుబడి వస్తుందని రైతు తెలిపారు. దిగుబడి, మార్కెట్లో ధరను బట్టి ఏడాదికి ఐదారు లక్షల రూపాయాల ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. ఈ యేడాది తోటలోనే రూ.ఆరు లక్షలకు వ్యాపారులకే విక్రయించినట్లు తెలిపారు. పంట దిగుబడిని బట్టి ధరలో మార్పు ఉంటుందన్నారు. నేరేడు పండు మధుమేహం, జీర్ణక్రియ, మెదడు, గుండెకు ఔషధంగా పని చేస్తాయన్న నమ్మకంతో మార్కెట్లో డిమాండ్ పెరుగుతోందన్నారు.

దిగుబడిని చూపుతున్న రైతు హరిదాస్ చౌదరి

విరగ్గాసిన నేరేడు పండ్లు

ఉద్యాన పంటలే మేలు

మెట్ట భూముల్లో వర్షాధార పంటలు సాగు చేసి అప్పుల పాలయ్యాం. కష్టాల్లో ఉన్న రైతులకు ఉద్యాన పంటలు ఎంతో ఆదాయాన్నిస్తున్నాయి. నా కుమారుడు శశిధర్ సహకారంతో 15 ఎకరాల్లో మామిడి, అల్లనేరేడు, అరటి పంట సాగు చేస్తున్నాం. గిట్టుబాటు ధరతో పాటు మార్కెటింగ్ సౌకర్యం ఉంటే ఉద్యాన పంటల సాగు ఎంతో లాభదాయకం.

- హరిదాస్ చౌదరి, నరసాపురం

వీధికుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

- నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలో వీధికుక్కలు, పశువులు, పందుల సమస్యను ప్రభుత్వానికి నివేదించామనీ, పూర్తిస్థాయిలో పరిష్కారం చూపుతామని అనంత నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి పేర్కొన్నారు. నగరంలో అభివృద్ధి, సమస్యలపై కమిషనర్‌తో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ..

ప్రశ్న: అనంత నగర పాలక సంస్థ పరిధి ఎంత...?

కమిషనర్: అనంత నగరపాలక సంస్థ 376 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉంది. ఇందులో 50 డివిజన్లు, 28 రెవెన్యూ వార్డులు, 6 శానిటేషన్ సర్కిళ్లు ఉన్నాయి. 74వేల ఇళ్లు ఉన్నాయి. 3లక్షలకుపైగా జనాభా ఉంది.

ప్రశ్న: నగరంలో అభివృద్ధి ఎలా చేస్తున్నారు?

కమిషనర్: నగరంలో ఆదాయం, ఖర్చును బేరీజు చేసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధుల ఆధారంగా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాం.

ప్రశ్న: డంపింగ్ యార్డు సమస్యను ఎలా పరిష్కరిస్తారు?

కమిషనర్: జనాభా పెరుగుదలతో సమస్యగా మారిన డంపింగ్ యార్డుకు పరిష్కారమార్గం చూపాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాం. నగర సమీపంలో వందెకరాల స్థలం చూపితే డంపింగ్ యార్డు మార్చడానికి చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: నగరంలో వీధికుక్కలు, ఆవులు, పందుల సమస్య ఎక్కువగా ఉంది...?

కమిషనర్: అవును. వీధికుక్కలు, ఆవులు, పందుల సమస్యపై ఇప్పటికే పలు ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఎలా తరలించాలనే అంశంపై సమాలోచనలు చేస్తున్నాం. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: మెప్మా పరిధిలో మహిళా సంఘాలు ఎన్ని ఉన్నాయి?

కమిషనర్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో 4,062 స్వయం సహాయక మహిళా సంఘాల్లో 40,620 మంది సభ్యులు ఉన్నారు.

లాభాల డ్రాగన్..!

సేద్యంలో రాణిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

డ్రాగన్ పంట

- ఐదెకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ సాగు
- అధిక దిగుబడులు, ఆదాయం
- టెకీ వేమారెడ్డి విజయగాథ

నీటిశాతం తక్కువగా ఉండి, మెట్ట భూముల్లో పండే డ్రాగన్ ఫ్రూట్ పంట ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇంట సిరులు కురిపిస్తోంది. పంట సాగుకు ఒక్కసారి పెట్టుబడి పెడితే కొన్నేళ్ల వరకూ స్థిరమైన ఆదాయాన్ని ఇస్తుంది. అలాంటి పంటను సాగు చేస్తూ అధిక దిగుబడులతో పాటు ఆదాయాన్ని సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు అన్నమయ్య జిల్లా గుండ్లచెరువుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వేమారెడ్డి. ఉద్యోగం చేస్తూనే సేద్యంలో అధిక ఫలసాయం సాధిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు.

- ఆంధ్రజ్యోతి, నంబులపూలకుంట

వేమారెడ్డి

మార్కెట్‌కు తరలించడానికి సిద్ధంగా డ్రాగన్

వేమారెడ్డిది వ్యవసాయ కుటుంబం. చిన్నప్పటి నుంచి పొలం పనులు చూస్తూ, చేస్తూ విద్యాభ్యాసం కొనసాగించాడు. ఈక్రమంలోనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం ఈయనకు ఏడాదికి రూ.32 లక్షల ప్యాకేజీ ఉన్నట్లు తెలిపాడు. ఈయన భార్య కూడా సాఫ్ట్‌వేర్ ఇంజనీరే. ఇద్దరూ బెంగళూరులోనే పని చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. మంచి ప్యాకేజీ, విలాసవంతమైన జీవితం అయినా ఆ రైతు బిడ్డకు ఏదో తెలియని వెలితి. వ్యవసాయం చేయాలన్న కోరిక రోజురోజుకు పెరగసాగింది. ఈక్రమంలోనే సంప్రదాయ వ్యవసాయం కాకుండా ఆధునిక వ్యవసాయం వైపు మళ్లాడు.

సేద్యంపై మక్కువతో

60 సెంట్లలో మొదలు పెట్టి..

వేమారెడ్డికి తన తండ్రి నుంచి వారసత్వంగా 60 సెంట్ల భూమి వచ్చింది. అందులోనే జైన్‌రెడ్ రకం డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు చేశాడు. ఆ రకం పంటకు భూమి అనుకూలంగా లేకపోవడంతో దిగుబడి ఆశించిన స్థాయిలో రాలేదు. దీంతో అక్కడ వదిలేశాడు. తర్వాత భూములు తక్కువ ధరకు దొరికే నంబులపూలకుంట మండలంలోని జౌకల గ్రామం వద్ద 16 ఎకరాలు కొనుగోలు చేశాడు. అందులో కూడా డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు చేయాలని తలిచాడు. అందుకే ప్రయోగాత్మకంగా కేరళ నుంచి ఎల్లోఫైర్ రకం డ్రాగన్ ఫ్రూట్ కొమ్మలను రెండింటిని తెప్పించి సాగుచేశాడు. అవి కూడా ఇక్కడి నేలలకు సరిపోలేదు. దీంతో ఇక్కడి ఎర్ర నేలకు అనుకూలమైన అమెరికన్ బ్యూటీ, జైన్‌రెడ్ రకాలను మూడేళ్ల కిందట తెప్పించి సాగు చేశాడు. ఈ రెండు రకాలను ఎకరాకు వెయ్యి చొప్పున ఐదు ఎకరాల్లో సాగు చేశాడు. ఒక్కో మొక్కను రూ.50తో కొనుగోలు చేసినట్లు తెలిపాడు. ఒక్కో మొక్క జీవిత కాలం దాదాపు 30 సంవత్సరాలు ఉంటుందని వేమారెడ్డి తెలిపారు.

సాగు ఇలా..

డ్రాగన్ ఫ్రూట్ పంట సాగుకు స్తంభాలు, స్టేవైర్, కడ్డీలు, మొక్కలు మొత్తం కలిపి దాదాపు రూ.నాలుగైదు లక్షలు ఖర్చు అవుతుంది. ఆ తర్వాత దాదాపు మూడు దశాబ్దాల పాటు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉండదు. ఈపంటకు చీడపీడల బెడద ఉండదు. పంట సాగు చేయాలంటే ముంగారు వర్షాలకు ముందే కొమ్మలు నాటుకోవాలి. సేంద్రియ ఎరువులు వినియోగించాలి. కొమ్మలు నాటిన 11నెలలకు పూత పూస్తాయి. మొగ్గదశ నుంచి 52రోజులకు కాయలు కోతకొస్తాయి. కాయ కోసిన 16రోజులు వరకు నిల్వ ఉంచుకోవచ్చు. పొలం వద్దే కిలో రూ.120 వంతున వ్యాపారులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులకు ఒక్కసారి రెండువందల కిలోలు కోతకు వస్తున్నాయన్నారు. కాయదశలో ఉన్న సమయంలో సేంద్రియ ఎరువులు బాగా వినియోగిస్తే, ఒక్కో కాయ కిలో వరకు వచ్చే అవకాశం ఉంది. నీరు తక్కువగా వినియోగించాలి. ఫిబ్రవరి నెల తరువాత నెలకు ఒకసారి మాత్రమే నీరు అందించాలి. ఏప్రిల్, మే నెలలో ఉష్ణోగ్రత 42 డిగ్రీలు దాటితే కొమ్మలు పసుపు రంగులోకి మారిపోతాయి. ఎండకాలంలో పూర్తిగా కొమ్మలు ఎండిపోయి, ముంగారు వర్షాలకు చిగురించి, పచ్చగా మారుతాయి. మంచుకాలంలో ఫంగస్ రాకుండా నియంత్రించడానికి రసాయనిక మందులు వాడాల్సి ఉంటుంది.

మొగ్గ దశలో ఉన్న డ్రాగన్

ఏడాదికి నాలుగు కోతలు

సస్యరక్షణ పద్ధతులు పాటించి సేంద్రియ ఎరువులు వినియోగిస్తే సాగు చేసిన ఏడాదిలోనే పంట చేతికొస్తుంది. ఈపంట సాగు ప్రారంభంలోనే భారీ పెట్టుబడి తప్ప ఆ తర్వాత పెద్దగా ఖర్చులు ఉండవు. కలుపు, కూలీల ఖర్చు ఉండదు. కాయ కోతదశలో ఒకరిద్దరు కూలీలు రెండువందల కిలోలను కత్తెరతో కోయాల్సి ఉంది. పొలాల వద్దకే వ్యాపారులు వచ్చి టన్ను రూ.1.2లక్షల ప్రకారం కొనుగోలు చేస్తున్నారు. ఏడాదికి నాలుగు కోతలు ఉంటాయి. ప్రతి కోతకు ఎకరాకు 1.5 టన్నుల టన్నుల దిగుబడి వస్తున్నట్లు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వేమారెడ్డి తెలిపారు. పొలం వద్ద తన తల్లిదండ్రులు ఉంటారని, తాను ప్రతి శని, ఆదివారాల్లో అక్కడికి వెళ్లి పంటను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. డ్రాగన్‌ఫ్రూట్ ఆరోగ్యానికి మంచిదని, నీరు తక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ పంట సాగుకు ప్రభుత్వం ప్రోత్సహించాలని ఈ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సూచిస్తున్నారు.

పోలీసులతో చర్చించండి

- సమస్య, పరిష్కారం వివరాలు మా ముందు ఉంచండి
- ఇస్కాన్ ప్రతినిధులు, పోలీసులకు హైకోర్టు ఆదేశం
- రథయాత్ర సమస్యపై విచారణ నేటికి వాయిదా

అమరావతి, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఈనెల 5న నిర్వహించనున్న జగన్నాథ రథయాత్రకు సంబంధించి పోలీసు అధికారులతో ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలని ఇస్కాన్ ప్రతి నిధులను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. గురువారం సాయంత్రం అనంతపురం ఎస్‌డీపీవో వద్ద కూర్చొని రథయాత్రకు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలని పేర్కొంది. రథయాత్ర, మొహర్రం పండుగ ఊరేగింపు ఒకే రోజున ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకూడదనే ఉద్దేశంతోనే ఈ ఉత్తర్వులు ఇస్తున్నట్లు పేర్కొంది. సమస్యకు పరిష్కారం కనుగొని ఆ వివరాలను కోర్టు ముందు ఉంచాలని ఇస్కాన్ ప్రతినిధులు, పోలీసులకు స్పష్టం చేసింది. విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్.రఘు నందనరావు కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. అనంతపురంలో ఈనెల 5న ఇస్కాన్ తలపెట్టిన రథయాత్రకు అనుమతి ఇవ్వాలని ఆదేశిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ పోలీసులు అప్పీల్ దాఖలు చేశారు. అదే రోజున ముస్లింలు మొహర్రం పండుగ ఊరేగింపు ఉందని, ఈ రెండు ఒకే మార్గంలో వెళ్తే శాంతి భద్రత సమస్య తలెత్తే ప్రమాదం ఉందని, అందువల్ల సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాలని అప్పీల్‌లో కోరారు. ఈ అప్పీల్‌ను ధర్మాసనం లంచ్‌మోషన్‌గా స్వీకరించి అత్యవసరంగా విచారణ జరిపింది. పోలీసుల తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.... ఈ నెల 5న రథయాత్రకు అనుమతి ఇవ్వాలని ఇస్కాన్‌వారు పోలీసులను కోరారన్నారు. అదే రోజు మధ్యాహ్నం నుంచి ముస్లింల మొహర్రం పండుగ ఊరేగింపు ప్రారంభమౌతుందన్నారు. రథయాత్ర నిర్వహణకు ఇస్కాన్ ప్రతిపాదించిన దారిలో పలు మసీదులు ఉన్నాయని, ఈ ప్రాంతలో ముస్లిం జనాభా కూడా అధికంగా ఉంటుం దని వివరించారు. ఈనేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు ఈ నెల 5న ఇస్కాన్ రథయాత్రకు పోలీసులు అనుమతివ్వలేదన్నారు. అయితే ఇస్కాన్ ప్రతిపాదించిన రూట్లో రథయాత్రకు అనుమతివ్వాలని సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చారని, అందుకే అప్పీల్ వేశామన్నారు. ఇస్కాన్ రథయాత్ర ఈ నెల 4న లేదా 7న నిర్వహించుకుంటే అభ్యంతరం లేదన్నారు. రథయాత్రకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నామని ఇస్కాన్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ప్రతినిధులకు ఆహ్వానాలు కూడా అందజేశా మన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి కళాకారులు రానున్నారని, వారి టికెట్లు కూడా ఇప్పటికే బుక్కు అయ్యాయని వివరించారు. ఏజీ స్పందిస్తూ... అదే రోజు ప్రత్యామ్నాయ రూట్లలో రథయాత్రను నిర్వహించుకున్నా అభ్యంతరం లేదన్నారు.

ఒక్క రోజే జగన్నాథ రథయాత్ర

ఇస్కాన్ మందిర చైర్మన్ దామోదర్ గౌరంగదాస్

సమావేశంలో మాట్లాడుతున్న ఇస్కాన్ మందిర చైర్మన్ గౌరంగదాస్

అనంతపురం టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జగన్నాథ రథయాత్రను ఈనెల 5న ఒక్కరోజే నిర్వహించనున్నట్లు ఇస్కాన్ మందిర చైర్మన్ దామోదర్ గౌరంగదాస్ పేర్కొన్నారు. నగరశివారులోని ఇస్కాన్ మందిరంలో గురువారం ఆయన జగన్నాథ రథయాత్ర వివరాలను విలేకరులకు వివరించారు. 5, 6వ తేదీల్లో రథయాత్ర నిర్వహించేలా ముందే ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. మొహర్రం పండుగ నేపథ్యంలో ఆరో తేదీ కార్యక్రమాలకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో కార్యక్రమాన్ని రెండు రోజులకు బదులుగా ఒక్కరోజుకే పరిమితం చేసుకున్నట్లు తెలిపారు. 5న ఉదయం 10 గంటలకు లలితకళాపరిషత్‌లో సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథ స్వాములకు అభిషేకాలు, మధ్యాహ్నం 2.30 గంటలకు నగరపాలకసంస్థ కార్యాలయం ముందు నుంచి రథయాత్ర ప్రారంభమై సప్తగిరి సర్కిల్, క్లాక్‌టవర్, రాజురోడ్డు, శ్రీకంఠం సర్కిల్, పాతూరు, గాంధీ బజార్, బసవన్నకట్ట, ఐరన్ బ్రిడ్జి మీదుగా తిరిగి రాత్రి 7 గంటలకు లలితకళాపరిషత్‌కు చేరుకుంటుందన్నారు. కార్యక్రమానికి సినీ హీరో సుమన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, రాత్రి 7 గంటలకు సత్యగోపినాథ్ స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తారన్నారు.

సోలార్ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలపండి

ఆర్డీవో వసంతబాబు

మాట్లాడుతున్న ఆర్డీవో వసంతబాబు

కంబదూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలా..? వద్దా..? అన్న విషయాలపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఆర్డీవో వసంత బాబు.. గ్రామస్థులకు సూచించారు. గురువారం మండలంలోని చెన్నంపల్లిలో ఏపీఎన్‌హెచ్‌ఏఎల్, ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ కంపెనీల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు రైతులు, గ్రామస్థులతో అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆర్డీవో వసంతబాబు, తహసీల్దార్ బాలకిషన్, సోలార్ పవర్ ప్రాజెక్టు ప్రతినిధులు హాజరయ్యారు. ఆర్డీవో మాట్లాడుతూ.. గ్రామంలో ఏర్పాటు చేయబోతున్న సోలార్ ప్రాజెక్టు విషయంలో అధికారులకు అభ్యంతరాలు చెప్పుకోవచ్చన్నారు. భూసేకరణ, ఎకరాకు ఎంత ఇస్తున్నాం అన్న వివరాలు స్పష్టంగా ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రాజెక్టు ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్, రిటైర్డ్ తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, సర్పంచ్ కోకా ముత్యాలమ్మ, ఎన్‌టీపీసీ ఏజీఎంలు శివకుమార్, బాలాజీ పాల్గొన్నారు.

మార్పునకు నిర్దేశకుడు.. పవన్ కల్యాణ్

- అహుడా చైర్మన్ టీసీ వరుణ్

అనంతపురం వైద్యం, జూలై 3(ఆంధ్రజ్యోతి): కథానాయకుడిగా సమాజ మార్పునకు పవన్ కల్యాణ్ నిర్దేశకుడు అని అహుడా చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ పేర్కొన్నారు. గురువారం పవన్ కల్యాణ్ నూతన చిత్రం 'హరహర వీరమల్లు' ట్రైలర్ విడుదలను టీసీ వరుణ్‌తోపాటు అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు భవాని రవికుమార్.. మెగా అభిమానుల మధ్య వీక్షించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మంజునాథ్, పవన్‌కుమార్, మణికంఠ, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మీపతి, దివాకర్, సంజీవరాయుడు, విజయ కుమార్, హుస్సేన్, సంపత్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న టీసీ వరుణ్, భవాని రవికుమార్

పాజిటివ్ రెస్పాన్స్ పెంచండి : కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రజల్లో మరింత సంతృప్త స్థాయి, పాజిటివ్ రెస్పాన్స్ పెరగడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి డీఆర్డీఏ, పౌర సరఫరాలు, వైద్యఆరోగ్య, ఏపీఎస్ ఆర్టీసీ, మున్సిపాలిటీ, ల్యాండ్ సర్వే, అన్న క్యాంటీన్లు, విద్యుత్ తదితర శాఖల పనితీరుకు సంబంధించి ఐవీఆర్ఎస్ ద్వారా సర్వే చేశారు. దీనిపై గురువారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా స్పందన సర్వేను ఉన్నత స్థాయిలో సమీక్షిస్తున్నారని, అన్ని శాఖల వారు సంబంధిత అంశానికి సంబంధించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ తయారు చేయాలన్నారు. ప్రతి శాఖకు సంబంధించి ఐవీఆర్ఎస్ అనాలసిస్ సర్వే సంబంధించి పీపీటీ తయారు చేయాలని అధికారుల ను ఆదేశించారు.

శరవేగంగా..!

లక్ష్యం దిశగా హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు

భారీ యంత్రాలతో చేపడుతున్న వైనం

గడువులోపే పూర్తయ్యే అవకాశాలు

లైనింగ్ సందేహమే..!

అయినా.. నీటి పారుదలకు ఇబ్బంది లేదంటున్న అధికారులు

కసాపురం వద్ద పూర్తయిన కాలువ బండ్ వైడెనింగ్ పనులు

కెనాల్ డీప్‌కట్‌లో బ్లాస్టింగ్‌కు పనులు చేపడుతున్న దృశ్యం

గుంతకల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు లక్ష్యం దిశగా పరుగులు తీస్తున్నాయి. ప్రభుత్వం విధించిన గడువు కల్లా పనులను పూర్తిచేసి, కాలువను సిద్ధం చేయడంపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మరో వారం రోజుల్లో వైడెనింగ్, బండ్ అర్త్ వర్కులు పూర్తికానున్నాయి. బండ్ లైనింగ్ మినహా ఇతర పనులన్నీ పూర్తిచేస్తామని అధికారులు తెలియజేస్తున్నారు. హంద్రీనీవా కాలువ డీప్‌కట్‌లో కొన్నిచోట్ల బ్లాస్టింగ్ పనులు పెండింగులో ఉండగా.. గడువులోపు అవన్నీ పూర్తవుతాయని చెబుతున్నారు.

95 శాతం పూర్తి

డీప్‌కట్ బ్లాస్టింగ్‌లో రాళ్లను తొలగిస్తున్న దృశ్యం

సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి అనుగుణంగా నిలిచిపోయిన వైడెనింగ్ పనులను పునః ప్రారంభించారు. గత ఫిబ్రవరిలో రూ.3,873 కోట్లతో టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. మార్చి 15న పనులను ప్రారంభించారు. ఈనెల 12వ తేదీలోపు పూర్తిచేసి, ఖరీఫ్ సీజన్‌కల్లా హంద్రీనీవా కాలువను నీటి పారుదలకు సిద్ధంగా ఉంచాలని లక్ష్యం విధించారు.

హంద్రీనీవా తొలి దశ కింద 216 కి.మీ.ల కాలువ వెడల్పు పనుల కోసం కనీవినీ ఎరుగని రీతిలో భారీ సంఖ్యలో యంత్రాలను తెచ్చి వినియోగించారు. భూమికి సమాంతరంగా నీరు పారే ప్రదేశాల్లో మట్టికట్టలు, డీప్‌కట్‌లో రాళ్ల తొలిగింపుపై ప్రత్యేక దృష్టి సారించి, పనులు వేగవంతంగా నిర్వహించారు. కసాపురం గ్రామం వద్ద, 143 కి.మీ., 148 కి.మీ.ల వద్ద కాలువలో బ్లాస్టింగ్ పనులు మినహా వైడెనింగ్ పూర్తయింది. ఈనెల 12 వరకూ గడువు ఉండగా, ఆలోపే పనులు పూర్తవుతాయని, సిమెంటు లైనింగ్ పెండింగు పడినా తర్వాత పూర్తి చేసుకోవచ్చని అధికారులు వివరిస్తున్నారు. అర్త్ వర్కులు దాదాపు 95 శాతం పూర్తికాగా మరో పది, పదిహేను రోజుల్లో వైడెనింగ్ వందశాతం పూర్తి చేయనున్నారు.

లైనింగ్ పనులు పెండింగే..

హంద్రీనీవా వైడెనింగ్‌లో అర్త్ వర్క్, వైడెనింగ్‌తో పాటు బండ్ లైనింగ్, స్ట్రక్చర్స్ వద్ద లైనింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. గడువులోపు వైడెనింగ్ పనులను పూర్తిచేసే పరిస్థితులు ఉన్నా.. లైనింగ్ పెండింగ్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లాలోని సీపీ ప్యాపిలి వద్ద ఉన్న మట్టికట్టకు లైనింగ్ పనులు చేపట్టారు. కసాపురం, జీ కొట్టాల గ్రామాల వద్ద ఉన్న బండ్‌లకు ఇంకా కాంక్రీట్ లైనింగ్ పనులను చేపట్టలేదు. కాలువలో ఉన్న పలు వంతెనలు, యూటీఎస్‌ల వద్ద లైనింగ్ పనులను ప్రారంభించనేలేదు. ఈ పనులు ఈ సీజన్‌లో చేపట్టి, పూర్తి చేసే అవకాశాలు కనిపించడంలేదు. వైడెనింగ్ వరకూ వందశాతం వర్కులు పూర్తికానున్నాయి. పెండింగ్‌లో ఉన్న అరకొర అర్త్ వర్కులకు పక్షంరోజులు పట్టే అవకాశం ఉంది.

పదిరోజుల్లో పూర్తవుతాయి

జిల్లాలో హంద్రీనీవా కాలువ వైడెనింగ్ పనులు దాదాపు పూర్తయ్యాయి. బుగ్గసంగాల, కసాపురం గ్రామాల వద్ద డీప్ కట్‌లో బ్లాస్టింగ్ పనులు కొనసాగుతున్నాయి. అవన్నీ పదిరోజుల్లో పూర్తవుతాయి. కొంత సమయం లభిస్తే లైనింగ్ పనులు కూడా పూర్తయ్యే అవకాశం ఉంది. లైనింగ్ పనులు పూర్తి కాకున్నా, నీటి పారుదలకు సమస్యలేదు. పది రోజుల్లో వర్షాలు వచ్చి అంతరాయం కలగకపోతే పనులు సకాలంలో, గడువులోపే పూర్తిచేస్తాం.

-శ్రీనివాసనాయక్, హంద్రీనీవా గుంతకల్లు సర్కిల్ ఈఈ

పట్టుచీరల వ్యాపారి ఆత్మహత్య

జగదీశ్ (ఫైల్)

ధర్మవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన వెంకటనరసింహులు కుమారుడు జగదీశ్(34) గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. ఆయన తెలిపిన మేరకు.. జగదీశ్ పట్టు చీరల వ్యాపారం చేసేవాడు. ఈయనకు క్రికెట్ బెట్టింగ్ అలవాటు ఉండటంతో అప్పులపాలయ్యాడు. అధికంగా అప్పులు కావడంతో నాలుగు నెలల కిందట ఈయన భార్య గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పులు ఎక్కువగా ఉండటం, భార్య విడిచిపోవడంతో తీవ్రంగా మనస్తాపం చెందాడు. ఈక్రమంలోనే గురువారం బాత్‌రూంలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకు న్నాడు. కుటుంబసభ్యులు గమనించి మంటలు ఆర్పి జగదీశ్‌ను వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి సంతానం లేదు.

మానసిక సమస్యలతో వృద్ధురాలు..

కదిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్ల చెరువు కట్ట వీధిలో పాపులమ్మ(69) అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ ఇన్‌చార్జ్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న పాపులమ్మ ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారు. ఆ పక్క ఇంట్లో ఉంటున్న పెద్ద కూతురు గంగాదేవి గురువారం సాయంత్రం వెళ్లి పిలిచినా సమాధానం రాలేదు. దీంతో తలుపు తోసి ఇంట్లో వెళ్లి చూడగా.. పాపులమ్మ ఫ్యాన్‌కు ఊరి వేసుకుని కనిపించింది. దీంతో చుట్టుపక్కల వారిని పిలిచి, మృతదేహాన్ని కిందకు దించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కూతురు గంగాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఓఎంసీ గనుల్లో చోరీ

ఏడుగురి అరెస్ట్

రాయదుర్గం, జూలై 3(ఆంధ్రజ్యోతి): డి.హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం గ్రామం వద్ద ఉన్న ఓఎంసీ మైనింగ్ కొండల్లో సీబీఐ సీజ్ చేసిన యంత్రాలను చోరీ చేసి తరలిస్తున్న దుండగులను అరెస్టు చేసినట్లు సీఐ వెంకటరమణ తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. కర్ణాటకలోని తోరణగల్లు వద్ద ఉన్న కురేకుప్ప గ్రామానికి చెందిన మారుతి, వీరేష్, గాదిలింగ, గణేష్, బసవరాజు, ఉమాపతి, దొడ్డ బసప్ప బృందంగా ఏర్పడి ఓఎంసీలో సీజ్ చేసిన వాహనాలను తుక్కుగా మార్చి వాటిని విక్రయించి సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో వ్యూహాత్మకంగా ప్రవేశించారు. మొబైల్ క్రషర్‌తో పాటు తుక్కుపట్టిన వాహనాలను కత్తిరించేందుకు అవసరమైన గ్యాస్‌సిలిండర్లు, గ్యాస్ కట్టర్లను తీసుకొని టాటా ఏస్ వాహనంలో వెళ్లారు. వాటిని కత్తిరించేందుకు ప్రయత్నిస్తుండ గా పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి ఆక్సిజన్ సిలిండర్లతో పాటు గ్యాస్ కట్టర్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కర్ణాటకలోని ధర్మసాగరానికి చెందిన వీరేష్, ఉచ్చప్ప, ప్రకాష్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ శాఖ ఉద్యోగులకు చార్జ్ మెమోలు

అనంతపురంరూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మార్కెట్ కమిటీలో పనిచేసిన పలువురు ఉద్యోగులకు ప్రభుత్వం చార్జ్ మెమోలు జారీ చేసింది. 2022లో అనంతపురం వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అప్పట్లో మార్కెట్ కమిటీలో పనిచేసిన పలువురు అధికారులు, ఉద్యోగులకు గురువారం చార్జ్ మెమోలు జారీ అయ్యాయి. అప్పటి కార్యదర్శి రామమోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు కేశవకుమార్, నాగేంద్ర, జూనియర్ మార్కెట్ సూపర్‌వైజర్ సుశీల, గ్రేడర్‌గా పనిచేసిన బి.వేణుగోపాల్‌కు మెమోలు జారీ అయ్యాయి. వీరిలో కార్యదర్శిగా పనిచేసిన రామమోహన్‌రెడ్డి, గ్రేడర్‌గా పనిచేసిన వేణుగోపాల్ ఇటీవల పదవీ విరమణ చేశారు. సూపర్‌వైజర్లలో కేశవకుమార్ కళ్యాణదుర్గానికి, నాగేంద్ర కదిరి మార్కెట్ కమిటీ బదిలీ కాగా..సుశీల శింగనమల మార్కెట్‌లో పనిచేస్తున్నారు. సదరు అధికారితోపాటు సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పదిహేను రోజుల్లో మెమోలకు రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఇన్‌స్పైర్‌కు నమోదు చేసుకోండి: డీఈఓ

అనంతపురం విద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇన్‌స్పైర్‌కు నమోదు చేసుకోవాలని డీఈఓ ప్రసాద్‌బాబు, సైన్స్‌సెంటర్ క్యూరేటర్ బాలమురళి గురువారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన పెంచడంతోపాటు ఆవిష్కరణల నైపుణ్యాలను పెంపొందించేలా పిల్లలను ప్రోత్సహించాలన్నారు. నూతన ఆలోచనలతో ప్రాజెక్టులకు రూపకల్పన చేసి వెబ్‌సైట్‌లో నమోదుచేసి పంపాలన్నారు. అందులో ఎంపికైన ప్రాజెక్టులకు రూ.10వేలు చొప్పున కేంద్రప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. ప్రతి పాఠశాల నుంచి సైన్స్, లెక్కల టీచర్లు కలిపి కనీసం ఆరు ప్రాజెక్టులను నమోదుచేసి పంపాలని డీఈఓ ఆదేశించారు.

చీనీ టన్ను రూ.16వేలు

అనంతపురం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో గురువారం సీజనల్ రకం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా 16,670 ధర పలికినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.3.500, సరాసరిగా రూ.12వేలు పలికాయన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 675 టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.

హాస్టల్ పిల్లలను బిడ్డల్లా చూసుకోండి

వార్డెన్లకు బీసీ సంక్షేమ శాఖ డీడీ ఆదేశాలు

అనంతపురం విద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): సంక్షమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలని వార్డెన్లకు బీసీ సంక్షేమ శాఖ డీడీ ఖుష్బూకొఠారి ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిల్‌లో జిల్లాలోని బీసీ హాస్టల్ వార్డెన్లతో గురువారం సమావేశం నిర్వహించారు. డీడీ మాట్లాడుతూ.. హాస్టళ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి వార్డెన్ స్థానికంగా ఉంటూ పిల్లలకు మెనూ మేరకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పిల్లల చదువుతోపాటు వారి ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. హాస్టళ్ల మరమ్మతులకు రూ3.67 కోట్ల నిధులు కేటాయించారనీ, వాటితో అవసరమైన పనులు వెంటనే చేయించాలని ఆదేశించారు.

విచ్చలవిడిగా బెల్టుషాపులు

ఎక్సైజ్ ఆఫీస్ వద్ద ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఏఐవైఎఫ్ నాయకుల ధర్నా

అనంతపురం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో విచ్చలవిడిగా బెల్టుషాపులు, మద్యం అక్రమ విక్రయాలు కొనసాగుతున్నాయనీ, వాటిని అరికట్టాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద వారు గురువారం ధర్నా నిర్వహించారు. కార్యాలయం ముందు రోడ్డుపై కూర్చుని, నిరసన తెలిపారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మావతి, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకుడు కుళ్లాయిస్వామి మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా బెల్టుషాపులు భారీగా నిర్వహిస్తున్నారన్నారు. వాటిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఆ మేరకు అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పార్వతి, జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్రమ్మ, ఇతర నేతలు శ్రీనివాసులు, జానకి, యశోదమ్మ, ఏఐవైఎఫ్ నాయకులు సురేంద్ర, ముజీర్, నగేష్ పాల్గొన్నారు.

మొహర్రం కోసం చెట్లు కొట్టొద్దు: డీఎఫ్ఓ

అనంతపురం క్రైం, జులై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మొహర్రం కోసం చెట్లు నరకడం సరికాదని డీఎఫ్ఓ విగ్నేష్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటుతున్నారన్నారు. జిల్లాలో సైతం ఉపాధి హామీ పథకం కింద 3 లక్షల మొక్కలు పెంచామన్నారు. మొహర్రం వేళ చెట్లు నరికే, వాటిని కాల్చే ఆనవాయితీ ఉందన్నారు. ఈ ఆచారం హరితాంధ్ర ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందన్నారు. పండుగ కోసం ఎవరూ చెట్లు నరకవద్దని ఆయన సూచించారు.

బలవంతపు బదిలీ..!

కౌన్సెలింగ్‌కు హాజరైన మహిళా పోలీసులు

(5వ పేజీ తరువాయి)

తీసుకుని వెళ్లాలని హెచ్చరించినట్లు సమాచారం. చెప్పినట్లు వినకుంటే...చార్జెస్ ఫ్రేమ్ చేస్తామంటూ గట్టిగా హెచ్చరించినట్లు విమర్శలు వినిపించాయి. కొందరు చంటిబిడ్డలతో వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నా వినేవాళ్లు లేరు.

చంటి బిడ్డతో నేలపై తల్లి

అధికారుల తప్పులు.. పోలీసులపై ఒత్తిళ్లు

కౌన్సెలింగ్ ప్రక్రియ సజావుగా చేయాల్సిన బాధ్యత జిల్లా పోలీస్ శాఖది. కౌన్సెలింగ్‌కు ముందు సీనియారిటీ జాబితా ప్రదర్శించాలి. ఐదేళ్ల సర్వీసు పూర్తయిన ప్లేసులను క్లియర్ వేకెన్సీగా చూపించాలి. ఇది ఎక్కడా జరగలేదు. తొమ్మిది నెలలు, ఏడాది, రెండేళ్లు, మూడేళ్ల సర్వీస్ ఉన్న వాళ్ల ప్లేసులను కూడా కౌన్సెలింగ్‌లో ఖాళీలుగా చూపించారు. ఇది అధికారులు చేసిన తప్పిదం. వారు చూపించిన స్థానాలను ఉద్యోగులు కోరుకున్నారు. ఇందులో వారి తప్పేమీ లేదు. దీనికి అనంతపురం, సత్యసాయి జిల్లాల ఎస్పీలు బాధ్యులా లేక, బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించిన డీఎస్పీలు బాధ్యులా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పుడు వీరికి సుదూరంగా ఉన్న ప్లేసులు వస్తాయి. అర్హులైనా...అధికారులు చేసిన తప్పిదాలకు బలి కావాల్సి వస్తోంది.

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బంధువులు

కలెక్టర్, డీఐజీ పట్టించుకోరా..?

జిల్లా పోలీస్‌శాఖలో అంతమంది మహిళా ఉద్యోగులకు అన్యాయం జరుగుతున్నా.. కలెక్టర్, డీఐజీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. తొలిరోజు కూడా స్పౌజ్ కేటగిరీని దుర్వినియోగం చేశారు. అప్పట్లో కొందరు ఉద్యోగులు వ్యతిరేకించారు. ఆ రోజు అర్ధరాత్రి తీవ్ర గందరగోళంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. తీరా ముగిసిన తర్వాత కూడా సుమారు 80 మంది ఉద్యోగులకు ప్లేసులు తప్పుగా ఇచ్చి మళ్లీ కొత్తగా వేరే ప్లేసు ఇచ్చే యత్నాలు చేయడంపై అనేక విమర్శలు వస్తున్నాయి. ఈ అక్రమాలపై కలెక్టర్, డీఐజీ విచారణ చేయాలని బాధితులు కోరుతున్నారు.

ఆడబిడ్డల కన్నీరు

బలవంతపు బదిలీలతో కొందరు మహిళా పోలీసుల కంటతడి

ఆగ్రహం, ఆక్రోశాల వీడియోలు వైరల్

మండిపడుతున్న కుటుంబీకులు

అనంతపురం జిల్లా పోలీస్ శాఖలో జరుగుతున్న బలవంతపు బదిలీలతో చాలామంది ఆడబిడ్డలు కన్నీళ్లు పెట్టుకున్నారు. బదిలీల్లో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు(మహిళా పోలీసుల)కు గురువారం ఉదయం నుంచి రాత్రి వరకూ కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల 30న కౌన్సెలింగ్‌కు హాజరైన వాళ్లనే మళ్లీ రెండోసారి కౌన్సెలింగ్‌కు పిలిచి తీరని అన్యాయం చేశారంటూ చాలా మంది మహిళా పోలీసులు కన్నీళ్లు పెట్టుకున్నారు. కౌన్సెలింగ్ సమయంలోనే కొందరు ఉద్యోగులు 'మీరు చూపే ప్లేసులు వద్దు' అంటూ కన్నీళ్లు పెట్టుకుని బయటకు వెళ్లినట్లు సమాచారం. లోపల, బయట చంటిబిడ్డలు తల్లుల బాధలు వర్ణనాతీతం. ఆడబిడ్డలు కన్నీళ్లు పెట్టుకునే దృశ్యాలు చూసిన వారి వెంట వచ్చిన భర్తలు, కుటుంబీకులు ఆవేదనతో, ఆక్రోశంతో అరుస్తున్న, ఆగ్రహిస్తున్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'మీకు జరిగిన అన్యాయాన్ని మీరే ప్రశ్నించకుండా ఏడ్చుకుం టూ వస్తున్నారా? ఇంకా ఉద్యోగం చేయడానికి చేయడానికి సిగ్గు అనిపించడం లేదా..?' అంటూ బాధితుల కుటుంబీకులు ఆవేదనతో వాళ్ల వాళ్లనే తిడుతున్న వీడియోలు చాలా మందిని కదిలించాయి. మరీ ఇంత అన్యాయంగా, అడ్డగోలుగా బదిలీలు చేస్తున్నా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఏమాత్రం స్పందించకపోవడం విస్మయం కలిగిస్తోంది. రాష్ట్ర హోం మంత్రి పదవి ఓ మహిళ నిర్వహిస్తున్నా, ఆశాఖకు సంబంధించిన ఉద్యోగులకే అన్యాయం జరుగుతున్నా పట్టించుకోకపోవడం దారుణమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఇరువెందులలో ఘర్షణ

ఒకరి మృతి, 12 మందికి గాయాలు

దిబ్బ దారిపై వివాదమే కారణం

గొడవలో మృతిచెందిన గొల్ల శంకరప్ప

శింగనమల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఇరువెందులలో దిబ్బ దారి విషయంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతిచెందగా, 12 మంది గాయపడ్డారు. కర్రలతో పరస్పరం దాడులు చేసుకోవడంతో ఒక వర్గానికి చెందిన గొల్ల శంకరప్ప(60) మృతిచెందాడు. ఆయన కుమారులు నాగేంద్ర, నాగేష్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు, ఇరువెందులకు చెందిన హనుమన్న, దాసరి తిరుపాలు కుటుంబాలు గొర్రెల పోషణతో ఉపాధి పొందుతున్నాయి. హనుమన్న కుటుంబ సభ్యుడు మల్లికార్జుకు, దాసరి తిరుపాలుకు ఇంటి వద్ద కళ్ళచాలు, దిబ్బ విషయంలో గురువారం మధ్యాహ్నం గొడవ జరిగింది. దాసరి తిరుపాలు ఇంటి వద్దకు వెళ్లి మహిళలతో మల్లికార్జున గొడవపడ్డాడు. స్థానికులు సర్దిచెప్పడంతో సద్దుమణిగింది. మల్లికార్జున తాము లేనప్పుడు ఇంటి మీదకు వచ్చి గొడవ చేశాడని తెలుసుకున్న తిరుపాలు, ప్రభాకర్, రమేష్, బాలగంగి రెడ్డి, విశ్వనాథ్, రామచంద్ర, మహిళలతో కలసి కర్రలతో హనుమన్న ఇంటి మీదకు వెళ్లారు. హనుమున్న ఇంటి వద్ద ఉన్న అతని కుటుంబ సభ్యులు శంకరప్ప, హములన్న, నాగేంద్ర, నాగేశం, పెద్దిరాజుపై దాడి చేశారు. ఈ దాడిలో శంకరప్ప తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. అతని కుమారులు ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. వీరితో పాటు హములన్న, అతని కూమారులు పెద్దిరాజు, బాలగంగి రెడ్డి, చిన్న గంగారాజు గాయపడ్డారు. వీరి ఎదురుదాడిలో దాసరి తిరుపాలు వర్గానికి చెందిన శ్రీనివాసులు, రమేష్, శంకర్, నాగేంద్ర, తిరుపాలు గాయపడ్డారు. ఇరువర్గాల మధ్య గంటకుపైగా దాడులు, ప్రతిదాడులు జరిగాయి. దీంతో ఫ్యాక్షన్ గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. విషయం తెలియగానే సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ విజయ్ కుమార్ గ్రామానికి వెళ్లారు. శంకరప్ప మృతదేహాన్ని, గాయపడ్డవారిని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

మమ్మల్ని వదిలేసి వెళ్లావా.. మామా..

'గొర్రెల వద్దకు పోతాను.. చికెన్ వడ్డించు అని ఇప్పుడు అడిగితివే.. అప్పుడే మమ్మల్ని వదిలేసి వెళ్లావా మామా..' అంటూ శంకరప్ప మృతదేహం వద్ద ఆయన కోడళ్లు కన్నీరు మున్నీరుగా విలపించారు. గొడవ జరగక మునుపు శంకరప్ప భోజనం కోసం హడావుడి చేశారు. 'చీకటి పడుతోంది.. గొర్రెల వద్దకు వెళ్లాలి.. కొడుకు చికెన్ తెచ్చాడంటివే.. చేశావామ్మా..?' అని కోడలిని అడిగాడు. అనంతరం భోజనం చేసి బయటకు రాగానే ఆయనపై ప్రత్యర్థులు కర్రలతో దాడి చేశారు. దీంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

తల నరికి చంపేశారు..!

ముదిగుబ్బ వద్ద దారుణ హత్య

ముదిగుబ్బ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ముదిగుబ్బ బైపాస్ రోడ్డు సమీపంలో విశ్వనాథ్(43) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. సీఐ శివరాముడు తెలిపిన మేరకు, తనకల్లు మండలం యర్రగుంటపల్లి గ్రామానికి చెందిన విశ్వనాథ్, కదిరి పట్టణంలోని శివాలయం వీధిలో కాపురం ఉంటున్నాడు. వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ముదిగుబ్బ సమీపంలో ఇతన్ని హత్య చేసి.. తల.. మొండేన్ని వేర్వేరుగా పడేశారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, సీఐ శివరాముడు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహం వద్ద ఉన్న ఓ ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. తన భర్త పొలంలో ఉండగా మంగళవారం మధ్యాహ్నం ఎవరో ఫోన్ చేసి రమ్మన్నారని, అప్పుడు బయటకు వెళ్ళి తిరిగి రాలేదని విశ్వనాథ్ భార్య శ్యామల తెలిపారు. ఇంత దారుణంగా చంపడానికి కారణం వివాహేతర సంబంధమా? లేక ఆస్తి వివాదమా? అన్నది దర్యాప్తులో తేలుతుందని పోలీసులు అన్నారు. మృతునికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నియోజకవర్గ యాక్షన్ ప్లాన్‌పై సమావేశం

ధర్మవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన స్వర్ణాంధ్ర నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ సమావేశాన్ని గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. మంత్రి విజయవాడ నుంచి వీసీలో పాల్గొన్నారు. ఆర్డీఓ మహేశ్, ఎంపీడీఓ సాయిమనోహర్, విద్యావేత్త సురేంద్రనాయుడు, సీపీఏపీ సభ్యులు పాల్గొన్నారు. వైద్యం, విద్య, మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, సమగ్ర సామాజిక అభివృద్ధిపై దృ ష్టిపెట్టాలని నిర్ణయించారు. అధికారులు, సీపీఏపీ సభ్యులు కలిసి ప్రతిపాదనలను మంత్రికు ఇచ్చారు. ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఎస్కేయూ వీసీ నియామకానికి సెర్చ్ కమిటీ

అనంతపురంరూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నూతన వైస్ చాన్సలర్ నియామకానికి ప్రభుత్వం సెర్చ్ కమిటీని నియమించింది. ఆ మేరకు గురువారం ప్రభుత్వం జీఓను విడుదల చేసింది. ప్రభుత్వ నామినీగా రాయ్‌పూర్ ఐఐఎం డైరెక్టర్ రామ్‌కుమార్ కాకాని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నామినీగా గీతం యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ శివప్రసాద్, యూజీసీ నామినీగా లక్నో విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ అలోక్ కుమార్‌రాయ్‌ని నియమించింది. ముగ్గురు వీసీ నియామకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ముగ్గురిని ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తారు.

కల్తీ మద్యం అమ్మితే.. కేసులు

జిల్లా ఎక్సైజ్ శాఖాధికారి, సూపరింటెండెంట్ హెచ్చరిక

పుట్టపర్తిరూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాల్లో కల్తీ మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎక్సైజ్ శాఖాధికారి గోవిందనాయక్, సూపరింటెండెంట్ నరసింహులు గురువారం సంయుక్త ప్రకటనలో హెచ్చరించారు. మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించాల్సిందేనన్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అమ్మకాలు చేపట్టాలన్నారు. అనధికార మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎక్సైజ్ నేరాలపై 14405 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

కిక్కిరిసిన గూగూడు

నియంత్రించలేని అధికారులు..

స్వామిని దర్శించుకోకుండానే వెనుదిరిగిన భక్తులు


ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి మూలవిరాట్టు

నార్పల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మతసామరస్యానికి ప్రతీకగా నిలచిన గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిత్యపూజ నివేదన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి వేలాదిమంది భక్తులు స్వామిని దర్శించుకునేందుకు రావడంతో ఒక్కసారిగా ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఒక్కటే క్యూలైన్ ఏర్పాటు చేయటంతో అది కాస్త కిందపడిపోయింది. దీంతో ఇష్టానుసారంగా వేలాది మంది భక్తులు ఆలయం ముందుకు చేరుకోవడంతో ఒకరినికొకరు తోసుకున్నారు. గూగూడు ప్రధాన రహదారి భక్తులతో నిండిపోవడంతో కుళ్లాయిస్వామి దర్శనం గంటలతరబడి ఆలస్యమయింది. అధికారులు భక్తులను కంట్రోల్ చేయలేక నానా అవస్థలు పడ్డారు. చాలామంది భక్తులు కుళ్లాయిస్వామిని దర్శించుకోకుండా వెనుదిరిగారు. ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలమయ్యారని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కుళ్లాయిస్వామి చిన్న సరిగెత్తు కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ శోభ తెలిపారు.

డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే.. వేతనం

మున్సిపల్ సిబ్బందికి నెల జీతాలు ఆపేశాం: జేసీ ప్రభాకర్ రెడ్డి

మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి, జూలై 3(ఆంధ్రజ్యోతి): డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వేతనం మంజూరు చేస్తామని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. 84 మంది మున్సిపల్ ఉద్యోగులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారనీ, దీంతో వారికి నెల వేతనం ఆపేశామన్నారు. లైసెన్స్ చేయించుకుంటేనే మంజూరు చేస్తామని హెచ్చరించామన్నారు. స్థానిక తన నివాసంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా 70 శాతం మంది వాహనాలు నడుపుతుండడం శోచనీయమన్నారు. వేలు, లక్షలు పెట్టి వాహనాలు కొని ఇన్సూరెన్స్, లైసెన్స్ లేకుండా తిరుగుతున్నారన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబం ఎంత ఇబ్బంది పడుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలని సూచించారు. ఇన్సూరెన్స్, లైసెన్స్ ఉన్నట్లయితే ఆ కుటుంబానికి కొంతమేర ఆసరా దక్కుతుందన్నారు. విచిత్రమేమిటంటే వాహన తనిఖీలు చేసే.. పోలీసుల్లోనే కొంత మందికి డ్రైవింగ్ లైసెన్స్ లేదన్నారు. లైసెన్స్ ఫీజులు తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలని జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారిని కోరతామన్నారు. ఫీజులు తగ్గించి, లైసెన్స్ జారీ బాధ్యతను సచివాలయ ఉద్యోగులకు అప్పగిస్తే వారు ఇంటింటికీ వెళ్లి నెలలోపే వాహనదారులందరికీ లైసెన్స్, ఇన్సూరెన్స్ చేయిస్తారన్నారు. వాహనాలు కొనేటపుడే లైఫ్‌టాక్స్ విధిస్తున్నారనీ, ఇన్సూరెన్స్ కూడా చేయిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

జ్ఞానేశ్వర్ డబుల్.. కడపకు ట్రబుల్

పటిష్ట స్థితిలో చిత్తూరు

కొనసాగిన సీనియర్ మల్టీ వన్డే క్రికెట్ పోటీలు

జ్ఞానేశ్వర్

సుబ్రహ్మణ్యం

సంజయ్‌నాయుడు

ఆరిఫ్‌బాషా

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మల్టీ వన్డే క్రికెట్ పోటీల్లో చిత్తూరు ఆటగాడు జ్ఞానేశ్వర్ డబుల్ సెంచరీ సాధించాడు. దీంతో ఆ జట్టుకు భారీ ఆధిక్యం లభించింది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీ వన్డే క్రికెట్ పోటీలు గురువారం స్థానిక అనంత క్రీడా మైదానంలో కొనసాగాయి. వికెట్ నష్టపోకుండా 194 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 641 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇందులో 89 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఇన్నింగ్స్ ప్రారంభించిన జ్ఞానేశ్వర్ 264బంతుల్లో 30బౌండరీలు, 4సిక్సర్లతో 266 పరుగులు సాధించాడు. శశాంక్ శ్రీవత్స 117పరుగులు, ధరణికుమార్ 65, పృథ్వీరాజ్ 65పరుగులు చేశారు. దీంతో చిత్తూరు పటిష్ట స్థితికి చేరింది. కడప బౌలర్ అరీఫ్‌బాషా 4వికెట్లు పడగొట్టాడు. కడప తన తొలి ఇన్నింగ్స్‌లో 38.4ఓవర్లలో 125పరుగులకు ఆలౌట్ అయిన విషయం తెలిసిందే. అనంతపూర్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో కర్నూలు-నెల్లూరు జట్లు తలపడ్డాయి. ఓవర్‌నైట్ స్కోరు208/8తో తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు 241పరుగులకు ఆలౌట్ అయ్యింది. తొలి రోజు 85 పరుగులు సాధించిన కర్నూలు బ్యాటర్ సంజయ్‌నాయుడు గురువారం సెంచరీ(106)పూర్తి చేశాడు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు 42.5ఓవర్లలో 191పరుగులకు ఆలౌట్ అయ్యింది. బ్యాటర్ సుబ్రహ్మణ్యం 121పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో కర్నూలు 38ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 138పరుగులు చేసింది. జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి పోటీలను పర్యవేక్షించారు.

టీబీ డ్యాం నుంచి నదికి 58 వేల క్యూసెక్కుల నీరు

క్రస్ట్‌గేట్లు ఎత్తడంతో నదికి విడుదలవుతున్న నీరు

రాయదుర్గం, జూలై 3(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర జలాశయం నుంచి గురువారం సాయంత్రం 58,260 క్యూసెక్కుల నీరు నదికి వదిలారు. జలాశయానికి ఉన్న 32 క్రస్ట్‌గేట్లలో 20 గేట్లను 2.5 అడుగుల మేర ఎత్తి నీరు వదులుతున్నారు. ఎగువన పరివాహక ప్రాంతం నుంచి 28,932 క్యూసెక్కుల నీరు డ్యాంలో చేరుతోంది. ప్రస్తుతం డ్యాంలో 78.01 టీఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువన ఉన్న తుంగ జలాశయం నుంచి 34,990 క్యూసెక్కుల నీరు ఔట్‌ఫ్లోగా తుంగభద్రలోకి చేరుతోంది. ఈ నేపథ్యంలో ఇన్‌ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తమై క్రస్ట్‌గేట్లను ఎత్తి నదికి వదులుతున్నారు.

రాయితీ విత్తన వేరుశనగ పట్టివేత

ఉరవకొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లత్తవరం రోడ్డులో ఉన్న శివ బాలాజీ అగ్రి ఎంటర్ ప్రైజెస్‌లో నిల్వ చేసిన రాయితీ విత్తన వేరుశనగ కాయలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ దుకాణంలో రాయితీ విత్తన కాయలను నిల్వ ఉంచినట్లు ఏపీ సీడ్స్ అధికారులకు డీఎం సమాచారమందించారు. దీంతో స్థానిక వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు అక్కడికి చేరుకుని 25 బ్యాగుల రాయితీ స్టాకు ఉన్నట్లు నిర్ధారించారు. రాయితీ వేరుశనగ కాయలను గోడౌన్‌లో ఉంచి, యజమాని పారిపోయినందున ఆ షాపును సీజ్ చేసినట్లు తెలిపారు. దీనిపై లోతుగా విచారణ చేస్తామని ఏఓ రామకృష్ణ తెలిపారు.

బదిలీ టీచర్లకు ఉపశమనం

ఎంటీఎస్ టీచర్లు వచ్చి ఉంటే రిలీవ్

అనంతపురం విద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇటీవల బదిలీల్లో ఇతర పాఠశాలలకు వెళ్లి.. నిబంధనల మేరకు మరో టీచర్ రాకపోవడంతో రిలీవ్ కాని ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగింది. అనేకమంది టీచర్లు కొత్తపాఠశాలలో జాయిన్ అయి మళ్లీ పాత పాఠశాలలకు వెళ్లి పనిచేస్తున్నారు. ఈ సమయంలో ఎంటీఎస్ టీచర్లను సర్దుబాటు చేసి బదిలీ చేశారు. ఎంటీఎస్ టీచర్లు ఆ స్కూళ్లకు వెళ్లి ఉంటే.. బదిలీ అయిఅక్కడే ఉంటున్న రెగ్యులర్ టీచర్లను రిలీవ్‌చేసి కొత్తపాఠశాలలకు పంపాలని గురువారం డీఈఓ ప్రసాద్‌బాబు ఆదేశాలు ఇచ్చారు. దీంతో బదిలీ టీచర్లకు ఉపశమనం కలిగింది.

బంగారం కొనబడును



మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్‌క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్‌డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ.సంప్ర।7382114647

AJA- 237895

ఉచిత విద్యావకాశాలు

ఇంటర్‌పాస్ స్టూడెంట్స్‌కి B.Sc (Nursing). B.Sc (MLT),BPT (పీజీఓథెరపీ) GNM (Nursing) DMLT (బ్లడ్‌టెస్ట్ కోర్సు) Goverment సీట్స్‌కి అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫ్రీ ఎడ్యుకేషన్ మరియు ఫ్రీ హాస్టల్ కలదు. సంప్ర: జి.మురళి,అనంతపురం సెల్ :9030661651.

AJA- 237894

SALE OR RENT

6.30 ACERS OF INDUSTRIAL LAND WITH 28000 SQFT SHEDS, 230 KVA POWER AVAILABLE NEXT TO B-H, MAIN ROAD, HINDUPUR. CONT: 9347064164,7989038751.

AJA-237896

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
చిన్న ప్రకటన పెద్ద స్పందన

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

'రైతు సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం'

శింగనమల, జూలై 3(ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కారిస్తామని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్ తెలిపారు. మండలకేంద్రంలో గురువారం ప్రజా పరిష్కార వేదికను నిర్వహించారు. ఇందులో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో శింగనమల, మట్లగొంది, ఆకులేడు, లోలూరు గ్రామాల రైతులు అర్జీల ద్వారా తెలిపిన భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషారెడ్డి, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి, సర్వేయర్ స్టీఫెన్, వీఆర్‌ఓ ఎర్రితాతయ్య, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

తగరకుంటలో సుపరిపాలనలో తొలిఅడుగు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

కనగానపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తగరకుంట గ్రామంలో గురువారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరిగి ప్రజలకు కరపత్రాలు అందజేస్తూ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ యాతం పోతలయ్య సర్పంచ్ మాధవరాజు, క్లస్టర్ ఇన్‌చార్జి పూజారి రాజాక్రిష్ణ, నాయకులు బోదుల స్వాతి, వెంకటేష్, బొమ్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన..

సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పరిటాల సునీత శుక్రవారం మండలంలోని ముక్తాపురం గ్రామంలో పర్యటించనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ యాతం పోతలయ్య తెలిపారు. అనంతరం కనగానపల్లిలో నీటిశుద్ధిప్లాంటును ప్రారంభిస్తారన్నారు.

పలు గ్రామాల్లో..

సీకే పల్లిలో కరపత్రాలను అందజేస్తున్న టీడీపీ నాయకులు

చెన్నేకొత్తపల్లి/ రామగిరి: చెన్నేకొత్తపల్లిలో టీడీపీ శ్రేణులు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం రెండో రోజూ నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి, నాయకులు అంకే అమరేంద్ర, యజ్ఞేశంకర్, చెన్నకేశవులగౌడ్, ఏపీ శ్రీనివాసులు, సూర్యనారాయణరెడ్డి, రామాం జి, కానశివారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు. అలాగే రామగిరి మండలకేంద్రంతో పాటు పేరూరు గ్రామంలో నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వడ్డిసుబ్బ, టైలర్ నరసింహులు, దండోరా శ్రీరాములు, మల్లికార్జున, శ్రీనివాసులు, ద్రోణాద్రి, చిత్తరంజన్, ఆవులముత్యాలు తదితరులు తొలిఅడుగు కార్యక్రమం చేపట్టారు.

ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోండి

అనంతపురం విద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యాహక్కుచట్టం మేరకు ఉచిత సీట్లు ఇవ్వని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌బీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వారు డీఈఓ ప్రసాద్‌బాబును కలిసి మాట్లాడుతూ వినతిపత్రం అందజేశారు. జిల్లాప్రధానకార్యదర్శి పృథ్వీ మాట్లాడుతూ.. పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఉచిత సీట్లు పొందిన విద్యార్థుల నుంచి పుస్తకాల పేరుతో రూ.5వేలు వసూలు చేస్తున్నాయని తెలిపారు. ఆ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు అశోక్, హర్షవర్ధన్, అరుణ్, కళ్లాయిస్వామి పాల్గొన్నారు.

ముందస్తు చర్యలతో అగ్ని ప్రమాదాలు దూరం

అనంతపురం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ముందస్తు చర్యలతో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చునని, ప్రమాదాల వేళ వెంటనే జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని జిల్లా అగ్నిమాపకశాఖాధికారి శ్రీనివాసరెడ్డి సూచించారు. అనంతపురం రూరల్ మండలం వడియంపేటలో ఉన్న సప్తగిరి క్యాంపర్ ఫ్యాక్టరీలో గురువారం ఆయన సిబ్బందితో కలిసి అగ్నిప్రమాదాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఫ్యాక్టరీలో కెమికల్ స్టోరేజ్ యార్డ్ దగ్గర అగ్ని ప్రమాదాలప్పుడు తీసుకోవాల్సిన చర్యలను ఫ్యాక్టరీ సిబ్బందికి వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏం జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలా స్పందించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, ఫ్యాక్టరీ మేనేజర్ హనీఫ్, సహాయ అగ్నిమాపక అధికారి లింగమయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు, రేపు ఈయూ ఆధ్వర్యంలో ధర్నా

అనంతపురం టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ శుక్ర, శనివారాల్లో జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టనున్నట్లు ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీఎస్ ఖాన్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ ఉద్యోగులందరూ విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న బుల్లెట్లు

అనంతపురం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనంతపురం వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, 4వ పట్టణ పోలీసులు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ట్రాఫిక్ సమస్య లేకుండా పలు వాహన తనిఖీలు చేశారు. గంజాయి, అక్రమ మద్యం తరలింపు, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్ వంటివి అరికట్టడానికి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.

40 బుల్లెట్ల సైలెన్సర్లు తొలగింపు

నగరంలోని అధిక సౌండ్ చేస్తూ..బుల్లెట్లు నడిపే వారిపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు. ట్రాఫిక్ సీఐ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా సౌండ్ పొల్యూషన్ చేస్తున్న 40 మందికి చెందిన బుల్లెట్లను స్వాధీనం చేసుకుని సైలెన్సర్లు తొలగించి జరిమానా విధించారు.

చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షం

● తొలి అడుగులో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

ప్రజలకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

అనంతపురం క్రైం/రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం రుద్రంపేట పంచాయతీలోని చంద్రబాబునాయుడు కొట్టాలలో నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యేతోపాటు టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ పాల్గొనగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం వారు ఇంటింటికీ తిరుగుతూ... ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు గతంలో 'మీ ఇంటికి మీ ఎమ్మెల్యే' కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు కాలనీలో 30 ఏళ్లుగా ఉన్న విద్యుత్ లైన్ల మార్పిడి సమస్యను పరిష్కరించడాన్ని ఎమ్మెల్యేకు గుర్తు చేసి ఆనందం వ్యక్తం చేశారు. తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగన్ అమరావతిని నాశనం చేస్తే.. సీఎం చంద్రబాబు 40 వేల కోట్లకు పైగా ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నారన్నారు. అలాగే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని, ఇప్పటికే చాలావరకు అమలు చేశారని తెలిపారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జయరాం నాయుడు, గౌస్ మొద్దీన్, లక్ష్మీనరసింహ, గుర్రం నాగభూషణ, ఫిరోజ్ అహ్మద్, తేజస్విని, రాజారావు, సరళ, సుధాకర్‌యాదవ్, మోహన్‌కుమార్, పీఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కొండన్న, నెట్టం బాలకృష్ణ, సింగవరం రవి, భక్తవత్సల నాయుడు, బాలప్ప, ఎంఎస్ బాషా, మారుతీ నాయుడు, ఈడిగి నాగభూషణం, వెంకటరాముడు, కొత్తకోట ఖాసీం, వడ్డే భవాని తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై జోక్యం చేసుకోవాలి

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు గురు వారం స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించుకోలేక ఇబ్బందులకు పడుతున్నారన్నారు. వెంటనే వారికి వేతనం పెంచాలన్నారు. ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు చిరంజీవి, కోశాధికారి వేణుగోపాల్, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ ఎస్ఈగా మురళీకృష్ణ

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): రోడ్డు భవనాల శాఖ ఎస్ఈగా మురళీకృష్ణ నియమితులయ్యారు. నెల్లూరు ఈఈగా ఉన్న ఆయనకు ఎస్ఈగా పదోన్నతి కల్పిస్తూ ఇక్కడికి బదిలీ చేశారు. గత ఏడాది అక్టోబరులో రెగ్యులర్ ఎస్ఈగా ఉన్న ఓబుళరెడ్డి రిటైర్డ్ అవగా.. డిసెంబరు వరకు నేషనల్ హైవే ఎస్ఈ హరిప్రసాద్‌బాబు ఇన్‌చార్జిగా కొనసాగారు. డిసెంబరు నుంచి ఇప్పటి వరకు అనంతపురం డివిజన్ ఈఈ రాజగోపాల్ ఇన్‌చార్జి ఎస్ఈగా వ్యవహరించారు. ఇక ఇప్పుడు మురళీకృష్ణ వచ్చారు. అలాగే అనంతపురం డివిజన్‌లో డీఈగా చేస్తున్న పద్మనాభరెడ్డి పదోన్నతిపై ఈఈగా ఆదోనికి బదిలీ అవగా.. ఆయన స్థానంలోకి నంద్యాల నుంచి గురుప్రసాద్ వచ్చారు. నేషనల్ హైవే డిప్యూటీ ఎస్ఈగా చిత్తూరులో ఉన్న ఈఈ టీఎల్‌వీకృష్ణను ఇక్కడకు బదిలీ చేయగా...ఇక్కడ పనిచేస్తున్న రమాదేవిని చిత్తూరుకు బదిలీ చేశారు.

నేడు అల్లూరి సీతారామరాజు జయంతి

అనంతపురం విద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను శుక్రవారం అధికారికంగా నిర్వహించనున్నట్లు డీటీడబ్ల్యూఓ రామాంజనేయులు గురువారం ప్రకటనలో తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో ఉదయం 10:30 గంటలకు కలెక్టర్ ఆధ్వర్యంలో వేడుకలు జరగనున్నట్లు చెప్పారు. జిల్లాఅధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన కులసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జాగ్రత్తగా పని చేసుకోండి

● ఎస్సీ హాస్టళ్ల వార్డెన్లకు ఏఎస్‌డబ్ల్యూఓ హెచ్చరిక

అనంతపురంవిద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): పదేపదే చెబుతున్నా.. పరిస్థితులు బాగలేవు.. చాలా జాగ్రత్తగా పనిచేసుకోండని వార్డెన్లకు ఏఎస్‌డబ్ల్యూఓ దామోదరరెడ్డి హెచ్చరించారు. జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన ఎస్సీసంక్షేమహాస్టళ్ల వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. తొలుత హాస్టళ్ల వారీగా అడ్మిషన్లు గురించి ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమహాస్టళ్ల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ జరుపుతోందన్నారు. కనుక జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. పిల్లల హాజరును ప్రతి రోజు తీసుకోవాలని, నాణ్యమైన పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలని, నిరంతరం హాస్టళ్లలోనే ఉంటూ పర్యవేక్షణ చేయాలని, పిల్లల చదువు పట్ల శ్రద్ధ చూపించాలని తెలిపారు. ఎస్సీహాస్టళ్ల వార్డెన్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

రాప్తాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జయలక్ష్మి ఆధ్వర్యంలో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది ఇందులో ఎంపీడీఓ మాట్లాడుతూ.. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి పనులు త్వరగా పూర్తవుతాయన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను గ్రామాల్లో అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. అనంతరం పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ హేమావతి, వైస్ ఎంపీపీ రామాంజినేయులు, వరలక్ష్మి, సర్పంచులు ఉజ్జినప్ప, శీనయ్య, నరేష్, ఎంపీటీసీ జాఫర్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు

మండలం సర్వ సభ్య సమావేశానికి కొంతమంది మండల అధికారులు హాజరుకాకపోవడంతో ఎంపీడీఓ విజయలక్ష్మి వారికి షోకాజ్ నోటీసులు అందచేయాలని సిబ్బందిని ఆదేశించారు. బీసీ వెల్ఫేర్, పశువైద్యం, ఉద్యాన శాఖ, ఏపీఎస్ఆర్‌టీసీ, ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చినా హాజరుకాకపోవడంతో వారికి షోకాజ్ నోటీసులు అందజేస్తున్నట్లు చెప్పారు.

సబ్సిడీ బియ్యం పట్టివేత

అనంతపురం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న 87 బ్యాగుల సబ్సిడీ బియ్యాన్ని అనంతపురం విజిలెన్స్, రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. గురువారం డి హిరేహాళ్ మండలం లింగమనహళ్లి గేటు వద్ద వాహన తనిఖీ చేస్తుండగా కర్ణాటక నుంచి బొలెరో వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్న 87 బ్యాగుల సబ్సిడీ బియ్యాన్ని అధికారులు గుర్తించారు. వాటిని తహసీల్దార్ సురేష్‌బాబుకు స్వాధీనం చేశారు. బియ్యం తరలిస్తున్న డ్రైవర్ తిప్పేశ, వాహన యజమాని సురేష్‌పై డి హిరేహాళ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. తనిఖీల్లో సీఐ జమాల్‌బాషా, డీసీటీఓ సురేష్‌కుమార్, సీఎస్‌డీటీ సురేష్‌బాబు పాల్గొన్నారు.

వసీం.. నోరు అదుపులో పెట్టుకో: టీడీపీ

అనంతపురం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మేయర్ వసీం నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, ఎమ్మెల్యే దగ్గుపాటిని విమర్శించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేట్ రాజారావు మాట్లాడారు. ఐదేళ్లు జగన్ బుద్ధిలేని పనులు చేయడంతోనే ఎమ్మెల్యే దగ్గుపాటి జగన్‌కు బుద్ధి లేదంటూ మాట్లాడారన్నారు. రాష్ట్రాన్ని ఆయన నాశనం చేస్తే...చంద్రబాబు మళ్లీ అభివృద్ధి చేస్తూ గాడిలో పెడుతున్నారన్నారు. మేయర్‌కు అనంత వెంకట్రామిరెడ్డి ఫోబియా పోలేదన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటిని ఏది పడితే అది మాట్లాడటం సరికాదన్నారు. ఇప్పటి నుంచైనా జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు.

హామీలు అమలు చేయకపోతే ఉద్యమిస్తాం: సీపీఐ

మహాసభలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

గార్లదిన్నె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయకపోతే ఉద్యమాలు చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో గురువారం సీపీఐ మహా సభ జరిగింది. ఇందులో జాఫర్‌తో పాటు జిల్లా సహాయక కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి టీ.నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్ప యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు శ్రీనాథ్‌చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా తొలుత స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు ర్యాలీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జాఫర్ మాట్లాడారు. ప్రధాని మోదీ హక్కులను కాలరాసే విధంగా పాలన సాగిస్తున్నారన్నారు. దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతులో పెట్టి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి పేదలకు ఇల్లు నిర్మిస్తామని చెప్పిన వాగ్దానాలు ఆవిరైపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం కూడా హామీలను నెరవేర్చలేకపోతోందన్నారు. ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీపీఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ముకుందాపురం రాముడు, సహాక కార్యదర్శిలుగా వన్నూరుస్వామి, రామకృష్ణతో పాటు 21 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శర్మాస్‌వలి, బషీర్, అంజనమ్మ, శివమ్మ, సాధిక్, నారాయణస్వామి, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ నిర్మాణానికి నేడు భూమిపూజ

రాప్తాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం పక్కన శుక్రవారం ఉదయం అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ చేసేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు గురువారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

ద్విచక్ర వాహనం అపహరణ

రామగిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పెనుబోలు గ్రామ సమీపంలో గురువారం ద్విచక్రవాహనం చోరీకి గురైంది. గ్రామానికి చెంది న బీరే వెంకటేశులు ద్విచక్రవాహనాన్ని పొలం వద్ద పార్క్ చేసి ఉండగా.. గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు బాధితుడు పోలీసుకు ఫిర్యాదు చేశాడు. తాను పొలంలో పనులు చేసుకుంటుండగా.. వాహనాన్ని అపహరించారన్నారు. ఎస్ఐ సుధాకర్‌యాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

టీడీపీ మండల కన్వీనర్ పదవికి పోటాపోటీ

గార్లదిన్నె, జూలై 3(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పోస్టుకు తెలుగుతమ్ముళ్లు పోటీ పడ్డారు. పార్టీ మండల కన్వీనర్ పోస్టు ఈనెల 5వ తేదీ లోపు భర్తీ చేయాలని పార్టీ ఆదేశించడంతో గురువారం గార్లదిన్నెలో టీ కన్వెన్షన్ హాల్‌లో మండల కన్వీనర్‌ను నియమించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఇందుకు జిల్లా ప్రచార కార్యదర్శి, మం డల పరిశీలకులు కూచేహరి, మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కన్వీనర్ పదవి దక్కించుకునేందుకు పోటీ పడ్డారు. ఆ పదవికి ఆసక్తి కనబరుస్తున్న నాయకుల నుంచి మండల పరిశీలకులు పేర్లు స్వీకరించారు. దీంతో 18 మంది ఆశావహులు పేర్లు ఇచ్చినట్లు పరిశీలకుడు కూచేహరి తెలిపారు. త్వరలోనే పరిశీలించి కన్వీనర్‌ను, కో కన్వీనర్‌ను నియమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుర్రం ఆదినారాయణ, నాయకులు గేటుక్రిష్టారెడ్డి, పాండు, గుత్తాబాలకృష్ణ, వెంకట్రామిరెడ్డి, జయరాం, పుల్లన్న, సుంకన్న, ఎర్రిస్వామి, అంజి, బాబయ్య, సామాల మధు, రామాంజి, నరసింహారెడ్డి, చితంబరప్ప, గుత్తాహరి, చల్లానాగరాజు, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

తాటిచెర్లలో సుపరిపాలనలో తొలిఅడుగు

● పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కరపత్రాలు పంపిణీ చేస్తున్న పరిటాల సునీత

అనంతపురం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాటిచెర్ల గ్రామంలో గురువారం సుపరిపానలో తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. బీసీ కాలనీలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిలో అందించిన సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు కరపత్రాలు అందజేస్తూ వివరించారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను ఆరా తీశారు. గత ప్రభుత్వంలో తొలిగించిన పింఛన్లు, రేషన్ కార్డుల గురించి స్థానికులు ఎమ్మెల్యేతో ప్రస్తావించారు. వీటన్నింటినీ కచ్చితంగా త్వరలోనే అందజేస్తామని ఆమె హామీ ఇచ్చారు. పార్టీలను చూసి పథకాలు అమలు చేసే ప్రభుత్వం తమది కాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే విత్తన కందులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తర్వాత సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యామిత్ర కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ వెంకటనాయుడు, ఏపీఓ నాంచారమ్మ, పీఆర్ జేఈ శేషయ్య, వ్యవసాయాధికారి వెంకట్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ జింకాసూర్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి పాములరాయి రఘు, కాపుకార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాములరాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌యాక్టును ఉపసంహరించుకోవాలి

అనంతపురం విద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ యాక్టును ఉపసంహరించుకోవాలని యునైటెడ్ జాయింట్ యాక్షన్‌కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం వారు డీఆర్వో మలోలను కలిసి మాట్లాడారు. వక్ఫ్ యాక్టు రాజ్యాంగ విరుద్ధమన్నారు. దీని వల్ల ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ యాక్టును ఉపసంహరించుకునేంతవరకు పెద్దఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. అనంతరం డీఆర్వోకు వినతి పత్రం అందజేశారు. కమిటీ కన్వీనర్ సీపీఐ జాఫర్, సభ్యులు మేయర్‌వసీం, అల్లీపీరా, మున్నా, నదీమ్, రిజ్వాన్, యాసిర్, నవాజ్, హాజీపీరా,జిలాన్,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే కొత్త కమిటీలు: ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి టీడీపీ నూతన కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ తెలిపారు. నగరంలోని కార్యాలయంలో గురువారం రాత్రి ఆయన పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు, కర్నూలు అర్బన్ అథారిటీ(కుడా) ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు, ఇతర నేతలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. టీడీపీ నూతన కమిటీల ఎంపిక తుది దశకు వచ్చిందన్నారు. త్వరలోనే నగర కమిటీ, క్లస్టర్ ఇన్‌చార్జులు, డివిజన్ ఇన్‌చార్జుల వివరాలు ప్రకటిస్తామని తెలిపారు. అందరి అభిప్రాయాలు స్వీకరించామని, పార్టీలో కష్టపడిన వారందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, కుమ్మర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పోతులయ్య, అనంతపురం అర్బన్ పరిశీలకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలల ఆరోగ్యాన్ని సంరక్షించాలి

● ఆర్బీఎస్కే కో ఆర్డినేటర్ డాక్టర్ నారాయణస్వామి

చిన్నారిని పరీక్షిస్తున్న వైద్యులు.

అనంతపురం వైద్యం, జూలై 3(ఆంధ్రజ్యోతి): నవజాత శిశువు నుంచే వైద్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించి బాలల ఆరోగ్యాన్ని సంరక్షించాలని రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమం(ఆర్బీఎస్కే) జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నారాయణస్వామి సూచించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని డీఈఐసీలో గురువారం చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ బరువు తక్కువగా జన్మించిన చిన్నారులకు, నెలలు నిండకముందే పుట్టిన పిల్లలకు, గుండె జబ్బులు తదితర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా 23మంది పిల్లలకు రెడ్‌కామ్ అనే పరికరంతో స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. అనంతరం కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులు చిన్నారులను పరీక్షించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జగదీష్, కంటి పరీక్ష నిపుణురాలు జ్ఞానప్రసన్న, మేనేజర్ రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

● పశుసంవర్ధక శాఖ జేడీ సుధాకర్

అనంతపురం అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పాడి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక చొరవ చూపాలని పశుసంవర్ధక శాఖ జేడీ సుధాకర్ ఆదేశించారు. తన కార్యాలయం నుంచి గురువారం ఆయన డీడీలు, ఏడీలు, వెటర్నరీ డాక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల పదో తేదీలోపు లక్ష్యం మేరకు నట్టల నివారణ, థైలేరియాసిస్ నివారణ వాక్సిన్‌లు వేయడాన్ని పూర్తి చేయాలన్నారు. ఈనెల ఏడో తేదీ నుంచి 14 వరకు పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా స్థానికంగా సమావేశాలు నిర్వహించి, గడ్డి పెంపకం, లాభాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జూన్ 6 ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేసేలా చొరవ చూపాలన్నారు.

27 మందికి షోకాజ్ నోటీసులు

శింగనమల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలో ఈనెల ఒకటవ తేదీన పింఛన్ల పంపిణీలో అలస్యంగా లాగిన్ అయిన 27 మంది సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీఓ భాస్కర్ షోకాజ్ నోటీసులు అందజేశారు. ఉదయం 6:30 గంటలకు లాగిన్ ఓపెన్ చేసి పించన్ దారులకు పింఛన్లు అందజేయాల్సి ఉంది. అయితే 8గంటలు అయిన లాగిన్ కాని మండలంలోని ఆకులేడు-2, కల్లుమడి, రాచేపల్లి, సోదనపల్లి, వెస్ట్‌నరసాపురం, సలకంచెరువు, తరిమెల,శింగనమల, పెరవలి గ్రామాల సచివాలయాల్లో పని చేసే 27 మందికి షోకాజ్ నోటీస్‌లు జారీ చేశారు. దీంతో వారందరూ గురువారం శింగనమల ఎంపీడీఓ కార్యాయంలో సజాయిషీ ఇచ్చారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాల్సిందే

●సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీపీఎం నాయకులు

అనంతపురం టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు, ట్రూఅప్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ ప్రజల వ్యతిరేకతను ప్రభుత్వానికి చాటిచెప్పేందుకు సీపీఎం ఆధ్వర్యంలో క్యూఆర్ కోడ్ పత్రాలను గురువారం నగరంలోని వివిధ కాలనీల్లో ఇంటింటికీ తిరిగి పంచారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు, ట్రూఅప్ చార్జీలను రద్దు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. రాంభూపాల్ మాట్లాడుతూ.. ప్రజలకు నష్టం కలిగించే సెకీ ఒప్పందాలను ప్రభుత్వం రద్దు చేసుకోవాలన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భారాలపై ప్రభుత్వానికి అర్జీలు పెట్టాలని కోరారు. అధికారంలోకి రాకముందు నారా లోకేశ్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలనీ, విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక ఆ హామీని విస్మరించి, స్మార్ట్ మీటర్ల బిగింపును రాష్ట్రంలో వేగంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈ స్మార్ట్ మీటర్లను కమర్షియల్ కనెక్షన్లకు బిగిస్తున్నారని తెలిపారు. అపార్ట్‌మెంట్లకు సైతం బిగించేందుకు సిద్ధం చేస్తున్నారనీ, రానున్న కాలంలో గృహ వినియోగదారులు, వ్యవసాయ మోటార్లకు కూడా బిగించనున్నారని వాపోయారు. ప్రభుత్వం వెంటనే సెకీ ఒప్పందాలను రద్దు చేయడంతోపాటు స్మార్ట్‌మీటర్ల బిగింపు, ట్రూఅప్ చార్జీలను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు వలి, ప్రకాష్, జీవా, కుమార్, రాఘవ, హరికృష్ణ, పాల్, మాబు పాల్గొన్నారు.

తల్లి పేరుతో మొక్కలు నాటాలి

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ తల్లి పేరు మీద మొక్కలు నాటి సంరక్షించాలని పలువురు అధికారులు సూచించారు. కేంద్ర యువజన క్రీడా వ్యవహారాల శాఖ మైభారత్, ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్తంగా గురువారం స్థానిక మై భారత్ కార్యాలయంలో పేడ్ మా కే నామ్ కార్యక్రమంపై యువతకు క్విజ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. జిల్లా ఉపాధి కల్పనాశాఖ అధికారి పల్లవి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ తల్లిమీద ఉన్న వాత్సల్యానికి గుర్తుగా ప్రత్యేకంగా ఒక మొక్కనాటి కాపాడాలని తెలిపారు. అనంతరం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసిన అధికారులు తమ తల్లి పేరుతో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డ్వామా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, మైభారత్ ప్రోగ్రాం ఇన్‌చార్జి గోవర్ధన్ శ్రీనివాసులు, రాష్ట్ర కోఆర్డినేటర్ బిసాటి భరత్, సాక్షమ్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయమారుతి, జాతీయ యువకార్యకర్తలు నవని, వంశీ, కార్తీక్, సాయినాథ్, రూబీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వంటావార్పు

వంటావార్పులో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలో భాగంగా గురువారం వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట వంటావార్పు, సహపంక్తి భోజనాలతో నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు వివిధ రూపాల్లో శాంతియుత ఆందోళన కొనసాగిస్తామని మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, లోకేష్‌నాయుడు, నాయకులు సూర్యనారాయణ, పుల్లయ్య, నూర్‌భాషా, సురేష్ బాబు, జగదీష్, రవి శంకర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా కక్షిదారులైన కడప జిల్లా, రైల్వే కొండాపురం మండలం, బెడదూరు పోస్టు బిరుజుపల్లి గ్రామ వాస్తవ్యులైన కీ.శే.అంకిరెడ్డి కొండా రెడ్డి గారి కుమారుడైన అంకిరెడ్డి శ్రీనివాస రెడ్డి మరియు అతని మరణించిన తమ్ముడైన అంకిరెడ్డి రవిశంకర్ రెడ్డి గారి భార్య అయిన గోను గాయత్రి గార్ల నుండి తగు సూచనలతో యావన్మందికి ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం మరియు గ్రామ వాస్తవ్యులైన కదిరి పుల్లారెడ్డి గారికి ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తులు ఆయనకు అనువంశికంగా రాబడి పూర్తి హక్కుతో అనుభవించు కొనుచుండే వాడు. ఆయన మరణానంతరము అతని సంతానమైన 1) కదిరి వెంకటశివా రెడ్డి, 2) కదిరి చంద్రశేఖర రెడ్డి, 3) కదిరి వెంకట రెడ్డి మరియు 4) అంకిరెడ్డి అనురాధ @ రాధమ్మ భర్త లేట్ అంకిరెడ్డి కొండా రెడ్డి అను వారికి సంక్రమించిన దరిమిలా సదరు నలుగురు దిగువ తెలపిన షెడ్యూలు దాఖలా ఆస్తులను సమిష్టిగా అనుభవించుకొనుచుండే వారు. నా కక్షిదారులైన అంకిరెడ్డి శ్రీనివాస రెడ్డికి స్వయానా జనక తల్లి మరియు గోను గాయత్రికి అత్తగారైన అంకిరెడ్డి అనురాధ @ రాధమ్మ భర్త లేట్ అంకిరెడ్డి కొండా రెడ్డి దిగువ తెలపిన షెడ్యూలు దాఖలా ఆస్తులలో ఆమెకు రావలసిన నాలుగవ వాటాను పంచి ఇవ్వవలసినదిగా పలుమార్లు అడిగిననూ మరియు సదరు అంకిరెడ్డి అనురాధ @ రాధమ్మ భర్త లేట్ అంకిరెడ్డి కొండా రెడ్డి మరణించిన మీదట ఆమె వారాసులయిన నా కక్షిదారులు కూడా పలుమార్లు కోరిననూ కూడా పైన తెలిపిన 1) కదిరి వెంకటశివా రెడ్డి, 2) కదిరి చంద్రశేఖర రెడ్డి, 3) కదిరి వెంకట రెడ్డి అను వారు పెడచెవిన పెడుతూ అనవసర కాలయాపన చేస్తూ ఉండేవారు.

ఇది ఇలా ఉండగా నా కక్షిదారులకు ఎంతమాత్రమూ ఎరుక లేకుండా అంకిరెడ్డి అనురాధ @ రాధమ్మ భర్త లేట్ అంకిరెడ్డి కొండా రెడ్డి యొక్క న్యాయపరమైన నాలుగవ వంతు వాటా ఎగవేసే దురుద్దేశ్యముతో 21/9/2020వ తేదీన మరణించిన కదిరి వెంకటశివా రెడ్డి యొక్క భార్య అయిన 1) కదిరి సరోజ, కూతురు 2) సుష్మ 3) కదిరి చంద్రశేఖర రెడ్డి, 4) కదిరి వెంకట రెడ్డి అనువారు మాత్రము రిజిష్టరు భాగపరిష్కార దస్తావేజు నెంబరు 7049/2020 ద్వారా మొత్తము దిగువ తెలపిన షెడ్యూలు దాఖలా ఆస్తులను భాగపరిష్కారము చేసుకొన్నారు. అంతేకాకుండా తదుపరి దిగువ తెలపిన షెడ్యూలు దాఖలా ఆస్తులలో కొన్ని ప్లాట్లు ఇతరులకు కూడా అమ్మివేసి ఉన్నారు. కనుక నా కక్షిదారులు, 1) కదిరి సరోజ, కూతురు 2) సుష్మ 3) కదిరి చంద్రశేఖర రెడ్డి, 4) కదిరి వెంకట రెడ్డి అనువారి పైన మరియు సదరు ప్లాట్లు కొన్న ఇతరులపై కూడా మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో సివిల్ దావా O.S.No.46/2024 ను దాఖలు చేసియున్నారు మరియు సదరు దావా ఇంకనూ పెండింగులో ఉన్నది.

ఈ క్రమంలో పైన తెలిపిన 1) కదిరి సరోజ, కూతురు 2) సుష్మ, 3) కదిరి చంద్రశేఖర రెడ్డి, 4) కదిరి వెంకట రెడ్డి అనువారు దిగువ తెలపిన షెడ్యూలు దాఖలా ఆస్తులన్నింటిని ఇతరులకు అమ్మివేయుటకు ప్రయత్నము చేయుచున్నారని నా కక్షిదారులకు రూఢీగా తెలియవచ్చినది.

కావున నా కక్షిదారుల తరపున యావన్మందికి తెలియచేయునది ఏమనగా దిగువ తెలపిన షెడ్యూలు దాఖలా ఆస్తులపై ఎవ్వరైనా లావాదేవీలు జరిపిన ఎడల అందువలన ఏర్పడే కష్టనష్టములకు మరియు నా కక్షిదారులు తీసుకొనబోయే సమస్త సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు వారు బాధ్యులు అగుదురని తెలియచేయడమైనది.

SCHEDULE

The below mentioned properties have jointly fallen to the share of Defendant No.1 and 2 i.e. Kadiri Saroja and her daughter Avula Sushma through "A" Schedule of said alleged Regd. Partition Deed

Item No.1 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields – Plot No.10.

Khata No.	Survey No.	Extent	Extent	Width
1604	773	Ac.6.76 C. (Pyki)	Ac.3.38 C.(Pyki)	111.11 sq.yds.

BOUNDERIES:
East - 20 Ft. width Road
West - Open space of Pamireddy Venkat Subba Reddy
North - Plot No.2 of K.Chandrasekhar Reddy
South - Open space of Kakarla Bhaskar Naidu

Item No.2 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields – Plot No.49.

Khata No.	Survey No.	Extent	Extent	Width
1604	773	Ac.6.76 C. (Pyki)	Ac.3.38 C.(Pyki)	97.22 sq.yds.

BOUNDERIES:
East - 20 Ft. width Road
West - Plot No.39 of Ramaswamy Thippa Reddy
North- Plot No.8 of C.Aruna Kumar in same survey number
South - Plot No.50 in same survey number

Item No.3 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields.

Khata No.	Survey No.	Extent	Extent
1604	289/A1	Ac.0.81 C. (Pyki)	Ac.0.13 Cents
1604	290/C1	Ac.0.15 C. (Pyki)	Ac.0.03 Cents
		Total	Ac.0.16 Cents

BOUNDERIES:
East - Land of Harinath Reddy
West - Land of Sirappagari Venkatarami Reddy and Vasantha Narayana Reddy
North - Land in same survey number of Kadiri Chandrasekhar Reddy
South - Land of Chinna Kadiri Narayana Reddy

Item No.4 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields.

Khata No.	Survey No.	Extent	Extent
1604	974/A	Ac.1.57 C. (Pyki)	Ac.0.26 Cents
1604	975/A1	Ac.1.72 C. (Pyki)	Ac.0.57 Cents
		Total	Ac.0.83 Cents

BOUNDERIES:
East - Land of Kadiri Chandrasekhar Reddy in same survey number
West - Land of Mulinti Narasimha Reddy
North - Land of Agile Pullayya
South - Land of Yalluri Laxminarayana Reddy

Item No.5 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Town Municipal Area – 1st Ward, near C.B.Road to East Palem road-Tadipatri village fields Survey No.852/F – Extent Ac.1.00 Cents (Pyki) Ac.0.18 Cents open space.

BOUNDERIES:
East - The open place of Kadiri Chandrasekhar Reddy in same Sy.No.
West - Open place of Chinna Kadiri Ranga Reddy and Rastha
North - Open place of Yalluri Narayana Reddy
South - Shop Rooms of M.S.Reddy, Chenchi Reddy, Peddi Reddy and Kadiri Harinatha Reddy

The below mentioned properties have fallen to the share of Defendant No.3 i.e. Kadiri Kadiri Chandrasekhar Reddy through "B" Schedule of said alleged Regd. Partition Deed

Item No.1 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields – Plot No.9.

Khata No.	Survey No.	Extent	Extent	Width
760	773	Ac.6.76 C. (Pyki)	Ac.3.38 C.(Pyki)	111.11 sq.yds.

BOUNDERIES:
East - 20 Ft. width Road
West - Open place of G.Dasthagiramma
North - Plot No.8 of C.Uma Devi in same survey number
South - Plot No.10 of Kadiri Saroja and Avula Sushma

Item No.2 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields – Plot No.40.

Khata No.	Survey No.	Extent	Extent	Width
760	773	Ac.6.76 C. (Pyki)	Ac.3.38 C.(Pyki)	97.22 sq.yds.

BOUNDERIES:
East - Plot No.50 in same survey number
West - 20 Ft. Width Road
North - Plot No.39 of Ramaswamy Thippa Reddy
South - House of Jayaranga Reddy

Item No.3 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields – Plot No.50.

Khata No.	Survey No.	Extent	Extent	Width
760	773	Ac.6.76 C. (Pyki)	Ac.3.38 C.(Pyki)	97.22 sq.yds.

BOUNDERIES:
East - 20 Ft. Width Road
West - Plot No.40 in same survey number
North - Plot No.49 in same survey number
South - Open place of Muniswamy

Item No.4 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields.

Khata No.	Survey No.	Extent	Extent
760	289/A	Ac.0.81 C. (Pyki)	Ac.0.14 Cents
760	290/C	Ac.0.15 C. (Pyki)	Ac.0.03 Cents
		Total	Ac.0.17 Cents

BOUNDERIES:
East - Land of Kadiri Harinath Reddy
West - Land of Sirappagari Venkatarami Reddy and Vasantha Narayana Reddy
North - Land of Kadiri Venkata Reddy in same survey number
South - Land of Kadiri Saroja and Avula Sushma

Item No.5 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields.

Khata No.	Survey No.	Extent	Extent
760	974/A	Ac.1.57 C. (Pyki)	Ac.0.26 Cents
760	975/A1	Ac.1.72 C. (Pyki)	Ac.0.58 Cents
		Total	Ac.0.84 Cents

BOUNDERIES:
East - Land of Kadiri Venkata Reddy
West - Land of of Kadiri Saroja and Avula Sushma in same Sy.No.
North - Land of Agile Pullayya
South - Land of Yalluri Laxminarayana Reddy

Item No.6 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Town Municipal Area – 1st Ward, near C.B.Road to East Palem road-Tadipatri village fields Survey No.852/F – Extent Ac.1.00 Cents (Pyki) Ac.0.18 Cents open space.

BOUNDERIES:
East - The open place of Kadiri Venkata Reddy in same Sy.No.
West - Land of Kadiri Saroja and Avula Sushma in same Sy.No.
North - Open place of Yalluri Narayana Reddy
South - Shop Rooms of M.S.Reddy, Chenchi Reddy, Peddi Reddy and Kadiri Harinatha Reddy

The below mentioned properties have fallen to the share of Defendant No.3 i.e. Kadiri Venkata Reddy through "C" Schedule of said alleged Regd. Partition Deed

Item No.1 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields – Plot No.30.

Khata No.	Survey No.	Extent	Extent	Width
761	773	Ac.6.76 C. (Pyki)	Ac.3.38 C.(Pyki)	97.22 sq.yds.

BOUNDERIES: East: 20 Ft. Width Road ,**West:**Plot No.20 of A.Kanthamma, **North:** Plot No.29 ofP.Naganna in same Sy.No.

South: Open place of Talari Pedda Rangaiah and Talari Chinna Rangaiah

Item No.2 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields.

Khata No.	Survey No.	Extent	Extent
761	289/A	Ac.0.81 C. (Pyki)	Ac.0.13 Cents
761	290/C	Ac.0.15 C. (Pyki)	Ac.0.03 Cents
		Total	Ac.0.16 Cents

BOUNDERIES:
East - Land of Kadiri Harinath Reddy
West - Land of Sirappagari Venkatarami Reddy and Vasantha Narayana Reddy
North - Land of Setty Sab
South - Land of Kadiri Chandrasekhar Reddy in same Sy.No.

Item No.3 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Mandal-Tadipatri Rural Area-Gannevaripalli Panchayat Board-Tadipatri village fields.

Khata No.	Survey No.	Extent	Extent
761	974/A	Ac.1.57 C. (Pyki)	Ac.0.26 Cents
760	975/A1	Ac.1.72 C. (Pyki)	Ac.0.57 Cents
		Total	Ac.0.83 Cents

BOUNDERIES:
East - Land of Challavaripalli Venkata Naidu
West - Land of Kadiri Chandrasekhar Reddy in same Sy.No.
North - Land of Agile Pullayya
South - Land of Yalluri Laxminarayana Reddy

Item No.4 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Town Municipal Area – 1st Ward, near C.B.Road to East Palem road-Tadipatri village fields Survey No.852/F – Extent Ac.1.00 Cents (Pyki) Ac.0.18 Cents open space.

BOUNDERIES:
East - Shop Rooms of Vankayala Pedda Ramaiah, Ramappa, Kakarla Ramachandra
West - Land of Kadiri Chandrasekhar Reddy in same Sy.No.
North - Land of Yalluri Narayana Reddy
South - Shop Rooms of M.S.Reddy, Chenchi Reddy, Peddi Reddy and Kadiri Harinatha Reddy

Item No.5 - The property situated within the R.D. of Anantapur and SRD of Tadipatri and forming part of Tadipatri Town Municipal Area – 1st Ward, East Palem Street, Tadipatri Municipal house Door No.1/56-Assessment No.1007000092-Door towards East.

BOUNDERIES: East:Road, West: Road ,North:Dilapidated House of sons of Chinnapareddy, South:House of sons of Kadiri Narayana Reddy

Measurements to open place
East - West - 32 Ft or 9.76 Mtrs.
North - South - 24 Ft. or 7.32 Mtrs.
Measurements to house
East - West - 55 Ft or 16.77 Mtrs.
North - South - 18 Ft. or 5.49 Mtrs.

C.RANGA PRASAD,
B.Com., LL.B., P.G.Dip. in I.R.P.M., Advocate,
2/998-2, Jayanagar Colony,TADIPATRI – 515 411
Anantapur District Cell No.94408 76840

మోపిడిలో మాట్లాడుతున్న మంత్రి కేశవ్, పుల్లంపల్లి వద్ద కూలీలతో విప్ కాలవ, అయ్యగార్లపల్లి కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని, అనుంపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు

సంక్షేమం, అభివృద్ధికి 'తొలి అడుగు'

ఉరవకొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మండలంలోని మోపిడిలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి నాయకులు, అధికారులతో ఇంటింటికి వెళ్లి.. సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలపై ఆరాతీశారు. కార్యక్రమంలో అధికారులు, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, మార్కెట్ యార్డు మాజీ కన్వీనర్లు రేగాటి నాగరాజు, బీసీ మారెన్న, మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● కణేకల్లు/రాయదుర్గం: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కణేకల్లు మండలంలోని పుల్లంపల్లి గ్రామం వద్ద పత్తిపొలాలలో పనిచేస్తున్న కూలీలతో ముచ్చటించారు. ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. తమ అందరికీ పథకాలు అందినట్లు కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే రాయదుర్గంలోని మూడవ వార్డులో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో విప్ కాలవ పాల్గొన్నారు.

● శెట్టూరు: మండలంలోని అయ్యగార్లపల్లి, కనుకూరు, అనుంపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీటీపీ కాలువ పనులను పూర్తి చేసి, కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరందిస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు, శెట్టూరు సర్పంచు కుమార్, టీడీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సిద్దారెడ్డి, హనుమంతరెడ్డి, ప్రవీణ్, రంగప్ప చౌదరి, సత్యప్ప పాల్గొన్నారు.

● పామిడి: మండలంలోని అనుంపల్లి గ్రామంలో శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, టీడీపీ మండల ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయా.. లేదా.. అని ఆరాతీశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌చౌదరి, సంజీవకుమార్, మహేష్, రమేష్‌నాయక్, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలతో మమేకం అవ్వండి

పామిడి, జూలై 3(ఆంధ్రజ్యోతి): 'తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి.. పథకాలు అందాయా.... సమస్యలు ఉన్నాయా.. ఆరా తీయాలి. సమస్యలను వెంటనే పరిష్కరించాలి. కాని కొంతమంది కేవలం తెల్ల ఖద్దర్ బట్టలు వేసుకొని తిరుగుతూ బిల్డప్‌లు ఇస్తున్నారు. ప్రజలు సమస్యలు చెబుతున్నా పట్టించుకోవడం లేదు. అలాంటి వారి వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తోంది. ఇకనైనా వారు ఆ బిల్డ్ ఎలు మాని .. ప్రజలతో మమేకం కావాలి.' అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పార్టీ శ్రేణులకు హితవు పలికారు. మండలంలోని అనుంపల్లి గ్రామంలో గురువారం ఆయన ఈ మేరకు అసహనం వ్యక్తం చేశారు.

వైసీపీ రంగులు తొలగించరా?: ఎమ్మెల్యే

శెట్టూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం మారినా.. పలు గ్రామాల్లో సచివాలయాలకు ఆ పార్టీ రంగులే ఉన్నాయని, ఎందుకు వాటిని తొలగించలేదని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని అయ్యగార్లపల్లి గ్రామ సచివాలయానికి వైసీపీ రంగులు ఉండటంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పెరుగుపాలెం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలకూ వైసీపీ రంగులు తొలగించాలని ఎంపీడీఓను ఆదేశించారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ఉరవకొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం సందర్శించారు. నీట్‌లో ప్రతిభ కనబరిచిన మౌనిక అనే విద్యార్థినికి హార్మోనిసిటీ తరపున నెట్టెం రవి రూ.50వేల చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అలాగే పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు నర్రాచైతన్య జ్ఞాపకార్థం రూ.10 వేలు, రూ.5 వేలు అందజేశారు. అనంతరం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ పథకం క్రింద మినీ కందుల కిట్లను మంత్రి రైతులకు పంపిణీ చేశారు.

'మా భూములు ఇప్పించండి సార్'

ఆర్డీఓను వేడుకుంటున్న దళిత రైతులు

విడపనకల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): 'సార్.. మాభూములు మాకు ఇప్పించండి..' అంటూ కరకముక్కల గ్రామానికి చెందిన దళిత (ఎస్సీ) రైతులు ఆర్డీఓ శ్రీనివాసులను గురువారం వేడుకున్నారు. రీ సర్వే పేరుతో అధికారులు తమను మోసం చేశారని వాపోయారు. 20 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం దేవాలయ భూమిని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోళు చేసి దళితులకు ఇచ్చిందన్నారు. కానీ రీ సర్వే సమయంలో ఆ భూములను దేవాలయ భూములుగా చూపించి.. అన్యాయం చేశారని వాపోయారు. రెండు సంవత్సరాలుగా కార్యాలయాలు చుట్టూ తిరిగి అలసిపోయామని, తమకు న్యాయం చేయాలని కోరారు. ఆర్డీఓ మాట్లాడుతూ.. అందరికి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు.

సమస్యలు పరిష్కరించండి

గుంతకల్లు టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆయిల్ ట్యాంకర్ ఓనర్ల సమస్యలను పరిష్కరించాలని కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి, కడప జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసుల రెడ్డికి హెచ్‌పీసీఎల్ ట్రాన్స్‌పోర్టర్స్ కాంట్రాక్టర్స్ ఆయిల్ ట్యాంకర్స్ ఓనర్లు వినతి పత్రం గురువారం కడపలో వినతి పత్రాలు అందజేశారు. కడప హెచ్‌పీసీ డిపోలో ట్రాన్స్‌పోర్ట్ టెండర్లలో మొదట స్థానికులకే ప్రాధాన్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

10న తల్లిదండ్రుల సమావేశం

బొమ్మనహాళ్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈనెల 10న మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్నాట్లు ఎంఈఓ-2 మల్లికార్జున తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భూమిపూజ

ఉరవకొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇంద్రావతిలో రూ.16లక్షలతో తలపెట్టిన జలజీవన్ మిషన్ పథకం పైపులైన్ నిర్మాణ పనులకు టీడీపీ నాయకులు గురువారం భూమిపూజ చేశారు. ఇందులో మాజీ సర్పంచులు వెంకటేష్, ఓబులేసు, సుధాకర్, గోవిందు పాల్గొన్నారు.

ఐడియాలకు ప్రోత్సాహకాలు

గుత్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మంచి ఐడియాలను ఇచ్చే వారిని కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాక్టన్ 5.0 పేరుతో రూ.15 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తోందని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎండీ రఘునాథ్ రెడ్డి గురువారం తెలిపారు. ఔత్సాహికులు ఎంఎస్ఎంఈ వెబ్‌సైట్ ద్వారా ఈనెల 14న లోపు గేట్స్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా తమ ఐడియాలను తెలపాలని సూచించారు. కార్బన్, ఫుట్‌ప్రింట్ టెక్నాలజి, సర్వేలైన్, సైబర్ డిఫెన్స్ టెక్నాలజి, ఇన్ఫోనేషన్, ఇన్‌ఏకో సిస్టమ్స్, కోస్టల్, హిల్లీ, రిజియన్స్, బిజినెస్ అప్‌గ్రేడింగ్, స్మార్ట్ రెజిలియంట్, సప్లైచైన్ తదితర అంశాలపై నూతన ఐడియాలను ప్రభుత్వం ఇవ్వాలని సూచించారు. గత ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాక్టన్‌లో 4.0లో గేట్స్ విద్యార్థులు రెండు వినూత్న ఆవిష్కరణలను సమర్పించి రూ. 15 లక్షలు, రూ.7 లక్షలు సాధించారన్నారు. 18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసువారు అర్హులనీ, వివరాలకు 9963014252, 9441888218 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

యువతకు ఆన్‌లైన్ శిక్షణ

గుంతకల్లు టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులు, యువతకు ఆన్‌లైన్ వ్యాపార వాణిజ్య అంశాలపై ప్రభుత్వం శిక్షణ ఇస్తోందని ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. స్థానిక కళాశాలలో గురువారం యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వ్యాపార నైపుణ్యాలను, సృజనాత్మక శక్తిని వృద్ధి చేసుకోవడానికి యువత ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శర్మ, యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కో ఆర్డినేటర్లు జాకీర్ హుసేన్, శివకుమార్, హెచ్‌ఓడీ గోపినాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించండి

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

కూడేరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలానిక తహసీల్దార్ కార్యాలయానికి రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందిని బయలకు పంపి గురువారం తాళాలు వేసి నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్, రీ సర్వే డీటీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

రాయదుర్గంరూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): థైలేరియాసిస్ అనే వ్యాధి బారిన పడకుండా పశువులకు పశువైద్యుడు సూర్యనారాయణరెడ్డి వ్యాధి నిరోధక టీకాలు గురువారం వేశారు. మండలంలోని డీ కొండాపురం గ్రామంలో 120 సంకరజాతి పశువులకు ఈ టీకాలు వేశారు.

జగనన్న లేఔట్ల పరిశీలన

కుందుర్పి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని జగనన్న లేఔట్‌ను హౌసింగ్ పీడీ శైలజ, ఎంపీడీఓ లక్ష్మీశంకర్, హౌసింగ్ ఏఈ మారుతి గురువారం పరిశీలించారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఆగినపోయిన గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఎస్సీలకు, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలను ప్రభుత్వం అదనంగా ఇస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు.

కొలువుదీరిన పీర్లు

పుట్లూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లుట్లలో బుధవారం రాత్రి స్వామివారి పీర్లు కొలువుదీరాయి. పీర్లను ప్రత్యేకంగా అలంకరించి ప్రార్థనలు నిర్వహించారు. పలు గ్రామాల్లో అగ్నిగుండం తవ్వారు.

● గుత్తిరూరల్ : మండలంలోని గొందిపల్లి, బేతాపల్లి, పెదొడ్డి, గాజులపల్లి, జక్కలచెరువు, ఇసురాళ్లపలి, కరిడికొండ, అబ్బేదొడ్డి, బసినేపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో గురువారం పీర్ల స్వాములను కొలువు దీర్చారు.

నేడు, రేపు ఆర్టీసీ డిపో వద్ద ధర్నా

గుత్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శుక్ర, శనివారం గుత్తి ఆర్టీసీ డిపో వద్ద ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నామని ఆ యూనియన్ డిపో సెక్రెటరీ గంగేశ్వర్ గురువారం తెలిపారు. ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్యాలయానికి దారేదీ..?



వ్యవసాయ కార్యాలయం ముందు తవ్విన కాలువ

విడపనకల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ కార్యాలయ ప్రహరీ నెల క్రితం కురిసిన వర్షాలకు కూలింది. దీంతో పై నుంచి వచ్చే వర్షపు నీరు కిందకు వెళ్లేందుకు వ్యవసాయ కార్యాలయం ముందు కాలువను తీశారు. అయితే ఆ కాలువపై ఎలాంటి బండలూ వేయకపోవడంతో అధికారులు, రైతులు వ్యవసాయ కార్యాలయంలోకి వెళ్లేందుకు దారి లేకుండా పోయింది. దీనిపై వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్యను వివరణ కోరగా.. మండల అధికారులతో చర్చించి వ్యవసాయ కార్యాలయంలోకి వచ్చేందుకు దారిని ఏర్పాటు చేయిస్తామని, కూలిన ప్రహరీని తొలగించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు.

బకాయి బాడుగలు చెల్లించండి

తాడిపత్రి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ షాపు రూముల బాడుగ బకాయిలను వెంటనే చెల్లించి అభివృద్ధికి సహకరించాలని వాటి యజమాలకు మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి చేతులు జోడించి నమస్కరించి విజ్ఞప్తి చేశారు. షాపు యజమానులతో కమిషనర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సకాలంలో బకాయిలు చెల్లించి అభివృద్ధి సహకరించాలన్నారు.

ఉంతకల్లులో వైద్యశిబిరం

బొమ్మనహాళ్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉంతకల్లులో శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. కర్నూల్‌కు చెందిన సుశీల నేత్రాలయ, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో దీన్ని నిర్వహించారు. ఇందులో 150 మందికి పరీక్షలు నిర్వహించగా.. వీరిలో 42 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని వైద్య బృందం నిర్ధారించింది.

మొక్కలు నాటాలి

యాడికి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణలో భాగంగా మండలంలోని 14 గ్రామపంచాయతీల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎంపీడీఓ వీరరాజు తెలిపారు. స్థానిక సమావేశభవనంలో ఉపాధిహామి సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీలో 200 పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు నాటుకొని వాటిని సంరక్షిస్తామనే రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇందులో ఉపాధిహామి పథకం ఏపీఓ మద్దిలేటి, ఈసీ ఈశ్వర్‌రెడ్డి, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతి

రామన్న (ఫైల్)

కణేకల్లు, జూలై3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆదిగానిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రామన్న (62) అనారోగ్యంతో గురువారం మరణించారు. ఆయన మృతదేహానికి విప్ కాలవ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

6న ఏకాదశి మహోత్సవం

తాడిపత్రి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలూరుకోనలో ఆదివారం ఆషాఢశుద్ధ ఏకాదశి మహోత్సవం నిర్వహించనున్నట్లు అర్చకులు గురువారం తెలిపారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శేషతల్ప రంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, ఆ రోజు రాత్రి భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

మున్సిపల్ ఏఈగా గోవిందప్ప

గుత్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్యాలయంలో ఏఈగా గోవిందప్ప గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఏఈ పోస్టు ఖాళీగా ఉండటంతో... కర్నూలు కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గోవిందప్పను ఇక్కడ నియమించారు. ఆయన మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మీయా, డీఈఈ హేమచంద్రను కలసి జాయినింగ్ రిపోర్ట్‌ను అందజేశారు.

గ్రంథాలయం తనిఖీ

బ్రహ్మసముద్రం, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పీరమ గురువారం తనిఖీ చేశారు. ఆమె వెంట గ్రంథాలయ అధికారి యర్రిస్వామి, పాఠకులు ఉన్నారు.

క్రైం న్యూస్..

ఉపాధ్యాయుల కారు బోల్తా

డీ.హీరేహాళ్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొడిశలపల్లి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం ఉపాధ్యాయులు వెళ్తున్న ఓ కారు బోల్తా పడటంతో వారంతా స్వల్పంగా గాయపడ్డారు. గొడిశలపల్లి జడ్పీ పాఠశాలలో పని చేసే ఐదుగురు ఉపాధ్యాయులు రోజూ కారులో అనంతపురం నుంచి వచ్చి వెళ్లేవారు. గురువారం విధులు ముగించుకొని.. సాయంత్రం అనంతపురం వస్తుండగా.. మలుపు వద్ద ఆ కారు టైర్ పేలిపోవడంతో.. ఆ వాహనం పక్కనే పొలాల్లోకి బోల్తా పడింది. ఆ ఉపాధ్యాయులతో పాటు కారు డ్రైవరూ స్వల్పంగా గాయపడ్డాడు. స్థానికులు వారిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లి చికిత్స అందించారు. అనంతరం మరో వాహనంలో వారిని ఇళ్లకు పంపారు.

రైల్వే ఉద్యోగికి గాయాలు

గుంతకల్లు టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏసీఎస్ మిల్లు సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో రైల్వే గ్యాంగ్‌మన్ సతీష్‌కుమార్ గాయపడ్డాడు. స్థానిక అంబేడ్కర్ నగర్‌లో నివాసముంటున్న సతీష్‌కుమార్ ద్విచక్రవాహనంలో ఇంటికి వస్తుండగా.. ఎదురుగా వచ్చే ఆటోను ఢీకొన్నాడు. గాయపడిన అతన్ని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అతడిని రైల్వే ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

గొర్రెలు, మేకల మృతి

బెళుగుప్ప, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనంపల్లిలో గురువారం 16 గొర్రెలు, మేకలు మరణించాయి. కాలువపల్లి సమీపంలోని వ్యవసాయ తోటలో మొక్కజొన్న పంట కోసం నీటి తొట్టెలో యూరియా కలిపి ఉంచారు. ఇది గమనించని గొర్రెల కాపర్లు ఆ నీరు తాగించారు. దీంతో తిప్పయ్యకు చెందిన ఐదు గొర్రెలు, మహేష్‌కు చెందిన ఒక గొర్రె, ఒక మేక, వన్నూరుస్వామి రెండు గొర్రెలు, ఒక మేక, రామాంజినేయులు రెండు గొర్రెలు, అంజినప్ప ఒక మేక, లింగన్న ఒక గొర్రె, ఒక పొట్టేలు, మల్లప్పకు ఒక మేక మరణించాయి. మరికొన్ని అస్వస్థతకు గురయ్యారు. సచివాలయ పశువైద్య సిబ్బంది యర్రిస్వామి వాటిని పరిశీలించి డాక్టర్‌కు వివరాలు పంపారు. రూ.2.50 లక్షలు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఇంట్లో చోరీ

యాడికి, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆంజనేయస్వామికాలనీ వాసి కృష్ణ ఇంట్లో చోరీ జరిగింది. అతను, అతని భార్య పనులపై బుధవారం బయటకు వెళ్లారు. తాళాలు పగలగొట్టి.. ఇంట్లో చొరబడిన దుండగులు.. బీరువాలోని రూ.1.20 లక్షల విలువైన (2.5 తులాలు) బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చిన కృష్ణ.. ఇంట్లో చోరీ జరిగిన విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

డీ.హీరేహాళ్, జూలై 3(ఆంధ్రజ్యోతి): బళ్లారి వైపు నుంచి బొలెరో (కేఏ 34డీ 1321) వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 37 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మండలంలోని లింగమనహళ్లి గ్రామ సమీపంలోని నేషనల్ హైవేపై గురువారం స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ సీఐ జమాల్‌బాషా తెలిపారు. ఆ వాహనాన్ని, డ్రైవర్ తిప్పేష్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాహనాన్ని, రేషన్ బియ్యాన్ని డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబు, ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డికి అప్పగించారు. ఆ వాహన యజమాని సురేష్‌పై కూడా కేసు నమోదు చేసి.. వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

గడ్డివామి దగ్ధం

యల్లనూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతకాయమం ద గ్రామంలో శ్రీరంగనాయకులుకు చెందిన గడ్డివామికి గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి నిప్పుపెట్టడంతో అది దగ్ధమైందని ఎస్ఐ రామాంజనేయరెడ్డి గురువారం తెలిపారు.

జూదరుల అరెస్ట్

బొమ్మనహాళ్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవగిరిలో గురువారం పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నబీరసూల్ తెలిపారు. వారి నుంచి రూ.5,200 నగదు, మూడు సెల్ ఫోన్‌లు, ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని, వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నామని, మరో ఆరుగురు పరారీలో ఉన్నారని ఎస్ఐ తెలిపారు.

స్నేహితుడి జ్ఞాపకార్థం నగదు బహుమానం

దేదీప్యకు నగదు అందజేస్తున్న అజయ్‌బాబు స్నేహితులు

యాడికి, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక హైస్కూల్‌లో 2001-02లో పదో తరగతి చదివిన అజయ్‌బాబు 2021లో అనారోగ్యంతో మరణించాడు. దీంతో ఆయన జ్ఞాపకార్థం అతని స్నేహితులు గత నాలుగు సంవత్సరాలుగా ఆ పాఠశాలలో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థికి రూ.10 వేలు అందజేస్తున్నారు. అందులో భాగంగా గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 581 మార్కులు సాధించిన దేదీప్యకు ఆ నగదును గురువారం అందజేశారు. ఇందులో అజయ్‌బాబు స్నేహితులు కుమార్, సురేష్, సునీల్, వేణు, జూటూరు రజాక్, కులశేఖర్‌నాయుడు, గుండా నారాయణస్వామి, కృష్ణమూర్తి, విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

కళ్యాణదుర్గంరూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రూ. 6400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి హనుమంతరాయుడు, కుళ్లాయస్వామి, డిమాండ్ చేశారు. గురువారం విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీతో ఆర్డీఓ కార్యాలయం వరకు వెళ్లి ధర్నా నిర్వహించారు. వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ వెంకటేష్‌కు అందజేశారు.

ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

అన్నమయ్య

జిల్లా వార్తలు

5

శుక్రవారం 4 జులై 2025

తీగ లాగితే.. డొంక కదిలింది..

- ఉగ్ర కుట్ర బట్టబయలు
- అదుపులో పలువురు అనుమానితులు
- రిమాండ్‌కు ఉగ్రవాదుల భార్యలు
- బాంబులను నిర్వీర్యం చేసిన పోలీసులు
- డీఐజీ కోయప్రవీణ్ మీడియా సమావేశం

ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు ● భారీగా బాంబుతయారీ పదార్థాలు, మారణాయుధాలు స్వాధీనం

మీడియాతో మాట్లాడుతున్న డీఐజీ కోయప్రవీణ్, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

తీగ లాగితే.. డొంక కదలడం అంటే ఇదేనేమో అనిపిస్తుంది. 30 ఏళ్లుగా పోలీసుల కళ్లు కప్పి తప్పించుకు తిరుగుతున్న ఉగ్రవాదుల కోసం వస్తే.. వాళ్లు పట్టుబడడం.. వారి ఇళ్లలో జరిగిన సోదాల్లో పెద్ద ఎత్తున బాంబు తయారీ పదార్థాలు దొరకడం.. వీళ్లు అల్‌వుమా సంస్థ ఉగ్రవాదులుగా బాహ్య ప్రపంచానికి తెలియజేయడాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఏదేమైనా అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల ఇళ్లలో సోదాలు చేసి బాంబుతయారీ పదార్థాలు, మారణాయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రకుట్రను భగ్నం చేయడంతో పెద్దఎత్తున ప్రాణ, ఆస్తినష్టం తప్పినట్లయింది. వివరాల్లోకెళ్తే..

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): సుమారు మూడు నెలల కిందట ఎస్పీ విద్యాసాగర్‌నాయుడుకు తమిళ నాడుకు చెందిన ఐబీ (ఇంటలిజెన్సీ బ్యూరో) పోలీసులు 30 సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు ఉగ్రవాదులపైన ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్ గురించి సమాచారం ఇచ్చారు. తమిళనాడు, కర్ణాటక, కేరళలలో పలు బాంబుపేలుళ్ల కేసుల్లో నిందితులుగా ఉన్న వీరు రాయచోటి పట్టణంలో ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసిన ఎస్పీ.. తమిళనాడు ఐబీతో కలిసి ఉగ్రవాదుల ఆచూకి కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

నెలరోజులు నిఘా ఉంచి..

తమిళనాడుకు చెందిన నలుగురు సభ్యుల బృందం సుమారు నెల రోజుల పాటు రాయచోటి పట్టణంలో అనుమానిత ప్రాంతాల్లో నిఘా పెట్టింది. స్థానికంగా సమోసాలు, ఐస్‌క్రీమ్‌లు వంటివి తోపుడు బండ్లపైన పెట్టుకుని.. వీధుల్లో తిరిగింది. తమ దృష్టికి వచ్చిన విషయాలను ఎప్పటికప్పుడు ఎస్పీతో పంచుకుంది. ఎస్పీ సైతం ఓ ప్రత్యేక బృందంతో ఉగ్రవాదుల ఆచూకీ కోసం యత్నించారు. ఇదంతా ఎవరికీ తెలియకుండా.. జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సుమారు ఐదు రోజుల కిందట తమిళనాడు ఐబీ బృందం ఉగ్రవాదులను కనుగొన్నారు. కొత్తపల్లెలో ఉంటున్న అబూబక్కర్ సిద్దిక్, మహబూబ్‌నగర్‌లో ఉంటున్న మహమ్మద్ అలీలను గుర్తించారు. ఈ విషయాన్ని ఎస్పీకి తెలియజేయడంతో సోమవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో స్థానిక పోలీసుల సాయంతో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకుని తమిళనాడుకు తరలించారు.

అబూబక్కర్ సిద్దిక్ అలియాస్ అమానుల్లా

మహమ్మద్ అలీ అలియాస్ మన్సూర్

వారి ఇళ్లల్లో పేలుడు పదార్థాలు

నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంటు వరకే పోలీసులు ఆలోచించి ఉంటే.. భవిష్యత్తులో వందలాది మందిని పొట్టన పెట్టుకోబోయే ఉగ్రకుట్ర బట్టబయలు అయ్యేది కాదు. ఉగ్రవాదులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న తమిళనాడు పోలీసులు ఇక్కడి నుంచి వెళ్లి పోయారు. అయితే నేరస్థుల గత చరిత్ర గురించి తెలుకున్న ఎస్పీ ఎందుకైనా మంచిదని నిందితుల ఇళ్లలో పోలీసులతో సోదాలు చేయించారు. బాంబుల తయారీలో నిపుణుడైన అబూబక్కర్ సిద్దిక్ ఇంట్లో పెద్ద ఎత్తున బాంబు తయారీ పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. వాటితో పాటు కత్తులు, కొడవళ్లు, బాకులు వంటి మారణా యుధాలు, రెండు ల్యాప్‌టాప్‌లు ఇంకా ఉగ్ర కార్యకలాపాలకు సంబంధించిన వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఇద్దరు ఉగ్రవాదులపైన

మిగతా 6వ పేజిలో...

రోగుల వద్ద నగదు తీసుకోరాదు

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), జూలై 3: ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ కార్డు ఉన్న రోగుల వద్ద ఎటువంటి నగదు తీసుకోరాదని ఆసుపత్రుల యాజమాన్యాలను కలెక్టర్ చామకూరి శ్రీధర్ హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో ఆరోగ్యశ్రీ క్రమశిక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆరోగ్యశ్రీ సమన్వయకర్త లోకవర్ధన్ సమావేశాన్ని ప్రారంభించి జిల్లాలోని వివిధ ఆసుపత్రుల యాజమాన్యం పైన వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్‌కు వివరించారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారి దగ్గర నుంచి అమరావతి హాస్పిటల్ యాజమాన్యం వారు రూ.2500, బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారు రూ.16 వేలు, దేశాయ్ హాస్పిటల్స్, తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ప్రొటోకాల్‌ను ట్రస్టుతో ఎంప్యానల్ అయిన ఆసుపత్రులన్నీ పక్కాగా పాటించాలన్నారు. రక్తపరీక్ష, సిటీ స్కాన్ తదితర సేవలకు ఎటువంటి నగదును తీసుకోరాదని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త లోకవర్ధన్, జిల్లాలోని వివిధ ఆసుపత్రుల నిర్వాహకులు, ఫిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో చెత్త సేకరణ సక్రమంగా చేపట్టాలి

గ్రామీణ ప్రాంతాల్లో చెత్తసేకరణ సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులకు తెలియజేశారు. గురువారం నారాయణరెడ్డిపల్లె గ్రామంలో చెత్త నుంచి సందప తయారీ కేంద్రాల్లో పొడి, తడి చెత్తల సేకరణతో పాటు ప్లాస్టిక్ గాజు వంటి వస్తువులు విడివిడిగా చేపట్టాలని తెలియజేశారు. అనంతరం స్థానికులతో కలిసి గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్స్ సక్రమంగా వస్తున్నారా లేదా అని గ్రామస్తులను విచారించారు. ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణ చేపట్టేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు, అధికారులకు తెలియజేశారు. గ్రీన్ అంబాసిడర్లు సక్రమంగా పనిచేయకపోతే చర్యలు చేపడతామని తెలియజేశారు. చెత్త నుంచి సందపదను సృష్టించినప్పుడే గ్రామ పంచాయతీ ఆదాయాలు పెరుగుతాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీ ఆర్థిక వనరులను పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మేజిక్ డ్రైవ్ నిర్మిద్దాం

- డ్వామా పీడీ వెంకటరత్నం

గ్రామాల్లో పర్యటిస్తున్న డ్వామా పీడీ వెంకటరత్నం

సంబేపల్లె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో మేజిక్ డ్రైన్ పనులు చేపడుతామని డ్వామా పీడీ వెంకటరత్నం తెలిపారు. గురువారం రెడ్డివారిపల్లె గ్రామంలో పనులను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలో వాడే నీళ్ల మేజిక్ డ్రైన్ అనుసంధానం చేయడంతో నీరు నేరుగా భూమిలోకి ఇంకిపోతుందని, గ్రామాల్లో మురుగునీటి నిల్వ ఉండదని తెలియజేశారు. అంతేకాకుండా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రెడ్డి జవహర్, ఏపీవోజే వెంకటపతి, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, షమీవుల్లా, పవన్‌కుమార్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

భర్తను కడతేర్చిన భార్య

మృతిచెందిన భర్త

మదనపల్లెఅర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): కట్టుకున్న భార్యే భర్తను కడతేర్చిన సంఘటన మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... గురువారం రాత్రి మదనపల్లె మండలం కొత్తవారిపల్లె గ్రామం రెడ్డిగానిపల్లెకు చెందిన భవన కార్మికుడు చంద్రశేఖర్ (42)కు ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్యకు విడాకులు ఇవ్వగా, రెండో భార్య రమాదేవితో ఉంటున్నాడు. కాగా బుధవారం రాత్రి ఇద్దరూ ఘర్షణ పడినట్లు తెలిసిందని, ఈ క్రమంలో ఆమె తన భర్తను హత్య చేసి పరారైనట్లు తెలిపారు. స్థానికులు గమనించి తమకు సమచారం ఇవ్వగా, విషయం తెలుసుకున్న తాలుకా సీఐ కళా వెంకటరమణ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ పర్మిషన్ ఇవ్వాలి

- విద్యార్థుల ఆందోళన

ఆర్కిటెక్చర్ కళాశాల వద్ద ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు, విద్యార్థి సంఘు నాయకులు

చెన్నూరు / కడప ఎడ్యుకేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆర్కిటెక్చర్ విద్యార్థులకు కౌన్సిల్‌ఆఫ్ ఆర్కిటెక్ పర్మిషన్ ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు డిమాండ్ చేశారు. గురువారం విద్యార్థులతో కలసి కళాశాల ఆవరణలో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఫైనలియర్ విద్యార్థి సాయిరెడ్డి, ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు వలరాజు, మల్లి తదితరులు మాట్లాడుతూ 2020లో ఆర్కిటెక్చర్ కళాశాల స్థాపిస్తే ఇంతవరకు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతిలేదని అన్నారు. ఇలాగైతే ఐదేళ్ల పాటు కళాశాలలో చదివిన విద్యార్థులు బయటికి వస్తే వారి సర్టిఫకెట్లకు గుర్తింపు లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. కళాశాలకు సొంత భవనం లేదని, అవుట్ సోర్సింగ్ స్టాఫ్ ఉన్నారని, పర్మినెంటు ఫ్యాకల్టీ లేరని ఇలాగైతే విద్యార్థుల జీవితాలు ఏం కావాలన్నారు. కళాశాలలకు పర్మినెంటు రిజిస్ట్రార్లు, వీసీలు లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా పర్మినెంటు బిల్డింగు, ఫ్యాకల్టీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ ఆర్కిటెక్ యూనివర్సిటీపై సమగ్ర విచారణచేసి విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ స్పందించాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామాంజి, జగదీశ్, పవిత్ర, క్రిష్ణ, సింధు, సౌమ్య, మనోజ్ తదితరులు పాల్గన్నారు.

శిల్పకళా నైపుణ్యానికి ప్రతీక..

సౌమ్యనాథాలయం

- రేపటి నుంచి 14 వరకు బ్రహ్మోత్సవాలు
- 11న శ్రీదేవి భూదేవి సమేత సౌమ్యనాథుని కల్యాణం
- టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

విద్యుత్ కాంతులతో సౌమ్యనాథ ఆలయం

సౌమ్యనాథస్వామి మూలవిరాట్

నందలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 5వ తేది నుంచి వైభవంగా జరగనున్నాయి. టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో అత్యంత ప్రాశస్త్యం పొందిన సౌమ్యనాథస్వామి ఆలయంలో నారదమునిచే విగ్రహం ప్రతిష్ఠించబడినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ వెలసిన ఈ ఆలయం చోళుల శిల్ప కళా నైపుణ్యానికి ప్రతీకగా చెప్పవచ్చు. ఆలయంలో 108 స్తంభాలు ఉన్నాయి. చోళరాజులు 11వ శతాబ్దం పూర్వార్థంలో ఆలయం నిర్మించి సౌమ్యనాథ స్వామికి 120 ఎకరాల మాన్యం ఇచ్చినట్లు శాసనాల్లో ఉంది. 12వ శతాబ్దంలో కాకతీయ ప్రతాపరుద్రుడు ఆలయానికి గాలిగోపురం కట్టించారు. నందలూరు, ఆడపూరు, మందరం, మన్నూరు, హస్తవరం గ్రామాలను దానంగా ఇచ్చినట్లు శాసనాలు చెబుతున్నాయి. ఈ సౌమ్యనాథస్వామి వారి మూలవిరాట్‌ను గమనిస్తే తిరుమలలో ఉన్న శ్రీనివాసులు కటిహస్తంతో తన పాదాలను శరణు కోరండి.. పునీతులు కండి అని ప్రబోధిస్తుంటే.. నందలూరులోని సౌమ్యనాథుడు తనను నమ్మి శరణు వేడితే కోరిన కోర్కెలు తీరుస్తానంటూ అభయహస్తంతో దర్శనమిస్తారు.

పదకవితా పితామహుడు అన్నమాచార్యులు వేంకటేశ్వరునిపై పలు కీర్తనలను ఈ ఆలయంలో కూర్చొని రాసినట్లు ఆధారాలు ఉన్నాయి. సౌమ్యనాథుని గర్భగుడిలో ఎలాంటి దీపం లేకపోయినా మూలవిరాట్ ఉదయం నుంచి సాయంత్రం వరకు దేదీప్యమానంగా వెలుగొందే విధంగా ఆలయాన్ని నిర్మించడం అద్భుతం. గర్భగుడి ప్రథమ ద్వారం నుంచి గర్భాలయంలోని మూలవిరాట్‌కు దాదాపు 100 గజాల దూరం ఉంటుంది. ద్వారం నుంచి చూస్తే స్వామివారు దేదీప్యమానంగా వెలుగుతూ దర్శనమిస్తారు. ఆలయ గర్భగుడి ముందు ఉన్న కల్యాణమండపం కొంచెం విలక్షణంగా కనిపిస్తుంది. ఈ మండపానికి కింద భాగాన సింహ తలలు ఉన్నాయి. సాధారణంగా ఏ ఆలయానికైనా సింహాల తలలు ఆలయ పైభాగంలో ఉంటాయి. కానీ ఇక్కడ మాత్రం మండపానికి కింద భాగంలో ఉండడం వల్ల ఈ ఆలయానికి కింద భాగంలో మరో ఆలయం ఉంటుందని చరిత్రకారుల నమ్మకం. స్వామివారిని దర్శించుకుని గర్భాలయం చుట్టూ 9 ప్రదక్షిణలు చేస్తే వారి కోరికలు నెరవేరతాయని భక్తుల విశ్వాసం. అవి నెరవేరగానే 108 ప్రదక్షిణలు చేస్తుంటారు. కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న సౌమ్యనాథ స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్ని చర్యలు చేపట్టామని టీటీడీ అధికారులు తెలిపారు. కడప, అన్నమయ్య జిల్లాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో వస్తారని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

5 నుంచి బ్రహ్మోత్సవాలు

సౌమ్యనాథస్వామి ఆలయంలో ఈ నెల 5 నుంచి 14వ తేది వరకు 10 రోజుల పాటు అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. 5న ఉదయం ధ్వజారోహణం, రాత్రి యాలివాహనం, 6న ఉదయం పల్లకీసేవ, రాత్రి హంసవాహనం, 7న ఉదయం పల్లకీసేవ, రాత్రి సింహవాహనం, 8న ఉదయం పల్లకీసేవ, రాత్రి హనుమంత వాహనం ఉంటాయి. అలాగే 9న ఉదయం శేషవాహనం, రాత్రి గరుడ వాహనం, 10న ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనం, 11న ఉదయం కల్యాణోత్సవం, రాత్రి గజవాహనం, 12న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వావాహనం, 13న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం, 14న పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

ప్రకృతి ప్రేమికుల స్వర్గధామం శేషాచలం

- జల సోయగాలు, పచ్చనికొండలతో మనసు పులకింత
- టూరిజానికి అనువైన ప్రాంతం

6

సదరం స్లాట్‌ల విడుదలలో గందరగోళం

ఇద్దరు నిందితులకు జీవితఖైదు

- చిన్నారిని హత్య చేసిన కేసులో కోర్టు తీర్పు

హత్యకేసులో జీవితఖైదు శిక్ష పడిన శాంత, శ్రీనివాసులు

మదనపల్లెటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధానికి అడ్డొస్తోందని ప్రియుడితో కలిసి ఓ తల్లి ఏడాదిన్నర వయసున్న చిన్నారిని హత్య చేశారు. ఎనిమిదేళ్ల పాటు కోర్టులో విచారణ అనంతరం నిందితులిద్దరికీ జీవితఖైదు శిక్ష పడింది. మదనపల్లె 2వ ఏడీజే కోర్టు ఏపీపీ జయనారాయణరెడ్డి కథనం మేరకు.. చిత్తూరు జిల్లా ఐరాల వాసి బోయకొండ భార్య శాంత రికార్డింగ్ డ్యాన్సులు చేస్తూ జీవనం సాగిస్తోంది. ఆమెకు ఏడాదిన్నర వయస్సు వున్న కుమార్తె శివాని వుంది. కాగా రామసముద్రం మండలం చెంబకూరు వాసి శ్రీనివాసులుతో శాంతకు పరిచయం ఏర్పడింది. ఇద్దరూ రికార్డింగ్ డ్యాన్సులకు వెళ్లే వారు. ఈ క్రమంలో 2017 ఆగస్టులో పుంగనూరు మండలం సుగాలిమిట్ట వద్ద రికార్డింగ్ డ్యాన్స్ చేసేందుకు శాంత, శ్రీనివాసులు వెళ్లారు. శాంత కుమార్తె శివాని ఎక్కువగా ఏడుస్తూ వీరి ఆటలకు అడ్డు వచ్చింది. దీంతో శాంత, ఆమె ప్రియుడు శ్రీనివాసులు కలిసి చిన్నారిని గొంతు నులిమి హత్య చేశారు. పాప మృతదేహాన్ని ఆటోలో తీసుకొచ్చి మదనపల్లె మండలం నందిరెడ్డిగారిపల్లె వద్ద పడేసి వెళ్లిపోయారు. మరుసటి రోజు స్థానికులిచ్చిన సమాచారంతో మదనపల్లె తాలూకా సీఐ మురళి అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసి విచారించారు. కేసును పుంగనూరు సీఐ సాయినాథ్‌కు అప్పగించగా ఆయన సాక్ష్యాధారాలు సేకరించి, కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు మదనపల్లె కోర్టులో విచారణ జరగ్గా ఏపీపీ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. పూర్వాపరాలు విచారించిన జడ్జి పీవీఎస్ సూర్యనారాయణ మూర్తి హత్య కేసులో శాంత, శ్రీనివాసులకు జీవితఖైదు శిక్ష విధించారు. అంతేకాకుండా వారికి ఒక్కొక్కరికి రూ.6 వేల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరునెలల జైలు శిక్షను విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు.

దేవాలయ ఆస్తులను పరిరక్షించాలి

- తిరుపతి మల్టీ జోన్ ప్రాంతీయ సంయుక్త కమిషనర్

సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్

రాయచోటిటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని దేవదాయశాఖ తిరుపతి మల్టీ జోన్ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా దేవదాయశాఖ కార్యాలయంలో అన్నమయ్య, కడప, సత్యసాయి జిల్లాల దేవదాయశాఖ అధికారులు, తనిఖీ దారులు, కార్యనిర్వహణాధికారులతో ఆలయ భూముల పరిరక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలోని ప్రధాన ఆలయాలతో పాటు ఇతర ఆలయాలకు సంబంధించిన మాన్యం భూములు దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే ఆలయాల ఆస్తులకు సంబంధించిన రికార్డు లను పకడ్బందీగా భద్రపర్చాలని, రెవెన్యూ వెబ్ ల్యాండ్‌లో దేవాలయాల పేర్ల నమోదు వివరాలతో పాటు నమోదు కాని వివరాలు సేకరించాలన్నారు. ఆర్‌వోఆర్ చట్టం ప్రకారం సంబంధిత రెవెన్యూ డివి జనల్ అధికారులకు అప్పీల్ చేసి ఆలయ భూములకు సంబంధించి వన్‌బీ, పట్టాదార్ పాస్ బుక్కుల్లో దేవాలయాల పేర్లను చేర్చటం కోసం మీ సేవ ద్వారా తహసీల్దార్లకు ఇచ్చిన అర్జీలపై సమీక్షించారు. సంస్థ సర్వీస్ ఇనామ్ వివరాలు, ఇమామ్-బీ రిజిస్టర్ ఆర్ ఎస్ఆర్ ప్రకారం ఉండాలన్నారు. అలాగే వివిధ రకాల సంస్థల భూముల లీజుతో పాటు షాప్స్, ఇతర లైసెన్స్ ఆమోదం ఉత్తర్వులు పకడ్బందీగా ఉండాలని సూచించారు. దేవాలయ చట్టం సెక్షన్-83 కింద ఇప్పటి వరకు ఆక్రమణదారులకు జారీ చేయబడిన తొలగింపు నోటీసులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో దేవదా యశాఖ కర్నూలు, ఉప కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఆయా జిల్లాల దేవదాయశాఖ అధికారులు, వివిధ ఆలయాల కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి ప్రేమికుల స్వర్గధామం శేషాచలం

పచ్చని చెట్ల మధ్య అడవి అందాలు

- జల సోయగాలు, పచ్చనికొండలతో మనసు పులకింత
- టూరిజానికి అనువైన ప్రాంతం

రైల్వేకోడూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కోడూరు మండలంలోని బాలపల్లి రేంజ్ పరిధిలో విస్తరించి ఉన్న శేషాచలం అడవులు ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉన్నాయి. జలపాతాల హొయలు, పచ్చని చెట్లతో నిండి ఉన్న కొండలు మనసును హత్తుకునే విధంగా ఉన్నాయి. పక్షుల కిలకిలరావాలు ప్రకృతి ప్రేమికులకు అపురూపమైన అనుభూతిని కలిగిస్తాయి. శేషాచలం అడవుల్లో అనేక ప్రసిద్ధ ప్రదేశాలు ఉన్నాయి. గుండాలకోన, కొల్లేరుమడుగు, శీలలకోన, అన్నదమ్ములబండ, తుంబురు తీర్థం, కుట్రలగండం, కేసరి బండ, వాన నీళ్లగుట్ట, చాకిరేవుకోన, వలసకోన, ముత్తరాజకోన, దొంగలబండ, ఎర్రడ్లమడుగు, సిద్ధిలేరు, దేశెట్టి గూండాలు, గుంజనేరు, పల్లెగుండాలు, కాశీకోన, గాదెల, బాట గుండం, యుద్ధాలతీర్థం, విష్ణుగుండం, సంద లేరు వంటి అనేక కోనలు దర్శనమిస్తాయి. ప్రతి కోన వద్ద జలకళలు మనసును పులకింపజేస్తాయి. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో ఈ ప్రదేశాలు మరింత అందంగా కనిపిస్తాయి. రైల్వేకోడూరు, తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి యువకులు శేషాచలం అడవుల్లో ట్రెక్కింగ్ నిర్వహిస్తుంటారు. అడవిలో వివిధ రకాల వృక్షజాతులు, జంతుజాలం ఉన్నాయి. వీటిని పరిశీలించడం ట్రెక్కింగ్ చేసే వారికి ఒక అద్భుతమైన అనుభవం. రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి శేషాచలం అడవులను టూరిజానికి ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు. ఇక్కడ సరైన సౌకర్యాలు కల్పిస్తే, పర్యాటకులు ఇక్కడి అందాలను ఆస్వాదించవచ్చు. అంతేకాకుండా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. సినిమా షూటింగ్‌లకు శేషాచలం అనువైన ప్రాంతం. ఇక్కడి సహజ సిద్ధమైన అందాలు సినిమా పాటలకు, దృశ్యాలకు అనువైన నేపథ్యాన్ని కల్పిస్తాయి.


కొండల మధ్య జలసోయగం

శేషాచలంలో గలగలా పారుతున్న నీళ్లు

జలపాతం

ప్రభుత్వ పథకాలు పేదింటికి చేరాలి

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజల సమస్యలు వింటున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి పేదింటికి చేరాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. పలు అభివృద్ధి పనులపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

- ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతల డిమాండ్

రాయచోటిలో అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు

రాయచోటిటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ శాంతి కపోతం, జ్ఞానశీలి, దతాగతుడు, గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన పైశాచిక మూర్ఖులను, కులోన్మాద దుర్మార్గులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాయచోటి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి సమీపంలో గల అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి సమీపంలో ఉన్న బుద్ధుని కొండపై గతంలో కూడా మూడు పర్యాయాలు బుద్ధుడి విగ్రహాలను ధ్వంసం చేశారన్నారు. అప్పట్లో సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే నాలుగో పర్యాయం బుద్ధ విగ్రహంతో పాటు సీసీ కెమెరాలు ధ్వంసం అయ్యేవి కావన్నారు. ఇప్పటికైనా బుద్ధుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య, ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సీపీఎం జిల్లా నాయకుడు రామాంజులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ విగ్రహం ధ్వంసంపై నిరసన దీక్ష

మదనపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): అంకిశెట్టిపల్లె సమీప బుద్ధుని కొండపై ఏర్పాటు చేసిన గౌతమబుద్ధుడి విగ్రహం తల నరకడాన్ని నిరసిస్తూ భారతీయ అంబేడ్కర్ సేన అధినేత, ఉపాసక పీటీఎం శివప్రసాద్ నిరసన దీక్ష చేపట్టారు. గుర్తుతెలియని వ్యక్తులు రెండురోజుల కిందట బుద్ధుడి తల నరికిన విషయం తెలిసిందే. దీన్ని నిరసిస్తూ న్యూ అంబేడ్కర్ సర్కిల్‌లో గురువారం చేపట్టిన దీక్షలో ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి ఘటనపై పోలీసులు నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై బుధవారం తాలూకా సీఐ కళా వెంకటరమణ, డీఎస్పీ మహేంద్రకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినా స్పందించలేదని ఆరోపించారు. నిరసన దీక్షలో సీపీఐ రాష్ట్ర నేత కృష్ణప్ప, సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మద్దతుగా పాల్గొన్నారు. బాస్ నేతలు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, జీవీ రమణ, కృష్ణ, జనార్దన్, రెడ్డెప్ప, సింగన్న, రెడ్డిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

మదనపల్లె అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అంకిశెట్టిపల్లె వద్ద బుద్ధుని కొండపై ఏర్పాటు చేసుకున్న బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సేన, ఏఐటీయూసీ నేతలు డిమాండ్ చేశారు. కొండపై బుద్ధుని విగ్రహం వద్ద బైఠాయించి నిరసన చేపట్టిన వారు మాట్లాడుతూ ఇటీవల బుద్ధుని కొండపై బుద్ధ విగ్రహం తల నరికి చేతిలోపెట్టి విధ్వంసం సృష్టించారని తెలిపారు. ఈ సంఘటనలో దుండగులను పోలీసులు గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, బహుజన సేన నేతలు శ్రీచందు, మనోహర్‌రెడ్డి, రాఘవేంద్ర, హరిబాబు, బీసీ నేతలు జయశంకర్, శివశంకర్, ముస్లిం, క్రిష్టియన్ మైనార్టీ నేతలు నూర్‌అలాం, మిథున్‌కుమార్, భానుప్రకాష్, రెడ్డిశేఖర్, వెంకటేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

తీగ లాగితే.. డొంక కదిలింది..

- ఉగ్ర కుట్ర బట్టబయలు
- ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు
- భారీగా బాంబుతయారీ పదార్థాలు, మారణాయుధాలు స్వాధీనం

రాయచోటిలోని ఉగ్రవాదుల ఇళ్లలో పోలీసులు స్వాధీనం చేసుకున్న కత్తులు, ల్యాప్‌టాప్‌లు, మొబైళ్లు, బాంబు తయారీ పదార్థాలు

ఉగ్రవాదుల భార్యలను కడప సెంట్రల్ జైలుకు తరలిస్తున్న దృశ్యం

(మొదటిపేజి తరువాయి)

రాయచోటి అర్బన్ పోలీసుస్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేశారు. ఉగ్రవాదులు సిద్ధంగా ఉంచిన ఓ సూట్‌కేసు బాంబుతో పాటు.. మరికొన్ని పేలుడు పదార్థాలను పోలీసులు నిర్వీర్యం చేశారు.

ఇద్దరి భార్యలూ అరెస్టు

ఉగ్రవాదులను అదుపులోకి తీసుకునే సమయంలోనూ.. ఇళ్లలో సోదాలు నిర్వహించడానికి వెళ్లిన పోలీసులపై ఉగ్రవాదుల భార్యలు తిరగబడ్డారు. మహిళా పోలీసులపై దాడికి యత్నించారు. దీంతో పోలీసులు ఉగ్రవాదుల భార్యలను అరెస్టు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించారు. వీరితో పాటు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ దాడుల్లో రాజంపేట, మదనపల్లి, రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఎస్బీ సీఐ, రాయచోటి అర్బన్ సీఐ, రూరల్ సీఐ, సైబర్ సెల్ సీఐ, సైబర్ సెల్ ఆర్ఐ, స్పెషల్ బ్రాంచ్ అండ్ సీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్ద ముప్పు తప్పింది: డీఐజీ కోయప్రవీణ్

రాయచోటి ఎస్పీ కార్యాలయంలో గురువారం కర్నూలు రేంజ్ డీఐజీ కోయప్రవీణ్, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఉగ్రవాదుల ఇళ్లలో స్వాధీనం చేసుకున్న వస్తువులను మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ అన్నమయ్య పోలీసులు సకాలంలో స్పందించి ఉగ్రకుట్రను భగ్నం చేశారని కొనియాడారు. ఉగ్రవాదులు తమ వద్ద దేశంలోని పలు ప్రధాన నగరాల మ్యాపులు, రైల్వేస్టేషన్ల వివరాలు కలిగి ఉన్నారని, వీటిలో ఎక్కడైనా బాంబులు పెట్టి పేల్చి ఉంటే.. పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం జరిగేదన్నారు. కొన్ని బాంబులను తయారు చేసి సిద్ధంగా ఉంచారని, వీటికి ఎక్కడికి తరలించాలని చూశారో విచారణలో తేలుతుందన్నారు. ప్రస్తుతం ఉగ్రవాదుల వద్ద దొరికిన బాంబు తయారీ పదార్థాల ద్వారా.. సుమారు 20 నుంచి 30 బాంబులు తయారు చేయవచ్చన్నారు. 1995 నుంచి పరారీలో ఉన్న అబూబక్కర్, మహమ్మద్ అలీలు 2011లో బెంగళూరులోని మల్లేశ్వరం వద్ద బాంబు పేలుడుకు పాల్పడ్డారన్నారు. ఈ కేసులో అబూబక్కర్ ప్రథమ ముద్దాయి అని.. మహమ్మద్ అలీ కూడా నిందితుడే అని తెలిపారు. వీళ్లు అల్‌ఉమా ఉగ్రవాద సంస్థ తరపున పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సంస్థ దక్షిణ భారతదేశం కేంద్రంగా పనిచేస్తోంద న్నారు. ఈ సంస్థలో ఇంకా ఎంత మంది సభ్యులు ఉన్నారో విచారణలో తేలుతుందన్నారు.

పుకార్లు ప్రచారం చేయవద్దు: ఎస్పీ

ఉగ్రవాదుల అరెస్టు విషయమై మీడియా, ప్రజలు పుకార్లను ప్రచారం చేయవద్దని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పేర్కొన్నారు. ఇప్పటి వరకు తాము ఎవరినీ అదుపులోకి తీసుకోలేదన్నారు. తమతో మాట్లాడిన తర్వాతే.. వార్తలు రాస్తే బాగుంటుందన్నారు. కేసు తీవ్రత దృష్ట్యా ఇప్పుడే ఏమీ మాట్లాడలేమన్నారు

సదరం స్లాట్‌ల విడుదలలో గందరగోళం

- గురువారం తెరుచుకోని సదరం ప్లాట్‌ఫాం
- శనివారం నుంచి స్లాట్‌లు విడుదలవుతాయని అంచనా

కలికిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల్లోని వైకల్య శాతాన్ని నిర్ధారించి దానికనువుగా సర్టిఫికెట్లు జారీ చేసేందుకు నిర్దేశించిన సదరం స్లాట్ బుకింగ్ కార్యక్రమం గురువారం వాయిదా పడింది. సదరం వైబ్‌సైట్ తెరుచుకోకపోవడంతో స్లాట్‌లు కేటాయించుకోవడానికి సచివాలయాలకు వచ్చిన దివ్యాంగులు నిరాశగా వెనుదిరిగారు. ఈ నెల 3వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ సదరం స్లాట్‌ల బుకింగ్‌ల కోసం సచివాలయాలను సిద్ధం చేయాల్సిందిగా గ్రామ, వార్డు సచివాలయ శాఖ డైరెక్టరుకు డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ రాష్ట్ర నోడల్ అధికారి సోమవారం లేఖ రాశారు. దీంతో గురువారం నుంచి స్లాట్ బుకింగ్‌లు ప్రారంభమవుతాయని ప్రచారం జరిగింది. అయితే నోడల్ అధికారి లేఖ రాసిన ఒక రోజు వ్యవధిలోనే గత ఆరు నెలలుగా మూతబడిన వెబ్‌సైట్ ప్లాట్‌ఫాంను పునరుద్ధరించడం సాధ్యం కాకపోవడంతో అనుకున్న గురువారం రోజుకు వెబ్‌సైటు పునరుద్ధరణ జరగకపోవడంతో షెడ్యూలు తేదీలు వాయిదా పడ్డాయి. కనీసం శనివారం నుంచి స్లాట్ బుకింగ్‌లకు అవకాశం కలిగేలా కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. గతంలో క్రమం తప్పకుండా ప్రతి మూడు నెలలకు అవసరమైన స్లాట్‌లు విడుదల చేసేవారు. అయితే గత జనవరి నెల నుంచి సదరం స్లాట్ బుకింగులను నిలిపివేశారు. గతంలో జారీ చేసిన వికలాంగుల ధ్రువపత్రాలు అనుమానాస్పదంగా వున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులందాయి. దీనికి తోడు దివ్యాంగుల పింఛను మొత్తాలను కూటమి ప్రభుత్వం భారీగా పెంచింది. దీంతో ప్రస్తుతం వికలాంగుల పింఛన్లు పొందుతున్న వారందరికీ తిరిగి వైద్య పరీక్షలు తప్పనిసరి చేసి పున:పరిశీలన చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. దీనికి సమాంతరం కొత్త ధ్రువ పత్రాలను జారీ చేయడం మొదలుపెడితే గందరగోళం ఏర్పడుతుందన్న అంచనాతో జనవరి 1 నుంచి సదరం స్లాట్‌లను పూర్తిగా నిలిపివేశారు. ధ్రువపత్రాలు అవసరమైన వారి నుంచి తీవ్రమైన వత్తిడి రావడంతో గురువారం నుంచి దీన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిం చారు. ఇక వైద్య పరీక్షలు కూడా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులకు మాత్రం పరిమితం చేసి ప్రతి సోమ, మంగళవారాల్లో వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆ మేరకు స్పెషా లిటీ వారీగా ఆసుపత్రుల జాబితాను కూడా డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ శాఖ సచివా లయ డైరెక్టరేట్‌కు అందజేసింది. కాగా చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గతంలో ఈ జాబితాలో వుండేది. అయితే దానికి బదులుగా కార్వేటినగరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ఈ డైరెక్టరేట్‌కు చెందిన ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్‌చంద్ ప్రకటించారు.

ముగ్గురు ఉద్యోగులకు ఉపశమనం

కలికిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కడప సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో పనిచేస్తూ ఏసీబీ కేసులు నమోదయిన ముగ్గురు ఉద్యోగులకు 15 ఏళ్ల తరువాత కేసుల నుంచి విముక్తి కలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కడప సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌లుగా పనిచేసే బి.రాజశేఖర్, ఎం.ఆనందరెడ్డితో పాటు మరో ఉద్యోగిపై 2013లో ఏసీబీ కేసులు నమోదు చేసింది. ఈ కేసులను అప్పట్లో ఉన్న సివిల్ సర్వీసు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యల కోసం ఉద్దేశించిన ట్రిబ్యునల్‌లో విచారణ చేశారు. అయితే కేసు విచారణలో ఉండగానే 2022లో ఈ ట్రిబ్యునల్ ఏర్పాటుకు చేసిన చట్టం రద్దు కావడంతో ట్రిబ్యునల్ కూడా రద్దయింది. అప్పటికి ట్రిబ్యునల్‌లో విచారణలో ఉన్న పెండింగ్ కేసులన్నింటినీ విచారణ కమిషనరేట్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఏసీబీ కేసు నిందితులకు సంబంధించిన కేసులను విచారణ చేయడానికి రిటైర్డు ఐపీఎస్ అధికారి ఆర్పీ .ఠాకూర్‌ను నియమించారు. ఆయనకు ఈ కేసులో సహకరించడానికి అడ్వకేటు వీవీఎస్ఆర్ కృష్ణారెడ్డిని ఏర్పాటు చేశారు. ఆర్పీ ఠాకూర్ విచారణలో కడప సబ్ రిజిస్ట్రారు కార్యాలయానికి చెందిన ముగ్గురిపై మోపిన మొదటి అభియోగం రుజువు కాలేదు. దీనిపైన ముగ్గురు నిందితుల నుంచి సంజాయిషీతో కూడిన వివరణలు తీసుకున్నారు. వీటన్నిటినీ పరిశీలించిన ప్రభుత్వం తాజాగా ముగ్గురికీ కేసు నుంచి విముక్తి కలిగిస్తూ తదుపరి చర్యలను ఉపసంహరించింది. ఆ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఏసీబీతోపాటు స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ తదుపరి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓ మోస్తారు వర్షం

రోడ్డుపై పారుతున్న వర్షపునీరు

పెనగలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉపరితల ఆవర్తనం కారణంగా మండలంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం ఓ మోస్తారు వర్షం కురిసింది. వీధుల వెంట వర్షపునీరు పారింది. ఉన్నట్టుండి అకస్మాత్తుగా కురిసిన వర్షానికి పాదచారులు కొంత అసౌకర్యానికి గురయ్యారు.

ప్రిన్సిపాల్స్‌గా నియమించండి

- ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డికి ప్రమోటీ లెక్చరర్ల వినతి

ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ప్రమోటీ జూనియర్ లెక్చరర్లు

పీలేరురూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ జాబితాలో ఉన్న ప్రమోటీ రెగ్యులర్ లెక్చరర్లను జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌గా నియమించాలని పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డికి వారు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీని డీపీసీ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం కలిసి విన్నవించింది. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ జాబితా ఖాతరు చేయకుండా జూనియర్స్ అయిన డైరెక్ట్ రిక్రూట్ మెంట్‌లో వచ్చిన వారికి ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతి కల్పించారన్నారు. దీంతో ఇంటర్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్‌లో పనిచేస్తున్న ప్రమోటీ జూనియర్ లెక్చరర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని వివరించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్‌తో సంప్రదించి తగు న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ హామీ ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేశారు. వీరివెంట అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గురవయ్య, స్టేట్ జనరల్ సెక్రెటరీ మురళీధర్, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగసురేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలని వినతి

రాజంపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జీవనోపాధి కోసం మయన్మార్ దేశానికి వెళ్లి వివిధ కారణాల వల్ల ఇంతవరకు ఆచూకి లేకుండా పోయిన భారతీయుల జాడను కనుగొని ఆదుకోవాలని కోరుతూ కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి సుబ్రమణ్యం జయశంకర్‌కు రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం లేఖను పంపారు. రాజంపేట నియోజకవర్గానికి చెందిన ఎంజీపురం గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ ఆచూకి గత ఐదు నెలలుగా తెలియడం లేదని, ఇదేవిధంగా మన రాష్ట్రానికి చెందిన ఏడుగురు ఆచూకి తెలియడం లేదని ఆరోపించారు. మనరాష్ట్రం వారే కాకుండా తెలంగాణకు చెందిన ముగ్గురు, ఢిల్లీకి సంబంధించిన ఒకరు కనిపించకుండా పోయారని ఆ లేఖలో పేర్కొన్నారు. వారిలో రాజంపేటకు చెందిన విజయ్ కుమార్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ధనంజయ్యరావు, భువనేష్, గాడి జశ్వంత్‌కుమార్‌రెడ్డి, జి.దినేష్, జయక్రిష్ణల జాడ కనిపించడం లేదన్నారు. వీరి విషయమై వారి బంధువులు తమను సంప్రదించారని తెలిపారు. మానవతాదృక్పథంతో స్పందించి మయమ్మార్ దేశీయులతో మాట్లాడి వారి జాడ కనుగొని సురక్షితంగా ఇంటికి పంపేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

రాయచోటిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి కనీస సామర్థ్యాలను పెంపొందించేలా బోధన చేయడం ప్రాథమిక విద్యలో ప్రధానమని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని కో- ఆపరేటివ్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై అధ్యయనాన్ని డైట్ తరపున ఆయన చేపట్టారు. గత సంవత్సరం 3వ తరగతి పూర్తి చేసుకుని ప్రస్తుతం 4వ తరగతిలో ఉన్న 32 మంది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుగు, ఆంగ్లం, గణితంలో ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి నమోదు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనలో మానవత్వం ఉండాలన్నారు. సాంకేతికతను జోడించి బోధన చేయడం ద్వారా విద్యార్థులు, పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీరమ్మ, ఉపాధ్యాయులు చెంచురెడ్డి, గొబ్రే నాయక్, విమలకుమారి, రాధమ్మ, సరితమ్మ తదితరులు పాల్గొన్నారు.


కంపల బడిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి

పేదల ఇళ్ల నిర్మాణంలో ముందడుగు

- కూటమి సర్కార్‌లో ఎస్సీ, ఎస్టీలకు అదనపు సాయం
- ఏడాది పాలనలో 30వేల ఇళ్లు పూర్తి
- గత ప్రభుత్వంలో జిల్లాకు అట్టడుగు స్థానం
- నేడు జిల్లాకు 14వ స్థానం
- పీఎంఏవై 2.0 కింద పట్టణ ప్రాంతాల్లో ఇళ్లకు గ్రీన్‌సిగ్నల్

కడప, కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జగన్ పాలనలో పేదల ఇళ్ల నిర్మాణం ప్రహసనంగా మారింది. అప్పట్లో ఇళ్ల నిర్మాణంపై పెద్ద ఆర్భాటమే సాగింది. సెంటు, సెంటున్నర స్థలాల్లో అందమైన డిజైన్లతో గృహాలంటూ సోషల్ మీడియాలతో ఊదరగొట్టారు. జిల్లాలో 99,475 ఇళ్ల మంజూరు చేశామంటూ గొప్పలు చెప్పారు. అయితే పేదల ఇళ్లకు రాష్ట్ర వాటా కింద నిధులు విడదల చేయడంలో కపటప్రేమ చూపారనే అపవాదు ఉంది. కేవలం కేంద్రం ఇచ్చిన రూ.1.80 లక్షలతోనే ఇళ్లు పూర్తి చేయాలంటూ 2019-24 పాలనలో సచివాలయాలు. రెవెన్యూ, హౌసింగ్, ఇతరశాఖల అధికారులపై ఎంత ఒత్తిడి పెంచినా... పేదలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో రాష్ట్రంలో పేదల ఇళ్ల నిర్మాణంలో జిల్లా స్థానం 26వ స్థానానికి (చిట్ట చివరకు) పడిపోయింది. దాదాపు లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యం కాగా.. జగన్ పాలనలో పీఎంఏవై 1.0 కింద కట్టిన ఇళ్లు కేవలం 18 వేలకు పరిమితమయ్యాయి. ఈ పరిస్థితిలో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కూలిపోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో...

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న పేదలకు రూ.4లక్షల వ్యయంతో ఇళ్లు కట్టించనుంది. ఏడాది పాలనలోనే పేదలకు గూడు కల్పించే విషయంలో వారికి అండగా నిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75వేలు అదనంగా తోడ్పాటు అందించడంతో హౌసింగ్‌శాఖ పరుగులు పెట్టిస్తోంది. ఏడాది కాలంలోనే దాదాపు 48,016 ఇళ్లు కట్టించారు. అనతి కాలంలో 30వేల ఇళ్లు కట్టించి జిల్లా ర్యాంకు 26వ స్థానం నుంచి 14వ స్థానం చేరుకుందంటే చంద్రబాబు పేదల పక్షపాతి అనడానికి నిదర్శనమంటారు.

పీఎంఏవై 2.0 కింద పట్టణ పేదలకు గృహాలు

ప్రధానమంత్రి అవాజ్ యోజన పథకం 2.0 పథకం పేదలకు వరం కానుంది. మొదట పట్టణ ప్రాంతాలైన మున్సిపాలిటీలలో ఇంటి స్థలం ఉంటే చాలు సొంతంగా ఇళ్లు మంజూరుకు తాజాగా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభపరిణామమే. 750 చదరపు అడుగులు సొంతంగా ఇంటి స్థలం ఉన్న పేదలు ఆన్‌లైన్ ఎంట్రీ చేసుకునేందుకు కేంద్రం లాగిన్ ప్రొవైడ్ చేసింది. దీంతో నాలుగు రోజుల వ్యవధిలో 2700 మంది దరఖాస్తులు చేశారు. వీరు ఇళ్ల నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఇళ్ల నిర్మాణ పనులు చేపడితే తక్షణమే నగదు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారంటూ రెండు రోజులుగా మెసేజ్‌లు పంపుతున్నారు. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు 27వేల పైచిలుకు దరఖాస్తులకు చేసుకోగా.. మరో పక్షం రోజుల్లో

జగన్ ప్రభుత్వంలో బేస్ మట్టం స్థాయిలోనే ఆగిన నిర్మాణాలు

అనుమతులు రావచ్చని హౌసింగ్ అధికారులు చెబుతున్నారు. కాగా, ఈ పథకం కింద గృహ నిర్మాణాలకు రూ.4లక్షల వరకు ఆర్థిక సాయం అందనుంది. గత జగన్ ప్రభుత్వ నిధులతో పోల్చితే రెండు రెట్లు అధికమంటారు. కేంద్రం రూ.1.50 లక్షలు, రాష్ట్ర వాటా రూ.1లక్ష, ఎస్సీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75 వేల అదనపు సాయం అందనుంది. ఈసొమ్మంతా సబ్సిడీ మాత్రమే. మిగతా మొత్తం సొమ్మును బ్యాంకుల నుంచి రుణసాయం అందించడం ద్వారా జిల్లాలో పేదల ఇళ్ల నిర్మాణాలు జోరందుకోనున్నాయి.

గ్రామీణ ప్రాంతాల నుంచి 27 వేల దరఖాస్తులు

కూటమి సర్కారులో గ్రామీణ ప్రాంతాల నుంచి ఇళ్లు లేని నిరుపేదలు ఇప్పటికే 27 వేల వరకు దరఖాస్తులు చేసుకున్నారు. సచివాలయాలు, హౌసింగ్‌శాఖ, రెవెన్యూశాఖల్లో ఈ దరఖాస్తుల డేటాను ఆన్‌లైన్ చేశారు. కానీ కేంద్రం అనుమతులు వస్తే లాగిన్ ఓపెన్ అయితే అర్హులందరికీ శాంక్షన్ చేసే అవకాశాలున్నాయి. అయితే జిల్లా విభజన వల్ల గ్రామాలు విడిపోవడం, పిన్ కోడ్‌లు మార్పులు, బ్యాంకులు తదితర సమస్యల వల్ల ఖచ్చితమైన సమాచారం లేక రూరల్ లాగిన్ డిలే అవుతున్నట్లు తెలుస్తోంది. సమస్యలన్నీ చక్కబడితే పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ,గ్రామీణంలో 3 సెంట్లు స్థలాలు పేదలకు అందనున్నాయి.

50 శాతం పూర్తి

జిల్లాలో గత ప్రభుత్వం ఇచ్చిన 99,475 ఇళ్లల్లో ఇప్పటి వరకు 50 శాతం పూర్తి చేశాం. మిగతా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పట్టణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు స్థలం ఉన్న పేదలకు పీఎంఏవై 2-0 కింద ఇళ్లు మంజూరు చేస్తాం. సొంత స్థలం ఉన్న వారు తమ ఆధార్, స్థల పత్రం, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్‌తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు వచ్చాయి. ఇళ్లు నిర్మించుకుంటే వెంటనే బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తాం.

- రాజరత్నం, హౌసింగ్ పీడీ

జూన్ నెలలో 5 వేల ఇళ్లు పూర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించి ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించనున్నారనేసమాచారం మేరకు హౌసింగ్‌శాఖ టార్గెట్ రీచ్ అయ్యేందుకు రేయింబవళ్లు పని చేస్తోంది. జూన్ నాటికి 10,821 ఇళ్ల నిర్మాణాలు జరగాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 5వేల పేదల ఇళ్లు పూర్తి చేయడంతో పాటు మిగతా ఇళ్ల పూర్తికి కసరత్తు చేస్తోంది. జిల్లాలో 6 వేల మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనపు సాయంతో పేదల ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపిస్తోంది.

ఆహార భద్రతపై ముమ్మర తనిఖీలు

- నాణ్యతా ప్రమాణాలు పాటించని నిర్వాహకులకు హెచ్చరికలు, నోటీసుల జారీ
- నీటి శుద్ధి కేంద్రాలకు లైసెన్సులు తప్పనిసరి

ప్రొద్దుటూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ హోటళ్లు, రెస్టారెంట్‌లు, బడ్డీకొట్టులు, నీటి శుద్ధి కేంద్రాలు తదితర వాటిల్లో ఆహార భద్రతపై అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. గురువారం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత ఆధ్వర్యంలో పురపాలిక, పంచాయతీ అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదుల మేరకు ఈ దాడులు చేపట్టారు. పీజీఆర్ఎస్ పొందిన ఫిర్యాదుల ప్రకారం ప్రొద్దుటూరులోని చిన్న, పెద్ద హోటళ్లు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాల్లో శుచి, శుభ్రత, నాణ్యత పరిమాణాలు పరిగణలోకి తీసుకుని సోదాలు చేపట్టారు. ఆహార తయారీ సమయాల్లో స్థానిక అధికారులతో కలిసి వివిధ రకాల పరీక్షలునిర్వహించారు. సుందరాచార్యుల వీధిలోని చికెన్ పకోడా సెంటర్లు, బీజీఆర్ సాగర్ బార్ అండ్ రెస్టారెంట్, కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని మహమ్మద్‌ఆలీ బిర్యానీ సెంటర్, లక్ష్మీనరసింహ చెన్నూరు బిర్యాని, ది చెన్నూరు స్పెషల్ ధమ్‌బిర్యాని సెంటర్లలో మటన్ బిర్యాని, చికెన్ ఫ్రై నమూనాలను సేకరించి పరిశీలన నిమిత్తం ల్యాబ్‌కు తరలించారు. టీపీఎస్ మీటర్ల ఆధారంగా చికెన్ పకోడా సెంటర్లలో నూనె నాణ్యతను పరిశీలించారు. నాణ్యతసరిగా లేని నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. మరికొందరికి నోటీసులు అందించారు. నాణ్యత పరిమాణాలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఫుడ్ లైసెన్సులను కచ్చితంగా తీసుకోవాలని వివరించారు. హోటళ్లలో శుచి, శుభ్రత అంశంపై పురపాలిక పంచాయతీ అధికారులు నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. గోపవరం పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యాలయంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వాటర్‌ప్లాంట్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరు కచ్చితంగా లైసెన్సులు పొందాలన్నారు. అనధికారిక నీటిశుద్ధి కేంద్రాలను నిర్వహించకూడదని హెచ్చరించారు. వాటర్‌ప్యాకెట్లు తయారీ చేయకూడదని, ప్లాస్టిక్ రహిత రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కచ్చితంగా అనుమతులు పొంది నియమ నిబంధనల మేరకే నీటిశుద్ధి కేంద్రాల నిర్వహణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామమోహన్‌రెడ్డి, రామక్రిష్ణ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిర్యానీ సెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత

గ్రామ సుపరిపాలనలో సర్పంచ్‌లదే కీలకపాత్ర : డీపీవో

కడప రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామ సుపరిపాలనలో సర్పంచ్‌లదే కీలక పాత్రగా ఉండాలని పంచాయతీశాఖ జిల్లా అధికారి (డీపీవో) రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. జడ్పీ కార్యాలయ ఆవరణలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం (డీపీఆర్‌సీ)లో మహిళా సర్పంచ్‌లకు 3 రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీపీవో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళల భాగస్వామ్యం, న్యాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణను కల్పిస్తోందన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు నమ్మకంగా, నైపుణ్యంగా, ప్రతిభావంతంగా తమ పాత్రను నిర్వహించడానికి అవసరమైన పరిజ్ఞానం, సామర్థ్యాలను శిక్షణ ద్వారా పొందగలుగుతారన్నారు. ప్రజాస్వామ్యంలో మహిళల స్వశక్తీకరణ మరింతగా పెరగాలన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి బలమైన ఆధారంగా నిలుస్తోందన్నారు. గ్రామీణ భవిష్యత్ నిర్మాణంలో మహిళా సర్పంచ్‌ల పాత్ర మరింత కీలకంగా మారిందన్నారు. మహిళా పంచాయతీ సభ్యులు తమ రోజువారి పనుల్లో ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలకు పరిష్కార మార్గం చూపడం కొరకు ఈ శిక్షణా మాడ్యూల్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంతో మహిళా సర్పంచ్‌లకు సుస్థిరమైన సాధికారత కలుగుతుందన్నారు. వారు మరింత ధైర్యంగా, నమ్మకంగా నాయకత్వ బాధ్యతలు తీసుకొనే స్థితిలోకి వస్తారన్నారు. తమ నైపుణ్యాలపై అవగాహనను పంచుకుంటూ గ్రామ అభివృద్ధిని ముందుండి నడిపించేందుకు, ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరించేందుకు పూర్తిగా సిద్ధంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కడప డివిజన్ డీఎల్‌పివో విజయభాష్కర్, డిపిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్ రమణారెడ్డి, ఏవో బండపల్లి నాగభూషణం, మాస్టర్ ట్రైనర్స్, మహిళా సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సర్పంచ్‌ల ప్రత్యేక శిక్షణను ప్రారంభిస్తున్న డీపీవో రాజ్యలక్ష్మి

రామిరెడ్డి ఫార్మసీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి

సీకేదిన్నె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రామిరెడ్డి ఫార్మసీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి లభించినట్లు కళాశాల ఛైర్మన్ ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. న్యాక్ న్యూఢిల్లీలో యూజీసీ వారు ఈ సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాల వరకు కళాశాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వడం పట్ల కళాశాల యాజమాన్యం, సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కళాశాలలో న్యాక్ గ్రేడ్‌కు అవసరమైన అన్ని మౌలిక వసతులతోపాటు అనుభవం, అర్హత కలిగిన నిపుణులైన అధ్యాపక బృందం ఉండడం వలన కళాశాలకు స్వయం ప్రతిపత్తి దక్కిందన్నారు. ఫార్మసీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి రావడం పట్ల ప్రిన్సిపల్ నెల్సన్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. మరింత బాధ్యతాయుతంగా పనిచేసి కళాశాలను ఉన్నతస్థాయికి తీసుకెళుతామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గౌతమ్‌రెడ్డి, సెక్రటరీ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ నెల్సన్, కోఆర్డినేటర్ మనోహర్, అధ్యాపక బృందం నరసింహ, రాజారాం, సుచరిత, కల్పన, సలోమి, సుమలత, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రామిరెడ్డి కళాశాలలో సంబరాలు జరుపుకుంటున్న కళాశాల ఛైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, కరస్పాండెంట్ గౌతమ్‌రెడ్డి, సిబ్బంది

క్షయవ్యాధి లేని సమాజాన్ని రూపొందించడమే లక్ష్యం

కడప సెవెన్ రోడ్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాను క్షయవ్యాధి లేని జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సగిలి రవిబాబు తెలిపారు. బుధవారం కడప, ఉక్కాయపల్లెలోని జిల్లా డి-అడిక్షన్ సెంటర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళితవర్గ అభివృద్ధి సంఘం వారి సౌజన్యంతో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం, వ్యాధి వ్యాప్తి నిరోధించడం, క్షయవ్యాధి వలన కలిగే మరణాలను తగ్గించడం, 2027 సంవత్సరంనాటికి భారత దేశంలో క్షయ వ్యాధిని నిర్మూలించడం లక్ష్యంగా రాష్ట్ర కేంద్ర ప్రభు త్వాలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి నిక్షయ యోజన పథకం కింద నెలకు ప్రతి రోగికి రూ.1000 వారి వ్యక్తిగత ఖాతాలలో వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్యశాఖ సిబ్బంది డాక్టర్ అనూష, డాక్టర్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రవిబాబు

భాష్యం గంగరాజు మృతదేహం

తీవ్రంగా గాయపడ్డ శివానందరెడ్డి

ట్రాక్టర్‌ను ఢీకొన్న బైకు... ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

వేంపల్లె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక ట్రాక్టర్‌ను బైకు ఢీకొనడంతో భాష్యం గంగారాజు (45) అనే వ్యక్తి మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వేంపల్లె మండలం తాళ్లపల్లె గ్రామ సమీపంలో వేంపల్లె- పులివెందుల ప్రధాన రహదారిలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదఘటన జరిగింది. ఘటనాస్థలికి సీఐ నరసింహులు, పోలీసు సిబ్బంది వెళ్లి పరిశీలించారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు...

ముసల్‌రెడ్డిగారిపల్లెకు చెందిన భాష్యం గంగరాజు కూలీ పని చేసుకొని జీవనం సాగించేవాడు. పని నిమిత్తం తాళ్లపల్లెకు వచ్చాడు. అక్కడ నుంచి బుసిరెడ్డిపల్లెకు వెళ్లేందుకు శివానందరెడ్డి బైకులో లిఫ్ట్ అడిగి ఎక్కాడు. ఒక్క నిమిషంలో బుసిరెడ్డిపల్లె గ్రామం వస్తుందనగా ట్రాక్టర్‌ను ఢీకొన్నారు. దీంతో గంగరాజుకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన శివానందరెడ్డిని మొదట వేంపల్లెకు.. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కడపకు తీసుకెళ్లారు. గంగరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, మృతుడు గంగరాజుకుకు భార్య గంగు లమ్మ ఉంది. కుమార్తెకు వివాహం కాగా, ఐదేళ్ల క్రితం కొడుకు అనారోగ్యంతో మృతి చెందాడు.

పోలీసుల అదుపులో నిందితుడు?

పులివెందుల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గుంత బజార్‌కు చెందిన హసీన (45) అనే మహిళ మంగళవారం అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసు విషయంలో గురువారం గుంతబజార్‌లో హసీన ఇంటి సమీపంలో ఉన్న ఓ యువడిన అదుపులోకి తీసుకు న్నట్లు సమాచారం. వివరాలిలా.. హసీనా తన ఇంటిలో మృ తి చెందినా.. మృతదేహం కుళ్లే పరిస్థితి వరకు ఎవరికీ తెలి యలేదు. స్థానికులు దుర్వాసన వస్తోందని సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకొని.. ఆమె మృతికి గల కారణాలు తెలియకపోవడంతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అయితే డబ్బుల వ్యవహారంలో హసీనాను ఓ యువకుడు హత్య చేసినట్లు సమాచారం అందడంతో ఆ ప్రాంతానికి చెందిన యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

ద్విచక్రవాహనం, ఆటో ఢీ... వ్యక్తికి తీవ్ర గాయాలు

లింగాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపంలోని గురుకుల పాఠశాల వద్ద గురువారం ద్విచక్ర వాహనం ఆటో పరస్పరం ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. యల్లనూరు మండలం దంతలపల్లెకు చెందిన లోక్‌నాథ్ గ్రామం నుంచి పులివెందులకు ద్విచక్రవాహనంపై బయ లు దేరాడు. పులివెందుల నుంచి దిగువపల్లెకు వెళ్తున్న ఆటో గురుకుల పాఠశాల వద్దకు చేరుకోగానే ప్రమా దవశాత్తు ఢీకొనడంతో లోక్‌నాథ్ తీవ్రంగా గాయపడ్డాడు. 108 సిబ్బంది పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కడపకు తీసుకెళ్లారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గాయపడిన లోక్‌నాథ్

13 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

కమలాపురం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కంచెన్నగారిపల్లె సమీపంలో పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 13 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ విద్యాసాగర్‌రావు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు, రెవెన్యూ సిబ్బందితో కలసి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. అనంతరం తహసీల్దారుకు అప్పజెప్పామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఒకే సం.లో టెన్త్, ఇంటర్

ఒకే సంవత్సరంలో టెన్త్, ఇంటర్ పాస్ (APOSS 100%) ఓపెన్ ఇంటర్‌తో పాటు రెగ్యులర్ ఇంటర్ M.P.H.W., M.L.T., C.S.E. కి అడ్మిషన్స్ జరుగుచున్నవి. సెల్ : 62815 10785

Ajc-245153

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్,షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:**7382114647.**

AJA- 237881

ముస్లీం వివాహ సంబంధాలు

బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో**, నంద్యాల జిల్లా. **సెల్: 87908 44959** (2వ సంబంధాలు కలవు)

AJL-236636

CHANGE OF NAME

VENKATA RAMANAIAH J S/o LATE VENKATAIAH JERRIPOTHU, RANK MACP N/B SUB, ARMY NO 1443080 6Y, D.NO. 6-7-74-5/6, VIDYA NAGAR STREET, BADVEL (V.P.M) YSR KADAPA (DIST). 516227, ANDHRA PRADESH. ARMY RECORD MY WIFE NAME MENTION AS JV RAJITHA INSTEAD OF JERRIPOTHU VENKATA RAJITHA. VIDE AFFIDAVIT DATED 25-06-2025. BEFORE THE NOTARY PUBLIC (GOVT OF A P).

AJC-000

CHANGE OF NAME

★ I, GOPIDESI DEVI D/O GOGULA NARASIMHULUIAH and W/o MITAKALA NARASAIAH, R/o 2/164, Naravakati Palli, Vantimitta, Cuddapah, Andhra Pradesh - 516213, have changed my name to RATHNAMMA MITAKALA AJH-58815

CHANGE OF NAME

I, OBILI NARUGARI GANGI REDDY (Old name), D.No.7/18, Obulavaripalli Town & Mandal, Annamayya District, A.P., hearby changed my name as OBILI NARUGARI JHANSI RANI (New name). For the purpose of correction of wrong entries occurred in my Husband's OBILI NARUGARI SIVA SANKAR REDDY passport

AJC-000

పాస్‌పోర్టు పోయినది

కోటగుంట సాయిక్రిష్ణ తండ్రి రామాంజినేయులు, గ్రంధేవాండ్లపల్లి, సంఘంవాండ్లపల్లి గ్రామం, వీరబల్లి మండలం, అన్నమయ్యజిల్లా నివాసం ఉండే అనునా T1144299 నెంబర్‌గల పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికైనా ఆచూకీ తెలిసినచో 7288005307, 6302554332 నెంబర్లకు ఫోన్‌చేసి తెలుపగలరు.

Ajc-000

CHANGE OF NAME

I, DHANTAM AKHIL (Old name), resident of D.No.5/451-A, Suddaguntalu, Rajampet Town & Mdl, Annamayya District, Andhra pradesh., hearby by changed my name as DHANTAM MANIKANTA (New name), S/o Late DHANTAM CHENGAL RAYUDU ACHARI.

AJC-000

CHANGE OF NAME

I, AKULA SUDHAKAR(Old Name), R/o. D.No. 40/184-1, Mutharasu Palli, Chinnachowk, Kadapa City, Y.S.R. Kadapa Dist., A.P., have changed my name as PATUKURU SUDHAKAR S/o. PATUKURU SUBBARAYUDU(New Name)

AJC-245161

CHANGE OF NAME

I, AKULA SUPRIYA(Old Name), R/o. D.No. 40/184-1, Mutharasu Palli, Chinnachowk, Kadapa City, Y.S.R. Kadapa Dist., A.P., have changed my name as PATUKURU SUPRIYA W/o. PATUKURU SUDHAKAR(New Name)

AJC-245161

LOSS OF PASSPORT

I,GUDISE NAGARATHNA, W/o Gudise Chandra Sekhar, D.No.42/839,M.J.Kunta, Kadapa,YSR District.A.P.I Lost My Passport No.L7401859, While I am shifting house M.J. Kunta Kadapa to Cherlopalli. Please Issue The Duplicate Passport for me, Cell:8309857272.

AJC-2429

యూనిట్ కార్యాలయం

9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సుపరిపాలన అందించడమే కూటమి లక్ష్యం

రైల్వేకోడూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని శెట్టిగుంట, యానాదిపల్లె, జ్యోతికాలనీ, కుక్కలదొడ్డి గ్రామాల్లో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ఏడాదిగా చేసిన సంక్షేమ పథకాలను వివరించామని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నామన్నారు. గిరిజనులు, దళితులు, వెనకబడిన తరగతుల ప్రజలతో ఈ కార్యక్రమం ద్వారా మాట్లాడినపుడు అనేక సమస్యలు భయటపడ్డాయని, వాటిని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. వెదురు బుట్టలు అల్లుకుని జీవనం సాగిస్తున్న గిరిజనులతో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామని తెలిపారు. డీసీఎంఎస్ చైర్మన్ ఎర్రగుండ్ల జయప్రకాశ్, సీనియర్ మైనార్టీ, టీడీపీ నాయకుడు పఠాన్ మౌలా, పోకల మణి, రైతు సంఘం నాయకుడు నాగినేని వెంకటరమణ, వెంకటరమణారెడ్డి, ఆకేపాటి సుకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కోడూరు: గిరిజనులతో ముక్కా రూపానందరెడ్డి ... రాజంపేట: ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న చమర్తి

ప్రజల సంక్షేమమే మా లక్ష్యం : చమర్తి

రాజంపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సంక్షేమమే మా లక్ష్యం అని, భవిష్యత్‌లో మరింత మెరుగైన సుపరిపాలన కోసం తొలిఅడుగు కార్యక్రమం చేపడుతున్నామని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం డీబీఎస్‌పల్లెలో నిర్వహించిన తొలి అడుగు కార్యక్రమానికి ఆ యన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే భవిష్యత్‌లో చేపట్టే సంక్షేమ పథకాల గురించి, రాష్ట్ర అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని ప్రజలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. టీడీపీ గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్యానాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జగన్‌కు మనుషులంటే విలువ లేదు : టీడీపీ

ఒంటిమిట్ట: సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

ఒంటిమిట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మనుషులు అంటే విలువ లేదని కడప జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి, కుడా మాజీ చైర్మన్ బాలిశెట్టి హరిప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ కలసికట్టుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సుమారు లక్ష కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగిందన్నారు. ఇందులో రూ.40 వేల కోట్లు రాజంపేట ఎంపీ తినేశారన్నారు. ఇసుక కుంభకోణం కూడా విపరీతంగా జరిగిందన్నారు. ఇప్పుడు రాక్షస పాలన పో యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఇంటింటికి వెళుతుంటే ప్రజలు తమకు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. రాష్ట్ర మాజీ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీలను గెలిపించి సీఎం చంద్రబాబునాయుడికి బహుమతిగా ఇవ్వాలన్నారు. రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, మండల సీనియర్ నాయకుడు పామూరి సుబ్రమణ్యం, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి, బండారు నటరాజు మామిళ్ల ఈశ్వరయ్య, రేవిళ్ల బాలమునెయ్య, ఎంపీటీసీ భాస్కర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం: ఆర్టీసీ డీఎం

నేకనాపురం గ్రామంలో బస్సు వెళ్లే రహదారిని పరిశీలిస్తున్న డీఎం దిల్లేశ్వరరావు

సిద్దవటం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాలతో సిద్దవటం మండలంలోని నేకనాపురం గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కడప ఆర్టీసీ డీఎం దిల్లేశ్వరరావు గురువారం మాట్లాడుతూ నేకనాపురం గ్రామానికి కడప నుంచి ప్రతిరోజూ ఉదయం 7 గంటలకు బయలుదేరి భాకరాపేట మీదుగా నేకనాపురం గ్రామానికి 7.30 గంటలకు చేరుకుని బెటాలియన్ హైస్కూలుకు వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని, ప్రతిరోజూ విద్యార్థుల సంఖ్య మంది తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఇరువైపులా ఉన్న కొన్ని పిచ్చిమొక్కలను తొలగింపు చేయాలని గ్రామస్తులకు తెలిపామని, శుక్రవారం నుంచి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత వీరనాల రామచంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధులపై సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామచంద్రం

సంబేపల్లె, జూలై36(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల నిధులపై పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో రామచంద్రం తెలిపారు. పంచాయతీకి సంబంధించి లెగిసి వేస్ట్, లింక్ రోడ్స్, హ్యాండ్ పంప్స్, 15వ ఆర్థిక సంవత్సరం పంచాయతీ నిధులపైన తెలియజేశారు. గ్రామ సచివాలయం ఆధ్వర్యంలో ఆర్థిక వనరులపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ సురేశ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ గ్రూపులపై నిఘా వేగవంతం : ఎస్‌ఐ

సిద్దవటం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇతరులకు ఇబ్బంది పెట్టేవిధంగా పోస్టింగ్‌లు పెట్టే వాట్సాప్ గ్రూపులపై నిఘా ఏర్పాటు చేస్తామని సిద్దవటం ఎస్‌ఐ మహమ్మద్‌రఫి పేర్కొన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో కామెంట్‌లు, కొన్ని అసభ్య పదజాలంతో మెసేజ్‌లు పె డుతున్నారని, వాటిపై నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రెస్ స్టిక్కర్ ఉండే వాహనాలను తనిఖీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

‘రాజీలేని పోరాటాలు యూటీఎఫ్‌కే సాధ్యం’

నందలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాజీలేని సమరశీల పోరాటాలు యూటీఎఫ్(యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్)కే సాధ్యమని నందలూరు యూటీఎఫ్ నాయకులు హరినాథ్, రమేస్, కృపానందం, సుధాకర్, శ్యామ్యూల్‌లు పేర్కొన్నారు. గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన యూటీఎఫ్ సీనియర్ నాయకులకు సన్మాన కార్యక్రమం స్థానిక నందలూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు షేక్ రౌఫ్‌బాషా, మస్తాన్‌రెడ్డి, విశ్వనాథ్, వరప్రసాద్ మాట్లాడుతూ యూటీఎఫ్ నాటి నుంచి నేటి వరకు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై రాజలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. యూటీఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో సైతం పాలు పంచుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, యూటీఎఫ్ మహిళా అధ్యక్షురాలు రజని, కమిటీ సభ్యులు ఇమాంబాషా, ఆనంద్, విజయ్‌ఖుమార్, రెడ్డన్న, కిరణ్‌బాబు, వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

పెనగలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పెనగలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించుకుటకు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్ సబ్జెక్టులో 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తుదారులు తమ విద్యార్హతలతో పాటు అనుభవ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను దరఖాస్తుతో పాటు పోస్టు ద్వారా కాని, నేరుగా కాని ఈనెల 7 లోగా అందజేయాలని తెలిపారు. 8న కళాశాలలో డెమో క్లాసుకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఎంపిక ప్రక్రియ కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఘనంగా గంగమ్మ జాతర

అలంకరణలో గంగమ్మతల్లి

చిట్వేలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండల పరిదిలోని తిరుమలశెట్టిపల్లెలో గురువారం గంగమ్మతల్లి జాతరను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ మేరకు బుధవారం ప్రా రంభమైన వేడుకలు గురువారం వేపూజ అమ్మవారి ప్రత్యేక అలంకారంలో మండపానికి చేరుకుంది. భక్తులు అమ్మవారికి అడుగడుగునా బ లిదానాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వైఎస్ఆర్ నాయకులు నాగేంద్రవాస బాబు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నా రు. కార్యక్రమంలో జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలకు ఎస్పీకి ఆహ్వానం

ఎస్పీని ఆహ్వానిస్తున్న సుబ్బరాయుడు

నందలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడును ఆర్టీసీ మాజీ చైర్మన్ యద్దల సుబ్బరాయుడు గురువారం కలిసి సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కల్యాణోత్సవానికి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యెద్దల సుబ్బరాయుడు మాట్లాడుతూ కల్యాణం, రథోత్సవాల సమయాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయించాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు. అనంతరం ఎస్పీని శాలువాతో సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా వాసుదేవయ్య, చక్రాల రామసుబ్బన్న, యెద్దల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

చిట్వేలి: గ్రామోత్సవంలో పీర్లు... రాజంపేట: నల్లపురెడ్డిపల్లెలో పీర్ల పండుగలో పాల్గొన్న భక్తులు

చిట్వేలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : త్యాగానికి ప్రతీకైన మొహర్రం వేడుకలు మండలంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ మేరకు 10 రోజుల పాటు నిర్వహించే వేడుకల్లో భాగంగా పీర్లచావిడిని విద్యుత్‌కాంతులతో అలంకరించారు. గురువారం ఏడవకాను సందర్భంగా తోపు వీధి, సింగనమల వీధిలోని పీర్ల చావిడిలోని పీర్లు మేళతాళాల మధ్య గ్రామోత్సవంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు ప్రసాదం, చదివింపులు చదివించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆకేపాడులో...

రాజంపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలం ఆకేపాడు గ్రామంలో పీర్ల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామ నాయకులు ఆకేపాటి గోపాల్‌రెడ్డి ఫౌండేషన్ ట్రస్టు ఛైర్మన్ ఆకేపాటి శ్రీనివాసుల రెడ్డి(మురళి) ఆధ్వర్యంలో ఎర్లను ప్రత్యేక పూలతో అలంకరించి చదివింపులు చదివించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ హిందూముస్లింలు ఐక్యంగా పీర్ల వేడుకల్లో పాల్గొని గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక పీర్ల వేడుకలు తమ గ్రామంలో తరతరాలుగా జరుగుతున్నాయని, అందరం ఐక్యంగా వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

వైభవంగా పగటి పీర్ల ఉత్సవం

పెనగలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మొహరం పండుగ ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం మండలంలోని పి.కొత్తపల్లె, ఓబిలి, నల్లపురెడ్డిపల్లె, నారాయణనెల్లూరు, నాయుడువారిపల్లె గ్రామాల్లో పగటిపీర్ల ఉత్సవం వైభవంగా జరిగింది. హిందూ ముస్లిం, నూర్‌బాషా, దూదేకుల సభ్యుల ఆధ్వర్యంలో పగటి పీర్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు పీర్లకు చదివింపులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

నేడు చిన్న సర్గిస్

మొహరం ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి పీర్ల చావిడిల వద్ద చిన్న సర్గిస్ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు స్థానికులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పికొత్తపల్లెలోని అటల్‌సాహెబ్ బాదుల్లా, వెండి పీర్లతో పాటు ఓబిలి, నల్లపురెడ్డిపల్లె, నాయుడువారిపల్లె, నారాయణనెల్లూరు గ్రామాల్లో అస్సాన్, హుస్సేన్ పీర్లకు బాషికాలు, శారాలు, పానకం దుత్తలు సమర్పించుకునేందుకు భక్తులు సమాయత్తమవుతున్నారు. అలాగే చిన్న అగ్నిగుండం కార్యక్రమాలను కూడా జరుపుకోనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

పీర్ల పండుగకు ప్రసాద్‌బాబుకు ఆహ్వానం

ప్రసాద్‌బాబును ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

చిన్నమండెం, జూలై3(ఆంధ్రజ్యోతి): చిన్నమండెం మండల కేంద్రంలోని శనివారం జరగనున్న శ్రీహజరత్ గంధపు పీరు (పీర్ల పండుగ) కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబుని తన కార్యాలయంలో కలుసుకుని పీర్ల పండుగ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అన్నమయ్య ప్రాజెక్టుకు
వెంటనే మరమ్మతులు చేపట్టాలి

అన్నమయ్య ప్రాజెక్టు వద్ద మాట్లాడుతున్న భాస్కర్

రాజంపేట టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టును వెంటనే మరమ్మతులు చేపట్టకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ హెచ్చరించారు. గురువారం తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టును ఆయన పరిశీలించి ముంపు బాధిత గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సాధక బాధకాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య ప్రా జెక్టు తెగిపోయి మూడేళ్లు దాటుతున్నా ఇంతవరకు ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి బాధితులను ఆదుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు వెనువెంటనే ప్రాజెక్టు నిర్మిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పూల భాస్కర్, జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అలీఖాన్, కార్యదర్శి దర్బార్ బాషా, సుండుపల్లె నాయకులు షేక్ సలీం పాల్గొన్నారు.

రేపటి నుంచి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

రాజంపేట టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట మండలం అన్నమయ్య స్థలి తాళ్లపాక గ్రామంలో వెలసి ఉన్న చెన్నకేశవ, సిద్దేశ్వరస్వాముల వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 5 నుంచి 15వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిరన్వహించనున్నట్లు ఆలయ పర్యవేక్షణ అధికారి బాలాజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ తేదీన శనివారం సాయంత్రం ఆరు గంటలకు అంకురార్పణ జరుగుతుందన్నారు. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఉదయం, సాయంత్రం సమయాల్లో వివిధ వాహనసేవలు ఉంటాయని వివరించారు. 6వ తేదీ ఉదయం చెన్నకేశవ, సిద్దేశ్వరసాముల ఆలయాల్లో ధ్వజారోహణ కార్యక్రమంతో టీటీడీ ఆధ్వర్యంలో ప్రారంభమవుతాయన్నారు. ప్రతిరోజు ఉదయం పల్లకిసేవ, సాయంత్రం 6.30 గంటలకు వాహనసేవలు ఉంటాయన్నారు. 10వ తేదీన గరుడవాహన సేవలు, 11న ఆర్జిత కల్యాణోత్సవం, గజవాహన సేవ, 12న రథోత్సవం, 14న ధ్వజావరోహణం, 15న పుష్పయాగంతో కార్యక్రమాలు ముగుస్తాయని అన్నారు. భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఉప్పరపల్లె భూకబ్జాపై చర్యలు తీసుకోండి

● తహసీల్దారు తిరుమలబాబుకు ఫిర్యాదు

సిద్దవటం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):ఉప్పరపల్లె గ్రామంలో కొంతమంది నకిలీ బినామి అనుబంధ పత్రాలతో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం చేస్తున్నారని, రాజంపేట నియోజకవర్గ బీసీసెల్ ఆర్గనైజర్ సెక్రటరి పొట్టి శివప్రసాద్ గురువారం మండల కేంద్రమైన సిద్దవటంలో మండల తహసిల్దారు ఆకుల తిరుమలబాబుకు భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నేత శివ మాట్లాడుతూ ఉప్పరపల్లె గ్రామం శాఖరాజుపల్లె రెవెన్యూ సర్వేనంబరు 424/1, 424/2 ప్రభుత్వ డీకేటీ పొలాల్లో కొంతమంది బినామి పేర్లు పెట్టి తప్పుడు ద్రవీకరణ అనుబంధ పత్రాలు సృష్టించి ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతాలు చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. తహశిల్దారు మాట్లాడుతూ ఉప్పరపల్లె గ్రామంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం చేసిన వ్యక్తుల సంబందిత పత్రాలను పరిశీలించి చర్యలు చేపడతామని, ఉప్పరపల్లె నందు భూకబ్జాలు చేపడితే కఠినమైన చర్యలు చేపడతామన్నారు.

‘దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి’

రాజంపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయి. వాటికి వ్యతిరేకంగా ఈనెల 9న నిరన్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర, కార్యదర్శి సికిందర్‌లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహ సమీపంలో భవన కార్మికులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి అవలంభిస్తున్న ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మికులు నరసింహ, సుబ్రమణ్యం, జయరామయ్య, బీమయ్య, మల్లికార్జున, శ్రీరాములు, బాషా, గోవిందు, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సిద్దవటం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల అన్ని గ్రామాల్లో డెంగ్యూ జ్వరాలు ఎక్కువ అవుతున్నాయి. వాటిని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు పేర్కొన్నారు. సిద్దవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎగువపేటలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిల్వ ఉన్న నీటిని తొలగిస్తే మంచిదన్నారు ఈ సమావేశంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణకు శాంతిహోమం

కడప కల్చరల్, జులై 3(ఆంధ్రజ్యోతి):ప్రమాదాల నియంత్రణకు శాంతి హోమం నిర్వహించినట్లు ఏపీ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ప్రతినిధులు బి.చంద్రమౌళిశర్మ, వారణాసి శ్రీధర్‌శర్మ తెలిపారు. గురువారం స్థానిక గువ్వల చెరువు ఘాట్‌రోడ్‌లో ఉన్న అభయాంజనే యస్వామి దేవస్థానంలో సమాఖ్య ఆధ్వర్యంలో శాంతిహోమం, మహా మృత్యుంజయ హోమం, సుదర్శన హోమం, కాలభైరవ హోమాలను నిర్వహించారు. కడప నుంచి రాయచోటి మార్గంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ హోమాలు చేసినట్లు తెలిపారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : సీఐ

కడప క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రాఫిక్ సీఐ జావేద్ అన్నారు. గురువారం నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూలు, శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు సీటు బెల్టు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని, రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందన్నారు.

ప్రకృతి ప్రేమికుల స్వర్గధామం శేషాచలం

● జల సోయగాలు, పచ్చనికొండలతో మనసు పులకింత ● టూరిజానికి అనువైన ప్రాంతం

రైల్వేకోడూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కోడూరు మండలంలోని బాలపల్లి రేంజ్ పరిధిలో విస్తరించి ఉన్న శేషాచలం అడవులు ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉన్నాయి. జలపాతాల హొయలు, పచ్చని చెట్లతో నిండి ఉన్న కొండలు మనసును హత్తుకునే విధంగా ఉన్నాయి. పక్షుల కిలకిలరావాలు ప్రకృతి ప్రేమికులకు అపురూపమైన అనుభూతిని కలిగిస్తాయి. శేషాచలం అడవుల్లో అనేక ప్రసిద్ధ ప్రదేశాలు ఉన్నాయి. గుండాలకోన, కొల్లేరుమడుగు, శీలలకోన, అన్నదమ్ములబండ, తుంబురు తీర్థం, కుట్రలగండం, కేసరి బండ, వాన నీళ్లగుట్ట, చాకిరేవుకోన, వలసకోన, ముత్తరాజకోన, దొంగలబండ, ఎర్రడ్లమడుగు, సిద్దిలేరు, దేశెట్టి గూండాలు, గుంజనేరు, పల్లెగుండాలు, కాశీకోన, గాదెల, బాట గుండం, యుద్ధాలతీర్థం, విష్ణుగుండం, సంద లేరు వంటి అనేక కోనలు దర్శనమిస్తాయి. ప్రతి కోన వద్ద జలకళలు మనసును పులకింపజేస్తాయి. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో ఈ ప్రదేశాలు మరింత అందంగా కనిపిస్తాయి. రైల్వేకోడూరు, తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి యువకులు శేషాచలం అడవుల్లో ట్రెక్కింగ్ నిర్వహిస్తుంటారు. అడవిలో వివిధ రకాల వృక్షజాతులు, జంతుజాలం ఉన్నాయి. వీటిని పరిశీలించడం ట్రెక్కింగ్ చేసే వారికి ఒక అద్భుతమైన అనుభవం. రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి శేషాచలం అడవులను టూరిజానికి ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు. ఇక్కడ సరైన సౌకర్యాలు కల్పిస్తే, పర్యాటకులు ఇక్కడి అందాలను ఆస్వాదించవచ్చు. అంతేకాకుండా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. సినిమా షూటింగ్‌లకు శేషాచలం అనువైన ప్రాంతం. ఇక్కడి సహజ సిద్ధమైన అందాలు సినిమా పాటలకు, దృశ్యాలకు అనువైన నేపథ్యాన్ని కల్పిస్తాయి.


కొండల మధ్య జలసోయగం

శేషాచలంలో గలగలా పారుతున్న నీళ్లు

జలపాతం

పచ్చని చెట్ల మధ్య అడవి అందాలు

ప్రభుత్వ పథకాలు పేదింటికి చేరాలి

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజల సమస్యలు వింటున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి పేదింటికి చేరాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. పలు అభివృద్ధి పనులపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

● ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతల డిమాండ్

రాయచోటిలో అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు

రాయచోటిటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ శాంతి కపోతం, జ్ఞానశీలి, దతాగతుడు, గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన పైశాచిక మూర్ఖులను, కులోన్మాద దుర్మార్గులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాయచోటి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి సమీపంలో గల అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి సమీపంలో ఉన్న బుద్ధుని కొండపై గతంలో కూడా మూడు పర్యాయాలు బుద్ధుడి విగ్రహాలను ధ్వంసం చేశారన్నారు. అప్పట్లో సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే నాలుగో పర్యాయం బుద్ధ విగ్రహంతో పాటు సీసీ కెమెరాలు ధ్వంసం అయ్యేవి కావన్నారు. ఇప్పటికైనా బుద్ధుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య, ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సీపీఎం జిల్లా నాయకుడు రామాంజులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ విగ్రహం ధ్వంసంపై నిరసన దీక్ష

మదనపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): అంకిశెట్టిపల్లె సమీప బుద్ధుని కొండపై ఏర్పాటు చేసిన గౌతమబుద్ధుడి విగ్రహం తల నరకడాన్ని నిరసిస్తూ భారతీయ అంబేడ్కర్ సేన అధినేత, ఉపాసక పీటీఎం శివప్రసాద్ నిరసన దీక్ష చేపట్టారు. గుర్తుతెలియని వ్యక్తులు రెండురోజుల కిందట బుద్ధుడి తల నరికిన విషయం తెలిసిందే. దీన్ని నిరసిస్తూ న్యూ అంబేడ్కర్ సర్కిల్‌లో గురువారం చేపట్టిన దీక్షలో ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి ఘటనపై పోలీసులు నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై బుధవారం తాలూకా సీఐ కళా వెంకటరమణ, డీఎస్పీ మహేంద్రకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినా స్పందించలేదని ఆరోపించారు. నిరసన దీక్షలో సీపీఐ రాష్ట్ర నేత కృష్ణప్ప, సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మద్దతుగా పాల్గొన్నారు. బాస్ నేతలు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, జీవీ రమణ, కృష్ణ, జనార్దన్, రెడ్డెప్ప, సింగన్న, రెడ్డిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

మదనపల్లె అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అంకిశెట్టిపల్లె వద్ద బుద్ధుని కొండపై ఏర్పాటు చేసుకున్న బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సేన, ఏఐటీయూసీ నేతలు డిమాండ్ చేశారు. కొండపై బుద్ధుని విగ్రహం వద్ద బైఠాయించి నిరసన చేపట్టిన వారు మాట్లాడుతూ ఇటీవల బుద్ధుని కొండపై బుద్ధ విగ్రహం తల నరికి చేతిలోపెట్టి విధ్వంసం సృష్టించారని తెలిపారు. ఈ సంఘటనలో దుండగులను పోలీసులు గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, బహుజన సేన నేతలు శ్రీచందు, మనోహర్‌రెడ్డి, రాఘవేంద్ర, హరిబాబు, బీసీ నేతలు జయశంకర్, శివశంకర్, ముస్లిం, క్రిష్టియన్ మైనార్టీ నేతలు నూర్‌అలాం, మిథున్‌కుమార్, భానుప్రకాష్, రెడ్డిశేఖర్, వెంకటేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

తీగ లాగితే.. డొంక కదిలింది..

- ఉగ్ర కుట్ర బట్టబయలు
- ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు
- భారీగా బాంబుతయారీ పదార్థాలు, మారణాయుధాలు స్వాధీనం

రాయచోటిలోని ఉగ్రవాదుల ఇళ్లలో పోలీసులు స్వాధీనం చేసుకున్న కత్తులు, ల్యాప్‌టాప్‌లు, మొబైళ్లు, బాంబు తయారీ పదార్థాలు

ఉగ్రవాదుల భార్యలను కడప సెంట్రల్ జైలుకు తరలిస్తున్న దృశ్యం

(మొదటిపేజీ తరువాయి)

రాయచోటి అర్బన్ పోలీసుస్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేశారు. ఉగ్రవాదులు సిద్ధంగా ఉంచిన ఓ సూట్‌కేసు బాంబుతో పాటు.. మరికొన్ని పేలుడు పదార్థాలను పోలీసులు నిర్వీర్యం చేశారు.

ఇద్దరి భార్యలూ అరెస్టు

ఉగ్రవాదులను అదుపులోకి తీసుకునే సమయంలోనూ.. ఇళ్లలో సోదాలు నిర్వహించడానికి వెళ్లిన పోలీసులపై ఉగ్రవాదుల భార్యలు తిరగబడ్డారు. మహిళా పోలీసులపై దాడికి యత్నించారు. దీంతో పోలీసులు ఉగ్రవాదుల భార్యలను అరెస్టు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించారు. వీరితో పాటు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ దాడుల్లో రాజంపేట, మదనపల్లి, రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఎస్‌బీ సీఐ, రాయచోటి అర్బన్ సీఐ, రూరల్ సీఐ, సైబర్ సెల్ సీఐ, సైబర్ సెల్ ఆర్ఐ, స్పెషల్ బ్రాంచ్ అండ్ సీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్ద ముప్పు తప్పింది: డీఐజీ కోయప్రవీణ్

రాయచోటి ఎస్పీ కార్యాలయంలో గురువారం కర్నూలు రేంజ్ డీఐజీ కోయప్రవీణ్, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఉగ్రవాదుల ఇళ్లలో స్వాధీనం చేసుకున్న వస్తువులను మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ అన్నమయ్య పోలీసులు సకాలంలో స్పందించి ఉగ్రకుట్రను భగ్నం చేశారని కొనియాడారు. ఉగ్రవాదులు తమ వద్ద దేశంలోని పలు ప్రధాన నగరాల మ్యాపులు, రైల్వేస్టేషన్ల వివరాలు కలిగి ఉన్నారని, వీటిలో ఎక్కడైనా బాంబులు పెట్టి పేల్చి ఉంటే.. పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం జరిగేదన్నారు. కొన్ని బాంబులను తయారు చేసి సిద్ధంగా ఉంచారని, వీటికి ఎక్కడికి తరలించాలని చూశారో విచారణలో తేలుతుందన్నారు. ప్రస్తుతం ఉగ్రవాదుల వద్ద దొరికిన బాంబు తయారీ పదార్థాల ద్వారా.. సుమారు 20 నుంచి 30 బాంబులు తయారు చేయవచ్చన్నారు. 1995 నుంచి పరారీలో ఉన్న అబూబక్కర్, మహమ్మద్ అలీలు 2011లో బెంగళూరులోని మల్లేశ్వరం వద్ద బాంబు పేలుడుకు పాల్పడ్డారన్నారు. ఈ కేసులో అబూబక్కర్ ప్రథమ ముద్దాయి అని.. మహమ్మద్ అలీ కూడా నిందితుడే అని తెలిపారు. వీళ్లు అల్‌వుమా ఉగ్రవాద సంస్థ తరపున పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సంస్థ దక్షిణ భారతదేశం కేంద్రంగా పనిచేస్తోంద న్నారు. ఈ సంస్థలో ఇంకా ఎంత మంది సభ్యులు ఉన్నారో విచారణలో తేలుతుందన్నారు.

పుకార్లు ప్రచారం చేయవద్దు: ఎస్పీ

ఉగ్రవాదుల అరెస్టు విషయమై మీడియా, ప్రజలు పుకార్లను ప్రచారం చేయవద్దని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పేర్కొన్నారు. ఇప్పటి వరకు తాము ఎవరినీ అదుపులోకి తీసుకోలేదన్నారు. తమతో మాట్లాడిన తర్వాతే.. వార్తలు రాస్తే బాగుంటుందన్నారు. కేసు తీవ్రత దృష్ట్యా ఇప్పుడే ఏమీ మాట్లాడలేమన్నారు

సదరం స్లాట్‌ల విడుదలలో గందరగోళం

- గురువారం తెరుచుకోని సదరం ప్లాట్‌ఫాం
- శనివారం నుంచి స్లాట్‌లు విడుదలవుతాయని అంచనా

కలికిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల్లోని వైకల్య శాతాన్ని నిర్ధారించి దానికనువుగా సర్టిఫికెట్లు జారీ చేసేందుకు నిర్దేశించిన సదరం స్లాట్ బుకింగ్ కార్యక్రమం గురువారం వాయిదా పడింది. సదరం వైబ్‌సైట్ తెరుచుకోకపోవడంతో స్లాట్‌లు కేటాయించుకోవడానికి సచివాలయాలకు వచ్చిన దివ్యాంగులు నిరాశగా వెనుదిరిగారు. ఈ నెల 3వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ సదరం స్లాట్‌ల బుకింగ్‌ల కోసం సచివాలయాలను సిద్ధం చేయాల్సిందిగా గ్రామ, వార్డు సచివా లయ శాఖ డైరెక్టరుకు డైరెక్టరేట్ ఆఫ్ సెకం డరీ హెల్త్ రాష్ట్ర నోడల్ అధికారి సోమవారం లేఖ రాశారు. దీంతో గురువారం నుంచి స్లాట్ బుకింగ్‌లు ప్రారంభమవుతాయని ప్రచారం జరిగింది. అయితే నోడల్ అధికారి లేఖ రాసిన ఒక రోజు వ్యవధిలోనే గత ఆరు నెలలుగా మూతబడిన వెబ్‌సైట్ ప్లాట్‌ఫాంను పునరుద్ధరించడం సాధ్యం కాకపోవడంతో అనుకున్న గురువారం రోజుకు వెబ్‌సైటు పునరుద్ధరణ జరగకపోవడంతో షెడ్యూలు తేదీలు వాయిదా పడ్డాయి. కనీసం శనివారం నుంచి స్లాట్ బుకింగ్‌లకు అవకాశం కలిగేలా కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. గతంలో క్రమం తప్పకుండా ప్రతి మూడు నెలలకు అవసరమైన స్లాట్‌లు విడుదల చేసేవారు. అయితే గత జనవరి నెల నుంచి సదరం స్లాట్ బుకింగులను నిలిపివేశారు. గతంలో జారీ చేసిన వికలాంగుల ధ్రువపత్రాలు అనుమానాస్పదంగా వున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులందాయి. దీనికి తోడు దివ్యాంగుల పింఛను మొత్తాలను కూటమి ప్రభుత్వం భారీగా పెంచింది. దీంతో ప్రస్తుతం వికలాంగుల పింఛన్లు పొందుతున్న వారందరికీ తిరిగి వైద్య పరీక్షలు తప్పనిసరి చేసి పున:పరిశీలన చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. దీనికి సమాంతరం కొత్త ధ్రువ పత్రాలను జారీ చేయడం మొదలు పెడితే గందరగోళం ఏర్పడుతుందన్న అంచనాతో జనవరి 1 నుంచి సదరం స్లాట్‌లను పూర్తిగా నిలిపివేశారు. ధ్రువపత్రాలు అవసరమైన వారి నుంచి తీవ్రమైన వత్తిడి రావడంతో గురువారం నుంచి దీన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిం చారు. ఇక వైద్య పరీక్షలు కూడా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులకు మాత్రం పరిమితం చేసి ప్రతి సోమ, మంగళవారాల్లో వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆ మేరకు స్పెషా లిటీ వారీగా ఆసుపత్రుల జాబితాను కూడా డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ శాఖ సచివా లయ డైరెక్టరేట్‌కు అందజేసింది. కాగా చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గతంలో ఈ జాబితాలో వుండేది. అయితే దానికి బదులుగా కార్వేటినగరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ఈ డైరెక్టరేట్‌కు చెందిన ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్‌చంద్ ప్రకటించారు.

ముగ్గురు ఉద్యోగులకు ఉపశమనం

కలికిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కడప సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో పనిచేస్తూ ఏసీబీ కేసులు నమోదయిన ముగ్గురు ఉద్యోగులకు 15 ఏళ్ల తరువాత కేసుల నుంచి విముక్తి కలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కడప సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌లుగా పనిచేసే బి.రాజశేఖర్, ఎం.ఆనందరెడ్డితో పాటు మరో ఉద్యోగిపై 2013లో ఏసీబీ కేసులు నమోదు చేసింది. ఈ కేసులను అప్పట్లో ఉన్న సివిల్ సర్వీసు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యల కోసం ఉద్దేశించిన ట్రిబ్యునల్‌లో విచారణ చేశారు. అయితే కేసు విచారణలో ఉండగానే 2022లో ఈ ట్రిబ్యునల్ ఏర్పాటుకు చేసిన చట్టం రద్దు కావడంతో ట్రిబ్యునల్ కూడా రద్దయింది. అప్పటికి ట్రిబ్యునల్‌లో విచారణలో ఉన్న పెండింగ్ కేసులన్నింటినీ విచారణ కమిషనరేట్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఏసీబీ కేసు నిందితులకు సంబంధించిన కేసులను విచారణ చేయడానికి రిటైర్డు ఐపీఎస్ అధికారి ఆర్పీ .ఠాకూర్‌ను నియమించారు. ఆయనకు ఈ కేసులో సహకరించడానికి అడ్వకేటు వీవీఎస్ఆర్ కృష్ణారెడ్డిని ఏర్పాటు చేశారు. ఆర్పీ ఠాకూర్ విచారణలో కడప సబ్ రిజిస్ట్రారు కార్యాలయానికి చెందిన ముగ్గురిపై మోపిన మొదటి అభియోగం రుజువు కాలేదు. దీనిపైన ముగ్గురు నిందితుల నుంచి సంజాయిషీతో కూడిన వివరణలు తీసుకున్నారు. వీటన్నిటినీ పరిశీలించిన ప్రభుత్వం తాజాగా ముగ్గురికీ కేసు నుంచి విముక్తి కలిగిస్తూ తదుపరి చర్యలను ఉపసంహరించింది. ఆ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఏసీబీతోపాటు స్టాంపులు రిజిస్ట్రేషన్‌ల శాఖ తదుపరి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓ మోస్తారు వర్షం

పెనగలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉపరితల ఆవర్తనం కారణంగా మండలంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం ఓ మోస్తారు వర్షం కురిసింది. వీధుల వెంట వర్షపునీరు పారింది. ఉన్నట్టుండి అకస్మాత్తుగా కురిసిన వర్షానికి పాదచారులు కొంత అసౌకర్యానికి గురయ్యారు.

రోడ్డుపై పారుతున్న వర్షపునీరు

ప్రిన్సిపాల్స్‌గా నియమించండి

● ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డికి ప్రమోటీ లెక్చరర్ల వినతి

ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ప్రమోటీ జూనియర్ లెక్చరర్లు

పీలేరురూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ జాబితాలో ఉన్న ప్రమోటీ రెగ్యులర్ లెక్చరర్లను జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌గా నియమించాలని పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డికి వారు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీని డీపీసీ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం కలిసి విన్నవించింది. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ జాబితా ఖాతరు చేయకుండా జూనియర్స్ అయిన డైరెక్ట్ రిక్రూట్ మెంట్‌లో వచ్చిన వారికి ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతి కల్పించారన్నారు. దీంతో ఇంటర్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ప్రమోటీ జూనియర్ లెక్చరర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని వివరించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్‌తో సంప్రదించి తగు న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ హామీ ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేశారు. వీరివెంట అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గురవయ్య, స్టేట్ జనరల్ సెక్రెటరీ మురళీధర్, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగసురేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలని వినతి

రాజంపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జీవనోపాధి కోసం మయన్మార్ దేశానికి వెళ్లి వివిధ కారణాల వల్ల ఇంతవరకు ఆచూకి లేకుండా పోయిన భారతీయుల జాడను కనుగొని ఆదుకోవాలని కోరుతూ కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి సుబ్రమణ్యాం జయశంకర్‌కు రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం లేఖను పంపారు. రాజంపేట నియోజకవర్గానికి చెందిన ఎంజీపురం గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ ఆచూకి గత ఐదు నెలలుగా తెలియడం లేదని, ఇదేవిధంగా మన రాష్ట్రానికి చెందిన ఏడుగురు ఆచూకి తెలియడం లేదని ఆరోపించారు. మనరాష్ట్రం వారే కాకుండా తెలంగాణకు చెందిన ముగ్గురు, ఢిల్లీకి సంబంధించిన ఒకరు కనిపించకుండా పోయారని ఆ లేఖలో పేర్కొన్నారు. వారిలో రాజంపేటకు చెందిన విజయ్ కుమార్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ధనంజయ్యరావు, భువనేష్, గాడి జశ్వంత్‌కుమార్‌రెడ్డి, జి.దినేష్, జయక్రిష్ణల జాడ కనిపించడం లేదన్నారు. వీరి విషయమై వారి బంధువులు తమను సంప్రదించారని తెలిపారు. మానవతాదృక్పథంతో స్పందించి మయమ్మార్ దేశీయులతో మాట్లాడి వారి జాడ కనుగొని సురక్షితంగా ఇంటికి పంపేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

రాయచోటిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి కనీస సామర్థ్యాలను పెంపొందించేలా బోధన చేయడం ప్రాథమిక విద్యలో ప్రధానమని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని కో- ఆపరేటివ్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై అధ్యయనాన్ని డైట్ తరపున ఆయన చేపట్టారు. గత సంవత్సరం 3వ తరగతి పూర్తి చేసుకుని ప్రస్తుతం 4వ తరగతిలో ఉన్న 32 మంది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుగు, ఆంగ్లం, గణితంలో ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి నమోదు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనలో మానవత్వం ఉండాలన్నారు. సాంకేతికతను జోడించి బోధన చేయడం ద్వారా విద్యార్థులు, పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీరమ్మ, ఉపాధ్యాయులు చెంచురెడ్డి, గొబ్రె నాయక్, విమలకుమారి, రాధమ్మ, సరితమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంపల బడిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి

పేదల ఇళ్ల నిర్మాణంలో ముందడుగు

- కూటమి సర్కార్‌లో ఎస్సీ, ఎస్టీలకు అదనపు సాయం
- ఏడాది పాలనలో 30వేల ఇళ్లు పూర్తి
- గత ప్రభుత్వంలో జిల్లాకు అట్టడుగు స్థానం
- నేడు జిల్లాకు 14వ స్థానం
- పీఎంఏవై 2.0 కింద పట్టణ ప్రాంతాల్లో ఇళ్లకు గ్రీన్‌సిగ్నల్

కడప, కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జగన్ పాలనలో పేదల ఇళ్ల నిర్మాణం ప్రహసనంగా మారింది. అప్పట్లో ఇళ్ల నిర్మాణంపై పెద్ద ఆర్భాటమే సాగింది. సెంటు, సెంటున్నర స్థలాల్లో అందమైన డిజైన్లతో గృహాలంటూ సోషల్ మీడియాలతో ఊదరగొట్టారు. జిల్లాలో 99,475 ఇళ్ల మంజూరు చేశామంటూ గొప్పలు చెప్పారు. అయితే పేదల ఇళ్లకు రాష్ట్ర వాటా కింద నిధులు విడదల చేయడంలో కపటప్రేమ చూపారనే అపవాదు ఉంది. కేవలం కేంద్రం ఇచ్చిన రూ.1.80 లక్షలతోనే ఇళ్లు పూర్తి చేయాలంటూ 2019-24 పాలనలో సచివాలయాలు. రెవెన్యూ, హౌసింగ్, ఇతరశాఖల అధికారులపై ఎంత ఒత్తిడి పెంచినా... పేదలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో రాష్ట్రంలో పేదల ఇళ్ల నిర్మాణంలో జిల్లా స్థానం 26వ స్థానానికి (చిట్ట చివరకు) పడిపోయింది. దాదాపు లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యం కాగా.. జగన్ పాలనలో పీఎంఏవై 1.0 కింద కట్టిన ఇళ్లు కేవలం 18 వేలకు పరిమితమయ్యాయి. ఈ పరిస్థితిలో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కూలిపోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో...

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న పేదలకు రూ.4లక్షల వ్యయంతో ఇళ్లు కట్టించనుంది. ఏడాది పాలనలోనే పేదలకు గూడు కల్పించే విషయంలో వారికి అండగా నిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75వేలు అదనంగా తోడ్పాటు అందించడంతో హౌసింగ్‌శాఖ పరుగులు పెట్టిస్తోంది. ఏడాది కాలంలోనే దాదాపు 48,016 ఇళ్లు కట్టించారు. అనతి కాలంలో 30వేల ఇళ్లు కట్టించి జిల్లా ర్యాంకు 26వ స్థానం నుంచి 14వ స్థానం చేరుకుందంటే చంద్రబాబు పేదల పక్షపాతి అనడానికి నిదర్శనమంటారు.

పీఎంఏవై 2.0 కింద పట్టణ పేదలకు గృహాలు

ప్రధానమంత్రి అవాజ్ యోజన పథకం 2.0 పథకం పేదలకు వరం కానుంది. మొదట పట్టణ ప్రాంతాలైన మున్సిపాలిటీలలో ఇంటి స్థలం ఉంటే చాలు సొంతంగా ఇళ్లు మంజూరుకు తాజాగా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభపరిణామమే. 750 చదరపు అడుగులు సొంతంగా ఇంటి స్థలం ఉన్న పేదలు ఆన్‌లైన్ ఎంట్రీ చేసుకునేందుకు కేంద్రం లాగిన్ ప్రొవైడ్ చేసింది. దీంతో నాలుగు రోజుల వ్యవధిలో 2700 మంది దరఖాస్తులు చేశారు. వీరు ఇళ్ల నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఇళ్ల నిర్మాణ పనులు చేపడితే తక్షణమే నగదు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారంటూ రెండు రోజులుగా మెసేజ్‌లు పంపుతున్నారు. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు 27వేల పైచిలుకు దరఖాస్తులకు చేసుకోగా.. మరో పక్షం రోజుల్లో

జగన్ ప్రభుత్వంలో బేస్ మట్టం స్థాయిలోనే ఆగిన నిర్మాణాలు

అనుమతులు రావచ్చని హౌసింగ్ అధికారులు చెబుతున్నారు. కాగా, ఈ పథకం కింద గృహ నిర్మాణాలకు రూ.4లక్షల వరకు ఆర్థిక సాయం అందనుంది. గత జగన్ ప్రభుత్వ నిధులతో పోల్చితే రెండు రెట్లు అధికమంటారు. కేంద్రం రూ.1.50 లక్షలు, రాష్ట్ర వాటా రూ.1లక్ష, ఎస్సీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75 వేల అదనపు సాయం అందనుంది. ఈసొమ్మంతా సబ్సిడీ మాత్రమే. మిగతా మొత్తం సొమ్మును బ్యాంకుల నుంచి రుణసాయం అందించడం ద్వారా జిల్లాలో పేదల ఇళ్ల నిర్మాణాలు జోరందుకోనున్నాయి.

గ్రామీణ ప్రాంతాల నుంచి 27 వేల దరఖాస్తులు

కూటమి సర్కారులో గ్రామీణ ప్రాంతాల నుంచి ఇళ్లు లేని నిరుపేదలు ఇప్పటికే 27 వేల వరకు దరఖాస్తులు చేసుకున్నారు. సచివాలయాలు, హౌసింగ్‌శాఖ, రెవెన్యూశాఖల్లో ఈ దరఖాస్తుల డేటాను ఆన్‌లైన్ చేశారు. కానీ కేంద్రం అనుమతులు వస్తే లాగిన్ ఓపెన్ అయితే అర్హులందరికీ శాంక్షన్ చేసే అవకాశాలున్నాయి. అయితే జిల్లా విభజన వల్ల గ్రామాలు విడిపోవడం, పిన్ కోడ్‌లు మార్పులు, బ్యాంకులు తదితర సమస్యల వల్ల ఖచ్చితమైన సమాచారం లేక రూరల్ లాగిన్ డిలే అవుతున్నట్లు తెలుస్తోంది. సమస్యలన్నీ చక్కబడితే పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ,గ్రామీణంలో 3 సెంట్లు స్థలాలు పేదలకు అందనున్నాయి.

జూన్ నెలలో 5 వేల ఇళ్లు పూర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించి ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించనున్నారనేసమాచారం మేరకు హౌసింగ్‌శాఖ టార్గెట్ రీచ్ అయ్యేందుకు రేయింబవళ్లు పని చేస్తోంది. జూన్ నాటికి 10,821 ఇళ్ల నిర్మాణాలు జరగాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 5వేల పేదల ఇళ్లు పూర్తి చేయడంతో పాటు మిగతా ఇళ్ల పూర్తికి కసరత్తు చేస్తోంది. జిల్లాలో 6 వేల మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనపు సాయంతో పేదల ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపిస్తోంది.

50 శాతం పూర్తి

జిల్లాలో గత ప్రభుత్వం ఇచ్చిన 99,475 ఇళ్లల్లో ఇప్పటి వరకు 50 శాతం పూర్తి చేశాం. మిగతా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పట్టణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు స్థలం ఉన్న పేదలకు పీఎంఏవై 2-0 కింద ఇళ్లు మంజూరు చేస్తాం. సొంత స్థలం ఉన్న వారు తమ ఆధార్, స్థల పత్రం, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్‌తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు వచ్చాయి. ఇళ్లు నిర్మించుకుంటే వెంటనే బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తాం.

- రాజరత్నం, హౌసింగ్ పీడీ

ఆహార భద్రతపై ముమ్మర తనిఖీలు

- నాణ్యతా ప్రమాణాలు పాటించని నిర్వాహకులకు హెచ్చరికలు, నోటీసుల జారీ
- నీటి శుద్ధి కేంద్రాలకు లైసెన్సులు తప్పనిసరి

ప్రొద్దుటూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ హోటళ్లు, రెస్టారెంట్‌లు, బడ్డీకొట్టులు, నీటి శుద్ధి కేంద్రాలు తదితర వాటిల్లో ఆహార భద్రతపై అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. గురువారం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత ఆధ్వర్యంలో పురపాలిక, పంచాయతీ అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదుల మేరకు ఈ దాడులు చేపట్టారు. పీజీఆర్ఎస్ పొందిన ఫిర్యాదుల ప్రకారం ప్రొద్దుటూరులోని చిన్న, పెద్ద హోటళ్లు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాల్లో శుచి, శుభ్రత, నాణ్యత పరిమాణాలు పరిగణలోకి తీసుకుని సోదాలు చేపట్టారు. ఆహార తయారీ సమయాల్లో స్థానిక అధికారులతో కలిసి వివిధ రకాల పరీక్షలునిర్వహించారు. సుందరాచార్యుల వీధిలోని చికెన్ పకోడా సెంటర్లు, బీజీఆర్ సాగర్ బార్ అండ్ రెస్టారెంట్, కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని మహమ్మద్‌ఆలీ బిర్యానీ సెంటర్, లక్ష్మీనరసింహ చెన్నూరు బిర్యాని, ది చెన్నూరు స్పెషల్ ధమ్‌బిర్యాని సెంటర్లలో మటన్ బిర్యాని, చికెన్ ఫ్రై నమూనాలను సేకరించి పరిశీలన నిమిత్తం ల్యాబ్‌కు తరలించారు. టీపీఎస్ మీటర్ల ఆధారంగా చికెన్ పకోడా సెంటర్లలో నూనె నాణ్యతను పరిశీలించారు. నాణ్యతసరిగా లేని నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. మరికొందరికి నోటీసులు అందించారు. నాణ్యత పరిమాణాలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఫుడ్ లైసెన్సులను కచ్చితంగా తీసుకోవాలని వివరించారు. హోటళ్లలో శుచి, శుభ్రత అంశంపై పురపాలిక పంచాయతీ అధికారులు నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. గోపవరం పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యాలయంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వాటర్‌ప్లాంట్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరు కచ్చితంగా లైసెన్సులు పొందాలన్నారు. అనధికారిక నీటిశుద్ధి కేంద్రాలను నిర్వహించకూడదని హెచ్చరించారు. వాటర్‌ప్యాకెట్లు తయారీ చేయకూడదని, ప్లాస్టిక్ రహిత రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కచ్చితంగా అనుమతులు పొంది నియమ నిబంధనల మేరకే నీటిశుద్ధి కేంద్రాల నిర్వహణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామమోహన్‌రెడ్డి, రామక్రిష్ణ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిర్యానీ సెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత

గ్రామ సుపరిపాలనలో సర్పంచ్‌లదే కీలకపాత్ర : డీపీవో

కడప రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామ సుపరిపాలనలో సర్పంచ్‌లదే కీలక పాత్రగా ఉండాలని పంచాయతీశాఖ జిల్లా అధికారి (డీపీవో) రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. జడ్పీ కార్యాలయ ఆవరణలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం (డీపీఆర్‌సీ)లో మహిళా సర్పంచ్‌లకు 3 రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీపీవో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళల భాగస్వామ్యం, న్యాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణను కల్పిస్తోందన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు నమ్మకంగా, నైపుణ్యంగా, ప్రతిభావంతంగా తమ పాత్రను నిర్వహించడానికి అవసరమైన పరిజ్ఞానం, సామర్థ్యాలను శిక్షణ ద్వారా పొందగలుగుతారన్నారు. ప్రజాస్వామ్యంలో మహిళల స్వశక్తీకరణ మరింతగా పెరగాలన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి బలమైన ఆధారంగా నిలుస్తోందన్నారు. గ్రామీణ భవిష్యత్ నిర్మాణంలో మహిళా సర్పంచ్‌ల పాత్ర మరింత కీలకంగా మారిందన్నారు. మహిళా పంచాయతీ సభ్యులు తమ రోజువారి పనుల్లో ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలకు పరిష్కార మార్గం చూపడం కొరకు ఈ శిక్షణా మాడ్యూల్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంతో మహిళా సర్పంచ్‌లకు సుస్థిరమైన సాధికారత కలుగుతుందన్నారు. వారు మరింత ధైర్యంగా, నమ్మకంగా నాయకత్వ బాధ్యతలు తీసుకొనే స్థితిలోకి వస్తారన్నారు. తమ నైపుణ్యాలపై అవగాహనను పంచుకుంటూ గ్రామ అభివృద్ధిని ముందుండి నడిపించేందుకు, ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరించేందుకు పూర్తిగా సిద్ధంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కడప డివిజన్ డీఎల్‌పీవో విజయభాష్కర్, డిపిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్ రమణారెడ్డి, ఏవో బండపల్లి నాగభూషణం, మాస్టర్ ట్రైనర్స్, మహిళా సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సర్పంచ్‌ల ప్రత్యేక శిక్షణను ప్రారంభిస్తున్న డీపీవో రాజ్యలక్ష్మి

రామిరెడ్డి ఫార్మసీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి

సీకేదిన్నె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రామిరెడ్డి ఫార్మసీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి లభించినట్లు కళాశాల చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. న్యాక్ న్యూఢిల్లీలో యూజీసీ వారు ఈ సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాల వరకు కళాశాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వడం పట్ల కళాశాల యాజమాన్యం, సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కళాశాలలో న్యాక్ గ్రేడ్‌కు అవసరమైన అన్ని మౌలిక వసతులతోపాటు అనుభవం, అర్హత కలిగిన నిపుణులైన అధ్యాపక బృందం ఉండడం వలన కళాశాలకు స్వయం ప్రతిపత్తి దక్కిందన్నారు. ఫార్మసీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి రావడం పట్ల ప్రిన్సిపల్ నెల్సన్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. మరింత బాధ్యతాయుతంగా పనిచేసి కళాశాలను ఉన్నతస్థాయికి తీసుకెళుతామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గౌతమ్‌రెడ్డి, సెక్రటరీ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ నెల్సన్, కోఆర్డినేటర్ మనోహర్, అధ్యాపక బృందం నరసింహ, రాజారాం, సుచరిత, కల్పన, సలోమి, సుమలత, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రామిరెడ్డి కళాశాలలో సంబరాలు జరుపుకుంటున్న కళాశాల చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, కరస్పాండెంట్ గౌతమ్‌రెడ్డి, సిబ్బంది

క్షయవ్యాధి లేని సమాజాన్ని రూపొందించడమే లక్ష్యం

కడప సెవెన్ రోడ్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాను క్షయవ్యాధి లేని జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సగిలి రవిబాబు తెలిపారు. బుధవారం కడప, ఉక్కాయపల్లెలోని జిల్లా డి-అడిక్షన్ సెంటర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళితవర్గ అభివృద్ధి సంఘం వారి సౌజన్యంతో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం, వ్యాధి వ్యాప్తి నిరోధించడం, క్షయవ్యాధి వలన కలిగే మరణాలను తగ్గించడం, 2027 సంవత్సరంనాటికి భారత దేశంలో క్షయ వ్యాధిని నిర్మూలించడం లక్ష్యంగా రాష్ట్ర కేంద్ర ప్రభు త్వాలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి నిక్షయ యోజన పథకం కింద నెలకు ప్రతి రోగికి రూ.1000 వారి వ్యక్తిగత ఖాతాలలో వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్యశాఖ సిబ్బంది డాక్టర్ అనూష, డాక్టర్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రవిబాబు

భాష్యం గంగరాజు మృతదేహం

తీవ్రంగా గాయపడ్డ శివానందరెడ్డి

ట్రాక్టర్‌ను ఢీకొన్న బైకు... ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

వేంపల్లె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక ట్రాక్టర్‌ను బైకు ఢీకొనడంతో భాష్యం గంగరాజు (45) అనే వ్యక్తి మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వేంపల్లె మండలం తాళ్లపల్లె గ్రామ సమీపంలో వేంపల్లె- పులివెందుల ప్రధాన రహదారిలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదఘటన జరిగింది. ఘటనాస్థలికి సీఐ నరసింహులు, పోలీసు సిబ్బంది వెళ్లి పరిశీలించారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు...

ముసల్‌రెడ్డిగారిపల్లెకు చెందిన భాష్యం గంగరాజు కూలీ పని చేసుకొని జీవనం సాగించేవాడు. పని నిమిత్తం తాళ్లపల్లెకు వచ్చాడు. అక్కడ నుంచి బుసిరెడ్డిపల్లెకు వెళ్లేందుకు శివానందరెడ్డి బైకులో లిఫ్ట్ అడిగి ఎక్కాడు. ఒక్క నిమిషంలో బుసిరెడ్డిపల్లె గ్రామం వస్తుందనగా ట్రాక్టర్‌ను ఢీకొన్నారు. దీంతో గంగరాజుకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన శివానందరెడ్డిని మొదట వేంపల్లెకు.. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కడపకు తీసుకెళ్లారు. గంగరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, మృతుడు గంగరాజుకుకు భార్య గంగు లమ్మ ఉంది. కుమార్తెకు వివాహం కాగా, ఐదేళ్ల క్రితం కొడుకు అనారోగ్యంతో మృతి చెందాడు.

పోలీసుల అదుపులో నిందితుడు?

పులివెందుల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గుంత బజార్‌కు చెందిన హసీన (45) అనే మహిళ మంగళవారం అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసు విషయంలో గురువారం గుంతబజార్‌లో హసీన ఇంటి సమీపంలో ఉన్న ఓ యువడిన అదుపులోకి తీసుకు న్నట్లు సమాచారం. వివరాలిలా.. హసీనా తన ఇంటిలో మృ తి చెందినా.. మృతదేహం కుళ్లే పరిస్థితి వరకు ఎవరికీ తెలి యలేదు. స్థానికులు దుర్వాసన వస్తోందని సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకొని.. ఆమె మృతికి గల కారణాలు తెలియకపోవడంతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అయితే డబ్బుల వ్యవహారంలో హసీనాను ఓ యువకుడు హత్య చేసినట్లు సమాచారం అందడంతో ఆ ప్రాంతానికి చెందిన యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

ద్విచక్రవాహనం, ఆటో ఢీ... వ్యక్తికి తీవ్ర గాయాలు

లింగాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపంలోని గురుకుల పాఠశాల వద్ద గురువారం ద్విచక్ర వాహనం ఆటో పరస్పరం ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. యల్లనూరు మండలం దంతలపల్లెకు చెందిన లోక్‌నాథ్ గ్రామం నుంచి పులివెందులకు ద్విచక్రవాహనంపై బయ లు దేరాడు. పులివెందుల నుంచి దిగువపల్లెకు వెళ్తున్న ఆటో గురుకుల పాఠశాల వద్దకు చేరుకోగానే ప్రమా దవశాత్తు ఢీకొనడంతో లోక్‌నాథ్ తీవ్రంగా గాయపడ్డాడు. 108 సిబ్బంది పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కడపకు తీసుకెళ్లారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



గాయపడిన లోక్‌నాథ్

13 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

కమలాపురం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కంచెన్నగారిపల్లె సమీపంలో పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 13 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ విద్యాసాగర్‌రావు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు, రెవెన్యూ సిబ్బందితో కలసి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. అనంతరం తహసీల్దారుకు అప్పజెప్పామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ఎర్రావారిపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): తలకోనలో ఈతకు వెళ్లి గల్లంతైన మదనపల్లె యువకుడి మృతదేహాన్ని గురువారం వెలికి తీశారు. రెండు రోజుల క్రితం ఆరుగురు మదనపల్లె యువకులు తలకోన ఎగువ గుండంలో ఈతకు దూకగా షహెల్ (21) అనే యువకుడు గల్లంతైన సంగతి తెలిసిందే. బుధవారం రాత్రి పొద్దుపోయేవరకూ గాలింపునకు పోలీసులు విఫల యత్నం చేశారు. గురువారం తిరుపతి, అన్నమయ్య జిల్లా పీలేరు నుంచి ప్రత్యేక రెస్క్యూ బృందాలు ముమ్మరంగా గాలించాయి. నీటి అడుగు భాగంలో సొరంగాల వద్ద బండ రాళ్ల మధ్య చిక్కుకున్న షహెల్ మృత దేహాన్ని గుర్తించి వెలికితీశాయి. రెండు రోజులపాటు నీటిలో ఉండటంతో మృతదేహం గుర్తుపట్టలేని విధంగా తయారైంది. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్టు ఎస్సై బాలకృష్ణ తెలిపారు.



షహెల్ మృతదేహాన్ని వెలికి తీస్తున్న రెస్క్యూటీం

శ్రావణ మాస పనులకు 8న సీల్డ్ టెండర్లు

చక్రాయపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా గండి క్షేత్రంలో వివిధ పనులు చేపట్టేందుకు ఈనెల 8వ తేదీన సీల్డ్ టెండర్లను ఆహ్వానించినట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, చైర్మన్ కృష్ణతేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పుష్పాలంకరణకు టెండర్ షెడ్యూల్ ధర రూ.2వేలు, ధరావత్తు రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే విద్యుత్ అలంకరణకు టెండర్ షెడ్యూల్ ధర రూ.2వేలు, ధరావత్తు రూ.10 వేలు, చలువ పందిర్లు, బారికేడ్లు వేయుటకు టెండర్ షెడ్యూల్ ధర రూ.2వేలు, ధరావత్తు రూ.10వేలు చెల్లించి పాల్గొనాలని తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411506

CHANGE OF NAME
I, RACHAPALLI PRATHAP REDDY S/o RACHAPALLI RAVINDRANATH REDDY R/o at Door No. 7-349/1, Cross Road, Kalikiri, Annamayya Dist- 517234, AP. I have changed my name from RACHAPALLI PRATHAP REDDY (Old Name) to RACHAPALLI REDDY PRATHAP REDDY (New Name). Henceforth, I will be known as RACHAPALLI REDDY PRATHAP REDDY (New Name)
AJT - 1401

CHANGE OF NAME
I, BVR ACHARLU S/o Bahujanapalli Rangacharyulu R/o H.No. 19-14 -2/A, Raghavendra Nagar 1st cross, Near Anantha Law College, Kesavayanagunta, TIRUPATI (Urban), P.O., Tirupati Dist., TIRUPATI (Andhra Pradesh) have changed my name to BAHUJANAPALLI VENKATARAMANACHARYULU.
AJT - 1400

వధువు కావలెను
69 తిరుపతి బలిజ ద్వితీయ చురుకైన వ్యక్తికి తగిన సిరిగల అందమైన స్త్రీ వధువుగా కావలెను. ఇష్టమైన వాళ్ళు మాత్రమే సంప్రదించగలరు. డైరెక్ట్: 83338 67884
AJT - 239883

శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం
పండిట్. VR శాస్త్రి గారు. మీ సమస్యలకు ఫోన్ ద్వారా పరిష్కారమార్గం చెప్పబడును. స్త్రీ పురుషులకు ఎటువంటి కఠిన సమస్యలు ఉన్న దుర్గాదేవి పూజ హోమం ద్వారా శాశ్వత పరిష్కారం చూపించబడును. సెల్: 9866296858
AJO-240911

PLOTS FOR SALE
అతి తక్కువ ధరల్లో 42 సులభ వాయిదా పద్ధతిలో, తుడా/ డిటిసిపి ఆమోదించబడిన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు సంప్ర: 91145 61456.
AJT - 1394

CHANGE OF NAME
I, SHEIKH HUSSAIN (old Name) S/o PATHAN IMAM KHAN, R/o 28/142, Alimabad Street, Rayachoty, Annamayya Dt ap..I Have Changed My Name & Sur Name As PATHAN HUSSAIN KHAN (New name)
AJC-245161

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును. (రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 237881

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా పంపించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

మళ్లీ తెరపైకి లెవెల్ క్రాసింగ్ గండం

అంతర్ధానం కానున్న శతాధిక వయసున్న వీధులు ● లెవల్ క్రాసింగ్ కోసం 'గోడ' ఏర్పాటు

మార్కింగ్‌తో పీలేరు వాసుల గుండెల్లో రైళ్లు ● పరిరక్షించాలంటూ వేడుకోలు

పదేళ్ల కిందట ఏడాదిపాటు పీలేరు వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన అంశం మళ్లీ జీవం పోసుకుంది. తెరపైకి వచ్చిన లెవెల్ క్రాసింగ్ గండంతో ఆస్తులు నష్టపోయే అవకాశం ఉందని, పట్టణంలోకి వెళ్లేందుకు రహదారి కోల్పోతామని ఆందోళన చెందుతున్నారు. రైల్వే అధికారులు మార్కింగ్ వేయడంతో వందేళ్ల కిందటి మూడు వీధులు లెవల్ క్రాసింగ్ కోసం తొలగించనున్నారనే ఆందోళన మొదలైంది. పీలేరు ఆవిర్భావం నుంచి వీధులు ఉండడంతో వేలాది మంది స్థిరనివాసాలు ఏర్పరుచుకున్నట్లు ప్రభుత్వ రికార్డుల్లోనూ నమోదైంది. అయితే దశాబ్ద కాలంగా పట్టణంలో రైల్వే శాఖ నిర్మిస్తున్న రక్షణ గోడ కారణంగా ఇప్పటికే ఒకటి మూతపడగా, మిగిలిన రెండు కూడా అంతర్ధానం అయ్యే ప్రమాదంలో పడ్డాయి. తమ ప్రాంతాల్లో రక్షణ గోడ ఏర్పాటు చేస్తే రాకపోకలు కష్టంగా మారడమే కాకుండా నివాసిత ఇళ్లు కూడా పనికి రాకుండా పోతాయని, తమ ఇబ్బందులను పట్టించుకుని శాశ్వత పరిష్కారం చూపాలని వారు ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వివరాల్లోకెళితే....

అంతర్ధానం కానున్న పీలేరు రైల్వేగేటు వీధి

పీలేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణం నడిబొడ్డున ఉండే పీలేరు-పాకాల రైల్వేమార్గంలో లెవల్ క్రాసింగ్‌కు ఆనుకుని రైల్వేగేటు వీధి, సరోజిని దేవి వీధి, పాత పోస్టాఫీసు వీధులు ఉన్నాయి. పట్టణంలో రైల్వే శాఖ నిర్మిస్తున్న రక్షణ గోడ కారణంగా వాటిల్లో ఒకటి ఇప్పటికే మూతపడగా, మిగిలిన రెండూ అంతర్ధానమయ్యే ప్రమాదంలో పడ్డాయి. రైల్వే లైను ఆనుకుని ఉన్న రైల్వే గేటు వీధిలోని పలు నిర్మాణాలు రైల్వే స్థ లంలో ఉన్నాయని సిమెంటు రోడ్డు వేసేందుకు వీలు లేదంటూ స్థానిక గేటు సిబ్బంది అభ్యంతరం తెలిపారు. ఈ విషయాన్ని రైల్వే ఉన్నతాధికారులకు తెలప డంతో 15 రోజుల కిందట కొందరు అధికారు లు సర్వే చేసి రైల్వే స్థలం వరకు మార్కింగ్ వేసి వెళ్లారు. దీంతో పదేళ్ల కిందట దాదాపు ఏడాది పాటు పీలేరు వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన అంశం మళ్లీ జీవం పోసుకుంది. పీలేరు పట్టణ ప్రధాన రహదారి ఎల్‌బీఎస్ రోడ్డు నుంచి పాత బస్టాండుకు చేరుకోవాడానికి రైల్వే గేటు పక్క నుంచి జెండామాను, నెహ్రూ బజారు మీదుగా రోడ్డు ఉంది. పట్టణం ఆవిర్భావం నుంచీ స్థానికులు, ప్రయాణికులు ఈ దారిని వినియోగిస్తున్నారు. తరువాత ఎటువంటి అభివృద్ధి జరగకపోవడంతో పాత పోస్టాఫీసు వీధి, సరోజినిదేవి వీధి, రైల్వే గేటు వీధిలో దశాబ్దాల కిందట నిర్మించిన రోడ్లు, మురుగు నీటి కాల్వలు దెబ్బతిన్నాయి. ఇటీవల రైల్వే అధికారులు మార్కింగ్ వేశారు. దీంతో పీలేరులో రక్షణగోడ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. రైల్వేగేటు వీధిలో సిమెంటు రోడ్డు వేయాలని స్థానికులు, పంచాయతీ రాజ్ అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే తమ ఉన్నతాధికారుల అనుమతి లేకుండా అక్కడ

ఇబ్బందుల్లో రాజీవ్ నగర్ కాలనీ వాసులు

పదేళ్ల కిందట నెహ్రూ బజారు ప్రాంతం నుంచి మదనపల్లె రోడ్డులోని రైల్వేగేటు వరకు ప్రహరీ నిర్మించారు. అప్పటి వరకు రైల్వే గేటు దాటుకుని పట్టణానికి రాకపోకలు సాగిస్తున్న రాజీవ్ నగర్ కాలనీ, కొత్తపల్లె గ్రామస్తులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. అప్పట్లో స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజీవ్ నగర్ కాలనీ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని అప్పటి రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధుల హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదు. వారు పట్టణంలోకి రావాలంటే దాదాపు కిలోమీటరు దూరం ప్రయాణించాల్సి వస్తోంది. గతంలో నిర్మించిన రక్షణ గోడ కారణంగా ఎల్‌బీఎస్ రోడ్డు నుంచి వేణు మహల్ థియేటర్ వరకు ఉన్న రోడ్డు అంతర్ధానమైంది. కొత్త గోడ నిర్మిస్తే వీధి కూడా అంతర్ధానమవుతుందని పలువురు వీధివాసులు ఆందోళన చెందుతున్నారు.

ఎమ్మెల్యేకు వినతి

తమ వీధిలో రైల్వే రక్షణ గోడ నిర్మాణం కాకుండా చూడడమే కాక సిమెంటు రోడ్డు, మురుగునీటి కాల్వల నిర్మాణం జరిగేలా చూడాలని గత నెలలో రైల్వే గేటు వీధి వాసులు ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అప్పట్లో ఆయన గుంతకల్లు, సికింద్రాబాద్ రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఆ తర్వాత ఇచ్చిన మార్కింగ్‌లు ఇవ్వడంతో ప్రజలకు దిక్కుతోచడం లేదు.

మా వీధి గురించి పట్టించుకోవాలి

పీలేరులోనే అత్యంత పురాతనమైనది రైల్వేగేటు వీధి అంతర్ధానం అయ్యే ప్రమాదంలో ఉన్నా ఎవరూ పట్టించుకోకపోవడం బాధగా ఉంది. రైల్వే గోడ వల్ల ఇప్పటికే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయి. ఈ విషయాన్ని ఇప్పటికే లోకల్ నేతల దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు తెలియజేశాం. రైల్వే ఆఫీసర్లతో గట్టిగా మాట్లాడితే ఏదైనా రిజల్ట్ ఉంటుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయత్నించాలి.

మండెం సైఫుల్లా, రైల్వేగేటు వీధి, పీలేరు

ఇళ్లకు రైల్వే అధికారులు వేసిన మార్కింగ్ - ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న రైల్వేగేటు వీధి వాసులు (ఫైల్ ఫొటో) - పీలేరు-పాకాల రోడ్డులో నిర్మించిన రక్షణ గోడ

ఒక్కొక్క సమస్యనూ పరిష్కరిస్తున్నాం

మున్సిపల్ నిధులతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆర్‌ఓ ప్లాంటుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్

మదనపల్లె టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. రూ. 29 లక్షల మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. సైదాపేటలో రూ.15లక్షలతో నిర్మించనున్న మరుగునీటి కాల్వ నిర్మాణాలు, గొల్లపల్లెలో రూ.14 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఆర్‌ఓ వాటర్ ప్లాంటుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో పదేళ్లుగా వైసీపీ ఎమ్మెల్యేలు అభివృద్ధి పనులు చేపట్టక ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల, చైర్‌పర్సన్ మనూజ, వైస్ చైర్మన్ నూర్ ఆజం, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నిమ్మనపల్లి/పెద్దతిప్పసముద్రం, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. డెంటల్ వైద్య నిపుణులు హిమబిందు, డాక్టర్ ప్రత్యూష కళాశాలలో చదువుతున్న దాదాపు 150 మంది విద్యార్థులకు డెంటల్ పరీక్షలు, రక్త, సాధారణ పరీక్షలు నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామాంజులు పాల్గొన్నారు.

● పెద్ద తిప్ప సముద్రం మండలం కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్యాధికారి శంకర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్ స్కూల్ ప్రోగ్రాంలో భాగంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశాల మేరకు 10వ తేదీన పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్ మీటింగ్ ఉన్నందున ఆలోపు ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యంపై స్థితి గతులను నమోదు చేస్తున్నామన్నారు.

కందుకూరులో ఎత్తు కొలుస్తున్న వైద్య సిబ్బంది

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, MADANAPALLE
O.S N.O. 13 OF 2024
Plaintiff: Gangarapu Sivarama Krishna Prasad
//vs//
Defendants: Kothamachu Madhavi and 7 others
NOTICE to DEFENDANTS No. 6 & 7
D6. L.Karunakar, S/o Late Lachigari Venkataramana, 40 years., D7. L.Kumar, S/o Late Lachigari Venkataramana, 35 years. Both are residing at 3-145-14-7/1, Munneppa Colony, Madanapalle Town.
Please take notice that, the above case filed by the plaintiff against you posted for your appearance on 19-08-2025 before the Honourable court at 10:30 A.M. If you fail to appear on the said date either through an advocate or in person, the matter will be decided in exparte.
// By the order of the court//
A.EHESANULLAH,
Advocate, Madanapalle

చిన్న క్రేట్‌లు అమలు చేయాలి

గుర్రంకొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): టమోటా మార్కెట్ యార్డులో వ్యాపారులు చిన్న క్రేట్‌లను అమలు చేసేలా చూడాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నౌషాద్‌అలీ సిబ్బందికి సూచించారు. యార్డులో వ్యాపారులు జాక్‌పాట్ విధానాన్ని అమలు చేస్తున్నారని రైతుల నుంచి అధిక ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో యార్డులో 15 కిలోల బరువు గల చిన్న క్రేట్‌లతో వ్యాపారాలు జరిగేలా చూస్తే జాక్‌పాట్ విధానానికి చెక్ పెట్టవచ్చన్నారు. పది రోజుల్లో ప్రక్రియ పూర్తి కావాలని కార్యదర్శి కుమార్‌రెడ్డికి సూచించారు. దీంతో చిన్న క్రేట్‌లు అమలు చేయాలని వ్యాపారులకు నోటీసులు అందజేశారు. అనంతరం టమోటా వేలం పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు.

డీఎంకు ఘన సన్మానం

డిపోమేనేజర్ సుబ్బమ్మను సన్మానించిన సిబ్బంది

పీలేరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పదోన్నతిపై పీలేరు అసిస్టెంట్ మేనేజర్ నుంచి జమ్మలమడుగు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా వెళుతున్న సుబ్బమ్మను సన్మానించి వీడ్కోలు పలికారు. గురువారం ఎన్‌ఎంయూ డిపో కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్‌ఎంయూ జిల్లా కార్యదర్శి పీఎస్‌ఎం రాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అసిస్టెంట్ మేనేజర్ చొరవ అభినందనీయమన్నారు. ఎన్‌ఎంయూ నేతలు సీవీ రమణ, ఆదినారాయణ, వీపీ నాయుడు, బీవీ నాయక్, రఘు, సాహీన పాల్గొన్నారు.

ఖాతాదారులకు సేవలందించడమే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ రాజు

మదనపల్లె టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ది సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ సంస్థ చైర్మన్ వీఆర్‌వీపీఎస్ రాజు పేర్కొన్నారు. స్థానిక సీటీఎం రోడ్డులోని ఆ శాఖ కార్యాలయంలో ఖాతాదారుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ సొసైటీ ఆరు రాష్ట్రాల్లో 42శాఖల ద్వారా ఖాతాదారులకు సేవలందిస్తోందన్నారు. వ్యాపార లావాదేవీల ప్రకారం మార్చి 2025 నాటికి రూ.4,378 కోట్ల వ్యాపారం జరిగిందన్నారు. ఇందులో మదనపల్లె శాఖ రూ.42కోట్లు వ్యాపారం చేసిందన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఎండీ నరేంద్రకుమార్, ఆర్‌ఎం వి.లోకనాథనాయుడు, మేనేజర్ జె.నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జీవవైవిధ్యంతో భూసారం పెంచవచ్చు

పొలాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్న డీఏఓ, అధికారులు

మదనపల్లె టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జీవవైవిధ్యంతో పీఎండీఎస్ విధానం ద్వారా భూసారం పెంచవచ్చని డీఏఓ శివనారాయణ పేర్కొన్నారు. గురువారం అంకిశెట్టిపల్లెలో వ్యవసాయశాఖ అధికారులు పర్యటించారు. రైతులతో డీఏఓ మాట్లాడుతూ పీఎండీఎస్ విధానంతో భూమిని 365 రోజులు సారవంతంగా చేయొచ్చన్నారు. సూక్ష్మజీవుల అభివృద్ధి, సేంద్రీయ కర్బనం పెరుగుదల, పచ్చిమేత నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. నవధాన్యాలు, పశువులకు పచ్చిమేత పంటల ద్వారా అధిక పోషక విలువలు గల పంటలతో ఆదాయం పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డీపీఎం డి.వెంకటమోహన్, ఏఓ నవీన్‌కుమార్, ప్రకృతి వ్యవసాయ రైతు లక్ష్మి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం కదిలిరండి

నేడు, రేపు ఆర్టీసీ బస్టాండ్‌లో నిరసనలు

మదనపల్లె అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల నిరసనకు ఎంప్లాయీస్ యూనియన్ శ్రేణులు కదిలిరావాలని యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్వీ రమణ, జిల్లా అధ్యక్షుడు సీఏ బాబు పిలుపునిచ్చారు. వారు ఆర్టీసీ బస్టాండ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 4, 5వ తేదీల్లో నిరసన చేపడుతున్నట్లు వారు తెలిపారు. నెల్లూరు జోన్‌లోని అన్ని డిపోల కార్యదర్శులు బాధ్యతగా భారీ స్థాయిలో ఉద్యోగులను సమీకరించి ఎర్ర జెండాలు, బ్యానర్లు, ప్ల కార్డులు చేత బట్టి నిరసన చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సింగిల్ విండో చైర్మన్‌కు సన్మానం

చంద్రకుమార్ రెడ్డిని అభినందిస్తున్న బీసీ సంఘాల నేతలు

కలికిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కలికిరి సింగిల్ విండో చైర్మన్‌గా ప్రభుత్వం ప్రతిపాదించిన మాజీ జడ్పీటీసీ నల్లారి చంద్రకుమార్ రెడ్డిని పలువురు సన్మానించారు. టీడీపీ బీసీ విభాగం అధ్యక్షుడు, కనకదాసు సేవా సంఘం కన్వీనరు వినాయకం లక్ష్మన్న ఆధ్వర్యంలో ఆయన ఇంటికి వెళ్లిన నేతలు చంద్రకుమార్ రెడ్డికి పుష్ప గుచ్ఛాలు అందజేసి, సన్మానించారు. సహకార సంఘం అధ్యక్షుడిగా నియమిస్తున్నందుకు అభినందనలు చెప్పారు. కార్యక్రమంలో వినాయకం లక్ష్మన్న, నాయకులు మురళి, శంకర, బాబు, వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ

కలకడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీఓగా భానుప్రసాద్ బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీఓ అబ్దుల్ రహీం ఉద్యోగ విరమణ చేశారు. ఇందులో భాగంగా రామసముద్రం ఎంపీడీఓగా పని చేస్తున్న ఆయనను కలకడ ఎంపీడీఓగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఎంపీడీఓగా బాధ్యతలను చేపట్టారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

మదనపల్లె టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఎస్పీడీసీఎల్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎస్పీడీసీఎల్ ఈఈ గంగాధరం పేర్కొన్నారు. పట్టణంలోని 132 కేవీ ఈహెచ్‌టీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 7గంటల నుంచి 8 గంటలకు విద్యుత్ సరఫరా వుండదన్నారు. మదనపల్లె, కురబల కోట, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లో గంట పాటు విద్యుత్ సరఫరా వుండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వసతుల కల్పనకు ప్రాధాన్యం

పీలేరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోళ్ల కిషోర్ నాయుడు తెలిపారు. దొడ్డిపల్లె పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సిగ్నతుల్లాను సన్మానించారు. టీడీపీ నేతలు బాలచంద్ర, శ్రీనివాసులు, నాగరాజ, శంకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్‌లు సస్పెన్షన్

నిమ్మనపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీలకు పనులు కల్పిచడం లేదని ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్‌లను డ్వామా పీడీ వెంకటరత్నం సస్పెండ్ చేసినట్లు ఏపీఓ రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు నెలలగా ఉపాధి కూలీలకు పని కల్పించలేదని, తక్కువ పనిదినాలు కల్పిచడం, సెల్ ఫోన్‌లు స్విచ్‌ఆఫ్ చేయడం వంటి వాటిపై ముష్టూరు, కొండయ్యగారిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్లు శంకర, వినీత్‌ను డ్వామా పీడీ సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేశారన్నారు. సస్పెండ్ అయిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు 14రోజుల్లోగా వివరణ ఇవ్వాలని తెలిపారన్నారు.

ఆంధ్రజ్యోతి
ఉద్యోగ అవకాశం
ఆంధ్రజ్యోతి తిరుపతి యూనిట్ నందు పనిచేయుటకు
డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్ కావలెను.
ఇతర పత్రికలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
అర్హత : ఇంటర్మీడియట్
Salary: అనుభవాన్ని బట్టి నిర్ణయించబడును.
ఆసక్తి కల్గిన అభ్యర్థులు క్రింద తెలిపిన అడ్రస్సును సంప్రదించగలరు.
Interview Date: 5-7-2025
ఉ॥ 10గం॥ నుండి మ॥ 2 గం॥ వరకు
సంప్రదించవలసిన చిరునామ :
ఆంధ్రజ్యోతి ఆఫీసు, తిరుచానూరు బైపాస్‌రోడ్, తూకివాకం, టయోటా షోరూం దగ్గర,
తిరుపతి- 517 520,
సెల్ : 99854 11592.

సంస్థాగత ఎన్నికల్లో సత్తా చాటాలి

దినేష్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామాధ్యక్షుడు సురేంద్ర, టీడీపీ నేతలు

తంబళ్లపల్లె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సంస్థాగత ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటాలని రాష్ట్ర ఎన్విరా న్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ దినేష్ రెడ్డి సూచించారు. నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు సోము శేఖర్, మండల పరిశీలకుడు రెడ్డప్పతో కలిసి కన్నెమడుగులో పర్యటించారు. అనంతరం దినేష్‌రెడ్డిని కమిటీ సభ్యులు సన్మానించారు. క్లస్టర్ ఇన్‌చార్జి బేరిశీన, పురుషోత్తం, భూమిరెడ్డి, శంకర్‌రెడ్డి, సోము, బాలరాజు పాల్గొన్నారు.

అభివృద్ధికి పాటుపడాలి

నిమ్మనపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): కార్యదర్శులు అభివృద్ధి కోసం పాటుపడాలని ఎంపీడీఓ రమేష్ సూచించారు. స్థానిక కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛతాహి చేపట్టాలని గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు.

సికిల్ సెల్‌తో రక్త కణాల తగ్గుదల

కలికిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): 'సికిల్ సెల్ అనీమియా'తో రక్త కణాల సంఖ్య తగ్గుతాయని మేడికుర్తి పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. సికిల్ సెల్ పక్షోత్సవాల ముగింపు సందర్భంగా ఎస్టీ కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ నిర్ధారణ పరీక్షలను 40 ఏళ్ల లోపు వయసున్న వారు చేయించుకోవాలని కోరారు. ఇది కుటుంబంలో వారసత్వంగా వచ్చే ఎర్రరక్త కణాలకు సంబంధించిన వ్యాధి అని చెప్పారు.

పాలనపై ప్రజలు సంతృప్తి

సుపరిపాలన-తొలిఅడుగులో రెవెన్యూ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి

మదనపల్లె టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతోందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. గురువారం మదనపల్లె పట్టణం గొల్లపల్లె, రింగ్ రోడ్డు, 5,6 వార్డులో సుపరిపాలన-తొలిఅడుగు సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులు ప్రభుత్వం నుంచి పొందిన సంక్షేమ పథకాలు, లబ్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గైర్హాజరయ్యారని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతానన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులు అందుబాటులో లేకుంటే ఎలా అని ఆగ్రహించారు. కాగా గొల్లపల్లె కాలనీలో తాగునీటి సమస్య, మురుగునీటి కాల్వల నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. టీడీపీ నేతలు సహదేవ, నాదెళ్ల శివన్న, నవీన్, బాబునాయుడు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

వినాయకనగర్, త్యాగరాజుకాలనీల్లో...

ములకలచెరువు, జులై 3(ఆంధ్రజ్యోతి): వైసీపీ అరాచక పాలన నుంచి బయటపడి టీడీపీ ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు అడుగులు వేసిందని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి అన్నారు. వినాయకనగర్, త్యాగరాజు కాలనీల్లో సుపరిపాలనకు తొలి అడుగులో ఇంటింటికీ తిరుగుతూ ఏడాడి పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గ ప్రచార సమన్వయ కర్త సీడు మల్లికార్జున నాయుడు, టీడీపీ నేతలు గుత్తికొండ త్యాగరాజు, యర్రగుడి సురేష్, కేవీ రమణ, ముత్తుకూరు మౌల, విజయ్‌కుమార్, మూగి రవిచంద్ర, భజంత్రి రామాంజులు, కట్టా హరినాధ్, నాయకులు పాస్టర్ శ్రీనివాసులు, మస్తాన్‌రెడ్డి, రామకృష్ణమరాజు, సుబ్బినాయుడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగును విజయవంతం చేయండి

తంబళ్లపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ తీసుకువెళ్లి విజయవంతం చేయాలని టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి టీడీపీ నేతలకు సూచించారు. పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ములకలచెరువు పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఎన్విరాన్మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ దినేష్‌రెడ్డి, టీడీపీ ఇన్‌చార్జిలను కలసి సన్మానించారు. పార్లమెంట్ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సోముశేఖర్, జయరాంరెడ్డి, జగదీష్, భాస్కర్ నాయుడు ఉన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

పీలేరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పీలేరు మండల టీడీపీ అధ్యక్షుడు వారణాశి శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి వివరించారు. పీలేరులో 'సుపరిపాలనకు తొలి అడుగు'లో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. బండ్లవంక ప్రాంతంలో పీలేరు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పురం రామ్మూర్తి అధ్యక్షతన, యల్లమంద క్రాస్‌లో కోటపల్లె శ్రీనాథరెడ్డి ఆధ్వర్యంలో, ఇందిరమ్మ కాలనీలో సింగల్ విండో చైర్మెన్ రెడ్డెప్పరెడ్డి, జండామాను పరిసర ప్రాంతాల్లో మాజీ సర్పంచ్ మల్లెల రెడ్డి బాష నేతృత్వంలో ఇంటింటా వివరించారు. టీడీపీ నేతలు అమరనాధరెడ్డి, చాను, షౌకత్, పీ. సురేంద్ర, రామక్రిష్ణారెడ్డి, జయచం ద్రారెడ్డి, శ్రీనివాసులు, బాబురెడ్డి పాల్గొన్నారు.

పీలేరు పట్టణం యల్లమంద క్రాస్‌లో ఇంటింటి ప్రచారం

- ఇప్పటికే అవస్థల ప్రయాణాలు
- బస్సుల కొరతతో.. సర్వీసులు రద్దు
- పల్లె బాట పట్టని ఆర్టీసీ రథచక్రాలు
- మహిళల ఉచిత ప్రయాణానికి కసరత్తు
- డిపోల వారీగా రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక

ఉచితానికి.. బస్సులేవి?

మహిళలకు.. ఆర్టీసీ ఉచిత ప్రయాణ హామీ అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆగస్టు 15 నుంచి అక్కచెల్లెళ్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు పలు వేదికలపై ప్రకటిస్తున్నారు. అయితే అందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందా.. ఆ మేరకు బస్సులు ఉన్నాయా.. గ్రామాలకు సర్వీసులు నడిపే పరిస్థితి ఉందా అంటే అనుమానాలు వస్తున్నాయి. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో పల్లెలు ఎక్కువగా ఉన్నాయి. ఉచిత ప్రయాణం అంటే మహిళలు పెద్దసంఖ్యలో ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంటోంది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికే అవస్థల ప్రయాణాలు సాగుతున్నాయి. ఆక్యుపెన్సీ లేదని కొన్ని గ్రామాలకు.. రోడ్లు బాగాలేవని కొన్ని గ్రామాలకు సర్వీసుల రద్దు.. ట్రిప్పులను ఆర్టీసీ కుదించింది. మూడు జిల్లాల పరిధిలో అన్ని డిపోల్లోనూ బస్సులకు కొరత ఉంది. ఉన్న బస్సుల కండీషన్ కూడా అంతంతే. వీటి పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెడితేనే ఉచిత బస్సు పథకం అమలు సజావుగా జరిగే వీలుంటోంది.

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సూపర్‌సిక్స్ హామీల్లో ప్రధానమైన మరో హామీ అమలుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. బస్సుల ప్రస్తుత కండీషన్‌తో పాటు డిపోల వారీగా ఉన్న బస్సుల సంఖ్య, అదనపు బస్సులు, ఆర్టీసీపై పడే భారం తదితర అంశాలతో నివేదిక పంపాలని ఆర్టీసీ యంత్రాంగాన్ని ప్రభుత్వం ఇప్పటికే కోరింది. ఇందుకు సంబంధించి కసరత్తు చేస్తున్న యంత్రాంగం మరో రెండు రోజుల్లో పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే అనేక డిపోల్లో బస్సులు కొరత అత్యధికంగా ఉంది. డ్రైవర్లు, కండెక్టర్ల పోస్టులు అనేకం ఖాళీగా ఉన్నాయి. ఉన్న బస్సుల్లో చాలావరకు కండీషన్‌లో లేవు. గ్రామీణ ప్రజలకు ఆర్టీసీ సేవలను మరింత చేరువ చేసేందుకు పల్లెవెలుగు పేరుతో ప్రవేశపెట్టిన ఆర్డినరీ సర్వీసులు ఆ దిశగా గ్రామీణ ప్రాంతాలకు చేరటం లేదన్న విమర్శలున్నాయి. ఏటేటా ఆదాయం పేరుతో బస్సు సర్వీసులను ఆర్టీసి తగ్గిస్తోంది. పల్లె వెలుగు బస్సులు కండీషన్‌లో ఉండటంలేదు. కాలం చెల్లిన బస్సులు కూడా ఆర్టీసీ నిర్వహిస్తూ ప్రయాణి కుల భద్రతతో చెలగాటమాడుతోంది. అయినా అధికారులు తప్పనిసరి పరిస్థితుల్లో ఆయా బస్సులను నడుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉచిత పథకం ఆచరణలోకి వస్తే ఆక్యుపెన్సీ పెరగడంతో పాటు సర్వీసు లేని గ్రామాల నుంచి కూడా బస్సు తిప్పమనే డిమాండ్లు (మిగతా 8లో)

55 పల్లెలకు వెలుగు లేదు

బాపట్ల జిల్లాలో 280 రెవెన్యూ గ్రామాలకు గానూ 55 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో 135 గ్రామాలకు 33, వేమూరులో 89 గ్రామాలకు 15, బాపట్లలో 59 గ్రామాలకు 18, పర్చూరులో 112 గ్రామాలకు 22, చీరాలలో 22 గ్రామాలకు బస్సు సర్వీసులు లేవు. బాపట్ల నియోజకవర్గంలో గోపాపురం, మూలపాలెం, మరుప్రోలు వారిపాలెం తదితర గ్రామాలకు బస్సు రాకపోకలు లేవు. రేపల్లెలో 85 పంచాయతీలకు 35 చోట్ల ఆర్టీసీ సర్వీసులను నడపడం లేదు. ఆర్టీసీ లెక్కల ప్రకారం ఇప్పుడున్న రోజువారి ప్రయాణికుల సంఖ్య 70 వేలు కాగా ఉచితం అమలైతే లక్ష దాటే అవకాశం ఉంటుందని అంచనా. ఈ రద్దీని తట్టుకోవాలంటే ఉచితం అమలయ్యే నాటికే అదనపు బస్సులు డిపోలకు చేరాలి. ఇప్పుడున్న 272 బస్సుల్లో దాదాపు 40 బస్సులు కండీషన్ భయం గొలిపేలా ఉంది. వాటికి పూర్తి స్థాయిలో మరమ్మతులతో పాటు అదనంగా కనీసం 50 బస్సులు సమకూర్చాలి. అంతేగాకుండా అదనంగా 40 మంది సిబ్బంది అవసరం అని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

ఇసుక అందుబాటులో లేకపోవడంతో తువ్వ మట్టిని జల్లెడ పట్టి ట్రాక్టర్‌కు ఎత్తుతున్న కూలీలు

గుండ్లకమ్మ గుల్లగుల్ల

- నాడు తవ్వకాలు.. నేడు కష్టాలు
- ఇసుక లేక నిర్మాణాలకు మట్టి వినియోగం
- వైసీపీ హయాంలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు

అద్దంకి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక నిల్వలకు కేంద్రంగా ఉంటూ.. నిర్మాణదారులకు నాణ్యమైన ఇసుకను అందించిన గుండ్లకమ్మ నేడు తువ్వమట్టితో నిండిపోయింది. నదీ పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రస్తుతం ఇసుక లభ్యత లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక కోసం అడ్డగోలు తవ్వకాలతో గుండ్లకమ్మ నది తీరాన్ని గుల్లగుల్లగా చేశారు. దీంతో ప్రస్తుతం ఇసుక అందుబాటులో లేకుండా పోయింది. అప్పట్లో వైసీపీ నేతలు నదిలో యథేశ్చగా ఎక్స్‌కవేటర్లతో ఇసుక తవ్వకాలు జరిపారు. అరకొర మట్టిలో కలిసిన ఇసుక కోసం జల్లెడ పట్టడానికి యంత్రాలను వినియోగించారంటే ఏ స్థాయిలో నదిని కుళ్లబొడిచారో తెలుసుకోవచ్చు. అద్దంకి మండలం మణికేశ్వరం నుంచి అద్దంకి, రామాయపాలెం, గోపాలపురం, చక్రాయపాలెం, వెంపరాల, ఉప్పలపాడు, మైలవరం, ముండ్లమూరు మండలంలోని కంభంపాడు, మారెళ్ల, జమ్మలమడక ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరిపి గుల్లగుల్ల చేశారు. దీంతో ఇసుక తరలించగా మిగిలిన రాళ్లు, వ్యర్థాల దిన్నెలు నదిలో కనిపిస్తున్నాయి. పైగా అప్పట్లో ఇష్టం వచ్చినట్లుగా చేపట్టిన తవ్వకాలతో నది తీరం పెద్దపెద్ద గొయ్యిలతో నిండిపోయింది. దీంతో పలు

గుండ్లకమ్మ నదిలో ఇసుక తవ్వకాలతో ఏర్పడిన గోతులు

చోట్ల గుండ్లకమ్మ నది స్వరూపమే మారిపోయింది. నదీలో వరద ప్రవాహం వచ్చినా ఇసుక మేట వేసే పరిస్థితి లేకుండా పోయింది. అప్పటి పాపం ప్రస్తుతం శాపంగా మారింది. స్థానికంగా ఇసుక దొరకక దూర ప్రాంతాల నుంచి తెచ్చుకోవాలంటే ఎక్కువ ధర చెల్లించాల్సి వస్తోందని నిర్మాణదారులు వాపోతున్నారు. ఇప్పటికీ కొందరు అక్కడక్కడ యంత్రాలు వినియోగించి ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. దీంతో భవిష్యత్ మరింత అగమ్యగోచరంగా మారే ప్రమాదం లేకపోలేదని పలువురు ఆందోళన చెందుతున్నారు.

నిండు కుండలా శ్రీశైలం జలాశయం

సాగర్‌కు జలకళ

- నిండు కుండలా శ్రీశైలం జలాశయం
- సాగర్‌కు 63,150 క్యూసెక్కుల నీటి విడుదల
- కృష్ణానదిలో కొనసాగుతున్న వరద ప్రవాహం

నరసరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో గత కొన్ని రోజులుగా కృష్ణమ్మకు వరద పోటెత్తుతోంది. ఆల్మట్టి నుంచి సాగర్ వరకు అన్ని జలాశయాల్లోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు జలకళను సంతరించుకుంటున్నాయి. శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతుండటంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నా రు. శ్రీశైలం జలాశయానికి 68,169 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. డ్యాం నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా దిగువకు 63,150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలానికి ఇదేస్థాయిలో వరద ప్రవాహం కొనసాగితే నాలుగు రోజుల్లో డ్యాం గేట్లు తెరుచుకుంటాయని జలవనరులశాఖ అధికారుల అంచనా. గురువారం సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగడంతో జలాశయంలో నీటి మట్టం పెరిగింది. సాగర్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా 150.45 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. సాగర్ ఆయకట్టులో తీవ్ర వర్షాభావం నెలకొనగా జలాశయాలకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో ఖరీఫ్ సాగుపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

పక్కా గృహాల లక్ష్యాలను చేరుకోవాలి

- 17 నుంచి 23వ స్థానానికి దిగజార్చారని ఆగ్రహం
- పూర్తి చేయకుంటే క్రమశిక్షణా చర్యలని కలెక్టర్ హెచ్చరిక

హౌసింగ్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. గృహ నిర్మాణాలపై గురువారం కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణంలో పురోగతి లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ వేసినవి నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 8,299 పక్కాగృహాల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. అందులో ఇప్పటి వరకు 3,687 గృహాలు పూర్తిచేసినట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలినవి ఎందుకు పూర్తి చేయలేదని మండలస్థాయి అధికారులను కలెక్టర్ నిలదీశారు. లక్ష్యాలను పూర్తి చేయకపోవడానికి గల కారణాలను ఆరాతీశారు. చార్జీమెమోలిచ్చినా పనితీరులో మార్పులేదని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. గృహనిర్మాణశాఖకు సంబంధించి రాష్ట్రస్థాయిలో 17వ స్థానంలో ఉన్న జిల్లాను 23వ స్థానానికి దిగజార్చారని మండిపడ్డారు. నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయనివారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని గృహనిర్మాణ శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కుకి.. కొర్రీలు

- సీట్లు నిరాకరించేందుకు ఎత్తుగడలు
- ఆర్టీఈ అడ్మిషన్ల ఫీజు గిట్టుబాటు కాదంట
- ప్రభుత్వ ఆదేశాలపై ప్రైవేటు విద్యాసంస్థల ఆందోళన
- క్షేత్రస్థాయి పరిశీలనకు త్వరలో విద్యాశాఖ అధికారులు సిద్ధం

గుంటూరు(విద్య), జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా.. ఆయా యాజమాన్యాలు కొర్రీలు వేస్తున్నాయి. విద్యాహక్కు చట్టం కింద తప్పనిసరిగా ఒకటో తరగతిలో పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంది. ఇందుకు సంబంధించి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 300కు పైగా ఉన్న విద్యాసంస్థల్లో ఈ ఏడాది 1500 వరకు ఆర్టీఈ అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే పాఠశాలల వారీగా విద్యాశాఖ అధికారులు జాబితాలను పంపారు. అయితే ఆర్టీఈ అడ్మిషన్లకు అనేక ప్రైవేటు పాఠశాలలు నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కొన్ని యాజమాన్యాలు ఎత్తుగడలు వేస్తున్నాయి. ఆర్టీఈ అడ్మిషన్ ప్రవేశాలకు ప్రభుత్వం ఇచ్చే ఫీజు గిట్టుబాటు కాదంటూ గురువారం ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ కూడా నిర్వహించాయి.

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ

ప్రైవేటు విద్యాసంస్థలు అనేకం ప్రభుత్వ నియమ నిబంధనలకు (మిగతా 8లో)

బంగారు కుటుంబంలో భాగంగా బాలుడికి పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, మార్గదర్శకులు స్వరూపారాణి

ఆర్థిక అసమానతలు తగ్గింపే లక్ష్యం

స్వర్ణాంధ్ర విజన్ సమీక్షలో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక అసమానతలను తగ్గించి, పేదరికం లేని సమాజ స్థాపనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్ - 2047పై అధికారులతో గురువారం చీరాల మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, సహజ సంపదపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. బంగారు కుటుంబాలను, మార్గదర్శకులను గుర్తించేందుకు ఐదుగురితో కూడిన ప్రత్యేక కమిటీను ఎంపిక చేశారు.

ఎంపీడీవో స్వరూపారాణికి అభినందనలు

జేపంగులూరు ఎంపీడీవో స్వరూపారాణి కొత్తపేట సచివాలయ పరిధిలోని ఓ బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. దీంతో ఆమెను ఎమ్మెల్యే సహా అధికారులు అభినందించారు. ఆ కుటుంబానికి విద్య, వైద్యం, ఆర్థిక తోడ్పాటు అందిస్తానని ఆమె ప్రకటించారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, డీఈ రఘురామ్, ఎంపీడీవో శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రయాణానికి.. మరో మార్గం

- నడికూడి-శ్రీకాళహస్తి రూట్‌లో నేడు ప్రత్యేక రైలు పరుగు
- ప్రయాణికులతో నడవనున్న నాందేడ్ - తిరుపతి వీక్లీ ఎక్స్‌ప్రెస్
- ఎట్టకేలకు పీఆర్‌ఎస్‌లోకి నెమలిపురి, రొంపిచర్ల రైల్వేస్టేషన్లు

నెమలిపురి రైల్వేస్టేషన్

పిడుగురాళ్ల, గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కలైన నడికూడి-శ్రీకాళహస్తి రైల్వేమార్గం ఎట్టకేలకు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రాంతవాసులు పదేళ్లుగా ఎదురుచూస్తున్న రైలు ప్రయాణం కల శుక్రవారంతో తీరనున్నది. న్యూ పిడుగురాళ్ల - శావల్యాపురం మార్గంలో శుక్రవారం ప్రయాణికులతో ప్రత్యేక రైలు తొలిసారిగా పరుగులు పెట్టనున్నది. నడికూడి - శ్రీకాళహస్తి రైల్వేమార్గంలో 2020 నాటికి శావల్యాపురం వరకు పనులు పూర్తయ్యాయి. అయితే ట్రాక్‌ను పటిష్టపరిచేందుకు రైల్వేశాఖ ఈ మార్గంలో మూడేళ్లుగా గూడ్సు రైళ్లను నడిపింది. నాందేడ్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి నాందేడ్‌కు ప్రత్యేక వీక్లీ రైలును నడిపేందుకు రెండు రోజుల క్రితం రైల్వే బోర్డు అనుమతి ఇచ్చింది. తొలుత ఈ రైలును ఈ నెల 25 వరకు నడిపేందుకు రైల్వేశాఖ సన్నద్ధమైంది. శుక్రవారం నాందేడ్ నుంచి తిరుపతి వరకు బయలుదేరే రైలు న్యూ పిడుగురాళ్ల నుంచి కొత్త రైల్వే మార్గంలోని నెమలిపురి - రొంపిచర్ల మీదగా వినుకొండ వరకు వెళ్లి అక్కడి నుంచి నంద్యాల మార్గంలో తిరుపతి వరకు నడిపేందుకు రైల్వేబోర్డు షెడ్యూల్ ప్రకటించింది.

షెడ్యూల్ ఇలా..

ప్రతి శుక్రవారం మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి తిరుపతికి బయలుదేరే ప్రత్యేక రైలు(07189) పల్నాడు జిల్లాలో నడికూడికి (మిగతా 8లో)

జెడ్పీ ఉద్యోగులకు షో కాజ్ నోటీసులు

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌లోని కొందరు ఉద్యోగులు చాలా విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు. బదిలీ అయ్యి నెల రోజులు కావొస్తున్నా.. ఉన్న చోట నుంచి కదలడానికి ఇష్టపడడం లేదు. కొందరు ఉద్యోగులు ఒకే చోట 12 ఏళ్ల నుంచి పనిచేస్తూ.. అక్కడే ఉండేందుకు పావులు కదుపుతున్నారు. నాదెండ్ల మండలం తూబాడు, ఈపూరు, దుర్గి, కొల్లూరు మండల పరిషత్‌ల నుంచి జెడ్పీ ఆఫీస్ సూపరింటెండెంట్‌లు బదిలీ అయ్యారు. వారికి బదిలీ ఉత్తర్వులు కూడా పంపారు. అయినా రిలీవ్ అయ్యేందుకు సదరు ఉద్యోగులు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ అధికారులు బదిలీ అయినా.. ఇంకా రిలీవ్ కాని ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని గురువారం ఆదేశించారు.

నేటి ఒక అవసరంగా ఏఐ

● ఏపీఎస్‌ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు

సదస్సుకు హాజరైన గంటా సుబ్బారావు

గుంటూరు(విద్య), జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నేడు ఒక అవసరంగా మారిపోయిందని ఏపీ ఎస్ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు పేర్కొన్నారు. విద్యార్థులు ఏ విభాగంలో ఉన్నా ఏఐపై ప్రాథమిక అవగాహన ఉండాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ అకడమిక్స్, అసెస్‌మెంట్, అవార్డ్ అండ్ ప్రొఫెషనల్ అఫైర్స్ ఆధ్వర్యంలో "ఇంటరాక్టివ్ సెషన్ ఆన్ ఏఐ ఫోకస్ట్ యూనివర్సిటీ" అనే అంశంపై వర్సిటీలోని ఆయా విభాగాల డీన్స్, డైరెక్టర్లు, విభాగాధిపతులతో ప్రత్యేక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గంటా సుబ్బారావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో ఏఐ ప్రాముఖ్యత దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. మరో ముఖ్య అతిథి ఐఐటీ మద్రాస్ పూర్వ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎన్.శివ ప్రసాద్ మాట్లాడుతూ విద్యా సంస్థల నిర్వహణలో ఏఐ వినియోగంపై అధ్యాపకులు దృష్టి సారించాలన్నారు. విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు పాల్గొన్నారు.

బాపట్ల పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.516-5/2020/ఇ1 తేది.03.07.2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘ నిధుల క్రింద వివిధ అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు విధానము ద్వారా అర్హత గల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurement place) వద్ద చూడగలరు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య :- 2

అంచనా విలువ :- రూ॥ 2,07,31,016/-

1. టెండరు బిడ్‌లు ప్రారంభ తేది. : 03.07.2025 ఉదయం 10.00 గం॥లకు
2. టెండరు బిడ్‌లు వేయుటకు ఆఖరు తేది. : 17.07.2025 సాయంత్రం 4.00 గం॥లకు
3. టెండరు బిడ్‌లు స్వీకరించు చివరి తేది. : 17.07.2025 సాయంత్రం 5.00 గం॥లకు

సం/- కమీషనరు,
బాపట్ల పురపాలక సంఘం

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

⊸ శ్రీసాయి EM స్కూల్, నాదెండ్ల నందు 5th Class నుండి 10th వరకు Maths చెప్పుటకు Teachers కావలెను. చిలకలూరిపేట, నరసరావుపేట, నాదెండ్ల మండలాలు వారు మాత్రమే సంప్రదించండి : 9505977315
AJG-239432

⊸ WANTED TEACHERS 1st to 5th All Subjetcts, 6th TO 10th, TELUGU, HINDI & PHYSICS, SIDDHARTHA SCHOOL, VENKATA KRISHNA PURAM, Ph no :- 9948345126.
AJG-239433

⊸ గుంటూరు సిటిలోని ప్రముఖ కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు 10th పాస్, 50 సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 99899 09698.
AJG-239505

⊸ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం లేక కమీషన్ ఇవ్వబడును. సంప్ర॥ 98665 61116
AJG-239418

⊸ గుంటూరు, నల్లపాడు రోడ్డులో గల శ్రీ నాగసాయి మందిర్‌లో స్వామి వారికి అర్చనాది కైంకర్యములు చేయుటకు అర్చకులు కావలెను. వసతి మరియు జీతము ఇవ్వబడును. వ్యక్తిగతముగా సంప్రదించవలెను. మేనేజర్: 93927 43225
AJG-239426

ఉచిత జాబ్ ట్రైనింగ్

⊸ తెనాలిలోని వైష్ణవి విద్యా సంస్థలో 3 నెలలు ఉచిత హాస్టల్ వసతి, జాబ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. అర్హత : 10th పాస్ ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి సెల్ నెం : 9290769284, 9701399994
AJG-239363

రియల్ ఎస్టేట్

⊸ సత్తెనపల్లి మున్సిపల్ పరిధిలో రఘురామ్ నగర్ పక్కన కొత్త బైపాస్ రోడ్ - గుంటూరు రోడ్ మధ్యలో AGKM డిగ్రీ కాలేజీ వెనుక 60 అ॥ రోడ్ పేస్‌లో CRDA అప్రూవల్‌తో 150 గ॥ నుండి ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్ర॥ +91 98665 61116.
AJG-239417

స్థలం అమ్మకము

⊸ గుంటూరు, అమరావతి రోడ్డు రెడ్డిపాలెం హిమని నగర్, 2వలైను, సచివాలయం ప్రక్కన 300 గజాల దక్షిణం ఫేస్ స్థలం అమ్మబడును. 150 + 150 గజాలగా కూడా అమ్మబడును. ఫోన్ : 63058 39392, 80991 47726
AJG-239429

SHARES

⊸ షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్, ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యూలర్ / సండే బ్యాచ్) ఫ్యాకల్టి బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్, GNT, Cont : 98854 69566.
RK-630

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

⊸ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235545

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్ - 97036 18725
గుంటూరు 2 టౌన్ - 99854 01056
తెనాలి - 99854 11202
నరసరావుపేట - 99854 11206
బాపట్ల - 99663 35084
పిడుగురాళ్ళ - 93909 05725
మంగళగిరి - 93986 73618
అమరావతి - 95027 86195
పొన్నూరు - 97042 99094
రేపల్లె - 99854 12254
చిలకలూరిపేట - 91103 23914
వినుకొండ - 99662 50266
మాచర్ల - 88861 19952
సత్తెనపల్లి - 97048 67908
ప్రత్తిపాడు - 63004 34285

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

జగన్ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

● వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. గురువారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. జగన్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. కూటమి పాలన ద్వారా అన్ని రంగాలను పునర్వ్యవస్థీకరించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజధాని అమరావతిని ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకుసాగుతున్నాయన్నారు. టీడీపీ శ్రేణులు ప్రభుత్వ పథకాల విషయంపై జనసేన, బీజేపీ నాయకులతో సమన్వయంగా ఉండి ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, యార్డు చైర్‌పర్సన్ జయపూర్ణకుమారి పాల్గొన్నారు.

సాగర్ రిజర్వాయర్‌లో చేపల వేట నిషేధం

● జిల్లా మత్స్యశాఖాధికారి సంజీవరావు

మాచర్ల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్, కేఎల్ రావు పులిచింతల రిజర్వాయర్లలో ప్రభుత్వం చేపల వేట నిషేధించినట్లు జిల్లా మత్స్య శాఖాధికారి సంజీవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చేపల సంతానోత్పత్తి సమయం కావడం వల్ల ఆగస్టు 31వ తేదీ వరకు నిషేధం కొనసాగుతుందని పేర్కొన్నారు. నిర్దేశించిన సమయం వరకు మత్స్యకారులెవరూ రిజర్వాయర్‌లలో చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే లైసెన్సు రద్దు చేయడంతోపాటు అపరాధ రుసుం విధిస్తామని పేర్కొన్నారు.

బాపట్ల రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు

బాపట్ల రైల్వేస్టేషన్ తనిఖీలో పోలీసులు

బాపట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంలో భాగంగా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్ సిబ్బందితో కలిసి బాపట్ల రైల్వేస్టేషన్‌లో గురువారం రాత్రి విస్తృత తనిఖీలు చేపట్టారు. పోలీసు, ఈగల్ టీమ్, ఆర్‌పీఎఫ్, జీఆర్పీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. మత్తు పదార్థాలను ఎరగా వేసి యువత భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. శబరి ఎక్స్‌ప్రెస్ రైలులో కొంత దూరం ప్రయాణించి, బోగీలను విస్తృతంగా శోధించారు. మాదక ద్రవ్యాలు గుర్తించే పోలీసు డాగ్ స్క్వాడ్, సిబ్బంది రైల్వేస్టేషన్ పరిసరాలను, పార్శిల్ సర్వీస్ సెంటర్‌లను, బోగీలను, అనుమానాస్పద వ్యక్తులను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బదిరం బంధాన్ని తుంచేసింది..

● బాలికను కాల్వలో తోసేసి చంపింది సొంత తాతే..

తాడేపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 1న రాత్రి కుంచనపల్లి బకింగ్ హమ్ కెనాల్‌లోకి తోసేయడంతో.. 11 ఏళ్ల బాలిక మృతి చెందిన విషయం విదితమే. ఆ బాలికను ఆమె తాతే కాల్వలోకి తోసి, చంపేశాడు. మృతి చెందిన బాలిక తాడికొండ మండలం బడేపురం గ్రామానికి చెందిన కూరపాటి హేమగా పోలీసులు గుర్తించారు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోవడంతో బాలిక.. తాత మాధవరావు వద్దే పెరుగుతోంది. పుట్టుకతోనే మూగ, చెవుడు కావడంతో సదరు బాలికను పోషించలేక తాతే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. కుంచనపల్లి వంతెన వద్దకు తీసుకువచ్చి కాలువలోకి తోసేశాడు. కాగా, నిందితుడు మాధవరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

ఇసుక లారీ యజమానులు..

నిబంధనలు అతిక్రమిస్తున్నారు

● అందుకే పెనాల్టీలు విధించి కేసులు పెడుతున్నాం

● 'ఆంధ్రజ్యోతి'కి డీటీసీ సీతారామిరెడ్డి స్పందన

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీ యజమానులు/డ్రైవర్లు మోటారు వాహన చట్టం నిబంధనలు అతిక్రమించి, భారీ మోతాదులో లోడింగ్ చేసి రవాణ చేస్తున్నారని జిల్లా ఉప రవాణ శాఖ అధికారి సీతారామిరెడ్డి తెలిపారు. దీనిపై తాము చట్టప్రకారం చర్యలు తీసుకొంటే లారీ యజమానులు, డ్రైవర్లు తమపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. గురువారం ఆంధ్రజ్యోతిలో 'నెలవారి మామూళ్లు డిమాండ్ చేస్తున్నారు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి డీటీసీ స్పందించారు. వాహన చట్టం ప్రకారం అనుమతించిన దానికంటే అదనంగా 5 శాతం వరకు మార్జిన్ పర్మిషన్ ఇస్తామన్నారు. అంతకుమించి అధిక బరువుతో వాహనాన్ని నడిపితే రూ. 20 వేలు పెనాల్టీ, అదనంగా ప్రతీ టన్నుకు రూ.2 వేలు అపరాధ రుసుం వసూలు చేస్తామని చెప్పారు. గత ఆరు నెలల్లో అధిక బరువుతో తిరుగుతున్న ఇసుక లారీలపై 103 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. అలానే టార్పాలిన్ పట్టా కప్పకుండా నడుపుతున్న వాహనాలపై 325 కేసులు పెట్టామన్నారు. వీటిల్లో 48 వాహనాలకు రూ. 3.42 లక్షలు వసూలు చేశామని, 277 వాహన యజమానులు రూ. 11,78,510 పెనాల్టీలు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. రహదారి భద్రత కోసమే ఈ చర్యలు చేపట్టామని డీటీసీ వివరణ ఇచ్చారు. పెనాల్టీలు మినహా మరెలాంటి నగదుని లారీ యజమానుల వద్ద వసూలు చేయడం లేదని చెప్పారు. వాళ్లకు ఏమైనా సమస్య ఉంటే నేరుగా ఉప రవాణ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చన్నారు.

ఇసుక లారీ యజమానుల ధర్నాని అడ్డుకొన్న పోలీసులు

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీ యజమానులు చేస్తున్న ధర్నాని రెండో రోజు గురువారం పోలీసులు అడ్డుకొన్నారు. పోలీసు శాఖ నుంచి అనుమతి తీసుకోకుండా నిరసన కార్యక్రమాలు చేయడానికి వీల్లేదని అసోసియేషన్ నాయకులకు చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు చేపడతామని హెచ్చరించారు. దీంతో అమరావతి రోడ్డులోని హోసన్నా మందిరం వద్ద శిబిరాన్ని తొలగించారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

● మంత్రి అనగాని సత్యప్రసాదు

సజ్జావారిపాలెంలో కరపత్రం అందజేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

నగరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం నగరం మండలం సజ్జావారిపాలెంలో తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ 365 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన 365 మంచి పనులను ప్రజలకు వివరించామన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళల కోసం దీపం పథకంతో పాటు తల్లికి వందనం అమలు చేస్తున్నామని ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకాన్ని అమల్లోకి తీసుకువస్తున్నామన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం శ్రమిస్తోందని మంత్రి తెలిపారు. నగరం మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించామని, పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపశ్చిమడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, అనగాని శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పార్టీ మండలాధ్యక్షుడు చింతల సుబ్బారావు, ఎన్‌వీకేప్రసాద్, విచారపు వీరయ్య, మేకా వెంకటశివరామకృష్ణ, టీడీపీనాయకులు పాల్గొన్నారు.

నవ శకానికి దిక్సూచిగా..

కూటమి ఏడాది పాలన

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

కరపత్రం అందజేస్తున్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ చైర్మన్ మక్కెన

ఈపూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రలో నవ శకానికి దిక్సూచిగా కూటమి ఏడాది పాలన నిలిచిందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం ఈపూరు మండలం ఇనుమెళ్ల, ముప్పాళ్ళలో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసినా.. రాష్ట్రంలో కూటమి ఏడాది పాలన ప్రతి అడుగు ప్రగతి బాటలో సాగిందన్నారు. పన్నెండు నెలలు వ్యవధిలోనే వ్యవస్థల్ని గాడిన పెట్టి పునర్నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. జగన్ మోహన్‌రెడ్డి రూ.10 లక్షల కోట్ల అప్పుల వారసత్వంలో మరొకరైతే చేతులెత్తేసే వారని, కానీ చంద్రబాబునాయుడు మాత్రం సవాళ్లకు ఎదురు నిలిచి సంక్షేమం, అభివృద్ధిలో సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. రానున్న రోజులలో మరింత సంక్షేమం, అభివృద్ధిని అందిస్తారన్నారు. జీవీ ఆంజనేయులు స్థానిక ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అధికారులకు సూచిం చారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల

పరిష్కారానికి కృషి చేయాలి: కొమ్మాలపాటి

మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్

నరసరావుపేట టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన, సూపర్ సిక్స్ పథకాలపై ప్రజాభిప్రాయం తెలుసుకుని, వారు ఎందుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం నరసరావుపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీదర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలో మీటర్లు రోడ్లను బాగు చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును రద్దు చేసి ప్రజలకు ఊరట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8.50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.13.5 వేల కోట్లు చెల్లించామన్నారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించబోతున్నారని తెలిపారు. అతి త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా ఇస్తారని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మూడు విడతలుగా రూ.20 వేలు అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలు అండగా నిలవాలన్నారు. సమావేశంలో గొట్టిపాటి జనార్దన బాబు, కోట నాగ సుధీర్, తిరుమలకొండ నరసింహారావు, దండా అనీల్ తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ హెచ్‌డబ్ల్యువోపై విజిలెన్స్ విచారణ

● ఆ శాఖ డైరెక్టర్ నుంచి ఆర్వీఈవోకు లేఖ

● నెలలో నివేదిక ఇవ్వాలని ఆదేశం

గుంటూరు (విద్య) జులై 3 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆరుసార్లు సస్పెన్షన్‌కు గురైనా.. ఆయన తీరులో మార్పు రాలేదు. అంతే కాదు రైతుల నుంచి ధాన్యం కొని రూ.20 లక్షలకు ఎగనామం పెట్టి వారిని నట్టేట ముంచాడు. దీనిపై కేసు కూడా నమోదైంది. అంతేకాదు ఉన్నతాధికారులను దూషించిన ఘటనపై గుంటూరులోని నగరంపాలెంలో మరో కేసు, మహిళలని అసభ్య పదజాలంతో దూషించాడని ఇంకొక కేసు నమోదైంది. ఇలా అనేక తప్పిదాలకు పాల్పడిన సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.సుభూషణ్‌పై విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ ఆ శాఖ డైరెక్టర్ బి.లావణ్యవేణి గుంటూరులోని ప్రాంతీయ విజిలెన్స్ ఎస్పీకి లేఖ రాశారు. ఈ ఘటన సాంఘిక సంక్షేమ శాఖలో కలకలం సృష్టిస్తోంది. ప్రస్తుతం గుంటూరు నగరంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సుభూషణ్ చిలకలూరిపేట, అమర్తలూరు, పొన్నూరు, తెనాలి, గుంటూరు తదితర ప్రాంతాల్లో హెచ్‌డబ్ల్యుఓగా పనిచేస్తున్న సమయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు దీంతో అప్పట్లో అధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. అంతేకాకుండా చేబ్రోలు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పని చేస్తున్న సమయంలో రైతుల నుంచి ధాన్యం కొని రూ. 20 లక్షలు చెల్లించలేదు. దీనిపై చేబ్రోలు పోలీస్ స్టేషన్లో రైతులు ఫిర్యాదు చేయడంతో అక్కడ కూడా కేసు నమోదైంది. అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, డీఎస్‌డబ్ల్యూవోలను దూషించిన ఘటనపై నగరంపాలెంలో కేసు నమోదైంది. అంతేకాదు మహిళా ఉద్యోగుల్ని అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదుల ఉన్నాయి. ఇటువంటి ఉద్యోగికి గ్రేడ్ వన్ హెచ్‌డబ్ల్యూవోగా పదోన్నతి ఇచ్చినట్లు ఫిర్యాదులు ఉన్నాయి ఈ నేపథ్యంలో ఆయా ఘటనలపై విచారణ నిర్వహించి నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ లావణ్యవేణి నుంచి ప్రాంతీయ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు గత నెల 13న లేఖ వచ్చింది. ఈ విషయం గురించి విజిలెన్స్ ఎస్పీ దువ్వారపు సూర్య శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తమకు లేఖ అందిన విషయం వాస్తవమేనని, తదుపరి చర్యల కోసం విజిలెన్స్ ఐజీకి సదరు లేఖను పంపినట్లు "ఆంధ్రజ్యోతి"కి వివరించారు.

నల్లపాడు కేవీలో..

ప్రవేశానికి ఆహ్వానం

గుంటూరు(విద్య), జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక నల్లపాడులోని కేంద్రీయ విద్యాలయంలో 4, 6 తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బొంతా శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతిలో ప్రవేశానికి కనీసం 9, 6వ తరగతిలో ప్రవేశానికి పదేళ్ల వయసు ఉండాలని పేర్కొన్నారు. శుక్రవారం నుంచి ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం నల్లపాడులోని కేంద్రీయ విద్యాలయంలో సంప్రదించాలని విజ్ఞప్తి పేర్కొన్నారు.

మూడు రైళ్లకు రిజర్వేషన్ కోటాల సవరణ

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జంక్షన్ మీదగా ప్రయాణించే మూడు రైళ్ల రిజర్వేషన్ కోటాలను రైల్వే శాఖ సవరించింది. 12704 సికింద్రాబాద్ - హౌరా ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ గుంటూరు రిమోట్ లొకేషన్‌లో ఫస్టు ఏసీ 2, ఏసీ టూటైర్ ఎనిమిది, ఏసీ త్రీటైర్ 30, స్లీపర్ క్లాస్ 30 బెర్తులు అందుబాటులో ఉంటాయి. 12703 హౌరా - సికింద్రాబాద్ ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరుని విశాఖపట్నం రిమోట్ లొకేషన్ లోనే కొనసాగిస్తూ ఏసీ టూటైర్ 2, ఏసీ త్రీటైర్ 3, స్లీపర్ క్లాస్ 25 బెర్తులను అందుబాటులో ఉంచింది. 17244 రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్‌కి ఆగస్టు 12 నుంచి స్లీపర్ క్లాస్‌కి తత్కాల్‌లో 10, ప్రీమియం తత్కాల్‌లో 18 బెర్తులు పెరగనున్నాయి.

సచివాలయ ఉద్యోగులకు రీ కౌన్సెలింగ్ నిర్వహించాలి

వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో పలు చోట్ల తీవ్రమైన అవకతవకలు జరిగినందున రీ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. గురువారం గ్రామ వార్డు సచివాలయాల శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ డైరెక్టర్ శివప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ అనేకచోట్ల గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ జీవో 05 అనుసరించకుండా జరిపారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సీనియర్ ఉద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. అనేక జిల్లాల్లో సీనియార్టీ జాబితా ప్రదర్శించకుండానే, కేవలం ఆప్షన్స్ మాత్రమే ఇచ్చారని తెలిపారు. విజయవాడ కార్పొరేషన్ లో పనిచేస్తున్న వార్డు సచివాలయ ఉద్యోగులకు కౌన్సెలింగ్ జరపకుండానే, అన్యాయంగా బదిలీలు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ విషయాలపై విచారణ జరిపి న్యాయం చేస్తానని డైరెక్టర్ హామీ ఇచ్చినట్లు అబ్దుల్ రజాక్ తెలిపారు. సంఘ సంయుక్త కార్యదర్శి పార్థా మధు, కార్యవర్గ సభ్యులు రమేష్, సంఘ నాయకులు భగీరథ, మాధవరావు, ముఖేష్, సలీం, రాజా, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

డాక్టర్ నవీన్‌కుమార్‌తో మాట్లాడుతున్న డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవి

ఈపూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ముప్పాళ్ల పీహెచ్‌సీని డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ పరిసరాలను పరివేక్షించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆల్ నేషనల్ ప్రోగ్రామ్స్ గురించి చర్చించారు. ఎన్‌సీడీ, సీడీ, సికిల్ సెల్ ఎనిమియా, పీఎంజేఏవై, వాయో వందనా అన్నింటినీ రోజు చేయాలన్నారు,. ఈవోడీలను విరివిగా ఫాలో అప్ చేసి, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. డాక్టర్ నవీన్ కుమార్, డిప్యూటీ హెచ్‌ఈవో కె. నరసమ్మ, జిశైలజా, ఏఎన్ఎం జయ తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	101, 109, 120
చికెన్ విత్ స్కిన్(కిలో)	194.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	204.00

40,612 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 38,018 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 40,612 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,525 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9500	13000
నెంబరు. 5	10000	13200
273	----	-----
341	10000	13500
4884	10000	12200
సూపర్ 10	9700	12400
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13800
షార్క్-1	---	--
బ్యాడిగి	10000	12700
దేవనూరు డీలక్స్	10000	12400

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	9700	11200
ఏసీ కామన్ వెరైటీ		
334	9500	12800
నెంబరు. 5	10000	13300
273	---	----
341	10000	13400
4884	----	----
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13500
బ్యాడిగి	10000	12700
దేవనూరు డీలక్స్	10000	12500
తాలుకాయలు	4500	7000

లారీని ఢీకొట్టిన.. ట్రావెల్ బస్సు - డ్రైవర్ మృతి

లారీ క్యాబిన్‌లో డ్రైవర్ మృతదేహం

కనమర్లపూడి(శావల్యాపురం): జూలై3(ఆంధ్రజ్యోతి): వేగంగా వస్తున్న ట్రావెల్స్ బస్సు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన ఘటన గుంటూరు - కర్నూలు జాతీయ రహదారి మార్గంలోని శావల్యాపురం మండలం కనమర్లపూడి గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు. ఒడిశాలోని నవరంగపూర్ నుంచి మదనపల్లికి టమాటా లోడు లారీతో డ్రైవర్ జితేంద్ర బితోయ్(30) బయలు దేరాడు. కనమర్లపూడి చర్చి వద్ద కర్ణాటక లోని మాన్వి నుంచి కాశీకి వెళ్తున్న ట్రావెల్స్ బస్సు లారీని ఎదురుగా ఢీకొట్టడంతో లారీ డ్రైవర్ బితోయ్ డ్రైవింగ్ సీటు వద్ద ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రావెల్స్ బస్సులోని 32 మంది ప్రయాణికుల్లో 8 మందికి, లారీ క్లీనర్‌కు గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది. వినుకొండ రూరల్ సీఐ ప్రభాకర్ రావు, ఎస్ఐ లోకేశ్వరరావు ట్రావెల్స్ బస్సు, లారీని పక్కకు తొలగించి వాహనా రాకపోకలను పునరుద్ధరించారు. డ్రైవర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేశ్వరరావు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

భూగర్భజలాలశాఖ సహాయసంచాలకుడిగా సురేష్

బాపట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): భూగర్భజలాలశాఖ సహాయ సంచాలకుడిగా జి.సురేష్ బాధ్యతలు చేపట్టారు. గురువారం ఆయన కలెక్టర్ వెంకటమురళిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన కె.రామబాలాజి పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు. గుంటూరు జిల్లా నుంచి సురేష్ పదోన్నతిపై బాపట్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

డీఐఈవోగా జీకే జుబీర్

బాపట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బాపట్ల డీఐఈగా జీకే జుబీర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ జె.వెంకటమురళిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జుబీర్‌ను సిబ్బంది అభినందించారు.

రైతులు మెరుగైన ఫలితాలు పొందాలి

● ఎఫ్‌టీవో ఆర్గనైజర్ లక్ష్మీనరసింహ

కర్లపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రైతులే వాటదారులుగా రైతుల కోసమే పనిచేసే రైతు ఉత్పత్తి దారుల కంపెనీలో చేరి వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు పొందాలని ఎఫ్‌టీవో ఆర్గనైజర్ ఇక్కుర్తి లక్ష్మీనరసింహ అన్నారు. గురువారం కర్లపాలెం మండలం యాజలి రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇక్కుర్తి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ గిట్టుబాటు ధరను కల్పిస్తుందన్నారు. రైతులకు అందుబాటు ధరలతో ఎరువులు, పురుగు మందులు ఉంటాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేందుకు సంస్థ బీమా సదుపాయాలను కల్పిస్తుందన్నారు. జూలై 5 సాయంత్రం 4గంటలకు జరిగే రైతుల సమావేశాలకు రైతులందరూ రావాలని లక్ష్మీనరసింహ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, షకీనా, రాజేష్, గోపిరెడ్డి, వంశీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

వేమూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరగాలని అతిక్రమించిన షాపు యజమానులపై కేసులు నమోదు చేయాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్‌నాగరాజు తెలిపారు. గురువారం వేమూరు ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు అందజేశారు. మద్యం దుకాణాలు సమయపాలన పాటించాలని అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన షాపులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు ఎక్సైజ్‌శాఖ సీఐ రవి, ఎస్ఐ శ్రీరామ్‌శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ తదితరులు

కర్లపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కర్లపాలెం మండలం బుద్దాంలో ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ ఎ.శ్రీనివాసరావు, సెక్రటరి వీరేంద్రలు గురువారం శానిటరీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రజలకు తెలియజేశారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు

కర్లపాలెం జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండలంలోని బుద్దాం, యాజలి గ్రామాల్లోని మేకలు, గొర్రెలకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గురువారం ఈ శిబిరంలో తెనాలి డీడీ డాక్టర్ పద్మావతి గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందును వేసి ప్రారంభించారు. డాక్టర్ అన్సారీ 15 వందల గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును ఇచ్చారు. కార్యక్రమంలో రాజేష్, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్యలంకలోని బల్లలు, క్లాక్ రూమ్‌లకు వేలం

బాపట్లరూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం సూర్యలంక తీరంలోని బల్లలు, క్లాక్‌రూమ్‌లకు గురువారం పంచాయతీ అధికారులు వేలంపాటను నిర్వహించారు. ఈ వేలంపాటలో సామాను భద్ర పర్చుకునే గదిని పర్రె కోటయ్య 57,500 రూపాయలకు దక్కించుకున్నారు. గొడుగులకు నిర్వహించిన వేలంపాట వాయిదా వేశారని పంచాయతీ అధికారులు తెలిపారు.

ఉద్యోగ విరమణ చేసిన తహసీల్దార్‌కు ఘనసన్మానం

తహసీల్దార్ సుందరమ్మను ఘనంగా సత్కరిస్తున్న ఆర్డీవో పి.గ్లోరియా, తహీల్దార్ పాషాలు

కర్లపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కర్లపాలెంలోని వాసవీ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం ఉద్యోగ విరమణ చేసిన తహసీల్దార్ సుందరమ్మను ఆర్డీవో గ్లోరియా, తహసీల్దార్ పాషాలు శాలువా పూలమాలలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల తహసీల్దార్ సలీమా, పిట్టలవానిపాలెం తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, డీటీ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

ఆనాడు విజన్2020.. ఈనాడు స్వర్ణాంధ్ర 2047

● నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

● రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): భావితరాల భవిష్యత్తు మెరుగ్గా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆనాడు విజన్ 2020తో అభివృద్ధి చేసి ఈనాడు 2047విజన్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తున్నారని రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక అనగాని భగవంతరావు డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్‌ప్లాన్‌లో భాగంగా నియోజకవర్గస్థాయి అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు విజన్ 2020 అని అమలుచేసిన చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అద్భుత విజయాలు సాధించారన్నారు. ఈనాడు స్వర్ణాంధ్ర 2047పేరుతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెం.1 రాష్ట్రంగా మార్చాలనుకుంటున్నారు. అన్నిశాఖల అధికారులు సమష్టికృషితో విజన్ 2047 ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. రేపల్లె ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని 100పడకల ఆస్పత్రిని త్వరలో నిర్మిస్తామన్నారు. నియోజకవర్గంలో సముద్ర తీరప్రాంతాన్ని పర్యాటకరంగంగా అభివృద్ధి చేస్తామని ఆక్వాహబ్‌కు ఇప్పటికే రూ.85 కోట్లు నిధులు మంజూరు చేయించామన్నారు. రేపల్లె ప్రాంతంలో 100 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే స్థలపరిశీలన ప్రారంభించామన్నారు. మత్స్యసంపద పేరుగాంచిన రేపల్లె ప్రాంతం ఆక్వా రైతులను మరింత అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం కాలేజీ ప్రాంగణంలో వాకర్స్ ట్రాక్ అభివృద్ధికి ఓపెన్‌జిమ్‌కు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.

కూచినపూడిలో మహిళలకు కరపత్రాలను అందిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి అనగాని

కూచినపూడిలో 'సుపరిపాలన తొలిఅడుగు'

నిజాంపట్నం(రేపల్లె), జూలై 3(ఆంధ్రజ్యోతి): నిజాంపట్నం మండలం కూచినపూడిలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ చేసిన అభివృద్ధిని వివరించి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి అనగానికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. సంవత్సర కాలంలోనే మా రహదారులు బాగుపడ్డాయని, మా పిల్లల చదువుల భవిష్యత్తుకు అండగా నిలిచారంటూ మంత్రికి గ్రామస్థులు ఆనందంగా చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరకాలంలోనే ప్రధానమైన సమస్యలన్నీ పరిష్కరించామన్నారు. ఖరీఫ్‌సీజన్ దగ్గర పడుతుండటంతో రేపల్లె నియోజకవర్గంలో రూ.4కోట్లతో కాల్వలు, డ్రైయిన్‌లు, సైడ్‌ఛానల్స్ మరమ్మతులు నిర్వహించి చివరి భూముల వరకు సాగునీరు అందేలా కృషి చేస్తున్నామన్నారు. మూలపడ్డ ఎత్తిపోతల పథకాలను మరమ్మతులు నిర్వహించి అభివృద్ధి పరిచామన్నారు. ప్రతి గ్రామంలో రూ.25లక్షల నిధులు వెచ్చించి సీసీ రహదారులు అభివృద్ధి చేయడం, తాగునీటి సమస్యలకు చెక్‌పెట్టామన్నారు. ప్రధానంగా రేపల్లె, నిజాంపట్నం రహదారికి రూ.10.5 కోట్లు నిధులు మంజూరుచేసి పనులు ప్రారంభించామని వర్షాలు పడుతుండటంతో కొంతమేర ఆలస్యమైందని త్వరగా పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీవో రామలక్ష్మి, డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, డాక్టర్ ఏవీ సుబ్బారావు, కృష్ణాపశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, చైర్‌పర్సన్ కట్టామంగా, తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, కమిషనర్ కె.సాంబశివరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు, తెలుగుయువత అధ్యక్షుడు కొలసాని రాము, జడ్పీటీసీ నర్రాసుబ్బయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ ఓగిబోయిన వెంకట్‌యాదవ్, నల్లపాటి యల్లయ్య, కేసన రామకృష్ణ, కూచిపూడి మోహన్‌రావు, పీవీచింతారావు, శొంఠి శ్రీనివాసరావు, జీ రామారావు, శ్రీనివాసరావు, దున్నా సంగీతరావు పాల్గొన్నారు.

● స్థానిక టీడీపీ కార్యాలయంలో దివ్యాంగులకు 15 ఎలక్ట్రికల్ బ్యాటరీ ట్రైసైకిళ్ళు, ఐదుగురికి వినికిడి యంత్రాల మిషన్లను మంత్రి అనగాని అందజేశారు.

రూ.430 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం అమలు

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

● చంద్రబాబు విజన్‌తోనే ప్రగతి సాధ్యం

బాపట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో రూ.430 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పట్టణంలోని 14వవార్డు తుఫాన్‌నగర్, 13వవార్డు యాదవపాలెంలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీశ్రేణులతో కలిసి వార్డుకమిటీ సభ్యుల సమావేశం నిర్వహించిన అనంతరం ఇంటింటా తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిపాలనలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. రాబోయే రోజుల్లో మరెన్నో కార్యక్రమాల ద్వారా ప్రజా సంక్షేమానికి పాటుపడుతానని భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్‌తోనే రాష్ట్రప్రగతి సాధ్యమన్నారు. కుటుంబాలు బాగుండాలంటే కొత్త పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రోజు 8గంటలు నుంచి కార్యాలయంలో ఉంటానని ప్రజలు తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేయవచ్చు అన్నారు. బాధ్యతతో పనిచేస్తాను అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. మరోసారి ఎమ్మెల్యే కావాలని, నేనే ఉండాలని అనుకోవటంలేదన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే, చంద్రబాబు ఆదేశిస్తేనే పోటీ చేస్తానన్నారు.

● వార్డుల్లో ప్రధానంగా డ్రైనేజి సమస్య పట్టిపీడిస్తున్నదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సచివాలయాల సిబ్బంది పనితీరు సరిగ్గాలేదని కార్యాలయాలలో అందుబాటులో ఉండటంలేదని సమస్యలు గురించి చెబితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఎమ్మెల్యేకు ప్రజలు వివరించారు. ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణపార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, రాష్ట్రపార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ, వార్డుకమిటీ అధ్యక్షులు నర్రా వీరాంజనేయులు, భీమా కోటేశ్వరరావు, బొడపాటి శ్రీహరి, అల్లూరి రమేష్, బాలమోహనకృష్ణ, పొనుగుపాటి నాగేశ్వరరావు, పగడం శ్యామల, చేజర్ల మధు, కిషోర్, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజనీ, అల్లం గోపి కృష్ణ, మందపాటి ఆంద్రేయ, జిట్టా ప్రమీలారాణి, కూచిపూడి శ్యామ్‌సుందర్, ఝాన్సీరాణి, పరీద్ మస్తాన్, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

13వవార్డు యాదవపాలెంలో ఇంటింటా తిరిగి కరపత్రాలు పంచి పెడుతున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, టీడీపీ నాయకులు

విజన్ యాక్షన్‌ప్లాన్ కమిటీ సమావేశం

ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు సమర్థవంతమైన పరిపాలనందించాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని ఎమ్మెల్యే నరేంద్రవర్మ తెలిపారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ సమావేశం నిర్వహించారు. నియోకవర్గ స్పెషలాఫీసర్, ఆర్డీవో పి.గ్లోరియా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ సంపద సృష్టించే దిశగా అవసరమైన ఆదాయ వనరులను సమీకరించాల్సి ఉందన్నారు. అభివృద్ధిని ప్రజలకు చేరువచేయాలని సూచించారు. సోలార్ ఎనర్జీ ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. అధికారులంతా యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్ళి అందరి సహకారంతో బాధ్యతగా పనిచేయాలని కోరారు. బాపట్లను బెస్ట్ నియోజకవర్గంగా చేయాలని పిలుపునిచ్చారు.

సీనియర్లలకు సముచిత స్థానం కల్పిస్తా

సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ గురువారం 14వవార్డు తుఫాన్ నగర్ కాపుకళ్యాణ మండపం సమీపంలో పార్టీశ్రేణులతో సమావేశమయ్యారు. నూతనంగా నియమించబడిన వార్డుకమిటీ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే మాట్లాడే సమయంలో సీనియర్ నాయకులు వల్లంశెట్టి సుబ్బారావు, దాది పిచ్చయ్యలు, సాదు నాగేశ్వరరావులు తమకు సముచిత స్థానం కల్పించటంలేదని కనీసం కమిటీలో పేర్లు కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే సీనియర్‌లందరికి సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ కార్యక్రమాల్లో కలుపుకు పోతామని చెప్పి వారిని సత్కరించి నమస్కరించారు.

పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ తెన్నేటి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ, లోకసభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : న్యూఢిల్లీ పార్లమెంట్ హోం ఎఫైర్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ, ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. రెండురోజులుగా జరుగుతున్న ఈ సమావేశంలో సైబర్ క్రైమ్, పర్యవసానాలు, రక్షణ, నివారణ అనే అంశంపై ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, టెలికాం రెగ్యులేటరి అథారిటి ఆఫ్ ఇండియా, ఎలక్ట్రానిక్స్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి మినిస్ట్రీ, ఇండియన్ కంప్యూటర ఎమర్జన్సీ రెస్పాన్స్‌టీమ్, ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్‌మినిస్ట్రీ, కార్పోరేట్ ఎఫైర్స్‌మినిస్ట్రీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్, నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ వంటి డిపార్ట్‌మెంట్‌లు తీసుకోవాల్సిన చర్యలు గురించి సమీక్షించారు. సమావేశంలో ఎంపీ కృష్ణప్రసాద్ తన ఆలోచనలు, సలహాలు వారితో పంచుకున్నారు.

మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా వీరాస్వామిరెడ్డి

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మండల కార్యదర్శులు

కర్లపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): కర్లపాలెం మండల గ్రామపంచాయతీల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కె.వీరాస్వామిరెడ్డి గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కర్లపాలెం మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులందరు సమావేశమై మండల కారదర్శుల సంఘం అధ్యక్ష ఎన్నికలను ఏకగ్రీవంగా జరుపుకున్నారు. యాజలి కార్యదర్శిగా పనిచేస్తున్న కె.వీరాస్వామిరెడ్డిని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దుండువారిపాలెం కార్యదర్శి ఎస్కే షహిన్‌సుల్తానా, ట్రెజరర్ కర్లపాలెం కార్యదర్శి ఎస్ సునీత, బుద్దాం కార్యదర్శి డి.వీరేంద్ర, గణపవరం కార్యదర్శి ఉపాధ్యక్షులుగా పిల్లల సాంబశివరావు, సమ్మెటవారిపాలెం కార్యదర్శి ఎం సువర్చల, కొత్తనందాయపాలెం కార్యదర్శి ఏమురళికృష్ణారెడ్డి, నర్రావారిపాలెం కార్యదర్శి ఎస్కే షమీర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా వెంకటసుబ్బయ్య

గాజుల వెంకటసుబ్బయ్య

వేల్పుల రవివర ప్రసాద్, కార్యదర్శి



కోగంటి సుధీర్, కోశాధికారి

వేమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వేమూరు మండల టీడీపీ కార్యవర్గ సభ్యుల నియామక కార్యక్రమం గురువారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అధ్యక్షతన నిర్వహించారు. లక్ష్మీ పద్మావతీ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడి గా గాజుల వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షురాలి గా పోకూరి మేరివర్థిని, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల రవి ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గోగి అంకమ్మరావు, గోపాలం సుబ్బారావు , పెడన కమలాకర్‌రావు, కార్యదర్శులుగా దాసరి వెంకటేశ్వరరావు, షేక్ షరీఫ్ గడిబోయిన రాజ, కోశాధికారిగా కోగంటి సుధీర్ నియమితులయ్యారు. మండల అనుబంధ కమిటీలలో భాగంగా తెలుగుయువత అధ్యక్షుడిగా ఈపూరి రమేష్, తెలుగురైతు అధ్యక్షుడిగా దండే శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నందూరి శశికుమార్, బీసీ సెల్ అధ్యక్షుడిగా నల్లూరి బుజ్జిబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మణికాల సుధాకర్, మండల ఐదో క్లస్టర్ కన్వీనర్‌గా షేక్ మహ్మద్ హనీఫ్, ఆరో క్లస్టర్ కన్వీనర్‌గా దాది లక్ష్మణరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ మండలంలో పార్టీని బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. నూతనంగా నియమితులైన కార్యవర్గాన్ని అభినందించారు.

కీటక జనిత వ్యాధుల నివారణే లక్ష్యం

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయమ్మ

ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

బాపట్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): కీటక జనితవ్యాధుల నివారణే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ తెలిపారు. డెంగీ మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఎన్జీవో హోమ్ నుంచి ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కొబ్బరిబొండాలు, పాతకూలర్‌లు, రోళ్ళు, గుంతలలో నీరు నిల్వ లేకుండా చూచుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలోని దోమలు లార్వాలు పెరుగుతాయని ప్రజలకు అవగాహన కల్పించానన్నారు. కార్యక్రమంలో మలేరియా కార్యాలయ సిబ్బంది ఖదీర్, షకీల్, రాంబాబు, జిలానీ, సత్యంరాజు కూరపాటి, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో గ్రామసభలు

గ్రామసభలో పాల్గొన్న సర్పంచ్ బి.అరుణకుమారి, కార్యదర్శి ప్రసాదరావు తదితరులు

పిట్టలవానిపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన పిట్టలవానిపాలెం గ్రామసచివాలయం నందు గ్రామసర్పంచ్ బొలగాని అరుణకుమారి అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పలు అంశాలపై, ప్రభుత్వం సంక్షేమ పథకాలపై కార్యదర్శి ప్రసాదరావు వివరించారు. పలు అంశాలపై స్పందించిన ఆయన వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామసర్పంచ్ డి.అరుణకుమారి మాట్లాడుతూ గ్రామ సచివాలయాల పరిధిలోని వివిధ సమస్యలను పరిష్కరించటానికి దృష్టిపెట్టాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

● మండలంలోని అల్లూరు గ్రామ సచివాలయం నందు గురువారం గ్రామసర్పంచ్ ఉప్పు చెంచులక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసచివాలయ కార్యదర్శి పద్మావతి ఆధ్వర్యంలో గ్రామసభలో పలు అంశాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వం అందజేసే పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు గురించి వివరించారు.

● కోమలి గ్రామసచివాలయం నందు సర్పంచ్ శ్యామలా నాగిరెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామసచివాలయ కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే పథకాల గురించి వివరించారు. గ్రామంలోని సమస్యలపై ప్రజలతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వేమూరులో వృద్ధురాలి యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తి

● ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

● ఎస్సీకాలనీలో 'సుపరిపాలన తొలిఅడుగు'

వేమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన వేమూరు దళితవాడలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని సంక్షేమం, అభివృద్ధిపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నా రు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను వారికి వివరించారు. వృద్ధులతో వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధ మహిళలు ప్రభుత్వం ద్వారా తమకు అందుకున్న సంక్షేమానికి సంతోషం వ్యక్తపరిచారు. విద్యార్థుల తల్లిదండ్రులతో తల్లికి వందనం ద్వారా తమ బ్యాం కు ఖాతాలకు రూ.15 వేలు చొప్పున జమయ్యాయా లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. దళితవాడలో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొందరు నిరుద్యోగ యువత యువకులకు పలకరించి స్థానిక ప్రభుత్వ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని తద్వారా ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించా రు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మండలస్థాయి టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

స్థానిక లక్ష్మీ పద్మావతీ కల్యాణ మండపంలో గురువారం మండలస్థాయి టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీశ్రేణుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు. పార్టీ సమావేశాలు నిర్వహించేటప్పుడు ప్రభుత్వపరమైన పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లే విషయంలో కూడా శ్రేణులు శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిన విషయం అందిరికీ తెలుసు. చంద్రబాబునాయుడు సమర్థుడు అని గుర్తించి కూటమి పాలన ద్వారా ముఖ్యమంత్రిని చేశారన్నారు. ఆయనతో పాటు మంత్రి లోకేశ్ రాష్ట్ర పాలనను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా టీడీపీ కార్యకర్తల విషయంలో ఎంతో శ్రద్ధ చూపుతున్న విషయం కూడా ప్రతి ఒక్కరికీ తెలుసునన్నారు. మండలంలోని పార్టీ శ్రేణులు అలసత్వాన్ని చూపితే తాను చేసే శ్రమకు ఫలితం లేకుండా పోతుందని శ్రేణులు అన్ని విధాలా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. సమావేశంలో రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, బాపట్ల పార్లమెంటరీ స్థాయి అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, మార్కెట్‌యార్డు చైర్మన్ గొట్టిపాటి జయపూర్ణకుమారి, మండల అధ్యక్షుడు దండే వెంకటసుబ్బారావు, యార్డు వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్‌కుమార్, రాష్ట్ర మైనార్టీ విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ హనీఫ్, ఎస్‌సి సెల్ నాయకులు సుధాకర్, వెంకటసుబ్బయ్య, నాగయ్య, రవి, లక్ష్మణ్, శివకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు సంతృప్తికర స్థాయిలో అందాలి

● వీక్షణ సమావేశంలో రాష్ట్ర ముఖ్యకార్యదర్శి విజయానంద్

వీక్షణ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సేవలు సంతృప్తికర స్థాయిలో ప్రజలకు అందాలని రాష్ట్ర ముఖ్యకార్యదర్శి విజయానంద్ కలెక్టర్‌కు తెలిపారు. రాజధాని అమరావతి నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రజలకు ఉత్తమ సేవలందించటమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కావున కలెక్టర్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు, అన్నక్యాంటీన్, పారిశుధ్య కార్యక్రమాలు, చెత్త తొలగించటం, మాదక ద్రవ్యాల నిరోధం, డ్వాక్రా మహిళలకు జీవనోపాధులు కల్పించటం, వేధింపులు అరికట్టటం, దాడులు నియంత్రించటం వంటి అంశాలపై సమీక్షించారు. సమావేశంలో బాపట్ల నుంచి కలెక్టర్‌తోపాటు డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, ఇతర జిల్లా శాఖాధికారులు పాల్గొన్నారు.

● పీజీఆర్ఎస్ అర్జీలను నిబంధనలు అనుసరించి పరిష్కరించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. అర్జీల పరిష్కారంపై ముఖ్యమంత్రి కార్యాలయం సీజీవో చిన్నారావు గురువారం అమరావతి నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. మండలాల వారిగా పీజీఆర్ఎస్‌పై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 3,046 మంది అర్జీదారులు నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో జి.గంగాధర్‌గౌడ్, పీజీఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ నాగిరెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీమహిషారూఢ వారాహి మహాదేవి అలంకరణలో..

ప్రత్యేక అలంకరణలో శ్రీబగళాముఖి అమ్మవారు

పిట్టలవానిపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలపరిధిలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారి దేవస్థానంలో శ్రీవారాహి అమ్మవారి నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా 8వ రోజు గురువారం అమ్మవారిని శ్రీమహిషారూఢ వారాహి మహాదేవిగా అలంకరించినట్లు ఆలయ ఈవో జి.నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీబగళాముఖి అమ్మవారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సస్యశ్యామ్యలంగా ఉండేలా అనుగ్రహించాలని, భక్తజనులకు సకల కష్ట, నష్టాలను తొలిగించి సంతోష జీవనాన్ని ప్రజలకు అనుగ్రహించాలని ఆయన కోరారు. మండల, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీమహిషారూఢ వారాహి మహా దేవిగా అలంకరణలో ఉన్న శ్రీబగళాముకి అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకులు కె.శ్రీనివాసరావు, నాగుల శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికపరంగా ఆషాడ మాసం ప్రత్యేకం

భట్టిప్రోలు(కొల్లూరు), జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికపరంగా ఆషాడ మాసం ప్రత్యేకమని జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం భట్టిప్రోలు అద్దేపల్లిలోని కోదండ రామాలయంలో సమరసత సేవా ఫౌండేషన్ మండల సమావేశాన్ని కన్వీనర్ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన వ్యాసపౌర్ణమి సందర్భంగా గురువులను స్మరించుకుంటూ బాలవికాస్ కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చిన్నతనం నుంచే చిన్నారులు భక్తి భావంతో పాటు పెద్దలను గౌరవించడం పెంపొందించి వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా ఈ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ధర్మ ప్రచారక్ హేమశంకరరావు మాట్లాడుతూ 12వ తేదీన సత్సంగం నిర్వహణతో పాటు 6, 21 తేదీల్లో ఏకాదశి, నగర సంకీర్తనలు నిర్వహించుకోవాలన్నారు. ఆషాడ పౌర్ణమి పురస్కరించుకుని దేవాలయాల్లో ఈ నెల 10వ తేదీన సామూహిక హారతులను మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించి గ్రామ దేవతలకు సారె సమర్పించాలన్నారు. సమావేశంలో సభ్యులు వెంకటేశ్వరరావు, సీహెచ్ మురళీకృష్ణ, సుబాషిణి, లక్ష్మి, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

పల్నాడులో పామాయిల్!

ఆయిల్ పామ్(పామాయిల్) తోటల పేరు చెప్పగానే కృష్ణా, గోదావరి జిల్లాలు గుర్తుకొస్తాయి. ఏడాది క్రితం వరకు అక్కడికే పరిమితమైన ఆయిల్ పామ్ తోటల పెంపకం పల్నాడు జిల్లాకు విస్తరించింది. పత్తి, మిరప పంటలు సాగు చేసి నష్టపోతున్న రైతులు ప్రత్యామ్నాయంగా అయిల్ పామ్‌పై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే 1,601 ఎకరాల్లో పామ్ సాగు చేశారు. ఈ ఏడాది 3,300 ఎకరాల్లో సాగు లక్ష్యంగా ఉద్యాన శాఖ కృషి చేస్తోంది.

● జిల్లాలో విస్తరిస్తున్న సాగు ● ప్రోత్సాహం అందిస్తున్న ప్రభుత్వాలు
● ఇప్పటికే 1,601 ఎకరాల్లో.. ● ఈ ఏడాది సాగు లక్ష్యం 3,300 ఎకరాలు
● ఉచితంగా మొక్కలు పంపిణీ ● అంతర పంటలకు, బిందు సేద్యానికీ రాయితీలు
● రైతులను చైతన్య పరుస్తున్న ఉద్యాన శాఖ

బెల్లంకొండ మండలం మన్నెసుల్తాన్ పాలెంలో ఆయిల్ పామ్ తోట

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి):
మంచి ఆదాయానికి ఆయిల్ పామ్ సాగు ఉత్తమమని రైతులను ఉద్యాన శాఖ చైతన్య పరుస్తోంది. మొక్కలను ఉచితంగా అందించడమే కాకుండా.. అంతర పంటల సాగుకు ఆర్థిక సాయం అందజేస్తోంది. నీటి వసతి ఉన్న భూములు పామాయిల్ సాగుకు అనుకూలమని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూల వాతావరణ, భూసారం, నీటి లభ్యతపై నిర్వహించిన సర్వేలో 8 మండలాలను గుర్తించారు. ఆయా మండలాల్లో సాగు చేపడుతున్నారు. ఈ సాగుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆర్థికంగా సహకారం అందిస్తోంది. వివిధ రాయితీలను కల్పిస్తోంది.

దిగుమతి తగ్గించి.. ఉత్పత్తి పెంచి

పామాయిల్ దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గిండం, దేశీయంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా ఆయిల్ పామ్ సాగుకు కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాలను అందిస్తోంది. ఇందుకు వంట నూనెల జాతీయ మిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ మిషన్ ముఖ్య ఉద్దేశం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని విస్తరించడం. ముడి పామాయిల్ ఉత్పత్తిని పెంచడం.



కాపు దశలో ఆయిల్ పామ్ తోట

దేశంలో వంట నూనెల లభ్యతను మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం. ఈ మిషన్ రైతులకు ఆయిల్ పామ్ సాగును పోత్సహించడానికి, వారి ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడానికి, ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. ఆయిల్ పామ్ మొక్కలు పెంపకం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అంతర పంటల సాగుకు రాయితీలను కల్పిస్తోంది.

వంద శాతం రాయితీ..

ఆయిల్ పామ్ సాగుకు ఉచితంగా మొక్కలు అందజేస్తారు. 9/9 మీటర్లకు ఒకటి చొప్పున ఎకరాకు 57 మొక్కలు నాటాలి. మొక్కలు నాలుగేళ్లకు కాపుకు వస్తాయి. హెక్టారుకి 150 ఆయిల్ పామ్ మొక్కలను 100 శాతం రాయితీపై అందిస్తారు. ఈ మొక్కలు విదేశీవి అయితే ఒకటి రూ.193, దేశీ అయితే రూ.133. అంటే రూ.29 వేల రాయితీ లభిస్తుంది. మొక్కకు మొక్కకు మధ్య తొమ్మిది మీటర్ల యడం ఉండాలి. దీంతో మొక్కజొన్న, మిరప, కంది, అరటి, జామ, నువ్వులు, పొగాకు, మినుము అంతర పంటలుగా సాగు చేసుకోవచ్చు. అంతర పంటల సాగుకు కూడా హెక్టారుకు 50 శాతం రాయితీపై ఏడాదికి రూ.5,250 ఆర్థిక సాయాన్ని నాలుగేళ్ల పాటు అందిస్తారు.

నీటి వసతి తప్పనిసరి..

ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా బిందు సేద్యానికి 80 నుంచి 100 శాతం రాయితీపై డ్రిప్‌ను అందిస్తారు. ఆయిల్ ఫామ్ సాగు చేయదలచుకున్న రైతులు కచ్చితంగా నీటి వసతి కలిగి ఉండాలి. బోరు సదుపాయం ఉండి వేసవిలో కూడా నీటి పారుదల చూసుకోవాలి. నాలుగేళ్ల నుంచి పామాయిల్ కాపు ప్రారంభమై ఏడేళ్లకు పూర్తిస్థాయిలో కాపు వస్తుంది. 30 ఏళ్ల పాటు నిరంతర దిగుబడితో నికరాదాయం పొందే అవకాశం ఉంది. మొదటి నాలుగేళ్లు అంతర పంటలు సాగు చేసుకుంటే.. ఏడో సవంత్సరం నుంచి కోకో సాగు చేయవచ్చు. చాక్లెట్ కంపెనీలు కోకో సాగును పోత్సహిస్తున్నాయి. హెక్టారుకు సగటున 25 నుంచి 30 టన్నుల పామాయిల్ గెలల దిగుబడి అవుతుంది. టన్ను ధర రూ.18 వేల వరకు ఉంది.

పిన్నెల్లిలో మొక్క నాటి నీరుపోతున్నఎమ్మెల్యే యరపతినేని(ఫైల్)

పొలంలోనే ప్రభుత్వ ధరకు కొనుగోలు

జిల్లాలోని ఎనిమిది మండలాలను ఆయిల్‌పామ్ సాగుకు తొలి దశలో ఎంపిక చేశాం. నాదెండ్ల, మాచవరం, పిడుగురాళ్ల, అమరావతి, బెల్లంకొండ, రాజపాలెం, సత్తెనపల్లి, ఈపూరు మండలాల్లోని 1,601 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారు. ఈ ఏడాది సాగు లక్ష్యం 3,300 ఎకరాలు కాగా, ఇప్పటికి 465 ఎకరాల్లో సాగైంది. ఇతర మండలాల్లో కూడా ఆయిల్ పామ్ సాగుకు సర్వే జరుగుతోంది. పామాయిల్ గెలలను నేరుగా పొలంలోనే కొనుగోలు చేస్తారు. వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ సంస్థకు ఆరు మండలాలు, గాడ్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రెండు మండలాలు కేటాయించడం జరిగింది. ఆయా సంస్థలు సాగులో మెళకువలు తెలియజేయడంతో పాటు పామాయిల్ గెలలను పొలంలోనే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తాయి.

- ఇంటూరు వెంకట్రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, పల్నాడు

విద్యాహక్కుకి.. కొర్రీలు

(5వ పేజీ తరువాయి)

విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు, స్టేషనరీ విక్రయించరాదు. రెగ్యులేటరీ కమిటీ నిర్దేశించిన ఫీజులను బోర్డుల్లో ప్రదర్శించి వసూలు చేయాలి. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేయాలి. అయితే ఈ నిబంధనలను గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని ఏ ప్రైవేటు పాఠశాలలో కూడా కనిపించడం లేదు. ఏ పాఠశాలకు కూడా ఆటస్థలం లేదు. అసలు కొన్ని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులే ఉండరు. అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్ నిబంధనలు పాటించడం లేదు. వందల మందికి ఒకటి రెండు మరుగుదొడ్లు, మూత్రశాలలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా బ్రాంచీలు ప్రారంభించడం, చివరిలో వేరే పేరుతో విద్యార్థుల్ని పరీక్ష పంపడం రివాజుగా మారింది. నిబంధన ప్రకారం అదనపు తరగతి ఏర్పాటు చేస్తే నిర్దేశించిన ఫీజు విద్యాశాఖకు చెల్లించాలి. అనేక పాఠశాలలు అపార్ట్మెంట్లలో నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం 40 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా ఒక్కో గదిలో 50 నుంచి 60 మందిని కుక్కుతున్నారు. ఇలాంటి ఎన్నో నిబంధనలను ఉల్లంఘించి విద్యా సంస్థలను నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వం పేదలకు ప్రవేశాలు కల్పించాలని ఆదేశించినా పట్టించుకోకుండా వ్యతిరేకిస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయా పాఠశాలలపై విద్యాశాఖ దృష్టి సారించింది. ఆర్టీఈ సీట్లు నిరాకరిస్తున్న విద్యా సంస్థల్లో మౌలిక వసతులు, సౌకర్యాలు, ఫీజులు ఇతర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలనకు అధికారులు సిద్ధమమవుతున్నారు.

ఉచితానికి.. బస్సులేవి?

(5వ పేజీ తరువాయి)

పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో బస్సుల సంఖ్య పెంచడంతో పాటు అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాల్సి ఉంది. ఇక గ్రామాల్లోకి బస్సు వెళ్లడానికి రోడ్లు సరిగ్గా లేవు. ఉచిత బస్సు పథకం అమలయ్యే నాటికి ఆయా రూట్లలో నూతనంగా బస్సు సర్వీసులను నడపడంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ఇందుకు అవసరమైన అదనపు బస్సులు, మౌలిక వసతుల కల్పనపై కూడా కసరత్తు జరగాలి.

ఆర్టీసీకి ఎదురయ్యే సవాళ్లు..

- మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కాగానే ఒక్కసారిగా బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.
- ఉచితం అమల్లోకి రాగానే దాదాపు ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలనే డిమాండ్లు పెద్దఎత్తున ప్రభుత్వానికి చేరతాయి. రాజకీయంగా కూడా నేతలపై ఒత్తిడి పెరుగుతుంది.
- రహదారుల మరమ్మతు పనులు మరింత వేగవంతంగా చేపట్టి.. బస్సుల రాకపోకలకు అనుగుణంగా సిద్ధం చేయాలి.
- మొత్తం సర్వీసుల్లో దాదాపు ఎక్కువగా అద్దె బస్సులతోనే నెట్టుకు రావాల్సిన దయనీయ పరిస్థితిని ఆర్టీసీ ఎదుర్కొంటోంది.
- అధ్వానంగా ఉన్న రోడ్లపై బస్సుల రాకపోకలతో వాటి కండీషన్ ప్రశ్నార్థకంగా మారింది.

రైలు ప్రయాణానికి.. మరో మార్గం

(5వ పేజీ తరువాయి)

రాత్రి 12.05 నిమిషాలకు, పిడుగురాళ్లకు 12.30, నెమలిపురికి 1.00, రొంపిచర్లకు 1.25, వినుకొండకు 2.00 గంటలకు అక్కడి నుంచి మార్కాపురం, దొనకొండ, కంభం, నంద్యాల మీదగా శనివారం మధ్యాహ్నం 12.30 తిరుపతికి చేరుకోనున్నది. 07190 తిరుపతి నుంచి ప్రతి శనివారం మధ్యాహ్నం 2.20 నిమిషాలకు తిరుపతిలో బయలుదేరి రాత్రి 10.05కి వినుకొండ, 10.25కి రొంపిచర్ల, 10.35కి నెమలిపురి, 10.45కి పిడుగురాళ్ల, 11.00 గంటలకు నడికూడి నుంచి ఆదివారం ఉదయం 9.30 గంటలకు నాందేడ్‌కు చేరుకుంటుంది. నాందేడ్ - తిరుపతి వీక్లీ రైలు తెలంగాణతో పాటు పల్నాడు, ప్రకాశం జిల్లాల వారికి ప్రయాణ సౌకర్యం కలుగనున్నది.

ఆంధ్రజ్యోతి కథనంతో అందుబాటులోకి..

నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గంలో నడపనున్న తిరుపతి నుంచి నాందేడ్‌కు ప్రత్యేక వీక్లీ రైలుకి నెమలిపరి, రొంపిచర్ల రైల్వేస్టేషన్లను ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్‌లోకి ఎట్టకేలకు రైల్వే అధికారులు శుక్రవారం తీసుకొచ్చారు. ఈ రైలుని ప్రకటించిన తర్వాత తొలుత రైల్వే శాఖ పీఆర్ఎస్‌లోకే తీసుకురాలేదు. ఈ క్రమంలో ఈ నెల 3న 'ఆంధ్రజ్యోతి'లో రెండు ప్రత్యేక రైళ్లకు... టిక్కెట్ల బుకింగ్ ప్రారంభం, నెమలిపురి, రొంపిచర్లలో స్టాపేజ్ లేని వైనం అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి రైల్వే శాఖ స్పందించి శుక్రవారం పీఆర్ఎస్‌లో ఈ రెండు స్టేషన్లను చేర్చింది. దీంతో గురువారం ఉదయం నుంచి ఈ స్టేషన్ల నుంచి కూడా టిక్కెట్ల బుకింగ్‌కి ఆన్‌లైన్, పీఆర్ఎస్ కౌంటర్లలో అనుమతి లభించింది. దాంతో ప్రయాణికులు తిరుపతి, నంద్యాల, కడప తదితర రైల్వేస్టేషన్లకు ఇక్కడి నుంచి టిక్కెట్లు బుకింగ్‌తో రిజర్వేషన్ క్లోజైంది. వచ్చే వారం సర్వీసుకు కూడా వెయిటింగ్ లిస్టు వచ్చేసింది. ఏసీ తరగతుల్లో మాత్రం కొన్ని ఖాళీలున్నాయి.

35 క్వింటాళ్ల..
రేషన్ బియ్యం స్వాధీనం

పొన్నూరు టౌన్(చేబ్రోలు), జూలై, 3(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం రాత్రి విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. చేబ్రోలు పోలీసులు, విజిలెన్స్ అధికారుల కథనం మేరకు.. నారాకోడూరు గ్రామం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఆటోను ఆపి సోదాలు నిర్వహించారు. 76 బస్తాల్లో ఉన్న రేషన్ బియ్యాన్ని గుర్తించి, ఆటో డ్రైవర్ బొల్లెద్దు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని విచారించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన సునీల్ అనే వ్యక్తి కొల్లూరులో బియ్యం లోడు చేయించినట్లు తెలిపాడు. లోడ్‌ను నారాకోడూరు తరలిస్తున్నట్లు పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జడ్పీ ఆదాయంపై..ప్రైవేటు

● బల్లకట్టు వెనుక కనికట్టు ఛేదించేది ఎప్పుడో..
● రేవుల వేలానికి ఎవరూ రాకుండా స్కెచ్..
● ప్రైవేట్‌గా నిర్వహణతో.. జడ్పీ ఆదాయానికి గండి
● ఇదీ గోవిందాపురం, మాడిపాడు బల్లకట్టు పరిస్థితి

వేలం లేకుండానే.. రేవు వద్ద ప్రయాణికుల తరలింపు..

వేలం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ పరిధిలోని రేవుల వేలం పాటలు అధికారులకు తలనొప్పిగా మారాయి. రూ.లక్షలు వెచ్చించి పత్రికా ప్రకటనలు ఇస్తున్నా వేలంలో పాల్గొనేందుకు వచ్చే వారి సంఖ్య అతి తక్కువగా ఉంటోంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన చోటా మోటా నేతలు పడవ రేవుల్లో ప్రైవేటుగా.. పాగా వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో అసలు రేవుల వేలమే.. జరగలేదు. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ చొరవతో వేలం పాటల్లో కొంత కదలిక వచ్చింది. మూడు నెలల క్రితం ఉమ్మడి జిల్లాలోని పడవ రేవుల నిర్వహణకు వేలం నిర్వహించగా రూ.1.45 కోట్ల ఆదాయం వచ్చింది. గతంలో రేవుల నిర్వహణకు వేలం ఆదాయం వచ్చిన దాఖలాలు లేవు. అయితే అప్పట్లో వేలంలో పాల్గొన్న వారిని రేవుల్లోకి వెళ్లకుండా అక్కడున్న చోటా మోటా నాయకులు అడ్డుకున్నారు. అచ్చంపేట మండలం గింజుపల్లి, అమరావతి మండలం దిడుగు రేవుల్లోకి వెళ్లిన పాటదారులను అక్కడున్న నేతలు కాళ్లు విరగ్గొడతామని బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో భయపడిన పాటదారులు వెళ్లి పోవడంతో స్థానిక నేతలు అనధికారికంగా రేవులు నిర్వహిస్తున్నారు. వారిని పట్టుకునేందుకు అధికారులు పలుమార్లు దాడులు జరిపినా ప్రయోజనం లేకుండా పోయింది.

మూడు నెలల తర్వాత..

మూడు నెలల తర్వాత జిల్లా పరిషత్‌లో గురువారం మళ్లీ రేవుల వేలం పాటలు నిర్వహించారు. సీఈఓ జ్యోతిబసు, డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ ఆధ్వర్యంలో ఈ పాటలు జరిగాయి. అచ్చంపేట మండలంలోని గింజు పల్లి, చింతపల్లి, అమరావతి మండలంలోని దిడుగు పడవ రేవులకు మాత్రమే పాటదారులు హాజరయ్యారు. అతి తక్కువ ధరకు రేవుల హక్కులను దక్కించుకున్నారు. మాచవరం మండలంలోని గోవిందాపురం, అచ్చంపేట మండలంలోని మాదిపాడు, కొల్లిపర మండలంలోని వల్లభాపురం పడవ రేవు పాడు కునేందుకు బల్ల కట్టులకు ఎవరూ ముందుకు రాలేదు.

గోవిందాపురంలో ప్రైవేటు దందా

అచ్చంపేట మండలం మాదిపాడు, మాచవరం మండలం గోవిందాపురం బల్లకట్టులను అనధికారికంగా నిర్వహిస్తున్నారు. అక్కడ ఉన్న నేతల కనుసన్నల్లోనే ఈ బల్లకట్టు నడుపుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా పరిషత్‌కు రూపాయి చెల్లించకుండానే ఇక్కడ బల్లకట్టు పగలు, రాత్రి తిప్పుతూ ఉండటం గమనార్హం. గురువారం జరిగిన వేలం పాటలో కూడా ఎవరూ పాల్గొనక పోవడం పట్ల జడ్పీ సీరియస్‌గా దృష్టి సారించింది.

అసలు ధర తగ్గించే వ్యూహం

వేలం పాటలు పెట్టినా గైర్హాజరు కావడం వెనుక కూడా పెద్ద ప్రణాళిక ఉన్నట్లు తెలుస్తోంది. వరుసగా పాటకు రాకుండా ఎగ్గొట్టి తరవాత అదే రేవులను అతి తక్కువ ధరకు దక్కించుకునే ఆలోచన దాగిఉన్నట్లు చెబుతున్నారు. గోవిందా పురం, మాదిపాడు బల్లకట్టులో అదే జరుగుతుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గుంటూరు, గుంతకల్లు..
రైల్వే డివిజన్‌లకు కవచ్

● రూ. 204 కోట్లతో ఏర్పాటుకు రైల్వే శాఖ నిర్ణయం
● గుంతకల్లుతో కలిపి టెండర్ నోటిఫికేషన్ జారీ
● ఈ వ్యవస్థతో రైళ్లు పరస్పరం ఢీకొనే అవకాశం ఉండదు

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుంతకల్లు, గుంటూరు రైల్వే డివిజన్‌ల పరిధిలో కవచ్ వ్యవస్థని ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ రెండు డివిజన్‌లలోని వివిధ సెక్షన్ లలో కవచ్ భద్రతని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రైల్వేబోర్డు నుంచి అనుమతులు రావడంతో దక్షిణ మధ్య రైల్వే టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకోసం రూ. 204 కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా వేసింది. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, లెవల్ క్రాసింగ్ గేట్లు, ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్, ఇంటర్మీడియట్ బ్లాక్ సిగ్నల్స్, రిమోట్ ఇంటర్‌ఫేర్ యూనిట్ల వద్ద ఈ కవచ్‌లను ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థ వల్ల డివిజన్‌లో ఎదురెదురుగా, ఒక దాని వెనక ఒకటి రైళ్లు ఢీకొనే అవకాశం ఉండదు. దాంతో ప్రమాదరహిత డివిజన్‌గా గుంటూరు మారుతుంది.

గుంటూరు, గుంతకల్లు కలిపి..

గుంటూరు, గుంతకల్లు డివిజన్లను కలిపి ఒక కవచ్ ప్రాజెక్టు కిందకు రైల్వే శాఖ చేర్చింది. గుంటూరు - కృష్ణా కెనాల్ జంక్షన్(27.12 కిలోమీటర్లు), నడికుడి - బీబీ నగర్(152.69), గుంటూరు - నడికుడి(95.25), నంద్యాల - గుంటూరు(256.98), డోన్ - నంద్యాల (75.76), గుంతకల్లు - కల్లూరు(40.26), గుత్తి - పెండేకల్లు(29.27), పాకాల - కాట్పాడి(62.54), ధర్మవరం - పాకాల(227.42), గుత్తి - ధర్మవరం(90.6), బళ్లారి - గుంతకల్లు(50.14) కిలోమీటర్ల సెక్షన్లలో కవచ్‌ని ఏర్పాటు చేస్తారు. మొత్తంగా 1,108 కిలోమీటర్ల పొడవునా రైలు ప్రమాదాల నివారణకు దుర్భేద్యంగా మారుతుంది. ఆగస్టు ఒకటో తేదీ వరకు టెండర్లను స్వీకరిస్తారు.

పూర్తి దేశీయ పరిజ్ఞానంతో..

కవచ్‌ని పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో ఇండియన్ రైల్వేస్ రూపొందించింది. దీనిని ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్‌గా భావిస్తారు. రైళ్ల భద్రతని పెంచడంతో పాటు ప్రమాదాలు జరగకుండా ఇదొక షీల్డ్‌లా వ్యవహరిస్తుంది. ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి ఆటోమేటిక్ బ్రేక్స్‌ని రైళ్లకు అప్లై చేస్తుంది. ముఖ్యంగా సిగ్నల్ పాస్డ్ ఎట్ డేంజర్(ఎస్‌పీఏడీ), ఓవర్ స్పీడు కేసుల్లో ప్రమాదాలు జరగకుండా నియంత్రిస్తుంది. ఈ సిస్టమ్‌కి సేఫ్టీ ఇంటిగ్రిటీ లెవల్-4 సర్టిఫికేషన్ కూడా ఉంది. శీతాకాలంలో దట్టమైన పొగ మంచు కప్పుకొని సిగ్నల్స్ కనిపించవు. ఆ సమయంలో కూడా సిగ్నల్స్ రైలు కేబిన్‌లో కనిపించేలా చేస్తుంది. అనుమతించిన వేగంగా కంటే రైలుని మరింత వేగంగా నడుపుతున్నట్లు అయితే వెంటనే బ్రేక్స్ అప్లై చేస్తుంది. స్టేషన్ కవచ్‌ని ప్రతి స్టేషన్‌లోని బ్లాక్ సెక్షన్‌లో అమర్చుతారు. రైళ్ల లోకోలోనూ పెడతారు. ఆర్ఎఫ్‌డీ(రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెండిఫికేషన్) ట్యాగ్‌లను ట్రాక్‌ల పొడవునా ఏర్పాటు చేస్తారు. అలానే టెలికం టవర్స్‌ని రైలుమార్గాల పొడవునా ఏర్పాటు చేసి ట్రాక్‌సైడ్ ఎక్విప్‌మెంట్, లోకోమోటివ్స్‌కి కమ్యూనికేషన్‌ని ఏర్పరుస్తారు.

ఒక మేడం.. ముగ్గురు విద్యార్థులు

నాగిరెడ్డిపాలెం మెయిన్ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులతో ఉపాధ్యాయిని సుధాలక్ష్మి

బెల్లంకొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇది.. బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం మెయిన్ ప్రాథమిక పాఠశాల. 20 ఏళ్ల నుంచి ఇక్కడ వందలాది మంది విద్యార్థులు ప్రాథమిక విద్యను అభ్యసించారు. సుమారుగా ఐదారుమంది ఉపాధ్యాయులు విద్యను బోధించేవారు. 2019 వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా సంస్కరణల పేరుతో.. 3, 4, 5 తరగతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనం చేసింది. అప్పటి నుంచి నాగిరెడ్డిపాలెం పాఠశాల విద్యార్థుల హాజరు క్రమేపీ తగ్గిపోతూ వస్తోంది. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో 1, 2 తరగతులను పాఠశాలలో ఏర్పాటు చేశారు. 1వ తరగతికి ముగ్గురు విద్యార్థులు మాత్రమే వస్తున్నారని ఆ పాఠశాల ఉపాధ్యాయని సుధాలక్ష్మి చెబుతున్నారు. గత ఐదేళ్ల వరకు 50 మంది విద్యార్థులు.. ఇద్దరు ఉపాధ్యాయులు ఇక్కడ ఉండేవారు. తరగతుల విలీనంతో దూర ప్రాంతాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలోని ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గు చూపుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

ఉద్యోగ అవకాశాల కల్పనకు.. ఈఎల్ఐ

● రీజినల్ పీఎఫ్ కమిషనర్ ప్రభు దుత్తా పృష్టి

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి ఆధారిత ప్రోత్సాహక(ఈఎల్ ఐ)పథకాన్ని ప్రవేశపెట్టిందని గుంటూరు రీజినల్ పీఎఫ్ కమిషనర్ -1 ప్రభు దుత్తా పృష్టి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలు ద్వారా అన్ని రంగాల్లో సామాజిక భద్రతను పెంపొందిచవచ్చునని తెలిపారు. మొదటి సారి ఉద్యోగంలో చేరిన వారికి ఈ పథకం కింద ఒక నెల జీతం(గరిష్ఠంగా రూ. 15 వేలు) ప్రోత్సాహకంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. మరిన్ని ఉద్యోగాలు కల్పించేందుకు అన్ని రంగాల్లోని యాజమానులకు రెండేళ్ల పాటు ఈ ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందని తెలిపారు. తయారీ రంగానికి సంబంధించిన యాజమాన్యంకు మరో రెండేళ్ల పాటు అదనంగా ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందని రీజనల్ పీఎఫ్ కమిషనర్ ప్రభు దుత్తా పృష్టి వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో ఐదు పథకాల ప్యాకేజీ కోసం రూ. 2 లక్షల కోట్లు కేటాయించిందని తెలిపారు. అందులో ఈఎల్ఐ పథకం కోసం రూ.99,446 కోట్లతో దేశంలో 3.5 కోట్ల ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వం లక్ష్యం అని వివరించారు. మొదటి సారిగా ఈపీఎఫ్ లో నమోదు చేసుకున్న ఉద్యోగులకు వారి నెల వేతనం రూ. 15 వేలను రెండు విడతలుగా ఉద్యోగులకు అందించడం జరుగుతుందని తెలిపారు.

పశ్చిమానికి జలహారం

ఉమ్మడి జిల్లాలో ప్రతిపాదించిన వాటర్ గ్రిడ్‌నమూనా

నిత్యం కరువు కాటకాలతో, తాగునీటి సమస్యలతో సతమతమయ్యే పశ్చిమ ప్రాంతానికి మంచి రోజులొచ్చాయి. పల్లెల దాహం తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం నడుం బిగించింది. సమగ్ర ప్రణాళికలతో వాటర్‌గ్రిడ్‌కు రూపకల్పన చేసింది. అందులో భాగంగా జేజేఎం, ఆర్‌డబ్ల్యూఎస్‌ను అనుసంధానం చేసి వెలిగొండ నీటిని తాగునీటి అవసరాలకు మళ్లించేందుకు కసరత్తు చేస్తోంది. వెలిగొండ ఫేజ్-1 పేరుతో రూ.1,290 కోట్లు మంజూరు చేసి తాగు నీటి పథక నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఆ పథకానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుక్రవారం మార్కాపురం వద్ద శంకుస్థాపన చేయనున్నారు.

- తాగునీటి కోసం వాటర్ గ్రిడ్‌కు రూపకల్పన
- వెలిగొండ ఆధారంగా రూ.3,199.60 కోట్లతో 1,482 ఆవాసాలకు సరఫరాకు రూపకల్పన
- రూ.1,290 కోట్లతో తొలిదశ పనులకు నేడు డిప్యూటీ సీఎం శంకుస్థాపన
- మార్కాపురం వద్ద కార్యక్రమం
- భారీ ఏర్పాట్లలో అధికార యంత్రాంగం

ఒంగోలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా గాలికి వదిలేయడంతో 2023 నాటికే పథకం కాల పరిమితి పూర్తయి పనికి రాకుండా పోయింది. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పథకాన్ని సద్వినియోగం చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని గడువు కోరి మరో మూడేళ్ల అదనపు సమయం పొందింది. తదనుగుణంగా జేజేఎంతో ఆర్‌డబ్ల్యూఎస్ పథకాలను కేంద్ర ప్రభుత్వం అనుసంధానం చేసి అందుబాటులో ఉన్న ప్రధాన నీటి వనరుల నుంచి నీటిని తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ తాగునీరు అందించే పథకాలకు రూపకల్పన చేసింది.

ప్రణాళిక ఇదీ..

- జిల్లాల వారీ వాటర్ గ్రిడ్‌ల పేరుతో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటుకు ప్రతిపాదించారు.
- ఉమ్మడి జిల్లాలోని చీరాల మినహా మిగిలిన 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 1,988 ఆవాసాలకు నీరందించేందుకు రూ.4,216.10 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రతిపాదించారు.
- అందులో వెలిగొండ ఆధారంగా రూ.3,199.60 కోట్లతో 1,462 ఆవాసాలకు రెండు దశల్లో ప్రతిపాదించారు.
- రామతీర్థం రిజర్వాయర్ ఆధారంగా రూ.568.42 కోట్లతో 318 ఆవాసాలకు, గుండ్లకమ్మ ద్వారా రూ.448.03 కోట్లతో 198 ఆవాసాలకు నీటి సరఫరాకు ప్రతిపాదించారు.
- ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకొని వాటికి కొత్తగా ప్రతిపాదించే పథకాలను అనుసంధానం చేసి ఇంటింటికీ నీరు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం.
- ఇందులో ప్రస్తుతం ఉన్న ఓవర్‌హెడ్ లేదా భూమిపై ఉండే చిన్నపాటి రిజర్వాయర్లకు అదనంగా మరో 81 కొత్తవి నిర్మించనున్నారు.

వెలిగొండ నీటి తరలింపు ప్రణాళిక ఇదీ..

- వెలిగొండ ఆధారంగా రెండు దశల్లో తాగునీటి వనరులు కల్పించేలా ప్రతిపాదనలు చేశారు. పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం నియోజకవర్గాలకు పూర్తిగానూ, కొండపిలోని మర్రిపూడి, కందుకూరు నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలనూ ఇందులో ప్రతిపాదించారు.
- ఈ ప్రాంతాలకు వెలిగొండ నీరు అందించేందుకు గొట్టిపడియ ఆనకట్ట లోపలి భాగంలో భారీ ఇన్‌టేక్‌వెల్‌ను నిర్మాణం చేశారు. రూ.7.3 కోట్లతో దానిని పూర్తి చేశారు.
- ఇన్‌టేక్‌వెల్ నుంచి వెలిగొండ నీటిని డ్యామ్ వెలుపల సుమారు 12 ఎకరాల్లో పంపుహౌస్‌లను నిర్మించి, అక్కడి నుంచి మూడు మార్గాల్లో పైపులైన్ల ద్వారా ఆయా ప్రాంతాలకు తరలిస్తారు.
- తొలి దశలో రూ.1,290 కోట్లతో 578 ఆవాసాలకు నీరందించాలని ప్రతిపాదించారు. ఇందులో మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాలతో పాటు కొండపిలోని మర్రిపూడి, కందుకూరు నియోజకవర్గంలోని ప్రాంతాలు ఉన్నాయి. తొలిదశ పనులకు ఇప్పటికే టెండర్లు ఖరారయ్యాయి.
- సుధాకర్ ఇన్‌ఫ్రా- ఏఎంఆర్ ఇండియా సంస్థలు జాయింట్ వెంచర్‌గా పనులు పొందినట్లు సమాచారం.

నేడు డిప్యూటీ సీఎం శంకుస్థాపన

మొత్తం సమగ్ర ప్రణాళికలను వాటర్‌గ్రిడ్ పేరుతో రూపొందించింది. అందులో వెలిగొండ నీటి ఆధారంగా రెండు దశల్లో భారీ తాగునీటి ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించింది. అలా రూపొందించిన వాటిలో వెలిగొండ ఫేజ్-1కు శుక్రవారం శంకుస్థాపన జరగనుంది. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి వస్తుండగా మార్కాపురం పట్టణ సమీపంలోని తర్లుపాడులో ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10.45 గంటలకు హెలికాప్టర్‌లో చేరుకొనే సభావేదిక వద్దనే శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. స్థానిక టీడీపీ, జనసేన నాయకులతో కలిసి జేసీ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ గురువారం తుది ఏర్పాట్లు పరిశీలించారు.

అధ్యాపకుడు అశోక్‌కుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, సహ అధ్యాపకులు

కేఆర్‌కే అధ్యాపకుడు అశోక్‌కుమార్‌కు డాక్టరేట్

అద్దంకిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి):కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీవశాస్త్రం అధ్యాపకుడుగా పని చేస్తున్న బొల్లపల్లి అశోక్‌కుమార్‌కు చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పొందారు. చిప్పలేరు నది ముఖద్వారం వద్ద మడ అడవుల జీవ వైవిధ్యం, సంరక్షణపై చేసిన పరిశోధనలో విక్రమ సింహపురి యూనివర్శిటీ, నెల్లూరు వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. మోహనరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అశోక్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

చదువుకు ఆర్థిక సాయం

తన ఇద్దరు పిల్లలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న చెరువుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన మహిళకు గ్రామానికి చెందిన కోయి సత్యనారాయణ కుమారుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శంకరరావు 15వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సాయాన్ని గ్రామ టీడీపీ అధ్యక్షుడు మలాది శివనారాయణ ద్వారా గురువారం ఆ మహిళకు అందజేశారు.

మాట్లాడుతున్న ఎంపీ మాగుంట, పక్కన సీతారామయ్య

'సీవీఎన్' అభివృద్ధికి సహకారం : ఎంపీ మాగుంట

ఒంగోలు కల్చరల్, జూ లై 3(ఆంధ్రజ్యోతి): సీవీఎ న్ రీడింగ్ రూమ్, క్లబ్ అభివృద్ధికి పూర్తి సహకా రం అందిస్తానని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రె డ్డి పేర్కొన్నారు. సీవీఎన్ రీడింగ్ రూము పాలకవ ర్గం ఆధ్వర్యంలో గురువా రం రాత్రి ఇటీవల పీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె.సీతారామయ్యకు సత్కార సభ ఈదుపల్లి గురునాథరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై కె.సీతారామయ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కోడూరి రాధాకృష్ణ, రామిరెడ్డి నితిన్‌రెడ్డి, తోట సాయినవీన్, ఆరిగ వీరప్రతాప్, కరేటి కిరణ్‌బాబు, చక్కా రామకృష్ణారావు, జల్లిపల్లి పూర్ణచంద్రరావు, క్లబ్ మేనేజర్ బి.శివారెడ్డి పాల్గొన్నారు.

విద్యాహక్కుకి.. కొర్రీలు

(5వ పేజీ తరువాయి)

విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు, స్టేషనరీ విక్రయించరాదు. రెగ్యులేటరీ కమిటీ నిర్దేశించిన ఫీజులను బోర్డుల్లో ప్రదర్శించి వసూలు చేయాలి. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేయాలి. అయితే ఈ నిబంధనలను గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని ఏ ప్రైవేటు పాఠశాలలో కూడా కనిపించడం లేదు. ఏ పాఠశాలకు కూడా ఆటస్థలం లేదు. అసలు కొన్ని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులే ఉండరు. అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్ నిబంధనలు పాటించడం లేదు. వందల మందికి ఒకటి రెండు మరుగుదొడ్లు, మూత్రశాలలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా బ్రాంచీలు ప్రారంభించడం, చివరిలో వేరే పేరుతో విద్యార్థుల్ని పరీక్ష పంపడం రివాజుగా మారింది. నిబంధన ప్రకారం అదనపు తరగతి ఏర్పాటు చేస్తే నిర్దేశించిన ఫీజు విద్యాశాఖకు చెల్లించాలి. అనేక పాఠశాలలు అపార్ట్మెంట్లలో నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం 40 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా ఒక్కో గదిలో 50 నుంచి 60 మందిని కుక్కుతున్నారు. ఇలాంటి ఎన్నో నిబంధనలను ఉల్లంఘించి విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వం పేదలకు ప్రవేశాలు కల్పించాలని ఆదేశించినా పట్టించుకోకుండా వ్యతిరేకిస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయా పాఠశాలలపై విద్యాశాఖ దృష్టి సారించింది. ఆర్టీఈ సీట్లు నిరాకరిస్తున్న విద్యా సంస్థల్లో మౌలిక వసతులు, సౌకర్యాలు, ఫీజులు ఇతర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలనకు అధికారులు సిద్ధమవుతున్నారు.

ఉచితానికి.. బస్సులేవి?

(5వ పేజీ తరువాయి)

పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో బస్సుల సంఖ్య పెంచడంతో పాటు అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాల్సి ఉంది. ఇక గ్రామాల్లోకి బస్సు వెళ్లడానికి రోడ్లు సరిగ్గా లేవు. ఉచిత బస్సు పథకం అమలయ్యే నాటికి ఆయా రూట్లలో నూతనంగా బస్సు సర్వీసులను నడపడంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ఇందుకు అవసరమైన అదనపు బస్సులు, మౌలిక వసతుల కల్పనపై కూడా కసరత్తు జరగాలి.

ఆర్టీసీకి ఎదురయ్యే సవాళ్లు..

- మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కాగానే ఒక్కసారిగా బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.
- ఉచితం అమల్లోకి రాగానే దాదాపు ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలనే డిమాండ్లు పెద్దఎత్తున ప్రభుత్వానికి చేరతాయి. రాజకీయంగా కూడా నేతలపై ఒత్తిడి పెరుగుతుంది.
- రహదారుల మరమ్మతు పనులు మరింత వేగవంతంగా చేపట్టి.. బస్సుల రాకపోకలకు అనుగుణంగా సిద్ధం చేయాలి.
- మొత్తం సర్వీసుల్లో దాదాపు ఎక్కువగా అద్దె బస్సులతోనే నెట్టుకు రావాల్సిన దయనీయ పరిస్థితిని ఆర్టీసీ ఎదుర్కొంటోంది.
- అధ్వానంగా ఉన్న రోడ్లమీద బస్సుల రాకపోకలతో వాటి కండీషన్ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

డేటా విజువలైజేషన్‌లో అద్దంకి విద్యార్థి ప్రతిభ

జయంత్

అద్దంకిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అద్దంకికి చెందిన పొన్నలూరి జయంత్ డేటా విజువలైజేషన్‌లో ఆల్ ఇండియా స్థాయిలో ఆరవ స్థానం సాధించాడు. జయంత్ గుంటూరులో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు.గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ ప్రాజెక్టును నిర్వహించింది. దీనిలో సుమారు 3 లక్షల మంది పాల్గొనగా, టాప్ 30లో జయంత్‌కు 6వ స్థానం రావడం గర్వంగా ఉందని పలువురు అభినందలు తెలియజేశారు. జయంత్‌కు ప్రభుత్వం సర్టిఫికెట్‌తో పాటు, 20 వేల రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందించనున్నారు.

పొగాకు రైతులకు

స్వల్ప ఊరట

- తగ్గిన నోబిడ్‌లు, పలు గ్రేడ్‌ల ధరల్లో కాస్త పెరుగుదల
- కనిగిరి కేంద్ర పరిధిలో బోర్డు ఈడీ పర్యటన
- ఒంగోలు-2 కేంద్రాన్ని సందర్శించిన ఆర్‌ఎం

అలవలపాడులో రైతులతో మాట్లాడుతున్న ఈడీ విశ్వశ్రీ

మార్కెట్లో తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న పొగాకు రైతులకు గురువారం కాస్తంత ఊరట లభించింది. ఇప్పటి వరకు సగటున రోజువారీ కొన్ని కేంద్రాల్లో 35 నుంచి 40శాతం వరకు, మొత్తం దక్షిణాదిలో 25శాతానికిపైగా ఉంటున్న నోబిడ్‌లు గురువారం కొద్దిగా తగ్గాయి. రెండు రీజియన్లలో సగటున 17.15శాతం బేళ్లు మాత్రమే నోబిడ్‌లు అయ్యాయి. బుధవారం నోబిడ్‌ల శాతం 26.30శాతంగా ఉంది. మీడియం, లోగ్రేడ్‌ల ధరలు కూడా ఇంతకుముందు వరకు ఉన్న దానికన్నా కిలోకు రూ.10 నుంచి రూ.20 వరకు పెరిగినట్లు రైతులు చెబుతున్నారు. మార్కెట్ తీరుపై బుధవారం గుంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయంలో కీలక సమావేశం జరిగిన మరుసటి రోజే ఈ మార్పు కనిపించడం విశేషం.

ఒంగోలు జూలై 3(ఆంధ్రజ్యోతి) : దక్షిణాదిలోని రెండు రీజియన్లలో బుధవారం వేలానికి 10,064 బేళ్లు వచ్చాయి. 6,451 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. వాటిలో 2,645 బేళ్లు అధికారులు సూచించిన ధరకు వ్యాపారులు కొనుగోలు చేయక నోబిడ్‌లు అయ్యాయి. అదే గురువారం నాటి మార్కెట్ పరిశీలిస్తే ఆయా వేలం కేంద్రాలకు 9,630 బేళ్లు వచ్చాయి. 7,184 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 2,456 బేళ్లను తిరస్కరించారు. వాటిలో 1,706 బేళ్లు మాత్రమే నోబిడ్‌లు అయ్యాయి. అంటే వేలంకు వచ్చిన వాటిలో సుమారు 17.15శాతం మాత్రమే నోబిడ్‌లు అయ్యాయి. బుధవారం వేలంలో పొదిలి, కలిగిరి, డీసీపల్లి, ఒంగోలు-1, ఒంగోలు-2 తదితర కేంద్రాల్లో 30 నుంచి 35 శాతం బేళ్లు నోబిడ్‌లు ఉన్నాయి. గురువారం ఏ కేంద్రంలోనూ 25 శాతం మించి లేదు. పలు కేంద్రాల్లో గతం కన్నా మీడియం, లో గ్రేడ్ ధరలు స్వల్పంగా పెరిగాయి. మొత్తంగా రీజియన్‌లో గరిష్ట ధర కిలో రూ.280 పలుకగా కనిష్ట ధర కిలో రూ.180గా ఉంది. పొగాకు బోర్డు ఈడీ విశ్వశ్రీ గురువారం కనిగిరి వేలం కేంద్ర పరిధిలో పర్యటించారు. అక్కడి వేలంకేంద్రంలో కొనుగోళ్ల పరిశీలనతో పాటు పీసీపల్లి మండలంలో రైతుల ఇళ్లకు వెళ్లి పొగాకు నిల్వలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. పొగాకు బోర్డు ఆర్‌ఎం శీలం రామారావు గురువారం ఒంగోలు-2 వేలం కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. రైతులతోనూ, బయ్యర్లతోనూ మాట్లాడారు.

ఓటుకు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలి

- ఆర్డీవో లక్ష్మీప్రసన్న

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ఒంగోలు కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటుకు ఆధార్‌నంబరును తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని ఆర్డీవో లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. అర్హత ఉన్నప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఒంగోలులోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం గుర్తింపు ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం దేశంలో ఏ పౌరుడికైనా ఒకచోట ఒక ఓటు మాత్రమే ఉండాలని నిబంధనలు చెప్తున్నాయన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా కొంత మంది రెండు, మూడు చోట్ల ఓట్లు కలిగి ఉన్నారని, అటువంటి ఓట్లను ఆధార్ అనుసంధానంతో తొలగిస్తామని చెప్పారు. రెండు ఓట్లు కలిగి ఉన్నవారు ఎక్కడైతే నివాసం ఉంటున్నారో అక్కడే తమ ఓటును కలిగి ఉండే విధంగా రాజకీయపార్టీలు కూడా సహకరించాలన్నారు. ఓటుకు ఆధార్ నంబరు అనుసంధానం చేసుకొని ఓట్లను తొలగిస్తామని పేర్కొన్నారు. ఒంగోలు నియోజకవర్గ ఓటర్ల జాబితా ఎటువంటి తప్పులు లేకుండా సరి చేస్తామన్నారు. 18 ఏళ్ళు నిండిన వారందరికి ఓటు హక్కుతో పాటు కొత్త పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు రాజకీయ పార్టీల నాయకులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లడంతో వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమావేశంలో తహసీల్దార్ మధుసూదనరావు, ఏపీసీ సుధాకరరావు, ఎన్నికల సెల్ డీటీ సలోమి, పద్మజనాయుడు, సాయి, దాసు, రాజకీయ పార్టీల ప్రతినిధులు స్వరూప్, క్రాంతికుమార్, గుర్రం సత్యనారాయణ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజూ ఇద్దరు మంత్రులు

- ఉత్సాహంగా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం
- జరుగుమల్లిలో పాల్గొన్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట
- ఏలూరు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి
- పలుచోట్ల ఇతర కీలక నేతల హాజరు

ఒంగోలు జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సుపరిపాలనకు తొలి అడుగు-ఇంటింటికీ టీడీపీ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ చేపట్టిన కార్యక్రమం రెండో రోజైన గురువారమూ జిల్లాలో కొనసాగింది. కీలక ప్రజాప్రతినిధులతో పాటు క్షేత్రస్థాయిలోని నాయకులు, కార్యకర్తలు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఏడాది కాలంలో ప్రజాప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా పథకాల లబ్ధిగురించి అడిగి తెలుసుకుంటూ ముఖ్యనేతలు సాగుతున్నారు. అదే సమయంలో ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలపై పెద్దసంఖ్యలో కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. గురువారం జరుగుమల్లిలో జిల్లాకు చెందిన రాష్ట్రమంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. పొదిలి మండలం ఏలూరులో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తోపాటు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో రూ.3.90 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ సంతనూతలపాడు మండలం రుద్రవరంలో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి ప్రభుత్వ విజయాలను వివరించగా, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి గిద్దలూరు మండలం తిమ్మాపురంలో పాల్గొన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి త్రిపురాంతకం మండలం నడిగడ్డలో ఈ కార్యక్రమం నిర్వహించగా పెద్దసంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. దర్శి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు నేతృత్వంలో పార్టీ శ్రేణులు దర్శిలోని పలు వార్డులలో పర్యటించారు. అలాగే జిల్లాలోని పలు ఇతర ప్రాంతాల్లోనూ స్థానిక నేతలు ఇంటింటికీ తిరిగి సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

జరుగుమల్లిలో ప్రచారంలో పాల్గొన్న మంత్రి స్వామి,ఎంపీ మాగుంట, మారిటైం బోర్డు చైర్మన్ సత్య తదితరులు

ఇంకొల్లులో జరుగుతున్న పాతమద్రాసు రోడ్డు పనులు

పాతమద్రాసు రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

ఇంకొల్లు,జూలై 3,(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు టు పర్చూరు పాత మద్రాసు రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు.ఇంకొల్లులోని వైజంక్షన్ నుంచి ప్రస్తుతం ఉన్న రోడ్డుపై గుంతలు పూడ్చుతున్నారు.పర్చూరు వరకు రోడ్డుకు రెండు వైపుల విస్తరణ చేసి 10 మీటర్ల రోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు.ఇందుకు కూటమి ప్రభుత్వం రూ.23.80లక్షలు మంజూరు చేసింది. వంకాయలపాడు యార్డు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ఇంకొల్లు నుంచి వంకాయలపాడు వరకు ముందుగా రోడ్డుపై ఉన్న పెద్ద పెద్ద గుంతలను పూడ్చే పనులు చేపట్టారు. రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాణాంతక వ్యాధులకు వారధిగా ప్లాస్టిక్

పర్చూరు, జులై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రాణాంతక వ్యాధులకు వారధిగా ప్లాస్టిక్ మారిందని, ప్రజల్లో నేడు అనేక నూతన వ్యాధులకు విచక్షణా రహితంగా ప్లాస్టిక్ వాడకమే ప్రధాన కారణమని ఉప్పుటూరు హోమియో వైద్యుడు దాసరి చంద్రశేఖర్ అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల రహిత దినోత్సవం సందర్భంగా గురువారం పర్చూరు మండలం ఉప్పుటూరులో ప్రభుత్వ హోమియో వైద్యశాల సిబ్బందితో ప్రజలకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాఠశాల విద్యార్థులు, ఆశావర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవోలపై చర్యలు

వేటపాలెం(చీరాల), జూలై 3 : పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. వేటపాలెం మండల పరిధిలోని పుల్లరిపాలెం గ్రామంలో గురువారం డీపీవో ప్రభాకరరావు పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలో వీధులు అపరిశుభ్రంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆ పంచాయతీ కార్యదర్శి నక్కల శ్రీనివాసరావును సస్పెండ్ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం శ్రీనివాసరావుపై చర్యలకు కమిషనరేట్‌కు సిఫారసు చేశారు.

పొగాకు కొనుగోళ్లను వ్యాపార దృక్పథంతో చూడవద్దు

పంగులూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం నల్లబర్లీ పొగాకు రైతులను ఆదుకునే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కొనుగోళ్ల విషయంలో బయ్యర్లు, అధికారులు వ్యాపార దృక్పథం విడనాడాలని రైతు సంఘం ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. గురువారం పంగులూరు కొనుగోలు కేంద్రం వద్ద పొగాకు కొనుగోళ్లను సంఘం ప్రతినిధులు వినోద్‌బాబు, తలపనేని రామారావులు పరిశీలించారు. మల్లారెడ్డి, సుధాకర్, స్వామి, కాంతయ్య, సాంబశివరావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


మరియకుమారి మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ సుబ్బరాజు

ప్రియుడిపై అనుమానంతో సహచరి ఆత్మహత్య

అద్దంకి,జూలై3(ఆంధ్రజ్యోతి): సహజీవనం చేసే వ్యక్తిపై అనుమానంతో మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. అద్దంకిటౌన్ సీఐ సుబ్బరాజు కథనం మేరకు పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం జంగాలపల్లికి చెందిన మరియకుమారికి శావల్యాపురం మండలం ముంద్రువారిపాలెంకు చెందిన ఇజ్రాయిల్‌తో వివాహం జరిగింది. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా పెద్దల సమక్షంలో విడిపోయారు. ముంద్రువారిపాలెంలో ఉన్న సమయంలో వినుకొండ మండలం పెద కంచర్లకు చెందిన ఆటో డ్రైవర్ కంచర్ల శ్రీనివాసరావుతో పరిచయం ఏర్పడింది. 2017 నుంచి ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. 2021 నుంచి అద్దంకి మండలంలోని తిమ్మాయపాలెం సమీపంలో ఉన్న ఇటుకబట్టీల వద్ద ఉంటున్నారు. ముగ్గురు పిల్లలను ముండ్లమూరు మండలం శంకరాపురం హైస్కూల్‌లో చదివించుకుంటున్నారు. శ్రీనివాసరావుకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానం మరియకుమారికి కలిగింది. ఈ క్రమంలో స్కూల్‌లో చదువుతున్న పిల్లలను తీసుకువచ్చేందుకు శ్రీనివాసరావు గురువారం సాయంత్రం వెళ్లగా మరియకుమారి నివాసం ఉండే రేకుల షెడ్‌లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఇంటికి వచ్చి చూడగా ఉరివేసుకొని ఉండటంతో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటనా స్థలాన్నిసీఐ సుబ్బరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు.

అవీ.. ఇవీ

కొనుగోలు చేసిన బేళ్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ సింగారావు

నల్లబర్లీ పొగాకు కొనుగోళ్ల పరిశీలన

పంగులూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి):పంగులూరు మార్కెట్ యార్డ్ లోని నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సింగారావు గురువారం పరిశీలించారు. నాలుగు రోజులుగా రైతుల నుంచి కొనుగోలు చేసిన పొగాకు బేళ్ల వివరాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు (457 బేళ్లు) 390 క్వింటాళ్ళ 35 కిలోల పొగాకు కొనుగోలు చేసినట్లు పీఏసీఎస్ సీఈవో రావూరి లక్ష్మి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన పొగాకు బేళ్లను గ్రేడ్‌ల వారీగా పరిశీలించి హెచ్‌డీఆర్, రూ. 12 వేలు, హెచ్‌డీఎం రూ. 9 వేలు, హెచ్‌డీఎక్స్ రూ. 6 వేలుగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రోజువారీ కొనుగోళ్ల వివరాలను తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆదిరెడ్డి, కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఒకేషనల్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న విద్యాకమిటీ చైర్మన్ సౌజన్య

ఒకేషనల్ ల్యాబ్‌ని సద్వినియోగం చేసుకోవాలి

చినగంజాం, జూలై 3(ఆంధ్రజ్యోతి) : పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒకేషనల్ ల్యాబ్‌ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చినగంజాం జడ్పీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్.సౌజన్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒకేషనల్ ల్యాబ్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ ఒకేషనల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారు నిత్యజీవితంలో దానిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఒకేషనల్ ల్యాబ్ వలన కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ సాయిబాబా, ఉపాధ్యాయులు కుమార్, ఎస్.నరసింహారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బూదవాడ ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

నూతన పీఆర్సీని అమలు చేయాలి

● ఏపీటీఎఫ్ డిమాండ్

పంగులూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏ వెంటనే చెల్లించడంతో పాటు నూతన పీఆర్సీని అమలు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కంకణాల శ్రీనివాసరావు, చేజర్ల చెంచు రామారావు డిమాండ్ చేశారు. గురువారం బూదవాడలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. విద్యారంగ ప్రగతికి, ఉపాధ్యాయ సంక్షేమానికి ఏపీటీఎఫ్ నిరంతరం కృషిచేస్తున్నదన్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు తన్నీరు వెంకటరావు, రహంతుల్లా రాష్ట్రకౌన్సిలర్ జేవీఆర్, చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హరిహర గోకులం గోశాలలో పీఠాధిపతులను సత్కరిస్తున్న హిందూ సంఘాల ప్రతినిధులు

శింగరకొండలో పలువురు పీఠాధిపతుల పూజలు

అద్దంకి, జూలై3 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు ఖచ్చితంగా సనాతన ధర్మం అలవరచాలని అయోధ్య 1008 అనంతశ్రీ విభూషిత పీఠాధిపతి శరణ్ జీ మహరాజ్ అన్నారు. విజయవాడ నుంచి పొదిలి వెళ్తూ గురువారం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు, పూజారులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం సమీపంలో ఉన్న హరిహరగోకులం గోశాల వరకు గుర్రపు బండి పై ఊరేగింపుగా వచ్చారు. గోపూజ నిర్వహించారు. అనంతరం హిందూ ధర్మాన్ని గురించి ప్రసంగించారు. గోశాల నిర్వాహకుడు గోనుగుంట సుబ్బారావు సేవలను అభినందించారు. ఇంకా పీఠాధిపతుల్లో విశ్వకుంటుం ఆఖారా, ముంబాయి 1008 మహామండేలేశ్వరి పీఠాధిపతులు పద్మావతి, చిన్న మస్తాదేవి, మహాశక్తి పీఠాధిపతులు శంకర విశ్వేశ్వరానంద తదితరులు ఉన్నారు.

పంగులూరు ఏపీఎంగా కోటేశ్వరరావు

పంగులూరు,జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల ఏపీఎంగా సి.హెచ్.కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన జ్యోతి ప్రసాద్ అద్దంకి బదిలీ కాగా అద్దంకి ఏపీఎంగా పనిచేస్తున్న కోటేశ్వరరావు బదిలీపై పంగులూరుకు వచ్చారు. కోటేశ్వరరావు గురువారం విధులను చేపట్టారు.

అద్దంకి ఆర్టీసీపై అధికారుల దృష్టి

గాడిలో పెట్టేందుకు చర్యలు

8 న మంత్రితో 5 కొత్త బస్సులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు

అద్దంకి,జూలై3(ఆంధ్రజ్యోతి): అద్దంకి ఆర్టీసీని గాడిలో పెట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఒకప్పుడు అద్దంకి డిపో రాష్ట్ర, రీజయన్ స్థాయిలో అన్ని విభాగాలలో ముందు వరుసలో నిలిచేది. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో ఆలనా పాలనా లేకుండా పోవటంతో పాటు, కొవిడ్ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు రద్దు కావటంతో గ్రామీణ ప్రాంత ప్రజలు రవాణాకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకున్నారు. అనంతరం ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్ సర్వీసులు మార్పు చేసి నడపటంలో అద్దంకి ఆర్టీసీ డిపో ఒకింత వైఫల్యం చెందిందనే విమర్శలు ఉన్నాయి. పాత పద్ధతినే అవలంబిస్తూ మొక్కుబడిగా సర్వీసులు నడుపుతూ ఆదాయం రావటం లేదని సాకు చూపి సర్వీసులు రద్దు చేయటమే కాని వేరే మార్గాలలో నడిపి ఆదాయం పెంచుదామనే ఆలోచన అధికారులు లేదని ప్రయాణికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో అద్దంకి డిపో ఉనికి కోల్పోతుందనే విధంగా మారుతుందని కార్మికులు సైతం ఆందోళన చెందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి రవికుమార్ పలుమార్లు అద్దంకి డిపో అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించారు. దీంతో అద్దంకి డిపోను గాడిలో పెట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఇటీవల ఆర్టీసీ నెల్లూరు ఈడీ మార్గమధ్యంలో వెళ్తూ అద్దంకి డిపోను ఆకస్మికంగా పరిశీలించి, పరిస్థితులను గమనించి అధికారులపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో ఇటీవల వరుసగా గుంటూరు ఆర్ఎం, బాపట్ల డీపీటీవోలు వరుస తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్టాండ్ కు రంగు వేయిస్తున్నారు. ప్లాట్‌ఫాంల వద్ద కొత్త బోర్డులు ఏర్పాటు, బస్సుల వేళలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నారు. బస్టాండ్‌ను ఆధునీకరించటం ఒక ఎత్తైతే వీటన్నింటికి మించి రద్దయిన బస్ సర్వీసుల స్థానంలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సర్వే చేసి ఆయా రూట్లలో బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాలను ఆయా గ్రామాలకు మంత్రి రవికుమార్ వెళ్ళిన సమయంలో కూడా స్థానికులు అడుగుతున్నారు. అదే సమయంలో గతంలో నడిపిన చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ సర్వీస్‌లతో పాటు ఇతర దూరప్రాంత బస్ సర్వీసులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఈ నెల 8వ తేదీ అద్దంకి డిపోలో 5 కొత్త బస్సులు ప్రారంభించేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా అద్దంకి డిపో పరిస్థితి, గ్రామీణ ప్రాంతాలకు బస్ సర్వీస్‌ల పెంపుపై కూడా చర్చించే అవకాశం ఉంది. దీంతో ముందస్తుగానే ఉన్నతాధికారులు అన్ని రకాలుగా సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

అద్దంకి ఆర్టీసీ బస్టాండ్

ఆర్టీసీ బస్టాండ్‌లో వేస్తున్న రంగులు

సాగర్ కాలువలకు మరమ్మతులు

శరవేగంగా సాగుతున్న పనులు

ముళ్ల చెట్ల తొలగింపు

పూడిక తీత పనులకు శ్రీకారం

పర్చూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సాగర్ నీటి ప్రవాహానికి ఆటంకంగా మారిన చిల్లచెట్లు, ముళ్ల పొదలు, పూడిక తీత పనులు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో సాగర్ కాలువను పూర్తిగా నిర్లక్ష్యం చేయటంతో ఎక్కడ చూసినా చిల్ల చెట్లు, ముళ్ల పొదలతో నిండిపోయి, నీటి ప్రవాహం సక్రమంగా జరగక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీనికి తోడు పర్చూరు ఆయకట్టు చివరి భూములు కావటంతో సమస్య జటిలంగా మారింది. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలువల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించింది. కాలువ మరమ్మతులు, చిల్లచెట్ల తొలగింపు, పూడిక తీత పనుల అంచనాలను తయారు చేసి ప్రభుత్వానికి పంపటంతో అమోదం లభించింది. పర్చూరు మండల పరిధిలోని నూతలపాడు మైనర్‌కు ఓఅండ్ఎంకు సంబంధించి 16 పనులకు గాను రూ.62.70 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో ప్రస్తుతం సాగర్ కాలువలో పూడికతోపాటు, చిల్ల చెట్ల తొలగింపు పనులు చేస్తున్నారు.పారదర్శకంగా పనులు జరగాలన్న ఉద్దేశంతో నీటి సంఘాలకు ప్రభుత్వం అప్పగించింది. ప్రస్తుతం పనులు శరవేగంగా సాగుతున్నాయి. కాలువల మరమ్మతు పనులను ఎన్ఎస్పీ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

నూతలపాడు మైనర్ వద్ద సాగర్ కాలువలో పూడిక తీస్తున్న ఎక్స్‌కవేటర్ (ఇన్‌సెట్లో) ముళ్ల చెట్లు, పూడిక తొలగించటంతో సాగర్ కాలువ ఇలా..

చిత్తడిగా రహదారులు - దుర్గంధంతో డ్రెయిన్లు

● రాకపోకలకు ప్రజల ఇబ్బందులు

చీరాల, జూలై 3 : చీరాల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపాటి వర్షాలకు కూడా ప్రధాన రహదారులు చిత్తడిగా మారుతున్నాయి. పలు చోట్ల పారుదల లేక డ్రయిన్‌లు దుర్గంధాలతో దర్శనమిస్తున్నాయి. డ్రయిన్‌లు నిండి దుర్వాసన రావడంతో ఆయా ప్రాంతాల్లో ప్రజలు రాకపోకలు సాగించాలంటే నానా యాతన పడుతున్నారు. డ్రయిన్‌లు శిథిలావస్థకు చేరడంతో వాటిలోని వ్యర్థ జలాలు రోడ్లపైకి చేరుతున్నాయి. పైగా కొన్నిచోట్ల చెత్త సేకరణ అసంపూర్తిగా ఉంటోంది. దీంతో వైరల్ ఫీవర్‌లు విజృంభిస్తున్నాయి. ఈక్రమంలో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ముక్కోణపు పార్క్ సమీపంలో సులభ్ కాంప్లెక్స్ నుంచి వచ్చే వ్యర్థాలను డ్రయిన్‌లకు కలిపారు. కానీ ఆ ప్రాంతంలో పారుదల సక్రమంగా లేదు. దీంతో అక్కడ దుర్వాసనలు వెదజల్లుతోంది. ఇదిలా ఉండగా ఇటీవల చిత్తడిగా కురుస్తున్న వర్షం కారణంగా పలు ప్రధాన రహదారులు అధ్వానంగా మారాయి. ఈక్రమంలో డ్రయిన్‌లు, పారిశుధ్య నిర్వహణ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

వ్యర్థాలతో నిండిపోయిన డ్రయినేజీ

పేరుకుపోయిన చెత్తా చెదారం

మాటలు చెప్పం..అభివృద్ధి చేసి చూపాం

సుపరి పాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యే కొండయ్య

రామకృష్ణాపురం(చీరాల), జూలై 3 : 'గత ప్రభుత్వంలా ప్రజలకు మాయ మాటలు చెప్పడం లేదు. ఏడాది పాలనలో అభివృద్ధి చేసి చూపామని' ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం మండల పరిధిలోని రామకృష్ణాపురంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆ ప్రాంత ప్రజలు కొండయ్యకు ఘన స్వాగతం పలికారు. ఈక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. గత ప్రభుత్వ తీరును ఎండ గట్టారు. సూపర్ సిక్స్ గ్రాండ్ సక్సెస్ అని అందరిని ఉత్సాహ పరిచారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో సుపరి పాలనలో తొలి అడుగు కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం

యద్దనపూడి : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన చేస్తున్నారని టీడీపీ మండల అధ్యక్షులు నల్లపనేని రంగయ్యచౌదరి అన్నారు. రెండవ రోజుగురువారం యద్దనపూడి మండలం లోని సూరవరపుపల్లి గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామ టీడీపీ నాయకులు ఇంటింటా తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రావిపాటి సీతయ్య, గుదే తారకరామారావు, కోయస తీష్, కొరిటాల వంశీకృష్ణ, నర్రా చంద్రశేఖర్, కె చినసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా నల్లబర్లీ కొనుగోళ్లు

ఇంకొల్లు,జూలై 3,(ఆంధ్రజ్యోతి) : సన్న, చిన్నకారు రైతులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో రాజకీయాలకు అతీతంగా మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో నల్లబర్లీ పొగాకు కొనుగోళ్ల చేపట్టిందని పర్చూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుంజి వెంకట్రావు అన్నారు.పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు ప్రతి రైతు నుండి పూర్తిస్థాయిలో పొగాకు కొనుగోలు చేయాలని అధికారులకు సూచనలు చేసినట్లు వెంకట్రావు తెలిపారు. ఇంకొల్లులో పొగాకు కొనుగోలు కేంద్రంలో గురువారం వెంకట్రావు,మార్క్‌ఫెడ్ డిఎం కరుణశ్రీ కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రాజకీయాలకు అతీతంగా రైతులు తమ పంటను అమ్ముకోవాలని వారు సూచించారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, బయ్యర్ రాధాకృష్ణ, టీడీపీ నాయకులు కరి శ్రీనివాసరావు, వలేరు మార్క్, చిలుకూరి శ్రీనివాసరావు,గుది సీతారామయ్య,అన్నెం వెంకట్రావు,పొగాకు రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు

అభిమానుల అత్యుత్సాహం

అనసూయ అసహనం

చీరాల, జూలై 3 : చీరాలలో సినీ నటి, బుల్లితెర యాంకర్ అనసూయ భరద్వాజ్ అసహనం చెందారు. గురువారం ఉదయం పట్టణంలో ఓ వస్త్ర దుకాణం ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. అయితే పర్యవేక్షణ లోపంతో కారు నుంచి అనసూయ దిగి దుకాణం వద్దకు చేరేలోపే పెద్ద ఎత్తున అభిమానులు ఆమెను చూసేందుకు ఎగబడ్డారు.

దీంతో అనసూయ వెనుదిరిగి కారు వద్దకు చేరడంతో దుకాణ నిర్వాహకులు, పోలీసులు సర్ది చెప్పి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం కార్యక్రమంలో అనసూయ పాల్గొన్నారు. అనసూయ రాకపై ఉన్న శ్రద్ధ భద్రతపై పెట్టకపోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి.

బల్లికురవలో దివ్యాంగ పింఛన్‌లు పొందుతున్న వారికి నోటీస్‌లు అందజేస్తున్న సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్

దివ్యాంగ పింఛన్ల పునఃపరిశీలన

● లబ్ధిదారులకు నోటీస్‌లు

● నేటి నుంచి విడతల వారీగా తనిఖీలు

బల్లికురవ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా బోగస్ సర్టిఫికెట్లు పెట్టి పెద్ద ఎత్తున దివ్యాంగుల పింఛన్లను కొందరికి మంజూరు చేశారు. ఈ పింఛన్లపై కూటమి ప్రభుత్వానికి, అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో పింఛన్ల పునః పరిశీలనకు రంగం సిద్ధం అయింది. బల్లికురవ మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో మొత్తం 789 మంది దివ్యాంగ పింఛన్లు పొందుతున్నారు. వీరిలో చేతులు కాళ్లు సరిగా లేని వారు మతి స్థిమితం లేని వారు 333 మంది ఉన్నారు. వీరి పింఛన్ల పునఃపరిశీలన చేసేందుకు అన్ని సచివాలయల వెల్ఫేర్ అసిస్టెంట్లు వారికి రెండు రోజుల నుంచి నోటీస్‌లు అందజేస్తున్నారు. 4 వ తేదీన చీరాల ఏరియా వైద్యశాలకు వచ్చి మీ వద్ద ఉన్న దివ్యాంగ సర్టిఫికెట్లు అందజేయాలని లేకుంటే పింఛన్ రద్దు అయ్యే అవకాశం ఉందని నోటీస్‌లో పొందుపరిచారు. ఈ నెలలో 10, 11, 16, 17 తేదీలలో కూడా కొంత మందికి విడతల వారీగా పింఛన్ల పరిశీలన వైద్యుల సమక్షంలో జరుగుతుందని అధికారులు తెలిపారు.

పునః పరిశీలనకు నోటీస్‌లు

- ఎంపీడీవో కుసుమకుమారి

మండలంలో దివ్యాంగ పింఛన్లు పొందుతున్న వారి సర్టిఫికెట్ల పునః పరిశీలన చీరాల ఏరియా వైద్యశాలలో జరుగుతుంది. పింఛన్లు పొందుతున్న వారికి సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా నోటీస్‌లు అందిస్తున్నాం. లబ్ధిదారులు వారికి ఇచ్చిన తేదీలలో వెళ్లి వారి వద్ద సర్టిఫికెట్లు అధికారులకు చూపించాలి.

రోటరీ క్లబ్ సభ్యులను సన్మానిస్తున్న కౌముది సంస్థ సభ్యులు

రోటరీ క్లబ్ సభ్యులకు సన్మానం

అద్దంకిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): 2024-25లో రోటరీ క్లబ్ అందించిన సేవలను గుర్తించి హైదరాబాద్‌లో అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన రోటరీ క్లబ్ సభ్యులకు గురువారం సాహితీ కౌముది అద్దంకి ఆధ్వర్యంలో స్థానిక పుట్టంరాజు కళాక్షేత్రంలో సన్మాన కార్యక్రమం వారణాసి రఘురామశర్మ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యధిక రక్తదానాలు చేసిన రోటరీ క్లబ్ సెక్రటరీ చుండూరి మురళి సుధాకరరావును, పిల్లర్ ఆఫ్ ది క్లబ్ అవార్డు వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య)ను, రీజనల్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును అందుకున్న క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్యను సాహితీ కౌముది సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో మలాది శ్రీనివాసరావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ, కె.పాపారావు, ఆర్.రాజశేఖర్, నిమ్మరాజు నాగేశ్వరరావు, డాక్టర్ యు. దేవపాలన, గాడేపల్లి దివాకర్ దత్తు, డీవీఎం సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, హరి ప్రసాదు బాబు, సందిరెడ్డి శ్రీనివాసరావు, నరసింహారావు, భువనేశ్వరి, బాబు, మస్తాన్, సుబ్బారావు, అంజాద్ బాషా, రమేష్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాతకక్షలతో వ్యక్తిపై రాడ్లతో దాడి

● చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సురేష్

కొత్తపేట(చీరాల), జూలై 3 : వరుసకు చిన్నాన్న అయిన వ్యక్తిపై కుమారుల వరుస అయ్యే ఇరువురు వ్యక్తులు విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం కొత్తపేటలోని ధనలక్ష్మీ రైస్ మిల్లు సమీపంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పెనుగొండ సురేష్ పట్టణంలోని ఎంజీసీ క్లాత్ మార్కెట్‌లో గుమస్తాగా పని చేస్తున్నాడు. ఈక్రమంలోనే సమీపంలో నివాసముంటున్న వరుసకు కుమారులైన తవ్వా నాగరాజుకు, వెంకటేష్‌లతో వివాదాలు ఉన్నాయి. దీంతో ఇరువురూ పథకం ప్రకారం ఇంటి వద్దకు వచ్చి బయటకు పిలిచారు. వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్లతో తలపై, శరీరంపై గట్టిగా మోది పరారయ్యారు. దీంతో అపస్మారక స్థితిలోకి చేరిన బాధితుడిని స్థానికులు 108 సహాయంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్యులు తలకు శస్త్ర చికిత్స అందించారు.

హాస్పిటల్ వద్దకు దాడిచేసిన వ్యక్తులు

అయితే సురేష్‌ను హాస్పిటల్లో చేర్చిన విషయం తెలుసుకున్న ఇరువురు వ్యక్తులు గుంపులో అపరిచితుల్లా హాస్పిటల్ వద్దకు వచ్చారు. హాస్పిటల్ సిబ్బంది, తదితర అటెండర్స్ నుంచి ఆయన ఆరోగ్య విషయమై ఆరా తీశారు. తీరా విషయం బయటకు పొక్కడంతో అక్కడ నుంచి పరారయ్యారు.

స్కూటీ నుంచి పడి దివ్యాంగురాలికి గాయాలు

మార్టూరు,జూలై3(ఆంధ్రజ్యోతి):త్రీవీలర్స్ స్కూటీపై వెళుతుండగా అదుపుతప్పి స్కూటీ పడిపోవడంతో గుంటూరు సుజాత అనే దివ్యాంగురాలు గాయపడింది. మండలంలోని ఇసుకదర్శి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు సోదరునితో కలిసి అద్దంకి వెళుతున్నారు. స్కూటీని సుజాత నడుపుతున్నారు. అయితే గాలికి స్కూటీ అదుపు తప్పి జాతీయరహదారిపై ఒంగోలు వైపు ముప్పవరం దగ్గర రోడ్డుపై పడిపోవడంతో సుజాతకు గాయాలయ్యాయి.దాంతో ఆమెను 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

క్యారీ బ్యాగ్స్ పంపిణీ

మార్టూరు,జూలై3 (ఆంధ్రజ్యోతి):అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా గురువారం మార్టూరులోని పచ్చిమిర్చికూరగాయల మార్కెట్‌లో రోటరీ క్లబ్ సభ్యులు కూరగాయలను కొనుగోలు చేయడానికి వచ్చిన మహిళలకు ఐదు కిలోలు కూరగాయలు పట్టే క్యారీ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. అధ్యక్షులు మాదాల సాంబ శివరావు, చెరుకూరి నాగేశ్వరరావు, గోనుగుంట్ల రవికుమార్, జాష్టి సాంబ శివరావు,రావి అంకమ్మచౌదరి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

అద్దంకిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఈనెల 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక, ఉద్యోగ సంఘాల సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు పి. తిరుపతి రెడ్డి కోరారు. గురువారం స్థానిక కేర్ అండ్ క్యూర్ హోమియో క్లినిక్ ఆవరణంలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కేఎల్‌డీ ప్రసాద్ తంగిరాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్ళపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

వైద్య రంగంలో విప్లవం

రోగుల వ్యక్తిగత వివరాలు డిజిటల్‌గా నమోదు

తొలి టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ప్రారంభం



సీఎం రిలీఫ్ ఫండ్ కోసం వచ్చిన బాధితుల వివరాలు తెలుసుకుంటున్న చంద్రబాబు

సాయం కోసం వచ్చిన వారికి భరోసా

డిజిటల్ నెర్వ్ సెంటర్ వివరాలను తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్

కుప్పం/శాంతిపురం, జూలై3(ఆంధ్రజ్యోతి): రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంతి సత్యకుమార్‌తో కలిసి గురువారం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించిన ఈ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించారు. తద్వారా కుప్పంలోని 13 వైద్య ఆరోగ్య కేంద్రాలు అనుసంధానమయ్యాయి. అనంతరం నియోజకవర్గంలోని అన్ని పీహెచ్‌సీల వైద్యులతో చంద్రబాబు వర్చువల్‌గా సంభాషించారు.ఆధునిక టెక్నాలజీని అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలి. ఆ దిశగా మనం అప్డేట్ కావాలన్నారు. ఇందులో భాగంగానే డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభించామని, వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో చర్చించి ఈ సేవలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. మొదటి దశలో నియోజకవర్గం పూర్తి చేశాక, రెండో దశగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, మూడవ దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలు చేస్తామన్నారు.దీంతోపాటు ఆయుష్మాన్ భారత్, ఎన్టీఆర్ వైద్య సేవలను సమన్వయం చేస్తూ వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ పూర్తి స్థాయిలో విజయవంతమైతే, ప్రపంచానికే నమూనాగా మారుతుందన్నారు.

టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించాలి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వైద్య ఖర్చులు తగ్గించేందుకు నిపుణులు ప్రయత్నించాలని చంద్రబాబు సూచించారు. బడ్జెట్‌లో వైద్య రంగానికి 13 వేల కోట్లు వ్యయమవుతోందని, టెక్నాలజీని వాడుకుంటే ఈ బడ్జెట్ గణనీయంగా తగ్గించవచ్చన్నారు. డేటా లేక్, డేటా కలెక్షన్ ద్వారా రోగులకు అవసరమైన ఔషధాలను, చికిత్సలను తక్కువ ఖర్చుతో అందించవచ్చని చెప్పారు. ప్రివెంట్ హెల్త్, రియల్ టైమ్ మానిటరింగ్ లాంటి అంశాలు పరిశీలించి ఎఫెక్టివ్ వెర్బల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని కూడా మనం నిరంతరం పరిశీలించవచ్చన్నారు. మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా 3 నెలలకోసారి రక్త పరీక్షలు చేసి రోగులకు సమాచారం ఇస్తామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగంలో ప్రజలకు అందించే సేవలను మెరుగుపరిచేలా ఏర్పాటు చేసిన డిజిటల్ నెర్వ్ సెంటర్, ఆయా నియోజకవర్గాల పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించే ప్రక్రియకు ప్రభుత్వం ద్వారా శ్రీకారం చుట్టడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టడం హర్షణీయమన్నారు.ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఎం టూర్ సక్సెస్

వైద్యానికి డిజిటల్ హంగులు

టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం ● భవిష్యత్తు అభివృద్ధి ఉపదేశం

కుప్పం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పంలో బుధ, గురు వారాల్లో జరిపిన పర్యటన విజయవంతమైంది. మొదటి రోజున సుమారు రెండుమూడు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన ఆయన పర్యటన రాత్రి 11.15 గంటలదాకా సాగింది. కుప్పం వస్తూనే శాంతిపురం మండలం మోడల్ స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో పాల్గొని, పింఛన్లు, గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.మూడు కంపెనీలతో ఎంవోయూలు కుదుర్చుకున్నారు.అనంతరం తిమ్మరాజుపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాత్రి 8.15 గంటలకు ప్రారంభమై 11.15 గంటలదాకా కొనసాగిన ఈ కార్యక్రమంలో ఆయన ఇల్లిల్లూ తిరుగుతూ, కుటుంబాల కష్టసుఖాలు కనుక్కుని, వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. దాదాపు అర్ధరాత్రి అయినా, గ్రామీణులు ఆయనను సాదరంగా ఆహ్వానించి అభిమానం కురిపించారు. గురువారం నాడు ఉదయం విలేకరుల సమావేశం ముగుస్తూనే, కుప్పం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి చేరుకున్న చంద్రబాబు డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రారంభించి, తద్వారా రోగుల హెల్త్ రికార్డ్ ఎలా డిజిటలైజ్ అవుతుందో చెప్పడమేకాక, ఇంకా అనేకానేక ఆధునిక టెక్నాలజీల గురించి చెబుతుంటే వైద్య సాంకేతిక రంగాలలో నిపుణులైనవారే ఆశ్చర్యపోయారు. అధికారులతో ముందుగా అనుకున్న సమావేశం రద్దు చేసుకుని, వారికన్నా ముఖ్యమైనవారుగా భావించిన మామిడి రైతులతో సమావేశమైన చంద్రబాబు, వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. చివరగా మధ్యాహ్నం మీదట టీడీపీ క్యాడర్‌తో సమావేశమై దిశానిర్దేశం చేశారు. కడా అధికారులు, సలహా మండలి చైర్మన్, సభ్యులతో సమావేశమై కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చలు జరిపారు. కుప్పం రెండు రోజుల పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి సాయంత్రం 5.10 గంటలకు హెలికాప్టర్‌లో బెంగళూరు తిరుగు ప్రయాణమయ్యారు.

టీడీపీ శ్రేణుల తీరుపై అసంతృప్తి

ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నా, వాటిని జనాల్లోకి తీసుకు వెళ్లి ప్రచారం చేయడంలో టీడీపీ శ్రేణులు పూర్తిగా విఫలమవుతున్నారని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పదేపదే అసహనం వ్యక్తం చేస్తూ వచ్చారు. ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతూ పథకాల గురించి తమ నాయకులు ఎటూ చెప్పరని, అందుకోసమే తాను వచ్చి చెబుతున్నానని అనడం ఇందుకు ఉదాహరణ. దీనికి తగ్గట్టుగానే బుధవారం రాత్రి తిమ్మరాజుపల్లెలో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ప్రస్తుతం అమలవుతున్న ఒక పథకం పేరును గత ప్రభుత్వంలో ఉన్నప్పటి పేరుతోనే ఒక కుటుంబ సభ్యురాలు చెప్పడంతో చంద్రబాబు అవాక్కయ్యారు. చేసేదేమీ లేక, వెనుదిరిగి వెనుక ఉన్న స్థానిక నాయకులవైపు ఆగ్రహంగా చూడడం పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగించింది. 'ఏమయ్యా.. ఏం చేస్తున్నారు మీరు?' అని ప్రశ్నించిన ఆయన, అంతకుమించి మాట్లాడే చోటు కాకపోవడంతో ఊరకుండిపోయారు. చంద్రబాబు స్వగృహం ఉన్న పరిధిలోని 60 మంది ఓటర్లను కుటుంబ సాధికార సమితిగా ఏర్పాటు చేసి, ఆ ఓటర్లనే కలవాలని తొలుత నిర్ణయించారు. అయితే స్థానిక నాయకులు కేఎ్ ఎస్ పరిధిలోనివి కాకుండా తాము అనుకున్న కుటుంబాలను సందర్శనకు ఎంపిక చేయడాన్ని చంద్రబాబు గుర్తించి నాయకులను మందలించారు.

కుప్పం అభివృద్ధిపైనే కేంద్రీకృతం

ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఈసారి కుప్పం అభివృద్ధిపైనే కేంద్రీకృతమైంది. సుమారు 1300 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం, పింఛన్లు, గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయడం, ప్రసంగంలో రాష్ట్ర, దేశ రాజకీయాల ప్రస్తావన తగ్గించి, కేవలం కుప్పం అభివృద్ధిని గురించే ప్రసంగించడం వంటివి స్థానిక ప్రజలను ఆనందపరిచాయి. ప్రజా వేదికలో అందుకే ఆయన ప్రసంగానికి పదేపదే చప్పట్లు కురిశాయి.

మామిడి రైతులు, పల్ప్ కంపెనీలు సమన్వయంతో కలిసి పని చేయాలి. ఒకరి ప్రయోజనాలను మరొకరు కాపాడుకోవాలి. మామిడి రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది.

... మామిడి రైతులకు భరోసా

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఇంటింటికీ వెళ్లి ఇకనైనా ప్రచారం చేయండి. చేసిన పని చెప్పుకోకపోతే ఎలా? ఇది చివరకు ఎన్నికలపై ప్రభావం చూపిస్తుంది.

... టీడీపీ శ్రేణులకు ఉద్బోధ

నేను గత ప్రభుత్వం కంటే అన్ని పథకాల ప్రయోజనాలను రెట్టింపు చేశా. ఉదాహరణకు జగన్ పింఛను వెయ్యి పెంచేందుకు అయిదేళ్లు తీసుకున్నారు. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు వేలు చేశా.

... లబ్ధిదారులతో సంక్షేమ కార్యక్రమాల ప్రచారం

చదువుల తల్లికి అభినందన

ఇంటర్ ఒకేషనల్ కోర్సులో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ అనూషను అభినందిస్తున్న చంద్రబాబు

చంద్రబాబు సహకారంతోనే మూడోసారి అధికారంలోకి..

కేంద్రమంత్రి రామ్‌దాస్ అథవాలే

దివ్యాంగురాలికి ఎలక్ట్రిక్ వాహనాన్ని పంపిణీ చేస్తున్న కేంద్రమంత్రి రామ్‌దాస్ అథవాలే, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తదితరులు

చిత్తూరు అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం వల్లే కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడిందని కేంద్ర సామాజిక, న్యాయ, సాధికారిత మంత్రి రామ్‌దాస్ అథవాలే అన్నారు. గురువారం చిత్తూరులోని పీవీకేఎన్ డిగ్రీ కళాశాలలో దివ్యాంగులకు ఉపకరణాలు, ద్విచక్రవాహనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆజాదీకా అమృత్ మహోత్సవాలను దృష్టిలో ఉంచుకుని దివ్యాంగుల కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సుగమ్య భారత్ అభియాన్ కింద దేశవ్యాప్తంగా 1314 ప్రభుత్వ భవనాలను అందుబాటులోకి తేవడానికి రూ.563.85 కోట్లను విడుదల చేశామని తెలిపారు. దేశవ్యాప్తంగా 8.34లక్షల పాఠశాలల్లో ర్యాంపులు, టాయిలెట్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలో యాక్సిసబుల్ ఇండియా ప్రచారం కింద 38 భవనాలకు రూ.29.69 కోట్లను విడుదల చేశామని వివరించారు. ఉపకార వేతనాల కింద 2.81 లక్షల మంది విద్యార్థులకు రూ.921.50 కోట్లను అందించామన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులకు సాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకొస్తున్నాయని, అందులో 'అలింకో' ఒకటన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జిల్లాలో 3,678 మంది బుద్ధిమాంద్యం, అంగవైకల్యం కల్గినవారికి రూ.4.69 కోట్ల ఉపకరణాలను పంపిణీ చేసిందన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో 68మందికి ట్రైసైకిళ్లు, 383 మందికి వినికిడి యంత్రాలు, 17 మందికి వీల్‌చైర్లు, 110మందికి టచ్‌ఫోన్లు, 62 మందికి వాకింగ్ స్టిక్స్, 97 మందికి బ్లైండ్ వాకింగ్‌స్టిక్స్‌ను అందించడం ఆనందంగా ఉందన్నారు. మేయర్ అముద, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడల్, డీఆర్వో మోహన్‌కుమార్, ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా బాబు, బీజేపీ నేతలు చిట్టిబాబు, అట్లూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన డీఎస్సీ పరీక్షలు

- 21,340 మందికి హాజరైంది 19,550 మంది
- ఏడు రోజుల్లో ఫైనల్ 'కీ' విడుదల

చిత్తూరు సెంట్రల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు, చెన్నైలోని ఎనిమిది కేంద్రాల్లో జూన్ ఆరో తేదీన ప్రారంభమైన మెగా డీఎస్సీ పరీక్షలు బుధవారంతో ముగిశాయి.రాష్ట్రవ్యాప్తంగా 16,347 పోస్టులు కాగా, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1,478 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందుకోసం రెండు విభాగాలుగా దరఖాస్తులు వచ్చాయి. జనరల్ కేటగిరీలో 1,324, దివ్యాంగుల కేటగిరీలో 149 పోస్టులు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఒక్కో అభ్యర్థి ఒక్క పోస్టుకు మించి దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా 26,501 మంది నుంచి 45,221 దరఖాస్తులు వచ్చాయి. సకాలంలో ఫీజు చెల్లించకపోవడం, నమోదులో లోపాలు, అర్హత లేకపోవడం, ఇతరత్రా కారణాలతో 2,701 మంది దరఖాస్తులు తిరస్కరణకుగురయ్యాయి. 23,500 మంది పరీక్షలు రాయాల్సి ఉంది.అయితే మరిన్ని కారణాలతో 21,340 మంది పరీక్షలు రాయడానికి అర్హత సాధించారు. చివరకు 19,550 మంది పరీక్షలు రాశారు. ప్రతి పరీక్ష తర్వాత రెండ్రోజుల్లో 'కీ'ని విడుదల చేశారు. మరో ఏడు రోజుల్లో ఫైనల్ 'కీ' విడుదల కానుంది. ఆపై డీఎస్సీ మార్క్స్ మెమో విడుదల చేయనున్నారు.

వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలపై 6న ఉభయదారులతో సమావేశం

ఐరాల(కాణిపాకం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై ఈనెల ఆరో తేదీన ఉభయదారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఈవో పెంచలకిషోర్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మణికంఠేశ్వరస్వామి ఆలయంలో జరిగే సమావేశానికి 14 గ్రామాలకు చెందిన ఉభయదారులు హాజరుకావాలని కోరారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై తమ సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఆగస్టు 27వ తేదీనుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో పేర్కొన్నారు.

నేడు ఆలయ హుండీ లెక్కింపు: వరసిద్ధుడి ఆలయ హుండీని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. ఆలయ ఆస్థాన మండపంలో స్వామి కానుకలను లెక్కించనున్నట్లు పేర్కొన్నారు. లెక్కింపు సందర్భంగా ఆలయ ఉద్యోగులు ఎవ్వరు సెలవు పెట్టరాదన్నారు.

చిత్తూరు ఎమ్మెల్యే ప్రజాదర్బార్ వాయిదా

చిత్తూరు సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ఈ నెలాఖరు వరకు ఎమ్మెల్యే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో నెల పాటు ప్రజాదర్బార్ వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. బాధితులెవరూ ఎమ్మెల్యే కార్యాలయానికి రావద్దని సూచించారు.

పశ్చిమ ఎఫ్ఆర్వోగా పట్టాభి

చిత్తూరు సెంట్రల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా అటవీ శాఖ పశ్చిమ డివిజన్ ఫారెస్టు రేంజ్ అధికారి (ఎఫ్ఆర్వో)గా పట్టాభి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆత్మకూరు ఎఫ్ఆర్వోగా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు. ఇక్కడ గతంలో పనిచేస్తుండిన బాలకృష్ణారెడ్డి పెనుగొండ సోషల్ ఫారెస్టుకు బదిలీపై వెళ్లారు.

ఆంధ్రజ్యోతి

ఉద్యోగ అవకాశం

ఆంధ్రజ్యోతి తిరుపతి యూనిట్ నందు పనిచేయుటకు
డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్ కావలెను.
ఇతర పత్రికలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

అర్హత : ఇంటర్మీడియట్
Salary: అనుభవాన్ని బట్టి నిర్ణయించబడును.

ఆసక్తి కల్గిన అభ్యర్థులు క్రింద తెలిపిన అడ్రస్సును సంప్రదించగలరు.
Interview Date: 5-7-2025
ఉ॥ 10గం॥ నుండి మ॥ 2 గం॥ వరకు

సంప్రదించవలసిన చిరునామ :
ఆంధ్రజ్యోతి ఆఫీసు, తిరుచానూరు బైపాస్‌రోడ్,
తూకివాకం, టయోటా షోరూం దగ్గర,
తిరుపతి- 517 520,
సెల్ : 99854 11592.

డిశ్చార్జ్ అయిన భాస్కర్ నాయుడితో వైద్య సిబ్బంది

కోలుకున్న స్నేక్ క్యాచర్ భాస్కర్ నాయుడు

తిరుమల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో మరో మారు పాము కాటుకు గురై తీవ్ర అస్వస్థతకు గురైన టీటీడీ స్నేక్ క్యాచర్ భాస్కర్ నాయుడు కోలుకుని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నెల 27న తిరుమల గోగర్భం డ్యాం సమీపంలోని గార్డెన్‌లో నాగపాము కాటుకు గురై కుప్పకూలిపోయాడు. వెంటిలేటర్‌పై ఈయనను తిరుపతిలోని అమర ఆసుపత్రికి తరలించిన సంగతి తెలిసిందే. ఆరు రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుని గురువారం సాయంత్రం ఇంటికి చేరుకున్నారు. 'ఆ దినం.. నాగుపాము ఉందని ఫోన్ చేశారు. పిల్ల పాము అది. పట్టుకున్నా. ఎట్నో ఎడం చెయ్యిమీద కాటేసింది. కొంచెపటికే కండ్లు కనపడలేదు. ఆడ్నే పడిపోయినా. మళ్ల కండ్లు తెరిచి చూస్తే ఆస్పత్రిలో ఉండా. ఆ పెద్దాయన(శ్రీవారు) దయవల్లనే ఎంతటి పాము కాటేసినా బతికి బయటపడతా ఉండా. ఆ సామే మళ్లీ నన్ను బతికించినాడు. నలభై ఏండ్లుగా సామి సేవలోనే ఉండా. ఆయన కోరుకున్నంత కాలం ఉంటా. మా ఆరోగ్యం కూడా నా కోసం తపన పడ్డారు. డాక్టర్లు బాగా చూసుకున్నారు. అందరికీ దణ్ణాలు.'

\- భాస్కర్‌నాయుడు

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ఎర్రావారిపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): తలకోనలో ఈతకు వెళ్లి గల్లంతైన మదనపల్లె యువకుడి మృతదేహాన్ని గురువారం వెలికితీశారు. రెండు రోజుల క్రితం ఆరుగురు యువకులు తలకోన ఎగువ గుండంలో ఈతకు దూకగా షహెల్ (21) గల్లంతైన సంగతి తెలిసిందే. బుధవారం రాత్రి పొద్దుపోయేవరకూ గాలించినా ఫలితం లేకపోయింది. గురువారం తిరుపతి, అన్నమయ్య జిల్లా పీలేరు నుంచి ప్రత్యేక రెస్క్యూ బృందాలు ముమ్మరంగా గాలించాయి. నీటి అడుగు భాగంలో సొరంగం వద్ద బండరాళ్ల మధ్య చిక్కుకున్న షహెల్ మృతదేహాన్ని గుర్తించి వెలికి తీశారు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్టు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. గురువారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 4 షెడ్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

మంగళవారం హుండీ ఆదాయం: రూ.3.98 కోట్లు

బుధవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 74,510

తలనీలాలు సమర్పించినవారు: 28,050

కల్తీ మద్యానికి తావులేదు

● అధికారుల సమావేశంలో ఈఎస్ నాగమల్లేశ్వర రెడ్డి

జిల్లా ఎక్సైజ్ అధికారులతో సమావేశమైన ఈఎస్

తిరుపతి(నేరవిభాగం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): 'జిల్లాలో కల్తీ మద్యం ఎక్కడా కనిపించకూడదు.. కనిపిస్తే సంబంధిత అధికారులే బాధ్యులు.. ఇప్పటికే ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది.. కల్తీ మద్యం విక్రయించినా, తయారు చేస్తున్నట్టు తెలిసినా చర్యలు తీసుకుంటాం' అని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వర రెడ్డి హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ హాలులో గురువారం అదనపు ఈఎస్‌లు వాసుదేవ చౌదరి, పూర్ణిమ, సీఐలు, ఎన్‌ఫోర్స్‌మెంటు ఎస్ఐ స్వామినాథన్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బందితో సమావేశమయ్యారు. మద్యం దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం జూలై ఒకటి నుంచి ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్‌లను ఎప్పటికప్పుడు సిస్టమ్‌లో నమోదు చేయాలన్నారు. పాత నిందితుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం దుకాణాల సమయపాలన గురించి ఆరా తీయాలన్నారు. బెల్టు షాపులు కనిపిస్తే కేసులు నమోదు చేయాలన్నారు.

కార్పొరేషన్ 'ప్లాస్టిక్ రైడ్స్'

● 300 కిలోలు సీజ్.. రూ.50వేల జరిమానా

ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

తిరుపతి, జూలై3(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వినియోగంపై తిరుపతి నగరపాలక సంస్థ ఉక్కుపాదం మోపుతోంది. 'ప్లాస్టిక్ సిటీ' పేరిట గురువారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై కమిషనర్ మౌర్య స్పందించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి నేతృత్వంలో 80 మంది సెక్రటరీలు, 50 మంది మేస్త్రీలు తొమ్మిది బృందాలుగా ఏర్పడి నగరంలోని పలు ప్రాంతాల నుంచి షాపింగ్ మాల్స్ వరకు తనిఖీలు చేశారు. 300 కిలోల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి రూ.50వేల జరిమానా విధించారు. మరోసారి ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

'వారం కిందట వెయ్యి టన్నుల వరకు సీజ్ చేశాం. తొలిసారి పట్టుబడితే జరిమానా వేస్తాం. రెండోసారి నోటీసులు, మూడోసారి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు దొరికితే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తాం. రూరల్‌లోని ప్లాస్టిక్ కవర్ల తయారీ పరిశ్రమల్లో ఉత్పత్తి చేయకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం. ప్రజల్లోనూ అవగాహన రావాలి' కమిషనర్ మౌర్య పేర్కొన్నారు.

శ్రీవాణి దాతలతో ఇలాగేనా?

● ఆలయం ముందు భక్తుల ఆవేదన

తిరుమల, జూలై3(ఆంధ్రజ్యోతి): శ్రీవాణి ట్రస్టు దాతల పట్ల టీటీడీ ఉద్యోగులు దురుసుగా వ్యవహరిస్తున్నారంటూ తిరుమల శ్రీవారి ఆలయం ముందు గురువారం ఓ భక్తబృందం ఆవేదన వ్యక్తం చేసింది. రూ.50 గది ఇచ్చి 'ఇష్టం ఉంటే తీసుకోండి లేకుంటే పొండి' అంటూ మాట్లాడారంటూ పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేటకు చెందిన భక్తులు ఆరోపించారు. నిమ్మల మురళీకృష్ణ, శ్రీనివాసరావు, గురవయ్య, శంకర శ్రీనివాస్, షబ్బీల్ అనే ఐదుగురు భక్తులు శ్రీవాణి ట్రస్టుకు విరాళమిచ్చి, గురువారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. 'శ్రీవాణి టికెట్ల కోసం జేఈవో కార్యాలయానికి బుధవారం వేకువజామున 3, 4 గంటల మధ్య వెళ్లాం. ఉదయం 7.30కు టికెట్లు ఇస్తామన్నారు. కనీసం అక్కడ కూర్చోవడానికి కుర్చీలు, ఫ్యాన్లు, తాగునీరు లేవు. నాలుగైదు వందల మందితో క్యూలైన్ ఏర్పడింది. మరోవైపు క్యూలో ఉండటానికి వీల్లేదని బయటకు నెట్టేశారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఐదుగురికి రూ.52,500 చెల్లించి టికెట్లు పొందితే, కనీసం రూ.వెయ్యి లేదా రూ.500 గదులైనా ఇవ్వకుండా కేవలం రూ.50 గదులు రెండు ఇచ్చారన్నారు. ఆ గదులు బొద్దింకలు, బల్లులు, పురుగులతో ఉన్నాయన్నారు. ఇష్టం ఉంటే తీసుకోండి లేకుంటే పొండి అంటూ గది కేటాయించే ఉద్యోగి మాట్లాడటం బాధ కలిగించిందన్నారు. మీడియాతో మాట్లాడుతున్న సమయంలో తిరుమల డీఎస్పీ విజయ్‌శేఖర్ వారి వద్దకు వచ్చి నచ్చజెప్పి పంపారు.

ఆరోపణలు అవాస్తవం: టీటీడీ

కాగా శ్రీవాణి భక్తుల ఆరోపణలు అవాస్తవమని టీటీడీ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో ఖండించింది. రోజూ ఉదయం 8.30 గంటలకే శ్రీవాణి టికెట్లు జారీ చేస్తామని, గంట ముందు మాత్రమే భక్తులను అనుమతిస్తామని, వేకువజామునే వచ్చి నిరీక్షించి ఇలా ఆరోపణలు చేయడం తగదని పేర్కొంది. కౌంటర్ తెరిచాక మాత్రమే టీ, కాఫీ, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నామని వివరించింది. తిరుమలలో అందుబాటులో ఉన్న గదులు మాత్రమే కేటాయిస్తామని, గదులు శుభ్రంగా లేవన్నది నిజం కాదని పేర్కొంది. టీటీడీపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

భక్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ విజయశేఖర్

పరుగులు పెడుతున్న పనులు

సుదీర్ఘ సమస్యలకు పరిష్కారం

తిరుపతి కలెక్టర్‌గా వెంకటేశ్వర్ బాధ్యతలు చేపట్టి నేటితో ఏడాది

1

యువకుడు.. పేద కుటుంబం నుంచి వచ్చినవాడు.. కష్టం విలువ ఎరిగిన అధికారి.. డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్. జిల్లా కలెక్టర్‌గా తొలి అవకాశం. తొలి ఏడాదిలో ఆయన ప్రయాణం ఎలా సాగింది? జిల్లా పాలనా సారథిగా ఆయన చేసిన కృషి ఏమిటి? తొలి ఏడాది ఆయన చేయగలిగినవీ, అసంతృప్తి మిగిల్చినవీ.. మలి ఏడాది చేయాలని పెట్టుకున్న లక్ష్యాల వివరాల సమాహారం...

● చకచకా రహదారి నిర్మాణాలు

● రైల్వే ప్రాజెక్టులకు కదలిక

● నిషేధిత భూములకు మోక్షం

ఏడాది కాలంలో

పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు: 25,550

పరిష్కారం అయినవి: 20,500

సిటిజన్ సర్వీసులకు సంబంధించిన అర్జీలు: 3.50 లక్షలు

పరిష్కారం అయినవి: రెవిన్యూకు సంబంధించి 12 వేల మ్యుటేషన్లు

కథనం, ఇంటర్వ్యూ

తిరుపతి, ఆంధ్రజ్యోతి బ్యూరో

రయ్ రయ్.. మన్న రహదారులు

జిల్లాలో ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తి కాకుండా కొన్ని సమస్యలు ఉండిపోయాయి. వాటిమీద జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రత్యేక దృష్టిపెట్టారు. అన్ని శాఖలనూ సమన్వయం చేసుకుంటూ సమీక్షలు నిర్వహించి వాటి పూర్తికి కృషి చేశారు.

నాయుడుపేట వద్ద ఎన్‌హెచ్ సర్కిల్

● పూతలపట్టు-నాయుడుపేట సిక్స్‌లేన్ రోడ్డులో రేణిగుంట నుంచీ నాయుడుపేట వరకూ 72 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం గతంలో పలుచోట్ల ఆగిపోయింది. ఆయా కేసుల మీద దృష్టి పెట్టి ఏడాదిలోనే నిర్మాణం పూర్తయ్యేలా కలెక్టర్ చొరవ తీసుకున్నారు. ప్రధాని వర్చువల్‌గా ఈ రహదారిని ప్రారంభించారు.

● మదనపల్లె-తిరుపతి ఫోర్‌లేన్ రోడ్డులో భాగంగా భాకరాపేట నుంచీ తిరుపతి నడుమ 18 కిలోమీటర్ల ఘాట్ రోడ్డు విస్తరణకు అటవీ అనుమతులు సాధించారు. దీంతో రూ. 670 కోట్ల అంచనా వ్యయంతో ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు పిలుస్తున్నారు. రెండేళ్ళలో ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కానుంది.

● తిరుపతి-చెన్నై రోడ్డులో సి.మల్లవరం నుంచీ పుత్తూరు వరకూ రూ. 778 కోట్ల అంచనాతో 37 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరణకు లైన్ క్లియర్ అయ్యింది. అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏడాదిన్నరలో పనులు పూర్తి కానున్నాయి.

● కేంద్రం మంజూరు చేసిన ప్రతిష్టాత్మక సాగరమాల ప్రాజెక్టు కింద మూడు రోడ్ల నిర్మాణం భూసేకరణ సమస్యలతో ఆగిపోయింది. మూడు ప్యాకేజీలూ గ్రీన్ ఫీల్డు రోడ్లే. పంట భూములు సేకరించి కొత్తగా రోడ్లు వేయాల్సినవి. భూసేకరణను వేగంగా పూర్తి చేయించడంతో రూ. 3800 కోట్ల సాగరమాల రోడ్ల నిర్మాణం మొదలైంది. ఏడాదన్నరలో నిర్మాణం పూర్తి కానుంది.

కలెక్టర్‌తో కాసేపు

కలెక్టర్‌గా ఈ ఏడాది కాలంలో మిమ్మల్ని కలతపెట్టిన అంశం ఏమిటి?

జనవరి 8న తిరుపతిలో జరిగిన తొక్కిసలాట నన్ను వెంటాడుతూనేవుంది. తీవ్రంగా కలత చెందా. నిజానికి టోకెన్ల జారీకి అవసరమైన ఏర్పాట్లు, చర్యలూ పకడ్బందీగానే తీసుకున్నాం. అయినా ఘోరం జరిగింది. సీఎం గారికి ఫోన్ చేసి చెప్పగానే ఎందుకిలా జరిగింది అని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేకపోయాను.

సంతృప్తినిచ్చింది ఏమిటి?

చాలా మంది పేద, మధ్యతరగతి బాధితులు వారి భూములు 22-ఏ జాబితా నుంచీ తొలగిపోయాక కృతజ్ఞతలు చెప్పడానికి కలెక్టరేట్‌కు వచ్చారు. వారి కళ్ళలో కనిపించిన సంతోషం చాలా సంతృప్తినిచ్చింది. అలాగే ఉపాధి హామీ కింద రూ. 300 కోట్లు ఖర్చు చేసి 217 కిలోమీటర్ల సిమెంటు, తారు రోడ్లు నిర్మించగలగడం గొప్ప తృప్తి కలిగించింది. జిల్లాలో 197 సంక్షేమ హాస్టళ్ళ భవనాలు దుస్థితిలో వుండేవి. రూ. 29 కోట్లు ఖర్చు చేసి మరమ్మతులు, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాం.

అసంతృప్తి కలిగించిన అంశం?

శెట్టిపల్లి భూవివాదాన్ని 8 నెలల్లో పూర్తి చేయాలని అనుకున్నా. సంక్లిష్టత కారణంగా ఏడాది పట్టింది. దాదాపు ప్రతిపాదనలు పూర్తయ్యాయి. మరో నెల రోజుల్లో ప్రభుత్వం నుంచీ అనుమతి వచ్చే అవకాశముంది.

రైలు మార్గాలకు పచ్చజెండా

తూకివాకం వద్ద పూర్తయిన ఆర్వోబీ

జిల్లాలో సుదీర్ఘకాలంగా నిలిచిపోయిన రైల్వే పనులు ఈ ఏడాదిలో చకచకా కదిలాయి. రైల్వే, రాష్ట్ర అధికారులతో తరచూ కలెక్టర్ నిర్వహించిన సమావేశాలు సత్ఫలితాలను ఇచ్చాయి.

● నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే కొత్త లైను నిర్మాణానికి ఈ ఏడాదిలో మోక్షం వచ్చింది. గూడూరు శ్రీకాళహస్తి మధ్య 24 కిలోమీటర్ల లో 460 ఎకరాల భూమి సేకరణ ప్రక్రియ ముందుకు కదిలింది. ప్రస్తుతం 90 శాతం భూసేకరణ పూర్తి చేయించారు. దీంతో కొత్త రైల్వే లైను నిర్మాణ పనులకు టెండర్లు పిలవనున్నారు.

● రేణిగుంట రైల్వే బైపాస్ లైను నిర్మాణం మంజూరైనప్పటికీ ఏడు ఎకరాల భూసేకరణ జరగక పనులు పెండింగులో పడ్డాయి. ఆ భూముల్లో ఉన్న షికారీలను ఒప్పించి ఇళ్ళను తొలగించారు. దీంతో బైపాస్ లైన్ పనులు జరుగుతున్నాయి. ఇది పూర్తయితే ఆ మార్గంలో రైళ్ళ ప్రయాణాలకు 45 నిమిషాలు ఆదా అవుతుంది.

● ఏడేళ్ళుగా పెండింగులో ఉండిపోయిన తూకివాకం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయించడం ఈ ఏడాదిలో పెద్ద విజయం. ఈ మార్గంలో ఆరు గంటలపాటూ రైళ్ల రాకపోకలు ఆపడం అనే నిర్ణయం తీసుకోలేక ఇది అసంపూర్తిగానే ఉండిపోయింది. కలెక్టర్ వెంకటేశ్వర్ చొరవతో ఆగమేఘాలపై ఆర్వోబీ పూర్తయింది.

రెండో ఏడాది లక్ష్యాలు ఇవీ...

● జిల్లాలో సాగరమాల రోడ్డు ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు వేగంగా జరిగేలా ప్రయత్నిస్తా.

● పర్యాటక రంగంలో బెస్ట్ కలెక్టర్‌గా సీఎం నుంచీ అవార్డు అందుకున్నా.ఆ రంగంలో రిసార్టు హోటళ్ళు, తలకోన, ఉబ్బలమడుగు వంటి ఐదు జలపాతాలను మరింతగా అభివృద్ధి చేయదలచుకున్నా. తూపిలిపాలెం బీచ్‌ను తీర్చి దిద్దేందుకు ప్రయత్నిస్తా.

● పారిశ్రామికంగా మెగా ప్రాజెక్టులకు త్వరగా భూములు కేటాయించడంపై దృష్టి పెడతా. - పెండింగులో వున్న సంక్షేమ హాస్టళ్ళ పనులు పూర్తి చేయిస్తా.

ఏడాది ప్రగతికి మైలు రాళ్లు

4520 ఎకరాలకు 22-ఏ నుంచి విముక్తి

జిల్లాలో శ్రీసిటీ, కృష్ణపట్నం పోర్టులకు సంబంధించి 4520 ఎకరాల భూములు 22-ఏ నిషేధిత జాబితాలో వుండిపోవడంతో ఆ భూములను వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయింది. వాటిని పరిశ్రమలకు కేటాయించడానికి వీల్లేకుండా పోయింది. దీనిపై దృష్టి సారించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించి 4520 ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీంతో ఆ భూముల్లో కొత్త పరిశ్రమలు రావడానికి అవకాశం ఏర్పడింది.

మూడున్నర నెలల్లో ఎల్జీకి భూములు

ఈ ఏడాదిలో జిల్లాకు దక్కిన పెద్ద పరిశ్రమ ఎల్జీ. ఇందుకు సీఎం చంద్రబాబు చొరవ తీసుకున్నారు. రూ. 5 వేల కోట్ల పెట్టుబడితో పెడుతున్న ఈ పరిశ్రమ వల్ల జిల్లా వాసులకు పెద్ద ఎత్తున ఉపాధి లభించనుంది. కేవలం మూడున్నర నెల్లోనే 186 ఎకరాల భూమిని సేకరించి ఎల్జీ సంస్థకు కేటాయించారు. దీంతో ఇటీవలే మంత్రి నారా లోకేశ్ ఎల్జీ పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

తూర్పుకనుపూరు- కృష్ణపట్నం పోర్టు సాగరమాల రోడ్డు నిర్మాణం

క్రిస్ సిటీకి తొలగిన అడ్డంకులు

ఐదేళ్ళలో రూ. 37 వేల కోట్ల పెట్టుబడులు, 4.86 లక్షల ఉద్యోగాలు తీసుకురాగల క్రిస్ సిటీ జిల్లాలో ఏర్పాటు కావడానికి భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది. కోట, చిల్లకూరు మండలాల్లో కేటాయించిన 2500 ఎకరాల్లో 986 ఎకరాలు ప్రభుత్వానివి. మిగిలిన భూముల సేకరణపై కలెక్టర్ దృష్టి పెట్టారు. బాధ్యతలు తీసుకున్న రెండవ రోజే ఈ భూములు పరిశీలించారు. ఐదేళ్ళుగా పెండింగులో వున్న ఈ సమస్యపై అవగాహన తెచ్చుకుని పలుసార్లు రైతులతో సమావేశమై ఒప్పించారు. 603 మంది అర్హులను గుర్తించి వారికి రూ. 78 కోట్లు పరిహారం ఇప్పించారు. ఆ నిధులు కూడా క్రిస్ సిటీ భూసేకరణకు కేటాయించిన నిధులపై వచ్చిన బ్యాంకు వడ్డీయే. ఇపుడు క్రిస్ సిటీ మౌళిక సదుపాయాలకు రూ. 1400 కోట్లు మంజూరు కాగా అందులో రూ. 153 కోట్ల పనులు మొదలయ్యాయి.

రూ.1500 కోట్ల దామినేడు భూములు దక్కాయి

తిరుపతి రూరల్ మండలం దామినేడులో వంద ఎకరాల ప్రభుత్వ భూమి న్యాయపరమైన వివాదాల్లో ఉండేది. వీటి విలువ రూ. రూ. 1500 కోట్లుగా అంచనా.హైకోర్టులో ఉన్న ఐదు రిట్‌ల మీద జిల్లా పాలనా యంత్రాంగం దృష్టి పెట్టింది. వంద ఎకరాలు ప్రభుత్వపరం అయ్యాయి. ఆ వెంటనే 35 ఎకరాలు స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం శాప్‌కూ, 15 ఎకరాలు జిల్లా కోర్టు కాంప్లెక్సుకూ, మిగిలినవి రెండు సంస్థలకూ కేటాయించేశారు. దీంతో మళ్లీ ఆ భూములు మళ్ళీ ఆక్రమణలకు గురి కాకుండా అడ్డుకున్నారు.

మామిడి రైతులను ఆదుకోండి!

● పల్ప్ పరిశ్రమల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛమందజేస్తున్న పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు

కుప్పం/శాంతిపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ధరల పతనంతో ఇబ్బందులెదుర్కొంటున్న మామిడి రైతులను ఆదుకోవాలని పల్ప్, ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ, శివపురం వద్ద గల స్వగృహంలో మామిడి రైతులు, పల్ప్, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులతో ముఖ్యమంత్రి గురువారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోవడానికి స్థలం లేదన్న కారణాలు చూపి పల్ప్ పరిశ్రమ తమనుంచి తోతాపురి రకం కాయలను కొనుగోలు చేయడంలేదని రైతులు ఫిర్యాదు చేశారు. అయితే యూరోపియన్ దేశాలలో దిగుమతి సుంకాలు ఎక్కువవడంవల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని ఎగుమతిదారులైన ఆ ప్రతినిధులు నిస్సహాయత వ్యక్తం చేశారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేలా కేంద్రంతో మాట్లాడాలని విన్నవించారు. అలాగే మ్యాంగో పల్ప్‌పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతంనుంచి 5 శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడాలన్నారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, జీఎస్టీ తగ్గింపుపై కేంద్రానికి ఇప్పటికే లేఖ రాశానని, మరోమారు మాట్లాడతామని చెప్పారు. ప్రస్తుతం ఎకరాకు 6 నుంచి 12 టన్నుల మేర మామిడి ఉత్పత్తి వచ్చిందని, రైతులకు మంచి ధర రావాలని సీఎం అన్నారు. అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు కూడా వీలైనంత మేర మామిడి రైతుల ఉత్పత్తిని కొనుగోలు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంతోపాటు విద్యార్థులకు మామిడి రసం ఇచ్చేలా చూడాలని, ఈ విషయం గురించి ఆలోచన చేయాలని పల్ప్ యూనిట్ల ప్రతినిధులు చెప్పారు. అయితే ఇప్పటికే మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పోషకాహారమైన గుడ్డును ఇస్తున్నామని, వారు చేసిన సూచనను పరిశీలిస్తామని తెలిపారు.నేచురల్ ఫార్మింగ్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన మామిడిని ఉత్పత్తి చేయాలని మామిడి రైతులకు చంద్రబాబు సూచించారు.మన ఉత్పత్తులు అమ్ముడుపోవాలంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలవారు సామర్థ్యానికి తగినట్లుగా రైతులనుంచి మామిడి కొనుగోలు చేయాలని, అప్పుడే వారికి న్యాయం దక్కుతుందన్నారు. ఎలాంటి వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు కిలోకు 8 రూపాయల ధర చెల్లించి కొనుగోలు చేయాలన్నారు.ప్రస్తుత పరిస్థితిని రాజకీయలబ్ధికి ఉపయోగించుకుందామని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, వారి మాయలో పడొద్దని రైతులకు సీఎం హితవు పలికారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యేలు జగన్మోహన్, మురళీమోహన్, రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ సుమిత్ కుమార్ ,జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్.మునిరత్నం, ఉద్యాన శాఖ డీడీ మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుడి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అంజారియాకు జ్ఞాపికను అందిస్తున్న డీవై ఈవో సాగర్‌బాబు

ఐరాల (కాణిపాకం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరసిద్ధుడిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ అంజారియా కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. డిప్యూటీ ఈవో సాగర్‌బాబు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి.. స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏఈవో రవీంద్ర బాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా బాబు

చిత్తూరు సెంట్రల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా సి.బాబు నియమితులయ్యారు. ఈయన బీజేపీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ఎస్సీ మోర్చా బీజేపీ రాయలసీమ ఇన్‌చార్జిగా పనిచేశారు. జిల్లా నుంచి బాబు ఎంపిక కావడంపై బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. త్వరలో జరగనున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎంపికలో ఈయన పాల్గొననున్నారు.

జగన్ హెలిప్యాడ్‌కు స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు

బంగారుపాళ్యం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి ఈనెల 9వ తేదీన మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి రానున్నారు. ఈ క్రమంలో హెలిప్యాడ్‌కు అవసరమైన స్థలాన్ని బంగారుపాళ్యంలోని నాలుగు ప్రాంతాల్లో వైసీపీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, మాజీ ఎంపీ రెడ్డెప్ప, మాజీ ఎమ్మెల్యేలు సునీల్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, వెంకటేగౌడ, లలితకుమారి, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు అభినయ్, విజయానందరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ ఎంబీ కుమార్‌రాజా, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లాలూచీ రాజకీయాలకు పాల్పడితే సహించను

టీడీపీ నేతలకు చంద్రబాబు హెచ్చరిక



టీడీపీ శ్రేణుల సమావేశంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

రామకుప్పం/శాంతిపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): విపక్ష నేతలతో లోపాయికారి ఒప్పందాలు చేసుకుని లాలూచీ రాజకీయాలకు పాల్పడితే సహించేది లేదని టీడీపీ నేతలను పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు హెచ్చరించారు. శాంతిపురం మండలం కడపల్లె వద్ద గురువారం సాయంత్రం కుప్పం నియోజకవర్గ టీడీపీ ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఆ పార్టీ శ్రేణుల అరాచకాలతో టీడీపీ క్యాడర్ అష్టకష్టాలను ఎదుర్కొన్న విషయాన్ని మరిచిపోరాదన్నారు. ఆపదలో ఉన్న వారు ఏ పార్టీకి చెందిన వారైనా ఆదుకోవడంలో తప్పులేదన్నారు. అయితే అధికార మదంతో ఏ తప్పూ చేయని టీడీపీ శ్రేణులను ఇబ్బందులకు గురిచేసిన వారికి ఊడిగం చేస్తామంటే కుదరదన్నారు. ఇది కేవలం కుప్పం నియోజకవర్గ నేతలకే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నేతలందరికీ వర్తిస్తుందన్నారు. ప్రతికూల ఆర్థిక పరిస్థితులను సరిదిద్దుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌లో నాలుగు హామీలు అమలు చేశామని, నెల రోజుల్లో మిగిలిన రెండు హామీలను కూడా అమలు చేస్తామన్నారు. 2014-2019 సంవత్సరాల నడుమ చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడంలో పార్టీ క్యాడర్ అలసత్వం వల్ల 2019ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చిందన్నారు.ఈ సారి అలా కాకుండా క్షేత్రస్థాయిలో పార్టీ నేతలు ప్రతి ఇంటికీ తిరిగి ప్రభుత్వం ద్వారా కుటుంబాలకు అందిన సంక్షేమ ఫలాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని జనానికి అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. తద్వారా ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచుకోగల్గుతామన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే పార్టీకే కాకుండా, నేతలకు, కార్యకర్తలకు కూడా నష్టమేనన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్న ఆయన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పాల్గొనాలని ఆదేశించారు. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి, ఇబ్బందులకు గురైన ప్రతి ఒక్కరికీ తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ విషయంలో కార్యకర్తల అభిప్రాయాలతో బాటూ, అవసరమైతే ప్రజాభిప్రాయం తీసుకుని పదవులు ఇస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలేనన్నారు. పార్టీలోని నేతలు అటూఇటూ మారుతున్నా దశాబ్దాలుగా కార్యకర్తలు పార్టీనే అంటిపెట్టుకొని త్యాగాలు, పోరాటాలు చేస్తున్నారన్నారు. అటువంటి కార్యకర్తలకు కష్టం వస్తే నేతలు వారికి భరోసా ఇచ్చి ఆదుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు దగ్గరగా ఉంటున్న వారే తనకు దగ్గరగా ఉంటారని, ప్రజలకు దూరంగా ఉంటూ పబ్బం గడుపుకోవాలనుకునే వారికి నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే ఫార్ములా అమలవుతుందన్నారు. ప్రజలకు మంచి జరిగితే అది టీడీపీ కార్యకర్తల వల్లే జరిగిందని ప్రజలకు గుర్తుండిపోయేలా ప్రతికార్యకర్త ప్రజలతో మమేకమవ్వాలని చంద్రబాబు సూచించారు. ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మెన్ మునిరత్నం తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

స్వార్థ రాజకీయాలతో కొందరు కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధిని అడ్డుకోజూస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. శాంతిపురం మండలం కడపల్లె వద్ద గురువారం సాయంత్రం జరిగిన కుప్పం నియోజకవర్గ

అభివృద్ధిని అడ్డుకోవద్దు

ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎయిర్‌పోర్టు, పరిశ్రమల ఏర్పాటుకు తమ ప్రభుత్వం భూములు సేకరిస్తోందన్నారు.అయితే కొందరు కావాలనే రైతులను రెచ్చగొట్టే ప్రత్నాలు చేస్తున్నారన్నారు. రైతులు వారి ఉచ్చులో పడరాదని సూచించారు. భూములు కోల్పోయే రైతులకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు కూడా తమ సహకారం అందించాలని అభ్యర్థించారు. భవిష్యత్ కుప్పంలో కరువనేది లేకుండా చేయాలన్న సంకల్పంలో చేపట్టిన హంద్రీ-నీవా బ్రాంచ్ కెనాల్ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. హంద్రీ-నీవా కెనాల్ ద్వారా ఈ ఏడాదిలోనే కుప్పానికి కృష్ణా జలాలు వస్తాయన్నారు, మల్లయ్యకొండ, ననియాల ప్రాంతా లను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.కుప్పం డిపో పరిధిలో ఎలక్ట్రిక్ బస్సులే ఉండాలని, అవికూడా ఏసీ బస్సులే ఉండేలా త్వరలో చేస్తామన్నారు. నియోజకవర్గంలో 100శాతం సోలార్ రూఫ్‌టాప్ చేయించాలన్న తమ సంకల్పానికి ప్రజలు సహకరించాలన్నారు.

జైన్‌ఫ్యాక్టరీలకు తప్పని 'మామిడి ట్రాక్టర్ల' రద్దీ

100 గొల్లపల్లె జైన్‌ఫ్యాక్టరీ వద్ద బారులు తీరిన ట్రాక్టర్లు - రైతులకు టోకెన్లు మంజూరు చేయిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

గంగాధరనెల్లూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తోతాపురి మామిడి కాయలతో వచ్చే ట్రాక్టర్ల రద్దీ జైన్ ఫ్యాక్టరీలకు తప్పడం లేదు. గంగాధరనెల్లూరు పంచాయతీలో తూగుండ్రం జైన్‌ఫ్యాక్టరీ-2లో బుధవారం ఎంపీడీవో కృష్ణమహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 236 ట్రాక్టర్ల మామిడికాయల లోడ్‌కల్గిన రైతులకు టోకెన్లు ఇచ్చారు. జైన్‌ఫ్యాక్టరీ-1లో గురువారం తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుమారుగా 300 ట్రాక్టర్లకు టోకెన్లను పంపిణీ చేశారు. టోకెన్లు ఇచ్చిన రైతులకు మామిడికాయలు అన్‌లోడింగ్ చేయడానికి ఈనెల ఐదో తేదీవరకు పడుతుందని సమాచారం. ఈనెల 15వతేదీవరకు జైన్‌ఫ్యాక్టరీలకు మామిడికాయలతో వచ్చే ట్రాక్టర్ల తాకిడి ఉంటుందని అధికారులు, ఫ్యాక్టరీ నిర్వాహకులు అంచనా వేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తులసీరామ్, వీఆర్వోలు హరిప్రసాద్ రెడ్డి, కందస్వామి, పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

శవ రాజకీయాలు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య :టీడీపీ

చిత్తూరు సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శవ రాజకీయాలు చేయడం మాజీ సీఎం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ విమర్శించారు. గురువారం చిత్తూరులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జగన్ కారు కిందపడి సింగయ్య మృతి చెందిన విషయం తెలిసినా.. బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని చెప్పారు. ఇప్పుడు అమాయకురాలైన సింగయ్య భార్యను అడ్డుపెట్టుకుని తాడేపల్లి పెద్దలు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సింగయ్య భార్య చెప్పే మాటల్లో పొంతన లేదన్నారు. ఒక సారి అంబులెన్స్‌లో చంపేశారని, తర్వాత హాస్పిటల్‌లో చేర్పించాక తనతో మాట్లాడారని పొంతనలేకుండా చెబుతున్నారని అన్నారు. వైసీపీ నేతలు సింగయ్య భార్యను ప్రలోభపెట్టి.. కేసును తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వైసీపీకి తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

'తొలి అడుగు'లో అపశ్రుతి

విద్యుదాఘాతానికి గురై టీడీపీ కార్యకర్త మృతి

నాయుడుపేట టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట పట్టణం చంద్రబాబుకాలనీలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. గురువారం ఉదయం 8 గంటలకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించేందుకు టీడీపీ నాయకులు నిర్ణయించారు. ఈ క్రమంలో 7 గంటల సమయంలో చంద్రబాబుకాలనీలో షామియాలు వేస్తుండగా 33 కేవీ విద్యుత్తు తీగకు ఇనుప పోల్ తగలడంతో టీడీపీ కార్యకర్త మునీశ్వర్ (50) మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే కార్యక్రమాలను రద్దు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కుటుంబసభ్యులకు అండగా నిలబడతామని తెలిపారు. మృతుడి భార్య లలితకు రూ.50 వేల ఆర్థికసాయం చేశారు. కుమార్తెలకు ఉద్యోగావకాశాలను కల్పించే ఏర్పాట్లను చేస్తామన్నారు. చంద్రబాబుకాలనీలో కొంత కాలంగా 33 కేవీ లైను కిందకు వాలి ఉండటంతో తాము పలు పర్యాయాలు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు పక్కన నిలిచి ఉన్న ట్రాక్టర్లు

క్యూ కట్టిన మామిడి ట్రాక్టర్లు

గుడిపాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుడిపాల మండలంలోని ఫుడ్ అండ్ ఇన్స్, తాసా మ్యాంగో ఫ్యాక్టరీల వద్ద రోజురోజుకూ మామిడి కాయల లోడ్లతో వచ్చే ట్రాక్టర్లు, లారీల తాకిడి ఎక్కువవుతోంది. దీనివల్ల ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి అధికారులు ఇబ్బంది పడుతున్నారు. రోజుకు రెండు ఫ్యాక్టరీలకు కలపి 200 ట్రాక్టర్లను అనుమతిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో స్థానిక ఎస్ఐ రామ్మోహన్, తహసీల్దార్ శ్రీనివాసులు చొరవ తీసుకుని 400 వాహనాలను ఒకటి, రెండ్రోజుల్లో అన్‌లోడ్ చేయడంతో జిల్లా నలుమూలల నుంచి వందల సంఖ్యలో ట్రాక్టర్లు, లారీలు వస్తుండటంతో అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా రోజువారీ వాహనాలను అనుమతించడం గమనార్హం.

రైతులతో మాట్లాడుతున్న ఎస్ఐ రామ్మోహన్

కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్య

● అత్తింటివారే చంపేశారంటూ మృతురాలి బంధువుల ధర్నా

ఆత్మహత్య చేసుకున్న శిల్ప - ఆందోళన చేస్తున్న మృతురాలి కుటుంబాలు

తడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ యువతి ఆత్మహత్య చేసుకోగా.. అత్తింటి వారే చంపేశారంటూ మృతురాలి బంధువులు ధర్నాకు దిగారు. వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా కుప్పానికి చెందిన శిల్ప (25)కు, తడ మండలం అక్కంపేటకు చెందిన కాటయ్యతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇరువురు సంతానం. కొంతకాలంగా కుటుంబంలో కలతలురేగి గొడవలకు దారితీశాయి. కొద్ది రోజులక్రితం ఇరు కుటుంబాల పెద్దల చర్చలతో రాజీ ఏర్పడింది. ఈ క్రమంలో బుధవారం రాత్రి మరోసారి ఇంట్లో శిల్ప, భర్త, అత్తమామలతో గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన ఆమె రాత్రి గదిలోకి వెళ్లి చీరతో ఉరేసుకుంది. గురువారం ఉదయం గుర్తించిన భర్త, అత్తమామలు భయపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. చుట్టుపక్కలవారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. శిల్ప పుట్టింటి వారు అక్కంపేటకు చేరుకున్నారు. ఆమె చావుకు భర్త, అత్తమామలే కారణమంటూ రహదారిపై ధర్నాకు దిగారు. దీంతో పోలీసులు వారిని సముదాయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భర్త కాటయ్యను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'తిరుపతి' తొక్కిసలాటపై 200 పేజీలతో నివేదిక?

● కలెక్టరేట్‌లో తుది కసరత్తు

కలెక్టరేట్‌లోని తన చాంబరుకు వెళుతున్న జస్టిస్ సత్యనారాయణమూర్తి

తిరుపతి(కలెక్టరేట్), జూలై 3 (ఆంధ్రజ్యోతి): 'తిరుపతి' తొక్కిసలాట ఘటనపై న్యాయవిచారణ గడువు ఈ నెలతో ముగియనుంది. ఈ క్రమంలో 200 పేజీలతో తుది నివేదికను ఏకసభ్య న్యాయకమిషన్ చైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు గురువారం ఆయన తిరుపతి కలెక్టరేట్‌లోని తన చాంబరులో నివేదిక కసరత్తులో నిమగ్నమైనట్లు సమాచారం. తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వారదర్శనం టోకెన్ల కేటాయింపులో భాగంగా జనవరి 8న తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతిపార్కులో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా, 44మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో నిజనిర్ధారణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య న్యాయకమిషన్ చైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి పలు విడతలుగా విచారించారు. న్యాయవిచారణ తుది దశకు వచ్చింది. ఈ నేపథ్యంలో జస్టిస్ సత్యనారాయణమూర్తి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారమంతా విచారణకు సంబంధించి.. భవిష్యత్తులో టీటీడీ ఆలయాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై నివేదిక రూపకల్పనకు కసరత్తు చేసినట్లు సమాచారం. పద్మావతి పార్కు వద్ద తొక్కిసలాట ఘటన గురించి కీలకమైన వీడియోలు కూడా కమిషన్‌కు అందినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే, ఈ ఘటనలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న ఇద్దరు అధికారులు.. కలెక్టరేట్‌లోని జస్టిస్ సత్యనారాయణమూర్తి చాంబర్ వద్దకు గురువారం మధ్యాహ్నం రాగా వీరిని కలవడానికి ఆయన ఇష్టపడలేదు. అక్కడి సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారిద్దరూ వెళ్లిపోయారు. శనివారం శ్రీవారిని దర్శించుకుని జస్టిస్ సత్యనారాయణమూర్తి విజయవాడకు తిరుగు పయనం కానున్నట్లు సమాచారం. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారని తెలిసింది.

ఉప్మాలో జెర్రి

● ముగ్గురు విద్యార్థినులకు అస్వస్థత

● వార్డెన్, అటెండర్ సస్పెన్షన్

వార్డెన్, సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి పట్టణం తెలుగుగంగ కాలనీలోని బీసీ బాలికల వసతిగృహంలో ఉప్మాలో జెర్రి రావడంతో ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వివరాలిలా ఉన్నాయి. ఈ హాస్టల్‌లో మెనూ ప్రకారం గురువారం ఉదయం వార్డెన్ శ్రీలక్ష్మి ఉప్మా చేయించారు. 65మంది విద్యార్థినులతో పాటు ఆమె తిన్నారు. పిల్లలు విద్యాసంస్థలకు వెళ్లారు. తొట్టంబేడు బాలికల జూనియర్ కళాశాలలో ప్రార్థన సమయంలో ఫస్టియర్ విద్యార్థిని యోషిని కళ్లు తిరిగి పడిపోయింది. సిబ్బంది ఆమెనులేపి ఆరా తీశారు. ఉప్మాలో జెర్రి కనిపించిందని, దీంతో వాంతుల లక్షణాలతో కళ్లు తిరిగి పడిపోయానని చెప్పింది. అదే గదిలోని కుమారి, జ్యోత్స్న కూడా తాము అదే ఉప్మా తినడం వల్ల కడుపు నొప్పిగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్‌కు వివరించారు. దాంతో ఈ ముగ్గురిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి వీరిని పరామర్శించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆస్పత్రికి చేరుకుని కలుషిత ఆహారంపై వార్డెన్ శ్రీలక్ష్మిని ఆరా తీశారు. విద్యార్థినులతో మాట్లాడారు. యోషినిని ఆస్పత్రికి తీసుకొచ్చేటప్పుడు దారిలో ఒకసారి వాంతి చేసుకున్నట్లుగా విద్యార్థులు చెప్పారని ఆస్పత్రి సూపరింటెండెంట్ మణి తెలిపారు. ఆస్పత్రిలో చేరాక వాంతులు రాలేదన్నారు. సాయంత్రం వరకు పర్యవేక్షణలో ఉంచుకుని డిశ్చార్జి చేస్తామన్నారు. ఉప్మాలో జెర్రి రావడంపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులకు ఫోన్ ద్వారా కోరారు. హాస్టల్ పైకప్పు పెంకుల నుంచి జర్రి పడి ఉండొచ్చని వంట సిబ్బంది విచారణ అధికారులకు తెలిపారు. అనంతరం వార్డెన్ శ్రీలక్ష్మిని సస్పెండ్ చేశారు. అటెండర్‌గా పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగిని అంకమ్మను తాత్కాలికంగా విధుల నుంచి బహిష్కరించారు. తొట్టంబేడు హాస్టల్.. బీసీ హాస్టల్‌కు ఇన్‌ఛార్జి వార్డెన్‌గా విజయను నియమించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దామోదర్‌రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి వినుత పరామర్శించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848181191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, RACHAPALLI PRATHAP REDDY S/o RACHAPALLI RAVINDRANATH REDDY R/o at Door No. 7-349/1, Cross Road, Kalikiri, Annamayya Dist- 517234, AP. I have changed my name from RACHAPALLI PRATHAP REDDY (Old Name) to RACHAPALLI REDDY PRATHAP REDDY (New Name). Henceforth, I will be known as RACHAPALLI REDDY PRATHAP REDDY (New Name)
AJT - 1401

CHANGE OF NAME
I, BVR ACHARLU S/o Bahujanapalli Rangacharyulu R/o H.No. 19-14 -2/A, Raghavendra Nagar 1st cross, Near Anantha Law College, Kesavayanagunta, TIRUPATI (Urban), P.O., Tirupati Dist., TIRUPATI (Andhra Pradesh) have changed my name to BAHUJANAPALLI VENKATARAMANACHARYULU.
AJT - 1400

వధువు కావలెను
69 తిరుపతి బలిజ ద్వితీయ చురుకైన వ్యక్తికి తగిన సిరిగల అందమైన స్త్రీ వధువుగా కావలెను. ఇష్టమైన వాళ్ళు మాత్రమే సంప్రదించగలరు. డైరెక్ట్: 83338 67884
AJT - 239883

శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం
■ పండిత్. VR శాస్త్రి గారు. మీ సమస్యలకు ఫోన్ ద్వారా పరిష్కారమార్గం చెప్పబడును. స్త్రీ పురుషులకు ఎటువంటి కఠిన సమస్యలు ఉన్న దుర్గాదేవి పూజ హోమం ద్వారా శాశ్వత పరిష్కారం చూపించబడును. సెల్: 9866296858
AJO-240911

PLOTS FOR SALE
అతి తక్కువ ధరల్లో 42 సులభ వాయిదా పద్ధతిలో, తుడా/ డిటిసిపి ఆమోదించబడిన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు సంప్ర: 91145 61456.
AJT - 1394

CHANGE OF NAME
I, SHEIKH HUSSAIN (old Name) S/o PATHAN IMAM KHAN, R/o 28/142, Alimabad Street, Rayachoty, Annamayya Dt ap..I Have Changed My Name & Sur Name As PATHAN HUSSAIN KHAN (New name)
AJC-245161

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237881

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా చెల్లించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించిన దాత విజయభాస్కర్‌రాజు

పుంగనూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చండ్రమాకులపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పుంగనూరుకు చెందిన దాత విజయ భాస్కర్‌రాజు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు మురళీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

అనాథ శవానికి అంత్యక్రియలు చేస్తున్న ఏఎస్‌ఐ అశ్వర్థనారాయణ

పుంగనూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అనాథ మృతదేహానికి పుంగనూరు ఏఎస్‌ఐ అశ్వర్థనారాయణ గురువారం అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. పుంగనూరు పట్టణంలో భిక్షాటన చేసుకుని జీవనం సాగిస్తూ అంబేడ్కర్ ప్రజా భవన్ వద్ద బుధవారం ఓ వ్యక్తి మృతి చెందాడు. ఆ విషయాన్ని భవన నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గురువారం మధ్యాహ్నం వరకు మృతుడి బంధువులు ఎవరూ రాకపోవడంతో ఏఎస్‌ఐ అశ్వర్థనారాయణ హిందూ సంప్రదాయంతో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎంఈవోకు సమస్యలు విన్నవిస్తున్న యూటీఎఫ్ సంఘం నాయకులు

చౌడేపల్లె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో తిరుమలమ్మకు యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయులు వినతి పత్రం అందించారు. ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు అందేలా చూడాలని, 3 నెలలకోసారి సమన్వయ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎస్‌ఆర్‌లు వెంటనే అప్‌డేట్ చేయాలని కోరారు. ఉపాధ్యాయులు సహదేవయ్య, లోకనాథ్‌రెడ్డి, రమేష్, హరినాథ్, శంకర్, జగన్నాథ్‌రెడ్డి, రాగేశ్వరి, నీరజ, శివకుమారి పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సకాలంలో స్పందించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అమరనాథ్

రొంపిచెర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం చూపాలని తహసీల్దార్ అమరనాథ్ అన్నారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లతో ఆయన సమావేశమయ్యారు. ఇప్పటి వరకు రైతుల నుంచి వచ్చిన అర్జీలపై సమీక్షించారు. వినతిపత్రాలు అందిన వారంలోపు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యాలయానికి వచ్చేవారితో మర్యాదపూర్వకంగా పలకరించాలన్నారు. సమావేశంలో డీటీ కిరణ్‌కుమార్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన

సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

పలమనేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా జూలై 5న జిల్లా వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగరాజు తెలిపారు. గురువారం పలమనేరులో జరిగిన సీపీఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని... ప్రజలపై విద్యుత్ భారం మోపడం తగదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, స్మార్టు మీటర్లను ఉపసంహరించుకోవాలని జూలై 5న జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సీపీఐ కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందించాలన్నారు. సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కన్వీనర్ చెన్నకేశవులు, కోకన్వీనర్ బుర్ర మంజునాథ్‌బాబు పాల్గొన్నారు.

పుంగనూరు అభివృద్ధికి సహకరించండి

చిత్తూరులో మంత్రిని కలిసిన చల్లా రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని చిత్తూరులో కలిసి విన్నవించారు. నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు.

వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

సోమలలో వాహనాల రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ శివశంకర

సోమల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని.. ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్‌ఐ శివశంకర అన్నారు. గురువారం సోమల బస్టాండులో ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. పలువురు వాహనాలు నడుపుతూ ఫోన్‌లో మాట్లాడటంతో పలువురికి జరిమానా విధించారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్సులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రుద్ర, రాజు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో సమస్యలు పరిష్కరించాలి

మంత్రికి సమస్యలు విన్నవిస్తున్న బీజేపీ నేతలు

రామకుప్పం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల బీజేపీ నేతలు గురువారం కుప్పం పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందించారు. పీహెచ్‌సీలో అదనంగా ఇద్దరు వైద్యాధికారులను నియమించాలని, ఆస్పత్రిని 30 పడకలుగా క్రమబద్ధీకరించాలని విన్నవించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆంజనేయప్ప, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● **వి.కోట:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. గురువారం కుప్పం పర్యటనకు వెళ్లి తిరుగు ప్రయాణంలో వి.కోట మండలం కొంగాటంకు విచ్చేసిన మంత్రిని పలమనేరు అసెంబ్లీ కన్వీనర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు సన్మానించారు. కొంగాటానికి పీహెచ్‌సీ మంజూరు చేయాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో కుప్పం, పలమనేరు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

6న ఉచిత కంటి వైద్యశిబిరం

పలమనేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో జూలై 6న ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, రామచంద్రారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. చెన్నై శంకర నేత్రాలయ వైద్యులు మురళీ నేత్ర పరీక్షలు నిర్వహిస్తారని, ఆపరేషన్లు అవసరమున్న వారిని ఎంపిక చేసి ఆపరేషన్లు సేవలందిస్తారని తెలిపారు.

కిరాత వారాహిదేవి అలంకరణలో వైష్ణవిదేవి

చౌడేపల్లె, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పుదిపట్లలో వెలసిన వైష్ణవిదేవి గురువారం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎనిమిదో రోజు అమ్మవారు కిరాత వారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వినోద్‌కుమార్‌రెడ్డి, శ్రావణి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం

సోమల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు కార్యదర్శులు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో నారాయణ సూచించారు. గురువారం నంజంపేట, కందూరు, సోమల పంచాయతీల్లోని గ్రామాల్లో ఆయన పర్యటించి పలు సమస్యలను గుర్తించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. తాగునీటి పథకాల పైపులైన్ మరమ్మతులను వెంటనే చేపట్టాలని సూచించారు. వీధుల్లో చెత్త నిల్వలు లేకుండా తొలగించి డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ లక్ష్మీదేవి, కార్యదర్శులు జయశంకర్, మణి తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

పుంగనూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కుమార్తె ఇంటి నుంచి వెళ్లిపోయిందన్న మనస్తాపంతో తల్లి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం పుంగనూరు మండలంలో జరిగింది. పుంగనూరు సీఐ కథనం మేరకు.. మండలంలోని మిట్టచింతలవారిపల్లె పంచాయతీ పత్రపల్లెలో శ్రీనివాసులు, , సరస్వతి (44) దంపతుల కుమార్తె గతనెల 8వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారించి కుమార్తెను తల్లిదండ్రులకు అప్పగించారు. మళ్లీ రెండు రోజుల క్రితం కుమార్తె ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురై సరస్వతి ఇంటి నుంచి వెళ్లిపోయింది. సరస్వతి కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. గురువారం సాయంత్రం పత్రపల్లెకి సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

చెట్టును ఢీకొన్న వ్యాన్

పుంగనూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు- తిరుపతి మార్గంలో ని చదళ్ల సమీపంలో గురువారం తెల్లవారుజామున టమోటా వ్యాన్ ఓ చెట్టును ఢీకొంది. చౌడేపల్లె మండలం కొండామర్రి పంచాయతీ కోటూరుకు చెందిన మునెప్ప టమోటాలను లగేజీ ఆటోలో తీసుకెళుతూ ప్రమాదవశాత్తు చదళ్ల సమీపంలోని ఓ వేపచెట్టును ఢీకొన్నాడు. డ్రైవర్ మునెప్ప తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి పుంగనూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

చెట్టు నుంచి పడి ఒకరికి గాయాలు

సోమల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అల్లనేరుడు చెట్టుపై నుంచి గురువారం ప్రమాదవశాత్తు జారి పడటంతో మదనపల్లెకి చెందిన అలీ తీవ్రంగా గాయపడ్డాడు. సోమలలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్సలు అందించారు. అనంతరం మెరుగైన వైద్యసేవల కోసం తిరుపతికి తరలించారు.

నేడు రామకుప్పంలో పింఛన్ల పంపిణీ

రామకుప్పం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలానికి కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీకాంత్ తెలిపారు. ఉదయం 10 గంటలకు మండల సచివాలయం ఆవరణలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తప్పక హాజరు కావాలని కోరారు.

వినాయకుడి నమూనాను సీఎం చంద్రబాబుకు బహూకరిస్తున్న ఐరాల టీడీపీ నేతలు



ఇంటర్ ఒకేషనల్ కోర్సులో స్టేట్ మూడవ ర్యాంకర్‌ను అభినందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

సీఎం చంద్రబాబుకు ఘనంగా వీడ్కోలు

రామకుప్పం/ శాంతిపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటన ముగించుకుని గురువారం సాయంత్రం తిరిగి వెళ్లారు. శాంతిపురం మండలం తుమ్మిశి హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో బెంగళూరుకు పయనమైన చంద్రబాబుకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ, కడా పీడీ వికాస్ మర్మత్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పీఎస్ మునిరత్నం, నియోజకవర్గ ముఖ్యనేతలు ఘనంగా వీడ్కోలు పలికారు. బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో సీఎం విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

కడపల్లెలోని చంద్రబాబు ఇంటి వద్ద జనసందోహం →

సీఎం రిలీఫ్ ఫండ్ కోరుతున్న బాధితుడి వివరాలు తెలుసుకుంటున్న చంద్రబాబు

కుప్పం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

వెదురుకుప్పం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ వివాహిత(35) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన గురువారం వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. 35 ఏళ్ల వివాహిత కుటుంబ కలహాల నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఇంటి వద్ద పురుగు మందు తాగింది. అపస్మారకస్థితికి చేరుకున్న ఆమెను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో తిరుపతికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందింది. ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదు అందలేదన్నారు.

లగేజీ వ్యాను, కంటైనర్ ఢీ: ఇద్దరికి గాయాలు

గుడిపాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): లగేజీ వ్యాను, కంటైనర్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపిన వివరాల మేరకు.. చిత్తూరు నుంచి చెన్నై వెళుతున్న కంటైనర్, చెన్నై నుంచి చిత్తూరు వైపు వస్తున్న లగేజీ వ్యాను మార్గమధ్యంలోని బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిపై బొమ్మసముద్రం క్రాస్‌లో ఎదురెదురుగా ఢీకొన్నాయి. తమిళనాడుకు చెందిన లగేజీ వ్యాను డ్రైవర్ ప్రభాకర్ కాలు విరిగింది. ఆర్కాట్‌కు చెందిన కంటైనర్ డ్రైవర్ ప్రభు ముఖంపై గాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోండి

● కేంద్రమంత్రికి ఆలిండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక వినతి

చిత్తూరు అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ కోరారు. జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్రమంత్రి రామ్‌దాస్ అథవాలేను కలిసి వినతిపత్రమిచ్చారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, డీవీఎంసీ సభ్యులకు వేతనాన్ని మంజూరు చేయాలని విన్నవించారు. జిల్లా స్థాయిల్లో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి పాసులను ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీలకు ఐదెకరాల భూమిని పంపిణీ చేయాలని కోరారు.

'ఏడాది ప్రభుత్వ పాలన బాగుందన్న జనం'

పెనుమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏడాది ప్రభుత్వ పాలన బాగుందని జనం చెబుతున్నారని టీడీపీ నాయకులు తెలిపారు. పాలనపై ప్రజాభిప్రాయ సేకరణను గురువారం చిప్పారపల్లె పంచాయతీలో గురువారం నిర్వహించారు. మహిళలు తమ అభిప్రాయాలను మన టీడీపీ యాప్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, నాయకులు తలారిరెడ్డెప్ప, ఈశ్వర్‌నాయుడు, చిరంజీవిరెడ్డి, శ్రీనివాసచౌదరి, వేణునాయుడు, గంగాధరం, రాజగోపాల్‌నాయుడు, గుర్రప్పనాయుడు, అశోక్, మోహన్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నగరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగరి మండలంలోని తడుకుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. వీరిలో హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురుగేషన్, రాము, శివకుమార్, కేశవులు ఉన్నారు. ఈకార్యక్రమంలో ప్రస్తుత హెచ్‌ఎం కృష్ణవేణి పాల్గొన్నారు.

మరగదాంబిక, దుర్గాదేవిలకు 10న శాకాంబరి అలంకారం

ఐరాల(కాణిపాకం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న మణికంఠేశ్వరస్వామి ఆలయంలో మరగదాంబికాదేవి, దుర్గాదేవి అమ్మవార్లకు ఆషాడ పౌర్ణమి సందర్భంగా ఈనెల పదో తేదీన శాకాంబరి అలంకారం చేయనున్నారు. ఈ మేరకు ఈవో పెంచలకిషోర్ తెలిపారు. అమ్మవార్లను వివిధ రకాలైన కూరగాయలు, పండ్లతో అలంకరించి భక్తులకు ఉదయం ఆరు గంటల నుంచి దర్శన భాగ్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆలయానికి కూరగాయలు, పండ్లు వితరణ చేయదలచిన భక్తులు తొమ్మిదో తేదీ ఉదయం ఆలయ అర్చకుల వద్ద అందించాలని సూచించారు.

విద్యార్థినికి సత్కారం

యాదమరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): యాదమరి మండలస్థాయిలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన భూమికను చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు గురువారం సత్కరించారు. నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. డీకే చెరువు ఉన్నత పాఠశాల విద్యార్థిని అయిన భూమిక టెన్త్‌లో 576 మార్కులు సాధించారు.

కార్వేటినగరంలో వైభవంగా రథోత్సవం

రథంపై విహరిస్తున్న శ్రీకృష్ణుడు, ధర్మరాజస్వామి, ద్రౌపది అమ్మవారు

వెదురుకుప్పం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మహాభారత ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఉదయం ద్రౌపది అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవర్లను అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. రథోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. పగలు హరికథా కాలక్షేపం, రాత్రి వీధి నాటక ప్రదర్శన జరిగింది. ఏర్పాట్లను నిర్వాహకులు పర్యవేక్షించారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

● ఎమ్మెల్యే భానుప్రకాష్

నగరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చెప్పారు. 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా నగరి మండలంలోని ఎం.కొత్తూరులో గురువారం ఆయన ఇంటింటికీ వెళ్లారు. ఏడాది ప్రభుత్వ పాలనపై కరపత్రాలను పంపిణీ చేశారు. సాంకేతిక లోపం కారణంగా ఇద్దరు వితంతువులు తమకు పింఛను రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే ఎంపీడీవోను పిలిపించి.. వచ్చేనెల నుంచి వారికి పింఛను వచ్చేలా చూడాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో కృష్ణయ్య, నగరి మండల టీడీపీ అధ్యక్షుడు జవహర్‌రెడ్డి, కార్యదర్శి వేణు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలాజి, తెలుగు మహిళ అధికార ప్రతినిధి మీరా, నాయకులు రామ్మూర్తినాయుడు, కుమార్‌నాయుడు, హరిబాబు, సురేష్, రమేష్, సుదర్శనంనాయుడు, ఉమాపతిరాజు, ఏలుమలై, గోపాల్ శెట్టి, నారాయణ, వినోద్, పెరుమాల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సుపరిపాలనలో అందరికీ న్యాయం

చౌడేపల్లె: ఇంటింటా సమస్యలు తెలుసుకుంటున్న టీడీపీ నాయకులు

చౌడేపల్లె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని టీడీపీ నాయకులు మాదిరాజు లక్ష్మీపతి రాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని శెట్టిపేట, చిట్రెడ్డిపల్లె, కాటిపేరి, పందిళ్లపల్లెల్లో ఇంటింటికీ పర్యటించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. సమస్యలు తెలుసుకున్నారు. టీడీపీ నాయకులు ప్రదీప్‌రాజు, హరిప్రసాద్, గంగాధర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, కార్తిక్, సాగర్, చారాల మంజు, రామకృష్ణ, శివకుమార్, గణేష్, నారాయణరాజు, నాగరాజరెడ్డి, బీజేపీ మండలాధ్యక్షులు మనోహర్ పాల్గొన్నారు.

● ఎర్రగానిపల్లెకు చెందిన గిరిజనుల గృహ నిర్మాణాలను లక్ష్మీపతిరాజు గురువారం పరిశీలించారు. లక్ష్మమ్మ, జ్యోతి, సిద్దమ్మలు తమకు ఇళ్లు నిర్మించుకునే శక్తి లేదని .. సాయం చేయాలని కోరారు. స్పందించిన ఆయన వెంటనే హౌసింగ్ అధికారులతో పరిస్థితిని ఆరా తీశారు. ప్రభుత్వం ఇచ్చే స్లాబ్ నిధులతోపాటు తన సొంత నిధులతో ముగ్గురి ఇళ్లు పూర్తి చేసి వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు అందించి గృహ ప్రవేశం చేయిస్తానని హామీ ఇచ్చారు.

● **బైరెడ్డిపల్లె:** సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం బేలుపల్లె పంచాయతీలో టీడీపీ మండలాధ్యక్షుడు కిశోర్ గౌడు, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యంశెట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

● **సోమల:** సోమల పంచాయతీ చెన్నయ్యగారిపల్లెలో టీడీపీ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సేవలు, పథకాలపై గురువారం వివరించారు. టీడీపీ మండలాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, పి.వి. శివశంకర్, మహేంద్రబాబు, అష్రఫ్‌అలీ, జనార్దన్, సుబ్బుయాదవ్, చాణుక్య, వైవీ. సుబ్బయ్య శెట్టి, పరమేశ్వర్ పాల్గొన్నారు.

● **పుంగనూరు:** రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజాభిప్రాయాలు తెలుసుకోవడానికే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం చేపట్టినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. టీడీపీ మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు సీవీరెడ్డి, పోలీసు గిరి, చైతన్య రాయల్,సతీశ్‌నాయుడు, సుబ్రహ్మణ్యం, సుబ్బు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థులతో భానుప్రకాష్

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

● ఎమ్మెల్యే భానుప్రకాష్

నగరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చెప్పారు. 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా నగరి మండలంలోని ఎం.కొత్తూరులో గురువారం ఆయన ఇంటింటికీ వెళ్లారు. ఏడాది ప్రభుత్వ పాలనపై కరపత్రాలను పంపిణీ చేశారు. సాంకేతిక లోపం కారణంగా ఇద్దరు వితంతువులు తమకు పింఛను రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే ఎంపీడీవోను పిలిపించి.. వచ్చేనెల నుంచి వారికి పింఛను వచ్చేలా చూడాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో కృష్ణయ్య, నగరి మండల టీడీపీ అధ్యక్షుడు జవహర్‌రెడ్డి, కార్యదర్శి వేణు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలాజి, తెలుగు మహిళ అధికార ప్రతినిధి మీరా, నాయకులు రామ్మూర్తినాయుడు, కుమార్‌నాయుడు, హరిబాబు, సురేష్, రమేష్, సుదర్శనంనాయుడు, ఉమాపతిరాజు, ఏలుమలై, గోపాల్‌శెట్టి, నారాయణ, వినోద్, పెరుమాల్ తదితరులు పాల్గొన్నారు.

'తల్లికి వందనం'తో మా కష్టాలు తీరాయి

కృతజ్ఞతలు తెలిపిన తల్లులు, విద్యార్థులు

తల్లికి వందనం పథకంతో తమ కష్టాలు తీరాయంటూ విద్యార్థుల తల్లులు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు, సీఎంకు తమ పిల్లలతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎం.కొత్తూరు ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని ఆరా తీశారు. బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం డ్వాక్రా మహిళలకు చెక్కును పంపిణీ చేశారు. ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయ, సీఐ విక్రమ్, ఎంపీడీవో కృష్ణయ్య, తహసీల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంతపేటలోని డంపింగ్ యార్డును శుభ్రం చేయిస్తాం

జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి వెల్లడి ● ఎమ్మెల్యేతో కలిసి బయోమైనింగ్ పనుల పరిశీలన

చిత్తూరు అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు ప్రజల చిరకాల కోరిక అయిన సంతపేటలోని డంపింగ్‌యార్డును పూర్తిస్థాయిలో శుభ్రంచేసి.. సుందరంగా మారుస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. గురువారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మేయర్ అముద, కమిషనర్ నరసింహప్రసాద్‌తో కలిసి డంపింగ్ యార్డులో జరుగుతున్న బయోమైనింగ్ పనులను పరిశీలించారు. పనులు చేస్తున్న జిగ్మా గ్లోబర్ ఎన్విరాన్మెంట్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధులతో చర్చించారు. అక్టోబరు చివరినాటికి డంపింగ్ యార్డులో వ్యర్థాలను పూర్తిగా తొలగించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. డంపింగ్ యార్డులో 30ఏళ్లుగా పేరుకుపోయిన 1.20 లక్షల టన్నుల చెత్తను శుభ్రంచేసే పనులను ప్రారంభించామన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో అందుతున్న సంక్షేమ ఫలాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఇక 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళతారన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు అందాయా లేదా తెలుసుకోవడంతోపాటు ఇంకా అర్హులుంటే వెంటనే అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరపాలక అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు వద్ద మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే జగన్మోహన్ తదితరులు

కేంద్రమంత్రిని కలిసిన బీజేపీ నాయకులు

చిత్తూరు సెంట్రల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా పర్యటనలో భాగంగా గురువారం చిత్తూరుకు విచ్చేసిన కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత శాఖ మంత్రి రామ్‌దాస్ అథవాలేను జిల్లా బీజేపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో.. శ్రీనివాసులు, చిట్టిబాబు, రవికుమార్, సురేష్, కరుణాకర్, సునీల్, లతీష్, దొరబాబు, సిద్ధు, షంషీర్, ఉదయ్, రెడ్డిమస్తాన్ తదితరులు ఉన్నారు. అంతకుముందు బీజేపీ సీనియర్ నేత చిలకం రామచంద్రారెడ్డి నాల్గవ వర్ధంతి సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు.

ఇంటింటికీ కరపత్రాల పంపిణీ

పాలసముద్రం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని గురువారం పాలసముద్రం పంచాయతీలో టీడీపీ నాయకులు నిర్వహించారు. ఏడాది ప్రభుత్వ పాలనపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు పంపిణీ చేశారు. నాయకులు వాసునాయుడు, రాజేంద్రన్, రాఘవన్, వెంకటేశులునాయుడు, వాసుయాదవ్, రామచంద్రయాదవ్, దామురెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: సీపీఐ

సమావేశంలో ప్రసంగిస్తున్న కోదండయ్య

నగరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): లేబర్ కోడ్స్ రద్దు చేయాలని.. కనీస వేతనం రూ.26వేలను ఇవ్వాలని ఈనెల తొమ్మిదో తేదీన చేపట్టే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని నగరి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. నగరి సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ పట్టణ నాయకుడు రాజేంద్రన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి: సప్తగిరి

సమావేశంలో ప్రసంగిస్తున్న సప్తగిరి ప్రసాద్

వెదురుకుప్పం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని మండల టీడీపీ పరిశీలకుడు సప్తగిరి ప్రసాద్ సూచించారు. గురువారం కార్వేటినగరంలో టీడీపీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే థామస్ నేతృత్వంలో జీడీనెల్లూరు నియోజకవర్గం ప్రగతిపథం వైపు నడుస్తోందన్నారు. అనంతరం టీడీపీ బూత్ కమిటీలు, గ్రామ కమిటీల అధ్యక్షుల పేర్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసుదేవరెడ్డి, రవికుమార్, తిరుమలనాథ్, రాధాకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందించిన చంద్రబాబు: టీడీపీ

మోతరంగనపల్లెలో వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న కృష్ణమనాయుడు తదితరులు

గంగాధరనెల్లూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తొలి ఏడాదిలోనే ప్రజలు మెచ్చిన సుపరిపాలనను సీఎం చంద్రబాబు అందించారని టీడీపీ నాయకులు తెలిపారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గురువారం గంగాధరనెల్లూరు పంచాయతీ మోతరంగనపల్లెలో ఏడాది ప్రభుత్వ పాలనపై ప్రజలకు కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు, జిల్లా టీడీపీ యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు స్వామిదాస్, పార్లమెంట్ టీడీపీ ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి దేవసుందరం ప్రసంగించారు. ప్రతిపక్షపార్టీకి చెందిన నేతలు తమ ఉనికిని చాటుకోవడానికి కూటమి ప్రభుత్వంపై బురద చల్లడానికి లేనిపోని తంటాలు పడుతున్నారని ధ్వజమెత్తారు. నేతలు కామసాని కోదండరెడ్డి, దేవరాజులు జ్యోతిరెడ్డి, బాలచంద్రారెడ్డి, మురళీశ్వరరెడ్డి, హరీష్‌యాదవ్, విజయకుమార్‌రెడ్డి, దేవపత్ని కిరణ్ నాయుడు, శివప్రసాద్, రుషేంద్రరెడ్డి, గిరిబాబురెడ్డి, వెంకటేష్‌యాదవ్, గోవర్ధన్ యాదవ్, మునస్వామి, మునిరత్నంనాయుడు, జాన్, బుజ్జి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నగరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగరి మండలంలోని తడుకుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. వీరిలో హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురుగేషన్, రాము, శివకుమార్, కేశవులు ఉన్నారు. ఈకార్యక్రమంలో ప్రస్తుత హెచ్‌ఎం కృష్ణవేణి పాల్గొన్నారు.

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

● ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్‌లో భాగంగా ఆగస్టు 15వ తేదీనుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నామని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చెప్పారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా రెండోరోజైన గురువారం నగరంలోని 5, 6 డివిజన్లలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు మంగళహారతులిచ్చి, గజమాలలు వేసి, ఎక్స్‌కవేర్లతో పూలుచల్లి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏడాది ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు ఎమ్మెల్యే అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నేతలు కాజూరు బాలాజి, యువరాజులు నాయుడు, రాజశేఖర్, శేషాద్రి, శంకర్, మౌళి, శ్రీనివాసులు, గోపాల్, తారాపతి, కిరణ్, హరి, గౌస్‌బాషా, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో కలిసి మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

పీర్లకు పూజలు

చిత్తూరు కల్చరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మొహర్రం సందర్భంగా నగరంలోని ముస్లింలు బజారువీధి మార్కెట్ చౌక్‌లో పీర్లను నిలిపి పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన పూజల్లో షాహిర్ అలీ, జహంగీర్, రియాజ్,షాజ్‌హన్ తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్'

చొక్కమడుగులో కరపత్రాలతో జయశంకర్ నాయుడు తదితరులు

శ్రీరంగరాజపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఒక్క చాన్స్ అంటూ చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని టీడీపీ మండల అధ్యక్షుడు గంధమేని జయశంకర్ నాయుడు విమర్శించారు. గురువారం చొక్కమడుగులో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కుమార్, నిరంజన్‌రెడ్డి, గంధమనేని రాజశేఖర్ నాయుడు, పైనేని మురళి, వేమ నాయుడు, పుల్లూరు బాబు, వెంకటేష్‌రెడ్డి, వెంకటాచలం, నాగరాజు, బాలాజీ నాయుడు, గజేంద్ర, బల్లా వెంకటేష్, హేమాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోండి

● కేంద్రమంత్రికి ఆలిండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక వినతి

చిత్తూరు అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ కోరారు. జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్రమంత్రి రామ్‌దాస్ అథవాలేను కలిసి ఈ మేరకు వినతిపత్రమిచ్చారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, డీవీఎంసీ సభ్యులకు గౌరవ వేతనాన్ని మంజూరు చేయాలని విన్నవించారు. జిల్లా స్థాయిల్లో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి పాసులను ఇవ్వాలని, భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు ఐదెకరాల భూమిని పంపిణీ చేయాలని కోరారు.

'ఏడాది ప్రభుత్వ పాలన బాగుందన్న జనం'

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

పెనుమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏడాది ప్రభుత్వ పాలన బాగుందని జనం చెబుతున్నారని టీడీపీ నాయకులు తెలిపారు. పాలనపై ప్రజాభిప్రాయ సేకరణను గురువారం చిప్పారపల్లె పంచాయతీలో గురువారం నిర్వహించారు. మహిళలు తమ అభిప్రాయాలను మన టీడీపీ యాప్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రుద్రయ్యనాయుడు, నాయకులు తలారిరెడ్డెప్ప, ఈశ్వర్‌నాయుడు, చిరంజీవిరెడ్డి, శ్రీనివాసచౌదరి, వేణునాయుడు, గంగాధరం, రాజగోపాల్‌నాయుడు, గుర్రప్పనాయుడు, అశోక్, మోహన్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

వెదురుకుప్పం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ వివాహిత(35) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన గురువారం వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. 35 ఏళ్ల వివాహిత కుటుంబ కలహాల నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఇంటి వద్ద పురుగు మందు తాగింది. అపస్మారకస్థితికి చేరుకున్న ఆమెను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో తిరుపతికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది. ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదు అందలేదన్నారు.

లగేజీ వ్యాను, కంటైనర్ ఢీ: ఇద్దరికి గాయాలు

ధ్వంసమైన లగేజీ వ్యాను

గాయపడ్డ ప్రభాకర్

గుడిపాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): లగేజీ వ్యాను, కంటైనర్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపిన వివరాల మేరకు.. చిత్తూరు నుంచి చెన్నై వెళుతున్న కంటైనర్, చెన్నై నుంచి చిత్తూరు వైపు వస్తున్న లగేజీ వ్యాను మార్గమధ్యంలోని బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిపై బొమ్మసముద్రం క్రాస్‌లో ఎదురెదురుగా ఢీకొన్నాయి. తమిళనాడుకు చెందిన లగేజీ వ్యాను డ్రైవర్ ప్రభాకర్ కాలు విరిగింది. ఆర్కాట్‌కు చెందిన కంటైనర్ డ్రైవర్ ప్రభు ముఖంపై గాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చెట్టును ఢీకొన్న టమోటాలు తరలించే వ్యాను

ముందు భాగం ధ్వంసమైన వ్యాను, రోడ్డుపై పడి ఉన్న టమోటాలు

పుంగనూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు- తిరుపతి మార్గంలోని చదళ్ల సమీపంలో గురువారం తెల్లవారు జామున టమోటాలను తరలిస్తున్న వ్యాను ఓ చెట్టును ఢీకొంది. చౌడేపల్లె మండలం కొండామర్రి పంచాయతీ కోటూరుకు చెందిన మునెప్ప టమోటాలను లగేజీ వ్యానులో తీసుకెళుతూ ప్రమాదవశాత్తు చదళ్ల సమీపంలోని ఓ వేపచెట్టును ఢీకొన్నాడు. డ్రైవర్ మునెప్ప తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి పుంగనూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

పుంగనూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కుమార్తె ఇంటి నుంచి వెళ్లిపోయిందన్న మనస్తాపంతో తల్లి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం పుంగనూరు మండలంలో జరిగింది. పుంగనూరు సీఐ కథనం మేరకు.. మండలంలోని మిట్టచింతలవారిపల్లె పంచాయతీ పట్రపల్లెలో శ్రీనివాసులు, , సరస్వతి (44) దంపతుల కుమార్తె గతనెల 8వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారించి కుమార్తెను తల్లిదండ్రులకు అప్పగించారు. మళ్లీ రెండు రోజుల క్రితం కుమార్తె ఇంటినుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురై సరస్వతి ఇంటి నుంచి వెళ్లిపోయింది. సరస్వతి కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. గురువారం సాయంత్రం పట్రపల్లెకి సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

చెట్టు నుంచి పడి ఒకరికి గాయాలు

సోమల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అల్లనేరుడు చెట్టు నుంచి గురువారం ప్రమాదవశాత్తు జారి పడటంతో మదనపల్లెకి చెందిన అలీ తీవ్రంగా గాయపడ్డాడు. సోమలలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్సలు అందించారు. అనంతరం మెరుగైన వైద్యసేవల కోసం తిరుపతికి తరలించారు.

కార్వేటినగరంలో వైభవంగా రథోత్సవం

వెదురుకుప్పం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మహాభారత ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఉదయం ద్రౌపది అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవర్లను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. రథోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. పగలు హరికథా కాలక్షేపం, రాత్రి వీధి నాటక ప్రదర్శన జరిగింది. ఏర్పాట్లను నిర్వాహకులు పర్యవేక్షించారు.

ఆలయం వద్ద భక్తులకు అన్నదానం

రథంపై విహరిస్తున్న శ్రీకృష్ణుడు, ధర్మరాజస్వామి, ద్రౌపది అమ్మవారు →

సంక్షిప్తంగా..

గ్రామీణ తాగునీటి పనులకు జడ్పీ నిధుల మంజూరు

నగరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగరి గ్రామీణ తాగునీటి కార్యాలయ సబ్‌డివిజన్ పరిధిలోని నగరి, నిండ్ర, విజయపురం మండలాల్లో చేపట్టే 37 పనులకు జడ్పీ నిధులు కోటి 54 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీహరి పేర్కొన్నారు. నగరి మండలంలో 11 పనులకు రూ.50.50 లక్షలు, నిండ్ర మండలంలో 7 పనులకు రూ.29లక్షలు, విజయపురం మండలంలో 19 పనులకు రూ.74.50 లక్షలు మంజూరైనట్లు వివరించారు.

చెత్త సేకరణ పనుల తనిఖీ

వెదురుకుప్పం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కొమరగుంటలో జరుగుతున్న చెత్త సేకరణ పనులను ఎంపీడీవో పురుషోత్తం గురువారం తనిఖీ చేశారు. అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలిచ్చారు.

మరగదాంబిక, దుర్గాదేవిలకు 10న శాకాంబరి అలంకారం

ఐరాల(కాణిపాకం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న మణికంఠేశ్వరస్వామి ఆలయంలో మరగదాంబికాదేవి, దుర్గాదేవి అమ్మవార్లకు ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఈనెల పదో తేదీన శాకాంబరి అలంకారం చేయనున్నారు. ఈ మేరకు ఈవో పెంచలకిషోర్ తెలిపారు. అమ్మవార్లను వివిధ రకాలైన కూరగాయలు, పండ్లతో అలంకరించి భక్తులకు ఉదయం ఆరు గంటల నుంచి దర్శన భాగ్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆలయానికి కూరగాయలు, పండ్లు వితరణ చేయదలచిన భక్తులు తొమ్మిదో తేదీ ఉదయం ఆలయ అర్చకుల వద్ద అందించాలని సూచించారు.

విద్యార్థినికి సత్కారం

యాదమరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): యాదమరి మండలస్థాయిలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన భూమికను చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు గురువారం సత్కరించారు. నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. డీకే చెరువు ఉన్నత పాఠశాల విద్యార్థిని అయిన భూమిక టెన్త్‌లో 576 మార్కులు సాధించారు.

రేపు విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన: సీపీఐ

పలమనేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ చార్జీల పెంపుపై శనివారం జిల్లా వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగరాజు తెలిపారు. గురువారం పలమనేరులో జరిగిన సీపీఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని.. ప్రజలపై విద్యుత్ భారం మోపడం తగదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, స్మార్టు మీటర్లను ఉపసంహరించుకోవాలని జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టి.. అధికారులకు వినతిపత్రాలు అందించాలన్నారు. సీపీఐ నియోజకవర్గ కన్వీనర్ చెన్నకేశవులు, కోకన్వీనర్ బుర్ర మంజునాథ్ బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల వితరణ

పుంగనూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చంద్రమాకులపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పుంగనూరుకు చెందిన దాత విజయ భాస్కర్‌రాజు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు మురళీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యకు..పట్టాభిషేకం!

- నేడు జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం.. 4 వేల మందికి పట్టాలు
- హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్.. పూర్తయిన ఏర్పాట్లు
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

జవహర్‌లాల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్‌టీయూకే).. ఈ పేరు తెలియని విద్యార్థులుండరు.. అక్కడ చదవడమే ఒక హోదా.. ఒక గౌరవం.. ఆ గౌరవాన్ని ఎంతో మంది విద్యార్థుల దక్కించుకున్నారు.. ఆ చల్లని నీడలో ఎదిగారు.. ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.. నేడు 11వ స్నాతకోత్సవం సందర్భంగా మరింత మంది విద్యార్థులకు పట్టాభిషేకం చేయనున్నారు.. సుమారు 4 వేల మంది విద్యార్థులు పట్టాలు అందుకోనున్నారు.. వర్సిటీ కులపతి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్నారు.. ఇక్కడే చదువుకుని ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం మరో ముఖ్య అతిథిగా హాజరై గౌరవ డాక్టరేట్ అందుకోనున్నారు.. స్నాతకోత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వర్సిటీ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. 6

ఉప్పొంగినే..గోదావరి!

గోదావరికి వరదొచ్చింది.. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎర్రనీరు వచ్చి చేరుతోంది..దీంతో ఈ ఏడాది తొలిసారి గోదావరి ఉధృతి పెరిగింది.. నిన్నటి వరకూ తెల్లగా కనిపించిన గోదావరి నీరు ఒక్కసారిగా రంగు మారింది.. ఎరుపెక్కింది.. ఉప్పొంగుతూ.. ఉవ్వెత్తున ఎగసిపడుతూ గోదారమ్మ ప్రవహిస్తోంది.. ఈ ప్రవాహాన్ని చూసేందుకు జనం పోటెత్తుతున్నారు.. గురువారం సాయంత్రం ధవళేశ్వరం బ్యారేజీ నుంచి లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. వ్యవసాయ అవసరాల నిమిత్తం మూడు డెల్టాలకు 12,150 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.. 7





పోలవరం ప్రాజెక్టు ప్రాంతం వద్ద గోదావరిలో ఎర్రనీరు

బయో'మై'ట్రిక్!

హాస్టల్ విద్యార్థుల హాజరులో మాయాజాలం 7

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్ద స్విచ్చాన్ చేసి.. పుష్కర కాలువలో పువ్వులు చల్లుతున్న మంత్రి నిమ్మల

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం

పుష్కర కాలువకు నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల

సీతానగరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి గురువారం పుష్కరకాలువకు నీరు విడుదల చేసి మాట్లాడారు. జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.18 వేల కోట్ల బకాయిలను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించడమే ఇందుకు నిదర్శనమన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల నుంచి పుష్కర కాలువ ద్వారా లక్ష నలభై వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. ప్రాజెక్టులపై గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా రైతులు 4 లక్షల ఎకరాల్లో సాగు చేయలేదన్నారు.పురుషోత్తపట్నం ఏఈ వినోద్ కుమార్ మాట్లాడుతూ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్ద 10 పంపులు ఆన్‌చేయడం జరిగిందని ఏలేశ్వరం స్కీమ్ నింపడంతోపాటు పుష్కర ఆయకట్టుకు నీరందించడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం పుష్కర పనులు జరుగుతున్నందున పురుషోత్తపట్నం ప్రాజెక్టు ద్వారా 1,85,000 ఎకరాల పుష్కర ఆయకట్టుకు నీరందుతుందన్నారు.పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకలక్ష్మి, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి స్విచ్చాన్ చేశారు.ఐదేళ్లకు పైగా మూలనపడి ఉన్న పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి పుష్కర కాలువకు నీరు ఉవ్వెత్తున ఎగసిపడింది. ఒక్కసారిగా కాలువలో ఉరుకులు పరుగులు పెట్టింది. అంతకు ముందు మంత్రి నిమ్మల తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడి ఎత్తిపోతల పథకం, పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలం పట్టిసీమ ఎత్తిపోతల పథకాల నుంచి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ తుని సర్కిల్ ఎస్ఈ బి. ఏసుబాబు, ఎస్ఈ (హెడ్‌వర్క్స్) రెడ్డి రామచంద్రరావు, ఈఈ పీవీఎస్ఎస్.రంగారావు డీఈ సీహెచ్.కోటేశ్వరరావు, ఏఈఈలు వినోద్, సుమంత్, నాయకులు బాలకృష్ణ, చిట్టూరి రంగారావు, గెడ్డ తిమ్మారావు, గద్దే సురేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

అమ్మయ్యో!

10న రెండో విడత తల్లికి వందనం

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

తల్లికి వందనం పథకానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా అర్జీలు వేలల్లో వచ్చాయి. గత నెల ప్రభుత్వం ప్రకటించిన అర్హుల జాబితాలో తమ పేర్లు లేని నేపథ్యంలో 60,670 మంది తల్లులు కొత్తగా దరఖాస్తు చేశారు. అత్యధికంగా కాకినాడ జిల్లాలో 22,329 అర్జీలు వచ్చాయి. తొలి జాబితాలో పేర్లు లేని వారికి ఈనెల 10న ప్రభుత్వం డబ్బులు జమ చేయనుంది. ఈ మేరకు వేలల్లో పోటెత్తిన అర్జీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఆధార్ సీడింగ్, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ బిల్లుల విభాగంలో పేర్లు లేని వారి వివరాలు మరోసారి తనిఖీ చేస్తున్నారు. పునఃపరిశీలనలో అర్హత సాధించిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపుతున్నారు.

60,670 అర్జీలు..

ఉమ్మడి జిల్లాలో అనేక కుటుంబాలు అనర్హత జాబితాలోకి వెళ్లి పోయాయి. ఇంట్లో విద్యార్థులు ఉన్నా పలు కారణాలతో ఆయా తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. వీరందరి కోసం ప్రభుత్వం మళ్లీ కొత్తగా గడువు పొడిగించింది. అర్హత ఉండీ పథకం వర్తించకపోతే దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. వీటిని పరిశీలించి అర్హత ఉందని తేలితే జూలై 10న తల్లుల ఖాతాల్లో మళ్లీ డబ్బులు జమ చేస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలాదిమంది తల్లులు భారీగా అర్జీలు దాఖలు చేశారు. ఉమ్మడి జిల్లాలో 1,271 సచివాలయాల పరిధిలో 60,670 అర్జీలు పోటెత్తాయి. ఇందులో ఒక్క కాకినాడ జిల్లాలోని 620 సచివాలయాల పరిధిలో 22,392 వరకు అర్జీలు వచ్చాయి. ఇందులో విద్యుత్ బిల్లులు, కార్లు, ఆధార్, హౌస్ మ్యాపింగ్ సమస్యలతో పథకానికి అర్హత సాధించకపోవడంతో మళ్లీ అర్జీలు చేసిన తల్లులు 21,421 మంది ఉన్నారు. 533

చాలామంది షాక్ తిన్నారు..

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అర్జీల్లో ఎక్కువ దరఖాస్తులు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నందున పథకం నుంచి తొలగించారని, తమను అర్హులుగా గుర్తించాలని 533 మంది, ఆదాయపు పన్ను ఎప్పుడో చెల్లించామనే సాకుతో పథకం రాలేదని,తిరిగివ్వాలని 438 మంది విన్నవించారు. తూర్పుగోదావరి జిల్లాలో 20,797 మంది వివిధ కారణాలతోను, ఐటీ సమస్యతో 572, ప్రభుత్వ ఉద్యోగాల విభాగంలో తీసేసిన తమను పథకంలో చేర్చాలంటూ 454 మంది అర్జీలు దాఖలు చేశారు. కోనసీమ జిల్లాలో వివిధ విభాగాల కింద పథకం రానందున తిరిగి ఇవ్వాలంటూ 15,644 మంది, ఐటీ సమస్య పేరుతో 582, ప్రభుత్వ ఉద్యోగం ఉందనే కారణంతో పథకం ఇవ్వలేదని, కానీ తమ ఇంట్లో అటువంటి వారు లేరని 229 మంది దరఖాస్తు చేశారు. ఇలా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో మూడు విభాగాల్లో 60,670 అర్జీలు దాఖలయ్యాయి. వీటిని ఎప్పటికప్పుడు వివిధ దశల్లో అధికారులు పరిశీలించడం ప్రారంభించారు. త్వరలో నూరు శాతం పునఃపరిశీలన జరగనుంది.

- తల్లుల ఎదురుచూపులు
- 'తల్లికి వందనం' వినతుల వెల్లువ
- ఉమ్మడి జిల్లాలో అనర్హుల అర్జీలు
- 60,670 మంది తల్లుల విజ్ఞప్తులు
- కాకినాడలో 22,329
- తూర్పుగోదావరి 21,823
- కోనసీమ జిల్లాలో 16,455
- అధికారుల రీవెరిఫికేషన్
- అర్హులకు 10న డబ్బులు జమ

శాతం విద్యుత్ బిల్లుకు సంబంధించినవే ఉన్నాయి. తమకు 302 యూనిట్లే విద్యుత్ ఖర్చయిందని, అయినా పథకం అందలేదని అర్జీల్లో ప్రస్తావిస్తున్నారు. కొందరైతే తమ సరాసరి విద్యుత్ బిల్లు వినియోగం 246 యూనిట్లే అని, అయినా పథకం ఇవ్వలేదని వాపోయారు. పథకం వర్తించ నివారు ఉమ్మడి జిల్లాలో విద్యుత్ కార్యాలయాల వద్దకు వెళ్లి ఏడాది విద్యుత్ వినియోగ బిల్లులు సైతం అర్జీలకు జత చేశారు. తమ పేరుపై అనేక విద్యుత్ మీటర్లు సీడింగ్ అయి ఉన్నాయని.. వాటన్నింటిని తొలగించాలనే అర్జీలు వచ్చాయి. అధిక విద్యుత్ బిల్లులకు సంబంధించిన అర్జీలను అధికారులు తిరస్కరిస్తున్నారు. తమకు ఎప్పుడో కారు ఉండేదని, దాన్ని విక్రయించేసి మూడేళ్లు అయినా కారు పథకం తీసేశారని, తమను చేర్చాలని అనేక అర్జీల్లో తల్లులు ప్రస్తావించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సైతం అర్జీలు దాఖలు చేశారు. తమ ఇళ్లు ఎక్కువ విస్తీర్ణంలో లేదని.. తిరిగి పథకంలో చేర్చాలంటూ మరికొన్ని అర్జీలు దాఖలయ్యాయి.

అందరికీ రెండో విడత

రాష్ట్ర ప్రభుత్వం గత నెల 13న తల్లికి వందనం పథకాన్ని అమలుచేసింది. కాకినాడ జిల్లాలో 2,28,781 మంది విద్యార్థులకు సంబంధించి 1,49,403 మంది తల్లుల ఖాతాల్లోకి రూ.297 కోట్లు, కోనసీమ జిల్లాలో 1,70,869 మంది విద్యార్థులకు సంబంధించి 1,12,419 మంది తల్లుల ఖాతాల్లో రూ.222 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 1,88,726 మంది విద్యార్థులకు సంబంధించి 1,23,779 మంది తల్లుల ఖాతాల్లో రూ.245 కోట్లు వెరసి ఉమ్మడి జిల్లాలో 5,88,378 మంది విద్యార్థులకు సంబంధించి 3,85,601 మంది తల్లుల ఖాతాల్లో రూ.764 కోట్లు జమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో కేవలం ఒక కుటుంబంలో ఒక విద్యార్థికే డబ్బులు జమ చేయగా సీఎం చంద్రబాబు ఆదే శాలతో ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ డబ్బులు జమయ్యాయి. ఇదిలా ఉండగా రెండో విడత తల్లికి వందన ఈనెల 10వ తేదీన జమచేయనున్నారు. పునఃపరిశీలనతో అర్హత సాధించిన వారికి, ఈ కొత్త విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు, పది పాసై ఇంటర్‌లో చేరిన విద్యార్థులకు, బీసీ, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల పరిధిలో 9,10 ఇంటర్ తరగతుల్లో చదువుతున్నవారికి ఆ రోజే నిధులు జమకానున్నాయి.

పోలీసుల.. మూగనోము!

దొంగలు గేదెలనూ వదలడంలేదు.. మకాంలో కట్టిన గేదెలను గుట్టుచప్పుడు కాకుండా తోలు కుపోతున్నారు.. ఇప్పటి వరకూ ఇలా వందలాది గేదెలు మాయమయ్యాయి. రైతులు లబోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించినా ఫలితం ఉండడంలేదు. దీంతో దొంగలు అదే పనిగా గేదెలను మాయం చేస్తున్నారు. గేదె పోయిందని పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినా పోలీసులు పట్టించుకోకపోవడంతో రోజురోజుకు చోరీలు మితిమీరిపోతున్నాయి.రాజానగరం స్టేషన్‌లో నలుగురు ఎస్ఐలు ఉన్నా అరికట్టలేకపోతున్నారు.

పశువులు మాయమవుతున్నా పట్టని వైనం

రాజానగరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పాడి గేదెలు, పశువుల వరుస దొంగతనాలతో రైతులు, యజమానులకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. ప్రధానంగా మకాంలో కట్టిన లక్షలాది రూపాయలు విలువ చేసే పాడి గేదెలు, పాడి ఆవులు, ఎద్దులను మాత్రమే దొంగలు లక్ష్యంగా చేసుకుని రాత్రికి రాత్రే వాహనాల్లో తరలించుకుపోతున్నారు.అయినప్పటికి పోలీసులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారంటూ యజమానులు, రైతులు గగ్గోలు పెడుతున్నారు. గత రెండు, మూడేళ్లుగా లెక్కకు మించిన పాడి గేదెలు, ఆవులు అపహరణకు గురైనట్టు వాపోతున్నారు.

యథేచ్ఛగా గేదెల దొంగతనాలు..

రాజానగరం, కోరుకొండ, సీతానగరం, గోకవరం,కడియం, కొవ్వూరు, చాగల్లు తదితర మండలాల్లో పాడి గేదెలు, ఆవులు దొంగతనాలు యథేచ్ఛగా సాగుతోంది. ప్రస్తుత రోజుల్లో ఒక గేదె కొనుగోలు చేయాలంటే రూ.లక్షపైనే ఉంటుంది.ఆ గేదెలను రైతులు రాత్రి పూట మకాంలో వదిలేస్తుంటారు. మళ్లీ ఉదయమే వెళ్లి చూసుకుంటారు. అయితే పగటి సమయంలో ఆనూపానూ చూసిన దొంగలు రాత్రికి రాత్రి గూడ్స్ ఆటోల్లో తరలించుకుపోతున్నారు. ముఖ్యంగా మకాంలో కట్టిన లక్షలాది రూపాయల విలుచేసే పాడి గేదెలు, పాడి ఆవుల దొంగతనాలు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నా ఫలితం లేకపోతుందని బాధిత పాడి రైతులు,యజమానులు వాపోతున్నారు. అపహరణకు గురైన తమ పాడి పశువులు, గేదెల జాడ తెలపాలంటూ బాధిత రైతులు పోలీస్ స్టేషన్ చుట్టూ ఏళ్ల తరబడి ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా నేటి వరకు ఒక్క రైతుకు చెందిన పాడి గేదె గానీ, ఆవు ఆచూకీని పోలీసులు కనిపెట్టలేకపోయారని, బాధిత యజమానులు ఆవేదన చెందుతున్నారు.

ఒక్క గేదెను పట్టుకోలేదు..

ఆరేళ్ల కిందట రాజానగరం మండలం చక్రద్వారబంధం-జడ్.మేడపాడు రోడ్డులో మకాంలో కట్టిన ముంగర నాగేశ్వరరావుకు పందెం ఎద్దులను దొంగలు రాత్రికి రాత్రే తోలుకుపోయారు. మరి కొద్ది రోజులకే ఇదే గ్రామానికి చెందిన రైతు చిక్కాల జయరాజు తన పొలంలో కట్టిన రూ.1.25 లక్షలు విలువ చేసే పాడి గేదెను అర్ధరాత్రి సమయంలో దొం గలు అపహరించుకుపోయారు. మరి కొద్ది రోజుల వ్యవధిలో సోడసాని వినోద్ తన మకాంలో కట్టిన రూ.60 వేలు ఖరీదు చేసే మేలు జాతి పాడి ఆవును రాత్రికి రాత్రే దొంగలు ఆటోలో ఎక్కించుకుపోయారు. అదే రోజు రాత్రి రాజానగరం-అనపర్తి రోడ్డులో మకాం లో ఉన్న మరో రెండు మేలు జాతి ఆవులను దొంగలు అపహరించారు. గత నెల 30న జీఎస్ఎల్ సమీపంలోని చర్చి చెంతనే మకాంలో కట్టిన చక్రద్వారబంధం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి దుర్గారావుకు చెందిన రెండు పాడి గేదెలను దొంగలు అర్ధ రాత్రి సమయంలో ఆటోలో ఎక్కించుకుపోయారు. ఈ నెల 13న దివాన్‌చెరువులో మకాంలో కట్టిన ఎనిమిది గేదెల్లో రెండు పాడి గేదెలను దొంగలు రాత్రి సమయంలో ఆటోలో ఎక్కించుకుని వెళ్లిన ఆనవాళ్లు సంఘటనా స్థలంలో ఉన్నాయి. పుణ్యక్షేత్రం గ్రామంలో మూడుగేదెలు, వెలుగుబంద గ్రామంలో మూడు గేదెలను దొంగలు రాత్రికి రాత్రి ఆటోల్లో ఎక్కించుకుపోయారు.ఈ నెల 20న ఫరిజెల్లిపేటలో మకాంలో షెడ్డులో కట్టిన రూ.1.5 లక్షలు విలువ చేసే గేదెను దొంగలు అప హ రించుకుపోయారు.ఈ ఘటనలన్నింటిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.నేటికీ ఒక్క గేదె ఆచూకీని కనిపెట్టలేకపోయారు.

ఫ్రైడే..చోరీల డే..

ప్రతి శుక్రవారం రాత్రి గేదెలు దొంగతనాలు విరివిగా జరుగుతున్నాయని యజమానులు చెబుతున్నారు. విలువైన పాడి పశు వులు తరచూ అపహరణకు గురవుతుండడంతో యజమానులు, రైతులు కంటిమీద కునుకు లేకుండా కాలం వెళ్లదీస్తున్నారు.గత ఆరు, ఏడేళ్ల కాలంలో అనేక మందికి చెందిన గెదెలు, ఆవులను దొంగలు రాత్రికి రాత్రి తోలుకుపో తున్నా పోలీసులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యహరిస్తున్నారని, ఒక్క కేసులోనూ పురోగతి సాధించలేకపోయారంటూ బాధిత యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొంత మంది రైతులు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండదనే ఉద్దేశంతో పనులు మానుకుంటున్నారు. దొంగిలించిన వాటిని సంతల్లో అమ్మకానికి తీసుకెళ్తే దొరికిపోతామనే భయంతో కబేళాకు తరలిస్తున్నారని బాధిత యజమానులు, రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేసి దొంగతనాలు అరికట్టాలని వేడుకుంటున్నారు.

- పేట్రేగిపోతున్న దొంగలు
- మకాంలో పశువులు అపహరణ
- కేసు పెట్టినా.. పట్టని పోలీసులు
- ఒక్క కేసును ఛేదించని వైనం
- బెంబేలెత్తిపోతున్న పాడి రైతులు

నా ఎద్దులు పోయి ఆరేళ్లయింది..

మకాంలో కట్టిన పందెం ఎద్దులను దొంగలు తోలుకుపోయి సుమారు ఆరేళ్లవుతుంది. పోలీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగా. పట్టించుకోలేదు. పశువుల సంతల్లో వెతికినా ఆచూకీ లేదు. చేసేది లేక ఊరుకున్నా.

\- ముంగర నాగేశ్వరరావు,చక్రద్వారబంధం

కాళ్లరిగేలా స్టేషన్ చుట్టూ తిరిగా..

నేను పాల వ్యాపారం చేస్తా. మేలు జాతి పాడి గేదెలతో పాటు రూ.60 వేలు పెట్టి మేలు జాతి ఆవు కొన్నా. రాత్రికి రాత్రే దొంగలు అపహరించుకుపోయారు. కాళ్లరి గేలా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా.

\- సోడసాని వినోద్, చక్రద్వారబంధం

పోలీస్ కేసు పెట్టినా ఫలితం లేదు..

పాడి గేదెలే ఆధారం. సొంత పొలం లేకున్నా పశుగ్రాసం కొని గేదెలను మేపుకుంటున్నా. జీఎస్ఎల్ సమీపంలోని చర్చి చెంతన మకాంలో కట్టిన గేదెలను రాత్రికి రాత్రి దొంగలు తోలుకు పోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.

\- తమ్మిశెట్టి దుర్గారావు, చక్రద్వారబంధం

తాళం వేసి స్విచ్ బోర్డుపై పెడితే..

ఇల్లు దోచేశారు!

రాజానగరం, జూలై 3 : తలుపులమ్మ లోవ వెళ్లి ఇంటికి వచ్చేసరికి ఇంట్లో బంగారు ఆభరణాలు, నగదు చోరీకి గురయ్యాయి. రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధి నామవరం గ్రామానికి చెందిన రేలంగి లోవ రాజు కుటుంబంతో బుధవారం తలుపులమ్మ లోవ వెళ్లి రాత్రికి ఇంటికి చేరుకున్నారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో 20 కాసుల బంగారు ఆభరణాలు, రూ.5 లక్షలు నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. లోవ రాజు ఇంటి ప్రధాన ద్వారానికి తాళం వేసి గుమ్మానికి ఆనుకుని ఉన్న స్విచ్ బోర్డుపైనే తాళం ఉంచారు. అగంతకులు దర్జాగా తాళం తీసుకుని ఇంట్లోకి ప్రవేశించి ఇనుప ఊచ సహాయంతో బీరువా తాళం తెరిచి ఆభరణాలు, నగదు అపహరించినట్లు పోలీసులు నిర్ధారించారు. బాధి తుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపారు.

కలెక్టర్ ప్రశాంతికి మొక్క అందజేత

ఉద్యాన అధికారి మల్లికార్జునరావు

బాధ్యతల స్వీకరణ

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఉద్యానవన అధికారిగా నియమితులైన నేతల మల్లికార్జునరావు గురువారం కలెక్టర్ ప్రశాంతిని ఆమె ఛాంబర్‌లో కలిసి మొక్క అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, ఆ మేరకు తగిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఉద్యానవన అధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ కాకినాడ జిల్లా నుంచి బదిలీపై వచ్చినట్టు తెలిపారు. గతంలో కోనసీమలో పనిచేశానని తెలిపారు.

పోలీసులతో సమీక్షిస్తున్న ఎస్పీ నరసింహ కిశోర్

ఫ్రెండ్లీ పోలీసింగ్ పటిష్టం చేయండి

నేర సమీక్షలో ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహిళలు, పిల్లలపై జరిగే నేరాలపై తక్షణమే స్పందించాలని.. బాధితులకు అండగా నిలవాలని ఎస్పీ నరసింహ కిశోర్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం అర్ధ సంవత్సర నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్టేషన్ల వారీగా ప్రతి కేసు పురోగతిని, దర్యాప్తులో ఎదురవుతున్న సవాళ్లు, అధిగమించే మార్గాలపై సమీక్షించారు. సైబర్ నేరాల అదుపుపై చర్చించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ని పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. గంజాయి తదితర నిషేధిత మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టాలని సూచించారు.సమీక్షలో గుర్తించిన లోపాలను సరిదిద్దుకొని స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు మురళీకృష్ణ, అర్జున్, ఎస్‌బీ డీఎస్పీ రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యకు పట్టాభిషేకం

వేదికపై స్నాతకోత్సవ రిహార్సల్స్ చేస్తున్న వీసీ, ఇతర అధికారులు

- నేడు జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం
- హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం
- ఏర్పాట్లు పూర్తి.. రిహార్సల్స్‌లో పాల్గొన్న వీసీ

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అతిపెద్ద సాంకేతిక విశ్వవిద్యాలయమైన కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవం నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. గతేడాది జనవరి 31న పదో స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ ఏడాది 11వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమం నిర్వహణకు విశ్వవిద్యాలయ కులపతి, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ఏపీఎస్సీహెచ్ఈ చైర్మన్ కె.మధుమూర్తి ఆమోదం తెలిపారు.

గవర్నర్‌కు ఆహ్వాన పత్రిక

2008లో విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకున్న జేఎన్టీయూకే మొదటి ఉప కులపతిగా అల్లం అప్పారావు, రెండో వీసీగా జి.తులసీరామ్ దాస్, 3వ వీసీగా వీఎస్ఎస్ కుమార్, 4వ వీసీగా ఎం.రామలింగరాజు, 5వ వీసీగా జీవీఆర్ ప్రసాదరాజు, కొంతకాలం ఇన్చార్జి వీసీగా కేవీఎస్‌జీ మురళీకృష్ణ పనిచేశారు. ప్రస్తుతం 6వ వీసీగా ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ కొనసాగుతున్నారు. స్నాతకోత్సవానికి కులపతి హోదాలో హాజరుకావాలని వీసీ ఆధ్వర్యంలోని బృందం గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రిక అందించింది. మాజీ ఉపకులపతి అల్లం అప్పారావు హయాంలో జేఎన్టీయూకే 1వ, డాక్టర్ జి.తులసీరామ్‌దాస్ హయాంలో 2, 3, 4 స్నాతకోత్సవాలను, వీఎస్ఎస్ కుమార్ హయాంలో 5, 6 ఎం.రామలింగరాజు హయాంలో 7వ, ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు హయాంలో 8, 9,10 స్నాతకోత్సవాలు నిర్వహించారు. 11వ స్నాతకోత్సవాన్ని ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పట్టాల ప్రదానం ఇలా..

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్-41,258, బి.ఫార్మసీ-2,081, బీబీఏ-115, ఫార్మా-డి-274,బీఆర్క్-83.. మొత్తం యూజీలో 43,811(ఒరిజినల్‌డిగ్రీ) పట్టాలు ప్రదానం చేయనున్నారు. ఎంటెక్-1659, ఎంబీఏ- 3,797, ఎంసీఏ-1,115, ఎం.ఫార్మసీ-458.. మొత్తం పీజీలో 7,029 ఓడీ పట్టాలు, 40మంది విద్యార్థులకు బంగారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులను, 99మందికి పీహెచ్‌డీ పట్టాలను అతిథులు అందజేస్తారు. స్నాతకోత్సవంలో పట్టాలు తీసుకునేందుకు 4వేలమంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం.

హాజరయ్యే అతిథులు

- జేఎన్టీయూకే కులపతి, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారు.
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా విచ్చేసి స్నాతకోత్సవ ఉపన్యాసం ఇస్తారు.
- మాజీ ఉప కులపతులు, పాలకమండలి సభ్యులు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఉన్నత విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని అధికారులు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులను ఆహ్వానించారు.

కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్

- స్నాతకోత్సవంలో నేడు ప్రదానం

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): అమెరికాలోని బోస్టన్ గ్రూపు చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం(సుబు కోట) శుక్రవారం నిర్వహించే కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జేఎన్టీయూకే గౌరవ డాక్టరేట్‌ను అందజేయనున్నారు. ఈయన స్వస్థలం విజయవాడ. తండ్రి కోట నాగేశ్వరరావు సహకార సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేయగా తల్లి కనకదుర్గాంబ గృహిణి. ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. ఆయన కాకినాడలో ఇంజనీరింగ్, ఖరగ్‌పూర్ ఐఐటీలో పీజీ పూర్తి చేశారు. 1971లో న్యూయార్క్‌లోని బఫెలోలో పాస్‌వర్డ్ సిస్టమ్ విభాగాన్ని, 2003లో ఎన్ఈడీ ఎనర్జీని, 2013లో సౌత్‌బోరోమాస్‌ను స్థాపించారు. ప్రస్తుతం బోస్టన్ గ్రూపు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

విద్యార్థులకు మరిచిపోలేని వేడుక

ప్రతి విద్యార్థి జీవితంలో మరిచిపోలేని వేడుక ఇది. అమెరికాకు చెందిన బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తాం. కులపతి హోదాలో హాజరవుతున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్ విద్యార్థులకు పట్టాలు, పతకాలు, పరిశోధక విద్యార్థులకు పీహెచ్‌డీ పట్టాలు అందజేస్తారు. స్నాతకోత్సవాన్ని ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లుచేస్తున్నాం.

-సీఎస్ఆర్కే ప్రసాద్, ఉపకులపతి

నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక

సామర్లకోట,జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జేఎన్‌టీయూకే స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు శుక్రవారం కాకినాడ జిల్లాకు రానున్నారు. ఉదయం 11.15 గంటలకు వందేభారత్ సూపర్ ఎక్స్‌ప్రెస్ రైలులో సామర్లకోట రైల్వేస్టేషన్‌కు చేరుకోనున్నారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారులకు అమరావతినుంచి గురువారం రాత్రి ఆదేశాలు అందాయి. సామర్లకోట రైల్వేస్టేషన్‌లో కాకినాడ జిల్లా జేసీ రాహుల్‌మీనా, అడిషనల్ ఎస్పీ, పలువురు ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు. ఇక్కడి నుంచి రోడ్డు మార్గం మీదుగా కాకినాడకు చేరుకోనున్నారు. కాకినాడ జేఎన్‌టీయూలో స్నాతకోత్సవం కార్యక్రమాలు ముగిసిన అనంతరం రాత్రి 7.15 గంటలకు కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్ నుంచి గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి విజయవాడ చేరుకుంటారు.

స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం: వీసీ

జేఎన్‌టీయూకే ఆవరణలో కార్యక్రమం నిర్వహణకు ప్రత్యేక ఏర్పాటు చేసిన దృశ్యం

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహించనున్నామని, దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఉపకులపతి సీఎస్ఆర్కేప్రసాద్ తెలిపారు. యూనివర్సిటీ అలూమ్నీ ఆడిటోరియంలో నిర్వహించే స్నాతకోత్సవం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమవుతుందని, ఛాన్సలర్ హోదాలో విచ్చేస్తున్న రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ పట్టభద్రులకు పట్టాలను ప్రదానం చేయనున్నారన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్

స్నాతకోత్సవ నిర్వహణకు సంబంధించిన వివరాలను వీసీ వెల్లడించారు. అనంతరం ఆయన స్నాతకోత్సవ రిహార్సల్స్‌ను ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ఉదయ్‌భాస్కర్, మాజీ వీసీ జీవీఆర్ ప్రసాదరాజు తదితర అధికారులతో కలిసి గురువారం నిర్వహించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులు వారికి కేటాయించిన సీట్లలో కూర్చోవాలని సూచించారు. సమావేశంలో రెక్టార్ కేవీరమణ, ఓఎస్డీ కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, డైరెక్టర్లు కృష్ణప్రసాద్, పద్మజారాణి పాల్గొన్నారు.

రాచపల్లిలో సిద్ధమైన 63 నాయినార్ల విగ్రహాలు.. అరుణాచలేశ్వరస్వామి దేవస్థానం

నేటి నుంచి రాచపల్లిలో ఆధ్యాత్మిక సందడి

- అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో 63 మంది నాయినార్ల విగ్రహాల ప్రతిష్ఠ
- వివిధ రాష్ట్రాల నుంచి తరలిరానున్న స్వామిజీలు, ప్రముఖులు

ప్రత్తిపాడు,జూలై3(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో రాచపల్లిలోని అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి దేవస్థానంలో మూడ్రోజులపాటు ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది. శుక్రవారం నుంచి 7వ తేదీ వరకు ఈ ఆలయంలో నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని యజ్ఞయాగాధులు, ఆధ్యాత్మిక సభల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లుచేశారు. తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా నాయినార్ల విగ్రహాలు రాచపల్లి అరుణాచలేశ్వర ఆలయంలోనే ప్రతిష్ఠిస్తుండడంతో దీనికి విశేష ప్రాధాన్యం నెలకొంది. ఇంతకీ ఎవరీ నాయినార్లు అంటే.. తమిళనాడులోని 5-10 శతాబ్దాల మధ్య నివసించిన గొప్ప శివభక్తులే ఈ నాయినర్లు. 13వ శతాబ్దంలో రచించిన తమిళ ప్రబంధం పెరియ పురాణం ప్రకారం వీరు మొత్తం 64 మంది. వీరు శివభక్తి ద్వారా మోక్ష సిద్ధి పొందినట్టు కథనం. నాయినార్లలో రాజుల నుంచి సాధారణ పౌరుల వరకు అన్ని స్థాయిల వారు ఉన్నారు. శివసాన్నిధ్యం చేరడానికి నిష్కలమైన భక్తి తప్ప ఇంకేమీ అవసరం లేదని వీరి కథలు నిరూపించాయి. ఎంతో ఘనచరిత్ర కలిగిన మహాశివభక్తులైన 63మంది నాయినార్లు తమిళనాడులోని ప్రతి శైవాలయంలో దర్శమిస్తారు. ఇప్పుడు రాచపల్లి అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్ఠిస్తున్నారు. ఈనెల 7న ఈ నాయినార్ల విగ్రహాలను వైభవంగా ప్రతిష్ఠిస్తామని ఆలయ వ్యవస్థాపకులు రమణానందస్వామి, నాయినార్ల చరిత్రకారిణి అరుణాచల మాధవి ఆధ్వర్యంలో ఏర్పాట్లుచేపట్టారు. ఇక రాచపల్లిలోని అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి ఆలయం ఆంధ్రా అరుణాచలంగా ప్రసిద్ధి గాంచింది. తమిళనాడులోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరుణాచలాన్ని తలపించేలా భగవాన్ రమణ మహర్షి బోధించిన మార్గంలో పయనిస్తూ రాచపల్లికి చెందిన బ్రహ్మచారులు స్వాములు రమణానంద, లక్ష్మణానంద 1990 ఆగస్టు 15న రాచపల్లి అడ్డురోడ్డు సమీపంలో ప్రజావిరాళంతో నాలుగు ఎకరాల స్థలాన్ని సమకూర్చి రమణ సేవాశ్రమం ఏర్పాటుచేశారు. ఇక్కడ రమణమహర్షి ప్రధాన ఆలయం, ధ్యాన మందిరం వంటివి ఏర్పాటయ్యాయి. అనంతరం ఈ అశ్రమాన్ని ఆనుకుని 2019 మార్చి 6న అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి ఆలయాన్ని ఏర్పాటుచేశారు. అరుణాచలేశ్వరస్వామి, అమ్మవార్లతోపాటు ఆలయంలో దక్షిణమూర్తి, గణపతి, కుమారస్వామి, బసవేశ్వర వంటి ఉప ఆలయాలు నిర్మించారు.

కార్యక్రమాల వివరాలిలా..

నాయినార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా మూడ్రోజుల ముందు నుంచి నిర్వహించే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వివిధ రాష్ట్రాల నుంచి స్వామిజీలు, మాతాలు, మఠాధిపతులు తరలిరానున్నారు. 4,5,6 తేదీల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తారు. 7న నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠను పూర్తి చేసిన అనంతరం కుంబాభిషేకం నిర్వహిస్తారు. అరుణాచలానికి చెందిన మాసిలామణి జ్ఞానసంబంధ దేశిక పరమాచార్యస్వామి 27వ శతదానంకు చెందిన స్వామి వారితో నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తారు. ఈ వేడుకలకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, జ్యోతుల నెహ్రూ, చినరాజప్ప, యనమల దివ్య, మాజీ టీటీడీ చైర్మన్ కనుమూరి బాపిరాజు పాల్గొంటారు. నాయినార్ల విగ్రహాలతో పాటు దక్షిణమూర్తి, లక్ష్మి, హయగ్రీవ, సూర్య భగవాన్, కాళభైరవ, గంగామాత విగ్రహాల ప్రతిష్ఠకోసం ఉపాలయాలు నిర్మిస్తున్నారు.

ప్రైవేటు పాఠశాలల హక్కులను కాపాడాలి

- యూపీఈఐఎఫ్ రాష్ట్ర న్యాయ సలహాదారు శ్రీవిజయ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవిజయ్

కాకినాడ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల హక్కులను అధికారులు కాపాడాలని, నిబంధనల పూర్తి పరిశీలన లేకుండా నోటీసులు జారీ చేయరాదని, శాఖాపర చర్యలకు పాల్పడరాదని యునైటెడ్ ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై అధికారుల వైఖరికి నిరసనగా ప్రైవేటు పాఠశాలలను మూసివేసి ఒకరోజు బంద్ పాటించారు. ఈ సందర్భంగా కాకినాడ అశోక్‌నగర్‌లోని ఎంఎస్ఎన్ విద్యాసంస్థల ప్రాంగణంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. యూపీఈఐఎఫ్ రాష్ట్ర న్యాయ సలహాదారు మతుకుమిల్లి శ్రీవిజయ్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అయితే ఈ చట్టంలోని సెక్షన్ 12(1)(సి) ప్రకారం విద్యార్థుల అర్హతలను పరిశీలించాలన్నారు. ఇవేమీ చూడకుండా అడ్మిషన్లు ఇచ్చేయాలని కొందరు అధికారులు ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. షోకాజ్ నోటీసులు జారీ చేయడం, గుర్తింపు రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడటం చేస్తున్నారన్నారు. ఇంకొందరు అధికారులు మార్గదర్శకాలు పాటించకుండా సొంతంగా కమిటీలను నియమించి ఫిర్యాదుల పేరిట పాఠశాలలపై అసంబద్ధంగా తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో 55శాతం పైగా విద్యార్థులకు విద్యనందిస్తున్న ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వంపై ఎటువంటి భారం లేకుండా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలల నిర్వహణలో ఈ విధమైన వేధింపుల వల్ల సుమారు 10వేల పాఠశాలల యాజమాన్యాలు, 3లక్షల మంది సిబ్బంది, 40లక్షల మంది విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. దీనికి పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదే అవుతుందని, అందువల్ల ఇటువంటి విధానాలను విరమించుకోవాలని శ్రీవిజయ్ కోరారు. విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ చైర్మన్ దాసరి శ్రీనివాసరావు, కార్యదర్శి గుణశేఖర్, కాకినాడ డివిజన్ అధ్యక్షుడు బి. రామచంద్ర పాణి, పాఠశాలల కరస్పాండెంట్లు ఎస్‌వీవీజీ ప్రకాష్, నల్లమిల్లి శృతిరెడ్డి, సామా ఈశ్వరరావు పాల్గొన్నారు.

వచ్చే నెల ఒకటి నుంచి కాకినాడలో..

హాకీ జాతీయ మహిళల చాంపియన్‌షిప్

- 20 రాష్ట్రాల నుంచి 500 మంది క్రీడాకారుల రాక

మాట్లాడుతున్న కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్(కాకినాడ), జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆగస్టు ఒకటి నుంచి 12 వరకు కాకినాడలో జరిగే జాతీయ జూనియర్ మహిళల హాకీ చాంపియన్‌షిప్ పోటీలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లాకలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో జేసీ రాహుల్‌మీనాతో కలిసి రెవెన్యూ, క్రీడాభివృద్ధి, వైద్య-ఆరోగ్యం, కార్పొరేషన్, సమాచార పౌర సంబంధాలు, ఆర్‌అండ్‌బీ, ఏపీఈపీడీసీ ఎల్, హాకీ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా క్రీడా మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్‌లో పోటీలు జరుగుతాయన్నారు. 29 రాష్ట్రాల నుంచి 500మంది క్రీడాకారులు, 200 మంది సహాయ సిబ్బంది హాజరవుతారన్నారు. క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా వసతి, భోజన ఏర్పాట్లను సక్రమంగా చేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో వెంకట్రావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసకుమార్, కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహనాయక్, సీపీవో త్రినాథ్, హాకీ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి హర్షవర్ధన్, జాయింట్ సెక్రటరీ రవిరాజు, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఎస్వీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

- కేంద్రాన్ని కోరతా: రాజ్యసభ సభ్యుడు సతీష్‌బాబు

ఎస్వీ రంగారావు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ సతీష్‌బాబు, ఎమ్మెల్సీ రాజశేఖరం

కాకినాడ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎస్వీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరతానని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. నటసార్వభౌమ ఎస్వీ రంగారావు 107వ జయంతి సందర్భంగా గురువారం కాకినాడ ఐదు బిల్డింగుల సెంటర్లోని ఆయన కాంస్య విగ్రహానికి ఎంపీ సతీష్‌బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని కాపు సద్భావనా సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు, కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు బసవా ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్సీలను శాలువాలతో సత్కరించారు. సద్భావన సంఘం కోశాధికారి రంగనాయకులు, ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభిరామయ్య, సలాది మూర్తి, సేతు మాధవరావు, ఆడపా ప్రకాష్‌నాయుడు, మాధవరపు తిరుమలరావు, సలాది శ్రీనివాస్‌బాబు, సంయుక్త కార్యదర్శి దామిశెట్టి శ్రీనివాస్, గొల్లపల్లి బాబీ, కొప్పిశెట్టి శ్రీను, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

కలెక్టరేట్(కాకినాడ), జూలై 3(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో వచ్చేనెల ఒకటి నుంచి 20 వరకు కాకినాడ జిల్లా క్రీడామైదానం వేదికగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కోర్టుహాలులో గురువారం ఆయన విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ విభాగం, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బందోబస్తు, క్రౌడ్, ట్రాఫిక్ నియంత్రణలను పోలీసు శాఖ నిర్వహించాలన్నారు. ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ ఆర్‌కే సింగ్ మాట్లాడుతూ అగ్నిపథ్ స్కీము కింద నిర్వహించే ర్యాలీకి సివిల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా వరకు 13 జిల్లాలు, యానాంకు చెందిన 22వేలమంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఆన్‌లైన్ స్క్రీనింగ్ ద్వారా వీరిలో 10వేల మంది ర్యాలీకి హాజరు కానున్నారన్నారు. రిక్రూట్‌మెంట్ నిర్వహణకు అవసరమైన లాజిస్టిక్‌తోపాటు అభ్యర్థులకు సౌ కర్యాలను జిల్లా యంత్రాంగం కల్పించాలన్నారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి హాజరయ్యే అభ్యర్థులకు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయాలు కల్పించడానికి దాతలు, వితరణ శీలురు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ప్రతిరోజూ 800 మందికి ఆహారం సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. దాతలు 7702003535 నెంబరును సంప్రదించా లన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో వెంకట్రావు పాల్గొన్నారు.

పారదర్శకంగా రీజనల్ మెడికల్ ఎగ్జామినేషన్ బోర్డు నిర్వహణ

జీజీహెచ్ (కాకినాడ), జూలై 3 (ఆంధ్రజ్యోతి) కాకినాడ జీజీహెచ్‌లో రీజనల్ మెడికల్ ఎగ్జామినేషన్ బోర్డ్ నిర్వహణను పారదర్శకంగా చేపట్టినట్టు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి తెలిపారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, సైకియాట్రీ విభాగాలకు చెందిన నిపుణుల బృందం ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఇతరుల ఆరోగ్య స్థితిపై వైద్య నిపుణులు ఇచ్చిన నివేదిక ఆధారంగా పలు రకాల సేవా నియామకాలు, ఉద్యోగ విరమణ, ఉద్యోగ హాజరు మినహాయింపులు, ఫిట్‌నెస్ ధ్రువీకరణ మొదలగు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

తలుపులమ్మ అమ్మవారికి సారె సమర్పణ

- బోనాలు సమర్పించిన మహిళలు

తుని తలుపులమ్మ లోవ ఆలయం రాజగోపురం ద్వారా సారె తీసుకొస్తున్న ఎమ్మెల్యే దివ్య, మహిళలు

తుని రూరల్, జూలై 3 (ఆం ధ్రజ్యోతి): ఆషాఢ మాసోత్సవాల్లో భాగంగా తలుపులమ్మ అమ్మవారికి ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య గురువారం సారె సమర్పించారు. ఏడు గ్రామాల మహిళలు బోనాలతో వెంటరాగా మెట్ల మార్గాన రాజగోపురం నుంచి ఆలయంలోకి చేరుకున్న ఎమ్మెల్యే అమ్మవారికి చీర, పసుపు, కుంకుమ గాజులు అందజేశారు. వేదపండితులు ఆమెకు ఆశీర్వచనం ఇవ్వగా, అధికారులు ప్రసాదం అందించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు యనమల రాజేష్, తుని పట్టణ శాఖ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి, మహిళా విభాగం తుని మండల అధ్యక్షురాలు తమరాన వరలక్ష్మి, మండల శాఖ అధ్యక్షుడు చింతమనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం చెట్టు నరికివేత

చెట్టు నరికివేతను అడ్డుకున్న అటవీశాఖ అధికారులు

అమలాపురం టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అమలాపురం పురపాలక సంఘ పరిధిలోని 10వ వార్డు సమతా నగర్‌లో ఎర్రచందనం చెట్టును నరికి వేస్తున్నారన్న సమాచారంతో అటవీశాఖ అధికారులు గురువారం హుటాహుటీన చేరుకుని అడ్డుకున్నారు. సమతానగర్‌లో నివాసం ఉంటున్న సత్యాల నాగమణి ఇంటి ప్రాంగణంలో ఎర్రచందనం చెట్టు ఉంది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఆ చెట్టును నరికివేస్తుండడంతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. డిప్యూటీ ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ బీఎస్ సత్యనారాయణ బృందంతో ఘటనా స్థలానికి చేరుకుని అడ్డుకున్నారు. ఎనిమిది చెట్టుకొమ్మలు, కలపను స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారుల సమక్షంలో భద్రపరిచారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్టు నరికివేతపై శాఖాపరమైన దర్యాప్తు చేపడతామని సత్యనారాయణ తెలిపారు. ఆ చెట్టు విలువ లక్షలాది రూపాయలు ఉంటుందని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఆయన వెంట బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

- ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం

వీళ్ల బండి బడ..!

బండెనక బండి కట్టి పదహారు బళ్లు కట్టి.. ఈ చిత్రం చూస్తుంటే.. ఆ పాట గుర్తుకొస్తుంది కదూ.. వాట్ యాన్ ఐడియా సర్ జీ అనాలనిపిస్తుంది కదూ.. అవును మరి.. ఇప్పటి వరకు నాలుగు చక్రాల బండిని తీసుకెళ్లాలంటే చిరు వ్యాపారులు ఎంత దూరమైనా నడిచి తీసుకెళ్లడం కానీ లేదంటే ఏదైనా వ్యాన్‌లో కానీ తీసుకెళతారు.. ఇంత యాక్టివ్‌గా ఆలోచించరు.. రాజమహేంద్రవరంలో ఒక పెద్దాయన మాత్రం యాక్టివాపై ఎంతో యాక్టివ్‌గా నాలుగు చక్రాల బండిని వెనుక ఒక వ్యక్తి పట్టుకుంటే తీసుకెళుతూ గురువారం ఇలా కెమెరాకు చిక్కారు.. చిరు వ్యాపారులు ఇక మీకు బాధ లేదు..ఎంత దూరమైనా.. ఇలా వెళ్లిపోవచ్చు... ఒకసారి మీరు థింక్ చేయండి మరి..

బావ హత్య కేసులో బావమరుదులకు జైలు

గొల్లప్రోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): బావను హత్యచేసిన బావ మరుదులకు జైలు శిక్ష విధిస్తూ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి తీర్పు చెప్పారు. కాకినాడజిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామానికి చెందిన ఆరుగుళ్ల శ్రీను(34) అతని భార్య గంగతో విభేదాలు కారణంగా చేబ్రోలులోని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో 2019 జనవరి 16న తన ముగ్గురు పిల్లలను ఇంటికి తీసుకువచ్చేందుకు వెళ్లగా అక్కడ గొడవ జరిగింది. దీంతో బావమరుదులు దొండపాటి చంద్రబాబు, అర్జున్, మృతునికి వదిన వరుసైన నేదూరి రత్నంలు మంచంకోడుతో కొట్టడంతోపాటు కాళ్లతో తన్నడంతో చనిపోయాడు. దీనిపై మృతుడి సోదరి దొండపాటి శాంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై అప్పటి గొల్లప్రోలు ఎస్‌ఐ బి. రామకృష్ణ కేసు నమోదు చేయగా పిఠాపురం సీఐ సూర్యఅప్పారావు నిందితులను అరెస్టుచేసి కోర్టులో హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో చంద్రబాబు, అర్జున్‌లకు రెండేళ్ల వంతున జైలు శిక్ష, జరిమానా విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీహరి తీర్పు చెప్పారు. నేదూరి రత్నంపై నేరం రుజువు కాకపోవడంతో నిర్దోషిగా విడుదల చేశారు. అడిషనల్ పీపీలు విశ్వనాథరెడ్డి, వినయతేజలు వాదనలు వినిపించగా, ప్రస్తుత గొల్లప్రోలు ఎస్‌ఐ ఎన్.రామకృష్ణ, హెచ్‌సీ కిషోర్‌లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.

భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై ఫిర్యాదు, కేసు నమోదు

- విశ్రాంత జైలుశాఖ సూపరింటెండెంట్ భూమి వేరొకరికి రిజిస్ట్రేషన్

ముమ్మిడివరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): విశ్రాంత జైలుశాఖ సూపరింటెండెంట్‌కు చెందిన విలువైన స్థలం ఆయనకు తెలియకుండా మరొకరికి రిజిస్ట్రేషన్ చేయడంతో పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించారు. దీంతో ముమ్మిడివరం ఎస్‌ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి ఎస్‌ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న జైలుశాఖ మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.భోగేశ్వరరావుకు రాజమహేంద్రవరం పిడింగొయ్యిలో 13.99 సెంట్ల భూమి అతని తల్లి వెంకట మహాలక్ష్మి పేరున ఉంది. అయితే ఆ భూమికి సంబంధించి ఇటీవల ఈసీ తీయించగా ఆ భూమి వేరే వారి పేరున ఉండడాన్ని గుర్తించి భోగేశ్వరరావు కోనసీమజిల్లా ఎస్పీ బి.కృష్ణారావును ఆశ్రయించారు. ఆ భూమి ముమ్మిడివరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గతనెల 18న రిజిస్ట్రేషన్ అయినట్టు గుర్తించి దీనిపై ముమ్మిడివరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదుచేసి ముమ్మిడివరం సబ్‌రిజిస్ట్రార్ ఎం.సుధాకర్‌ను విచారించగా పెద్దాపురానికి చెందిన గంధం గంగాభవానీకి చెందిన భూమిగా రికార్డులు చూపించి ఆమె కుమారుడు యశోధరాజ సుబ్రహ్మణ్యం పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు తేలింది. దీంతో కేసు నమోదైంది. అయితే ఆ రిజిస్ట్రేషన్‌ను అధికారులు రద్దు చేసినట్టు సమాచారం. సాక్షులు ఇద్దరిపై, దస్తావేజు లేఖరి యల్లాప్రగడ శ్రీకృష్ణ, సబ్‌రిజిస్ట్రార్ ఎం.సుధాకర్‌లపై కేసు నమోదు చేశారు.

బాలికను నమ్మించి గర్భవతిని చేసిన కేసులో

నిందితుడికి 15 ఏళ్లు జైలు

అయినవిల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): దివ్యాంగ బాలికను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన కేసులో నిందితుడికి కాకినాడ పోక్సో కోర్టు 15 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.11వేలు జరిమానా విధించినట్టు పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు గురువారం తెలిపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలానికి చెందిన తల్లిదండ్రులు లేని ఇంటర్మీడియట్ విద్యార్థిని నాన్నమ్మ, మేనత్తల సంరక్షణలో ఉంటుంది. 17ఏళ్ల వయసున్న ఆ బాలికను 2017 సంవత్సరంలో తొత్తరమూడి గ్రామానికి చెందిన వనచర్ల సురేష్‌బాబు ప్రేమస్తున్నానని నమ్మించి నువ్వు దివ్యాంగురాలివైనా పర్వాలేదు, నిన్నే పెళ్లి చేసుకుంటానని మోసం చేసి మాయమాటలతో బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవంతంగా, శారీరకంగా అనుభవించాడు.

అంతేకాకుండా కళాశాల నుంచి ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో బాలికను నమ్మించి లాడ్జికి తీసుకువెళ్లి పలు పర్యాయాలు శారీరకంగా అనుభవించడంతో బాలిక గర్భవతి అయింది. బాలిక ఫిర్యాదు మేరకు అయినవిల్లి పోలీసుస్టేషన్‌లో 2018 జూలై 8న ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్‌ఐ ఎస్కే జానీబాషా పలు సెక్షన్లతోపాటు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ దర్యాప్తుచేసి నిందితుడు సురేష్‌బాబును అరెస్టుచేసి రిమాండ్‌కు పంపించారు. ఆ తరువాత వచ్చిన డీఎస్పీ షేక్ మాసూంబాషా కోర్టులో చార్జిషీటు ఫైలు చేశారు. కాకినాడ పోక్సో కోర్టులో ఈ కేసు ట్రయల్ జరిగింది. ప్రాసిక్యూషన్ తరుపున కె.వెంకటరత్నంబాబు, పి.శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో జడ్జి కె.శ్రీదేవి నిందితుడు సురేష్‌బాబుకు 15 ఏళ్ల జైలు శిక్ష, రూ.11వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసు దర్యాప్తులో కృషి చేసిన అప్పటి ఎస్‌ఐ జానీబాషా, డీఎస్పీలను, సీఐ భీమరాజు, ఎస్‌ఐ హరికోటిశాస్త్రిలను జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అభినందించారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

మహిళా సంఘాల సొమ్ము స్వాహా

- రూ.14లక్షలు యానిమేటర్ చేతివాటం
- కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు

కొత్తపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మహిళా సంఘంలో సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న సభ్యులు బ్యాంకు చెల్లించమని ఇచ్చిన సుమారు రూ.14లక్షలను యానిమేటర్ చేతివాటం ప్రదర్శించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాము బ్యాంకుకు చెల్లించమని ఇచ్చిన సొమ్ము బ్యాంకులో జమకావడంలేదని తెలుసుకున్న 13 మహిళా సంఘాల సభ్యులు ఏపీడీ జిలాని, ఏజీఎం స్త్రీనిధి ప్రసన్నకుమారి ద్వారా కొత్తపల్లి గ్రామసంఘం-2 యానిమేటర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కొత్తపల్లికి చెందిన గాయిత్రి స్థానిక మహిళా సంఘంలో యానిమేటర్‌గా పనిచేస్తోంది. సంఘాల సభ్యులకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడంతో సభ్యులు ఇచ్చిన నెలవారీ వాయిదాలను నమ్మకంగా చెల్లించేది. గత కొంతకాలంగా సంఘాలకు చెందిన సభ్యులు వాయిదాలు చెల్లిస్తున్నా వారికి ఎటువంటి రశీదులు యానిమేటర్ ఇవ్వకపోవడంతో అనుమానం వచ్చి న సభ్యులు బ్యాంకులో సంఘ సభ్యుల బ్యాంకు ఖాతాలను పరిశీ లించుకోవడంతో అసలు విషయం బయటకు పొక్కింది. దీంతో 13సంఘాల సభ్యులు తాము ఇచ్చిన సొమ్ములు ఇవ్వాలని యాని మేటర్‌పై పలుమార్లు వత్తిడి తీసుకొచ్చారు. ఎంత ఒత్తిడి తీసుకొచ్చినా, ఎంత మంది డబ్బులు తిరిగి ఇవ్వాలని చెప్పినా యానిమేటర్ అదిగో ఇస్తా, ఇదిగో ఇచ్చేస్తా, బ్యాంకు లోన్‌పెట్టాను, వచ్చీ రాగేనే ఇచ్చేస్తా పొంతనలేని సమాధానం చెప్పుకొంటూ వచ్చిం ది. దీంతో విసుగెత్తిన 13 మహిళా సంఘాల సభ్యులు ఏపీడీ జిలాని, స్త్రీనిధి ఏజీఎం ప్రసన్నకుమారి దృష్టికి తీసుకువెళ్లారు. సంఘ సభ్యులు చెల్లించమని ఇచ్చిన సుమారు రూ.14 లక్షలను స్వాహా చేసిన యానిమేటర్‌పై ఏపీడీ, ఏజీఎం స్త్రీనిధి కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. యానిమేటర్‌పై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టినట్టు ఎస్‌ఐ జి.వెంకటేష్ తెలిపారు.

అంతర్వేదిలో వింత టేకుచేప

అంతర్వేది, జూలై 3(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెంలోని మినీ ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు వింత టేకు చేప లభ్యమైంది. 20కిలోల నుంచి వంద లేదా వెయ్యి కిలోల బరువు ఉండే టేకు చేపలు మత్స్యకారులకు దొరుకుతుంటాయి. అయితే గురువారం వేట సమయంలో మత్స్యకారుల వలకు 400 గ్రాముల వింత ఆకారాలతో ఉన్న టేకు చేప చిక్కింది. హార్బరులో ఈ వింత టేకు చేప చూపరులను ఆటకుట్టుంది.

1,100 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం

కాకినాడ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా కాకినాడరూరల్ మండలం ఏపీఐఐసీ ప్రాంతంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్‌బియ్యాన్ని పౌరసరఫరాల శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ అధికారులకు గురువారంవచ్చిన సమాచారం మేరకు గొడౌన్‌లో రేషన్ బియ్యం ఉన్నట్టు తెలియడంతో తనిఖీ చేశారు. కేఎస్ భరత్ నిల్వచేసిన 1,100 కిలోల రేషన్ బియ్యాన్ని సీజ్‌చేసి అతడిపై కేసునమోదు చేసినట్టు ఎంఎస్‌వోలు వీరాస్వామి, అనిల్ తెలిపారు.

చింతూరు వద్ద పెరుగుతున్న శబరి నది

కూనవరం వద్ద శబరి గోదావరి నదులలోకి చేరుతున్న కొత్తనీరు

దేవీపట్నం వద్ద అమ్మవారి పాదాలను తాకిన గోదావరి

లక్ష క్యూసెక్కులు సముద్రంలోకి..

పెరుగుతున్న గోదావరి

ధవళేశ్వరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వరదల సీజన్ ప్రారంభమైన తరువాత గోదావరికి లక్ష క్యూసెక్కులు పైబడి వరదనీరు చేరుతూ ఉండటంతో సీజన్‌లో మొదటిసారి కాటన్ బ్యారేజ్ నాలుగు ఆర్మ్‌లలోని గేట్లను ఎత్తి బుధవారం సాయంత్రానికి 1.03లక్షల క్యూసెక్కుల మిగుల జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. గురువారం సాయంత్రానికి 99,689 క్యూసెక్కులు సముద్రంలోకి ప్రవహిస్తూ ఉండగా ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదైంది. గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలవల్ల వాగులు, వంకలు నుంచి నీరు గోదావరిలో కలుస్తూ ఉండటంతో గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. గోదావరికి వచ్చి చేరే ప్రవాహం 96 వేల క్యూసెక్కులుగా ఉండగా ధవళేశ్వరం ఆర్మ్‌లలోని 70 గేట్లకుగాను 37 గేట్లు, ర్యాలీ ఆర్మ్‌లలోని 43 గేట్లకుగాను 20గేట్లు, మద్దూరి ఆర్మ్‌లలోని 23గేట్లకుగాను 12గేట్లు, విజ్జేశ్వరం ఆర్మ్‌లో 39 గేట్లకుగాను 14 గేట్లను 40 మిల్లీమీటర్ల మేర పైకి ఎత్తి 99,689 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. వ్యవసాయ అవసరాల కోసం 3డెల్టాలకు 12,150 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

శబరి గోదావరికి జలకళ

కూనవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి):విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో శబరిగోదావరి నదులకు జలకళ వచ్చింది. దీంతో ఈ రెండు నదులు కూనవరం వద్ద ఉధృతం గా ప్రవహిస్తున్నాయి.కొత్తనీరు రావడంతో మత్స్యకారులు చేపలవేట ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. దీంతో చేపలు సైతం పుష్కలంగా దొరకటంతో చేపల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

చింతూరు వద్ద శబరినది ఉధృతి

చింతూరు, జులై 3(ఆంధ్రజ్యోతి): ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా చింతూరు వద్ద శబరినది క్రమంగా పెరుగుతోంది. దీనికి తోడు పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పోటు నివ్వడంతో శబరి ఉధృతికి కారణంగా మారింది. రెండు రోజులుగా చింతూరు పరిసర ప్రాంతాలలో వర్షం కురుస్తున్నందున వాగులు వంకల్లో కూడా వరదనీరు చేరింది.

గండి పోశమ్మ పాదాలు తాకిన గోదావరి

దేవీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):అల్లూరి జిల్లా దేవీపట్నంలోని మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయ మండపంలోకి వరదనీరు చేరి గురువారం గోదావరి పాదాలను తాకింది గోదావరినదికి వరదలు వచ్చిన మొ దటిగా అమ్మవారి పాదాలు తాకిన తరువాతే వరద నీరు ఆలయంలోకి ప్రవేశిస్తోందని ఆలయ అధికారులు తెలిపారు. మండలంలో గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో కొన్ని ప్రాంతాలు ముంపునకు గురువుతున్నాయి. ఇందులో భగంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోశమ్మ తల్లి ఆలయ సమీపంలోకి వరదనీరు ప్రవేశించింది. బుధవారం మధ్యాహ్నం అమ్మవారి పాదాలను గోదారమ్మ తల్లి తాకినట్లు దేవస్థాన ఈవో లక్ష్మికుమార్ తెలిపారు.

పోశమ్మగండిలో పర్యటించిన అధికారులు

మండలంలో గోదావరి వరద ఉధృతంగా ఉన్న ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. గురువారం ఇరిగేషన్, దేవస్థాన అధికారులు గోదావరి పరివాహక ప్రాం తాలను పరిశీలించారని దేవస్థాన ఈవో లక్ష్మికుమార్ తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండిపోశమ్మ తల్లి ఆలయ పరిసరాలలో ఉన్న వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతోపాటు అమ్మవారి ఆలయంవద్ద ఉన్న వరద పరిస్థితిని అంచనా వేశారని తెలిపారు.

హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

- ఇంటెలిజెన్స్ డీఐజీ సంతకం ఫోర్జరీ
- నకిలీ ఐడీ కార్డుతో ఎస్‌ఐగా చెలామణి

కాకినాడ క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇంటెలిజెన్స్ డీఐజీ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఐడీ కార్డుతో ఎస్‌ఐగా చలామణి అయిన హెడ్ కానిస్టేబుల్‌ను పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళితే... తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం జీఆర్పీ స్పెషల్ బ్రాంచ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన కొప్పిశెట్టి యోగి కామేశ్వరరావు ఇంటెలిజెన్స్ డీఐజీ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఎస్‌ఐనని చెబుతూ ఓ నకిలీ ఐడీ కార్డు తయారు చేసుకున్నాడు. ఈ ఐడీ కార్డుతో పలు దందాలు, దౌర్జన్యాలకు పాల్పడ్డాడు.కార్డు చూపించి పలువురిని బెదిరిస్తూ తనది కాని పోలీస్ విధు ల్లో కూడా తలదూర్చేవాడు. ఇదే ఐడీ కార్డుతో టోల్‌గేట్ ప్రయోజనాలను కూడా పొందాడు. ఈ క్రమంలో కాకినాడ పోలీస్ గెస్ట్‌హౌస్‌లో విచారణ చేపడుతున్న సమయంలో ఓ మహిళకు తాను ఎస్‌ఐనని చెప్పి ఆమెను బెదిరించాడు. ఆమె కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే ఇంటెలిజెన్స్ డీఐజీకి కూడా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు రంగంలోకి దిగి పూర్తిస్థాయి విచారణ చేపట్టగా కామేశ్వరరావు నకిలీ ఐడీ కార్డుతో హల్‌చల్ చేసినట్టు నిర్ధారణ అయ్యింది. మహిళను బెదిరించాడన్న విషయం కూడా స్పష్టమైంది. పోలీసులు మరింత లోతైన విచారణ చేపట్టగా పలు టోల్‌గేట్‌ల వద్ద తాను ఎస్‌ఐనని చెప్పి టోల్ ఫీజు కూడా కట్టకుండా వెళ్లిపోవడాన్ని పోలీసులు గుర్తించారు. దీంతో కామేశ్వరరావును తక్షణ చర్యల కింద అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. విచారణలో ఆరోపణలు అన్నీ వాస్తవాలని తేలడంతో అనకాపల్లి ఎస్పీ తుహీన్ సినా.. కామేశ్వరరావును సస్పెండ్ చేసినట్టు తెలిసింది. కామేశ్వరరావుకు సహకరించిన ఓ మహిళా కానిస్టేబుల్‌పై కూడా శాఖాపరమైన చర్యలకు తూర్పుగోదావరి జిల్లా పోలీస్ శాఖకు అన కాపల్లి పోలీసులు సిఫార్సు చేశారు.

బయోమెట్రిక్!

సాంఘిక సంక్షేమశాఖలో బయోమెట్రిక్ హాజరు కుంభకోణం

- మాన్యువల్ హాజరుతో రూ.లక్షలు మింగేసిన వార్డెన్
- చక్రం తిప్పిన జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయ ఉద్యోగి
- అన్నీ తెలిసినా ఉన్నతాధికారుల్లో మౌనం... చర్యలు శూన్యం

రాజమహేంద్రవరం అర్బన్, జులై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో 'బయోమెట్రిక్ కుంభకోణం' ఆ శాఖ ఉద్యోగుల్లో అంతర్గతంగా తీవ్ర దుమారం రేపుతోంది. సాంఘిక సంక్షేమశాఖ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో జరిగిన ఈ భారీ అవినీతి బాగోతం ఇప్పుడు డిపార్టుమెంట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బయోమెట్రిక్ (విద్యార్థుల హాజరు)లో అవకతవకలకు పాల్పడడం ద్వారా ఒక హాస్టల్ వెల్ఫేర్ అధికారి(వార్డెన్) లక్షల రూపాయలు తినేసిన విషయం తోటి వార్డెన్లను సైతం నివ్వెరపోయేలా చేస్తోంది. ఈ అక్రమ వ్యవహారంలో జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి ఒకరు కీలకపాత్ర పోషించి చక్రం తిప్పినట్టు తెలుస్తోంది. అసలు సూత్రధారులు, పాత్రధారులంతా కుమ్మక్కై ఈ అవినీతి భాగోతం సాగించినట్టు స్పష్టమవుతున్నా, పైఅధికారుల నుంచి, కిందిస్థాయి ఉద్యోగుల వరకూ బహిరంగ రహస్యంగా మారినా దీనిపై ఏ ఒక్కరూ నోరుమెదపడంలేదు. రాజమహేంద్రవరంలో పదికి పైగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఉండగా, ఒక్క కాలేజీ బాయ్స్ హాస్టల్ లోనే ఇంత భారీస్థాయిలో అవకతవకలు చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ తరహా బయోమెట్రిక్ అక్రమాలు ఈ ఒక్క కాలేజీ హాస్టల్‌కే పరిమితమా లేక ఇతర హాస్టల్స్ లోనూ జరుగుతున్నాయా ? అనే అనుమానాలు కలుగుతున్నాయి.

కేంద్రం.. కాలేజీ బాయ్స్ హాస్టల్ నెం.1

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సమీపంలోని కాలేజీ బాయ్స్ హాస్టల్ నెం.1 కేంద్రంగా ఈ బయోమెట్రిక్ హాజరు కుంభకోణం చోటుచేసుకుంది. రాజమహేంద్రవరంలో రెండు కాలేజీ బాయ్స్ హాస్టల్స్ ఉండగా, నెం.1 హాస్టల్ లో అవినీతి భాగోతం బయటకు పొక్కింది. వాస్తవానికి కాలేజీ హాస్టల్స్ శాంక్షన్ స్ట్రెంగ్త్ 100 మంది మాత్రమే. అంతకుమించి విద్యార్థులను చేర్చుకుంటే ఆ విషయం తమ పైఅధికారులకు తెలియజేసి అనుమతి తీసుకోవాలి. కానీ ఆయా హాస్టల్ వార్డెన్లు ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే విద్యార్థులను జాయిన్ చేసుకుని, ఆ తర్వాత తీరిగ్గా అనుమతుల కోసం పైఅధికారులకు లేఖ రాస్తారు. ఏటా ఈ తంతు సర్వసాధారణం. కాలేజీ హాస్టల్స్‌లో ఇంటర్, డిగ్రీ విద్యార్థులతోపాటు పీజీ, బీ-ఫార్మసీ, లా, బీఈడీ చదువుతున్న వారు ఉంటారు. వీరంతా రోజూ ఏదొక సమయంలో బయోమెట్రిక్ హాజరు వేయాలి. దానికి అనుగుణంగానే విద్యార్థులకు భోజనం సిద్ధం చేస్తారు. కాలేజీ హాస్టల్స్‌లో చదువుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒక్కొక్కరికీ రూ.1600 చొప్పున మెస్ ఛార్జీలుగా చెల్లిస్తుంది. మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, వారానికి రెండు రోజులు చికెన్‌తో భోజనం, మిగిలిన రోజుల్లో పప్పు, కూరగాయలు వంటివి ఆహారంగా పెట్టాల్సి ఉంటుంది. ప్రతిరోజూ గుడ్డు సరఫరా చేయాలి.

హాజరు పడడంలేదనే సాకుతో...

విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు కోసం ప్రతి హాస్టల్‌కు ఒక ల్యాప్‌టాప్‌ను ప్రభుత్వం సమకూర్చింది. అయితే ల్యాప్‌టాప్ నెట్‌వర్క్ సిగ్నల్ సరిగా లేకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో అప్పుడప్పుడూ మొరాయిస్తుంటుంది. సరిగ్గా ఈ సమస్యను సాకుగా, తమకు అనుకూలంగా మార్చుకున్న హాస్టల్ వార్డెన్ భారీ అవినీతికి తెర లేపినట్టు తెలుస్తోంది. ఒక ప్లాన్ ప్రకారం ల్యాప్‌టాప్ సక్రమంగా పనిచేయడంలేదనే సాకుచూపించి మాన్యువల్ హాజరుకు అనుమతించాలని, బిల్లులు మంజూరు చేయాలని పైఅధికారులను కోరడం ద్వారా అవకతవకలకు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో విద్యార్థుల హాజరును నూటికి నూరుశాతం చూపించినట్టు తెలుస్తోంది. కాలేజీ బాయ్స్ హాస్టల్స్‌లో నూరుశాతం హాజరు ఎట్టిపరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. ప్రతిరోజూ కనీసం ఐదు నుంచి పది మంది వరకూ ఆబ్సెంట్‌లు ఉంటాయి. కానీ నెంబర్.1 హాస్టల్‌వార్డెన్ మాత్రం నూరుశాతం మాన్యువల్ హాజరు చూపిస్తూ మెస్ బిల్లులను తయారు చేసి పంపించారు. ఆయన ఇలా కోరిందే తడవుగా జిల్లా సాంఘిక్ష సంక్షేమాధికారి కార్యాలయంలోని పరిపాలనా ఉద్యోగి ఒకరు సిఫార్సు లేఖను జతచేసి బిల్లులు క్లియరెన్స్ కోసం ఉన్నతాధికారి కార్యాలయానికి పంపినట్టు సమాచారం. దాని ఆధారంగా చేసుకుని పై నుంచి అందిన ఆదేశాలతో సంబంధిత డ్రాయింగ్ అధికారి మెస్ బిల్లులు మంజూరు చేసినట్టు చెబుతున్నారు. అన్నీ పరిశీలిస్తే ఇదంతా ఒక ముందస్తు ప్లాన్ ప్రకారం జరిగినట్టు తెలుస్తోంది. ఒక నెల, రెండు నెలలు కాదు ఏకంగా ఎనిమిది నెలలు మాన్యువల్ హాజరుతో బిల్లులు డ్రా చేయించినట్టు ప్రచారం జరుగుతోంది.

విజిలెన్స్, ఏసీబీ రంగంలోకి దిగితేనే..

కాగా, ఈ బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి చోటుచేసుకున్న అవకతవకల వ్యవహారంలో పైనుంచి కిందిస్థాయి వరకూ అంతా కుమ్మక్కయి విద్యార్థుల మెస్ బిల్లులు స్వాహా చేసినట్టు తెలుస్తోంది. హాస్టల్ వార్డెన్ లాగిన్ నుంచి ఏఎస్‌డబ్ల్యువో లాగిన్‌కు మెస్ బిల్లు పంపిన సమయంలో మాన్యువల్ హాజరును ఆయన ఎందుకు వెరిఫై చేయలేదనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎవరి ఒత్తిడితో ఈ బిల్లును క్లియర్ చేశారనే దానిపైనా అనుమానాలు న్నాయి. ఈ బిల్లు మంజూరులో కీలకంగా వ్యవహరించిన జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయ ఉద్యోగితోపాటు, అధికారి ఒకరికి భారీగానే సొమ్ములు ముట్టజెప్పినట్టు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనిపై డిపార్టుమెంట్‌లో అంతర్గతంగా తీవ్ర రచ్చ జరుగుతున్నా అందరూ తేలుకుట్టిన దొంగల్లా బయటపడడంలేదు. ఈ క్రమంలో విజిలెన్స్, ఏసీబీ అధికారులు రంగంలోకి దిగితే అసలు బాగోతం బట్టబయలవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జాతీయ రహదారిపై ప్రమాదం

- ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు
- కారు టైరు పేలి డివైడర్‌ను ఢీకొని అవతలి వైపు వెళ్తున్న కారును ఢీకొన్న వైనం
- మృతుడు పాలకొల్లు వాసి
- నుజ్జునుజ్జు అయిన కార్లు





ఈతకోట వద్ద ప్రమాద దృశ్యాలు

రావులపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ముగ్గురు తీవ్రగాయాల పాలయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కొండా వెంకటలక్ష్మి నరసింహగుప్తా(51), వీరవెంకటలక్ష్మి దేవి భార్యాభర్తలు. గుప్తా సరుకుల వ్యాపారం చేస్తుండగా లక్ష్మిదేవి మగ్గం వర్క్ చేస్తుంటారు. గురువారం ఉదయం మగ్గం వర్క్ మెటీరియల్ కోసం భార్యాభర్తలు ఇద్దరు పాలకొల్లు నుంచి రాజమహేంద్రవరం కారులో బయలుదేరారు. అలాగే రాజమహేంద్రవరానికి చెందిన కర్రి వెంకట సత్యసాయిరామారెడ్డి అతడి భార్య దివ్యపద్మజ్యోతి కారులో పెనుగొండలో జరిగే శుభ కార్యక్రమానికి బయలుదేరారు. ఈ క్రమంలో రావులపాలెం మండలం ఈతకోట జాతీయ రహదారి సెంటర్ సమీపంలోకి వచ్చే సరికి గుప్తా ప్రయాణిస్తున్న కారు టైరు పేలిపోవడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని వేరే రహదారిలో వస్తున్న రామారెడ్డి కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో గుప్తా ప్రయాణిస్తున్న కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో భార్యాభర్తలు కారులోనే ఇరుక్కున్నారు. వారిని స్థానికులు, పోలీసులు, హైవే సిబ్బంది అతికష్టంతో బయటకు తీశారు. ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో రామారెడ్డి, పద్మజ్యోతికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గుప్తాను కారు క్యాబిన్ నొక్కడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ రాము పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ శేఖర్‌బాబు తెలిపారు.



గుప్త మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ రాము

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

వధువు కావలెను

37 సంగల ఆర్థికంగా బాగా స్థిరపడిన డైవర్స్ (రెడ్డి) వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు వున్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు నో డౌరీ సెల్: 6301943220, 8008440189

AJD:244757

LAND FOR SALE

Sale 2500 sq.yds. Converted Land (N/F) @ Nadakuduru, Kakinada, Suitable for Institutes, Hostels, Godowns Contact © 96401 28519, 98480 11085

AJB-375

4 Lines CLASSIFIED Rs.230/- Only

డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అనుమతులివ్వండి

మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం రంగంపేటలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు ఉండవల్లిలోని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే అనపర్తిలో పాలిటెక్నిక్ కళాశాలకు భవన నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ముందుగా

మంత్రి లోకేశ్‌కు ఎమ్మెల్యే నల్లమిల్లి వినతి

రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని ఎమ్మెల్యేకు లోకేశ్ అందజేశారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను పంచుకున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నియోజకవర్గ పరిధిలో వివిధ కారణాలతో చికిత్స చేయించుకున్న 16మందికి రూ.25.31 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని రామవరంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి పాలనలో పేదలకు సహాయం అందుతుందని, వైసీపీ పాలనలో సీఎం సహాయనిధి పూర్తిగా పడకేయడంతో అనేక మంది పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుల తనిఖీ

కాపవరంలో డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

బిక్కవోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని డంపింగ్ యార్డులను గురువారం బిక్కవోలు ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు వి.శ్రీనివాస్, జాన్‌మిల్టన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిక్కవోలు, కాపవరం, కొంకుదురు, రంగాపురం, ఇళ్లపల్లి, ఊలపల్లి, పందలపాక, మెళ్లూరు, ఆరికరేవుల పంచాయతీల్లో వున్న డంపింగ్ యార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రతి రోజు వచ్చే చెత్త నుంచి తడి, పొడి వేరు చేసి చెత్త నుంచి సంపద కేంద్రానికి తరలిస్తున్నామన్నారు. అయితే డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన చెత్తను దగ్గరలోని మున్సిపాలిటీలకు తరలించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ తనిఖీలు నిర్వహించి చెత్త వివరాలు పంపాలనడంతో తనిఖీ చేస్తున్నామన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు సంజీవరెడ్డి, విజయలక్ష్మి, సత్యనారాయణరెడ్డి, అశోక్, వంశీ, అచ్చియ్యచౌదరి, శివ, సీతాపతిరావు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన టీచర్లకు సత్కారం

బిక్కవోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): బలభద్రపురం ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన టీచర్లకు గురువారం కూటమి నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. వీరిలో హెచ్‌ఎం కేవీ రాఘవులు, స్కూల్ అసిస్టెంట్లు ఎంఎస్ఎస్. లీల, పి.శ్రీనివాసరావు, కేవీవీఎస్. భారతి, బీఎస్ నాగమణి, పి.త్రిమూర్తులు, కె.సత్యనారాయణ, ఎల్.శ్రీలక్ష్మి వున్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సబ్బెళ్ల పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ బుంగా రామారావు, నాయకులు ఎన్‌వీ సుబ్బారెడ్డి, మండ బ్రహ్మారెడ్డి, బర్ల రామారావు, హెచ్‌ఎం పీవీ ప్రభాకరరావు పాల్గొన్నారు.

మెళ్లూరులో... మెళ్లూరు ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన స్కూల్ అసిస్టెంట్లు ఎం.శ్రీనివాస్, అలియాబేగం, వి.వరప్రసాద్, పీవీ రత్నాచారి, ఎన్.కామాక్షిలను హెచ్‌ఎం జి.లక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ గ్రామస్థులు సత్కరించారు.

హరిహర వీరమల్లు ట్రైలర్ ఆవిష్కరణ

ట్రైలర్ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

రాజమహేంద్రవరం కల్చరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ అధ్యక్షుడు, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక అప్సర థియేటర్‌లో జరిగింది. జనసేన సిటీ అధ్యక్షుడు వై.శ్రీను, చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి యేడిద బాబీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని వీక్షించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని చిత్రం ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడ్డాల శివచక్రవర్తి, వేగిశెట్టి రాజు, అడపా శ్రీనివాస్, మన్యం శ్రీను, నాతి పాం దొరబాబు పాల్గొన్నారు. స్థానిక సాయికృష్ణ థియేటర్‌లో అనుశ్రీ సినిమా అధినేత అనుశ్రీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సినిమా జూలై 24న విడుదలవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సింగారమ్మ ఆలయ నిర్వాహకులపై
దాడి అమానుషం : అయినాపురపు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం మల్లవరంలోని సింగారమ్మ ఆలయ నిర్వాహకులపై దాడి అమానుషమని హైకోర్టు న్యాయవాది అయినాపురపు సూర్యనారాయణ అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆలయ అర్చకులు పసుపులేటి సింగారలక్ష్మి, వి.సీతామహాలక్ష్మిలతో కలిసి ఆయన మాట్లాడారు. సింగారమ్మ ఆలయం ప్రైవేట్‌దని, సింగారలక్ష్మి, సీతామహాలక్ష్మి కుటుంబాలు అర్చకులుగా సేవలందిస్తున్నారన్నారు. ఇటీవల ఆలయానికి భక్తుల రద్దీ పెరిగిపోతుండడంతో ఆలయాన్ని చేజిక్కించుకోవాలని కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి చెందిన కొందరు ఏప్రిల్ 23న రాత్రి వట్టికూటి వీర్రాఘవమ్మ, సింగార లక్ష్మిలపై దాడి చేసి వారి ఇళ్లు, షాపులను కూల్చివేసారని, ఆభరణాలు దోచుకునిపోయారని చెప్పారు. దీనిపై గోకవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదన్నారు. కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారని, కలెక్టర్ స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. బాధితులు మాట్లాడుతూ సింగారమ్మకు 1880 నుంచి వంశ పారపర్యంగా పూజలు నిర్వహిస్తున్నామని, ఆలయ ఆదాయంలో నెలకు రూ.10 వేలు ఇవ్వాలని మల్లిసాల నుంచి కొందరు వచ్చి డిమాండ్ చేశారని, దానికి అంగీకరించకపోవడంతో దాడి చేశారన్నారు. సమావేశంలో వట్టికూటి దుర్గాప్రసాద్, వట్టికూటి జనార్దనరావు, సీతామహాలక్ష్మి, ఆలమూరు ధనలక్ష్మి, పి.ధనుష్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్యారోగ్య సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలోని సారంగధర మెట్ట పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది, కార్యకర్తలు, ఆశ వర్కర్లకు హృదయ, ఊపిరితిత్తుల పునరుజ్జీవనం (సీపీఆర్)పై గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ బి.శ్రీనివాస నాయక్ పర్యవేక్షణలో జరిగి జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బేసిక్ లైఫ్ సపోర్టులో భాగంగా సీపీఆర్ శిక్షణ అందిరికీ చేరాలన్న ఉద్దేశ్యంతో దీన్ని చేపట్టామన్నారు. సమాజంలో సీపీఆర్ అవసరం ఎప్పుడైనా ఎవరికైనా రావచ్చన్నారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నీలిమ, కమ్యూనిటీ విభాగం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ ప్రశాంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

6న అండర్-13 బాలబాలికల చదరంగం పోటీలు

రాజమహేంద్రవరం కల్చరల్ జూలై3(ఆంధ్రజ్యోతి): జిల్లా అండర్-13 బాలబాలికల చదరంగం పోటీలు ఈ నెల 6న స్థానిక మెయిన్ రోడ్ రత్నా ప్యాలస్ వద్ద ఉన్న ది రాజమండ్రి హార్డ్‌వేర్ పెయింటర్స్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించనున్నట్టు సంఘ కార్యదర్శి జి.రవికుమార్ తెలిపారు. బాల బాలికల విభాగాల్లో జరిగే ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి ఇద్దరు విజేతలు మన జిల్లా తరపున విజయవాడలో ఆగస్టులో జరిగే అండర్-13 రాష్ట్ర పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన బాలబాలికలు 1-1-2012 తరువాత జన్మించి ఉండాలన్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను ముందుగా ఏపిచెస్.ఓఆర్‌జీ అనే వెబ్‌సైట్ ద్వారా నమోదు చేయించుకోవాలని, పూర్తి వివరాలకు సెల్ 98483 74133 నెంబర్‌ను సంప్రదించాలని కార్యదర్శి రవికుమార్ తెలియజేశారు.

ఘనంగా భారతీయ క్రైస్తవ దినోత్సవం

రాజమహేంద్రవరం సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ఏవీఏ రోడ్డులోని సీఎస్ఎన్ చర్చి ప్రాంగణంలో గురువారం రాత్రి భారతీయ క్రైస్తవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు కె.ప్రతాప్ సిన్హా, హోసన్న మందిర పాస్టర్ జాన్‌వెస్లీ వర్తమానం అందించిన ఈ కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు నుంచి ప్రేమ కరుణ, దయ నేర్చుకోవాలన్నారు. శాంతి సమాధానం కలిగి ఉండడమే క్రైస్తవ్యమన్నారు. క్రీ.శ 52వ సంవత్సరంలో యేసుక్రీస్తు 12 మంది శిష్యుల్లో ఒకరైన పరిశుద్ధ తోమా దేశంలో కేరళ వచ్చి క్రీస్తు సువార్తను పరిచయం చేశారని, దీంతో 2021 నుంచి జూలై 3న భారతీయ క్రైస్తవ దినోత్సవం జరుపుతున్నారని దైవజనులు చెప్పారు.

నీరెళ్లే దారేది?

రోడ్లపై నిలిచిపోతున్న వర్షం, మురుగునీరు

- వ్యాధులు ప్రబలుతాయని భయాందోళన
- లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ధవళేశ్వరం సంధ్యా నగర్ కాలనీ వాసులు
- డ్రైనేజీలు నిర్మించాలని వేడుకోలు

ధవళేశ్వరం సంధ్యానగర్‌కాలనీలో వర్షపునీటితో మునిగిన వీధి

ధవళేశ్వరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): డ్రైనేజీ సదుపాయం లేక వర్షంతో మునిగిపోవడం, మిగతా రోజుల్లో మురుగునీరు పోయే మార్గం లేక పోవడం వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని ధవళేశ్వరం సంధ్యానగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతానికి చెందిన కొండపల్లి సత్యవతి, పైన సత్యవతి, పద్మ, దేవి, కడలి పుష్ప, అడపా దేవి, చప్పిడి జ్యోతి, కుడుపూడి సత్యవతి, కొప్పిశెట్టి లక్ష్మి, చోళ్ల శ్రీదేవి తదితరులు వారి కాలనీలో ఉన్న సమస్యలను వివరించారు. డ్రైనేజీ సదుపాయం లేక మురుగు నీరు నిల్వ ఉండి దాని ద్వారా దోమలు, ఈగలు, క్రిమికీటకాలు సంచరిస్తున్నాయని, వాటి వల్ల వ్యాధులు వ్యాపిస్తున్నాయని, రోగాల బారిన పడుతున్నామన్నారు. వర్షాకాలంలో అయితే ఇక తమ బాధలు వర్ణనతీతమని అంటున్నారు. వర్షం వస్తే కాలనీ అంతా చెరువును తలపించేలా మునిగిపోవడం, వర్షం తగ్గిన తరువాత బురదమయంగా మారుతోందన్నారు. ఇటీవల కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని, తరువాత డ్రైనేజీలు నిర్మించేందుకు ప్రణాళికలు చేస్తున్నామని హడావుడిగా అధికారులు వచ్చి కొలతలు వేశారన్నారు. రోజులు గడుస్తున్నా సమస్య అలాగే ఉందన్నారు. తమ ప్రాంతంలో అంగన్‌వాడీ కేంద్రం ఉందని ఆ వర్షపునీటిలోనే చిన్నారులు వెళుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పూరీ జగన్నాథుడి రథయాత్ర

చాగల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పూరీ జగన్నాథుడి రథోత్సవంలో భాగంగా మండలంలోని నెలటూరు శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో స్వామివారి రథోత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామి ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయ ప్రాంగణం నుంచి చాగల్లు పురవీధుల్లో ఊరేగింపు జరిపారు.

9,10 తేదీల్లో 'నన్నయ'లో అంతర్జాతీయ సెమినార్

సెమినార్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, జూలై3 (ఆంధ్రజ్యోతి): రసాయనశాస్త్రం అంతర్జాతీయ సెమినార్ ఈ నెల 9,10 తేదీల్లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుతుందని ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. ఈ మేరకు నన్నయ వర్సిటీ స్థానిక క్యాంపస్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో బ్రోచర్‌ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రీయ విశ్లేషణాత్మక, ఔషధ అభివృద్ధిలో ఇటీవలి ధోరణులు అనే అంశంపై తాడేపల్లిగూడెం క్యాంపస్‌లో ఈ సెమినార్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యవక్తలుగా యూఎస్ఏలోని రోహన్ విశ్వవిద్యాలయం నుంచి ఆచార్య కేవీ రామానుజాచారి, చైనా నుంచి చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఎన్.నాగన్న, వరంగల్ ఎన్ఐటీ ఆచార్యులు పి.నాగేశ్వరరావు, ఖరగ్‌పూర్ ఐఐటీ నుంచి డాక్టర్ రాంబాబురెడ్డి హాజరై ఉపన్యసిస్తారని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి.అశోక్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ వితరణ

నన్నయ వర్సిటీకి యూనియన్ బ్యాంక్ అధికారులు రూ.2,59,600 విలువైన డోజర్, డిగ్గర్లను బహూకరించారు. వాటిని బ్యాంక్ అధికారులతో కలసి వీసీ ప్రసన్నశ్రీ ప్రారంభించారు. వర్సిటీ ప్రాంగణాన్ని శుభ్రపరచడానికి, మొక్కలు నాటేందుకు ఈ పరికరాలు ఉపయోగకరమన్నారు. యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వామ్యమైన యూనియన్ బాంక్ రాజమండ్రి రీజనల్ హెడ్ ఎ.విశ్వేశ్వరరావు, డిప్యూటీ రీజనల్ హెడ్ ఏ.మనోజ్, చీఫ్ మేనేజర్ జి.సురేష్‌ను వీసీ అభినందించారు. బ్యాంక్ డిప్యూటీ రీజనల్ హెడ్ డి.నిర్మలజ్యోతి, స్థానిక బ్రాంచ్ మేనేజర్ పి.ప్రవీణ్, ఇంజనీర్ ప్రేమచంద్ పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణలో వీసీ ప్రసన్నశ్రీ

అడహక్ కమిటీ నూతన కార్యవర్గం

నన్నయ వర్సిటీ అడహక్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి తాను అధ్యక్షుడిగా ఎన్నికైనట్టు సహాయాచార్యుడు డీఎస్ఆర్ఎస్ ప్రకాష్ గురువారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా పి.రాజశేఖర్, హీరాబట్టు, ఎల్.మధుకుమార్, కార్యదర్శులుగా ఎల్.సుజాత, వీవీఎంయూ ఫణీంద్ర, సంయుక్త కార్యదర్శిగా డి.శ్రీనివాసరావు, కోశాధికారిగా పి.లక్ష్మీనారాయణతోబాటు10 మంది అడ్వైజరీ బోర్డు సభ్యులను ఎన్నుకున్నట్టు ప్రకాష్ పేర్కొన్నారు. నూతన కార్యవర్గాన్ని వీసీ ప్రసన్నశ్రీ అభినందించారు.

రాష్ట్రం.. వికాసం వైపు అడుగులు

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
'తొలి అడుగు'లో రెండో రోజు

రాజమహేంద్రవరంలో మహిళకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం వికాసం వైపు అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గురువారం నగరంలోని 11వ డివిజన్‌లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి తల్లికి వందనం, పించన్లు, ఉచిత గ్యాస్ సిలెండర్, మౌలిక సదుపాయాలపై అభిప్రాయాలు తీసుకున్నారు. సమస్యలపై ఆరా తీసి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరుగా టీడీపీ యాప్‌లో వాటిని అప్‌లోడ్‌చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం పూర్తిగా నాశనమైందని కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ఏడాది కాలంలో ప్రజలకు అవసరమైన అన్ని పనులు ప్రభుత్వం చేసిందని, నగరంలో రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలకు కట్టుబడి పరిపాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యర్రా వేణుగోపాలరాయుడు, కాశి నవీన్‌కుమార్, వర్రే శ్రీనివాస్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకిరామయ్య, కంటిపూడి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నామని, ప్రజలందరూ ఖచ్చితమైన సమాచారం అందించాలని కోరారు. ఏడాది కాలంలో ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వృద్ధులకు రూ.4వేలు పెన్షన్, తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలు అమలు చేశామని, అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కంటే నాగకేశవరావు, అడపా వీరబాబు, కుచ్చు చల్లారావు, రొంగల శ్రీనివాస్, ఎంపీటీసీ పీతా శ్రీనుబాబు, పెదపాటి భీమరాజు, గుర్రం ఈశ్వరరావు, ఎంట్రీ జేమ్స్ పాల్గొన్నారు.

ఖచ్చితమైన సమాచారం తెలపండి: బీవీఆర్

కోరుకొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజవరం, కణుపూరు, నర్సాపురం గ్రామాల్లో టీడీపీ ఇన్‌చార్జి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పర్యటించారు. ఈ సందర్భంగా నర్సాపురంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రతి

నర్సాపురంలో కరపత్రాలు అందజేస్తున్న బీవీఆర్ చౌదరి

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఉండాలి: ఎంఈవో

విద్యార్థులను పరిశీలిస్తున్న ఎంఈవో

బిక్కవోలు, జూలై3(ఆంధ్రజ్యోతి): మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఉండాలని మండల విద్యాశాఖాధికారి సీహెచ్‌వీవీ. సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. ఊలపల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. భోజనం గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లు విద్యార్థులందరికీ అందించాలని, ఈ నెల 10న నిర్వహించే మెగా పీటీఎంకు విద్యార్థులందరూ యూనిఫారమ్ ధరించి వచ్చేలా చూడాలన్నారు. ఈయన వెంట హెచ్‌ఎం సీహెచ్ గోవిందరావు వున్నారు.

'సాతి' సర్వేపై సమీక్ష

రాజమహేంద్రవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): సాతి(సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్ అండ్ హోలిస్టిక్ ఇంక్లూజన్) కమిటీ సభ్యులతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే ద్వారా ఆధార్ కార్డు లేని అనాథ పిల్లలను ఎంత మందిని గుర్తించారని ఆరా తీశారు. ఆయా పిల్లలకు ఆధార్‌కార్డు నమోదుకు కావాల్సిన ధ్రువపత్రాలను ఏవిధంగా పొందాలి,ప్రభుత్వ శాఖలను ఎలా సంప్రదించాలని అనే అంశాలను వివరించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి సందేహాలున్నా డీఎల్ఎస్ఏని సంప్రదించాలని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కడియం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆర్‌డీఎస్ఎస్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జేగురుపాడు సబ్‌స్టేషన్(పాములమెట్ట) నుంచి వచ్చే జేహెచ్‌సీ ఫీడర్‌కు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఈఈ (ఆపరేషన్) ఎన్.సామ్యూల్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో జేగురుపాడు, చైతన్యనగర్ ఇండస్ట్రియల్ ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలివేయనున్నట్టు చెప్పారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్ విజయవంతం

దివాన్‌చెరువు, జూలై3 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలల సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం చేపట్టిన బంద్ విజయవంతమైందని ఏపీ ప్రైవేట్ మేనేజ్మెంట్ అసోసియేషన్(అపుస్మా) నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి నాగేశ్వరరావు తెలిపారు.గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను స్వచ్ఛందంగా మూసివేశారన్నారు.తమ డిమాండ్ల విషయమై ఉన్నతాధికార్లు.. యూనియన్ నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించారన్నారు. దాంతో డీఈవోలకు వినతిపత్రాలు అందజేసే కార్యక్రమం విరమించుకున్నామన్నారు.

కోనేరు మురళీకి ఎమ్మెల్యేల పరామర్శ

వెంకట్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చినరాజప్ప, నల్లమిల్లి

రాజమహేంద్రవరం సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): పుత్రవియోగంతో బాధపడుతున్న నగర ప్రముఖుడు, టీడీపీ నేత కోనేరు మురళీని పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్సీలు పరామర్శించారు. గురువారం రాజమహేంద్రవరంలోని మురళీ నివాసానికి చేరుకున్న పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులు కోనేరు సుష్మంత్ వెంకట్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. మురళీని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

అందరి భాగస్వామ్యంతో క్షయ అంతం

అనపర్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధిని అంతం చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కుతుకులూరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని కొప్పవరంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 80మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. దురలవాట్లను దూరం చేసుకోవాలని దుర్గాప్రసాద్ సూచించారు. అనంతరం పోస్టర్లను ప్రదర్శించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి వెంకటరామారెడ్డి, టీబీ సూపర్‌వైజర్ మహేష్‌బాబు, ఎంఎల్‌హెచ్‌పీ నాగమణి, ఎంపీహెచ్ఏ విజయరాజు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం ఇన్నీసుపేట పరిధిలోని అర్బన్‌హెల్త్ సెంటర్ ఇన్నీసుపే- 3 ఏరియాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రచార అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ డాక్టర్ వై.మాణిక్యాంబ మాట్లాడుతూ క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి అందరూ పాటుపడాలని కోరారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు క్షయ వ్యాధి సోకే ప్రమాదం ఉందని అన్నారు. టీబీ సూపర్‌వైజర్ కేవీవీ సత్యనారాయణమూర్తి, టీబీ హెచ్‌వీ కె.లోవకుమారి, అంగన్వాడీ టీచర్ సీహెచ్ భారతి, వైఎన్‌వీ ఉమాదేవి, ఏఎన్ఎంలు యశోద, ఆశ కార్యకర్త నాగమణి, లక్ష్మి, అంగన్వాడీ హెల్పర్స్ ఎస్.లక్ష్మి, వి.అర్చన పాల్గొన్నారు.

మహిళకు ఆర్థిక సాయం

అనపర్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో కాలును పోగొట్టుకున్న అనపర్తికి చెందిన మండల శ్రీదేవికి కాశీ అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. షుగర్ వ్యాధి కారణంగా శ్రీదేవికి ఇటీవల వైద్యులు శస్త్ర చికిత్స చేసి కాలును తొలగించారు. విషయం తెలుసుకున్న కాశీ అన్నపూర్ణ ట్రస్టు ప్రతినిధులు గురువారం ఆమెను పరామర్శించి రూ.12 వేలు అందజేశారు. 200మంది మహిళలతో నిర్వహిస్తున్న ఈ ట్రస్టులోని మహిళలే సొంత సొమ్ములకు దాతల సహకారం జోడించి బాధితులకు అందజేస్తున్నారు.

ఎస్వీఆర్‌కు ఘన నివాళి

ధవళేశ్వరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తన విలక్షణ నటనతో చలన చిత్ర రంగంలో విశ్వనటి చక్రవర్తిగా కీర్తింపబడే పద్మశ్రీ ఎస్వీ రంగారావు 107వ జయంతిని ధవళేశ్వరంలో ఘనంగా నిర్వహించారు. కాటన్ బ్యారేజ్ సెంటర్ వద్ద దెబ్బతిన్న ఎస్వీఆర్ విగ్రహ స్థానంలో ఆయన నిలువెత్తు చిత్రపటాన్ని ఉంచి జనసేన నాయకుడు యడ్ల మహేష్ ఆధ్వర్యంలో ఆయన జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్వీఆర్ అభిమానులతో పాటు కూటమి నాయకులు, ఇరిగేషన్ ఉద్యోగులు, సర్‌సర్ధర్ కాటన్ ఆటో యూనియన్ సభ్యులు ఉన్నారు.

ఎస్వీఆర్‌కు నివాళులర్పిస్తున్న అభిమానులు

జాతీయ యువజనోత్సవాల్లో
గైట్ విద్యార్థిని

రాజానగరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాజస్థాన్‌లో నవ్రస్ ఫౌండేషన్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయ సాంస్కృతిక యువజనోత్సవంలో తమ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వలంటీర్ ఫర్జానా ఆష్మీ మహమ్మద్ ఏపీ నుంచి పాల్గొన్నట్టు గైట్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ ధనరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో 23 రాష్ట్రాల నుంచి 102 మంది మహిళలు హాజరుకాగా, గైట్ ఫార్మసీ నుంచి ఫర్జానా ఆష్మీ మహమ్మద్ ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొని, రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలు, జానపద నృత్యాలపై వివరించారన్నారు. అలాగే జోధ్పూర్‌లోని చారిత్రక కట్టడాల సందర్శన, గోశాల నిర్వహణ, డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నట్టు చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్‌తో పాటు ఎన్ఎస్ఎస్ పీవో మీరా అభినందించారు.

గోకులం షెడ్‌లకు
నిధులు విడుదల

రాజానగరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించిన గోకులాల షెడ్‌లకు నిధులు విడుదలైనట్టు ఉపాధి హామీ ఇన్‌చార్జి ఏపీఎం బాలరాజు తెలిపారు. మండలంలో 53 మంది రైతులు పశువుల షెడ్లు నిర్మించగా, 37మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.51.57 లక్షలు నిధులను ఆయా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేశారన్నారు. మార్చి 31వ తేదీలోపు నిర్మించిన పశువుల షెడ్‌లకు మాత్రమే నిధులు విడుదలయ్యాయని, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో నిర్మించిన లబ్ధిదారులకు ఇంకా రావాల్సి ఉందన్నారు.

డాక్యుమెంట్ పడిపోయినది
సబ్బారపు గంగమ్మ W/o. సన్నిబాబు (లేటు) DNo.1-110 నేను ఊలపల్లి గ్రామములో, శ్రీహరిరావు పేటలో గల ఇంటిలో నివసించుచున్నాను. డాక్యుమెంట్ నెం. **1894/1986,** నెంబరు పట్టాదారు పాస్‌పుస్తకము, ఎస్.బి.ఐ., పాస్‌పుస్తకము పట్టా నెం.347 జిరాక్స్ నిమిత్తము తీయించుకొనుటకు వెళ్ళినప్పుడు మార్గ మధ్యలో జారిపడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.
సబ్బారపు రాంబాబు S/o సన్నిబాబు (లేటు)
D.No.1-110 ఊలపల్లి గ్రామము, శ్రీహరిరావు పేట

గవర్నర్ అబ్దుల్ నజీర్

విద్యకు..పట్టాభిషేకం!

- నేడు జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం.. 4 వేల మందికి పట్టాలు
- హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్.. పూర్తయిన ఏర్పాట్లు
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

జవహర్‌లాల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్‌టీయూకే).. ఈ పేరు తెలియని విద్యార్థులుండరు.. అక్కడ చదవడమే ఒక హోదా.. ఒక గౌరవం.. ఆ గౌరవాన్ని ఎంతో మంది విద్యార్థుల దక్కించుకున్నారు.. ఆ చల్లని నీడలో ఎదిగారు.. ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.. నేడు 11వ స్నాతకోత్సవం సందర్భంగా మరింత మంది విద్యార్థులకు పట్టాభిషేకం చేయనున్నారు.. సుమారు 4 వేల మంది విద్యార్థులు పట్టాలు అందుకోనున్నారు.. వర్సిటీ కులపతి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్నారు.. ఇక్కడే చదువుకుని ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం మరో ముఖ్య అతిథిగా హాజరై గౌరవ డాక్టరేట్ అందుకోనున్నారు.. స్నాతకోత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. వర్సిటీ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

6

ఉప్పొంగినే..గోదావరి!

గోదావరికి వరదొచ్చింది.. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎర్రనీరు వచ్చి చేరుతోంది..దీంతో ఈ ఏడాది తొలిసారి గోదావరి ఉధృతి పెరిగింది.. నిన్నటి వరకూ తెల్లగా కనిపించిన గోదావరి నీరు ఒక్కసారిగా రంగు మారింది.. ఎరుపెక్కింది.. ఉప్పొంగుతూ.. ఉవ్వెత్తున ఎగసిపడుతూ గోదారమ్మ ప్రవహిస్తోంది.. ఈ ప్రవాహాన్ని చూసేందుకు జనం పోటెత్తుతున్నారు.. గురువారం సాయంత్రం ధవళేశ్వరం బ్యారేజీ నుంచి లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. వ్యవసాయ అవసరాల నిమిత్తం మూడు డెల్టాలకు 12,150 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు..


పోలవరం ప్రాజెక్టు ప్రాంతం వద్ద గోదావరిలో ఎర్రనీరు

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్ద స్విచ్చాన్ చేసి.. పుష్కర కాలువలో పువ్వులు చల్లుతున్న మంత్రి నిమ్మల

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం

పుష్కర కాలువకు నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల

సీతానగరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి గురువారం పుష్కరకాలువకు నీరు విడుదల చేసి మాట్లాడారు. జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.18 వేల కోట్ల బకాయిలను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించడమే ఇందుకు నిదర్శనమన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల నుంచి పుష్కర కాలువ ద్వారా లక్ష నలభై వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. ప్రాజెక్టులపై గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా రైతులు 4 లక్షల ఎకరాల్లో సాగు చేయలేదన్నారు.పురుషోత్తపట్నం ఏఈ వినోద్ కుమార్ మాట్లాడుతూ పురుషోతపట్నం ఎత్తిపోతల పథకం వద్ద 10 పంపులు ఆన్‌చేయడం జరిగిందని ఏలేశ్వరం స్కీమ్ నింపడంతోపాటు పుష్కర ఆయకట్టుకు నీరందించడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం పుష్కర పనులు జరుగుతున్నందున పురుషోత్తపట్నం ప్రాజెక్టు ద్వారా 1,85,000 ఎకరాల పుష్కర ఆయకట్టుకు నీరందుతుందన్నారు.పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకలక్ష్మి, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి స్విచ్చాన్ చేశారు.ఐదేళ్లకు పైగా మూలనపడి ఉన్న పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి పుష్కర కాలువకు నీరు ఉవ్వెత్తున ఎగసిపడింది. ఒక్కసారిగా కాలువలో ఉరుకులు పరుగులు పెట్టింది. అంతకు ముందు మంత్రి నిమ్మల తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడి ఎత్తిపోతల పథకం, పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలం పట్టిసీమ ఎత్తిపోతల పథకాల నుంచి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ తుని సర్కిల్ ఎస్ఈ బి. ఏసుబాబు, ఎస్ఈ (హెడ్‌వర్క్స్) రెడ్డి రామచంద్రరావు, ఈఈ పీవీఎస్ఎస్.రంగారావు డీఈ సీహెచ్.కోటేశ్వరరావు, ఏఈఈలు వినోద్, సుమంత్, నాయకులు బాలకృష్ణ, చిట్టూరి రంగారావు, గెడ్డ తిమ్మారావు, గద్దే సురేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

అమ్మయ్యో!

10న రెండో విడత తల్లికి వందనం



(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

తల్లికి వందనం పథకానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా అర్జీలు వేలల్లో వచ్చాయి. గత నెల ప్రభుత్వం ప్రకటించిన అర్హుల జాబితాలో తమ పేర్లు లేని నేపథ్యంలో 60,670 మంది తల్లులు కొత్తగా దరఖాస్తు చేశారు. అత్యధికంగా కాకినాడ జిల్లాలో 22,329 అర్జీలు వచ్చాయి. తొలి జాబితాలో పేర్లు లేని వారికి ఈనెల 10న ప్రభుత్వం డబ్బులు జమ చేయనుంది. ఈ మేరకు వేలల్లో పోటెత్తిన అర్జీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఆధార్ సీడింగ్, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ బిల్లుల విభాగంలో పేర్లు లేని వారి వివరాలు మరోసారి తనిఖీ చేస్తున్నారు. పునఃపరిశీలనలో అర్హత సాధించిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపుతున్నారు.

60,670 అర్జీలు..

ఉమ్మడి జిల్లాలో అనేక కుటుంబాలు అనర్హత జాబితాలోకి వెళ్లి పోయాయి. ఇంట్లో విద్యార్థులు ఉన్నా పలు కారణాలతో ఆయా తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. వీరందరి కోసం ప్రభుత్వం మళ్లీ కొత్తగా గడువు పొడిగించింది. అర్హత ఉండీ పథకం వర్తించకపోతే దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. వీటిని పరిశీలించి అర్హత ఉందని తేలితే జూలై 10న తల్లుల ఖాతాల్లో మళ్లీ డబ్బులు జమ చేస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలాదిమంది తల్లులు భారీగా అర్జీలు దాఖలు చేశారు. ఉమ్మడి జిల్లాలో 1,271 సచివాలయాల పరిధిలో 60,670 అర్జీలు పోటెత్తాయి. ఇందులో ఒక్క కాకినాడ జిల్లాలోని 620 సచివాలయాల పరిధిలో 22,392 వరకు అర్జీలు వచ్చాయి. ఇందులో విద్యుత్ బిల్లులు, కార్లు, ఆధార్, హౌస్ మ్యాపింగ్ సమస్యలతో పథకానికి అర్హత సాధించకపోవడంతో మళ్లీ అర్జీలు చేసిన తల్లులు 21,421 మంది ఉన్నారు. 533 దరఖాస్తులు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నందున పథకం నుంచి తొలగించారని, తమను అర్హులుగా గుర్తించాలని 533 మంది, ఆదాయపు పన్ను ఎప్పుడో చెల్లించామనే సాకుతో పథకం రాలేదని,తిరిగివ్వాలని 438 మంది విన్నవించారు. తూర్పుగోదావరి జిల్లాలో 20,797 మంది వివిధ కారణాలతోను, ఐటీ సమస్యతో 572, ప్రభుత్వ ఉద్యోగాల విభాగంలో తీసేసిన తమను పథకంలో చేర్చాలంటూ 454 మంది అర్జీలు దాఖలు చేశారు. కోనసీమ జిల్లాలో వివిధ విభాగాల కింద పథకం రానందున తిరిగి ఇవ్వాలంటూ 15,644 మంది, ఐటీ సమస్య పేరుతో 582, ప్రభుత్వ ఉద్యోగం ఉందనే కారణంతో పథకం ఇవ్వలేదని, కానీ తమ ఇంట్లో అటువంటి వారు లేరని 229 మంది దరఖాస్తు చేశారు. ఇలా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో మూడు విభాగాల్లో 60,670 అర్జీలు దాఖలయ్యాయి. వీటిని ఎప్పటికప్పుడు వివిధ దశల్లో అధికారులు పరిశీలించడం ప్రారంభించారు. త్వరలో నూరు శాతం పునఃపరిశీలన జరగనుంది.

చాలామంది షాక్ తిన్నారు..

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అర్జీల్లో ఎక్కువ శాతం విద్యుత్ బిల్లుకు సంబంధించినవే ఉన్నాయి. తమకు 302 యూనిట్లే విద్యుత్ ఖర్చయిందని, అయినా పథకం అందలేదని అర్జీల్లో ప్రస్తావిస్తున్నారు. కొందరైతే తమ సరాసరి విద్యుత్ బిల్లు వినియోగం 246 యూనిట్లే అని, అయినా పథకం ఇవ్వలేదని వాపోయారు. పథకం వర్తించ నివారు ఉమ్మడి జిల్లాలో విద్యుత్ కార్యాలయాల వద్దకు వెళ్లి ఏడాది విద్యుత్ వినియోగ బిల్లులు సైతం అర్జీలకు జత చేశారు. తమ పేరుపై అనేక విద్యుత్ మీటర్లు సీడింగ్ అయి ఉన్నాయని.. వాటన్నింటిని తొలగించాలనే అర్జీలు వచ్చాయి. అధిక విద్యుత్ బిల్లులకు సంబంధించిన అర్జీలను అధికారులు తిరస్కరిస్తున్నారు. తమకు ఎప్పుడో కారు ఉండేదని, దాన్ని విక్రయించేసి మూడేళ్లు అయినా కారు పథకం తీసేశారని, తమను చేర్చాలని అనేక అర్జీల్లో తల్లులు ప్రస్తావించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సైతం అర్జీలు దాఖలు చేశారు. తమ ఇళ్లు ఎక్కువ విస్తీర్ణంలో లేదని.. తిరిగి పథకంలో చేర్చాలంటూ మరికొన్ని అర్జీలు దాఖలయ్యాయి.

- తల్లుల ఎదురుచూపులు
- 'తల్లికి వందనం' వినతుల వెల్లువ
- ఉమ్మడి జిల్లాలో అనర్హుల అర్జీలు
- 60,670 మంది తల్లుల విజ్ఞప్తులు
- కాకినాడలో 22,329
- తూర్పుగోదావరి 21,823
- కోనసీమ జిల్లాలో 16,455
- అధికారుల రీవెరిఫికేషన్
- అర్హులకు 10న డబ్బులు జమ

అందరికీ రెండో విడత

రాష్ట్ర ప్రభుత్వం గత నెల 13న తల్లికి వందనం పథకాన్ని అమలుచేసింది. కాకినాడ జిల్లాలో 2,28,781 మంది విద్యార్థులకు సంబంధించి 1,49,403 మంది తల్లుల ఖాతాల్లోకి రూ.297 కోట్లు, కోనసీమ జిల్లాలో 1,70,869 మంది విద్యార్థులకు సంబంధించి 1,12,419 మంది తల్లుల ఖాతాల్లో రూ.222 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 1,88,726 మంది విద్యార్థులకు సంబంధించి 1,23,779 మంది తల్లుల ఖాతాల్లో రూ.245 కోట్లు వెరసి ఉమ్మడి జిల్లాలో 5,88,378 మంది విద్యార్థులకు సంబంధించి 3,85,601 మంది తల్లుల ఖాతాల్లో రూ.764 కోట్లు జమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో కేవలం ఒక కుటుంబంలో ఒక విద్యార్థికే డబ్బులు జమ చేయగా సీఎం చంద్రబాబు ఆదే శాలతో ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ డబ్బులు జమయ్యాయి. ఇదిలా ఉండగా రెండో విడత తల్లికి వందన ఈనెల 10వ తేదీన జమచేయనున్నారు. పునఃపరిశీలనతో అర్హత సాధించిన వారికి, ఈ కొత్త విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు, పది పాసై ఇంటర్‌లో చేరిన విద్యార్థులకు, బీసీ, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల పరిధిలో 9,10 ఇంటర్ తరగతుల్లో చదువుతున్నవారికి ఆ రోజే నిధులు జమకానున్నాయి.

పోలీసుల.. మూగనోము!

పశువులు మాయమవుతున్నా పట్టని వైనం

దొంగలు గేదెలనూ వదలడంలేదు.. మకాంలో కట్టిన గేదెలను గుట్టుచప్పుడు కాకుండా తోలు కుపోతున్నారు.. ఇప్పటి వరకూ ఇలా వందలాది గేదెలు మాయమయ్యాయి. రైతులు లబోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించినా ఫలితం ఉండడంలేదు. దీంతో దొంగలు అదే పనిగా గేదెలను మాయం చేస్తున్నారు. గేదె పోయిందని పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినా పోలీసులు పట్టించుకోకపోవడంతో రోజురోజుకు చోరీలు మితిమీరిపోతున్నాయి.రాజానగరం స్టేషన్‌లో నలుగురు ఎస్ఐలు ఉన్నా అరికట్టలేకపోతున్నారు.

రాజానగరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పాడి గేదెలు, పశువుల వరుస దొంగతనాలతో రైతులు, యజమానులకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. ప్రధానంగా మకాంలో కట్టిన లక్షలాది రూపాయలు విలువ చేసే పాడి గేదెలు, పాడి ఆవులు, ఎద్దులను మాత్రమే దొంగలు లక్ష్యంగా చేసుకుని రాత్రికి రాత్రే వాహనాల్లో తరలించుకుపోతున్నారు.అయినప్పటికి పోలీసులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారంటూ యజమానులు, రైతులు గగ్గోలు పెడుతున్నారు. గత రెండు, మూడేళ్లుగా లెక్కకు మించిన పాడి గేదెలు, ఆవులు అపహరణకు గురైనట్టు వాపోతున్నారు.

యథేచ్ఛగా గేదెల దొంగతనాలు..

రాజానగరం, కోరుకొండ, సీతానగరం, గోకవరం,కడియం, కొవ్వూరు, చాగల్లు తదితర మండలాల్లో పాడి గేదెలు, ఆవులు దొంగతనాలు యథేచ్ఛగా సాగుతోంది. ప్రస్తుత రోజుల్లో ఒక గేదె కొనుగోలు చేయాలంటే రూ.లక్షపైనే ఉంటుంది.ఆ గేదెలను రైతులు రాత్రి పూట మకాంలో వదిలేస్తుంటారు. మళ్లీ ఉదయమే వెళ్లి చూసుకుంటారు. అయితే పగటి సమయంలో ఆనూపానూ చూసిన దొంగలు రాత్రికి రాత్రి గూడ్స్ ఆటోల్లో తరలించుకుపోతున్నారు. ముఖ్యంగా మకాంలో కట్టిన లక్షలాది రూపాయల విలుచేసే పాడి గేదెలు, పాడి ఆవుల దొంగతనాలు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నా ఫలితం లేకపోతుందని బాధిత పాడి రైతులు,యజమానులు వాపోతున్నారు. అపహరణకు గురైన తమ పాడి పశువులు, గేదెల జాడ తెలపాలంటూ బాధిత రైతులు పోలీస్ స్టేషన్ చుట్టూ ఏళ్ల తరబడి ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా నేటి వరకు ఒక్క రైతుకు చెందిన పాడి గేదె గానీ, ఆవు ఆచూకీని పోలీసులు కనిపెట్టలేకపోయారని, బాధిత యజమానులు ఆవేదన చెందుతున్నారు.

ఒక్క గేదెను పట్టుకోలేదు..

ఆరేళ్ల కిందట రాజానగరం మండలం చక్రద్వారబంధం-జడ్.మేడపాడు రోడ్డులో మకాంలో కట్టిన ముంగర నాగేశ్వరరావుకు పందెం ఎద్దులను దొంగలు రాత్రికి రాత్రే తోలుకుపోయారు. మరి కొద్ది రోజులకే ఇదే గ్రామానికి చెందిన రైతు చిక్కాల జయరాజు తన పొలంలో కట్టిన రూ.1.25 లక్షలు విలువ చేసే పాడి గేదెను అర్థరాత్రి సమయంలో దొంగలు అపహరించుకుపోయారు. మరి కొద్ది రోజుల వ్యవధిలో సోడసాని వినోద్ తన మకాంలో కట్టిన రూ.60 వేలు ఖరీదు చేసే మేలు జాతి పాడి ఆవును రాత్రికి రాత్రే దొంగలు ఆటోలో ఎక్కించుకుపోయారు. అదే రోజు రాత్రి రాజానగరం-అనపర్తి రోడ్డులో మకాం లో ఉన్న మరో రెండు మేలు జాతి ఆవులను దొంగలు అపహరించారు. గత నెల 30న జీఎస్ఎల్ సమీపంలోని చర్చి చెంతనే మకాంలో కట్టిన చక్రద్వారబంధం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి దుర్గారావుకు చెందిన రెండు పాడి గేదెలను దొంగలు అర్ధ రాత్రి సమయంలో ఆటోలో ఎక్కించుకుపోయారు. ఈ నెల 13న దివాన్‌చెరువులో మకాంలో కట్టిన ఎనిమిది గేదెల్లో రెండు పాడి గేదెలను దొంగలు రాత్రి సమయంలో ఆటోలో ఎక్కించుకుని వెళ్లిన ఆనవాళ్లు సంఘటనా స్థలంలో ఉన్నాయి. పుణ్యక్షేత్రం గ్రామంలో మూడుగేదెలు, వెలుగుబంద గ్రామంలో మూడు గేదెలను దొంగలు రాత్రికి రాత్రి ఆటోల్లో ఎక్కించుకుపోయారు.ఈ నెల 20న ఫరిజెల్లిపేటలో మకాంలో షెడ్డులో కట్టిన రూ.1.5 లక్షలు విలువ చేసే గేదెను దొంగలు అప హ రించుకుపోయారు.ఈ ఘటనలన్నింటిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.నేటికీ ఒక్క గేదె ఆచూకీని కనిపెట్టలేకపోయారు.

ఫ్రైడే..చోరీల డే..

ప్రతి శుక్రవారం రాత్రి గేదెలు దొంగతనాలు విరివిగా జరుగుతున్నాయని యజ మానులు చెబుతున్నారు. విలువైన పాడి పశు వులు తరచూ అపహరణకు గురవుతుండడంతో యజమానులు, రైతులు కంటిమీద కునుకు లేకుండా కాలం వెళ్లదీస్తున్నారు.గత ఆరు, ఏడేళ్ల కాలంలో అనేక మందికి చెందిన గేదెలు, ఆవులను దొంగలు రాత్రికి రాత్రి తోలుకుపో తున్నా పోలీసులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని, ఒక్క కేసులోనూ పురోగతి సాధించలేకపోయారంటూ బాధిత యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొంత మంది రైతులు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండదనే ఉద్దేశంతో పనులు మానుకుంటున్నారు. దొంగిలించిన వాటిని సంతల్లో అమ్మకానికి తీసుకెళ్తే దొరికిపోతామనే భయంతో కబేళాకు తరలిస్తున్నారని బాధిత యజమానులు, రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేసి దొంగతనాలు అరికట్టాలని వేడుకుంటున్నారు.

- పేట్రేగిపోతున్న దొంగలు
- మకాంలో పశువులు అపహరణ
- కేసు పెట్టినా.. పట్టని పోలీసులు
- ఒక్క కేసును ఛేదించని వైనం
- బెంబేలెత్తిపోతున్న పాడి రైతులు

నా ఎద్దులు పోయి ఆరేళ్లయింది..

మకాంలో కట్టిన పందెం ఎద్దులను దొంగలు తోలుకుపోయి సుమారు ఆరేళ్లవుతుంది. పోలీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగా. పట్టించుకోలేదు. పశువుల సంతల్లో వెతికినా ఆచూకీ లేదు. చేసేది లేక ఊరుకున్నా.

- ముంగర నాగేశ్వరరావు,చక్రద్వారబంధం

కాళ్లరిగేలా స్టేషన్ చుట్టూ తిరిగా..

నేను పాల వ్యాపారం చేస్తా. మేలు జాతి పాడి గేదెలతో పాటు రూ.60 వేలు పెట్టి మేలు జాతి ఆవు కొన్నా. రాత్రికి రాత్రే దొంగలు అపహరించుకుపోయారు. కాళ్లరి గేలా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా.

- సోడసాని వినోద్, చక్రద్వారబంధం

పోలీస్ కేసు పెట్టినా ఫలితం లేదు..

పాడి గేదెలే ఆధారం. సొంత పొలం లేకున్నా పశుగ్రాసం కొని గేదెలను మేపుకుంటున్నా. జీఎస్ఎల్ సమీపంలోని చర్చి చెంతన మకాంలో కట్టిన గేదెలను రాత్రికి రాత్రి దొంగలు తోలుకు పోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టింపేలేదు.

- తమ్మిశెట్టి దుర్గారావు, చక్రద్వారబంధం

తాళం వేసి స్విచ్ బోర్డుపై పెడితే..

ఇల్లు దోచేశారు!

రాజానగరం, జూలై 3 : తలుపులమ్మ లోవ వెళ్లి ఇంటికి వచ్చేసరికి ఇంట్లో బంగారు ఆభరణాలు, నగదు చోరీకి గురయ్యాయి. రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధి నామవరం గ్రామానికి చెందిన రేలంగి లోవ రాజు కుటుంబంతో బుధవారం తలుపులమ్మ లోవ వెళ్లి రాత్రికి ఇంటికి చేరుకున్నారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో 20 కాసుల బంగారు ఆభరణాలు, రూ.5 లక్షలు నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. లోవ రాజు ఇంటి ప్రధాన ద్వారానికి తాళం వేసి గుమ్మానికి అనుకుని ఉన్న స్విచ్ బోర్డుపైనే తాళం ఉంచారు. అగంతకులు దర్జాగా తాళం తీసుకుని ఇంట్లోకి ప్రవేశించి ఇనుప ఊచ సహాయంతో బీరువా తాళం తెరిచి ఆభరణాలు, నగదు అపహరించినట్లు పోలీసులు నిర్ధారించారు. బాధి తుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపారు.

కలెక్టర్ ప్రశాంతికి మొక్క అందజేత

ఉద్యాన అధికారి మల్లికార్జునరావు

బాధ్యతల స్వీకరణ

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఉద్యానవన అధికారిగా నియమితులైన నేతల మల్లికార్జునరావు గురువారం కలెక్టర్ ప్రశాంతిని ఆమె ఛాంబర్‌లో కలిసి మొక్క అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, ఆ మేరకు తగిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఉద్యానవన అధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ కాకినాడ జిల్లా నుంచి బదిలీపై వచ్చినట్టు తెలిపారు. గతంలో కోనసీమలో పనిచేశానని తెలిపారు.

పోలీసులతో సమీక్షిస్తున్న ఎస్పీ నరసింహ కిశోర్

ఫ్రెండ్లీ పోలీసింగ్ పటిష్టం చేయండి

నేర సమీక్షలో ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహిళలు, పిల్లలపై జరిగే నేరాలపై తక్షణమే స్పందించాలని.. బాధితులకు అండగా నిలవాలని ఎస్పీ నరసింహ కిశోర్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఆర్థ సంవత్సర నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్టేషన్ల వారీగా ప్రతి కేసు పురోగతిని, దర్యాప్తులో ఎదురవుతున్న సవాళ్లు, అధిగమించే మార్గాలపై సమీక్షించారు. సైబర్ నేరాల అదుపుపై చర్చించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ని పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. గంజాయి తదితర నిషేధిత మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టాలని సూచించారు.సమీక్షలో గుర్తించిన లోపాలను సరిదిద్దుకొని స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు మురళీకృష్ణ, అర్జున్, ఎస్‌బీ డీఎస్పీ రామకృష్ణ పాల్గొన్నారు.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

చింతూరు వద్ద పెరుగుతున్న శబరి నది

కూనవరం వద్ద శబరి గోదావరి నదులలోకి చేరుతున్న కొత్తనీరు

దేవీపట్నం వద్ద అమ్మవారి పాదాలను తాకిన గోదావరి

లక్ష క్యూసెక్కులు సముద్రంలోకి..
పెరుగుతున్న గోదావరి

ధవళేశ్వరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వరదల సీజన్ ప్రారంభమైన తరువాత గోదావరికి లక్ష క్యూసెక్కులు పైబడి వరదనీరు చేరుతూ ఉండటంతో సీజన్‌లో మొదటిసారి కాటన్ బ్యారేజ్ నాలుగు ఆర్మ్‌లలోని గేట్లను ఎత్తి బుధవారం సాయంత్రానికి 1.03లక్షల క్యూసెక్కుల మిగుల జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. గురువారం సాయంత్రానికి 99,689 క్యూసెక్కులు సముద్రంలోకి ప్రవహిస్తూ ఉండగా ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదైంది. గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలవల్ల వాగులు, వంకలు నుంచి నీరు గోదావరిలో కలుస్తూ ఉండటంతో గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. గోదావరికి వచ్చి చేరే ప్రవాహం 96 వేల క్యూసెక్కులుగా ఉండగా ధవళేశ్వరం ఆర్మ్‌లలోని 70 గేట్లకుగాను 37 గేట్లు, ర్యాలీ ఆర్మ్‌లలోని 43 గేట్లకుగాను 20గేట్లు, మద్దూరి ఆర్మ్‌లలోని 23గేట్లకుగాను 12గేట్లు, విజ్జేశ్వరం ఆర్మ్‌లో 39 గేట్లకుగాను 14 గేట్లను 40 మిల్లీ మీటర్ల మేర పైకి ఎత్తి 99,689 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. వ్యవసాయ అవసరాల కోసం 3డెల్టాలకు 12,150 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

శబరి గోదావరికి జలకళ

కూనవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి):విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో శబరిగోదావరి నదులకు జలకళ వచ్చింది. దీంతో ఈ రెండు నదులు కూనవరం వద్ద ఉధృతం గా ప్రవహిస్తున్నాయి.కొత్తనీరు రావడంతో మత్స్యకారులు చేపలవేట ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. దీంతో చేపలు సైతం పుష్కలంగా దొరకటంతో చేపల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

చింతూరు వద్ద శబరినది ఉధృతి

చింతూరు, జులై 3(ఆంధ్రజ్యోతి): ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా చింతూరు వద్ద శబరినది క్రమంగా పెరుగుతోంది. దీనికి తోడు పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పోటు నివ్వడంతో శబరి ఉధృతికి కారణంగా మారింది. రెండు రోజులుగా చింతూరు పరిసర ప్రాంతాలలో వర్షం కురుస్తున్నందున వాగులు వంకల్లో కూడా వరదనీరు చేరింది.

గండి పోశమ్మ పాదాలు తాకిన గోదావరి

దేవీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):అల్లూరి జిల్లా దేవీపట్నంలోని మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయ మండపంలోకి వరదనీరు చేరి గురువారం గోదావరి పాదాలను తాకింది గోదావరినదికి వరదలు వచ్చిన మొ దటిగా అమ్మవారి పాదాలు తాకిన తరువాతే వరద నీరు ఆలయంలోకి ప్రవేశిస్తోందని ఆలయ అధికారులు తెలిపారు. మండలంలో గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ఇందులో భగంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోశమ్మ తల్లి ఆలయ సమీపంలోకి వరదనీరు ప్రవేశించింది. బుధవారం మధ్యాహ్నం అమ్మ వారి పాదాలను గోదారమ్మ తల్లి తాకినట్లు దేవస్థాన ఈవో లక్ష్మీకుమార్ తెలిపారు.

పోశమ్మగండిలో పర్యటించిన అధికారులు

మండలంలో గోదావరి వరద ఉధృతంగా ఉన్న ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. గురువారం ఇరిగేషన్, దేవస్థాన అధికారులు గోదావరి పరివాహక ప్రాం తాలను పరిశీలించారని దేవస్థాన ఈవో లక్ష్మీకుమార్ తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండిపోశమ్మ తల్లి ఆలయ పరిసరాలలో ఉన్న వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతోపాటు అమ్మవారి ఆలయంవద్ద ఉన్న వరద పరిస్థితిని అంచనా వేశారని తెలిపారు.

కోట సత్తెమ్మకు ఆషాఢం సారె సమర్పణ

తిమ్మరాజుపాలెంలోని కోట సత్తెమ్మ అమ్మవారికి సారెను సమర్పిస్తున్న మహిళలు

నిడదవోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం వచ్చిందంటేనే అమ్మవారి ఆలయాలు ప్రత్యేక పూజలు, అలంకరణలతోపాటు సారె సమర్పణలతోను కళకళలాడుతుంటాయి. గురువారం నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో ఉన్న కోట సత్తెమ్మ అమ్మవారికి తడికలపూడికి చెందిన భక్తులు ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేకపూజలు చేశారు. వీరికి ఆలయ సహాయ కమి షనర్ వి.హరిసూర్యప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవిశంకర్‌లు ఆలయ ఆచారం ప్రకారం ఏర్పాట్లు చేశారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

• రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
• తాడిపూడి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు విడుదల

తాళ్లపూడి, జూలై 3(ఆంధ్రజ్యోతి): రైతు శ్రేయస్సు, క్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం మండలంలోని తాడిపూడి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి ఇరిగేషన్ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాలలో భాగంగా గోదావరినదికి పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అనంతరం మోటారు ఆన్‌చేసి సాగునీటిని విడుదల చేశారు. ఎత్తిపోతల పథకం నుంచి 2లక్షల 6వేల600 ఎకరాలకు సాగునీరు లక్ష్యం కాగా ప్రస్తుతం లక్షా 57వేల544 ఎకరాలకు సరఫరా చేస్తున్న విషయం ఇరిగేషన్ అధికారులు మంత్రికి వివరించారు. తూర్పుగోదావరి జిల్లాపరిధిలో 1,01,785 ఎకరాలకుగాను 97,433 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణీసుస్మిత, ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకట్రాజు, చిర్రి బాలరాజు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకష్ణ, మండలాధ్యక్షుడు నామన పరమేశ్వరరావు, ఇరాగేషన్ అధికారులు ఎస్ఈ సుగుణాకరరావు, ఈఈ ఏ సుబాబు, డీఈలు అప్పారావు, రామేశ్వరనాయుడు, ఏఈలు శ్రీనివాస్, హర్షవర్ధన్, తహసీల్దార్ లక్ష్మీలావణ్య, ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి, ఆర్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాడిపూడి పంపుహౌస్ నుంచి సాగునీరు విడుదల చేస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

కొవ్వూరులో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ద్విసభ్య కమిటీ సభ్యులు

తాళ్లపూడిలో మహిళకు కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

• ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బూత్‌స్థాయిలో ఇంటింటికీ తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం కొవ్వూరు పట్టణ, మండలంలోని టీడీపీ క్లస్టర్, బూత్ ఇంచార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 1వ తేదీన తాళ్లపూడి మండ లం మలకపల్లిలో ముఖ్యమంత్రి పర్యటనలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ, ప్రజావేదిక, కార్యకర్తల సమావేశాలను దిగ్విజయం చేసిన నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ మన నియోజకవర్గానికి సంభం దించి మన పని విధానం, అది ఒక ఎమ్మెల్యే పని విధానం అనుకుంటే నా ఒక్కడి పని విధానంకాదు, నాయకులు, కార్యకర్తల అందరి పనివిధానం. మీ అందరూ కష్టపడి ఏ ప్రోగ్రాం ఇచ్చినా జయప్రదం చేయడం, సీఎం చంద్రబాబు ఆదేశాలను అన్నిటినీ పరిగణనలో పెట్టుకుని పనిచేయడం, పార్టీసభ్యత్వ నమోదు చేయడం, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు, ప్రభుత్వం ఇచ్చిన అన్ని కార్యక్రమాలు ప్రతీనెలా పింఛన్ల పంపిణీ, స్వచ్ఛభారత్, ప్రతి శుక్రవారం గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల స్వీకరణ వంటి విషయాలలో మీ అందరూ కష్టపడి పనిచేయడంతో కొవ్వూరు నియోజకవర్గానికి ఏ గ్రేడును సీఎం చంద్రబాబు ప్రకటించడం ఆనందదాయకమన్నారు. ఏ గ్రేడు రావడానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల అందరి కష్టార్జితం కారణమన్నారు. నియోజకవర్గంలోని అన్నిగ్రామాల నాయకులు, కార్యకర్తల సహకారానికి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అమలుచేసిన పథకాలను తెలియజేసి ఫోటోలను టీడీపీ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, మద్దిపట్ల శివరామకృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, వట్టికూటి వెంకటేశ్వరరావు, చావా శ్రీనివాసరావు, మేకల శ్రీను, తుంపల్లి ఆదినారాయణ, గొరిజాల సురేష్, పెనుమాక జయరాజు, తోరం నగేష్, గెల్లా సురేష్, పాలూరి నీలిమ, కిలాని వెంకటలక్ష్మి, వరిగేటి కాంతరాజు, ఎరుబండి వెంకట్రావు, వేమగిరి వెంకట్రావు, కె.వి.కె రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఖండవల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

కూటమి చేతల ప్రభుత్వం

• ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి, జొన్నలగడ్డ

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేస్తూ కూటమి ప్రభుత్వం చేతలప్రభుత్వం అని నిరూపించుకుంటుందని కొవ్వూరు ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరీలు అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమాన్ని ప్రజలకు పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరించారు. కొవ్వూరు పట్టణంలోని 1వ వార్డులో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరిల ఆధ్వర్యంలో గురువారం నాయకులు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి తమ ఏడాది పాలనపై ప్రజల స్పందనను తెలుసుకున్నారు. డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణం, టిడ్కో ఇళ్లు అందించాలని, ఇళ్లస్థలాలు ఇవ్వాలని, కొత్త విద్యుత్ స్తంభాలు వేయాలని, కొత్తగా పెళ్లయిన వారికి రేషన్‌కార్డులు అందించాలని, స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను ఆయా శాఖల అధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరిలు మాట్లాడుతూ గత వైసీపీ పాలనతో పోలిస్తే తాము ఎంతో సంతోషంగా ఉన్నామని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. మద్దిపట్ల శివరామకృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, పొట్రు శ్రీని వాసరావు, బొండాడ సత్యనారాయణ, అర్జిల్లి రామకృష్ణ, మద్దిపట్ల సురేష్, మద్దుల సత్యనారాయ ణ, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, బర్ల శ్రీనివాసరావు, పెనుమాక జయరాజు, కొప్పాక జవహర్, కొల్లి రమేష్, బొబ్బిలి పేర్రాజు, రామారావు, పాల్గొన్నారు.

'పార్టీ కోసం పని చేయాలి'

తాళ్లపూడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పార్టీలో పదవులు అలంకార ప్రాయంకాదని పార్టీకోసం పని చేయాలని కనీసం బూత్ క్లస్టర్లకు బూత్‌లోని ప్రతిఓటరు వివరాలు తెలిసి ఉండాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకట్వేరరావు అన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమ నిర్వహణకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జిలు సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు అనుసరించాల్సిన విధానాల గురించి చర్చించారు. పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్స రకాలం పూర్తయిన సందర్భంగా ప్రజలను కలి సే ప్రయత్నమే ఈ కార్యక్రమం ఉద్దేశమని ప్రతి కార్యకర్తా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని, సెల్‌ఫోన్ టెక్నాలజీని వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని బీసీ కాలనీలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభు త్వం సంవత్సర కాలంలో చేసిన మంచి పనులను ప్రజలకు చేకూరిన లబ్ధి గురించి కరపత్రాలు అందిస్తూ వివరించారు. మండలాధ్యక్షుడు నామన పరమేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బ రాయచౌదరి, కడలి కిరణ్‌కుమార్, కేదారేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

పెరవలి, జూలై3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలుపై పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన పురోగతిని ప్రజల్లోకి చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలిచిందన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు అతికాల రామకృష్ణమ్మ, శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉండ్రాజవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు తాత్కాలికంగా అంతరాయ కలుగుతుందని ఈపీడీసీఎల్ డీఈఈ ఎన్ఎన్ అప్పారావు గురువారం తెలిపారు. నిడదవోలు నుంచి ఉండ్రరాజవరం ఫీడర్‌లో ట్రీకటింగ్ నిమిత్తం మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా 4 గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయ వినియోగదారులకు ఉదయం గంటల నుంచి ఉదయం 8గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు. మిగిలిన సమయం 12 గంటల తర్వాత ఇస్తామని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని డీఈఈ కోరారు.

పూరీ జగన్నాథుడి రథయాత్ర

చాగల్లులో పూరీజగన్నాథుడి రథయాత్రలో పాల్గొన్న భక్తులు

చాగల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పూరీ జగన్నాథుడి రథోత్సవంలో భాగంగా మండలంలోని నెలటూరు శ్రీసత్యన్నారాయణ స్వామివారి ఆలయంలోను స్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో జగన్నాథుడి ఉత్సవ విగ్రహాలను ఉంచి రథోత్సవం నిర్వహించారు. నెలటూరు స్వామి వారి ఆలయ ప్రాంగణం నుంచి రథోత్సవం ప్రారంభించి చాగల్లు పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. అధికసంఖ్యలో మహిళలు, గ్రామపెద్దలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి రథో త్సవం నిర్వహించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ సీజ్

లారీని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ ఏఎస్ఐ గంగాధరరావు

నిడదవోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు మండలంవాడపల్లి నుంచి ఏవిధమైన బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే నిడదవోలు మండలం గోపవరం వద్ద వాడపల్లి నుంచి ఏ విధమైన బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిసున్న లారీని సీజ్‌చేసి సమిశ్రగూడెం పోలీస్‌స్టేషన్‌కు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏఎస్ఐ జీఆర్‌కె గంగాధరరావు తెలిపారు.

'సాతి' సర్వేపై సమీక్ష

రాజమహేంద్రవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): సాతి(సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్ అండ్ హోలిస్టిక్ ఇంక్లూజన్) కమిటీ సభ్యులతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే ద్వారా ఆధార్ కార్డు లేని అనాథ పిల్లలను ఎంత మందిని గుర్తించారని ఆరా తీశారు. ఆయా పిల్లలకు ఆధార్‌కార్డు నమోదుకు కావాల్సిన ధ్రువపత్రాలను ఏవిధంగా పొందాలి,ప్రభుత్వ శాఖలను ఎలా సంప్రదించాలని అనే అంశాలను వివరించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి సందేహాలున్నా డీఎల్ఎస్ఏని సంప్రదించాలని చెప్పారు.

9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

దేశ వ్యాప్త సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్నదృశ్యం

పెరవలి, జూలై3(ఆంధ్రజ్యోతి): రవాణా రంగ రక్షణ కోసం డ్రైవర్‌లు, సంక్షేమబోర్డు సాధన కోసం ఈనెల 9న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా వాహన డ్రైవర్‌లు టైర్ బంద్ పాటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్‌బాబు అన్నారు. శ్రీ వశిష్ఠ గోదావరి డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం గురువారం కానూరులో సంఘం అధ్యక్షుడు పెరవలి శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 2019 మోటారు వెహికల్ ఏమెండ్మెంటు యాక్ట్ ప్రకారం ప్రమాదాలు జరిగితే డ్రైవర్‌లు కారణం అంటూ నూతన న్యాయచట్టాలు ప్రకారం జైలుశిక్షలు, లక్షలాది రూపాయలు పెనాల్టీలు వేస్తున్నారని రోజూవారి పెద్దఎత్తున నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కుటుంబాలు గడవడం ఇబ్బందికరంగా మారుతుందన్నారు. దీనికితోడు ట్యాక్స్‌లు వాహనాలు మీద వివిధ రకాల టాక్స్‌లు పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. డ్రైవర్‌లకు భద్రత కల్పించాలని సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, దేశంలో కార్మిక హక్కులను హరిస్తూ తీసుకువస్తున్న ప్రమాదభరిత 4లేబర్ కోడ్‌లను అమలు చేయవద్దన్నారు. దేశ వ్యాప్తం గా ఈనెల 9న జరిగే సమ్మెలో డ్రైవర్స్ టైర్‌బంద్ నిర్వహించి సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉమామధు, కార్మికులు పాల్గొన్నారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

'విద్యార్థులు సమాజంలోని సమస్యలు గుర్తించాలి'

నిడదవోలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సమాజంలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంలో భాగం కావాలని దీనిపై అవగాహన కల్పించేందుకు యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమం అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జ్యోతి అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్వీఆర్కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ సొంత శక్తి సామర్థ్యాలను గుర్తించి నైపుణ్యాలు పెంచుకోవడంద్వారా జీవితంలో స్థిరపడ్డమే కాకుండా ఇతరులకు సైతం జీవనోపాధిని కల్పించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇ.నాగేశ్వరరావు, డాక్టర్ పీఎస్ఎస్ స్రవంతి, ఎస్.నాగేశ్వరరావు, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఉండాలి

• ఎంఈవో సత్యనారాయణ

బిక్కవోలు, జూలై3(ఆంధ్రజ్యోతి): మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఉండాలని మండల విద్యాశాఖాధికారి సీహెచ్‌వీవీ. సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. ఊలపల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. భోజనం గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లు విద్యార్థులందరికీ అందించాలని, ఈ నెల 10న నిర్వహించే మెగా పీటీఎంకు విద్యార్థులందరూ యూనిఫారమ్ ధరించి వచ్చేలా చూడాలన్నారు. ఈయన వెంట హెచ్‌ఎం సీహెచ్ గోవిందరావు ఉన్నారు.

పంటల సాగులో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

ఉండ్రాజవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పంటల సాగులో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఏవో బి.రాజారావు పేర్కొన్నారు. గురువారం దమ్మెన్ను, కాల్ధరి గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంటల సాగులో పురుగుమందులు, ఎరువులు వేసేటపుడు వ్యవసాయ సిబ్బంది సూచనలు తీసుకోవాలని తెలిపారు. పంటల భీమా ప్రతి రైతు చేసుకోవాలని ఏవో రాజారావు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దమ్మెన్నులో రైతులతో మాట్లాడుతున్న ఏవో రాజారావు

ఎడతెరిపిలేని వాన

• నల్లజర్ల- జగన్నాథపురం రోడ్డు మరింత అధ్వానం
• జారి పడిపోతున్న ద్విచక్ర వాహనదారులు

నల్లజర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎడతెరిపిలేని వానతో రోడ్లు జలమయం అవుతున్నాయి. నల్లజర్ల-జగన్నాథపురం రోడ్డు మరింత గోతులమయం కావడంతో వరదనీరు చేరి ద్విచక్ర వాహనదారులకు మృత్యుమార్గంగా మారింది. ప్రతినిత్యం గోతుల్లో వరద నీరు ఉండడంవల్ల ద్విచక్రవాహన దారులు జారిపడిపోతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులకు మరమ్మతులు చేయాలని కోరుతున్నా పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు వాపోతున్నారు. మారెళ్ళమూడి, జగన్నాథపురం, శింగరాజుపాలెం గ్రామస్థులు నల్లజర్లకు రావాలంటే ఇదేమార్గంలో ప్రయాణించాల్సి ఉంది. నిత్యం వందల మంది ప్రయాణిస్తున్న ఈరోడ్డు విషయంలో పట్టించుకునే వారు లేరు.

నల్లజర్ల-జగన్నాథపురం రోడ్డుపై చేరిన వరద నీరు

లింక్ డాక్యుమెంట్ పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు మైపాలవారి వీధి, డోర్.నెం.3-9-10 కాపురస్తులు దోల దుర్గా భర్త: దోల ఆదినారాయణ అనునేను వ్రాయించుకున్న ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ రిజిస్ట్రీ యస్.ఆర్.ఓ. (505) కొవ్వూరు ది.29.03.2006 డాక్యుమెంట్ నెం.1054/2006 వద్ది త్రిమూర్తులు తండ్రి: వద్ది వెంకన్న పేరుమీద రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ ది.28.06.2025 తేదిన కొవ్వూరులో జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పైన తెలిపిన డాక్యుమెంట్ మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికిన యెడల ఈ నెంబరుకు తెలుపగలరని కోరుచున్నాను. సెల్ : 7661944283

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి

జిల్లాలో కొనసాగుతున్న వర్షాలు

ఏలూరుసిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి):బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనద్రోణి కారణంగా జిల్లాలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. గత 24 గంటల్లో అత్యధికంగా కుక్కునూరు మండలంలో 31 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కాగా జిల్లాలో సరాసరి వర్షపాతం 6.5 మి.మీగా నమోదైంది. వేలేరుపాడు 30.8, జీలుగు మిల్లి 15.6, టి.నరసాపురం 15, చింతలపూడి 13.2, బుట్టాయగూడెం 11.4, జంగారెడ్డిగూడెం 11.2, పోలవరం 10.2, కొయ్యలగూడెం 10.2, కామవరపుకోట 7.8, లింగపాలెం 6.4, ద్వారకాతిరుమల 5, ముసునూరు 2.6, చాట్రాయి 2.4, పెదవేగి 2, ఉంగుటూరు 1.6, ముదినేపల్లి 1.2, దెందులూరు 1.2, ఏలూరు అర్బన్ 1, పెదపాడు, భీమడోలులో 0.6, నిడమర్రు 0.4, ఏలూరు రూరల్ 0.2 మి.మీ వర్షపాతం నమోదైంది.

పంటల బీమా పథకంపై అవగాహన

ఏలూరుసిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి):పంటల బీమా పథకం - ఖరీఫ్ 2025పై అవగాహన కలిగించే పోస్టర్లను గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగినపుడు రైతును ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. జిల్లాలో సార్వా-2025 వరి పంటకు గ్రామ యూనిట్‌గా, మినుము పంటకు జిల్లా యూనిట్‌గా, పత్తి, నిమ్మ పంటలకు గ్రామ యూనిట్‌గా అమలు చేస్తారన్నారు. పసలిమా యోజన కింద రూ. 840 రైతు ప్రీమియం కాగా ఆగస్టు 15వ తేదీ నమోదుకు చివరి తేదీగా పేర్కొన్నారు. మినుము పంటకు పీఎంఎఫ్‌బీవై స్కీం కింద రూ. 300 రైతు ప్రీమియం కాగా నమోదు చేసుకోవడానికి జూలై 31 చివరి తేదీగా పేర్కొన్నారు. పత్తి పంటకు ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ ఇన్సూరెన్స్ స్కీం కింద రూ.1,900 రైతు ప్రీమియం కాగా జూలై 15వ తేదీ తుది గడువుగా పేర్కొన్నారు. నిమ్మ పంటకు రూ.2500 రైతు ప్రీమియంగా, నమోదుకు జూలై 15వ తేదీ తుది గడువుగా పేర్కొన్నారు. వ్యవసాయ శాఖాధికారి షేక్ హబీబ్‌బాషా పాల్గొన్నారు.

అత్తెసరు.. ఆరాటం!

- కేడర్‌లో ఉత్సాహం లేకున్నా అదేతీరు
- దుమ్మెత్తిపోయడమే అసలు లక్ష్యం
- పెద్దల మెప్పుకోసమే తంటాలు
- గోదావరి జిల్లాల్లో వైసీపీ కొత్త సీను

గంజాయి నిర్మూలనకు.. ఆపరేషన్ విజయ్

- రైళ్లలో కూలీలతో రవాణా
- ఈగల్ టీమ్ నిఘా
- ఏలూరు రైల్వే స్టేషన్‌లో తనిఖీ

పట్టిసీమ పరవళ్లు

- ఎత్తిపోతల పథకం నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల

■ లోపలి పేజీలో..

రుచికరమైన వంటలతో భోజనం..

ముసునూరు : ముసునూరు, రమణక్కపేట పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించగా ముసునూరు జడ్పీ పాఠశాలలో 318 మంది, రమణక్కపేట జడ్పీ పాఠశాలలో 315 మంది పాఠశాలలోనే భోజనం చేశారు. అహారం నాణ్యత బాగానే ఉందని, సన్నబియ్యం అన్నంతో తాము కడుపు నిండా భోజనం చేస్తున్నామని విద్యార్థులు తెలిపారు. మెను ప్రకారం నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం పెడుతున్నారని పేర్కొంటున్నారు.

రుచిగా.. శుచిగా..

లింగపాలెం: మండలంలోని సింగగూడెం, రంగాపురం, కెంగోట వరం, కలరాయనగూడెం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యత ఎంతో చాలా బాగుందని విద్యార్థులు తెలిపారు. భోజనం రుచిగా ఉండడంతో గతంలో కంటే ఎక్కువ మంది మధ్యాహ్నభోజనం పాఠశాలల్లోనే చేస్తున్నారని ఉపాధ్యాయులు తెలిపారు.

భోజనం చాలా బాగుంటోంది..

సన్నబియ్యంతో వండిన భోజనం, పలు రకాల కూరలతో రుచిగా చాలా బాగుంది. ఇంతకు ముందు ఇంటి నుంచి భోజనం తీసుకొచ్చేవాళ్లం. ప్రస్తుతం ప్రతిరోజూ మధ్యాహ్నం బడిలోనే భోజనం చేస్తున్నా.

- జి.మనోజ్ఞ, సింగగూడెం

ఇంటి భోజనం మానేశాం..

ఇంతకుముందు అన్నం లావుగా, ముద్ద ముద్దగా ఉండేది. ఇప్పుడు సన్న బియ్యంతో వండిన అన్నం, ప్రతి రోజూ ఒక్కోరకం కూర, కోడిగుడ్డు ఇస్తున్నారు. ఇంటి నుంచి భోజనం తీసుకురాకుండా అందరం బడిలోనే తింటున్నాం.

- షేక్ మునీషా, సింగగూడెం

సంతృప్తిగా..!

- సత్ఫలితాలనిస్తున్న సన్నబియ్యం
- రుచికరంగా వంటలు.. ఇష్టంగా తింటున్న విద్యార్థులు
- నెరవేరుతున్న ప్రభుత్వ లక్ష్యం

నాణ్యతగా మధ్యాహ్న భోజనం

ఆంధ్రజ్యోతి విజిట్

వైసీపీ ప్రభుత్వంలో రేషన్ బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడంతో కొంతమంది తినలేక ఇంటి నుంచి భోజనం తెచ్చుకునేవారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు అందించే భోజనం మెనూలో మార్పులు చేసింది. నాలుగు రోజులపాటు తెల్ల అన్నం, వారానికి ఐదు కోడి గుడ్లు, వివిధ రకాల కూరగాయలతోపాటు సన్న బియ్యంతో వండిన భోజనం అందిస్తున్నారు. మధ్యాహ్న భోజనం అమలు తీరుపై గురువారం కొన్ని పాఠశాలల్లో 'ఆంధ్రజ్యోతి విజిట్' చేసింది. అన్ని చోట్ల విద్యార్థులు భోజనం బాగుందంటూ ముక్తకంఠంతో హర్షం వ్యక్తం చేశారు.

585 మందికి ఇద్దరే తినలేదు..

దెందులూరు : కొవ్వలి జడ్పీ ఉన్నత పాఠశాలలో గతంలో 550 మంది పిల్లలకు 490 నుంచి 500 మంది మాత్రమే మధ్యాహ్న భోజనం చేసేవారు. కూటమి ప్రభుత్వం సన్న బియ్యంతో నాణ్యతతో భోజనం అందించడంతోపాటు అరటిపండు, వేరుశెనగ చిక్కీలు అందిస్తుండడంతో గురువారం 585 మందికి 583 మంది హైస్కూల్‌లోనే భోజనం చేశారు. మిగిలిన ఇద్దరు అనారోగ్య కారణాలతో భోజనం చేయలేదు. ఉదయం రాగి జావ అందించారు. మధ్యాహ్నం సన్న బియ్యం భోజనంతోపాటు ఉడకబెట్టిన కోడిగుడ్డు, విజిటబుల్ బిర్యాని, బంగాళా దుంప కుర్మాతో భోజనం అందించారు. చల్లచింతలపూడి, దెందులూరు పాఠశాలల్లో విజిట్ చేయగా 'భోజనం బాగుంది' అంటూ విద్యార్థులు తెలిపారు.

కొవ్వలి హైస్కూల్‌లో..

ముతక అన్నం తప్పింది

ఏలూరు రూరల్ : ఏలూరు రూరల్ మండలంలోని 46 ప్రభుత్వ పాఠశాలలకు నెల రోజులకు సరిపడా సన్న బియ్యాన్ని సరఫరా చేశారు. శనివారపుపేట జడ్పీ స్కూల్‌లో 524 మందికి 500 మంది విద్యార్థులు భోజనం చేశారు. వారు మాట్లాడుతూ గతంలో అన్నం ముతకగా ఉండేదని ఇప్పుడు సన్న బియ్యంతో అన్నం బాగుందని, మిగిలిన వంటలు కూడా రుచికరంగా ఉంటున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

శనివారపు పేట జడ్పీ స్కూల్లో

భోజనం.. నో వేస్ట్!

జంగారెడ్డిగూడెం : జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం బెల్లం కలిపిన రాగి జావ, మధ్యాహ్న భోజనానికి వెజిటేబుల్ రైస్, ఉడికించిన కోడి గుడ్డు, బంగాళా దుంపల కుర్మా వండడంతో విద్యార్థులు ఎంతో ఇష్టంతో తిన్నారు. గురువారం పాఠశాలకు 813 మంది హాజరుకాగా వారిలో 759 మంది మధ్యాహ్న భోజనం చేసినట్టు హెచ్ఎం. పట్నాల సోమ శేఖర్ తెలిపారు. ప్రతీ రోజు ఉపాధ్యాయులు భోజనం నాణ్యత, రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డిస్తారని తెలిపారు. సన్న బియ్యం వల్ల మధ్యాహ్న భోజనం చేసే వారి సంఖ్య బాగా పెరిగిందన్నారు. కాగా పాఠశాలలో విద్యార్థులు భోజనం చేసే చోట ఉంచిన డస్ట్ బిన్‌ల్లో ఎవరూ అన్నం పడ వేయకపోవడం గమనార్హం.

జంగారెడ్డిగూడెం జడ్పీ హైస్కూల్లో..

నాణ్యత పెరిగింది..

కైకలూరు : మండలంలోని తామరకొల్లు జడ్పీ హైస్కూల్లో

(మిగతా 8వ పేజీలో)

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

నేటి నుంచే.. నేను బడికి పోతా!

- 15 రోజులపాటు ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్
- జిల్లాలో ఆరు వేల మంది డ్రాపవుట్లు ఉంటారని అంచనా

ఏలూరు అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా 6-14 ఏళ్లలోపు బాల బాలికలందరూ పాఠశాలల్లో చేరేందుకు నేటి నుంచి 15 రోజులపాటు 'నేను బడికి పోతా' పేరిట ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌కు కలెక్టర్ శ్రీకారం చుట్టారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ తక్కువగానున్న టాప్-10 మండలాలను గుర్తించి, వాటిని విద్యాశాఖ జిల్లాస్థాయి అధికారులకు దత్తతనివ్వడం ద్వారా ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలందరూ సమీప ప్రభుత్వ లేదా ప్రైవేటు పాఠశాలల్లో ఖచ్చితంగా చేరేలా చర్యలు తీసుకోవడంతో పాటు, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీల సమావేశాలను రెండు మూడ్రోజుల్లో నిర్వహించి, స్కూలు పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో బడి బయట పిల్లలెవరూ బడిబయట (డ్రాపవుట్స్) లేరని తీర్మానించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో 'నేను బడికి పోతా' ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌పై ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించడంతో పాటు, కార్యక్రమ నిర్వహణపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్య, వైద్య, ఐసీడీఎస్, కార్మిక, రెవెన్యూ, సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ/వార్డు సచివాలయాల పరిధిగా తీసుకుని డ్రాపవుట్లందరినీ బడిలో చేర్పించాలన్నారు. డ్రైవ్ సక్రమంగా సాగుతుందనేది పరిశీలించేందుకు జిల్లా, మండల, గ్రామ/వార్డుస్థాయి కమిటీలను నియమించి నిరంతరం ఎన్‌రోల్‌మెంట్ బాధ్యతలను అప్పగించారు. డ్రాపవుట్ల సమాచారాన్నిచ్చేందుకు 95333 99981 నంబరుతో హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. డీఈవో విశ్వేశ్వరరావు, డీఈవో వెంకటలక్ష్మమ్మ, సమగ్రశిక్ష ఏపీసీ పంకజ్‌కుమార్, సీపీవో వాసుదేవరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ మాలిని, ఉప కార్మిక కమిషనర్ శ్రీనివాసరావు, డీఆర్డీయే పీడీ విజయరాజు, డీపీవో అనురాధ, సోషల్ వెల్ఫేర్ జేడీ విశ్వమోహన్ రెడ్డి,ఐటీడీఏ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారిత ధ్యేయం

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

మహిళా సాధికారిత ధ్యేయంగా ప్రభుత్వం, తాము పనిచేస్తున్నామని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఏలూరు జిల్లాలో గురువారం ఆమె విస్తృతంగా పర్యటించారు. హనుమాన్ జంక్షన్‌లో శక్తిసదన్, ముసునూరు గురుకుల పాఠశాల సందర్శించారు. గురుకుల బాలికలతో కలసి భోజనం చేశారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి వన్‌స్టాప్ సెంటర్‌లో మహిళలకు అందుతున్న సేవలను పరిశీలించారు.

■ లోపలి పేజీలో..

భీమవరం పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం.12(1744533)/2019/డి.బి   తేది.02.07.2025

షార్ట్ టెండర్ నోటీసు

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో షార్ట్ టెండరు నోటీసు నెం.06(1-8)/BHI/Genaral/NPS/2025-26/E1/E2, షార్ట్ టెండరు నోటీసు నెం.06(9-11)/BHI/Genaral/2025-26/E1/E2 & టెండరు నోటీసు నెం.06(12-25)/BHI/Genaral/2025-26/E1/E2, లోని జనరల్ నిధుల నుండి 23 పనులకు గాను **రూ.192.52లక్షలు** మరియు ఎన్.పి.ఎస్.నిధుల నుండి 2 పనికి గాను **రూ.7.74లక్షతో** ఇ-ప్రొక్యురుమెంటు ద్వారా టెండర్లు జి.వో.ఎమ్.ఎస్. నెం.94 లేక దానిపై ఇతర అనుబంధ జి.వోల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్ నుండి కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇప్రోక్యూరుమెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమీషనరు,భీమవరం పురపాలక సంఘం, ప.గో.జిల్లా (సెల్:98499 06540, 98499 06543) వారిని సంప్రదించగలరు.

కమిషనర్
భీమవరం పురపాలక సంఘము

ప్రైవేటు పాఠశాలల బంద్

- వాయిదా సమాచారం చేరవేతలో జాప్యంతో స్కూళ్ల మూసివేత సంపూర్ణం

ఏలూరు అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి) : విద్యాహక్కు చట్టం 12(1)సీ ప్రకారం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లకు ఉచిత అడ్మిషన్లు కల్పించాలన్న నిబంధన అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘా లు (అపుస్మా) రాష్ట్రవ్యాప్తంగా గురువారం జరగాల్సిన పాఠశాలల బంద్‌ను చివరి నిమిషంలో వాయిదా వేయాల్సి వచ్చిందని అపుస్మా రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీశ్రీ శర్మ తెలిపారు. బంద్ వాయిదా నిర్ణయాన్ని అపుస్మా నాయకులు బుధవారం రాత్రి 10.30 గంటల తర్వాత తీసుకోవడం, ఈ సమాచారం క్షేత్రస్థాయిలో విద్యార్థులకు సకాలంలో చేరకపోవడంతో గురువారం దాదాపు అన్ని ప్రైవేటు పాఠశాలలు మూతపడగా, అతి స్వల్పసంఖ్యలో యథాతథంగా పనిచేశాయి.

సమస్యలపై ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించిందని, మరో పదిరోజుల్లో చర్చలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల విద్యాశాఖ ఉన్నతాధికారుల వేధింపులు ప్రైవేటు పాఠశాలలపై ఎక్కువయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వంతో జరిపే చర్చల్లో వీటన్నింటినీ ప్రస్తావిస్తామన్నారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ స్పందనను బట్టి తదుపరి కార్యాచరణను మళ్లీ ప్రకటిస్తామన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు గురించి జిల్లా విద్యాశాఖ వర్గాలను సంప్రదించగా, జిల్లాలో మొత్తం 149 ప్రైవేటు పాఠశాలలున్నాయని, వాటిలో గురువారం మూడు స్కూళ్లు మాత్రమే పనిచేయగా విద్యార్థుల హాజరుమాత్రం పదుల సంఖ్యలో ఉందని వివరించాయి.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1) శ్రీ ఇరుకులపాటి శ్రీహరి, తండ్రి ఇరుకులపాటి సాంబశివరావు ఫ్లాట్ నం.403, శాంతినగర్ 13వ లైన్, మురళీ హర్మనీ అపార్ట్‌మెంట్స్, ఏలూరు (గ్రామీణం), ఇండస్ట్రియల్ ఎస్టేట్, పశ్చిమగోదావరి జిల్లా-534007, నం.2) శ్రీమతి ఇరుకులపాటి అరుణ, భర్త ఇరుకులపాటి శ్రీహరి ఫ్లాట్ నం.403, శాంతినగర్ 13వ లైన్, మురళీ హర్మనీ అపార్ట్‌మెంట్స్, ఏలూరు (గ్రామీణం), ఇండస్ట్రియల్ ఎస్టేట్, పశ్చిమగోదావరి జిల్లా-534007, నం.3) శ్రీ ఇరుకులపాటి సాంబశివరావు, తండ్రి ఇరుకులపాటి సుబ్బారావు, ఇ.నం.2-87, గంగన్నగూడెం, గుడిగుంట, దెందులూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534450 వారి నుండి 18.12.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 17.12.2024 నాటికి రూ.2,33,06,612/- (రూపాయలు రెండు కోట్ల ముప్పైమూడు లక్షల ఆరు వేల ఆరు వందల పన్నెండు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖాపెట్టబడిన స్థిరాస్తి

షెడ్యూల్-ఏ: (శ్రీ ఇరుకులపాటి శ్రీహరి తండ్రి ఇరుకులపాటి సాంబశివ రావుకు చెందిన ఆస్తి) కృష్ణా జిల్లా, కనుమోలు సబ్ రిజిస్ట్రీ, బాపులపాడు మండలం, బొమ్ములూరు గ్రామపంచాయతీ, బొమ్ములూరు గ్రామం, ఆర్ఎస్ నం.226/5 పురలో విస్తీర్ణం ఎ.0.79 సెంట్లు అనగా 0.319 హెక్టార్లు, 3,871 చ.గజాల భూమి. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తి కొరకు ఏర్పాటు చేయబడిన మార్గం 60 లింకుల వెడల్పు మరియు విక్రయదారు ఆస్తి, దక్షిణం: కొంత విస్తీర్ణం కటికల రామకృష్ణకు చెందిన భూమి మరియు కొంత విస్తీర్ణం కొల్లి హరికృష్ణ భూమి, పశ్చిమం: కొల్లి రాధాకృష్ణ భూమి, ఉత్తరం: నూజివీడు రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ యొక్క ప్రొసిడింగ్స్ ప్రకారం వ్యవసాయేతర ప్రతిపాదిత నుండి వ్యవసాయానికి తదనంతరం మార్చబడిన భూమి ఎ.0.79 సెంట్ల విస్తీర్ణం గల పై సరిహద్దులతో విక్రయదారుల భూమి.

రిజర్వు ధర: రూ.1,35,00,000/-
(రూపాయలు ఒక కోటి ముప్పై ఐదు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు	
రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
25-07-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు శాఖ, డి.నం.22 సి-14-11, గ్రౌండ్ ఫ్లోర్, బివికె మాల్, పుణ్యమూర్తుల వారి వీధి, పవర్‌పేట్, ఏలూరు, పశ్చిమగోదావరి-534002. టెలిఫోన్ నం.0881-2240340, సెల్ నం.9347078103

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు శాఖ, డి.నం.22 సి-14-11, గ్రౌండ్ ఫ్లోర్, బివికె మాల్, పుణ్యమూర్తుల వారి వీధి, పవర్‌పేట్, ఏలూరు, పశ్చిమగోదావరి-534002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0881-2240340, సెల్ నం.9347078103లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 02.07.2025   అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1) శ్రీ ఇరుకులపాటి శ్రీహరి, తండ్రి ఇరుకులపాటి సాంబశివరావు ఫ్లాట్ నం.403, శాంతినగర్ 13వ లైన్, మురళీ హర్మనీ అపార్ట్‌మెంట్స్, ఏలూరు (గ్రామీణం), ఇండస్ట్రియల్ ఎస్టేట్, పశ్చిమగోదావరి జిల్లా-534007, నం.2) శ్రీమతి ఇరుకులపాటి అరుణ, భర్త ఇరుకులపాటి శ్రీహరి ఫ్లాట్ నం.403, శాంతినగర్ 13వ లైన్, మురళీ హర్మనీ అపార్ట్‌మెంట్స్, ఏలూరు (గ్రామీణం), ఇండస్ట్రియల్ ఎస్టేట్, పశ్చిమగోదావరి జిల్లా-534007, నం.3) శ్రీ ఇరుకులపాటి సాంబశివరావు, తండ్రి ఇరుకులపాటి సుబ్బారావు, ఇ.నం.2-87, గంగన్నగూడెం, గుడిగుంట, దెందులూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534450 వారి నుండి 18.12.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 17.12.2024 నాటికి రూ.2,33,06,612/- (రూపాయలు రెండు కోట్ల ముప్పై మూడు లక్షల ఆరు వేల ఆరు వందల పన్నెండు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తి

షెడ్యూలు-బి:(శ్రీ ఇరుకులపాటి సాంబశివరావు, తండ్రి ఇరుకులపాటి సుబ్బారావుకి చెందిన ఆస్తి) పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రీ, ఏలూరు మునిసిపల్ టౌన్, పవర్‌పేట్, మోతేవారి సత్రం వీధి, డా.కాంచనమాల హాస్పిటల్ (ప్రస్తుత శ్రద్ధ హాస్పిటల్)కు ఎదురుగా, పాత 14/ఇ వార్డు, ప్రస్తుత 12వ వార్డు, TS No.585 లో విస్తీర్ణం చ.247-2/9-0 గజాలు అనగా చ. 207.360 మీ.ల స్థలంలో గల డి.నం.22సి-12-17 గల టైల్డ్ రూఫ్‌డ్ ఇల్లు. సరిహద్దులు: తూర్పు: చుండూరు వారి సత్రంకు చెందిన స్థలం, అ.లు 29-8, దక్షిణం: మోతే వారి సత్రం స్థలం, అ.లు 75-0, పశ్చిమం: మెయిన్‌రోడ్డు అ.లు 29-8, ఉత్తరం: ఈ ఆస్తికి ఉమ్మడి గోడ మరియు అనుమోలు రామకృష్ణ ఆస్తి, అ.లు 75-0. పై సరిహద్దులలో విస్తీర్ణం చ. 247-2/9 గజాలు. అన్ని అనుభోగ హక్కులతో ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు కలుపుకొని టైల్డ్ ఇల్లు గల స్థలం.

రిజర్వు ధర: రూ.1,70,00,000/-
(రూపాయలు ఒక కోటి డెబ్బై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు	
రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
25-07-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు శాఖ, డి.నం.22 సి-14-11, గ్రౌండ్ ఫ్లోర్, బివికె మాల్, పుణ్యమూర్తుల వారి వీధి, పవర్‌పేట్, ఏలూరు, పశ్చిమగోదావరి-534002. టెలిఫోన్ నం.0881-2240340, సెల్ నం.9347078103

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు శాఖ, డి.నం.22సి-14-11, గ్రౌండ్ ఫ్లోర్, బివికె మాల్, పుణ్యమూర్తుల వారి వీధి, పవర్‌పేట్, ఏలూరు, పశ్చిమగోదావరి-534002. వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0881-2240340, సెల్ నం.9347078103లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 02.07.2025   అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా-534426, ఫోన్: 08829 - 271427
Website: www.dwarakatirumala.org, e-mail: endow-eodtiru-ap

ఇ-ప్రొక్యూర్‌మెంట్ / సీల్డ్ టెండర్ / బహిరంగ వేలం ప్రకటన షార్ట్ టెండర్
REV65/23/2023-SUPDT (C2), Dt.03/07/2025

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము, ద్వారకాతిరుమల, ఏలూరు జిల్లాకు చెందిన ఈ క్రింది తెలియపరచిన వివిధ లైసెన్స్ హక్కులకు గాను తేది: 14-07-2025 న ఉదయం 11.00 గంలకు దేవస్థానము నందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ / సీల్డు టెండర్ / బహిరంగ వేలము నిర్వహించబడును.

వ.నెం.	లైసెన్స్ వివరములు	లైసెన్స్ కాలపరిమితి	డిపాజిట్
1	శ్రీ స్వామి వారి కొండ దిగువ గల పద్మరాజా భవనం నందలి షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.1 నందు వ్యాపారం చేసుకొను లైసెన్స్ హక్కునకు గాను (9వ పర్యాయం)	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 25,000/-
2	శ్రీ స్వామి వారి కొండ పైకి వచ్చు వాహనముల పై విభూది, కుంకుమ మరియు ఇతర రంగులతో శ్రీ స్వామి వారి శంఖు చక్రములు, అన్నమయ్య చిత్రాలు మరియు ఓం నమో వేంకటేశాయ, ఓం నమో ద్వారక తిరుమలేశాయ అని విభూది తో ఆర్ట్స్ వేసుకొను లైసెన్స్ హక్కు నకు (9వ పర్యాయం)	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 2,00,000/-
3	శ్రీ స్వామి వారికి చెందిన భీమడోలు నుండి ద్వారకాతిరుమల వైపు వచ్చు షాపింగ్ కాంప్లెక్స్ నందు షాపు నెం.3 నందు వ్యాపారము చేసుకొను లైసెన్సు హక్కునకు గాను (15 వ పర్యాయము)	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 25,000/-
4	శివాలయం వద్ద గల షాపు నెం.2 నందు కూల్‌డ్రింక్స్, వాటర్ బాటిల్స్, బిస్కెట్స్, టీ, కాఫీ వగైరా అమ్ముకొను లైసెన్స్ హక్కునకు (9 వ పర్యాయము)	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 1,00,000/-
5	శివాలయం వద్ద గల షాపు నెం.1 నందు కొబ్బరి కాయలు మరియు పూజా ద్రవ్యములు అమ్ముకొను లైసెన్స్ హక్కునకు (2 వ పర్యాయము)	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 2,00,000/-
6	శ్రీ స్వామి వారి కొండపైన తూర్పు వైపున గల షాపింగ్ కాంప్లెక్స్ నందు షాపు నెం.7 & 9 నందు కొబ్బరికాయలు మరియు పూజా సామాగ్రి విక్రయించుకొను లైసెన్స్ హక్కునకు (2వ పర్యాయము)	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 3,00,000/-
7	శ్రీ స్వామి వారి కొండపైన తూర్పు వైపునగల షాపింగ్ కాంప్లెక్స్ నందు షాపు నెం.10 నందు కూల్‌డ్రింక్స్ మరియు వాటర్ బాటిల్స్ విక్రయించుకొను లైసెన్స్ హక్కునకు (2వ పర్యాయము)	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 3,00,000/-
8	శ్రీ స్వామి వారి కొండపైన తూర్పు వైపునగల షాపింగ్ కాంప్లెక్స్ నందు షాపు నెం.19, 20, 23 & 24 ల నందు ఫ్యాన్సీ మరియు జనరల్స్ విక్రయించుకొను లైసెన్స్ హక్కునకు (2వ పర్యాయము)	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 3,00,000/-
9	శ్రీ స్వామి వారి కొండపైన తూర్పు వైపునగల పద్మావతి క్యాంటీన్ నందు భోజన మరియు ఫలహార శాల నిర్వహించుకొను లైసెన్స్ హక్కునకు (5 వ పర్యాయము)	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 2,00,000/-
10	శ్రీ స్వామి వారి దేవస్థానమునకు చెందిన ఏలూరు నగర పరిధిలో రామచంద్రరావు పేటలో గల రెవిన్యూ నెం.27 లో గల 160 చదరపు గజముల స్థలము నందు ఏదైనా చిన్న వ్యాపారము నిర్వహించుకొను లైసెన్స్ హక్కునకు (5 వ పర్యాయము)	అప్పగించిన తేది నుండి 3 సంలు	రూ. 25,000/-
11	శ్రీ స్వామి వారికి చెందిన ద్వారకా తిరుమల మండలం, రామన్నగూడెం గ్రామంలో గల ఆర్.ఎస్.నెం. 109 లో గల య.0.73 సెంట్లు భూమి (3వ పర్యాయము)	అప్పగించిన తేది నుండి 3 సంలు	రూ. 5,000/-
12	శ్రీ స్వామి వారి గోశాల నందు ది.01-06-2024 నుండి 31-05-2025 వరకు గల గోవుల ఎరువు సుమారు 200 ట్రక్కుల నిల్వ వున్న ఎరువు ఉన్నది ఉన్నట్లు గా తీసుకొనిపోవుటకు	ఉన్నది ఉన్నట్లుగా తీసుకొనిపోవుటకు	రూ. 50,000/-
13	శ్రీ స్వామి వారి దర్శనార్థం విచ్చేయు భక్తుల యొక్క సెల్ ఫోన్లు, కెమెరాలు మరియు ఎలక్ట్రానిక్ వస్తువులను క్లాత్ కవర్ నందు వుంచి భద్రపరుచుకొను లైసెన్స్ హక్కునకు	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 5,00,000/-
14	శ్రీ స్వామి వారి దేవస్థానము పాదుకా మండపము ముందు RO వాటర్ ప్లాంట్ ప్రక్కన గల (రోడ్ ఫేసింగ్ గల) 10 x 10 సైజ్ షాపు నందు వ్యాపారము చేసుకొను లైసెన్స్ హక్కునకు	అప్పగించిన తేది నుండి 2 సంలు	రూ. 25,000/-
15	శ్రీ స్వామి వారి దేవస్థానం ఇంజినీరింగ్ విభాగము స్టోర్ నందు పాత ఐరన్ స్క్రాప్, వుడ్, వాటర్ సప్లయి స్టీల్ మరియు ఎలక్ట్రికల్ పనికిరాని సామాగ్రి ఉన్నది ఉన్నట్లుగా తీసుకొనిపోవుటకు	ఉన్నది ఉన్నట్లుగా తీసుకొనిపోవుటకు	రూ. 50,000/-

1. పాటదారులు ఆధార్ కార్డు మరియు పాన్ కార్డు సమర్పించి మాత్రమే బహిరంగ వేలములో పాల్గొనవలెను. 2. టెండర్ షెడ్యూల్ జారీ చేయు తేదీలు ది:08-07-2025 నుండి ది:13-07-2025 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు దేవస్థానం కార్యాలయము నందు పొందవచ్చును. 3. టెండర్ షెడ్యూల్ బాక్స్ నందు వేయు తేది:14-07-2025 ఉ॥ గం॥ 10-00 ల నుండి 11-00 ల వరకు. 4. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నందు పాల్గొనువారు ది:05-07-2025 నుండి ది:13-07-2025 సా॥ 5.00 గం॥ల వరకు www.apeprocurement.gov.in లాగ్‌ఇన్ అవ్వవచ్చును. గమనిక: ఇతర వివరముల కొరకు ఈ కార్యాలయం పనిచేయు వేళలో లీజెస్ విభాగము వారిని సంప్రదించగలరు. సెల్: 63003 88355, 8456044484.

శ్రీ యస్.వి. సుధాకరరావు
అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త

శ్రీ స్వామి వారి సేవలో
సం/- యన్.వి.యస్.యన్. మూర్తి, కార్యనిర్వహణాధికారి

టెంపుల్ టూరిజంపై దృష్టేది ?

పుష్కరాలకైనా పట్టించుకుంటారా ?
ఇప్పటికీ ప్రతిపాదనల ఊసేలేదు
ఉమ్మడి జిల్లాలో ఎన్నో ప్రసిద్ధ ప్రాంతాలు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పుణ్యక్షేత్రాలకు కొదవే లేదు. వీటిని అనుకునే పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. టెంపుల్ టూరిజానికి అనువుగా తీర్చిదిద్దితే పర్యాటక, దేవదాయశాఖలకు ఆదాయం సమకూరుతుంది. మరోవైపు వేలాది మందికి ఈ ప్రాంతాల్లో ఉపాధి మార్గాలు ఏర్పడతాయి. త్వరలో గోదావరికి పుష్కరాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనైనా జిల్లాలో టెంపుల్ టూరిజానికి అడుగులు పడితే సందర్శకులు పెరిగే అవకాశాలున్నాయి. జిల్లాలో టెంపుల్ టూరిజం అభివృద్ధి వైపు దృష్టి సారించడం లేదు. ప్రకృతి రమణీయ ప్రదేశాలకు నిలయంగా ఇప్పటికీ పలు ప్రాంతాలు అలరారుతున్నాయి. దేవాలయాల పరిధిలోనే సర్క్యూట్ టెంపుల్స్‌ను కలుపుకుని పర్యాటకుల్ని ఆకర్షించడానికి, వారికి వసతులు కల్పించడానికి పొరుగు జిల్లాలో ఎంతో కొంత ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏలూరు జిల్లాలో ఈ దిశగా ఒక్క అడుగు ముందుకు పడలేదు.

చిన్నతిరుపతి నుంచి కొల్లేటి కోట వరకు..

రాష్ట్రంలో ప్రముఖమైన తిరుమల తిరుపతి తర్వాత అంతే ప్రాధాన్యతను భక్తులు జిల్లాలోని చిన్నతిరుపతికి ఇస్తుంటారు. కొన్నేళ్లుగా ఇక్కడ ఆలయ పరిసరాలను భక్తులకు అనువుగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయ పరిసరాల్లోనే పలు ఉపాలయాలు కుంకుళ్లమ్మ ఆలయం, ఈస్ట్ యడవల్లి రామాలయం, ఐఎస్ జగన్నాథపురంలోని లక్ష్మీనరసింహా ఆలయాలను భక్తులు సందర్శిస్తుంటారు. వీటిని కలిపి సందర్శించేలా టూరిజం మ్యాప్‌ను రూపొందించడంతో పాటు రిస్టార్టు, ఇతర వసతి సౌకర్యాలను విస్తరిస్తే టూరిజం వృద్ధి చెందుతుంది. కైకలూరు మండలంలోని కొల్లేరు పరీవాహక ప్రాంతంలోని ఆటపాక వద్ద పక్షుల విహార కేంద్రం ఉంది. బోట్ షికారు చేస్తుంటారు. దీని పరిధిలోనే కొల్లేటి కోట పెద్దింటమ్మ గుడి ఉంది. ఈ రెండింటి దూరం కేవలం 20 కిలోమీటర్లే ఉంటుంది. సందర్శకులకు అనువుగా ఈ రెండు ప్రాంతాలున్నాయి.

ఏజెన్సీలో ప్రాంతంలో ఎన్నో...

ఏజెన్సీ ప్రాంత మండలాల పరిధిలో బుట్టాయగూడెంలో గుబ్బలమంగమ్మగుడి ప్రఖ్యాతి గాంచింది. ఇక్కడ రిసార్ట్స్, ఇతర వసతులు కల్పిస్తే పర్యాటకుల్ని విశేషంగా ఆకర్షించవచ్చు. జంగారెడ్డిగూడెం టౌన్‌లో ఒకవైపు కొండపై పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయం, మరోవైపు గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి గుడి మధ్య దూరం సుమారు ఏడు కిలోమీటర్లు. ఇక్కడికి సమీప కామవరపుకోట మండలంలోని జీలకర్రగూడెంలో బౌద్ధ ఆరామాలు ఉన్నాయి. ఇక్కడ పర్యాటకులకు ఎలాంటి సౌకర్యాల్లేవు. వీటిని ఒక సర్క్యూట్ పరిధిలోకి తీసుకుని రూట్‌మ్యాప్ తీర్చిదిద్దితే ఉపయుక్తంగా ఉంటుంది. పోలవరం పరిసరాల్లో పట్టిసం వద్ద వీరేశ్వరస్వామి గుడి నుంచి పాపికొండల వరకు పర్యాటకంగా అభివృద్ధి చేసినా సందర్శకులకు వసతులు లేవు. పాపికొండలు ఒకటే పర్యాటక ప్యాకేజీలో ఉంది. పట్టిసంను శివరాత్రికే కాకుండా మిగిలిన రోజుల్లోనే అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

పశ్చిమలో ప్రసిద్ధ ఆలయాలెన్నో..

భీమవరం టౌన్, (ఆంధ్రజ్యోతి) : గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఇప్పటికే నిర్ణయించారు. ఇప్పటి నుంచి ఆలయాల అభివృద్ధికి దృష్టి పెట్టకపోతే భక్తులకు సరైన

సౌకర్యాలు కల్పించలేని పరిస్థితి.. జిల్లాలో చారిత్రాత్మక, ప్రసిద్ధ ఆలయాల అభివృద్ధికి ఇంతవరకు పర్యాటక శాఖ ప్రత్యేక దృష్టి సారించిన దాఖలాలు లేవు. పుష్కరాలకు సంబందించి ముఖ్యంగా నరసాపురం, సిద్దాంతం, పరిసర ప్రాంతాల్లో భక్తులు స్నానాలు, తీర్థ విధులు నిర్వహించడంతో పాటు అక్కడే ఉన్న దేవాలయాలను సందర్శించుకుంటారు. మార్గంలో ప్రముఖ దేవాలయాలను దర్శించుకుంటారు.పాలకొల్లులో పంచారామ క్షేత్రమైన క్షీరారామంలింగేశ్వరస్వామి ఆలయం ఉంది.ఈ మార్గం ద్వారానే నరసాపురం పుష్కర ఘాట్‌లకు వెళ్తారు. ఖచ్చితంగా వచ్చేటప్పుడు భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. నరసాపురంలో ఎంబేరుమన్నార్ ఆలయం, అమరేశ్వరస్వామి ఆలయం ఉంది. ఆచంటలో అమరేశ్వర స్వామి, సిద్ధాంతంలోని పుష్కరఘాట్‌లకు దాదాపు 10 కిలో మీటర్ల దూరంలో వాసవీ కన్యాక పరమేశ్వరీ ఆలయం ఉంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల ఈ ఆలయాన్ని తప్పక దర్శించుకుంటారు. ఈ ఆలయాలకు సబంధించి ఇప్పటివరకు పర్యాటక శాఖ నుంచి ఎటువంటి ప్రతిపాదనలు లేవు. కాళ్ళకూరు వేంకటేశ్వరస్వామి, భీమవరంలో పంచారామ క్షేత్రమైన సోమేశ్వరజనార్దనస్వామి, మావుళ్ళమ్మ ఆలయం, పర్యాటక శాఖ గుర్తించిన భీమేశ్వర స్వామి ఆలయం ఉన్నాయి. ఈ ప్రాంతానికి వచ్చిన భక్తులు తప్పనిసరిగా ఆ ఆలయాలను దర్శించుకుంటారు. ఇక్కడ కూడా వసతులకు సంబంధించి దృష్టి పెట్టలేదు. పుష్కరాలు జరిగే ప్రాంతాలతో పాటు దగ్గరలో 5 కిలోమీటర్ల పరిధిలోని దేవాలయాల అభివృద్ధికి దేవదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 65 పనులకు గాను రూ.11 కోట్ల 70 లక్షలతో ప్రతిపాదించారు.

ఎలాంటి ప్రతిపాదనలు లేవు

జిల్లాలో టెంపుల్ టూరిజం అభివృద్ధి విషయంలో మా నుంచి ఎలాంటి ప్రతిపాదనలు కోరలేదు. పర్యాటకశాఖ మమ్మల్ని సంప్రదించిందీ లేదు. ఈ అంశం ఉన్నతాధికారులు పరిధిలో ఉంటుంది. జిల్లాలో ఆలయాల పరిధిలో పర్యాటక వసతులు కల్పిస్తే అందరికీ మేలు జరుగుతుంది. జిల్లా పరంగా మరిన్ని వసతులు పెరుగుతాయి.

- కూచిపూడి శ్రీనివాస్, జిల్లా దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్, ఏలూరు

2027లో జరగబోయే గోదావరి పుష్కరాలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. దానిలో భాగంగానే ఇప్పటి నుంచే గోదావరి పరివాహక ప్రాంతాల్లో పుష్కరఘాట్‌లు, రహదారులు, దేవాలయాల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల పుష్కరఘాట్లు ఆనవాళ్లే లేకుండా పోయాయి. కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేయాల్సి ఉంది.. పుష్కరాలకు ఏమేం పనులు చేయాలనే దానిపై అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నారు.

నరసాపురం వలందర్ రేవు

పుష్కరాలకు ఏం చేద్దాం ?

అంచనాలు సిద్ధం చేస్తున్న అధికారులు

నరసాపురంలో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

స్నానాల రేవులకు రూ.7 కోట్లు

విద్యుత్ పనులకు రూ.15 కోట్లు

నరసాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మరో రెండేళ్లలో వచ్చే గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తమైంది. ఇటీవల యూపీలో జరిగిన కుంభమేళాను దృష్టిలో ఉంచుకుని ఈసారి గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నది. దానికి అనుగుణంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రధానంగా ట్రాఫిక్ జామ్ కాకుండా పుష్కర ఘాట్‌లకు వచ్చే రోడ్లు, పార్కింగ్ పైనే దృష్టి పెట్టారు. వీటితో పాటు స్నానాల రేవులు, యాత్రికుల బస వంటి వాటిపై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో జరిగిన గోదావరి పుష్కరాలకు నరసాపురం వశిష్ఠ గోదావరిలో సుమారు కోటిపైనే భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ఈసారి ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. గతం కంటే హైవే రోడ్లు పెరగడంతో ఈసారి 216 జాతీయ రహదారి గుండా కొన్ని జిల్లాల భక్తులు నరసాపురంలోనే పుణ్యస్నానాలు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వసతి, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, బస, డ్రైనేజీలు, లైటింగ్, పార్కింగ్, బారికేడ్లు తదితర పనులకు సుమారు రూ.200 కోట్లు అవుతాయని అంచనా వేసింది. దీనికి సంబంధించి జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపించారు.

రూ.7 కోట్లతో స్నానాల రేవులు

ఏటిగట్టు శాఖ ఆధ్వర్యంలో స్నానాల రేవుల నిర్మాణానికి ఆ శాఖ రూ.7 కోట్లతో అంచనాలను ప్రభుత్వానికి నివేదించింది. ప్రస్తుతం పట్టణ, మండలంలో 14 స్నానాల రేవులు ఉన్నాయి. ఈ సంఖ్యను 20కి పెంచనున్నారు. అలాగే బాపు ఘాట్ నుంచి వలంధర్ రేవు వరకు ఒకే పెద్ద రేవును అభివృద్ధి చేయనున్నారు. మండలంలో కూడా ఈసారి రేవుల సంఖ్యను రెట్టింపు చేయనున్నారు.

రూ.15 కోట్లతో ట్రాన్స్‌కో..

ట్రాన్స్‌కో రూ.15 కోట్లతో అంచనాలను రూపొందించింది. రేవుల్లో విద్యుత్ పెంపు, కొత్తలైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, సబ్‌స్టేషన్ నిర్మాణం, స్థంబాల కొను గోలు వంటి పనులకు ఈ ప్రతిపాదనలు చేశారు. జాతీయ రహదారి ఉన్నందున మొగల్తూరు చించినాడ వరకు చేపట్టే పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నాయి.

ఆచంట మండలంలో 14 ఘాట్‌లు 39 ఆలయాల అభివృద్ధికి ప్రతిపాదనలు

ఆచంట (ఆంధ్రజ్యోతి): ఆచంట మండలంలో 14 పుష్కరఘాట్‌లు ఉన్నాయి. వాటి అభివృద్ధికి సుమారు రూ. 10 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. మండలంలో ఉన్న 39 దేవాలయాలకు సంబంధించి మరమ్మతులు, అభివృద్ధి పనులకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆచంటలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం శిథిలావస్థకు చేరింది. ఈ ఆలయం పునర్ నిర్మాణానికి సుమారు కోటి 8 లక్షలు, పెదమల్లంలో ఉన్న పల్లాలమ్మ అమ్మవార్ల ఆలయం పునర్‌నిర్మాణానికి కోటి రూపాయలు ఖర్చు అవుతుందని ప్రతిపాదనలు పంపించారు. వీటితో పాటు సిద్దాంతం నుంచి దొడ్డిపట్ల వరకు కూడా ఏటిగట్టు రహదారిని అభివృద్ధి చేయాలి. ప్రస్తుతం ఏటిగట్లు కొన్నిచోట్ల నడవడానికి వీలు లేకుండా ఉంది. వర్షం వస్తే ఏటిగట్టు రహదారి మొత్తం బురదమయంగా మారుతుంది.

నాలుగు ఘాట్‌లకు రూ.5 కోట్లు..

పెనుగొండ (ఆంధ్రజ్యోతి): పెనుగొండ మండలంలో 4 పుష్కర ఘాట్‌లకు రూ.5 కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపాదనలు పంపించారు. మండలంలో సుమారు 25 దేవాలయాలకు సంబంధించి మొత్తం అన్ని దేవాలయాలు మరమ్మతులు, అభివృద్ధి పనులకు రూ. 18 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నెల రోజులు క్రితం ఇంజనీరింగ్ అధికారులు ఆలయాలను సందర్శించి అసౌకర్యంగా ఉన్న వాటిని గుర్తించి ప్రభు త్వానికి నివేదించారు. రామన్నపాలెం రామలింగేశ్వర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో ఆలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అంచనాలు తయారు చేశారు. దీని నిమిత్తం కోటీ 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని నివేదించారు.

పుష్కర ఘాట్లు కనుమరుగు

కుక్కునూరులో శిథిలావస్థకు..

కుక్కునూరు (ఆంధ్రజ్యోతి): కుక్కునూరు గోదావరి తీరప్రాంతంలో భక్తులు స్నానాలు చేసేందుకు 2015 పుష్కరాలకు ప్రభుత్వం సౌకర్యాలు ఏర్పాటు చేసింది. పుష్కర్‌ఘాట్ ఏర్పాటు చేయడంతో పాటు రహదారులను నిర్మించింది. కుక్కునూరు మండలంలో కుక్కునూరు, వింజరం, పెదరావిగూడెం, గోదావరి తీరప్రాంతాల్లో ప్రముఖ శివాలయాలు ఉన్నాయి. ఇక్కడ కొత్తగా మూడు పుష్కర్ ఘాట్‌లు ఏర్పాటు చేశారు. గోదావరి వడ్డు నుంచి కింద వరకు దిగి స్నానం చేసేందుకు మెట్లను ఏర్పాటు చేసింది. అలాగే పుష్కర్‌ఘాట్‌కు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్లను సీసీ రహదారులుగా మార్చారు. ప్రస్తుతం పుష్కర్‌ఘాట్‌లో మెట్లన్నీ పగిలిపోయి శిథిలావస్థకు చేరాయి. సీసీ రహదారులు సైతం ప్రతీఏటా గోదావరి నీట మునుగు తుండటంతో పలుచోట్ల కుంగిపోయి దెబ్బతిన్నాయి. కుక్కునూరు మండల గోదావరి తీరం తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకు దగ్గరగా ఉండటంతో ఇక్కడ స్నానాలు చేసేందుకు భక్తులు తరలివస్తారు.

కుక్కునూరులో ధ్వంసమైన పుష్కర ఘాట్ మెట్లు

వేలేరుపాడులో ఆనవాళ్లే లేవు

వేలేరుపాడు (ఆంధ్రజ్యోతి): వేలేరుపాడు మండలంలో ఐదు పుష్కర్ ఘాట్‌లను గత పుష్కరాల సమయంలో నిర్మించారు. రుద్రమ్మకోట, తాటుకూరుగొమ్ము, కట్కూరు, గ్రామాల వద్ద ఒక్కో పుష్కర్‌ఘాట్‌ను నిర్మిం చగా కోయిదా గ్రామం వద్ద రెండు పుష్కర్‌ఘాట్‌లు కోటిన్నర వ్యయంతో నిర్మించారు. పుష్కరాలు ముగిసిన అనంతరం వాటి ఆలనపాలనా పట్టించుకోకపోవడంతో ఆ ఘాట్‌లు శిథిలాస్థకు చేరుకుని అనవాళ్లు లేకుండా మారిపోయాయి. గడిచిన సంవత్సరాల్లో గోదావరి నదికి సంభవించిన వరదల కారణంగా గోదావరి గట్లు కోతకు గురవడంతో అక్కడ నిర్మించిన పుష్కర్‌ఘాట్‌లు శిథిలమయ్యాయి. వీటన్నిటినీ నిర్మించాల్సి ఉంది. దీనికి సంబంధించి ఎంపీడీవో శ్రీహరిని వివరాలు కోరగా పుష్కర ఏర్పాట్ల పై ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

పోలవరంలో అస్తవ్యస్తం

పోలవరం (ఆంధ్రజ్యోతి): పోలవరం మండలంలో గోదావరి నదీ తీరం వెంబడి గత పుష్కరాలకు కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన పుష్కరఘాట్లు నిర్వహణ లేక కొన్ని భూస్థాపితమై మరికొన్ని వరదలకు కొట్టుకుపోయి అస్తవ్యస్తంగా మారాయి. పోలవరం మండల కేంద్రంలో పాతపోలవరం నుంచి యడ్లగూడెం వరకూ నిర్మించిన మూడు పుష్కరఘాట్లలో నెక్లెస్ బండ్ నిర్మాణంలో రెండు పుష్కరఘాట్లు మట్టి గట్టు కింద భూస్థాపితమయ్యాయి. నూతనగూడెంలో మరొక ఘాట్ నిర్వహణ లేక వరద మట్టి శకలాల కింద భూస్థాపితమై కొంతమేర పైకి కనిపిస్తున్నది. నెక్లెస్ బండ్ నిర్మాణం తర్వాత మహా శివరాత్రి,కార్తీకమాసం పుణ్య స్నానాలకు కూడా పుష్కరఘాట్లు అనుకూలంగా లేకపోవడంతో పోలవరం ప్రజలంతా పుణ్యస్నానాల కోసం పట్టిసీమ ఫెర్రీ రేవుకు వెళ్లేవారు. కృష్ణా రావు పేట నుంచి గూటాల వరకూ ఉన్న మరో 20 ఘాట్లు మెట్లు గచ్చు పగిలిపోయి, రైలింగ్ గొట్టాలు విరిగి అస్తవ్యస్తంగా మారాయి. దీనికి తోడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తర్వాత స్పిల్వే జలాల తాకిడికి పాతపోలవరం నుంచి గూటాల వరకూ మండలంలో గోదావరి నదీ తీరం పొడవునా గట్టు కోతకు గురై రేవులు లోతుగా మారి ప్రమాదకరంగా మారాయి. రానున్న పుష్కరాలకు రేవులను, ఘాట్‌లను నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

మట్టిలో కూరుకుపోయిన నూతనగూడెం పుష్కరఘాట్

రుద్రమ్మకోటలో శిథిలావస్థకు చేరిన పుష్కర్‌ఘాట్

జగదభిరామునిగా జగన్నాథుడు

ద్వారకా తిరుమల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జగదభిరామునిగా జగన్నాథుడు గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారి దత్తత దేవాలయమైన లక్ష్మీపురంలోని ఆలయంలో జరుగుతున్న జగన్నాథ రథోత్సవాల్లో భాగంగా స్వామివారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో సీతా సమేత శ్రీరామచంద్రమూర్తిగా జగన్నాథుని దర్శనం భక్త జనులను అలరించింది. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించారు.

కౌన్సెలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ముగిసిన అడ్మిషన్ల ప్రక్రియ

నూజివీడు టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా నూజివీడు మండలం రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోగల నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసింది. గత నెల 30 నుంచి ప్రారంభమైన అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి రెండో రోజు మొత్తం 547 మంది విద్యార్థులకు కాల్ లెటర్లు పంపించగా 447 మంది రిజిస్టర్ అయ్యారు. వీరిలో 429 మంది అడ్మిషన్లు పొందగా బాలురు 116 మంది, బాలికలు 313 మంది అడ్మిషన్లు పొందారు.

జేఎన్‌టీయూలో పట్టాభిషేకం

- నేడు 11వ స్నాతకోత్సవం
- విద్యార్థులకు పట్టాల ప్రదానం
- హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్

కాకినాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అతిపెద్ద సాంకేతిక విశ్వవిద్యాలయమైన కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవం నిర్వహ ణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. గతేడాది జనవరి 31న పదో స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ ఏడాది 11వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమం నిర్వహణకు విశ్వవిద్యాలయ కులపతి, గవర్నర్ ఎస్.అ బ్దుల్ నజీర్, ఏపీఎస్సీహెచ్ఈ ఛైర్మన్ కె.మధుమూర్తి ఆమోదం తెలిపారు.

గవర్నర్‌కు ఆహ్వాన పత్రిక

2008లో విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకున్న జేఎన్టీయూకే మొదటి ఉప కులపతిగా అల్లం అప్పారావు, రెండో వీసీగా జి.తులసీరామ్‌దాస్, 3వ వీసీగా వీఎస్ఎస్ కుమార్, 4వ వీసీగా ఎం.రామలింగరాజు, 5వ వీసీగా జీవీఆర్ ప్రసాదరాజు, కొంతకాలం ఇన్చార్జి వీసీగా కేవీ ఎస్‌జీ మురళీకృష్ణ పనిచేశారు. ప్రస్తుతం 6వ వీసీగా ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ కొనసాగుతున్నారు. స్నాతకోత్సవానికి కులపతి హోదాలో హాజరుకావాలని వీసీ ఆధ్వర్యంలోని బృందం గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రిక అందించింది. మాజీ ఉపకులపతి అల్లం అప్పారావు హయాంలో జేఎన్టీయూకే 1వ, డాక్టర్ జి.తులసీరామ్‌దాస్ హయాంలో 2, 3,4 స్నాతకోత్సవాలను, వీఎస్ఎస్ కుమార్ హయాంలో 5, 6 ఎం.రామలింగరాజు హయాంలో 7వ, ప్రొఫెసర్ ప్రసాదరాజు హయాంలో 8, 9,10 స్నాతకోత్సవాలు నిర్వహించారు. 11వ స్నాతకోత్సవాన్ని ప్రొఫెసర్ సీఎస్ ఆర్కే ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పట్టాల ప్రదానం ఇలా..

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్-41,258, బి.ఫార్మసీ-2,081, బీబీఏ-115, ఫార్మా-డి- 274, బీఆర్క్-83.. మొత్తం యూజీలో 43,811 (ఒరిజినల్ డిగ్రీ) పట్టాలు ప్రదానం చేయనున్నారు. ఎంటెక్-1659, ఎంబీఏ- 3,797, ఎంసీఏ-1,115, ఎం.ఫార్మసీ-458.. మొత్తం పీజీలో 7,029 ఓడీ పట్టాలు, 40 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులను, 99 మందికి పీహెచ్‌డీ పట్టాలను అతిథులు అందజేస్తారు. స్నాతకోత్సవంలో పట్టాలు తీసుకునేందుకు 4 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం.

హాజరయ్యే అతిథులు

జేఎన్టీయూకే కులపతి, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారు. బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా విచ్చేసి స్నాతకోత్సవ ఉపన్యాసం ఇస్తారు. మాజీ ఉప కులపతులు, పాలకమండలి సభ్యులు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఉన్నత విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని అధికారులు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులను ఆహ్వానించారు.

స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం: వీసీ

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూకే 11వ స్నాతకోత్స వాన్ని శుక్రవారం నిర్వహించనున్నామని, దీనికి సంబంధించిన ఏర్పాట్ల న్నీ పూర్తి చేశామని ఉపకులపతి సీఎస్ఆర్కేప్రసాద్ తెలిపారు. యూనివర్సిటీ అలూమ్నీ ఆడిటోరియంలో నిర్వహించే స్నాతకోత్సవం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమవుతుందని, చాన్సలర్ హోదాలో విచ్చేస్తున్న రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ పట్టభద్రులకు పట్టాలను ప్రదానం చేయనున్నారన్నారు. స్నాతకోత్సవ నిర్వహణకు సంబంధించిన వివరాలను వీసీ వెల్లడించారు. అనంతరం ఆయన స్నాతకోత్సవ రిహార్సల్స్‌ను ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ఉదయ్‌భాస్కర్, మాజీ వీసీ జీవీఆర్ ప్రసాదరాజు తదితర అధికారులతో కలిసి గురువారం నిర్వహించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులు వారికి కేటాయించిన సీట్లలో కూర్చోవాలని సూచించారు. సమావేశంలో రెక్టార్ కేవీరమణ, ఓఎస్డీ కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాధ్, డైరెక్టర్లు కృష్ణప్రసాద్, పద్మజారాణి పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్

నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక

సామర్లకోట,జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జేఎన్‌టీయూకే స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు శుక్రవారం కాకినాడ జిల్లాకు రానున్నారు. ఉదయం 11.15 గంటలకు వందేభారత్ సూపర్ ఎక్స్‌ప్రెస్ రైలులో సామర్లకోట రైల్వేస్టేషన్‌కు చేరుకోనున్నారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారులకు అమరావతినుంచి గురువారం రాత్రి ఆదేశాలు అందాయి. సామర్లకోట రైల్వేస్టేషన్‌లో కాకినాడ జిల్లా జేసీ రాహుల్‌మీనా, అడిషనల్ ఎస్పీ, పలువురు ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు. ఇక్కడి నుంచి రోడ్డు మార్గం మీదుగా కాకినాడకు చేరుకోనున్నారు. కాకినాడ జేఎన్‌టీయూలో స్నాతకోత్సవం కార్యక్రమాలు ముగిసిన అనంతరం రాత్రి 7.15 గంటలకు కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్ నుంచి గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి విజయవాడ చేరుకుంటారు.

కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్

అమెరికాలోని బోస్టన్ గ్రూపు చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట) శుక్రవారం నిర్వహించే కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జేఎన్టీయూకే గౌరవ డాక్టరేట్‌ను అందజేయనున్నారు. ఈయన స్వస్థలం విజయవాడ. తండ్రి కోట నాగేశ్వరరావు సహకార సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేయగా తల్లి కనకదుర్గాంబ గృహిణి. ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. ఆయన కాకినాడలో ఇంజనీరింగ్, ఖరగ్‌పూర్ ఐఐటీలో పీజీ పూర్తి చేశారు. 1971లో న్యూయార్క్‌లోని బఫెలోలో పాస్‌వర్డ్ సిస్టమ్ విభాగాన్ని, 2003లో ఎన్ఈడీ ఎనర్జీని, 2013లో సౌత్ బోరోమాస్‌ను స్థాపించారు. ప్రస్తుతం బోస్టన్ గ్రూపు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

విద్యార్థులకు మరిచిపోలేని వేడుక

ప్రతి విద్యార్థి జీవితంలో మరిచిపోలేని వేడుక ఇది. అమెరికాకు చెందిన బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తాం. కులపతి హోదాలో హాజరవుతున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్ విద్యార్థులకు పట్టాలు, పతకాలు, పరిశోధక విద్యా ర్థులకు పీహెచ్‌డీ పట్టాలు అందజేస్తారు. స్నాతకోత్సవాన్ని ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లుచేస్తున్నాం.

-సీఎస్ఆర్కే ప్రసాద్, ఉపకులపతి

పట్టిసీమ ఎత్తిపోతల పథకం వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకట్రాజు పూజలు

పట్టిసీమ పరవళ్లు

ఎత్తిపోతల పథకం నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల

పోలవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి పరవళ్లు తొక్కింది. భారీ జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకట్రాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గురువారం పంప్ హౌస్‌లో 8, 13, 17, 26, 33, 35 నెంబర్ల మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ముందుగా వేద పండితులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పట్టిసీమ ఎత్తిపోతల మోడల్ హౌస్‌లో పట్టిసీమ డెలివరీ ఛానల్ నమూనా ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించారు. తర్వాత మంత్రి తాడిపూడి ఎత్తిపోతల పథకాన్ని స్విచాన్ చేసి ప్రారంభించి పట్టిసీమ ఎత్తిపోతల పథకం డెలివరీ ఛానల్ వద్ద గోదావరి మాతకు చీరసారెలు సమర్పించారు. ప్రాజెక్టు ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఈఈ ఏసుబాబు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు గడ్డమనుగు సాయి, గునపర్తి చిన్ని, బొడ్డు కృష్ణ, నునకాని రాంబాబు, కుంచే దొరబాబు, కరిబండి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బట్రస్ డ్యాం పనుల పరిశీలన

పోలవరం ప్రాజెక్టులో బట్రస్ డ్యాం నిర్మాణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ప్రాజెక్టు పనుల ప్రగతిని ఎస్ఈ రామచంద్రారెడ్డి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎగువ కాఫర్ డ్యాం సీపేజీ అవాంతరాలతో పనులు జాప్యం కాకుండా బట్రస్ డ్యాం నిర్మాణం చేపట్టామన్నారు. వర్షాల సీజనులో సైతం డయాఫ్రంవాల్ పనులు నిరాటకంగా కొనసాగడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డయాఫ్రంవాల్ నిర్మాణం 360 మీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.

అత్తెసరు.. ఆరాటం!

అవునంటే కాదని.. కాదంటే అవునని.. ఆది నుంచి వైసీపీ తీరే ఇది. ఏడాది పొడవునా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి నానా తిప్పలు పడ్డారు. కూటమి ఏడాది పాలనపై టీడీపీ పెద్దఎత్తున ప్రజాక్షేత్రం వైపు కదిలింది. జనం నీరాజనాలు పడుతున్నారు. అదే సమయంలో బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ అంటూ వైసీపీ కొత్తదారి వెతుక్కుంది. అత్తెసరు నుంచి కాస్త ఎదగాలని తాపత్రయపడుతోంది. అధినాయకత్వం పిలుపునిచ్చింది కదా.. ఏదోచేస్తే పోలా అనే భావనలో అత్యధికులు ఉన్నారు.

- కేడర్‌లో ఉత్సాహం లేకున్నా అదేతీరు
- దుమ్మెత్తిపోయడమే అసలు లక్ష్యం
- పెద్దల మెప్పుకోసమే తంటాలు
- గోదావరి జిల్లాల్లో వైసీపీ కొత్త సీను

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

అధికారం కోల్పోయిన వైసీపీ ఏదోరకంగా జనం ముందుకు వెళ్లేందుకు ముప్పతిప్పలు పడుతోంది. నిస్తేజంగా ఉన్న కేడర్‌లో కాస్త ఉత్సాహం నింపేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఒక్కస్థానం కూడా గెలవలేక వైసీపీ చతికిలపడింది. దీనికితోడు నియోజకవర్గ స్థాయిలో ఐదేళ్లపాటు ఎమ్మెల్యేలుగా కొనసాగిన వారు ఇప్పుడు ఎక్కడో ఉన్నారు. ఏలూరు జిల్లాలో మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుకు జిల్లా సారథ్య పగ్గాలు అప్పగించారు. అప్పటి నుంచి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కొంతలో కొంత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు పార్టీకి అత్యంత విధేయుడైన ఆళ్లనాని టీడీపీలో చేరడంతో వైసీపీ పూర్తిగా పట్టు తప్పింది. అధికారంలో ఉన్నన్నాళ్లు ఎవరికి అందనంత స్థాయిలో వెలగబెట్టిన నేతలంతా పూర్తిగా సైలెంట్ అయ్యారు. ఒకవైపు పార్టీ పలు ఆందోళనలకు పిలుపు నిచ్చినప్పటికీ మొక్కుబడిగా కానిస్తున్నారు. ఇప్పుడేమో ఏడాది పాలన పూర్తైన సందర్భంగా తెలుగుదేశం నేరుగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో పరుగులు పెడుతోంది. పల్లె, పట్టణం తేడా లేకుండా జనం కూడా నేతలకు ఎదురేగుతున్నారు. అత్యంత కీలకమైన తల్లికి వందనం పేరిట లబ్ధిదారులను ఆకట్టుకోవడంలో టీడీపీ కొంత సక్సెస్ అయ్యింది. దీనికి భిన్నంగా చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందనే కోణంలో వైసీపీ జనం మధ్యకు వెళ్లాలని భావిస్తోంది. పార్టీ అధ్యక్షుడు జగన్ ఆదేశాలతో తొలుత తొత్రుపాటు కనిపించింది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, వైసీపీకి సానుకూలంగా కార్యాచరణ రూపొందించుకుంది. నియోజకవర్గస్థాయిలో కార్యక్రమాలు చేసే సత్తువ కొన్నిచోట్ల కనిపించకపోవడంతో సీనియర్ నేతలకు బాధ్యతలను అప్పగించారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఈ నెలాఖరు వరకు నాలుగంచెలుగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అదీ కూడా సంఖ్యాపరంగా గతంలో కంటే భిన్నంగా వ్యవహరించాలని వైసీపీ తాపత్రయపడుతోంది. గత పాలన సమయంలో తమ తప్పిదాలను కప్పిపుచ్చుకుని ఇప్పుడే మో కొత్తగా రంధ్రాన్వేషణ చేయడానికి ఆ పార్టీ సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమం ప్రకటించిన వెంటనే పార్టీ కేడర్‌లో పెద్దగా స్పందన కనిపించలేదన్న విషయాన్ని ఆ పార్టీలో కొంత మంది గుసగుసలా డారు. ఏడాది స్వల్పకాలంలోనే కూటమి విజయాలు కనిపిస్తున్నా, ఇదేమి పట్టనట్లుగా హామీలన్నీ డొల్ల అనే విధంగా క్షేత్రస్థాయిలో జనానికి చూపించేందుకు వైసీపీ సిద్ధమవుతోంది.

బలహీనంగా ఉన్నా..

నియోజక వర్గాల్లో వైసీపీ పూర్తిగా బలహీనంగా ఉన్న తరుణంలోనే భారీ కార్యక్రమాలకు పార్టీ పిలుపునివ్వడంపై కొందరు నివ్వెరపోతున్నారు. ఈ కార్యక్రమాలను ఏదో రూపంలో విజయవంతం చేసే దిశగా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ సారథ్యంలో శుక్రవారం ఏలూరు, భీమవరంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. సీనియర్ నేతలను రంగంలోకి దింపి కొంతలో కొంత నియోజకవర్గాల్లో కదలిక తేవాలని భావిస్తున్నారు. తొలుత ఏలూరులో సమావేశం నిర్వహించాలని తల పెట్టినా, దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి క్యాంపు కార్యాలయం ఉన్న కొండలరావుపాలెంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇటీవల అబ్బయ్య చౌదరి విదేశాల నుంచి వచ్చి నియోజకవర్గ రాజకీయాల్లో పాలుపంచుకుంటున్నారు. పోలవరం నియోజకవర్గంలో తెల్లం బాలరాజు వెనుకబడిన తర్వాత అక్కడ పార్టీ కార్యక్రమాలే మందగించాయి. ఉంగుటూరుకు సంబంధించి అడపాదడపా కార్యక్రమాల్లో కేడర్ పాలు పంచుకుంటున్నారు. చింతలపూడి నియోజకవర్గంలో పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఇలాంటి తరుణంలో ఎదురేగి కార్యక్రమాలు చేయడం ఎంత క్లిష్టమో పార్టీ నేతలకు అర్థం కావడం లేదని సీనియర్లే వ్యాఖ్యానిస్తున్నారు. సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కలుగజేసుకుంటే తప్ప ముందుకు సాగడం కష్టమనే భావన లేకపోలేదు. జిల్లా విస్తృతస్థాయి సమావేశం పేరిట తొలి యత్నాలు ప్రారంభించారు.

ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదు

మాజీ మంత్రి కారుమూరి

తణుకు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని, భీమవరంలో శుక్రవారం జరిగే బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తణుకులోని వైసీపీ కార్యాలయంలో గురువారం పార్టీ నాయకుల సమావేశం అనంతరం విలేకరుల తో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏడాదైనా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేకపోయిందన్నారు. ఒక్క ఏడాదిలోనే రూ. 1లక్ష 60 వేల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. వీటిలో రూ. 1లక్ష 7 వేల కోట్లు ఏమైపోయాయో చెప్పడం లేదన్నారు. ప్రతీ మంగళవారం అప్పుల కోసం తిరిగే రోజుగా నిలిచిపోయిందన్నారు.

తహసీల్దార్‌కు సమస్యలు వివరిస్తున్న తాట్కూరుగొమ్మ కాలనీ నిర్వాసితులు

కాంటూరు మార్పుతో అన్యాయం

అధికారుల నిర్లక్ష్యం.. పోలవరం నిర్వాసితుల గగ్గోలు..

వేలేరుపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ముంపునకు గురయ్యే తమ గ్రామాన్ని 41వ కాంటూరులో చేర్చకుండా 45వ కాంటూరులో చేర్చడంతో తీవ్ర అన్యాయం జరుగుతుందని పోలవరం నిర్వాసితులు గగ్గోలు పెడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న పరిష్కరించకపోవడంతో తాట్కూరుగొమ్మ కాలనీ ప్రజలు తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. అధికారుల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. తహసీల్దార్ సత్యనారాయణ నిర్వాసితులను పిలిచి మాట్లాడారు. ఎనిమిదేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులకు సమస్య వివరించినప్పటికి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. గత జనవరిలో రోడ్డు పక్క వీధిలో ఉంటున్నవారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇచ్చిన ప్రభుత్వం తమ విషయంలో అన్యాయంగా వ్యవహరిస్తుందన్నారు. తమ గ్రామాన్ని 41వ కాంటూర్‌లో చేర్చాలని అనేకసార్లు జిల్లా కలెక్టర్‌కు విన్నవించామన్నారు. దీనిపై తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ ఈవిషయం తన పరిధిలో లేదని నీటిపారుదల శాఖ అధికారులు పరిష్కరించాలన్నారు. దీనిపై కలెక్టర్‌కు నివేదిక పంపాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. ఇప్పుడు వరద సమయం ఆసన్నమైందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

సమస్యలు పరిష్కరించండి

కుక్కునూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్‌ను ధవళేశ్వరంలోని ఆయన కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు గురువారం కలిశారు. జనవరి 3న 41.15 కాంటూరు ముంపుకు గురవుతున్న నిర్వాసితులకు వ్యక్తిగత పునరావాస పరిహారం కోల్పోతున్న ఇళ్లకు పరిహారం జమ చేశారని అన్నారు. కొంత మందికి ఇంకా నష్టపరిహారం అందలేదన్నారు. వరదలకు ముందే మునిగే మరో నాలుగు గ్రామాలను కూడా ముంపు ప్రాంతంలో కలిపి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సమస్యలపై అడ్మినిస్ట్రేటర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చుంచు సత్యనారాయణ, గుర్రం ఉదయ్, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన కారులో చిక్కుకుపోయిన దంపతులు

కారు టైరు పేలి.. అదుపు తప్పింది

- ఈతకోట వద్ద ప్రమాదంలో పాలకొల్లు వాసి మృతి

రావులపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై కారు టైరు పేలడంతో అదుపు తప్పి మరో కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పాలకొల్లుకు చెందిన కొండా వెంకట లక్ష్మి నరసింహగుప్త(51) అతని భార్య వీరవెంకటలక్ష్మిదేవి గురువారం కారులో రాజమహేంద్రవరం బయలుదేరారు. రాజమహేంద్రవరానికి చెందిన కర్రి వెంకట సత్యసాయి రామారెడ్డి అతని భార్య దివ్యపద్మజ్యోతి కారులో పెనుగొండలో శుభ కార్యక్రమానికి బయలుదేరారు. రావులపాలెం మండలం ఈతకోట సమీపంలో నరసింహగుప్త ప్రయాణిస్తున్న కారు టైరు పేలిపోవడంతో అదుపు తప్పి డివైడర్‌ను దాటి రామారెడ్డి కారును ఢీకొంది. గుప్తా ప్రయాణిస్తున్న కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో భార్యభర్తలు కారులోనే ఇరుక్కున్నారు. వారిని స్థానికులు పోలీసులు, హైవే సిబ్బంది అతికష్టంతో బయటకు తీశారు. వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రగాయాలతో నరసింహ గుప్త అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. అదే సమయంలో మరోక కారులో ఉన్న రామారెడ్డి, పద్మజ్యోతికి గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని ఎస్ఐ రాము పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

రైలు నుంచి జారిపడి ఉపాధ్యాయుడి మృతి

ఏలూరు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయుడు జారిపడడంతో మృతి చెందాడు. ఏలూరులోని ఫిల్‌హౌస్‌పేటనకు చెందిన నేతల చంద్రశేఖర్ అజాద్ (51) రూరల్ మండలం శ్రీపర్రులో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఈ నెల 2న రాత్రి విజయవాడ వెళ్లడానికి కాకినాడ-తిరుపతి రైలు ఎక్కాడు. వట్లూరు వద్ద జారిపడి మృతి చెందాడు. రైల్వే ఎస్ఐ సైమన్ గురువారం ఉదయం పరిశీలించి మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

మహిళా సాధికారిత ధ్యేయం

శక్తి సదన్, గురుకుల పాఠశాల, వన్ స్టాప్ సెంటర్ పరిశీలించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

ఏలూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారిత ధ్యేయంగా ప్రభుత్వం, తాము పనిచేస్తున్నామని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఏలూరు జిల్లాలో గురువారం ఆమె విస్తృతంగా పర్యటించారు. హనుమాన్ జంక్షన్‌లో శక్తిసదన్, ముసునూరు గురుకుల పాఠశాల సందర్శించారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి వన్‌స్టాప్ సెంటర్‌లో మహిళలకు అందుతున్న సేవలను పరిశీలించారు. వన్‌స్టాప్ సెంటర్‌లో నమోదవుతున్న కేసులు, వైద్య సదుపాయంపై ఆరా తీశారు. టీటీడీ కల్యాణమండపం వద్ద ఉన్న వర్కింగ్ ఉమెన్ హాస్టల్‌ను సందర్శించారు. యువతులు ఎక్కువగా మో సపూరిత మాటలు, సోషల్ మీడియాకు ప్రభావితులై సమస్యలు ఎదుర్కొంటున్నారని శైలజ అన్నారు. గృహహింస, వేధింపులు, మహిళల అక్రమ రవాణా, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, కిడ్నాప్, బాల్య వివాహాలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆమె వెంట మహిళా, శిశు సంక్షేమశాఖ ఆర్జేడీ సుజాతరాణి, నోడల్ అధికారి స్వరాజ్యలక్ష్మి, సీడీపీవో రాజశేఖర్, ఈవో మల్లిక, సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ నిర్మల, మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఎం.సుబ్బారావు, తహసీల్దార్ గాయత్రి ఉన్నారు.

దెందులూరులో బాలికలతో మాట్లాడుతున్న రాయపాటి శైలజ

మహిళలు, ఆడపిల్లలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాయపాటి శైలజ అన్నారు. ముసునూరు గురుకుల బాలికల పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు, బోధన, భోజనం, రక్షణ, సమస్యలు తదితర విషయాలపై బాలికలతో మాట్లాడారు. అనంతరం భోజనశాలను, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి చైర్‌పర్సన్ బాలికలకు స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, సీడీపీవో పి.విజయకుమారి పాల్గొన్నారు.

బాలికల హక్కులు తెలుసుకోవాలి

దెందులూరు: బాలికలు హక్కులను తెలుసుకోవాలని, పట్టుదల ప్రణాళికతో కష్టపడి చదివితే బాల సదనం నుంచి అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని శైలజ అన్నారు. దెందులూరులోని ప్రభుత్వ బాలికల వసతి గృహం (బాలసదనం) పరిశీలించి సూపరింటెండెంట్ బేబి సరోజిని నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించి వారి డ్యాన్స్‌లను చూసి మెచ్చుకున్నారు. సీడీపీవో సునీల్ రాజశేఖర్, తహసీల్దార్ బత్తుల సుమతి ఉన్నారు.

అనంతరం దెందులూరులో రోజుకు 10 వేల మందికి ఎన్‌టీఆర్ అన్న క్యాంటీన్ ద్వారా భోజనాలు అందిస్తున్న అక్షయ పాత్రను శైలజ పరిశీలించారు.

అభయాంజనేయుడికి పూజలు

పెదపాడు: అప్పనవీడులో అభయాంజనేయస్వామిని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి చిత్రపటాన్ని చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు అందజేశారు.

కొవ్వూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్ట్‌లో జ్ఞాపిక అందజేసిన నియోజకవర్గ నాయకుడు ఎస్.రాజీవ్‌కృష్ణ

జంగారెడ్డిగూడెం కేంద్రంలో పొగాకు వేలం

వర్జీనియా పొగాకు ధరలో హెచ్చు తగ్గులు

జంగారెడ్డిగూడెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వర్జీనియా పొగాకు ధరలు గురువారం స్వల్పంగా పెరిగాయి. వారం రోజుల నుంచి హై గ్రేడ్ పొగాకు రూ.290 నుంచి రూ.300 ధర ఉండగా గురువారం రూ.315 పలికింది. జంగారెడ్డిగూడెం -1 వేలం కేంద్రంలో హై గ్రేడ్ పొగాకు ధర రూ.314 ఉండగా లోగ్రేడ్ పొగాకు రూ.220 నుంచి రూ.200కు తగ్గింది. జంగారెడ్డిగూడెం-2వ వేలం కేంద్రంలో హై గ్రేడ్ పొగాకు రూ.315 చేరగా లోగ్రేడ్ పొగాకు రూ.220 నుండి రూ.207 తగ్గింది. దేవరపల్లి వేలం కేంద్రంలో హై గ్రేడ్ పొగాకు రూ.314, లోగ్రేడ్ పొగాకు రూ.200, గోపాలపురం కేంద్రంలో హై గ్రేడ్ పొగాకు రూ.314, లోగ్రేడ్ పొగాకు రూ. 220, కొయ్యలగూడెంలో హై గ్రేడ్ పొగాకు రూ.314, లోగ్రేడ్ పొగాకు రూ.200కు తగ్గింది. హైగ్రేడ్ పొగాకు రూ.25 పెరిగిందని సంతోషించాలో లేదా లోగ్రేడ్ పొగాకు రూ.20 తగ్గిందని బాధపడాలో అర్థం కావడంలేదని రైతులు వాపోతున్నారు. కంపెనీల ఆటలో రైతులు నష్టపోకుండా చూడాలని రైతు నాయకులు పరిమి రాంబాబు, సత్రం వెంకట్రావు, ఘంటశాల గాంధీ, పొన్నగంటి అనిల్ కోరుతున్నారు.

గంజాయి నిర్మూలనకు ఆపరేషన్ విజయ్

- రైళ్లలో కూలీలతో రవాణా
- ఈగల్ టీమ్ నిఘా
- ఏలూరు రైల్వే స్టేషన్‌లో తనిఖీ

ఏలూరు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వలస కూలీల ఆర్థిక పరిస్థితిని ఆసరా చేసుకుని కొంతమంది అక్రమార్కులు రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గంజాయి నిర్మూలించడానికి ఆపరేషన్ విజయ్ ప్రారంభించామని ఈగల్ టీమ్ ఐజీ కె.రవికృష్ణ తెలిపారు. ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో గురువారం ఉదయం పోలీసులు, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీసు జాగిలాలతో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలను ఏలూరు నుంచి విజయవాడకు వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఏలూరు పెద రైల్వే స్టేషన్‌లో ఐజీ రవికృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్నారు. వారానికి రెండుసార్లు తనిఖీలు జరుగుతాయని స్పష్టం చేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో డ్రోన్, శాటిలైట్ సర్వేల ద్వారా గంజాయి ప్రాంతాన్ని గుర్తించి గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించామన్నారు. ఆ జిల్లాలో డ్రోన్ కనబడితే పోలీసులు ఉన్నట్లేనన్న భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. గంజాయి ఎవరైనా తాగినా ఎవరి వద్ద అయినా చూసినా వెంటనే 1972కు సమాచారం అందించాలని సూచించారు. ఎస్పీ కేపీఎస్ కిశోర్ మాట్లాడుతూ ఆపరేషన్ విజయ్‌లో భాగంగా ఏలూరు రైల్వే స్టేషన్లలో రైళ్ల తనిఖీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లాను గంజాయి రహిత జిల్లా తీర్చిదిద్దేందుకు అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జిల్లాలో 20 కేసుల్లో 700 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 45 మంది అరెస్టు చేసి 11 మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నామన్నారు.

జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ బ్రో అనే కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లలు మత్తుపదార్థాలకు అలవాటుపడితే పోలీసులకు సమాచారం అందించాలని, వారిపై ఎలాంటి కేసులు పెట్టబోమన్నారు. వారికి గం జాయి, మత్తు పదార్థాలు ఎవరు సరఫరా చేస్తున్నారో ఆరా తీసి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలను కౌన్సెలింగ్ సెంటర్లకు పంపిస్తామని ఎస్పీ తెలిపారు. తనిఖీల్లో ఈగల్‌టీమ్ ఎస్పీ నగేష్‌బాబు, ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్, రైల్వే డీఎస్పీ రత్నరాజు, రైల్వే పోలీసులు, జీఆర్‌పి పోలీసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఏలూరు రైల్వే స్టేషన్

పోలవరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత

- మలేరియా జ్వరాలుగా నిర్ధారణ

పోలవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): చేగొండపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 11 మంది విద్యార్థులు గురు వారం అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురి కాగా హాస్టల్ వార్డెన్ కుంజం సంకురుడు వారిని పోలవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యాధికారి గుణశేఖర్ మలేరియా జ్వరాలుగా నిర్ధారించి వైద్యసేవలందించారు. మధ్యాహ్నం నుంచి మరో 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా వారిని కూడా పోలవరం సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో అస్వస్థతకు గురి కావడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మలేరియా నివారణకు రెండు విడతలు హాస్టల్‌లో మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారని హాస్టల్ వార్డెన్ తెలిపారు. మిగిలిన విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించి వైద్య సేవలందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

యువతి అనుమానాస్పద మృతి

- గంటలోనే దహన సంస్కారాలు!
- పోలీసులకు అందని సమాచారం
- మృతిపై భిన్న కథనాలు

ఏలూరు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏలూరు నగరంలో ఒక యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతి చెందిన గంట వ్యవధిలోనే దహన సంస్కారాలు ఆ కుటుంబం మాత్రమే నిర్వహించడంపై మరిన్ని అనుమానాలు రేకెత్తించాయి. నగరంలోని శనివారపుపేటలో ఒక యువతి (20) గురువారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. సాధారణంగా పోలీసులకు ఫిర్యాదు అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియలు, దహన సంస్కారాలు నిర్వహిస్తారు. కానీ ఆ యువతి మరణించిన గంట వ్యవధిలోనే హడావుడిగా బంధువులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారు రాకుండానే దహన సంస్కారాలు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రంలోనే ఒక యువతి మరణంపై పోలీసులు ప్రాథమికంగా ఛేదించడంలో విఫలం చెందారనే విమర్శలు వస్తున్నాయి. సాధారణంగా యుక్త వయస్సులో ఉన్న వారు మరణిస్తే ఒక వేళ అనారోగ్యంతో మరణిస్తే వారికి ఉన్న వ్యాధులను, అందుకు సంబంధించి వాడుతున్న మందులను పరిశీలిస్తారు. ఇంకా అనుమానం కలిగితే అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి తదుపరి చర్యలు తీసుకుంటారు. 20 ఏళ్ల యువతి మరణిస్తే ఆ కుటుంబం తల్లడిల్లిపోతారు. బంధువులు, స్నేహితులు కడసారి చూపు వరకు మృతదేహాన్ని ఉంచుతారు. గంట వ్యవధిలోనే దహన సంస్కారాలు నిర్వహించారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉరి వేసుకున్న ఆనవాళ్లు కూడా లేవని ఆమె స్నేహితులు చెప్తున్నారు. యువతి మరణంపై స్నేహితులు పలు రకాలుగా కథనాలు చెబుతున్నారు. ఆమె మృతిపై పోలీసులు విచారణ చేస్తే అనుమానాలు నివృత్తి చేసిన వారు అవుతారని ఆమె స్నేహితులు చెబుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఈసంఘటనపై ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ఆన్‌లైన్ మోసం

1930కు బాధితురాలి ఫిర్యాదు

పోగొట్టుకున్న సొమ్ము రికవరీచేసి అందించిన ఎస్పీ

ఏలూరు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ట్రేడింగ్, బిట్ కాయిన్, క్రిప్టోకరెన్సీ వంటి ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయన్న ఆశతో ఒక యువతి మోసపోయింది. రూ.2.56 లక్షలు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు 1930కు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటనపై ఏలూరు టూటౌన్ పోలీసులు 2024లో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి దర్యాప్తు చేపట్టి చివరకు ఆ సొమ్ము మొత్తం రూ.2,56,000 రికవరీ చేసి బాధితురాలికి నగదు రూపంలో ఎస్పీ కేపీఎస్ కిశోర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందించారు. దీంతో బాధితురాలు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ కె.అశోక్ కుమార్, ఎస్ఐ మధువెంకట రాజా, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ దాసు, ఎస్ఐ వల్లి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల క్రమబద్ధీకరణపై ఆర్డీవో విచారణ

నిడమర్రు, జూలై 3(ఆంధ్రజ్యోతి): తోకలపల్లి, క్రొవ్విడి గ్రామాలకు చెందిన కొంతమంది స్థానికులు తాము నివాసముంటున్న ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలని ఏలూరు కలెక్టర్‌కు విన్నవించారు. దీనిపై ఏలూరు ఆర్డీవో అంబరీష్ ఆ గ్రామాలను గురువారం సందర్శించారు. జి.ఓ 30 ప్రకారం 150 గజాల లోపు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఇళ్లు కట్టుకుంటే వాటిని మాత్రమే క్రమబద్ధీకరిస్తామన్నారు. అంతేకానీ మాస్టర్ ప్లాన్, లేఅవుట్ స్థలాలు, కాలువలు, నదీపరివాహక ప్రాంతాలు, చెరువు గంతలను క్రమబద్ధీకరించడం జరగదన్నారు.

10న గురుపౌర్ణమి మహోత్సవాలు

ఏలూరుకార్పొరేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆదివారపుపేటలోని శ్రీ షిరిడీ సాయి ప్రేమ మందిర్ వద్ద గురుపౌర్ణమి మహోత్సవాలు ఈ నెల 10న నిర్వహిస్తున్నట్టు ఆలయ అధ్యక్షుడు ఇనుకొల్లి తాతారావు తెలిపారు. ఆ రోజు ఉదయం కాకడ హారతి, బాబా వారికి పంచామృత అభిషేకం, అనంతరం విశేష అలంకరణ, ప్రసాద వితరణ, మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం వేళల్లో కోలాటంతో రథోత్సవం, రాత్రి సేజ్ హారతితో గురుపౌర్ణమి ఉత్సవాలు ముగుస్తాయని ఆయన వివరించారు.

పిండి వంటలతో రాట్నాలమ్మకు సారె

సారెను సమర్పించిన మహిళలు, అలంకరణలో రాట్నాలమ్మ

పెదవేగి, జూలై 3(ఆంధ్రజ్యోతి): అమ్మలగన్న అమ్మ శ్రీరాట్నాలమ్మకు పుట్టింటి నుంచి భారీగా సారెను సమర్పించారు. పిండివంటలు, పండ్లు, చీరలతో కూడిన సారె శ్రీరాట్నాలమ్మకు రాట్నాలకుంట గ్రామానికి చెందిన మహిళలు సమర్పించారు. సారెను సమర్పించడం ద్వారా అమ్మ సంతోషిస్తుందని, తద్వారా సమృద్ధిగా వర్షాలు పడి, పంటలు పుష్కలంగా పండి, గ్రామం సుభిక్షంగా ఉంటుందని గ్రామస్థులు చెబుతున్నారు.

ఐచ్ఛిక సెలవులపై ప్రకటనకు ఫ్యాప్టో వినతి

ఏలూరు అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన అకడమిక్ కేలండర్ ప్రకారం అన్ని యాజమాన్యాల పాఠశాలలకు ఐచ్ఛిక సెలవు (ఓహెచ్)లను వినియోగించుకునేలా జిల్లా విద్యాశాఖ ప్రకటించాలని అభ్యర్థిస్తూ ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) జిల్లాశాఖ నాయకులు గురువారం డీఈవో వెంకటలక్ష్మమ్మకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ అకడమిక్ కేలండర్ ప్రకారం ఈ నెల 5న మొహర్రం, అక్టోబరు 10న యజ్‌దహుమ్ షరీఫ్, నవంబరు 5న కార్తీక పౌర్ణమి, డిసెంబరు 26న బాక్సింగ్ డేలను పురస్కరించుకుని ఆప్షనల్ హాలీడేస్‌గా ఇవ్వాలని కోరారు. ఫ్యాప్టో చైర్మన్ మోహన్‌రావు, సెక్రటరీ జనరల్ ఆదినారాయణ, సభ్యులు టి.రామారావు, శివరామ్, శామ్యూల్, తదితరులున్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

జంగారెడ్డిగూడెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె తీవ్రతరం చేస్తామని ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం పట్టణ అధ్యక్షుడు కంతేటి వెంకట్రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గురువారంతో మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది చేసే సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)జిల్లా అధ్యక్షుడు కె.విఘ్నేష్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం విఘ్నేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు ఏఐటీయూసీ అండగా ఉంటుందన్నారు. నిమ్మల సుబ్బారావు, కె. అప్పారావు, డి.ముసలయ్య, ఎన్.నూకరాజు, కె.అంజి, టి.శ్రీను, ఎస్‌కె.మున్నీ, సోమ కుమారి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి ఎంపీడీవోగా రత్నకుమార్

చింతలపూడి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఎంపీడీవోగా జె.మోజేశ్ రత్నకుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన మురళీ కృష్ణ పదవీ విరమణ చేయడంతో ఈవోఆర్‌డీగా పనిచేస్తున్న రత్న కుమార్‌కు ఎఫ్‌ఏసీ ఎంపీడీవోగా నియమించారు. రత్నకుమార్ మాట్లాడుతూ మండలంలోని 19 పంచాయతీలలో పారిశుధ్యం, తడిచెత్త, పొడిచెత్త సేకరణ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యశాఖ సహకారంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు.

వాహనాల తనిఖీలు

ఏలూరు క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాల మేరకు ఏలూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ తన సిబ్బందితో గురువారం సాయంత్రం జడ్పీ సెంటర్‌లో వాహనాలు తనిఖీ చేశారు. అతివేగం ప్రమాదకరమని, అనుమతికిమించి ఎక్కువ మంది ప్రయాణించకూడదని, విధిగా లైసెన్సు ఉండాలని, వాహనాలనుకు సంబంధించిన అన్ని రికార్డులు, ఇన్సూరెన్సు ఉండాలని వాహనదారులకు సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఎక్కువ మంది రోడ్డు ప్రమాదాల్లో తలకు దెబ్బ తగిలి మరణిస్తున్నారని హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు.

జడ్పీ సీఈవో పర్యటన

జంగారెడ్డిగూడెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జంగారెడ్డిగూడెం డివిజన్‌లోని పది మండలాలకు చెందిన సర్పంచులకు గురువారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన శిక్షణ నిర్వహించారు.ఈ శిక్షణకు జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని సర్పంచులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమం అనంతరం శ్రీహరి మండలంలోని పట్టెన్నపాలెంలో పర్యటించారు. చెత్త సేకరణపై పంచాయతీ సిబ్బంది పని తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణలో ఎంపోటీలుగా శ్రీలత, కె.శ్రీనివాసరెడ్డి, సిహెచ్.ఆశా అలేఖ్య, టి.ముత్తయ్య వ్యవహరించారు.

కె.గోకవరంలో డెంగీపై అవగాహన ర్యాలీ

లింగపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డెంగీ నివారణకు మన ఇంటినుంచే జాగ్రత్తలు పాటించడం ప్రారంభం కావాలని డాక్టర్ అబీదా, డాక్టర్ భాగ్యశ్రీ అన్నారు. మండలంలోని కె.గోకవరంలో డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. టైగర్ దోమల వల్ల డెంగ్యూ వస్తుందని జ్వరం, తలనొప్పి, చలి, దద్దుర్లు, దురద లాంటి లక్షణాలు కనపడితే వెంటనే డాక్టరును సంప్రదించాలని అన్నారు. డాక్టర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ వర్షాకాలంలో ఎక్కువగా డెంగీ ప్రబలే అవకాశం ఉందని జ్వరం, తలనొప్పి, రక్తకఫాలు వంటి లక్షణాలు కనిపిస్తే డెంగీగా గుర్తించాలన్నారు. దోమ తెరలు వాడిలని సూచించారు. అనూరాధ, నాగేంద్ర, నాగరత్నం, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కురెళ్లగూడెం ఎస్సీ కాలనీలో ...

భీమడోలు : పరిసరాల పరిశుభ్రతతో డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని అసిస్టెంట్ మలేరియా అధికారి గోపాలరావు సూచించారు. కురేళ్ళగూడెం ఎస్సీ కాలనీలో మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుల సలహాలను పాటించాలన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యులు ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతృప్తిగా..!

(5వ పేజీ తరువాయి)

ఇంటినుంచి బాక్స్ తెచ్చుకున్న విద్యార్థినులు

గురువారం 169 మందికి 143 మంది భోజనం చేశారు. సన్నబియ్యంతో ఆహార నాణ్యత పెరిగిందని విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. స్వల్ప సంఖ్యలో మాత్రమే విద్యార్థులు ఇంటి భోజనాన్ని తెచ్చుకుంటున్నారు. కొంతమంది ఆరోగ్యం సహకరించడం లేదని మరికొంతమంది పెద్దల సూచనల మేరకు భోజనం తెచ్చుకుంటున్నారు.

స్టేజ్ పైనే భోజనం

వరండాలో భోజనం చేస్తున్న విద్యార్థులు

జీలుగుమిల్లి: జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులు భోజనం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వేసిన రేకుల షెడ్డులోనే వర్షాకాలం వంట చేస్తున్నారు. విద్యార్థులు భోజనం చేసే వసతి లేకపోవడంతో కొందరు స్టేజ్‌పైన, మరికొందరు ఆఫీస్ రూం వరండాలో భోజనం చేస్తూ కన్పించారు. 340 మందికి 268మంది హాజరై మధ్యాహ్న భోజనం చేశారు. వీరితోపాటు ఇంటర్ విద్యార్థులు 50 మందికి వంట చేశారు. పలావ్, బంగాళాదుంప కర్రి, కోడిగుడ్డు వడ్డించారు. ఉదయం రాగి జావ ఇచ్చారు. ఈ ఏడాది 95 మంది విద్యార్థులు చేరారు. గతంలో వంట చేసే మధ్యాహ్న భోజన కార్మికులు ఇద్దరు అనారోగ్య కారణాలతో మానేశారు. వారిస్థానంలో మరో ముగ్గురు కొత్తగా వంట చేసేందుకు వస్తున్నారు. పూర్తిస్థాయిలో వీరి నియామకం జరగలేదు. దీనికి ఎస్‌ఎంసీ కమిటీ, అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుతం వంట వండి వడ్డించేవారు లేక వీరిని కొనసాగిస్తున్నట్టు ఉపాధ్యాయ సిబ్బంది చెప్పారు.

పెదవేగి మండలంలో ఎమ్మెల్యే చింతమనేని, రాజుపాలెంలో ఎమ్మెల్యే మద్దిపాటి, అడవికొలనులో గన్ని, ఏలూరులో ఎమ్మెల్యే చంటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజా సంక్షేమమే లక్ష్యం

ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు

పెదవేగి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం అనేది పాలనలో నిరంతర కొనసాగే ప్రక్రియ అని, దీన్ని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్వర్తిస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం కె.కన్నాపురం, తాళ్లగోకవరం, వేగివాడ, చక్రాయగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రభాకర్ గురువారం విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

● ఉంగుటూరు: మండలంలోని కాగుపాడులో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు కడియాల రవిశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. గ్రామంలో సమస్యలతో పాటు ప్రజా ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

● దెందులూరు: చల్లచింతలపూడిలో ఏఎంసీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్, మండల పార్టీ కార్యదర్శి నాగన బోయిన సత్యనారాయణ,పార్టీ అధ్యక్షుడు వేమన రాము గౌడ్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి కూటమి అందిస్తున్న పథకాలను తెలియజేస్తూ చింతమనేని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏఎంసీ డైరెక్టర్ బాలిన కుమారి, క్లస్టర్ ఇంచార్జిలు గారపాటి కొండయ్య చౌదరి, బోడేటి మోహన్‌బాబు, పెను బోయిన మహేశ్ యాదవ్, ఇప్పిలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

● ద్వారకాతిరుమల: ప్రభుత్వ ఏడాది సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగుకు విశేష స్పందన లభిస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. రాజుపాలెంలో సర్పంచ్ దేవరపల్లి నర్సమాదేవి రాయుడు బాబు ఆధ్వర్యంలో గురువారం రాత్రి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి ఇంటింటికి తిరుగుతూ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు.

● బుట్టాయగూడెం: అంతర్వేదిగూడెం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొని నిరుద్యోగులకు, మహిళలకు, రైతులకు అన్నివర్గాలకు ప్రభుత్వం చేపట్టబోయే పథకాలను వివరించారు. నాయకులు మొగపర్తి సోంబాబు, గద్దె అబ్బులు, కుందుల శ్రీను, ఆండ్రూ శ్యామ్‌కుమార్, కొమరం మల్లేశ్వరరావు, పూసం ముక్కమ్మ, తాతి దుర్గ, కంగాల రామమ్మ, బి.ముత్యాలరావు పాల్గొన్నారు.

● ఏలూరుటూటౌన్: 1వ డివిజన్‌లో ఎమ్మెల్యే చంటి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో సంతృప్తి చెందారన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలైన డ్రెయినేజీ, అంతర్గత రోడ్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఏఎంసీ చైర్మన్ పార్థసారథి, కూటమి నేతలు పాల్గొన్నారు.

● నిడమర్రు: కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలో నాణ్యమైన సుపరిపాలన అందించి ప్రజల మన్ననలు పొందిందని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. గురువారం నిడమర్రు మండలం అడవికొలనులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను వై టీడీపీ యాప్‌లో నమోదు చేశారు.

నేడు అల్లూరి విగ్రహావిష్కరణ

ఏలూరు రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం మొదటి గేటు వద్ద ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఎస్‌ఆర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పత్తిపాటి నాగ విఘ్నేశ్వరరావు తెలిపారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు వాకర్స్ అసోసియేషన్ సౌజన్యంతో పుస్తకాలు పంపిణీ, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వాకర్ సభ్యులంతా ఈకార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని నాగ విఘ్నేశ్వర విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ కూలీకి పాము కాటు

పోలవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పాము కాటుతో వ్యవసాయ కూలీ అస్వస్థతకు గురైన సంఘటన గూటాల గ్రామంలో గురువారం ఉదయం జరిగింది. దుమారపు బాలయోగి అనే వ్యవసాయ కూలీ ఉదయం పనికి వెళ్లగా అక్కడ పాము కరిచింది. గమనించిన స్థానికులు అతడిని పోలవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వైద్యాధికారి కృష్ణంరాజు ప్రథమ చికిత్స అందించారు. వర్షాకాలం వలన వ్యవసాయ కూలీలు, రైతులు ఇతరులు పాములు, తేళ్ళు విష కీటకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పాముకాటుకు గురైన వెంటనే సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాలని పాము కాటు మందులు ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు.

గొల్లగూడెంలో రోడ్లు పరిశీలన

ఉంగుటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు గ్రామాల్లో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. దీంతో గురువారం మండలంలోని కైకరం, చల్లాపురం, కౌలుపర్రు, దొంతవరం, నారాయణపురం, ఉంగుటూరు, గొల్లగూడెం, సింగరాజుపాలెం లింకు రోడ్లను ఎంపీడీవో రాజ్‌మనోజ్ పరిశీలించారు. సంబంధిత అధికారులు తాత్కాలిక చర్యల్లో భాగంగా రహదారులపై గుంతలను పూడ్చాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. కార్యదర్శి భైరాగి నర్సింహరాజు, సర్పంచ్ కరపా వెంకట శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్కవరం స్టేషన్ తనిఖీ

జంగారెడ్డిగూడెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): లక్కవరం పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ యు.రవి చంద్ర గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో ప్రేమగా మాట్లాడాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో పోలీసుల గస్తీ పెంచాలని అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరోధించాలని సూచించారు. 112 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీఐ ఎంవి.సుభాష్, ఎస్.ఐ. శశాంక ఉన్నారు.

6న ర్యాబిస్ టీకాలు

ఏలూరుటూటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): కుక్కల్లో రాబిస్‌వ్యాధి సోకకుండా ఈ నెల 6వ తేదీ రాబిస్‌వ్యాధి టీకాలు వేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ టీ.గోవిందరాజు తెలిపారు. ప్రపంచ అంటువ్యాధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జంతువులకు ఉచితంగా టీకాలు వేస్తున్నామన్నారు. జిల్లా పశువైద్యశాల కార్యాలయంలో టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గుర్తింపులేని పత్రికల వల్ల జర్నలిజానికి మచ్చ : ఎమ్మెల్యే

జీలుగుమిల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): గుర్తింపులేని పత్రికలు, యూట్యూబ్ ఛానళ్లు నిజమైన జర్నలిజానికి మచ్చ తెస్తున్నాయని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బాలరాజు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. పత్రికల పట్ల జర్నలిస్ట్‌పై తనకు గౌరవం ఉందన్నారు. తనపై ఓ పత్రికలో ఆరోపణలు చేస్తు పలు కథనాలు వచ్చాయన్నారు. ఆ పత్రిక యాజమాన్యం వృత్తిని అడ్డుపెట్టుకుని రూ.25లక్షలు డిమాండ్ చేసి బ్లాక్ మేయిల్ చేశారన్నారు. సొమ్ములు ఇవ్వలేదని అసత్య కథనాలు ప్రచురించారని, సంబంధిత ఇ-పేపర్ ఎండీ మూర్తి నాయుడిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ అనంతరం రిమాండ్ విధించారన్నారు. అతడిపై పరువు నష్టం దావా వేస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో సైతం ఆయా కథనాలు పోస్టు చేశారన్నారు. సోషల్ మీడియా వేదికగా అసత్య కథనాలు ప్రచారం చేస్తే ఉపేక్షించేదిలేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ఘనంగా మెకానిక్‌ల దినోత్సవం

ఏలూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : టూవీలర్ మెకానిక్‌లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఏలూరులో టూవీలర్ మెకానిక్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మెకానిక్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి డి జయరామిరెడ్డి, పితాని నాగరాజు, సెక్రటరీ మూగంట త్రినాథ్, పొలిశెట్టి సత్యనారాయణ, చాటపర్రు శ్రీను పాల్గొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మెకానిక్ నాగరాజు కుటుంబానికి యూనియన్ తరపున 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు వివరించారు.

పోలీస్ అధికారులను సత్కరించిన దృశ్యం

పోలీసులకు ఘనంగా సత్కారం

ద్వారకాతిరుమల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మంచి పోలీస్‌గా పేరు తెచ్చుకోవాలని భీమడోలు ఇన్స్‌పెక్టర్ జేయూ విల్సన్ కోరారు. భీమడోలు సర్కిల్ పరిధిలో బదిలీ అయిన 9 మంది పోలీసులకు ఆయన ఎస్ఐ సుధీర్‌తో కలిసి ద్వారకాతిరుమలలోని ఓ అతిథిగృహంలో ఘనంగా సత్కరించారు. భీమడోలు, ద్వారకాతిరుమల మండలాల పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్మికుల వినతి

ఏలూరుటూటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థలో పని చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు ఎమ్మెల్యే చంటిని కోరారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ నాయకులు అప్పలరాజు మాట్లాడుతూ కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. యూనియన్ నాయకులు నారాయణరావు, సుబ్బారావు, కె.శ్రీనివాస్, సీహెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ తనిఖీ చేసిన జేడీ

ఏలూరు రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి):ఏలూరు నగరంలోని బాలికల హాస్టల్ నెంబర్1ను గురువారం సాయంత్రం సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ వై విశ్వమోహన్‌రెడ్డి తనిఖీ చేశారు. హాస్టల్లో వసుతులను, విద్యార్థినులకు వండిన పదార్థాలు పరిశీలించారు. డ్రాప్‌ఔట్ లేకుండా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

సీపీఐ మహాసభలకు తరలిరావాలి

ఏలూరుకార్పొరేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): చింతలపూడిలో 5 నుంచి 7వ తేదీ వరకు జరిగే సీపీఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలకు అన్ని గ్రామాల నుంచి తరలిరావాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు గురువారం పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం చేస్తున్న ఉద్యమాలకు కార్యరూపం ఈ మహాసభల్లో జరుగుతుందన్నారు. సీపీఐ మహాసభలు విజయవంతానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకత్వం పేదలను, వ్యవసాయ కార్మికులను సమీకరించాలని వెంకటేశ్వరరావు కోరారు.

డిపాజిట్ల కోసం ఆందోళన చేస్తున్న ఖాతాదారులు

డిపాజిట్లు చెల్లించాలని ఆందోళన

టి.నర్సాపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): టి.నర్సాపురం సొసైటీ వద్ద కాలపరిమితి పూర్తయిన డిపాజిట్లు నగదు చెల్లించాలని డిపాజిట్ దారులు, సిబ్బందిని బయటకు పంపి గేట్లు వేసి గురువారం ఆందోళన నిర్వహించారు. 370మంది డిపాజిట్‌దారులు 34కోట్లు డిపాజిట్ చేయగా కాలపరిమితి పూర్తయినవారికి రూ.17కోట్లు వరకు చెల్లించారని మిగిలింది చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిపాజిట్లు చెల్లించకపోతే రెన్యూవల్ చేయాలి, లేదా రైతుల రుణాలకు జమ చేయాలన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

బుట్టాయగూడెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.వి.రమణ డిమాండ్ చేశారు. కె.ఆర్.పురం సివిల్ సప్లై గిరిజన కార్పొరేషన్ హమాలీల జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వివరిస్తూ ప్రచురించిన పుస్తకాన్ని విడుదల చేశారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కె.రాజేశ్, కె.కిశోర్, డి.రాజు, కె.సాయి, ఎం.రాజేశ్ కుమార్, కె.రవి, పి.ప్రసాద్, అనిల్ కుమార్, పి.రమణ పాల్గొన్నారు.

టీడీపీ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

కామవరపుకోట, జూలై 3(ఆంధ్రజ్యోతి): గుంటుపల్లి పంచాయతీ కొల్లువారిగూడెం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బేతిన వెంకట్రావును ఏకగ్రీవంగా ఎంపిక చేసింది.గురువారం ఏలూరుకు చెందిన ఏర్ని అశోక్ ఆధ్వర్యంలో పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయగా కేడరంతా ఏకగ్రీవంగా వెంకట్రావును ఎంపిక చేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. గుంటుపల్లి, జీలకర్రగూడెం, కొల్లువారిగూడెం, కంఠమనేనివారిగూడెం, కోదండ రామనగర్ తదితర ప్రాంతాలకు చెందిన టీడీపీ కేడరంతా ఈ ఎన్నికకు హాజరైంది. ఎంపీటీసీ కంఠమనేని పుష్పరాజ్యం, సర్పంచ్ గోరింక దాసు, టీడీపీ నాయకులు రేగుంట సురేష్, కంఠమనేని అంజిమూర్తి, ధర్మరాజు హాజరయ్యారు.

గడువు తీరిన పప్పు సరఫరా



జంగారెడ్డిగూడెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి ఈ నెల అంగన్‌వాడీలకు గడువు తీరిన కందిపప్పును సరఫరా చేసినట్టు అంగన్‌వాడీ అధికారులు గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందజేశారు. జంగారెడ్డిగూడెం మండలంలోని 54 రేషన్ దుకాణాలకు గత నెల 20 నుంచి అంగన్‌వాడీ సరుకులతో పాటు కందిపప్పును కూడా పంపారు. ప్యాక్ చేసిన ఆరు నెలల లోపు కందిపప్పును వాడాల్సి ఉంటుంది. అయితే ఈ నెల జనవరిలో ప్యాక్ చేసిన కందిపప్పు ప్యాకెట్లను పంపించారు. ఆనక ఆ కందిపప్పును వెనక్కి పంపాలని ఎంఎల్‌ఎస్ పాయింట్ అధికారులు డీలర్లకు తెలిపారు. గడువు తీరిన కందిపప్పును ముందుగానే తెలుసుకోకుండా పంపడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ అధికారులు గడువు తీరిన కందిపప్పును తీసుకోవద్దని, కొత్త కందిపప్పు కూడా ఎంఎల్‌ఎస్ పాయింట్‌కు చేరుకుందని అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో రైతుకు గాయాలు

ఉంగుటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి వద్ద ఉంగుటూరులో రైల్వే ట్రాక్ నుంచి హైవేపైకి గడ్డి మోపుతో వస్తున్న రైతు విడియాల రామారావును చేబ్రోలు నుంచి తాడేపల్లిగూడెం వెళుతున్న మోటార్ సైకిల్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఉంగుటూరుకు చెందిన రైతు విడియాల రామారావు తలకు తీవ్ర గాయమైంది. దీంతో హైవే అంబులెన్స్‌లో రామారావును తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడకు తరలించారు. రామారావుతో పాటు మోటారు సైక్లిస్టు పవన్‌కు కూడా గాయాలు కాగా అతనికి హైవే సిబ్బంది ప్రాథమిక చికిత్స చేశారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి : ఎమ్మెల్యే చంటి

ఏలూరుటూటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేలా అధికారులంతా కృషి చేయాలని ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పథకాలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో 15శాతం వృద్ధిరేటుతో కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలన్నారు. సమీక్షలో ఇడా చైర్మన్ శివప్రసాద్, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, అడిషనల్ కమిషనర్ చంద్రయ్య, సమగ్ర శిక్షప్రాజెక్టు పీడీ పంకజ్ కుమార్, సీపీవో వాసుదేవరావు, సోషల్ వెల్ఫేర్ జేడీ వై.విష్ణుమోహన్‌రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి ఎన్ఎస్.కృపావరం పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న పశు సంవర్ధక శాఖ అధికారులు

పశు సంవర్ధక శాఖ విరాళం

ఏలూరుటూటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): సామాజిక, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కే.వెట్రిసెల్వికి రూ.80వేలు విరాళం అందజేశారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోవిందరాజు రూ.80వేలు చెక్కు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులను అభినందించారు. పీ4 కార్యక్రమం, హాస్టల్స్, భవిత కేంద్రాలు, క్రీడాసౌకర్యాలు కల్పించడానికి నిధులు అవసరమని, మిగిలిన వారు కూడా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావాలన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సత్కారం

ఉంగుటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపురం వివేకానంద హైస్కూల్లో పనిచేసి వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు తోట పోతురాజు ఆధ్వర్యంలో సత్కరించారు. బదిలీ అయిన సురేంద్ర,గొల్లపల్లి రామారావు, రాణిశైలజ, బాలకృష్ణ, బి.రాణి, అయినాల శ్రీనివాసరావు తదితరులను సత్కరించి ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు.

ఆగస్టు 15 నాటికి పీ4 అర్హుల గుర్తింపు

ఏలూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయతలపెట్టిన పీ4 కార్యక్రమంలో బంగారు కుటుంబాల నమోదు, మార్గదర్శకులు గుర్తింపు పనులను ఆగస్టు 15వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశాలను పాటించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను కోరారు. రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం పలు అంశాలపై విజయానంద్ వీడియా కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో నిర్దేశిత సమయంలోనే అర్హులు, మార్గదర్శకులను గుర్తిస్తామని వివరించారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోయే ప్రాంతాలివే..

ఏలూరు రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి):ఏలూరు పవర్‌పేట, మాదేపల్లి సెక్షన్లలో ఉన్న హనుమాన్ నగర్, ఎన్టీయార్ కాలనీ, గ్రీన్ సిటీ, పెదపాడు రోడ్, శివనగర్, సాయినగర్, గణేష్ కాలనీ, కొత్తూరు ఇందిరమ్మ కాలనీ ప్రాంతాల్లో చెట్ల కొమ్మల తొలగించే పనుల కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కేఎం అంబేడ్కర్ తెలిపారు. ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి పరిధిలో సుంకరవారి తోట సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మాదేపల్లిరోడ్, సుంకరవారి తోట, ప్రేమాలయం, గాయత్రి నగర్, వెంకటాపురం, ఎంపీరోడ్, జాలిపూడి, లింగారావుగూడెం, కాట్లంపాడు, శ్రీపర్రు, మానూరు, ఎంఎంపురం, కలకుర్రు, ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.

● టినర్సాపురం: మండలంలోని టి.నర్సాపురం, తిరుమలదేవిపేట, మక్కినవారిగూడె సబ్‌సెక్షన్ల పరిధిలోని లైన్లు,లైన్‌పక్కన ఉన్న చెట్లు తొలగిస్తున్నందున శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు జంగారెడ్డిగూడెం డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీపీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు.

● ఉంగుటూరు : మండలంలోని గొల్లగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని కైకరం సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల నరికివేతకై శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అంబేడ్కర్ తెలిపారు.

● పెదవేగి: పెదవేగి విద్యుత్ ఉపకేంద్రంలో విద్యుత్ లైన మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అంబేడ్కర్ తెలిపారు. పెదవేగి, రామసింగవరం, ఆసన్నగూడెం గ్రామాలతోపాటు గుడిగుంట విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని ఎంఆర్‌సీ కాలనీ, కొప్పులవారి గూడెం, నాగన్నగూడెం గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. విజయరాయి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విజయరాయి, గాంధీనగర్, జంగాలవారిపేట, ముత్తనవీడు గ్రామాల్లో ఆర్డీఎస్ఎస్ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అంబేడ్కర్ తెలిపారు.

పబ్లిక్ ప్రకటన

ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా దేవదాయ ధర్మదాయ శాఖ,ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం, పెదనింద్రకొలను గ్రామంలో వేంచేసియున్న **శ్రీ కోదండ రామాలయము (బి.సి.కాలనీ)** ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ మరియు హిందు రెలిజియన్ ఇన్స్‌ట్యూషన్స్ ఎండోమెంట్ చట్టం సెక్షన్ 30/1987 ప్రకారం ప్రచురణ, రిజిస్ట్రేషన్ చేయుట కొరకు ప్రతిపాదించడమైనది. కావున సదరు సంస్థను ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ మరియు హిందు రిలిజియన్ ఇన్స్‌ట్యూషన్స్ ఎండోమెంట్స్ చట్ట ప్రకారం ప్రచూరణ మరియు రిజిస్ట్రేషన్ చేయుటలో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఆక్షేపణలు వున్న యెడల ఈ ప్రకటన తేదికి 10 రోజులలో లిఖిత పూర్వకముగా శ్రీయుత జిల్లా ఎండోమెంట్స్ అధికారి దేవదాయ ధర్మదాయ శాఖ ఏలూరు వారి కార్యాలయం వారికి తెలుపగలరని తెలియచేయడమైనది.

ట్రస్టీ
శ్రీ కోదండ రామాలయం
పెదనింద్రకొలను (బి.సి.కాలనీ)

పెదనింద్రకొలను
ది.03.07.2025

పబ్లిక్ ప్రకటన

ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా దేవదాయ ధర్మదాయ శాఖ,ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం, పెదనింద్రకొలను గ్రామంలో వేంచేసియున్న **శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి దేవస్థానం** ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ మరియు హిందు రెలిజియన్ ఇన్స్‌ట్యూషన్స్ ఎండోమెంట్ చట్టం సెక్షన్ 30/1987 ప్రకారం ప్రచురణ, రిజిస్ట్రేషన్ చేయుట కొరకు ప్రతిపాదించడమైనది. కావున సదరు సంస్థను ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ మరియు హిందు రిలిజియన్ ఇన్స్‌ట్యూషన్స్ ఎండోమెంట్స్ చట్ట ప్రకారం ప్రచూరణ మరియు రిజిస్ట్రేషన్ చేయుటలో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఆక్షేపణలు వున్న యెడల ఈ ప్రకటన తేదికి 10 రోజులలో లిఖిత పూర్వకముగా శ్రీయుత జిల్లా ఎండోమెంట్స్ అధికారి దేవదాయ ధర్మదాయ శాఖ ఏలూరు వారి కార్యాలయం వారికి తెలుపగలరని తెలియచేయడమైనది.

ట్రస్టీ
శ్రీ పెదింట్లమ్మ అమ్మవారి దేవస్థానం
పెదనింద్రకొలను

పెదనింద్రకొలను
ది.03.07.2025

డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ

ఆగిరిపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): డెంగీ వ్యాధి నివారణ మాసోత్సవంలో భాగంగా ఆగిరిపల్లిలో ఆగిరిపల్లి వైద్యాధికారి జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డెంగీ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తాగునీటి నిల్వల వద్ద చెత్త తొలగించడం, దోమల వృద్ధి నిరోధక చర్యలు తీసుకోవడంపై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి వ్యతిరేకంగా రిలే దీక్ష

మండవల్లి జూలై 3(ఆంధ్రజ్యోతి): పేదల ఇళ్ల స్థలాల్లో పోలీస్ స్టేషన్ నిర్మాణం నిలుపుదల చేసి, ఇళ్లస్థలాల పట్టాలను పేదలకు ఇవ్వాలని కోరుతూ మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారం 11వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో జయ, పద్మ, సింహాచలం, నాగమణి, మంగమ్మ, వెంకటేశ్వరమ్మ, వీరమ్మ, కనకదుర్గ వెంకటేశ్వరమ్మ, సువర్ణకమలకుమారి, జశ్విత దేవమాత, సుజాత, మరియమ్మ, రుతమ్మ, అనిత మేరి, సుధాకరరావు పాల్గొన్నారు.

ముసునూరు గురుకుల పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న శైలజ

మహిళా సాధికారిత ధ్యేయం

» రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

ఏలూరు, జూలై3(ఆంధ్రజ్యోతి):మహిళా సాధికారిత ధ్యేయంగా ప్రభుత్వం, తాము పనిచేస్తున్నామని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఏలూరు జిల్లాలో గురువారం ఆమె విస్తృతంగా పర్యటించారు. హనుమాన్ జంక్షన్‌లో శక్తిసదన్, ముసునూరు గురుకుల పాఠశాల సందర్శించారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి వన్‌స్టాప్ సెంటర్‌లో మహిళలకు అందుతున్న సేవలను పరిశీలించారు.

మహిళలు, ఆడపిల్లలకు రక్షణ

ముసునూరు: మహిళలు, ఆడపిల్లలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని శైలజ అన్నారు. ముసునూరు గురుకుల బాలికల పాఠశాలలో బాలికల సంఖ్య, సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు తదితర వివరాలను ప్రిన్సిపాల్ కె.లక్ష్మీకుమారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులకు వెళ్లారు. ఉపాధ్యాయుల పనితీరు, బోధన, భోజనం, రక్షణ, సమస్యలు తదితర విషయాలపై బాలికలతో మాట్లాడారు. ఏమైనా సమస్యలుంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని, అప్పటికి పరిష్కారం కాకపోతే హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181, 100, 112లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో సుమారు వెయ్యి మీటర్ల పొడవున చుట్టూ ప్రహరీ, సీసీరోడ్డు, డైనింగ్ హాల్ నిర్మాణాలతోపాటు ఇంటర్మీడియట్ సౌకర్యాన్ని కల్పించాలని ఎస్ఎంసీ చైర్మన్ సాయిల పండిగియ్య, వైస్ చైర్మన్ కండేపు రాధిక, కమిటీ సభ్యులు ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఆమె స్పందిస్తూ ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం భోజనశాలను, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి బాలికలకు వడ్డన చేసి, వారితో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, ఐసీడీఎస్ సీడీపీవో పి.విజయకుమారి, తహసీల్దార్ కేవీ రమణ, మాజీ డీసీ చైర్మన్ తుమ్మల లక్ష్మణరావు, వీఆర్వోలు, ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కులు తెలుసుకోవాలి

దెందులూరు/పెదపాడు:బాలికలు హక్కులను తెలుసుకోవాలని, పట్టుదల ప్రణాళికతో కష్టపడి చదివితే బాల సదనం నుంచి అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని శైలజ అన్నారు. దెందులూరులోని ప్రభుత్వ బాలికల వసతిగృహం (బాలసదనం) పరిశీలించి సూపరింటెండెంట్ బేబి సరోజిని నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెదపాడు మండలం అప్పనవీడులోని అభయాంజనేయస్వామిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పట్టిసీమ ఎత్తిపోతల పథకం వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకట్రాజు పూజలు

పట్టిసీమ పరవళ్లు

ఎత్తిపోతల పథకం నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల

పోలవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి పరవళ్లు తొక్కింది. భారీ జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకట్రాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గురువారం పంప్ హౌస్‌లో 8, 13, 17, 26, 33, 35 నంబర్ల మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. తొలుత వేద పండితులతో పూజలు నిర్వహించారు. అనంతరం పట్టిసీమ ఎత్తిపోతల మోడల్ హౌస్‌లో పట్టిసీమ డెలివరీ ఛానల్ నమూనా ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలించారు. తర్వాత మంత్రి తాడిపూడి ఎత్తిపోతల పథకాన్ని స్విచ్‌ఆన్ చేసి ప్రారంభించి పట్టిసీమ ఎత్తిపోతల పథకం డెలివరీ ఛానల్ వద్ద గోదావరి మాతకు చీరసారెలు సమర్పించారు. ప్రాజెక్టు ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఈఈ ఏసుబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బట్రస్ డ్యాం పనుల పరిశీలన

పోలవరం ప్రాజెక్టులో బట్రస్ డ్యాం నిర్మాణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ప్రాజెక్టు పనుల ప్రగతిని ఎస్ఈ రామచంద్రారెడ్డి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎగువ కాఫర్ డ్యాం సీపేజీ అవాంతరాలతో పనులు జాప్యం కాకుండా బట్రస్ డ్యాం నిర్మాణం చేపట్టామన్నారు. వర్షాల సీజనులో సైతం డయాఫ్రంవాల్ పనులు నిరాటకంగా కొనసాగడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డయాఫ్రంవాల్ నిర్మాణం 360 మీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.

సంతృప్తిగా..!

(5వ పేజీ తరువాయి)

గురువారం 169 మందికి 143 మంది భోజనం చేశారు. సన్న బియ్యంతో ఆహార నాణ్యత పెరిగిందని విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. స్వల్ప సంఖ్యలో మాత్రమే విద్యార్థులు ఇంటి భోజనాన్ని తెచ్చుకుంటున్నారు. కొంతమంది ఆరోగ్యం సహకరించడం లేదని మరికొంతమంది పెద్దల సూచనల మేరకు భోజనం తెచ్చుకుంటున్నారు.

తామరకొల్లులో జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్నభోజనం తింటున్న విద్యార్థులు

స్టేజ్ పైనే భోజనం

జీలుగుమిల్లి: జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులు భోజనం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వేసిన రేకుల షెడ్డులోనే వర్షాకాలం వంట చేస్తున్నారు. విద్యార్థులు భోజనం చేసే వసతి లేకపోవడంతో కొందరు స్టేజ్‌పైన, మరికొందరు ఆఫీస్ రూం వరండాలో భోజనం చేస్తూ కన్పించారు. 340 మందికి 268మంది హాజరై మధ్యాహ్న భోజనం చేశారు. వీరితోపాటు ఇంటర్ విద్యార్థులు 50 మందికి వంట చేశారు. పలావ్, బంగాళాదుంప కర్రి, కోడిగుడ్డు వడ్డించారు. ఉదయం రాగి జావ ఇచ్చారు. ఈ ఏడాది 95 మంది విద్యార్థులు చేరారు. గతంలో వంట చేసే మధ్యాహ్న భోజన కార్మికులు ఇద్దరు అనారోగ్య కారణాలతో మానేశారు. వారిస్థానంలో మరో ముగ్గురు కొత్తగా వంట చేసేందుకు వస్తున్నారు. పూర్తిస్థాయిలో వీరి నియామకం జరగలేదు. దీనికి ఎస్ఎంసీ కమిటీ, అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుతం వంట వండి వడ్డించేవారు లేక వీరిని కొనసాగిస్తున్నట్టు ఉపాధ్యాయ సిబ్బంది చెప్పారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244

నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475

పాఠశాలకు వెళ్లేదెలా ?

కలిదిండి, జూలై 3(ఆంధ్రజ్యోతి): గుర్వాయిపాలెంలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రహదారి బురదమయంగా ఉంది. విద్యార్థులు పలు అవస్థలు పడుతున్నారు. నడిచి వెళ్లడానికి వీల్లేకుండా బురద పేరుకుపోయింది. విద్యార్థులు కాలు జారి బురదలో పడుతున్నారు. పలువురు విద్యార్థులు రెండు రోజులుగా పాఠశాలకు వెళ్లడం లేదని గ్రామస్థులు తెలిపారు. పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారిని నిర్మించాలని పలువురు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు వెళ్లే రహదారిని నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాఠశాలకు వెళ్లే రహదారి బురదమయం

'అల్లూరు'లో పందుల బెడద

ముదినేపల్లి, జూలై3(ఆంధ్రజ్యోతి):అల్లూరు గ్రామంలో పందుల బెడద ఎక్కువగా ఉంది. నివాసాల మధ్యనే పందులు సంచరిస్తూ పరిసరాలను కలుషితం చేస్తున్నాయి. గ్రామంలోని పలు రహదారులు పందుల వల్ల పరిశుభ్రతను కోల్పోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పందుల పెంపకందారులు వాటిని గ్రామంలోకి వదిలేయడంతో ఇళ్ల ఆవరణలోకి ప్రవేశిస్తున్నాయి. పందుల సమస్యను పరిష్కరించాలని గ్రామ టీడీపీ నాయకుడు దాసరి శ్రీను పంచాయతీ అధికారులకు పలుసార్లు అర్జీలు అందించినా చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా ఇళ్ల నివాసాల మధ్య పందులు సంచరించకుండా ఊరు శివారులో పెంచుకునేలా పెంపకందారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అల్లూరులో ఇళ్ల మధ్యే సంచరిస్తున్న పందులు

నూజివీడులో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి సారథి.. సూరంపాలెంలో ఇంటింటికి వెళ్లిన టీడీపీ నాయకులు.. దిగవల్లి, గోపవరం గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

» 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాలు

» ప్రభుత్వ ఏడాది పాలనపై ఇంటింటికి వెళ్లి వివరించిన టీడీపీ నాయకులు

చాట్రాయి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల నాయకుడు నక్కా రాము అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గురువారం సూరంపాలెంలో టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి పింఛన్లు రూ.4వేలకు పెంచడంతోపాటు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.13 వేలు తల్లుల ఖాతాలలో జమ చేశారని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నారని వివరించారు. టీడీపీ నాయకులు గుడిమళ్ల బ్రహ్మయ్య, దార్ల సురేష్‌కుమార్, కందుల శివన్నారాయణ, ధర్మారావు, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

● నూజివీడు టౌన్: దిగవల్లి గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దిగవల్లి మాజీ సర్పంచ్ ముదగన గిరిబాబు, టీడీపీ నాయకులు ఏడుకొండలు, సత్యనారాయణ, చందమాల సుందరరావు, సుభాకర్, కోటేశ్వరరావు, నరసింహారావు పాల్గొన్నారు.

●ముసునూరు: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఉప్పలపాటి గణేష్ అన్నారు. గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి టీడీపీ' కార్యక్రమాన్ని గోపవరంలో ఎస్సీ కాలనీలో టీడీపీ నాయకులు నిర్వహించారు. ప్రజా సమస్యలను టీడీపీ యాప్‌లో పొందుపర్చి, కరపత్రాలను అందజేశారు. ముసునూరు ఎస్సీ బీసీ కాలనీల్లో నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి కొండేటి ఉదయ్‌కిరణ్, క్లస్టర్ కో-ఆర్డినేటర్ గోగం వడ్డీకాసులు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాకనాటి సీతారామ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు గార్లపాటి నరసింహారావు, బూత్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. టీడీపీ నాయకులు నక్కా యోహాను, తోట శ్రీనివాసరావు, సాయిల జగ్గయ్య, కర్ర ఏసుపాదం పాల్గొన్నారు.

● ఆగిరిపల్లి:'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా తోటపల్లి గ్రామంలో గురువారం టీడీపీ నాయకుడు ఆరేపల్లి శ్రీనివాసరావు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తి : మంత్రి పార్థసారథి

నూజివీడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణంలో గురువారం సాయంత్రం పలు శాఖల అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అమలు తీరుపట్ల ప్రజలను అడిగి తెలుసుకోగా ప్రతీ ఒక్కరూ తమకు పథకాలు ద్వారా లబ్ధి చేకూరిందని ప్రధానంగా తల్లికి వందనం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంత మందికి రూ.13వేలు చొప్పున బ్యాంకులలో జమ అయ్యాయన్నారు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నామన్నారు. పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ముగిసిన అడ్మిషన్ల ప్రక్రియ

నూజివీడు టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నూజివీడు మండలం రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోగల నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసింది. గత నెల 30నుంచి ప్రారంభమైన అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి రెండో రోజు మొత్తం 547 మంది విద్యార్థులకు కాల్ లెటర్లు పంపించగా 447 మంది రిజిస్టర్ అయ్యారు. వీరిలో 429 మంది అడ్మిషన్లు పొందగా బాలురు 116 మంది, బాలికలు 313 మంది అడ్మిషన్లు పొందారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో, ఎంఈవో-2

ఆగిరిపల్లిలో మధ్యాహ్న భోజనం పరిశీలన

ఆగిరిపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆగిరిపల్లి హైస్కూల్లో గురువారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో భార్గవి, ఎంఈవో-2 కొవ్వలి ఆనందకుమార్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, వండిన భోజనంతో పోల్చుకుని నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. కార్యక్రమంలో హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం బీవీఎస్ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోతవరపాడు గ్రామంలో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం తడి,పొడి చెత్తపై సిబ్బందికి సూచనలు చేశారు.

ఘనంగా ఎస్వీ రంగారావు జయంతి

కైకలూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): నట చక్రవర్తి ఎస్వీ రంగారావుకు భారతరత్న బిరుదు వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు అన్నారు. గురువారం ఎస్వీ రంగారావు 107వ జయంతిని ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చుండూరు రంగారావు ఆధ్వర్యంలో కైకలూరు-కోరుకొల్లు రోడ్డు సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ ఆ మహానటుడి విగ్రహాన్ని కైకలూరులో ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు కేవీఎన్ఎం నాయుడు, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కేకే బాబు, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ చైర్మన్ టేకి వెంకటసత్యనారాయణ, అనుబోజు భాస్కరరావు, కమ్మిలి సుబ్బారావు, నంబూరు కృష్ణంరాజు, గిరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని వ్యక్తి దుర్మరణం

ముదినేపల్లి, జులై 3(ఆంధ్రజ్యోతి): అతివేగంగా వచ్చి ఆటో ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలైన ఘటన బుధవారం అర్ధరాత్రి ముదినేపల్లి మండలం పెయ్యేరు గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలివి.. గుడ్లవల్లేరు మండలం విన్నకోటకు చెందిన పేర్ని దుర్గారావు(47) బుధవారం మధ్యాహ్నం చేపల పట్టుబడి పనులకు ముదినేపల్లి వెళ్లి తిరిగి వచ్చాక పూర్ణిమ థియేటర్ వద్ద రోడ్డు దాటుతుండగా సింగరాయపాలెం నుంచి వస్తున్న ఆటో ఢీకొంది. ఈ ఘటనలో తలకు బలమైన గాయాలు తగలడంతో మరణించాడు. అతడి కుమారుడు నాగబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెచ్‌సీ పెద్దిరాజు తెలిపారు.

బూరుగుగూడెంలో పిచ్చికుక్క స్వైర విహారం

» ఆరుగురితో పాటు పశువులను కరిచిన వైనం

చాట్రాయి, జూలై 3(ఆంధ్రజ్యోతి): బూరుగుగూడెంలో బుధవారం రాత్రి పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఆరుగురిని గాయపర్చడమే కాకుండా కనపడిన పలు కుక్కలు, పశువులను కరిచిందని గ్రామస్థులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో ఇళ్ల వరండాల్లో నిద్రిస్తున్న మరకాల సంజయ్, ఏసు, గడ్డం తిరుపతరావు, కారుమంచి ధనుష్, మరకాల ఏసులతో పాటు కోట మనోజ్ అనే ఆరేళ్ల చిన్నారిని గాయపర్చింది. అప్రమత్తమైన గ్రామస్థులు పిచ్చికుక్కను వెంబడించగా తప్పించుకుందని తెలిపారు. గాయపడిన వారిని చాట్రాయి పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన మరకాల సంజయ్, ఏసులను నూజివీడు ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ వైద్యులు సరైన వైద్యం అందించలేదని, ఉన్నతాధికారులు స్పందించి మెరుగైన వైద్యం అందించాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి టి.శేఖర్ విజ్ఞప్తి చేశారు.

'సంపద కేంద్రాల నిర్వహణ సమర్థవంతంగా జరగాలి'

ముసునూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సంపద కేంద్రాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించి, పంచాయతీల ఆదాయ వనరులకు బాటలు వేయాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారిణి కె.అనురాధ అధికారులను ఆదేశించారు. గురువారం ముసునూరు, గోపవరం గ్రామాల్లో ఇంటింటికి చెత్త సేకరణ, సంపద కేంద్రాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ సక్రమంగా జరగాలని, సంపద కేంద్రాల్లో వర్మీకంపోస్ట్ ఎరువును తయారు చేయాలన్నారు. చెత్త సేకరణపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా డ్రెయిన్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టనుందని, అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కొండేటి విజయలక్ష్మి యిర్మీయా, కంచర్ల వాణి, ఎంపీడీవో బీఏ సత్యనారాయణ, కార్యదర్శి ఆరేపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చెత్త సేకరణను పరిశీలిస్తున్న డీపీవో అనురాధ

'మహిళా సర్పంచ్‌లు రాజకీయంగా రాణించాలి'

కైకలూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మహిళా సర్పంచ్‌లు రాజకీయంగా రాణించి అభివృద్ధి చెందాలని కృష్ణా జిల్లా కోడూరు మండల ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ అన్నారు. గురువారం కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో నియోజక వర్గంలోని మహిళా సర్పంచ్‌లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కైకలూరు ఎంపీడీవో ఆర్.ఫణీంద్ర ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా 2025-26 యాక్షన్ ప్లాన్‌లో రూపొందించాల్సిన అంశాలపై వివరించారు. కలిదిండి మండలం కాళ్లపాలెం సర్పంచ్ పేటేటి స్వర్ణకుమారి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత స్వేచ్ఛగా పరిపాలన సాగిస్తున్నా మన్నారు. పలు వురు సర్పంచ్‌లు ఆయా గ్రామాల్లో సమస్యలను శిక్షణ కార్యక్రమం దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ట్రైనర్స్ బి.అశోక్, ఎ.కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌ల పంపిణీ

ముసునూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గుడిపాడు జడ్పీ పాఠశాల విద్యార్థులకు గ్రామ ప్రముఖులు, దాత రాయంకుల రామారావు ఉచితంగా బస్సు పాస్‌లు పంపిణీ చేశారు. తన సొంత నగదు సుమారు రూ.60వేలతో ఆర్టీసీ బస్సు పాసులను విద్యార్థులకు గురువారం ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ ఉచిత సదుపాయాలతో పాటు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించి, ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థల దాత, పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తున్న రామారావును హెచ్ఎం నాగబాబు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండా దుర్గాభవాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ భూములను ఆక్రమించిన పేదలు

చాట్రాయి, జూలై 3(ఆంధ్రజ్యోతి): చీపురుగూడెంలో కొంతమంది రైతుల సాగులో ఉన్న సుమారు పదెకరాల అటవీభూమిని గురువారం సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో పేదలు ఎర్ర జెండాలు పాతి ఆక్రమించారు. ఈ సందర్భంగా లిబరేషన్ జిల్లా కార్యదర్శి డి.పుల్లారావు మాట్లాడుతూ గ్రామంలోని ఫారెస్ట్ భూముల్లో రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలు జాయింట్ సర్వే జరిపి భూస్వాముల కబ్జాలో ఉన్న అటవీ భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే గ్రామంలో 51.25 ఎకరాల సీలింగ్ భూమిని ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇవ్వగా, ఇది తమ భూమి అని ఫారెస్ట్ అధికారులు సాగు చేయనివ్వకుండా పేదలను అడ్డుకోవడం అన్యాయ మన్నారు. లిబరేషన్ నాయకులు అబ్బదాసరి సుందరం, తగరం తిరుపతరావు, రేగుల రాయుడు, రాజేంద్రప్రసాద్, లాజరు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కనిపిస్తే మాయం

» జల్సాలకు అలవాటుపడి అపహరణ

» వేర్వేరు ప్రాంతాల్లో దొంగతనాలు

» 17 లక్షల విలువైన.. పది ఆటోలు స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్ : ఏఎస్పీ భీమారావు

భీమవరం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి):చిన్ననాటి నుంచి విందులు, వినోదాలు, విలాసాలతో జల్సాలకు అలవాటు పడ్డాడు. చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. మొదట్లో చేతి గడియారాలు, బంగారు ఉంగరాలు దొంగిలించేవాడు. తర్వాత మోటార్ సైకిళ్లు, ఆటోలు అపహరించడం మొదలుపెట్టాడు. తాజాగా పది ఆటోలను దొంగిలించి పోలీసులకు చిక్కాడు. గురువారం భీమవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ భీమారావు కేసు వివరాలు వెల్లడించారు. భీమవరంతో పాటు కొన్ని ప్రాంతాల్లో ఆటోల దొంగతనాలపై కొందరు పోలీసులను ఆశ్రయించారు. టూ టౌన్ సీఐ జి.కాళీచరణ్ కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రత్యేక సిబ్బందితో ఈ నెల 2వ తేదీ రాత్రి బైపాస్ రోడ్డులో రాయలం వద్ద తనిఖీలు చేపట్టారు. దొంగతనం చేసిన ఆటోతో అటుగా వస్తున్న మండవల్లి మండలం పెర్కిగూడెంకు చెందిన పరసా నాగరాజును అరెస్ట్ చేశారు. అతను చెప్పిన వివరాల ప్రకారం విశాఖపట్నం దగ్గర సబ్బవరంలో వున్న పోలిశెట్టి గణేశ్ నడుపుతున్న తొమ్మిది ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. రూ.17 లక్షల విలువైన పది ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. నాగరాజుతో పాటు గణేశ్‌ను అరెస్టు చేశారు.

విశ్వనాద్రిపాలెంలో ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయి

నీటి కుళాయిల సమస్య పరిష్కారం

ముదినేపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న మంచినీటి కుళాయిల సమస్య ముదినేపల్లి మండలం పెదగొన్నూరు శివారు విశ్వనాద్రిపాలెంలో పరి ష్కారమైంది. ఆ గ్రామంలోని కొన్ని ప్రాంతాల ప్రజలకు కుళాయిలు అందుబాటులోకి వచ్చాయి. సుమారు ఏడేళ్ల క్రితం రూ.2లక్షల అంచనాలతో మంజూరైన పైపులైన్ల విస్తరణ పనులను స్థానికంగా సరిహద్దు వివాదం కారణంగా ఆ పనులు పెండింగ్‌లో ఉండిపోయాయి. ఇటీవల ఆ గ్రామ ప్రముఖులు సినీ నిర్మాత డాక్టర్ కె.ఎల్.నారాయణ చొరవతో సమస్య పరిష్కారమైంది. పైపులైన్ల విస్తరణ పనులను చేపట్టి గురువారం మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేశారు. కుళాయిల ప్రారంభోత్సవంలో సర్పంచ్ తాడంకి శిరీష, కార్యదర్శి గిరిజ, టీడీపీ మండల బీసీ సెల్ కార్యదర్శి వీరంకి చక్రపాణి పాల్గొన్నారు.

రథయాత్రలో పాల్గొన్న భక్తులు

వైభవంగా జగన్నాథుడి రథయాత్ర

ఆగిరిపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): నెక్కలగొల్లగూడెం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి (జగన్నాథుని) రథయాత్ర గురువారం వైభవంగా నిర్వహించారు. పోతవరపాడులోని ఎన్ఆర్ఐ కళాశాల నుంచి దేవస్థానం వరకు స్వామివారి రథయాత్ర సాగింది. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెంకటరావు, ప్రొఫెసర్లు, కాలేజీ విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

గంగానమ్మకు ఆషాఢ సారె

ముదినేపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): అన్నవరం గ్రామంలో గురువారం గంగానమ్మ అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. గ్రామంలోని అన్ని వర్గాలకు చెందిన సుమారు 150 మంది మహిళలు సంప్రదాయ దుస్తులతో ప్రదర్శనగా ఆలయానికి వెళ్లి సారె సమర్పిం చారు. పలువురు మహిళలు చీరలు సమర్పించి కుంకుమ పూజలు చేశారు. గ్రామానికి చెందిన గుమ్మడి వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు
నూజివీడు : 99854 02464
కైకలూరు : 99854 11868

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

- ఇప్పటికే అవస్థల ప్రయాణాలు
- బస్సుల కొరతతో.. సర్వీసులు రద్దు
- పల్లె బాట పట్టని ఆర్టీసీ రథచక్రాలు
- మహిళల ఉచిత ప్రయాణానికి కసరత్తు
- డిపోల వారీగా రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక

ఉచితానికి.. బస్సులేవి?

మహిళలకు.. ఆర్టీసీ ఉచిత ప్రయాణ హామీ అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆగస్టు 15 నుంచి అక్కచెల్లెళ్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు పలు వేదికలపై ప్రకటిస్తున్నారు. అయితే అందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందా.. ఆ మేరకు బస్సులు ఉన్నాయా.. గ్రామాలకు సర్వీసులు నడిపే పరిస్థితి ఉందా అంటే అనుమానాలు వస్తున్నాయి. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో పల్లెలు ఎక్కువగా ఉన్నాయి. ఉచిత ప్రయాణం అంటే మహిళలు పెద్దసంఖ్యలో ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంటోంది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికే అవస్థల ప్రయాణాలు సాగుతున్నాయి. ఆక్యుపెన్సీ లేదని కొన్ని గ్రామాలకు.. రోడ్లు బాగాలేవని కొన్ని గ్రామాలకు సర్వీసుల రద్దు.. ట్రిప్పులను ఆర్టీసీ కుదించింది. మూడు జిల్లాల పరిధిలో అన్ని డిపోల్లోనూ బస్సులకు కొరత ఉంది. ఉన్న బస్సుల కండీషన్ కూడా అంతంతే. వీటి పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెడితేనే ఉచిత బస్సు పథకం అమలు సజావుగా జరిగే వీలుంటోంది.

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సూపర్‌సిక్స్ హామీల్లో ప్రధానమైన మరో హామీ అమలుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. బస్సుల ప్రస్తుత కండీషన్‌తో పాటు డిపోల వారీగా ఉన్న బస్సుల సంఖ్య, అదనపు బస్సులు, ఆర్టీసీపై పడే భారం తదితర అంశాలతో నివేదిక పంపాలని ఆర్టీసీ యంత్రాంగాన్ని ప్రభుత్వం ఇప్పటికే కోరింది. ఇందుకు సంబంధించి కసరత్తు చేస్తున్న యంత్రాంగం మరో రెండు రోజుల్లో పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే అనేక డిపోల్లో బస్సులు కొరత అత్యధికంగా ఉంది. డ్రైవర్లు, కండక్టర్ల పోస్టులు అనేకం ఖాళీగా ఉన్నాయి. ఉన్న బస్సుల్లో చాలావరకు కండీషన్‌లో లేవు. గ్రామీణ ప్రజలకు ఆర్టీసీ సేవలను మరింత చేరువ చేసేందుకు పల్లెవెలుగు పేరుతో ప్రవేశపెట్టిన ఆర్డినరీ సర్వీసులు ఆ దిశగా గ్రామీణ ప్రాంతాలకు చేరటం లేదన్న విమర్శలున్నాయి. ఏటేటా ఆదాయం పేరుతో బస్సు సర్వీసులను ఆర్టీసి తగ్గిస్తోంది. పల్లె వెలుగు బస్సులు కండీషన్‌లో ఉండటంలేదు. కాలం చెల్లిన బస్సులు కూడా ఆర్టీసీ నిర్వహిస్తూ ప్రయాణికుల భద్రతతో చెలగాటమాడుతోంది. అయినా అధికారులు తప్పనిసరి పరిస్థితుల్లో ఆయా బస్సులను నడుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉచిత పథకం ఆచరణలోకి వస్తే ఆక్యుపెన్సీ పెరగడంతో పాటు సర్వీసు లేని గ్రామాల నుంచి కూడా బస్సు తిప్పమనే డిమాండ్లు

(మిగతా 8లో)

సర్వీసులు రద్దు.. ట్రిప్పుల కోత

గుంటూరు జిల్లా పరిధిలో అనేక గ్రామాలకు బస్సుల రాకపోకలను నిలిపివేశారు. కొన్ని గ్రామాలకు ట్రిప్పులను తగ్గించారు. ఆక్యుపెన్సీ సరైన మార్గం లేకపోవడంతో మంగళగిరి డిపో నుంచి రాజధాని అమరావతి ప్రాంతం మీదగా తుళ్లూరు, తాడికొండ వరకు సర్వీసులను నిలిపివేశారు. గుంటూరు నుంచి సౌపాడు, పల్లపాడుకు గతంలో గంటకో ట్రిప్పు ఉండగా ప్రస్తుతం ఉదయం, సాయంత్రం మాత్రమే నడుపుతున్నారు. గోళ్లమూడికి బస్సును పూర్తిగా నిలిపివేశారు. గతంలో తుళ్లూరులో రెండు సర్వీసులు నైట్ అవుట్ ఉండగా ప్రస్తుతం ఒకటి ఉంది. మండేపూడి, తాళ్లూరు గతంలో రెండు సర్వీసులు ఉండగా ఇప్పుడు ఒక సర్వీసు మాత్రమే తిప్పుతున్నారు. లగడపాడు, వరగాని గ్రామాలకు ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే బస్సు సౌకర్యం అందుబాటులో ఉంచారు. మందపాడు నైట్ అవుట్ సర్వీసును రద్దు చేశారు. గతంలో ఉన్న ట్రిప్పులను కూడా కుదించారు. పొన్నూరు నియోజకవర్గంలో 55 గ్రామాలకు 21 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. తెనాలి డిపోలో ఆర్డనరీ సర్వీసుల ట్రిప్పులను పూర్తిగా తగ్గించేశారు.

ఎంఎల్ఎస్‌లో.. పాగా

- నాలుగేళ్లుగా పాతుకుపోయి బియ్యం దోపిడీ
- ఉన్నతాధికారుల బదిలీ ఆదేశాలను నిలిపేసిన వైనం
- నిబంధనలకు పాతరేసి తన అనుయాయుడికి పోస్టింగ్
- పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్ ఇలాకాలోనే బరితెగింపు



గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అడ్డగోలు దోపిడీకి అలవాటుపడి.. నాలుగేళ్లుగా పాగా వేసి.. బదిలీ ఆదేశాలను కూడా రద్దు చేయించుకుని గుంటూరులోని ఓ ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జి దర్జాగా తన దోపిడీని కొనసాగిస్తున్నాడు. పైగా తన పరిధిలో ఉన్న మరో రెండు ఎంఎల్ఎస్ పాయింట్లలో కూడా తనవారే ఉండేలా అడుగులు వేస్తున్నాడు. వారం క్రితం గుంటూరు రూరల్ ఎంఎల్ఎస్‌కు బదిలీపై వచ్చిన ఉద్యోగిని విధుల్లో చేరకుండా రాత్రికి రాత్రి చక్రం తిప్పి అర్హత లేని వారికి పోస్టింగ్ వచ్చేలా చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. జాయింట్ కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కి బదిలీని నిలుపుదల చేసిన వ్యవహారాన్ని ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చినా సదరు ఉద్యోగి దర్జాగా తన పంతాన్నే నెగ్గించుకోగలిగాడు. అనర్హులను ఎంఎల్ఎస్ పాయింట్లలో నియమించుకుని దోపిడీని విస్తరించాడు. పౌర సరఫరాలశాఖ మంత్రి జిల్లాలోనే ఇంత వ్యవహారం నడుస్తుండడం అందరినీ విస్మయానికి గురి చేస్తోంది. వారం క్రితం విధుల్లో చేరిన పౌరసరఫరాల మేనేజర్ పాత మేనేజర్ ఇచ్చిన ఆదేశాలను తుంగలోతొక్కి అనర్హులను అందలం ఎక్కించడం సర్వత్రా విమర్శలు, అనుమానాలకు తావిస్తోంది.

● అక్రమాలలో దశాబ్దాల చరిత్ర

గుంటూరులోని ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జిగా ఉంటూ బదిలీని ఆపుకున్న ఘనాపాటికి అక్రమాలు, దోపిడీల్లో దశాబ్దాల చరిత్ర ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో నరసరావుపేట ఎంఎల్ఎస్ పాయింట్‌లో విధులు నిర్వహిస్తున్నప్పుడు ఆరోపణలతో ప్రభుత్వం శ్రీకాకుళం బదిలీ చేయగా ఆరునెలల్లో చక్రం తిప్పి గుంటూరులోని ప్రధాన ఎంఎల్ఎస్ పాయింట్లో సదరు ఉద్యోగి పాగా వేశాడు. అడ్డగోలుగా పేదల బియ్యాన్ని కొల్లగొడుతూ అడ్డంగా దొరికిపోయినా అక్రమార్జనతో చక్రం తిప్పుతున్నాడు. తన పాయింట్‌తోపాటు గుంటూరు రూరల్, తాడికొండ పాయింట్లలో కూడా ఆర్వోలను డిలీట్ చేసి కొత్త ఆర్వోలు జనరేట్ చేసి టన్నుల కొద్దీ బియ్యాన్ని దర్జాగా తరలించాడు. సప్లై చైన్ మేనేజ్మెంట్‌నే తన చేతిలోకి తీసుకుని డీఎంని సైతం బురిడీ కొట్టించాడు. జిల్లా మేనేజర్ లాగిన్‌లో ఉన్న ఆర్వోను డిలీట్ చేయడం ఎంఎల్ఎస్ ఉద్యోగికి సాధ్యం కాదు. అయితే సదరు ఉద్యోగి, జిల్లా ఆఫీసులోని అకౌంట్స్ ఉద్యోగి సహకారంతో డీఎం యూజర్ ఐడీ, పాస్వర్డ్‌ని వాడి ఆర్వోలను డిలీట్ చేశాడని సమాచారం. వాటి స్థానంలో కొత్త ఆర్వోలు రూపొందించి లారీలకు లారీలు పేదల బియ్యాన్ని అక్రమంగా తరలించాడన్న ఆరోపణలున్నాయి. ఆరు నెలల క్రితం ఈ వ్యవహారం బయట పడగా అధికారులే అవాక్కయ్యారు. అయినా సదరు ఉద్యోగిని కదల్చలేకపోయారు.

జేసీ ఆదేశాలకే దిక్కులేదు..

జేసీ స్థాయిలో జరిగిన బదిలీ ఆగిన విషయం వారం క్రితం వెలుగుచూసింది. దీనిపై ప్రస్తుత డీఎంను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా ఆ సమయంలో బదిలీ ఆగదని, ఉత్తర్వుల ప్రకారమే నియామకం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. కానీ వారం తిరిగేసరికి బదిలీ ఆదేశాలు మారిపోయాయి. కొత్త ఆర్డర్‌తో అనర్హుడు గుంటూరు రూరల్ ఎంఎల్ఎస్ పాయింట్‌కు ఇన్‌చార్జిగా వచ్చాడు. సాధారణ ఉద్యోగి తన బదిలీతోపాటు, మిగిలిన ఎంఎల్ఎస్ పాయింట్ల బదిలీలను కూడా ప్రభావితం చేయడం విస్మయానికి గురిచేస్తోంది. అకౌంటెంట్లను గోడౌన్ ఇన్‌చార్జిలుగా నియమించరాదని సివిల్ సప్లైస్ కార్పొరేషన్ సర్క్యులర్‌ను తుంగలో తొక్కి పోస్టింగ్ ఇవ్వడం సర్వత్రా చర్చనీయాంశమైంది. బదిలీ ప్రక్రియ ఏ స్థాయిలో జరిగింది? ఎవరి ప్రమేయం ఉంది? పాత డీఎం ఇచ్చిన ఆదేశాలను ఎవరు తొక్కిపెట్టారు? అనర్హులను, ఆరోపణలు ఎదుర్కొంటున్నవారికి తిరిగి అవకాశం ఎవరు కల్పించారు అనేది నిగ్గు తేల్చాల్సి ఉంది. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత మంత్రి, ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాల్సిందే!

భూములు బలవంతంగా తీసుకోము

రైతులకు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ హామీ

పాములపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

తాడికొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణానికి అంగీకారంతోనే భూములు తీసుకుంటామని, బలవంతంగా తీసుకోమని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ రైతులకు హామీ ఇచ్చారు. రాజధాని భవిష్యత్ అవసరాలకు తాడికొండ మండలం పాములపాడు, బేజాత్‌పురం, రావెలలో భూ సమీకరణపై గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండో దశలో భూములు తీసుకున్న రైతులకు సంవత్సరంలో ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తామన్నారు. తాడికొండ మండలంలో ఎయిర్‌పోర్టు, పరిశ్రమలు, ఐటీ, ఆర్థిక కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతాయన్నారు. ఏవియేషన్‌హబ్, విమానాశ్రయ ఏర్పాటుకు టాటా సంస్థ ముందుకు వచ్చిందన్నారు. మండలంలో 50 వేల ఎకరాలు సమీకరించినా రైతులకు ప్లాట్లు, విమానాశ్రయం, కంపెనీలకు భూములు కేటాయిస్తే 12 వేల ఎకరాల మాత్రమే ఉంటాయన్నారు. కౌలుతో పాటు ఇల్లు లేనివారికి టిడ్కో ఇళ్లు, భూములు లేని వారికి రూ.5 వేలు పింఛన్ మంజూరు చేయిస్తామన్నారు. భూములు ఇవ్వమని ఓ రైతు అనడంతో బేజాత్‌పురంలో రైతుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

- గ్రామకంఠంలో 300 మీటర్లు వదిలేయాలని, చెరువు పొలంలో డెబ్బై ఏళ్లుగా సాగు చేస్తున్న వారికి ప్లాట్లు కేటాయించాలని, ప్యాకేజీ మార్చాలని పాములపాడు సభలో రైతులు కోరారు.
- పూలింగ్ నుంచి మినహాయించాలని రావెల సభలో కొంత మంది రైతులు ఎమ్మెల్యేకి వినతిపత్రాన్ని అందజేశారు. కౌలు 50 వేలకు పెంచి ఇవ్వాలన్నారు. ప్రభుత్వాలు మారితే భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి ఎంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ మెహర్‌కుమార్, ఎంపీడీవో సమతావాణి, టీడీపీ మండల అధ్యక్షుడు తలశిల ప్రసన్నకుమార్, అధికార ప్రతినిధి గుంటుపల్లి మధుసూదన రావు, సర్పంచ్‌లు బిక్కి శివరామకృష్ణ, రావెల శైలజ, వడ్ల మూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ యజమానులు నిబంధనలు అతిక్రమిస్తున్నారు
● అందుకే పెనాల్టీలు విధించి కేసులు పెడుతున్నాం ● 'ఆంధ్రజ్యోతి'కి డీటీసీ సీతారామిరెడ్డి స్పందన
6

జడ్పీ ఆదాయంపై.. ప్రైవేటు
● బల్లకట్టు వెనుక కనికట్టు ఛేదించేది ఎప్పుడో.. ● రేవుల వేలానికి ఎవరూ రాకుండా స్కెచ్.. ● ప్రైవేట్‌గా నిర్వహణతో.. జడ్పీ ఆదాయానికి గండి ● ఇదీ గోవిందాపురం, మాదిపాడు బల్లకట్టు పరిస్థితి
8

విద్యాహక్కుకి.. కొర్రీలు

- సీట్లు నిరాకరించేందుకు ఎత్తుగడలు
- ఆర్టీఈ అడ్మిషన్ల ఫీజు గిట్టుబాటు కాదంట
- ప్రభుత్వ ఆదేశాలపై ప్రైవేటు విద్యాసంస్థల ఆందోళన
- క్షేత్రస్థాయి పరిశీలనకు త్వరలో విద్యాశాఖ అధికారులు సిద్ధం

గుంటూరు(విద్య), జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా.. ఆయా యాజమాన్యాలు కొర్రీలు వేస్తున్నాయి. విద్యాహక్కు చట్టం కింద తప్పనిసరిగా ఒకటో తరగతిలో పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంది. ఇందుకు సంబంధించి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 300కు పైగా ఉన్న విద్యాసంస్థల్లో ఈ ఏడాది 1500 వరకు ఆర్టీఈ అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే పాఠశాలల వారీగా విద్యాశాఖ అధికారులు జాబితాలను పంపారు. అయితే ఆర్టీఈ అడ్మిషన్లకు అనేక ప్రైవేటు పాఠశాలలు నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కొన్ని యాజమాన్యాలు ఎత్తుగడలు వేస్తున్నాయి. ఆర్టీఈ అడ్మిషన్ ప్రవేశాలకు ప్రభుత్వం ఇచ్చే ఫీజు గిట్టుబాటు కాదంటూ గురువారం ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ కూడా నిర్వహించాయి.

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ

ప్రైవేటు విద్యాసంస్థలు అనేకం ప్రభుత్వ నియమ నిబంధనలకు

(మిగతా 8లో)

నిండు కుండలా శ్రీశైలం జలాశయం

సాగర్‌కు జలకళ

- నిండు కుండలా శ్రీశైలం జలాశయం
- సాగర్‌కు 63,150 క్యూసెక్కుల నీటి విడుదల
- కృష్ణానదిలో కొనసాగుతున్న వరద ప్రవాహం

నరసరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో గత కొన్ని రోజులుగా కృష్ణమ్మకు వరద పోటెత్తుతోంది. ఆల్మట్టి నుంచి సాగర్ వరకు అన్ని జలాశయాల్లోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు జలకళను సంతరించుకుంటున్నాయి. శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతుండటంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి 68,169 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. డ్యాం నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా దిగువకు 63,150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలానికి ఇదేస్థాయిలో వరద ప్రవాహం కొనసాగితే నాలుగు రోజుల్లో డ్యాం గేట్లు తెరుచుకుంటాయని జలవనరులశాఖ అధికారుల అంచనా. గురువారం సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగడంతో జలాశయంలో నీటి మట్టం పెరిగింది. సాగర్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా 150.45 టీఎంసీ లకు నీటి నిల్వ చేరింది. సాగర్ ఆయకట్టులో తీవ్ర వర్షాభావం నెలకొనగా జలాశయాలకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో ఖరీఫ్ సాగుపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

రైలు ప్రయాణానికి.. మరో మార్గం

- నడికుడి-శ్రీకాళహస్తి రూట్‌లో నేడు ప్రత్యేక రైలు పరుగు
- ప్రయాణికులతో నడవనున్న నాందేడ్ - తిరుపతి వీక్లీ ఎక్స్‌ప్రెస్
- ఎట్టకేలకు పీఆర్ఎస్‌లోకి నెమలిపురి, రొంపిచర్ల రైల్వేస్టేషన్లు

నెమలిపురి రైల్వేస్టేషన్

పిడుగురాళ్ల, గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కలైన నడికూడి-శ్రీకాళహస్తి రైల్వేమార్గం ఎట్టకేలకు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రాంతవాసులు పదేళ్లుగా ఎదురుచూస్తున్న రైలు ప్రయాణం కల శుక్రవారంతో తీరనున్నది. న్యూ పిడుగురాళ్ల - శావల్యాపురం మార్గంలో శుక్రవారం ప్రయాణికులతో ప్రత్యేక రైలు తొలిసారిగా పరుగులు పెట్టనున్నది. నడికూడి - శ్రీకాళహస్తి రైల్వేమార్గంలో 2020 నాటికి శావల్యాపురం వరకు పనులు పూర్తయ్యాయి. అయితే ట్రాక్‌ను పటిష్టపరిచేందుకు రైల్వేశాఖ ఈ మార్గంలో మూడేళ్లుగా గూడ్సు రైళ్లను నడిపింది. నాందేడ్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి నాందేడ్‌కు ప్రత్యేక వీక్లీ రైలును నడిపేందుకు రెండు రోజుల క్రితం రైల్వే బోర్డు అనుమతి ఇచ్చింది. తొలుత ఈ రైలును ఈ నెల 25 వరకు నడిపేందుకు రైల్వేశాఖ సన్నద్ధమైంది. శుక్రవారం నాందేడ్ నుంచి తిరుపతి వరకు బయలుదేరే రైలు న్యూ పిడుగురాళ్ల నుంచి కొత్త రైల్వే మార్గంలోని నెమలిపురి - రొంపిచర్ల మీదగా వినుకొండ వరకు వెళ్లి అక్కడి నుంచి నంద్యాల మార్గంలో తిరుపతి వరకు నడిపేందుకు రైల్వేబోర్డు షెడ్యూల్ ప్రకటించింది.

షెడ్యూల్ ఇలా..

ప్రతి శుక్రవారం మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి తిరుపతికి బయలుదేరే ప్రత్యేక రైలు(07189) పల్నాడు జిల్లాలో నడికూడికి

(మిగతా 8లో)

జెడ్పీ ఉద్యోగులకు షో కాజ్ నోటీసులు

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌లోని కొందరు ఉద్యోగులు చాలా విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు. బదిలీ అయ్యి నెల రోజులు కావొస్తున్నా.. ఉన్న చోట నుంచి కదలడానికి ఇష్టపడడం లేదు. కొందరు ఉద్యోగులు ఒకే చోట 12 ఏళ్ల నుంచి పనిచేస్తూ.. అక్కడే ఉండేందుకు పావులు కదుపుతున్నారు. నాదెండ్ల మండలం తూబాడు, ఈపూరు, దుర్గి, కొల్లూరు మండల పరిషత్‌ల నుంచి ఆఫీస్ సబార్డినేట్లు బదిలీ అయ్యారు. వారికి బదిలీ ఉత్తర్వులు కూడా పంపారు. అయినా రిలీవ్ అయ్యేందుకు సదరు ఉద్యోగులు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న జడ్పీ అధికారులు బదిలీ అయినా.. ఇంకా రిలీవ్ కాని ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని గురువారం ఆదేశించారు.

నేటి ఒక అవసరంగా ఏఐ

● ఏపీఎస్‌ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు

సదస్సుకు హాజరైన గంటా సుబ్బారావు

గుంటూరు(విద్య), జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నేడు ఒక అవసరంగా మారిపోయిందని ఏపీ ఎస్ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు పేర్కొన్నారు. విద్యార్థులు ఏ విభాగంలో ఉన్నా ఏఐపై ప్రాథమిక అవగాహన ఉండాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ అకడమిక్స్, అసెస్‌మెంట్, అవార్డ్ అండ్ ప్లాట్ ఫామ్స్ ఆధ్వర్యంలో " ఇంటరాక్టివ్ సెషన్ ఆన్ ఏఐ పోకస్డ్ యూనివర్సిటీ" అనే అంశంపై వర్సిటీలోని ఆయా విభాగాల డీన్స్, డైరెక్టర్లు, విభాగాధిపతులతో ప్రత్యేక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గంటా సుబ్బారావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో ఏఐ ప్రాముఖ్యత దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. మరో ముఖ్య అతిథి ఐఐటీ మద్రాస్ పూర్వ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎన్.శివ ప్రసాద్ మాట్లాడుతూ విద్యా సంస్థల నిర్వహణలో ఏఐ వినియోగంపై అధ్యాపకులు దృష్టి సారించాలన్నారు. విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు పాల్గొన్నారు.

బాపట్ల పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.516-5/2020/ఇ1 తేది.03.07.2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘ నిధుల క్రింద వివిధ అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు విధానము ద్వారా అర్హత గల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurement place) వద్ద చూడగలరు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య :- 2

అంచనా విలువ :- రూ॥ 2,07,31,016/-

1. టెండరు బిడ్‌లు ప్రారంభ తేది. : 03.07.2025 ఉదయం 10.00 గం॥లకు
2. టెండరు బిడ్‌లు వేయుటకు ఆఖరు తేది. : 17.07.2025 సాయంత్రం 4.00 గం॥లకు
3. టెండరు బిడ్‌లు స్వీకరించు చివరి తేది. : 17.07.2025 సాయంత్రం 5.00 గం॥లకు

సం/- **కమీషనరు,**
బాపట్ల పురపాలక సంఘం

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➻ శ్రీసాయి EM స్కూల్, నాదెండ్ల నందు 5th Class నుండి 10th వరకు Maths చెప్పుటకు Teachers కావలెను. చిలకలూరిపేట, నరసరావుపేట, నాదెండ్ల మండలాలు వారు మాత్రమే సంప్రదించండి : 9505977315
AJG-239432

➻ WANTED TEACHERS 1st to 5th All Subjetcts, 6th TO 10th, TELUGU, HINDI & PHYSICS, SIDDHARTHA SCHOOL, VENKATA KRISHNA PURAM, Ph no :- 9948345126.
AJG-239433

➻ గుంటూరు సిటీలోని ప్రముఖ కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు 10th పాస్, 50 సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 99899 09698.
AJG-239505

➻ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం లేక కమీషన్ ఇవ్వబడును. సంప్ర॥ 98665 61116
AJG-239418

➻ గుంటూరు, నల్లపాడు రోడ్డులో గల శ్రీ నాగసాయి మందిర్‌లో స్వామి వారికి అర్చనాది కైంకర్యములు చేయుటకు అర్చకులు కావలెను. వసతి మరియు జీతము ఇవ్వబడును. వ్యక్తిగతముగా సంప్రదించవలెను. మేనేజర్: 93927 43225
AJG-239426

ఉచిత జాబ్ ట్రైనింగ్

➻ తెనాలిలోని వైష్ణవి విద్యా సంస్థలో 3 నెలలు ఉచిత హాస్టల్ వసతి, జాబ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. అర్హత : 10th పాస్ ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి సెల్ నెం : 9290769284, 9701399994
AJG-239363

రియల్ ఎస్టేట్

➻ సత్తెనపల్లి మున్సిపల్ పరిధిలో రఘురామ్ నగర్ పక్కన కొత్త బైపాస్ రోడ్ - గుంటూరు రోడ్ మధ్యలో AGKM డిగ్రీ కాలేజీ వెనుక 60 అ॥ రోడ్ ఫేస్‌లో CRDA అప్రూవల్‌తో 150 గ॥ నుండి ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్ర॥ +91 98665 61116.
AJG-239417

స్థలం అమ్మకము

➻ గుంటూరు, అమరావతి రోడ్డు రెడ్డిపాలెం హిమని నగర్, 2వలైను, సచివాలయం ప్రక్కన 300 గజాల దక్షిణం ఫేస్ స్థలం అమ్మబడును. 150 + 150 గజాలగా కూడా అమ్మబడును. ఫోన్ : 63058 39392, 80991 47726
AJG-239429

SHARES

➻ షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్, ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్ / సండే బ్యాచ్) ఫ్యాకల్టీ బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్, GNT, Cont : 98854 69566.
RK-630

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➻ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235545

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న **ఆంధ్రజ్యోతి** కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ల	93090 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్నట్లయితే నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు!

సర్కులేషన్ మేనేజర్
99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

జగన్ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

● వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కొనసాగుతున్న సుపరిపాలనపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. గురువారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. జగన్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. కూటమి పాలన ద్వారా అన్ని రంగాలను పునర్వ్యవస్థీకరించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజధాని అమరావతిని ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు దూసుకుపోతున్నాయన్నారు. టీడీపీ ప్రజలకు చేస్తున్న సేవ విషయంలో జనసేన, బీజేపీ నాయకులతో సమన్వయంగా ఉండి ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, యార్డు చైర్‌పర్సన్ జయపూర్ణకుమారి పాల్గొన్నారు.

సాగర్ రిజర్వాయర్‌లో చేపల వేట నిషేధం

● జిల్లా మత్స్యశాఖాధికారి సంజీవరావు

మాచర్ల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్, కేఎల్ రావు పులిచింతల రిజర్వాయర్లలో ప్రభుత్వం చేపల వేట నిషేధించినట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి సంజీవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చేపల సంతానోత్పత్తి సమయం కావడం వల్ల ఆగష్టు 31వ తేదీ వరకు నిషేధం కొనసాగుతుందని పేర్కొన్నారు. నిర్దేశించిన సమయం వరకు మత్స్యకారులెవరూ రిజర్వాయర్‌లలో చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే లైసెన్సు రద్దు చేయడంతోపాటు అపరాధ రుసుం విధిస్తామని పేర్కొన్నారు.

బాపట్ల రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు

బాపట్ల రైల్వేస్టేషన్ తనిఖీలో పోలీసులు

బాపట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంలో భాగంగా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్ సిబ్బందితో కలిసి బాపట్ల రైల్వేస్టేషన్‌లో గురువారం రాత్రి విస్తృత తనిఖీలు చేపట్టారు. పోలీసు, ఈగల్ టీమ్, ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. మత్తు పదార్థాలను ఎరగా వేసి యువత భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. శబరి ఎక్స్‌ప్రెస్ రైలులో కొంత దూరం ప్రయాణించి, బోగీలను విస్తృతంగా శోధించారు. మాదక ద్రవ్యాలు గుర్తించే పోలీసు డాగ్ స్క్వాడ్, సిబ్బంది రైల్వేస్టేషన్ పరిసరాలను, పార్శిల్ సర్వీస్ సెంటర్‌లను, బోగీలను, అనుమానస్పద వ్యక్తులను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బదిరం బంధాన్ని తుంచేసింది..

● బాలికను కాల్వలో తోసేసి చంపింది సొంత తాతే..

తాడేపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 1న రాత్రి కుంచనపల్లి బకింగ్ హామ్ కెనాల్‌లోకి తోసేయడంతో.. 11 ఏళ్ల బాలిక మృతి చెందిన విషయం విదితమే. ఆ బాలికను ఆమె తాతే కాల్వలోకి తోసి, చంపేశాడు. మృతి చెందిన బాలిక తాడికొండ మండలం బడేపురం గ్రామానికి చెందిన కూరపాటి హేమగా పోలీసులు గుర్తించారు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోవడంతో బాలిక.. తాత మాధవరావు వద్దే పెరుగుతోంది. పుట్టుకతోనే మూగ, చెవుడు కావడంతో సదరు బాలికను పోషించలేక తాతే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. కుంచనపల్లి వంతెన వద్దకు తీసుకువచ్చి కాలువలోకి తోసేశాడు. కాగా, నిందితుడు మాధవరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

ఇసుక లారీ యజమానులు..
నిబంధనలు అతిక్రమిస్తున్నారు

● అందుకే పెనాల్టీలు విధించి కేసులు పెడుతున్నాం

● 'ఆంధ్రజ్యోతి'కి డీటీసీ సీతారామిరెడ్డి స్పందన

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీ యజమానులు/డ్రైవర్లు మోటారు వాహన చట్టం నిబంధనలు అతిక్రమించి, భారీ మోతాదులో లోడింగ్ చేసి రవాణ చేస్తున్నారని జిల్లా ఉప రవాణ శాఖ అధికారి సీతారామిరెడ్డి తెలిపారు. దీనిపై తాము చట్టప్రకారం చర్యలు తీసుకొంటే లారీ యజమానులు, డ్రైవర్లు తమపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. గురువారం ఆంధ్రజ్యోతిలో 'నెలవారి మామూళ్లు డిమాండ్ చేస్తున్నారు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి డీటీసీ స్పందించారు. వాహన చట్టం ప్రకారం అనుమతించిన దానికంటే అదనంగా 5 శాతం వరకు మార్జిన్ పర్మిషన్ ఇస్తామన్నారు. అంతకుమించి అధిక బరువుతో వాహనాన్ని నడిపితే రూ. 20 వేలు పెనాల్టీ, అదనంగా ప్రతీ టన్నుకు రూ.2 వేలు అపరాధ రుసుం వసూలు చేస్తామని చెప్పారు. గత ఆరు నెలల్లో అధిక బరువుతో తిరుగుతున్న ఇసుక లారీలపై 103 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. అలానే టార్పాలిన్ పట్టా కప్పకుండా నడుపుతున్న వాహనాలపై 325 కేసులు పెట్టామన్నారు. వీటిల్లో 48 వాహనాలకు రూ. 3.42 లక్షలు వసూలు చేశామని, 277 వాహన యజమానులు రూ. 11,78,510 పెనాల్టీలు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. రహదారి భద్రత కోసమే ఈ చర్యలు చేపట్టామని డీటీసీ వివరణ ఇచ్చారు. పెనాల్టీలు మినహా మరెలాంటి నగదుని లారీ యజమానుల వద్ద వసూలు చేయడం లేదని చెప్పారు. వాళ్లకు ఏమైనా సమస్య ఉంటే నేరుగా ఉప రవాణ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చన్నారు.

ఇసుక లారీ యజమానుల ధర్నాని అడ్డుకొన్న పోలీసులు

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీ యజమానులు చేస్తున్న ధర్నాని రెండో రోజు గురువారం పోలీసులు అడ్డుకొన్నారు. పోలీసు శాఖ నుంచి అనుమతి తీసుకోకుండా నిరసన కార్యక్రమాలు చేయడానికి వీల్లేదని అసోసియేషన్ నాయకులకు చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు చేపడతామని హెచ్చరించారు. దీంతో అమరావతి రోడ్డులోని హోసన్నా మందిరం వద్ద శిబిరాన్ని తొలగించారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

● మంత్రి అనగాని సత్యప్రసాద్

సజ్జావారిపాలెంలో కరపత్రం అందజేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

నగరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం నగరం మండలం సజ్జావారిపాలెంలో తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ 365 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన 365 మంచి పనులను ప్రజలకు వివరించామన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళల కోసం దీపం పథకంతో పాటు తల్లికి వందనం అమలు చేస్తున్నామని ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకాన్ని అమల్లోకి తీసుకువస్తున్నామన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం శ్రమిస్తోందని మంత్రి తెలిపారు. నగరం మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించామని, పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వంతాని మురళీధరరావు, అనగాని శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పార్టీ మండలాధ్యక్షుడు చింతల సుబ్బారావు, ఎన్వీకేప్రసాద్, విచారపు వీరయ్య, మేకా వెంకటశివరామకృష్ణ, టీడీపీనాయకులు పాల్గొన్నారు.

నవ శకానికి దిక్సూచిగా..
కూటమి ఏడాది పాలన

●చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

కరపత్రం అందజేస్తున్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ చైర్మన్ మక్కెన

ఈపూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రలో నవ శకానికి దిక్సూచిగా కూటమి ఏడాది పాలన నిలిచిందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం ఈపూరు మండలం ఇనుమెళ్ల, ముప్పాళ్ళలో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిన రాష్ట్రంలో కూటమి ఏడాది పాలన ప్రతి అడుగు ప్రగతి బాటలో సాగిందన్నారు. పన్నెండు నెలలు వ్యవధిలోనే వ్యవస్థల్ని గాడిన పెట్టి పునర్నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. జగన్ మోహన్‌రెడ్డి రూ.10 లక్షల కోట్ల అప్పుల వారసత్వంలో మరొకరైతే చేతులెత్తేసే వారని, కానీ చంద్రబాబునాయుడు మాత్రం సవాళ్లకు ఎదురు నిలిచి సంక్షేమం, అభివృద్ధిలో సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. రానున్న రోజులలో మరింత సంక్షేమం, అభివృద్ధిని అందిస్తారన్నారు. జీవీ ఆంజనేయులు స్థానిక ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అధికారులకు సూచించారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల
పరిష్కారానికి కృషి చేయాలి: కొమ్మాలపాటి

మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్

నరసరావుపేట టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన, సూపర్ సిక్స్ పథకాలపై ప్రజాభిప్రాయం తెలుసుకుని, వారు ఎందుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం నరసరావుపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీదర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలో మీటర్ల రోడ్లను బాగు చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును రద్దు చేసి ప్రజలకు ఊరట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8.50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.13.5 వేల కోట్లు చెల్లించామన్నారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించబోతున్నారని తెలిపారు. అతి త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా ఇస్తారని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మూడు విడతలుగా రూ.20 వేలు అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలు అండగా నిలవాలన్నారు. సమావేశంలో గొట్టిపాటి జనార్దన బాబు, కోట నాగ సుధీర్, తిరుమలకొండ నరసింహారావు, దండా అనీల్ తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ హెచ్‌డబ్ల్యూవోపై విజిలెన్స్ విచారణ

●ఆ శాఖ డైరెక్టర్ నుంచి ఆర్వీఈవోకు లేఖ

● నెలలో నివేదిక ఇవ్వాలని ఆదేశం

గుంటూరు (విద్య) జులై 3 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆరుసార్లు సస్పెన్షన్‌కు గురైన ఆయన తీరులో మార్పు రాలేదు. అంతే కాదు రైతుల నుంచి ధాన్యం కొని రూ.20 లక్షలకు ఎగనామం పెట్టి వారిని నట్టేట ముంచాడు. దీనిపై కేసు కూడా నమోదైంది. అంతేకాదు ఉన్నతాధికారులను దూషించిన ఘటనపై గుంటూరులోని నగరంపాలెంలో మరో కేసు, మహిళలని అసభ్య పదజాలంతో దూషించాడని ఇంకొక కేసు నమోదైంది. ఇలా అనేక తప్పిదాలకు పాల్పడిన సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.సుభాషణ్‌పై విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ ఆ శాఖ డైరెక్టర్ బి.లావణ్యవేణి గుంటూరులోని ప్రాంతీయ విజిలెన్స్ ఎస్పీకి లేఖ రాశారు. ఈ ఘటన సాంఘిక సంక్షేమ శాఖలో కలకలం సృష్టిస్తోంది. ప్రస్తుతం గుంటూరు నగరంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సుభాషణ్ చిలకలూరిపేట, అమర్తలూరు, పొన్నూరు, తెనాలి, గుంటూరు తదితర ప్రాంతాల్లో హెచ్‌డబ్ల్యుఓగా పనిచేస్తున్న సమయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు దీంతో అప్పట్లో అధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. అంతేకాకుండా చేబ్రోలు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పని చేస్తున్న సమయంలో రైతుల నుంచి ధాన్యం కొని రూ. 20 లక్షలు చెల్లించలేదు. దీనిపై చేబ్రోలు పోలీస్ స్టేషన్లో రైతులు ఫిర్యాదు చేయడంతో అక్కడ కూడా కేసు నమోదైంది. అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, డీఎస్‌డబ్ల్యూవోలను దూషించిన ఘటనపై నగరంపాలెంలో కేసు నమోదైంది. అంతేకాదు మహిళా ఉద్యోగుల్ని అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదుల ఉన్నాయి. ఇటువంటి ఉద్యోగికి గ్రేడ్ వన్ హెచ్‌డబ్ల్యూవోగా పదోన్నతి ఇచ్చినట్లు ఫిర్యాదులు ఉన్నాయి ఈ నేపథ్యంలో ఆయా ఘటనలపై విచారణ నిర్వహించి నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ లావణ్యవేణి నుంచి ప్రాంతీయ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు గత నెల 13న లేఖ వచ్చింది. ఈ విషయం గురించి విజిలెన్స్ ఎస్పీ దువ్వారపు సూర్య శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తమకు లేఖ అందిన విషయం వాస్తవమేనని, తదుపరి చర్యల కోసం విజిలెన్స్ ఐజీకి సదరు లేఖను పంపినట్లు "ఆంధ్రజ్యోతి"కి వివరించారు.

నల్లపాడు కేవీలో..
ప్రవేశానికి ఆహ్వానం

గుంటూరు(విద్య), జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక నల్లపాడులోని కేంద్రీయ విద్యాలయంలో 4, 6 తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బొంతా శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతిలో ప్రవేశానికి కనీసం 9, 6వ తరగతిలో ప్రవేశానికి పదేళ్ల వయసు ఉండాలని పేర్కొన్నారు. శుక్రవారం నుంచి ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం నల్లపాడులోని కేంద్రీయ విద్యాలయంలో సంప్రదించాలని విజ్ఞప్తి పేర్కొన్నారు.

మూడు రైళ్లకు
రిజర్వేషన్ కోటాల సవరణ

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జంక్షన్ మీదగా ప్రయాణించే మూడు రైళ్ల రిజర్వేషన్ కోటాలను రైల్వే శాఖ సవరించింది. 12704 సికింద్రాబాద్ - హౌరా ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ గుంటూరు రిమోట్ లొకేషన్‌లో ఫస్టు ఏసీ 2, ఏసీ టూటైర్ ఎనిమిది, ఏసీ త్రీటైర్ 30, స్లీపర్ క్లాస్ 30 బెర్తులు అందుబాటులో ఉంటాయి. 12703 హౌరా - సికింద్రాబాద్ ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరుని విశాఖపట్నం రిమోట్ లొకేషన్ లోనే కొనసాగిస్తూ ఏసీ టూటైర్ 2, ఏసీ త్రీటైర్ 3, స్లీపర్ క్లాస్ 25 బెర్తులను అందుబాటులో ఉంచింది. 17244 రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్‌కి ఆగస్టు 12 నుంచి స్లీపర్ క్లాస్‌కి తత్కాల్‌లో 10, ప్రీమియం తత్కాల్‌లో 18 బెర్తులు పెరగనున్నాయి.

విజయవంతమైన 3వ వారం

నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న నటించిన చిత్రం

ఉన్నవాడు - లేనివాడు

ఫ్యామిలీతో కలిసి చూడాల్సిన చిత్రం

పల్లవి డీలక్స్ ఎ/సి - గుంటూరు	ఈశ్వర్‌సాయి - సత్తెనపల్లి
శివ డీలక్స్ ఎ/సి - గుంటూరు	శ్రీనివాస ఎ/సి - మాచర్ల
హాలివుడ్ ఎ/సి - గుంటూరు	కీర్తి కాంప్లెక్స్ - వినుకొండ
వి.ప్లాటినో ఎ/సి - గుంటూరు	శ్రీలక్ష్మి ఎ/సి - పొన్నూరు
మైత్రి ఎ/సి - గుంటూరు	విజయకృష్ణా - బాపట్ల
సినీప్రైమ్ ఎ/సి - గుంటూరు	VNS థియేటర్ - అద్దంకి
JLE సినిమా - గుంటూరు	శ్రీవెంకటేశ్వర - టంగుటూరు
గోరంట్ల కాంప్లెక్స్ - ఒంగోలు	K3K కాంప్లెక్స్ - చీమకుర్తి
ఆషా థియేటర్ - తెనాలి	శ్రీవెంకటేశ్వర - మంగళగిరి
మోహన్ ఎ/సి - చీరాల	అశ్వని ఎ/సి - పిడుగురాళ్ళ
కె.ఆర్. కాంప్లెక్స్ - చిలకలూరిపేట	బసవేశ్వర ఎ/సి - రేపల్లె
ఈశ్వర్ మహల్ - నరసరావుపేట	రామకృష్ణ ఎ/సి - తాడేపల్లి
గీతామల్టీప్లెక్స్ - నరసరావుపేట	

గుంటూరు జిల్లా: శ్రీ వెంగమాంబ సినిమాస్
సెల్: 9097519999

సచివాలయ ఉద్యోగులకు రీ కౌన్సెలింగ్ నిర్వహించాలి

వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో పలు చోట్ల తీవ్రమైన అవకతవకలు జరిగినందున రీ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. గురువారం గ్రామ వార్డు సచివాలయాల శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ డైరెక్టర్ శివప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ అనేకచోట్ల గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ జీవో 05 అనుసరించకుండా జరిపారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సీనియర్ ఉద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. అనేక జిల్లాల్లో సీనియార్టీ జాబితా ప్రదర్శించకుండానే, కేవలం ఆప్షన్స్ మాత్రమే ఇచ్చారని తెలిపారు. విజయవాడ కార్పొరేషన్ లో పనిచేస్తున్న వార్డు సచివాలయ ఉద్యోగులకు కౌన్సెలింగ్ జరపకుండానే, అన్యాయంగా బదిలీలు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ విషయాలపై విచారణ జరిపి న్యాయం చేస్తానని డైరెక్టర్ హామీ ఇచ్చినట్లు అబ్దుల్ రజాక్ తెలిపారు. సంఘ సంయుక్త కార్యదర్శి పార్థా మధు, కార్యవర్గ సభ్యులు రమేష్, సంఘ నాయకులు భగీరథ, మాధవరావు, ముఖేష్, సలీం, రాజా, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

డాక్టర్ నవీన్‌కుమార్‌తో మాట్లాడుతున్న డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవి

ఈపూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ముప్పాళ్ల పీహెచ్‌సీని డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవి గురువారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ పరిసరాలను పరివేక్షించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆల్ నేషనల్ ప్రోగ్రామ్స్ గురించి చర్చించారు. ఎన్‌సీడీ, సీడీ, సికిల్ సెల్ ఎనిమియా, పీఎంజేఏవై, వాయో వందనా అన్నింటినీ రోజు చేయాలన్నారు,. ఈవోడీలను విరివిగా ఫాలో అప్ చేసి, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. డాక్టర్ నవీన్ కుమార్, డిప్యూటీ హెచ్‌ఈవో కె. నరసమ్మ, జిశైలజా, ఏఎన్ఎం జయ తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	101, 109, 120
చికెన్ విత్ స్కిన్(కిలో)	194.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	204.00

40,612 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 38,018 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 40,612 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,525 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9700	11200
334	9500	13000	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	10000	13200	334	9500	12800
273	----	-----	నెంబరు. 5	10000	13300
341	10000	13500	273	---	----
4884	10000	12200	341	10000	13400
సూపర్ 10	9700	12400	4884	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	13800	తేజ	10000	13500
షార్క్-1	---	--	బ్యాడిగి	10000	12700
బ్యాడిగి	10000	12700	దేవనూరు డీలక్స్	10000	12500
దేవనూరు డీలక్స్	10000	12400	తాలుకాయలు	4500	7000

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

మాట్లాడుతున్న వెలుగూరి రాధాకృష్ణమూర్తి, పాల్గొన్న ప్రజా, కార్మిక సంఘ నాయకులు

సమ్మెలో అందరూ భాగస్వాములు కావాలి

● వెలుగూరి రాధాకృష్ణమూర్తి

గుంటూరు(తూర్పు), జూలై 3 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి తెలిపారు. సార్వత్రిక సమ్మె సన్నాహకాలపై కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక గుంటూరు సమితి ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేట, మల్లయ్య లింగం భవన్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో కార్మికులు, రైతుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. లేబర్‌కోడ్, నల్ల చట్టాలను తీసుకువచ్చి వారి ఉపాధిని దెబ్బకొడుతున్నారని మండిపడ్డారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు ప్రసంగిస్తూ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మోదీ కార్మికులను, రైతులను శత్రువులుగానే చూస్తున్నారన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకిటి అరుణ్‌కుమార్, సీఐటీయూ నగర కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరం

● అదనపు ఎస్పీ అరవిందకుమార్

మాట్లాడుతున్న అరవిందకుమార్

గుంటూరు(విద్య), జూలై 3(ఆంధ్రజ్యోతి): సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు అవగాహన ఉండాలని డిప్యూటీ అదనపు ఎస్పీ అరవిందకుమార్ సూచించారు. గురువారం స్థానిక అమరావతి రోడ్డులో గల హిందూ ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. షేర్ మార్కెట్, లోన్ యాప్స్, వివిధ ఉపాధి రంగాలలో జరిగే మోసాల గురించి వాటినుంచి రక్షణ పొందటానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని చెప్పారు. ఈ మోసాలను గురించి 1930 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. కార్యక్రమంలో అరండల్‌పేట సీఐ ఆరోగ్యరాజు, కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపల్ నాగభూషణం, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పి.సీతారామయ్య, జె.శివజ్యోతి, సీహెచ్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సాయి మందిర వార్షికోత్సవాలు

గుంటూరు(తూర్పు), జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక వికాసనగర్‌లోని షిర్డీ సాయి మందిర్‌లో గురువారం మందిర 26వ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన నిర్వహించారు. మధ్యాహ్న హారతి జరిగింది. గురుపౌర్ణమి సందర్భంగా 9న విశేష అభిషేకాలు, 10 విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యుడు పూర్ణచంద్రరావు తెలిపారు.

టీజేపీఎస్‌లో వనమహోత్సం

గుంటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక టీజేపీఎస్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీహెచ్ కామేశ్వరశాస్త్రి మాట్లాడుతూ వన మహోత్సవం మన దేశంలో పర్యావరణ పరిరక్షణ కోసం జరుపుకునే ముఖ్యమైన పండుగని, ఈ సందర్భంగా ప్రజలందరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని చెప్పారు. కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అనితా దేవి, ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి డాక్టర్ జేవీ సుధీర్‌కుమార్, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీస్తు శాంతిమార్గం అనుసరణీయం

గుంటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): క్రీస్తు చూపిన శాంతి మార్గం మానవాళికి అనుసరణీయమని దైవ సేవకుడు ఫాదర్ కొచ్చర్ల జ్యోతిరాజు, సతీష్‌బాబు, జాన్సన్, చిన్నయ్య పేర్కొన్నారు. ఏపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కా చంద్రపాల్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీభవన్‌లో గురువారం ఇండియన్ క్రిస్టియన్ డే జరిగింది. ఈ సందర్భంగా ఫాదర్లతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి, లింగంశెట్టి ఈశ్వరరావు, రాచకొండ జాన్‌బాబు, బిళ్ళా సునీల్, జ్ఞానరాజ్ పాల్, సందీప్ తదితరులున్నారు.

హస్తకళ, చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

గుంటూరు(తూర్పు), జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీకళాభారతి చేనేత, హస్తకళా ప్రదర్శన గురువారం ప్రారంభమైంది. తొలుత ఆలయ పాలక మండలి అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, ప్రధానకార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు తదితరులు ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం మస్తానయ్య మాట్లాడుతూ ప్రదర్శనలో వెంకటగిరి, కాటన్ వస్త్రాలు, మిలెట్స్, హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

చేనేత ప్రదర్శనను ప్రారంభిస్తున్న మస్తానయ్య

విద్యుత్ ఒప్పందాలపై పునఃసమీక్షించాలి

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

గుంటూరు కార్పొరేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దశాబ్ద కాలంగా ఆదానీ, షిర్డీ సాయి లాంటి ప్రైవేట్ కంపెనీలతో అధికార పార్టీలు చేస్తున్న విద్యుత్ ఒప్పందాలపై పునః సమీక్ష జరిపి, అవినీతికి పాల్పడిన సంస్థలపై, అధికారులపై చర్యలు తీసుకోవాలని, స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.హెచ్. బాబూరావు డిమాండ్ చేశారు. 'విద్యుత్ కుంభకోణాలు - వినియోగదారులపై భారాలు' అనే అంశంపై జనచైతన్య వేదిక హాలులో గురువారం జరిగిన చర్చా గోష్టిలో ఆయన ప్రసంగించారు. సెకీ ఒప్పందం రాబోయే 25 ఏళ్లలో ప్రజలపై లక్ష 20 వేల కోట్ల పెనుభారం మోపుతుందన్నారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ చేపట్టిన ఒప్పందాల ద్వారా వేల కోట్ల ప్రజాధనం వృథా అయ్యిందన్నారు. ఈ అవకతవకలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వైసీపీ నేత జగన్ స్పందించక పోవడం దురదృష్టకరమన్నారు. పౌర సమాజం స్పందించి, పెద్దఎత్తున ఉద్యమించి, లోప భూయిష్టమైన విద్యుత్ ఒప్పందాలను ఉపసంహరించుకునేటట్లు చేయాలన్నారు. సౌర విద్యుత్ పేరుతో ఇండోసోల్ కంపెనీ కోసం

ప్రసంగిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు బాబురావు తదితరులు

కరేడు, ఉలవపాడు ప్రాంతాల నుంచి దాదాపు 8500 ఎకరాల భూమిని సేకరించడం ప్రమాదకరమన్నారు. రైతులు సంఘటితమై ఈ భూ సేకరణను తిరస్కరించాలన్నారు. ఆదానీ, మోదీ, జగన్, చంద్రబాబు ఏకమై ఈ ఒక్క సంవత్సరం దాదాపు 16 వేల కోట్ల భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపారన్నారు. విద్యుత్ భారం భరించలేక గుంటూరు జిల్లాలో సగం స్పిన్నింగ్ మిల్లులు మూతబడ్డాయన్నారు. నాడు పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లను పగల గొట్టాలని పిలుపునిచ్చిన టీడీపీ నేతలు నేడు గృహాలకు బిగించాలని పూనుకోవడం మోసపూరితమన్నారు. నాడు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ జగన్మోహన్‌రెడ్డి బినామీ సంస్థ అంటూ ప్రచారం చేసి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసిన టీడీపీ అగ్రనేతలు నేడు ఆ సంస్థతోనే విద్యుత్ ఒప్పందాలు చేసుకోవడం వారి ద్వంద్వ నీతిని బహిరంగ పరుస్తుందన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ అవినీతిని నిర్మూలిస్తానని నిరంతరం పేర్కొంటున్న నారా చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడుతున్న షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లాంటి విద్యుత్ సంస్థ లను ప్రోత్సహించడం తగదన్నారు. హైకోర్టులో కేసు వేసిన పయ్యావుల కేశవ్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మౌనం వీడి వినియోగదారులకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓరుగంటి నారాయణరెడ్డి, విశ్రాంత ఏఎస్పీ చలపతిరావు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకుడు కొరివి వినయ్‌కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, చావా శివాజీ తదితరులు ప్రసంగించారు.

మెకానిక్‌ల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మెకానిక్‌ల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని, తాను పూర్తి సహకారం అందిస్తానని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మెకానిక్ డే సందర్భంగా టూవీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీఎస్ 6పై అపోహలు మానుకుని, మెకానిక్‌లు అవగాహన పెంచుకోవాలన్నారు. ఎలక్ట్రికల్, బ్యాటరీ వాహనాలపై కూడా నైపుణ్యం సాధించాలని సూచించారు. మెకానిక్‌లు తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని, దీనికి తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ అలీ,స్టేట్ ట్రెజరర్ జుబేర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఈపా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ గౌస్ మొహిద్దీన్, టౌన్ సెక్రటరి వీరాంజనేయులు, బెల్ల వెంకటేశ్వర్లు, అన్వర్, జబి, పిచ్చిరెడ్డి, శైలజ, మంత్రి శ్రీనివాసరావు, బుడే సాహెబ్, భాషా మల్లికార్జునరావు, అస్లాం, కయురుద్దీన్, భాషా పల్సర్, కుమార్, పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నసీర్

● వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేస్తాం

నల్లచెరువు వాకింగ్ ట్రాక్‌కు నూతన రూపు తీసుకొస్తామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ట్రాక్ పరిశీలించిన ఎమ్మెల్యే వాకర్లతో మాట్లాడారు. ట్రాక్ నిర్మాణంతోటు పచ్చదనం, పార్కు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

● మినీ లారీ ట్రాన్స్ పోర్టు రోడ్డు పరిశీలన

మినీ లారీ ట్రాన్స్ పోర్టు రోడ్డును ఎమ్మెల్యే నసీర్ పరిశీలించి 60 అడుగులుగా విస్తరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జ్యోతి, వహీద్, కొంపల్లి మాలకొండయ్య, సాదినేని శ్రీనివాసరావు, చల్ల ఆంజనేయ ప్రసాద్, అచ్చి కిరణ్, నరేంద్ర, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పటిష్టతకు కృషి

● కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు విఠల్

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో పార్టీ రాష్ట్రంలో విస్తరిస్తుందని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీ పాండురంగ విఠల్ అన్నారు. గురువారం జిల్లాకు వచ్చిన మాధవ్‌ని పార్టీ కార్యాలయంలో విఠల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి వచ్చే ఎన్నికల నాటికి ఎక్కువ సీట్లలో గెలుపొందేలా కృషి చేస్తామన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పాండురంగ విఠల్

బీసీల రక్షణ చట్టం తీసుకురావాలి

గుంటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం హామీ మేరకు బీసీలకు తక్షణమే రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ కోరారు. నల్లపాడు రోడ్డులోని సంఘం కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో రోజురోజుకు బీసీపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. బీసీల రక్షణచట్టాన్ని తెచ్చి అమలుచేయాలని కోరారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, కోలా అశోక్, రామకృష్ణ, కొల్లూరి హనుమంతరావు, దొంత బ్రహ్మం, యేటి కోటేశ్వరరావు, ప్రసన్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మద్దాలి గిరి విద్యుత్ బకాయిలు రాబట్టాలి

గుంటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి తన స్పిన్నింగ్ మిల్లులకు సంబంధించి రూ.42 కోట్లు పైబడిన విద్యుత్ బకాయిలను వెంటనే రాబట్టేలా చర్యలు తీసుకోవాలని ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సుభాని గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్‌కు విజ్ఞప్తి చేశారు. సంగడిగుంటలోని విద్యుత్ భవన్‌లో ఎస్ఈని కలిసిన ఆయన వినతిపత్రం అందజేశారు. దీనిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముస్లిం సేన నాయకులు ఉన్నారు.

ఘనంగా ఎస్వీ రంగారావు జయంతి

గుంటూరు(తూర్పు), జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక గోరంట్ల, కాపు వసతి భవనంలో తెలగ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో మహా నటుడు ఎస్వీ రంగారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత, ప్రసిద్ధ నాటక కళాకారుడు నరాలశెట్టి రవికుమార్‌ను సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో పలువురు వక్తలు ఎస్వీ రంగరావు నటన ప్రస్థానంపై, సినీరంగానికి చేసిన సేవలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బాలిశెట్టి విజయకుమార్, శేషం సుబ్బారావు, ఊరిబండి కృష్ణమూర్తి, ఇమడాబత్తుని నరసింహ, బుక్కిశెట్టి శివ, జవాది కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

మేడికొండూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడిచి వెళుతున్న వ్యక్తిని వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో ఆవ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ఘట న మండలంలోని పేరేచర్ల గుంటూరు రోడ్డు లోని పెట్రోల్ బంకు వద్ద గురువారం రాత్రి జరిగింది. మృతుడు గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామానికి చెం దిన షేక్ నాగూర్ బాషా(45)గా పోలీసులు గుర్తించారు. తాపీ మేస్త్రిగా జీవనం కొనసా గిస్తున్నాడు. తన స్నేహితుడితో కలిసి పెట్రో ల్ పోయించుకోవడానికి వెంగళాయపాలెం నుంచి పేరేచర్లకు వచ్చారు. స్నేహితుడు పెట్రోలు కొట్టించుకుండగా బాషా బైక్ దిగి రోడ్డు పక్కన నిలబడ్డాడు. అదే సమయంలో పేరేచర్ల నుంచి వస్తున్న కారు ఆయనను వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో బాషా తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య మదార్ బీ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. జరిగిన ప్రమాద సంఘటనపై మేడికొండూరు ఎస్ఐ సుబ్బారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రోడ్లపై వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పించాలి

పారిశుధ్యం పరిశీలిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై వ్యర్థాలు వేయకుండా ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం కమిషనర్ సుద్దపల్లి డొంక, పాతగుంటూరు, బాలాజీనగర్, పొన్నూరు రోడ్డు, కేవీపీ కాలనీ మెయిన్‌రోడ్డు, జాతీయ రహదారి వెంబడి పలు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేస్తే అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. సచివాలయాల వారీగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా మైక్రో ప్లాన్ ప్రకారం శానిటేషన్ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.

కోర్టు కేసులపై దృష్టి సారించాలి

గుంటూరు కార్పొరేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థలో విభాగాల వారీగా కోర్టు కేసుల పరిష్కారంపై విభాగాధిపతులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. కోర్టు కేసుల పురోగతి, పెండింగ్ అంశాలపై గురువారం కౌన్సిల్ సమావేశ మందిరంలో సమీక్షించారు. కేసులపై రోజువారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సీపీ రాంబాబు, సీఎంవోహెచ్ డాక్టర్ అమృతం, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, మేనేజర్ బాలాజీబాష తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలకు సన్నద్ధం కావాలి

మాట్లాడుతున్న డాక్టర్ సుప్రభ

గుంటూరు(విద్య), జూలై 3 (ఆంధ్రజ్యోతి): దేశ ఆర్థిక పురోగతికి కీలకమైన నూతన ఆవిష్కరణలకు యువత సిద్ధం కావాలని కర్ణాటక నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, అసోసియేట్ ప్రొఫెసర్, వాద్వాని ఫౌండేషన్ గ్లోబల్ జ్యూరీ సభ్యురాలు డాక్టర్ సుప్రభా కే.ఆర్ అన్నారు. గురువారం చౌడవరంలోని ఆర్వీఆర్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. అభివృద్ధి చెందిన డిజైన్ పద్ధతులు, స్టార్టప్ వ్యాపారాల ప్రారంభానికి అవసరమైన ఎంట్రిప్రెన్యూర్‌షిప్ నైపుణ్యాలపై లోతైన అవగాహన అవసరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశించిన 'ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంట్రిప్రెన్యూర్ తయారవ్వాలి' అనే అంశం సఫలీకృతం కావాలంటే విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ తెలిపారు. స్టార్టఅప్‌లను అభివృద్ధికి తమ కళాశాల ఇంక్యుబేషన్ సెంటర్ రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డాక్టర్ కె.రవీంద్ర, ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు, డాక్టర్ ఎం.వి.పి.చంద్రశేఖరరావు, ఇంకుబేషన్ మేనేజర్ డాక్టర్ కె.శోభ, డాక్టర్ ఆర్.హాఫీజ్ బాషా, డాక్టర్ సజ్జా రాధిక తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలు కేంద్రం ఎప్పుడు ఏర్పాటు చేస్తారు

● ఎమ్మెల్యేను ప్రశ్నించిన రైతులు

ఎమ్మెల్యే రామాంజనేయులును ప్రశ్నిస్తున్న పొగాకు రైతులు

పెదనందిపాడు, జులై 3 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు నియోజకవర్గంలో పొగాకు కొనుగోలు కేంద్రం ఎప్పుడు ఏర్పాటు చేస్తారంటూ ఎమ్మెల్యే రామాంజనేయులును రైతులు ప్రశ్నించారు. పెదనందిపాడులో గురువారం జరిగిన తొలిఅడుగు సన్నాహక సభలో రామాంజనేయులు వద్ద పొగాకు రైతులు తమ గోడు వెల్లబోసుకున్నారు. కాకుమానులో పర్చూరు ఎమ్మెల్యే వచ్చి గిడ్డంగి తీసుకుని పొగాకు కొనుగోలు చేయిస్తున్నారని, కాని మనం మాత్రం ఇంత వరకు గిడ్డంగి తీసుకోలేక పోవడం ఏమిటన్నారు. గోగులమూడికి చెందిన కొంత మంది రైతులు గుంటూరులోని కొనుగోలు కేంద్రానికి పొగాకు తీసుకెళితే అక్కడి అధికారులు కొర్రీలు పెట్టి తిరస్కరిస్తున్నారన్నాని, అంతే కాకుండా మద్దతు ధర కూడా లభించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తిరస్కరించిన పొగాకు బేళ్లను వెనక్కు తీసుకురావాలన్నా ఇబ్బందులు పడాల్సిన వస్తుందన్నారు. పొగాకు పండించిన రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందని, అధికారులు సైతం వారి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బూర్ల మీకు ఏమన్నా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. దీనిపై రైతులు కొందరు ప్రతి విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడం సాధ్యపడదన్నారు. పెదనందిపాడులో గిడ్డంగులు అందుబాటులో లేవని, ఉన్న గిడ్డంగులు ఇబ్బందికరంగా ఉన్నాయని, త్వరలోనే పరిశీలించి ఇక్కడే కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రః 99854 11213 99854 11225 99854 01877 99854 04047 99854 01614

సమావేశంలో మాట్లాడుతున్న గాదె వెంకటేశ్వరరావు

వైసీపీకి అధికారం రాదు.. రానివ్వం

● జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె స్పష్టీకరణ

● వైసీపీ తప్పుడు రాజకీయాలు మానుకోవాలని హితవు

గుంటూరు మెడికల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాబోయే కాలంలో తమ ప్రభుత్వం వస్తుందని వైసీపీ నాయకులు కలలు కంటున్నారని.. జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పినట్లు వైసీపీ అధికారంలోకి రాదు.. రానివ్వం అనే మాట నిజమై తీరుతుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం అమరావతి రోడ్డులోని పశ్చిమ నియోజకవర్గ జనసేన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నెల 18న పరామర్శల పేరిట ముగ్గురు చావుకు కారణమయ్యారని విమర్శించారు. తన వాహనం కింద పడి మృతి చెందిన శింగయ్య కుటుంబీకులను రెండు వారాల తర్వాత తాడేపల్లి ప్యాలెస్‌కు పిలిపించుకుని పరామర్శ పేరిట కొత్త నాటకానికి జగన్ తెర తీశారని ఆయన మండిపడ్డారు. శింగయ్య భార్యను బెదిరించో, ప్రలోభపెట్టో ఆవిడతో కొత్త కథను చెప్పించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందుకుగాను జగన్‌రెడ్డిపై, శింగయ్య భార్యపై మరొక కేసు నమోదు చేయాలని గాదె పోలీసులకు విజ్ఞప్తి చేశారు. బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి, జనసేన పార్టీకి అండగా నిలవాలన్నారు. జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం ప్రధాన ప్రతిపక్ష హోదా సాధించేందుకైనా వైసీపీ నేతలు ప్రయత్నించాలని హితవు పలికారు. తప్పుడు రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తే సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతారని హెచ్చరించారు. సమావేశంలో కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, నాయకులు అడపా మాణిక్యాలరావు, బిట్రగుంట మల్లిక, శిఖా బాలు, చట్టాల త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జి.కిషోర్‌కుమార్, పాల్గొన్న ఎల్ఐసీ ఉద్యోగుల యూనియన్ నాయకులు

ఎల్ఐసీని బలహీనపరిచే విధానాలను వీడాలి

● సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి కిశోర్

గుంటూరు(తూర్పు), జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎల్ఐసీని బలహీనపరిచే విధానాలను ప్రభుత్వం విడనాడాలని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి కిశోర్ తెలిపారు. అరండల్‌పేటలోని ఎల్ఐసీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను 74 నుంచి 100 శాతానికి పెంచాలనే ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదన్నారు. పెన్షన్ నిధులను స్టాక్ మార్కెట్లకు తరలించడం నష్టదాయకమన్నారు. ఎల్ఐసీలో 1996 నోటిఫికేషన్ ద్వారా నియమించిన ఉద్యోగులకు పాత పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీమా ప్రీమయంపై ఉన్న 18శాతం జీఎస్టీని తక్షణమే రద్దు చేసి, పాలసీదారులకు ఉపశమనం కలిగించాలని కోరారు. ఎల్ఐసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. లేబర్ కోడ్‌లు, నల్ల చట్టాలకు వ్యతిరేఖంగా 9న జరిగే సార్వత్రిక సమ్మెకు ఎల్ఐసీ ఉద్యోగ సంఘాలు పూర్తి మద్దతు ఇస్తున్నట్టు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మచిలీపట్నం డివిజనల్ సంయుక్త కార్యదర్శి వీవీకే సురేష్, శ్రీనివాస్, సైదులు, వెంకట్రావు, శివరామకృష్ణారావు, రాజశేఖర్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నసీర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు

వేతనాల పెంపునకు సహకరించాలి

గుంటూరు(తూర్పు), జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థలోని పారిశుధ్య కార్మికుల జీతాల పెంపునకు సహకరించాలని ఏఐటీయూసీ నగర ప్రధానకార్యదర్శి కోటా మాల్యాద్రి కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం, తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్‌కు యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాల్యాద్రి మాట్లాడుతూ మున్సిపల్ స్థాయి నుంచి గ్రేటర్ కార్పొరేషన్ అయినా నగరంలో కార్మికుల సంఖ్య పెంచలేదన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. ఆప్కాస్‌లో పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో చిన్నపోతుల వెంకట్రావు, రావుల అంజిబాబు, బట్టు సద్గుణరావు, దాసరి వెంకట్రావు, మిరియాల కోటేశ్వరావు తదితరులు ఉన్నారు.

విద్యావ్యవస్థలను నిర్వీర్యం చేస్తోన్న ప్రభుత్వాలు

● ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్‌చౌదరి

గుంటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యావ్యవస్థలను కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్‌చౌదరి విమర్శించారు. గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞానమందిరంలో గురువారం ఎన్ఎస్‌యూఐ నాయకులతో సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రాథమిక పాఠశాలల వ్యవస్థతో పాటు పేద ప్రజలందరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పంతో అనేక సంస్కరణలు తెచ్చినట్లు చెప్పారు. కాంగ్రెసేతర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక విద్యను నిర్లక్ష్యం చేశాయని మండిపడ్డారు. విద్యా ప్రమాణాల మెరుగుకోసం ఎన్ఎస్‌యూఐ నాయకులు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు షేక్ మస్తాన్‌వలి, లింగంశెట్టి ఈశ్వరరావు, ఏపీసీసీ ప్రధానకార్యదర్శి మదన మోహన్‌రెడ్డి, డాక్టర్ రాచకొండ జాన్‌బాబు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్ కరిముల్లా తదితరులున్నారు.

మాట్లాడుతున్న వరుణ్‌చౌదరి, వేదికపై మస్తాన్‌వలి, లింగంశెట్టి తదితరులు

ఆయిల్ పామ్(పామాయిల్) తోటల పేరు చెప్పగానే కృష్ణా, గోదావరి జిల్లాలు గుర్తుకొస్తాయి. ఏడాది క్రితం వరకు అక్కడికే పరిమితమైన ఆయిల్ పామ్ తోటల పెంపకం పల్నాడు జిల్లాకు విస్తరించింది. పత్తి, మిరప పంటలు సాగు చేసి నష్టపోతున్న రైతులు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్‌పై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే 1,601 ఎకరాల్లో పామ్ సాగు చేశారు. ఈ ఏడాది 3,300 ఎకరాల్లో సాగు లక్ష్యంగా ఉద్యాన శాఖ కృషి చేస్తోంది.

పల్నాడులో పామాయిల్!

● జిల్లాలో విస్తరిస్తున్న సాగు ● ప్రోత్సాహం అందిస్తున్న ప్రభుత్వాలు
● ఇప్పటికే 1,601 ఎకరాల్లో.. ● ఈ ఏడాది సాగు లక్ష్యం 3,300 ఎకరాలు
● ఉచితంగా మొక్కలు పంపిణీ ● అంతర పంటలకు, బిందు సేద్యానికీ రాయితీలు
● రైతులను చైతన్య పరుస్తున్న ఉద్యాన శాఖ

బెల్లంకొండ మండలం మన్నెసుల్తాన్ పాలెంలో ఆయిల్ పామ్ తోట

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి):
మంచి ఆదాయానికి ఆయిల్ పామ్ సాగు ఉత్తమమని రైతులను ఉద్యాన శాఖ చైతన్య పరుస్తోంది. మొక్కలను ఉచితంగా అందించడమే కాకుండా.. అంతర పంటల సాగుకు ఆర్థిక సాయం అందజేస్తోంది. నీటి వసతి ఉన్న భూములు పామాయిల్ సాగుకు అనుకూలమని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూల వాతావరణ, భూసారం, నీటి లభ్యతపై నిర్వహించిన సర్వేలో 8 మండలాలను గుర్తించారు. ఆయా మండలాల్లో సాగు చేపడుతున్నారు. ఈ సాగుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆర్థికంగా సహకారం అందిస్తోంది. వివిధ రాయితీలను కల్పిస్తోంది.

దిగుమతి తగ్గించి.. ఉత్పత్తి పెంచి

పామాయిల్ దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గిండం, దేశీయంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా ఆయిల్ పామ్ సాగుకు కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాలను అందిస్తోంది. ఇందుకు వంట నూనెల జాతీయ మిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ మిషన్ ముఖ్య ఉద్దేశం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని విస్తరించడం. ముడి పామాయిల్ ఉత్పత్తిని పెంచడం.

కాపు దశలో ఆయిల్ పామ్ తోట

దేశంలో వంట నూనెల లభ్యతను మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం. ఈ మిషన్ రైతులకు ఆయిల్ పామ్ సాగును పోత్సహించడానికి, వారి ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడానికి, ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. ఆయిల్ పామ్ మొక్కలు పెంపకం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అంతర పంటల సాగుకు రాయితీలను కల్పిస్తోంది.

వంద శాతం రాయితీ..

ఆయిల్ పామ్ సాగుకు ఉచితంగా మొక్కలు అందజేస్తారు. 9/9 మీటర్లకు ఒకటి చొప్పున ఎకరాకు 57 మొక్కలు నాటాలి. మొక్కలు నాలుగేళ్లకు కాపుకు వస్తాయి. హెక్టార్‌కి 150 ఆయిల్ పామ్ మొక్కలను 100 శాతం రాయితీపై అందిస్తారు. ఈ మొక్కలు విదేశీవి అయితే ఒకటి రూ.193, దేశీ అయితే రూ.133. అంటే రూ.29 వేల రాయితీ లభిస్తుంది. మొక్కకు మొక్కకు మధ్య తొమ్మిది మీటర్ల యడం ఉండాలి. దీంతో మొక్కజొన్న, మిరప, కంది, అరటి, జామ, నువ్వులు, పొగాకు, మినుము అంతర పంటలుగా సాగు చేసుకోవచ్చు. అంతర పంటల సాగుకు కూడా హెక్టారుకు 50 శాతం రాయితీపై ఏడాదికి రూ.5,250 ఆర్థిక సాయాన్ని నాలుగేళ్ల పాటు అందిస్తారు.

నీటి వసతి తప్పనిసరి..

ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా బిందు సేద్యానికి 80 నుంచి 100 శాతం రాయితీపై డ్రిప్‌ను అందిస్తారు. ఆయిల్ ఫామ్ సాగు చేయదలచుకున్న రైతులు కచ్చితంగా నీటి వసతి కలిగి ఉండాలి. బోరు సదుపాయం ఉండి వేసవిలో కూడా నీటి పారుదల చూసుకోవాలి. నాలుగేళ్ల నుంచి పామాయిల్ కాపు ప్రారంభమై ఏడేళ్లకు పూర్తిస్థాయిలో కాపు వస్తుంది. 30 ఏళ్ల పాటు నిరంతర దిగుబడితో నికరాదాయం పొందే అవకాశం ఉంది. మొదటి నాలుగేళ్లు అంతర పంటలు సాగు చేసుకుంటే.. ఏడో సవంత్సరం నుంచి కోకో సాగు చేయవచ్చు. చాక్లెట్ కంపెనీలు కోకో సాగును పోత్సహిస్తున్నాయి. హెక్టారుకు సగటున 25 నుంచి 30 టన్నుల పామాయిల్ గెలల దిగుబడి అవుతుంది. టన్ను ధర రూ.18 వేల వరకు ఉంది.

పిన్నెల్లిలో మొక్క నాటి నీరుపోతున్నఎమ్మెల్యే యరపతినేనిశ్రీనివాసరావు

పొలంలోనే ప్రభుత్వ ధరకు కొనుగోలు

జిల్లాలోని ఎనిమిది మండలాలను ఆయిల్‌పామ్ సాగుకు తొలి దశలో ఎంపిక చేశాం. నాదెండ్ల, మాచవరం, పిడుగురాళ్ల, అమరావతి, బెల్లంకొండ, రాజపాలెం, సత్తెనపల్లి, ఈపూరు మండలాల్లోని 1,601 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారు. ఈ ఏడాది సాగు లక్ష్యం 3,300 ఎకరాలు కాగా, ఇప్పటికి 465 ఎకరాల్లో సాగైంది. ఇతర మండలాల్లో కూడా ఆయిల్ పామ్ సాగుకు సర్వే జరుగుతోంది. పామాయిల్ గెలలను నేరుగా పొలంలోనే కొనుగోలు చేస్తారు. వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ సంస్థకు ఆరు మండలాలు, గాద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రెండు మండలాలు కేటాయించడం జరిగింది. ఆయా సంస్థలు సాగులో మెళకువలు తెలియజేయడంతో పాటు పామాయిల్ గెలలను పొలంలోనే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తాయి.

- ఇంటూరు వెంకట్రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, పల్నాడు

విద్యాహక్కుకి.. కొర్రీలు

(5వ పేజీ తరువాయి)

విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు, స్టేషనరీ విక్రయించరాదు. రెగ్యులేటరీ కమిటీ నిర్దేశించిన ఫీజులను బోర్డుల్లో ప్రదర్శించి వసూలు చేయాలి. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేయాలి. అయితే ఈ నిబంధనలను గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని ఏ ప్రైవేటు పాఠశాలలో కూడా కనిపించడం లేదు. ఏ పాఠశాలకు కూడా ఆటస్థలం లేదు. అసలు కొన్ని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులే ఉండరు. అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్ నిబంధనలు పాటించడం లేదు. వందల మందికి ఒకటి రెండు మరుగుదొడ్లు, మూత్రశాలలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా బ్రాంచీలు ప్రారంభించడం, చివరిలో వేరే పేరుతో విద్యార్థుల్ని పరీక్ష పంపడం రివాజుగా మారింది. నిబంధన ప్రకారం అదనపు తరగతి ఏర్పాటు చేస్తే నిర్దేశించిన ఫీజు విద్యాశాఖకు చెల్లించాలి. అనేక పాఠశాలలు అపార్ట్మెంట్లలో నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం 40 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా ఒక్కో గదిలో 50 నుంచి 60 మందిని కుక్కుతున్నారు. ఇలాంటి ఎన్నో నిబంధనలను ఉల్లంఘించి విద్యా సంస్థలను నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వం పేదలకు ప్రవేశాలు కల్పించాలని ఆదేశించినా పట్టించుకోకుండా వ్యతిరేకిస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయా పాఠశాలలపై విద్యాశాఖ దృష్టి సారించింది. ఆర్టీఈ సీట్లు నిరాకరిస్తున్న విద్యా సంస్థల్లో మౌలిక వసతులు, సౌకర్యాలు, ఫీజులు ఇతర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలనకు అధికారులు సిద్ధమవుతున్నారు.

ఉచితానికి.. బస్సులేవి?

(5వ పేజీ తరువాయి)

పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో బస్సుల సంఖ్య పెంచడంతో పాటు అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాల్సి ఉంది. ఇక గ్రామాల్లోకి బస్సు వెళ్లడానికి రోడ్లు సరిగ్గా లేవు. ఉచిత బస్సు పథకం అమలయ్యే నాటికి ఆయా రూట్లలో నూతనంగా బస్సు సర్వీసులను నడపడంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ఇందుకు అవసరమైన అదనపు బస్సులు, మౌలిక వసతుల కల్పనపై కూడా కసరత్తు జరగాలి.

ఆర్టీసీకి ఎదురయ్యే సవాళ్లు..

- మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కాగానే ఒక్కసారిగా బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.
- ఉచితం అమల్లోకి రాగానే దాదాపు ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలనే డిమాండ్లు పెద్దఎత్తున ప్రభుత్వానికి చేరతాయి. రాజకీయంగా కూడా నేతలపై ఒత్తిడి పెరుగుతుంది.
- రహదారుల మరమ్మతు పనులు మరింత వేగవంతంగా చేపట్టి.. బస్సుల రాకపోకలకు అనుగుణంగా సిద్ధం చేయాలి.
- మొత్తం సర్వీసుల్లో దాదాపు ఎక్కువగా అద్దె బస్సులతోనే నెట్టుకు రావాల్సిన దయనీయ పరిస్థితిని ఆర్టీసీ ఎదుర్కొంటోంది.
- అధ్వానంగా ఉన్న రోడ్లపై బస్సుల రాకపోకలతో వాటి కండీషన్ ప్రశ్నార్థకంగా మారింది.

రైలు ప్రయాణానికి.. మరో మార్గం

(5వ పేజీ తరువాయి)

రాత్రి 12.05 నిమిషాలకు, పిడుగురాళ్లకు 12.30, నెమలిపురికి 1.00, రొంపిచర్లకు 1.25, వినుకొండకు 2.00 గంటలకు అక్కడి నుంచి మార్కాపురం, దొనకొండ, కంభం, నంద్యాల మీదగా శనివారం మధ్యాహ్నం 12.30 తిరుపతికి చేరుకోనున్నది. 07190 తిరుపతి నుంచి ప్రతి శనివారం మధ్యాహ్నం 2.20 నిమిషాలకు తిరుపతిలో బయలుదేరి రాత్రి 10.05కి వినుకొండ, 10.25కి రొంపిచర్ల, 10.35కి నెమలిపురి, 10.45కి పిడుగురాళ్ల, 11.00 గంటలకు నడికూడి నుంచి ఆదివారం ఉదయం 9.30 గంటలకు నాందేడ్‌కు చేరుకుంటుంది. నాందేడ్ - తిరుపతి వీక్లీ రైలు తెలంగాణతో పాటు పల్నాడు, ప్రకాశం జిల్లాల వారికి ప్రయాణ సౌకర్యం కలుగనున్నది.

ఆంధ్రజ్యోతి కథనంతో అందుబాటులోకి..

నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గంలో నడపనున్న తిరుపతి నుంచి నాందేడ్‌కు ప్రత్యేక వీక్లీ రైలుకి నెమలిపరి, రొంపిచర్ల రైల్వేస్టేషన్లను ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్‌లోకి ఎట్టకేలకు రైల్వే అధికారులు శుక్రవారం తీసుకొచ్చారు. ఈ రైలుని ప్రకటించిన తర్వాత తొలుత రైల్వే శాఖ పీఆర్ఎస్‌లోకే తీసుకురాలేదు. ఈ క్రమంలో ఈ నెల 3న 'ఆంధ్రజ్యోతి'లో రెండు ప్రత్యేక రైళ్లకు... టిక్కెట్ల బుకింగ్ ప్రారంభం, నెమలిపురి, రొంపిచర్లలో స్టాపేజ్ లేని వైనం అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి రైల్వే శాఖ స్పందించి శుక్రవారం పీఆర్ఎస్‌లో ఈ రెండు స్టేషన్లను చేర్చింది. దీంతో గురువారం ఉదయం నుంచి ఈ స్టేషన్ల నుంచి కూడా టిక్కెట్ల బుకింగ్‌కి ఆన్‌లైన్, పీఆర్ఎస్ కౌంటర్లలో అనుమతి లభించింది. దాంతో ప్రయాణికులు తిరుపతి, నంద్యాల, కడప తదితర రైల్వేస్టేషన్లకు ఇక్కడి నుంచి టిక్కెట్‌లు బుకింగ్‌తో రిజర్వేషన్ క్లోజైంది. వచ్చే వారం సర్వీసుకు కూడా వెయిటింగ్ లిస్టు వచ్చేసింది. ఏసీ తరగతుల్లో మాత్రం కొన్ని ఖాళీలున్నాయి.

35 క్వింటాళ్ల..

రేషన్ బియ్యం స్వాధీనం

పొన్నూరు టౌన్(చేబ్రోలు), జూలై, 3(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం రాత్రి విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. చేబ్రోలు పోలీసులు, విజిలెన్స్ అధికారుల కథనం మేరకు.. నారాకోడూరు గ్రామం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఆటోను ఆపి సోదాలు నిర్వహించారు. 76 బస్తాల్లో ఉన్న రేషన్ బియ్యాన్ని గుర్తించి, ఆటో డ్రైవర్ బొల్లెద్దు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని విచారించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన సునీల్ అనే వ్యక్తి కొల్లూరులో బియ్యం లోడు చేయించినట్లు తెలిపాడు. లోడ్‌ను నారాకోడూరు తరలిస్తున్నట్లు పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జడ్పీ ఆదాయంపై..ప్రైవేటు

● బల్లకట్టు వెనుక కనికట్టు ఛేదించేది ఎప్పుడో..
● రేవుల వేలానికి ఎవరూ రాకుండా స్కెచ్..
● ప్రైవేట్‌గా నిర్వహణతో.. జడ్పీ ఆదాయానికి గండి
● ఇదీ గోవిందాపురం, మాడిపాడు బల్లకట్టు పరిస్థితి

వేలం లేకుండానే.. రేవు వద్ద ప్రయాణికుల తరలింపు..

వేలం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ పరిధిలోని రేవుల వేలం పాటలు అధికారులకు తలనొప్పిగా మారాయి. రూ.లక్షలు వెచ్చించి పత్రికా ప్రకటనలు ఇస్తున్నా వేలంలో పాల్గొనేందుకు వచ్చే వారి సంఖ్య అతి తక్కువగా ఉంటోంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన చోటా మోటా నేతలు పడవ రేవుల్లో ప్రైవేటుగా.. పాగా వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో అసలు రేవుల వేలమే.. జరగలేదు. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ చొరవతో వేలం పాటల్లో కొంత కదలిక వచ్చింది. మూడు నెలల క్రితం ఉమ్మడి జిల్లాలోని పడవ రేవుల నిర్వహణకు వేలం నిర్వహించగా రూ.1.45 కోట్ల ఆదాయం వచ్చింది. గతంలో రేవుల నిర్వహణకు వేలం ఆదాయం వచ్చిన దాఖలాలు లేవు. అయితే అప్పట్లో వేలంలో పాల్గొన్న వారిని రేవుల్లోకి వెళ్లకుండా అక్కడున్న చోటా మోటా నాయకులు అడ్డుకున్నారు. అచ్చంపేట మండలం గింజుపల్లి, అమరావతి మండలం దిడుగు రేవుల్లోకి వెళ్లిన పాటదారులను అక్కడున్న నేతలు కాళ్లు విరగ్గొడతామని బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో భయపడిన పాటదారులు వెళ్లి పోవడంతో స్థానిక నేతలు అనధికారికంగా రేవులు నిర్వహిస్తున్నారు. వారిని పట్టుకునేందుకు అధికారులు పలుమార్లు దాడులు జరిపినా ప్రయోజనం లేకుండా పోయింది.

మూడు నెలల తర్వాత..

మూడు నెలల తర్వాత జిల్లా పరిషత్‌లో గురువారం మళ్లీ రేవుల వేలం పాటలు నిర్వహించారు. సీఈఓ జ్యోతిబసు, డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ ఆధ్వర్యంలో ఈ పాటలు జరిగాయి. అచ్చంపేట మండలంలోని గింజు పల్లి, చింతపల్లి, అమరావతి మండలంలోని దిడుగు పడవ రేవులకు మాత్రమే పాటదారులు హాజరయ్యారు. అతి తక్కువ ధరకు రేవుల హక్కులను దక్కించుకున్నారు. మాచవరం మండలంలోని గోవిందాపురం, అచ్చంపేట మండలంలోని మాదిపాడు, కొల్లిపర మండలంలోని వల్లభాపురం పడవ రేవు పాడు కునేందుకు బల్ల కట్టులకు ఎవరూ ముందుకు రాలేదు.

గోవిందాపురంలో ప్రైవేటు దందా

అచ్చంపేట మండలం మాదిపాడు, మాచవరం మండలం గోవిందాపురం బల్లకట్టులను అనధికారికంగా నిర్వహిస్తున్నారు. అక్కడ ఉన్న నేతల కనుసన్నల్లోనే ఈ బల్లకట్టు నడుపుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా పరిషత్‌కు రూపాయి చెల్లించకుండానే ఇక్కడ బల్లకట్టు పగలు, రాత్రి తిప్పుతూ ఉండటం గమనార్హం. గురువారం జరిగిన వేలం పాటలో కూడా ఎవరూ పాల్గొనక పోవడం పట్ల జడ్పీ సీరియస్‌గా దృష్టి సారించింది.

అసలు ధర తగ్గించే వ్యూహం

వేలం పాటలు పెట్టినా గైర్హాజరు కావడం వెనుక కూడా పెద్ద ప్రణాళిక ఉన్నట్లు తెలుస్తోంది. వరుసగా పాటకు రాకుండా ఎగ్గొట్టి తరవాత అదే రేవులను అతి తక్కువ ధరకు దక్కించుకునే ఆలోచన దాగిఉన్నట్లు చెబుతున్నారు. గోవిందా పురం, మాదిపాడు బల్లకట్టులో అదే జరుగుతుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గుంటూరు, గుంతకల్లు..

రైల్వే డివిజన్‌లకు కవచ్

● రూ. 204 కోట్లతో ఏర్పాటుకు రైల్వే శాఖ నిర్ణయం
● గుంతకల్లుతో కలిపి టెండర్ నోటిఫికేషన్ జారీ
● ఈ వ్యవస్థతో రైళ్లు పరస్పరం ఢీకొనే అవకాశం ఉండదు

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుంతకల్లు, గుంటూరు రైల్వే డివిజన్‌ల పరిధిలో కవచ్ వ్యవస్థని ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ రెండు డివిజన్‌లలోని వివిధ సెక్షన్‌లలో కవచ్ భద్రతని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రైల్వేబోర్డు నుంచి అనుమతులు రావడంతో దక్షిణ మధ్య రైల్వే టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకోసం రూ. 204 కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా వేసింది. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, లెవల్ క్రాసింగ్ గేట్లు, ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్, ఇంటర్మీడియట్ బ్లాక్ సిగ్నల్స్ రిమోట్ ఇంటర్‌ఫేర్ యూనిట్ల వద్ద ఈ కవచ్‌లను ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థ వల్ల డివిజన్‌లో ఎదురెదురుగా, ఒక దాని వెనక ఒకటి రైళ్లు ఢీకొనే అవకాశం ఉండదు. దాంతో ప్రమాదరహిత డివిజన్‌గా గుంటూరు మారుతుంది.

గుంటూరు, గుంతకల్లు కలిపి..

గుంటూరు, గుంతకల్లు డివిజన్లను కలిపి ఒక కవచ్ ప్రాజెక్టు కిందకు రైల్వే శాఖ చేర్చింది. గుంటూరు - కృష్ణా కెనాల్ జంక్షన్(27.12 కిలోమీటర్లు), నడికుడి - బీబీ నగర్(152.69), గుంటూరు - నడికుడి(95.25), నంద్యాల - గుంటూరు(256.98), డోన్ - నంద్యాల (75.76), గుంతకల్లు - కల్లూరు(40.26), గుత్తి - పెండేకల్లు(29.27), పాకాల - కాట్పాడి(62.54), ధర్మవరం - పాకాల(227.42), గుత్తి - ధర్మవరం(90.6), బళ్లారి - గుంతకల్లు(50.14) కిలోమీటర్ల సెక్షన్లలో కవచ్‌ని ఏర్పాటు చేస్తారు. మొత్తంగా 1,108 కిలోమీటర్ల పొడవునా రైలు ప్రమాదాల నివారణకు దుర్భేద్యంగా మారుతుంది. ఆగస్టు ఒకటో తేదీ వరకు టెండర్లను స్వీకరిస్తారు.

పూర్తి దేశీయ పరిజ్ఞానంతో..

కవచ్‌ని పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో ఇండియన్ రైల్వేస్ రూపొందించింది. దీనిని ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్‌గా భావిస్తారు. రైళ్ల భద్రతని పెంచడంతో పాటు ప్రమాదాలు జరగకుండా ఇదొక షీల్డ్‌లా వ్యవహరిస్తుంది. ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి ఆటోమేటిక్ బ్రేక్స్‌ని రైళ్లకు అప్లై చేస్తుంది. ముఖ్యంగా సిగ్నల్ పాస్డ్ ఎట్ డేంజర్(ఎస్‌పీఏడీ), ఓవర్ స్పీడు కేసుల్లో ప్రమాదాలు జరగకుండా నియంత్రిస్తుంది. ఈ సిస్టమ్‌కి సేఫ్టీ ఇంటిగ్రిటి లెవల్-4 సర్టిఫికేషన్ కూడా ఉంది. శీతాకాలంలో దట్టమైన పొగ మంచు కప్పుకొని సిగ్నల్స్ కనిపించవు. ఆ సమయంలో కూడా సిగ్నల్స్ రైలు కేబిన్‌లో కనిపించేలా చేస్తుంది. అనుమతించిన వేగంగా కంటే రైలుని మరింత వేగంగా నడుపుతున్నట్లు అయితే వెంటనే బ్రేక్స్ అప్లై చేస్తుంది. స్టేషన్ కవచ్‌ని ప్రతి స్టేషన్‌లోని బ్లాక్ సెక్షన్‌లో అమర్చుతారు. రైళ్ల లోకోలోనూ పెడతారు. ఆర్ఎఫ్‌డీ(రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెండిఫికేషన్) ట్యాగ్‌లను ట్రాక్‌ల పొడవునా ఏర్పాటు చేస్తారు. అలానే టెలికం టవర్స్‌ని రైలుమార్గాల పొడవునా ఏర్పాటు చేసి ట్రాక్‌సైడ్ ఎక్విప్‌మెంట్, లోకోమోటివ్స్‌కి కమ్యూనికేషన్‌ని ఏర్పరుస్తారు.

ఒక మేడం.. ముగ్గురు విద్యార్థులు

నాగిరెడ్డిపాలెం మెయిన్ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులతో ఉపాధ్యాయిని సుధాలక్ష్మి

బెల్లంకొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇది.. బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం మెయిన్ ప్రాథమిక పాఠశాల. 20 ఏళ్ల నుంచి ఇక్కడ వందలాది మంది విద్యార్థులు ప్రాథమిక విద్యను అభ్యసించారు. సుమారుగా ఐదారుమంది ఉపాధ్యాయులు విద్యను బోధించేవారు. 2019 వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా సంస్కరణల పేరుతో.. 3, 4, 5 తరగతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనం చేసింది. అప్పటి నుంచి నాగిరెడ్డిపాలెం పాఠశాల విద్యార్థుల హాజరు క్రమేపీ తగ్గిపోతూ వస్తోంది. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో 1, 2 తరగతులను పాఠశాలలో ఏర్పాటు చేశారు. 1వ తరగతికి ముగ్గురు విద్యార్థులు మాత్రమే వస్తున్నారని ఆ పాఠశాల ఉపాధ్యాయని సుధాలక్ష్మి చెబుతున్నారు. గత ఐదేళ్ల వరకు 50 మంది విద్యార్థులు.. ఇద్దరు ఉపాధ్యాయులు ఇక్కడ ఉండేవారు. తరగతుల విలీనంతో దూర ప్రాంతాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలోని ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గు చూపుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

ఉద్యోగ అవకాశాల కల్పనకు.. ఈఎల్ఐ

● రీజినల్ పీఎఫ్ కమిషనర్ ప్రభు దుత్తా పృష్టి

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి ఆధారిత ప్రోత్సాహక(ఈఎల్ ఐ)పథకాన్ని ప్రవేశపెట్టిందని గుంటూరు రీజినల్ పీఎఫ్ కమిషనర్ -1 ప్రభు దుత్తా పృష్టి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలు ద్వారా అన్ని రంగాల్లో సామాజిక భద్రతను పెంపొందిచవచ్చునని తెలిపారు. మొదటి సారి ఉద్యోగంలో చేరిన వారికి ఈ పథకం కింద ఒక నెల జీతం(గరిష్ఠంగా రూ. 15 వేలు) ప్రోత్సాహకంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. మరిన్ని ఉద్యోగాలు కల్పించేందుకు అన్ని రంగాల్లోని యాజమానులకు రెండేళ్ల పాటు ఈ ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందని తెలిపారు. తయారీ రంగానికి సంబంధించిన యాజమాన్యంకు మరో రెండేళ్ల పాటు అదనంగా ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందని రీజనల్ పీఎఫ్ కమిషనర్ ప్రభు దుత్తా పృష్టి వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో ఐదు పథకాల ప్యాకేజీ కోసం రూ. 2 లక్షల కోట్లు కేటాయించిందని తెలిపారు. అందులో ఈఎల్ఐ పథకం కోసం రూ.99,446 కోట్లతో దేశంలో 3.5 కోట్ల ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వం లక్ష్యం అని వివరించారు. మొదటి సారిగా ఈపీఎఫ్ లో నమోదు చేసుకున్న ఉద్యోగులకు వారి నెల వేతనం రూ. 15 వేలను రెండు విడతలుగా ఉద్యోగులకు అందించడం జరుగుతుందని తెలిపారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281

నేడు ల్యాండ్ పూలింగ్‌పై గ్రామసభలు

తాడికొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై తాడికొండ మండలంలోని పణిధరం, దామరపల్లి, బండారుపల్లి గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతాయని తహసీల్దార్ మెహర్‌కుమార్ తెలియజేశారు. ఉదయం 9 గంటలకు పణిధరం, 11 గంటలకు దామరపల్లి, 12 గంటలకు బండారు పల్లి గ్రామాల్లో సభలు జరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఆర్‌డీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొంటారని తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఫిరంగిపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మేరికపూడి, మునగపాడు, పొనుగుపాడు గ్రామాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ ఏఈ దుర్గాప్రసాదు గురువారం తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

● దుగ్గిరాల, జూలై 3: మండలంలోని పెదపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో మూడు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ సీహెచ్ వసంతరావు తెలిపారు. గొడవర్రు, వీర్లపాలెం, పెదకొండూరు గ్రామాల్లో విద్యుత్‌లైన్ల మరమ్మతుల నిమిత్తం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు చంద్రన్న కంటి వెలుగు శిబిరం

మంగళగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చంద్రన్న కంటి వెలుగు పేరిట శుక్రవారం మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ కమాండెంట్ కార్యాలయం వద్ద మెగా దంత, నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో దంత సమస్యలు, కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లు, మందులు అందజేస్తారని, అవసరమైన వారికి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు తరపున ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారని పేర్కొన్నారు. మంగళగిరి ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక పసుపు మార్కెట్ యార్డులో గురువారం జరిగిన వేలంలో కేవలం 379 బస్తాల పసుపు విక్రయాలు జరిగాయి. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.9,000, గరిష్ఠధర రూ.10,400, మోడల్‌ధర రూ.10,300 పలికాయి. కాయ కనిష్ఠధర రూ.9,000, గరిష్ఠధర రూ.10,400, మోడల్‌ధర రూ.10,200 పలికాయి.

కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

మేడికొండూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడిచి వెళుతున్న వ్యక్తిని వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో ఆవ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ఘటన మండలంలోని పేరేచర్ల గుంటూరు రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద గురువారం రాత్రి జరిగింది. మృతుడు గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామానికి చెందిన షేక్ నాగూర్ బాషా(45)గా పోలీసులు గుర్తించారు. తాపీ మేస్త్రిగా జీవనం కొనసాగిస్తున్నాడు. తన స్నేహితుడితో కలిసి పెట్రోల్ పోయించుకోవడానికి వెంగళాయపాలెం నుంచి పేరేచర్లకు వచ్చారు. స్నేహితుడు పెట్రోలు కొట్టించుకుండగా బాషా బైక్ దిగి రోడ్డు పక్కన నిలబడ్డాడు. అదే సమయంలో పేరేచర్ల నుంచి వస్తున్న కారు ఆయనను వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో బాషా తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య మదార్ బీ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. జరిగిన ప్రమాద సంఘటనపై మేడికొండూరు ఎస్ఐ సుబ్బారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తాగునీటి సమస్యపై ఫిర్యాదు

● అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

పెదనందిపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగులపాడు, పెదనందిపాడు గ్రామాల్లో తాగునీటి చెరువుల్లో నీరు రంగు మారి దుర్వాసన వస్తున్నాయని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుకు గ్రామస్థులు గురువారం ఫిర్యాదు చేశారు. తాగునీటి చెరువును ఎమ్మెల్యే పరిశీలించి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈతో ఫోన్లో మాట్లాడి చెరువులో బ్లీచింగ్ చల్లించాలని, క్లోరినేషన్ చేసి నీటిని గృహాలకు విడుదల చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో సమస్యలను పట్టించుకోవడం లేదని ఎంపీడీవో, కార్యదర్శిలపై ఫిర్యాదు చేయగా గ్రామస్థుల సమక్షంలోనే అధికారులతో మాట్లాడి గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

మట్టి ఖర్చులకు ఆర్థికసాయం

మంగళగిరి సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కృష్ణాయపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త చింతకాయల ప్రసాద్ గుండెపోటుతో చెందారు. తెలుగుమహిళ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు తోట సాంబయ్య, మంచికలపూడి అశోక్‌కుమార్, మున్నంగి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనసరి

● సీనియర్ శాస్త్రవేత్త గంగాదేవి

గుంటూరు(తూర్పు), జూలై 3 (ఆంధ్రజ్యోతి): నేలలో లభ్యమయ్యే పోషకాలను కనుగొనేందుకు భూసార పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఎం గంగాదేవి అన్నారు. రూరల్ మండలం జొన్నల గడ్డలో రైతుల పొలాల్లో మట్టి నమునాలను సేకరించే కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భూమి ఆరోగ్యం తెలుసుకునేందుకు భూసార పరీక్షలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడటం, పంట వ్యర్థాలను కాల్చడం వంటి పనులతో నేలకు అవసరమైన సూక్ష్మ జీవులు చనిపోయి, నేల సారవంతం కోల్పోతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ నవీన్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడితోనే రాష్ట్రాభివృద్ధి

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు
● పలు గ్రామాల్లో సుపరిపాలన తొలిఅడుగు

ప్రమాద బీమా పరిహారం చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

కాకుమాను, జూలై 3(ఆంధ్రజ్యోతి): ముందుచూపు, దూరదృష్టి ఉన్న నాయకుడితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. కాకుమానులో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు, ఇంటింటికి టీడీపీ కార్యక్రమం జరిగింది. టీడీపీ మండల కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంలోనే రాష్ట్రంలో 12 వేల కోట్లు వెచ్చించి 20 వేల కిలోమీటర్ల రహదారులను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. గత వైసీపీ పాలనలో కొమ్మూరు నుంచి కాకుమాను వచ్చే ప్రధాన రహదారి అధ్వానంగా ఉందని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నూతన రహదారితో రెండు గ్రామాల ప్రజలకు ప్రయాణ కష్టాలు తీరాయన్నారు. మండలంలో ప్రతి పొగాకు రైతు నుంచి అడుగాకు కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ నెల 7నుంచి పొగాకు కొనుగోలు కేంద్రాల ద్వారా పొగాకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. పెదనందిపాడులో గోడౌన్‌లు లేకపోవడం వల్లనే కొనుగోలు కేంద్రాలు పెట్టలేదని స్పష్టం చేశారు. ఏ ఒక్క రైతు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారికి అండగా ఎల్లవేళలా ఉంటానన్నారు.

అనంతరం ఇటీవల ప్రమాదానికి గురై మృతి చెందిన సూరే శ్రీనివాసరావు కుటుంబసభ్యులకు టీడీపీ సభ్యత్వ ఉన్నందును రూ.5 లక్షల చెక్కును ఆయన తల్లికి అందజేశారు. కొండపాటూరు గ్రామానికి చెందిన బొంతగర్ల అమరేశ్వరి అనారోగ్యం కారణంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమె భర్త నాగరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు కన్నా రవిదేవరాజు, టీడీపీ నాయకులు కొల్లా వీరయ్య చౌదరి, రాంగోపాల్, అగస్టీన్, పూర్ణచంద్రరావు, మాణిక్యరావు, నూతి శరత్‌బాబు, రామకృష్ణ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి అండగా నిలబడతా..

ప్రత్తిపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రతి కుటుంబానికి అండగా నిలబడేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రామాంజనేయులు తెలిపారు. మండలపరిధిలోని తిక్కిరెడ్డిపాలెం సీతారామస్వామి కల్యాణ మండలంలో తొలిఅడుగు కార్యక్రమానికి సంబంధించి సన్నాహక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పార్టీ కార్యర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్తిపాడు నియోజకవర్గం ఆదర్శవంతంగా నిలిపేందుకు తన శాయ శక్తులా కృషి చేస్తానన్నారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేస్తున్న, చేయబోతున్న మంచి కార్యక్రమాలను ప్రజలలోనికి తీసుకెళ్లాలన్నారు.

అన్న క్యాంటిన్‌కు శంకుస్థాపన

ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించే అన్న క్యాంటిన్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటిన్ నిర్వహనకు తన వంతుగా 50 వేల రూపాయలను ప్రకటించగా, ప్రత్తిపాడు మండల పార్టీ నుండి ఐదు లక్షల రూపాయలను పార్టీ నాయకులు ప్రకటించారు. అలాగే అయినంపూడి నాగేశ్వరరావు 25 వేలు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవిదేవ రాజు 20 వేలు ప్రకటించాడు. అక్కడే పూజ నిర్వహిస్తున్న బ్రాహ్మణుడు పూర్ణయ్య రాష్ట్ర అభివృద్ధికి లక్ష రూపాయల విరాళంతో పాటు అన్న క్యాంటిన్‌కు పది వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. కార్యక్రమాల్లో టీడీపీ పరిశీలకురాలు వందనాదేవి, అధికార ప్రతినిధి సాహెబ్, గింజుపల్లి వెంకటేశ్వరరావు, గింజుపల్లి శివరామప్రసాద్, కుర్రి సుబ్బారెడ్డి, మాకినేని జగన్, ఆళ్ల రవిదేవరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ఎజెండా

వట్టిచెరుకూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామ స్థాయి నుంచి మండలస్థాయి వరకు అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిఒక్కరికి సంక్షేమ, చేయూత, ఆసరా వంటి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ఎజెండా అని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం వట్టిచెరుకూరులో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శివాలయంలో గల కల్యాణ మండపం వేదికగా అనంతవరప్పాడు గ్రామ సర్పంచ్ దారా వెంకటరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. తొలిఅడుగు మండల సమావేశం శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మండల, గ్రామ స్థాయి తెలుగుదేశం నాయకులు, క్లస్టర్లు, బూత్ లెవల్ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో లీడ్ క్యాప్ చైర్మన్ పల్లి మాణిక్యాలరావు, హెచ్‌ఆర్‌డీ కో-ఆర్డినేటర్ సాహెబ్, రైతు విభాగం కో-ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, టీడీపీ క్లస్టర్లు మర్రి సాంబశివరావు, జాగర్లమూడి రంగారావు, తాటి వీరయ్య, వీరిశెట్టి జగన్‌మోహన్‌రావు, ముట్లూరు ఎంపీటీసీ గోగినేని కళ్యాణ చక్రవర్తి, శివశంకర్, మన్నవ గోపీకృష్ణ, పాతూరి కృష్ణారావు, గ్రామ ఉపసర్పంచ్ యడ్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలు కేంద్రం ఎప్పుడు ఏర్పాటు చేస్తారు

● ఎమ్మెల్యేను ప్రశ్నించిన రైతులు

ఎమ్మెల్యే రామాంజనేయులును ప్రశ్నిస్తున్న పొగాకు రైతులు

పెదనందిపాడు, జులై 3 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు నియోజకవర్గంలో పొగాకు కొనుగోలు కేంద్రం ఎప్పుడు ఏర్పాటు చేస్తారంటూ ఎమ్మెల్యే రామాంజనేయులును రైతులు ప్రశ్నించారు. పెదనందిపాడులో గురువారం జరిగిన తొలిఅడుగు సన్నాహక సభలో రామాంజనేయులు వద్ద పొగాకు రైతులు తమ గోడు వెల్లబోసుకున్నారు. కాకుమానులో పర్చూరు ఎమ్మెల్యే వచ్చి గిడ్డంగి తీసుకుని పొగాకు కొనుగోలు చేయిస్తున్నారని, కాని మనం మాత్రం ఇంత వరకు గిడ్డంగి తీసుకోలేక పోవడం ఏమిటన్నారు. గోగులమూడికి చెందిన కొంత మంది రైతులు గుంటూరులోని కొనుగోలు కేంద్రానికి పొగాకు తీసుకెళితే అక్కడి అధికారులు కొర్రీలు పెట్టి తిరస్కరిస్తున్నారన్నాని, అంతే కాకుండా మద్దతు ధర కూడా లభించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తిరస్కరించిన పొగాకు బేళ్లను వెనక్కు తీసుకురావాలన్నా ఇబ్బందులు పడాల్సిన వస్తుందన్నారు. పొగాకు పండించిన రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందని, అధికారులు సైతం వారి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బూర్ల మీకు ఏమన్నా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. దీనిపై రైతులు కొందరు ప్రతి విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడం సాధ్యపడదన్నారు. పెదనందిపాడులో గిడ్డంగులు అందుబాటులో లేవని, ఉన్న గిడ్డంగులు ఇబ్బందికరంగా ఉన్నాయని, త్వరలోనే పరిశీలించి ఇక్కడే కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

నూతన ఆవిష్కరణలకు యువత సన్నద్ధం కావాలి

● డాక్టర్ కేఆర్ సుప్రభ

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ సుప్రభ

గుంటూరు(విద్య), జూలై 3 (ఆంధ్రజ్యోతి): యువత భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు సిద్ధం కావాలని, దేశ ఆర్థిక పురోగతికి వినూత్న ఆవిష్కరణలే కీలకంగా మారనున్నాయని కర్ణాటక నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అసోసియేట్ ప్రొఫెసర్, వాద్వాని ఫౌండేషన్ గ్లోబల్ జ్యూరీ మెంబెర్ డాక్టర్ కేఆర్ సుప్రభా అన్నారు. గురువారం చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ కళాశాలల నుంచి అధ్యాపకబృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుప్రభా మాట్లాడుతూ అభివృద్ధి చెందిన డిజైన్ పద్ధతులు, స్టార్టప్ వ్యాపారాల ప్రారంభానికి అవసరమైన ఎంట్రిప్రెన్యూర్‌షిప్ నైపుణ్యాలపై లోతైన అవగాహన అవసరమన్నారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశించిన 'ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంట్రిప్రెన్యూర్ తయారవ్వాలి' అనే అంశం సఫలీకృతం కావాలంటే విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్లు ఎన్‌వీ శ్రీనివాసరావు, డాక్టర్ ఎంవీసీ చంద్ర శేఖరరావు, ఇంకుబేషన్ మేనేజర్ డాక్టర్ .కె.శోభ, డాక్టర్ ఆర్.హఫీజ్ బాషా, డాక్టర్ .సజ్జా రాధికా తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత ల్యాండ్ పూలింగ్ విరమించుకోవాలి

● ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్

మంగళగిరి సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాజధానికి మరోమారు ల్యాండ్ పూలింగ్ పేరుతో 44 వేల ఎకరాలను సేకరించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళగిరి మండలం కాజ గ్రామంలోని పాల కేంద్రం వద్ద గురువారం రైతులతో జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ రెండో విడత ల్యాండ్ పూలింగ్ కోసం జరుగుతున్న గ్రామ సభల్లో అనేక మంది రైతులు తమ భూములు తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకర్ మాట్లాడుతూ గతంలో రాజధాని పేరుతో 33 వేల ఎకరాలు తీసుకున్నారని, రైతులకు కేటాయించిన ప్లాట్లను నేటికీ అభివృద్ధి చేయలేదని తెలిపారు. రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని, రెండో విడత ల్యాండ్ పూలింగ్ విధానాన్ని వెంటనే నిలిపివేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నేతలు ఈశ్వర్ రెడ్డి, ఈదా ప్రతాప్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గోశాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు

మంగళగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పెదవడ్లపూడిలోని భగవాన్ శ్రీసత్య షిరిడీ సాయి బాబా మందిరం గోమాత-గోశాలను వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్, డైరెక్టర్ ఢిల్లీరావులు గురువారం సందర్శించారు. గోశాల నిర్వహణ, గోవుల సంరక్షణ గురించి గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. గోవులకు ప్రకృతి వ్యవసాయం ఆధారితంగా వచ్చే పచ్చిగడ్డి, డ్రై ఫీడ్ దాణా వేస్తున్నామని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చరల్ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఐ.నాగేశ్వరరావు, ప్రకృతి వ్యవసాయం అధికారి రాజకుమారి, పశువైద్యశాల ఏడీ శ్రీనివాసరావు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

పెదనందిపాడు, జూలై, 2(ఆంధ్రజ్యోతి): ప్రజాసంఘాల పిలుపు మేరకు ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రామారావు పిలుపునిచ్చారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ప్రజాసంఘాల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కార్మిక సంఘాలు, రైతులు, రైతుకూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకట శివరావు, దొప్పలపూడి రమేష్‌బాబు, కన్నెగంటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి : డీపీవో

తాడికొండ జూలై 3 (ఆంధ్రజ్యోతి): చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని డీపీవో నాగసాయికుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం బండారుపల్లి గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. చెత్త కుండీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. వీధులను శుభ్రంగా ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ముప్పాళ్ల మనోహర్, ఈవోపీఆర్‌డీ సాయిలీలా, పంచాయతీ సెక్రటరి రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యమే ప్రధానం

● గుంటూరు జడ్పీ సీఈవో వీ జ్యోతిబసు

ఫిరంగిపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారి శుధ్యమే ప్రధానంగా పంచాయతీ సిబ్బంది పని చేయాలని గుంటూరు జడ్పీ సీఈవో వీ జ్యోతిబసు అన్నారు. గురువారం ఫిరంగిపురం, గొల్లపాలెం, శాంతిపేటలను సందర్శించిన ఆయన మాట్లాడారు. ఫిరంగిపురంలోని రక్షిత మంచినీటి పథకం వద్ద చెరువును, వాటర్ ఫిల్టర్లను పరిశీలించిన ఆయన క్లోరినైజేషన్‌ను తనిఖీ చేశారు. అలాగే గొల్లపాలెం, ఫిరంగిపురం గ్రామాల్లోని ఘన వ్యర్థాల షెడ్లను పరిశీలించిన ఆయన చెత్తను రైతులకు ఉపయోగపడేలా ఎరువుగా తయారు చేయాలని సూచించారు. అలాగే పారిశుధ్య సిబ్బంది వారానికి రెండుసార్లు తడి, పొడి చెత్త సేకరణకు తప్పక కృషి చేయాలన్నారు. మురుగు కాలువల్లో నీరు పారుదలయ్యేలా చూడాలని తెలిపారు. కాలువల్లో లారా, దోమలు ఉత్పత్తి కాకుండా మందులు చల్లి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు తాగునీటిని క్లోరోనైజేషన్ చేసి విడుదల చేయాలన్నారు. శాంతిపేట, ఎస్టీ కాలనీల్లో పర్యటించిన ఆయన రోడ్లపై శుభ్రతను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం, ఈవో ఏ కిషోర్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టూ వీలర్స్ మెకానిక్‌ల సమస్యలపై వినతి

మంగళగిరి సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శ్రామికుల టూవీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి అంతర్జాతీయ మెకానిక్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ జెండాను ఆవిష్కరించి కేకు కట్ చేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు నివాళి అర్పించారు. తహసీల్దారు దినేష్ రాఘవేంద్రను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మెకానిక్ వృత్తి ఆయిల్ పొల్యూషన్‌తో ముడిపడి ఉన్నందున 55 సంవత్సరాలు నిండిన మెకానిక్‌లకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ఆరోగ్యకార్డులు ఇప్పించాలని, సబ్సిడీపై వృత్తిపరమైన రుణాలు, వృత్తి పరికరాలను అందించాలని, మంగళగిరి అసోసియేషన్‌కు పదిసెంట్ల స్థలంలో సమావేశ మందిరాన్ని, కమ్యూనిటీ హాలును నిర్మించాలని, మెకానిక్‌లను అసంఘటితరంగ కార్మికులుగా గుర్తించి మెకానిక్‌లందరికీ కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు షేక్ సలీమ్, శివాలయం ట్రస్టు బోర్డు డైరెక్టర్ వాసు, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

గుండాలపాడులో నట్టల నివారణ మందులు

ఫిరంగిపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుండాలపాడులో గొర్రెలు, మేకలకు నుదురుపాడు పశు వైద్యాధికారి షేక్ పీర్ అహమ్మద్ నట్టల నివారణ మందులను వేశారు. 350 గొర్రెలు, 25 మేకలకు ఆయన మందులను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం లా బోర్డు జేఏసీ ప్రతినిధులు

మంగళగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు జేఏసీ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి తహసీల్దారు దినేష్ రాఘవేంద్రకు వినతిపత్రం అందజేశారు. వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 25, 26, 29 ప్రకారం ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుందని, రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుందని తెలిపారు. ఈ సవరణలు వివక్ష పూరితంగా ఉన్నాయని, వక్ఫ్ ఆస్తుల రక్షణను తొలగిస్తున్నాయని పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మహమ్మద్ యూసుఫ్, సభ్యులు అబ్దుల్ రషీద్, అజీమ్, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'సుపరిపాలనలో తొలిఅడుగు'

పదో వార్డులో కరపత్రాలను పంచుతున్న ఎమ్మెల్సీ అనురాధ

మంగళగిరి సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన గురువారం టీడీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మంగళగిరి పదో వార్డులో జరిగిన కార్యక్రమంలో శాసన మండలి చీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ పాల్గొన్నారు. నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ సాధించిన విజయాలను వివరించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్టు చెప్పారు. వైసీపీ విధ్వంస పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించడానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పడవల మహేష్, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

● మంగళగిరి ఎన్టీఆర్ నగర్ టిడ్కో ప్రాంగణంలో, కృష్ణాయపాలెంలో, కొత్తపేటలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలు నిర్వహించారు.

సామాజిక మార్పుతో బాల్యవివాహాలను అరికట్టవచ్చు

● సీడీపీవో అనురాధ

బాల్య వివాహాలను అడ్డుకుందామని ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసీడీఎస్ అధికారులు, క్రాప్ సభ్యులు

మేడికొండూరు జూలై 3 (ఆంధ్రజ్యోతి): సామాజిక మార్పు తీసుకురావడం ద్వారా బాల్య వివాహాలు అరికట్టేందుకు అవకాశముందని ఫిరంగిపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (సీ.డీ.పీ.ఓ) ఎం అనురాధ చెప్పారు. మండలంలోని మేడికొండూరు, తురకపాలెం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్(క్రాఫ్) ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక ప్రచారోద్యమంలో భాగంగా వీధినాటిక ప్రదర్శన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ సమాజంలో ఉన్న సాంఘిక దురాచారాలు తొలగించి, గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ఆయా గ్రామాల ప్రజలపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూలు హెచ్‌ఎం కె.జయప్రద మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివా హం చేయాలని చూస్తే వెంటనే గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శికి, గ్రామ పంచాయతీ కార్యదర్శికి లేదా వీఆర్వోకు తెలియజేయాలని సూచించారు.

ఐసీడీఎస్ ప్రాజెక్ట్, మేడికొండూరు సెక్టార్ సూపర్‌వైజర్ వై.రాజ్యలక్ష్మి, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి.వెంకట్, ఫిరంగిపురం ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ డి. సునీత, తురకపాలెం జడ్పి హెచ్‌ఎం మోహన్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సుభాషిని, శాంతిశ్రీ, పద్మజా తదితరులతో పాటు డ్వాక్రా యానిమేటర్లు, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొని బాల్య వివాహాలను అడ్డుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరిస్తూ వీధి నాటిక కళా బృందం సభ్యులు ప్రదర్శించిన నాటకం అందరిని ఆకట్టుకుంది.

బాల్యవివాహాలు, సైబర్‌నేరాలపై విద్యార్థులకు అవగాహన

దుగ్గిరాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సమాజంలో బాల్యవివాహాలతో కలిగే అనర్థాలు, సైబర్‌నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, జేకేసీ న్యాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. డాక్టర్ చిత్తినేని సుధాకర్ నేతృత్వంలో న్యాయకళాశాల విద్యార్థులు, కేఆర్‌కొండూరులోని కేజీహైస్కూల్ విద్యార్థులకు పలుసామాజిక, చట్టపరమైన అంశాలపై, అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోలవరపు రాఘవరావు మాట్లాడుతూ, పిల్లలు సమాజంలో పెరుగుతున్న నేరప్రవృతిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్‌ఎం లంకా రవీంద్ర, ఉద్దంటి శివశంకర్, కె.నాగేంద్ర, కె.కల్పన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం నివాసం ఎదుట యోగా టీచర్ల ధర్నా

యోగా చేస్తూ నిరసన తెలుపుతున్న టీచర్లు

తాడేపల్లి టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తమకు జీతాలు ఇవ్వాలని కోరుతూ యోగా టీచర్లు ఉండవల్లిలోని సీఎం నివాసం ఎదుట గురువారం యోగా చేస్తూ ధర్నా నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన సుమారు 200 మంది టీచర్లు ఈ ధర్నాలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య శాఖ, ఆయుష్ శాఖ ఇచ్చిన జీవో ప్రకారం పాఠశాలల్లో టీచర్లుగా పని చేస్తున్నామని గత మూడేళ్లుగా జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో సీఎం నివాసం వద్దకు వచ్చామని చెప్పారు. సీఎం అందుబాటులో లేరని ధర్నా ఆపాలని భద్రతా సిబ్బంది చెప్పినా, మంత్రి నారా లోకేశ్‌ను కలుస్తామని టీచర్లు పట్టుబట్టడంతో కొద్దిసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. దాంతో పోలీసులు యోగా టీచర్లను అక్కడ నుంచి బలవంతంగా తరలించి తరువాత కలవమని చెప్పారు.

ప్రభుత్వ రాయితీలను సద్వినియోగించుకోవాలి

మంగళగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథ కాలతోపాటు వ్యవసాయానికి అవసరమయ్యే పరికరాలను రాయితీపై అందజేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు కోరారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ బి.రాజశేఖర్, వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు హాజరై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. గ్రామంలో సాగు చేస్తున్న వివిధ వ్యవసాయ పద్ధతులపై చర్చించారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఎలా పొందాలి, లాభసాటి వ్యవసాయం చేసేందుకు పలు సూచనలు అందజేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్‌సీ కార్డులు తీసుకోవాలని, దీని ద్వారా పంట నష్టం జరిగినప్పుడు రైతు పేరు నమోదు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, మంగళగిరి ఏడీఏ తోటకూర శ్రీనివాసరావు, ఏవో శైలజారాణి, డీపీఎం రాజకుమారి పాల్గొన్నారు.

డొంకరోడ్డును సర్వేచేయించి, కాల్వను తీయాలి

దుగ్గిరాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శృంగారపురం పరిధిలోని డొంకరోడ్డును సర్వేచేయించి, మురుగుకాల్వను పురనరుద్ధరించాలని రైతు మునుసూరు సాంబశివరావు కోరారు. ఇదివరలో మురుగుకాల్వ లేదని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మురుగుపోయేందుకు కాల్వ తీయించారని, ఇప్పుడు ఆ కాల్వను పక్కనే ఉన్న పొలం యజమాని మొవ్వా చంద్రశేఖరరావు పూడ్చివేయించారని, దీనిపై తహసీల్దార్ వద్దకు వెళ్లానని చెప్పారు. తహసీల్దార్ వివరణ ఇస్తూ, సమస్య తన దృష్టికి తీసుకువచ్చారని, క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామన్నారు. రైతు మాట్లాడుతూ గతంలో లేని మురుగుకాల్వను, ఉద్దేశపూర్వకంగా వైసీపీ హయాంలో, తన పొలంలో నుంచే ఉపాధి హామీ పనులంటూ దౌర్జన్యంగా కాల్వ తీయించారన్నారు. తనపై తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారని, పొలం హద్దులు, సర్వేయర్‌ను పంపి కొలతవేయించుకోవచ్చునన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

బడి బయట బాలలను బడిలో చేర్పించాలి: ఎంఈవో

పొన్నూరు టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బడి బయటి బాలలను గుర్తించి తప్పనిసరిగా బడిలో చేర్పించాలని ఎంఈవో కొల్లి విజయభాస్కర్ ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీలు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ బడి బయట బాలలను ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేయడం. డైస్ యాప్‌లో విద్యార్థుల నమోదు, హాజరు, మెగా పేరెంట్ మీటింగ్, మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి సమస్యలపై చర్చించారు. సమావేశంలో ఎంఈవో ఆర్.చలపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొన్నూరులో జగన్నాథస్వామి రథోత్సవం

భక్తిశ్రద్ధలతో జగన్నాథస్వామి రథోత్సవం

పొన్నూరు టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో జగన్నాథస్వామి రథోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో సాగింది. ఇస్కాన్, కృష్ణ భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై బలరామకృష్ణ సమేత సుభద్రమూర్తులను ప్రతిష్ఠించారు. కృష్ణ భక్తుల సంకీర్తనలు మహిళల కోలాట ప్రదర్శనల నడుమ పురవీధుల్లో రథోత్సవం వైభవంగా సాగింది. రథోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

'సదరం స్లాట్ నమోదు చేసుకోండి'

పొన్నూరు టౌన్, జూలై, 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగ ఫించన్‌లు పొందేందుకు అర్హులైన వారు ఈ నెల 5నుంచి ప్రారంభించే సదరం స్లాట్ బుకింగ్‌లను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ కార్యాలయ ప్రతినిధులు గురువారం తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులకు ఈ నెల 7నుంచి హాస్పిటల్లో స్క్రీనింగ్ నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

స్టూడెంట్స్ ఫోరం, కమిటీలకు ఏఎస్ఎన్ ఫార్మసీ విద్యార్థుల ఎంపిక

తెనాలి అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఫార్మాస్యూటికల్ అసోసియేషన్, స్టూడెంట్స్ ఫోరం, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీలకు ఏఎస్ఎన్ ఫార్మసీ విద్యార్థులు ఎంపికయ్యారు. 2025-26 సంవత్సరానికి గాను ఎంపికైన విద్యార్థులు రోహిత్, హిమజ, పూజితలను గురువారం కళాశాల సెమినార్ హాలులో సత్కరించారు. తమ విద్యార్థులు నేషనల్ కమిటీకి ఎంపిక కావడం అభినందనీయమని ప్రిన్సిపాల్ వెంకటరమణ చెప్పారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

● జీడీసీసీ బ్యాంక్ ఏజీఎం శ్రీనివాసన్

కొల్లిపర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జీడీసీసీ బ్యాంక్ ఏజీఎం ఎన్. శ్రీనివాసన్ అన్నారు. గురువారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జీడీసీసీ బ్యాంకు అధికారులు, విజ్ఞాన్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసన్ మాట్లాడుతూ చెట్లను పరిరక్షించుకోవడం వలన పర్యావరణను పరిరక్షించుకోవచ్చునన్నారు. మొక్కలను నాటి వాటిని పెంచటం వలన ప్రజారోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. కొల్లిపర బ్రాంచి చీఫ్ మేనేజర్ షేక్ బాజీబాబా మాట్లాడుతూ వర్షాలు సకాలంలోపడాలంటే చెట్లను పెంచాలన్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు సూపర్‌వైజర్ టి.ప్రవీణ్, పీఏసీఎస్ సీఈవో గుదిబండి శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● న్యాయవాది విజయలక్ష్మి

తెనాలిరూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గుంటూరు ఉమెన్ చైల్డ్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ న్యాయవాది విజయలక్ష్మి చెప్పారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో కేవీ గోపాలకృష్ణ అధ్యక్షత మహిళల రక్షణ చట్టాలు, బాలుర చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగంపై ఫిర్యాదులు, అత్యవసర రక్షణసేవల నెంబర్లు వంటి వాటిపై న్యాయవాది విజయలక్ష్మి మండలంలోని వివిధ శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. పలు పంచాయతీ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

● శివసాంబిరెడ్డి

కొల్లిపర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వంద సంవత్సరాల క్రితం బ్రిటీషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం పెట్టుబడుల దారుల ప్రయోజనాల కోసం కార్మిక హక్కులను కాలరాస్తోందని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపరలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడులదారుల ప్రయోజనం కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్స్ తెచ్చిందన్నారు. దీని వలన కార్మికులు తమ కోర్కెలు కోసం సమ్మె చేసే హక్కును కోల్పోతారని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాపిత సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్, సీపీఐ నాయకుడు తుంగల బాలస్వామి, కార్మిక సంఘ నాయకులు గోదా సుందరరావు, మల్లోల రమేష్, పొత్తూరు ఏసుపాదం, కొల్లిపర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుల వేధింపులను అరికట్టండి

తెనాలిలో ఆలపాటికి మహిళల వినతి

తెనాలి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గంజాయి మత్తులో ఉన్న యువకులు మహిళలను వేధిస్తున్నారని వారిని కట్టడిచేసి తమ ప్రాంతంలో మహిళలకు రక్షణకల్పించాలని పట్టణంలోని 25వ వార్డు మహిళలు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు విన్నవించారు. సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పట్టణంలోని 24, 25వ వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గంజాయి మత్తులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వారిని కట్టడిచేయాలని, వారివల్ల తమ కాలనీలో భయంగా ఉంటోందని పలువురు మహిళలు కోరారు. మరికొందరు తమకు సదరం సర్టిఫికెట్‌తో పింఛన్ అందేలా చూడాలని, రేషన్ కార్డు, జగనన్న కాలనీల్లో స్థలాల్లో ఇల్లు కట్టుకునేందుకు సాయమందించాలని ఇలా పలు సమస్యలను ఆలపాటికి విన్నవించారు. అనంతరం ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను తక్షణ పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న వేళ ప్రజలందరితో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో తామంతా సంతోషంగా ఉంటున్నట్లు చెప్పడం మరింత ఆనందంగా ఉందన్నారు. తల్లికి వందనం పేరుతో చదువుకునే బిడ్డలందరికీ పథకం సొమ్ము నిబంధనలేమీ పెట్టకుండా అందించారని తల్లులే చెప్పి ఆనందపడటం సంతోషం కలిగించిందన్నారు. గతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని కూటమి ప్రభుత్వంలో రోడ్లు వేయడంతో తమ వాహనాలు సాఫీగా సాగుతున్నాయని ఆటో కార్మికులు ఆనందం వెలిబుచ్చారన్నారు. ఇలా అన్నివర్గాల ప్రజలు కూటమి ఏడాది పాలనలో పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులుతీస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం రావడంతోనే గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా వ్యాపించిన గంజాయి, మాదక ద్రవ్యాలను పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు పోలీసులకు అన్నివిధాలుగా అధికారాలిచ్చామన్నారు. తెనాలి ప్రాంతంలో 90శాతం మేర గంజాయి తగ్గిందని కొన్ని వార్డుల్లో వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆయా ప్రాంతాల్లో కూడా గంజాయి వాడకంపై ప్రత్యేక నిఘా పెట్టించి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకునేలా పోలీస్ శాఖకు ఆదేశాలిస్తామన్నారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలతో కనిపిస్తే 1972 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్‌చేసి సమాచారం ఇస్తే తక్షణమే చర్యలు తీసుకుంటారన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఎన్నికలకు ముందుచేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తుందని ప్రజలందరూ సుపరిపాలనకు పట్టం కట్టినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తొలుత వార్డులో నాయకులతో కలిసి తెలుగుదేశం పతాకాన్ని ఎగురవేసి పర్యటనను ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

కఠెవరంలో ...

వర్షం కురిస్తే కఠెవరంలోని కాలనీలో మురుగు కాలువల్లో పారుదల కావల్సిన నీరు రోడ్లపైకి చేరుతున్నాయని ఆ నీటిలో పాములు సైతం సంచరిస్తూ భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఉందని ఎమ్మెల్సీ ఆలపాటికి, గ్రామసర్పంచ్ ప్రసాద్‌కు మహిళలు సెల్‌ఫోన్‌లో వీడియో చూపించి వారి సమస్యను తెలిపారు. గురువారం మండలంలోని కఠెవరంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సుపరిపాలనలో - తొలిఅడుగు కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యటించి ఏడాది పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధిని వివరించారు. క్రమంలో శానిటేషన్, రేషన్ కార్డులు, పింఛన్ల వంటి సమస్యలను గ్రామస్థులు ఆలపాటికి విన్నవించారు.

కొల్లిపర మండలంలో...

కొల్లిపర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేదప్రజల సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని చివలూరులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో పర్యటించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, భీమవరపు లంకకోటిరెడ్డి, కంచర్ల అమృతరాజు, దాసరి నరసయ్య, పటాపంతుల శేషగిరి, పిల్లి సునీల్, బొంతు చంద్రిక, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న మన్నవ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు, మన్నవలో పికెటింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

మన్నవ సర్పంచ్‌పై దాడి

● గుంటూరులో చికిత్స పొందుతున్న సర్పంచ్ ● పోలీస్ పికెట్ ఏర్పాటు

పొన్నూరు టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు మండలం మన్నవ గ్రామ సర్పంచ్ బొనిగల నాగమల్లేశ్వరరావుపై గురువారం దాడి జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం పొన్నూరు పట్టణ శివారులోని కట్టెంపూడి గ్రామం వద్ద టీ తాగేందుకు ఆగిన నాగమల్లేశ్వరరావుపై ఇద్దరు వ్యక్తులు ఇనుప రాడ్లతో దాడిచేశారు. తలపై తీవ్ర గాయాలై అపస్మారకస్థితిలోకి వెళ్లిన నాగమల్లేశ్వరరావును గుర్తించిన స్థానికులు పొన్నూరు పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అయితే గ్రామంలో గత దశాబ్ధకాలంగా నెలకొన్న ఆదిపత్య పోరు ఈ దాడికి కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. మన్నవ గ్రామంలో ఒకే సామాజికి వర్గానికి చెందిన వారు రెండు వర్గాలుగా విడిపోయి గత కొంతకాలంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. మన్నవలో శాంతిభద్రతల సమస్య పెరిగిపోవడంతో అతిసమస్యాత్మక గ్రామంగా ప్రకటించారు. గతంలో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రస్తుత ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబురావుపై హత్యాయత్నం జరిగింది. ఈ కేసులో నాగమల్లేశ్వరరావు ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఇరు వర్గాల లెక్కకు మించి కేసులు సైతం నమోదై ఉన్నాయి. వైసీపీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావుపై టీడీపీ సానుభూతిపరులే దాడి చేశారని నాగమల్లేశ్వరరావు మద్ధతుదారులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితిలు ఏర్పడడంతో తెనాలి డీఎస్పీ జనార్ధనరావు, రూరల్ సీఐ, ఎస్ఐలు వైకోటేశ్వరరావు, జి.కిరణ్‌బాబులు సంఘటనా స్థలానికి చేరుకుని శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు. 100మంది పోలీసు బలగాలను రప్పించి గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ప్రతి వ్యక్తి పొదుపు అలవర్చుకోవాలి: ఎంపీడీవో ఊహారాణి

పొన్నూరు టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి వ్యక్తి తమ సంపాదనలో 20శాతం పొదుపు చేయడం అలవర్చుకోవాలని చేబ్రోలు ఎంపీడీవో టి.ఊహారాణి అన్నారు. చేబ్రోలు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆర్బీఐ సూచనలతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే పొదుపు చేయడం ద్వారానే సాధ్యపడుతుందన్నారు. లింకేజీ రుణాలు పొందిన మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకు లావాదేవీలు, సిబిల్ స్కోర్, రుణాలు, రుణాలు తిరిగి చెల్లింపులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్‌పాల్, యూనియన్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు, గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సంధ్య, అధికారులు రమాదేవి, శ్రీలక్ష్మి, రిసోర్స్‌పర్సన్స్ వెంకటేశ్వరరావు, షేక్ బాజీ, తురకా మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన చైర్‌పర్సన్

తెనాలి, మారీసుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. గురువారం స్థానిక నాజరుపేట 10వ వార్డులో జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో టీపీవో సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాదరక్షలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ రాధిక, ఇన్‌చార్జ్ కమిషనర్ లక్ష్మీపతిరావు తదితరులు

పారిశుధ్య కార్మికులకు పాదరక్షల పంపిణీ

స్థానిక మార్కెట్ సెంటర్‌లోని పురపాలక సంఘ కార్యాలయం మెప్మా షెడ్ ప్రాంగణంలో గురువారం పారిశుధ్య కార్మికులకు రెండు జతల పాద రక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పాల్గొని పురపాలక సంఘ పీహెచ్, నాన్ పీహెచ్ కార్మికులకు రెండు జతల చెప్పులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు, ఎంహెచ్‌వో డాక్టర్ ఏసుబాబు, ఎంఈ శ్రీకాంత్, ఏసీపీ శ్రీమన్నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు, ఎఫ్1 గుమస్తా ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

● మార్కెట్ సెంటర్‌లోని పురపాలక సంఘ కార్యాలయంలోని మెప్మాషెడ్డులో కొబ్బరి బోండాలు అమ్మే చిరువ్యాపారులతో మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావుతో కలసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగించి కొబ్బరి బోండాలను ప్రధాన రహదారుల వెంట, ప్రధాన కాలువలలో వేయరాదని బుర్రిపాలెం రోడ్డులోని డంపింగ్ యార్డుకి తరలించాలన్నారు

విద్యార్థులను వార్డెన్‌కు అప్పగించిన రైల్వే పోలీసులు

తెనాలి, మారీసుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ నుంచి పారిపోతున్న విద్యార్థులను రైల్వే పోలీసులు పట్టుకొని సురక్షితంగా హాస్టల్ వార్డెన్‌కు అప్పగించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. రైల్వే ఎస్ఐ వెంకటాద్రి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్‌కు చెందిన విద్యార్థులు ముగ్గురు విద్యార్థులు హాస్టల్ నుంచి స్కూల్‌కి వెళ్తున్నామని చెప్పి బయలుదేరారు. స్కూల్‌కి వెళ్లకుండా తెనాలి రైల్వే స్టేషన్‌కి వచ్చారు. రైలెక్కి మరో ప్రాంతానికి వెళ్లేందుకు ప్రత్నిస్తుండగా ఎస్ఐ వెంకటాద్రి స్టేషన్‌లోని సీసీ కెమెరాల ఆధారంగా వీరి కదలికలను గమనించారు. వెంటనే అప్రమత్తమై ముగ్గురు విద్యార్థులు ఎల్.కిషోర్‌బాబు, నాయుడు అభిరామ్, ఎ.జితేంద్ర దర్శన్‌లను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తీసుకువచ్చారు. వారిని ప్రశ్నించి వివరాలను తెలుసుకున్నారు. తాము హాస్టల్ నుంచి పారిపోతున్నామని చెప్పడంతో వార్డెన్‌కు సమాచారం ఇచ్చారు. స్టేషన్‌కి వచ్చిన అతనికి సురక్షితంగా విద్యార్థులను అప్పగించారు.

9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ

పెదకాకాని, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు. గురువారం పెదకాకాని సీఐటీయూ కార్యాలయంలో ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం ఎస్‌కే బోస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21000 ఇవ్వాలని జీవో నెంబర్ 132. 142. 680 అమలు చేయాలని, టెండర్లపై హైకోర్టు తీర్పు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ సుభాష్ చంద్రబోస్, కుక్క మళ్ళ శేషగిరి, దానియేలు, బాబు, రాహులమ్మ, రాణి పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే సమస్యలను పరిష్కరించుకుందాం

● మోటార్ సైకిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కరిముల్లా

తెనాలి, మారీసుపేట,జూలై 03 (ఆంధ్రజ్యోతి): ఐకమత్యంగా సమస్యలు పరిష్కారించుకుందామని ఆంధ్ర ప్యారిస్ మోటార్ సైకిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ కరిముల్లా అన్నారు. గురువారం అంతర్జాతీయ మోటార్ సైకిల్ మెకానిక్స్ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్యారిస్ మోటార్ సైకిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐతానగర్‌లోని నన్నపనేని సరస్వతి, సీతారామయ్య హాల్‌లో యూనియన్ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్ కరిముల్లా మాట్లాడుతూ మెకానిక్స్‌కు గత ప్రభుత్వం నివేశన స్థలాలు ఇస్తామని, యూనియన్‌కి స్థలం కేటాయిస్తామని వాగ్దానం చేసి నెరవేర్చలేదన్నారు. కూటమి ప్రభుత్వమైనా మెకానికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ షేక్ కాసిం, అడపా సంపత్ రాయుడు, వెంకటేశ్వరరావు, పీటర్, గోపి, రాము, బ్రహ్మం, సూర్యనారాయణ, ఖాదర్, రాజారెడ్డి, ఇబ్రహీం, కరిముల్లా, బోసు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి: ఎంపీడీవో అత్తోట దీప్తి

తెనాలి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అత్తోట దీప్తి కోరారు. గురువారం మండలంలోని హాఫ్‌పేటలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో దీప్తి పరిశీలించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన నీరు అందించాలి

గ్రామాల్లో తాగునీటి పరిశుభ్రమైన నీరు అందించేందుకు సంబంధిత శాఖ అధికారులు దృష్టిసారించాలని ఎంపీడీవో అత్తోట దీప్తి అన్నారు. గురువారం మండలంలోని కొలకలూరులో పైపులైన్లద్వారా సరఫరా అవతున్న తాగునీటిని అధికారులతో కలసి దీప్తి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కుళాయిల నుండి వస్తున్న నీటిని సేకరించి పరీక్షలకు పంపించారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ తాగునీటి శాంపిల్స్ తీసుకుని పరీక్షల అనంతరం లోపాలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆదేశించామన్నారు.

ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలి: తహసీల్దార్

తెనాలి అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ చెప్పారు. పట్టణంలోని కొత్తవంతెన వద్ద డాక్టర్ శారదా ఆసుపత్రిలో గురువారం ఉచిత క్యాన్సర్ స్క్రీన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ శారదను తహసీల్దార్ అభినందించారు. 150మంది మహిళలకు రక్త పరీక్షలు, అల్ట్రా స్కానింగ్, పాప్‌స్మియర్ పరీక్షలు నిర్వహించారు. జయశ్రీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి గేటు ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలు

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

తెనాలి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్తంభాల నుంచి కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న ప్రధాన కరెంట్ లైన్ వైర్లను సరిచేయాలని పట్టణంలోని ప్రగడ కోటయ్యనగర్ ప్రజలు కోరుతున్నారు. ఆ ప్రాంతంలోని 6వ లైన్ ఎదురుగా ఉన్న రెండో లైన్లో త్రీఫేజ్ కరెంట్ సర్వీస్ లైన్ వైర్లు కిందకు జారడంతో ప్రమాదకరంగా మారాయి. దీనిపై అనేకమార్లు జగ్గడిగుంటపాలెం సచివాలయంలో, స్థానిక లైన్‌మెన్‌కు, విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేదని గృహవాసులు ఆరోపిస్తున్నారు. రానున్నది వర్షాకాలం కావడంతో కిందగా ఉన్న విద్యుత్ వైర్లు వాహనాలకు చిక్కి తెగడం లేదా అనుకోని ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని వారు వాపోతున్నారు. అధికారులు సమస్యను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

తెనాలి, మారీసుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెనాలి రైల్వే స్టేషన్‌లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం విజయవాడ నుంచి తెనాలి మీదుగా ప్రయాణించే పలు రైళ్లలో ప్రత్యేక పోలీసు బృందాలు తెనాలి స్టేషన్‌లో బ్యాగులను తనిఖీ చేశారు. డాగ్ స్క్వాడ్‌తో స్టేషన్ పరిసరాలను ముమ్మరంగా తనిఖీచేశారు. ఓ ట్రైన్‌లో ఓ బోగీలో గంజాయి ఆకులతో తయారు చేసిన పాన్ చాక్లెట్ బ్యాగును పోలీసులు గుర్తించారు. దానిని స్వాధీనం చేసుకోగా నిందితుడు పరారయ్యాడు. ఈ సందర్భంగా గుంటూరు మహిళ పీఎస్ డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలను నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి నిషేధిత మత్తుపదార్థాల రవాణాపై ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘాపెట్టామన్నారు. తెనాలి డీఎస్పీ బి జనార్ధనరావు, త్రీటౌన్ సీఐ ఎస్ రమేష్‌బాబు, జీఆర్‌పీఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులను తనిఖీలు చేస్తున్న డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, జనార్ధనరావు సిబ్బంది

విద్యుత్ లైన్ల మరమ్మతులు వేగవంతం చేయండి

● జిల్లా పర్యవేక్షణ ఇంజనీర్ సీహెచ్ రమేష్

తెనాలిరూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెనాలి డివిజన్‌లోని బుర్రిపాలెం, చక్రాయపాలెం గ్రామాలకు నిరంతరం విద్యుత్ అందేలా రూ.30లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ జిల్లా పర్యవేక్షణ ఇంజనీర్ సీహెచ్ రమేష్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని బుర్రిపాలెంలో జరుగుతున్న విద్యుత్ లైన్ల పనులను ఆయన జిల్లా కన్‌స్ట్రక్షన్ డీఈఈ ఉదయ్, తెనాలి టౌన్ డీఈఈ బోరుగడ్డ అశోక్‌కుమార్, డీ3 సెక్షన్ ఏఈఈ సుధీర్ తదితర అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా బుర్రిపాలెం, చక్రాయపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని గ్రామస్థులు అనేకమార్లు ఫిర్యాదులు చేశారన్నారు. ఆయా గ్రామాలకు 24గంటలు నాణ్యమైన విద్యుత్ అందించేలా లైన్లకు అవసరమైన మరమ్మతులు ఇతర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇందుకు రూ.30లక్షలు కేటాయించామని ఇప్పటికే పనులు జరుగుతున్నాయన్నారు. అతి స్వల్ప కాలంలోనే పనులు పూర్తిచేసి ఆయా గ్రామాలకు విద్యుత్ అంతరాయ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు పేర్కొన్నారు. బుర్రిపాలెం గ్రామ సర్పంచ్ పెమ్మసాని విజయలక్ష్మి, పెమ్మసాని జయప్రకాష్ నారాయణ, పరుచూరి చిన్నవీరయ్య, నరాలశెట్టి శ్రీనివాసరావు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా పర్యవేక్షణ ఇంజనీర్ రమేష్

ఆషాడం పట్టీ అందజేత

పెదకాకాని, జులై 3 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఉన్న దశావతార వెంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రంలో ఆషాడ మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం సత్తెనపల్లికి నాగేశ్వరావు వారి మిత్ర బృందం దశావతార వేంకటేశ్వరస్వామి వారికి ఆషాడం పట్టీ సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లింగమనేని పూర్ణభాస్కరరావు దంపతులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

అమృతమూర్తికి
అశ్రునివాళి

జననం : 06-11-1948
మరణం : 02-07-2025
కీ॥శే॥ డా॥ మందలపు వెంకట సుబ్బారావు గారు
ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు
కొత్తపేట, తెనాలి
మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ...
ఇట్లు: కుటుంబసభ్యులు

డీఎస్పీ పదోన్నతి జాబితాలో పలువురు సీఐలు

కడప క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): సబ్ డివిజనల్ పోలీస్ అధికారుల పదోన్నతి జాబితాలో పలువురు సీఐలు ఉన్నారు. 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన పోలీసు అధికారులకు పదోన్నతి కల్పించేందుకు రాయలసీమ జోన్ నుండి 48 మంది పేర్ల జాబితాను పంపించారు. వీరిలో జిల్లాలో పనిచేస్తున్న పలువురు సీఐలు ఉన్నారు. త్వరలో వీరు డీఎస్పీలుగా పదోన్నతి పొందనున్నారు.

నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలి

● కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్‌పై జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌తో కలసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి ప్రజా ప్రతినిధుల సహకారంతో అధికారులు ప్రోయాక్టివ్‌గా పనిచేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 78 వేల బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకొని వాళ్లని ఉన్నత స్థితికి తీసుకురావాల్సి ఉందన్నారు. రాబోవు ఐదేళ్లలో జిల్లాలో హార్టికల్చర్ 17శాతం, మానుఫాక్చరింగ్ 18 శాతం, ఎనర్జీ 16 శాతం, టూరిజం 18 శాతం, రియల్‌ఎస్టేట్ 18 శాతం, కమ్యూనికేషన్ 18 శాతం అభివృద్ధి సాధించాలన్నారు. కీలక రంగాలైన వ్యవసాయం, పారిశ్రామిక, సర్వీస్ రంగాలలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు అనుమతులను సులభతరం చేసి రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం ఇవ్వాలన్నారు. లేఔట్స్ బిల్డింగ్ నిర్మాణాల వంటి అనుమతుల్లో జాప్యం తగదని త్వరితగతిన మంజూరు చేస్తే మున్సిపాలిటీలకు అధిక రాబడి వస్తుందన్నారు. జిల్లా తలసరి ఆదాయం పెంచడానికి అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. అంతకుముందు వ్యవసాయం, హార్టికల్చర్, మైక్రోఇరిగేషన్, పశుసంపద, ఫిషరీస్ శాఖల అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరత్తయ్య, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడం అధికారుల బాధ్యత

కడప కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రజలకు సేవ చేయడమే అధికారుల బాధ్యత అని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి విజయానంద్ వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్తి స్థాయిలో ప్రజలకు అందేలా అన్నిశాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రజాభిప్రాయ సేకరణ పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ అదితిసింగ్, జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో వెంకటపతి, పీపీవో హజరత్తయ్య, కడప కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తీగ లాగితే.. డొంక కదిలింది..

ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు ● భారీగా బాంబుతయారీ పదార్థాలు, మారణాయుధాలు స్వాధీనం

- ఉగ్ర కుట్ర బట్టబయలు
- అదుపులో పలువురు అనుమానితులు
- రిమాండ్‌కు ఉగ్రవాదుల భార్యలు
- బాంబులను నిర్వీర్యం చేసిన పోలీసులు
- డీఐజీ కోయప్రవీణ్ మీడియా సమావేశం

తీగ లాగితే.. డొంక కదలడం అంటే ఇదేనేమో అనిపిస్తుంది. 30 ఏళ్లుగా పోలీసుల కళ్లు కప్పి తప్పించుకు తిరుగుతున్న ఉగ్రవాదుల కోసం వస్తే.. వాళ్లు పట్టుబడడం.. వారి ఇళ్లలో జరిగిన సోదాల్లో పెద్ద ఎత్తున బాంబు తయారీ పదార్థాలు దొరకడం.. వీళ్లు అల్‌వుమా సంస్థ ఉగ్రవాదులుగా బాహ్య ప్రపంచానికి తెలియజేయడాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఏదేమైనా అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల ఇళ్లలో సోదాలు చేసి బాంబుతయారీ పదార్థాలు, మారణాయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రకుట్రను భగ్నం చేయడంతో పెద్దఎత్తున ప్రాణ, ఆస్తినష్టం తప్పినట్లయింది. వివరాల్లోకెళ్తే..

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): సుమారు మూడు నెలల కిందట ఎస్పీ విద్యాసాగర్‌నాయుడుకు తమిళనాడుకు చెందిన ఐబీ (ఇంటలిజెన్సీ బ్యూరో) పోలీసులు 30 సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు ఉగ్రవాదులపైన ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్ గురించి సమాచారం ఇచ్చారు. తమిళనాడు, కర్ణాటక, కేరళలలో పలు బాంబుపేలుళ్ల కేసుల్లో నిందితులుగా ఉన్న వీరు రాయచోటి పట్టణంలో ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసిన ఎస్పీ.. తమిళనాడు ఐబీతో కలిసి ఉగ్రవాదుల ఆచూకి కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

నెలరోజులు నిఘా ఉంచి..

తమిళనాడుకు చెందిన నలుగురు సభ్యుల బృందం సుమారు నెల రోజుల పాటు రాయచోటి పట్టణంలో అనుమానిత ప్రాంతాల్లో నిఘా పెట్టింది. స్థానికంగా సమోసాలు, ఐస్‌క్రీమ్‌లు వంటివి తోపుడు బండ్లపైన పెట్టుకుని.. వీధుల్లో తిరిగింది. తమ దృష్టికి వచ్చిన విషయాలను ఎప్పటికప్పుడు ఎస్పీతో పంచుకుంది. ఎస్పీ సైతం ఓ ప్రత్యేక బృందంతో ఉగ్రవాదుల ఆచూకీ కోసం యత్నించారు. ఇదంతా ఎవరికీ తెలియకుండా.. జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సుమారు ఐదు రోజుల కిందట తమిళనాడు ఐబీ బృందం ఉగ్రవాదులను కనుగొన్నారు. కొత్తపల్లెలో ఉంటున్న అబూబక్కర్ సిద్దిక్, మహబూబ్‌నగర్‌లో ఉంటున్న మహమ్మద్ అలీలను గుర్తించారు. ఈ విషయాన్ని ఎస్పీకి తెలియజేయడంతో సోమవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో స్థానిక పోలీసుల సాయంతో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకుని తమిళనాడుకు తరలించారు.

మీడియాతో మాట్లాడుతున్న డీఐజీ కోయప్రవీణ్, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

అబూబక్కర్ సిద్దిక్ అలియాస్ అమానుల్లా

మహమ్మద్ అలీ అలియాస్ మన్సూర్

వారి ఇళ్లల్లో పేలుడు పదార్థాలు

నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంటు వరకే పోలీసులు ఆలోచించి ఉంటే.. భవిష్యత్తులో వందలాది మందిని పొట్టన పెట్టుకోబోయే ఉగ్రకుట్ర బట్టబయలు అయ్యేది కాదు. ఉగ్రవాదులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న తమిళనాడు పోలీసులు ఇక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే నేరస్థుల గత చరిత్ర గురించి తెలుకున్న ఎస్పీ ఎందుకైనా మంచిదని నిందితుల ఇళ్లలో పోలీసులతో సోదాలు చేయించారు. బాంబుల తయారీలో నిపుణుడైన అబూబక్కర్ సిద్దిక్ ఇంట్లో పెద్ద ఎత్తున బాంబు తయారీ పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. వాటితో పాటు కత్తులు, కొడవళ్లు, బాకులు వంటి మారణాయుధాలు, రెండు ల్యాప్‌టాప్‌లు ఇంకా ఉగ్ర కార్యకలాపాలకు సంబంధించిన వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఇద్దరు ఉగ్రవాదులపైన వివరాలు 6 లో..

ప్రకృతి ప్రేమికుల స్వర్గధామం శేషాచలం

- జల సోయగాలు, పచ్చనికొండలతో మనసు పులకింత
- టూరిజానికి అనువైన ప్రాంతం

6

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ పర్మిషన్ ఇవ్వాలి

ఆర్కిటెక్చర్ కళాశాల వద్ద ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు

● విద్యార్థుల ఆందోళన

చెన్నూరు / కడప ఎడ్యుకేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆర్కిటెక్చర్ విద్యార్థులకు కౌన్సిల్‌ఆఫ్ ఆర్కిటెక్ పర్మిషన్ ఇవ్వాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు డిమాండ్ చేశారు. గురువారం విద్యార్థులతో కలసి కళాశాల ఆవరణలో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఫైనలియర్ విద్యార్థి సాయిరెడ్డి, ఏఐఎస్‌ఎఫ్, ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు వలరాజు, మల్లి తదితరులు మాట్లాడుతూ 2020లో ఆర్కిటెక్చర్ కళాశాల స్థాపిస్తే ఇంతవరకు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతిలేదని అన్నారు. ఇలాగైతే ఐదేళ్ల పాటు కళాశాలలో చదివిన విద్యార్థులు బయటికి వస్తే వారి సర్టిఫికెట్లకు గుర్తింపు లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. కళాశాలకు సొంత భవనం లేదని, అవుట్ సోర్సింగ్ స్టాఫ్ ఉన్నారని, పర్మినెంటు ఫ్యాకల్టీ లేరని ఇలాగైతే విద్యార్థుల జీవితాలు ఏం కావాలన్నారు. కళాశాలలకు పర్మినెంటు రిజిస్ట్రార్లు, వీసీలు లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా పర్మినెంటు బిల్డింగు, ఫ్యాకల్టీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ ఆర్కిటెక్ యూనివర్సిటీపై సమగ్ర విచారణచేసి విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ స్పందించాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామాంజి, జగదీశ్, పవిత్ర, క్రిష్ణ, సింధు, సౌమ్య, మనోజ్ తదితరులు పాల్గన్నారు.

దేవాలయ ఆస్తులను పరిరక్షించాలి

● తిరుపతి మల్టీ జోన్ ప్రాంతీయ సంయుక్త కమిషనర్

రాయచోటిటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని దేవదాయశాఖ తిరుపతి మల్టీ జోన్ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా దేవదాయశాఖ కార్యాలయంలో అన్నమయ్య, కడప, సత్యసాయి జిల్లాల దేవదాయశాఖ అధికారులు, తనిఖీ దారులు, కార్యనిర్వహణాధికారులతో ఆలయ భూముల పరిరక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలోని ప్రధాన ఆలయాలతో పాటు ఇతర ఆలయాలకు సంబంధించిన మాన్యం భూములు దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే ఆలయాల ఆస్తులకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా భద్రపర్చాలని, రెవెన్యూ వెబ్ ల్యాండ్‌లో దేవాలయాల పేర్ల నమోదు వివరాలతో పాటు నమోదు కాని వివరాలు సేకరించాలన్నారు. ఆర్‌వోఆర్ చట్టం ప్రకారం సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులకు అప్పీల్ చేసి ఆలయ భూములకు సంబంధించి వన్‌బీ, పట్టాదార్ పాస్ బుక్కుల్లో దేవాలయాల పేర్లను చేర్చటం కోసం మీ సేవ ద్వారా తహసీల్దార్లకు ఇచ్చిన అర్జీలపై సమీక్షించారు. సంస్థ సర్వీస్ ఇనామ్ వివరాలు, ఇమామ్-బీ రిజిస్టర్ ఆర్ ఎస్ఆర్ ప్రకారం ఉండాలన్నారు. అలాగే వివిధ రకాల సంస్థల భూముల లీజుతో పాటు షాప్స్, ఇతర లైసెన్స్ ఆమోదం ఉత్తర్వులు పకడ్బందీగా ఉండాలని సూచించారు. దేవాలయ చట్టం సెక్షన్-83 కింద ఇప్పటి వరకు ఆక్రమణదారులకు జారీ చేయబడిన తొలగింపు నోటీసులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ కర్నూలు, ఉప కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఆయా జిల్లాల దేవదాయశాఖ అధికారులు, వివిధ ఆలయాల కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్

15 టీఎంసీల దిగువన గండికోట నీటిమట్టం

కొండాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టులో నీటిమట్టం 15 టీఎంసీల దిగువకు చేరింది. ప్రస్తుతం 14.695 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. గండికోట ప్రాజెక్టు నుంచి మెయిన్ కెనాల్‌కు 250 క్యూసెక్కులు, తాగునీటి అవసరాల దృష్ట్యా 20 క్యూసెక్కుల నీటిని వదులుతున్నామన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి వచ్చే ఇన్‌ఫ్లో లేదని ఈఈ తెలిపారు. కాగా గండికోట ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 26.85 టీఎంసీలు.

గండికోట ప్రాజెక్టు

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

● జిల్లా ప్రధాన జడ్జి యామిని

కడప రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5వతేదీ శనివారం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను ఆయా శాఖల అధికారులు, కక్షిదారులు విరివిగా హాజరై విజయవంతం చేయాలని డీఎల్ఎస్ఏ ఛైర్‌పర్సన్, జిల్లా ప్రధాన జడ్జి డాక్టర్ సి.యామిని పేర్కొన్నారు. జిల్లాలోని ఆయా కోర్టులలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్వహిస్తామన్నారు. లోక్ అదాలత్‌లో ఎలాంటి ఖర్చు లేకుండా కక్షిదారులు వారి కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకునే వెసులుబాటు ఉందన్నారు. ఇక్కడ ఒకసారి కేసు పరిష్కారం అయితే సుప్రీంకోర్టు తీర్పుతో సమానమన్నారు. తిరిగి అపీల్ చేసుకోవడానికి వీలుపడదన్నారు. పైగా సమయం, డబ్బు అదా అవుతాయన్నారు.

చిరుద్యోగిదే పెత్తనం



- ఔట్‌సోర్సింగ్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా ఉద్యోగం
- గత ప్రభుత్వంలోని రాష్ట్ర కీలక అధికారి బంధువు
- అర్హతలు లేకున్నా రెండు అదనపు విధులు
- ప్రభుత్వాలు, అధికారులు మారినా ఆమె చెప్పిందే వేదం

కడప ఎన్జీఆర్ సర్కిల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆ కార్యాలయంలో ఒక మహిళా ఉద్యోగిది అవుట్‌సోర్సింగ్ విధానంలో చిన్న పోస్టు. కానీ కార్యాలయంలో పెత్తనం అంతా ఆమెదే. దీంతో ఆ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులంతా ఇబ్బంది పడుతున్నారు. 2018లో ఔట్‌సోర్సింగ్ కింద రాజుపాళెం మండల కేంద్రంలో ఈమె కంప్యూటర్ ఆపరేటర్‌గా ఉద్యోగ ప్రస్థానం మొదలైంది. తర్వాత కొంతకాలానికే వైసీపీ ప్రభుత్వం వచ్చింది. ఇక అంతే.. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రస్థాయిలో కీలక అధికారి ఈమెకు సమీపబంధువు కావడంతో ఆమె ఉద్యోగ ప్రస్థానం జిల్లా కేంద్రానికి చేరుకుంది. అక్కడ జిల్లా అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారిది ఆమెది ఒకే సామాజిక వర్గం. దీంతో ఆమె పెత్తనం మొదలైంది. ఒక పక్క రాష్ట్రస్థాయిలోని కీలక అధికారి అండ మరోవైపు జిల్లా కేంద్రంలోని అధికారి సహకారం ఉండడంతో ఆమె మాటకు ఎదురే లేకుండాపోయింది. సిబ్బందిపై పెత్తనం రోజురోజుకూ మితిమీరిపోయింది. ఒకస్థాయి అధికారులు సైతం ఈమె మాట కాదనలేని పరిస్థితి ఏర్పడింది. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిని తొలగించడం మార్పులు చేర్పులు చేయడంలో ఆమె ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. ఆమెను ఎవరైనా ప్రశ్నిస్తే ఇక వారికి ఇబ్బందులు తప్పవు. చింతకొమ్మదిన్నె మండలంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగిని గత నెలలో బ్రహ్మంగారిమఠం మండలానికి డిప్యుటేషన్‌పై బదిలీ చేశారని అంటున్నారు. ఉద్యోగి అనుమతి లేకుండానే గత నెల 16న వాట్సప్‌లో రిలీవింగ్ ఆర్డరు పెట్టారు. కానీ 19వ తేదీ వరకు సీకేదిన్నె మండలంలోనే పనిచేసినట్లు రికార్డుల ద్వారా స్పష్టమవుతోంది. అయినప్పటికీ టీవోసీ ఇచ్చి ఆ ఉద్యోగిని బలవంత పెడుతున్నట్లు చర్చ సాగుతోంది. గత జగన్ ప్రభుత్వంలో ఆ మహిళా ఉద్యోగి తన భర్తకు కూడా ఉద్యోగం ఇప్పించుకోగలిగారు. ఆయనకు ఏ మాత్రం పని వత్తిడి లేని విభాగంలో పోస్టింగ్ వేయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ప్రభుత్వం మారినా.. మారనితీరు

వైసీపీ ప్రభుత్వంలో ఆ చిరుద్యోగి డ్వామా కార్యాలయంలో తనకు ఎవరైనా ఎదురు చెప్పినా, ప్రశ్నించినా వారికి వెంటనే బదిలీ చేయించడం లేదా నోటీసులు ఇప్పించి బెదిరించడం చేసేవారని పలువురు చెబుతున్నారు. ప్రభుత్వం మారినా ఈమె హవా కొనసాగుతూనే ఉంది. క్షేత్రస్థాయిలో ఏపీవోలను, ఈసీలను, టీఏలను సైతం ఆమె దురుసుగా మాట్లాడతారని సమాచారం. ప్రభుత్వం మారిన తరువాత అవినీతి చేసిన ఫీల్డ్ అసిస్టెంట్‌లను తీసివేయడంలో, కొనసాగించడంలో ఈమె వారి వద్ద నుంచి ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఇదిలా ఉంటే ప్రతిరోజూ ఆమె ఇంటికి ఇద్దరు అటెండర్లు వెళ్లి ఆమెకు ఆమె భర్తకు సేవలు చేసి వస్తుంటారు. ఇంటివద్దకు వెళ్లకపోతే జీతం ఎక్కడ ఆపుతుందో అని భయపడుతున్నట్లు సమాచారం.

అర్హత లేకున్నా పదవులు

ఈమె చేస్తున్నది కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం మాత్రమే. అయినా ఈమెకు మరో రెండు ఉద్యోగ బాధ్యతలు అప్పగించారు. ఇది పూర్తి నిబంధనలకు విరుద్ధమని డ్వామా సిబ్బంది పేర్కొంటున్నారు. గతంలో హెచ్‌ఆర్ మేనేజరు పదవి కోసం ఓ ఉద్యోగిని వినతిపత్రం సమర్పిస్తే ఆ ఉద్యోగం రెగ్యులర్ ఉద్యోగులకే ఇవ్వాలని నిబంధన ఉందని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో 2018లో ఔట్‌సోర్సింగ్‌లో చేరి, వైసీపీ ప్రభుత్వంలో ఆప్కాస్ పరిధిలోకి వచ్చిన ఒక కంప్యూటర్ ఆపరేటర్‌కు ఎలా ఇన్‌చార్జి హెచ్‌ఆర్ మేనేజర్ ఇచ్చారనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. దీంతో పాటు ఆమెకు అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ బాధ్యతలు కూడా అప్పగించారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని అడ్డగోలుగా అప్పజెప్పిన అదనపు బాధ్యతల నుంచి ఆమెను తప్పించాలని, నిబంధనల మేరకు సీనియారిటీ ఉన్న వారికి హెచ్‌ఆర్ మేనేజరు పోస్టు ఇచ్చి జిల్లాలో ఉన్న ఉపాధి సిబ్బందికి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదిశేషారెడ్డిని ఆంధ్రజ్యోతి ఫోన్ ద్వారా వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.

సంక్షేమం అమలులో ప్రభుత్వ విఫలం

● మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. సుపరిపాలన పేరుతో మరోసారి ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం కడపనగర శివార్లలోని వైసీపీ నూతన కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బాబుకు బకనకచర్ల ప్రాజెక్టు పూర్తిచేయాలనే ఆలోచన లేదని, ఈ కారణంగా దీనిని వివాదాస్పదం చేస్తున్నారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం ఒక్క జగన్‌తోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ పేరుతో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాష, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ సుధ, ఎమ్మెల్సీలు డీసీ గోవిందరెడ్డి, రమేశ్‌యాదవ్, రామసుబ్బారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారడ్డి

ప్రకృతి ప్రేమికుల స్వర్గధామం శేషాచలం

పచ్చని చెట్ల మధ్య అడవి అందాలు

● జల సోయగాలు, పచ్చనికొండలతో మనసు పులకింత ● టూరిజానికి అనువైన ప్రాంతం

రైల్వేకోడూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కోడూరు మండలంలోని బాలపల్లి రేంజ్ పరిధిలో విస్తరించి ఉన్న శేషాచలం అడవులు ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉన్నాయి. జలపాతాల హొయలు, పచ్చని చెట్లతో నిండి ఉన్న కొండలు మనసును హత్తుకునే విధంగా ఉన్నాయి. పక్షుల కిలకిలరావాలు ప్రకృతి ప్రేమికులకు అపురూపమైన అనుభూతిని కలిగిస్తాయి. శేషాచలం అడవుల్లో అనేక ప్రసిద్ధ ప్రదేశాలు ఉన్నాయి. గుండాలకోన, కొల్లేరుమడుగు, శీలలకోన, అన్నదమ్ములబండ, తుంబురు తీర్థం, కుట్రలగండం, కేసరి బండ, వాన నీళ్లగుట్ట, చాకిరేవుకోన, వలసకోన, ముత్తరాజకోన, దొంగలబండ, ఎర్రడ్లమడుగు, సిద్ధిలేరు, దేశెట్టి గూండాలు, గుంజనేరు, పల్లెగుండాలు, కాశీకోన, గాదెల, బాట గుండం, యుద్ధాలతీర్థం, విష్ణుగుండం, సంద లేరు వంటి అనేక కోనలు దర్శనమిస్తాయి. ప్రతి కోన వద్ద జలకళలు మనసును పులకింపజేస్తాయి. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో ఈ ప్రదేశాలు మరింత అందంగా కనిపిస్తాయి. రైల్వేకోడూరు, తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి యువకులు శేషాచలం అడవుల్లో ట్రెక్కింగ్ నిర్వహిస్తుంటారు. అడవిలో వివిధ రకాల వృక్షజాతులు, జంతుజాలం ఉన్నాయి. వీటిని పరిశీలించడం ట్రెక్కింగ్ చేసే వారికి ఒక అద్భుతమైన అనుభవం. రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి శేషాచలం అడవులను టూరిజానికి ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు. ఇక్కడ సరైన సౌకర్యాలు కల్పిస్తే, పర్యాటకులు ఇక్కడి అందాలను ఆస్వాదించవచ్చు. అంతేకాకుండా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. సినిమా షూటింగ్‌లకు శేషాచలం అనువైన ప్రాంతం. ఇక్కడి సహజ సిద్ధమైన అందాలు సినిమా పాటలకు, దృశ్యాలకు అనువైన నేపథ్యాన్ని కల్పిస్తాయి.


కొండల మధ్య జలసోయగం

శేషాచలంలో గలగలా పారుతున్న నీళ్లు

జలపాతం

ప్రభుత్వ పథకాలు పేదింటికి చేరాలి

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజల సమస్యలు వింటున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి పేదింటికి చేరాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. పలు అభివృద్ధి పనులపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

● ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతల డిమాండ్

రాయచోటిలో అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు

రాయచోటిటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ శాంతి కపోతం, జ్ఞానశీలి, దతాగతుడు, గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన పైశాచిక మూర్ఖులను, కులోన్మాద దుర్మార్గులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాయచోటి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి సమీపంలో గల అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి సమీపంలో ఉన్న బుద్ధుని కొండపై గతంలో కూడా మూడు పర్యాయాలు బుద్ధుడి విగ్రహాలను ధ్వంసం చేశారన్నారు. అప్పట్లో సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే నాలుగో పర్యాయం బుద్ధ విగ్రహంతో పాటు సీసీ కెమెరాలు ధ్వంసం అయ్యేవి కావన్నారు. ఇప్పటికైనా బుద్ధుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య, ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సీపీఎం జిల్లా నాయకుడు రామాంజులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ విగ్రహం ధ్వంసంపై నిరసన దీక్ష

మదనపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): అంకిశెట్టిపల్లె సమీప బుద్ధుని కొండపై ఏర్పాటు చేసిన గౌతమబుద్ధుడి విగ్రహం తల నరకడాన్ని నిరసిస్తూ భారతీయ అంబేడ్కర్ సేన అధినేత, ఉపాసక పీటీఎం శివప్రసాద్ నిరసన దీక్ష చేపట్టారు. గుర్తుతెలియని వ్యక్తులు రెండురోజుల కిందట బుద్ధుడి తల నరికిన విషయం తెలిసిందే. దీన్ని నిరసిస్తూ న్యూ అంబేడ్కర్ సర్కిల్‌లో గురువారం చేపట్టిన దీక్షలో ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి ఘటనపై పోలీసులు నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై బుధవారం తాలూకా సీఐ కళా వెంకటరమణ, డీఎస్పీ మహేంద్రకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినా స్పందించలేదని ఆరోపించారు. నిరసన దీక్షలో సీపీఐ రాష్ట్ర నేత కృష్ణప్ప, సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మద్దతుగా పాల్గొన్నారు. బాస్ నేతలు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, జీవీ రమణ, కృష్ణ, జనార్దన్, రెడ్డెప్ప, సింగన్న, రెడ్డిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

మదనపల్లె అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అంకిశెట్టిపల్లె వద్ద బుద్ధుని కొండపై ఏర్పాటు చేసుకున్న బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సేన, ఏఐటీయూసీ నేతలు డిమాండ్ చేశారు. కొండపై బుద్ధుని విగ్రహం వద్ద బైఠాయించి నిరసన చేపట్టిన వారు మాట్లాడుతూ ఇటీవల బుద్ధుని కొండపై బుద్ధ విగ్రహం తల నరికి చేతిలోపెట్టి విధ్వంసం సృష్టించారని తెలిపారు. ఈ సంఘటనలో దుండగులను పోలీసులు గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, బహుజన సేన నేతలు శ్రీచందు, మనోహర్‌రెడ్డి, రాఘవేంద్ర, హరిబాబు, బీసీ నేతలు జయశంకర్, శివశంకర్, ముస్లిం, క్రిష్టియన్ మైనార్టీ నేతలు నూర్‌అలాం, మిథున్‌కుమార్, భానుప్రకాష్, రెడ్డిశేఖర్, వెంకటేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

తీగ లాగితే.. డొంక కదిలింది..

- ఉగ్ర కుట్ర బట్టబయలు
- ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు
- భారీగా బాంబుతయారీ పదార్థాలు, మారణాయుధాలు స్వాధీనం

రాయచోటిలోని ఉగ్రవాదుల ఇళ్లలో పోలీసులు స్వాధీనం చేసుకున్న కత్తులు, ల్యాప్‌టాప్‌లు, మొబైళ్లు, బాంబు తయారీ పదార్థాలు

ఉగ్రవాదుల భార్యలను కడప సెంట్రల్ జైలుకు తరలిస్తున్న దృశ్యం

(మొదటిపేజి తరువాయి)

రాయచోటి అర్బన్ పోలీసుస్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేశారు. ఉగ్రవాదులు సిద్ధంగా ఉంచిన ఓ సూట్‌కేసు బాంబుతో పాటు.. మరికొన్ని పేలుడు పదార్థాలను పోలీసులు నిర్వీర్యం చేశారు.

ఇద్దరి భార్యలూ అరెస్టు

ఉగ్రవాదులను అదుపులోకి తీసుకునే సమయంలోనూ.. ఇళ్లలో సోదాలు నిర్వహించడానికి వెళ్లిన పోలీసులపై ఉగ్రవాదుల భార్యలు తిరగబడ్డారు. మహిళా పోలీసులపై దాడికి యత్నించారు. దీంతో పోలీసులు ఉగ్రవాదుల భార్యలను అరెస్టు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించారు. వీరితో పాటు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ దాడుల్లో రాజంపేట, మదనపల్లి, రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఎస్‌బీ సీఐ, రాయచోటి అర్బన్ సీఐ, రూరల్ సీఐ, సైబర్ సెల్ సీఐ, సైబర్ సెల్ ఆర్ఐ, స్పెషల్ బ్రాంచ్ అండ్ సీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్ద ముప్పు తప్పింది: డీఐజీ కోయప్రవీణ్

రాయచోటి ఎస్పీ కార్యాలయంలో గురువారం కర్నూలు రేంజ్ డీఐజీ కోయప్రవీణ్, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఉగ్రవాదుల ఇళ్లలో స్వాధీనం చేసుకున్న వస్తువులను మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ అన్నమయ్య పోలీసులు సకాలంలో స్పందించి ఉగ్రకుట్రను భగ్నం చేశారని కొనియాడారు. ఉగ్రవాదులు తమ వద్ద దేశంలోని పలు ప్రధాన నగరాల మ్యాపులు, రైల్వేస్టేషన్ల వివరాలు కలిగి ఉన్నారని, వీటిలో ఎక్కడైనా బాంబులు పెట్టి పేల్చి ఉంటే.. పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం జరిగేదన్నారు. కొన్ని బాంబులను తయారు చేసి సిద్ధంగా ఉంచారని, వీటికి ఎక్కడికి తరలించాలని చూశారో విచారణలో తేలుతుందన్నారు. ప్రస్తుతం ఉగ్రవాదుల వద్ద దొరికిన బాంబు తయారీ పదార్థాల ద్వారా.. సుమారు 20 నుంచి 30 బాంబులు తయారు చేయవచ్చన్నారు. 1995 నుంచి పరారీలో ఉన్న అబూబక్కర్, మహమ్మద్ అలీలు 2011లో బెంగళూరులోని మల్లేశ్వరం వద్ద బాంబు పేలుడుకు పాల్పడ్డారన్నారు. ఈ కేసులో అబూబక్కర్ ప్రథమ ముద్దాయి అని.. మహమ్మద్ అలీ కూడా నిందితుడే అని తెలిపారు. వీళ్లు అల్‌ఉమా ఉగ్రవాద సంస్థ తరపున పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సంస్థ దక్షిణ భారతదేశం కేంద్రంగా పనిచేస్తోంద న్నారు. ఈ సంస్థలో ఇంకా ఎంత మంది సభ్యులు ఉన్నారో విచారణలో తేలుతుందన్నారు.

పుకార్లు ప్రచారం చేయవద్దు: ఎస్పీ

ఉగ్రవాదుల అరెస్టు విషయమై మీడియా, ప్రజలు పుకార్లను ప్రచారం చేయవద్దని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పేర్కొన్నారు. ఇప్పటి వరకు తాము ఎవరినీ అదుపులోకి తీసుకోలేదన్నారు. తమతో మాట్లాడిన తర్వాతే.. వార్తలు రాస్తే బాగుంటుందన్నారు. కేసు తీవ్రత దృష్ట్యా ఇప్పుడే ఏమీ మాట్లాడలేమన్నారు

సదరం స్లాట్‌ల విడుదలలో గందరగోళం

- గురువారం తెరుచుకోని సదరం ప్లాట్‌ఫాం
- శనివారం నుంచి స్లాట్‌లు విడుదలవుతాయని అంచనా

కలికిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల్లోని వైకల్య శాతాన్ని నిర్ధారించి దానికనువుగా సర్టిఫికెట్లు జారీ చేసేందుకు నిర్దేశించిన సదరం స్లాట్ బుకింగ్ కార్యక్రమం గురువారం వాయిదా పడింది. సదరం వైబ్‌సైట్ తెరుచుకోకపోవడంతో స్లాట్‌లు కేటాయించుకోవడానికి సచివాలయాలకు వచ్చిన దివ్యాంగులు నిరాశగా వెనుదిరిగారు. ఈ నెల 3వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ సదరం స్లాట్‌ల బుకింగ్‌ల కోసం సచివాలయాలను సిద్ధం చేయాల్సిందిగా గ్రామ, వార్డు సచివా లయ శాఖ డైరెక్టరుకు డైరెక్టరేట్ ఆఫ్ సెకం డరీ హెల్త్ రాష్ట్ర నోడల్ అధికారి సోమవారం లేఖ రాశారు. దీంతో గురువారం నుంచి స్లాట్ బుకింగ్‌లు ప్రారంభమవుతాయని ప్రచారం జరిగింది. అయితే నోడల్ అధికారి లేఖ రాసిన ఒక రోజు వ్యవధిలోనే గత ఆరు నెలలుగా మూతబడిన వెబ్‌సైట్ ప్లాట్‌ఫాంను పునరుద్ధరించడం సాధ్యం కాకపోవడంతో అనుకున్న గురువారం రోజుకు వెబ్‌సైటు పునరుద్ధరణ జరగకపోవడంతో షెడ్యూలు తేదీలు వాయిదా పడ్డాయి. కనీసం శనివారం నుంచి స్లాట్ బుకింగ్‌లకు అవకాశం కలిగేలా కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. గతంలో క్రమం తప్పకుండా ప్రతి మూడు నెలలకు అవసరమైన స్లాట్‌లు విడుదల చేసేవారు. అయితే గత జనవరి నెల నుంచి సదరం స్లాట్ బుకింగులను నిలిపివేశారు. గతంలో జారీ చేసిన వికలాంగుల ధ్రువపత్రాలు అనుమానాస్పదంగా వున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులందాయి. దీనికి తోడు దివ్యాంగుల పింఛను మొత్తాలను కూటమి ప్రభుత్వం భారీగా పెంచింది. దీంతో ప్రస్తుతం వికలాంగుల పింఛన్లు పొందుతున్న వారందరికీ తిరిగి వైద్య పరీక్షలు తప్పనిసరి చేసి పున:పరిశీలన చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. దీనికి సమాంతరం కొత్త ధ్రువ పత్రాలను జారీ చేయడం మొదలు పెడితే గందరగోళం ఏర్పడుతుందన్న అంచనాతో జనవరి 1 నుంచి సదరం స్లాట్‌లను పూర్తిగా నిలిపివేశారు. ధ్రువపత్రాలు అవసరమైన వారి నుంచి తీవ్రమైన వత్తిడి రావడంతో గురువారం నుంచి దీన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిం చారు. ఇక వైద్య పరీక్షలు కూడా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులకు మాత్రం పరిమితం చేసి ప్రతి సోమ, మంగళవారాల్లో వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆ మేరకు స్పెషా లిటీ వారీగా ఆసుపత్రుల జాబితాను కూడా డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ శాఖ సచివా లయ డైరెక్టరేట్‌కు అందజేసింది. కాగా చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గతంలో ఈ జాబితాలో వుండేది. అయితే దానికి బదులుగా కార్వేటి నగరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ఈ డైరెక్టరేట్‌కు చెందిన ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్‌చంద్ ప్రకటించారు.

ముగ్గురు ఉద్యోగులకు ఉపశమనం

కలికిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కడప సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో పనిచేస్తూ ఏసీబీ కేసులు నమోదయిన ముగ్గురు ఉద్యోగులకు 15 ఏళ్ల తరువాత కేసుల నుంచి విముక్తి కలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కడప సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌లుగా పనిచేసే బి.రాజశేఖర్, ఎం.ఆనందరెడ్డితో పాటు మరో ఉద్యోగిపై 2013లో ఏసీబీ కేసులు నమోదు చేసింది. ఈ కేసులను అప్పట్లో ఉన్న సివిల్ సర్వీసు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యల కోసం ఉద్దేశించిన ట్రిబ్యునల్‌లో విచారణ చేశారు. అయితే కేసు విచారణలో ఉండగానే 2022లో ఈ ట్రిబ్యునల్ ఏర్పాటుకు చేసిన చట్టం రద్దు కావడంతో ట్రిబ్యునల్ కూడా రద్దయింది. అప్పటికి ట్రిబ్యునల్‌లో విచారణలో ఉన్న పెండింగ్ కేసులన్నింటినీ విచారణ కమిషనరేట్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఏసీబీ కేసు నిందితులకు సంబంధించిన కేసులను విచారణ చేయడానికి రిటైర్డు ఐపీఎస్ అధికారి ఆర్పీ .ఠాకూర్‌ను నియమించారు. ఆయనకు ఈ కేసులో సహకరించడానికి అడ్వకేటు వీవీఎస్ఆర్ కృష్ణారెడ్డిని ఏర్పాటు చేశారు. ఆర్పీ ఠాకూర్ విచారణలో కడప సబ్ రిజిస్ట్రారు కార్యాలయానికి చెందిన ముగ్గురిపై మోపిన మొదటి అభియోగం రుజువు కాలేదు. దీనిపైన ముగ్గురు నిందితుల నుంచి సంజాయిషీతో కూడిన వివరణలు తీసుకున్నారు. వీటన్నిటినీ పరిశీలించిన ప్రభుత్వం తాజాగా ముగ్గురికీ కేసు నుంచి విముక్తి కలిగిస్తూ తదుపరి చర్యలను ఉపసంహరించింది. ఆ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఏసీబీతోపాటు స్టాంపులు రిజిస్ట్రేషన్‌ల శాఖ తదుపరి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓ మోస్తారు వర్షం

పెనగలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉపరితల ఆవర్తనం కారణంగా మండలంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం ఓ మోస్తారు వర్షం కురిసింది. వీధుల వెంట వర్షపునీరు పారింది. ఉన్నట్టుండి అకస్మాత్తుగా కురిసిన వర్షానికి పాదచారులు కొంత అసౌకర్యానికి గురయ్యారు.

రోడ్డుపై పారుతున్న వర్షపునీరు

ప్రిన్సిపాల్స్‌గా నియమించండి

● ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డికి ప్రమోటీ లెక్చరర్ల వినతి

ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ప్రమోటీ జూనియర్ లెక్చరర్లు

పీలేరురూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ జాబితాలో ఉన్న ప్రమోటీ రెగ్యులర్ లెక్చరర్లను జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌గా నియమించాలని పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డికి వారు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీని డీపీసీ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం కలిసి విన్నవించింది. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ జాబితా ఖాతరు చేయకుండా జూనియర్స్ అయిన డైరెక్ట్ రిక్రూట్ మెంట్‌లో వచ్చిన వారికి ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతి కల్పించారన్నారు. దీంతో ఇంటర్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ప్రమోటీ జూనియర్ లెక్చరర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని వివరించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్‌తో సంప్రదించి తగు న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ హామీ ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేశారు. వీరివెంట అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గురవయ్య, స్టేట్ జనరల్ సెక్రెటరీ మురళీధర్, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగసురేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలని వినతి

రాజంపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జీవనోపాధి కోసం మయమ్మార్ దేశానికి వెళ్లి వివిధ కారణాల వల్ల ఇంతవరకు ఆచూకి లేకుండా పోయిన భారతీయుల జాడను కనుగొని ఆదుకోవాలని కోరుతూ కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి సుబ్రమణ్యం జయశంకర్‌కు రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం లేఖను పంపారు. రాజంపేట నియోజకవర్గానికి చెందిన ఎంజీపురం గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ ఆచూకి గత ఐదు నెలలుగా తెలియడం లేదని, ఇదేవిధంగా మన రాష్ట్రానికి చెందిన ఏడుగురు ఆచూకి తెలియడం లేదని ఆరోపించారు. మనరాష్ట్రం వారే కాకుండా తెలంగాణకు చెందిన ముగ్గురు, ఢిల్లీకి సంబంధించిన ఒకరు కనిపించకుండా పోయారని ఆ లేఖలో పేర్కొన్నారు. వారిలో రాజంపేటకు చెందిన విజయ్ కుమార్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ధనంజయ్యరావు, భువనేష్, గాడి జశ్వంత్‌కుమార్‌రెడ్డి, జి.దినేష్, జయక్రిష్ణల జాడ కనిపించడం లేదన్నారు. వీరి విషయమై వారి బంధువులు తమను సంప్రదించారని తెలిపారు. మానవతాదృక్పథంతో స్పందించి మయమ్మార్ దేశీయులతో మాట్లాడి వారి జాడ కనుగొని సురక్షితంగా ఇంటికి పంపేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

రాయచోటిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి కనీస సామర్థ్యాలను పెంపొందించేలా బోధన చేయడం ప్రాథమిక విద్యలో ప్రధానమని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని కో- ఆపరేటివ్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై అధ్యయనాన్ని డైట్ తరపున ఆయన చేపట్టారు. గత సంవత్సరం 3వ తరగతి పూర్తి చేసుకుని ప్రస్తుతం 4వ తరగతిలో ఉన్న 32 మంది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుగు, ఆంగ్లం, గణితంలో ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి నమోదు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనలో మానవత్వం ఉండాలన్నారు. సాంకేతికతను జోడించి బోధన చేయడం ద్వారా విద్యార్థులు, పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీరమ్మ, ఉపాధ్యాయులు చెంచురెడ్డి, గొబ్రే నాయక్, విమలకుమారి, రాధమ్మ, సరితమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంపల బడిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి

పేదల ఇళ్ల నిర్మాణంలో ముందడుగు

- కూటమి సర్కార్‌లో ఎస్సీ, ఎస్టీలకు అదనపు సాయం
- ఏడాది పాలనలో 30వేల ఇళ్లు పూర్తి
- గత ప్రభుత్వంలో జిల్లాకు అట్టడుగు స్థానం
- నేడు జిల్లాకు 14వ స్థానం
- పీఎంఏవై 2.0 కింద పట్టణ ప్రాంతాల్లో ఇళ్లకు గ్రీన్‌సిగ్నల్

కడప, కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జగన్ పాలనలో పేదల ఇళ్ల నిర్మాణం ప్రహసనంగా మారింది. అప్పట్లో ఇళ్ల నిర్మాణంపై పెద్ద ఆర్భాటమే సాగింది. సెంటు, సెంటున్నర స్థలాల్లో అందమైన డిజైన్లతో గృహాలంటూ సోషల్ మీడియాలతో ఊదరగొట్టారు. జిల్లాలో 99,475 ఇళ్ల మంజూరు చేశామంటూ గొప్పలు చెప్పారు. అయితే పేదల ఇళ్లకు రాష్ట్ర వాటా కింద నిధులు విడదల చేయడంలో కపటప్రేమ చూపారనే అపవాదు ఉంది. కేవలం కేంద్రం ఇచ్చిన రూ.1.80 లక్షలతోనే ఇళ్లు పూర్తి చేయాలంటూ 2019-24 పాలనలో సచివాలయాలు. రెవెన్యూ, హౌసింగ్, ఇతరశాఖల అధికారులపై ఎంత ఒత్తిడి పెంచినా... పేదలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో రాష్ట్రంలో పేదల ఇళ్ల నిర్మాణంలో జిల్లా స్థానం 26వ స్థానానికి (చిట్ట చివరకు) పడిపోయింది. దాదాపు లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యం కాగా.. జగన్ పాలనలో పీఎంఏవై 1.0 కింద కట్టిన ఇళ్లు కేవలం 18 వేలకు పరిమితమయ్యాయి. ఈ పరిస్థితిలో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కూలిపోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో...

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న పేదలకు రూ.4లక్షల వ్యయంతో ఇళ్లు కట్టించనుంది. ఏడాది పాలనలోనే పేదలకు గూడు కల్పించే విషయంలో వారికి అండగా నిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75వేలు అదనంగా తోడ్పాటు అందించడంతో హౌసింగ్‌శాఖ పరుగులు పెట్టిస్తోంది. ఏడాది కాలంలోనే దాదాపు 48,016 ఇళ్లు కట్టించారు. అనతి కాలంలో 30వేల ఇళ్లు కట్టించి జిల్లా ర్యాంకు 26వ స్థానం నుంచి 14వ స్థానం చేరుకుందంటే చంద్రబాబు పేదల పక్షపాతి అనడానికి నిదర్శనమంటారు.

పీఎంఏవై 2.0 కింద పట్టణ పేదలకు గృహాలు

ప్రధానమంత్రి అవాజ్ యోజన పథకం 2.0 పథకం పేదలకు వరం కానుంది. మొదట పట్టణ ప్రాంతాలైన మున్సిపాలిటీలలో ఇంటి స్థలం ఉంటే చాలు సొంతంగా ఇళ్లు మంజూరుకు తాజాగా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభపరిణామమే. 750 చదరపు అడుగులు సొంతంగా ఇంటి స్థలం ఉన్న పేదలు ఆన్‌లైన్ ఎంట్రీ చేసుకునేందుకు కేంద్రం లాగిన్ ప్రొవైడ్ చేసింది. దీంతో నాలుగు రోజుల వ్యవధిలో 2700 మంది దరఖాస్తులు చేశారు. వీరు ఇళ్ల నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఇళ్ల నిర్మాణ పనులు చేపడితే తక్షణమే నగదు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారంటూ రెండు రోజులుగా మెసేజ్‌లు పంపుతున్నారు. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు 27వేల పైచిలుకు దరఖాస్తులకు చేసుకోగా.. మరో పక్షం రోజుల్లో

జగన్ ప్రభుత్వంలో బేస్ మట్టం స్థాయిలోనే ఆగిన నిర్మాణాలు

అనుమతులు రావచ్చని హౌసింగ్ అధికారులు చెబుతున్నారు. కాగా, ఈ పథకం కింద గృహ నిర్మాణాలకు రూ.4లక్షల వరకు ఆర్థిక సాయం అందనుంది. గత జగన్ ప్రభుత్వ నిధులతో పోల్చితే రెండు రెట్లు అధికమంటారు. కేంద్రం రూ.1.50 లక్షలు, రాష్ట్ర వాటా రూ.1లక్ష, ఎస్సీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75 వేల అదనపు సాయం అందనుంది. ఈసొమ్మంతా సబ్సిడీ మాత్రమే. మిగతా మొత్తం సొమ్మును బ్యాంకుల నుంచి రుణసాయం అందించడం ద్వారా జిల్లాలో పేదల ఇళ్ల నిర్మాణాలు జోరందుకోనున్నాయి.

గ్రామీణ ప్రాంతాల నుంచి 27 వేల దరఖాస్తులు

కూటమి సర్కారులో గ్రామీణ ప్రాంతాల నుంచి ఇళ్లు లేని నిరుపేదలు ఇప్పటికే 27 వేల వరకు దరఖాస్తులు చేసుకున్నారు. సచివాలయాలు, హౌసింగ్‌శాఖ, రెవెన్యూశాఖల్లో ఈ దరఖాస్తుల డేటాను ఆన్‌లైన్ చేశారు. కానీ కేంద్రం అనుమతులు వస్తే లాగిన్ ఓపెన్ అయితే అర్హులందరికీ శాంక్షన్ చేసే అవకాశాలున్నాయి. అయితే జిల్లా విభజన వల్ల గ్రామాలు విడిపోవడం, పిన్ కోడ్‌లు మార్పులు, బ్యాంకులు తదితర సమస్యల వల్ల ఖచ్చితమై సమాచారం లేక రూరల్ లాగిన్ డిలే అవుతున్నట్లు తెలుస్తోంది. సమస్యలన్నీ చక్కబడితే పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ,గ్రామీణంలో 3 సెంట్లు స్థలాలు పేదలకు అందనున్నాయి.

50 శాతం పూర్తి

జిల్లాలో గత ప్రభుత్వం ఇచ్చిన 99,475 ఇళ్లల్లో ఇప్పటి వరకు 50 శాతం పూర్తి చేశాం. మిగతా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పట్టణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు స్థలం ఉన్న పేదలకు పీఎంఏవై 2-0 కింద ఇళ్ల మంజూరు చేస్తాం. సొంత స్థలం ఉన్న వారు తమ ఆధార్, స్థల పత్రం, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్‌తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు వచ్చాయి. ఇళ్లు నిర్మించుకుంటే వెంటనే బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తాం.

\- రాజరత్నం, హౌసింగ్ పీడీ

జూన్ నెలలో 5 వేల ఇళ్లు పూర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించి ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించనున్నారనేసమాచారం మేరకు హౌసింగ్‌శాఖ టార్గెట్ రీచ్ అయ్యేందుకు రేయింబవళ్లు పని చేస్తోంది. జూన్ నాటికి 10,821 ఇళ్ల నిర్మాణాలు జరగాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 5వేల పేదల ఇళ్లు పూర్తి చేయడంతో పాటు మిగతా ఇళ్ల పూర్తికి కసరత్తు చేస్తోంది. జిల్లాలో 6 వేల మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనపు సాయంతో పేదల ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపిస్తోంది.

ఆహార భద్రతపై ముమ్మర తనిఖీలు

- నాణ్యతా ప్రమాణాలు పాటించని నిర్వాహకులకు హెచ్చరికలు, నోటీసుల జారీ
- నీటి శుద్ధి కేంద్రాలకు లైసెన్సులు తప్పనిసరి

ప్రొద్దుటూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ హోటళ్లు, రెస్టారెంట్‌లు, బడ్డీకొట్టులు, నీటి శుద్ధి కేంద్రాలు తదితర వాటిల్లో ఆహార భద్రతపై అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. గురువారం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత ఆధ్వర్యంలో పురపాలిక, పంచాయతీ అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదుల మేరకు ఈ దాడులు చేపట్టారు. పీజీఆర్ఎస్ పొందిన ఫిర్యాదుల ప్రకారం ప్రొద్దుటూరులోని చిన్న, పెద్ద హోటళ్లు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాల్లో శుచి, శుభ్రత, నాణ్యత పరిమాణాలు పరిగణలోకి తీసుకుని సోదాలు చేపట్టారు. ఆహార తయారీ సమయాల్లో స్థానిక అధికారులతో కలిసి వివిధ రకాల పరీక్షలునిర్వహించారు. సుందరాచార్యుల వీధిలోని చికెన్ పకోడా సెంటర్లు, బీజీఆర్ సాగర్ బార్ అండ్ రెస్టారెంట్, కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని మహమ్మద్‌ఆలీ బిర్యానీ సెంటర్, లక్ష్మీనరసింహ చెన్నూరు బిర్యాని, ది చెన్నూరు స్పెషల్ ధమ్‌బిర్యాని సెంటర్లలో మటన్ బిర్యాని, చికెన్ ఫ్రై నమూనాలను సేకరించి పరిశీలన నిమిత్తం ల్యాబ్‌కు తరలించారు. టీపీఎస్ మీటర్ల ఆధారంగా చికెన్ పకోడా సెంటర్లలో నూనె నాణ్యతను పరిశీలించారు. నాణ్యతసరిగా లేని నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. మరికొందరికి నోటీసులు అందించారు. నాణ్యత పరిమాణాలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఫుడ్ లైసెన్సులను కచ్చితంగా తీసుకోవాలని వివరించారు. హోటళ్లలో శుచి, శుభ్రత అంశంపై పురపాలిక పంచాయతీ అధికారులు నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. గోపవరం పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యాలయంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వాటర్‌ప్లాంట్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరు కచ్చితంగా లైసెన్సులు పొందాలన్నారు. అనధికారిక నీటిశుద్ధి కేంద్రాలను నిర్వహించకూడదని హెచ్చరించారు. వాటర్‌ప్యాకెట్లు తయారీ చేయకూడదని, ప్లాస్టిక్ రహిత రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కచ్చితంగా అనుమతులు పొంది నియమ నిబంధనల మేరకే నీటిశుద్ధి కేంద్రాల నిర్వహణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామమోహన్‌రెడ్డి, రామక్రిష్ణ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిర్యానీ సెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత

గ్రామ సుపరిపాలనలో సర్పంచ్‌లదే కీలకపాత్ర : డీపీవో

కడప రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామ సుపరిపాలనలో సర్పంచ్‌లదే కీలక పాత్రగా ఉండాలని పంచాయతీశాఖ జిల్లా అధికారి (డీపీవో) రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. జడ్పీ కార్యాలయ ఆవరణలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం (డీపీఆర్‌సీ)లో మహిళా సర్పంచ్‌లకు 3 రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీపీవో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళల భాగస్వామ్యం, న్యాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణను కల్పిస్తోందన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు నమ్మకంగా, నైపుణ్యంగా, ప్రతిభావంతంగా తమ పాత్రను నిర్వహించడానికి అవసరమైన పరిజ్ఞానం, సామర్థ్యాలను శిక్షణ ద్వారా పొందగలుగుతారన్నారు. ప్రజాస్వామ్యంలో మహిళల స్వశక్తీకరణ మరింతగా పెరగాలన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి బలమైన ఆధారంగా నిలుస్తోందన్నారు. గ్రామీణ భవిష్యత్ నిర్మాణంలో మహిళా సర్పంచ్‌ల పాత్ర మరింత కీలకంగా మారిందన్నారు. మహిళా పంచాయతీ సభ్యులు తమ రోజువారి పనుల్లో ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలకు పరిష్కార మార్గం చూపడం కొరకు ఈ శిక్షణా మాడ్యూల్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంతో మహిళా సర్పంచ్‌లకు సుస్థిరమైన సాధికారత కలుగుతుందన్నారు. వారు మరింత ధైర్యంగా, నమ్మకంగా నాయకత్వ బాధ్యతలు తీసుకొనే స్థితిలోకి వస్తారన్నారు. తమ నైపుణ్యాలపై అవగాహనను పంచుకుంటూ గ్రామ అభివృద్ధిని ముందుండి నడిపించేందుకు, ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరించేందుకు పూర్తిగా సిద్ధంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కడప డివిజన్ డీఎల్‌పివో విజయభాష్కర్, డిపిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్ రమణారెడ్డి, ఏవో బండపల్లి నాగభూషణం, మాస్టర్ ట్రైనర్స్, మహిళా సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సర్పంచ్‌ల ప్రత్యేక శిక్షణను ప్రారంభిస్తున్న డీపీవో రాజ్యలక్ష్మి

రామిరెడ్డి ఫార్మసీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి

సీకేదిన్నె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రామిరెడ్డి ఫార్మసీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి లభించినట్లు కళాశాల ఛైర్మన్ ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. న్యాక్ న్యూఢిల్లీలో యూజీసీ వారు ఈ సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాల వరకు కళాశాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వడం పట్ల కళాశాల యాజమాన్యం, సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కళాశాలలో న్యాక్ గ్రేడ్‌కు అవసరమైన అన్ని మౌలిక వసతులతోపాటు అనుభవం, అర్హత కలిగిన నిపుణులైన అధ్యాపక బృందం ఉండడం వలన కళాశాలకు స్వయం ప్రతిపత్తి దక్కిందన్నారు. ఫార్మసీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి రావడం పట్ల ప్రిన్సిపల్ నెల్సన్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. మరింత బాధ్యతాయుతంగా పనిచేసి కళాశాలను ఉన్నతస్థాయికి తీసుకెళుతామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గౌతమ్‌రెడ్డి, సెక్రటరీ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ నెల్సన్, కోఆర్డినేటర్ మనోహర్, అధ్యాపక బృందం నరసింహ, రాజారాం, సుచరిత, కల్పన, సలోమి, సుమలత, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రామిరెడ్డి కళాశాలలో సంబరాలు జరుపుకుంటున్న కళాశాల ఛైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, కరస్పాండెంట్ గౌతమ్‌రెడ్డి, సిబ్బంది

క్షయవ్యాధి లేని సమాజాన్ని రూపొందించడమే లక్ష్యం

కడప సెవెన్ రోడ్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాను క్షయవ్యాధి లేని జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సగిలి రవిబాబు తెలిపారు. బుధవారం కడప, ఉక్కాయపల్లెలోని జిల్లా డి-అడిక్షన్ సెంటర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళితవర్గ అభివృద్ధి సంఘం వారి సౌజన్యంతో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం, వ్యాధి వ్యాప్తి నిరోధించడం, క్షయవ్యాధి వలన కలిగే మరణాలను తగ్గించడం, 2027 సంవత్సరంనాటికి భారత దేశంలో క్షయ వ్యాధిని నిర్మూలించడం లక్ష్యంగా రాష్ట్ర కేంద్ర ప్రభు త్వాలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి నిక్షయ యోజన పథకం కింద నెలకు ప్రతి రోగికి రూ.1000 వారి వ్యక్తిగత ఖాతాలలో వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్యశాఖ సిబ్బంది డాక్టర్ అనూష, డాక్టర్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రవిబాబు

భాష్యం గంగరాజు మృతదేహం

తీవ్రంగా గాయపడ్డ శివానందరెడ్డి

ట్రాక్టర్‌ను ఢీకొన్న బైకు... ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

వేంపల్లె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక ట్రాక్టర్‌ను బైకు ఢీకొనడంతో భాష్యం గంగారాజు (45) అనే వ్యక్తి మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వేంపల్లె మండలం తాళ్లపల్లె గ్రామ సమీపంలో వేంపల్లె- పులివెందుల ప్రధాన రహదారిలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదఘటన జరిగింది. ఘటనాస్థలికి సీఐ నరసింహులు, పోలీసు సిబ్బంది వెళ్లి పరిశీలించారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు...

ముసల్‌రెడ్డిగారిపల్లెకు చెందిన భాష్యం గంగరాజు కూలీ పని చేసుకొని జీవనం సాగించేవాడు. పని నిమిత్తం తాళ్లపల్లెకు వచ్చాడు. అక్కడ నుంచి బుసిరెడ్డిపల్లెకు వెళ్లేందుకు శివానందరెడ్డి బైకులో లిఫ్ట్ అడిగి ఎక్కాడు. ఒక్క నిమిషంలో బుసిరెడ్డిపల్లె గ్రామం వస్తుందనగా ట్రాక్టర్‌ను ఢీకొన్నారు. దీంతో గంగరాజుకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన శివానందరెడ్డిని మొదట వేంపల్లెకు.. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కడపకు తీసుకెళ్లారు. గంగరాజు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, మృతుడు గంగరాజుకుకు భార్య గంగు లమ్మ ఉంది. కుమార్తెకు వివాహం కాగా, ఐదేళ్ల క్రితం కొడుకు అనారోగ్యంతో మృతి చెందాడు.

పోలీసుల అదుపులో నిందితుడు?

పులివెందుల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గుంత బజార్‌కు చెందిన హసీన (45) అనే మహిళ మంగళవారం అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసు విషయంలో గురువారం గుంతబజార్‌లో హసీన ఇంటి సమీపంలో ఉన్న ఓ యువడిన అదుపులోకి తీసుకు న్నట్లు సమాచారం. వివరాలిలా.. హసీనా తన ఇంటిలో మృ తి చెందినా.. మృతదేహం కుళ్లే పరిస్థితి వరకు ఎవరికీ తెలి యలేదు. స్థానికులు దుర్వాసన వస్తోందని సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకొని.. ఆమె మృతికి గల కారణాలు తెలియకపోవడంతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అయితే డబ్బుల వ్యవహారంలో హసీనాను ఓ యువకుడు హత్య చేసినట్లు సమాచారం అందడంతో ఆ ప్రాంతానికి చెందిన యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

ద్విచక్రవాహనం, ఆటో ఢీ... వ్యక్తికి తీవ్ర గాయాలు

లింగాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపంలోని గురుకుల పాఠశాల వద్ద గురువారం ద్విచక్ర వాహనం ఆటో పరస్పరం ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. యల్లనూరు మండలం దంతలపల్లెకు చెందిన లోక్‌నాథ్ గ్రామం నుంచి పులివెందులకు ద్విచక్రవాహనంపై బయ లు దేరాడు. పులివెందుల నుంచి దిగువపల్లెకు వెళ్తున్న ఆటో గురుకుల పాఠశాల వద్దకు చేరుకోగానే ప్రమా దవశాత్తు ఢీకొనడంతో లోక్‌నాథ్ తీవ్రంగా గాయపడ్డాడు. 108 సిబ్బంది పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కడపకు తీసుకెళ్లారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గాయపడిన లోక్‌నాథ్

13 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

కమలాపురం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కంచెన్నగారిపల్లె సమీపంలో పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 13 ట్రాక్టర్లును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ విద్యాసాగర్‌రావు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు, రెవెన్యూ సిబ్బందితో కలసి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. అనంతరం తహసీల్దారుకు అప్పజెప్పామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఒకే సం.లో టెన్త్, ఇంటర్

ఒకే సంవత్సరంలో టెన్త్, ఇంటర్ పాస్ (APOSS 100%) ఓపెన్ ఇంటర్‌తో పాటు రెగ్యులర్ ఇంటర్ M.P.H.W., M.L.T., C.S.E. కి అడ్మిషన్స్ జరుగుచున్నవి. సెల్ : 62815 10785
Ajc-245153

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్,షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237881

ముస్లీం వివాహ సంబంధాలు

బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో,** నంద్యాల జిల్లా. సెల్: **87908 44959** (2వ సంబంధాలు కలవు)
AJL-236636

CHANGE OF NAME

VENKATA RAMANAIAH J S/o LATE VENKATAIAH JERRIPOTHU, RANK MACP N/B SUB, ARMY NO 1443080 6Y, D.NO. 6-7-74-5/6, VIDYA NAGAR STREET, BADVEL (V.P.M) YSR KADAPA (DIST). 516227, ANDHRA PRADESH. ARMY RECORD MY WIFE NAME MENTION AS JV RAJITHA INSTEAD OF JERRIPOTHU VENKATA RAJITHA. VIDE AFFIDAVIT DATED 25-06-2025. BEFORE THE NOTARY PUBLIC (GOVT OF A P).
AJC-000

CHANGE OF NAME

★ I, GOPIDESI DEVI D/O GOGULA NARASIMHULUIAH and W/o MITAKALA NARASAIAH, R/o 2/164, Naravakati Palli, Vantimitta, Cuddapah, Andhra Pradesh - 516213, have changed my name to RATHNAMMA MITAKALA AJH-58815

CHANGE OF NAME

I, OBILI NARUGARI GANGI REDDY (Old name), D.No.7/18, Obulavaripalli Town & Mandal, Annamayya District, A.P., hearby changed my name as OBILI NARUGARI JHANSI RANI (New name). For the purpose of correction of wrong entries occurred in my Husband's OBILI NARUGARI SIVA SANKAR REDDY passport
AJC-000

పాస్‌పోర్టు పోయినది

కోటగుంట సాయిక్రిష్ణ తండ్రి రామాంజినేయులు, గ్రంధేవాండ్లపల్లి, సంఘం వాండ్లపల్లి గ్రామం, వీరబల్లి మండలం, అన్నమయ్యజిల్లా నివాసం ఉండే అనునా T1144299 నెంబర్‌గల పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికైనా ఆచూకీ తెలిసినచో 7288005307, 6302554332 నెంబర్లకు ఫోన్‌చేసి తెలుపగలరు.
Ajc-000

CHANGE OF NAME

I, DHANTAM AKHIL (Old name), resident of D.No.5/451-A, Suddaguntalu, Rajampet Town & Mdl, Annamayya District, Andhra pradesh., hearby by changed my name as DHANTAM MANIKANTA (New name), S/o Late DHANTAM CHENGAL RAYUDU ACHARI.
AJC-000

CHANGE OF NAME

I, AKULA SUDHAKAR(Old Name), R/o. D.No. 40/184-1, Mutharasu Palli, Chinnachowk, Kadapa City, Y.S.R. Kadapa Dist., A.P., have changed my name as PATUKURU SUDHAKAR S/o. PATUKURU SUBBARAYUDU(New Name)
AJC-245161

CHANGE OF NAME

I, AKULA SUPRIYA(Old Name), R/o. D.No. 40/184-1, Mutharasu Palli, Chinnachowk, Kadapa City, Y.S.R. Kadapa Dist., A.P., have changed my name as PATUKURU SUPRIYA W/o. PATUKURU SUDHAKAR(New Name)
AJC-245161

LOSS OF PASSPORT

I,GUDISE NAGARATHNA, W/o Gudise Chandra Sekhar, D.No.42/839,M.J.Kunta, Kadapa,YSR District.A.P.I Lost My Passport No.L7401859, While I am shifting house M.J. Kunta Kadapa to Cherlopalli. Please Issue The Duplicate Passport for me, Cell:8309857272.
AJC-2429

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సుపరిపాలన అందిస్తాం

● ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తాం ● 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి



ప్రజా సమస్యలు వింటున్న ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి

చెన్నూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రజలు, ఆ ప్రాంత అభివృద్ధి కోసం సుపరిపాలన అందిస్తామని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి అన్నారు. మండలంలోని రామనపల్లె గ్రామ పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానన్నారు. సుపరిపాలనకు, సంక్షేమానికి చిరునామా సీఎం చంద్రబాబునాయుడు అని, ఆయన సీఎంగా ఉన్న సమయంలో ప్రతి ఊరు సంక్షేమ పథకాలు అందుకుంటూ అభివృద్ధిలో ముందుకు పోతుందన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ రామనపల్లె గ్రామం నుండి చెన్నూరు పీహెచ్‌సీకి వెళ్లేందుకు రూ.20లక్షలతో సిమెంటు రోడ్డు, గ్రామంలోని మెయిన్‌రోడ్డులో కొంత భాగానికి అదనపు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటితో గ్రామం చుట్టూ ఉన్న రోడ్ల సమస్యలు కూడా తీరబోతున్నాయన్నారు. రైతులకు అవసరమైన కేసీ ప్రధాన కాల్వలో నీరు సక్రమంగా పారేందుకు పూడిక తీయించడం, అలాగే ఆయకట్టు రోడ్డు బాగు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు మనోహర్‌నాయుడు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీలక్ష్మి, చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు మన్సూర్ అక్బర్, వెల్లూరి సుబ్రమణ్యం, మండల కన్వీనర్ విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శివారెడ్డి, ఉపాధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తీర్చేందుకే తొలిఅడుగు : బీటెక్ రవి

పులివెందుల, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూనే వారి సమస్యలను తెలుసుకుని తీర్చేందుకే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పులివెందుల పట్టణంలోని నగిరిగుట్టలో సుపరిపాలనలో తొలిఅడుగు-ఇంటింటికి టీడీపీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో చదువుకునే పిల్లలందరికి డబ్బులు ఇస్తామని చెప్పిన ప్రకారం అందించామన్నారు. గ్యాస్ సబ్సిడీ, రూ.4వేలు పింఛన్ పథకాలను కూడా అమలు చేశామన్నారు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేసి తీరుతామన్నారు. పక్కాగృహాలు, ఇంటిస్థలం లేని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష, వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

కడప ఎర్రముక్కపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి.హరిప్రసాద్, కడపనగర అధ్యక్షుడు శివకొండారెడ్డి తెలిపారు. గురువారం కడపనగరం 5వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, రాబోయే కాలంలో చేపట్టే పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లేష్, సానపరెడ్డి రవిశంకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నక్కల శివరామ్, టీడీపీ డివిజన్ ఇన్‌చార్జి కొమ్మలపాటి సురేష్‌బాబు, కొమ్మలపాటి చక్రి, తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో బీటెక్ రవి...

కడప నగరం 5వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న టీడీపీ నేతలు హరిప్రసాద్, సానపరెడ్డి శివకొండారెడ్డి

6న వేంపల్లెలో మెగా జాబ్‌మేళా

వేంపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): వేంపల్లెలో ఈనెల 6వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొప్పర్తిలో ఉన్న ఏఐఎల్ డిక్సన్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి కంపెనీ ప్రతినిధులతో చర్చించినట్లు తెలిపారు. వేంపల్లెలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉదయం 9 నుంచి 12గంటల వరకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బీటెక్ పాస్ అయిన 19 నుంచి 32ఏళ్లలోపు ఉన్న నిరుద్యోగులు అర్హులన్నారు. రూ.12400 నుంచి రూ.18వేల వరకు వేతనం ఉంటుందని, ఉచిత బస్సు సౌకర్యం, భోజన వసతి ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్ ఇనాయతుల్లా, వేణుకుమార్, వీరభద్ర, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

శ్రావణ మాస పనులకు 8న సీల్డ్ టెండర్లు

చక్రాయపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా గండి క్షేత్రంలో వివిధ పనులు చేపట్టేందుకు ఈనెల 8వ తేదీన సీల్డ్ టెండర్లను ఆహ్వానించినట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, చైర్మన్ కృష్ణతేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పుష్పాలంకరణకు టెండర్ షెడ్యూల్ ధర రూ.2వేలు, ధరావత్తు రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే విద్యుత్ అలంకరణకు టెండర్ షెడ్యూల్ ధర రూ.2వేలు, ధరావత్తు రూ.10వేలు, చలువ పందిర్లు, బారికేడ్లు వేయుటకు టెండర్ షెడ్యూల్ ధర రూ.2వేలు, ధరావత్తు రూ.10వేలు చెల్లించి పాల్గొనాలని తెలిపారు.

10న రెండో విడత తల్లికి వందనం విడుదల

వేముల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం పథకం రెండవ విడత ఈనెల 10వ తేదీన అమలు కానుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ విడత 5వ తేదీన విడుదల చేస్తామని తొలుత చెప్పినప్పటికీ అడ్మిషన్లు కొనసాగుతున్నందున 10కి మార్చడం జరిగిందన్నారు. తొలి విడతలో 67.27లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. తల్లికి వందనం పథకంతో బడులకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారన్నారు. ఇంటి పెద్దకొడుకుగా చంద్రబాబు నాయుడు నిలిచారని పార్థసారథిరెడ్డి అన్నారు.

శిశు గృహ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి

● సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్

కడప రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): శిశు గృహంలోని పిల్లల ఆరోగ్య విషయాల పట్ల తగు శ్రద్ధ వహించాలని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ అన్నారు. గురువారం నగరంలోని కొండాయపల్లెలో ఉన్న శిశుగృహాన్ని ఆయన సందర్శించారు. పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ న్యాయసేవాధికార సంస్థ బాలల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన స్నేహపూర్వక న్యాయసేవల పథకం-2024, ఉచిత న్యాయసహాయం, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100, చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో శిశు గృహం మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా విడుదల చేయాలి

వేంపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లలో పంటలు నష్టపోయిన రైతులకు బీమా విడుదల చేయాలని వైసీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ముతుకూరు మస్తాన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ఏడాది ఖరీఫ్‌లో వర్షం పడగానే రైతులు వేరుశనగ, పత్తి, కంది, మినుము పంటలను ఎకరానికి రూ.30వేలు పెట్టుబడి పెట్టి సాగుచేశారన్నారు. అనంతరం వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, అలాగే రబీలో కూడా సాగు చేసిన పంటలు చేతికందక అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని పంటల బీమా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

గురుకుల ఉద్యోగుల జీతాల పెంపు హర్షణీయం

కడప మారుతీనగర్, జులై 3(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న 1,659 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం భారీగా జీతాలు పెంచుతూ జీవో జారీచేయడం హర్షణీయమని భారతీయ జనతా పార్టీ గిరిజన నాయకుడు ఐ. శివానాయక్ అన్నారు. ఆ మేరకు గురువారం స్థానిక ఎన్‌జీవో కాలనీలో ఉన్న బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం గురుకులాల్లో జేఎల్ఎస్‌కు రూ.25వేల నుండి రూ.40 వేల వరకూ వేతనం వస్తుండగా కూటమి ప్రభుత్వం వారికి రూ.31,250 నుండి రూ.65 వేల వరకు, అలాగే 18 మంది పీజీటీలకు రూ.31,250లకు పెంచడం ఆనందదాయకమన్నారు. వేతనాల పెరుగుదల కారణంగా గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాలలో హర్షం వ్యక్తమవుతోందన్నారు.

తరగతులు చెప్పకుండా పరీక్షలు నిర్వహించడం హాస్యాస్పదం

కడప ఎడ్యుకేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): తరగతులు చెప్పకుండానే బీఎడ్, లా పరీక్షలు నిర్వహిస్తున్నామని వైవీయూ అధికారులు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించడం హాస్యాస్పదంగా ఉందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు యాదవ్ అన్నారు. గురువారం ఆర్ఎస్ఎఫ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైవీయూ పరిధిలోని కొన్ని బీఎడ్, లా కళాశాలల్లో అధ్యాపకులు ఉండరని, కొన్ని బీఎడ్ కళాశాలకు బిల్డింగ్‌లు కూడా ఉండవన్నారు. పరీక్షల సమయంలో వైవీయూ అధికారులతో మిలాకత్ అవుతున్నారన్నారు. తరగతులే నిర్వహించని కళాశాలల విద్యార్థులను ఎలా పరీక్షలకు అనుమతిస్తారని ప్రశ్నించారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిద్దిక్, సల్మాన్, సాయి, శివ పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే మాధవి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాధవి

కడప ఎర్రముక్కపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆర్.మాధవి తెలిపారు. గురువారం కడప నగరం ద్వారకానగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.29,39,205 విలువైన 27 చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తోందన్నారు. ప్రజాక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆర్.మాధవి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి వినతులు స్వీకరించారు.

పులివెందులలో బీటెక్ రవి ప్రజాదర్బార్

పులివెందుల, జూలై 3(ఆంధ్రజ్యోతి): పులివెందులలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం బీటెక్ రవి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీటెక్ రవి హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ హయాంలో విప్లవాత్మక చట్టాలు

● సుపరిపాలనకు చిరునామా కాంగ్రెస్ : తులసిరెడ్డి

వేంపల్లె, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం, గృహ హింస నిరోధక చట్టం తదితర విప్లవాత్మకమైన చట్టాలన్నీ కాంగ్రెస్ పాలనలోనే వచ్చాయని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలకు పేర్లు మార్చి కొనసాగించడం, కొన్నింటిని రద్దు చేయడం తప్ప వైసీపీ, టీడీపీ ప్రభుత్వాలు కొత్తగా చేసిందేమీ లేదని తులసిరెడ్డి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 6, బీసీలకు 25, ముస్లిం మైనారిటీలకు 4శాతం, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్, ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీలను కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించి ఏపీని అన్నపూర్ణగా చేశాయన్నారు. వ్యవసాయ రంగానికి పంట రుణాలు, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, వ్యవసాయ రుణాల మాఫీ, ఉచిత విద్యుత్, పావలా వడ్డీ రుణాలు, సున్నా వడ్డీ రుణాలు తదితర పథకాలను కాంగ్రెస్ ప్రారంభించి అమలు చేసిందన్నారు. సుపరిపాలనకు కాంగ్రెస్ చిరునామా అని, వైసీపీ, టీడీపీలకు సుపరిపాలన అంటే అర్థం కూడా తెలియదని ఎద్దేవా చేశారు.

'ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతోంది'

పెండ్లిమర్రి, జులై 3(ఆంధ్రజ్యోతి): గ్రామీణ పేదల వలసలు నివారించడానికి తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వల్ల నిర్వీర్యం అవుతోందని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు రఘు తెలిపారు. మండల కేంద్రంలో గురువారం సార్వత్రిక సమ్మె కరపత్రాలను కార్మికులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం ఈనెల 9వ తేదీన నిర్వహించే సమ్మెలో వ్యవసాయ కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

● ట్రాఫిక్ సీఐ జావేద్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ

కడప క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రాఫిక్ సీఐ జావేద్ అన్నారు. గురువారం నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూలు, శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సీటు బెల్టు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని, రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణ కోసం శాంతిహోమం

కడప కల్చరల్, జులై 3(ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నియంత్రణకు శాంతి హోమం నిర్వహించినట్లు ఏపీ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ప్రతినిధులు బి.చంద్రమౌళిశర్మ, వారణాసి శ్రీధర్‌శర్మ తెలిపారు. గురువారం స్థానిక గువ్వల చెరువు ఘాట్‌రోడ్‌లో ఉన్న అభయాంజనేయస్వామి దేవస్థానంలో సమాఖ్య ఆధ్వర్యంలో శాంతిహోమం, మహా మృత్యుంజయ హోమం, సుదర్శనహోమం, కాలభైరవ హోమాలను నిర్వహించారు. కడప నుండి రాయచోటి మార్గంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ హోమాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగనరసింహ బట్టర్, జగదీష్ అరయూర్, భాస్కర్‌స్వామి, చెన్నూరు నరసింహకుమార్, శ్రీహర్ష, త్రివిక్రమ్, ప్రశాంత్, సాయిమిత్రశర్మ, శంకరాపురం ప్రసాద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

కడప నాగరాజుపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలోని గౌస్ నగర్‌లో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (ఉర్దూ)లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని 27వ డివిజన్ గౌస్‌నగర్ టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు లయన్ పటాన్ ఖాదర్‌బాష, అమానుల్లా కోరారు. ఈ మేరకు బుధవారం వారు ఎమ్మెల్యే ఆర్.మాధవి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని, ఇందుకు విద్యా వాలంటీర్లను, సిబ్బందిని నియమించుకోవడానికి అనుమతి ఇప్పించాలని, అలాగే ఫర్నిచర్ సరిగాలేదని, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు.

మద్యం అతిగా తాగి వ్యక్తి మృతి

కడప క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కడప నగరం కోటిరెడ్డి సర్కిల్ వద్ద ఓ వ్యక్తి అతిగా మద్యం తాగి అపస్మారస్థితిలో మృతి చెందినట్లు వన్ టౌన్ ఎస్ఐ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... మృతుడి వయసు 40 నుంచి 45 సంవత్సరాలు ఉంటాయని, ఇతర వివరాల కోసం 9121100510, 9121100511నంబర్లలో సంప్రదించాలన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in

ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) M/s శ్రీ శక్తి కోల్డ్ స్టోరేజ్, సర్వే నం. 73 1ఎ, మరియు 23-1బి, పొట్టిపాడు రోడ్, గోపవరం పంచాయితీ, ప్రొద్దుటూరు-516360. నం.2) శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360 నం.3) శ్రీమతి పాతకోట సావిత్రమ్మ, భర్త పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360 నం.4) శ్రీ పాతకోట శ్రీనివాసులు రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360. మరియు శ్రీ పాతకోట శ్రీనివాసులు రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/261, అప్‌స్టెయిర్, బొల్లవరం, ప్రొద్దుటూరు-516360 నం.5) శ్రీ పాతకోట కిరణ్ కుమార్ రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360. నం.6) M/s శ్రీ కామధేను రూరల్ వేర్ హౌస్, సర్వే నం. 324,73/ఎ. పొట్టిపాడు రోడ్, ప్రొద్దుటూరు - 516360 వారినుండి 01.07.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి 30.06.2025 నాటికి రూ. 4,71,67,727/- (రూపాయలు నాలుగు కోట్ల డెబ్బై ఒక్క లక్షల అరవై ఏడు వేల ఏడు వందల ఇరవై ఏడు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

గమనిక: ROI 11.50% వంతున రూ.3,40,00,000/- మొత్తం సదుపాయం కొరకు హామీదారుగా ఉన్న మీలోని నం.3 మరియు సహబాధ్యతాదారుగా ఉన్నట్టి మీలోని నం.2, 3 & 5 కొరకు యజమానిగా ఉన్నట్టి మీలోని నం.5 ద్వారా ప్రాతినిధ్యం వహించు నం.6 అభ్యర్థన మేరకు ఆర్థిక సహాయాన్ని (CUB OSL TERM EQUAL-BR : 501812080044508) తేది 06.10.2018 కూడా మా 169 - ప్రొద్దుటూరు శాఖ పొడిగించిందని గమనించగలరు. వసూలు తేదీ వరకు 30.06.2025 నాటికి మిగులు బకాయి రూ.38,85,079/- మరియు తదుపరి వడ్డీ మరియు 01.07.2025 నుండి చార్జ్ చేయబడు నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ బకాయి గా ఉంది.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-ఎ: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.18 సెంట్లు లేదా 0.72 హెక్టార్లు, లొకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : హేమలతాకు చెందిన భూమి, పశ్చిమం : జింకా లక్ష్మీనారాయణకు చెందిన భూమి, ఉత్తరం : కోతపల్లె కెనాల్, దక్షిణం : రాస్తా.

రిజర్వు ధర: రూ. 90,00,000/- (రూపాయలు తొంబై లక్షలు మాత్రమే)

షెడ్యూలు-బి: (శ్రీ పాతకోట కిరణ్‌కుమార్ రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన ఆస్తి) స్థిరాస్తి వద్ద సర్వే నం.లు 23&73/1ఎ, ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్, గోపవరం పంచాయితీ, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కడప జిల్లా సర్వే నం.లు 23&73/1ఎ, ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్ ఆస్తి విస్తీర్ణం ఎ.1.45 1/2 సెంట్లు మరియు ఎ.0.64 1/2 సెంట్ల మొత్తం 2.10 సెంట్లు. సరిహద్దులు : తూర్పు : మోపూరి చిన్న జోగిరెడ్డి మరియు పెద్ద జోగిరెడ్డికి చెందిన భూమి పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డి భూమి, ఉత్తరం : 30 లింకుల వెడల్పు దారి వదలుకున్న తర్వాత హక్కుదారిని అదే భూమిలో యజమాని మిగిలిన భూమి దక్షిణం : చాడ కోటిరెడ్డి భూమి.

రిజర్వు ధర: రూ. 4,12,00,000/- (రూపాయలు నాలుగు కోట్ల పన్నెండు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-సి: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.73 సెంట్లు లేదా 0.292 హెక్టార్లు, లొకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : హేమలతాకు చెందిన భూమి, పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : గంగమ్మ దేవలం వెళ్ళే రహదారి.

రిజర్వు ధర: రూ.3,05,00,000/- (రూపాయలు మూడు కోట్ల ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-డి: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.17 సెంట్లు లేదా 0.048 హెక్టార్లు, లొకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : హేమలతాకు చెందిన భూమి, పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : చాకల (దోబి) రాస్తా.

రిజర్వు ధర: రూ. 95,00,000/- (రూపాయలు తొంబై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-ఎఫ్: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోమలవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.20 సెంట్లు లేదా 0.080 హెక్టార్లు, లొకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, పశ్చిమం : షేక్ మహమ్మద్ వసీమ్‌కు చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : చాకల (దోబి) రాస్తా.

రిజర్వు ధర: రూ. 1,03,00,000/- (రూపాయలు ఒక కోటి మూడు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-జి: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.20 సెంట్లు లేదా 0.080 హెక్టార్లు, లొకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : కుమ్మాటి రామగోరివి రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : చాకల (దోబి) రాస్తా.

రిజర్వు ధర: రూ. 1,02,00,000/- (రూపాయలు ఒక కోటి రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-కె: (M/s శ్రీ శక్తి కోల్డ్ స్టోరేజ్, దీనికి ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు శ్రీ పాతకోట వెంకటసుబ్బారెడ్డి, శ్రీమతి పాతకోట సావిత్రమ్మ, శ్రీ పాతకోట శ్రీనివాసులు రెడ్డి & పాతకోట కిరణ్‌కుమార్‌కు చెందిన ఆస్తి) గోపవరం గ్రామ పంచాయతీ, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు సబ్-రిజిస్ట్రార్, కడప జిల్లా మొత్తం విస్తీర్ణం ఎ.1.34 సెంట్లులో సర్వే నెం. 23/1బి మరియు సర్వే నెం. 73/1ఎ2 ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్, ఎ.1.04 1/2 సెంట్లు మరియు ఎ.0.29 1/2 సెంట్లు. కడప జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు టౌన్ మరియు మండలం, గోపవరం పంచాయితీలో లొకేషన్ / ల్యాండ్ మార్క్స్ / మొహల్ అనే పేరు కలిగిన ఏరియా వద్ద సర్వే నెం. 23/1బి మరియు సర్వే నెం. 73/1ఎ2, ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్, ప్లాట్ నం./ఫ్లాట్ నం/డోర్ నం./వార్డ్ నం. ఎ.1.04 1/2 సెంట్లు మరియు ఎ.0.29 1/2 సెంట్లు మొత్తం విస్తీర్ణం ఎ.1.34 సెంట్లు. సరిహద్దులు : తూర్పు : పాతకోట కిరణ్‌కుమార్ రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం : పొట్టిపాడు రోడ్, ఉత్తరం : 30 లింకుల వెడల్పు స్వంత రోడ్, దక్షిణం : చాడ కోటిరెడ్డికి చెందిన భూమి.

రిజర్వు ధర: రూ.7,00,00,000/- (రూపాయలు ఏడు కోట్లు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
24-07-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ప్రొద్దుటూరు శాఖ, D.Nos.15/365, 15/366, పాండురంగ స్వామి గుడి దగ్గర, మైదుకూరు రోడ్, ప్రొద్దుటూరు, వైఎస్ఆర్-516360 టెలిఫోన్ నం. 08564-255655, సెల్ నం. 9347207117

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు : 1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ప్రొద్దుటూరు శాఖ, D.Nos.15/365, 15/366, పాండురంగ స్వామి గుడి దగ్గర, మైదుకూరు రోడ్, ప్రొద్దుటూరు, వైఎస్ఆర్-516360 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08564-255655, సెల్ నం. 9347207117లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికేట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 02.07.2024 అధీకృత అధికారి

సమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287

టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

ఆరోగ్యకేంద్రం నిర్మాణం అంతేనా..?

- అర్ధాంతరంగా నిలిచిన భవన నిర్మాణం
- పూర్తయితే 10 గ్రామాలకు ప్రయోజనం
- వైద్య శాఖా మంత్రి చొరవ తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

అసంపూర్తి పనులతో ఆగిపోయిన ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం

దువ్వూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ హయాంలో అడ్డగోలు నిర్ణయాలతో అభివృద్ధి పడకేసింది. అరకొర నిధులు అభివృద్ధి పనులకు కేటాయించడంతో పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఆ తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిచేసుకుంటూ అభివృద్ధి పనులను గాడిన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందుకు నిదర్శనంగా దువ్వూరు మండలంలోని చింతకుంట వద్ద రూ.2.50 కోట్లతో చేపట్టిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర భవనం ఇప్పటికి పూర్తికాకపోవడంతో ప్రజలకు కష్టాలు తప్పడంలేదు. అసలు ఈ భవనాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ చొరవ తీసుకోవాలని ఈ ప్రాంతవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుగుణంగా చింతకుంట వద్ద మరో ఆరోగ్య కేంద్రంను నిర్మించ తలపెట్టారు. ఇందుకొరకు రూ.2.50 కోట్ల నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టారు. పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దాదాపు 40 శాతం పనులు జరిగినట్లు తెలుస్తోంది. దీని నిర్మాణం పూర్తయితే ఇక్కడ ప్రధాన వైద్యుల ఏర్పాటుతోపాటు ఎనిమిది మంది ఇతర సిబ్బందిని నియమించి పూర్తిసాయి సేవలు అందించే ఏర్పాటు జరిగే అవకాశం ఉంది. తద్వారా చింతకుంట, మీర్జఖాన్‌పల్లె, రామాపురం, సి.బయనపల్లె, బుక్కాయపల్లె, జడ్డికొట్టాలు, హుస్సేనయ్య దర్గా, బీ మునిపాడు, అన్నపుశాస్త్రులపల్లి తదితర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. దాదాపు పది నెలలుగా ఈ పనులు నిలిచిపోవడం ఈ ప్రాంతవాసులను కలచివేస్తోంది. ఆర్‌అండ్‌బీ శాఖ నిధులతో చేపట్టిన ఈ పనులను పూర్తి చేసి ఆస్పత్రి నిర్మాణం జరుపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

భవన నిర్మాణం పూర్తికి చొరవ తీసుకుంటాం

చింతకుంట వైద్య ఆరోగ్య శాఖ భవనం పూర్తి చేయించేందుకు చొరవ తీసుకుంటాం. చేసిన పనులకు బిల్లులు ఇవ్వలేదనే కారణంతో కాంట్రాక్టర్ మిగతా పనులు పూర్తి చేయలేదు. మా శాఖ ఉన్నతాధికారులు పనులను పూర్తి చేయించాలని సూచించారు. పది రోజుల్లో తిరిగి మిగతా పనులు మొదలు పెట్టి వాటిని పూర్తి చేయిస్తాం.

- రామక్రిష్ణారెడ్డి, ఆర్‌అండ్‌బీ ఏఈ, ప్రొద్దుటూరు

చిటిమిటి చింతల టోల్‌గేట్ మూసివేత

జమ్మలమడుగు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మండలంలోని చిటిమిటి చింతల గ్రామం (పాటి వద్ద) గురువారం ఉదయం నుంచి టోల్‌గేటు (టోల్‌ప్లాజా) మూసివేయడం జరిగిందని జమ్మలమడుగు ఆర్టీసీ డిపో మేనేజర్ కార్మికులకు తెలియజేశారు. అందులో భాగంగా ఆయన కార్మికులను సమావేశపరచి మాట్లాడుతూ జమ్మలమడుగు, ముద్దనూరు రోడ్డులో టోల్‌గేటు మూసివేయడంతో బస్సు టికెట్ ధర రూ.40 నుంచి రూ.30లకు తగ్గించినట్లు తెలిపారు. ఈ మార్గంలో బస్సు సర్వీసులో విధులు నిర్వహిస్తున్న కండెక్టర్లు టికెట్ ధర తగ్గించిన ప్రకారం ప్రయాణికులకు టికెట్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండెక్టర్లు పాల్గొన్నారు.

గోకులాల లబ్ధిదారులకు బిల్లులు

దువ్వూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మినీ గోకులాలు నిర్వహిస్తున్న లబ్ధిదారులకు ఈనెల 10వ తేదీ నాటికి బిల్లులు పడుతాయని మండల ఉపాధి హామీ అధికారి లక్ష్మినారాయణ తెలిపారు. ఇప్పటికే కొందరికి ఈ బిల్లులు వచ్చాయని చెప్పారు. దువ్వూరు మండలంలో 22కుగాను 19 గోకులాల లబ్ధిదారులకు ఈ బిల్లులు పడుతాయని చెప్పారు. పది శాతం వాటాదారు, 90 శాతం సబ్సిడీతో 17 మంది పశువుల పెంపకం గోకులాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మరో రెండు షెడ్డులు గొర్రెలపెంపకంకు సంబందించినవని, వాటికి 30 శాతం లబ్ధిదారు వాటా కాగా మిగతా 70 శాతం పథకానికి సంబందించిన నిధులు వర్తిస్తాయన్నారు.

పట్టపగలు ఇంట్లో దొంగతనం

మైదుకూరు రూరల్, జులై 3(ఆంధ్రజ్యోతి) : మైదుకూరు పట్టణంలోని జంగం చిన్న సుబ్బారెడ్డి ఇంట్లో గురువారం పట్టపగలు చోరీ జరిగింది. పట్టణంలోని సర్వాయపల్లె రోడ్డులో నివాసముంటున్న అతను పొలంపనిపై సర్వాయపల్లె గ్రామానికి వెళ్లగా మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో చోరీ జరిగింది. ఈ ఘటనలో సుమారు 12 తులాల బంగారు, రూ.15 వేలు నగదు చోరీ జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడని సీఐ రమణారెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం

- తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్‌రెడ్డి

ప్రజలకు పథకాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ నేత రితేష్‌రెడ్డి

కలసపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుపరిపాలన సీఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ, నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జి రితేష్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం కలసపాడు మండలం శంఖవరంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల సమస్యలను వివరించడంతోపాటు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన రహదారిపై ఉన్న మద్యం షాపును తొలగించాలని పలువురు మహిళలు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేత బొజ్జ రోశన్న, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సాధనకారి రంతు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పట్టాభిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు రంగారెడ్డి, యువనాయకులు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రామకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బద్వేలుటౌన్, జులై 3 (ఆం ధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియ జేస్తూ బద్వేలు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రితేష్ కుమా ర్‌రెడ్డి, కూటమి నేత బొజ్జ రోశన్నలు పేర్కొన్నారు. గురు వారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు సుందరయ్యకాలనీ, త్యాగరాజుకాలనీలో సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతతో ప్రజలకు సేవచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్ పథకాలను అమలుచేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారధి, రైస్‌మిల్లు ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వెంగలరెడ్డి, మిత్తికాయల రమణ, జివి సుబ్బారెడ్డి, శివకుమార్, విజయ్, శివయ్యస్వామి, ఝాన్సీ, సింగసాని విజయ్, జహంగీర్‌బాష, బిగ్‌బాస్, మస్తాన్‌బాబు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

అట్లూరులో : కూటమి ప్రభుత్వంతోనే ఇంటింటికీ సుపరిపాలన అందించడం జరుగుతుందని బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త రితీష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం డీసీసీ బ్యాంకు ఛైర్మన్ మం చూరి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అట్లూరు మండలంలోని కామసముద్రం, వరదరాజులపల్లె ఎస్సీ కాలనీల్లో ఇంటింటికీ సుపరిపాలనలో భాగంగా కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో అరవశ్రీనివాసులరెడ్డి, మండల ఇన్‌ఛార్జ్ రెడ్డయ్య, మీనాక్షిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, అట్లూరు సొసైటీ డైరెక్టరు పాటూరు రాధాక్రిష్ణరెడ్డి, చినరామసుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నరసింహులు, అయ్యావారయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం

దివ్యాంగులతో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి, ఇతర నాయకులు

పెద్దముడియం/మైలవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలన్నీ సీఎం చంద్ర బాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేర్చుతుందని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దముడియం మండల పరిధిలోని బోడితిప్పనపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన భూపేశ్ రెడ్డి ఇళ్లిళ్లు తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ఆరా తీయడంతో పా టు త్వరలో అమలు చేయ బోయే పథకాల గురించి ప్రజలతో చర్చించారు. జమ్మలమ డుగు నియోజకవర్గాన్ని అన్నిరకా లుగా అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి నియోజకవర్గపరిశీలకుడు మద్దూరి రామక్రిష్ణ, టీడీపీ నాయ కులు రామసుబ్బారెడ్డి, మాదవరెడ్డి, దస్తగిరిరెడ్డి, కొండారెడ్డి, పురు షోత్తంరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా గురువారం మైలవ రం మండల పరిధిలోని దొమ్మర నంద్యాల గ్రామంలో కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జమ్మలమడుగు టీడీపీ మండలాధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, నాయకులు బూసిరెడ్డి, ఖాదర్, పాపిరెడ్డి, కొండయ్య, సూర్యపెద్దిరాజు, సుబ్బిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికి సంక్షేమం, సుపరిపాలన లక్ష్యం

సుపరిపాలనపై ఇంటింటి కి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

ప్రొద్దుటూరు ,జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : ఇంటింటికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ సుపరిపాలన తొలి అడుగు లక్ష్యమని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం స్దానిక 33 వవార్డులో టీడీపీ కౌన్సిలర్ గాజుల శివజ్యోతి ఆధ్వర్యంలో వినాయక నగర్ ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 4వేల పింఛను, తల్లికి వందనం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నధాత సుఖీభవ, నిరుద్యోగులకు డీఎస్సీ పరీక్ష నిర్వహించడం లాంటి హామీలను నిల బెట్టుకుందన్నారు. కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బద్వేలు శ్రీనివాసులరెడ్డి, మున్సి పల్ మాజీ చైర్మన్ ఆసం రఘురా మిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ సుబ్బారెడ్డి, టీడీపీ కౌన్సిల్లర్లు మురళీధర్ రెడ్డి, పోసా వరలక్ష్మీ, కమాల్‌బాషా , మాజీ కౌన్సిల్లర్ అంజి, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్‌లు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పాములేటి

మైలవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మండల పరిధిలోని వేపరాల గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఊసుగాండ్ల పాములేటి నియమితులయ్యారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు శశిభూషన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పాములేటి తెలిపారు.

ప్రజలకు విజ్ఞాన ఫలాలు అందాలి

మైదుకూరు రూరల్, జులై 3(ఆంధ్రజ్యోతి) :సామాన్య ప్రజలకు శాస్త్ర విజ్ఞాన ఫలాలు అందిచాలని జన విజ్ఞాన వేదిక జాతీయ సలహా మండలి నాయకుడు మహమ్మద్‌మియా తెలిపారు. స్థానిక మేధా డిఫెన్స్ అకాడమిలో జిల్లా 18 జేవీవీ మహాసభలు ఘనంగా జరిగాయి. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా బి రామక్రిష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మల్లేశ్వర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మిపార్వతి, జాతీయ ఉపాధ్యక్షుడు రమణయ్య పాల్గొన్నారు.

కొలువుతీరిన పీర్లు

జమ్మలమడుగు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులో పలు ప్రాంతాల్లో పీర్లు కొలువుతీరాయి. మున్సిపాలిటీ పరిధిలోని గూడుమస్తాన్‌వలి దర్గా ఎదురుగా, జిన్నారోడ్డు వద్ద, దిడ్డి వీధిలో పీర్లను ఏర్పాటు చేశారు. గురువారం నాటికి 7వ రోజుకు చేరింది. 9వ తేదీ రాత్రి పీర్ల ఎదురుగా గుండం కాల్చుటకు భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు.

దువ్వూరులో: దువ్వూరులో మొహర్రం సందర్భంగా గురువారం ఇమామ్ ఖాసీం (బంగారు పీరు) ఊరేగింపు నిర్వహించారు. ముస్లింలతోపాటు మతాలకు అతీతంగా పలువురు ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ముద్దనూరులో: మండల కేంద్రంలోని పీర్ల చావిడి వద్ద మొహర్రం పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆదివారం వరకు మొహర్రం పండుగ జరగనున్న నేపథ్యంలో గురువారం పీర్లు గ్రామంలో ఊరేగించారు.శుక్రవారం కూడా పీర్లను గ్రామంలో ఊరేగిస్తారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు గుండం కాల్చు కార్యక్రమం, అనంతరం భక్తులు పీర్లు ఎత్తుకొని గుండంలో దిగుతారు. అదే రోజు సాయంత్రం పీర్లు యేటికి వెళ్లడంతో పీర్ల పండుగ ముగుస్తుందని కమిటీ వారు తెలిపారు.

రాజుపాలెంలో : పీర్ల పండుగను పురస్కరించుకుని టంగుటూరు గ్రామంలో చిన్నసరిగెస్ అయిన గురువారం బాబా ఫకృద్దీన్ పీరును ఘనంగా ఊరేగించారు. ముందుగా గ్రామంలో ఉన్న బావి వద్దకు వెళ్లి ప్రత్యేకపూజలు చేసి అనంతరం ఊరేగింపు కొనసాగించారు. అదేవిధంగా గోపల్లె, కొరపాడు, వెలివలి, తొండలదిన్నె గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

బద్వేలు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యకరంగా జీవించగలమని హెల్త్ ఎడ్యుకేటరు వెంగయ్య అన్నారు. మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో గురువారం రాష్ట్రీయ బాలుర సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పోషకాహారం, ఆరోగ్య అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. హెల్త్ అసిస్టెంటు జనార్ధనరావు ఆధ్వర్యంలో డెంగీ వ్యతిరేక మాసోత్సవాలను పురస్కరించుకుని లార్వాపై ఇంటింటి సర్వే చేసి లార్వా ఉన్న చోట అబేట్ చల్లించే కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల ద్వారా వచ్చే జ్వరాలు, ఇతర అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సూపర్‌వైజర్లు నర సింహ ప్రసాద్, సీహెచ్‌వో రాధ, పాఠశాల హెచ్‌ఎం యల్లారెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

28.4 మి.మీ వర్షపాతం నమోదు

కాశినాయన జూలై3(ఆంధ్రజ్యోతి): కాశినాయన మండలంలో బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు 28.4 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఏఎస్ఓ అశోక్ తెలిపారు. గత 15 రోజులుగా వర్షం కురవకపోవడం సావిశెట్టిపల్లె నుంచి గొంటువారిపల్లె వరకు భూగర్భ జలాలు తగ్గి అరటి, జామ, నిమ్మ లాంటి తదితర పంటలకు నీరందించలేక రైతులు ఇబ్బందులు పడ్డారు. అయితే ప్రస్తుం కురిసిన పదును వర్షం పంటలకు కొంత ఊరటనిచ్చిందని పలువురు రైతులు తెలిపారు.ఈవర్షంతో నర్సాపురంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి.

ఒకే సం.లో టెన్త్, ఇంటర్

ఒకే సంవత్సరంలో టెన్త్, ఇంటర్ పాస్ (APOSS 100%) ఓపెన్ ఇంటర్‌తో పాటు రెగ్యులర్ ఇంటర్ M.P.H.W., M.L.T., C.S.E. కి అడ్మిషన్స్ జరుగుచున్నవి. సెల్ : 62815 10785

Ajc-245153

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్,షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 237881

ముస్లీం వివాహ సంబంధాలు

బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో**, నంద్యాల జిల్లా. **సెల్: 87908 44959** (2వ సంబంధాలు కలవు)

AJL-236636

CHANGE OF NAME

VENKATA RAMANAIAH J S/o LATE VENKATAIAH JERRIPOTHU, RANK MACP N/B SUB, ARMY NO 14430806Y, D.NO. 6-7-74-5/6, VIDYA NAGAR STREET, BADVEL (V.P.M) YSR KADAPA (DIST). 516227, ANDHRA PRADESH. ARMY RECORD MY WIFE NAME MENTION AS JV RAJITHA INSTEAD OF JERRIPOTHU VENKATA RAJITHA. VIDE AFFIDAVIT DATED 25-06-2025. BEFORE THE NOTARY PUBLIC (GOVT OF A P).

AJC-000

CHANGE OF NAME

★ I, GOPIDESI DEVI D/O GOGULA NARASIMHULUIAH and W/o MITAKALA NARASAIAH, R/o 2/164, Naravakati Palli, Vantimitta, Cuddapah, Andhra Pradesh - 516213, have changed my name to **RATHNAMMA MITAKALA** AJH-58815

CHANGE OF NAME

I, OBILI NARUGARI GANGI REDDY (Old name), D.No.7/18, Obulavaripalli Town & Mandal, Annamayya District, A.P., hearby changed my name as OBILI NARUGARI JHANSI RANI (New name). For the purpose of correction of wrong entries occurred in my Husband's OBILI NARUGARI SIVA SANKAR REDDY passport

AJC-000

పాస్‌పోర్టు పోయినది

కోటగుంట సాయిక్రిష్ణ తండ్రి రామాంజినేయులు, (గ్రంధేవాండ్లపల్లి, సంఘం వాండ్లపల్లి గ్రామం, వీరబల్లి మండలం, అన్నమయ్యజిల్లా నివాసం ఉండే అను నా T1144299 నెంబర్‌గల పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికైనా ఆచూకీ తెలిసినచో 7288005307, 6302554332 నెంబర్లకు ఫోన్‌చేసి తెలుపగలరు.

Ajc-000

CHANGE OF NAME

I, DHANTAM AKHIL (Old name), resident of D.No.5/451-A, Suddaguntalu, Rajampet Town & Mdl, Annamayya District, Andhra pradesh., hearby by changed my name as DHANTAM MANIKANTA (New name), S/o Late DHANTAM CHENGAL RAYUDU ACHARI.

AJC-000

CHANGE OF NAME

I, AKULA SUDHAKAR(Old Name), R/o. D.No. 40/184-1, Mutharasu Palli, Chinnachowk, Kadapa City, Y.S.R. Kadapa Dist., A.P., have changed my name as PATUKURU SUDHAKAR S/o. PATUKURU SUBBARAYUDU(New Name)

AJC-245161

CHANGE OF NAME

I, AKULA SUPRIYA(Old Name), R/o. D.No. 40/184-1, Mutharasu Palli, Chinnachowk, Kadapa City, Y.S.R. Kadapa Dist., A.P., have changed my name as PATUKURU SUPRIYA W/o. PATUKURU SUDHAKAR(New Name)

AJC-245161

LOSS OF PASSPORT

I,GUDISE NAGARATHNA, W/o Gudise Chandra Sekhar, D.No.42/839,M.J.Kunta, Kadapa,YSR District.A.P.I Lost My Passport No.L7401859, While I am shifting house M.J. Kunta Kadapa to Cherlopalli. Please Issue The Duplicate Passport for me, Cell:8309857272.

AJC-2429

యూనిట్ కార్యాలయం

9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటి

ఆహార భద్రతపై ముమ్మర తనిఖీలు

● హెచ్చరికలు, నోటీసుల జారీ ● నమూనాల సేకరణ

ప్రొద్దుటూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ హోటళ్లు, రెస్టారెంట్‌లు, బడ్డీకొట్టులు, నీటి శుద్ధి కేంద్రాలు తదితర వాటిల్లో ఆహార భద్రతపై అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. గురువారం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత ఆధ్వర్యంలో పురపాలిక, పంచాయతీ అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదుల మేరకు ఈ దాడులు చేపట్టారు. పీజీఆర్ఎస్ పొందిన ఫిర్యాదుల ప్రకారం ప్రొద్దుటూరులోని చిన్న, పెద్ద హోటళ్లు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాల్లో శుచి, శుభ్రత, నాణ్యత పరిణామాలు పరిగణలోకి తీసుకుని సోదాలు చేపట్టారు. ఆహార తయారీ సమయాల్లో స్థానిక అధికారులతో కలిసి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. సుందరాచార్యుల వీధిలోని చికెన్ పకోడా సెంటర్లు, బీజీఆర్ సాగర్ బార్ అండ్ రెస్టారెంట్, కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని మహమ్మద్‌ఆలీ బిర్యాని సెంటర్, లక్ష్మీనరసింహ చెన్నూరు బిర్యాని, ది చెన్నూరు స్పెషల్ ధమ్ బిర్యాని సెంటర్లలో మటన్ బిర్యాని, చికెన్ ఫ్రై నమూనాలను సేకరించి పరిశీలన నిమిత్తం ల్యాబ్‌కు తరలించారు. టీపీఎస్ మీటర్ల ఆధారంగా చికెన్ పకోడా సెంటర్లలో నూనె నాణ్యతను పరిశీలించారు. నాణ్యతసరిగా లేని నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. మరికొందరికి నోటీసులు అందించారు. నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఫుడ్ లైసెన్సులను కచ్చితంగా తీసుకోవాలని వివరించారు. హోటళ్లలో శుచి, శుభ్రత అంశంపై పురపాలిక పంచాయతీ అధికారులు నివేదికలు తయారు చేయాలని వివరించారు. గోపవరం పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యాలయంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వాటర్‌ప్లాంట్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరు కచ్చితంగా లైసెన్సులు పొందాలని పేర్కొన్నారు. అనధికారిక నీటిశుద్ధి కేంద్రాలను నిర్వహించకూడదని హెచ్చరించారు. వాటర్ ప్యాకెట్ల తయారీ చేయకూడదని, ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కచ్చితంగా అనుమతులు పొంది నియమ నిబంధనల మేరకే నీటిశుద్ధి కేంద్రాల నిర్వహణ చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు టీడీఎస్ యంత్రం ద్వారా నీటి శుద్ధత పరిమాణాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామమోహన్‌రెడ్డి, రామక్రిష్ణ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిర్యాని సెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత

ఉపాధ్యాయ ఎమ్మెల్సీపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

జమ్మలమడుగు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని జమ్మలమడుగు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం జమ్మలమడుగులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సొంత లాభం కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరైంది కాదని, ప్రైవేటు ఉపాధ్యాయులను ఆయన మోసం చేశారన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ విద్యాశాఖాధికారిని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సొంత లాభం కోసం పాఠశాలలకు బంద్ ప్రకటించడం సమంజసం కాదన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు అన్ని విధాలా న్యాయం చేస్తానని చెప్పి ఓట్లు వేయించుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి వత్తాసు పలకడం మంచి పద్ధతి కాదన్నారు. ఫీజులు పెంచుకుంటూ పోతుంటే నియంత్రించాల్సిన అధికారులపైన నిరసనగా విద్యాసంస్థల బంద్ ప్రకటించడం పరోక్షంగా విద్యార్థుల విద్యను నాశనం చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వెంకటరమణ, నాగేంద్ర, సుబ్బన్న, మధు, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జీతాలు పెంచకుంటే ఉరితాళ్లే శరణ్యం

ప్రొద్దుటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ వాటర్ వర్క్సు, మెయిన్ ఆఫీస్‌లలో పనిచేసే ఔట్ సోర్సింగ్ వర్కర్లకు ఉద్యోగులకు జీతాలు పెంచాలని లేకుంటే ఉరితాళ్లే శరణ్యమంటూ నిరసన తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు ఉద్యోగులు ఉరితాళ్లు వేసుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. రూ.15వేల జీతంతో ఎలా బతుకులు గడుస్తాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే ఏ సంక్షేమ పథకాలు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, వృద్ధులకు పింఛన్లు లాంటి ఏ పథకాలు రావడం లేదన్నారు. 26 వేల రూపాయల జీతాలు అమలు చేసే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌వర్కర్స్ యూనియన్ నేతలు విజయ్‌కుమార్, సాల్మన్, చంటి, రాఘవ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గంగాధర్‌రెడ్డి కార్యదర్శి వెంకటేష్, ఆగమణి ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్న బడ్జెట్ పాఠశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ గజ్జల రాజు పేర్కొన్నారు. రాష్ట్రంలో 13,450 ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలలున్నాయని వాటిలో 11 వేలకుపైగా పాఠశాలలు బడ్జెట్ పాఠశాలలు ఉన్నాయని ఆ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయని తెలిపారు. జీవోనెం.1 ప్రకారం ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు సరైన వేతనాలు ఇవ్వరు, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ ఉండదని, అలాగే పని గంటలు కూడా లేకుండా వెట్టిచాకిరి చేయించుకుంటారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన సెలవులను ఆ పాఠశాలలు అమలు చేయడంలేదని, పాఠశాలలోనే పుస్తకాలు, విద్యాసామగ్రి బలవంతంగా విద్యార్థులకు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. విద్యాశాఖాధికారులు తనిఖీలు చేసి నిబంధనలను పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బి.మఠంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

బ్రహ్మంగారిమఠం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో విచ్చలవిడిగా ప్రధాన రహదారుల్లో మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని సీపీఐ మండల కార్యదర్శి పెద్దుళ్లపల్లి ప్రభాకర్ ఆరోపించారు. ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రం చుట్టుపక్కల పోలేరమ్మ గుడి, స్వామి నివాసగృహ పరిధిలో అమ్మవారిశాల బాలికల వసతిగృహం పక్కన విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుపుతున్నారని కూల్‌డ్రింక్ షాపులో కూల్‌డ్రింక్ అయినా దొరుకుతుందో లేదో తెలియదు కానీ మద్యం మాత్రం ఖచ్చితంగా దొరుకుతుందన్నారు. దీంతో నిత్యం ప్రజలు, విద్యార్థులు ఆయా ప్రాంతాల్లో తిరగాలంటే భయపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి బెల్టుషాపులు మూసివేయాలని విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని లేదంటే సీపీఐమండల సమితి ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకోవాలి

గోపవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గోపవరం మండలంలోని మడకలవారిపల్లె పంచాయతీలో ఉన్న ఆక్రమిత స్థలాలను స్వాధీనం చేసుకుని ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సీపీఐ (ఎంఎల్) స్టాండింగ్ కమి టీ సభ్యుడు చంద్రశేఖర్ కోరారు. ఆమేరకు గోపవరం తహసీల్దారు త్రిభువన్‌రెడ్డికి ఆయన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గత ప్రభుత్వంలో వేలాది ఎకరాలు అక్రమణలు జరిగాయని, ఈ విషయంపై పార్టీ అనేక మార్లు వినతిపత్రాలు కలెక్టరు, ఆర్డీవోకు, తహసీల్దారుకు ఇచ్చినా నేటికీ కూడా చర్యలు లేవన్నారు. ఇప్పటికైనా ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ హామీల మేరకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామీణప్రాంతాల్లో మూడు సెంట్లు పేద ప్రజలకు పంచాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్‌రాజు, జకరయ్య, నియోజకవర్గ నాయకులు రామరాజు, కె.బాబు, విద్యార్థి సంఘం జిల్లా కన్వీనరు బండి అనిల్‌కుమార్, ఏరియా నాయకులు శంకర్, బన్ని, పార్టీ నాయకులు జైపాల్, చంద్రపాల్, పాండు, చెన్నయ్య, గంటా బాషా పాల్గొన్నారు.

మిద్దెల ఎస్సీకాలనీలోని పాఠశాలను ఎత్తివేయడం సమంజసంకాదు

కాశినాయన జూలై3(ఆంధ్రజ్యోతి): మండలంలోని మిద్దెల ఎస్సీ కాలనీఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతులను ఎత్తివేయడం సమంజసంకాదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయజ్యోతి పేర్కొన్నారు. గురువారం ఆమె కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ప్రదానోపాధ్యాయుడు చెన్నక్రిష్ణయ్య కాలనీవాసులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద పిల్లలు చదువుకునే ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను ఎత్తివేయడం అధికారులు పోయి అక్కడి విద్యార్థులను నర్సాపురం మూలపల్లెలకు పంపండి ఆటోలు ఏర్పాటు చేస్తామనడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడంలేదన్నారు. ఇంటి ముంగిటఉన్న బడిలో చదువుకోవాల్సిన చిన్నారులను ఎక్కడో 2 కి..మీ దూరంలో మారుమూలన ఉన్న పాఠశాలలకు వెళ్లండి అని ప్రోత్సహించడం వెళ్లకపోతే తల్లికి వందనం రాదు ఇతర పథకాలు అందవు అనడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. దళితుల పక్షాన త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఇక్కడి సమస్యను తెలియపరిచి పాఠశాలను ఎత్తివేయకుండా విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో నీటి సమస్యకు చెక్

మైదుకూరు రూరల్, జులై 3(ఆంధ్రజ్యోతి) :సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌రాజీవ్‌గాంధీ నగర్‌వాసుల తాగునీటి సమస్యను పరిష్కరించారు. ఇందులో భాగంగా బోరు, మోటర్ పైపులు మార్చాలని ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీనిపై గురువారం రాజీవ్‌గాంధీనగర్‌లో కొత్త బోరు, మోటర్, పైపులను అధికారులు మార్చివేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నిరంజన్‌రెడ్డి, 18వ వార్డు నాయకులు బండి అమర్ నాథ్, ధనపాల రవి, డీలర్ రాధిక, జయలక్ష్మి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ కాలువలు

● సమస్యలు పరిశీలించిన కమిషనర్

జమ్మలమడుగు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. గురువారం ఉదయాన్నే మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, వారి సిబ్బంది నెహ్రూ రోడ్డులోని డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. అక్కడే డ్రైనేజీ కాలువలపై కప్పురాళ్లు లేక ప్రమాదకరంగా ఉందని తదితర సమస్యలపై స్థానిక నేత బడిగించల చంద్రమౌళి, ఉప్పలపాటి యోబు తదితరులు చెప్పడంతో కమిషనర్ సందర్శించి పరిశీలించారు. అలాగే డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ప్రధాన రోడ్డు పక్కన ఎత్తపువారి కాలనీ వెళ్లే రోడ్లకు ఇరువైపుల డ్రైనేజీ కాలువలు కొన్ని చోట్ల అస్తవ్యస్తంగా మారి వర్షం వస్తే మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని స్థానికులు తెలిపారు. సమస్యలను గుర్తించినట్లు కమిషనర్ తెలిపారు.

కక్షలు వీడి ప్రశాంతంగా జీవించాలి

ఖాజీపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ కక్షలు వీడి ప్రశాంతంగా జీవించాలని సీఐ మోహన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ముత్తలూరుపాడులో మేల్కొలుపు నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలన్నారు. అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు, పిల్లల భద్రత, పోక్సోయాక్టు, ఈవ్‌టీజింగ్, డయల్ 112, రహదారి భద్రత, సోషియల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు కళాజాత బృందం హెడ్‌కానిస్టేబుల్ నరసరామయ్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

జీవితానికి చైతన్యదీపిక భగవద్గీత

బ్రహ్మంగారిమఠం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జీవితానికి చైతన్య దీపిక భగవద్గీత అని టీటీడీ ప్రచార కర్త సీవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. టీటీడీ ధర్మ ప్రచార పరిషత్, కడప వారి ఆధ్వర్యంలో బి.మఠంలోని పాతూరు వీధిలో రామాలయంలో జరుగుతున్న ధార్మిక పరిషత్ కార్యక్రమంలో భాగంగా గురువారం భగవద్గీత అనే అంశంపై ఆయన ప్రసంగించారు. సకల మానవ శ్రేయస్సు కోరే గ్రంథం భగవద్గీత అని, విజ్ఞానాభివృద్ధి, మానవీయత అలవడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రోగ్రాం అసిస్టెంట్ టి.గోపిబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.





సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్,
కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) M/s శ్రీ శక్తి కోల్డ్ స్టోరేజ్, సర్వే నం. 73 1ఎ, మరియు 23-1బి, పొట్టిపాడు రోడ్, గోపవరం పంచాయితీ, ప్రొద్దుటూరు-516360. నం.2) శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360 నం.3) శ్రీమతి పాతకోట సావిత్రమ్మ, భర్త పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360 నం.4) శ్రీ పాతకోట శ్రీనివాసులు రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360. మరియు శ్రీ పాతకోట శ్రీనివాసులు రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/261, అప్‌స్టెయిర్, బొల్లవరం, ప్రొద్దుటూరు-516360 నం.5) శ్రీ పాతకోట కిరణ్ కుమార్ రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360. నం.6) M/s శ్రీ కామధేను రూరల్ వేర్ హౌస్, సర్వే నం. 324,73/ఎ. పొట్టిపాడు రోడ్, ప్రొద్దుటూరు - 516360 వారినుండి 01.07.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి 30.06.2025 నాటికి రూ. 4,71,67,727/- (రూపాయలు నాలుగు కోట్ల డెబ్బై ఒక్క లక్షల అరవై ఏడు వేల ఏడు వందల ఇరవై ఏడు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

గమనిక: ROI 11.50% వంతున రూ.3,40,00,000/- మొత్తం సదుపాయం కొరకు హామీదారుగా ఉన్న మీలోని నం.3 మరియు సహబాధ్యతాదారుగా ఉన్నట్టి మీలోని నం.2, 3 & 5 కొరకు యజమానిగా ఉన్నట్టి మీలోని నం.5 ద్వారా ప్రాతినిధ్యం వహించు నం.6 అభ్యర్థన మేరకు ఆర్థిక సహాయాన్ని (CUB OSL TERM EQUAL-BR : 501812080044508) తేది 06.10.2018 కూడా మా 169 - ప్రొద్దుటూరు శాఖ పొడిగించిందని గమనించగలరు. వసూలు తేదీ వరకు 30.06.2025 నాటికి మిగులు బకాయి రూ.38,85,079/- మరియు తదుపరి వడ్డీ మరియు 01.07.2025 నుండి చార్జ్ చేయబడు నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ బకాయి గా ఉంది.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-ఎ: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.18 సెంట్లు లేదా 0.72 హెక్టార్లు, లోకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : హేమలతాకు చెందిన భూమి, పశ్చిమం : జింకా లక్ష్మీనారాయణకు చెందిన భూమి, ఉత్తరం : కోతపల్లె కెనాల్, దక్షిణం : రాస్తా.

రిజర్వు ధర: రూ. 90,00,000/-
(రూపాయలు తొంభై లక్షలు మాత్రమే)

షెడ్యూలు-బి: (శ్రీ పాతకోట కిరణ్‌కుమార్ రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన ఆస్తి) స్థిరాస్తి వద్ద సర్వే నం.లు 23&73/1ఎ, ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్, గోపవరం పంచాయితీ, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కడప జిల్లా సర్వే నం.లు 23&73/1ఎ, ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్ ఆస్తి విస్తీర్ణం ఎ.1.45 1/2 సెంట్లు మరియు ఎ.0.64 1/2 సెంట్ల మొత్తం 2.10 సెంట్లు. సరిహద్దులు : తూర్పు : మోపూరి చిన్న జోగిరెడ్డి మరియు పెద్ద జోగిరెడ్డికి చెందిన భూమి పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డి భూమి, ఉత్తరం : 30 లింకుల వెడల్పు దారి వదలుకున్న తర్వాత హక్కుదారిని అదే భూమిలో యజమాని మిగిలిన భూమి దక్షిణం : చాడ కోటిరెడ్డి భూమి.

రిజర్వు ధర: రూ. 4,12,00,000/-
(రూపాయలు నాలుగు కోట్ల పన్నెండు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-సి: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.73 సెంట్లు లేదా 0.292 హెక్టార్లు, లోకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : హేమలతాకు చెందిన భూమి, పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : గంగమ్మ దేవలం వెళ్ళే రహదారి.

రిజర్వు ధర: రూ.3,05,00,000/-
(రూపాయలు మూడు కోట్ల ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-డి: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.17 సెంట్లు లేదా 0.048 హెక్టార్లు, లోకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : హేమలతాకు చెందిన భూమి, పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : చాకల (దోబి) రాస్తా.

రిజర్వు ధర: రూ. 95,00,000/-
(రూపాయలు తొంభై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-ఎఫ్: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.20 సెంట్లు లేదా 0.080 హెక్టార్లు, లోకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, పశ్చిమం : షేక్ మహమ్మద్ వసీమ్‌కు చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : చాకల (దోబి) రాస్తా.

రిజర్వు ధర: రూ. 1,03,00,000/-
(రూపాయలు ఒక కోటి మూడు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-జి: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.20 సెంట్లు లేదా 0.080 హెక్టార్లు, లోకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : కుమ్మాటి రామగోరివి రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : చాకల (దోబి) రాస్తా.

రిజర్వు ధర: రూ. 1,02,00,000/-
(రూపాయలు ఒక కోటి రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-కె: (M/s శ్రీ శక్తి కోల్డ్ స్టోరేజ్, దీనికి ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు (శ్రీ పాతకోట వెంకటసుబ్బారెడ్డి, శ్రీమతి పాతకోట సావిత్రమ్మ, శ్రీ పాతకోట శ్రీనివాసులు రెడ్డి & పాతకోట కిరణ్‌కుమార్‌కు చెందిన ఆస్తి)

గోపవరం గ్రామ పంచాయతీ, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు సబ్-రిజిస్ట్రార్, కడప జిల్లా మొత్తం విస్తీర్ణం ఎ.1.34 సెంట్లులో సర్వే నెం. 23/1బి మరియు సర్వే నెం. 73/1ఎ2 ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్, ఎ.1.04 1/2 సెంట్లు మరియు ఎ.0.29 1/2 సెంట్లు. కడప జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు టౌన్ మరియు మండలం, గోపవరం పంచాయితీలో లోకేషన్ / ల్యాండ్ మార్క్ / మొహల్ అనే పేరు కలిగిన ఏరియా వద్ద సర్వే నెం. 23/1బి మరియు సర్వే నెం. 73/1ఎ2, ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్, ప్లాట్ నం./ఫ్లాట్ నం/డోర్ నం./వార్డ్ నం. ఎ.1.04 1/2 సెంట్లు మరియు ఎ.0.29 1/2 సెంట్లు మొత్తం విస్తీర్ణం ఎ.1.34 సెంట్లు. సరిహద్దులు : తూర్పు : పాతకోట కిరణ్‌కుమార్ రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం : పొట్టిపాడు రోడ్, ఉత్తరం : 30 లింకుల వెడల్పు స్వంత రోడ్, దక్షిణం : చాడ కోటిరెడ్డికి చెందిన భూమి.

రిజర్వు ధర: రూ.7,00,00,000/-
(రూపాయలు ఏడు కోట్లు మాత్రమే)

రీ-వేలం వివరాలు	
రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
24-07-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ప్రొద్దుటూరు శాఖ, D.Nos.15/365, 15/366, పాండురంగ స్వామి గుడి దగ్గర, మైదుకూరు రోడ్, ప్రొద్దుటూరు, వైఎస్ఆర్-516360 టెలిఫోన్ నం. 08564-255655, సెల్ నం. 9347207117

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ప్రొద్దుటూరు శాఖ, D.Nos.15/365, 15/366, పాండురంగ స్వామి గుడి దగ్గర, మైదుకూరు రోడ్, ప్రొద్దుటూరు, వైఎస్ఆర్-516360 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08564-255655, సెల్ నం. 9347207117లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 02.07.2024 — అధీకృత అధికారి

సమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

జేఎన్‌టీయూకే ప్రాంగణం

గవర్నర్ అబ్దుల్ నజీర్

విద్యకు..పట్టాభిషేకం!

- నేడు జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం.. 4 వేల మందికి పట్టాలు
- హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్.. పూర్తయిన ఏర్పాట్లు
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

జవహర్‌లాల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్‌టీయూకే).. ఈ పేరు తెలియని విద్యార్థులుండరు.. అక్కడ చదవడమే ఒక హోదా.. ఒక గౌరవం.. ఆ గౌరవాన్ని ఎంతోమంది విద్యార్థుల దక్కించుకున్నారు.. ఆ చల్లని నీడలో ఎదిగారు.. ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.. నేడు 11వ స్నాతకోత్సవం సందర్భంగా మరింత మంది విద్యార్థులకు పట్టాభిషేకం చేయనున్నారు.. సుమారు 4 వేల మంది విద్యార్థులు పట్టాలు అందుకోనున్నారు.. వర్సిటీ కులపతి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్నారు.. ఇక్కడే చదువుకుని ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం మరో ముఖ్య అతిథిగా హాజరై గౌరవ డాక్టరేట్ అందుకోనున్నారు.. స్నాతకోత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. వర్సిటీ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. 6

తలుపులమ్మ అమ్మవారికి సారె సమర్పణ 6

ఎమ్మెల్యే దివ్యతో కలిసి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

'సుపరిపాలన'పై టీడీపీ నేతల ప్రచారం

ప్రత్తిపాడు మండలం ఏలూరులో 'సుపరిపాలన'లో పాల్గొన్న ఎంపీ సతీష్, ఎమ్మెల్యే సత్యప్రభ, జ్యోతుల నవీన్

నేటి నుంచి రాచపల్లిలో ఆధ్యాత్మిక సందడి 6

అమ్మయ్యా!

10న రెండో విడత తల్లికి వందనం

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

తల్లికి వందనం పథకానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అర్జీలు వేలల్లో వచ్చాయి. గత నెల ప్రభుత్వం ప్రకటించిన అర్హుల జాబితాలో తమ పేర్లు లేని నేపథ్యంలో 60,670 మంది తల్లులు కొత్తగా దరఖాస్తు చేశారు.అత్యధికంగా కాకినాడ జిల్లాలో 22,329 అర్జీలు వచ్చాయి. తొలి జాబితాలో పేర్లు లేని వారికి ఈ నెల 10న ప్రభుత్వం డబ్బులు జమ చేయనుంది.ఈ మేరకు వేలల్లో పోటెత్తిన అర్జీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఆధార్ సీడింగ్, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ బిల్లుల విభాగంలో పేర్లు లేని వారి వివరాలు మరోసారి తనిఖీ చేస్తున్నారు. పునఃప రిశీలనలో అర్హత సాధించిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపుతున్నారు.

చాలా మంది షాక్ తిన్నారు..

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అర్జీల్లో ఎక్కువ శాతం విద్యుత్ బిల్లుకు సంబంధించినవే ఉంటున్నాయి. తమకు 302 యూనిట్లే విద్యుత్ ఖర్చయిందని, అయినా పథకం అందలేదని అర్జీల్లో ప్రస్తావిస్తున్నారు. కొందరైతే తమ సరాసరి విద్యుత్ బిల్లు వినియోగం 246 యూనిట్లే అని, అయినా పథకం ఇవ్వలేదని వాపోయారు. పథకం వర్తించని వారు ఉమ్మడి జిల్లాలో విద్యుత్ కార్యాలయాల వద్దకు వెళ్లి ఏడాది విద్యుత్ వినియోగ బిల్లులు అర్జీలకు జత చేస్తున్నారు. తమ పేరుపై అనేక విద్యుత్ మీట ర్లు సీడింగ్ అయి ఉన్నాయని.. వాటన్నింటిని తొలగించాలనే అర్జీలు వచ్చాయి.అధిక విద్యుత్ బిల్లులకు సంబంధించిన అర్జీలను అధికారులు తిరస్కరిస్తున్నారు. తమకు ఎప్పుడో కారు ఉండేదని, దాన్ని విక్రయించేసి మూడేళ్లు అయినా కారు పథకం తీసేశారని అనేక అర్జీల్లో తల్లులు ప్రస్తావించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యో గులు సైతం అర్జీలు దాఖలు చేశారు. తమ ఇళ్లు ఎక్కువ విస్తీర్ణంలో లేదని.. తిరిగి పథకంలో చేర్చాలంటూ మరికొన్ని అర్జీలు దాఖలయ్యాయి.

60,670 అర్జీలు..

ఉమ్మడి జిల్లాలో అనేక కుటుంబాలు అనర్హత జాబితాలోకి వెళ్లి పోయాయి. ఇంట్లో విద్యార్థులు ఉన్నా పలు కారణాలతో ఆయా తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు.వీరందరి కోసం ప్రభుత్వం మళ్లీ కొత్తగా గడువు పొడిగించింది. అర్హత ఉండీ పథకం వర్తించక పోతే దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. వీటిని పరిశీలించి అర్హత ఉందని తేలితే జూలై 10న తల్లుల ఖాతాల్లో మళ్లీ డబ్బులు జమ చేస్తామని ప్రక టించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలాది మంది తల్లులు భారీగా అర్జీలు దాఖలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 1,271 సచివాలయాల పరిధిలో 60,670 అర్జీలు పోటెత్తాయి.ఇందులో ఒక్క కాకినాడ జిల్లాలోని 620 సచివాలయాల పరిధిలో 22,392 వరకు అర్జీలు వచ్చాయి. ఇందులో విద్యుత్ బిల్లులు, కార్లు, ఆధార్, హౌస్ మ్యాపింగ్ సమస్యలతో పథకానికి అర్హత సాధించకపోవడంతో మళ్లీ అర్జీలు చేసిన తల్లులు 21,421 మంది ఉన్నారు.533 దరఖాస్తులు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నందున పథకం నుంచి తొలగించారని, తమను అర్హులుగా గుర్తించాలని 533 మంది, ఆదాయపు పన్ను ఎప్పుడో చెల్లించామనే సాకుతో పథకం రాలేదని,తిరిగివ్వాలని 438 మంది విన్నవించారు.తూర్పుగోదావరి జిల్లాలో 20,797మంది వివిధ కారణాలతోను, ఐటీ సమస్యతో 572, ప్రభుత్వ ఉద్యోగాల విభాగంలో తీసేసిన తమను పథకంలో చేర్చాలంటూ 454 మంది అర్జీలు దాఖలు చేశారు. కోనసీమ జిల్లాలో వివిధ విభాగాల కింద పథకం రానందున తిరిగి ఇవ్వాలంటూ 15,644 మంది, ఐటీ సమస్య పేరుతో 582, ప్రభుత్వ ఉద్యోగం ఉందనే కారణంతో పథకం ఇవ్వలేదని,కానీ తమ ఇంట్లో అటువంటి వారు లేరని 229 మంది దరఖాస్తు చేశారు. ఇలా ఉమ్మడి జిల్లాలో మూడు విభాగాల్లో 60,670 అర్జీలు దాఖలయ్యాయి. వీటిని ఎప్పటికప్పుడు వివిధ దశల్లో అధికా రులు పరిశీలించడం ప్రారంభించారు.త్వరలో నూరు శాతం పునఃపరిశీలన జరగనుంది.

- తల్లుల ఎదురుచూపులు
- 'తల్లికి వందనం'..వినతుల వెల్లువ
- ఉమ్మడి జిల్లాలో అనర్హుల అర్జీలు
- 60,670 మంది తల్లుల విజ్ఞప్తులు
- కాకినాడలో 22,329
- తూర్పుగోదావరి 21,823
- కోనసీమ జిల్లాలో 16,455
- అధికారుల రీవెరిఫికేషన్
- అర్హులకు 10న డబ్బులు జమ

అందరికీ రెండో విడత

రాష్ట్ర ప్రభుత్వం గత నెల 13న తల్లికి వందనం పథకాన్ని అమలు చేసింది. కాకినాడ జిల్లాలో 2,28,781 మంది విద్యార్థులకు సంబంధించి 1,49,403 మంది తల్లుల ఖాతాల్లోకి రూ.297 కోట్లు, కోనసీమ జిల్లాలో 1,70,869 మంది విద్యార్థులకు సంబంధించి 1,12,419 మంది తల్లుల ఖాతాల్లో రూ.222 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 1,88,726 మంది విద్యా ర్థులకు సంబంధించి 1,23,779 మంది తల్లుల ఖాతాల్లో రూ.245 కోట్లు వెరసి ఉమ్మడి జిల్లాలో 5,88,378 మంది విద్యార్థులకు సంబంధించి 3,85,601 మంది తల్లుల ఖాతాల్లో రూ.764 కోట్లు జమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో కేవలం ఒక కుటుంబంలో ఒక విద్యార్థికే డబ్బులు జమ చేయ గా సీఎం చంద్రబాబు ఆదే శాలతో ఒక కుటుంబంలో ఎంత మంది పిల్ల లుంటే అంతమందికీ డబ్బులు జమయ్యాయి. ఇదిలా ఉండగా రెండో విడత తల్లికి వందన ఈ నెల 10వ తేదీన జమచేయనున్నారు. పునఃపరిశీలన తో అర్హత సాధించిన వారికి, ఈ కొత్త విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు,పది పాసై ఇంటర్‌లో చేరిన విద్యార్థులకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల పరిధిలో 9,10 ఇంటర్ తరగతుల్లో చదువు తున్న వారికి ఆ రోజే నిధులు జమ కానున్నాయి.

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకంవద్ద స్విచ్ఛాన్ చేసి.. పుష్కరకాలువలో పూలు చల్లుతున్న మంత్రి నిమ్మల, పక్కనే ఎమ్మెల్యే నెహ్రూ తదితరులు

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం

పుష్కర కాలువకు నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల

సీతానగరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి గురువారం పుష్కరకాలువకు నీరు విడుదల చేసి మాట్లాడారు. జలవనరులశాఖకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.18 వేల కోట్ల బకాయిలను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించడమే ఇందుకు నిదర్శనమన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల నుంచి పుష్కర కాలువ ద్వారా లక్ష నలభై వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. జలవనరుల ప్రాజెక్టులను అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రాజెక్టులపై గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా రైతులు 4 లక్షల ఎకరాల్లో సాగు చేయలేదన్నారు.పురుషోత్తపట్నం ఏఈ వినోద్ కుమార్ మాట్లాడుతూ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి పుష్కర కాలువల ద్వారా పుష్కర ఆయకట్టుకు నీరందించడం జరుగుతుందన్నారు. 10 పంపులు ఆన్‌చేయడం జరిగిందని ఏలేశ్వరం స్కీమ్ నింపడంతోపాటు పుష్కర ఆయకట్టుకు నీరందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పుష్కర పనులు జరుగుతున్నందున పురుషోత్తపట్నం ప్రాజెక్టు ద్వారా 1,85,000 ఎకరాల పుష్కర ఆయకట్టుకు నీరందుతుందన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకలక్ష్మి, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి స్విచ్ఛాన్ చేశారు.ఐదేళ్లకు పైగా మూలనపడి ఉన్న పురు షోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి పుష్కర కాలువకు నీరు ఉవ్వెత్తున ఎగసిపడింది. ఒక్కసారిగా కాలువలో ఉరుకులు పరుగులు పెట్టింది. అంతకు ముందు మంత్రి నిమ్మల తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడి ఎత్తిపోతల పథకం, పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలం పట్టిసీమ ఎత్తిపోతల పథకాల నుంచి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ తుని సర్కిల్ ఎస్ఈ బి. ఏసుబాబు, ఎస్ఈ (హెడ్‌వర్క్స్) రెడ్డి రామచంద్రరావు, ఈఈ పీవీఎస్ఎస్.రంగారావు డీఈ సీహెచ్.కోటేశ్వరరావు, ఏఈఈలు వినోద్, సుమంత్, నాయకులు బాలకృష్ణ, చిట్టూరి రంగారావు, గెడ్డ తిమ్మారావు, గద్దే సురేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

జేఎన్‌టీయూకేలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ

కాకినాడ క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కాకినాడ జేఎన్‌టీయూకే పర్యటన సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లను ఏర్పాటు చేశారు. ఎస్పీ జి.బిందుమాధవ్ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లోని హెలిప్యాడ్ మొదలు జేఎన్టీయూలో జరిగే కార్యక్రమ ప్రాంగణం వరకు గురువారం క్షుణ్ణంగా పరిశీలించారు. శుక్రవారం జరగబోయే జేఎన్‌టీయూ 11వ స్నాతకోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరవ్వనున్న నేపథ్యంలో ఈ భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహిస్తున్నారు. హెలీప్యాడ్, జేఎన్‌టీయూకే అతిథిగృహం, సభా ప్రాంగణాన్ని ఎస్పీ పరిశీలించి పోలీస్ అధికారులకు పలు భద్రతా పరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు, అతిథులు ఎటువంటి అసౌకర్యం ఎదుర్కోకుండా, అవాంచనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూకే వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్, రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మోహన్‌రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, ఎస్‌డీపీవో పాటిల్ మనీష్‌దేవరాజ్, పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు, ఎస్‌బి డీఎస్పీ సీహెచ్ శ్రీరామకోటేశ్వరరావు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అలరించిన 'తాండ్ర పాపారాయుడు'

తాండ్రపాపారాయుడు ఏకపాత్రాభినయం.. మరో నాటికలోని సన్నివేశ దృశ్యాలు

కార్పొరేషన్(కాకినాడ), జూలై 3(ఆంధ్రజ్యోతి): ఎస్వీ రంగారావు కళాస్రవంతి సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ 11వ వార్షిక వేడుకలను పురస్కరించుకుని కాకినాడ దంటు కళాక్షేత్రంలో గురువారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సంస్థ అధ్యక్షుడు పీజే చంటిరెడ్డి, గౌరవాధ్యక్షుడు పి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పి.వెంకన్నబాబు ఆధ్వర్యంలో ఎస్వీ రంగారావు రాష్ట్రస్థాయి కళాపురస్కారాలను విశాఖకు చెందిన కర్రి ధర్మరాజు, పేర్నిడి సూర్యనారాయణలకు అందజేశారు. ఎంవీ రమణ శిష్యబృందం నృత్యప్రదర్శన, పీసీహెచ్ సత్యనారాయణ తాండ్రపాపారాయుడు ఏకపాత్రాభినయంతో ఆకట్టుకున్నారు.

'ప్రైవేటు'లో 25శాతం ఉచిత ప్రవేశాలు చేయాలి

- విద్యాహక్కు చట్టం అమలు చేయాలి: కలెక్టర్ ఆదేశాలు

కలెక్టరేట్(కాకినాడ), జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యాహక్కు చట్టం, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించిన 25శాతం ఉచిత ప్రవేశాలను ఈనెల 9వతేదీకి కచ్చితంగా పూర్తి చేయాలని, ఆదేశాలను పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన జిల్లాలోఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యా హక్కు చట్టం 2009, సెక్షన్12(1)సీ కింద ప్రైవేటు పాఠశాలలో పేద బలహీన వర్గాల కుటుంబాల పిల్లలకు 25శాతం సీట్లు ఉచిత ప్రవేశాలు కల్పించే అంశంపై చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు వారాలుగా జిల్లాలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌కు విద్యా హక్కు చట్టం కింద ఉచిత ప్రవేశాలు కల్పించిన తమ పిల్లలకు ప్రైవేటు పాఠశాలలు ఏదొక కారణం చెప్పి ఉచిత ప్రవేశాలు నిరాకరిస్తున్నాయని తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో ఫిర్యాదు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హత కల్గి లాటరీలో కేటాయించిన ప్రతి పేద విద్యార్థికి ప్రైవేటు పాఠశాల విద్యా హక్కు చట్టం, సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం 25శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలన్నారు. ఈనెల 10న జిల్లావ్యాప్తంగా పేరెంట్, టీచర్ సమావేశాలు జరుగుతాయన్నారు. పేద విద్యార్థులు తల్లికి వందనం పథకానికి దూరం కాకుండా ఉండడానికి చర్యలు తీసుకోవాలన్నారు. లాటరీలో కేటాయించిన ఏ విద్యార్థికి ఉచిత ప్రవేశం నిరాకరించినా, అందుకు స్పష్టమైన కారణాలతో సంబంధిత మండల విద్యాశాఖాధికారికి ఆయా పాఠశాలల యాజమాన్యం వివరణ ఇవ్వాలన్నారు. విద్యాహక్కు చట్టం కింద ఉచిత ప్రవేశాలపై ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వంతో చేస్తున్న సంప్రదింపులు, కోర్టు కేసులు తీర్పు మేరకు ప్రభుత్వం జారీ చేసే ఉత్తర్వులు అమలులోకి వస్తాయన్నారు.ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు విజయ్‌కుమార్, సురేష్ మాట్లాడుతూ మూడేళ్లుగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ఇంకా ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాలేదన్నారు. విద్యార్థుల అర్హత నిర్ణయంలో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఈనెల 9లోపు ఉచిత ప్రవేశాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. డీఈవో రమేష్, సమగ్రశిక్ష ఏపీసీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

విద్యకు పట్టాభిషేకం

వేదికపై స్నాతకోత్సవ రిహార్సల్స్ చేస్తున్న వీసీ, ఇతర అధికారులు

- నేడు జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం
- హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం
- ఏర్పాట్లు పూర్తి.. రిహార్సల్స్‌లో పాల్గొన్న వీసీ

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అతిపెద్ద సాంకేతిక విశ్వవిద్యాలయమైన కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవం నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. గతేడాది జనవరి 31న పదో స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ ఏడాది 11వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమం నిర్వహణకు విశ్వవిద్యాలయ కులపతి, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ఏపీఎస్సీహెచ్ఈ చైర్మన్ కె.మధుమూర్తి ఆమోదం తెలిపారు.

గవర్నర్‌కు ఆహ్వాన పత్రిక

2008లో విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకున్న జేఎన్టీయూకే మొదటి ఉప కులపతిగా అల్లం అప్పారావు, రెండో వీసీగా జి.తులసీరామ్ దాస్, 3వ వీసీగా వీఎస్ఎస్ కుమార్, 4వ వీసీగా ఎం.రామలింగరాజు, 5వ వీసీగా జీవీఆర్ ప్రసాదరాజు, కొంతకాలం ఇన్చార్జి వీసీగా కేవీఎస్‌జీ మురళీకృష్ణ పనిచేశారు. ప్రస్తుతం 6వ వీసీగా ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ కొనసాగుతున్నారు. స్నాతకోత్సవానికి కులపతి హోదాలో హాజరుకావాలని వీసీ ఆధ్వర్యంలోని బృందం గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రిక అందించింది. మాజీ ఉపకులపతి అల్లం అప్పారావు హయాంలో జేఎన్టీయూకే 1వ, డాక్టర్ జి.తులసీరామ్‌దాస్ హయాంలో 2, 3, 4 స్నాతకోత్సవాలను, వీఎస్ఎస్ కుమార్ హయాంలో 5, 6 ఎం.రామలింగరాజు హయాంలో 7వ, ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు హయాంలో 8, 9,10 స్నాతకోత్సవాలు నిర్వహించారు. 11వ స్నాతకోత్సవాన్ని ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్

- స్నాతకోత్సవంలో నేడు ప్రదానం

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): అమెరికాలోని బోస్టన్ గ్రూపు చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం(సుబు కోట) శుక్రవారం నిర్వహించే కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జేఎన్టీయూకే గౌరవ డాక్టరేట్‌ను అందజేయనున్నారు. ఈయన స్వస్థలం విజయవాడ. తండ్రి కోట నాగేశ్వరరావు సహకార సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేయగా తల్లి కనకదుర్గాంబ గృహిణి. ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. ఆయన కాకినాడలో ఇంజనీరింగ్, ఖరగ్‌పూర్ ఐఐటీలో పీజీ పూర్తి చేశారు. 1971లో న్యూయార్క్‌లోని బఫెలోలో పాస్‌వర్డ్ సిస్టమ్ విభాగాన్ని, 2003లో ఎన్ఈడీ ఎనర్జీని, 2013లో సౌత్‌బోరోమాస్‌ను స్థాపించారు. ప్రస్తుతం బోస్టన్ గ్రూపు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

పట్టాల ప్రదానం ఇలా..

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్-41,258, బి.ఫార్మసీ-2,081, బీబీఏ-115, ఫార్మా-డి-274,బీఆర్క్-83.. మొత్తం యూజీలో 43,811(ఒరిజినల్‌డిగ్రీ) పట్టాలు ప్రదానం చేయనున్నారు. ఎంటెక్-1659, ఎంబీఏ- 3,797, ఎంసీఏ-1,115, ఎం.ఫార్మసీ-458.. మొత్తం పీజీలో 7,029 ఓడీ పట్టాలు, 40మంది విద్యార్థులకు బంగారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులను, 99మందికి పీహెచ్‌డీ పట్టాలను అతిథులు అందజేస్తారు. స్నాతకోత్సవంలో పట్టాలు తీసుకునేందుకు 4వేలమంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం.

హాజరయ్యే అతిథులు

- జేఎన్టీయూకే కులపతి, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారు.
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా విచ్చేసి స్నాతకోత్సవ ఉపన్యాసం ఇస్తారు.
- మాజీ ఉప కులపతులు, పాలకమండలి సభ్యులు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఉన్నత విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని అధికారులు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులను ఆహ్వానించారు.

విద్యార్థులకు మరిచిపోలేని వేడుక

ప్రతి విద్యార్థి జీవితంలో మరిచిపోలేని వేడుక ఇది. అమెరికాకు చెందిన బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తాం. కులపతి హోదాలో హాజరవుతున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్ విద్యార్థులకు పట్టాలు, పతకాలు, పరిశోధక విద్యార్థులకు పీహెచ్‌డీ పట్టాలు అందజేస్తారు. స్నాతకోత్సవాన్ని ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లుచేస్తున్నాం.

-సీఎస్ఆర్కే ప్రసాద్, ఉపకులపతి

నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక

సామర్లకోట,జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జేఎన్‌టీయూకే స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు శుక్రవారం కాకినాడ జిల్లాకు రానున్నారు. ఉదయం 11.15 గంటలకు వందేభారత్ సూపర్ ఎక్స్‌ప్రెస్ రైలులో సామర్లకోట రైల్వేస్టేషన్‌కు చేరుకోనున్నారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారులకు అమరావతినుంచి గురువారం రాత్రి ఆదేశాలు అందాయి. సామర్లకోట రైల్వేస్టేషన్‌లో కాకినాడ జిల్లా జేసీ రాహుల్‌మీనా, అడిషనల్ ఎస్పీ, పలువురు ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు. ఇక్కడి నుంచి రోడ్డు మార్గం మీదుగా కాకినాడకు చేరుకోనున్నారు. కాకినాడ జేఎన్‌టీయూలో స్నాతకోత్సవం కార్యక్రమాలు ముగిసిన అనంతరం రాత్రి 7.15 గంటలకు కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్ నుంచి గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి విజయవాడ చేరుకుంటారు.

జేఎన్‌టీయూకే ఆవరణలో కార్యక్రమం నిర్వహణకు ప్రత్యేక ఏర్పాటు చేసిన దృశ్యం

స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం: వీసీ

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహించనున్నామని, దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. యూనివర్సిటీ అలూమ్నీ ఆడిటోరియంలో నిర్వహించే స్నాతకోత్సవం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమవుతుందని, ఛాన్సలర్ హోదాలో విచ్చేస్తున్న రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ పట్టభద్రులకు పట్టాలను ప్రదానం చేయనున్నారన్నారు. స్నాతకోత్సవ నిర్వహణకు సంబంధించిన వివరాలను వీసీ వెల్లడించారు. అనంతరం ఆయన స్నాతకోత్సవ రిహార్సల్స్‌ను ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ఉదయ్‌భాస్కర్, మాజీ వీసీ జీవీఆర్ ప్రసాదరాజు తదితర అధికారులతో కలిసి గురువారం నిర్వహించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులు వారికి కేటాయించిన సీట్లలో కూర్చోవాలని సూచించారు. సమావేశంలో రెక్టార్ కేవీరమణ, ఓఎస్డీ కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాద్, డైరెక్టర్లు కృష్ణప్రసాద్, పద్మజారాణి పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్

రాచపల్లిలో సిద్ధమైన 63 నాయినార్ల విగ్రహాలు.. అరుణాచలేశ్వరస్వామి దేవస్థానం

నేటి నుంచి రాచపల్లిలో ఆధ్యాత్మిక సందడి

- అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో 63 మంది నాయినార్ల విగ్రహాల ప్రతిష్ఠ
- వివిధ రాష్ట్రాల నుంచి తరలిరానున్న స్వామిజీలు, ప్రముఖులు

ప్రత్తిపాడు,జూలై3(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో రాచపల్లిలోని అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి దేవస్థానంలో మూడ్రోజులపాటు ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది. శుక్రవారం నుంచి 7వ తేదీ వరకు ఈ ఆలయంలో నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని యజ్ఞయాగాధులు, ఆధ్యాత్మిక సభల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లుచేశారు. తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా నాయినార్ల విగ్రహాలు రాచపల్లి అరుణాచలేశ్వర ఆలయంలోనే ప్రతిష్ఠిస్తుండడంతో దీనికి విశేష ప్రాధాన్యం నెలకొంది. ఇంతకీ ఎవరీ నాయినార్లు అంటే.. తమిళనాడులోని 5-10 శతాబ్దాల మధ్య నివసించిన గొప్ప శివభక్తులే ఈ నాయినర్లు. 13వ శతాబ్దంలో రచించిన తమిళ ప్రబంధం పెరియ పురాణం ప్రకారం వీరు మొత్తం 64 మంది. వీరు శివభక్తి ద్వారా మోక్ష సిద్ధి పొందినట్టు కథనం. నాయినార్లలో రాజుల నుంచి సాధారణ పౌరుల వరకు అన్ని స్థాయిల వారు ఉన్నారు. శివసాన్నిధ్యం చేరడానికి నిష్కలమైన భక్తి తప్ప ఇంకేమీ అవసరం లేదని వీరి కథలు నిరూపించాయి. ఎంతో ఘనచరిత్ర కలిగిన మహాశివభక్తులైన 63మంది నాయినార్లు తమిళనాడులోని ప్రతి శైవాలయంలో దర్శమిస్తారు. ఇప్పుడు రాచపల్లి అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్ఠిస్తున్నారు. ఈనెల 7న ఈ నాయినార్ల విగ్రహాలను వైభవంగా ప్రతిష్ఠిస్తామని ఆలయ వ్యవస్థాపకులు రమణానందస్వామి, నాయినార్ల చరిత్రకారిణి అరుణాచల మాధవి ఆధ్వర్యంలో ఏర్పాట్లుచేపట్టారు. ఇక రాచపల్లిలోని అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి ఆలయం ఆంధ్రా అరుణాచలంగా ప్రసిద్ధి గాంచింది. తమిళనాడులోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరుణాచలాన్ని తలపించేలా భగవాన్ రమణ మహర్షి బోధించిన మార్గంలో పయనిస్తూ రాచపల్లికి చెందిన బ్రహ్మచారులు స్వాములు రమణానంద, లక్ష్మణానంద 1990 ఆగస్టు 15న రాచపల్లి అడ్డరోడ్డు సమీపంలో ప్రజావిరాళంతో నాలుగు ఎకరాల స్థలాన్ని సమకూర్చి రమణ సేవాశ్రమం ఏర్పాటుచేశారు. ఇక్కడ రమణమహర్షి ప్రధాన ఆలయం, ధ్యాన మందిరం వంటివి ఏర్పాటయ్యాయి. అనంతరం ఈ ఆశ్రమాన్ని ఆనుకుని 2019 మార్చి 6న అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి ఆలయాన్ని ఏర్పాటుచేశారు. అరుణాచలేశ్వరస్వామి, అమ్మవార్లతోపాటు ఆలయంలో దక్షిణమూర్తి, గణపతి, కుమారస్వామి, బసవేశ్వర వంటి ఉప ఆలయాలు నిర్మించారు.

కార్యక్రమాల వివరాలిలా..

నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా మూడ్రోజుల ముందు నుంచి నిర్వహించే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వివిధ రాష్ట్రాల నుంచి స్వామిజీలు, మాతాలు, మఠాధిపతులు తరలిరానున్నారు. 4,5,6 తేదీల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తారు. 7న నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠను పూర్తి చేసిన అనంతరం కుంభాభిషేకం నిర్వహిస్తారు. అరుణాచలానికి చెందిన మాసిలామణి జ్ఞానసంబంధ దేశిక పరమాచార్యస్వామి 27వ శతదానంకు చెందిన స్వామి వారితో నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తారు. ఈ వేడుకలకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, జ్యోతుల నెహ్రూ, చినరాజప్ప, యనమల దివ్య, మాజీ టీటీడీ చైర్మన్ కనుమూరి బాపిరాజు పాల్గొంటారు. నాయినార్ల విగ్రహాలతోపాటు దక్షిణమూర్తి, లక్ష్మి, హయగ్రీవ, సూర్య భగవాన్, కాళభైరవ, గంగామాత విగ్రహాల ప్రతిష్ఠకోసం ఉపాలయాలు నిర్మిస్తున్నారు.

ప్రైవేటు పాఠశాలల హక్కులను కాపాడాలి

- యూపీఈఐఎఫ్ రాష్ట్ర న్యాయ సలహాదారు శ్రీవిజయ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవిజయ్

కాకినాడ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల హక్కులను అధికారులు కాపాడాలని, నిబంధనల పూర్తి పరిశీలన లేకుండా నోటీసులు జారీ చేయరాదని, శాఖాపర చర్యలకు పాల్పడరాదని యునైటెడ్ ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై అధికారుల వైఖరికి నిరసనగా ప్రైవేటు పాఠశాలలను మూసివేసి ఒకరోజు బంద్ పాటించారు. ఈ సందర్భంగా కాకినాడ అశోక్‌నగర్‌లోని ఎంఎస్ఎన్ విద్యాసంస్థల ప్రాంగణంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. యూపీఈఐఎఫ్ రాష్ట్ర న్యాయ సలహాదారు మతుకుమిల్లి శ్రీవిజయ్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అయితే ఈ చట్టంలోని సెక్షన్ 12(1)(సి) ప్రకారం విద్యార్థుల అర్హతలను పరిశీలించాలన్నారు. ఇవేమీ చూడకుండా అడ్మిషన్లు ఇచ్చేయాలని కొందరు అధికారులు ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. షోకాజ్ నోటీసులు జారీ చేయడం, గుర్తింపు రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడటం చేస్తున్నారన్నారు. ఇంకొందరు అధికారులు మార్గదర్శకాలు పాటించకుండా సొంతంగా కమిటీలను నియమించి ఫిర్యాదుల పేరిట పాఠశాలలపై అసంబద్ధంగా తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో 55శాతం పైగా విద్యార్థులకు విద్యనందిస్తున్న ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వంపై ఎటువంటి భారం లేకుండా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలల నిర్వహణలో ఈ విధమైన వేధింపుల వల్ల సుమారు 10వేల పాఠశాలల యాజమాన్యాలు, 3లక్షల మంది సిబ్బంది, 40లక్షల మంది విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. దీనికి పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదే అవుతుందని, అందువల్ల ఇటువంటి విధానాలను విరమించుకోవాలని శ్రీవిజయ్ కోరారు. విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ చైర్మన్ దాసరి శ్రీనివాసరావు, కార్యదర్శి గుణశేఖర్, కాకినాడ డివిజన్ అధ్యక్షుడు బి. రామచంద్రపాణి, పాఠశాలల కరస్పాండెంట్లు ఎస్‌వీవీజీ ప్రకాష్, నల్లమిల్లి శృతిరెడ్డి, సామా ఈశ్వరరావు పాల్గొన్నారు.

వచ్చే నెల ఒకటి నుంచి కాకినాడలో..
హాకీ జాతీయ మహిళల చాంపియన్‌షిప్

- 20 రాష్ట్రాల నుంచి 500 మంది క్రీడాకారుల రాక

మాట్లాడుతున్న కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్(కాకినాడ), జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆగస్టు ఒకటి నుంచి 12 వరకు కాకినాడలో జరిగే జాతీయ జూనియర్ మహిళల హాకీ చాంపియన్‌షిప్ పోటీలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లాకలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో జేసీ రాహుల్‌మీనాతో కలిసి రెవెన్యూ, క్రీడాభివృద్ధి, వైద్య-ఆరోగ్యం, కార్పొరేషన్, సమాచార పౌర సంబంధాలు, ఆర్అండ్‌బీ, ఏపీఈపీడీసీ ఎల్, హాకీ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా క్రీడా మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్‌లో పోటీలు జరుగుతాయన్నారు. 29 రాష్ట్రాల నుంచి 500మంది క్రీడాకారులు, 200 మంది సహాయ సిబ్బంది హాజరవుతారన్నారు. క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా వసతి, భోజన ఏర్పాట్లను సక్రమంగా చేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో వెంకట్రావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసకుమార్, కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహనాయక్, సీపీవో త్రినాథ్, హాకీ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి హర్షవర్ధన్, జాయింట్ సెక్రటరీ రవిరాజు, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.

కాకినాడలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

కలెక్టరేట్(కాకినాడ), జూలై 3(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో వచ్చేనెల ఒకటి నుంచి 20 వరకు కాకినాడ జిల్లా క్రీడామైదానం వేదికగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కోర్టుహాలులో గురువారం ఆయన విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ విభాగం, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బందోబస్తు, క్రౌడ్, ట్రాఫిక్ నియంత్రణలను పోలీసు శాఖ నిర్వహించాలన్నారు. ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ ఆర్‌కే సింగ్ మాట్లాడుతూ అగ్నిపథ్ స్కీము కింద నిర్వహించే ర్యాలీకి సివిల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా వరకు 13 జిల్లాలు, యానాంకు చెందిన 22వేలమంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఆన్‌లైన్ స్క్రీనింగ్ ద్వారా వీరిలో 10వేల మంది ర్యాలీకి హాజరు కానున్నారన్నారు. రిక్రూట్‌మెంట్ నిర్వహణకు అవసరమైన లాజిస్టిక్ తోపాటు అభ్యర్థులకు సౌ కర్యాలను జిల్లా యంత్రాంగం కల్పించాలన్నారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి హాజరయ్యే అభ్యర్థులకు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయాలు కల్పించడానికి దాతలు, వితరణ శీలురు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ప్రతిరోజూ 800 మందికి ఆహారం సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. దాతలు 7702003535 నెంబరును సంప్రదించా లన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో వెంకట్రావు పాల్గొన్నారు.

ఎస్వీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

- కేంద్రాన్ని కోరతా: రాజ్యసభ సభ్యుడు సతీష్‌బాబు

ఎస్వీ రంగారావు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ సతీష్‌బాబు, ఎమ్మెల్సీ రాజశేఖరం

కాకినాడ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎస్వీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరతానని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. నటసార్వభౌమ ఎస్వీ రంగారావు 107వ జయంతి సందర్భంగా గురువారం కాకినాడ ఐదు బిల్డింగుల సెంటర్లోని ఆయన కాంస్య విగ్రహానికి ఎంపీ సతీష్‌బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని కాపు సద్భావనా సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు, కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్, గౌరవాధక్షుడు బసవా ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్సీలను శాలువాలతో సత్కరించారు. సద్భావన సంఘం కోశాధికారి రంగనాయకులు, ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభిరామయ్య, సలాది మూర్తి, సేతు మాధవరావు, ఆడపా ప్రకాష్‌నాయుడు, మాధవరపు తిరుమలరావు, సలాది శ్రీనివాస్‌బాబు, సంయుక్త కార్యదర్శి దామిశెట్టి శ్రీనివాస్, గొల్లపల్లి బాబీ, కొప్పిశెట్టి శ్రీను, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రీజనల్ మెడికల్ ఎగ్జామినేషన్ బోర్డు నిర్వహణ

జీజీహెచ్ (కాకినాడ), జూలై 3 (ఆంధ్రజ్యోతి) కాకినాడ జీజీహెచ్‌లో రీజనల్ మెడికల్ ఎగ్జామినేషన్ బోర్డ్ నిర్వహణను పారదర్శకంగా చేపట్టినట్టు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి తెలిపారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, సైకియాట్రీ విభాగాలకు చెందిన నిపుణుల బృందం ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల ఆరోగ్య స్థితిపై వైద్య నిపుణులు ఇచ్చిన నివేదిక ఆధారంగా పలు రకాల సేవా నియామకాలు, ఉద్యోగ విరమణ, ఉద్యోగ హాజరు మినహాయింపులు, ఫిట్‌నెస్ ధ్రువీకరణ మొదలగు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

తలుపులమ్మ అమ్మవారికి సారె సమర్పణ

- బోనాలు సమర్పించిన మహిళలు

తుని రూరల్, జూలై 3 (ఆం ధ్రజ్యోతి): ఆషాఢ మాసోత్సవాల్లో భాగంగా తలుపులమ్మ అమ్మవారికి ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య గురువారం సారె సమర్పించారు. ఏడు గ్రామాల మహిళలు బోనాలతో వెంటరాగా మెట్ల మార్గాన రాజగోపురం నుంచి ఆలయంలోకి చేరుకున్న ఎమ్మెల్యే అమ్మవారికి చీర, పసుపు, కుంకుమ గాజులు అందజేశారు. వేదపండితులు ఆమెకు ఆశీర్వచనం ఇవ్వగా, అధికారులు ప్రసాదం అందించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు యనమల రాజేష్, తుని పట్టణ శాఖ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి, మహిళా విభాగం తుని మండల అధ్యక్షురాలు తమరాన వరలక్ష్మి, మండల శాఖ అధ్యక్షుడు చింతమనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

తుని తలుపులమ్మ లోవ ఆలయం రాజగోపురం ద్వారా సారె తీసుకొస్తున్న ఎమ్మెల్యే దివ్య, మహిళలు

ఎర్రచందనం చెట్టు నరికివేత

చెట్టు నరికివేతను అడ్డుకున్న అటవీశాఖ అధికారులు

అమలాపురం టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అమలాపురం పురపాలక సంఘ పరిధిలోని 10వ వార్డు సమతా నగర్‌లో ఎర్రచందనం చెట్టును నరికి వేస్తున్నారన్న సమాచారంతో అటవీశాఖ అధికారులు గురువారం హుటాహుటీన చేరుకుని అడ్డుకున్నారు. సమతానగర్‌లో నివాసం ఉంటున్న సత్యాల నాగమణి ఇంటి ప్రాంగణంలో ఎర్రచందనం చెట్టు ఉంది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఆ చెట్టును నరికివేస్తుండడంతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. డిప్యూటీ ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ బీఎన్ సత్యనారాయణ బృందంతో ఘటనా స్థలానికి చేరుకుని అడ్డుకున్నారు. ఎనిమిది చెట్టుకొమ్మలు, కలపను స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారుల సమక్షంలో భద్రపరిచారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్టు నరికివేతపై శాఖాపరమైన దర్యాప్తు చేపడతామని సత్యనారాయణ తెలిపారు. ఆ చెట్టు విలువ లక్షలాది రూపాయలు ఉంటుందని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఆయన వెంట బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

- ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం

నీళ్ల బండి బడ..!

బండెనక బండి కట్టి పదహారు బళ్లు కట్టి.. ఈ చిత్రం చూస్తుంటే.. ఆ పాట గుర్తుకొస్తుంది కదూ.. వాట్ యాన్ ఐడియా సర్ జీ అనాలనిపిస్తుంది కదూ.. అవును మరి.. ఇప్పటి వరకు నాలుగు చక్రాల బండిని తీసుకెళ్లాలంటే చిరు వ్యాపారులు ఎంత దూరమైనా నడిచి తీసుకెళ్లడం కాని లేదంటే ఏదైనా వ్యాన్‌లో కానీ తీసుకెళతారు.. ఇంత యుక్తిగా ఆలోచించరు.. రాజమహేంద్రవరంలో ఒక పెద్దాయన మాత్రం యుక్తిపై ఎంతో యుక్తిగా నాలుగు చక్రాల బండిని వెనుక ఒక వ్యక్తి పట్టుకుంటే తీసుకెళుతూ గురువారం ఇలా కెమెరాకు చిక్కారు.. చిరు వ్యాపారులు ఇక మీకు బాధ లేదు...ఎంత దూరమైనా.. ఇలా వెళ్లిపోవచ్చు.. ఒకసారి మీరు థింక్ చేయండి మరి..

బావ హత్య కేసులో బావమరుదులకు జైలు

గొల్లప్రోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): బావను హత్యచేసిన బావ మరుదులకు జైలు శిక్ష విధిస్తూ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి తీర్పు చెప్పారు. కాకినాడజిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామానికి చెందిన అరుగుళ్ల శ్రీను(34) అతని భార్య గంగతో వివాదాలు కారణంగా చేబ్రోలులోని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో 2019 జనవరి 16న తన ముగ్గురు పిల్లలను ఇంటికి తీసుకువెళ్ళేందుకు వెళ్లగా అక్కడ గొడవ జరిగింది. దీంతో బావమరుదులు దొండపాటి చంద్రబాబు, అర్జున్, మృతునికి పదిన వచ్చిన నేదూరి రత్నంలు మందలించడంతో కొట్టడంతోపాటు కాళ్లతో తన్నడంతో చనిపోయాడు. దీనిపై మృతుడి సోదరి దొండపాటి శాంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై అప్పటి గొల్లప్రోలు ఎస్‌ఐ బి. రామకృష్ణ కేసు నమోదు చేయగా పిఠాపురం సీఐ సూర్యఅప్పారావు నిందితులను అరెస్టుచేసి కోర్టులో హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో చంద్రబాబు, అర్జున్‌లకు రెండేళ్ళ పంతున జైలు శిక్ష, జరిమానా విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీహరి తీర్పు చెప్పారు. నేదూరి రత్నంపై నేరం రుజువు కాకపోవడంతో నిర్దోషిగా విడుదల చేశారు. అడిషనల్ పీపీలు విశ్వనాథరెడ్డి, వినయతేజలు వాదనలు వినిపించగా, ప్రస్తుత గొల్లప్రోలు ఎస్‌ఐ ఎన్.రామకృష్ణ, హెచ్‌సీ కిషోర్‌లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.

భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై ఫిర్యాదు, కేసు నమోదు

- విశ్రాంత జైలుశాఖ సూపరింటెండెంట్ భూమి వేరొకరికి రిజిస్ట్రేషన్

ముమ్మిడివరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): విశ్రాంత జైలుశాఖ సూపరింటెండెంట్‌కు చెందిన విలువైన స్థలం ఆయనకు తెలియకుండా మరొకరికి రిజిస్ట్రేషన్ చేయడంతో పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించారు. దీంతో ముమ్మిడివరం ఎస్‌ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి ఎస్‌ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న జైలుశాఖ మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.భోగేశ్వరరావుకు రాజమహేంద్రవరం పిడింగొయ్యిలో 13.99 సెంట్ల భూమి అతని తల్లి వెంకట మహాలక్ష్మి పేరున ఉంది. అయితే ఆ భూమికి సంబంధించి ఇటీవల ఈసీ తీయించగా ఆ భూమి వేరే వారి పేరున ఉండడాన్ని గుర్తించి భోగేశ్వరరావు కోనసీమజిల్లా ఎస్పీ బి.కృష్ణారావును ఆశ్రయించారు. ఆ భూమి ముమ్మిడివరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గతనెల 18న రిజిస్ట్రేషన్ అయినట్టు గుర్తించి దీనిపై ముమ్మిడివరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదుచేసి ముమ్మిడివరం సబ్‌రిజిస్ట్రార్ ఎం. సుధాకర్‌ను విచారించగా పెద్దాపురానికి చెందిన గంధం గంగాభవానీకి చెందిన భూమిగా రికార్డులు చూపించి ఆమె కుమారుడు యశోధరాజ సుబ్రహ్మణ్యం పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు తేలింది. దీంతో కేసు నమోదైంది. అయితే ఆ రిజిస్ట్రేషన్‌ను అధికారులు రద్దు చేసినట్టు సమాచారం. సాక్షులు ఇద్దరిపై, దస్తావేజు లేఖరి యల్లాప్రగడ శ్రీకృష్ణ, సబ్‌రిజిస్ట్రార్ ఎం.సుధాకర్‌లపై కేసు నమోదు చేశారు.

బాలికను నమ్మించి గర్భవతిని చేసిన కేసులో

నిందితుడికి 15 ఏళ్లు జైలు

అయినవిల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): దివ్యాంగ బాలికను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన కేసులో నిందితుడికి కాకినాడ పోక్సో కోర్టు 15 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.11వేలు జరిమానా విధించినట్టు పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు గురువారం తెలిపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలానికి చెందిన తల్లిదండ్రులు లేని ఇంటర్మీడియట్ విద్యార్థిని నాన్నమ్మ, మేనత్తల సంరక్షణలో ఉంటుంది. 17ఏళ్ల వయసున్న ఆ బాలికను 2017 సంవత్సరంలో తొత్తరమూడి గ్రామానికి చెందిన వనచర్ల సురేష్‌బాబు ప్రేమిస్తున్నానని నమ్మించి నువ్వు దివ్యాంగురాలివైనా పర్వాలేదు, నిన్నే పెళ్లి చేసుకుంటానని మోసం చేసి మాయమాటలతో బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవంతంగా, శారీరకంగా అనుభవించాడు. అంతేకాకుండా కళాశాల నుంచి ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో బాలికను నమ్మించి లాడ్జికి తీసుకువెళ్లి పలు పర్యాయాలు శారీరకంగా అనుభవించడంతో బాలిక గర్భవతి అయింది. బాలిక ఫిర్యాదు మేరకు అయినవిల్లి పోలీసుస్టేషన్‌లో 2018 జూలై 8న ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్‌ఐ ఎస్వే. జానీబాషా పలు సెక్షన్లతోపాటు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ దర్యాప్తుచేసి నిందితుడు సురేష్‌బాబును అరెస్టుచేసి రిమాండ్‌కు పంపించారు. ఆ తరువాత వచ్చిన డీఎస్పీ షేక్ మాసూంబాషా కోర్టులో చార్జిషీటు ఫైలు చేశారు. కాకినాడ పోక్సో కోర్టులో ఈ కేసు ట్రయల్ జరిగింది. ప్రాసిక్యూషన్ తరఫున కె.వెంకటరత్నంబాబు, పీపీనివాసరావు వాదనలు వినిపించారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో జడ్జి కె.శ్రీదేవి నిందితుడు సురేష్‌బాబుకు 15 ఏళ్ల జైలు శిక్ష, రూ.11వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసు దర్యాప్తులో కృషి చేసిన అప్పటి ఎస్‌ఐ జానీబాషా, డీఎస్పీలను, సీఐ భీమరాజు, ఎస్‌ఐ హరికోటిశాస్త్రిలను జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అభినందించారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

మహిళా సంఘాల సొమ్ము స్వాహా

- రూ.14లక్షలు యానిమేటర్ చేతివాటం
- కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు

కొత్తపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మహిళా సంఘంలో సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న సభ్యులు బ్యాంకు చెల్లించమని ఇచ్చిన సుమారు రూ.14లక్షలను యానిమేటర్ చేతివాటం ప్రదర్శించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాము బ్యాంకుకు చెల్లించమని ఇచ్చిన సొమ్ము బ్యాంకులో జమకావడంలేదని తెలుసుకున్న 13 మహిళా సంఘాల సభ్యులు ఏపీడీ జిలాని, ఏజీఎం స్త్రీనిధి ప్రసన్నకుమారి ద్వారా కొత్తపల్లి గ్రామసంఘం-2 యానిమేటర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కొత్తపల్లికి చెందిన గాయిత్రి స్థానిక మహిళా సంఘంలో యానిమేటర్‌గా పనిచేస్తోంది. సంఘాల సభ్యులకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడంతో సభ్యులు ఇచ్చిన నెలవారీ వాయిదాలను నమ్మకంగా చెల్లించేది. గత కొంతకాలంగా సంఘాలకు చెందిన సభ్యులు వాయిదాలు చెల్లిస్తున్నా వారికి ఎటువంటి రశీదులు యానిమేటర్ ఇవ్వకపోవడంతో అనుమానం వచ్చి న సభ్యులు బ్యాంకులో సంఘ సభ్యుల బ్యాంకు ఖాతాలను పరిశీ లించుకోవడంతో అసలు విషయం బయటకు పొక్కింది. దీంతో 13సంఘాల సభ్యులు తాము ఇచ్చిన సొమ్ములు ఇవ్వాలని యాని మేటర్‌పై పలుమార్లు వత్తిడి తీసుకొచ్చారు. ఎంత ఒత్తిడి తీసుకొచ్చినా, ఎంత మంది డబ్బులు తిరిగి ఇవ్వాలని చెప్పినా యానిమేటర్ అదిగో ఇస్తా, ఇదిగో ఇచ్చేస్తా, బ్యాంకు లోన్‌పెట్టాను, వచ్చీ రాగేనే ఇచ్చేస్తా పొంతనలేని సమాధానం చెప్పుకొంటూ వచ్చిం ది. దీంతో విసుగెత్తిన 13 మహిళా సంఘాల సభ్యులు ఏపీడీ జిలాని, స్త్రీనిధి ఏజీఎం ప్రసన్నకుమారి దృష్టికి తీసుకువెళ్లారు. సంఘ సభ్యులు చెల్లించమని ఇచ్చిన సుమారు రూ.14 లక్షలను స్వాహా చేసిన యానిమేటర్‌పై ఏపీడీ, ఏజీఎం స్త్రీనిధి కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. యానిమేటర్‌పై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టినట్టు ఎస్‌ఐ జి.వెంకటేష్ తెలిపారు.

అంతర్వేదిలో వింత టేకుచేప

అంతర్వేది, జూలై 3(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెంలోని మినీ ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు వింత టేకు చేప లభ్యమైంది. 20కిలోల నుంచి వంద లేదా వెయ్యి కిలోల బరువు ఉండే టేకు చేపలు మత్స్యకారులకు దొరుకుతుంటాయి. అయితే గురువారం వేట సమయంలో మత్స్యకారుల వలకు 400 గ్రాముల వింత ఆకారాలతో ఉన్న టేకు చేప చిక్కింది. హార్బరులో ఈ వింత టేకు చేప చూపరులను ఆటకట్టుంది.

1,100 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం

కాకినాడ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా కాకినాడరూరల్ మండలం ఏపీఐఐసీ ప్రాంతంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్‌బియ్యాన్ని పౌరసరఫరాల శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ అధికారులకు గురువారంవచ్చిన సమాచారం మేరకు గొడౌన్‌లో రేషన్ బియ్యం ఉన్నట్టు తెలియడంతో తనిఖీ చేశారు. కేఎస్ భరత్ నిల్వచేసిన 1,100 కిలోల రేషన్ బియ్యాన్ని సీజ్‌చేసి అతడిపై కేసునమోదు చేసినట్టు ఎంఎస్‌వోలు వీరాస్వామి, అనిల్ తెలిపారు.

చింతూరు వద్ద పెరుగుతున్న శబరి నది

కూనవరం వద్ద శబరి గోదావరి నదులలోకి చేరుతున్న కొత్తనీరు

దేవీపట్నం వద్ద అమ్మవారి పాదాలను తాకిన గోదావరి

లక్ష క్యూసెక్కులు సముద్రంలోకి..

పెరుగుతున్న గోదావరి

ధవళేశ్వరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వరదల సీజన్ ప్రారంభమైన తరువాత గోదావరికి లక్ష క్యూసెక్కులు పైబడి వరదనీరు చేరుతూ ఉండటంతో సీజన్‌లో మొదటిసారి కాటన్ బ్యారేజ్ నాలుగు ఆర్మ్‌లలోని గేట్లను ఎత్తి బుధవారం సాయంత్రానికి 1.03లక్షల క్యూసెక్కుల మిగుల జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. గురువారం సాయంత్రానికి 99, 689 క్యూసెక్కులు సముద్రంలోకి ప్రవహిస్తూ ఉండగా ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదైంది. గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలవల్ల వాగులు, వంకలు నుంచి నీరు గోదావరిలో కలుస్తూ ఉండటంతో గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. గోదావరికి వచ్చి చేరే ప్రవాహం 96 వేల క్యూసెక్కులుగా ఉండగా ధవళేశ్వరం ఆర్మ్‌లలోని 70 గేట్లకుగాను 37 గేట్లు, ర్యాలీ ఆర్మ్‌లలోని 43 గేట్లకుగాను 20గేట్లు, మద్దూరి ఆర్మ్‌లలోని 23గేట్లకుగాను 12గేట్లు, విజ్జేశ్వరం ఆర్మ్‌లో 39 గేట్లకుగాను 14 గేట్లను 40 మిల్లీ మీటర్ల మేర పైకి ఎత్తి 99,689 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. వ్యవసాయ అవసరాల కోసం 3డెల్టాలకు 12,150 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

శబరి గోదావరికి జలకళ

కూనవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి):విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో శబరిగోదావరి నదులకు జలకళ వచ్చింది. దీంతో ఈ రెండు నదులు కూనవరం వద్ద ఉధృతం గా ప్రవహిస్తున్నాయి.కొత్తనీరు రావడంతో మత్స్యకారులు చేపలవేట ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. దీంతో చేపలు సైతం పుష్కలంగా దొరకటంతో చేపల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

చింతూరు వద్ద శబరినది ఉధృతి

చింతూరు, జులై 3(ఆంధ్రజ్యోతి): ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా చింతూరు వద్ద శబరినది క్రమంగా పెరుగుతోంది. దీనికి తోడు పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పోటు నివ్వడంతో శబరి ఉధృతికి కారణంగా మారింది. రెండు రోజులుగా చింతూరు పరిసర ప్రాంతాలలో వర్షం కురుస్తున్నందున వాగులు వంకల్లో కూడా వరదనీరు చేరింది.

గండి పోశమ్మ పాదాలు తాకిన గోదావరి

దేవీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):అల్లూరి జిల్లా దేవీపట్నంలోని మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయ మండపంలోకి వరదనీరు చేరి గురువారం గోదావరి పాదాలను తాకింది గోదావరినదికి వరదలు వచ్చిన మొ దటిగా అమ్మవారి పాదాలు తాకిన తరువాతే వరద నీరు ఆలయంలోకి ప్రవేశిస్తోందని ఆలయ అధికారులు తెలిపారు. మండలంలో గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ఇందులో భగంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోశమ్మ తల్లి ఆలయ సమీపంలోకి వరదనీరు ప్రవేశించింది. బుధవారం మధ్యాహ్నం అమ్మవారి పాదాలను గోదారమ్మ తల్లి తాకినట్లు దేవస్థాన ఈవో లక్ష్మికుమార్ తెలిపారు.

పోశమ్మగండిలో పర్యటించిన అధికారులు

మండలంలో గోదావరి వరద ఉధృతంగా ఉన్న ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. గురువారం ఇరిగేషన్, దేవస్థాన అధికారులు గోదావరి పరివాహక ప్రాం తాలను పరిశీలించారని దేవస్థాన ఈవో లక్ష్మికుమార్ తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండిపోశమ్మ తల్లి ఆలయ పరిసరాలలో ఉన్న వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతోపాటు అమ్మవారి ఆలయంవద్ద ఉన్న వరద పరిస్థితిని అంచనా వేశారని తెలిపారు.

హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

- ఇంటెలిజెన్స్ డీఐజీ సంతకం ఫోర్జరీ
- నకిలీ ఐడీ కార్డుతో ఎస్‌ఐగా చెలామణి

కాకినాడ క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇంటెలిజెన్స్ డీఐజీ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఐడీ కార్డుతో ఎస్‌ఐగా చలామణి అయిన హెడ్ కానిస్టేబుల్‌ను పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళితే... తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం జీఆర్పీ స్పెషల్ బ్రాంచ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేసిన కొప్పిశెట్టి యోగి కామేశ్వరరావు ఇంటెలిజెన్స్ డీఐజీ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఎస్‌ఐనని చెబుతూ ఓ నకిలీ ఐడీ కార్డు తయారు చేసుకున్నాడు. ఈ ఐడీ కార్డుతో పలు దందాలు, దౌర్జన్యాలకు పాల్పడ్డాడు.కార్డు చూపించి పలువురిని బెదిరిస్తూ తనది కాని పోలీస్ విధు ల్లో కూడా తలదూర్చేవాడు. ఇదే ఐడీ కార్డుతో టోల్‌గేట్ ప్రయోజనాలను కూడా పొందాడు. ఈ క్రమంలో కాకినాడ పోలీస్ గెస్ట్‌హౌస్‌లో విచారణ చేపడుతున్న సమయంలో ఓ మహిళకు తాను ఎస్‌ఐనని చెప్పి ఆమెను బెదిరించాడు. ఆమె కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే ఇంటెలిజెన్స్ డీఐజీకి కూడా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు రంగంలోకి దిగి పూర్తిస్థాయి విచారణ చేపట్టగా కామేశ్వరరావు నకిలీ ఐడీ కార్డుతో హల్‌చల్ చేసినట్టు నిర్ధారణ అయ్యింది. మహిళను బెదిరించాడన్న విషయం కూడా స్పష్టమైంది. పోలీసులు మరింత లోతైన విచారణ చేపట్టగా పలు టోల్‌గేట్‌ల వద్ద తాను ఎస్‌ఐనని చెప్పి టోల్ ఫీజు కూడా కట్టకుండా వెళ్లిపోవడాన్ని పోలీసులు గుర్తించారు. దీంతో కామేశ్వరరావును తక్షణ చర్యల కింద అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. విచారణలో ఆరోపణలు అన్నీ వాస్తవాలని తేలడంతో అనకాపల్లి ఎస్పీ తుహీన్ సినా.. కామేశ్వరరావును సస్పెండ్ చేసినట్టు తెలిసింది. కామేశ్వరరావుకు సహకరించిన ఓ మహిళా కానిస్టేబుల్‌పై కూడా శాఖాపరమైన చర్యలకు తూర్పుగోదావరి జిల్లా పోలీస్ శాఖకు అన కాపల్లి పోలీసులు సిఫార్సు చేశారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

వధువు కావలెను

37 సంగలగల ఆర్థికంగా బాగా స్థిరపడిన డైవర్స్ (రెడ్డి) వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు వున్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు నో డౌరీ సెల్: 6301943220, 8008440189

AJD:244757

LAND FOR SALE

Sale 2500 sq.yds. Converted Land (N/F) @ Nadakuduru, Kakinada, Suitable for Institutes, Hostels, Godowns Contact ✆ 96401 28519, 98480 11085

AJB-375

4 Lines CLASSIFIED Rs.230/- Only

బయోమెట్రిక్!

సాంఘిక సంక్షేమశాఖలో బయోమెట్రిక్ హాజరు కుంభకోణం

- మాన్యువల్ హాజరుతో రూ.లక్షలు మింగేసిన వార్డెన్
- చక్రం తిప్పిన జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయ ఉద్యోగి
- అన్నీ తెలిసినా ఉన్నతాధికారుల్లో మౌనం... చర్యలు శూన్యం

రాజమహేంద్రవరం అర్బన్, జులై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో 'బయోమెట్రిక్ కుంభకోణం' ఆ శాఖ ఉద్యోగుల్లో అంతర్గతంగా తీవ్ర దుమారం రేపుతోంది. సాంఘిక సంక్షేమశాఖ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో జరిగిన ఈ భారీ అవినీతి బాగోతం ఇప్పుడు డిపార్టుమెంట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బయోమెట్రిక్ (విద్యార్థుల హాజరు)లో అవకతవకలకు పాల్పడడం ద్వారా ఒక హాస్టల్ వెల్ఫేర్ అధికారి(వార్డెన్) లక్షల రూపాయలు తినేసిన విషయం తోటి వార్డెన్లను సైతం నివ్వెరపోయేలా చేస్తోంది. ఈ అక్రమ వ్యవహారంలో జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి ఒకరు కీలకపాత్ర పోషించి చక్రం తిప్పినట్టు తెలుస్తోంది. అసలు సూత్రధారులు, పాత్రధారులంతా కుమ్మక్కై ఈ అవినీతి భాగోతం సాగించినట్టు స్పష్టమవుతున్నా, పైఅధికారుల నుంచి, కిందిస్థాయి ఉద్యోగుల వరకూ బహిరంగ రహస్యంగా మారినా దీనిపై ఏ ఒక్కరూ నోరుమెదపడంలేదు. రాజమహేంద్రవరంలో పదికి పైగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఉండగా, ఒక్క కాలేజీ బాయ్స్ హాస్టల్ లోనే ఇంత భారీస్థాయిలో అవకతవకలు చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ తరహా బయోమెట్రిక్ అక్రమాలు ఈ ఒక్క కాలేజీ హాస్టల్‌కే పరిమితమా లేక ఇతర హాస్టల్స్ లోనూ జరుగుతున్నాయా ? అనే అనుమానాలు కలుగుతున్నాయి.

కేంద్రం.. కాలేజీ బాయ్స్ హాస్టల్ నెం.1

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సమీపంలోని కాలేజీ బాయ్స్ హాస్టల్ నెం.1 కేంద్రంగా ఈ బయోమెట్రిక్ హాజరు కుంభకోణం చోటుచేసుకుంది. రాజమహేంద్రవరంలో రెండు కాలేజీ బాయ్స్ హాస్టల్స్ ఉండగా, నెం.1 హాస్టల్‌లో అవినీతి భాగోతం బయటకు పొక్కింది. వాస్తవానికి కాలేజీ హాస్టల్స్ శాంక్షన్ స్ట్రెంగ్త్ 100 మంది మాత్రమే. అంతకుమించి విద్యార్థులను చేర్చుకుంటే ఆ విషయం తమ పైఅధికారులకు తెలియజేసి అనుమతి తీసుకోవాలి. కానీ ఆయా హాస్టల్ వార్డెన్లు ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే విద్యార్థులను జాయిన్ చేసుకుని, ఆ తర్వాత తీరిగ్గా అనుమతుల కోసం పైఅధికారులకు లేఖ రాస్తారు. ఏటా ఈ తంతు సర్వసాధారణం. కాలేజీ హాస్టల్స్‌లో ఇంటర్, డిగ్రీ విద్యార్థులతోపాటు పీజీ, బీ-ఫార్మసీ, లా, బీఈడీ చదువుతున్న వారు ఉంటారు. వీరంతా రోజూ ఏదొక సమయంలో బయోమెట్రిక్ హాజరు వేయాలి. దానికి అనుగుణంగానే విద్యార్థులకు భోజనం సిద్ధం చేస్తారు. కాలేజీ హాస్టల్స్‌లో చదువుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒక్కొక్కరికీ రూ.1600 చొప్పున మెస్ చార్జీలుగా చెల్లిస్తుంది. మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, వారానికి రెండు రోజులు చికెన్‌తో భోజనం, మిగిలిన రోజుల్లో పప్పు, కూరగాయలు వంటివి ఆహారంగా పెట్టాల్సి ఉంటుంది. ప్రతిరోజూ గుడ్డు సరఫరా చేయాలి.

హాజరు పడడంలేదనే సాకుతో...

విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు కోసం ప్రతి హాస్టల్‌కు ఒక ల్యాప్‌టాప్‌ను ప్రభుత్వం సమకూర్చింది. అయితే ల్యాప్‌టాప్ నెట్‌వర్క్ సిగ్నల్ సరిగా లేకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో అప్పుడప్పుడూ మొరాయిస్తుంటుంది. సరిగ్గా ఈ సమస్యను సాకుగా, తమకు అనుకూలంగా మార్చుకున్న హాస్టల్ వార్డెన్ భారీ అవినీతికి తెరలేపినట్టు తెలుస్తోంది. ఒక ప్లాన్ ప్రకారం ల్యాప్‌టాప్ సక్రమంగా పనిచేయడంలేదనే సాకుచూపించి మాన్యువల్ హాజరుకు అనుమతించాలని, బిల్లులు మంజూరు చేయాలని పైఅధికారులను కోరడం ద్వారా అవకతవకలకు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో విద్యార్థుల హాజరును నూటికి నూరుశాతం చూపించినట్టు తెలుస్తోంది. కాలేజీ బాయ్స్ హాస్టల్స్‌లో నూరు శాతం హాజరు ఎట్టిపరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. ప్రతిరోజూ కనీసం ఐదు నుంచి పది మంది వరకూ ఆబ్సెంట్‌లు ఉంటాయి. కానీ నెంబర్.1 హాస్టల్‌వార్డెన్ మాత్రం నూరుశాతం మాన్యువల్ హాజరు చూపిస్తూ మెస్ బిల్లులను తయారు చేసి పంపించారు. ఆయన ఇలా కోరిందే తడవుగా జిల్లా సాంఘిక్ష సంక్షేమాధికారి కార్యాలయంలోని పరిపాలనా ఉద్యోగి ఒకరు సిఫార్సు లేఖను జతచేసి బిల్లులు క్లియరెన్స్ కోసం ఉన్నతాధికారి కార్యాలయానికి పంపినట్టు సమాచారం. దాని ఆధారంగా చేసుకుని పై నుంచి అందిన ఆదేశాలతో సంబంధిత డ్రాయింగ్ అధికారి మెస్ బిల్లులు మంజూరు చేసినట్టు చెబుతున్నారు. అన్నీ పరిశీలిస్తే ఇదంతా ఒక ముందస్తు ప్లాన్ ప్రకారం జరిగినట్టు తెలుస్తోంది. ఒక నెల, రెండు నెలలు కాదు ఏకంగా ఎనిమిది నెలలు మాన్యువల్ హాజరుతో బిల్లులు డ్రా చేయించినట్టు ప్రచారం జరుగుతోంది.

విజిలెన్స్, ఏసీబీ రంగంలోకి దిగితేనే..

కాగా, ఈ బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి చోటుచేసుకున్న అవకతవకల వ్యవహారంలో పైనుంచి కిందిస్థాయి వరకూ అంతా కుమ్మక్కయి విద్యార్థుల మెస్ బిల్లులు స్వాహా చేసినట్టు తెలుస్తోంది. హాస్టల్ వార్డెన్ లాగిన్ నుంచి ఏఎస్‌డబ్ల్యువో లాగిన్‌కు మెస్ బిల్లు పంపిన సమయంలో మాన్యువల్ హాజరును ఆయన ఎందుకు వెరిఫై చేయలేదనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎవరి ఒత్తిడితో ఈ బిల్లును క్లియర్ చేశారనే దానిపైనా అనుమానాలున్నాయి. ఈ బిల్లు మంజూరులో కీలకంగా వ్యవహరించిన జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయ ఉద్యోగితోపాటు, అధికారి ఒకరికి భారీగానే సొమ్ములు ముట్టజెప్పినట్టు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనిపై డిపార్టుమెంట్‌లో అంతర్గతంగా తీవ్ర రచ్చ జరుగుతున్నా అందరూ తేలుకుట్టిన దొంగల్లా బయటపడడంలేదు. ఈ క్రమంలో విజిలెన్స్, ఏసీబీ అధికారులు రంగంలోకి దిగితే అసలు బాగోతం బట్టబయలవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జాతీయ రహదారిపై ప్రమాదం

- ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు
- కారు టైరు పేలి డివైడర్‌ను ఢీకొని అవతలి వైపు వెళ్తున్న కారును ఢీకొన్న వైనం
- మృతుడు పాలకొల్లు వాసి
- నుజ్జునుజ్జు అయిన కార్లు

ఈతకోట వద్ద ప్రమాద దృశ్యాలు

రావులపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ముగ్గురు తీవ్రగాయాలపాలయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కొండా వెంకటలక్ష్మి నరసింహగుప్తా(51), వీరవెంకటలక్ష్మి దేవి భార్యాభర్తలు. గుప్తా సరుకుల వ్యాపారం చేస్తుండగా లక్ష్మీదేవి మగ్గం వర్క్ చేస్తుంటారు. గురువారం ఉదయం మగ్గం వర్క్ మెటీరియల్ కోసం భార్యాభర్తలు ఇద్దరు పాలకొల్లు నుంచి రాజమహేంద్రవరం కారులో బయలుదేరారు. అలాగే రాజమహేంద్రవరానికి చెందిన కర్రి వెంకట సత్యసాయిరామారెడ్డి అతడి భార్య దివ్యపద్మజ్యోతి కారులో పెనుగొండలో జరిగే శుభ కార్యక్రమానికి బయలుదేరారు. ఈ క్రమంలో రావులపాలెం మండలం ఈతకోట జాతీయ రహదారి సెంటర్ సమీపంలోకి వచ్చే సరికి గుప్తా ప్రయాణిస్తున్న కారు టైరు పేలిపోవడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని వేరే రహదారిలో వస్తున్న రామారెడ్డి కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో గుప్తా ప్రయాణిస్తున్న కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో భార్యాభర్తలు కారులోనే ఇరుక్కున్నారు. వారిని స్థానికులు, పోలీసులు, హైవే సిబ్బంది అతికష్టంతో బయటకు తీశారు. ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో రామారెడ్డి, పద్మజ్యోతికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గుప్తాను కారు క్యాబిన్ నొక్కడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ రాము పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ శేఖర్‌బాబు తెలిపారు.



గుప్త మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ రాము

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

పిఠాపురంలో ఇండియన్ క్రిస్టియన్ డే

పిఠాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆంధ్రా బాప్టిస్టు చర్చిలో గురువారం రాత్రి ఇండియన్ క్రిస్టియన్ డే నిర్వహించారు. క్రైస్తవ మతం విశిష్టత, అందిస్తున్న సేవా కార్యక్రమాలు, సాధించిన విజయాలు, ఇతర అంశాలను పాస్టర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విద్య, వైద్య రంగాలు, పేదలకు సేవలు చేయడంలో క్రైస్తవులు ముందుంటారని తెలిపారు. సమావేశంలో పాస్టర్లు దియోఫిలాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పిఠాపురం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మండలం కుమారపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో కేఎస్ టెంపుల్ ఫీడర్‌పై కొత్త లైను ఏర్పాటు నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈపీడీసీఎల్ ఈఈ ఏవీఎస్డీ ప్రభాకర్ తెలిపారు. కుమారపురం, ఎఫ్‌కే పాలెం గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.

గుడిసెపై తాటాకు వేసుకునేందుకు ఆర్థిక సాయం

కరప, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నక్కా వారి వీధికి చెందిన ఉల్లం దేవుడు పూరి గుడిసె వర్షానికి తడిసి పాడైంది. దీంతో కొత్తగా తాటాకు వేసుకునేందుకు కార్మిక శాఖ సహాయ అధికారి రూ.5వేలు సాయం ప్రకటించారు. గురువారం దేవుడుకు ఈ మొత్తాన్ని జనసేన నేతలు పేకేటి దుర్గాప్రసాద్, నాటి శ్రీను తదితరులు అందజేశారు.

'వీధుల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలి'

జడ్పీ సీఈవో లక్ష్మణరావు

దుర్గాడలో ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న లక్ష్మణరావు

గొల్లప్రోలు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వీధుల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని జిల్లా పరిషత్ సీఈవో వీవీవీఎస్ లక్ష్మణరావు అధికారులను ఆదేశించారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో గురువారం ఉదయం ఆయన తనిఖీలు నిర్వహించారు. వర్షం పడుతుండగానే గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించారు. తడి, పొడి చెత్త సేకరణ, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను పరిశీలించి, ఇంటింటా చెత్త సేకరణపై గ్రామస్తులను ఆరా తీశారు. ఈబీసీ కాలనీలోని ఓవర్‌హెడ్ రిజర్వాయర్‌ను పరిశీలించి ప్రతి 15రోజులకు ఒకసారి ట్యాంకును శుభ్రం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు సూచించారు. తాగునీటి పైప్‌లైన్లకు ఎక్కడా లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైన్లు ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీఈవో వెంట గొల్లప్రోలు ఎంపీడీవో కర్రి స్వప్న, డిప్యూటీ ఎంపీడీవో కుమార్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయాల సిబ్బంది ఉన్నారు.

తడి, పొడి చెత్త సేకరణ పరిశీలన

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): మండలంలోని దివిలి, చదలాడ, జి.రాగంపేట గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణ విధానాన్ని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ పరిశీలించారు. గ్రామాల్లో చెత్త తరలించే వాహనాల పనితీరు, ఇతర వివరాలను కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. జి.రాగంపేటలో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో నరసింహనాయక్

మూడో శనివారం 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' నిర్వహించాలి

జీజీహెచ్ (కాకినాడ), జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర గోడ పత్రికను డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహనాయక్ గురువారం ఆవిష్కరించారు. కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశానుసారం ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. వానాకాలంలో అపరిశుభ్రత వల్ల వచ్చే వ్యాధుల నుంచి. కీటక జనిత వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, నిల్వ ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించుట ద్వారా అంటువ్యాధుల వ్యాప్తి నివారించవచ్చన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో పారిశుధ్యం, ఫ్రైడే-డ్రైడేను ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా అమలు చేయడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని డీఎంహెచ్‌వో చెప్పారు. కార్యక్రమంలో డీఐవో డాక్టర్ కేవీ సుబ్బరాజు, ఎస్‌వో కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పద్మశ్రీ సమక్షంలో ఎంపీ సతీష్‌బాబును సత్కరిస్తున్న వాడబలిజ సంఘ నాయకులు

రాజ్యసభ సభ్యుడు సతీష్‌బాబుకు సత్కారం

కాకినాడ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబును గురువారం ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీనారాయణ ఆధ్వర్యంలో నగర వాడబలిజ మత్స్యకార సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. గౌరవాధ్యక్షుడు బడే గోవిందు, అధ్య క్షుడు నీలపల్లి కామరాజు, కార్యదర్శి గరికిన సతీష్‌కుమార్, కోశాధికారి పిరాది మంగరాజు, మాజీ కార్పొరేటర్ చవ్వాకుల రాంబాబు, సభ్యులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలని ఫిర్యాదు

హోటల్‌ను చూపిస్తున్న డీసీసీబీ చైర్మన్ రామస్వామి, ఇన్‌చార్జి సీఈవో ప్రవీణ్‌కుమార్

కాకినాడ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డీసీసీబీకి చెందిన స్థలంలో అక్రమంగా హోటల్ నిర్వహిస్తుండడంతో పాటు బ్యాంకుకు వచ్చేవారికి ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తున్నారని, దాని వల్ల బ్యాంకుకు ఏ విధమైన ఆదాయం లభించట్లేదని, ఆక్రమణలు తొలగించాలంటూ డీసీసీబీ చైర్మన్ తుమ్మలరామస్వామి కాకినాడ కార్పొరేషన్ కమిషనరు భావన, ఎస్పీ బిందుమాధవ్‌లకు ఫిర్యాదు చేశారు. డీసీసీబీ ప్రధాన ద్వారం వద్ద గత 12ఏళ్లుగా చిన్న హోటల్ పెట్టుకుని దాన్ని విస్తరించి బ్యాంకు స్థలాన్ని ఆక్రమించారని గురువారం ఆయన విలేకరులకు తెలిపారు. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారి అక్కడికి వచ్చి పరిశీలించి ఫుట్‌పాత్‌ను, డీసీసీబీ స్థలాన్ని ఆక్రమించి హోటల్ ఎలా నిర్మించారంటూ నిర్వాహకులను నిలదీశారు. తాము వేరే వారి వద్ద లీజుకు తీసుకున్నామని చెప్పడంతో తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నారు. ఈ సమస్యపై గతంలో కమిషనరుకు ఫిర్యాదు చేశామని.... మళ్లీ ఇప్పుడు తమ స్థలంలో ఆక్రమణలను తొలగించాలని ఫిర్యాదు చేసినట్టు ఇన్‌చార్జి సీఈవో ప్రవీణ్‌కుమార్ చెప్పారు.

ఎస్వీ రంగారావుకు నివాళి

తాళ్లరేవు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సినీ నటుడు ఎస్వీ రంగారావు 107వ జయంతి సందర్భంగా పెదబొడ్డువెంకటాయపాలెంలో ఆయన చిత్రపటానికి వీరాభిమాని వుంగరాల వెంకటేశ్వరరావు నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు, కొప్పిశెట్టి బాబీ, నడింపల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

Anand CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos
DEVI CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos
KAKINADA
BOOK YOUR TICKETS on district (paytm) APP

THAMMUDU (TEL) (U/A)
11-30AM, 2-30PM, 6-30PM, 9-30PM
JURASSIC WORLD REBIRTH (TEL) 3D
11-20AM, 2-15PM, 6-40PM, 10-00PM
MAARGAN (U/A) (TEL)
11-45AM, 2-20PM, 6-45PM, 9-15PM
KUBERAA (TEL)
2-40PM, 620PM, 9-45PM
SOLO BOY (TEL): 11:40 AM
KANNAPPA (TEL) (U/A)
11-20AM, 6-15PM
THAMMUDU (TEL) (U/A)
11-40AM, 2-40PM
6-40PM, 9-40PM
3BHK (TEL)
11-30AM, 2-30PM
6-30PM, 9-30PM
SHOW TIME (TEL)
2-45PM, 9-45PM

మధ్యాహ్నం ఓపీ సేవలు ఉపయోగకరం

జీజీహెచ్ (కాకినాడ), జూలై 3 (ఆంధ్రజ్యోతి) కాకినాడ జీజీహెచ్‌లో మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు అందిస్తున్న రెండో పూట ఓపీ సేవలు రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి అన్నారు. గురువారం మధ్యాహ్నం ఆమె ఔట్ పేషెంట్ విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులతో ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఉదయం వైద్యులను కలిసే రోగులు వారు సూచించిన పరీక్షల రిపోర్డులను మధ్యాహ్నం చూపించి అదే రోజు చికిత్స పొందే అవకాశం ఉందన్నారు.

ఔట్ పేషెంట్ విభాగాన్ని పరిశీలిస్తున్న సూపరింటెండెంట్

సుపరిపాలనలో తొలి అడుగు

ఏడాది పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు

కాకినాడ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగులో రెండో రోజైన గురువారం సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు 9, 20 డివిజన్లలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన హామీలు, సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, పంతాడి రాజు, చింతలపూడి రవి, బోనేపల్లి శ్రీనివాస్, బొడ్డు సద్గురు, డివిజన్ నాయకులు వాసంశెట్టి చిట్టప్ప, చాపల ప్రశాంతి, లూటుకుర్తి మోహన్, గొరుసు వెంకట దుర్గారావు, ఆకుల దుర్గాప్రసాద్, డొక్కాడ శ్రీను, కొపనాతి రవివర్మ, పాలెపు నాగేశ్వరరావు, తల్లిబోయిన రాముడు, సూరంపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మండలంలోని పి.వేమవరం, కాపవరం గ్రామాల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పర్యటించారు. టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేశారు. నూతన ఫించన్లు, రేషన్ కార్డుల్లో వున్న లోపాలను ఎమ్మెల్యేకు పలువురు విన్నవించారు. రాజా సూరిబాబురాజు, పాలకుర్తి శ్రీనుబాబు, తోటకూర శ్రీనివాసు, చీకట్ల వెంకటేష్, ఆకునూరి సత్తిబాబు, పెంకే వెంకటేష్, కుర్రా నారాయణస్వామి, ముమ్మిడి సూరిబాబు, పెంకే వెంకటేష్, వెన్నా పద్మనాభం, జనసేన నాయకుడు మేడిది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు (ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలపల్లి రాజుల కాలనీలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు ప్రజలకు వివరించారు. కోరంగ పంచాయతీ పెదబొడ్డువెంకటాయపాలెంలో 8వ క్లస్టర్ ఇన్‌చార్జి టేకుమూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, జి.వేమవరంలో ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకుడు కాలా సత్తిబాబు, సుంకటరేవులో పోలేకుర్రు గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్లమూరి సతీష్, కార్యదర్శి శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. టీడీపీ అమలాపురం పార్లమెంటరీ కార్యదర్శి వాడ్రేవు వీరబాబు, పొన్నమండ రామలక్ష్మి, టీడీపీ ప్రతినిధి జక్కల ప్రసాద్‌బాబు, సర్పంచ్‌లు చిట్టూరి నాగమణి, టిల్లపూడి నాగేశ్వరరావు, ఎంపీటీసీ దంగేటి సూరిబాబు, వెంటపల్లి ఉమామహేశ్వరి, నడింపల్లి వినోద్, వస్కారెడ్డి, గంటా గోపి, కడలి శ్రీనివాస్, దండు శ్రీనురాజు, కూనపురెడ్డి కామేశ్వరరావు, పంచకట్ల సత్తిబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఠాపురంలో ర్యాలీలో పాల్గొన్న మెకానిక్‌లు (పైన)
పెద్దాపురం మండలం పులిమేరులో కేక్ కట్ చేస్తున్న మెకానిక్‌లు (ఎడమ)

'టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి'

పెద్దాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, మెకానిక్‌లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సామర్లకోట శ్రీ లక్ష్మీగణపతి స్కూటర్స్, బైక్స్ సైకిల్ రిపేరింగ్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తూరంపాటి లక్ష్మణరావు కోరారు. టూ వీలర్ సృష్టికర్త గాట్లీబ్ డైమ్లర్ జయంతి సందర్భంగా గురువారం మెకానిక్ డే వేడుక నిర్వహించారు. మండలంలోని పులిమేరు శాంతివర్ధన దివ్యాంగుల పాఠశాలలో కేకట్ కట్ చేసి దివ్యాంగ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదపాయం కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి జామి శ్రీను, ఉప్పరపల్లి సాంబశివ, సారంపాటి రాజు, కర్రి బుజ్జి, బట్ట సోమరాజు, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మోటార్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్‌లు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గొల్లప్రోలుతో పాటు నియోజకవర్గమంతా కొనసాగించారు. మోటారు సైకిలు సృష్టికర్త డైమ్లర్‌కు నివాళులర్పించారు. సంఘానికి స్థలం కేటాయించి భవనం నిర్మించాలని కోరారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కే యాసిన్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణరావు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రితో మాజీ ఎమ్మెల్యే వర్మ

సీఎంను కలిసిన వర్మ

పిఠాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని ఉండవిల్లిలోని ఆయన నివాసంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ గురువారం సాయంత్రం కలిశారు. పిఠాపురం నియోజకవర్గం, కాకినాడ జిల్లాలోని రాజకీయ పరిస్థితులను వివరించారు. పార్టీ కార్యక్రమాలు, కమిటీ ఏర్పాటు తదితర వివరాలను తెలియజేశారు. మునిసిపల్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఏపీఎన్జీవో సభ్యులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి'

కాకినాడ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21వ తేదీన జరిగే ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కరప యూనిట్ కార్యవర్గ ఎన్నికల్లో భాగంగా ఓటు హక్కు కోసం శనివారంలోగా నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారి సత్తిరాజు కోరారు. కరప యూనిట్ పరిధిలోని కాకినాడ రూరల్, కరప మండలం, ఏపీఎస్పీ కార్యాలయం, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసు, పండూరు పీహెచ్‌సీ ఏరియాలోని ఉద్యోగస్తులు సభ్యులుగా నమోదయ్యారన్నారు. పదో తేదీ మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు నిమినేషన్లు స్వీకరిస్తామన్నారు. ఎన్నికల అధికారిగా కాకినాడ సిటీ అధ్యక్షుడు ఎ.సత్తిరాజు, సహాయ ఎన్నికల అధికారిగా డి.రామమూర్తి, పర్యవేక్షణ అధికారిగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు వ్యవహరిస్తారన్నారు. 21వ తేదీ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నిక నిర్వహిస్తామని, అనంతరం ఫలితం వెల్లడిస్తామన్నారు.

డెంగ్యూపై అవగాహన ర్యాలీ

గొల్లప్రోలు/గొల్లప్రోలు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డెంగ్యూ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గొల్లప్రోలులో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, బోధ వ్యాధి, మెదడువాపు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అమృతరావు, హెచ్‌వీ లక్ష్మీరమణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. గొల్లప్రోలు మండలం ర్యాలీ నిర్వహించి దోమలు వ్యాపించకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. చేబ్రోలు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సంతోష్ వినీల్, పీహెచ్ఎన్ విజయలత, ఎంపీహెచ్ఈవో రామ్మోహనరావు, ఎంపీహెచ్ఎస్ నార్ని గంగాధర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే

అభివృద్ధి ప్రణాళికలపై ఎమ్మెల్యే కొండబాబు చర్చ

కాకినాడ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగర అభివృద్ధి ప్రణాళికలపై ఎమ్మెల్యే వనమాడి కొండబాబు గురువారం జగన్నాథపురంలోని తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. స్మార్ట్ సిటీ పెండింగ్ పనుల పూర్తి, మూడో వంతెన నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. అదనపు కమిషనరు కేటీ సుధాకర్, కార్పొరేషన్ అధికారులు. స్మార్ట్ సిటీ అధికారులు పాల్గొన్నారు.

రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ సతీష్‌బాబు

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

సామర్లకోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి చక్కిరాల వీర వెంకట చలపతిరావుకు రూ.లక్ష మంజూరైంది. ఈ మొత్తాన్ని అతడికి ఎంపీ సానా సతీష్‌బాబు కొప్పవరంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అరిగెల శ్రీనివాసరావు (బున్ని), తోట నవీన్, నులుకుర్తి వెంకటేశ్వర రావు క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి మేకా లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దంత పరీక్ష నిర్వహిస్తున్న వైద్యుడు

ఉచిత వైద్య శిబిరం

కాకినాడ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): క్రిస్టియన్స్ డే సందర్భంగా మధురా నగర్ లోనిషిలోహు ప్రార్థనా మందిరంలో పాస్టర్ కె.ప్రకాష్ ఆధ్వర్యాన గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా గౌరవాధ్యక్షుడు జోసెఫ్ బెన్నీ, కాకినాడ నగర అధ్యక్షుడు డాక్టర్ సిరామ్ ఐజాక్, సలహాదారు శ్యామ్ బెన్నీ ప్రారంభించారు. కంటి, దంత, జనరల్ విభాగాల్లో పరీక్షలు జరిపి మందులు అందజేశారు. నాయకులు మద్దిల ఆనందపాల్, శీలం రమణ; కొప్పిరెడ్డి శ్రీనివాస్, తుమ్మల బుజ్జిబాబు, బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వారాహి అమ్మవారికి విశేష పూజలు

పిఠాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పెద్ద బజారులో శృంగేరీ శంకర మఠం నిర్వహణలోని మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి కుంకుమార్చనలు, సహస్ర నామార్చన జరిగాయి. అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. చింతా వారి వీధిలోని మహాలక్ష్మి గణపతి సహిత సీతారామాంజనేయస్వామి ఆలయంలో వారాహి అమ్మవారిని నవరాత్రుల్లో భాగంగా విశేషంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యావరణాన్ని ప్రేమిద్దాం... ప్లాస్టిక్‌ను వదిలేద్దాం

సామర్లకోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి పెనుముప్పుగా పరిణమిస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని విడనాడాలని.... ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు పూర్తిగా స్వస్తి పలకాలని ప్రధానోపాధ్యాయుడు తోటకూర సాయిరామకృష్ణ కోరారు. గురువారం సామర్లకోట అయోధ్య రామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వాడకం నిషేధ దినోత్సవంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పర్యావరణాన్ని ప్రేమిద్దాం... ప్లాస్టిక్‌ను వదిలేద్దామని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడమని విద్యార్థులతో ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
జగన్నాథపురం, కాకినాడ-2,

టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ నగరం, జగన్నాథపురంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నకు చెందిన షాపు నెం.1 మరియు 2 (10x5½ సైజు) మూడు సంవత్సరము కాల పరిమితికి మరియు దేవస్థానం నందు జరుగు వివాహములకు లైటింగ్ డెకరేషన్, పూల డెకరేషన్, మండపములు మరియు టెంట్ సామగ్రి సప్లయ్ చేయు హక్కు రెండు సంవత్సరముల కాలపరిమితికి ది.19.07.2025 శనివారం ఉదయం 11.00 గంటలకు దేవస్థానం ఆఫీసు వద్ద శ్రీ తనిఖీదారు, దేవాదాయశాఖ, కాకినాడ వారి సమక్షములో టెండర్ కమ్ బహిరంగ వేలం పాట జరుపబడును. ఇతర వివరములకు దేవస్థానం కార్యాలయం పని వేళలలో సంప్రదించవలెను.

తేది.4.7.2025 సం/- యస్.సత్యవాణి, కార్యనిర్వహణాధికారి, గ్రేడ్-1

బహిరంగ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం నెం.225/2025-జి-1 తేదీ:02.07.2025

ఇందుమూలముగా యావన్మందికి తెలిజేయునది ఏమనగా కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ దిగువ తెలిపిన మాస్టర్ ప్లాను రోడ్లు అనగా 1. ముమ్మిడి వారి వీధి, టూ టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర 2. జవహర్ వీధి, 3. నాగేశ్వరరావు వీధి 4. దేవాలయం వీధి, 5. కొండబాబు మార్గ్, పెర్రాజుపేట 6. నాగేశ్వరరావు స్ట్రీట్ 7. చిక్కాలావారి స్ట్రీట్, జగన్నాథపురం 8. తిలక్ స్ట్రీట్ 9.గుడారి గుంట రోడ్డు, పావురాల తూము 10. సుభాష్ రోడ్డు or మెయిన్ రోడ్డు 11. స్టేడియం రోడ్డు 12. వల్లభాయి 13. మిలిటరీ రోడ్డు, పల్లం రాజు నగర్ స్ట్రీట్ నందు భవిష్యతులో అభివృద్ధి చేయవలసిన రోడ్ల నిమిత్తము ప్రైవేటు వ్యక్తులకు సంబందించిన స్థలములు అవసరమైనందున ఆయా వ్యక్తులు ముందుకు వచ్చి పైతెలిపిన రోడ్ల విస్తరణలో పోవుచున్న స్థలములను నగరపాలక సంస్థకి స్వాధీనపరచుటకు తద్వారా వారికి ప్రత్యామ్నాయంగా నష్టపరిహారమునకు Transferable Development Right Certificate (TDRC) online ద్వారా దరఖాస్తు చేసుకొనియున్నారు.

ఇందు పై ప్రస్తుతము అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No. 119 MA&UD, Dept, Dt.28-03-2017, G.O.Ms.No. 180, MA&UD, Dept Dt.01-10-2020 మరియు తదిపరి ఉత్తర్వులు G.O.Ms.No. 4, MA&UD, Dept Dt.09.01.2025 లను అనుసరించి రోడ్డు విస్తరణకు కావలిసిన స్థలమును స్వాధీనపరుచుకుని Transferable Development Right Certificate (TDRC) జారీ చేయుటకు అవకాశము కల్పించబడినది. మరియు సదరు Transferable Development Right Certificate ను జారీచేయుటకు సదరు దరఖాస్తులను సవివరముగా పరిశీలించి ఈ క్రింది తెలుపబడిన దరఖాస్తుదారులకు Transferable Development Right Certificate ల కొరకు TDR కమిటీ వారి నిర్ణయముకు లోబడి జారీ చేయబడునని తెలియచేయడమైనది.

S. No	Name of the Applicant	Location of the Site Affected	Survey Number	Extent Affected in Road Widening as Per Master Plan/ Area Development Plan in (Sq.m)	Master Plan Road/Area Development Plan Road/Connecting Road	Application Number/ date	Urban/ Rural	Remarks
1	Smt. BURRA VENKATA RAMANAMMA/015192	NEAR TWO TOWN POLICE STATION MUM-MIDIVARI STREET	1039/1	47.00	Master Plan	015192 & 29/05/2025	Urban	
2	Nelakanti Venkata kanaka Naga Sai Suryanarayana Murthy /14760	Jawahar Street	1217	22.08	Master Plan	14760 & 14/05/2025	Urban	
3	Nelakanti V M Surya Bhagavanji /14761	Jawahar Street	1217	15.46	Master Plan	14761 & 14/05/2025	Urban	
4	Badam Venkata Subrahmanyam /015193	Nageswa rarao Street	781	17.65	Master Plan	015193 & 29/05/2025	Urban	
5	Pydah Prabhavathi /016344	Temple Street	57 (P)	18.01	Master Plan	016344 &26/06/2025	Urban	
6	Maurya Chandra & Pydah 016311	Temple Street	57 (P)	18.01	Master Plan	016311 26/06/2025	Urban	
7	1.PYDAH VISWANADHA KUMAR 2. PYDAH SUBHRAMANAYA JAGANADHA SATYA PRASAD /14628	Konda Babu Marg, Perraju Peta	151/2	1691.32	Master Plan	14628 & 12/05/2025	Urban	
8	Sri Grandhi Surya Venkateswara Rao, Smt. Grandhi Nagamani, Sri Grandhi Sri Viswanadth, Smt.Grandhi Kavya,	Nageswa ra Rao Street	1026 Part	29.73	Master Plan	016476 & 30/06/2025	Urban	
9	G VEERA VENKATA SATYA GAN-GADHA RA RAO /16445	CHIKKALAVARI STREET, Jagannaickpur	695	37.29	Master Plan	016445 & 30/06/2025	Urban	
10	GADUGOYALA RAMESH /16444	TILAK STREET	877	32.45	Master Plan	016444 & 30/06/2025	Urban	
11	RVV STYA-NARAYANA MURTY /16443	Godarigunta road, pavurala-tumu	1974	30.93	Master Plan	016444 & 30/06/2025	Urban	
12	Nirmal Chandu Patri	Subash Road	175 Part	49.18	Master Plan	016479 & 30/06/2025	Urban	
13	SRI. NALLAM UDAYA BHASKAR / 16481	STADIUM ROAD, RAMANAYYAPETA	84	13.61	Master Plan	016481 & 30/06/2025	Urban	
14	Chintakula Sai Babu /16510	Vallabhai Street, near GIDE hospital	10/1A part	86.96	Master Plan	16510 & 30/06/2025	Urban	
15	Naga Bhyravamuthy semakurthy	Millatary Road, Pallamraju nagar	129/3P	43.19	Master Plan	02-07-2025	Urban	

పైన తెలిపిన దరఖాస్తుల విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 07 రోజులలోగా ఈ క్రింది సంతకము దారునకు లిఖిత పూర్వకముగా ఆఫీసు పని వేళలలో అందజేయవాల్సినదిగా కోరడమైనది.

కమీషనర్
కాకినాడ నగరపాలక సంస్థ

రైతులకు విత్తనాల అందజేత

శంఖవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): వరి విత్తనాల మెలకశాతం తెలుసుకుని నారుమళ్లు వేసుకోవాలని వ్యవసాయఅధికారి పి.గాంధీ అన్నారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు కొంతం గి రైతుసేవలో అందజేశారు. విత్తనశుద్ధి ప్రాధాన్యం, వెదజల్లే పద్ధతి వివరించారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

యర్రవరంలో రోడ్డు ప్రమాదం

ఏలేశ్వరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): యర్రవరం జాతీయ రహదారిపై రెండు వాహనాలు ప్రమాదానికి గురికాగా ఒకరికి గాయాలయ్యాయి. గురువారం రాజమహేంద్రవరంనుంచి ప్రత్తిపాడు వైపు వెళ్తున్న లారీకి మేకలు అడ్డు రావడంతో డ్రైవర్ వాహనాన్ని సడన్‌గా ఆపారు. వెనుక నుంచి వస్తున్న కోళ్ల లోడుతో ఐషర్ వ్యాన్ లారీని ఢీకొట్టింది. వ్యాన్ డ్రైవర్‌కు గాయాలు కాగా ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆ రోడ్డులో వెళ్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ట్రాఫిక్ నియంత్రణకు చొరవ చూపారు. వ్యాన్ నుంచి డ్రైవర్‌ను బయటకు తీసేందుకు ఆయన సహకరించారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి

ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి

వట్టిగెడ్డ గ్రామంలో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

రాజవొమ్మంగి జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం రాజవొమ్మంగి, శాంతినగర్, వట్టిగెడ్డ గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. ఆయా గ్రామాల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా రాజవొమ్మంగి గ్రామంలోని నూకాలమ్మ ఆలయాన్ని ఆమె దర్శించుకున్నారు. రాజవొమ్మంగిలోని బీసీ కాలనీలో డ్రైనేజీ లేక మురుగునీరు పేరుకుపోయిన ఇళ్లను ఆమె పరిశీలించి సంబంధిత అధికారులను ఆరా తీశారు. శాంతినగర్, వట్టిగెడ్డ గ్రామాల్లో రోడ్లు వేయాలని ప్రజలు కోరారు. వట్టిగెడ్డ గ్రామంలో మంచినీటి ఇబ్బందులను ప్రజలు వివరించారు. డి.మల్లవరం గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు గత ప్రభుత్వంలో మంజూరైనా కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టి వదిలేసారని ఎమ్మెల్యేకు డి.మల్లవరం గ్రామస్థులు తెలిపారు. కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, టీడీపీ మండలాధ్యక్షుడు లబ్బర్తి ఎంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు, దూసరపాము ఎంపీటీసీ నల్లా సత్తిబాబు, టీడీపీ నేతలు ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ: రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఎమ్మెల్యే శిరీష దేవి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులను పలు అంశాలపై ఎమ్మెల్యే ప్రశ్నించారు. పాఠశాలలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు.

మోతుగూడెం పంచాయతీ కార్యాలయం పరిశీలన

మోతుగూడెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చింతూరు ఎంపీడీవో శ్రీనివాస దొర గురువారం మోతుగూడెం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి జి.మోహన్‌ని పలు అంశాలపై ఆరా తీశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా అపారిశుధ్యం కన్పించకూడదన్నారు. అక్కడ నుంచి ఆయన కుట్టుమిషన్ సాధన చేస్తున్న ట్రైనింగ్ ఎలా అవుతున్నారో తెలుసుకున్నారు. కార్యక్రమం లో మోతుగూడెం సర్పంచ్ ఆకేటి సీత, కంప్యూటర్ ఆపరేషన్ అనిత్, కుట్టు శిక్షణ కేంద్ర శిక్షకురాలు దొడ్డే విజయ, పంచాయతీ సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ ..కేసు నమోదు

రాజవొమ్మంగి జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాజవొమ్మంగి గ్రామంలో పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన ఒక ఇంటిపై రెవెన్యూ అధికారులు దాడి చేసి కేసు నమోదు చేసారు. లక్కోజు రామరావు ఇంటిపై గురువారం తహశీల్దార్ అల్లు సత్యనారాయణ సిబ్బందితో దాడి చేసి 247 కిలోల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు తహశీల్దార్ తెలిపారు.

విశాఖ సమావేశానికి తరలిరండి

దేవీపట్నం, జూలై 3(ఆంధ్రజ్యోతి): విశాఖలో 6న ఆంధ్ర యూనివర్సిటీలోని సైన్స్ అండ్ టెక్నాలజీ భవనంలో యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సమావేశం ఏర్పాటు చేసినట్టు ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పూర్వపు సివిల్ సర్వీస్ సభ్యుడు డాక్టర్ టి.బాబురావు నాయుడు రచించిన ఉనికిని కోల్పోతున్న ఆదివాసీ పుస్తకావిష్కరణ కార్యక్రమం 6న జరుగుతుందన్నారు.

సమస్యలపై వినతిపత్రం

మోతుగూడెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెంలో గురువారం చీఫ్ ఇంజనీర్ కేవీ రాజారావును తెలుగునాడు సీలేరు రీజనల్ బ్రాంచ్ సభ్యులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. అనంతరం ఆయనతో పలు సమస్యలపై వారు చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తెలుగునాడు యూనియన్ నాయకులు రీజనల్ సెక్రటరీ జాజుల రత్నాకర్, జి.రవి, తామర మూర్తి, ఎం.కిరణ్, వాసు తదితరులతో పాటు పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అగ్రదేశంగా భారత్

కూనవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అగ్రదేశంగా భారత్ నిలుస్తుందని బీజేపీ జిల్లా నాయకురాలు మరం శాంతకుమారి అన్నారు. పదిహేను ఏళ్ల నుంచి దేశం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. స్థానిక సినిమాహాల్లో జరిగిన సమావేశంలో వివిధ పార్టీల నుంచి 420 కుటుంబాలు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ గంగులు పాయ వెంకయ్య, స్వప్న కుమారి, రమణరెడ్డి, ప్రసాద్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ ఇన్‌ఛార్జిల నియామకంపై హర్షం

నియమితులైన నర్సింహారావు, రామారావు

చింతూరు, జులై 3(ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జిగా ఓబిళ్ళనేని నర్సింహారావు, సహాయ క్లస్టర్ ఇన్‌ఛార్జిగా పొదిలి రామారావు నియమితులయ్యారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి గురువారం నియామక పత్రాలను అందజేశారు. వీరిలో నర్సింహా రావు వరుసగా రెండో పర్యాయం క్లస్టర్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టగా, రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌ఛార్జిలు సీఎం చంద్రబాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శిరీషదేవి, మండల శాఖ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలి

రంపచోడవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరం ఆర్కా రిసార్ట్స్‌లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాల నిలుపుదల కోరుతూ గురువారం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీలను కలిసి వినతిపత్రం ఇచ్చినట్టు సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ ఎం.వాణిశ్రీ, జిల్లా కమిటీ సభ్యుడు కె.శాంతిరాజు తెలిపారు.వారు మాట్లాడుతూ బినామి పేర్లతో నడుస్తున్న రిసార్ట్లు, లాడ్జిలు, రెస్టారెంట్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

కిర్లంపూడి: మహిళకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న నాయకులు, గండేపల్లి: ప్రభుత్వ పథకాల కరపత్రం అందిస్తున్న నాయకులు

- ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ
- పలుచోట్ల సుపరిపాలన కార్యక్రమాలు

ప్రత్తిపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ఏడాది పాలన సాగిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటి కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో వారు పర్యటించారు. ఏడాది పాలన తొలి అడుగుపై ముద్రించిన కరపత్రాలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు మెచ్చుకుంటున్నారని విలేఖరులకు వారు తెలిపారు. అనంతరం ఏడాది పాలనపై ప్రజలను వారు ఆరా తీశారు. గ్రామానికి విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యే, టీడీపీ నాయకులకు గ్రామస్తులు హారతులిచ్చి గజమాలలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తోట నవీన్, నియోజకవర్గ పరిశీలకుడు మెట్ల రమణబాబుతదితరులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గండేపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి):కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయి అందుతాయని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, మండల యువ నాయకులు జాస్తి వసంత్ అన్నారు. గురువారం మండలంలో తాళ్లూరు గ్రామంలో పర్యటించి సూపరిపాలనపై తొలిఅడుగు కార్యక్రమంలో భగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో ప్రజలు ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామస్తులకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రభుత్వం ఒక్కటొక్కటిగా నెరవేరస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యల తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలామంతుల వీరబాబు, టిడిపి నాయకులు దాపర్తి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన తొలిఅడుగుకు విశేష స్పందన

తొండంగి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యకమానికి ప్రజల నుంచి విశేష స్పందని వస్తుందని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. గురువారం బెండపూడిలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఏడాదిలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు అమలుచేసిన పథకాల గురించి వివరించి కరపత్రాలు పంచారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యనమల రాజేష్, కొంగర విశాలాక్షి, సాధనాల నూకరాజు, బూసాల శ్రీను, పాలచర్ల యర్రబ్బు, సుబ్బయ్య చౌదరి, సుబ్బారావు, ఎంపీడీఓ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తొలి ఏడాదిలోనే అభివృద్ధి, సంక్షేమం

కిర్లంపూడి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పర్యవేక్షణలో గురువారం టీడీపీ శ్రేణులు పండుగ వాతావరణంలో సురపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ వివరించారు. ముక్కోలు, సింహాద్రిపురం, సోమవరం గ్రామాల్లో టీడీపీ క్లస్టర్ ఇంచార్జిలు వీరరెడ్డి కాశీబాబు, కుర్ల చిన్నబాబు, పాటంశెట్టి మురళీకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు చదరం చంటిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏలేరు ప్రాజెక్ట కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎంపీపీ తోట రవి, జడ్పీటీసీ తోట రవి, జడ్పీటీసీ తోట గాంధీ పాల్గొన్నారు. కూటమి ఏడాది పాలలో చేసిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి నాయకులు ప్రజలకు వివరించారు. కాకిలేటి రాయడు, బుజ్జి కందా సత్యానందం, సోమవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు మంచికంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, గంధం ఈశ్వరరావు, మాజీ ఎంపిటిసి గొడె దొరబాబు, కంటా శ్రీను పాల్గొన్నారు.

రాయితీపై రైతులకు డ్రోన్లు

జగ్గంపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80శాతం రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్‌లో గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన శ్రీవెంకటేశ్వర సీహెచ్‌సీ రైతు గ్రూపునకు డ్రోన్ అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలో పురుగు మందులు, సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. అన్నదాతలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం రాష్ట్రానికి 875యూనిట్లు మంజూరు చేసిందన్నారు. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించి, జిల్లాల వారీగా ఎంపిక పూర్తిచేసి వ్యవసాయ శాఖ శిక్షణ ఇప్పించిందన్నారు. ఒక్కో యూనిట్ ధర రూ.9.80లక్షలు కాగా రైతుల వాటా రూ.1.96లక్షలు మిగిలిన రూ.8లక్షలు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు. పోతుల మోహన్‌రావు, కుంచే రాజా, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, ఏడీఏ జి.శ్రీనివాస్, బొల్లం రెడ్డి రామకృష్ణ, గండేపల్లి మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్, వంట వీరభద్రరావు, ఐఓబీ బ్యాంక్ మేనేజర్, సూరంపాలెం వీహెచ్ఏ సాయికిరణ్, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కృషి

ఏలేశ్వరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా గురువారం స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో ఐసీడీఎస్ ప్రాజెక్టు నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బాలలను కొందరు ఎవరికీ తెలియని ప్రదేశాల్లో పడేసి వెళ్లిపోతున్నారన్నారు. ఇటువంటి బాలలకు ఆశ్రయం కల్పించేందుకు ప్రభుత్వం అమ్మవడి అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. బాలలను గుర్తిస్తే 1098, 112 నంబర్లకు కాల్ చేసి చెప్పాలన్నారు. ఎంపీపీ గొల్లావల్లి బుజ్జి, వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మీ దేవి, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపి, జ్యోతుల పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతుల నవీన్ పరామర్శ

గండేపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): గండేపల్లిలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎడ్ల తాతారావు తల్లి సింహాచలం ఇటీవల మృతి చెందడంతో తాతారావు కుటుంబాన్ని గురువారం టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పరామర్శించారు. అదేగ్రామానికి చెందిన వల్లూరి పద్మ కుమారై ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని నవీన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, అక్కిన సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డాదికి డాక్టరేట్

తొండంగి, జూలై 3(ఆంధ్రజ్యోతి): తొండంగికి చెందిన వడ్డాది చిట్టి రామారావుకు అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక ఫ్రాంక్‌ఫర్డ్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈవిషయాన్ని ఆయన గురువారం వెల్లడించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత జితేందర్‌సింగ్ షంటీ, ఢిల్లీ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ డాక్టర్ సుమిత్ సేతుల చేతుల మీదుగా న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన డాక్టరేట్ అందుకున్నారు. ఐబీఎం జనరల్ మేనేజర్‌గా పనిచేస్తోన్న రామారావు పదో తరగతి వరకు తొండంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్, డిగ్రీ కాకినాడలో చదువుకున్నారు. మేనేజ్‌మెంట్ విద్యను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లక్నోలో చదువుకున్నారు.

డివైడర్‌ను ఢీకొట్టిన లారీ

తొండంగి, జూలై 3(ఆంధ్రజ్యోతి): బెండపూడి శివారు తమ్మయ్యపేట వద్ద గురువారం కాంక్రీట్ మిక్సర్ లారీ డివైడర్‌ను ఢీకొట్టింది. కత్తిపూడి వైపు నుంచి తుని వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి డివైడర్‌పైకి ఎక్కడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

హరిహర వీరమల్లు ట్రైలర్ ప్రదర్శన

జగ్గంపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో జగ్గంపేట నాగేశ్వర థియేటర్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన జగ్గంపేట ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ప్రొజెక్టర్ స్విచ్ ఆన్‌చేసి ట్రైలర్ లాంచ్ చేశారు. తుమ్మలపల్లి రమేష్ పవన్‌కల్యాణ్ కటౌట్‌కి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీవీరాంజనేయ ఫిల్మ్స్ అధినేతలు, జగ్గంపేట నియోజకవర్గ జనసైనికులు, కార్యర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ పాత్ర కీలకం

ప్రత్తిపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ పాత్ర ఎంతో కీలకమైందని ఆ సంఘ మండలాధ్యక్షుడు కోడి శ్రీనివాస్ చెప్పారు. మండల వనరుల కేంద్రం వద్ద గురువారం సాయంత్రం యూటీఎఫ్ మండలం శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కోడి శ్రీనివాస్ మాట్లాడుతూ యూటీఎఫ్ సభ్యులు సంఘ ప్రతిష్టకు తోడ్పాటునందించాలని కోరారు. సమావేశంలో జిల్లా సహఅధ్యక్షుడు బీవీ రమణ, జిల్లా బాధ్యులు చుక్కల గణేష్, మండల నాయకులు దొడ్డిపట్ల రాజబాబు, నాగేశ్వరరావు, రమణ, స్వామి, ప్రసాద్‌బాబు, రమేష్, లక్ష్మినారాయన పాల్గొన్నారు.

పాఠశాలల నిర్వహణలో నిబంధనలు పాటించాలి

ప్రత్తిపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పాఠశాలల నిర్వహణలో ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని మండల విద్యాశాఖాధికారి వి.రాజబాబు హెచ్చరించారు. చింతలూరు పాఠశాలను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం చింతలూరు హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, పాఠశాలలో ఈనెల10న మెగా పేరెంట్స్ డే నిర్వహించాలని సూచించారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం లలితాంబ, సీఆర్ఎంటీ రాంజీ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రత్తిపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘ నాయకురాళ్లు గురువారం స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అలాగే జూలై 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొంటున్నట్లు సమ్మె నోటుసును విద్యాశాఖ కార్యాలయంలో అందించారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ అధ్యక్షురాలు పి.వరలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు తక్షణం జీతాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకురాళ్ళు ఈ.అనంతలక్ష్మి, ఎం.మహాలక్ష్మి, మంగాలక్ష్మి, సీఐటీయూ మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఓటర్లు అధికంగా ఉంటే కొత్త పోలింగ్ కేంద్రాలు

ప్రత్తిపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఓటర్లు అధికంగా ఉంటే కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటైర్నింగ్ అధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు చెప్పారు. ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో, పోలింగ్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఏదైనా పోలింగ్ కేంద్రంలో 1150మందికి మించి ఓటర్లు ఉంటే కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ కె.పుణ్యవతి, రాజకీయ పార్టీ ప్రతినిధులు సింగిలిదేవ్ సత్తిరాజు, ధర్నాల కోట శ్రీను, మదినే బాబ్జి, రొంగల ఈశ్వరరావు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి

కిర్లంపూడి, జూలై 3(ఆంధ్రజ్యోతి): 85శాతం కన్నా ఎక్కువ మొలకశాతం ఉన్న నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని మండల వ్యవసాయ అధికారిని నాగం సుధా మాధురి అన్నారు. మండలంలోని విత్తన షాపుల్లో ఆమె తనిఖీలు చేశారు. షాపుల వద్ద ధరలు పట్టిక తప్పనిసరిగా ఉంచాన్నారు. రైతుకు విత్తనం కొనుగోలు రశీదు ఇవ్వాలన్నారు. రైతులు విత్తనశుద్ధి చేసిన తర్వాత నాటుకుంటే తెగుళ్లను నివారించవచ్చన్నారు.

సాగు భూములకు పట్టాలివ్వాలి

ప్రత్తిపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు మండలంలో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మానుకొండ లచ్చబాబు డిమాండ్ చేశారు. ధర్మవరంలో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ధాల తరబడి పేదలు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు లేకపోవడం వల్ల సాగుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యపై 21న లిబరేషన్ ఉద్యమం చేపట్టనుందని తెలిపారు. సమావేశంలో అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘ ప్రతినిధులు గుడాల వెంకటలక్ష్మి, అనుసూరి లక్ష్మి, గొల్లపల్లి కామరాజు, వల్లూరి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులకు అండగా ఉంటాం

తుని రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పోలవరం ఎడమ కాలువ నిర్మాణంలో భాగంగా ఇళ్లు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు. పునరావాస కాలనీలో ఇళ్లు కోల్పోయిన వారికి పట్టాల పంపిణీ తునిలో చేపట్టగా ఎమ్మెల్యే దివ్య హాజరై ఇళ్లస్థలాల పట్టాల పంపిణీ చేపట్టారు. రెండు పునరావాస కాలనీల్లో నిర్వాసితులకు స్థలాలు కేటాయించినట్లు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అశోక్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకుడు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, పోతల రాంబాబు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గండేపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలో బొర్రంపాలెం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న మల్లేపల్లి గ్రామానికి శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ వీరభద్రరావు, గండేపల్లి ఏఈ కిరణ్ కిషోర్ తెలిపారు. బొర్రంపాలెంలో ఇండస్ట్రీస్‌కి విద్యుత్తుసరఫరా ఉండదన్నారు.

కోటనందూరు పరిధిలో...

కోటనందూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): కోటనందూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ విద్యుత్‌లైన్ మరమ్మతులు చేస్తున్న కారణంగా శుక్రవారం ఉదయం 7నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విత్యుత్ నిలుపుదల చేస్తున్నామన్నారు. టిజెనగరం,బొద్దవరం, ఇండుటపల్లి తదితర గ్రామాల్లో సరఫరా ఉండదని ఏఈ వీరభద్రరావు తెలిపారు.

జగ్గంపేట పరిధిలో..

జగ్గంపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): శుక్రవారం 33కేవీ రాజపూడి ఫీడర్‌లో చెట్లు నరికివేత, మరమ్మతుల కారణంగా 11కేవీ మల్లిసాల ఫీడర్, కాట్రావులపల్లి లోకల్ ఫీడర్‌లో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్ ఏఈ వీరభద్రరావు తెలిపారు. గోకవరం రోడ్, టీచర్స్ కాలనీ, ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసులకు, పోలీస్‌స్టేషన్‌కు, నీలాజాలంపేట, నెహ్రూకాలనీ, సంజీవ్‌కాలనీ, శ్రీరామ్‌నగర్, బ్రహ్మలకాలనీ, కాట్రావుపల్లి, ఆక్వా సర్వీస్‌లకు రాజపూడి,కొత్తూరు, మల్లిశాల, వెంగయమ్మాపురం, గోవిందపురం, కృష్ణాపురం, సీతారామపురం, జేహెచ్‌సీ, గొల్లగుంట, గుర్రంపాలెం, బావవరం, కాండ్రేగుల సరఫరా ఉండదన్నారు.

బహిరంగ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం నెం.225/2025-జి-1 తేదీ:02.07.2025

ఇందుమూలముగా యావన్మందికి తెలిజేయునది ఏమనగా కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ దిగువ తెలిపిన మాస్టర్ ప్లాను రోడ్లు అనగా 1. ముమ్మిడి వారి వీధి, టూ టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర 2. జవహర్ వీధి, 3. నాగేశ్వరరావు వీధి 4. దేవాలయం వీధి, 5. కొండబాబు మార్గ్, పెర్రాజుపేట 6. నాగేశ్వరరావు స్ట్రీట్ 7. చిక్కాలావారి స్ట్రీట్, జగన్నాధపురం 8. తిలక్ స్ట్రీట్ 9.గుడారి గుంట రోడ్డు, పావురాల తూము 10. సుభాష్ రోడ్డు or మెయిన్ రోడ్డు 11. స్టేడియం రోడ్డు 12. వల్లభాయి 13. మిలిటరీ రోడ్డు, పల్లం రాజు నగర్ స్ట్రీట్ నందు భవిష్యతులో అభివృద్ధి చేయవలిసిన రోడ్ల నిమిత్తము ప్రైవేటు వ్యక్తులకు సంబందించిన స్థలములు అవసరమైనందున ఆయా వ్యక్తులు ముందుకు వచ్చి పైతెలిపిన రోడ్ల విస్తరణలో పోవుచున్న స్థలములను నగరపాలక సంస్థకి స్వాధీనపరచుటకు తద్వారా వారికి ప్రత్యామ్నాయంగా నష్టపరిహారమునకు Transferable Development Right Certificate (TDRC) online ద్వారా దరఖాస్తు చేసుకొనియున్నారు.

ఇందు పై ప్రస్తుతము అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No. 119 MA&UD, Dept, Dt.28-03-2017, G.O.Ms.No. 180, MA&UD, Dept Dt.01-10-2020 మరియు తదిపరి ఉత్తర్వులు G.O.Ms.No. 4, MA&UD, Dept Dt.09.01.2025 లను అనుసరించి రోడ్డు విస్తరణకు కావలిసిన స్థలమును స్వాధీనపరుచుకుని Transferable Development Right Certificate (TDRC) జారీ చేయుటకు అవకాశము కల్పించబడినది. మరియు సదరు Transferable Development Right Certificate ను జారీచేయుటకు సదరు దరఖాస్తులను సవివరముగా పరిశీలించి ఈ క్రింది తెలుపబడిన దరఖాస్తుదారులకు Transferable Development Right Certificate ల కొరకు TDR కమిటీ వారి నిర్ణయముకు లోబడి జారీ చేయబడునని తెలియచేయడమైనది.

S. No	Name of the Applicant	Location of the Site Affected	Survey Number	Extent Affected in Road Widening as Per Master Plan/ Area Development Plan in (Sq.m)	Master Plan Road/Area Development Plan Road/Connecting Road	Application Number/ date	Urban/ Rural	Remarks
1	Smt. BURRA VENKATA RAMANAMMA/015192	NEAR TWO TOWN POLICE STATION MUM-MIDIVARI STREET	1039/1	47.00	Master Plan	015192 & 29/05/ 2025	Urban	
2	Nelakanti Venkata kanaka Naga Sai Suryanarayana Murthy /14760	Jawahar Street	1217	22.08	Master Plan	14760 & 14/05/ 2025	Urban	
3	Nelakanti V M Surya Bhagavanji /14761	Jawahar Street	1217	15.46	Master Plan	14761 & 14/05/ 2025	Urban	
4	Badam Venkata Subrahmanyam /015193	Nageswa rarao Street	781	17.65	Master Plan	015193 & 29/05/ 2025	Urban	
5	Pydah Prabhavathi /016344	Temple Street	57 (P)	18.01	Master Plan	016344 &26/06/ 2025	Urban	
6	Maurya Chandra & Pydah 016311	Temple Street	57 (P)	18.01	Master Plan	016311 26/06/ 2025	Urban	
7	1.PYDAH VISWANADHA KUMAR 2. PYDAH SUBHRAMANAYA JAGANADHA SATYA PRASAD /14628	Konda Babu Marg, Perraju Peta	151/2	1691.32	Master Plan	14628 & 12/05/ 2025	Urban	
8	Sri Grandhi Surya Venkateswara Rao, Smt. Grandhi Nagamani, Sri Grandhi Sri Viswanadth, Smt.Grandhi Kavya,	Nageswa ra Rao Street	1026 Part	29.73	Master Plan	016476 & 30/06/ 2025	Urban	
9	G VEERA VENKATA SATYA GAN-GADHA RA RAO /16445	CHIKKALAVARI STREET, Jagannaickpur	695	37.29	Master Plan	016445 & 30/06/ 2025	Urban	
10	GADUGOYALA RAMESH /16444	TILAK STREET	877	32.45	Master Plan	016444 & 30/06/ 2025	Urban	
11	RVV STYA-NARAYANA MURTY /16443	Godariguntaroad, pavurala-tumu	1974	30.93	Master Plan	016444 & 30/06/2025	Urban	
12	Nirmal Chandu Patri	Subash Road	175 Part	49.18	Master Plan	016479 & 30/06/2025	Urban	
13	SRI. NALLAM UDAYA BHASKAR / 16481	STADIUM ROAD, RAMANAYYAPETA	84	13.61	Master Plan	016481 & 30/06/2025	Urban	
14	Chintakula Sai Babu /16510	Vallabhai Street, near GIDE hospital	10/1A part	86.96	Master Plan	16510 & 30/06/2025	Urban	
15	Naga Bhyravamuthy semakurthy	Millatary Road, Pallamraju nagar	129/3P	43.19	Master Plan	02-07-2025	Urban	

పైన తెలిపిన దరఖాస్తుల విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 07 రోజులలోగా ఈ క్రింది సంతకము దారునకు లిఖిత పూర్వకముగా ఆఫీసు పని వేళలలో అందజేయవాల్సినదిగా కోరడమైనది.

కమీషనర్
కాకినాడ నగరపాలక సంస్థ



జేఎన్‌టీయూకే ప్రాంగణం
గవర్నర్ అబ్దుల్ నజీర్

విద్యకు..పట్టాభిషేకం!

- నేడు జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం.. 4 వేల మందికి పట్టాలు
- హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్.. పూర్తయిన ఏర్పాట్లు
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

జవహర్‌లాల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్‌టీయూకే).. ఈ పేరు తెలియని విద్యార్థులుండరు.. అక్కడ చదవడమే ఒక హోదా.. ఒక గౌరవం.. ఆ గౌరవాన్ని ఎంతోమంది విద్యార్థుల దక్కించుకున్నారు.. ఆ చల్లని నీడలో ఎదిగారు.. ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.. నేడు 11వ స్నాతకోత్సవం సందర్భంగా మరింత మంది విద్యార్థులకు పట్టాభిషేకం చేయనున్నారు.. సుమారు 4 వేల మంది విద్యార్థులు పట్టాలు అందుకోనున్నారు.. వర్సిటీ కులపతి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్నారు.. ఇక్కడే చదువుకుని ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం మరో ముఖ్య అతిథిగా హాజరై గౌరవ డాక్టరేట్ అందుకోనున్నారు.. స్నాతకోత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. వర్సిటీ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. 6

జాతీయ రహదారిపై ప్రమాదం

- ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు
- కారు టైరు పేలి డివైడర్‌ను ఢీకొని
- అవతలి వైపు వెళ్తున్న కారును ఢీకొన్న వైనం
- మృతుడు పాలకొల్లు వాసి
- నుజ్జునుజ్జు అయిన కార్లు - 7వ పేజీలో..

గాయపడిన మహిళ

ప్రమాద దృశ్యం

అమ్మయ్యా!

10న రెండో విడత తల్లికి వందనం

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

తల్లికి వందనం పథకానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా అర్జీలు వేలల్లో వచ్చాయి. గత నెల ప్రభుత్వం ప్రకటించిన అర్హుల జాబితాలో తమ పేర్లు లేని నేపథ్యంలో 60,670 మంది తల్లులు కొత్తగా దరఖాస్తు చేశారు. అత్యధికంగా కాకినాడ జిల్లాలో 22,329 అర్జీలు వచ్చాయి. తొలి జాబితాలో పేర్లు లేని వారికి ఈనెల 10న ప్రభుత్వం డబ్బులు జమ చేయనుంది. ఈ మేరకు వేలల్లో పోటెత్తిన అర్జీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఆధార్ సీడింగ్, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ బిల్లుల విభాగంలో పేర్లు లేని వారి వివరాలు మరోసారి తనిఖీ చేస్తున్నారు. పునఃపరిశీలనలో అర్హత సాధించిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపుతున్నారు.

60,670 అర్జీలు..

ఉమ్మడి జిల్లాలో అనేక కుటుంబాలు అనర్హత జాబితాలోకి వెళ్లి పోయాయి. ఇంట్లో విద్యార్థులు ఉన్నా పలు కారణాలతో ఆయా తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. వీరందరి కోసం ప్రభుత్వం మళ్లీ కొత్తగా గడువు పొడిగించింది. అర్హత ఉండీ పథకం వర్తించకపోతే దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. వీటిని పరిశీలించి అర్హత ఉందని తేలితే జూలై 10న తల్లుల ఖాతాల్లో మళ్లీ డబ్బులు జమ చేస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలాదిమంది తల్లులు భారీగా అర్జీలు దాఖలు చేశారు. ఉమ్మడి జిల్లాలో 1,271 సచివాలయాల పరిధిలో 60,670 అర్జీలు పోటెత్తాయి. ఇందులో ఒక్క కాకినాడ జిల్లాలోని 620 సచివాలయాల పరిధిలో 22,392 వరకు అర్జీలు వచ్చాయి. ఇందులో విద్యుత్ బిల్లులు, కార్లు, ఆధార్, హౌస్ మ్యాపింగ్ సమస్యలతో పథకానికి అర్హత సాధించకపోవడంతో మళ్లీ అర్జీలు చేసిన తల్లులు 21,421 మంది ఉన్నారు. 533

చాలామంది షాక్ తిన్నారు..

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అర్జీల్లో ఎక్కువ దరఖాస్తులు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నందున పథకం నుంచి తొలగించారని, తమను అర్హులుగా గుర్తించాలని 533 మంది, ఆదాయపు పన్ను ఎప్పుడో చెల్లించామనే సాకుతో పథకం రాలేదని,తిరిగివ్వాలని 438 మంది విన్నవించారు. తూర్పుగోదావరి జిల్లాలో 20,797 మంది వివిధ కారణాలతోను, ఐటీ సమస్యతో 572, ప్రభుత్వ ఉద్యోగాల విభాగంలో తీసేసిన తమను పథకంలో చేర్చాలంటూ 454 మంది అర్జీలు దాఖలు చేశారు. కోనసీమ జిల్లాలో వివిధ విభాగాల కింద పథకం రానందున తిరిగి ఇవ్వాలంటూ 15,644 మంది, ఐటీ సమస్య పేరుతో 582, ప్రభుత్వ ఉద్యోగం ఉందనే కారణంతో పథకం ఇవ్వలేదని, కానీ తమ ఇంట్లో అటువంటి వారు లేరని 229 మంది దరఖాస్తు చేశారు. ఇలా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో మూడు విభాగాల్లో 60,670 అర్జీలు దాఖలయ్యాయి. వీటిని ఎప్పటికప్పుడు వివిధ దశల్లో అధికారులు పరిశీలించడం ప్రారంభించారు. త్వరలో నూరు శాతం పునఃపరిశీలన జరగనుంది.

- తల్లుల ఎదురుచూపులు
- 'తల్లికి వందనం' వినతుల వెల్లువ
- ఉమ్మడి జిల్లాలో అనర్హుల అర్జీలు
- 60,670 మంది తల్లుల విజ్ఞప్తులు
- కాకినాడలో 22,329
- తూర్పుగోదావరి 21,823
- కోనసీమ జిల్లాలో 16,455
- అధికారుల రీవెరిఫికేషన్
- అర్హులకు 10న డబ్బులు జమ

శాతం విద్యుత్ బిల్లుకు సంబంధించినవే ఉన్నాయి. తమకు 302 యూనిట్లే విద్యుత్ ఖర్చయిందని, అయినా పథకం అందలేదని అర్జీల్లో ప్రస్తావిస్తున్నారు. కొందరైతే తమ సరాసరి విద్యుత్ బిల్లు వినియోగం 246 యూనిట్లే అని, అయినా పథకం ఇవ్వలేదని వాపోయారు. పథకం వర్తించ నివారు ఉమ్మడి జిల్లాలో విద్యుత్ కార్యాలయాల వద్దకు వెళ్లి ఏడాది విద్యుత్ వినియోగ బిల్లులు సైతం అర్జీలకు జత చేశారు. తమ పేరుపై అనేక విద్యుత్ మీటర్లు సీడింగ్ అయి ఉన్నాయని.. వాటన్నింటిని తొలగించాలనే అర్జీలు వచ్చాయి. అధిక విద్యుత్ బిల్లులకు సంబంధించిన అర్జీలను అధికారులు తిరస్కరిస్తున్నారు. తమకు ఎప్పుడో కారు ఉండేదని, దాన్ని విక్రయించేసి మూడేళ్లు అయినా కారు పథకం తీసేశారని, తమను చేర్చాలని అనేక అర్జీల్లో తల్లులు ప్రస్తావించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సైతం అర్జీలు దాఖలు చేశారు. తమ ఇళ్లు ఎక్కువ విస్తీర్ణంలో లేదని.. తిరిగి పథకంలో చేర్చాలంటూ మరికొన్ని అర్జీలు దాఖలయ్యాయి.

అందరికీ రెండో విడత

రాష్ట్ర ప్రభుత్వం గత నెల 13న తల్లికి వందనం పథకాన్ని అమలుచేసింది. కాకినాడ జిల్లాలో 2,28,781 మంది విద్యార్థులకు సంబంధించి 1,49,403 మంది తల్లుల ఖాతాల్లోకి రూ.297 కోట్లు, కోనసీమ జిల్లాలో 1,70,869 మంది విద్యార్థులకు సంబంధించి 1,12,419 మంది తల్లుల ఖాతాల్లో రూ.222 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 1,88,726 మంది విద్యార్థులకు సంబంధించి 1,23,779 మంది తల్లుల ఖాతాల్లో రూ.245 కోట్లు వెరసి ఉమ్మడి జిల్లాలో 5,88,378 మంది విద్యార్థులకు సంబంధించి 3,85,601 మంది తల్లుల ఖాతాల్లో రూ.764 కోట్లు జమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో కేవలం ఒక కుటుంబంలో ఒక విద్యార్థికే డబ్బులు జమ చేయగా సీఎం చంద్రబాబు ఆదే శాలతో ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ డబ్బులు జమయ్యాయి. ఇదిలా ఉండగా రెండో విడత తల్లికి వందన ఈనెల 10వ తేదీన జమచేయనున్నారు. పునఃపరిశీలనతో అర్హత సాధించిన వారికి, ఈ కొత్త విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు, పది పాసై ఇంటర్‌లో చేరిన విద్యార్థులకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల పరిధిలో 9,10 ఇంటర్ తరగతుల్లో చదువుతున్నవారికి ఆ రోజే నిధులు జమకానున్నాయి.

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్ద స్విచ్ఛాన్ చేసి.. పుష్కర కాలువలో పువ్వులు చల్లుతున్న మంత్రి నిమ్మల తదితరులు

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం

పుష్కర కాలువకు నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల

సీతానగరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి గురువారం పుష్కరకాలువకు నీరు విడుదల చేసి మాట్లాడారు. జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.18 వేల కోట్ల బకాయిలను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించడమే ఇందుకు నిదర్శనమన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల నుంచి పుష్కర కాలువ ద్వారా లక్ష నలభై వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. జలవనరుల ప్రాజెక్టులను అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రాజెక్టులపై గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా రైతులు 4 లక్షల ఎకరాల్లో సాగు చేయలేదన్నారు.పురుషోత్తపట్నం ఏఈ వినోద్ కుమార్ మాట్లాడుతూ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి పుష్కర కాలువల ద్వారా పుష్కర ఆయకట్టుకు నీరందించడం జరుగుతుందన్నారు. 10 పంపులు ఆన్‌చేయడం జరిగిందని ఏలేశ్వరం స్కీమ్ నింపడంతోపాటు పుష్కర ఆయకట్టుకు నీరందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పుష్కర పనులు జరుగుతున్నందున పురుషోత్తపట్నం ప్రాజెక్టు ద్వారా 1,85,000 ఎకరాల పుష్కర ఆయకట్టుకు నీరందుతుందన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకలక్ష్మి, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి స్విచ్ఛాన్ చేశారు.ఐదేళ్లకు పైగా మూలనపడి ఉన్న పురు షోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి పుష్కర కాలువకు నీరు ఉవ్వెత్తున ఎగసిపడింది. ఒక్కసారిగా కాలువలో ఉరుకులు పరుగులు పెట్టింది. అంతకు ముందు మంత్రి నిమ్మల తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడి ఎత్తిపోతల పథకం, పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలం పట్టిసీమ ఎత్తిపోతల పథకాల నుంచి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ తుని సర్కిల్ ఎస్ఈ బి. ఏసుబాబు, ఎస్ఈ (హెడ్‌వర్క్స్) రెడ్డి రామచంద్రరావు, ఈఈ పీవీఎస్ఎస్.రంగారావు డీఈ సీహెచ్.కోటేశ్వరరావు, ఏఈఈలు వినోద్, సుమంత్, నాయకులు బాలకృష్ణ, చిట్టూరి రంగారావు, గెడ్డ తిమ్మారావు, గద్దే సురేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

రొయ్యపై తెగుళ్ల దాడి!

- వైట్‌కట్, విబ్రో వంటి వైరస్‌లతో ఆక్వాకు తీవ్ర నష్టం
- వైట్‌కట్‌తో ఎదుగుదల మందగిస్తున్న రొయ్య
- తెగులు సోకిన రొయ్యలను పట్టేస్తున్న రైతులు
- మందులు సరఫరా చేసి తెగుళ్లను నివారించాలని ఆక్వా రైతుల డిమాండ్

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

వరుస తెగుళ్లబారిన పడుతున్న ఆక్వా సేద్యం కారణంగా రైతులు కుదేలవుతున్నారు. ఒకవైపు జల కాలుష్యం. మరోవైపు తెగుళ్ల బెడద, ఇంకోవైపు విద్యుత్ కోతలు వంటి అనేక సమస్యలతో ఆక్వాసేద్యం చేస్తున్న రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. శ్రమించి పండించిన రొయ్యల ఉత్పత్తులకు బహిరంగ విపణిలో ధరలు కూడా తగ్గిపోతుండడం వల్ల నష్టాలు చవిచూస్తున్నారు. గత కొన్ని నెలల నుంచి రొయ్యలు ఉత్పత్తులపై వైరస్, వైట్‌కట్, విబ్రో వంటి తెగుళ్ల తీవ్రంగా సోకుతున్నాయి. ఫలితంగా కొన్ని రొయ్యలు చనిపోయి నేలనంటేస్తున్నాయి. వైట్‌కట్ సోకిన రొయ్యలు మాత్రం ఆహారం తీసుకోకపోవడం వల్ల ఎదుగదల మందగించడం, సత్తువ కోల్పోయి చనిపోవడం వంటి పరిణామాలు ఆక్వా రైతాంగాన్ని తీవ్రంగా నష్టాలకు గురిచేస్తున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని మండలాలతోపాటు ప్రస్తుతం ఆక్వా సేద్యం జరుగుతున్న వేలాది ఎకరాల రొయ్యల చెరువులపై వరుస తెగుళ్ల దాడి తీవ్రమైంది. ముఖ్యంగా వైట్‌కట్, విబ్రో తెగుళ్ల వల్ల వంద కౌంట్‌లోనే పట్టేసి అయినకాడకు అమ్మేస్తున్నారు. ఫలితంగా చెరువుల్లో సాగుచేసిన రైతులకు అపారమైన నష్టం కలుగుతుంది. దీనికితోడు ప్రస్తుతం కాల్వల ద్వారా సరఫరా అవుతున్న నీటితో పాటు చెరువులు ఉండే ప్రాంతాల్లో జల కాలుష్యం తీవ్రం కావడంతో అదే నీటిని తిరిగి ఆక్వా రైతులు చెరువులకు పెట్టడం వల్ల వివిధ రకాల వైరస్ రొయ్యల పంటపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని ఆక్వా రైతులు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని కాకినాడ, కోనసీమ జిల్లాలో ఉన్న రొయ్యల హేచరీల ద్వారా ఉత్పత్తి అవుతున్న రొయ్య సీడు ఈ ప్రాంత ఆక్వా సేద్యంలో ఆశించిన మేర ఫలితాలు ఇవ్వడం లేదనేది రైతుల ఆవేదన. ఈ సీడులో నాణ్యత తగ్గిపోవడంతోపాటు జల కాలుష్యానికి గురై ఎదుగుదల మందగిస్తోంది. దాంతో చెన్నై ప్రాంతం నుంచి సీడును దిగుమతి చేసుకుని ఆక్వా సేద్యం చేయడం రైతులకు తీవ్ర ఆర్థికభారంగా మారుతుందనేది వారి ఆవేదన. ప్రస్తుతం ఎరువులు, వివిధ రకాల మందులతో పాటు విద్యుత్ చార్జీలు పెరిగిపోవడం వంటి పరిస్థితులు రైతులను మరింత కుదేలు చేస్తోంది. ప్రభుత్వం ఆక్వా చెరువులకు విద్యుత్ సరఫరాలో భారీగా కోతలు విధించడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా జనరేటర్లు వినియోగించి ఏరియేటర్లు వాడడం వల్ల రైతులకు తీవ్ర నష్టంగా మారింది. ప్రస్తుతం విద్యుత్ సబ్సిడీ విధానంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని ఆక్వా సేద్యం చేసే రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం తెగుళ్ల వల్ల నష్టపోతున్న ఆక్వారంగానికి నిపుణులైన శాస్త్రవేత్తలు వాటిని పరిశీలించి తెగుళ్ల నివారణ విషయంపై ఆక్వా రైతులను చైతన్యవంతుల్ని చేయాలని రైతులు కోరుతున్నారు.

తెగుళ్లతో కుదేలయ్యాం :

- బసవా సింహాద్రి, ఆక్వా రైతు

ఇటీవల ఆక్వా చెరువులో వైట్‌కట్ సహ వివిధ రకాల తెగుళ్ల సోకడం వల్ల రొయ్యలు ఎదుగుదల గణనీయంగా పడిపోయింది. దాంతో ఫీడు వాడినప్పటికీ ఫలితం లేకపోవడంతో 110 కౌంట్‌లోనే రొయ్యలను పట్టేసి అయినకాడకు విక్రయించాను. నేను ఏడు ఎకరాలు ఆక్వా సేద్యం చేశాను. అయితే తెగుళ్ల బారిన పడడంతో లక్షల్లో నష్టాన్ని చవి చూడాల్సి వచ్చింది. విద్యుత్ సరఫరాలో ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆదుకోవాలి.

నాణ్యమైన సీడు దొరకడమే లేదు

- రుద్రరాజు కాశీవిశ్వనాథరాజు



ఆక్వా రైతులకు నాణ్యమైన సీడు ఈ జిల్లాలో దొరకడం లేదు. ఇతర రాష్ట్రాల నుంచి సీడును కొనుగోలు చేస్తున్నాం. జలకాలుష్యం, ఇతర సమస్యలతో విబ్రో, వైట్‌కట్ వంటి వైరస్‌ల దాడి ఎక్కువైంది. ఫలితంగా సాగు చేస్తున్న రైతులు పంట నష్టపోవాల్సిన పరిస్థితులు కోనసీమలో నెలకొన్నాయి. తెగుళ్ల నివారణ మందులను ప్రభుత్వం సరఫరా చేయాలి.

తొండవరంలో గురువారం విలేకర్లతో మాట్లాడుతున్న ఎంపీ హరీష్

బాలయోగి చిరకాల వాంఛ త్వరలోనే నెరవేరుస్తాం!

కోనసీమ రైల్వే ప్రాజెక్టు భూసేకరణపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం : ఎంపీ హరీష్

అంబాజీపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): తన తండ్రి మాజీ లోక్‌సభ స్పీకర్ దివంగత జీఎం బాలయోగి చిరకాలవాంఛ కోనసీమ రైల్వేను త్వరలో పూర్తిచేసి ఈ ప్రాంత వాసులకు రైల్వేకూత వినిపిస్తామని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి అన్నారు. అంబాజీపేట మండలం తొండవరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ పాల్గొని అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కోటిపల్లి నర్సాపురం రైల్వేలైను మార్గం పూర్తిచేయడానికి ఉన్న అడ్డంకులు ఒక్కొక్కటి తొలగుతున్నాయని, హైకోర్టు ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్టు ఎంపీ తెలిపారు. ఈ తీర్పుతో రైల్వే పనులు ప్రక్రియ తిరిగి త్వరితగతిన చేపట్టేలా కృషిచేస్తామన్నారు. రైతులు నష్టపోకుండా వారికి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కోనసీమ ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే ప్రాజెక్టు పూర్తిచేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు.

గంటిపెదపూడి, ఉడిమూడి లంక గ్రామాల్లో గోదావరి వరదల సమయంలో తీసుకోవల్సిన అంశాలపై అవగాహన కల్పిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం

వరదల సమయంలో మనల్ని మనమే కాపాడుకోవాలి

- విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన
- లంకగ్రామాల్లో మాక్‌డ్రిల్ చేసిన ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు

పి.గన్నవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): లంక గ్రామాల్లో విపత్తులు సంభవించిన సమయంలో సహాయం కోసం వేచి చూడకుండా మొదటగా మనల్ని మనమే కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. వచ్చేది వరదల కాలం కావడంతో పలు కీలక అంశాలను 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు గురువారం ఉడిమూడి, గంటి పెదపూడి లంకగ్రామాల ప్రజలకు ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ భూపేంద్రకుమార్ ఆధ్వర్యంలో స్వయంగా మాక్‌డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. మొదటగా వరదల సమయంలో వచ్చే ముందు మన ఇంట్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరదల అనంతరం తీసుకోవల్సిన జాగ్రత్తలు, గుండెపోటు వస్తే ఆసుపత్రికి వెళ్లే వరకు ఫస్ట్‌ఎయిడ్ ఎలా చేయాలి తదితర అంశాలను మాక్‌డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. అంతేకాకుండా మనల్ని మనం ఎలా కాపాడుకోవాలని అనే అంశంపై లంకగ్రామస్తులతో మాక్‌డ్రిల్ చేయించారు. అలాగే తుఫానుల సమయంలో, భారీ వర్షాలు సమయంలో పడే పిడుగులు నుంచి ఎలా బయటపడాలి, భూకంపాలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నదీపాయపై రాకపోకలు సాగించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలను మాక్‌డ్రిల్ ద్వారా చేసి చూపించారు. రాబోయేది వరదలకాలం కావడంతో లంకగ్రామస్తులు నదీపాయలు దాటే సమయంలో లైఫ్‌జాకెట్లు ధరించి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.శ్రీపల్లవి, ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బంది వి.శ్రీనివాస్, గోపాలపల్లి వెంకటేష్, ఆర్ఐ డాంగే, వీఆర్వో భగవాన్ పాల్గొన్నారు.

నగరంలో ఎలిమెంటరీ స్కూలు పరిశీలిస్తున్న డీఈవో

10న మెగా పేరెంట్స్‌డే

ఘనంగా నిర్వహించాలని డీఈవో పిలుపు

మామిడికుదురు, జూలై3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 10వ తేదీన జరిగే మెగా పేరెంట్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా పిలుపునిచ్చారు. గురువారం ఆయన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు ప్రాథమిక పాఠశాలను పరిశీలించి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో చిన్నారులతో ముచ్చటించి మధ్యాహ్న భోజన పథక వంటకాలను పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రలో భాగంగా విద్యార్థులందరికీ కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఇంకా మెగా పేరెంట్స్‌డే సమావేశానికి ప్రతీ విద్యార్థి యూనిఫాం వేసుకుని వచ్చేవిధంగా చూస్తున్నామన్నారు. ఆయన వెంట హెచ్ఎంలు పి.సోమశేఖరరావు, భావిశెట్టి నాగేశ్వరరావు, వై.శ్రీదేవి తదితరులు ఉన్నారు.

విద్యకు పట్టాభిషేకం

వేదికపై స్నాతకోత్సవ రిహార్సల్స్ చేస్తున్న వీసీ, ఇతర అధికారులు

- నేడు జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం
- హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం
- ఏర్పాట్లు పూర్తి.. రిహార్సల్స్‌లో పాల్గొన్న వీసీ

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అతిపెద్ద సాంకేతిక విశ్వవిద్యాలయమైన కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవం నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. గతేడాది జనవరి 31న పదో స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ ఏడాది 11వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమం నిర్వహణకు విశ్వవిద్యాలయ కులపతి, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ఏపీఎస్సీహెచ్ఈ చైర్మన్ కె.మధుమూర్తి ఆమోదం తెలిపారు.

గవర్నర్‌కు ఆహ్వాన పత్రిక

2008లో విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకున్న జేఎన్టీయూకే మొదటి ఉప కులపతిగా అల్లం అప్పారావు, రెండో వీసీగా జి.తులసీరామ్ దాస్, 3వ వీసీగా వీఎస్ఎస్ కుమార్, 4వ వీసీగా ఎం.రామలింగరాజు, 5వ వీసీగా జీవీఆర్ ప్రసాదరాజు, కొంతకాలం ఇన్చార్జి వీసీగా కేవీఎస్‌జీ మురళీకృష్ణ పనిచేశారు. ప్రస్తుతం 6వ వీసీగా ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ కొనసాగుతున్నారు. స్నాతకోత్సవానికి కులపతి హోదాలో హాజరుకావాలని వీసీ ఆధ్వర్యంలోని బృందం గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రిక అందించింది. మాజీ ఉపకులపతి అల్లం అప్పారావు హయాంలో జేఎన్టీయూకే 1వ, డాక్టర్ జి.తులసీరామ్‌దాస్ హయాంలో 2, 3, 4 స్నాతకోత్సవాలను, వీఎస్ఎస్ కుమార్ హయాంలో 5, 6 ఎం.రామలింగరాజు హయాంలో 7వ, ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు హయాంలో 8, 9,10 స్నాతకోత్సవాలు నిర్వహించారు. 11వ స్నాతకోత్సవాన్ని ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పట్టాల ప్రదానం ఇలా..

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్-41,258, బి.ఫార్మసీ-2,081, బీబీఏ-115, ఫార్మ్-డి-274,బీఆర్క్-83.. మొత్తం యూజీలో 43,811(ఒరిజినల్‌డిగ్రీ) పట్టాలు ప్రదానం చేయనున్నారు. ఎంటెక్-1659, ఎంబీఏ- 3,797, ఎంసీఏ-1,115, ఎం.ఫార్మసీ-458.. మొత్తం పీజీలో 7,029 ఓడీ పట్టాలు, 40మంది విద్యార్థులకు బంగారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులను, 99మందికి పీహెచ్‌డీ పట్టాలను అతిథులు అందజేస్తారు. స్నాతకోత్సవంలో పట్టాలు తీసుకునేందుకు 4వేలమంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం.

హాజరయ్యే అతిథులు

- జేఎన్టీయూకే కులపతి, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారు.
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా విచ్చేసి స్నాతకోత్సవ ఉపన్యాసం ఇస్తారు.
- మాజీ ఉప కులపతులు, పాలకమండలి సభ్యులు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఉన్నత విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని అధికారులు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులను ఆహ్వానించారు.

కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్

స్నాతకోత్సవంలో నేడు ప్రదానం

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): అమెరికాలోని బోస్టన్ గ్రూపు చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం(సుబు కోట) శుక్రవారం నిర్వహించే కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జేఎన్టీయూకే గౌరవ డాక్టరేట్‌ను అందజేయనున్నారు. ఈయన స్వస్థలం విజయవాడ. తండ్రి కోట నాగేశ్వరరావు సహకార సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేయగా తల్లి కనకదుర్గాంబ గృహిణి. ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. ఆయన కాకినాడలో ఇంజనీరింగ్, ఖరగ్‌పూర్ ఐఐటీలో పీజీ పూర్తి చేశారు. 1971లో న్యూయార్క్‌లోని బఫెలోలో పాస్‌వర్డ్ సిస్టమ్ విభాగాన్ని, 2003లో ఎన్ఈడీ ఎనర్జీని, 2013లో సౌత్‌బోరోమాస్‌ను స్థాపించారు. ప్రస్తుతం బోస్టన్ గ్రూపు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

విద్యార్థులకు మరిచిపోలేని వేడుక

ప్రతి విద్యార్థి జీవితంలో మరిచిపోలేని వేడుక ఇది. అమెరికాకు చెందిన బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తాం. కులపతి హోదాలో హాజరవుతున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్ విద్యార్థులకు పట్టాలు, పతకాలు, పరిశోధక విద్యార్థులకు పీహెచ్‌డీ పట్టాలు అందజేస్తారు. స్నాతకోత్సవాన్ని ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లుచేస్తున్నాం.

-సీఎస్ఆర్కే ప్రసాద్, ఉపకులపతి

నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక

సామర్లకోట,జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జేఎన్‌టీయూకే స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు శుక్రవారం కాకినాడ జిల్లాకు రానున్నారు. ఉదయం 11.15 గంటలకు వందేభారత్ సూపర్ ఎక్స్‌ప్రెస్ రైలులో సామర్లకోట రైల్వేస్టేషన్‌కు చేరుకోనున్నారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారులకు అమరావతినుంచి గురువారం రాత్రి ఆదేశాలు అందాయి. సామర్లకోట రైల్వేస్టేషన్‌లో కాకినాడ జిల్లా జేసీ రాహుల్‌మీనా, అడిషనల్ ఎస్పీ, పలువురు ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు. ఇక్కడి నుంచి రోడ్డు మార్గం మీదుగా కాకినాడకు చేరుకోనున్నారు. కాకినాడ జేఎన్‌టీయూలో స్నాతకోత్సవం కార్యక్రమాలు ముగిసిన అనంతరం రాత్రి 7.15 గంటలకు కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్ నుంచి గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి విజయవాడ చేరుకుంటారు.

జేఎన్‌టీయూకే ఆవరణలో కార్యక్రమం నిర్వహణకు ప్రత్యేక ఏర్పాటు చేసిన దృశ్యం

స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం: వీసీ

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహించనున్నామని, దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. యూనివర్సిటీ అలూమ్నీ ఆడిటోరియంలో నిర్వహించే స్నాతకోత్సవం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమవుతుందని, ఛాన్సలర్ హోదాలో విచ్చేస్తున్న రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ పట్టభద్రులకు పట్టాలను ప్రదానం చేయనున్నారన్నారు. స్నాతకోత్సవ నిర్వహణకు సంబంధించిన వివరాలను వీసీ వెల్లడించారు. అనంతరం ఆయన స్నాతకోత్సవ రిహార్సల్స్‌ను ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ఉదయ్‌భాస్కర్, మాజీ వీసీ జీవీఆర్ ప్రసాదరాజు తదితర అధికారులతో కలిసి గురువారం నిర్వహించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులు వారికి కేటాయించిన సీట్లలో కూర్చోవాలని సూచించారు. సమావేశంలో రెక్టార్ కేవీరమణ, ఓఎస్డీ కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాద్, డైరెక్టర్లు కృష్ణప్రసాద్, పద్మజారాణి పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్

రాచపల్లిలో సిద్ధమైన 63 నాయినార్ల విగ్రహాలు.. అరుణాచలేశ్వరస్వామి దేవస్థానం

నేటి నుంచి రాచపల్లిలో ఆధ్యాత్మిక సందడి

- అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో 63 మంది నాయినార్ల విగ్రహాల ప్రతిష్ఠ
- వివిధ రాష్ట్రాల నుంచి తరలిరానున్న స్వామిజీలు, ప్రముఖులు

ప్రత్తిపాడు,జూలై3(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో రాచపల్లిలోని అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి దేవస్థానంలో మూడ్రోజులపాటు ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది. శుక్రవారం నుంచి 7వ తేదీ వరకు ఈ ఆలయంలో నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని యజ్ఞయాగాదులు, ఆధ్యాత్మిక సభల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లుచేశారు. తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా నాయినార్ల విగ్రహాలు రాచపల్లి అరుణాచలేశ్వర ఆలయంలోనే ప్రతిష్ఠిస్తుండడంతో దీనికి విశేష ప్రాధాన్యం నెలకొంది. ఇంతకీ ఎవరీ నాయినార్లు అంటే.. తమిళనాడులోని 5-10 శతాబ్దాల మధ్య నివసించిన గొప్ప శివభక్తులే ఈ నాయినర్లు. 13వ శతాబ్దంలో రచించిన తమిళ ప్రబంధం పెరియ పురాణం ప్రకారం వీరు మొత్తం 64 మంది. వీరు శివభక్తి ద్వారా మోక్ష సిద్ధి పొందినట్టు కథనం. నాయినార్లలో రాజుల నుంచి సాధారణ పౌరుల వరకు అన్ని స్థాయిల వారు ఉన్నారు. శివసాన్నిధ్యం చేరడానికి నిష్కలమైన భక్తి తప్ప ఇంకేమీ అవసరం లేదని వీరి కథలు నిరూపించాయి. ఎంతో ఘనచరిత్ర కలిగిన మహాశివభక్తులైన 63మంది నాయినార్లు తమిళనాడులోని ప్రతి శైవాలయంలో దర్శమిస్తారు. ఇప్పుడు రాచపల్లి అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్ఠిస్తున్నారు. ఈనెల 7న ఈ నాయినార్ల విగ్రహాలను వైభవంగా ప్రతిష్ఠిస్తామని ఆలయ వ్యవస్థాపకులు రమణానందస్వామి, నాయినార్ల చరిత్రకారిణి అరుణాచల మాధవి ఆధ్వర్యంలో ఏర్పాట్లుచేపట్టారు. ఇక రాచపల్లిలోని అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి ఆలయం ఆంధ్రా అరుణాచలంగా ప్రసిద్ధి గాంచింది. తమిళనాడులోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరుణాచలాన్ని తలపించేలా భగవాన్ రమణ మహర్షి బోధించిన మార్గంలో పయనిస్తూ రాచపల్లికి చెందిన బ్రహ్మచారులు స్వాములు రమణానంద, లక్ష్మణానంద 1990 ఆగస్టు 15న రాచపల్లి అడ్డురోడ్డు సమీపంలో ప్రజావిరాళంతో నాలుగు ఎకరాల స్థలాన్ని సమకూర్చి రమణ సేవాశ్రమం ఏర్పాటుచేశారు. ఇక్కడ రమణమహర్షి ప్రధాన ఆలయం, ధ్యాన మందిరం వంటివి ఏర్పాటయ్యాయి. అనంతరం ఈ ఆశ్రమాన్ని ఆనుకుని 2019 మార్చి 6న అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి ఆలయాన్ని ఏర్పాటుచేశారు. అరుణాచలేశ్వరస్వామి, అమ్మవార్లతోపాటు ఆలయంలో దక్షిణమూర్తి, గణపతి, కుమారస్వామి, బసవేశ్వర వంటి ఉప ఆలయాలు నిర్మించారు.

కార్యక్రమాల వివరాలిలా..

నాయినార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా మూడ్రోజుల ముందు నుంచి నిర్వహించే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వివిధ రాష్ట్రాల నుంచి స్వామిజీలు, మాతాలు, మఠాధిపతులు తరలిరానున్నారు. 4,5,6 తేదీల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తారు. 7న నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠను పూర్తి చేసిన అనంతరం కుంభాభిషేకం నిర్వహిస్తారు. అరుణాచలానికి చెందిన మాసిలామణి జ్ఞానసంబంధ దేశిక పరమాచార్యస్వామి 27వ శతదానంకు చెందిన స్వామి వారితో నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తారు. ఈ వేడుకలకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, జ్యోతుల నెహ్రూ, చినరాజప్ప, యనమల దివ్య, మాజీ టీటీడీ చైర్మన్ కనుమూరి బాపిరాజు పాల్గొంటారు. నాయినార్ల విగ్రహాలతోపాటు దక్షిణమూర్తి, లక్ష్మి, హయగ్రీవ, సూర్య భగవాన్, కాళభైరవ, గంగామాత విగ్రహాల ప్రతిష్ఠకోసం ఉపాలయాలు నిర్మిస్తున్నారు.

ప్రైవేటు పాఠశాలల హక్కులను కాపాడాలి

- యూపీఈఐఎఫ్ రాష్ట్ర న్యాయ సలహాదారు శ్రీవిజయ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవిజయ్

కాకినాడ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల హక్కులను అధికారులు కాపాడాలని, నిబంధనల పూర్తి పరిశీలన లేకుండా నోటీసులు జారీ చేయరాదని, శాఖాపర చర్యలకు పాల్పడరాదని యునైటెడ్ ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై అధికారుల వైఖరికి నిరసనగా ప్రైవేటు పాఠశాలలను మూసివేసి ఒకరోజు బంద్ పాటించారు. ఈ సందర్భంగా కాకినాడ అశోక్‌నగర్‌లోని ఎంఎస్ఎన్ విద్యాసంస్థల ప్రాంగణంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. యూపీఈఐఎఫ్ రాష్ట్ర న్యాయ సలహాదారు మతుకుమిల్లి శ్రీవిజయ్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అయితే ఈ చట్టంలోని సెక్షన్ 12(1)(సి) ప్రకారం విద్యార్థుల అర్హతలను పరిశీలించాలన్నారు. ఇవేమీ చూడకుండా అడ్మిషన్లు ఇచ్చేయాలని కొందరు అధికారులు ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. షోకాజ్ నోటీసులు జారీ చేయడం, గుర్తింపు రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడటం చేస్తున్నారన్నారు. ఇంకొందరు అధికారులు మార్గదర్శకాలు పాటించకుండా సొంతంగా కమిటీలను నియమించి ఫిర్యాదుల పేరిట పాఠశాలలపై అసంబద్ధంగా తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో 55శాతం పైగా విద్యార్థులకు విద్యనందిస్తున్న ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వంపై ఎటువంటి భారం లేకుండా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలల నిర్వహణలో ఈ విధమైన వేధింపుల వల్ల సుమారు 10వేల పాఠశాలల యాజమాన్యాలు, 3లక్షల మంది సిబ్బంది, 40లక్షల మంది విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. దీనికి పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదే అవుతుందని, అందువల్ల ఇటువంటి విధానాలను విరమించుకోవాలని శ్రీవిజయ్ కోరారు. విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ చైర్మన్ దాసరి శ్రీనివాసరావు, కార్యదర్శి గుణశేఖర్, కాకినాడ డివిజన్ అధ్యక్షుడు బి. రామచంద్రపాణి, పాఠశాలల కరస్పాండెంట్లు ఎస్‌వీవీజీ ప్రకాష్, నల్లమిల్లి శృతిరెడ్డి, సామా ఈశ్వరరావు పాల్గొన్నారు.

వచ్చే నెల ఒకటి నుంచి కాకినాడలో..

హాకీ జాతీయ మహిళల చాంపియన్‌షిప్

- 20 రాష్ట్రాల నుంచి 500 మంది క్రీడాకారుల రాక

మాట్లాడుతున్న కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్(కాకినాడ), జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆగస్టు ఒకటి నుంచి 12 వరకు కాకినాడలో జరిగే జాతీయ జూనియర్ మహిళల హాకీ చాంపియన్‌షిప్ పోటీలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లాకలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో జేసీ రాహుల్‌మీనాతో కలిసి రెవెన్యూ, క్రీడాభివృద్ధి, వైద్య-ఆరోగ్యం, కార్పొరేషన్, సమాచార పౌర సంబంధాలు, ఆర్అండ్‌బీ, ఏపీఈపీడీసీ ఎల్, హాకీ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా క్రీడా మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్‌లో పోటీలు జరుగుతాయన్నారు. 29 రాష్ట్రాల నుంచి 500మంది క్రీడాకారులు, 200 మంది సహాయ సిబ్బంది హాజరవుతారన్నారు. క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా వసతి, భోజన ఏర్పాట్లను సక్రమంగా చేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో వెంకట్రావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసకుమార్, కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహనాయక్, సీపీవో త్రినాథ్, హాకీ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి హర్షవర్ధన్, జాయింట్ సెక్రటరీ రవిరాజు, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.

కాకినాడలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

కలెక్టరేట్(కాకినాడ), జూలై 3(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో వచ్చేనెల ఒకటి నుంచి 20 వరకు కాకినాడ జిల్లా క్రీడామైదానం వేదికగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కోర్టుహాలులో గురువారం ఆయన విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ విభాగం, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బందోబస్తు, క్రౌడ్, ట్రాఫిక్ నియంత్రణలను పోలీసు శాఖ నిర్వహించాలన్నారు. ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ ఆర్కే సింగ్ మాట్లాడుతూ అగ్నిపథ్ స్కీము కింద నిర్వహించే ర్యాలీకి సివిల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా వరకు 13 జిల్లాలు, యానాంకు చెందిన 22వేలమంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఆన్‌లైన్ స్క్రీనింగ్ ద్వారా వీరిలో 10వేల మంది ర్యాలీకి హాజరు కానున్నారన్నారు. రిక్రూట్‌మెంట్ నిర్వహణకు అవసరమైన లాజిస్టిక్‌తోపాటు అభ్యర్థులకు సౌ కర్యాలను జిల్లా యంత్రాంగం కల్పించాలన్నారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి హాజరయ్యే అభ్యర్థులకు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయాలు కల్పించడానికి దాతలు, వితరణ శీలురు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ప్రతిరోజూ 800 మందికి ఆహారం సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. దాతలు 7702003535 నెంబరును సంప్రదించా లన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో వెంకట్రావు పాల్గొన్నారు.

ఎస్వీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

- కేంద్రాన్ని కోరతా: రాజ్యసభ సభ్యుడు సతీష్‌బాబు

ఎస్వీ రంగారావు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ సతీష్‌బాబు, ఎమ్మెల్సీ రాజశేఖరం

కాకినాడ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎస్వీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరతానని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు పేర్కొన్నారు. నటసార్వభౌమ ఎస్వీ రంగారావు 107వ జయంతి సందర్భంగా గురువారం కాకినాడ ఐదు బిల్డింగుల సెంటర్లోని ఆయన కాంస్య విగ్రహానికి ఎంపీ సతీష్‌బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని కాపు సద్భావనా సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు, కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు బసవా ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్సీలను శాలువాలతో సత్కరించారు. సద్భావన సంఘం కోశాధికారి రంగనాయకులు, ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభిరామయ్య, సలాది మూర్తి, సేతు మాధవరావు, ఆడపా ప్రకాష్‌నాయుడు, మాధవరపు తిరుమలరావు, సలాది శ్రీనివాస్‌బాబు, సంయుక్త కార్యదర్శి దామిశెట్టి శ్రీనివాస్, గొల్లపల్లి బాబీ, కొప్పిశెట్టి శ్రీను, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రీజనల్ మెడికల్ ఎగ్జామినేషన్ బోర్డు నిర్వహణ

జీజీహెచ్ (కాకినాడ), జూలై 3 (ఆంధ్రజ్యోతి) కాకినాడ జీజీహెచ్‌లో రీజనల్ మెడికల్ ఎగ్జామినేషన్ బోర్డ్ నిర్వహణను పారదర్శకంగా చేపట్టినట్టు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి తెలిపారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, సైకియాట్రీ విభాగాలకు చెందిన నిపుణుల బృందం ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఇతరుల ఆరోగ్య స్థితిపై వైద్య నిపుణులు ఇచ్చిన నివేదిక ఆధారంగా పలు రకాల సేవా నియామకాలు, ఉద్యోగ విరమణ, ఉద్యోగ హాజరు మినహాయింపులు, ఫిట్‌నెస్ ధ్రువీకరణ మొదలగు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

తలుపులమ్మ అమ్మవారికి సారె సమర్పణ

- బోనాలు సమర్పించిన మహిళలు

తుని రూరల్, జూలై 3 (ఆం ధ్రజ్యోతి): ఆషాఢ మాసోత్సవాల్లో భాగంగా తలుపులమ్మ అమ్మవారికి ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య గురువారం సారె సమర్పించారు. ఏడు గ్రామాల మహిళలు బోనాలతో వెంటరాగా మెట్ల మార్గాన రాజగోపురం నుంచి ఆలయంలోకి చేరుకున్న ఎమ్మెల్యే అమ్మవారికి చీర, పసుపు, కుంకుమ గాజులు అందజేశారు. వేదపండితులు ఆమెకు ఆశీర్వచనం ఇవ్వగా, అధికారులు ప్రసాదం అందించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు యనమల రాజేష్, తుని పట్టణ శాఖ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి, మహిళా విభాగం తుని మండల అధ్యక్షురాలు తమరాన వరలక్ష్మి, మండల శాఖ అధ్యక్షుడు చింతమనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

తుని తలుపులమ్మ లోవ ఆలయం రాజగోపురం ద్వారా సారె తీసుకొస్తున్న ఎమ్మెల్యే దివ్య, మహిళలు

ఎర్రచందనం చెట్టు నరికివేత

చెట్టు నరికివేతను అడ్డుకున్న అటవీశాఖ అధికారులు

అమలాపురం టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అమలాపురం పురపాలక సంఘ పరిధిలోని 10వ వార్డు సమతా నగర్‌లో ఎర్రచందనం చెట్టును నరికి వేస్తున్నారన్న సమాచారంతో అటవీశాఖ అధికారులు గురువారం హుటాహుటీన చేరుకుని అడ్డుకున్నారు. సమతానగర్‌లో నివాసం ఉంటున్న సత్యాల నాగమణి ఇంటి ప్రాంగణంలో ఎర్రచందనం చెట్టు ఉంది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఆ చెట్టును నరికివేస్తుండడంతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. డిప్యూటీ ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ బీఎన్ సత్యనారాయణ బృందంతో ఘటనా స్థలానికి చేరుకుని అడ్డుకున్నారు. ఎనిమిది చెట్టుకొమ్మలు, కలపను స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారుల సమక్షంలో భద్రపరిచారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్టు నరికివేతపై శాఖాపరమైన దర్యాప్తు చేపడతామని సత్యనారాయణ తెలిపారు. ఆ చెట్టు విలువ లక్షలాది రూపాయలు ఉంటుందని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఆయన వెంట బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

- ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం

నీళ్ల బండి బడ..!

బండెనక బండి కట్టి పదహారు బళ్లు కట్టి.. ఈ చిత్రం చూస్తుంటే.. ఆ పాట గుర్తుకొస్తుంది కదూ.. వాట్ యాన్ ఐడియా సర్ జీ అనాలనిపిస్తుంది కదూ.. అవును మరి.. ఇప్పటి వరకు నాలుగు చక్రాల బండిని తీసుకెళ్లాలంటే చిరు వ్యాపారులు ఎంత దూరమైనా నడిచి తీసుకెళ్లడం కాని లేదంటే ఏదైనా వ్యాన్‌లో కానీ తీసుకెళతారు.. ఇంత యాక్టివ్‌గా ఆలోచించరు.. రాజమహేంద్రవరంలో ఒక పెద్దాయన మాత్రం యాక్టివాపై ఎంచక్కా యాక్టివ్‌గా నాలుగు చక్రాల బండిని వెనుక ఒక వ్యక్తి పట్టుకుంటే తీసుకెళుతూ గురువారం ఇలా కెమెరాకు చిక్కారు.. చిరు వ్యాపారులు ఇక మీకు బాధ లేదు..ఎంత దూరమైనా.. ఇలా వెళ్లిపోవచ్చు... ఒకసారి మీరు థింక్ చేయండి మరి..

బావ హత్య కేసులో బావమరుదులకు జైలు

గొల్లప్రోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): బావను హత్యచేసిన బావ మరుదులకు జైలు శిక్ష విధిస్తూ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి తీర్పు చెప్పారు. కాకినాడజిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామానికి చెందిన ఆరుగుళ్ల శ్రీను(34) అతని భార్య గంగతో విభేదాలు కారణంగా చేబ్రోలులోని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో 2019 జనవరి 16న తన ముగ్గురు పిల్లలను ఇంటికి తీసుకువచ్చేందుకు వెళ్లగా అక్కడ గొడవ జరిగింది. దీంతో బావమరుదులు దొండపాటి చంద్రబాబు, అర్జున్, మృతునికి వదిన వరుసైన నేదూరి రత్నంలు మంచంకోడుతో కొట్టడంతోపాటు కాళ్లతో తన్నడంతో చనిపోయాడు. దీనిపై మృతుడి సోదరి దొండపాటి శాంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై అప్పటి గొల్లప్రోలు ఎస్ఐ బి. రామకృష్ణ కేసు నమోదు చేయగా పిఠాపురం సీఐ సూర్యఅప్పారావు నిందితులను అరెస్టుచేసి కోర్టులో హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో చంద్రబాబు, అర్జున్‌లకు రెండేళ్ల వంతున జైలు శిక్ష, జరిమానా విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీహరి తీర్పు చెప్పారు. నేదూరి రత్నంపై నేరం రుజువు కాకపోవడంతో నిర్దోషిగా విడుదల చేశారు. అడిషనల్ పీపీలు విశ్వనాథరెడ్డి, వినయతేజలు వాదనలు వినిపించగా, ప్రస్తుత గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ, హెచ్‌సీ కిషోర్‌లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.

భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై ఫిర్యాదు, కేసు నమోదు

- విశ్రాంత జైలుశాఖ సూపరింటెండెంట్ భూమి వేరొకరికి రిజిస్ట్రేషన్

ముమ్మిడివరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): విశ్రాంత జైలుశాఖ సూపరింటెండెంట్‌కు చెందిన విలువైన స్థలం ఆయనకు తెలియకుండా మరొకరికి రిజిస్ట్రేషన్ చేయడంతో పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించారు. దీంతో ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న జైలుశాఖ మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.భోగేశ్వరరావుకు రాజమహేంద్రవరం పిడింగొయ్యలో 13.99 సెంట్ల భూమి అతని తల్లి వెంకట మహాలక్ష్మి పేరున ఉంది. అయితే ఆ భూమికి సంబంధించి ఇటీవల ఈసీ తీయించగా ఆ భూమి వేరే వారి పేరున ఉండడాన్ని గుర్తించి భోగేశ్వరరావు కోనసీమజిల్లా ఎస్పీ బి.కృష్ణారావును ఆశ్రయించారు. ఆ భూమి ముమ్మిడివరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గతనెల 18న రిజిస్ట్రేషన్ అయినట్టు గుర్తించి దీనిపై ముమ్మిడివరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదుచేసి ముమ్మిడివరం సబ్‌రిజిస్ట్రార్ ఎం.సుధాకర్‌ను విచారించగా పెద్దాపురానికి చెందిన గంధం గంగాభవానీకి చెందిన భూమిగా రికార్డులు చూపించి ఆమె కుమారుడు యశోధరాజ సుబ్రహ్మణ్యం పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు తేలింది. దీంతో కేసు నమోదైంది. అయితే ఆ రిజిస్ట్రేషన్‌ను అధికారులు రద్దు చేసినట్టు సమాచారం. సాక్షులు ఇద్దరిపై, దస్తావేజు లేఖరి యల్లాప్రగడ శ్రీకృష్ణ, సబ్‌రిజిస్ట్రార్ ఎం.సుధాకర్‌లపై కేసు నమోదు చేశారు.

బాలికను నమ్మించి గర్భవతిని చేసిన కేసులో
నిందితుడికి 15 ఏళ్లు జైలు

అయినవిల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): దివ్యాంగ బాలికను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన కేసులో నిందితుడికి కాకినాడ పోక్సో కోర్టు 15 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.11వేలు జరిమానా విధించినట్టు పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు గురువారం తెలిపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలానికి చెందిన తల్లిదండ్రులు లేని ఇంటర్మీడియట్ విద్యార్థిని నాన్నమ్మ, మేనత్తల సంరక్షణలో ఉంటుంది. 17ఏళ్ల వయసున్న ఆ బాలికను 2017 సంవత్సరంలో తొత్తరమూడి గ్రామానికి చెందిన వనచర్ల సురేష్‌బాబు ప్రేమిస్తున్నానని నమ్మించి నువ్వు దివ్యాంగురాలివైనా పర్వాలేదు, నిన్నే పెళ్లి చేసుకుంటానని మోసం చేసి మాయమాటలతో బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయలో బలవంతంగా, శారీరకంగా అనుభవించాడు.

అంతేకాకుండా కళాశాల నుంచి ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో బాలికను నమ్మించి లాడ్జికి తీసుకువెళ్లి పలు పర్యాయాలు శారీరకంగా అనుభవించడంతో బాలిక గర్భవతి అయింది. బాలిక ఫిర్యాదు మేరకు అయినవిల్లి పోలీసుస్టేషన్‌లో 2018 జూలై 8న ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్ఐ ఎస్కే జానీబాషా పలు సెక్షన్లతోపాటు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ దర్యాప్తుచేసి నిందితుడు సురేష్‌బాబును అరెస్టుచేసి రిమాండ్‌కు పంపించారు. ఆ తరువాత వచ్చిన డీఎస్పీ షేక్ మాసూంబాషా కోర్టులో చార్జిషీటు ఫైలు చేశారు. కాకినాడ పోక్సో కోర్టులో ఈ కేసు ట్రయల్ జరిగింది. ప్రాసిక్యూషన్ తరుపున కె.వెంకటరత్నంబాబు, పి.శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో జడ్జి కె.శ్రీదేవి నిందితుడు సురేష్‌బాబుకు 15 ఏళ్ల జైలు శిక్ష, రూ.11వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసు దర్యాప్తులో కృషి చేసిన అప్పటి ఎస్ఐ జానీబాషా, డీఎస్పీలను, సీఐ భీమరాజు, ఎస్ఐ హరికోటిశాస్త్రిలను జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అభినందించారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

మహిళా సంఘాల సొమ్ము స్వాహా

- రూ.14లక్షలు యానిమేటర్ చేతివాటం
- కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు

కొత్తపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మహిళా సంఘంలో సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న సభ్యులు బ్యాంకు చెల్లించమని ఇచ్చిన సుమారు రూ.14లక్షలను యానిమేటర్ చేతివాటం ప్రదర్శించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాము బ్యాంకుకు చెల్లించమని ఇచ్చిన సొమ్ము బ్యాంకులో జమకావడంలేదని తెలుసుకున్న 13 మహిళా సంఘాల సభ్యులు ఏపీడీ జిలాని, ఏజీఎం స్త్రీనిధి ప్రసన్నకుమారి ద్వారా కొత్తపల్లి గ్రామసంఘం-2 యానిమేటర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కొత్తపల్లికి చెందిన గాయిత్రి స్థానిక మహిళా సంఘంలో యానిమేటర్‌గా పనిచేస్తోంది. సంఘాల సభ్యులకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడంతో సభ్యులు ఇచ్చిన నెలవారీ వాయిదాలను నమ్మకంగా చెల్లించేది. గత కొంతకాలంగా సంఘాలకు చెందిన సభ్యులు వాయిదాలు చెల్లిస్తున్నా వారికి ఎటువంటి రశీదులు యానిమేటర్ ఇవ్వకపోవడంతో అనుమానం వచ్చిన సభ్యులు బ్యాంకులో సంఘ సభ్యుల బ్యాంకు ఖాతాలను పరిశీ లించుకోవడంతో అసలు విషయం బయటకు పొక్కింది. దీంతో 13సంఘాల సభ్యులు తాము ఇచ్చిన సొమ్ములు ఇవ్వాలని యాని మేటర్‌పై పలుమార్లు వత్తిడి తీసుకొచ్చారు. ఎంత ఒత్తిడి తీసుకొచ్చినా, ఎంత మంది డబ్బులు తిరిగి ఇవ్వాలని చెప్పినా యానిమేటర్ అదిగో ఇస్తా, ఇదిగో ఇచ్చేస్తా, బ్యాంకు లోన్‌పెట్టాను, వచ్చీ రాగేనే ఇచ్చేస్తా పొంతనలేని సమాధానం చెప్పుకొంటూ వచ్చిం ది. దీంతో విసుగెత్తిన 13 మహిళా సంఘాల సభ్యులు ఏపీడీ జిలాని, స్త్రీనిధి ఏజీఎం ప్రసన్నకుమారి దృష్టికి తీసుకువెళ్లారు. సంఘ సభ్యులు చెల్లించమని ఇచ్చిన సుమారు రూ.14 లక్షలను స్వాహా చేసిన యానిమేటర్‌పై ఏపీడీ, ఏజీఎం స్త్రీనిధి కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. యానిమేటర్‌పై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టినట్టు ఎస్ఐ జి.వెంకటేష్ తెలిపారు.

అంతర్వేదిలో వింత టేకుచేప

అంతర్వేది, జూలై 3(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెంలోని మినీ ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు వింత టేకు చేప లభ్యమైంది. 20కిలోల నుంచి వంద లేదా వెయ్యి కిలోల బరువు ఉండే టేకు చేపలు మత్స్యకారులకు దొరుకుతుంటాయి. అయితే గురువారం వేట సమయంలో మత్స్యకారుల వలకు 400 గ్రాముల వింత ఆకారాలతో ఉన్న టేకు చేప చిక్కింది. హార్బరులో ఈ వింత టేకు చేప చూపరులను ఆటకట్టుంది.

1,100 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం

కాకినాడ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా కాకినాడరూరల్ మండలం ఏపీఐఐసీ ప్రాంతంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్‌బియ్యాన్ని పౌరసరఫరాల శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ అధికారులకు గురువారంవచ్చిన సమాచారం మేరకు గొడౌన్‌లో రేషన్ బియ్యం ఉన్నట్టు తెలియడంతో తనిఖీ చేశారు. కేఎస్ భరత్ నిల్వచేసిన 1,100 కిలోల రేషన్ బియ్యాన్ని సీజ్‌చేసి అతడిపై కేసునమోదు చేసినట్టు ఎంఎస్‌వోలు వీరాస్వామి, అనిల్ తెలిపారు.

చింతూరు వద్ద పెరుగుతున్న శబరి నది

కూనవరం వద్ద శబరి గోదావరి నదులలోకి చేరుతున్న కొత్తనీరు

దేవీపట్నం వద్ద అమ్మవారి పాదాలను తాకిన గోదావరి

లక్ష క్యూసెక్కులు సముద్రంలోకి..
పెరుగుతున్న గోదావరి

ధవళేశ్వరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వరదల సీజన్ ప్రారంభమైన తరువాత గోదావరికి లక్ష క్యూసెక్కులు పైబడి వరదనీరు చేరుతూ ఉండటంతో సీజన్‌లో మొదటిసారి కాటన్ బ్యారేజ్ నాలుగు ఆర్మ్‌లలోని గేట్లను ఎత్తి బుధవారం సాయంత్రానికి 1.03లక్షల క్యూసెక్కుల మిగుల జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. గురువారం సాయంత్రానికి 99,689 క్యూసెక్కులు సముద్రంలోకి ప్రవహిస్తూ ఉండగా ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదైంది. గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలవల్ల వాగులు, వంకలు నుంచి నీరు గోదావరిలో కలుస్తూ ఉండటంతో గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. గోదావరికి వచ్చి చేరే ప్రవాహం 96 వేల క్యూసెక్కులుగా ఉండగా ధవళేశ్వరం ఆర్మ్‌లలోని 70 గేట్లకుగాను 37 గేట్లు, ర్యాలీ ఆర్మ్‌లలోని 43 గేట్లకుగాను 20గేట్లు, మద్దూరి ఆర్మ్‌లలోని 23గేట్లకుగాను 12గేట్లు, విజ్జేశ్వరం ఆర్మ్‌లో 39 గేట్లకుగాను 14 గేట్లను 40 మిల్లీ మీటర్ల మేర పైకి ఎత్తి 99,689 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. వ్యవసాయ అవసరాల కోసం 3డెల్టాలకు 12,150 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

శబరి గోదావరికి జలకళ

కూనవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి):విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో శబరిగోదావరి నదులకు జలకళ వచ్చింది. దీంతో ఈ రెండు నదులు కూనవరం వద్ద ఉధృతం గా ప్రవహిస్తున్నాయి.కొత్తనీరు రావడంతో మత్స్యకారులు చేపలవేట ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. దీంతో చేపలు సైతం పుష్కలంగా దొరకటంతో చేపల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

చింతూరు వద్ద శబరినది ఉధృతి

చింతూరు, జులై 3(ఆంధ్రజ్యోతి): ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా చింతూరు వద్ద శబరినది క్రమంగా పెరుగుతోంది. దీనికి తోడు పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పోటు నివ్వడంతో శబరి ఉధృతికి కారణంగా మారింది. రెండు రోజులుగా చింతూరు పరిసర ప్రాంతాలలో వర్షం కురుస్తున్నందున వాగులు వంకల్లో కూడా వరదనీరు చేరింది.

గండి పోశమ్మ పాదాలు తాకిన గోదావరి

దేవీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):అల్లూరి జిల్లా దేవీపట్నంలోని మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయ మండపంలోకి వరదనీరు చేరి గురువారం గోదావరి పాదాలను తాకింది గోదావరినదికి వరదలు వచ్చిన మొ దటిగా అమ్మవారి పాదాలు తాకిన తరువాతే వరద నీరు ఆలయంలోకి ప్రవేశిస్తోందని ఆలయ అధికారులు తెలిపారు. మండలంలో గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో కొన్ని ప్రాంతాలు ముంపునకు గురువుతున్నాయి. ఇందులో భగంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోశమ్మ తల్లి ఆలయ సమీపంలోకి వరదనీరు ప్రవేశించింది. బుధవారం మధ్యాహ్నం అమ్మవారి పాదాలను గోదారమ్మ తల్లి తాకినట్లు దేవస్థాన ఈవో లక్ష్మీకుమార్ తెలిపారు.

పోశమ్మగండిలో పర్యటించిన అధికారులు

మండలంలో గోదావరి వరద ఉధృతంగా ఉన్న ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. గురువారం ఇరిగేషన్, దేవస్థాన అధికారులు గోదావరి పరివాహక ప్రాం తాలను పరిశీలించారని దేవస్థాన ఈవో లక్ష్మీకుమార్ తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండిపోశమ్మ తల్లి ఆలయ పరిసరాలలో ఉన్న వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతోపాటు అమ్మవారి ఆలయంవద్ద ఉన్న వరద పరిస్థితిని అంచనా వేశారని తెలిపారు.

హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

- ఇంటెలిజెన్స్ డీఐజీ సంతకం ఫోర్జరీ
- నకిలీ ఐడీ కార్డుతో ఎస్ఐగా చెలామణి



కాకినాడ క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇంటెలిజెన్స్ డీఐజీ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఐడీ కార్డుతో ఎస్ఐగా చలామణి అయిన హెడ్ కానిస్టేబుల్‌ను పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళితే... తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం జీఆర్పీ స్పెషల్ బ్రాంచ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన కొప్పిశెట్టి యోగి కామేశ్వరరావు ఇంటెలిజెన్స్ డీఐజీ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఎస్ఐనని చెబుతూ ఓ నకిలీ ఐడీ కార్డు తయారు చేసుకున్నాడు. ఈ ఐడీ కార్డుతో పలు దందాలు, దౌర్జన్యాలకు పాల్పడ్డాడు.కార్డు చూపించి పలువురిని బెదిరిస్తూ తనది కాని పోలీస్ విధు ల్లో కూడా తలదూర్చేవాడు. ఇదే ఐడీ కార్డుతో టోల్‌గేట్ ప్రయోజనాలను కూడా పొందాడు. ఈ క్రమంలో కాకినాడ పోలీస్ గెస్టుహౌస్‌లో విచారణ చేపడుతున్న సమయంలో ఓ మహిళకు తాను ఎస్ఐనని చెప్పి ఆమెను బెదిరించాడు. ఆమె కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే ఇంటెలిజెన్స్ డీఐజీకి కూడా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు రంగంలోకి దిగి పూర్తిస్థాయి విచారణ చేపట్టగా కామేశ్వరరావు నకిలీ ఐడీ కార్డుతో హల్‌చల్ చేసినట్టు నిర్ధారణ అయ్యింది. మహిళను బెదిరించాడన్న విషయం కూడా స్పష్టమైంది. పోలీసులు మరింత లోతైన విచారణ చేపట్టగా పలు టోల్‌గేట్‌ల వద్ద తాను ఎస్ఐనని చెప్పి టోల్ ఫీజు కూడా కట్టకుండా వెళ్లిపోవడాన్ని పోలీసులు గుర్తించారు. దీంతో కామేశ్వరరావును తక్షణ చర్యల కింద అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. విచారణలో ఆరోపణలు అన్నీ వాస్తవాలని తేలడంతో అనకాపల్లి ఎస్పీ తుహీన్ సినా.. కామేశ్వరరావును సస్పెండ్ చేసినట్టు తెలిసింది. కామేశ్వరరావుకు సహకరించిన ఓ మహిళా కానిస్టేబుల్‌పై కూడా శాఖాపరమైన చర్యలకు తూర్పుగోదావరి జిల్లా పోలీస్ శాఖకు అన కాపల్లి పోలీసులు సిఫార్సు చేశారు.

బయోమెట్రిక్!

సాంఘిక సంక్షేమశాఖలో బయోమెట్రిక్ హాజరు కుంభకోణం

- మాన్యువల్ హాజరుతో రూ.లక్షలు మింగేసిన వార్డెన్
- చక్రం తిప్పిన జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయ ఉద్యోగి
- అన్నీ తెలిసినా ఉన్నతాధికారుల్లో మౌనం... చర్యలు శూన్యం

రాజమహేంద్రవరం అర్బన్, జులై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో 'బయోమెట్రిక్ కుంభకోణం' ఆ శాఖ ఉద్యోగుల్లో అంతర్గతంగా తీవ్ర దుమారం రేపుతోంది. సాంఘిక సంక్షేమశాఖ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో జరిగిన ఈ భారీ అవినీతి బాగోతం ఇప్పుడు డిపార్టుమెంట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బయోమెట్రిక్ (విద్యార్థుల హాజరు)లో అవకతవకలకు పాల్పడడం ద్వారా ఒక హాస్టల్ వెల్ఫేర్ అధికారి(వార్డెన్) లక్షల రూపాయలు తినేసిన విషయం తోటి వార్డెన్లను సైతం నివ్వెరపోయేలా చేస్తోంది. ఈ అక్రమ వ్యవహారంలో జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి ఒకరు కీలకపాత్ర పోషించి చక్రం తిప్పినట్టు తెలుస్తోంది. అసలు సూత్రధారులు, పాత్రధారులంతా కుమ్మక్కై ఈ అవినీతి భాగోతం సాగించినట్టు స్పష్టమవుతున్నా, పైఅధికారుల నుంచి, కిందిస్థాయి ఉద్యోగుల వరకూ బహిరంగ రహస్యంగా మారినా దీనిపై ఏ ఒక్కరూ నోరుమెదపడంలేదు. రాజమహేంద్రవరంలో పదికి పైగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఉండగా, ఒక్క కాలేజీ బాయ్స్ హాస్టల్ లోనే ఇంత భారీస్థాయిలో అవకతవకలు చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ తరహా బయోమెట్రిక్ అక్రమాలు ఈ ఒక్క కాలేజీ హాస్టల్‌కే పరిమితమా లేక ఇతర హాస్టల్స్ లోనూ జరుగుతున్నాయా ? అనే అనుమానాలు కలుగుతున్నాయి.

కేంద్రం.. కాలేజీ బాయ్స్ హాస్టల్ నెం.1

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సమీపంలోని కాలేజీ బాయ్స్ హాస్టల్ నెం.1 కేంద్రంగా ఈ బయోమెట్రిక్ హాజరు కుంభకోణం చోటుచేసుకుంది. రాజమహేంద్రవరంలో రెండు కాలేజీ బాయ్స్ హాస్టల్స్ ఉండగా, నెం.1 హాస్టల్ లో అవినీతి భాగోతం బయటకు పొక్కింది. వాస్తవానికి కాలేజీ హాస్టల్స్ శాంక్షన్ స్ట్రెంగ్త్ 100 మంది మాత్రమే. అంతకుమించి విద్యార్థులను చేర్చుకుంటే ఆ విషయం తమ పైఅధికారులకు తెలియజేసి అనుమతి తీసుకోవాలి. కానీ ఆయా హాస్టల్ వార్డెన్లు ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే విద్యార్థులను జాయిన్ చేసుకుని, ఆ తర్వాత తీరిగ్గా అనుమతుల కోసం పైఅధికారులకు లేఖ రాస్తారు. ఏటా ఈ తంతు సర్వసాధారణం. కాలేజీ హాస్టల్స్‌లో ఇంటర్, డిగ్రీ విద్యార్థులతోపాటు పీజీ, బీ-ఫార్మసీ, లా, బీఈడీ చదువుతున్న వారు ఉంటారు. వీరంతా రోజూ ఏదొక సమయంలో బయోమెట్రిక్ హాజరు వేయాలి. దానికి అనుగుణంగానే విద్యార్థులకు భోజనం సిద్ధం చేస్తారు. కాలేజీ హాస్టల్స్‌లో చదువుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒక్కొక్కరికీ రూ.1600 చొప్పున మెస్ ఛార్జీలుగా చెల్లిస్తుంది. మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, వారానికి రెండు రోజులు చికెన్‌తో భోజనం, మిగిలిన రోజుల్లో పప్పు, కూరగాయలు వంటివి ఆహారంగా పెట్టాల్సి ఉంటుంది. ప్రతిరోజూ గుడ్డు సరఫరా చేయాలి.

హాజరు పడడంలేదనే సాకుతో...

విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు కోసం ప్రతి హాస్టల్‌కు ఒక ల్యాప్‌టాప్‌ను ప్రభుత్వం సమకూర్చింది. అయితే ల్యాప్‌టాప్ నెట్‌వర్క్ సిగ్నల్ సరిగా లేకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో అప్పుడప్పుడూ మొరాయిస్తుంటుంది. సరిగ్గా ఈ సమస్యను సాకుగా, తమకు అనుకూలంగా మార్చుకున్న హాస్టల్ వార్డెన్ భారీ అవినీతికి తెరలేపినట్టు తెలుస్తోంది. ఒక ప్లాన్ ప్రకారం ల్యాప్‌టాప్ సక్రమంగా పనిచేయడంలేదనే సాకుచూపించి మాన్యువల్ హాజరుకు అనుమతించాలని, బిల్లులు మంజూరు చేయాలని పైఅధికారులను కోరడం ద్వారా అవకతవకలకు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో విద్యార్థుల హాజరును నూటికి నూరుశాతం చూపించినట్టు తెలుస్తోంది. కాలేజీ బాయ్స్ హాస్టల్స్‌లో నూరుశాతం హాజరు ఎట్టిపరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. ప్రతిరోజూ కనీసం ఐదు నుంచి పది మంది వరకూ ఆబ్సెంట్‌లు ఉంటాయి. కానీ నెంబర్.1 హాస్టల్‌వార్డెన్ మాత్రం నూరుశాతం మాన్యువల్ హాజరు చూపిస్తూ మెస్ బిల్లులను తయారు చేసి పంపించారు. ఆయన ఇలా కోరిందే తడవుగా జిల్లా సాంఘిక్ష సంక్షేమాధికారి కార్యాలయంలోని పరిపాలనా ఉద్యోగి ఒకరు సిఫార్సు లేఖను జతచేసి బిల్లులు క్లియరెన్స్ కోసం ఉన్నతాధికారి కార్యాలయానికి పంపినట్టు సమాచారం. దాని ఆధారంగా చేసుకుని పై నుంచి అందిన ఆదేశాలతో సంబంధిత డ్రాయింగ్ అధికారి మెస్ బిల్లులు మంజూరు చేసినట్టు చెబుతున్నారు. అన్నీ పరిశీలిస్తే ఇదంతా ఒక ముందస్తు ప్లాన్ ప్రకారం జరిగినట్టు తెలుస్తోంది. ఒక నెల, రెండు నెలలు కాదు ఏకంగా ఎనిమిది నెలలు మాన్యువల్ హాజరుతో బిల్లులు డ్రా చేయించినట్టు ప్రచారం జరుగుతోంది.

విజిలెన్స్, ఏసీబీ రంగంలోకి దిగితేనే..

కాగా, ఈ బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి చోటుచేసుకున్న అవకతవకల వ్యవహారంలో పైనుంచి కిందిస్థాయి వరకూ అంతా కుమ్మక్కయి విద్యార్థుల మెస్ బిల్లులు స్వాహా చేసినట్టు తెలుస్తోంది. హాస్టల్ వార్డెన్ లాగిన్ నుంచి ఏఎస్‌డబ్ల్యువో లాగిన్‌కు మెస్ బిల్లు పంపిన సమయంలో మాన్యువల్ హాజరును ఆయన ఎందుకు వెరిఫై చేయలేదనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎవరి ఒత్తిడితో ఈ బిల్లును క్లియర్ చేశారనే దానిపైనా అనుమానాలున్నాయి. ఈ బిల్లు మంజూరులో కీలకంగా వ్యవహరించిన జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయ ఉద్యోగితోపాటు, అధికారి ఒకరికి భారీగానే సొమ్ములు ముట్టజెప్పినట్టు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనిపై డిపార్టుమెంట్‌లో అంతర్గతంగా తీవ్ర రచ్చ జరుగుతున్నా అందరూ తేలుకుట్టిన దొంగల్లా బయటపడడంలేదు. ఈ క్రమంలో విజిలెన్స్, ఏసీబీ అధికారులు రంగంలోకి దిగితే అసలు బాగోతం బట్టబయలవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జాతీయ రహదారిపై ప్రమాదం

- ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు
- కారు టైరు పేలి డివైడర్‌ను ఢీకొని అవతలి వైపు వెళ్తున్న కారును ఢీకొన్న వైనం
- మృతుడు పాలకొల్లు వాసి
- నుజ్జునుజ్జు అయిన కార్లు

ఈతకోట వద్ద ప్రమాద దృశ్యాలు

రావులపాలెం, జులై 3(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ముగ్గురు తీవ్రగాయాల పాలయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కొండా వెంకటలక్ష్మి నరసింహగుప్తా(51), వీరవెంకటలక్ష్మిదేవి భార్యాభర్తలు. గుప్తా సరుకుల వ్యాపారం చేస్తుండగా లక్ష్మీదేవి మగ్గం వర్క్ చేస్తుంటారు. గురువారం ఉదయం మగ్గం వర్క్ మెటీరియల్ కోసం భార్యాభర్తలు ఇద్దరు పాలకొల్లు నుంచి రాజమహేంద్రవరం కారులో బయలుదేరారు. అలాగే రాజమహేంద్రవరానికి చెందిన కర్రి వెంకట సత్యసాయిరామారెడ్డి అతడి భార్య దివ్యపద్మజ్యోతి కారులో పెనుగొండలో జరిగే శుభ కార్యక్రమానికి బయలుదేరారు. ఈ క్రమంలో రావులపాలెం మండలం ఈతకోట జాతీయ రహదారి సెంటర్ సమీపంలోకి వచ్చే సరికి గుప్తా ప్రయాణిస్తున్న కారు టైరు పేలిపోవడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని వేరే రహదారిలో వస్తున్న రామారెడ్డి కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో గుప్తా ప్రయాణిస్తున్న కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో భార్యాభర్తలు కారులోనే ఇరుక్కున్నారు. వారిని స్థానికులు, పోలీసులు, హైవే సిబ్బంది అతికష్టంతో బయటకు తీశారు. ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో రామారెడ్డి, పద్మజ్యోతికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గుప్తాను కారు క్యాబిన్ నొక్కడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ రాము పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ శేఖర్‌బాబు తెలిపారు.

గుప్త మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రాము

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

వధువు కావలెను

37 సం॥గల ఆర్థికంగా బాగా స్థిరపడిన డైవర్స్ (రెడ్డి) వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు వున్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు నో డౌరీ సెల్: 6301943220, 8008440189

AJD:244757

LAND FOR SALE

Sale 2500 sq.yds. Converted Land (N/F) @ Nadakuduru, Kakinada, Suitable for Institutes, Hostels, Godowns Contact © 96401 28519, 98480 11085

AJB-375

4 Lines CLASSIFIED Rs.230/- Only

ఆక్రమణలు పరిశీలించిన ఆర్డీవో మాధవి

రాజోలు, జూలై3(ఆంధ్రజ్యోతి): తాటిపాక సెంటర్‌లో ప్రధాన పంటకాల్వ వెంబడి ఉన్న ఆక్రమణలను ఆర్డీవో మాధవి గురువారం పరిశీలించారు. రోడ్డును వెడల్పు చేయడానికి సంబంధించిన ప్లాన్‌ను పరిశీలించారు. రాజోలు,మామిడికుదురు తహశీల్దార్లు సీహెచ్‌ భాస్కర్‌, సునీల్‌కుమార్‌, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్‌ అధికారులు పాల్గొన్నారు.

వేమాకు సన్మానం

రాజోలు, జూలై3(ఆంధ్రజ్యోతి): బీజేపీ జాతీయ కౌన్సిల్‌ మెంబర్‌గా ఎన్నికైన మానేపల్లి అయ్యాజీ వేమాను రాజోలులో ఆయన స్వగృహం వద్ద బీజేపీ నాయకులు పూలమాలలతో గురువారం సన్మానించారు. ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు చెల్లింగి త్రినాథ్‌, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లమూడి ప్రకాశరావు పాల్గొన్నారు.

లేబర్‌ కోడ్‌లను నిరసిస్తూ 9న సార్వత్రిక సమ్మె

యునైటెడ్‌ వర్కర్స్‌యూనియన్‌ నిరసన

అమలాపురం రూరల్‌, జూలై 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్‌ కోడ్‌లను వెంటనే వెనక్కి తీసుకోవాలని యునైటెడ్‌ వర్కర్స్‌ యూనియన్‌ జిల్లా కార్యదర్శి వి.గణపతి డిమాండ్‌ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రోజుకు 10గంటల పని విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికి ఈనెల9న చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలన్నారు. ఆర్టీసీలో పనిచేస్తున్న అవుట్‌ సోర్సింగ్‌, అద్దె బస్సు కార్మికులను, అన్‌కాల్డ్‌ డ్రైవర్లను వెంటనే రెగ్యులర్‌ చేయాలని డిపో కార్యదర్శి కె.రవికుమార్‌ డిమాండ్‌ చేశారు. కొత్తగా వచ్చే విద్యుత్‌ బస్సులను ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలోనే నడపాలన్నారు. ఆర్టీసీలో రిక్రూట్‌మెంట్‌ చేపట్టి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నారు. అమలాపురం ఆర్టీసీ డిపో గ్యారేజీ ఎదుట గురువారం నిర్వహించిన గేట్‌ మీటింగ్‌లో నాయకులు ఎం.శివరామకృష్ణ, డి.భయ్యమ్మ, కె.శ్రీనివాసరావు, కె.గంగాశంకరమూలయ్య పాల్గొన్నారు.

సేంద్రియ పశుగ్రాసాలతో స్వచ్ఛమైన పాలు

అమలాపురంలో పశుగ్రాస క్షేత్రాలను పరిశీలిస్తున్న పీడీ శ్రీనివాసరావు

అమలాపురం టౌన్‌, జూలై 3(ఆంధ్రజ్యోతి): సేంద్రీయ పద్ధతులతో పెంచిన పశుగ్రాసం పశువులకు ఆహారంగా ఇస్తే స్వచ్ఛమైన పాలు పొందవచ్చునని నేచురల్‌ ఫార్మింగ్‌ జిల్లా ప్రాజెక్టు ఆసీఫర్‌ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆవు పేడ, మూత్రం ఉపయోగించి పశుగ్రాసాలను పెంచడం ద్వారా అధిక దిగుబడితో స్వచ్ఛమైన పాలు పొందవచ్చన్నారు. క్రిమిసంహారక మందులు పశుగ్రాసాలపై వినియోగించడం వల్ల పాలు నాణ్యత తగ్గుతుందన్నారు. పాడి రైతులు సేంద్రీయ పశుగ్రాసాలతో పశువుల పోషణ చేయాల్సిన ఆశ్యకతను వివరించారు. అమలాపురం ఏరియా పశువైద్యశాల ప్రాంగణంలో సహాయ సంచాలకులు డాక్టర్‌ ఎల్‌.విజయారెడ్డి ఆధ్వర్యంలో సేంద్రీయ పద్ధతిలో సాగుచేస్తున్న మినీ పశుగ్రాస క్షేత్రాలను గురువారం ఆయన పరిశీలించారు. పశుగ్రాస క్షేత్రాల్లో పెంచుతున్న సూపర్‌ నేపియర్‌, గిన్నీగ్రస్‌, రెడ్‌నేపియర్‌, చంచల్‌గడ్డి, ఆయుర్వేద మొక్కలు, షుగర్‌ప్లాంట్‌, నల్ల పసుపు, నల్లేరు, తులసీ, తిప్పతీగ వంటి వాటిని ఆయన పరిశీలించారు. 24రకాల మిశ్రమ విత్తనాలు వేసిన పశుగ్రాస క్షేత్రాలను పరిశీలించి సిబ్బందికి ఆయన సూచనలు చేశారు. అడిషనల్‌ డిస్ట్రిక్ట్‌ ప్రాజెక్టు ఆఫీసర్‌ సత్యనారాయణ, మండల రైతుసంఘం అధ్యక్షుడు అప్పారి వెంకటరమణ, బత్తుల ఆనంద్‌ పాల్గొన్నారు.

సమాజంలో మహిళల పాత్ర కీలకం

సదస్సులో మాట్లాడుతున్న ఉమాలక్ష్మి

ముమ్మిడివరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): కుటుంబ నిర్వహణలోను, పర్యావరణ పరిరక్షణలోను మహిళల పాత్ర ముఖ్యమైందని జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి బి.ఉమాలక్ష్మి పేర్కొన్నారు. ఇండియన్‌ సోషల్‌ ఇనిస్టిట్యూట్‌ సహకారంతో అమలాపురం కార్లిమేట్‌ సిస్టర్స్‌ ఆఫ్‌ థెరిసా ముమ్మిడివరం పీపుల్‌ సర్వీసెస్‌ ఆర్గనైజేషన్‌ ఆధ్వర్యంలో ఆర్గనైజేషన్‌ అధ్యక్షుడు కన్నీడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురువారం మండల పరిషత్‌ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిలలకు రాజ్యాంగం ద్వారా సమాన వేతనాలు, మెటర్నటీ సెలవులు, గృహ, లైంగిక వేధింపుల నుంచి నిరోధించే హక్కు, ఆస్థి, వారసత్వ హక్కులు ఉన్నాయని, వాటిని వారు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఐఎస్‌ఐ కోఆర్డినేటర్‌ జి.కరుణాకరావు మాట్లాడుతూ మహిళలు 33శాతం రాజకీయ రిజర్వేషన్‌ కలిగి ఉన్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహాల్లో రోజూ ప్లాస్టిక్‌ వినియోగం నిరోధించాల్సిన అవసరం ప్రతీ మహిళపైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో మహిళలు బాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

అమలాపురం టౌన్‌, జూలై 3(ఆంధ్రజ్యోతి): మహిళా సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం మెప్మా ఉద్యోగులకు, సీఈవోలకు, ఆర్పీలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మహిళా శక్తి సంఘాలకు రుణాలు ఇవ్వడంతో పాటు వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత మెప్మా ఉద్యోగులకు ఉందని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ కమిషనర్‌ వి.నిర్మల్‌కుమార్‌, మాజీ కౌన్సిలర్‌ దున్నాల దుర్గ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ కవి నల్లా నరసింహమూర్తి రచించిన యోగా పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల్లో జాతీయ ప్రతిభ పురస్కారం పొందిన కవులు బీవీవీ సత్యనారాయణ, నల్లా నరసింహమూర్తిలను ఎమ్మెల్యే ఆనందరావు సత్కరించారు. కార్యక్రమంలో శ్రీశ్రీకళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్‌, బోళ్ల సతీష్‌ పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంలోనే ప్రజలకు సుపరిపాలన

- ఎంపీ హరీష్‌మాధుర్‌, పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం
- పలుచోట్ల సుపరిపాలన కార్యక్రమాలు

అంబాజీపేట: తొండవరంలో కరపత్రం అందిస్తున్న ఎంపీ హరీష్‌, రెడ్డి సుబ్రహ్మణ్యం

అమలాపురంలో కూటమి సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అయినవిల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు

అంబాజీపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఏడాది పాలనలోనే అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని అమలాపురం పార్లమెంట్‌ సభ్యులు గంటి హరీష్‌బాలయోగి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. తొండవరం గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలులో, అభివృద్ధిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఎంపీ హరీష్‌ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పథకంలో ఇంట్లో చదువుకునే పిల్లందరికి రూ.13వేలు వంతున అందిస్తున్నామన్నారు. ఈనెలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అందిస్తామన్నారు. ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్‌ సౌకర్యం కల్పిస్తామన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలిఅడుగు కరపత్రాలను ప్రజలకు అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్లు మోకా ఆనందసాగర్‌, దాసరి వీర వెంకట సత్యనారాయణ, చిన్నం బాలవిజయరావు, గుడాల ఫణి, రవణం రాము, నాగాబత్తుల వెంకటసుబ్బారావు, పితాని కేశవరావు, పెదపూడి శ్రీనివాస్‌, కొప్పినీడి ఈశ్వరరరావు, పెచ్చెట్టి దుర్గాప్రసాద్‌, నాగళ్ళ వెంకటేశ్వర్లు, మంద రాజేష్‌, పళ్ళ శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం

అమలాపురం టౌన్‌/రూరల్‌, జూలై 3(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెట్టింపు సంక్షేమాలను అమలు చేసిందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పపథకాలను వివరిస్తూ గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అమలాపురం పట్టణంలోని 2, 3, 6 వార్డుల్లో నిర్వహించారు. కూటమి సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ తిరిగి అందజేశారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో స్వయంగా ఆనందరావు నమోదు చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్‌ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్‌ చైర్మన్‌ పెచ్చెట్టి చంద్రమౌళి, పట్టణశాఖ అధ్యక్షుడు తిక్కరెడ్డి నేతాజీ, కర్రి రామస్వామి, మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ చిక్కాల గణేష్‌, గంధం శ్రీను, ఆశెట్టి ఆదిబాబు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మాకిరెడ్డి వీఎన్‌ఎస్‌ పౌర్ణిమ, వలవల శివరావు, దున్నాల దుర్గ, గెల్లా మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమనస పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎమ్మెల్యే ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎంపీపీ యెరుబండి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు నడింపల్లి ఉదయబాబు, జలదాని కాశీ, దంతులూరి వాసురాజు, మామిళ్లపల్లి సుబ్బరాజు, సత్తి రామచంద్రరావు, రాజులపూడి భీముడు, అక్కిశెట్టి సత్తిబాబు, మంద గెద్దయ్య పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలిఅడుగు

అయినవిల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): అయినవిల్లి పంచాయతీ పరిధిలో టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు వస్కా శ్యామ్‌ ఆధ్వర్యంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో నమోదు చేశారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలను మాజీ మంత్రి, నియోజకవర్గ పరిశీలకుడు చిక్కాల రామచంద్రరావు వివరించారు. కార్యక్రమంలో కన్వీనర్‌ నామన రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్‌ చిట్టూరి శ్రీనివాస్‌, నేదునూరి వీర్రాజు, సయ్యపురాజు సత్తిబాబురాజు, కుడుపూడి బుజ్జి, బడుగు భాస్కరజోగేష్‌, గుమ్మడి వెంకటేశ్వరరావు, మట్టపర్తి రాజేశ్వరరావు, వెలిగట్ల సాయిబాబు, కాకర శ్రీనివాస్‌, పెన్మెత్స సూరిబాబురాజు, జిత్తుక చిన్నా పాల్గొన్నారు.

సుపరిపాలనను విజయవంతం చేయాలి

ముమ్మిడివరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతీ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి గొలకోటి దొరబాబు పిలుపునిచ్చారు. ముమ్మిడివరం టీడీపీ కార్యాలయంలో అర్థాని శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం జరిగిన క్లస్టర్‌, బూత్‌ కమిటీ కన్వీనర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా దొరబాబు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధిని ప్రతీ కుటుంబానికి వివరించాలన్నారు. కార్యక్రమంలో తాడి నరసింహారావు, పొద్దోకు నారాయణరావు, నడిమింటి సూర్యప్రభాకరం, దంగేటి శ్రీను, యాళ్ల ఉదయ్‌, గుద్దటి వీరాస్వామినాయుడు, తోలేటి రాంబాబు, క్లస్టర్‌, బూత్‌ కమిటీల కన్వీనర్లు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన: కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

మలికిపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజశేఖరం

పలు సంక్షేమ కార్యక్రమాలు

కాట్రేనికోన, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఏడాది కూటమి పాలనలో పలు సంక్షేమ పథకాలు అమలు చేసినట్టు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. గురువారం కాట్రేనికోనలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అమలుచేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ బూత్‌ ఇన్చార్జులు, కో ఇన్చార్జులు, క్లస్టర్‌ ఇన్చార్జులు, కో ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు

అన్ని వర్గాలకూ సంక్షేమ లబ్ధి

ఉప్పలగుప్తం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ లబ్ధి చేకూర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. వానపల్లిపాలెంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. చంద్రబాబు పాలనలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై మహిళల అభిప్రాయాలను తెలుసుకున్నారు. టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు నల్లా బాబండి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు అరిగెల నానాజీ, వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య, అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ల డైరెక్టర్లు కంకటాల రామం, లంకే భీమరాజు, తెలుగు యువత అధ్యక్షుడు ఆకేటి పెద్ద, తెలుగు రైతు అధ్యక్షుడు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, కూటమి నాయకులు రవణం మధు, పెయ్యల దుర్గారావు, చీకట్ల ఏసు, మల్లాడి వెంకటరమణ, దున్నాల ఆదిబాబు, ఆకుల ధర్మరాజు, నల్లా నరసింహారావు, బొంతు మోహనరావు, కొల్లు సోంబాబు, నల్లా బాబి, కొల్లు శ్రీను, బొంతు మురళి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని వివరించండి

మలికిపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ తొలి సంవత్సర పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఇంటికీ వెళ్లి వివరించాలని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం కోరారు. గురువారం లక్కవరంలో ఎంజీ గార్డెన్స్‌లో అడబాల యుగంధర్‌ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ రాజశేఖరం మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షస పాలన ముగిసిన తరువాత అభివృద్ధి, సంక్షేమానికి ఇది తొలి అడుగు అన్నారు. సంవత్సర కాలం నుంచి రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయన్నారు. అనంతరం లక్కవరం పెచ్చెట్టివారి గ్రూపులో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మంగెన భూదేవి, మంగెన నాని, ముదునూరి చినబాబురాజు, చాగంటి స్వామి, అడబాల యుగంధర్‌, కాకి లక్ష్మణ్‌, అడబాల సాయిబాబు, బందెల పద్మ, చెల్లు బోయినహెలీన, మోకా పార్వతి, అన్నంనీడి పురుషోత్తం, పిండి సత్యనారాయణ, రాపాక నవరత్నం, బోనం సాయిరామ్‌ పాల్గొన్నారు.

రాష్ట్రంలో సుపరిపాలన

మామిడికుదురు, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో సుపరిపాలన నడుస్తోందని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు బోనం బాబు, మాజీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్‌ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా కొమరాడ గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈసంవత్సర కాలంలో రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వర్ధినేని బాబ్జి, విత్తనాల జానకీరామ్‌, కడలి కృష్ణమోహన్‌, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇమామ్‌ హుస్సేన్‌ పరివారానికి ఘననివాళి

మామిడికుదురు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మహ్మద్‌ ప్రవక్త మనుమడు హజరత్‌ ఇమామ్‌ హుస్సేన్‌ పరివారానికి ముస్లింలు గురువారం ఘన నివాళులర్పించారు. మొహరం సంతాప కార్యక్రమంలో భాగంగా 8వ రోజు హజరత్‌ అబ్బాస్‌ పంజాలో మజ్లిస్‌ జరిగింది. మత ప్రబోధకుడు మహ్మద్‌ఆలీజాఫరీ కర్బలా పుణ్యభూమిలో హజరత్‌ అబ్బాస్‌ వీరత్వం, అమరత్వం గురించి భక్తులకు వివరించారు. భక్తులు కన్నీడి పర్యవంతమయ్యారు. బీబీ సకీనా పీరును గ్రామంలో ఊరేగించారు. ఇమామ్‌ రజా పంజా నుంచి అలీఅస్గర్‌ ఊయలను తీసి ఆయనకు నివాళులర్పిస్తూ ఊరేగింపు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన

రాజోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మెరకపాలెంలో జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో టీబీ ముక్త భారత్‌ అభియాన్‌ కార్యక్రమంలో టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు గురువారం రాజోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్‌ టి.మణికుమార్‌ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్‌ గిడుగు వెంకటనారాయణప్రసాద్‌ (బుజ్జి) మాట్లాడారు. టీబీ వ్యాధి లక్షణాలు గురించి, చికిత్స గురించి, టీబీ వ్యాధి వ్యాప్తిపై ప్రజలకు డాక్టర్‌ మణికుమార్‌ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీటీసీ నాగదుర్గ, అడబాల సత్యరమేష్‌,అడబాల రామకృష్ణ, సెక్రటరీ కె.సముద్రుడు, ఎంపీహెచ్‌ఈవో కె.త్రినాథరావు పాల్గొన్నారు.

పాఠశాలల యాజమాన్యాల నిరసన ర్యాలీ

సుప్రీం మార్గదర్శకాలకు అనుగుణంగా ఉచిత సీట్లు కేటాయించాలి

నిరసన తెలుపుతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు

అమలాపురం టౌన్‌, జూలై 3(ఆంధ్రజ్యోతి): తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రైవేటు పాఠశాలలను కాపాడాలని కోరుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి ఉచిత సీట్లు కేటాయింపు విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని, నాలుగేళ్లుగా ప్రైవేటు పాఠశాలలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలన్న ప్రధాన డిమాండ్లతో రాష్ట్ర యూనియన్‌ పిలుపు మేరకు గురువారం జిల్లాలో చేపట్టిన ప్రైవేటు పాఠశాలల బంద్‌ విజయవంతమైంది. పాఠశాలల కరస్పాండెంట్లు అమలాపురం గడియార స్తంభం సెంటర్‌కు చేరుకున్నారు. ఇన్‌స్పెక్షన్ల పేరుతో అధికారులు తరచూ తనిఖీలు చేస్తూ కరస్పాండెంట్‌లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత సీట్లకు తాము వ్యతిరేకం కాదని సరైన మార్గదర్శకాలను రూపొందించి అమలుచేసి న్యాయం చేయాలని కోరారు. నిరసనకు ప్రైవేటు పాఠశాలల సంఘ అధ్యక్షుడు పొత్తూరి లక్ష్మీశ్రీనివాసన్‌, కార్యదర్శి రమేష్‌, కోశాధికారి సతీష్‌, సంఘ గౌరవాధ్యక్షుడు ముమ్మిడి ప్రతాప్‌కుమార్‌, కన్వీనర్‌ సిరిపల్లి సిద్ధార్థ సత్యనారాయణలు నాయకత్వం వహించారు. అక్కడి నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని నిరసన తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి బీఎల్‌ఎన్‌ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తులిప్స్‌ రమేష్‌, భరత్‌, గణపతి, శేఖర్‌, సలాది శ్రీనివాసరావు, ప్రసాద్‌తో పాటు అన్నిమండలాల నుంచి పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

శివకోడు హైస్కూల్‌ను తనిఖీచేసిన డీఈవో

రాజోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): శివకోడు జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి షేక్‌ సలీంబాషా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ విద్యామిత్ర స్టాక్‌ రూమును ఆయన పరిశీలించారు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల విద్యా ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు అతనపు స్టడీ అవర్ల ప్రణాళికలను పరిశీలించారు. ఈనెల 10వ తేదీ నిర్వహించే మెగా పేరెంట్‌ మీటింగ్‌కు ప్రతీ విద్యార్థి ఏకరూపు దుస్తులు ధరించి వచ్చేలా ప్రోత్సహించాలని సూచించారు. తొలుత విద్యార్థులకు ఏకరూపు దుస్తులను ఆయన అందజేశారు. ఎంఈవో ఎన్‌.మనోహరం, ఎంఈవో-2 టీఎస్‌కేడీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. కడలి జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్‌ విద్యామిత్ర కిట్లను స్కూలు మేనేజ్‌మెంట్‌ కమిటీ చైర్మన్‌ వడ్లమూడి ప్రకాష్‌ విద్యార్థులకు అందజేశారు. కడలి నీటిసంఘం అధ్యక్షుడు గాలిదేవర వెంకన్నబాబు, ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటేశ్వరరావు, వడ్లమూడి వెంకటసత్యమురళీధరరావు, యెలుమర్తి కొండలరావు, మేడిది వెంకటకిశోర్‌, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యం కేసులో ఒకరి అరెస్టు

కాట్రేనికోన, జూలై 3(ఆంధ్రజ్యోతి): పల్లంకుర్రు పంచాయతీ ఐ.చెరువు గ్రామానికి చెందిన యలమంచిలి వెంకటేశ్వరరావును బుధవారం సాయంత్రం కుండలేశ్వరం వద్ద ఎక్సైజ్‌ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొమరగిరిపట్నం నకిలీ మద్యం తయారీలో అతని పాత్ర ఉందన్న కారణంగానే పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. వెంకటేశ్వరరావు వైజాగ్‌లో ఉంటూ అక్కడ మద్యం బెల్టు షాపులకు నకిలీ మద్యం సరఫరా చేస్తుంటాడన్న ఆరోపణలున్నాయి. నకిలీ మద్యం లింకుల అన్వేషణలో భాగంగా వెంకటేశ్వరరావును పోలీసులు తీసుకెళ్ళారని, మరి కొంతమంది కోసం గాలిస్తున్నారని గ్రామంలో ప్రచారం జరుగుతోంది.

నోట్‌ పుస్తకాల పంపిణీ

కాట్రేనికోన, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆణివిళ్ళ వెంకటరమణ సేవా ట్రస్టు పేరిట ఆణివిళ్ళ ఫణికాంత్‌శాస్త్రి ఆధ్వర్యంలో గురువారం కాట్రేనికోన మెయిన్‌ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌ పుస్తకాలు, పెన్నులు, బోధనా సామగ్రి పంపిణీ చేశారు. తమ నాయనమ్మ వెంకటరమణ 89వ జయంతి సందర్భంగా అమలాపురం హరిమనోవికాస కేంద్రం దివ్యాంగులకు, వృద్ధాశ్రమంలో అన్నసమారాధన చేశామన్నారు. స్థానిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేసినట్టు ఫణికాంత్‌శాస్త్రి తెలిపారు.

స్టాక్‌ పాయింట్‌ను పరిశీలించిన ఏపీడీ మమ్మీ

అమలాపురం రూరల్‌, జూలై 3(ఆంధ్రజ్యోతి): బండారులంక జిల్లాపరిషత్‌ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ విద్యామిత్ర కానుకకు సంబంధించిన స్టాక్‌ పాయింట్‌ను సమగ్రశిక్ష అడిషనల్‌ ప్రాజెక్టు డైరెక్టర్‌ జి.మమ్మీ గురువారం పరిశీలించారు. స్టాక్‌ పాయింట్‌ నుంచి మండలంలోని అన్ని పాఠశాలలకు ఏకరూపు దుస్తులు, షూలను ప్రత్యేక వాహనాలపై అప్పటికప్పుడు తరలించే విధంగా ఏర్పాట్లు చేశారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులతో కలిసి రుచి చూశారు. ఉపాధ్యాయులతో స్టాఫ్‌ మీటింగ్‌ నిర్వహించారు. సమగ్రశిక్షా సీఎంవో బొరుసు వీవీ సుబ్రహ్మణ్యం, ఉప విద్యాశాధిశాఖాధికారి గుబ్బల సూర్యప్రకాశం, ఎంఈవో-2 సరెళ్ల దుర్గాదేవి, శ్రీనివాస్‌, సీఆర్పీ గూటం నాగన్న పాల్గొన్నారు.

ఆర్టీసీ ఖాళీ స్థలాలకు టెండర్ల ఆహ్వానం

అమలాపురం రూరల్‌, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఏపీఎస్‌ ఆర్టీసీ బస్‌స్టేషన్లలో వివిధ ఖాళీ స్థలాలకు జీఎస్‌ -15 ప్రాతిపదికన టెండర్లను ఆహ్వానిస్తున్నట్టు సంస్థ రీజనల్‌ మేనేజర్‌ ఎస్టీపీ రాఘవకుమార్‌ తెలిపారు. మండపేట బిట్‌-2లో 726చదరపు అడుగుల ఖాళీస్థలం, అంబాజీపేటలో 9148 చదరపు అడుగుల ఖాళీ స్థలాలకు ఫ్రీ బిడ్‌లు పిలిచామన్నారు. ఈనెల 8వ తేదీన రాజమహేంద్రవరం జిల్లా పబ్లిక్‌ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్‌ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. టెండర్లను ఈనెల23వ తేదీ 10.30 గంటలకు సమర్పించాలని, వివరాలను ఏపీఎస్‌ ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని రాఘవకుమార్‌ తెలిపారు.

సమస్యలను గుర్తించేందుకు స్పెషల్‌ డ్రైవ్‌

అమలాపురం టౌన్‌, జూలై 3(ఆంధ్రజ్యోతి): అమలాపురం పట్టణంలో వార్డుల వారీగా సమస్యలను గుర్తించేందుకు స్పెషల్‌ డ్రైవ్‌ నిర్వహిస్తున్నట్టు మున్సిపల్‌ కమిషనర్‌ వి.నిర్మల్‌కుమార్‌ తెలిపారు. గురువారం పట్టణ పరిధిలోని 10వ వార్డులో ఉదయం పర్యటించి పారిశుధ్యం, తాగునీరు, వార్డు సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల అపారిశుధ్యం సమస్యలను గుర్తించారు. కౌన్సిలర్‌ కొల్లాటి దుర్గాబాయి, మున్సిపల్‌ డీఈ సత్యనారాయణ, ఏఈలు, మున్సిపల్‌, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సహజవాయువు సరఫరాకు సహకరించాలి

సోమువీర్రాజును సత్కరిస్తున్న జీఎన్‌ నాయుడు

యానాం, జూలై 3(ఆంధ్రజ్యోతి): యానాంలో ఉన్న రీజెన్సీ పరిశ్రమకు సహజవాయువు సరఫరాకు సహకరించాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజును రీజెన్సీ అధినేత డాక్టర్‌ జీ.ఎన్‌.నాయుడు కోరారు. నాయుడు ఆహ్వానంతో యానాం వచ్చిన సోమువీర్రాజుతో పరిశ్రమకు సంబంధించిన అనేక పెండింగ్‌ అంశాలపై నాయుడు చర్చించారు. రీజెన్సీ టైల్స్‌ ఉత్పత్తిలో అతిముఖ్యమైన సహజవాయువు సరఫరాకు సహకరించాలన్నారు. రీజెన్సీ పెండింగ్‌ అంశాలపై ఇప్పటికే అమలాపురం, గుంటూరు, శ్రీకాకుళం ఎంపీల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రధాన ముడిసరుకు సహజవాయువు అంశం ఒక కొలిక్కి వస్తే ముందడుగు వేస్తామని వీర్రాజుకు వివరించారు. అందరి సమష్టి సహకారంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వీర్రాజు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీర్రాజును నాయుడు సత్కరించారు. కార్యక్రమంలో యానాం ఛాంబర్‌ ఆఫ్‌ కామర్స్‌ కార్యదర్శి ఈలపోరలు విష్ణువర్ధనరావు ఉన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ముమ్మిడివరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): అన్నిశాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నగరపంచాయతీ ఆదాయ వనరులను పెంచుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ముమ్మిడివరం నగరపంచాయతీ కమిషనర్‌ పి.రవివర్మ సూచించారు. నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం అడ్మిన్‌ సెక్రటరీలకు, వీఆర్వోలు, శానిటేషన్‌, వార్డు ప్లానింగ్‌ కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్మిన్‌ సెక్రటరీలు ఇంటి, ఖాళీ స్థలాలు, కుళాయి పన్నులను సకాలంలో వసూలుచేసి నగర పంచాయతీ ఆదాయాన్ని పెంచేందుకు కృషిచేయాలన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు పడకుండా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమీక్షా సమావేశంలో సచివాలయ, సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనశుద్ధిపై అవగాహన

మామిడికుదురు, జూలై 3(ఆంధ్రజ్యోతి): బీజామృతంతో విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఈదరాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ఈదరాడ యూనిట్‌ ఇన్‌చార్జి కుడుపూడి జానకి నిర్వహించారు. బీజామృతం రైతులకు వరం వంటిదని, దానిని తయారుచేసే విధానాన్ని రైతులకు తెలియజేశారు. విత్తేందుకు సిద్ధం చేసిన విత్తనాలపై ఈమిశ్రమాన్ని చల్లి విత్తనాలకు బీజామృతం అంటేలా చూడాలన్నారు. రైతులు నయినాల శ్రీరంగనాథం, మొల్లేటి రామారావు, చెల్లింగి వెంకటేశ్వరరావు, మొల్లేటి చక్రపాణి, చెల్లింగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

6న అమలాపురంలో రాష్ట్ర స్థాయి యోగా పోటీలు

అమలాపురం టౌన్‌, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీస్వామివివేకానంద యోగాశ్రమం ఆధ్వర్యంలో రోటరీ క్లబ్‌ సౌజన్యంతో ఈనెల6న అమలాపురం రోటరీ క్లబ్‌ భవనంలో రాష్ట్రస్థాయి యోగా పోటీలు నిర్వహిస్తున్నట్టు యోగా గురువు ఆకుల శ్రీనివాస్‌ తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి పదేళ్ల నుంచి 70ఏళ్ల వారు పోటీల్లో పాల్గొంటారన్నారు. బరువు ఆధారంగా పోటీలు జరుగుతాయన్నారు. ముఖ్య అతిథిగా కలెక్టర్‌ మహేష్‌కుమార్‌ హాజరవుతారని తెలిపి, ఆయనకు ఆహ్వానపత్రాన్ని అందజేశారు.

సొసైటీ భూములను పరిశీలించిన ఆర్డీవో

మామిడికుదురు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పెదపట్నంలంక గ్రామంలో కోర్టు వివాదంలో ఉన్న సొసైటీ భూములను అమలాపురం ఆర్డీవో కె.మాధవి గురువారం పరిశీలించారు. గ్రామంలోని లంకపేటలో 6.50ఎకరాల భూమిని గతంలో ఇళ్ల పట్టాల లబ్ధిదారులకు ఇచ్చేందుకు ప్రతిపాదనలు చేయగా దీనిపై అప్పట్లో సొసైటీ సభ్యులు కోర్టును ఆశ్రయించారు. గురువారం ఆర్డీవో కోర్టు వివాదంలో ఉన్నసొసైటీ భూములను పరిశీలించి స్థానిక రెవెన్యూ అధికారులతో వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు లంక గ్రామాల్లో వరద వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. పాశర్లపూడి గ్రామంలోని వాడబోధి మీడియం డ్రెయిన్‌ నుంచి వస్తున్న ఉప్పు నీరు ప్రభావంతో తమ చేలు, తోటలు పాడైపోతున్నాయని స్థానిక రైతులు చేసిన ఫిర్యాదు మేరకు వాటిని కూడా పరిశీలించారు. ఆర్డీవో వెంట తహశీల్దార్‌ పి.సునీల్‌కుమార్‌, డిప్యూటీ తహశీల్దార్‌ కె.శరణ్య, ఆర్‌ఐ ఇబ్రహీం, వీఆర్వోలు వాణరాశి సత్యనారాయణ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఈవోపీఆర్డీగా శ్రీనివాస్‌

అంబాజీపేట, జూలై3(ఆంధ్రజ్యోతి): అంబాజీపేట పంచాయతీరాజ్‌ విస్తరణాధికారిగా కె.శ్రీనివాస్‌ గురువారం బాధ్యతలు చేపటారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డీఎల్పీవో కార్యాలయంలో సీనియర్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు.

సేవ చేయడానికి ఉద్యోగం వేదికగా భావించాలి

పి.గన్నవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రతి ఉద్యోగి తన ఉద్యోగాన్ని ప్రజలకు సేవ చేయడానికి ఒక వేదికగా భావించాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. స్థానిక జనసేన క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ విరమణ చేసిన ఎంపీడీవో కేవీ ప్రసాద్‌ దంపతులను గురువారం ఎమ్మెల్యే దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, టీడీపీ నియోజకవర్గ కో-ఆర్డినేషన్‌ కమిటీ కన్వీనర్‌ నామన రాంబాబు, గ్రామ సర్పంచ్‌ బొండాడ నాగమణి, సంసాని పెద్దిరాజు, వాసంశెట్టి కుమార్‌, పప్పుల సాయిబాబు, ఆదిమూలం సూరయ్య కాపు, నక్కా సత్యనారాయణ, నూకపెయ్యి ప్రసన్నకుమార్‌, శేరు శ్రీనుబాబు, యర్రంశెట్టి తాత, యడ్ల ఏసుభాస్కరావు, అన్నాబత్తుల హనుమాన్‌, తాటికాయల శ్రీనివాసరావు, యల్లమిల్లి చిట్టిబాబు, కోట రాజేంద్రప్రసాద్‌, మండపరిషత్‌ కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిమ స్వస్థశాల వ్యవస్థాపకుడు మృతి

ఉప్పలగుప్తం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధి చెందిన చల్లపల్లి మహిమ స్వస్థశాల వ్యవస్థాపకుడు రెవరెండ్‌ గొలకోటి అద్భుతకుమార్‌(బాబూరావు)(79) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి గ్రామస్తులు, జిల్లా వ్యాప్తంగా మహిమ స్వస్థశాల సంఘాల సభ్యులు, బైబిల్‌ మిషన్‌ అనుబంధ సంఘాలు విచారం వ్యక్తం చేశారు.

గోతులో పడిన కారు.. విరిగిన చక్రం

పి.గన్నవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పి.గన్నవరం -అమలాపురం ప్రధాన రహదారిలో ప్రమాదవశాత్తు కారు రహదారి చెంతనే ఉన్న ఎయిర్‌వాల్స్‌ గోతులో పడి ముందు చక్రం విరిగింది. అమలాపురం వైపు నుంచి పి.గన్నవరం వైపు వస్తున్న కారు ముందుభాగం అదుపుతప్పి తాగునీటి పైపుల కోసం ఏర్పాటుచేసిన ఎయిర్‌వాల్స్‌ గొయ్యిలో పడి చక్రం విరిగిపడింది. కారు తక్కువ వేగంతో రావడంతో కారులో ఉన్నవారికి గాయాలు కాలేదు.

పామర్రు ఉన్నత పాఠశాల వద్ద రికార్డులు పరిశీలిస్తున్న ఫుడ్ కమిషన్ సభ్యులు

విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

కె.గంగవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం పెట్టాలని స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, లక్ష్మీరెడ్డి అన్నారు. గురువారం వారు మండలంలోని కోటిపల్లి గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు గంగవరంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో హాజరు శాతం పెంచాలని ఆదేశించారు. సుందరపల్లి, పామర్రు ఉన్నత పాఠశాలల్లోనూ వారు తనిఖీలు జరిపి, రికార్డులు పరిశీలించారు. సుందరపల్లి ఉన్నత పాఠశాల, పామర్రు ఉన్నత పాఠశాలల్లో గురుకుల ఆహార పదార్థాలను రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గంగవరం రేషన్ దుకాణాన్ని వారు పరిశీలించారు. ఈ పర్యటనలో వారి వెంట కోనసీమ జిల్లా ఎండీఎం ఏడీ ఎన్. సురేష్, సివిల్ సప్లయిస్ జిల్లా అధికారి అడపా ఉదయ ప్రసాద్, మేనేజర్ కె. శ్రీనివాసరావు, ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి వైరామయ్య, ఐసీడీఎస్ సీడీపీవో వరాహలక్ష్మి, ఎంఈవో పోడిశెట్టి ఆంజనేయులు, నోడల్ సీఆర్ఎంటీ వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.3.38 లక్షలు

ఆత్రేయపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కళ్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.3,38,351 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. పకుమాన అన్నదాన భవన నిర్మాణానికి రాజమండ్రి చెందిన దాసరి గోపి, సీతాభార్గవి దంపతులు రూ.50,116, అమలాపురానికి చెందిన యర్రమిల్లి రవికుమార్, వెంకటనాగమీనాక్షి దంపతులు రూ.50,116 విరాళాలు ఇచ్చారు. దాతలకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించారు.

డంపింగ్ యార్డు పరిశీలన

ఆత్రేయపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనరు ఆదేశాల మేరకు గురువారం ఎంపీడీవో వెంకటరామన్ డంపింగ్ యార్డులను పరిశీలించారు. ఉచ్చిలిలో ఏళ్ల తరబడి ఉన్న డంపింగ్ యార్డును పరిశీలించారు. వివిధ గ్రామాల్లో ఎన్ని డంపింగ్ యార్డులు ఉన్నాయో పరిశీలించారు. గ్రామాల్లో చేతి పంపులు, లింక్ రోడ్డు తదితర సమస్యలను పరిశీలించి నివేదికను కమిషనరుకు పంపిస్తామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఉచ్చిలి సర్పంచ్ ఉర్రింకల మీరమ్మ, త్రిమూర్తులు, పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లావణ్యరెడ్డి పాల్గొన్నారు.

ఉచ్చిలిలో డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న ఎంపీడీవో రామన్

చిన్న, సన్నకారు రైతుల హక్కుల కోసం పోరాడాలి

కె.గంగవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): చిన్న, సన్నకారు, కౌలు రైతుల హక్కుల కోసం పోరాటం చేస్తామని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కె.గంగవరంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో చిన్న, సన్నకారు, కౌలు రైతుల సదస్సు నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం అఖిల భారత రైతుకూలీ సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు జనిపెల్ల ప్రసాద్, చిల్లే లక్ష్మి, ఇళ్ల సత్యనారాయణ, ఐండపల్లి శ్రీనివాస్, ఉంద్ర కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

కపిలేశ్వరపురంలో విద్యార్థులకు కిట్స్ అందజేస్తున్న నాయకులు

కపిలేశ్వరపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నెక్కంటి శ్రీరాంజీ, టీడీపీ మండల అధ్యక్షుడు బలవరెడ్డి సత్తిబాబు అన్నారు. గురువారం స్థానిక దేవీ సెంటర్ మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో చైర్మన్ వెన్నేటి రాజు అధ్యక్షతన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణీలో వారు మాట్లాడారు. అనంతరం 45 మంది విద్యార్థులకు కిట్స్ అందజేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, తదితర అంశాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు జుత్తుగ రాంప్రసాద్, కూటమి నాయకులు, పాఠశాల హెచ్ఎం శీలం సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ నివారణ

కపిలేశ్వరపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పరిసరాల శుభ్రత పాటించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని అంగర పీహెచ్‌సీ ఎంపీహెచ్ఈవో జె.మల్లికార్జునుడు అన్నారు. గురువారం పీహెచ్‌సీ పరిధిలోని కపిలేశ్వరపురం, తాతపూడి గ్రామాల్లో జాతీయ డెంగ్యూ మాసోత్సవంలో భాగంగా వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన, ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటి లక్షణాలు, నివారణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ నాగబాబు, హెల్త్ అసిస్టెంట్లు వి.వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్, ఏఎన్ఎంలు రూసీ, శిరోమణి, ఎంఎల్‌హెచ్‌పిలు దివ్య, మనుషా, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

ముస్లింల ప్రార్థనలు

రాయవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పసలపూడి గ్రామంలో మొహర్రం నెల పురస్కరించుకుని గురువారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈనెల 7న మొహర్రం సందర్భంగా పీర్ బిల్ల్ కాద్ ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమంలో ముస్లింలు ఆలంలను పూలతో అలంకరించి ప్రార్థనలు చేశారు. అనంతరం నిపుల గుండంలో నడిచి సంతాపాన్ని తెలిపారు. గ్రామానికి చెందిన నల్లమిల్లి వెంకటరెడ్డి(చిన్నకాపు) నివాసం వద్ద ప్రార్థనలు చేసి తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

సామాజిక ప్రభావంపై సెమినార్

రావులపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రావులపాలెం ప్రభుత్వ ఫార్మసీ కళాశాలలో కామర్స్ విభాగాధిపతి డాక్టర్ బీవీఎస్ రెడ్డి, కెమిస్ట్రీ అధ్యాపకులు బీఎస్ వరప్రసాద్ ఆధ్వర్యంలో యువత, సామాజిక ప్రభావం అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యు.రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌లో యువత స్వయం ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని, చిన్న, పెద్దతరహా కంపెనీలను సృష్టించుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని వారు కోరారు.

రైతు నాయకుడు మృతికి సంతాపం

కొత్తపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రముఖ రైతు నాయకుడు మండపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాత, మాజీ సర్పంచ్ సిద్ధంశెట్టి వీరవెంకట సత్యనారాయణ తండ్రి గంగారావు(88) బుధవారం మృతి చెందారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గంగారావు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండపల్లి మాజీ సర్పంచ్‌లు చౌటూరి విజయకృష్ణ మోహన్, కల్లి వీరాస్వామి తదితరులున్నారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం

కిక్ బాక్సింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రావులపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రావులపాలెం మదర్‌థెరిస్సా స్పోర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమి విద్యార్థులు విశాఖలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్టు డైరక్టర్ టి.వెంకటలక్ష్మి తెలిపారు. దీంతో వారిని సీఆర్సీ అధ్యక్షులు తాడి నాగమోహనరెడ్డితో పాటు పలువురు అభినందించారు.

రామచంద్రపురం మండలం ఓదూరులో మహిళలకు కరపత్రం అందజేస్తున్న మంత్రి సుభాష్

విధ్వంసం నుంచి సుపరిపాలన వైపు..

• తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్ • ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యే వేగుళ్ల, బండారు పర్యటన

ద్రాక్షారామ, జూలై 3(ఆంధ్రజ్యోతి): అరాచక పాలన నుంచి సుపరిపాలన వైపు సాగుతూ దేశంలో ఏరాష్ట్రంలోనూ అమలుకాని సంక్షేమం, అభివృద్ధి జరిగిందని మంత్రి సుభాష్ అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు రెండో రోజు గురువారం రామచంద్రపురం మండలం ఓదూరు, నరసాపురపుపేట, అంబికపల్లి అగ్రహారం, చోడవరం, యనమదల గ్రామాల్లో మంత్రి సుభాష్ పర్యటించారు. గ్రామాల్లో ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఓదూరులో బాణసంచా కాల్చారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. నరసాపురపుపేటలో జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలసి మంత్రి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు కాకినాడ రామారావు, ఓదూరులో కూటమి నాయకులు కొండేపూడి సత్తిబాబు, సలాది కృష్ణ, నరసాపురపుపేటలో సర్పంచ్ చాత్రాది వీరలక్ష్మి, మీనవిల్లి దొరబాబు, సూరిబాబు, టేకుమూడి వెంకటరమణ, మాజీ సర్పంచ్ బడుగంటి చిన్నయ్య, యనమదలలో మాజీ ఎంపీటీసీ విత్తనాల వెంకటరమణ, గుణ్ణం కృష్ణమూర్తి, చోడవరంలో కొత్తపల్లి శ్రీను, అంబికపల్లి అగ్రహారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమందిశగా దూసుకుపోతోందని మంత్రి సుభాష్ అన్నారు. గురువారం సుపరిపాలన తొలి అడుగు రెండో రోజులో భాగంగా ఆయన కుందూరు, అద్దంపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారి అభిప్రాయాలను మై టీడీపీ యాప్‌లో పొందుపరిచారు. కోటిపల్లిలో పార్టీ సీనియర్ నాయకుడు వెంటూరు వీర్రాఘవులు చౌదరి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు మేడిశెట్టి రవికుమార్, రవ్వా భూషణం తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ అమలు ఘనత టీడీపీదే

ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

మండపేట, (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఇప్పటికే నాలుగు అమలు చేశామని, మరో రెండు హామీలను ఆగస్టులో అమలు చేస్తున్న ఘనత తమదేనని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట మండలం ఇప్పనపాడులో గురువారం జరిగిన ఏడాదిలో పాలనలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. తొలిఅడుగు కార్యక్ర మంలో భాగంగా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల, కూటమినేతలతో కలిసి ఇంటింటా పర్యటించారు. ప్రజలకు అందుతున్న పథకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వైసీపీపాలనలో దోపిడీ తప్ప చేసిందేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేందుకు కృషి చేస్తోందన్నారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, ఎంఎంసీ చైర్మన్ రామకృష్ణ, ఇప్పనపాడు ఉపసర్పంచ్ కుంచే ప్రసాద్, చోడే పెద్దకాపు, పిల్లా తాతీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండపేట మండలం ఇప్పనపాడులో మహిళకు కరప్రతం ఇస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, కూటమినేతలు

కొత్తపేటలో తొలిఅడుగు

కొత్తపేట, (ఆంధ్రజ్యోతి): కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు మేరకు టీడీపీ శ్రేణులు కొత్తపేటలో గురువారం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కరరావు, ఉపసర్పంచ్ విళ్ళ మారుతీప్రసాద్, కొత్తలంక శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం మండలం లక్ష్మీపోలవరంలో కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బండారు

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

రావులపాలెం, (ఆంధ్రజ్యోతి): గ్రామాలను సైతం అభివృద్ధిబాటలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్మే బండారు సత్యానందరావు అన్నారు. లక్ష్మీపోలవరంలో గురువారం నిర్వహించిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాయవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయవరం, సోమేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో రాయవరం, సోమేశ్వరం, లొల్ల, మాచవరం గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ రామచంద్రపురం డీఈఈ కె.రత్నాలరావు తెలిపారు. గురువారం డీఈఈ మాట్లాడుతూ రాయవరంలో విద్యుత్ స్తంభాల మార్పిడి, సోమేశ్వరం గ్రామంలో వార్షిక మరమ్మతుల కారణంగా నేటి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

కె.గంగవరంలో...

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): కోట ఫీడర్ పరిధిలో 11కేవీ లైన్ మీద ఉన్న చెట్టు కొమ్మల తొలగింపు నేపథ్యంలో కోట, సుందరపల్లి, ఊడిమూడి, మల్లవరం, నీలగిరిపేట గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. రత్నాలరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకూ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ఆత్రేయపురంలో...

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం సబ్‌స్టేషన్ పరిధిలోని కట్టుంగ, ఆత్రేయపురం, నార్కెడమిల్లి, అంకంపాలెం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈఈ రాంబాబు తెలిపారు.

ఇద్దరిపై బైండోవర్ కేసులు

ఆత్రేయపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): కొత్తపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నవోదయం 2.0లో భాగంగా గురువారం ఉచ్చిలికి చెందిన సారా కేసులో నమోదై ఉన్న ఉర్రింకల సత్యనారాయణ, దుర్గలను బైండోవర్ చేసి తహశీల్దారు కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ అన్నవరం తెలిపారు.

శక్తియాప్‌తో మహిళలకు రక్షణ

అంగర కళాశాలలో మాట్లాడుతున్న ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి

కపిలేశ్వరపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కష్టకాలంలో ఉన్న మహిళలకు శక్తియాప్ రక్షణగా నిలుస్తుందని ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి అన్నారు. ప్రతి విద్యార్థిని మొబైల్‌ఫోన్‌లో శక్తియాప్ నమోదు చేసుకోవాలన్నారు. గురువారం అంగర సిద్దార్ధ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో మండపేట సీఐ దొరరాజు, అంగర ఎస్ఐ హరీష్‌కుమార్‌లతో కలిసి పాల్గొని ఆమె మాట్లాడారు. సోషల్ మీడియాపట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఐ దొరరాజు, ఎస్ఐ హరీష్‌కుమార్ మాట్లాడుతూ ఉమెన్, చైల్డ్ సేఫ్టీ కోసం ప్రభుత్వం ఇచ్చిన 100, 181, 112, 1930 లకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వాకా పరమేశ్వర్, కరస్పాండెంట్ రాజా, చైర్మన్ శేఖర్, ప్రిన్సిపాల్ రమణ, విద్యార్థినులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 9న సమ్మె

రావులపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర సంఘాల పిలుపు మేరకు 9న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలంటూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోరారు. రావులపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఏపీపీటీడీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించి దీనికి సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సమ్మె సన్నాహక పోస్టర్‌ను చూపుతున్న కార్మికులు

వక్ఫ్‌బిల్లు లోపాలను సవరించాలి

మండపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లులో లోపాలున్నాయని వాటికి సవరణలు చేయాలని ముస్లిం జేఏసీ కన్వీనర్ సయ్యద్ ఇబ్రహిం షరిఫ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌వోకు ముస్లిం నేతలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం జేఏసీ నేతలు షేక్ మౌలానా, ఎండీ అర్షి తదితరులు వున్నారు.

8న రక్తదాన శిబిరం

మండపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఎస్‌వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8న గ్రామంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు సంస్థ నిర్వాహకుడు సుంకర నాని తెలిపారు. తండ్రి సుంకర వెంకటరమణ వర్ధంతిని పురస్కరించుకుని ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శిబిరంలో రక్తదానం చేసిన వారికి ఉచితంగా హెల్మెట్ అందిస్తామన్నారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్ విజయవంతం

ఆత్రేయపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ప్రైవేట్ పాఠశాలలు నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడం, అడ్మిషన్‌పై మార్గదర్శకాలు లేకపోవడం వంటి సమస్యలపై ప్రైవేట్ పాఠశాలలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బంద్ ప్రకటించారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ప్రైవేట్ పాఠశాలల బంద్ నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు రమేష్, ఎంఈవో ప్రసాదరావుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.

విక్రమభట్టీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

8వ రోజుకు చేరిన వారాహి నవరాత్రి ఉత్సవాలు

ఆలమూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలమూరు విక్రమభట్టీశ్వరస్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు కాళ్లకూరి సూరిపండు అధ్వర్యంలో వారాహి అమ్మవారికి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు గురువారంతో 8వ రోజుకు చేరుకున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

అధికారులు, ఉద్యోగులకు సత్కారం

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై 3 (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం నియోజకవర్గం నుంచి వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన, ఉద్యోగ విరమణ చేసిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులను గురువారం సత్కరించారు. కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్‌ల చేతులమీదుగా సత్కారం జరిగింది. ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ప్రవీణ్ సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్‌జీవో జిల్లా ఉపాధ్యక్షుడు మాధవరపు వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో వీఆర్‌వోల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దాల బాపూజీ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పడాల ప్రసాద్, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైద్యాధికారులు లేకుండా వైద్య పరీక్షలు ఎలా?

• పీహెచ్‌సీలో ఇద్దరిలో ఒకరు డిప్యూటేషన్, మరొకరు సెలవు
• వైద్య సేవలందక ఇబ్బందులు పడుతున్న రోగులు

కపిలేశ్వరపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అంగర పీహెచ్‌సీలో వైద్యాధికారులు లేకుండానే కిందిస్థాయి సిబ్బంది వైద్య పరీక్షలు, సేవలందిస్తున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గురువారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి పరిశీలించగా అక్కడ ఉండాల్సిన వైద్యాధికారి ఈనెల 1 నుంచి 20 వరకు సెలవులో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. మరో వైద్యాధికారి సుమారు రెండేళ్ల నుంచి డిప్యూటేషన్‌పై రామచంద్రపురంలో విధులు నిర్వహిస్తూ ప్రతినెలా ఇక్కడ జీతం తీసుకుంటున్నట్లు తెలిసింది. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పీహెచ్‌సీలో ముగ్గురు స్టాఫ్‌నర్సులకు రెండు పోస్టులు ఖాళీ కాగా ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. ఎంపీహెచ్‌ఈవో, ఎంపీహెచ్ఎస్ (ఎంఎఫ్) లు డెంగ్యూ మాసోత్సవంలో భాగంగా కపిలేశ్వరపురం, తాతపూడిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. ఆ సమయంలో యుడిసి, ల్యాబ్ టెక్నీషియన్‌లు ముమ్మిడివరంలో మీటుంగ్ వెళ్లారని వారు తెలిపారు. పీహెచ్‌సీలో డిప్యూటీ హెచ్‌ఈవో, ఎంపీహెచ్ఎస్(ఎఫ్), ఫార్మసిస్ట్, స్టాఫ్‌నర్సు, ఎఫ్ఎన్‌వో, ఆఫీస్ సబార్డినేట్ మాత్రమే ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 11 సమయంలో 40 ఓపీలు ఉన్నట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి గ్రామానికి చెందిన దాత కోటి రూపాయలకు పైబడి ఆసుపత్రి నూతన బిల్డింగ్, మౌలిక వసతులు కల్పించినప్పటికి ప్రజలకు అంతంత మాత్రంగా వైద్య సేవలు అందడంతో దాత ఆశయం నెరవేరకుండా పోతోందని పలువురు స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆస్పత్రిలోని పలు సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై డీఎంహెచ్‌వోను వివరణ కోరగా ఆసుపత్రికి వైద్యాధికారిణి నియమించే ఏర్పాటు చేస్తున్నట్లు, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు.

కులవృత్తుల వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

ద్రాక్షారామ, జూలై 3(ఆంధ్రజ్యోతి): కులవృత్తుల వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఎంబీసీ సంఘం నాయకుడు యాట్ల నాగేశ్వరరావు కోరారు. ప్రపంచీకరణ, బ్రాండెడ్ బిజినెస్ విస్తరణతో కులవృత్తుల వారికి కోలుకోలేని దెబ్బ తగిలిందన్నారు. కులవృత్తులు కనుమరుగవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం కులవృత్తి కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి నిధులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం కులవృత్తుల వారిని ఆదుకోవాలని వక్తలు డిమాండు చేశారు.

దేవదాయ ధర్మదాయశాఖ

శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము, వాడపల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,

ఇ.-ప్రొక్యూర్‌మెంట్ సీల్డు టెండర్/బహిరంగ వేలం ప్రకటన

Rc.No.VI/2025, తేది:.26.06.2025

షెడ్యూల్ -A(E-Procurement)

వ	లైసెన్సు హక్కు వివరము	కాలపరిమితి	ధరవాత్తు రూపాయిలు	బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ తేది	E-టెండరు దాఖలు చేయు చివరి తేది సమయం	E-టెండరు తెరుచుతేది సమయం
1	కూరగాయల సరఫరా చేయుట	ది.1.08.2025 నుండి ది.31.03.2026	2,00,000.00	27.06.2025	10.07.2025 5.30 P.M	11.07.2025 మధ్యాహ్నం 1.00

షెడ్యూల్-B (సీల్డ్ టెండర్)

వ	లైసెన్సు హక్కు వివరము	కాలపరిమితి	ధరవాత్తు రూపాయిలు	సీల్డ్ టెండర్ షెడ్యూల్ జారీ చేయు తేది	సీల్ టెండరు దాఖలు చేయు చివరి తేది సమయం	సీల్డ్‌టెండరు తెరుచు తేది సమయం
1	కూరగాయల సరఫరా చేయుట	ది.1.08.2025 నుండి ది.31.03.2026	2,00,000.00	10.07.2025	11.07.2025 ఉదయం 11.00	11.07.2025 మధ్యాహ్నం 2.00
2	వివిధ విభాగములకు అవసరమైన మ్యాన్ ఫవర్ సప్లయి చేయుటకు	ది.1.09.2025 నుండి ది.31.08.2026 వరకు	50,000.00	16.07.2025	18.07.2025 ఉదయం 9.00	18.07.2025 ఉదయం 10.00
3	పార్కింగ్ ప్రదేశము నందు తాత్కాలిక షాపులు 10X10X 10 కొలతలతో 16,17,18, 19,20,21,22,30,38,39 40,41,49,54,56,62,63, 66,67,68,69,75,76,85	మూడు సంవత్సరములు కాల పరిమితి స్వాధీనం చేసిన తేదీ నుండి	50,000.00	16.07.2025	18.07.2025 ఉదయం 10.00	18.07.2025 ఉదయం 10.40

షెడ్యూల్-C (బహిరంగ వేలం పాట)

వ	లైసెన్సు హక్కు వివరము	కాలపరిమితి	ధరవాత్తు రూపాయిలు	బహిరంగ వేలం పాట జరుపు సమయం
1	పార్కింగ్ ప్రదేశము నందు 10X10X10 కొలతలతో షాపు నెంబరులు 16,17,18,19,20,21,22, 30,38,39,40,41,49,54,56,62,63,66,67,68 69,75,76,85	మూడు సంవత్సరములు కాలపరిమితి (స్వాధీనం చేసిన తేది నుండి	50,000	18.07.2025 ఉదయం 10.30

షరతులు: 1. సీల్డ్ టెండర్/ బహిరంగ వేలం లో పాల్గొనుటకు ఆసక్తి గలవారు దేవస్థాన కార్యాలయము నందు రూ.500/- చెల్లించి టెండర్ షెడ్యుల్ పొంది దేవస్థాన కార్యాలయము నందు సీల్డు టెండరు దాఖలు చేయవచ్చును. 2. సీల్డ్ టెండర్ ఐటమ్ లకు షరతులు మరియు ఇతర వివరముల కొరకు దేవస్థాన కార్యాలయములో సంప్రదించవలెను. **ఫోన్ నంబర్: 08855-271888, 9491000085.** 3. **DD: The Executive Officer, Sri Venkateswara Swamy Devasthanam, Vadapalli** పేరున తీసుకొనవలెను.

తేది: 26/06/2025
స్థలం: వాడపల్లి.

సం/- ఉప కమీషనర్
మరియు కార్యనిర్వహణాధికారి

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన రైతుల్లో ధీమాను పెంచింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో పంట బీమా ప్రీమియం చెల్లించేందుకు రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీ తేదీలను నిర్ణయించింది. పసుపు పంటకు ఈ నెల 31, వరికి ఆగస్టు 15వ తేదీలోపు పంట బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంది. వరి పంటకు గ్రామం యూనిట్‌గా, పసుపు పంటకు జిల్లాను యూనిట్‌గా తీసుకుని పంటల బీమాను అమలు చేయనున్నారు. సొంత భూమి కలిగిన రైతులు, సాగుదారుల హక్కు కార్డులు(సీసీఆర్‌సీ) పొందిన కౌలురైతులు ఈ పథకం ద్వారా పంట బీమా ప్రీమియం చెల్లించవచ్చు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

పంట బీమాకు ప్రీమియం చెల్లించాలంటే రైతులు సాగు చేసిన పంట వివరాలు ఈ-క్రాప్‌లో తప్పనిసరిగా నమోదుకావాలి. గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న వ్యవసాయశాఖ అసిస్టెంట్‌లు క్షేత్రస్థాయికి వెళ్లి సంబంధిత భూముల సర్వే నెంబర్లు, రైతుల పాస్‌బుక్‌లు, మనుగడలో ఉన్న బ్యాంకు ఖాతాల నెంబర్లు, ఆధార్ కార్డు నెంబర్లు, రైతుల ఫొటోలతో ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక నమూనాలో వివరాలను నమోదు చేయాల్సి ఉంది. ఆ తర్వాత సంబంధిత రైతులు నిర్దేశించిన గడువులోగా ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంది. ఇవన్నీ ఉంటేనే పంట బీమా వర్తిస్తుంది. ఏ వివరాలు సక్రమంగా నమోదు కాకున్నా పంట బీమా మంజూరుకు అవకాశం ఉండదు. పంట రుణాలు తీసుకోని రైతులు ఈ-క్రాప్‌లో పంట వివరాలు నమోదు చేయించుకుని, గ్రామస్థాయిలో వ్యవసాయశాఖ అసిస్టెంట్‌ల ద్వారా సాగు చేసిన పంటల వివరాలకు సంబంధించిన ధ్రువీకరణపత్రాలు తీసుకుని సీఎస్సీ ద్వారా పంట బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంది. పంటల బీమా పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అధికారులకు రైతులు సహకరించాలని జేడీ మనోహరరావు కోరారు.

పంటల బీమా..
రైతుకు ధీమా!

రైతులకు వరంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన

- పసుపు పంటకు ఈ నెల 31, వరికి ఆగస్టు 15లోపు ప్రీమియం చెల్లించాలి
- వరికి ఎకరానికి రైతు చెల్లించాల్సిన ప్రీమియం రూ.830
- పంట బీమాగా వచ్చేది రూ.41,500
- పసుపునకు ఎకరానికి ప్రీమియం రూ.1,100
- పంట బీమాగా వచ్చేది రూ.1.10 లక్షలు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలో ఏటా 1.62 లక్షల హెక్టార్లలో వరి, 2,500 హెక్టార్లలో పసుపు పంట సాగు చేస్తున్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద వరి, పసుపు పంటలకు పంటల బీమా వర్తిస్తుంది. ఈ రెండు రకాల పంటలు సాగు చేసిన రైతులు బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకుంటే పంట రుణంతో పాటు, పంట బీమా ప్రీమియం నగదును అదనంగా మంజూరు చేస్తారు. బ్యాంకుల ద్వారానే పంట బీమా ప్రీమియం చెల్లిస్తారు. బ్యాంకుల్లో పంట రుణం తీసుకోని రైతులు పంట బీమాను చెల్లించవచ్చు. కామన్ సర్వీస్ సెంటర్, బ్యాంకుల్లో పంట బీమాప్రీమియం జాతీయ పంట బీమా పోర్టల్ ద్వారా చెల్లించి తమపేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంది. పంట రుణాలు తీసుకోని రైతులు గ్రామ సచివాలయాల్లో, తపాలా కార్యాలయాల్లో కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్సీ) ద్వారా పంట బీమా ప్రీమియం చెల్లించే వెసులుబాటును కల్పించారు.

ప్రీమియంగా చెల్లింపులు ఇలా..

వరి పంటకు బీమా ప్రీమియంగా ఎకరానికి రైతులు తమ వాటాగా రూ.830 చెల్లించాలి. ప్రకృతి విపత్తులు, అతివృష్టి, అనావృష్టి సంభవించి రైతులు పంటలు కోల్పోయిన సమయంలో వరి పంటకు పంట బీమాగా ఎకరానికి రూ.41,500 చెల్లిస్తారు. పసుపు పంటకు రైతులు తమ వాటాగా బీమా ప్రీమియం కింద రూ.1,100 చెల్లించాలి. వివిధ కారణాలతో పసుపు పంట దెబ్బతింటే ఎకరానికి రూ.1.10 లక్షలను పంట బీమాగా చెల్లిస్తారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న రైతులు పంట వివరాల్లో మార్పులు చేయాల్సి వస్తే, బీమా ప్రీమియం చెల్లింపు గడువు ముగిసే రెండు రోజుల ముందు వివరాలు తెలియజేయాల్సి ఉంది. పంట బీమా వద్దనుకుంటే ఏడు రోజుల ముందుగానే సంబంధిత సమాచారాన్ని తెలియజేయాలి.

పోతేపల్లిలో రోల్డ్ గోల్డ్ వర్క్ చేస్తున్న మంత్రి రవీంద్ర

ప్రజాసేవే ధ్యేయం

- పోతేపల్లి గ్రామంలో మంత్రి కొల్లు రవీంద్ర
- జిల్లాలో విస్తృతంగా సుపరిపాలనలో తొలి అడుగు
- ప్రజల వద్దకెళ్లి ఏడాది పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యేలు

మచిలీపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రజల మనసెరిగి పనిచేస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. మచిలీపట్నం నియోజక వర్గంలోని పోతేపల్లి గ్రామంలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయం వద్ద స్థానికులతో మాట్లాడారు. గ్రామంలో లోవోల్టేజీ సమస్య ఉందని గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బియ్యం కార్డులు ఇవ్వాలని పలువురు కోరారు. సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.

● పెడన నియోజకవర్గంలోని కూడూరు గ్రామంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఇళ్లస్థలాలు, పింఛన్లు ఇప్పించాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు.

● గన్నవరం నియోజకవర్గంలోని అల్లాపురంలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పింఛన్‌లు, బియ్యం కార్డులు, ఇళ్లస్థలాలు ఇప్పించాలని పలువురు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాల గురించి మిగతా 6లో..

పట్టిసీమ పరవళ్లు

ఎత్తిపోతల పథకం నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల

స్విచ్ ఆన్ చేస్తున్న కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ గణేశ్, సాగునీటి సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల, చిత్రంలో మంత్రి నిమ్మల

పోలవరం/ పామర్రు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి పరవళ్లు తొక్కింది. భారీ జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకట్రాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గురువారం పంప్ హౌస్‌లో 8, 13, 17, 26, 33, 35 నెంబర్ల మోటార్లను స్విచ్ ఆన్ చేసి మిగతా 6లో..

భలే మంచి గిరాకీ

- ఫేజ్-2 పేరిట రాకీ అవెన్యూస్ మరో మోసం
- ఫ్రీ లాంచ్ అంటూ తక్కువకే ఫ్లాట్ల విక్రయం
- 250 ఫ్లాట్లకు ఒక్క ఇటుక పేర్చింది లేదు
- డబ్బు చెల్లించి లబోదిబోమంటున్న కొనుగోలుదారులు
- రెరాను ఆశ్రయిస్తున్న బాధితులు
- సదరు భూములపై స్టే విధింపు

చంద్రిక అయోధ్యలో మరో మోసం వెలుగులోకి వచ్చింది. ఫేజ్-1 బాధితుల ఆందోళన మరవకముందే.. ఫేజ్-2 గ్రూప్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ల వ్యవహారం బయటపడింది. ఫ్రీ లాంచ్ ఆఫర్లతో చౌకగా ఫ్లాట్లు వస్తాయన్న ఉద్దేశంతో రాకీ అవెన్యూస్‌కు ముందే డబ్బు చెల్లించి అనేకమంది మోసపోయారు. ప్రస్తుతం రాకీ అవెన్యూస్ అదృశ్యం కావటంతో బాధితులు రెరాకు ఫిర్యాదులు చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గన్నవరంలోని 'చంద్రిక అయోధ్య' ప్రాజెక్టును తలపెట్టిన రాకీ అవెన్యూస్ ఫేజ్-1లో 670, ఫేజ్-2లో 250 ఫ్లాట్లతో కూడిన గ్రూప్ అపార్ట్‌మెంట్లకు శ్రీకారం చుట్టింది. ఫేజ్-1లో మాత్రమే నిర్మాణ పనులు చేపట్టింది. ఫేజ్-2లో ఇప్పటి వరకు ఎలాంటి అపార్ట్‌మెంట్ల నిర్మాణ పనులు చేపట్టలేదు. ఫేజ్-1లో ట్రిబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ ధర రూ.45 లక్షలు కాగా, ఫేజ్-2లో రూ.31 లక్షలకే విక్రయిస్తామని ఆ సంస్థ ఫ్రీ లాంచ్ ఆఫర్‌ను ప్రకటించింది. తక్కువ ధరకే ఫ్లాట్లు వస్తాయన్న ఉద్దేశంతో చాలామంది ముందే డబ్బు చెల్లించేశారు. ఫేజ్-1 పనులు మధ్యలో ఆగిపోవటంతో ఫేజ్-2 కొనుగోలుదారులు ఆందోళన చెందారు. ఫేజ్-1 కొనుగోలుదారులతో కలిసి అప్పట్లో ఆందోళన కూడా చేశారు. పదేళ్లకు ఫేజ్-1లో ఫ్లాట్ల నిర్మాణాలను పూర్తిచేశారు. తీరా.. ఫ్లాట్లు అప్పగించాల్సిన సమయంలో ఆ సంస్థ అదృశ్యం కావటం, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అనుచరుడు గుర్రం నాని టేకోవర్ చేసుకోవటం జరిగింది. ఇది చట్టబద్ధంగా జరగకపోవటంతో కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారని ఓ ఆర్మీ ఉద్యోగి మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఫేజ్-1 కొనుగోలుదారులంతా న్యాయపోరాటం దిశగా అడుగులు వేస్తున్నారు.

ఫేజ్-2 కోసం అపార్ట్‌మెంట్ల డిజైన్

ఇక ఫేజ్-2 వంతు

తాజాగా ఫేజ్-2 కొనుగోలుదారులంతా ఒక్కొక్కరుగా బయట పడుతున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఎం.నాగ మురళీకృష్ణ, పెన్నా వీర వెంకట సుబ్బారావు, సురేశ్ వంగరు.. ఇలా అనేక మంది ముందే డబ్బు చెల్లించి మోసపోయారు. నాగమురళీకృష్ణ రూ.31.50 లక్షలతో పాటు కార్పస్ ఫండ్, ఎమినిటీస్ పేరుతో మరో రూ.5 లక్షలు చెల్లించారు. కానీ, రాకీ అవెన్యూస్ ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు. దీంతో కరోనా సమయంలో బాధితులంతా యాజమాన్యాన్ని నిలదీశారు. వారి నుంచి సరైన సమాధానాలు రాకపోవటంతో బాధితుడైన ఓ న్యాయవాది వినియోగదారుల కోర్టులో కేసు వేశారు. దీనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ అయింది. అయినా ఇప్పటి వరకు రాకీ అవెన్యూస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోలేదు.

ఫేజ్-2 రాకీ ఆధీనంలోనే..

చంద్రిక అయోధ్య ఫేజ్-1ను రాకీ అవెన్యూస్ నుంచి వంశీ అనుచరుడు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఫేజ్-2 మాత్రం రాకీ అవెన్యూస్ ఆధీనంలోనే ఉన్నట్టు తెలుస్తోంది.

రెరాను ఆశ్రయించిన బాధితులు

తమకు జరిగిన మోసంపై ఫేజ్-2 కొనుగోలుదారులు రెరాకు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు భూములను ఎవరికీ అమ్మకుండా, ఎవరూ కొనకుండా రెరా స్టే విధించింది. బాధితులందరికీ డబ్బు చెల్లించే వరకు ఇది కొనసాగుతుంది. అయితే ఈ కేసును రెరా తేల్చకుండా సాగదీయటం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాకీ అవెన్యూస్ తరఫున ప్రతిసారీ ఓ కొత్త లాయర్ విచారణకు వస్తూ గడువులు కోరటంతో రెరా అధికారులు ఏమాత్రం ఆలోచించకుండా గడువులు ఇస్తూ కేసును సాగదీస్తున్నారు.

ఎన్‌హెచ్‌పై గుంతలను వెంటనే పూడ్చండి

● అధికారులకు కలెక్టర్ బాలాజీ ఆదేశం

పారిశ్రామికవేత్తలకు అండగా ప్రభుత్వం

● 20 లక్షల మందికి ఉపాధి కల్పనే ధ్యేయం
● మంత్రి కొల్లు రవీంద్ర

● ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి చేతులు దులుపుకోం..
● మంత్రి కొలుసు పార్థసారథి

8లో

రూ.13.56 లక్షల స్టాంప్ పేపర్ల అపహరణ

- గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భారీ చోరీ
- ప్రైవేటు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు
- సీసీ కెమెరాలు ఆఫ్ చేసి ఉండటంపై అనుమానాలు

గన్నవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు రూ.13.56 లక్షల విలువైన స్టాంపు పేపర్లను అపహరించుకుపోయారు. వివరాల్లోకి వెళితే... గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు విధులు నిర్వర్తిస్తున్నారు. రోజు మాదిరిగానే అక్కడ పనిచేసే ప్రైవేటు వ్యక్తి ఖాజా రాత్రి 8.30 గంటలకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లాడు. గురువారం ఉదయం కార్యాలయం తాళాలు తీసేందుకు మరో ప్రైవేటు వ్యక్తి హరి వచ్చాడు. మెయిన్ డోర్ తాళాలు పగులకొట్టి ఉండటంతో వెంటనే సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్‌కు సమాచారం ఇచ్చాడు. ఆయన వచ్చి కార్యాలయంలోకి వెళ్లి చూడగా, బీరువాను పగులకొట్టి అందులోని రూ.13,56,300 విలువ చేసే స్టాంప్ పేపర్లు అపహరించుకుపోయినట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు, సీఐలు శివప్రసాద్, గోవిందరాజు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ మూర్తి తదితరులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పరిశీలించారు. రూ.50 నాన్ జుడిషియల్ స్టాంప్ పేపర్లు 3600, రూ.100 స్టాంప్ పేపర్లు 900, తాక బిళ్లలు రూ.50 విలువ చేసేవి 1,250, రూ.100 స్టాంప్‌లు 4,609 చోరీకి గురైనట్లు గుర్తించారు. సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిసరాల్లోని సీసీ కెమెరాల పుటేజ్‌లను పరిశీలించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని సీసీ కెమెరాలు ఆఫ్ చేసి ఉన్నట్టు గుర్తించారు. ఎందుకు ఆఫ్ చేశారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ రవీంద్రనాథ్



దుండగులు విరగ్గొట్టిన తలుపు గొళ్లెం

ఆడపడుచుకు ఆషాఢ సారె సమర్పణ | 6 | బదిలీల్లో న్యాయం చేయండి

80 ఏళ్ల వయస్సులో ఎంత కష్టం!

ఇంటి నుంచి గెంటేసిన కొడుకు

- నడవలేని స్థితిలో జేసీ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేసిన వృద్ధుడు సత్యనారాయణరెడ్డి
- తనకు న్యాయం చేయాలని వేడుకోలు

ఈ చిత్రంలోని వ్యక్తి పేరు సత్యనారాయణ రెడ్డి. వయస్సు 80 సంవత్సరాలు. ఊరు నందివాడ మండలం పుట్టగుంట గ్రామం. ఈయనకు ఒక కుమారుడు, ఇద్దరు మూగ, చెవిటి కుమార్తెలు ఉన్నారు. ముగ్గురికీ వివాహాలు చేశారు. కుమార్తెలు అత్తగారి ఇళ్లకు వెళ్లిపోయారు. ఈయనకు గ్రామంలో ఇల్లు, చిన్న రామాలయం ఉన్నాయి. వాటిని కొడుకు కాశీవిశ్వనాథ వర ప్రసాదరెడ్డి తీసేసుకుని తండ్రిని ఇంటి నుంచి బయటకు గెంటేశాడు. నడుం వంగిపోయి నడవలేని స్థితిలో ఉన్న సత్యనారాయణరెడ్డి గురువారం మచిలీపట్నంలోని జాయింట్ కలెక్టర్ కార్యాలయానికి దివ్యాంగురాలైన కుమార్తె సాయంతో వచ్చాడు. జేసీ గీతాంజలి శర్మను కలిసి తన గోడు వెళ్లబోసుకున్నాడు. తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

-ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం టౌన్

అమ్మవారికి ఆషాఢ సారె సమర్పిస్తున్న భక్తబృందాలు

ఆడపడుచుకు ఆషాఢ సారె సమర్పణ

ఇంద్రకీలాద్రి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కనక దుర్గమ్మను ఇలవేల్పు, ఆడపడుచుగా భావిస్తూ ఆషాఢ సారె సమర్పణ చేసి మొక్కులు తీర్చుకోవడానికి గురువారం పెద్ద ఎత్తున భక్తబృందాలు తరలివచ్చాయి. ఆలయ ఉద్యోగులు వారికి స్వాగతం పలికారు. ఉచిత దర్శనం ఏర్పాటు చేశారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి తగ్గట్టుగా విస్తృత ఏర్పాట్లు, దేవస్థానం సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించినట్టు ఈవో తెలిపారు. అనంతరం మహామండపం 6వ అంతస్తులో భక్తులకు సామూహిక ఆశీర్వచనం, ఉచిత ప్రసాదం అందజేశారు.

ఈవోకు వెండి పట్టీలను అందజేస్తున్న దాతలు

దుర్గమ్మకు వెండి పట్టీలు కానుక

ఇంద్రకీలాద్రి: కనకదుర్గమ్మకు గురువారం హైదరాబాద్‌కు చెందిన హెచ్.శశికళ 285 గ్రాముల వెండి పట్టీల జతను కానుకగా ఆలయ ఈవో వీకే శీనానాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాత, కుటుంబీకులకు అధికారులు అమ్మవారి దర్శనం కల్పించారు. అధికారులు లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

డీజీపీని కలిసిన ఎంపీ కేశినేని చిన్ని

వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను గురువారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాదపూర్వకంగా కలిశారు. డీజీపీ ప్రధాన కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను ఎంపీ శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహూకరించారు. అనంతరం ఇరువురు కొద్దిసేపు రాష్ట్రంలోని శాంతి భద్రతలపై చర్చించుకున్నారు.

డీఈవోకు వినతిపత్రం అందచేస్తున్న యూటీఎఫ్ నేతలు

పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయండి

» డీఈవోకు యూటీఎఫ్ నేతల వినతి

మచిలీపట్నం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డీఈవో పీవీజే రామారావుకు గురువారం యూటీఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. డీఈవోను యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేపీ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి.కనకారావులు కలిసి ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో జూన్ 1నుంచి తరగతులు ప్రారంభమయ్యాయన్నారు. ఇటీవల పదోన్నతులు, బదిలీల్లో ఇంటర్ విద్యార్థులకు పాఠ్యబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారని, దీనివల్ల పాఠశాలల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఐచ్ఛిక సెలవులు వినియోగంపై సరైన క్లారిటీ ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం వర్తించే పాఠశాలలకు బియ్యాన్ని పాఠశాల పాయింట్‌కు చేర్చాలన్నారు.

ఎస్టీయూ నేతల వినతి

మచిలీపట్నం టౌన్ : జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డీఈవో రామారావుకు కృష్ణాజిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు పి.ఇమానుయేల్, ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యూవీ కృష్ణమూర్తి, ఆర్.మోహనరావులు గురువారం వినతిపత్రం సమర్పించారు.

నిరసన తెలుపుతున్న గ్రామ వ్యవసాయశాఖ అసిస్టెంట్‌లు

బదిలీల్లో న్యాయం చేయండి

» గ్రామ వ్యవసాయశాఖ అసిస్టెంట్‌ల నిరసన

మచిలీపట్నం, జూలై 3(ఆంధ్రజ్యోతి) : సచివాలయాల్లో పని చేస్తున్న గ్రామ వ్యవసాయశాఖ అసిస్టెంట్(వీఏఏ)ల బదిలీలను అధికారులు నిబంధనలకు విరుద్ధంగా చేశారని, ఈ అంశంపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ వీఏఏలు గురువారం రాత్రి కలెక్టరేట్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. బదిలీల్లో సీనియారిటీని పాటించకుండా, వివిధ కారణాలు చూపి తాము కోరుకున్న ప్రాంతాలకు బదిలీ చేయకుండా అధికారులు తమ ఇష్టం వచ్చినట్టుగా జాబితాలు విడుదల చేశారని ఆరోపించారు. చంటిబిడ్డలతో సహ తరలివచ్చిన వీఏఏలు గురువారం రాత్రి వరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఏఏలతో కలెక్టర్ బాలాజీ మాట్లాడారు. మళ్లీ కౌన్సెలింగ్ నిర్వహించాలని కలెక్టర్‌ను కోరుతూ వినతిపత్రాలు అందజేవారు. ఈఅంశాన్ని పరిశీలించి సరిచేయాలని వ్యవసాయశాఖ జేడీ మనోహరరావును కలెక్టర్ ఆదేశించారు.

పోలెండ్ కప్‌కు రాష్ట్ర క్రీడాకారులు



లబ్బీపేట(స్పోర్ట్స్), జూలై 3 (ఆంధ్రజ్యోతి): పోలెండ్‌లో జరగనున్న 18వ పోలెండ్ కప్ అంతర్జాతీయ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్‌కు రాష్ట్రానికి చెందిన ఎన్.అనూష, ఎస్.ఆరోన్ రోనల్ డిన్‌హోలు ఎంపికైనట్టు ఏపీ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్‌కుమార్ తెలిపారు. టోర్నమెంట్‌లో భారత జట్టుకు వీరు ప్రాతినిధ్యం వహించనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరికి అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి వి.నీరజ తదితరులు అభినందనలు తెలిపారు.

ఖాళీలు భర్తీ చేయరూ!

నగరంలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత వేధిస్తోంది. మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకంగా ఉన్న ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. స్పెషలిస్టులతో పాటు సిబ్బంది కొరతతో సేవలకు అంతరాయం ఏర్పడుతోంది. సమస్యను పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. సరిపడా సిబ్బంది లేకపోవడంతో ఒత్తిడి పెరిగి ఆ ప్రభావం రోగుల వైద్యంపై పడుతోంది.

» ఈఎస్ఐలో ఆస్పత్రిలో వైద్యుల కొరత

» తాత్కాలిక ఆసుపత్రితో పెరిగిన ఓపీ

» ఒత్తిడిలో వైద్యులు, రోగుల పడిగాపులు

» కొత్త భవనం నిర్మించాలని వినతులు?

» మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో తాత్కాలిక ఆసుపత్రి పనులు వేగం

ఈఎస్ఐ ఆసుపత్రి

(విజయవాడ, ఆంధ్రజ్యోతి)

రాజధాని చెంతన విజయవాడ నగరంలో మెరుగైన వైద్యం అందుతుందనే ఆశతో ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి పేద రోగులు అధిక సంఖ్యలో ఇఎస్ఐ ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు. తాత్కాలిక ఆసుపత్రి ఏర్పాటుతో కూడా రోగుల తాకిడి మరింత పెరిగింది. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా ఉన్న వారిపైనే అధిక ఒత్తిడి పడుతోంది. రోగులకు కాలయాపన తప్పడం లేదు. కొన్ని విభాగాలకు అసలు వైద్యులే లేరు. గతంలో పాత ఆసుపత్రిలో నెలకు నాలుగు నుంచి ఐదువేల ఓపీ సేవలు నమోదయ్యేవి. తాత్కాలిక ఆసుపత్రి ప్రారంభమైన నాటినుంచి రోజూ 350 నుంచి 500, నెలకు సుమారు 9 వేల పైనే ఓపీలు నమోదవుతున్నాయి. రోగుల తాకిడికి అనుగుణంగా వైద్యసేవలు అందించాలంటే ఆసుపత్రికి కేటాయించిన వైద్యులు, సిబ్బంది (159) మంది ఉండాల్సిందే. ప్రస్తుతం వీరిలో సగంమంది కూడా (83 ఖాళీలు ఉన్నాయి) లేకపోవడంతో ఉన్నవారితోనే నెట్టుకురావాల్సిన పరిస్థితి.

● ఆసుపత్రిలో ప్రస్తుతం జనరల్ మెడిసిన్, సాధారణ శస్త్రచికిత్స, గైనిక్, ఎముకులు, చిన్నపిల్లల విభాగం, ఊపిరితిత్తుల విభాగాలకు మాత్రమే చికిత్స అందిస్తారు. చెవి, ముక్కు, కంటి, గొంతు, చర్మం, మానసిక రుగ్మతల విభాగాలకు సిబ్బందిని ఆసుపత్రికి కేటాయించకపోవడంతో ఇతర విభాగాల్లో పీజీలు చేసినవారితో నెట్టుకొస్తున్నారు. ఇప్పటికైనా ఈఎస్ఐ నూతన నిబంధనల ప్రకారం వైద్యులను క్రమబద్ధీకరించాలని ఆసుపత్రి వర్గాలు కోరుతున్నాయి.

30 నుంచి 100 పడకల ఏర్పాటు

తాత్కాలిక ఆసుపత్రిని 30 పడకలతో ప్రభుత్వం నిర్మించినా.. రోగుల తాకిడితో ప్రస్తుతం 100 పడకల ఆసుపత్రిగా మార్పు చేస్తున్నారు. ఇటీవల ఇక్కడి నుంచి కొంతమంది వైద్యులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. వారి స్థానంలో కొత్త వారిని నియమించలేదు. సిబ్బంది కొరత, తాత్కాలిక ఆసుపత్రి కావడంతో ఇక్కడికి వచ్చే రోగులను 15 నుంచి 20 శాతం మందిని స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు.

● ఆసుపత్రిలో ఈఎస్ఐ కార్డుదారులు వైద్యం చేయించుకోవడం వల్ల ఆరోగ్య శ్రీ పథకంపై భారం తగ్గుతుంది. గరిష్టంగా రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యఖర్చులు భరిస్తున్నాయి. రాష్ట్రంలో నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులు ఉండగా వాటిలో ప్రధానమైనది విజయవాడ ఆసుపత్రి. ఆసుపత్రుల నిర్మాణం వేతనాలు, వైద్యఖర్చుల్లో కేంద్రం ఎనిమిదింట ఏడు వాటాలు భరిస్తుంది. కేవలం ఒక వాటా మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. ఈఎస్ఐ ఆసుపత్రుల అభివృద్ధికి సహకరిస్తే ప్రభుత్వంపై అధిక భారాన్ని తగ్గించుకోవచ్చు.

300 పడకలతో కొత్త భవనం నిర్మించాలి

నగరంలో 1968లో 30 పడకలతో ఈఎస్ఐ ఆసుపత్రిని ప్రారంభమై క్రమంగా 110 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందింది. అప్పటి నుంచి కేటాయించిన సిబ్బందితోనే ఆసుపత్రిలో వైద్య సేవలందుతున్నాయి. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న భవన సముదాయంలో 300 పడకలతో కొత్త భవనాన్ని నిర్మించి దానికనుగుణంగా సిబ్బందిని నియమిస్తే మరింత మెరుగైన వైద్యం అందించవచ్చు. ఆసుపత్రిలో వైద్యుల సంఖ్య క్రమంగా తగ్గుతుంటే రోగుల తాకిడి పెరుగుతోంది. నూతన భవనం త్వరగా పూర్తి చేయడంతో పాటు ఇప్పటికే కేటాయించిన పూర్తి సిబ్బందిని నియమిస్తే మెరుగైన వైద్యసేవలు అందించవచ్చని ఆసుపత్రి వర్గాలు పేర్కొంటున్నాయి.

మంత్రి చొరవతో పనులు వేగవంతం..

ఆసుపత్రి స్థలంలో తాత్కాలిక భవన నిర్మాణం ప్రారంభించినప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ కాలంలో పనులు నత్తనడకన సాగాయి. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఆస్పత్రి సిబ్బంది వినతులు సమర్పించారు. మంత్రి సానుకూలంగా స్పందించడంతో నిర్మాణ పనులు వేగవంతమయ్యాయని సూపరింటెండెంట్ జ్యోతి పేర్కొన్నారు. అధికారులు స్పందించి ఆసుపత్రి నిర్మాణంతో పాటు వైద్యుల కొరత తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

పోతేపల్లి అభివృద్ధి, ఇండస్ట్రియల్ పార్కు నిర్మిస్తాం

» గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల పనులు

» సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి రవీంద్ర


పాఠశాల సందర్శనలో భాగంగా విద్యార్థినులతో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పోతేపల్లి జ్యూయలరీ పార్కు అభివృద్ధితో పాటు మరో ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి మచిలీపట్నంను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బందరు మండలం పోతేపల్లి గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంత్రి గురువారం ఇంటింటికి పర్యటించారు. గ్రామాభివృద్ధిపై సమీక్షించారు. పాఠశాల సందర్శనలో భాగంగా మధ్యాహ్న భోజన పథకం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీపై మంత్రి ఆరా తీశారు. కొందరు విద్యార్థులకు తల్లికి వందనం పడలేదని చెప్పడంతో వెంటనే మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు, మురుగునీరు సమస్యపై గ్రామస్థులు మంత్రికి ఫిర్యాదు చేశారు. పోతేపల్లి జ్యూయలరీ పార్కులో కార్మికుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. పార్కులో సమస్యలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, ఎమ్మార్వో నాగభూషణం, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, కాగిత వెంకటేశ్వరరావు, తలారి సోమశేఖర్, శ్రీపతి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్‌పైనే చంద్రబాబు దృష్టి

- ఎంపీ కేశినేని శివనాథ్

కంచికచర్ల రూరల్ : రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించే ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మోడల్ కాలనీలో ఆయన గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొని సంక్షేమ పథకాల కరపత్రాలను పంచారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అన్ని ప్రజలకు అందేలా

మోడల్ కాలనీలో ప్రజలకు కరపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్

ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోగంటి బాబు, నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల్లో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి

» సమస్యల పరిష్కారానికి 8 నుంచి 21 వరకు నిరసనలు

» ప్రభుత్వం స్పందించకుంటే 21న చలో విద్యుత్ సౌధ

» ఏఐటీయూసీ అనుబంధ సంఘాల హెచ్చరిక

ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న నేతలు

గాంధీనగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వీరి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ రంగంలోని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడారు. ఏళ్లు గడుస్తున్నా వీరి సమస్యలు పరిష్కరించడంలో అధికార యంత్రాంగం విఫలమైందన్నారు. విద్యుత్ సంస్థల్లో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8 నుంచి 21 వరకు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే 21న విద్యుత్ ఉద్యోగులు, కార్మికులతో 'చలో విద్యుత్ సౌధ' కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. నూతన సర్వీస్ రూల్స్ రద్దు చేసి, పాత సర్వీస్ రూల్స్ ప్రకారం ఏఎల్ఎం ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.రామలింగారెడ్డి, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.మల్లికార్జునరెడ్డి, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.బాలకాశీ, మీటర్ రీడర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హాజరత్‌వలీ పాల్గొన్నారు.

కట్టలేరుపై వంతెనకు త్వరలో టెండర్లు!

» ఎమ్మెల్యే కొలికపూడి

తిరువూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టలేరు వాగుపై రూ.30 కోట్లతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి పాలనాపరమైన అనుమతులు వచ్చినట్టు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మరో నెలలో బ్రిడ్జికి సంబంధించి నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉండే ఈ రహదారిలో వినగడప వద్ద బ్రిడ్జి లేకపోవడంతో రాకపోలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ కృషి ఫలితంగా వంతెన నిర్మాణానికి తొలిఅడుగు పడిందన్నారు. త్వరలో టెండర్లు పిలిచే అవకాశం ఉందన్నారు. వచ్చే వేసవి నాటికి బ్రిడ్జి వినియోగంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కేసు వివరాలు తెలుపుతున్న ఏసీపీ ప్రసాదరావు

హత్యకేసులో నిందితుల అరెస్టు

తిరువూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఎ.కొండూరు మండలం కొత్తరేపూడి శివారులో జరిగిన హత్య కేసులో నిందితులైన ఆదూరు చార్లెస్, బత్తుల కుమారిలను అరెస్టు చేసినట్టు ఏసీపీ వై.ప్రసాదరావు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తూర్పు మాధవరానికి చెందిన చార్లెస్, కూరపురాజుపర్వకు చెందిన బత్తుల కుమారి మధ్య దీర్ఘకాలంగా వివాహేతర సంబంధం నడుస్తోంది. ఇటీవల భవన నిర్మాణ కార్మికుడైన కోటా రామారావు కుమారిని లైంగికంగా వేధిస్తున్నాడు. దీంతో అతడి అడ్డుతొలగించేందుకు గతనెల 26న రామారావును కుమారి పాతరేపూడి ఎన్ఎస్పీ కాలవ సమీపంలోని మామిడి తోటలోకి తీసుకువెళ్లగా, అక్కడే కాపుకాసిన చార్లెస్ కర్రతో దాడి చేసి రామారావును హత్యచేసినట్టు తెలిపారు. నిందితుల్ని ఎ.కొండూరు బుధవారం సాయంత్రం అరెస్టు చేసినట్టు ఏసీపీ వివరించారు.

జగ్గయ్యపేట పూర్వ ఎస్ఐ, మరో ఇద్దరిపై కేసు నమోదు

జగ్గయ్యపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో సత్యనారాయణపురంలోని ఆంజనేయస్వామి ఆలయ అర్చకుడు గండికోట శ్రావణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కోర్టు ఉత్తర్వులతో జగ్గయ్యపేట పూర్వ ఎస్ఐ బీవీ రామారావుతో పాటు, ఆనందసాయి ఆలయ కమిటీ చైర్మన్ నకిరికంటి శ్రీనివాసరావు, విజయవాడకు చెందిన వీఎన్‌వీ సూర్యదత్‌లపై జగ్గయ్యపేట ఎస్ఐ జి.రాజు కేసు నమోదుచేశారు. దేవస్థానం వ్యవహారాలు, వివాదాలపై నాడు ఎస్ఐగా ఉన్న రామారావు సక్రమంగా స్పందించక నిందితులతో కుమ్మక్కయ్యారని చేసిన అభియోగంపై కోర్టు విచారణ అనంతరంపై వారిపై కేసు నమోదు చేయాలని జగ్గయ్యపేట కోర్టు బుధవారం ఇచ్చిన ఆదేశాల మేరకు ఎస్ఐ రాజు కేసు నమోదు చేశారు.



ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ(ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్‌గా వై.శంకర్ నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

బయటకు తీసుకెళ్లండి

» వ్యాపారం ఎలా ఉంటుందో చూపిస్తా

» ఏజెంట్లతో అద్విక ఆదిత్య మాయమాటలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఏజెంట్లంతా కలిసి తనను జైలు నుంచి బయటకు తీసుకురావాలని, అందుకయ్యే ఖర్చును వారే భరించాలని, బయటకు వచ్చాక రెట్టింపు స్థాయిలో ట్రేడింగ్ చేస్తానని అద్విక ట్రేడింగ్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ ఎండీ తాడేపల్లి శ్రీవెంకట ఆదిత్య చెబుతున్నాడు. అంతేకాదు.. బయటకు తీసుకురావడానికైన ఖర్చు, ఇంతకుముందు బకాయి ఉన్న డబ్బు మొత్తం కలిపి ఇచ్చేస్తానని మరోసారి నమ్మిస్తున్నాడు. పోలీసులు ఆదిత్యను విచారణ నిమిత్తం ఎన్టీఆర్ కాలనీలోని కార్యాలయానికి తీసుకొస్తున్నారని తెలిసి.. బాధితులు ఒక్కొక్కరుగా వస్తున్నారు. కొంతమంది ఏజెంట్లు, ఖాతాదారులు పోలీసులకు ఫిర్యాదు చేసి వెళ్లిపోతున్నారు. మరికొంతమంది తమకు న్యాయం జరగకపోతుందా.. అనే ఆశతో కార్యాలయం వద్దే పడిగాపులు కాస్తున్నారు. కార్యాలయం కింది అంతస్థులో పోలీసులు ఖాతాదారుల వద్ద ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ఏజెంట్ల నుంచి వాంగ్మూలం కూడా నమోదు చేస్తున్నారు. అక్కడే ఎదురుగా ఆదిత్య, అతడితో పాటు ట్రేడింగ్ కథను నడిపించిన కిరణ్ ఉంటున్నారు. తమను ఎందుకిలా చేశావని ఏజెంట్లు ఆదిత్యను ప్రశ్నిస్తున్నారు. విచారణలో పోలీసులకు ఎలాంటి వివరాలు వెల్లడించని ఆదిత్య ఏజెంట్లకు మాత్రం మరో ఆశను కల్పిస్తున్నాడు.

కోర్టు మెట్లెక్కుతున్న ఏజెంట్లు

అద్విక కేసులో పోలీసులు విచారణను అన్నివిధాలా ముందుకు తీసుకెళ్తుండటంతో భారీగా ఆదాయాన్ని అందుకున్న ఏజెంట్లు కొత్త ఎత్తులు వేస్తున్నారు. కేసులో వారిని నిందితులుగా చేరుస్తారని ముందే భావించి న్యాయస్థానం మెట్లెక్కుతున్నారు. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. భవానీపురంలో ఉన్న ఏజెంట్ ఇదే పనిచేశాడు. అతడిని చూసి మరికొంతమంది ముందస్తు బెయిల్, కేసును కొట్టేయాలని పిటిషన్లు దాఖలు చేస్తుండటం గమనార్హం. ఆదిత్య రికార్డులను మాయం చేయడంతో ఏజెంట్ల లెక్కలను సేకరించిన పోలీసులు వారందరినీ అద్విక కార్యాలయానికి పిలిపిస్తున్న విషయం తెలిసిందే. ఒక్కో ఏజెంట్ ఎంత మొత్తంలో పెట్టుబడి పెట్టారు, ఎంతమందితో ఎంతెంత డిపాజిట్ చేయించారు.. అనే వివరాలు తెలుసుకుంటున్నారు. కమీషన్లు, వడ్డీ రూపంలో ఎంత మొత్తంలో తీసుకున్నారన్న లెక్కలు తేలుస్తున్నారు. ఇవన్నీ కొలిక్కి వచ్చాకే బాధితులకు న్యాయం చేయగలమన్న భావనలో పోలీసులు ఉన్నారు. ఇప్పటి వరకు పోలీసులను ఆశ్రయించిన బాధితుల సంఖ్య 100 దాటింది. కొంతమంది ఏజెంట్లు రూ.లక్ష పెట్టుబడి పెట్టి దానికి రెట్టింపుగా కమీషన్ల రూపంలో తీసుకున్నట్టు పోలీసులు గుర్తించారు.

మెడికల్ కౌన్సిల్ చైర్మన్‌ను అడ్డుకున్న వైద్యవిద్య విద్యార్థులు

» వర్సిటీ ఎదుట బైఠాయింపు

విజయవాడ, జూలై 3(ఆంధ్రజ్యోతి) : ఇంటర్న్‌షిప్ విషయంలో న్యాయం చేసి సర్టిఫికెట్లకు రిజిస్ట్రేషన్ చేయాలని ఆందోళన చేస్తున్న విదేశాల్లో వైద్యవిద్యను పూర్తిచేసిన అభ్యర్థులు ఆందోళన తీవ్రతరం చేశారు. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ వాహనాన్ని హెల్త్ వర్సిటీ వద్ద అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన యువతీ యువకులు ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వద్ద నిరసన తెలుపుతున్నారు. పోలీసుల సూచనలతో ధర్నాను ధర్నాచౌక్‌కు మార్చుచేశారు. గురువారం మధ్యాహ్నం వరకు అక్కడ ధర్నా చేసిన నిరసనకారులు ఒక్కసారిగా వర్సిటీ లోపలకు వెళ్లే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ కారును గేటు వద్ద అడ్డుకున్నారు. పోలీసులు నిరసనకారులను అరెస్టు చేసి ఎంజీ రోడ్డులో ఉన్న ఏఆర్ గ్రౌండ్స్‌కు తరలించారు. వారికి వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్, ఎస్ఎఫ్ ఐరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, ఏబీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపి మద్దతు ప్రకటించారు. యువ వైద్యులను, విద్యార్థి నేతలను వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబురావు, జి.కోటేశ్వరరావు పరామర్శించారు.

ప్రజాసేవే ధ్యేయం

(5వ పేజీ తరువాయి)

వివరించారు. ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

● గుడివాడ పట్టణంలోని 1వ, 36వ వార్డులు, నందివాడ మండలంలో శంకరంపాడు, లక్ష్మీనరసింహాపురంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి పర్యటించారు. తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, రహదారుల అభివృద్ధి పనులు ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బియ్యం కార్డులు త్వరలో ఇస్తామని, ఈ లోగా అర్హులైనవారు సచివాలయాల్లో దరఖాస్తులు అందజేయాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు.

● పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు మండలం కాటూరులో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పర్యటించారు. గ్రామ సచివాలయం వద్ద ప్రజలతో ఆయన మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. బీసీ కాలనీ, ప్రధాన రహదారి వెంబడి డ్రెయిన్‌లను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. తల్లికి వందనం నగదు కొంతమందికి అర్హత ఉన్నా జమకాలేదని ఎమ్మెల్యేకు వివరించారు. సాంకేతిక సమస్య కారణంగా తల్లికి వందనం నగదు కొంతమందికి జమకాలేదని, త్వరలో అందరికీ నగదు జమచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు.

పట్టిసీమ పరవళ్లు

(5వ పేజీ తరువాయి)

ప్రారంభించారు. ముందుగా వేద పండితులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పట్టిసీమ ఎత్తిపోతల మోడల్ హౌస్‌లో పట్టిసీమ డెలివరీ ఛానల్ నమూనా ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించారు. తర్వాత మంత్రి తాడిపూడి ఎత్తిపోతల పథకాన్ని స్విచాన్ చేసి ప్రారంభించి పట్టిసీమ ఎత్తిపోతల పథకం డెలివరీ ఛానల్ వద్ద గోదావరి మాతకు చీరసారెలు సమర్పించారు. ప్రాజెక్టు ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఈఈ ఏసుబాబు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు గడ్డమనుగు సాయి, గునపర్తి చిన్ని, బొడ్డు కృష్ణ, నునకాని రాంబాబు, కుంచే దొరబాబు, కరిబండి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు తీర్చిన పట్టిసీమ

- కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ గణేష్

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టి, పుష్కలంగా సాగునీరు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్ అన్నారు. గురువారం పట్టిసీమ ప్రాజెక్టు నుంచి కృష్ణాకు సాగు నీటి విడుదల చేసే కార్యక్రమంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి గణేష్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాడెల్టా రైతుల సాగు నీటి కష్టాలను తీర్చిన అపర భగీరథుడుగా చంద్రన్న చరిత్రలో నిలిచారన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	102, 110, 121
చికెన్ విత్ స్కిన్	194
చికెన్ స్కిన్‌లెస్	204

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

డీజేఆర్ మెమోరియల్స్ సేవలు అభినందనీయం

● తోపుడు బండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ఉయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : డీజేఆర్ మెమోరియల్స్ ద్వారా తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. ముదునూరులో స్వయం ఉపాధి నిమిత్తం ఇద్దరు చిరువ్యాపారులకు రెండు తోపుడు బండ్లు, దివ్యాంగునికి ట్రైసైకిల్, పేద విద్యార్థినికి ఫీజు నిమిత్తం రూ.15 వేలు ఆర్థిక సాయం గురువారం ఎమ్మెల్యే ద్వారా అందజేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు పామర్తి నాగరాజు, మొవ్వ జ్ఞానశేఖర్, వేమూరు శ్రీనివాసరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పాలడుగు సత్యనారాయణ తదితరులు చౌదరిని అభినందించారు.

అభయాంజనేయ స్వామి సేవలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

హనుమాన్‌జంక్షన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ గురువారం స్థానిక అభయాంజనేయ స్వామిని దర్శనం చేసుకొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఏలూరు జిల్లా పర్యటనకు వెళుతూ మార్గమధ్యంలో హనుమాన్‌జంక్షన్‌లోని అభయాంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ దర్శనం అనంతరం స్థానిక గుడివాడ రోడ్డులోని జేఎంజే మహిళా కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న శక్తిసదన్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఏలూరు జిల్లా ముసునూరు వెళ్లారు. కూటమి నేతలు వేమూరి శ్రీనివాసరావు, మట్టా శ్రీనివాసరావు,వడ్డి వాసవి, గరికపాటి నాగేశ్వరావు, తదితరులు స్వాగతం పలికినవారిలో ఉన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న శైలజ

పొట్టిపాడు మాజీ సర్పంచ్ సుధాకర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

సుధాకర్ మృతి టీడీపీకి తీరనిలోటు

ఉంగుటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ నాయకుడు, పొట్టిపాడు మాజీ సర్పంచ్ గుడ్డేటి సుధాకర్ (52)ఆకస్మిక మరణం పార్టీకి తీరనిలోటని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. అనారోగ్యంతో గురువారం సుధాకర్ మృతి చెందగా, ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామం పొట్టిపాడులో ఎమ్మెల్యే యార్లగడ్డ సందర్శించి పూలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు అండగా వుంటామని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు కొలుసు రవీంద్రబాబు, ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షుడు ఈసరి రవికుమార్, సీనియర్ నాయకులు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి, అట్లూరి నాని, గుండపనేని సురేంద్ర, యలమర్తి నిఖిల్, తదితరులు వున్నారు.

గంగానమ్మ ఆలయ పునర్నిర్మాణానికి పతంజలి ఫుడ్స్ విరాళం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): కోడూరుపాడులో పునఃనిర్మిస్తున్న గంగానమ్మ దేవస్థానానికి అంపాపురం పతంజలి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున ఫ్యాక్టరీ ఆవరణలో ఏజీఎం కలపాల శ్రీనివాసరావు రూ.లక్ష విరాళాన్ని దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీగంగానమ్మ, కోందడ రామాలయ కమిటీ చైర్మన్ అంబటి రాజేష్, సభ్యులు నరహరిశెట్టి సతీష్, కొండపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గుడవల్లిలో సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

కాటూరులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

వీరవల్లిలో కరపత్రాలు అందజేస్తున్న గుండపనేని ఉమా వరప్రసాద్ రాజాబాబు, లంక అజయ్

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కూటమి కృషి

● సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెంకట్రావు, బోడె ప్రసాద్

ప్రసాదంపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో అభివృద్ధి పనుల కోసం ఏడాది కాలంలో వెయ్యి కోట్లు నిధులు కేటాయించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గురువారం గూడవల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పర్యటించిన యార్లగడ్డ ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలను తమ ప్రభుత్వం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గన్నవరం నియోజకవర్గంలో రూ.614 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస్, యూనిట్ ఇన్‌ఛార్జ్ సొంగా సంతోష్ కుమార్, నాయకులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

కాటూరులో...

ఉయ్యూరు: వైసీపీ ఐదేళ్ల పాలనలో గ్రామాభివృద్ధిని నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ ఆరోపించారు. సుపరిపాలనలో తొలిఅడుగు సందర్భంగా గురువారం కాటూరులో ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి వివిధ వర్గాలకు సంక్షేమ పథకాలు వివరించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలిఅడుగు సంవత్సర కాలంలో సుమారు రూ. 1.25కోట్లతో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేశామన్నారు. సంవత్సర కాలంలో కూటమిప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజేంద్రప్రసాద్ వివరించారు. మండలపార్టీ అధ్యక్షుడు కుటుంబరావు, సర్పంచ్ కొడాలి ఆశాజ్యోతి, ఎంపీటీసీ అనూష, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీవో శేషగిరిరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరులో..

పెనమలూరు: పెనమలూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కంకణం కట్టుకున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్, క్లస్టరు ఇన్‌చార్జి మారుపూడి ధనకోటేశ్వరరావులు తెలిపారు. గురువారం పెనమలూరు గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో వారు పాల్గొని రాష్ట్ర అభివృద్ధిని వివరించే కరపత్రాలను ఇంటింటికీ తిరిగి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నివేదించే ప్రతి సమస్యపై తక్షణమే స్పందించి వాటికి పరిష్కారం చూపిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తోటకూర ఉదయబాస్కర్, షేక్ సుబాని, గూడవల్లి పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి

హనుమాన్‌జంక్షన్: ఏడాదిగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాభివృద్ధితో ముందుకు సాగుతున్న ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలబడాలని తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్ పిలుపునిచ్చారు. వీరవల్లిలో గురువారం నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలును వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలపాల రాజాబాబు, ఉపసర్పంచ్ లంక అజయ్, మండాది రవీంద్ర, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, నీటిసంఘ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

విజయవాడ	శైలజ	మచిలీపట్నం	సిరి కాంప్లెక్స్
విజయవాడ	జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం	వరం PVR INOX
విజయవాడ	ఊర్వశి INOX	గుడివాడ	జి3 సింధూర
ఎంజిరోడ్	లైలా INOX	గుడ్లవల్లేరు	రామకృష్ణ
లబ్బీపేట	పీవీపి సినీపోలీస్	ముదినేపల్లి	పూర్ణిమ
లబ్బీపేట	పివిఆర్‌సినిమాస్	కైకలూరు	శ్రీవిజయలక్ష్మి
బెంజిసర్కిల్	క్యాపిటల్ సినిమాస్	బంటుమిల్లి	శ్రీదుర్గామహల్
పటమట	LEPL INOX	లక్ష్మీపురం	అంజనాసినీమ్యాక్స్
అశోక్‌నగర్	పవర్‌సినీపోలీస్	మానికొండ	శ్రీవెంకటేశ్వర
వన్‌టౌన్	సౌమ్య	గన్నవరం	శాంతి
భవానీపురం	స్వాతి	హనుమాన్‌జంక్షన్	శ్రీకృష్ణాటాకీస్
పాయకాపురం	తారా స్క్రీన్స్	నూజివీడు	సత్యనారాయణ
గుణదల	రామ్ సినిమాస్	ఆగిరిపల్లి	అను డీలక్స్
కానూరు	శ్రీవిజయలక్ష్మీ	ఇబ్రహీంపట్నం	బాలాజీఐకానియా
పోరంకి	బాలాజీసినివిల్లా	కొండపల్లి	శివకృష్ణ
కంకిపాడు	శ్రీరామచంద్ర	కంచికచర్ల	పివిఆర్ సినీప్లెక్స్
ఉయ్యూరు	శాంతి	నందిగామ	విజయ
పామర్రు	శివరామ్	జగ్గయ్యపేట	కమల
కూచిపూడి	సత్యసాయి	వత్సవాయి	వెంకటేశ్వర
చల్లపల్లి	సాగర్	మైలవరం	సంఘమిత్ర
అవనిగడ్డ	వెంకటేశ్వర	తిరువూరు	వెంకటేశ్వర
పెడన	శ్రీకృష్ణతులసి	విస్సన్నపేట	శ్రీరామ్
		గంపలగూడెం	రామమోహన్

అధికారులతో వంతెన నిర్మాణం విషయమై చర్చిస్తున్న కలెక్టర్ బాలాజీ

పోరంకిలో బందరు కాల్వపై వంతెన నిర్మాణానికి పచ్చజెండా

పెనమలూరు, జూలై3 (ఆంధ్రజ్యోతి): పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయ రోడ్డులో బందరు కాల్వపై వంతెన నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి బుధవారం సాయంత్రం ప్రతిపాదిత వంతెన ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ వెంటనే మచిలీపట్నం చేరుకొని తన క్యాంపు కార్యాలయంలో రహదారులు భవనాల శాఖ, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశమై బందరు కాల్వపై వంతెన నిర్మాణంపై సమీక్షించారు. ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి సమీపంలో వంతెన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై ఆయన చర్చించారు. బందరు కాల్వ కట్టపై ఇరువైపులా ఉన్న ఆక్రమణలు, భూసేకరణ, పరిహారం, నిర్మాణానికి పట్టే సమయం, తదితర అంశాలపై చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో హేలా షారోన్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్‌రావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ భాస్కరరావు, ఈఈ లోకేష్, తహసీల్దారు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేదపాఠశాలను సందర్శిస్తున్న ఈవో శీనా నాయక్

దుర్గగుడి ఈవో పోరంకి వేదపాఠశాల సందర్శన

ఇంద్రకీలాద్రి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పోరంకిలోని దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థాన వేద పాఠశాలను గురువారం ఈవో వి.కె.శీనానాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వేద పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వేద విద్య, వసతులు గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వేద పాఠశాల పర్యవేక్షకులతో చర్చించారు. గత నెలలో పాఠశాలకు విచ్చేసినపుడు ఆదేశించిన పనుల స్థితిపై విచారణ చేశారు. మరుగుదొడ్ల రిపేర్లు, ఆర్వో ప్లాంటు, కిటికీలు రిపేర్లు పూర్తయ్యాయని ఉపాధ్యాయులు తెలియజేశారు. క్రీడా మైదానంలో కలుపు మొక్కలు తొలగింపు, బిల్డింగ్ స్లాబ్ రిపేర్లు త్వరితగతిన చేయాలని ఈవో ఆదేశించారు. వేద పాఠశాల మొత్తం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేద పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన అన్ని పనులు చేపట్టి వెంటనే పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఈవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్, సిబ్బంది, వేదపండితులు, పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ సత్యనారాయణకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అభినందన

కానూరు: ఉత్తమ సహజ వైద్యుడు అవార్డు గ్రహీత, కానూరుకు చెందిన డాక్టర్ మాకాల సత్యనారాయణను గురువారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అభినందించారు. యోగాశక్తి సాధన సమితి వ్యవస్థాపక చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ తన యోగా కార్యక్రమాలకు హితోధికంగా సహకారం అందిస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనను సత్కరించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అభివృద్ధి పనుల పరిశీలన

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : బొమ్ములూరు అంగన్‌వాడీ కేంద్రంలో వాటర్‌ట్యాంకు, మోటార్, తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడాన్ని సర్పంచ్ కాటూరి విజయభాస్కర్ గురువారం ఐసీడీఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. గండేపూడి నితీష్‌కుమార్, మూల్పూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

జనసేన నాయకుడికి ఆర్థికసాయం

ఉంగుటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డ మానికొండ గ్రామ జనసేన నాయకుడు దేశిరెడ్డి అరుణ్‌కుమార్‌కు ఉమ్మడి కృష్ణాజిల్లాల జనసేన నాయకుడు, మీడియా కో-ఆర్డినేటర్ గరికిపాటి శివశంకర్ గురువారం ఆర్థికసాయం అందచేశారు. శివశంకర్ నియోజకవర్గ జనసేన నాయకులతో కలిసి అరుణ్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. జనసేన మండల అధ్యక్షుడు బర్మా భువన భాస్కరరావు, జనసేన నాయకుడు సీతంశెట్టి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే వ్యాధులు దూరం

గన్నవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అప్రమత్తతోనే వ్యాధులు దూరమవుతాయని హెల్త్ సూపర్‌వైజర్ అంకూరి నాగమల్లేశ్వరావు అన్నారు. ఆత్కూరు పీహెచ్‌సీ పరిధిలోని మండలంలోని తెంపల్లిలో గురువారం జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పులు, వణుకు, బలహీనత, అలసట, చర్మంపై ఎర్రటి దద్దుర్లు వస్తే వైద్యులను సంప్రదించాలన్నారు. సచివాలయ కార్యదర్శి ఆర్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోండి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మేత లభ్యం కానప్పుడు, అంటు వ్యాధులు ప్రబలినప్పుడు నేలకు దగ్గరగా మేత మేసే జీవుల్లో పరాన్నజీవులైన నట్టల బెడద ఎక్కువగా ఉంటుందని, నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ ఏరియా సంచాలకులు డాక్టర్ ప్రమీలారాణి సూచించారు. మల్లవల్లిలోని మేకల పెంపకందారుల సంఘ ఆధ్వర్యంలో గురువారం జీవాలకు నట్టల నివారణ మందులను తాగించి పశువ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటి వరకూ 3600 జీవాలకు నట్టల నివారణ మందులు అందజేయడం జరిగిందని, మిగిలిన జీవాలకు మందులు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రామకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో మేకల పెంపకదారుల సంఘ అధ్యక్షుడు కట్టుబోయిన జమలయ్య, కార్యదర్శి సాకిరి వెంకటేశ్వరరావు, జీవాల పెంపకదారులు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

ఉయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశనుంచి కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఐఆర్‌టీసీ కంపెనీ సీఈవో రిజ్వాన్‌ఖాన్ తెలిపారు. జిల్లాపరిషత్ హైస్కూల్‌లో గురువారం విద్యార్థులతో ఇంటరాక్టయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్షతోడ్పాటుతో స్కూల్ విద్యార్థులకు ఐటీ / ఐటీఈఎస్ ట్రేడ్‌లో శిక్షణనిచ్చి సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. హెచ్‌టీవీ నాగేశ్వరరావు, జ్యోత్స్న, వొకేషనల్ కో-ఆర్డినేటర్ కె.చైతన్యకుమార్, సురేఖ, సుగుణాకరరావు పాల్గొన్నారు.

మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం

ఉయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ టూవీలర్ మెకానిక్ దినోత్సవాన్ని ఉయ్యూరు టూవీలర్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శిరిష మానసిక దివ్యాంగ బాలల పునరావాస కేంద్రంలో నిత్యావసర సరుకులు అందజేసి, కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ఇటీవల మరణించిన ఓమెకానిక్ కుటుంబానికి రూ. 30వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ టూవీ లర్ అసోసియేషన్ అధ్యక్షుడు దాయనేని ధర్మాన్న, యూనియన్ లీగర్ అడ్వయిజర్ బెల్లపు సురేష్, వోల్వోలైన్ డిస్ట్రిబ్యూటర్ మేనేజర్ శ్రీరామ్ లక్ష్మణ్‌కుమార్, ఉయ్యూరు యూనియన్ వ్యవస్థాపకుడు అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన చేస్తున్న వేణు

అందరి మద్దతుతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

గన్నవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అందరి మద్దతుతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కోట కృష్ణమోహన్ అన్నారు. మండలంలోని బీబీగూడెంలో ఎమ్మార్పీఎస్ దిమ్మకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ దిమ్మలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మందా వేణు, ఉపసర్పంచ్ కొట్టు ధర్మారావు, దొండపాటి శేఖర్, నాగేశ్వరరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వారాహి చండీయజ్ఞం

హనుమాన్‌జంక్షన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూజివీడు రోడ్డులోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వారాహి చండీయజ్ఞం గురువారం ముగిసింది. వైభవోపేతంగా అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు ఆధ్వర్యంలో అర్చకుల ఘనంగా పూజలు జరిగాయి. ఆలయ ట్రస్టీ కాకాని బాబు, తవ్వా పూర్ణచంద్రరావు పర్యవేక్షణలో ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు యజ్ఞం నిర్వహించారు. భక్తులు అమ్మవారికి అభిషేకాలు చేశారు.

కాటూరు రోడ్డులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

ఉయ్యూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రింగ్ సెంటర్ నుంచి కాటూరు రోడ్డులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎట్టకేలకు పోలీసులు చర్యలు చేపట్టారు. కాటూరు రోడ్డులో సెంట్రల్ పార్కింగ్‌తో పాటు రోడ్డుకు ఇరువైపులా రెండు మూడు వరుసల్లో ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు ఇతర వాహనాలు పార్కింగ్ చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తున్నారు. రంగంలోకి దిగిన సీఐ రామారావు, ఎస్సై విశ్వనాథ్ ఆప్రాంతంలో షాపుల వారితో మాట్లాడి కాటూరు రోడ్డులో సెంట్రల్ పార్కింగ్ తీసి వేసేందుకు చర్యలు తీసుకున్నారు.

ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కానూరు డ్రెయినేజీ పనుల పరిశీలన

కానూరు: కానూరు రంగాబొమ్మ సెంటర్ వద్ద నుంచి చిన్న చెరువుకి వెళ్లే టర్నింగ్ వద్ద డ్రెయినేజీ కోసం కల్వర్ట్ నిర్మాణ పనులను గురువారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తాడిగడప మున్సిపల్ కమిషనర్ షేక్ నజీర్‌తో కలిసి పరిశీలించారు. కల్వర్ట్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం కమిషనర్ కానూరులోని మహదేవ్‌పురం కాలనీ తదితర ప్రాంతాల్లోని డ్రెయినేజీ, పారిశుధ్యం పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

GOLD FINANCE

బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235544

WANTED

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు సీనియర్ సిటిజెన్ లేదా గృహిణులు మరియు రిటైర్డ్ అయిన వారికి Fixed Income / PF / ESIC పెన్షన్ ఇన్కమ్ Opportunity కలదు. అర్హత : 10th ఆపైన. విజయవాడ పరిసర ప్రాంతం వారికే సంప్ర. సెల్ : 77023 96675
AJB -235373

క్లాస్ ఇన్‌ఛార్జెస్ (M) జీ: 12K, హాస్టల్ వార్డెన్స్ (M), జీ:10K వ: 25-45, అనుభవంగలవారు కావలెను. గౌతం డిగ్రీ కాలేజీ, మోడ్రన్ సూ.మార్కెట్ ఎదురు, బెంజ్‌సర్కిల్ ✆ 88971 72345
AJB -148

PLOT FOR SALE

ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689
AJB - 142

కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349
AJB - 143

WANTED TEACHERS

TEACHERS (Ladies) with U.G or P.G Qualification and good English. And Teacher for Science in High School. COASTS HIGH SCHOOL, VJA-I. Cont: 81799 90508, 92913 98877
AJB - 235543

వధువు కావలెను

పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరలకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517
AJB- 235601

FLAT FOR SALE

ప్రసాదంపాడులో గ్రూప్‌హౌస్ II Floor 1320 SFT గల 3 BHK ఫ్లాట్, లిఫ్ట్, లోన్ సౌకర్యంతో S.F.T 4500/- కే అమ్మకం. ✆ 94403 73594
AJB -128

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777,
వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఫార్మాలో ప్రాణాలు భద్రమేనా?

● ప్రమాదకర పరిశ్రమల్లో ప్రాణాలకు రక్షణ లేదా..! ● ఐడీఏలో 12 ఫార్మా కంపెనీలు ● రబ్బరు తయారీ, మడ్డాయిల్ రీసైక్లింగ్, పాలీమర్స్, చెప్పుల తయారీ కంపెనీలు
● వేల సంఖ్యలో ఉద్యోగులు ● హైదరాబాద్ సిగాచి కంపెనీ ప్రమాదంతో ఉలిక్కిపడిన ఏపీ ఫార్మా కంపెనీలు ● గతంలో ఐడీఏలో జరిగిన ప్రమాదంలో ఇద్దరి మృతి

కొండపల్లి ఐడీఏలోని ఫార్మా కంపెనీ

ఆంధ్రజ్యోతి, ఇబ్రహీంపట్నం: కొండపల్లి పారిశ్రామికవాడ (ఐడీఏ) లోని ఫార్మా కంపెనీలతో పాటు ఇతర కంపెనీల్లో కార్మికుల ప్రాణాలకు భద్రత ఎంతనేది ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ రాష్ట్రం లోని పాశమైలారంలో సిగాచి ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఏపీలోని విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామానికి చెందిన నవ జంట నిఖిల్‌కుమార్ రెడ్డి - శ్రీరమ్య మృత్యువాత పడటంపై ఈ ప్రాంతంలోని ఫార్మా కంపెనీల్లోని కార్మికులు, స్థానికులు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. సుమారు 8 ఏళ్ల క్రితం కొండపల్లి ఐడీఏలోని ఓ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి ఇద్దరు కార్మికులు మృత్యువాత పడగా, నలుగురు క్షతగాత్రులయ్యారు. ఈ ఘటన ఇంకా కళ్ల ముందు కదలాడుతుండగా తెలంగాణ రాష్ట్రంలోని ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంతో మరో మారు ఫార్మా కంపెనీల్లోని కార్మికులకు ప్రాణభయం పట్టుకుంది. రియాక్టర్ పేరు వింటేనే భయందోళన చెందుతున్నారు. యాజమాన్యాలు భద్రతా చర్యలు ఎంతవరకు అమలు చేస్తున్నారనేది ప్రశ్నార్థకంగా ఉంది. ఏదైనా ప్రమాదం సంభవించినపుడు హడావిడి చేసి తర్వాత మిన్నకుండటం పరిపాటిగా మారింది.

ఐడీఏలోని మరో ఫార్మా కంపెనీ జీఎంకే ల్యాబ్స్

ఐడీఏలోని కంపెనీలు

కొండపల్లి పారిశ్రామికవాడలో మొత్తం 12 ఫార్మా కంపెనీలున్నాయి. వాటిలో ప్రధానమైనవి నిఫ్టీ ల్యాబ్స్, లక్ష్మీ ఆర్గానిక్స్, ఇన్‌కేమ్, సెలబ్రేషన్, ఆర్చీ, కుక్లే, జీ ఎమ్‌కే ల్యాబ్‌తో పాటు మరో నాలుగు కంపెనీలు, రబ్బరు తయారీ పరిశ్రమలు, మడ్డాయిల్ రీసైక్లింగ్, పాలిమర్స్, చెప్పుల తయారీ కంపెనీలతో పాటు ఇతర కంపెనీలున్నాయి. ఇవే కాక గ్యాస్ కంపెనీలు కూడా ఉన్నాయి. వాటన్నింటిలో వేల సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పనులు చేస్తుంటారు.

మూతపడిన అగ్నిమాపక కేంద్రం

కొండపల్లి ఐడీఏలో ఐలా ఆధ్వర్యంలో నిర్వహించే అగ్నిమాపక కేంద్రం మూత పడింది. దీంతో ఏ కంపెనీలో అయినా చిన్న అగ్ని ప్రమాదం జరిగినా ప్రభుత్వ అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేసి అగ్నిమాపక శకటం వచ్చే వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. అదే ఇక్కడుంటే ఎంతో కొంత సమయానికి అగ్నిమాపక శకటం ప్రమాద స్థలానికి సులువుగా చేరుకునే వీలుండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఐలా ప్రతినిధులు స్పందించి మూతపడిన అగ్నిమాపక కేంద్రాన్ని తెరిపించాలని కోరుతున్నారు.

మూతపడిన అగ్నిమాపక కేంద్రం

రూ.21కోట్ల బకాయిలు కట్టండి!

● అప్పటి వరకు విద్యుత్‌ను పునరుద్ధరించలేమన్న విద్యుత్ శాఖ
● నెత్తిన పిడుగు పడినట్లుందన్న రైతులు ● ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

నందిగామ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వేదాద్రి, కంచల ఎత్తిపోతల పథకంపై రూ.21 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయని, కాబట్టి ఈ పథకానికి విద్యుత్‌ను పునరుద్ధరించలేమని అధికారులు తేల్చి చెప్పారు. దీంతో రైతుల నెత్తిన పిడుగు పడినట్టయింది. అసలే పథకం మరమ్మతులకు నిధుల కోసం ఎదురు చూస్తున్న తమకు శరాఘాతంలో విద్యుత్ బిల్లు తగిలిందని వాపోతున్నారు. ఈ ఎత్తిపోత పథకానికి సీఎం చంద్రబాబు నిధులిచ్చేందుకు అంగీకరించినా అధికారుల నిర్లక్ష్యంతో అడుగు ముందుకు పడటం లేదు. ఈ క్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు రెండు రోజుల క్రితం ఈ పథకాన్ని సందర్శించి డంపింగ్ యార్డులా ఉన్న భవనాన్ని శుభ్రం చేయించారు. రైతులు సైతం స్వచ్ఛందంగా పిచ్చిచెట్లను పీకేసి కనుమరుగైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెలికి తీశారు. ఏ క్షణంలో నిధులు విడుదలైనా పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే వేదాద్రి, కంచల ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించాలంటే ముందుగా విద్యుత్ సరఫరా కొనసాగించాలి. ఈక్రమంలో గురువారం పనులు పర్యవేక్షించిన నందిగామ డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ విద్యుత్ అధికారులను ఫోన్‌లో సంప్రదించగా వారు పిడుగులాంటి వార్త చెప్పారు. ఆ పథకంపై ఇప్పటికే రూ.21కోట్ల బకాయి ఉన్నందున సరఫరా పునరుద్ధరించలేమని తేల్చి చెప్పారు. దీంతో రైతులు, రైతు నేతలు డీలా పడ్డారు. ప్రభుత్వం స్పందించి బకాయి రద్దు చేయించాలని, లేదంటే కనీసం మారిటోరియం ఇచ్చి విద్యుత్ పునరుద్ధరించాలని వేడుకుంటున్నారు. నాలుగు మోటార్లలో ఒక మోటారుకైనా తాత్కాలిక మరమ్మతులు చేపడితే నీటిని అందించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ, ఎమ్మెల్యేలు సందర్శించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కంప చెట్లు తొలగించిన అనంతరం ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న రైతులు

విజయవాడ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు

● జాయింట్ రైల్ బేసెడ్ ఆపరేషన్ నిర్వహించిన 'ఈగల్' టీమ్

రైల్వేస్టేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు ఆకే రవికృష్ణ ఆధ్వర్యంలో ఈగల్, గవర్నమెంట్ రైల్వే పోలీస్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, శాంతి భద్రతల విభాగం, జాగిలాలతో డ్రగ్స్ రహిత రైల్వే రవాణా అమలుకు జాయింట్ రైల్ బేస్డ్ ఆపరేషన్‌ను గురువారం విజయవాడలో నిర్వహించారు. గంజాయి రవాణాను నిరోధించటం, గంజాయి రవాణాకు సంబంధించిన లింక్‌లను నిర్వీర్యం చేయటం, డ్రగ్స్ విస్తరణను నియంత్రించటం ముఖ్యోద్దేశంతో తనిఖీలు చేపట్టారు. విజిబుల్ యాక్షన్ చర్యల ద్వారా నిందితుల్లో భయాన్ని కలగజేయటం ఒక విధానం. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రమైన ఒడిశా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ప్రవేశిస్తున్న రైళ్లలో ఈ తనిఖీలు ఎక్కువగా జరుపుతున్నారు. బయల్దేరిన స్టేషన్ నుంచి ముగింపు స్టేషన్ వరకు ఏకకాలంలో నార్కోటిక్స్ డాగ్ స్క్వాడ్‌ల సహకారంతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. రాయగడ్ ఎక్స్‌ప్రెస్, విశాఖప్రెస్ రైళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు టీమ్‌లు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. గురువారం ఆపరేషన్‌లో సుమారు 400 మంది పోలీసులు పాల్గొన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ఈ తనిఖీలు చేపట్టారు. ఒడిశా నుంచి ఎక్కువగా రైళ్ల ద్వారా గంజాయి రవాణా అవుతున్నట్లుగా నివేదికలు తెలపటంతో దీన్ని అరికట్టేందుకు రాష్ట్రస్థాయిలో ఒడిశాకు వెళ్లే అన్ని రైళ్లలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఐజీపీ ఆకే రవికృష్ణ, డీసీపీ సరిత, ఎస్పీ కే నగేష్ బాబు, ఏలూరు జిల్లా పోలీసులు, జీఆర్పీ, డీఎస్పీ సిబ్బంది, ఈగల్ అధికారులు, టీమ్‌గా ఏర్పడి ఏలూరు నుంచి విజయవాడకు వస్తున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహించారు. బీహార్ నుంచి చెన్నైకు చాక్లెట్ రూపంలో ఉన్న 2 కేజీల గంజాయి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతడిపై కేసు నమోదు చేశారు. తెనాలి రైల్వే స్టేషన్‌లో తాంబరాం వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో చాక్లెట్ల రూపంలో ఉన్న రెండు ప్యాకెట్ల గంజాయి, విజయనగరం రైల్వే స్టేషన్‌లో రాయగడ్ ఎక్స్‌ప్రెస్‌లో 15 కేజీల గంజాయి, అక్కడే మరో 4 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఐజీపీ ఆకే రవికృష్ణ

పారిశ్రామికవేత్తలకు అండగా ప్రభుత్వం

● 20 లక్షల మందికి ఉపాధి కల్పనే ధ్యేయం
● కంప్యూటర్ ఎందుకన్నవారే కంప్యూటర్ కోర్సులు ప్రవేశపెట్టారు
● మంత్రి కొల్లు రవీంద్ర
● ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి చేతులు దులుపుకోం..
● మంత్రి కొలుసు పార్థసారథి

బ్రోచర్ విడుదల చేస్తున్న మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, పారిశ్రామికవేత్తలు

విజయవాడ, జూలై 3 (ఆంధ్రజోతి)): పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అన్ని విధాలా ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో గురువారం ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. రాబోయే నాలుగేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు కంప్యూటర్స్ కోర్సులు ప్రవేశపెడితే ఎందుకీ కంప్యూటర్స్ అని ఎద్దేవా చేశారని, ఈ రోజు అదే కంప్యూటర్ కోర్సులతో దేశ విదేశాల్లో మన యువత ఎక్కువమంది ఉండడానికి కారణం చంద్రబాబు నిర్ణయమేనన్నారు. అన్ని రంగాలను ముందుకు తీసుకెళ్లడానికే విజన్- 2047 తెచ్చామన్నారు. గతంలో పీపీపీ మోడల్‌తో ముందుకెళ్లడంతో పారిశ్రామిక రంగంలో అనేక మార్పులొచ్చాయని, ఇప్పుడు పీ4 విధానంతో సామాన్య ప్రజలను పారిశ్రామిక రంగంలో భాగం చేయడానికి సీఎం కృషి చేస్తున్నారన్నారన్నారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో పారిశ్రామికవేత్తలు విజయవాడలో తమ కార్యాలయాలు ఏర్పాటు చేసుకుంటామన్నారని, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వెనక్కి వెళ్లిపోయారని మరో మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు. ఏపీ చాంబర్స్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవ్వాలని కోరారు. సీఎం, ఇతర నేతలు చెప్పినట్టు రాష్ట్రంలో ఉన్నది డబుల్ ఇంజిన్ సర్కారు కాదని, ఫోర్ ఇంజిన్ సర్కార్ ఉందని తాను భావిస్తానన్నారు. ఈ సర్కారుకు టర్బో ఇంజిన్ చంద్రబాబు అయితే లోకేశ్, పవన్, బీజేపీ మిగతా మూడు ఇంజిన్లని అన్నారు. ఈ నలుగురు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఎలా ముందుకు తీసుకెళ్లాలని నిరంతరం ఆలోచిస్తున్నారన్నారు. తల్లికి వందనం, ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో ప్రభుత్వం విద్యార్థులపై పెట్టుబడి పెట్టి చదువు నేర్పిస్తోంది కాని తరువాత వారికి ఫౌండేషన్ ఏర్పాటు చేయకపోతే భవిష్యత్తు ఏంటని ఆలోచించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. పారిశ్రామికవేత్తల సురక్షితంగా పెట్టుబడులు పెడుతున్నామనే భావన కలగడంతో పాటు పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి కావల్సిన మౌలికవసతులు ఏర్పాటుచేయడం, మార్కెట్‌ను డెవలప్ చేయడానికి ఈ నాలుగు ఇంజిన్లు పారిశ్రామిక వేత్తలకు తోడుగా ఉంటాయన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై నగరాలకు దీటుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా పారిశ్రామిక వేత్తలకు కావల్సిన సహకారం ఎన్టీఆర్ జిల్లా నుంచి ఎల్లప్పుడు ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా వీలైనంత త్వరగా పారిశ్రామికవేత్తలకు అనుమతులు ఇవ్వాలని సీఎం చెప్పారన్నారు. ఆయన ఆలోచనలకు తగ్గట్టు జిల్లా అధికార వ్యవస్థ అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. అనంతరం ఏపీ చాంబర్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ చాంబర్ అభివృద్ధికి అన్నిరకాలుగా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవడానికి చాంబర్ సభ్యులు ఆసక్తిగా ఉన్నారని మంత్రులకు, ప్రభుత్వానికి ఆయన వెల్లడించారు. ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మాజీ అధ్యక్షుడు ముత్తవరపు మురళీకృష్ణ, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, అక్కయ్యనాయుడు, పలు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

చోరీల్లో హాఫ్ సెంచరీ

● రాత్రిపూట చోరీల నిందితుడి అరెస్టు ● సింగ్‌నగర్‌లో సస్పెక్ట్ షీట్

వివరాలు తెలుపుతున్న ఏసీపీ దామోదర్

విజయవాడ/గుణదల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బాల్యంలో బడిబాట పట్టాల్సిన వాడు చెడు బాటలో అడుగులు వేశాడు. 24 ఏళ్ల వయస్సు వచ్చేసరికి చోరీల్లో హాఫ్ సెంచరీ దాటేశాడు. నగరంలో రాత్రిపూట చోరీలు చేస్తున్న నిందితుడ్ని గుణదల పోలీసులు గురువారం పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను పోలీస్‌స్టేషన్‌లో సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదరరావు, ఇన్‌స్పెక్టర్ వాసిరెడ్డి శ్రీనివాసరావుతో కలిసి వెల్లడించారు. ఉయ్యాల రాజేష్ (24) అజిత్‌సింగ్ నగర్‌లోని వాంబేకాలనీ వాసి. తండ్రి ముఠా కార్మికుడు. చిన్నతనంలోనే రాజేష్ దారితప్పాడు. పాఠశాలకు పంపితే పక్కదారి పట్టి బాల్యంలోనే చోరీలు చేయడంతో పోలీసులు అరెస్టు చేశారు. బాల నేరస్థుడిగా పోలీసుల రికార్డుల్లోకి ఎక్కడంతో తల్లిదండ్రులు ఇంటి నుంచి పంపేశారు. అప్పటి నుంచి చోరీల పరంపరను కొనసాగిస్తున్నాడు. నేరాలు చేయడం, జైలుకు వెళ్లడం, తిరిగి వచ్చాక మళ్లీ అదేబాటలో అడుగులు వేయడం అలవాటుగా మారిపోయింది. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో నిద్రపోతాడు. అర్ధరాత్రి 2 గంటలకు రైల్వేట్రాక్ వెంబడి వెళ్తాడు. తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యం చేసుకుని దొంగతనాలు చేస్తాడు. దీంతో రాజేష్‌పై పోలీసులు సస్పెక్ట్ షీట్ తెరిచారు. గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు, పటమటలో ఒక చోరీ చేశాడు. గతంలో అజిత్‌సింగ్ నగర్, నున్న, సూర్యారావుపేట, గవర్నరుపేట, ఉంగటూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోరీలు చేశాడు. అలాగే రాజోలు, నూజివీడు, నర్సాపురం, నాయుడుపేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో మరో 12 చోరీలు చేశాడు. ఇప్పటి వరకు మొత్తం 54 చోరీలు చేశాడని పోలీసులు తెలిపారు. తాజా చోరీలో రాజేష్‌ను అరెస్టు చేసి నుంచి రూ.6 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

మాదకద్రవ్యాలను నిర్మూలించాలి

● డీసీపీ సరిత

మాట్లాడుతున్న డీసీపీ సరిత

భారతీనగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీసీపీ సరిత అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో ఫాదర్ దేవయ్య ఆడిటోరియంలో ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో (మాదకద్రవ్యాల వ్యతిరేకం) అంశంపై అవగాహన సదస్సు గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా డీసీపీ సరిత, ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ, ఈగల్ ఎస్పీ నగేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ సరిత మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడటం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ ఎన్‌డీపీఎస్ చట్టంలో చాలా కఠినమైన శిక్షలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఎవరికైనా మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిసి ఉంటే వెంటనే ఈగల్ కాల్ సెంటర్ 1972 నెంబరుకు తెలియజేయాలన్నారు. 1700 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది, ఈగల్ టీమ్ పాల్గొన్నారు.

అనధికారిక మద్యం విక్రయాలపై సమాచారం ఇవ్వండి

విజయవాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ఎవరైనా అనధికారికంగా మద్యం విక్రయాలు చేస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని అబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మద్యం దుకాణాల్లో విక్రయించే మద్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనధికారికంగా విక్రయించే మద్యం నకిలీదని, దాన్ని తాగడం వల్ల ఆరోగ్యం చెడిపోతుందన్నారు. ఇలా ఎవరైనా మద్యం విక్రయిస్తే 14405, 94409 02452కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అత్యంత విలువైనది అగార్ ఉడ్

● త్రిపుర రాష్ట్ర ఫారెస్ట్ డైరెక్టర్ ప్రసాదరావు

లబ్బీపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే అత్యంత విలువైన చెట్టు అగార్‌ఉడ్ అని, ప్రాచీన కాలం నుంచి ఆయుర్వేదం, మెడిసిన్, సౌందర్య సాధనాల్లో విరివిరగా వాడుతున్నారని త్రిపుర రాష్ట్ర ఫారెస్ట్ డైరెక్టర్ వీ ప్రసాదరావు పేర్కొన్నారు. బందర్ రోడ్డులోని ఒక హోటల్‌లో అగార్ ఉడ్‌పై జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల్లో ఎక్కువగా పెరిగే ఈ ఉడ్ చెట్లను 15ఏళ్ల నుంచి కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాగుచేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమ్మకాలు, ఎగుమతులు అన్ని క్లియరెన్స్‌లు అందిస్తూ వేల కోట్ల రూపాయల ఆదాయం అంచనా వేస్తూ ఈ ఉడ్ సాగు ముందుకు వెళ్తుందన్నారు. మందిరా సంస్థ ఈ ఉడ్‌ను సమష్టి వ్యవసాయం ద్వారా అనేకమందిని ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం మందిర సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఈ ఉడ్ తక్కువ కాలంలో మంచి రాబడిని అందిస్తుందని, ప్రతి రైతు డీజీఎఫ్‌టీ అండ్ సీఐటీఈఎస్ ద్వారా సొంతంగా ఎగుమతులు చేసుకు అవకాశం ఉందన్నారు. లీటరు అగార్ ఉడ్ అయిల్ ధర రూ.6 నుంచి రూ.70 లక్షల వరకు ఉంటుందని, మంచి ఆదాయం గల ఈ వ్యవసాయాన్ని అందరూ చేసుకోవాలని సూచించారు.

గ్రీన్ టాక్స్ తగ్గింపు జీవో విడుదల చేయాలని వినతి

బెంజ్‌సర్కిల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రీన్ టాక్స్ తగ్గింపుపై వెంటనే జీవో విడుదల చేయాలని మంత్రి పార్థసారథిని లారీ ఓనర్స్ సంఘాల నేతలు గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. హరిత పన్ను తగ్గింపుపై మే 20న రాష్ట్ర మంత్రి మండలి ఆమోద ముద్ర వేసినా ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడకపోవడాన్ని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు, సంఘం ప్రధాన కార్యదర్శి అల్లాడ సత్యనారాయణ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

డివైడర్లపై మొక్కలను పరిశీలిస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ

ఎన్‌హెచ్‌పై గుంతలు పూడ్చండి

● డివైడర్లపై బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలి
● అధికారులకు కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశం

గన్నవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విమానాశ్రయం నుంచి బుడమేరు వంతెన వరకు జాతీయ రహదారిలో గుంతలు లేకుండా సరిచేసి పచ్చదనం పెంపొందించి ఉన్నత ప్రమాణాలతో కూడిన రహదారిగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన గన్నవరం విమానాశ్రయం నుంచి బుడమేరు వంతెన వరకు పలుచోట్ల అటు ఇటు కాలినడకన తిరిగి రహదారి మార్గంలోని పగుళ్లను, గుంతలను గుర్తించి వెంటనే వాటిని పూడ్చి రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరి చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రహదారికి ఇరువైపులా కుండీల్లో మొక్కలను ఏర్పాటు చేసి పచ్చదనం పెంపొందించేలా కృషి చేయాలన్నారు. రహదారి వైపునకు విస్తరించిన పొదలను తొలగించాలన్నారు. పనిచేయని వీధిదీపాల స్థానంలో కొత్త విద్యుత్ దీపాలను వేసి అన్నీ వెలిగేలా చూడాలన్నారు. డివైడర్ల వద్ద చెత్తాచెదారాలను తొలగించి శుభ్రంగా ఉంచాలన్నారు. అమరావతి అభివృద్ధి సంస్థ అధికారులతో కలిసి ఎక్కడ ఏం అంతరాలున్నాయో గుర్తించి వివిధగా మొక్కలను పెంచేందుకు విస్తృతంగా పర్యటించామన్నారు. అమరావతి అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారధి, జాతీయ రహదారి పీడీ విద్యాసాగర్, తహసీల్దార్ కేవీ శివయ్య, ఎంపీడీవో టీ స్వర్ణలత, అధికారులు పాల్గొన్నారు.

కేడెట్ సాయి వరుణ్‌తేజను అభినందిస్తున్న కమాండర్‌లు

ఘనంగా ఎన్‌సీసీ అవార్డుల ప్రదానోత్సవం

కానూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కానూరులోని పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఉత్తమ అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్, పీఐ సిబ్బంది, జీసీఐలు, కేడెట్‌లకు ఎన్‌సీసీ ఉత్తమ అవార్డుల ప్రధానం వైభవంగా జరిగింది. ఎన్‌సీసీ గ్రూప్ ప్రధాన కార్యాలయం (కాకినాడ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమోడోర్ నర్సింగ్ సైలానీ, కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్, పీవీపీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొండపల్లి శివాజీబాబు హాజరై పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లెఫ్టినెంట్ ఎం ధాదుర్య నాయక్‌కు ఉత్తమ ఎన్‌సీసీ అసోసియేట్ అఫీసర్ పురస్కారం ప్రదానం చేశారు. కళాశాల ఎన్‌సీసీ విభాగానికి చెందిన మెకానికల్ ఫైనలియర్ విద్యార్థి కేడెట్ కే సాయి వరుణ్‌తేజకు ఉత్తమ కేడెట్‌గా పురస్కారం అందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడంలో ధాదుర్య నాయక్ చేసిన కృషితో రెండేళ్లుగా పీవీపీ కళాశాల క్యాడెట్‌లు ఆలిండియా థాల్ సైనిక్ శిబిరంలో స్వర్ణ పతాకాలు సాధించారని కొనియాడారు. కళాశాల యాజమాన్యం అతిథులను సత్కరించారు.

జగ్గయ్యపేటలో సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న ఎస్టీయూ నేతలు

పీఆర్సీ కమిషన్ నియమించాలి

● ఎస్టీయూ నేతల డిమాండ్

జగ్గయ్యపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): పీఆర్సీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు బకాయిలు చెల్లించాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ టీవీఎల్ నరసింహారావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీహరి డిమాండ్ చేశారు. ఎస్టీయూ సభ్యత్వ నమోదులో భాగంగా గురువారం పట్టణంతో పాటు మండలంలోని షేర్ మహ్మద్‌పేట, గండ్రాయి, మల్కాపురం, అనుమంచిపల్లి, తక్కెళ్లపాడు, బలుసుపాడు, గౌరవరం, పోచంపల్లి గ్రామాల్లో యూపీ స్కూళ్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులకు ఫేషియల్ అటెండెన్స్‌లో 10 నిముషాల గ్రేస్ పీరియడ్ ఇవ్వాలని కోరారు. కె.రాజేంద్ర, కె.వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, వీరన్న, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ పిచ్చయ్య

మండల సమావేశానికి హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులివ్వండి

● వైస్ ఎంపీపీ పిచ్చయ్య, ఎంపీటీసీ సభ్యుల డిమాండ్

నందిగామ రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): '90 రోజులకోసారి నిర్వహించే మండల పరిషత్ సమావేశానికి 40 మంది అధికారులకు 10 మంది కూడా రావడం లేదు. సమావేశానికి హాజరవ్వని అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలి.' అని వైస్ ఎంపీపీ అన్నం పిచ్చయ్య, పలువురు ఎంపీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పెసరమల్లి రమాదేవి అధ్యక్షతన గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారుల పని తీరు, సమావేశానికి అధికారుల గైర్హాజరుపై ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు అసంతృప్తి వ్యక్తంచేశారు. అధికారుల గైర్హాజరును నిరసిస్తూ పలువురు సభ్యులు సమావేశం జరుగుతుండగానే బయటకు వెళ్లిపోయారు. ధాన్యం విక్రయించిన నగదు నేటికీ రైతులకు అందలేదని కంచలలో రూ. 10 లక్షలు, కొణతమాత్మకూరులో రూ. ఎనిమిది లక్షల మేర రావాల్సి ఉందని సర్పంచ్ మేడా కోటేశ్వరరావు తెలిపారు. గత సమావేశంలోనే అధికారులకు తెలిపినా ఫలితం లేదన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవటంతో వరి విత్తనాలు అందుబాటులో లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఎంటీయు 1061 రకం విత్తనాలు బయట దుకాణాలలో కూడా అందుబాటులో లేవని కంచల ఎంపీటీసీ సభ్యుడు రామిరెడ్డి సీతయ్య అధికారులకు తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఆకుల హనుమంతరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	102, 110, 121
చికెన్ విత్ స్కిన్	194
చికెన్ స్కిన్‌లెస్	204

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

ట్రేడ్ లైసెన్సులను సవరించాలి : మున్సిపల్ కమిషనర్

సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్

గుడివాడ, జూలై 3(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ట్రేడ్ లైసెన్సులను సవరించాలని, రహదారులపై నీరు డ్రెయిన్లలోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో వివిధ రకాల వ్యాపార సంస్థల ప్రతినిధులు, చాంబర్ ఆఫ్ కామర్స్ వారితో పారిశుధ్య నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వంటి అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై చెత్త వేయకుండా పారిశుధ్య వాహనంలో వేయాలని సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నీటి విడుదలకు స్విచ్ ఆన్ చేస్తున్న గణేష్

కృష్ణాకు సాగునీరు విడుదల

పామర్రు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కృష్ణాడెల్టా రైతుల కష్టాలు తీర్చేందుకు పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టి పుష్కలంగా సాగునీరు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదేనని కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్ అన్నారు. గురువారం పట్టిసీమ ప్రాజెక్టునుంచి కృష్ణాకు సాగు నీటి విడుదలచేసే కార్యక్రమంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలసి గణేష్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో కృష్ణాడెల్టా రైతుల ప్రయోజనాలకోసం పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టి కేవలం 11నెలల కాలంలో రూ.1360కోట్లతో ప్రాజెక్టును పూర్తిచేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుందని వివరించారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్లు చలసాని శ్రీధర్, వీరంకి వెంకటేశ్వరరావు, ఆళ్ల గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే ముఖ్యం

నందివాడ : అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో మర్రేశ్వరి అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో భాగంగా గురువారం అనమనపూడిలో శానిటేషన్, చెత్త సేకరణ పనులను ఏ విధంగా కొనసాగిస్తున్నారో పరిశీలించారు. మండల పరిషత్ పాఠశాలలో పిల్లలకు భోజన సౌకర్యాలు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, పాఠశాల పరిశుభ్రత తనిఖీ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు శుభ్రమైన నీరును అందిస్తున్నారా లేదా అంటూ వివిధ సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్రం సస్యశ్యామలం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, జూలై 3(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని, ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం పట్టణంలోని 1,36 వార్డులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత నాగవరప్పాడు సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోకవరపు సునీల్, మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, నాయకులు రాంబాబు, దాసు శ్యాంప్రసాద్, పాల్గొన్నారు.

నందివాడ : మండల పరిధిలోని శంకరంపాడు, కుదరవల్లి, లక్ష్మీ నరసింహపురం గ్రామాల్లో మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి స్వామినాయుడు ఆధ్వర్యంలో గురువారం వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పార్టీ నేతలతో కలసి సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు గత రోజుల్లో చేయనటువంటి సంక్షేమం, చంద్రబాబు రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసే ప్రణాళికపై ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాగునీరు, ఆర్అండ్‌బీ రోడ్డు వేయించాలని, రోడ్డు గోతులు పడి గుడివాడ వెళ్లి రావాలంటే నరకం కనిపిస్తుందని తెలిపారు. వెనిగండ్ల మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ఫిల్టర్ బెడ్‌లు రిపేర్లు చేయించామని, అదేవిధంగా శంకరంపాడు, కుదరవల్లి, ఇలపర్రు గ్రామాలకు తాగునీటి సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉప్పల వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ అరెకపూడి రామశాస్త్రి, మండల డీసీ చైర్మన్ ఏసు బాబు, శ్రీనివాసరావు, రాజరావు, దావీదు, వేణు, మోజేష్, బాబురావు, రంగారావు, ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల, రావి వెంకటేశ్వరరావు , తదితరులు

పామర్రులో ఇంటింటా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పామర్రు : రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ పేదలకు ఇచ్చిన హామీలను అమల్జేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. పామర్రులోని చాట్లవానిపురంలో కూటమి ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగితెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందరికీ అందుతున్నదిలేనిది అడిగితెలుసుకున్నారు. చాట్లవానిపురంలో అంతర్గత రహదారులు ఏర్పాటుచేయాలని, ఇళ్లస్థలాలు కేటాయించాలని పలువరు ఎమ్మెల్యే ఎదుట ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, తాడిశెట్టి మధు, వీరంకి వెంకటేశ్వరరావు, మోహనరావు, చక్రాల రాజు, పరసా సుబ్రమణ్యం, మంతెన రామంజనేయులు, ఈడే నాని, పున్నమ్మ, రామారావు, పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : సుపరిపాలనకు ముందడుగు కార్యక్రమాన్ని గురువారం గుడ్లవల్లేరులో కూటమి నాయకులు నిర్వహించారు. గ్రామంలో పలు వార్డులలో ఇంటిటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్న తీరును తెలుసుకుంటూ, చేసిన కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, గుడివాడ ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, గుడ్లవల్లేరు మాజీ సర్పంచ్ వెంకటసుబ్బారావు చౌదరి, గుడ్లవల్లేరు టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని రంగబాబు పాల్గొన్నారు.

పెదపారుపూడి : గతేడాది పాలనలో సాధించిన విజయాలను, అభివృద్ధిని ప్రజలకు తెలియజేప్పేందుకు సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండలంలోని గురువిందగుంట, మహేశ్వరపురం, దూళ్లవానిగూడెం గ్రామాల్లో గురువారం ఇంటి ఇంటికి వెళ్లి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిని వివరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు వెంకట సత్యనారాయణ, దమయంతి, సురేష్, శ్రీనివాసరావు, రమేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఖో ఖో న్యాయనిర్ణేతగా మడకా

మడకా ప్రసాద్

గుడివాడ, జూలై 3(ఆంధ్రజ్యోతి) : ఇటీవల న్యూఢిల్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన అఖిల భారత్ ఖో-ఖో ఎన్నికల్లో రాష్ట్రం నుంచి గుడివాడకు చెందిన ఖో ఖో రిఫరీ, విశ్రాంత వ్యాయామోపాధ్యాయులు మడకా ప్రసాద్ అంతర్జాతీయ న్యాయనిర్ణేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖో-ఖో సంఘం కార్యనిర్వాహక సభ్యునిగా 2025 నుంచి 2029 వరకు పదవిలో కొనసాగనున్నట్లు తెలిపారు. తన ఎన్నికను సహకరించిన రాష్ట్ర ఖో-ఖో సంఘ ఆధ్యక్ష,కార్యదర్శులు ప్రసాద్, సీతారామిరెడ్డి, జిల్లా సంఘం చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మద్దినేని సత్యప్రసాద్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

విజయవాడ : శైలజ	మచిలీపట్నం : సిరి కాంప్లెక్స్
విజయవాడ : జైరోడ్ యువరాజ్	మచిలీపట్నం : వరం PVR INOX
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : జి3 సింధూర
ఎంజీరోడ్ : ట్రెండ్ INOX	గుడ్లవల్లేరు : రామకృష్ణ
లబ్బీపేట : పీవీపీ సినీపోలీస్	ముదినేపల్లి : పూర్ణిమ
లబ్బీపేట : పీవీఆర్‌సినిమాస్	కైకలూరు : శ్రీవిజయలక్ష్మి
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
పటమట : LEPL INOX	లక్ష్మీపురం : అంజనాసినీమ్యాక్స్
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	మానికొండ : శ్రీవెంకటేశ్వర
వన్‌టౌన్ : సౌమ్య	గన్నవరం : శాంతి
భవానీపురం : స్వాతి	హనుమాన్‌జంక్షన్ : శ్రీకృష్ణాటాకీస్
పాయకాపురం : తారా స్క్రీన్స్	నూజివీడు : సత్యనారాయణ
గుణదల : రామ్ సినిమాస్	ఆగిరిపల్లి : అను డీలక్స్
కానూరు : శ్రీవిజయలక్ష్మి	ఇబ్రహీంపట్నం : బాలాజీవికానియా
పోరంకి : బాలాజీసినివిల్లా	కొండపల్లి : శివకృష్ణ
కంకిపాడు : శ్రీరామచంద్ర	కంచికచర్ల : పీవీఆర్ సినీప్లెక్స్
ఉయ్యూరు : శాంతి	నందిగామ : విజయ
పామర్రు : శివరామ్	జగ్గయ్యపేట : కమల
కూచిపూడి : సత్యసాయి	వత్సవాయి : వెంకటేశ్వర
చల్లపల్లి : సాగర్	మైలవరం : సంఘమిత్ర
అవనిగడ్డ : వెంకటేశ్వర	తిరువూరు : వెంకటేశ్వర
పెడన : శ్రీకృష్ణతులసి	విస్సన్నపేట : శ్రీరామ్
	గంపలగూడెం : రామమోహన్

G3 Movies LLP release

పాఠశాల భవనానికి మరమ్మతులు చేయాలి

● ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

కూచిపూడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : శిథిలావస్థకు చేరిన పెదపూడి పాఠశాల భవనానికి మరమ్మతులు చేపట్టాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కలెక్టర్ బాలాజీనీ కోరారు. యూపీ పాఠశాల నుంచి హైస్కూల్‌గా ప్రమోట్ చేయబడిన పెదపూడి పాఠశాల భవనాన్ని గురువారం ఆయన పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన భవన ఫోటోలను జిల్లా కలెక్టర్ బాలాజీకి వాట్సాప్ ద్వారా పంపించి ఆయనతో ఫోన్‌లో మాట్లాడారు. శ్లాబు పెచ్చులూడి భవనం శిథిలావస్థకు చేరటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని, భవనానికి మరమ్మతులు చేయించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్‌ను కోరారు. విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్టు కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటుపుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, షూష్ తదితరాలు అందాయా? లేదా అనే వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యావ్యాప్తికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీ దాస్, తాతా ప్రభాకర్‌రావు, తాతినేని పూర్ణచంద్రరావు, దేవినేని రమేష్, యార్లగడ్డ శ్రీనివాసరావుపాల్గొన్నారు.

పాఠశాల భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

● డీఈవో రామారావు

పామర్రు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో అందరూ భాగస్వాములు కావాలని కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రాన్ని అయన గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎంఈవోలు, సీఆర్పీలతో ఈనెల 10తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాలమేరకు విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో పాఠశాల విడిచి వెళ్లిన విద్యార్థి డ్రాపౌట్స్ ఉండకుండా చూసుకోవాల్సిన సంబంధిత ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలదేనన్నారు. బడి బయట బడిఈడు పిల్లలున్నట్లుగా గుర్తించినట్లయితే సంబంధిత మండలాలకు చెందిన సీఆర్పీలపై చర్యలు తప్పవన్నారు. పాఠశాలకు దూరం నుంచి వచ్చే విద్యార్థులకు నెలకు రూ.500లు తల్లీఖాతాకు జమ జేయనున్నామన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు సరఫరా చేస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యాకిట్‌లను నూరు శాతం పంపిణీ చేయడం పూర్తి అయినట్టు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు నిండిన విద్యార్థులను తప్పనిసరిగా సమీప పాఠశాల్లో చేర్పించేందుకు సీఆర్పీలు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బొడ్డు శ్రీనివాసరావు, పద్మావాణి, ఎంఐఎస్ భవాని, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రామారావు

ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి

గుడివాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : అసంఘటితరంగ కార్మికులందరూ ఈశ్రమ్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను పొందాలని సహాయ కార్మిక శాఖ అధికారి పి.శ్రీనివాసరావు కోరారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235544

PLOT FOR SALE

» ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689
AJB - 142

» కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349
AJB - 143

వధువు కావలెను

» పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517
AJB- 235601

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు. చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

ఓటర్ల జాబితా తయారీలో బీఎల్‌వోల పాత్ర కీలకం

● జి.రమేష్

పామర్రు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నూతన ఓటర్ల జాబితా తయారిలో బీఎల్‌వోల పాత్ర కీలకమైనదిగా భావించి విధులు నిర్వహించాలని పామర్రు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఎలక్ట్రోరల్ అధికారి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకుడు జి.రమేష్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో బీఎల్‌వోలకు కొనసాగుతున్న శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 238మంది బీఎల్‌వోలకు ఈనెల 9నుంచి ఓటర్ల జాబితా తయారీ, మార్పులు, చేర్పులు మరణించినవారు, వలసవెళ్లిన వారి ఓటర్లను పరిశీలించి తుది సమాచారం అందించడంలో కిలకపాత్ర పోషించే విధంగా శిక్షణనివ్వాలని మాస్టర్ ట్రైనీలకు సూచించారు. ఆయా ప్రాంతాల్లో ఎన్నికల సందర్భంలో చేపట్టే కార్యక్రమాల్లో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని చెప్పారు. 80ఏళ్ల దాటిన ఓటర్ల వివరాలను బీఎల్‌వోలు తప్పకుండా సేకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పామర్రు సహాయ ఎన్నికలఎలక్ట్రోరల్ అధికారి, పామర్రు తహసీల్దార్ జి.రవికాంత్, మాస్టర్ ట్రైనర్ యార్లగడ్డ మృధుల, డీటీ బట్టు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

గుడ్లవల్లేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరులో పలు ప్రాంతాల్లో బుధవారం రాత్రి సమయంలో విద్యుత్ అధిక ఓల్టేజితో పలు గృహాల్లో విద్యుత్ వినియోగ ఎలక్ట్రానిక్స్ , ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోయాయి. స్థానిక మంచినీటి చెరువు ఎదురుగా గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని న్యూట్రల్ ఫెయిల్యూర్స్ కారణంగా హైఓల్టేజ్ రావడంతో ఆ ప్రాంతంలోని పలు ఇళ్ళలో ఫ్యాన్లు,ఏసీలు, టీవీలు , ఫ్రిజ్‌లు, స్టెబిలేజర్లు వంటి వస్తువులు కాలిపోయాయని ఆప్రాంత ప్రజలు తెలిపారు. కాగా గురువారం ఉదయం విద్యుత్ శాఖ సిబ్బంది ఆ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు నిర్వహించి విద్యుత్ క్రమబద్ధీకరించి సరఫరా చేశారు.

సేంద్రియ వ్యవసాయమే మేలు

గుడివాడ రూరల్ : రైతులు సేంద్రియ వ్యవసాయానికి ఎక్కువ ప్రాముఖ్యతనివ్వాలని జిల్లా వనరుల కేంద్రం డీపీసీ కె.జ్యోతి రమణి అన్నారు. గురువారం చౌటపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతూ ఆధునిక పద్ధతులు అవలంభించి సాగు చేపట్టాలన్నారు. పొలంలో రసాయనిక ఎరువులు ఎక్కువ మోతాదులో వేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల శాఖ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి బోలెం అనంతలక్ష్మి, ఏవో పద్మ, రైతులు అట్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొండాలమ్మను దర్శించుకున్న బూరగడ్డ

గుడ్లవల్లేరు : వేమవరం కొండాలమ్మ అమ్మవారిని గుడివాడ నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకొన్నారు. ఆలయ ఆచారం ప్రకారం శ్రీకాంత్‌కు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆయనను సత్కరించి అమ్మవారి చిత్రపటము,ప్రసాదాలను అందజేశారు.

ఎస్వీ రంగారావు జయంతి

గుడ్లవల్లేరు : విశ్వవిఖ్యాత నట చక్రవర్తి ఎస్వీ రంగారావు జయంతిని గుడ్లవల్లేరులో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. మూడు దశాబ్దాల పాటు వెండితెరపై విభిన్న పాత్రలు పోషించి తన అద్భుతమైన నటనతో సినీ ప్రేక్షల హృదయాలలో చిరస్మరణీయుడుగా నిలిచిన మహోన్నత వ్యక్తి సామర్ల వెంకట రంగారావు(ఎస్.వి.రంగారావు) అని ఆయన అభిమానులు ఈ సందర్భంగా కొనియాడారు. రంగారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిలంకుర్తి వెంకటేష్, మిరియాల బాబూరాజేంద్రప్రసాద్(ఎంఆర్‌పి), సనకా వెంకట్రామయ్య(నాని), అలజంగి సాంబశివరావు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు

పామర్రు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చేతిలో చిల్లి గవ్వలేక వివిధ అనారోగ్య బాధలు పడుతున్న 30మంది బాధితులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.21,29,215 విలువ గల నగదు చెక్కులను గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో బాధితులకు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్య బాధితులకు సీఎం సహాయ నిధి నుంచి అందిన సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య వంతులుగా నిలవాలని కోరారు.

ఘనంగా మెకానిక్ డే

గుడివాడ : మెకానిక్ డే సందర్భంగా గురువారం పట్టణంలోని మెకానిక్‌లు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని వృద్ధాశ్రమం, ఆస్పత్రుల్లో రోగులను, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐడీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ బాజానీ పాల్గొని మెకానిక్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు దుర్గారావు, దిలీప్, కార్యదర్శి రజాక్‌భాషా, కోశాధికారి సురేష్, వాకర్స్ యూనియన్ సభ్యులు సూర్యనారాయణ, భాషా, ఖాదర్ బేగ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

కూచిపూడి : టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ప్రపంచ టూ వీలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొవ్వ మండల టూవీలర్స్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని స్వయంగా బైక్ నడిపి అసోసియేషన్ సభ్యుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

పెదపారుపూడి : అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఆర్థిక సాయం అందించినట్టు దళిత సంఘం నాయకులు కంభం డేవిడ్ రాజు తెలిపారు. మనం - వనం ఫౌండేషన్ డైరెక్టర్ (కొండాయపాలెం), పెనుమాల శ్రీనివాసరావు (పీఎస్ఆర్) క్యాన్సర్‌తో బాధపడుతున్న యలమర్రుకు చెందిన కంభం రాణి , అనారోగ్యంతో బాధపడుతున్న ద గాని లాజరుకు మూడు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, నగదు ఆర్థిక సహాయం అందించినట్లు డేవిడ్ తెలిపారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

కూచిపూడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచి ఇవ్వాలని , కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘ ప్రతినిధులు నాగలక్ష్మి, చిన్నిలు కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మొవ్వ ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. మెనూ ఛార్జీలు ప్రతీ విద్యార్థికి రూ. 20లు ఉండేలా చూడాలని కోరారు. బకాయిలు వెంటనే విడుదల చేయాలని, వంటగ్యాస్‌ను ప్రభుత్వమే అందించాలన్నారు. పాఠశాలల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందించాలని వారు వినతిపత్రంలో కోరారు. విజయ, ఎస్తేరు రాణి, రాధ, నారాయణరావు పాల్గొన్నారు.

పేదల కోసమే సీపీఐ పోరాటం

● నార్ల వెంకటేశ్వరరావు

గుడివాడ, జూలై 3(ఆంధ్రజ్యోతి) : పేదవర్గాలు, కార్మిక, కర్షకుల కోసం నిరంతరం పార్టీలతో సంబంధం లేకుండా సీపీఐ పోరాటాలు చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక గుడివాడ క్లబ్ రోడ్డులోని విడిది ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అధ్యక్షతన నియోజకవర్గ 13వ మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నార్ల మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్లు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఇప్పటికే పెట్టారన్నారు. ఈ నెల 5వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో స్మార్ట్‌మీటర్లు నిలుపుదల చేయాలని నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 8,9 తేదీల్లో గన్నవరంలో నిర్వహించనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత సీపీఐ జెండాను ఆయన ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి సాదిక్, దుప్పల వెంకట నరసింహరావు, పి.రంగారావు, పి.శేషు, డి.శ్రీను పాల్గొన్నారు.

సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
GST 5% Extra
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, జగ్గయ్యపేట : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	102, 110, 121
చికెన్ విత్ స్కిన్	194
చికెన్ స్కిన్‌లెస్	204

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో యానాం మాజీ మంత్రి కృష్ణమూర్తి

అన్నదానానికి విరాళం అందజేస్తున్న కృష్ణమూర్తి

మోపిదేవి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని యానాం మాజీ మంత్రి, టీటీడీ పాలక మండలి సభ్యుడు కృష్ణమూర్తి - అనురాధ దంపతులు గురువారం దర్శించుకున్నారు. అధికారులు, అర్చక బృందం ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. ఆలయ పర్యవేక్షకులు బొప్పన సత్యనారాయణ స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,116 కృష్ణమూర్తి దంపతులు విరాళంగా అందజేశారు.

జేసీకి వినతిపత్రం అందజేస్తున్న జిల్లా ప్రభుత్వోద్యోగుల నేతలు జి.శ్రీనివాసరావు, లోకేశ్, రామకృష్ణ, పల్లా రేఖ

సచివాలయాల్లోని ఇంజనీరింగ్ ఉద్యోగులను బదిలీ చేయాలని జేసీకి వినతి

మచిలీపట్నం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామ, వార్డు సచివాలయాల్లోని ఇంజనీరింగ్ ఉద్యోగులను బదిలీ చేయాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు కృష్ణాజిల్లా ప్రభుత్వోద్యోగుల సంఘాల అసోసియేట్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాసరావు, వైస్‌ప్రెసిడెంట్ లోకేశ్, సంయుక్త కార్యదర్శి జి. రామకృష్ణ, మహిళా శాఖ వైస్‌ప్రెసిడెంట్ పల్లా రేఖ, నాయకులు చాట్లగడ్డ రాజు, జి.శంకరరావు తదితరులు గురువారం వినతిపత్రం సమర్పించారు. సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, వీఆర్వోలు, ఇతర కార్యదర్శులను బదిలీ చేశారని, అయితే ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగులను బదిలీలు చేయలేదన్నారు. దీనిపై తగిన న్యాయం చేయాలని సంఘ నాయకులు కోరారు. జీవో నెంబర్ 5ను సక్రమంగా విడుదల చేయలేదన్నారు.

జిల్లాస్థాయి యోగా పోటీలకు జేసీకి ఆహ్వానం

ఈనెల 19న ఉయ్యూరు సమీపంలోని గండిగుంట వత్స కల్యాణ మండపంలో జరిగే జిల్లా స్థాయి యోగా పోటీలకు విచ్చేయాలంటూ ఏపీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి. కృష్ణ కోరారు. కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ, సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్‌కు విడివిడిగా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో అందరూ పాల్గొనేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏ బెనర్జీ, కోశాధికారి వి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వక్కపట్లవారిపాలెం రెగ్యులేటర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న డీసీ చైర్మన్ నాగమల్లిఖార్జునరావు

నాగాయలంక మండలానికి సాగునీరు విడుదల

నాగాయలంక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వక్కపట్లవారిపాలెం రెగ్యులేటర్ నుంచి నాగాయలంక సౌత్, సెంట్రల్ కాలువలకు 130 క్యూసెక్కుల సాగు, తాగునీటిని గురువారం డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లిఖార్జునరావు, వైస్ చైర్మన్ కొక్కిలిగడ్డ నరసింహారావు, ఇరిగేషన్ ఏఈ పి.రవితేజ, మండల టీడీపీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు కొబ్బరికాయలు కొట్టి పసుపు, కుంకుమ, పూలతో పూజచేసి విడుదల చేశారు. నీటి సంఘాల అధ్యక్షులతోపాటు ఉప్పల ప్రసాద్, రేమాల మురళీ, ముప్పరాజు సందీప్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న వీఆర్వోలను సన్మానిస్తున్న తహసీల్దార్ అనిల్‌కుమార్

బదిలీ వీఆర్వోలకు సత్కారం

పెడన, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వార్డు, గ్రామ సచివాలయాలలో గ్రేడ్-2 వీఆర్వోలుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురికి గ్రేడ్-1 వీఆర్వోలుగా పదోన్నతి ఇచ్చి బదిలీ చేశారు. పెడన పట్టణంలోని 6, 7 సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న నాగాంజనేయులు, పెడన మండలం కాకర్లమూడికి, కె.బేబి సరోజిని చల్లపల్లి మండలం పురిటిగడ్డకు, మణికంఠ బందరు మండలం ఎస్ఎన్ గొల్లపాలెం బదిలీ అయ్యారు. మడక వీఆర్వో రమ్య చోడవరానికి, పుల్లపాడు వీఆర్వో శివపార్వతి గుడ్లవల్లేరు మండలం వేమరానికి బదిలీ అయ్యారు. ఐదుగురు వీఆర్వోలు రిలీవ్ అయి వారికి కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో బదిలీ అయిన వీఆర్వోలను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆర్ఐ విజయలక్ష్మి, వీఆర్వో మధు, సర్వేయర్ కృష్ణదాసు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జింక్ లోపంపై అవగాహన కలిగి ఉండాలి

ఘంటసాలపాలెంలో వరి నారుమళ్లు పరిశీలిస్తున్న ఏవో పద్మజా రాణి

ఘంటసాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జింక్ లోపంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి కె.పద్మజారాణి సూచించారు. కొత్తపల్లి, ఘంటసాలపాలెం గ్రామాల్లో గురువారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి నారుమడులను పరిశీలించిన వ్యవసాయ శాఖాధికారులు, శాస్త్రవేత్తలు చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రేవతి, కృష్ణామిల్క్ యూనియన్ కార్యవర్గ సభ్యులు వేమూరి సాయి వెంకట రమణ, రైతులు తుమ్మల రాధాకృష్ణ, అయినపూడి దయాకర్‌రావు, బోయపాటి సాయి, ములగలపల్లి ప్రసాద్, మూల్పూరి వెంకయ్య, వీఆర్వో వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలని వినతి

వెంకట్రామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎంసీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం

ఘంటసాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : లంకపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నాడు - నేడు పథకంలో భాగంగా చేపట్టిన భవన నిర్మాణాలు నిలిచిపోయాయని ఎస్ఎంసీ చైర్మన్ కనుమూరి సుబ్రహ్మణ్యం, పాఠశాల హెచ్‌ఎం మధుసూదనరావు తెలిపారు. భవ న నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేయించాలని కోరుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్‌కు వినతిపత్రం అందజేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టగా, అసంపూర్తిగా నిలిచి ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని వెంకట్రామ్‌ను కోరారు. టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, మాజీ సర్పంచ్ పెనుమాక సుదర్శన రావు, టీడీపీ నేతలు గువ్వాబత్తిన బాలకృష్ణ, బొర్రా నాగరాజు, కొల్లూరి సురేష్, పెనుమాక శ్రీనివాసరావు, కనుమూరి రామకృష్ణ, కాటూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో తారు రోడ్డు నిర్మాణం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుద్దప్రసాద్

తరకటూరులో సుపరిపాలనలో ముందడుగులో ఎమ్మెల్యే కాగిత, కొనకళ్ల నారాయణరావు

రూ.3.16 కోట్లతో ఆరు కిలోమీటర్ల తారురోడ్లు

కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం : ఎమ్మెల్యేలు మండలి, కాగిత

అవనిగడ్డ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో రూ.3.16 కోట్లతో ఆరు కిలోమీటర్ల తారు రోడ్లు నిర్మిస్తున్నట్టు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.76 లక్షలతో అవనిగడ్డలోని ఆర్టీసీ డిపో నుంచి ఏఎస్‌ఆర్ మండపం వరకు 1,040 మీటర్ల నూతన తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో ఇప్పటికే నియోజకవర్గంలో రూ.32.24 కోట్లతో 46.785 కిలోమీటర్ల మేర 522 సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్టు తెలిపారు. వీటిలో అవనిగడ్డ మండలంలో రూ.5.94 కోట్లతో తొమ్మిది కిలోమీటర్ల మేర 111 సీసీ రోడ్లు, అవనిగడ్డ గ్రామంలో రూ.2,19,70,000లతో 3.6 కిలో మీటర్ల మేర 36 సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్టు వివరించారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, ఎంపీడీవో మరియదాస్, పంచాయతీరాజ్ డీఈఈ పగడాల సురేష్, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నజీర్ బాషా, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమార్, కూటమి నేతలు లంకే యుగంధర్, బచ్చు శ్రీహరి, తుంగల నరేష్, పుతతబోయిన సీతారత్త సాయిబాబు, రెడ్డిబోయిన కృష్ణబాబు, బండే రామయ్య, మంతెన రాజమోహన రావు, యలవర్తి నాగమునేశ్వరరావు, గరికపాటి హరిబాబు, గరికపాటి శ్రీనివాస రావు, ముళ్లపూడి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసీమల అభివృద్ధి

కానూరులో పంట కాల్వ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ

మచిలీపట్నం టౌన్ : మునుపెన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వంలో గ్రామ సీమలు అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ అన్నారు. బందరు మండలం కానూరు గ్రామంలో 15వ ఫైనాన్స్ నిధులు రూ.5 లక్షల నిధులతో పంట కాలువ అభివృద్ధి పనులకు గోపు సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. రూ. 5 లక్షల నిధులతో ట్రాక్టర్లు, పశువులు వెళ్లేందుకు ర్యాంపును, మహిళలు దుస్తులు ఉతుకుటకు మెట్లు నిర్మించే పనులకు గోపు సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకులు దివి మహేష్, సిహెచ్ ఏడుకొండలు, బొమ్మిడి పెద ఏడుకొండలు, పీతా రాము, బొలిశెట్టి నాని, వంకా కాశీ, జొన్నల రామానాంజనేయులు, నాగమల్లేశ్వరరావు, పాండురంగారావు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు..

మచిలీపట్నం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం నియోజకవర్గంలోని వివిధ డివిజన్లు, గ్రామాల్లో ఏడాదిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను టీడీపీ నాయకులు ప్రజలకు వివరించారు. మంగినపూడి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో గోపు సత్యనారాయణ, లంకే శేషగిరిరావు, మెండు భానుమూర్తి, మీసం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. 45వ డివిజన్‌లో పి.వి. ఫణికుమార్ తదితరులు ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ, తల్లికి వందనం కార్యక్రమం కింద విద్యార్థుల బ్యాంకు ఖాతాలో నిధులు జమ అయ్యాయన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నామన్నారు.

తరకటూరులో కాగిత, కొనకళ్ల...

గూడూరు : తరకటూరు గ్రామంలో గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఆర్టీసీ చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, పెడన నియోజకవర్గ పరిశీలకుడు గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. డీసీ చైర్మన్ పోతన స్వామి, కూటమి నాయకులు కోలపల్లి రఘు, తరకటూరు గ్రామ సర్పంచ్ చిన్నం వెంకటరమణ, గోపీ నాగబాబు, కాట్రగడ్డ సత్యనారాయణ, కాగిని శ్రీనివాసరావు, ఎస్‌ఏ బేగ్, కాట్రగడ్డ రత్న బాబు, సిరివెళ్ల శ్రీను, అన్నం హరిరామకృష్ణ, కట్టా మునీశ్వరరావు, కూనపరెడ్డి పెద్దిరాజులు, తోట వేణు, శాయన సోమయ్య, కాట్రగడ్డ కృష్ణ, ఎర్రబోతు అయ్యప్ప, గళ్ళ హరీష్, సర్పంచ్ మహమ్మద్ రఫీ, బాసంశెట్టి శ్రీను, గళ్ల ఆంజనేయులు, అంబటి అయ్యప్ప, గళ్ళ హరీష్, పాల్గొన్నారు.

బందరులో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు అందజేస్తున్న పి.వి.ఫణికుమార్

బి.వి.పట్టాభిరామ్‌కు ఘననివాళి

మచిలీపట్నం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : బహుముఖ ప్రజ్ఞాశాలి బి.వి. పట్టాభిరామ్ మృతి తీరనిలోటని మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. ఇంగ్లీషుపాలెంలోని మైండ్‌కేర్ కౌన్సెలింగ్, ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ సంతాప సభ జరిగింది. సైకాలజిస్టు విడియాల చక్రవర్తి, విడియాల సుధామయి ఆధ్వర్యంలో జరిగిన సభలో బాబాప్రసాద్, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు పోతురాజు, మల్లిఖార్జున్, జొన్నలగడ్డకాంత్ తదితరులు మాట్లాడారు. పట్టాభిరామ్ అమోఘమైన సేవలందించారన్నారు. అర్జునరావు, ఎస్. బాబు, లాల్‌బహదూర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ	శైలజ	మచిలీపట్నం	సిరి కాంప్లెక్స్
విజయవాడ	జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం	వరం PVR INOX
విజయవాడ	ఊర్వశి INOX	గుడివాడ	జి3 సింధూర
ఎంజిరోడ్	లైలా INOX	గుడ్లవల్లేరు	రామకృష్ణ
లబ్బీపేట	పీవీపి సినీపోలీస్	ముదినేపల్లి	పూర్ణిమ
లబ్బీపేట	పివిఆర్‌సినిమాస్	కైకలూరు	శ్రీవిజయలక్ష్మీ
బెంజిసర్కిల్	క్యాపిటల్ సినిమాస్	బంటుమిల్లి	శ్రీదుర్గామహాల్
పటమట	LEPL INOX	లక్ష్మీపురం	అంజనాసినీమ్యాక్స్
అశోక్‌నగర్	పవర్1సినీపోలీస్	మానికొండ	శ్రీవెంకటేశ్వర
వన్‌టౌన్	సౌమ్య	గన్నవరం	శాంతి
భవానీపురం	స్వాతి	హనుమాన్‌జంక్షన్	శ్రీకృష్ణాటాకీస్
పాయకాపురం	తారా స్క్రీన్స్	నూజివీడు	సత్యనారాయణ
గుణదల	రామ్ సినిమాస్	ఆగిరిపల్లి	అను డీలక్స్
కానూరు	శ్రీవిజయలక్ష్మీ	ఇబ్రహీంపట్నం	బాలాజీఐకానియా
పోరంకి	బాలాజీసినివిల్లా	కొండపల్లి	శివకృష్ణ
కంకిపాడు	శ్రీరామచంద్ర	కంచికచర్ల	పివిఆర్ సినీప్లెక్స్
ఉయ్యూరు	శాంతి	నందిగామ	విజయ
పామర్రు	శివరామ్	జగ్గయ్యపేట	కమల
కూచిపూడి	సత్యసాయి	వత్సవాయి	వెంకటేశ్వర
చల్లపల్లి	సాగర్	మైలవరం	సంఘమిత్ర
అవనిగడ్డ	వెంకటేశ్వర	తిరువూరు	వెంకటేశ్వర
పెడన	శ్రీకృష్ణతులసి	విస్సన్నపేట	శ్రీరామ్
		గంపలగూడెం	రామమోహన్

G3 Movies LLP release

ఘనంగా మెకానిక్‌ల దినోత్సవం

ట్రాక్టర్ మెకానిక్ శివాజీని సన్మానిస్తున్న ముమ్మనేని నాని, నబీఘోరి, ప్రేమ్‌చంద్

అంతర్జాతీయ మెకానిక్‌ల దినోత్సవంలో పాల్గొన్న బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల మెకానిక్‌లు

చల్లపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి మోటార్ సైకిల్ మెకానికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో మెకానిక్ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని ముఖ్య అతిథిగా పాల్గొని అసోసియేషన్ నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. సీనియర్ ట్రాక్టర్ మెకానిక్ ఉప్పు శివాజీని మెకానిక్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నబీ ఘోరి, చల్లపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లూరు ప్రేమ్‌చంద్, తుమ్మల చంద్రశేఖర్, ఆటోనగర్ అసోసియేషన్ నాయకులు అన్వర్ భాషు, నాయకులు ఉస్మాన్ షరీఫ్, రాజన్, బాబూరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల మెకానిక్‌లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికీ, సంక్షేమానికి కృషిచేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. **బంటుమిల్లి :** అంతర్జాతీయ టూ వీలర్ మెకానిక్‌ల దినోత్సవాన్ని బంటుమిల్లిలో ఘనంగా నిర్వహించారు. యువ గణేష్ మోటర్ సైకిల్ మెకానిక్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం అపరిష్కృతంగా ఉన్న మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తహసీల్దార్ పూర్ణచంద్రరావుకు వినతిపత్రం సమసర్పించారు. తహసీల్దార్ పూర్ణచంద్రరావును దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల మెకానిక్‌లు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

చల్లపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 9వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వామపక్ష నేతలు కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు అధ్యక్షతన వామపక్ష నాయకులతో గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులు ఉద్యోగ భద్రత, హక్కులు కోల్పోతారన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గుత్తికొండ రామారావు, సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు పరుచూరి జనార్ధన్, సీపీఐ సీనియర్ నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, కాంగ్రెస్ నేతలు మీర్ రిజ్వాన్, జగ్గవరపు బాబూరావు, కొండేటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేని వాహనాలకు జరిమానా

కోడూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై కె.చాణిక్య హెచ్చరించారు. కోడూరు - నరసింహాపురం రోడ్డులో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుతుపుతున్న మైనర్లను గుర్తించి జరిమానా విధించారు. మైనర్ల తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. బయటకు వచ్చినప్పుడు రికార్డులు తప్పకుండా వెంట తెచ్చుకోవాలని సూచించారు. స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న చౌదరిబాబు

ఘంటసాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కొడాలిలోని ప్రసన్నాంజనేయస్వామి కల్యాణ మండపంలో గురువారం రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయం - కూచిపూడి ఆధ్వర్యంలో రోటరీక్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. 150 మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వైద్యశిబిరాన్ని మొవ్వ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టీడీపీ నేత తుమ్మల చౌదరిబాబు ప్రారంభించారు. మాజీ జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, వైద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జొన్నలగడ్డ హనుమకుమార్, రోటరీక్లబ్ సెక్రటరీ బీహెచ్ వీఆర్ఎస్.సాయి, డాక్టర్లు శివప్రసాద్, లిల్లీపాల్, కోసూరి ప్రియ, శ్వేత, డాక్టర్ పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

నూరు శాతం స్వచ్ఛతకు సహకరించాలి

మోపిదేవి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సంపూర్ణ పారిశుధ్య నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని ఎంపీపీ రావి దుర్గావాణి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ - సంపూర్ణ స్వచ్ఛత గ్రామాల్లో భాగంగా గురువారం మోపిదేవి, పెదప్రోలు గ్రామపంచాయతీల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ పారిశుధ్యానికి నిత్యం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు నందిగం మేరీరాణి, పోలిమెట్ల ఏసుబాబు, ఎంపీటీసీ సభ్యులు కొమ్ము పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వర రావు తదితరులు ఉన్నారు.

బెజవాడ కనకదుర్గమ్మకు ఆషాఢ సారె

అవనిగడ్డ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కొత్తపేట గ్రామానికి చెందిన మహిళలు విజయవాడలోని కనకదుర్గమ్మ అమ్మవారికి ఆషాఢ సారెను గురువారం సమర్పించారు. గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లిన మహిళలు సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి సారె సమర్పించారు.

బెజవాడ కనకదుర్గమ్మకు ఆషాఢ సారె తీసుకెళ్తున్న కొత్తపేట భక్తులు

సారె తీసుకెళ్తున్న బంటుమిల్లి భక్తులు

బంటుమిల్లిలో...

బంటుమిల్లి : కనకదుర్గమ్మ అమ్మవారికి గురువారం ఆషాడ సారెను భక్తులు సమర్పించారు. బంటుమిల్లి ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు కుంకుమ, పూలు, గాజులు, చలిమిడి, పండ్లను మేళతాళలాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సారెను సమర్పించారు. బంటుమిల్లిలో పుర వీధులలో గ్రామో త్సవం జరిగింది.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235544

PLOT FOR SALE

» ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689
AJB - 142

» కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349
AJB - 143

వధువు కావలెను

» పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517
AJB- 235601

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు. చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 220/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 45/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఇంటర్మీడియట్ ప్రవేశాల గడువు పొడిగింపు

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు కర్నూలు జిల్లా డీఐఈవో సురేష్‌బాబు గురువారం తెలిపారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 30వ తేదీతో ప్రవేశాల గడువు ముగిసిందన్నారు. కళాశాలల యజమాన్యాల అభ్యర్థన మేరకు ప్రవేశాల గడువును పొడిగించామని అన్నారు.

కార్మికుల ధర్నా టెంట్ తొలగింపు

నగర పాలక కార్యాలయం ఎదుట ఆందోళన

ఆందోళన చేస్తున్న కార్మికులు

కర్నూలు న్యూసిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వేతనాలు పెంచాలని కోరుతూ గత 60 రోజులుగా కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న నగరపాలక పరిధిలోని ఇంజనీరింగ్ కార్మికుల టెంట్‌ను బుధవారం అర్ధరాత్రి అధికారులు తొలగించారు. దీంతో కార్మికులు పెద్ద ఎత్తున అధికారులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నగరపాలక కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. కార్యాలయంలోకి ఎవ్వరినీ వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. కమిషనర్ కూడా తన నివాసంలోని క్యాంపు కార్యాలయం నుంచే ఆఫీసు వ్యవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సమీర్‌బాషా, ఉపాధ్యక్షుడు నాగేషులు, నగర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి యాసిన్‌బేగ్, గంగమ్మ పాల్గొన్నారు.

బుధవారం విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్న తుంగభద్ర డ్యాం

తుంగభద్రమ్మ పరుగులు

తుంగభద్రమ్మ ఉరకలెత్తుతూ పరుగులు పెడుతూ కందనవోలు వైపు వస్తుంటే... కృష్ణమ్మ బిరబిరా పోటెత్తుతోంది. రాయలసీమ జలనాడులైన తుంగభద్ర, కృష్ణాలకు ఆశాజనకంగా వరద ఉండడంతో కరువు పల్లెసీమ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలానికి వేల క్యూసెక్కులు వరద చేరుతున్నా.. విద్యుత్ ఉత్పత్తి పేరిట వచ్చిన వరదను వచ్చినట్లుగా సాగర్‌కు వదిలేస్తున్నారు. సీమ కాలువలకు నీటిని విడుదల చేయాలని కరువు రైతులు కోరుకుంటున్నారు. రెండు మూడు రోజుల్లో తుంగభద్ర, సుంకేసుల బ్యారేజీకి చేరితే.. కేసీ కాల్వకు సాగునీరు విడుదలపై ఇంజనీర్లు సన్నాహాలు చేస్తున్నారు. తుంగభద్ర డ్యాం నుంచి 20 గేట్లెత్తి 58,260 క్యూసెక్కులు విడుదల చేస్తే.. శ్రీశైలానికి 167.48 టీఎంసీలు చేరింది. హంద్రీనీవా, గాలేరు-నగరి, ఎస్సార్బీసీ, తెలుగుగంగ కాలువకు సాగునీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

- కర్నూలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి)

- జలాశయాలకు కొనసాగుతున్న వరద
- శ్రీశైలంలో చేరిన 167.48 టీఎంసీలు
- తుంగభద్ర డ్యాం 20 గేట్లెత్తి 58,260 క్యూసెక్కులు విడుదల
- ప్రమాద హెచ్చరిక జారీ చేసిన టీబీపీ బోర్డు
- నదితీర ప్రాంతాలను అప్రమత్తం చేసిన అధికారులు

శ్రీశైలంలో 167.48 టీఎంసీలు

శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వచ్చి చేరుతున్నా.. సీమ పల్లెల దాహం తీర్చేందుకు కాలువలకు నీరు విడుదల చేయక పోవ డంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 6వ పేజీలో

శ్రీశైలం జలాశయంలో చేరిన వరద

తుంగభద్ర డ్యాం 20 గేట్లెత్తారు

తుంగభద్ర జలాశయానికి ఆశాజనకంగా వరద వచ్చి చేరుతోంది. గురువారం సాయంత్రం 3గంటలకు వరద లెక్కలు పరిశీలిస్తే 28,932 క్యూసెక్కులు ఇన్ ఫ్లో కొనసాగింది. డ్యాం గరిష్ఠ నీటి మట్టం 1,633 అడుగులు, పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు. గతేడాది 19వ నంబరు గేటు కొట్టుకుపోవడం, 32గేట్లు కూడా 45 శాతానికి పైగా పటుత్వం కోల్పోయాయని నిపుణులు నివేదిక ఇవ్వడంతో 80 టీఎంసీలే నిల్వ చేయాలని బోర్డు నిర్ణయం తీసుకుంది. దీంతో 1,625.46 అడుగుల లెవల్‌లో 78.01 టీఎంసీల నీటిని నిల్వ చేశారు. ఎగువన ఉన్న తుంగ ప్రాజెక్టు నుంచి 34,990 క్యూసెక్కులు విడుదల చేశారు. బుధవారం రాత్రి తుంగ నుంచి 60 వేల క్యూసెక్కులు విడుదల చేశారు. దీంతో ప్రస్తుతం ఇన్‌ఫ్లో 28,932 క్యూసెక్కులే ఉన్నా.. ఎగువ నుంచి వచ్చే వరదను దృష్టిలో ఉంచుకుని 20 క్రస్ట్‌గేట్లు ఎత్తి 58,260 క్యూసెక్కులు నదికి విడుదల చేశారు. కర్నూలు జిల్లా కౌతాళం, మంత్రాలయం, నందవరం, సి.బెళగల్, కర్నూలు మండలాల్లోని నదితీర గ్రామాల ప్రజలు, ముఖ్యంగా సాగునీటి కోసం నదిలో పంపులు ఆన్ చేసేందుకు వెళ్లే రైతులు, మంత్రాలయం భక్తులు అప్రమత్తంగా చేయాలని టీబీపీ బోర్డు అధికారులు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇప్పటికే నదిలో స్వల్పంగా వరద ఉండడంతో, జిల్లాలో కూడా వర్షాలు పడుతుండడంతో రెండు మూడు రోజుల్లో తుంగభద్రమ్మ సుంకేసుల బ్యారేజీ చేరే అవకాశం ఉంది. 7న జరిగే ఐఏబీ సమావేశంలో కేసీ కాలువకు సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా ముందుగానే కేసీ కాలువకు నీటిని విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

నిండుకుండలా తుంగభద్ర జలాశయం

మంటలు రేపుతున్న వంట నూనె

- బ్రాండెడ్ కంపెనీల నూనెలో కల్తీ
- పత్తి గింజలు, వరి పొట్టు నుంచి కూడా..
- నరసరావుపేట నుంచి జిల్లాకు సరఫరా
- ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లతో బురిడీ
- కల్తీ ఆయిల్‌తో ప్రమాదమంటున్న వైద్యులు

ఆలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ఆహార పదార్థాలు, వాటికి ఉపయోగించే వస్తువులు ఎక్కడ చూసినా కల్తీ జరుగుతోంది. ఈ కల్తీ వ్యవహారంలో ఏం తినాలన్నా.. కొనాలన్నా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పిల్లలు తాగేపాల నుంచి దాహం తీర్చే తాగునీటి వరకూ అంతా కల్తీమాయ. ఆఖరికి తినే ఆహారం కూడా కల్తీమయం అవుతోంది. వంటింట్లో ప్రముఖంగా వినియోగించే వంట నూనెలోనే అధికంగా కల్తీ జరుగుతోంది. వంట నూనె ఉండటంతో ఆహారానికి రుచి కలుగుతుంది. అలాగని అధిక మొత్తంలో నూనెను వినియోగిస్తే మాత్రం రోగాలను కొని తెచ్చుకున్నట్టేనని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్కెట్‌లో వివిధ కంపెనీలకు చెందిన వంటనూనెలు భారీగా లభ్యమవుతున్నాయి.

మిగతా 6వ పేజీలో

సోషల్ వెల్ఫేర్ డీడీగా రాధిక

బి.రాధికను కలిసి బొకే ఇచ్చి అభినందనలు తెలుపుతున్న ఏఎస్‌డబ్ల్యూవోలు మద్దిలేటి, బాబు, హెచ్‌డబ్ల్యూవో సంఘ నాయకులు

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా బి.రాధిక గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రంగ లక్ష్మీదేవి బదిలీపై విజయవాడ ప్రధాన కార్యాలయానికి బదిలీ కావడంతో ఈ పోస్టు ఖాళీ ఏర్పడింది. ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న తులసిదేవికి ఎఫ్ఏసీగా బాధ్యతలు అప్పగించారు. అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీఎస్‌డబ్ల్యూవోగా పని చేస్తున్న బి. రాధికకు పదోన్నతి కల్పిస్తూ కర్నూలుకు బదిలీపై రావడంతో ఈ పోస్టు భర్తీ అయింది. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన బి. రాధికను ఏఎస్‌డబ్ల్యూవోలు మద్దిలేటి, బాబు, హెచ్‌డబ్ల్యూవో సంఘం నాయకులు బెన్నమ్మ, వెంకటరెడ్డి, సుంకన్న, ముదాసిర్, కార్యాలయ ఉద్యోగులు కలిసి అభినందనలు తెలిపారు.

స్మార్ట్ మీటర్ల భారాన్ని తిప్పికొట్టండి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కే. ప్రభాకర్‌రెడ్డి

కర్నూలు న్యూసిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గృహ వినియోగదారులపై మోపనున్న స్మార్ట్ మీటర్ల భారాన్ని తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు కే. ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్‌లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పీఎస్. రాధా క్రిష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజల మెడలకు ఉరితాళ్లు బిగించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. వ్యాపార సముదాయాలకు ఇప్పటికే మీటర్లను బిగించడం పూర్తిచేసిన ప్రభుత్వం 200 యూనిట్లు పైబడి విద్యుత్ బిల్లు వచ్చే గృహ వినియోగదారులకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి డి. గౌస్‌దేశాయ్, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు జి. రామక్రిష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కే. ప్రభాకర్‌రెడ్డి

అన్న క్యాంటీన్‌లో జేసీ

కర్నూలు కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అన్న క్యాంటీన్లలో భోజనం నాణ్యతగా ఉండేలా తీసుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ బి. నవ్య అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. అన్న క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా భోజనం ఎలా ఉందంటూ అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఫిర్యాదులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జేసీ సిబ్బందిని ఆదేశించారు.

అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేస్తున్న జేసీ నవ్య

వ్యవసాయ కూలీకి వజ్రం!

- విలువ రూ.50 లక్షల పైమాటే
- వ్యాపారితో కుదరని బేరం

తుగ్గలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కూలీకి అదృష్టం వజ్రం రూపంలో వరించింది. వ్యవసాయ పనులు చేస్తుండగా రూ.50లక్షలకు పైగా విలువైన వజ్రం లభించింది. తుగ్గలి మండలంలోని పెండేకల్ గ్రామానికి చెందిన ఓ వ్యవసాయ కూలీ గురువారం రోజూవారీలో భాగంగా పొలంలో పనులకు వెళ్లాడు. పొలంలో ఏదో తెల్లటి రాయిని ఆ కూలీ పరిశీలించాడు. నీళ్లుపోసి చూస్తే తళుక్కున మెరిసింది. దీంతో అది రాయి కాదని వజ్రం అని సదరు కూలీ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. వెంటనే ఆ వజ్రాన్ని వజ్రాల వ్యాపారి వద్దకు తీసుకెళ్లగా రూ.10లక్షలు ఇస్తానని వ్యాపారి తెలిపాడు. అయితే రూ.50 లక్షలకు పైగానే ఆ వజ్రం విలువ ఉంటుందని గ్రహించిన వ్యవసాయ కూలీ తిరిగి వెనక్కి వచ్చేశాడు. ఇదిలా ఉండగా ఈ సీజన్‌లో లభ్యమైన విలువైన వజ్రం ఇదేనని స్థానికంగా చర్చనీయాంశమైంది.

వీఆర్వోలకు స్థానాల కేటాయింపు

కర్నూలు కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అర్హత కలిగిన వీఆర్వోల బదిలీల ప్రక్రియ పూర్తయింది. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న గ్రేడ్-1 వీఆర్వోలు ఏడుగురు, గ్రేడ్-2 వీఆర్వోలు 76 మంది, రిక్వెస్టుపై గ్రేడ్-1 వీఆర్వోలు 30 మంది, గ్రేడ్-2 వీఆర్వోలు 33 మంది బదిలీలకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. హేతుబద్ధీకరణలో భాగంగా గ్రేడ్-1 వీఆర్వోలు 58 మంది, గ్రేడ్-2 వీఆర్వోలు 55 మంది బదిలీలకు తప్పనిసరిగా అర్హత పొందారు. ఉమ్మడి జిల్లా ప్రకారం గ్రేడ్-1 వీఆర్వోలు 71 మంది, గ్రేడ్-2 వీఆర్వోలు 144 మంది బదిలీ అయ్యారు. వీరికి రెవెన్యూ అధికారులు నూతన స్థానాలు కేటాయించారు. రెండురోజులలో నూతన స్థానాలలో విధుల్లో చేరనున్నారు.

25 నుంచి ఉరుకుందలో శ్రావణ మాసోత్సవాలు

కౌతాళం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం ఉరుకుంద ఈరన్న ఆలయంలో ఈ నెల 25 నుంచి శ్రావణ మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మేడిపల్లి విజయరాజు వెల్లడించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించి భక్తులకు ఇబ్బందులు ఏర్పాట్లను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మాణం పూర్తయిందన్నారు. భక్తులు ఆలయం చుట్టూ నవ ప్రదక్షిణలు చేసేలా ఫ్లైఓవర్ బ్రిడ్జి చేపడుతున్నామన్నారు. భక్తులకు తాగునీరు ఇబ్బందులు లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల నిర్వహణపై ఈ నెల 8న అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆలయ సిబ్బంది మల్లికార్జున, వెంకటేశ్వరరావు, కిరణ్, కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆలయ ఈవో విజయరాజు

డానిష్‌దారులు!

- రహదారుల నిర్మాణాల్లో నూతన ఒరవడి
- డానిష్ ఫైబర్ టెక్నాలజీలతో రోడ్లు
- మంత్రి బీసీ నియోజకవర్గంలో ప్రయోగాత్మకం

బనగానపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇక బీటీ.. సీసీ రోడ్లకు కాలం చెల్లింది. ఇప్పుడు సరికొత్త టెక్నాలజీతో డానిష్ ఫైబర్ రహదారులను ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి సరికొత్త రహదారిని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటు చేయించారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ముదిగేడు-సంజామల నడుమ నిర్మించిన ఈ డానిష్ ఫైబర్ రెండు వరుసల రహదారిని శుక్రవారం మంత్రి బీసీ ప్రారంభించనున్నారు. ఈ రహదారి విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు కూడా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

డెన్మార్క్‌కు చెందిన ఈ అధునాతన టెక్నాలజీని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బ్రిటన్‌లోని హిత్రో ఎయిర్‌పోర్టు, జర్మనీలోని ఏ7 మోటార్ వే వంటి ప్రాజెక్టుల్లో విజయవంతంగా ఉపయోగించారు. ఈ టెక్నాలజీ ద్వారా అరమిడ్, పాలియోలెఫిన్ అనే అధిక బలం కలిగిన ఫైబర్లు అస్ఫాల్ట్ మిశ్రమంతో కలుపుతారు. ఆ మిశ్రమాన్ని రహదారి నిర్మాణానికి వినియోగిస్తారు. ఈ విధానం ద్వారా రోడ్లపై చీలికలు, గోతులు వంటి దీర్ఘకాలిక సమస్యలకు చెక్‌పెట్టే అవకాశం ఉంటుంది. ఈ విధానం ద్వారా వందశాతం తారురోడ్లపై గుంతలను నివారించవచ్చు. ప్రకృతి వైపరీత్యాలను సైతం ఈ తరహా రహదారులు తట్టుకుని దీర్ఘకాలం మన్నికగా ఉంటాయి. నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్లపై అధిక ఒత్తిడి పడకుండా ఈ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుంది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏపీలో ప్రజలకు మెరుగైన రహదారులను ఏర్పాటు చేయించాలన్న లక్ష్యంతో ఇలాంటి టెక్నాలజీని రహదారుల నిర్మాణంలో ఉపయోగిస్తున్నట్లు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఇలాంటి రహదారుల నిర్మాణంలో రాష్ట్రం మరో మైలురాయిని సాధిస్తుందన్నారు. ఇదిలా ఉండగా యూకే, దుబాయ్, జర్మనీ, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ తరహారహదారులు విజయవంతమయ్యాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేసి డానిష్ ఫైబర్ రహదారులకు శ్రీకారం చుట్టిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

డానిష్ టెక్నాలజీతో నిర్మించనున్న ముదిగేడు- సంజామల రహదారి

నకిలీ ఎరువుల దందా

- కర్ణాటక నుంచి దిగుమతి
- కంపెనీదారులకు ఫిర్యాదు చేసిన రైతులు
- నకిలీ ఎరువుల సీజ్

7

బడి బలోపేతం

10న పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్ల సమావేశం

మంత్రాలయంలో
భక్తుల రద్దీ

6

మంటలు రేపుతున్న వంట నూనె

(5వ పేజీ తరువాయి)

అందులో ప్రధానంగా ఆలివ్ ఆయిల్, సన్‌ఫ్లవర్, వేరుశనగ నూనె ఇలా రకరకాల నూనెలు అందుబాటులోకి వచ్చేశాయి. జిల్లా వ్యాప్తంగా వంటనూనెల వ్యాపారం రూ.కోట్లలో జరుగుతోంది. రోజుకు కొన్ని వేల లీటర్ల నూనె అమ్ముడవుతోంది. దీన్ని ఆసరాగా చేసుకుని కల్తీ నూనె వ్యాపారులు రంగంలోకి దిగారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. బ్రాండెడ్ ఆయిల్ కంపెనీల నూనెను కల్తీ చేస్తున్నారు. బ్రాండెడ్ కంపెనీల టిన్నులు, ప్లాస్టిక్ డబ్బాలలో, ప్యాకెట్లలోకి కల్తీ నూనె నింపడం కుటీర పరిశ్రమలా విస్తరిస్తోంది. అధికారుల నిఘా కొరవడడంతో కల్తీ మాఫియా విజృంభిస్తోంది. గుంటూరు జిల్లా నరసారావుపేట కేంద్రంగా జిల్లాలోకి జోరుగా కల్తీ ఆయిల్ ఎన్నో యేళ్లుగా సరఫరా అవుతోంది. 5 లీటర్లు, 15 లీటర్ల డబ్బాలు, లీటర్ ప్యాకెట్లు జిల్లాకు భారీ ఎత్తున సరఫరా అవుతున్నాయి. జిల్లాలోని పలు కిరాణ దుకాణాల్లో వీటిని విక్రయిస్తున్నారు. వ్యాపారులకు ఐదు లీటర్ల నూనె రూ.600 ఇస్తున్నారు. వ్యాపారులు ఈడబ్బాను వినియోగ దారులకు రూ.700కి పైగా విక్రయిస్తున్నారు. లీటర్ ఆయిల్ ప్యాకెట్ ధర రూ.100 వ్యాపారికి కంపెనీ ఇస్తుండగా, మార్కెట్‌లో రూ.130కు విక్రయిస్తున్నారు. అధిక లాభాలు ఆశించి కొందరు వ్యాపారులు నకిలీ నూనె విక్రయానికి సహకరిస్తున్నారు.

నాణ్యమైన ఆయిల్ కలిపి

మార్కెట్‌లో పేరున్న బ్రాండెడ్ కంపెనీల నూనెలో కల్తీ నూనెను కలుపుతున్నారు. వివిధ పేర్లతో వినియోగదారులకు అంటగడుతున్నారు. జిల్లాలో ఆయిల్‌కు ఉన్న డిమాండ్ నేపథ్యంలో ఎక్కడికక్కడ కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నారు. లూజు పైపు డబ్బాలలో, ప్యాకెట్లలో నింపి విక్రయిస్తున్నారు. ఆదోని పట్టణంలో ఐదు యేళ్ల క్రితం జంతు కళేబరాలు, ఎముకలతో నూనె తయారు చేస్తున్న విషయం అధికార్లు తనిఖీల్లో బహిర్గతమైంది. ఇదే తరహాలోనూ జిల్లాలో అనేక చోట్ల కల్తీ నూనె తయారవుతోంది.

హోటళ్లు, ఆయిల్ కేంద్రాలే టార్గెట్

కల్తీ నూనెను అధికంగా విక్రయించేందుకు హోటళ్లను, ఆయిల్ కేంద్రాలను టార్గెట్ చేస్తున్నారు. వారితో ఒప్పందం కుదుర్చుకుని సరఫరా చేస్తున్నారు. జిల్లాలో 4 వేలకు పైగా దుకాణాలకు నరసారావుపేట నుంచే కల్తీ నూనె సరఫరా అవుతోందని సమాచారం. పత్తి గింజల ద్వారా, వరి పొట్టు నుంచి తీసిన నూనెను వంట నూనెలో కలుపుతున్నారు. వీటిని వాడడం వల్ల కాలేయం దెబ్బతింటుందని, గ్యాస్ట్రిక్, అల్సర్ వంటి వ్యాధులు సంక్రమిస్తాయని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి సీనియర్ వైద్యుడు వహీద్ తెలిపారు.

కొరవడిన నిఘా

జిల్లాలో విచ్చలవిడిగా కల్తీ నూనె విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఆహార కల్తీ నియంత్రణశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతర జిల్లాల నుంచి కల్తీ నూనె జోరుగా సరఫరా అవుతున్న విషయం అధికారులకు తెలిసే ఉంటుందని, అయినా కంపెనీపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు హానీ కలిగించే ఆయిల్ మాఫియాపై అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. వివిధ రకాల కంపెనీల పేర్లతో సేల్స్‌మెన్‌లు షాపులకు వచ్చి తక్కువ ధరకే సరఫరా చేస్తామని ఆఫర్లు ఇస్తున్నారు. కొందరు వ్యాపారులు హోటళ్ల నిర్వాహకులు ఆయిల్‌ను కొంటున్నట్లు సమాచారం.

చర్యలు తీసుకోవాలి

కల్తీ నూనెతో ప్రజల ఆరోగ్యానికి హాని జరుగుతోంది. మార్కెట్‌లో రక రకాల కంపెనీలు నూనెను విక్రయిస్తున్నాయి. బ్రాండెడ్ పేరిట కల్తీ నూనె అంటగడుతున్నారు. ఇలాంటి వాటిపై అధికారులు నిఘా ఉంచాలి. ప్రజలకు అవగాహన కూడా కల్పించాలి. దాడులు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.

- రవిశాస్త్రి, ఆలూరు

కల్తీ ఆయిల్ విక్రయాలపై చర్యలు తీసుకుంటాం

జిల్లాలో కల్తీ నూనె సరఫరాపై నిఘా ఉంచుతాం. ఇతర జిల్లాల నుంచి వివిధ రకాల కంపెనీల పేరిట కల్తీ నూనె వస్తున్నట్లు మాకు సమాచారం లేదు. త్వరలో దుకాణాలపై విస్తృత దాడులు నిర్వహిస్తాం. కల్తీ నూనెను సీజ్ చేసి కంపెనీలపై చర్యలు తీసుకుంటాం. కల్తీ నూనె క్కడ విక్రయించినా ప్రజలు వెంటనే ఫిర్యాదు చేయాలి. లూజు ఆయిల్ విక్రయవించేందుకు అనుమతి లేదు.

● రాజగోపాల్, ఫుడ్ సేఫ్టీ జిల్లాధికారి, కర్నూలు

గాడి తప్పిన విద్యాశాఖ

- ఆదోని, పత్తికొండ ఉప విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీ
- అదే స్థాయిలో మండలాల్లోనూ
- పాఠశాలలపై తగ్గిన పర్యవేక్షణ

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖలో పరిపాలన గాడి తప్పింది. పాఠశాలను పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారుల పోస్టులు అధిక మొత్తంలో ఖాళీగా ఉండటంతో పర్యవేక్షణ కరువైంది. ఒక్కొక్క అధికారికి ఒకటి కంటే ఎక్కువ ఇన్‌చార్జి బాధ్యతలు ఉండటంతో దేనికీ న్యాయం చేయలేకపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలలపై పర్యవేక్షణ కరువవడంతో పాఠశాల విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, కౌన్సెలింగ్ మొదలుకుని పాఠశాలల మ్యాపింగ్, విద్యామిత్ర కిట్ల పంపిణీ వరకు సక్రమంగా అమలు కావడం లేదు. అలాగే మెగా డీఎస్సీ పరీక్షల హాల్ టికెట్‌లో తప్పులు ఉండటంతో అభ్యర్థులు నష్టపోయారు. కర్నూలు జిల్లాలో ప్రభుత్వ 1462 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు 2,94,778 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 985, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 154, ఉన్నత పాఠశాలలు 323 ఉన్నాయి. ఈ ప్రభుత్వ పాఠశాలలో అన్ని కేటగిరీలలో మొత్తం 8627 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు.

● జిల్లా విద్యాశాఖ అధికారిగా పని చేస్తున్న శామ్యూల్ పాల్‌కు జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ పోస్టులో ఇన్‌చార్జిగా బాధ్యతలు వ్యవహరిస్తున్నారు. అలాగే ఆదోని మండల ఎంఈవో ఆదోని ఉప విద్యాశాఖ అధికారిగానూ, పత్తికొండ ఉప విద్యాశాఖ అధికారిగానూ కొనసాగుతున్నారు. ఆస్పరి ఎంఈవో-1గా పని చేస్తున్న రాజేంద్రప్రసాద్ కర్నూలు ఉప విద్యాశాఖ అధికారి ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా కర్నూలు రూరల్, హొళగుంద, కోసిగి, పత్తికొండ, తుగ్గలి, నందవరం, కౌతాళం, ఓర్వకల్లు మండల విద్యాశాఖ అధికారి-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే కోడుమూరు, కోసిగి, చిప్పగిరి మద్దికెర మండ లాల్లో మండల విద్యాశాఖ అధికారి పోస్టు-2 ఖాళీగా ఉన్నాయి. ఒక్కొక్క అధికారి రెండు పోస్టుల్లోనూ బాధ్యతలు

ఉచిత పుస్తకాలు, బ్యాగులు అందలేదని డీఈవో కార్యాలయానికి వచ్చిన బీ.క్యాంపు ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు

నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ పర్యవేక్షణాధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో పాఠశాలల పర్యవేక్షణ కొరవడింది. ముఖ్యంగా ఆర్‌టీఈ-12 (1)(సీ) చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య కోసం రెండు విడతల్లో లాటరీ ద్వారా 3,345 మంది విద్యార్థులకు సీట్లను కేటాయించారు. అయితే పాఠశాలల యాజమాన్యాలు ఆర్‌టీ ఈ-12(1)(సీ) కింద ఎంపికైన విద్యార్థులకు సీట్లు ఇవ్వడానికి ఒప్పుకోవడం లేదు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో అసంబద్ధంగా ఉందని పాఠశాలల యజమానులు వివరిస్తున్నారు. దీంతో పాఠశాలలో సీట్లు వచ్చిన పిల్లల తల్లిదండ్రులు కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వచ్చి విద్యాశాఖ అధికారుల సిబ్బందితో పిల్లల తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగుతున్నారు. ఏకంగా ఇటీవల పిల్లల తల్లిదండ్రులు డీఈవో కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఉపాధ్యాయ పాఠశాలల వేళల ను పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మధ్యాహ్న భోజనం పథకం మెనూ సక్రమంగా పాటించడం లేదని ఫిర్యాదులు వస్తు న్నాయి. అలాగే విద్యామిత్ర పథకం కింద పాఠ శాల పాఠ్యపుస్త కాలు, బ్యాగులు అందడం లేదు. కర్నూలు బీ.క్యాంపు ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఆ మధ్య జిల్లా డీఈవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. పాఠశాల మ్యాపింగ్ సక్రమంగా చేయకపోవడంతో 650 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యా యులు బోధించాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లా సమగ్ర శిక్ష కేజీబీవీలో ఈసారి ఎప్పుడూ లేనంతగా ప్రవేశాల కోసం విద్యార్థుల మధ్య పోటీ ఏర్పడింది. ప్రవేశాల కోసం పిల్లల తల్లిదండ్రులు జిల్లా కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతు న్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సమ స్యలను పరిష్కరిం చడంలో కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

6 నుంచి 63 రోజులు!

- అఖండ విష్ణు సహస్రనామ పారాయణం
- గోదా గోకులంలో విశేష కార్యక్రమానికి శ్రీకారం

కర్నూలు కల్చరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కర్నూలు శివారులోని గోదా రంగనాథ స్వామి దేవస్థానం (గోదా గోకులం) మరో అద్భుత ఘట్టానికి వేదికకానుంది. ఈనెల ఆరో తేదీ నుంచి 63 రోజుల పాటు అఖండ విష్ణు సహస్రనామ పారాయణం, చాతుర్మాస దీక్షా పూజలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం గోకులం అధ్యక్షులు మారం నాగరాజ గుప్త, సభ్యులు వెల్లడించారు. త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో, ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. తొలి ఏకాదశి ఎంతో విశిష్టమైనదని, మహావిష్ణువు యోగనిద్రకు ఉపక్రమించే రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం విశేషమని తెలిపారు. 63 రోజుల పాటూ నిత్యం పారాయణ కార్యక్రమాలు కొనసాగుతుంటాయని, భక్తులు తమకు వీలైన సమయంలో ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పారాయణ కార్యక్రమంలో పాల్గొనే దూరప్రాంతాల భక్తులకు వసతి భోజనం, స్థానిక భక్తులకు భోజనం, అల్పాహార సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. తెల్లవారుజామున 5 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సామూహిక పారాయణ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాతోపాటూ కడప, ప్రొద్దుటూరు, అనంతపురం, పామిడి, మార్కాపురం, నల్గొండ, సూర్యాపేట, హైదరాబాదు, విజయవాడ తదితర ప్రాంతాల నుంచీ ధార్మిక సంస్థల సభ్యులు, సత్సంగాల ప్రతినిధులు ఈ కార్యక్రమాలకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక భక్తులు తమ పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం పెరుమాళ్ల బాలసుధాకర్ సెల్ నెం:94410 82836, పుల్లయ్య సెల్ నెం: 98853 41977, సురేష్ సెల్ నెం: 96186 66044లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోకులం ప్రతినిధులు తుమ్మేపల్లి శ్రీనివాసరావు, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, లింగం వెంకట కృష్ణయ్య, చిగిలి రమేష్, గోవిందరాజులు, తలుపుల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న గోకులం అధ్యక్షులు మారం నాగరాజ గుప్త, ఇతర ప్రతినిధులు

కొండెక్కిన కొబ్బెర ..

- మూడు నెలల్లోనే మూడు రెట్లు పెరిగిన ధర
- రిటైల్ మార్కెట్లో కేజీ రూ.350

కొలిమిగుండ్ల, జులై 3 (ఆంధ్రజ్యోతి) : వంటింట్లో ప్రధానంగా వినియోగించే కొబ్బెర గత కొద్ది రోజులుగా కొండెక్కి కూర్చుంది. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందనంత ఎత్తుకు చేరడం ఇప్పు డు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మూడు నెలలోల్లనే మూడిం తల ధర పెరిగి గతంలో ఎప్పుడూలేని రికార్డు స్థాయి రిటైల్ ధర కిలో రూ.350కి చేరుకుంది. రూ.90 నుండి రూ.100, 180 వరకు ఉన్న కొబ్బెర అతి తక్కువ కాలంలోనే ఇలా రూ.350కు చేరుకుంది. దేశంలో అత్యధికంగా కొబ్బరి పండించే తమిళనాడు, కేరళ, ఏపీలో కొబ్బెర దిగుబడులు భారీగా తగ్గి పోవడమే దీనికి కారణమని అంటున్నారు.

ఎస్ఎస్ ట్యాంకు పరిశీలన

- సీడీవోతో డీపీఆర్ తయారీకి నిర్ణయం
- ఆదేశించిన పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్ మోహన్ రెడ్డి

కుంగిన చెరువు గట్టును పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు

ఆదోని టౌన్ , జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణ ప్రజలకు తాగునీరు అందించే బసాపురం ఎస్ఎస్ ట్యాంకును గురువారం పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్ మోహన్ రెడ్డి, డిప్యూటీ ఎస్ఈ సతీష్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ, చైర్‌పర్సన్ లోకేశ్వరితో కలిసి సందర్శించారు. ట్యాంకు పూర్వాపరాలను ప్రస్తుత పరిస్థితిని ఇన్‌చార్జి ఎంఈ వెంకటచలపతి ఉన్నతాధికారులకు వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో వెంటనే మర మ్మతు చేయడానికి అవకాశం లేదని ఎస్ఈ రామ్ మోహన్ రెడ్డి అన్నా రు. ట్యాంక్‌కు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతు పనులను చేపట్టడానికి సీడీవో(సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్) ను సంప్రదించాలని, డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) ను కూడా వారితోనే తయారు చేయించాలని అన్నారు. వచ్చే సమ్మర్‌లో చేపట్టే తాత్కాలిక మరమ్మతు పనులను కూడా వారి సూచనల మేరకు చేయాలని అధికారులకు సూచించారు.

పరికరాలను వినియోగించుకోండి

- ఉద్యానవనశాఖ పీడీ శ్రీనివాసులు

మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసులు

పత్తికొండ టౌన్, జూలై3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేస్తున్న బిందు, తుంపర సేద్యానికి అవసరమ్యే సబ్సిడీ పరికరాలను వినియోగించుకోవాలని ఉద్యానవనశాఖ పీడీ శ్రీనివాసులు కోరారు. గురువారం వెలుగు కార్యాలయంలో పత్తికొండ, ఆలూరు క్లస్టర్ల కంపెనీ డీసీఏ, ఎఫ్‌సీఏ, డీలర్లతో సమీక్ష నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 7 వేల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం చేయాలని లక్ష్యంగా నిర్దేశించారన్నారు. ఐదెరాల్లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం , ఐదు ఎకరాలు పైబడి ఉన్న రైతులకు 90 శాతం, ఆపైన రైతులకు 50 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. రైతుసేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుంటే పరిశీలించి అందజేస్తామన్నారు.

మంత్రాలయంలో భక్తుల రద్దీ

- మధ్వమార్గ్ కారిడార్‌లోని బారికేడ్లలో భారీ క్యూ

మధ్వమార్గ్ కారిడార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బారికేడ్లలో భక్తుల రద్దీ

మంత్రాలయం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘ వేంద్రస్వామి దర్శనానికి గురువారం భక్తులు పోటెత్తారు. భక్తులు వేలాదిగా తరలిరా వడంతో మఠం ప్రాంగ ణం కిక్కిరిసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకు న్న మఠం అధికారులు మధ్వమార్గ్ కారిడా ర్‌లో తొలిసారిగా బారికేడ్లను ఏర్పాటు చేశారు. మధ్వమార్గ్ నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించు కుని ఉత్తర ద్వారం నుంచి బయ టకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా ప్రసాదాల పంపిణీ, భోజనశాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. మధ్వమార్గ్ కారిడార్, అన్నపూర్ణ భోజనశాల, తుంగభద్రనది తీరం, రాఘవేంద్రసర్కిల్‌లో భక్తులతో కోలాహలంగా మారింది. దీంతో పూజా సామగ్రికి డిమాండ్ పెరిగింది. అద్దె రూములు దొరక్కపోవడం, ప్రైవేట్ లాడ్జీలకు ధరలు రెక్కలు రావడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. దాదాపు కిలోమీటరు మేర వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేశారు. కాగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఏర్పాట్లను మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు, శ్రీపతాచార్, ఐపీ నరసింహమూర్తి, ఎస్ఐ శివాంజల్ పర్యవేక్షించారు.

రైలు బండ్లు తగ్గాయ్..!

- నాడు 14.. నేడు ఆరింటికే స్టాపింగ్
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

మద్దికెర రైల్వేస్టేషన్

రైళ్లు ఆపాలని డీఆర్‌ఎంకు వినతి పత్రం ఇస్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు(ఫైల్)

మద్దికెర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాడు నిత్యం రైళ్ల నిలుపుదలతో మద్దికెర రైల్వేస్టేషన్ కళకళలాడేది. ఇక్కడి నుంచి సుదూర ప్రాంతాలకు ఎందరో వెళ్లే వారు. కరోనా పుణ్యమా అని ఈ రైల్వేస్టేషన్‌లో రైళ్ల నిలుపుదల సంఖ్య తగ్గిపోయింది. నాడు 14 రైళ్లు ఆగేవి. నేడు 6 రైళ్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఎన్ని ఉద్యమాలుచేసినా పట్టించుకునే వారు కరువయ్యారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగకపోవడంతో..

మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులు మద్దికెర రైల్వేస్టేష న్‌కు వచ్చి రైలు ఎక్కేవారు. కరోనా అనంతరం ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగకపోవడంతో గుంటూరు, విజయవాడ, కాచిగూడ, హుబ్లీ, బెంగుళూరుకు వెళ్లే ప్రయాణికులు గుంతకల్లుకు వెళ్లి ఎక్కాల్సి వస్తోంది. దీంతో అదనపు వ్యయ ప్రయాసలు తప్ప డం లేదు. రైల్వే ఉన్నతాధికారులు స్పందించి అవసరమయ్యే రైళ్లను ఆపాలని మండల ప్రజలు కోరుతున్నారు. మద్దికెరకు సమీపంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీరంగనాథస్వామి ఆలయం ఉంది. ఇక్కడికి దూర ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా వస్తుంటారు. రైళ్లు రద్దు కావడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. రాజధానికి కేవలం ఒక రైలు మాత్రమే ఉందని, అది కూడా తెల్లవారుజామున 2 గంటలకు ఉండటంతో విజయవాడకు మధ్యాహ్నం 2 గంటలకు వెళ్తుందని, ఆసమయంలో వెళ్తే తమ పనులు జరగవని ప్రజలు వాపోతున్నారు. విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల్లో చదివే విద్యార్థులకు, తల్లిదండ్రులకు రైలు ఆగకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి ఎక్కాల్సి వస్తుంది.

గతంలో నడిచిన రైళ్లు

రైలు పేరు	సమయం
గుంతకల్లు - సికింద్రాబాద్	06:00 - 06:03
విజయవాడ - హుబ్లీ	04:58 - 05:00
హుబ్లీ - విజయవాడ	06:48 - 06:50
విజయవాడ - యశ్వంత్‌పూర్	07:28 - 07:30
కర్నూలు టౌన్ - గుంతకల్లు	10:26 - 10:28
గుంతకల్లు - డోన్	11:56 - 11:57
యశ్వంత్‌పూర్ - విజయవాడ	17:13 - 17:15
హుబ్లీ - విజయవాడ	19:00 - 19:02
సికింద్రాబాదు - గుంతకల్లు	18:28 - 18:30
విజయవాడ - హుబ్లీ	19:48 - 19:50
హౌరా - వాస్కోడిగామా	03:34 - 03:35
వాస్కోడిగామా - హౌరా	17:24 - 17:25
కాచిగూడ - యాలహంక	03:25 - 03:27
యాలహంక - కాచిగూడ	10:23 - 10:25

ప్రస్తుతం నిలుపుతున్న రైళ్లు

రైలు పేరు	సమయం
గుంతకల్లు - కాచిగూడ	06:11 - 06:12
గుంతకల్లు - డోన్	11:18 - 11:20
కర్నూలు టౌన్ - గుంతకల్లు	11:39 - 11:40
కాచిగూడ - గుంతకల్లు	18:54 - 18:55
హుబ్లీ - విజయవాడ	01:39 - 01:40
విజయవాడ - హుబ్లీ	22:59 - 23:00

తుంగభద్రమ్మ పరుగులు

(5వ పేజీ తరువాయి)

శ్రీశైలం గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు, పూర్తిస్థాయి సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, గురువారం 875.80 అడుగుల లెవల్‌లో 167.48 టీఎంసీలు వరద చేరింది. ఎగువన జూరాల నుంచి 64,611 క్యూసెక్కులు వరద వచ్చి చేరుతోంది. అయితే వచ్చిన వరదను వచ్చినట్లుగానే ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు పోటాపోటీగా విద్యుత్తు ఉత్పత్తి పేరిట దిగువకు వదిలేస్తున్నారు. కుడి గట్టు విద్యుత్తు కేంద్రం నుంచి 23,263 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు దిగువన నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. 854 అడుగులు లెవల్ దాటగానే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా వరద జలాలు తెలుగుగంగ, ఎస్సార్బీసీ, గాలేరు-నగరి కాలువకు మళ్లించే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది. హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు జాప్యం కావడంతో మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా కాలువకు కూడా కృష్ణా జలాలు ఎత్తిపోయడం లేదు. దీంతో కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి విడుదల జాప్యానికి కారణాలు ఏమో పాలకులకే తెలియాలి. ఇప్పటికైనా ఉమ్మడి జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు మేల్కొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సీమ కాల్వలకు సాగునీరు విడుదల చేసేలా ముమ్మర చర్యలు చేపట్టాల్సి ఉంది.

నిమ్మతోటకు వైరస్

- చెట్లను తొలగిస్తున్న రైతులు
- పడిపోయిన నిమ్మ ధర ● ఆందోళనలో రైతులు

నిమ్మచెట్లను తొలగిస్తున్న కూలీలు

చాగలమర్రి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లేవేముల గ్రామానికి చెందిన మహిళా రైతు ఈదుల లక్ష్మీదేవి వైరస్‌తో దెబ్బతిన్న నిమ్మ చెట్లను గురువారం కూలీలను పెట్టి తొలగించారు. పదేళ్ల క్రితం 4.30 ఎకరాల్లో నిమ్మ తోటను సాగు చేశారు. 430 నిమ్మ మొక్కలను నాటి మూడేళ్ల పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు. వైరస్ అధికమై నిమ్మ చెట్లు ఎండిపోతుండటంతో దిగుబడి రాక నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క నిమ్మకాయల ధర పతనమైంది. ధర లేకపోవడంతో నిమ్మకాయల వ్యాపారులు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. బస్తా నిమ్మకాయలు ధర రూ.200 పలుకుతోంది. 4 నెలల క్రితం బస్తా రూ.4 వేలు పలికింది. గత 4 ఏళ్ల క్రితం రూ.5 లక్షల వరకు నిమ్మ తోటల వల్ల ఆదాయం వచ్చింది. ప్రస్తుతం వైరస్‌తో చెట్లు ఎండిపోయాయి. దీంతో ప్రత్యామ్నాయ పంట సాగు చేసుకునేందుకు రైతు లక్ష్మీదేవి నిమ్మ చెట్లను తొలగించారు.

ఎర్రవంక వాగులో బాలుడి మృతి

మహానంది, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని గాజులపల్లి గ్రామ సమీపంలోని నల్లమల అడవి ప్రాంతంలోని వజ్రాల ఎర్రవంక వాగులోకి దిగి బయటకు రాలేక నంద్యాలకు చెందిన పఠాన్ అజ్మతుల్లా(15) అనే బాలుడు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలివీ.. నంద్యాల నుంచి పఠాన్ అజ్మతుల్లా తన తండ్రితో కలిసి గాజులపల్లికి వచ్చాడు. సమీపంలోని వజ్రాల ఎర్రవంక వాగు వద్దకు బహిర్భూమికి వెళ్లాడు. అక్కడి వాగులోకి దిగిన బాలుడు బయటకు రాలేక మృతి చెందాడు. హైవే రోడ్డు సేఫ్టీ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. స్థానికుల సహకారంతో యువకుడి మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెట్టుపై నుంచి పడి యువకుడు..

కోసిగి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గౌడుగల్లు గ్రామానికి చెందిన కోసిగి హనుమంతు (28) గత నెల 28వ తేదీన గ్రామంలో నేరేడు పండ్ల కోసం చెట్టు ఎక్కి జారిపోయి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆదోని ఆసుపత్రికి తరలించగా.. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసికెళ్లారు. గురువారం చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడని కోసిగి ఎస్‌ఐ హనుమంతరెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతునికి భార్య నాగవేణి, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ..

కర్నూలు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగరంలో గుత్తి పెట్రోల్ బంకు ఫ్లై ఓవర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లక్ష్మీదేవి (56) అనే మహిళ మృతి చెందింది. డోన్‌కు చెందిన లక్ష్మీదేవి, కొడుకు సుదర్శన్ కర్నూలులో అగ్రికల్చర్ పని నిమిత్తం బైక్‌మీద బయలు దేరారు. గుత్తి పెట్రోల్ బంకు సమీపంలో వెనుక నుంచి వచ్చిన ఓ కారు బైక్‌ను ఢీకొట్టడంతో వీరిద్దరికి గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ లక్ష్మీదేవి సాయంత్రం మృతి చెందింది. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

ఉయ్యాలవాడ, జూలై 3(ఆంధ్రజ్యోతి): రైతుల అనుమతి లేకుండా తాను తీసుకున్న కౌలు కార్డుల బండారం బయట పడుతుందని భావించి 74 ఏళ్ల వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉయ్యాలవాడ మండలం సర్వాయిపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దూదేకుల శివరాముడు(74) అదే గ్రామానికి చెందిన 10 మంది రైతుల చెందిన 40 ఎకరాల భూమికి కౌలు కార్డులు తీసుకున్నాడు. ఈ విషయం సంబంధిత రైతులకు తెలియటంతో వారు జూన్ 30వ తేదీన ఉయ్యాలవాడలోని తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి తమ భూములపై ఉన్న కౌలు కార్డులను రద్దు చేయించారు. ఈ విషయం బట్టబయలవుతుందని శివరాముడు ఈ నెల 2వ తేదీన విషద్రావణం తాగి శివరాముడు ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

బడి బలోపేతం

10న పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్ల సమావేశం

ఏర్పాట్లు చేస్తున్న విద్యాశాఖ అధికారులు, హెచ్‌ఎంలు

ఆలూరులోని ప్రధాన పాఠశాల

ఆలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా బడి ఈడు పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందించి, సంపూర్ణ అభివృద్ధిని సాధించడానికి కార్యక్రమాన్ని రూపొందించారు. విద్యారంగంలో వస్తున్న అనేక సంస్కరణలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాలల మధ్య సంబంధాలను బలపరచడానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని సంకల్పించింది. దీనిలో భాగంగానే జిల్లాలోని 1485 ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇందు కోసం ఆయా పాఠశాలలు కంపోజిటివ్ గ్రాంట్ నుంచి 20 శాతం నిధులను ఖర్చు చేయాలని ఆదేశించింది. పది మంది పిల్లలు ఉన్న బడులకు రూ. వెయ్యి, 300 నుంచి 400 మంది పిల్లలు ఉన్న బడులకు రూ.5 వేలు, ఇలా సంఖ్యను బట్టి నిధులను కేటాయించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష అధికారులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు. వారం రోజులుగా ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని డీఈఓకు ఆదేశాలు ఇవ్వడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. తల్లిదండ్రుల కమిటీల సమావేశాలు కొత్త కానప్పటికీ ఈసారి మాత్రం పలు ప్రత్యేకతలు జోడించారు. పూర్వ విద్యార్థులు, దాతలు, ఉపాధ్యాయులు ఎవరి స్థాయిలో వారు నిధులు సేకరించి కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యాశాఖ మార్గదర్శ కాల ప్రకారం ఆహ్వాన కమిటీ, బడ్జెట్ కమిటీ, బడి సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ, రిసెప్షన్, సీటింగ్ ఏర్పాట్లు, విద్యార్థుల ప్రగతి నివేదికలు, స్టేజీ నిర్వహణ ఇలా పలు రకాల కమిటీలను ఏర్పాటు చేశారు.

పిల్లల ప్రగతిపై నివేదికలు

ప్రత్యేకంగా నిర్వహించే ఈ సమావేశంలో పిల్లల ప్రగతికి సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలను తల్లిదండ్రులకు అందజేయనున్నారు. సమగ్ర శిక్ష అధికారులు సిద్ధం చేస్తున్న ఈ ప్రోగ్రెస్ కార్డుల్లో మార్కులు, హాజరుతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర రంగాల్లో కనబరిచిన ప్రతిభ ఆరోగ్యపరంగా ఎత్తు, బరువు, వ్యాధి నిర్ధారణ పరీక్షల వివరాలు పొందుపరుస్తున్నారు. విద్యార్థులు ఇళ్లవద్ద సెల్‌ఫోన్‌లు, ట్యాబ్‌లు అధికంగా వినియోగించకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు తల్లులకు రంగోలి, తండ్రులకు టగ్ ఆఫ్ వార్, పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తారు. పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించి కార్యక్రమం విజయవంతం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కార్యక్రమంలో భాగంగా కుటుంబ ఫొటో డ్రీమ్ వాల్స్, పాజిటివ్ పేరెటింగ్ సెషన్లు, అమ్మ పేరుతో మొక్క నాటడం, గ్రీన్ పాస్ పోర్ట్ కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే ఆసక్తి కలిగిన విద్యార్థులు మొక్కలు సరఫరా చేయడానికి ముందస్తుగా పేర్లు నమోదుగా ప్రత్యేకంగా యాప్ అందుబాటులో ఉంచారు. మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్లను ఏర్పాటు చేస్తున్నారు.

ప్రతిష్టాత్మకంగా నిర్వహణ

జిల్లాలో మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ జూలై 10వ తేదీన జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం. కలెక్టర్ రంజిత్ బాషా పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమంలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, విద్యాశాఖ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందిస్తారు. ప్రస్తుతం చేపట్టిన, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తాం. జిల్లావ్యాప్తంగా తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సూచనలు, సలహాలతో ఈ కార్యక్రమం విజయవంతం చేస్తాం.

● శ్యామ్యూల్‌పాల్, డీఈవో, కర్నూలు

మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే చర్యలు

- అడిషనల్ ఎస్పీ హుశేన్‌పీరా
- కర్నూలు, డోన్ రైల్వేస్టేషన్లలో అకస్మిక తనిఖీలు

కర్నూలు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నిషేధిత గంజాయి తదితర మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ హుశేన్ పీరా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణ నివారించడానికి ఎస్పీ విక్రాంత్ పాటిల్ రైల్వేస్టేషన్‌లలో, రైళ్లలో తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక పోలీసులు, ఈగల్ టీమ్, స్పెషల్ పార్టీ పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలు, రైల్వే ఆర్‌పీఎస్, జీఆర్‌పీ పోలీసులు సంయుక్తంగా రైల్వేస్టేషన్‌లలో, రైళ్లలో తనిఖీలు చేశారు. కర్ణాటక నుంచి ఉత్తరాఖండ్ రాష్ట్రానికి కర్నూలు మీదుగా వెళ్లే యశ్వంత్‌పూర్ నుంచి రిషికేశ్ వెళ్లే రైలులో జనరల్ బోగి, ఏసీ బోగీలను తనిఖీ చేశారు.

ఈ తనిఖీలలో డీఎస్పీ బాబు ప్రసాద్, టూటౌన్ సీఐ నాగరాజరావు, అబ్దుల్ గౌస్, గుణశేఖర్‌బాబు, ఎస్‌ఐ సతీష్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

డోన్ టౌన్: గంజాయి వంటి మత్తు పదార్థాలు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ ఇంతియాజ్ బాషా హెచ్చరించారు. ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి నిర్మూలన కోసం రైల్వేస్టేషన్‌లలో తనిఖీల్లో భాగంగా గురువారం పట్టణంలోని రైల్వేస్టేషన్‌లలో ఒరిస్సా నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే రైలు.నెం.22831ను ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా ఆధ్వర్యంలో ఈగల్ టీమ్, పట్టణ పోలీసులు, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీసులు తనిఖీ చేశారు. సీఐ ఇంతియాజ్ బాషాతో పాటు ఆర్‌పీఎఫ్, డోన్ ఐపీఎఫ్ నాగభూషణం, గంగయ్య యాదవ్, తాలుకా యూపీఎస్ సిబ్బంది, జీఆర్‌పీ టీమ్, ఎస్‌ఐ కుమారి, బిందుమాధవి ఇందులో ఉన్నారు.

కర్నూలు రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

డోన్ రైల్వే స్టేషన్‌లో..

ఇది సినిమా కథ కాదు.. నిజం

- ఇక్కడ తప్పిపోయి కశ్మీర్‌లో కనిపించిన వీరేష్
- పహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత బయటపడిన సమాచారం
- సురక్షితంగా జమ్మూకశ్మీర్ నుంచి మంత్రాలయానికి..
- భార్యకు అప్పగించిన మంత్రాలయం పోలీసులు

భర్త వీరేష్‌ను భార్యకు అప్పగిస్తున్న ఎస్‌ఐ శివాంజల్

మంత్రాలయం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సినిమా కథలాంటి వాస్తవం. ఎక్కడి మంత్రాలయం.. ఎక్కడి కశ్మీర్‌లోని గంగ్వాల్? ఐదేళ్ల తర్వాత అక్కడ తేలాడు. అదీ పహల్‌గామ్ ఉద్రిక్తతల మధ్య. మతి స్థిమితం లేక ఇంటికి దూరమైన వీరేష్ అబ్బురపరిచే అనుభవం ఇది. మంత్రాలయం మండలం చెట్నహల్లి గ్రామానికి చెందిన బెస్త నారాయణ కొడుకు వీరేష్(32) ఐదేళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయి తప్పిపోయాడు. ఇంత కాలం అతని ఆచూకీ తెలియలేదు. ఆశ్చర్యకరంగా కశ్మీర్‌లో అతని ఆరా తెలిసింది. పహల్‌గామ్ ఉగ్రవాదుల దాడుల అనంతరం జమ్మూకశ్మీర్‌లోని స్త్రాంబా జిల్లా గంగ్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు జరిపిన విచారణలో వీరేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. తనది మంత్రాలయం అని చెప్పడంతో జమ్మూకశ్మీర్ పోలీసులు మంత్రాలయం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని రుజువు చేసుకునేందుకు వీడియో కాల్‌ద్వారా భార్య ఎల్లమ్మను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వీడియో కాల్ ద్వారా మాట్లాడించారు. ఐదేళ్ల క్రితం తప్పిపోయిన వీరేష్‌ను ఆమె గుర్తు పట్టింది. పోలీసులు అదే గ్రామానికి చెందిన వీరేష్ సమీప బంధువు అడివి రాముడును జమ్మూకశ్మీర్‌కు పంపించి అతడ్ని సురక్షితంగా తీసుకు రావడానికి సాయం చేశారు. గురువారం మాధవరం పోలీస్ స్టేషన్‌లో భార్య ఎల్లమ్మకు వీరేష్‌ను అప్పగించారు. జమ్మూకశ్మీర్‌లో పేలుళ్ల జరిగిన ప్రాంతానికి దగ్గరిలో ఉన్న గంగ్వాల్‌లో వీరేష్ ఆవులను కాస్తూ, వారు పెట్టే భోజనం చేస్తూ జీవించాడు. పహల్‌గామ్ బాంబుల దాడి తర్వాత జరిగిన విచారణలో పోలీసులు వీరేష్ వివరాలు తెలుసుకొని మంత్రాలయం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఐదేళ్ల తర్వాత ఇంటికి వచ్చిన భర్తను చూసి ఎల్లమ్మ సంతోషంగా కన్నీటి పర్యంతమైంది. గంగ్వాల్ పోలీసులకు, మంత్రాలయం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.

కూటమి నాయకుల కోసమే..

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపుపై వైసీపీ నాయకుల ధ్వజం
- నిరసనగా రిలే దీక్షలు

డోన్‌లో రిలేదీక్షలు చేస్తున్న వైసీపీ నాయకులు

డోన్ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కొందరు కూటమి నాయకులకు లబ్ధి చేకూర్చడం కోసమే ప్రజలకు అందుబాటులో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పట్టణం వెలుపలకు తరలిస్తున్నారని వైసీపీ నాయకులు రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా వలంటరీ విభాగం అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ధ్వజమెత్తారు. గురువారం వైసీపీ ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రధాన రోడ్డులో నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో దాదాపు రూ. కోటి ఖర్చుతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవనాన్ని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నిర్మించగా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కొంత మంది కూటమి నాయకులకు లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతో ఈ కార్యాలయాన్ని పట్టణ వెలుపలికి మారుస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుశేన్, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, పార్టీ మండల అధ్యక్షుడు సోమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి: సబ్ రిజిస్ట్రార్

డోన్ టౌన్: ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కొత్తగా నిర్మించిన భవనంలోకి మార్చామని డోన్ సబ్ రిజిస్ట్రార్ షేక్ మహబూబ్‌బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ప్రజలు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధి పనుల పరిశీలన

బేతంచెర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను డ్వామా పీడీ సూర్యనారాయణ గురువారం అకస్మికంగా పరిశీలించారు. ముద్దవరం, బుగ్గానపల్లె తండా, గోరుమానుకొండ గ్రామాల్లో జరిగే ఉపాధి పనులను తనిఖీ చేశారు. ఉపాధి పనుల కింద హార్టికల్చర్, ఫిట్టింగ్, కంపోస్టు, గుంతలు, పశువుల నీటి తొట్లు, పశువుల షెడ్లు, కోనేరు, మ్యాజిక్ డ్రైన్, స్థలాల పనులను పరిశీలన చేసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి కంపోస్టు గుంతలు తీసుకోవాలని, పశువులు ఉన్న రైతులు, గోశాలలను కట్టుకోవాలని తెలిపారు. ఆయన వెంట మండల ఏపీవో విజయరాణి, ఈసీ నాగలక్ష్మి టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు ఉన్నారు.

ముద్దవరంలో పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ సూర్యనారాయణ

నకిలీ ఎరువుల దందా

- కర్ణాటక నుంచి దిగుమతి
- కంపెనీదారులకు ఫిర్యాదు చేసిన రైతులు
- దుకాణ యజమానిని నిలదీసిన కంపెనీ ఉద్యోగులు
- నకిలీ ఎరువును సీజ్ చేసిన అధికారులు

కర్ణాటక స్పైస్ డీఏపీ బస్తాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

ఆదోని రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ వచ్చిందంటే చాలు ఎరువుల దుకాణదారుల దందా మొదలవుతుంది. ఎరువుల వ్యాపారుల వ్యవహారంలోని మతలబు ఎవరికీ అంతు చిక్కదు. వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం ఎరువులను పక్క రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి తరలించకూడదు. అలాంటిది ఎలాంటి ఇన్వాయిస్ లేకుండా ఏకంగా కర్ణాటక నుంచి నకిలీ ఎరువులను తెచ్చి రైతులకు అంటగడుతున్నారు. నిబంధనల ప్రకారం అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలి. కానీ అధికారులు కార్యాలయాలకు పరిమితం కావడంతోపాటు ఎరువుల దుకాణదారులతో సత్సంబంధాలతో ముందుకు పోతున్నారు. దీంతో రైతులే ఎరువులు ఏవి నకిలీవి, ఏవి మంచివని గుర్తుపట్టి ఎరువుల యజమానులకు ఫోన్ చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అందులో భాగంగానే ఆదోని మండలం పెద్ద తుంబళం నబీ ట్రేడర్స్ ఎరువుల దుకాణదారులు స్పైస్ కంపెనీకి చెందిన డీఏపీని ఒక ప్యాకెట్ రూ.1350లకు విక్రయించారు.

వందల ఎరువుల ప్యాకెట్లను రైతులకు అంటగట్టారు. అయితే పంటలకు పిచికారీ చేసే క్రమంలో యూరియాలో సంబంధిత స్పైస్ డీఏపీని కలపగా, ఒక్కసారిగా డీఏపీ మొత్తం నీటి నీరైంది. రైతులు ఈ డీఏపీ నకిలీదని స్పైస్ కంపెనీ ఉద్యోగులను నిలదీశారు. తాము ఏ డీలర్‌కు స్పైస్ డీఏపీ పంపిణీ చేయలేదని, ఎవరి వద్ద కొనుగోలు చేశారని తెలుసుకొని కంపెనీ ఉద్యోగులు గురువారం నబీ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి వారి గోడౌన్లలో ఉన్న స్పైస్ డీఏపీ ప్యాకెట్ల మొత్తం నకిలీవని గుర్తించారు. కంపెనీ యజమానులకు ఫిర్యాదు చేశారు. దీంతో దుకాణదారుడు ఇలియాస్ తక్షణమే దుకాణంలో ఉన్న నకిలీ ఎరువులను ఆటోల్లో తన ఇంటికి తరలించాడు. వ్యవసాయ అధికారి సుధాకర్ సిబ్బందితో దుకాణానికి చేరుకొని స్పైస్ డీఏపీ ఎరువులు కర్ణాటక నుంచి దిగుమతి అయ్యాయని గుర్తించారు. వీటికి అనుమతులు లేవని గుర్తించి 100 డీఏపీ సంచులను సీజ్ చేశారు. నకిలీ ఎరువుల దందాపై విజిలెన్స్ అధికారులపై విచారణ చేపట్టినట్లు సమాచారం.

రైతులు ఫిర్యాదు చేశారు

మా కంపెనీ గత మూడు నెలలుగా ఆదోని డివిజన్ పరిధిలో ఏడీలర్‌కు, ఏ డిస్ట్రిబ్యూటర్‌కు స్పైస్ డీఏపీ ఎరువులను పంపిణీ చేయలేదు. యూరియాతో పాటు స్పైస్ డీఏపీ ఎరువును కలపడం వలన మొత్తం నీరు నీరు అవుతుందని కొందరు రైతులు మాకు ఫిర్యాదు చేశారు. ఈ నకిలీ డీఏపీ వలన ఎలాంటి ప్రయోజనం లేదు.

● సురేష్, స్పైస్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగి, ఆదోని

కర్ణాటక నుంచి తెప్పించాను

స్పైస్ డీఏపీ ఎరువులను కర్ణాటక నుంచి తెప్పించి రైతులకు విక్రయించాం. అవి నకిలీవని మాకు తెలియదు. పొరపాటైంది..ఇంకొసారి ఇలా చేయను.

● ఇలియాస్, నబీ ట్రేడర్స్, పెద్దతుంబళం

డీఏపీ సంచులను సీజ్ చేసి ల్యాబ్‌కు తరలించాం

పెద్దతుంబళం నబీ ట్రేడర్స్‌లో నకిలీ స్పైస్ డీఏపీ సంచులు ఉన్నాయని సమాచారం రావడంతో స్పైస్ ఉద్యోగులతో కలిసి పరిశీలించాం. అనుమానిత 100 డీఏపీ సంచులను సీజ్‌చేసి ల్యాబ్‌కు తరలించాం. తదుపరి చర్యలు తీసుకుంటాం. ● సుధాకర్, ఏవో, ఆదోని

WANTED

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో బ్రాంచ్ మేనేజర్ కావలెను. అర్హత: డిగ్రీ, P.G. 2 సంవత్సరాలు ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర. సెల్ నెంబర్: **99856 52221**

AJL-236579

CHANGE OF NAME

I, **MANIYAR JOHAR** (Old Name) R/o. H.No: 1-97, Street No.1, Midthuru, Cherakucherla, Kurnool dist, AP., have Changed my name as **MOLLA JOHAR** (New Name) S/o. MOLLA MAHAMMAD SAHEB

AJL-236584

CHANGE OF NAME

I, **MANIYAR SHAJAHAN** (Old Name) R/o. H.No:.H.No:1-97, Street No.1, Midthuru, Cherakucherla, Kurnool dist, AP., have Changed my name as **MOLLA SHAJAHAN** (New Name) W/o.MOLLA JOHAR

AJL-236584

CHANGE OF NAME

I, **S.CHITTI** (Old Name) D/o.S.ERAMAIAH, R/o.H.No:21-404-86-A-2, R G nagar, Adoni, Kurnool dist, AP., have Changed my name as **SAIPOGU PRASHANTHI** (New Name) due to My parental mistake and Astrological reasons.

AJL-ADN

CHANGE OF NAME

I, **YERRAM PUSHPA VADANA REDDY** (Old Name) R/o.H.No:87/1386-S-H-2, Yelukur Estate, Kurnool dist, AP., have Changed my name as **YERRAM.CHARITHA REDDY** (New Name) D/O.YERRAM RADHIKA.

AJL-236702

PASSPORT MISSING

I, **VASANTHA RAO KANDE** S/o.PRASADA RAO KANDE, R/o.91/4-35-22-A, Umar Nagar, Revenue Ward No:91, Santosh Nagar Colony, Kurnool dist, AP., have lost my Original passport bearing **No:B 1756029,** while I was cleaning their house on 20.06.2025. If anyone found please inform to the above address Contact No.**86864 97779.**

AJL-236703

ముస్లీం వివాహ సంబంధాలు

బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో,** నంద్యాల జిల్లా. **సెల్: 87908 44959** (2వ సంబంధాలు కలవు)

AJL-236636

CHANGE OF NAME

I, **MOMOZAI HASEENA KHATOON** (Old Name) R/o. H.No.16-174-A, KHADAKPURA STREET, KURNOOL DISTRICT, AP., hereby declare that I have changed my name as **MAHAMMAZAI HASEENA KHATOON** (New Name) W/o SAMOZAI FAIROZ KHAN

AJL-236674

CHANGE OF NAME

I,**SOMOZAI FAIROZE KHAN** (Old Name) R/o. H.No.16/174A, KHADAKPURA STREET, KURNOOL DISTRICT, AP., hereby declare that I have changed my name as **SAMOZAI FAIROZ KHAN**(New Name) S/o SAMOZAI RASOOL KHAN

AJL-236674

WANTED

ప్రముఖ కంపెనీలో యువతి/ యువకులు సెల్స్ ఆఫీసర్స్, టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. వయస్సు: 21 నుండి 30 సం॥లోపు ఉండాలి. జీతం: 5,000/- నుండి 10,000/- ఇవ్వబడును. మరియు ఆకర్షణీయమైన Incentives, లక్ష రూపాయల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుంది. వచ్చేటప్పుడు Resume తీసుకొని రావలెను. ఇంటర్వ్యూ తేది: 05-07-2025 నుండి 06-07-2025 వరకు సమయం ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు. ఆఫీస్ అడ్రస్: Shop No: 247, 2nd Floor, జగదీష్ మాల్, బిర్లా కాంపౌండ్, కర్నూలు, **సెల్: 93982 47060.**

AJL-236806

CHANGE OF NAME

★ **I, Ruksana Shaik W/o Shaik Tippusultan,** R/o. 26-358, MS Nagar, Nandyal, Andhra Pradesh, have changed my name as **MOHAMMAD RUKSANA** for all purpose.

AJH-003268

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: **7382114647.**

AJA- 237881

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/ క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి.

99854 02121

ఆంధ్రజ్యోతి పత్రిక కోసం సంప్రదించండి.

99854 11364

సిబ్బంది పని వేళలు పాటించాలి

ఉద్యోగులతో సమీక్ష నిర్వహిస్తున్న సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పరిపాలన విభాగంలో మినిస్టీరియల్ సిబ్బంది తప్పనిసరిగా పని వేళలు పాటించాలని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ కె. వెంకటేశ్వర్లు ఆదేశించారు. గురువారం సూపరింటెండెంట్ చాంబరులో డిప్యూటీ సీఎస్ ఆర్ఎంవో డా. పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, ఆసుపత్రి ఏడీ మహేశ్వ రమ్మ, ఏవో శ్రీనివాసులతో కలిసి ఆయన మినిస్టీరియల్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సమయపాలనలో కొందరు మినిస్టీరియల్ సిబ్బంది ప్రైవేటు పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నాలుగో తరగతి ఉద్యోగుల పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. మెడికల్ అండ్ రికార్డు సెక్షన్‌లో రోగులకు త్వరగా రిపోర్టులు, డెత్, అండ్ బర్త్ సర్టిఫికెట్లు ఆలస్యం కాకుండా ఇవ్వాలని ఆదేశించారు.

ప్రైవేటు పాఠశాలల బంద్ సంపూర్ణం

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు నిర్వహించే బంద్ గురువారం సంపూర్ణంగా ముగిసింది. ఫెడరేషన్ ఆఫ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం కర్నూలు జిల్లాలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు బంద్ ప్రకటించాయి. ముందుగానే విద్యార్థుల తల్లిదండ్రులకు బంద్ సమాచారాన్ని తెలియజేయడంతో విద్యార్థులు ఎవరూ కూడా పాఠశాలలకు హాజరు కాలేదు. అయితే రాత్రికి రాత్రే పాఠశాలల విద్యాశాఖ కమిషనర్ స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర్లతో విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ చర్చించి ప్రైవేటు యాజమాన్యాల సమ స్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్‌టీఈ 12(1) కింద చేరిన విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మూడు సంవత్సరాల బకాయిలు చెల్లిస్తామని, అలాగే ఈ చట్టంలో ఉన్న అన్ని రకాల జాగ్రత్తలు తీసు కుంటామని హామీ ఇవ్వడంపై ఆపుస్మా జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది.

'టీడీపీలో గ్రూపు రాజకీయాలు లేవు'

కోడుమూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): టీడీపీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు లేకుండా పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని టీడీపీ సీనియర్ నాయకుడు గోపాల్‌నాయుడు అన్నారు. స్థానిక ఇరిగేషన్ విశ్రాంతి భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేడీసీసీబీ ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే దస్తగిరి అధ్యక్షతన పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్య పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బలరాం, బ్రిటీష్ రాముడు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో తనిఖీలు నిర్వహించాలి

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో నాసిరకం భోజనం విద్యార్థులకు అందిస్తున్నారని, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయాలని నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ డిమాండ్ చేసింది. గురువారం కర్నూలులో జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారిని కలిసి నవ్యాంధ్ర జేఏసీ నాయకులు అయ్యస్వామి, మాల విద్యార్థి సంఘం అధ్యక్షులు వెంకటేశ్‌లు వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు నాసిరకం కూరగాయలు, సరుకులును సరఫరా చేస్తూ వాటితో తయారు చేసిన ఆహారాన్ని అందించడంతో తిని విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు.

చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స

మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీపసాద్ చాపే

కర్నూలు హాస్పిటల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలోని బళ్లారి చౌరస్తా దగ్గర ఉన్న అమీలియో హాస్పిటల్‌లో 12 ఏళ్ల బాలికకు రీసిక్షన్ అండ్ అనాస్టమోసిస్ శస్త్రచికిత్సను నిర్వహించినట్లు హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ చాపే వెల్లడించారు. గురువారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ పీడీయాట్రిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ నాయక్, జనరల్ సర్జన్ డా.రామచంద్రయ్యతో కలిసి ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా మందకల్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన 12 ఏళ్ల బిందు కడుపు నొప్పితో బాధపడుతూ నగరంలోని పలు హాస్పిటల్స్‌కు వెళ్లినా ఫలితం లేకపోవడంతో బాలిక తండ్రి వెంకటేశ్ నెల రోజుల క్రితం అమీలియో హాస్పిటల్‌ను ఆశ్రయించారు. పీడియా ట్రిక్ సర్జన్ డా.కృష్ణ నాయక్, జనరల్ సర్జన్ డా.రామచంద్రయ్య, అనస్థీషియా వైద్యులు డా.విజేత బృందం గత మే నెల 30వ తేదీ 3గంటలు శ్రమించి ఆపరేషన్ చేశారు. అనంతరం బాలిక ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయింది. ఈ సందర్భంగా సీనియర్ పీడీయాట్రిక్ సర్జన్ డా.కృష్ణనాయక్ మాట్లాడుతూ మేసెంటరిక్ రెంపాడినిటిస్ వ్యాధి 2లక్షల మందిలో ఒకరికి వస్తుందన్నారు.

జీజీహెచ్‌లో ఓ హెచ్‌డీఎస్ సభ్యుడి హల్‌చల్

సూపరింటెండెంట్‌తో వాగ్వాదం

కర్నూలు హాస్పిటల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఓ ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ (హెచ్‌డీఎస్) సభ్యుడు గురువారం హల్‌చల్ చేశాడు. కర్నూలు జీజీహెచ్‌లో పని చేసే ఓ స్టాఫ్ నర్సుకు గత కొన్ని సంవత్సరాలుగా నైట్ డ్యూటీ వేయలేదు. ఈసారి జూలై నెలకు సంబంధించిన డ్యూటీ రోస్టర్‌లో ఆ స్టాఫ్ నర్సుకు నైట్ డ్యూటీ వేశారు. ఈ పని హెచ్‌డీఎస్ సభ్యునికి ఆగ్రహం తెప్పించింది. స్టాఫ్ నర్సుకు నైట్ డ్యూటీ అం శాన్ని ప్రశ్నించినందుకు హెచ్‌డీఎస్ సభ్యుడు సూపరింటెండెంట్ చాంబర్ లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆ సమయ ంలో ఆసుపత్రి సూపరిం టెడెంట్ మరో అధికారితో మాట్లాడు తుండటంతో చాంబర్‌లోనికి వెళ్లేందుకు ప్రయత్నించినా సభ్యున్ని సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో ఆ సభ్యుడు తలుపులను తోసు కుంటూ చాంబరు లోకి వెళ్లి వాగ్వాదానికి దిగారు. దీనిపై సూపరింటెండెంట్ ఐదేళ్లుగా నైట్ డ్యూటీ వేయలేదని, ఇప్పుడు అవసరం దృష్ట్యా వేశామని చెబుతున్నా ఆయన వినిపించుకోలేదు.

In The Court of the Prl.District Judge: Kurnool
G.O.P. No. 27/25
అచనల రాధిక ....పిటిషనర్
- VS -
NIL ... రెస్పాండెంట్లు
Genaral Notice
కర్నూలు జిల్లా, కర్నూలు గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా పై నంబరు G.O.P. లో దాసరి శ్రీ శరణ్య మైనరుగా ఉన్నదని మైనరు గార్డియన్‌గా అర్జిదారురాలు అయిన ఎ.రాధిక భర్త లేట్ డి.గోవిందరాజు ఫ్లాటు నెం.506, శ్రీ లక్ష్మి విష్ణు అపార్ట్‌మెంట్, అశోక్ నగర్, కర్నూలు అను ఆమె తనను నియమిస్తూ, షెడ్యూలు ఆస్తిలో మైనరు భాగం 1/2 మైనరు సంరక్షణ కొరకు విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినది. ఇందుపైన ఎవ్వరికైన ఆక్షేపణలు వున్న **7-08-2025వ తేది పగలు 10:30 గం॥లకు** పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
సి.వి. శ్రీనివాసులు
అడ్వకేటు, కర్నూలు.
సెల్: 94402 25596

పాలనపై ప్రజలు సంతృప్తి

నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి

కల్లూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆమె గురువారం కృష్ణానగర్‌లోని విఠల్ నగర్‌లో పర్యటించారు. ఉదయమే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆమె ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. అంతేకాకుండా ప్రజలతో కలసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఇదిలా ఉండగా విఠల్ నగర్ నుంచి గాయత్రి ఎస్టేట్ వరకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని కాలనీ ప్రజలు ఎంపీని కోరారు. ఇందుకు స్పందించిన ఆమె తప్పకుండా చేస్తామని హామీనిచ్చారు. మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది సమ్మెతో నీటి సమస్య ఏర్పడిందని స్థానికులు ఏకరువు పెట్టారు. వెంటనే ఎంపీ మున్సిపల్ డీఈ మనోహర్‌రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఎంపీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లెల పుల్లారెడ్డి, రామిరెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: పార్వతమ్మ

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 41వ వార్డు 86వ బూత్ పరిధిలో సుపరిపాలన తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాలనీలో ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. కె.పార్వతమ్మ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. 37వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి ఎస్.రాఘవేంద్ర, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు లక్ష్మీనారాయణ, ఖాదర్‌వలి, బాలక్రిష్ణ, వెంకటేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం: ఎమ్మెల్సీ

కర్నూలు అర్బన్: కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. గురువారం సాయంత్రం నగరంలోని 25వ వార్డులో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ పూలనాగరాజు, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్‌లతో కలిసి ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి పి.రాజశేఖర్, యాదవ్ బాలు, సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు నంద్యాల నాగేంద్ర కుమార్, పోతురాజు రవికుమార్, పాలక వీటి విజయకుమార్, డి. జేమ్స్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్రం రామకృష్ణ పాల్గొన్నారు.

● **ఇంటింటి ప్రచారంలో హజ్ కమిటీ సభ్యులు:** సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు సూరి మన్సూర్ ఆలీఖాన్ నగరంలోని 10, 48వ వార్డుల్లో గురువారం సాయంత్రం పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

ప్రతి హామీని నెరవేర్చుతాం: ఎమ్మెల్యే దస్తగిరి

గూడూరు: ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. గురువారం గూడూరు మండలం మునగాల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికీ కార్యక్రమంలో భాగంగా స్థానిక టీడీపీ నాయ కులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు జె సురేష్, మునగాల నాయకులు గోపాల్, రామచంద్రయ్య, మద్దిలేటి, అంజి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పట్టణ టీడీపీ అధ్యక్షుడు కురుకుంద రామాంజనేయులు అన్నారు. గురువారం గూడూరు నగర పంచాయతీ పరిధి లోని ఆయా కాలనీల్లో పట్టణ టీడీపీ అధ్యక్షుడు కె రామాంజనేయులు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికీ కార్యక్రమంలో భాగంగా స్థానిక టీడీపీ నాయకులతో కలిసి కె రామాంజనేయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు రేమట వెంక టేశ్వర్లు, కౌన్సిలర్లు కోడుమూరు షేక్షావలి, ఎల్లయ్య, టీడీపీ నాయకులు నాగప్ప యాదవ్, చాంద్ బాషా, నరసింహులు, బాస్కర్, నడిపెన్న, శేఖర్, అయ్యస్వామి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు హనుమంతు, సులేమాన్ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: విష్ణు

సి.బెళగల్: సీఎం చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కేడీసీసీబీ ఛైర్మన్ ఎదురూర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లో టీడీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ అధ్యక్షతన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. విష్ణు మాట్లాడారు. టీడీపీ హయాంలోనే కోడుమూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ తిమ్మప్ప, ఎంపీటీ ఈరనన్నగౌడు, మల్లికార్జున గౌడు, సోము గౌడు, బీమన్న, తాలుకా తెలుగు యువత అధ్యక్షుడు హరి, బాలాజీ, విద్యా కమిటీ ఛైర్మన్లు వెంకటేశ్వర్లు, గోవిందు, ధనంజయుడు, గౌస్, రాంభూపాల్‌రెడ్డి, గోవిందు, అమర్, హనుమంతుగౌడు, ముని, రామకృష్ణ పాల్గొన్నారు.

ఓర్వకల్లు: చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఓర్వకల్లులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఏడాదిలో ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు వివరించారు. నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కురువ నాగరాజు, అల్లాబాబు, అబ్దుల్లా, యాసీన్‌బాషా, శ్రీరాములు పాల్గొన్నారు.

కల్లూరు, కోడుమూరు, ఓర్వకల్లులో ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

విఠల్ నగర్‌లో ప్రజలతో మాట్లాడుతున్న బైరెడ్డి శబరి

కర్నూలులో ప్రజలతో ఎమ్మెల్సీ బీటీ నాయుడు

మునగాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

సి. బెళగల్‌లో సంక్షేమ పథకాలను వివరిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

కోడుమూరు: ఇంటింటికీ సుపరిపాలన అందించడమే టీడీపీ ధ్యేయమని మండల కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి అన్నారు. మండలంలోని క్రిష్ణాపురం గ్రామంలో గురువారం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పురుషోత్తంరెడ్డి, శంకర్‌రెడ్డి, రవీంద్రగౌడ్, గిడ్డయ్య పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీల తొలగింపును ఆపాలి

డీఈవోకు వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు, సీఐటీయూ నాయకులు

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులను తొలగింపును ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జే.నాగేశ్వరరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులతో కలిసి డీఈవో శామ్యూల్ పాల్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్న వంట ఏజెన్సీల మార్పుల చేర్పులు చేస్తున్నారని.. దీని వెనుక రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.భారతి, జిల్లా కోశాధికారి లీలావతి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీవాణి పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి: ఈయూ

కర్నూలు రూరల్ జూలై 3(ఆంధ్రజ్యోతి): ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు, రేపు జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ఎదుట చేపట్టే ధర్నాలను విజయవంతం చేయాలని ఆ యూనియన్ కర్నూలు-2డిపో కార్యదర్శి జి.మహేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఏపీఎస్ఆర్టీసీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అనేక సార్లు యూనియన్ నాయకులతో చర్చలు జరిపిన ఫలితం లేదన్నారు. అందు వలన ఇక పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులను సాధించుకు నేందుకు సమాయత్తం అయినట్లు వివరించారు.

6న తొలి ఏకాదశి వేడుకలు

కర్నూలు కల్చరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలోని సంకల్ బాగ్‌లోగల గీతా ప్రచారధామంలో ఈనెల 6న తొలి ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్నామని నగరంలోని విద్యా ప్రకాశానంద స్వామి గీతా ప్రచా ర సంఘం అధ్యక్షుడు, గీతారత్న పురస్కార గ్రహీత డీవీ రమణ అన్నారు. గురువారం గీతా ప్రచార ధామంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో తొలి ఏకాదశి వేడుకకు ఎంతో ప్రాధాన్యం ఉందని, శయన ఏకాదశిగా పేర్కొనే ఈ వేడుక రోజున ఉదయం 9 గంటలకు సామూహిక గోపూజ, విష్ణు సహస్రనామ పారాయణం, సంపూర్ణ భగవద్గీత పారాయణం, ధార్మిక ప్రముఖులతో ప్రవచన బోధన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో గీతా ప్రచార సంఘం సభ్యులు ఇల్లూరి రమణ, సింహాద్రి రమేష్, వాసవీ జగన్నాథ గుప్త, ప్రచార కార్యదర్శి ఎస్‌జీ మహాబలేష్, నృత్య శిక్షకురాలు బి.నాగమల్లేశ్వమ్మ, టీటీడీ హెచ్‌డీపీపీ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకుడు మల్లు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నీటి విడుదలపై హర్షం

కర్నూలు న్యూసిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర డ్యాం నుంచి నీటి విడుదల చేయడంపై సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.రామాం జనేయులు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో ముందుగా కురిసిన వర్షాలకు విత్తనాలు వేసుకుని వర్షాభావంతో పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో తుంగభద్ర డ్యాం నుంచి నీటిని విడుదల చేయడం హర్షణీయమన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సీమకు సాగు నీటిని విడదలకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మొహర్రంను ప్రశాంతంగా జరుపుకోవాలి

గూడూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మొహర్రంను ప్రశాంతంగా జరుపుకోవాలని ఇన్‌చార్జి ఎస్ఐ డీవైస్వామి అన్నారు. గురువారం గూడూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మాట్లాడుతూ మొహర్రం సందర్భంగా గ్రా మాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కోడుమూరు: మండలంలో మొహర్రంను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ డీవై.స్వామి అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో మాట్లాడుతూ మొహర్రం వేడుకల్లో గొడవలు, అల్లర్లు సృష్టిస్తే సహించేది లేదన్నారు.

ఓటర్ల జాబితా రూకపల్పనకు సహకరించాలి

కర్నూలు న్యూసిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఓటర్ల జాబితా రూపక ల్పనకు సహకరించాలని కర్నూలు నియోజకవర్గ ఆర్‌వో, కమిషనర్ రవీంద్రబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం కమిషనర్ ఆయన క్యాంపు కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతిని ధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఓటరు నమోదు, తొలగింపు, సవరణలు వంటి మార్పులు చేర్పులకు ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిదులు తమ సూచనలు తెలపవచ్చని సూచించారు. ఓటర్ల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరి ష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా తమ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా తమకు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమవేశంలో తహసీల్దారు రవికుమార్, సూపరింటెండెంట్ సుబ్బన్న, డిప్యూటీ తహసీల్దారు ధనుంజయ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ రవీంద్రబాబు

ఘనంగా భారతీయ క్రైస్తవ దినోత్సవం

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు న్యూసిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ అధ్వర్యంలో కోల్స్ పాఠశాలలో భారతీయ క్రైస్తవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు సెయింట్ థామస్ జీవిత విశేషాలకు సంబంధించిన బ్రోచర్‌ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ రవికుమార్ ఆర్.ప్రసాదరావు, శైలశ్రీ, సరళ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలి

సి.బెళగల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): సామాజిక తనిఖీని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో రాణెమ్మ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉపాధి పనుల్లో అవతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏపీడీ అల్లిపీరా, ఏపీవో రామన్న పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: మండలంలోని గ్రామాల్లో పరిసరాల శుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో రాణెమ్మ పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలి

కర్నూలు కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివా లయం నుంచి జిల్లా కలెక్టర్లతో స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, స్వయం సహాయక సంఘాల మైక్రో క్రెడిట్ ప్లాన్ తదితర అంశాలపై విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇన్‌చార్జి కలెక్టర్ బి.నవ్య, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, సీపీవో హిమప్రభాకర్ రాజు, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి పాల్గొన్నారు.

రగ్బీ క్రీడాకారిణికి చేయూత

కర్నూలు స్పోర్ట్స్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి జూనియర్ రగ్బీ పోటీలకు ఎంపికైన రగ్బీ క్రీడాకారిణి శృతికి చేయూతనిచ్చారు. గురువారం స్థానిక స్పోర్ట్స్ హైక్వాలిటీ అవుట్ డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మాజీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ మేజిస్ట్రేట్ బీటీ అనూరాధ క్రీడాకారిణి శృతికి చేయూతనిచ్చారు. ఈనెల 7, 8 తేదీల్లో ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరిగే జాతీయ స్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: మాజీ ఎంపీ

వన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేశ్ అన్నారు. గురువారం స్థానిక ఎన్ఆర్‌పేట లోని భాష్యం ఇంగ్లీష మీడియం పాఠశాలలో వన మహోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీజీ వెంకటేశ్ హాజరై విద్యార్థులు చేపట్టిన ర్యాలీని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ఓర్వకల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఈనెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ, ఆటో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ అన్నారు. గురువారం ఓర్వకల్లులోని ప్రజా సంఘాల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ఓర్వకల్లు మండల సీఐటీయూ కార్యదర్శి శ్రీధర్ హాజరయ్యారు. ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్, సీఐటీయూ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రవాణా చట్టాల మార్పులను వ్యతిరేకిస్తూ ఈనె 9న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. అనంతరం సీఐటీయూ మండల అధ్యక్షుడిగా నాగభూ షణం, ఉపాధ్యక్షులుగా ప్రతాప్, రమణ, అశోక్, మండల ప్రధాన కార్యదర్శిగా షాజహాన్, సహాయ కార్యదర్శులుగా రామకృష్ణ, మధు, మురళి, లింగమూర్తి, కోశాధికారిగా నజీర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

హైరిస్క్ గర్భిణులను ముందుగా గుర్తించాలి

కర్నూలు హాస్పిటల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గర్భిణుల్లో హైరిస్క్ వారిని ముందుగా గుర్తించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ పి.శాంతికళ వైద్యులను ఆదేశించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీలో ప్రాథమిక రోగ్య కేంద్రాల వైద్యులకు హైరిస్క్ గర్భిణుల సేవలపై అర్మాన్ సంస్థ ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో ప్రారంభించారు. గర్భిణులు అని నిర్ధారణ చేసిన వెంటనే బీపీ, షుగర్, రక్తపరీక్షలు నిర్వహించాలన్నారు. తర్వాత రెఫరల్ ఆసు పత్రుల్లో థైరాయిడ్ స్కానింగ్ పరీక్షలను చేయాలన్నారు. హైరిస్క్ గర్భిణులను ముందుగానే రెఫలర్ ఆసుపత్రులకు పంపించి సురక్షిత కాన్పులు అయ్యేలా కృషి చేయాలన్నారు. డాక్టర్ రోహిణీ, డా.భావన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గర్భిణుల్లో ప్రమా దకర పరిస్థితులను తెలుసుకుని క్షేత్ర స్థాయి నుంచి స్పెషలిస్టు స్థాయి వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డీఐవో డా.నాగప్రసాద్, ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డా.మహేశ్వర్ ప్రసాద్, సంచార చికిత్స జిల్లా నోడల్ ఆఫీసర్ డా.రఘు, డీపీఎంవో డా.ఉమా, డీపీవో విజయరాజు, ఎస్‌వో హేమసుందరం, డీపీహెచ్‌ఎన్‌వో అన్న పూర్ణ, డెమో శ్రీనివాసులు శెట్టి పాల్గొన్నారు.

మద్దికెర జగనన్న కాలనీలో మురుగు కుంట

మురుగుతో అవస్థ

తుగ్గలి మండలం ఎద్దులదొడ్డి గ్రామంలో రోడ్డుపై పారుతున్న మురుగు

మద్దికెర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కొండమ్మ బావి సమీపాన జగనన్న కాలనీలో మురుగుతో కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయడంతో 40 మంది లబ్ధిదారులు గృహాలు నిర్మించుకున్నారు. అయితే గ్రామంలోని మురుగునీరంతా జగనన్న కాలనీలోకి చేరుతుండటంతో దుర్వాసన వస్తోందని తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ గుంతలను పూడ్చివేయిస్తామని తెలిపారు.

తుగ్గలి: మండలంలోని ఎద్దులదొడ్డి గ్రామంలో మురుగు రోడ్డుపై పారుతోంది. గ్రామంలో దాదాపు 3 వేల మంది నివసిస్తున్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు ఉన్నా శుభ్రం చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాగునీటి కొళాయిలు మురుగు కాలువల్లో ఉండటంతో నీరు కలుషితం అవుతుందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేయించాలని, తాగునీటి కొళాయిలను మురుగు కాలువల నుంచి తొలగించాలని కోరుతున్నారు.

వైసీపీ అంగన్‌వాడీ విభాగ కార్యదర్శిగా జ్యోతిలత

మద్దికెర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతిలతను వైసీపీ జిల్లా అంగన్‌వాడీ విభాగం కార్యదర్శిగా ఎంపిక చేశారు. జ్యోతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు. తనను ఎంపిక చేసినందుకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే. శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి లోకేశ్ దృష్టికి సమస్యలు

దేవనకొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి దేవనకొండ సమస్యలను తీసుకెళ్లినట్లు టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున అన్నారు. ఈ మేరకు గురువారం మంగళగిరిలో మంత్రిని కలిశానని, హంద్రీనీవా పెండింగ్ పనులు పూర్తి చేయాలని, దేవనకొండ జడ్పీ పాఠశాలకు ఆట స్థలం, పొట్లపాడు వద్ద హంద్రీపై వంతెన ఏర్పాటు సమస్యలు లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

మంత్రి లోకేశ్‌తో మల్లికార్జున

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

వెల్దుర్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో సుహాసినమ్మ ఆదేశించారు. గురువారం మండలంలోని కలగొట్ల, కృష్ణాపురం, పుల్లగుమ్మి, రామళ్లకోట గ్రామాల్లో చెత్త సేకరణ వాహనాలను పరిశీలించారు. అనంతరం గ్రావస్థులకు ఐవీఆర్ఎస్ కాల్స్, తడి, పొడిచెత్త పై అవగాహన కల్పించి, కరపత్రాలు పంపిణీ చేశారు. రోడ్లపై మురుగు ప్రవహించ కుండా చర్యలు తీసుకోవాలని సర్పంచులకు సూచించారు. కలగొట్ల సర్పంచ్ మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాలు ఇస్తున్న ఎంపీడీవో

దీక్షను విరమించిన మహిళలు

మహిళలకు నిమ్మరసం ఇస్తున్న వీఆర్వో

ఆస్పరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్ హామీ మేరకు కైరుప్పల గ్రామ మహిళా రైతులు సామూహిక దీక్షలను గురువారం విరమించారు. కైరుప్పల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 578లో ఉన్న 23.75 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగుచేస్తున్న దళిత మహిళ రైతులకు పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో కలెక్టర్, పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ ఆదేశాల మేరకు వీఆర్వో ఈరన్న మహిళా రైతులకు నిమ్మరసం అందజేసి సామూహిక దీక్షలను విరమింపజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

వీరభద్రగౌడ్‌ను సన్మానిస్తున్న సీడీపీవో నరసమ్మ

ఆలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఐసీడీఎస్ సీడీపీవో నరసమ గురువారం వీరభద్రగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

సొసైటీల అభివృద్ధికి కృషి

తుగ్గలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సొసైటీల అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్పా వేణుగోపాల్ అన్నారు. గురువారం పత్తికొండలో టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్యాంబాబుకు సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని, బాధ్యతలను నిర్వహించి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వేణుగోపాల్

ప్రజా సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

పత్తికొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శ్యాంబాబు అన్నారు. గురువారం చందోలి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు నిర్వహించారు. వృద్ధులు, మహిళలు, రైతులను పలకరిస్తూ ముందుకుసాగారు. పింఛన్ పెంచామని, కుటుంబంలోని పిల్లలందరికీ తల్లికివందనం వర్తింపజేశామన్నారు గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. రైతుల కోసం కనకదిన్నె గ్రామం వద్ద టమోటా జ్యూస్‌ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని, హంద్రీనీవాద్వారా సాగునీరు అందిస్తామ న్నారు. సాంబశివారెడ్డి, ప్రమోద్‌కుమార్ రెడ్డి, బత్తిని లోక్‌నాథ్, కడవలసుదాకర్, బిటిగోవిందు, చందోలి తిరుపాల్, సింగిల్‌విండో అధ్యక్షుడు రంగప్ప, రాంరెడ్డి, బంగారప్ప,సూరి, ఎంపీటీసి తలారి లక్ష్మి, కాశీ, సుదాకర్, బాలన్న పాల్గొన్నారు.

ఆలూరులో అభివృద్ధి శూన్యం

● హొళగుంద-ధణాపురం రోడ్డుపై వరినాట్లు వేసిన ఎమ్మెల్యే విరుపాక్షి

రోడ్డుపై వరినాట్లు వేస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

హొళగుంద, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆలూరులో అభివృద్ధి శూన్యమని, రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గం పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షి ధ్వజమెత్తారు. గురువారం హొళగుంద - ధణాపురంకు ఆర్ అండ్ బీ రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఆలూరులో వైసీపీ గెలవడంతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయకుండా కక్షసాధింపుకు పాల్పడుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం డబుల్ రోడ్డు మంజూరు చేయగా, కూటమి ప్రభుత్వం టెండర్లను రద్దుచేసిందన్నారు. ఎన్నికల్లో గెలిస్తే మోదీ నుంచి నిధులు తెస్తానని గొప్పలు చెప్పిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి హామీలు ఏమయ్యాయని ఎమ్మెల్యే ప్రశ్నించారు. షఫీ యుల్లా, ఎస్‌కే గిరి, కోగిలతోట శేషప్ప, ఇమ్రాన్, సింధూ వాళం కృష్ణయ్య, పెద్దహ్యాట శేఖర్, అంబ్రెష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం ఎక్కడ?

ఆలూరు: పాఠశాలలు ప్రారంభించి 17 రోజులైనా విద్యార్థులకు యూనిఫాం ఎక్కడ? అని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఆలూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల-1ను పరిశీలించారు. పభుత్వం ఇచ్చిన స్కూల్ బ్యాగులు నాసిరకంగా ఉండటంతో అప్పుడే తెగిపోయాయన్నారు. నాగప్ప, వీరేష్, నాగేంద్ర, నాగేష్, వరుణ్, కురువ రాజు, తిక్కస్వామి తదితరులు పాల్గొన్నారు.

విధ్వంసం నుంచి వికాసం వైపు..

● మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, ధర్మవరం సుబ్బారెడ్డి

మాట్లాడుతున్న పరిశీలకుడు ధర్మవరం సుబ్బారెడ్డి

ఆదోని, జూలై 3(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపుగా నడిపిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి మీనాక్షినాయుడు, పరిశీలకుడు ధర్మవరపు సుబ్బారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఒకటో వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీలేదని ఆరోపించారు. కౌన్సి లర్ పార్వతి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, భాస్కర్‌రెడ్డి, భూపాల్‌చౌదరి, మారుతినాయుడు, శ్రీకాంత్‌రెడ్డి, వాల్మీకి వెంకటేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

ఉప్పర్లపల్లిలో కరపత్రాలు ఇస్తున్న తుగ్గలి నాగేంద్ర

తుగ్గలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు చేస్తూనే సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు, సొసైటీ అధ్యక్షుడు అప్పా వేణుగోపాల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉప్పర్లపల్లిలో సుపరిపాలన తొలి అడుగు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా పరిపాలన అందిస్తారన్నారు. తిరుపాల్ నాయుడు, శివరాముడు చౌదరి, మిద్దె వెంకటేశ్ యాదవ్, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు గౌడు, మనోహర్, ప్రసాద్, విశ్వనాథ్, లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

హొళగుంద, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మొహరం వేడుకల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హొళగుంద ఎస్‌ఐ దిలీప్ కుమార్ హెచ్చరించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు గురువారం రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ దిలీప్ కుమార్

పన్నులను వసూలు చేయండి

హాలహర్వి, జూలై 3(ఆంధ్రజ్యోతి): బకాయి ఉన్న నీటి పన్నులను వెంటనే వసూలు చేయాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. గురువారం వీఆర్వోల సమావేశంలో మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వెనుకబడిన వారికి మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు.

పనులను పూర్తి చేయాలి

ఆదోని టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ ఆసుపత్రుల సలహా సంఘం మాజీ సభ్యుడు నసీరుద్దీర్ పటేల్ కోరారు. గురువారం మాట్లాడుతూ రాంజల చెరువు ప్రాంతంలో బాల, బాలికల వసతి హాస్టల్ భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయన్నారు. కర్నూలు సమీపంలోని పంచలింగాల వద్ద రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులు స్థంభించి పోయాయన్నారు. నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసేలా చూడాలని కోరారు.

గిరిజన సమస్యలు పరిష్కరిస్తా

ధ్రువీకరణ పత్రం తీసుకుంటున్న వెంకటపతి

తుగ్గలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల సమస్యలను పరిష్కరించి, వారి అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సలహా మండలి సభ్యుడు వెంకటపతి అన్నారు. గురువారం అమరావతిలో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ మల్లికార్జున నాయక్ వద్ద ప్రపమాణస్వీకారం చేసి, ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో పర్యటించి, సమస్యలను తెలుసుకుని రాష్ట్ర మంత్రులు, సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు.

ప్రైవేటు పాఠశాలల బంద్

ఆలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విద్యాహక్కు చట్టంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా గురువారం ఆలూరులో చేపట్టిని ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గురునాథ్, ఆలూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు విజయ్‌రాజ్, కమలసాబ్ మాట్లాడుతూ నిజమైన పేద విద్యార్థులను ఎంపిక చేసి పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రి నిమ్మలను కలిసిన 'వైకుంఠం'

ఆలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జలవ నరుల మంత్రి నిమ్మల రామానాయుడిని టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి కలిశారు. గురువారం విజయవాడలో మంత్రితో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమ నిర్వహణపై చర్చించారు. వేదవతి, నగరడోణ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని కోరినట్లు వారు తెలిపారు.

మంత్రితో మాట్లాడుతున్న వైకుంఠం దంపతులు

చెరువులను నీటితో నింపాలి

మద్దికెర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా నీటితో చెరువులను నింపాలని మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన పారా విశ్వనాథ్ కోరారు. గురువారం ఉరవకొండ పట్టణంలో మంత్రి మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతి పత్రం ఇచ్చారు. పత్తికొండను అభివృద్ధి చేసేందుకు మాజీ డిప్యూటీ సీఎం కేఈ, ఎమ్మెల్యే శ్యాంబాబు కృషి చేస్తున్నారనీ, సహకారం కావాలన్నారు.

మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి వినతి పత్రం ఇస్తున్న పారా విశ్వనాథ్

హంద్రీ నీవా లైనింగ్ పనుల్లో అవకతవకలు

పనులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

పత్తికొండ టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): హంద్రీ నీవా ప్రధాన కాలువ లైనింగ్ పనుల్లో అవినీతి చోటుచేసుకున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి ఆరోపిం చారు. గురువారం హోసూరు సమీపంలో పనులను పార్టీ నాయకులు పరిశీలించారు. నాసిరకం పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పత్తికొండ-గుంతకల్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు ఆందోళనకారులకు నచ్చజెప్పి ఆందోళన విరమించారు. దస్తగిరి, గంగన్న, నాయకులు రవిచంద్ర, ఖాసిం, రమేష్, డీవైఎఫ్ఐ నాయకులు రాజశేఖర్, రంగప్ప, తిమ్మన్న పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ఆలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకుడు నారాయణ స్వామి డిమాండ్ చేశారు. గురువారం ఎంఈవో కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. తల్లికి వందనం నిధులతో వేతనాలు చెల్లించాలన్నారు. అనంతరం ఎంఈవో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందించారు.

ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Yemmignaur. I issue the following notice to general public. My Clients intends to grant loan to **Tumula Nagamani W/o Dileep Kurmar R/o H.No: 1/86, Ratana Village, Thuggali Mandal, Kurnool District.** by keeping the below mentioned property of him as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Item No:1 The open site situated within the registration district of Kurnool sub registration district of Yemmiganur, within the village limits of Jutur whith the following particulars; Bearing Plot No: **3** in Survey Number : 707/1 Paiki, **total extent of 62.5 Square yards.** Plot No. 3 Measurements: **East to West:** 18.75 Feet, **North to South:** 30 feet, **Total Extent: 62.5 Square yards.** Plot No.3 **Boundaries: East:** Plot no. 4, **West:** Plot No. 2, **North:** Rastha **South:** Sarkar Gopal land.

Item No:2 The open site situated within the registration district of Kurnool sub registration district of Yemmiganur, within the village limits of Pathikonda whith the following particulars; Bearing Plot No: 110 in Survey Number : 283-2 Paiki, **Measurements: East to West:** 15 Feet, **North to South:** 42 feet, Total Extent: 70 Square yards. **East:** Plot no. 111, **West:** Plot No. 109, **North:** 20 feet width road, **South:** Executant Remaining land.

M.JAGADISWAR GOUD
Advocate, Yemmiganur.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పత్తికొండటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రజలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో కవిత, డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు కోరారు. గురువారం పట్టణంలో కాలనీల్లో పర్యటించి అవగాహన కల్పించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ఇంటి వద్దకు వచ్చే చెత్త వాహనాలను అప్పగించాలని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

మద్దికెర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ విజయకుమార్ నాయక్ సూచించారు. గురువారం జడ్పీ బాలుర పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్లకు వచ్చే మెసేజ్‌లు వచ్చి ఓటీపీలు చెప్పమని అపరిచితులు అడిగితే చెప్పకూడదన్నారు. బ్యాంకులకు సంబందించి ఓటీపీ నెంబర్లు చెప్పమని, బ్యాంకు సిబ్బంది అడగరని తెలిపారు. హెచ్ఎం మోహన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

వెల్దుర్తి: విద్యార్థులు మత్తుపదార్థాల జోలికి వెళ్లవద్దని కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం రామళ్లకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికల సంరక్షణ, సైబర్ నేరాల పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు.

డెంగీ నివారణకు కృషి చేయాలి

ఆదోని అగ్రికల్చర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డెంగీ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నెహ్రూమెమోరియల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఫయాజుద్దీన్ సూచించారు. గురువారం పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ మాస ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకుంటే దోమలు వ్యాప్తిచెంది డెంగీ సోకే అవకాశం ఉందని, చుట్టుపక్కల, తొట్లు, పూల కుండీల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడాలని సూచించారు. ఎంపీహెచ్ఏలు చంద్రశేఖర్, అరుణ, ఫరీన్, ఉపాధ్యాయులు సునీల్, రాజ్కుమార్, మల్లికార్జున పాల్గొన్నారు.

బడి బస్సులను నడపండి

● ఆర్టీసీ డిపో వద్ద విద్యార్థుల ధర్నా

డిపో వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ఆదోని అగ్రికల్చర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల సమయానికి బడిబస్సులు నడపాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరారు. కౌతాళం మండలం కామవరం, ఉరుకుంద, ఓబులాపురం, చిరుతపల్లి, మల్లన్న హట్టి, చూడి తదితర గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆదోని ఆర్టీసీ డిపో వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. సమస్యను సబ్ కలెక్టర్‌కు విన్నవించినా పరిష్కారం కాలేదని సమస్య పరిష్కరిస్తామని ఆర్టీసీ అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

సచివాలయం తెరిచేదెప్పుడు?

తాళాలు వేసి ఉన్న సచివాలయం

పత్తికొండ టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నహుల్తి గ్రామ సచివాలయం గురువారం ఉదయం 11:30 గంటలు దాటినా తెరుచుకోలేదు. చిన్నహుల్తి, పెద్దహుల్తి గ్రామాలు ఈ సచివాలయం పరిధిలో ఉన్నాయి. వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, వేల్ఫేర్, కంప్యూటర్ ఆపరేటర్, ఇంజనీర్, అగ్రికల్చర్, వెటర్నరీ, మహిళా పోలీస్, ఏఎన్ఎంలు విధులు నిర్వర్తిస్తున్నారు. ఒక్కరూ రాకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరిగారు. అనంతరం ఓ ఉద్యోగి మాత్రమే రావడంతో ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. ఈ విషయమై పత్తికొండ ఎంపీడీవో కవితను వివరణ కోరగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు: డీఎస్పీ

మాట్లాడుతున్న డీఎస్పీ ఉపేంద్ర

గోనెగండ్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అని డీఎస్పీ ఉపేంద్రబాబు అన్నారు. గురువారం గోనెగండ్లలోని హెచ్. కైరవాడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. మనం కన్న కలలను సాకారం చేసుకునేందుకు ఎదురయ్యే కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని పోరా డాలన్నారు. పెద్దలను గౌరవించడం అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిని మహిళల కోసం ఉన్న చట్టాలను తెలుసుకోవాలని, మూఢనమ్మకాలను నమ్మరాదని అన్నారు. కార్యక్రమంలో సీఐ విజయభాస్కర్, టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, రాజేష్, గురునాథ్‌రెడ్డి, ఉలిసెప్ప, పెద్దయ్య, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు: డీఎస్పీ

మంత్రాలయం/ కోసిగి జూలై 3(ఆంధ్రజ్యోతి): కులమతాలకు అతీతంగా గ్రామాల్లో మొహర్రం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అల్లర్లు సృష్టిస్తే కఠినచర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఉపేంద్రబాబు హెచ్చరించారు. గురువారం రాత్రి మంత్రాలయం మండలంలోని రచ్చుమర్రి, మండల కేంద్రమైన కోసిగితో పాటు పల్లెపాడు గ్రామంలో మొహర్రం తో పాటు పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కోసిగిలోని కడాపాలెం కింద మారెమ్మవ్వ దేవాలయం వద్ద ప్రజలతో సమావేశం నిర్వహించారు. కేసులు నమోదు, శాంతిభద్రతలు అదు పు, కర్ణాటక మద్యం, మహిళా చట్టాలు, సైబర్‌నేరాలు అంశాలపై మాట్లాడారు. గ్రామాల్లో బందబస్తుకు వచ్చే పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో సీఐలు రామాంజులు, మంజునాథ్, ఎస్ఐలు విజయకుమార్, హనుమంతరెడ్డి, పోలీసులు బంగారయ్య, నరసింహులు, రామాంజినేయులు, శివ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రీనిధి' రికవరీ పెంచాలి

డీఆర్‌డీఏ పీడీ వైపీ రమణారెడ్డి

మాట్లాడుతున్న వైపీ రమణారెడ్డి

కోసిగి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పొదుపు సంఘంలో సభ్యులు తీసుకున్న శ్రీనిధి రికవరీలో మండలం చాలా వెనుకబడి ఉందని, వీబీకేలు శ్రీనిధి రికవరీని పెంచాలని డీఆర్‌డీఏ పీడీ వైపీ రమణారెడ్డి అన్నారు. గురువారం కోసిగిలోని శ్రీశక్తి భవనంలో ఏపీఎం సత్యమ్మ అధ్యక్షతన వీబీకేల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీడీ రమణారెడ్డి, డీపీఎం ఐబీ నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ పొదుపు సంఘంలో సభ్యులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. శ్రీనిధి ద్వారా మహిళలకు ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు వారి కుటుంబానికి అండగా ఉండాలన్నదే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ మహిళా అధ్యక్షులు, సీసీలు, వీబీకేలు తదితరులు ఉన్నారు.

వైసీపీలో మండల వాసులకు కీలక పదవులు

నందవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన పలువురికి వైసీపీలో కీలక పదవులు లభించాయి. నాగలదిన్నెకు చెందిన కె రమేష్‌కు వైసీపీ జిల్లా బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా గురువారం నియమించారు. ముగతి గ్రామానికి చెందిన గొల్ల సూరికు జిల్లా దివ్యాంగుల విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా, దేవపాల్‌కు జిల్లా యువజన విభాగ ప్రదాన కార్యదర్శిగా, గిర్ని చాంద్‌బాషకు జిల్లా పంచాయతీ విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇందుకు సహకరించి ఎంపిక చేసిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టారేణుకకు, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు

ఎమ్మిగనూరు రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పశ్చిమ ప్రాంతంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్‌చౌదరి, రాష్ట్ర అధ్యక్షుడు నాగమధుయాదవ్ అన్నారు. గురువారం గుంటూరులో జరిగిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర స్థాయి సమావేశానికి హాజరై వారు మాట్లాడారు. పశ్చిమ ప్రాంతంలోని విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతియేటా అతి, అనావృష్టి కారణంగా విద్యార్థులు ఫీజులు కూడా కట్టలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారని, ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్లేలా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కారాదన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వీరేష్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

భారీ వర్షం

గంగులపాడులో పొలాల్లో నిలిచిన నీరు

ఎమ్మిగనూరు రూరల్/ పెద్దకడుబూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పలుచోట్ల గురువారం భారీవర్షం కురిసింది. పది రోజులుగా వర్షాలు లేకపోవడంతో పత్తితో పాటు ఇతర పంటలను సాగు చేసిన రైతులు ఇబ్బందులకు గురయ్యారు. మరో ఐదు రోజుల పాటు వర్షాలు లేకపోతే తాము సాగు చేసిన పంటలు ఎండిపో యే పరిస్థితి ఉందని దిగులు చెందారు. అయితే వరుణ దేవుడు కరుణించడంతో అన్నదాతల కళ్లల్లో ఆనందం నెలకొంది. ఎమ్మిగనూరు మండలంలో 38.6 మీ.మీ వర్షం, పెద్దకడుబూరు మండలంలో 43.6 మి.మీ వర్షాపాతం నమోదైంది. దీంతో రైతన్నలు పంట పొలాల పనుల్లో నిమగ్నమయ్యారు.

ఊరంతటికి ఒక్కటే బోరు

చిన్నభోంపల్లిలో తోపుడు బండ్లలో ఖాళీ బిందెలు

కోసిగి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఊరంతటికి కలిపి ఒక్కటే బోరు ఉంది. మండలంలోని చిన్నభోంపల్లి గ్రామానికి ఊరి చివరన ఉన్న బోరు ద్వారానే ప్రజలు తాగునీటిని తెచ్చుకుంటున్నారు. ఆ బోరు ద్వారానే గ్రామం మొత్తం నీటి దాహార్తిని తీర్చుకుంటోంది. నాలుగేళ్ల నుంచి తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఏర్పడినా గ్రామ సర్పంచ్, పంచాయతీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సుమారు 2,500 మంది జనాభా,

తోపుడు బండ్ల నుంచి బిందెల్లో తాగునీరు తీసుకెళ్తున్న మహిళ

800 కుటుంబాలు ఉన్నాయి. ఒకటే తాగునీరు బోరు ఉండటంతో పనులు మానుకుని తాగునీటి కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తోపుడు బండ్లు, బైకుల్లో తాగునీటిని తీసుకెళ్తున్నామని, పనికి వెళ్లి వచ్చిన తర్వాత కూడా రాత్రివేళలో నీరు తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చిన్నభోంపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని నివారించి కొత్త బోర్లు ఏర్పాటుచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తాగునీటి ఎద్దడి తీరుస్తాం

చిన్నభోంపల్లి గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉన్న మాట వాస్తవమే. తాగునీటి సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నాను. ఆ గ్రామంలో నెలకొన్న ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తాం

• ఈశ్వరయ్య స్వామి, ఇన్‌చార్జి ఎంపీడీవో, కోసిగి

పనులు మానుకోవాల్సిందే

తాగునీరు కావాలంటే ఆ రోజు పనులు మానుకోవాల్సిందే. గ్రామంలోని వందల మంది ఒకే తాగునీటి ట్యాంకు వద్ద నీటి కోసం నిలబడుతున్నారు. మనవంతు రా వాలంటే ఎన్ని గంటలు అవుతుందో తెలియదు. ఇప్పటికైనా తాగునీటి సమస్యను పరిష్కరిం చాలి.

• పిక్కిలి పెద్ద హుశేనీ, గ్రామస్థుడు, చిన్నభోంపల్లి

కొత్త తాగునీటి బోర్లు వేయాలి

గ్రామంలో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. నాలుగేళ్ల నుంచి సర్పంచ్, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. కూటమి ప్రభుత్వమైనా కొత్త బోర్లు వేసి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి.

• గొర్ల భీమరాయుడు, గ్రామస్థుడు,చిన్నభోంపల్లి

చట్టాలపై అవగాహన తప్పనిసరి

మాట్లాడుతున్న ఎస్ఐ శివాంజల్

మంత్రాలయం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన తప్పనిసరి అవని ఎస్ఐ శివాంజల్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళలు చట్టాలు, సైబర్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే నేరాలకు దూరంగా ఉంటారన్నారు. అధ్యాపకులు శ్రీనివాసులు, మద్దిలేటి, మల్లన్న, ప్రభాకర్, జీవనంద్‌పాల్, రామకృష్ణ పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడిగా మహబూబ్‌బేగ్

ఎమ్మిగనూరు టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడిగా మహబూబ్ బేగ్‌ను ఎన్నుకున్నారు. .ఈ సందర్భంగా గురువారం ఆయన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి బుట్టా రేణుక, సీనియర్ బుట్టా నీలకంఠకు కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీ నాయకులు మహబూబ్ బేగ్‌ను పూలమాలతో ఘనంగా సన్మానించారు. వైసీపీ మహిళా విభాగం కర్నూలు జిల్లా సెక్రటరీగా పెద్దమర్రివీడు సర్పంచ్ మాధవి, కనకవీడు నడిపి షేక్‌సాబ్ వైసీపీ మైనార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా, వైసీపీ జిల్లా సోషల్ మిడి యా వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ మహమ్మద్ సయ్యద్ చాంద్‌ను ఎంపిక చేశారు.

కాశీంవలికి సన్మానం

నందవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): టీడీపీ మండలకన్వీనర్‌గా ఎంపికైన మాచాపురం కాశీంవలికి గురువారం జనసేన పార్టీ మండలాధ్యక్షుడు ఎల్లప్ప ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సరైన నాయకుడిని ఎన్నికల్లో గెలిపించుకున్న గ్రామ కమిటీ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని ఆకాంక్షించారు. జనసేన కార్యకర్తలు అంజి, చంద్ర, ఇర్ఫాన్, జలాల్ బాషా, ఆదిల్, బంగారి, శంకర్, భాస్కర్, గోవిందు పాల్గొన్నారు.

ఐఎంఏ ఎమ్మిగనూరు అధ్యక్షులుగా శిల్పా

ఐఎంఏ ఎమ్మిగనూరు శాఖ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు

ఎమ్మిగనూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణ ఐఎంఏ అసోషియేషన్ అధ్యక్షులుగా డా.శిల్పాను సభ్యులు ఎన్నుకున్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన అసోసియేషన్ సమావేశంలో గత అధ్యక్ష కార్యదర్శులు డా గౌడప్ప, డా మాలకొండయ్య స్థానంలో కొత్తగా అధ్యక్షులుగా డాక్టర్ శిల్పాను, కార్యదర్శిగా డా.కార్తీక్‌ను ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను అసోసియేషన్ సభ్యులు అభినందించారు. ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించట ంతో పాటు సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. నాయకులు డా.గౌడప్ప గౌడ్, డా. మాలకొండయ్యలు పాల్గొన్నారు.

ఎరువుల కొరతను తీర్చాలి

ఎమ్మిగనూరు టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): రైతులకు ప్రభుత్వం ఎరువుల కొరత తీర్చాలని వైసీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గడ్డం నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మాసం ఆరంభంలో విస్తారంగా కురిసిన వర్షాల నేప థ్యంలో ఖరీఫ్ పంటల సాగుకు రైతులు సిద్ధమయ్యారన్నారు. అనేక షాపుల వద్ద యూరియా అందు బాటులో లేకపోవడం, కొన్ని చోట్ల కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తాము అనే నిబంధన విధించడం దారుణమన్నారు.

స్వర్ణ రథంపై ప్రహ్లాదరాయలు

స్వర్ణ రథంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు స్వర్ణరథంపై విహరించారు. రాఘవేంద్రస్వామి సజీవ సమాధి పొందిన అషాడ అష్టమి గురువారం శుభదినంను పురస్కరించుకుని శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో బృందావనానికి విశేష పూజలు నిర్వహించి శోభాయమానంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళ వాయిద్యాల, విద్యుత్ దీపాల మధ్య స్వర్ణ రథంపై ప్రహ్లాదరాయలను అధిష్టించి పీఠాధిపతి మహా మంగళహారతులిచ్చారు. భక్తుల హర్షధ్వనాల మధ్య ఆలయ ప్రాంగణ ం చుట్టూ ఊరేగించారు.ఉత్సవ మూర్తికి ఊంజల సేవ నిర్వహించారు. మఠం పీఠాధిపతి భక్తులకు ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

మంచాలమ్మకు సుగంధ ద్రవ్యాలతో విశేషాభిషేకం: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో వెలసిన గ్రామదేవత మంచాలమ్మ దేవతకు మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు సుగంధ ద్రవ్యాలతో విశేషాభిషేకం నిర్వహించారు. మఠం పీఠాధిపతి ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్మలవిసర్జనం, క్షీరాభిషేకం, కుంకుమ సేవ, సుగంధ ద్రవ్యాలతో విశేష పంచామృతాభిషేకం చేసి పసుపు, గంధం, పట్టుచీర, బంగారు, వెండి ఆభరణాలతో పాటు బెంగళూరు నుంచి తెచ్చిన వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. పీఠాధిపతి మహా మంగళహారతులిచ్చారు. వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన భక్తులు నదిలో పుణ్యస్నానాలు ఆచరించి మంచాలమ్మను దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

ముగిసిన ధార్మిక పర్యటన: మంత్రాలయంరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ధార్మిక పర్యటన ముగించుకుని గురువారం ఉదయం మంత్రాలయంకు చేరుకున్నారు. గతనెల 19వ తేదీన తన శిష్యబృందంతో కలసి బెంగళూరు, కుంభకోణం, చెన్నై, శ్రీరంగం, కన్యకుమారి, తాంజాహూరు, ఉడిపి, పూణే వంటి పట్టణాలకు బయలుదేరి వెళ్లారు. దాదాపు 15రోజుల పాటు పూజలుచేసి, పూర్వపు పీఠాధిపతుల ఉత్సవాలను నిర్వహించి అక్కడి భక్తులను ఆశీర్వ దించారు. ధార్మిక పర్యటన ముగించుకొని మంత్రాలయానికి చేరుకున్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి రాముడు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు నాగరాజు, ఇస్మాయిల్, కేశన్న, ఖాజా, విక్రమ్, సురేష్ పాల్గొన్నారు.

రోజూ వ్యాయామం చేయాలి

ఫిజియోథెరపీపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఎమ్మిగనూరు రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రతి రోజు ఉదయాన్నే గంటపాటు వ్యాయామం చేస్తే రోజంతా మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉంటారని ఫిజియోథెరపీ వైద్యులు మహేష్, వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో రెవెన్యూ సిబ్బందికి ఫిజియోథెరపీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తహసీల్దార్ శేషఫణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు నిత్యం వివిధ రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతుంటారన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్‌లో ఎక్కువ సేపు మాట్లాడాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. దీంతో మానసిక ఒత్తిడికి గురవుతారని, ఆ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డీటీ వీరేంద్రగౌడ్‌తో పాటు మండలంలోని వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

చేనేతలు సొసైటీలు ఏర్పాటు చేసుకోవాలి

ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి

ఎమ్మిగనూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికులు ప్రతి ఒక్కరూ గుర్తింపు కార్డులు తీసుకొని సొసైటీలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కుర్ణి కమ్యూనిటీ హాల్‌లో చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్కులో చేనేత కళాకారులకోసం ప్రభుత్వం 25 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. చేనేతలు సొసైటీలుగా ఏర్పడితే వారికి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చి తగిన వసతులు ఏర్పాటు చేయటంతో పాటు సబ్సిడీలపై ముడి సరుకు అందజేస్తుందన్నారు. చేనేతల సొసైటీల ఏర్పాటుపై ఈనెల 11న మరోసారి సమావేశం నిర్వహిస్తామన్నారు. సొసైటీ కార్యదర్శి అప్పాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లయ్య, టీడీపీ చేనేత విభాగం నాయకులు మిన్నప్ప, శివశంకర్, బుగిడే నాగరాజు,రామలింగప్ప, మాస్టర్ వీవర్స్ రంగస్వామి, నజీర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు మహేష్‌లు పాల్గొన్నారు.

నెరవేరని హామీలతో మోసం: బీఎస్పీ

ఎమ్మిగనూరు రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం నెరవేరని హామీలతో ప్రజలను మోసం చేస్తుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుదిపి సామేలు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు జిల్లా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా గుదిపి సామేలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీఎస్పీ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి మంచాల లక్ష్మీనారాయణ, ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రామలింగ తెలిపారు. ఈ సందర్భంగా వారు నియామక పత్రాన్ని సామేలుకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఎస్పీ అధికారంలోకి వస్తే బహుజనులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి గాడి అరుణ్‌కుమార్, ఆరెకంటి నాగరాజు, మోహన్, ఫయాజ్‌బాషా, హంద్రీ బంగారప్ప, హనుమన్న పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి

• టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, జూలై 3(ఆంధ్రజ్యోతి): చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కల్లుదేవకుంటలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రాఘవేంద్రరెడ్డికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు వేసి, శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, జిల్లాఅధికార ప్రతినిధి చావిడి వెంకటేశ్, వరదరాజులు, కంసాలి నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్లు డిసీ తిమ్మప్ప, నగేష్, టీడీపీ నాయకులు రాగన్న, మల్లయ్య, భీమయ్య, మహేష్‌నాయుడు పాల్గొన్నారు.

టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి

గోనెగండ్ల: టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ఆ పార్టీ మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు అన్నారు. గురువారం గోనెగండ్లలో 246బూత్ ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఫకృద్దీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే..

ఎమ్మిగనూరు: కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 19వ వార్డులో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమపథకాలు, అభివద్ధి పనుల గురించి వివరించారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు శ్రీరాములు, టీడీపీ పట్టణ అధ్యక్షులు మహేష్, కౌన్సిలర్లు రామదాసు గౌడ్, నాయకులు యుకే వీరేంద్ర, వెంకటేశ్, రాములు పాల్గొన్నారు.

నందవరం: ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే అది టీడీపీతోనే సాధ్యమని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ ఈరన్నగౌడు అన్నారు. గురువారం మండలంలోని ముగతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు గురించి ప్రజలకు వివరించారు. మాజీ సర్పంచ్ బాలరాజు మాజీ ఉపసర్పంచ్ తాయన్నయాదవ్, గుగ్గిరి నరసింహులు, సుభాష్, కొండరెడ్డి, కడుబూరి, బోచ్చు రంగన్న, ప్రసాద్, కౌలుట్లయ్య పాల్గొన్నారు.

పెద్దకడుబూరు, ముగతిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

మంత్రాలయం మండలం కల్లుదేవకుంటలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాఘవేంద్రరెడ్డి

ఎమ్మిగనూరులో ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి

పెద్దకడుబూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమని టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. పెద్దకడుబూరులో 'తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ ఆంజనేయులు, నరసన్న, మల్లికార్జున, నరసింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వీరేష్‌గౌడ్, బొగ్గుల తిక్కన్న, నరసన్న, శివ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

నంద్యాల

జిల్లా వార్తలు 5

శుక్రవారం 4 జూలై 2025

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు	- 99854 09260
కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు	- 9985411379
ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు	- 9985171793
నంద్యాల, పాణ్యం, ఆళ్లగడ్డ, బనగానపల్లె	- 9985411377

తుంగభద్రమ్మ పరుగులు



బుధవారం విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్న తుంగభద్ర డ్యాం

- జలాశయాలకు కొనసాగుతున్న వరద
- శ్రీశైలంలో చేరిన 167.48 టీఎంసీలు
- తుంగభద్ర డ్యాం 20 గేట్లెత్తి 58,260 క్యూసెక్కులు విడుదల
- ప్రమాద హెచ్చరిక జారీ చేసిన టీబీపీ బోర్డు

తుంగభద్రమ్మ ఉరకలెత్తుతూ పరుగులు పెడుతూ కందనవోలు వైపు వస్తుంటే... కృష్ణమ్మ బిరబిరా పోటెత్తుతోంది. రాయలసీమ జలనాడులైన తుంగభద్ర, కృష్ణాలకు ఆశాజనకంగా వరద ఉండడంతో కరువు పల్లెసీమ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలానికి వేల క్యూసెక్కులు వరద చేరుతున్నా.. విద్యుత్ ఉత్పత్తి పేరిట వచ్చిన వరదను వచ్చినట్లుగా సాగర్‌కు వదిలేస్తున్నారు. సీమ కాలువలకు నీటిని విడుదల చేయాలని కరువు రైతులు కోరుకుంటున్నారు. రెండు మూడు రోజుల్లో తుంగభద్ర, సుంకేసుల బ్యారేజీకి చేరితే.. కేసీ కాల్వకు సాగునీరు విడుదలపై ఇంజనీర్లు సన్నాహాలు చేస్తున్నారు. తుంగభద్ర డ్యాం నుంచి 20 గేట్లెత్తి 58,260 క్యూసెక్కులు విడుదల చేస్తే.. శ్రీశైలానికి 167.48 టీఎంసీలు చేరింది. హంద్రీనీవా, గాలేరు-నగరి, ఎస్సార్బీసీ, తెలుగుగంగ కాలువకు సాగునీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

- కర్నూలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి)

తుంగభద్ర డ్యాం 20 గేట్లెత్తారు

తుంగభద్ర జలాశయానికి ఆశాజనకంగా వరద వచ్చి చేరుతోంది. గురువారం సాయంత్రం 3గంటలకు వరద లెక్కలు పరిశీలిస్తే 28,932 క్యూసెక్కులు ఇన్ ఫ్లో కొనసాగింది. డ్యాం గరిష్ఠ నీటి మట్టం 1,633 అడుగులు, పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు. గతేడాది 19వ నంబరు గేటు కొట్టుకుపోవడం, 32గేట్లు కూడా 45 శాతానికి పైగా పటుత్వం కోల్పో యాయని నిపుణులు నివేదిక ఇవ్వడంతో 80 టీఎంసీలే నిల్వ చేయాలని బోర్డు నిర్ణయం తీసుకుంది. దీంతో 1,625.46 అడుగుల లెవల్‌లో 78.01 టీఎంసీల నీటిని నిల్వ చేశారు. ఎగువన ఉన్న తుంగ ప్రాజెక్టు నుంచి 34,990 క్యూసెక్కు లు విడుదల చేశారు. బుధవారం రాత్రి తుంగ నుంచి 60 వేల క్యూసెక్కులు విడుదల చేశారు. దీంతో ప్రస్తుతం ఇన్‌ఫ్లో 28,932 క్యూసెక్కులే ఉన్నా.. ఎగువ నుంచి వచ్చే వరదను దృష్టిలో ఉంచుకుని 20 క్రస్ట్‌గేట్లు ఎత్తి 58,260 క్యూసెక్కులు నదికి విడుదల చేశారు. కర్నూలు జిల్లా కౌతాళం, మంత్రాల యం, నందవరం, సి.బెళగల్, కర్నూలు మండలాల్లోని నదీతీర గ్రామాల ప్రజలు, ముఖ్యంగా సాగునీటి కోసం నదిలో పంపులు ఆన్ చేసేందుకు వెళ్లే రైతులు, మంత్రాలయం భక్తులు అప్రమత్తంగా చేయాలని టీబీపీ బోర్డు అధికారులు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇప్పటికే నదిలో స్వల్పంగా వరద ఉండడంతో, జిల్లాలో కూడా వర్షాలు పడుతుండడంతో రెండు మూడు రోజుల్లో తుంగభద్రమ్మ సుంకేసుల బ్యారేజీ చేరే అవకాశం ఉంది. 7న జరిగే ఐఏబీ సమావేశంలో కేసీ కాలువకు సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకుం టారని అంటున్నారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా ముందుగానే కేసీ కాలువకు నీటిని విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

శ్రీశైలంలో 167.48 టీఎంసీలు

శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వచ్చి చేరుతున్నా.. సీమ పల్లెల దాహం తీర్చేందుకు కాలువలకు నీరు విడుదల చేయక పోవ డంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



శ్రీశైలం జలాశయంలో చేరిన వరద

మిగతా 6వ పేజీలో

ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు

- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి

ఖైదీలతో మాట్లాడుతున్న లీలా వెంకటశేషాద్రి

నందికొట్కూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు ఉచితంగా న్యాయ సేవలు అందించడానికి న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి తెలిపారు. నందికొట్కూరులోని ఉపకారాగారాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్య దర్శి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులోని లీగ ల్ ఎయిడ్ క్లినిక్‌ను తనిఖీ చేసి జైలు లోని ఖైదీలకు ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. 70సంవత్సరాల వయస్సు పైబడిన ముద్దాయిలకు, ఆరో గ్యంతో బాధపడేవారి కోసం ప్రత్యేక మైన వైద్య సదుపాయాలను న్యాయ సేవల ద్వారా పొందవచ్చన్నారు. జైలు లో భోజన సదుపాయాల గురించి ఖైదీ లను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా న్యాయపరమైన సలహాలు, సూచనలకు కారాగారంలోని న్యాయసేవా కేంద్రం లోని ఉచిత న్యాయవాది ద్వారా గానీ, ఆన్‌లైన్ నెంబరు 15100 ద్వారా గానీ సేవలను పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జైలు ఉప అధికారి రఘునాథరెడ్డి, ప్యానెల్ లాయరు వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

26న రెడ్‌క్రాస్ సాధారణ సమావేశం

నంద్యాల టౌన్ జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 26న కలెక్ట రేట్‌లో రెడ్‌క్రాస్ సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రెడ్‌క్రాస్ సొసైటీ గత మూడేళ్ల ఆడిట్ నివేదికలను, నూతన కార్యనిర్వాహక కమిటీని నియమించ నున్నట్లు తెలిపారు. సమావేశానికి హజరయ్యే రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని, లేకపోతే సమావేశానికి అనుమ తి ఉండదని తెలిపారు.

చెరువులు శిథిలం

రుద్రవరం పెదరాజచెరువులో పెరిగిన పిచ్చి మొక్కలు, గుర్రపు డెక్క

- గత పాలనలో తూములు, అలుగులపట్ల నిర్లక్ష్యం
- వర్షం నీరు నిలిచేదెలా?
- ఆందోళనలో రైతులు

రుద్రవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

పూర్వ కాలంలో రాజులు ప్రతి గ్రామంలో సాగు, తాగునీటికి చెరువులు నిర్మించారు. కాలక్రమంలో వాటిని సాగునీటి కోసమే ఉపయోగిస్తున్నారు. గత ప్రభుత్వం చిన్న నీటిపారుదల రంగంపట్ల చూపిన చిన్న చూపు వల్ల చెరువులు, కుంటలు, అలుగులు శిథిలమ్మై పోయాయి. వర్షం నీటి మీద ఆధారపడిన రైతులకు ఇది శాపంగా మారింది. రుద్రవరం మండలంలో 16 చిన్ననీటి పారుదలశాఖ కింద చెరువులు, కుంటలు ఉన్నారు. మరో 16 పంచాయతీరాజ్ ఆధీనంలో ఉన్నాయి. వీటిని కూడా చిన్ననీటిపారుదలశాఖకు అప్పగించారు. ఈ చెరువులు ఆయకట్టు భూములకు సాగునీరు అందాల్సి ఉంది. చెరువులు శిథిలం కావడంతో చివరి ఆయకట్టు పొలాలకు నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల చెరువులు కాలక్రమేణా అదృశ్యమవుతున్నాయి. మండలంలోని రుద్రవరం, పెదరాజుచెరువు అలుగులు దెబ్బతిన్నాయి. కొండమాయపల్లె చినరాజచెరువు తూములు అలుగులు దెబ్బతిన్నాయి. రంగారెడ్డి చెరువు అలుగు శిథిలమైంది. అలాగే దక్కికొట్టాలు సమీపంలోని పెద్దచెరువు, బీరవోలు పెద్దకంబలూరు కేశవరాజు చెరువు, బి. నాగిరెడ్డిపల్లె సోమయాజులపల్లె చెరువులు ఉన్నాయి. ఇలా మరికొన్ని గ్రామాల పరిధిలో చెరువులు, కుంటలు ఉన్నాయి.

గత ఐదేళ్ల పాలనలో నిర్లక్ష్యం

గత వైసీపీ ప్రభుత్వ పాలనలో చెరువులను నిర్లక్ష్యం చేశారు. మరమ్మతులు చేయించకపోవడంతో చాలా చెరువులు మరింత శిథిలమయ్యాయి. చెరువుల్లో నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయింది. కొన్ని చోట్ల ఉన్న నీరు లీకేజీ అవుతున్నది. దీని వల్ల చెరువుల కింద సాగు చేస్తున్న రైతులు నీరు అందక నష్టపోతున్నారు.

కొండమాయపల్లె చినరాజచెరువు పంటకాల్వలు ఇలా

వర్షం నీరు ఒడిసి పట్టేదెలా?

వర్షాలు కురుస్తున్నాయి, అరకొరగా చెరువులకు నీరు చేరుతోంది. ఒకవైపు అలుగులు మరో వైపు తూములు శిథిలం కావడంతో వచ్చిన నీరు చెరువుల్లో నిలవడం లేదు. ఖరీఫ్ పనులు ప్రారంభమయ్యాయని, అధికారులు మాత్రం చెరువుల మరమ్మతు పనులు చేయడం లేదని రైతులు అంటున్నారు.

నీటి సామర్థ్యం తగ్గిన వైనం

చెరువుల్లో పూడిక పెరగడం వల్ల, చెట్లు, కంపలు పెరగడం వల్ల నీటి సామర్థ్యం పూర్తిగా తగ్గిపోయింది. మైనర్ ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్న 16 చెరువులకు 8730 ఎకరాల ఆయకట్టు భూము లున్నాయి. మరో 16 చెరువుల కింద సుమారు 4వేల ఎకరాల ఆయకట్టు భూములున్నాయి. చెరువుల కింద భూములకు నీరు అందక పంటలు ఎండిపోయిన సందర్భాలున్నాయి.

పంటకాల్వలు పూడిక తీయించండి



పంట కాల్వల్లో పూడిక తీయిస్తే చెరువుల్లోకి నీరు చేరుతుంది. ఆయకట్టు భూములకు సాగునీరు అందుతుంది. పంట కాల్వలు అలాగే వదిలేయడంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

-బాషా, రైతు, కొండమాయపల్లె

తూములు, అలుగులకు మరమ్మతు చేయించండి

తూములు, అలుగులకు మరమ్మతు చేయించి నీరు వృథా కాకుండా చూడాలి. అలుగు ప్రమాదంలో ఉంది. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

-మహేంద్రరెడ్డి, రైతు, కొండమాయపల్లె

రూ.12కోట్లతో నివేదికలు పంపించాం

ప్రభుత్వానికి రూ.12కోట్లతో నివేదికలు పంపించాం. చెరువులు, తూములు, అలుగుల మరమ్మతులకు నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

-ఏఈ రఘురాముడు, చిన్ననీటి పారుదలశాఖ

దెబ్బతిన్న కొండమాయపల్లె చినరాజ చెరువు తూము

విద్యార్థుల సామర్థ్యం పెంచండి

జిల్లా విద్యాధికారి పీ. జనార్దన్‌రెడ్డి

తరగతి గదిలో విద్యాధికారి

బనగానపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా సామర్థ్యం పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే అని నంద్యాల జిల్లా విద్యాధికారి పీ. జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం బనగానపల్లె మండలంలోని చెర్వుపల్లె ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఉర్దూ పాఠశాలలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు చదువులో సామర్థ్యాన్ని స్వయం గా పరీక్షించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని అన్నారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ వందశాతం పూర్తి చేయాలని, ప్రతి విద్యార్థికి విద్యార్థి మిత్ర కిట్‌లు పంపిణీ చేయాలని, మెగా పేరెంట్ సమావేశం పండుగలా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవోతో పాటు సర్వశిక్షా అభియాన్ కోఆర్డినేటర్ జగన్‌మోహన్‌రెడ్డి, ఉర్దూపాఠశాల హెచ్‌ఎం అబ్దుల్ రహీం, తెలుగు పాఠశాల హెచ్‌ఎం భారతి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం

కలెక్టర్‌కు సర్వే గురించి వివరిస్తున్న సభ్యులు

నంద్యాల టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): కేంద్రం నుంచి వచ్చిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ టీం, డీపీవో లలితాబాయి గురువారం కలెక్టర్ రాజకుమారిని పట్టణంలోని కలెక్టరేట్‌లో కలిశారు. బృందం సభ్యులు మాట్లాడుతూ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, కేంద్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో పరిశుభ్రత, పారిశుధ్య పద్ధతుల ఆధారంగా గ్రామాలను అంచనా వేసి వాటికి ర్యాంకులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పారిశుధ్యంపై అవగాహన, పౌరుల భాగస్వామ్యం పెంచడం, గ్రామ, పట్టణాల్లో పరిశుభ్రత ప్రమాణాలు పెంచడం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటించే సమయంలో పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని ఆదేశించారు.

బడి బలోపేతం 7

డానిష్‌దారులు!

- రహదారుల నిర్మాణాల్లో నూతన ఒరవడి
- డానిష్ ఫైబర్ టెక్నాలజీలతో రోడ్లు
- మంత్రి బీసీ నియోజకవర్గంలో ప్రయోగాత్మకం

బనగానపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇక బీటీ.. సీసీ రోడ్లకు కాలం చెల్లింది. ఇప్పుడు సరికొత్త టెక్నాలజీతో డానిష్ ఫైబర్ రహదారులను ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి సరికొత్త రహదారిని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటు చేయించారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ముదిగేడు-సంజామల నడుమ నిర్మించిన ఈ డానిష్ ఫైబర్ రెండు వరుసల రహదారిని శుక్రవారం మంత్రి బీసీ ప్రారంభించనున్నారు. ఈ రహదారి విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు కూడా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

డానిష్ టెక్నాలజీతో నిర్మించనున్న ముదిగేడు- సంజామల రహదారి

డెన్మార్క్‌కు చెందిన ఈ అధునాతన టెక్నాలజీని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బ్రిటన్‌లోని హిత్రో ఎయిర్‌పోర్టు, జర్మనీలోని ఏ7 మోటార్ వే వంటి ప్రాజెక్టుల్లో విజయవంతంగా ఉపయోగించారు. ఈ టెక్నాలజీ ద్వారా అరమిడ్, పాలియోలెఫిన్ అనే అధిక బలం కలిగిన ఫైబర్లు అస్ఫాల్ట్ మిశ్రమంతో కలుపుతారు. ఆ మిశ్రమాన్ని రహదారి నిర్మాణానికి వినియోగిస్తారు. ఈ విధానం ద్వారా రోడ్లపై చీలికలు, గోతులు వంటి దీర్ఘకాలిక సమస్యలకు చెక్‌పెట్టే అవకాశం ఉంటుంది. ఈ విధానం ద్వారా వందశాతం తారురోడ్లపై గుంతలను నివారించవచ్చు. ప్రకృతి వైపరీత్యాలను సైతం ఈ తరహా రహదారులు తట్టుకుని దీర్ఘకాలం మన్నికగా ఉంటాయి. నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్లపై అధిక ఒత్తిడి పడకుండా ఈ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుంది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏపీలో ప్రజలకు మెరుగైన రహదారులను ఏర్పాటు చేయించాలన్న లక్ష్యంతో ఇలాంటి టెక్నాలజీని రహదారుల నిర్మాణంలో ఉపయోగిస్తున్నట్లు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఇలాంటి రహదారుల నిర్మాణంలో రాష్ట్రం మరో మైలురాయిని సాధిస్తుందన్నారు. ఇదిలా ఉండగా యూకే, దుబాయ్, జర్మనీ, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ తరహారహదారులు విజయవంతమయ్యాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేసి డానిష్ ఫైబర్ రహదారులకు శ్రీకారం చుట్టిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

వ్యవసాయ కూలీకి విలువైన వజ్రం!

- రూ.50 లక్షల పైమాటే
- వ్యాపారితో కుదరని బేరం

తుగ్గలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కూలీకి అదృష్టం వజ్రం రూపంలో వరించింది. వ్యవసాయ పనులు చేస్తుండగా రూ.50లక్షలకు పైగా విలువైన వజ్రం లభించింది. తుగ్గలి మండలంలోని పెండేకల్ గ్రామానికి చెందిన ఓ వ్యవసాయ కూలీ గురువారం రోజూవారీలో భాగంగా పొలంలో పనులకు వెళ్లాడు. పొలంలో ఏదో తెల్లటి రాయిని ఆ కూలీ పరిశీలించాడు. నీళ్లుపోసి చూస్తే తళుక్కున మెరిసింది. దీంతో అది రాయి కాదని వజ్రం అని సదరు కూలీ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. వెంటనే ఆ వజ్రాన్ని వజ్రాల వ్యాపారస్థుడి వద్దకు తీసుకెళ్లగా రూ.10లక్షలు ఇస్తానని వ్యాపారి తెలిపాడు. అయితే రూ.50లక్షలకు పైగానే ఆ వజ్రం విలువ ఉంటుందని గ్రహించిన వ్యవసాయ కూలీ తిరిగి వెనక్కు వచ్చేశాడు. ఇదిలా ఉండగా ఈ సీజన్‌లో లభ్యమైన విలువైన వజ్రం ఇదేనని స్థానికంగా చర్చనీయాంశమైంది.

మంటలు రేపుతున్న వంట నూనె

- బ్రాండెడ్ కంపెనీల నూనెలో కల్తీ
- పత్తి గింజలు, వరిపొట్టు నుంచి కూడా
- నరసరావుపేట నుంచి జిల్లాకు సరఫరా
- ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లతో బురిడీ
- కల్తీ ఆయిల్‌తో ప్రమాదమంటున్న వైద్యులు

ఆలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ఆహార పదార్థాలు, వాటికి ఉపయోగించే వస్తువులు ఎక్కడ చూసినా కల్తీ జరుగుతోంది. ఈ కల్తీ వ్యవహారంలో ఏం తినాలన్నా, కొనాలన్నా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పిల్లలు తాగే పాల నుంచి దాహం తీర్చే తాగునీటి వరకూ అంతా కల్తీమాయ. ఆఖరికి తినే ఆహారం కూడా కల్తీమయం అవు తోంది. వంటింట్లో ప్రముఖంగా వినియోగించే వంట నూనెలోనే అధికంగా కల్తీ జరుగుతోంది. వంట నూనె ఉండటం వల్ల ఆహారానికి రుచి కలుగు తుంది. అలాగని అధిక మొత్తంలో నూనెను వినియోగిస్తే మాత్రం రోగాల ను కొనితెచ్చుకున్నట్టేనని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్కెట్‌లో వివిధ కంపెనీలకు చెందిన వంటనూనెలు భారీగా లభ్యమవుతున్నాయి.

మిగతా 6వ పేజీలో

నకిలీ ఎరువుల దందా 7

గాడి తప్పిన విద్యాశాఖ

- ఆదోని, పత్తికొండ ఉప విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీ
- అదే స్థాయిలో మండలాల్లోనూ
- పాఠశాలలపై తగ్గిన పర్యవేక్షణ

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖలో పరిపాలన గాడి తప్పింది. పాఠశాలను పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారుల పోస్టులు అధిక మొత్తంలో ఖాళీగా ఉండటంతో పర్యవేక్షణ కరువైంది. ఒక్కొక్క అధికారికి ఒకటి కంటే ఎక్కువ ఇన్‌చార్జి బాధ్యతలు ఉండటంతో దేనికీ న్యాయం చేయలేకపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలలపై పర్యవేక్షణ కరువవడంతో పాఠశాల విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, కౌన్సెలింగ్ మొదలుకుని పాఠశాలల మ్యాపింగ్, విద్యామిత్ర కిట్ల పంపిణీ వరకు సక్రమంగా అమలు కావడం లేదు. అలాగే మెగా డీఎస్సీ పరీక్షల హాల్ టికెట్‌లో తప్పులు ఉండటంతో అభ్యర్థులు నష్టపోయారు. కర్నూలు జిల్లాలో ప్రభుత్వ 1462 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు 2,94,778 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 985, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 154, ఉన్నత పాఠశాలలు 323 ఉన్నాయి. ఈ ప్రభుత్వ పాఠశాలలో అన్ని కేటగిరీలలో మొత్తం 8627 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు.

● జిల్లా విద్యాశాఖ అధికారిగా పని చేస్తున్న శామ్యూల్ పాల్‌కు జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ పోస్టులో ఇన్‌చార్జిగా బాధ్యతలు వ్యవహరిస్తున్నారు. అలాగే ఆదోని మండల ఎంఈవో ఆదోని ఉప విద్యాశాఖ అధికారిగానూ, పత్తికొండ ఉప విద్యాశాఖ అధికారిగానూ కొనసాగుతున్నారు. ఆస్పరి ఎంఈవో-1గా పని చేస్తున్న రాజేంద్రప్రసాద్ కర్నూలు ఉప విద్యాశాఖ అధికారి ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా కర్నూలు రూరల్, హొళగుంద, కోసిగి, పత్తికొండ, తుగ్గలి, నందవరం, కౌతాళం, ఓర్వకల్లు మండల విద్యాశాఖ అధికారి-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే కోడుమూరు, కోసిగి, చిప్పగిరి మద్దికెర మండ లాల్లో మండల విద్యాశాఖ అధికారి పోస్టు-2 ఖాళీగా ఉన్నాయి. ఒక్కొక్క అధికారి రెండు పోస్టుల్లోనూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ పర్యవేక్షణాధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో పాఠశాలల పర్యవేక్షణ కొరవడింది. ముఖ్యంగా ఆర్‌టీఈ-12 (1)(సీ) చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య కోసం రెండు విడతల్లో లాటరీ ద్వారా 3,345 మంది విద్యార్థులకు సీట్లను కేటాయించారు. అయితే పాఠశాలల యాజమాన్యాలు ఆర్‌టీ ఈ-12(1)(సీ) కింద ఎంపికైన విద్యార్థులకు సీట్లు ఇవ్వడానికి ఒప్పుకోవడం లేదు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో అసంబద్ధంగా ఉందని పాఠశాలల యజమానులు వివరిస్తున్నారు. దీంతో పాఠశాలలో సీట్లు వచ్చిన పిల్లల తల్లిదండ్రులు కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వచ్చి విద్యాశాఖ అధికారుల సిబ్బందితో పిల్లల తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగుతున్నారు. ఏకంగా ఇటీవల పిల్లల తల్లిదండ్రులు డీఈవో కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఉపాధ్యాయ పాఠశాలల వేళల ను పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మధ్యాహ్న భోజనం పథకం మెనూ సక్రమంగా పాటించడం లేదని ఫిర్యాదులు వస్తు న్నాయి. అలాగే విద్యామిత్ర పథకం కింద పాఠ శాల పాఠ్యపుస్త కాలు, బ్యాగులు అందడం లేదు. కర్నూలు బీ.క్యాంపు ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఆ మధ్య జిల్లా డీఈవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. పాఠశాల మ్యాపింగ్ సక్రమంగా చేయకపోవడంతో 650 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యా యులు బోధించాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లా సమగ్ర శిక్ష కేజీబీవీలో ఈసారి ఎప్పుడూ లేనంతగా ప్రవేశాల కోసం విద్యార్థుల మధ్య పోటీ ఏర్పడింది. ప్రవేశాల కోసం పిల్లల తల్లిదండ్రులు జిల్లా కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతు న్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సమ స్యలను పరిష్కరిం చడంలో కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఉచిత పుస్తకాలు, బ్యాగులు అందలేదని డీఈవో కార్యాలయానికి వచ్చిన బీ.క్యాంపు ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు

మంటలు రేపుతున్న వంట నూనె

(5వ పేజీ తరువాయి)

అందులో ప్రధానంగా ఆలివ్ ఆయిల్, సన్‌ఫ్లవర్, వేరుశనగ నూనె ఇలా రకరకాల నూనెలు అందుబాటులోకి వచ్చేశాయి. జిల్లా వ్యాప్తంగా వంటనూనెల వ్యాపారం రూ.కోట్లలో జరుగుతోంది. రోజుకు కొన్ని వేల లీటర్ల నూనె అమ్ముడవుతోంది. దీన్ని ఆసరాగా చేసుకుని కల్తీ నూనె వ్యాపారులు రంగంలోకి దిగారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. బ్రాండెడ్ ఆయిల్ కంపెనీల నూనెను కల్తీ చేస్తున్నారు. బ్రాండెడ్ కంపెనీల టిన్నులు, ప్లాస్టిక్ డబ్బాలలో, ప్యాకెట్లలోకి కల్తీ నూనె నింపడం కుటీర పరిశ్రమలా విస్తరిస్తోంది. అధికారుల నిఘా కొరవడడంతో కల్తీ మాఫియా విజృంభిస్తోంది. గుంటూరు జిల్లా నరసారావుపేట కేంద్రంగా జిల్లాలోకి జోరుగా కల్తీ ఆయిల్ ఎన్నో యేళ్లుగా సరఫరా అవుతోంది. 5 లీటర్లు, 15 లీటర్ల డబ్బాలు, లీటర్ ప్యాకెట్లు జిల్లాకు భారీ ఎత్తున సరఫరా అవుతున్నాయి. జిల్లాలోని పలు కిరాణ దుకాణాల్లో వీటిని విక్రయిస్తున్నారు. వ్యాపారులకు ఐదు లీటర్ల నూనె రూ.600 ఇస్తున్నారు. వ్యాపారులు ఈడబ్బాను వినియోగ దారులకు రూ.700కి పైగా విక్రయిస్తున్నారు. లీటర్ ఆయిల్ ప్యాకెట్ ధర రూ.100 వ్యాపారికి కంపెనీ ఇస్తుండగా, మార్కెట్‌లో రూ.130కు విక్రయిస్తున్నారు. అధిక లాభాలు ఆశించి కొందరు వ్యాపారులు నకిలీ నూనె విక్రయానికి సహకరిస్తున్నారు.

నాణ్యమైన ఆయిల్ కలిపి

మార్కెట్‌లో పేరున్న బ్రాండెడ్ కంపెనీల నూనెలో కల్తీ నూనెను కలుపుతున్నారు. వివిధ పేర్లతో వినియోగదారులకు అంటగడుతున్నారు. జిల్లాలో ఆయిల్‌కు ఉన్న డిమాండ్ నేపథ్యంలో ఎక్కడికక్కడ కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నారు. లూజు పైపు డబ్బాలలో, ప్యాకెట్లలో నింపి విక్రయిస్తున్నారు. ఆదోని పట్టణంలో ఐదు యేళ్ల క్రితం జంతు కళేబరాలు, ఎముకలతో నూనె తయారు చేస్తున్న విషయం అధికార్లు తనిఖీల్లో బహిర్గతమైంది. ఇదే తరహాలోనూ జిల్లాలో అనేక చోట్ల కల్తీ నూనె తయారవుతోంది.

హోటళ్లు, ఆయిల్ కేంద్రాలే టార్గెట్

కల్తీ నూనెను అధికంగా విక్రయించేందుకు హోటళ్లను, ఆయిల్ కేంద్రాలను టార్గెట్ చేస్తున్నారు. వారితో ఒప్పందం కుదుర్చుకుని సరఫరా చేస్తున్నారు. జిల్లాలో 4 వేలకు పైగా దుకాణాలకు నరసారావుపేట నుంచే కల్తీ నూనె సరఫరా అవుతోందని సమాచారం. పత్తి గింజల ద్వారా, వరి పొట్టు నుంచి తీసిన నూనెను వంట నూనెలో కలుపుతున్నారు. వీటిని వాడడం వల్ల కాలేయం దెబ్బతింటుందని, గ్యాస్ట్రిక్, అల్సర్ వంటి వ్యాధులు సంక్రమిస్తాయని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి సీనియర్ వైద్యుడు వహీద్ తెలిపారు.

కొరవడిన నిఘా

జిల్లాలో విచ్చలవిడిగా కల్తీ నూనె విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఆహార కల్తీ నియంత్రణశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతర జిల్లాల నుంచి కల్తీ నూనె జోరుగా సరఫరా అవుతున్న విషయం అధికారులకు తెలిసే ఉంటుందని, అయినా కంపెనీపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు హానీ కలిగించే ఆయిల్ మాఫియాపై అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. వివిధ రకాల కంపెనీల పేర్లతో సేల్స్‌మెన్‌లు షాపులకు వచ్చి తక్కువ ధరకే సరఫరా చేస్తామని ఆఫర్లు ఇస్తున్నారు. కొందరు వ్యాపారులు హోటళ్ల నిర్వాహకులు ఆయిల్‌ను కొంటున్నట్లు సమాచారం.

చర్యలు తీసుకోవాలి

కల్తీ నూనెతో ప్రజల ఆరోగ్యానికి హాని జరుగుతోంది. మార్కెట్‌లో రక రకాల కంపెనీలు నూనెను విక్రయిస్తున్నాయి. బ్రాండెడ్ పేరిట కల్తీ నూనె అంటగడుతున్నారు. ఇలాంటి వాటిపై అధికారులు నిఘా ఉంచాలి. ప్రజలకు అవగాహన కూడా కల్పించాలి. దాడులు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.

\- రవిశాస్త్రి, ఆలూరు

కల్తీ ఆయిల్ విక్రయాలపై చర్యలు తీసుకుంటాం

జిల్లాలో కల్తీ నూనె సరఫరాపై నిఘా ఉంచుతాం. ఇతర జిల్లాల నుంచి వివిధ రకాల కంపెనీల పేరిట కల్తీ నూనె వస్తున్నట్లు మాకు సమాచారం లేదు. త్వరలో దుకాణాలపై విస్తృత దాడులు నిర్వహిస్తాం. కల్తీ నూనెను సీజ్ చేసి కంపెనీలపై చర్యలు తీసుకుంటాం. కల్తీ నూనె క్కడ విక్రయించినా ప్రజలు వెంటనే ఫిర్యాదు చేయాలి. లూజు ఆయిల్ విక్రయవించేందుకు అనుమతి లేదు. ● రాజగోపాల్, ఫుడ్ సేఫ్టీ జిల్లాధికారి, కర్నూలు

6 నుంచి 63 రోజులు!

- అఖండ విష్ణు సహస్రనామ పారాయణం
- గోదా గోకులంలో విశేష కార్యక్రమానికి శ్రీకారం

కర్నూలు కల్చరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కర్నూలు శివారులోని గోదా రంగనాథ స్వామి దేవస్థానం (గోదా గోకులం) మరో అద్భుత ఘట్టానికి వేదికకానుంది. ఈనెల ఆరో తేదీ నుంచి 63 రోజుల పాటు అఖండ విష్ణు సహస్రనామ పారాయణం, చాతుర్మాస దీక్షా పూజలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం గోకులం అధ్యక్షులు మారం నాగరాజ గుప్త, సభ్యులు వెల్లడించారు. త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో, ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. తొలి ఏకాదశి ఎంతో విశిష్టమైనదని, మహావిష్ణువు యోగనిద్రకు ఉపక్రమించే రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం విశేషమని తెలిపారు. 63 రోజుల పాటూ నిత్యం పారాయణ కార్యక్రమాలు కొనసాగుతుంటాయని, భక్తులు తమకు వీలైన సమయంలో ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పారాయణ కార్యక్రమంలో పాల్గొనే దూరప్రాంతాల భక్తులకు వసతి భోజనం, స్థానిక భక్తులకు భోజనం, అల్పాహార సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. తెల్లవారుజామున 5 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సామూహిక పారాయణ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాతోపాటూ కడప, ప్రొద్దుటూరు, అనంతపురం, పామిడి, మార్కాపురం, నల్గొండ, సూర్యాపేట, హైదరాబాదు, విజయవాడ తదితర ప్రాంతాల నుంచీ ధార్మిక సంస్థల సభ్యులు, సత్సంగాల ప్రతినిధులు ఈ కార్యక్రమాలకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక భక్తులు తమ పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం పెరుమాళ్ల బాలసుధాకర్ సెల్ నెం:94410 82836, పుల్లయ్య సెల్ నెం: 98853 41977, సురేష్ సెల్ నెం: 96186 66044లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోకులం ప్రతినిధులు తుమ్మేపల్లి శ్రీనివాసరావు, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, లింగం వెంకట కృష్ణయ్య, చిగిలి రమేష్, గోవిందరాజులు, తలుపుల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న గోకులం అధ్యక్షులు మారం నాగరాజ గుప్త, ఇతర ప్రతినిధులు

కొండెక్కిన కొబ్బెర ..

- మూడు నెలల్లోనే మూడు రెట్లు పెరిగిన ధర
- రిటైల్ మార్కెట్లో కేజీ రూ.350

కొలిమిగుండ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వంటింట్లో ప్రధానంగా వినియోగించే కొబ్బెర గత కొద్ది రోజులుగా కొండెక్కి కూర్చుంది. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందనంత ఎత్తుకు చేరడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మూడు నెలలోల్లనే మూడిం తల ధర పెరిగి గతంలో ఎప్పుడూలేని రికార్డు స్థాయి రిటైల్ ధర కిలో రూ.350కి చేరుకుంది. రూ.90 నుండి రూ.100, 180 వరకు ఉన్న కొబ్బెర అతి తక్కువ కాలంలోనే ఇలా రూ.350కు చేరుకుంది. దేశంలో అత్యధికంగా కొబ్బరి పండించే తమిళనాడు, కేరళ, ఏపీలో కొబ్బెర దిగుబడులు భారీగా తగ్గిపోవడమే దీనికి కారణమని అంటున్నారు.

ఎస్ఎస్ ట్యాంకు పరిశీలన

- సీడీవోతో డీపీఆర్ తయారీకి నిర్ణయం
- ఆదేశించిన పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్ మోహన్ రెడ్డి

కుంగిన చెరువు గట్టును పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు

ఆదోని టౌన్ , జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణ ప్రజలకు తాగునీరు అందించే బసాపురం ఎస్ఎస్ ట్యాంకును గురువారం పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్ మోహన్ రెడ్డి, డిప్యూటీ ఎస్ఈ సతీష్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ, చైర్‌పర్సన్ లోకేశ్వరితో కలిసి సందర్శించారు. ట్యాంకు పూర్వాపరాలను ప్రస్తుత పరిస్థితిని ఇన్‌చార్జి ఎంఈ వెంకటచలపతి ఉన్నతాధికారులకు వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో వెంటనే మర మ్మతు చేయడానికి అవకాశం లేదని ఎస్ఈ రామ్ మోహన్ రెడ్డి అన్నా రు. ట్యాంక్‌కు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతు పనులను చేపట్టడానికి సీడీవో(సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్) ను సంప్రదించాలని, డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) ను కూడా వారితోనే తయారు చేయించాలని అన్నారు. వచ్చే సమ్మర్‌లో చేపట్టే తాత్కాలిక మరమ్మతు పనులను కూడా వారి సూచనల మేరకు చేయాలని అధికారులకు సూచించారు.

పరికరాలను వినియోగించుకోండి

- ఉద్యానవనశాఖ పీడీ శ్రీనివాసులు

మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసులు

పత్తికొండ టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేస్తున్న బిందు, తుంపర సేద్యానికి అవసరమ్యే సబ్సిడీ పరికరాలను వినియోగించుకోవాలని ఉద్యానవనశాఖ పీడీ శ్రీనివాసులు కోరారు. గురువారం వెలుగు కార్యాలయంలో పత్తికొండ, ఆలూరు క్లస్టర్ల కంపెనీ డీసీఓ, ఎఫ్‌సీఓ, డీలర్లతో సమీక్ష నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 7 వేల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం చేయాలని లక్ష్యంగా నిర్దేశించారన్నారు. ఐదెరాల్లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం , ఐదు ఎకరాలు పైబడి ఉన్న రైతులకు 90 శాతం, ఆపైన రైతులకు 50 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. రైతుసేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుంటే పరిశీలించి అందజేస్తామన్నారు.

మంత్రాలయంలో భక్తుల రద్దీ

- మధ్వమార్గ్ కారిడార్‌లోని బారికేడ్లలో భారీ క్యూ



మధ్వమార్గ్ కారిడార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బారికేడ్లలో భక్తుల రద్దీ

మంత్రాలయం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనానికి గురువారం భక్తులు పోటెత్తారు. భక్తులు వేలాదిగా తరలిరావడంతో మఠం ప్రాంగణం కిక్కిరిసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న మఠం అధికారులు మధ్వమార్గ్ కారిడా ర్‌లో తొలిసారిగా బారికేడ్లను ఏర్పాటు చేశారు. మధ్వమార్గ్ నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని ఉత్తర ద్వారం నుంచి బయ టకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా ప్రసాదాల పంపిణీ, భోజనశాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. మధ్వమార్గ్ కారిడార్, అన్నపూర్ణ భోజనశాల, తుంగభద్రనది తీరం, రాఘవేంద్రసర్కిల్‌లో భక్తులతో కోలాహలంగా మారింది. దీంతో పూజా సామగ్రికి డిమాండ్ పెరిగింది. అద్దె రూములు దొరక్కపోవడం, ప్రైవేట్ లాడ్జీలకు ధరలు రెక్కలు రావడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. దాదాపు కిలోమీటరు మేర వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేశారు. కాగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఏర్పాట్లను మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు, శ్రీపతాచార్, ఐపీ నరసింహమూర్తి, ఎస్ఐ శివాంజల్ పర్యవేక్షించారు.

నిమ్మతోటకు వైరస్

- చెట్లను తొలగిస్తున్నరైతులు
- పడిపోయిన నిమ్మ ధర ● ఆందోళనలో రైతులు

నిమ్మచెట్లను తొలగిస్తున్న కూలీలు

చాగలమర్రి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లేవేముల గ్రామానికి చెందిన మహిళా రైతు ఈదుల లక్ష్మీదేవి వైరస్‌తో దెబ్బతిన్న నిమ్మ చెట్లను గురువారం కూలీలను పెట్టి తొలగించారు. పదేళ్ల క్రితం 4.30 ఎకరాల్లో నిమ్మ తోటను సాగు చేశారు. 430 నిమ్మ మొక్కలను నాటి మూడేళ్ల పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు. వైరస్ అధికమై నిమ్మ చెట్లు ఎండిపోతుండటంతో దిగుబడి రాక నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క నిమ్మకాయల ధర పతనమైంది. ధర లేకపోవడంతో నిమ్మకాయల వ్యాపారులు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. బస్తా నిమ్మకాయలు ధర రూ.200 పలుకుతోంది. 4 నెలల క్రితం బస్తా రూ.4 వేలు పలికింది. గత 4 ఏళ్ల క్రితం రూ.5 లక్షల వరకు నిమ్మ తోటల వల్ల ఆదాయం వచ్చింది. ప్రస్తుతం వైరస్‌తో చెట్లు ఎండిపోయాయి. దీంతో ప్రత్యామ్నాయ పంట సాగు చేసుకునేందుకు రైతు లక్ష్మీదేవి నిమ్మ చెట్లను తొలగించారు.

రైలు బండ్లు తగ్గాయ్..!

- నాడు 14.. నేడు ఆరింటికే స్టాపింగ్
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

మద్దికెర రైల్వేస్టేషన్

మద్దికెర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాడు నిత్యం రైళ్ల నిలుపుదలతో మద్దికెర రైల్వేస్టేషన్ కళకళలాడేది. ఇక్కడి నుంచి సుదూర ప్రాంతాలకు ఎందరో వెళ్లే వారు. కరోనా పుణ్యమా అని ఈ రైల్వేస్టేషన్‌లో రైళ్ల నిలుపుదల సంఖ్య తగ్గిపోయింది. నాడు 14 రైళ్లు ఆగేవి. నేడు 6 రైళ్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఎన్ని ఉద్యమాలుచేసినా పట్టించుకునే వారు కరువయ్యారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగకపోవడంతో..

మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులు మద్దికెర రైల్వేస్టేష న్‌కు వచ్చి రైలు ఎక్కేవారు. కరోనా అనంతరం ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగకపోవడంతో గుంటూరు, విజయవాడ, కాచిగూడ, హుబ్లీ, బెంగుళూరుకు వెళ్లే ప్రయాణికులు గుంతకల్లుకు వెళ్లి ఎక్కాల్సి వస్తోంది. దీంతో అదనపు వ్యయ ప్రయాసలు తప్ప డం లేదు. రైల్వే ఉన్నతాధికారులు స్పందించి అవసరమయ్యే రైళ్లను ఆపాలని మండల ప్రజలు కోరుతున్నారు. మద్దికెరకు సమీపంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీరంగనాథస్వామి ఆలయం ఉంది. ఇక్కడికి దూర ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా వస్తుంటారు. రైళ్ల రద్దు కావడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. రాజధానికి కేవలం ఒక రైలు మాత్రమే ఉందని, అది కూడా తెల్లవారుజామున 2 గంటలకు ఉండటంతో విజయవాడకు మధ్యాహ్నం 2 గంటలకు వెళ్తుందని, ఆసమయంలో వెళ్తే తమ పనులు జరగవని ప్రజలు వాపోతున్నారు. విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల్లో చదివే విద్యార్థులకు, తల్లిదండ్రులకు రైలు ఆగకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి ఎక్కాల్సి వస్తుంది.

రైళ్లు ఆపాలని డీఆర్ఎంకు వినతి పత్రం ఇస్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు(ఫైల్)

గతంలో నడిచిన రైళ్లు

రైలు పేరు	సమయం
గుంతకల్లు - సికింద్రాబాద్	06:00 - 06:03
విజయవాడ - హుబ్లీ	04:58 - 05:00
హుబ్లీ - విజయవాడ	06:48 - 06:50
విజయవాడ - యశ్వంత్‌పూర్	07:28 - 07:30
కర్నూలు టౌన్ - గుంతకల్లు	10:26 - 10:28
గుంతకల్లు - డోన్	11:56 - 11:57
యశ్వంత్‌పూర్ - విజయవాడ	17:13 - 17:15
హుబ్లీ - విజయవాడ	19:00 - 19:02
సికింద్రాబాదు - గుంతకల్లు	18:28 - 18:30
విజయవాడ - హుబ్లీ	19:48 - 19:50
హౌరా - వాస్కోడిగామా	03:34 - 03:35
వాస్కోడిగామా - హౌరా	17:24 - 17:25
కాచిగూడ - యాలహంక	03:25 - 03:27
యాలహంక - కాచిగూడ	10:23 - 10:25

ప్రస్తుతం నిలుపుతున్న రైళ్లు

రైలు పేరు	సమయం
గుంతకల్లు - కాచిగూడ	06:11 - 06:12
గుంతకల్లు - డోన్	11:18 - 11:20
కర్నూలు టౌన్ - గుంతకల్లు	11:39 - 11:40
కాచిగూడ - గుంతకల్లు	18:54 - 18:55
హుబ్లీ - విజయవాడ	01:39 - 01:40
విజయవాడ - హుబ్లీ	22:59 - 23:00

తుంగభద్రమ్మ పరుగులు

(5వ పేజీ తరువాయి)

శ్రీశైలం గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు, పూర్తిస్థాయి సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, గురువారం 875.80 అడుగుల లెవల్‌లో 167.48 టీఎంసీలు వరద చేరింది. ఎగువన జూరాల నుంచి 64,611 క్యూసెక్కులు వరద వచ్చి చేరుతోంది. అయితే వచ్చిన వరదను వచ్చినట్లుగానే ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు పోటాపోటీగా విద్యుత్తు ఉత్పత్తి పేరిట దిగువకు వదిలేస్తున్నారు. కుడి గట్టు విద్యుత్తు కేంద్రం నుంచి 23,263 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు దిగువన నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. 854 అడుగులు లెవల్ దాటగానే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా వరద జలాలు తెలుగుగంగ, ఎస్సార్బీసీ, గాలేరు-నగరి కాలువకు మళ్లించే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది. హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు జాప్యం కావడంతో మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా కాలువకు కూడా కృష్ణా జలాలు ఎత్తిపోయడం లేదు. దీంతో కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి విడుదల జాప్యానికి కారణాలు ఏమో పాలకులకే తెలియాలి. ఇప్పటికైనా ఉమ్మడి జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు మేల్కొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సీమ కాల్వలకు సాగునీరు విడుదల చేసేలా ముమ్మర చర్యలు చేపట్టాల్సి ఉంది.

ఎర్రవంక వాగులో బాలుడి మృతి

మహానంది, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని గాజులపల్లి గ్రామ సమీపంలోని నల్లమల అడవి ప్రాంతంలోని వజ్రాల ఎర్రవంక వాగులోకి దిగి బయటకు రాలేక నంద్యాలకు చెందిన పఠాన్ అజ్మతుల్లా(15) అనే బాలుడు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలివీ.. నంద్యాల నుంచి పఠాన్ అజ్మతుల్లా తన తండ్రితో కలిసి గాజులపల్లికి వచ్చాడు. సమీపంలోని వజ్రాల ఎర్రవంక వాగు వద్దకు బహిర్భూమికి వెళ్లాడు. అక్కడి వాగులోకి దిగిన బాలుడు బయటకు రాలేక మృతి చెందాడు. హైవే రోడ్డు సేఫ్టీ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. స్థానికుల సహకారంతో యువకుడి మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెట్టుపై నుంచి పడి యువకుడు..

కోసిగి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గౌడుగల్లు గ్రామానికి చెందిన కోసిగి హనుమంతు (28) గత నెల 28వ తేదీన గ్రామంలో నేరేడు పండ్ల కోసం చెట్టు ఎక్కి జారిపోయి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆదోని ఆసుపత్రికి తరలించారు.. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసికెళ్లారు. గురువారం చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడని కోసిగి ఎస్ఐ హనుమంతరెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య నాగవేణి, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ..

కర్నూలు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గుత్తి పెట్రోల్ బంకు పై ఓవర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లక్ష్మీదేవి (56) అనే మహిళ మృతి చెందింది. డోన్‌కు చెందిన లక్ష్మీదేవి, కొడుకు సుదర్శన్ కర్నూలులో అగ్రికల్చర్ పని నిమిత్తం బైకుపైన బయలు దేరారు. గుత్తి పెట్రోల్ బంకు సమీపంలో వెనుక నుంచి వచ్చిన ఓ బుల్లు బైకును ఢీకొట్టడంతో వీరిద్దరికి గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ లక్ష్మీదేవి సాయంత్రం మృతి చెందింది. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

ఉయ్యాలవాడ, జూలై 3(ఆంధ్రజ్యోతి): రైతుల అనుమతి లేకుండా తాను తీసుకున్న కౌలు కార్డుల బండారం బయట పడుతుందని బావించి 74 ఏళ్ల వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉయ్యాలవాడ మండలం సర్వాయిపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దూదేకుల శివరాముడు(74) అదే గ్రామానికి చెందిన 10 మంది రైతులకు చెందిన 40 ఎకరాల భూమికి కౌలు కార్డులు తీసుకున్నాడు. ఈ విషయం సంబంధిత రైతులకు తెలియటంతో వారు జూన్ 30వ తేదీన ఉయ్యాలవాడలోని తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి తమ భూములపై ఉన్న కౌలు కార్డులను రద్దు చేయించారు. ఈ విషయం బట్టబయలవుతుందని శివరాముడు ఈ నెల 2వ తేదీన విషద్రావణం తాగి శివరాముడు ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

బడి బలోపేతం

- 10న పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్ల సమావేశం
- ఏర్పాట్లు చేస్తున్న విద్యాశాఖ అధికారులు, హెచ్ఎంలు

ఆలూరులోని ప్రధాన పాఠశాల

ఆలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా బడి ఈడు పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందించి, సంపూర్ణ అభివృద్ధిని సాధించడానికి కార్యక్రమాన్ని రూపొందించారు. విద్యారంగంలో వస్తున్న అనేక సంస్కరణలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాలల మధ్య సంబంధాలను బలపరచడానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని సంకల్పించింది. దీనిలో భాగంగానే జిల్లాలోని 1485 ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇందు కోసం ఆయా పాఠశాలలు కంపోజిట్ గ్రాంట్ నుంచి 20 శాతం నిధులను ఖర్చు చేయాలని ఆదేశించింది. పది మంది పిల్లలు ఉన్న బడులకు రూ. వెయ్యి, 300 నుంచి 400 మంది పిల్లలు ఉన్న బడులకు రూ.5 వేలు, ఇలా సంఖ్యను బట్టి నిధులను కేటాయించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష అధికారులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. వారం రోజులుగా ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని డీఈఓకు ఆదేశాలు ఇవ్వడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. తల్లిదండ్రుల కమిటీల సమావేశాలు కొత్త కాన్సెప్టుకి ఈసారి మాత్రం పలు ప్రత్యేకతలు జోడించారు. పూర్వ విద్యార్థులు, దాతలు, ఉపాధ్యాయులు ఎవరి స్థాయిలో వారు నిధులు సేకరించి కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం ఆహ్వాన కమిటీ, బడ్జెట్ కమిటీ, బడి సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ, రిసెప్షన్, సీటింగ్ ఏర్పాట్లు, విద్యార్థుల ప్రగతి నివేదికలు, స్టేజీ నిర్వహణ ఇలా పలు రకాల కమిటీలను ఏర్పాటు చేశారు.

పిల్లల ప్రగతిపై నివేదికలు

ప్రత్యేకంగా నిర్వహించే ఈ సమావేశంలో పిల్లల ప్రగతికి సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలను తల్లిదండ్రులకు అందజేయనున్నారు. సమగ్ర శిక్ష అధికారులు చేస్తున్న ఈ ప్రోగ్రెస్ కార్డుల్లో మార్కులు, హాజరుతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర రంగాల్లో కనబరిచిన ప్రతిభ ఆరోగ్యకరంగా ఎత్తు, బరువు, వ్యాధి నిర్ధారణ పరీక్షల వివరాలు పొందుపరుస్తున్నారు. విద్యార్థులు ఇళ్లవద్ద సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు అధికంగా వినియోగించకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు తల్లులకు రంగోలి, తండ్రులకు టగ్ ఆఫ్ వార్, పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తారు. పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించి కార్యక్రమం విజయవంతం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కార్యక్రమంలో భాగంగా కుటుంబ ఫొటో డ్రీమ్ వాల్స్, పాజిటివ్ పేరెంటింగ్ సెషన్స్, అమ్మ పేరుతో మొక్క నాటడం, గ్రీన్ పాస్ పోర్ట్ కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే ఆసక్తి కలిగిన విద్యార్థుల మొక్కలు సరఫరా చేయడానికి ముందస్తుగా పేర్లు నమోదును ప్రత్యేకంగా యాప్ అందుబాటులో ఉంచారు. మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్లను ఏర్పాటు చేస్తున్నారు.

ప్రతిష్ఠాత్మకంగా నిర్వహణ

జిల్లాలో మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ జూలై 10వ తేదీన జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నాం. కలెక్టర్ రంజిత్ బాషా పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమంలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, విద్యాశాఖ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందిస్తారు. ప్రస్తుతం చేపట్టిన, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తాం. జిల్లావ్యాప్తంగా తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సూచనలు, సలహాలతో ఈ కార్యక్రమం విజయవంతం చేస్తాం.

● శ్యాముల్‌పాల్, డీఈవో, కర్నూలు

మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే చర్యలు

- అడిషనల్ ఎస్పీ హుశేన్‌పీరా
- కర్నూలు, డోన్ రైల్వేస్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు

కర్నూలు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నిషేధిత గంజాయి తదితర మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ హుశేన్ పీరా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణ నివారించడానికి ఎస్పీ విక్రాంత్ పాటిల్ రైల్వేస్టేషన్‌లలో, రైళ్లలో తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక పోలీసులు, ఈగల్ టీమ్, స్పెషల్ పార్టీ పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలు, రైల్వే ఆర్‌పీఎస్, జీఆర్‌పీ పోలీసులు సంయుక్తంగా రైల్వేస్టేషన్‌లలో, రైళ్లలో తనిఖీలు చేశారు. కర్నాటక నుంచి ఉత్తరాఖండ్ రాష్ర్టానికి కర్నూలు మీదుగా వెళ్లే యశ్వంత్‌పూర్ నుంచి రిషికేశ్ వెళ్లే రైలులో జనరల్ బోగి, ఏసీ బోగీలను తనిఖీ చేశారు.

ఈ తనిఖీలలో డీఎస్పీ బాబు ప్రసాద్, టూటౌన్ సీఐ నాగరాజరావు, అబ్దుల్ గౌస్, గుణశేఖర్‌బాబు, ఎస్ఐ సతీష్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

డోన్ టౌన్: గంజాయి వంటి మత్తు పదార్థాలు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ ఇంతియాజ్ బాషా హెచ్చరించారు. ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి నిర్మూలన కోసం రైల్వేస్టేషన్‌లలో తనిఖీల్లో భాగంగా గురువారం పట్టణంలోని రైల్వేస్టేషన్‌లలో ఒరిస్సా నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే రైలు.నెం.22831ను ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా ఆధ్వర్యంలో ఈగల్ టీమ్, పట్టణ పోలీసులు, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీసులు తనిఖీ చేశారు. సీఐ ఇంతియాజ్ బాషాతో పాటు ఆర్‌పీఎఫ్, డోన్ ఐపీఎఫ్ నాగభూషణం, గంగయ్య యాదవ్, తాలుకా యూపీఎస్ సిబ్బంది, జీఆర్‌పీ టీమ్, ఎస్ఐ కుమారి, బిందుమాధవి ఇందులో ఉన్నారు.

కర్నూలు రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

డోన్ రైల్వేస్టేషన్‌లో..

ఇది సినిమా కథ కాదు.. నిజం

- ఇక్కడ తప్పిపోయి కశ్మీర్‌లో కనిపించిన వీరేష్
- పహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత బయటపడిన సమాచారం
- సురక్షితంగా జమ్మూకశ్మీర్ నుంచి మంత్రాలయానికి..
- భార్యకు అప్పగించిన మంత్రాలయం పోలీసులు

భర్త వీరేష్‌ను భార్యకు అప్పగిస్తున్న ఎస్ఐ శివాంజల్

మంత్రాలయం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సినిమా కథలాంటి వాస్తవం. ఎక్కడి మంత్రాలయం.. ఎక్కడి కశ్మీర్‌లోని గంగ్వాల్? ఐదేళ్ల తర్వాత అక్కడ తేలాడు. అదీ పహల్‌గామ్ ఉద్రిక్తతల మధ్య. మతి స్థిమితం లేక ఇంటికి దూరమైన వీరేష్ అబ్బురపరిచే అనుభవం ఇది. మంత్రాలయం మండలం చెట్నహల్లి గ్రామానికి చెందిన బెస్త నారాయణ కొడుకు వీరేష్(32) ఐదేళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయి తప్పిపోయాడు. ఇంత కాలం అతని ఆచూకీ తెలియలేదు. ఆశ్చర్యకరంగా కశ్మీర్‌లో అతని ఆరా తెలిసింది. పహల్‌గామ్ ఉగ్రవాదుల దాడుల అనంతరం జమ్మూకశ్మీర్‌లోని స్టాంబా జిల్లా గంగ్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు జరిపిన విచారణలో వీరేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. తనది మంత్రాలయం అని చెప్పడంతో జమ్మూకశ్మీర్ పోలీసులు మంత్రాలయం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని రుజువు చేసుకునేందుకు వీడియో కాల్‌ద్వారా భార్య ఎల్లమ్మను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వీడియో కాల్ ద్వారా మాట్లాడించారు. ఐదేళ్ల క్రితం తప్పిపోయిన వీరేష్‌ను ఆమె గుర్తు పట్టింది. పోలీసులు అదే గ్రామానికి చెందిన వీరేష్ సమీప బంధువు ఆడివి రాముడును జమ్మూకశ్మీర్‌కు పంపించి అతడ్ని సురక్షితంగా తీసుకు రావడానికి సాయం చేశారు. గురువారం మాధవరం పోలీస్ స్టేషన్‌లో భార్య ఎల్లమ్మకు వీరేష్‌ను అప్పగించారు. జమ్మూకశ్మీర్‌లో పేలుళ్ల జరిగిన ప్రాంతానికి దగ్గరిలో ఉన్న గంగ్వాల్‌లో వీరేష్ ఆవులను కాస్తూ, వారు పెట్టే భోజనం చేస్తూ జీవించాడు. పహల్‌గామ్ బాంబుల దాడి తర్వాత జరిగిన విచారణలో పోలీసులు వీరేష్ వివరాలు తెలుసుకొని మంత్రాలయం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఐదేళ్ల తర్వాత ఇంటికి వచ్చిన భర్తను చూసి ఎల్లమ్మ సంతోషంగా కన్నీటి పర్యంతమైంది. గంగ్వాల్ పోలీసులకు, మంత్రాలయం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.

కూటమి నాయకుల కోసమే..

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపుపై వైసీపీ నాయకుల ధ్వజం
- నిరసనగా రిలే దీక్షలు

డోన్‌లో రిలేదీక్షలు చేస్తున్న వైసీపీ నాయకులు

డోన్ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కొందరు కూటమి నాయకులకు లబ్ధి చేకూర్చడం కోసమే ప్రజలకు అందుబాటులో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పట్టణం వెలుపలకు తరలిస్తున్నారని వైసీపీ నాయకులు రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా వలంటరీ విభాగం అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ధ్వజమెత్తారు. గురువారం వైసీపీ ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రధాన రోడ్డులో నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో దాదాపు రూ. కోటి ఖర్చుతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవనాన్ని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నిర్మించగా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కొంత మంది కూటమి నాయకులకు లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతో ఈ కార్యాలయాన్ని పట్టణ వెలుపలికి మారుస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుశేన్, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, పార్టీ మండల అధ్యక్షుడు సోమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి: సబ్ రిజిస్ట్రార్

డోన్ టౌన్: ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కొత్తగా నిర్మించిన భవనంలోకి మార్చామని డోన్ సబ్ రిజిస్ట్రార్ షేక్ మహబూబ్‌బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ప్రజలు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధి పనుల పరిశీలన

బేతంచెర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను డ్వామా పీడీ సూర్యనారాయణ గురువారం అకస్మికంగా పరిశీలించారు. ముద్దవరం, బుగ్గానపల్లె తండా, గోరుమానుకొండ గ్రామాల్లో జరిగే ఉపాధి పనులను తనిఖీ చేశారు. ఉపాధి పనుల కింద హార్టికల్చర్, ఫిట్టింగ్, కంపోస్టు, గుంతలు, పశువుల నీటి తొట్లు, పశువుల షెడ్లు, కోనేరు, మ్యాజిక్ డ్రైన్, స్థలాల పనులను పరిశీలన చేసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి కంపోస్టు గుంతలు తీసుకోవాలని, పశువులు ఉన్న రైతులు, గోశాలలను కట్టుకోవాలని తెలిపారు. ఆయన వెంట మండల ఏపీవో విజయరాణి, ఈసీ నాగలక్ష్మి టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు ఉన్నారు.

ముద్దవరంలో పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ సూర్యనారాయణ

నకిలీ ఎరువుల దందా

- కర్ణాటక నుంచి దిగుమతి
- కంపెనీదారులకు ఫిర్యాదు చేసిన రైతులు
- దుకాణ యజమానిని నిలదీసిన కంపెనీ ఉద్యోగులు
- నకిలీ ఎరువును సీజ్ చేసిన అధికారులు

కర్ణాటక స్పైస్ డీఏపీ బస్తాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

ఆదోని రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ వచ్చిందంటే చాలు ఎరువుల దుకాణదారుల దందా మొదలవుతుంది. ఎరువుల వ్యాపారుల వ్యవహారంలోని మతలబు ఎవరికీ అంతు చిక్కదు. వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం ఎరువులను పక్క రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి తరలించకూడదు. అలాంటిది ఎలాంటి ఇన్వాయిస్ లేకుండా ఏకంగా కర్ణాటక నుంచి నకిలీ ఎరువులను తెచ్చి రైతులకు అంటగడుతున్నారు. నిబంధనల ప్రకారం అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలి. కానీ అధికారులు కార్యాలయాలకు పరిమితం కావడంతోపాటు ఎరువుల దుకాణదారులతో సత్సంబంధాలతో ముందుకు పోతున్నారు. దీంతో రైతులే ఎరువులు ఏవి నకిలీవి, ఏవి మంచివని గుర్తుపట్టి ఎరువుల యజమానులకు ఫోన్ చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అందులో భాగంగానే ఆదోని మండలం పెద్ద తుంబళం నబీ ట్రేడర్స్ ఎరువుల దుకాణదారులు స్పైస్ కంపెనీకి చెందిన డీఏపీని ఒక ప్యాకెట్ రూ.1350లకు విక్రయించారు.

వందల ఎరువుల ప్యాకెట్లను రైతులకు అంటగట్టారు. అయితే పంటలకు పిచికారీ చేసే క్రమంలో యూరియాలో సంబంధిత స్పైస్ డీఏపీని కలపగా, ఒక్కసారిగా డీఏపీ మొత్తం నీటి నీరైంది. రైతులు ఈ డీఏపీ నకిలీదని స్పైస్ కంపెనీ ఉద్యోగులను నిలదీశారు. తాము ఏ డీలర్‌కు స్పైస్ డీఏపీ పంపిణీ చేయలేదని, ఎవరి వద్ద కొనుగోలు చేశారని తెలుసుకొని కంపెనీ ఉద్యోగులు గురువారం నబీ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి వారి గోడౌన్లలో ఉన్న స్పైస్ డీఏపీ ప్యాకెట్ల మొత్తం నకిలీవని గుర్తించారు. కంపెనీ యజమానులకు ఫిర్యాదు చేశారు. దీంతో దుకాణదారుడు ఇలియాస్ తక్షణమే దుకాణంలో ఉన్న నకిలీ ఎరువులను ఆటోల్లో తన ఇంటికి తరలించాడు. వ్యవసాయ అధికారి సుధాకర్ సిబ్బందితో దుకాణానికి చేరుకొని స్పైస్ డీఏపీ ఎరువులు కర్ణాటక నుంచి దిగుమతి అయ్యాయని గుర్తించారు. వీటికి అనుమ తులు లేవని గుర్తించి 100 డీఏపీ సంచులను సీజ్ చేశారు. నకిలీ ఎరువుల దందాపై విజిలెన్స్ అధికారులపై విచారణ చేపట్టినట్లు సమాచారం.

రైతులు ఫిర్యాదు చేశారు

మా కంపెనీ గత మూడు నెలలుగా ఆదోని డివిజన్ పరిధిలో ఏడీలర్‌కు, ఏ డిస్ట్రిబ్యూటర్‌కు స్పైస్ డీఏపీ ఎరువులను పంపిణీ చేయలేదు. యూరియాతో పాటు స్పైస్ డీఏపీ ఎరువును కలపడం వలన మొత్తం నీరు నీరు అవుతుందని కొందరు రైతులు మాకు ఫిర్యాదు చేశారు. ఈ నకిలీ డీఏపీ వలన ఎలాంటి ప్రయోజనం లేదు.

● సురేష్, స్పైస్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగి, ఆదోని

కర్ణాటక నుంచి తెప్పించాను

స్పైస్ డీఏపీ ఎరువులను కర్ణాటక నుంచి తెప్పించి రైతులకు విక్రయించాం. అవి నకిలీవని మాకు తెలియదు. పొరపాటైంది..ఇంకోసారి ఇలా చేయను.

● ఇలియాస్, నబీ ట్రేడర్స్, పెద్దతుంబళం

డీఏపీ సంచులను సీజ్ చేసి ల్యాబ్‌కు తరలించాం

పెద్దతుంబళం నబీ ట్రేడర్స్‌లో నకిలీ స్పైస్ డీఏపీ సంచులు ఉన్నాయని సమాచారం రావడంతో స్పైస్ ఉద్యోగులతో కలిసి పరిశీలించాం. అనుమానిత 100 డీఏపీ సంచులను సీజ్‌చేసి ల్యాబ్‌కు తరలించాం. తదుపరి చర్యలు తీసుకుంటాం.

● సుధాకర్, ఏవో, ఆదోని

WANTED

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో బ్రాంచ్ మేనేజర్ కావలెను. అర్హత: డిగ్రీ, P.G. 2 సంవత్సరాలు ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేసిన వారికి ప్రాధన్యత ఇవ్వబడును. సంప్ర. సెల్ నెంబర్: **99856 52221**

AJL-236579

ముస్లీం వివాహ సంబంధాలు

బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో,** నంద్యాల జిల్లా. **సెల్: 87908 44959** (2వ సంబంధాలు కలవు)

AJL-236636

CHANGE OF NAME

I, **MANIYAR JOHAR** (Old Name) R/o. H.No: 1-97, Street No.1, Midthuru, Cherakucherla, Kurnool dist, AP., have Changed my name as **MOLLA JOHAR** (New Name) S/o. MOLLA MAHAMMAD SAHEB

AJL-236584

CHANGE OF NAME

I, **MOMOZAI HASEENA KHATOON** (Old Name) R/o. H.No.16-174-A, KHADAKPURA STREET, KURNOOL DISTRICT, AP., hereby declare that I have changed my name as **MAHAMMAZAI HASEENA KHATOON** (New Name) W/o SAMOZAI FAIROZ KHAN

AJL-236674

CHANGE OF NAME

I, **MANIYAR SHAJAHAN** (Old Name) R/o. H.No:.H.No:1-97, Street No.1, Midthuru, Cherakucherla, Kurnool dist, AP., have Changed my name as **MOLLA SHAJAHAN** (New Name) W/o.MOLLA JOHAR

AJL-236584

CHANGE OF NAME

I,**SOMOZAI FAIROZE KHAN** (Old Name) R/o. H.No.16/174A, KHADAKPURA STREET, KURNOOL DISTRICT, AP., hereby declare that I have changed my name as **SAMOZAI FAIROZ KHAN**(New Name) S/o SAMOZAI RASOOL KHAN

AJL-236674

CHANGE OF NAME

I, **S.CHITTI** (Old Name) D/o.S.ERAMAIAH, R/o.H.No:21-404-86-A-2, R G nagar, Adoni, Kurnool dist, AP., have Changed my name as **SAIPOGU PRASHANTHI** (New Name) due to My parental mistake and Astrological reasons.

AJL-ADN

WANTED

ప్రముఖ కంపెనీలో యువతి/ యువకులు సెల్స్ ఆఫీసర్స్, టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. వయస్సు: 21 నుండి 30 సంlలోపు ఉండాలి. జీతం: 5,000/- నుండి 10,000/- ఇవ్వబడును. మరియు ఆకర్షనీయమైన Incentives, లక్ష రూపాయల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుంది. వచ్చేటప్పుడు Resume తీసుకొని రావలెను. ఇంటర్వ్యూ తేది: 05-07-2025 నుండి 06-07-2025 వరకు సమయం ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు. ఆఫీస్ అడ్రస్: Shop No: 247, 2nd Floor, జగదీష్ మాల్, బిర్లా కాంపౌండ్, కర్నూలు, **సెల్: 93982 47060.**

AJL-236806

CHANGE OF NAME

I, **YERRAM PUSHPA VADANA REDDY** (Old Name) R/o.H.No:87/1386-S-H-2, Yelukur Estate, Kurnool dist, AP., have Changed my name as **YERRAM.CHARITHA REDDY** (New Name) D/O.YERRAM RADHIKA.

AJL-236702

CHANGE OF NAME

★ **I, Ruksana Shaik W/o Shaik Tippusultan,** R/o. 26-358, MS Nagar, Nandyal, Andhra Pradesh, have changed my name as **MOHAMMAD RUKSANA** for all purpose.

AJH-003268

PASSPORT MISSING

I, **VASANTHA RAO KANDE** S/o.PRASADA RAO KANDE, R/o.91/4-35-22-A, Umar Nagar, Revenue Ward No:91, Santosh Nagar Colony, Kurnool dist, AP., have lost my Original passport bearing **No:B 1756029,** while I was cleaning their house on 20.06.2025. If anyone found please inform to the above address Contact No.**86864 97779.**

AJL-236703

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:**7382114647.**

AJA- 237881

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/ క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి.

99854 02121

ఆంధ్రజ్యోతి పత్రిక కోసం సంప్రదించండి.

99854 11364

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

రేపు జాతీయ లోక్ అదాలత్

నందికొట్కూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): నందికొట్కూరు కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి, మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు శోభారాణి సూచించారు. చిరకాలంగా కోర్టులో అపరిష్కృతంగా పెండింగ్‌లో ఉన్న రాజీ అయ్యే సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరిస్తామన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్ ద్వారా అప్పీలు లేని తీర్పును పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఓ ప్రకటనలో తెలిపారు.

గొర్రెలకు నట్టల నివారణ మందు

బండిఆత్మకూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గొర్రెలు, మేకలు, వాటి పిల్లలకు నట్టల నివారణ మందు తాగించటం వల్ల జీవాల్లో మరణాల సంఖ్య తగ్గించవచ్చని వెలుగోడు ఏడీ వెంకటేశ్వర్లు పెంపకం దారులకు సూచించారు. గురువారం మండలంలోని శింగవరం, జీ లింగాపురం, భోజనం గ్రామాల్లో ఉచిత నట్టల నివారణ వైద్య శిబిరాలు నిర్వహించారు. జీవాల పెంపకం దారులు తప్పక మందు తాగించాలని ఏడీ కోరారు. కార్యక్రమంలో డాక్టర్లు అనూష, జ్యోత్స్న, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

పగిడ్యాల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్త ముచ్చుమర్రి గ్రామానికి చెందిన గాంధీనాయుడుకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.45వేల చెక్కును గురువారం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ చేయూతనిస్తోందని అన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత

నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

పాణ్యం, జూలై 3(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే గౌరు చరిత తెలిపారు. పాణ్యంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విజన్ 2047 ప్రణాళిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047లో భాగంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన అంశాలపై అధికారులతో చర్చించారు. ఓర్వకల్లులోని పరిశ్రమలతో ఆ మండలంలోని గ్రామాల అభివృద్ధి మరింత పుంజుకుంటుందన్నారు. అలాగే పరిశ్రమల ఉత్పత్తులకు అవసరమైన విడిభాగాల తయారీ కేంద్రాలను పాణ్యంలో ఏర్పాటు చేయడం వల్ల పాణ్యంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఇప్పటికే పిన్నాపురంలోని సోలార్ ప్రాజెక్టుతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో ముఖ్యంగా వ్యవసాయ, పరిశ్రమలు, సేవా కార్యక్రమాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో రాష్ట్రం అన్ని అంశాలలో ముందుండే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికలు తయారు చేస్తున్నారన్నారు. పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పిపుల్స్ పార్టిసిపేషన్) ద్వారా నిరుద్యోగ యువతకు చేయూతనిస్తుందన్నారు. జడ్పీ సీఎస్‌వో సుబ్బారెడ్డి, కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల ఎంపీడీవోలు జీఎన్ఎస్ రెడ్డి, శ్రీనివాసులు, ప్రవీణ్‌కుమార్, వాసుదేవగుప్తా, తహసీల్దార్లు పాల్గొన్నారు.

మద్దూరు సింగిల్ విండో చైర్మన్‌గా నరేంద్రనాథ్‌రెడ్డి

పాణ్యం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా గణపం నరేంద్రనాథ్‌రెడ్డి ఎంపికైనట్లు టీడీపీ మండల కన్వీనర్ జయరామిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ సంఘం మెంబరుగా ఈశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి ఎంపికైనట్లు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే గౌరు చరితకు వారు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథావిష్కరణ

పాణ్యం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆలోకనమ్ గ్రంథాన్ని మాజీ వీసీ కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించినట్లు ప్రముఖ రచయిత, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ కల్లూరి ఆనందరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ హైదరాబాదు త్యాగరాయ గాన సభలో తాను రచించిన ఆలోకనమ్ గ్రంథావిష్కరణ సభ జరిగిందని తెలిపారు. ఈ సభలో గానసభ అధ్యక్షుడు కళాజనార్ధన మూర్తి, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ అధ్యక్షుడు అయాచిత శ్రీధర్, ఉపన్యాసకురాలు నందిరాజు కళ్యాణి, చక్రపాణి, సంయుక్త తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

జగజ్జననీ అమ్మవారికి పుట్టింటి చీర

అమ్మవారికి పుట్టింటి చీర, సారె తీసుకెళ్తున్న భక్తులు

నంద్యాల కల్చరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నంద్యాల జగజ్జననీ అమ్మవారి మూలవిరాట్‌కు గురువారం ఉదయాన్నే పంచామృతాభిషేకాలు, సుగంధద్రవ్యాలచే అభిషేకాలు చేసి పట్టువస్త్రాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడమాసం సందర్భంగా అమ్మవారికి కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, బళ్లారి, కర్నూలు, గిద్దలూరు, ఎమ్మిగనూరు, తొగర్చేడు, చాపిరేవుల తదితర ప్రాంతాల నుంచి మహిళాభక్తులు అమ్మవారికి పుట్టింటి చీర, సారె తీసుకొచ్చి సమర్పించారు. దుర్గా ఫ్రెండ్స్ యూనిట్ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర

నందికొట్కూరులో జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న భక్తులు

నందికొట్కూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నారదముని భక్త బృందం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కన్నుల పండువగా సాగింది. గురువారం సాయంత్రం ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రారంభమై వాసవి కల్యాణ మండపం నుంచి పటేల్ సెంటర్ మీదుగా చౌడేశ్వరి దేవాలయం వరకు ఈ రథయాత్ర సాగింది. ఈ యాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- పేదరికం నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం
- 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ప్రజాప్రతినిధులు

నంద్యాలలో సుపరిపాలనపై వివరిస్తున్న మంత్రి ఫరూక్

బానుముక్కలలో విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

బూజనూరులో పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

నంద్యాల రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. పట్టణంలోని 40వ వార్డులో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మునియార్ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడంలో ఎలాంటి అవకతవకలు లేకుండా నేరుగా లబ్ధిదారునికి అందుతున్నాయని అన్నారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, నాయకులు పఠాన్ జాకీర్, దర్గాజాఫర్, మాలీబాషా, రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు: పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బానుముక్కల, వాణాల గ్రామాలలో గురువారం టీడీపీ నాయకులు వెంకటేశ్వరరావు, రాముచౌదరి, జనార్దన్‌రెడ్డితో కలసి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. బానుముక్కలలో ఉన్నత పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మెనూను పరిశీలించి చిన్నారులకు రాగిజావ అందజేశారు. జూపాడుబంగ్లా మండలానికి చెందిన గౌస్‌కు రూ.2 లక్షలు, బానుముక్కలకు చెందిన మోక్షేశ్వరుడుకి రూ.70 వేలు చెక్కులను అందజేశారు. టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రసాదరెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ రవీంద్రరెడ్డి, మండల అబ్జర్వర్ షాబుద్దీన్, గోవింద్, కృష్ణ, మల్లేశ్వరరెడ్డి, స్వాములు, జనార్దన్, సన్ని, ఏసేపు, అలీబాషా, వెంకటేశ్వరరెడ్డి, లింగేశ్‌గౌడ్, నాగార్జునరెడ్డి, లక్ష్మీకాంతరెడి, ఆదిరెడ్డి, మోహన్‌గౌడ్, నాగలక్ష్మిరెడ్డి, లింగస్వామి, అధికారులు పాల్గొన్నారు.

గడివేముల: రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత అన్నారు. బూజనూరు గ్రామంలో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను బూజనూరు టీడీపీ నాయకుడు దిలీప్‌కుమార్‌రెడ్డి వివరించారు. ఎమ్మెల్యే గౌరుచరిత ఇంటింటికి వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. టీడీపీ నాయకుడు పంట రామచంద్రారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు సత్యంరెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ సీతారామిరెడ్డి, మాజీ కో-ఆప్షన్‌మెంబర్ ఎస్ఏ రఫిక్, పాణ్యం మార్కెట్‌యార్డ్ చైర్మన్ అంగజాల గీత, పాణ్యం బీసీసెల్ టీడీపీ అధ్యక్షుడు కృష్ణయాదవ్, పంట వంశీధర్‌రెడ్డి, గనిహర్ష, మురళీమోహన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: పట్టణంలోని బైరెడ్డి నగర్‌లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, ముర్తుజావళి, లింగమయ్య, కళాకర్, గని, మీనాక్షిదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని బైర్లూటి గ్రామంలో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇప్పటివరకు ప్రజలకు అందిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నాశనమైందని ఆరోపించారు. అంతకుముందు గూడేంవాసులు ఎమ్మెల్యేగా బుడ్డాను గజమాలతో స్వాగతం పలికారు. శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, టీడీపీ మండల, పట్టణాధ్యక్షులు రవీంద్రబాబు, వేణుగోపాల్, వీఆర్ఎస్పీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, నాయకులు రాజారెడ్డి, షాబుద్దిన్, గూడెం నాయకులు అంకన్న, దర్గయ్య, లింగన్న, పాలవాడు, పెద్దస్వామి తదితరులు ఉన్నారు.

బండిఆత్మకూరు: కడమలకాల్వ గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. కేసీ కెనాల్ చైర్మన్ రామలింగారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శి చలమయ్య, సుబ్బలక్ష్మయ్య, మదనభూపాల్, పుష్పరాజ్ పాల్గొన్నారు.

మహానంది: మండలంలోని సీతారామపురం, గాజులపల్లి, గోపవరం, మహానంది, బుక్కాపురం, బొల్లవరం గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ యశస్విని, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి చంద్రమౌళీశ్వరరెడ్డి, బూతు కన్వీనర్లు బుడ్డాప్రభాకర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, తెలుగుగంగ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ క్రాంతికుమార్, మల్లికార్జునరావు, రాముడుగౌడ్, చిన్నరంగస్వామి, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

బండిఆత్మకూరు మండలం కడమలకాల్వ గ్రామంలో..

బైర్లూటి చెంచుగూడెంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

నందికొట్కూరులో..

మహానంది: సీతారామపురంలో..

సమ్మెను విజయవంతం చేయాలి

నందికొట్కూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఈనెల 9న కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నాయకుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్మికుల హక్కులను కించపరిచే ఈ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐసీసీటీయూ జిల్లా నాయకులు షేక్షావలి, స్వామన్న, స్వాములనాయుడు, మధు, మహబూబ్ బాషా, శివకుమార్, కృష్ణ, లక్ష్మీదేవి, మల్లేశ్వరమ్మ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలి: సీపీఎం

నంద్యాల రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారుతున్నాయి కాని కూందూనదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కావడం లేదని, త్వరగా పూర్తి చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు పుల్లా నరసింహ కోరారు. ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణాన్ని గురువారం ఆయన పరిశీలించారు. నరసింహ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని ప్రశ్నించారు. 2017 సంవత్సరంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ7.33 కోట్లతో పనులు ప్రారంభించిందని, అయితే నేటికీ పూర్తి కాలేదని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ వంతెన గురించి పూర్తిగా వదిలేసిందన్నారు. ఆయన వెంట మాబు, వలి, జాకీర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

'ఎంవోయూ ప్రకారం వేతనాలు ఇవ్వాలి'

ఆసుపత్రి ముందు ధర్నా చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది

నంద్యాల హాస్పిటల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎంవోయూ ప్రకారం వేతనాలు అడుగుతుంటే బెదిరింపులకు పాల్పడటం హేయమైన చర్య అని, ఆ ప్రకారం వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలవెంకట్, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు, సెక్యూరిటీ యూనియన్ నాయకులు నాగన్న, చెన్నయ్య ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం నంద్యాలలోని జీజీహెచ్‌లో సీఐటీయూ నాయకులతో కలిసి సెక్యూరిటీ సిబ్బంది ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ చిత్తశుద్ధి ఉంటే ఎంఓయూ ప్రకారం వేతనాలు ఇచ్చేలా కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తేవాలన్నారు. ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం శోచనీయమన్నారు. మహిళా సెక్యూరిటీ సిబ్బందికి సమయం ఎందుకు మార్చారని అడిగితే ఆస్పత్రి సూపరింటెండెంట్‌పై సాకు చెబుతున్నారన్నారు. సెక్యూరిటీ యూనియన్ నాయకులు నరేష్‌యాదవ్, జయ రాజు, శ్రీను, వినోద్, చెన్నయ్య, పద్మావతి, లక్ష్మి, హైమావతి పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

క్రీడాకారులను అభినందిస్తున్నఅధికారి రాజు

నంద్యాల హాస్పిటల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన సౌత్‌జోన్ పెన్కాక్ సిలాట్ క్రీడాకారులను గురువారం డీఎస్ఏ కార్యాలయంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎంఎన్‌వి రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 19, 20తేదీల్లో తమిళనాడు తిరుచూర్‌లో జరిగే సౌత్‌జోన్ పెన్కాక్‌సిలాట్ పోటీలు జరుగతాయని చెప్పారు. జిల్లా నుంచి ఎస్ఎండి అయాన్, ఫిజానుల్లా, పవన్‌సాయి, నానివర్ధన్, అలీషా, శ్రీలాస్య, మధుజాహ్నవి, మహీధర్, నువాన్, అమీర్, నిఖిల్‌కుమార్, అయాజ్, సైఫుల్లా, త్రినయన్, నందన్, సాయి, దినేష్, పవన్, గౌతమ్ పాల్గొంటున్నారని జిల్లా పెన్కాక్‌సిలాట్ సంఘం కార్యదర్శి నూర్‌బాషా తెలిపారు.

విత్తన దుకాణాల్లో తనిఖీ

విత్తన దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారులు

నంద్యాల రూరల్/హాస్పిటల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు విత్తణ దుకాణాల్లో వ్యవసాయ అధికారులు గురువారం తనిఖీ చేశారు. వ్యవసాయ సహాయ సంచాలకుడు ఆంజనేయ మాట్లాడుతూ దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ పత్రాలను పరిశీలించామఇ చెప్పారు. విత్తన నిల్వలు విత్తన కంపెనీల పత్రాలు సరిగా లేనందున సుమారుగా రూ.21 లక్షలు విలువైన విత్తన అమ్మకాలను తాత్కాలికంగా నిలిపినట్లు తెలిపారు. అనుమతి పొందిన విత్తన కంపెనీల నుంచి మాత్రమే విత్తనాలు అమ్మకాలు చేయాలని సూచించారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మకూడదని ఆదేశించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మిడుతూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మిడుతూరు బస్టాండు ఆవరణలో ఖాజీపేట గ్రామానికి చెందిన బోయ వెంకటస్వామి గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. పోలీసులు తెలిపిన వివరాలివీ.. తల్లి ఆస్తి విషయంలో వారం రోజుల క్రితం వెంకటస్వామి, ఆయన చెల్లెలు ఆదిలక్ష్మీదేవి ఖాజీపేటలో ఘర్షణ పడ్డారు. దీంతో ఆమె మిడుతూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ కోసం పోలీసులు పిలవడంతో మిడుతూరుకు చేరుకున్న వెంకటస్వామి బస్టాండు ఆవరణలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు, ప్రజలు చికిత్స కోసం మిడుతూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

జూదరుల అరెస్టు

మహానంది, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అబ్బీపురం గ్రామంలో ఆరుగురు పేకాటరాయుళ్లను గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాటా ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బంది సహాయంతో దాడులు నిర్వహించామని చెప్పారు. ఆరుగురిని అదుపులోకి తీసుకొని వీరి నుంచి రూ.2,050 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ చెప్పారు.

ఒప్పంద కార్మికుల వేతనాలు పెంచాలి

ఆత్మకూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీల్లో పనిచేసే ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ జీతాలను పెంచాలని, సంక్షేమ పథకాలను అమలు చేయాలని సీపీఐ నాయకులు ప్రతాప్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బీసన్న కోరారు. సందర్భంగా గురువారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధిగా టీడీపీ పట్టణాధ్యక్షులు వేణుగోపాల్‌కు వారు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవోనెం.63 ప్రకారం రూ.21వేలు వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని అన్నారు. మున్సిపల్ కార్మికులు రిటైర్మెంట్ అనంతరం వారి కుటుంబసభ్యులకు కార్మికులుగా చేర్చుకోవాలని అన్నారు. అర్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని, కార్మికులకు పెండింగ్ పీఎఫ్ వారి ఖాతాల్లో జమ చేయాలని అన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవోఎంఎస్ నెం.36 ప్రకారం జీతాలు పెంచాలని నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని సీఐటీయు జిల్లా ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, పెద్దనాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. అనంతరం వారు మాట్లాడుతూ. ఈనెల 9వ తేదిన చేపడుతున్న సమ్మెలో మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు రాజు, జోసఫ్, ప్రసాద్, జయన్న, చిన్ననాగరాజు, సువర్ణమ్మ ఉన్నారు.

ఆలయ భూములకు పెరిగిన ఆదాయం

సంతజూటూరులో వేలం నిర్వహిస్తున్న అధికారులు

బండిఆత్మకూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని సంతజూటూరు గ్రామంలో వెలసిన చెన్నకేశవ, ఆంజనేయ స్వామి ఆలయాల భూములకు ఆదాయం పెరిగినట్లు ఈవో ఆకృతి నాగప్రసాద్ తెలిపారు. గురువారం ఆలయాల తనిఖీ అధికారి హరిశ్చంద్రారెడ్డి పర్యవేక్షణలో వేలం పాటలు నిర్వహించారు. చెన్నకేశవ స్వామికి చెందిన 46.96 ఎకరాలకు గత ఏడాది రూ.6,60,000 రాగా, ఈ ఏడాది రూ.7,70,000 వచ్చి రూ.1,10,000ఆదాయం పెరిగిందని చెప్పారు. అలాగే ఆంజనేయస్వామికి చెందిన 3.04 ఎకరాలకు గత ఏడాది రూ.12వేలు రాగా, ఈ ఏడాది రూ.13వేలు లభించి రూ.వెయ్యి పెరిగిందని చెప్పారు. ఈ వేలం పాటల్లో గ్రామ పెద్దలు, సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో

ఆత్మకూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సయ్యద్ ఉమ్మర్ బాషా సూచించారు. మండలంలోని బాపనంతాపురం గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను గురువారం పరిశీలించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం స్వచ్ఛ సంకల్పం పేరిట ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని అన్ని పంచాయతీల్లో డ్రైనేజీ మురికి గుంటలు శుభ్రం చేయడం, రహదారులపై నిలువ నీరు ఉండకుండా చూడటం, తాగునీటి ట్యాంకుల వద్ద అపరిశుభ్రత లేకుండా చూడటం వంటి చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో బాలునాయక్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నీటి కుంటను తలపిస్తున్న రోడ్డు

మిడుతూరులో వర్షపు నీటితో కుంటను తలపిస్తున్న రోడ్డు

మిడుతూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మిడుతూరులో చిన్నపాటి వర్షానికే రోడ్డుపై వర్షపు నీరు నిలిచి కుంటను తలపిస్తోంది. ప్రజలు రోడ్డుపై అడుగు తీసి అడుగు వేయాలంటే నరకం అనుభవిస్తున్నారు. వాహనదారులు, బ్యాంకు, పోస్టు ఆఫీసుకు వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మిడుతూరులో వర్షానికి బురద నీరు నిల్వవుండకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

'అన్నదాత సుఖీభవ' జాబితా సిద్ధం

మాట్లాడుతున్న తహసీల్దారు మల్లికార్జునరావు

రుద్రవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలో 'అన్నదాత సుఖీభవ' రైతుల జాబితాను సిద్ధం చేసినట్లు తహసీల్దార్ మల్లికార్జునరావు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, ఏవో సుమతి, వ్యవసాయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 18573 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకం జాబితాలో ఉన్నారు. వీరిలో 16992మంది అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. మరో 1342 మంది పేర్లు తప్పులు ఉండడంతో వాటి ప్రక్రియను పూర్తిచేసి ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. ఉన్నతాధికారులు ఆజాబితాలో ఉన్న అర్హులైన రైతుల పేర్లను ఎంపికచేసి ఫైనల్ జాబితా సిద్ధం చేస్తారన్నారు. డీటీ చంద్రశేఖ రయ్య, ఏఈవో రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్తను దూరంగా తరలిస్తాం

నరసాపురంలో మురికికాల్వను పరిశీలిస్తున్న ఎంపీడీవో భాగ్యలక్ష్మి

రుద్రవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రజల నుంచి సేకరించిన చెత్తను గ్రామానికి దూరంగా తరలిస్తామని ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని ఎర్రగుడిదిన్నె, నరసాపురం, ఆలమూరు గ్రామాలను పరిశీలించామన్నారు. ప్రజలు చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా గ్రీన్ అంబాసిడర్లకు సహకరించాలని సూచించారు. కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీటి శాంపిల్స్ సేకరణ

మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో తాగునీటి శాంపిల్స్ సేకరిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం గురువారం తెలిపారు. ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలన్న ఆదేశాలు ప్రభుత్వం నుంచి ఉన్నాయన్నారు. అందుకే గ్రామాల్లో మంచినీటి పథకాల గురించి రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాటర్‌శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌లకు పంపిస్తున్నట్లు తెలిపారు.

పశు వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

చాగలమర్రి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రైతులు వర్షాకాలం కావడంతో పశు వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పశువైద్యులు దీపకుమారి, రవీంద్రా రెడ్డి తెలిపారు. మద్దూరు, నగల్లపాడు గ్రామాల్లో గొర్రెలు, మేకలకు డివార్మింగ్ మందులను తాపించారు. నీలినాలుక, గొంతువాపు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కొలిమిగుండ్లకు మంత్రి బీసీ రాక

కొలిమిగుండ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం కొలిమిగుండ్లలో పర్యటించనున్నట్లు టీడీపీ మండలాధ్యక్షుడు మూలే రామేశ్వరరెడ్డి, కొలిమిగుండ్ల కాంట్రాక్టర్ గూలి నాగేశ్వరరెడ్డి గురువారం తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పట్టణంలో పర్యటిస్తున్నారన్నారు. ఈసందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.

గెస్ట్ లెక్చరర్స్ పోస్టులకు దరఖాస్తులు

శిరివెళ్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్స్‌గా పనిచేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఇంద్రావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బొటనీ, పొలిటికల్ సైన్స్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 8వ తేదీన కళాశాలలో నిర్వహించనున్న డెమో, ఇంటర్వ్యూకు హాజరు కావాలని పేర్కొన్నారు. పీజీ బొటనీ, పొలిటికల్ సైన్స్‌లో 55శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

ఉర్దూ అధ్యాపక పోస్టుకు..

బనగానపల్లె: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ సబ్జెక్టు బోధించడానికి ఎంఏ ఉర్దూ కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రపూర్ణ గురువారం తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 6వతేదీ సాయంత్రం 5 గంటలలోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. అభ్యర్థులకు ఈనెల 7వతేదీ ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

చాగలమర్రి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డెంగీ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం చాగలమర్రిలో జాతీయ డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉర్దూ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది కలిసి పురవీధుల గుండా ర్యాలీచేశారు. హెచ్‌ఎం మాబుహుసేన్, ఎంఎల్‌హెచ్‌పీ విష్ణుప్రియ, ఏఎన్‌ఎం వసంత, మనోహర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ముళ్ల పొదలు తొలగింపు

కోవెలకుంట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జమ్మలమడుగు రోడ్డు, ముదిగేడు రోడ్లకిరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించినట్లు డిప్యూటీ ఎంపీడీవో, ఇన్‌చార్జి ఈవో ఎం.ప్రకాశ్‌నాయుడు తెలిపారు. గురువారం ఆయా రోడ్లలో ఉన్న కంపచెట్ల తొలగింపుతో పాటు వెలగటూరు రస్తాలోని హిందూ శ్మశాన వాటికలో ఉన్న కంపచెట్లు, ముళ్లపొదలను తొలగించారు.

విద్యార్థులను తీర్చిదిద్దేది గురువులే


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు

శిరివెళ్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను అన్ని అంశాల్లో తీర్చిదిద్దడంలో గురువులే కీలకమని గుండంపాడు గ్రామ సర్పంచ్ మౌనిక, మాజీ సర్పంచ్ రామనాగిరెడ్డి అన్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీవీ ప్రసాద్, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఏసుదాసును గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రామకృష్ణ, గ్రామ పెద్దలు వరప్రసాద్, పుల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, దస్తగిరిరెడ్డి, జమాల్, భాస్కర్ పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేయాలి

● అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు ● రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో విజన్-2047 లక్ష్యాలను సాధించేందుకు అధికారులు అందరూ కలసికట్టుగా పనిచేయాలని రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. బనగానపల్లె ఎంపీడీవో కార్యాలయం లోని పొదుపు భవనంలో డోన్ ఆర్డీవో నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై అధికారులతో చర్చించారు. వారి అభిప్రాయాలను స్వీకరించారు. బీసీ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో 5 మండలాల్లో 6500 బంగారు కుటుంబాలు, 157 మంది మార్గదర్శులను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. కార్యక్రమంలో అన్నిమండలాల తహసీల్దార్లు, వ్యవసాయాధికారులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవోలు, ఏపీఎంలు, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ అధికారులు, అల్ట్రాటెక్, రామ్‌కో, మహా సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన అని రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి బీసీ పాల్గొన్నారు. గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించినసీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. మంత్రి బీసీకి టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. గ్రామస్థుల కోరిక మేరకు అంగన్‌వాడీ భవనానికి రూ.5లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. మంత్రి రాత్రి ప్రచారరథంపై జరిగిన గ్రామ బహిరంగ సభలో మంత్రి బీసీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంకు విశేష స్పందన లభిస్తోందని మంత్రి తెలిపారు. వెంకటాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి మంత్రి సుపరిపాలన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గడ్డం నాగేశ్వరరెడ్డి, రామకృష్ణ, గడ్డం అమరనాథరెడ్డి, గడ్డం చెన్నారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కాట్రెడ్డి మల్లిఖార్జునరెడ్డి, డీఈ నాగ శ్రీనివాసులు అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

ప్రజా సమస్యలను చిత్తశుద్ధి పరిష్కరించాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజలనుంచి వచ్చిన పలు అర్జీలను ఆయన స్వీకరించారు. మంత్రి మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీఇచ్చారు.

రేపు మొక్కలు నాటే..

మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత పర్యావరణ ప్రేమికలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

ఐదేళ్లలో ప్రజలకు ఏం చేశారు?

● ఎంపీ బైరెడ్డి శబరి

మాట్లాడుతున్న ఎంపీ బైరెడ్డి శబరి

డోన్ టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఏం మేలు చేసిందో చెప్పాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ప్రశ్నించారు. గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలకు ఏమీ అభివృద్ధి చేయకుండా ఏ మొఖం పెట్టుకుని పాదయాత్రను పూనుకుంటున్నావని జగన్‌ను నిలదీశారు. గత ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికి అమ్మఒడి ఇస్తానన్న జగన్ ఒక విద్యార్థికి మాత్రమే అమ్మఒడి ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇచ్చిన ఘనత కూటమికే దక్కుతుందన్నారు. యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 50 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇస్తానన్న జగన్ వలంటీర్లను నియమించి వారిని చదువుకోనీయకుండా చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. అసలు ధర్నాలు, పాదయాత్రలు ఏ మొహం పెట్టుకుని చేస్తావు జగన్ అని ప్రశ్నించారు. రౌడీలను వెంట పెట్టుకుని తిరిగితే ఎవరూ భయపడరు అని అన్నారు. వైసీపీ అరాచకాలు రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరన్నారు. అక్రమ కేసులు, అరాచకాలు తప్ప అభివృద్ధి జరగలేదని ఎద్దేవా చేశారు.

కూటమి పాలన అద్భుతం

● ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

ఎంపీ, ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న టీఈ కేశన్నగౌడు

శామ్యూల్ వీధిలో ఇంటింటికి తిరిగి పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ, మల్లెల రాజశేఖర్

డోన్ టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం తొలి ఏడాది పాలన అద్భుతమని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని కొండపేటలో 10, 12వార్డులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ టీఈ కేశన్నగౌడు ఆధ్వర్యంలో రెండో రోజు ఉత్సాహంగ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్‌లతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సన్మానించారు. సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత మంత్రి నారా లోకేశ్ అందిస్తున్న సంక్షేమ పాలనకు ప్రజలు సంతృప్తిగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, ఓబులాపురం శేషిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ టీఈ శేషన్నగౌడు, మాజీ సర్పంచ్ పెద్దకేశవయ్యగౌడు, మాజీ ఎంపీపీ శేషఫణి గౌడు, లక్ష్మీనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

సుపరిపాలన చంద్రబాబుతోనే..

బనగానపల్లె: రాష్ట్రంలో సుపరిపాలన సీఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం బనగానపల్లె పట్టణంలోని పెండేకంటినగర్‌లో ఇంటింటికి తిరిగి సుపరిపాలన కరపత్రాలు ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుధాకర్, మౌలామాబాషా, కిరణ్, భాస్కర్, గురు, శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఏ ఇంట్లో చూసినా అనందమే: ఎమ్మెల్యే భూమా

ఆళ్లగడ్డ: కూటమి ప్రభుత్వం అములు చేసిన 'తల్లికి వందనం'తో ఏఇంట్లో చేసినా అనందమే కనిపిస్తుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం ఆళ్లగడ్డ లోని 5 వ వార్డు లోని శామ్యూల్ వీధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీటీడీ బోర్డు సభ్యుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అముల చేసిన పథకాలు,చేయబోయో పథకాలతో పాటు అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఓర్వలేక చవకబారు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.

మొదటి ఏడాదే 70 శాతం..

ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 70 శాతం పథకాలను మొదటి ఏడాదిలోనే అములు చేసి చూపించారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. ఇంటింటికి తిరిగిన సమయంలో ప్రతి ఇంట్లో అందరికి 'తల్లికి వందనం' డబ్బులు పడ్డాయని చెబుతుంటే సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిల్ కమిషనర్ కిషోర్, టీడీపీ మండల కన్వీనర్ హరికుమార్‌రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జాఫర్‌రెడ్డి, నాగంజనేయులు, శేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ హుసేన్‌బాష, ఆచారి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటాల అందజేత

ఎంపీకి ప్రధాని చిత్రపటాన్ని బహూకరిస్తున్న బీజేపీ నాయకులు

డోన్ టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డికి డోన్ బీజేపీ నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రప టాలు అందజేశారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి వచ్చిన ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే కోట్ల సూర్యప్ర కాష్‌రెడ్డికు పూలమాలలు, శాలువలతో సత్కరించి దేశ ప్రధాని చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య మాట్లాడుతూ కరోనా ముందు రద్దయిన ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను పునఃప్రారంభించాలని వారు కోరారు. బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర సభ్యులు మేడసారి శివశంకర్, మహేశ్వరి, ఓబీసీ నాయకులు కేసీ మద్దిలేటి, .నాగార్జున, వెంకటేశ్వర్లు, రాజాపుత్ కమలేష్, దేవేంద్ర, రామచంద్ర నాయుడు, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, వీరేష్, హరినాయుడు, షాషావలి బాషా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తీర్ణత శాతం పెంచాలి : డీఈవో

బేతంచెర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. గురువారం పట్టణంలోని హెచ్‌డబ్ల్యూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల గదులను, ఆట స్థలాన్ని పర్యవేక్షించి ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. కర్నూలు రహదారిలోని గోరుమానుకొండ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్, గోర్లగుట్ట జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ రికార్డులను, ఉపాధ్యాయుల పరితీరును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 11న మెగా విద్యార్థుల సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, వెంకటేశ్వర నాయక్, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఆలయ సిబ్బందికి దుస్తుల పంపిణీ

సిబ్బందికి దుస్తులు పంపిణీచేస్తున్న టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ

బనగానపల్లె, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో పనిచేస్తున్న సిబ్బందికి టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ రూ.70వేలు విలువగల దుస్తులు గురువారం పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫారం దుస్తులు పంపిణీ చేశారు. ఆలయ ఈవో పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఉమామహేశ్వరస్వామిని బీసీ ఇందిరమ్మ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.. ఆమెకు ఆలయ ఈవో, అర్చకులు పూర్ణకుంభంతో పూజారులు స్వాగతం పలికారు. బీసీ ఇందిరమ్మకు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించారు. యాగంటిపల్లె ఉపసర్పంచ్ మౌళీశ్వరరెడ్డి, భరతుడు, శంఖేశ్వరరెడ్డి, మల్లేశ్వరరెడ్డి, రామశేఖర్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ఎదురు చూపులు

విద్యార్థుల కోసం ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రెడ్డి

ఎక్కడైనా ఉపాధ్యాయుల కోసం విద్యార్థులు ఎదురుచూ స్తుండగా రుద్రవరం మండలంలో అందుకు భిన్నమైన పరిస్థితులున్నాయి. మండలంలోని పందిళ్లపల్లె ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థుల కోసం ఉపాధ్యాయుడు వెంక టేశ్వర్‌రెడ్డి ఎదురు చూడాల్సి వచ్చింది. పాఠశాలలో మొత్తం ఆరు మంది విద్యార్థులు ఉన్నారు. వారిలో ఒక్కరు కూడా పాఠశాలకు రాలేదు. దీంతో ఉపాధ్యాయుడు విద్యార్థుల కోసం పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉంది. 1, 5వ తరగతిలో ఒక్క విద్యార్థి కూడా లేడు. రెండో తరగతిలో ఒకరు, మూడో తరగతిలో ఇద్దరు, నాలుగో తరగతిలో ముగ్గురు విద్యార్థులు ఉన్నారు. కాగా విద్యార్థులు పాఠశాలకు రాకపోవడంతో ఎంఈవో-2 లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ● రుద్రవరం, ఆంధ్రజ్యోతి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● జేసీ విష్ణుచరణ్

రైతు సేవా కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న జేసీ విష్ణు చరణ్

శిరివెళ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ అన్నారు. శిరివెళ్లలోని రైతు సేవా కేంద్రాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా జరుగుతున్న డేటా ఎంట్రీ పనులను ఆయన పరిశీలించారు. డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని జేసీ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయశ్రీ, ఏవో సుధాకర్, రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గురుపౌర్ణమికి ఆలయాలు ముస్తాబు

ముస్తాబైన సాయిబాబా ఆలయం

కొలిమిగుండ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి వేడుకలకు ఆలయాలు ముస్తాబు చేశారు. మండలంలోని ఎర్రగుడి గ్రామంలో వెలిసిన షిరిడీ సాయిబాబా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. సాయిగీతా మందిర సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 9, 10వ తేదీన వేడుకలు నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు, హారతులు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 9న రాత్రికి భరత నాట్యప్రదర్శన, భజనలు ఏర్పాటుచేశారని, భక్తులు పెద్దఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

బోరు బావులకు క్లోరినేషన్

కోవెలకుంట్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోని ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేం దుకు బోరుబావులకు ఇన్‌లైన్ క్లోరినేషన్ ఏర్పాటుచేయాలని పంచాయతీ కార్యదర్శుల ను డిప్యూటీ ఎంపీడీవో, ఇన్‌చార్జ్ ఈవో ఎం.ప్రకాశ్‌నాయుడు ఆదేశించారు. గురువా రం కోవెలకుంట్లలోని ఆరు బోరుబావులకు ఇన్‌లైన్ క్లోరినేషన్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మండలంలోని భీమునిపాడు, చిన్నకొప్పెర్ల, గుళ్లదుర్తి, కలుగొట్ల, గోవిందిన్నెలో 2 బోరుబావులకు ఇన్‌లైన్ క్లోరినేషన్ ఏర్పాటు చేశారన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

ప్యాపిలి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలో శుక్రవారం నిర్వహించే సీపీఐ మండల సమితి మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె రాధాక్రిష్ణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన కార్యక ర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రంగనాయుడు, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

చాగలమర్రి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దూరు, చాగలమర్రి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఎంఈవోలు అనూరాధ, న్యామతుల్ల తనిఖీ చేశారు. గురువారం మద్దూరు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఎంఈవో సందర్శించి రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బుగ్గవీధి పాఠశాలను ఎంఈవో న్యామతుల్ల సందర్శించి విద్యార్థుల గ్రేడింగ్‌ను పరిశీలించారు. విద్యామిత్ర కిట్ల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యం : సీపీఐ

అవుకు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేదలు, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సీపీఐ పనిచేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. గురువారం సీపీఐ పట్టణ నూతన శాఖ ఏర్పాటు సందర్భంగా బస్టాండు సర్కిల్ నుంచి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి శివయ్య, సీపీఐ నాయకులు సంజీవులు, నాగాంజనేయులు, శివబాలకృష్ణ, సుబ్బారెడ్డి, పుల్లమ్మ పాల్గొన్నారు.

పైపులైన్ మరమ్మతులు

బేతంచెర్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నంద్యాల రహదారిలో పట్టణానికి సమీపాన ఉన్న గోరుకల్లు రిజర్వాయర్ పైపులైన్‌కు నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి గురువారం మరమ్మతులు చేయించారు. తాగునీరు నేలపాలు కాకుండా చర్యలు తీసుకున్న చైర్మన్ చలంరెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

రిలే దీక్షలకు సీపీఎం సంఘీభావం

డోన్ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించకూడదని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన రిలే దీక్షలకు డోన్ సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. ఆపార్టీ పట్టణకార్యదర్శి నక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో లేకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పట్టణానికి వెలుపలకు మార్చే ప్రయత్నాలు దుర్మార్గమైన చర్య అన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

డోన్ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే కూట మి ప్రభుత్వ లక్ష్యమని కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి అన్నారు. గురువారం మార్కెట్ యార్డు నందు రైతులకు వేరు శనగ విత్తనాల పంపిణీ చేపట్టారు. వ్యవసాయ ఏడీఏ సునీత, మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం నిర్వహించారు.

ఏడాదిలో ఎన్నో చేశాం : టీడీపీ రామేశ్వరరెడ్డి

సంక్షేమ పథకాల పత్రాలు అందిస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామేశ్వరరెడ్డి

కొలిమిగుండ్ల, జూలై3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మంత్రి బీసీ జనార్దనరెడ్డి ఆదేశాలమేరకు మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నంద్యాల రామేశ్వరరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో సాధించిన ప్రగతిని కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు.

పిచ్చి కుక్క స్వైర విహారం.. 12 మందిపై దాడి

కొలిమిగుండ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో ఓ పిచ్చి కుక్క గురువారం స్వైరవిహారం చేసింది. గ్రామంలోని వీధుల్లో కనపడిన ప్రతి ఒక్కరిపై దాడి చేసింది. 9మంది పెద్దలు, ముగ్గురు చిన్నారులతో పాటు, ఒక ఆవుపై దాడి చేసినట్లు గ్రామస్థులు వెల్లడించారు. రామాంజనేయులు, శివరామిరెడ్డి అనే ఇరువురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు కొలిమి గుండ్ల, తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
శుక్రవారం 4 జూలై 2025



కీచక ఉపాధ్యాయుడి సస్పెన్షన్

వరికుంటపాడు(ఉదయగిరి రూరల్), జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పుబోయమడగల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు లోకసాని వెంగయ్యను సస్పెండ్ చేస్తున్న అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నాడంటూ ఈ నెల 1న పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆ ఉపాధ్యాయుడిపై దాడికి పాల్పడిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సమగ్ర విచారణ చేపట్టిన ఎంఈవోలు రమేష్, రమణయ్యలు నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. దీంతో సస్పెన్షన్ చేస్తున్నట్లు కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. గురువారం పాఠశాలలో హెచ్ఎంకు నివేదిక పత్రాలను ఎంఈవోలు అందజేశారు.

- స్పౌజ్ పెన్షన్ల కథ కంచికేనా!?
- జిల్లాలో 3,680 మంది అర్హుల ఎంపిక
- నగదు పంపిణీకి ఇప్పటికే 2సార్లు వాయిదా

ఏదీ పింఛన్!

అడ్డుపడుతున్న ఎమ్మెల్యేలు, నేతలు?

పునఃపరిశీలనకు ప్రభుత్వం ఆదేశం?

మరోమారు సర్వేకు సన్నద్ధం

పేదలకు ప్రభుత్వం ఇచ్చే పింఛను సొమ్మే ఆధారం. ప్రతి నెలా అందే నగదు భార్యాభర్తలిద్దరికి ఏదో ఒక రూపంలో ఉపయోగపడేది. అయితే, అనుకోని పరిస్థితుల్లో భర్త మృతి చెందితే పింఛనుకు బ్రేక్ పడేది. ఇంటిపెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఇల్లాలికి ఆర్థికభారం ఎక్కువయ్యేది. ఇలాంటివారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా స్పౌజ్ పెన్షన్లు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జాబితాను సిద్ధం చేసి, పెన్షను అందజేసేందుకు సర్వం సిద్ధం చేసిన తరుణంలో అనూహ్యంగా వాయిదాలు పడటం వితంతువులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తోంది. ఇటు ఎమ్మెల్యేలు, అటు అధికార పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై తీసుకువచ్చిన ఒత్తిళ్లే జాప్యానికి కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి.

నెల్లూరు (హరనాథపురం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కొత్త స్పౌజ్ (భర్త మరణిస్తే భార్యకు ఇచ్చే) పెన్షన్ల పంపిణీకి కొందరు ఎమ్మెల్యేలు, నాయకులు అడ్డుపుల్ల వేయటంతో అవి పంపిణీ జరగకుండా ఆగిపోయాయి. ఈ స్పౌజ్ పెన్షన్లు వాస్తవానికి జూన్ నెలలో పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు జరిగాయి. జూన్ 12వ తేదీన ప్రత్యేకంగా వీటిని పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తొలుత నిర్ణయించింది. ఆ తర్వాత ఎందుకనో వాయిదా పడింది. జూలై 1న పాత వితంతు పెన్షన్లతో కలిపి పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. అయితే, అనూహ్యంగా జూన్ 30వ తేదీ సాయంత్రం స్పౌజ్ పెన్షన్లు ఇవ్వడంలేదనే వార్త వెలువడింది. అసలు ఈ పెన్షన్లు సకాలంలో ఇవ్వక పోవడానికి కారణమేమిటని పరిశీలిస్తే పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైసీపీ హయాంలో చనిపోయిన వారికి పెన్షన్లు ఎలా ఇస్తారని అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు అడ్డుకట్ట వేసినట్లు తెలిసింది. చనిపోయిన భర్తకు చెందిన భార్య, ఆమె బంధువులు తమ వద్దకు వచ్చి పెన్షన్లు మంజూరు చేయించమని అడగలేదంటూ కొందరు ఎమ్మెల్యేలు అసహనం వ్యక్తం చేసి పెన్షన్లు పంపిణీ చేయవద్దని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. దీనితోడు అర్హుల వివరాలను మరోమారు ఆరా తీయాలని అధికారులకు ఆదేశాలు అందినట్టు సమాచారం. ఇలా ఆ పెన్షన్ల పంపిణీకి బ్రేక్ పడింది.

● నెరవేరని ప్రభుత్వ హామీ

పింఛను పొందుతూ చనిపోయిన భర్త స్థానంలో భార్యకు స్పౌజ్ పెన్షన్‌ను 15 రోజుల్లో మంజూరు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. భర్త పింఛన్ పొందుతూ మృతి చెంది ఉంటే ఎన్టీఆర్ భరోసా కింద తక్షణమే ఆయన భార్యకు సామాజిక పింఛను మంజూరు చేస్తామని ప్రకటించింది. వైసీపీ ప్రభుత్వంలో పింఛను పొందుతున్న భర్త మరణిస్తే భార్య వితంతు పింఛను కోసం దరఖాస్తు చేసేవారు. అనేక పరిశీలనలు జరిపి అర్హతలన్నీ ఉన్నా, పింఛను మంజూరు అవుతుందో లేదో తెలియని పరిస్థితి ఉండేది. ప్రజాప్రతినిధులు చెబితేనే పింఛను మంజూరు చేసిన సందర్భం గత ప్రభుత్వంలో ఉండేది. అయితే, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత 2024, నవంబరు 1వ తేదీ తరువాత మృతి చెందిన వారి భార్యలకు మరుసటి నెల నుంచే పింఛను అందజేస్తోంది. తాజాగా వైసీపీ హయాంలో మృతి చెందిన వారికి కూడా ఇవ్వాలనే ఉద్దేశంతో కాల వ్యవధిని సడలించింది. 2023, డిసెంబరు 1 నుంచి ఎప్పుడు మృతి చెంది ఉన్నా (2024 అక్టోబరు లోపు) అర్హులైన వారందరికీ పింఛను ఇవ్వాలని ఆదేశాల జారీ చేసింది.

● 3,680మంది గుర్తింపు

జిల్లాలో అనేక పరిశీలనల తరువాత 3,680 మంది అర్హులైన స్పౌజ్ పెన్షనర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అధికారిక లెక్కల ప్రకారం పింఛను పొందుతూ మృతి చెందిన వారి జాబితాను జిల్లా అధికారులు స్పౌజ్ పెన్షన్ల కోసం సిద్ధం చేశారు. పింఛను పొందే వారి పేర్లు, ఐడీ నంబర్లను ఆయా సచివాలయాల వారీగా పంపారు. పింఛను పొందే భర్త మృతి చెంది ఉంటే మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డును గ్రామ, వార్డు సచివాలయాల్లో అందచేశారు. ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్ లాగిన్‌కు వివరాలు వచ్చాయి. ఈ పరిశీలన తరువాత సెర్ఫ్ లాగిన్‌కి వివరాలు పంపారు. ఈ వివరాల ఆధారంగా అర్హులైన వారికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి.

● వితంతు పింఛన్లు 74,994

జిల్లాలో ఇప్పటివరకు 74,994 మంది వితంతు పింఛనుదారులు ఉన్నారు. తాజా 3680 పింఛన్లతో ఈ సంఖ్య 78,674కి పెరిగింది. ఒక్కొక్కరికి రూ.4వేలు చొప్పున పెన్షను పంపిణీ చేస్తున్నారు. స్పౌజ్ పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్న వితంతువులు తమకు పెన్షన్ రాకపోవటంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ కోసం తిరిగి తిరిగి అలసిపోయిన వారు కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడు కూడా తీవ్రజాప్యం జరుగుతుండటంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు.

స్వర్ణాలచెరువులో రొట్టెలు మార్చుకుంటున్న భక్తులు

దర్గాలో భక్తుల పూజలు

- 6వ తేదీ నుంచి రొట్టెల పండుగ
- ఇప్పటికే దర్గాలో భక్తుల సందడి
- చకచకా జరుగుతున్న ఏర్పాట్లు

అతిథుల రాక..

మొదలైంది!

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మతసామరస్యానికి ప్రతీకగా బారాషహీద్ దర్గా వేదికగా జరిగే రొట్టెల పండుగకు యాత్రికుల రాక మొదలైంది. వాస్తవంగా 6వ తేదీన పండుగా ప్రారంభం కానుండగా మొహర్రం నెల మొదలవడంతో దూరప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు రొట్టెలు పట్టుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. గురువారం సుమారు 30వేల మంది భక్తులు వచ్చినట్లు దర్గా ముజావర్లు తెలిపారు. శుక్రవారం నుంచి భక్తుల సంఖ్య గంట గంటకు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాగా, దర్గా మైదానంలో క్యూలైన్లు, మంచినీరు, స్టాల్స్, పారిశుధ్యం, విద్యుద్దీకరణ, స్వర్ణాల ఘాట్‌లో రొట్టెలు వివరాలు తెలిపే బోర్డులు, పోలీసు కమాండ్ రూమ్ వంటి ఏర్పాట్లు జరుగుతూ ఉన్నాయి. అంబులెన్స్, ఫైర్ ఇంజన్‌లు రాకపోకలకు ఇబ్బందిలేకుండా రోడ్డు మార్జిన్‌లో దుకాణాలు లేకుండా చూడాలి. అత్యవసర దారిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అలాగే దర్గా మైదానంలో ఏర్పాటు చేసిన హోటళ్లలో ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేస్తూ ఉండాలి. అలాగే ధరలపై కూడా తనిఖీలు చేయాలి. రద్దీకి అనుగుణంగా దర్గా ప్రాంగణంలో షామియానాలు ఏర్పాటు చేయాలి. స్వర్ణాల చెరువులో బోట్ షికారుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ మూడు పడవలను సిద్ధం చేసింది. చెరువులో ఉన్న గుర్రపుడెక్క తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలి.

నెల్లూరు (క్రైం) : పండక్కి వచ్చే భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ కృష్ణకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు వైపు

● పార్కింగ్ ప్రాంతాలు ఇవే

నుంచి వచ్చే వాహనాలు అయ్యప్ప గుడి నుంచి మినీ బైపాస్ మీదుగా డీ మార్ట్ పక్కన ఉన్న సైన్స్‌పార్క్ వద్ద, ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో పార్కింగ్ చేసుకోవచ్చు. కావలి, బుచ్చి ప్రాంతాల వైపు నుంచి వచ్చే వాహనాలను ఎన్టీఆర్ నగర్ జాతీయరహదారిపై ఎస్వీజీఎస్ కళాశాల మైదానంలో పార్కింగ్ చేసుకోవచ్చు. అలాగే జొన్నవాడ మీదుగా వచ్చే వాహనదారులు డీఎస్ఎన్ మినీ ఫంక్షన్ హాలు ముందు, వెనుక పార్క్ చేసుకోవచ్చు. పొదలకూరు నుంచి వచ్చే వాహనాలు ప్రసార భారతి వద్ద పార్కింగ్ చేసుకోవచ్చు. దర్గా వైపు వచ్చే వాహనాలకు తప్పనిసరిగా వెహికల్ పాస్‌లు ఉండాలి.

● ట్రాఫిక్ ఆంక్షలు

రొట్టెల పండుగ సందర్భంగా 6 నుంచి 10వ తేదీ వరకు నగరంలో పోలీసులు ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. గూడూరు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను అయ్యప్పగుడి, బీవీనగర్ మీదుగా రామలింగాపురం, ముత్తుకూరు రైల్వే అండర్ బ్రిడ్జి, ఏసీ కూరగాయల మార్కెట్ మీదుగా ఆర్టీసీ డిపోకు చేరుకోవాలి. పొదలకూరు నుంచి వచ్చే వాహనాలు డైకాస్‌రోడ్డు నుంచి అయ్యప్పగుడి సర్కిల్ మీదుగా మినీబైపాస్‌లో బస్టాండుకు చేరుకోవాలి. జొన్నవాడ నుంచి వచ్చే వాహనాలు పుట్టా ఎస్టేట్, బోసుబొమ్మ, గాంధీబొమ్మ, ఆర్టీసీ డిప్పు చేరుకోవాలి. బట్వాడిపాలెం నుంచి పోలీ సు కార్యాలయంలో మీదుగా వెళ్ళే వాహనాలను మూలాపేట వైపు డైవర్ట్ చేశారు.

పోలీస్ అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

దర్గా పరిసర ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ కృష్ణకాంత్ గురువారం పరిశీలించారు. పోలీసు కంట్రోల్ రూమ్, వాహనాల పార్కింగ్ ప్రదేశాల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఏఎస్పీ సీహెచ్ సౌజన్య, నగర డీఎస్పీ సింధు ప్రియ, సీఐలు ఉన్నారు.

ఇబ్బందులు రానివ్వద్దు

● అధికారులకు కమిషనర్ ఆదేశం

నెల్లూరు (సిటీ) : రొట్టెల పండుగకు వచ్చే భక్తుల వాహనాలు నిలిపే పార్కింగ్ ప్రాంతాలలో బయో మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ నందన్ తెలిపారు. గురువారం అధికారులతో కలిసి ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలనాలని అధికారులకు సూచించారు. రొట్టెలు మార్చుకునే ఘాట్ వద్ద పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. నీళ్లలో వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు పడకుండా చూడాలని తెలిపారు. అనంతరం కార్యాలయంలో టిడ్కో, గృహ నిర్మాణ అధికారులతో ఆయన సమీక్షించారు. కాగ డిప్యూటీ మేయర్ తహసీన్ గురుగ్రాం వద్ద గురువారం జరిగిన ఆటోమోటివ్ టెక్నాలజీ సదస్సులో పాల్గొన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ విజయన్

నిరంతర విద్యుత్ సరఫరా

నెల్లూరు (జడ్పీ) : రొట్టెల పండుగ సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరాను అందిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ తెలిపారు. దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్‌పార్మర్లను ఆయన పరిశీలిం చారు. 15 మంది డీఈలు, 22 ఏఈలు, 150 మంది విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం ఆయన దర్గాలో ప్రాత్యేక ప్రార్థనలు చేశారు. ఈఈ శ్రీధర్, డీఈ అశోక్, ఏఈ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

నేత్రపర్వం రాజసూయ యాగ అలంకారం

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు మూలాపేటలోని ద్రౌపదీ సమేత శ్రీకృష్ణ ధర్మరాజులస్వామి ఆలయంలో గురువారం రాత్రి రాజసూయ యాగం అలంకరణ భక్తులకు కనువిందు చేసింది. ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఉదయం హోమాలు, విశేష పూజలు, చప్పర ఉత్సవం, భగవద్గీత పారాయణం జరిగాయి. సాయంత్రం మహాభారత ప్రవచనాన్ని భక్తులు ఆసక్తిగా ఆలకించారు. రాత్రి మూలవర్లకు విశేష పూలంగిసేవ, ఉత్సవర్లకు రాజసూయ యాగం అలంకరణ జరిగాయి. ఆ తర్వాత పేట ఉత్సవం నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

రాజసూయ యాగానికి శ్రీకృష్ణునికి ద్రౌపదీ ధర్మరాజు ఆహ్వానం పలుకుతున్న అలంకరణ

ఆ 14,232 మంది

కాగితాల్లోనే విద్యార్థుల బడిబాట

డ్రాప్‌బాక్స్‌లో లెక్కలతో అధికారుల్లో హడావుడి

ఎక్కడ?

నెల్లూరు (విద్య), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యాహక్కు చట్టం ప్రకారం బడిఈడు పిల్లలంతా పాఠశాలల్లోనే ఉండాలి. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నా చాలామంది చిన్నారులు బడిబయటే ఉంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. జిల్లాలో 6-14 సంవత్సరాల లోపు వయసు కలిగి బడిలో చేరి మధ్యలో మానేసిన వారి సంఖ్య అధికారికంగా 14,232 మంది ఉన్నట్లు గుర్తించారు. వీరందరినీ బడిలో చేర్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు పరుగులు తీస్తున్నారు. వీరిని బడిలో చేర్పించేందుకు ప్రభుత్వం నిధులు వెచ్చిస్తున్నా జిల్లాలో మాత్రం యేటా బడిబయట పిల్లల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉంది. గుర్తించిన పిల్లలను బలవంతంగా బడుల్లో చేర్పించడం కొంతవరకు జరుగుతున్నా కొంతకాలానికి వీరంతా తిరిగి పనులబాటనే పడుతుండటం గమనార్హం. వీరిని బడుల్లో చేర్పించనపుడు మాత్రం ఫొటోలు తీసి అధికారులు పంపి చేతులు దులుపుకుంటున్నారు.

● వసతులున్నా బడికి దూరమే

ప్రభుత్వ పాఠశాలల్లో మనబడి-మనభవిష్యత్‌కు శ్రీకారం చుట్టి అధునాతన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నా, తల్లికివందనం, విద్యాకానుక, మధ్యాహ్న భోజన పథకం, ఉపకార వేతనాలు అందచేస్తున్నా విద్యార్థులు బడికి దూరంగా ఉండడం విద్యారంగ నిపుణులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పలు ప్రాంతాల్లో జరిగిన పరిశీలన ప్రకారం చూస్తే ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎక్కువమంది పాఠశాలలు మానివేయడం, మరికొంతమంది ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లిపోయారు. వీరంతా చైల్డ్ ఇన్‌ఫోలో నమోదు కాకపోవడంతో డ్రాపౌట్స్ విద్యార్థుల సంఖ్య ఎక్కువగా కనిపిస్తున్నారని, అత్యధిక ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక తమ పిల్లలతో తల్లిదండ్రులు వలస వెళ్లిపోవడంతోనే డ్రాపౌట్స్ పెరుగుతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. దీనిపై ఇటీవల జిల్లా అధికారులు సమీక్షించి బడిఈడు పిల్లలంతా బడిలో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. దీనికోసంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు విద్యాశాఖాధికారులతో సమన్వయం చేసుకోవడంతోపాటు ప్రతి సచివాలయ పరిధిలోని ఉద్యోగులను, వలంటీర్లను సమాయత్త పరచి పిల్లలను బడుల్లో చేర్పించే కార్యక్రమలు వెంటనే చేపట్టాలని తెలిపారు. దీనిపై అధికారులు కసరత్తు చేస్తూ బడిబయట పిల్లల వివరాలను సేకరిస్తున్నారు.

అందరూ బడిలో ఉండేలా చర్యలు

గత ఏడాది ఒకటి, ఆరు తరగతుల్లో చేరిన పిల్లల సంఖ్యను ఈ ఏడాది లక్ష్యంగా నిర్ణయించి ప్రవేశాలు చేపడుతున్నాం. ప్రత్యేక డ్రైవ్‌లో బడికి రాని పిల్లల ఇళ్లకు వెళ్లి కారణాలు తెలుసుకుని ప్రతి ఒక్కరూ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకుంటున్నాము. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యంగా సీఆర్పీ, అంగన్‌వాడీ, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీసులు నిత్యం గ్రామాల్లో తిరుగుతున్నారు.

- వెంకట సుబ్బయ్య, సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్

నిరసనలు, ప్రతిఘటనల మధ్య

నేడు కరేడులో గ్రామసభ

భూములు ఇచ్చేదేలేదంటున్న రైతులు ● తమ గోడు వినాలని కలెక్టర్‌కు మొర

కందుకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉలవపాడు మండలం కరేడులో రైతుల తీవ్ర నిరసనలు, ఆందోళనల మధ్య అధికారులు శుక్రవారం ఉదయం కరేడులో గ్రామసభ నిర్వహించనున్నారు. ఇండోసోల్ సోలార్ పరిశ్రమ కరేడు రైతుల గుండెల్లో మంటలు రేకెత్తించగా వారి ఆందోళనను ఏమాత్రం పట్టించుకోకుండా గ్రామసభ నిర్వహణకు అధికారులు సిద్ధమవడంపై రైతులు రగిలిపోతున్నారు. పచ్చని పంట పొలాల్లో సోలార్ ప్రాజెక్టు పెట్టడం ఏమిటంటూ ఆక్రోశిస్తున్నారు. పరిశ్రమ కోసం ఒక్క ఎకరం కూడా ఇవ్వబోమని బలవంతంగా భూములు లాక్కోవాలని చూస్తే తమ ప్రాణాలైనా ఇస్తామంటూ గత నెల 29న జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈ పరిస్థితుల్లో కలెక్టరు, అంతకన్నా ఉన్నతస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి తమ అభిప్రాయాలు తీసుకుంటారని ఆశించామని, అయితే అలా కాకుండా గ్రామసభ జరిపాము అనిపించుకునేందుకు భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు రాజశేఖర్, కందుకూరు సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజల ఆధ్వర్యంలో గ్రామసభకు ఏర్పాటుచేయటం వారి నిర్లక్ష్యధోరణికి అద్దంపడుతోందని కరేడు రైతులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పోర్టుకు సమీపంలోని భూములకు భవిష్యత్తులో ధర పెరుగుతుందని, అందువల్ల రైతుల వద్ద భూములు లాగేసుకుని సొమ్ము చేసుకోవాలన్న బడాబాబులకు అధికారులు సహకరిస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం జరిగే గ్రామసభలో కూడా తమ ప్రతిఘటనను చూయిస్తామని ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇచ్చేది లేదని అర్జీలు ఇచ్చి అందుకు రశీదులు కూడా తీసుకుంటామని రైతులు చెబుతున్నారు. భూసేకరణ నోటిఫికేషన్ రద్దుచేసేవరకు ఐక్యఉద్యమాన్ని కొనసాగిస్తామని కరేడు రైతులు, వివిధరైతు సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు.

భూములు ఇచ్చేదే లేదు!

మాకు తరతరాలుగా వస్తున్న 7 ఎకరాల భూమిని పరిశ్రమల పేరుతో లాగేసుకోవాలని చూస్తున్నారు. సముద్రంలో చేపల వేట, ఉన్న భూమిలో వేరుశనగ సాగు ద్వారా జీవనం సాగిస్తున్నాం. కొన్నేళ్లుగా చేపల వేట అంతంతమాత్రంగానే ఉండటంతో వ్యవసాయమే మాకు జీవనాధారమైంది. మా గ్రామంలో ఫ్యాక్టరీ ఏదో కడతారంట అందుకోసం మా ఇల్లులు, పొలాలు ఇవ్వాలంట అని మాట్లాడుకుంటున్నారు. మేము ఇంకోచోటకు వెళ్లి బతకలేము. బలవంతంగా పంపించాలని చూస్తే ప్రాణాలైనా ఇస్తాం కానీ పొలాలు ఇచ్చేది లేదు.

- కాటం నరసమ్మ, బట్టి సోమయ్యపాలెం

భూసేకరణ ప్రకటన వెనక్కు తీసుకునేవరకు పోరాటం

కరేడు పంచాయతీ పరిధిలో 8358 ఎకరాల భూమిని ఇండోసోల్ పరిశ్రమ కోసం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుని 4355 ఎకరాలకోసం నోటిఫికేషన్ ఇచ్చేశారు. ఈ భూమితోపాటు పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గిరిజనకాలనీ, ఉప్పరపాలెం, పొట్టేనుగుంట కాలనీలను కూడా ఖాళీ చేయించాలని ప్రకటించారు. వ్యవసాయం, వ్యవసాయ కూలీలుగా బతుకుతున్న గ్రామస్థులు ఒక్క ఎకరం భూమి ఇచ్చేందుకు కూడా ససేమిరా అంటున్నారు. ప్రజల నిరసనను వారి మనోభావాలను గుర్తించకుండా ప్రభుత్వం ముందుకెళ్తే తీవ్ర పరిణామాలను చూడాల్సి ఉంటుంది. భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దుచేసే వరకు ఉద్యమం కొనసాగి తీరుతుంది.

- జీ. వెంకటేశ్వర్లు, సీపీఎం, రైతుసంఘం నాయకుడు

నేడు తాటిపర్తిపాళెంకు ఎమ్మెల్యే సోమిరెడ్డి రాక

వెంకటాచలం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాటిపర్తిపాళెం గ్రామంలో శుక్రవారం జరిగే సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విచ్చేయుచున్నారని టీడీపీ మండలాధ్యక్షుడు కట్టంరెడ్డి రాధాకృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 3.30 గంటలకు కార్యక్రమం జరుగుతుందన్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలందరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9345
వెండి కిలో ధర	రూ. 110200
వెండి ఒక గ్రాము	రూ. 113.20

పచ్చని 'తీగలే' కదా.. అని టచ్ చేస్తే...!

విద్యుత్ తీగలకు అల్లుకున్న పిచ్చి మొక్కల తీగలు

హలో గురూ.. 'పచ్చని తీగలే' కదా.. అని టచ్ చేస్తే.. పై లోకాలకు వెళ్లడం గ్యారంటీ! అవును.. ఆ.. గుబురు పొదలు ఆ దారి వెంట వెళ్లేవాళ్లందరి గుండెల్లో 'గుబులు' పుట్టిస్తున్నాయి. ఇళ్లకు పదిలంగా అల్లుకున్న తీగలు కనువిందు చేస్తాయి. కానీ.. తస్మాత్ జాగ్రత్త! అవి కరెంటు తీగలు కూడా కావొచ్చు... ఇదిగో.. ఈ చిత్రంలో కనిపిస్తున్నవి.. ఆకుపచ్చని 'మృత్యు' తీగలు! విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువెత్తు ఆనవాలు! తోటపల్లి గూడూరు మండలం ఈదూరు పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా విద్యుత్ తీగలకు పచ్చని తీగలు అల్లుకుపోయి ప్రమాదకరంగా మారాయి. అక్కడి విద్యుత్ స్తంభానికి రక్షణ కరువైంది. గతంలో ఇనుప స్తంభం తగిలి పశువులు మృతి చెందిన ఘటనలు చాలా ఉన్నాయి. పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామస్తులు పలుమార్లు విద్యుత్ శాఖ సిబ్బందికి విన్నవించినా పట్టించుకోలేదు. ప్రాణాలు పోయిన తర్వాత స్పందిస్తారా? అంటూ ఈదూరు గ్రామస్తులు మండిపడుతున్నారు.

- తోటపల్లిగూడూరు, (ఆంధ్రజ్యోతి)

పొదలకూరు చెరువు... స్వచ్ఛత కరువు..!

● ఆక్రమణలతో కుంచించుకుపోతున్న వైనం ● డంపింగ్ యార్డులా మారినా పట్టించుకోరా?

ఇప్పుడు ఆ చెరువును చూస్తే... ఎవరికైనా ఆశ్చర్యంతో పాటు ఆవేదన కలుగుతుంది. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో జలకళతో నిండుకుండను తలపించిన ఆ గంగాస్థలి.. నేడు.. పిచ్చిమొక్కలు.. వ్యర్థ పదార్థాలు.. స్వార్థపరుల దురాక్రమణలతో నిలువెల్లా కుచించుకుపోతోంది. పంట పొలాలకు సాగునీరు అందించడంతోపాటు ప్రజల అవసరాలు తీర్చే పొదలకూరు చెరువు డంపింగ్ యార్డులా అధ్వాన్నంగా మారిన వైనం.. రైతులకు శాపంగా మారింది.

- పొదలకూరు, (ఆంధ్రజ్యోతి)

ఇప్పటికే ఓ వైపు.. అధిక శాతం ఆక్రమణలకు గురికావడంతో చెరువు వైశాల్యం క్రమంగా తగ్గిపోతోంది. రైతులు, గ్రామస్తులను కన్నతల్లిలా ఆదుకునే చెరువు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువులో పిచ్చి మొక్కలు, ముళ్లచెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. చెరువు అభివృద్ధి విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడంతో వ్యర్థాలు పేరుకుపోయి స్వచ్ఛత కనుమరుగవుతోంది. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చెరువును అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు, ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువును ఆక్రమణకు గురికాకుండా చూడాలని, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వ్యర్థాలతో అధ్వానంగా తయారైన పొదలకూరు చెరువు

చెరువును అభివృద్ధి చేయాలి

పొదలకూరు చెరువు గట్టును నడక మార్గంగా అభివృద్ధి చేయాలి. జంగిల్ క్లియరెన్స్ చేపట్టి ఆక్రమణలు జరగకుండా హద్దులు వేసి తగిన చర్యలు చేపట్టాలి. ఉపాధి హామీ పథకంలో భాగంగా అభివృద్ధి చేసి రైతులు, ప్రజలకు ఉపయోగపడేలా చూడాలి.

- మస్తాన్‌రెడ్డి, పొదలకూరు.

వ్యర్థాలను తొలగించాలి

పొదలకూరు చెరువు గట్టు పరిసరాల్లో నిండుకున్న వ్యర్థ పదార్థాలను తొలగించాలి. టెంకాయ బుర్రలు, కోళ్ల వ్యర్థాలు, ఇతర చెత్తాచెదారం చెరువు కట్ట ప్రాంతంలో వేయడంతో చాలా ఇబ్బంది పడుతున్నాం. చిట్టేపల్లి గ్రామస్తులతో పాటు, నిత్యం కట్టమీద వెళ్లే వారికి చాలా సమస్యగా మారింది. మృతి చెందిన పశువుల కళేబరాలని చెరువు గట్టుపైన పడేయకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

- ఎస్. వెంకటేష్, పొదలకూరు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

● ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ సంక్షేమ పథకాల్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. స్థానిక సత్రం వీధిలో గురువారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఏ సమస్య తలెత్తినప్పటికీ సంకోచించకుండా తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆమె కోరా రు. పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటికీ తిరిగి సమస్యల్ని తెలుసుకున్నామన్నారు. ఏడాది కాలంగా తాము ఎంతో సంతోషంగా ఉన్నామని ప్రజలు చెబుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి , ఎంపీపీ టీ. పార్వతి, సర్పంచు వై. విజయ, టీడీపీ నాయకులు కే. సుధాకర రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, తిరుమూరు అశోక్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, పిచ్చుక మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో వృద్ధురాలికి కరపత్రం అందచేస్తున్నఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

● రాష్ట్రాభివృద్ధి బాబుతోనే సాధ్యం

కొడవలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండలంలో యల్లాయపాలెంలో సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం గురువారం జరిగింది. ఆమె ఇంటింటికి తిరిగి ప్రజల సమ స్యలను తెలుసుకున్నారు. సమస్యలను పరి ష్కారం చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీ.శేఖర్‌రెడ్డి, కే. వెంకటరమణారెడ్డి, జీ. రాజేంద్రకుమార్, ఏకొల్లు వంశీధరరెడ్డి, భూలోకం విజయ్‌కు మార్, బడుగు శ్రీనివాసులు పాల్గొన్నారు.

సర్వేపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు (వైద్యం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సర్వేపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి తెలిపారు. స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమంపై గురువారం నెల్లూరులోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయన అధికారుల తో సమీక్ష జరిపారు. వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా రంగాల్లో మెరుగైన వృద్ధి రేటు సాధించేందుకు రైతులకు వేర్వేరుగా అవగాహన కల్పించాలని సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 1.50 లక్షల మొక్కలు నాటాలని, వాటి పరిరక్షణ బాధ్యతను ప్రజలతోపాటు అధికారులు, సచివాలయ ఉద్యోగులు తీసుకోవాలని కోరారు. పల్లెల్లో సౌర విద్యుత్‌పై అవగాహన కల్పించాలని, పారిశ్రామిక అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ గంగా భవానీ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్వదీపం ట్రస్టు నిర్వాహకులు, అంధులు, దివ్యాంగులతో సోమిరెడ్డి, పనబాక లక్ష్మి, నరసింహ యాదవ్ తదితరులు

స్వర్ణదీపం ట్రస్టుకు సాయం చేస్తాం

నెల్లూరు(హరనాథపురం) : నెల్లూరులోని తల్పగిరి కాలనీలో ఉన్న స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ ఆనాథ శరణాలయానికి అవసరమైన సాయం అందిస్తామని సోమిరెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం సోమిరెడ్డి నివాసంలో ఆ ట్రస్టు నిర్వాహకులకు ఇస్కపాళెం టీడీపీ నాయకులు నెల్లూరు బాబురెడ్డి, వసుధర్‌రెడ్డి నిత్యావసర వస్తువులు అందచేశారు. సోమిరెడ్డి మాట్లాడుతూ కలెక్టర్‌తో చర్చించి స్థలం మంజూరు చేయిస్తామని, భవన నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి, టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ గొల్ల నరసింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాకాణి అప్పీల్‌పై 8కి విచారణ వాయిదా

అమరావతి, జూలై 3(ఆంధ్రజ్యోతి): క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ వ్యవహారంలో బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి దాఖలు చేసిన అప్పీల్ గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది ఓ.మనోహర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ... ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన చేసిన తరువాత పిటిషనర్ పై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేశారన్నారు. పిటిషనర్‌కు ఆ సెక్షన్లు వర్తించవన్నారు. ఈ దశలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ స్పందిస్తూ... ఫిర్యాదుదారుడికి నోటీసులు వెళ్లాల్సి ఉందన్నారు. విచారణను వాయిదా వేయాలని కోరారు. ఇరువైపుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి విచారణను ఈనెల 8కి వాయిదా వేశారు. మరోవైపు మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫోటోలను మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో పోస్టు చేసిన వ్యవహారంలో మంగళగిరి సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో సంబంధిత ట్రయల్ కోర్టు పీటీ వారెంట్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ కాకాణి హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ఈ వ్యాజ్యం గురువారం విచారణకు రాగా పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది ఓ.మనోహర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ... పిటిషనర్‌పై నమోదు చేసిన సెక్షన్లు అన్నీ ఏడేళ్లలోపు శిక్షకు వీలున్నవేనన్నారు. మేజిస్ట్రేట్ ఈ విషయాన్ని విస్మరించి పిటిషనర్‌కు పీటీ వారెంట్ జారీ చేసి, రిమాండ్ కూడా విధించారన్నారు. కేసు ఆధారంగా తదుపరి చర్యలు నిలుపుదల చేస్తూ కోర్టు ఇటీవల మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. సీఆర్‌పీసీ సెక్షన్ 41(ఏ)కింద నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాల్సిన కేసులో మేజిస్ట్రేట్ యాంత్రికంగా వ్యవహరించారని, రిమాండ్‌కు గల కారణాలను కూడా రిమాండ్ ఉత్తర్వులలో పేర్కొనలేదన్నారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం పరిస్థితులు అలా ఉన్నాయని, ఇది దురదృష్టకర పరిస్థితి(సారీ స్టేట్ ఆఫ్ అఫైర్స్) అని వ్యాఖ్యానించారు

చేసిన పాపాలే కాకాణిని వెంటాడుతున్నాయ్!

ముత్తుకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చేసిన పాపాలే మాజీ మంత్రి కాకాణిని వెంటాడుతున్నాయని సర్వేపల్లి ఎమ్మెల్యే చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో నారికేళపల్లి పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను, సూపర్ సిక్స్‌లో చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దళితులు, బీసీలను అక్రమ కేసులతో వేధించడం, అక్రమంగా దోచుకోవడంతోపాటు చేసిన అరాచకాల పాప ఫలితాలను కాకాణి అనుభవిస్తున్నాడన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలన్నీ నాశనమయ్యాయని, గత ఏడాదిగా కూటమి ప్రభుత్వ పాలనలో గాడిన పడుతున్నాయన్నారు. టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు దావా పెంచలయ్య, యాదవ కార్పొరేషన్ అధ్యక్షులు నరసింహయాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, పార్టీ మండల అధ్యక్షులు నీలం మల్లికార్జునయాదవ్, నాయకులు ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, మాచిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పబ్బారెడ్డి గోపాలకృష్ణారెడ్డి, పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వల్లూరు మోహనరావు, సురేంద్ర, మునుకూరు మురళీధర్‌రెడ్డి, అక్కయ్యగారి ఏడుకొండలు, షఫీవుల్లా, దండ శ్రీను, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

నారికేళపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ : ఎమ్మెల్యే కురుగొండ్ల

సైదాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కట్టుబడిపల్లి, దేవరవేమూరు, కలిచేడు గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలు గురువారం సాయంత్రం నిర్వహించారు. ముందుగా క్లస్టర్ ఇన్‌చార్జి పెమ్మసాని దిలీప్ చౌదరి ఆధ్వర్యంలో తుమ్మల తలుపూరు రోడ్డు వద్ద వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు ఘన స్వాగతం పలికి ఆంజనేయస్వామికి పూజలు చేశారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు పరచిన పథకాలు వివరించి కరపత్రాలు అందజేసి గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కాగా, కలిచేడు గ్రామంలో రెండు వేల ఎకరాల సాగు చేసుకుంటున్న ఇనాం భూముల రైతులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని రైతులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. త్వరలోనే ఇనాంభూముల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర, తహసీల్దార్ సుభద్ర, ఏపీఎం రాధ, మండల అధికారులు, సిబ్బంది. నియోజక వర్గ పరిశీలకుడు జెన్ని రమణయ్య, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కొండూరు సుబ్రహ్మణ్యంరాజు, క్లస్టర్ ఇన్‌చార్జి దిలీప్ చౌదరి, మాజీ సర్పంచు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, నాయకులు తొండాపు విజయ్‌శంకర్, వరిగొండ సురేంద్ర, వరదబండి హరనాథ్‌రెడ్డి, పాములూరి శ్రీనివాసులు నాయుడు, కేపీరాజు, బద్వేల్ జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం అమలు పరచిన పథకాల కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

వీఎస్‌యూలో డిప్యూటీ సీఎం పవన్ ఫొటో ఏర్పాటు చేయాలి

● జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి

వీసీ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న జనసేన నేతలు

వెంకటాచలం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇప్పటి వరకు విక్రమ సింహపురి యూనివర్సిటీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోటో ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు విమర్శించారు. స్థానిక వీఎస్‌యూలో గురువారం వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావును కలిసి పవన్ కల్యాణ్ ఫోటో ఏర్పాటు చేయాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పవన్ ఫోటోలను ఏర్పాటుచేశారని, వెంటనే వీఎస్‌యూలో కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణిభవాని, నేతలు పినిశెట్టి మహేష్, సందూరి శ్రీహరి, షేక్ రహీమ్, అశోక్, మస్తాన్, చిన్న, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు

ముత్తుకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు తీరని అన్యాయం చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పులిగండ్ల శ్రీరాములు ధ్వజమెత్తారు. గురువారం ముత్తుకూరు శ్రామిక భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని శనివారం సాయంత్రం 4గంటలకు నెల్లూరు టౌనుహాల్‌లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సదస్సులో ఆల్‌ఇండియా రైతు సంఘం నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య, చంద్ర రాజగోపాల్, బ్రహ్మదేవి మోహన్‌రావు, నక్కా రాధయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో జూనియర్ అసిస్టెంట్ మృతి

మనుబోలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక పంచాయతీ కార్యాలయంలో జూని యర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గిరిజన మహిళా ఉద్యోగిని గుగ్గిళ్ళ మాధవి (45) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. మాధవి మృతిపట్ల సహచర ఉద్యోగులు, సుపరిచితులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

మోడేగుంటలో వ్యక్తి ఆత్మహత్య

నాగరాజు మృతదేహం

కోవూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మోడేగుంట గ్రామ రొయ్యల గుంతల వద్ద గురువారం వేగూరు గ్రామానికి చెందిన ఏకుల నాగరాజు(50) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందచేశారు. దీంతో ఎస్ఐ రంగనాథ్‌గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు విచారిస్తున్నారు. పూర్తి సమాచారం అందాల్సి ఉంది.

నీటిగుంటలో దూకి యువకుడు..

మృతి చెందిన అనీల్

ముత్తుకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉప్పు పొలాల్లోని నీటి గుంటలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం గోపాలపురం సమీపంలో చోటుచేసుకుంది. కృష్ణపట్నం పోర్టు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రకు చెందిన అనిల్ చాలే (25) గురువారం గోపాలపురం సమీపంలో ఉప్పు పొలాల్లోని నీటి గుంతలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తొలుత ట్యాంకర్ కింద పడేందుకు ప్రయత్నించి, కుదరకపోవడంతో నీటి గుంతలో దూకి ఊపిరాడక మృతి చెందాడు. సమాచారం అందుకున్న కృష్ణపట్నం ఎస్ఐ జేపీ శ్రీనివాసులురెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేశారు. అనీల్ మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కృష్ణపట్నం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

కుక్కల దాడిలో మృతి చెందిన దుప్పి

మర్రిపాడు, జూలై 3 (ఆంధ్ర జ్యోతి): జనావాసా ల్లోకి వచ్చిన చుక్కల దుప్పి కుక్కల దాడిలో మృతి చెందిన ఘటన మర్రిపాడు మండలం కంద్రిక గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఉదయం గ్రామంలోకి మంచినీటి కోసం వచ్చిన దుప్పిని కుక్కలు వెంబడించి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో దుప్పి మృతిచెందగా గ్రామస్థులు అటవీశాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. వారు పంచనామా నిర్వహించి దహన సంస్కారం చేశారు.

కత్తులతో బెదిరించి దోచుకెళ్లే ముఠా అరెస్ట్

నిందితుల వివరాలు తెలుపుతున్న సీఐ శ్రీనివాసరావు

నెల్లూరు(క్రైం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వ్యసనాలకు బానిసై ఒంటరిగా ఉన్న ప్రజలను కత్తులతో భయపెట్టి వారి నుంచి డబ్బు దోచుకెళ్లే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వివరాలను గురువారం వేదాయపాళెం పోలీసు స్టేషన్‌లో సీఐ శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. నగరంలోని వనంతోపు సెంటర్ హెచ్‌పీ పెట్రోలు బంకు ఎదురుగా రోడ్ వద్ద జూన్ 25వ తేది మధ్యాహ్నం ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అన్సార్ అనే వ్యక్తిని కత్తులు చూపించి బెదిరించి అతని వద్ద ఉన్న రూ.1000 నగదు దోచుకెళ్లారు. అదే రోజు బాధితుడు వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ డీఎస్ విజయ్‌కుమార్ వారి సిబ్బందితో కలిసి సాంకేతికత ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. కొండాయ పాళెం హరిజనవాడకు చెందిన గల్లా విక్సన్, రౌడీషీటర్ గిద్దలూరు గోవర్ధన్ అలియాస్ గోవాను నిందితులుగా గుర్తించారు. గురువారం మధ్యాహ్నం పడారుపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి కత్తి, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

వేప కొయ్యలు అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల సీజ్



అటవీశాఖాధికారుల అదుపులో ఉన్న ట్రాక్టర్

సైదాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లింగసముద్రం వద్ద అక్రమంగా వేప మొద్దులను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అటవీశాఖాధికారులు గురువారం సీజ్ చేశారు. ఈసందర్భంగా అటవీశాఖ నెల్లూరు రేంజర్ మాల్యాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా పచ్చిని చెట్లను కూల్చివేసి అక్రమంగా తరలిస్తే శాఖాపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వేప మొద్దులను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్‌చేసి విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు.

రాపూరులో 'ఛాయ్ విత్ జనసైనిక్స్'

రాపూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు క్రమశిక్షణ కమిటీ ఆంధ్రప్రదేశ్ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌బాబు సూచనలతో గురువారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జనసేన నాయకులు సర్వేపల్లి నివాస్ ఆధ్వర్యంలో ఛాయ్ విత్ జనసైనిక్స్ అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొని గ్రామంలో సమస్యలు, మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో శివ పులగల, కూకటి రఘు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	116
స్కిన్ చికెన్	212
స్కిన్‌లెస్	234
కోడిగుడ్ల ధర (100):	590

ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో సమావేశం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ నెల్లూరు రీజియన్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో సంస్థ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి గురు వారం నగరంలోని ప్రధాన బస్టాండులో సమావేశం నిర్వహించారు. ఈఎస్‌ఐ హాస్పిటల్‌లో వైద్యసేవలు, బస్టాండు పరిసరాల్లో పరిశుభ్రత, బస్సుల నాణ్యత, ప్రయాణికుల తో మర్యాద పూర్వకంగా ప్రవర్తించడం తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎం మురళీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ

నెల్లూరు (వైద్యం,ఆంధ్రజ్యోతి) : అఖిల భారత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లను గురువారం సీపీఎం జిల్లా కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. సీఐటీయూ నగర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, కార్మిక చట్టాల పునరుద్ధరణకు సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మూలం ప్రసాద్, రాంబాబు, సుధాకర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

పూర్వాపరాలు పరిశీలించి చర్యలు తీసుకోండి

నెల్లూరు రూరల్, జూలై 3,(ఆంధ్రజ్యోతి) : భూ హద్దుల్లో వివాదాలు ఏర్పడినప్పుడు పోలీసులు, రెవెన్యూ అధికారులు పూర్వాపరాలను పరిశీలించి ఆపై చర్యలు తీసుకోవాలని మామిడి దుర్గాప్రసాద్‌రెడ్డి, భాస్కర్ నాయుడు, బుడిగి చిన్నప్పరెడ్డి అనే వ్యక్తులు కోరారు. గురువారం మండలంలోని కొండ్లపూడి పంచాయతీ దొడ్ల డెయిరీ ఎదురు భూమి వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. తమ స్థలంలో తాము గోడ నిర్మించుకుంటే కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీవల్లి అనే మహిళ కొనుగోలు చేసిన భూమికి ఒరిజనల్ డాక్యూమెంట్లు లేవన్న వాస్తవాన్ని అధికారులు గుర్తించాలన్నారు. పైగా పెన్నా పోరంబోకు స్థలాన్ని ఆక్రమించారని, దీనిపై కలెక్టర్ విచారణ చేయిస్తున్నారని తెలిపారు.

అధ్యాపకురాలు సమతకు డాక్టరేట్

నెల్లూరు(విద్య), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న వీ సమత డాక్టరేట్ పొందారు. ద్రవిడ విశ్వవిద్యాలయంలో కాంపొనెంట్ బేస్డ్ మల్టీ ఆట్రిబ్యూట్ రిస్ట్రిక్షన్ మోడల్ ఫర్ ప్రైవసీ ప్రొటెక్షన్ ఇన్ వెబ్ కొలాబరేషన్ ఫర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ అనే అంశంపై డాక్టర్ ఎంవీ శ్రీనాథ్ పర్యవేక్షణలో ఆమె చేసిన పరిశోధనకు విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ గిరి, అధ్యాపకులు ఆమెను అభినందించారు.

రియల్ ఎస్టేట్ పేరుతో మోసం

రూ.2.11 కోట్ల మేర డిపాజిట్లు వసూలు చేసిన దంపతులు

తప్పించుకు తిరుగుతున్న ఇద్దరిని అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడితే అధికంగా రాబడులు ఉంటాయని నమ్మించి మోసం చేసిన భార్యాభర్తను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. సైబరాబాద్ ఆర్థికనేరాల విభాగం డీసీపీ కె.ప్రసాద్ కథనం మేరకు, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన పనేం ఉజ్వల, పనేం మహేష్ భార్యభర్తలు. ఇద్దరు కలిసి నగరంలోని కెపీహెచ్‌బీ కాలనీలో నివాసముంటూ క్రెస్ట్ ప్రాపర్టీస్(ఓపీసీ) ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను ఏర్పాటు చేశారు. పెట్టుబడిదారులను లక్ష్యంగా చేసుకొని ఇద్దరు కలిసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి, తమ రియల్ ఎస్టేట్ కంపెనీలో పెట్టుబడి పెడితే 2 శా తం వడ్డీతో ప్రతినెలా చెల్లిస్తామని నమ్మించి, కోట్లల్లో డబ్బులను వసూలు చేశారు. మహేష్ మరో రెండు కంపెనీలైన అగర్వుడ్ ఫామ్ ల్యాండ్, క్రెస్ట్ గ్లోబల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో పేరుతో పెట్టుబడి దారులను నమ్మించి వారి నుంచి రూ.2.11 కోట్లను డిపాజిట్ల రూపంలో వసూలు చేశారు. పైరెండు కంపెనీలే కాకుండా ఫైన్ సొల్యూషన్స్ వెస్ట్రన్ ఆక్వా పేరుతో కంపెనీలను మహేష్ ఏర్పాటు చేశాడని తమ విచారణలో గుర్తించినట్టు డీసీపీ తెలిపారు. డిపాజిట్లుగా తీసుకున్న మొత్తానికి నిందితులైన భార్యభర్తలు కలిసి డబ్బులు పెట్టుబడిగా పెట్టిన వారికి ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కులు, ఎంఓయూలు చేశారు. ఇలా ఐదుగురు బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసిన తర్వాత కొన్ని నెలలపాటు తిరిగి చెల్లింపులు చేశారు. ఆ తరువాత నుంచి తాము ఇచ్చిన మాటను నిలుపు కోవడంలో విఫలమై, రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని మూసివేసి పరారయ్యారు. మోసపోయామని గుర్తించిన బాధితులు బాచుపల్లి, కొల్లూరు, చందానగర్, మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టి పరారీలో ఉన్న భర్త మహేష్‌ను బెంగళూరులో, భార్య ఉజ్వలను కందుకూరులో అరెస్టు చేశామని, కేసును ఆర్థిక నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ కె.వి.సుబ్బారావు బృందం దర్యాప్తు చేస్తోందని డీసీపీ కె.ప్రసాద్ తెలిపారు.

వైభవంగా ముగిసిన అంకాళమ్మ మహోత్సవాలు

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దిరెడ్డిపల్లిలో ఉన్న అంకాళమ్మతల్లి మహోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా భక్తులు పొంగళ్ల సామాగ్రిని మేళతాళాల నడుమ ఆలయానికి చేర్చి ప్రత్యేక పూజల అనంతరం ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి నైవేద్యాలను పంచిపెట్టారు. వాహనదారులు సైతం తమ వాహనాలతో ఆలయం చుట్టూరా ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

ఫుడ్ కంట్రోల్ చేయాలి

- బెంబేలెత్తిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్
- రుచి, ఆకర్షణ కోసం నిషేధిత రంగుల వాడకం
- టేస్టింగ్ సాల్ట్ మితిమీరి వినియోగం
- ఆహార భద్రత నిఘా ఏమైనట్టు....?
- తనిఖీలు తప్పనిసరి

ఇటీవల నగరంలోని మద్రాసు బస్టాండ్ సమీపాన ఉన్న ఓ ప్రముఖ హోటల్లో ఓ వ్యక్తి ఇడ్లీ సాంబారు ఆర్డర్ ఇవ్వగా అతని సప్లై చేసిన ఆహారంలో వచ్చిన బొద్దింక దర్శనమిచ్చింది. ఇదేమిటని సదరు హోటల్ సిబ్బందిని ప్రశ్నించగా అదంతేనని సమాధానమిచ్చారు.

బాలాజీనగర్‌లోని సూపర్ మార్కెట్‌లో ఓ వ్యక్తి చపాతీలు కొనుగోలు చేశాడు. వాటిపై తయారీ తేదీ, ముగింపు తేదీ, ఇతర వివరాలు ఏమీ లేవు. ఇదేమిటని ఆ స్టోర్ నిర్వాహకులను ప్రశ్నిస్తే ఇష్టముంటే కొనండి లేదంటే వెళ్లిపోండి అన్నారు..!

ప్రస్తుతం నెల్లూరులో ఆహార పదార్థాల నాణ్యత, అమ్మకాల పరిస్థితికి ఈ రెండు ఉదాహరణలు నిదర్శనం. నగరంలో ఆహారం కొనాలన్నా... తినాలన్నా ఆలోచించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహారం రుచి, ఆకర్షణ కోసం నిషేధిత రంగులు వాడుతుండగా, చిన్నారుల మెదడుపై తీవ్ర ప్రభావం చూపే టేస్టింగ్ సాల్ట్‌ను మితిమీరి వినియోగిస్తున్నారు.

- నెల్లూరు(సిటీ),(ఆంధ్రజ్యోతి)

నెల్లూరు నగరంలో హోటల్ వ్యాపారం రోజురోజుకు పెరుగుతోంది. ఆకట్టుకునే పేర్లతో హోటళ్లు, రెస్టారెంట్లు పుట్టుకొస్తున్నాయి. వీధికొక హోటల్, సెంటర్‌కో రెస్టారెంట్, సందు సందునా ఫాస్టుఫుడ్ సెంటర్లు దర్శనమిస్తున్నాయి. అయితే వ్యాపార రంగంలో ఉనికిని చాటుకునేందుకు, పోటీని తట్టుకునేందుకు వాటి యజమానులు ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. తినేందుకు రుచి కోసం, చూసేందుకు ఆకర్షణ కోసం ప్రాణాంతక పదార్థాలను వినియోగిస్తున్నారు. పేరొందిన పెద్ద హోటళ్లు సైతం ఇదే బాటలో నడుస్తున్నాయి. ఓ హోటల్లో ఇడ్లీలో బొదింక వస్తే ఇప్పటి వరకు సదరు హోటల్‌పై కనీస చర్యలు తీసుకోకపోవడం యంత్రాంగం పనితీరును తెలియజేస్తోంది. తయారీ తేదీలు, ముగింపు తేదీలు, అందులో వినియోగించిన పదార్థాలు, తయారీ సంస్థల చిరునామా వంటి వివరాలేవీ లేకుండానే మార్కెట్‌లో పెద్ద ఎత్తున ఆహార పదార్థాలు అమ్మేస్తున్నారు. ఇలాంటివి నియంత్రించాల్సిన ఫుడ్ కంట్రోల్ విభాగం అధికారులు కనీస తనిఖీలు, పరిశీలనలు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

తనిఖీలు చేస్తే కొంతైనా మేలు

హోటల్ వ్యాపారంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. దీని వల్ల కొంత వరకైనా ఆహార నాణ్యత మెరుగుపడే అవకాశం ఉందనేది నిపుణుల అభిప్రాయం. గతేడాది 296 హోటళ్లపై తనిఖీలు నిర్వహించిన ఆహార భద్రత శాఖ, వాటిల్లో 15 సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసింది. నిషేధిత రంగులు వాడారన్న కారణాలతో వీరిపై చర్యలకు సిఫార్సు చేసింది. మరో 20 సంస్థలు కనీస ప్రమాణాలు కూడా పాటించడం లేదని గుర్తించి నోటీసులు జారీ చేసి కేసులు నమోదు చేసింది. ఇంకో 15 మంది వ్యాపారులు తాము విక్రయించే పదార్థాలపై కనీస వివరాలు ఇవ్వలేదంటూ కేసులు కట్టింది. గతేడాదిలో రూ.1.45 లక్షలు జరిమానాల కింద జేసీ కోర్టులో విధించినట్లు ఆ శాఖ పేర్కొంది. అదేవిధంగా ఈ ఏడాది కూడా తనిఖీల పరంపర కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

తయారీ, ఎక్స్‌పయరీ డేట్లు లేని చపాతీ ప్యాకెట్



ప్రముఖ హోటల్‌లో ఇడ్లీ సాంబర్‌లో వచ్చిన బొద్దింక (ఫైల్)

ఫిర్యాదులు వస్తే స్పందిస్తున్నాం

మాకు ఫిర్యాదులు అందితే వెంటనే స్పందిస్తున్నాము. వీటితోపాటు సాధారణ తనిఖీలు నిర్వహించి అనుమానాలున్న పదార్థాలను సేకరించి ల్యాబ్‌కు పంపుతున్నాము. అక్కడ్నుంచి వచ్చే రిపోర్టుల ఆధారంగానే కేసులు నమోదు చేయాల్సి ఉంటుంది. ఆహార వ్యాపారులంతా ఆన్‌లైన్‌లోనే ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్సులు పొందాలి. అనుమతి లేని వ్యాపారం చట్టవిరుద్ధం.

- వెంకటేశ్వరరావు, సహాయ ఫుడ్ కంట్రోలర్, నెల్లూరు

పెన్షనర్స్ సమస్యలు తక్షణం పరిష్కరిస్తాం

- జిల్లా ఖజానా అధికారి గంగాద్రి

ఖజానా అధికారి అహమ్మద్ దంపతులను సత్కరిస్తున్న పెన్షనర్స్

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్‌కు జిల్లాలో ఎక్కడైనా పెన్షన్ సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తెస్తే తక్షణం పరిష్కరిస్తామని జిల్లా ట్రెజరీ అధికారి డీ గంగాద్రి తెలిపారు. గురువారం నగరంలోని భక్త వత్సలనగర్ పెన్షన్ భవనంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తమ శాఖలో ఉద్యోగ విరమణ చేసిన సహాయ ట్రెజరీ అధికారి ఎస్‌కే అహమ్మద్‌ను సన్మానించడం అభినందనీయమన్నారు. అధ్యక్షుడు ఎస్‌ఎం గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల గురించి వివరించారు. అహమ్మద్ సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు పెన్షనర్స్‌ను నష్టపరిచేవిగా ఉన్నాయని ఆరోపించారు. అనంతరం ట్రెజరీ విశ్రాంత అధికారి అహమ్మద్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్‌పీవీఎన్ మూర్తి, కోశాధికారి హజరత్తయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి సీహెచ్ రంగనాథ్, ఉపాధ్యాయ ఉద్యమనేత పీ బాబురెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు ఎన్ శ్రీనాథ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వెలిశెట్టికి మంత్రి నారాయణ నివాళి

వెలిశెట్టి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు(హరనాథపురం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాయలసీమ కాపు విమోచన సమితి అధ్యక్షుడు, టీడీపీ నాయకుడు వెలిశెట్టి శ్రీహరి రాయల్ మృతి చెందారు. నగరంలోని ఉస్మాన్‌సాహెబ్ పేటలో ఉన్న ఆయన నివాసానికి గురువారం రాష్ట్ర పురపాలక శాఖమంత్రి నారాయణ వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీకి శ్రీహరి అందించిన సేవలను కొనియాడారు.

సుబ్బానాయుడికి టీడీపీ నాయకుల నివాళి



సుబ్బానాయుడుకు నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ నాయకుడు, ఎన్టీ రామారావు వీరాభిమాని శాఖమూరి సుబ్బానాయుడికి పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నగరంలోని న్యూమిలటరీ కాలనీలో ఆయన ఉత్తరక్రియలు గురువారం జరిగాయి. మాజీ మంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ధర్మవరపు సుబ్బారావు, పార్థసారథి నాయుడు తదితరులు సుబ్బానాయుడు చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు.

మిలియన్ మొక్కల పెంపకానికి శ్రీకారం

జెండావీధి బాలికల హైస్కూల్‌లో మొక్కలతో విద్యార్థులు, నిర్వాహకులు

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ చేతిలో మొక్క - ప్రతీ హృదయంలో దేశభక్తి అనే నినాదంతో గురువారం నగరంలో జమాతే ఇస్లామీ హింద్ సంస్థ మిలియన్ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. యువతలో పర్యావరణ చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని ఆ సంస్థ నెల్లూరు నగర అధ్యక్షుడు సయ్యద్ నవీద్ అహ్మద్ తెలిపారు. దీనిని ఒక ఉద్యమంలా పాఠశాలలు, కళాశాలలు, మత సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలతో కలిసి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్వర్ బేగ్, యాకూబ్, ఇలియాస్ హమయాన్, ఖాన్, సాజిద్, అబ్దుల్ హసన్, సీఐవో రాష్ట్ర కమిటీ మెంబర్ అష్మానురాన్, జామాతే మహిళా విభాగం ఆర్గనైజర్ మస్థక్ అయేషా, ఖాతూన్, సీఐవో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వేధింపులతోనే విద్యార్థుల బలవన్మరణాలు

- ఆర్‌ఐవోకు బీసీఎస్‌ఎఫ్ ఫిర్యాదు

నెల్లూరు(విద్య), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కార్పొరేట్ కళాశాలల్లో వేధింపుల కారణంగానే విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని, దీనిపై విచారణ చేపట్టి సంబంధిత కళాశాలలపై చర్యలు తీసుకోవాలని బీసీఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మురళీకృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో గురువారం ఆర్‌ఐవో వర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. రూరల్‌లోని ఓ కార్పొరేట్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య దురదృష్టకరమన్నారు. సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ మృతి చెందాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి సంఘటనలు అధికమవుతున్నా కూడా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజుల దోపిడీ చేస్తూ కనీస వసతులు కూడా లేకుండా ఇష్టానుసారంగా తరగతులు, హాస్టల్స్ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. నివారణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి యాదవ్, ప్రవీణ్, విజయ్, బాబూరావు, తులసీరామ్ పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజలకు వివరించండి

- ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్

ఛాయ్ విత్ జనసైనిక్స్ కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలకు పిలుపునిచ్చారు. నగరంలోని 16వ డివిజన్ చిల్డ్రన్స్‌పార్క్ సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద గురువారం చాయ్ విత్ జనసైనిక్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన పాల్గొని జనసైనికులతో కలిసి టీ తాగారు. గత 11 రోజులుగా నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో జనసైనికులు అందరినీ కలిసే ప్రయత్నంలో భాగంగా చాయ్ విత్ జనసైనిక్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఆయన సతీమణి విజయలక్ష్మి, నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మంచిని గుర్తించండి.. కూటమిని దీవించండి

- ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

వృద్ధురాలికి కరపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వ మంచితనాన్ని గుర్తించి, కూటమి ప్రభుత్వాన్ని దీవించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రజలను కోరారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం రెండవ రోజు కల్లూరుపల్లిలో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి పథకాలు, అభివృద్ధిని వివరించి కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అరవ శాంతి, శీను, రాఘవేంద్ర పాల్గొన్నారు. కాగా, 21వ డివిజన్ ఎన్‌జీవో కాలనీలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మంచిని వివరించి కరపత్రాలు అందచేశారు. యువనేత లోకేష్ ఆలోచనలతో కూటమి ప్రభుత్వం శరవేగంగా పని చేస్తోందని చెప్పారు. 18వ డివిజన్‌కు చెందిన రజిని, రమణమ్మ, గౌరి, జయ, రత్నమ్మ మిత్ర బృందం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు.

మహిళా సమస్యలపై భవిష్యత్తులో ఉద్యమాలు

- నగర మహాసభల్లో ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్‌బీ

సంఘీభావం తెలియచేస్తున్న ఐద్వా మహిళ నేతలు

నెల్లూరు (వైద్యం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మహిళల సమస్యలపై భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ వెల్లడించారు. ఐద్వా నగర మహాసభలు గురువారం నగరంలోని గుర్రలమడుగు సంఘం జక్కా పార్వతమ్మ నగర్‌లో జరిగాయి. నగర అధ్యక్షురాలు ఎన్‌వీ సుబ్బమ్మ సం ఘం జెండాను ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. జిల్లా కార్యద ర్శితోపాటు నగర కార్యదర్శి కత్తి పద్మ మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికా రంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు పెరిగాయన్నారు. శ్రామిక మహిళ విభాగం జిల్లా కన్వీనర్ దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారిస్తోందని, దీనివల్ల అనేక కాపురాలు చిన్నాభిన్నం అవుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, రూరల్ అధ్యక్షురాలు వరలక్ష్మి, నాయకురాళ్లు సంపూర్ణమ్మ, భాగ్యమ్మ, నాజు న్నీ, ఆదిలక్ష్మి, షాహిన్, రజిని, కామాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన **బత్తిన సునీల్ కుమార్ రెడ్డి తండ్రి బత్తిన సుబ్బారెడ్డి,** 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.111, నవనిర్మాణ్‌నగర్, రోడ్డు నెం.71, జూబ్లీహిల్స్, షేక్‌పేట, హైదరాబాద్ అనువారు ఇచ్చిన వివరముల మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్ సోదరుడైన **బత్తిన సుధీర్ రెడ్డి గారు** కాకుపల్లి బిట్టు-II గ్రామంలో నెం.264రు పట్టా దాఖలా సర్వేనెం.939/1రులోని య.1-82ట్లులో య.0-90ట్లు భూమిని బట్టికాల మొలకమ్మ భర్త శేషయ్య అను వారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం **తేది:30-10-1996 డాక్యుమెంట్ నెం.678/1996** ద్వారా కొనుగోలు చేసినారు. సదరు డాక్యుమెంట్ యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు అనగా రిజిష్టర్డు విక్రయ పత్రం **తేది:11-06-1986 డాక్యుమెంట్ నెం.232/ 1986రును** కవర్‌లో పెట్టుకొని నా క్లయింట్ **తేది:26-06-2025న** హైదరాబాద్ నుండి ముత్తుకూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ కి వచ్చి అక్కడ పని చూసుకొని మరలా ముత్తుకూరు నుండి నెల్లూరుకి వచ్చుచుండగా మార్గమధ్యంలో ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయినది. సదరు **ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నెం.232/1986** ఎవ్వరికైనను దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంటును ఉపయోగించి ఎవ్వరైనా ఎట్టి లావాదేవీలు జరిపిన అవి చెల్లనేరవు. అవి నా క్లయింట్‌ను బద్ధగించవు.

G.B. సుధాకర్ రెడ్డి, L.L.B.,
అడ్వకేట్, రూమ్ నెం.7, యస్.వి.యస్.కాంప్లెక్స్,
ఆచారి వీధి, నెల్లూరు-524003 సెల్: 94928 50615

తేనీటి ముచ్చట్లు!

సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు కోసం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇతర నాయకులు గురువారం ఉదయగిరికి వచ్చారు. ఈ సందర్భంగా పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో టీనీరు సేవిస్తూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సరదాగా ముచ్చటించారు. టీ దుకాణం వద్ద సాధారణ వ్యక్తులా బెంచీపై కూర్చొని వచ్చిన వారితో సంభాషిస్తూ ఆనందంగా గడిపారు. ఈ దృశ్యం అందరినీ ఆకట్టుకుంది.

- ఉదయగిరి, (ఆంధ్రజ్యోతి)

మేమూ చదువుకుంటాం సార్!

సర్.. ఈ స్కూల్లో మేమూ చదువుకుంటామంటూ ఇద్దరు చిన్నారులు కమిషనర్ నందన్‌కు మొరపెట్టుకున్నారు. గురువారం నగరంలోని వీఆర్ హైస్కూల్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షిస్తుండగా అటుగా వెళ్తున్న ఇద్దరు బిక్షాటన చేసుకునే పిల్లలు వచ్చి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. మీ కుటుంబ పెద్దలను తీసుకువచ్చి నిర్భయంగా స్కూల్లో చేరవచ్చని కమిషనర్ తెలిపారు. స్థానిక హెచ్‌ఎం ద్వారా స్కూల్‌లోకి ప్రవేశం ఉంటుందని చెప్పారు.

- నెల్లూరు (సిటీ, ఆంధ్రజ్యోతి)

ఈ వృథా.. కారాదు వ్యథ!

మామిడితోటలో సోమశిల జలాల నిల్వ

ఆంధ్రజ్యోతి చిత్రం

రెండో పంట కోసం సోమశిల జలాశయం ఉత్తర కాలువకు కొన్ని రోజులుగా నీరు వదులుతున్నారు. అయితే అనంతసాగరం మండలం మినగల్లు వద్ద ఉపకాలువ ద్వారా సరఫరా చేస్తున్న నీరు వృథాగా పోతోంది. కాలువ పరిధి నీటి సరఫరా నియంత్రణ, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా జలాలు పొలాలను ముంచెత్తుతున్నాయి. మామిడి తోటలో సుమారు మూడు అడుగుల మేర నీరు నిలిచింది. కాలువ సమీపంలోనే రేపూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ఉండడంతో ప్రజలు, సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. జలవనరుల శాఖాధికారులు దృష్టి సారించి నీటి నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- అనంతసాగరం, (ఆంధ్రజ్యోతి)

ప్రత్యేక అలంకరణలతో ట్రాక్టర్ ప్రభలు

ముగిసిన కలిగిరమ్మ తిరుణాళ్ల

ప్రత్యేక ఆకర్షణగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్ ప్రభలు

ఐదురోజులపాటు కలిగిరిలో జరి గిన కలిగిరమ్మ తిరుణాళ్ల గురు వారం సుడిమాను ఉత్సవంతో కనుల పండువగా ముగిసింది. ఉదయం ఆలయంలో మహిళాభక్తులు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కలిగిరి, జిర్రావారిపాలెం, పాపన మునిలిపాలెం గ్రామాలకు చెందిన చిన్నారులు, యువతులు మహిళలు ప్రదర్శించిన కోలాటం అందరినీ అలరించింది. రైతులు తమ ఎడ్లబండ్లను, ట్రాక్టర్లను ప్రభలుగా అందంగా అలంకరించుకొని కలిగిరమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పీ చెంచలబాబు యాదవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సాయంత్రం సుడిమాను ఉత్సవాన్ని కనులారా తిలకిం చిన ప్రజలు భక్తిపారవశ్యంలో మునిగి పోయారు. కార్యక్రమాలన్నీ ముగిశాక పాలవెల్లిని పనిపాటలవాళ్లకి పంచిపెట్టారు.

- కలిగిరి, (ఆంధ్రజ్యోతి)

కలిగిరమ్మ ఆలయం ఎదుట నిర్వహించిన సుడిమాను ఉత్సవం

విస్తరిస్తున్న డెంగ్యూ

డెంగ్యూ జ్వరం... ఈ పేరు వింటేనే జిల్లావాసులు కలవరపడుతున్నారు. రెండేళ్ల క్రితం పలువురు ఆ వ్యాధితో మరణించారు. ప్రస్తుతం ఒకపక్క కరోనా కేసులు నమోదవుతుండగా మరోపక్క డెంగ్యూ జ్వరాలు కూడా వెలుగు చూస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. వైద్య ఆరోగ్యశాఖ ఏప్రిల్ నుంచి కేవలం 18 డెంగ్యూ కేసులే నమోదయ్యాయని చెబుతుండగా వీటి సంఖ్య 80 కంటే ఎక్కువగా ఉంటుందని ప్రైవేట్ వైద్యులు చెబుతున్నారు. ఈ జూలై మాసం నుంచి అక్టోబరు వరకు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో డెంగ్యూ వ్యాధి ప్రబలడానికి అనుకూలమైన వాతావరణం. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెంగ్యూకు సరైన వైద్యం అందకపోతుండటంతో ఇప్పటికే జ్వరాల బారినపడ్డవారు ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. కాగా, వైద్య ఆరోగ్యశాఖ ఈ నెల 31 వరకు డెంగ్యూ మాసోత్సవాలు నిర్వహిస్తోంది.

- ఇప్పటికే 18 కేసుల నమోదు
- వాస్తవానికి 80పైనే అంటున్న ప్రైవేటు వైద్యులు
- నెల్లూరు నగరంలోనే ఎక్కువ
- వర్షాలు కురుస్తుండటంతో అక్టోబరు వరకు ప్రభావం
- 'ర్యాపిడ్' ఫలితాలను గుర్తించని వైద్యాధికారులు
- ఆరోగ్య కేంద్రాల్లో జరగని ఎలీషా పరీక్షలు
- నియంత్రణ, అవగాహనలో వైద్యశాఖ విఫలం
- 31 వరకు డెంగ్యూ మాసోత్సవాలు

నెల్లూరు (వైద్యం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో డెంగ్యూ జ్వరాలు నమోదవుతున్నాయి. నెల్లూరు నగరంలోనే ఎక్కువగా కేసులు నమోదైనట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత విడవలూరు, నెల్లూరు రూరల్, ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, బోగోలు, కలిగిరి, కావలి రూరల్, రాపూరు, ఆత్మకూరు, అల్లూరు తదితర మండలాల్లో కేసులు నమోదవుతున్నాయి. తొలుత సాధారణ జ్వరంగా భావించి చికిత్స పొందుతున్న వ్యాధిగ్రస్తులు ఆఖరుకు అది డెంగ్యూ వ్యాధిగా నిర్ధారణ కావడంతో ఆందోళన చెందుతున్నారు. గత రెండు నెలలుగా పెద్ద సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదవుతున్నా ఇప్పటివరకు 18 కేసులు మాత్రమే నమోదయ్యా యని ప్రభుత్వ వైద్యాధికారులు చెబుతుండటం గమనార్హం.

మార్గదర్శకాలు పాటించరే..!

డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ కొన్ని మార్గదర్శకాలను సూచించింది. ర్యాపిడ్ పరీక్ష ద్వారా డెంగ్యూ నిర్ధారణ అయితే దీన్ని పరిగణలోకి తీసుకుని వైద్య చికిత్సలు అందించాలని సూచించింది. అయితే వైద్య ఆరోగ్యశాఖ మాత్రం ర్యాపిడ్ పరీక్షలో గుర్తించిన డెంగ్యూను పరిగణలోకి తీసుకోం అని తేల్చి చెబుతోంది. డెంగ్యూ వ్యాధిని నిర్ధారించా లంటే ఎలీషా పరీక్ష తప్పనిసరి అంటోంది. ఈ పరీక్ష కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా అందుబాటులో ఉన్నా ఆ ఫలితాలు పరిగణలోకి తీసుకోవడం లేదు. కేవలం నెల్లూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కావలి, గూడూరు, ఆత్మకూరు, నాయుడుపేట, వెంకటగిరి ప్రభుత్వం ఆసుపత్రుల్లో చేసే పరీక్షే ప్రామాణికమంటూ చెబుతుండటంతో వైద్యశాఖ తీరుపై వైద్యుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇదిలా ఉండగా ఎలీషా పరీక్షలు చేసేందుకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఎలాంటి ఏర్పాట్లు లేకపోవడం ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆసుపత్రిలో జ్వర పీడితులు (ఫైల్)

అవగాహన ఏదీ?

ప్రజా వైద్యం కోసం ప్రభుత్వం రూ.కోట్లలో ఖర్చు చేస్తున్నా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మాత్రం వైఫల్యం చెందుతోంది. డెంగ్యూ వ్యాధిపై జిల్లాలో అవగాహన కల్పించే అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉన్నారు. అయితే ఆ వ్యాధిపై ప్రజలను అప్రమత్తం చేయడంలో వారు విఫలమవుతున్నారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు హెచ్చరికలు చేయాల్సిన వైద్యశాఖ ఆ దిశగా కృషి చేయడంలేదన్న విమర్శలున్నాయి. ప్రత్యేకించి ఈ సీజన్‌లో డెంగ్యూ వ్యాధికి కారకమైన టైగర్ దోమల సంఖ్య కూడా విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. దీనిపై ప్రజలను ముందస్తు జాగ్రత్తలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఈ నెల 1 నుంచి 31తేదీ వరకు డెంగ్యూ మాసోత్సవాల పేరుతో ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నా అవి గ్రామ స్థాయిలో అనుకున్న రీతిలో సాగడం లేదు. ఇలాంటి ప్రచార కార్యక్రమాల్లో మున్సిపాలిటీలు భాగస్వాములు కావాల్సి ఉన్నా ఆదిశగా మున్సిపల్ అధికారులు సహకరిం చటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గత మూడేళ్లలో డెంగ్యూ కేసులు ఇలా...		
సంవత్సరం	ప్రభుత్వం గుర్తించినవి	ప్రైవేట్ ఆసుపత్రుల్లో...
2022	148	210
2023	139	250
2024	130	310
2025	18	80
	(ఏప్రిల్ నుంచి)	(జూలై మాసం వరకు)

నివారణకు చర్యలు తీసుకుంటున్నాం

జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మాసోత్సవ ప్రచారం చేస్తున్నాం. ప్రస్తుతం డెంగ్యూ కేసులు చాలా తక్కువగా నమోదవుతున్నాయి. అక్టోబరు, డిసెంబరు వరకు సీజన్ ఉండే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. డెంగ్యూ ప్రచారానికి వస్తున్న వారికి సహకరించాలి.

- డాక్టర్ సుజాత, డీఎంహెచ్‌వో

'మాజా' కాదు.. బ్రో... 'పంచాయతీ నీళ్ల' మాయాజాలం!

ఏంటి.. బ్రో.. బక్కెట్ నిండా 'మాజా' దొరికిందని మస్తు మజాగున్నావా! సరిగ్గా చూడు.. అది.. పల్లాప్రోలు పంచాయతీ కొళాయిల్లో ప్రవహిస్తున్న కలుషిత తాగునీరు...!

అవును.. మీరు చూస్తున్న చిత్రం.. పంచాయతీ తాగునీటి సిబ్బంది నిర్లక్ష్యం సాక్షిగా నిజం. తాగునీటి కొళాయిల్లోంచీ.. అచ్చం.. మాజా రంగులో వచ్చిన నీటిని చూసి మహిళలు అవాక్కయ్యారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం పల్లాప్రోలు గ్రామంలోని ఓ ప్రాంతంలో గురువారం కనిపించిన దృశ్యమిది. ఈ నీళ్లు కనీసం అట్లు తోముకునేందుకు కూడా పనికిరావని వాపోతున్నారు. మట్టి రంగులో కలుషిత నీరు సరఫరా అవుతుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛమైన తాగునీరు రాకపోవడంతో ఇప్పటికే జలుబు, దగ్గు, జ్వరాలతో బాధపడుతున్నామని మహిళలు వాపోయారు. పంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించి తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీపుకోవాలని కోరుతున్నారు.

- బుచ్చిరెడ్డిపాళెం, (ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

బిజినెస్ కొరకు మంచి అవకాశం

కావలి ట్రంక్‌రోడ్‌లో మంచి బిజినెస్ జరుగుతున్న షాపును షాపులో ఉన్న ఫర్నిచర్, మెటీరియల్‌తో సహా లీజ్‌కి ఇవ్వబడును. మెటీరియల్ ఉన్న వాల్యూలో 50% రాయితీ కూడా ఇవ్వబడును. సం.ప్ర. సెల్: 70322 02875, 96030 53676

AJR-211989

WANTED

Wanted Female Telecallers Educations Institute, Qualification, Any Degree. Salary + Incentives. cont: 91773 86631

AJR- 212096

FOR RENT

Two bed room flat totally renovated for rent flat no 12 Raghava apartment tekkemitta with Pooja attached bath. Contact: Sreedhar, 97012 34748, 78935 10562

AJR- 212178

రైలు యాత్ర

మహాలయ పక్షంలో నేపాల్ (ముక్తినాధ్) తేది. 06-09-25. 12 రో టి1కి 25,000/- (రైలు, భోజనం, రూం, A/c బస్సు). కె. వాసు, నెల్లూరు. సెల్: 94913 40504

AJR-212092

Ac బస్సు యాత్ర

వాడపల్లి, బిక్కవోలు, పట్టిసీమ, వేయి స్తంభాల గుడి, అష్టలక్ష్మి తేది:11-07-25. 2 రో టి1కి 3250/- (A/c బస్సు రూం+ భోజనం). కె. వాసు, నెల్లూరు. సెల్: 94913 40504

AJR-212091

శ్రీ దుర్గాభవాని జ్యోతిష్యాలయం

శ్రీ దుర్గాభవాని జ్యోతిష్యాలయము. కుటుంబ, చదువు, పెళ్లి, ప్రేమ, భార్యాభర్తల మధ్య సమస్యలు, నాగదోషం ఎలాంటి సమస్యలు ఉన్నా చెప్పబడును. శ్రీదుర్గ హోటల్ ఎదురుగా, స్టోన్‌హౌస్‌పేట సం.ప్ర. సెల్: 9704249338

AJR-240710

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

నకిలీ మద్యం కొనుగోలు చేయొద్దు

● ఎక్సైజ్ అధికారి శ్రీనివాసులు నాయుడు

నెల్లూరు(క్రైం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే ప్రజలు మద్యం కొనుగోలు చేయాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాసులు నాయుడు ఓ ప్రకటనలో కోరారు. లైసెన్స్ లేని వ్యక్తులు నకిలీ మద్యం విక్రయించవచ్చని తెలిపారు. వివాహాలు, పార్టీలు, ఇతర సామూహిక వేడుకలకు మద్యాన్ని తగ్గింపు ధరలకు సరఫరా చేస్తామని చెప్పి మోసం చేసే అవకాశముందని, వారు సరఫరా చేసే నకిలీ మద్యం ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుందని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారి తీయవచ్చని తెలిపారు. అటువంటి వ్యక్తుల వివరాలను వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ల 14405, 9440902509కు సమాచారం అందించాలని కోరారు.

కీటక జనిత వ్యాధులను నివారించాలి

ప్రయోగశాలలను అన్ని విధాలా తీర్చిదిద్దాలి ● మలేరియా విభాగం డీడీ రామనాథరావు

మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ రామనాథరావు

నెల్లూరు (వైద్యం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కీటక జనిత వ్యాధులను ఖచ్చితత్వంతో గుర్తించి నివారించాలని మలేరియా నివారణ విభాగం డిప్యూటీ డైరెక్టర్ రామనాథరావు ఆదేశించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష జరిపారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో ప్రొటోకాల్‌ను పాటించాలన్నారు. పనితీరు మెరుగు నకు ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. వ్యాధుల ను నిర్ధారించే ప్రయోగశాలలను అవసరమైన పరికరాలతో అన్ని విధాలా తీర్చిదిద్దాలని కోరారు. జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర వలి మా ట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి నాగార్జున రావు, సబ్ యూనిట్ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● 250 గ్రామాల్లో చెత్తసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ ● ఇన్‌చార్జి సీఈవో మోహన్‌రావు

మనుబోలు పంచాయతీని సందర్శించిన జడ్పీ సీఈవో మోహన్‌రావు

మనుబోలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 250 గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్నట్లు ఇన్‌చార్జి సీఈవో మోహన్‌రావు తెలిపారు. మనుబోలు పంచాయతీలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక దళితవాడ వద్ద చెత్తసేకరణ, మంచినీటి ట్యాంకు పరిసరాలు, సచివాలయం-2, చెత్తసంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత జిల్లాలో 250 పంచాయతీలను మోడల్‌గా తీసుకున్నామన్నారు. వీటిలో తడిచెత్త, పొడిచెత్త సేకరణపై నెలరోజుల పాటు డ్రైవ్ చేస్తున్నామన్నారు. చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అనంతరం మంచినీటి వాటర్‌ట్యాంకు సమీపంలో ఉన్న తెలుగువిజ్ఞాన గ్రంథాలయం శిథిలావస్థలో ఉండడాన్ని గ్రామస్థులు సీఈవో దృష్టికి తీసుకువచ్చారు. మండలపరిషత్ నిధులు ఉంటే, కొత్త భవనం గురించి ప్రతిపాదన పెడతామని, దీనిపై ఉన్నతాధికారులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలజాక్షి, డిప్యూటీ ఎంపీడీవో నారాయణ, ఏఈ.కసనానాయక్, పంచాయతీ కార్యదర్శులు గరుడయ్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా 16రోజుల ఉత్సవం

● వెంగమాంబ దర్శనం కోసం తరలివచ్చిన భక్తజనం

అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచిఉన్న భక్తులు

ఆకట్టుకుంటున్న కోలాట నృత్యం

దుత్తలూరు (ఉదయగిరి), (ఆంధ్రజ్యోతి) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నర్రవాడలోని శ్రీవెంగమాంబ పేరంటాలు అమ్మవారి 16 రోజుల ఉత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో కల్యాణం అనంతరం 16 రోజుల తరువాత వచ్చే మొదటి గురువారం రోజున ఈ వేడుకను జరపడం ఆనవాయితీ. జిల్లాతోపాటు ప్రకాశం, కడప జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొన్నారు. ఉదయం నుంచే భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. లారీలు, ట్రాక్టర్లు, ఎడ్లబండ్లను ప్రత్యేకంగా అలంకరించుకుని భక్తులు తరలివచ్చారు. అమ్మవారికి పొంగళ్లు పెట్టి, హోమగుండం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కొబ్బరి వేశారు. తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉదయగిరి, కనిగిరి ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పచ్చవ కరుణాకర్‌బాబు, ఈవో వెట్టిగుంట ఉషశ్రీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉదయగిరి సీఐ వెంకటరావు, దుత్తలూరు, ఉదయగిరి ఎస్‌ఐలు ఆదిలక్ష్మి, ఇంద్రసేనారెడ్డిలు బందోబస్తు నిర్వహించారు.

ఇండోసోల్‌కు భూములిచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరు

● సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్

నెల్లూరు (వైద్యం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని కరేడు గ్రామంలో ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ వెల్లడించారు. గురువారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భూ సేకరణ కోసం ఈ నెల 4వ తేదీన అధికారులు కరేడు గ్రామానికి వెళుతున్నారని చెప్పారు. ఇప్పటికే రైతులకు అండగా పోరాటం చేసిన 39 మందిపై పోలీసులు కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి మూడు పంటలు పండే భూములను ఇండో సోలార్ పరిశ్రమకు ఇవ్వడానికి రైతులు ఆసక్తి చూపడం లేదని చెప్పారు. గతంలో అనేక చోట్ల పరిశ్రమలకు భూములిచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లించటంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పెరియాళ్వారు తిరునక్షత్ర వేడుకలు

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో శనివారం పెరియాళ్వార్లకు తిరునక్షత్ర వేడుకలు జరుగుతాయని ఆలయ ఈవో ఆళ్ల శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామికి, పెరియాళ్వార్లకు తిరుమంజనం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు రంగనాథ స్వామికి గరుడ సేవ, పెరియాళ్వార్లకు గజవాహనంలో పేట ఉత్సవం జరుగుతాయని, భక్తులం దరూ తరలిరావాలని కోరారు. అలాగే నవాబుపేటలోని ఉడయవర్లు దేవస్థానంలో కూడా పెరియాళ్వార్ల తిరునక్షత్ర వేడుకలు జరుగుతాయని భక్తులు తరలి రావాలని ధర్మకర్త రామకృష్ణమాచార్యులు కోరారు.

ముగిసిన అంకాళమ్మ మహోత్సవాలు

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దిరెడ్డిపల్లిలో ఉన్న అంకాళమ్మతల్లి మహోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా భక్తులు పొంగళ్ల సామాగ్రిని మేళతాళాల నడుమ ఆలయానికి చేర్చి ప్రత్యేక పూజల అనంతరం ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి నైవేద్యాలను పంచిపెట్టారు. వాహనదారులు సైతం తమ వాహనాలతో ఆలయం చుట్టూరా ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9345
వెండి కిలో ధర	రూ. 110200
వెండి ఒక గ్రాము	రూ. 113.20

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

● పీ. చెన్నారెడ్డి, ఇన్‌చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు

ఉదయగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పంటల సాగులో తగు సస్యరక్షణ చర్యలు చేపడితే పెట్టుబడులు తగ్గించుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని ఉదయగిరి ఇన్‌చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు పీ.చెన్నారెడ్డి పేర్కొన్నారు.

? ఖరీఫ్ సీజన్‌లో ఏఏ పంటలు రైతులు సాగు చేస్తున్నారు.

! ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని మర్రిపాడు, సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లో ప్రధానంగా సజ్జ, మొక్కజొన్న, వేరుశనగ, వరి పంటలు సాగు చేస్తారు.

? భూసార పరీక్షలు నిర్వహించారా.

! సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో భూసార పరీక్షల నిమిత్తం మట్టి సేకరించాం. త్వరలో వారికి భూసార పరీక్షల కార్డులు అందజేస్తాం. వాటి ఆధారంగా పంటలకు ఎరువులు వాడితే మంచి ఫలితాలు వస్తాయి.

? రైతులకు సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా.

! రైతులకు అందుబాటులో ఉండడంతో పాటు వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరిస్తున్నాం. పచ్చిరొట్ట విత్తనాలు సైతం 50 శాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేస్తున్నాం.

చెత్తతో పూడిపోయిన దువ్వూరు కాలువ

● సాగునీరు అందదని రైతుల ఆందోళన ● తొలగించాలని అధికారులకు మొర

సంగం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బస్టాండులోని దుకాణదారులు చెత్తంతా దువ్వూరు కాలువలో వేస్తుండడంతో సాగునీటి కాలువ పూడిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంగం బస్టాండు కూడలికి సమీపంలో పెన్నా నది నుంచి దువ్వూరు కాలువ ప్రారంభమవుతుంది. బస్టాండ్‌లోని దుకాణదారులు, కూరగాయల అంగళ్ల వద్ద ఉన్న ప్లాస్టిక్ కాగితాలు, అట్టలు తదితర చెత్తను దువ్వూరు కాలువలో వేస్తున్నారు. ఈ చెత్తలో కొంత నీటి అడుగుభాగంలో చేరగా, ప్లాస్టిక్ కాగితాలు, అట్టముక్కలు నీటిపై తేలాడుతున్నాయి. ఈ చెత్త వేయడం వల్ల కాలువ హెడ్ రెగ్యులేటర్ ముఖద్వారం వద్ద కాలువ పూడిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. పంచాయతీ, ఇరిగేషన్ అధికారులు స్పందించి చెత్తను కాలువలో వేయకుండా అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

దువ్వూరు కాలువ హెడ్‌రెగ్యులేటర్ వద్ద నీటిపై తేలాడుతున్న చెత్త

ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

● రాష్ట్ర దేవదాయ శాఖా మంత్రి ఆనం

చేజర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఎన్‌డిఏ కూటమి సుపరిపాలనలో తొలి ఏడాది పూర్తిచేసుకున్నామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన చేజర్లలో సుపరిపాలనలో తొలి ఆడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవదాయశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ క్లాంపెక్స్‌తో పాటు సీసీ రోడ్లు, ప్రభుత్వ వైద్యశాల అదనపు గదులను ప్రారంభించారు. అదేవిధంగా రూ. కోటి 25 లక్షలతో చేజర్ల పెద చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరిగి సంవత్సర పాలనపై అభిప్రాయాలు సేకరించడంతో పాటు ఇంకా ఏమి కావాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చేజర్లలోని చెన్నకేశవ అలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తానని, అంచనాలు, డిజైన్‌లు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెరుమాళ్ళపాడు నాగేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి సంకల్పిస్తామని తెలిపారు. అనంతరం చేజర్ల ఎస్టీ కాలనీలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారుకు అదేశించారు. కాలనీలో టిటిడి నిధులతో వెంకటేశ్వరస్వామి అలయం నిర్మించేందుకు మంత్రి హామి ఇచ్చారు. అదేవిధంగా దారిలో ఉన్న చేజర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు తమకు హాస్టల్ వసతి కల్పించాలని మంత్రికి విన్నవించగా సానుకూలంగా స్పందించి విద్యార్థులకు బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తాల్లూరు గిరినాయుడు, సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ వేలూరు కేశవ చౌదరి, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.సుజాత, ఆర్‌డివో పావని, తాహసీల్దారు పావని, టిడిపి నాయకులు రావి పెంచలరెడ్డి, రావి లక్ష్మీనరసారెడ్డి, షేక్ సిరాజుద్దీన్, రాఘవరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చేజర్లలో సంవత్సర పాలనపై కరపత్రాలను అందిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

●ఉదయగిరి: తమ ప్రభుత్వ ఏడాది పాలనపై అన్నివర్గాల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లు పేర్కొన్నారు. గురువారం ఉదయగిరి పట్టణంలోని దిలావర్‌భాయ్ వీధిలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్, టీడీపీ నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికెళ్లి కరపత్రాలు అందజేసి సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈసందర్భంగా ప్రజలు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలను చెక్కనగిషీ కేంద్రం నిర్వాహకులు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, టీడీపీ నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, గడ్డం వెంకటేశ్వర్లు, పాముల రమణయ్య, గడ్డం శ్రీనివాసులు, బొజ్జా శ్రీనివాసులు, సందానీ, తుమ్మల కిరణ్, ఏడుకొండలు, ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

●దుత్తలూరు (ఉదయగిరి): గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏడాది పాలనలో రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి పథంలో నడుపుతున్నారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నర్రవాడ బీసీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీచేసి సంక్షేమ పథకాలు అందుతున్నాయా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రేషన్ కార్డులు, పింఛన్లు, తల్లికి వందనం తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అక్కడే ఉన్న రెవెన్యూ, సచివాలయ అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు మాలేపాటి చైతన్య, మాదాల తిమ్మయ్య, ఉండేలా గురవారెడ్డి, శ్రీకుర్తి రవీంద్రబాబు, చీదర్ల మల్లికార్జున, నాగయ్య, వెంగళరెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి : ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల

●అనంతసాగరం : పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ అజెండా అని సాగరం చెరువు నీటిసంఘం అధ్యక్షుడు రాపూరు సుబ్బారెడ్డి తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో గురువారం కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి చల్లా అవినాష్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

●సీతారామపురం : ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు, మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజుల ఆదేశాల మేరకు మండల తెలుగు యువత నాయకుడు పసుపులేటి వికాష్ బాబు, 8వ బూత్ ఇన్‌చార్జి తోట మాల్యాద్రి ఆధ్వర్యంలో సీతారామపురం గ్రామంలోని కోట వీధిలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువత నాయకులు తోట మనోజ్ ,కొత్త జగదీష్ ,కొత్త కిషోర్,షేక్ సుభాని,పసుపులేటి కిరణ్, తోట నవీన్ ,షేక్ సందని,తదితరులు పాల్గొన్నారు.

ఏ.సాగరం: ప్రజలకు కరపత్రాలు ఇస్తున్న సుబ్బారెడ్డి

సీతారామపురంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

న్యూస్ బాక్స్

నేటి నుంచి పీర్ల మహోత్సవాలు

ముస్తాబైన దర్గా

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తోటలచెరువుపల్లిలో మొహర్రం పండుగను పురస్కరించుకొని శుక్రవారం నుంచి పీర్ల మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా తొలిరోజు చిన్న సరిగెత్తు, గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే 5న భారా హిమాం గ్రామోత్సవం, 6న పెద్ద సరిగెత్తు, గ్రామోత్సవం, అగ్నిగుండ ప్రవేశం, 7న పీర్ల స్నానం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈసందర్భంగా దర్గాతో సహ పీర్ల చావిడిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

రైతులకు యూరియా పంపిణీ



రైతులకు యూరియా బస్తాలను అందచేస్తున్న అధికారులు

కలువాయి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయశాఖ తరపున మాదన్నగారిపల్లె రైతుసేవా కేంద్రం పరిధిలోని రైతులకు గురువారం యూరియా పంపిణీ చేశారు. 500 బస్తాల యూరియా నేరుగా గ్రామానికే తీసుకొచ్చి అవసరమైన రైతులకు అందజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారిణి సీహెచ్ కళారాణి, విస్తరణ అధికారి రామకృష్ణ, వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణపై
నిర్లక్ష్యం తగదు

సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎంపీడీవో ఐజాక్

అనంతసాగరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణపై నిర్లక్ష్యం తగదని స్థానిక ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. గురువారం గౌరవరంలో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. వానపాములు తెప్పించి తడిచెత్త ద్వారా సేంద్రీయ ఎరువుల తయారీకి చర్యలు తీసుకోవాలని గ్రీన్ అంబాసిడర్లకు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ రామచంద్రయ్య పాల్గొన్నారు.

వెంగమాంబ సన్నిధిలో అన్నదానం

దుత్తలూరు(ఉదయగిరి), జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్రవాడలో ఉన్న వెంగమాంబ పేరంటాల దేవస్థానంలో గురువారం దాతలు భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వరికుంటపాడు మండలం కాకొల్లువారిపల్లి గ్రామానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త, మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేశారు. శాసన సభ్యులు కాకర్ల సురేష్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడంతో వారికి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేతలు బాష్యం రామకృష్ణ, వీరేంద్రచౌదరి, కోనేరు నాగేశ్వరరావు, ఆది తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఉదయగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గండిపాళెం పశు వైద్యశాల పరిధిలో నిర్వహిస్తున్న నట్టల నివారణ కార్యక్రమాన్ని జీవాల పోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి రాఘవేంద్రశర్మ గురువారం ఓ ప్రకటనలో కోరారు. జీవాల పోషకులు తమ జీవాలకు నట్టల నివారణ మందు తప్పనిసరిగా తాపించాలన్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగునీరు

● పాదచారుల అవస్థలు

వింజమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మెయిన్‌రోడ్డు ఆంధ్ర బ్యాంకు దగ్గర కాలువ హోల్స్ ద్వారా మురికినీరు రోడ్డు మీదికి చేరి దుర్గంధం వెదజల్లుతోందని పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణం ప్రధాన కూడళ్ళ, సెంటర్లలో గత వారం రోజులుగా మురికినీరు రోడ్డుమీద ప్రవహిస్తున్నా ఎవరూ పట్టించకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపైకి చేరిన మురుగునీరు

రాయితీపై యూరియా సరఫరా చేయాలి

● రైతుల ఆందోళన

కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో ఆందోళన చేస్తున్న రైతులు

ఉదయగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో గురువారం రాయితీపై యూరియా సరఫరా చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకుడు కాకు వెంకటయ్య మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యూరియాను రాయితీపై సరఫరా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈప్రాంతంలో యూరియాకు డిమాండ్ ఏర్పడిందన్నారు. కొంత మంది ఎరువుల దుకాణాల డీలర్లు కాంప్లెక్సు ఎరువులు కొనుగోలు చేస్తేనే యూరియాను సరఫరా చేస్తామనడం దుర్మార్గమన్నారు. రైతులు పంట సాగు చేసుకునేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో యూరియా సరఫరా సక్రమంగా లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి రాయితీపై యూరియా సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్నపురెడ్డి, చెంచురామిరెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆత్మకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో దోమల ఉధృతి పెరగడంతో అనేక రకాల వ్యాధులు పొంచి ఉన్నాయని, డెంగ్యూ జ్వరాలు తదితర సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు అర్బన్ ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ అస్మా సూచించారు. స్థానిక ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఆమె విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న చిన్నారులు అనారోగ్యం బారినపడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల్లో ఎక్కువ శాతం దోమల కారణంగానే వ్యాప్తి చెందుతాయని, ప్రాణాంతకరమైన డెంగీ, చికున్‌గున్యా వ్యాధులు దోమల ద్వారానే వ్యాపిస్తాయని తెలిపారు. తల, కండరాలు, కీళ్లు, ఒళ్లునొప్పులు, చర్మంపై దద్దుర్లతో తీవ్రమైన జ్వరం వస్తుందని, ఎటువంటి లక్షణాలు కనిపించినా అశ్రద్ధ చేయకుండా వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది ఎస్ సుధాకర్, యు పార్వతమ్మ, జి రవీంద్రారెడ్డి, షేక్ సుభానిబేగం, ఆశా వర్కర్లు వి ధనలక్ష్మీ, డి విజయలక్ష్మీ పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన మా పొలాలను ఇప్పించాలి

సంగం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తలుపూరుపాడు గ్రామంలో ఓ భూస్వామి ఆక్రమించిన తమ పొలాలను ఇప్పించాలని బాధితులు గురువారం డిప్యూటీ తహసీల్దారు సంధ్యకు వినతిపత్రం అందచేశారు. గ్రామానికి చెందిన ఎనిమిది మంది పేద రైతులకు గతంలో ప్రభుత్వం అసైన్‌మెంట్ పొలాలను పంపిణీ చేసింది. స్థోమత లేకపోవడంతో సాగు చేసుకోలేదు. దీన్ని ఆసరాగా చేసుకున్న ఓ భూస్వామి వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ అండదండలతో ఆక్రమించి సాగు చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో జరిగిన రెవెన్యూ సదస్సులో, జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌డేలో వినతి పత్రం అందచేసినా ఇంతవరకు న్యాయం జరగలేదు. దీంతో తహసీల్దారును కలవడానికి రావడంతో ఆయన కార్యాలయంలో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దారును కలిసి తమ సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారని నిలదీశారు. ఈకార్యక్రమంలో వారి వెంట రైతు సంఘం నాయకుడు షాజహాన్, బాధితులు ఉన్నారు.

డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం అందచేస్తున్న బాధితులు

మోడేగుంటలో వ్యక్తి ఆత్మహత్య

నాగరాజు మృతదేహం

కోవూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మోడేగుంట గ్రామ రొయ్యల గుంతల వద్ద గురువారం వేగూరు గ్రామానికి చెందిన ఏకుల నాగరాజు(50) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందచేశారు. దీంతో ఎస్‌ఐ రంగనాథ్‌గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు విచారిస్తున్నారు. పూర్తి సమాచారం అందాల్సి ఉంది.

నీటిగుంటలో దూకి యువకుడు..

మృతి చెందిన అనీల్

ముత్తుకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉప్పు పొలాల్లోని నీటి గుంటలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం గోపాలపురం సమీపంలో చోటుచేసుకుంది. కృష్ణపట్నం పోర్టు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రకు చెందిన అనిల్ చాలే (25) గురువారం గోపాలపురం సమీపంలో ఉప్పు పొలాల్లోని నీటి గుంతలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తొలుత ట్యాంకర్ కింద పడేందుకు ప్రయత్నించి, కుదరకపోవడంతో నీటి గుంతలో దూకి ఊపిరాడక మృతి చెందాడు. సమాచారం అందుకున్న కృష్ణపట్నం ఎస్‌ఐ జేపీ శ్రీనివాసులురెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేశారు. అనీల్ మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కృష్ణపట్నం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

కుక్కల దాడిలో మృతి చెందిన దుప్పి

మర్రిపాడు, జూలై 3 (ఆంధ్ర జ్యోతి): జనావాసా ల్లోకి వచ్చిన చుక్కల దుప్పి కుక్కల దాడిలో మృతి చెందిన ఘటన మర్రిపాడు మండలం కండ్రిక గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఉదయం గ్రామంలోకి మంచినీటి కోసం వచ్చిన దుప్పిని కుక్కలు వెంబడించి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో దుప్పి మృతిచెందగా గ్రామస్థులు అటవీశాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. వారు పంచనామా నిర్వహించి దహన సంస్కారం చేశారు.

కత్తులతో బెదిరించి దోచుకెళ్లే ముఠా అరెస్ట్

నిందితుల వివరాలు తెలుపుతున్న సీఐ శ్రీనివాసరావు

నెల్లూరు(క్రైం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వ్యసనాలకు బానిసై ఒంటరిగా ఉన్న ప్రజలను కత్తులతో భయపెట్టి వారి నుంచి డబ్బు దోచుకెళ్లే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వివరాలను గురువారం వేదాయపాళెం పోలీసు స్టేషన్‌లో సీఐ శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. నగరంలోని వనంతోపు సెంటర్ హెచ్‌పీ పెట్రోలు బంకు ఎదురుగా రోడ్ వద్ద జూన్ 25వ తేది మధ్యాహ్నం ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అన్సార్ అనే వ్యక్తిని కత్తులు చూపించి బెదిరించి అతని వద్ద ఉన్న రూ.1000 నగదు దోచుకెళ్లారు. అదే రోజు బాధితుడు వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐ డీఎస్ విజయ్‌కుమార్ వారి సిబ్బందితో కలిసి సాంకేతికత ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. కొండాయ పాళెం హరిజనవాడకు చెందిన గల్లా విక్సన్, రౌడీషీటర్ గిద్దలూరు గోవర్దన్ అలియాస్ గోవాను నిందితులుగా గుర్తించారు. గురువారం మధ్యాహ్నం పడారుపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి కత్తి, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

వేప కొయ్యలు అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల సీజ్



అటవీశాఖాధికారుల అదుపులో ఉన్న ట్రాక్టర్

సైదాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లింగసముద్రం వద్ద అక్రమంగా వేప మొద్దులను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అటవీశాఖాధికారులు గురువారం సీజ్ చేశారు. ఈసందర్భంగా అటవీశాఖ నెల్లూరు రేంజర్ మాల్యాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా పచ్చిని చెట్లను కూల్చివేసి అక్రమంగా తరలిస్తే శాఖాపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వేప మొద్దులను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్‌చేసి విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు.

రాపూరులో 'ఛాయ్ విత్ జనసైనిక్స్'

రాపూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జనసేన నాయకులు సర్వేపల్లి నివాస్ ఆధ్వర్యంలో ఛాయ్ విత్ జనసైనిక్స్ అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో శివ పులగల, కూకటి రఘు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఎంపీ

అనంతసాగరం జూలై 3 (ఆంధ్రజ్యోతి): సోమశిలలో గురువారం రాత్రి జరిగిన మొహర్రం వేడుకల్లో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. పీర్లచావిడి వద్దకు చేరుకొని ప్రతేక పాతేహా నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	116
స్కిన్ చికెన్	212
స్కిన్‌లెస్	234

కోడిగుడ్ల ధర (100): 590

సుపరిపాలన అందించడమే లక్ష్యం

గుడ్లూరు, జులై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మండల టీడీపీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు అన్నారు. టీడీపీ చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండలంలోని చినలాటవరపిలో ఆపార్టీ నాయకులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కాలనీ వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాపులూరి ప్రసాద్, ఉమ్మినేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, బుల్లయ్య, మేకల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

న్యూస్ బాక్స్

కరేడు రైతులకు జగన్ అండగా నిలవాలి

కందుకూరు, జులై 3 (ఆంధ్రజ్యోతి): భూములు ఇవ్వలేమని నిరసన తెలిపిన కరేడు రైతులకు మాజీ సీఎం జగన్ అండగా నిలవాలని ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నేతి మహేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కేసులతో వేధించేవాళ్లను పరామర్శిస్తున్న ఆయన చిత్తశుద్ధి ఉంటే కరేడు రైతులందరినీ తక్షణం పరామర్శించాలన్నారు. ఇండోసోల్ కంపెనీ యజమాని విశ్వేశ్వరరెడ్డితో తనకెలాంటి సంబంధం లేదని ఆయన ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆలస్యంగానైనా కరేడు రైతులకు సంఘీభావంగా స్థానిక వైసీపీ నాయకులు మాట్లాడటం హర్షనీయమన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

కందుకూరు, జులై 3(ఆంధ్రజ్యోతి): పట్టణం, రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలు తొలగింపు, మరమ్మతులకోసం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ ఏఈ టీవీ నరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రూరల్ సబ్‌స్టేషన్ నుంచి వెళ్లే 11కేవీ ఉప్పు చెరువు ఫీడర్‌లో చెట్ల కొమ్మలు తొలగించటం కోసం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. జనార్దనకాలనీ దుర్గమ్మగుడి ఏరియా, మగ్గాలమిల్లు ప్రాంతం, విజయనగర్‌కాలనీ, సాయినగర్, బలరామయ్యతోట, ఐఎస్ రావు నగర్, ఉప్పుచెరువు, ఏకలవ్యనగర్, బృందావనం, మాయాబజారు ప్రాంతాల్లో కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

'దీపం-2' నగదు ఎప్పటికి జమయ్యేను ?

● ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు ● కొండాపురం మండలంలో 4వేలకుపైగా అర్హులు

కొండాపురం, జూలై3(ఆంధ్రజ్యోతి): గ్యాస్ వినియోగదారులందరికీ ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇచ్చేందుకు టీడీపీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఈ ఏడాది జనవరి నుంచి ఈ పథకం అమలులోకి వచ్చింది. మొదటిసారి కొందరికే నగదు ఖాతాలకు జమ అయింది. ఎక్కువమందికి జమ కాకపోవడంతో సంబంధిత గ్యాస్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా నగదు జమకావడంలేదు.

● ఏడువేలకుపైగా కనెక్షన్లు

మండలంలో లక్ష్మీ వినాయక ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఉంది. ఈ ఏజెన్సీ పరిధిలో జనరల్, దీపం, ఉజ్వల తదితర విభాగాలకు సంబంధించి 7 వేలకుపైగా కనెక్షన్లు ఉన్నాయి. అన్ని రకాల గ్యాస్ వినియోగదారులకు ఏడాదికి ఉచితంగా మూడు బండలు ఇచ్చేందుకు ప్రభుత్వం దీపం-2 పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో జనరల్, దీపం పథకాల లబ్ధిదారులు గ్యాస్ బండ ను తీసుకునే సమయంలో సంబంధిత ఏ జెన్సీ వారికి నగదు చెల్లించి తీసుకుంటే ల బ్ధిదారుని బ్యాంకు ఖాతాలో నగదు జమ అవుతుంది. ఇందుకు సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు అర్హుల జాబితాను ప్రభుత్వం అందచేసింది.

● నాలుగు నెలలకు ఒక సిలిండర్

జనరల్, దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ తీసుకున్నవారికి సిలిండర్ తీసుకున్న ప్రతిసారి రూ.50 నగదు ఖాతాకు జమ అవుతుంది. ఉజ్వల పథకం ద్వారా కనెక్షను పొందిన లబ్ధిదారుల ఖాతాకు రూ.300 జమ అవుతుంది. గ్యాస్ సిలిండరును ఎక్కువకాలం తీసుకోకపోవడంతో పలువురు కనెక్షన్లు పనిచేయకుండా పోయాయి. ఉచిత గ్యాస్ వస్తుందనే కారణంలో నిలిచిపోయిన కనెక్షన్లు తిరిగి వాడుకలోకి తీసుకువచ్చారు. అలాంటి వినియోగదారులకు నగదు ఇప్పటికీ జమకాలేదు. ఏడాదిలో ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున తీసుకుంటే రూ.860 బ్యాంకు ఖాతాలకు జమ అవుతుంది. అర్హులయిన 4000 మందిలో మొదటిసారి నగదు ఏప్రిల్‌లోగా జమ కావాల్సిన నగదు కొంతమందికి మాత్రమే జమ అయింది. రెండవసారి నగదు ఇప్పటివరకు జమకాలేదని లబ్ధిదారులు అంటున్నారు.

కొండాపురంలోని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం

విగ్రహావిష్కరణ విజయవంతంపై ఆనందం

కావలి,జూలై3(ఆంధ్రజ్యోతి) పట్టణంలోని రైతుబజారు వద్ద వంగవీటి మోహన్ రంగా విగ్రహావిష్కరణ వి జయవంతంపై రంగా అభిమానులు, కాపునేతలు ఆనం దం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని ఆయన నివాసంలో కలి సి శాలువా కప్పి రంగా బొమ్మతో ఉన్న మెమొంటోను బహూకరించారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రంగా విగ్రహాన్ని బుధవారం రాత్రి రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు చేతు ల మీదుగా ఆవిష్కరణలో కీలక భూమి పోషించి నందుకు మీకు రుణపడి ఉంటామని వారు ఎమ్మెల్యేకు తెలిపారు.

పార్వతిని సత్కరిస్తున్న అధికారులు

బదిలీ అయిన పలువురికి సన్మానం

బిట్రగుంట, జూలై 3(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పని చే స్తున్న పలువురు ఉద్యోగులు బదిలీ కాగా, వారికి గురు వారం సన్మానం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్ పార్వతిని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. విశ్వనాథరావు పేట బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఆరుగురు టీచర్లను ప్రధానోపాధ్యాయులు నీరజ, గంగాధర్‌రావు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవోలు నరసింహారావు, జయమ్మ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (II A.D.J) AT PUDUCHERRY
I.A.NO. 1119/2019 in MACTOP.NO.386/2014

Josephine & 2 others ...Petitioners/Petitioners
Vs.
1. N.Sivakumar
2. Venkataraman Reddy Bussa reddy @ B.V.Ramana Reddy
3. The Regional Manager, National Insurance Co. Ltd., A.P.
...Respondents/Respondents

NOTICE AGAINST 2nd RESPONDENT

To,
Mr. Venkataraman Reddy Bussa reddy @ B.V.Ramana Reddy, Son of Malakonda Reddy, No.3-75, Paluru (V & P), Prakasam District, Kandukur (M), Kandukur, Andhra Pradesh-523 105.

Please take notice that the above petitioners have filed the main petition claiming compensation as against the respondents above and the matter stands posted on 15-07-2025 at about 10:00 am for your appearance and objection if any put forth on the day specified. Failing which the matter will be decided in your absence on merits.

Sd/- S.PARIMALAM
B.A. LL.B.,
Advocate,
No.10, Vinayagar Koil Street,
Kamaraj Nagar, Vengatta Nagar
(Post), Puducherry - 605 011
98423 82410

రియల్ ఎస్టేట్ పేరుతో మోసం

రూ.2.11 కోట్ల మేర డిపాజిట్లు వసూలు చేసిన దంపతులు

తప్పించుకు తిరుగుతున్న ఇద్దరిని అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడితే అధికంగా రాబడులు ఉంటాయని నమ్మించి మోసం చేసిన భార్య,భర్తను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. సైబరాబాద్ ఆర్థికనేరాల విభాగం డీసీపీ కె.ప్రసాద్ కథనంమేరకు, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా కందుకూరుకు చెం దిన పనేం ఉజ్వల, పనేం మహేష్ భార్యభర్తలు. ఇద్దరు కలిసి నగరంలోని కెపీహెచ్‌బీ కాలనీలో నివాసముంటూ క్రెస్ట్ ప్రాపర్టీస్(ఓపీసీ) ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను ఏర్పాటు చేశారు. పెట్టుబడిదారులను లక్ష్యంగా చేసుకొని ఇద్దరు కలిసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి, తమ రియల్ ఎస్టేట్ కంపెనీలో పెట్టుబడి పెడితే 2 శాతం వడ్డీతో ప్రతినెలా చెల్లిస్తామని నమ్మించి, కోట్లల్లో డబ్బులను వసూలు చేశారు. మహేష్ మరో రెండు కంపెనీలైన అగర్వుడ్ ఫామ్ ల్యాండ్, క్రెస్ట్ గ్లోబల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో పేరుతో పెట్టుబడి దారులను నమ్మించి వారి నుంచి రూ.2.11 కోట్లను డిపాజిట్ల రూపంలో వసూలు చేశారు. పైరెండు కంపెనీలే కాకుండా ఫైన్ సొల్యూషన్స్, వెస్ట్రన్ ఆక్వా పేరుతో కంపెనీలను మహేష్ ఏర్పాటు చేశాడని తమ విచారణలో గుర్తించినట్టు డీసీపీ తెలిపారు. డిపాజిట్లుగా తీసుకున్న మొత్తానికి నిందితులైన భార్య,భర్తలు కలిసి డబ్బులు పెట్టుబడిగా పెట్టిన వారికి ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కులు, ఎంఓయూలు చేశారు. ఇలా ఐదుగురు బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసిన తర్వాత కొన్ని నెలలపాటు తిరిగి చెల్లింపులు చేశారు. ఆ తరువాత నుంచి తాము ఇచ్చిన మాటను నిలపు కోవడంలో విఫలమై, రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని మూసివేసి పరారయ్యారు. మోసపోయామని గుర్తించిన బాధితులు బాచుపల్లి, కొల్లూరు, చందానగర్, మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టి పరారీలో ఉన్న భర్త మహేష్‌ను బెంగళూరులో, భార్య ఉజ్వలను నెల్లూరులోని కందుకూరులో అరెస్టు చేశామని, కేసును ఆర్థిక నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ కె.వి.సుబ్బారావు బృందం దర్యాప్తు చేస్తోందని డీసీపీ కె.ప్రసాద్ తెలిపారు.

కేజీబీవీకి మోటారు వితరణ

కావలి రూరల్, జూలై3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కేబీబీవీలోని బోరుకు సబ్ మెర్సిబుల్ మోటారును గురువారం దాతలు అందజేశారు. పట్టణంలోని గ్రీన్ హేండ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుల ఆధ్వర్యంలో పట్టణంలోని మానస థియేటర్ ప్రాంతానికి చెందిన శివ కుమార్తెలు అక్షయ, ఆకాంక్ష విద్యాలయంలో విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో మాటారును వితరణ చేసినట్లు ప్రిన్సిపాల్ సద్యారాణి తెలిపారు. దాతలకు అబినందనలు తెలిపారు.

ప్రిన్సిపాల్‌కు మోటారును అందజేస్తున్న దాత

చెత్తను సంపద కేంద్రాలకు తరలించండి

లింగసముద్రం : చినపవనిలో క్లాప్‌మిత్రలతో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసులు,
కావలి : చెత్తసేకరణపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో

లింగసముద్రం, జులై 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి చెత్త సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు తెలిపారు.గురువారం ఆయన స్థానిక పంచాయతీ కార్యదర్శి షేక్ రషీద్ అహ్మద్‌తో కలిసి చినపవని గ్రామంలో చెత్త తరలింపును పరిశీలించారు. అనంతరం క్లాప్ మిత్రలతో మాట్లాడారు.గ్రామంలోని చెత్తను తరలిస్తే గ్రామాలు పరిశుభ్రంగా ఉండి, దోమలు లేకుండా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆయన చెత్త సంపద సృష్టి కేంద్రాన్ని, పొలాల్లో జరుగుతున్న పంటకాలువ పూడికతీతను పరిశీలించారు. శ్రామికుల మస్టర్లను తనిఖీ చేశారు. గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులకు రుచిగా శుచిగా మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సోంపల్లి మనోహర్, టిఏ జి వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

కావలి రూరల్, జూన్3:(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీదేవి పేర్కొన్నారు. కావలి మండలం సిరిపురం పంచాయతీని గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను రోడ్లపై వేయకుండా ఇళ్లవద్దకు చెత్తసేకరణకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడి, పొడి చెత్తలను వేరుచేసి అందజేయాలన్నారు. చెత్త సేకరణ, ఐవీఆర్ఎస్ కాల్స్‌పై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎంపిక

కొండాపురం, జూలై3(ఆంధ్రజ్యోతి): మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ సభ్యుల ఎంపిక గురువారం మండలపరిషత్ కార్యాలయంలో జరిగింది. మండల అధ్యక్షుడిగా సీహెచ్ ప్రదీప్, ఉపాధ్యక్షుడిగా కేజే. పృథ్వీరాజ్, జనరల్ సెక్రటరీగా టీ.గోపాల్, కోశాధికారిగా సీ.హెచ్ వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పేదలకు అన్నదానం

కావలి రూరల్, జూలై3(ఆంధ్రజ్యోతి): తల్లి కర్నాటి అనూరాధ జ్ఞాపకార్థం ఆమె తనయుడు కర్నాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు కర్నాటి రోహిత్ గురువారం కావలి బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం నిర్వహించారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్, ఆయన భార్య డాక్టర్ నాగభార్గవి పాల్గొని పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ తన తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆమె పేరున పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఇమామ్ ఖాసం గ్రామోత్సవం

అల్లూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో అశువుల బాసిన వీరులను స్మరించుకుంటూ నిర్వహించుకునే పండుగ మొహర్రం.ఈ పండుగను పురస్కరించుకొని పది రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఏడో రోజైన గురువారం రాత్రి ఇమామ్ ఖాసిం పీరును అవివాహితుడైన యువకుడు చేతబూని గుర్రంపై మిగిలిన పీర్లతో కలసి గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా అల్లూరు రాయాజీవీధిలోని పీర్ల చావిడిలో ప్రత్యేక ఫాతెహాలను నిర్వహించిన అనంతరం, మసీదు సెంటరులోని మౌలాలి దర్గాలో ఆచారాన్ని అనుసరిస్తూ కార్యక్రమాలను నిర్వహించారు.

ఆ మూడు మండలాలను తిరిగి కందుకూరు కోర్టుల పరిధిలో కలపాలి

కందుకూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): కక్షిదారులకు సత్వర న్యాయం కోసం ఏర్పాటుచేసిన సింగరాయకొండ కోర్టు పరిధిలోకి కలిపిన కొండపి, జరుగుమల్లి, సింగరాయకొండ మండలాలను తిరిగి కందుకూరు కోర్టుల పరిధిలో చేర్చాలని విజ్ఞప్తి చేస్తూ కందుకూరు బార్ అసోసియేషన్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. బార్ ప్రెసిడెంట్ వలేటి శ్రీధర్‌నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ కందుకూరులో రెండు కోర్టులు ఉండగా ఇక్కడ పనిభారం తగ్గిపోయిందన్నారు. మరోవైపు సింగరాయకొండ కోర్టులో పనిభారం ఎక్కువైనందున కక్షిదారులకు అన్యాయం జరిగే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితిని విశ్లేషించి ఈ మూడు మండలాలను తిరిగి కందుకూరు కోర్టు పరిధిలోకి తేవాలని విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

గ్రామగ్రామాన 'సుపరిపాలన తొలి అడుగు'

కందుకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): టీడీపీ తలపెట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం రెండవరోజు మండలంలోని అనేక గ్రామాలలోనూ, పట్టణంలోని పలు వార్డులలోనూ నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు నేతృత్వంలో స్థానిక నాయకులు వార్డుల వారీగా ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కాగా మండలంలోని పందలపాడులోనూ టీడీపీ నేతలు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.



ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేతలు

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

జిల్లా కలెక్టర్‌గా వెంకటేశ్వర్ బాధ్యతలు చేపట్టి నేటితో ఏడాది

ప్రోగ్రెస్ రిపోర్ట్

కొత్తగా ఏర్పడినప్పటికీ అపారమైన వనరులున్న జిల్లా తిరుపతి. కొండమీద కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి వల్ల ప్రపంచవ్యాప్తంగా పేరున్న ప్రాంతం. నిరంతరం దేశం నలువైపుల నుంచీ తరలివచ్చే వీవీఐపీలు.. జిల్లాలో సుదీర్ఘకాలంగా కదలకుండా ఉండిపోయిన సమస్యలు.. సరిగ్గా ఏడాది కిందట తిరుపతి జిల్లా నాల్గవ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్‌కు సవాలు పలుకుతూ స్వాగతం చెప్పాయి. వాటిని ఆయన ఎలా స్వీకరించారు? ప్రజాప్రతినిధులనూ, అధికార యంత్రాంగాన్నీ ఎలా సమన్వయం చేసుకుంటూ సాగుతున్నారు? ఈ ఏడాది కాలంలో తిరుపతి జిల్లాలో జరిగిన అభివృద్ధిపై ప్రోగ్రెస్ రిపోర్ట్....

6వ పేజీలో

వైద్య రంగంలో విప్లవం

- రోగుల వ్యక్తిగత వివరాలు డిజిటల్‌గా నమోదు
- తొలి టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ప్రారంభం



డిజిటల్ నెర్వ్ సెంటర్ వివరాలను తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్

కుప్పం/శాంతిపురం, జులై 3 (ఆంధ్రజ్యోతి): రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంతి సత్యకుమార్‌తో కలిసి గురువారం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించిన ఈ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించారు. తద్వారా కుప్పంలోని 13 వైద్య ఆరోగ్య కేంద్రాలు అనుసంధానమయ్యాయి. అనంతరం నియోజకవర్గంలోని అన్ని పీహెచ్‌సీల వైద్యులతో చంద్రబాబు వర్చువల్‌గా సంభాషించారు.ఆధునిక టెక్నాలజీని అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలి. ఆ దిశగా మనం అప్డేట్ కావాలన్నారు. ఇందులో భాగంగానే డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభించామని, వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో చర్చించి ఈ సేవలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. మొదటిదశలో నియోజకవర్గం పూర్తి చేశాక, రెండో దశగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, మూడవ దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలు చేస్తామన్నారు.దీంతోపాటు ఆయుష్మాన్ భారత్, ఎన్టీఆర్ వైద్య సేవలను సమన్వయం చేస్తూ వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ పూర్తి స్థాయిలో విజయవంతమైతే, ప్రపంచానికే నమూనాగా మారుతుందన్నారు.

టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించాలి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వైద్య ఖర్చులు తగ్గించేందుకు నిపుణులు ప్రయత్నించాలని చంద్రబాబు సూచించారు. బడ్జెట్‌లో వైద్య రంగానికి 13 వేల కోట్లు వ్యయమవుతోందని, టెక్నాలజీని వాడుకుంటే ఈ బడ్జెట్ గణనీయంగా తగ్గించవచ్చన్నారు. డేటా లేక్, డేటా కలెక్షన్ ద్వారా రోగులకు అవసరమైన ఔషధాలను, చికిత్సలను తక్కువ ఖర్చుతో అందించవచ్చని చెప్పారు. ప్రివెంట్ హెల్త్, రియల్ టైమ్ మానిటరింగ్ లాంటి అంశాలు పరిశీలించి ఎఫెక్టివ్ వెర్బల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని కూడా మనం నిరంతరం పరిశీలించవచ్చన్నారు. మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా 3 నెలలకోసారి రక్త పరీక్షలు చేసి రోగులకు సమాచారం ఇస్తామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగంలో ప్రజలకు అందించే సేవలను మెరుగుపరిచేలా ఏర్పాటు చేసిన డిజిటల్ నెర్వ్ సెంటర్, ఆయా నియోజకవర్గాల పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించే ప్రక్రియకు ప్రభుత్వం ద్వారా శ్రీకారం చుట్టడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టడం హర్షణీయమన్నారు.ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆగస్టు 31 వరకు అరణియార్‌లో చేపల వేట నిషేధం

పిచ్చాటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పిచ్చాటూరులోని అరణియార్ మధ్య తరహా నీటి ప్రాజెక్టులో జూలై 1 నుంచి ఆగస్టు 31 తేదీ వరకు(62) రోజుల పాటు చేపల వేట నిషేధం విధిస్తున్నట్లు తిరుపతి జిల్లా మత్స్యశాఖ అధికారి రాజేష్, ఎఫ్‌డీవో మధుసూదన్‌రావు ప్రకటించారు. ప్రతి ఏటా ఈ రెండు నెలల పాటు చేపలు సంతానోత్పత్తి ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో ఈ నిషేధాన్ని అమలు చేయాలని నిర్ణయించామని వారు వివరించారు. మత్స్యకారులు ఎవరైనా నిషేధాజ్ఞలు ఉల్లంఘించి చేపల వేటకు ప్రయత్నిస్తే వారి లైసెన్సులు రద్దు చేస్తామని మత్స్యశాఖ అధికారులు హెచ్చరించారు. మత్స్యకారులు చేపల వేట నిషేధం అమలుకు సహకరించాలని వారు కోరారు.

ముగిసిన మెగా డీఎస్సీ పరీక్షలు

- 21,340 మందికి హాజరైంది 19,550 మంది
- ఏడు రోజుల్లో ఫైనల్ 'కీ' విడుదల

చిత్తూరు సెంట్రల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు, చెన్నైలోని ఎనిమిది కేంద్రాల్లో జూన్ ఆరో తేదీన ప్రారంభమైన మెగా డీఎస్సీ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1,478 పోస్టుల భర్తీకి రెండు విభాగాలుగా దరఖాస్తులు వచ్చాయి. జనరల్ కేటగిరీలో 1,324, దివ్యాంగుల కేటగిరీలో 149 పోస్టులు కేటాయించారు. మొత్తంగా 26,501 మంది నుంచి 45,221 దరఖాస్తులు వచ్చాయి. సకాలంలో ఫీజు చెల్లించకపోవడం, నమోదులో లోపాలు, అర్హత లేకపోవడం, ఇతరత్రా కారణాలతో 2,701 మంది దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 23,500 మందిలో వివిధ కారణాలతో 21,340 మంది పరీక్షలకు అర్హత సాధించారు. చివరకు 19,550 మంది పరీక్షలు రాశారు. ప్రతి పరీక్ష తర్వాత రెండ్రోజుల్లో 'కీ'ని విడుదల చేశారు. మరో ఏడు రోజుల్లో ఫైనల్ 'కీ' విడుదల కానుంది.

7వేల బంగారు కుటుంబాలు

- తిరుపతిలో గుర్తించామన్న ఎమ్మెల్యే, కమిషనరు
- 2029 నాటికి పేదరికంలేని నగరంగా తిరుపతి

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కమిషనరు తదితరులు

తిరుపతి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తిరుపతి నియోజకవర్గంలో ఏడు వేల బంగారు కుటుంబాలను గుర్తించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనరు మౌర్య తెలిపారు. సేవారంగం బలోపేతంతోనే తిరుపతి సమగ్ర అభివృద్ధి సాధిస్తుందన్నారు. తిరుపతి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ ఛైర్మన్ అయిన ఎమ్మెల్యే ఆరణి ఆధ్వర్యాన గురువారం కార్పొరేషన్ సమావేశమందిరంలో సమావేశం జరిగింది. 2047నాటికి నియోజకవర్గం ఎలా.. ఏయే రంగాల్లో అభివృద్ధి జరుగుతుందనే అంచనాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వార్డు కార్యదర్శులు వివరించారు. 2029 నాటికి 10 మార్గదర్శకాల అమలుతో తిరుపతి అభివృద్ధిలో కీలక మైలురాయిని చేరుకోవడం సాధ్యమని కమిటీ వైస్ ఛైర్మన్, కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న కమిషనరు ఎన్.మౌర్య తెలిపారు. జీరో పావర్టీని సాధించడం కోసం పీ4 విధానాన్ని అమలు చేయడంలో మార్గదర్శులే కీలకమని చెప్పారు. సమావేశానికి హాజరైన బంగారు కుటుంబాల వారి ఆవేదనను మార్గదర్శకులు విని తమ వంతు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. 'స్వర్ణాంధ్ర 2047 సాధనకు తిరుపతి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ తయారు చేశాం. టూరిజం అభివృద్ధితో నియోజకవర్గం అభివృద్ధి ముడిపడి ఉంది. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తిరుపతిని మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉంది. విశాఖపట్నం, విజయవాడలకు దీటుగా తిరుపతిని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కట్టుబడి ఉన్నారు. తిరుపతిలో నూతన రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో పాటు త్వరలో ఇంటిగ్రేటెడ్ బస్టాండ్ నిర్మాణం పనులకు టెండర్లు పిలవనున్నారు. తిరుపతిలో ఐటీ సెక్టార్ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనేది నా ఆకాంక్ష అని ఎమ్మెల్యే ఆరణి వివరించారు. రేణిగుంట- చంద్రగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చినట్లు కమిషనర్ మౌర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అదనపు కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్ఈ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డీఈలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

'తొలి అడుగు'లో అపశ్రుతి

- షామియానా కడుతూ విద్యుదాఘాతానికి గురై టీడీపీ కార్యకర్త మృతి

మునీశ్వర్ (ఫైల్ ఫొటో)

నాయుడుపేట టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట పట్టణం చంద్రబాబుకాలనీలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. గురువారం ఉదయం 8 గంటలకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించేందుకు టీడీపీ నాయకులు నిర్ణయించారు. ఈ క్రమంలో 7 గంటల సయమంలో చంద్రబాబుకాలనీలో షామియాలు వేస్తుండగా 33 కేవీ విద్యుత్తు తీగకు ఇనుప పోల్ తగలడంతో టీడీపీ కార్యకర్త మునీశ్వర్ (50) మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే కార్యక్రమాలను రద్దు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కుటుంబసభ్యులకు అండగా నిలబడతామని తెలిపారు. మృతుడి భార్య లలితకు రూ.50 వేల ఆర్థికసాయం చేశారు. కుమార్తెలకు ఉద్యోగావకాశాలను కల్పించే ఏర్పాట్లను చేస్తామన్నారు. చంద్రబాబుకాలనీలో కొంత కాలంగా 33 కేవీ లైను కిందకు వాలి ఉండటంతో తాము పలు పర్యాయాలు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని ఆరోపిస్తున్నారు.

కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్య

- అత్తింటివారే చంపేశారంటూ మృతురాలి బంధువుల ధర్నా

ఆత్మహత్య చేసుకున్న శిల్ప

తడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ యువతి ఆత్మహత్య చేసుకోగా.. అత్తింటి వారే చంపేశారంటూ మృతురాలి బంధువులు ధర్నాకు దిగారు. వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా కుప్పానికి చెందిన శిల్ప (25)కు, తడ మండలం అక్కంపేటకు చెందిన కాటయ్యతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇరువురు సంతానం. కొంత కాలంగా కుటుంబంలో కలతలురేగి గొడవలకు దారితీశాయి. ఇరు కుటుంబాల పెద్దల చర్చలతో రాజీ ఏర్పడింది. ఈ క్రమంలో బుధవారం రాత్రి మరోసారి గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన ఆమె రాత్రి గదిలోకివెళ్లి చీరతో ఉరేసుకుంది. గురువారం ఉదయం గుర్తించిన భర్త, అత్తమామలు భయపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. స్థానికుల సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. అక్కంపేటకు చేరుకున్న శిల్ప పుట్టింటి వారు ఆమె చావుకు భర్త, అత్తమామలే కారణమంటూ ధర్నాకు దిగారు. పోలీసులు వారిని సముదాయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భర్త కాటయ్యను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'తిరుపతి' తొక్కిసలాటపై 200 పేజీలతో నివేదిక?

- కలెక్టరేట్‌లో తుది కసరత్తు

కలెక్టరేట్‌లోని తన చాంబరుకు వెళుతున్న జస్టిస్ సత్యనారాయణ మూర్తి

తిరుపతి(కలెక్టరేట్), జూలై 3 (ఆంధ్రజ్యోతి): 'తిరుపతి' తొక్కిసలాట ఘటనపై న్యాయవిచారణ గడువు ఈ నెలతో ముగియనుంది. ఈ క్రమంలో 200 పేజీలతో తుది నివేదికను ఏకసభ్య న్యాయకమిషన్ ఛైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు గురువారం ఆయన తిరుపతి కలెక్టరేట్‌లోని తన చాంబరులో నివేదిక కసరత్తులో నిమగ్నమైనట్లు సమాచారం. తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వారదర్శనం టోకెన్ల కేటాయింపులో భాగంగా జనవరి 8న తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతిపార్కులో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా, 44మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో నిజనిర్ధారణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య న్యాయకమిషన్ ఛైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి పలు విడతలుగా విచారించారు. న్యాయవిచారణ తుది దశకు వచ్చింది. ఈ నేపథ్యంలో జస్టిస్ సత్యనారాయణమూర్తి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారమంతా విచారణకు సంబంధించి.. భవిష్యత్తులో టీటీడీ ఆలయాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై నివేదిక రూపకల్పనకు కసరత్తు చేసినట్లు సమాచారం. పద్మావతి పార్కు వద్ద తొక్కిసలాట ఘటన గురించి కీలకమైన వీడియోలు కూడా కమిషన్‌కు అందినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే, ఈ ఘటనలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న ఇద్దరు అధికారులు.. కలెక్టరేట్‌లోని జస్టిస్ సత్యనారాయణమూర్తి చాంబర్ వద్దకు గురువారం మధ్యాహ్నం రాగా వీరిని కలవడానికి ఆయన ఇష్టపడలేదు. అక్కడి సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారిద్దరూ వెళ్లిపోయారు. శనివారం శ్రీవారిని దర్శించుకుని జస్టిస్ సత్యనారాయణమూర్తి విజయవాడకు తిరుగు పయనం కానున్నట్లు సమాచారం. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారని తెలిసింది.

430 బస్తాల రేషన్ బియ్యం సీజ్

నాయుడుపేట టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట-మల్లాం జంక్షన్ చెన్నై జాతీయ రహదారి సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని అర్బన్ సీఐ బాబీ స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఉదయం అందిన రహస్య సమాచారం మేరకు నాయుడుపేట-మల్లాం జంక్షన్ కూడలి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఈ క్రమంలో శ్రీకాళహస్తి నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న లారీని తనిఖీ చేయగా అందులో 430 బస్తాల (50 కేజీల బస్తాలు) రేషన్‌బియ్యం ఉన్నట్లు గుర్తించారు. బియ్యంతోపాటు లారీని సీజ్ చేశారు. పట్టుబడ్డ రేషన్ బియ్యం సుమారు రూ.5 లక్షలు చేస్తాయని సివిల్ సప్లయ్ అధికారులు తెలియజేశారు.

గోదాము నుంచి తరలిస్తున్నట్లు అనుమానం: పట్టుబడ్డ రేషన్ బియ్యం గోదాము నుంచి రేషన్ షాపులకు వెళ్లే సంచుల్లోనే సీల్ తీయకుండా ఉండటంతో సివిల్ సప్లయ్ అధికారులు అవాక్కయ్యారు. గోదాము నుంచి నేరుగా అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా సూళ్లూరుపేట పట్టణానికి చెందిన ఓ వ్యక్తిపేరును విచారణలో పోలీసులకు తెలిపాడు. ఆ వ్యక్తి గతంలో కూడా రేషన్‌బియ్యం తరలిస్తుండగా కేసులు నమోదై ఉండటంతో పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

భారీగా పట్టుబడ్డ రేషన్‌బియ్యం వద్ద అర్బన్ సీఐ బాబి

ఉప్మాలో జెర్రి

- ముగ్గురు విద్యార్థినులకు అస్వస్థత
- వార్డెన్, అటెండర్ సస్పెన్షన్

వార్డెన్, సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి పట్టణంలోని బీసీ బాలికల వసతిగృహంలో ఉప్మాలో జెర్రి రావడంతో ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వివరాలిలా ఉన్నాయి. గురువారం ఉదయం 65మంది విద్యార్థినులతో పాటు వార్డెన్ శ్రీలక్ష్మి కూడా ఉప్మా తిన్నారు. పిల్లలు విద్యాసంస్థలకు వెళ్లారు. తొట్టంబేడు బాలికల జూనియర్ కళాశాలలో ప్రార్థన సమయంలో ఫస్టియర్ విద్యార్థిని యోషిని కళ్లు తిరిగి పడిపోయింది. ఉప్మాలో జెర్రీ కనిపించిందని, దీంతో వాంతుల లక్షణాలతో కళ్లు తిరిగాయని చెప్పింది. తామూ అదే ఉప్మా తినడంవల్ల కడుపు నొప్పిగా ఉందని కుమారి, జ్యోత్స్న ప్రిన్సిపాల్‌కు చెప్పడంతో ముగ్గురినీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి వీరిని పరామర్శించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆస్పత్రికి చేరుకుని కలుషిత ఆహారంపై వార్డెన్ శ్రీలక్ష్మి, విద్యార్థినులతో మాట్లాడారు. ఆస్పత్రికి వచ్చేసమయంలో ఒకసారి యోషిని వాంతి చేసుకున్నట్లుగా విద్యార్థులు చెప్పారని ఆస్పత్రి సూపరింటెండెంట్ మణి తెలిపారు. సాయంత్రం డిశ్చార్జి చేస్తామన్నారు. కలెక్టర్, అధికారులకు ఎమ్మెల్యే ఫోనుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. హాస్టల్ పైకప్పు పెంకుల నుంచి జర్రి పడి ఉండొచ్చని వంట సిబ్బంది అధికారులకు తెలిపారు. వార్డెన్ శ్రీలక్ష్మిని సస్పెండ్ చేయగా, అటెండర్ అంకమ్మను తాత్కాలికంగా విధుల నుంచి తప్పించారు. ఇన్‌చార్జి వార్డెన్‌గా విజయను నియమించారు. విద్యార్థినులను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దామోదర్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జి వినుత పరామర్శించారు.

కోలుకున్న స్నేక్ క్యాచర్ భాస్కర్ నాయుడు

డిశ్చార్జ్ అయిన భాస్కర్ నాయుడితో వైద్య సిబ్బంది

తిరుమల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో మరో మారు పాము కాటుకు గురై తీవ్ర అస్వస్థతకు గురైన టీటీడీ స్నేక్ క్యాచర్ భాస్కర్ నాయుడు కోలుకుని ఆస్పత్రిని నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నెల 27న తిరుమల గోగర్భం డ్యాం సమీపంలోని గార్డెన్‌లో నాగుపాము కాటుకు గురై కుప్పకూలిపోయాడు. వెంటిలేటర్‌పై ఈయనను తిరుపతిలోని అమర అసుపత్రికి తరలించిన సంగతి తెలిసిందే. ఆరు రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుని గురువారం సాయంత్రం ఇంటికి చేరుకున్నారు.

'ఆ దినం.. నాగుపాము ఉందని ఫోన్ చేశారు. పిల్ల పామే అది. పట్టుకున్నా. ఎట్నో ఎడం చెయ్యిమీద కాటేసింది. కొంచేపటికే కండ్లు కనపడలేదు. ఆడ్నే పడిపోయినా. మళ్ల కండ్లు తెరిచి చూస్తే ఆస్పత్రిలో ఉండా. ఆ పెద్దాయన(శ్రీవారు) దయవల్లనే ఎంతటి పాము కాటేసినా బతికి బయటపడతా ఉండా. ఆ సామే మళ్లీ నన్ను బతికించినాడు. నలభై ఏండ్లుగా సామి సేవలోనే ఉండా. ఆయన కోరుకున్నంత కాలం ఉంటా. మా అధికారులు కూడా నా కోసం తపన పడ్డారు. డాక్టర్లు బాగా చూసుకున్నారు. అందరికీ దణ్ణాలు.'

- భాస్కర్‌నాయుడు

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ఎర్రావారిపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): తలకోనలో ఈతకు వెళ్లి గల్లంతైన మదనపల్లె యువకుడి మృతదేహాన్ని గురువారం వెలికితీశారు. రెండు రోజుల క్రితం ఆరుగురు యువకులు తలకోన ఎగువ గుండంలో ఈతకు దూకగా షహెల్(21) గల్లంతైన సంగతి తెలిసిందే. బుధవారం రాత్రి పొద్దుపోయేవరకూ గాలించినా ఫలితం లేకపోయింది. గురువారం తిరుపతి, అన్నమయ్య జిల్లా పీలేరు నుంచి ప్రత్యేక రెస్క్యూ బృందాలు ముమ్మరంగా గాలించాయి. నీటి అడుగు భాగంలో సొరంగాల వద్ద బండరాళ్ల మధ్య చిక్కుకున్న షహెల్ మృతదేహాన్ని గుర్తించి వెలికి తీశారు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్టు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. గురువారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 4 షెడ్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

మంగళవారం హుండీ ఆదాయం: రూ.3.98 కోట్లు

బుధవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 74,510

తలనీలాలు సమర్పించినవారు: 28,050

కల్తీ మద్యానికి తావులేదు

● అధికారుల సమావేశంలో ఈఎస్ నాగమల్లేశ్వర రెడ్డి

జిల్లా ఎక్సైజ్ అధికారులతో సమావేశమైన ఈఎస్

తిరుపతి(నేరవిభాగం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): 'జిల్లాలో కల్తీ మద్యం ఎక్కడా కనిపించకూడదు.. కనిపిస్తే సంబంధిత అధికారులే బాధ్యులు.. ఇప్పటికే ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది.. కల్తీ మద్యం విక్రయించినా, తయారు చేస్తున్నట్లు తెలిసినా చర్యలు తీసుకుంటాం' అని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వరరెడ్డి హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ హాలులో గురువారం అదనపు ఈఎస్‌లు వాసుదేవ చౌదరి, వూహశ్రీ, సీఐలు, ఎన్‌ఫోర్సుమెంటు ఎస్ఐ స్వామినాథన్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బందితో సమావేశమయ్యారు. మద్యం దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం జూలై ఒకటి నుంచి ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్‌లను ఎప్పటికప్పుడు సిస్టమ్‌లో నమోదు చేయాలన్నారు. పాత నిందితుల కదిలకలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం దుకాణాల సమయపాలన గురించి ఆరా తీయాలన్నారు. బెల్టు షాపులు కనిపిస్తే కేసులు నమోదు చేయాలన్నారు.

కార్పొరేషన్ 'ప్లాస్టిక్ రైడ్స్'

● 300 కిలోలు సీజ్.. రూ.50వేల జరిమానా

ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

తిరుపతి, జూలై3(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై తిరుపతి నగరపాలక సంస్థ ఉక్కు పాదం మోపుతోంది. 'ప్లాస్టిక్ సిటీ' పేరిట గురువారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై కమిషనర్ మౌర్య స్పందించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి నేతృత్వంలో 80 మంది సెక్రటరీలు, 50 మంది మేస్త్రీలు తోపుడు బండ్ల నుంచి షాపింగ్ మాల్స్ వరకు తనిఖీలు చేశారు. 300 కిలోల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి రూ.50వేల జరిమానా విధించారు. మరోసారి ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 'వారం కిందట వెయ్యి టన్నుల వరకు సీజ్ చేశాం. తొలిసారి పట్టుకుంటే జరిమానా వేస్తాం. రెండోసారి నోటీసులు, మూడోసారి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు దొరికితే ట్రేడ్ లైసెన్స్ రద్దుచేస్తాం. రూరల్‌లోని ప్లాస్టిక్ కవర్ల తయారీ పరిశ్రమల్లో ఉత్పత్తి చేయకుండా చర్యలు తీసుకోవాలని ఇటీవల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. ప్రజల్లోనూ అవగాహన రావాలి' కమిషనరు మౌర్య పేర్కొన్నారు.

శ్రీవాణి దాతలతో ఇలాగేనా?

● ఆలయం ముందు భక్తుల ఆవేదన

తిరుమల, జూలై3(ఆంధ్రజ్యోతి): శ్రీవాణి ట్రస్టు దాతల పట్ల టీటీడీ ఉద్యోగులు దురుసుగా వ్యవహరిస్తున్నారంటూ తిరుమల శ్రీవారి ఆలయం ముందు గురువారం ఓ భక్తబృందం ఆవేదన వ్యక్తం చేసింది. రూ.50 గది ఇచ్చి 'ఇష్టం ఉంటే తీసుకోండి లేకుంటే పొండి' అంటూ మాట్లాడారంటూ పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేటకు చెందిన భక్తులు ఆరోపించారు. నిమ్మల మురళీకృష్ణ, శ్రీనివాసరావు, గురవయ్య, శంకర శ్రీనివాస్, షబ్బీల్ అనే ఐదుగురు భక్తులు శ్రీవాణి ట్రస్టుకు విరాళమిచ్చి, గురువారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. 'శ్రీవాణి టికెట్ల కోసం జేఈవో కార్యాలయానికి బుధవారం వేకువజామున 3, 4 గంటల మధ్య వెళ్లాం. ఉదయం 7.30కు టికెట్లు ఇస్తామన్నారు. కనీసం అక్కడ కూర్చోవడానికి కుర్చీలు, ఫ్యాన్లు, తాగునీరు లేవు. నాలుగైదు వందల మందితో క్యూలైన్ ఏర్పడింది. మరోవైపు క్యూలో ఉండటానికి వీల్లేదని బయటకు నెట్టేశారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఐదుగురికి రూ.52,500 చెల్లించి టికెట్లు పొందితే, కనీసం రూ.వెయ్యి లేదా రూ.500 గదులైనా ఇవ్వకుండా కేవలం రూ.50 గదులు రెండు ఇచ్చారన్నారు. ఆ గదులు బొద్దింకలు, బల్లులు, పురుగులతో ఉన్నాయన్నారు. ఇష్టం ఉంటే తీసుకోండి లేకుంటే పొండి అంటూ గది కేటాయించే ఉద్యోగి మాట్లాడటం బాధ కలిగించిందన్నారు. మీడియాతో మాట్లాడుతున్న సమయంలో తిరుమల డీఎస్పీ విజయ్‌శేఖర్ వారి వద్దకు వచ్చి నచ్చజెప్పి పంపారు.

ఆరోపణలు అవాస్తవం: టీటీడీ

కాగా శ్రీవాణి భక్తుల ఆరోపణలు అవాస్తవమని టీటీడీ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో ఖండించింది. రోజూ ఉదయం 8.30 గంటలకే శ్రీవాణి టికెట్లు జారీ చేస్తామని, గంట ముందు మాత్రమే భక్తులను అనుమతిస్తామని, వేకువజామునే వచ్చి నిరీక్షించి ఇలా ఆరోపణలు చేయడం తగదని పేర్కొంది. కౌంటర్ తెరిచాక మాత్రమే టీ, కాఫీ, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నామని వివరించింది. తిరుమలలో అందుబాటులో ఉన్న గదులు మాత్రమే కేటాయిస్తామని, గదులు శుభ్రంగా లేవన్నది నిజం కాదని పేర్కొంది. టీటీడీపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

భక్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ విజయ్‌శేఖర్

పరుగులు పెడుతున్న పనులు

తిరుపతి కలెక్టర్‌గా వెంకటేశ్వర్ బాధ్యతలు చేపట్టి నేటితో ఏడాది

1 యువకుడు.. పేద కుటుంబం నుంచి వచ్చినవాడు.. కష్టం విలువ ఎరిగిన అధికారి.. డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్. జిల్లా కలెక్టర్‌గా తొలి అవకాశం. తొలి ఏడాదిలో ఆయన ప్రయాణం ఎలా సాగింది? జిల్లా పాలనా సారథిగా ఆయన చేసిన కృషి ఏమిటి? తొలి ఏడాది ఆయన చేయగలిగినవీ, అసంతృప్తి మిగిల్చినవీ.. మలి ఏడాది చేయాలని పెట్టుకున్న లక్ష్యాల వివరాల సమాహారం...

సుదీర్ఘ సమస్యలకు పరిష్కారం

● చకచకా రహదారి నిర్మాణాలు
● రైల్వే ప్రాజెక్టులకు కదలిక
● నిషేధిత భూములకు మోక్షం

ఏడాది కాలంలో

పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు: 25,550
పరిష్కారం అయినవి: 20,500
సిటిజన్ సర్వీసులకు సంబంధించిన అర్జీలు: 3.50 లక్షలు
పరిష్కారం అయినవి: రెవిన్యూకు సంబంధించి 12 వేల మ్యుటేషన్లు

కథనం, ఇంటర్వ్యూ
తిరుపతి, ఆంధ్రజ్యోతి బ్యూరో

రయ్ రయ్.. మన్న రహదారులు

జిల్లాలో ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తి కాకుండా కొన్ని సమస్యలు ఉండిపోయాయి. వాటిమీద జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రత్యేక దృష్టిపెట్టారు. అన్ని శాఖలనూ సమన్వయం చేసుకుంటూ సమీక్షలు నిర్వహించి వాటి పూర్తికి కృషి చేశారు.

నాయుడుపేట వద్ద ఎన్‌హెచ్ సర్కిల్

● పూతలపట్టు-నాయుడుపేట సిక్స్‌లేన్ రోడ్డులో రేణిగుంట నుంచీ నాయుడుపేట వరకూ 72 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం గతంలో పలుచోట్ల ఆగిపోయింది. ఆయా కేసుల మీద దృష్టి పెట్టి ఏడాదిలోనే నిర్మాణం పూర్తయ్యేలా కలెక్టర్ చొరవ తీసుకున్నారు. ప్రధాని వర్చువల్‌గా ఈ రహదారిని ప్రారంభించారు.

● మదనపల్లె-తిరుపతి ఫోర్‌లేన్ రోడ్డులో భాగంగా భాకరాపేట నుంచీ తిరుపతి నడుమ 18 కిలోమీటర్ల ఘాట్ రోడ్డు విస్తరణకు అటవీ అనుమతులు సాధించారు. దీంతో రూ. 670 కోట్ల అంచనా వ్యయంతో ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు పిలుస్తున్నారు. రెండేళ్ళలో ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కానుంది.

● తిరుపతి-చెన్నై రోడ్డులో సి.మల్లవరం నుంచీ పుత్తూరు వరకూ రూ. 778 కోట్ల అంచనాతో 37 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరణకు లైన్ క్లియర్ అయ్యింది. అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏడాదిన్నరలో పనులు పూర్తి కానున్నాయి.

● కేంద్రం మంజూరు చేసిన ప్రతిష్టాత్మక సాగరమాల ప్రాజెక్టు కింద మూడు రోడ్ల నిర్మాణం భూసేకరణ సమస్యలతో ఆగిపోయింది. మూడు ప్యాకేజీలూ గ్రీన్ ఫీల్డు రోడ్లే. పంట భూములు సేకరించి కొత్తగా రోడ్లు వేయాల్సినవి. భూసేకరణను వేగంగా పూర్తి చేయించడంతో రూ. 3800 కోట్ల సాగరమాల రోడ్ల నిర్మాణం మొదలైంది. ఏడాదన్నరలో నిర్మాణం పూర్తి కానుంది.

రెండో ఏడాది లక్ష్యాలు ఇవీ...

● జిల్లాలో సాగరమాల రోడ్డు ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు వేగంగా జరిగేలా ప్రయత్నిస్తా.
● పర్యాటక రంగంలో బెస్ట్ కలెక్టర్‌గా సీఎం నుంచీ అవార్డు అందుకున్నా.ఆ రంగంలో రిసార్టు హోటళ్ళు, తలకోన, ఉబ్బలమడుగు వంటి ఐదు జలపాతాలను మరింతగా అభివృద్ధి చేయదలచుకున్నా. తూపిలిపాలెం బీచ్‌ను తీర్చి దిద్దేందుకు ప్రయత్నిస్తా.
● పారిశ్రామికంగా మెగా ప్రాజెక్టులకు త్వరగా భూములు కేటాయించడంపై దృష్టి పెడతా. - పెండింగులో వున్న సంక్షేమ హాస్టళ్ళ పనులు పూర్తి చేయిస్తా.

కలెక్టర్‌తో కాసేపు

కలెక్టర్‌గా ఈ ఏడాది కాలంలో మిమ్మల్ని కలతపెట్టిన అంశం ఏమిటి?

జనవరి 8న తిరుపతిలో జరిగిన తొక్కిసలాట నన్ను వెంటాడుతూనేవుంది. తీవ్రంగా కలత చెందా. నిజానికి టోకెన్ల జారీకి అవసరమైన ఏర్పాట్లు, చర్యలూ పకడ్బందీగానే తీసుకున్నాం. అయినా ఘోరం జరిగింది. సీఎం గారికి ఫోన్ చేసి చెప్పగానే ఎందుకిలా జరిగింది అని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేకపోయాను.

సంతృప్తినిచ్చింది ఏమిటి?

చాలా మంది పేద, మధ్యతరగతి బాధితులు వారి భూములు 22-ఏ జాబితా నుంచీ తొలగిపోయాక కృతజ్ఞతలు చెప్పడానికి కలెక్టరేట్‌కు వచ్చారు. వారి కళ్ళలో కనిపించిన సంతోషం చాలా సంతృప్తినిచ్చింది. అలాగే ఉపాధి హామీ కింద రూ. 300 కోట్లు ఖర్చు చేసి 217 కిలోమీటర్ల సిమెంటు, తారు రోడ్లు నిర్మించగలగడం గొప్ప తృప్తి కలిగించింది. జిల్లాలో 197 సంక్షేమ హాస్టళ్ళ భవనాలు దుస్థితిలో వుండేవి. రూ. 29 కోట్లు ఖర్చు చేసి మరమ్మతులు, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాం.

అసంతృప్తి కలిగించిన అంశం?

శెట్టిపల్లి భూవివాదాన్ని 8 నెలల్లో పూర్తి చేయాలని అనుకున్నా. సంక్లిష్టత కారణంగా ఏడాది పట్టింది. దాదాపు ప్రతిపాదనలు పూర్తయ్యాయి. మరో నెల రోజుల్లో ప్రభుత్వం నుంచీ అనుమతి వచ్చే అవకాశముంది.

రైలు మార్గాలకు పచ్చజెండా

తూకివాకం వద్ద పూర్తయిన ఆర్వోబీ

జిల్లాలో సుదీర్ఘకాలంగా నిలచిపోయిన రైల్వే పనులు ఈ ఏడాదిలో చకచకా కదిలాయి. రైల్వే, రాష్ట్ర అధికారులతో తరచూ కలెక్టర్ నిర్వహించిన సమావేశాలు సత్ఫలితాలను ఇచ్చాయి.

● నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే కొత్త లైను నిర్మాణానికి ఈ ఏడాదిలో మోక్షం వచ్చింది. గూడూరు శ్రీకాళహస్తి మధ్య 24 కిలోమీటర్ల లో 460 ఎకరాల భూమి సేకరణ ప్రక్రియ ముందుకు కదిలింది. ప్రస్తుతం 90 శాతం భూసేకరణ పూర్తి చేయించారు. దీంతో కొత్త రైల్వే లైను నిర్మాణ పనులకు టెండర్లు పిలవనున్నారు.

● రేణిగుంట రైల్వే బైపాస్ లైను నిర్మాణం మంజూరైనప్పటికీ ఏడు ఎకరాల భూసేకరణ జరగక పనులు పెండింగులో పడ్డాయి. ఆ భూముల్లో ఉన్న షికారీలను ఒప్పించి ఇళ్ళను తొలగించారు. దీంతో బైపాస్ లైన్ పనులు జరుగుతున్నాయి. ఇది పూర్తయితే ఆ మార్గంలో రైళ్ళ ప్రయాణాలకు 45 నిమిషాలు ఆదా అవుతుంది.

● ఏడేళ్ళుగా పెండింగులో ఉండిపోయిన తూకివాకం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయించడం ఈ ఏడాదిలో పెద్ద విజయం. ఈ మార్గంలో ఆరు గంటలపాటూ రైళ్ల రాకపోకలు ఆపడం అనే నిర్ణయం తీసుకోలేక ఇది అసంపూర్తిగానే ఉండిపోయింది. కలెక్టర్ వెంకటేశ్వర్ చొరవతో ఆగమేఘాలపై ఆర్వోబీ పూర్తయింది.

ఏడాది ప్రగతికి మైలు రాళ్లు

4520 ఎకరాలకు 22-ఏ నుంచి విముక్తి

జిల్లాలో శ్రీసిటీ, కృష్ణపట్నం పోర్టులకు సంబంధించి 4520 ఎకరాల భూములు 22-ఏ నిషేధిత జాబితాలో వుండిపోవడంతో ఆ భూములను వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయింది. వాటిని పరిశ్రమలకు కేటాయించడానికి వీల్లేకుండా పోయింది. దీనిపై దృష్టి సారించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించి 4520 ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీంతో ఆ భూముల్లో కొత్త పరిశ్రమలు రావడానికి అవకాశం ఏర్పడింది.

మూడున్నర నెలల్లో ఎల్జీకి భూములు

ఈ ఏడాదిలో జిల్లాకు దక్కిన పెద్ద పరిశ్రమ ఎల్జీ. ఇందుకు సీఎం చంద్రబాబు చొరవ తీసుకున్నారు. రూ. 5 వేల కోట్ల పెట్టుబడితో పెడుతున్న ఈ పరిశ్రమ వల్ల జిల్లా వాసులకు పెద్ద ఎత్తున ఉపాధి లభించనుంది. కేవలం మూడున్నర నెలల్లోనే 186 ఎకరాల భూమిని సేకరించి ఎల్జీ సంస్థకు కేటాయించారు. దీంతో ఇటీవలే మంత్రి నారా లోకేశ్ ఎల్జీ పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

తూర్పుకనుపూరు- కృష్ణపట్నం పోర్టు సాగరమాల రోడ్డు నిర్మాణం

క్రిస్ సిటీకి తొలగిన అడ్డంకులు

ఐదేళ్ళలో రూ. 37 వేల కోట్ల పెట్టుబడులు, 4.86 లక్షల ఉద్యోగాలు తీసుకురాగల క్రిస్ సిటీ జిల్లాలో ఏర్పాటు కావడానికి భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది. కోట, చిల్లకూరు మండలాల్లో కేటాయించిన 2500 ఎకరాల్లో 986 ఎకరాలు ప్రభుత్వానివి. మిగిలిన భూముల సేకరణపై కలెక్టర్ దృష్టి పెట్టారు. బాధ్యతలు తీసుకున్న రెండవ రోజే ఈ భూములు పరిశీలించారు. ఐదేళ్ళుగా పెండింగులో వున్న ఈ సమస్యపై అవగాహన తెచ్చుకుని పలుసార్లు రైతులతో సమావేశమై ఒప్పించారు. 603 మంది అర్హులను గుర్తించి వారికి రూ. 78 కోట్లు పరిహారం ఇప్పించారు. ఆ నిధులు కూడా క్రిస్ సిటీ భూసేకరణకు కేటాయించిన నిధులపై వచ్చిన బ్యాంకు వడ్డీయే. ఇపుడు క్రిస్ సిటీ మౌళిక సదుపాయాలకు రూ. 1400 కోట్లు మంజూరు కాగా అందులో రూ. 153 కోట్ల పనులు మొదలయ్యాయి.

రూ.1500 కోట్ల దామినేడు భూములు దక్కాయి

తిరుపతి రూరల్ మండలం దామినేడులో వంద ఎకరాల ప్రభుత్వ భూమి న్యాయపరమైన వివాదాల్లో ఉండేది. వీటి విలువ రూ. రూ. 1500 కోట్లుగా అంచనా.హైకోర్టులో ఉన్న ఐదు రిట్‌ల మీద జిల్లా పాలనా యంత్రాంగం దృష్టి పెట్టింది. వంద ఎకరాలు ప్రభుత్వపరం అయ్యాయి. ఆ వెంటనే 35 ఎకరాలు స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం శాప్‌కూ, 15 ఎకరాలు జిల్లా కోర్టు కాంప్లెక్సుకూ, మిగిలినవి రెండు సంస్థలకూ కేటాయించేశారు. దీంతో మళ్లీ ఆ భూములు మళ్ళీ ఆక్రమణలకు గురి కాకుండా అడ్డుకున్నారు.

మామిడి రైతులను ఆదుకోండి!

● పల్ప్ పరిశ్రమల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛమందజేస్తున్న పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు

కుప్పం/శాంతిపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ధరల పతనంతో ఇబ్బందులెదుర్కొంటున్న మామిడి రైతులను ఆదుకోవాలని పల్ప్, ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ, శివపురం వద్ద గల స్వగృహంలో మామిడి రైతులు, పల్ప్, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులతో ముఖ్యమంత్రి గురువారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోవడానికి స్థలం లేదన్న కారణాలు చూపి పల్ప్ పరిశ్రమ తమనుంచి తోతాపురి రకం కాయలను కొనుగోలు చేయడంలేదని రైతులు ఫిర్యాదు చేశారు. అయితే యూరోపియన్ దేశాలలో దిగుమతి సుంకాలు ఎక్కువవడంవల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని ఎగుమతిదారులైన ఆ ప్రతినిధులు నిస్సహాయత వ్యక్తం చేశారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేలా కేంద్రంతో మాట్లాడాలని విన్నవించారు. అలాగే మ్యాంగో పల్ప్‌పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతంనుంచి 5 శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడాలన్నారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, జీఎస్టీ తగ్గింపుపై కేంద్రానికి ఇప్పటికే లేఖ రాశానని, మరోమారు మాట్లాడతామని చెప్పారు. ప్రస్తుతం ఎకరాకు 6 నుంచి 12 టన్నుల మేర మామిడి ఉత్పత్తి వచ్చిందని, రైతులకు మంచి ధర రావాలని సీఎం అన్నారు. అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు కూడా వీలైనంత మేర మామిడి రైతుల ఉత్పత్తిని కొనుగోలు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంతోపాటు విద్యార్థులకు మామిడి రసం ఇచ్చేలా చూడాలని, ఈ విషయం గురించి ఆలోచన చేయాలని పల్ప్ యూనిట్ల ప్రతినిధులు చెప్పారు. అయితే ఇప్పటికే మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పోషకాహారమైన గుడ్డును ఇస్తున్నామని, వారు చేసిన సూచనను పరిశీలిస్తామని తెలిపారు.నేచురల్ ఫార్మింగ్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన మామిడిని ఉత్పత్తి చేయాలని మామిడి రైతులకు చంద్రబాబు సూచించారు.మన ఉత్పత్తులు అమ్ముడుపోవాలంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలవారు సామర్థ్యానికి తగినట్లుగా రైతులనుంచి మామిడి కొనుగోలు చేయాలని, అప్పుడే వారికి న్యాయం దక్కుతుందన్నారు. ఎలాంటి వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు కిలోకు 8 రూపాయల ధర చెల్లించి కొనుగోలు చేయాలన్నారు.ప్రస్తుత పరిస్థితిని రాజకీయలబ్ధికి ఉపయోగించుకుందామని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, వారి మాయలో పడొద్దని రైతులకు సీఎం హితవు పలికారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యేలు జగన్మోహన్, మురళీమోహన్, రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ సుమిత్ కుమార్ ,జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్.మునిరత్నం, ఉద్యాన శాఖ డీడీ మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్తపై అల్లుడి దాడి.. పరిస్థితి విషమం

నాయుడుపేట టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వివాహేతర సంబంధం విషయమై నిలదీసిన అత్తపై అల్లుడు దాడిచేశాడు. ఈ ఘటన పట్టణంలోని అగ్రహార పేటలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. చంద్రమౌళినగర్‌లో నివాసం ఉంటున్న రవీంద్ర అగ్రహార పేటకు చెందిన మహిళను వివాహం చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఇతడు వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని అనుమానంతో బుధవారం రాత్రి అగ్రహారపేటలో నివాసం ఉంటున్న అత్త మహేశ్వరి నిలదీసింది. ఈ క్రమంలో జరిగిన ఘర్షణలో ఆమెపై దాడిచేశాడు. తీవ్రంగా గాయ పడింది. హుటాహుటిన స్థానికులు నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స తర్వాత కూడా ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. రవీంద్రను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కలెక్టర్‌ను కలిసిన తహసీల్దార్ గోపినాథ్‌రెడ్డి

సూళ్లూరుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట తహసీల్దార్ పళ్లూరు గోపినాథ్‌రెడ్డి గురువారం కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంటేశ్వర్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎస్ డీటీగా ఉన్న గోపినాథ్ రెడ్డి బదిలీపై సూళ్లూరుపేట డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఆయన్నే పూర్తి అదనపు బాధ్యతల తహసీల్దార్‌గా కలెక్టర్ నియమించడంతో ఈ మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో కలెక్టర్‌ను కలిశారు.

సత్యనారాయణ వ్రతాన్ని విజయవంతం చేయాలి

గూడూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణసేవాసంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన స్థానిక బ్రాహ్మణసేవాసంఘ భవనంలో నిర్వహించనున్న సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని విజయవంతం చేయాలని సమాఖ్య ప్రతినిధులు కోరారు. గురువారం స్థానిక సమాఖ్య కార్యాలయంలో వారు మాట్లాడుతూ తమ సమాఖ్య ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించనున్నామన్నారు. ఈ పూజా కార్య క్రమాల్లో దంపతులు పాల్గొని స్వామివారి ఆశీస్సులను అందకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనిమెళ్ల శివకుమార్, శ్రీనివాసరావు, లలితమ్మ, రామ్మూర్తి, పురుషోత్తమరావు, శ్రీనివాసరావు, నరసింహం, ప్రకాశం పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను బదిలీ చేయండి: సీఐటీయూ

వెంకటగిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): వెంకటగిరి మున్సిపాలిటీలో పది సంవత్సరాల నుంచి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రామారావును వెంటనే బదిలీ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన దీక్ష గురువారం 15వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ పదేళ్లుగా రామారావు కార్మికుల పట్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ కార్మికులను వేధిస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని శానిటరీ విభాగం నుంచి రామారావును పక్కన పెట్టాలని కోరారు. గురువారం కార్మికుల దీక్షకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, వ్యవసాయ సంఘ నాయకులు ఉన్నారు.

శ్మశాన స్థలాలను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

శ్మశాన స్థలం ఆక్రమణలను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

డక్కిలి, జులై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలో శ్మశాన స్థలాలను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు పెడతామని తహసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం ఎన్‌హెచ్ 565 జాతీయ రహదారికి ఆనుకొని మార్లగుంట సర్వే నెంబరు 223లోని శ్మశాన స్థలం ఆక్రమణలను పరిశీలించారు. ఆక్రమణలను తొలిగించేందుకు సత్వరం చర్యలు తీసుకొంటామని చెప్పారు.

క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతం

క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వెంకటగిరిటౌన్, జూలై 3:(ఆంధ్రజ్యోతి): వెంకటగిరి మండలంలోని పలు గ్రామాల్లో స్క్రీనింగ్ క్యాన్సర్ వైద్య పరీక్షలు అందించే వచ్చే పింక్ బస్సుల సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని బంగారుపేట పీహెచ్‌సీ డాక్టర్ శివకృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక పారవోలు, జంగాలపల్లి గ్రామాల్లో వైద్య సేవలు నిర్వహించారు. కాగా పాళెంకోట, సోమసానిగుంటలో పింక్ బస్సు సేవలు శుక్రవారం అందుతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.

ర్యాగింగ్ చేస్తే జైలుకే

యువతను హెచ్చరిస్తున్న ఏఎస్ఐ రమణయ్య

వెంకటగిరిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): యువత ర్యాగింగ్‌కు పాల్పడితే జైలుకు పంపిస్తామని ఏఎస్ఐ రమణయ్య హెచ్చరించారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్, విశ్వోదయ జూనియర్ కళాశాల వద్ద ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనాలపై వస్తున్న మైనర్లను మందలించారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు పాల్పడి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్, సిగరెట్లు, మందు వంటి చెడు అలవాట్లకు బానిస కారాదన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది చక్రవర్తి పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టిస్తారా: వైసీపీ

వాకాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పనులు సక్రమంగా చేపట్టాలని ప్రశ్నించినందుకు జడ్పీటీసీ రౌతు రామకృష్ణపై కూటమి నాయకులు ఉపాధి ఏపీవో విజయమ్మచేత తప్పుడు కేసులు పెట్టించారని గురువారం వైసీపీ నేత కొడవలూరు భక్తవత్సల్‌రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ వాలిమేడు గ్రామంలో ఉపాధి కూలీలను విభజించి కూలీలకు పనులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యం చేశారని ఫిర్యాదు..కేసు నమోదు

ఓజిలి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : స్థలాన్ని ఆక్రమించడంతో పాటు ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని శిరసంబేడు గ్రామ రెవిన్యూ పరిధిలోని 149/3 సర్వే నెంబరులో 10 సెంట్ల స్థలాన్ని అదే గ్రామానికి చెందిన మల్లు కృష్ణయ్య ఆక్రమించి రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో ఆ స్థలనం తమకు చెందినదని గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి, రాజేంద్రప్రసాద్‌లు కృష్ణయ్యతో మాట్లాడారు. స్థలానికి సంబంధించిన పత్రాలు చూపించబోగా కృష్ణయ్య వారిపై దౌర్జన్యం చేశాడు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు.

రేపు చెంగాళమ్మ ఆలయ హుండీ లెక్కింపు

సూళ్లూరుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలుగు, తమిళ ఆరాధ్య దైవమైన చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ హుండీ ఆదాయాన్ని ఈ నెల 5న శనివారం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కించనున్నట్లు సహాయ కమిషనర్ ప్రసన్న లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆటోబోల్తా.. వృద్ధుడి మృతి

గూడూరు అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విందూరు ఎస్టీకాలనీ సమీపంలో గురువారం ఆటో అదుపు తప్పి బోల్తాపడింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ వృద్ధుడు మృతిచెందాడు. స్థానికుల కథనం మేరకు.. విందూరు గిరిజనకాలనీకి చెందిన చెంచయ్య(68) కూలి పనులు చేసుకోవడంతోపాటు బ్యాండు మేళాం వాయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో రాపూరు మండలం జోగిపల్లి గ్రామంలో జరుగుతున్న ఓ ఉత్సవంలో బ్యాండుమేళాం వాయించేందుకు మరో నలుగురుతో కలిసి ఆటోలో బయలుదేరాడు. గిరిజనకాలనీ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న చెంచయ్యకు తీవ్రగాయాలయ్యాయి. అతడిని వెంటనే గూడూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కోట మాజీ సర్పంచ్‌కు ఘన నివాళి

కోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కోట మాజీ సర్పంచ్ నల్లపరెడ్డి హరినాథ్‌రెడ్డి వర్ధంతిని గురువారం టీడీపీ నాయకులు, నల్లపరెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహించారు. కోటలోని ఆయన నివాసంలో టీడీపీ మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్‌రెడ్డిలు హరినాథ్‌రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సోమేశ్వర ఆలయం, బాబా ఆలయాలలో వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు.

ట్రాన్స్‌కో ఏఈకి ఎమ్మెల్యే నివాళి

కోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గూడలి పంచాయతీలో గల ప్రకాశంకాలనీలో గురువారం గుండెపోటుతో మృతిచెందిన చిట్టమూరు ట్రాన్స్‌కో ఏఈ పోలయ్య మృతదేహం వద్ద గురువారం ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, టీడీపీ నాయకులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జలీల్ అహ్మద్, మధుయాదవ్, జితేంద్రరెడ్డి, పోలయ్య ఉన్నారు.

కోట సూపరింటెండెంట్‌గా శివకుమార్

కోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కోట మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా గురువారం పి.శివకుమార్ బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా సైదాపురం ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆయన్ను ఇక్కడకు రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా జిల్లా పరిషత్ అధికారులు బదిలీ చేశారు.

తాగునీటి సరఫరా పునరుద్ధరణ

కోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గూడలి స్వర్ణముఖినది నుంచి సీపీడబ్ల్యూ స్కీమ్ ద్వారా గురువారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. ఇక్కడ సీపీడబ్ల్యూ స్కీమ్‌కు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి ఆరు రోజులుగా గూడలితో పాటు మరో 9 గ్రామాలకు తాగునీటి సరఫరా ఆగిపోయింది. దీంతో గూడలి పంచాయతీలో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తూ వచ్చారు. ఎట్టకేలకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు.

'మా పొలం రికార్డులు తారుమారు చేశారు'

వెంకటగిరిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన తహసీల్దార్ రాంబాబు, వీఆర్వో కృష్ణ తమ పొలం రికార్డులను ఆన్‌లైన్‌లో మార్చేశారని పాలకొండ సత్రానికి చెందిన చాటా వెంకటస్వామి, భార్య భాగ్యలక్ష్మి ఆరోపించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డాక్యుమెంట్లతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న పాలన

బల్లవోలులో సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

చిల్లకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని బల్లవోలు, చింతవరం కొత్తపాళెం గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్య క్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. చెప్పిన విధంగా పెన్షన్‌లను పెంచి అందించడంతోపాటు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకం అమలు వంటి హామీలను నెరవేర్చారన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తారని వివరించారు. బల్లవోలు గ్రామంలో రూ. 10లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును, చింతవరంలో అంగన్వాడీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. టీడీపీ మండల అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, దువ్వూరు వినయ్‌కుమార్‌రెడ్డి, చెరుకూరు పద్మజ, నెల్లటూరు చిరంజీవి, గుండాల లీలావతి, నెల్లటూరు సుప్రజ, శివకుమార్, రామచంద్రారెడ్డి, ఆదెమ్మ, నరసింహులు, వెంకటేశ్వర్లు, రవికుమార్, దేశయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే కురుగొండ్ల

ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకొంటున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, జులై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఈ క్రమంలోనే ఏడాది కాలంలో చేపట్టిపన సంక్షేమ పథకాల వివరాలను ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్నామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని 1వ వార్డు బంగారుపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి పించన్లు పెంపు, అన్న క్యాంటీన్‌ల పునరుద్ధరణ, తల్లికి వందనం పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను తొలి ఏడాదిలోనే నెరవేర్చారన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామానికీ సీసీ రోడ్లు, లింకురోడ్ల నిర్మాణం వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. బంగారుపేటలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు పులికొల్లు రాజేశ్వరావు, బీరం రాజేశ్వరరావు, అవ్వారు సత్యనారాయణ, మంకు ఆనంద్, గల్లా శ్రీనివాసులు, రాష్ట్ర బ్లయిండ్ అసోసియేషన్ అధ్యక్షులు పచ్చూరి నరసయ్య నాయుడు, జనసేన నాయకురాలు రాధమ్మ తదితరులు ఉన్నారు.

అభివృద్ధిలో ఎన్‌ఆర్‌ఐలు, పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధిలో ఎన్‌ఆర్‌ఐలు, పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్‌ప్లాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు విజన్ యాక్షన్‌ప్లాన్‌ను రూపొందిస్తామన్నారు. పేదరికం నిర్మూలన ప్రధానలక్ష్యంగా పారిశ్రామిక అభివృద్ధి సాధించడంతోపాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా యాక్షన్‌ప్లాన్‌ను సిద్ధం చేస్తామని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు, మేధావులు సూచనలు, సలహాలు అందజేయాలన్నారు. ప్రభుత్వశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమగ్ర అభివృద్ధిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా, డీఎస్పీ గీతాకుమారి, వివిధశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లపై వేధింపులు మానుకోవాలి

ఆర్టీసీ డిపో వద్ద మజ్దూర్ యూనియన్ నాయకుల ధర్నా

వాకాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లపై మానసిక వేదింపులు మానుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు గురువారం ఆర్టీసీ డిపో వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ డీఎస్ సిక్స్ వాహనాలపై డ్రైవర్లకు శిక్షణ ఇవ్వకుండానే ఆయిల్ పొదుపుచేయాలని వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. మహిళా ఉద్యోగుల కోసం డిపోలో విశ్రాంతి గదులు, మరుగులుదొడ్లు వంటి వసతులు కల్పించాలన్నారు. సెలవులు అవసరమైన మహిళా ఉద్యోగల పట్ల అధికారుల తీరు మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ డిపో సెక్రటరీ చంద్రయ్య, అధ్యక్షుడు సంపత్, జాయింట్ సెక్రటరీ పోలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి ఆత్మహత్య

ఓజిలి, జూన్ 3 (ఆంధ్రప్రదేశ్) : పురుగు మందు తాగి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని ఆర్లపాడు గిరిజన కాలనీలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పునబాక గిరిజన కాలనీకి చెందిన అమాస దుర్గ (22)కు అదే గ్రామానికి చెందిన సాయికుమార్‌తో నాలుగేళ్ల కిందట వివాహమైంది. వీరు గ్రామాలలో ముగ్గురాళ్లు, పిండి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల సాయికుమార్ రెండు కిడ్నీలు పాడైపోయాయి. ఆస్పత్రుల చుట్టూ తిరిగే క్రమలోఓ ఆర్థిక సమస్యలు ఏర్పడ్డాయి. రెండేళ్ల కుమారుని భవిష్యత్తుపై ఆందోళన చెంది బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగింది. చుట్టపక్కల వారు గమనించి శ్రీకాళహస్తి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. తహసీల్దారు హరికృష్ణ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెంబడిపాళెంలో మరో యువతి...

మండలంలోని చెంబడిపాళెం గిరిజన కాలనీకి చెందిన కొమరగిరి సుభాషిణి (20) పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం మేరకు.. కొమరగిరి ప్రసాద్‌కు ఇద్దరు భార్యలు. ఇద్దరూ మృతిచెందారు. కుమార్తె సుభాషిణితో జీవిస్తున్నాడు. సుభాషిణి సైతం అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తిచెంది పురుగుల మందు తాగింది. తండ్రి గమనించి వెంటనే స్థానికుల సాయంతో నెల్లూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

వాకాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల సమీపంలో ఉన్న పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గురువారం దగ్ధమైంది. స్థానికుల కథనం మేరకు.. పూరింట్లో నివసిస్తున్న మురళి కుటుంబసభ్యులు రోజువారి పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం. వారు వచ్చి మంటలను అదుపుచేశారు. ఇంట్లో ఉన్న 25వేలు నగదు, దుస్తులు, వంట సామగ్రి, విద్యార్థుల సర్టిఫికెట్లు కాలిపోయాయని బాధితులు వెంకటయ్య, రవిలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తాం: ఎమ్మెల్యే విజయశ్రీ

- రూ.50వేలు నగదు అందజేత

నాయుడుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన మునీశ్వర్ కుటుంబానికి అండగా ఉంటామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం చంద్రబాబుకాలనీలో విద్యుత్ ఘాతానికి గురై మునీశ్వర్ మృతి చెందడంతో ఆయన నివాసానికి ఎమ్మెల్యే చేరుకొని మృతుని భార్య లలితకు రూ. 50వేల నగదును అందజేశారు. ప్రభుత్వ నుంచి రావాల్సిన సహాయాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు కృషి చేస్తామన్నారు. మృతునికి రోహిత, బిందు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించే ఏర్పాట్లను చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, టీడీపీ నాయకులు నెలవల రాజేష్, పసల గంగాప్రసాద్, పార్థసారధి, పొట్లపూడి రాజేష్, నానాబాల సుబ్బారావు, నిత్య కృష్ణారెడ్డి, నారాయణ, రవి, చేవూరి చెంగయ్య ఉన్నారు.

పలగాటికి పలువురి అభినందనలు

కోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ మండల అధ్యక్షుడిగా నియమితులైన పలగాటి భాస్కర్‌రెడ్డిని ఆ పార్టీ నాయకులు గురువారం అభినందించారు. కొక్కుపాడులో టీడీపీ నాయకులు కోటేశ్వరరెడ్డి, రమేష్, తిరుమూరు మురళీ, బాలయ్య, బాలాజీశెట్టి, అశోక్, కోటేశ్వరరావు, వెంకటకృష్ణయ్య, సుధాకర్, వెంకటే శ్వర్లు, బాబు, రామచంద్రారెడ్డి తదితరులు భాస్కర్‌రెడ్డిని పూలమాలలు శాలువాలతో సన్మానించారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

సూళ్లూరుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎల్‌బి వెంకటశర్మ అన్నారు. గురువారం డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ నిర్వాహకులు ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ విక్టోరియా రాణి, అధ్యాపకులు శ్రీనివాసులు, అమ్మాజీ పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఉప మండల పరిషత్ అధికారి

సూళ్లూరుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట ఉప మండల పరిషత్ అధికారిగా రాజశేఖర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసులు బదిలీపై ప్రకాశం జిల్లా దొనకొండకు వెళ్లారు. ఆయన స్థానంలో డీపీవో కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న రాజశేఖర్ పదోన్నతిపై ఇక్కడికి పంపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను ఎంపీడీవో మురళీకృష్ణ, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అభినందించారు.

సచివాలయంలో తనిఖీలు

వాకాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వాకాడు-2 సచివాలయాన్ని ఎంపీడీవో శ్రీనివాసులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయాలలో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆర్వో ప్లాంట్లు

అనుమతులు ఉండవు ● నిర్వహణ అధ్వానం ● తనిఖీలు శూన్యం

డక్కిలి జగనన్న కాలనీలో నడుపుతున్న ప్రైవేటు శుద్ధి జల ప్లాంటును తనిఖీ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

డక్కిలి, జులై 4 (ఆంధ్రజోతి) : డక్కిలి మండలంలో ప్రభుత్వ అనుమతులు పొందకుండా నీటి శుద్ధి ప్లాంటు పుట్టగొడుగుల్లా వెలిశాయి. అయినా పట్టించుకొనే వారు కరువయ్యారు. పేరుకి శుద్ధి జల ప్లాంటు అని చెప్పుకొని కొంత మంది బోరు నీటిలో బ్లీచింగ్ కలిపి అమ్మేస్తున్నారు. మండలంలోని సంగనపల్లి, కమ్మపల్లి, డక్కిలి జగనన్న కాలనీలోని శుద్ధి జల ప్లాంటుకు కనీస అనుమతులు లేకుండానే నడుస్తున్నాయి. మండలంలో మరో 10 ప్లాంట్లు అరొకర అనుమతులతో నడుస్తున్నాయి. ఏడేళ్ల క్రితం పంచాయితీలకు చెందిన స్థలాల్లో స్వచ్ఛంద సంస్థలు దాతలు, ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో పలు గ్రామాల్లో నీటి శుద్ధి జల ప్లాంట్లను నెలకొల్పారు. వీటి ద్వారా 30 లీటర్ల నీటిని రూ.2 ల నుంచి రూ.5ల వరకు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అనుమతులు లేకుండా శుద్ధి జల ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్లాంట్లు నిర్వహణ సక్రమంగా ఉందా లేదా, అనుమతులు ఉన్నాయా లేదా అని మండల అధికారులు తనిఖీలు చేయడం లేదు. నీటిని శుద్ధిచేసే టప్పుడు వాడాల్సిన పీహెచ్, టీడీఎస్ శాతం నిర్దేశిత పరిమాణంలో వాడక పోవడం, మైక్రాస్ ఫిల్టర్లు, కార్బన్ ఫిల్టర్లు ఎప్పటికప్పుడు మార్చకపోవడంతో చాలా మంది ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.

అనుమతులు ప్లాంట్లను సీజ్ చేస్తాం

ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్ వ్యక్తులు శుద్ధి జల ప్లాంట్లు ఏర్పాటు చేస్తే సీజ్ చేస్తామని తహసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం డక్కిలిలోని జగన్న కాలనీలో నడుపుతున్న ప్రైటు శుద్ధి జల ప్లాంటును ఆయన తనిఖీ చేశారు. ఆ ప్లాంటుకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో దాన్ని మూయించి వేశారు. సంగనపల్లిలో మరో ప్రైవేటు శుద్ధి జల ప్లాంటుకు కూడా అనుమతులు లేకుండా నడుపుతున్నారని తమ దృష్టికి వచ్చిందని దానిపైనా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

ఓ విద్యాసంస్థల బస్సు డ్రైవర్ బ్రీత్ ఎనలైజర్ పరీక్షలో 151 పాయింట్లు దాటి చూపిస్తున్న రీడింగ్



100 mg/100 ml

దాటేస్తున్నారు

ప్రమాదకర స్థాయిలో బస్సు డ్రైవర్ల మద్యం మత్తు

నగరంలో డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడుతున్న డ్రైవర్లు

- ఓ ట్రావెల్ బస్సు 50 మంది ప్రయాణికులతో విజయవాడ నుంచి కుప్పం బయల్దేరింది. రాత్రి 10 గంటల తర్వాత నగరంలోకి ప్రవేశించాల్సిన ఈ బస్సు 8 గంటలకే వచ్చేసింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఉన్న ట్రాఫిక్ పోలీసులు బస్సును ఆపి డ్రైవర్‌ను కిందకు దింపి ప్రశ్నించగా, మద్యం వాసన వచ్చింది. బ్రీత్ ఎనలైజర్‌తో డ్రైవర్‌ను పరీక్షించగా, 85.1/100 మిల్లీగ్రాములుగా చూపించింది. నాలుగు రోజుల క్రితం జరిగిన ఘటన ఇది.

- మొగల్రాజపురంలోని శారద కళాశాలకు చెందిన బస్సు 45 మంది విద్యార్థులతో బయల్దేరింది. ఒక్కో విద్యార్థిని ఇంటి వద్ద దింపుకొంటూ వెళ్తున్న ఈ బస్సు సరిగ్గా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్దకు వచ్చేసరికి అటూ ఇటూ తిరిగింది. దీన్ని గమనించిన ట్రాఫిక్ పోలీసులు ఆ బస్సును ఆపారు. డ్రైవర్ నుంచి మద్యం వాసన వచ్చింది. బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించగా, డ్రైవర్ శరీరంలో 151.9/100 ఎంజీ నిషా ఉన్నట్టు నిర్ధారణైంది. మూడు రోజుల కిందట జరిగిన ఘటన ఇది.

- శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్‌కు చెందిన బస్సు డ్రైవర్ కూడా నేతాజీ బ్రిడ్జి వద్ద ఈవిధంగానే ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. అతడిని పరీక్షించగా 110/100 ఎంజీల మద్యం ఉన్నట్టు తేలింది. ఈ మూడు ఘటనలు బస్సు ప్రయాణాలపై భయాందోళనలను కలిగిస్తున్నాయి.

- సాధారణంగా ఉండాల్సింది 33 మిల్లీగ్రాములు
- తాజాగా వంద దాటేసి.. 150 ఎంజీల వరకూ..
- రికార్డులు బద్దలు కొడుతున్న రీడింగ్‌లు
- ప్రైవేట్ ట్రావెల్స్, విద్యాసంస్థల బస్సు డ్రైవర్లే అధికం
- ప్రమాదంలో ప్రయాణికులు, విద్యార్థుల ప్రాణాలు

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : సాధారణంగా ఆదివారం సెలవు కావడంతో శనివారం రాత్రి పార్టీలు ఎక్కువగా జరుగుతుంటాయి. అన్ని రంగాల్లో ఉన్న వ్యక్తులు వారి స్థాయిని బట్టి ఈ పార్టీలు చేసుకుంటారు.

మిగతా 6లో..

• వైరాకు భారీ వరద

దాములూరు, కూడలి వద్ద ఉన్న వైరా ఏటికి వరద భారీగా చేరుతోంది. వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న వరదతో వైరా కట్టలేరు కాజ్‌వే పైనుంచి ఉధృతంగా ప్రవహిస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గురువారం తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలను అధికారులు నిలుపుదల చేశారు. - నందిగామ రూరల్

ఏదైనా సంస్థలో దొంగ పనులు చేసే ఉద్యోగులకు రివర్షన్ ఇస్తుంటారు. పనిష్మెంట్స్ గ్రౌండ్స్ కింద ఎక్కడో దూరాన విధులు కేటాయిస్తారు. కానీ, ఆర్టీసీలో మాత్రం కాసులిస్తే చాలు.. సస్పెండ్ అయినవారు, రిమూవల్స్ అయిన వారికి కూడా మంచి పోస్టులు ఇచ్చి సత్కరిస్తారు. సీనియారిటీ స్థానాల్లో కూర్చోబెట్టి రాచమర్యాదలు చేస్తారు. ఈ వ్యవహారాలతో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సీనియర్లకు మాత్రం అన్యాయం చేస్తున్నారు.

దొంగపనులు చేసినా దొరలే..!

నకిలీ బస్‌పాస్‌ల కుంభకోణంలో ఓ ఉద్యోగి సస్పెన్షన్

- రిక్వెస్టు పేరిట మళ్లీ పోస్టింగ్.. ఏకంగా పీఎన్‌బీఎస్‌లో..
- పనిష్మెంట్స్ పోస్టింగ్ ఇవ్వకుండా రాచమర్యాదలు
- నూజివీడు డిపో ఉద్యోగి విషయంలోనూ అంతే..
- తెరవెనుక భారీగా ముడుపుల వ్యవహారాలు

పీఎన్‌బీఎస్‌లో పోస్టింగ్ కోసం చూస్తున్న సీనియర్లకు హ్యాండ్

ఆర్టీసీలో పోస్టింగ్‌ల పేరుతో ధనకార్యాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గవర్నర్‌పేట-2 డిపోలో పనిచేసే కేఎస్ఆర్ ప్రసాద్.. బస్‌పాస్ సెక్షన్‌లో సమర్థవంతంగా పనిచేస్తున్నాడంటూ సెక్రటేరియట్, హైకోర్టు దగ్గర కంట్రోలర్‌గా గతంలో డ్యూటీ వేశారు. దీంతో పాటు సెక్రటేరియట్ ఉద్యోగులకు బస్‌పాస్‌ల జారీ వ్యవహారాలు కూడా అప్పగించారు. అప్పటి వరకు సమర్థ ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకున్న కేఎస్ఆర్ ప్రసాద్ నకిలీ బస్‌పాస్‌ల స్కామ్‌లో చిక్కుకున్నాడు. 19 ఏళ్ల కుర్రాడు సెక్రటేరియట్ బస్‌పాస్ కలిగి ఉండటంతో ఆర్టీసీ చెకింగ్ స్క్వాడ్ పట్టుకుంది. చిన్న పిల్లోడు ఉద్యోగిగా ఎలా పనిచేస్తాడన్న కోణంలో విచారణ చేయగా, నకిలీ సెక్రటేరియట్ బస్‌పాస్‌ల బాగోతం బయటకొచ్చింది. కేఎస్ఆర్ ప్రసాద్ నకిలీ పాసులను ముద్రించి వాటిని విక్రయించినట్టు బయటపడింది. ఈ విషయాన్ని చెకింగ్ స్క్వాడ్ అధికారులు.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావటంతో విచారణకు ఆదేశించారు. విచారణలో దర్యాప్తు బృందం 110 నకిలీ పాసులను గుర్తించింది. ఇంకా భారీ సంఖ్యలోనే ఉన్నా బయటపడలేదు. దీంతో ప్రసాద్‌ను సస్పెండ్ చేశారు. కానీ, కొంతకాలానికే విధుల్లోకి తీసుకున్నారు. ఇలా తప్పు చేసిన ఉద్యోగికి స్థానిక డిపో పరిధిలో కాకుండా జగ్గయ్యపేట వంటి సుదూర డిపోల్లో పనిష్మెంట్ గ్రౌండ్స్‌పై డ్యూటీ వేయాలి. కానీ, ఆర్టీసీ అధికారులు ఈ పని చేయలేదు.

పీఎన్‌బీఎస్‌లో విధులా..?

రెండు దశాబ్దాల పాటు సంస్థలో పనిచేసిన సీనియర్లకే పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో విధులు కల్పిస్తారు. ఇక్కడ పోస్టింగ్ అంటే పదోన్నతి కిందే లెక్క. ఇలాంటి చోట ప్రసాద్‌కు పోస్టింగ్ ఇచ్చారు. దీని వెనుక భారీగా చేతులు మారాయని తెలుస్తోంది. రిటైరైన ఓ డ్రైవర్ ద్వారా డబ్బు పంపకాలు జరిగినట్టు సమాచారం. అలాగే, నూజివీడు బస్ డిపోకు చెందిన జాన్‌వెస్లీ అనే టీఐ-3 ఒకరు చెప్పాపెట్టకుండా కొన్ని నెలలపాటు విధులకు గైర్హాజరయ్యాడు. దీంతో డిపో అధికారులు ఆయన్ను ఉద్యోగం నుంచి తొలగించారు. కొంతకాలం తర్వాత ఈ ఉద్యోగి కూడా

మిగతా 6లో..

భలే మంచి గిరాకీ

చంద్రిక అయోధ్యలో మరో మోసం వెలుగులోకి వచ్చింది. ఫేజ్-1 బాధితుల ఆందోళన మరవకముందే.. ఫేజ్-2 గ్రూప్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ల వ్యవహారం బయటపడింది. ఫ్రీ లాంచ్ ఆఫర్లతో చౌకగా ఫ్లాట్లు వస్తాయన్న ఉద్దేశంతో రాకీ అవెన్యూస్‌కు ముందే డబ్బు చెల్లించి అనేకమంది మోసపోయారు. ప్రస్తుతం రాకీ అవెన్యూస్ అదృశ్యం కావటంతో బాధితులు రెరాకు ఫిర్యాదులు చేస్తున్నారు.

ఫేజ్-2 పేరిట రాకీ అవెన్యూస్ మరో మోసం

ఫేజ్-2 అపార్ట్‌మెంట్ల డిజైన్స్ పోస్టర్

ఫ్రీ లాంచ్ అంటూ తక్కువకే ఫ్లాట్ల విక్రయం

- 250 ఫ్లాట్లకు ఒక్క ఇటుక పేర్చింది లేదు
- లబోదిబోమంటున్న కొనుగోలుదారులు
- రెరాను ఆశ్రయిస్తున్న బాధితులు
- భూములపై స్టే విధిస్తూ ఉత్తర్వులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గన్నవరంలోని 'చంద్రిక అయోధ్య' ప్రాజెక్టును తలపెట్టిన రాకీ అవెన్యూస్ ఫేజ్-1లో 670, ఫేజ్-2లో 250 ఫ్లాట్లతో కూడిన గ్రూప్ అపార్ట్‌మెంట్లకు శ్రీకారం చుట్టింది. ఫేజ్-1లో మాత్రమే నిర్మాణ పనులు చేపట్టింది. ఫేజ్-2లో ఇప్పటి వరకు ఎలాంటి అపార్ట్‌మెంట్ల నిర్మాణ పనులు చేపట్టలేదు. ఫేజ్-1లో ట్రిబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ ధర రూ.45 లక్షలు కాగా, ఫేజ్-2లో రూ.31 లక్షలకే విక్రయిస్తామని ఆ సంస్థ ఫ్రీ లాంచ్ ఆఫర్‌ను ప్రకటించింది. తక్కువ ధరకే ఫ్లాట్లు వస్తాయన్న ఉద్దేశంతో చాలామంది ముందే డబ్బు చెల్లించేశారు. ఫేజ్-1 పనులు మధ్యలో ఆగిపోవటంతో ఫేజ్-2 కొనుగోలుదారులు ఆందోళన చెందారు. ఫేజ్-1 కొనుగోలుదారులతో కలిసి అప్పట్లో ఆందోళన కూడా చేశారు. పదేళ్లకు ఫేజ్-1లో ఫ్లాట్ల నిర్మాణాలను పూర్తిచేశారు. తీరా.. ఫ్లాట్లు అప్పగించాల్సిన సమయంలో ఆ సంస్థ అదృశ్యం కావటం, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అనుచరుడు గుర్రం నాని టేకోవర్ చేసుకోవటం జరిగింది. ఇది చట్టబద్ధంగా జరగకపోవటంతో కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారని ఓ ఆర్మీ ఉద్యోగి మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఫేజ్-1 కొనుగోలుదారులంతా న్యాయపోరాటం దిశగా అడుగులు వేస్తున్నారు.

ఇక ఫేజ్-2 వంతు

తాజాగా ఫేజ్-2 కొనుగోలుదారులంతా ఒక్కొక్కరుగా బయట పడుతున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఎం.నాగ మురళీకృష్ణ, పెన్నా వీర వెంకట సుబ్బారావు, సురేశ్ వంగరు.. ఇలా అనేక మంది ముందే డబ్బు చెల్లించి మోసపోయారు. నాగమురళీకృష్ణ రూ.31.50 లక్షలతో పాటు కార్పస్ ఫండ్, ఎమినిటీస్ పేరుతో మరో రూ.5 లక్షలు చెల్లించారు. కానీ, రాకీ అవెన్యూస్ ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు. దీంతో కరోనా సమయంలో బాధితులంతా యాజమాన్యాన్ని నిలదీశారు. వారి నుంచి సరైన సమాధానాలు రాకపోవటంతో బాధితుడైన ఓ న్యాయవాది వినియోగదారుల కోర్టులో

మిగతా 6లో..

బయటకు తీసుకెళ్లండి

- వ్యాపారం ఎలా ఉంటుందో చూపిస్తా..
- ఏజెంట్లతో అద్విక ఆదిత్య మరో మాయ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఏజెంట్లంతా కలిసి తనను జైలు నుంచి బయటకు తీసుకురావాలని, అందుకయ్యే ఖర్చును వారే భరించాలని, బయటకు వచ్చాక రెట్టింపు స్థాయిలో ట్రేడింగ్ చేస్తానని అద్విక ట్రేడింగ్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ ఎండీ తాడేపల్లి శ్రీవెంకట ఆదిత్య చెబుతున్నాడు. అంతేకాదు.. బయటకు తీసుకురావడానికైన ఖర్చు, ఇంతకుముందు బకాయి ఉన్న డబ్బు మొత్తం కలిపి ఇచ్చేస్తానని మరోసారి నమ్మిస్తున్నాడు. పోలీసులు ఆదిత్యను విచారణ నిమిత్తం ఎన్టీఆర్ కాలనీలోని కార్యాలయానికి తీసుకొస్తున్నారని తెలిసి.. బాధితులు ఒక్కొక్కరుగా వస్తున్నారు. కొంతమంది ఏజెంట్లు, ఖాతాదారులు పోలీసులకు ఫిర్యాదు చేసి వెళ్లిపోతున్నారు. మరికొంతమంది తమకు న్యాయం జరగకపోతుందా.. అనే ఆశతో కార్యాలయం వద్దే పడిగాపులు కాస్తున్నారు. కార్యాలయం కింది అంతస్థులో పోలీసులు ఖాతాదారుల వద్ద ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ఏజెంట్ల నుంచి వాంగ్మూలం కూడా నమోదు చేస్తున్నారు. అక్కడే ఎదురుగా ఆదిత్య, అతడితో పాటు ట్రేడింగ్ కథను నడిపించిన కిరణ్ ఉంటున్నారు.

మిగతా 6లో..

పట్టిసీమ పరవళ్లు

స్విచ్ ఆన్ చేస్తున్న కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ గణేశ్, సాగునీటి సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల, చిత్రంలో మంత్రి నిమ్మల

ఎత్తిపోతల పథకం నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు

పోలవరం/ పామర్రు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి పరవళ్లు తొక్కింది. జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకట్రాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గురువారం పంప్‌హౌస్‌లో 8, 13, 17, 26, 33, 35 నెంబర్ల మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం పట్టిసీమ ఎత్తిపోతల మోడల్ హౌస్‌లో పట్టిసీమ డెలివరీ చానల్ నమూనా ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలించారు. తర్వాత మంత్రి తాడిపూడి ఎత్తిపోతల పథకాన్ని స్విచాన్ చేసి ప్రారంభించి పట్టిసీమ ఎత్తిపోతల పథకం డెలివరీ చానల్ వద్ద గోదావరి మాతకు చీరసారెలు సమర్పించారు. కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.13.56 లక్షల విలువైన స్టాంప్ పేపర్ల అపహరణ

- గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భారీ చోరీ

గన్నవరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు రూ.13.56 లక్షల విలువైన స్టాంపు పేపర్లను అపహరించుకుపోయారు. వివరాల్లోకి వెళితే.. గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు విధులు నిర్వర్తిస్తున్నారు. రోజూ మాదిరిగానే అక్కడ పనిచేసే ప్రైవేట్ వ్యక్తి ఖాజా రాత్రి 8.30 గంటలకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లాడు. గురువారం ఉదయం కార్యాలయం తాళాలు తీసేందుకు మరో ప్రైవేట్ వ్యక్తి హరి వచ్చాడు. మెయిన్ డోర్ తాళాలు పగులకొట్టి ఉండటంతో వెంటనే సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్‌కు సమాచారం ఇచ్చాడు. ఆయన వచ్చి కార్యాలయంలోకి వెళ్లి చూడగా, బీరువాను పగులకొట్టి అందులోని రూ.13,56,300 విలువచేసే స్టాంప్ పేపర్లు

మిగతా 6లో..

దుండగులు విరగ్గొట్టిన తలుపు గొళ్లెం

జాయింట్ ఆపరేషన్ నిర్వహించిన 'ఈగల్' టీమ్

రైల్వేస్టేషన్‌లో తనిఖీలు

యూపిక్స్ బకాయిలు రూ.60 కోట్లు

తేలుతున్న లెక్కలు

- విచారణలో పాల్గొంటున్న మూడు బృందాలు
- ఆస్తులపై క్రయవిక్రయాలు నిలుపుదల

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : యూపిక్స్ సినీ యానిమేషన్స్ స్కామ్‌లో ఖాతాదారులు చెల్లించాల్సిన బకాయిలు అంతా కలిపి రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్ల వరకు ఉండొచ్చని లెక్కలు తేలినట్టు తెలిసింది. మొత్తం లావాదేవీలన్నీ కలిపి రూ.502 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు జరిగినట్టు దర్యాప్తు బృందాలు గుర్తించారని సమాచారం. రూ.లక్ష తనకిస్తే ఏడాదిలో రూ.2 లక్షలు చేసి ఇస్తానని జనాన్ని నమ్మించి, రూ.కోట్లు పెట్టుబడులుగా స్వీకరించిన యూపిక్స్ సంస్థ అధినేత నిడుమోలు కిరణ్ బోర్డు తిప్పేసిన విషయం తెలిసిందే. దీనిపై సత్యనారాయణపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పల్నాడు జిల్లా

మిగతా 6లో..

అమ్మవారికి ఆషాఢ సారె సమర్పిస్తున్న భక్తబృందాలు

ఆడపడుచుకు ఆషాఢ సారె సమర్పణ

ఇంద్రకీలాద్రి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కనక దుర్గమ్మను ఇలవేల్పు, ఆడపడుచుగా భావిస్తూ ఆషాఢ సారె సమర్పణ చేసి మొక్కులు తీర్చుకోవడానికి గురువారం పెద్ద ఎత్తున భక్తబృందాలు తరలివచ్చాయి. ఆలయ ఉద్యోగులు వారికి స్వాగతం పలికారు. ఉచిత దర్శనం ఏర్పాటు చేశారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి తగ్గట్టుగా విస్తృత ఏర్పాట్లు, దేవస్థానం సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించినట్టు ఈవో తెలిపారు. అనంతరం మహామండపం 6వ అంతస్తులో భక్తులకు సామూహిక ఆశీర్వచనం, ఉచిత ప్రసాదం అందజేశారు.

ఈవోకు వెండి పట్టీలను అందజేస్తున్న దాతలు

దుర్గమ్మకు వెండి పట్టీలు కానుక

ఇంద్రకీలాద్రి: కనకదుర్గమ్మకు గురువారం హైదరాబాద్‌కు చెందిన హెచ్.శశికళ 285 గ్రాముల వెండి పట్టీల జతను కానుకగా ఆలయ ఈవో వీకే శీనానాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాత, కుటుంబీకులకు అధికారులు అమ్మవారి దర్శనం కల్పించారు. అధికారులు లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

డీజీపీని కలిసిన ఎంపీ కేశినేని చిన్ని

వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను గురువారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాదపూర్వకంగా కలిశారు. డీజీపీ ప్రధాన కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను ఎంపీ శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహూకరించారు. అనంతరం ఇరువురు కొద్దిసేపు రాష్ట్రంలోని శాంతి భద్రతలపై చర్చించుకున్నారు.

డీఈవోకు వినతిపత్రం అందచేస్తున్న యూటీఎఫ్ నేతలు

పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయండి

» డీఈవోకు యూటీఎఫ్ నేతల వినతి

మచిలీపట్నం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డీఈవో పీవీజే రామారావుకు గురువారం యూటీఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. డీఈవోను యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేపీ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి.కనకారావులు కలిసి ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో జూన్ 1నుంచి తరగతులు ప్రారంభమయ్యాయన్నారు. ఇటీవల పదోన్నతులు, బదిలీల్లో ఇంటర్ విద్యార్థులకు పాఠ్యబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారని, దీనివల్ల పాఠశాలల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఐచ్ఛిక సెలవులు వినియోగంపై సరైన క్లారిటీ ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం వర్తించే పాఠశాలలకు బియ్యాన్ని పాఠశాల పాయింట్‌కు చేర్చాలన్నారు.

పోలెండ్ కప్‌కు రాష్ట్ర క్రీడాకారులు

లబ్బీపేట(స్పోర్ట్స్), జూలై 3 (ఆంధ్రజ్యోతి): పోలండ్‌లో జరగనున్న 18వ పొలెండ్ కప్ అంతర్జాతీయ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్‌కు రాష్ట్రానికి చెందిన ఎన్. అనూష, ఎస్.ఆరోన్ రోనల్ డిన్‌హోలు ఎంపికైనట్టు ఏపీ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్‌కుమార్ తెలిపారు. టోర్నమెంట్‌లో భారత జట్టుకు వీరు ప్రాతినిధ్యం వహించనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరికి అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి వి.నీరజ తదితరులు అభినందనలు తెలిపారు.

యూపిక్స్ బకాయిలు రూ.60 కోట్లు

(5వ పేజీ తరువాయి)

నరసరావుపేటలోనూ కేసు నమోదైంది. ఈ స్కామ్‌లోని అన్ని వివరాలను బయటకు తీయడానికి పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ప్రత్యేక బృందాలను నియమించారు. నిందితుడి విచారణకు ఒక బృందాన్ని, బ్యాంకు ఖాతాల ద్వారా జరిగిన లావాదేవీల గుర్తింపునకు మరో బృందాన్ని, ఖాతాదారులను విచారణ చేయడానికి ఇంకో బృందాన్ని నియమించారు. ఇప్పటికే కిరణ్‌కు చెందిన బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారు. మోసం వెలుగులోకి వచ్చేసరికి ఖాతాదారులకు చెల్లించాల్సిన బకాయిలు యూపిక్స్‌లో రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారించారని తెలిసింది. కొంతమంది పెట్టుబడులు పెట్టాక తీసుకున్న కమీషన్ల గురించి సరైన వివరాలు ఇవ్వట్లేదని సమాచారం. పెట్టుబడులు, చెల్లింపులకు సంబంధించిన రశీదులను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేసిన పోలీసులు కిరణ్, అతడి కుటుంబ సభ్యుల పేర్ల మీద ఉన్న ఆస్తులపై ఎలాంటి క్రయవిక్రయాలు జరగకుండా అడ్డుకట్ట వేశారు. ఎక్కడెక్కడ ఆస్తులు ఉన్నాయో గుర్తించిన పోలీసులు ఆయా రిజిస్ట్రార్లకు లేఖలు రాశారు. ఆ ఆస్తులపై ఎలాంటి లావాదేవీలు చేయొద్దని స్పష్టం చేశారు. ఈ స్కామ్‌లో బాధితుల లెక్క భారీగానే కనిపిస్తోంది. కేసుల కంటే బాధితులకు న్యాయం చేయడమే ముఖ్యమని పోలీసులు భావిస్తున్నారు. కిరణ్ చెప్పినట్టు రూ.లక్షకు రెట్టింపుగా మరో రూ.లక్ష ఇవ్వలేమని భావించిన పోలీసులు పెట్టుబడిని ఖాతాదారుల చేతుల్లో పెడితే చాలని యోచిస్తున్నారు.

స్టాంప్ పేపర్ల అపహరణ

(5వ పేజీ తరువాయి)

అపహరించుకుపోయినట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు, సీఐలు శివప్రసాద్, గోవిందరాజు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ మూర్తి తదితరులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పరిశీలించారు. రూ.50 నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపర్లు 3,600, రూ.100 స్టాంప్ పేపర్లు 900, తోక బిళ్లలు రూ.50 విలువ చేసేవి 1,250, రూ.100 స్టాంప్‌లు 4,609 చోరీకి గురైనట్లు గుర్తించారు. సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని సీసీ కెమెరాలు ఆఫ్ చేసి ఉన్నట్టు గుర్తించారు. ఇప్పటికే ప్రైవేట్ వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

ఖాళీలు భర్తీ చేయరూ!

నగరంలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత వేధిస్తోంది. మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకంగా ఉన్న ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. స్పెషలిస్టులతో పాటు సిబ్బంది కొరతతో సేవలకు అంతరాయం ఏర్పడుతోంది. సమస్యను పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. సరిపడా సిబ్బంది లేకపోవడంతో ఒత్తిడి పెరిగి ఆ ప్రభావం రోగుల వైద్యంపై పడుతోంది.

» ఈఎస్ఐలో ఆస్పత్రిలో వైద్యుల కొరత
» తాత్కాలిక ఆసుపత్రితో పెరిగిన ఓపీ
» ఒత్తిడిలో వైద్యులు, రోగుల పడిగాపులు
» కొత్త భవనం నిర్మించాలని వినతులు?
» మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో తాత్కాలిక ఆసుపత్రి పనులు వేగం

ఈఎస్ఐ ఆసుపత్రి

(విజయవాడ, ఆంధ్రజ్యోతి)

రాజధాని చెంతన విజయవాడ నగరంలో మెరుగైన వైద్యం అందుతుందనే ఆశతో ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి పేద రోగులు అధిక సంఖ్యలో ఇఎస్ఐ ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు. తాత్కాలిక ఆసుపత్రి ఏర్పాటుతో కూడా రోగుల తాకిడి మరింత పెరిగింది. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా ఉన్న వారిపైనే అధిక ఒత్తిడి పడుతోంది. రోగులకు కాలయాపన తప్పడం లేదు. కొన్ని విభాగాలకు అసలు వైద్యులే లేరు. గతంలో పాత ఆసుపత్రిలో నెలకు నాలుగు నుంచి ఐదువేల ఓపీ సేవలు నమోదయ్యేవి. తాత్కాలిక ఆసుపత్రి ప్రారంభమైన నాటినుంచి రోజూ 350 నుంచి 500, నెలకు సుమారు 9 వేల పైనే ఓపీలు నమోదవుతున్నాయి. రోగుల తాకిడికి అనుగుణంగా వైద్యసేవలు అందించాలంటే ఆసుపత్రికి కేటాయించిన వైద్యులు, సిబ్బంది (159) మంది ఉండాల్సిందే. ప్రస్తుతం వీరిలో సగంమంది కూడా (83 ఖాళీలు ఉన్నాయి) లేకపోవడంతో ఉన్నవారితోనే నెట్టుకురావాల్సిన పరిస్థితి.

● ఆసుపత్రిలో ప్రస్తుతం జనరల్ మెడిసిన్, సాధారణ శస్త్రచికిత్స, గైనిక్, ఎముకులు, చిన్నపిల్లల విభాగం, ఊపిరితిత్తుల విభాగాలకు మాత్రమే చికిత్స అందిస్తారు. చెవి, ముక్కు, కంటి, గొంతు, చర్మం, మానసిక రుగ్మతల విభాగాలకు సిబ్బందిని ఆసుపత్రికి కేటాయించకపోవడంతో ఇతర విభాగాల్లో పీజీలు చేసినవారితో నెట్టుకొస్తున్నారు. ఇప్పటికైనా ఈఎస్ఐ నూతన నిబంధనల ప్రకారం వైద్యులను క్రమబద్ధీకరించాలని ఆసుపత్రి వర్గాలు కోరుతున్నాయి.

30 నుంచి 100 పడకల ఏర్పాటు

తాత్కాలిక ఆసుపత్రిని 30 పడకలతో ప్రభుత్వం నిర్మించినా.. రోగుల తాకిడితో ప్రస్తుతం 100 పడకల ఆసుపత్రిగా మార్పు చేస్తున్నారు. ఇటీవల ఇక్కడి నుంచి కొంతమంది వైద్యులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. వారి స్థానంలో కొత్త వారిని నియమించలేదు. సిబ్బంది కొరత, తాత్కాలిక ఆసుపత్రి కావడంతో ఇక్కడికి వచ్చే రోగులను 15 నుంచి 20 శాతం మందిని స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు.

● ఆసుపత్రిలో ఈఎస్ఐ కార్డుదారులు వైద్యం చేయించుకోవడం వల్ల ఆరోగ్య శ్రీ పథకంపై భారం తగ్గుతుంది. గరిష్ఠంగా రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యఖర్చులు భరిస్తున్నాయి. రాష్ట్రంలో నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులు ఉండగా వాటిలో ప్రధానమైనది విజయవాడ ఆసుపత్రి. ఆసుపత్రుల నిర్మాణం వేతనాలు, వైద్యఖర్చుల్లో కేంద్రం ఎనిమిదింట ఏడు వాటాలు భరిస్తుంది. కేవలం ఒక వాటా మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. ఈఎస్ఐ ఆసుపత్రుల అభివృద్ధికి సహకరిస్తే ప్రభుత్వంపై అధిక భారాన్ని తగ్గించుకోవచ్చు.

300 పడకలతో కొత్త భవనం నిర్మించాలి

నగరంలో 1968లో 30 పడకలతో ఈఎస్ఐ ఆసుపత్రిని ప్రారంభమై క్రమంగా 110 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందింది. అప్పటి నుంచి కేటాయించిన సిబ్బందితోనే ఆసుపత్రిలో వైద్య సేవలందుతున్నాయి. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న భవన సముదాయంలో 300 పడకలతో కొత్త భవనాన్ని నిర్మించి దానికనుగుణంగా సిబ్బందిని నియమిస్తే మరింత మెరుగైన వైద్యం అందించవచ్చు. ఆసుపత్రిలో వైద్యుల సంఖ్య క్రమంగా తగ్గుతుంటే రోగుల తాకిడి పెరుగుతోంది. నూతన భవనం త్వరగా పూర్తి చేయడంతో పాటు ఇప్పటికే కేటాయించిన పూర్తి సిబ్బందిని నియమిస్తే మెరుగైన వైద్యసేవలు అందించవచ్చని ఆసుపత్రి వర్గాలు పేర్కొంటున్నాయి.

మంత్రి చొరవతో పనులు వేగవంతం..

ఆసుపత్రి స్థలంలో తాత్కాలిక భవన నిర్మాణం ప్రారంభించినప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ కాలంలో పనులు నత్తనడకన సాగాయి. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఆస్పత్రి సిబ్బంది వినతులు సమర్పించారు. మంత్రి సానుకూలంగా స్పందించడంతో నిర్మాణ పనులు వేగవంతమయ్యాయని సూపరిండెంటెండ్ జ్యోతి పేర్కొన్నారు. అధికారులు స్పందించి ఆసుపత్రి నిర్మాణంతో పాటు వైద్యుల కొరత తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

పోతేపల్లి అభివృద్ధి, ఇండస్ట్రియల్ పార్కు నిర్మిస్తాం

» గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల పనులు
» సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి రవీంద్ర

పాఠశాల సందర్శనలో భాగంగా విద్యార్థినులతో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పోతేపల్లి జ్యూయలరీ పార్కు అభివృద్ధితో పాటు మరో ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి మచిలీపట్నంను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బందరు మండలం పోతేపల్లి గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంత్రి గురువారం ఇంటింటికి పర్యటించారు. గ్రామాభివృద్ధిపై సమీక్షించారు. పాఠశాల సందర్శనలో భాగంగా మధ్యాహ్న భోజన పథకం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీపై మంత్రి ఆరా తీశారు. కొందరు విద్యార్థులకు తల్లికి వందనం పడలేదని చెప్పడంతో వెంటనే మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు, మురుగునీరు సమస్యపై గ్రామస్థులు మంత్రికి ఫిర్యాదు చేశారు. పోతేపల్లి జ్యూయలరీ పార్కులో కార్మికుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. పార్కులో సమస్యలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, ఎమ్మార్వో నాగభూషణం, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, కాగిత వెంకటేశ్వరరావు, తలారి సోమశేఖర్, శ్రీపతి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్‌పైనే చంద్రబాబు దృష్టి

- ఎంపీ కేశినేని శివనాథ్

మోడల్ కాలనీలో ప్రజలకు కరపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్

కంచికచర్ల రూరల్ : రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించే ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మోడల్ కాలనీలో ఆయన గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొని సంక్షేమ పథకాల కరపత్రాలను పంచారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అన్ని ప్రజలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోగంటి బాబు, నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల్లో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి

» సమస్యల పరిష్కారానికి 8 నుంచి 21 వరకు నిరసనలు
» ప్రభుత్వం స్పందించకుంటే 21న చలో విద్యుత్ సౌధ
» ఏఐటీయూసీ అనుబంధ సంఘాల హెచ్చరిక

ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న నేతలు

గాంధీనగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వీరి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ రంగంలోని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడారు. ఏళ్లు గడుస్తున్నా వీరి సమస్యలు పరిష్కరించడంలో అధికార యంత్రాంగం విఫలమైందన్నారు. విద్యుత్ సంస్థల్లో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8 నుంచి 21 వరకు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే 21న విద్యుత్ ఉద్యోగులు, కార్మికులతో 'చలో విద్యుత్ సౌధ' కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. నూతన సర్వీస్ రూల్స్ రద్దు చేసి, పాత సర్వీస్ రూల్స్ ప్రకారం ఏఎల్ఎం ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.రామలింగారెడ్డి, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.మల్లికార్జునరెడ్డి, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.బాలకాశీ, మీటర్ రీడర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హజరత్‌వలీ పాల్గొన్నారు.

కట్టలేరుపై వంతెనకు త్వరలో టెండర్లు!

» ఎమ్మెల్యే కొలికపూడి

తిరువూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టలేరు వాగుపై రూ.30 కోట్లతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి పాలనాపరమైన అనుమతులు వచ్చినట్టు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మరో నెలలో బ్రిడ్జికి సంబంధించి నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉండే ఈ రహదారిలో వినగడప వద్ద బ్రిడ్జి లేకపోవడంతో రాకపోలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ కృషి ఫలితంగా వంతెన నిర్మాణానికి తొలిఅడుగు పడిందన్నారు. త్వరలో టెండర్లు పిలిచే అవకాశం ఉందన్నారు. వచ్చే వేసవి నాటికి బ్రిడ్జి వినియోగంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కొనసాగిన వైద్య విద్యార్థుల ఆందోళన

» వర్సిటీ ఎదుట బైఠాయింపు, కౌన్సిల్ చైర్మన్ కారు అడ్డగింత.. అడ్డుకున్న పోలీసులు

ధర్నాచౌక్ వద్ద ఆందోళన చేస్తున్న వైద్య విద్యార్థులు

విజయవాడ, జూలై 3(ఆంధ్రజ్యోతి) : ఇంటర్న్‌షిప్ విషయంలో న్యాయం చేసి సర్టిఫికెట్లకు రిజిస్ట్రేషన్ చేయాలని ఆందోళన చేస్తున్న విదేశాల్లో వైద్యవిద్యను పూర్తిచేసిన అభ్యర్థులు ఆందోళన తీవ్రతరం చేశారు. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ వాహనాన్ని హెల్త్ వర్సిటీ వద్ద అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన యువతీ యువకులు ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వద్ద నిరసన తెలుపుతున్నారు. పోలీసుల సూచనలతో ధర్నాను ధర్నాచౌక్‌కు మార్చుచేశారు. గురువారం మధ్యాహ్నం వరకు అక్కడ ధర్నా చేసిన నిరసనకారులు ఒక్కసారిగా వర్సిటీ లోపలకు వెళ్లే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ కారును గేటు వద్ద అడ్డుకున్నారు. పోలీసులు నిరసనకారులను అరెస్టు చేసి ఎంజీ రోడ్డులో ఉన్న ఏఆర్ గ్రౌండ్స్‌కు తరలించారు. వారికి వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్, ఎస్ఎఫ్ ఐరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, ఏబీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపి మద్దతు ప్రకటించారు. యువ వైద్యులను, విద్యార్థి నేతలను వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబురావు, జి.కోటేశ్వరరావు పరామర్శించారు.

భలే మంచి గిరాకీ

(5వ పేజీ తరువాయి)

కేసు వేశారు. దీనిపై నాన్ బెయిల్‌బుల్ వారెంట్ కూడా జారీ అయింది. అయినా ఇప్పటి వరకు రాకీ అవెన్యూస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోలేదు.

రెరాను ఆశ్రయించిన బాధితులు

తమకు జరిగిన మోసంపై ఫేజ్-2 కొనుగోలుదారులు రెరాకు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు భూములను ఎవరికీ అమ్మకుండా, ఎవరూ కొనకుండా రెరా స్టే విధించింది. బాధితులందరికీ డబ్బు చెల్లించే వరకు ఇది కొనసాగుతుంది. అయితే ఈ కేసును రెరా తేల్చకుండా సాగదీయటం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాకీ అవెన్యూస్ తరఫున ప్రతిసారీ ఓ కొత్త లాయర్ విచారణకు వస్తూ గడువులు కోరటంతో రెరా అధికారులు ఏమాత్రం ఆలోచించకుండా గడువులుఇస్తూ కేసును సాగదీస్తున్నారు.

ఫేజ్-2 రాకీ ఆధీనంలోనే..

చంద్రిక అయోధ్య ఫేజ్-1ను రాకీ అవెన్యూస్ నుంచి వంశీ అనుచరుడు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఫేజ్-2 మాత్రం రాకీ అవెన్యూస్ ఆధీనంలోనే ఉన్నట్టు తెలుస్తోంది.

కేసు వివరాలు తెలుపుతున్న ఏసీపీ ప్రసాదరావు

హత్యకేసులో నిందితుల అరెస్టు

తిరువూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఎ.కొండూరు మండలం కొత్తరేపూడి శివారులో జరిగిన హత్య కేసులో నిందితులైన ఆదూరు చార్లెస్, బత్తుల కుమారిలను అరెస్టు చేసినట్టు ఏసీపీ వై.ప్రసాదరావు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తూర్పు మాధవరానికి చెందిన చార్లెస్, కూరపురాజుపర్వకు చెందిన బత్తుల కుమారి మధ్య దీర్ఘకాలంగా వివాహేతర సంబంధం నడుస్తోంది. ఇటీవల భవన నిర్మాణ కార్మికుడైన కోటా రామారావు కుమారిని లైంగికంగా వేధిస్తున్నాడు. దీంతో అతడి అడ్డుతొలగించేందుకు గతనెల 26న రామారావును కుమారి పాతరేపూడి ఎన్ఎస్పీ కాలవ సమీపంలోని మామిడి తోటలోకి తీసుకువెళ్లగా, అక్కడే కాపుకాసిన చార్లెస్ కర్రతో దాడి చేసి రామారావును హత్యచేసినట్టు తెలిపారు. నిందితుల్ని ఎ.కొండూరు బుధవారం సాయంత్రం అరెస్టు చేసినట్టు ఏసీపీ వివరించారు.

జగ్గయ్యపేట పూర్వ ఎస్ఐ, మరో ఇద్దరిపై కేసు నమోదు

జగ్గయ్యపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో సత్యనారాయణపురంలోని ఆంజనేయస్వామి ఆలయ అర్చకుడు గండికోట శ్రావణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కోర్టు ఉత్తర్వులతో జగ్గయ్యపేట పూర్వ ఎస్ఐ బీవీ రామారావుతో పాటు, ఆనందసాయి ఆలయ కమిటీ చైర్మన్ నకిరికంటి శ్రీనివాసరావు, విజయవాడకు చెందిన వీఎన్‌వీ సూర్యదత్‌లపై జగ్గయ్యపేట ఎస్ఐ జి.రాజు కేసు నమోదుచేశారు. దేవస్థానం వ్యవహారాలు, వివాదాలపై నాడు ఎస్ఐగా ఉన్న రామారావు సక్రమంగా స్పందించక నిందితులతో కుమ్మక్కయ్యారని చేసిన అభియోగంపై కోర్టు విచారణ అనంతరంపై వారిపై కేసు నమోదు చేయాలని జగ్గయ్యపేట కోర్టు బుధవారం ఇచ్చిన ఆదేశాల మేరకు ఎస్ఐ రాజు కేసు నమోదు చేశారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ(ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్‌గా వై.శంకర్ నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

దాటేస్తున్నారు

(5వ పేజీ తరువాయి)

ఇలాంటి పార్టీల్లో మద్యం తాగి ఇళ్లకు వెళ్లే అవకాశం ఉండటంతో ప్రతి శనివారం రాత్రి పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తారు. మద్యం మత్తులో వాహనాలు నడిపేవారి సంఖ్య పెరుగుతుండటంతో ఈ తనిఖీలను విస్తృతం చేశారు.

సాధారణ స్థాయికి దాటేసి..

నిబంధనల ప్రకారం శరీరంలో మత్తుశాతం 33 మిల్లీగ్రాములు ఉండాలి. బ్రీత్ ఎనలైజర్‌ను ఊదినప్పుడు రీడింగ్ 33/100 మిల్లీగ్రాములు ఉంటే కేసు నమోదుకు అవకాశం ఉండదు. ప్రస్తుతం భారీ వాహనాలను నడుపుతున్న డ్రైవర్ల మద్యం రీడింగ్ భారీగా ఉంటోంది. 151.9/100 ఎంజీ వరకూ వెళ్లిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. ఇలా వాహనాలను నడపడం వల్ల డ్రైవర్లే కాకుండా, ప్రయాణికుల ప్రాణాలు కూడా ప్రమాదంలోకి చేరుతున్నాయి. ఇక విద్యాసంస్థల బస్సుల్లో డ్రైవర్లుగా పనిచేస్తున్న వారిపై ఆయా యాజమాన్యాలు ఎలాంటి పర్యవేక్షణ చేయట్లేదు. వరుసగా విద్యాసంస్థల బస్సుల డ్రైవర్లు మద్యం మత్తులో డ్రైవ్ చేస్తున్న విషయాలు బయట పడటంతో తల్లిదండ్రులు కలవరపడుతున్నారు. ట్రావెల్ బస్సు డ్రైవర్ల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. టికెట్ల రూపంలో వేలాది రూపాయలు వసూలు చేసే ట్రావెల్స్ సంస్థలు ప్రయాణికుల ప్రాణాల రక్షణను నిషాకు వదిలేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

బయటకు తీసుకెళ్లండి

(5వ పేజీ తరువాయి)

తమను ఎందుకిలా చేశావని ఏజెంట్లు ఆదిత్యను ప్రశ్నిస్తున్నారు. విచారణలో పోలీసులకు ఎలాంటి వివరాలు వెల్లడించని ఆదిత్య ఏజెంట్లకు మాత్రం మరో ఆశను కల్పిస్తున్నాడు.

కోర్టు మెట్లెక్కుతున్న ఏజెంట్లు

అద్విక కేసులో పోలీసులు విచారణను అన్ని విధాలా ముందుకు తీసుకెళ్తుండటంతో భారీగా ఆదాయాన్ని అందుకున్న ఏజెంట్లు కొత్త ఎత్తులు వేస్తున్నారు. కేసులో వారిని నిందితులుగా చేరుస్తారని ముందే భావించి న్యాయస్థానం మెట్లెక్కుతున్నారు. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. భవానీపురంలో ఉన్న ఏజెంట్ ఇదే పనిచేశాడు. అతడిని చూసి మరికొంతమంది ముందస్తు బెయిల్, కేసును కొట్టేయాలని పిటిషన్లు దాఖలు చేస్తుండటం గమనార్హం. ఆదిత్య రికార్డులను మాయం చేయడంతో ఏజెంట్ల లెక్కలను సేకరించిన పోలీసులు వారందరినీ అద్విక కార్యాలయానికి పిలిపిస్తున్న విషయం తెలిసిందే. ఒక్కో ఏజెంట్ ఎంత మొత్తంలో పెట్టుబడి పెట్టారు, ఎంతమందితో ఎంతెంత డిపాజిట్ చేయించారు.. అనే వివరాలు తెలుసుకుంటున్నారు. కమీషన్లు, వడ్డీ రూపంలో ఎంత మొత్తంలో తీసుకున్నారన్న లెక్కలు తేలుస్తున్నారు. ఇవన్నీ కొలిక్కి వచ్చాకే బాధితులకు న్యాయం చేయగలమన్న భావనలో పోలీసులు ఉన్నారు. ఇప్పటి వరకు పోలీసులను ఆశ్రయించిన బాధితుల సంఖ్య 100 దాటింది. కొంతమంది ఏజెంట్లు రూ.లక్ష పెట్టుబడి పెట్టి దానికి రెట్టింపుగా కమీషన్ల రూపంలో తీసుకున్నట్టు పోలీసులు గుర్తించారు.

దొరలే..!

(5వ పేజీ తరువాయి)

రిక్వెస్టు పెట్టుకున్నాడు. దీంతో ఆయనకు కూడా సీనియర్ ఉద్యోగులకు కల్పించాల్సిన పీఎన్‌బీఎస్‌లోనే పోస్టింగ్ ఇచ్చారు. ఇక్కడ కూడా ఆయన టీఐ-3 బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. భారీ ఎత్తున ముడుపులపర్వం నడవటం వల్లే పీఎన్‌బీఎస్‌లో పోస్టింగ్‌తో పాటు పాత బాధ్యతలే అప్పగించారు. ఇలా ఇటీవల కాలంలో వివిధ డిపోల పరిధిలో చేసిన పలువురికి పీఎన్‌బీఎస్‌లో పోస్టింగ్‌లు ఇస్తున్నారు. ఫలితంగా పీఎన్‌బీఎస్‌లో పోస్టింగ్‌ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సీనియర్ ఉద్యోగులు, మెడికల్ గ్రౌండ్స్‌లో పోస్టింగ్‌లు కోరుకున్నవారు ఇబ్బంది పడుతున్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	102,110, 121
చికెన్ విత్ స్కిన్	194
చికెన్ స్కిన్‌లెస్	204

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

ఐటీఐలో అడ్మిషన్లకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ

భారతీనగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 2025-26/27 విద్యా సంవత్సరానికి రెండో విడత అడ్మిషన్స్ పొందడానికి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తామని ఐటీఐ ప్రధానాధికారి, కన్వీనర్ ఎం.కనకారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఐటీఐ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్ సైట్ ద్వారా ఈ నెల 15లోగా దరఖాస్తులను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. 8వతరగతి, పదో తరగతి ఉత్తీర్ణులయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 0866-2475575, 9490639639, 7780429468 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అభివృద్ధి, సంక్షేమం కూటమి లక్ష్యం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ దేవినేని అపర్ణ

పటమట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నాయకులను ప్రజలు వారి కుటుంబ సభ్యుల మాదిరిగా ఇంట్లోకి ఆహ్వానించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. గురువారం 12వ డివిజన్‌లోని అశోక్‌నగర్, రఘుగార్డెన్స్ రోడ్డులో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కుటుంబ సాధికార సారథిగా ఉన్న ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. 287 బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో చేసిన రాష్ట్ర అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి లక్ష్యమన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులతో స్వయంగా పది నిమిషాలు మాట్లాడటం వల్ల వారితో మంచి సంబంధం ఏర్పడి మమేకం అవుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ సాయిబాబు, యలమంచలి రవీంద్ర, ఖలీఫ్, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ కాలనీలో..

భారతీనగర్: రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని 10వ డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు-ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 10వ డివిజన్‌లోని పోస్టల్ కాలనీలో గురువారం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవినేని అపర్ణ డివిజన్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జయప్రకాష్, జగన్మోహన్‌రావు, చలసాని వాసు, దర్శిత్ పాల్గొన్నారు.

యువత పోటీతత్వం అలవర్చుకోవాలి

ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి

గుణదల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బాల్యదశ నుంచే ప్రతి ఒక్కరూ లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె .భాగ్యలక్ష్మి హితవు పలికారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం పవర్ స్కిల్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత బాల్యదశ నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలని ఓటమిని పట్టుదలగా తీసుకుని లక్ష్య సాధనపై దృష్టిపెడితే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. విద్యతోపాటు స్కిల్స్ డవలప్‌పై దృష్టి సారించాలన్నారు. మురళీకృష్ణ ట్రస్ట్ డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ స్ట్రీట్ టు స్కూల్..స్కూల్ టు స్కిల్ అనే నినాదంతో పేద విద్యార్థులకు ఉచితంగా నైపుణ్య శిక్షణను రోజుకు రెండుగంటల పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. అధ్యాపకులు ఇమ్రాన్‌ఖాన్, బ్రహ్మయ్య, రాజ్యలక్ష్మి, నవీనా, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

వారాహి మాతగా కాళీమాత

● నేడు పూర్ణాహుతితో నవరాత్రుల ముగింపు

కృష్ణలంక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): త్రిశక్తిపీఠంలోని కాళీమాత అమ్మవారు ఎనిమిదవ రోజున భక్తులకు వారాహి మాతగా దర్శనమిచ్చింది. గత నెల 26 నుంచి జూలై 4 వరకు వారాహి నవరాత్రులను కాళీమాత ఆలయంలో నిర్వహిస్తున్నారు. తొమ్మిదవ రోజైన శుక్రవారం వారాహి హోమం నిర్వహించిన అనంతరం పూర్ణాహుతి సమర్పించి ముగింపు పలకనున్నారు. గురువారం ఆలయ ఆధ్యాత్మిక సలహాదారు భారతుల విజయ్‌కిరణ్ దంపతులు సమర్పించిన ప్రత్యేక పట్టుచీరలో అమ్మవారిని అలంకరించారు. అమ్మవారికి పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం హోమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు రిజర్వేషన్ కల్పించాలి

● ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి

వరుణ్ చౌదరికి ఘనంగా వీడ్కోలు పలికిన వేముల శ్రీనివాస్ తదితరులు

కృష్ణలంక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దేశంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు రిజర్వేషన్ కల్పించాలని, నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో 'హమ్ బద్లెంగే' ప్రచారం దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందని ఆయన తెలిపారు. అగ్నిపథ్ స్కీంను రద్దు చేయాలని, పేపర్ లీక్‌లను అరికట్టాలని, నీట్ పరీక్షా విధానాన్ని రద్దు చేయాలని, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని, దేశంలోని అన్ని యూనివర్సిటీలలో, కళాశాలల్లో విద్యార్థి ఎన్నికలు జరిపించాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గురువారం పర్యటనలో భాగంగా గుంటూరు నగరంలోని పలు కళాశాల విద్యార్థులతో ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్‌చౌదరి, రాష్ట్ర అధ్యక్షుడు నాగమధు యాదవ్, జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జి రాజీవ్‌గాంధీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు కరీం, మాజీ ఎమ్మెల్యే ఎస్‌కె మస్తాన్‌వలి పాల్గొన్నారు. అనంతరం వరుణ్ చౌదరికి గన్నవరం ఎయిర్ పోర్టులో నాయకులందరూ వీడ్కోలు పలికారు.

ఇరుకు వంతెన.. వాహనదారుల అవస్థలు

ఇరుకుగా మారిన కనకదుర్గానగర్ వంతెన

భారతీనగర్, ఆంధ్రజ్యోతి: ఇరుకుగా మారిన కనకదుర్గానగర్ వంతెనతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఏలూరు జాతీయ రహదారి, సర్వీస్ రోడ్డుపై నిత్యం వాహనాలతో రద్దీ ఎక్కువగా ఉండడంతో కనకదుర్గానగర్ రోడ్డు ప్రత్యామ్నాయంగా మారింది. వాహనదారులు బల్లెం వారి వీధిలో గుండా బాయినబాజ్జీ రోడ్డులో ప్రవేశించి హైటెన్షన్ రోడ్డు, కనకదుర్గానగర్ మెయిన్ రోడ్డులో చేరుకుంటారు. ఇక్కడ నుంచి మహానాడు రోడ్డు, ఆటోనగర్, భారతీనగర్, గురునానక్, పటమట, బందర్ రోడ్డుకు వెళ్లే వాహనదారులు కనకదుర్గానగర్ మెయిన్ రోడ్డును ఉపయోగిస్తున్నారు. దీంతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ఈరోడ్డుకి వెళ్లే మొదట్లో పంట కాల్వ డ్రెయిన్‌పై నిర్మించిన వంతెన ఇరుకుగా మారింది. వాహనాల రద్దీకి ఇక్కడ తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి తమ సమస్య గుర్తించి వంతెనను వెడల్పు చేయాలని స్థానిక పెద్దలు, వాహనదారులు కోరుతున్నారు.

బీఎస్ఎన్ఎల్ ఫోన్ బకాయిలు రేపటిలోగా చెల్లించాలి

గుణదల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బీఎస్ఎన్ఎల్ ఫోన్ బకాయిలు ఉండి కోర్టు లావాదేవీలు పెండింగ్‌లో ఉన్న వినియోగదారులు వారి బకాయిలు ఈనెల 5లోగా చెల్లించుకునే సౌలభ్యం కల్పించినట్లు విజయవాడ బీఎస్ఎన్ఎల్ బిజినెస్ ఏరియా ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ ఎల్.శ్రీను తెలిపారు. కోర్టు వివాదాల్లో ఉన్న ఫోన్ వ్యవహారాల విషయమై విజయవాడ, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం, నూజివీడు, మచిలీపట్నం, కైకలూరు, గుడివాడ, అవనిగడ్డ, ఉయ్యూరు, గన్నవరం కోర్టుల్లో ఈనెల 5న నేషనల్ లోక్ అదాలత్ జరగనుందని చెప్పారు. ఈనెల 5లోగా సదరు వినియోగదారులు వారి బకాయిలను వడ్డీలేకుండా చెల్లించే సౌలభ్యం కల్పించినట్లు తెలిపారు. జఠిలమైన సమస్యల విషయంలో రాయితీకూడా ఇచ్చే ఆలోచన ఉందన్నారు. మరిన్ని వివరాలకు 0866-244426 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు. బకాయిలు చెల్లించిన వారి సర్వీసులను తిరిగి పునరుద్ధరించనున్నట్లు తెలిపారు.

స్మార్ట్ స్ట్రీట్‌లో స్టాల్స్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

కార్పొరేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): భవానీపురం, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులో ఎన్‌యూఎల్‌ఎం-2.0 పైలెట్ ప్రాజెక్ట్ క్రింద స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటుకు టౌన్ వెండింగ్ కమిటీ తీర్మానించిందని, ఆసక్తిగల వీధి వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని వీఎంసీ యూసీడీ విభాగం ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.వెంకట నారాయణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీధి వ్యాపారుల జీవనోపాధి, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 40 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ నెల7నుంచి 11 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 16, 17 తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి టౌన్ వెండింగ్ కమిటీ (టీవీసీ) ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు 16సంవత్సరాలు పైబడిన వారు అర్హులన్నారు. వీధి వ్యాపారులుగా విజయవాడ నగరపాలక సంస్థలో నమోదు అయ్యి ఉండాలన్నారు. ఆధార్, రేషన్, పాన్ కార్డులతోపాటు బ్యాంకు పాస్ బుక్, మూడు ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కచ్చితత్వంతో సర్వే పూర్తి చేయండి

● రెవెన్యూ సిబ్బందితో డిప్యూటీ కమిషనర్ సృజన సమీక్ష

మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ జీ. సృజన

కార్పొరేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగరంలో జరుగుతున్న సర్వేను కచ్చితత్వంతో పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన సిబ్బందిని ఆదేశించారు. సర్వేపై గురువారం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో రెవెన్యూ సిబ్బందితో డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ జి.సృజన మాట్లాడుతూ ఖాళీ స్థలాలు, అలాగే ఉన్నాయా? ఇళ్ల నిర్మాణం జరిగిందా? ఒకవేళ ఇళ్లు నిర్మిస్తే ఖాళీ స్థలాల పన్నును ఇంటి పన్నుకి మార్చాలని అధికారులను ఆదేశించారు. అదనంగా గదులు, ఫ్లోర్లు నిర్మిస్తే దానికి తగినట్టుగా పన్ను సవరించాలన్నారు. అడ్మిన్ సెక్రటరీలు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి కచ్చితంగా ఈ సర్వేను పూర్తి చేయాలని సృజన ఆదేశించారు. ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలన్నారు. పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్లు హెలెన్, బి.శ్రీనివాసరావు, ఏయూబీ శర్మ, రెవెన్యూ ఆఫీసర్లు, ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

డమ్మీ ఊడిపోయి వృథాగా పోతున్న నీరు

డమ్మీ బిగించరూ

ప్రభుత్వాసుపత్రి, ఆంధ్రజ్యోతి: రెండో డివిజన్ మాచవరం కార్మికనగర్ కొండపై 32-40/1-95 నంబరు ఇంటి ముందు (బత్తాయి చెట్టు సందులో) గత కొంతకాలంగా నీటి పైపు డమ్మీ ఊడిపోయి నీరు వృథాగా పోతుంది. నీరు మెట్లపై కారుతుండడంతో అవి పాకుడు పట్టి ప్రమాదభరితంగా మారాయి. పిల్లలు, పెద్దలు పాకుడుపై నడిచి జారి కింద పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపుకు డమ్మీ వేయించాలని పలువురు కోరుతున్నారు.

పుట్టరోడ్డు సాయినగర్ చివర ఓపెన్ డ్రెయినేజీ

ప్రమాదకరంగా ఓపెన్ డ్రెయినేజీ

మెష్‌లు ఏర్పాటు చేయాలి

రామలింగేశ్వరనగర్,ఆంధ్రజ్యోతి: పుట్టరోడ్డు సాయినగర్ చివర అపార్టుమెంటు వద్ద ఓపెన్ డ్రెయినేజీ ప్రమాదకరంగా ఉంది. ఒక పక్క రోడ్డు మరో పక్క అపార్టుమెంటు ఖాళీ స్థలం ఉండడంతో చిన్న పిల్లలు ఆడుకుంటూ డ్రెయినేజీ కాల్వలో పడే ప్రమాదముంది. ఓపెన్ డ్రెయినేజీపై మెష్‌లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వైద్య విద్యార్థులకు తక్షణమే పీఆర్ ఇవ్వాలి

పలు విద్యార్థి సంఘాల నేతలు

నిరసనలో పాల్గొన్న విద్యార్థి సంఘాల నేతలు

ధర్నాచౌక్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకున్న తమకు పీఆర్ లు ఇవ్వాలని స్థానిక ధర్నా చౌక్‌లో విద్యార్థులు చేస్తు న్న నిరసనకు మద్దతుగా గురువారం పలు విద్యార్థి సంఘాల నేతలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల రిజిస్ట్రార్ వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. విద్యార్థుల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పదించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులే స్వయంగా వెళ్లి మా సమస్యను పరిష్కరించమని ఎన్‌ఎంసీని కోరగా విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించి పీఆర్‌లు ఇవ్వొచ్చని మెయిల్ ద్వారా రిజిస్ట్రార్ రమేష్‌కు పంపడం జరిగిందన్నారు. రిజిస్ట్రార్ తన వ్యక్తిగత నిర్ణయాలు ఏపీఎంసీలో అమలు చేయడం వల్ల ఎఫ్ఎంజీ విద్యార్థుల జీవితాలు నాశనం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట గోపి, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్, వైసీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.రవిచంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

9వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

ధర్నాచౌక్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జీతాలపెంపు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నగరకమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం తొమ్మిదో రోజుకు చేరింది. ధర్నాచౌక్‌లో కార్మికులు వేపాకులు కట్టుకుని, మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షుడు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ చర్చల పేరుతో కాలయాపన చేయకుండా జీతాల పెంపునకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జ్యోతిబసు, స్టీఫెన్‌బాబు, టి.ప్రవీణ్ పాల్గొన్నారు.

నకిలీ టోకెన్‌తో క్లోక్‌రూమ్‌లో లగేజీ అపహరణ

వన్‌టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నకిలీ టోకెన్‌తో దుర్గగుడి క్లోక్‌రూమ్‌లో భద్రపరచిన బ్యాగ్‌ను దొంగిలించిన వ్యక్తిపై గురువారం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. గుంటూరు జిల్లా తాడేపల్లి ప్రకాష్‌నగర్‌కు చెందిన గున్నపురెడ్డి నాగేశ్వరరావు దుర్గగుడి మహామండపం వద్ద ఉన్న క్లోక్ రూమ్‌లో పనిచేస్తు న్నాడు. గత నెల 30న వంశీకృష్ణ అనే భక్తుడు బ్యాగ్ ఇచ్చి టోకెన్ తీసుకుని అమ్మవారి దర్శనానికి వెళ్లాడు. నాగేశ్వరరావు బ్యాగ్‌ను డీ3 ర్యాక్‌లో భద్రపరిచాడు. మరో వ్యక్తి వచ్చి టోకెన్ చూపించి బ్యాగ్ తీసుకుని వెళ్లాడు. దర్శనం అనంతరం వంశీకృష్ణ తన బ్యాగ్ ఇవ్వమని టోకెన్ ఇచ్చాడు. అప్పటికే నకిలీ టోకెన్‌తో బ్యాగును అపహరించడంతో నాగేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బ్యాగులో మొబైల్, నగదుతోపాటు బీమా పేపర్స్ ఉన్నాయని బాధితుడు తెలిపాడు.

కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్రం

9న సమ్మెను జయప్రదం చేయాలి : సీఐటీయూ

గవర్నర్‌పేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కార్మిక చట్టాల రద్దుకు కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అంబికా ఫైవుడ్ ముఠా సెంటర్ వద్ద గురువారం జరిగిన ముఠా కార్మిక యూనియన్ సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల హక్కులు హరించేందుకు కేంద్రం చూస్తుంటే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందుకు కొమ్ము కాస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడంతో పాటు అదానీ, అంబానీ వంటి బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలమైన కార్మిక చట్టాలు తేవడానికి యత్నిస్తోందన్నారు. ఈనెల 9న జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె. దుర్గారావు, ముఠా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షుడు ఎం.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన హోమ్ కేర్ సెంటర్ వర్క్‌షాప్

గవర్నర్‌పేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సహకారంతో హెరిటేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల భవన్‌లో నిర్వహించిన వర్క్‌షాప్ గురువారం ముగిసింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పలుసేవా సంస్థల నుంచి 40 మంది నిర్వాహకులు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. వృద్ధుల ఆరోగ్యం, ఆహార అలవాట్లు, వైద్యసేవలు తదితర అంశాలపై అధికారులు వర్క్‌షాపులో నిర్వాహకులకు శిక్షణ ఇచ్చారు. ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో వృద్ధుల సంక్షేమశాఖ జిల్లా సహాయ సంచాలకులు వి.కామరాజు ధ్రువీకరణ పత్రాలు అందించారు. సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, హెరిటేజ్ ఫౌండేషన్ సమన్వయకర్త టి.రవికుమార్, పుణ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జాస్తి విజయభూషణ్, బోధకురాలు స్రవంతి పాల్గొన్నారు.

నేడు, రేపు ఈయూ నిరసన

బస్టేషన్: ఆర్టీసీలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో అన్ని డిపోలు, వర్క్ షాపుల వద్ద ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపనున్నట్టు రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమాల్లో యూనియన్ కార్మికులతో పాటు ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

▸▸ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999 AJB-235544

WANTED

▸▸ ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు సీనియర్ సిటిజెన్ లేదా గృహిణులు మరియు రిటైర్డ్ అయిన వారికి Fixed Income / PF / ESIC పెన్షన్ ఇన్కమ్ Opportunity కలదు. అర్హత : 10th ఆపైన. విజయవాడ పరిసర ప్రాంతం వారికే సంప్ర. సెల్ : 77023 96675 AJB -235373

▸▸ క్లాస్ ఇన్‌ఛార్జెస్ (M) జీ: 12K, హాస్టల్ వార్డెన్స్ (M), జీ:10K వ: 25-45, అనుభవంగలవారు కావలెను. గౌతం డిగ్రీ కాలేజి, మోడ్రన్ సూ.మార్కెట్ ఎదురు, బెంజ్‌సర్కిల్ ✆ 88971 72345 AJB -148

PLOT FOR SALE

▸▸ ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689 AJB - 142

▸▸ కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349 AJB - 143

WANTED TEACHERS

▸▸ TEACHERS (Ladies) with U.G or P.G Qualification and good English. And Teacher for Science in High School. COASTS HIGH SCHOOL, VJA-I. Cont: 81799 90508, 92913 98877 AJB - 235543

వధువు కావలెను

▸▸ పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517 AJB- 235601

FLAT FOR SALE

▸▸ ప్రసాదంపాడులో గ్రూప్‌హౌస్ II Floor 1320 SFT గల 3 BHK ఫ్లాట్, లిఫ్ట్, లోన్ సౌకర్యంతో S.F.T 4500/- కే అమ్మకం. ✆ 94403 73594 AJB -128

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడిఏటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

GST 5% Extra | REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ. 290/- ప్రతి అదనపు లైనుకు రూ. 40/- కలర్ 30% EXTRA

1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు ✆ 99854 11868, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు ✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604, డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

ఫార్మాలో ప్రాణాలు భద్రమేనా?

● ప్రమాదకర పరిశ్రమల్లో ప్రాణాలకు రక్షణ లేదా..! ● ఐడీఏలో 12 ఫార్మా కంపెనీలు ● రబ్బరు తయారీ, మడ్డాయిల్ రీసైక్లింగ్, పాలిమర్స్, చెప్పుల తయారీ కంపెనీలు ● వేల సంఖ్యలో ఉద్యోగులు ● హైదరాబాద్ సిగాచి కంపెనీ ప్రమాదంతో ఉలిక్కిపడిన ఏపీ ఫార్మా కంపెనీలు ● గతంలో ఐడీఏలో జరిగిన ప్రమాదంలో ఇద్దరి మృతి

కొండపల్లి ఐడీఏలోని ఫార్మా కంపెనీ

ఆంధ్రజ్యోతి, ఇబ్రహీంపట్నం: కొండపల్లి పారిశ్రామికవాడ (ఐడీఏ) లోని ఫార్మా కంపెనీలతో పాటు ఇతర కంపెనీల్లో కార్మికుల ప్రాణాలకు భద్రత ఎంతనేది ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలోని పాశమైలారంలోని సిగాచి ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఏపీలోని విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామానికి చెందిన నవ జంట నిఖిల్‌కుమార్ రెడ్డి - శ్రీరమ్య మృత్యువాత పడటంపై ఈ ప్రాంతంలోని ఫార్మా కంపెనీల్లోని కార్మికులు, స్థానికులు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. సుమారు 8 ఏళ్ల క్రితం కొండపల్లి ఐడీఏలోని ఓ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి ఇద్దరు కార్మికులు మృత్యువాత పడగా, నలుగురు క్షతగాత్రులయ్యారు. ఈ ఘటన ఇంకా కళ్ల ముందు కదలాడుతుండగా తెలంగాణ రాష్ట్రంలోని ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంతో మరోమారు ఫార్మా కంపెనీల్లోని కార్మికులకు ప్రాణభయం పట్టుకుంది. రియాక్టర్ పేరు వింటేనే భయాందోళన చెందుతున్నారు. యాజమాన్యాలు భద్రత చర్యలు ఎంత వరకు అమలు చేస్తున్నారనేది ప్రశ్నార్థకంగా ఉంది. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు హడావిడి చేసి తర్వాత మిన్నకుండటం పరిపాటిగా మారింది.

ఐడీఏలోని మరో ఫార్మా కంపెనీ జీఎంకే ల్యాబ్స్

ఐడీఏలోని కంపెనీలు

కొండపల్లి పారిశ్రామికవాడలో మొత్తం 12 ఫార్మా కంపెనీలున్నాయి. వాటిలో ప్రధానమైనవి నిఫ్టీ ల్యాబ్స్, లక్ష్మీ ఆర్గానిక్స్, ఇనికెమ్, సెలక్షన్, ఆర్చి, కర్వే, జీ ఎమ్‌కే ల్యాబ్‌తో పాటు మరో నాలుగు కంపెనీలు, రబ్బరు తయారీ పరిశ్రమలు, మడ్డాయిల్ రీసైక్లింగ్, పాలిమర్స్, చెప్పుల తయారీ కంపెనీలతో పాటు ఇతర కంపెనీలున్నాయి. ఇవే కాక గ్యాస్ కంపెనీలు కూడా ఉన్నాయి. వాటన్నింటిలో వేల సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పనులు చేస్తుంటారు.

మూతపడిన అగ్నిమాపక కేంద్రం

మూతపడిన అగ్నిమాపక కేంద్రం

కొండపల్లి ఐడీఏలో ఐలా ఆధ్వర్యంలో నిర్మించిన అగ్నిమాపక కేంద్రం మూత పడింది. దీంతో ఏ కంపెనీలో అయినా చిన్న అగ్ని ప్రమాదం జరిగినా ప్రభుత్వ అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేసి అగ్నిమాపక శకటం వచ్చే వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. అదే ఇక్కడుంటే ఎంతో కొంత సమయానికి అగ్నిమాపక శకటం ప్రమాద స్థలానికి సులువుగా చేరుకునే వీలుండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఐలా ప్రతినిధులు స్పందించి మూతపడిన అగ్నిమాపక కేంద్రాన్ని తెరిపించాలని కోరుతున్నారు.

ఆర్జిత సేవల పేరుతో బురిడీ

» తిరుమల టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో భక్తుడి ఫిర్యాదు

దళారీ పంపిన నకిలీ ఆర్జిత సేవా టికెట్లు

తిరుమల, జూలై 3(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆర్జితసేవల పేరుతో ఓ దళారీ భక్తుడి నుంచి రూ.65 వేలు తీసుకుని నకిలీ టికెట్లు పంపాడు. తెలంగాణలోని సిరిసిల్లకు చెందిన విజయ్‌కు శ్రీవారి ఆర్జితసేవలు ఇప్పిస్తానని బాలాజీ అనే వ్యక్తి రూ.65 వేలు తీసుకున్నాడు. జూలై 3వ తేదీన 5 తోమాల సేవ, 4వ తేదీన ఆరుగురికి అభిషేక సేవ టికెట్లను పది రోజుల కిందట విజయ్‌కు పంపాడు. ఈ టికెట్లతో బుధవారం తిరుమలకు వచ్చిన విజయ్ సీఆర్వో వద్ద అధికారులను సంప్రదించగా ఆ టికెట్లు నకిలీవని తెలిసింది. దీంతో విజయ్ తిరుమల టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సీఎం నివాసం ఎదుట యోగా టీచర్ల ధర్నా

యోగా చేస్తూ నిరసన తెలుపుతున్న టీచర్లు

తాడేపల్లి టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తమకు జీతాలు ఇవ్వాలని కోరుతూ యోగా టీచర్లు ఉండవల్లిలోని సీఎం నివాసం ఎదుట గురువారం యోగా చేస్తూ ధర్నా నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన సుమారు 200 మంది టీచర్లు ఈ ధర్నాలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్య శాఖ, ఆయుష్ శాఖ ఇచ్చిన జీవో ప్రకారం పాఠశాలల్లో టీచర్లుగా పని చేస్తున్నామని, గత మూడేళ్లుగా జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో సీఎం నివాసం వద్దకు వచ్చామని చెప్పారు. సీఎం అందుబాటులో లేరని ధర్నా విరమించాలని భద్రతా సిబ్బంది చెప్పినా, మంత్రి నారా లోకేశ్‌ను కలుస్తామని టీచర్లు పట్టుబట్టడంతో కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది.

గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లకు 'కవచ్'

» రూ.204 కోట్లతో ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుంతకల్లు, గుంటూరు రైల్వే డివిజన్ల పరిధిలో కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. ఇందుకోసం రైల్వేబోర్డు నుంచి అనుమతి రావడంతో దక్షిణ మధ్య రైల్వే టెండర్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీనికి రూ.204 కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా వేసింది. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, లెవల్ క్రాసింగ్ గేట్లు, ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్, ఇంటర్మీడియట్ బ్లాక్ సిగ్నల్స్, రిమోట్ ఇంటర్‌ఫేస్ యూనిట్ల వద్ద ఈ కవచ్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థ వల్ల ఎదురెదురుగా, వెనక నుంచి రైళ్లు ఢీకొనే అవకాశం ఉండదు. ప్రమాదరహిత డివిజన్లుగా గుంటూరు, గుంతకల్లు మారనున్నాయి.

రూ.21కోట్ల బకాయిలు కట్టండి!

● అప్పటి వరకు విద్యుత్‌ను పునరుద్ధరించలేమన్న విద్యుత్ శాఖ
● నెత్తిన పిడుగు పడినట్లుందన్న రైతులు ● ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

నందిగామ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వేదాద్రి, కంచల ఎత్తిపోతల పథకంపై రూ.21 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయని, కాబట్టి ఈ పథకానికి విద్యుత్‌ను పునరుద్ధరించలేమని అధికారులు తేల్చి చెప్పారు. దీంతో రైతుల నెత్తిన పిడుగు పడినట్టయింది. అసలే పథకం మరమ్మతులకు నిధుల కోసం ఎదురు చూస్తున్న తమకు శరాఘాతంలా విద్యుత్ బిల్లు తగిలిందని వాపోతున్నారు. ఈ ఎత్తిపోత పథకానికి సీఎం చంద్రబాబు నిధులిచ్చేందుకు అంగీకరించినా అధికారుల నిర్లక్ష్యంతో అడుగు ముందుకు పడటం లేదు. ఈ క్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు రెండు రోజుల క్రితం ఈ పథకాన్ని సందర్శించి డంపింగ్ యార్డులా ఉన్న భవనాన్ని శుభ్రం చేయించారు. రైతులు సైతం స్వచ్ఛందంగా పిచ్చిచెట్లను పీకేసి కనుమరుగైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెలికి తీశారు. ఏ క్షణంలో నిధులు విడుదలైనా పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే వేదాద్రి, కంచల ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించాలంటే ముందుగా విద్యుత్ సరఫరా కొనసాగించాలి. ఈక్రమంలో గురువారం పనులు పర్యవేక్షించిన నందిగామ డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ విద్యుత్ అధికారులను ఫోన్‌లో సంప్రదించగా వారు పిడుగులాంటి వార్త చెప్పారు. ఆ పథకంపై ఇప్పటికే రూ.21కోట్ల బకాయి ఉన్నందున సరఫరా పునరుద్ధరించలేమని తేల్చి చెప్పారు. దీంతో రైతులు, రైతు నేతలు డీలా పడ్డారు. ప్రభుత్వం స్పందించి బకాయి రద్దు చేయించాలని, లేదంటే కనీసం మారిటోరియం ఇచ్చి విద్యుత్ పునరుద్ధరించాలని వేడుకుంటున్నారు. నాలుగు మోటార్లలో ఒక మోటారుకైనా తాత్కాలిక మరమ్మతులు చేపడితే నీటిని అందించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ, ఎమ్మెల్యేలు సందర్శించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కంప చెట్లు తొలగించిన అనంతరం ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న రైతులు

విజయవాడ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు

● జాయింట్ రైల్ బేసేడ్ ఆపరేషన్ నిర్వహించిన 'ఈగల్' టీమ్

రైల్వేస్టేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు ఆకే రవికృష్ణ ఆధ్వర్యంలో ఈగల్, గవర్నమెంట్ రైల్వే పోలీస్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, శాంతి భద్రతల విభాగం, జాగిలాలతో డ్రగ్స్ రహిత రైల్వే రవాణా అమలుకు జాయింట్ రైల్ బేస్డ్ ఆపరేషన్‌ను గురువారం విజయవాడలో నిర్వహించారు. గంజాయి రవాణాను నిరోధించటం, గంజాయి రవాణాకు సంబంధించిన లింక్‌లను నిర్వీర్యం చేయటం, డ్రగ్స్ విస్తరణను నియంత్రించటం ముఖ్యోద్దేశంతో తనిఖీలు చేపటారు. విజుబుల్ యాక్షన్ చర్యల ద్వారా నిందితుల్లో భయాన్ని కలగజేయటం ఒక విధానం. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రమైన ఒడిశా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ప్రవేశిస్తున్న రైళ్లలో ఈ తనిఖీలు ఎక్కువగా జరుపుతున్నారు. బయల్దేరిన స్టేషన్ నుంచి ముగింపు స్టేషన్ వరకు ఏకకాలంలో నార్కోటిక్స్ డాగ్ స్క్వాడ్‌ల సహకారంతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. రాయగడ్ ఎక్స్‌ప్రెస్, విశాఖప్రెస్ రైళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు టీమ్‌లు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. గురువారం ఆపరేషన్‌లో సుమారు 400 మంది పోలీసులు పాల్గొన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ఈ తనిఖీలు చేపట్టారు. ఒడిశా నుంచి ఎక్కువగా రైళ్ల ద్వారా గంజాయి రవాణా అవుతున్నట్లుగా నివేదికలు తెలపటంతో దీన్ని అరికట్టేందుకు రాష్ట్రస్థాయిలో ఒడిశాకు వెళ్లే అన్ని రైళ్లలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఐజీపీ ఆకే రవికృష్ణ, డీసీపీ సరిత, ఎస్పీ కే నగేష్ బాబు, ఏలూరు జిల్లా పోలీసులు, జీఆర్పీ, డీఎస్పీ సిబ్బంది, ఈగల్ అధికారులు, టీమ్‌గా ఏర్పడి ఏలూరు నుంచి విజయవాడకు వస్తున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహించారు. బీహార్ నుంచి చెన్నైకు చాక్లెట్ రూపంలో ఉన్న 2 కేజీల గంజాయి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతడిపై కేసు నమోదు చేశారు. తెనాలి రైల్వే స్టేషన్‌లో తాంబరాం వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో చాక్లెట్ల రూపంలో ఉన్న రెండు ప్యాకెట్ల గంజాయి, విజయనగరం రైల్వే స్టేషన్‌లో రాయగడ్ ఎక్స్‌ప్రెస్‌లో 15 కేజీల గంజాయి, అక్కడే మరో 4 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఐజీపీ ఆకే రవికృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

పెట్టుబడులకు సరైన సమయం

● ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

విజయవాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనలో కీలకపాత్ర పోషించాలని ప్రవాసాంధ్రుల్ని కోరారు. జగన్ అరాచకం నుంచి అభివృద్ధి వైపు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా పరుగులు పెడుతోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి పారిశ్రామికాభివృద్ధి జరిగితేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. జగన్ అనే భూతాన్ని చేసి ఎవరూ భయపడాల్సిన పనిలేదని, ప్రవాసాంధ్రులు పీ4లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గత ప్రభుత్వం కొత్త పరిశ్రమలు తేకపోగా ఉన్న పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టిందని గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలు రాష్ట్రానికి, అన్ని వర్గాలకు మేలు చేసేవన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూల్చివేతలే తప్ప కట్టడాలు లేవని, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని శిథిలం నుంచి శిఖరం వైపు తీసుకెళ్తోందని వెల్లండించారు. సుమంత్ ఈదర, అనంద్ తోటకూర, అనిల్ యార్లగడ్డ పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు అండగా ప్రభుత్వం

● 20 లక్షల మందికి ఉపాధి కల్పనే ధ్యేయం
● కంప్యూటర్ ఎందుకన్నవారే కంప్యూటర్ కోర్సులు ప్రవేశపెట్టారు
● మంత్రి కొల్లు రవీంద్ర
● ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి చేతులు దులుపుకోం..
● మంత్రి కొలుసు పార్థసారథి

బ్రోచర్ విడుదల చేస్తున్న మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, పారిశ్రామికవేత్తలు

విజయవాడ, జూలై 3 (ఆంధ్రజోతి)): పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అన్ని విధాలా ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో గురువారం ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. రాబోయే నాలుగేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు కంప్యూటర్స్ కోర్సులు ప్రవేశపెడితే ఎందుకీ కంప్యూటర్స్ అని ఎద్దేవా చేశారని, ఈ రోజు అదే కంప్యూటర్ కోర్సులతో దేశ విదేశాల్లో మన యువత ఎక్కువమంది ఉండడానికి కారణం చంద్రబాబు నిర్ణయమేనన్నారు. అన్ని రంగాలను ముందుకు తీసుకెళ్లడానికే విజన్- 2047 తెచ్చామన్నారు. గతంలో పీపీపీ మోడల్‌తో ముందుకెళ్లడంతో పారిశ్రామిక రంగంలో అనేక మార్పులొచ్చాయని, ఇప్పుడు పీ4 విధానంతో సామాన్య ప్రజలను పారిశ్రామిక రంగంలో భాగం చేయడానికి సీఎం కృషి చేస్తున్నారన్నారన్నారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో పారిశ్రామికవేత్తలు విజయవాడలో తమ కార్యాలయాలు ఏర్పాటు చేసుకుంటామన్నారని, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వెనక్కి వెళ్లిపోయారని మరో మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు. ఏపీ చాంబర్స్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవ్వాలని కోరారు. సీఎం, ఇతర నేతలు చెప్పినట్టు రాష్ట్రంలో ఉన్నది డబుల్ ఇంజిన్ సర్కారు కాదని, ఫోర్ ఇంజిన్ సర్కార్ ఉందని తాను భావిస్తానన్నారు. ఈ సర్కార్‌కు టర్బో ఇంజిన్ చంద్రబాబు అయితే లోకేశ్, పవన్, బీజేపీ మిగతా మూడు ఇంజిన్లని అన్నారు. ఈ నలుగురు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఎలా ముందుకు తీసుకెళ్లాలని నిరంతరం ఆలోచిస్తున్నారన్నారు. తల్లికి వందనం, ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో ప్రభుత్వం విద్యార్థులపై పెట్టుబడి పెట్టి చదువు నేర్పిస్తోంది కాని తరువాత వారికి ఫౌండేషన్ ఏర్పాటు చేయకపోతే భవిష్యత్తు ఏంటని ఆలోచించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు సురక్షితంగా పెట్టుబడులు పెడుతున్నామనే భావన కలగడంతో పాటు పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి కావల్సిన మౌలికవసతులు ఏర్పాటుచేయడం, మార్కెట్‌ను డెవలప్ చేయడానికి ఈ నాలుగు ఇంజిన్లు పారిశ్రామిక వేత్తలకు తోడుగా ఉంటాయన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై నగరాలకు దీటుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా పారిశ్రామిక వేత్తలకు కావల్సిన సహకారం ఎన్టీఆర్ జిల్లా నుంచి ఎల్లప్పుడు ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా వీలైనంత త్వరగా పారిశ్రామికవేత్తలకు అనుమతులు ఇవ్వాలని సీఎం చెప్పారన్నారు. ఆయన ఆలోచనలకు తగ్గట్టు జిల్లా అధికార వ్యవస్థ అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. అనంతరం ఏపీ చాంబర్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ చాంబర్ అభివృద్ధికి అన్నిరకాలుగా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవడానికి చాంబర్ సభ్యులు ఆసక్తిగా ఉన్నారని మంత్రులకు, ప్రభుత్వానికి ఆయన వెల్లడించారు. ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మాజీ అధ్యక్షుడు ముత్తవరపు మురళీకృష్ణ, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, అక్కయ్యానాయుడు, పలు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

రోడ్డుపై ధ్వంసమైన సామగ్రి

రౌడీషీటర్ దాడి.. ఇంట్లో సామగ్రి ధ్వంసం

విజయవాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇంటి యజమానికి, అద్దెకున్నవారికి జరిగిన వివాదంలోకి ఓ రౌడీషీటర్ ప్రవేశించాడు. ఇంటి యజమాని చెప్పినట్టు అద్దెకున్న వారి ఇంట్లో గురువారం రాత్రి వీరంగం వేశాడు. ఇంట్లో సామగ్రి ధ్వంసం చేశాడు. ఎంజీ రోడ్డును ఆనుకుని ఉన్న ఆచార్య ఎన్జీ రంగా వీధిలో కృష్ణారావు అనే వ్యక్తి ఇంట్లో ఓ కుటుంబం అద్దెకు ఉంటోంది. ఇంటిని ఖాళీ చేసే విషయంలో యజమానికి, అద్దెకున్న వారికి కొద్దిరోజులుగా వివాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని కృష్ణారావు పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉన్న కొక్కిలిగడ్డ జాన్‌కు చెప్పాడు. దీంతో అతడు గురువారం రాత్రి 11 గంటల సమయంలో కృష్ణారావు ఇంటికి మరికొంతమందితో వచ్చాడు. అద్దెకున్న వారి ఇంట్లోకి చొరబడి మొత్తం సామగ్రిని ధ్వంసం చేశాడు. దీనిపై మాచవరం పోలీసు స్టేషన్‌లో ఎలాంటి కేసు నమోదు కాలేదు.

ఫ్లై ఓవర్ నిర్మాణానికి స్థల పరిశీలన

గొల్లపూడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాయనపాడులోని రైల్వే ట్రాక్‌పై ఫ్లై ఓవర్ నిర్మాణానికి అధికారులు స్థల పరిశీలనకు గురువారం రాయనపాడు చేరుకున్నారు. శాంతినగర్ వద్ద రెండు చోట్ల ఫ్లై ఓవర్ నిర్మాణానికి స్థలం అనుకూలంగా ఉన్నట్టు గుర్తించారు. రైల్వే, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ట్రాన్స్ కో, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు ఫ్లై ఓవర్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి అన్ని శాఖల సమన్వయంతో సరైన స్థలాన్ని గుర్తించి రైల్వే ట్రాక్‌పై ఫ్లై ఓవర్ నిర్మాణానికి త్వరలోనే పనులను ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. నేతలు కాటంనేని పూర్ణచంద్రరావు, శీలంనేని సాంబశివరావు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

చోరీల్లో హాఫ్ సెంచరీ

● రాత్రిపూట చోరీల నిందితుడి అరెస్టు ● సింగ్‌నగర్‌లో సస్పెక్ట్ షీట్

వివరాలు తెలుపుతున్న ఏసీపీ దామోదర్

విజయవాడ/గుణదల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బాల్యంలో బడిబాట పడ్డాల్సిన వాడు చెడు బాటలో అడుగులు వేశాడు. 24 ఏళ్ల వయస్సు వచ్చేసరికి చోరీల్లో హాఫ్ సెంచరీ దాటేశాడు. నగరంలో రాత్రిపూట చోరీలు చేస్తున్న నిందితుడ్ని గుణదల పోలీసులు గురువారం పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను పోలీస్‌స్టేషన్‌లో సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదరరావు, ఇన్‌స్పెక్టర్ వాసిరెడ్డి శ్రీనివాసరావుతో కలిసి వెల్లడించారు. ఉయ్యాల రాజేష్ (24) అజిత్‌సింగ్ నగర్‌లోని వాంబేకాలనీ వాసి. తండ్రి ముఠా కార్మికుడు. చిన్నతనంలోనే రాజేష్ దారితప్పాడు. పాఠశాలకు పంపితే పక్కదారి పట్టి బాల్యంలోనే చోరీలు చేయడంతో పోలీసులు అరెస్టు చేశారు. బాల నేరస్థుడిగా పోలీసుల రికార్డుల్లోకి ఎక్కడంతో తల్లిదండ్రులు ఇంటి నుంచి పంపేశారు. అప్పటి నుంచి చోరీల పరంపరను కొనసాగిస్తున్నాడు. నేరాలు చేయడం, జైలుకు వెళ్లడం, తిరిగి వచ్చాక మళ్లీ అదేబాటలో అడుగులు వేయడం అలవాటుగా మారిపోయింది. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో నిద్రపోతాడు. అర్ధరాత్రి 2 గంటలకు రైల్వేట్రాక్ వెంబడి వెళ్తాడు. తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యం చేసుకుని దొంగతనాలు చేస్తాడు. దీంతో రాజేష్‌పై పోలీసులు సస్పెక్ట్ షీట్ తెరిచారు. గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు, పటమటలో ఒక చోరీ చేశాడు. గతంలో అజిత్‌సింగ్ నగర్, నున్న, సూర్యారావుపేట, గవర్నరుపేట, ఉంగటూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోరీలు చేశాడు. అలాగే రాజోలు, నూజివీడు, నర్సాపురం, నాయుడుపేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో మరో 12 చోరీలు చేశాడు. ఇప్పటి వరకు మొత్తం 54 చోరీలు చేశాడని పోలీసులు తెలిపారు. తాజా చోరీలో రాజేష్‌ను అరెస్టు చేసి నుంచి రూ.6 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

మాదకద్రవ్యాలను నిర్మూలించాలి

● డీసీపీ సరిత

మాట్లాడుతున్న డీసీపీ సరిత

భారతీనగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీసీపీ సరిత అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో ఫాదర్ దేవయ్య ఆడిటోరియంలో ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో (మాదకద్రవ్యాల వ్యతిరేకం) అంశంపై అవగాహన సదస్సు గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా డీసీపీ సరిత, ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ, ఈగల్ ఎస్పీ నగేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ సరిత మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడటం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ ఎన్‌డీపీఎస్ చట్టంలో చాలా కఠినమైన శిక్షలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఎవరికైనా మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిసి ఉంటే వెంటనే ఈగల్ కాల్ సెంటర్ 1972 నెంబరుకు తెలియజేయాలన్నారు. 1700 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది, ఈగల్ టీమ్ పాల్గొన్నారు.

అనధికారిక మద్యం విక్రయాలపై సమాచారం ఇవ్వండి

విజయవాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ఎవరైనా అనధికారికంగా మద్యం విక్రయాలు చేస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని అబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మద్యం దుకాణాల్లో విక్రయించే మద్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనధికారికంగా విక్రయించే మద్యం నకిలీదని, దాన్ని తాగడం వల్ల ఆరోగ్యం చెడిపోతుందన్నారు. ఇలా ఎవరైనా మద్యం విక్రయిస్తే 14405, 94409 02452కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అత్యంత విలువైనది అగార్ ఉడ్

● త్రిపుర రాష్ట్ర ఫారెస్ట్ డైరెక్టర్ ప్రసాదరావు

లబ్బీపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే అత్యంత విలువైన చెట్టు అగార్‌ఉడ్ అని, ప్రాచీన కాలం నుంచి ఆయుర్వేదం, మెడిసిన్, సౌందర్య సాధనాల్లో విరివిరగా వాడుతున్నారని త్రిపుర రాష్ట్ర ఫారెస్ట్ డైరెక్టర్ వీ ప్రసాదరావు పేర్కొన్నారు. బందర్ రోడ్డులోని ఒక హోటల్‌లో అగార్ ఉడ్‌పై జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల్లో ఎక్కువగా పెరిగే ఈ ఉడ్ చెట్లను 15ఏళ్ల నుంచి కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాగుచేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమ్మకాలు, ఎగుమతులు అన్ని క్లియరెన్స్‌లు అందిస్తూ వేల కోట్ల రూపాయల ఆదాయం అంచనా వేస్తూ ఈ ఉడ్ సాగు ముందుకు వెళ్తుందన్నారు. మందిరా సంస్థ ఈ ఉడ్‌ను సమష్టి వ్యవసాయం ద్వారా అనేకమందిని ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం మందిర సంస్థ ఛైర్మన్ మాట్లాడుతూ ఈ ఉడ్ తక్కువ కాలంలో మంచి రాబడిని అందిస్తుందని, ప్రతి రైతు డీజీఎఫ్‌టీ అండ్ సీఐటీఈఎస్ ద్వారా సొంతంగా ఎగుమతులు చేసుకు అవకాశం ఉందన్నారు. లీటరు అగార్ ఉడ్ అయిల్ ధర రూ.6 నుంచి రూ.70 లక్షల వరకు ఉంటుందని, మంచి ఆదాయం గల ఈ వ్యవసాయాన్ని అందరూ చేసుకోవాలని సూచించారు.

గ్రీన్ టాక్స్ తగ్గింపు జీవో విడుదల చేయాలని వినతి

బెంజ్‌సర్కిల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రీన్ టాక్స్ తగ్గింపుపై వెంటనే జీవో విడుదల చేయాలని మంత్రి పార్థసారథిని లారీ ఓనర్స్ సంఘాల నేతలు గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. హరిత పన్ను తగ్గింపుపై మే 20న రాష్ట్ర మంత్రి మండలి ఆమోద ముద్ర వేసినా ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడకపోవడాన్ని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు, సంఘం ప్రధాన కార్యదర్శి అల్లాడ సత్యనారాయణ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	102,110, 121
చికెన్ విత్ స్కిన్	194
చికెన్ స్కిన్‌లెస్	204

నెక్ కోడిగుడ్ల ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

స్మార్ట్ స్ట్రీట్‌లో స్టాల్స్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

కార్పొరేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): భవానీపురం, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులో ఎన్‌యూఎల్ఎం-2.0 పైలట్ ప్రాజెక్ట్ క్రింద స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటుకు టౌన్ వెండింగ్ కమిటీ తీర్మానించింది. ఆసక్తిగల వీధి వ్యాపారుల దరఖాస్తు చేసుకోవాలని వీఎంసీ యూసీడీ విభాగం ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.వెంకట నారాయణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీధి వ్యాపారుల జీవనోపాధి, ఆర్థికంగా బలోపేతం చేయుటకు 40 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెలనుంచి 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 16, 17వ తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి టౌన్ వెండింగ్ కమిటీ (టీవీసీ) ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు 18సంవత్సరాలు పైబడిన వారు అర్హులన్నారు. వీధి వ్యాపారులుగా విజయవాడ నగరపాలక సంస్థలో నమోదు అయ్యి ఉండాలన్నారు. ఆధార్, రేషన్, పాన్ కార్డులతోపాటు బ్యాంకు పాస్ బుక్, మూడు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న సృజన

కచ్చితత్వంతో సర్వే పూర్తి చేయండి

రెవెన్యూ సిబ్బందితో డిప్యూటీ కమిషనర్ సృజన సమీక్ష

కార్పొరేషన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలో జరుగుతున్న సర్వేపై గురువారం సమీక్ష నిర్వహించారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో రెవెన్యూ సిబ్బందితో డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన మాట్లాడుతూ ఖాళీ స్థలాలు అలాగే ఉన్నాయా? ఇళ్ల నిర్మాణం జరిగిందా? ఒకవేళ ఇళ్లను నిర్మిస్తే ఖాళీ స్థలాల పన్నును ఇంటి పన్ను కిందకు మార్చాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ జారీ చేస్తున్న డిమాండ్‌కు తగ్గట్టుగా ఉందా, ఒకవేళ అదనంగా గదులు, ఫ్లోర్లు నిర్మిస్తే దానికి తగినట్టుగా పన్ను సవరించాలన్నారు. అడ్మిన్ సెక్రటరీలు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి కచ్చితంగా ఈ సర్వేను పూర్తి చేయాలని సృజన ఆదేశించారు. ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలన్నారు. పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్లు హెలెన్, బి.శ్రీనివాసరావు, ఏయూబీ శర్మ, రెవెన్యూ ఆఫీసర్లు, ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

చిట్టినగర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): చిట్టినగర్ మట్టా లాజరస్ నగపాలక సంస్థ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. హెచ్‌ఎం ఏడుకొండలు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నగర సుందరీకరణలో నిర్లక్ష్యం వద్దు

వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

వన్‌టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగర సుందరీకరణకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ప్రకాశం బ్యారేజ్, వన్‌టౌన్, ఎంజీ రోడ్డు, బెంజిసర్కిల్, రామవరప్పాడు రింగ్ రోడ్డు ప్రాంతాలన్నీ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర సుందరీకరణకు ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. నిర్మాణ వ్యర్థాలు, కేబుల్ వైర్లు, నగర సుందరీకరణకు భంగం కలిగించేలా కనిపించినా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ప్రతిరోజూ ప్లానింగ్ కార్యదర్శులు నగరంలో పర్యటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు వాటిపై నివేదికను అందజేయాలన్నారు. వ్యర్థాలను వెంటనే తొలగించాలని ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు. పగిలిపోయిన ఫుట్‌పాత్‌లు, పాడైపోయిన డివైడర్లు, గుంతలు పడిన రోడ్లను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించాలన్నారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాలకృష్ణ నాయక్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితిపై సిబ్బందిని నిలదీస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

ముగిసిన హోమ్ కేర్ సెంటర్ వర్క్‌షాప్

గవర్నర్‌పేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వివిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సహకారంతో హెరిటేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల భవన్‌లో నిర్వహించిన వర్క్‌షాప్ గురువారం ముగిసింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పలుసేవా సంస్థల నుంచి 40 మంది నిర్వాహకులు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. వృద్ధుల ఆరోగ్యం, ఆహార అలవాట్లు, వైద్యసేవలు తదితర అంశాలపై అధికారులు వర్క్‌షాపులో నిర్వాహకులకు శిక్షణ ఇచ్చారు. ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో వృద్ధుల సంక్షేమశాఖ జిల్లా సహాయ సంచాలకులు వి.కామరాజు ధ్రువీకరణ పత్రాలు అందించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, హెరిటేజ్ ఫౌండేషన్ సమన్వయకర్త టి.రవికుమార్, పుణ్య చారిటబుల్ ట్రస్ట్‌నిర్వాహకులు జాస్తి విజయభూషణ్, బోధకురాలు స్రవంతి పాల్గొన్నారు.

నేడు, రేపు ఈయూ నిరసన

బస్‌స్టేషన్: ఆర్టీసీలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో అన్ని డిపోలు, వర్క్‌షాపుల వద్ద ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపనున్నట్టు రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోధరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమాల్లో యూనియన్ కార్మికులతో పాటు ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్రం

9న సమ్మెను జయప్రదం చేయాలి : సీఐటీయూ

గవర్నర్‌పేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కార్మిక చట్టాల రద్దుకు కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అంబికా ప్లైవుడ్ ముఠా సెంటర్ వద్ద గురువారం జరిగిన ముఠా కార్మిక యూనియన్ సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల హక్కులు హరించేందుకు కేంద్రం చూస్తుంటే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందుకు కొమ్ము కాస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడంతో పాటు అదానీ, అంబానీ వంటి బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలమైన కార్మిక చట్టాలు తేవడానికి యత్నిస్తోంద న్నారు. ఈనెల 9న జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె. దుర్గా రావు, ముఠా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షుడు ఎం.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వేపాకులు కట్టుకుని మోకాళ్లపై నిలబడి కార్మికుల నిరసన

9వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

ధర్నాచౌక్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జీతాలపెంపు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నగరకమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం తొమ్మిదో రోజుకు చేరింది. ధర్నాచౌక్‌లో కార్మికులు వేపాకులు కట్టుకుని, మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షుడు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ చర్చల పేరుతో కాలయాపన చేయకుండా జీతాల పెంపునకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జ్యోతిబసు, స్టీఫెన్‌బాబు, టి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు తక్షణమే పీఆర్ ఇవ్వాలి

ధర్నాచౌక్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకున్న తమకు పీఆర్ ఇవ్వాలని ధర్నాచౌక్‌లో వైద్య విద్యార్థులు చేస్తున్న నిరసనకు మద్దతుగా గురువారం పలు విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రార్ తన వ్యక్తిగత నిర్ణయాలు ఏపీఎంసీలో అమలు చేయడం వల్ల ఎఫ్ఎంజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట గోపి, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్, వైసీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాచౌక్ వద్ద నిరసన తెలుపుతున్న వైద్య విద్యార్థులు

తిరుమలశెట్టివారి వీధిలో ఎమ్మెల్యే బొండా ఉమా ఇంటింటి ప్రచారం

టేనర్‌పేటలో నాగుల్ మీరా తదితరులు

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన

సత్యనారాయణపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం అందిస్తుందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సత్యనారాయణపురం తిరుమల శెట్టివారి వీధిలో మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలను తెలియజేయడానికే ఇంటింటికీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దేవతోటి నాగరాజు, డివిజన్ ఇన్‌చార్జి గార్లపాటి విజయకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి తుమ్మలపెంట శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి పొట్లూరి కృష్ణప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనందసూర్య తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్: పశ్చిమ నియోజకవర్గం 48వ డివిజన్ అధ్యక్షుడు బెవర జోగేశ్వరరావు, కార్యదర్శి గొల్లవెల్లి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం టేనర్‌పేట 114, 115, 116, 117 బూత్‌లో ఇంటింటికీ తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అర్హులందరికీ అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి టి.ప్రభుదాస్, పేరాబత్తుల రమణ, పిల్ల బంగారయ్య, బోయల కృష్ణ, గూడేల రాంబాబు, ఎస్‌కె నాగూర్, పిల్లా సాయి, సగురు పిల్ల సింహాచలం, దాసరి నాగమణి, బొంత సీత తదితరులు పాల్గొన్నారు.

విద్యాధరపురం: 39వ డివిజన్ పరిధి విద్యాధరపురం అంబేద్కర్ రోడ్డు, తణుకువారివీధిలో టీడీపీ డివిజన్ అధ్యక్షుడు కె.శివశర్మ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. టీడీపీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కరపత్రాలను అందజేశారు. లింగంపల్లి మోహన్, రెంటపల్లి రవి కుమార్, నెల్లూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

41వ డివిజన్‌లో...

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ (అన్న) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతున్నాయని, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జి ఎలీషా, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

అజిత్‌సింగ్‌నగర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాలను అవగాహనతో నివారించవచ్చునని డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి అన్నారు. వీఎంసీ ఫైర్ సిబ్బంది గురువారం శ్రీరామ్ స్కూల్లో అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఫైర్, స్మోక్ అలారమ్‌ల ఉపయోగం, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించాల్సిన తీరుపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఫైర్ సిబ్బంది. ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ప్లాస్టిక్‌ను తరిమి కొడదాం

పాతరాజరాజేశ్వరిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పేపరుచ గుడ్డ సంచులను, గాజు సీసాలను వినియోగించాలని 34వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ అన్నారు. కేదారేశ్వరపేటలో గురువారం యాంటీ ప్లాస్టిక్ ఇంటర్నేషనల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మన నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా ఉంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు. సీకే రెడ్డి రోడ్డులో సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ బ్యాగ్స్‌ను తనిఖీ చేసి సీజ్ చేశారు. కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో దోమల నివారణ

పాయకాపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి) : ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నివారణ సాధ్యపడుతుందని నగరపాలకసంస్థ బయాలజిస్ట్ కామేశ్వరరావు అన్నారు. పాయకాపురం శాంతీనగర్‌లోని మలేరియా కారాలయాన్ని ఆయన పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా దోమల వృద్ధికి కారణాలు, దోమల వల్ల వ్యాపించే వ్యాధులు, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మలేరియా ఇన్‌స్పెక్టర్ అనీల్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో ఎస్వీ రంగారావు

విద్యాధరపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విలక్షణ నటనతో ప్రజల గుండెల్లో నిలిచిన నటుడు ఎస్వీ రంగారావు అని జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష కొనియాడారు. రంగారావు జయంతి సందర్భంగా గురువారం జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష కార్యాలయంలో నివాళులు అర్పించారు. ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, జనసైనికులు ఎస్వీ రంగారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐటీ కోఆర్డినేటర్ మంతాపురం రాజేష్, 40వ డివిజన్ అధ్యక్షుడు శ్యాంసుందర్, ఆదిత్య రెడ్డి, షేక్ షరీఫ్, అర్జా మార్కండేయులు,షేక్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగిపై దాడి

తండ్రీకొడుకులపై కేసు

వన్‌టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విధుల్లో ఉన్న సచివాలయం మహిళా ఉద్యోగిపై దాడి చేసిన కేసులో తండ్రీ కొడుకులపై పోలీసులు స్టేషన్‌లో కేసు నమోదైంది. గవర్నరుపేట 98వ సచివాలయం అడ్మిన్ సెక్రటరీగా అర్చన విధులు నిర్వర్తిస్తున్నారు. సర్వేలో భాగంగా బుధవారం గవర్నరుపేట కాంగ్రెస్ ఆఫీసు రోడ్డులో ఒక ఇంటి వద్ద కొలతలు తీస్తున్నారు. ఇంటి యజమాని రంగనాయకులు, అతని కుమారుడు యతిరాజ్ నిక్షిత్ అడ్డుకుని అసభ్యకరంగా దూషించి, నిక్షత్ ఆమెపై దాడి చేశాడు. దీంతో బాధితురాలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తండ్రీకొడుకులపై కేసు నమోదు చేశారు.

నకిలీ టోకెన్‌తో క్లోక్‌రూమ్‌లో లగేజీ అపహరణ

వన్‌టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నకిలీ టోకెన్‌తో దుర్గగుడి క్లోక్‌రూమ్‌లో భద్రపరచిన బ్యాగ్‌ను దొంగిలించిన వ్యక్తిపై గురువారం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. గుంటూరు జిల్లా తాడేపల్లి ప్రకాష్‌నగర్‌కు చెందిన గున్నపురెడ్డి నాగేశ్వరరావు దుర్గగుడి మహామండపం వద్ద ఉన్న క్లోక్ రూమ్‌లో పనిచేస్తున్నాడు. గత నెల 30న వంశీకృష్ణ అనే భక్తుడు బ్యాగ్ ఇచ్చి టోకెన్ తీసుకుని అమ్మవారి దర్శనానికి వెళ్లాడు. నాగేశ్వరరావు బ్యాగ్‌ను డీ3 ర్యాక్‌లో భద్రపరిచాడు. మరో వ్యక్తి వచ్చి టోకెన్ చూపించి బ్యాగ్ తీసుకుని వెళ్లాడు. దర్శనం అనంతరం వంశీకృష్ణ తన బ్యాగ్ ఇవ్వమని టోకెన్ ఇచ్చాడు. అప్పటికే నకిలీ టోకెన్‌తో బ్యాగును అపహరించండంతో నాగేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బ్యాగులో మొబైల్, నగదుతోపాటు బీమా పేపర్స్ ఉన్నాయని బాధితుడు తెలిపాడు.

నేడే చూడండి
RAM CINEMAS
4K DIGITAL LASER, DOLBY ATMOS
(FORMERLY RAMGOPAL THEATRE)
GUNADALA, VIJAYAWADA
JURASSIC WORLD: REBIRTH (2025)
తెలుగు 3డి - 3 ఆటలు : 9-00AM, 2-45PM, 9-45PM
తమ్ముడు
తెలుగు 4 ఆటలు : 11-45AM, 2-30PM, 6-45PM, 9-30PM
3BHK
తెలుగు 2 ఆటలు : 11-30AM, 6-30PM
BOOK YOUR TICKETS IN "BOOK MY SHOW"

NAVRANG A/c
GRAND GALA RELEASE FROM TODAY
JURASSIC WORLD REBIRTH IN 3D (IN TELUGU)
COME SEE AND ENJOY THIS MOST COLOSSAL MOVIE
JURASSIC WORLD: REBIRTH (2025)
తెలుగు 3D -రోజూ 4 ఆటలు
11:45 AM, 3-00 PM
6:45 PM, 9-45 PM
Online Tickets Available in " BOOK MY SHOW"

Capital CINEMAS 4K
TRENDSET MALL, BENZ CIRCLE
Book Online Tickets : Paytm TICKETNEW
NOW SHOWING
THAMMUDU (A) (TEL)
8:00 AM, 10:15 AM, 11:05 AM, 1:20 PM, 2:10 PM
4:30 PM, 5:15 PM, 7:40 PM, 10:50 PM, 11:05 PM
JURASSIC WORLD REBIRTH (3D) (TEL): 2:45 PM, 8:15 PM
JURASSIC WORLD REBIRTH (3D) (ENG)
11:00 AM, 5:30 PM, 8:20 PM, 11:00 PM
3BHK (U) (TEL): 11:00 AM, 1:50 PM, 7:20 PM, 10:10 PM
SOLO BOY (U/A) (TEL) : 4:40 PM
SHOW TIME (TEL) : 2:20 PM
METRO IN DINO (U/A) (HIN)
10:00 AM, 4:15 PM, 7:25 PM, 10:35 PM
KANNAPPA (U/A) (TEL): 10:00 AM, 4:35 PM
MAARGAN (U/A) (TEL): 1:45 PM, 4:30 PM, 10:20 PM
MAA (U/A) (HIN): 8:20 PM
F1 THE MOVIE (U/A) (ENG): 1:10 PM, 7:15 PM
KUBERAA (U/A) (TEL): 11:10 PM
SITAARE ZAMEEN PAR (U/A) (HIN): 11:15 AM
*NOTE: Timings are subject to change without any prior notice.

నేడే విడుదల
తమ్ముడు

విజయవాడ	శైలజ	మచిలీపట్నం	సిరి కాంప్లెక్స్
విజయవాడ	జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం	వరం PVR INOX
విజయవాడ	ఊర్వశి INOX	గుడివాడ	జి3 సింధూర
ఎంజిరోడ్	లైలా INOX	గుడ్లవల్లేరు	రామకృష్ణ
లబ్బీపేట	పీవీపి సినీపోలీస్	ముదినేపల్లి	పూర్ణిమ
లబ్బీపేట	పీవీఆర్‌సినిమాస్	కైకలూరు	శ్రీవిజయలక్ష్మి
బెంజిసర్కిల్	క్యాపిటల్ సినిమాస్	బంటుమిల్లి	శ్రీదుర్గామహల్
పటమట	LEPL INOX	లక్ష్మీపురం	అంజనాసినీమ్యాక్స్
అశోక్‌నగర్	పవర్1సినీపోలీస్	మానికొండ	శ్రీవెంకటేశ్వర
వన్‌టౌన్	సౌమ్య	గన్నవరం	శాంతి
భవానీపురం	స్వాతి	హనుమాన్‌జంక్షన్	శ్రీకృష్ణాటాకీస్
పాయకాపురం	తారా స్క్రీన్స్	నూజివీడు	సత్యనారాయణ
గుణదల	రామ్ సినిమాస్	ఆగిరిపల్లి	అను డీలక్స్
కానూరు	శ్రీవిజయలక్ష్మి	ఇబ్రహీంపట్నం	బాలాజీవికానియా
పోరంకి	బాలాజీసినివిల్లా	కొండపల్లి	శివకృష్ణ
కంకిపాడు	శ్రీరామచంద్ర	కంచికచర్ల	పీవీఆర్ సినీప్లెక్స్
ఉయ్యూరు	శాంతి	నందిగామ	విజయ
పామర్రు	శివరామ్	జగ్గయ్యపేట	కమల
కూచిపూడి	సత్యసాయి	వత్సవాయి	వెంకటేశ్వర
చల్లపల్లి	సాగర్	మైలవరం	సంఘమిత్ర
అవనిగడ్డ	వెంకటేశ్వర	తిరువూరు	వెంకటేశ్వర
పెడన	శ్రీకృష్ణతులసి	విస్సన్నపేట	శ్రీరామ్
		గంపలగూడెం	రామమోహన్

G3 Movies LLP release

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235544

WANTED TEACHERS
TEACHERS (Ladies) with U.G or P.G Qualification and good English. And Teacher for Science in High School. COASTS HIGH SCHOOL, VJA-I. Cont: 81799 90508, 92913 98877
AJB - 235543

WANTED
ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు సీనియర్ సిటిజెన్ లేదా గృహిణులు మరియు రిటైర్డ్ అయిన వారికి Fixed Income / PF / ESIC పెన్షన్ ఇన్కమ్ Opportunity కలదు. అర్హత : 10th ఆపైన. విజయవాడ పరిసర ప్రాంతం వారికే సంప్ర. సెల్ : 77023 96675
AJB -235373

క్లాస్ ఇన్‌ఛార్జెస్ (M) జీ: 12K, హాస్టల్ వార్డెన్స్ (M), జీ:10K వ: 25-45, అనుభవంగలవారు కావలెను. గౌతం డిగ్రీ కాలేజి, మోడ్రన్ సూ.మార్కెట్ ఎదురు, బెంజ్‌సర్కిల్ ✆ 88971 72345
AJB -148

వధువు కావలెను
పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517
AJB- 235601

FLAT FOR SALE
ప్రసాదంపాడులో గ్రూప్‌హౌస్ II Floor 1320 SFT గల 3 BHK ఫ్లాట్, లిఫ్ట్, లోన్ సౌకర్యంతో S.F.T 4500/- కే అమ్మకం. ✆ 94403 73594
AJB -128

PLOT FOR SALE
ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689
AJB - 142

కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349
AJB - 143

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 290/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 40/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733 గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ పశ్చిమ: 99854 09286, సెంట్రల్: 99854 11733, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604, డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు
అమరావతి (రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్ 102, 110, 121
చికెన్ విత్ స్కిన్ 194
చికెన్ స్కిన్‌లెస్ 204
నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

లోక్ అదాలత్ రేపు

నందిగామ, జూలై 3(ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం కోర్టు ఆవరణలో నిర్వహిస్తున్నామని, అందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీసులు, కోరు సిబ్బంది, న్యాయవాదులకు 16వ అదనపు జిల్లా జడ్జి పి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం తన చాంబర్‌లో న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. కక్షిదారులకు అవగాహన కల్పించి రాజీ పడదగిన కేసులు రాజీపడేలా చూడాలన్నారు. ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ షేక్ రియాజ్, సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీప్రసన్న, సీఐ వైవీఎల్ నాయుడు, రూరల్ సీఐ దేవభక్తుని చవాన్, ఎస్సైలు, ఏపీపీ మణికంఠ, అడిషనల్ పీపీ కాట్ర సత్యనారాయణ పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న ఎస్టీయూ నేతలు

పీఆర్సీ కమిషన్ నియమించాలి

● ఎస్టీయూ నేతల డిమాండ్

జగ్గయ్యపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): పీఆర్సీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ టీవీఎల్ నరసింహరావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీహరి డిమాండ్ చేశారు. ఎస్టీయూ సభ్యత్వ నమోదులో భాగంగా గురువారం పట్టణంతో పాటు మండలంలోని షేర్ మహ్మద్‌పేట, గండ్రాయి, మల్కాపురం, అనుమంచిపల్లి, తక్కెళ్లపాడు, బలుసుపాడు, గౌరవరం, పోచంపల్లి గ్రామాల్లో యూపీ స్కూళ్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులకు ఫేషియల్ అటెండెన్స్‌లో 10 నిముషాల గ్రేస్ పీరియడ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని నాయకులు కోరారు. కె.రాజేంద్ర, కె.వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, వీరన్న, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండల సమావేశానికి హాజరవ్వని

అధికారులకు షోకాజ్ నోటీసులివ్వండి

● వైస్ ఎంపీపీ పిచ్చయ్య, ఎంపీటీసీ సభ్యుల డిమాండ్

నందిగామ రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): '90 రోజులకోసారి నిర్వహించే మండల పరిషత్ సమావేశానికి 40 మంది అధికారులకు 10 మంది కూడా రావడం లేదు. సమావేశానికి హాజరవ్వని అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలి.' అని వైస్ ఎంపీపీ ఉన్నం పిచ్చయ్య, పలువురు ఎంపీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పెసరమల్లి రమాదేవి అధ్యక్షతన గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు ఏం తీరుపైన, సమావేశానికి అధికారుల గైర్హాజరుపైన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు అసంతృప్తి వ్యక్తంచేశారు. అధికారుల గైర్హాజరును నిరసిస్తూ పలువురు సభ్యులు సమావేశం జరుగుతుండగానే బయటకు వెళ్లిపోయారు. ధాన్యం విక్రయించిన నగదు నేటికీ రైతులకు అందలేదని కంచలలో రూ.10 లక్షలు, కొణతమాత్మకూరులో రూ.ఏనిమిది లక్షల మేర రావాల్సి ఉందని సర్పంచ్ మేడా కోటేశ్వరరావు తెలిపారు. గత సమావేశంలో అధికారులకు తెలిపినా ఫలితం లేదన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుండటంతో వరి విత్తనాలు అందుబాటులో లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఎంటీయూ 1061 రకం విత్తనాలు బయట దుకాణాల్లోనూ అందుబాటులో లేవని కంచల ఎంపీటీసీ సభ్యుడు రామిరెడ్డి సీతయ్య ప్రస్తావించారు. జడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఆకుల హనుమంతరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ పిచ్చయ్య

అనుమతి ఉన్న షాపుల్లోనే మద్యం కొనాలి

తిరువూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అనుమతి ఉన్న షాపుల్లోనే మద్యం కొనుగోలు చేయాలని ఎక్సైజ్ సీఐ నిక్సన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనధికార వ్యక్తులు బెల్ట్ మందు అమ్మకాలు చేస్తుంటారని, ఫంక్షన్లకు ఎవరైనా తక్కువ ధరకు మద్యం సరఫరా చేస్తామంటే నమ్మొద్దని ఆయన సూచించారు. అధికారం పైనా మద్యం అమ్మకాల గురించి సమాచారం టోల్‌ఫ్రీనెం 14405కు లేదా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి నంబరు 9440902452కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

తిరుపతమ్మ దేవస్థానానికి రూ.లక్ష విరాళం

పెనుగంచిప్రోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): తిరుపతమ్మ దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి రూ.50 వేలు, గో సంరక్షణకు రూ.50 వేలను విజయవాడ గుణదలకు చెందిన రావూరి సుబ్బారావు -అల్లూరమ్మ దంపతులు విరాళంగా ఇచ్చారు. ఏఈవో జంగం శ్రీనివాసరావుకు గురువారం వారు నగదును అందించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్లు మన్నెం నరసయ్య, బద్దుల కృష్ణమోహన్ పాల్గొన్నారు.

బడుల్లో సంసిద్ధత అమలు పరిశీలన

తిరువూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న సంసిద్ధత కార్యక్రమాన్ని మానిటరింగ్ అధికారి, డైట్ అధ్యాపకుడు ఎన్.జోజిబాబు గురువారం పరిశీలించారు. జడ్పీ బాలికల హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, విద్యార్థులకు మిత్ర కిట్ల పంపిణీ, వివరాలు పరిశీలించారు. వివరాలను ఎంఈవో ఎ.శ్యామ్‌సుందరరావుకు అందించారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

మైలవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల తొమ్మిదిన నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ సుధాకర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం మండల సమావేశం నిర్వహించారు. సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వి.వెంకటరెడ్డి, ఆర్.సుబ్బారావు, పి.జ్యోతి, డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడిపై అక్రమ కేసులు దుర్మార్గం

మైలవరం, నూజివీడు వెళ్లే రహదారి ధ్వంసమైందని బాగు చేయాలని మంగళవారం గణపవరం అడ్డరోడ్డు వద్ద నిరసన తెలిపేందుకు యత్నించిన సీపీఎం మండల కార్యదర్శి చాట్ల సుధాకర్‌పై అక్రమ కేసులు దుర్మార్గమని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.వి.ఆంజనేయులు ధ్వజమెత్తారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సుధాకర్‌ను స్టేషన్‌కు తరలించి, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంచి, బైండోవర్ కేసు బనాయించడం సరికాదన్నారు. అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

సమ్మె నోటీసు అందజేత

నందిగామ, జూలై 3(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం నుంచి సమ్మెకు దిగుతున్నట్లు మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు కమిషనర్ లోవరాజుకు సమ్మె నోటీసు అందజేశారు. గురువారం సీఐటీయూ డివిజన్ కార్యదర్శి కటారపు గోపాల్ ఆధ్వర్యంలో కమిషనర్‌ను కలసిన కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటానికి దిగుతున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

జగ్గయ్యపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. లయన్స్ సేవా యజ్ఞంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధి అవకాశాలు దొరికే కోర్సుల వివరాలను 8, 9, 10 తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి వివరించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు శ్రీరాం బదరీనారాయణ, కాసీం సైదా, బండారు రవి, హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లయన్స్ పూర్వ గవర్నర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి

చిల్లకల్లులో కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, తిరువూరు 9వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

గొల్లపూడిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నేత బొమ్మసాని సుబ్బారావు

చందర్లపాడులో ఎనెస్ఎల్బీసీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పాలన

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టీడీపీ నేతలు

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లో ప్రజా ప్రతినిధులు, టీడీపీ నేతలు నిర్వహించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ఏడాది పాలన సాగించిందని, వచ్చే నాలుగేళ్లపాటు కొనసాగిస్తుందని వారు పేర్కొన్నారు.

జగ్గయ్యపేట/జగ్గయ్యపేట రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల వైసీపీ రాక్షస పాలనలో అన్ని రంగాల్లో ఆదోగతి పాలైన రాష్ట్రం కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి బాట పట్టిందిందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. పట్టణంలోని కాకానినగర్, చిల్లకల్లులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్ సామినేని మనోహర్, బి.బజారావు, చలసాని సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు కట్టా నరసింహారావు, దేవిడ్, అశోక్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మైలవరం నియోజకవర్గంలో..

మైలవరం/ఇబ్రహీంపట్నం/గొల్లపూడి/మైలవరం రూరల్/రెడ్డిగూడెం/జి.కొండూరు: కొండపల్లి మున్సిపాలిటీలో 'సుపరిపాలన' కార్యక్రమంలో పార్టీ నేతలతో కలిసి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. చుట్టుకుదురు శ్రీనివాసరావు, దారు నాయక్, జువ్వా రాంబాబు, మైలా సైదులు, పర్వతనేని సాంబశివరావు పాల్గొన్నారు. గొల్లపూడి కరకట్ట ప్రాంతం 282 బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు కరపత్రాలను పంపిణీ చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు నూతలపాటి వెంకటేశ్వరరావు(నారద), మాజీ ఎంపీటీ వడ్డమూడి జగన్మోహనరావు, జనసేన గ్రామ అధ్యక్షుడు కటకం దుర్గారావు పాల్గొన్నారు. కీర్తిరాయనిగూడెం, వెల్వడం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో జడ్పీటీసీ మాజీ సభ్యుడు దొండపాటి రాము, టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఏడాది సంక్షేమ పాలనపై కరపత్రాలు పంపిణీ చేశారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్, చనమోలు శ్రీనివాసరావు, నాగబాబు, ప్రత్తిపాటి ప్రభాకర్ పాల్గొన్నారు. రెడ్డిగూడెం బీసీ కాలనీలో ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి వివరించారు. చాట్ల చంద్ర, జానంపాటి వేణుగోపాల్ రెడ్డి, పైడిమర్రి కరుణాకర్ రెడ్డి, కళ్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు లంక లితీష్ ఆధ్వర్యంలో దేవుని చెరువులో టీడీపీ నేతలు ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ పట్టణ కార్యదర్శి దూరు బాలకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు పసుపులేటి రేణుక, తిరుపతిరావు పాల్గొన్నారు. కవులూరులో టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ, జంపాల సీతారామయ్య, జువ్వా రాంబాబు, దారు నాయక్, ఉయ్యూరు వెంకట నరసింహారావు తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

తిరువూరు నియోజకవర్గంలో..

తిరువూరు/గంపలగూడెం/విస్సన్నపేట: 'పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది. సంక్షేమ పథకాల అమలుతో పాటుగా పీ-4 కార్యక్రమం ద్వారా అందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది' అని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. తిరువూరు 9వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ కిలారపోగు నిర్మల, కౌన్సిలర్లు ముడు దుర్గారావు, షేక్ అబ్దుల్‌హుస్సేన్, నాళ్లా సురేంద్ర, పరసా సత్యనారాయణ, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య పాల్గొన్నారు. ఊటుకూరు, కొనిజర్ల, గంపలగూడెంలో టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. చెరుకూరి రాజేశ్వరరావు, కాజ రవికుమార్, రేగళ్ల వీరారెడ్డి, వాసిరెడ్డి అనిల్, హేమంత్ పాల్గొన్నారు. తెల్లదేవరపల్లిలో సర్పంచ్ రాయల నాగరాణి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రాయల సురేష్, రాయల సుబ్బారావు, దారావతు చలపతి, దారావతు రాంబాబు, రాయల వేణుగోపాల్ పాల్గొన్నారు.

నందిగామ నియోజకవర్గంలో..

చందర్లపాడు/వీరులపాడు: చందర్లపాడు 16వ వార్డులో ఎన్ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు మేకల సుధాకర్‌బాబు, బొండల రామకృష్ణ, షేక్ సైదా పాల్గొన్నారు. జుజ్జూరులో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంచారు. పార్టీ మండల అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాసరావు, కాపా రాంబాబు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీల అమలు

● మాజీ మంత్రి దేవినేని ఉమా

గొల్లపూడి: రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. సాయిపురం కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రజల సొమ్మును దోచుకుని ప్యాలెస్‌లో దాచుకున్నాడని విమర్శించారు. వాటన్నింటినీ కూటమి ప్రభుత్వం కక్కిస్తుందన్నారు. ప్రజల సొమ్ము దోచుకున్న వైసీపీ నాయకులను ఊచలు లెక్కపెట్టిస్తామని ఉమా స్పష్టం చేశారు.

ఆదాయ మార్గాలు గుర్తిస్తే

సుస్థిర అభివృద్ధి సాధ్యం

● ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ శాఖలు ఆదాయాన్ని పెంచే మార్గాలను గుర్తించాలని తద్వారా సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సూచించారు. మునిసిపల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర -2047పై నిర్వహించిన మండల, నియోజకవర్గస్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెక్టార్లలో స్థూల ఆదాయం పెంపుపై వివిధ శాఖల అధికారులు ప్రతిపాదనలు చేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరరావు, కమిషనర్ కృష్ణారావు, ఎంపీడీవో నితిన్, తహసీల్దార్ మనోహర్, కుసుమకుమారి పాల్గొన్నారు.

శనగపాడు నీటి సంఘం అధ్యక్ష పదవికి

చలమల కృష్ణ రాజీనామా

నందిగామ, జూలై 3(ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు, శనగపాడు సప్లై చానల్ నీటి సంఘం అధ్యక్షుడు చలమల కృష్ణ గురువారం తన పదవికి రాజీనామా చేశారు. పట్టణ శివారు అనాసాగరానికి చెందిన కృష్ణ సుదీర్ఘకాలంగా పార్టీలో క్రియాశీల నేతగా పని చేస్తున్నాడు. ఇటీవల కాలంలో పార్టీలో జరుగుతున్న పరిణామాలతో మనస్థాపానికి గురయ్యానని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పని చేసిన వారిని పక్కన పెట్టి కొత్త వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఇటువంటి పోకడలు మంచిది కాదన్నారు. ఎంతో కష్టపడి అధికారం సాధించుకున్నామని, కార్యకర్తకు విలువలేనప్పుడు పార్టీ ఎలా ముందుకు పోతుందని ప్రశ్నించారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ఆయన తెలిపారు.

అయ్యప్ప పీఠం నిర్మాణానికి

రూ.లక్ష విరాళం

విస్సన్నపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సాయిబాబా ఆలయం పక్కన నిర్మిస్తున్న అయ్యప్ప జ్యోతి పీఠం నిర్మాణానికి ఎన్నారై, టీడీపీ నేత వల్లభనేని గిరిబాబు రూ. లక్ష విరాళాన్ని నిర్వాహకుడు అరవింద్‌కు అందించా రు. ప్రత్యేక పూజలు చేశారు. పట్టణానికి చెందిన కర్రి సాగర్‌కుమార్ రూ.10 వేలు విరాళమందించారు. క్రోసూరు ప్రసాద్ పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ఎన్నారై గిరిబాబు

అంగన్వాడీ ఆయాపై దాడిచేసిన వారిని శిక్షించాలి

తిరువూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): విస్సన్నపేట మం డలం రామానగరంలో అంగన్వాడీ ఆయా నాగమణిపై దాడిచేసిన వారిని శిక్షించాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. గురువారం అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జంట థియేటర్ల సెంటర్‌లో నిరసన తెలిపారు. పద్మ, నాగమణి, స్వాతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవికి ఆషాఢ సారె

పెనుగంచిప్రోలు, జూలై 3(ఆంధ్రజ్యోతి): నరసింహస్వామి కోవెలలోని మహాలక్ష్మీదేవి అమ్మవారికి గురువారం మహిళలు ఆషాఢ సారెను సమర్పించారు. పటమట బజారు కోదండ రామాలయం వద్ద నుంచి ఊరేగింపుగా సారెను తీసుకొచ్చారు. అర్చకులు పరాంకుశం బాలకృష్ణామాచార్యులు, పరాంకుశం సీతారామాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు.

పటమట బజారు కోదండ రామాలయం వద్ద నుంచి సారె తీసుకెళుతున్న మహిళలు

గుంతలు పూడ్చారు

రెడ్డిగూడెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో పంచాయతీ అధికారులు కొత్తరెడ్డిగూడెం రామాలయం వద్ద ఆర్ అండ్ బీ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చించారు. పనుల్ని కూటమి నేతలు పర్యవేక్షించారు.

కొత్త రెడ్డిగూడెం రామాలయం వద్ద గుంతలను పూడ్పిస్తున్న అధికారి

ఆదర్శమూర్తి దేవానందం

విస్సన్నపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆకస్మిక మరణం పొందిన డోలా దేవానందం ఆదర్శ మూర్తి అని విద్యావ్యాప్తికి ఆయన చేసిన సేవలు మరువలేనివని గురువారం ఆయన నివాసంలో జరిగిన సంస్మరణ సభలో పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. ఎన్.సూరిరాజు, కె.ధనరాజు, అప్పికట్ల కుమార్, డాక్టర్ పి.విజయ్, డీఈ చక్రవర్తి పాల్గొన్నారు.

సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఆత్మీయులు

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

జి.కొండూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో పారిశుధ్య పనుల్ని గురువారం పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు పర్యవేక్షించారు.

పారిశుధ్య పనుల్ని పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు

ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు

ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవని పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు దుకాణాల జయమానులను హెచ్చరించారు. గురువారం పలు దుకాణాలను సచివాలయ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు.

ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు

నందిగామ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి ముప్పు అని వాటి వినియోగం, విక్రయాలు మానేయాలని దుకాణాల యజమానులకు మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ సూచించారు. గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ బ్యాగ్‌లు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మునిసిపల్ సిబ్బంది హెచ్చరించారు.

ప్రజల భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాధ్యం

జగ్గయ్యపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రజల భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాధ్యమని మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. హరియాణా మానేసర్‌లో ప్రారంభమైన రెండు రోజుల జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. సీఎం నయబ్‌సింగ్ సైనీ, లోక్‌సభ స్పీకర్ ఓంప్రకాశ్ బిర్లా సదస్సును ప్రారంభించారు. తొలి రోజు 21వ శతాబ్ద భారత నిర్మాణంలో మునిసిపల్ సంస్థల పాత్ర-వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో వాటి సహకారం అంశంపై నిర్వహించిన సదస్సులో రాఘవేంద్ర ఉపన్యసించారు. పురపాలకసంఘాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం, ఖాళీస్థలాల వినియోగం, మురుగునీటి నిర్వహణ, డిజిటల్ సేవలు యువతకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. శుక్రవారం సదస్సులో నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం, సాంకేతికత, సమగ్ర పాలన వంటి అంశాలపై మునిసిపల్ చైర్మన్ల మధ్య చర్చలు జరగనున్నట్టు రాఘవేంద్ర తెలిపారు.

మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ రాఘవేంద్ర

7న సత్యమ్మ ఆలయ ఆవరణలో వేలం

నందిగామ రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అంబారుపేట సత్యమ్మ ఆలయ ఆవరణలో ఈనెల ఏడున ఉదయం 11 గంటలకు సీల్డు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు ఆలయ ఇన్‌చార్జ్ ఈవో పవన్‌కల్యాణ్ గురువారం తెలిపారు. కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు, లడ్డూ ప్రసాదం, బ్రహ్మోత్సవాలు, పండుగలకు సరుకులు సరఫరా చేసే హక్కు పొందేందుకు వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనాలని సూచించారు.

కార్మికులపై బెదిరింపులు శోచనీయం

తిరువూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం సమ్మె తలపెట్టిన మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల పట్ల అధికారులు బెదిరింపులకు దిగటం శోచనీయం అని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తంచేశారు. అధికారుల చర్యల్ని ఖండిస్తూ గురువారం మునిసిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన తెలిపారు. తాము సమ్మెకు వెళుతున్నామని కార్మికులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, కార్మికులు బాజీ, శ్రీనివాసరావు, వాసు, మోహన్, రఫీ, గోపి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడే చూడండి
RAM CINEMAS
4K DIGITAL LASER, DOLBY ATMOS
(FORMERLY RAMGOPAL THEATRE)
GUNADALA, VIJAYAWADA
JURASSIC WORLD: REBIRTH (2025)
తెలుగు 3డి - 3 ఆటలు: 9-00AM, 2-45PM, 9-45PM
తమ్ముడు
తెలుగు 4 ఆటలు: 11-45AM, 2-30PM, 6-45PM, 9-30PM
3BHK
తెలుగు 2 ఆటలు: 11-30AM, 6-30PM
BOOK YOUR TICKETS IN "BOOK MY SHOW"

NAVRANG A/c
GRAND GALA RELEASE FROM TODAY
JURASSIC WORLD REBIRTH IN 3D (IN TELUGU)
COME SEE AND ENJOY THIS MOST COLOSSAL MOVIE
తెలుగు 3D -రోజూ 4 ఆటలు
11:45 AM, 3-00 PM
6:45 PM, 9-45 PM
Online Tickets Available in " BOOK MY SHOW"

Capital CINEMAS 4K
TRENDSET MALL, BENZ CIRCLE
Book Online Tickets: Paytm TICKETNEW
NOW SHOWING
THAMMUDU (A) (TEL)
8:00 AM, 10:15 AM, 11:05 AM, 1:20 PM, 2:10 PM
4:30 PM, 5:15 PM, 7:40 PM, 10:50 PM, 11:05 PM
JURASSIC WORLD REBIRTH (3D) (TEL): 2:45 PM, 8:15 PM
JURASSIC WORLD REBIRTH (3D) (ENG)
11:00 AM, 5:30 PM, 8:20 PM, 11:00 PM
3BHK (U) (TEL): 11:00 AM, 1:50 PM, 7:20 PM, 10:10 PM
SOLO BOY (U/A) (TEL) : 4:40 PM
SHOW TIME (TEL) : 2:20 PM
METRO IN DINO (U/A) (HIN)
10:00 AM, 4:15 PM, 7:25 PM, 10:35 PM
KANNAPPA (U/A) (TEL): 10:00 AM, 4:35 PM
MAARGAN (U/A) (TEL): 1:45 PM, 4:30 PM, 10:20 PM
MAA (U/A) (HIN): 8:20 PM
F1 THE MOVIE (U/A) (ENG): 1:10 PM, 7:15 PM
KUBERAA (U/A) (TEL): 11:10 PM
SITAARE ZAMEEN PAR (U/A) (HIN): 11:15 AM
*NOTE: Timings are subject to change without any prior notice.



నేడే విడుదల
తమ్ముడు

విజయవాడ : శైలజ	మచిలీపట్నం : సిరి కాంప్లెక్స్
విజయవాడ : జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం : వరం PVR INOX
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : జి3 సింధూర
ఎంజిరోడ్ : లైలా INOX	గుడ్లవల్లేరు : రామకృష్ణ
లబ్బీపేట : పీవీపి సినీపోలీస్	ముదినేపల్లి : పూర్ణిమ
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్	కైకలూరు : శ్రీవిజయలక్ష్మి
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
పటమట : LEPL INOX	లక్ష్మీపురం : అంజనాసినీమ్యాక్స్
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	మానికొండ : శ్రీవెంకటేశ్వర
వన్‌టౌన్ : సౌమ్య	గన్నవరం : శాంతి
భవానీపురం : స్వాతి	హనుమాన్‌జంక్షన్ : శ్రీకృష్ణాటాకీస్
పాయకాపురం : తారా స్క్రీన్స్	నూజివీడు : సత్యనారాయణ
గుణదల : రామ్ సినిమాస్	ఆగిరిపల్లి : అను డీలక్స్
కానూరు : శ్రీవిజయలక్ష్మి	ఇబ్రహీంపట్నం : బాలాజీకానియా
పోరంకి : బాలాజీసినివిల్లా	కొండపల్లి : శివకృష్ణ
కంకిపాడు : శ్రీరామచంద్ర	కంచికచర్ల : పివిఆర్ సినీప్లెక్స్
ఉయ్యూరు : శాంతి	నందిగామ : విజయ
పామర్రు : శివరామ్	జగ్గయ్యపేట : కమల
కూచిపూడి : సత్యసాయి	వత్సవాయి : వెంకటేశ్వర
చల్లపల్లి : సాగర్	మైలవరం : సంఘమిత్ర
అవనిగడ్డ : వెంకటేశ్వర	తిరువూరు : వెంకటేశ్వర
పెడన : శ్రీకృష్ణతులసి	విస్సన్నపేట : శ్రీరామ్
	గంపలగూడెం : రామమోహన్

G3 Movies LLP release

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235544

PLOT FOR SALE
» ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689
AJB - 142

» కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349
AJB - 143

వధువు కావలెను
» పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517
AJB- 235601

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE SITUATION VACANT TO LET AUTOMOTIVE COMPUTERS HEALTH CARE EDUCATION ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 220/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 45/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం: 99854 11610, గుడివాడ: 99854 09737, చల్లపల్లి: 99854 11331, మైలవరం: 99854 00421, నందిగామ: 99854 11620, నూజివీడు: 99854 02464, తిరువూరు: 99854 09207, ఉయ్యూరు, పామర్రు: 99854 09737



నిండు కుండలా శ్రీశైలం జలాశయం

సాగర్‌కు జలకళ

• నిండు కుండలా శ్రీశైలం జలాశయం • సాగర్‌కు 63,150 క్యూసెక్కుల నీటి విడుదల • కృష్ణానదిలో కొనసాగుతున్న వరద ప్రవాహం

నరసరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో గత కొన్ని రోజులుగా కృష్ణమ్మకు వరద పోటెత్తుతోంది. ఆల్మట్టి నుంచి సాగర్ వరకు అన్ని జలాశయాల్లోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు జలకళను సంతరించుకుంటున్నాయి. శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతుండటంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నా రు. శ్రీశైలం జలాశయానికి 68,169 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. డ్యాం నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా దిగువకు 63,150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలానికి ఇదేస్థాయిలో వరద ప్రవాహం కొనసాగితే నాలుగు రోజుల్లో డ్యాం గేట్లు తెరుచుకుంటాయని జలవనరులశాఖ అధికారుల అంచనా. గురువారం సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగడంతో జలాశయంలో నీటి మట్టం పెరిగింది. సాగర్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా 150.45 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. సాగర్ ఆయకట్టులో తీవ్ర వర్షాభావం నెలకొనగా జలాశయాలకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో ఖరీఫ్ సాగుపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

- ఇప్పటికే అవస్థల ప్రయాణాలు
- బస్సుల కొరతతో.. సర్వీసులు రద్దు
- పల్లె బాట పట్టని ఆర్టీసీ రథచక్రాలు
- మహిళల ఉచిత ప్రయాణానికి కసరత్తు
- డిపోల వారీగా రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక

ఉచితానికి.. బస్సులేవి?

మహిళలకు.. ఆర్టీసీ ఉచిత ప్రయాణ హామీ అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆగస్టు 15 నుంచి అక్కచెల్లెళ్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు పలు వేదికలపై ప్రకటిస్తున్నారు. అయితే అందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందా.. ఆ మేరకు బస్సులు ఉన్నాయా.. గ్రామాలకు సర్వీసులు నడిపే పరిస్థితి ఉందా అంటే అనుమానాలు వస్తున్నాయి. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో పల్లెలు ఎక్కువగా ఉన్నాయి. ఉచిత ప్రయాణం అంటే మహిళలు పెద్దసంఖ్యలో ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంటోంది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికే అవస్థల ప్రయాణాలు సాగుతున్నాయి. ఆక్యుపెన్సీ లేదని కొన్నిగ్రామాలకు.. రోడ్లు బాగాలేవని కొన్ని గ్రామాలకు సర్వీసుల రద్దు.. ట్రిప్పులను ఆర్టీసీ కుదించింది. మూడు జిల్లాల పరిధిలో అన్ని డిపోల్లోనూ బస్సులకు కొరత ఉంది. ఉన్న బస్సుల కండీషన్ కూడా అంతంతే. వీటి పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెడితేనే ఉచిత బస్సు పథకం అమలు సజావుగా జరిగే వీలుంటోంది.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సూపర్‌సిక్స్ హామీల్లో ప్రధానమైన మరో హామీ అమలుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. బస్సుల ప్రస్తుత కండీషన్‌తో పాటు డిపోల వారీగా ఉన్న బస్సుల సంఖ్య, అదనపు బస్సులు, ఆర్టీసీపై పడే భారం తదితర అంశా లతో నివేదిక పంపాలని ఆర్టీసీ యంత్రాంగాన్ని ప్రభుత్వం ఇప్పటికే కోరింది. ఇందుకు సంబంధించి కసరత్తు చేస్తున్న యంత్రాంగం మరో రెండు రోజుల్లో పూర్తి వివరాలతో ప్రభు త్వానికి నివేదిక అందించనున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే అనేక డిపోల్లో బస్సులు కొరత అత్యధికంగా ఉంది. డ్రైవర్లు, కండక్టర్ల పోస్టులు అనేకం ఖాళీగా ఉన్నాయి. ఉన్న బస్సుల్లో చాలావరకు కండీషన్‌లో లేవు. గ్రామీణ ప్రజలకు ఆర్టీసీ సేవలను మరింత చేరువ చేసేందుకు పల్లెవెలుగు పేరుతో ప్రవేశపెట్టిన ఆర్డినరీ సర్వీసులు ఆ దిశగా గ్రామీణ ప్రాంతాలకు చేరటం లేదన్న విమర్శలున్నాయి. ఏటేటా ఆదాయం పేరుతో బస్సు సర్వీసులను ఆర్టీసీ తగ్గిస్తోంది. పల్లె వెలుగు బస్సులు కండీషన్‌లో ఉండటంలేదు. కాలం చెల్లిన బస్సులు కూడా ఆర్టీసీ నిర్వహిస్తూ ప్రయాణి కుల భద్రతతో చెలగాటమాడుతోంది. అయినా అధికారులు తప్పనిసరి పరిస్థితుల్లో ఆయా బస్సులను నడుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉచిత పథకం ఆచరణలోకి వస్తే ఆక్యుపెన్సీ పెరగడంతో పాటు సర్వీసు లేని గ్రామాల నుంచి కూడా బస్సు తిప్పమనే డిమాండ్లు (మిగతా 8లో)

195 పల్లెలకు వెలుగు లేదు

పల్నాడు జిల్లాలో ఆర్టీసీ సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. 195 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. మాచర్ల డిపో పరిధిలో 77 గ్రామాలకు 12, వినుకొండలో 239 గ్రామాలకు 173, పిడుగురాళ్లలో 62 గ్రామాలకు 46, నరసరావుపేటలో 66 గ్రామాలకు 51, సత్తెనపల్లిలో 67 గ్రామాలకు 55, చిలకలూరిపేట డిపో పరిధిలో 69 గ్రామాలకు 49 గ్రామాలకు మాత్రమే బస్సులు సర్వీసులు ఉన్నాయి. మిగిలిన గ్రామాలకు చెందిన వారు ఆటోలపై ఆధారపడుతున్నారు. వినుకొండ, మాచర్ల డిపోల పరిధిలో గ్రామాలకు నామమాత్రంగా కూడా బస్సులు నిర్వహించడంలేదు. ఇప్పటికే జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన వారు ప్రభుత్వ రాయితీలను, ఉచితాల లబ్ధి పొందలేకపోతున్నారు. విద్యార్థులు చదువుకు వెళ్లేందుకు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో విద్యార్థుల కోసమే బస్సులు నిర్వహిస్తున్న పరిస్థితి. సాధారణ ప్రయాణికులకు చాలా గ్రామాల్లో బస్సు సౌకర్యంలేదు. కొన్ని గ్రామాలకు అరకొరగా సర్వీసులు నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో గత్యంతరం లేక ప్రయాణికులు ఆటోలను ఆశ్రయించి ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు.

అన్నవరంలో జామ తోటను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

10 వేల ఎకరాల్లో.. సూక్ష్మ సేద్యం

• తక్కువ వ్యయం.. ఎక్కువ ఆదాయ పంటలను సాగు చేయాలి
• పండ్ల తోటల పరిశీలనలో కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పది వేల ఎకరాల్లో సూక్ష్మ సేద్యం లక్ష్యమని, ఇందుకు సంబంధించి పరికరాలను పంపిణీ చేయాలని అధికారులను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేట, రొంపిచర్ల మండలాల్లో పండ్లు, కూరగాయ తోటలను గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీ పరికరాల ద్వారా ఎరువులు, నీటి వినియోగం తక్కువగా ఉంటుందన్నారు. సాగుకు ప్రభుత్వం అందించే పథకాలను వినియోగించుకుని రైతులు రెట్టింపు ఆదాయం పొందాలన్నారు. తక్కువ వ్యయంతో ఎక్కువ ఆదాయం అందించే పంటలను రైతులు సాగు చేయాలన్నారు. రొంపిచర్ల మండలం అన్నవరంలో లింగయ్యచౌదరి రైతు జామతోటలో డ్రిప్పు, సేద్య పరికరాల పని తీరును పరిశీలించారు. ఫ్లోమీటర్ల ద్వారా ఎన్ని లీటర్ల నీటి వినియోగం జరుగుతుందో తెలుసుకునే అవకాశం ఏర్పడిందని రైతు కలెక్టర్‌కు తెలిపారు. నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామంలో పోతురాజు శివయ్య తోటలో వంగ, గులాబీ సాగును కలెక్టర్ పరిశీలించారు. రెండు, మూడు రకాల పంటల సాగుతో ఆర్థికంగా భరోసా ఉంటోందని రైతు వివరించారు. సూర్య ఘర్ పథకంలో ఇంటిపై సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకున్న శివయ్యను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఆంజనేయులు, జిల్లా ఉద్యానశాఖ అధికారి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంకొండ మండలం మన్నెసుల్తాన్ పాలెంలో ఆయిల్ పామ్ తోట

పల్నాడులో... పామాయిల్!

- జిల్లాలో విస్తరిస్తున్న సాగు
- ప్రోత్సాహం అందిస్తున్న ప్రభుత్వాలు
- ఇప్పటికే 1,601 ఎకరాల్లో సాగు
- ఈ ఏడాది సాగు లక్ష్యం 3,300 ఎకరాలు
- ఉచితంగా మొక్కలు పంపిణీ
- అంతర పంటలకు, బిందు సేద్యానికీ రాయితీలు
- రైతులను చైతన్య పరుస్తున్న ఉద్యాన శాఖ

8

జడ్పీ ఆదాయంపై..ప్రైవేటు

- బల్లకట్టు వెనుక కనికట్టు ఛేదించేది ఎప్పుడో..
- రేవుల వేలానికి ఎవరూ రాకుండా స్కెచ్..
- ప్రైవేట్‌గా నిర్వహణతో.. జడ్పీ ఆదాయానికి గండి
- ఇదీ గోవిందాపురం, మాదిపాడు బల్లకట్టు పరిస్థితి

6

ఇసుక లారీ యజమానులు నిబంధనలు అతిక్రమిస్తున్నారు

- అందుకే పెనాల్టీలు విధించి కేసులు పెడుతున్నాం
- 'ఆంధ్రజ్యోతి'కి డీటీసీ సీతారామిరెడ్డి స్పందన

విద్యాహక్కుకి.. కొర్రీలు

సీట్లు నిరాకరించేందుకు ఎత్తుగడలు

ఆర్టీఈ అడ్మిషన్ల ఫీజు గిట్టుబాటు కాదంట

ప్రభుత్వ ఆదేశాలపై ప్రైవేటు విద్యాసంస్థల ఆందోళన

క్షేత్రస్థాయి పరిశీలనకు త్వరలో విద్యాశాఖ అధికారులు సిద్ధం

గుంటూరు(విద్య), జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా.. ఆయా యాజమాన్యాలు కొర్రీలు వేస్తున్నాయి. విద్యాహక్కు చట్టం కింద తప్పనిసరిగా ఒకటో తరగతిలో పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంది. ఇందుకు సంబంధించి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 300కు పైగా ఉన్న విద్యాసంస్థల్లో ఈ ఏడాది 1500 వరకు ఆర్టీఈ అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే పాఠశాలల వారీగా విద్యాశాఖ అధికారులు జాబితాలను పంపారు. అయితే ఆర్టీఈ అడ్మిషన్లకు అనేక ప్రైవేటు పాఠశాలలు నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కొన్ని యాజమాన్యాలు ఎత్తుగడలు వేస్తున్నాయి. ఆర్టీఈ అడ్మిషన్ ప్రవేశాలకు ప్రభుత్వం ఇచ్చే ఫీజు గిట్టుబాటు కాదంటూ గురువారం ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ కూడా నిర్వహించాయి.

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ

ప్రైవేటు విద్యాసంస్థలు అనేకం ప్రభుత్వ నియమ నిబంధనలకు (మిగతా 8లో)

మొక్క నాటుతున్న డీసీవో నాగరాజు, డీఆర్ తిరుపతయ్య

సేవ.. వ్యాపార దృక్పథం అవసరం

సహకార దినోత్సవంలో డీసీవో నాగరాజు

నాదెండ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రైతులకు సేవలు అందించడంతో పాటు వ్యాపార దృక్పథంతో పని చేసినప్పుడే సహకార సంఘాలు లాభాలను గడిస్తాయని జిల్లా సహకార శాఖాధికారి(డీసీవో) నాగరాజు తెలిపారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని గురువారం నాదెండ్ల పీఏసీఎస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతంతోనే రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నారు. రైతులకు రుణాలు మంజూరు చేయడంలో సహకార సంఘాలు ప్రథమ స్థానంలో ఉన్నాయన్నారు. ఇచ్చిన రుణాన్ని సకాలంలో చెల్లించడం ద్వారా రైతులు తమ సంఘాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రైతులు ఆదాయాన్ని సహకార సంఘాల్లో డిపాజిట్ చేస్తే అధిక వడ్డీ లభిస్తుందని చెప్పారు. డివిజనల్ రిజిస్ట్రార్ తిరుపతయ్య మాట్లాడుతూ సంఘాల్లో అక్రమాలకు తావులేకుండా కంప్యూటరీకరణ జరిగిందన్నారు. మోడల్ ఆడిట్ ద్వారా సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సంఘ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సబ్ డివిజనల్ రిజిస్ట్రార్ చినరామిరెడ్డి, ప్రత్యేక అధికారి స్వరూప, మాజీ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు, నాదెండ్ల, గణపవరం సంఘాల సీఈవోలు చేపూరి ధనలక్ష్మి, లక్ష్మయ్య, రైతులు పాల్గొన్నారు.

రైలు ప్రయాణానికి.. మరో మార్గం

- నడికూడి-శ్రీకాళహస్తి రూట్‌లో నేడు ప్రత్యేక రైలు పరుగు
- ప్రయాణికులతో నడవనున్న నాందేడ్ - తిరుపతి వీక్లీ ఎక్స్‌ప్రెస్
- ఎట్టకేలకు పీఆర్‌ఎస్‌లోకి నెమలిపురి, రొంపిచర్ల రైల్వేస్టేషన్లు

పిడుగురాళ్ల, గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కలైన నడికూడి-శ్రీకాళహస్తి రైల్వేమార్గం ఎట్టకేలకు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రాంతవాసులు పదేళ్లుగా ఎదురుచూస్తున్న రైలు ప్రయాణం కల శుక్రవారంతో తీరనున్నది. న్యూ పిడుగురాళ్ల - శావల్యాపురం మార్గంలో శుక్రవారం ప్రయాణికులతో ప్రత్యేక రైలు తొలిసారిగా పరుగులు పెట్టనున్నది. నడికూడి - శ్రీకాళహస్తి రైల్వేమార్గంలో 2020 నాటికి శావల్యాపురం వరకు పనులు పూర్తయ్యాయి. అయితే ట్రాక్‌ను పటిష్టపరిచేందుకు రైల్వేశాఖ ఈ మార్గంలో మూడేళ్లుగా గూడ్సు రైళ్లను నడిపింది. నాందేడ్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి నాందేడ్‌కు ప్రత్యేక వీక్లీ రైలును నడిపేందుకు రెండు రోజుల క్రితం రైల్వే బోర్డు అనుమతి ఇచ్చింది. తొలుత ఈ రైలును ఈ నెల 25 వరకు నడిపేందుకు రైల్వేశాఖ సన్నద్ధమైంది. శుక్రవారం నాందేడ్ నుంచి తిరుపతి వరకు బయలుదేరే రైలు న్యూ పిడుగురాళ్ల నుంచి కొత్త రైల్వే మార్గంలోని నెమలిపురి - రొంపిచర్ల మీదగా వినుకొండ వరకు వెళ్లి అక్కడి నుంచి నంద్యాల మార్గంలో తిరుపతి వరకు నడిపేందుకు రైల్వేబోర్డు షెడ్యూల్ ప్రకటించింది.

నెమలిపురి రైల్వేస్టేషన్

షెడ్యూల్ ఇలా..

ప్రతి శుక్రవారం మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి తిరుపతికి బయలుదేరే ప్రత్యేక రైలు(07189) పల్నాడు జిల్లాలో నడికూడికి (మిగతా 8లో)

జెడ్పీ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా పరిషత్‌లోని కొందరు ఉద్యోగులు చాలా విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు. బదిలీ అయ్యి నెల రోజులు కావొస్తున్నా.. ఉన్న చోట నుంచి కదలడానికి ఇష్టపడడం లేదు. కొందరు ఉద్యోగులు ఒకే చోట 12 ఏళ్ల నుంచి పనిచేస్తూ.. అక్కడే ఉండేందుకు పావులు కదుపుతున్నారు. నాదెండ్ల మండలం తూబాడు, ఈపూరు, దుర్గి, కొల్లూరు మండల పరిషత్‌ల నుంచి జడ్పీ సూపరింటెండెంట్లు బదిలీ అయ్యారు. వారికి బదిలీ ఉత్తర్వులు కూడా పంపారు. అయినా రిలీవ్ అయ్యేందుకు సదరు ఉద్యోగులు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న జడ్పీ అధికారులు బదిలీ అయినా.. ఇంకా రిలీవ్ కాని ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని గురువారం ఆదేశించారు.

నేటి ఒక అవసరంగా ఏఐ

● ఏపీఎస్‌ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు

సదస్సుకు హాజరైన గంటా సుబ్బారావు

గుంటూరు(విద్య), జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నేడు ఒక అవసరంగా మారిపోయిందని ఏపీ ఎస్ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు పేర్కొన్నారు. విద్యార్థులు ఏ విభాగంలో ఉన్నా ఏఐపై ప్రాథమిక అవగాహన ఉండాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ అకడమిక్స్, అసెస్‌మెంట్, అవార్డ్స్ అండ్ ప్లాంక్లో అఫైర్స్ ఆధ్వర్యంలో "ఇంటరాక్టివ్ సెషన్ ఆన్ ఏఐ ఫోకస్ట్ యానివర్సిటీ" అనే అంశంపై వర్సిటీలోని ఆయా విభాగాల డీన్స్, డైరెక్టర్స్, విభాగాధిపతులతో ప్రత్యేక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గంటా సుబ్బారావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో ఏఐ ప్రాముఖ్యత దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. మరో ముఖ్య అతిథి ఐఐటీ మద్రాస్ పూర్వ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎన్.శివ ప్రసాద్ మాట్లాడుతూ విద్యా సంస్థల నిర్వహణలో ఏఐ వినియోగంపై అధ్యాపకులు దృష్టి సారించాలన్నారు. విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు పాల్గొన్నారు.

బాపట్ల పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.516-5/2020/ఇ1 తేది.03.07.2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘ నిధుల క్రింద వివిధ అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు విధానము ద్వారా అర్హత గల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurement place) వద్ద చూడగలరు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య :- 2
అంచనా విలువ :- రూ॥ 2,07,31,016/-
1. టెండరు బిడ్‌లు ప్రారంభ తేది. : 03.07.2025 ఉదయం 10.00 గం॥లకు
2. టెండరు బిడ్‌లు వేయుటకు ఆఖరు తేది. : 17.07.2025 సాయంత్రం 4.00 గం॥లకు
3. టెండరు బిడ్‌లు స్వీకరించు చివరి తేది. : 17.07.2025 సాయంత్రం 5.00 గం॥లకు

సం/- కమీషనరు,
బాపట్ల పురపాలక సంఘం

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➺ శ్రీసాయి EM స్కూల్, నాదెండ్ల నందు 5th Class నుండి 10th వరకు Maths చెప్పుటకు Teachers కావలెను. చిలకలూరిపేట, నరసరావుపేట, నాదెండ్ల మండలాలు వారు మాత్రమే సంప్రదించండి : 9505977315
AJG-239432

➺ WANTED TEACHERS 1st to 5th All Subjetcts, 6th TO 10th, TELUGU, HINDI & PHYSICS, SIDDHARTHA SCHOOL, VENKATA KRISHNA PURAM, Ph no :- 9948345126.
AJG-239433

➺ గుంటూరు సిటిలోని ప్రముఖ కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు 10th పాస్, 50 సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 99899 09698.
AJG-239505

➺ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం లేక కమీషన్ ఇవ్వబడును. సంప్ర॥ 98665 61116
AJG-239418

➺ గుంటూరు, నల్లపాడు రోడ్డులో గల శ్రీ నాగసాయి మందిర్‌లో స్వామి వారికి అర్చనాది కైంకర్యములు చేయుటకు అర్చకులు కావలెను. వసతి మరియు జీతము ఇవ్వబడును. వ్యక్తిగతముగా సంప్రదించవలెను. మేనేజర్: 93927 43225
AJG-239426

ఉచిత జాబ్ ట్రైనింగ్

➺ తెనాలిలోని వైష్ణవి విద్యా సంస్థలో 3 నెలలు ఉచిత హాస్టల్ వసతి, జాబ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. అర్హత : 10th పాస్ ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి సెల్ నెం : 9290769284, 9701399994
AJG-239363

రియల్ ఎస్టేట్

➺ సత్తెనపల్లి మున్సిపల్ పరిధిలో రఘురామ్ నగర్ పక్కన కొత్త బైపాస్ రోడ్ - గుంటూరు రోడ్ మధ్యలో AGKM డిగ్రీ కాలేజీ వెనుక 60 అ॥ రోడ్ ఫేస్‌లో CRDA అప్రూవల్‌తో 150 గ॥ నుండి ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్ర॥ +91 98665 61116.
AJG-239417

స్థలం అమ్మకము

➺ గుంటూరు, అమరావతి రోడ్డు రెడ్డిపాలెం హిమని నగర్, 2వలైను, సచివాలయం ప్రక్కన 300 గజాల దక్షిణం ఫేస్ స్థలం అమ్మబడును. 150 + 150 గజాలుగా కూడా అమ్మబడును. ఫోన్ : 63058 39392, 80991 47726
AJG-239429

SHARES

➺ షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్, ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యూలర్ / సండే బ్యాచ్) ఫ్యాకల్టీ బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్, GNT, Cont : 98854 69566.
RK-630

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➺ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235545

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్ - 97036 18725
గుంటూరు 2 టౌన్ - 99854 01056
తెనాలి - 99854 11202
నరసరావుపేట - 99854 11206
బాపట్ల - 99663 35084
పిడుగురాళ్ళ - 93909 05725
మంగళగిరి - 93986 73618
అమరావతి - 95027 86195
పొన్నూరు - 97042 99094
రేపల్లె - 99854 12254
చిలకలూరిపేట - 91103 23914
వినుకొండ - 99662 50266
మాచర్ల - 88861 19952
సత్తెనపల్లి - 97048 67908
ప్రత్తిపాడు - 63004 34285
సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

జగన్ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

● వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. గురువారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. జగన్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. కూటమి పాలన ద్వారా అన్ని రంగాలను పునఃవ్యవస్థీకరించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజధాని అమరావతిని ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నాయన్నారు. టీడీపీ శ్రేణులు సుపరిపాలన విషయంపై జనసేన, బీజేపీ నాయకులతో సమన్వయంగా ఉండి ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, యార్డు చైర్‌పర్సన్ జయపూర్ణకుమారి పాల్గొన్నారు.

సాగర్ రిజర్వాయర్‌లో చేపల వేట నిషేధం

● జిల్లా మత్స్యశాఖాధికారి సంజీవరావు

మాచర్ల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్, కేఎల్ రావు పులిచింతల రిజర్వాయర్‌లలో ప్రభుత్వం చేపల వేట నిషేధించినట్లు జిల్లా మత్స్య శాఖాధికారి సంజీవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చేపల సంతానోత్పత్తి సమయం కావడం వల్ల ఆగస్టు 31వ తేదీ వరకు నిషేధం కొనసాగుతుందని పేర్కొన్నారు. నిర్దేశించిన సమయం వరకు మత్స్యకారులెవరూ రిజర్వాయర్‌లలో చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే లైసెన్సు రద్దు చేయడంతోపాటు అపరాధ రుసుం విధిస్తామని పేర్కొన్నారు.

బాపట్ల రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు

బాపట్ల రైల్వేస్టేషన్ తనిఖీలో పోలీసులు

బాపట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంలో భాగంగా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్ సిబ్బందితో కలిసి బాపట్ల రైల్వేస్టేషన్‌లో గురువారం రాత్రి విస్తృత తనిఖీలు చేపట్టారు. పోలీసు, ఈగల్ టీమ్, ఆర్‌పీఎఫ్, జీఆర్పీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. మత్తు పదార్థాలను ఎరగా వేసి యువత భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. శబరి ఎక్స్‌ప్రెస్ రైలులో కొంత దూరం ప్రయాణించి, బోగీలను విస్తృతంగా శోధించారు. మాదక ద్రవ్యాలు గుర్తించే పోలీసు డాగ్ స్క్వాడ్, సిబ్బంది రైల్వేస్టేషన్ పరిసరాలను, పార్శిల్ సర్వీస్ సెంటర్‌లను, బోగీలను, అనుమానాస్పద వ్యక్తులను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బదిరం బంధాన్ని తుంచేసింది..

● బాలికను కాల్వలో తోసేసి చంపింది సొంత తాతే..

తాడేపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 1న రాత్రి కుంచనపల్లి బకింగ్ హామ్ కెనాల్‌లోకి తోసేయడంతో.. 11 ఏళ్ల బాలిక మృతి చెందిన విషయం విదితమే. ఆ బాలికను ఆమె తాతే కాల్వలోకి తోసి, చంపేశాడు. మృతి చెందిన బాలిక తాడికొండ మండలం బడేపురం గ్రామానికి చెందిన కూరపాటి హేమగా పోలీసులు గుర్తించారు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోవడంతో బాలిక.. తాత మాధవరావు వద్దే పెరుగుతోంది. పుట్టుకతోనే మూగ, చెవుడు కావడంతో సదరు బాలికను పోషించలేక తాతే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. కుంచనపల్లి వంతెన వద్దకు తీసుకువచ్చి కాలువలోకి తోసేశాడు. కాగా, నిందితుడు మాధవరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

ఇసుక లారీ యజమానులు.. నిబంధనలు అతిక్రమిస్తున్నారు

● అందుకే పెనాల్టీలు విధించి కేసులు పెడుతున్నాం

● 'ఆంధ్రజ్యోతి'కి డీటీసీ సీతారామిరెడ్డి స్పందన

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీ యజమానులు/డ్రైవర్లు మోటారు వాహన చట్టం నిబంధనలు అతిక్రమించి, భారీ మోతాదులో లోడింగ్ చేసి రవాణ చేస్తున్నారని జిల్లా ఉప రవాణ శాఖ అధికారి సీతారామిరెడ్డి తెలిపారు. దీనిపై తాము చట్టప్రకారం చర్యలు తీసుకొంటే లారీ యజమానులు, డ్రైవర్లు తమపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. గురువారం ఆంధ్రజ్యోతిలో 'నెలవారి మామూళ్లు డిమాండ్ చేస్తున్నారు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి డీటీసీ స్పందించారు. వాహన చట్టం ప్రకారం అనుమతించిన దానికంటే అదనంగా 5 శాతం వరకు మార్జిన్ పర్మిషన్ ఇస్తామన్నారు. అంతకుమించి అధిక బరువుతో వాహనాన్ని నడిపితే రూ. 20 వేలు పెనాల్టీ, అదనంగా ప్రతీ టన్నుకు రూ.2 వేలు అపరాధ రుసుం వసూలు చేస్తామని చెప్పారు. గత ఆరు నెలల్లో అధిక బరువుతో తిరుగుతున్న ఇసుక లారీలపై 103 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. అలానే టార్పాలిన్ పట్టా కప్పకుండా నడుపుతున్న వాహనాలపై 325 కేసులు పెట్టామన్నారు. వీటిల్లో 48 వాహనాలకు రూ. 3.42 లక్షలు వసూలు చేశామని, 277 వాహన యజమానులు రూ. 11,78,510 పెనాల్టీలు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. రహదారి భద్రత కోసమే ఈ చర్యలు చేపట్టామని డీటీసీ వివరణ ఇచ్చారు. పెనాల్టీలు మినహా మరెలాంటి నగదుని లారీ యజమానుల వద్ద వసూలు చేయడం లేదని చెప్పారు. వాళ్లకు ఏమైనా సమస్య ఉంటే నేరుగా ఉప రవాణ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చన్నారు.

ఇసుక లారీ యజమానుల ధర్నాని అడ్డుకొన్న పోలీసులు

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీ యజమానులు చేస్తున్న ధర్నాని రెండో రోజు గురువారం పోలీసులు అడ్డుకొన్నారు. పోలీసు శాఖ నుంచి అనుమతి తీసుకోకుండా నిరసన కార్యక్రమాలు చేయడానికి వీల్లేదని అసోసియేషన్ నాయకులకు చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు చేపడతామని హెచ్చరించారు. దీంతో అమరావతి రోడ్డులోని హోసన్నా మందిరం వద్ద శిబిరాన్ని తొలగించారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

● మంత్రి అనగాని సత్యప్రసాద్

సజ్జావారిపాలెంలో కరపత్రం అందజేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

నగరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం నగరం మండలం సజ్జావారిపాలెంలో తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ 365 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన 365 మంచి పనులను ప్రజలకు వివరించామన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు వెళ్తున్నారని చెప్పారు. యువత, మహిళలు, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళల కోసం దీపం పథకంతో పాటు తల్లికి వందనం అమలు చేస్తున్నామని ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని అమల్లోకి తీసుకువస్తున్నామని చెప్పారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం శ్రమిస్తోందని మంత్రి తెలిపారు. నగరం మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించామని, పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాష్ణ మడెల్లా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వంతాని మురళీధరరావు, అనగాని శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శివనాగరాజు, పార్టీ మండలాధ్యక్షుడు చింతల సుబ్బారావు, ఎన్‌వీకే ప్రసాద్, విదారపు వీరయ్య, మేకా వెంకటశివరామకృష్ణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నవ శకానికి దిక్సూచిగా.. కూటమి ఏడాది పాలన

●చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

కరపత్రం అందజేస్తున్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ చైర్మన్ మక్కెన

ఈపూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రలో నవ శకానికి దిక్సూచిగా కూటమి ఏడాది పాలన నిలిచిందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం ఈపూరు మండలం ఇనుమెళ్ల, ముప్పాళ్ళలో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసినా.. రాష్ట్రంలో కూటమి ఏడాది పాలన ప్రతి అడుగు ప్రగతి బాటలో సాగిందన్నారు. పన్నెండు నెలలు వ్యవధిలోనే వ్యవస్థల్ని గాడిన పెట్టి పునర్నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. జగన్ మోహన్‌రెడ్డి రూ.10 లక్షల కోట్ల అప్పుల వారసత్వంలో మరొకరైతే చేతులెత్తేసే వారని, కానీ చంద్రబాబునాయుడు మాత్రం సవాళ్లకు ఎదురు నిలిచి సంక్షేమం, అభివృద్ధిలో సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. రానున్న రోజులలో మరింత సంక్షేమం, అభివృద్ధిని అందిస్తారన్నారు. జీవీ ఆంజనేయులు స్థానిక ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అధికారులకు సూచిం చారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: కొమ్మాలపాటి

మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్

నరసరావుపేట టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన, సూపర్ సిక్స్ పథకాలపై ప్రజాభిప్రాయం తెలుసుకుని, వారు ఎందుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం నరసరావుపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలో మీటర్లు రోడ్లను బాగు చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును రద్దు చేసి ప్రజలకు ఊరట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8.50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.13.5 వేల కోట్లు చెల్లించామన్నారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించబోతున్నారని తెలిపారు. అతి త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా ఇస్తారని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మూడు విడతలుగా రూ.20 వేలు అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలు అండగా నిలవాలన్నారు. సమావేశంలో గొట్టిపాటి జనార్దన బాబు, కోట నాగ సుధీర్, తిరుమలకొండ నరసింహారావు, దండా అనీల్ తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ హెచ్‌డబ్ల్యూవోపై విజిలెన్స్ విచారణ

●ఆ శాఖ డైరెక్టర్ నుంచి ఆర్వీఈవోకు లేఖ

● నెలలో నివేదిక ఇవ్వాలని ఆదేశం

గుంటూరు (విద్య) జులై 3 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆరుసార్లు సస్పెన్షన్‌కు గురైనా.. ఆయన తీరులో మార్పు రాలేదు. అంతే కాదు రైతుల నుంచి ధాన్యం కొని రూ.20 లక్షలకు ఎగనామం పెట్టి వారిని నట్టేట ముంచాడు. దీనిపై కేసు కూడా నమోదైంది. అంతేకాదు ఉన్నతాధికారులను దూషించిన ఘటనపై గుంటూరులోని నగరంపాలెంలో మరో కేసు, మహిళలని అసభ్య పదజాలంతో దూషించాడని ఇంకొక కేసు నమోదైంది. ఇలా అనేక తప్పిదాలకు పాల్పడిన సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.సుభూషణ్‌పై విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ ఆ శాఖ డైరెక్టర్ బి.లావణ్యవేణి గుంటూరులోని ప్రాంతీయ విజిలెన్స్ ఎస్పీకి లేఖ రాశారు. ఈ ఘటన సాంఘిక సంక్షేమ శాఖలో కలకలం సృష్టిస్తోంది. ప్రస్తుతం గుంటూరు నగరంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సుభూషణ్ చిలకలూరిపేట, అమర్తలూరు, పొన్నూరు, తెనాలి, గుంటూరు తదితర ప్రాంతాల్లో హెచ్‌డబ్ల్యుఓగా పనిచేస్తున్న సమయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు దీంతో అప్పట్లో అధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. అంతేకాకుండా చేబ్రోలు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పని చేస్తున్న సమయంలో రైతుల నుంచి ధాన్యం కొని రూ. 20 లక్షలు చెల్లించలేదు. దీనిపై చేబ్రోలు పోలీస్‌స్టేషన్లో రైతులు ఫిర్యాదు చేయడంతో అక్కడ కూడా కేసు నమోదైంది. అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, డీఎస్‌డబ్ల్యూవోలను దూషించిన ఘటనపై నగరంపాలెంలో కేసు నమోదైంది. అంతేకాదు మహిళా ఉద్యోగుల్ని అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదుల ఉన్నాయి. ఇటువంటి ఉద్యోగికి గ్రేడ్ వన్ హెచ్‌డబ్ల్యూవోగా పదోన్నతి ఇచ్చినట్లు ఫిర్యాదులు ఉన్నాయి ఈ నేపథ్యంలో ఆయా ఘటనలపై విచారణ నిర్వహించి నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ లావణ్యవేణి నుంచి ప్రాంతీయ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు గత నెల 13న లేఖ వచ్చింది. ఈ విషయం గురించి విజిలెన్స్ ఎస్పీ దువ్వారపు సూర్య శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తమకు లేఖ అందిన విషయం వాస్తవమేనని, తదుపరి చర్యల కోసం విజిలెన్స్ ఐజీకి సదరు లేఖను పంపినట్లు "ఆంధ్రజ్యోతి"కి వివరించారు.

నల్లపాడు కేవీలో.. ప్రవేశానికి ఆహ్వానం

గుంటూరు(విద్య), జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక నల్లపాడులోని కేంద్రీయ విద్యాలయంలో 4, 6 తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బొంతా శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతిలో ప్రవేశానికి కనీసం 9, 6వ తరగతిలో ప్రవేశానికి పదేళ్ల వయసు ఉండాలని పేర్కొన్నారు. శుక్రవారం నుంచి ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం నల్లపాడులోని కేంద్రీయ విద్యాలయంలో సంప్రదించాలని విజ్ఞప్తి పేర్కొన్నారు.

మూడు రైళ్లకు రిజర్వేషన్ కోటాల సవరణ

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జంక్షన్ మీదగా ప్రయాణించే మూడు రైళ్ల రిజర్వేషన్ కోటాలను రైల్వే శాఖ సవరించింది. 12704 సికింద్రాబాద్ - హౌరా ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ గుంటూరు రిమోట్ లోకేషన్‌లో ఫస్టు ఏసీ 2, ఏసీ టూటైర్ ఎనిమిది, ఏసీ త్రీటైర్ 30, స్లీపర్ క్లాస్ 30 బెర్తులు అందుబాటులో ఉంటాయి. 12703 హౌరా - సికింద్రాబాద్ ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరుని విశాఖపట్నం రిమోట్ లోకేషన్‌లోనే కొనసాగిస్తూ ఏసీ టూటైర్ 2, ఏసీ త్రీటైర్ 3, స్లీపర్ క్లాస్ 25 బెర్తులను అందుబాటులో ఉంచింది. 17244 రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్‌కి ఆగస్టు 12 నుంచి స్లీపర్ క్లాస్‌కి తత్కాల్‌లో 10, ప్రీమియం తత్కాల్‌లో 18 బెర్తులు పెరగనున్నాయి.

లారీని ఢీకొట్టిన.. ట్రావెల్ బస్సు - డ్రైవర్ మృతి



లారీ క్యాబిన్‌లో డ్రైవర్ మృతదేహం

కనమర్లపూడి(శావల్యాపురం): జూలై3(ఆంధ్రజ్యోతి): వేగంగా వస్తున్న ట్రావెల్స్ బస్సు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన ఘటన గుంటూరు - కర్నూలు జాతీయ రహదారి మార్గంలోని శావల్యాపురం మండలం కనమర్లపూడి గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు. ఒడిశాలోని నవరంగపూర్ నుంచి మదనపల్లికి టమాటా లోడు లారీతో డ్రైవర్ జితేంద్ర బితోయ్(30) బయలు దేరాడు. కనమర్లపూడి చర్చి వద్ద కర్ణాటక లోని మాన్వి నుంచి కాశీకి వెళ్తున్న ట్రావెల్స్ బస్సు లారీని ఎదురుగా ఢీకొట్టడంతో లారీ డ్రైవర్ బితోయ్ డ్రైవింగ్ సీటు వద్ద ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రావెల్స్ బస్సులోని 32 మంది ప్రయాణికుల్లో 8 మందికి, లారీ క్లీనర్‌కు గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది. వినుకొండ రూరల్ సీఐ ప్రభాకర్ రావు, ఎస్ఐ లోకేశ్వరరావు ట్రావెల్స్ బస్సు, లారీని పక్కకు తొలగించి వాహనా రాకపోకలను పునరుద్ధరించారు. డ్రైవర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేశ్వరరావు తెలిపారు.

సచివాలయ ఉద్యోగులకు రీ కౌన్సెలింగ్ నిర్వహించాలి

వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో పలు చోట్ల తీవ్రమైన అవకతవకలు జరిగినందున రీ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. గురువారం గ్రామ వార్డు సచివాలయాల శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ డైరెక్టర్ శివప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ అనేకచోట్ల గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ జీవో 05 అనుసరించకుండా జరిపారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సీనియర్ ఉద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. అనేక జిల్లాల్లో సీనియార్టీ జాబితా ప్రదర్శించకుండానే, కేవలం ఆప్షన్స్ మాత్రమే ఇచ్చారని తెలిపారు. విజయవాడ కార్పొరేషన్ లో పనిచేస్తున్న వార్డు సచివాలయ ఉద్యోగులకు కౌన్సెలింగ్ జరపకుండానే, అన్యాయంగా బదిలీలు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ విషయాలపై విచారణ జరిపి న్యాయం చేస్తానని డైరెక్టర్ హామీ ఇచ్చినట్లు అబ్దుల్ రజాక్ తెలిపారు. సంఘ సంయుక్త కార్యదర్శి పార్థా మధు, కార్యవర్గ సభ్యులు రమేష్, సంఘ నాయకులు భగీరథ, మాధవరావు, ముఖేష్, సలీం, రాజా, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

డాక్టర్ నవీన్‌కుమార్‌తో మాట్లాడుతున్న డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవి

ఈపూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ముప్పాళ్ల పీహెచ్‌సీని డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ పరిసరాలను పరివేక్షించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆల్ నేషనల్ ప్రోగ్రామ్స్ గురించి చర్చించారు. ఎన్‌సీడీ, సీడీ, సికిల్ సెల్ ఎనిమియా, పీఎంజేఏవై, వాయో వందనా అన్నింటినీ రోజు చేయాలన్నారు.. ఈవోడీలను విరివిగా ఫాలో అప్ చేసి, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. డాక్టర్ నవీన్ కుమార్, డిప్యూటీ హెచ్‌ఈవో కె. నరసమ్మ, జి.శైలజా, ఏఎన్ఎం జయ తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో) 101, 109, 120
చికెన్ విత్ స్కిన్(కిలో) 194.00
చికెన్ స్కిన్ లెస్(కిలో) 204.00

40,612 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 38,018 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 40,612 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,525 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9700	11200
334	9500	13000	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	10000	13200	334	9500	12800
273	----	-----	నెంబరు. 5	10000	13300
341	10000	13500	273	---	----
4884	10000	12200	341	10000	13400
సూపర్ 10	9700	12400	4884	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	13800	తేజ	10000	13500
షార్క్-1	---	---	బ్యాడిగి	10000	12700
బ్యాడిగి	10000	12700	దేవనూరు డీలక్స్	10000	12500
దేవనూరు డీలక్స్	10000	12400	తాలుకాయలు	4500	7000

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

రచ్చబండపై వృద్ధుడికి కరపత్రం అందిస్తున్న ఎమెల్యే భాష్యం ప్రవీణ్

రెట్టింపు సంక్షేమ ఫలాలు అందించాం

● ఎమెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే గతంలో కంటే రెట్టింపుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. మండలంలోని హస్సేన్ నగరంలో గురువారం టీడీపీ మండల నాయకులు నెల్లూరి మల్లికార్జున్ సారథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని రెండో రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టనున్న పథకాల గురించి వివరించారు. గ్రామంలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొలాల్లో కూలీలను పలకరించారు. రచ్చబండపై వృద్ధులతో మాట్లాడారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, తెలుగు రైతు జిల్లా ప్రధానకార్యదర్శి భాష్యం ఆంజనేయులు, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావు, మండల నాయకులు అర్తిమళ్ళ రమేష్, పరుచూరి పూర్ణచంద్రరరావు, ఉగ్రంకి ధర్మారావు, మక్కెన సాగర్, గంగినేని లీలావతి, షేక్ ముంతాజ్, పాలడుగు శ్రీధర్, తహసీల్దార్ నీలి ధనలక్ష్మి, ఎంపీడీవో సోమయాజులు, షేక్ అజ్మల్లా, కొల్లి వెంకటరెడ్డి, పి.యోహాన్, వి.వెంకటేశ్వరరావుపాల్గొన్నారు.

మట్టితో పూడ్చుతున్న దృశ్యం

వాగు పోరంబోకు కబ్జాకు యత్నం

● అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

కారంపూడి, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక వినుకొండ రహదారిలోని ఎర్రకాలువ పోరంబోకు భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. కాలువ ప్రదేశాన్ని పూడ్చడానికి ట్రాక్టర్‌తో మట్టిని తోలుతున్నారు. ఈ ప్రాంతంలో సెంటు భూమి రూ. లక్షల్లో పలుకుతోంది. దీన్ని కబ్జా చేసి విక్రయించాలని అక్రమార్కులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇది తెలుసుకున్న ఆ ప్రాంత రైతులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. ఇక్కడ పొలాలకు ఎర్రకాలువ నుంచి వచ్చే నీరు ఆధారమని, దాన్ని పూడ్చితే నీటి ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. స్పందించిన తహసీల్దార్ వెంకటేశ్వరనాయక్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ భూమి వాగు పోరంబోకు కిందకు వస్తుందని, ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

నేడు కాల్వల ఆధునికీకరణ పనుల పరిశీలన

● పాల్గొననున్న ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ఆధునికీకరణ పనులను ఆకురాజుపల్లె మేజర్ కాల్వల పరిధిలో గంగిరెడ్డిపాలెం వద్ద శుక్రవారం జరుగుతున్న పనులను జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్‌లు పరిశీలించనున్నారు. అనంతరం చెన్నాయపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొంటారని మండల కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు తెలిపారు.

టూ వీలర్స్ మెకానిక్‌లను గుర్తించాలి

పిడుగురాళ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టూ వీలర్ మెకానిక్‌లను కార్మికశాఖ ద్వారా గుర్తింపు ఇచ్చేలా చూడాలని లైమ్‌సిటీ టూవీలర్స్ మెకానిక్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం తహసీల్దార్ జె మధుబాబుకు వినతి పత్రం అందజేశారు. కార్మికశాఖ ద్వారా పొందిన లైసెన్స్ గల ప్రతి టూవీలర్ మెకానిక్ ఆధునిక పనిముట్లు కొనుగోలు చేసుకునేలా ప్రభుత్వం వడ్డీ లేకుండా రూ.3లక్షల రుణం ఇవ్వాలని, 55 సంవత్సరాలు దాటిన అర్హులైన ప్రతి మెకానిక్‌కు వెల్ఫేర్ బోర్డు ద్వారా రూ.5వేలు పెన్షన్ సదుపాయం కల్పించాలని, ఆధునిక టెక్నాలజీతో వస్తున్న వాహన మరమ్మతులకు ప్రభుత్వమే శిక్షణ ఇచ్చేలా చూడాలని అసోసియేషన్ నేతలు వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకట్రావు, చల్లా చంద్రశేఖర్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

● అచ్చంపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలో గురువారం ప్రపంచ టూ వీలర్స్ డే నిర్వహించారు. పల్నాడు జిల్లా మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అచ్చంపేట మెకానిక్‌లు కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్యదర్శి బాబు, సత్తెనపల్లి జాయింట్ సెక్రటరీ ఖాజావలి, అచ్చంపేట మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుల్ మీరా, షఫీ, సుభానీ, చారి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి భక్తులచే ఆషాడ పట్టి అందజేత

పెదకాకాని, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుటగల శ్రీదశావతార వెంకటేశ్వరస్వామి క్షేత్రంలో ఆషాడమాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఆషాడమాసం సందర్భంగా సత్తెనపల్లి వాసులు నాగేశ్వరావు, మిత్రబృందం స్వామి వారికి అషాడ పట్టి సమర్పించినారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లింగమనేని పూర్ణ భాస్కరరావు దంపతులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకే మాక్ డ్రిల్

దాచేపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): రసాయనిక కర్మాగారాల్లో ప్రమాదాల నివారణకై మాక్‌డ్రిల్ నిర్వహించారు. గురువారం పల్నాడు జిల్లా ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సీమోఘ హెల్త్ కేర్, దివీస్ ల్యాబ్, శ్రీ సింధు లైఫ్ సైన్సెస్‌లోని కర్మాగారాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించారు. ప్రమాదాల సమయంలో ఆయా ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులు, అధికారులు, ఉద్యోగులు ప్రమాదాల సమయంలో స్పందించాల్సిన తీరుపై వివరించారు. గ్యాస్ లీకు, అగ్ని ప్రమాదం, ఏదైనా ప్రమాదకర ఘటనలపై తక్షణ స్పందన, వ్యూహాలు, సహాయకచర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ నిర్వహించిన వారిలో నరసరావుపేటకు చెందిన డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్ శ్రీ నాథరావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

కర్మాగారంలో భద్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎమ్మెల్యే యరపతినేనికి హారతులు పడుతున్న మహిళలు

సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం

● ఎమ్మెల్యే యరపతినేని

గురజాలటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుపరిపాలన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మాడుగుల పంచాయతీ పరిధిలోని రామాపురం క్యాంపు, అంజనాపురం, చర్లగుడిపాడు గ్రామంలో పర్యటించారు. మహిళలు హారతులు, బంతిపూల వర్షంతో ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న నాలుగేళ్లలో చేపట్టబోయే పథకాలపై అవగాహన కల్పించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. చర్లగుడిపాడులో టీడీపీ హయాంలో మాత్రమే అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కళ్లం రాజశేఖర్‌రెడ్డి, నాగార్జునసాగర్ కుడి కాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పల్చూరి నాగేశ్వరరావు, యాగంటి రామారావు, కూటమినేతలు పాల్గొన్నారు.

మాట మీద నిలబడే ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం మాటమీద నిలబడే ప్రభుత్వమని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే వారందరికీ నగదు హామీ అమలు చేశామన్నారు. మండలంలోని మాడుగులలో షేక్ బాబావలి, ఈసా దంపతులకు ఐదుగురు సంతానం కాగా వీరంతా చదువుతుండడంతో తల్లికి వందనం కింద రూ.65 వేలు ప్రభుత్వం అందజేసిందన్నారు.

బాబు పాలన భేష్

● తొలి అడుగు కార్యక్రమంలో మహిళలు

● సహనంతో ఉండండి హామీలన్నీ నెరవేరుస్తామన్న ఎంపీ

మహిళలకు కరపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే కన్నా

రాజుపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు పరిపాలన భేష్‌గా ఉందని మహిళలు చెప్పారు. మండలంలోని అంచులవారిపాలెంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన వంగవీటి రంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ మాట్లాడుతూ అందరు కలిసి ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రతి హామీలు నెరవేర్చుతామన్నారు. ఎమ్మెల్యే కన్నా ప్రజల గుండెల్లో వంగవీటి మోహనరంగా శాశ్వతస్థానం సంపాదించుకున్నాడన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు పోతున్నామన్నారు. సంవత్సరంలో ఈ గ్రామాభివృద్ధికి రూ.80లక్షల నిధులు కేటాయించామని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు, జనసేన మండల అధ్యక్షుడు తోట నరసయ్య నాయకులు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, గుత్తా వెంకట్రావు, పూజల వెంకటకోటయ్య, పల్లపాటి పెద్దిరాజు, అంకాళ్ల ప్రభుదాసు, శనగపూల నరసింహారావు తదితరులు ఉన్నారు.

అంచులవారిపాలెంలో కరపత్రాన్ని మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్

లైసెన్సుగల దుకాణాల వద్దే మద్యం కొనుగోలు చేయాలి

● ఎక్సైజ్ సీఐ వెంకటరమణ

మాచర్ల రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): లైసెన్సు కలిగిన దుకాణాల వద్దే మద్యం కొనుగోలు చేయాలని ఎక్సైజ్ సీఐ వెంకటరమణ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ లైసెన్సు లేని వ్యక్తుల వద్ద మద్యం కొనుగోలు చేస్తే మద్యం కల్తీ జరిగే అవకాశం ఉందని, ఆ మద్యం ఆరోగ్యానికి ప్రమాదకరమని అన్నారు. వివాహాలు, పార్టీలు వంటి సామూహిక కార్యక్రమాలకు తక్కువ ధరకు మద్యం సరఫరా చేస్తామనే వారి మాటలు నమ్మవద్దన్నారు. అటువంటి అనుమానిత వ్యక్తులు తారసపడితే సెల్ 94409 02487ను సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఐదుగురికి ట్రిపుల్ ఐటీ సీట్లు

నకరికల్లు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కుంకులగుంట జడ్పీ హైస్కూలుకు చెందిన ఐదుగురు బాలికలు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించటం అభినందనీయమని డాక్టర్ సింగరాజు సాయికృష్ణ అన్నారు. గురువారం 10 వ తరగతిలో ప్రతిభ కనబరిచిన గం జనబోయిర రాధిక నూజివీడు ట్రిపుల్ ఐటీకి, ఒంగోలు ట్రిపుల్ ఐటీకి యన్నం శ్రీనాగమణి, ఊసా గీతాంజలి, తుపాకుల వెంకట నాగ కుందన, జెట్టి రూపలు ఎంపిక కావటం పట్ల సాయికృష్ణ, హెచ్‌ఎం కే మేరీరాణిలు అభినందించారు. రాధికకు డాక్టర్ సాయికృష్ణ రూ.5వేలు నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగరాజు అంకారావు, విద్యా కమిటీ చైర్మన్ రామిశెట్టి హనుమంతరావు, ఆవుల రమణయ్య, మర్రివేముల సిద్దయ్య, ఆవుల సుబ్బయ్య, తాడువాయి శ్రీను, చేపూరి వెంకటేశ్వర్లు, దమ్మవళం వెంకయ్య, అడపాల ధర్మయ్య, ఆవుల శ్రీనివాసరావు, మాలపాటి మహంకాళిరావు పాల్గొన్నారు.

చల్లగుండ్లలో హైస్కూల్ పక్కన చెత్త తొలగించాలి..

నకరికల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): చల్లగుండ్ల జెడ్పీ హైస్కూల్ పక్కనే ఉన్న చెత్తకుప్పలను తొలగించాలని ఎంపీడీవో జీ కాశయ్య పంచాయతీ కార్యదర్శి షేక్ అబ్దుల్ అలీంను ఆదేశించారు. గురువారం చల్లగుండ్ల హైస్కూల్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఎన్‌టీఆర్ హెల్త్ క్లినిక్‌ను తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ కేవీఎస్ ప్రసాదు, పీఎస్ షేక్ అబ్దుల్ అలీం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా మిత్ర కిట్‌ల పంపిణీ

కిట్‌లను పంపిణీచేస్తున్న మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మక్కపాటి రామచంద్రరరావు

సత్తెనపల్లి రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మక్కపాటి రామచంద్రరరావు అన్నారు. మండలంలోని రెంటపాళ్ళ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుండీల్లో నగదు అపహరణ

నకరికల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని త్రిపురాపురం గ్రామంలో పోలేరమ్మ, అంకమ్మ తల్లి, తిరుపతమ్మ తల్లి, పాత పాటమ్మ అమ్మవారి దేవాలయాల్లో తలుపులు పగలగొట్టి హుండీల్లోని నగదును బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకు పోయారు. గురువారం ఉదయం హుండీల్లో నగదు అపహరణకు గురైనట్టు గుర్తించిన కంటు శ్రీనివాసరావు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విత్తన షాపుల్లో తనిఖీలు

నకరికల్లు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విత్తన దుకాణాల్లో గురువారం ఏవో కే దేవదాసు తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్‌ను, బిల్‌బుక్స్‌ను పరిశీలించారు. రైతులు పంట రకం, లాట్ నెంబరు, అమ్మకందారుని, కొనుగోలు దారుని సంతకం ఉండేలా విత్తనాలు కొనుగోలు సమయంలో చూసుకోవాలన్నారు.

సమస్యలపై విస్తృత చర్చ



మాట్లాడుతున్న తహసీల్దార్ నాగరాజు

క్రోసూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): క్రోసూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ పెరుమాళ్ళపల్లి కోటయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సమస్యలపై ఆ యా శాఖల అధికారులతో విస్తృతంగా సమీక్షించారు. మండలంలో పలు పంట కాలువలు ఆ క్రమణలకు గురవుతున్నాయని, అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోటయ్య అధికారుల దృష్టికి తెచ్చారు. ఎన్‌ఎస్ కెనాల్స్ అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నాగరాజు పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలకు కూడా డబ్బులు ఉండటం లేదని సర్పంచ్‌లు అన్నారు. నిధులు త్వరలో విడుదలవుతాయని, పంచాయతీల ఖాతాల్లో జమచేస్తామని ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు తెలిపారు. సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులు ఇంటిపన్ను వసూళ్ళపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ వెంకట రామిరెడ్డి, ఐసీడీఎస్ ఏపీవో సరళ, ఎలక్ట్రికల్ ఏఈ బసవరాజు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, ఏవో వేణుగోపాల్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంటలకు బీమా చేయించాలి

● డీసీ-4 చైర్మన్ అంజయ్య

రైతులకు జీలుగలు అందజేస్తున్న అంజయ్య

కారంపూడి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రతి రైతు సాగుచేసిన పంటలకు బీమా చేయించుకోవాలని డీసీ-4 చైర్మన్ పంగులూరి అంజయ్య అన్నారు. గురువారం మండలంలోని చింతపల్లిలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. ప్రకృతి వైపరీత్యాలకు పంటనష్టం జరిగితే బీమా చెల్లిస్తారన్నారు. పచ్చిరొట్ట ఎరువుల వినియోగంతో సారవంతమైన నేలను తయారుచేసుకోవచ్చన్నారు. అనంతరం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు జీలుగలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో పోట్ల నరసింహారావు, సర్పంచ్ ఉన్నం మాధవి, ఉన్నం లక్ష్మీనారాయణ, లింగయ్య, కిరణ్‌కుమార్, చంద్రశేఖరరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయి డీటీగా బాషా

మాచర్ల రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మాచర్ల మండల సివిల్ సప్లయి డీటీగా షేక్ బాషా బాధ్యతలు చేపట్టారు. వెల్దుర్తి మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై మాచర్లకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన వెంకటరమణ గురజాలకు బదిలీ అయ్యారు.

నేడు అల్లూరి జయంతి సభ

గురజాలటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సభను శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ శివన్నారాయణ తెలిపారు. సభకు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాచర్లటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 11కేవీ సుద్దగుంతల ఫీడర్‌లో రెక్టిఫికేషన్ పనులు నిమిత్తం శుక్రవారం సుద్దగుంతల, పీడబ్ల్యూడీ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ పట్టణ ఏఈ కోటేశ్వరరావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పారదర్శకంగా పనిచేస్తా

● ఎంపీడీవో శ్రీనివాసరావు

రెంటచింతల, జూలై 3(ఆంధ్రజ్యోతి): పారదర్శకంగా పనిచేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని నూతన ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం గ్రామాభివృద్ధి కమిటీ, కన్నెగంటి హనుమంత్ ఫౌండేషన్, మండల పరిషత్ సిబ్బంది ఎంపీడీవోను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.మోహన్, విద్యావేత్త శ్రీనివాసరావు, లేళ్ల శ్రీనివాసరావు, సైదులు యాదవ్, గాదే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం గురువారం నాటికి 520.10 అడుగులు ఉంది. ఇది 149.45 టీఎంసీలకు సమానం. ఎస్‌ఎల్‌బీసీ 900 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 900 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లోగా 51,372 క్యూసెక్కులు చేరుతోంది.

సమ్మెను విజయవంతం చేయండి

పెదకూరపాడు: 9వ తేదీన కార్మికసంఘాల పిలుపు మేరకు జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో ప్రజలు పాల్గొనాలని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు అన్నారు. పెదకూరపాడులో గురువారం కరపత్రాలు పంపిణీచేశారు. కార్యక్రమంలో తేళ్ళ ప్రసాదు, రత్నరాజు, సుధాకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జాతీయ డెంగీ మాసోత్సవాలు

కారంపూడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక బ్రహ్మనాయుడు జడ్పీ హైస్కూల్‌లో గురువారం పీహెచ్‌సీ వైద్యాధికారులు రమ్య, లక్ష్మీమౌనికల ఆధ్వర్యాన జాతీయ డెంగీ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ జరిపారు. దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. దోమకాటు వలన కలిగే వ్యాధులపై వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మల్లయ్య, ఎంపీహెచ్‌ఈవో రసూల్, సూపర్‌వైజర్లు అంకమ్మరావు, మణి, శ్రీనివాసరావు, లాలునాయక్, రామ్మోహన్, ఏఎన్‌ఎం ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు బస్సుల తనిఖీ

ప్రైవేటు కళాశాల బస్సుల్లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఏఎంవీఐ శ్రీనివాసరావు తదితరులు

పిడుగురాళ్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు కళాశాలలకు చెందిన బస్సులను ఏఎంవీఐ శ్రీనివాసరావు గురువారం తనిఖీ చేశారు. బస్సు రికార్డులు, సీటింగ్ కెపాసిటీ, డ్రైవర్ లైసెన్స్‌లను తనిఖీ చేసి ఏడు బస్సులపై కేసులు నమోదు చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

బంద్ పాటించిన ప్రైవేటు పాఠశాలలు

పిడుగురాళ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల తనిఖీలకు త్రీమెన్ కమిటీల ఏర్పాటు, పలు జిల్లాల్లో పాఠశాలలకు నోటీసులు అందించి కక్ష సాధింపులకు పాల్పడటాన్ని నిరసిస్తూ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ప్రైవేటు పాఠశాలలు మూసివేశారు.

సేవా అవార్డులు అందుకున్న మాచర్ల రోటరీ క్లబ్ సభ్యులు

మాచర్ల రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో గురువారం రోటరీ సేవా అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల రోటరీ క్లబ్ సభ్యులు రెండు సిల్వర్, రెండు బ్రాంజ్ పథకాలతో పాటు 8 సర్టిఫికెట్లను అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిలో క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, డాక్టర్ కొండవీటి రామకోటయ్యలు ఉన్నారు. కార్యక్రమంలో తుమ్మల సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, కర్నాటి శ్రీనివాసరావు, పఠాన్ నాగూర్‌వలి పాల్గొన్నారు.

వెల్దుర్తి: ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంపై వివరిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి

కార్యకర్తలే పార్టీకి ఉక్కు కవచాలు

● పిన్నెల్లి సోదరుల్లాగా పాపపు సొమ్ము పోగెయ్యలేను

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలే టీడీపీకి ఉక్కు కవచాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గస్థాయి టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ లెవల్ ఇన్‌చార్జిల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనలో సుపరిపాలన ఫలాలను అందుకుంటున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత పసుపు సైన్యంపై ఉందన్నారు. పిన్నెల్లి సోదరుల్లాగా పాపపు సొమ్ము పోగేసుకోలేనని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు.కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, టీడీపీ సీనియర్ నేత యెనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, పంగులూరి అంజయ్య, పుల్లయ్య, సాతులూరి కుమార్, గొంటు సుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు సంతృప్తికరం

కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. గురువారం వెల్దుర్తిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామదేవత పోలేరమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. వెల్దుర్తిలో జరగాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి నివేదిక తయారు చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. రోడ్లు, తాగునీరు, ప్రభుత్వ భవనాలు వంటి నూతన నిర్మాణాలపై ఆరా తీశారు. వెల్దుర్తి మండల విద్యుత్ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. వెల్దుర్తి గ్రామంలోని కుమ్మరవీధిలో పర్యటిస్తున్న ఆయనకు విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయని, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు విద్యుత్ అధికారులపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ విద్యుత్ ఏఈ డానియేల్ సూరజ్‌కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, జూలకంటి చిరంజీవిరెడ్డి పాల్గొన్నారు.

అటవీ భూములు, అసైన్డ్ భూముల వివరాలివ్వండి..

అచ్చంపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): అచ్చంపేట మండలంలోని అటవీ భూములు, అసైన్డ్ భూముల వివరాలను ఆర్టీఐ యాక్ట్ ద్వారా అందించాలని గురువారం తహసీల్దార్ ఎన్ సరోజకు వినతిపత్రం అందించారు. జనసేన మండల అధ్యక్షుడు మట్టం వీరభద్రరావుతో పాటు నియోజకవర్గ సమన్వయకర్త యర్రంశెట్టి రామకృష్ణ, మండల ప్రధానకార్యదర్శి కొమ్మిశెట్టి సత్యనారాయణ, పగడాల శివ, నీలం ప్రసాదు, పండు, హనుమంతు, మన్నెం గోపీ, అనీల్ తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

● మాచవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మాచవరం మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న అటవీ భూముల వివరాలు, అసైన్డ్ భూముల వివరాలు తెలియజేయాలంటూ జనసేన మండల అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు తహసీల్దార్‌కు గురువారం అర్జీ అందజేశారు. జనసేన పార్టీ ఆదేశానుసారం అటవీ భూముల వివరాలు, అసైన్డ్ భూముల వివరాల కోసం తహసీల్దార్‌కు అర్జీ సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హనుమంతరావు, నరసింహారావు, ఇజ్రాయేలు, బాలాజీ నాయక్, మణికంఠ, గోపీ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

గాలిగోపురం తలుపు ఒరగడంతో రాకపోకల నిలిపివేత

అమరావతి, 3(ఆంధ్రజ్యోతి) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి దేవస్థానం దక్షిణం వైపున ఉన్న ప్రధాన రాజగోపురానికి 20అడుగుల ఎత్తులో ఏర్పాటుచేసిన తలుపులలో ఒకటి పైన రాతి దర్వాజాకు ఉన్న లింకు అరిగి విరిగిపోయింది. దీంతో తలుపు పక్కకు ఒరిగింది. దీంతో భద్రతాచర్యలు దృష్ట్యా ఆలయ అధికారులు గోపురం నుండి భక్తుల రాకపోకలను నిలిపివేసి తూర్పువైపు మార్గం గుండా ఆలయంలోకి పంపిస్తున్నారు. నిపుణులను పిలిపించి తలుపు మరమ్మతులు చేయిస్తామని ఆలయ సహాయ కమిషనర్ రేఖ తెలిపారు. రాత్రివేళల్లో భక్తులు గాలిగోపురం నుండి లోపలికి వెళ్లకుండా ఓ కానిస్టేబుల్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.

అసైన్డ్ భూముల హక్కులను కాపాడాలి

● రెవెన్యూ అధికారులు ఇచ్చిన పట్టాలకు భూములు పంచండి

అచ్చంపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): అసైన్డ్ భూముల హక్కులు కాపాడాలని పల్నాడు జిల్లా వ్యవసాయ కార్మికసంఘం నాయకుడు గంజి రవిబాబు అన్నారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మండలంలోని చెరుకుంపాలెంలో అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చి తాళ్ళచెరువు రెవెన్యూ పరిధిలో 1993లో భూములను రెవెన్యూ అధికారులు కేటాయించారన్నారు. అప్పటినుంచి హద్దులు నిర్ణయించకపోవటంతో నిరుపేదలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎం సరోజకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు టీ హనుమంతరావు, రావెల వెంకటేశ్వర్లు, షేక్ హసాన్, కేకే రెడ్డి, సుంకర వెంకటేశ్వర్లు, భానురావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాయపాలెం వెళ్ళే రోడ్డుకు మోక్షం

● కంప తొలగిస్తున్న ఫారెస్టు అధికారులు

అచ్చంపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని పుట్లగూడెం అటవీ ప్రాంతం నుంచి వెంకటాయపాలెం వెళ్ళేందుకు అడవిలో నుంచి రోడ్డు మార్గం ఉంది. ఈ నేపథ్యంలో పలువురు గిరిజనులు డీఎఫ్‌వోను కలసి వినతిపత్రాలు అందించారు. అనంతరం కన్జర్వేటర్‌ను కూడా కలసి ఈ రోడ్డును పునరుద్ధరించాలని వినతిపత్రాలు అందించారు. ఈ నేపథ్యంలో రెండురోజుల నుంచి దారికి అడ్డుగా ఉన్న కంపచెట్లను తొలగిస్తూ ఫారెస్టు అధికారులు మార్గాన్ని వెడల్పు చేస్తున్నారు.

పాస్‌పోర్టు పోయినది

మందలపు సుందరమ్మ W/o. వెంకటేశ్వర్లు, డోర్ నెంబర్ :7-98, బొదిలివీడు గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, ది. 23-06-2025న బొదిలివీడు నుండి మాచర్లకు జిరాక్స్ నిమిత్తము వచ్చి మాచర్ల బస్టాండ్‌లో చూసుకొనగా కనిపించలేదు. నా యొక్క పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్ట్ నెంబర్ : P0638277 పై తెలిపిన పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబరుకు తెలియజేయుగలరు.
Cell No: 6305834506

పాస్‌పోర్టు పోయినది

మందలపు వెంకటేశ్వర్లు S/o. కోటయ్య, డోర్ నెంబర్ :7-98, బొదిలివీడు గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, ది. 23-06-2025న బొదిలివీడు నుండి మాచర్లకు జిరాక్స్ నిమిత్తము వచ్చి మాచర్ల బస్టాండ్‌లో చూసుకొనగా కనిపించలేదు. నా యొక్క పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్ట్ నెంబర్ : P0638684 పై తెలిపిన పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబరుకు తెలియజేయుగలరు.
Cell No: 6305834506

పల్నాడులో పామాయిల్!

ఆయిల్ పామ్(పామాయిల్) తోటల పేరు చెప్పగానే కృష్ణా, గోదావరి జిల్లాలు గుర్తుకొస్తాయి. ఏడాది క్రితం వరకు అక్కడికే పరిమితమైన ఆయిల్ పామ్ తోటల పెంపకం పల్నాడు జిల్లాకు విస్తరించింది. పత్తి, మిరప పంటలు సాగు చేసి నష్టపోతున్న రైతులు ప్రత్యామ్నాయంగా అయిల్ పామ్‌పై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే 1,601 ఎకరాల్లో పామ్ సాగు చేశారు. ఈ ఏడాది 3,300 ఎకరాల్లో సాగు లక్ష్యంగా ఉద్యాన శాఖ కృషి చేస్తోంది.

● జిల్లాలో విస్తరిస్తున్న సాగు ● ప్రోత్సాహం అందిస్తున్న ప్రభుత్వాలు
● ఇప్పటికే 1,601 ఎకరాల్లో.. ● ఈ ఏడాది సాగు లక్ష్యం 3,300 ఎకరాలు
● ఉచితంగా మొక్కలు పంపిణీ ● అంతర పంటలకు, బిందు సేద్యానికీ రాయితీలు
● రైతులను చైతన్య పరుస్తున్న ఉద్యాన శాఖ

బెల్లంకొండ మండలం మన్నెసుల్తాన్ పాలెంలో ఆయిల్ పామ్ తోట

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి):
మంచి ఆదాయానికి ఆయిల్ పామ్ సాగు ఉత్తమమని రైతులను ఉద్యాన శాఖ చైతన్య పరుస్తోంది. మొక్కలను ఉచితంగా అందించడమే కాకుండా.. అంతర పంటల సాగుకు ఆర్థిక సాయం అందజేస్తోంది. నీటి వసతి ఉన్న భూములు పామాయిల్ సాగుకు అనుకూలమని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూల వాతావరణ, భూసారం, నీటి లభ్యతపై నిర్వహించిన సర్వేలో 8 మండలాలను గుర్తించారు. ఆయా మండలాల్లో సాగు చేపడుతున్నారు. ఈ సాగుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆర్థికంగా సహకారం అందిస్తోంది. వివిధ రాయితీలను కల్పిస్తోంది.

దిగుమతి తగ్గించి.. ఉత్పత్తి పెంచి

పామాయిల్ దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గిండం, దేశీయంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా ఆయిల్ పామ్ సాగుకు కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాలను అందిస్తోంది. ఇందుకు వంట నూనెల జాతీయ మిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ మిషన్ ముఖ్య ఉద్దేశం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని విస్తరించడం. ముడి పామాయిల్ ఉత్పత్తిని పెంచ డ ం.



కాపు దశలో ఆయిల్ పామ్ తోట

దేశంలో వ ంట నూ నెల లభ్య తను మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం. ఈ మిషన్ రైతులకు ఆయిల్ పామ్ సాగును పోత్సహించడానికి, వారి ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడానికి, ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. ఆయిల్ పామ్ మొక్కలు పెంపకం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అంతర పంటల సాగుకు రాయితీలను కల్పిస్తోంది.

వంద శాతం రాయితీ..

ఆయిల్ పామ్ సాగుకు ఉచితంగా మొక్కలు అందజేస్తారు. 9/9 మీటర్లకు ఒకటి చొప్పున ఎకరాకు 57 మొక్కలు నాటాలి. మొక్కలు నాలుగేళ్లకు కాపుకు వస్తాయి. హెక్టార్‌కి 150 ఆయిల్ పామ్ మొక్కలను 100 శాతం రాయితీపై అందిస్తారు. ఈ మొక్కలు విదేశీవి అయితే ఒకటి రూ.193, దేశీ అయితే రూ.133. అంటే రూ.29 వేల రాయితీ లభిస్తుంది. మొక్కకు మొక్కకు మధ్య తొమ్మిది మీటర్ల యడం ఉండాలి. దీంతో మొక్కజొన్న, మిరప, కంది, అరటి, జామ, నువ్వులు, పొగాకు, మినుము అంతర పంటలుగా సాగు చేసుకోవచ్చు. అంతర పంటల సాగుకు కూడా హెక్టారుకు 50 శాతం రాయితీపై ఏడాదికి రూ.5,250 ఆర్థిక సాయాన్ని నాలుగేళ్ల పాటు అందిస్తారు.

నీటి వసతి తప్పనిసరి..

ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా బిందు సేద్యానికి 80 నుంచి 100 శాతం రాయితీపై డ్రిప్‌ను అందిస్తారు. ఆయిల్ ఫామ్ సాగు చేయదలచుకున్న రైతులు కచ్చితంగా నీటి వసతి కలిగి ఉండాలి. బోరు సదుపాయం ఉండి వేసవిలో కూడా నీటి పారుదల చూసుకోవాలి. నాలుగేళ్ల నుంచి పామాయిల్ కాపు ప్రారంభమై ఏడేళ్లకు పూర్తిస్థాయిలో కాపు వస్తుంది. 30 ఏళ్ల పాటు నిరంతర దిగుబడితో నికరాదాయం పొందే అవకాశం ఉంది. మొదటి నాలుగేళ్లు అంతర పంటలు సాగు చేసుకుంటే.. ఏడో సవంత్సరం నుంచి కోకో సాగు చేయవచ్చు. చాక్లెట్ కంపెనీలు కోకో సాగును పోత్సహిస్తున్నాయి. హెక్టారుకు సగటున 25 నుంచి 30 టన్నుల పామాయిల్ గెలల దిగుబడి అవుతుంది. టన్ను ధర రూ.18 వేల వరకు ఉంది.

పిన్నెల్లిలో మొక్క నాటి నీరుపోతున్నఎమ్మెల్యే యరపతినేనిశ్రీనివాసరావు

పొలంలోనే ప్రభుత్వ ధరకు కొనుగోలు

జిల్లాలోని ఎనిమిది మండలాలను ఆయిల్‌పామ్ సాగుకు తొలి దశలో ఎంపిక చేశాం. నాదెండ్ల, మాచవరం, పిడుగురాళ్ల, అమరావతి, బెల్లంకొండ, రాజపాలెం, సత్తెనపల్లి, ఈపూరు మండలాల్లోని 1,601 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారు. ఈ ఏడాది సాగు లక్ష్యం 3,300 ఎకరాలు కాగా, ఇప్పటికి 465 ఎకరాల్లో సాగైంది. ఇతర మండలాల్లో కూడా ఆయిల్ పామ్ సాగుకు సర్వే జరుగుతోంది. పామాయిల్ గెలలను నేరుగా పొలంలోనే కొనుగోలు చేస్తారు. వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ సంస్థకు ఆరు మండలాలు, గాద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రెండు మండలాలు కేటాయించడం జరిగింది. ఆయా సంస్థలు సాగులో మెళకువలు తెలియజేయడంతో పాటు పామాయిల్ గెలలను పొలంలోనే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తాయి.

- ఇంటూరు వెంకట్రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, పల్నాడు

విద్యాహక్కుకి.. కొర్రీలు

(5వ పేజీ తరువాయి)

విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు, స్టేషనరీ విక్రయించరాదు. రెగ్యులేటరీ కమిటీ నిర్దేశించిన ఫీజులను బోర్డుల్లో ప్రదర్శించి వసూలు చేయాలి. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేయాలి. అయితే ఈ నిబంధనలను గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని ఏ ప్రైవేటు పాఠశాలలో కూడా కనిపించడం లేదు. ఏ పాఠశాలకు కూడా ఆటస్థలం లేదు. అసలు కొన్ని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులే ఉండరు. అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్ నిబంధనలు పాటించడం లేదు. వందల మందికి ఒకటి రెండు మరుగుదొడ్లు, మూత్రశాలలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా బ్రాంచీలు ప్రారంభించడం, చివరిలో వేరే పేరుతో విద్యార్థుల్ని పరీక్ష పంపడం రివాజుగా మారింది. నిబంధన ప్రకారం అదనపు తరగతి ఏర్పాటు చేస్తే నిర్దేశించిన ఫీజు విద్యాశాఖకు చెల్లించాలి. అనేక పాఠశాలలు అపార్ట్మెంట్లలో నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం 40 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా ఒక్కో గదిలో 50 నుంచి 60 మందిని కుక్కుతున్నారు. ఇలాంటి ఎన్నో నిబంధనలను ఉల్లంఘించి విద్యా సంస్థలను నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వం పేదలకు ప్రవేశాలు కల్పించాలని ఆదేశించినా పట్టించుకోకుండా వ్యతిరేకిస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయా పాఠశాలలపై విద్యాశాఖ దృష్టి సారించింది. ఆర్టీఈ సీట్లు నిరాకరిస్తున్న విద్యా సంస్థల్లో మౌలిక వసతులు, సౌకర్యాలు, ఫీజులు ఇతర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలనకు అధికారులు సిద్ధమవుతున్నారు.

ఉచితానికి.. బస్సులేవి?

(5వ పేజీ తరువాయి)

పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో బస్సుల సంఖ్య పెంచడంతో పాటు అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాల్సి ఉంది. ఇక గ్రామాల్లోకి బస్సు వెళ్లడానికి రోడ్లు సరిగ్గా లేవు. ఉచిత బస్సు పథకం అమలయ్యే నాటికి ఆయా రూట్లలో నూతనంగా బస్సు సర్వీసులను నడపడంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ఇందుకు అవసరమైన అదనపు బస్సులు, మౌలిక వసతుల కల్పనపై కూడా కసరత్తు జరగాలి.

ఆర్టీసీకి ఎదురయ్యే సవాళ్లు..

- మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కాగానే ఒక్కసారిగా బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.
- ఉచితం అమల్లోకి రాగానే దాదాపు ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలనే డిమాండ్లు పెద్దఎత్తున ప్రభుత్వానికి చేరతాయి. రాజకీయంగా కూడా నేతలపై ఒత్తిడి పెరుగుతుంది.
- రహదారుల మరమ్మతు పనులు మరింత వేగవంతంగా చేపట్టి.. బస్సుల రాకపోకలకు అనుగుణంగా సిద్ధం చేయాలి.
- మొత్తం సర్వీసుల్లో దాదాపు ఎక్కువగా అద్దె బస్సులతోనే నెట్టుకు రావాల్సిన దయనీయ పరిస్థితిని ఆర్టీసీ ఎదుర్కొంటోంది.
- అధ్వానంగా ఉన్న రోడ్లపై బస్సుల రాకపోకలతో వాటి కండీషన్ ప్రశ్నార్థకంగా మారింది.

రైలు ప్రయాణానికి.. మరో మార్గం

(5వ పేజీ తరువాయి)

రాత్రి 12.05 నిమిషాలకు, పిడుగురాళ్లకు 12.30, నెమలిపురికి 1.00, రొంపిచర్లకు 1.25, వినుకొండకు 2.00 గంటలకు అక్కడి నుంచి మార్కాపురం, దొనకొండ, కంభం, నంద్యాల మీదగా శనివారం మధ్యాహ్నం 12.30 తిరుపతికి చేరుకోనున్నది. 07190 తిరుపతి నుంచి ప్రతి శనివారం మధ్యాహ్నం 2.20 నిమిషాలకు తిరుపతిలో బయలుదేరి రాత్రి 10.05కి వినుకొండ, 10.25కి రొంపిచర్ల, 10.35కి నెమలిపురి, 10.45కి పిడుగురాళ్ల, 11.00 గంటలకు నడికూడి నుంచి ఆదివారం ఉదయం 9.30 గంటలకు నాందేడ్‌కు చేరుకుంటుంది. నాందేడ్ - తిరుపతి వీక్లీ రైలు తెలంగాణతో పాటు పల్నాడు, ప్రకాశం జిల్లాల వారికి ప్రయాణ సౌకర్యం కలుగనున్నది.

ఆంధ్రజ్యోతి కథనంతో అందుబాటులోకి..

నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గంలో నడపనున్న తిరుపతి నుంచి నాందేడ్‌కు ప్రత్యేక వీక్లీ రైలుకి నెమలిపరి, రొంపిచర్ల రైల్వేస్టేషన్లను ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్‌లోకి ఎట్టకేలకు రైల్వే అధికారులు శుక్రవారం తీసుకొచ్చారు. ఈ రైలుని ప్రకటించిన తర్వాత తొలుత రైల్వే శాఖ పీఆర్ఎస్‌లోకే తీసుకురాలేదు. ఈ క్రమంలో ఈ నెల 3న 'ఆంధ్రజ్యోతి'లో రెండు ప్రత్యేక రైళ్లకు... టిక్కెట్ల బుకింగ్ ప్రారంభం, నెమలిపురి, రొంపిచర్లలో స్టాపేజ్ లేని వైనం అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి రైల్వే శాఖ స్పందించి శుక్రవారం పీఆర్ఎస్‌లో ఈ రెండు స్టేషన్లను చేర్చింది. దీంతో గురువారం ఉదయం నుంచి ఈ స్టేషన్ల నుంచి కూడా టిక్కెట్ల బుకింగ్‌కి ఆన్‌లైన్, పీఆర్ఎస్ కౌంటర్లలో అనుమతి లభించింది. దాంతో ప్రయాణికులు తిరుపతి, నంద్యాల, కడప తదితర రైల్వేస్టేషన్లకు ఇక్కడి నుంచి టిక్కెట్‌లు బుకింగ్‌తో రిజర్వేషన్ క్లోజైంది. వచ్చే వారం సర్వీసుకు కూడా వెయిటింగ్ లిస్టు వచ్చేసింది. ఏసీ తరగతుల్లో మాత్రం కొన్ని ఖాళీలున్నాయి.

35 క్వింటాళ్ల..

రేషన్ బియ్యం స్వాధీనం

పొన్నూరు టౌన్(చేబ్రోలు), జూలై, 3(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం రాత్రి విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. చేబ్రోలు పోలీసులు, విజిలెన్స్ అధికారుల కథనం మేరకు.. నారాకోడూరు గ్రామం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఆటోను ఆపి సోదాలు నిర్వహించారు. 76 బస్తాల్లో ఉన్న రేషన్ బియ్యాన్ని గుర్తించి, ఆటో డ్రైవర్ బొల్లెద్దు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని విచారించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన సునీల్ అనే వ్యక్తి కొల్లూరులో బియ్యం లోడు చేయించినట్లు తెలిపాడు. లోడ్‌ను నారాకోడూరు తరలిస్తున్నట్లు పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జడ్పీ ఆదాయంపై..ప్రైవేటు

● బల్లకట్టు వెనుక కనికట్టు ఛేదించేది ఎప్పుడో..
● రేవుల వేలానికి ఎవరూ రాకుండా స్కెచ్..
● ప్రైవేట్‌గా నిర్వహణతో.. జడ్పీ ఆదాయానికి గండి
● ఇదీ గోవిందాపురం, మాడిపాడు బల్లకట్టు పరిస్థితి

వేలం లేకుండానే.. రేవు వద్ద ప్రయాణికుల తరలింపు..

వేలం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ పరిధిలోని రేవుల వేలం పాటలు అధికారులకు తలనొప్పిగా మారాయి. రూ.లక్షలు వెచ్చించి పత్రికా ప్రకటనలు ఇస్తున్నా వేలంలో పాల్గొనేందుకు వచ్చే వారి సంఖ్య అతి తక్కువగా ఉంటోంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన చోటా మోటా నేతలు పడవ రేవుల్లో ప్రైవేటుగా.. పాగా వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో అసలు రేవుల వేలమే.. జరగలేదు. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ చొరవతో వేలం పాటల్లో కొంత కదలిక వచ్చింది. మూడు నెలల క్రితం ఉమ్మడి జిల్లాలోని పడవ రేవుల నిర్వహణకు వేలం నిర్వహించగా రూ.1.45 కోట్ల ఆదాయం వచ్చింది. గతంలో రేవుల నిర్వహణకు వేలం ఆదాయం వచ్చిన దాఖలాలు లేవు. అయితే అప్పట్లో వేలంలో పాల్గొన్న వారిని రేవుల్లోకి వెళ్లకుండా అక్కడున్న చోటా మోటా నాయకులు అడ్డుకున్నారు. అచ్చంపేట మండలం గింజుపల్లి, అమరావతి మండలం దిడుగు రేవుల్లోకి వెళ్లిన పాటదారులను అక్కడున్న నేతలు కాళ్లు విరగ్గొడతామని బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో భయపడిన పాటదారులు వెళ్లి పోవడంతో స్థానిక నేతలు అనధికారికంగా రేవులు నిర్వహిస్తున్నారు. వారిని పట్టుకునేందుకు అధికారులు పలుమార్లు దాడులు జరిపినా ప్రయోజనం లేకుండా పోయింది.

మూడు నెలల తర్వాత..

మూడు నెలల తర్వాత జిల్లా పరిషత్‌లో గురువారం మళ్లీ రేవుల వేలం పాటలు నిర్వహించారు. సీఈఓ జ్యోతిబసు, డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ ఆధ్వర్యంలో ఈ పాటలు జరిగాయి. అచ్చంపేట మండలంలోని గింజు పల్లి, చింతపల్లి, అమరావతి మండలంలోని దిడుగు పడవ రేవులకు మాత్రమే పాటదారులు హాజరయ్యారు. అతి తక్కువ ధరకు రేవుల హక్కులను దక్కించుకున్నారు. మాచవరం మండలంలోని గోవిందాపురం, అచ్చంపేట మండలంలోని మాదిపాడు, కొల్లిపర మండలంలోని వల్లభాపురం పడవ రేవు పాడు కునేందుకు బల్ల కట్టులకు ఎవరూ ముందుకు రాలేదు.

గోవిందాపురంలో ప్రైవేటు దందా

అచ్చంపేట మండలం మాదిపాడు, మాచవరం మండలం గోవిందాపురం బల్లకట్టులను అనధికారికంగా నిర్వహిస్తున్నారు. అక్కడ ఉన్న నేతల కనుసన్నల్లోనే ఈ బల్లకట్టు నడుపుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా పరిషత్‌కు రూపాయి చెల్లించకుండానే ఇక్కడ బల్లకట్టు పగలు, రాత్రి తిప్పుతూ ఉండటం గమనార్హం. గురువారం జరిగిన వేలం పాటలో కూడా ఎవరూ పాల్గొనక పోవడం పట్ల జడ్పీ సీరియస్‌గా దృష్టి సారించింది.

అసలు ధర తగ్గించే వ్యూహం

వేలం పాటలు పెట్టినా గైర్హాజరు కావడం వెనుక కూడా పెద్ద ప్రణాళిక ఉన్నట్లు తెలుస్తోంది. వరుసగా పాటకు రాకుండా ఎగ్గొట్టి తరవాత అదే రేవులను అతి తక్కువ ధరకు దక్కించుకునే ఆలోచన దాగిఉన్నట్లు చెబుతున్నారు. గోవిందా పురం, మాదిపాడు బల్లకట్టులో అదే జరుగుతుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గుంటూరు, గుంతకల్లు..

రైల్వే డివిజన్‌లకు కవచ్

● రూ. 204 కోట్లతో ఏర్పాటుకు రైల్వే శాఖ నిర్ణయం
● గుంతకల్లుతో కలిపి టెండర్ నోటిఫికేషన్ జారీ
● ఈ వ్యవస్థతో రైళ్లు పరస్పరం ఢీకొనే అవకాశం ఉండదు

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుంతకల్లు, గుంటూరు రైల్వే డివిజన్ల పరిధిలో కవచ్ వ్యవస్థని ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ రెండు డివిజన్‌లలోని వివిధ సెక్షన్‌లలో కవచ్ భద్రతని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రైల్వేబోర్డు నుంచి అనుమతులు రావడంతో దక్షిణ మధ్య రైల్వే టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకోసం రూ. 204 కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా వేసింది. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, లెవల్ క్రాసింగ్ గేట్లు, ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్, ఇంటర్మీడియట్ బ్లాక్ సిగ్నల్స్, రిమోట్ ఇంటర్‌ఫేర్ యూనిట్ల వద్ద ఈ కవచ్‌లను ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థ వల్ల డివిజన్‌లో ఎదురెదురుగా, ఒక దాని వెనక ఒకటి రైళ్లు ఢీకొనే అవకాశం ఉండదు. దాంతో ప్రమాదరహిత డివిజన్‌గా గుంటూరు మారుతుంది.

గుంటూరు, గుంతకల్లు కలిపి..

గుంటూరు, గుంతకల్లు డివిజన్లను కలిపి ఒక కవచ్ ప్రాజెక్టు కిందకు రైల్వే శాఖ చేర్చింది. గుంటూరు - కృష్ణా కెనాల్ జంక్షన్(27.12 కిలోమీటర్లు), నడికుడి - బీబీ నగర్(152.69), గుంటూరు - నడికుడి(95.25), నంద్యాల - గుంటూరు(256.98), డోన్ - నంద్యాల (75.76), గుంతకల్లు - కల్లూరు(40.26), గుత్తి - పెండేకల్లు(29.27), పాకాల - కాట్పాడి(62.54), ధర్మవరం - పాకాల(227.42), గుత్తి - ధర్మవరం(90.6), బళ్లారి - గుంతకల్లు(50.14) కిలోమీటర్ల సెక్షన్లలో కవచ్‌ని ఏర్పాటు చేస్తారు. మొత్తంగా 1,108 కిలోమీటర్ల పొడవునా రైలు ప్రమాదాల నివారణకు దుర్భేద్యంగా మారుతుంది. ఆగస్టు ఒకటో తేదీ వరకు టెండర్లను స్వీకరిస్తారు.

పూర్తి దేశీయ పరిజ్ఞానంతో..

కవచ్‌ని పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో ఇండియన్ రైల్వేస్ రూపొందించింది. దీనిని ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్‌గా భావిస్తారు. రైళ్ల భద్రతని పెంచడంతో పాటు ప్రమాదాలు జరగకుండా ఇదొక షీల్డ్‌లా వ్యవహరిస్తుంది. ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి ఆటోమేటిక్ బ్రేక్స్‌ని రైళ్లకు అప్లై చేస్తుంది. ముఖ్యంగా సిగ్నల్ పాస్డ్ ఎట్ డేంజర్(ఎస్‌పీఏడీ), ఓవర్ స్పీడు కేసుల్లో ప్రమాదాలు జరగకుండా నియంత్రిస్తుంది. ఈ సిస్టమ్‌కి సేఫ్టీ ఇంటిగ్రిటి లెవల్-4 సర్టిఫికేషన్ కూడా ఉంది. శీతాకాలంలో దట్టమైన పొగ మంచు కప్పుకొని సిగ్నల్స్ కనిపించవు. ఆ సమయంలో కూడా సిగ్నల్స్ రైలు కేబిన్‌లో కనిపించేలా చేస్తుంది. అనుమతించిన వేగంగా కంటే రైలుని మరింత వేగంగా నడుపుతున్నట్లు అయితే వెంటనే బ్రేక్స్ అప్లై చేస్తుంది. స్టేషన్ కవచ్‌ని ప్రతి స్టేషన్‌లోని బ్లాక్ సెక్షన్‌లో అమర్చుతారు. రైళ్ల లోకోలోనూ పెడతారు. ఆర్ఎఫ్‌డీ(రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెండిఫికేషన్) ట్యాగ్‌లను ట్రాక్‌ల పొడవునా ఏర్పాటు చేస్తారు. అలానే టెలికం టవర్స్‌ని రైలుమార్గాల పొడవునా ఏర్పాటు చేసి ట్రాక్‌సైడ్ ఎక్విప్‌మెంట్, లోకోమోటివ్స్‌కి కమ్యూనికేషన్‌ని ఏర్పరుస్తారు.

ఒక మేడం.. ముగ్గురు విద్యార్థులు

నాగిరెడ్డిపాలెం మెయిన్ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులతో ఉపాధ్యాయిని సుధాలక్ష్మి

బెల్లంకొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇది.. బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం మెయిన్ ప్రాథమిక పాఠశాల. 20 ఏళ్ల నుంచి ఇక్కడ వందలాది మంది విద్యార్థులు ప్రాథమిక విద్యను అభ్యసించారు. సుమారుగా ఐదారుమంది ఉపాధ్యాయులు విద్యను బోధించేవారు. 2019 వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా సంస్కరణల పేరుతో.. 3, 4, 5 తరగతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనం చేసింది. అప్పటి నుంచి నాగిరెడ్డిపాలెం పాఠశాల విద్యార్థుల హాజరు క్రమేపీ తగ్గిపోతూ వస్తోంది. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో 1, 2 తరగతులను పాఠశాలలో ఏర్పాటు చేశారు. 1వ తరగతికి ముగ్గురు విద్యార్థులు మాత్రమే వస్తున్నారని ఆ పాఠశాల ఉపాధ్యాయని సుధాలక్ష్మి చెబుతున్నారు. గత ఐదేళ్ల వరకు 50 మంది విద్యార్థులు.. ఇద్దరు ఉపాధ్యాయులు ఇక్కడ ఉండేవారు. తరగతుల విలీనంతో దూర ప్రాంతాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలోని ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గు చూపుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

ఉద్యోగ అవకాశాల కల్పనకు.. ఈఎల్ఐ

● రీజినల్ పీఎఫ్ కమిషనర్ ప్రభు దుత్తా పృష్టి

గుంటూరు సిటీ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి ఆధారిత ప్రోత్సాహక(ఈఎల్ ఐ)పథకాన్ని ప్రవేశపెట్టిందని గుంటూరు రీజినల్ పీఎఫ్ కమిషనర్ -1 ప్రభు దుత్తా పృష్టి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలు ద్వారా అన్ని రంగాల్లో సామాజిక భద్రతను పెంపొందిచవచ్చునని తెలిపారు. మొదటి సారి ఉద్యోగంలో చేరిన వారికి ఈ పథకం కింద ఒక నెల జీతం(గరిష్ఠంగా రూ. 15 వేలు) ప్రోత్సాహకంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. మరిన్ని ఉద్యోగాలు కల్పించేందుకు అన్ని రంగాల్లోని యాజమానులకు రెండేళ్ల పాటు ఈ ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందని తెలిపారు. తయారీ రంగానికి సంబంధించిన యాజమాన్యంకు మరో రెండేళ్ల పాటు అదనంగా ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందని రీజనల్ పీఎఫ్ కమిషనర్ ప్రభు దుత్తా పృష్టి వెల్లడించారు. దేశవ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో ఐదు పథకాల ప్యాకేజీ కోసం రూ. 2 లక్షల కోట్లు కేటాయించిందని తెలిపారు. అందులో ఈఎల్ఐ పథకం కోసం రూ.99,446 కోట్లతో దేశంలో 3.5 కోట్ల ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వం లక్ష్యం అని వివరించారు. మొదటి సారిగా ఈపీఎఫ్ లో నమోదు చేసుకున్న ఉద్యోగులకు వారి నెల వేతనం రూ. 15 వేలను రెండు విడతలుగా ఉద్యోగులకు అందించడం జరుగుతుందని తెలిపారు.

పల్నాడు వార్తలు

● నరసరావుపేట ● వినుకొండ ● చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర|| 99854 11226, 99854 11220
99852 07026

త్రికోటేశ్వర స్వామివారి దేవస్థాన హుండీ లెక్కింపు

నరసరావుపేట రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీత్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానంలో 126రోజులకు సంబంధించి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు దేవస్థాన కార్య నిర్వహణ అధికారి, సహాయ కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 126 రోజులకు మొత్తం హుండీ ఆదాయం రూ.82,05,746 వచ్చినట్లు తెలిపారు. దీంతోపాటు 28.5 గ్రాముల బంగారం, 562.5 గ్రాముల వెండి, 1మలేషియా నోటు, 12 బంగ్లాదేశ్ నోట్లు, 2 సింగ పూర్ డాలర్లు, 48 అమెరికన్ డాలర్లు వచ్చినట్లు తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్

● ఎస్పీ కంచి శ్రీనివాస రావు

నరసరావుపేట లీగల్ జూలై 3 (ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు గురు వారం సాయంత్రం నుంచి పల్నాడు జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి నట్లు ఎస్పీ కంచి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. శాంతిభద్రతల పరి రక్షణకు సమాజంలో జరిగే వ్యక్తిగత, ఆర్థిక, భద్రతపరమైన నేరాలపై ప్రజల్లో అవగా హన కలిగిస్తూ జిల్లాలోని ముఖ్యమైన కూడ ళ్లలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించామ న్నారు. ప్రజలు పోలీస్‌ల సూచనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం, గంజాయి, గుట్కా, ఇతర నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణాను అరికట్టను న్నట్లు తెలిపారు. మహిళల కళాశాలలు, బాలికల పాఠశాలలు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్లలో గస్తీ నిర్వ హిస్తున్నామన్నారు. మహిళలతో అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీనిని అరికట్టేందుకు తరచూ డ్రంకెన్ డ్రైవ్ తని ఖీలు నిర్వహిస్తామన్నారు. బహిరంగ ప్రదే శాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, ఓవర్ లోడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారికి అప రాధ రుసుం విధిస్తామన్నారు.

పాఠశాల బస్సులపై ప్రత్యేక తనిఖీలు

నరసరావుపేట రూరల్, జూలై 3 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్ర రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం పాఠశాలల బస్సులపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిం చినట్లు జిల్లా రవాణా అధికారి జి.సంజీవ్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలలో భాగంగా 88 పాఠశాల వాహ నాలపై వివిధ ప్రదేశాలలో తనిఖీలు నిర్వ హించినట్లు తెలిపారు. సుమారు రూ.3,12,920 అపరాధ రుసుము వసూలు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతాయి అన్నారు.

జూదరుల అరెస్టు

నాదెండ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాదెండ్ల మండలంలోని చిరుమామిళ్ళ గ్రామ సమీపంలోని పేకాట నాదెండ్ల పోలీసులు దాడులు చేశారు. ఈ సందర్భంగా ఐదుగు రిని అరెస్టుచేసి వారి వద్ద నుంచి రూ 8వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి జరిమానా విధించినట్లు నాదెండ్ల ఎస్ఐ జీ పుల్లారావు తెలిపారు.

నేడు చిలకలూరిపేట ఏఎంజీ ఐటీఐలో జాబ్ మేళా

చిలకలూరిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏఎంజీ ప్రాంగణంలోని ఏఎంజీ ఐటీఐలో శుక్రవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మణిదీ పక్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు కియా సబ్ యూనిట్‌కు చెందిన ఫైన్ టూల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎల్ అండ్ టీ నిర్మాణ సంస్థ, జోసిల్ ప్రైవేట్ లిమిటెడ్, అమరరాజా, క్యాప్‌స్టన్ కన్సల్టెన్సీ, టీవీఎస్ మోటార్స్, మహేంద్ర ఆటోమోటివ్స్, ఎన్ఎస్ ఎల్ టెక్స్‌టైల్స్, జయలక్ష్మి ఆటోమోటివ్స్ తది తర కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఐటీఐ ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, ఏసీ మెకానిక్, మోటార్ మెకానిక్, టర్నర్, వెల్డర్, సివిల్ తదితర ట్రేడ్లు పూర్తిచేసిన విద్యార్థులు ఈ జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు. వీరితోపాటు ఇంటర్మీడియట్ పూర్తయిన వారికి కూడా కొన్ని ఉద్యోగాలకు అవకాశం ఉందని చెప్పారు. అభ్యర్థులు తమ అర్హతకు సంబం ధించి జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డులతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. ఇతర వివరాలకు 6300834023 ఫోన్ నంబ రును సంప్రదించాలని కోరారు.

గోగులపాడులో డెంగీ మాసోత్సవ ర్యాలీ

రొంపిచర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోగులపాడులో డెంగీ మాసో త్సవ ర్యాలీ గురువారం నిర్వహించారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రజలు జాగ్ర త్తలు తీసుకోవాలని హెల్త్ అసిస్టెంట్ సురేష్ తెలిపారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

నీటి పథకాల షెడ్ల పరిశీలన

నూజెండ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని జంగాలపల్లి, త్రిపురాపురం, ములక లూరు, పువ్వాడ గ్రామాల్లోని తాగునీటి పథ కాలు ఎస్‌డబ్ల్యూపీఎస్ షెడ్లను ఎంపీడీవో పీ ఉమాదేవి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు రక్షితతాగు నీరు అందిం చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీ ఆర్‌డీ ఎస్‌కే రబ్బానీ, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, రవీంద్ర, సందీప్, శాండిట్ తదిత రులు పాల్గొన్నారు.

పాఠశాల వెనుకవైపున అడవిని తలపిస్తున్న చెట్లు, పాఠశాలలో విరిగిన మరుగుదొడ్ల తలుపులు

లక్షలు వెచ్చించినా నెరవేరని నాడు- నేడు లక్ష్యం

వినుకొండ టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) లక్షలు వెచ్చించినా నాడు-నేడు లక్ష్యం నీరుగారిపోయింది. పేదలు అధికంగా నివసించే శృంగారపువనంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుస్థితి. పాఠశాలలో సుమారు 60మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు నిధులతో పాఠశాల అభివృద్ధికి సుమారు రూ.15లక్షలు కేటాయించి పనులు చేపట్టారు. మంజూరైన నిధులు ఖర్చు అయినప్పటికీ పాఠశాల్లో పాత గోడలకు కనీసం సున్నంవేసిన దాఖలాలు లేవు, మర మ్మతుల పేరుతో తుతూమంత్రంగా నిధులు వినియోగించి గుత్తేదారు చేతులు దులుపుకు న్నాడు. పాఠశాల ఆవరణలో నూతనంగా ఇనుప గేట్లు ఏర్పాటు చేశారేతప్ప, పాఠశాల వంటగది సమీపంలో కనీసం బండలు కూడా వేయలేదు. అరకొర వసతులతో పిల్లలు పాఠశాలకు వెళ్ళా లంటే జంకాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది. పాఠశాలకు సెలవులు వస్తే ఆకతాయిలు పాఠ శాల ప్రహరీ దూకి వస్తున్నారు. అంతేకాకుండా మరుగుదొడ్ల తలుపులు పగలగొట్టినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు గతంలో మంజూరైన నిధులు సాయంతో పాఠశాలకు మర మ్మతులు చేపట్టి, పాఠశాలల్లోని విలువైన సామగ్రికి రక్షణ కల్పించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రూ. 15 లక్షలు ఖర్చుపెట్టినా పాతభవనాన్ని తలపిస్తున్న శృంగారపువనం ప్రాథమిక పాఠశాల

రాష్ట్రాన్ని ప్రగతిపథంలోకి నడిపిస్తున్న సీఎం

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూలై 3, (ఆంధ్రజ్యోతి) ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతిప థంలోకి నడిపిస్తున్నారని చీఫ్ విప్ జీ.వీ ఆంజనే యులు అన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు పట్టణంలోని 17 వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికీ ప్రచార కార్యక్రమంలో భాగంగా జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్, మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో ప్రభుత్వం అదిస్తున్న సుపరిపాలన గురించి వివరించారు. ముందుగా కొండ మెట్ల వద్దగల వినాయక స్వామికి పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక మహిళలు, వార్డు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని జి.వికి ఘనస్వాగతం పలికారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని, ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి అమ్మఒడి పథకం కింద తల్లుల ఖాతాలో నగదు జమచేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. కొండమెట్ల బజార్ నుంచి కాలేషావలి ఇంటి మీదుగా మసీదు వరకూ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు జీ.వీ ఆంజనేయులుకు వినతిపత్రం అందచేశారు. కొండమెట్ల వద్ద ఉన్న మాలపల్లెకు హిందూ శ్మశానానికి స్థలం కేటాయించాలని, నరగాయకుంటలో శ్మశానం స్థలం కోసం విజ్ఞప్తి చేశారు. ఇటీవల అనారోగ్యానికి గురైన బేతం సుభాషిణికి ఆపరేషన్ అవసరమని, సీఎం ఫండ్ నుంచి ఎల్‌వోసీ అవసరమని కోరడంతో వెంటనే సచి వాలయంలోని సీఎం రిలీఫ్ ఫండ్ సెక్షన్ అధికారులకు ఫోన్‌చేసి నిధులు మంజూరుకు మార్గం సుగమంచే శారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు షమీమ్, పత్తి పూర్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్, ఏఎంసీ డైరెక్టర్ సిద్దారపు ఫరీద్, వార్డు అధ్య క్షులు అచ్చుత బాలాజీ, ఇమ్రాన్, మాలిక్, నూరుల్లా, నాగూర్, బండాబాబు, మోతాదు మస్తాన్‌వలి, కొండ్ర ముట్ల సుభానీ, పార్టీ సీనియర్ నాయకులు, సచివా లయం సిబ్బంది పాల్గొన్నారు.

● ఈపూరు: మండలంలోని ఇనుమెళ్ల, ముప్పా ళ్ళలో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రగతిపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వినుకొండ 17 వార్డులో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తున్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మక్కెన తదితరులు

పసుమర్రులో సందడిగా 'తొలి అడుగు'

చిలకలూరిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిలకలూరి పేట మండలం పసుమర్రులో సపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం పండుగ వాతావర ణంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్తి పాటి పుల్లారావు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2.50 కోట్ల నిధులతో ఒగేరు వాగులో కంపచెట్లు, పూడికతీత, కరకట్టల మరమ్మతు పనులను ప్రారంభించారు. గ్రామ పశువైద్యశాలలో నట్టల నివారణ మందు, పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల వివరాలు ఉన్న కరపత్రాలను ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ వైసీపీ నాయకులు దోచుకోవడం తప్ప రాష్ట్రానికి, నియోజకవ ర్గానికి చేసిందేమీ లేదన్నారు. సొంత కార్యకర్తల్ని కారుతో తొక్కించినవారు జనానికి మేలు చేస్తారంటే నమ్ము తారా అని ప్రశ్నించారు. గతంలో అవి నీతి మంత్రి గణపవరం, మానుకొండ వారిపాలెం, పసుమర్రు గ్రామాల్ని మున్సిపాలిటీలో విలీనంచేసి, అభివృ ద్ధికి దూరం చేసిందన్నారు. కార్యక్ర మంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు పార్టీ పరిశీలకురాలు ఉషారాణి, టీడీపీ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు కొడ వలి శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ నాయకులు పాల్గొ న్నారు.

● యడ్లపాడు: మండలంలోని గుత్తావారిపాలెం, కారుచోల గ్రామాల్లో గురువారం సాయంత్రం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ప్రత్తిపా టికి మహిళలు హారతులు ఇచ్చారు. టీడీపీ శ్రేణులు బాణసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. గుత్తావారిపాలెంలో రూ.15లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, కారుచోలలో గ్రామసచివాలయం, రైతుభ రోసా కేంద్రాల నూతన భవన సముదాయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పసుమర్రులో జరిగిన తొలి అడుగు కార్యక్రమంలో కరపత్రాలను పంచుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

కూటమితోనే రాష్ట్రంలో అభివృద్ధి: రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్

రొంపిచర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభు త్వంతో రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర గ్రంథా లయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలి పారు. మండలంలోని ముత్తనపల్లి, మునమాక గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఏడాది పరిపాలన పూర్త యిన సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో కొల్లి బ్రహ్మయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు పల్లెల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గాడిపర్తి సురేష్, మన్నవ షరీఫ్, పులుకూరి జగ్గయ్య, కుమ్మెత కోటిరెడ్డి, కొలికొండ కొండలు, వడ్లమూడి వెంకటకిషోర్, జె.శేషమ్మ, ఎస్.రా మ్మూర్తి, పలు గ్రామాల టీడీపీ అధ్యక్షులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో ...

నూజెండ్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపురంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ బచ్చు అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ బొట్ల అంజయ్య, నీటి సంఘాల అధ్యక్షులు నర్రా శ్రీను, నాసరయ్య, చిన్న, సుధాకరర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముత్తనపల్లిలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

తిరునాళ్ల ఏర్పాట్లపై సమన్వయంతో పనిచేయాలి

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

అధికారులతో మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

వినుకొండ టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 6వ తేదీన జరగనున్న రామలింగేశ్వరస్వామి తిరునాళ్ల మహోత్సవాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆర్డీవో మధులత అధ్యక్షతన అధికారులతో తిరునాళ్ల ఏర్పాట్లపై సమావేశం నిర్వ హించారు. సమావేశంలో మున్సిపల్, పంచాతీరాజ్, ఆర్‌అండ్‌బీ, పోలీస్, వైద్య, ఆర్టీసీ, ఎక్సైజ్, దేవదాయ శాఖ అధికారులు వారం రోజులుగా తిరునాళ్ల ఏర్పా ట్లను గురించి మధులతను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి 90శాతం పనులు పూర్తిచేశా మని, ఘాట్ రోడ్డు పొడుగునా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, బస్సు రాక పోక లకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ వసతి ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. విను కొండ ఆర్టీసీ బస్టాండ్ నుంచి కేవలం రూ.40 భక్తులను కొండపైకి చేర్చాలని, కొండ వద్ద ప్రత్యేక కౌటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. లక్షల్లో వచ్చే భక్తు లకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయా లని, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. కొండపై కొబ్బరి కాయలు, వాటర్ బాటిళ్లు అధికరేట్లకు విక్రయించకుండా చూడాలన్నారు. ఘాట్‌రోడ్డులో నడిపేందుకు తిరుపతి నుంచి బస్సులు తెప్పిస్తామని చెప్పి, నేడు లోకల్ బస్సులు నడుపుతా మనటంపై ఆర్టీసీ డీఎం నాగేశ్వరరావును ఆర్డీవో ప్రశ్నించారు. కొండపైకి వచ్చే భక్తులకు ఆటంకం లేకుండా ప్రతి బస్సుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకోవా లని ఆదేశించారు. కొండపై భక్తులకు మధ్యాహ్న సమ యంలో భోజనం, దర్శనానికి అవసరమైన ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్‌కు భక్తులు 9933585666 సంప్ర దించాలన్నారు.

భద్రతను పెంచాం: డీఎస్పీ నాగేశ్వరరావు

గతంలో జరిగిన పలు సంఘటనలు దృష్టిలో పెట్టు కుని ఈ ఏడాది పండుగ పందర్భంగా భద్రతా ఏర్పా ట్లను పటిష్టంగా చేస్తున్నామని డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే 340 సిబ్బంది, 20 మంది సీఐలు, 25మంది ఎస్ఐలు, ఏఆర్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. అన్ని ప్రాంతాలను కవర్ చేసేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మొబైల్ టీమ్ ద్వారా ప్రతి అడుగు జల్లెడపడతామన్నారు. ఎన్ఎస్‌పీ కాలనీ గ్రౌండ్‌లో, సాంఘిక నాటకాలు, సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నాటకాలన్నీ జూని యర్ కళాశాలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకో వడం జరిగిందన్నారు. అనుమతి లేకుండా ఎవరైనా కార్యక్రమాలు ఏర్పాటుచేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సుభాష్‌చంద్ర బోస్, తహసీ ల్దార్ సురేష్, కౌన్సిలర్ షకీలాబేగం, జనసేన నాయ కుడు నాగశ్రీను రాయల్, కౌన్సిలర్ షకీలా బేగం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యర్థాలతో కదలని మురుగు

● చిలకలూరిపేటలో ప్రారంభం కాని పూడికతీత పనులు

చిలకలూరిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం ప్రారం భమైనప్పటికీ చిలకలూరిపేటలోని ప్రధాన మురుగు కాల్వలలో పూడి కతీత పనులు పూర్తికాలేదు. పట్ట ణంలోని సంజీవనగర్, పండరీ పురం తదితర ప్రాంతాల నుంచి మురుగునీరు జాతీయ రహదారి పక్కనే ఉన్న ప్రధాన మురుగు కాల్వలో కలుస్తుంది. ఈ ప్రధాన కాల్వలో సాయి కార్తీక్ సిటీ సెంటర్ - పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు మధ్య ఉన్న ప్రాంతంలో వ్యర్థాలతో నిండిపోయి మురుగు నీరు ముందుకు పోవడంలేదు. ఈ కారణంగా ఏ చిన్న వర్షంపడినా ఆ రెండు ప్రాంతాలలో రోడ్లపై మురు గునీరు ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. తక్షణం వ్యర్థాలను తొలగించే కార్యక్రమం పూర్తిచేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

చిలకలూరిపేటలో వ్యర్థాలతో నిండిపోయిన ఒక ప్రధాన మురుగు కాల్వ

నేడు రొంపిచర్ల రైల్వే స్టేషన్‌కు తొలి రైలు

● ప్రయాణికుల్లో ఆనందోత్సాహాలు

రొంపిచర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపిచర్ల రైల్వే స్టేషన్ కు నేటి అర్ధరాత్రి నుంచి నాదేండ్ - తిరుపతి రైలు రానుంది. నడికూడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్ మార్గంలో తొలిరైలు ప్రారంభం కానుంది. దీంతో ప్రయా ణికుల్లో ఆనందం వ్యక్త మవుతుంది. గతంలో రైల్వే లైన్ పూర్తయిన తరువాత గూడ్స్ ట్రయల్ రన్‌ను ఈ మార్గంలో నడిపారు. శనివారం అర్ధరాత్రి నుంచి పూర్తి స్థాయిలో రైలు అందుబాటులోకి రానుంది. మహారాష్ట్రలోని నాదేండ్ నుంచి తిరుపతికి వెళ్ళే రైలు రొంపిచర్ల రైల్వే స్టేషన్‌లో అర్ధరాత్రి 1:25 గంట లకు రానుంది. అదేవిధంగా శనివారం రాత్రి 10:20 గంటలకు తిరిగి మరలా ఈ స్టేషన్‌కు చేరుకోనుంది. ప్రతి నెల 5వ తేదీ నుంచి 26వ తేదీ లోపు శుక్ర, శనివారాల్లో ఈ రైలు స్టేషన్‌లో ఆగనుంది. మండలంలోని సంతగుడిపాడు, కర్లకుంట, రొంపిచర్ల, గోగులపాడు మీదుగా ఈ రైలు వెళ్ళనుంది.

చిలకలూరిపేటలో పుచ్చలపల్లి సుందరయ్య స్తూపం ధ్వంసం

చిలకలూరిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 12వ వార్డు పరి ధిలో ఉన్న తూర్పు మాలపల్లిలో గురువారం పుచ్చలపల్లి సుందరయ్య స్తూ పాన్ని ధ్వంసం చేశారు. పిల్లి అంకమ్మ చౌక్ పేరుతో 1950 నుంచి స్తూపం వద్ద వర్ధంతులు, క్రీడలు, సభలు సీపీఎం శ్రేణులు జరుపుకుంటున్నాయి. స్తూపం ధ్వంసం విషయం తెలిసి పార్టీ శ్రేణులు అక్కడ నిరసన వ్యక్తం చేశాయి. కొంతసేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అనంతరం స్తూపం ధ్వంసం చేసిన సంఘటనపై సీపీఎం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, సాతులూరి లూథర్ స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. స్తూపానికి వెనక ఉన్న ఇంటిని పట్టణానికి చెందిన ఒక వ్యక్తి కొనుగోలుచేసి పాత ఇంటిని పడవేస్తూ, స్థూపాన్ని కూడా తొలగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటనకు బాధ్యులైన వారిని తక్షణం అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఆరోగ్య సేవలపై అలసత్వం వహిస్తే చర్యలు

● ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం జిల్లా అధికారి హనుమకుమార్

వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ హనుమకుమార్

కనమర్లపూడి (శావల్యాపురం) జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఆరోగ్య సేవలపై వైద్యసిబ్బంది అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం జిల్లా అధికారి హనుమకుమార్ అన్నారు. మండలంలోని కన మర్లపూడిలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీచేశారు. గ్రామంలో పర్యటించి గర్భిణుల నమోదు, స్కూల్‌హెల్త్ ప్రోగ్రాం, పీఎంజేవై ఈకేవైసీ, అభాఐడీలు అంశాలను పరిశీలిం చారు. బీపీ, షుగర్ పరీక్షలపై ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలను ఆరా తీశారు. డాక్టర్ హనుమకుమార్ మాట్లాడుతూ ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలందించాలని, పీహె చ్‌సీల్లో సాధారణ కాన్పుల సంఖ్యను పెంచాలన్నారు. ప్రభుత్వం అప్పగించిన సర్వేలను సకాలంలో పూర్తిచేయాలని, వ్యాధిగ్రస్థులను వెంటనే పీహెచ్‌సీలకు పంపి వారికి మంచి వైద్యసేవల అందేలా చూడాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధి కారి మాన్యం రాధాకృష్ణన్, ఎంఎల్‌హెచ్‌పీ పృధ్వీరాణి, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఉప్పరపాలెం పరిధిలోని క్వారీలలో సర్వే చేస్తున్న అధికారులు

రెండోరోజు కొనసాగిన ఉమ్మడి సర్వే

యడ్లపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు మండలం ఉప్పరపాలెం గ్రామ పరిధిలోని మెటల్ క్వారీలలో నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న మైనింగ్ కార్యకలాపాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ఉమ్మడి సర్వే ప్రక్రియ రెండో రోజు గురువారం కొనసా గింది. గ్రామస్థులు ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమ స్యల పరిష్కార వేదికలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలకు అనుగు ణంగా సర్వే నం.240/10లోని క్వారీలలో ఈ సర్వే జరుగుతోంది. తహసీల్దార్ విజయశ్రీ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాజేశ్వరికి (వెంకటరమణ స్టోన్ క్రషర్‌కు)చెందిన మూడు క్వారీలలో కొలతలు తీసుకోవడం జరి గిందన్నారు. సర్వేలో మైనింగ్ శాఖ టీఏ కల్యాణి, సర్వేయర్ రవితేజ, మండల రెవెన్యూ సర్వే యర్ సురేంద్ర, ఆర్ఐ సుబ్బా రావు, గ్రామసర్వేయర్లు పవన్, శ్రీనివాసరావు, వీఆర్వో శివకోటే శ్వరరావు, పంచాయితీ కార్యదర్శి బాపిరాజు, పోలీసు సిబ్బంది, ఫిర్యాదుదారులు జి.శ్రీనివాస రావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
KOVURU BALA KISHORE (OLD NAME) S/O POTTLACHERUVU THATAIAH (OLD NAME) R/O LINGAMGUNTLA VLG CHILAKALURIPET MANDAL PALNADU DST PIN NO.522616 I HAVE CHANGED MY NAME FROM KOVURU BALA KISHORE (OLD NAME) S/O POTTLACHERUVU THATAIAH TOKAVURU BALA KISHORE (NEW NAME) S/O KAVURU SIVA LAKSHMANA BABU (NEW NAME) HENCE FORTH IAM BEING CALEED AS KAVURU BALA KISHORE ALL PURPOSE

గ్రంథాలయానికి దారేదీ?

- బురదమయంగా పరిసరాలు
- అక్కడే నగర పంచాయతీ వాహనాల పార్కింగ్
- అవస్థలు పడుతున్న పాఠకులు

8లో

జూలై వచ్చినా ఇంకా లోటే

- జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదు
- జూన్‌లో నిరాశపరిచిన వానలు
- చిరుజల్లులు తప్ప భారీ వర్షాల్లేవు
- మందకొడిగా వ్యవసాయ పనులు

పాలకొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు. జూలై మొదటి వారం పూర్తవుతున్నా ఇంకా లోటు వర్షపాతమే నెలకొంది. చిరుజల్లులు తప్పా భారీ వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత నెల జూన్‌లో అనుకున్న స్థాయిలో వర్షాలు పడలేదు. జిల్లా వ్యాప్తంగా ఆ నెల మొత్తం మోస్తరు వర్షాలు కురిశాయే తప్పా ఎక్కడా భారీ వానలు పడలేదు. ఏప్రిల్, మే నెలల్లో ప్రతిఏటా కురవాల్సిన వర్షాల కంటే ఎక్కువగా కురిశాయి. ఆ వానల కారణంగా వేసవి దక్కులను సక్రమంగా రైతన్న చేపట్టలేక పోయాడు. ప్రస్తుతం ఖరీఫ్ పనులు మందకొడిగా సాగుతున్నాయి. జిల్లాలో 15 మండలాలు ఉండగా కేవలం 4 మండలాల్లో మాత్రమే వర్షపాతం కాస్త అధికంగా నమోదైంది. కురుపాం, జియ్యమ్మవలస, పార్వతీపురం, బలిజిపేట మండలాల్లో అధిక వర్షాలు పడ్డాయి. మిగిలిన మండలాల్లో తక్కువగా నమోదైంది. జిల్లాలో ఈ నెలలో అధికంగా వర్షాలు కురిస్తే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. వానలు పడితే ఖరీఫ్ పనులు ముమ్మరం కానున్నాయి.

జూన్‌లో 21.6శాతం లోటు

జిల్లాలో గత నెలలో 140.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా, 110.3 మి.మీ మాత్రమే నమోదైంది. దీంతో 21.6 శాతం లోటు నెలకొంది. ఏప్రిల్‌లో 36.1 మిల్లీమీటర్లు నమోదు కావాల్సి ఉండగా, 72.9 మి.మీ వర్షం కురిసింది. అంటే రికార్డు స్థాయిలో 101.9 శాతం అధిక వర్షపాతం నమోదైంది. మేలో 117.1 మిల్లీమీటర్లకు గాను 144.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంటే 23.6 శాతం అధికంగా వర్షం కురిసింది.

జూన్‌లో వర్షపాతం వివరాలు(మి.మీ)

మండలం	కురవాల్సింది	కురిసింది	లోటు శాతం
వీరఘట్టం	129.2	123.7	-4.3
సీతంపేట	189.6	67.7	-64.3
భామిని	146.2	60.8	-58.4
పాలకొండ	143.9	112.1	-22.1
కొమరాడ	148.6	110.1	-25.9
జీ.ఎల్.పురం	132.2	78.7	-40.5
గరుగుబిల్లి	151.6	65.9	-56.5
మక్కువ	129.5	109.1	-15.8
సీతానగరం	144.1	96.3	-33.2
సాలూరు	139.4	96.2	-31
పాచిపెంట	140.4	83.3	-40.7
మొత్తం	**140.7**	**110.3**	**-21.6**

- పార్వతీపురం మండలంలో 148 మి.మీ గాను 167.8మి.మీ(+13.4), కురుపాం మండలంలో 103.9మి.మీ గాను 158.3మి.మీ(+52.4), జియ్యమ్మవలస మండలంలో 145మి.మీ గాను 194.8 మి.మీ(+34.3), బలిజిపేట మండలంలో 119.3 మి.మీ గాను 129.2 మి.మీ(+8.3) వర్షపాతం నమోదైంది.

ఇంటర్ విద్యార్థులు

త్వరలో రెండోవిడత తల్లికి వందనం

- జిల్లాలో 18,195మంది విద్యార్థులకు కలగనున్న లబ్ధి

పార్వతీపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకాన్ని ఇప్పటికే అమలు చేసింది. తొలి విడత ఈ పథకం కింద జిల్లాలో 1,08,951 మంది విద్యార్థులు లబ్ధిపొందారు. ఈ మేరకు 69,600 మంది తల్లుల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం నగదు జమ చేసింది. ఇద్దరే కాదు నలుగురు పిల్లలున్నా కూడా ఒక్కొక్కరికీ రూ.13 వేల చొప్పున అందించారు. దీంతో తల్లుల సంతోషానికి అవధు ల్లేవు. ఇప్పుడు రెండో విడత తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల జిల్లాలో ఒకటో తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికీ సంబంధించి వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ కానుంది.

జిల్లాలో పరిస్థితి ఇది..

జిల్లాలో ఈ నెల 2వ తేదీ వరకు 8,185 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు పొందారు. ఈ నెలాఖరు వరకు కూడా మరికొందరు విద్యార్థులు కళాశాలల్లో చేరే అవకాశం ఉంది. 14 కేజీబీవీలు, ఆరు గురుకుల కళాశాలలు, నాలుగు మోడల్ స్కూళ్లు, ఐదు సోషల్ వెల్ఫేర్ కళాశాలలు, 36 ప్రైవేటు కళాశాలల్లో బుధవారం వరకు 8,185 మంది విద్యార్థులు ఇంటర్‌లో చేరారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో ఈ నెల 2వ తేదీ వరకు 10,010 మంది విద్యార్థులు ఒకటో తరగతి ప్రవేశాలు పొందారు. బలిజిపేట మండలంలో 290 మంది, భామిని మండలంలో 460 మంది, గుమ్మలక్ష్మీపురం (మిగతా 8వ పేజీలో)

వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి సంధ్యారాణి

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

మక్కువ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, దీనికోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మండలంలోని దుగ్గేరు, మార్కొండపుట్టి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం నిర్వహించారు. మంత్రితో పాటు టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సమస్యలపై ఆరా తీశారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ.. 2024 ఎన్నికల ముందు వైసీపీ నేతలు తనను ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యానని అన్నారు. 'గత వైసీపీ ప్రభుత్వంలో సైకో జగన్మోహన్‌రెడ్డి వల్ల రాష్ట్రం అధోగతిపాలైంది. గంజాయి, బెట్టింగ్, రౌడీ షీటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి సైకో జగన్ పరామర్శిస్తున్నాడు. జగన్ వాహనం కింద నలిగి సింగయ్య మృతి చెందాడు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి. సొంత బాబాయిను చంపిన ఘనత జగన్‌కే దక్కుతుంది. మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ఆయన సొంత గ్రామంలోనే స్కూల్ కట్టించలేకపోయారు. రానున్న సంస్థాగత ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కూటమి శ్రేణులు పని చేయాలి. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలి. మక్కువ మండలంలోని 21 పంచాయతీల్లో విజయబావుటా ఎగురవేయాలి. మక్కువలో సుమారు 18 రోడ్లు మంజూరు చేసినా పనులు జరగకుండా వైసీపీ నాయకులు అడ్డుకుంటున్నారు. సాలూరు నియోజకవర్గంలో వంద రోజుల్లో వంద రోడ్లు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. త్వరలో మండలంలోని రహదారుల నిర్మాణానికి రూ.20కోట్లు మంజూరు చేస్తాం. దుగ్గేరు ప్రాంత వాసుల చిరకాల స్వప్నం సురాపాడు ప్రాజెక్టును ఖచ్చితంగా నిర్మించి పంట భూములను సస్యశ్యామలం చేస్తాం. దుగ్గేరుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసే బాధ్యత నేను తీసుకుంటా. మక్కువ మజ్జి గౌరమ్మ గుడి నుంచి సువర్ణముఖి నది వంతెన వరకు నూతన రహదారి, డ్రైనేజీ నిర్మాణానికి టెండర్లు పిలిచాం. ఏపీ రాజధాని అమరావతిగా గర్వంతో ప్రజలు చెప్పుకుంటున్నారు.' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల నాయుడు, నాయకులు దుర్గారావు, వీరభోగం, నంద్యాడ నారాయణ, చిన్నారావు, చొక్కాపు బుచ్చినాయుడు, బొంగు వాసుదేవరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లకు అత్యాధునిక వాహనాలు

- జిల్లాకు 41 బైక్‌ల కేటాయింపు
- ప్రారంభించిన డీఐజీ గోపీనాథ్ జట్టి

బెలగాం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అత్యాధునిక సాంకేతికతో కూడిన ద్విచక్ర వాహనాలను జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లకు అందజేయనున్నట్లు విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. గురువారం పార్వతీపురంలో నూతనంగా నిర్మించిన పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్‌ను డీఐజీ ప్రారంభించారు. అనంతరం జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లకు అందజేసే 41 ద్విచక్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ.. పెరుగుతున్న ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు, రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు విజిబుల్ పోలీసింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన 41 ద్విచక్ర వాహనాలను జిల్లాకు కేటాయించిందని అన్నారు. ట్రాఫిక్ అంతరాయం, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఈ బైక్‌లతో సంఘటనా స్థలానికి వేగంగా చేరుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ వాహనాలతో అధికారులు, సిబ్బంది, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఐజీ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ టీంలతో చర్చించారు. వారు నిర్వహించే విధులు గురించి అడిగి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్పీ మాధవరెడ్డి, పార్వతీపురం ఏఎస్పీ అంకితాసురాన, డీఎస్పీలు రాంబాబు, థామస్ రెడ్డి, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు వాహనాలను ప్రారంభిస్తున్న డీఐజీ గోపీనాథ్, ఎస్పీ మాధవరెడ్డి

జన్ జాతీయ గౌరవ్ వర్ష్ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

పార్వతీపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జన్ జాతీయ గౌరవ్‌వర్ష్ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు కృష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని జన్‌జాతీయ గౌరవ్‌వర్ష్‌లో భాగంగా వివిధ రంగాల్లో గణనీయమైన కృషి చేసిన 150 మంది గిరిజన సాధకులకు పురస్కారాలు అందించి సత్కరించాలని గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ భావిస్తుందని తెలిపారు. సంస్కృతి, క్రీడలు, విద్య, వ్యవస్థాపకత, ప్రజాసేవ లేదా ఇతర సంబంధిత రంగాల్లో గణనీయమైన కృషి చేసిన వారికి ప్రతి రాష్ట్రం నుంచి పది మంది గిరిజన సాధకుల జాబితాను అందించాలని మంత్రిత్వ శాఖ అభ్యర్థించిందని చెప్పారు. ఈ వ్యక్తులను ఎంపిక చేసేందుకు వారి పని ప్రభావం, ప్రాముఖ్యను పరిగణనలోనికి తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి మంచి ప్రాతినిధ్యం ఉండడానికి శుక్రవారం ఉదయం 10 గంటలకు గిరిమిత్ర సమావేశ మందిరంలో గిరిజన సంఘ నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నాగావళిలో పెరిగిన నీటిమట్టం

వీరఘట్టం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాగావళి నదిలో నీటిమట్టం గురువారం పెరిగింది. ఒడిశాలో కురుస్తున్న వర్షాలు కారణంగా ఎగువ ప్రాంతం నుంచి తోటపల్లి ప్రాజెక్టులోకి 4,335 క్యూసెక్కుల నీరు వస్తుంది. దీంతో ప్రాజెక్టు నుంచి నాగావళిలోకి 5,241 క్యూసెక్కుల నీటిని అధికారులు విడిచిపెట్టారు. దీంతో నదిలో నీటి ప్రవాహం పెరిగింది.

నాగావళి నదిలో ప్రవహిస్తున్న నీరు

ఇంట్లో కష్టాలకు కారణమని..
- పిన్నినే హతమార్చిన యువకుడు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ భవ్యారెడ్డి

7లో

ఉదయాన్నే చెత్త సేకరణ
- గ్రామాల్లో కార్యదర్శుల పర్యవేక్షణ
- పైలట్ ప్రాజెక్ట్ కింద ఆరు గ్రామాల ఎంపిక
- పచ్చదనం-పరిశుభ్రతే సర్కారు లక్ష్యం

7లో

రాయితీ విత్తనాలను వినియోగించుకోండి

8లో

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి
- అధికారులకు సమ్మె నోటీసు అందజేత

8లో

జిల్లా పరిషత్ పేరుకే..

- వైసీపీ పాలనలో నిర్వీర్యం
- ఆర్థిక సంఘం నిధులు వృథా
- కనీస బాధ్యతలు నెరవేర్చలేని స్థితిలో యంత్రాంగం
- నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

విజయనగరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల వైసీపీ పాలనలో నిధులు లేక.. విధులు లేక జిల్లా పరిషత్ పాలకవర్గం ఉత్సవ విగ్రహంలా మారింది. రాష్ట్రంలోనే రాజకీయ వేదికంగా మారిన ఏకైక జిల్లా పరిషత్ విజయనగరం అని ముద్ర పడింది. వైసీపీ హయాంలోనే కాదు.. ఇప్పుడు కూడా జడ్పీ వేదికగానే రాజకీయాలు నడుస్తున్నాయన్నది బహిరంగ రహస్యం. వైసీపీ హయాంలో ఏకంగా జడ్పీలోనే రాజకీయ ప్రెస్‌మీట్లు పెట్టిన సందర్భాలున్నాయి. ఈ విధంగా నిర్వీర్యం చేశారన్న విమర్శలున్నాయి. ఆ ఐదేళ్లు కనీస స్థాయిలో కూడా నిధులు ఖర్చుపెట్టలేదు. ఆర్థిక సంఘం నిధులన్నింటినీ లాగేశారు. పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. ఫలితంగా పల్లెపాలన పూర్తిగా పడకేసింది.

ఉమ్మడి జిల్లాగానే జడ్పీ..

జిల్లాల విభజన జరిగినా.. జిల్లా పరిషత్ మాత్రం ఉమ్మడిగానే సాగుతోంది. విజయనగరం జిల్లాలో 777, మన్యం జిల్లాలో 451 పంచాయతీలున్నాయి. వీటిలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఆర్థిక సంఘం నిధులతోనే వేయాల్సి ఉంటుంది కానీ వైసీపీ ప్రభుత్వం ఈ నిధులన్నింటినీ దారి మళ్లించింది. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.29.27 కోట్లు విడుదలైతే పూర్తిగా పక్కదారి పట్టించేశారు. రెండో విడత నిధులు సైతం వివిధ పద్దుల కింద సర్దుబాటు చేసేశారు. ప్రజలకు అందించే తాగునీటికి పరీక్షలు, క్లోరినేషన్ వంటి చర్యలు పూర్తిగా లోపించాయి. రెండు జిల్లాల పరిధిలో 10 ప్రయోగ శాలలు ఉండేవి. వాటి పరిధిలో మండలాల్లో ఏడాదికోసారి కెమికల్, రెండుసార్లు బ్యాక్టీరియా పరీక్షలు నిర్వహించాలి. ఇవి కాకుండా అత్యవసర సమయాల్లో సైతం చేపట్టాలి. పంచాయతీలకు ఫీల్డ్ టెస్ట్ కిట్లు అందించాలి. ఇవన్నీ ఆర్థిక సంఘం నిధులతోనే సర్దుబాటు చేయాల్సి ఉంటుంది.

తాగునీటికీ కష్టం..

ఉమ్మడి జిల్లాలో 33 సీపీడబ్ల్యూఎస్ పథకాలున్నాయి. వీటి ద్వారా సుమారు 10 లక్షల మంది జనాభాకు తాగునీరు అందిస్తున్నారు. వీటి నిర్వహణకు ఆర్థిక సంఘం నిధులనే కేటాయించేవారు. ఏటా రూ.40 కోట్లు ఉంటే కానీ వీటి నిర్వహణ సాధ్యం కాదు. కానీ జిల్లా పరిషత్ ద్వారా కేవలం రూ.16 కోట్లు మాత్రమే ఇస్తున్నారు. మిగతా వాటిని బకాయిగా పెడుతుండడంతో సంబంధిత నిర్వాహకులకు పెద్ద ఎత్తున బకాయిలు పేరుకుపోయాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహణకుగాను రూ.168.కోట్ల వ్యయం కాగా..జడ్పీకి ఆర్థిక సంఘం నిధులు రూ.52.20 కోట్లు మాత్రమే వచ్చాయి. మిగిలిన రూ.116.63 కోట్లు అందించాలి. కానీ వైసీపీ ప్రభుత్వం మొండిచేయి చూపింది. ఇలా గత ఐదేళ్లలో జడ్పీ పాత్ర నామమాత్రమే. ● జడ్పీ పాలకవర్గానికి కేవలం పది నెలల పదవీకాలం మాత్రమే ఉంది. గడిచిన నాలుగేళ్లలో జిల్లా పరిషత్ జిల్లా అభివృద్ధిలో ఎటువంటి ముద్ర చూపలేకపోయింది. పోనీమండల పరిషత్‌ల్లో ఆశించిన స్థాయిలో నిధులు లేవు. కొన్ని మండలాల్లో అయితే బ్యాంక్ అకౌంట్లలో నిల్ బ్యాలెన్స్ చూపిస్తోంది. ● రిజిస్ట్రేషన్ సర్‌చార్జీలు, నీటి (మిగతా 8వ పేజీలో)

అభివృద్ధి కోసమే ప్రభుత్వం ఆలోచన

● హోం మంత్రి అనిత

సమావేశంలో మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

బొండపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి అభివృద్ధి, సంక్షేమం కోసమే ఆలోచిస్తోందని రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం బొండపల్లిలో 'సుపరి పాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం ప్రతి పల్లెకు చేరాలన్న లక్ష్యంతో ప్రజావసరాలు తెలుసుకు నేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. తొలుత గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల జీవన ప్రమాణాలు, ప్రభుత్వం నుంచి అందే సహాయ సహ కారాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి పరదాలు కట్టించుకొని ప్రజ ల్లోకి రావడం హాస్యాస్పదమన్నారు. అలాంటి వ్యక్తి తెలుగుదేశం ప్రభుత్వం భయపడుతోందని చెప్పడం విచారకరమన్నారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో నియోజకవర్గ కేంద్రంలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని, నిరుద్యోగులకు 3 నెలల్లో నిరు ద్యోగ భృతి అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథ కాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, జిల్లా పార్టీ పరిశీల కుడు కోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ కృష్ణ, నాయకులు రాపాక అచ్చంనాయుడు, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

జామి: తాండ్రంగిలో మహిళతో కలిసి పార్టీ జెండా పట్టుకున్న మంత్రి శ్రీనివాస్

పేదలను ఆదుకోవడమే లక్ష్యం..

జామి/దత్తిరాజేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన సాగుతోందని మంత్రి కొండపల్లి శ్రీని వాస్ అన్నారు. జామి మండలంలోని తాండ్రంగి, దత్తిరాజేరు మండలంలోని వి.కృష్ణాపురం, ఇంగిలాపల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్య క్రమాన్ని గురువారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్థానిక నేతలతో గ్రామానికి చేరుకున్నారు. గ్రామస్తులు ఆయనకు మంగళహారతులిచ్చి స్వాగతం పలికారు. మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలన గురించి వివరించారు. మహిళా కార్యకర్తలతో జెండాలు ఎగురవేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండారు పెదబాబు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, నాయకులు స్వామినాయుడు, వర్రి రమణ, ము కుంద శ్రీను, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్ర శేఖర్, ఏఎంసీ ఛైర్మన్ పీవీవీ గోపాలరాజు, క్లస్టర్ ఇన్‌చార్జిలు బోడసింగి సత్తిబాబు, మిత్తిరెడ్డి ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లూరి సత్యారావు, మాజీ సర్పంచ్ మంత్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కరపత్రాలు అందిస్తున్న విప్ జగదీశ్వరి

కూటమి పాలనపై ప్రజల్లో సంతోషం..

గుమ్మలక్ష్మీపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి పాలనలో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. కేదారిపురం పంచాయతీలో గురువారం జోరువానలోనే 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభు త్వం అందిస్తున్న పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకుల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్‌చంద్రదేవ్, మండల పార్టీ అధ్యక్షుడు అడ్డాకుల నరేష్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బిడ్డిక పద్మావతి, ఏఎంసీ ఛైర్‌పర్సన్ కద్రక కళావతి, ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్‌రావు, నాయకులు మండంగి భూషణరావు, కోలా రంజిత్‌కుమార్, వెంకటరావు, బుజ్జేశ్వరరావు, మురళి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

సీతానగరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాలను అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మండలంలోని బూర్జ గ్రామంలో గురువా రం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి.. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించారు. దీనికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ఉచిత గ్యాస్, తల్లికి వందనం, తదితర సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలోని వివిధ సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. వాటిని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, సత్యనారాయణ, బలరాం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

ఏడాది పాలనలో ఎంతో అభివృద్ధి..

లక్కవరపుకోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజల ఎంతో అభివృద్ధి సాధించామని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ ఓర్వలేక పోతోందని విమర్శించారు. గురువారం ఆమె పార్టీ నేతలతో కలిసి ఎల్.కోటలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షాన్ని లెక్క చేయకుండా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో రూ.135 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, సీఎం ఆర్ఎఫ్ ద్వారా రూ.రెండు కోట్ల ఆర్థికసాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చొక్కాకులు మల్లునాయుడు, మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లు రమణమూర్తి, జీఎస్.నాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్లా రామకృష్ణ, కొట్యాడ ఈశ్వరరావు, భూపాల్ నాయుడు, సర్పంచ్ కెర్రు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కోడిశలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు

ప్రగతికి బాటలు వేస్తున్న సీఎం..

రేగిడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం టీడీపీ ప్రభుత్వ అజెండా అని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఈ దిశగా సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. మండలం లోని కోడిశ, కందిశ, తునివాడ, వెంకమ్మపేట గ్రామాల్లో గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగం గా ఆయన ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభి వృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లుల పెండింగ్ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి స్థానికులుత తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దూబ ధర్మారావు, కిమిడి అశోక్‌కుమార్, పరిశీలకులు గురవాన ధనుంజయరావు, కోడిశ సర్పంచ్ గురవాన రమేష్, గురువాన నారాయణరావు, బాలమురళి, పాలూరి రామినాయుడు, కర్రి రమణ, నారు జనార్దనరావు, తదితరులు పాల్గొన్నారు.

చుక్కవలసలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కళావెంకటరావు

గ్రామాల బాగుకు సీఎం యత్నం

గరివిడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. చుక్కవలస గ్రామంలో గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాలను పూర్తిగా అభివృద్ధి పరచడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు, మండల నేతలు పైలా బలరాం, సారిపాక సురేష్‌కుమార్, వెంపడాపు రమణమూర్తి, బోడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే సంక్షేమం సాధ్యం..

నెల్లిమర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కూట మి ప్రభుత్వంతోనే సాధ్యమని ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్, టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. రామతీర్థంలోఓని దేవుని నిలవాడ గ్రామంలో గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిది గేదెల రాజారావు, కోటపాటి తిరుపతి రావు, తాడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న బంగార్రాజు, రవిశేఖర్ తదితరులు

మాట్లాడుతున్న కలెక్టర్ అంబేడ్కర్

అట్రాసిటీ కేసుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

● కలెక్టర్ అంబేడ్కర్

విజయనగరం కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్ర జ్యోతి): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ హెచ్చరించా రు. నిందితులపై వెంటనే కేసులు నమోదు చేయడంతో పాటు బాధితులకు ప్రభుత్వ ప రంగా పరిహారం అందజేయాలని సూచించా రు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మాని టరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు శ్మశాన వాటికలు లేని చోట వెంటనే స్థలాలు కేటాయించాలని ఆదేశించారు. శ్మశా న వాటికలకు పది రోజుల్లో స్థలాలు అందజే యాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు సుమారు రూ.4 కోట్లు ప్రభు త్వం కేటాయించిందని చెప్పారు. వసతి గృహాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించి.. పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ సేతు మాధవన్, ఇన్‌చార్జి డీఆర్వో మురళి పాల్గొన్నారు.

67 మందికి కారుణ్య నియామకాలు..

వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహి స్తూ మృతి చెందిన వారి వారసులు 67 మం దికి కారుణ్య నియామక పత్రాలను గురువా రం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత చేతులు మీదుగా కలెక్టర్ చాంబర్‌లో అందించారు. రెవెన్యూ శాఖలో పని చేస్తూ 16 మంది, ఆర్టీసీలో పని చేస్తూ 10 మంది, ఇతర ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన వారి కుటుంబసభ్యులను ఉద్యోగాల్లో నియమించారు. వీరిలో 63 మంది కి జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులుగా, నలు గురికి ఆఫీసు సబార్డినేట్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రైతుల కోసం మొక్కలు సిద్ధం

● జిల్లాలో 20 లక్షల సరఫరాకు సన్నాహాలు
● అటవీ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ
● జిల్లా వ్యాప్తంగా 31 నర్సరీల ఏర్పాటు

రాజాం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా వర్షాకాలం ప్రారంభంలోనే మొక్కలు నాటుతారు. ఆ సమయంలో నాటితేనే మొక్కకు పుష్కలంగా నీరు అందుతుంది. బతికేందుకు అవసర మైన అన్ని వనరులు అందుతాయి. అందుకే రైతులు పొలం గట్లు, మెట్ట ప్రాంతాల్లో ఎక్కువగా ఈ కాలంలోనే మొక్కలు నాటుతారు. అటువంటి వారికి శుభవార్త చెప్పింది అటవీ శాఖ. 20 లక్షల మొక్కలను ఉచితంగా అందించేందుకు నిర్ణయించింది. మండ లాల వారీగా ఏర్పాటు చేసిన నర్సరీల నుంచి వీటిని సేకరించి రైతులకు అందించాలని నిర్ణయించింది. ఇతరులకు సైతం నామ మాత్రపు ధరకు అందించనున్నారు.

● ఏ మొక్కలు అంటే...

జిల్లావ్యాప్తంగా 33 వన నర్సరీలను ఏర్పాటు చేసింది అటవీ శాఖ. వీటిలో 20 లక్షలకుపైగా మొక్కలను పెంచింది. ప్రస్తుతం అవి అందుబాటులోకి వచ్చాయి. అందుకే నర్సరీల నుంచి తర లించి రైతులకు అందించే పనిలో పడ్డారు అటవీ శాఖ అధి కారులు, సిబ్బంది. ప్రధానంగా మర్రి, రావి, వేప, అశోక, మారేడు, బాదం, కానుక, చింత, దానిమ్మ, తెల్లమద్ది, రేలా, ఉసిరి, పనస, సరుగుడు, నీలగిరి, టేకు, నేరేడు, వేప, యేగిస, ఎర్రచందనం మొక్కలను పంపిణీ చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో భాగం గా ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో మొక్కలు నాటనున్నారు. రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటనున్నారు. రైతుల అవ సరాలకు ఉచితంగా అందించేందుకు అటవీ శాఖ నిర్ణయించింది. మరోవైపు అడవుల విస్తరణకు సంబంధించి మొక్కలు నాటనుంది. జిల్లా వ్యాప్తంగా 17,306 హెక్టార్లలోని అటవీ భూ ముల్లో లక్ష వరకూ కొత్తగా మొక్కలు నాటనుంది. దాదాపు ప్రతి మండలంలోనూ నర్సరీలు ఉన్నా యి. మొక్కలు కావాల్సిన వారు ఆధార్ కార్డు, దానితో లింకు అయిన సెల్‌ఫోన్, తెల్ల రేషన్ కార్డు, 1బీ అడంగల్ తప్పనిసరిగా అందించాలి. అక్కడ అందించే దరఖాస్తులో వివరాలు నమోదు చేయాలి. అలా అందించిన వెంటనే మొక్కలు పంపిణీ చేస్తారు.

● నర్సరీల వద్దకు వెళితే..

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీర ప్రాంతాల్లో మొ క్కలు నాటేందుకు నిర్ణయించిన సంగతి తెలి సిందే. అలాగే జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. అందులో భాగం గా ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి మండ లంలో నర్సరీలను అభివృద్ధి చేసింది. ప్రస్తుతం మొక్కలు నాటే సీజన్ కావడంతో పెద్ద ఎత్తున నర్సరీల నుంచి తరలిస్తున్నారు. రైతులతో పాటు ప్రభుత్వ శాఖలకు ఉచితంగా అందిస్తారు. పరి శ్రమలు, ఇతర ప్రైవేటు సంస్థలకు మాత్రం కలెక్టర్ నిర్ణయించిన ధరకు అందిస్తున్నారు. రైతుకు గరిష్ట స్థాయిలో 3 వేల మొక్కలు అందించనున్నారు. ప్రస్తుతం నర్సరీల వద్ద మొక్కల పంపిణీ శరవేగంగా జరుగుతోంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అటవీ శాఖ అధికారులు కోరుతున్నారు.

20 లక్షల మొక్కలు పంపిణీ చేయాలని...

జిల్లా వ్యాప్తంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటి వరకూ 5 లక్షల మొక్కలను పంపిణీ చేశాం. రైతులకు ఉచితంగా అందిస్తున్నాం. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రాధాన్యమిస్తున్నాం. స్వచ్ఛంద సంస్థలు, ప్రైవే టు సంస్థలకు నామమాత్రపు ధరకు అందిస్తున్నాం. ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలి.

-కొండలరావు, డీఎఫ్‌వో, విజయనగరం

మాట్లాడుతున్న జేసీ సేతు మాధవన్

రహదారులపై ఆక్రమణలు తొలగించండి

● ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలి ● జేసీ సేతు మాధవన్

విజయనగరం కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని... రహదారులపై ఆక్రమణలు తొలిగించాలని జేసీ సేతు మాధవన్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం జేసీ చాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రహదారిపై ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలు, నిబంధనలు కఠినంగా అమలు చేయాలన్నారు. జాతీయ రహదారిపై గల గ్రామాల వద్ద రైలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అనధికార పార్కింగ్‌ను నివారించాలని సూచించారు. రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జేసీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సౌమ్యలత, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ కాంతిమతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి

● జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు

జియ్యమ్మవలస, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాలను అభి వృద్ధి బాటలో నడిపించడం అం దరి బాధ్యత అని జిల్లా పంచా యతీ అధికారి కె.కొండలరావు ఉద్యోగులను ఆదేశించారు. పెద బుడ్డిడి పంచాయతీలో ఆయన గురువారం పర్యటించారు. పారి శుధ్య పరిస్థితిని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో వారం లో ప్రతి ఐదు రోజులు తడి చెత్త సేకరణ, ప్రతి శనివారం పొడి చెత్త సేకరణ విధిగా జరగాలన్నా రు. ప్రస్తుత వర్షా కాలంలో రక్షిత తాగునీటి పథకం ట్యాంకుల శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ చేయా లన్నారు. అయితే గ్రామంలో సచివాలయం ప్రైవేటు భవనంలో కొనసాగడం చాలా ఇబ్బందిగా ఉందని, వాటర్ ట్యాంకులోకి పెచ్చులు ఊడి పడుతున్నాయని, దీనికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ మాజీ సభ్యుడు బాబూ భువనమోహనరావు డీపీవో దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి తగు చర్యలు తీసుకుంటా మన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాల యంలో డీపీవో కొండలరావు విద్యుత్‌శాఖ అధికారి, సిబ్బందితో సోలార్ ఎనర్జీపై చర్చించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం పరిస్థితి మెరుగుపర్చడం పంచా యతీలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లదే బాధ్యత అన్నారు. గృహ నిర్మాణాలు వేగ వంతం చేయాలని మండల ఏఈ ఎల్.ఉమామహేశ్వరరా వును ఆదేశించారు. ఈయన వెంట ఎంపీడీవో కె.ధర్మా రావు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెదబుడ్డిడిలో గ్రామస్థులతో మాట్లాడుతున్న డీపీవో కొండలరావు

మాట్లాడుతున్న సుధారాజు

ప్రభుత్వంపై నిర్వాసితులకు నమ్మకం

శృంగవరపుకోట రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిందాల్ నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు అన్నారు. గురువారం ఎస్.కోటలో ఎంపీపీ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డారు. నిర్వాసితులకు న్యాయపరంగా అందవలసిన పరిహారం, ప్రయోజనాల సంగతి ప్రభుత్వానికి తెలియకపోవచ్చన్నారు. ఈ విషయాలను తెలిపేందుకు మంత్రి లోకేశ్ అపాయింట్‌మెంట్ కోరామని తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్ర మల ఏర్పాటు చేయాలని తాము 2008 నుంచి కోరుతున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ రఘురాజు ఈ పరిశ్రమను వ్యతిరేకించిన వారిని ఒప్పించి భూములు ఇప్పించారని గుర్తు చేశారు. ఈవిషయాలను లోకేశ్‌కు వివరిస్తామన్నారు. ఆమెతో పాటు నాయకులు వసి వెంకటరావు, వీర నారాయణం గోవింద తదితరులు ఉన్నారు.

ఉదయాన్నే చెత్త సేకరణ

●గ్రామాల్లో కార్యదర్శుల పర్యవేక్షణ
●పైలట్ ప్రాజెక్ట్ కింద ఆరు గ్రామాల ఎంపిక
●పచ్చదనం-పరిశుభ్రతే సర్కారు లక్ష్యం

గజపతినగరం, జూలై3 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల్లో పచ్చదనం, పరిశుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. గ్రామాల్లో చెత్త లేకుండా ప్రతిరోజు పరిశుభ్రత పాటించాలని ప్రభుత్వం యాంగిల్ కేమ్ యాప్‌ను అమల్లోకి తీసుకువచ్చింది. ప్రతిరోజు పంచాయతీల్లో గ్రామ కార్యదర్శులు ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్లతో చెత్తను సేకరించే ఏర్పాటు చేయడంతో పాటు తడి, పొడి చెత్తను వేరు చేసి వాటిని చెత్త సంపద కేంద్రాలకు విధిగా తరలించే ఏర్పాటు చేయాలి. ఇందుకోసం పంచాయతీ కమిషనర్ కార్యాలయం పంచాయతీ వాసులకు వారానికి రెండు రోజులు ఐవీఆర్ఎస్‌తో కచ్చితమైన సమాచారం సేకరించనుంది. మండలంలోని 30 పంచాయతీలు ఉండగా, తొలుత గజపతినగరం, పురిటిపెంట, పాతబగ్గాం మరుపల్లి, గుడివాడ, సీతారామపురం గ్రామాలను పైలట్ గ్రామాలుగా ఇందుకు ఎంపిక చేశారు. దీంతో గ్రామాల్లో ఉదయాన్నే పారిశుధ్య పనులను కార్యదర్శులు పర్యవేక్షిస్తున్నారు. ఫొటోలను తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.

కార్యదర్శుల ఆవేదన..

ఇదిలా ఉండగా గ్రామాల్లో పారిశుధ్య పనులపై కార్యదర్శులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 6గంటలకే గ్రామాలకు చేరుకోవడం ఇబ్బందిగా ఉందని మహిళా ఉద్యోగులు వాపోతున్నారు. ఉదయం పారిశుధ్య పనులు పర్యవేక్షించి, ఆ తర్వాత 10 గంటలకు సచివాలయంలో హాజరు నమోదు చేసుకోవాల్సి వస్తోందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించాలని వారు కోరారు.

మరుపల్లిలో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న కార్యదర్శులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీపురుపల్లి, జూలై3 (ఆంధ్రజ్యోతి): గరివిడి విద్యుత్ ఉపకేంద్రంలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం మండలంలోని పుర్రేయవలస, గచ్చలవలస, పీకే పాలవలస సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ పి.త్రినాథరావు ఒక ప్రకటనలో తెలిపారు. రామలింగపురం, అలజంగి, మెట్టపల్లి, కర్లాం, కరకాం, పీకే పాలవలస, నిమ్మలవలస, పెదనడిపల్లి, గొల్లల ములగాం పంచాయతీ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

●లక్కవరపుకోట: మండలంలోని 11 కేవీ ఫీడర్ నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని విజయనగరం రూరల్ ఈఈ జి.సురేష్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. గొల్జాం, కల్లెంపూడి, పాటూరు, బొడ్డాం, ఎల్‌కేఎస్ పురం, కొత్తబొడ్డాం, ఒబులయ్యపాలెం, ముకుందపురం గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

●గజపతినగరం: చల్లపేట ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం 12 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు బొబ్బిలి డివిజన్ ఈఈ ఎ.అనంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గంగచోళ్లపెంట, పట్రువాడ, కొత్తబగ్గాం, పాతబగ్గాం, బంగారమ్మపేట, భూదేవిపేట, దావాలపేట, బూడిపేట, చిట్టయ్యవలస, మెంటాడ, మర్రివలస, కొనిస గ్రామాల్లో ఉదయం 8 నుంచి 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు నెలాఖరు వరకు అవకాశం

నెల్లిమర్ల, జూలై3 (ఆంధ్రజ్యోతి): నెల్లిమర్లలోని సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఈ నెలాఖరు వరకూ అవకాశం ఉందని ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రవేశాలకు ప్రభుత్వం జూలై 31 వరకు గడువు పొడిగించిందన్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులతో పాటు వృత్తి విద్య కోర్సుల్లో ప్రవేశాలకు సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

గురుకులంలో మిగులు సీట్లకు నోటిఫికేషన్

రేగిడి, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఉంగరాడ మెట్టలోని బాలుర గురుకులంలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందన్నారు. అసక్తి గల వారు కళాశాలను సంప్రదించాలని కోరారు.

12న మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ ఎన్నిక

చీపురుపల్లి, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ ఎన్నికను ఈ నెల 12న నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు టి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. తాలూకా యూనిట్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఆయన గురువారం విడుదల చేశారు. 12న అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి, జిల్లా కౌన్సిలర్లకు ఎన్నికలు జరుగుతాయన్నారు. చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న ఎన్నికలో ఉద్యోగులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

తాటిపూడి నీటిని రైతులకు కేటాయించండి

శృంగవరపుకోట రూరల్, జూలై3 (ఆంధ్రజ్యోతి):తాటిపూడి రిజర్వాయర్ నీటిని పూర్తిగా రైతులకు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు గురువారం విజయనగరంలో మంత్రి శ్రీనివాస్‌కు లేఖ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్క్‌కు జీవో 14 ద్వారా తాటిపూడి జలాలు కేటాయిస్తున్నారనే విషయంపై రైతుల ఆందోళన చెందుతున్నారన్నారు. ఆ జీవోను సవరించి రిజర్వాయర్ నీటిని పూర్తిగా రైతులకే కేటాయించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి.. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతానన్నారు.

దోషులను శిక్షించడంలో జిల్లా ప్రథమం

●హోం మంత్రి అనిత

విజయనగరం క్రైం, జూలై3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మహిళలపై జరిగే దాడుల్లో నమోదైన కేసుల్లో దోషులను శిక్షించడంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శక్తి మొబైల్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అగ్గిరాజు, హారిక టీం సహకారంతో రూపొందించిన షార్ట్ ఫిల్మ్, గోడ పత్రికను ఆమె ఆవిష్కరించారు. అనంతరం మంత్రి అనిత మాట్లాడుతూ ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు అధికారులు మహిళల భద్రతకు చేపడుతున్న చర్యలు ఫలితంగానే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ సేవలను ఆమె కొనియాడారు. షార్ట్ ఫిల్మ్ రూపొందించిన అగ్గిరాజు, హారిక టీంను మంత్రి అనిత ప్రశంసించారు.

మంత్రి అనితకు పూలమొక్కను అందజేస్తున్న ఎస్పీ

ఏఎంసీ చైర్మన్‌గా నర్సింగరావు

●ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

విజయనగరం రూరల్, జూలై3 (ఆంధ్రజ్యోతి): విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని విజయనగరం మార్కెటింగ్ శాఖ ఏడీ బి. రవికిరణ్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏఎంసీకి గౌరవ చైర్మన్‌గా ఎమ్మెల్యే అదితి గజపతిరాజు వ్యవహరిస్తారన్నారు. ఏఎంసీ చైర్మన్‌గా కర్రోతు నర్సింగరావు, వైస్ చైర్మన్‌గా బొబ్బాది చంద్రినాయుడు (జనసేన) పేర్లను ప్రభుత్వం ఖరారు చేసిందన్నారు. డైరెక్టర్లుగా రామోలు అప్పలనాయుడు, వర్రి సంతోష్, సుంకరి సన్యాసప్పడు, చింతపల్లి రమణ, వేలిచేటి మణికుమారి, షేక్ హుస్సేన్, మద్దాల దేవీశ్రీ, నారంశెట్టి రమణమ్మ, చెన్నా రూపావాణి, లక్కిడాపు గౌరి, ఉప్పాడ వెంకట అప్పారావు, సాగి సాయిరామ్, చందక తాతయ్యలను నియమించిందన్నారు. ఏఎంసీకి మార్కెటింగ్ శాఖ ఏడీ, విజయనగరం నగరపాలక సంస్థ మేయర్, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు.

●విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఈనెల 8న నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చిన వెంటనే మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన కర్రోతు నర్సింగరావు టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజులను కలిశారు. ప్రమాణ స్వీకార తేదీపై చర్చించినట్టు సమాచారం. ఈ నెల 8 లేదా 9న పాలకవర్గం కొలువుదీరే అవకాశంఉంది.

విజయనగరంలో ఏఎంసీ కార్యాలయం

బీసీసీఐ ఎంపైర్ పరీక్షలో విజయ్ ఉత్తీర్ణత

విజయనగరం దాసన్నపేట, జూలై3 (ఆంధ్రజ్యోతి): భారత క్రికెట్ బోర్డు నిర్వహించిన ఎంపైర్ పరీక్షల్లో విజయనగరానికి చెందిన తోట విజయ్ ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి అర్హత పొందిన ఏకైక అభ్యర్థి విజయ్ కావడం విశేషం. విజయం సాధించిన ఘనత విజయనగరం క్రికెట్‌కు గర్వకారణం కాకుండా భవిష్యత్తు ఎంపైర్లకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఇప్పటికే విజయ్ అంతర్జాతీయ మ్యాచ్‌లకు స్కోరర్‌గా వ్యవహరిస్తున్నారు.

గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడండి

భోగాపురం, జూలై3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సమస్యలు లేకుండా పర్యవేక్షిస్తుండాలని అధికారులకు ఎమ్మెల్యే లోకం నాగమాదవి సూచించారు. ముంజేరు సమీపంలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో గురువారం ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం,తాగునీటి సరఫరా, పారిశుధ్యం తదితర అంశాలపై చర్చించారు. అలాగే ప్రతీఒక్కరు పంచాయతీల అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగమాధవి

పనుల్లో నాణ్యత పాటించండి

విజయనగరం రింగురోడ్డు, జూలై3 (ఆంధ్రజ్యోతి): నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గురువారం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను డీఈ శ్రీనివాసరావు, ఏఈ సుధాకర్‌తో కలిసి కమిషనర్ పరిశీలించారు. 42వ డివిజన్‌లోని కామాక్షినగర్‌లో సీసీ డ్రైన్, ఆదిత్య థియేటర్ వద్ద కల్వర్టు పనులను వారు పరిశీలించారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

రాజాం, జూలై3 (ఆంధ్రజ్యోతి): వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. డయేరియా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సురక్షితమైన తాగునీటిని అందించాలన్నారు. సమావేశంలో వైద్యులు భార్గవి, సిద్ధేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కనే తవ్వేస్తున్నారు

సంతకవిటి, జూలై3 (ఆంధ్రజ్యోతి): మామిడిపల్లి నుంచి లింగాపురం వెళ్లే రహదారి పక్కనే రైతులు తవ్వేస్తున్నారు. దీంతో రోడ్డుకు వేసిన మెటల్ జారుతోంది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. మామిడిపల్లి నుంచి లింగాపురం వరకు రూ.1.95 కోట్లతో ఇటీవలే రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ క్రమంలో రోడ్డు పక్కనే పొలాల గట్టు సరిచేసుకోవడంలో భాగంగా రైతులు రోడ్డు అంచు వెంబడి తవ్వేస్తున్నారు. ఈ తరహా చర్యలను నిలువరించకపోతే ఆ ప్రాంతంలో రోడ్డు కుంగే అవకాశం లేకపోలేదు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

రోడ్డును తవ్వేసిన దృశ్యం

మండల సమాఖ్యలకు ఆత్మనిర్భర్ అవార్డులు

●వచ్చేనెల 15న ఢిల్లీలో ప్రదానం

గంట్యాడ, జూలై3 (ఆంధ్రజ్యోతి):గంట్యాడ, రాజాం మండలాల మహిళ సమాఖ్యలు ఆత్మనిర్భర్ సంఘటన్ అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ద్వారా 2024 సంవత్సరానికి దేశవ్యాప్తంగా ఉత్తమ పనితీరు కనబరిచిన క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లకు ఆత్మనిర్భర్ సంఘటన్ అవార్డులు ప్రకటించారు. గంట్యాడ మండల సమాఖ్య ఉత్తమ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్‌గా, రాజాం మండల సమాఖ్య తృతీయ ఉత్తమ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్‌గా ఎంపికయ్యాయి. గంట్యాడ మండల సమాఖ్యకు రూ.3 లక్షలు, రాజాం మండల సమాఖ్యకు రూ.లక్ష నగదు బహుమతి లభించనున్నాయి. ఈ అవార్డులను వచ్చేనెల 15న ఢిల్లీలో ప్రదానం చేయనున్నారు. గంట్యాడ మండల సమాఖ్యకు 2022, 2023లో ఉత్తమ ఫెడరేషన్ అవార్డులు లభించాయి. రాష్ట్రస్థాయిలో మూడుసార్లు ఉత్తమ మహిళా సమాఖ్యగా గుర్తింపు పొందింది. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి, సామాజిక సమీకరణ, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు సృష్టించడంతో పాటు ఎస్‌హెచ్‌సీలను మహిళా సంఘాలను సంఘటితం, ఆర్థిక సేవలు, నైపుణ్య శిక్షణ, మార్కెట్ లింకేజీల అందజేతకు అవార్డుకు ఎంపిక చేశారు. రాజాం మండల సమాఖ్య.. గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సాధికారతను ప్రోత్సహించడంలో కీలక పాత్ర షోషించడంతో అవార్డుకు ఎంపిక చేశారు. దీంతోరెండు సమాఖ్యల ప్రతినిధులను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ అంబేద్కర్, డీఆర్‌డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి అభినందించారు.

పారిశుధ్యంపై అవగాహన కల్పించండి

కొత్తవలస, జూలై3 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను జడ్పీ సీఈవో బి.వి.సత్యనారాయణ ఆదేశించారు. గురువారం నిమ్మలపాలెంలో నిర్వహించిన మాన్సూన్ ప్రత్యేక డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పక్కా ప్రణాళికతో గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. మురుగునీరు ఎప్పటికప్పుడు బయటకు పోయేలా పూడిక తీయించాలన్నారు. తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ చేయించాలన్నారు. పైప్‌లైన్ లికేజీలు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో తడి చెత్త, పొడిచెత్తలను డంపింగ్ యార్డులకు చేర్చడం అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ఈ సందర్భంగా నిమ్మలపాలెంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, రక్షిత నీటి పథకాలను పరిశీలించారు. ఆయనతో పాటు ఎంపీడీవో రమణయ్య, కార్యదర్శి వెంకటలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఈవో

క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి

●వైసీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ బొత్స

విజయనగరం దాసన్నపేట, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఈ ప్రభుత్వ లోపాలపై నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని క్యాడర్‌కు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం నగర శివార్లలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లాస్థాయి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా బొత్స హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హామీలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడల్లా మహిళలు, రైతులు నష్టపోతారని విమర్శించారు. ఎప్పుడైనా అధికార పార్టీ తప్పులు చేస్తుంటే ప్రతిపక్షం పోరాడటం, ప్రశ్నించడం సహజమన్నారు. నేడు ప్రశ్నిస్తుంటే కేసులు పెడుతున్నారని, తాట తీస్తామని బెదిరిస్తున్నారన్నారు. అయితే ఇటువంటి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. ఉత్తరాంధ్ర వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో అన్ని కోతలు, వాతలేనన్నారు. స్పౌజ్ కోటాలో పెన్షన్ ఇస్తామని మూడు నెలల క్రితం ప్రకటించినా నేటికీ ఇవ్వలేదన్నారు. ప్రతిపక్ష నాయకుడు ఎక్కడికి పరామర్శకు వెళ్లినా, ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు. ప్రతిపక్ష హోదాలో సెక్యూరిటీ ఇవ్వడం లేదని ఆరోపించారు. జగన్ ఎప్పుడూ జనం మనిషని, జగన్ ఎక్కడికి వెళ్లినా, జనం వేలాది మంది తరలి వస్తున్నారన్నారు. సమావేశంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, మాజీ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, మాజీ ఎమ్మెల్యేలు శంబంగి చినప్పల నాయుడు, బొత్స అప్పలనర్సయ్య, బడుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, పాలవలస విక్రాంత్, మేయర్ లక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, వైసీపీ నాయకులు సముద్రపు రామారావు, శోభా హైమావతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

గుర్ల, జూలై3 (ఆంధ్రజ్యోతి): సమస్యలు లేని సంపూర్ణ గ్రామాలుగా చూసేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి రామ్‌మల్లిక్ నాయుడు అన్నారు. గురువారం మండలంలోని పీఆర్.పేట, కోటగండ్రేడు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి వెన్నె సన్యాసినాయుడు, నాయకులు కిరణ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు సీహెచ్.మహేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి దాసరి శివప్రసాద్, పిల్లా అప్పలనాయుడు, కిలారి సూర్యనారాయణ, కర్రోతు గోవిందు, పి.శ్రీనివాసరావు, త్రినాథ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారంలో రామ్‌మల్లిక్ నాయుడు

చంద్రబాబుతో అభివృద్ధి సాధ్యం

గజపతినగరం, జూలై3 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని ఏఎంసీ చైర్మన్ పి.వి.వి.గోపాలరాజు అన్నారు. గురువారం కాళంరాజపేటలో ఆయన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలన జరిగిన మంచిని ఇంటింటికీ వివరించారు. ఈ సందర్భంగా వారి సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలుచేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రాజెక్ట్ చైర్మన్ కోడి సతీష్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు మక్కువ శ్రీధర్, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, పార్టీ నాయకులు శీరంరెడ్డి రామ్‌కుమార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు

ఇంట్లో కష్టాలకు కారణమని..

●పిన్నినే హతమార్చిన యువకుడు
●వివరాలు వెల్లడించిన డీఎస్పీ భవ్యారెడ్డి

బొబ్బిలి, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఇంట్లోని కష్టాలు, ఆర్థిక ఇబ్బందులన్నింటికీ తన పిన్ని కారణమని భావించిన ఓ యువకుడు ఆమెను హతమార్చాడు. ఆ యువకుడిని స్థానిక పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గురువారం రాత్రి స్థానిక పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ భవ్యారెడ్డి విలేకరులకు వెల్లడించారు. బొబ్బిలి పట్టణంలోని బండారు వీధికి చెందిన కరగాని పద్మ(46) బుధవారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఇళ్లల్లో పని చేసుకుని జీవనం సాగిస్తున్న ఆమె ఇంట్లో తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడి ఉంది. స్థానికులు గుర్తించి ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి ఆమె మృతి చెందినట్టు నిర్ధారించారు. ఇంట్లో కత్తిపీటపై పడి పద్మ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు చెప్పినప్పటికీ అక్కడ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. మెడికల్ రిపోర్టు, క్లూస్ టీం సేకరించిన ఆధారాలతో ఇది హత్యగా నిర్ధారించి ఆ కోణంలో పోలీసులు దర్యాప్తు చేశారు. పద్మను కత్తితో పొడించి చంపింది స్వయానా ఆమె సమీప బంధువైన కరగాని సంతోష్‌కుమార్ అని గుర్తించామన్నారు. ఐదేళ్ల నుంచి వీరికి కుటుంబ తగాదాలున్నాయి. ఇటీవల సంతోష్‌కుమార్ భార్య పావని ప్రసవం సమయంలో మృతి చెందింది. సుమారు 50 రోజుల వయస్సు కలిగిన పసిబిడ్డ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. విశాఖ కేజీహెచ్‌లో ఆ బాలుడికి చికిత్స జరుగుతోంది. ఈ కష్టాలన్నింటికీ, ఆర్థిక ఇబ్బందులకు తమ పిన్ని కారణమని కక్ష పెంచుకున్న సంతోష్ ఆమెను హతమార్చాలనుకున్నాడు. బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూలేని సమయంలో కత్తితో దాడి చేసి పద్మను హత్యచేశాడు. మృతురాలి భర్త పైడిరాజు పశువుల కాపరి. వీరికి ఇద్దరు కుమారులు. వారు పెళ్లిళ్ల అయ్యాయి. వేరు కాపురం ఉంటున్నారు. పద్మ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి గురువారం బంధువులకు అప్పగించారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీతో సీఐ కటకం సతీష్‌కుమార్, ఎస్ఐ రమేష్ ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ భవ్యారెడ్డి

పాము కాటుతో యువకుడి మృతి

సీతంపేట రూరల్, జూలై3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొయిది పంచాయతీ పత్తికగూడకు చెందిన నిమ్మక కిరణ్(21) పాము కాటుతో గురువారం ఉదయం మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ వై.అమ్మనరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పత్తికగూడ గ్రామానికి చెందిన నిమ్మక కిరణ్ గత నెల 28న తన ఇంట్లో నిద్రిస్తుండగా పాముకాటు వేసింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు కిరణ్‌ను సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కిరణ్ అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. ఒక్కగానొక్క కొడుకు మృతితో తల్లిదండ్రులు నిమ్మక రాము, రమలు గుండెలవిసేలా రోదిస్తున్నారు. దీనిపై ఎస్ఐ కేసు నమోదు చేశారు.

అట్రాసిటీ కేసు నమోదు

భోగాపురం, జూలై3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెరుకుపల్లికి చెందిన వాకాడ త్రినాథ్‌పై గురువారం అట్రాసిటీ కేసు నమోదు చేశామని సీఐ దుర్గాప్రసాదరావు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. అదే గ్రామానికి చెందిన గోకా సీతాదేవికి గతంలో ప్రభుత్వం అక్కడే ప్రభుత్వం సెంటున్నర ఇంటి స్థలం మంజూరు చేసింది. అయితే ఆమెకు ఇంటి స్థలం పొందే అర్హత లేదని, అధికంగా ఆస్తులు ఉన్నాయని వాకాడ త్రినాథ్ కలెక్టరేట్ గ్రీవెన్స్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు కులం పేరుతో దూషించాడు. దాంతో సీతాదేవి ఫిర్యాదు చేసిందని సీఐ తెలిపారు.

8 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

డెంకాడ, జూలై3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అక్కివరం సమీపంలో పేకాట శిబిరంపై గురువారం దాడిచేసి 8 మందిని అరెస్టు చేశామని ఎస్ఐ సన్యాసినాయుడు తెలిపారు. వారి నుంచి రూ.15,100 నగదు, రెండు ఆటోలు, నాలుగు ద్విచక్ర వాహనాలు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

భర్త కనిపించడం లేదని ఫిర్యాదు

రాజాం రూరల్, జూలై3 (ఆంధ్రజ్యోతి): తన భర్త ధర్మవరపు వెంకటరమణ ఈ నెల 2 నుంచి కనిపించడం లేదని మున్సిపాలిటీ పరిధిలోని కొండంపేట గ్రామానికి చెందిన మీనాకుమారి గురువారం రాత్రి రాజాం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజాంలో ఓ హోటల్‌లో పనిచేస్తున్న తన భర్త ఈ నెల 2న సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐ అశోక్‌కుమార్ కేసు నమోదు చేశారు.

ఆక్రమణల గుర్తింపు

శృంగవరపుకోట రూరల్, జూలై3 (ఆంధ్రజ్యోతి): విశాఖ-అరుకు రోడ్డులో ఆక్రమణల వల్ల రోడ్డుపై మురుగునీరు నిలుస్తుండటంతో ఎట్టకేలకు గురువారం అధికారులు స్పందించారు. ఎంపీడీవో సతీష్, తహసీల్దార్ శ్రీనువాసరావు, ఈవోపీఆర్‌డీ లక్ష్మి, పంచాయతీ ఈవో అనురాధ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధాన రహదారి ఆక్రమణలకు గురికావడం, వరదనీరు వెళ్లే మదుములు మూసుకుపోయినట్టు గుర్తించారు. సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న అధికారులు

ఉపాధి పనులపై అవగాహన

కొత్తవలస, జూలై3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఉపాధి పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ చేసే ముందు ఇన్ఫార్మ్, ఎడ్యుకేట్ అండ్ కమ్యూనికేట్ (ఐఈసీ)పై అవగాహన కల్పిస్తున్నామని ఎస్ఆర్‌పీ ఎం.గోవింద తెలిపారు. గురువారం ఐఈసీ బృందం సభ్యులు గొల్లలపాలెంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గోవింద మాట్లాడుతూ గతంలో మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించే పనులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించడం జరిగేదన్నారు. కొత్త నిబంధనల ప్రకారం ముందుగా తమ బృందం గ్రామాలకు వెళ్లి అక్కడ పనులను ప్రత్యక్షంగా పరిశీలన చేస్తారన్నారు. ఉపాధి వేతనదారులు హక్కులు, విధులు, బాధ్యతలు వివరిస్తామన్నారు. జాబ్ కార్డుల అప్‌డేషన్‌తో పాటు పనులకు సంబంధించిన ఏడు రకాల రికార్డులను పరిశీలన చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏపీఎం జనార్దనరావు, ఐఈసీ సభ్యులు సురేష్, రమేశ్ సింహాచలం, రామమూర్తి, సర్పంచ్ నంబారు మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి సహనాజ్ షేక్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

విజయనగరం రింగురోడ్డు, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 4, 5 తేదీల్లో పలు సమస్యలపై నిరసన చేపడుతున్నట్టు యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ కార్యదర్శి పి.భానుమూర్తి అన్నారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను వెంటనే కల్పించాలన్నారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న రూ.10వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం తక్షణమే అనుమతులు ఇవ్వాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి అప్కాస్‌లో చేర్చాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు రవికుమార్, ఎస్.స్వామి, శ్రీనివాసరావు, పి.పట్నాయక్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఎ.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భానుమూర్తి

త్వరలో రెండో విడత 'తల్లికి వందనం'

(ఐదో పేజీ తరువాయి)

882 మంది, గరుగుబిల్లి 315, జియ్యమ్మవలస 420, కొమరాడ 546, కురుపాం 862, మక్కువ 440, పాచిపెంట 651, పాలకొండ 842, పార్వతీపురం 1361, సాలూరు 1249, సీతంపేట 915, సీతానగరం మండలంలో 269 మంది, వీరఘట్టం మండలంలో 508 మంది విద్యార్థులు ఒకటో తరగతి ప్రవేశాలు పొందారు. ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. వీరిలో అర్హులందరికీ ఈ నెలలో తల్లికి వందనం నగదు వారి తల్లుల ఖాతాల్లో జమకానుంది. అలాగే, అర్హత ఉన్నా చాలామందికి మొదటి విడతలో తల్లికి వందనం నగదు అందలేదు. ఇలాంటి వారంతా సచివాలయాల్లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వినతులు అందించారు. వీరికి రెండో విడతలో నగదు జమయ్యే అవకాశం ఉంది. ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం జరగనుంది. అనంతరం తల్లికి వందనం రెండో విడత నగదు తల్లుల ఖాతాల్లోకి ప్రభుత్వం జమచేసే అవకాశం ఉన్నట్టు సమాచారం.

జిల్లా పరిషత్ పేరుకే..

(ఐదో పేజీ తరువాయి)

శీరువా వస్సుల్లో కొంత మొత్తం స్థానిక సంస్థలకు ఆదాయం వచ్చేది. ఎకరాకు నీటి తీరువా రూ.200 వసూలు చేస్తే అందులో 5 నుంచి 10 శాతం పంచాయతీలకు జమ అయ్యేది. పంచాయతీ పరిధిలో ఎవరైనా భూములు విక్రయించి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టయితే రిజిస్ట్రేషన్ శాఖ నుంచి సర్ చార్జీల రూపంలో కొంత మొత్తం పంచాయతీలకు వచ్చేది. కొన్నేళ్లుగా ఈ చెల్లింపులు నిలిచిపోయాయి. అటు ఆదాయం లేక ఎమ్మెల్యే, ఎంపీల నిధులపై ఆధారపడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యేల నిధుల అంతంతమాత్రమే.

రాష్ట్రంలో ఉత్తమ పాలన

కరపత్రాలు పంపిణీ చేస్తున్న బుడా చైర్మన్ తెంటు

బాడంగి, జూలై 3 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉత్తమ పాలన అందిస్తున్నదని బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం రామచంద్రాపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు యుదావిధిగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, ఎంపీటీసీ రమేష్, లచ్చుపతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లేఅవుట్‌లో మొక్కల పెంపకం

● అడ్డుకున్న అధికారులు

బొబ్బిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలోని రామన్నదొరవలస టిడ్కో కాలనీ సమీపంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల కోసం కేటాయించిన ఖాళీ స్థలంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా మొక్కలు నాటుతున్నారు. సుమారు మూడున్నర ఎకరాలకు పైగా లేఅవుట్ స్థలంలో గురువారం మొక్కలు నాటేందుకు ఉపక్రమించారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ మల్లిపరెడ్డి శ్రీను వెంటనే స్పందించి తమ సిబ్బందిని అక్కడికి పంపించారు. ప్రభుత్వ గయ్యాల భూమిగా ఉన్న ఈ లేఅవుట్ స్థలంలో ఎవరూ చొరబడరాదని హెచ్చరిస్తూ మొక్కలు వేసే పనులను అడ్డుకున్నారు. లేబర్‌ను వెనక్కి పంపించివేశారు. నాటిన మొక్కలను తీయించేశారు. ఈ స్థలంలో మొక్కలు నాటడం, ఆక్రమించడం వంటివి చేయరాదని హెచ్చరించారు. ఈ స్థలానికి సంబంధించి తమకు ఎటు వంటి కోర్టు ఉత్తర్వులు రాలేదని, ఇది ప్రభుత్వ స్థలమని తహసీల్దార్ స్పష్టం చేశారు.

మెకానికులు బాధ్యతగా మెలగాలి

రాజాం, జూలై3 (ఆంధ్రజ్యోతి): బైక్ మెకానిక్‌లు బాధ్యతగా మెలగాలని పట్టణ సీఐ కె.అశోక్‌కుమార్ సూచించారు. చెడు అలవాట్లకు బానిస కావద్దని హితవు

మాట్లాడుతున్న సీఐ అశోక్‌కుమార్

పలికారు. గురువారం ప్రపంచ టూవీలర్స్ మెకానిక్ డే సందర్భంగా గురువారంపట్టణంలో టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఓ కళ్యాణమండపంలో నిర్వహించిన సమావేశానికి సీఐ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో బైక్ మెకానిక్ పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాలం చెల్లిన బైక్‌లను వినియోగించవద్దని మెకానిక్‌లు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనుమానిత వ్యక్తులు ద్విచక్రవాహనం తీసుకు వస్తే సమాచారం అందించాలన్నారు. ఎవరైనా ఆటువంటి వాహనాలను కొనుగోలు చేయడానికి యత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున బైక్ మెకానిక్‌లు పాల్గొన్నారు.

కొత్తగా రెండు పోలింగ్ కేంద్రాలు

కొత్తవలస, జూలై3 (ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తగా మరో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అంగీకారం తెలిపారని తహసీల్దార్ అప్పలరాజు తెలిపారు.గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలోరాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం 1500 మందికిఒక్కరు దాటితే కొత్త పోలింగ్ కేంద్ర ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.మండలంలోని చింతల పాలెం, కొత్తవలస 200 పోలింగ్ కేంద్రాలలో 1300 మంది ఓటర్లు దాటడంతో కొత్తగా రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించామన్నారు.ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలుకలెక్టర్‌కు పంపించడం జరుగుతుందన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు కోళ్ల వెంకటరమణ, గొంప దుర్గామహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ

బొబ్బిలి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దిబ్బగుడ్డివలస గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవిపై గజపతినగరం ఏపీడీ రమామణి గురువారం బహిరంగ విచారణ చేపట్టారు. మూడేళ్ల కిందట శ్రీదేవి ఉపాధి కార్మికుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో విచారణ చేసి సస్పెండ్ చేశారు. ఆమె ఇటీవల కలెక్టర్‌ను కలిసి తనకు మళ్లీ ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. పరిశీలించిన కలెక్టర్ మరోసారి ఆమెపై విచారణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏపీడీ రమామణి గురువారం దిబ్బగుడ్డివలస పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ విచారణ చేపట్టారు. శ్రీదేవి అక్రమ వసూళ్లకు పాల్పడినట్టు ఉపాధి కూలీలు తెలియజేశారు. ఈ నివేదికను కలెక్టర్‌కు అందిస్తామని ఏపీడీ తెలిపారు.

ఆర్ఎస్ఈటీఐ సంచాలకుడిగా భాస్కరరావు

విజయనగరం రింగురోడ్డు, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఎస్‌బీఐ గ్రామీణ ఉపాధి స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఈటీఐ) జిల్లా సంచాలకుడిగా డి.భాస్కరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీకాకుళం జిల్లా ఫైనాన్స్ ఇన్‌క్లూజివ్ మేనేజర్‌గా పనిచేసి ఇక్కడకు బదిలీ పై వచ్చారు. ఇప్పటి వరకూ సంచాలకునిగా విధులు నిర్వహించిన జీవీబీ రమణ రాజమహేంద్రవరం బదిలీపై వెళ్లారు.

గ్రంథాలయానికి దారేది?

● బురదమయంగా పరిసరాలు ● అక్కడే నగర పంచాయతీ వాహనాల పార్కింగ్ ● అవస్థలు పడుతున్న పాఠకులు

ఇదీ గ్రంథాలయ ఆవరణలో పరిస్థితి

పాలకొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పాలకొండ పట్టణంలో ఉన్న గ్రంథాలయానికి వెళ్లేందుకు సరైన మార్గం లేక పాఠకులు, నిరుద్యోగ యువత, విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా గ్రంథాలయానికి దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మరింత అవస్థలు పడాల్సి వస్తోంది. అలాగే నగర పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్లు కూడా ఇక్కడే నిలుపుదల చేయడంతో గ్రంథాలయానికి వెళ్లేందుకు దారి లేకుండా అవుతోంది. నగర పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఈ గ్రంథాలయానికి తాత్కాలిక రోడ్డు అయినా సరే ఏర్పాటుచేయాలని పుస్తక ప్రియులు కోరుతున్నారు.

రాయితీ విత్తనాలను వినియోగించుకోండి

● ప్రభుత్వ విప్ జగదీశ్వరి ● ఎమ్మెల్యే జయకృష్ణ

గుమ్మలక్ష్మీపురం: విత్తనాలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

సీతంపేట రూరల్: విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

గుమ్మలక్ష్మీపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆమె రాయితీపై కందులు, రాగులు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అడ్డాకుల నరేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, కొమరాడ మండల రైతు అధ్యక్షుడు బత్తిలి శ్రీను, కురుపాం ఏడీఏ రెడ్డి అన్నపూర్ణ, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాల ఏవోలు పాల్గొన్నారు.

● సీతంపేట రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): గిరిజన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. కుసిమి గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శతశాతం రాయితీతో కందులు, రాగులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. ఒక్కో రైతుకు ఎకరాకు 500గ్రాముల కందులు, 2 కేజీల రాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంధ్యారాణి, ఎంపీడీవో బీవీ మిశ్రో, వ్యవసాయ శాఖ ఏడీ రత్నకుమార్, ఏవో వైవాహిని, కూటమి నాయకులు ఎన్.నాగేశ్వరరావు, హెచ్ ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంకల్పంతో చదవాలి

● డీఐజీ గోపీనాథ్ జెట్టీ

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న డీఐజీ

సాలూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తాను వసతి గృహంలో చదివి ఉన్నత స్థాయికి వచ్చానని, ప్రతి విద్యార్థి మంచి సంకల్పంతో చదవాలని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టీ పిలుపునిచ్చారు. పాచిపెంట మండలం పి.కోనవలస బాలిక గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఐజీ ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. బాలికలు చదువు, భద్రత ముఖ్యమన్నారు. అనవసరమైన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా శ్రద్ధతో చదివితే బంగారు భవిష్యత్ సొంతమవుతుందన్నారు. శక్తియాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రక్షణ కోసం వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అంకిత సురన, సాలూరు రూరల్ సీఐ పి.రామకృష్ణ, టౌన్ సీఐ బి.అప్పలనాయుడు, ఎస్ఐలు వెంకట సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సాలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిర్మించిన అతిథి గృహాన్ని డీఐజీ ప్రారంభించారు.

తైక్వాండో పోటీల్లో సత్తాచాటారు

● విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే విజయచంద్ర

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పార్వతీపురం మన్యం జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొని సత్తా చాటిన విద్యార్థులను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అభినందించారు. గురువారం నర్సిపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన వారిని సత్కరించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్‌లో జూన్ 23 నుంచి 25 వరకు జరిగిన జాతీయ తైక్వాండో పోటీల్లో అండర్-25 కిలోల విభాగంలో షణ్ముఖ్ సిద్ధార్థనాయుడు బంగారు పతకం సాధించాడు. అండర్-48 కిలోల విభాగంలో బుగత హర్షవర్ధన్ సిల్వర్, అండర్-32 కిలోల మహిళల విభాగంలో ఇల్లాడ వైష్ణవిదేవి సిల్వర్ మెడల్ సాధించింది. వీరిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు అవసరమైన సాయం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

పట్టణ అభివృద్ధే లక్ష్యం

పార్వతీపురంటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణ అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పట్టణంలోని 4వ వార్డు, 28వ వార్డుల్లోగల సౌందర్య నారాయణమూర్తినగర్, కుసుమగుడ్డి వీధి, గులిపిల్లి వీధుల్లో 15వ ఆర్థిక సంఘం, సాధారణ నిధులతో నిర్మిస్తున్న రహదారులు, కాలువల నిర్మాణానికి ఆయన గురువారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 30 వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను విడుదల చేయనుందని తెలిపారు. అనంతరం ఆయా వార్డుల్లోని తాగునీరు, వీధి దీపాల నిర్వహణకు సంబంధించి కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈ శ్రీనివాసరాజులను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే 25వ వార్డులోని సామాజిక మరుగుదొడ్ల నిర్వహణను ప్రజారోగ్య శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు.

బూర్జలో సమస్యలను పరిష్కరించాలి

సీతానగరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): బూర్జ గ్రామంలో తాగునీరు, పారిశుధ్య సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆదేశించారు. బూర్జ గ్రామంలో గురువారం జరిగిన ఇంటింటి ప్రచారంలో ప్రజలు తెలిపిన సమస్యలపై ఆయన అదే గ్రామంలోని రామమందిరం వద్ద అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాలువల్లో పూడిక తీయక పోవడం, వీధుల్లో చెత్త పేరుకుపోవడంపై పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని పెదబొండపల్లి పీహెచ్‌సీ సిబ్బందికి సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ప్రకాశరావును ఆదేశించారు. ఎరువుల అందుబాటులో ఉంచాలని ఏవోకు తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన గోకులం బిల్లులు పడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు అప్పలనాయుడు, ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్, హౌసింగ్ డీఈ సోమేశ్వరరావు, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదు పెంచాలి

గరుగుబిల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మోడల్ ప్రైమరీ స్కూళ్లలో విద్యార్థుల నమోదు పెంచాలని ఎంఈవో-1 సామల సింహాచలం అన్నారు. గిజబ, నాగూరు మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఆయన గురువారం సందర్శించారు. ముందుగా గిజబ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. విద్యార్థులతో ఆంగ్లం, తెలుగు పాఠ్యాంశాలను చదివించారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ తప్పనిసరిగా పెంచాలని ఆదేశించారు. అనంతరం నాగూరు మోడల్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి విద్యార్థుల పఠన, లేఖన నైపుణ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 సభ్యులు కర్రి సింహాచలం, మాజీ సర్పంచ్ కృష్ణ, క్లస్టర్ హెచ్‌ఎం రాజేశ్వరరావు, సీఆర్పీ శంకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూర్తి స్థాయిలో సాగునీరు అందేలా చూడండి

గరుగుబిల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలో కుడి, ఎడమ కాలువల నుంచి పూర్తి స్థాయిలో సాగునీరు అందేలా అధికారులు దృష్టి సారించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ మర్రాపు పురుషోత్తంనాయుడు సూచించారు. శివ్వాం, సీమలవానివలస, పోలినాయుడువలస ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పూడికతీత పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి వనరులపై దృష్టి సారించకపోవడంతో శివారు ప్రాంతాలకు సాగునీరు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు కాలువల అభివృద్ధికి రూ.21లక్షల నిధులు మంజూరు చేసిందన్నారు. రైతుల సమస్యలను తెలుసుకుని అవసరమైన నిధులు మంజూరుకు కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ఈ పరిశీలనలో ఇంజనీరింగ్ సిబ్బంది, చైర్మన్ ఏ.పాపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

● అధికారులకు సమ్మె నోటీసు అందజేత

బెలగాం: వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశావర్కర్లు, సీఐటీయూ నాయకులు

బెలగాం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఆశా వర్కర్ల తమ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 9న సమ్మె చేస్తున్నట్టు సీఐటీయూ నాయకులు జి.వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు ఆశా వర్కర్లతో కలిసి పట్టణంలోని జగన్నాథపురం పీహెచ్‌సీ, పార్వతీపురం పట్టణ ఆరోగ్య కేంద్రం అధికారులు డా.విజయమోహన్, గణేష్ నాయుడులకు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి శివాని, నాయకులు రాళ్ల పద్మ, భాగ్యం పాల్గొన్నారు.

● మక్కువ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లి గంగునాయుడు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి హరికృష్ణకు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9న జరిగిన సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొంటారన్నారని చెప్పారు. ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు అనిత, మండల వీఆర్‌పీల సంఘం అధ్యక్షుడు పవన్ పాల్గొన్నారు.

పీర్లు ఊరేగింపు

సాలూరులో పీర్లను ఊరేగిస్తున్న ముస్లింలు

సాలూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మొహర్రం ఉత్సవంలో భాగంగా ముస్లింలు గురువారం పీర్లను ఊరేగించారు. మొహర్రం పండగను 11 రోజులు నిర్వహిస్తారు. ఈ పండగలో ఏడో రోజున పీర్లు ఊరేగించడం సంప్రదాయం. ఈ మేరకు పీర్లను ఊరేగించారు. తొమ్మిదో రోజు, పదో రోజున సైతం పీర్లు ఊరేగించి అగ్ని గుండం తొక్కనున్నారు.

గోరపాడు కొండపైనే ఏనుగులు

సీతంపేట రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సీతంపేట ఏజెన్సీలోని గోరపాడు కొండపైనే గజరాజులు సంచరిస్తున్నట్టు గ్రామస్థులు తెలిపారు. కొండ ఎగువ, దిగువ ప్రాంతంలో ఉన్న అరటి, అనాస పంటలను నాశనం చేస్తున్నట్టు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.

కొండ ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగులు

పైనాపిల్ పంటను ఏనుగులు ఏంచకనేందుకు కొండపైకి వెళ్లలేకపోతున్నామని గోరపాడు గ్రామ గిరిజనులు తెలిపారు. ఏనుగులను ఈ ప్రాంతం నుంచి తరలించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. వీటి గమనాన్ని ఎలిఫెంట్ ట్రాకర్స్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

న్యూస్ బాక్స్

బీఎల్వోలు అంకితభావంతో పనిచేయాలి

బీఎల్వోలకు ధ్రువపత్రం అందిస్తున్న తహసీల్దార్ నీలకంఠరావు

సాలూరు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బీఎల్వోలు అంకితభావంతో పనిచేయాలని తహసీల్దార్ ఎన్‌వీ నీలకంఠరావు అన్నారు. గురువారం స్థానిక మండలంలోని బీఎల్వోలకు తహసీల్దార్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కు పొందేలా చూడాల్సిన బాధ్యత బీఎల్వోలపై ఉందన్నారు. మాస్టర్ ట్రైనర్ హనోక్ బీఎల్వోల విధులు, బాధ్యతలను వివరించారు. అనంతరం బీఎల్వోలకు పరీక్ష నిర్వహించి, ధ్రువపత్రాలను అందించారు. ఎన్నికల డీటీ రాజశేఖర్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సీతంపేట రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో బీవీ మిశ్రో సూచించారు. గురువారం స్థానిక వైటీసీ కేంద్రంలో మార్పు ద్వారా విజేతలు కార్యక్రమంలో భాగంగా మహిళా సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. గ్రామస్థాయిలో సర్పంచ్‌లు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారతతో స్వపరిపాలన సాధ్యమని ఆయన అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సీతంపేట, పాలకొండ మండలాలకు చెందిన మహిళా సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో డీఈఆర్టీ నుంచి లోకనాథం, రాజశేఖర్, సాయి, రామ్మోహన్ పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలు బంద్

గరుగుబిల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలలను గురువారం బంద్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ పిలుపుమేరకు పాఠశాలలను మూసివేశారు. ప్రైవేటు పాఠశాలలపై త్రీమెన్ కమిటీ తనిఖీలు చేసి అవస్థలకు గురిచేస్తోందని యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి.

గుండె ఆపరేషన్‌కు మంత్రి ఆర్థిక సాయం

సాలూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఓ మహిళ గుండె ఆపరేషన్‌కు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆర్థిక సాయం చేశారు. పాచిపెంట మండలం బొబ్బిలివలస గ్రామానికి చెందిన జట్ల రూపకు గుండె సంబంధిత సమస్య తలెత్తింది. తిరుపతిలోని పద్మావతి ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ కోసం వైద్యులు సూచించారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రూపకు మంత్రి రూ.లక్ష సాయం అందించారు.

కలెక్టర్లతో ప్రభుత్వ సీఎస్ వీసీ

వీసీలో పాల్గొన్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, జేసీ శోభిక, డీఆర్వో హేమలత

పార్వతీపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, జేసీ శోభిక, డీఆర్వో హేమలత తదితర అధికారులు కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఎన్టీఆర్ భరోసా పథకం, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, మాదక ద్రవ్యాల నిషేధం, డ్వాక్రా మహిళలకు జీవన ఉపాధి కల్పించే అంశాలతో పాటు పలు అంశాలపై సీఎస్ సమీక్షించారు.

ఆంధ్రజ్యోతి
మా అక్షరం - మీ ఆయుధం
ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబర్లకు సంప్రదించగలరు.
ACM : 9985411514, విజయనగరం : 9985411533
పార్వతీపురం : 9985403035, సాలూరు: 9492900300

- తాగునీటిని ఇచ్చేందుకు వాటర్ గ్రిడ్‌కు రూపకల్పన
- వెలిగొండ ఆధారంగా రూ.3,199.60 కోట్లతో 1,482 ఆవాసాలకు సరఫరా కోసం ప్రణాళిక
- రూ.1,290 కోట్లతో తొలిదశ పనులకు నేడు డిప్యూటీ సీఎం శంకుస్థాపన
- మార్కాపురంలో భారీ ఏర్పాట్లలో అధికార యంత్రాంగం

పశ్చిమానికి జలహారం

మార్కాపురంలో సిద్ధమైన సభా వేదిక

నిత్యం కరువు కాటకాలతో, తాగునీటి సమస్యలతో సతమతమయ్యే పశ్చిమ ప్రాంతానికి మంచి రోజులొచ్చాయి. పల్లెల దాహం తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం నడుం బిగించింది. సమగ్ర ప్రణాళికలతో వాటర్‌గ్రిడ్‌కు రూపకల్పన చేసింది. అందులో భాగంగా జేజేఎం, ఆర్‌డబ్ల్యూఎస్‌ను అనుసంధానం చేసి వెలిగొండ నీటిని తాగునీటి అవసరాలకు మళ్లించేందుకు కసరత్తు చేస్తోంది. వెలిగొండ ఫేజ్-1 పేరుతో రూ.1,290 కోట్లు మంజూరు చేసి తాగునీటి పథక నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఆ పథకానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుక్రవారం మార్కాపురంలో శంకుస్థాపన చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో ప్రతిపాదించిన వాటర్ గ్రిడ్ నమూనా

ఒంగోలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా గాలికి వదిలేయడంతో 2023 నాటికే పథకం కాల పరిమితి పూర్తయి పనికి రాకుండా పోయింది. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పథకాన్ని సద్వినియోగం చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని గడువు కోరి మరో మూడేళ్లు అదనపు సమయం పొందింది. తదనుగుణంగా జేజేఎంతో ఆర్‌డబ్ల్యూఎస్ పథకాలను కేంద్ర ప్రభుత్వం అనుసంధానం చేసి అందుబాటులో ఉన్న ప్రధాన నీటి వనరుల నుంచి నీటిని తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ తాగునీరు అందించే పథకాలకు రూపకల్పన చేసింది.

ప్రతిపాదనలివీ..

- జిల్లాల వారీ వాటర్ గ్రిడ్‌ల పేరుతో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటుకు ప్రతిపాదించారు.
- ఉమ్మడి జిల్లాలోని చీరాల మినహా మిగిలిన 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 1,988 అవాసాలకు నీరందించేందుకు రూ.4,216.10 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రతిపాదించారు.
- అందులో వెలిగొండ ఆధారంగా రూ.3,199.60 కోట్లతో 1,462 ఆవాసాలకు రెండు దశల్లో ప్రతిపాదించారు.
- రామతీర్థం రిజర్వాయర్ ఆధారంగా రూ.568.42 కోట్లతో 318 అవాసాలకు, గుండ్లకమ్మ ద్వారా రూ.448.03 కోట్లతో 198 అవాసాలకు నీటి సరఫరాకు ప్రతిపాదించారు.
- ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకొని వాటికి కొత్తగా ప్రతిపాదించే పథకాలను అనుసంధానం చేసి ఇంటింటికీ నీరు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇందులో ప్రస్తుతం ఉన్న ఓవర్‌హెడ్ లేదా భూమిపై ఉండే చిన్నపాటి రిజర్వాయర్లకు అదనంగా మరో 81 కొత్తవి నిర్మించనున్నారు.

వెలిగొండ నీటి తరలింపు ప్రణాళిక ఇదీ..

- వెలిగొండ ఆధారంగా రెండు దశల్లో తాగునీటి వనరులు కల్పించేలా ప్రతిపాదనలు చేశారు. పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, వైపాలెం నియోజకవర్గాలకు పూర్తిగానూ, కొండపిలోని మర్రిపూడి, కందుకూరు నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలనూ ఇందులో ప్రతిపాదించారు.
- ఈ ప్రాంతాలకు వెలిగొండ నీరు అందించేందుకు గొట్టిపడియ ఆనకట్ట లోపలి భాగంలో భారీ ఇన్‌టేక్‌వెల్‌ను నిర్మాణం చేశారు. రూ.7.3 కోట్లతో దానిని పూర్తి చేశారు.
- ఇన్‌టేక్‌వెల్ నుంచి వెలిగొండ నీటిని డ్యామ్ వెలుపల సుమారు 12 ఎకరాల్లో పంపుహౌస్‌లను నిర్మించి, అక్కడి నుంచి మూడు మార్గాల్లో పైపులైన్ల ద్వారా ఆయా ప్రాంతాలకు తరలిస్తారు.
- తొలి దశలో రూ.1,290 కోట్లతో 578 ఆవాసాలకు నీరందించాలని ప్రతిపాదించారు. ఇందులో మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాలతో పాటు కొండపిలోని

మిగతా 6లో...

పొగాకు రైతులకు స్వల్ప ఊరట

- తగ్గిన నోబిడ్‌లు, పలు గ్రేడ్‌ల ధరల్లో కాస్త పెరుగుదల
- కనిగిరి కేంద్ర పరిధిలో బోర్డు ఈడీ పర్యటన
- ఒంగోలు-2 కేంద్రాన్ని సందర్శించిన ఆర్ఎం

మార్కెట్లో తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న పొగాకు రైతులకు గురువారం కాస్తంత ఊరట లభించింది. ఇప్పటి వరకు సగటున రోజువారీ కొన్ని కేంద్రాల్లో 35 నుంచి 40శాతం వరకు, మొత్తం దక్షిణాదిలో 25శాతానికిపైగా ఉంటున్న నోబిడ్‌లు కొద్దిగా తగ్గాయి. రెండు రీజియన్లలో సగటున 17.15శాతం బేళ్లు మాత్రమే నోబిడ్‌లు అయ్యాయి. బుధవారం నోబిడ్‌ల శాతం 26.30శాతంగా ఉంది. మీడియం, లోగ్రేడ్‌ల ధరలు కూడా ఇంతకుముందు వరకు ఉన్న దానికన్నా కిలోకు రూ.10 నుంచి రూ.20 వరకు పెరిగినట్లు రైతులు చెబుతున్నారు. మార్కెట్ తీరుపై బుధవారం గుంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయంలో కీలక సమావేశం జరిగిన మరుసటి రోజే ఈ మార్పు కనిపించడం విశేషం.

కనిగిరిలో వేలాన్ని పరిశీలిస్తున్న పొగాకు బోర్డు ఈడీ విశ్వశ్రీ

ఒంగోలు జూలై 3(ఆంధ్రజ్యోతి) : దక్షిణాదిలోని రెండు రీజియన్లలో బుధవారం వేలానికి 10,064 బేళ్లు వచ్చాయి. 6,451 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. వాటిలో 2,645 బేళ్లు అధికారులు సూచించిన ధరకు వ్యాపారులు కొనుగోలు చేయక నోబిడ్‌లు అయ్యాయి. అదే గురువారం నాటి మార్కెట్ పరిశీలిస్తే ఆయా వేలం కేంద్రాలకు 9,630 బేళ్లు వచ్చాయి. 7,184 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 2,456 బేళ్లను తిరస్కరించారు. వాటిలో 1,706 బేళ్లు మాత్రమే నోబిడ్‌లు అయ్యాయి. అంటే వేలంకు వచ్చిన వాటిలో సుమారు 17.15శాతం మాత్రమే నోబిడ్‌లు అయ్యాయి. బుధవారం వేలంలో పొదిలి, కలిగిరి, డీసీపల్లి, ఒంగోలు-1, ఒంగోలు-2 తదితర కేంద్రాల్లో 30 నుంచి 35 శాతం బేళ్లు నోబిడ్‌లు ఉన్నాయి. గురువారం ఏ కేంద్రంలోనూ 25 శాతం మించి లేదు. పలు కేంద్రాల్లో గతం కన్నా

మిగతా 6లో...


జరుగుమల్లిలో ప్రచారం చేస్తున్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, మారిటైం బోర్డు చైర్మన్ సత్య

రెండోరోజు ఇద్దరు మంత్రులు

- ఉత్సాహంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం
- జరుగుమల్లిలో పాల్గొన్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట
- పొదిలి మండలంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి
- పలుచోట్ల ఇతర కీలక నేతల హాజరు

ఒంగోలు జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సుపరిపాలనకు తొలి అడుగు-ఇంటింటికీ టీడీపీ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ చేపట్టిన కార్యక్రమం రెండో రోజైన గురువారమూ జిల్లాలో ఉత్సాహంగా కొనసాగింది. కీలక ప్రజాప్రతినిధులతో పాటు క్షేత్రస్థాయిలోని నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొంటున్నారు. ఏడాది కాలంలో ప్రజాప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా పథకాల లబ్ధి గురించి అడిగి తెలుసుకుంటూ ముఖ్యనేతలు సాగుతున్నారు. అదే సమయంలో ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలపై పెద్దసంఖ్యలో కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. గురువారం జరుగుమల్లిలో జిల్లాకు చెందిన రాష్ట్రమంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. పొదిలి మండలం ఏలూరులో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తోపాటు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో రూ.3.90 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సంతనూతలపాడు మండలం రుద్రవరంలో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి ప్రభుత్వ విజయాలను వివరించగా, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి గిద్దలూరు మండలం తిమ్మాపురంలో పాల్గొన్నారు. వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి త్రిపురాంతకం మండలం నడిగడ్డలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దర్శి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు నేతృత్వంలో పార్టీ శ్రేణులు దర్శిలోని పలు వార్డుల్లో పర్యటించారు. పలు ఇతర ప్రాంతాల్లోనూ స్థానిక నేతలు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

టీచర్ల బదిలీలపై 32 ఫిర్యాదులు

- స్పౌజ్ అమలుపైనే ఎక్కువ
- పాయింట్ల కేటాయింపుపై కూడా..

ఉమ్మడి జిల్లాలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీలపై జిల్లాస్థాయి కమిటీకి 32 ఫిర్యాదులు అందాయి. వీటిలో ఎక్కువగా బదిలీల్లో స్పౌజ్ కేటగిరీ అమలుపైనే ఉన్నాయి. స్పౌజ్ అమలుపై అధికారులు ద్వంద్వ వైఖరి అవలంబించారని కొందరు నేరుగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశారు. వీటితోపాటు పాయింట్ల కేటాయింపుపైనా ఫిర్యాదులు వెళ్లడం చర్చనీయాంశమైంది.

ఒంగోలు విద్య, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కేటగిరీ-1 ఒంగోలు సమీపంలోని రెండు పాఠశాలల్లో మూడు ఎస్జీటీ పోస్టులు కౌన్సెలింగ్‌లో మాయమయ్యాయి. ఇది తీవ్ర విమర్శలకు దారితీసింది. ఖాళీగా లేని స్థానాలను ఖాళీలుగా ప్రకటించడంతో ఆ స్థానాలు కోరుకున్న టీచర్లు ఇబ్బందిపడ్డారు. ఎక్కువ పాయింట్లు వచ్చిన వారికి కాకుండా తక్కువ పాయింట్లు వచ్చిన వారికి దగ్గరి స్థానాలు కేటాయించడం, ఎక్కువ పాయింట్లు వచ్చిన వారికి దూరపు స్థానాలు కేటాయించడంతో టీచర్లు మండిపడుతున్నారు. కౌన్సెలింగ్‌లో ఒక అధికారి పట్టుబట్టి కొందరితో స్థానాలు కోరించారన్న విమర్శలు ఉన్నాయి.

విమర్శలకు తార్కాణాలు..

- ఒంగోలుకు సమీపంలోని చేకూరపాడు ఎంపీపీ స్కూలులో రెండు, చదలవాడ ఎంపీపీ స్కూలులో ఒక ఎస్జీటీ పోస్టు ఖాళీ ఉన్నట్లు ప్రకటించారు. తీరా కౌన్సెలింగ్ మొదలయ్యాక జాబితాలో ఈ మూడు పోస్టులు మాయమయ్యాయి.
- బదిలీల కౌన్సెలింగ్‌లో సీనియారిటీ జాబితాలు, బదిలీల ఖాతాలు అన్నీ సీఎస్ఈ ఐటీసెల్ వారి

మిగతా 6లో...

మెప్మాలో ఉలికిపాటు!

- మహిళా మార్ట్ సొమ్ము మాయంపై బాధ్యుల్లో వణుకు
- మా లెక్కలు తేల్చాలని సంఘాల పట్టు
- పూర్తిస్థాయిలో విచారణకు ఆదేశించిన ఎండీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఒంగోలు, కార్పొరేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో మహిళా మార్ట్ సొమ్ము మాయం చేయడంపై ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనంపై కార్యాలయ ఉద్యోగుల్లో ఉలికిపాటు మొదలైంది. సభ్యుల సొమ్ము కాజేసి వారిలో భయం పట్టుకుంది. ఒకవైపు లెక్కలు తేల్చాలని ఎండీ తేజ్ భరత్ ఆదేశాలు జారీ చేయగా, మరోవైపు పొదుపు సభ్యుల నుంచి ఎదురవుతున్న ఒత్తిడితో ఆర్పీల్లో ఆందోళన కనిపిస్తోంది.

ఒక్కో పొదుపు

మిగతా 6లో...

సాగుకు పగటిపూటే 9 గంటల విద్యుత్

- మంత్రి గొట్టిపాటి రవికుమార్
- రూ.4 కోట్లతో సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

ఏలూరులో సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పొదిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయానికి పగటి పూటే తొమ్మిది గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. పొదిలి మండలం ఏలూరు గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి మంత్రి గురువారం శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్

మిగతా 6లో...

స్త్రీనిధి డబ్బులు స్వాహా

- జరుగుమల్లి మండలంలో వీవోఏలు, వెలుగు అధికారుల పాత్ర
- రికవరీ అధికారుల సమావేశంలో వెలుగులోకి

7

పాలుట్లలో మళ్లీ పెద్దపులి దాడి

గాయపడిన ఎద్దు

పులి దాడిలో గాయపడిన ఆవు

ఎర్రగొండపాలెం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నల్లమల అటవీ ప్రాంతలోని పాలుట్ల గిరిజన గూడెంలో ఆవుల మందపై పెద్దపులి పంజా ఆగడం లేదు. ఈ నెలలోనే రెండు సార్లు జరిగిన దాడిలో 4 ఆవులు మృత్యువాతపడ్డాయి. గురువారం ఉదయం గ్రామానికి చెందిన జండావత్ బాలునాయక్ ఎద్దుపై పులి దాడి చేసి తీవ్రంగా గాయపరిచనట్లు బాలు నాయక్ తెలిపారు. ఇప్పటి వరకు రాత్రి వేలల్లో దాడులు చేస్తున్న పులి గురువారం పట్టపగలు మేతకు వెళ్లిన సమయంలో దాడి చేయడంతో గూడెంవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఫారెస్టు ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గూడెం ప్రజలు కోరుతున్నారు.

కుక్కల దాడిలో 15 గొర్రె పిల్లలు మృతి

మృతి చెందిన గొర్రె పిల్లలు

పుల్లలచెరువు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మందల దొడ్డిపై కుక్కలు దాడి చేయడంతో 15 గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. గొర్రెల కాపరి బోరిగొల్ల పెద్దిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గొర్రె పిల్లలను దొడ్డిలో పెట్టి గొర్రెలను మేపుకునేందుకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా 15 పిల్లలు మృతి చెందాయని తెలిపారు. వాటి విలువ సుమారు రూ.లక్షా50వేలు ఉంటుందని కాపరి చెప్పారు.

7న బోయలపల్లిలో రాష్ట్ర స్థాయి ఎడ్ల పందేలు

ఎర్రగొండపాలెం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బోయలపల్లి గ్రామంలో వెలసిన ఆత్మానంద అవధూత స్వామి వారి ఆలయ 56వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 7వ తేదీన రాష్ట్ర స్థాయి ఎడ్ల పందేలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సేవా సంఘం సభ్యులు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో గెలిచిన ఎడ్ల యజమానులకు మొదటి బహుమతిగా రూ.50వేలు, రెండోవ బహుమతిగా రూ.40వేలు, మూడు, నాలుగు బహుమతులుగా రూ.20వేలు, ఐదవ బహుమతిగా రూ.10వేలు అందిస్తారని తెలిపారు. ఈ పందేల్లో పాల్గొనే ఎడ్ల యజమానులు తమ పేర్లను 9441586783 నమోదు చేసుకోవాలని సంఘం అధ్యక్షుడు మన్నెం ఆంజనేయులు తెలిపారు.

పొగాకు రైతులకు స్వల్ప ఊరట

(5వపేజీ తరువాయి)

మీడియం, లో గ్రేడ్ ధరలు స్వల్పంగా పెరిగాయి. మొత్తంగా రీజియన్‌లో గరిష్ఠ ధర కిలో రూ.280 పలుకగా కనిష్ఠ ధర కిలో రూ.180గా ఉంది. పొగాకు బోర్డు ఈడీ విశ్వశ్రీ గురువారం కనిగిరి వేలం కేంద్ర పరిధిలో పర్యటించారు. అక్కడి వేలం కేంద్రంలో కొనుగోళ్ల పరిశీలనతో పాటు పీసీపల్లి మండలంలో రైతుల ఇళ్లకు వెళ్లి పొగాకు నిల్వలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. పొగాకు బోర్డు ఆర్‌ఎం శీలం రామారావు గురువారం ఒంగోలు-2 వేలం కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. రైతులతోనూ, బయ్యర్లతోనూ మాట్లాడారు.

నేడు డిప్యూటీ సీఎం రాక

ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

మార్కాపురం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మార్కాపురం పర్యటనకు సర్వం సిద్ధమైంది. ఈ మేరకు గురువారం ఏర్పాట్లను ఇన్‌చార్జి కలెక్టర్ కే గోపాలకృష్ణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్, అధికారులతో కలిసి పరిశీలించి సలహాలు, సూచనలు తెలిపారు. సభ స్థలం, హెలిప్యాడ్‌ను పరిశీలించిన ఆయన ఏర్పాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణం అనుకూలించకపోతే రోడ్డు మార్గంలో వచ్చే అవకాశం ఉండడంతో ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ సూచించారు. కార్యక్రమం పూర్తయ్యే వరకూ పోలీసులు గట్టి బందోబస్తు పాటించాన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందుల, జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు ఇమ్మడి కాశీనాథ్‌తో కలిసి పరిశీలించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్, అధికారులు

మంచి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ

మద్దతుగా నిలవాలి

- మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి
- జరుగుమల్లిలోని కాలనీల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- పాల్గొన్న ఏపీ మారిటైంబోర్డు చైర్మన్ సత్య, ఎంపీ మాగుంట
- స్థానికుల సమస్యలు అడిగి పరిష్కరిస్తామని హామీ

జరుగుమల్లి, జూలై3 (ఆంధ్రజ్యోతి): మంచి ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ మద్దతు పలకాలని, గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో దుష్ట పరిపాలన వల్ల రాష్ట్రం వెనుకబడిపోయిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటి ప్రచారంలో భాగంగా గురువారం జరుగుమల్లిలోని ఎట్టిమాలపల్లె, మాదిగపల్లెలో ఇంటింటి ప్రచారం ఏపీ మారిటైం బోర్డుచైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిలతో కలిసి నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 2014 నుంచి 19 వరకు రాష్ట్రంలో, నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాయన్నారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందన్నారు. అప్పులపాలైన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధివైపు పరుగులెత్తిస్తున్నారన్నారు. ఆవేగం కొనసాగాలంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, డబుల్ ఇంజన్ సర్కార్ పదేళ్ల పాటు నడవాలన్నారు. ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలోని పాకలలో టూరిజం అభివృద్ధికి, సూరారెడ్డిపాలెం, టంగుటూరు, సింగరాయకొండలలో రైల్వే వంతెనల నిర్మాణానికి తన సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఎట్టిమాలపల్లెలో కాల్వల నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరారు. 2014-19 మధ్య కాలంలో ఇళ్లు పూర్తి చేసుకున్నానని, తర్వాత వచ్చిన ప్రభుత్వం పెండింగ్ బిల్లు నిలిపివేసిందని, తనకు డబ్బులు ఇప్పించాలని పలువురు లబ్ధిదారులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ కొండపి నియోజకవర్గ పరిశీలకుడు అడక స్వాములు, మాజీ ఎంపీపీ బెల్ల సత్యన్నారాయణ, ఎంపీపీ బెల్ల నిర్మల,టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పోకూరి రవీంద్ర బాబు పాల్గొన్నారు.

ఓ మహిళ సమస్య వింటున్న మంత్రి స్వామి, సత్య, ఎంపీ మాగుంట

నందనవనం రోడ్డు సర్వేను వెంటనే చేయాలి

- తహసీల్దార్‌కు మంత్రి ఆదేశం

జరుగుమల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జరుగుమల్లి నుంచి నందనవనం వెళ్లే రోడ్డులో ఆక్రమణలు తొలగించి, సర్వే పూర్తి చేయాలని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తహసీల్దార్ పి. మురళిని ఆదేశించారు. మండలంలోని పలు సమస్యలపై మంత్రి మంగళవారం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ మురళితో చర్చించారు. జరుగుమల్లి నుంచి నందనవనం వెళ్లే రోడ్డు అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, సర్వే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలులో ఏర్పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని మంత్రి తహసీల్దార్‌కు సూచించారు. జాయింట్ ఎల్‌పీఎంల సమస్యను పరిష్కరించి తల్లికి వందనం పథకంలో లబ్ధిదారులకు ఏర్పడుతున్న సమస్యలను తొలగించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సేవకే అంకితం

మంత్రి రవికుమార్

పొదిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రజా సేవకే అంకితమై ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. గురువారం మండలంలోని ఏలూరు గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా ఎస్సీ పాలెంలో పలు పథకాల లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అనే విషయాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సచివాలయం దగ్గర ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రజా తీర్పుకు కట్టుబడి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉందని చెప్పారు. రైతు సంక్షేమం కోసం కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ త్వరలో ప్రారంభమవుతుందన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, తీగల సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని కోరారు. మంత్రి స్పందిస్తూ పది రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వైసీపీ పాలనలో రైతులు భయంతో ఉన్నారన్నారు. ఎవరి భూములు ఎప్పుడు ఆక్రమిస్తారో, పొలాలు రెడ్‌మార్కులో పడతాయో అన్న ఆందోళన ఉండేదని, ఇప్పుడా పరిస్థితి లేదని చెప్పారు. బయోగ్యాస్ ప్లాంట్‌ను మార్కాపురం నియోజకవర్గానికి కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. అందుకు స్థల సేకరణ జరుగుతోందన్నారు.

చెత్త సేకరణ ట్రాక్టర్లను ప్రారంభిస్తున్న మంత్రి

ముందుగా గ్రామస్థులు మంత్రి, ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కుంచేపల్లి, ఉప్పలపాడు గ్రామ పంచాయతీలకు కేటాయించిన చెత్త సేకరణ ట్రాక్టర్లను ప్రారంభించి మంత్రి డ్రైవింగ్ చేశారు.

పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయం

ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉన్న అవకాశాలను సమర్థంగా వినియోగించుకుంటే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, తద్వారా పేదరికంలేని సమాజాన్ని నిర్మించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి చెప్పారు. గురువారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో స్వర్ణాంధ్ర యాక్షన్ ప్లాన్ సభ్యులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో 15శాతం వృద్ధి రేటును సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, దానిని చేరుకునేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని చెప్పారు. గిద్దలూరు నియోజకవర్గంలో పరిశ్రమలు, ఉద్యాన వనాలు, వ్యవసాయం వంటి రంగాలలో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

స్వర్ణాంధ్ర యాక్షన్ ప్లాన్ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

పొగాకు రైతులకు అండగా ఉంటాం

నియోజకవర్గంలోని ప్రతి పొగాకు రైతు నష్టపోకుండా ఆదుకుని అండగా ఉంటామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన పొగాకు రైతులు స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని కలిశారు. రైతులు మాట్లాడుతూ పండించిన పొగాకు బేళ్లకు కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సంబంధిత వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావుతోపాటు ఉన్నతాధికారుల దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. నల్ల, తెల్లబర్లీ పొగాకు బేళ్లను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి, ఉన్నతాధికారులు పొగాకు పండించిన రైతుల వివరాలను పంపాలని తెలిపారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆమేరకు రైతులకు వివరాలన్నీ అందజేస్తే పొగాకు కొనుగోలు అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

టీచర్ల బదిలీలపై 32 ఫిర్యాదులు

(5వపేజీ తరువాయి)

పర్యవేక్షణలోనే ఉంటాయి. అయితే ఒక సెషన్ మొత్తం ఈ పోస్టులు జాబితాలో కనబడలేదు. ఒకసారి సడెన్‌గా సిస్టమ్ లాగవుట్ అవడం, ఆ తర్వాత మళ్లీ లాగిన్ అయ్యాక ఈ మూడు పోస్టులు ప్రత్యక్షమవడం అనుమానాలకు తావిస్తోంది.

- కౌన్సెలింగ్‌లో మొదట్లోనూ అనేకమంది ఈ పోస్టులను అడిగినా అవి తెరమీద కనిపించకపోవడంతో వారు వేరే స్థానాలు కోరుకున్నారు. దీంతో ఆ సమయంలో కౌన్సెలింగ్‌ను పరిశీలిస్తున్న ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి, జాయింట్ డైరెక్టర్ అబ్రహం కౌన్సెలింగ్ హాలులో ఉండి ఆ స్థానాలను ఎవరికీ కేటాయించవద్దని ఆదేశించారు. దీంతో ఆ మూడు స్థానాలు నేటికీ ఖాళీగా ఉండిపోయాయి. ఇది నిజంగా సాంకేతిక లోపమా ఇంకేమైనా జరిగిందా అనే అనుమానాలు ఉన్నాయి.

స్పౌజ్ విషయంలో ద్వంద వైఖరి

బదిలీల్లో స్పౌజ్ పాయింట్లు పొందినవారు స్థానాలు కోరుకొనే విషయంలో అధికారులు ద్వందవైఖరిని అలంబించారన్న విమర్శలు ఉన్నాయి. బదిలీ మార్గదర్శకాల మేరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ స్పౌజ్‌లు పనిచేస్తున్న స్థానాలకు దగ్గరగా కోరుకోవాలి. అదే జిల్లా, జోనల్ స్థాయి వారి స్పౌజ్ అయితే జిల్లాలో ఎక్కడైనా కోరుకునే వెసులుబాటు ఇచ్చారు. అయితే హెచ్‌ఎంలు, స్కూలు అసిస్టెంట్లు, ఎస్జీటీల కౌన్సెలింగ్‌లో ఈ విధానం అమలులో అధికారులు ద్వంద వైఖరిని అవలంబించారు. జిల్లా, జోనల్ స్థాయి పోస్టుల్లో పనిచేస్తున్న వారి స్పౌజ్‌లను జిల్లాలో ఎక్కడైనా కోరుకునేందుకు అనుమతించిన అధికారులు కొందరి విషయంలో కఠినంగా వ్యవహరించి వారి స్పౌజ్‌లు పనిచేస్తున్న స్థానాలకు దగ్గరగా కోరుకోవాల్సిందేనని పట్టుపట్టడంతో మహిళా టీచర్లు కన్నీటి పర్యంతమయ్యారు.

లేని పోస్టులు ఉన్నట్లు

ఖాళీగాలేని పోస్టులను ఖాళీ ఉన్నట్లు చూపించడంతో వాటిని కోరుకున్న టీచర్లు ఇబ్బందులు పడ్డారు. కొత్త స్థానాల్లో చేరేందుకు అవకాశం లేక మళ్లీ పోస్టింగ్ కోసం డీఈవో కార్యాలయం చుట్టూ తిరిగారు. కురిచేడు జడ్పీ బాలికల హైస్కూలులో తెలుగు పోస్టు ఖాళీ లేకపోయినా చూపించడంతో ఆ పోస్టు కోరుకున్న మహిళా టీచర్ గాల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కందుకూరు ఇస్కాలవారీ వీధి ఎంపీపీ స్కూలులో పీఎస్‌హెచ్‌ఎం పోస్టు కోరుకున్న మరో మహిళా టీచర్ ఆ స్థానం ఖాళీ లేక మరో స్థానం కోరుకోవాల్సి వచ్చింది.

రియల్ ఎస్టేట్ పేరుతో మోసం

రూ.2.11 కోట్ల మేర డిపాజిట్లు వసూలు చేసిన భార్యాభర్త

తప్పించుకు తిరుగుతున్న ఇద్దరినీ అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడితే అధికంగా రాబడులు ఉంటాయని నమ్మించి మోసం చేసిన భార్యాభర్తను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. సైబరాబాద్ ఆర్థికనేరాల విభాగం డీసీపీ కె.ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన పనేం ఉజ్వల, పనేం మహేష్ భార్యభర్తలు. ఇద్దరు కలిసి నగరంలోని కెపీహెచ్‌బీ కాలనీలో నివాసముంటూ క్రెస్ట్ ప్రాపర్టీస్(ఓపీసీ) ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను ఏర్పాటు చేశారు. పెట్టుబడిదారులను లక్ష్యంగా చేసుకొని ఇద్దరు కలిసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి, తమ రియల్ ఎస్టేట్ కంపెనీలో పెట్టుబడి పెడితే 2 శాతం వడ్డీతో ప్రతి నెలా చెల్లిస్తామని నమ్మించి, కోట్లల్లో డబ్బులను వసూలు చేశారు. మహేష్ మరో రెండు కంపెనీలైన అగర్వుడ్ ఫామ్ ల్యాండ్, క్రెస్ట్ గ్లోబల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో పేరుతో పెట్టుబడిదారులను నమ్మించి వారి నుంచి రూ.2.11 కోట్లను డిపాజిట్ల రూపంలో వసూలు చేశారు. పై రెండు కంపెనీలే కాకుండా ఫైన్ సొల్యూషన్స్, వెస్ట్రన్ ఆక్వా పేరుతో కంపెనీలను మహేష్ ఏర్పాటు చేశాడని తమ విచారణలో గుర్తించినట్టు డీసీపీ కె.ప్రసాద్ తెలిపారు. డిపాజిట్లుగా తీసుకున్న మొత్తానికి నిందితులైన భార్యభర్తలు కలిసి డబ్బులు పెట్టుబడిగా పెట్టిన వారికి ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కులు, ఎంఓయూలు చేశారు. ఇలా ఐదుగురు బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసిన తర్వాత కొన్ని నెలల పాటు తిరిగి చెల్లింపులు చేశారు. ఆ తరువాత నుంచి తాము ఇచ్చిన మాటను నిలుపుకోవడంలో విఫలమై, రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని మూసివేసి పరారయ్యారు.

మోసపోయామని గుర్తించిన బాధితులు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాచుపల్లి, కొల్లూరు, చందానగర్, మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టి పరారీలో ఉన్న భర్త మహేష్‌ను బెంగళూరులో, భార్య ఉజ్వలను నెల్లూరులోని కందుకూరులో అరెస్టు చేశామని, కేసును ఆర్థిక నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ కె.వి.సుబ్బారావు బృందం దర్యాప్తు చేస్తోందని డీసీపీ కె.ప్రసాద్ తెలిపారు.

నేటి నుంచి ఈసెట్ కౌన్సెలింగ్

అవీఇవీ

13న సీట్ల కేటాయింపు

ఒంగోలు విద్య, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇంజనీరింగ్ ఫార్మసీ, అగ్రికల్చర్ డిప్లొమా అభ్యర్థులు, బీఎస్సీ గణితం డిగ్రీ అభ్యర్థులు ఇంజనీరింగ్‌లో ప్రవేశాలకు అభ్యర్థులను ఎంపిక చేసుకొనేందుకు నిర్వహించిన ఏపీఈసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఈసెట్ కన్వీనర్ ప్రకటించారు. కౌన్సెలింగ్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఒంగోలు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల పరిశీలన చేయించుకోవాలి. దరఖాస్తులో పేర్కొన్న వివరాలకు సంబంధించిన సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. అభ్యర్థులు సర్టిఫికెట్లలో ఏమైనా మార్పులుంటే మాత్రం హెల్ప్‌లైన్ సెంటర్‌కు వెళ్లి సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

షెడ్యూల్ ఇదీ

అర్హత పొందిన అభ్యర్థులు ఈనెల 4నుంచి 8వ తేదీ వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.1200, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.600 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. 4నుంచి 9వ తేదీ వరకు సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో వెరిఫికేషన్ చేయించుకోవాలి. ఇంజనీరింగ్‌లో ప్రవేశాల కోసం అభ్యర్థులు 7నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలి. 11వ తేదీన ఆప్షన్లుమార్చుకోవచ్చు. 13న అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తారు. 14నుంచి 17వ తేదీలోపు కళాశాలల్లో చేరాలి. 14నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

మానవత్వం చాటుకున్న మంత్రి గొట్టిపాటి

చీమకుర్తి, జూలై3(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనటానికి గురువారం పొదిలి మండలం వేలూరుకు తన కాన్వాయ్‌లో వెళ్తుండగా చీమకుర్తి మండలం రెడ్డినగర్ సమీపంలో కొంతమంది వ్యక్తులు గుంపుగా రోడ్డుపై ఉండటం గమనించారు. వెంటనే మంత్రి కారుదిగి అక్కడకి వెళ్లగా బైక్‌పై వెళ్తూ ప్రమాదవశాత్తు గాయపడ్డ వ్యక్తులు గుర్తించారు. ప్రమాద జరిగిన సంఘటన గురించి విచారించి వెంటనే గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించాల్సిందిగా ఎస్ఐ కృష్ణయ్యను ఆదేశించారు. వెంటనే పోలీసులు, మంత్రి అనునాయిలు కొంతమంది కలిసి క్షతగాత్రులను వాహనంలో చీమకుర్తికి తీసుకెళ్లి వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా క్షతగాత్రులు మంత్రి రవికుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాగా గ్రోత్‌సెంటర్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు చీమకుర్తి నుంచి ఒంగోలు వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

సాగుకు పగటిపూటే 9 గంటల విద్యుత్

(5వపేజీ తరువాయి)

లోవోల్టేజీ సమస్యను అధిగమించేందుకు అసంపూర్తిగా ఉన్న సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేస్తున్నామన్నారు. జిల్లాలో ఆరు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఏలూరు సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.4కోట్లతో మంజూరు చేశామన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఉన్నవారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అలాగే ఉత్పత్తి సమయంలో ప్రభావం పడకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలతోపాటు వ్యవసాయ రంగానికి కూడా అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 45వేల వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. ఇటీవల మరో 25వేల కనెక్షన్‌లు మంజూరు చేశామని ప్రకటించారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు వెంటనే స్తంభాలు వేసి, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్నదాతలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ఒక్కొక్క వ్యవసాయ కనెక్షన్‌కు రూ.2.6 లక్షలు ఖర్చుచేస్తుందన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కో నియోజకవర్గానికి 10వేల సోలార్ కనెక్షన్‌లు మంజూరు చేశామని తెలిపారు. వీటిని ఏర్పాటు చేసుకునేందుకు వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుకు ఖాళీగా ఉన్న భూములను కౌలుకు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావాలని మంత్రి రవికుమార్ కోరారు. కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, దర్శి ఈఈ పాలగిరి శ్రీనివాసులు, పొదిలి డీఈ డి.హరిబాబు పాల్గొన్నారు.

పశ్చిమానికి జలహారం

(5వపేజీ తరువాయి)

మర్రిపూడి, కందుకూరు నియోజకవర్గంలోని ప్రాంతాలు ఉన్నాయి. తొలిదశ పనులకు ఇప్పటికే టెండర్లు ఖరారయ్యాయి.

- సుధాకర్ ఇన్‌ఫ్రా- ఏఎంఆర్ ఇండియా సంస్థలు జాయింట్ వెంచర్‌గా పనులు పొందినట్లు సమాచారం.

నేడు డిప్యూటీ సీఎం శంకుస్థాపన

మొత్తం సమగ్ర ప్రణాళికలను వాటర్‌గ్రిడ్ పేరుతో రూపొందించింది. అందులో వెలిగొండ నీటి ఆధారంగా రెండు దశల్లో భారీ తాగునీటి ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించింది. అలా రూపొందించిన వాటిలో వెలిగొండ ఫేజ్-1కు శుక్రవారం శంకుస్థాపన జరగనుంది. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి వస్తుండగా మార్కాపురం పట్టణ సమీపంలోని తర్లుబాడులో ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10.45 గంటలకు హెలికాప్టర్‌లో చేరుకొనే సభావేదిక వద్దనే శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. స్థానిక టీడీపీ, జనసేన నాయకులతో కలిసి జేసీ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ గురువారం తుది ఏర్పాట్లు పరిశీలించారు.

మెప్మాలో ఉలికిపాటు!

(5వపేజీ తరువాయి)

సంఘం నుంచి రూ.1500 వసూలు చేసి మార్ట్‌లో పెట్టుబడి పెట్టగా, సుమారు రూ.15 లక్షలు లాభాలను కాజేసిన వైనంపై ఆంధ్రజ్యోతి గురువారం 'మార్ట్ సొమ్ము మాయం' కథనం ప్రచురించింది. దీంతో సొమ్ము బొక్కేసిన వారితోపాటు, అందులో భాగస్వాములైన వారిలో కలవరం మొదలైంది. ఈ మేరకు మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ తేజ్ భరత్ దీనిపై సీరియస్‌గా దృష్టి సారించారు. ఒంగోలు మెప్మాలో ఏమి జరుగుతోంది? మార్ట్ సొమ్ము మాయంపై ఆయన నివేదికలు కోరినట్లు సమాచారం. దీంతో పీడీ శ్రీహరి విచారణకు ఆదేశించారు. ముఖ్యంగా మార్ట్ ఏర్పాటు సమయానికి ఎంత నిధులు వెచ్చించారు? సరుకులు ఎక్కడ కొనుగోలు చేశారు? లాభ, నష్టాలతోపాటు, బ్యాంకు ఆర్థిక లావాదేవీలపై పూర్తిస్థాయిలో వివరాలు అందజేయాలని పీడీ ఆదేశించారు. దీంతో మార్ట్ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు జరిగిన క్రయ, విక్రయాలు, రోజువారీ అమ్మకాలు తదితర అంశాల లెక్కలు తేల్చడానికి సంబంధిత సిబ్బంది మల్లాగుల్లాలు పడుతున్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా సుమారు రూ.15లక్షలు నిధులు డ్రా చేయడం, టౌన్ లెవెల్ ఫెడరేషన్‌లో ఎవరి అనుమతీ లేకుండా రూ.1.5 లక్షలు డ్రా చేయడం వంటి విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రత్యేకించి అధికారులకు తెలియకుండా మార్ట్ ఆర్థిక వ్యహారాలకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్ మార్పు చేయడంపైనా నిశితంగా విచారణ మొదలుపెట్టినట్లు సమాచారం. దీంతో రెండేళ్లుగా లెక్కలు లేకపోవడంతోపాటు మార్ట్‌లో వస్తువుల కొనుగోలు, అమ్మకాలు, ఇతరత్రా అంశాలకు సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో లభించకపోవడంతో పొదుపు సభ్యుల సొమ్ము దోపిడీలో బాధ్యులైనవారు, అందుకు సహకరించిన వారిలో ఆందోళన మొదలైంది.

మా సొమ్ము సంగతేంటి?

'మా వల్ల కాదంటున్నా వినిపించుకోలేదు. మార్ట్ మన కోసమే అంటూ ఒక్కో సభ్యురాలు నుంచి రూ.150 చొప్పున గ్రూపునకు రూ.1500 వసూలు చేశారు. లాభాలు ఇవ్వకపోగా, కనీసం మేం చెల్లించిన అసలు కూడా ఇవ్వలేదు. ఇప్పుడు మా పరిస్థితి ఏమిటి? లెక్కలు చెప్పాలి' అంటూ పలువురు పొదుపు సభ్యులు ఆర్పీలపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. గతంలో పొదుపు సంఘాలు తాము చెల్లించిన డబ్బులు ఆర్పీలకు ఇవ్వగా వారు ఆ సొమ్మును మార్ట్ ఏర్పాటుకు అందజేశారు. అయితే ప్రస్తుతం మార్ట్ సొమ్ము మాయం కావడంతో బెంబేలెత్తిన సభ్యులు మార్ట్ ఆర్థిక వ్యవహారాలపై లెక్కలు తేల్చాల్సిందేనని నిలదీస్తున్నట్లు సమాచారం. మొత్తంగా పొదుపు సంఘాల సొమ్ము మాయం కావడంపై ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా మెప్మా ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే అధికారులు విచారణలో వాస్తవాలు నిగ్గు తేలుస్తారా ? అవినీతిని కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తారో వేచి చూడాల్సి ఉంది.



భక్తుల కొంగుబంగారం.. పాలంక పుణ్యక్షేత్రం

- నల్లమల అడవుల్లో వెలసిన స్వామి
- తొలి ఏకాదశికి సిద్ధమవుతున్న ఉత్సవ ఏర్పాట్లు
- రెండు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తుల రాక
- అడవి నుంచి కాలినడకనే 3 కిలోమీటర్ల ప్రయాణం

ఎర్రగొండపాలెం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పచ్చటి, గుబురు వృక్షాలతో దట్టమైన అడవి, పెద్ద కొండచరియపై నుంచి దూకే జలపాతం, ప్రకృతి రమణీయత, మైమరిపించే అందాలకు పాలంక పుణ్యక్షేత్రం ఆలవాలంగా నిలుస్తోంది. ఇక్కడ సహజసిద్ధంగా ఏర్పడిన ఆదిశేషుని ఆకారం వంటి కొండచరియ కింద మూలవిరాట్ పాలంకేశ్వరుడితో పాటు వీరభద్రుడు, గణపతి, పంచముఖ బ్రహ్మ, పోతురాజుల ఆలయాలు పది అడుగుల ఎత్తులో నాగమయ్య పుట్ట ఉండడం ప్రత్యేకత. తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ఎర్రగొండపాలెం మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన పాలంక పుణ్యక్షేత్రంపై ప్రత్యేక కథనం.

● స్వామివారి చరిత్ర

నల్లమల అందాలకు పరవశించిన పరమశివుడు ముగ్ధుడై పూజలందుకునేందుకు ఇక్కడ వెలిశారని భక్తుల విశ్వాసం. స్వామిని ఇక్కడ పాలంకేశ్వరుడిగా పిలుస్తారు. శ్రీశైల క్షేత్రానికి సమీపంలో గల ఈ ఆలయంలో ఆరోగ్య, సౌభాగ్య, సంతాన ప్రదాత వీరభద్ర స్వామి, భద్రకాళీ అమ్మవార్లు కొలువై ఉన్నారు. పర్వతాల కుల్లయ్య, పాలంక వీరయ్య అంటూ పాడుకునే జానపద గేయాల ద్వారా ఈ క్షేత్రాన్ని శ్రీశైల క్షేత్రంతో పోల్చుతారు. ఏటా తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు.



● మూడు జిల్లాల నుంచి భక్తుల రాక

కృష్ణానది ఒడ్డున వెలసిన పాలంక వీరభద్రస్వామి తిరునాళ్ల ఈనెల 5, 6, 7 తేదీల్లో వైభవంగా జరగనుంది. స్వామి కరుణ కోసం రెండు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు కాలినడకన, వాహనాల్లో తరలి వెళ్తారు. ప్రకాశం జిల్లాతో పాటు కర్నూలు, మహబూబ్ నగర్, గుంటూరు, నల్గొండ ఇతర జిల్లాల భక్తులు పాలంక క్షేత్రానికి చేరుకుంటారు.

● స్వామి చెంతకు చేరుకోవడం ఇలా...

ఎర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెం పంచాయతీ పరిధిలోకి వస్తుంది ఈ క్షేత్రం. అక్కడి నుంచి పాలంక చేరుకునేందుకు 40 కిలోమీటర్ల యాత్ర సాగించాలి. దట్టమైన నల్లమల అడవులలో కొండల మధ్యలో నుంచి సాగే ఈ భక్తి రసయాత్ర ఆహ్లాదాన్ని ఇస్తుంది. విజయనగర సామ్రాజ్యాధీశుడైన శ్రీకృష్ణ దేవరాయలు పాలనా వైభవానికి చెరిగిపోని జ్ఞాపక ఈ పాలంక క్షేత్రం. ఎర్రగొండపాలెం నుంచి ట్రాక్టర్లు, లారీలు, జీపులు అందుబాటులో ఉంటాయి. సమీప ప్రాంతాల నుంచి ట్రాక్టర్లపై ఎక్కువ సంఖ్యలో తిరుగుతాయి. ఇటీవల రహదారి బాగుండడంతో ద్విచక్రవాహనాలపై కూడా భక్తులు వెళ్తున్నారు.

● అటవీ శాఖాధికారుల ఆంక్షలు..

తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా నలుమూలల నుంచి రెండు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఫారెస్టు శాఖ అధికారులు ఆంక్షలు విధిస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం అంటూ బాటిళ్లను అనుమతించడం లేదు. దీంతో భక్తులకు కొన్ని రకాల ఇబ్బందులు తప్పడం లేదు. ఈ పుణ్య క్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం పాలంక ఆలయ కమిటీ, నుటుకుల భక్తుల సంఘం తదితర సంఘాలు, కమిటీల ఆధ్వర్యంలో తాగు నీరు, భోజన వసతిని కల్పిస్తున్నారు. తొలిఏకాదశి నాడు ఇక్కడ నిద్ర కాసి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. పండుగ మరుసటి రోజు తిరిగి ప్రయాణం అవుతారు.

సంతాన ప్రాప్తి కోసం భక్తులు అధిక సంఖ్యలో పాలంకేశ్వరుడిని దర్శించుకుంటారు. ఇక్కడ పెద్ద కొండ చెరియపై నుంచి పంచలింగాలపై జాలువారే నీటి బిందువుల కోసం

సంతానప్రాప్తి కలుగుతుందని నమ్మిక..

సంతానం లేని దంపతులు దోసిళ్లు పడతారు.అలా దోసిళ్లపై నీటి బిందువులు పడిన దంపతులకు సంతానం భాగ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం.ఇక్కడ చెంచు కుటుంబాలకు చెందిన వారే అర్చకులు కావడం విశేషం.

రైతుల వద్ద ఉన్న పొగాకును పరిశీలిస్తున్న ఈడీ విశ్వశ్రీ

లోగ్రేడ్ పొగాకు కొనుగోలుకు చర్యలు

● ఈడీ విశ్వశ్రీ ● కనిగిరి వేలం కేంద్రం తనిఖీ

కనిగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): లోగ్రేడ్ పొగాకును కూడా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని బోర్డు ఈడీ విశ్వశ్రీ అన్నారు. పట్టణ సమీపంలోని పొగాకు వేలం కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రైతులు పొగాకు వేలంలో జరుగుతున్న అన్యాయాన్ని, సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. పొగాకు చివరి దశ సమయంలో అధిక వర్షాలు పడటంతో నాణ్యత తగ్గిందని తెలిపారు. రైతులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని లోగ్రేడ్ పొగాకును కూడా కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం ఈడీ విశ్వశ్రీ పీసీపల్లి మండలం అలవలపాడు గ్రామంలోని పొగాకు రైతులను కలిశారు. ఇటీవల ఈగ్రామ రైతులు పొగాకు వేలాన్ని అడ్డుకొని నిరసన తెలిపారు. దీంతో ఆమె అలవలపాడులోని పొగాకు రైతులను కలిశారు. వారివద్ద ఉన్న పొగాకు బేళ్లను పరిశీలించారు. వారివద్ద మేలు రకం పొగాకు సగం పైగా ఉందని ఆమె గుర్తించారు. మేలు రకం పొగాకును వేలానికి ఎందుకు తరలించలేదని ప్రశ్నించారు. మేలురకంతో పాటు లోగ్రేడ్ పొగాకును కూడా వేలానికి తీసుకువచ్చామని ఈడీకి వివరించారు. మేలు రకం కొనుగోలు చేసి లోగ్రేడ్ నోబిడ్ చేస్తుండటంతో నష్టపోతున్నామని తెలిపారు. ఈసందర్భంగా ఈడీ విశ్వశ్రీ మాట్లాడుతూ పొగాకు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపామని తెలిపారు. నోబిడ్ కొనుగోలుపై సానుకూల నిర్ణయం ప్రకటిస్తామని చెప్పారు. ఈలోగా మేలు రకం అమ్ముకుంటే కొంత ఆర్థికంగా తోడ్పాటుతో పాటు పొగాకు చెడిపోకుండా ఉంటుందని రైతులకు సూచించారు. ప్రభుత్వం న్యాయం చేస్తుందని చెప్పారు. ఆమె వెంట కనిగిరి పొగాకు వేలం కేంద్రం ఆక్షన్ ఆఫీసర్ కోటేశ్వరరావు, ఎఫ్‌వో అనిత, ఆక్షన్ మేనేజర్ రామాంజనేయులు ఉన్నారు.

పొదిలి ఎక్సైజ్ ఎస్ఐ సైమన్‌పై వేటు

ఒంగోలు క్రైమ్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్‌శాఖలో పొదిలి ఎస్ఐగా పనిచేస్తున్న ఎ.సైమన్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. గత నెల 29న పొదిలి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బెల్ట్‌షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్న అనంతరం డబ్బులు తీసుకుని వదిలేసినట్లు ఎస్ఐ సైమన్‌పై ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా ఉన్న మహిళా సీఐ విచారణ చేయగా, ఎస్ఐ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతోపాటు ఆమె పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ అభ్యంతరకర వ్యాఖ్యలు కూడా చేశారు. దీంతో సీఐ జిల్లా ఎక్సైజ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అదే సమయంలో బుధవారం ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ ప్రశాంత్‌కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రామ్‌దేవ్‌శర్మలు ఒంగోలు విచ్చేశారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు, పొదిలి విషయంలో నివేదిక సమర్పించి అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 24 గంటల్లో చర్యలు తీసుకోవాలని వారు ఆదేశాలు ఇవ్వడంతో ఎస్సై సైమన్‌ను సస్పెండ్ చేస్తూ గురువారం డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు.

సమగ్ర శిక్షలో బదిలీలు పూర్తి

సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న అధికారులు

ఒంగోలు విద్య, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల బదిలీల కౌన్సెలింగ్ గురువారం పూర్తయింది. స్థానిక సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఒంగోలు ఉప విద్యాధికారి చంద్రమౌళీశ్వరరావు, సమగ్ర శిక్ష అకౌంట్స్ ఆఫీసర్ సంపత్‌కుమార్, జీసీడీఓకే హేమలతలు కౌన్సెలింగ్ నిర్వహించారు. పరస్పర, అభ్యర్థన మేరకు బదిలీల కోసం 102 మంది ఉద్యోగులు బదిలీల దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 82 మంది కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. వీరిలో 40 మంది కొత్త స్థానాలు కోరుకున్నారు. వీరందరికీ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.

రేపు నుంచి సదరం స్లాట్

ఒంగోలు, కార్పొరేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగులకు అవసరమైన సదరం సర్టిఫికెట్లు పొందడానికి ఈ నెల 5, 6 తేదీలలో(రెండు రోజులు) అవకాశం కల్పించారు. ఈ మేరకు అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను సదరం వెబ్‌సైట్ నందు బుక్ చేసుకోవడం ద్వారా లబ్ధిదారులు ఎంచుకున్న ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు నిర్వహించి 7వ తేదీ నుంచి సర్టిఫికెట్లు మంజూరు చేస్తారు.

పది ఫలితాలపై ప్రత్యేక దృష్టి

హైస్కూళ్లలో స్టడీ అవర్లు ప్రారంభం

ఒంగోలు విద్య, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనపై ప్రభుత్వం ఇప్పటి నుంచే దృష్టి పెట్టింది. టీచర్ల బదిలీలు పూర్తయ్యి టీచర్లు కొత్త పాఠశాలల్లో చేరడంతో విద్యార్థులకు స్టడీ అవర్లు ప్రారంభించారు. ప్రతిరోజూ పాఠశాలల పనివేళలు ముగిసిన తర్వాత సాయంత్రం 4నుంచి 5గంటల వరకు ప్రత్యేక స్టడీ అవర్లు నిర్వహించాలని పాఠశాల విద్యా డైరెక్టర్ విజయరామ రాజు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో గతేడాది సాధించిన ఫలితాలను సమీక్షించి మంచి ఫలితాలు సాధనకు ఏమిచేయాలో ప్రణాళికలు రూపొందించమన్నారు. ఆగస్టు 4నుంచి ఎఫ్ఏ1 పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో అకడమిక్ క్యాలెండర్‌లో పేర్కొన్న విధంగా సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈనెల 13లోపు దరఖాస్తులు చేసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కోసం పదేళ్ల సర్వీసు పూర్తి చేసి ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు ఈ నెల 13వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అలా చేసుకున్న దరఖాస్తు కాపీల రెండు సెట్ల ప్రతిపాదనలు వర్డ్ డాక్యుమెంట్(సీడీ)ని 30 పేజీలు మించకుండా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారులు, ఉప విద్యాధికారుల ద్వారా సమర్పించాలని ఆయన సూచించారు.

31 వరకు ఇంటర్ ప్రవేశాలకు అనుమతి

ఒంగోలు విద్య, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆర్ఐవో సైమన్ విక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదట ప్రకటించిన గడువు జూన్ 30తో ముగిసిందని, తాజాగా జూలై 31 వరకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ప్రభుత్వం అనుమతిచ్చిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులను ఆయన కోరారు.

స్త్రీనిధి డబ్బులు స్వాహా

డబ్బులు వాడుకున్నామని ఒప్పుకుంటున్న వీవోఏ దివ్య, ఆమె భర్త ఎర్మియా

సమావేశం నిర్వహిస్తున్న స్త్రీనిధి అధికారులు

- జరుగుమల్లి మండలంలో వీవోఏలు, వెలుగు అధికారుల పాత్ర
- రికవరీ అధికారుల సమావేశంలో తేటతెల్లం
- రెండు లక్షలు వాడుకున్నానన్న వీవోఏ భర్త
- 15వ తేదీలోగా రికవరీ పూర్తి చేయాలని ఆదేశం

జరుగుమల్లి/కొండపి, జూలై3 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత అవసరాల కోసం పేద మహిళలకు ఉపయుక్తంగా ఉండాలన్న సత్సంకల్పంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీనిధి రుణం లక్ష్యాన్ని జరుగుమల్లి మండలంలోని వీవోఏలు, వెలుగు అధికారులు నీరుగార్చారు. జమ చేయాలని పలువురు లబ్ధిదారులు ఇచ్చిన డబ్బులను స్వాహా చేశారు. గురువారం వెలుగు కార్యాలయంలో స్త్రీనిధి రుణాల రికవరీ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో బయటపడ్డ అక్రమాన్ని చూసి రికవరీ అధికారులు విస్తుపోయారు.

రామచంద్రాపురం గ్రామానికి చెందిన వీవోఏ దివ్య భర్త ఎర్మియా సమావేశంలో కూర్చుని అధికారులతో స్త్రీనిధి రుణాలు తీసుకున్న లబ్ధిదారులు జమ చేయమన్న డబ్బులు రూ.2 లక్షలు తాను ఆరోగ్యం బాగాలేక వాడుకున్నానని అనడంతో అధికారులు నిర్ఘాంతపోయారు. సొంత డబ్బులు మాదిరిగా ఎలా వాడుకుంటారని స్త్రీనిధి నెల్లూరు జోనల్ డీజీఎం ఎ.ఉమామహేశ్వరరావు, ఏజీఎం ఎం.ఉదయ్‌కుమార్ ఎర్మియాను ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీలోపు వాడుకున్న డబ్బులు చెల్లించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. వీవోఏలు, వెలుగు అధికారులు చేసిన నిర్వాకం వల్ల గడచిన మూడేళ్లుగా జరుగుమల్లి మండలంలో స్త్రీనిధి రుణాలు ఇవ్వడం లేదన్నారు. రూ.కోటీ 9 లక్షల స్త్రీనిధి రుణాల తీసుకున్న లబ్ధిదారుల నుంచి రికవరీ చేయాల్సి ఉందన్నారు. మొండిబకాయిల్లో జరుగుమల్లి ప్రథమ స్థానంలో ఉందని, వీవోఏల, వెలుగు అధికారుల అలసత్వం వల్ల పేద మహిళలకు వ్యక్తిగత అవసరాలకు ఉపయోగపడే స్త్రీనిధి రుణాలు అందకుండా పోయాయని, మరో మూడు నాలుగు కోట్లు రూపాయలు స్త్రీనిధి రుణాలు అవసరమైన పేద మహిళలకు ఉపయోగపడేవి కాదా? అని రికవరీ అధికారులు ప్రశ్నించారు. గతంలో పనిచేసిన వెలుగు ఏపీఎం, సీసీలు వివిధ పథకాలలో రుణాలు పొందిన మహిళలు తిరిగి జమ చేసిన డబ్బులను తప్పుడు నమోదులు చేశారని పలువురు వీవోఏలు అధికారుల ఎదుట వాపోయారు. ఒకరు ఇచ్చిన డబ్బులను వేరొకరికి జమ చేశారని, కొంత డబ్బులను వాడుకున్నారని, కొందరికి డబ్బులు జమ చేయకుండానే జమ చేసినట్లు రశీదులు ఇచ్చారని అధికారులకు తెలిపారు. ఫోన్ పేల ద్వారా డబ్బులు జమ చేసిన వారి బకాయిలకు డబ్బులు జమ చేయలేదని, ఇపుడు పలు పొదుపు సంఘాల మహిళలు తాము డబ్బులు చెల్లించామని, ఇక చెల్లించబోమని తెగేసి చెబుతున్నారని పలువురు వీవోఏలు అధికారులకు తెలిపారు. గతంలో పనిచేసి ఇపుడు మానుకున్న పలువురు వీవోఏలు బకాయిల డబ్బులు వాడుకుని, ఇపుడు తమకు సంబంధం లేదని అంటున్నారని పలు గ్రామాల్లో ఏడాది క్రితం చేరిన వీవోఏలు అధికారులకు తెలిపారు. తాము కొత్తగా వచ్చామని, ఏమీ చేయలేకపోతున్నామని వీవోలు పలువురు తెలియజేయడంతో కొత్త, పాత ఏమీ ఉందని, ఎవరైనా బాధ్యత వహించాల్సిందేనని, సమాధానం చెప్పకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేసి డబ్బులు వసూలు చేస్తామని ఏజీఎం ఉదయ్‌కుమార్ హెచ్చరించారు. జరిగిన విషయాలను ఆధారాలతో సహా లిఖితపూర్వకంగా వీవోఏలతో రాయించుకున్నారు. సమావేశంలో స్త్రీనిధి మేనేజర్ పద్మావతి, వెలుగు ఏపీఎం జయరాజ్,హెడి సుగుణమ్మ పాల్గొన్నారు.

26 మండలాల్లో స్త్రీనిధి ఇవ్వలేని దుస్థితి

● మొండి బకాయిల్లో జరుగుమల్లి ప్రథమం

● స్త్రీనిధి నెల్లూరు జోనల్ డీజీఎం ఎం. ఉదయ్‌కుమార్

జరుగుమల్లి/కొండపి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 26 మండలాల్లో స్త్రీనిధి రుణాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని, అందుకు కారణం గడిచిన మూడేళ్లుగా మొండిబకాయిలు పేరుకుపోవడమేనని స్త్రీనిధి నెల్లూరు జోనల్ డీజీఎం ఉదయ్‌కుమార్ చెప్పారు. గురువారం ఆయన జరుగుమల్లిలోని వెలుగు కార్యాలయంలో ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. అర్హత ఉండి, నిజమైన అవసరాల్లో ఉన్న పేద మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోలేకపోతున్నారని చెప్పారు. రుణాల రికవరీకి స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. జిల్లాలోనే స్త్రీనిధి రుణాల మొండి బకాయిల్లో జరుగుమల్లి ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. ఒక కోటి 9 లక్షల రూపాయలు రికవరీ కావాల్సి ఉందన్నారు. బకాయిలు జమ చేయకుండా వాడుకున్న వారిని గుర్తించి పది రోజులు గడువు ఇస్తున్నామని, అప్పటికీ కట్టకపోతే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రుణాలు రికవరీ చేస్తామని ఆయన చెప్పారు.

మాదక ద్రవ్య రహిత జిల్లాగా చేయడమే లక్ష్యం

● ఎస్పీ దామోదర్

● ఒంగోలు రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

ఒంగోలు క్రైమ్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలరహిత జిల్లాగా చేయడమే లక్ష్యమని ఎస్పీ దామోదర్ పేర్కొన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా అడ్డుకునేందుకునేందుకు గురువారం పోలీసులు, ఈగిల్ టీమ్, ఆర్పీఎఫ్, జీఆర్పీ అధికారులతో కలిసి ఎస్పీ దామోదర్ ఒంగోలు రైల్వేస్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఒంగోలు నుంచి చెన్నై వైపు ముప్పై కిలోమీటర్లు వరకు రైలులో ప్రయాణించిన పోలీసులు అనుమానాస్పద వ్యక్తులను, వారి బ్యాగులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాలు ఎరగా వేసి యువత భవిష్యత్‌తో ఆడుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాను మాదకద్రవ్య రహితంగా చేయడమే లక్ష్యమని, అందుకోసం పోలీసులు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు. యువతపై మాదక ద్రవ్యాల ప్రభావం లేకుండా ఉండేందుకు ప్రతి కాలేజి, పాఠశాలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మత్తుపదార్థాలు, గంజాయి సరఫరా చేస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఎవరికైనా డ్రగ్స్‌పై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 1972 లేదా 112 లేదా వాట్సాప్ నెంబరు 9121102266కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ కేవీ. రాఘవేంద్ర, మహిళా పీఎస్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, వన్‌టౌన్ సీఐ నాగరాజు, టూటౌన్ సీఐ శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయకృష్ణ, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ మౌలాషరీఫ్, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కొండయ్య పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్పీ దామోదర్

ఆంధ్రజ్యోతి ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం ప్రతిరోజు క్లాసిఫైడ్స్

లేడీస్ స్టాఫ్ కావలెను

ఒంగోలు ప్రముఖ ఫర్నీచర్ షాప్‌లో పనిచేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను. వయస్సు 18 నుండి 35 లోపు వారు Q : 10th/Inter, జీతం : 12,000/- ఇవ్వబడును. సంప్రదించండి సెల్: 9030590855
AJO-240764

అద్దెకు ఇవ్వబడును

ఒంగోలు ఉడ్ కాంప్లెక్స్ నందు మెయిన్ రోడ్ ఫేసింగ్‌లో కల 3000 Sft ఆఫీస్ స్పేస్ / గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. వెంటనే సంప్రదించండి. సెల్: 8085959052.
AJO-240763

PLOT FOR SALE

ఒంగోలు కార్పొరేషన్ బోర్డర్‌లో రింగురోడ్డు సమీపంలో నివాస గృహాలు మధ్య మంగమూరులో ఇండ్ల స్థలాలు అమ్మబడును. తక్కువ ధరలకే ఇల్లు కట్టించి ఇవ్వబడును. సెల్: 9493521896.
AJO-211479

ఉద్యోగ అవకాశాలు

మంచి ఆహారము, ఆరోగ్యము, సిరిధాన్యములతో తయారు చేసిన ఆహారవస్తువులు, దోస మిక్స్, హెల్త్ మిక్స్, మిల్లెట్ బిస్కెట్స్, కొర్రలడ్డు, వీట్ గ్రాస్ బిస్కెట్స్, కరివేపాకు, మురుగులు మొదలైన ఆహార వస్తువుల ప్రమోషన్ కోసం సంప్ర॥ మధురశ్రీ, ఒంగోలు, సెల్: 8919154522
AJO-233083

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఇప్పుడు మీ ఆత్మీయులకు, ప్రకటనల ద్వారా మరింత చేరువకండి.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ, షష్టిపూర్తి, ఉద్యోగ, వ్యాపార, లీగల్ ప్రకటనలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥

ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411484

రుద్రవరంలో మహిళకు కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

చీమకుర్తిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న శ్రేణులు

కొప్పోలురోడ్డులోని ఇందిరకాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

'సూపర్ సిక్స్'తో ప్రతి ఇంట్లో సంతోషాలు

- ఎమ్మెల్యే దామచర్ల
- 3,4 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

ఒంగోలు కార్పొరేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లూ సంతోషంగా ఉంటుందని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. సుపరిపాలలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం నగరంలోని 3,4 డివిజన్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలతో మాట్లాడారు. స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న దామచర్ల సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు సాగుతోందన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలన చేసి, అన్ని వర్గాలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. పేదరికం లేని ఇల్లు చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజలకి ఇచ్చిన మాట కోసం రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. తమపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏడాదిలోపు ఒంగోలు నగరం రూపురేఖలు మార్చి మరింత అభివృద్ధి చేస్తామని దామచర్ల స్పష్టం చేశారు. ప్రస్తుతం గుర్తించిన సమస్యలు పరిష్కరించాలని కార్పొరేషన్ అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోతురాజు కాలువకు అనుసంధానమైన కచ్చా కాలువలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రతిరోజు కాలువల్లో పూడికతీత తీయాలని ఆదేశించారు. అలాగే ప్రజల కోరిక మేరకు నీటి సరఫరా సమయాన్ని పెంచాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, టీడీపీ నగర అధ్యక్షుడు బండారు మదన్, మాజీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, షేక్ కపిల్‌బాషా, కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎంఈ ఏసయ్య, డీఈ పద్మజ, ఏఈ అంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంగోలులో డ్రైనేజీ సమస్య పరిష్కారంపై సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

కబాడీపాలెం, క్లోపేటలో ..

ఎమ్మెల్యే దామచర్ల ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం కబాడీపాలెం, క్లోపేటలో నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ కపిల్ బాషా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నగర అభివృద్ధిని కరపత్రాల రూపంలో వివరించారు. కార్యక్రమంలో రమేష్, చావలి సుధీర్, మేరీ రత్నకుమారి, హగ్గయ్యరాజ్, క్లోపేట డివిజన్ అధ్యక్షుడు గంగవరపు సందీప్, గుర్రాల రాజ్‌విమల్, మాగులూరి ప్రేమ్‌కుమార్, బంగారం తదితరులు పాల్గొన్నారు.

ఇందిర కాలనీలో..

ఒంగోలు(రూరల్): ఒంగోలు నగరం కొప్పోలురోడ్డులో గల ఇందిరకాలనీలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ కొటారి నాగేశ్వరరావు, 9వ డివిజన్ అధ్యక్షుడు వడ్లమూడి మునీంద్ర, పరిశీలకులు పెద్దిరెడ్డి విజయభాస్కరరెడ్డి, చప్పిడి ప్రభావతి, నడిపినేని భాస్కర్, డి.చంద్రశేఖర్, ఎస్‌కే.మస్తాన్‌వలి, మందా డేవిడ్, పర్వతాల వెంకటేశ్వర్లు, కుర్రా వెంకటసుబ్బయ్య, టైలర్ మస్తాన్‌వలి, పుల్లారెడ్డి, జానీ, ఇశ్రాయల్, నాగూర్, కనుమూరి వెంకటేశ్వర్లు, సుబ్బారావు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలో ప్రజలు సుభిక్షం

- ఎమ్మెల్యే బీఎన్

సంతనూతలపాడు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందిస్తున్న సుపరిపాలనతో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి మండలంలోని రుద్రవరంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూకట్ల శరత్ పర్యవేక్షణలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఇంటింటికి పర్యటించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్నివిధాలుగా సర్వనాశనం చేసిందని ధ్వజమెత్తారు. చంద్రబాబు రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లు పునరుద్ధరించారని, మెగా డీఎస్సీ నిర్వహణ, ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, తదితర అంశాలు అమలు చేశారన్నారు. తొలుత ఎన్టీఆర్, మాజీ ఎంపీపీ కూకట్ల కోటయ్య విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, మండల ప్రధానకార్యదర్శి రావులపల్లి వెంకటసురేష్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు, ఆర్.అంకారావు పాల్గొన్నారు.

చీమకుర్తి పట్టణంలో..

చీమకుర్తి: చీమకుర్తి పట్టణంలోని పన్నెండు, పదమూడు వార్డుల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. టీడీపీ నాయకులు ఇంటింటా తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించే కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాట్రగడ్డ రమణయ్య, గొల్లపూడి సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, నర్రా నాగరాజు, మేదరమెట్ల సుబ్బారావు, బుజ్జి, శ్రీనివాసరావు, మోహనరావు, సాంబశివరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

జనసేన నేతల సంబరాలు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ట్రైలర్ విడుదల సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఒంగోలులోని రవిప్రియా మాల్‌లో గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రవిశంకర్ గ్రూపు అధినేత కంది రవిశంకర్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రేణులతో కలిసి భారీ కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో చిట్టెం ప్రసాద్, ముత్యాల కళ్యాణ్, బొందిల శ్రీదేవి, పిల్లి రాజేష్, పల్ల ప్రమీల, దండే అనిల్, కాసాని వాసు, టి.నాగేంద్ర, గోవింద్ కోమలి, మనోజ్‌రాయల్, సుంకర కళ్యాణి, తన్నీరు ఉష తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న రవిశంకర్, నాయకులు

పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు : ఆర్‌ఎం

ఒంగోలు(రూరల్), జూలై3(ఆంధ్రజ్యోతి): పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆర్‌ఎం శీలం రామారావు పేర్కొన్నారు. ఒంగోలు పొగాకు వేలంకేంద్రం-2లో గురువారం జరుగుతున్న వేలం ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎం మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం వ్యాపారులు కొనుగోలు చేస్తున్న పొగాకును మాత్రమే వేలానికి తీసుకురావాలన్నారు. గిట్టుబాటు ధరలు కల్పించేందుకు వ్యాపారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్లు చెప్పారు. అనంతరం రైతులు, నాయకులు ఆర్‌ఎం రామారావును సన్మానించారు. కార్యక్రమంలో నిర్వహణాధికారి జె.తులసి, వడ్డెళ్ల ప్రసాద్, డి.వెంకన్న, ఇంటూరు శ్రీను, కరణం పవన్, తుమ్మల శేషయ్య, వెంకారెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌ఎం రామారావును సత్కరిస్తున్న రైతులు

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

పొన్నలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పొన్నలూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మొక్కుబడిగా ముగిసింది. ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంపీడీవో పి.సుజాత, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు హాజరయ్యారు. గ్రామాల్లో పారిశుధ్యం సక్రమంగా లేదని, రాబోయే వర్షాకాలానికి ముందుగానే అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సభ్యులు కోరారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో రాము సూచించారు. అన్నదాత సుఖీభవ కింద అర్హులైన వారికి నగదు జమకాకపోతే తమ దృష్టికి తీసుకరావాలన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

సంతనూతలపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటం వద్ద వ్యాధులు దూరం అవుతాయని జడ్పీ సీఈవో చిరంజీవి తెలిపారు. గురువారం మండలంలోని పి.తక్కెళ్లపాడు, మద్దులూరులో పారిశుధ్య పనులు పరిశీలించారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాలని సిబ్బందికి సూచించారు. మురుగుకాలువలో పారుదల ఉండేలా పేరుకుపోయిన చెత్తను ఎప్పటికపుడు తొలగించాలన్నారు. అనంతరం చెత్తసంపద కేంద్రాన్ని పరిశీలించారు. దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో డి.సురేష్ బాబు, కార్యదర్శి శ్రీనివాసరావులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.శైలజ, నాయకుడు నువ్వల మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో చిరంజీవి

సైడు కాలువల్లో పూడికతీత

పొన్నలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పొన్నలూరులో సైడుకాలువల్లో పూడికతీత పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. పంచాయతీలోని మెయిన్‌రోడ్డుతో పాటు బీసీకాలనీ, ఎస్సీ కాలనీల్లోని అన్ని బజార్లలో 10 రోజుల నుంచి కాలువలను శుభ్రం చేస్తున్నారు. కొంతకాలంగా కాలువల్లో పూడిక తీయకపోవడంతో దోమల ఉత్పత్తితోపాటు దుర్వాసన వెదజల్లుతున్నాయి. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకవెళ్లడంతో పంచాయతీ కార్యదర్శి నారాయణ ఆధ్వర్యంలో పూడికతీత పనులు చేయిస్తున్నారు.

మురుగు కాలువల్లో పూడిక తీస్తున్న పారిశుధ్య కార్మికులు

ఓటుకు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలి

- ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ఒంగోలు కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటుకు ఆధార్‌నంబరును తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని ఆర్డీవో లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. అర్హత ఉన్నప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఒంగోలులోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం గుర్తింపు ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం దేశంలో ఏ పౌరుడికైనా ఒకచోట ఒక ఓటు మాత్రమే ఉండాలని నిబంధనలు చెప్తున్నాయన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా కొంత మంది రెండు, మూడు చోట్ల ఓట్లు కలిగి ఉన్నారని, అటువంటి ఓట్లను ఆధార్ అనుసంధానంతో తొలగిస్తామని చెప్పారు. రెండు ఓట్లు కలిగి ఉన్నవారు ఎక్కడైతే నివాసం ఉంటున్నారో అక్కడే తమ ఓటును కలిగి ఉండే విధంగా రాజకీయపార్టీలు కూడా సహకరించాలన్నారు. ఓటుకు ఆధార్ నంబరు అనుసంధానం చేసుకోని ఓట్లను తొలగిస్తామని పేర్కొన్నారు. ఒంగోలు నియోజకవర్గ ఓటర్ల జాబితా ఎటువంటి తప్పులు లేకుండా సరి చేస్తామన్నారు. 18 ఏళ్ళు నిండిన వారందరికి ఓటు హక్కుతో పాటు కొత్త పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు రాజకీయ పార్టీల నాయకులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లడంతో వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమావేశంలో తహసీల్దార్ మధుసూదనరావు, ఏపీసీ సుధాకరరావు, ఎన్నికల సెల్ డీటీ సలోమి, పద్మజనాయుడు, సాయి, దాసు, రాజకీయ పార్టీల ప్రతినిధులు స్వరూప్, క్రాంతికుమార్, గుర్రం సత్యనారాయణ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

వాడివేడిగా కొత్తపట్నం మండల సమావేశం

- సమస్యలపై ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు

కొత్తపట్నం, జూన్ 3(ఆంధ్రజ్యోతి): కొత్తపట్నం మండల సర్వసభ్య సమావేశం గురువారం వాడివేడిగా సాగింది. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షతన మండల సమావేశం సుదీర్ఘంగా సాగింది. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యశాఖ, డ్వామా, ట్రాన్స్‌కో శాఖలపై సమీక్ష జరుగుతున్న సమయంలో వాగ్వావాదం కూడా చోటు చేసుకుంది. మత్స్యశాఖ అధికారులు కె.పల్లెపాలెంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి తనకు కనీస సమాచారం కూడా ఇవ్వటం లేదంటూ సర్పంచ్ ఆనందరావు ప్రశ్నించారు. పనులు చేసేందుకు గ్రామ పంచాయతీ తీర్మానం తీసుకున్నారా అంటూ ఎంపీపీ అంజిరెడ్డి కూడా అధికారిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఎలా అంటూ పల్లెపాలెం ఎంపీటీసీ నరసింహారావు అనటంతో సర్పంచ్ ఆనందరావుకు మధ్య వాగ్వావాదం జరిగింది. ట్రాన్స్‌కో అధికారులపై కూడా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చింతల గ్రామం నల్లవాగు వద్ద మాజీ సైనికుని రొయ్యల చెరువులకు సంబంధించిన బకాయిలు మొత్తం చెల్లించినా కనెక్షన్ ఎందుకు ఇవ్వలేదంటూ అల్లూరు ఎంపీటీసీ ప్రశ్నించారు. ఈ విషయంతో హైకోర్టు తీర్పును కూడా లెక్కచేయటం లేదంటూ ఎంపీపీ ప్రశ్నించారు. రాజకీయ వత్తిడులకు తలొగ్గి కోర్టు ఆదేశాలను కూడా పాటించకపోతే ఇబ్బందిపడతారని ఆయన చెప్పారు. కొత్తపట్నం జగనన్న కాలనీ వాటర్ ట్యాంకుకు కరెంటు కనెక్షన్ లేకపోవటంతో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ వెంకటరావు అన్నారు. ఉపాధి హామీ అధికారులు రికార్డులు అన్ని తమ వద్ద ఉంచుకుని గ్రామ పంచాయతీలను డమ్మీలుగా చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీల అధికారాలను డ్వామా ఏపీఎం, ఎంపీడీవోలు తమ చేతుల్లో పెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఉపాధి హామీ పనుల ఎంపిక, రికార్డుల నిర్వహణ, పూర్తి వివరాలు పంచాయతీల కార్యాలయాల్లోనే జరగాల్సి ఉండగా అలా జరగటం లేదని వెంకటరావు అన్నారు. దీనిపై ఎంపీపీ కలుగు చేసుకుని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి కూలీలకు ఉచిత బీమా కల్పించటంలో డ్వామా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంపీటీసీ శాంతారావు, రూ.100 చెల్లిస్తే ఉచిత బీమా అమల్లోకి వస్తుందని చెప్పారు. తల్లికి వందనం అర్హులైన వారికి అందటం లేదని, సెంటు భూమి లేని వారికి కూడా ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉండటం, నాలుగు చక్రాల వాహనాలు ఉన్నట్లు తప్పుగా నమోదు కావడంతో అన్యాయం జరుగుతుందని శాంతారావు అధికారుల దృష్టికి తెచ్చారు. తల్లికి వందనంపై సభలో చర్చ ఎక్కువ సేపు సాగింది. సమావేశంలో జడ్పీటీసీ లక్ష్మీశారద, ఎంపీడీవో శ్రీకృష్ణ, తహసీల్దార్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అంజిరెడ్డి

నేడు ఈదుమూడిలో 'సుపరిపాలనకు తొలిఅడుగు'

- హాజరుకానున్నఎమ్మెల్యే బీఎన్

నాగులుప్పలపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం ఈదుమూడిలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జరుగుందని టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్‌కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకొన్న సందర్భంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల పరిధిలోని పార్టీ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులతో ఉప్పుగుండూరులో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ గ్రామాల్లో పర్యటించి కూటమి ప్రభుత్వ సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరిస్తారని చెప్పారు. శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన మనోజ్‌కుమార్‌ను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, నాయకులు గుమ్మడి సాయిబాబా, కాట్రగడ్డ చంద్రబాబు, తెలగతోటి జాన్సన్, తిరుమలశెట్టి శ్రీను, ఏడుగుండ్ల వెంకటేశ్వరరావు, లంబు నాగేశ్వరరావు, ముద్దన రవి, ముగమూరి మధుబాబు, వలేటి రంగ, మసిముక్కు భాస్కర్ పాల్గొన్నారు.

మనోజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

పారిశుధ్య పనుల పరిశీలన

ఒంగోలు(రూరల్): సర్వేరెడ్డిపాలెం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను గురువారం ఎంపీడీవో రాజశేఖర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ రోడ్లపై, సైడుకాలువల్లో చెత్తాచెదారం వేయవద్దని, చెత్తబండిలోనే వేయాలని సూచించారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎ.బాలచెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో రాజశేఖర్‌రావు

మాగుంటతో సత్య భేటీ

ఒంగోలు కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో గురువారం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు. అదే విధంగా ఐటీసీ అధికారులు రాజ్ దొర్రై కూడా ఎంపీ మాగుంటను కలిసి పలు అంశాలపై మాట్లాడారు. కాగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, నాయకులు మాగుంటను కలిశారు.

ఎంపీ మాగుంటతో మాట్లాడుతున్న దామచర్ల సత్య

ఒంగోలు పొగాకు వేలం కేంద్రం షెడ్యూల్

ఒంగోలు(రూరల్), జూలై3(ఆంధ్రజ్యోతి): ఒంగోలు పొగాకు వేలం కేంద్రం-2లో వేలానికి సంబంధించిన షెడ్యూల్‌ను గురువారం నిర్వహణాధికారి జె.తులసి ప్రకటించారు. బేళ్లను 150 కేజీలలోపు ఉండేవిధంగా చూడాలన్నారు. ఈనెల5వ తేదీన పోతవరం, వెంగముక్కపాలెం, సర్వేరెడ్డిపాలెం, కె.మామిడిపాలెం, యరజర్ల, చెరువుకొమ్ముపాలెం, 7న ఒంగోలు, గుత్తికొండవారిపాలెం, అనుబ్రోలు వారిపాలెం, కేశినేనివారిపాలెం, ప్రాసంగులపాడు, ఉప్పుగుండూరు, చదలవాడ, కొప్పోలు, సూరారెడ్డిపాలెం, 8న అమ్మనబ్రోలు, చవటపాలెం, రాపర్ల, మాచవరం, 9న నాగులుప్పలపాడు, ఒమ్మెవరం, ఓబన్నపాలెం, మండవవారిపాలెం, ముక్తినూతలపాడు గ్రామాల రైతులు తమకు కేటాయించిన తేదీల్లో పొగాకు బేళ్లను వేలానికి తీసుకు రావాలని ఆమె కోరారు.

ఎంపీడీవో జ్యోతి బాధ్యతల స్వీకరణ

మద్దిపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మద్దిపాడు ఎంపీడీవోగా వి.జ్యోతి గురువారం తిరిగి బాధ్యతలు చేపట్టారు. గత కొంతకాలంగా ఆమె దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. ఇప్పటివరకు బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసప్రసాద్ గురువారం జ్యోతికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు పునరుద్ధరణ చేసి పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

మద్దిపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆటో, మోటార్‌సైకిల్ ఢీకొని మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన త్రోవగుంటలోని ఆటోనగర్ వద్ద గురువారం జరిగింది. ఒంగోలు నుంచి చీరాల రోడ్డుకు వెళుతుండగా మోటార్‌సైకిల్‌ను, ఆటో బ్రేక్ ఫెయిల్ అయ్యి ఢీకొంది. దీంతో మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న పి.మేరీకుమారికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మద్దిపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మద్దిపాడులోని కడియాల యానాదయ్య జూనియర్ కళాశాలలో గురువారం స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ ఆనంద్‌మోహన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 85 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. రక్తహీనత ఉన్న విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, వెంకటరెడ్డి, రజిత, పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించాలి

చీమకుర్తి, జూలై3 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణం లీజులు పొందినవారు నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ సుకన్య హెచ్చరించారు. చీమకుర్తిలోని ఎక్సైజ్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలో ఉన్న 18మంది మద్యం షాపుల లైసెన్స్‌దారులతో గురువారం సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సీఐ సుకన్య మాట్లాడుతూ దుకాణదారులు ఆరోవిడత కట్టాల్సిన లైసెన్స్ ఫీజును తక్షణమే చెల్లించాలన్నారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయాల్లోనే నిర్వహించాలని చెప్పారు. ఎంఆర్‌పీ ధరలకే మద్యాన్ని విక్రయించాలన్నారు. తదుపరి మర్రిచెట్లపాలెంలోని మద్యం దుకాణాలను తనిఖీ చేశారు.

లైసెన్స్‌దారులతో మాట్లాడుతున్న సీఐ సుకన్య

విద్యాసామగ్రి అందజేత

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను అందజేసిన దాతలు

నాగులుప్పలపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉప్పుగుండూరులోని పలు పాఠశాలల విద్యార్థులకు కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం విద్యాసామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు కనగాల రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు కాట్రగడ్డ చంద్రబాబు, పావులూరి రామారావు, బెల్లం సుబ్బారావు, గుమ్మడి సతీష్, గుమ్మడి చిన్న, గోగినేని శేషగిరి, తెలగతోటి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

'సీవీఎన్' అభివృద్ధికి సహకారం : ఎంపీ మాగుంట

ఒంగోలు కల్చరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): సీవీఎన్ రీడింగ్ రూమ్, క్లబ్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. సీవీఎన్ రీడింగ్ రూము పాలకవర్గం ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఇటీవల పీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె.సీతారామయ్యకు సత్కార సభ ఈదుపల్లి గురునాథరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై కె.సీతారామయ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కోడూరి రాధాకృష్ణ, రామిరెడ్డి నితిన్‌రెడ్డి, తోట సాయినవీన్, ఆరిగ వీరప్రతాప్, కరేటి కిరణ్‌బాబు, చక్కా రామకృష్ణారావు, జల్లిపల్లి పూర్ణచంద్రరావు, క్లబ్ మేనేజర్ బి.శివారెడ్డి, కుర్రా ప్రసాద్‌బాబు, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, మిడసల మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ మాగుంట, పక్కన సీతారామయ్య

సింగరాయకొండ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా పుల్లారావు

సింగరాయకొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సింగరాయకొండ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా పొన్నలూరు తహసీల్దార్ పుల్లారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన టి.రవి కొన్ని రోజుల క్రితం బదిలీపై వెళ్లారు. ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన పుల్లారావుకు రెవెన్యూ కార్యాలయం సిబ్బంది, వీఆర్వోలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కిల్కారి సేవలపై అవగాహన కల్పించాలి

సంతనూతలపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): కిల్కారి సేవలు గర్భిణులకు, బాలింతలకు ఎంతో ప్రయోజనమని కిల్కారి ప్రోగ్రాం అధికారి రాజు పేర్కొన్నారు. గురువారం సంతనూతలపాడు పీహెచ్‌సీలో ఆయన మాట్లాడుతూ కిల్కారి కాల్ ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్య సమాచారం అందుతుందన్నారు. ఈ కిల్కారి కాల్స్ గర్భిణి 4వ నెల మొదలుకుని పుట్టిన బిడ్డ సంవత్సరం పూర్తయ్యే వరకు వస్తాయన్నారు. కార్యక్రమంలో వైద్యులు నాగరాజు, సీహెచ్‌వో మాధవరావు, జిల్లా ఆశ నోడల్ అధికారి రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ర్యాలీ

కొండపి, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (1104) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం కొండపిలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక సబ్‌స్టేషన్ ఎదుట యూనియన్ జెండాను ఆవిష్కరించి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన కొండపి లైన్ ఇన్‌స్పెక్టర్ మోటుపల్లి వెంకటేశ్వర్లును సన్మానించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు, కందుకూరు డివిజన్ అధ్యక్షుడు రాచగర్ల సంజీవరావు, కార్యదర్శి డి.మనోహర్, డిస్కం కార్యదర్శి నందిగామశర్మ, ప్రాంతీయ అధ్యక్షుడు హరికృష్ణ, సింగరాయకొండ డీఈఈ యుగంధర్, నాయకులు టి.జాన్సన్, ఎన్.జయకర్, ఏవీ.ప్రతాప్, బి.సురేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

రేపు రథోత్సవం

గిద్దలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈనెల 5వ తేదీ శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ సూరె అనంతరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని టీవీఎస్ షోరూం సెంటర్ నుంచి రథాయాత్ర ప్రారంభమవుతుందని, ప్రధాన వీధుల మీదుగా సాగుతుందన్నారు. సనాతన ధర్మాల గురించి రథయాత్రలో తెలియజేస్తారని, ప్రజలందరూ రథయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైభవంగా ఆషాడ పూజలు

గిద్దలూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కాళికాంబ దేవాలయంలో ఆషాడమాస పూజలు వైభవంగా జరిగాయి. వాసవీ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కాళికాంబ అమ్మ వారికి ఒడి బియ్యం పోసే కార్యక్రమాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు బాదం పుష్ప, కమిటీ ప్రతినిధులు కాళికాంబ దేవస్థాన ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు సామూహిక కుంకుమ పూజలు

ఆషాడ పూజలలో భాగంగా పట్టణంలోని పాత బద్వేల్ రోడ్డులోని సీతారామస్వామి దేవస్థానం ఆవరణలో శుక్రవారం ఉదయం 10గంటలకు సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ ప్రతినిధులు తెలిపారు. మహిళా మండలి ఆధ్వర్యంలో సీతాదేవి మాతకు ఒడిబియ్యం, అనంతరం కుంకుమ పూజ కార్యక్రమాలు ఉంటాయని, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజ్ఞప్తి చేశారు.

సచివాలయంలో సమస్యలు

- వసతులు లేక ఇబ్బంది పడుతున్న మహిళా సిబ్బంది
- నీరులేక వినియోగంలోలేని మరుగుదొడ్లు

చిందరవందరగా ఉన్న సర్పంచ్ గది

ఎర్రగొండపాలెం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామ, వార్డు సచివాలయం అంటే ప్రజలకు సేవలందించే కార్యాలయం. అలాంటి కార్యాలయమే సమస్యలతో సతమతమవుతోంది. ఆఫీస్‌లో చిందర వందరగా ఉండడంతో పాటు పాత భవనంలా దర్శనమిస్తోంది. ప్రారంభానికే నోచుకోకముందే శిథిలావస్థకు చేరిన పరిస్థితి కనిపిస్తోంది. ఎక్కడి సామగ్రి అక్కడే ఉండడం, గోడల్లో నెర్రలు ఇవ్వడం, వర్షం పడితే కారడం లాంటి సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా సచివాలయంలో నీటి సమస్య ఉంది. దీంతో మహిళా సిబ్బంది పలు రకాల ఇబ్బందులు పడుతున్నట్లు చెప్తున్నారు. ఎర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలంలోని గ్రామ వార్డు సచివాలయ పరిస్థితి ఇది. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయ వ్యవస్థ అంటూ దానిని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేకపోయింది. కొన్నిచోట్ల భవనాలు కట్టకపోగా మరికొన్ని చోట్ల కట్టిన కార్యాలయాల్లో వసతులు లేవు. సుమారు రూ.40లక్షలతో ఇక్కడ సచివాలయాన్ని నిర్మించారు. అయితే అక్కడి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రారంభించకుండానే సిబ్బంది అందులో విధులు నిర్వహిస్తున్నారు. పై అంతస్తు నిరుపయోగంగా ఉంది.

నీటి వసతి లేక.. మరుగుదొడ్లు నిరుపయోగం

సచివాలయంలో నీటి వసతి లేకపోవడంతో మరుగుదొడ్లు ఉపయోగంలో లేవు. దీంతో మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు సచివాలయం సిబ్బంది కూడా సరైన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా వసతులు కల్పించి, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా, సమస్య ఉన్న మాట వాస్తవమన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అందుబాటులో ఉండడం లేదు.

బ్లీచింగ్ తదితర సామగ్రితో నిండి ఉన్న గది

కనీసం బోర్డు కూడా లేని సచివాలయం

అవగాహన కల్పిస్తున్న అధికారులు

టీబీ వ్యాధిపై అవగాహన

కంభం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీవాసవీ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ రాము మాట్లాడుతూ టీబీ వ్యాధిపట్ల జాగ్రత్తగా ఉండాలని, లక్షణాలు ఉన్న వారు గల్ల పరీక్ష చేయించు కోవాలన్నారు. క్షయవ్యాధి లక్షణాలు, నిర్మూలన ఎలా చేయాలనే విషయాలపై టీబీ సూపర్‌వైజర్ బాబు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసరెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

కంభం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను రద్దు చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కె.ఎర్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కంభం మండల ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మండలంలోని జంగంగుంట్ల, లింగోజీపల్లి, ఎల్.కోట, రావిపాడు, హెచ్‌గూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయుల ఏపీజీఎల్ఐ, జడ్‌పీపీఎఫ్, సర్వీస్ రెగ్యులరైజేషన్, మెడికల్ బిల్స్ తదితర సమస్యల గురించి ఉపాధ్యాయుల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.సిద్ధిక్, మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు షఫి, అంకయ్య, అర్ధవీడు మండలశాఖ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ ఆర్.తిరుపతిరావు పాల్గొన్నారు.

10వరకు నట్టల నివారణ మందు పంపిణీ

రాచర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జీవాలకు ఈనెల 10వ తేదీ వరకు నట్టల నివారణ మందును పంపిణీ చేయనున్నట్లు పశు వైద్యాధికారి డీ హరిబాబు తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాచర్ల నుంచి ఆరవీటికోట వరకు దాదాపు 37వేల జీవాలకు మందు పంపిణీ చేశామని ఇంకా ఎవరైనా పశు పోషకులు అవసరమైతే పొందాలన్నారు. ఒక్క రాచర్లలోనే 7500జీవాలకు మందును అందించామన్నారు. నీలి నాలుక వ్యాధికి మందు ఇస్తున్నామని, ఇప్పటికి 25వేల డోసులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

మొహర్రంకు ఏర్పాట్లు

కొమరోలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కొమరోలు ప్రభుత్వ పీర్ల చావిడిలో ఈనెల 4నుంచి 7వరకు మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముజావర్లు ఏర్పాట్లు చేశారు. పెద్ద, చిన్న పీర్లచావిడిలోని పీర్లు గ్రామోత్సవంలో పాల్గొంటాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొనున్నారు.

గ్రామాల్లో పోలీసుల తనిఖీలు

రాచర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఐ పీ కోటేశ్వరరావు సిబ్బందితో మండలంలోని పలు గ్రామాల్లో గురువారం తనిఖీలు నిర్వహించారు. ఒద్దులవాగుపల్లి, మేడంవారిపల్లి, అనుములవీడు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ఆయా గ్రామాల ప్రజలతో ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఎదురైనా, ఎవరి ద్వారా అయినా ఇబ్బందులు కలిగినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. మట్కా జూదం, అక్రమ మద్యం తయారీ విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రోడ్డుపై పడి ఉన్న మృతదేహం

త్రిపురాంతకం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఎదురుగా వస్తున్న రెండు వాహనాలను తప్పించుకునే క్రమంలో ప్రమాదం చోటుచేసుకుని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలం పరిధిలోని రాజుపాలెం జాతీయరహదారిపై బుధవారం రాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో మార్కాపురం మండలం నాయుడుపల్లికి చెందిన కాయకాకుల రాము (30) అక్కడికక్కడే మృతి చెందాడు. మార్కాపురం నుంచి నరసరావుపేటకు పాలవాహనాన్ని మరో నాలుగుచక్రాల ఆటోకు కట్టుకుని రాము, అతని స్నేహితుడు ఖాశిం కలిసి తీసుకువెళ్తున్నారు. రాజుపాలెం వద్దకు రాగానే ఎదురుగా ఒకేసారి రెండు వాహనాలు వేగంగా వచ్చాయి. వాటిని తప్పించే క్రమంలో లారీ ఆటోను ఢీకొట్టింది. అందులో ఉన్న రాము కింద పడిపోయి అక్కడికక్కడే చనిపోగా మరోవ్యక్తి ఖాశింకు స్వల్ప గాయాలు కావడంతో మార్కాపురం వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివబసవరాజు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కొమరోలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన స్థానిక పాత ఆంధ్రా బ్యాంక్ సమీపంలో గురువారం జరిగింది. అందిన వివరాల మేరకు గిద్దలూరుకు చెందిన శ్రీనివాసులు పనిమీద కొమరోలుకు వచ్చారు. పని ముగించుకుని గిద్దలూరుకు వెళ్తుండగా పాత ఆంధ్రాబ్యాంక్ సమీపంలో ఎదురు ఎదురుగా రెండు మోటార్ సైకిల్స్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శ్రీనివాసులు కాలికి, చేతులకు గాయాలు కావడంతో ఆయన్ని గిద్దలూరు వైద్యశాలకు తరలించారు.

మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

రాచర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని గిద్దలూరు ఎక్సైజ్ సీఐ జయరావు అన్నారు. మండల కేంద్రమైన రాచర్లలోని వెంకటేశ్వర, ఓబులేశ్వరి మద్యం షాపులను గురువారం ఆయన తనిఖీ చేశారు. మద్యం స్టాక్ వివరాలు తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం విక్రయించాలని, షాపు నిర్వాహకులకు తెలిపారు. స్టాక్ వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టాక్ వివరాలను పరిశీలిస్తున్న ఎక్సైజ్ సీఐ జయరావు

నర్సరీ రికార్డులు పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారి శ్వేత

నర్సరీలో నాణ్యమైన నారు పెంచాలి

రాచర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నర్సరీ యజమానులు నాణ్యమైన నారు పెంచాలని ఉద్యాన శాఖ అధికారి శ్వేత అన్నారు. మండల కేంద్రమైన రాచర్లలోని నర్సరీలను గురువారం ఆమె తనిఖీ చేశారు. నారు పెరుగుదల సమయంలో రెండు లేదా మూడుసార్లు 19 19 19 సూక్ష్మపోషకాలను పిచికారీ చేయాలని అన్నారు. తెగులు చీడలు లేని నాణ్యత కలిగిన ఆరోగ్యకరమైన నారును ఉత్పత్తి చేయడమే నర్సరీ చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ట్రేలు నింపే ముందు కిలో వేపపిండి, కిలో ట్రైకోడెర్మా, 300కిలోల కోకో పోసి కలుపుకోవాలన్నారు. నారును ప్రధాన పొలంలో నాటే వారం ముందు నుంచి క్రమేపీ నీటి తడులు తగ్గిస్తే మొక్కలు దృఢంగా పెరుగుతాయని తెలిపారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

రాచర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పరిశుభ్రత పాటించడం వలన వ్యాధులను దూరం చేసుకోవచ్చని వైద్యశాఖ గిద్దలూరు సబ్ యూనిట్ అధికారి జీ వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ డెంగీ మాసోత్సవంలో భాగంగా మండలంలోని అనుములవీడు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాధులపై అవగాహన కల్పించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. మనం శుభ్రంగా ఉంటూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మహమ్మద్ రఫి, వైద్యసిబ్బంది వై రంగనాయకులు, ఎం ప్రసాద్, బి శ్రీనివాసులు, హుసేనమ్మ, ఆశవర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యావనరుల కేంద్రానికి ఇన్వర్టర్ బహూకరణ

ఇన్వర్టర్‌ను బహూకరిస్తున్న ఉపాధ్యాయులు

ఎర్రగొండపాలెం, జులై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలో 2016 నుంచి ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఇతర డివిజన్‌లకు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు గురువారం విద్యావనరుల కేంద్రానికి 30వేల విలువైన ఇన్వర్టర్‌ను బహూకరించారు. ఈ మేరకు ఎంఈవో ఆంజనేయులుకు ఇన్వర్టర్‌ను అందజేశారు. కార్యక్రమంలో దుర్గా ప్రసాద్, మేకల శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, వెంకటరెడ్డి, భానుప్రకాష్, నాగరాజు నాయక్, శ్రీకిషోర్, సాయి నితీష్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు. బదిలీపై వెళ్తున్న వారిని ఎంఈవోలు ఆంజనేయులు, మల్లునాయక్, ఉపాధ్యాయులు అభినందించారు.

అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి వెల్లడించాలి

మార్కాపురం వన్‌టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మార్కాపురం అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి వెల్లడించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ గురువారం ప్రకటనలో తెలిపారు. దశాబ్దాల నుంచి వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో అనేక సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. పవన్ కల్యాణ్ ఈ ప్రాంత అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి తెలపాలన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేవిధంగా చొరవ చూపి నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ విడుదల చేయాలన్నారు.

వైభవంగా వారాహి నవరాత్రులు

మార్కాపురం వన్‌టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో వారాహి నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వేలూరి ఆంజనేయశర్మ, వరుణ్ తేజ శర్మ జగదాంబ మాత మూలవిరాట్‌కు అభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం జగదాంబ మాత ఉత్సవమూర్తికి ఎనిమిదో రోజు వార్తాలి వారాహి అలంకారం నిర్వహించి పూజలు చేశారు.

ముగిసిన బాబా జీవిత చరిత్ర అఖండ పారాయణం

మార్కాపురం వన్‌టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గురు పౌర్ణమి పర్వదినాలు సందర్భంగా నెహ్రూ బజార్‌లోని షిరిడీ సాయిబాబా మందిరంలో బాబా జీవిత చరిత్ర అఖండ పారాయణం గురువారం ముగిసింది. సుమారు 600 మంది భక్తులు జూన్ 26 నుంచి జూలై 2వ తేదీ వరకు రాత్రింబవళ్లు అఖండ పారాయణం చేశారు. ముగింపు సందర్భంగా గురువారం భక్తులందరితో మందిర కార్యదర్శి గోపాలుని హరిహరరావు పులస్థితి నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో మందిర అధ్యక్షుడు పేరం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గోపి, సహాయ కార్యదర్శులు హరి, పవన్, కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

విధ్వంస పాలన దాటి.. అభివృద్ధి వైపు అడుగులు

తిమ్మాపురంలో పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

అందిన పథకాలపై లబ్ధిదారుల అభిప్రాయాన్ని తెలుసుకుంటున్న ఎరిక్షన్‌బాబు

- చేసిన మేలు గుర్తించండి
- వైసీపీ మాయలో మళ్లీ పడొద్దు
- ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, ఎరిక్షన్‌బాబు

గిద్దలూరు టౌన్/త్రిపురాంతకం/పెద్ద దోర్నాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గత ఐదేళ్ల విధ్వంసపాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు అభివృద్ధి వైపు అడుగులు పడేలా చేస్తున్నారని అందులో భాగంగానే సుపరిపాలనలో తొలి అడుగు అని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి అన్నారు. చేసిన మంచిని గుర్తించి, వైసీపీ మాయలో పడవద్దని ప్రజలకు సూచించారు.

గిద్దలూరు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గురువారం అశోక్‌రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందచేశారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఏడాదికాలంలో పింఛన్‌ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్దరణ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసిందన్నారు. గడిచిన వైసీపీ ప్రభుత్వ హయాంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేసింది లేదన్నారు. నియోజకవర్గంలో గ్రామాల వార్డులలో డ్రైన్లు, తాగునీటి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గ్రామసర్పంచ్ పసుపుల మల్లేశ్వరరావు, జడ్పిటీసి బుడత మధుసూదన్, టీడీపీ నాయకులు బైలడుగు బాలయ్య, పెద్దయ్య పాల్గొన్నారు.

త్రిపురాంతకం: మండలంలోని నడిగడ్డ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, పార్టీ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మంచౌదరికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. గడచిన ఐదేళ్లు అభివృద్ధికి తావులేకుండా వైసీపీ పాకులు దోచుకోవడమే పరమావధిగా పెట్టుకున్నదని అన్నారు. నడిగడ్డ రోడ్డు చూస్తేనే ఇక్కడ అభివృద్ధి ఎంత మేర జరిగిందో తెలుస్తుందని చెప్పారు. గడచిన ఐదేళ్లు ఇక్కడ మంత్రిగా ఉన్న ఆదిమూలపు సురేష్ జగన్ తరువాత తానే అన్నట్టు చెప్పుకోవడమే తప్ప గ్రామాల్లో తట్టెడు మట్టిపోసిన పాపాన పోలేదన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాల్లో వేసిన సిమెంట్ రోడ్లు, గుంతలు పూడ్చడం, తారురోడ్ల నిర్మాణం చూసి ఏ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టిందో ప్రజలే నిర్ణయించాలని చెప్పారు. త్వరలో కోటి రూపాయలకు పైగా నిధులతో నడిగడ్డ రోడ్డు పనులు ప్రారంభించడంతోపాటు నడిగడ్డ గురిజేపల్లి రోడ్డును కూడా నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. కార్యక్రమానికి హాజరైన పార్టీ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ దోపిడీ సొముతో మళ్లీ ప్రజల్లోకి రావచ్చని వైసీపీ నేతలు భావిస్తున్నారని చెప్పారు. అనంతరం గ్రామం లో గృహాలను సందర్శించి వారికి జరిగిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ మేకల వలరాజు, పార్టీ నాయకులు ఆళ్ల నాసర రెడ్డి, చలమయ్య, ఏడుకొండలు, మోటకట్ల శ్రీనివాసరెడ్డి, వెంకటనారాయణ, కోటేశ్వరరావు, గ్రామ నాయకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. 8వ వార్డులో టీడీపీ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ ఒంగోలు పార్లమెంటు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ మాబు, దొడ్డా శేసాద్రి, ఈదర మల్లయ్య, చంటి, షేక్ సమ్మద్ బాషా, దేసు నాగేంద్రబాబు, చల్లా వెంకటేశ్వర్లు, కే శ్రీనివాసులు, కే సుబ్బారెడ్డి, షేక్ మంజూర్ బాషా, షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

దోర్నాలలో పథకాలను వివరిస్తున్న నాయకులు

మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

తుమ్మలచెరువు దర్గాలో కొలువు దీరిన పీర్లు

తర్లుపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మతసామరస్యానికి ప్రతీకగా మొహర్రంను మండలంలోని తుమ్మలచెరువులో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. తుమ్మలచెరువు దర్గాలోని ఖాశిం స్వామి వార్లకు పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలం కరించారు. గురువారం చిన్న సరిగెత్ కార్యక్రమం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. స్వామి వార్లకు భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్ధరాత్రి జరుగు చిన్న సరిగెత్ కార్యక్రమానికి చుట్ట పక్కల గ్రామాల నుంచి వేలాదిగా తరలి వస్తున్నారు. అగ్నికి ఆహుతిగా భక్తులు క్వింటాల కొద్ది కొబ్బరి చిప్పలను గుండంలో వేస్తారు. ఇక్కడికి ఎక్కువగా ఆరోగ్యం లేక బాగోలేని వారు, సంతానం కలగని వారు మొక్కుబడులు చెల్లించుకునేందుకు వస్తారు. ఈనెల 6న జరుగు పెద్ద సరిగెత్ కార్యక్రమాన్ని తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి తరలివస్తారు. పెద్ద సరిగెత్ కార్యక్రమానికి సుమారు 70 వేల వరకు వచ్చే అవకాశం ఉందని ముజావర్లు తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. చిన్న సరిగెత్ సందర్భంగా తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మహాసభలకు నిధుల సేకరణ

ఎర్రగొండపాలెం, జులై 3 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ రాష్ట మహాసభలు ఒంగోలులో జరుగుతున్న నేపథ్యంలో గురువారం ఎర్రగొండపాలెం సీపీఐ కార్యాలయంలో నిధులు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఐ రాష్ట్రకార్యదర్శి కేవీవీ ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు డీ శ్రీనివాసులు, కేవీ కిష్టగౌడ్, బాణాల రామయ్య, టీసీహెచ్ చెన్నయ్య, మన్నె సాంబశివరావు పాల్గొన్నారు.

నిధిని వసూలు చేస్తున్న నాయకులు

దర్శిలోని ఎల్‌పీ రోడ్డులో ఏర్పాటుచేసిన నూతన విద్యుత్ స్తంభాలు

నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

దర్శి, జూలై 3(ఆంధ్రజ్యోతి): దర్శి పట్టణంలో విరిగిపోయిన స్తంభాల స్థానంలో విద్యుత్ శాఖ అధికారులు కొత్తవి ఏర్పాటు చేశారు. ప్రమాదకరంగా కాలంచెల్లిన విద్యుత్ స్తంభాలు శీర్షికన ఈనెల 1న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దర్శి పట్టణంలోని ఎల్‌పీ రోడ్డులో ఎంతోకాలంగా విరిగిన పాత విద్యుత్ స్తంభానికి అతుకులు వేసి కరెంట్ సరఫరా చేస్తున్నారు. వీటివల్ల ప్రమాదాలు పొంచిఉన్నాయంటూ ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో అధికారులు తక్షణమే స్పందించి నూతన స్తంభాలు వేయటంతో ఆప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల్లో ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠినచర్యలు

ముండ్లమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె.కమలాకర్ హెచ్చరించారు. గురువారం కెల్లంపల్లి పంచాయతీ పరిధిలోని పలుకురాళ్ళ తండా, నంద మూరి నగర్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడారు. గ్రామాల్లో చిన్నచిన్న విషయాలకు గొడవలు పడి ఇతరులకు భంగం కలిగించవద్దన్నారు. గ్రామాల్లో ఎవరైనా గొడవలకు పాల్పడుతుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామాల్లో సం చరిస్తుంటే తమకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బి.పవన్ కుమార్, సిబ్బంది వెంకట నారాయణ, ప్రేమనిధి, మహేష్ పాల్గొన్నారు.

మద్యం అక్రమ అమ్మకాలపై తనిఖీలు

దొనకొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): మద్యం అక్రమ అమ్మకాలను నిరోధించటంలో భాగంగా దర్శి ఎక్సైజ్ సీఐ కె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం మండలంలో బెల్ట్‌షాపులపై తనిఖీలు నిర్వహించారు. ఇండ్లచెరువు గ్రామానికి చెందిన కూరేటి శ్రీనివాసులు అక్రమంగా పది మద్యం సీసాలు కలిగిఉన్నారు. మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐ వీఆర్ సత్యనారాయణరావు, సిబ్బంది ఖాశిం పీరా, శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

టీడీపీ నేత పేరయ్య మృతి

పామూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన పచ్చవ చిన పేరయ్య (72) పామూరులోని తన స్వగృహంలో గురువారం

చినపేరయ్య (ఫైల్)

మృతిచెందారు. ఆయనకు భార్య, జయమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి పేరయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళుర్పించిన వారిలో ఇరిగినేని రవీంద్రబాబు, గుర్రం వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమీర్‌బాబు, తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని నిషేధించాలి

పామూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి క్లాత్ సంచులను ఉపయోగిస్తూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని మానవతా సంస్థ అధ్యక్షుడు ఎం.ముసలయ్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సీఎస్‌పురం బస్టాండ్‌లో గల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా క్లాత్ బ్యాగులను పలువురికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తోట రమేష్, వి.వెంకటేశ్వరరెడ్డి, పి.తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు సహకరించాలి

కురిచేడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో భూ యజమానులు కౌలు రైతులు కార్డులు పొందేందుకు సహకరించాలని తహసీల్దార్ రజనీకుమారి పేర్కొన్నారు. దళిత బహుజన రీసోర్స్ సెంటర్ దర్శి ఏరియా కోఆర్డినేటర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన పంట సాగుదారుల చట్టంపై ప్రచారోద్యమ కార్యక్రమాన్ని గురువారం తహసీల్దార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలుదారులకు 11 నెలలు పంటకు మాత్రమే అధికారం ఉంటుందని, భూమి మీద కాదన్నారు. మండలంలోని అలవలపాడు, ప్రతిజ్ఞపురి కాలనీ, వీవై కాలనీ, బయ్యవరం గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు.

నాణ్యతా ప్రమాణాలతో.. ఆధునికీకరణ పనులు

» ఎన్‌ఎస్‌పీ ఎస్‌ఈ వరలక్ష్మి ఆదేశం

అయోధ్య నగర్ - ఈదర సాగర్ కాలువపై ఉన్న బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎన్‌ఎస్‌పీ ఎస్‌ఈ వరలక్ష్మి, డీసీ చైర్మన్ శ్రీనివాసరావు

ముండ్లమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్టు పరిధిలోని మోదేపల్లి మేజరు పరిధిలో జరుగుతున్న కాలువల ఆధునీకరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎస్‌ఈ డి.వరలక్ష్మి ఆదేశించారు. గురువారం మండలంలోని మోదేపల్లి మేజరు పరిధిలోని మైనర్ కాలువల్లో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. అనంతరం మేజరు పరిధిలో గాంధీనగర్ వద్ద దెబ్బతిన్న బ్రిడ్జి, ఈదర- అయోధ్య నగర్ మధ్య దెబ్బతిన్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో దెబ్బతిన్న ఈ బ్రిడ్జిల స్థానంలో కొత్తవి నిర్మించనున్నట్టు చెప్పారు. వాహన చోదకులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూడాలన్నారు. అవసర మైతే బ్రిడ్జిల వద్ద సిగ్నల్ లైట్లు ఏర్పాటుచేయాలన్నారు. మేజరు పరిధిలో వేములబండ, కంభంపాడు, గాంధీనగర్, ఉమామహేశ్వర అగ్రహారం, ఈదర, మారెళ్ళ, మక్కెనవారిపాలెం, వేముల- 1, 2 మైనర్ కాలువల పనులను పరిశీలించారు. కాలువల ఆధునికీరణతో చివరి భూములకు నీరందుతుందని చెప్పారు.

కార్యక్రమంలో ఈఈ రామకృష్ణ, డీఈ పూర్ణచందు, డీసీ చైర్మన్ కంచుమాటి శ్రీనివాసరావు, జేఈలు క్రాంతికుమార్, ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పూర్ణయ్య, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

‘తల్లికి వందనం’తో కుటుంబానికి భరోసా

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం కుటుంబానికి భరోసా అని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలోని కుట్టు శిక్షణలో ఉన్న మహిళలతో కలిసి తల్లికి వందనం పథకం విజయవంతంగా తల్లులకు చేరిన సందర్భంగా గురువారం సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కేకును కట్ చేసి తల్లులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు తల్లికి వందనం పథకం కింద లక్షలాది మంది మహిళామణుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు తెలిపారు. అర్ధంతరంగా చదువులను ఆపివేసి ఇబ్బందులు పడుతున్న వారి కుటుంబాలలోని పిల్లలందరికి విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబు బాటలు వేశారన్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

విస్తారంగా మొక్కజొన్న సాగు

ముండ్లమూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొ న్న సాగుపై మొగ్గు చూపారు. గత ఏడాది ఎక్కువ మంది రైతులు మిర్చి సాగు చేశారు. దిగుబడులతో పాటు ధరలు రైతులు ఆశించిన స్థాయిలో లేకపోవటం నష్టాలు మూటగట్టుకున్నారు. దీంతో ఈఏడాది మొక్క జొన్న సాగుపై ఎక్కువమంది రైతులు ఆసక్తి చూపు తున్నారు. గత నెల రోజుల నుంచి కొందరు సాగు చేపట్టారు. వారం పది రోజుల నుంచి ఎక్కువ మంది రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు, వ్యవసాయ బోర్ల కింద మొక్కజొన్న సాగు చేపట్టారు. మండలంలో ఇప్పటికే నాలుగు వందల ఎకరాలకుపైగా సాగు చేశారు. మరో 1500 వందల ఎకరాల్లో సాగు చేసేందుకు భూములు సిద్ధం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల

పసుపుగల్లులో సాగవుతున్న మొక్కజొన్న పైరు

నుంచి మొక్కజొన్న సాగుచేసిన రైతులకు ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్ళ వరకు దిగుబడి వచ్చింది. ధర కూడా రూ.2300 వరకు పలికింది. పెట్టుబడి తక్కువ కావడంతోపాటు ఆదాయం కూడా వస్తుండటంతో ఈ పంటపై రైతులు మొగ్గు చూపుతున్నారు.

మండలంలోని పసుపుగల్లు, పెదఉల్లగల్లు, చింతలపూడి, ముండ్లమూరు, వేంపాడు, శంకరాపురం, సింగనపాలెం, పోలవరం, ఉమామహేశ్వర అగ్రహారం, పూరిమెట్ల, నాయుడుపాలెం, ఈదరతోపాటు నూజెండ్లపల్లి, పోలవరం, భట్లపల్లి, తమ్మలూరు తదితర గ్రామాల్లో ఇప్పటికే మొక్కజొన్నను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. గత ఏడాది మండలంలో వంద ఎకరాలు కూడా సాగు చేయని రైతులు ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు.

అసంపూర్తిగా వంతెన నిర్మాణం

» పట్టించుకోని పాలకులు

» రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నేరేళ్ల వాగుపై అసంపూర్తిగా బ్రిడ్జి

పామూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో రెండు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కంభాలదిన్నె పంచాయతీ పరిధిలోని రజాసాహెబ్‌పేట గ్రామ ప్రజలు దశాబ్దాల తరపడి సరైన రోడ్డు మార్గంలేక పడరాని పాట్లు పడుతున్నారు. గ్రామానికి వెళ్లే మార్గంలో నేరెళ్ళ వాగుపై బ్రిడ్జి నిర్మించేందుకు 2004లో అప్పటి ఎంపీ కరణం బలరాం సుమారు రూ.6.5 లక్షలు మంజూరుచేసి పనులు ప్రారంభించారు. అప్పటి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు రూపొందించడంలో విఫలమవడంతో బ్రిడ్జి నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. అప్పటినుంచి ఎవరూ పట్టించుకున్న పాపానపోలేదు.

వర్షాకాలంలో నేరళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. గ్రామంలో 120కుపైగా కుటుంబాలు నివసిస్తున్నారు. గ్రామం నుండి వేరే గ్రామాలకు వెళ్లాలన్న, ఇతర ప్రాంతాల నుంచి గ్రామాలకు రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందంచి బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అలాగే, మండలంలోని పాత, కొత్త బోడవాడ గ్రామాల మధ్య ఉన్న దుప్పలబందు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నా పట్టించుకోవడంలేదు. రెండు గ్రామాల మధ్య సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ద్విచక్రవాహనదారులు వాగు దాటాలంటే పడరాని పాట్లు పడుతున్నారు. పాత బోడవాడలో ఉన్న పాఠశాలను క్రొత్త బోడవాడ మోడల్ స్కూల్‌లో విలీనం చేశారు. దీంతో సుమారు 30 మంది విద్యార్థులు వాగును దాటి పాఠశాలకు వెళ్లాల్సి వస్తుంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అనేకమార్లు పాలకులకు మొరపెట్టుకొన్నా ఫలితం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరుచేసి తమ ఇబ్బందులను తొలగించాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

వంతెన నిర్మాణానికి నోచుకోని దుప్పలబందు వాగు

సుపరిపాలనతో అన్నివర్గాల ప్రజల్లో ఆనందం

» మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు

దర్శిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న పాపారావు, టీడీపీ నాయకులు

దర్శి, జూలై 3(ఆంధ్రజ్యోతి): టీడీపీ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనలో అన్నివర్గాల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుందని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. దర్శి మున్సిపాలిటీలోని శివరాజ్‌నగర్‌లో గురువారం సాయంత్రం కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు వివరించే కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు పంపిణీ చేశారు. పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

ఈసందర్భంగా పాపారావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నో అద్భుతాలు సాధించిందన్నారు. పరిశ్రమలు వరదలా రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సూపర్ సిక్స్ పథకాల అమలుతో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగు తుండటంతో సంతృప్తి వ్యక్తమ వుతుందన్నారు.

కార్యక్రమంలో టీడీపీ మం డల అధ్యక్షుడు మారెళ్ల వెంకటే శ్వర్లు, పట్టణ అధ్యక్షుడు పుల్లల చెరువు చిన్నా, మాజీ అధ్యక్షుడు దారం సుబ్బారావు, యాదగిరి వాసు, సంగా తిరుపతిరావు, జూపల్లి కోటేశ్వరరావు, నారపుశెట్టి మధు, బత్తుల త్రినాథ్, రామగిరి, కుప్పాల సురేష్, నారపుశెట్టి శ్రీనివాసరావు, శోభారాణి, అనూష తదితరులు పాల్గొన్నారు.

లివర్ సంబంధ వ్యాధిపై ఆందోళన చెందొద్దు!

బాధితులను పరీక్షిస్తున్న డాక్టర్ ముక్కు కవిత

కనిగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): లివర్ సంబంధ వ్యాధి పట్ల ఆందోళన చెందవద్దని ప్రముఖ గ్యాస్ట్రో అంట్రాలజీ వైద్యులు, డాక్టర్ రాయ్ అవార్డు గ్రహీత డాక్టర్ ముక్కు కవిత, డాక్టర్ పీవీ రజనీకాంత్ అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో లివర్ వ్యాధులు, మార్పిడిపై ఉన్న అపోహలపై జననీ చారిటబుల్ ట్రస్ట్, చెన్నై గ్లెనీగల్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లివర్ సమస్యను సకాలంలో గుర్తిస్తే మందులతోనే వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. ఇప్పుడున్న ఆధునిక ప్రపంచంలో లివర్ మార్పిడి వైద్యం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. మద్యపానం, ఫ్యాటీలివ ర్, హెపటైటిస్ వైరస్‌లు ఎక్కువ కావటం వలనే ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. కనిగిరి ప్రాంతానికి చెందిన ఇద్దరు లివర్ మార్పిడి చేసుకుని ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. లివర్, గ్యాస్ట్రో సమస్యలపై ఇబ్బందులు పడుతున్న 90 మందికి పైగా బాధితులకు వైద్యులు పరీక్షలు చేసి మందులు ఇచ్చారు.

కార్యక్రమంలో షరీఫ్, కరణం అరుణమ్మ, నజిముద్దీన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాల ద్వారా ఆదాయం

ముండ్లమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చెత్త సంపద కేంద్రాల ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరుతాయని ఎంపీడీవో ఎం.సునీత అన్నారు. గురువారం మండలంలోని ఈదర, పూరిమెట్ల, పెదఉల్లగల్లు గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలను సందర్శించారు. అనంతరం పసుపుగల్లులో గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుధ్యం లోపిస్తే సంబంధిత పంచాయతీల కార్యదర్శులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు అందేవిధంగా కార్యదర్శులు పని చేయాలన్నారు గ్రామ సచివాలయాల్లో సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జె.శ్రీనివాసరావు, మధుబాబు, జె.రాజరాజేశ్వరి, ఎంపీటీసీ నాగమల్లి అంకారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని పాఠశాలల్లో పిల్లల్ని చేర్చొద్దు!

దొనకొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్చే ముందు వాటికి ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా, లేదా అని తెలుసుకొని చేర్చాలని ఎంఈవో సాంబశివరావు తల్లిదండ్రులకు సూచించారు. అనుమతులు లేని పాఠశాలల్లో పిల్లల్ని చేర్చటం వలన నాణ్యమైన విద్యాబోధనకు దూరమవుతారన్నారు. పరీక్షలకు హాజరయ్యేందుకు అనుమతులు లభించవన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి సౌకర్యాలతో పాటు అర్హతకల్గిన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందుతుందన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో విద్యాబోధన అందుతున్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని తల్లిదండ్రులు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్చాలని ఎంఈవో సూచించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు

ఎరువుల దుఖాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి బాలకృష్ణానాయక్

దొనకొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): దొనకొండలోని ఎరువులు, విత్తనాల దుఖాణాలను మండల వ్యవసాయాధికారి బాలకృష్ణానాయక్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. విత్తనాలకు చెందిన లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్లు, విత్తనాల బిల్లులకు చెందిన రికార్డులను, గోడౌన్‌లోని నిల్వలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ, కాలంచెల్లిన విత్తనాలను విక్రయించినా, అధిక ధరలకు విక్రయాలు జరిపినా నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు చేసే విత్తనాలకు, ఎరువులకు రసీదులను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

చెత్తసంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో హనుమంతరావు

పీసీపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఎంపీడీవో హనుమంతరావు అన్నారు. మండలంలోని తలకొండపాడు సచివాలయాన్ని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు, రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. అపరిశుభ్రంగా ఉన్న వీధుల్లో వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులకు సూచించారు. తడి పొడి చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించాలని గ్రీన్‌అంబాసిడర్‌లకు సూచించారు. చెత్తసంపద కేంద్రాన్ని ఎంపీడీవో పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, టీడీపీ నాయకులు గోనుగుంట్ల రాయుడు, ముప్పూరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

భూయజమానులు కౌలు రైతులకు సహకరించాలి

తాళ్లూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): భూయజమానులు కౌలు రైతులకు సహకరించాలని ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. పంట సాగు పత్రాలు మంజూరయ్యేలా అవసరమైన భూధ్రువీకరణ పత్రాలు అందించి సహకరించాలని కోరారు. దళిత బహుజన రిసోర్స్ ఆధ్వర్యంలో పంటసాగుదారుల కౌలు హక్కు చట్టం ప్రచార పత్రాలను తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, దర్శి ఏరియా కోఆర్డినేటర్ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

కాగా, మండలంలోని తాళ్లూరు -గంగవరం మార్గంలో లింగాలపాడు వద్ద నిర్మిస్తున్న భారత్ పెట్రోల్ బంక్ నిర్మాణానికి దరఖాస్తు పెట్టుకున్న స్థలాన్ని ఆర్డీవో పరిశీలించారు. దరఖాస్తు దారుడు పెట్టుకున్న సర్వేనంబర్ వివరాలు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ అనూష, తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు మీదుగా ఎర్రగొండపాలెంకు బస్ సర్వీస్

కురిచేడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నుంచి కురిచేడు మీదుగా ఎర్రగొండపాలెంకు ఆర్టీసీ నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభించింది. ఉదయం 6.30 గంటలకు ఎర్రగొండపాలెంలో బయలుదేరి త్రిపురాంతకం, గంగవరం, కురిచేడు, దర్శి, తూర్పుగంగవరం, చీమకుర్తి మీదుగా ఒంగోలుకు చేరుకుంటుంది. తిరిగి ఒంగోలులో బయలుదేరి అదే రూట్‌లో ఎర్రగొండపాలెంకు చేరుతుంది. రోజుకు రెండు సర్వీసులు నడుపుతున్నారు. ఒంగోలు డిపోకు చెందిన ఈ బస్సు రాత్రికి ఎర్రగొండపాలెంలో ఉండి ఉదయం బయలుదేరుతుంది.

గంగవరం గ్రామం వద్ద గుండ్లకమ్మ నదిపై రైతులు నిర్మించిన రైతువారధి మీదుగా ఈ బస్సు నడుస్తుంది. అక్కడ రోడ్డు సక్రమంగా లేకపోవటంతో గురువారం గంగవరం గ్రామస్థులు స్వచ్ఛందంగా మరమ్మతులు చేశారు. తమ గ్రామం మీదుగా బస్ సర్వీస్ ఏర్పాటు చేయించిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

కనిగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పట్టణంలోని బొడ్డుచావిడి సమీపంలో నివాసం ఉంటున్న జొన్నలగడ్డ నాగేశ్వరరావు చినగంజాంలో అప్పు వసూలుకు వెళ్తున్నానని చెప్పి సోమవారం ఇంటి నుంచి వెళ్ళాడు. ఈక్రమంలో సోమవారం రాత్రి వరకు ఆయన సెల్‌ఫోన్ అందుబాటులో ఉంది. సాయంత్రం సమయంలో తన కుమారుడితోనూ ఫోన్‌లో సంభాషించాడు. అప్పు ఇవ్వాల్సిన వ్యక్తి ఇంటిలోనే ఉన్నానని, ఇక్కడే బస చేస్తున్నానని కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడాడు. సోమవారం రాత్రి 9గంటల సమయం నుంచి సెల్‌ఫోన్ అందుబాటులో లేకుండా పోయింది. దీంతో కుటుంబసభ్యులు ఫోన్ చార్జింగ్ అయిపోయిందేమోనని ఊహించారు. మరుసటి రోజు రాత్రి అవుతున్నా ఫోన్ అందుబాటులో లేకుండా పోయింది.

దీంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు బుధవా రం చినగంజాం వెళ్ళి విచారించగా ఆచూకీ లభ్యం కాకపోవటంతో అక్కడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కనిగిరి పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన వ్యక్తి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు విచారిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
శుక్రవారం 4 జూలై 2025

- ఇప్పటికే అవస్థల ప్రయాణాలు
- బస్సుల కొరతతో.. సర్వీసులు రద్దు
- పల్లె బాట పట్టని ఆర్టీసీ రథచక్రాలు
- మహిళల ఉచిత ప్రయాణానికి కసరత్తు
- డిపోల వారీగా రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక

ఉచితానికి.. బస్సులేవి?

మహిళలకు.. ఆర్టీసీ ఉచిత ప్రయాణ హామీ అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆగస్టు 15 నుంచి అక్కచెల్లెళ్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు పలు వేదికలపై ప్రకటిస్తున్నారు. అయితే అందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందా.. ఆ మేరకు బస్సులు ఉన్నాయా.. గ్రామాలకు సర్వీసులు నడిపే పరిస్థితి ఉందా అంటే అనుమానాలు వస్తున్నాయి. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో పల్లెలు ఎక్కువగా ఉన్నాయి. ఉచిత ప్రయాణం అంటే మహిళలు పెద్దసంఖ్యలో ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంటోంది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికే అవస్థల ప్రయాణాలు సాగుతున్నాయి. ఆక్యుపెన్సీ లేదని కొన్ని గ్రామాలకు.. రోడ్లు బాగాలేవని కొన్ని గ్రామాలకు సర్వీసుల రద్దు.. ట్రిప్పులను ఆర్టీసీ కుదించింది. మూడు జిల్లాల పరిధిలో అన్ని డిపోల్లోనూ బస్సులకు కొరత ఉంది. ఉన్న బస్సుల కండీషన్ కూడా అంతంతే. వీటి పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెడితేనే ఉచిత బస్సు పథకం అమలు సజావుగా జరిగే వీలుంటోంది.

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సూపర్‌సిక్స్ హామీల్లో ప్రధానమైన మరో హామీ అమలుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. బస్సుల ప్రస్తుత కండీషన్‌తో పాటు డిపోల వారీగా ఉన్న బస్సుల సంఖ్య, అదనపు బస్సులు, ఆర్టీసీపై పడే భారం తదితర అంశా లతో నివేదిక పంపాలని ఆర్టీసీ యంత్రాంగాన్ని ప్రభుత్వం ఇప్పటికే కోరింది. ఇందుకు సంబంధించి కసరత్తు చేస్తున్న యంత్రాంగం మరో రెండు రోజుల్లో పూర్తి వివరాలతో ప్రభు త్వానికి నివేదిక అందించనున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే అనేక డిపోల్లో బస్సులు కొరత అత్యధికంగా ఉంది. డ్రైవర్లు, కండెక్టర్ల పోస్టులు అనేకం ఖాళీగా ఉన్నాయి. ఉన్న బస్సుల్లో చాలావరకు కండీషన్‌లో లేవు. గ్రామీణ ప్రజలకు ఆర్టీసీ సేవలను మరింత చేరువ చేసేందుకు పల్లెవెలుగు పేరుతో ప్రవేశపెట్టిన ఆర్డినరీ సర్వీసులు ఆ దిశగా గ్రామీణ ప్రాంతాలకు చేరటం లేదన్న విమర్శలున్నాయి. ఏటేటా ఆదాయం పేరుతో బస్సు సర్వీసులను ఆర్టీసి తగ్గిస్తోంది. పల్లె వెలుగు బస్సులు కండీషన్‌లో ఉండటంలేదు. కాలం చెల్లిన బస్సులు కూడా ఆర్టీసీ నిర్వహిస్తూ ప్రయాణి కుల భద్రతతో చెలగాటమాడుతోంది. అయినా అధికారులు తప్పనిసరి పరిస్థితుల్లో ఆయా బస్సులను నడుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉచిత పథకం ఆచరణలోకి వస్తే ఆక్యుపెన్సీ పెరగడంతో పాటు సర్వీసు లేని గ్రామాల నుంచి కూడా బస్సు తిప్పమనే డిమాండ్లు (మిగతా 6లో)

55 పల్లెలకు వెలుగు లేదు

బాపట్ల జిల్లాలో 280 రెవెన్యూ గ్రామాలకు గానూ 55 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో 135 గ్రామాలకు 33, వేమూరులో 89 గ్రామాలకు 15, బాపట్లలో 59 గ్రామాలకు 18, పర్చూరులో 112 గ్రామాలకు 22, చీరాలలో 22 గ్రామాలకు బస్సు సర్వీసులు లేవు. బాపట్ల నియోజకవర్గంలో గోపాపురం, మూలపాలెం, మరుప్రోలు వారిపాలెం తదితర గ్రామాలకు బస్సు రాకపోకలు లేవు. రేపల్లెలో 85 పంచాయతీలకు 35 చోట్ల ఆర్టీసీ సర్వీసులను నడపడం లేదు. ఆర్టీసీ లెక్కల ప్రకారం ఇప్పుడున్న రోజువారి ప్రయాణికుల సంఖ్య 70 వేలు కాగా ఉచితం అమలైతే లక్ష దాటే అవకాశం ఉంటుందని అంచనా. ఈ రద్దీని తట్టుకోవాలంటే ఉచితం అమలయ్యే నాటికే అదనపు బస్సులు డిపోలకు చేరాలి. ఇప్పుడున్న 272 బస్సుల్లో దాదాపు 40 బస్సులు కండీషన్ భయం గొలిపేలా ఉంది. వాటికి పూర్తి స్థాయిలో మరమ్మతులతో పాటు అదనంగా కనీసం 50 బస్సులు సమకూర్చాలి. అంతేగాకుండా అదనంగా 40 మంది సిబ్బంది అవసరం అని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

పక్కా గృహాల లక్ష్యాలను చేరుకోవాలి

- 17 నుంచి 23వ స్థానానికి దిగజార్చారని ఆగ్రహం
- పూర్తి చేయకుంటే క్రమశిక్షణా చర్యలని కలెక్టర్ హెచ్చరిక

హౌసింగ్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. గృహ నిర్మాణాలపై గురువారం కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణంలో పురోగతి లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ వేసినవి నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 8,299 పక్కాగృహాల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. అందులో ఇప్పటి వరకు 3,687 గృహాలు పూర్తిచేసినట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలినవి ఎందుకు పూర్తి చేయలేదని మండలస్థాయి అధికారులను కలెక్టర్ నిలదీశారు. లక్ష్యాలను పూర్తి చేయకపోవడానికి గల కారణాలను ఆరాతీశారు. చార్జ్‌మెమోలిచ్చినా పనితీరులో మార్పులేదని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. గృహనిర్మాణశాఖకు సంబంధించి రాష్ట్రస్థాయిలో 17వ స్థానంలో ఉన్న జిల్లాను 23వ స్థానానికి దిగజార్చారని మండిపడ్డారు. నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయనివారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని గృహనిర్మాణ శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అందుబాటులో లేకపోవడంతో తువ్వ మట్టిని జల్లెడ పట్టి ట్రాక్టర్‌కు ఎత్తుతున్న కూలీలు

గుండ్లకమ్మ గుల్లగుల్ల

- నాడు తవ్వకాలు.. నేడు కష్టాలు
- ఇసుక లేక నిర్మాణాలకు మట్టి వినియోగం
- వైసీపీ హయాంలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు

అద్దంకి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుక నిల్వలకు కేంద్రంగా ఉంటూ.. నిర్మాణదారులకు నాణ్యమైన ఇసుకను అందించిన గుండ్లకమ్మ నేడు తువ్వమట్టితో నిండిపోయింది. నదీ పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రస్తుతం ఇసుక లభ్యత లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక కోసం అడ్డగోలు తవ్వకాలతో గుండ్లకమ్మ నది తీరాన్ని గుల్లగుల్లగా చేశారు. దీంతో ప్రస్తుతం ఇసుక అందుబాటులో లేకుండా పోయింది. అప్పట్లో వైసీపీ నేతలు నదిలో యథేశ్చగా ఎక్స్‌కవేటర్లతో ఇసుక తవ్వకాలు జరిపారు. అరకొర మట్టిలో కలిసిన ఇసుక కోసం జల్లెడ పట్టడానికి యంత్రాలను వినియోగించారంటే ఏ స్థాయిలో నదిని కుళ్లబొడిచారో తెలుసుకోవచ్చు. అద్దంకి మండలం మణికేశ్వరం నుంచి అద్దంకి, రామాయపాలెం, గోపాలపురం, చక్రాయపాలెం, వెంపరాల, ఉప్పలపాడు, మైలవరం, ముండ్లమూరు మండలంలోని కంభంపాడు, మారెళ్ల, జమ్ములమడక ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరిపి గుల్లగుల్ల చేశారు. దీంతో ఇసుక తరలించగా మిగిలిన రాళ్లు, వ్యర్థాల దిన్నెలు నదిలో కనిపిస్తున్నాయి. పైగా అప్పట్లో ఇష్టం వచ్చినట్లుగా చేపట్టిన తవ్వకాలతో నది తీరం పెద్దపెద్ద గొయ్యిలతో నిండిపోయింది. దీంతో పలు

గుండ్లకమ్మ నదిలో ఇసుక తవ్వకాలతో ఏర్పడిన గోతులు

చోట్ల గుండ్లకమ్మ నది స్వరూపమే మారిపోయింది. నదీలో వరద ప్రవాహం వచ్చినా ఇసుక మేట వేసే పరిస్థితి లేకుండా పోయింది. అప్పటి పాపం ప్రస్తుతం శాపంగా మారింది. స్థానికంగా ఇసుక దొరకక దూర ప్రాంతాల నుంచి తెచ్చుకోవాలంటే ఎక్కువ ధర చెల్లించాల్సి వస్తోందని నిర్మాణదారులు వాపోతున్నారు. ఇప్పటికీ కొందరు అక్కడక్కడ యంత్రాలు వినియోగించి ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. దీంతో భవిష్యత్ మరింత అగమ్యగోచరంగా మారే ప్రమాదం లేకపోలేదని పలువురు ఆందోళన చెందుతున్నారు.



నిండు కుండలా శ్రీశైలం జలాశయం

సాగర్‌కు జలకళ

- నిండు కుండలా శ్రీశైలం జలాశయం
- సాగర్‌కు 63,150 క్యూసెక్కుల నీటి విడుదల
- కృష్ణానదిలో కొనసాగుతున్న వరద ప్రవాహం

నరసరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో గత కొన్ని రోజులుగా కృష్ణమ్మకు వరద పోటెత్తుతోంది. ఆల్మట్టి నుంచి సాగర్ వరకు అన్ని జలాశయాల్లోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు జలకళను సంతరించుకుంటున్నాయి. శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతుండటంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి 68,169 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. డ్యాం నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా దిగువకు 63,150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలానికి ఇదేస్థాయిలో వరద ప్రవాహం కొనసాగితే నాలుగు రోజుల్లో డ్యాం గేట్లు తెరుచుకుంటాయని జలవనరులశాఖ అధికారుల అంచనా. గురువారం సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగడంతో జలాశయంలో నీటి మట్టం పెరిగింది. సాగర్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా 150.45 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. సాగర్ ఆయకట్టులో తీవ్ర వర్షాభావం నెలకొనగా జలాశయాలకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో ఖరీఫ్ సాగుపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

విద్యాహక్కుకి.. కొర్రీలు

- సీట్లు నిరాకరించేందుకు ఎత్తుగడలు
- ఆర్టీఈ అడ్మిషన్ల ఫీజు గిట్టుబాటు కాదంట
- ప్రభుత్వ ఆదేశాలపై ప్రైవేటు విద్యాసంస్థల ఆందోళన
- క్షేత్రస్థాయి పరిశీలనకు త్వరలో విద్యాశాఖ అధికారులు సిద్ధం

గుంటూరు(విద్య), జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా.. ఆయా యాజమాన్యాలు కొర్రీలు వేస్తున్నాయి. విద్యాహక్కు చట్టం కింద తప్పనిసరిగా ఒకటో తరగతిలో పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంది. ఇందుకు సంబంధించి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 300కు పైగా ఉన్న విద్యాసంస్థల్లో ఈ ఏడాది 1500 వరకు ఆర్టీఈ అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే పాఠశాలల వారీగా విద్యాశాఖ అధికారులు జాబితాలను పంపారు. అయితే ఆర్టీఈ అడ్మిషన్లకు అనేక ప్రైవేటు పాఠశాలలు నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కొన్ని యాజమాన్యాలు ఎత్తుగడలు వేస్తున్నాయి. ఆర్టీఈ అడ్మిషన్ ప్రవేశాలకు ప్రభుత్వం ఇచ్చే ఫీజు గిట్టుబాటు కాదంటూ గురువారం ప్రైవేటు విద్యా సంస్థలు బంద్ కూడా నిర్వహించాయి.

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ

ప్రైవేటు విద్యా సంస్థలు అనేకం ప్రభుత్వ నియమ నిబంధనలకు (మిగతా 6లో)

బంగారు కుటుంబంలో భాగంగా బాలుడికి పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, మార్గదర్శకులు స్వరూపారాణి

ఆర్థిక అసమానతలు తగ్గింపే లక్ష్యం

స్వర్ణాంధ్ర విజన్ సమీక్షలో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక అసమానతలను తగ్గించి, పేదరికం లేని సమాజ స్థాపనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్ - 2047పై అధికారులతో గురువారం చీరాల మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, సహజ సంపదపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. బంగారు కుటుంబాలను, మార్గదర్శకులను గుర్తించేందుకు ఐదుగురితో కూడిన ప్రత్యేక కమిటీను ఎంపిక చేశారు.

ఎంపీడీవో స్వరూపారాణికి అభినందనలు

జేపంగులూరు ఎంపీడీవో స్వరూపారాణి కొత్తపేట సచివాలయ పరిధిలోని ఓ బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. దీంతో ఆమెను ఎమ్మెల్యే సహా అధికారులు అభినందించారు. ఆ కుటుంబానికి విద్య, వైద్యం, ఆర్థిక తోడ్పాటు అందిస్తానని ఆమె ప్రకటించారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, డీఈ రఘురామ్, ఎంపీడీవో శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో ప్రతిపాదించిన వాటర్ గ్రిడ్‌నమూనా

పశ్చిమానికి జలహారం

నిత్యం కరువు కాటకాలతో, తాగునీటి సమస్యలతో సతమతమయ్యే పశ్చిమ ప్రాంతానికి మంచి రోజులొచ్చాయి. పల్లెల దాహం తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం నడుం బిగించింది. సమగ్ర ప్రణాళికలతో వాటర్‌గ్రిడ్‌కు రూపకల్పన చేసింది. అందులో భాగంగా జేజేఎం, ఆర్‌డబ్ల్యూఎస్‌ను అనుసంధానం చేసి వెలిగొండ నీటిని తాగునీటి అవసరాలకు మళ్లించేందుకు కసరత్తు చేస్తోంది. వెలిగొండ ఫేజ్-1 పేరుతో రూ.1,290 కోట్లు మంజూరు చేసి తాగునీటి పథక నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఆ పథకానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుక్రవారం మార్కాపురం వద్ద శంకుస్థాపన చేయనున్నారు.

- తాగునీటి కోసం వాటర్ గ్రిడ్‌కు రూపకల్పన
- వెలిగొండ ఆధారంగా రూ.3,199.60 కోట్లతో 1,482 ఆవాసాలకు సరఫరాకు రూపకల్పన
- రూ.1,290 కోట్లతో తొలిదశ పనులకు నేడు డిప్యూటీ సీఎం శంకుస్థాపన
- మార్కాపురం వద్ద కార్యక్రమం
- భారీ ఏర్పాట్లలో అధికార యంత్రాంగం

ఒంగోలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా గాలికి వదిలేయడంతో 2023 నాటికే పథకం కాల పరిమితి పూర్తయి పనికి రాకుండా పోయింది. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పథకాన్ని సద్వినియోగం చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని గడువు కోరి మరో మూడేళ్ల అదనపు సమయం పొందింది. తదనుగుణంగా జేజేఎంతో ఆర్‌డబ్ల్యూఎస్ పథకాలను కేంద్ర ప్రభుత్వం అనుసంధానం చేసి అందుబాటులో ఉన్న ప్రధాన నీటి వనరుల నుంచి నీటిని తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ తాగునీరు అందించే పథకాలకు రూపకల్పన చేసింది.

ప్రణాళిక ఇదీ..

- జిల్లాల వారీ వాటర్ గ్రిడ్‌ల పేరుతో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటుకు ప్రతిపాదించారు.
- ఉమ్మడి జిల్లాలోని చీరాల మినహా మిగిలిన 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 1,988 ఆవాసాలకు నీరందించేందుకు రూ.4,216.10 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రతిపాదించారు.
- అందులో వెలిగొండ అధారంగా రూ.3,199.60 కోట్లతో 1,462 ఆవాసాలకు రెండు దశల్లో ప్రతిపాదించారు.
- రామతీర్థం రిజర్వాయర్ ఆధారంగా రూ.568.42 కోట్లతో 318 ఆవాసాలకు, గుండ్లకమ్మ ద్వారా రూ.448.03 కోట్లతో 198 ఆవాసాలకు నీటి సరఫరాకు ప్రతిపాదించారు.
- ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకొని వాటికి కొత్తగా ప్రతిపాదించే పథకాలను అనుసంధానం చేసి ఇంటింటికీ నీరు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం.
- ఇందులో ప్రస్తుతం ఉన్న ఓవర్‌హెడ్ లేదా భూమిపై ఉండే చిన్నపాటి రిజర్వాయర్లకు అదనంగా మరో 81 కొత్తవి నిర్మించనున్నారు.

వెలిగొండ నీటి తరలింపు ప్రణాళిక ఇదీ..

- వెలిగొండ ఆధారంగా రెండు దశల్లో తాగునీటి వనరులు కల్పించేలా ప్రతిపాదనలు చేశారు. పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, వైపాలెం నియోజకవర్గాలకు పూర్తిగానూ, కొండపిలోని మర్రిపూడి, కందుకూరు నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలనూ ఇందులో ప్రతిపాదించారు.
- ఈ ప్రాంతాలకు వెలిగొండ నీరు అందించేందుకు గొట్టిపడియ ఆనకట్ట లోపలి భాగంలో భారీ ఇన్‌టేక్‌వెల్‌ను నిర్మాణం చేశారు. రూ.7.3 కోట్లతో దానిని పూర్తి చేశారు.
- ఇన్‌టేక్‌వెల్ నుంచి వెలిగొండ నీటిని డ్యామ్ వెలుపల సుమారు 12 ఎకరాల్లో పంపుహౌస్‌లను నిర్మించి, అక్కడి నుంచి మూడు మార్గాల్లో పైపులైన్ల ద్వారా ఆయా ప్రాంతాలకు తరలిస్తారు.
- తొలి దశలో రూ.1,290 కోట్లతో 578 ఆవాసాలకు నీరందించాలని ప్రతిపాదించారు. ఇందులో మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాలతో పాటు కొండపిలోని మర్రిపూడి, కందుకూరు నియోజకవర్గంలోని ప్రాంతాలు ఉన్నాయి. తొలిదశ పనులకు ఇప్పటికే టెండర్లు ఖరారయ్యాయి.
- సుధాకర్ ఇన్‌ఫ్రా- ఏఎంఆర్ ఇండియా సంస్థలు జాయింట్ వెంచర్‌గా పనులు పొందినట్లు సమాచారం.

నేడు డిప్యూటీ సీఎం శంకుస్థాపన

మొత్తం సమగ్ర ప్రణాళికలను వాటర్‌గ్రిడ్ పేరుతో రూపొందించింది. అందులో వెలిగొండ నీటి ఆధారంగా రెండు దశల్లో భారీ తాగునీటి ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించింది. అలా రూపొందించిన వాటిలో వెలిగొండ ఫేజ్-1కు శుక్రవారం శంకుస్థాపన జరగనుంది. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి వస్తుండగా మార్కాపురం పట్టణ సమీపంలోని తర్లుపాడులో ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10.45 గంటలకు హెలికాప్టర్‌లో చేరుకొనే సభావేదిక వద్దనే శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. స్థానిక టీడీపీ, జనసేన నాయకులతో కలిసి జేసీ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ గురువారం తుది ఏర్పాట్లు పరిశీలించారు.

అధ్యాపకుడు అశోక్‌కుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, సహ అధ్యాపకులు

కేఆర్‌కే అధ్యాపకుడు అశోక్‌కుమార్‌కు డాక్టరేట్

అద్దంకిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి):కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీవశాస్త్రం అధ్యాపకుడుగా పని చేస్తున్న బొల్లపల్లి అశోక్‌కుమార్‌కు చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పొందారు. చిప్పలేరు నది ముఖద్వారం వద్ద మడ అడవుల జీవ వైవిధ్యం, సంరక్షణపై చేసిన పరిశోధనలో విక్రమ సింహపురి యూనివర్శిటీ, నెల్లూరు వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. మోహనరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అశోక్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

చదువుకు ఆర్థిక సాయం

తన ఇద్దరు పిల్లలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న చెరువుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన మహిళకు గ్రామానికి చెందిన కోయి సత్యనారాయణ కుమారుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శంకరరావు 15వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సాయాన్ని గ్రామ టీడీపీ అధ్యక్షుడు మలాది శివనారాయణ ద్వారా గురువారం ఆ మహిళకు అందజేశారు.

మాట్లాడుతున్న ఎంపీ మాగుంట, పక్కన సీతారామయ్య

'సీవీఎన్' అభివృద్ధికి సహకారం : ఎంపీ మాగుంట

ఒంగోలు కల్చరల్, జూ లై 3(ఆంధ్రజ్యోతి): సీవీఎ న్ రీడింగ్ రూమ్, క్లబ్ అభివృద్ధికి పూర్తి సహకా రం అందిస్తానని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రె డ్డి పేర్కొన్నారు. సీవీఎన్ రీడింగ్ రూము పాలకవ ర్గం ఆధ్వర్యంలో గురువా రం రాత్రి ఇటీవల పీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె.సీతారామయ్యకు సత్కార సభ ఈదుపల్లి గురునాథరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై కె.సీతారామయ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కోడూరి రాధాకృష్ణ, రామిరెడ్డి నితిన్‌రెడ్డి, తోట సాయినవీన్, ఆరిగ వీరప్రతాప్, కరేటి కిరణ్‌బాబు, చక్కా రామకృష్ణారావు, జల్లిపల్లి పూర్ణచంద్రరావు, క్లబ్ మేనేజర్ బి.శివారెడ్డి పాల్గొన్నారు.

విద్యాహక్కుకి.. కొర్రీలు

(5వ పేజీ తరువాయి)

విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు, స్టేషనరీ విక్రయించరాదు. రెగ్యులేటరీ కమిటీ నిర్దేశించిన ఫీజులను బోర్డుల్లో ప్రదర్శించి వసూలు చేయాలి. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేయాలి. అయితే ఈ నిబంధనలను గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని ఏ ప్రైవేటు పాఠశాలలో కూడా కనిపించడం లేదు. ఏ పాఠశాలకు కూడా ఆటస్థలం లేదు. అసలు కొన్ని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులే ఉండరు. అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్ నిబంధనలు పాటించడం లేదు. వందల మందికి ఒకటి రెండు మరుగుదొడ్లు, మూత్రశాలలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా బ్రాంచీలు ప్రారంభించడం, చివరిలో వేరే పేరుతో విద్యార్థుల్ని పరీక్ష పంపడం రివాజుగా మారింది. నిబంధన ప్రకారం అదనపు తరగతి ఏర్పాటు చేస్తే నిర్దేశించిన ఫీజు విద్యాశాఖకు చెల్లించాలి. అనేక పాఠశాలలు అపార్ట్మెంట్లలో నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం 40 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా ఒక్కో గదిలో 50 నుంచి 60 మందిని కుక్కుతున్నారు. ఇలాంటి ఎన్నో నిబంధనలను ఉల్లంఘించి విద్యా సంస్థలను నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వం పేదలకు ప్రవేశాలు కల్పించాలని ఆదేశించినా పట్టించుకోకుండా వ్యతిరేకిస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయా పాఠశాలలపై విద్యాశాఖ దృష్టి సారించింది. ఆర్టీఈ సీట్లు నిరాకరిస్తున్న విద్యా సంస్థల్లో మౌలిక వసతులు, సౌకర్యాలు, ఫీజులు ఇతర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలనకు అధికారులు సిద్ధమమవుతున్నారు.

ఉచితానికి.. బస్సులేవి?

(5వ పేజీ తరువాయి)

పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో బస్సుల సంఖ్య పెంచడంతో పాటు అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాల్సి ఉంది. ఇక గ్రామాల్లోకి బస్సు వెళ్లడానికి రోడ్లు సరిగ్గా లేవు. ఉచిత బస్సు పథకం అమలయ్యే నాటికి ఆయా రూట్లలో నూతనంగా బస్సు సర్వీసులను నడపడంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ఇందుకు అవసరమైన అదనపు బస్సులు, మౌలిక వసతుల కల్పనపై కూడా కసరత్తు జరగాలి.

ఆర్టీసీకి ఎదురయ్యే సవాళ్లు..

- మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కాగానే ఒక్కసారిగా బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.
- ఉచితం అమల్లోకి రాగానే దాదాపు ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలనే డిమాండ్లు పెద్దఎత్తున ప్రభుత్వానికి చేరతాయి. రాజకీయంగా కూడా నేతలపై ఒత్తిడి పెరుగుతుంది.
- రహదారుల మరమ్మతు పనులు మరింత వేగవంతంగా చేపట్టి.. బస్సుల రాకపోకలకు అనుగుణంగా సిద్ధం చేయాలి.
- మొత్తం సర్వీసుల్లో దాదాపు ఎక్కువగా అద్దె బస్సులతోనే నెట్టుకు రావాల్సిన దయనీయ పరిస్థితిని ఆర్టీసీ ఎదుర్కొంటోంది.
- అధ్వానంగా ఉన్న రోడ్లమీద బస్సుల రాకపోకలతో వాటి కండీషన్ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

డేటా విజువలైజేషన్‌లో అద్దంకి విద్యార్థి ప్రతిభ

జయంత్

అద్దంకిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అద్దంకికి చెందిన పొన్నలూరి జయంత్ డేటా విజువలైజేషన్‌లో ఆల్ ఇండియా స్థాయిలో ఆరవ స్థానం సాధించాడు. జయంత్ గుంటూరులో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు.గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ ప్రాజెక్టును నిర్వహించింది. దీనిలో సుమారు 3 లక్షల మంది పాల్గొనగా, టాప్ 30లో జయంత్‌కు 6వ స్థానం రావడం గర్వంగా ఉందని పలువురు అభినందలు తెలియజేశారు. జయంత్‌కు ప్రభుత్వం సర్టిఫికెట్‌తో పాటు, 20 వేల రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందించనున్నారు.

పొగాకు రైతులకు స్వల్ప ఊరట

- తగ్గిన నోబిడ్‌లు, పలు గ్రేడ్‌ల ధరల్లో కాస్త పెరుగుదల
- కనిగిరి కేంద్ర పరిధిలో బోర్డు ఈడీ పర్యటన
- ఒంగోలు-2 కేంద్రాన్ని సందర్శించిన ఆర్ఎం

అలవలపాడులో రైతులతో మాట్లాడుతున్న ఈడీ విశ్వశ్రీ

ఒంగోలు జూలై 3(ఆంధ్రజ్యోతి) : దక్షిణాదిలోని రెండు రీజియన్లలో బుధవారం వేలానికి 10,064 బేళ్లు వచ్చాయి. 6,451 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. వాటిలో 2,645 బేళ్లు అధికారులు సూచించిన ధరకు వ్యాపారులు కొనుగోలు చేయక నోబిడ్‌లు అయ్యాయి. అదే గురువారం నాటి మార్కెట్ పరిశీలిస్తే ఆయా వేలం కేంద్రాలకు 9,630 బేళ్లు వచ్చాయి. 7,184 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 2,456 బేళ్లను తిరస్కరించారు. వాటిలో 1,706 బేళ్లు మాత్రమే నోబిడ్‌లు అయ్యాయి. అంటే వేలంకు వచ్చిన వాటిలో సుమారు 17.15శాతం మాత్రమే నోబిడ్‌లు అయ్యాయి. బుధవారం వేలంలో పొదిలి, కలిగిరి, డీసీపల్లి, ఒంగోలు-1, ఒంగోలు-2 తదితర కేంద్రాల్లో 30 నుంచి 35 శాతం బేళ్లు నోబిడ్‌లు ఉన్నాయి. గురువారం ఏ కేంద్రంలోనూ 25 శాతం మించి లేదు. పలు కేంద్రాల్లో గతం కన్నా మీడియం, లో గ్రేడ్ ధరలు స్వల్పంగా పెరిగాయి. మొత్తంగా రీజియన్‌లో గరిష్ఠ ధర కిలో రూ.280 పలుకగా కనిష్ఠ ధర కిలో రూ.180గా ఉంది. పొగాకు బోర్డు ఈడీ విశ్వశ్రీ గురువారం కనిగిరి వేలం కేంద్ర పరిధిలో పర్యటించారు. అక్కడి వేలంకేంద్రంలో కొనుగోళ్లు పరిశీలనతో పాటు పీసీపల్లి మండలంలో రైతుల ఇళ్లకు వెళ్లి పొగాకు నిల్వలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. పొగాకు బోర్డు ఆర్ఎం శీలం రామారావు గురువారం ఒంగోలు-2 వేలం కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. రైతులతోనూ, బయ్యర్లతోనూ మాట్లాడారు.

మార్కెట్లో తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న పొగాకు రైతులకు గురువారం కాస్తంత ఊరట లభించింది. ఇప్పటి వరకు సగటున రోజువారీ కొన్ని కేంద్రాల్లో 35 నుంచి 40శాతం వరకు, మొత్తం దక్షిణాదిలో 25శాతానికిపైగా ఉంటున్న నోబిడ్‌లు గురువారం కొద్దిగా తగ్గాయి. రెండు రీజియన్లలో సగటున 17.15శాతం బేళ్లు మాత్రమే నోబిడ్‌లు అయ్యాయి. బుధవారం నోబిడ్‌ల శాతం 26.30శాతంగా ఉంది. మీడియం, లోగ్రేడ్‌ల ధరలు కూడా ఇంతకుముందు వరకు ఉన్న దానికన్నా కిలోకు రూ.10 నుంచి రూ.20 వరకు పెరిగినట్లు రైతులు చెబుతున్నారు. మార్కెట్ తీరుపై బుధవారం గుంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయంలో కీలక సమావేశం జరిగిన మరుసటి రోజే ఈ మార్పు కనిపించడం విశేషం.

ఇంకొల్లులో జరుగుతున్న పాతమద్రాసు రోడ్డు పనులు

పాతమద్రాసు రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

ఇంకొల్లు,జూలై 3,(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు టు పర్చూరు పాత మద్రాసు రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు.ఇంకొల్లులోని వైజంక్షన్ నుంచి ప్రస్తుతం ఉన్న రోడ్డుపై గుంతలు పూడ్చుతున్నారు.పర్చూరు వరకు రోడ్డుకు రెండు వైపుల విస్తరణ చేసి 10 మీటర్ల రోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు.ఇందుకు కూటమి ప్రభుత్వం రూ.23.80లక్షలు మంజూరు చేసింది. వంకాయలపాడు యార్డు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ఇంకొల్లు నుంచి వంకాయలపాడు వరకు ముందుగా రోడ్డుపై ఉన్న పెద్ద పెద్ద గుంతలను పూడ్చే పనులు చేపట్టారు. రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాణాంతక వ్యాధులకు వారధిగా ప్లాస్టిక్

పర్చూరు, జులై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రాణాంతక వ్యాధులకు వారధిగా ప్లాస్టిక్ మారిందని, ప్రజల్లో నేడు అనేక నూతన వ్యాధులకు విచక్షణా రహితంగా ప్లాస్టిక్ వాడకమే ప్రధాన కారణమని ఉప్పుటూరు హోమియో వైద్యుడు దాసరి చంద్రశేఖర్ అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల రహిత దినోత్సవం సందర్భంగా గురువారం పర్చూరు మండలం ఉప్పుటూరులో ప్రభుత్వ హోమియో వైద్యశాల సిబ్బందితో ప్రజలకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాఠశాల విద్యార్థులు, ఆశావర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవోలపై చర్యలు

వేటపాలెం(చీరాల), జూలై 3 : పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. వేటపాలెం మండల పరిధిలోని పుల్లరిపాలెం గ్రామంలో గురువారం డీపీవో ప్రభాకరరావు పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలో వీధులు అపరిశుభ్రంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆ పంచాయతీ కార్యదర్శి నక్కల శ్రీనివాసరావును సస్పెండ్ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం శ్రీనివాసరావుపై చర్యలకు కమిషనరేట్‌కు సిఫారసు చేశారు.

పొగాకు కొనుగోళ్లను వ్యాపార దృక్పథంతో చూడవద్దు

పంగులూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం నల్లబర్లీ పొగాకు రైతులను ఆదుకునే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కొనుగోళ్ల విషయంలో బయ్యర్లు, అధికారులు వ్యాపార దృక్పథం విడనాడాలని రైతు సంఘం ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. గురువారం పంగులూరు కొనుగోలు కేంద్రం వద్ద పొగాకు కొనుగోళ్లను సంఘం ప్రతినిధులు వినోద్‌బాబు, తలపనేని రామారావులు పరిశీలించారు. మల్లారెడ్డి, సుధాకర్, స్వామి, కాంతయ్య, సాంబశివరావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఓటుకు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలి

- ఆర్డీవో లక్ష్మీప్రసన్న

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ఒంగోలు కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటుకు ఆధార్‌నంబరును తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని ఆర్డీవో లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. అర్హత ఉన్నప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఒంగోలులోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం గుర్తింపు ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం దేశంలో ఏ పౌరుడికైనా ఒకచోట ఒక ఓటు మాత్రమే ఉండాలని నిబంధనలు చెప్తున్నాయన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా కొంత మంది రెండు, మూడు చోట్ల ఓట్లు కలిగి ఉన్నారని, అటువంటి ఓట్లను ఆధార్ అనుసంధానంతో తొలగిస్తామని చెప్పారు. రెండు ఓట్లు కలిగి ఉన్నవారు ఎక్కడైతే నివాసం ఉంటున్నారో అక్కడే తమ ఓటును కలిగి ఉండే విధంగా రాజకీయపార్టీలు కూడా సహకరించాలన్నారు. ఓటుకు ఆధార్ నంబరు అనుసంధానం చేసుకోని ఓట్లను తొలగిస్తామని పేర్కొన్నారు. ఒంగోలు నియోజకవర్గ ఓటర్ల జాబితా ఎటువంటి తప్పులు లేకుండా సరి చేస్తామన్నారు. 18 ఏళ్ళు నిండిన వారందరికి ఓటు హక్కుతో పాటు కొత్త పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు రాజకీయ పార్టీల నాయకులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లడంతో వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమావేశంలో తహసీల్దార్ మధుసూదనరావు, ఏపీసీ సుధాకరరావు, ఎన్నికల సెల్ డీటీ సలోమి, పద్మజనాయుడు, సాయి, దాసు, రాజకీయ పార్టీల ప్రతినిధులు స్వరూప్, క్రాంతికుమార్, గుర్రం సత్యనారాయణ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ ఇద్దరు మంత్రులు

- ఉత్సాహంగా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం
- జరుగుమల్లిలో పాల్గొన్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట
- ఏలూరు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి
- పలుచోట్ల ఇతర కీలక నేతల హాజరు

ఒంగోలు జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సుపరిపాలనకు తొలి అడుగు-ఇంటింటికీ టీడీపీ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ చేపట్టిన కార్యక్రమం రెండో రోజైన గురువారమూ జిల్లాలో కొనసాగింది. కీలక ప్రజాప్రతినిధులతో పాటు క్షేత్రస్థాయిలోని నాయకులు, కార్యకర్తలు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఏడాది కాలంలో ప్రజాప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా పథకాల లబ్ధిగురించి అడిగి తెలుసుకుంటూ ముఖ్యనేతలు సాగుతున్నారు. అదే సమయంలో ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలపై పెద్దసంఖ్యలో కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. గురువారం జరుగుమల్లిలో జిల్లాకు చెందిన రాష్ట్రమంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. పొదిలి మండలం ఏలూరులో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తోపాటు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో రూ.3.90 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సంతనూతలపాడు మండలం రుద్రవరంలో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి ప్రభుత్వ విజయాలను వివరించగా, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి గిద్దలూరు మండలం తిమ్మాపురంలో పాల్గొన్నారు. వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి త్రిపురాంతకం మండలం నడిగడ్డలో ఈ కార్యక్రమం నిర్వహించగా పెద్దసంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. దర్శి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు నేతృత్వంలో పార్టీ శ్రేణులు దర్శిలోని పలు వార్డులలో పర్యటించారు. అలాగే జిల్లాలోని పలు ఇతర ప్రాంతాల్లోనూ స్థానిక నేతలు ఇంటింటికీ తిరిగి సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

జరుగుమల్లిలో ప్రచారంలో పాల్గొన్న మంత్రి స్వామి,ఎంపీ మాగుంట, మారిటైం బోర్డు చైర్మన్ సత్య తదితరులు



మరియకుమారి మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ సుబ్బరాజు

ప్రియుడిపై అనుమానంతో సహచరి ఆత్మహత్య

అద్దంకి,జూలై3(ఆంధ్రజ్యోతి): సహజీవనం చేసే వ్యక్తిపై అనుమానంతో మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. అద్దంకిటౌన్ సీఐ సుబ్బరాజు కథనం మేరకు పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం జంగాలపల్లికి చెందిన మరియకుమారికి శావల్యాపురం మండలం ముంద్రువారిపాలెంకు చెందిన ఇబ్రాయిల్‌తో వివాహం జరిగింది. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా పెద్దల సమక్షంలో విడిపోయారు. ముంద్రువారిపాలెంలో ఉన్న సమయంలో వినుకొండ మండలం పెద కంచర్లకు చెందిన ఆటో డ్రైవర్ కంచర్ల శ్రీనివాసరావుతో పరిచయం ఏర్పడింది. 2017 నుంచి ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. 2021 నుంచి అద్దంకి మండలంలోని తిమ్మాయపాలెం సమీపంలో ఉన్న ఇటుకబట్టీల వద్ద ఉంటున్నారు. ముగ్గురు పిల్లలను ముండ్లమూరు మండలం శంకరాపురం హైస్కూల్‌లో చదివించుకుంటున్నారు. శ్రీనివాసరావుకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానం మరియకుమారికి కలిగింది. ఈ క్రమంలో స్కూల్‌లో చదువుతున్న పిల్లలను తీసుకువచ్చేందుకు శ్రీనివాసరావు గురువారం సాయంత్రం వెళ్లగా మరియకుమారి నివాసం ఉండే రేకుల షెడ్‌లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఇంటికి వచ్చి చూడగా ఉరివేసుకొని ఉండటంతో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటనా స్థలాన్నిసీఐ సుబ్బరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు.

అవీ.. ఇవీ

కొనుగోలు చేసిన బేళ్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ సింగరావు

నల్లబర్లీ పొగాకు కొనుగోళ్ల పరిశీలన

పంగులూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి):పంగులూరు మార్కెట్ యార్డ్ లోని నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సింగరావు గురువారం పరిశీలించారు. నాలుగు రోజులుగా రైతుల నుంచి కొనుగోలు చేసిన పొగాకు బేళ్ల వివరాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు (457 బేళ్లు) 390 క్వింటాళ్ళ 35 కిలోల పొగాకు కొనుగోలు చేసినట్టు పీసీఎస్ సీఈవో రావూరి లక్ష్మి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన పొగాకు బేళ్లను గ్రేడ్ వారీగా పరిశీలించి హెచ్‌డీఆర్. రూ. 12 వేలు, హెచ్‌డీఎం రూ. 9 వేలు, హెచ్‌డీఎక్స్ రూ. 6 వేలుగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ కొనుగోళ్ల వివరాలను తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆదిరెడ్డి, కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఒకేషనల్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న విద్యాకమిటీ చైర్మన్ సౌజన్య

ఒకేషనల్ ల్యాబ్‌ని సద్వినియోగం చేసుకోవాలి

చినగంజాం, జూలై 3(ఆంధ్రజ్యోతి) : పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒకేషనల్ ల్యాబ్‌ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చినగంజాం జడ్పీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్.సౌజన్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒకేషనల్ ల్యాబ్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ ఒకేషనల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారు నిత్యజీవితంలో దానిని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఒకేషనల్ ల్యాబ్ వలన కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ సాయిబాబా, ఉపాధ్యాయులు కుమార్, ఎస్.నరసింహారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బూదవాడ ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

నూతన పీఆర్సీని అమలు చేయాలి

● ఏపీటీఎఫ్ డిమాండ్

పంగులూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏ వెంటనే చెల్లించడంతో పాటు నూతన పీఆర్సీని అమలు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కంకణాల శ్రీనివాసరావు, చెజర్ల చెంచు రామారావు డిమాండ్ చేశారు. గురువారం బూదవాడలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. విద్యారంగ ప్రగతికి, ఉపాధ్యాయ సంక్షేమానికి ఏపీటీఎఫ్ నిరంతరం కృషిచేస్తున్నదన్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు తన్నీరు వెంకటరావు, రహంతుల్లా రాష్ట్రకౌన్సిలర్ జేవీఆర్, చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హరిహర గోకులం గోశాలలో పీఠాధిపతులను సత్కరిస్తున్న హిందూ సంఘాల ప్రతినిధులు

శింగరకొండలో పలువురు పీఠాధిపతుల పూజలు

అద్దంకి, జూలై3 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు ఖచ్చితంగా సనాతన ధర్మం అలవరచాలని ఆయోధ్య 1008 అనంతశ్రీ విభూషిత పీఠాధిపతి శరణ్ జీ మహరాజ్ అన్నారు. విజయవాడ నుంచి పొదిలి వెళ్తూ గురువారం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు, పూజారులు ఆశీర్వచనం అందించారు. అనంతరం సమీపంలో ఉన్న హరిహరగోకులం గోశాల వరకు గుర్రపు బండి పై ఊరేగింపు వచ్చారు. గోపూజ నిర్వహించారు. అనంతరం హిందూ ధర్మాన్ని గురించి ప్రసంగించారు. గోశాల నిర్వాహకుడు గోను గుంట సుబ్బారావు సేవలను అభినందించారు. ఇంకా పీఠాధిపతుల్లో విశ్వకుటుంబ ఆశ్రమ, ముంబాయి 1008 మహామండలేశ్వరి పీఠాధిపతులు పద్మావతి, చిన్న మస్తాన్‌దేవి, మహాశక్తి పీఠాధిపతులు శంకర విశ్వేశ్వరానంద తదితరులు ఉన్నారు.

పంగులూరు ఏపీఎంగా కోటేశ్వరరావు

పంగులూరు,జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల ఏపీఎంగా సి.హెచ్.కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన జ్యోతి ప్రసాద్ అద్దంకి బదిలీ కాగా అద్దంకి ఏపీఎంగా పనిచేస్తున్న కోటేశ్వరరావు బదిలీపై పంగులూరు వచ్చారు. కోటేశ్వరరావు గురువారం విధులను చేపట్టారు.

అద్దంకి ఆర్టీసీపై అధికారుల దృష్టి

గాడిలో పెట్టేందుకు చర్యలు

8 న మంత్రితో 5 కొత్త బస్సులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు

అద్దంకి,జూలై3(ఆంధ్రజ్యోతి): అద్దంకి ఆర్టీసీని గాడిలో పెట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఒకప్పుడు అద్దంకి డిపో రాష్ట్ర, రీజయన్ స్థాయిలో అన్ని విభాగాలలో ముందు వరుసలో నిలిచేది. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో ఆలనా పాలనా లేకుండా పోవటంతో పాటు, కొవిడ్ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు రద్దు కావటంతో గ్రామీణ ప్రాంత ప్రజలు రవాణాకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకున్నారు. అనంతరం ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్ సర్వీసులు మార్పు చేసి నడపటంలో అద్దంకి ఆర్టీసీ డిపో ఒకింత వైఫల్యం చెందిందనే విమర్శలు ఉన్నాయి. పాత పద్ధతినే అవలంబిస్తూ మొక్కుబడిగా సర్వీసులు నడుపుతూ ఆదాయం రావటం లేదని సాకు చూపి సర్వీసులు రద్దు చేయటమే కాని వేరే మార్గాలలో నడిపి ఆదాయం పెంచుదామనే ఆలోచన అధికారులు లేదని ప్రయాణికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో అద్దంకి డిపో ఉనికి కోల్పోతుందనే విధంగా మారుతుందని కార్మికులు సైతం ఆందోళన చెందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి రవికుమార్ పలుమార్లు అద్దంకి డిపో అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించారు. దీంతో అద్దంకి డిపోను గాడిలో పెట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఇటీవల ఆర్టీసీ నెల్లూరు ఈడీ మార్గమధ్యంలో వెళ్తూ అద్దంకి డిపోను ఆకస్మికంగా పరిశీలించి, పరిస్థితులను గమనించి అధికారులపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో ఇటీవల వరుసగా గుంటూరు ఆర్ఎం, బాపట్ల డీపీటీవోలు వరుస తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్టాండ్ కు రంగు వేయిస్తున్నారు. ప్లాట్‌ఫాంల వద్ద కొత్త బోర్డులు ఏర్పాటు, బస్సుల వేళలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నారు. బస్టాండును ఆధునీకరించటం ఒక ఎత్తైతే వీటన్నింటికి మించి రద్దయిన బస్ సర్వీసుల స్థానంలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సర్వే చేసి ఆయా రూట్లలో బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాలను ఆయా గ్రామాలకు మంత్రి రవికుమార్ వెళ్ళిన సమయంలో కూడా స్థానికులు అడుగుతున్నారు. అదే సమయంలో గతంలో నడిపిన చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ సర్వీస్‌లతో పాటు ఇతర దూరప్రాంత బస్ సర్వీసులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఈ నెల 8వ తేదీ అద్దంకి డిపోలో 5 కొత్త బస్సులు ప్రారంభించేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా అద్దంకి డిపో పరిస్థితి, గ్రామీణ ప్రాంతాలకు బస్ సర్వీస్‌ల పెంపుపై కూడా చర్చించే అవకాశం ఉంది. దీంతో ముందస్తుగానే ఉన్నతాధికారులు అన్ని రకాలుగా సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

అద్దంకి ఆర్టీసీ బస్టాండ్

ఆర్టీసీ బస్టాండ్‌లో వేస్తున్న రంగులు

సాగర్ కాలువలకు మరమ్మతులు

శరవేగంగా సాగుతున్న పనులు

ముళ్ల చెట్ల తొలగింపు

పూడిక తీత పనులకు శ్రీకారం

పర్చూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సాగర్ నీటి ప్రవాహానికి ఆటంకంగా మారిన చిల్లచెట్లు, ముళ్ల పొదలు, పూడిక తీత పనులు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో సాగర్ కాలువను పూర్తిగా నిర్లక్ష్యం చేయటంతో ఎక్కడ చూసినా చిల్ల చెట్లు, ముళ్ల పొదలతో నిండిపోయి, నీటి ప్రవాహం సక్రమంగా జరగక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీనికి తోడు పర్చూరు ఆయకట్టు చివరి భూములు కావటంతో సమస్య జటిలంగా మారింది. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలువల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించింది. కాలువ మరమ్మతులు, చిల్లచెట్ల తొలగింపు, పూడిక తీత పనుల అంచనాలను తయారు చేసి ప్రభుత్వానికి పంపటంతో అమోదం లభించింది. పర్చూరు మండల పరిధిలోని నూతలపాడు మైనర్‌కు ఓఅండ్ఎంకు సంబంధించి 16 పనులకు గాను రూ.62.70 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో ప్రస్తుతం సాగర్ కాలువలో పూడికతోపాటు, చిల్ల చెట్ల తొలగింపు పనులు చేస్తున్నారు.పారదర్శకంగా పనులు జరగాలన్న ఉద్దేశంతో నీటి సంఘాలకు ప్రభుత్వం అప్పగించింది. ప్రస్తుతం పనులు శరవేగంగా సాగుతున్నాయి. కాలువల మరమ్మతు పనులను ఎన్ఎస్పీ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.



నూతలపాడు మైనర్ వద్ద సాగర్ కాలువలో పూడిక తీస్తున్న ఎక్స్‌కవేటర్ (ఇన్‌సెట్లో) ముళ్ల చెట్లు, పూడిక తొలగించటంతో సాగర్ కాలువ ఇలా..

చిత్తడిగా రహదారులు - దుర్గంధంతో డ్రెయిన్లు

● రాకపోకలకు ప్రజల ఇబ్బందులు

చీరాల, జూలై 3 : చీరాల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపాటి వర్షాలకు కూడా ప్రధాన రహదారులు చిత్తడిగా మారుతున్నాయి. పలు చోట్ల పారుదల లేక డ్రయిన్‌లు దుర్గంధాలతో దర్శనమిస్తున్నాయి. డ్రయిన్‌లు నిండి దుర్వాసన రావడంతో ఆయా ప్రాంతాల్లో ప్రజలు రాకపోకలు సాగించాలంటే నానా యాతన పడుతున్నారు. డ్రయిన్‌లు శిథిలావస్థకు చేరడంతో వాటిలోని వ్యర్థ జలాలు రోడ్లపైకి చేరుతున్నాయి. పైగా కొన్నిచోట్ల చెత్త సేకరణ అసంపూర్తిగా ఉంటోంది. దీంతో వైరల్ ఫీవర్‌లు విజృంబిస్తున్నాయి. ఈక్రమంలో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ముక్కోణపు పార్క్ సమీపంలో సులభ్ కాంప్లెక్స్ నుంచి వచ్చే వ్యర్థాలను డ్రయిన్‌లకు కలిపారు. కానీ ఆ ప్రాంతంలో పారుదల సక్రమంగా లేదు. దీంతో అక్కడ దుర్వాసనలు వెదజల్లుతోంది. ఇదిలా ఉండగా ఇటీవల చిత్తడిగా కురుస్తున్న వర్షం కారణంగా పలు ప్రధాన రహదారులు అధ్వానంగా మారాయి. ఈక్రమంలో డ్రయిన్‌లు, పారిశుధ్య నిర్వహణ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

వ్యర్థాలతో నిండిపోయిన డ్రయినేజీ

పేరుకుపోయిన చెత్తా చెదారం

మాటలు చెప్పం..అభివృద్ధి చేసి చూపాం

సుపరి పాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యే కొండయ్య

రామకృష్ణాపురం(చీరాల), జూలై 3 : 'గత ప్రభుత్వంలా ప్రజలకు మాయ మాటలు చెప్పడం లేదు. ఏడాది పాలనలో అభివృద్ధి చేసి చూపామని' ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం మండల పరిధిలోని రామకృష్ణాపురంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆ ప్రాంత ప్రజలు కొండయ్యకు ఘన స్వాగతం పలికారు. ఈక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. గత ప్రభుత్వ తీరును ఎండ గట్టారు. సూపర్ సిక్స్ గ్రాండ్ సక్సెస్ అని అందరిని ఉత్సాహ పరిచారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో సుపరి పాలనలో తొలి అడుగు కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం

యద్దనపూడి : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన చేస్తున్నారని టీడీపీ మండల అధ్యక్షులు నల్లపనేని రంగయ్యచౌదరి అన్నారు. రెండవ రోజుగురువారం యద్దనపూడి మండలం లోని సూరవరపుపల్లి గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామ టీడీపీ నాయకులు ఇంటింటా తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రావిపాటి సీతయ్య, గుదే తారకరామారావు, కోయసతీష్, కొరిటాల వంశీకృష్ణ, నర్రా చంద్రశేఖర్, కె చినసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా నల్లబర్లీ కొనుగోళ్లు

ఇంకొల్లు,జూలై 3,(ఆంధ్రజ్యోతి) : సన్న, చిన్నకారు రైతులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో రాజకీయాలకు అతీతంగా మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు చేపట్టిందని పర్చూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుంజి వెంకట్రావు అన్నారు.పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు ప్రతి రైతు నుండి పూర్తిస్థాయిలో పొగాకు కొనుగోలు చేయాలని అధికారులకు సూచనలు చేసినట్లు వెంకట్రావు తెలిపారు. ఇంకొల్లులో పొగాకు కొనుగోలు కేంద్రంలో గురువారం వెంకట్రావు,మార్క్‌ఫెడ్ డిఎం కరుణశ్రీ కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రాజకీయాలకు అతీతంగా రైతులు తమ పంటను అమ్ముకోవాలని వారు సూచించారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, బయ్యర్ రాధాకృష్ణ, టీడీపీ నాయకులు కరి శ్రీనివాసరావు, వలేరు మార్క్, చిలుకూరి శ్రీనివాసరావు,గుది సీతారామయ్య,అన్నెం వెంకట్రావు,పొగాకు రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు

అభిమానుల అత్యుత్సాహం

అనసూయ అసహనం

చీరాల, జూలై 3 : చీరాలలో సినీ నటి, బుల్లితెర యాంకర్ అనసూయ భరద్వాజ్ అసహనం చెందారు. గురువారం ఉదయం పట్టణంలో ఓ వస్త్ర దుకాణం ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. అయితే పర్యవేక్షణ లోపంతో కారు నుంచి అనసూయ దిగి దుకాణం వద్దకు చేరేలోపే పెద్ద ఎత్తున అభిమానులు ఆమెను చూసేందుకు ఎగబడ్డారు.

దీంతో అనసూయ వెనుదిరిగి కారు వద్దకు చేరడంతో దుకాణ నిర్వాహకులు, పోలీసులు సర్ది చెప్పి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం కార్యక్రమంలో అనసూయ పాల్గొన్నారు. అనసూయ రాకపై ఉన్న శ్రద్ధ భద్రతపై పెట్టకపోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి.

బల్లికురవలో దివ్యాంగ పింఛన్‌లు పొందుతున్న వారికి నోటీస్‌లు అందజేస్తున్న సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్

దివ్యాంగ పింఛన్ల పునఃపరిశీలన

● లబ్ధిదారులకు నోటీస్‌లు

● నేటి నుంచి విడతల వారీగా తనిఖీలు

బల్లికురవ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా బోగస్ సర్టిఫికెట్లు పెట్టి పెద్ద ఎత్తున దివ్యాంగుల పింఛన్లను కొందరికి మంజూరు చేశారు. ఈ పింఛన్లపై కూటమి ప్రభుత్వానికి, అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో పింఛన్ల పునః పరిశీలనకు రంగం సిద్ధం అయింది. బల్లికురవ మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో మొత్తం 789 మంది దివ్యాంగ పింఛన్లు పొందుతున్నారు. వీరిలో చేతులు కాళ్లు సరిగా లేని వారు మతి స్థిమితం లేని వారు 333 మంది ఉన్నారు. వీరి పింఛన్ల పునఃపరిశీలన చేసేందుకు అన్ని సచివాలయల వెల్ఫేర్ అసిస్టెంట్లు వారికి రెండు రోజుల నుంచి నోటిస్‌లు అందజేస్తున్నారు. 4 వ తేదీన చీరాల ఏరియా వైద్యశాలకు వచ్చి మీ వద్ద ఉన్న దివ్యాంగ సర్టిఫికెట్లు అందజేయాలని లేకుంటే పింఛన్ రద్దు అయ్యే అవకాశం ఉందని నోటీస్‌లో పొందుపరిచారు. ఈ నెలలో 10, 11, 16, 17 తేదీలలో కూడా కొంత మందికి విడతల వారీగా పింఛన్ల పరిశీలన వైద్యుల సమక్షంలో జరుగుతుందని అధికారులు తెలిపారు.

పునః పరిశీలనకు నోటీస్‌లు

- ఎంపీడీవో కుసుమకుమారి

మండలంలో దివ్యాంగ పింఛన్లు పొందుతున్న వారి సర్టిఫికెట్ల పునః పరిశీలన చీరాల ఏరియా వైద్యశాలలో జరుగుతుంది. పింఛన్లు పొందుతున్న వారికి సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా నోటీస్‌లు అందిస్తున్నాం. లబ్ధిదారులు వారికి ఇచ్చిన తేదీలలో వెళ్లి వారి వద్ద సర్టిఫికెట్లు అధికారులకు చూపించాలి.

రోటరీ క్లబ్ సభ్యులను సన్మానిస్తున్న కౌముది సంస్థ సభ్యులు

రోటరీ క్లబ్ సభ్యులకు సన్మానం

అద్దంకిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): 2024-25లో రోటరీ క్లబ్ అందించిన సేవలను గుర్తించి హైదరాబాద్‌లో అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన రోటరీ క్లబ్ సభ్యులకు గురువారం సాహితీ కౌముది అద్దంకి ఆధ్వర్యంలో స్థానిక పుట్టంరాజు కళాక్షేత్రంలో సన్మాన కార్యక్రమం వారణాసి రఘురామశర్మ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యధిక రక్తదానాలు చేసిన రోటరీ క్లబ్ సెక్రటరీ చుండూరి మురళి సుధాకరరావును, పిల్లర్ ఆఫ్ ది క్లబ్ అవార్డు వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య)ను, రీజనల్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును అందుకున్న క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్యను సాహితీ కౌముది సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో మలాది శ్రీనివాసరావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ, కె.పాపారావు, ఆర్.రాజశేఖర్, నిమ్మరాజు నాగేశ్వరరావు, డాక్టర్ యు. దేవపాలన, గాడేపల్లి దివాకర్ దత్తు, డీవీఎం సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, హరి ప్రసాదు బాబు, సందిరెడ్డి శ్రీనివాసరావు, నరసింహారావు, భువనేశ్వరి, బాబు, మస్తాన్, సుబ్బారావు, అంజాద్ బాషా, రమేష్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాతకక్షలతో వ్యక్తిపై రాడ్లతో దాడి

● చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సురేష్

కొత్తపేట(చీరాల), జూలై 3 : వరుసకు చిన్నాన్న అయిన వ్యక్తిపై కుమారుల వరుస అయ్యే ఇరువురు వ్యక్తులు విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం కొత్తపేటలోని ధనలక్ష్మీ రైస్ మిల్లు సమీపంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పెనుగొండ సురేష్ పట్టణంలోని ఎంజీసీ క్లాత్ మార్కెట్‌లో గుమస్తాగా పని చేస్తున్నాడు. ఈక్రమంలోనే సమీపంలో నివాసముంటున్న వరుసకు కుమారులైన తవ్వా నాగరాజుకు, వెంకటేష్‌లతో వివాదాలు ఉన్నాయి. దీంతో ఇరువురూ పథకం ప్రకారం ఇంటి వద్దకు వచ్చి బయటకు పిలిచారు. వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్లతో తలపై, శరీరంపై గట్టిగా మోది పరారయ్యారు. దీంతో అపస్మారక స్థితిలోకి చేరిన బాధితుడిని స్థానికులు 108 సహాయంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్యులు తలకు శస్త్ర చికిత్స అందించారు.

హాస్పిటల్ వద్దకు దాడిచేసిన వ్యక్తులు

అయితే సురేష్‌ను హాస్పిటల్లో చేర్చిన విషయం తెలుసుకున్న ఇరువురు వ్యక్తులు గుంపులో అపరిచితుల్లా హాస్పిటల్ వద్దకు వచ్చారు. హాస్పిటల్ సిబ్బంది, తదితర అటెండర్స్ నుంచి ఆయన ఆరోగ్య విషయమై ఆరా తీశారు. తీరా విషయం బయటకు పొక్కడంతో అక్కడ నుంచి పరారయ్యారు.

స్కూటీ నుంచి పడి దివ్యాంగురాలికి గాయాలు

మార్టూరు,జూలై3(ఆంధ్రజ్యోతి):త్రీవీలర్స్ స్కూటీపై వెళుతుండగా అదుపుతప్పి స్కూటీ పడిపోవడంతో గుంటూరు సుజాత అనే దివ్యాంగురాలు గాయపడింది. మండలంలోని ఇసుకదర్శి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు సోదరునితో కలిసి అద్దంకి వెళుతున్నారు. స్కూటీని సుజాత నడుపుతున్నారు. అయితే గాలికి స్కూటీ అదుపు తప్పి జాతీయరహదారిపై ఒంగోలు వైపు ముప్పవరం దగ్గర రోడ్డుపై పడిపోవడంతో సుజాతకు గాయాలయ్యాయి.దాంతో ఆమెను 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

క్యారీ బ్యాగ్స్ పంపిణీ

మార్టూరు,జూలై3 (ఆంధ్రజ్యోతి):అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా గురువారం మార్టూరులోని పచ్చిమిర్చికూరగాయల మార్కెట్‌లో రోటరీ క్లబ్ సభ్యులు కూరగాయలను కొనుగోలు చేయడానికి వచ్చిన మహిళలకు ఐదు కిలోలు కూరగాయలు పట్టే క్యారీ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. అధ్యక్షులు మాదాల సాంబ శివరావు, చెరుకూరి నాగేశ్వరరావు, గోనుగుంట్ల రవికుమార్, జాష్టి సాంబ శివరావు,రావి అంకమ్మచౌదరి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

అద్దంకిటౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఈనెల 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక, ఉద్యోగ సంఘాల సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు పి. తిరుపతి రెడ్డి కోరారు. గురువారం స్థానిక కేర్ అండ్ క్యూర్ హోమియో క్లినిక్ ఆవరణంలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కేఎల్‌డీ ప్రసాద్ తంగిరాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కీచక ఉపాధ్యాయుడి సస్పెన్షన్

వరికుంటపాడు(ఉదయగిరి రూరల్), జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పుబోయమడగల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు లోకసాని వెంగయ్యను సస్పెండ్ చేస్తున్న అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నాడంటూ ఈ నెల 1న పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆ ఉపాధ్యాయుడిపై దాడికి పాల్పడిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సమగ్ర విచారణ చేపట్టిన ఎంఈవోలు రమేష్, రమణయ్యలు నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. దీంతో సస్పెన్షన్ చేస్తున్నట్లు కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. గురువారం పాఠశాలలో హెచ్ఎంకు నివేదిక పత్రాలను ఎంఈవోలు అందజేశారు.

- స్పౌజ్ పెన్షన్ల కథ కంచికేనా!?
- జిల్లాలో 3,680 మంది అర్హుల ఎంపిక
- నగదు పంపిణీకి ఇప్పటికే 2సార్లు వాయిదా

ఏడిపింఛన్!

- అడ్డుపడుతున్న ఎమ్మెల్యేలు, నేతలు?
- పునఃపరిశీలనకు ప్రభుత్వం ఆదేశం?
- మరోమారు సర్వేకు సన్నద్ధం

పేదలకు ప్రభుత్వం ఇచ్చే పింఛను సొమ్మే ఆధారం. ప్రతి నెలా అందే నగదు భార్యాభర్తలిద్దరికి ఏదో ఒక రూపంలో ఉపయోగపడేది. అయితే, అనుకోని పరిస్థితుల్లో భర్త మృతి చెందితే పింఛనుకు బ్రేక్ పడేది. ఇంటిపెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఇల్లాలికి ఆర్థికభారం ఎక్కువయ్యేది. ఇలాంటివారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా స్పౌజ్ పెన్షన్లు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జాబితాను సిద్ధం చేసి, పెన్షను అందజేసేందుకు సర్వం సిద్ధం చేసిన తరుణంలో అనూహ్యంగా వాయిదాలు పడటం వితంతువులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తోంది. ఇటు ఎమ్మెల్యేలు, అటు అధికార పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై తీసుకువచ్చిన ఒత్తిళ్లే జాప్యానికి కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి.

నెల్లూరు (హరనాథపురం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కొత్త స్పౌజ్ (భర్త మరణిస్తే భార్యకు ఇచ్చే) పెన్షన్ల పంపిణీకి కొందరు ఎమ్మెల్యేలు, నాయకులు అడ్డుపుల్ల వేయటంతో అవి పంపిణీ జరగకుండా ఆగిపోయాయి. ఈ స్పౌజ్ పెన్షన్లు వాస్తవానికి జూన్ నెలలో పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు జరిగాయి. జూన్ 12వ తేదీన ప్రత్యేకంగా వీటిని పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తొలుత నిర్ణయించింది. ఆ తర్వాత ఎందుకనో వాయిదా పడింది. జూలై 1న పాత వితంతు పెన్షన్లతో కలిపి పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. అయితే, అనూహ్యంగా జూన్ 30వ తేదీ సాయంత్రం స్పౌజ్ పెన్షన్లు ఇవ్వడంలేదనే వార్త వెలువడింది. అసలు ఈ పెన్షన్లు సకాలంలో ఇవ్వక పోవడానికి కారణమేమిటని పరిశీలిస్తే పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైసీపీ హయాంలో చనిపోయిన వారికి పెన్షన్లు ఎలా ఇస్తారని అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు అడ్డుకట్ట వేసినట్లు తెలిసింది. చనిపోయిన భర్తకు చెందిన భార్య, ఆమె బంధువులు తమ వద్దకు వచ్చి పెన్షన్లు మంజూరు చేయించమని అడగలేదంటూ కొందరు ఎమ్మెల్యేలు అసహనం వ్యక్తం చేసి పెన్షన్లు పంపిణీ చేయవద్దని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. దీనితోడు అర్హుల వివరాలను మరోమారు ఆరా తీయాలని అధికారులకు ఆదేశాలు అందినట్లు సమాచారం. ఇలా ఆ పెన్షన్ల పంపిణీకి బ్రేక్ పడింది.

నెరవేరని ప్రభుత్వ హామీ

పింఛను పొందుతూ చనిపోయిన భర్త స్థానంలో భార్యకు స్పౌజ్ పెన్షన్‌ను 15 రోజుల్లో మంజూరు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. భర్త పింఛన్ పొందుతూ మృతి చెంది ఉంటే ఎన్టీఆర్ భరోసా కింద తక్షణమే ఆయన భార్యకు సామాజిక పింఛను మంజూరు చేస్తామని ప్రకటించింది. వైసీపీ ప్రభుత్వంలో పింఛను పొందుతున్న భర్త మరణిస్తే భార్య వితంతు పింఛను కోసం దరఖాస్తు చేసేవారు. అనేక పరిశీలనలు జరిపి అర్హతలన్నీ ఉన్నా, పింఛను మంజూరు అవుతుందో లేదో తెలియని పరిస్థితి ఉండేది. ప్రజాప్రతినిధులు చెబితేనే పింఛను మంజూరు చేసిన సందర్భం గత ప్రభుత్వంలో ఉండేది. అయితే, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత 2024, నవంబరు 1వ తేదీ తరువాత మృతి చెందిన వారి భార్యలకు మరుసటి నెల నుంచే పింఛను అందజేస్తోంది. తాజాగా వైసీపీ హయాంలో మృతి చెందిన వారికి కూడా ఇవ్వాలనే ఉద్దేశంతో కాల వ్యవధిని సడలించింది. 2023, డిసెంబరు 1 నుంచి ఎప్పుడు మృతి చెంది ఉన్నా (2024 అక్టోబరు లోపు) అర్హులైన వారందరికీ పింఛను ఇవ్వాలని ఆదేశాల జారీ చేసింది.

3,680మంది గుర్తింపు

జిల్లాలో అనేక పరిశీలనల తరువాత 3,680 మంది అర్హులైన స్పౌజ్ పెన్షనర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అధికారిక లెక్కల ప్రకారం పింఛను పొందుతూ మృతి చెందిన వారి జాబితాను జిల్లా అధికారులు స్పౌజ్ పెన్షన్ల కోసం సిద్ధం చేశారు. పింఛను పొందే వారి పేర్లు, ఐడీ నంబర్లను ఆయా సచివాలయాల వారీగా పంపారు. పింఛను పొందే భర్త మృతి చెంది ఉంటే మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డును గ్రామ, వార్డు సచివాలయాల్లో అందచేశారు. ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్ లాగిన్‌కు వివరాలు వచ్చాయి. ఈ పరిశీలన తరువాత సెర్ఫ్ లాగిన్‌కి వివరాలు పంపారు. ఈ వివరాల ఆధారంగా అర్హులైన వారికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి.

వితంతు పింఛన్లు 74,994

జిల్లాలో ఇప్పటివరకు 74,994 మంది వితంతు పింఛనుదారులు ఉన్నారు. తాజా 3680 పింఛన్లతో ఈ సంఖ్య 78,674కి పెరిగింది. ఒక్కొక్కరికి రూ.4వేలు చొప్పున పెన్షను పంపిణీ చేస్తున్నారు. స్పౌజ్ పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్న వితంతువులు తమకు పెన్షన్ రాకపోవటంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ కోసం తిరిగి తిరిగి అలసిపోయిన వారు కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడు కూడా తీవ్రజాప్యం జరుగుతుండటంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు.

స్వర్ణాలచెరువులో రొట్టెలు మార్చుకుంటున్న భక్తులు

దర్గాలో భక్తుల పూజలు

- 6వ తేదీ నుంచి రొట్టెల పండుగ
- ఇప్పటికే దర్గాలో భక్తుల పండడి
- చకచకా జరుగుతున్న ఏర్పాట్లు

అతిథుల రాక..

మొదలైంది!

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మతసామరస్యానికి ప్రతీకగా బారాషహీద్ దర్గా వేదికగా జరిగే రొట్టెల పండుగకు యాత్రికుల రాక మొదలైంది. వాస్తవంగా 6వ తేదీన పండుగా ప్రారంభం కానుండగా మొహర్రం నెల మొదలవడంతో దూరప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు రొట్టెలు పట్టుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. గురువారం సుమారు 30వేల మంది భక్తులు వచ్చినట్లు దర్గా ముజావర్లు తెలిపారు. శుక్రవారం నుంచి భక్తుల సంఖ్య గంట గంటకు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాగా, దర్గా మైదానంలో క్యూలైన్లు, మంచినీరు, స్టాల్స్, పారిశుధ్యం, విద్యుద్దీకరణ, స్వర్ణాల ఘాట్‌లో రొట్టెలు వివరాలు తెలిపే బోర్డులు, పోలీసు కమాండ్ రూమ్ వంటి ఏర్పాట్లు జరుగుతూ ఉన్నాయి. అంబులెన్స్, ఫైర్ ఇంజన్‌లు రాకపోకలకు ఇబ్బందిలేకుండా రోడ్డు మార్జిన్‌లో దుకాణాలు లేకుండా చూడాలి. అత్యవసర దారిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అలాగే దర్గా మైదానంలో ఏర్పాటు చేసిన హోటళ్లలో ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేస్తూ ఉండాలి. అలాగే ధరలపై కూడా తనిఖీలు చేయాలి. రద్దీకి అనుగుణంగా దర్గా ప్రాంగణంలో షామియానాలు ఏర్పాటు చేయాలి. స్వర్ణాల చెరువులో బోట్ షికారుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ మూడు పడవలను సిద్ధం చేసింది. చెరువులో ఉన్న గుర్రపుడెక్క తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలి.

నెల్లూరు (క్రైం) : పండక్కి వచ్చే భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ కృష్ణకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు వైపు

పార్కింగ్ ప్రాంతాలు ఇవే

నుంచి వచ్చే వాహనాలు అయ్యప్ప గుడి నుంచి మినీ బైపాస్ మీదుగా డీ మార్ట్ పక్కన ఉన్న సైన్స్‌పార్క్ వద్ద, ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో పార్కింగ్ చేసుకోవచ్చు. కావలి, బుచ్చి ప్రాంతాల వైపు నుంచి వచ్చే వాహనాలను ఎన్టీఆర్ నగర్ జాతీయరహదారిపై ఎస్వీజీఎస్ కళాశాల మైదానంలో పార్కింగ్ చేసుకోవచ్చు. అలాగే జొన్నవాడ మీదుగా వచ్చే వాహనదారులు డీఎస్ఎన్ మినీ ఫంక్షన్ హాలు ముందు, వెనుక పార్క్ చేసుకోవచ్చు. పొదలకూరు నుంచి వచ్చే వాహనాలు ప్రసార భారతి వద్ద పార్కింగ్ చేసుకోవచ్చు. దర్గా వైపు వచ్చే వాహనాలకు తప్పనిసరిగా వెహికల్ పాస్‌లు ఉండాలి.

ట్రాఫిక్ ఆంక్షలు

రొట్టెల పండుగ సందర్భంగా 6 నుంచి 10వ తేదీ వరకు నగరంలో పోలీసులు ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. గూడూరు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను అయ్యప్పగుడి, బీవీనగర్ మీదుగా రామలింగాపురం, ముత్తుకూరు రైల్వే అండర్ బ్రిడ్జి, ఏసీ కూరగాయల మార్కెట్ మీదుగా ఆర్టీసీ డిపోకు చేరుకోవాలి. పొదలకూరు నుంచి వచ్చే వాహనాలు డైకాస్‌రోడ్డు నుంచి అయ్యప్పగుడి సర్కిల్ మీదుగా మినీబైపాస్‌లో బస్టాండుకు చేరుకోవాలి. జొన్నవాడ నుంచి వచ్చే వాహనాలు పుట్టా ఎస్టేట్, బోసుబొమ్మ, గాంధీబొమ్మ, ఆర్టీసీ డిపు చేరుకోవాలి. బట్వాడిపాలెం నుంచి పోలీ సు కార్యాలయంలో మీదుగా వెళ్ళే వాహనాలను మూలాపేట వైపు డైవర్ట్ చేశారు.

పోలీస్ అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

దర్గా పరిసర ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ కృష్ణకాంత్ గురువారం పరిశీలించారు. పోలీసు కంట్రోల్ రూమ్, వాహనాల పార్కింగ్ ప్రదేశాల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఏఎస్పీ సీహెచ్ సౌజన్య, నగర డీఎస్పీ సింధు ప్రియ, సీఐలు ఉన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ విజయన్

ఇబ్బందులు రానివ్వద్దు

- అధికారులకు కమిషనర్ ఆదేశం

నెల్లూరు (సిటీ) : రొట్టెల పండుగకు వచ్చే భక్తుల వాహనాలు నిలిపే పార్కింగ్ ప్రాంతాలలో బయో మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ నందన్ తెలిపారు. గురువారం అధికారులతో కలిసి ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలనాలని అధికారులకు సూచించారు. రొట్టెలు మార్చుకునే ఘాట్ వద్ద పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. నీళ్లలో వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు పడకుండా చూడాలని తెలిపారు. అనంతరం కార్యాలయంలో టిడ్కో, గృహ నిర్మాణ అధికారులతో ఆయన సమీక్షించారు. కాగ డిప్యూటీ మేయర్ తహసీన్ గురుగ్రాం వద్ద గురువారం జరిగిన ఆటోమోటివ్ టెక్నాలజీ సదస్సులో పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరా

నెల్లూరు (జడ్పీ) : రొట్టెల పండుగ సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరాను అందిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ తెలిపారు. దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన పరిశీలిం చారు. 15 మంది డీఈలు, 22 ఏఈలు, 150 మంది విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం ఆయన దర్గాలో ప్రాత్యేక ప్రార్థనలు చేశారు. ఈఈ శ్రీధర్, డీఈ అశోక్, ఏఈ లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

నేత్రపర్వం రాజసూయ యాగ అలంకారం

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు మూలాపేటలోని ద్రౌపదీ సమేత శ్రీకృష్ణ ధర్మరాజులస్వామి ఆలయంలో గురువారం రాత్రి రాజసూయ యాగం అలంకరణ భక్తులకు కనువిందు చేసింది. ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఉదయం హోమాలు, విశేష పూజలు, చప్పర ఉత్సవం, భగవద్గీత పారాయణం జరిగాయి. సాయంత్రం మహాభారత ప్రవచనాన్ని భక్తులు ఆసక్తిగా ఆలకించారు. రాత్రి మూలవర్లకు విశేష పూలంగిసేవ, ఉత్సవర్లకు రాజసూయ యాగం అలంకరణ జరిగాయి. ఆ తర్వాత పేట ఉత్సవం నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

రాజసూయ యాగానికి శ్రీకృష్ణునికి ద్రౌపదీ ధర్మరాజు ఆహ్వానం పలుకుతున్న అలంకరణ

నిరసనలు, ప్రతిఘటనల మధ్య

నేడు కరేడులో గ్రామసభ

భూములు ఇచ్చేదేలేదంటున్న రైతులు ● తమ గోడు వినాలని కలెక్టర్‌కు మొర

కందుకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉలవపాడు మండలం కరేడులో రైతుల తీవ్ర నిరసనలు, ఆందోళనల మధ్య అధికారులు శుక్రవారం ఉదయం కరేడులో గ్రామసభ నిర్వహించనున్నారు. ఇండోసోల్ సోలార్ పరిశ్రమ కరేడు రైతుల గుండెల్లో మంటలు రేకెత్తించగా వారి ఆందోళనను ఏమాత్రం పట్టించుకోకుండా గ్రామసభ నిర్వహణకు అధికారులు సిద్ధమవడంపై రైతులు రగిలిపోతున్నారు. పచ్చని పంట పొలాల్లో సోలార్ ప్రాజెక్టు పెట్టడం ఏమిటంటూ ఆక్రోశిస్తున్నారు. పరిశ్రమ కోసం ఒక్క ఎకరం కూడా ఇవ్వబోమని బలవంతంగా భూములు లాక్కోవాలని చూస్తే తమ ప్రాణాలైనా ఇస్తామంటూ గత నెల 29న జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈ పరిస్థితుల్లో కలెక్టరు, అంతకన్నా ఉన్నతస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి తమ అభిప్రాయాలు తీసుకుంటారని ఆశించామని, అయితే అలా కాకుండా గ్రామసభ జరిపాము అనిపించుకునేందుకు భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు రాజశేఖర్, కందుకూరు సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజల ఆధ్వర్యంలో గ్రామసభకు ఏర్పాటుచేయటం వారి నిర్లక్ష్యధోరణికి అద్దంపడుతోందని కరేడు రైతులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పోర్టుకు సమీపంలోని భూములకు భవిష్యత్తులో ధర పెరుగుతుందని, అందువల్ల రైతుల వద్ద భూములు లాగేసుకుని సొమ్ముచేసుకోవాలన్న బడాబాబులకు అధికారులు సహకరిస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం జరిగే గ్రామసభలో కూడా తమ ప్రతిఘటనను చూయిస్తామని ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇచ్చేది లేదని అర్జీలు ఇచ్చి అందుకు రశీదులు కూడా తీసుకుంటామని రైతులు చెబుతున్నారు. భూసేకరణ నోటిఫికేషన్ రద్దుచేసేవరకు ఐక్యఉద్యమాన్ని కొనసాగిస్తామని కరేడు రైతులు, వివిధరైతు సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు.

భూములు ఇచ్చేదే లేదు!

మాకు తరతరాలుగా వస్తున్న 7 ఎకరాల భూమిని పరిశ్రమల పేరుతో లాగేసుకోవాలని చూస్తున్నారు. సముద్రంలో చేపల వేట, ఉన్న భూమిలో వేరుశనగ సాగు ద్వారా జీవనం సాగిస్తున్నాం. కొన్నేళ్లుగా చేపల వేట అంతంతమాత్రంగానే ఉండటంతో వ్యవసాయమే మాకు జీవనాధారమైంది. మా గ్రామంలో ఫ్యాక్టరీ ఏదో కడతారంట అందుకోసం మా ఇల్లులు, పొలాలు ఇవ్వాలంట అని మాట్లాడుకుంటున్నారు. మేము ఇంకోచోటకు వెళ్లి బతకలేము. బలవంతంగా పంపించాలని చూస్తే ప్రాణాలైనా ఇస్తాం కానీ పొలాలు ఇచ్చేది లేదు.

- కాటం నరసమ్మ, బట్టి సోమయ్యపాలెం

భూసేకరణ ప్రకటన వెనక్కు తీసుకునేవరకు పోరాటం

కరేడు పంచాయతీ పరిధిలో 8358 ఎకరాల భూమిని ఇండోసోల్ పరిశ్రమ కోసం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుని 4355 ఎకరాలకోసం నోటిఫికేషన్ ఇచ్చేశారు. ఈ భూమితోపాటు పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గిరిజనకాలనీ, ఉప్పరపాలెం, పొట్టేనుగుంట కాలనీలను కూడా ఖాళీ చేయించాలని ప్రకటించారు. వ్యవసాయం, వ్యవసాయ కూలీలుగా బతుకుతున్న గ్రామస్థులు ఒక్క ఎకరం భూమి ఇచ్చేందుకు కూడా ససేమిరా అంటున్నారు. ప్రజల నిరసనను వారి మనోభావాలను గుర్తించకుండా ప్రభుత్వం ముందుకెళ్తే తీవ్ర పరిణామాలను చూడాల్సి ఉంటుంది. భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దుచేసే వరకు ఉద్యమం కొనసాగి తీరుతుంది.

- జీ. వెంకటేశ్వర్లు, సీపీఎం, రైతుసంఘం నాయకుడు

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	116
స్కిన్ చికెన్	212
స్కిన్‌లెస్	234

కోడిగుడ్ల ధర (100): 590

సుపరిపాలన అందించడమే లక్ష్యం

గుడ్లూరు, జులై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మండల టీడీపీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు అన్నారు. టీడీపీ చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండలంలోని చినలాటవరపిలో ఆపార్టీ నాయకులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కాలనీ వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కావులూరి ప్రసాద్, ఉమ్మినేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, బుల్లయ్య, మేకల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

న్యూస్ బాక్స్

కరేడు రైతులకు జగన్ అండగా నిలవాలి

కందుకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): భూములు ఇవ్వలేమని నిరసన తెలిపిన కరేడు రైతులకు మాజీ సీఎం జగన్ అండగా నిలవాలని ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నేతి మహేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కేసులతో వేధించేవాళ్లను పరామర్శిస్తున్న ఆయన చిత్తశుద్ధి ఉంటే కరేడు రైతులందరినీ తక్షణం పరామర్శించాలన్నారు. ఇండోసోల్ కంపెనీ యజమాని విశ్వేశ్వరరెడ్డితో తనకెలాంటి సంబంధం లేదని ఆయన ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆలస్యంగానైనా కరేడు రైతులకు సంఘీభావంగా స్థానిక వైసీపీ నాయకులు మాట్లాడటం హర్షనీయమన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

కందుకూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణం, రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలు తొలగింపు, మరమ్మతులకోసం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ ఏఈ టీవీ నరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రూరల్ సబ్‌స్టేషన్ నుంచి వెళ్లే 11కేవీ ఉప్పు చెరువు ఫీడర్‌లో చెట్ల కొమ్మలు తొలగించటం కోసం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. జనార్ధనకాలనీ దుర్గమ్మగుడి ఏరియా, మగ్గాలమిల్లు ప్రాంతం, విజయనగర్‌కాలనీ, సాయినగర్, బలరామయ్యతోట, ఐఎస్ రావు నగర్, ఉప్పుచెరువు, ఏకలవ్యనగర్, బృందావనం, మాయాబజారు ప్రాంతాల్లో కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

'దీపం-2' నగదు ఎప్పటికి జమయ్యేను ?

● ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు ● కొండాపురం మండలంలో 4వేలకుపైగా అర్హులు

కొండాపురం, జూలై3(ఆంధ్రజ్యోతి): గ్యాస్ వినియోగదారులందరికీ ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇచ్చేందుకు టీడీపీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఈ ఏడాది జనవరి నుంచి ఈ పథకం అమలులోకి వచ్చింది. మొదటిసారి కొందరికే నగదు ఖాతాలకు జమ అయింది. ఎక్కువమందికి జమ కాకపోవడంతో సంబంధిత గ్యాస్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా నగదు జమకావడంలేదు.

● ఏడువేలకుపైగా కనెక్షన్లు

మండలంలో లక్ష్మీ వినాయక ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఉంది. ఈ ఏజెన్సీ పరిధిలో జనరల్, దీపం, ఉజ్వల తదితర విభాగాలకు సంబంధించి 7 వేలకుపైగా కనెక్షన్లు ఉన్నాయి. అన్ని రకాల గ్యాస్ వినియోగదారులకు ఏడాదికి ఉచితంగా మూడు బండలు ఇచ్చేందుకు ప్రభుత్వం దీపం-2 పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో జనరల్, దీపం పథకాల లబ్ధిదారులు గ్యాస్ బండ ను తీసుకునే సమయంలో సంబంధిత ఏ జెన్సీ వారికి నగదు చెల్లించి తీసుకుంటే ల బ్ధిదారుని బ్యాంకు ఖాతాలో నగదు జమ అవుతుంది. ఇందుకు సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు అర్హుల జాబితాను ప్రభుత్వం అందచేసింది.

కొండాపురంలోని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం

● నాలుగు నెలలకు ఒక సిలిండర్

జనరల్, దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ తీసుకున్నవారికి సిలిండర్ తీసుకున్న ప్రతిసారి రూ.50 నగదు ఖాతాకు జమ అవుతుంది. ఉజ్వల పథకం ద్వారా కనెక్షను పొందిన లబ్ధిదారుల ఖాతాకు రూ.300 జమ అవుతుంది. గ్యాస్ సిలిండరును ఎక్కువకాలం తీసుకోకపోవడంతో పలువురు కనెక్షన్లు పనిచేయకుండా పోయాయి. ఉచిత గ్యాస్ వస్తుందనే కారణంలో నిలిచిపోయిన కనెక్షన్లు తిరిగి వాడుకలోకి తీసుకువచ్చారు. అలాంటి వినియోగదారులకు నగదు ఇప్పటికీ జమకాలేదు. ఏడాదిలో ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున తీసుకుంటే రూ.860 బ్యాంకు ఖాతాలకు జమ అవుతుంది. అర్హులయిన 4000 మందిలో మొదటిసారి నగదు ఏప్రిల్‌లోగా జమ కావాల్సిన నగదు కొంతమందికి మాత్రమే జమ అయింది. రెండవసారి నగదు ఇప్పటివరకు జమకాలేదని లబ్ధిదారులు అంటున్నారు.

విగ్రహావిష్కరణ విజయవంతంపై ఆనందం

కావలి,జూలై3(ఆంధ్రజ్యోతి) పట్టణంలోని రైతుబజారు వద్ద వంగవీటి మోహన్ రంగా విగ్రహావిష్కరణ విజయవంతంపై రంగా అభిమానులు, కాపునేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి రంగా బొమ్మతో ఉన్న మెమొంటోను బహూకరించారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రంగా విగ్రహాన్ని బుధవారం రాత్రి రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా ఆవిష్కరణలో కీలక భూమి పోషించి నందుకు మీకు రుణపడి ఉంటామని వారు ఎమ్మెల్యేకు తెలిపారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (II A.D.J) AT PUDUCHERRY
I.A.NO. 1119/2019 in MACTOP.NO.386/2014

Josephine & 2 others
...Petitioners/Petitioners
Vs.
1. N.Sivakumar
2. Venkataraman Reddy Bussa reddy @ B.V.Ramana Reddy
3. The Regional Manager, National Insurance Co. Ltd., A.P.
...Respondents/Respondents

NOTICE AGAINST 2nd RESPONDENT

To,
Mr. Venkataraman Reddy Bussa reddy @ B.V.Ramana Reddy, Son of Malakonda Reddy, No.3-75, Paluru (V & P), Prakasam District, Kandukur (M), Kandukur, Andhra Pradesh-523 105.

Please take notice that the above petitioners have filed the main petition claiming compensation as against the respondents above and the matter stands posted on 15-07-2025 at about 10:00 am for your appearance and objection if any put forth on the day specified. Failing which the matter will be decided in your absence on merits.

Sd/- S.PARIMALAM
B.A. LL.B.,
Advocate,
No.10, Vinayagar Koil Street, Kamaraj Nagar, Vengatta Nagar (Post), Puducherry - 605 011
98423 82410

పార్వతిని సత్కరిస్తున్న అధికారులు

బదిలీ అయిన పలువురికి సన్మానం

బిట్రగుంట, జూలై 3(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పని చేస్తున్న పలువురు ఉద్యోగులు బదిలీ కాగా, వారికి గురు వారం సన్మానం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్ పార్వతిని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. విశ్వనాథరావుపేట బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఆరుగురు టీచర్లను ప్రధానోపాధ్యాయులు నీరజ, గంగాధర్‌రావు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవోలు నరసింహారావు, జయమ్మ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

రియల్ ఎస్టేట్ పేరుతో మోసం

రూ.2.11 కోట్ల మేర డిపాజిట్లు వసూలు చేసిన దంపతులు
తప్పించుకు తిరుగుతున్న ఇద్దరిని అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడితే అధికంగా రాబడులు ఉంటాయని నమ్మించి మోసం చేసిన భార్యాభర్తను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. సైబరాబాద్ ఆర్థికనేరాల విభాగం డీసీపీ కె.ప్రసాద్ కథనంమేరకు, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన పనేం ఉజ్వల, పనేం మహేష్ భార్యాభర్తలు. ఇద్దరు కలిసి నగరంలోని కెపీహెచ్‌బీ కాలనీలో నివాసముంటూ క్రెస్ట్ ప్రాపర్టీస్(ఓపీసీ) ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను ఏర్పాటు చేశారు. పెట్టుబడిదారులను లక్ష్యంగా చేసుకొని ఇద్దరు కలిసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి, తమ రియల్ ఎస్టేట్ కంపెనీలో పెట్టుబడి పెడితే 2 శాతం వడ్డీతో ప్రతినెలా చెల్లిస్తామని నమ్మించి, కోట్లల్లో డబ్బులను వసూలు చేశారు. మహేష్ మరో రెండు కంపెనీలైన అగర్వుడ్ ఫామ్ ల్యాండ్, క్రిస్ట్ గ్లోబల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో పేరుతో పెట్టుబడి దారులను నమ్మించి వారి నుంచి రూ.2.11 కోట్లను డిపాజిట్ల రూపంలో వసూలు చేశారు. పైరెండు కంపెనీలే కాకుండా ఫైన్ సొల్యూషన్స్ వెస్ట్రన్ ఆక్వా పేరుతో కంపెనీలను మహేష్ ఏర్పాటు చేశాడని తమ విచారణలో గుర్తించినట్టు డీసీపీ తెలిపారు. డిపాజిట్లుగా తీసుకున్న మొత్తానికి నిందితులైన భార్య,భర్తలు కలిసి డబ్బులు పెట్టుబడిగా పెట్టిన వారికి ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కులు, ఎంఓయూలు చేశారు. ఇలా ఐదుగురు బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసిన తర్వాత కొన్ని నెలలపాటు తిరిగి చెల్లింపులు చేశారు. ఆ తరువాత నుంచి తాము ఇచ్చిన మాటను నిలపు కోవడంలో విఫలమై, రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని మూసివేసి పరారయ్యారు. మోసపోయామని గుర్తించిన బాధితులు బాచుపల్లి, కొల్లూరు, చందానగర్, మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టి పరారీలో ఉన్న భర్త మహేష్‌ను బెంగళూరులో, భార్య ఉజ్వలను నెల్లూరులోని కందుకూరులో అరెస్టు చేశామని, కేసును ఆర్థిక నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ కె.వి.సుబ్బారావు బృందం దర్యాప్తు చేస్తోందని డీసీపీ కె.ప్రసాద్ తెలిపారు.

కేజీబీవీకి మోటారు వితరణ

కావలి రూరల్, జూలై3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కేజీబీవీలోని బోరుకు సబ్ మెర్సిబుల్ మోటారును గురువారం దాతలు అందజేశారు. పట్టణంలోని గ్రీన్ హేండ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుల ఆధ్వర్యంలో పట్టణంలోని మానస థియేటర్ ప్రాంతానికి చెందిన శివ కుమార్తెలు అక్షయ, ఆకాంక్ష విద్యాలయంలో విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో మోటారును వితరణ చేసినట్లు ప్రిన్సిపాల్ సధ్యారాణి తెలిపారు. దాతలకు అభినందనలు తెలిపారు.

ప్రిన్సిపాల్‌కు మోటారును అందజేస్తున్న దాత

చెత్తను సంపద కేంద్రాలకు తరలించండి

లింగసముద్రం : చినపవనిలో క్లాప్‌మిత్రలతో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసులు,
కావలి : చెత్త సేకరణపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో

లింగసముద్రం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి చెత్త సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు తెలిపారు.గురువారం ఆయన స్థానిక పంచాయతీ కార్యదర్శి షేక్ రషీద్ అహ్మద్‌తో కలిసి చినపవని గ్రామంలో చెత్త తరలింపును పరిశీలించారు. అనంతరం క్లాప్ మిత్రలతో మాట్లాడారు.గ్రామంలోని చెత్తను తరలిస్తే గ్రామాలు పరిశుభ్రంగా ఉండి, దోమలు లేకుండా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆయన చెత్త సంపద సృష్టి కేంద్రాన్ని, పొలాల్లో జరుగుతున్న పంటకాలువ పూడికతీతను పరిశీలించారు. శ్రామికుల మస్టర్లను తనిఖీ చేశారు. గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులకు రుచిగా శుచిగా మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సోంపల్లి మనోహర్, టిపి జి వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

కావలి రూరల్, జూన్3:(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీదేవి పేర్కొన్నారు. కావలి మండలం సిరిపురం పంచాయతీని గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను రోడ్లపై వేయకుండా ఇళ్లవద్దకు చెత్తసేకరణకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడి, పొడి చెత్తలను వేరుచేసి అందజేయాలన్నారు. చెత్త సేకరణ, ఐవీఆర్ఎస్ కాల్స్‌పై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎంపిక

కొండాపురం, జూలై3(ఆంధ్రజ్యోతి): మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ సభ్యుల ఎంపిక గురువారం మండలపరిషత్ కార్యాలయంలో జరిగింది. మండల అధ్యక్షుడిగా సీహెచ్ ప్రదీప్, ఉపాధ్యక్షుడిగా కేజే. పృథ్వీరాజ్, జనరల్ సెక్రటరీగా టీ.గోపాల్, కోశాధికారిగా సీ.హెచ్ వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పేదలకు అన్నదానం

కావలి రూరల్, జూలై3(ఆంధ్రజ్యోతి): తల్లి కర్నాటి అనురాధ జ్ఞాపకార్థం ఆమె తనయుడు కర్నాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు కర్నాటి రోహిత్ గురువారం కావలి బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం నిర్వహించారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్, ఆయన భార్య డాక్టర్ నాగభార్గవి పాల్గొని పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ తన తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆమె పేరున పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఇమామ్ ఖాసం గ్రామోత్సవం

అల్లూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో అశువుల బాసిన వీరులను స్మరించుకుంటూ నిర్వహించుకునే పండుగ మొహర్రం.ఈ పండుగను పురస్కరించుకొని పది రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఏడో రోజైన గురువారం రాత్రి ఇమామ్ ఖాసిం పీరును అవివాహితుడైన యువకుడు చేతబూని గుర్రంపై మిగిలిన పీర్లతో కలసి గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా అల్లూరు రాయాజీవీధిలోని పీర్ల చావిడిలో ప్రత్యేక ఫాతెహాలను నిర్వహించిన అనంతరం, మసీదు సెంటరులోని మౌలాలి దర్గాలో ఆచారాన్ని అనుసరిస్తూ కార్యక్రమాలను నిర్వహించారు.

ఆ మూడు మండలాలను తిరిగి కందుకూరు కోర్టుల పరిధిలో కలపాలి

కందుకూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): కక్షిదారులకు సత్వర న్యాయం కోసం ఏర్పాటుచేసిన సింగరాయకొండ కోర్టు పరిధిలోకి కలిపిన కొండపి, జరుగుమల్లి, సింగరాయకొండ మండలాలను తిరిగి కందుకూరు కోర్టుల పరిధిలో చేర్చాలని విజ్ఞప్తి చేస్తూ కందుకూరు బార్ అసోసియేషన్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. బార్ ప్రెసిడెంట్ వలేటి శ్రీధర్‌నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ కందుకూరులో రెండు కోర్టులు ఉండగా ఇక్కడ పనిభారం తగ్గిపోయిందన్నారు. మరోవైపు సింగరాయకొండ కోర్టులో పనిభారం ఎక్కువైనందున కక్షిదారులకు అన్యాయం జరిగే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితిని విశ్లేషించి ఈ మూడు మండలాలను తిరిగి కందుకూరు కోర్టు పరిధిలోకి తేవాలని విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

గ్రామగ్రామాన 'సుపరిపాలన తొలి అడుగు'

కందుకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): టీడీపీ తలపెట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం రెండవరోజు మండలంలోని అనేక గ్రామాలలోనూ, పట్టణంలోని పలు వార్డులలోనూ నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు నేతృత్వంలో స్థానిక నాయకులు వార్డుల వారీగా ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కాగా మండలంలోని పందలపాడులోనూ టీడీపీ నేతలు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేతలు

తేనీటి ముచ్చట్లు!

సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొనేందు కోసం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇతర నాయకులు గురువారం ఉదయగిరికి వచ్చారు. ఈ సందర్భంగా పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో తేనీరు సేవిస్తూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సరదాగా ముచ్చటించారు. టీ దుకాణం వద్ద సాధారణ వ్యక్తుల్లా బెంచీపై కూర్చొని వచ్చిన వారితో సంభాషిస్తూ ఆనందంగా గడిపారు. ఈ దృశ్యం అందరినీ ఆకట్టుకుంది.

- ఉదయగిరి, (ఆంధ్రజ్యోతి)

మేమూ చదువుకుంటాం సార్!

సర్... ఈ స్కూల్లో మేమూ చదువుకుంటామంటూ ఇద్దరు చిన్నారులు కమిషనర్ నందన్‌కు మొరపెట్టుకున్నారు. గురువారం నగరంలోని వీఆర్ హైస్కూల్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షిస్తుండగా అటుగా వెళ్తున్న ఇద్దరు భిక్షాటన చేసుకునే పిల్లలు వచ్చి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. మీ కుటుంబ పెద్దలను తీసుకువచ్చి నిర్భయంగా స్కూల్లో చేరవచ్చని కమిషనర్ తెలిపారు. స్థానిక హెచ్‌ఎం ద్వారా స్కూల్లోకి ప్రవేశం ఉంటుందని చెప్పారు.

- నెల్లూరు (సిటీ, ఆంధ్రజ్యోతి)

ఈ వృథా.. కారాదు వ్యథ!

మామిడితోటలో సోమశిల జలాల నిల్వ

రెండో పంట కోసం సోమశిల జలాశయం ఉత్తర కాలువకు కొన్ని రోజులుగా నీరు వదులుతున్నారు. అయితే అనంతసాగరం మండలం మినగల్లు వద్ద ఉపకాలువ ద్వారా సరఫరా చేస్తున్న నీరు వృథాగా పోతోంది. కాలువ పరిధి నీటి సరఫరా నియంత్రణ, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా జలాలు పొలాలను ముంచెత్తుతున్నాయి. మామిడి తోటలో సుమారు మూడు అడుగుల మేరా నీరు నిలిచింది. కాలువ సమపంలోనే రేవూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ఉండడంతో ప్రజలు, సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. జలవనరుల శాఖాధికారులు దృష్టి సారించి నీటి నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- అనంతసాగరం, (ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి విచిత్రం

ప్రత్యేక అలంకరణలతో ట్రాక్టర్ ప్రభలు

ముగిసిన కలిగిరమ్మ తిరుణాళ్ల

ప్రత్యేక ఆకర్షణగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్ ప్రభలు

ఐదురోజులపాటు కలిగిరిలో జరి గిన కలిగిరమ్మ తిరుణాళ్ల గురు వారం సుడిమాను ఉత్సవంతో కనుల పండువగా ముగిసింది. ఉదయం ఆలయంలో మహిళాభక్తులు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కలిగిరి, జిర్రా వారిపాలెం, పాపన మునిలిపాలెం గ్రామాలకు చెందిన చిన్నారులు, యువతులు మహిళలు ప్రదర్శించిన కోలాటం అందరినీ అలరించింది. రైతులు తమ ఎడ్లబండ్లను, ట్రాక్టర్లను ప్రభలుగా అందంగా అలంకరించుకొని కలిగిరమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పీ చెంచలబాబు యాదవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సాయంత్రం సుడిమాను ఉత్సవాన్ని కనులారా తిలకిం చిన ప్రజలు భక్తిపారవశ్యంలో మునిగి పోయారు. కార్యక్రమాలన్నీ ముగిశాక పాలవెల్లిని పనిపాటలవాళ్లకి పంచిపెట్టారు.

- కలిగిరి, (ఆంధ్రజ్యోతి)

కలిగిరమ్మ ఆలయం ఎదుట నిర్వహించిన సుడిమాను ఉత్సవం

నిందితుల వివరాలు తెలుపుతున్న సీఐ శ్రీనివాసరావు

కత్తులతో బెదిరించి దోచుకెళ్లే ముఠా అరెస్ట్

నెల్లూరు(క్రైం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వ్యసనాలకు బానిసై ఒంటరిగా ఉన్న ప్రజలను కత్తులతో భయపెట్టి వారి నుంచి డబ్బు దోచుకెళ్లే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వివరాలను గురువారం వేదాయపాళెం పోలీసు స్టేషన్‌లో సీఐ శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. నగరంలోని వనంతోపు సెంటర్ హెచ్‌పీ పెట్రోలు బంకు ఎదురుగా రోడ్ వద్ద జూన్ 25వ తేది మధ్యాహ్నం ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అన్సార్ అనే వ్యక్తిని కత్తులు చూపించి బెదిరించి అతని వద్ద ఉన్న రూ.1000 నగదు దోచుకెళ్లారు. అదే రోజు బాధితుడు వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐ డీఎస్ విజయ్‌కుమార్ వారి సిబ్బందితో కలిసి సాంకేతికత ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. కొండాయపాళెం హరిజనవాడకు చెందిన గల్లా విక్సన్, రౌడీషీటర్ గిద్దలూరు గోవర్ధన్ అలియాస్ గోవాను నిందితులుగా గుర్తించారు. గురువారం మధ్యాహ్నం పడారుపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి కత్తి, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

మర్రిపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జనావాసాల్లోకి వచ్చిన చుక్కల దుప్పి కుక్కల దాడిలో మృతి చెందిన ఘటన మర్రిపాడు మండలం కండ్రిక గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఉదయం గ్రామంలోకి మంచినీటి కోసం వచ్చిన దుప్పిని కుక్కలు వెంబడించి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో దుప్పి మృతిచెందగా గ్రామస్థులు అటవీశాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. వారు పంచనామా నిర్వహించి దహన సంస్కారం చేశారు.



'మాజా' కాదు.. బ్రో... 'పంచాయతీ నీళ్ల' మాయాజాలం!

ఏంటి.. బ్రో.. బక్కెట్ నిండా 'మాజా' దొరికిందని మస్తు మజాగున్నావా! సరిగ్గా చూడు.. అది.. పల్లాప్రోలు పంచాయతీ కొళాయిల్లో ప్రవహిస్తున్న కలుషిత తాగునీరు...!

అవును.. మీరు చూస్తున్న చిత్రం.. పంచాయతీ తాగునీటి సిబ్బంది నిర్లక్ష్యం సాక్షిగా నిజం. తాగునీటి కొళాయిల్లోంచీ.. అచ్చం.. మాజా రంగులో వచ్చిన నీటిని చూసి మహిళలు అవాక్కయ్యారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం పల్లాప్రోలు గ్రామంలోని ఓ ప్రాంతంలో గురువారం కనిపించిన దృశ్యమిది. ఈ నీళ్లు కనీసం అట్లు తోముకునేందుకు కూడా పనికిరావని వాపోతున్నారు. మట్టి రంగులో కలుషిత నీరు సరఫరా అవుతుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛమైన తాగునీరు రాకపోవడంతో ఇప్పటికే జలుబు, దగ్గు, జ్వరాలతో బాధపడుతున్నామని మహిళలు వాపోయారు. పంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించి తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీపుకోవాలని కోరుతున్నారు.

- బుచ్చిరెడ్డిపాళెం, (ఆంధ్రజ్యోతి)

నకిలీ మద్యం కొనుగోలు చేయొద్దు

● ఎక్సైజ్ అధికారి శ్రీనివాసులు నాయుడు

నెల్లూరు(క్రైం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే ప్రజలు మద్యం కొనుగోలు చేయాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాసులు నాయుడు ఓ ప్రకటనలో కోరారు. లైసెన్స్ లేని వ్యక్తులు నకిలీ మద్యం విక్రయించవచ్చని తెలిపారు. వివాహాలు, పార్టీలు, ఇతర సామూహిక వేడుకలకు మద్యాన్ని తగ్గింపు ధరలకు సరఫరా చేస్తామని చెప్పి మోసం చేసే అవకాశముందని, వారు సరఫరా చేసే నకిలీ మద్యం ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుందని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారి తీయవచ్చని తెలిపారు. అటువంటి వ్యక్తుల వివరాలను వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్లు 14405, 9440902509కు సమాచారం అందించాలని కోరారు.

విస్తరిస్తున్న డెంగ్యూ

డెంగ్యూ జ్వరం... ఈ పేరు వింటేనే జిల్లావాసులు కలవరపడుతున్నారు. రెండేళ్ల క్రితం పలువురు ఆ వ్యాధితో మరణించారు. ప్రస్తుతం ఒకపక్క కరోనా కేసులు నమోదవుతుండగా మరోపక్క డెంగ్యూ జ్వరాలు కూడా వెలుగు చూస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. వైద్య ఆరోగ్యశాఖ ఏప్రిల్ నుంచి కేవలం 18 డెంగ్యూ కేసులే నమోదయ్యాయని చెబుతుండగా వీటి సంఖ్య 80 కంటే ఎక్కువగా ఉంటుందని ప్రైవేట్ వైద్యులు చెబుతున్నారు. ఈ జూలై మాసం నుంచి అక్టోబరు వరకు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో డెంగ్యూ వ్యాధి ప్రబలడానికి అనుకూలమైన వాతావరణం. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెంగ్యూకు సరైన వైద్యం అందకపోతుండటంతో ఇప్పటికే జ్వరాల బారినపడ్డవారు ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. కాగా, వైద్య ఆరోగ్యశాఖ ఈ నెల 31 వరకు డెంగ్యూ మాసోత్సవాలు నిర్వహిస్తోంది.

- ఇప్పటికే 18 కేసుల నమోదు
- వాస్తవానికి 80పైనే అంటున్న ప్రైవేటు వైద్యులు
- నెల్లూరు నగరంలోనే ఎక్కువ
- వర్షాలు కురుస్తుండటంతో అక్టోబరు వరకు ప్రభావం
- 'ర్యాపిడ్' ఫలితాలను గుర్తించిన వైద్యాధికారులు
- ఆరోగ్య కేంద్రాల్లో జరగని ఎలీషా పరీక్షలు
- నియంత్రణ, అవగాహనలో వైద్యశాఖ విఫలం
- 31 వరకు డెంగ్యూ మాసోత్సవాలు

నెల్లూరు (వైద్యం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో డెంగ్యూ జ్వరాలు నమోదవుతున్నాయి. నెల్లూరు నగరంలోనే ఎక్కువగా కేసులు నమోదైనట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత విడవలూరు, నెల్లూరు రూరల్, ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, బోగోలు, కలిగిరి, కావలి రూరల్, రాపూరు, ఆత్మకూరు, అల్లూరు తదితర మండలాల్లో కేసులు నమోదవుతున్నాయి. తొలుత సాధారణ జ్వరంగా భావించి చికిత్స పొందుతున్న వ్యాధిగ్రస్తులు ఆఖరుకు అది డెంగ్యూ వ్యాధిగా నిర్ధారణ కావడంతో ఆందోళన చెందుతున్నారు. గత రెండు నెలలుగా పెద్ద సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదవుతున్నా ఇప్పటివరకు 18 కేసులు మాత్రమే నమోదయ్యా యని ప్రభుత్వ వైద్యాధికారులు చెబుతుండటం గమనార్హం.

మార్గదర్శకాలు పాటించరే..!

డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ కొన్ని మార్గదర్శకాలను సూచించింది. ర్యాపిడ్ పరీక్ష ద్వారా డెంగ్యూ నిర్ధారణ అయితే దీన్ని పరిగణలోకి తీసుకుని వైద్య చికిత్సలు అందించాలని సూచించింది. అయితే వైద్య ఆరోగ్యశాఖ మాత్రం ర్యాపిడ్ పరీక్షలో గుర్తించిన డెంగ్యూను పరిగణలోకి తీసుకోం అని తేల్చి చెబుతోంది. డెంగ్యూ వ్యాధిని నిర్ధారించా లంటే ఎలీషా పరీక్ష తప్పనిసరి అంటోంది. ఈ పరీక్ష కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా అందుబాటులో ఉన్నా ఆ ఫలితాలు పరిగణలోకి తీసుకోవడం లేదు. కేవలం నెల్లూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కావలి, గూడూరు, ఆత్మకూరు, నాయుడుపేట, వెంకటగిరి ప్రభుత్వం ఆసుపత్రుల్లో చేసే పరీక్షే ప్రామాణికమంటూ చెబుతుండటంతో వైద్యశాఖ తీరుపై వైద్యుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇదిలా ఉండగా ఎలీషా పరీక్షలు చేసేందుకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఎలాంటి ఏర్పాట్లు లేకపోవడం ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆసుపత్రిలో జ్వర పీడితులు (ఫైల్)

అవగాహన ఏదీ?

ప్రజా వైద్యం కోసం ప్రభుత్వం రూ.కోట్లలో ఖర్చు చేస్తున్నా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మాత్రం వైఫల్యం చెందుతోంది. డెంగ్యూ వ్యాధిపై జిల్లాలో అవగాహన కల్పించే అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉన్నారు. అయితే ఆ వ్యాధిపై ప్రజలను అప్రమత్తం చేయడంలో వారు విఫలమవుతున్నారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు హెచ్చరికలు చేయాల్సిన వైద్యశాఖ ఆ దిశగా కృషి చేయడంలేదన్న విమర్శలున్నాయి. ప్రత్యేకించి ఈ సీజన్‌లో డెంగ్యూ వ్యాధికి కారకమైన టైగర్ దోమల సంఖ్య కూడా విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. దీనిపై ప్రజలను ముందస్తు జాగ్రత్తలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఈ నెల 1 నుంచి 31తేదీ వరకు డెంగ్యూ మాసోత్సవాల పేరుతో ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నా అవి గ్రామ స్థాయిలో అనుకున్న రీతిలో సాగడం లేదు. ఇలాంటి ప్రచార కార్యక్రమాల్లో మున్సిపాలిటీలు భాగస్వాములు కావాల్సి ఉన్నా ఆదిశగా మున్సిపల్ అధికారులు సహకరిం చటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



గత మూడేళ్లలో డెంగ్యూ కేసులు ఇలా...

సంవత్సరం	ప్రభుత్వం గుర్తించినవి	ప్రైవేట్ ఆసుపత్రుల్లో...
2022	148	210
2023	139	250
2024	130	310
2025	18	80

(ఏప్రిల్ నుంచి) (జూలై మాసం వరకు)

నివారణకు చర్యలు తీసుకుంటున్నాం

జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మాసోత్సవ ప్రచారం చేస్తున్నాం. ప్రస్తుతం డెంగ్యూ కేసులు చాలా తక్కువగా నమోదవుతున్నాయి. అక్టోబరు, డిసెంబరు వరకు సీజన్ ఉండే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. డెంగ్యూ ప్రచారానికి వస్తున్న వారికి సహకరించాలి.

- డాక్టర్ సుజాత, డీఎంహెచ్‌వో

కీటక జనిత వ్యాధులను నివారించాలి

ప్రయోగశాలలను అన్ని విధాలా తీర్చిదిద్దాలి ● మలేరియా విభాగం డీడీ రామనాథరావు

నెల్లూరు (వైద్యం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కీటక జనిత వ్యాధులను ఖచ్చితత్వంతో గుర్తించి నివారించాలని మలేరియా నివారణ విభాగం డిప్యూటీ డైరెక్టర్ రామనాథరావు ఆదేశించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష జరిపారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో ప్రొటోకాల్‌ను పాటించాలన్నారు. పనితీరు మెరుగు నకు ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. వ్యాధుల ను నిర్ధారించే ప్రయోగశాలలను అవసరమైన పరికరాలతో అన్ని విధాలా తీర్చిదిద్దాలని కోరారు. జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర వలి మా ట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి నాగార్జునరావు, సబ్ యూనిట్ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ రామనాథరావు

వేడుకగా 16రోజుల ఉత్సవం

● వెంగమాంబ దర్శనం కోసం తరలివచ్చిన భక్తజనం

దుత్తలూరు (ఉదయగిరి), (ఆంధ్రజ్యోతి) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నర్రవాడలోని శ్రీవెంగమాంబ పేరంటాలు అమ్మవారి 16 రోజుల ఉత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో కల్యాణం అనంతరం 16 రోజుల తరువాత వచ్చే మొదటి గురువారం రోజున ఈ వేడుకను జరపడం ఆనవాయితీ. జిల్లాతోపాటు ప్రకాశం, కడప జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొన్నారు. ఉదయం నుంచే భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. లారీలు, ట్రాక్టర్లు, ఎడ్లబండ్లను ప్రత్యేకంగా అలంకరించుకుని భక్తులు తరలి వచ్చారు. అమ్మవారికి పొంగళ్లు పెట్టి, హోమ గుండం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కొబ్బరి వేశారు. తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉదయగిరి, కనిగిరి ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పచ్చవ కరుణాకర్‌బాబు, ఈవో వెట్టిగుంట ఉషశ్రీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉదయగిరి సీఐ వెంకటరావు, దుత్తలూరు, ఉదయగిరి ఎస్‌ఐలు ఆదిలక్ష్మి, ఇంద్రసేనారెడ్డిలు బందోబస్తు నిర్వహించారు.

అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచిఉన్న భక్తులు

ఆకట్టుకుంటున్న కోలాట నృత్యం

చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● 250 గ్రామాల్లో చెత్తసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ ● ఇన్‌చార్జి సీఈవో మోహన్‌రావు

మనుబోలు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 250 గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్నట్లు ఇన్‌చార్జి సీఈవో మోహన్‌రావు తెలిపారు. మనుబోలు పంచాయతీలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక దళిత వాడ వద్ద చెత్తసేకరణ, మంచినీటి ట్యాంకు పరిసరాలు, సచివాలయం-2, చెత్తసంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత జిల్లాలో 250 పంచాయతీలను మోడల్‌గా తీసుకున్నామన్నారు. వీటిలో తడిచెత్త, పొడిచెత్త సేకరణపై నెలరోజుల పాటు డ్రైవ్ చేస్తున్నామన్నారు. చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అనంతరం మంచినీటి వాటర్‌ట్యాంకు సమీపంలో ఉన్న తెలుగువిజ్ఞాన గ్రంథాలయం శిథిలావస్థలో ఉండడాన్ని గ్రామస్థులు సీఈవో దృష్టికి తీసుకువచ్చారు. మండలపరిషత్ నిధులు ఉంటే, కొత్త భవనం గురించి ప్రతిపాదన పెడతామని, దీనిపై ఉన్నతాధికారులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలజాక్షి, డిప్యూటీ ఎంపీడీవో నారాయణ, ఏఈ.కసనానాయక్, పంచాయతీ కార్యదర్శులు గరుడయ్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మనుబోలు పంచాయతీని సందర్శించిన జడ్పీ సీఈవో మోహన్‌రావు

ఇండోసోల్‌కు భూములిచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరు

● సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్

నెల్లూరు (వైద్యం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని కరేడు గ్రామంలో ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ వెల్లడించారు. గురువారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భూ సేకరణ కోసం ఈ నెల 4వ తేదీన అధికారులు కరేడు గ్రామానికి వెళుతున్నారని చెప్పారు. ఇప్పటికే రైతులకు అండగా పోరాటం చేసిన 39 మందిపై పోలీసులు కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి మూడు పంటలు పండే భూములను ఇండో సోలార్ పరిశ్రమకు ఇవ్వడానికి రైతులు ఆసక్తి చూపడం లేదని చెప్పారు. గతంలో అనేక చోట్ల పరిశ్రమలకు భూములిచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లించటంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు షాన్‌వాజ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పెరియాళ్వారు తిరునక్షత్ర వేడుకలు

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో శనివారం పెరియాళ్వార్లకు తిరునక్షత్ర వేడుకలు జరుగుతాయని ఆలయ ఈవో ఆళ్ల శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామికి, పెరియాళ్వార్లకు తిరుమంజనం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు రంగనాథ స్వామికి గరుడ సేవ, పెరియాళ్వార్లకు గజవాహనంలో పేట ఉత్సవం జరుగుతాయని, భక్తులం దరూ తరలిరావాలని కోరారు. అలాగే నవాబుపేటలోని ఉడయవర్లు దేవస్థానంలో కూడా పెరియాళ్వార్ల తిరునక్షత్ర వేడుకలు జరుగుతాయని భక్తులు తరలి రావాలని ధర్మకర్త రామకృష్ణమాచార్యులు కోరారు.



ర్యాలీలకు అనుమతి తప్పనిసరి: ఎస్పీ

శ్రీకాకుళం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, నిరసనలు, బంద్‌ల నిర్వహణకు పోలీసు శాఖ ముందస్తు అనుమతి తప్పనిసరని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రాజకీయ పార్టీలు, కుల, మత, ప్రజా, విద్యార్థి, ఇతర సంఘాలు ఈ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే వ్యక్తుల వివరాలు, వారు వచ్చే మార్గం, వాహనాలు వివరాలు తెలియజేయాలన్నారు. కార్యక్రమాల్లో రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేయబోమని రాతపూర్వకంగా హామీనివ్వాలని సూచించారు.

మా భూములకు దారేది?

- 'పలాస - ఇచ్ఛాపురం' మూడో రైల్వేలైన్‌కు కసరత్తు
- రైల్వేట్రాక్‌కు ఇరువైపులా స్తంభాలు
- వంతెనలు, ఖానాలు ఉన్నచోట సైతం ఏర్పాటు
- పొలాలకు వెళ్లేందుకు అడ్డంకులు
- ఆందోళనలో 100 గ్రామాల రైతులు

మందస మండలం హరిపురం గ్రామానికి చెందిన రైతులకు బాలిగాం, భిన్నలమదనాపురం పంచాయతీల పరిధిలో భూములు ఉన్నాయి. ఆ భూములకు వెళ్లాలంటే రైల్వేట్రాక్ దాటాల్సి వస్తోంది. మధ్యలో చిన్నచిన్న ఖానాలు, గెడ్డ నీరు ప్రవహించే కాలువలు ఉన్నాయి. వాటి గుండా పొలాలకు వెళ్తుండేవారు. ప్రస్తుతం రైల్వేట్రాక్ ఇరువైపులా రైల్వేశాఖ స్తంభాలు పాతి దారి మూసివేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

- సోంపేట మండలం తాళ్లభద్ర గ్రామ రైతులకు అంబుగాం రెవెన్యూ పరిధిలోని భిన్నళ మదనాపురంలో భూములు ఉన్నాయి. మధ్యలో ఉన్న రైల్వేట్రాక్ దాటితే కానీ తమ పొలాలకు రైతులు వెళ్లలేరు. వ్యవసాయ పనులు చేసుకోవడానికి, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు తప్పనిసరిగా రైల్వేలైన్ దాటాల్సిందే. ప్రస్తుతం రెండు వైపులా స్తంభాలతో కప్పేస్తుండడంతో రాకపోకలు ఎలా సాగించాలని రైతులు మదనపడుతున్నారు.

హరిపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి):

...ఈ రెండు గ్రామాలే కాదు. పలాస నుంచి ఇచ్ఛాపురం వరకూ ఉన్న 45 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 100 గ్రామాల వరకూ ఇదే పరిస్థితి. పంచాయతీలు, రెవెన్యూ భూములను విభజిస్తూ రైల్వేట్రాక్ ఉండేది. రైతులకు సాగునీరుకు సంబంధించి కాలువలపై భారీ వంతెనలు, కల్వర్టులు, ఖానాలను రైల్వేశాఖ ఏర్పాటు చేసింది. దశాబ్దాలుగా రైతులు వాటిపై నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం పలాస నుంచి ఇచ్ఛాపురం వరకూ మూడో రైల్వేలైన్ పనుల కసరత్తు జరుగుతోంది. అందులో భాగంగా జంగిల్ క్లియరెన్స్ చేపడుతున్నారు. రైల్వేభూముల పరిధిని నిర్దేశిస్తూ శాశ్వత స్తంభాలను ఏర్పాటు చేసి కంచె వేస్తున్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేట్రాక్ దాటేందుకు వీలులేకుండా ఎక్కడికక్కడే స్తంభాలు ఏర్పాటు చేస్తుండడంతో పొలాలకు ఎలా రాకపోకలు సాగించాలో తెలియక సతమతమవుతున్నారు.

అప్పుడు హైవే.. ఇప్పుడు రైల్వే..

విశాఖ నుంచి భువనేశ్వర్ వరకూ మూడో రైల్వేలైన్ నిర్మాణానికి రైల్వేశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మార్గంలో వస్తు రవాణా అధికం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌తోపాటు ఇతర పరిశ్రమల నుంచి పెద్ద ఎత్తున ముడిసరుకులు, పారిశ్రామిక ఉత్పత్తులు ఈ మార్గంలో తరలిస్తుంటారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి సైతం పెద్ద ఎత్తున పారిశ్రామిక ఉత్పత్తులు ఈ మార్గంలోనే ఎక్కువగా రవాణా జరుగుతోంది. ఈ తరుణంలో సూపర్‌ఫాస్ట్ రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. పైగా రైలు ప్రమాదాలు, సాంకేతిక సమస్యలు, వాతావరణ ప్రతికూల పరిస్థితులు తలెత్తినప్పుడు రెండు లైన్లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే మూడోలైన్ ప్రతిపాదన తెచ్చారు. గూడ్స్ రైళ్లకు ప్రత్యేక మార్గం ఉంచి.. మిగతా సూపర్‌ఫాస్టు రైళ్లకు మార్గం సుగమం చేయనున్నారు. ఈ మార్గంలో రైల్వేకు చెందిన భూములే ఉండడంతో వాటిలో ఇప్పుడు జంగిల్ క్లియరెన్స్ పనులు చేస్తున్నారు. అందులో భాగంగానే విద్యుత్ స్తంభాలతో మూసివేస్తున్నారు. దీంతో పలాస నియోజకవర్గంలోని మందస, ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో 100 గ్రామాల రైతులకు ఇబ్బందులు తప్పేలా లేవు. గతంలో జాతీయ రహదారి నిర్మాణ సమయంలో కూడా ఇటువంటి పరిస్థితే తలెత్తింది. అప్పట్లో ఇలానే వ్యవసాయ భూములకు సంబంధించి అడ్డంగా జాతీయ రహదారి నిర్మించారు. ఆ సమయంలో సైతం వ్యవసాయ ఉత్పత్తులు తెచ్చేందుకు అండర్ టన్నెల్, కల్వర్టులు వంటివి నిర్మించలేదు. దీంతో ఏటా ఖరీఫ్, రబీ సమయంలో రైతులు పడే బాధలు వర్ణనాతీతం. తాజాగా రైల్వేలైన్ నిర్మాణంలో కూడా తమకు అన్యాయం జరుగుతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. తమకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఖుర్దా డివిజన్ రైల్వే (మిగతా 6వ పేజీలో..)

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విత్తనాలు సత్వరమే పంపిణీ చేయాలి

- ఎరువులు సిద్ధంగా ఉంచాలి: కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి):ఖరీఫ్ సీజన్ వేళ.. రైతులకు సత్వరమే విత్తనాలు పంపిణీ చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 'రైతులకు విత్తనాల సమస్య రాకూడదు. ఎరువులు కూడా సిద్ధం చేయాలి. డ్రోన్లను అందుబాటులో ఉంచాలి. గత ఏడాది ఎన్ని మండలాల్లో డ్రోన్లను వినియోగించారో వివరాలు అందించండి. శ్రీకాకుళం, గార మండలాల్లో ఏరియా యాక్షన్ ప్లాన్, గతేడాది పంటల వివరాలు రైతులను అడిగి తెలుసుకోవాల'ని ఆదేశించారు. అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించి.. వారం రోజుల్లో వివరాలు అందజేయాలని స్పష్టం చేశారు.

వ్యవసాయశాఖ జేడీ త్రినాథస్వామి మాట్లాడుతూ 'ఖరీఫ్‌లో వరి 33,622 క్వింటాళ్ల విత్తనాలు, పచ్చిరొట్ట 1520 క్వింటాళ్లు పంపిణీ చేస్తున్నాం. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా 1000 పచ్చిరొట్ట విత్తన కిట్లు అందజేశాం. యూరియా, డీఏపీ, తదితర ఎరువులకు సంబంధించి 69.05 మెట్రిక్ టన్నులు అవసరం ఉందని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. ప్రస్తుతం జిల్లాలో 13,495 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతుసేవా కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల వద్ద (మిగతా 6వ పేజీలో..)

వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టండి

- ఏడాదిలో 90శాతం హామీలు అమలు చేశాం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

టెక్కలి, జూలై 3(ఆంధ్రజ్యోతి): 'కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో పలు హామీలు అమలు చేశాం. మిగిలిన హామీలు నెరవేర్చడానికి సన్నద్ధంగా ఉన్నామ'ని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ శ్రేణుల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, కూటమి ప్రభుత్వాన్ని మరింత ఆదరించాలని పిలుపునిచ్చారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలం చాకిపల్లిలో ఇంటింటా పర్యటించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. 'తల్లికి వందనం పథకం కింద ఒకేరోజు 68లక్షల మంది విద్యార్థుల తల్లులకు రూ.8,700కోట్లు జమ చేశాం. ప్రతినెలా 64 లక్షల మందికి పింఛన్ల రూపంలో రూ.32వేల కోట్లను పంపిణీ చేస్తున్నాం. ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్‌రెడ్డి అవినీతికి పాల్పడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. చంద్రబాబు పెట్టిన అన్న క్యాంటీన్లు సైతం జగన్ ఎత్తేశాడు. తిరిగి నియోజకవర్గ కేంద్రాల్లో వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.1,500, ఆటోడ్రైవర్లకు ఇవ్వాల్సిన పథకాలు సైతం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. ఇందుకు ప్రభుత్వానికి ఏడాదికి రూ.2,400కోట్లు ఖర్చవుతుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతుభరోసా ఏడాదికి రూ.12,500 అందిస్తానని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మూడేళ్లకు మాత్రమే రూ.7,500 చొప్పున ఇచ్చి.. రైతులను మోసం చేశారు. కేంద్రం విడుదల చేసిన మరుక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రైతు పెట్టుబడి సాయం మొదటి విడత రూ.7వేలు అందించడానికి సిద్ధంగా ఉంది.

చాకిపల్లిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న మంత్రి అచ్చెన్న

గత ప్రభుత్వం నిలిపేసిన రైతుభరోసా, సచివాలయాల కేంద్రాల పనులు పూర్తిచేస్తాం. గత ప్రభుత్వం ఇవ్వాల్సిన ధాన్యం బకాయిల సొమ్ము సైతం రూ.1,600 కోట్లు రైతులకు అందజేశాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 90శాతం అమలు చేశామ'ని మంత్రి అచ్చెన్న తెలిపారు. ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలిఅడుగు కరపత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాల అమలులో సమస్యలు ఉన్నాయా? అని ఆరా తీశారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండాగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బగాది శేషగిరి, బోయిన గోవిందరాజులు, ఎల్.ఎల్.నాయుడు, మెండ దమయంతి, మట్ట సుందరమ్మ, ఇప్పిలి జగదీష్, శ్యామ్, వంగ తవిటయ్య, వసంతరావు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసేది కూటమి ప్రభుత్వమే..

- సమస్యలు తెలుసుకోవడానికే 'సుపరిపాలనలో తొలి అడుగు'
- అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం
- హామీల అమలులో సీఎం చంద్రబాబు అగ్రగణ్యుడు
- జిల్లా కూటమి ఎమ్మెల్యేలు

6 లో

హామీలు నెరవేర్చాలి

- మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

7 లో

మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

పీఏసీఎస్‌లకు సారథులు వచ్చేస్తున్నారు

- త్రీమెన్ కమిటీలకే ప్రభుత్వం మొగ్గు
- కసరత్తు చేస్తున్న సహకార శాఖ
- జాబితాలను పంపించిన ఎమ్మెల్యేలు

నరసన్నపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు(పీఏసీఎస్) త్రీమెన్ కమిటీలు రానున్నాయి. ఉమ్మడి జిల్లాలో 49 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉండేవి. జిల్లా పునర్విభజన నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లాకు 8, విజయనగరం జిల్లాకు 5 సొసైటీలు కేటాయించారు. ప్రస్తుతం జిల్లాలో 36 పీఏసీఎస్‌లు ఉన్నాయి. వీటికి చైర్మన్‌తోపాటు మరో ఇద్దరు సభ్యులను నియమిస్తూ ఆయా నియోజవర్గాల ఎమ్మెల్యేలు సిఫారసు లేఖలను ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వం నుంచి జిల్లా సహకార శాఖ కార్యాలయానికి ఇప్పటికే జాబితాలు అందాయి. వీటిని పూర్తిస్థాయిలో పరిశీలించి.. మళ్లీ ప్రభుత్వానికి జాబితా పంపిస్తారు. వారం రోజుల్లో సారథులు రానున్నారు.

- గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఆర్థికంగా అండదండలు అందించడంతో పీఏసీఎస్‌ల పాత్ర కీలకం. వైసీపీ హయాంలో పీఏసీఎస్‌లకు ఎన్నికలు నిర్వహించకుండా ఆ పార్టీ కార్యకర్తలను త్రీమెన్ కమిటీలో నియమించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆయా సంఘాల్లో త్రీమెన్ కమిటీలను రద్దు (మిగతా 6వ పేజీలో..)

ట్రిపుల్ ఐటీలో 866 మందికి ప్రవేశాలు

- ముగిసిన తొలి విడత కౌన్సెలింగ్

ఎచ్చెర్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ) పరిధిలోని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో 2025-26 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లకు నూజివీడు క్యాంపస్‌లో నిర్వహించిన తొలివిడత ప్రక్రియ గురువారం ముగిసింది. శ్రీకాకుళం క్యాంపస్‌లో ప్రవేశాలకు నూజివీడులో బుధ, గురువారాల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ డాక్టర్ సండ్ర అమరేంద్రకుమార్, డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ (మిగతా 6వ పేజీలో..)

నూజివీడు క్యాంపస్‌లో కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు

కబ్జాదారులపై చర్యలు

- వంశధార కాలువను పరిశీలించిన అధికారులు
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

8 లో

వరి, మొక్కజొన్న పంటలకు బీమా

- ప్రస్తుత ఖరీఫ్‌లో వర్తింపు
- కౌలు రైతులకూ అవకాశం

6 లో

అధ్వానంగా రహదారులు

- చిన్నపాటి వర్షానికే చిత్తడిగా.. చెరువుల్లా మారిన వైనం
- రాకపోకలకు ఇబ్బంది

7 లో

సినీ ఫక్కీలో చోరీ

- రూ.లక్ష అపహరణ..
- రణస్థలంలో కలకలం

7 లో

ఇలాగైతే నీరెలా?

- దయనీయంగా వంశధార కాలువలు
- కనీస నిర్వహణ లేక ఇబ్బందులు
- ఆందోళనలో ఆయకట్టు రైతులు

జమ్ము వద్ద వంశధార కాలువలో గుర్రపు డెక్క ఇలా..

హిరమండలం, జూలై 3(ఆంధ్రజ్యోతి):

వంశధార ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు ఈ ఏడాదైనా సక్రమంగా సాగునీరు అందుతుందో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం హిరమండలంలోని గొట్టాబ్యారేజీ వద్ద వంశధార ఎడమ ప్రధాన కాలువ ద్వారా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్, ఎమ్మెల్యేలు మామిడి గోవిందరావు, బగ్గు రమణమూర్తి సాగునీటిని విడుదల చేశారు. శివారు భూములకు సైతం సాగునీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కానీ, కాలువలు కనీస నిర్వహణ లేక.. శివారు భూములకు సాగునీరందే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు.

- జిల్లాలో వంశధార ప్రాజెక్టు ఎడమ కాలువ 104 కి.మీ. మేర విస్తరించి ఉంది. హిరమండలం, సారవకోట, జలుమూరు, పోలాకి, నరసన్నపేట, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం, వజ్రపుకొత్తూరు, మెళియాపుట్టి, పలాస మండలాల్లో 398 గ్రామాల్లో 1,48,200 ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. కొన్నేళ్లుగా వంశధార ఎడమ, కుడి ప్రధాన కాలువల పరిస్థితి దయనీయంగా మారుతోంది. ఏటా నీటి ప్రవాహ సామర్థ్యం తగ్గుతూ ఎక్కడో ఒకచోట గండ్లు పడుతున్నాయి. ఎడమ కాలువ ద్వారా 2,480 క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యం కాగా, 1,800 క్యూసెక్కులకు మించి నీటిని సరఫరా చేయలేకపోతున్నారు. దీంతో శివారు భూములకు సాగునీరు అందడం లేదు. నీటి విడుదల సామర్థ్యం పెంచితే కాలువ గట్లు కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడుతోంది.

1971-78 మధ్య నిర్మించిన కాలువలు లైనింగ్ లేక చాలావరకు పూడుకుపోయాయి. కొన్నిచోట్ల అండర్ టన్నెల్‌లు శిథిలావస్థకు చేరుకున్నాయి. షట్టర్లు, గేట్లు, రెగ్యులేటర్లు మరమ్మతులకు గురయ్యాయి. సుమారు 150 రాతి కట్టడాలు శిథిలావస్థలో ఉన్నాయి. వైసీపీ హయాంలో రెండేళ్ల కిందట ఆధునికీకరణ కోసం రూ.850 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కానీ నిధులు మంజూరు కాలేదు. ఎక్కడికక్కడ గట్టు బలహీనమై గండ్లు పడుతుండడంతో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఎడమ ప్రధాన కాలువతో పాటు పిల్ల కాలువల్లో పూడికలు తొలగించింది. దీంతో కాలువ పరిస్థితి కొంత మెరుగైంది.

పట్టని మరమ్మతులు..

గొట్టాబ్యారేజీ 24 గేట్లతో పాటు దానికి అనుసంధానంగా ఉన్న కుడి, ఎడమ కాలువల హెడ్ రెగ్యులేటర్ గేట్లకు ఆరేళ్లుగా కనీస నిర్వహణ లేక పాడైపోయాయి. బ్యారేజీ ఎగువన గేట్లు దించినా.. లీకేజీ ద్వారా నీరు వృథాగా పోతోంది. గేట్లకు సంబంధించి బేరింగ్‌లు, రోలర్లు మార్చాల్సి ఉన్నా, గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం ప్రభుత్వ ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదు. బ్యారేజీ దిగువ భాగాన జడ్జిస్టోన్ ఏప్రాన్ కొన్నేళ్లుగా వస్తున్న వరదలకు పూర్తిగా దెబ్బతింది. ఇంజనీరింగ్ నిపుణుల సూచన మేరకు జడ్జిస్టోన్ ఏప్రాన్‌స్థానంలో కాంక్రీట్ ఏప్రాన్ నిర్మించేందుకు ఆరేళ్ల కిందట టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.8.5కోట్లు నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ పదిశాతం పనులు చేసి నిలిపివేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం.. గతంలో 25 శాతంలోపు జరిగిన పనులు రద్దు చేసింది. అప్పటి నుంచి గొట్టా బ్యారేజీ పరిస్థితి దయనీయంగా మారింది. దిగువ సీసీ ఏప్రాన్ తక్షణమే నిర్మించకపోతే వరద సమయంలో బ్యారేజీకి ముప్పు తప్పదని ఇంజనీరింగ్ అధికారులు స్పష్టం చేసున్నారు. ప్రభుత్వం స్పందించి గొట్టాబ్యారేజీ మరమ్మతులకు, కుడి, ఎడమ కాలువల ఆధునికీకరణకు నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

శిథిలావస్థలో గొట్టాబ్యారేజీ దిగువ భాగం

ప్రజలకు మేలు చేసేది కూటమి ప్రభుత్వమే..

● విప్ బెందాళం అశోక్

నెలవంకలో మహిళతో మాట్లాడుతున్న విప్ అశోక్

కవిటి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజలకు మేలు చేసి... వారి చెంతకు వచ్చేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బి.అశోక్ అన్నారు. గురువారం నెలవంక గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను వమ్ముచేయకుండా అబివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి.కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ మణిచంద్రప్రకాష్, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బి.చిన్నబాబు, పీఏసీఎస్ చైర్మన్ బాసుదేవ్ ప్రదాన్, భీమారావు రౌళో, బి.రమేష్, రంగా రౌళో, బి.తిరుమలరావు, ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తుంటే వైసీపీ నేతలు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు చింతల రామకృష్ణ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ శీర రమణయ్య, నగర పార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, రెడ్డి గిరిజా శంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకోవడానికే 'తొలి అడుగు'

అరసవిల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలను తెలుసుకోవడమే 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం లక్ష్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. గురువారం బలగ ప్రాంతంలో పార్టీ శ్రేణులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

నరసన్నపేట/జలుమూరు (సారవకోట), జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. స్థానిక గాంధీనగర్, విలేకర్ కాలనీ, కోవెలవీధిలోను, సారవకోట మండలం మాళువ గ్రామంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అందించే పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. రానున్న రాజుల్లో పట్టణాలను మరింత అభివృద్ధి చేసేందుకు ఎలాంటి ప్రణాళికలను రూపొందించాలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నియోజవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, పరిశీలకులు కె.వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ పోగోటి ఉమామహేశ్వరి, సారవకోట ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, బీసీ సెల్ ప్రతినిధి ధర్మాన తేజకుమార్, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, నాయకులు సురవరపు తిరుపతి రావు, జయరాం కార్యకర్తలు పాల్గొన్నారు.

మాళువలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

శ్రీకాకుళంలో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..

ఎల్.ఎన్.పేట,జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అబివృ ద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా గురువారం చిన్నకొల్లివలస ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఆయన పర్యటించారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చారని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందన్నారు. మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మనోహర్‌నాయు డు, కె.చిరంజీవి, నాయకులు ఎ.పోలినాయుడు, వి.ఆనంద రావు, ఎస్.కిషోర్‌కుమార్, కె.కృష్ణమాచారి, కె. మన్మథరావు, టి.అప్పన్న, జి.రాము, గణేష్ కుమార్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నకొల్లివలసలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

జొన్నవలసలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రవికుమార్ తదితరులు

హామీల అమలులో చంద్రబాబు అగ్రగణ్యుడు..

ఆమదాలవలస, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్రగణ్యుడిగా నిలిచారని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం జొన్నవలస గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందడం లేదని, వాటిని సరిచేసి అందించడానికి కృషి చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే రవికుమార్ స్పందిస్తూ సాంకేతిక సమస్యలను పరిష్కరించి... అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నాయకులు మొదలవలస రమేష్, నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, మాల కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, నాగళ్ల మురళీధర్, నవిరి చిన్నారావు, ఎడ్ల బాలకృష్ణ, ఎడ్ల శ్రీనివాసరావు, మూకళ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

విత్తనాలు సత్వరమే పంపిణీ చేయాలి

(ఐదో పేజీ తరువాయి)

అందుబాటులో ఉన్నాయి. మండలాల నుంచి 2,500 మెట్రిక్ టన్నుల ఎరువులు కావాలని ప్రతిపాదనలు వచ్చాయి. జిల్లాకు 38 రైతు డ్రోన్‌ల ఎఫ్‌ఎంబీలు లక్ష్యం కాగా, 31 సీహెచ్‌సీ గ్రూపులకు అనుమతులు మంజూరయ్యాయి. ప్రతీ డ్రోన్ గ్రూప్‌నకు 80శాతం సబ్సిడీ వర్తిస్తుంది. పొలం పిలుస్తోంది కార్యక్రమం ఇప్పటికే ప్రారంభించాం. సజ్జలు, మొక్కజొన్న, రాగి, అపరాలు, వేరుశనగ, నువ్వులు, పత్తి, గోగునార, చెరకు రైతులకు పంపిణీ చేశామ'ని తెలిపారు. అలాగే ఏపీఎంఐసీ ఏడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పంటల వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు.

● పశు సంవర్థక శాఖ జేడీ కె.రాజగోపాల్ మాట్లాడుతూ 'డీ-వార్మింగ్ జరుగుతోంది. ఉచితంగానే వ్యాక్సినేషన్ వేస్తున్నాం. 82శాతం గోకులాలను పూర్తి చేశామ'ని తెలిపారు. మిగిలిన గోకులాలను సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

● మత్స్యశాఖ ఏడీ సత్యనారాయణ మాట్లాడుతూ 'జిల్లాలో 15,584 మంది మత్స్యకారులకు మత్స్యకారసేవ అందించాం. శ్రీకాకుళం మండలం పెద్ద గణగళ్లవానిపేట, కవిటి మండలం ఇద్దువానిపాలెం, వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామాల్లో భవన నిర్మాణాలను చేపడుతున్నాం. ఐదు మండలాల్లో నాన్-అక్వాకల్చర్ జోన్ ఏరియా 230.82 ఎకరాలు ఉండగా, దానిని ఆక్వాకల్చర్ జోన్‌గా అభివృద్ధి చేశాం. ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి యోజన కింద ఇప్పటికే 13 కో-ఆపరేటివ్ సొసైటీలు అప్రూవల్ జరిగింది. సముద్రపు నాచు సాగుకు భావనపాడు, బారువ వద్ద ప్రదేశాలను గుర్తించాం. ప్రతీ ప్రదేశం నుంచి 30 మందికి నేటి నుంచి 9 వరకు శిక్షణ ఇస్తామ'ని తెలిపారు. ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్‌కుమార్, వ్యవసాయ శాఖ ఏడీలు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో 866 మందికి ప్రవేశాలు

(ఐదో పేజీ తరువాయి)

పర్యవేక్షణలో కౌన్సెలింగ్ చేపట్టారు. గురువారం 547 మంది విద్యార్థులను కౌన్సెలింగ్‌కు పిలవగా 429 మంది హాజరయ్యారు. ఇందులో 116 మంది బాలురు, 313 మంది బాలికలు ఉన్నారు. తొలిరోజు బుధవారం 517 మందికిగానూ 437 మంది హాజరైన విషయం తెలిసిందే. మొత్తంగా 1,064 మందిని కౌన్సెలింగ్‌కు పిలవగా 866 మంది ప్రవేశాలు పొందారు. వీరిలో బాలురు 243 మంది, బాలికలు 623 మంది ఉన్నారు. తొలి విడతలో మిగిలిన 234 సీట్లను మెరిట్ జాబితా ప్రకారం రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించి భర్తీ చేస్తామని ట్రిపుల్ ఐటీ అధికారులు తెలిపారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఈ నెల 14 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.

పీఏసీఎస్‌లకు సారథులు వచ్చేస్తున్నారు

(ఐదో పేజీ తరువాయి)

చేసింది. సహకారశాఖ అధికారులను పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించింది. ప్రస్తుతం పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌చార్జిలుగా సహకార శాఖతోపాటు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు. వీరిస్థానంలో త్రీమెన్ కమిటీలను నియమించనున్నారు. తొలుత ఎన్నికలు నిర్వహించాల్సిన ప్రభుత్వం భావించింది. కానీ, చివరికి త్రీమెన్ కమిటీల నియామకానికే సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో పీఏసీఎస్‌లకు చైర్మన్లుగా ఉండేందుకు పలువురు ఆశావహులు పోటీపడుతున్నారు. ఈ జాబితాలపై ఎమ్మెల్యే కసరత్తు చేసి ప్రభుత్వానికి నివేదించారు. జాబితాలపై ఇటీవల సహకార శాఖ అధికారులు విచారణ చేశారు. మరోసారి ఎమ్మెల్యేలు అభిప్రాయం తీసుకుని కమిటీ చైర్మన్లు, సభ్యులు జాబితాను సిద్ధం చేస్తున్నారు. త్రీమెన్ కమిటీల్లో ఎవరికి చోటు లభిస్తుందనేది త్వరలో తేలనుంది.

వరి, మొక్కజొన్న పంటలకు బీమా

● ప్రస్తుత ఖరీఫ్‌లో వర్తింపు

● కౌలు రైతులకూ అవకాశం

● వరికి ఆగస్టు 15, మొక్కజొన్నకు ఈ నెల 31 వరకు గడువు

టెక్కలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి)

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించే వరి, మొక్కజొన్న పంటలకు బీమా చేసుకునే అవకాశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయి. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో భాగంగా ఫ్యూచర్ జనరల్ టోటల్ ఇన్స్యూరెన్స్ సొల్యూషన్ కంపెనీ బీమా చేసేందుకు ముందుకు వచ్చింది. జిల్లాలో లక్షా 46వేల హెక్టార్లలో వరి. ఎనిమిది వేల హెక్టార్లలో మొక్కజొన్న పండిస్తున్నారు. బ్యాంకుల ద్వారా వ్యవసాయ రుణం పొందిన వారికి పంటల బీమా నేరుగా లభిస్తుంది. వ్యవసాయ రుణాలు పొందని రైతులు తుఫాన్లు, కరువు, అకాల వర్షాల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే... వాతావరణ అంశాల ఆధారంగా పంట నష్టాన్ని అంచనా వేస్తారు. ఆ మేరకు బీమా పరిహారం చెల్లిస్తారు. వరి, మొక్కజొన్న పంటలకు సంబంధించి నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న రైతులతో పాటు కౌలురైతులు కూడా బీమాకు అర్హులని సంబంధిత అధికారులు తెలిపారు.

ప్రీమియం ఎంతంటే..

జిల్లాలో వరి పంటకు సంబంధించి రైతులు ఎకరాకు రూ.160 చెల్లించాల్సి ఉంటుంది. బీమా రూ.40 వేలకు ఉంటుంది. ఆగస్టు 15లోగా రైతులు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. అలాగే మొక్కజొన్నకు సంబంధించి ఎకరాకు రూ.66 చెల్లించాలి. రూ.33 వేలకు బీమా వర్తిస్తుంది. ఈ నెల 31లోగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. వ్యవసాయ రుణాలు తీసుకోని రైతులు బీమా ప్రీమియం కట్టాలంటే సమీప మీసేవ కేంద్రాలకు గానీ, సచివాలయాలకు గానీ వెళ్లి డిజిటల్ అసిస్టెంట్‌కు ఆధార్, భూమి వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు.. ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఈ విషయమై జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాథస్వామి వద్ద ప్రస్తావించగా.. వరి, మొక్కజొన్న పంటలకు జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో బీమా చేసుకునే అవకాశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎల్.ఎన్.పేట: శ్రీరామావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి

జలుమూరు (సారవకోట): అవలింగిలో శ్రీరాముడిగా...

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలో శ్రీరామావతారంలో..

సోంపేట: శ్రీరామావతారంలో..

శ్రీరాముడిగా జగన్నాథుడు

జగన్నాథ రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా స్వామి వారు గురువారం శ్రీరామునిగా భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ఆలయాల నిర్వాహకులు స్వామిని అందంగా అలంకరించారు. అనంతరం జగన్నాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. శ్రీకాకుళంలోని మొండేటి వారి వీధిలో కృష్ణావతారంలోను... ఇల్లిసిపురంలో వరాహావతారంలోనూ దర్శనమిచ్చారు. ఇచ్ఛాపురంలో వేంకటేశ్వర స్వామి అవతారంలో భక్తులకు కనువిందు చేశారు.

-ఆంధ్రజ్యోతి బృందం

ఇచ్ఛాపురం: వేంకటేశ్వర స్వామిగా జగన్నాథుడు..

శ్రీకాకుళం కల్చరల్: మొండేటివారి వీధిలో కృష్ణావతారంలో..

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజల సంతృప్తే ప్రామాణికం

● కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రజల సంతృప్తే ప్రభుత్వ పాలనకు ప్రామాణికమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు ప్రజల అభిప్రాయాలను గుర్తించి, సేవలను మరింత మెరుగుపరిచే దిశగా పని చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెలగపూడి సచివాలయం నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీ రాజ్‌కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో పీఎం సూర్యఘర్, స్వర్ణాంధ్ర, బంగారు కుటుంబం వంటి కార్యక్రమాల అమలు, ప్రజల్లో సానుకూల ధోరణి పెంపొందించడంపై చర్చించారు. సమావేశం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖ తమ పనితీరుపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పాలనపై ప్రజల్లో సానుకూల స్పందన రావాలంటే అధికారులు మరింత బాధ్యతతో, చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఏ, సివిల్ సప్లయిస్, ఆరోగ్యశాఖ, ఏపీఎస్‌ఆర్టీసీ, మున్సిపాలిటీ, ల్యాండ్ అండ్ సర్వే, అన్న క్యాంటీన్లు, విద్యుత్తు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంతోషిమాతకు జన్మ నక్షత్ర పూజలు

శ్రీకాకుళం కల్చరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సంతోషిమాత జన్మ నక్షత్రం సందర్భంగా గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సంతోషిమాత ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం తిరువీధి నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అర్చకులు మోదుకూరి కిరణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మా భూములకు దారేదీ?

(ఐదో పేజీ తరువాయి)

ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. ఈ విషయంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆందోళనగా ఉంది..

పొలాలకు వెళ్లేందుకు వీలు లేకుండా రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా స్తంభాలు ఏర్పాటు చేస్తుండ డం ఆందోళన కలిగిస్తోంది. దశాబ్దాలుగా రైల్వే ట్రాక్ దాటుకొని.. ఖానాల కింద నుంచి రాకపోక లు సాగిస్తున్నాం. వాటిని కూడా స్తంభాలతో మూసివేస్తుండడంతో ఇబ్బంది పడుతున్నాం.

-సారి వెంకటరావు, రైతు, తాళ్లభద్ర

రైల్వే అధికారులు స్పందించాలి..

నాకు అంబుగాం రెవెన్యూ పరిధిలోని బిన్నళ మదనాపురంలో వ్యవసాయ భూమి ఉంది. వ్యవ సాయ పనుల నిమిత్తం దశాబ్దాలుగా రైల్వే వంతెన కింద నుంచి రాకపోకలు సాగిస్తున్నాం. ఇప్పుడు స్తంభాలు పాతేస్తుండడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. రైల్వే ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

-సీర చంద్రరావు, రైతు, బిన్నల

సంబరాలు విజయవంతంపై కృతజ్ఞతలు

శ్రీకాకుళం కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పాత శ్రీకాకుళంలో ఇటీవల జరిగిన నిమిషోత్సవం విజయవంతంగా నిర్వహించడంపై నిర్వాహక కమిటీ గురువారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిలను వేర్వేరుగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిమిషం సంబరాలు విజయవంతంగా ముగియడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు డీపీ దేవ్, సభ్యులు రామలింగేశ్వరరావు, నక్క శంకరరావు, మావూరు శేఖర్, కర్రివల్లి సోంబాబు, కర్రి.రంగాజీవేద్, అరవాక రాంబాబు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

కంచిలి, జూలై 3(ఆంధ్రజ్యోతి): బూరగాం గ్రామంలో గురువారం నిర్వహించిన పారిశుధ్య పనులను ఎంపీడీవో వి.తిరుమలరావు పరిశీలించారు. జాతీయ రహదారి నుంచి సోంపేట వెళ్లే ప్రధాన రహదారి వరకు గల డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికలను పారిశుధ్య సిబ్బంది తొలగించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే బూరగాం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడారు. రికార్డులు పరిశీలించి, పలు సూచనలు చేశారు. టీడీపీ నాయకుడు బొడ్డు అప్పారావు, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, సిబ్బంది మోహిని, రాజేశ్వరి, సర్వేయర్ భరత్ చంద్ర పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని అరికడదాం

శ్రీకాకుళం కల్చరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): అందరూ కలిసికట్టుగా ప్లాస్టిక్ వాడకాన్ని అరికడదామని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు పైడి సింధూర అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవం సందర్భంగా డే అండ్ నైట్ కూడలిలో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే నష్టంపై అవగాహన కల్పించి, జూట్ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి టెక్కలి రామ్‌గోపాల్, కోశాధికారి బరాటం కృష్ణచైతన్య, వైస్ ప్రెసిడెంట్ ఉర్లాం శివజీ పట్నాయక్, సభ్యులు పొదుగు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

పూడివలసలో అవగాహన కల్పిస్తున్న టీడీపీ నేతలు

ఎచ్చెర్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి అన్నారు. పూడివలసలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఏడాది ప్రగతిపై కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు, పార్టీ నేతలు వావిలపల్లి రామకృష్ణ, గాలి వెంకటరెడ్డి, పైడి మురళీధర్, గొలివి గోవిందరావు, పైడి అన్నంనాయుడు, గారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

అన్యాయంగా తొలగించారు

సరుబుజ్జిలి, జూలై 3(ఆంధ్రజ్యోతి): అధికార పక్షం నేతలు ఆనుకూలంగా వ్యవహరించలేదన్న నెపంతో అన్యాయంగా తొలగించారని సిందువాడ ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు ఊటపల్లి చిన్నమ్మడు వాపోయారు. ఈ మేరకు గురువారం పాఠశాల ఆవరణలో నిరసన తెలిపారు. 25 ఏళ్లుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలిగా పనిచేస్తున్నానని, ఇప్పుడు తొలగించడం అన్యాయమన్నారు. విద్యాశాఖాధికారులు నన్ను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరింది.

సామాజిక తనిఖీలకు సహకరించండి

లావేరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలో 2024-25 సంవత్సరంలో ఉపాధి నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి ఈ నెల 4 నుంచి 18 వరకు సామాజిక తనిఖీలు చేపట్టనున్నట్టు ఎంపీడీవో పి.వెంకటరావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ డీఆర్పీలు, ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి చెప్పారు. ఎస్‌ఆర్‌పీలు బి.నూకరాజునారాయణ, సీహెచ్ రామచంద్రరావు మాట్లాడుతూ.. మండలంలో గత ఏడాది చేపట్టిన 1824 పనులకు గాను రూ.80 కోట్లు వరకు ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. ఈ తనిఖీలను ఇద్దరు ఎస్‌ఆర్పీలు, 14 మంది డీఆర్పీలు, 28 మంది వీఎస్‌ఏలతో తనిఖీలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు రొక్కం బాలకృష్ణ, పీఆర్ ఏఈ శ్రీవల్లి, ఏపీవో సత్యవతితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ జాతీయ జట్టులో సిక్కోలు యువకుడు

అల్లాడ చరణ్

శ్రీకాకుళం స్పోర్ట్స్, జూలై 3(ఆంధ్రజ్యోతి): వాలీబాల్ జాతీయ స్థాయి జట్టుకు పలాసకు చెందిన అల్లాడ చరణ్ అండర్-16 విభాగంలో ఎంపికయ్యారు. ఇటీవల ఏసియన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేసిన భారత జట్టులో చరణ్‌కు స్థానం దక్కింది. దీంతో ఈ నెల 12 నుంచి 19వ తేదీ వరకు థాయ్‌లాండ్‌లో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నాడు. చరణ్‌కు ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఉపాధ్యక్షులు వై.పోలినాయుడు, కార్యదర్శి కె.రామచంద్రుడు, సహకార్యదర్శి పి.సుందరరావు, ఎం.సాంబమూర్తి, వీఆర్ జిల్లా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవీ రమణ తదితరులు అభినందించారు.

బీమా పథకాలను వినియోగించుకోండి

ఆమదాలవలస, జూలై 3(ఆంధ్రజ్యోతి): బ్యాంకులు అందిస్తున్న బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని లీడ్‌బ్యాంక్ మేనేజర్ పేడాడ శ్రీనివాసరావు అన్నారు. గురువారం పొన్నంపేట గ్రామంలో జన సురక్ష ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 1 నుంచి సెప్టెంబరు 30వ తేదీ వరకు జరుగుతున్న గ్రామస్థాయి జనసురక్ష ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కార్యక్రమాలు జిల్లాలోని 917 పంచాయతీల్లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమాచారం ప్రతి ఒక్కరికీ చేరాలన్న ఉద్దేశంతో ప్రచారం కల్పిస్తున్నామన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రవికుమార్, అసిస్టెంట్ మేనేజర్ కె.ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వారాహిదేవికి పూజలు

శ్రీకాకుళం కల్చరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): బాలా త్రిపుర కాంప్లెక్స్ వీధిలో వారాహి నవరాత్రుల సందర్భంగా గురువారం వివిధ రకాల పూలతో పుష్పార్చన నిర్వహించారు. వారాహి దేవి గుప్త నవరాత్రులు, కుంకుమ పూజలు నిర్వహించారు. పీఠం వ్యవస్థాపకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో విశిష్ట పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆదివిద్యం మెయిన్‌రోడ్ వీధిలో ఉన్న లక్ష్మీ గణపతి ఆలయంలో వారాహి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు.

క్రైస్తవ దినోత్సవం

ఇచ్ఛాపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): క్రిస్టియన్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి జాన్‌బాబు ఆధ్వర్యంలో మండపల్లి ఆంధ్రాబాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవ దినోత్సవం నిర్వహించారు. ఏటా క్రైస్తవ స్థాపన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని బిషప్ డాక్టర్ కొత్తపల్లి అబ్రహం అన్నారు. అనంతరం బస్టాండ్ జంక్షన్ వద్ద గల విజయకుమార్ షాపులో సమావేశం నిర్వహించారు. 50మందికి నెలకు సరిపడ నిత్యావసర సరుకులు, పండ్లు, రొట్టెలు అందజేశారు.

అధ్వానంగా రహదారులు

- చిన్నపాటి వర్షానికే చిత్తడిగా.. చెరువుల్లా..
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు

పెదరుప్పపేట వెళ్లే రోడ్డు దుస్థితి

ఎచ్చెర్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తుంది. మరికొన్ని గ్రామాల రోడ్లు చిత్తడిగా మారి రాకపోకలకు ఇబ్బందిపడుతున్నారు. భగీరథపురం పంచాయతీ ఓఏ అగ్రహారం నుంచి ధర్మవరం ఆర్‌అండ్‌బీ బీటీ రోడ్డు వరకు గల రోడ్డు చెరువును తలపిస్తుంది. అలాగే బొంతలకోడూరు పంచాయతీ చినరుప్పపేట నుంచి ధర్మవరం పంచాయతీ పెదరుప్పపేట గ్రామానికి వెళ్లే రహదారి బురదమయంగా మారింది. కనీసం రాకపోకలు సాగించేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చాలా రహదారుల పరిస్థితి ఇలాగే ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చెరువును తలపిస్తున్న ఓఏ అగ్రహారం రహదారి

బురదపై క్రషర్ బుగ్గి వేస్తున్న దృశ్యం

రోడ్డు నిర్మాణం చేపట్టండి

పొందూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): సరైన రోడ్డు లేకపోవడంతో రాపాక గ్రామం రామాలయం వీధి ప్రజలు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. చినుకుపడితే రోడ్డు చిత్తడిగా మారిపోతుంది. దీంతో ఆ వీధివాసులు బయటకు రావాలంటే భయపడుతున్నారు. రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న కూటమి ప్రభుత్వం తమ వీధికి సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఆ వీధివాసులు కోరుతున్నారు.

చిత్తడిగా చెట్టువానిపేట రోడ్డు

శ్రీకాకుళం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం నగరపాలక సంస్థలో విలీనమైన చెట్టువానిపేట (శాస్త్రులపేట) గ్రామ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారిపోతున్నాయి. డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడంతో మురుగునీరు అంతా రోడ్లపైనే ప్రవహిస్తుంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి ఆ గ్రామ రోడ్లన్నీ దయనీయంగా మారాయి. దీంతో ఆ గ్రామస్థులు రాకపోకలకు ఇబ్బందిపడుతున్నారు. దీనికి తోడు గ్రామంలోని పెట్టకుప్పల వ్యర్థాలు సైతం రోడ్డుపైకి చేరుకుని ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. అంపోలు గురుకుల పాఠశాలకు వెళ్లే రహదారి కూడా అధ్వానంగా తయారైంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజూ అవస్థలు పడుతున్నారు. చెట్టువానిపేట గ్రామం శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో విలీనమైనపట్టికీ కార్పొరేషన్ అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్థులు మండిపడుతున్నారు.

చెట్టువానిపేట గ్రామంలోని రోడ్డు దుస్థితి

హామీలు నెరవేర్చాలి

- మాజీ మంత్రి, వైసీపీ నేత బొత్స
- అభ్యంతర వ్యాఖ్యలు చేసిన పార్టీ నాయకులు

శ్రీకాకుళం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే.. వాటిని అమలు చేయించే బాధ్యత ప్రతిపక్షానికి ఉంటుందని మాజీ మంత్రి, వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. జిల్లా వైసీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ.. బాబూ ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశామని.. కార్యకర్తలు, నాయకులు వీటిని ఫొటోలు తీసుకుని సోషల్ మీడియాలో విశేషంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ప్రజలందరికీ బాబు ష్యూరిటీ.. సూపర్ సిక్స్ అంటూ సంతకాలు పెట్టి.. వాటిపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఫొటోలు ముద్రించి పంపిణీ చేశారని, వాటిని ఇప్పుడు మేము బయటకు తీసి ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోసగాళ్లని విమర్శించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు నష్టం వాటిల్లిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇస్తామన్న హామీలు... ఇంతవరకు నెరవేర్చకపోవడంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కర్నూలులో మాట్లాడుతూ అక్కడ.. విమానాలు తిప్పుతామని చెబుతున్నారని.. పక్కనే ఉన్న విశాఖకే దిక్కులేదని విమర్శించారు. అలాగే చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల భాషను కూడా విమర్శించారు. అయితే ఇదే సమావేశంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని ఉద్దేశిస్తూ.. టెక్కలి వైసీపీ ఇన్‌చార్జి పేడాడ తిలక్ 'ఒరేయ్ అచ్చెన్నాయుడు.. దమ్ముంటే రారా.' అంటూ అభ్యంతరకమైన పదజాలంతో విమర్శించారు. ఈ వ్యాఖ్యలను అక్కడున్న ఏ వైసీపీ నాయకుడు ఖండించకపోవడం విశేషం. ఇదిలావుంటే మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొనకపోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కంభా రవిబాబు, కురసాల కన్నబాబు, తమ్మినేని సీతారాం, సీదిరి అప్పలరాజు, మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్‌కుమార్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్, పరిశీలకుడు వజ్జ బాబూరావు

ఆమదాలవలస, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అజెండాగా సాగిస్తూ ప్రజల హృదయాల్లోకి స్థానం పొందిందని ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్, ఆమదాలవలస నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేని వైసీపీ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అసత్య ప్రచారాలు ప్రారంభించిందని, దీనిని ప్రతి టీడీపీ కార్యకర్త ఒక సైనికుడిలా గ్రామాల్లో పనిచేసి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమదాలవలస మండల టీడీపీ అధ్యక్షుడిగా కనుగులవలస సర్పంచ్ నూక అప్పలసూరనాయుడుతో పాటు కార్యవర్గాన్ని ఎమ్మెల్యే పర్యవేక్షణలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, నారాయణపురం ఆనకట్టు ఛైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, కళింగ కార్పొరేషన్ డెరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాల కార్పొరేషన్ డైరెక్టర్ బి.అప్పారావు, నాయకులు హనుమంతు బాలకృష్ణ, అన్నెపు భాస్కరరావు, తమ్మినేని అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం

రణస్థలం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. అల్లివలస గ్రామంలో నమస్తే ఎచ్చెర్ల కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు మత్స్యకారులు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల సమయంలో మత్స్యకారులకు ఇచ్చే హామీలు అమలు చేయడంపై ఆనందించారు. ఉపాధిలేక చాలా మంది బతకుతెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నామన, ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. అదేవిధంగా గ్రామంలో కాలువలు లేక ఇబ్బంది పడుతున్నామని, కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం విశాఖ విచ్చేసిన పీవీఎన్ మాధవ్‌కు గురువారం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఘన స్వాగతం పలికారు. విశాఖపట్నంలో జరిగిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

కొబ్బరి బోర్డు సహకారాన్ని సద్వినియోగం చేసుకోండి

పెద్దశ్రీరాంపురంలో రైతులతో మాట్లాడుతున్న కొబ్బరి అభివృద్ధి బోర్డు సభ్యులు

కంచిలి, జూలై 3(ఆంధ్రజ్యోతి): కొబ్బరి అభివృద్ధి బోర్డు అందిస్తున్న సహకారాన్ని కొబ్బరి రైతులు సద్వినియోగం చేసుకోవాలని బోర్డు డైరెక్టర్ ఈ.అరావత్ కోరారు. పెద్దశ్రీరాంపురం గ్రామంలో గురువారం కొబ్బరి తోటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. 2024-25 సంవత్సరానికి 422 మంది రైతులకు సంబంధించి 199 హెక్టార్లలో కొబ్బరి పంట అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఒక హెక్టారుకు 32 చెట్లు నాటుకోవచ్చని, ప్రోత్సాహకంగా ఒక్కో చెట్టుకు వెయ్యి రూపాయలను అందిస్తామన్నారు. వీటితోపాటు రైతు తోటల్లో షెడ్ నిర్మాణానికి 8750 రూపాయలు కొబ్బరి అభివృద్ధి బోర్డు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాదిన రామారావు, బోర్డు డిప్యూటీ డైరెక్టర్లు జయనాథ్, కుమార్‌వేల్, అధికారులు ఆర్.రామ్మోహనరావు, చిట్టిబాబు, ఎం.మాధవిలత, టి.బాలరాజు, ఎస్.గంగరాజు, బి.శరణ్య, ఎం.లలితతోపాటు రైతులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

ఆమదాలవలస, జూలై 3(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఈనెల 9న చేపట్టనున్న సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని జన విజ్ఞానవేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు బొడ్డేపల్లి జనార్దనరావు అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్ కమిటీ యార్డులో సీఐటీయూ మండల కమిటీ కన్వీనర్ పంచాది లతాదేవి ఆధ్వర్యంలో గురువారం సామావేశం నిర్వహించారు. మున్సిపల్ యూనియన్ నాయకుడు కె.తారకేశ్వరరావు, తపాలా విభాగం నాయకులు బి.శ్రీరామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వరి పంటకు బీమా చేయించుకోవాలి

కవిటి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజనులో రైతులు వరి పంటకు బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని ప్రతీ ఒక్క రైతు వినియోగించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బి.అశోక్ కోరారు. రామయ్యపుట్టుగలో ఫసల్ బీమా యోజన పథక కరపత్రాన్ని గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు బి.నరసింహామూర్తి, కె.సురేష్, పి.శ్రీదేవి పాల్గొన్నారు.

రీ కౌన్సెలింగ్ చేసి బదిలీలు చేపట్టాలి

శ్రీకాకుళం కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి): రీకౌన్సెలింగ్ చేసి సచివాలయ వార్డు ఏఎన్‌ఎంల బదిలీలు చేపట్టాలని కోరారు. గురువారం పెద్ద ఎత్తున సచివాలయ ఏఎన్‌ఎంలు కలెక్టరేట్‌కు చేరుకుని కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఏఎన్‌ఎంలు మాట్లాడుతూ.. జూమ్ కౌన్సిలింగ్ ద్వారా జరిగిన బదిలీల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపించారు. మొత్తం 605 బదిలీల్లో సుమారు 145 వరకు ముందుగానే బ్లాక్ చేసి, ఒక్కో బదిలీకి రూ.30వేల నుంచి రూ.1లక్ష వరకు వసూలు చేశారని ఆరోపించారు. అందువల్ల రీ కౌన్సిలింగ్ నిర్వహించి, బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు, ఖాళీల వివరాలు కూడా చూపించలేదని పలువురు అభ్యర్థులు అంటున్నారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం

ఇచ్ఛాపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మహిళల భద్రతలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని పట్టణ ఎస్సై ముకుందరావు, సబ్ డివిజన్ ఎస్సై రవి(శక్తియాప్) అన్నారు. గురువారం బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించి, చట్టాలపై అవగాహన కల్పించారు. శక్తి యాప్ వినియోగం, మహిళల భద్రత, మాదక ద్రవ్యాలు నియంత్రణ, సైబర్ నేరాలు తదితర అంశాలపై వివరించారు. ఎస్ఐ ముకుందరావు, కళాశాల ప్రిన్సిపాల్ వి.శంకరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహించొద్దు

కంచిలి, జూలై 3(ఆంధ్రజ్యోతి): సచివాలయ సిబ్బంది తమ విధుల్లో ఎటువంటి అలసత్వం వహించొద్దని, అలా చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ రమేష్ కుమార్ హెచ్చరించారు. మండపల్లి, తలతంపర సచివాలయాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. కార్యాలయాల ద్వారా ప్రజలకు అందించిన సేవలను గురించి, అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయండి

కవిటి, జూలై 3(ఆంధ్రజ్యోతి): బొరివంక గ్రామపరిధిలోని రైతులకు న్యాయం చేయాలని పలాస ఆర్డీవో జి.వెంకటేష్‌ను కలసి మాజీ ఎంపీటీసీ బి.విజయకృష్ణ వినతిపత్రాన్ని అందించారు. గురువారం కవిటి వచ్చిన ఆర్డీవోతో కలసి రైతుల సమస్యను వివరించారు. గ్రామానికి చెందిన 208 మంది రైతుల భూముల వివరాలు రెగ్యులర్ ఖాతాలు బదులు ప్రభుత్వ భూముల ఖాతాలుగా మారిపోయి ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఖాతాలు తొలగించి సాధారణ ఖాతాల్లోకి మార్పుచేసి రైతులకు న్యాయం చేయాలని విజయకృష్ణ కోరారు.

సినీ ఫక్కీలో చోరీ

- రూ.లక్ష అపహరణ.. రణస్థలంలో కలకలం

బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ చిరంజీవి

రణస్థలం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కొంతమంది మహిళలు బ్యాంకులో రుణం తీసుకున్నారు. వారిలో ఇద్దరు బట్టల దుకాణానికి వెళ్లారు. వీరిని మరో ముగ్గురు మహిళలు అనుసరించారు. వారు బట్టల కొనుగోలులో బిజీగా ఉండగా రూ.లక్ష చోరీ చేసి ఉడాయించారు. రణస్థలంలో గురువారం మధ్యాహ్నం సినీఫక్కీలో ఈ చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొచ్చెర్ల గ్రామానికి చెందిన శ్రీనివాస మహిళా సంఘం సభ్యులు గురువారం ఉదయం రణస్థలంలోని ఓ బ్యాంకుకు వచ్చారు. పది మంది సభ్యులు రూ.19 లక్షల రుణం పొందారు. ఒక్కొక్కరూ రూ.1,90,000 పంచుకున్నారు. వాటిని పాలిథిన్ కవర్లలో పెట్టుకున్నారు. వీరిలో బసవ గురమ్మ, లంకపల్లి మాధురి సమీపంలోని బట్టల దుకాణానికి వెళ్లారు. అప్పటికే వీరిని గమినిస్తున్న ముగ్గురు మహిళలు అనుసరించారు. వారు పాలిథిన్ కవర్లో డబ్బులు ఉంచగా కత్తిరతో కవర్‌ను కట్ చేసి చెరో రూ.50వేలు పట్టుకుపోయారు. కొద్దిసేపటికి బాధితులు చూసేసరికి చెరో పాలిథిన్ కవర్‌లో రూ.50 వేలు చొప్పున కనిపించలేదు. లబోదిబోమంటూ బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ ఎస్.చిరంజీవి సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. సమీపంలోని సీసీ ఫుటేజీలను పరిశీలించారు. చోరీకి పాల్పడింది ఆ ముగ్గురు మహిళలేనని నిర్ధారంచారు. పట్టపగలు ఇటువంటి చోరీ జరగడంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎచ్చెర్ల/రణస్థలం/లావేరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): 11 కేవీ ఫీడర్ల మరమ్మతులు, చిలకపాలెంలోని 132 కేవీ పాత టవర్ కూల్చివేత పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ పి.యోగేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో చిలకపాలెంతోపాటు పరిసర గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. ● రణస్థలం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పున్నానపాలెం, తిరుపతిపాలెం, బంటుపల్లి, సీతంపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు తెలిపారు. ● లావేరు మండలం బుడుమూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుడుమూరు, బెజ్జిపురం, రొంపివలస, రౌతుపేట, తామాడ, గుమడాం, బుడతవలస, వేణుగోపాలంపురం, నాగంపాలెం, గురుగుబిల్లి, చిగిరికొత్తపల్లి, వాళ్లేపేట, బొంతువలస తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. అన్ని ఫీడర్ల పరిధిలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రజక సంఘ నూతన కార్యవర్గం

సోంపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): రజక సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామిశెట్టి రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడిగా తురాల దేవేంద్ర, కార్యదర్శిగా కొవ్వూరు రాజా, కోశాధికారిగా నిమ్మాడ మోహనరావు, మామిడిపల్లి గాంధీలను ఎన్నుకున్నారు.

పారిశుధ్యం మెరుగుపడాలి

కవిటి, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడాలంటే ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా చేపట్టాలని మండల పరిషత్ పరిపాలనాధికారి శ్రీనివాస రెడ్డి అన్నారు. కవిటిలో గురువారం ఇంటింటా చెత్త సేకరణపై పరిశీలన చేశారు. వీధుల్లో తిరిగి ప్రతి ఇంటిలోను చెత్తను తడి,పొడిగా సేకరణచేయాలన్నారు. వర్షాకాలం సీజన్‌లో ఇంటితో పాటు వీధులను శుభ్రంగా ఉంచుకోవాలన్నా ఈవోపీఆర్డీ అబ్దుల్, పంచాయతీ ఈఓ వీరభద్రస్వామి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ABN ఆంధ్రజ్యోతి
ఏబీఎన్ - ఆంధ్రజ్యోతిలో మరిన్ని క్రైం వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి
మీ స్మార్ట్‌ఫోన్‌లో యాప్ స్టోర్ నుంచి క్యూఆర్ కోడ్ స్కానర్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే, మీ ఫోన్ కెమెరా ద్వారా ఈ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు.

కబ్జాదారులపై చర్యలు

● వంశధార కాలువను పరిశీలించిన అధికారులు

ఇజ్జువరంలో వంశధార కాలువ కబ్జాను పరిశీలిస్తున్న తహసీల్దార్ హేమసుందరరావు,సిబ్బంది

సంతబొమ్మాళి, జూలై 3 (ఆంధ్రజ్యోతి):మండలంలోని ఇజ్జువరం పంచాయతీ పరిధిలో నౌపడ రైల్వే గేటు సమీపంలో నౌపడ-టెక్కలి మెయిన్ రోడ్డు పక్కన సర్వేనెంబర్లు 355-1ఈ,355-1ఎఫ్‌లో అక్రమంగా ఏర్పాటుచేసిన లేఅవుట్‌లో సర్వే చేసి కాలువ కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హేమసుంద రావు తెలిపారు.గురువారం నౌపడ-టెక్కలి మెయిన్ రోడ్డుపక్కన సర్వే నెంబర్లు 355-1ఈ, 355-1ఎఫ్‌లో లేఅవుట్‌ను అధికారులు పరిశీలించారు.లేఅవుట్‌కు దారి కోసం రియల్టర్ తాను మాజీ ఎమ్మెల్యే మనవడునని రైతులను బెదిరించి వంశ ధార కాలువ,కల్వర్టు కప్పేయంపై గురువారం ఆంధ్రజ్యోతిలో వంశధార కాలువ కబ్జా అన్న శీర్షిక వార్త ప్రచురితమయింది. దీంతో స్పందించిన తహసీల్దార్ హేమసుందరరావు ఇజ్జువరంలోని అక్రమ లేఅవుట్‌ను పరిశీలించారు. సర్వేకోసం మండల సర్వేయర్,వీఆర్వోలతో సర్వేకు తహసీల్దార్ ఆదేశించారు. అలాగే టెక్కలి వంశధార డీఈ శ్రీధర్ కాలువ కబ్జాను పరిశీలించారు. ఆక్రమణలు నిర్ధారించడానికి తహసీల్దార్‌కు తమశాఖ నుంచి లేఖ రాస్తామని, రెవెన్యూ నుంచి వివరాలువచ్చిన వెంటనే కాలువ కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని డీఈ శ్రీధర్ తెలిపారు.ఎటువంటి అనుమతి లేకుండా అక్ర మంగా వేసిన లేఅవుట్‌పై సుడా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్టు పంచా యతీ కార్యదర్శి ఉమామతి తెలిపారు.కాలువ కబ్జాపై ఆంధ్రజ్యోతి కథనం ప్ర చురితంకావడంతో అక్రమ లేఅవుట్ వేసి రైతులకు బెదిరించిన మాజీ ఎమ్మెల్యే మనువడు ఎవరని ఇంటి లిజెన్స్ అధికారులు ఆరాతీసున్నారు. అలాగే కబ్జాలో భాగస్వామి అయిన టెక్కలికి చెందిన ప్రభుత్వ వైద్యుడు వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతున్నట్లు తెలిసింది.

విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి

లక్ష్మణరావు (ఫైల్)

ఆమదాలవలస, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీ పరిధిలోని ఐదోవార్డు జీజేఆర్‌నగర్‌లో గురువారం రాత్ బిల్డింగ్ పనిచేస్తుండగా గేదెల లక్ష్మణరావు(49) విద్యుదాఘాతా నికి గురైమృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. లావేరు మండలంలోని చిన్నమురపాకకు చెందిన లక్ష్మణరావుతోపాటు మురపాకరమణ జీజేఆర్‌నగర్‌లోని తమ బంధువు ఇంటి పనులకు వచ్చారు. శ్లాబుకు ఐరనురాడ్లు వేస్తున్న సమయంలో విద్యుత్ వైర్లకు తగలడంతో లక్ష్మణరావు అక్కడికక్కడే మృతి చెందాడు. రమణ గాయపడ్డాడు. రమణను చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కి తరలించారు. లక్ష్మణరావుకు భార్య అనితలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. అనితలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశారు.

బలగ వీధిలో అగ్ని ప్రమాదం

శ్రీకాకుళం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలోని బొడెమ్మ కోవెల వద్ద గల బలగవీధిలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ పెంకి టిల్లు కాలి బూడిదయింది. స్థానికుల కథనం మేరకు..బలగవీధిలో కపిల్లి రమామణి అంగన్‌వాడీ వర్కర్‌గా విధులు నిర్వహిస్తోంది. ఎప్పటిలాగే గురు వారం ఉదయం దేవుడి దీపం పెట్టి ఎటీవీఎస్ కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్‌కు వెళ్లిపోయింది. అయితే దీపం ఒత్తు అంటుకోవడంతో ఇంటిలో మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక శాఖ ఏడీఎఫ్‌వో శ్రీనుబాబు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక శకటంతో మంటలను అదుపుచేశారు. అయితే ఇంటిలో గ్యాస్ సిలిండర్‌కు మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపకశాఖ సిబ్బంది చాకచక్యంగా వ్యవ హరించి సిలిండర్‌ను బయటకుతీసి మంటలను అదుపుచేశారు.ఈ ప్రమా దంలో సుమారు రూ.1.70లక్షల ఆస్తి నష్టం ఉంటుందని కలిగినట్టు ఏడీ ఎఫ్‌వో శ్రీనుబాబు అంచనావేశారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

సరుబుజ్జిలి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పురుషోత్తపురం, షలంత్రి గ్రామాల కు చెందిన పేకాట ఆడుతున్న 13 మందిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ బి.హైమావతి తెలిపారు. గురువారం శ్రీకాకుళం టాస్క్‌ఫోర్స్ పోలీసులు జరిపిన దాడుల్లో షలంత్రి చెత్తసంపద కేంద్రం వద్ద పేకాట ఆడు తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొనివారి వద్ద నుంచి రూ.4,570 నగదు, రెండు మొబైల్‌ఫోన్లు స్వాధీనంచేసుకుని కేసు నమోదుచేసినట్టు తెలిపారు. పురుషోత్తపురం వద్ద వంశధార నదీపరీవాహక ప్రాంత జీడితోటల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.16,040 నగదు, ఐదు మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కూడా కేసు నమో దుచేసినట్టు ఎస్ఐ తెలిపారు.అలాగే కొర్లకోటలో పేకాట ఆడుతున్న గురు గుబిల్లి మండలానికిచెందిన ఏడుగురిని శ్రీకాకుళం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని వారి వద్ద రూ.6,960 నగదు స్వాధీనం చేసుకు న్నారు. ఆమదాలవలస పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు.

●శ్రీకాకుళం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి):మండలంలోని సింగుపురం చిన్నవీధిలో నాటుకాల దిమ్మ సమీపంలోగల నీలమ్మ గుడి ఎదురుగా నిర్వ హిస్తున్న పేకాటశిబిరంపై ఎస్ఐ సిబ్బందితో గురువారం దాడిచేశారు. జూదం ఆడుతున్న తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.4,200 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు.

70 మద్యం సీసాలు స్వాధీనం

ఎల్.ఎన్.పేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి):లక్ష్మీనర్సుపేట జంక్షన్‌లోని దుకాణం నుంచి మద్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్టు సరుబుజ్జిలి ఎస్ఐ బి.హైమావతి తెలిపారు. కోవిలాం గ్రామా నికి చెందిన బొమ్మాళి నవీన్ ద్విచక్రవాహనంపై 70 మద్యం సీసాలు అలికాం-బత్తిలి ప్రధానరోడ్డుగుండా తరలిస్తుండగా పట్టుకొని ద్విచక్రవాహనంతోపాటు మద్యం స్వాధీనం చేసు కున్నట్టు తెలిపారు.

●శ్రీకాకుళం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సింగుపురం ప్రశాంత్‌నగర్ కాలనీజంక్షన్ వద్ద గంట లక్ష్మణరావు మద్యం సీసాలతో పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. లక్ష్మణరావు గురువారం సాయంత్రం సింగుపు రంలో దుకాణం వద్ద 26 (క్వార్టర్) మద్యం సీసాలను కొనుగోలు చేసి ఇంటికి తీసుకుని వెళ్తున్నాడు. ఈక్రమంలో మార్గమధ్యలో ప్రశాంత్ నగర్ వద్ద ఎస్ఐ కె.రాము ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహించగా పట్టుబడ్డాడు. ఆయనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పలాస రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

పలాస, జూలై 3(ఆంధ్రజ్యోతి):పలాస రైల్వేస్టేషన్‌లో మాదక ద్రవ్యాల అక్రమరవాణాపై కాశీబుగ్గపోలీసులు, పలాస రైల్వే పోలీసులు, రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్) సిబ్బంది సంయుక్తంగా గురువారం తనిఖీలు నిర్వ హించారు. పోలీసుజాగిలందీపక్,జెస్సి, పాయింటర్ రైళ్లలో తనిఖీలు చేశారు. ఈసందర్భంగా సీఐ పి.సూర్యనారాయణ మాట్లాడుతూ రైల్వేస్టేషన్‌లో ప్రయా ణికులకు అవగాహన కల్పించామన్నారు. రైల్వేప్లాట్‌ఫామ్, పార్సిల్ కార్యాలయంలో సోదాలుచేశారు. కార్యక్రమంలో రైల్వే ఎస్ఐ షరీఫ్, ఎస్ఐ చంద్రమౌళి పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ లక్ష్మణమూర్తి మృతి

కాశీబుగ్గ, జూలై 3 (ఆంధ్రజ్యోతి):పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ దేవ లక్ష్మణమూర్తి(58) బుధవారం మృతిచెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలున్నారు. రెండోసారిమండలంలోనే స్వతంత్రకౌన్సిలర్‌గా ప్రాతి నిధ్యం వహించారు. మునిసిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఏపీట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, కౌన్సి లర్ దువ్వాడ శ్రీకాంత్, మునిసిపల్ వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు,మీసాల సురేష్, కోఆప్షన్ సభ్యులు సుజాత గౌరి త్యాడి, కౌన్సిలర్లు సూర్యనారాయణ, ఆనందరావు, దుర్గాశంకర్ పండా, చంద్రకళ సంతాపం తెలిపారు.

అభ్యసనా సామర్థ్యం పెంపొందించుకోవాలి

నరసన్నపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వపాఠశాలలపై తల్లిదండ్రు లకు ఆదరణ పెరిగేలా బోధనాభాస్యన సామర్థ్యాన్ని పెంపొదించుకోవాల ని డిప్యూటీ డీఈవో విజయలక్ష్మి సూచించారు. గురువారం బాడాం ఉన్న తపాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.ఈనెల పదో తేదీన మెగా పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం జగదీశ్వరరావు పాల్గొన్నారు.

పాఠశాల రికార్డులు స్వాధీనం

టెక్కలి, జూలై 3(ఆంధ్రజ్యోతి):టెక్కలిలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు అను మతి లేకపోవడంతో ఇటీవల విద్యాశాఖ అధికారులు మూసివేశారు. ఈ నేపథ్యంలో గురువారం విద్యార్థులకు సంబంధించిన రికార్డులను డిప్యూటీ డీఈవో పి.విలియమ్స్, ఎంఈవో డి.తులసీరావులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నుంచి విద్యార్థులకు టీసీలు, స్టడీ సర్టిఫికెట్లు టెక్కలి ఎంఈవో, డిప్యూటీ డీఈవో కార్యాలయాల్లో అందించనున్నట్లు వారు తెలిపారు.

సైనికుడి త్యాగం మరువలేనిది

పలాస రూరల్, జూలై3(ఆంధ్రజ్యోతి): దేశంకోసం పోరాడిన సైనికుడి త్యాగం మరువలేనిదనివక్తలు తెలిపారు.గురువారం బొడ్డపాడుకు చెందిన సైనికుడు పోతనపల్లి జగదీశ్వరరావు పదవీవిరమణ అనంతరం రావడం తో గ్రామస్థులు ఘనస్వాగతం పలికి సన్మానించారు.ఈసందర్భంగా వక్తలు కిక్కర ఢిల్లీరావు,శంకర్, హరనాథ్ మాట్లాడుతూ తమ గ్రామంనుంచి సైని కుడిగా వెళ్లి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని, మరింత మంది ఆయన బాట లో దేశానికి సేవలందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ టి.మదన్, గ్రామపెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లి ఆలయంలో కుంకుమ పూజలు

కోటబొమ్మాళి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊడికపాడు కొత్త మ్మతల్లిఆలయంలో ఆషాడమాసం పురస్కరించుకొని మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం కొత్తమ్మతల్లి కోలాట బృందం ఆర్థిక సహాయంలో రెండు వేలమందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.

సమస్యలపై దృష్టి సారించాలి: అచ్చెన్న

అర్జీదారులతో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి పలువురు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. పలు గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనాలు పూర్తిచేయాలని,గత ప్రభు త్వం నిలిపివేసిన వితంతు పింఛన్లు మంజూరుచేయాలని, వైసీపీ హయాంలో నిర్మించిన ఇళ్లకు బిల్లులు చెల్లించాలని పలువురు కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వం భవనాల పనులు ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యుడు పి. విశ్వప్రసాద్, చౌదరిబాబ్జీ పాల్గొన్నారు.

పాడి రైతులను ఆదుకోవడమే ధ్యేయం: ఎమ్మెల్యే

పోలాకి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పాడి రైతులను అన్నివిధాల ఆదుకోవడమే ప్ర భుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి తెలిపారు.గురువారం మబగాం లో పాడిరైతులకు ప్రభుత్వం సరఫరా చేసిన పశువుల దాణాను పాడిరైతులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 శాతం రాయితీపై 50కిలోల బస్తా రూ510లకే అందజేస్తున్నామన్నారు.కార్యక్రమంలో కాయరవి, వెలమలరమే ష్, బి.పద్మప్రియ, ఎం.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

క్రైస్తవులు ఐక్యంగా ఉండాలి

● క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోసుబాబు

మాట్లాడుతున్న బోసుబాబు

కాశీబుగ్గ, జూలై 3 (ఆంధ్రజ్యోతి):జిల్లాలోని క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డీవీడీవీ కుమార్(బోసుబాబు) పిలుపునిచ్చారు. గురు వారం కాశీబుగ్గలోని హౌస్‌ఆఫ్ మెర్సీ చర్చి ఆవరణలో ఇండియన్ క్రిస్టియన్ డే జిల్లా పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల పాస్టర్లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు సంక్షేమ పథకాలు కోసం నిరంతరం శ్రమిస్తామని,అందరికి అందేలా ఆహర్నిశలు కృషిచేస్తామని తెలిపా రు.క్రైస్తవ కుటుంబ సభ్యులకు సెయింట్ థామస్ త్యాగాన్ని అభివర్ణించారు. ఏసుక్రీస్తు శిష్యుడు అపోస్తులుడైన థామస్ జీవిత చరిత్ర, ఇండియన్ క్రిస్టియన్ డే ఆవిర్భావం గురించి వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, పాస్టర్లు, బిషప్ సుందర్ సింగ్, కిరణ్‌కుమార్,జిల్లా సెక్రటరీ ఎంవీ జోసెఫ్, యాకోబు, చిరంజీవులు, మోషీ, శాంతారావు, థామస్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వాహనాలకు అనుమతి లేదు

కాశీబుగ్గ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీ పరిధిలోని ఇరుకు రోడ్లపై భారీ వాహనాల రాకపోకలకు ఇక నుంచి అనుమతిలేదని పోలీసులు తెలిపారు. ఇక్కడి వీధుల్లో ఇరుకుగా ఉండే ప్రాంతంలో భారీ హవానాలు ప్రవేశించడంతో కల్వర్టులు, కాలువలు ధ్వంసమవుతున్నాయి. ఈనేపథ్యంలో ఇటీవల కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండర్క్‌కు 18వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి హనుమంతు మురళీమోహన్ వినతిపత్రం అందజేశారు. దీంతో కలెక్టర్ స్పందించి గురువారం కాశీబుగ్గ పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. వివేకానందనగర్‌కాలనీతోపాటు మునిసిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇరుకురోడ్లలో భారీవాహనాలకు ప్రవేశం లేదని, ఎవరైనా అలా ప్రవేశిస్తే పోటోలుతీసి తమదృష్టికి తీసుకురావాలని పోలీస్‌శాఖ అధికారులు కోరారు. సంబంధి త వాహనాలపై రుసుము వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కార్గో ఎయిర్‌పోర్టు ఏర్పాటు నిలిపివేయాలి

హరిపురం,జూలై3(ఆంధ్రజ్యోతి):మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధి లోని ఉద్దానం ప్రాంతంలో పచ్చని తోటలమధ్య గ్రీన్‌ఫీల్డ్ కార్గో ఎయిర్‌పోర్టు ఏర్పా టు ప్రక్రియ నిలిపివేయాలని బాధిత రైతుల సంఘం అధ్యక్షుడు చిత్తగున్నయ్య కోరారు. గురువారం మందస మండలంలోని గంగువాడలో ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడుతూ ప్రజల జీవనాధారాన్ని ధ్వంసంచేసి ఎయిర్‌పోర్టు నిర్మాణం వద్దని, ప్రజాఆమోదం తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో దాసరి మోహన్, నారయణ, బాలకృష్ణ, రామారావు, రవి పాల్గొన్నారు.

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి

మహిళలకు డివైజ్‌లు అందజేస్తున్న కమిషనర్ రామారావు

పలాస, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి కుటుంబంలో మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కమిషనర్ ఎన్.రామారావు కోరారు. గురువారం పలాస-కాశీబుగ్గ మునిసిపల్ కార్యాలయంలో ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో డీజీ లక్ష్మి ఆటోమ్‌కిసాక్స్ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళలు స్వావలంబన సాధించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.

కౌలు రైతులు గుర్తింపు కార్డులు తీసుకోవాలి

కోటబొమ్మాళి, జూలై 3 (ఆంధ్రజ్యోతి):కౌలుకు భూమి చేస్తున్న రైతులు గ్రామ రెవెన్యూఅధికారి నుంచి కౌలుగుర్తింపుకార్డులు తీసుకుంటేనే వారికి ప్రభుత్వపథకాలకు అందుతాయని ఏవో ఎస్.గోవిందరావు సూచించారు. గురువారం మండలంలోని విశ్వ నాథపురం సచివాలయంపరిధిలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో వీఏఏ ఎం.శ్యామల పాల్గొన్నారు.

పలాసలో 'యూత్ సోషల్ ఇంపాక్ట్'

పలాస,జూలై3 (ఆంధ్రజ్యోతి): సమాజంలో సమస్యల పరిష్కారానికి యువత ముం దుకు రావాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి కోరా రు.గురువారం పలాస ప్రభుత్వ డిగ్రీకళాశాలలో యూత్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత సరికొత్త ఆలోచనలతో ముం దుకు పోవాలని, కొత్త ఆవిష్కరణలను ఆచరిస్తే మార్పు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలోకోఆర్డినేటరు పి.వెంకటరమణ, వైస్‌ప్రిన్సిపాల్ గణపతిరావు పాల్గొన్నారు.

హిరమండలం: సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రం అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు బుచ్చిబాబు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీలోని మూడో వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

●జిల్లావ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలు

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమపథకాలు అందుతున్నాయని టీడీపీనాయకులు తె లిపారు. గురువారం జిల్లాలో సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమం నిర్వహించారు.

●హిరమండలం ,జూలై3 (ఆంధ్ర జ్యోతి): ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నట్లు జడ్పీటీసీ పి.బుచ్చిబాబు తెలిపారు. హిర మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి, ఏడాది పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథ కాలు, రాష్ట్రాభివృద్ధి గురించి వివరించారు.

●కాశీబుగ్గ, జులై 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెర వేర్చినట్లు టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి లొడగల కామేశ్వరరావు తెలిపారు. పలా స-కాశీబుగ్గ మునిసిపాలిటీలోని మూడో వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్య క్రమంనిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికివెళ్లి సంక్షేమ పథకాల గురించి అడిగి వివరించారు.కార్యక్రమంలో నాయకులు సవర రాంబాబు, కొండే నరసిం హులు, బాలకృష్ణ, సార నోములు, వెంకటేష్, మాధవరావు, మురళి పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

నరసన్నపేట, జూలై3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యకార్యక్రమాలను చేపట్టి ప రిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రజలను అవగాహన కల్పించాలని ఎంపీడీవో కె. వెంకటేశ్వర ప్రసాద్ సూచించారు. గురువారం సత్యవరం, దూకలపాడుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తసంపద కేంద్రాల నిర్వహణను పరిశీలించారు. వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని, తాగునీటి పరీక్షలను నిర్వహించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రే ణుక, పంచాయతీ కార్యదర్శి సుజాత ,సర్పంచ్ అసిరినాయుడు పాల్గొన్నారు.

●నందిగాం, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఇంటింటా చెత్త సేకరణపై ఉప ఎంపీడీవో టి.రాజారావు ఆరాతీశారు. గురువారం మండలంలోని ప్రతాపవిశ్వనాథ పురం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పర్యటించి చెత్తసేకరణ జరుగుతున్న తీరుపై గ్రామస్థులతో అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ చెత్తను పారబోయకుండా గ్రీన్ అంబాసిడర్లకు అందించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్ర మంలో కార్యదర్శి కె.ధనుంజయరావు పాల్గొన్నారు.

చెత్తకుప్పలు పీఆర్-1 యాప్‌లో అప్‌లోడ్ చేయండి

జలుమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని చెత్తకుప్పల పొటోలు పీఆ ర్-1 ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఎంపీడీవో కె.అప్పలనాయుడు తెలిపా రు. గురువారం జలుమూరు మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్య క్రమంలో మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ బాధ్యత కార్యదర్శులపైనే ఉందన్నా రు. సమావేశంలో ఈవోపీఆర్డీ ఉమామహేశ్వరరావు, గ్రామీణ రక్షిత మంచినీటి పథకం జేఈ చంద్రమౌళి, హౌసింగు ఏఈ ప్రసాదరావు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జూనోటిక్ వ్యాధుల నియంత్రణపై అవగాహన

పాతపట్నం, జూలై3 (ఆంధ్రజ్యోతి):పాతపట్నంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో గురువారం ప్రపంచ జూనోటిక్ దినోత్సవం పురస్కరిం చుకుని ఆ వ్యాధి నియం త్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధకశాఖ ఏడీ మంచు కరుణాకర్ మాట్లాడుతూ పెంపుడు జంతువుల పెంపకంలో జాగ్రత్తలు పాటించా లని తెలిపారు. పెంపకంపై ఏమరపాటు వహిస్తే ప్రమాదకర వ్యాధులు సోకే అవకాశాలు ఉంటాయని చెప్పారు.

నట్టల నివారణ మందులు వినియోగించుకోవాలి

మెళియాపుట్టి,జూలై3(ఆంధ్రజ్యోతి): గొర్రెలు,మేకల పెంపకందారులునట్టల నివారణ మందులు వినియోగించుకోవాలని పాతపట్నం ప్రాంతీయ పశుసంచాలకులు మంచు కరుణాకర్ కోరారు. గురువారం మండలంలోని పెద్దలక్ష్మీపురంలో డివార్మింగ్ కార్యక్ర మం నిర్వహించారు.కార్యక్రమంలో పశువైద్యాధికారి కె.మౌనిక,సింహాచలం పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

నందిగాం, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చడం వల్ల మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని నందిగాం పీహెచ్‌సీ వైద్యాధికారి బి.గాయత్రి తెలిపారు. గురువారం నందిగాం బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో వైద్యశిబిరం నిర్వహించార కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.మం జుల, సీహెచ్‌వో దాతారాం పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నందిగాం, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో కుమార్ పట్నాయక్ సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభంకావడంతో గ్రామాల్లో పారిశుధ్యంచేపట్టడమే కాకుండా పరిసరాల్లో క్లోరినేషన్ చేపట్టాలన్నారు. సమావేశంలో ఉప ఎంపీడీవో టి.రాజారావు పాల్గొన్నారు.

వాటర్‌షెడ్ పథకాలు మంజూరు

పోలాకి, జూలై 3(ఆంధ్రజ్యోతి):తేలినీలాపురం ప్రాజెక్టు ద్వారా మండలంలో రెం డు వాటర్‌షెడ్ పథకాలు మంజూరుచేసినట్టు ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో బి.రమణ తెలిపా రు.గురువారం అంపలాంలో వాటర్‌షెడ్ పథకాలపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రూ1.57లక్షలతో తేలినీలా పురం ప్రాజెక్టు మంజూరుకాగా ఇందులో అంపలాం పంచాయతీకి రూ1.27లక్షలు, ఓ దిపాడు గ్రామానికి రూ30లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ర్యాలీని హెచ్‌ఎం సదాశివుని శ్రీనివాసరావు, టీ ఏ, ఉపాధి శ్రామికులు, క్షేత్రసహాయకులు, ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే చెత్తతో అవస్థలు

పాతబస్టాండ్ సమీపంలో రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

నరసన్నపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): నర సన్నపేటలోని పాతబస్టాండ్ వద్ద స్టేట్‌బ్యాంకు సమీపంలో ఇళ్లలో వాడిన చెత్తను రోడ్డుపై స్థా నికులు వేయడంతో దుర్వాసనతో అవస్థలు పడు తున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఇక్కడ మూడు విద్యాసంస్థలు, మూడు బ్యాంకులు ఉ న్నాయి. దీంతో నిత్యం వందలాది మంది రాకపో కలతో రద్దీగా ఉంటోంది. ఒక వైపు పం దులు స్వైరవిహారంచేయడంతోపాటు రోడ్డు మీ ద చెత్త దుర్వాసనతో ప్రజలు ఇబ్బందిపడుతు న్నారు. కాగా రోడ్డుమీద చెత్త వేయకుండా స్థా నికులకు అవగాహన కల్పిస్తామని ఈవో ద్రాక్షా యిణి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నందిగాం, జూలై 3(ఆంధ్రజ్యోతి): నం దిగాం సబ్‌స్టేషన్ పరిధిలోని స్థానిక ఇం డస్ట్రియల్, లట్టిగాం ఫీడర్ పరిధిలో శుక్ర వారం లైన్ నిర్వహణ, మరమ్మత్తులు దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టెక్కలి ట్రాన్స్‌కో ఈఈ జి.శంకరరావు గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. నందిగాం ఇండస్ట్రియల్ ఫీడర్‌పరిధిలోని పెద్దతామరాపల్లి, గొల్లూ రు, శాసనాం, నర్సిపురం, దిమిలాడ, లఖి దాసుపురం, బూరగాం,లచ్చన్నపేట, మా కవరంలో, లట్టిగాం ఫీడర్ పరిధిలోని హరిదాసుపురం, సుభద్రాపురం, కృష్ణారా యపురం,మదిగాపురం, కామదేనువు, పా లవలస గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ స రఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

రేపు దంత ఫీడర్‌లో..

జలుమూరు (సారవకోట) జూలై 3: సారవకోట మండలంలోని కొత్తపల్లి వి ద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల 11 కేవీ దంత ఫీడర్‌లో గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్న ట్లు టెక్కలి విద్యుత్ ఈఈ జి.శంకరరా వు ఒక ప్రకటనలో తెలిపారు. దంత ఫీ డరుపరిధిలో ఆర్డీఎస్ఎస్ పనులు నిమి త్తం ఉదయం ఎనిమిది నుంచి మధ్యా హ్నం రెండు గంటల వరకు విద్యుత్ స రఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.దంత ఫీడరులోని మదనా పురం, జరాలి,చంద్రయ్యపేట వినియో గదారులుసహకరించాలని కోరారు.

నేడు వైద్య శిబిరం

నరసన్నపేట, జూలై3 (ఆంధ్రజ్యోతి): స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ భవ నంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం ని ర్వహించనున్నట్లు విశ్రాంత ఉద్యోగులు సంఘ అధ్యక్షుడు సదాశివుని ప్రభాకరరా వు ఒకప్రకటనలో తెలిపారు. గ్యాస్టిక్ సమ స్యలతో బాధపడేవారికి పరీక్షలు చేయను న్నట్లు పేర్కొన్నారు.

8న సీజీఆర్ఎఫ్

టెక్కలి,జూలై 3(ఆంధ్రజ్యోతి): తొలు సూరుపల్లి రోడ్డులో ఈనెల ఎనిమిదోతేదీ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ వినియోగ దారుల సమస్యలపరిష్కార వేదిక (సీజీ ఆర్ఎఫ్) నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ శంకరరావు గురువారం ఒక ప్ర కటనలో తెలిపారు. విద్యుత్ సంబంధిత సమస్యలు పరిష్కరించుకునేందుకు ఈ అవకాశమని వినియోగదారులు విని యోగించుకోవాలని కోరారు.

10న ఆలయ హుండీ లెక్కింపు

టెక్కలి, జూలై 3(ఆంధ్రజ్యోతి): టెక్క లిలోని సంతోషిమాత ఆలయ హుండీ లెక్కింపు ఈనెల పదోతేదీ ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్లు దేవదా యశాఖ ఈవో టి.మనస్వి తెలిపారు. హుండీ లెక్కింపు దేవదాయశాఖ అధి కారులు, అర్చకులు, సిబ్బంది, గ్రామస్థుల సమక్షంలో జరుగుతుందని పేర్కొన్నారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన

మాట్లాడుతున్న నిర్మల

టెక్కలి, జూలై 3(ఆంధ్ర జ్యోతి): కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు ఇరు పార్టీలు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి, మండల న్యాయ సేవాధికార సంఘం చైర్‌పర్సన్ బి.నిర్మల కోరారు. గురువారం టెక్కలి కోర్టుల సముదాయంలో మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులకు ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు దివ్వల వివేకానంద, సంపతిరావు దివాకర్, అంపోలు వైకుంటరావు, దుంపల భుజంగరావు పాల్గొన్నారు.

86 మందికి కంటి పరీక్షలు

నరసన్నపేట, జూలై3 (ఆంధ్రజ్యోతి): నరసన్నపేటలోని సత్యసాయిబాబా మం దిరం ఆధ్వర్యంలో శంకర ఫౌండేషన్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో 86 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 35 మందికి శస్త్రచికిత్సకు ఎంపికచేశారు. కార్యక్రమం లో సత్యసాయిసేవా సమితి కన్వీనర్ నాగే శ్వరరావు, కేఎల్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

పాలిథిన్ వినియోగం తగ్గించాలి

మెళియాపుట్టి, జూలై3(ఆంధ్రజ్యోతి): పాలిథిన్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణంపరిరక్షించుకోవచ్చని హెచ్‌ఎం టీవీరమణమూర్తితెలిపారు.గురువారం కర జాడ ఉన్నతపాఠశాలలో అంతర్జాతీయ పా లిథిన్ బ్యాగులనివారణ దినోత్సవాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా వినియో గదారుల మాస్టర్ ట్రైనర్ వెంకటాచలం పాలిథిన్ వినియోగం వల్ల అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, రామారావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

హిందూపురం, మడకశిర, పెనుకొండ :9985445760
ధర్మవరం, పుట్టపర్తి : 9963160529
కదిరి :9052518170
ఏసీఎం: 9985411154

కుయ్.. కుయ్..!



ఇటీవల ఓ కేసు విషయంలో ఎస్పీని కలవడానికి వైసీపీ జిల్లా అధ్యక్షురాలితోపాటు ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు పుట్టపర్తికి భారీ కాన్వాయ్‌తో వచ్చారు. సైరన్ల మోత మోగించుకుంటూ వచ్చారు. కాన్వాయ్, సైరన్ల మోతతో జనం అసహనం వ్యక్తం చేశారు. రోడ్లపై ప్రయాణించే ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సైరన్లు వినియోగించుకునే అర్హత లేకున్నా.. విచ్చలవిడిగా వాడుతున్నారు.

"కొన్ని రోజుల క్రితం పుట్టపర్తిలో రద్దీగా ఉండే సమయంలో సైరన్లు మోగించుకుంటూ ఓ వాహనాం, దాని వెనుక మరో ఖరీదైన కారు దూసుకొచ్చాయి. వెనుక కారులో ఓ ఎమ్మెల్యే ఉన్నారు. ముందు కారులో సైరన్ మోగిస్తూ ప్రజలను చెదరగొడుతూ ఆయన అనుచరులు ఉన్నారు.

యథేచ్ఛగా సైరన్ల వినియోగం

ప్రజాప్రతినిధులు, చోటా నాయకులు సైతం వాడుతున్న వైనం

నిబంధనలకు తిలోదకాలు

సైరన్ల మోతతో విసిగిపోతున్న జనం

పుట్టపర్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు ఆఖరుకు చోటా నాయకులు సైతం వాహనాలకు సైరన్లు వినియోగిస్తున్నారు. సైరన్ల వినియోగంపై కేంద్రం స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసినా పాటించేవారు లేరు. కట్టడి చేసేవారు కరువయ్యారు. దీంతో ఎవరు పడితే వారు సైరన్ల మోత మోగిస్తున్నారు. ఫలితంగా జనం చెవులకు చిల్లులు పడుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల నుంచి నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, ఆ పార్టీ నేతల వాహనాలకు విచ్చలవిడిగా సైరన్లు బిగించి, జనసంచార, రద్దీ ప్రాంతాల్లో మోత మోగిస్తూ అధికార దర్పం ప్రదర్శించారు. అదే సంప్రదాయాన్ని కూటమి ప్రజాప్రతినాధులు, నేతలు కూడా కొనసాగిస్తున్నారు.

వారు మాత్రమే వాడాలి..

రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రయాణించే వాహనాలకు తప్ప.. మిగతా ఏ హోదా కలిగిన వ్యక్తి వాహనంపైనా బుగ్గలు వినియోగించరాదనీ, సైరన్లు మోగించరాదని కేంద్ర మంత్రి మండలి 2017 ఏప్రిల్ 20న నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పోలీసు, అగ్నిమాపక సర్వీసు వాహనాలకు, అదికూడా నేరస్తులను పట్టుకునేందుకు, విపత్తులను నియంత్రించేందుకు వెళ్లేటపుడు మాత్రమే సైరన్లు వాడాలని నిబంధనలు పెట్టింది. అవేవీ తమకు వర్తించవు అన్నట్లుగా కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేతలు ప్రవరిస్తున్నారు. ఖరీదైన వాహనాలతోపాటు చిన్న కార్లకు విచ్చలవిడిగా సైరన్లు వాడేస్తూ ట్రాఫిక్‌లో ఓవర్ స్పీడ్‌తో ఓవర్‌టేక్ చేస్తున్నారు. టోల్‌గేట్ల వద్ద సైరన్లు మోగిస్తూ అధికార దర్పం ప్రదర్శిస్తున్నారు. మరికొందరు నేతలైతే దీనిని ఫ్యాషన్‌గా భావిస్తూ రద్దీ మార్గాల్లో సైరన్ శబ్దంతో ప్రజలను బెదరగొడుతున్నారు. సైరన్ వాహనాల శబ్దం వినిపిస్తే కారులో ఎవరో వీఐపీ ఉన్నారనుకుని పోలీసులు కూడా సెల్యూట్ కొట్టి దారిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సైరన్లు వాడొచ్చన్న నిబంధనను కొందరు వాహనాలకు సైరన్లు అమర్చుకుని, ప్రముఖులుగా చాలామణి అవుతూ దర్పం ప్రదర్శిస్తున్నారు.

నిబంధనలు బేఖాతరు

వైసీపీ హయాంలో అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ చైర్మన్లతోపాటు డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్లు, మండల స్థాయి నేతలు నిబంధనలను బేఖాతరు చేశారు. అప్పట్లో కార్లకు పెద్ద అక్షరాలతో బోర్డులు ఏర్పాటు చేసుకుని, నాలుగైదు వాహనాలతో సైరన్లు మోగిస్తూ హల్‌చల్ చేశారు. అధికారం పోయినా నేటికీ జిల్లాలో వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు, నేతల కార్లకు సైరన్లు అలాగే ఉంచుకుని, మోగిస్తున్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు అధికార దర్పం తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నా.. జిల్లాలో కొందరు పాటించడంలేదన్న విమర్శలున్నాయి. ఇటీవల సైరన్ల విచ్చలవిడి వినియోగంపై చర్యలు చేపడితే నూడో వీఐపీ సంస్కృతికి అడ్డుకట్ట పడుతుందని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

డ్రగ్స్‌పై దండెత్తారు..

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, మహిళలు

హిందూపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ ఉందంటూ పట్టణంలో గురువారం నిర్వహించిన ర్యాలీకి జనం వేలాదిగా తరలివచ్చారు. డ్రగ్స్‌తో జీవితాలు చిత్తవుతాయని నాయకులు, పోలీసు అధికారులు పేర్కొన్నారు. పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో మత్తు పదార్థాలపై భారీ ర్యాలీ నిర్వహించారు. చిన్నమార్కెట్ వద్ద టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. అక్కడి నుంచి పేట వీధి మీదుగా అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. అక్కడ మానవహారంగా ఏర్పడి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీఐ రాజగోపాల్‌నాయుడు, ఎక్సైజ్ సీఐ లక్ష్మీదుర్గయ్య మాట్లాడుతూ.. మత్తుపదార్థాలు సేవించిన వారు నేరాలు చేసే ఆస్కారం ఉంటుందన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, టీడీపీ పట్టణ కన్వీనర్ వెంకటేశ్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, ఆనంద్, నాయకులు అనిల్, మంగేష్, బాచి, అమర్నాథ్, షఫీ, సీఐలు జనార్దన్, ఆంజనేయులు, కరీం, ఎస్ఐ శ్రీధర్, ఎంఈఓ గంగప్ప, మెప్మా గంగులయ్య పాల్గొన్నారు.

లాభాల డ్రాగన్..!
సేద్యంలో రాణిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

7

అట్టహాసంగా తొలి అడుగు

- మంత్రికి సోమందేపల్లి ప్రజల నీరాజనం
- ప్రభుత్వ పథకాలపై మంత్రి ఇంటింటి ప్రచారం
- సంక్షేమ కార్యక్రమాలపై జనం సంతృప్తి
- జగన్‌వి శవరాజకీయాలు: మంత్రి సవిత

సమస్యలపై మంత్రికి అర్జీ ఇస్తున్న కాలనీవాసులు

సోమందేపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని మండలకేంద్రంలోని మారుతీనగర్‌లో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ప్రభుత్వ పథకాలతో సంతృప్తిగా ఉన్నారా అంటూ స్థానికులను ప్రశ్నించారు. గ్రామానికి వచ్చిన మంత్రికి ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. పూలవర్షం కురిపిస్తూ సంక్షేమ పథకాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

మంత్రికి సమస్యల ఏకరువు

మారుతీనగర్ ప్రజలు పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రాలు అందజేశారు. సర్వేనంబరు 78లోగల ప్రభుత్వ భూమిలో 10సెంట్లు వినాయకుడి ఆలయానికి కేటాయించాలని కోరారు. కాలనీకి అంగనవాడీ సెంటర్ మంజూరు చేయాలని సరోజ, నేత్ర, గంగమ్మ, జైబూన్, రమేష్, వీరన్న వినతిపత్రం అందించారు. కాలనీలో రోడ్లు గోతులమయంగా మారాయని కొత్తరోడ్లు వేయించాలని పలువురు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాలనీచివర రోడ్లు, డ్రైనేజీలు లేవని దీంతో మురుగునీరు ఇళ్ల ముందు ప్రవహిస్తోందని వెంటనే రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని నాగేంద్ర, సోమశేఖర్, శ్రీనివాసులు, సంజీవరెడ్డి, గోపాల్‌రావు వినతిపత్రం అందించారు. పింఛన్ రావడం లేదని, వైద్యానికి ఆర్థిక సాయం చేయాలని, ఇళ్లు మంజూరు చేయాలని, భూముల వివాదం పరిష్కరించాలని.. ఇలా పలువురు తమ వ్యక్తిగత సమస్యలపై మంత్రికి విన్నవించారు.

మారుతీనగర్‌లో రోడ్లను పరిశీలిస్తున్న మంత్రి

అర్హులందరికీ న్యాయం చేస్తాం

ప్రస్తుతం అమలవుతున్న పథకాల్లో అర్హులైన వారందరికీ న్యాయం చేస్తామని మంత్రి సవిత తెలిపారు. పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం, రోడ్లు, డ్రైనేజీలు, ఇతర వివాదాలకు సంబంధించి ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో రూ.50లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపడతామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు.

ఉనికి కోసమే జగన్ శవ రాజకీయాలు

ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఏనాడైనా ప్రజల మధ్యలోకి వచ్చారా అని మంత్రి ప్రశ్నించారు. గాలి మాటలు చెప్పి గాల్లో తిరిగారన్నారు. దోచుకుని దాచుకున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయాక ఉనికి చాటుకోవడం కోసం శవ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ప్రస్తుతం ఎలాంటి ఎన్నికలు లేకపోయినా, ఏడాదికే జనం మధ్యలోకివచ్చామంటే తాము చేసిన పనులే కారణమని పేర్కొన్నారు. చౌడేశ్వరీ అమ్మవారి కల్యాణమండపంలో భోజనం అనంతరం కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు డీవీ ఆంజనేయులు, వెంకటరాముడు, నీరుగంటి చంద్ర, కన్వీనర్ వెంకటేశులు, సిద్దలింగప్ప, సూరీ, కిష్టప్ప, సూర్యనారాయణ, సీసీహరి, అంజి, శ్రీరాములు, సంజీవరెడ్డి, రామకృష్ణ, చిన్నబాబయ్య, జేసీబీ శ్రీధర్, ప్రకాశ్ పాల్గొన్నారు.

పెద్ద మఠాన్ని కాపాడుకుంటాం

- నిడిమామిడి మఠం పీఠాధిపతి

మాట్లాడుతున్న నిడిమామిడి మఠం పీఠాధిపతి వీరభద్ర చెన్నమల్ల దేశికేంద్ర మహాస్వామి

కొత్తచెరువు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని 500 ఏళ్ల చరిత్ర గల పెద్ద మఠాన్ని కాపాడుకుంటామనీ, జీర్ణోద్ధరణకు సహకరిస్తామని ఆ మఠం పీఠాధిపతి వీరభద్ర చెన్నమల్ల దేశికేంద్ర మహాస్వామి తెలిపారు. 'తాగేవారికి అడ్డా.. పెద్ద మఠం' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' ఇటీవల కథనాన్ని ప్రచురించిన విషయం విదితమే. దీంతో చుట్టుపక్కల ప్రజలు మఠాన్ని శుభ్రపరచి పూజలకు శ్రీకారం చుట్టారు. వారు.. పీఠాధిపతిని ఆహ్వానించారు. ఆ మేరకు పీఠాధిపతి గురువారం మఠాన్ని సందర్శించారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ... విరుపాక్షసిద్ధ శ్రీశైలం నుంచి 600 ఏళ్ల క్రితం ఈ ప్రాంతానికి వచ్చి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మఠాలను ఏర్పాటుచేసి, రాజులకు సంస్థాన గురువుగా వ్యవహరించారన్నారు. అలాంటి గురువు స్థాపించిన మఠాలను కాపాడుకుంటామన్నారు. మఠం పునర్నిర్మాణం, శివలింగం ఏర్పాటుకు సహకరిస్తామని పేర్కొన్నారు. అనంతరం పీఠాధిపతిని ప్రజలు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరినాథ్ చౌదరి, పాలగిరి బాబు, నబీ, లతీఫ్, సుబ్రహ్మణ్యం, నాగరాజు పాల్గొన్నారు.

తల నరికి చంపేశారు..!
- ముదిగుబ్బ వద్ద దారుణ హత్య

7

విశ్వనాథ్ (ఫైల్)

బలవంతపు బదిలీ

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు

"ఐదేళ్ల సర్వీస్ పూర్తయిన గ్రామ, వార్డు మహిళా పోలీసులకు మూడు రోజుల కిందటే కౌన్సెలింగ్ నిర్వహించారు. అధికారులు చూపిన స్థానాల్లో తమకు నచ్చిన వాటికి ఆప్షన్ ఇచ్చి వెళ్లారు. 72 గంటల తర్వాత 'మీరు ఎంచుకున్న ప్లేసులు సిబ్బంది తప్పిదం వల్ల డబుల్ ఎంట్రీ పడ్డాయి.. కొత్త ప్లేస్ ఇస్తాం రండి' అన్నారు. ఇలా సుమారు 80 మందికి అన్యాయం చేసేందుకు కుట్ర జరుగుతోంది. మహిళా పోలీసు ఉద్యోగులపై బలవంతపు బదిలీ కత్తి పెట్టి హూంకరిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- మహిళా పోలీసుల బదిలీల్లో ఇష్టారాజ్యం
- 'క్లియర్ వేకెన్సీ కాదు'.. 'డబుల్ ఎంట్రీ' నెపంతో వెనక్కు
- మళ్లీ ప్లేసులు ఇస్తామంటూ 80 మందికి పిలుపు
- అధికారుల పైరవీలు, తప్పిదాలకు అర్హులు బలి

అనంతపురం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీస్ శాఖలో పారదర్శకతకు పాతరేశారు. క్రమశిక్షణ పేరుతో బలవంతపు బదిలీలకు తెరతీశారు. ఇచ్చిన ప్లేస్ తీసుకుని వెళ్తావా లేదా అన్నట్టు బెదిరింపులకు పాల్పడినట్టు తెలుస్తోంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే మహిళా పోలీసుల బదిలీల్లో వందలాది మందికి అడ్డగోలుగా బదిలీ చేశారు. తమ అక్రమాలను కప్పిపుచ్చుకోడానికి, అర్హులను సైతం నిండా ముంచేసేలా పావులు కదిపారు. గురువారం సుమారు 80 మంది మహిళా పోలీసులను డీపీఓలోని కాన్ఫరెన్స్ హాల్‌కు రప్పించి, మళ్లీ బలవంతంగా ప్లేసులు కట్టబెట్టేందుకు యత్నాలు చేయడం ఇందుకు నిదర్శనం. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే మహిళా పోలీసుల బదిలీలకు సంబంధించిన గత నెల 30న కౌన్సెలింగ్ నిర్వహించారు. ఐదేళ్ల సర్వీసు పూర్తయిన (కంపల్సరీ) చాలా మంది మహిళా పోలీసులు తమకు నచ్చిన ప్లేసులు పోలీసు ఉన్నతాధికారు సమక్షంలో ఆప్షన్ ఇచ్చి వెళ్లారు. కౌన్సెలింగ్ ముగిసిన మూడు రోజుల తర్వాత సుమారు 80 మందిని మళ్లీ అనంతపురంలోని కాన్ఫరెన్స్ హాల్‌కు రావాలంటూ సమాచారం ఇచ్చారు. గురువారం మధ్యాహ్నం అక్కడికి వెళ్తే ....మీరు కోరుకున్న ప్లేసులు డబుల్ ఎంట్రీ పడ్డాయి.. మళ్లీ వేరే ప్లేస్ ఇస్తాం అంటూ నెత్తిన పిడుగు వేశారు. ఆ ప్లేసులు క్లియర్ వేకెంట్ (5 ఏళ్లు పూర్తయినవి) కాదని, ఇక్కడి సిబ్బంది తప్పిదం వల్ల డబుల్ ఎంట్రీ పడిందంటూ ఆట మొదలుపెట్టారు. తాము చెప్పిన ప్లేసులు

(మిగతా 7లో..)

పూర్తిగా క్షయం కావాలి
కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రతిజ్ఞకరూ కృషి చేయాలని కలెక్టర్ టీఎస్ చేతన్ కోరారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లాస్థాయి క్షయ నిర్మూలన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, వ్యాధి పీడితులకు పోషకాహార కిట్లను అందించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 1,172 మంది క్షయ చికిత్సలు పొందుతున్నారన్నారు. వారికి రెండు కంపెనీల సహకారంతో ఆరు నెలలకు సరిపడా పౌష్టికాహారం, సరుకులు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే మందులను వ్యాధి పీడితులు క్రమం తప్పకుండా వాడి క్షయ వంద శాతం నిర్మూలనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి వంశీకృష్ణారెడ్డి, డీసీహెచ్ఎస్ మధుసూదన్, పౌష్టికాహారం అందించిన కంపెనీ ప్రతినిధులు ఆదిత్య, శ్రీరాములు పాల్గొన్నారు.

డెంగీతో వృద్ధుడి మృతి

పూజారి తిప్పన్న(ఫైల్)

గుడిబండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొంకల్లు గ్రామానికి చెందిన పూజారి తిప్పన్న(65) డెంగీ జ్వరంతో గురువారం మృతిచెందాడు. తిప్పన్నకు నాలుగు రోజుల క్రితం జ్వరం సోకింది. స్థానిక ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నా తగ్గలేదు. దీంతో కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు, డెంగీ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో అపరిశుభ్రత కారణంగా పలువురు జ్వరాల బారిన పడ్డారని, అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

మాజీ మంత్రి రఘువీరా 'సాయి భిక్షాటన'

గోవిందాపురంలో భిక్షాటన చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి తదితరులు

మడకశిర రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి వేడుకల కోసం మాజీ మంత్రి రఘువీరారెడ్డి భిక్షమెత్తారు. ఈనెల 10న నీలకంఠాపురంలోని సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ చైర్మన్ అయిన రఘువీరారెడ్డి, సభ్యులు కలిసి గోవిందాపురం గ్రామంలో గురువారం సాయి భిక్షాటన నిర్వహించారు. భక్తులు ఇచ్చిదాన్ని స్వీకరిస్తూ, గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొనాలని వారిని కోరారు.

మార్కెట్‌కు తరలించడానికి పండ్లను సిద్ధం చేస్తున్న కూలీ

ఆదాయంలో నేరేడు

మూడెకరాల్లో సాగు చేసిన రైతు

ఏడాదికి రూ.ఆరు లక్షల లాభం

ఔషధ గుణాలతో పెరుగుతున్న డిమాండ్

జెకురుపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన రైతు హరిదాస్ చౌదరి అల్లనేరేడు పంటతో అధిక లాభాలు గడిస్తున్నారు. ఏడేళ్ల కాలం కిందట ఆర్టీటీ వంపిణీ చేసిన బహు జేరీ రకం అల్లనేరేడు మొక్కలు ఒక్కోటి రూ.40తో కొనుగోలు చేశారు. మూడు ఎకరాల్లో 140 మొక్కలను 20-20 దూరంలో నాటి బోరుబావి నీటితో సంరక్షించారు. ఐదేళ్లకు పంట చేతికొచ్చింది. పూత, కాయలకు పురుగు ఆశించకుండా క్రిమి సంహారక మందులు పిచికారి చేస్తున్నట్లు తెలిపారు. మూడు ఎకరాలకు పురుగుమందులు, ఎరువులు, కూలీ ఖర్చు అన్నీ కలిపి ప్రతి ఏటా రూ. 80 వేల నుంచి రూ.90 వేలు పెట్టుబడి వస్తుందని రైతు తెలిపారు. దిగుబడి, మార్కెట్లో ధరను బట్టి ఏడాదికి ఐదారు లక్షల రూపాయల ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. ఈ యేడాది తోటలోనే రూ.ఆరు లక్షలకు వ్యాపారులకే విక్రయించినట్లు తెలిపారు. పంట దిగుబడిని బట్టి ధరలో మార్పు ఉంటుందన్నారు. నేరేడు పండ్లు మధుమేహం, జీర్ణక్రియ, మెదడు, గుండెకు ఔషధంగా పని చేస్తాయన్న నమ్మకంతో మార్కెట్లో డిమాండ్ పెరుగుతోందన్నారు.

దిగుబడిని చూపుతున్న రైతు హరిదాస్ చౌదరి

విరగ్గాసిన నేరేడు పండ్లు

ఉద్యాన పంటలే మేలు

మెట్ట భూముల్లో వర్షాధార పంటలు సాగు చేసి అప్పుల పాలయ్యాం. కష్టాల్లో ఉన్న రైతులకు ఉద్యాన పంటలు ఎంతో ఆదాయాన్నిస్తున్నాయి. నా కుమారుడు శశిధర్ సహకారంతో 15 ఎకరాల్లో మామిడి, అల్లనేరేడు, అరటి పంట సాగు చేస్తున్నాం. గిట్టుబాటు ధరతో పాటు మార్కెటింగ్ సౌకర్యం ఉంటే ఉద్యాన పంటల సాగు ఎంతో లాభదాయకం.

- హరిదాస్ చౌదరి, నరసాపురం

వీధికుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

- నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలో వీధికుక్కలు, పశువులు, పందుల సమస్యను ప్రభుత్వానికి నివేదించామనీ, పూర్తిస్థాయిలో పరిష్కారం చూపుతామని అనంత నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి పేర్కొన్నారు. నగరంలో అభివృద్ధి, సమస్యలపై కమిషనర్‌తో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ..

ప్రశ్న: అనంత నగర పాలక సంస్థ పరిధి ఎంత...?

కమిషనర్: అనంత నగరపాలక సంస్థ 376 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉంది. ఇందులో 50 డివిజన్లు, 28 రెవెన్యూ వార్డులు, 6 శానిటేషన్ సర్కిళ్లు ఉన్నాయి. 74వేల ఇళ్లు ఉన్నాయి. 3లక్షలకుపైగా జనాభా ఉంది.

ప్రశ్న: నగరంలో అభివృద్ధి ఎలా చేస్తున్నారు?

కమిషనర్: నగరంలో ఆదాయం, ఖర్చును బేరీజు చేసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధుల ఆధారంగా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాం.

ప్రశ్న: డంపింగ్ యార్డు సమస్యను ఎలా పరిష్కరిస్తారు?

కమిషనర్: జనాభా పెరుగుదలతో సమస్యగా మారిన డంపింగ్ యార్డుకు పరిష్కారమార్గం చూపాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాం. నగర సమీపంలో వందెకరాల స్థలం చూపితే డంపింగ్ యార్డు మార్చడానికి చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: నగరంలో వీధికుక్కలు, ఆవులు, పందుల సమస్య ఎక్కువగా ఉంది...?

కమిషనర్: అవును. వీధికుక్కలు, ఆవులు, పందుల సమస్యపై ఇప్పటికే పలు ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఎలా తరలించాలనే అంశంపై సమాలోచనలు చేస్తున్నాం. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: మెప్మా పరిధిలో మహిళా సంఘాలు ఎన్ని ఉన్నాయి?

కమిషనర్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో 4,062 స్వయం సహాయక మహిళా సంఘాల్లో 40,620 మంది సభ్యులు ఉన్నారు.

సోలార్ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలపండి

ఆర్డీవో వసంతబాబు

మాట్లాడుతున్న ఆర్డీవో వసంతబాబు

కంబదూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలా..? వద్దా..? అన్న విషయాలపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఆర్డీవో వసంతబాబు.. గ్రామస్థులకు సూచించారు. గురువారం మండలంలోని చెన్నంపల్లిలో ఏపీఎన్‌హెచ్‌ఏఎల్, ఎన్ఆర్ఈడీసీఏపీ కంపెనీల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు రైతులు, గ్రామస్థులతో అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆర్డీవో వసంతబాబు, తహసీల్దార్ బాలకిషన్, సోలార్ పవర్ ప్రాజెక్టు ప్రతినిధులు హాజరయ్యారు. ఆర్డీవో మాట్లాడుతూ.. గ్రామంలో ఏర్పాటు చేయబోతున్న సోలార్ ప్రాజెక్టు విషయంలో అధికారులకు అభ్యంతరాలు చెప్పుకోవచ్చన్నారు. భూసేకరణ, ఎకరాకు ఎంత ఇస్తున్నాం అన్న వివరాలు స్పష్టంగా ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రాజెక్టు ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్, రిటైర్డ్ తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, సర్పంచ్ కోకా ముత్యాలమ్మ, ఎన్‌టీపీసీ ఏజీఎంలు శివకుమార్, బాలాజీ పాల్గొన్నారు.

లాభాల డ్రాగన్..!

డ్రాగన్ పంట

సేద్యంలో రాణిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

- ఐదెకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ సాగు
- అధిక దిగుబడులు, ఆదాయం
- టెకీ వేమారెడ్డి విజయగాథ

నీటిశాతం తక్కువగా ఉండి, మెట్ట భూముల్లో పండే డ్రాగన్ ఫ్రూట్ పంట ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇంట సిరులు కురిపిస్తోంది. పంట సాగుకు ఒక్కసారి పెట్టుబడి పెడితే కొన్నేళ్ల వరకూ స్థిరమైన ఆదాయాన్ని ఇస్తుంది. అలాంటి పంటను సాగు చేస్తూ అధిక దిగుబడులతో పాటు ఆదాయాన్ని సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు అన్నమయ్య జిల్లా గుండ్లచెరువుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వేమారెడ్డి. ఉద్యోగం చేస్తూనే సేద్యంలో అధిక ఫలసాయం సాధిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు.

- ఆంధ్రజ్యోతి, నంబులపూలకుంట

వేమారెడ్డి

మార్కెట్‌కు తరలించడానికి సిద్ధంగా డ్రాగన్

వేమారెడ్డిది వ్యవసాయ కుటుంబం. చిన్నప్పటి నుంచి పొలం పనులు చూస్తూ, చేస్తూ విద్యాభ్యాసం కొనసాగించాడు. ఈక్రమంలోనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం ఈయనకు ఏడాదికి రూ.32 లక్షల ప్యాకేజీ ఉన్నట్లు తెలిపాడు.

సేద్యంపై మక్కువతో

ఈయన భార్య కూడా సాఫ్ట్‌వేర్ ఇంజనీరే. ఇద్దరూ బెంగళూరులోనే పని చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. మంచి ప్యాకేజీ, విలాసవంతమైన జీవితం అయినా ఆ రైతు బిడ్డకు ఏదో తెలియని వెలితి. వ్యవసాయం చేయాలన్న కోరిక రోజురోజుకు పెరగసాగింది. ఈక్రమంలోనే సంప్రదాయ వ్యవసాయం కాకుండా ఆధునిక వ్యవసాయం వైపు మళ్లాడు.

60 సెంట్లలో మొదలు పెట్టి..

వేమారెడ్డికి తన తండ్రి నుంచి వారసత్వంగా 60 సెంట్ల భూమి వచ్చింది. అందులోనే జైన్‌రెడ్ రకం డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు చేశాడు. ఆ రకం పంటకు భూమి అనుకూలంగా లేకపోవడంతో దిగుబడి ఆశించిన స్థాయిలో రాలేదు. దీంతో అక్కడ వదిలేశాడు. తర్వాత భూములు తక్కువ ధరకు దొరికే నంబులపూలకుంట మండలంలోని జౌకల గ్రామం వద్ద 16 ఎకరాలు కొనుగోలు చేశాడు. అందులో కూడా డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు చేయాలని తలిచాడు. అందుకే ప్రయోగాత్మకంగా కేరళ నుంచి ఎల్లోఫైర్ రకం డ్రాగన్ ఫ్రూట్ కొమ్మలను రెండింటిని తెప్పించి సాగుచేశాడు. అవి కూడా ఇక్కడి నేలలకు సరిపోలేదు. దీంతో ఇక్కడి ఎర్ర నేలకు అనుకూలమైన అమెరికన్ బ్యూటీ, జైన్‌రెడ్ రకాలను మూడేళ్ల కిందట తెప్పించి సాగు చేశాడు. ఈ రెండు రకాలను ఎకరాకు వెయ్యి చొప్పున ఐదు ఎకరాల్లో సాగు చేశాడు. ఒక్కో మొక్కను రూ.50తో కొనుగోలు చేసినట్లు తెలిపాడు. ఒక్కో మొక్క జీవిత కాలం దాదాపు 30 సంవత్సరాలు ఉంటుందని వేమారెడ్డి తెలిపారు.

సాగు ఇలా..

డ్రాగన్ ఫ్రూట్ పంట సాగుకు స్తంభాలు, స్టేవైర్, కడ్డీలు, మొక్కలు మొత్తం కలిపి దాదాపు రూ.నాలుగైదు లక్షలు ఖర్చు అవుతుంది. ఆ తర్వాత దాదాపు మూడు దశాబ్దాల పాటు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉండదు. ఈపంటకు చీడపీడల బెడద ఉండదు. పంట సాగు చేయాలంటే ముంగారు వర్షాలకు ముందే కొమ్మలు నాటుకోవాలి. సేంద్రియ ఎరువులు వినియోగించాలి. కొమ్మలు నాటిన 11నెలలకు పూత పూస్తాయి. మొగ్గదశ నుంచి 52రోజులకు కాయలు కోతకొస్తాయి. కాయ కోసిన 16రోజులు వరకు నిల్వ ఉంచుకోవచ్చు. పొలం వద్దే కిలో రూ.120 వంతున వ్యాపారులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులకు ఒక్కసారి రెండువందల కిలోలు కోతకు వస్తున్నాయన్నారు. కాయదశలో ఉన్న సమయంలో సేంద్రియ ఎరువులు బాగా వినియోగిస్తే, ఒక్కో కాయ కిలో వరకు వచ్చే అవకాశం ఉంది. నీరు తక్కువగా వినియోగించాలి. ఫిబ్రవరి నెల తరువాత నెలకు ఒకసారి మాత్రమే నీరు అందించాలి. ఏప్రిల్, మే నెలలో ఉష్ణోగ్రత 42 డిగ్రీలు దాటితే కొమ్మలు పసుపు రంగులోకి మారిపోతాయి. ఎండకాలంలో పూర్తిగా కొమ్మలు ఎండిపోయి, ముంగారు వర్షాలకు చిగురించి, పచ్చగా మారుతాయి. మంచుకాలంలో ఫంగస్ రాకుండా నియంత్రించడానికి రసాయనిక మందులు వాడాల్సి ఉంటుంది.

మొగ్గ దశలో ఉన్న డ్రాగన్

ఏడాదికి నాలుగు కోతలు

సస్యరక్షణ పద్ధతులు పాటించి సేంద్రియ ఎరువులు వినియోగిస్తే సాగు చేసిన ఏడాదిలోనే పంట చేతికొస్తుంది. ఈపంట సాగు ప్రారంభంలోనే భారీ పెట్టుబడి తప్ప ఆ తర్వాత పెద్దగా ఖర్చులు ఉండవు. కలుపు, కూలీల ఖర్చు ఉండదు. కాయ కోతదశలో ఒకరిద్దరు కూలీలు రెండువందల కిలోలను కత్తెరతో కోయాల్సి ఉంది. పొలాల వద్దకే వ్యాపారులు వచ్చి టన్ను రూ.1.2లక్షల ప్రకారం కొనుగోలు చేస్తున్నారు. ఏడాదికి నాలుగు కోతలు ఉంటాయి. ప్రతి కోతకు ఎకరాకు 1.5 టన్నుల టన్నుల దిగుబడి వస్తున్నట్లు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వేమారెడ్డి తెలిపారు. పొలం వద్ద తన తల్లిదండ్రులు ఉంటారని, తాను ప్రతి శని, ఆదివారాల్లో అక్కడికి వెళ్లి పంటను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. డ్రాగన్‌ఫ్రూట్ ఆరోగ్యానికి మంచిదని, నీరు తక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ పంట సాగుకు ప్రభుత్వం ప్రోత్సహించాలని ఈ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సూచిస్తున్నారు.

పోలీసులతో చర్చించండి

- సమస్య, పరిష్కారం వివరాలు మా ముందు ఉంచండి
- ఇస్కాన్ ప్రతినిధులు, పోలీసులకు హైకోర్టు ఆదేశం
- రథయాత్ర సమస్యపై విచారణ నేటికి వాయిదా

అమరావతి, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఈనెల 5న నిర్వహించనున్న జగన్నాథ రథయాత్రకు సంబంధించి పోలీసు అధికారులతో ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలని ఇస్కాన్ ప్రతి నిధులను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. గురువారం సాయంత్రం అనంతపురం ఎస్‌డీపీవో వద్ద కూర్చొని రథయాత్రకు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలని పేర్కొంది. రథయాత్ర, మొహర్రం పండుగ ఊరేగింపు ఒకే రోజున ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకూడదనే ఉద్దేశంతోనే ఈ ఉత్తర్వులు ఇస్తున్నట్లు పేర్కొంది. సమస్యకు పరిష్కారం కనుగొని ఆ వివరాలను కోర్టు ముందు ఉంచాలని ఇస్కాన్ ప్రతినిధులు, పోలీసులకు స్పష్టం చేసింది. విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్.రఘు నందనరావు కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. అనంతపురంలో ఈనెల 5న ఇస్కాన్ తలపెట్టిన రథయాత్రకు అనుమతి ఇవ్వాలని ఆదేశిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ పోలీసులు అప్పీల్ దాఖలు చేశారు. అదే రోజున ముస్లింలు మొహర్రం పండుగ ఊరేగింపు ఉందని, ఈ రెండు ఒకే మార్గంలో వెళ్తే శాంతి భద్రత సమస్య తలెత్తే ప్రమాదం ఉందని, అందువల్ల సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాలని అప్పీల్‌లో కోరారు. ఈ అప్పీల్‌ను ధర్మాసనం లంచ్‌మోషన్‌గా స్వీకరించి అత్యవసరంగా విచారణ జరిపింది. పోలీసుల తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.... ఈ నెల 5న రథయాత్రకు అనుమతి ఇవ్వాలని ఇస్కాన్‌వారు పోలీసులను కోరారన్నారు. అదే రోజు మధ్యాహ్నం నుంచి ముస్లింల మొహర్రం పండుగ ఊరేగింపు ప్రారంభమౌతుందన్నారు. రథయాత్ర నిర్వహణకు ఇస్కాన్ ప్రతిపాదించిన దారిలో పలు మసీదులు ఉన్నాయని, ఈ ప్రాంతలో ముస్లిం జనాభా కూడా అధికంగా ఉంటుం దని వివరించారు. ఈనేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు ఈ నెల 5న ఇస్కాన్ రథయాత్రకు పోలీసులు అనుమతివ్వలేదన్నారు. అయితే ఇస్కాన్ ప్రతిపాదించిన రూట్లో రథయాత్రకు అనుమతివ్వాలని సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చారని, అందుకే అప్పీల్ వేశామన్నారు. ఇస్కాన్ రథయాత్ర ఈ నెల 4న లేదా 7న నిర్వహించుకుంటే అభ్యంతరం లేదన్నారు. రథయాత్రకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నామని ఇస్కాన్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ప్రతినిధులకు ఆహ్వానాలు కూడా అందజేశా మన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి కళాకారులు రానున్నారని, వారి టికెట్లు కూడా ఇప్పటికే బుక్కు అయ్యాయని వివరించారు. ఏజీ స్పందిస్తూ... అదే రోజు ప్రత్యామ్నాయ రూట్లలో రథయాత్రను నిర్వహించుకున్నా అభ్యంతరం లేదన్నారు.

ఒక్క రోజే జగన్నాథ రథయాత్ర

ఇస్కాన్ మందిర చైర్మన్ దామోదర్ గౌరంగదాస్

సమావేశంలో మాట్లాడుతున్న ఇస్కాన్ మందిర చైర్మన్ గౌరంగదాస్

అనంతపురం టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జగన్నాథ రథయాత్రను ఈనెల 5న ఒక్కరోజే నిర్వహించనున్నట్లు ఇస్కాన్ మందిర చైర్మన్ దామోదర్ గౌరంగదాస్ పేర్కొన్నారు. నగరశివారులోని ఇస్కాన్ మందిరంలో గురువారం ఆయన జగన్నాథ రథయాత్ర వివరాలను విలేకరులకు వివరించారు. 5, 6వ తేదీల్లో రథయాత్ర నిర్వహించేలా ముందే ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. మొహర్రం పండుగ నేపథ్యంలో ఆరో తేదీ కార్యక్రమాలకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో కార్యక్రమాన్ని రెండు రోజులకు బదులుగా ఒక్కరోజుకే పరిమితం చేసుకున్నట్లు తెలిపారు. 5న ఉదయం 10 గంటలకు లలితకళాపరిషత్‌లో సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథ స్వాములకు అభిషేకాలు, మధ్యాహ్నం 2.30 గంటలకు నగరపాలకసంస్థ కార్యాలయం ముందు నుంచి రథయాత్ర ప్రారంభమై సప్తగిరి సర్కిల్, క్లాక్‌టవర్, రాజురోడ్డు, శ్రీకంఠం సర్కిల్, పాతూరు, గాంధీ బజార్, బసవన్నకట్ట, ఐరన్ బ్రిడ్జి మీదుగా తిరిగి రాత్రి 7 గంటలకు లలితకళాపరిషత్‌కు చేరుకుంటుందన్నారు. కార్యక్రమానికి సినీ హీరో సుమన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, రాత్రి 7 గంటలకు సత్యగోపినాథ్ స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తారన్నారు.

మార్పునకు నిర్దేశకుడు.. పవన్ కల్యాణ్

- అహుడా చైర్మన్ టీసీ వరుణ్

అనంతపురం వైద్యం, జూలై 3(ఆంధ్రజ్యోతి): కథానాయకుడిగా సమాజ మార్పునకు పవన్ కల్యాణ్ నిర్ధేశకుడు అని అహుడా చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ పేర్కొన్నారు. గురువారం పవన్ కల్యాణ్ నూతన చిత్రం 'హరహర వీరమల్లు' ట్రైలర్ విడుదలను టీసీ వరుణ్‌తోపాటు అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు భవాని రవికుమార్.. మెగా అభిమానుల మధ్య వీక్షించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మంజునాథ్, పవన్‌కుమార్, మణికంఠ, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మీపతి, దివాకర్, సంజీవరాయుడు, విజయకుమార్, హుస్సేన్, సంపత్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న టీసీ వరుణ్, భవాని రవికుమార్

పాజిటివ్ రెస్పాన్స్ పెంచండి : కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రజల్లో మరింత సంతృప్త స్థాయి, పాజిటివ్ రెస్పాన్స్ పెరగడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి డీఆర్డీఏ, పౌర సరఫరాలు, వైద్యఆరోగ్య, ఏపీఎస్ ఆర్టీసీ, మున్సిపాలిటీ, ల్యాండ్ సర్వే, అన్న క్యాంటీన్లు, విద్యుత్ తదితర శాఖల పనితీరుకు సంబంధించి ఐవీఆర్ఎస్ ద్వారా సర్వే చేశారు. దీనిపై గురువారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా స్పందన సర్వేను ఉన్నత స్థాయిలో సమీక్షిస్తున్నారని, అన్ని శాఖల వారు సంబంధిత అంశానికి సంబంధించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ తయారు చేయాలన్నారు. ప్రతి శాఖకు సంబంధించి ఐవీఆర్ఎస్ అనాలసిస్ సర్వే సంబంధించి పీపీటీ తయారు చేయాలని అధికారుల ను ఆదేశించారు.

శరవేగంగా..!

లక్ష్యం దిశగా హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు

భారీ యంత్రాలతో చేపడుతున్న వైనం

గడువులోపే పూర్తయ్యే అవకాశాలు

లైనింగ్ సందేహమే..!

అయినా.. నీటి పారుదలకు ఇబ్బంది లేదంటున్న అధికారులు

కెనాల్ డీప్‌కట్‌లో బ్లాస్టింగ్‌కు పనులు చేపడుతున్న దృశ్యం

కసాపురం వద్ద పూర్తయిన కాలువ బండ్ వైడెనింగ్ పనులు

గుంతకల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు లక్ష్యం దిశగా పరుగులు తీస్తున్నాయి. ప్రభుత్వం విధించిన గడువుకల్లా పనులను పూర్తిచేసి, కాలువను సిద్ధం చేయడంపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మరో వారం రోజుల్లో వైడెనింగ్, బండ్ అర్త్ వర్కులు పూర్తికానున్నాయి. బండ్ లైనింగ్ మినహా ఇతర పనులన్నీ పూర్తిచేస్తామని అధికారులు తెలియజేస్తున్నారు. హంద్రీనీవా కాలువ డీప్‌కట్‌లో కొన్నిచోట్ల బ్లాస్టింగ్ పనులు పెండింగులో ఉండగా.. గడువులోపు అవన్నీ పూర్తవుతాయని చెబుతున్నారు.

డీప్‌కట్ బ్లాస్టింగ్‌లో రాళ్లను తొలగిస్తున్న దృశ్యం

సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి అనుగుణంగా నిలిచిపోయిన వైడెనింగ్ పనులను పునః ప్రారంభించారు. గత ఫిబ్రవరిలో రూ.3,873 కోట్లతో టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. మార్చి 15న పనులను ప్రారంభించారు. ఈనెల 12వ తేదీలోపు పూర్తిచేసి, ఖరీఫ్ సీజన్‌కల్లా హంద్రీనీవా కాలువను నీటి పారుదలకు సిద్ధంగా ఉంచాలని లక్ష్యం విధించారు.

95 శాతం పూర్తి

హంద్రీనీవా తొలి దశ కింద 216 కి.మీ.ల కాలువ వెడల్పు పనుల కోసం కనీవినీ ఎరుగని రీతిలో భారీ సంఖ్యలో యంత్రాలను తెచ్చి వినియోగించారు. భూమికి సమాంతరంగా నీరు పారే ప్రదేశాల్లో మట్టికట్టలు, డీప్‌కట్‌లో రాళ్ల తొలిగింపుపై ప్రత్యేక దృష్టి సారించి, పనులు వేగవంతంగా నిర్వహించారు. కసాపురం గ్రామం వద్ద, 143 కి.మీ., 148 కి.మీ.ల వద్ద కాలువలో బ్లాస్టింగ్ పనులు మినహా వైడెనింగ్ పూర్తయింది. ఈనెల 12 వరకూ గడువు ఉండగా, ఆలోపే పనులు పూర్తవుతాయని, సిమెంటు లైనింగ్ పెండింగు పడినా తర్వాత పూర్తి చేసుకోవచ్చని అధికారులు వివరిస్తున్నారు. అర్త్ వర్కులు దాదాపు 95 శాతం పూర్తికాగా మరో పది, పదిహేను రోజుల్లో వైడెనింగ్ వందశాతం పూర్తి చేయనున్నారు.

లైనింగ్ పనులు పెండింగే..

హంద్రీనీవా వైడెనింగ్‌లో అర్త్ వర్క్, వైడెనింగ్‌తో పాటు బండ్ లైనింగ్, స్ట్రక్చర్స్ వద్ద లైనింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. గడువులోపు వైడెనింగ్ పనులను పూర్తిచేసే పరిస్థితులు ఉన్నా.. లైనింగ్ పెండింగ్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లాలోని సీపీ ప్యాపిలి వద్ద ఉన్న మట్టికట్టకు లైనింగ్ పనులు చేపట్టారు. కసాపురం, జీ కొట్టాల గ్రామాల వద్ద ఉన్న బండ్‌లకు ఇంకా కాంక్రీట్ లైనింగ్ పనులను చేపట్టలేదు. కాలువలో ఉన్న పలు వంతెనలు, యూటీఎస్‌ల వద్ద లైనింగ్ పనులను ప్రారంభించనేలేదు. ఈ పనులు ఈ సీజన్‌లో చేపట్టి, పూర్తి చేసే అవకాశాలు కనిపించడంలేదు. వైడెనింగ్ వరకూ వందశాతం వర్కులు పూర్తికానున్నాయి. పెండింగ్‌లో ఉన్న అరకొర అర్త్ వర్కులకు పక్షంరోజులు పట్టే అవకాశం ఉంది.

పదిరోజుల్లో పూర్తవుతాయి



జిల్లాలో హంద్రీనీవా కాలువ వైడెనింగ్ పనులు దాదాపు పూర్తయ్యాయి. బుగ్గసంగాల, కసాపురం గ్రామాల వద్ద డీప్ కట్‌లో బ్లాస్టింగ్ పనులు కొనసాగుతున్నాయి. అవన్నీ పదిరోజుల్లో పూర్తవుతాయి. కొంత సమయం లభిస్తే లైనింగ్ పనులు కూడా పూర్తయ్యే అవకాశం ఉంది. లైనింగ్ పనులు పూర్తి కాకున్నా, నీటి పారుదలకు సమస్యలేదు. పది రోజుల్లో వర్షాలు వచ్చి అంతరాయం కలగకపోతే పనులు సకాలంలో, గడువులోపే పూర్తిచేస్తాం.

-శ్రీనివాసనాయక్,
హంద్రీనీవా గుంతకల్లు సర్కిల్ ఈఈ

పట్టుచీరల వ్యాపారి ఆత్మహత్య

జగదీశ్ (ఫైల్)

ధర్మవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన వెంకటనరసింహులు కుమారుడు జగదీశ్(34) గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. ఆయన తెలిపిన మేరకు.. జగదీశ్ పట్టు చీరల వ్యాపారం చేసేవాడు. ఈయనకు క్రికెట్ బెట్టింగ్ అలవాటు ఉండటంతో అప్పులపాలయ్యాడు. అధికంగా అప్పులు కావడంతో నాలుగు నెలల కిందట ఈయన భార్య గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పులు ఎక్కువగా ఉండటం, భార్య విడిచిపోవడంతో తీవ్రంగా మనస్తాపం చెందాడు. ఈక్రమంలోనే గురువారం బాత్‌రూంలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. కుటుంబసభ్యులు గమనించి మంటలు ఆర్పి జగదీశ్‌ను వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి సంతానం లేదు.

మానసిక సమస్యలతో వృద్ధురాలు..

కదిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్ల చెరువుకట్ట వీధిలో పాపులమ్మ(69) అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ ఇన్‌చార్జ్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న పాపులమ్మ ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారు. ఆ పక్క ఇంట్లో ఉంటున్న పెద్ద కూతురు గంగాదేవి గురువారం సాయంత్రం వెళ్లి పిలిచినా సమాధానం రాలేదు. దీంతో తలుపు తోసి ఇంట్లో వెళ్లి చూడగా.. పాపులమ్మ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించింది. దీంతో చుట్టుపక్కల వారిని పిలిచి, మృతదేహాన్ని కిందకు దించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కూతురు గంగాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఓఎంసీ గనుల్లో చోరీ

ఏడుగురి అరెస్ట్

రాయదుర్గం, జూలై 3(ఆంధ్రజ్యోతి): డి.హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం గ్రామం వద్ద ఉన్న ఓఎంసీ మైనింగ్ కొండల్లో సీబీఐ సీజ్ చేసిన యంత్రాలను చోరీ చేసి తరలిస్తున్న దుండగులను అరెస్టు చేసినట్లు సీఐ వెంకటరమణ తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. కర్ణాటకలోని తోరణగల్లు వద్ద ఉన్న కురేకుప్ప గ్రామానికి చెందిన మారుతి, వీరేష్, గాదిలింగ, గణేష్, బసవరాజు, ఉమాపతి, దొడ్డ బసప్ప బృందంగా ఏర్పడి ఓఎంసీలో సీజ్ చేసిన వాహనాలను తుక్కుగా మార్చి వాటిని విక్రయించి సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో వ్యూహాత్మకంగా ప్రవేశించారు. మొబైల్ క్రషర్‌తో పాటు తుక్కుపట్టిన వాహనాలను కత్తిరించేందుకు అవసరమైన గ్యాస్‌సిలిండర్లు, గ్యాస్ కట్టర్లను తీసుకొని టాటా ఏస్ వాహనంలో వెళ్లారు. వాటిని కత్తిరించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి ఆక్సిజన్ సిలిండర్లతో పాటు గ్యాస్ కట్టర్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కర్ణాటకలోని ధర్మసాగరానికి చెందిన వీరేష్, ఉచ్చప్ప, ప్రకాష్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ శాఖ ఉద్యోగులకు చార్జ్ మెమోలు

అనంతపురంరూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మార్కెట్ కమిటీలో పనిచేసిన పలువురు ఉద్యోగులకు ప్రభుత్వం చార్జ్ మెమోలు జారీ చేసింది. 2022లో అనంతపురం వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అప్పట్లో మార్కెట్ కమిటీలో పనిచేసిన పలువురు అధికారులు, ఉద్యోగులకు గురువారం చార్జ్ మెమోలు జారీ అయ్యాయి. అప్పటి కార్యదర్శి రామమోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు కేశవకుమార్, నాగేంద్ర, జూనియర్ మార్కెట్ సూపర్‌వైజర్ సుశీల, గ్రేడర్‌గా పనిచేసిన బి.వేణుగోపాల్‌కు మెమోలు జారీ అయ్యాయి. వీరిలో కార్యదర్శిగా పనిచేసిన రామమోహన్‌రెడ్డి, గ్రేడర్‌గా పనిచేసిన వేణుగోపాల్ ఇటీవల పదవీ విరమణ చేశారు. సూపర్‌వైజర్లలో కేశవకుమార్ కళ్యాణదుర్గానికి, నాగేంద్ర కదిరి మార్కెట్ కమిటీ బదిలీ కాగా..సుశీల శింగనమల మార్కెట్‌లో పనిచేస్తున్నారు. సదరు అధికారితోపాటు సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పదిహేను రోజుల్లో మెమోలకు రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఇన్‌స్పైర్‌కు నమోదు చేసుకోండి: డీఈఓ

అనంతపురం విద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇన్‌స్పైర్‌కు నమోదు చేసుకోవాలని డీఈఓ ప్రసాద్‌బాబు, సైన్స్‌సెంటర్ క్యూరేటర్ బాలమురళి గురువారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన పెంచడంతోపాటు ఆవిష్కరణల నైపుణ్యాలను పెంపొందించేలా పిల్లలను ప్రోత్సహించాలన్నారు. నూతన ఆలోచనలతో ప్రాజెక్టులకు రూపకల్పన చేసి వెబ్‌సైట్‌లో నమోదుచేసి పంపాలన్నారు. అందులో ఎంపికైన ప్రాజెక్టులకు రూ.10వేలు చొప్పున కేంద్రప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. ప్రతి పాఠశాల నుంచి సైన్స్, లెక్కల టీచర్లు కలిపి కనీసం ఆరు ప్రాజెక్టులను నమోదుచేసి పంపాలని డీఈఓ ఆదేశించారు.

చీనీ టన్ను రూ.16వేలు

అనంతపురం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో గురువారం సీజనల్ రకం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా 16,670 ధర పలికినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.3.500, సరాసరిగా రూ.12వేలు పలికాయన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 675 టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.

హాస్టల్ పిల్లలను బిడ్డల్లా చూసుకోండి

వార్డెన్లకు బీసీ సంక్షేమ శాఖ డీడీ ఆదేశాలు

అనంతపురం విద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): సంక్షమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలని వార్డెన్లకు బీసీ సంక్షేమ శాఖ డీడీ ఖుష్బూకొఠారి ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిల్‌లో జిల్లాలోని బీసీ హాస్టల్ వార్డెన్లతో గురువారం సమావేశం నిర్వహించారు. డీడీ మాట్లాడుతూ.. హాస్టళ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి వార్డెన్ స్థానికంగా ఉంటూ పిల్లలకు మెనూ మేరకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పిల్లల చదువుతోపాటు వారి ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. హాస్టళ్ల మరమ్మతులకు రూ3.67 కోట్ల నిధులు కేటాయించారనీ, వాటితో అవసరమైన పనులు వెంటనే చేయించాలని ఆదేశించారు.

విచ్చలవిడిగా బెల్టుషాపులు

ఎక్సైజ్ ఆఫీస్ వద్ద ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఏఐవైఎఫ్ నాయకుల ధర్నా

అనంతపురం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో విచ్చలవిడిగా బెల్టుషాపులు, మద్యం అక్రమ విక్రయాలు కొనసాగుతున్నాయనీ, వాటిని అరికట్టాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద వారు గురువారం ధర్నా నిర్వహించారు. కార్యాలయం ముందు రోడ్డుపై కూర్చుని, నిరసన తెలిపారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మావతి, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకుడు కుళ్లాయిస్వామి మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా బెల్టుషాపులు భారీగా నిర్వహిస్తున్నారన్నారు. వాటిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఆ మేరకు అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పార్వతి, జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్రమ్మ, ఇతర నేతలు శ్రీనివాసులు, జానకి, యశోదమ్మ, ఏఐవైఎఫ్ నాయకులు సురేంద్ర, ముజీర్, నగేష్ పాల్గొన్నారు.

మొహర్రం కోసం చెట్లు కొట్టొద్దు: డీఎఫ్ఓ

అనంతపురం క్రైం, జులై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మొహర్రం కోసం చెట్లు నరకడం సరికాదని డీఎఫ్ఓ విగ్నేష్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటుతున్నారన్నారు. జిల్లాలో సైతం ఉపాధి హామీ పథకం కింద 3 లక్షల మొక్కలు పెంచామన్నారు. మొహర్రం వేళ చెట్లు నరికే, వాటిని కాల్చే ఆనవాయితీ ఉందన్నారు. ఈ ఆచారం హరితాంధ్ర ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందన్నారు. పండుగ కోసం ఎవరూ చెట్లు నరకవద్దని ఆయన సూచించారు.

బలవంతపు బదిలీ..!

కౌన్సెలింగ్‌కు హాజరైన మహిళా పోలీసులు

(5వ పేజీ తరువాయి)

తీసుకుని వెళ్లాలని హెచ్చరించినట్టు సమాచారం. చెప్పినట్టు వినకుంటే...చార్జెస్ ఫ్రేమ్ చేస్తామంటూ గట్టిగా హెచ్చరించినట్టు విమర్శలు వినిపించాయి. కొందరు చంటిబిడ్డలతో వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నా వినేవాళ్లు లేరు.

చంటి బిడ్డతో నేలపై తల్లి

అధికారుల తప్పులు.. పోలీసులపై ఒత్తిళ్లు

కౌన్సెలింగ్ ప్రక్రియ సజావుగా చేయాల్సిన బాధ్యత జిల్లా పోలీస్ శాఖది. కౌన్సెలింగ్‌కు ముందు సీనియారిటీ జాబితా ప్రదర్శించాలి. ఐదేళ్ల సర్వీసు పూర్తయిన ప్లేసులను క్లియర్ వేకెన్సీగా చూపించాలి. ఇది ఎక్కడా జరగలేదు. తొమ్మిది నెలలు, ఏడాది, రెండేళ్లు, మూడేళ్ల సర్వీస్ ఉన్న వాళ్ల ప్లేసులను కూడా కౌన్సెలింగ్‌లో ఖాళీలుగా చూపించారు. ఇది అధికారులు చేసిన తప్పిదం. వారు చూపించిన స్థానాలను ఉద్యోగులు కోరుకున్నారు. ఇందులో వారి తప్పేమీ లేదు. దీనికి అనంతపురం, సత్యసాయి జిల్లాల ఎస్పీలు బాధ్యులా లేక, బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించిన డీఎస్పీలు బాధ్యులా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పుడు వీరికి సుదూరంగా ఉన్న ప్లేసులు వస్తాయి. అర్హులైనా...అధికారులు చేసిన తప్పిదాలకు బలి కావాల్సి వస్తోంది.

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బంధువులు

కలెక్టర్, డీఐజీ పట్టించుకోరా..?

జిల్లా పోలీస్‌శాఖలో అంతమంది మహిళా ఉద్యోగులకు అన్యాయం జరుగుతున్నా.. కలెక్టర్, డీఐజీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. తొలిరోజు కూడా స్పౌజ్ కేటగిరీని దుర్వినియోగం చేశారు. అప్పట్లో కొందరు ఉద్యోగులు వ్యతిరేకించారు. ఆ రోజు అర్ధరాత్రి తీవ్ర గందరగోళంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. తీరా ముగిసిన తర్వాత కూడా సుమారు 80 మంది ఉద్యోగులకు ప్లేసులు తప్పుగా ఇచ్చి మళ్లీ కొత్తగా వేరే ప్లేసు ఇచ్చే యత్నాలు చేయడంపై అనేక విమర్శలు వస్తున్నాయి. ఈ అక్రమాలపై కలెక్టర్, డీఐజీ విచారణ చేయాలని బాధితులు కోరుతున్నారు.

ఆడబిడ్డల కన్నీరు

బలవంతపు బదిలీలతో కొందరు మహిళా పోలీసుల కంటతడి

ఆగ్రహం, ఆక్రోశాల వీడియోలు వైరల్

మండిపడుతున్న కుటుంబీకులు

అనంతపురం జిల్లా పోలీస్ శాఖలో జరుగుతున్న బలవంతపు బదిలీలతో చాలామంది ఆడబిడ్డలు కన్నీళ్లు పెట్టుకున్నారు. బదిలీల్లో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు(మహిళా పోలీసుల)కు గురువారం ఉదయం నుంచి రాత్రి వరకూ కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల 30న కౌన్సెలింగ్‌కు హాజరైన వాళ్లనే మళ్లీ రెండోసారి కౌన్సెలింగ్‌కు పిలిచి తీరని అన్యాయం చేశారంటూ చాలా మంది మహిళా పోలీసులు కన్నీళ్లు పెట్టుకున్నారు. కౌన్సెలింగ్ సమయంలోనే కొందరు ఉద్యోగులు 'మీరు చూపే ప్లేసులు వద్దు' అంటూ కన్నీళ్లు పెట్టుకుని బయటకు వెళ్లినట్లు సమాచారం. లోపల, బయట చంటిబిడ్డలు తల్లుల బాధలు వర్ణనాతీతం. ఆడబిడ్డలు కన్నీళ్లు పెట్టుకునే దృశ్యాలు చూసిన వారి వెంట వచ్చిన భర్తలు, కుటుంబీకులు ఆవేదనతో, ఆక్రోశంతో ఆరుస్తున్న, ఆగ్రహిస్తున్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'మీకు జరిగిన అన్యాయాన్ని మీరే ప్రశ్నించకుండా ఏడ్చుకుం టూ వస్తున్నారా? ఇంకా ఉద్యోగం చేయడానికి చేయడానికి సిగ్గు అనిపించడం లేదా..?' అంటూ బాధితుల కుటుంబీకులు ఆవేదనతో వాళ్ల వాళ్లనే తిడుతున్న వీడియోలు చాలా మందిని కదిలించాయి. మరీ ఇంత అన్యాయంగా, అడ్డగోలుగా బదిలీలు చేస్తున్నా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఏమాత్రం స్పందించకపోవడం విస్మయం కలిగిస్తోంది. రాష్ట్ర హోం మంత్రి పదవి ఓ మహిళ నిర్వహిస్తున్నా, ఆశాఖకు సంబంధించిన ఉద్యోగులకే అన్యాయం జరుగుతున్నా పట్టించుకోకపోవడం దారుణమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఇరువెందులలో ఘర్షణ

ఒకరి మృతి, 12 మందికి గాయాలు

దిబ్బ దారిపై వివాదమే కారణం

గొడవలో మృతిచెందిన గొల్ల శంకరప్ప

శింగనమల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఇరువెందులలో దిబ్బ దారి విషయంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతిచెందగా, 12 మంది గాయపడ్డారు. కర్రలతో పరస్పరం దాడులు చేసుకోవడంతో ఒక వర్గానికి చెందిన గొల్ల శంకరప్ప(60) మృతిచెందాడు. ఆయన కుమారులు నాగేంద్ర, నాగేష్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు, ఇరువెందులకు చెందిన హనుమన్న, దాసరి తిరుపాలు కుటుంబాలు గొర్రెల పోషణతో ఉపాధి పొందుతున్నాయి. హనుమన్న కుటుంబ సభ్యుడు మల్లికార్జుకు, దాసరి తిరుపాలుకు ఇంటి వద్ద కళ్ళచాలు, దిబ్బ విషయంలో గురువారం మధ్యాహ్నం గొడవ జరిగింది. దాసరి తిరుపాలు ఇంటి వద్దకు వెళ్లి మహిళలతో మల్లికార్జున గొడవపడ్డాడు. స్థానికులు సర్దిచెప్పడంతో సద్దుమణిగింది. మల్లికార్జున తాము లేనప్పుడు ఇంటి మీదకు వచ్చి గొడవ చేశాడని తెలుసుకున్న తిరుపాలు, ప్రభాకర్, రమేష్, బాలగంగి రెడ్డి, విశ్వనాథ్, రామచంద్ర, మహిళలతో కలసి కర్రలతో హనుమన్న ఇంటి మీదకు వెళ్లారు. హనుమున్న ఇంటి వద్ద ఉన్న అతని కుటుంబ సభ్యులు శంకరప్ప, హములన్న, నాగేంద్ర, నాగేశం, పెద్దిరాజుపై దాడి చేశారు. ఈ దాడిలో శంకరప్ప తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. అతని కుమారులు ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. వీరితో పాటు హములన్న, అతని కూమారులు పెద్దిరాజు, బాలగంగి రెడ్డి, చిన్న గంగారాజు గాయపడ్డారు. వీరి ఎదురుదాడిలో దాసరి తిరుపాలు వర్గానికి చెందిన శ్రీనివాసులు, రమేష్, శంకర్, నాగేంద్ర, తిరుపాలు గాయపడ్డారు. ఇరువర్గాల మధ్య గంటకు పైగా దాడులు, ప్రతిదాడులు జరిగాయి. దీంతో ఫ్యాక్షన్ గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. విషయం తెలియగానే సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ విజయ్ కుమార్ గ్రామానికి వెళ్లారు. శంకరప్ప మృతదేహాన్ని, గాయపడ్డవారిని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

మమ్మల్ని వదిలేసి వెళ్లావా.. మామా..

'గొర్రెల వద్దకు పోతాను.. చికెన్ వడ్డించు అని ఇప్పుడు అడిగితివే.. అప్పుడే మమ్మల్ని వదిలేసి వెళ్లావా మామా..' అంటూ శంకరప్ప మృతదేహం వద్ద ఆయన కోడళ్లు కన్నీరు మున్నీరుగా విలపించారు. గొడవ జరగక మునుపు శంకరప్ప భోజనం కోసం హడావుడి చేశారు. 'చీకటి పడుతోంది.. గొర్రెల వద్దకు వెళ్లాలి.. కొడుకు చికెన్ తెచ్చాడంటివే.. చేశావామ్మా..?' అని కోడలిని అడిగాడు. అనంతరం భోజనం చేసి బయటకు రాగానే ఆయనపై ప్రత్యర్థులు కర్రలతో దాడి చేశారు. దీంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

తల నరికి చంపేశారు..!

ముదిగుబ్బ వద్ద దారుణ హత్య

ముదిగుబ్బ, జూలై 3(ఆంధ్రజ్యోతి): ముదిగుబ్బ బైపాస్ రోడ్డు సమీపంలో విశ్వనాథ్(43) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. సీఐ శివరాముడు తెలిపిన మేరకు, తనకల్లు మండలం యర్రగుంటపల్లి గ్రామానికి చెందిన విశ్వనాథ్, కదిరి పట్టణంలోని శివాలయం వీధిలో కాపురం ఉంటున్నాడు. వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ముదిగుబ్బ సమీపంలో ఇతన్ని హత్య చేసి.. తల.. మొండేన్ని వేర్వేరుగా పడేశారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, సీఐ శివరాముడు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహం వద్ద ఉన్న ఓ ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. తన భర్త పొలంలో ఉండగా మంగళవారం మధ్యాహ్నం ఎవరో ఫోన్ చేసి రమ్మన్నారని, అప్పుడు బయటకు వెళ్ళి తిరిగి రాలేదని విశ్వనాథ్ భార్య శ్యామల తెలిపారు. ఇంత దారుణంగా చంపడానికి కారణం వివాహేతర సంబంధమా? లేక ఆస్తి వివాదమా? అన్నది దర్యాప్తులో తేలుతుందని పోలీసులు అన్నారు. మృతునికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నియోజకవర్గ యాక్షన్ ప్లాన్‌పై సమావేశం

ధర్మవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన స్వర్ణాంధ్ర నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ సమావేశాన్ని గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. మంత్రి విజయవాడ నుంచి వీసీలో పాల్గొన్నారు. ఆర్డీఓ మహేశ్, ఎంపీడీఓ సాయిమనోహర్, విద్యావేత్త సురేంద్రనాయుడు, సీవీఏపీ సభ్యులు పాల్గొన్నారు. వైద్యం, విద్య, మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, సమగ్ర సామాజిక అభివృద్ధిపై దృష్టిపెట్టాలని నిర్ణయించారు. అధికారులు, సీవీఏపీ సభ్యులు కలిసి ప్రతిపాదనలను మంత్రికు ఇచ్చారు. ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఎస్కేయూ వీసీ నియామకానికి సెర్చ్ కమిటీ

అనంతపురంరూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నూతన వైస్ చాన్స్‌లర్ నియామకానికి ప్రభుత్వం సెర్చ్ కమిటీని నియమించింది. ఆ మేరకు గురువారం ప్రభుత్వం జీఓను విడుదల చేసింది. ప్రభుత్వ నామినీగా రాయ్‌పూర్ ఐఐఎం డైరెక్టర్ రామ్‌కుమార్ కాకాని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నామినీగా గీతం యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ శివప్రసాద్, యూజీసీ నామినీగా లక్నో విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ అలోక్ కుమార్‌రాయ్‌ని నియమించింది. ముగ్గురు వీసీ నియామకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ముగ్గురిని ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తారు.

కల్తీ మద్యం అమ్మితే.. కేసులు

జిల్లా ఎక్సైజ్ శాఖాధికారి, సూపరింటెండెంట్ హెచ్చరిక

పుట్టపర్తిరూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాల్లో కల్తీ మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎక్సైజ్ శాఖాధికారి గోవిందనాయక్, సూపరింటెండెంట్ నరసింహులు గురువారం సంయుక్త ప్రకటనలో హెచ్చరించారు. మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించాల్సిందేనన్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అమ్మకాలు చేపట్టాలన్నారు. అనధికార మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎక్సైజ్ నేరాలపై 14405 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

కిక్కిరిసిన గూగూడు

నియంత్రించలేని అధికారులు..

స్వామిని దర్శించుకోకుండానే వెనుదిరిగిన భక్తులు


ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి మూలవిరాట్టు

నార్పల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మతసామరస్యానికి ప్రతీకగా నిలచిన గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిత్యపూజ నివేదన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి వేలాదిమంది భక్తులు స్వామిని దర్శించుకునేందుకు రావడంతో ఒక్కసారిగా ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఒక్కటే క్యూలైన్ ఏర్పాటు చేయటంతో అది కాస్త కిందపడిపోయింది. దీంతో ఇష్టానుసారంగా వేలాది మంది భక్తులు ఆలయం ముందుకు చేరుకోవడంతో ఒకరినొకరు తోసుకున్నారు. గూగూడు ప్రధాన రహదారి భక్తులతో నిండిపోవడంతో కుళ్లాయిస్వామి దర్శనం గంటలతరబడి ఆలస్యమయింది. అధికారులు భక్తులను కంట్రోల్ చేయలేక నానా అవస్థలు పడ్డారు. చాలామంది భక్తులు కుళ్లాయిస్వామిని దర్శించుకోకుండా వెనుదిరిగారు. ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలమయ్యారని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కుళ్లాయిస్వామి చిన్న సరిగెత్తు కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ శోభ తెలిపారు.

డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే.. వేతనం

మున్సిపల్ సిబ్బందికి నెల జీతాలు ఆపేశాం: జేసీ ప్రభాకర్ రెడ్డి

మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి, జూలై 3(ఆంధ్రజ్యోతి): డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వేతనం మంజూరు చేస్తామని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. 84 మంది మున్సిపల్ ఉద్యోగులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారనీ, దీంతో వారికి నెల వేతనం ఆపేశామన్నారు. లైసెన్స్ చేయించుకుంటేనే మంజూరు చేస్తామని హెచ్చరించామన్నారు. స్థానిక తన నివాసంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా 70 శాతం మంది వాహనాలు నడుపుతుండడం శోచనీయమన్నారు. వేలు, లక్షలు పెట్టి వాహనాలు కొని ఇన్సూరెన్స్, లైసెన్స్ లేకుండా తిరుగుతున్నారన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబం ఎంత ఇబ్బంది పడుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలని సూచించారు. ఇన్సూరెన్స్, లైసెన్స్ ఉన్నట్లయితే ఆ కుటుంబానికి కొంతమేర ఆసరా దక్కుతుందన్నారు. విచిత్రమేమిటంటే వాహన తనిఖీలు చేసే.. పోలీసుల్లోనే కొంత మందికి డ్రైవింగ్ లైసెన్స్ లేదన్నారు. లైసెన్స్ ఫీజులు తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలని జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారిని కోరతామన్నారు. ఫీజులు తగ్గించి, లైసెన్స్ జారీ బాధ్యతను సచివాలయ ఉద్యోగులకు అప్పగిస్తే వారు ఇంటింటికీ వెళ్లి నెలలోపే వాహనదారులందరికీ లైసెన్స్, ఇన్సూరెన్స్ చేయిస్తారన్నారు. వాహనాలు కొనేటపుడే లైఫ్‌టాక్స్ విధిస్తున్నారనీ, ఇన్సూరెన్స్ కూడా చేయిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

జ్ఞానేశ్వర్ డబుల్.. కడపకు ట్రబుల్

పటిష్ట స్థితిలో చిత్తూరు

కొనసాగిన సీనియర్ మల్టీ వన్డే క్రికెట్ పోటీలు

జ్ఞానేశ్వర్

సుబ్రహ్మణ్యం

సంజయ్‌నాయుడు

ఆరిఫ్‌బాషా

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మల్టీ వన్డే క్రికెట్ పోటీల్లో చిత్తూరు ఆటగాడు జ్ఞానేశ్వర్ డబుల్ సెంచరీ సాధించాడు. దీంతో ఆ జట్టుకు భారీ ఆధిక్యం లభించింది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీ వన్డే క్రికెట్ పోటీలు గురువారం స్థానిక అనంత క్రీడా మైదానంలో కొనసాగాయి. వికెట్ నష్టపోకుండా 194 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 641 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇందులో 89 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఇన్నింగ్స్ ప్రారంభించిన జ్ఞానేశ్వర్ 264బంతుల్లో 30బౌండరీలు, 4సిక్సర్లతో 266 పరుగులు సాధించాడు. శశాంక్ శ్రీవత్స 117పరుగులు, ధరణికుమార్ 65, పృథ్వీరాజ్ 65పరుగులు చేశారు. దీంతో చిత్తూరు పటిష్ట స్థితికి చేరింది. కడప బౌలర్ అరీఫ్‌బాషా 4వికెట్లు పడగొట్టాడు. కడప తన తొలి ఇన్నింగ్స్‌లో 38.4ఓవర్లలో 125పరుగులకు ఆలౌట్ అయిన విషయం తెలిసిందే. అనంతపూర్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో కర్నూలు-నెల్లూరు జట్లు తలపడ్డాయి. ఓవర్‌నైట్ స్కోరు208/8తో తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు 241పరుగులకు ఆలౌట్ అయ్యింది. తొలి రోజు 85 పరుగులు సాధించిన కర్నూలు బ్యాటర్ సంజయ్‌నాయుడు గురువారం సెంచరీ(106)పూర్తి చేశాడు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు 42.5ఓవర్లలో 191పరుగులకు ఆలౌట్ అయ్యింది. బ్యాటర్ సుబ్రహ్మణ్యం 121పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో కర్నూలు 38ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 138పరుగులు చేసింది. జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి పోటీలను పర్యవేక్షించారు.

టీబీ డ్యాం నుంచి నదికి 58 వేల క్యూసెక్కుల నీరు

క్రస్ట్‌గేట్లు ఎత్తడంతో నదికి విడుదలవుతున్న నీరు

రాయదుర్గం, జూలై 3(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర జలాశయం నుంచి గురువారం సాయంత్రం 58,260 క్యూసెక్కుల నీరు నదికి వదిలారు. జలాశయానికి ఉన్న 32 క్రస్ట్‌గేట్లలో 20 గేట్లను 2.5 అడుగుల మేర ఎత్తి నీరు వదులుతున్నారు. ఎగువన పరివాహక ప్రాంతం నుంచి 28,932 క్యూసెక్కుల నీరు డ్యాంలో చేరుతోంది. ప్రస్తుతం డ్యాంలో 78.01 టీఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువన ఉన్న తుంగ జలాశయం నుంచి 34,990 క్యూసెక్కుల నీరు ఔట్‌ఫ్లోగా తుంగభద్రలోకి చేరుతోంది. ఈ నేపథ్యంలో ఇన్‌ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తమై క్రస్ట్‌గేట్లను ఎత్తి నదికి వదులుతున్నారు.

రాయితీ విత్తన వేరుశనగ పట్టివేత

ఉరవకొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లత్తవరం రోడ్డులో ఉన్న శివ బాలాజీ అగ్రి ఎంటర్ ప్రైజెస్‌లో నిల్వ చేసిన రాయితీ విత్తన వేరుశనగ కాయలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ దుకాణంలో రాయితీ విత్తన కాయలను నిల్వ ఉంచినట్లు ఏపీ సీడ్స్ అధికారులకు డీఎం సమాచారమందించారు. దీంతో స్థానిక వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు అక్కడికి చేరుకుని 25 బ్యాగుల రాయితీ స్టాకు ఉన్నట్లు నిర్ధారించారు. రాయితీ వేరుశనగ కాయలను గోడౌన్‌లో ఉంచి, యజమాని పారిపోయినందున ఆ షాపును సీజ్ చేసినట్లు తెలిపారు. దీనిపై లోతుగా విచారణ చేస్తామని ఏవో రామకృష్ణ తెలిపారు.

బదిలీ టీచర్లకు ఉపశమనం

ఎంటీఎస్ టీచర్లు వచ్చి ఉంటే రిలీవ్

అనంతపురం విద్య, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇటీవల బదిలీల్లో ఇతర పాఠశాలలకు వెళ్లి.. నిబంధనల మేరకు మరో టీచర్ రాకపోవడంతో రిలీవ్ కాని ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగింది. అనేకమంది టీచర్లు కొత్తపాఠశాలలో జాయిన్ అయి మళ్లీ పాత పాఠశాలలకు వెళ్లి పనిచేస్తున్నారు. ఈ సమయంలో ఎంటీఎస్ టీచర్లను సర్దుబాటు చేసి బదిలీ చేశారు. ఎంటీఎస్ టీచర్లు ఆ స్కూళ్లకు వెళ్లి ఉంటే.. బదిలీ అయిఅక్కడే ఉంటున్న రెగ్యులర్ టీచర్లను రిలీవ్‌చేసి కొత్తపాఠశాలలకు పంపాలని గురువారం డీఈఓ ప్రసాద్‌బాబు ఆదేశాలు ఇచ్చారు. దీంతో బదిలీ టీచర్లకు ఉపశమనం కలిగింది.



బంగారం కొనబడును



మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా దబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్‌క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్‌డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ.సంప్ర:7382114647

AJA- 237895

ఉచిత విద్యావకాశాలు

ఇంటర్‌పాస్ స్టూడెంట్స్‌కి B.Sc (Nursing). B.Sc (MLT),BPT (ఫిజియోథెరపీ) GNM (Nursing) DMLT (బ్లడ్‌టెస్ట్ కోర్సు) Goverment సీట్స్‌కి అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫ్రీ ఎడ్యుకేషన్ మరియు ఫ్రీ హాస్టల్ కలదు. సంప్ర: జి. మురళి,అనంతపురం సెల్ :9030661651.

AJA- 237894

SALE OR RENT

6.30 ACERS OF INDUSTRIAL LAND WITH 28000 SQFT SHEDS, 230 KVA POWER AVAILABLE NEXT TO B-H, MAIN ROAD, HINDUPUR. CONT: 9347064164,7989038751.

AJA-237896

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ చిన్న ప్రకటన పెద్ద స్పందన

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

న్యూస్ బాక్స్

12 నుంచి ఏడు శనివారాల వ్రతం

ధర్మవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 12వతేదీ నుంచి సెప్టెంబరు 6వతేదీ వరకు ఏడు శనివారాల వ్రతాన్ని నిర్వహించనున్నట్టు ఆలయ ధర్మకర్త చెన్నంశెట్టి జగదీశ్, అర్చకులు అర్చకం రాజేశ్‌ఆచార్యులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతి శనివారం ఉదయం 10-30 గంటలకు వ్రతం ప్రారంభిస్తామని తెలిపారు.

సమ్మె పోస్టర్ల విడుదల

ఓబుళదేవరచెరువు, జూలై 3(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పిలుపునిచ్చారు. సంబంధిత పోస్టర్లను గురువారం మండలకేంద్రంలో విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయ కులు రాము, రమణ, గంగరాజు, ఖాశీం, ఆచారి, శ్రీనివాసులు, రైతు సంఘం రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సభలను విజయవంతం చేయండి

● సీఐటీయూ నాయకులు

కొత్తచెరువు, జూలై 3(ఆంధ్రజ్యోతి): గోరంట్ల మండలంలో ఈ నెల 15న నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు గురువారం తెలిపారు. ఈ మేరకు వారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం సంబంధిత పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి అంకే ముత్యాలప్ప మాట్లాడుతూ... ఈ మహాసభలో రాష్ట్ర నాయకులు పాల్గొంటా రని, వారి దృష్టికి భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తీసుకెళతామని తెలిపారు.

ఆలయానికి రూ.3 లక్షల విరాళం

విరాళం అందజేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

ధర్మవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణంలో పలు కార్యక్రమాల నిర్వహణకు, ప్రసాద వితరణశాల కోసం రేకుల షెడ్ నిర్మాణానికి పట్టణ బ్రాహ్మణ సంఘం నాయకులు రూ.3 లక్షలు విరాళం ఇచ్చారు. వారు ఆలయంలో గురువారం ఆలయ అడహాక్ కమిటీ ఛైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్, ఈఓ వెంకటేశ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు లక్ష్మీపతి, కార్యదర్శి విజయ రాఘవేంద్ర, సభ్యులు శ్యామరావు, శివ, ఫణిరాజ్, కిశోర్, జయసింహ, శేషు, మణి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి: వైద్యాధికారి

ధర్మవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సాయినగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్వేత సూచించారు. పట్టణంలోని బాలసదన్ హాస్టల్ లోని 22 మంది విద్యార్థినులకు వైద్యులు శ్వేత, ప్రేమ్‌కుమార్, కల్యాణి, లక్ష్మీనారాయణ గురువారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నా రు. ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు విష్ణువర్ధన్, అనిత, మోహన్ రెడ్డి, బాలసదన్ వార్డెన్ రహమత్‌బీ, వైద్యాధికారి అసిస్టెంట్ అన్న లక్ష్మీనారాయణ, ఆశా కార్యకర్త సరస్వతి పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువలో పూడికతీత

ధర్మవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 17వ వార్డులో పూడిపోయిన డ్రైనేజీని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, టీడీపీ నాయకులు పారిశుధ్య కార్మికులతో గురువారం శుభ్రం చేయించారు. వారు బుధవారం సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లినప్పుడు... డ్రైనేజీ పూడకపోయి దుర్వాసన వస్తోందని, అలాగే దోమల బెడద ఉందని స్థానికులు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్ దృష్టికి తెచ్చారు. ఆయన ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, నాయకులు సంధా రాఘవ, నాగూర్‌హుస్సేన్, కొత్తపేట ఆది, జింకా పురుషోత్తం, రేనాటి శీన, చట్టా లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, డీఈ వీరేశ్‌తో కలిసి వార్డులో పర్యటించారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీని శుభ్రం చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు.

బైకు బోల్తా - ఇద్దరికి గాయాలు

నల్లచెరువు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సంతతోపు వద్ద గురువారం ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద`ఎడడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. తనకల్లు మండలంలోని ముండ్లవారిపల్లికి చెందిన వేణుగోపాల్, వరలక్ష్మి దంపతులు ద్విచక్రవాహనంలో వ్యక్తిగత పనుల మీద కదిరికి వెళ్తున్నారు. నల్లచెరువు మండలకేంద్రం సమీపంలోని సంతతోపు జాతీయ రహదారిపై వాహనం అదుపుతప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దంపతులను 108 వాహనం ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దాడి కేసులో ముగ్గురి అరెస్టు

ధర్మవరం రూరల్, జూలై3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏలుకుంట్ల గ్రామంలో మే25న రెండువర్గాలు ఘర్షణపడ్డాయి. ఈ సందర్భంగా ఓ వర్గం వారిపై దాడిచేసిన కేసులో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు గురువారం తెలిపారు. గ్రామంలో వ్యక్తిగత కక్షలతో ఇరువర్గాలు ఘర్షణపడి దాడులకు పాల్పడ్డారు. ఫిర్యాదుదారుడు తిరువీధుల శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. వీరిలో బొగ్గు నాగరాజు, సత్యమయ్య, దామోదర్‌ను అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ముదిగుబ్బ, జూలై3(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల పరిధిలోని నాగులగుబ్బల గ్రామానికి చెంది న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ శివరాముడు తెలిపారు. నాగులగుబ్బల గ్రామానికి చెందిన సుద్దల కిష్టప్ప(50) బుధవారం రాత్రి దొరిగల్లు నుంచి స్కూటీ వాహనంలో పొలం వద్దకు వెళుతున్నాడు. ఎస్ బ్రాహ్మణపల్లి సమీపంలో స్కూటీ అదుపుతప్పి కింద పడడంతో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బత్తల పల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతుడు స్వగ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

● ఎమ్మెల్యే కందికుంట

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

తనకల్లు, జూలై 3(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీతోనే గ్రామీణ ప్రాంతాల అభివృ ద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన గురువారం మండలంలోని మల్లిరెడ్డిపల్లి పంచాయతీలోని పెద్ద పల్లిలో సుపరిపాలనకు తొలిడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి యేడాదిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి గురించి వివరించారు. ప్రజల వద్ద నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. అలాగే గ్రామస్థుల వినతి మేరకు మలిరెడ్డిపల్లి ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చాన్నారు. పెద్దపల్లి సబ్‌స్టేషన్ నుంచి పలు గ్రామాలకు యాభై ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన స్తంభాలు, లైన్లు దెబ్బతిన్నాయని గ్రామస్థులు తెలుపగా వెంటనే పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాల కార్యక్రమాన్ని స్వయంగా గొర్రెలకు టీకాలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీ డీపీ జిల్లా అధ్యక్షులు కొర్లకుంట ఆంజనప్ప, నా యకులు పర్వీన్‌బాను, మండలకన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి, శంకర్‌నాయుడు, రాజారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, డాక్టర్ ముక్తియార్‌బాషా, హరినాయక్, నాగమల్లు, బ్రహ్మానందరెడ్డి, శివరామ్, చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అన్నదాతా సుఖీభవ

● ఎమ్మెల్యే సింధూరారెడ్డి

కరపత్రాలతో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సింధూరారెడ్డి

ఓబుళదేవరచెరువు, జూలై 3(ఆంధ్రజ్యోతి): త్వరలో రైతుల ఖాతాల్లోకి మొదటి విడతగా అన్నదాతా సుఖీభవ డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఆమె గురువారం మండలంలోని తుమ్మలకుంట్లపల్లి, తాటిమేకలపల్లి, పెద్దసానివారిపల్లిల్లో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వం యేడాదిలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నదాతా సుఖీభవ ద్వారా మొదటి విడత రూ.7వేలు రైతుల ఖతాల్లో త్వరలో జమఅవుతాయని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే తుమ్మలకుంటపల్లి ప్రభుత్వ పాఠశాలలో 2,4 తరగతుల విద్యార్థులకు గణితం బో ధించారు. ప్రభుత్వ నుంచి పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుధాకర్‌నాయుడు అనే గొర్రెల కాపరి గొర్రెలకు ఎమ్మెల్యే నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శెట్టివారి జయచంద్ర, మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబులరెడ్డి, సర్పంచ్‌లు శ్రీదేవి, శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు శ్రీరాములు, తుమ్మల మహబూబ్‌బాషా, డాక్టర్ జాకీర్ అహమ్మద్, రాజారెడ్డి, జయమ్మ, బోయపల్లి శివారెడ్డి, హారూన్, మునినాయుడు, వెంకటేష్‌నాయుడు, జనార్ధన్‌రెడ్డి, ఇర్ఫాన్, ఇర్షాద్, కంచి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

కదిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో మైనార్టీల అభివృద్ధికి కృషిచేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని ఈద్గా మదరసా ఆవరణంలో మైనార్టీ నాయకుడు డైమండ్ ఇర్ఫాన్ అధ్యక్షతన గురువారం మైనార్టీల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థుల కోసం గతంలో మంజూరు చేయించిన రెసిడెన్సియల్ పాఠశాల, పాలిటెక్నికల్ కళాశాల నిర్మాణం ఏడేళ్లుగా నిలిచిపోయిందన్నారు. ఇప్పుడు నిధులు సమకూర్చి పనులు ప్రారంభించామని తెలిపారు. మైనార్టీ ఫంక్షన్‌హాల్ మరమ్మతులను ఆర్నెల్లలో పూర్తి చేస్తామని, అన్ని మండలాల్లో షాదీమహాళ్లు నిర్మిస్తామన్నారు. ఎటువంటి రాజకీయ ఉద్దేశ్యం లేకుండా మైనార్టీలకు పలు సౌకర్యాలు కల్పించామని, భవిష్యత్తులోనూ కొనసాగిస్తామన్నారు. కమిటీ వేసుకుని నియోజకవర్గంలో మైనార్టీల అభివృద్ధి కావలసిన సదుపాయాలు తెలపాలన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆంజనప్ప మాట్లాడుతూ మైనార్టీల భద్రత, అభివృద్ధి, సంక్షేమం, టీడీపీతోనే సాధ్యమన్నారు. మైనార్టీ వెల్ఫేర్ అధికారి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31 వరకు గడువు ఉందన్నారు. ఎమ్మెల్యే చొరవతో ఆసుపత్రి నిర్మాణానికి కృషిచేస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తహసీల్దార్ మురళీక్రిష్ణ, మతపెద్దలు షమీవుల్లా మౌలానా, షమీరియాసాహెబ్, ఈద్గా కమిటీ సభ్యులు సీఎం ఫారుక్, రహంతుల్లా, టీడీపీ నాయకులు బాహద్దీన్, అహమ్మద్‌వలి పాల్గొన్నారు.

ముళ్లకంపలే పాఠశాలకు రక్షణ

చిగిచెర్ల జడ్పీ పాఠశాల ప్రహరీకి ముళ్లకంపలు వేసిన దృశ్యం

ధర్మవరం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి):మండలంలోని పలు పాఠశాలలకు ప్రహరీ దెబ్బతిన్న చోట ముళ్ల కంపలే రక్షణగా నిలుస్తున్నాయి. చిగిచెర్ల జిల్లా పరిషత్ పాఠశాల కాంపౌండ్‌వాల్ గత కొన్నేళ్ల క్రితం పడిపోయింది. అయితే ఆ ప్రాంతంలో ముళ్లకంపలు వేశారు. అదేవిధంగా దర్శినమల జిల్లా పరిషత్ పాఠశాల కాంపౌండ్ కూడా పూర్తిగా పడిపోయి దర్శనమిస్తోంది. గేటువద్ద, వెనుకభాగానా కాంపౌండ్ వాల్ పడిపోవడంతో కంపలు వేశారు. గత ప్రభుత్వంలో నాడు-నేడు కింద పాఠశాలల్లో పనులు జరిగినా ప్రహరీలు నిర్మించకుండా వదిలేయడంతో పాఠశాలలకు రక్షణ లేకుండా పోతోందని ఆయా గ్రామస్థులు వాపోతున్నారు. పాఠశాలలకు రక్షణగోడలు లేకుండా ముళ్లకంపలు ఉండటంతో ఆడుకునేందుకు అసౌకర్యంగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలల్లో పడిపోయిన ప్రహరీ భాగాన్ని నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కొలువుదీరిన పీర్లు

తాడిమర్రి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మొహరం పురస్కరించుకుని తాడిమర్రిలో కుళ్లాయిస్వామి పీర్లను చావిడిలో కొలువు దీర్చారు. స్వామి వారి పెట్టెను బుధవారం రాత్రి ఊరేగించారు. గురువారం పీర్లను కొలువుదీర్చి ముజావర్ ముర్తుజా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పీర్లను అలం కరించారు. భక్తులు పీర్లకు చక్కెర చదివింపులు చేయించారు.

ప్రశాంతంగా మొహర్రం జరుపుకోండి

బత్తలపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో మొహర్రం ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. మండలపరిధిలోని వేల్పుమడుగు గ్రామంలో గురువారం ఎస్ఐ సిబ్బందితో పర్యటించారు. గ్రామస్థులతో మాట్లాడు తూ... పండుగల మాటున ఎవరైనా గ్రామ ప్రశాంతతకు భంగం కలిగించేలా వ్యవహ రిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమస్యలను పరిష్కరించాలి

● ఇంజనీరింగ్ కార్మికులు ● అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన

అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలుపుతున్న ఇంజనీరింగ్ కార్మికులు

ధర్మవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేవరకు రిలేదీక్షలు కొనసాగిస్తామని ఆ సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బొగ్గు నాగరాజు, బాబు తేల్చి చెప్పారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన రిలేదీక్షలు గురువారానికి ఎనిమిదో రోజుకు చేరాయి. మున్సిపల్ కార్యాలయం ఎదుట శిబిరంలో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు.

ఉపాధి హామీ పథకంపై అవగాహన

ఓబుళదేవరచెరువు, జూలై 3(ఆంధ్రజ్యోతి): జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి పథకం కూలీల హక్కులు, సౌకార్యాలపై గురువారం మండలంలోని కొండకమర్లలో అవగాహన ర్యాలీ చేశారు. ఉపాధి కూలీలకు కూలి ధర, ఎంపిక చేసిన పను లు, సామాజిక తనిఖీ గురించి పాటల ద్వారా తెలిపారు. ఎస్ఆర్పీ సీఆర్ఎన్ మూర్తి, ఎస్ఆర్పీలు కరణారెడ్డి, మూర్తి, టీఆర్పీలు శివప్రసాద్, సుబ్రహ్మణ్యం, సాకే శ్రీనివాసులు, మల్లికార్జున, రంగప్ప, చిన్నసుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

బొకేలు, పూలహారాలు వద్దు: ఎమ్మెల్యే

పుట్టపర్తి రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆప్యాయతా అభిమానాలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి అన్నారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న తమకు ఎవరూ బొకేలు పూలహారాలు తెచ్చి డబ్బు వృథా చేయవద్దని ఆమె గురువారం ప్రకటనలో పార్టీ శ్రేణులకు విన్నవించారు. ఈనెల 9వ తేదీ వరకు తొలిఅడుగు కార్యక్రమ వివరాలను వెల్లడించారు. శుక్రవారం కొత్తచెరువు మండలం మరకుంటపల్లిలో ఉదయం 10.30 గంటలకు ఎంపీ పార్థసారథితో కలిసి పర్యటిస్తామన్నారు. శనివారం పుట్టపర్తి మండలం కొట్లపల్లి, 7న బుక్కపట్నం మండలం పాముదుర్తి, 8న నల్లమాడ మండలం చారుపల్లి పంచాయతీల్లో పర్యటిస్తామన్నారు. 9న పుట్టపర్తి మునిసిపాలిటీలోని 16వ వార్డు బ్రాహ్మణపల్లి తండా, 18వార్డు బడేనాయక్‌తండా, గోనేనాయక్‌తండాలలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డితో కలసి పాల్గొంటామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి: ఏడీఏ

నల్లమాడ, జూలై3(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం పంటలు సాగుచేసిన రైతులు తప్పక ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ ఏడీ సనావుల్లా సూచించారు. మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో గురువారం వ్యవసాయాధికారులు, సిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలపై వివరించారు. ఖరీఫ్‌లో ఈ - పంట నమోదు, పొలం పిలుస్తోంది కార్యక్రమాల నిర్వహణపై వివరించారు. కార్యక్రమంలో ఏఓ అబ్దుల్‌హక్, రైతు సేవాకేంద్రం సిబ్బంది, ఎంపీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుకు మోసం కేసులో మరో ఇద్దరి అరెస్ట్

కదిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్‌బీఐ ఏడీబీ శాఖకు రూ.1.67 కోట్ల మోసం కేసులో మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం ఆయన వెల్లడించారు. పట్టణంలోని ఏడీబీలో 2024లో డిప్యూటీ మేనేజర్‌గా పనిచేసిన వెంకటనాయుడు వివిధ డ్వాక్రా గ్రూపులు, తనకు తెలిసిన వ్యక్తుల ఖాతాల నుంచి రూ.1.67 కోట్లు కాజేశాడు. ఆ డబ్బును అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన ఆవుల భానుప్రవీణ్‌రెడ్డి అనే వ్యక్తికి క్రికెట్ బెట్టింగ్ నిమిత్తం ట్రాన్స్‌ఫర్ చేశారు. పీలేరుకే చెందిన అవుల రమణారెడ్డి, తిరుపతికి చెందిన అంకమ బాబు, బాలప్రసాద్ బెట్టింగ్ వ్యవహారం నడిపారు. డబ్బు కాజేయడంపై అప్పటి బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వరావు 2024 మార్చిలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు బ్యాంకు డిప్యూటీ మేనేజర్ వెంకటనాయుడు, ఆవుల భానుప్రవీణ్ రెడ్డి, ఆవుల రమణారెడ్డి, అంకమ బాబు, బాలప్రసాద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. డిప్యూటీ మేనేజర్‌ను ఇది వరకే అరెస్టు చేశారు. పరారీలో ఉన్న ఆవుల రమణారెడ్డి, అంకమ బాబును తాజాగా అరెస్టు చేశారు. భానుప్రవీణ్ రెడ్డి, బాలప్రసాద్ ఇంకా పరారీలో ఉన్నట్లు సీఐ వివరించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● లీడ్ బ్యాంక్ మేనేజర్

కదిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని డిస్ట్రిక్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కేవీ రమణకుమార్ పేర్కొన్నారు. కెనరా బ్యాంక్ 120సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం తలుపుల మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికా విద్యాలయం ఆవరణంలో ఆయన మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ మోహనమ్మ, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీరమారుతి, నారాయణరెడ్డి, రెడ్డెప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే వారపు సంత

● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

సంతలో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న దృశ్యం

అమడగూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహమ్మదాబాద్ వారపుసంత వాహనదారులకు సమస్యగా మారిందని పలువురు అంటున్నారు. మహమ్మదాబాద్ నుంచి మండల కేంద్రమైన అమడగూరుకు వెళ్లే రహదారిలో ప్రతి గురువారం వారపు సంత నిర్వహిస్తారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు తాము పండించిన కూరగాయాలు తెచ్చి ఇక్కడ విక్రయిస్తుంటారు. అది మొదటే సింగిల్ రోడ్డు. ఆ రోడ్డుకు ఇరువైపులా గ్రామస్థులు వారివారి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్నారు. దీనికి తోడు వారపు సంత సందర్భంగా రోడ్డుకు ఆనుకుని కూరగాయాల దుకాణాలు ఏర్పాటు చేశారు. ఈ రహదారిలో నిత్యం బస్సులు, లారీలు, ఆటోలు కర్ణాటక రాష్ట్రానికి వెళ్తుంటాయి. అలాగే ప్రైవేటు స్కూళ్ల బస్సులు అధికంగానే రాకపోకలు సాగిస్తుంటాయి. సంత జరిగే సమయంలో ఎదురెదురుగా వాహనాలు వస్తే దిక్కుతెలియని పరిస్థితి, ఏ మాత్రం ఏమరపాటు అయినా ప్రమాదం జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉందని గ్రామస్థులు, వాహనదారులు వాపోతున్నారు. కావున వారంపు సంతను రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేయాలని వారంటున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి జానకిని వివరణ కోరగా, సమస్య ఉన్నది వాస్తమే అన్నారు. గ్రామానికి సమీపంలో ప్రభుత్వ భూమి లేదన్నారు. మరో ప్రాంతంలో వ్యాపారాలు జరగవని దుకాణారులు అంటున్నారని తెలిపారు. వాహనదారులు ఇబ్బందులు పడకుండా దుకాణాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆధార్ కోసం అవస్థలు

● సచివాలయాల్లో పనిచేయని కేంద్రాలు

● నియోజకవర్గ కేంద్రంలోనూ రెండే...

● ఉచిత క్యాంపు కోసం ఎదురు చూపు

కిక్కిరిసిన తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని ఆధార్ కేంద్రం

కదిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆధార్ నమోదుకు ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. మండలాల్లోని గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు పనిచేయకపోవడంతో వారు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కదిరి నియోజకవర్గంలోని మండలాలతోపాటు నల్లమాడ, ఓడీసీ, అమడగూరు మండలాల్లోనూ ఆధార్ కేంద్రాలు పనిచేయక పోవడంతో కదిరిలో ఉన్న రెండు కేంద్రాలూ కిక్కిరిసి పోతున్నాయి. కొందరు ఆధార్ కోసం చంటిబిడ్డలను ఎత్తుకుని రెండు, మూడురోజుల పాటు కదిరికి తిరగాల్సి వస్తోంది. పిల్లలను పాఠశాలలో చేర్పించే సమయం కావడంతో ఆధార్ తప్పని సరి అయింది. ఒక పక్కనేమో ఐదేళ్ల లోపు పిల్లలకు నూతనంగా ఆధార్ చేయించడం, మరోపక్క ఆధార్ అప్‌డేట్ కోసం పిల్లలను తీసుకుని కదిరికి వస్తున్నారు. ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చుకుంటున్నారు. ఆధార్ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

పది మండలాలకు రెండే కేంద్రాలు..

ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలున్నాయి. ప్రస్తుతం అవేవీ పనిచేయడం లేదు. దీంతో కొందరు కదిరికి వస్తుండగా, కొన్ని సరిహద్దు మండలాల ప్రజలు ఇతర జిల్లాలకు కూడా వెళ్తున్నారు. ఎన్పీకుంట మండలంలో ఆధార్ కేంద్రాం పనిచేయక పోవడంతో పక్కనే ఉన్న అన్నమయ్య జిల్లాలోని గాలివీడుకు వెళ్తున్నారు. తనకల్లు వాసులుకూడా అన్నమయ్యజిల్లాలోని ములకచెరువు, మదనపల్లికి వెళ్తున్నట్లు చెబుతున్నారు. కదిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎక్కడా ఆధార్‌కేంద్రాలు పనిచేయడంలేదు. కదిరి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఒకటి, యూనియన్ బ్యాంక్‌లో మరొకటి పనిచేస్తున్నాయి. దీంతో ప్రజల తాకిడి ఎక్కువైంది. కదిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచే కాకుండా పక్క నియోజకవర్గాల్లోని అమడగూరు, నల్లమాడ, ఓడీసీ, ముదిగుబ్బ మండలాల నుంచి ప్రజలు వస్తున్నారు. ఈ పది మండలాల నుంచి ప్రజల తాకిడి ఎక్కువ కావడంతో ఉన్న రెండు కేంద్రాల్లో ఆధార్ నమోదు, అప్‌డేట్ నిదానంగా సాగుతోంది.

ఉచిత శిబిరం ఏర్పాటు చేయాలి

ఆధార్ కోసం వివిధ మండలాల్లోని గ్రామాల నుంచి చంటి బిడ్డలు, చిన్నారులను తీసుకుని తల్లిదండ్రులు రెండు, మూడురోజులు కదిరికి రావాల్సిన పరిస్థితి నెంకొంది. ఇక్కడ రెండు పూటల భోజనం, చార్జీలు, ఇతర ఖర్చులతో ప్రజలకు తడిసి మోపెడవుతోంది. అయినా ప్రభుత్వ నుంచి వచ్చే పథకాలు, రాయితీలు వర్తించాలంటే ఆధార్ తప్పని సరి. దీంతో ప్రజలు కదిరిలో పనిచేస్తున్న రెండు కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తూ నమోదు, అప్‌డేట్ చేయించుకుంటున్నారు. గతంలో ఓ సారి ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ఎమ్మెల్యే కందికుంట స్పందించి ఉచిత ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయించారని, ఇప్పుడూ అలాగే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మండలాల్లోని గ్రామ సచివాలయాల్లో ఉన్న శాశ్వత ఆధార్‌కేంద్రాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పిల్లల ఆధార్ కోసం వచ్చా

నాకు ఇద్దరు కుమారులు. ఇద్దరూ కవలలు. రెండో తరగతి చదువుతున్నారు. ఓడీసీలో ఆధార్ కేంద్రం పనిచేయడంలేదు. అందుకే పిల్లలిద్దరినీ తీసుకుని ఆధార్ అప్‌డేషన్ కోసం కదిరిలోని యూనియన్ బ్యాంక్ ఆధార్ కేంద్రం వద్దకు వచ్చాం. ఇక్కడ చూస్తే జనం బారులు తీరి ఉన్నారు. రానుపోను చార్జీలు, ఖర్చులు చాల అవుతున్నాయి.

-రాధిక, సల్లోలపల్లి, ఓడీసీ మండలం

ఆధార్ లేకపోవడంతో తల్లికి వందనం రాలేదు

మాకు నలుగురు పిల్లలు. నలుగురికీ ఆధార్ లేదు. వీరిలో ఒకడు పదో తరగతి, మరొకడు ఎనిమిదో తరగతి చదువుతు న్నారు. మిగిలిన ఇద్దరూ చిన్నపిల్లలు, ఆధార్ లేకపోవడంతో తల్లికి వందనం డబ్బులు వారికి రాలేదు.

-శైలజ, కందికుంట నారాయణమ్మ కాలనీ, కదిరి

పరిశీలించి చర్యలు తీసుకుంటాం: వీవీఎస్ శర్మ, ఆర్డీఓ

ఉచిత ఆధార్ కేంద్రాల ఏర్పాటు కోసం పరిశీలించి చర్యలు తీసుకుంటాం. గతంలోనూ పదిరోజులపాటు ఉచిత క్యాంపు నిర్వహించాం. అలాగే మండలాల్లోని గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు పనిచేస్తున్నాయా లేదా అని విచారించి చర్యలు తీసుకుంటాం.

సాయిభక్తుల భిక్షాటన

భిక్షాటనలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

మడకశిర టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని షిర్డీసాయిబాబా ఆలయంలో ఈనెల 9, 10 తేదీల్లో నిర్వహించే గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించి గురువారం సాయినగర్‌లో భిక్షాటన చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డితోపాటు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మలేరియా సబ్‌యూనిట్ అధికారి గోపీనాయక్

అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పెనుకొండ టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి గోపీనాయక్ సూచించారు. గిరిజన బాలికల పాఠశాలలో సీజనల్ వ్యాధులపై ఆయన, సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్దన్‌రెడ్డి, ఏఎన్ఎం గీత, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

టెనోక్సిప్లేస్ ఇంజక్షన్‌తో ప్రాణం కాపాడాం

డాక్టర్ మోహన్‌నాయక్

ప్రాణాలు కాపాడిన వైద్యులతో నాసిన్ డైరెక్టర్ జనరల్

పెనుకొండ టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): టెనోక్సిప్లేస్ ఇంజక్షన్‌తో హార్ట్‌అటాక్ బాధితురాలిని కాపాడామని పెనుకొండ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మోహన్‌నాయక్ తెలిపారు. గురువారం నాసిన్‌లో వైద్యులను డైరెక్టర్ జనరల్ సుబ్రహ్మణ్యం సన్మానించారు. ఈ సందర్భంగా మోహన్‌నాయక్ మాట్లాడుతూ నాసిన్ సిబ్బంది అనితకు గుండెనొప్పి అధికం కావడంతో పెనుకొండ ఆసుపత్రికి తరలించారన్నారు. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న వైద్యులు భానునాగశ్రీ తన సలహా మేరకు టెనోక్సిప్లేస్ ఇంజక్షన్ వేయడం జరిగిందన్నారు. దీంతో అనిత ప్రాణాపాయం నుంచి కోలుకున్నారన్నారు. ఇంజక్షన్ రూ.54వేలు విలువ చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో వైద్యులను నాసిన్ డైరెక్టర్ జనరల్ సన్మానించారు.

నేడు గొల్లపల్లిలో మంత్రి పర్యటన

పెనుకొండ రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపల్లి రిజర్వాయర్‌వద్ద శుక్రవారం బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పర్యటించనున్నట్లు మండల కన్వీనర్ ఈశ్వర్‌ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గొల్లపల్లి రిజర్వాయర్‌లో మత్స్యకారులు అభివృద్ధి కోసం చేపపిల్లలను వదిలే కార్యక్రమంలో పాల్గొంటారని స్థానిక మత్స్యకారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ద్విచక్రవాహనం బోల్తా

తండ్రి, కుమారుడికి గాయాలు

గోరంట్ల, జూలై3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లెల గ్రామం వద్ద ద్విచక్రవాహనం బోల్తాపడిన సంఘటనలో తండ్రికొడుకులు రామాంజనేయులు, నాలుగేళ్లబాలుడు అఖిల్ గురువారం తీవ్రంగా గాయపడ్డారు. ద్విచక్రవాహనంపై వారు వెళ్తుండగా, ఎద్దుల బండిని దాటే క్రమంలో అదుపు తప్పి బోల్తాపడడంతో ప్రమాదం జరిగింది. అఖిల్‌కు కుడిచేయి విరగగా, రామాంజనేయులకు కుడిచేయి, ఎడమ కాలుకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ తేజశ్వనీ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం 108లో హిందూపురం తరలించారు.

తాపీమేస్త్రీ మృతిపై కేసు నమోదు

గోరంట్ల, జూలై3 (ఆంధ్రజ్యోతి): చలమయ్యగారిపల్లికి చెందిన తాపీ మేస్త్రీ పవన్‌కల్యాణ్ (27) మృతిపై గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ శేఖర్ తెలిపారు. బుధవారం రాత్రి కదిరి నుంచి వస్తున్న కంటైనర్ లారీ కసిరెడ్డిపల్లి వద్ద నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని ఢీకొని వెళ్లిపోయింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే లారీని వెంబడించి పాలసముద్రం వద్ద పట్టుకున్నారు. మృతిచెందిన యువకుడు చలమయ్యగారిపల్లికి చెందిన పవన్‌కల్యాణ్‌గా పోలీసులు గుర్తించారు. మృతుడి తల్లి సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

జూదరుల అరెస్ట్

పరిగి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పోలీసులు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. మండల పరిధిలోని బందార్లపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ సిబ్బందితో దాడులు నిర్వహించారు. నలుగురుని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.75,500 నగదు, 19 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పలువురు పరారయ్యారని ఎస్ఐ రంగడుయాదవ్ తెలిపారు.

10న మండల సర్వసభ్య సమావేశం

రొద్దం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశం ఈనెల 10న 11గంటలకు ఉంటుందని ఎంపీడీఓ రాంకుమార్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అన్నిశాఖల అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ

పరిగి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మోదా, బిందునగర్ పాఠశాలలను గురువారం ఎంపీడీఓ రెడ్డప్ప, ఎంఈఓ లక్ష్మీదేవి తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల హాజరుపట్టిని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 శేషాచలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ

అందని స్ప్రింక్లర్లు.. ఎండుతున్న పంట

డీడీ చెల్లించి ఆరు నెలలైనా మంజూరు చేయని వైనం

లబోదిబోమంటున్న రైతు

ఎండుతున్న వేరుశనగ పంటను చూపుతున్న రేవణ్ణ

మడకశిర రూరల్, జూలై3(ఆంధ్రజ్యోతి): స్ప్రింక్లర్ల కోసం డీడీ చెల్లించి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు తనకు అందజేయలేదని బాధిత రైతు రేవణ్ణ ఆవేదన వ్యక్తం చేశాడు. ఎన్నో ఆశలతో సాగుచేసిన పంట ఎండిపోతోందని ఆందోళన చెందుతున్నాడు. మండలంలోని ఈచలేడి గ్రామానికి చెందిన రేవణ్ణ ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంపెనీ డీలర్‌కు స్ప్రింక్లర్ల కోసం జనవరిలో రూ.12500 డీడీ చెల్లించాడు. ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ స్ప్రింక్లర్లు అందించలేదు. దీంతో సాగు చేసిన పంటకు నీరు అందక ఎండుముఖం పడుతోందని రేవన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బోరు కింద తనకు ఉన్న ఏకరా భూమిలో వేరుశనగ పంట సాగు చేశానని, పంటకు నీరు అందించేందుకు స్ప్రింక్లర్ల అవసరముండటంతో డీడీ చెల్లించడం జరిగిందని రైతు ఈరన్న పది రోజులలోపు పొలం వద్దకు స్ప్రింక్లర్లు వస్తాయని డీలర్ తెలిపాడన్నారు. ఆరునెలలు గడుస్తున్నా ఇవ్వలేదని లబోదిబోమంటున్నాడు. అనేకమార్లు అడిగినా పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారులు న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. ఈవిషయమై ఏపీఎంఐపీ శాఖ డివిజనల్ అధికారి నరసంహప్పను వివరణ కోరగా ఆ డీలర్‌పై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

పరిశ్రమల ఏర్పాటుతోనే అభివృద్ధి

టేకులోడులో భూసేకరణపై రైతులకు అవగాహన

మాట్లాడుతున్న తహసీల్దార్ నటరాజ్

చిలమత్తూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి సాధ్యమని తహసీల్దార్ నగరాజ్ అన్నారు. గురువారం మండలంలోని టేకులోడు గ్రామంలో భూసేకరణపై రైతులకు అవగాహన నిర్వహించారు. తహసీల్దార్ నటరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం టేకులోడు ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చనుందన్నారు. అందుకోసం ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే పరిశ్రమలు వస్తేనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. టేకులోడు ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా మారడం హర్షణీయమన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల నుంచి సేకరిస్తున్న భూములకు గరిష్టంగా పరిహారాన్ని చెల్లించే విషయంపై ప్రభుత్వంతో మాట్లాడటానికి ఎమ్మెల్యే బాలకృష్ణ సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులకు ఏ మాత్రం అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటూనే ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. ఉద్యోగాల కోసం వలసలు పోవాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, పరిహారం విషయంలో అన్యాయం జరగకుండా చూడాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటైన తరువాత స్థానికులకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావరణకు ముప్పు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజమ్మ, టీడీపీ నాయకులు నగరాజుయాదవ్, దేమకేతేపల్లి అంజినప్ప, రంగారెడ్డి, లక్ష్మినారాయణయాదవ్, బేకరీ గంగాధర్, బయపరెడ్డి, చంద్ర, మంజునాథ్, కృష్ణమూర్తి, శ్రీదేవి, గౌరీశంకర్, జనసేన చిన్న ప్రవీణ్, వెంకటరమణ పాల్గొన్నారు.

గుంతలమయం

కోడూరుతోపు రోడ్డులో వాహనదారులకు ఇబ్బందులు

అధ్వాన్నంగా మారిన కోడూరు తోపు రోడ్డు

చిలమత్తూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోడూరు తోపు రోడ్డు గతుకులమయంగా మారింది. కోడూరు తోపు నుంచి కోడూరు మీదుగా మధురేపల్లికి, సుబ్బరావుపేట, చాగలేరు, పలగలపల్లి తదితర గ్రామాలకు ఈ రోడ్డు ద్వారా వెళ్లవచ్చు. అయితే గుంతలు ఎక్కువగా ఉండటంతో ప్రయాణం నరకంగా మారిందని వాహనదారులు అంటున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేయాలని పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేదని వివరిస్తున్నారు. అత్యవసర సమయాల్లో ఈ రోడ్డ ద్వారా ప్రయాణం చేయాల్సి వస్తే నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుని బాగుచేయాలని కోరుతున్నారు. .

మహిళా సర్పంచ్‌లకు శిక్షణ

మాట్లాడుతున్న ఎంపీడీఓ సురేష్‌కృష్ణ

పెనుకొండ, జూలై 3(ఆంధ్రజ్యోతి): మహిళా సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పెనుకొండ డివిజన్‌లోని ఏడు మండలాలకు చెందిన మహిళా సర్పంచులకు ఎంపీడీఓ నరేష్‌కృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ కమలాబాయి తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మహిళలు గ్రామీణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

పంటల బీమా నమోదు చేసుకోండి: ఏఓ

అగళి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పంటల బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ నాగరాజు సూచించారు. ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజన పథకానికి సంబంధించి ఖరీఫ్ 2025 కింద పంటలు సాగుచేసుకున్న రైతులు పంటల బీమాను నమోదు చేసుకోవాలన్నారు.

మెరుగైన ఉత్తీర్ణత సాధించాలి: ఎంఈఓ

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ భాస్కర్

అగళి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రతివిద్యార్థి ఇష్టపడి చదివేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈఓ-1 భాస్కర్ సూచించారు. మండలంలోని మదుడి ఇనగలూరు మోడల్, కస్తూర్బా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు మంచి బోధనను అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు, ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ, ఆనంద్‌రెడ్డి, వేణుగోపాల్, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

ఆశాకిరణ దృష్టి కేంద్రం ప్రారంభం

ఆశాకిరణ దృష్టి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు

పావగడ, జూలై 3(ఆంధ్రజ్యోతి): పావగడ ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతరం కంటి ఆశాకిరణ దృష్టికేంద్రాన్ని టీహెచ్ఓ డాక్టర్ ఎల్ బాబు, ఏఎం మధుసుధన్ గురువారం ప్రారంభించారు. ప్రతి రోజూ వందలాది మంది కంటి పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్తుంటారని, వారికి నాణ్యమైన పరీక్షలు నిర్వహించేందుకు దృష్టికేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు.

జాతీయ సదస్సులో పురం చైర్మన్

సదస్సులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రమేష్

హిందూపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): హర్యాణాలోని గురుగ్రామ్‌లో రెండురోజులపాటు జరిగే జాతీయసదస్సులో హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల బాధ్యతలు, చేయాల్సిన పనులు, ప్రజాస్వామ్యంలో వాటిపాత్రపై సదస్సులో ప్రసంగించనున్నట్లు చైర్మన్ తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

పావగడ, జూలై 3(ఆంధ్రజ్యోతి): తాలూకా నూతన విద్యాధికారిగా రేణుకమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పని చేస్తున్న ఇంద్రాణమ్మ పదవీవిరమణ పొందడంతో ఆ స్థానంలో రేణుకమ్మ బాధ్యతలు చేపట్టారు. బీఆర్‌సీ వెంకటేష్, సోమశేఖర్, వెంకటేశ్వర, పాఠశాల కోశాధికారి పరంధామరెడ్డి తదితరులు నూతన ఎంఈఓకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించండి

తమటే సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు

పావగడ, జూలై 3(ఆంధ్రజ్యోతి): సఫాయి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తమటే సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్మిక చట్టం కింద కార్మికుల పిల్లలకు ఎన్నో సౌకర్యాలు అందిస్తున్నప్పటికీ అధికారులు వాటిని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారన్నారు. మున్సిపల్ అధ్యక్షుడు సుదేష్‌బాబు సమస్యలు పరిష్కరిస్తానన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ బసవలింగప్ప, మున్సిపల్ ఉపాధ్యక్షులు మాలిన్‌తాజ్, ముఖ్య అధికారి జాఫర్ షరీఫ్ పాల్గొన్నారు.

పట్టుబడిన మద్యం ధ్వంసం

గోరంట్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలో అక్రమ మద్యంరవాణాలో పట్టుబడిన పాతకేసులకు సంబంధించిన 78 కేసుల మద్యం బాటిళ్లు, టెట్రా ప్యాకెట్లును గురువారం ఎక్సైజ్, పోలీసులు ధ్వంసం చేశారు. పుట్టపర్తి ఎక్సైజ్ డివిజినల్ సూపరింటెండెంట్ గోవిందునాయక్, గోరంట్ల సీఐ శేఖర్ ఆధ్వర్యంలో రూ.16 లక్షల విలువ చేసే మద్యాన్ని ధ్వంసం చేశారు.

మద్యం బాటిళ్లను ధ్వంసం చేయిస్తున్న పోలీసులు

అర్హులకు సంక్షేమ ఫలాలు: ఎంపీ బీకే

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీ పార్థసారథి, శ్రీనివాసరావు

హిందూపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎంపీ పార్థసారథి అన్నారు. గురువారం హిందూపురం మండలం బాలంపల్లిలో జరిగిన సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమానికి ఎంపీ పార్థసారథి, టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎంపీ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధికి చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని సంక్షేమం, అభివృద్ధి అంధకారంలోకి వెళ్లిపోయాయన్నారు. దీనిని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. ఎన్నిక ఆర్థిక ఇబ్బందులున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పట్టణంలో 32వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, పట్టణ కన్వీనర్ వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహళ్లి ఆనంద్, కన్వీనర్ రాము, వాణిజ్యవిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణాచల్‌రెడ్డి, నాయకులు అంజినరెడ్డి, శంకర్, ఆదినారాయణ, మంగేష్, ప్రదీప్, చిన్నారెడ్డి, రామక్రిష్ణారెడ్డి, రామాంజినేయులు, హనుమంతు, చిక్కీరప్ప, రామగిరి సూరీ, శ్రీరాములు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే రాజు

కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

రొళ్ల, జూలై 3(ఆంధ్రజ్యోతి): అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని హొట్టెబెట్ట, కల్లురొప్పం, గుడ్డుగురికి, వన్నప్పపాళ్యం, జీఎన్‌పాళ్యం గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. చేస్తున్న అభివృద్ధిని, చేయబోతున్న కార్యక్రమాలను గ్రామస్థులకు తెలిపారు. అనంతరం ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని అన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. పార్టీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మడకశిర టౌన్(ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీ పరిధిలోని 1, 3వ వార్డుల్లో శుక్రవారం ఉదయం 10 గంటలకు సుపరిపాలనకు తొలిఅడుగు నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొంటారన్నారు.

లేపాక్షి, (ఆంధ్రజ్యోతి): పులమతి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు నాయకులు జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్‌కుమార్, మండల కన్వీనర్ అబి పాల్గొన్నారు.

పెనుకొండ, (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్టీఆర్ కాలనీలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కన్వీనర్ శ్రీరాములుయాదవ్, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, వార్డు ఇన్చార్జ్‌లు రామలింగ, షౌకత్, పాలడుగు చంద్ర, డాక్టర్ రామాంజినేయులు పాల్గొన్నారు.

అమరాపురం, (ఆంధ్రజ్యోతి): హేమావతిలో గురువారం కార్యక్రమం జరిగింది. మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్ పాల్గొన్నారు.

అగళి, (ఆంధ్రజ్యోతి): మధూడి గ్రామంలో కార్యక్రమం జరిగింది. జడ్పీటీసీ ఉమేష్, మండల కన్వీనర్ మధుడి తిప్పేస్వామి, మాజీ మండల కన్వీనర్ కుమారస్వామి, మండల క్లస్టర్ అధ్యక్షులు శివకుమార్ పాల్గొన్నారు.

గుడిబండ, (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మలాపురం గ్రామంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మాజీ సర్పంచ్ జయన్న, నాయకులు ప్రకాశ్, కిష్టప్ప, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి పారకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

ప్రోగ్రెస్ రిపోర్ట్

కొత్తగా ఏర్పడినప్పటికీ అపారమైన వనరులున్న జిల్లా తిరుపతి. కొండమీద కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి వల్ల ప్రపంచవ్యాప్తంగా పేరున్న ప్రాంతం. నిరంతరం దేశం నలువైపుల నుంచీ తరలివచ్చే వీవీఐపీలు.. జిల్లాలో సుదీర్ఘకాలంగా కదలకుండా ఉండిపోయిన సమస్యలు.. సరిగ్గా ఏడాది కిందట తిరుపతి జిల్లా నాల్గవ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్‌కు సవాలు పలుకుతూ స్వాగతం చెప్పాయి. వాటిని ఆయన ఎలా స్వీకరించారు? ప్రజాప్రతినిధులనూ, అధికార యంత్రాంగాన్నీ ఎలా సమన్వయం చేసుకుంటూ సాగుతున్నారు? ఈ ఏడాది కాలంలో తిరుపతి జిల్లాలో జరిగిన అభివృద్ధిపై ప్రోగ్రెస్ రిపోర్ట్....

8వ పేజీలో

వైద్య రంగంలో విప్లవం

- రోగుల వ్యక్తిగత వివరాలు డిజిటల్‌గా నమోదు
- తొలి టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ప్రారంభం



డిజిటల్ నెర్వ్ సెంటర్ వివరాలను తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్

కుప్పం/శాంతిపురం, జులై 3 (ఆంధ్రజ్యోతి): రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంతి సత్యకుమార్‌తో కలిసి గురువారం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించారు. తద్వారా కుప్పంలోని 13 వైద్య ఆరోగ్య కేంద్రాలు అనుసంధానమయ్యాయి. అనంతరం నియోజకవర్గంలోని అన్ని పీహెచ్‌సీల వైద్యులతో చంద్రబాబు వర్చువల్‌గా సంభాషించారు.ఆధునిక టెక్నాలజీని అవసరాలకు అను గుణంగా వినియోగించుకోవాలి. ఆ దిశగా మనం అప్డేట్ కావాలన్నారు. ఇందులో భాగంగానే డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభించామని, వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో చర్చించి ఈ సేవలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. మొదటిదశలో నియోజకవర్గం పూర్తి చేశాక, రెండో దశగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, మూడవ దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలు చేస్తామన్నారు.దీంతోపాటు ఆయుష్మాన్ భారత్, ఎన్టీఆర్ వైద్య సేవలను సమన్వయం చేస్తూ వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ పూర్తి స్థాయిలో విజయవంతమైతే, ప్రపంచానికే నమూనాగా మారుతుందన్నారు.

టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించాలి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వైద్య ఖర్చులు తగ్గించేందుకు నిపుణులు ప్రయత్నించాలని చంద్రబాబు సూచించారు. బడ్జెట్‌లో వైద్య రంగానికి 13 వేల కోట్లు వ్యయమవుతోందని, టెక్నాలజీని వాడుకుంటే ఈ బడ్జెట్ గణనీయంగా తగ్గించవచ్చన్నారు. డేటా లేక్, డేటా కలెక్షన్ ద్వారా రోగులకు అవసరమైన ఔషధాలను, చికిత్సలను తక్కువ ఖర్చుతో అందించవచ్చని చెప్పారు. ప్రివెంట్ హెల్త్, రియల్ టైమ్ మానిటరింగ్ లాంటి అంశాలు పరిశీలించి ఎఫెక్టివ్ వెర్బల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని కూడా మనం నిరంతరం పరిశీలించవచ్చన్నారు. మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా 3 నెలలకోసారి రక్త పరీక్షలు చేసి రోగులకు సమాచారం ఇస్తామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగంలో ప్రజలకు అందించే సేవలను మెరుగుపరిచేలా ఏర్పాటు చేసిన డిజిటల్ నెర్వ్ సెంటర్, ఆయా నియోజకవర్గాల పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించే ప్రక్రియకు ప్రభుత్వం ద్వారా శ్రీకారం చుట్టడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడం హర్షణీయమన్నారు.ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆగస్టు 31 వరకు అరణియార్‌లో చేపల వేట నిషేధం

పిచ్చాటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పిచ్చాటూరులోని అరణియార్ మధ్య తరహా నీటి ప్రాజెక్టులో జూలై 1 నుంచి ఆగస్టు 31 తేదీ వరకు(62) రోజుల పాటు చేపల వేట నిషేధం విధిస్తున్నట్లు తిరుపతి జిల్లా మత్స్యశాఖ అధికారి రాజేష్, ఎఫ్‌డీవో మధుసూదన్‌రావు ప్రకటించారు. ప్రతి ఏటా ఈ రెండు నెలల పాటు చేపలు సంతానోత్పత్తి ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో ఈ నిషేధాన్ని అమలు చేయాలని నిర్ణయించామని వారు వివరించారు. మత్స్యకారులు ఎవరైనా నిషేధాజ్ఞలు ఉల్లంఘించి చేపల వేటకు ప్రయత్నిస్తే వారి లైసెన్సులు రద్దు చేస్తామని మత్స్యశాఖ అధికారులు హెచ్చరించారు. మత్స్యకారులు చేపల వేట నిషేధం అమలుకు సహకరించాలని వారు కోరారు.

ముగిసిన మెగా డీఎస్సీ పరీక్షలు

- 21,340 మందికి హాజరైంది 19,550 మంది
- ఏడు రోజుల్లో ఫైనల్ 'కీ' విడుదల

చిత్తూరు సెంట్రల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు, చెన్నైలోని ఎనిమిది కేంద్రాల్లో జూన్ ఆరో తేదీన ప్రారంభమైన మెగా డీఎస్సీ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1,478 పోస్టుల భర్తీకి రెండు విభాగాలుగా దరఖాస్తులు వచ్చాయి. జనరల్ కేటగిరీలో 1,324, దివ్యాంగుల కేటగిరీలో 149 పోస్టులు కేటాయించారు. మొత్తంగా 26,501 మంది నుంచి 45,221 దరఖాస్తులు వచ్చాయి. సకాలంలో ఫీజు చెల్లించకపోవడం, నమోదులో లోపాలు, అర్హత లేకపోవడం, ఇతరత్రా కారణాలతో 2,701 మంది దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 23,500 మందిలో వివిధ కారణాలతో 21,340 మంది పరీక్షలకు అర్హత సాధించారు. చివరకు 19,550 మంది పరీక్షలు రాశారు. ప్రతి పరీక్ష తర్వాత రెండ్రోజుల్లో 'కీ'ని విడుదల చేశారు. మరో ఏడు రోజుల్లో ఫైనల్ 'కీ' విడుదల కానుంది.

7వేల బంగారు కుటుంబాలు

- తిరుపతిలో గుర్తించామన్న ఎమ్మెల్యే, కమిషనరు
- 2029 నాటికి పేదరికంలేని నగరంగా తిరుపతి



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కమిషనరు తదితరులు

తిరుపతి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తిరుపతి నియోజకవర్గంలో ఏడు వేల బంగారు కుటుంబాలను గుర్తించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనరు మౌర్య తెలిపారు. సేవారంగం బలోపేతంతోనే తిరుపతి సమగ్ర అభివృద్ధి సాధిస్తుందన్నారు. తిరుపతి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ చైర్మన్ అయిన ఎమ్మెల్యే ఆరణి ఆధ్వర్యాన గురువారం కార్పొరేషన్ సమావేశమందిరంలో సమావేశం జరిగింది. 2047నాటికి నియోజకవర్గం ఎలా.. ఏయే రంగాల్లో అభివృద్ధి జరుగుతుందనే అంచనాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వార్డు కార్యదర్శులు వివరించారు. 2029 నాటికి 10 మార్గదర్శకాల అమలుతో తిరుపతి అభివృద్ధిలో కీలక మైలురాయిని చేరుకోవడం సాధ్యమని కమిటీ వైస్ చైర్మన్, కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న కమిషనరు ఎన్.మౌర్య తెలిపారు. జీరో పావర్టీని సాధించడం కోసం పీ4 విధానాన్ని అమలు చేయడంలో మార్గదర్శులే కీలకమని చెప్పారు. సమావేశానికి హాజరైన బంగారు కుటుంబాల వారి ఆవేదనను మార్గదర్శకులు విని తమ వంతు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. 'స్వర్ణాంధ్ర 2047 సాధనకు తిరుపతి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ తయారు చేశాం. టూరిజం అభివృద్ధితో నియోజకవర్గం అభివృద్ధి ముడిపడి ఉంది. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తిరుపతిని మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉంది. విశాఖపట్నం, విజయవాడలకు దీటుగా తిరుపతిని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కట్టుబడి ఉన్నారు. తిరుపతిలో నూతన రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో పాటు త్వరలో ఇంటిగ్రేటెడ్ బస్టాండ్ నిర్మాణం పనులకు టెండర్లు పిలవనున్నారు. తిరుపతిలో ఐటీ సెక్టార్ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనేది నా ఆకాంక్ష' అని ఎమ్మెల్యే ఆరణి వివరించారు. రేణిగుంట- చంద్రగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చినట్లు కమిషనర్ మౌర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అదనపు కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్ఈ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డీఈలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

'తొలి అడుగు'లో అపశ్రుతి

- షామియానా కడుతూ విద్యుదాఘాతానికి గురై టీడీపీ కార్యకర్త మృతి

మునీశ్వర్ (ఫైల్ ఫొటో)

నాయుడుపేట టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట పట్టణం చంద్రబాబుకాలనీలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. గురువారం ఉదయం 8 గంటలకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించేందుకు టీడీపీ నాయకులు నిర్ణయించారు. ఈ క్రమంలో 7 గంటల సయమంలో చంద్రబాబుకాలనీలో షామియాలు వేస్తుండగా 33 కేవీ విద్యుత్తు తీగకు ఇనుప పోల్ తగలడంతో టీడీపీ కార్యకర్త మునీశ్వర్ (50) మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే కార్యక్రమాలను రద్దు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కుటుంబసభ్యులకు అండగా నిలబడతామని తెలిపారు. మృతుడి భార్య లలితకు రూ.50 వేల ఆర్థికసాయం చేశారు. కుమార్తెలకు ఉద్యోగావకాశాలను కల్పించే ఏర్పాట్లను చేస్తామన్నారు. చంద్రబాబుకాలనీలో కొంత కాలంగా 33 కేవీ లైను కిందకు వాలి ఉండటంతో తాము పలు పర్యాయాలు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని ఆరోపిస్తున్నారు.

కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్య

- అత్తింటివారే చంపేశారంటూ మృతురాలి బంధువుల ధర్నా

ఆత్మహత్య చేసుకున్న శిల్ప

తడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ యువతి ఆత్మహత్య చేసుకోగా.. అత్తింటి వారే చంపేశారంటూ మృతురాలి బంధువులు ధర్నాకు దిగారు. వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా కుప్పానికి చెందిన శిల్ప (25)కు, తడ మండలం అక్కంపేటకు చెందిన కాటయ్యతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇరువురు సంతానం. కొంత కాలంగా కుటుంబంలో కలతలురేగి గొడవలకు దారితీశాయి. ఇరు కుటుంబాల పెద్దల చర్చలతో రాజీ ఏర్పడింది. ఈ క్రమంలో బుధవారం రాత్రి మరోసారి గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన ఆమె రాత్రి గదిలోకివెళ్లి చీరతో ఉరేసుకుంది. గురువారం ఉదయం గుర్తించిన భర్త, అత్తమామలు భయపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. స్థానికుల సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. అక్కంపేటకు చేరుకున్న శిల్ప పుట్టింటి వారు ఆమె చావుకు భర్త, అత్తమామలే కారణమంటూ ధర్నాకు దిగారు. పోలీసులు వారిని సముదాయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భర్త కాటయ్యను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'తిరుపతి' తొక్కిసలాటపై 200 పేజీలతో నివేదిక?

- కలెక్టరేట్‌లో తుది కసరత్తు

కలెక్టరేట్‌లోని తన చాంబరుకు వెళుతున్న జస్టిస్ సత్యనారాయణ మూర్తి

తిరుపతి(కలెక్టరేట్), జూలై 3 (ఆంధ్రజ్యోతి): 'తిరుపతి' తొక్కిసలాట ఘటనపై న్యాయవిచారణ గడువు ఈ నెలతో ముగియనుంది. ఈ క్రమంలో 200 పేజీలతో తుది నివేదికను ఏకసభ్య న్యాయకమిషన్ చైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు గురువారం ఆయన తిరుపతి కలెక్టరేట్‌లోని తన చాంబరులో నివేదిక కసరత్తులో నిమగ్నమైనట్లు సమాచారం. తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వారదర్శనం టోకెన్ల కేటాయింపులో భాగంగా జనవరి 8న తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతిపార్కులో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా, 44మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో నిజనిర్ధారణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య న్యాయకమిషన్ చైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి పలు విడతలుగా విచారించారు. న్యాయవిచారణ తుది దశకు వచ్చింది. ఈ నేపథ్యంలో జస్టిస్ సత్యనారాయణమూర్తి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారమంతా విచారణకు సంబంధించి.. భవిష్యత్తులో టీటీడీ ఆలయాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై నివేదిక రూపకల్పనకు కసరత్తు చేసినట్లు సమాచారం. పద్మావతి పార్కు వద్ద తొక్కిసలాట ఘటన గురించి కీలకమైన వీడియోలు కూడా కమిషన్‌కు అందినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే, ఈ ఘటనలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న ఇద్దరు అధికారులు.. కలెక్టరేట్‌లోని జస్టిస్ సత్యనారాయణమూర్తి చాంబర్ వద్దకు గురువారం మధ్యాహ్నం రాగా వీరిని కలవడానికి ఆయన ఇష్టపడలేదు. అక్కడి సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారిద్దరూ వెళ్లిపోయారు. శనివారం శ్రీవారిని దర్శించుకుని జస్టిస్ సత్యనారాయణమూర్తి విజయవాడకు తిరుగు పయనం కానున్నట్లు సమాచారం. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారని తెలిసింది.

ఉప్మాలో జెర్రి

- ముగ్గురు విద్యార్థినులకు అస్వస్థత
- వార్డెన్, అటెండర్ సస్పెన్షన్

వార్డెన్, సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి పట్టణంలోని బీసీ బాలికల వసతిగృహంలో ఉప్మాలో జెర్రి రావడంతో ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వివరాలిలా ఉన్నాయి. గురువారం ఉదయం 65మంది విద్యార్థినులతో పాటు వార్డెన్ శ్రీలక్ష్మి కూడా ఉప్మా తిన్నారు. పిల్లలు విద్యాసంస్థలకు వెళ్లారు. తొట్టంబేడు బాలికల జూనియర్ కళాశాలలో ప్రార్థన సమయంలో ఫస్టియర్ విద్యార్థిని యోషిని కళ్లు తిరిగి పడిపోయింది. ఉప్మాలో జెర్రీ కనిపించిందని, దీంతో వాంతుల లక్షణాలతో కళ్లు తిరిగాయని చెప్పింది. తామూ అదే ఉప్మా తినడంవల్ల కడుపు నొప్పిగా ఉందని కుమారి, జ్యోత్స్న ప్రిన్సిపాల్‌కు చెప్పడంతో ముగ్గురినీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి వీరిని పరామర్శించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆస్పత్రికి చేరుకుని కలుషిత ఆహారంపై వార్డెన్ శ్రీలక్ష్మి, విద్యార్థినులతో మాట్లాడారు. ఆస్పత్రికి వచ్చేసమయంలో ఒకసారి యోషిని వాంతి చేసుకున్నట్లుగా విద్యార్థులు చెప్పారని ఆస్పత్రి సూపరింటెండెంట్ మణి తెలిపారు. సాయంత్రం డిశ్చార్జి చేస్తామన్నారు. కలెక్టర్, అధికారులకు ఎమ్మెల్యే ఫోనుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. హాస్టల్ పైకప్పు పెంకుల నుంచి జర్రి పడి ఉండొచ్చని వంట సిబ్బంది అధికారులకు తెలిపారు. వార్డెన్ శ్రీలక్ష్మిని సస్పెండ్ చేయగా, అటెండర్ అంకమ్మను తాత్కాలికంగా విధుల నుంచి తప్పించారు. ఇన్‌ఛార్జి వార్డెన్‌గా విజయను నియమించారు. విద్యార్థినులను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దామోదర్‌రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి వినుత పరామర్శించారు.

ఆంధ్రజ్యోతి

ఉద్యోగ అవకాశం

ఆంధ్రజ్యోతి తిరుపతి యూనిట్ నందు పనిచేయుటకు

డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్ కావలెను.

ఇతర పత్రికలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

అర్హత : ఇంటర్మీడియట్

Salary: అనుభవాన్ని బట్టి నిర్ణయించబడును.

ఆసక్తి కల్గిన అభ్యర్థులు క్రింద తెలిపిన అడ్రస్సును సంప్రదించగలరు.

Interview Date: 5-7-2025

ఉ॥10గం॥ నుండి మ॥ 2 గం॥ వరకు

సంప్రదించవలసిన చిరునామా :

ఆంధ్రజ్యోతి ఆఫీసు, తిరుచానూరు బైపాస్‌రోడ్, తూకివాకం, టయోటా షోరూం దగ్గర, తిరుపతి- 517 520,

సెల్ : 99854 11592.

డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న సీఐ సుదర్శన ప్రసాద్

పాకాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ విక్రయాలకు పాల్పడినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని సీఐ సుదర్శనప్రసాద్ హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైం, శక్తి యాప్, సోషల్ మీడియా తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగించి సైబర్ నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ప్రిన్సిపాల్ రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మాశిలామణి అధ్యాపకులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్‌లో ఈగల్ క్లబ్ ఏర్పాటు

పాకాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మొగరాల జడ్పీ హైస్కూల్‌లో ఈగల్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ క్లబ్ సమన్వయ కర్త వి.వెంకటసిద్దులు ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ జరిగింది. సిగరెట్, బీడీ , హన్స్, సిగార్, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు, గంజాయి వాడకంతో తలెత్తే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుల్తాన్, నీరజ, ప్రమోదిని, రామమూర్తి, విమల విక్టోరియా, ఆదికేశవులు నాయుడు, బాబునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై ప్రత్యక్ష భగవానుడు

తిరుచానూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): తిరుచానూరులో కొలువై ఉన్న సూర్యనారాయణ స్వామి గురువారం బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రం హస్త పురస్కరించుకుని విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. మూలమూర్తికి సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామి బంగారు తిరుచ్చిపై మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఆలయ అధికారులు డిప్యూటీ ఈవో హరీంధర్‌నాథ్, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, చలపతి, సుబ్బరాయుడు, సుభాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని సందర్శించిన డీఎంహెచ్‌వో

సూచనలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ బాలకృష్ణనాయక్

చంద్రగిరి, జూలై 3(ఆంధ్ర జ్యోతి): స్థానిక ఇందిరమ్మ కాలనీలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ బాలకృష్ణనాయక్ సందర్శించారు. డాక్టర్లు కుసుమ, శిరీషలు శిబిరంలో సేవలు అందించారు. ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేశారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే పాటించాలన్నారు. దోమ తెరలు వాడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించి, వేడి ఆహారం తీసుకోవాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సెల్వియా, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూపకుమార్ వైద్య సిబ్బంది శివయ్య, ఈశ్వరయ్య, రామాంజనేయరెడ్డి, ఖి.వెంకటమ్మ వాసుదేవ, శ్యామల గంగయ్య ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడి ఆరోపణలు దారుణం

●అంబేడ్కర్ విగ్రహం ఎదుట దళితుల నిరసన

చంద్రగిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆలయ నిర్మాణ విరాళాలకు సంబంధించి ఎలాంటి సంబంధం లేని డీసీఎంఎస్ ఛైర్మన్ సుబ్రమణ్యంనాయుడిపై వైసీపీ ఎస్సీ సెల్ నాయకుడు అజయ్ అసత్య ఆరోపణలు చేయడం దారుణమని పనపాకం పంచాయతీ దళితులు, నాయకులు ఖండించారు. గురువారం వారు టవర్ క్లాక్ వద్ద అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా దళితులు మాట్లాడుతూ విరాళాల నగదు అడిగనందుకు తమపె దాడి చేయడమే కాకుండా వివాదానికి రాజకీయ రంగు పులమడం తగదన్నాన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ దాడులు చేయిస్తున్నారంటూ అనుకూల పత్రికల్లో వైసీపీ నాయకుడు రాయించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్రామంలో మాతమ్మ జాతర చేయాలని గ్రామస్థులు నిర్ణయిసే వైసీపీ నాయకులు అడ్డుకోవడమేంటన్నారు. వివాదంపై దళిత సంఘాలతో విచారణ జరిపి, అజయ్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

మామిడిచెట్ల మాటున ఇసుక డంప్

తిరుపతిరూరల్, జూలై3(ఆంధ్రజ్యోతి): పైడిపల్లె పంచాయతీలోని ఓరియంటల్ వెంచర్‌లో మామిడిచెట్ల మాటున ఇసుకను గుట్టలుగా డంప్ చేస్తున్నారు. సమీపంలోని స్వర్ణముఖి నది, వాగుల్లోంచి అనధికారికంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలించి గ్రామశివారులో మామిడిచెట్ల మధ్యలో నిల్వ చేశారు. అక్కడ్నుంచి అమ్మకాలు, బయట ప్రాంతాలకు తరలించడం ద్వారా సొమ్ము చేసుకుంటున్నారని తెలిసింది. స్వర్ణముఖి నది ఆనుకుని ఉన్న పలు గ్రామాల్లో ఇసుక డంపులు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు తెలియనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

తిరుపతి కార్పొరేషన్ సేవలకు ప్రత్యేకత

●హర్యానా సదస్సులో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ

ఓంబిర్లా, నయం సింగ్‌లకు శ్రీవారి ప్రసాదాలు అందజేస్తున్న మునికృష్ణ

తిరుపతి, జూలై3(ఆంధ్రజ్యోతి) : తిరుపతిలో నివసించే సుమారు 5లక్షల మంది పౌరులకే కాకుండా ప్రతిరోజూ లక్షకు పైగా వచ్చే యాత్రికులు, పర్యాటకులు, సందర్శకులకు సేవలందిస్తూ దేశంలోనే తిరుపతి నగరపాలక సంస్థ ప్రత్యేకత సంతరించుకుందని డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ అన్నారు. హర్యానాలోని గురుగ్రామ్‌లో సోమవారం ప్రారంభమైన జాతీయ సదస్సుకు తిరుపతి జిల్లా నుంచి ఆయన్ను ప్రభుత్వం నామినేట్ చేసిన విషయం తెలిసిందే. సదస్సుకు హాజరైన ఆయన కేంద్ర ప్రభుత్వ నిధులు తిరుపతి వంటి పుణ్యక్షేత్రానికి అవసరమని చెప్పారు. 'రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, దేశ నిర్మాణంలో పట్టణ, స్థానిక సంస్థల పాత్ర' అంశంపై రెండు రోజుల పాటు సదస్సు ఉంది. తొలి రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా ముఖ్యమంత్రి నయం సింగ్‌ను ఈ సందర్భంగా మునికృష్ణ కలిసి శ్రీవారి ప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఆయన వెంట టీడీపీ నేత పాటకం వెంకటేష్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో కాంట్రాక్ట్ ఉద్యోగికి గాయాలు

పాకాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో కాంట్రాక్ట్ ఉద్యోగి గాయపడ్డారు. గుడార్లబండ సమీపంలోని గొల్లవానివంక వద్ద గురువారం కాంట్రాక్ట్ ఉద్యోగి భాస్కర్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఫీజు వేయడానికి ఎల్‌సీ తీసుకున్నాడు. ఇదే సమయంలో మరో ఉద్యోగి ఎల్‌సీ విషయం తెలియక ఆన్ చేయడంతో భాస్కర్ విద్యుత్ షాక్‌తో కిందపడ్డాడు. కుడివైపు మోకాలుకు తీవ్రగాయాలయ్యాయి. మోచేయి కాలిపోయింది. తిరుపతిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఉద్యోగుల మధ్య సమన్వయలోపంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ

మెడికల్ షాపులో తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రూత్

చంద్రగిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): మెడికల్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయిస్తే కఠిన చర్యలతో పాటు మూడు నెలల పాటు షాపు సీజ్ చేస్తామని తిరుపతి రూరల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రూత్ హెచ్చరించారు. గురువారం చంద్రగిరిలో పలు మెడికల్ షాపులను ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడికల్ షాపుల్లో మత్తు మందులు, బీడీ సిరంజన్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత కలిగిన వైద్యులు సిఫార్సు చేస్తేనే మందులు ఇవ్వాలన్నారు. కచ్చితంగా ఫార్మాశిస్టు పర్యవేక్షణలోనే విక్రయించాలన్నారు. బిల్లులు లేని మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

పేదల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం

కమ్మపల్లిలో మహిళకు కరపత్రమిస్తున్న టీడీపీ నాయకులు

రామచంద్రాపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పేదల అభ్యున్నతే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తుందని ఆపార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిన్నబాబు అన్నారు. కమ్మపల్లిలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. నాయకులు ఇంటింటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, సురేంద్రనాయుడు, హరిప్రసాద్, నీలకంఠచౌదరి, మునిరామిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎర్రావారిపాలెం: సుపరిపాలనలో ఏడాది కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు నెరబైలు పాత తురకపల్లెలో ఇంటింటికీ తిరిగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. పార్టీ నాయకులు దేశిరెడ్డి రఘునాథ, కేశవులు నాయుడు, మేడా శ్రీనాథ్, చలపతి, అత్తర్ భాషా, చోటా సాహెబ్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ఉపాధి పనులను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

భాకరాపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): చిన్నగొట్టిగల్లు మండలంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువంశీ పరిశీలించారు. గురువారం తొలుత ఆయన తిప్పిరెడ్డిగారిపల్లె గ్రామ సమాఖ్య సభ్యులతో సమావేశమయ్యారు. సంఘాల నిర్వహణ, రుణాల పంపిణీ, చెల్లింపు విధానం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించి, మామిడి మొక్కల పెంపకం, నీటి తొట్టెల నిర్మాణాలు, కంపోస్టు పిట్లు, ఫారం పాండ్స్ గురించి ఆరా తీశారు. ఎంపీడీవో గిడ్డయ్య, ఏపీఎం స్వర్ణలత, ఏపీవో భార్గవి, ఉపాధి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగల స్వాధీనం

ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న సిబ్బంది

భాకరాపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు భాకరాపేట ఫారెస్టు రేంజర్ వెంకటరమణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం రాత్రి గుండాల కాలువ, పిల్ల కాలువ, కల్యాణి డ్యాం పరిసరాల్లో ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో తమ సిబ్బంది గాలించారన్నారు. గురువారం తెల్లవారుజామున తెల్లమరాలు ప్రాంతంలో ఎర్రచందనం దొంగలను కారులోకి లోడ్ చేస్తున్న స్మగ్లర్లు తమ సిబ్బందిని చూసి చీకటిలో పారిపోయారన్నారు. ఫారెస్ట్ సిబ్బంది వాహనాన్ని పరిశీలించగా 130 కిలోల బరువున్న 9 ఎర్రచందనం దుంగలున్నాయన్నారు. కారు సహా దుంగలిన స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ సుమారు రూ.7 లక్షలు ఉంటుందన్నారు.

నరికిన మామిడితోటల పరిశీలన

రామచంద్రాపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): దిక్కుతోచక.. నష్టాలు భరించలేక వందలెకరాల్లో మామిడిచెట్లు నరికివేత అనే శీర్షిక ఆంధ్రజ్యోతి వెలువడిన కథనానికి జిల్లా ఉద్యాన శాఖాధికారులు స్పందించారు. గంగిరెడ్డిపల్లి, కమ్మకండ్రిగ, పీవీపురం, అనుపల్లి గ్రామాల్లో నరికేస్తున్న మామిడిచెట్లను వీరు పరిశీలించారు. మామిడిచెట్లను నరికేస్తే పెంచడానికి మరో పదేళ్ల పడుతుందని.. ఏడాదిలో లాభాలు వచ్చే అవకాశం ఉటుందని రైతులకు నచ్చచెబుతున్నారు. మామిడి తోట స్థానంలో పామాయిల్, డ్రాగన్‌ఫ్రూట్స్ లాంటి పంటలు సాగుచేస్తే వందశాతం సబ్సిడీ ఇస్తామని భరోసా ఇస్తున్నారు. కాగా నరికిన మామిడితోటలను సీపీఐ నాయకులు కూడా పరిశీలించారు. ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడం వల్లే రైతులు నష్టపోయారని వారు విమర్శించారు. ప్రభుత్వం వెంటనే మామిడిబోర్డును ఏర్పాటు చేయాలన్నారు.

ప్రకృతి సాగులో నవధాన్య సిరులు

పీఎండీఎస్ విధానంపై విస్తృత ప్రచారం

రూరల్ మండలంలో నవధాన్య పంట, పచ్చిగడ్డిని తింటున్న ఆవులు

తిరుపతి రూరల్, జూలై3(ఆంధ్రజ్యోతి): నేలని సారవంతంగా ఉంచుతూజీవవైవిధ్యాన్ని మరింతగా పెంచడంలో ప్రీ మూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్)విధానం కీలక భూమిక పోషిస్తోందని ప్రకృతి వ్యవసాయ రంగ నిపుణులు చెబుతున్నారు. తిరుపతి రూరల్ మండలంలో ఈ విధానం గురించి విస్తృత ప్రచారం చేస్తున్నారు. రబీ తర్వాత పలు వైవిధ్యభరిత విత్తనాలను ఎండునేలపై చల్లితే నవధాన్య పంటలు పెరిగి భూమి వేసవితాపానికి, నేలకోతకు గురికాకుండా కాపాడుకోవచ్చు. దీనివల్ల భూమి సారవంతంగా మారడంతోపాటు నవధాన్యాల పంటలు పశువులకు సమతుల్య పోషకాహారంగా ఉపకరిస్తాయి. భూమిలోపల నిద్రావస్థలో ఉన్న పలు రకాల సూక్ష్మజీవులు మేల్కొని చైతన్యం చెందుతాయి. ఆధునిక ప్రకృతి సాగును రైతులు పీఎండీఎస్ విధానంతోనే ప్రారంభించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. పీఎండీఎస్ కిట్లతో దాదాపు 30-40రకాల విత్తన రకాలు ఉంటాయి. జనుము, జీలుగ, పిల్లిపెసర, సజ్జ, జొన్న, ఏకదళ, ద్విదళబీజ విత్తనాలు, సుగంధద్రవ్య వంటి విత్తనాలను రైతులు రబీ పంటల కోతల తర్వాత వెదజల్లాలి. పంటపెరిగిన తర్వాత వీటి వేర్లు భూమిలోపలికి వెళ్లి స్రవాలను విడుదల చేస్తాయి. ఇవి మంచి పోషకాలను తిరిగి మొక్కకు అందిస్తాయి.

రైతులకు బహుళ ప్రయోజనకరం

నవధాన్యాల విత్తనాలు ఎండిన నేలలో చల్లితే సేంద్రీయ కర్బనశాతం, జీవవైవిధ్యం పెరుగుతుంది. వివిధ పంటల వేర్లు భూమిలో వివిధ సూక్ష్మజీవులను ఆశ్రయించడం ద్వారా ప్రధానపంటలకు కావాల్సిన పోషకాలు లభిస్తాయి. చీడ, పీడలను తట్టుకునే శక్తి, నేలలో నీటినిల్వ సామర్థ్యం పెరుగుతుంది. అలాగే నేలగుల్లబారి వానపాములు వృద్ధి చెందుతాయి. పశువులకు పోషకార మేత ఉపయోగపడుతాయి.

-షణ్ముగం, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్

బాలాజీనగర్‌లో స్థానికేతరులపై పోలీసుల నిఘా

పోలీసుల అదుపులో గుర్తింపు కార్డులు లేని స్థానికేతరులు

బాలాజీనగర్ ఈస్ట్‌లో పరిశీలిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

తిరుమల, జూలై3(ఆంధ్రజ్యోతి): తిరుమల బాలాజీనగర్‌ను పోలీసులు గురువారం జల్లెడ పట్టారు. ఉగ్రదాడుల నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు తిరుమల వన్‌టౌన్, టూటౌన్ పోలీసులు, విజిలెన్స్, బాంబ్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది బృందాలుగా తిరుమలలో నిత్యం తనిఖీలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో తాజాగా బాలాజీనగర్‌లో ఇతర రాష్ట్రాలకు చెందిన కొందరు నివసిస్తున్నట్టు గుర్తించారు. తిరుమలలో హోటళ్ల నిర్వాహకులు బాలాజీనగర్‌లోని ఇళ్లను అద్దెకు పొంది పనుల కోసం వచ్చిన వారికి ఆశ్రయం కల్పిస్తున్నట్టు తేలింది. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, బిహార్ నుంచి వచ్చిన వారు ఇందులో అధికంగా ఉన్నట్టు గుర్తించారు. కొందరి వద్ద గుర్తింపు కార్డులు లేకపోవడంతో ఇళ్లకు వెళ్లి తనిఖీ చేశారు. వేలిముద్రలు తీసుకుని నేరచరిత్రను పరిశీలించారు. ముగ్గురిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నట్లు టూటౌన్ సీఐ శ్రీరాముడు మీడియాకు తెలిపారు. కాగా తిరుమలకు అడవి ద్వారా ఎన్ని మార్గాలున్నాయనే అంశంపై జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు స్థానిక పోలీసులతో కలిసి పరిశీలించారు. బాలాజీనగర్ ఈస్ట్‌ప్రాంతానికి గురువారం సాయంత్రం చేరుకున్న ఆయన ఎలాంటి తనిఖీలు లేకుండా తిరుమల కొండకు చేరుకునే మార్గాలేమైనా ఉన్నాయా అనే అంశంపై ఆరా తీశారు. అనంతరం రద్దీ ప్రాంతాలను పరిశీలించారు.

ఇంటింటికీ తిరుగుతూ..ప్రగతి వివరిస్తూ..

మహిళకు కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే నాని

తిరుపతి అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): తిరుమలనగర్ పంచాయతీలో పెండింగ్ పనులు త్వరలో పూర్తిచేస్తామని ఎమ్మెల్యే నాని తెలిపారు. గురువారం ఉదయం ఆయన సుపరిపాలకు తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా జయశంకర్‌కాలనీలో ఇంటింటికీ తిరిగారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. వారి సమస్యలు, గత వైసీపీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వ్యత్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు. గతంలో రాత్రిపూట బయటవెళ్లాలంటే భయపడే వాళ్లమని, ఇప్పుడు దర్జాగా వెళ్లి వస్తున్నామని పలువురు ప్రజలు తెలియజేశారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని వివరించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న కొందరు టీడీపీ నాయకులను పరామర్శించారు. మధ్యాహ్నం పంచాయతీ కార్యాలయంలో భోజనం చేశాక వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. రాత్రి 8గంటలకు ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. దాదాపు ఇళ్లను సందర్శించారు. కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, ఈశ్వరయ్య, పెరుగు భాస్కర్‌రెడ్డి, గోపీనాథ్, గోవిందరాజులు, మహేశ్వరి, చంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు

వైభవంగా కల్యాణ వెంకన్న పార్వేట ఉత్సవం

వేడుకలో భాగంగా బల్లెం విసురుతున్న అర్చకులు

చంద్రగిరి, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామివారి పార్వేట ఉత్సవం గురువారం శ్రీవారిమెట్టు సమీపంలో వైభవంగా జరిగింది. ఆలయ సాక్షాత్కార వైభవోత్సవాలు ముగిసిన మర్నాడు ఈ వేడుక నిర్వహించడం ఆనవాయితీ. ఈక్రమంలో ఉదయం 11 గంటలకు ఆలయ నుంచి శ్రీవారి ఉత్సవమూర్తిని ఊరేగింపుగా శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి తీసుకువచ్చారు. అక్కడ క్షేమతలిగ నివేదన చేశాక పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బల్లెం ప్రయోగించే ఘట్టాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకొచ్చారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల భక్తి సంకీర్తనలు అలరించాయి. ఆలయ ప్రత్యేక డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు రమేష్‌కుమార్, రాజ్‌కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా ఐసీఎస్ఐ స్నాతకోత్సవం

స్నాతకోత్సవ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు - ప్రసంగిస్తున్న పద్మావతి వర్సిటీ వీసీ ఉమ

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ (ఐసీఎస్ఐ) స్నాతకోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలోని ఆడిటోరియంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కంపెనీ సెక్రటరీస్ (సీఎస్) కోర్సు పూర్తి చేసిన 263 మందికి డిగ్రీ పట్టాలు అందజేశారు. పద్మావతి వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధిలో సీఎస్‌ల పాత్ర కీలకమన్నారు. పారిశ్రామికాభివృద్ధితో దేశాభివృద్ధి ముడిపడి ఉందన్నారు. ఐసీఎస్ఐ ఉపాధ్యక్షుడు పవన్ జి.చందక్ మాట్లాడుతూ డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులను అభినందించారు. వృత్తిపరంగా ఉన్నత అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసీఎస్ఐ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారుల తనిఖీలు

తిరుపతి(నేరవిభాగం), జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు హోటళ్లలో ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారులు గురువారం తనిఖీలు చేశారు. జిల్లా అధికారి మద్దిలేటి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లు, తోపుడుబండ్లను తనిఖీ చేశారు. బస్టాండులోని కొన్ని హోటళ్లలో తినుబండారాల్లో మోతాదుకంటే ఎక్కువగా రంగులు కలుపుతుండడం గమనించి వాటిని పారబోశారు. పాచిపోయిన గోబీ న్యూడుల్స్ యాత్రికులకు వడ్డిస్తున్న 10 హోటళ్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. పునరావృతమైతే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ఇంటర్ ప్రవేశాల గడువు 31 వరకు పొడిగింపు

తిరుపతి(విద్య), జూలై 3(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ప్రవేశాలకు గడువును పొడిగించినట్టు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి (డీఐఈఓ) జి.రాజశేఖర్‌రెడ్డి గురువారం తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు గత నెల 30వ తేదీతో గడువు ముగిసిందని పేర్కొన్నారు. ఇంకా వినతులు వస్తుండడంతో ఈనెల 31వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు తెలిపారు.

తిరుపతి ట్రాఫిక్ సీఐగా సుబ్బరామిరెడ్డి

తిరుపతి(నేరవిభాగం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డిని తిరుపతి ట్రాఫిక్ సీఐగా బదిలీ చేస్తూ అనంతపురం డీఐజీ షిమోషీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పోలీసుశాఖలో పరిపాలనా సౌలభ్యం మేరకు ఆయన్నుబదిలీ చేసినట్లు సమాచారం. అయితే చంద్రగిరి సీఐగా ఎవ్వరినీ నియమించలేదు. ఈ స్థానంలో భాకరాపేట సీఐ ఇమ్రాన్ బాషాను ఇన్‌చార్జిగా నియమించారు.

శాస్త్రోక్తంగా ప్రత్యంగిరా హోమం

రామచంద్రాపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): శక్తి పీఠంలో వారాహిదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యంగిరా హోమం నిర్వహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమంజనం నిర్వహించి శ్వేత వారాహి దేవిని ప్రత్యేకంగా అలంకరించారు. గ్రీన్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ వారాహిదేవికి పట్టువస్త్రాలను సమర్పించారు. వీరికి పీఠం నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.

గత ప్రభుత్వంలో టీటీడీలో అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి : ఎంపీ లక్ష్మణ్

సామంచి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జల్లి మధుసూదన్, కోలా ఆనంద్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రబాబు యాదవ్‌లు కలిసి పట్టువస్త్రంతో సత్కరించారు.

తిరుమల, జూలై3(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు చేసి, ఆ పాపులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు లేఖ రాయనున్నట్టు బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. తన పుట్టిన రోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని గురువారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. గత టీటీడీ బోర్డు పవిత్రమైన శ్రీవారి ఆలయాన్ని అవినీతిమయం చేయడంపై భక్తులు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆయుర్వేద మందుల తయారీ కోసం 2022లో దాదాపు రూ.3.90 కోట్ల వ్యయంతో నాశిరకం యంత్రాలు కొనుగోలు చేశారని, కనీసం అవి ఉపయోగంలోకి రాలేదన్నారు. పరకామణి, ఆయుర్వేద ఫార్మశీ, లడ్డూ కల్తీ.. చివరికి అన్నప్రసాదాన్ని కూడా నాశిరకంగా అందించారన్నారు. 'ఇప్పటికే గత పాలకులను దేవుడు కఠినంగా శిక్షిస్తున్నాడు.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని కోరుకుంటున్నాను' అని లక్ష్మణ్ తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా లక్ష్మణ్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు

ఎస్వీయూ సీప్ స్టడీస్ డైరెక్టర్‌గా రమేష్ బాబు

బాధ్యతలు స్వీకరిస్తున్న రమేష్‌బాబు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎస్వీయూ సౌత్ ఈస్ట్ ఏషియన్ అండ్ పసిఫిక్ స్టడీస్ (సీప్) డైరెక్టర్‌గా ఊకా రమేష్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. రమేష్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సీప్ స్టడీస్ అధ్యాపకులు ప్రయాగ, విజయకుమార్‌రెడ్డి, పద్మజ, తిమ్మప్ప అభినందించారు.

పద్మావతి వర్సిటీ పరీక్షల డీన్‌గా అనురాధ

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 3 (ఆంధ్రజ్యోతి): పద్మావతి మహిళా యూనివర్సిటీ పరీక్షల డీన్‌గా ప్రొఫెసర్ అనురాధ నియమితులయ్యారు. సోషల్ వర్క్ విభాగానికి చెందిన ఈమె గురువారం బాధ్యతలు స్వీకరించారు. రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. 30 ఏళ్లకు పైగా బోధన, పరిశోధన అనుభవమున్న ఆమె 50 పరిశోధనా వ్యాసాలు, 4 పుస్తకాలు రాశారు. 13 జాతీయ సదస్సులు, 5 రీసెర్చ్ ప్రాజెక్టులు నిర్వహించారు. ఆమె పర్యవేక్షణలో 4 పీహెచ్‌డీలు, ఒక ఎంఫిల్ పూర్తయ్యాయి.

ఆయుర్వేద విజ్ఞానంపై అవగాహన ఒప్పందం

వేద వర్సిటీ-ఇండియన్ మెడికల్ హెరిటేజ్ మధ్య అంగీకారం

ఒప్పంద పత్రాలతో ఇరు సంస్థల ప్రతినిధులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆయుర్వేద విజ్ఞాన రంగంలో సంయుక్త కార్యచరణకు శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ (హైదరాబాదు) మధ్య అంగీకారం కుదిరింది. దీనికి సంబంధించిన ఒప్పంద పత్రాలపై ఇరు సంస్థల ప్రతినిధులు గురువారం సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఆయుర్వేద విజ్ఞాన రంగంపై పరిశోధనలు సంయుక్తంగా చేపట్టనున్నట్టు వేద వర్సిటీ వీసీ ప్రొఫెసర్ రాణిసదాశివమూర్తి, ఇండియన్ మెడికల్ హెరిటేజ్ సంస్థ జేడీ పెంచలప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ భాస్కరుడు పాల్గొన్నారు.

నడి రోడ్డుపైనే పార్కింగ్

● ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

తిరుపతి(నేరవిభాగం), జూలై 3(ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రైవేటు వాహనాల డ్రైవర్ల తీరుతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తోంది. నిబంధనలకు పాతరేస్తూ ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ముఖ్యంగా కులశేఖర్ అళ్వార్ రోడ్డు లారీలు, జీపులకు స్టాండ్‌గా మారిపోయింది. వివిధ ప్రాంతాల నుంచి లారీల్లో వాటర్ క్యాన్‌లు తీసుకొచ్చి అన్‌లోడ్ చేస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా నిలబెట్టి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే దాడికి దిగుతున్నారు. బస్టాండు, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లోనూ ఆటోలు, ట్యాక్సీలు, జీపులు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండడంతో వచ్చిపోయే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ట్రాఫిక్ పోలీసులు దీనిపై దృష్టి సారించాల్సి ఉంది.

ఆ ట్రాన్స్‌ఫార్మర్ తుప్పు పట్టలేదు : ఈఈ

తిరుపతి(ఆటోనగర్), జూలై3(ఆంధ్రజ్యోతి): తిరుపతి విద్యుత్ టౌన్ డివిజన్ మంగళం రూరల్ సెక్షన్ పరిధిలోని సప్తగిరి కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు తుప్పు పట్టలేదని, లో ఓల్టేజ్ సమస్య లేదని డివిజన్ ఈఈ వి.చంద్రశేఖరరావు వివరించారు. వర్షాలకు, ఎండకు పెయింట్ పోయిందని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు తుప్పు వదిలేనా అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తపై ఆ ప్రాంత ఏఈ టి.మోహన్‌ను విచారించగా ఆ కాలనీలో 63 కేవీఏ విద్యుత్ నియంత్రిక ఏర్పాటు చేసి ఉందని, ఇంకనూ 20కేవీఏ వినియోగించుకునే అవకాశముందని, లో ఓల్టేజ్ సమస్య లేదని చెప్పారని ఈఈ వివరించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 21 మందికి జరిమానా

తిరుపతి(నేరవిభాగం), జూలై 3(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి తిరుపతి నాలుగవ జిల్లా అదనపు న్యాయమూర్తి గ్రంధి శ్రీనివాస్ జరిమానా విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. మద్యం తాగి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్న 21 మందిపై కేసులు నమోదు చేసి, న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

అగ్ని ప్రమాదం దురదృష్టకరం : మేయర్

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మేయర్

తిరుపతి(నేరవిభాగం), జూలై 3(ఆంధ్రజ్యోతి): గోవిందరాజస్వామి ఆలయ ప్రాంతంలోని సన్నిధి వీధిలో అగ్ని ప్రమాదం దురదృష్టకరమని మేయర్ శిరీష పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని విపత్తు నివారణ, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావుతో కలసి ఆమె గురువారం సందర్శించారు. దుకాణాల నిర్వాహకులు అగ్ని ప్రమాద నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కీలక ప్రాంతాల్లోని దుకాణదారులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

వెండితెరపై నవరసాలు పండించిన ఎస్వీఆర్

జయంతి సభలో కళాభిమానులు

తిరుపతి (విశ్వవిద్యాల యాలు), జూలై 3 (ఆంధ్రజ్యోతి): వెండితెరపై నవరసాలు పండించిన నటుడు ఎస్వీ రంగారావు అని పలువురు కళాభిమానులు పేర్కొన్నారు. ఎస్వీ రంగారావు జయంతి కార్యక్రమాన్ని రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆ సంస్థ అధ్యక్షుడు గుండాల గోపినాథరెడ్డి మాట్లాడుతూ ఎస్వీ రంగారావు ఆహార్యం, గాంభీర్యం, అభినయం, డైలాగ్‌లతో సినీ రంగంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. అనంతరం సంగీత విద్వాంసులు, దర్శకులు, నటుడు భరద్వాజ్‌కు ఎస్వీ రంగారావు స్మారక పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం, రాజా, రేవతి, మోహన్, విజయసింహారెడ్డి, తిరుపాలాచారి, వెంకటాద్రి, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

9న కార్మిక సమ్మెను జయప్రదం చేయండి



తిరుపతి (విశ్వవిద్యాల యాలు), జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9వ తేదీన చేపట్టనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయ ప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జయచంద్ర, ఆప్కాస్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చినబాబు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ జేఏసీ నేత నాగవెంకటేష్, రాజేంద్ర, మురగయ్య, గణేష్, రవి కోరారు. సమ్మెకు సంబంధించిన కరపత్రాలను వారు గురువారం విడుదల చేశారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం చేపట్టిన ఈ సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

తిరుపతి(కలెక్టరేట్), జూలై 3(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వెంకటేశ్వర్ హాజరయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్లలో కమిషనర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పారిశుధ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో సుశీలాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మరో 2038 మెట్రిక్ టన్నుల తోతాపురి సేకరణ

తిరుపతి(కలెక్టరేట్), జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురువారం నాటికి గుజ్జు పరిశ్రమలు 41,251మెట్రిక్ టన్నుల మామిడి కాయలు సేకరించినట్లు ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. గురువారం నాడు 2,038 మెట్రిక్ టన్నులు. సేకరించినట్లు వెల్లడించారు. నవ క్వాలిటీ ఫుడ్స్(ఎర్రావారిపాళెం) వేచి ఉండాల్సిన సమయం 12గంటలు, రాసా ఫుడ్స్ (బీఎన్‌కండ్రిగ) 8గంటలు, లియాన్ ఫుడ్స్(పుత్తూరు) 8గంటలు. టాసా ఫుడ్స్(నారాయణవనం) 15గంటలు, శ్రీవర్ష ఫుడ్స్(రేణిగుంట) 12గంటలు, శ్రీదేవరాజుఆగ్రో ఫుడ్స్(కేవీబీపురం) 24గంటలు, క్యాప్రికాన్ (సత్యవేడు) 6 గంటలు ఉందని వివరించారు. సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ (పాకాల) గంట సమయం వాహనాలు వేచి ఉండే పరిస్థితి ఉందని జిల్లా ఉద్యానశాఖాధికారి దశరథరామిరెడ్డి తెలిపారు.

డాక్టరేట్ ప్రదానం

సుకన్య

తిరుపతి (విశ్వవిద్యాలయం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎస్వీయూ జువాలజీ పరిశోధకురాలు టి.సుకన్య డాక్టరేట్ పొందారు. ఎవల్యూషన్ ఆఫ్ బయో కెమికల్ ప్యారామీటర్స్ ఇన్ స్ట్రెప్టోజొటోసిన్ (ఎస్‌టిజెడ్) ఇండ్యూస్డ్ టైప్ టు డయాబెటిక్ ర్యాట్ అసోసియేటెడ్ విత్ ద ట్రీట్మెంట్ ఆఫ్ మెట్ ఫర్మిన్ అలాంగ్ విత్ మెగ్నీషియం అండ్ విటమిన్ డి అంశంపై ప్రొఫెసర్ కిషోర్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఈ మేరకు సీఈ రాజమాణిక్యం తెలిపారు.

చంద్రబాబు పాలనపై ప్రజలు సంతృప్తి

● మిట్టూరులో తొలి అడుగుకు స్పందన ● ప్రభుత్వ పథకాలను వివరించిన సుగుణమ్మ

వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న సుగుణమ్మ

తిరుపతి(జీవకోన), జూలై 3(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నగర పరిధిలోని ఒకటవ డివిజన్ మిట్టూరు పద్మావతినగర్‌లో నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలతో మాట్లాడగా చాలా బాగుందంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. సుగుణమ్మ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలిపే కరపత్రాన్ని అందించారు. సమయానికి పింఛను వస్తుందా.. తల్లికి వందనం వచ్చిందా.. ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయా.. అని ఆరా తీశారు. త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ యువతకు భృతి త్వరలో అందిస్తామని తెలిపారు. కాగా, తనకు ఐదేళ్ల నుంచి రేషన్ బియ్యం అందడం లేదని ప్రత్యేక ప్రతిభావంతుడు శంకర్ సుగుణమ్మ ముందు వాపోయాడు. అందేలా చూస్తామని సుగుణమ్మ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నా అనిత, కోడూరు బాలసుబ్రహ్మణ్యం, రమణ, కృష్ణయాదవ్, రాజుయాదవ్, నరేష్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ధోని, విజయ్, మునిలోకేష్, మహేశ్వర్, శేఖర్‌యాదవ్, హిమత్, రుద్రారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులుగా పనులు చేయకుండా నిద్రపోతున్నారా?

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మూడు రోజుల్లో పూర్తిచేయకపోతే బ్లాక్ లిస్ట్ ● అధికారులు, కాంట్రాక్టర్‌పై కమిషనర్ ఆగ్రహం

మధురానగర్‌లో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ మౌర్య

తిరుపతి, జూలై3(ఆంధ్రజ్యోతి) : 'కాలువలు తవ్వేసి సాకులు చెప్పి వదిలేస్తారా? రోడ్లపైకి మురుగునీరు చేరి దుర్వాసన వస్తుంటే ఇళ్లల్లో ఎలా ఉండగలరు? నెల రోజులుగా పనులు చేయకుండా నిద్రపోతున్నారా?' అంటూ నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య అధికారులు, కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధురాగనర్, సుందరయ్య నగర్, యశోద నగర్‌లో కాలువ పనులు పూర్తిచేయకపోవడంతో రోడ్లపైకి మురుగు ప్రవహిస్తుండటంపై 'పారిశుధ్యానికి పాతరేశారు' శీర్షికన గురువారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై కమిషనర్ స్పందించారు. గురువారం ఉదయం సంబంధిత ప్రాంతాలను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. నెల రోజులుగా పనులు నిలిపివేశారని, మురుగుతో ఎంతకాలం సహజీవనం చేయాలని, ద్విచక్ర వాహనాలు వెళ్లాలన్నా ఇబ్బందిగా ఉందని స్థానికులు కమిషనర్‌తో మొర పెట్టారు. చలించిపోయిన కమిషనర్ అధికారులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంట్రాక్టర్‌ను పిలిపించారు. మూడురోజుల్లో పనులు పూర్తిచేయకపోతే బ్లాక్ లిస్ట్‌లో పెడతానని హెచ్చరించారు. ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య పనులు చేపట్టాలని ఆరోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసికుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీఈలు రమణ, శిల్ప, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి ఉన్నారు.

ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరసారత్నం

తిరుపతి అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను బీసీల ఆత్మగౌరవ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మాజీ మంత్రి పరసారత్నం, బీసీ సంఘం కన్వీనర్ ఆల్మన్‌రాజు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 6న ఇందిరా మైదానంలో జరిగే బీసీల ఆత్మగౌరవ సభ నిర్వహణపై గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ బాలాజీ కాలనీలోని పూలే విగ్రహం నుంచి ర్యాలీగా ఇందిరా మైదానానికి చేరుకోనున్నట్లు చెప్పారు. సాయంత్రం 4నుంచి 6గంటల వరకు సభ ఉంటుందని, మంత్రులు, జాతీయ, రాష్ట్ర బీసీ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో విజయ్, జగదీష్, యాదగిరి, ధనశేఖర్, సుధాకర్, యశోద, నాగార్జున, కుమార్‌రెడ్డి, స్టార్‌కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల పండుగ ప్రారంభం

తిరుపతి(ఆటోనగర్), జూలై3(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో గురువారం పీర్ల పండుగ ప్రారంభమైంది. గాలివీధి, పెద్దపీర్ల చావిడి, నిమ్మకాయల వీధి, పెద్దకాపువీధుల్లోని పీర్ల చావళ్లలో ఏడవ రోజు గొడుగు పీరుతో పర్వదినాలు ప్రారంభమయ్యాయి. హిందూ, ముస్లింలు సంప్రదాయ పద్ధతుల్లో మొక్కులు తీర్చుకున్నారు. గాలి వీధి యూత్ ఆధ్వర్యంలో గొడుగు పీరు ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు ముందు యువకులు కర్రసాము, నృత్యాలతో ఆకట్టుకున్నారు.

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా మా కక్షిదారులు, వుమ్మడిసింగు క్రిష్ణారావు గారి కుమారుడు డా॥ వి. వెంకటేశ్వర ప్రసాద్ గారికి సంబంధ పడి వారు తిరుపతిలో ఉద్యోగం చేస్తున్న సమయంలో తేది 15-04-1994న దస్తావేజు నెంబర్ 1482/1994 మేరకు అక్కారంపల్లి గ్రామలెక్క దాఖలా పుంజా సర్వే నెం. 93/2 గల భూమిలో వేసివుండు ప్లాట్లలో నెం.18, ప్లాటును కొనుగోలుచేయడం జరిగింది. సదరు దస్తావేజుకు లింకు దస్తావేజు అయిన దస్తావేజు నెంబర్ 1634/1971 ఒరిజినల్ దస్తావేజును సదరు డా॥ వెంకటేశ్వర ప్రసాద్ గారు ప్రయాణ సమయంలో పోగొట్టుకోవడం జరిగింది. సదరు దస్తావేజు ఎవ్వరికైననూ దొరికిన ఎడల దయచేసి డా॥ వెంకటేశ్వర ప్రసాద్ సెల్ నెం. 9818147492 కు చేసిన యడల మా కక్షిదారుడు మిమ్ములను కలిసి తీసుకోగలరని తెలియజేయడమైనది. ఈ షెడ్యూలు దాఖలా ఆస్తి డా॥ వి. వెంకటేశ్వరప్రసాద్ గారి స్వయార్జితం వారికి తప్ప మరెవ్వరికి సంబంధం, హక్కు లేదు అని తెలియజేయడమైనది.

షెడ్యూలు : తిరుపతి జిల్లా, తిరుపతి సబ్.జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, నెం.9 అక్కారంపల్లి గ్రామ లెక్కదాఖలా, పుంజా సర్వేనెం. 93/2 గల భూమిలో వేసియుడు ప్లాట్లలో ప్లాట్ నెం. 18కి హద్దులు, కొలతలు పశ్చిమం : రోడ్డు, ఉత్తరం : చీదెళ్ళ వారి జాగా, తూర్పు : 3అ॥ల సందు దారి, దక్షిణం : ప్లాట్ నెం.17 ఈ మధ్యలో గల 194.4/9 చ॥గ॥

వి. వెంకటేశ్వరప్రసాద్ సెల్ : 9818147492	మట్టా పురుషోత్తం రెడ్డి న్యాయవాది, తిరుపతి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

తిరుపతి(ఆటోనగర్), జూలై3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్దరించాలని, గత ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.మురళి డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతి అన్నమయ్య మార్గ్‌లోని కార్మిక శాఖ కార్యాలయం ఎదుట బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. మురళి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విశ్వనాథ్, ఎన్.శ్రీరాములు, సుబ్బుయాదవ్, హరిబాబు, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని యువకుడి మృతి

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

తిరుపతి (నేరవిభాగం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ పుదిపట్ల వద్ద గురువారం గుర్తు తెలియని యువకుడు మృతిచెందాడు. రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. అయాన్ డిజిటల్ వద్ద యువకుడు మృతిచెంది ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదు. వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటుందని, పింక్ కలర్ టీ షర్టు, లైట్ సిమెంటు కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు. చెవుల నుంచి రక్తం కారి ఉండడంతో రోడ్డు ప్రమాదమా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. శరీరంపై ఎలాంటి గాయాలూ లేవు. చేతులపై చేప, తేలు ఆకారాల పచ్చబొట్లు ఉన్నాయి. పుదిపట్ల రెవెన్యూ అధికారి ఈశ్వరయ్య ఫిర్యాదు మేరకు సీఐ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించారు. ఆచూకీ తెలిసిన వారు రూరల్ సీఐ చిన్నగోవిందు 9491074525కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. అతను కొంతకాలంగా పేపర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, చెత్తాచెదారం ఏరుకుని జీవించే వాడని స్థానికులు చెబుతున్నారు.

డీఈవో తనిఖీలు


భవిత సెంటర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో కుమార్

తిరుపతి(విద్య), జూలై 3: వడమాలపేట భవిత సెంటర్, మోడల్ ప్రైమరీ స్కూల్‌ను డీఈవో కేవీఎన్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుపట్టికను పరిశీలించారు. చేరికలను పెంచేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న ప్రయత్నాల గురించి ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారి పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీశంకర్, జిల్లా విద్యాశాఖ ఐటీ సెల్ ఇన్‌చార్జి ధనుంజయులు నాయుడు, సీఎంవో సురేష్, ఐఈడీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, సమగ్రశిక్ష ఏపీవో సుధాకర్ పాల్గొన్నారు.

జగన్ పర్యటనను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తిరుపతి(జీవకోన), జూలై 3(ఆంధ్రజ్యోతి) : చిత్తూరు జిల్లా బంగారుపాళెంలో ఈనెల 9వ తేదీన జరగనున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. గురువారం ఆయన తన నివాసం వద్ద జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డితో కలిసి నియోజకవర్గ సమన్వయకర్తలు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. మామిడి రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వస్తున్న జగన్ పర్యటనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు నారాయణస్వామి, ఆర్కే రోజా పాల్గొన్నారు.

అమరా హాస్పిటల్‌లో వృద్ధురాలికి అరుదైన ఆపరేషన్ విజయవంతం

రేణిగుంట, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక అమరా హాస్పిటల్‌లో అబ్డామినల్ ఆర్టిక్ అనూరిజమ్ ఆపరేషన్ విజయవంతమైందని అమరా హాస్పిటల్ ఎండీ డీఎం డాక్టర్లు వెంకట శివకృష్ణ, వెంకటేష్ గురజాల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాలకు చెందిన 70 ఏళ్ల వయసు కలిగిన వెంకటసుబ్బయ్య ప్రాణాపాయ స్థితిలో అమరా హాస్పిటల్‌లో చేరగా, రోగిని పరీక్షించినట్లు చెప్పారు. రోగి పొట్ట భాగంలో అస్పష్టమైన నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను గుర్తించామని, రోగికి గతంలో బైపాస్ సర్జరీ జరగడం, హైపర్‌టెన్షన్ ఉండడంతో క్లిష్టమైన కేసుగా గుర్తించినట్లు వారు తెలిపారు. రోగి అనుమతితో ఎండోవాస్కులర్ అనూరిజమ్ రిపేర్, ఎవర్ విధానం ద్వారా ఆపరేషన్ నిర్వహించగా విజయవంతమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ జరిగిన ఒక్క రోజులోనే రోగి పూర్తిస్థాయిలో కోలుకుని డిశ్చార్జ్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు.

టీటీడీ ప్రతిష్టను దిగజార్చకండి

తిరుపతి(జీవకోన), జూలై 3(ఆంధ్రజ్యోతి) : గోరంతను కొండంత చేసి టీటీడీ ప్రతిష్టను దిగజార్చవద్దని బీజేపీ నేత నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగించే వ్యక్తులు ఎంతటివారైనా చర్యలు తీసుకోవాలని ఈవో, అడిషనల్ ఈవోకు విజ్ఞప్తి చేశారు. కొంతమంది రాజకీయ నాయకుల ముసుగులో టీటీడీని సొంత పబ్లిసిటీ కోసం వాడుకుంటుండడం బాధాకరమన్నారు. వారిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై టీటీడీ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I, RACHAPALLI PRATHAP REDDY S/o RACHAPALLI RAVINDRANATH REDDY R/o at Door No. 7-349/1, Cross Road, Kalikiri, Annamayya Dist- 517234, AP. I have changed my name from RACHAPALLI PRATHAP REDDY (Old Name) to RACHAPALLI REDDY PRATHAP REDDY (New Name). Henceforth, I will be known as RACHAPALLI REDDY PRATHAP REDDY (New Name)

AJT - 1401

CHANGE OF NAME

I, BVR ACHARLU S/o Bahujanapalli Rangacharyulu R/o H.No. 19-14 -2/A, Raghavendra Nagar 1st cross, Near Anantha Law College, Kesavayanagunta, TIRUPATI (Urban), P.O., Tirupati Dist., TIRUPATI (Andhra Pradesh) have changed my name to BAHUJANAPALLI VENKATARAMANACHARYULU.

AJT - 1400

వధువు కావలెను

69 తిరుపతి బలిజ ద్వితీయ చురుకైన వ్యక్తికి తగిన సిరిగల అందమైన స్త్రీ వధువుగా కావలెను. ఇష్టమైన వాళ్ళు మాత్రమే సంప్రదించగలరు. డైరెక్ట్: 83338 67884

AJT - 239883

శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం

■ పండిత్. VR శాస్త్రి గారు. మీ సమస్యలకు ఫోన్ ద్వారా పరిష్కారమార్గం చెప్పబడును. స్త్రీ పురుషులకు ఎటువంటి కఠిన సమస్యలు ఉన్న దుర్గాదేవి పూజ హోమం ద్వారా శాశ్వత పరిష్కారం చూపించబడును. సెల్: 9866296858

AJO-240911

PLOTS FOR SALE

అతి తక్కువ ధరల్లో 42 సులభ వాయిదా పద్దతిలో, తుడా/ డిటిసిపి ఆమోదించబడిన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు సంప్ర: 91145 61456.

AJT - 1394

CHANGE OF NAME

I, SHEIKH HUSSAIN (old Name) S/o PATHAN IMAM KHAN, R/o 28/142, Alimabad Street, Rayachoty, Annamayya Dt ap..I Have Changed My Name & Sur Name As PATHAN HUSSAIN KHAN (New name)

AJC-245161

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 237881

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతర త్రా వస్మింపబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

డిశ్చార్జ్ అయిన భాస్కర్ నాయుడితో వైద్య సిబ్బంది

కోలుకున్న స్నేక్ క్యాచర్ భాస్కర్ నాయుడు

తిరుమల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో మరో మారు పాము కాటుకు గురై తీవ్ర అస్వస్థతకు గురైన టీటీడీ స్నేక్ క్యాచర్ భాస్కర్ నాయుడు కోలుకుని ఆస్పత్రిని నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నెల 27న తిరుమల గోగర్భం డ్యాం సమీపంలోని గార్డెన్‌లో నాగుపాము కాటుకు గురై కుప్పకూలిపోయాడు. వెంటిలేటర్‌పై ఈయనను తిరుపతిలోని అమర అసుపత్రికి తరలించిన సంగతి తెలిసిందే. ఆరు రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుని గురువారం సాయంత్రం ఇంటికి చేరుకున్నారు.

'ఆ దినం.. నాగుపాము ఉందని ఫోన్ చేశారు. పిల్ల పామే అది. పట్టుకున్నా. ఎట్నో ఎడం చెయ్యిమీద కాటేసింది. కొంచేపటికే కండ్లు కనపడలేదు. ఆడ్నే పడిపోయినా. మళ్ల కండ్లు తెరిచి చూస్తే ఆస్పత్రిలో ఉండా. ఆ పెద్దాయన(శ్రీవారు) దయవల్లనే ఎంతటి పాము కాటేసినా బతికి బయటపడతా ఉండా. ఆ సామే మళ్లీ నన్ను బతికించినాడు. నలభై ఏండ్లుగా సామి సేవలోనే ఉండా. ఆయన కోరుకున్నంత కాలం ఉంటా. మా అధికారులు కూడా నా కోసం తపన పడ్డారు. డాక్టర్లు బాగా చూసుకున్నారు. అందరికీ దణ్ణాలు.'

- భాస్కర్‌నాయుడు

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ఎర్రావారిపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): తలకోనలో ఈతకు వెళ్లి గల్లంతైన మదనపల్లె యువకుడి మృతదేహాన్ని గురువారం వెలికితీశారు. రెండు రోజుల క్రితం ఆరుగురు యువకులు తలకోన ఎగువ గుండంలో ఈతకు దూకగా షహెల్(21) గల్లంతైన సంగతి తెలిసిందే. బుధవారం రాత్రి పొద్దుపోయేవరకూ గాలించినా ఫలితం లేకపోయింది. గురువారం తిరుపతి, అన్నమయ్య జిల్లా పీలేరు నుంచి ప్రత్యేక రెస్క్యూ బృందాలు ముమ్మరంగా గాలించాయి. నీటి అడుగు భాగంలో సొరంగాల వద్ద బండరాళ్ల మధ్య చిక్కుకున్న షహెల్ మృతదేహాన్ని గుర్తించి వెలికి తీశారు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్టు ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. గురువారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్‌2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 4 షెడ్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

మంగళవారం హుండీ ఆదాయం: రూ.3.98 కోట్లు

బుధవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 74,510

తలనీలాలు సమర్పించినవారు: 28,050

కల్తీ మద్యానికి తావులేదు

● అధికారుల సమావేశంలో ఈఎస్ నాగమల్లేశ్వర రెడ్డి

జిల్లా ఎక్సైజ్ అధికారులతో సమావేశమైన ఈఎస్

తిరుపతి(నేరవిభాగం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): 'జిల్లాలో కల్తీ మద్యం ఎక్కడా కనిపించకూడదు.. కనిపిస్తే సంబంధిత అధికారులే బాధ్యులు.. ఇప్పటికే ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది.. కల్తీ మద్యం విక్రయించినా, తయారు చేస్తున్నట్లు తెలిసినా చర్యలు తీసుకుంటాం' అని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వరరెడ్డి హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ హాలులో గురువారం అదనపు ఈఎస్‌లు వాసుదేవ చౌదరి, వూహశ్రీ, సీఐలు, ఎన్‌ఫోర్సుమెంటు ఎస్‌ఐ స్వామినాథన్, సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బందితో సమావేశమయ్యారు. మద్యం దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం జూలై ఒకటి నుంచి ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ ఎఫ్‌ఐఆర్‌లను ఎప్పటికప్పుడు సిస్టమ్‌లో నమోదు చేయాలన్నారు. పాత నిందితుల కదిలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం దుకాణాల సమయపాలన గురించి ఆరా తీయాలన్నారు. బెల్టు షాపులు కనిపిస్తే కేసులు నమోదు చేయాలన్నారు.

కార్పొరేషన్ 'ప్లాస్టిక్ రైడ్స్'

● 300 కిలోలు సీజ్.. రూ.50వేల జరిమానా

ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

తిరుపతి, జూలై3(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై తిరుపతి నగరపాలక సంస్థ ఉక్కు పాదం మోపుతోంది. 'ప్లాస్టిక్ సిటీ' పేరిట గురువారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై కమిషనర్ మౌర్య స్పందించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి నేతృత్వంలో 80 మంది సెక్రటరీలు, 50 మంది మేస్త్రీలు తోపుడు బండ్ల నుంచి షాపింగ్ మాల్స్ వరకు తనిఖీలు చేశారు. 300 కిలోల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి రూ.50వేల జరిమానా విధించారు. మరోసారి ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 'వారం కిందట వెయ్యి టన్నుల వరకు సీజ్ చేశాం. తొలిసారి పట్టుకుంటే జరిమానా వేస్తాం. రెండోసారి నోటీసులు, మూడోసారి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు దొరికితే ట్రేడ్ లైసెన్స్ రద్దుచేస్తాం. రూరల్‌లోని ప్లాస్టిక్ కవర్ల తయారీ పరిశ్రమల్లో ఉత్పత్తి చేయకుండా చర్యలు తీసుకోవాలని ఇటీవల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. ప్రజల్లోనూ అవగాహన రావాలి' కమిషనరు మౌర్య పేర్కొన్నారు.

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

శ్రీవాణి దాతలతో ఇలాగేనా?

● ఆలయం ముందు భక్తుల ఆవేదన

తిరుమల, జూలై3(ఆంధ్రజ్యోతి): శ్రీవాణి ట్రస్టు దాతల పట్ల టీటీడీ ఉద్యోగులు దురుసుగా వ్యవహరిస్తున్నారంటూ తిరుమల శ్రీవారి ఆలయం ముందు గురువారం ఓ భక్తబృందం ఆవేదన వ్యక్తం చేసింది. రూ.50 గది ఇచ్చి 'ఇష్టం ఉంటే తీసుకోండి లేకుంటే పొండి' అంటూ మాట్లాడారంటూ పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేటకు చెందిన భక్తులు ఆరోపించారు. నిమ్మల మురళీకృష్ణ, శ్రీనివాసరావు, గురవయ్య, శంకర శ్రీనివాస్, షబ్బీల్ అనే ఐదుగురు భక్తులు శ్రీవాణి ట్రస్టుకు విరాళమిచ్చి, గురువారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. 'శ్రీవాణి టికెట్ల కోసం జేఈవో కార్యాలయానికి బుధవారం వేకువజామున 3, 4 గంటల మధ్య వెళ్లాం. ఉదయం 7.30కు టికెట్లు ఇస్తామన్నారు. కనీసం అక్కడ కూర్చోవడానికి కుర్చీలు, ఫ్యాన్లు, తాగునీరు లేవు. నాలుగైదు వందల మందితో క్యూలైన్ ఏర్పడింది. మరోవైపు క్యూలో ఉండటానికి వీల్లేదని బయటకు నెట్టేశారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఐదుగురికి రూ.52,500 చెల్లించి టికెట్లు పొందితే, కనీసం రూ.వెయ్యి లేదా రూ.500 గదులైనా ఇవ్వకుండా కేవలం రూ.50 గదులు రెండు ఇచ్చారన్నారు. ఆ గదులు బొద్దింకలు, బల్లులు, పురుగులతో ఉన్నాయన్నారు. ఇష్టం ఉంటే తీసుకోండి లేకుంటే పొండి అంటూ గది కేటాయించే ఉద్యోగి మాట్లాడటం బాధ కలిగించిందన్నారు. మీడియాతో మాట్లాడుతున్న సమయంలో తిరుమల డీఎస్పీ విజయ్‌శేఖర్ వారి వద్దకు వచ్చి నచ్చజెప్పి పంపారు.

ఆరోపణలు అవాస్తవం: టీటీడీ

కాగా శ్రీవాణి భక్తుల ఆరోపణలు అవాస్తవమని టీటీడీ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో ఖండించింది. రోజూ ఉదయం 8.30 గంటలకే శ్రీవాణి టికెట్లు జారీ చేస్తామని, గంట ముందు మాత్రమే భక్తులను అనుమతిస్తామని, వేకువజామునే వచ్చి నిరీక్షించి ఇలా ఆరోపణలు చేయడం తగదని పేర్కొంది. కౌంటర్ తెరిచాక మాత్రమే టీ, కాఫీ, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నామని వివరించింది. తిరుమలలో అందుబాటులో ఉన్న గదులు మాత్రమే కేటాయిస్తామని, గదులు శుభ్రంగా లేవన్నది నిజం కాదని పేర్కొంది. టీటీడీపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

భక్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ విజయ్‌శేఖర్

తిరుపతి కలెక్టర్‌గా వెంకటేశ్వర్ బాధ్యతలు చేపట్టి నేటితో ఏడాది

పరుగులు పెడుతున్న పనులు

సుదీర్ఘ సమస్యలకు పరిష్కారం

యువకుడు.. పేద కుటుంబం నుంచి వచ్చినవాడు.. కష్టం విలువ ఎరిగిన అధికారి.. డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్. జిల్లా కలెక్టర్‌గా తొలి అవకాశం. తొలి ఏడాదిలో ఆయన ప్రయాణం ఎలా సాగింది? జిల్లా పాలనా సారథిగా ఆయన చేసిన కృషి ఏమిటి? తొలి ఏడాది ఆయన చేయగలిగినవీ, అసంతృప్తి మిగిల్చినవీ.. మలి ఏడాది చేయాలని పెట్టుకున్న లక్ష్యాల వివరాల సమాహారం...

● చకచకా రహదారి నిర్మాణాలు
● రైల్వే ప్రాజెక్టులకు కదలిక
● నిషేధిత భూములకు మోక్షం

ఏడాది కాలంలో

పీజీఆర్‌ఎస్‌లో వచ్చిన అర్జీలు: 25,550
పరిష్కారం అయినవి: 20,500
సిటిజన్ సర్వీసులకు సంబంధించిన అర్జీలు: 3.50 లక్షలు
పరిష్కారం అయినవి: రెవిన్యూకు సంబంధించి 12 వేల మ్యుటేషన్లు

కథనం, ఇంటర్వ్యూ
తిరుపతి, ఆంధ్రజ్యోతి బ్యూరో

కలెక్టర్‌తో కాసేపు

కలెక్టర్‌గా ఈ ఏడాది కాలంలో మిమ్మల్ని కలతపెట్టిన అంశం ఏమిటి?

జనవరి 8న తిరుపతిలో జరిగిన తొక్కిసలాట నన్ను వెంటాడుతూనేవుంది. తీవ్రంగా కలత చెందా. నిజానికి టోకెన్ల జారీకి అవసరమైన ఏర్పాట్లు, చర్యలూ పకడ్బందీగానే తీసుకున్నాం. అయినా ఘోరం జరిగింది. సీఎం గారికి ఫోన్ చేసి చెప్పగానే ఎందుకిలా జరిగింది అని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేకపోయాను.

సంతృప్తినిచ్చింది ఏమిటి?

చాలా మంది పేద, మధ్యతరగతి బాధితులు వారి భూములు 22-ఏ జాబితా నుంచీ తొలగిపోయాక కృతజ్ఞతలు చెప్పడానికి కలెక్టరేట్‌కు వచ్చారు. వారి కళ్ళలో కనిపించిన సంతోషం చాలా సంతృప్తినిచ్చింది. అలాగే ఉపాధి హామీ కింద రూ. 300 కోట్లు ఖర్చు చేసి 217 కిలోమీటర్ల సిమెంటు, తారు రోడ్లు నిర్మించగలగడం గొప్ప తృప్తి కలిగించింది. జిల్లాలో 197 సంక్షేమ హాస్టళ్ళ భవనాలు దుస్థితిలో వుండేవి. రూ. 29 కోట్లు ఖర్చు చేసి మరమ్మతులు, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాం.

అసంతృప్తి కలిగించిన అంశం?

శెట్టిపల్లి భూవివాదాన్ని 8 నెలల్లో పూర్తి చేయాలని అనుకున్నా. సంక్లిష్టత కారణంగా ఏడాది పట్టింది. దాదాపు ప్రతిపాదనలు పూర్తయ్యాయి. మరో నెల రోజుల్లో ప్రభుత్వం నుంచీ అనుమతి వచ్చే అవకాశముంది.

రయ్ రయ్.. మన్న రహదారులు

జిల్లాలో ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తి కాకుండా కొన్ని సమస్యలు ఉండిపోయాయి. వాటిమీద జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రత్యేక దృష్టిపెట్టారు. అన్ని శాఖలనూ సమన్వయం చేసుకుంటూ సమీక్షలు నిర్వహించి వాటి పూర్తికి కృషి చేశారు.

నాయుడుపేట వద్ద ఎన్‌హెచ్ సర్కిల్

● పూతలపట్టు-నాయుడుపేట సిక్స్‌లేన్ రోడ్డులో రేణిగుంట నుంచీ నాయుడుపేట వరకూ 72 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం గతంలో పలుచోట్ల ఆగిపోయింది. ఆయా కేసుల మీద దృష్టి పెట్టి ఏడాదిలోనే నిర్మాణం పూర్తయ్యేలా కలెక్టర్ చొరవ తీసుకున్నారు. ప్రధాని వర్చువల్‌గా ఈ రహదారిని ప్రారంభించారు.

● మదనపల్లె-తిరుపతి ఫోర్‌లేన్ రోడ్డులో భాగంగా భాకరాపేట నుంచీ తిరుపతి నడుమ 18 కిలోమీటర్ల ఘాట్ రోడ్డు విస్తరణకు అటవీ అనుమతులు సాధించారు. దీంతో రూ. 670 కోట్ల అంచనా వ్యయంతో ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు పిలుస్తున్నారు. రెండేళ్ళలో ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కానుంది.

● తిరుపతి-చెన్నై రోడ్డులో సి.మల్లవరం నుంచీ పుత్తూరు వరకూ రూ. 778 కోట్ల అంచనాతో 37 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరణకు లైన్ క్లియర్ అయ్యింది. అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏడాదిన్నరలో పనులు పూర్తి కానున్నాయి.

● కేంద్రం మంజూరు చేసిన ప్రతిష్టాత్మక సాగరమాల ప్రాజెక్టు కింద మూడు రోడ్ల నిర్మాణం భూసేకరణ సమస్యలతో ఆగిపోయింది. మూడు ప్యాకేజీలూ గ్రీన్ ఫీల్డు రోడ్లే. పంట భూములు సేకరించి కొత్తగా రోడ్లు వేయాల్సినవి. భూసేకరణను వేగంగా పూర్తి చేయించడంతో రూ. 3800 కోట్ల సాగరమాల రోడ్ల నిర్మాణం మొదలైంది. ఏడాదన్నరలో నిర్మాణం పూర్తి కానుంది.

రెండో ఏడాది లక్ష్యాలు ఇవీ...

● జిల్లాలో సాగరమాల రోడ్డు ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు వేగంగా జరిగేలా ప్రయత్నిస్తా.
● పర్యాటక రంగంలో బెస్ట్ కలెక్టర్‌గా సీఎం నుంచీ అవార్డు అందుకున్నా.ఆ రంగంలో రిసార్టు హోటళ్ళు, తలకోన, ఉబ్బలమడుగు వంటి ఐదు జలపాతాలను మరింతగా అభివృద్ధి చేయదలచుకున్నా. తూపిలిపాలెం బీచ్‌ను తీర్చి దిద్దేందుకు ప్రయత్నిస్తా.
● పారిశ్రామికంగా మెగా ప్రాజెక్టులకు త్వరగా భూములు కేటాయించడంపై దృష్టి పెడతా. -పెండింగులో వున్న సంక్షేమ హాస్టళ్ళ పనులు పూర్తి చేయిస్తా.

రైలు మార్గాలకు పచ్చజెండా

తూకివాకం వద్ద పూర్తయిన ఆర్వోబీ

జిల్లాలో సుదీర్ఘకాలంగా నిలచిపోయిన రైల్వే పనులు ఈ ఏడాదిలో చకచకా కదిలాయి. రైల్వే, రాష్ట్ర అధికారులతో తరచూ కలెక్టర్ నిర్వహించిన సమావేశాలు సత్ఫలితాలను ఇచ్చాయి.

● నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే కొత్త లైను నిర్మాణానికి ఈ ఏడాదిలో మోక్షం వచ్చింది. గూడూరు శ్రీకాళహస్తి మధ్య 24 కిలోమీటర్ల లో 460 ఎకరాల భూమి సేకరణ ప్రక్రియ ముందుకు కదిలింది. ప్రస్తుతం 90 శాతం భూసేకరణ పూర్తి చేయించారు. దీంతో కొత్త రైల్వే లైను నిర్మాణ పనులకు టెండర్లు పిలవనున్నారు.

● రేణిగుంట రైల్వే బైపాస్ లైను నిర్మాణం మంజూరైనప్పటికీ ఏడు ఎకరాల భూసేకరణ జరగక పనులు పెండింగులో పడ్డాయి. ఆ భూముల్లో ఉన్న శికారీలను ఒప్పించి ఇళ్ళను తొలగించారు. దీంతో బైపాస్ లైన్ పనులు జరుగుతున్నాయి. ఇది పూర్తయితే ఆ మార్గంలో రైళ్ళ ప్రయాణాలకు 45 నిమిషాలు ఆదా అవుతుంది.

● ఏడేళ్ళుగా పెండింగులో ఉండిపోయిన తూకివాకం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయించడం ఈ ఏడాదిలో పెద్ద విజయం. ఈ మార్గంలో ఆరు గంటలపాటూ రైళ్ల రాకపోకలు ఆపడం అనే నిర్ణయం తీసుకోలేక ఇది అసంపూర్తిగానే ఉండిపోయింది. కలెక్టర్ వెంకటేశ్వర్ చొరవతో ఆగమేఘాలపై ఆర్వోబీ పూర్తయింది.

ఏడాది ప్రగతికి మైలు రాళ్లు

4520 ఎకరాలకు 22-ఏ నుంచి విముక్తి

జిల్లాలో శ్రీసిటీ, కృష్ణపట్నం పోర్టులకు సంబంధించి 4520 ఎకరాల భూములు 22-ఏ నిషేధిత జాబితాలో వుండిపోవడంతో ఆ భూములను వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయింది. వాటిని పరిశ్రమలకు కేటాయించడానికి వీల్లేకుండా పోయింది. దీనిపై దృష్టి సారించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించి 4520 ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీంతో ఆ భూముల్లో కొత్త పరిశ్రమలు రావడానికి అవకాశం ఏర్పడింది.

మూడున్నర నెలల్లో ఎల్జీకి భూములు

ఈ ఏడాదిలో జిల్లాకు దక్కిన పెద్ద పరిశ్రమ ఎల్జీ. ఇందుకు సీఎం చంద్రబాబు చొరవ తీసుకున్నారు. రూ. 5 వేల కోట్ల పెట్టుబడితో పెడుతున్న ఈ పరిశ్రమ వల్ల జిల్లా వాసులకు పెద్ద ఎత్తున ఉపాధి లభించనుంది. కేవలం మూడున్నర నెలల్లోనే 186 ఎకరాల భూమిని సేకరించి ఎల్జీ సంస్థకు కేటాయించారు. దీంతో ఇటీవలే మంత్రి నారా లోకేశ్ ఎల్జీ పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

తూర్పుకనుపూరు- కృష్ణపట్నం పోర్టు సాగరమాల రోడ్డు నిర్మాణం

క్రిస్ సిటీకి తొలగిన అడ్డంకులు

ఐదేళ్ళలో రూ. 37 వేల కోట్ల పెట్టుబడులు, 4.86 లక్షల ఉద్యోగాలు తీసుకురాగల క్రిస్ సిటీ జిల్లాలో ఏర్పాటు కావడానికి భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది. కోట, చిల్లకూరు మండలాల్లో కేటాయించిన 2500 ఎకరాల్లో 986 ఎకరాలు ప్రభుత్వానివి. మిగిలిన భూముల సేకరణపై కలెక్టర్ దృష్టి పెట్టారు. బాధ్యతలు తీసుకున్న రెండవ రోజే ఈ భూములు పరిశీలించారు. ఐదేళ్ళుగా పెండింగులో వున్న ఈ సమస్యపై అవగాహన తెచ్చుకుని పలుసార్లు రైతులతో సమావేశమై ఒప్పించారు. 603 మంది అర్హులను గుర్తించి వారికి రూ. 78 కోట్లు పరిహారం ఇప్పించారు. ఆ నిధులు కూడా క్రిస్ సిటీ భూసేకరణకు కేటాయించిన నిధులపై వచ్చిన బ్యాంకు వడ్డీయే. ఇపుడు క్రిస్ సిటీ మౌళిక సదుపాయాలకు రూ. 1400 కోట్లు మంజూరు కాగా అందులో రూ. 153 కోట్ల పనులు మొదలయ్యాయి.

రూ.1500 కోట్ల దామినేడు భూములు దక్కాయి

తిరుపతి రూరల్ మండలం దామినేడులో వంద ఎకరాల ప్రభుత్వ భూమి న్యాయపరమైన వివాదాల్లో ఉండేది. వీటి విలువ రూ. రూ. 1500 కోట్లుగా అంచనా.హైకోర్టులో ఉన్న ఐదు రిట్‌ల మీద జిల్లా పాలనా యంత్రాంగం దృష్టి పెట్టింది. వంద ఎకరాలు ప్రభుత్వపరం అయ్యాయి. ఆ వెంటనే 35 ఎకరాలు స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం శాప్‌కూ, 15 ఎకరాలు జిల్లా కోర్టు కాంప్లెక్సుకూ, మిగిలినవి రెండు సంస్థలకూ కేటాయించేశారు. దీంతో మళ్లీ ఆ భూములు మళ్ళీ ఆక్రమణలకు గురి కాకుండా అడ్డుకున్నారు.

మామిడి రైతులను ఆదుకోండి!

● పల్ప్ పరిశ్రమల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు

కుప్పం/శాంతిపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ధరల పతనంతో ఇబ్బందులెదుర్కొంటున్న మామిడి రైతులను ఆదుకోవాలని పల్ప్, ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ, శివపురం వద్ద గల స్వగృహంలో మామిడి రైతులు, పల్ప్, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులతో ముఖ్యమంత్రి గురువారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోవడానికి స్థలం లేదన్న కారణాలు చూపి పల్ప్ పరిశ్రమ తమనుంచి తోతాపురి రకం కాయలను కొనుగోలు చేయడంలేదని రైతులు ఫిర్యాదు చేశారు. అయితే యూరోపియన్ దేశాలలో దిగుమతి సుంకాలు ఎక్కువవడంవల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని ఎగుమతిదారులైన ఆ ప్రతినిధులు నిస్సహాయత వ్యక్తం చేశారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేలా కేంద్రంతో మాట్లాడాలని విన్నవించారు. అలాగే మ్యాంగో పల్ప్‌పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతంనుంచి 5 శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడాలన్నారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, జీఎస్టీ తగ్గింపుపై కేంద్రానికి ఇప్పటికే లేఖ రాశానని, మరోమారు మాట్లాడతామని చెప్పారు. ప్రస్తుతం ఎకరాకు 6 నుంచి 12 టన్నుల మేర మామిడి ఉత్పత్తి వచ్చిందని, రైతులకు మంచి ధర రావాలని సీఎం అన్నారు. అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు కూడా వీలైనంత మేర మామిడి రైతుల ఉత్పత్తిని కొనుగోలు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంతోపాటు విద్యార్థులకు మామిడి రసం ఇచ్చేలా చూడాలని, ఈ విషయం గురించి ఆలోచన చేయాలని పల్ప్ యూనిట్ల ప్రతినిధులు చెప్పారు. అయితే ఇప్పటికే మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పోషకాహారమైన గుడ్డును ఇస్తున్నామని, వారు చేసిన సూచనను పరిశీలిస్తామని తెలిపారు.నేచురల్ ఫార్మింగ్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన మామిడిని ఉత్పత్తి చేయాలని మామిడి రైతులకు చంద్రబాబు సూచించారు.మన ఉత్పత్తులు అమ్ముడుపోవాలంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలవారు సామర్థ్యానికి తగినట్లుగా రైతులనుంచి మామిడి కొనుగోలు చేయాలని, అప్పుడే వారికి న్యాయం దక్కుతుందన్నారు. ఎలాంటి వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు కిలోకు 8 రూపాయల ధర చెల్లించి కొనుగోలు చేయాలన్నారు.ప్రస్తుత పరిస్థితిని రాజకీయలబ్ధికి ఉపయోగించుకుందామని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, వారి మాయలో పడొద్దని రైతులకు సీఎం హితవు పలికారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యేలు జగన్మోహన్, మురళీమోహన్, రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ సుమిత్ కుమార్ ,జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్.మునిరత్నం, ఉద్యాన శాఖ డీడీ మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛమందజేస్తున్న పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాస్ నాయక్

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని న్యాయస్థాన భవనంలో ఈనెల 5వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు, అన్ని శాఖల అధికారులు సద్వినియోగం చేసుకోవాలని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం పోలీసులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు ఈ నెల 5వ తేదీ శనివారం దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. ఇందులో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, బ్యాంకు శాఖలకు సంబంధించి ప్రీ లిటిగేషన్ తదితర కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో సమస్యలు పరిష్కరించుకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదన్నారు. శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగే లోక్ అదాలత్‌లో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

మరో 2038 మెట్రిక్ టన్నుల తోతాపురి సేకరణ

తిరుపతి(కలెక్టరేట్), జూలై 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురువారం నాటికి గుజ్జు పరిశ్రమలు 41,251మెట్రిక్ టన్నుల మామిడి కాయలను సేకరించినట్లు ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. గురువారం నాడు 2,038మెట్రిక్ టన్నులు వెల్లడించారు. నవ క్వాలిటీ ఫుడ్స్ (ఎర్రావారిపాళెం) వేచి ఉండాల్సిన సమయం 12గంటలు, రాసా ఫుడ్స్ (బీఎన్‌కండ్రిగ) 8గంటలు, లియాన్ ఫుడ్స్(పుత్తూరు) 8గంటలు, టాసా ఫుడ్స్(నారాయణవనం) 15గంటలు, శ్రీవర్ష ఫుడ్స్(రేణిగుంట) 12గంటలు, శ్రీదేవరాజులుగ్రో ఫుడ్స్(కేవీబీపురం) 24గంటలు, క్యాపికాన్(సత్యవేడు) 6 గంటలు ఉందని వివరించారు. సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ (పాకాల) గంట సమయం వాహనాలు వేచి ఉండే పరిస్థితి ఉందని జిల్లా ఉద్యానశాఖాధికారి దశరథరామిరెడ్డి తెలిపారు.

ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పోలీసులు తెలిపారు. గురువారం పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో దుకాణదారులకు పలు సూచనలు చేశారు. రోడ్డుపైకి వచ్చిన దుకాణదారులను హెచ్చరించారు. వారు మాట్లాడుతూ దుకాణదారులు తమ పరిధికి మించి రోడ్డు పైకి వస్తే చర్యలు తప్పవన్నారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

ఉపాధికూలీలపై తేనెటీగల దాడి

కేవీబీపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని వగత్తూరులో గురువారం పనులు చేసుకుంటున్న ఉపాధి కూలీలపై తేనెటీగలు దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాల్లోకెళితే.. ఉదయం ఉపాధి పనులకు వెళ్లిన కూలీలు పనిచేస్తుండగా, సమీపంలో తేనె తుట్టె ఉన్న చెట్టుకొమ్మను ఓ మహిళ తెలియక కదిలించడంతో తేనెటీగలు ఒక్కసారిగా కూలీలపై దాడి చేశాయి. దీంతో ఉపాధి సిబ్బంది వెంటనే వారిని మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యాధికారి రామ్‌నాయక్ వారికి అవసరమైన వైద్యం చేసి, మందులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయ స్థితి లేదని తెలిపారు. ఎంపీడీవో మాలతి ఆస్పత్రిలో వారిని పరామర్శించారు.

రైతుల పొలాల్లో ఫాంపాండ్‌లు తవ్వుకోవాలి

● ఉపాధి హామీ పీడీ శ్రీనివాస ప్రసాద్

కూలీలతో మాట్లాడుతున్న పీడీ

బుచ్చినాయుడు కండ్రిగ, జూలై 3(ఆంధ్రజ్యోతి): రైతుల పొలాల్లో ఫాంపాండ్లు నిర్మించుకోవడం వలన పంటలకు నీటి సదుపాయం ఉంటుందని ఉపాధి హామీ పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. మండలంలోని పల్లమాల చెరువులో జరుగుతున్న పూడికతీత పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ పది మంది కూలీలుగా ఏర్పడి, ముగ్గురు గడ్డపార పని, ముగ్గురు పారతో బుట్ట గిన్నెలకు మట్టి పోస్తూ, నలుగురు బుట్ట గిన్నెలలో మట్టి మోస్తూ రోజు వారి కొలతల ప్రకారం పని చేస్తే రూ.300లు వేతనం పొందుతూ, వారానికి ఒక్కొక్కరు రూ.1800లు పొందవచ్చన్నారు. నిమ్మ, జామ, జీడి మామిడి, మామిడి, తైవాన్ జామ, సపోటా, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్స్ గులాబి, రోజా పూల చెట్లు, మల్లెలు, మునగ తోట వంటి పూల తోటలను ఉపాధి పథకం ద్వారా రైతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరత్నమ్మ, ఉపాధి ఏపీవో దేవరి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌కు సన్మానం

శంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న మండల నాయకులు

వరదయ్యపాళెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్‌గా కూరపాటి శంకర్‌రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. తిరుపతిలోని ఆయన స్వగృహంలో గురువారం టీడీపీ వరదయ్యపాళెం మండలాధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శంకర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. పార్టీని మరింత పటిష్ఠం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బాషా, బీజేపీ మండలాధ్యక్షుడు ఢిల్లీ ప్రకాష్, నాయకులు అయ్యవుర్‌రెడ్డి, బాబురెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, మహీధర్‌రెడ్డి, రవిరెడ్డి, నాగయ్య, రమణయ్య, సుధాకర్, రమేష్‌రెడ్డి, ఆదిశేషు, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఎస్వీఎస్ బాలికల జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్రం బోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భారతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీపూర్తి చేసి అనుభవం కలిగిన, ఆసక్తి గల వారు ఎమ్మెల్యే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. శుక్రవారం సాయంత్రం లోపు కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేయాలని కోరారు.

డొక్కా సీతమ్మ అన్నదానం

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెండ్లిమండపం వద్ద జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కోట వినుత ఆధ్వర్యంలో గురువారం డొక్కా సీతమ్మ స్మృతికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కావలి శివకుమార్, తోట గణేష్, దమ్ము రాయల్, సురేష్, రాజ్యలక్ష్మి, లత, లక్ష్మి, దినేష్, నాగరాజు, మురళి రాయల్, అశోక్, కార్తి, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

రేపు చెంగాళమ్మ ఆలయ హుండీ లెక్కింపు

సూళ్లూరుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలుగు, తమిళ ఆరాధ్య దైవమైన చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ హుండీ ఆదాయాన్ని ఈ నెల 5న శనివారం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కించనున్నట్లు సహాయ కమిషనర్ ప్రసన్న లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆటోబోల్తా.. వృద్ధుడి మృతి

గూడూరు అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విందూరు ఎస్టీకాలనీ సమీపంలో గురువారం ఆటో అదుపు తప్పి బోల్తాపడింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ వృద్ధుడు మృతిచెందారు. స్థానికుల కథనం మేరకు.. విందూరు గిరిజనకాలనీకి చెందిన చెంచయ్య(68) కూలి పనులు చేసుకోవడంతోపాటు బ్యాండు మేళం వాయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో రాపూరు మండలం జోగిపల్లి గ్రామంలో జరుగుతున్న ఓ ఉత్సవంలో బ్యాండుమేళం వాయించేందుకు మరో నలుగురుతో కలిసి ఆటోలో బయలుదేరాడు. గిరిజనకాలనీ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న చెంచయ్యకు తీవ్రగాయాలయ్యాయి. అతడిని వెంటనే గూడూరులోని ఓ ప్రైవేటుఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాన్స్‌కో ఏఈకి ఎమ్మెల్యే నివాళి

కోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గూడలి పంచాయతీలో గల ప్రకాశంకాలనీలో గురువారం గుండెపోటుతో మృతిచెందిన చిట్టమూరు ట్రాన్స్‌కో ఏఈ పోలయ్య మృతదేహం వద్ద గురువారం ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్, టీడీపీ నాయకులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు పంగాటి భాస్కర్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జలీల్ అహ్మద్, మధుయాదవ్, జితేంద్రరెడ్డి, పోలయ్య ఉన్నారు.

కోట సూపరింటెండెంట్‌గా శివకుమార్

కోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కోట మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా గురువారం పి.శివకుమార్ బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా సైదాపురం ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆయన్ను ఇక్కడకు రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా జిల్లా పరిషత్ అధికారులు బదిలీ చేశారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న పాలన

చిల్లకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని బల్లవోలు, చింతవరం కొత్తపాళెం గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. చెప్పిన విధంగా పెన్షన్లను పెంచి అందించడంతోపాటు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం అమలు వంటి హామీలను నెరవేర్చారన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తారని వివరించారు. బల్లవోలు గ్రామంలో రూ. 10లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును, చింతవరంలో అంగన్వాడీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. టీడీపీ మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, దువ్వూరు వినయ్‌కుమార్‌రెడ్డి, చెరుకూరు పద్మజ, నెల్లటూరు చిరంజీవి, గుండాల లీలావతి, నెల్లటూరు సుప్రజ, శివకుమార్, రామచంద్రారెడ్డి, ఆదెమ్మ, నరసింహులు, వెంకటేశ్వర్లు, రవికుమార్, దేశయ్య పాల్గొన్నారు.

బల్లవోలులో సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఈ క్రమంలోనే ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలను ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్నామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని 1వ వార్డు బంగారుపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి పెంషన్లు పెంపు, అన్న క్యాంటీన్ పునరుద్ధరణ, తల్లికి వందనం పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను తొలి ఏడాదిలోనే నెరవేర్చారన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామానికీ సీసీ రోడ్లు, లింకురోడ్ల నిర్మాణం వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. బంగారుపేటలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు పులికొల్లు రాజేశ్వరావు, బీరం రాజేశ్వరావు, అల్వారు సత్యనారాయణ, మంకు ఆనంద్, గల్లా శ్రీనివాసులు, రాష్ట్ర బ్రాహ్మణ అసోసియేషన్ అధ్యక్షులు పచ్చూరి నరసయ్య నాయుడు, జనసేన నాయకులు రాధమ్మ తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి

గూడూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్‌ప్లాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు విజన్ యాక్షన్‌ప్లాన్‌ను రూపొందిస్తామన్నారు. పేదరికం నిర్మూలన ప్రధానలక్ష్యంగా పారిశ్రామిక అభివృద్ధి సాధించడంతోపాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా యాక్షన్‌ప్లాన్‌ను సిద్ధం చేస్తామని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు, మేధావులు సూచనలు, సలహాలు అందజేయాలన్నారు. ప్రభుత్వశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమగ్ర అభివృద్ధిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా, డీఎస్పీ గీతాకుమారి, వివిధశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

డ్రైవర్లపై వేధింపులు మానుకోవాలి

వాకాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లపై మానసిక వేధింపులు మానుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు గురువారం ఆర్టీసీ డిపో వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ డీజిల్ సిక్స్ వాహనాలపై డ్రైవర్లకు శిక్షణ ఇవ్వకుండానే ఆయిల్ పొదుపుచేయాలని వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. మహిళా ఉద్యోగుల కోసం డిపోలో విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు వంటి వసతులు కల్పించాలన్నారు. సెలవులు అవసరమైన మహిళా ఉద్యోగుల పట్ల అధికారుల తీరు మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ డిపో సెక్రటరీ చంద్రయ్య, అధ్యక్షుడు సంపత్, జాయింట్ సెక్రటరీ పోలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో వద్ద మజ్దూర్ యూనియన్ నాయకుల ధర్నా

పలగాటికి పలువురి అభినందనలు

కోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల అధ్యక్షుడిగా నియమితులైన పలగాటి భాస్కర్‌రెడ్డిని ఆ పార్టీ నాయకులు గురువారం అభినందించారు. కొక్కుపాడులో టీడీపీ నాయకులు కోటేశ్వర్‌రెడ్డి, రమేష్, సుధాకర్ మురళి, బాలయ్య, బాలాజీశెట్టి, అశోక్, కోటేశ్వరయ్య, వెంకటకృష్ణయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లు, బాబు, రామచంద్రారెడ్డి తదితరులు భాస్కర్‌రెడ్డిని పూలమాలలు శాలువాలతో సన్మానించారు.

పుత్తూరు వార్తలు

సీఎంకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థులతో భానుప్రకాష్

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

- ఎమ్మెల్యే భానుప్రకాష్

నగరి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చెప్పారు. 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా నగరి మండలంలోని ఎకాంబరకుప్పంలో ఆయన ఇంటింటికీ వెళ్లారు. ఏడాది ప్రభుత్వ పాలనపై కరపత్రాలను పంపిణీ చేశారు. సాంకేతిక లోపం కారణంగా ఇద్దరు వితంతువులు తమకు పింఛను రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే ఎంపీడీవోను పిలిపించి.. వచ్చేనెల నుంచి వారికి పింఛను వచ్చేలా చూడాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో కృష్ణయ్య, నగరి మండల టీడీపీ అధ్యక్షుడు జవహర్‌రెడ్డి, కార్యదర్శి వేణు, టీఎన్‌ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ, తెలుగు మహిళ అధికార ప్రతినిధి మీరా, నాయకులు రామ్మూర్తినాయుడు, కుమార్‌నాయుడు, హరిబాబు, సురేష్, రమేష్, సుదర్శనంనాయుడు, ఉమాపతిరాజు, ఏలుమలై, గోపాల్‌శెట్టి, నారాయణ, వినోద్, పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనంతో మా కష్టాలు తీరాయి

- కృతజ్ఞతలు తెలిపిన తల్లులు, విద్యార్థులు

తల్లికి వందనం పథకంతో తమ కష్టాలు తీరాయని విద్యార్థుల తల్లులు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు, సీఎంకు తమ పిల్లలతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎకాంబరకుప్పం ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని ఆరా తీశారు. బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం డ్వాక్రా మహిళలకు చెక్కును పంపిణీ చేశారు. ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయ, సీఐ విక్రమ్, ఎంపీడీవో కృష్ణయ్య, తహసీల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వారాహి అమ్మవారి ఆలయంలో నేడు మాంగల్య పూజలు

పుత్తూరు టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పుత్తూరు మండలం పరిధిలోని పరమేశ్వర మంగళం వద్ద వెలసిన దక్షిణ కాశీ వారాహి అమ్మవారి పీఠంలో శుక్రవారం మాంగల్య పూజ హోమంతో నిర్వహిస్తున్నట్లు చైర్మన్ మోహనమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 25 నుంచి నిర్వహిస్తున్న నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆషాఢ విదియ రోజైన 4వ తేదీన శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి వారాహి అమ్మవారికి విశేష అలంకరణతో బాలపూజ, కన్యపూజ, మాంగల్యపూజ హోమాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

ప్రత్యేక ప్రతిభావంతుల పిల్లలపై శ్రద్ధ చూపాలి

● డీఈవో కేవీఎన్ కుమార్

వడమాలపేటలో భవిత కేంద్రం పిల్లలతో డీఈవో కేవీఎన్ కుమార్

వడమాలపేట, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక ప్రతిభావంతులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారిలో పరివర్తనం కలిగించాలని డీఈవో కేవీఎన్ కుమార్ సూచించారు. గురువారం వడమాలపేటలోని భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, వారి విద్యాభివృద్ధికి పలు సూచనలు చేశారు. కేంద్రంలోని విద్యార్థులందరికీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక ఇచ్చారా, తల్లికి వందనం డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. డీఈవో మాట్లాడుతూ జిల్లాలో 34 భవిత కేంద్రాలు ఉన్నాయని, 66 మంది ప్రత్యేక విద్యావంతులైన ఉపాధ్యాయులు, ఎంపిక చేసిన పాఠశాలల పరిధిలో 42 మంది ఆసిస్టెంట్లు స్పెషల్ ఎడ్యుకేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గౌరీశంకర్ మాట్లాడుతూ భవిత కేంద్రంలో ఉన్న ప్రతి విద్యార్థి వైకల్యం గురించి క్షుణ్ణంగా ప్రత్యేక ఉపాధ్యాయులు విజయకుమారిని అడిగి తెలుసుకున్నారు.

రాచపాళెం జడ్పీ హైస్కూల్‌లో డిప్యూటీ డీఈవో తనిఖీ

పుత్తూరు టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): పుత్తూరు మండలం రాచపాళెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పుత్తూరు డివిజన్ ఉపవిద్యాశాఖ అధికారి మహేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఎక్కువ మంది 580 మార్కులు సాధించి, వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశమై 6వ తరగతి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలను కూడా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం భాగవతి, ఆదర్శ పాఠశాల హెచ్ఎం వెంకటరమణ, ఉపాధ్యాయులు ఎస్.గీత ఉన్నారు.

నేడు ఫుడ్‌ప్రాసెసింగ్‌పై శిక్షణ

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): తిరుపతి ఎయిర్‌బైపాస్‌రోడ్డులోని రాస్ కార్యాలయంలో వారాహి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎపీఎఫ్ వైరెక్ట్ రక్, రైతులకు, యువతకు ఫుడ్ ప్రాసెసింగ్‌పై శుక్రవారం శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్, తొట్టంబేడు ఎఫ్‌పీసీ చైర్మన్ గుమ్మడిపూడి దశరథం తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసక్తిగల యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీహరి, కృష్ణయ్య, కుప్ప ప్రసాద్‌కుమార్, జలగం శ్యాంసుందర్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర కార్యాచరణపై సమీక్ష

ఆర్టీసీకి ట్యాబ్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర-2047 కార్యాచరణపై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సమీక్షించారు. గురువారం పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో సీఎం చంద్రబాబు విజన్‌లో భాగంగా 2047 స్వర్ణాంధ్ర యాక్షన్‌ప్లాన్‌పై ఎమ్మెల్యే చర్చించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భవిష్యత్తు అభివృద్ధి అంశాలపై అధ్యయనం చేశారు. అనంతరం శ్రీకాళహస్తి సుపరిపాలకనం పరిధిలో పనిచేసే ఆర్టీసీలకు ట్యాబ్‌లను పంపిణీచేశారు. ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, టీడీపీ పట్టణాధ్యక్షుడు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో సినీనటుడు బాలాజీ

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం ప్రముఖ సినీనటుడు బాలాజి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక అందజేశారు. ఆలయ అధికారులు, టీడీపీ నాయకులు నెమళ్లూరు బుజ్జి, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

అమరా హాస్పిటల్‌లో అబ్డామినల్ ఆర్టిక్ ఆపరేషన్ విజయవంతం

రేణిగుంట, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక అమరా హాస్పిటల్‌లో అబ్డామినల్ ఆర్టిక్ అనూరిజమ్ ఆపరేషన్ విజయవంతమైందని అమరా హాస్పిటల్ ఎండీ డీఎం డాక్టర్ల వెంకట శివకృష్ణ, వెంకటేష్ గురజాల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాలకు చెందిన 70 ఏళ్ల వయసు కలిగిన వెంకటసుబ్బయ్య ప్రాణాపాయ స్థితిలో అమరా హాస్పిటల్‌లో చేరగా, రోగిని పరీక్షించినట్లు చెప్పారు. రోగి పొట్ట భాగంలో అస్పష్టమైన నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను గుర్తించామని, గతంలో బైపాస్ సర్జరీ జరగడం, హైపర్‌టెన్షన్ ఉండడంతో క్లిష్టమైన కేసుగా గుర్తించినట్లు వారు తెలిపారు. రోగి ఉదరభాగంలోని ఎండోవాస్కులర్ అనూరిజమ్ రిపేర్, ఎవర్ విధానం ద్వారా ఆపరేషన్ నిర్వహించగా విజయవంతమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ జరిగిన ఒక్క రోజులోనే రోగి పూర్తిస్థాయిలో కోలుకుని డిశ్చార్జ్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు.

చెత్తనుంచి సంపద సృష్టించాలి

కేవీబీపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): చెత్త నుంచి సంపదను సృష్టించాలని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంచాయతీరాజ్ శాఖలో ప్రవేశపెట్టిందని జిల్లా పంచాయతీ అధికారి సుశీలాదేవి చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో మాలతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డీపీవో సుశీలాదేవి విచ్చేసి మాట్లాడుతూ ముందుగా గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. దీని ద్వారా వర్మీకంపోస్టు ఎరువులు తయారు చేసి, విక్రయించడం ద్వారా పంచాయతీలకు ఆదాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ మెకానిక్‌డే

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): వరల్డ్ మెకానిక్‌డే సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో గురువారం మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి హాజరై వారిని అభినందించారు. మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం స్కూటర్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

కాలం చెల్లిన మాత్రల విక్రయం

కాలంచెల్లిన మాత్రలు, వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న బాధిత మహిళ

సత్యవేడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓ మెడికల్ షాపులో కాలం చెల్లిన మాత్రలు విక్రయించడం కలకలం రేపింది. బాధిత మహిళ వివరాల మేరకు.. స్థానిక పంచాయతీ రోడ్డు వీధిలో నివసిస్తున్న శోభారాణి అనే మహిళ శ్వాసకోశ సంబంధిత సమస్యతో బాధపడుతూ స్థానిక పల్లవువీధిలో ఉన్న ఎస్ఎస్ నేచురల్ క్లినిక్‌ను ఆశ్రయించింది. అక్కడ ఆమెను పరీక్షించిన క్లినిక్ నిర్వాహకుడు, ఆర్ఎంపీ డాక్టర్ సోమశేఖర్ కొన్ని మందులను రాసిచ్చాడు. శోభారాణి ఆ మందులను రూ.రెండువేలు వెచ్చించి సదరు ఆర్ఎంపీ డాక్టర్‌కు చెందిన మెడికల్ షాపులో కొనుగోలు చేసింది. అయితే తాను కొనుగోలు చేసిన పలు మాత్రలపై ఎక్స్‌పైరీ డేట్ ఈ ఏడాది ఏప్రిల్ అని ఉండటాన్ని గుర్తించి, డాక్టర్‌ను నిలదీసింది. దీంతో డాక్టర్ పొంతనలేని సమాధానం చెప్పడంతో శోభారాణి మీడియాను ఆశ్రయించి వివరాలను వెల్లడించారు. కాలంచెల్లిన మందుల విక్రయంపై జిల్లా ఔషధ నియంత్రణ మండలి అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

ఏటీఎం దొంగ అరెస్టు

● రూ.6 వేల నగదు, పలు ఏటీఎం కార్డుల స్వాధీనం

ఏటీఎం దొంగను అరెస్టు చూపిస్తున్న సీఐ మంజునాథ్‌రెడ్డి, పోలీసులు

రేణిగుంట, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఏటీఎం దొంగను అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి రూ.6 వేలు నగదు, వివిధ బ్యాంకులకు చెందిన ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు. సీఐ కథనం మేరకు... గాజులమండ్యం కూడలిలో ఉన్న ఏటీఎం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని కానిస్టేబుళ్లు మహేంద్ర, మణి గురువారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ వ్యక్తి తిరుపతి ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్, రేణిగుంట బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో తిరుమలకు వచ్చి వెళ్లే యాత్రికులను టార్గెట్ చేసి, ఏటీఎం సెంటర్‌లో అత్యవసర సమయాల్లో నగదు డ్రా చేసుకొని మిషన్‌లోనే వదిలి వెళ్లే కార్డులను సేకరించి, వేరే ఏటీఎంలకు వెళ్లి చాకచక్యంగా నగదు డ్రా చేస్తుంటాడని తెలిపారు. గతంలో గాజులమండ్యం పరిధిలో జరిగిన ఓ దొంగతనం విషయంలో కేసు నమోదైందని, సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగను గుర్తించి అన్ని పోలీస్‌స్టేషన్‌లకు సమాచారం ఇచ్చామన్నారు. అయితే గురువారం ఉదయం పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఏటీఎం వద్ద ఇతడిని గుర్తించి అరెస్టు చేయగా ఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేశారన్నారు. ఏటీఎం దొంగను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుళ్లు మహేంద్ర, మణిలను డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ మంజునాథ్‌రెడ్డి అభినందించారు.

కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్‌లో ఈగల్ టీం తనిఖీలు

రేణిగుంట, జూలై 3(ఆంధ్రజ్యోతి): రేణిగుంట రైల్వేస్టేషన్‌లో ఆగి ఉన్న కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ రైలులో ఈగల్ టీం జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి, అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషన్ ఆర్పీఎఫ్ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈగల్ టీం సీఐలు ప్రసాద్, రవి నాయక్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బందితో కలిసి రేణిగుంట నుంచి పాకాల రైల్వేస్టేషన్ వరకు రైలులో ప్రయాణిస్తున్న అనుమానితుల బ్యాగులను డాగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలు నిర్వహించారు.

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన

ఏర్పేడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): రవిశంకర్ స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు సంబంధించి సెంటర్‌ను ఏర్పేడు మండలంలో ఏర్పాటుచేయడానికి కోబాకు రెవెన్యూపరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని గురువారం అధికారులు పరిశీలించారు. సెంట్రల్ టీం ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ యూనిట్ ఏర్పాటు చేయడానికి స్థలం కావాలని ఆ సంస్థ ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సెంట్రల్ టీం స్థలాన్ని పరిశీలించడానికి కోబాక గ్రామంలో పర్యటించి, ప్రభుత్వ స్థలానికి సంబంధించిన మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, ఏర్పేడు తహసీల్దారు భార్గవి, డీటీ రోజారమణి, సర్వేయర్ ప్రసాద్ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా గురుదక్షిణామూర్తికి పూజలు

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మేథో గురుదక్షిణామూర్తికి గురువారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ముందుగా కలశ ప్రతిష్ఠ ఏర్పాటు చేసిన అనంతరం వినాయక పూజల కలశ పూజ, వైదిక కతృవులు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేళ జలాలతో అభిషేకం నిర్వహించారు. సుగంధ పూలు, స్వర్ణాభరణాలతో విశేషంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. పర్వత హారతి, చక్ర హారతి, కుంభ హారతి, మహామంగళ హారతులు ఇచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ద్రౌపదీదేవి పుర విహారం

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో వెలసిన ద్రౌపదీదేవి గురువారం పురవిహారం చేశారు. ద్రౌపదీ వస్త్రాపహరణం ఘట్టాన్ని వేదపండితులు వివరించారు. పాండవులు జూదంలో ఓడిపోవడంతో ద్రౌపదీదేవికి వస్త్రాపహరణం చేసే సమయంలో శ్రీకృష్ణుడు కాపాడే ఘట్టాన్ని కళ్లకు కట్టినట్లు వినిపించారు. స్వామి అమ్మవార్లకు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను చప్పరంపై అధిష్ఠింపజేసి పురవీధుల్లో ఊరేగించారు. స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర హారతులు సమర్పించారు. ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జున తపస్సు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆలయ అధికారులు సిద్ధం చేస్తున్నారు. సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు అర్జున తపస్సు, అర్ధరాత్రి 12గంటలకు అలుగు, కుంభాగ్రం కార్యక్రమం ఉంటుంది.

అమరరాజాలో ఉద్యోగులకు వైద్య పరీక్షలు

వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ గౌరినేని రమాదేవి

రేణిగుంట, జూలై 3(ఆంధ్రజ్యోతి): అమరరాజా గ్రూపు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వార్షిక వైద్య పరీక్షలను నిర్వహించారు. గురువారం మండలంలోని కరకంబాడి అమరరాజా పరిశ్రమలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమరా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని, అమరరాజా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రబాబు, సీఎస్‌వో ప్రశాంత్ తివారి హాజరై వైద్య పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ అమరరాజా ఎప్పుడు పనిచేసే ఉద్యోగులకు ఆరోగ్య భద్రతను బాధ్యతగా తీసుకుంటుందన్నారు. ప్రతి సంవత్సరం తమ ఉద్యోగులకు వార్షిక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తామని తెలిపారు. తద్వారా ఉద్యోగులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆమె చెప్పారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

టీడీపీతోనే సంక్షేమం సాధ్యం

సంక్షేమ పథకాలను వివరిస్తున్న టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి అన్నారు. గురువారం పట్టణంలోని 6వ వార్డు పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ కార్యక్రమాలను చేసినట్లు తెలిపారు. టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు, మునిరాజాయాదవ్, వజ్రం కిషోర్, తీర్థం వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, చాంద్ బాషా, నారాయణ, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలపురంలో...

ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

రేణిగుంట, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వేణుగోపాలపురం శివాలయం నుంచి టీడీపీ మండల, పట్టణ నాయకులు ఇంటింటికీ వెళ్లి గడిచిన ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో పంచుతూ ప్రజలకు వివరించారు. టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు మునిచంద్రారెడ్డి, మెహబూబ్ బాషా, టీడీపీ నాయకులు మురళి, కన్నన్‌రెడ్డి, రవి, ఎంజిరెడ్డి, సుబ్రమణ్యం, భాస్కర్‌రెడ్డి, దేవల రమణ, సంపత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే టీడీపీ ధ్యేయం

సరస్వతికండ్రిగలో కరపత్రాలు చూపుతున్న టీడీపీ నాయకులు

ఏర్పేడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమమే టీడీపీ ధ్యేయమని ఏర్పేడు మండల టీడీపీ అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు అన్నారు. మండలంలోని సరస్వతికండ్రిగలో టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందించి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగరాజునాయుడు, గురవారెడ్డి, పొన్నారావు, మోహన్‌రావు, నిరంజన్‌బాబు నాయుడు, సుబ్రహ్మణ్యం, అంకయ్య, ప్రసాద్ నాయుడు, మునెయ్య, సీతాపతి ఆచారి, హరి తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న లారీ

● ఐదుగురికి గాయాలు

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుధాకర్, వేణు, సంతోష్

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ఐదుగురు గాయపడ్డారు. బాధితుల కథనం మేరకు... పట్టణానికి చెందిన కొందరు కూలి పనుల నిమిత్తం ఆటోలో గురువారం ఉదయం నెల్లూరుకు బయలుదేరారు. పట్టణ శివారులోని కాగితాల అరుంధతివాడ వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని లారీ ఆటోను ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ఘటనలో ఆటో బోల్తా పడటంతో ఐదుగురు గాయపడ్డారు. స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ సుధాకర్(41)తోపాటు వేణు, సంతోష్, దేవ, అనిల్ గాయపడ్డారు. శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మద్యం మత్తులో దాడి

● ఒకరి పరిస్థితి విషమం

ఏర్పేడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ గిరిజనుడిపై మరో గిరిజనుడు కత్తితో దాడి చేసిన ఘటన గురువారం సాయంత్రం ఏర్పేడు మండలంలో చోటు చేసుకుంది. ఏర్పేడు సీఐ శ్రీకాంత్‌రెడ్డి కథనం మేరకు.. ఏర్పేడు మండలం గుండ్లకండ్రిగ గిరిజనకాలనీకి చెందిన సీతారామయ్య(42) అతిగా మద్యం సేవించి మత్తులో కాలనీలో అటు ఇటు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో సీతారామయ్య ఇంటి పక్కన ఉన్న కేశవులు ఇంట్లో ఆయన వదిన సంపూర్ణమ్మ తన కోడలితో మాట్లాడుతోంది. తన గురించే వారు మాట్లాడుకుంటున్నారని కేశవులు కుటుంబసభ్యులను సీతారామయ్య ప్రశ్నించాడు. దీనిపై వారి మధ్య వివాదం నెలకొంది. మద్యం మత్తులో ఉన్న సీతారామయ్య ఆగ్రహంతో ఇంట్లోకి వెళ్లి కత్తి తీసుకొచ్చి కేశవులపై దాడి చేశాడు. కేశవులకు ముఖంపై తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. కుటుంబసభ్యులు ఆయన్ను తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు తరలించారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం తెలుసుకున్న ఏర్పేడు సీఐ శ్రీకాంత్‌రెడ్డి సిబ్బందితో గిరిజనకాలనీకి చేరుకుని సంఘటనపై ఆరా తీశారు. సీతారామయ్యను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

శ్రీకాళహస్తి ప్రభుత్వాస్పత్రికి మహర్దశ: ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి అభివృద్ధి పనులతో మహర్దశ కల్పిస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వఏరియా ఆస్పత్రిని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏరియా ఆస్పత్రిలో అదనపు అంతస్తు నిర్మాణం పేరుతో రూ.12కోట్ల నిధులను దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. నాసిరకంగా నిర్మించడంతో వర్షంపడితే అపుడే భవనం నుంచి లీకేజీ రావడం సిగ్గుచేటన్నారు. ఆస్పత్రి లోపల అంతర్గతరోడ్డు, లిఫ్టు నిర్మాణం కూడా చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో నాడు-నేడు కింద జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో ప్రభుత్వాస్పత్రిలో లిఫ్టు ఏర్పాటుతో పాటు వార్డులను ఆధునికీకరణ చేస్తామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం ద్వారా ఆస్పత్రిలోని ఒక వార్డును అభివృద్ధి చేసి స్వామివారి పేరును సార్థకం చేసేలా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

బుచ్చినాయుడుకండ్రిగ, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం ఖాయమని ఎంఈవో-2 మునిసుబ్రమణ్యం తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులను ఆయన గురువారం పరిశీలించారు. విద్యార్థుల చదువుపై ఆరా తీసి ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతి రోజు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారం తరువాత పరీక్షలు నిర్వహించాలన్నారు.

శ్రీకాళహస్తిలో రౌడీయిజం అంతం

● 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ప్రజల సంతృప్తి

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి పట్టణంలో రౌడీయిజం అంతంకావడంతో ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నామని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణంలోని దర్గామిట్ట ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గురువారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై ప్రచారం చేశారు. ముందుగా వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు దుశ్శాలువాలు, పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లికరపత్రాలు ద్వారా ప్రభుత్వ విధానాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ గతంలో దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తిలో రౌడీయిజాన్ని రూపుమాపడంతో ప్రజలు ఆయనను రెండు దశాబ్దాలపాటు ఆదరించారని చెప్పారు. గత వైసీపీ పాలన సమయంలో మళ్లీ రౌడీయిజం విపరీతంగా పెరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం బొజ్జల సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రౌడీయిజాన్ని అంతం చేయడం అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరిందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇకప్రభుత్వ పథకాలు, స్థానికంగా శ్రీకాళహస్తిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి కంఠా రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీలో ప్రారంభమైన
ఐసీసీఎంఎస్ అంతర్జాతీయ సదస్సు

మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ, హాజరైన సంస్థ సభ్యులు

ఏర్పేడు, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఏర్పేడు మండల పరిధిలోని ఐఐటీ వేదికగా మూడవ అంతర్జాతీయ నిర్మాణ పదార్థాల సదస్సు ఐసీసీఎంఎస్-2025 ఘనంగా ప్రారంభమైంది. అమెరికాలోని వర్జీనియా టెక్ యూకేకి కీన్స్ యూనివర్శిటీ, మలేషియాలోని మోనాష్ యూనివర్శిటీ, భారత్‌లోని ఐఐటీ బాంబే, ఎన్ఐటీ కాలికట్ వంటి ప్రసిద్ధ సంస్థల సహకారంలో శనివారం వరకు ఈ సదస్సు జరుగనుంది. ఈ మూడు రోజుల సదస్సులో 427 అధ్యయనాలు, 8 ప్లీనరీలు, 21 కీలక ఉపన్యాసాలు, 113 పోస్టర్ ప్రదర్శనలు ఉన్నాయి. సదస్సు ప్రారంభోత్సవంలో ప్రొఫెసర్ సురేష్‌జైన్ స్వాగతం పలుకగా డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ భారత నిర్మాణ అవసరాలపై వివరించారు. డాక్టర్ బిజిలీ బాలకృష్ణన్ సదస్సు వివరాలు తెలియజేస్తూ ప్రసిద్ధ శాస్త్రవేత్తలు పాల్గొనడం వల్ల ఈ సదస్సు ప్రాధాన్యత పెరిగిందన్నారు. కాగా రెండోరోజు శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు, తిరుపతి కళాకారుల ప్రదర్శనలు జరుగనున్నాయి.

రోడ్డువేసి పుణ్యం కట్టుకోండి సార్....!

● సత్యవేడు-టీపీకోట రోడ్డుపై యువకుల రీల్స్

అధ్వానంగా ఉన్న సత్యవేడు-టీపీకోట రోడ్డు, టీపీకోట రోడ్డును బాగుచేయాలని దివాకర్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్న టీడీపీ నేతలు

సత్యవేడు/నాగలాపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): అధ్వానస్థితిలో ఉన్న సత్యవేడు-నాగలాపురం వయా టీపీకోట రోడ్డును బాగుచేసి పుణ్యం కట్టుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ కొంతమంది యువకులు చేసిన ఇన్‌స్టా రీల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్డు బాగుచేస్తారనుకున్న ప్రజలకు ఇప్పటికీ నిరాశే మిగిలింది. అధ్వానంగా మారిన నాగలాపురం-టీపీకోట రోడ్డులో బదిలీపై వస్తున్న ఉద్యోగులు రోడ్డును చూసి భయపడి విధుల్లో చేరకుండా వెనక్కి వెళుతున్నారని సమాచారం. ఇటీవల నాగలాపురం మండలానికి 15 మంది ఉపాధ్యాయులను ఇతర మండలాల నుంచి బదిలీ చేశారు. ఇందులో ఇప్పటి వరకు ఏడెనిమిది మంది ఉపాధ్యాయులు మాత్రమే విధుల్లో చేరగా, మిగిలిన వారు ఇంకా విధుల్లోకి రాలేదు. కాగా నాగలాపురం-చిన్నపాండూరు వయా టీపీకోట రోడ్డును గత ప్రభుత్వం రూ.40 కోట్లతో విస్తరణ చేపట్టేందుకు 2020లో భూమిపూజ నిర్వహించింది. అయితే పనులు మాత్రం చేపట్టకుండా కాలం గడిపేసింది. దీంతో ఇప్పటికీ ఈ రోడ్డు అధ్వానంగా మారి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా నాగలాపురం-టీపీకోట రోడ్డును తుడా నిధులతోనైనా మరమ్మతులు చేపట్టాలని కోరుతూ టీడీపీ నేతలు పలువురు బుధవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించడం గమనార్హం.

రావణేశ్వర వాహనంపై పరాశరేశ్వరుడి దర్శనం

నారాయణవనం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన టీటీడీ అనుబంధ ఆలయమైన చంపకవల్లీ సమేత పరాశరేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామివారిని రావణేశ్వర వాహనంపై ఊరేగించారు. భక్తులు నారికేళ, కర్పూర నీరాజనాలతో దర్శించుకున్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయాధికారి నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

ముక్కంటిని దర్శించుకున్న సినీ దర్శకుడు ఎస్.గోపాల్‌రెడ్డి

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం ప్రముఖ సినీ దర్శకుడు, ఛాయాగ్రహకుడు, రచయిత, నిర్మాత ఎస్.గోపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు ఆయన్ను ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

అలంకరణలో పీర్లు

సత్యవేడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సత్యవేడులోని నేతాజీ రోడ్డులో ఉన్న పీర్ల చావిడిలో గురువారం నుంచి మొహర్రం వేడుకలు ప్రారంభమయ్యాయి. మత సామరస్యానికి ప్రతీకగా ముస్లింలు, హిందువులు మొహర్రం వేడుకల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఈ వేడుకలను పీర్ల తిరునాళ్లు అని కూడా పిలుస్తారు, కాగా గురువారం పీర్లను ప్రతిష్ఠించి, గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం జెండా ఊరేగింపు, శనివారం అగ్నిగుండ ప్రవేశం, ఆదివారం రాత్రి పీర్ల నిమజ్జనంతో మొహర్రం వేడుకలు ముగియనున్నట్లు చావిడి ముజావర్ అబ్దుల్ సత్తార్ తెలిపారు. భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకోవాలని ఆయన కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రేణిగుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందినట్లు పోలీస్ స్టేషన్ రైటర్ చలపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఆరు మల్లవరం పంచాయగీ డీపీ కండ్రిగకు చెందిన మునయ్య (53) వ్యవసాయ కూలిగా జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిస కావడంతో జూన్ 30వ తేదీన కుటుంబ సభ్యులు మందలించడంతో ఆవేదనకు గురైన మునయ్య మిద్దెపైకి వెళ్లి గడ్డి మందు తాగడంతో గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

100కు ఫోన్ చేస్తే తక్షణ సహాయం

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): డయల్ 100కు అత్యవసర సమయంలో ఫోన్ చేస్తే తక్షణం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సాయం చేస్తారని శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ గోపి తెలిపారు. పట్టణంలోని స్వర్ణముఖి నది కరకట్టపై గురువారం సాయంత్రం వాకింగ్ చేసే మహిళలకు డయల్ 100పై అవగాహన కల్పించారు. ఒంటరిగా రోడ్లపై సంచరించే సమయంలో దొంగలు చెలరేగి బంగారు నగలు అపహరిస్తారని తెలిపారు. అలాంటి దొంగలనుంచి రక్షణ పొందేందుకు అనుసరించాల్సిన జాగ్రత్తలను సూచించారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం: డీఎస్పీ

పెండ్లిమండపం వద్ద సమావేశమైన పోలీసులు

శ్రీకాళహస్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసు ఆంక్షలను కఠినంగా అమలు చేస్తున్నామని డీఎస్పీ నరసింహమూర్తి అన్నారు. బుధవారం అర్ధరాత్రి పట్టణంలోని పెండ్లి మండపం కూడలి వద్ద సబ్‌డివిజన్ పోలీసులు అధికారులు, సిబ్బంది సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరసింహమూర్తి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో లా అండ్ ఆర్డర్ పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. బుధవారం అర్ధరాత్రి ఆకస్మికంగా పోలీసు పెట్రోలింగ్ నిర్వహించి ఆకతాయిలకు హెచ్చరికలు చేశామన్నారు. ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించాలన్న భరోసాతో ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం కార్యక్రమం ప్రారంభించారు. పట్టణవ్యాప్తంగా పోలీసులు వాహనాలతో సైరన్లు మోగిస్తూ ర్యాలీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులను, నిబంధనలు అతిక్రమించి వాహనాలను నడిపేవారిని, సమయపాలన పాటించని దుకాణాలవారికి హెచ్చరికలు జారీ చేశారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848181191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, RACHAPALLI PRATHAP REDDY S/o RACHAPALLI RAVINDRANATH REDDY R/o at Door No. 7-349/1, Cross Road, Kalikiri, Annamayya Dist- 517234, AP. I have changed my name from RACHAPALLI PRATHAP REDDY (Old Name) to RACHAPALLI REDDY PRATHAP REDDY (New Name). Henceforth, I will be known as RACHAPALLI REDDY PRATHAP REDDY (New Name)
AJT - 1401

CHANGE OF NAME
I, BVR ACHARLU S/o Bahujanapalli Rangacharyulu R/o H.No. 19-14 -2/A, Raghavendra Nagar 1st cross, Near Anantha Law College, Kesavayanagunta, TIRUPATI (Urban), P.O., Tirupati Dist., TIRUPATI (Andhra Pradesh) have changed my name to BAHUJANAPALLI VENKATARAMANACHARYULU.
AJT - 1400

వధువు కావలెను
69 తిరుపతి బలిజ ద్వితీయ చురుకైన వ్యక్తికి తగిన సిరిగల అందమైన స్త్రీ వధువుగా కావలెను. ఇష్టమైన వాళ్ళు మాత్రమే సంప్రదించగలరు. డైరెక్ట్: 83338 67884
AJT - 239883

శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం
■ పండిత్. VR శాస్త్రి గారు. మీ సమస్యలకు ఫోన్ ద్వారా పరిష్కారమార్గం చెప్పబడును. స్త్రీ పురుషులకు ఎటువంటి కఠిన సమస్యలు ఉన్న దుర్గాదేవి పూజ హోమం ద్వారా శాశ్వత పరిష్కారం చూపించబడును. సెల్: 9866296858
AJO-240911

PLOTS FOR SALE
అతి తక్కువ ధరల్లో 42 సులభ వాయిదా పద్ధతిలో, తుడా/ డిటిసిపి ఆమోదించబడిన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు సంప్ర: 91145 61456.
AJT - 1394

CHANGE OF NAME
I, SHEIKH HUSSAIN (old Name) S/o PATHAN IMAM KHAN, R/o 28/142, Alimabad Street, Rayachoty, Annamayya Dt ap..I Have Changed My Name & Sur Name As PATHAN HUSSAIN KHAN (New name)
AJC-245161

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237881

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా పంపించబడిన క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

విప్లవ జ్యోతి

- స్వాతంత్య్రోద్యమంలో చరిత్ర సృష్టించిన అల్లూరి
- పద్మనాభం మండలం పాండ్రంగిలో అమ్మమ్మ ఇంట జననం

8లో

- నేడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి

అసంపూర్తిగానే అల్లూరి మ్యూజియం

గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం

ఆరేళ్లయినా నిర్మాణం పూర్తికాని అల్లూరి మ్యూజియం. (ఇన్‌సెట్‌లో) పాండ్రంగిలోని అల్లూరి జనన గృహం

- సీతారామరాజు జన్మస్థలమైన పాండ్రంగిలో మ్యూజియం నిర్మాణానికి గతంలో రూ.2 కోట్లు మంజూరుచేసిన టీడీపీ ప్రభుత్వం
- వైసీపీ వచ్చిన తరువాత కేటాయింపులు రద్దు
- మళ్లీ 2019లో మంజూరు, శంకుస్థాపన
- ఐదేళ్లలో పనులు పూర్తికాని వైనం
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో విఫలం

పద్మనాభం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అమేయమైన తన పోరాట పటిమతో ఆంగ్లేయులను ముప్పుతిప్పలు పెట్టిన స్వాతంత్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజు జన్మస్థలమైన పాండ్రంగిని పర్యాటక ప్రాంతంగా దశాబ్దాల క్రితం గుర్తించినా...నేటికీ ఎటువంటి అభివృద్ధి ఛాయలు కానరావడం లేదు. గత వైసీపీ ప్రభుత్వం అల్లూరి జన్మస్థలాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పాలకులు ఏటా ఆయన జయంతి రోజున హడావిడి చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి చేతులు దులుపుకోవడం తప్ప స్ఫూర్తివంతమైన ఈ ప్రాంతాన్ని భావి తరాలకు పరిచయం చేయాలన్న ఆలోచనకు కార్యరూపం ఇవ్వలేకపోతున్నారు.

పాండ్రంగిలోనే జన్మించిన, ఈ స్థల మహత్యం గురించి అవగాహన ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆర్‌ఎస్‌డీపీ అప్పలనరసింహరాజు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 1996లో అల్లూరి శత జయంతి ఉత్సవాలను నిర్వహించి అప్పటి రాష్ట్ర గవర్నర్ కె.కృష్ణకాంత్, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య, సినీ నటుడు కృష్ణ వంటి వారిని రప్పించారు. ఆ మహనీయుని స్మారకార్థం అల్లూరి సామాజిక వేదిక, అల్లూరి విగ్రహం, అల్లూరి ఆరోగ్య ఉపకేంద్రం, ... మిగతా 6వ పేజీలో

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ నేతలు, కార్యకర్తలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు ఘనస్వాగతం

గోపాలపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత తొలిసారి నగరానికి వచ్చిన పీవీఎన్ మాధవ్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. హైదరాబాద్ నుంచి గురువారం సాయంత్రం విశాఖ చేరుకున్న మాధవ్‌కు నగర బీజేపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ర్యాలీగా నగరంలోని పార్టీ కార్యాలయానికి వెళ్లారు.

రూ.2.5 కోట్లతో స్కేట్ బోర్డింగ్ పార్క్

- నేడు వీఎంఆర్‌డీఏ బోర్డు సమావేశంలో చర్చ
- మధ్య తరగతి, ఉన్నత వర్గాల వారికి హౌసింగ్ నిర్మాణం, కైలాసగిరి రోప్‌వే

6లో

మొరాయించిన సర్వర్

రేషన్ సరకుల కోసం జనం పడిగాపులు

- మూడు రోజులుగా వేధిస్తున్న సమస్య
- ఒక్కో కార్డుకు పది నిమిషాలకు పైగా సమయం
- ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు
- డీలర్లతో కార్డుదారుల వాగ్వాదం

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సర్వర్ తరచూ మొరాయిస్తుండడంతో రేషన్ బియ్యం పంపిణీకి సమస్యలు ఎదురవుతున్నాయి. కార్డుదారులు గంటల తరబడి దుకాణాల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో పలువురు...డీలర్లతో వాగ్వాదానికి దిగుతున్నారు. జిల్లాలో ఈనెల ఒకటో తేదీన కార్డుదారులకు సరకుల పంపిణీ ప్రారంభమైంది. ఉదయం ఆరు నుంచి ఎనిమిది గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు, రాత్రి ఎనిమిది తరువాత సర్వర్ వేగంగా పనిచేస్తోంది. మిగిలిన సమయంలో ఒక్కో కార్డుకు సుమారు పది నిమిషాలకు పైగా సమయం పడుతోంది. సరకులకు వచ్చే కార్డుదారుడు రేషన్ డిపోలోని ఈ పోస్ యంత్రంలో వేలి ముద్ర వేసిన పది నిమిషాల తరువాత వివరాలు అప్‌లోడ్ అవుతున్నాయి.

ఆది నుంచీ కష్టాలు

సరకుల పంపిణీ ప్రారంభించిన మొదటి రోజు నుంచీ సర్వర్ కష్టాలు కొనసాగుతున్నాయి. గురువారం సమస్య మరింత జఠిలమై కార్డుదారుల సహనానికి పరీక్ష పెట్టింది. ఈ నేపథ్యంలో కార్డుదారులు రేషన్ డీలర్లతో వాగ్వాదానికి దిగుతున్నారు. 20 కిలోల బియ్యం కోసం డిపో ఎదుట గంటల సమయం వేచి ఉండాల్సి వస్తోందని గొడవకు దిగుతున్నారు. సర్వర్ పనిచేయకపోతే తామేమీ చేయలేమని, విషయాన్ని పౌర సరఫరాల శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని డీలర్లు చెబుతున్నారు. ఆరిలోవ, రామ్‌నగర్, అక్కయ్యపాలెం, శంకరమఠం, సీతంపేట తదితర డిపోల ఎదుట గురువారం కార్డుదారులు గంటల సమయం నిరీక్షించారు. ఈ ఏడాది మే వరకు వాహనాలను వీధుల్లోకి తీసుకువచ్చి సరకులు పంపిణీ చేసేవారని, ... మిగతా 6వ పేజీలో

అక్కయ్యపాలెంలోని రేషన్ దుకాణం వద్ద బియ్యంకోసం వేలిముద్రవేస్తున్న కార్డుదారుడు. వెనుక వేచి ఉన్న కార్డుదారులు

పరశురామావతారంలో జగన్నాథుడు

పరశురామావతారంలో జగన్నాథుడు

మహారాణిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రథోత్సవంలో భాగంగా వన్‌టౌన్‌లోని టర్నర్ చౌల్ట్రీలో జగన్నాథుడు గురువారం పరశురామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. అర్చకులు స్వామి వారికి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.

వీఎంఆర్‌డీఏ వేలం పాటల్లో బినామీలు

అవసరం లేకున్నా దుకాణాలకు దరఖాస్తులు

- పాటలో పాల్గొనకుండా ఉండేందుకు సొమ్ములు డిమాండ్
- ఈ క్రమంలో సంస్థ ఆదాయానికి గండి
- ఓ వాణిజ్య సముదాయంలో రూ.80 వేల అద్దె వచ్చే దుకాణం రూ.14 వేలకు...
- ప్లాట్లు, ఫ్లాట్లు, దుకాణాలకు అప్‌సెట్ ధర నిర్ణయించి లాటరీ ద్వారా కేటాయించాలని కోరుతున్న వ్యాపారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) నిబంధనలు అవకతవకలకు అవకాశం కల్పిస్తున్నాయి. లేఅవుట్లలో ప్లాట్లు, ఫ్లాట్లు, వాణిజ్య సముదాయాల్లో దుకాణాలను అప్‌సెట్ ధర నిర్ణయించి, ఆపై వేలం ద్వారానే కేటాయించాలనేది వీఎంఆర్‌డీఏ నిబంధన. అయితే అవసరం లేకున్నా కొందరు వేలంలో పాల్గొని వాటి రేట్లు పెంచేసి లబ్ధి పొందుతున్నారు. లేఅవుట్లలో అయితే రియల్ ఎస్టేట్ సంస్థల ఏజెంట్లు పాల్గొని ఒక ప్లాటు ధర అత్యధికంగా పాడేసి వదిలేస్తున్నారు. అదే ధరకు మిగిలిన ప్లాట్లు అమ్మడానికి వీఎంఆర్‌డీఏ యత్నిస్తోంది. ఆ ఏజెంట్లు అదే ప్రాంతంలో తమ లేఅవుట్లను వీఎంఆర్‌డీఏ కంటే తక్కువ రేట్లకు అమ్ముకొని లబ్ధి పొందుతున్నారు.

వాణిజ్య సముదాయాల్లో దుకాణాల వేలంలోను ఇటీవల ఇదే తరహాలో దందా మొదలైంది. ఎక్కడైనా డిమాండ్ కలిగిన ప్రాంతాల్లో వీఎంఆర్‌డీఏ దుకాణాలను వేలానికి పెడితే ఆ అవకాశం కోసమే ఎదురుచూస్తున్న కొందరు వారికి అవసరం లేకపోయినా దరఖాస్తు చేస్తున్నారు. వేలంలో పాల్గొంటున్నారు. పోటీ పడి అద్దె రేట్లు పెంచేస్తున్నారు. తాము వెనక్కి తగ్గాలంటే తగిన ప్రతిఫలం ఇవ్వాలని, ఆ దుకాణం కోసం పోటీ పడే వ్యాపారిని డిమాండ్ చేస్తున్నారు. దాంతో వారికి ఎంతో కొంత ఇచ్చి పోటీ నుంచి తప్పించాల్సి వస్తోంది. ఇదేక్రమంలో ఒక్కోసారి వారంతా రింగ్‌గా మారి వీఎంఆర్‌డీఏకు రావలసిన ఆదాయానికి కూడా గండి కొడుతున్నారు. తాజాగా ఇదే జరిగింది. రామ్‌నగర్‌లోని కొత్త వాణిజ్య సముదాయంలో ఖాళీగా ఉన్న దుకాణాలకు వీఎంఆర్‌డీఏ జూన్ నెలలో దరఖాస్తులు ఆహ్వానించింది. అందులో కొన్ని ఎస్సీ, ఎస్టీలకు కేటాయించింది. అద్దె మిగిలిన వారితో పోల్చుకుంటే తక్కువగా నిర్ణయించింది. అందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో 5వ నంబరు దుకాణానికి వేలం నిర్వహించగా ఆరుగురు పాల్గొని రింగ్ అయిపోయి నెలకు రూ.14 వేలకే పాడుకున్నారు. అదే దుకాణానికి అంతకు ముందు నిర్వహించిన వేలంలో రూ.83 వేల అద్దె పలికింది. అయితే పాటదారుడు నిర్ణీత గడువులోగా చెల్లింపులు ... మిగతా 6వ పేజీలో

రామ్‌నగర్ వీఎంఆర్‌డీఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో రూ.14వేలు అద్దె పలికిన గ్రౌండ్‌ఫ్లోర్‌లోని దుకాణం

రుషికొండ బీచ్‌ను పరిశీలిస్తున్న పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేశ్. పక్కన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్

రుషికొండ బీచ్‌కు కలకాలం బ్లూ ఫ్లాగ్ గుర్తింపు

- సుందరీకరణకు రూ.24 లక్షలు కేటాయింపు
- పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా డబుల్ డెక్కర్ బస్సులు
- మంత్రి కందుల దుర్గేశ్

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కలకాలం కొనసాగేలా చర్యలు చేపడుతూనే...రాష్ట్రంలో మరిన్ని బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు తీసుకువచ్చి విదేశీ పర్యాటకుల సంఖ్య పెంచుతామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఆయన గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా అధికారులతో కలిసి రుషికొండ బీచ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీచ్‌లో అనవసరమైన కట్టడాలను తొలగించి, అవసరమైనవి నిర్మిస్తామన్నారు. పర్యాటక శాఖ తరపున బీచ్ సుందరీకరణకు రూ.24 లక్షలు కేటాయించామన్నారు. విశాఖ నుంచి భీమిలి వరకు బీచ్ రోడ్డులో నడపనున్న డబుల్ డెక్కర్ ఎలక్ట్రిక్ బస్సును ఈ సందర్భంగా పరిశీలించారు. ఇవి పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. విశాఖపట్నం వచ్చే పర్యాటకులు కేవలం బీచ్‌ల సందర్శనకే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాలను సందర్శించేలా టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ట్రాక్ పునరుద్ధరణ చర్యలు

కేకే లైన్‌లో కొనసాగుతున్న రైళ్ల రద్దు

- నేడు కిరండూల్ రైళ్లు అరకు, కోరాపుట్ వరకే
- కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో కొనసాగుతున్న ట్రాక్ పునరుద్ధరణ పనులు

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కొత్తవలస-కిరండూల్ (కేకే) రైలు మార్గంలో ఒడిశాలోని మల్లిగూడ, జరాటి స్టేషన్ల మధ్య బుధవారం కొండ చరియలు, మట్టి పడిన ప్రదేశంలో వాల్తేరు డివిజన్ డీఆర్‌ఎం లలిత్ బొహ్రా, రాయగడ డివిజన్ డీఆర్‌ఎం అమితాబ్ ... మిగతా 6వ పేజీలో

నీటి సరఫరా టెండర్లలో రింగ్

- ఒక్కో కాంట్రాక్టర్‌కు ఒక్కో వర్కు కేటాయింపు
- ఎక్కువ లెస్‌కు బిడ్ వేయకుండా జాగ్రత్త
- జీవీఎంసీ ఖజానాకు భారీగా గండి
- పరోక్షంగా అధికారుల సహాయసహకారాలు

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ కాంట్రాక్టర్లు రింగ్ అయిపోతున్నారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టే వివిధ పనులకు టెండర్లు పిలిస్తే ఎక్కువ మంది పోటీ పడకుండా, ఒకరిద్దరు మాత్రమే బిడ్లు వేసేలా అవగాహనకు వస్తున్నారు. పోటీ లేకపోవడంతో తక్కువ లెస్‌కు టెండర్ వేసి ఆయా పనులను దక్కించుకుంటున్నారు. దీనివల్ల కాంట్రాక్టర్లకు భారీగా లబ్ధి చేకూరుతుండగా, జీవీఎంసీ ఖజానాకు మాత్రం గండిపడుతోంది. గిరిప్రదక్షిణ ఏర్పాట్లలో భాగంగా భక్తులకు తాగునీటి సదుపాయం కల్పించేందుకు జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో తొమ్మిది వర్కులు చేపట్టేందుకు సుమారు రూ.60 లక్షల అంచనా వ్యయంతో అధికారులు ఈనెల ఒకటిన షార్ట్ టెండర్ పిలిచారు. బిడ్ దాఖలుకు శుక్రవారం వరకూ అవకాశం కల్పించారు. అయితే కాంట్రాక్టర్ల సంఘంలోని ముగ్గురు నేతలు రంగంలోకి దిగారు. ఆయా వర్కులకు ఎవరూ టెండర్లు వేయొద్దని వాట్సాప్ గ్రూపులో ఆదేశాలు జారీచేశారు. టెండరు వేయాలని ఆసక్తికలిగినవారు తమకు ఫోన్ చేసి పేర్లు ఇవ్వాలని, వారిలో లాటరీ ద్వారా ఒక్కో వర్కును ఒక్కొక్కరికి కేటాయిస్తామని ప్రతిపాదించారు. దీనివల్ల నామమాత్రపు లెస్‌లతో వర్కులను దక్కించుకోవచ్చునని వాట్సాప్‌లో ... మిగతా 6వ పేజీలో

మండల సమావేశం రేపు

పద్మనాభం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 5న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎం.వి.విజయకుమార్ ఒక ప్రకటనలో ఎంపీపీ కె.రాంబాబు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులతో పాటు సభ్యులు హాజరు కావాలని కోరారు.

7న విద్యార్థులకు జిల్లా స్థాయిలో పెయింటింగ్, వ్యాసరచనలో పోటీలు

» డైట్ ప్రిన్సిపాల్ సుధాకర్

భీమునిపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ జనాభా దినోత్సవం నేపథ్యంలో ఈ నెల 7న జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్టు భీమిలి ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని పాఠశాలల విద్యార్థులకు పాఠశాల, క్లస్టర్ స్థాయిలో పెయింటింగ్, వ్యాసరచన పోటీలు ఈనెల 7న నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాలతో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలను ఈ నెల 9న నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు డైట్ గైడ్ టీచర్‌తో పంపించడం జరుగుతుందన్నారు. పెయింటింగ్ (పొగాకు, మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ), వ్యాసరచన (లింగ సమానత్వం, గౌరవం) అంశాలలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. వ్యాసరచన తెలుగు, ఇంగ్లిష్ మీడియంలలో అనుమతిస్తున్నామన్నారు. పోటీలకు అవసరమైన సామగ్రి విద్యార్థులే సమకూర్చుకోవాలన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఒక విద్యార్థికి మాత్రమే అనుమతిస్తామన్నారు. ఈ విషయంలో అన్ని యాజమాన్యాలలోని నిర్వహించే ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం బి.సునీత 9704717772, ఎస్‌కె అల్లాఉద్దీన్ 9885941559ను సంప్రదించాలని సూచించారు.

పారిశుధ్యం పక్కాగా చేపట్టండి: కలెక్టర్

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య చర్యలు పక్కాగా చేపడుతూ, అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన మాట్లాడుతూ తాగునీటి ట్యాంకులు, మురుగు కాలువల పక్కన ఉండే పైపులైన్లు శుభ్రపరచాలని ఆదేశించారు. పూడికలు తొలగిస్తూ, నీటిలీకేజీలు లేకుండా చూడాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సింహాచలం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహావిశాఖ 98వ వార్డు పరిధి సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్, దారపాలెం, వరాహ పుష్కరిణి వద్ద నున్న 11 కేవీ ఫీడర్ పరిధిలో అత్యవసర నిర్వహణ పనులు చేపట్టవలసి ఉన్నందున శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ జోన్-3 కార్యనిర్వాహక ఇంజినీర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. పాతగోశాల కూడలి, సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్, సింహాచలం గ్రామీణ ఆరోగ్య కేంద్రం, ప్రియాగార్డెన్స్, సాయినగర్, రాజవీధి, విజినిగిరిపాలెం, కుమ్మరివీధి, పాతఅడివివరం కూడలి, సింహాచలం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా అప్పన్న నిత్యకల్యాణం

ప్రత్యేక అలంకారంలో స్వామి, అమ్మవార్లు

సింహాచలం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్యకల్యాణోత్సవాన్ని గురువారం సంప్రదాయబద్ధంగా జరిపారు. సుప్రభాత సేవ, ప్రభాతారాధనల అనంతరం ఉత్సవమూర్తి గోవిందరాజస్వామి, భూ, నీలాదేవిలను పుష్పమాలికలతో అలంకరించి ప్రత్యేక వేదికపై కల్యాణ మండపానికి చేశారు. నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగల్య ధారణ కొనించి అక్షితారోపణం జరిపి మంత్రపుష్పం, కర్పూర నీరాజనమిచ్చారు.

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

కప్పస్తంభం వద్ద ముత్తంశెట్టి దంపతులు

సింహాచలం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మాజీ మంత్రులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, దాడి వీరభద్రరావు వేర్వేరుగా గురువారం సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. డిప్యూటీ ఈఓ సింగం రాధ, ఏఈఓ ఆనంద కుమార్‌లు ఆహ్వానం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న ముత్తంశెట్టి దంపతులకు అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనమీయగా, అధికారులు ప్రసాదాలను అందజేశారు.

నెల రోజుల్లో విద్యుత్ సమస్య పరిష్కారం

» పెద్దిపాలెం ప్రజలకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ
» గ్రామస్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురం జులై 3 : పెద్దిపాలెం ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య నెల రోజుల్లో పరిష్కారమవుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దిపాలెంలో ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలుసుకున్నారు. విద్యుత్ ఫీడర్‌పై వ్యవసాయ కనెక్షన్లు ఎక్కువ ఉన్నందున తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. గతంలో ఎమ్మెల్యే సూచన మేరకు సమస్య పరిష్కారానికి ఇప్పటికే చర్యలు చేపట్టామని విద్యుత్‌శాఖ అధికారులు వెల్లడించారు. ఈ సమస్యను అధిగమించడానికి మొత్తం 700 విద్యుత్ స్తంభాలు వేయాల్సి ఉండగా, 350 వరకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన స్తంభాలు వేయడం నెల రోజుల్లో పూర్తవుతుందన్నారు. అలాగే మచ్చవాని పాలెం-పెద్దిపాలెం రోడ్డు కావాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? అంటూ ఎమ్మెల్యే ఆరా తీశారు. కొంతమంది అర్హులమైనప్పటికీ సంక్షేమ పథకాలు అందడం లేదని చెప్పగా.. కొత్త పెన్షన్లు తదితర పథకాలకు ప్రభుత్వం ప్రకటించినప్పుడు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాత్రాజు అప్పారావు, బీఆర్‌బీ నాయుడు, మరుపిళ్ళ సాయిజ్ఞానేశ్వర్, మీసాల నర్సింగరావు, మరుపిళ్ళ శ్రీనివాసరావు, మరుపిళ్ళ చిన్నయ్యపాత్రుడు, ఎం.ప్రసాద్, బీజేపీ నాయకులు ఉప్పాడ అప్పారావు, ప్రసాదరావు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పరశురామావతారంలో జగన్నాథుడు

పరశురాముడిగా దర్శనమిచ్చిన జగన్నాథుడు

భీమునిపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జగన్నాథస్వామి రథోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని ఇంద్రద్యుమ్న మందిరంలో జగన్నాథస్వామి భక్తులకు పరశురామావతారంలో దర్శనం ఇచ్చారు. గురువారం తెల్లవారుజామున ఆలయ వంశపారం పర్యార్చకులు రొంపిచెర్ల లక్ష్మీనరసింహ ప్రసాదాచార్యులు.. స్వామి వారిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఉదయం 7 గంటల నుంచి భక్తులకు దర్శనాలు కల్పించారు. భీమిలి, పద్మనాభం, ఆనందపురం, తగరపువలస, మదురవాడ, బీచ్ రోడ్డు తదితర ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. సాయంత్రం ఇంద్రద్యుమ్న మందిర ఆవరణలో ఇస్కాన్ భక్త బృందం నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను భక్తిపారవశ్యులను చేసింది. అనంతరం, శివ, కేశవ ఆలయ సముదాయం ఎగ్జిక్యూటివ్ అథారిటీ రొంపిచెర్ల సింగరాచార్యులు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసి పరశురామావతార విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

పరిహారాల కోసం 70 దరఖాస్తులు

చిట్టివలస కార్మికుల పరిహారాల కౌంటర్‌లో దరఖాస్తులు అందిస్తున్న కార్మికులు

తగరపువలస, జూలై 03 (ఆంధ్రజ్యోతి) : చిట్టివలస జూట్‌మిల్లు కార్మికుల పరిహారాల కోసం కార్మిక సంక్షేమ భవన్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో గురువారం సాయంత్రానికి వివిధ రకాల దరఖాస్తులు 70 అందినట్టు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. వీటిలో ప్రావిడెంట్ ఫండ్ కోసం 7 దరఖాస్తులు, పించన్ల కోసం మూడు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం మూడు, గ్రాట్యుటీ పరిహారాల కోసం నాలుగు, పరిహారాల కోసం అందిన వాటిలో చేర్పులు మార్పుల కోసం రెండు, జూట్‌మిల్లు కార్మికుల క్వార్టర్ల సమస్యలపై రెండు, వితంతువులకు అందించే పరిహారాల కోసం 47 దరఖాస్తులు చొప్పున మొత్తం వివిధ రకాల దరఖాస్తులు 70 రకాలు అందాయన్నారు. వీటిని క్రోడీకరించి కార్మికులకు ఎంత మొత్తం యాజమాన్యం చెల్లించవలసి ఉంటుందో నిర్ణయిస్తామన్నారు.ఈ మొత్తాలను తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఒక ప్రకటనలో కోరారు.

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు, తాటితూరు గ్రామస్థులు

భీమునిపట్నం (రూరల్) జూలై3 (ఆంధ్రజ్యోతి) : భీమిలి రూరల్ మండలం తాటితూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇటీవల వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు ఎనిమిదిమందిని గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు సన్మానించారు. ఈ పాఠశాల నుంచి టీఎస్పీ ప్రసాదరావు,జె.అప్పలనాయుడు, వి.శ్రీనివాసరావు, కె.ప్రభావతి, కృష్ణవేణి, సునీతా విజయకుమారి, చంద్రశేఖర్‌లను ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాసరావు సన్మానించారు. శాలువాలు కప్పి మెమెంటోలను అందించారు. ఈ ఉపాధ్యాయులంతా తమ తరఫున పాఠశాలకు బీరువాను బహూకరించారు.

ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ పాఠశాలకు వెళ్లినా విద్యార్థుల మనో వికాసానికి ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ కృషి చేయాలని కోరారు.

డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి ఆశయ సాధనకు కృషిచేద్దాం

ఎంపీ శ్రీభరత్ పిలుపు

డాక్టర్ మూర్తి స్మృతివనం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ శ్రీభరత్, గీతం కార్యవర్గ సభ్యులు

ఎండాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గీతం విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు. మాజీ ఎంపీ, ఎంవీవీఎస్ మూర్తి ఆశయ సాధనకు పునరంకితం కావాలని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ పిలుపు నిచ్చారు. మూర్తి 87వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎండాడ-రుషికొండ డబుల్ రోడ్డులో ఉన్న స్మృతివనంతో పాటు గీతం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్న డాక్టర్ మూర్తి విగ్రహం వద్ద ఎంపీ శ్రీభరత్, గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.గంగాధరరావు, వైస్ చాన్సలర్ వై. గౌతమ్‌రావు, జిమ్‌సర్ వైస్ చాన్సలర్ బి.గీతాంజలి, రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్, గీతం సలహాదారు జి.సూర్యనారాయణ, వివిధ కళాశాలల డైరెక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి గీతం వంటి విద్యాసంస్థను ఉన్నత సరస్వతీ పీఠంగా తీర్చిదిద్దారని, విశాఖ, హైదరాబాద్, బెంగళూరు గీతం ప్రాంగణాలలో ఉన్నత విద్యను అభ్యసించిన వేలాది మంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాలలో ఉన్నారని వివరించారు. 3సాగర్ 4ఎ.... మూర్తి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

క్రమశిక్షణకు మారు పేరు

సాగర్‌నగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఎంవీవీఎస్‌మూర్తి క్రమశిక్షణకు మారుపేరని, సమయపాలన పాటించేవారని, ఆయన పద్ధతులను నేటి యువత అనుసరించాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. రుషికొండలో మూర్తి ఘాటు వద్ద బి.వి.రామ్ నివాళులర్పించి మాట్లాడుతూ విశాఖ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. అన్నిపార్టీల వారు ఆయనను అభిమానించేవారన్నారు.

రుషికొండలో సుపరిపాలన-తొలిఅడుగు

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, అధికారులు

సాగర్‌నగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం 8వ వార్డు చిన్న రుషికొండలో పర్యటించారు. దెబ్బతిన్న రోడ్లు, కాలువలు పునర్నిర్మించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. అలాగే మంచినీరు సన్నధారగా వస్తుండటం తో ఇబ్బందిపడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా కొత్త పైపులైన్ వేయాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పథకాల విషయంలో చేసిన ఫిర్యాదులు పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీడీపీ నాయకులు చెట్టుపల్లి సన్యాసిరావు, అక్కరబోయిన రాంబాబు, బి.దొరబాబు, సారిపల్లి శ్రీనివాసరావు, వాసుపల్లి. ధనరాజ్, మంగాదేవి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నప్రసాదానికి రూ.లక్ష విరాళం

దాతకు బాండ్ అందజేస్తున్న పర్యవేక్షణాధికారి

సింహాచలం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి వేపగుంట ప్రాంతానికి చెందిన వీరవెంకట శ్వేత, కార్తీక్ అమర్‌నాథ్‌లు రూ.లక్ష నగదును విరాళంగా సమర్పించారు. గురువారం దేవాలయ ప్రజాసంబంధాల అధికారి పద్మనాభరాజు (విక్రమ్) ఈ మొత్తాన్ని అందుకున్నారు. దాత కుటుంబ సభ్యులకు అంతరాలయ దర్శనం కల్పించి, శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనం, ప్రసాదాలను అందజేశారు.

విద్యార్థులు రోజూ పాఠశాలకు వచ్చేలా చూడండి

డీఈవో ప్రేమ్‌కుమార్ సూచన

చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశమైన డీఈవో ప్రేమ్‌కుమార్

కొమ్మాది, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు ఉన్న మంచి పేరును నిలబెట్టేలా ఉపాధ్యాయలు పనిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం ఈ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ చంద్రంపాలెం పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం తగ్గడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో ఆయన సమావేశమై సకాలంలో లీప్‌యాప్ ద్వారా అందరి హాజరు నమోదుచేయాలని సూచించారు. ఒకే సమయంలో ఎక్కువమందికి సెలవులు మంజూరు చేయవద్దని, ప్రతి ఇంటికీ వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. మూడు రోజులు దాటి పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి కారణాలు తెలుసుకుని, వారు నిరంతరం వచ్చేలా అవగాహన కల్పించాలని డీఈవో సూచించారు. ప్రతి టీచర్‌కు 36 పిరియడ్లు వచ్చేలా కాలపట్టిక రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం రేపు

మహారాణిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో ఉన్న న్యాయస్థానాల్లో జూలై 5న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయస్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, మోటారు ప్రమాదాల నష్టపరిహారాలు, కుటుంబ తగాదాలు, విడాకులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు తదితర కేసులను పరిష్కరించుకోవచ్చునని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా న్యాయసేవాధికారసంస్థ న్యాయసేవా సదన్‌లో మండల న్యాయసేవా సంఘాలు సంప్రదించాలని కోరారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎంపికై, గురువారం నగరానికి వచ్చిన పీవీఎన్ మాధవ్‌కు అఖండ స్వాగతం లభించింది. ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు,నేతలు, కార్యకర్తలు, విమానాశ్రయం నుంచి ర్యాలీ నిర్వహించారు.

రూ.2.5 కోట్లతో స్కేట్ బోర్డింగ్ పార్క్

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విశాఖ మహా నగర ప్రాంతాభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) బీచ్‌రోడ్డులోని వుడా పార్కులో 70 సెంట్ల విస్తీర్ణంలో రూ.2.5 కోట్లతో స్కేట్ బోర్డింగ్ పార్క్‌ను నిర్మించనుంది. త్వరలో ఇక్కడ ఒలింపిక్ స్కేటింగ్ పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు పూర్తిస్థాయిస్కేటింగ్ పార్క్‌నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు.ఇందులో స్కేటింగ్, రోలర్ స్కేటింగ్ అన్నింటికీ అవకాశం ఉంటుంది. వర్చువల్‌గా శుక్రవారం నిర్వహించనున్న బోర్డ్ సమావేశంలో దీనిపై చర్చించనున్నారు. అలాగే మధ్య తరగతి, ఉన్నత వర్గాల వారికి హౌసింగ్ నిర్మాణం, కైలాసగిరి రోప్‌వే అప్‌గ్రెడేషన్ వంటి అంశాలు చర్చిస్తారు.

తీర ప్రాంతం కోతకు గురి కాకుండా రూ.200 కోట్లతో చర్యలు చేపట్టేందుకు ప్రతిపాదనను కేంద్రానికి పంపగా, దానికి టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి లభించినట్టు తెలిసింది.

మొరాయించిన సర్వర్

... 5వ పేజీ తరువాయి

వాటిని రద్దు చేసి, డిపోలకు అప్పగించడంతో వీలున్నప్పుడు సరకులు తీసుకోవచ్చునని సంబరపడ్డామని, తీరా సర్వర్ మొరాయింపుతో రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని అక్కయ్యపాలెం పరిధిలోని ఓ డిపో వద్దకు సరకుల కోసం వచ్చిన సరస్వతి వాపోయారు. రోజుకు 50 నుంచి 60 మందికే సరకులు అందుతున్నాయన్నారు. సర్వర్ సమస్యను సత్వరం పరిష్కరించాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పి.చిట్టిరాజు అధికారులను కోరారు. దీనిపై జిల్లా పౌర సరఫరాల అధికారి వి.భాస్కర్ వద్ద ప్రస్తావించగా సర్వర్ నెమ్మదిగా పనిచేస్తోందని, ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. జిల్లాలోని 5.24 లక్షల కార్డులకు మూడు రోజుల్లో 2,02,710 మందికి సరకులు పంపిణీ చేశామన్నారు.

వీఎంఆర్‌డీఏ వేలం పాటల్లో బినామీలు

... 5వ పేజీ తరువాయి

చేయకపోవడంతో అధికారులు స్వాధీనం చేసుకొని మళ్లీ పాట నిర్వహించారు. ఇలాంటి సమయాల్లో గతంలో వేలంలో ఎంత ధర పలికిందో అదే అప్‌సెట్ ధరగా నిర్ణయిస్తారు. కానీ ఇక్కడ ఆ దుకాణదారుడు అద్దెకు తీసుకోలేదు కాబట్టి దానిని పరిగణనలోకి తీసుకోలేదని అధికారులు చెబుతున్నారు. అదే భవనంలో అంతే విస్తీర్ణం కలిగిన దుకాణాలకు ఒక్కొక్కరు సగటున నెలకు రూ.80 వేలు కడుతుంటే...రింగ్ అయినవారు రూ.14 వేలకు దక్కించుకోవడంతో విషయాన్ని చైర్మన్ ప్రణవ్ గోపాల్ దృష్టికి తీసుకువెళ్లారు. సంస్థకు ఆ ఒక్క దుకాణం వల్లే నెలకు రూ.70 వేలు నష్టం వస్తున్నట్టు గమనించి, ఆయన అధికారులను పిలిచి మాట్లాడగా తప్పు జరిగినట్టు అంగీకరించారు. ఆ దుకాణం కేటాయింపును పెండింగ్‌లో పెట్టి మళ్లీ వేలం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ ఫిర్యాదు వచ్చింది కాబట్టి విషయం బయట పడిందని, ఇలా ఇంకెన్ని ఉన్నాయో చూడాలని ఆయన ఆదేశించడంతో అధికారులు ఆ పనిలో నిమగ్నమయ్యారు. ఇలాంటివి నివారించడానికి వేలంపెట్టకుండా నిర్ణీత ధర పెట్టి లాటరీ ద్వారా కేటాయిస్తే అక్రమాలకు అవకాశం ఉండదని వ్యాపారులు సూచిస్తున్నారు. అధికారులు దీనిపై పునరాలోచన చేయాల్సి ఉంది.

కేకే లైన్‌లో కొనసాగుతున్న రైళ్ల రద్దు

... 5వ పేజీ తరువాయి

సింఘాల్ పర్యవేక్షణలో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ మార్గంలో గురువారం కొన్ని రైళ్లను రద్దు చేయగా, మరికొన్నింటి గమ్యాలను కుదించారు. జగదల్‌పూర్-రూర్కెల ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (18108), జగదల్‌పూర్-భువనేశ్వర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ (18448) రైళ్లను శుక్రవారం (4న) కూడా రద్దు చేశారు.

నేడు కిరండూల్ రైలు అరకు వరకే...

విశాఖ-కిరండూల్ పాసింజర్ (58501) శుక్రవారం విశాఖలో బయలుదేరి అరకులోయ వరకూ వెళుతుంది. తిరుగు ప్రయాణంలో కిరండూల్-విశాఖ పాసింజర్ (58502) రైలు అరకులోయలో బయలుదేరి విశాఖ చేరుతుంది. అరకులోయ, కిరండూల్ మధ్య రాకపోకలు రద్దు చేశారు. అలాగే కిరండూల్-విశాఖ నైట్ ఎక్స్‌ప్రెస్ (18516) శుక్రవారం కోరాపుట్ నుంచి బయలుదేరి విశాఖ చేరుతుంది. ఇక హౌరా-జగదల్‌పూర్-హౌరా మధ్య రాకపోకలు సాగించే సమలేశ్వర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను (18005/18006) ఈనెల 4, 5 తేదీల్లో హౌరా-కోరాపుట్ మధ్య నడిచే విధంగా చర్యలు చేపట్టారు. కోరాపుట్-జగదల్‌పూర్ మధ్య రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేశారు.

నీటి సరఫరా టెండర్లలో రింగ్

... 5వ పేజీ తరువాయి

వివరించారు. దీనికి కొందరు కాంట్రాక్టర్లు విముఖత చూపగా, మరికొందరు స్వాగతించారు. యూనియన్‌లోని నేతలు తమ బినామీలకు, అనుచరులకు పనులు కట్టబెట్టేందుకే ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారని కొందరు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. నీటి సరఫరా విభాగం ఆధ్వర్యం లో ఇటీవల 15 పనులకు ఒకసారి, మరో 15 పనులకు ఇంకొకసారి వేర్వేరుగా టెండర్లు పిలిచారు. 30 వర్కులను ఒక్కొక్క కాంట్రాక్టర్‌కు వాటాలుగా పంచుతామని, ఎవరూ తొందరపడి టెండర్లు వేయొద్దని యూనియన్‌లోని ఒక నాయకుడు ఆదేశించినట్టు తెలిసింది. ఎవరైనా తమను కాదని టెండర్ వేస్తే మాత్రం వారికి క్వాలిటీ కంట్రోల్‌వారితోనూ, ఎంబుక్ రికార్డింగ్ సమయంలోనూ ఇబ్బందులు తప్పవని హెచ్చరించినట్టు సమాచారం. టెండర్ వేయడానికి ఆసక్తి ఉన్నవారు తమకు పేర్లు ఇస్తే తామే వారికి ఏదో ఒక వర్కును కేటాయించి, ఆ వర్కుకు మరొకరు టెండరు వేయకుండా చూస్తామని భరోసా ఇస్తున్నారని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. బాగా మిగిలే పనులను తాము ఉంచుకుని పెద్దగా గిట్టుబాటు కాని పనులు మాత్రం తమలాంటి వారికి కేటాయించేందుకు ఎత్తుగడ వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనివల్ల కాంట్రాక్టర్లకు లాభసాటిగానే ఉంటున్నప్పటికీ, జీవీఎంసీకి లెస్‌ల రూపంలో మిగలాల్సిన ఆదాయం కోల్పోతుందని అధికారులు చెబుతున్నారు. కాంట్రాక్టర్లు రింగ్ అయిపోవడంపై అధికారులు సీరియస్‌గా చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ వారితో అంతర్గతంగా అవగాహన కుదుర్చుకోవడంతో నోరెత్తకుండా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయాన్ని జీవీఎంసీ కాంట్రాక్టర్ల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.రమేష్ వద్ద ప్రస్తావించగా, కాంట్రాక్టర్లకు ఏడాదికి పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండిపోవడంతో ఇబ్బంది లు పడుతున్నామన్నారు. కాంట్రాక్టర్లకు మేలు జరిగేలా చూసేందుకే తక్కువ లెస్‌లకు వర్కులు చేసుకునేలా చూడడానికి అందరినీ ఏకతాటిపైకి తెచ్చి ఒక్కోవర్కుని ఒకరు చొప్పున పంచుకునేలా చేస్తున్నామన్నారు.

అసంపూర్తిగానే అల్లూరి మ్యూజియం

... 5వ పేజీ తరువాయి

అల్లూరి పశువైద్యశాల వంటి వాటిని నెలకొల్పారు. 2001లో నాటి పర్యాటక శాఖా మంత్రి గౌతు శ్యామసుందరశివాజీ మంజూరుచేసిన నిధులతో అల్లూరి జనన గృహాన్ని నిర్మించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించారు. అనంతర కాలంలో పాలకులు ఈ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారు. 2014లో భీమిలి ఎమ్మెల్యేగా ఎన్నికైన గంటా శ్రీనివాసరావు చొరవతో మరికొన్ని అభివృద్ధి పనులను కొంతవరకూ చేపట్టారు. అల్లూరి సామాజిక వేదిక ఆధునికీకరణ, అల్లూరి పార్కులో నూతన విగ్రహం ఏర్పాటు, అల్లూరి పార్కు అభివృద్ధి వంటి పనులను అప్పటి ఎంపీ కంభంపాటి హరిబాబు ఎంపీ నిధులు, ఇతర నిధులతో చేయించారు. అల్లూరి మ్యూజియానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసింది. అనంతరం వైసీపీ ప్రభుత్వం రావడంతో ఆ నిధుల కేటాయింపును రద్దు చేసింది. మళ్లీ తాము కొత్తగా నిధులు మంజూరు చేశామని ప్రకటించి 2019 డిసెంబరు 23న రూ.2 కోట్లతో అల్లూరి మ్యూజియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ మ్యూజియం నిర్మాణం నేటికీ పూర్తికాలేదు. ఈ గ్రామాన్ని ఒక శ్రద్ధా కేంద్రంగా నిలిపి అల్లూరి జన్మ స్థలాన్ని పర్యాటకులు, ఇతర ఔత్సాహికులు, చరిత్ర పరిశోధకులు సందర్శించే విధంగా తీర్చిదిద్దడంలో గత ప్రభుత్వ పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. నాడు పర్యాటక శాఖా మంత్రిగా పనిచేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు నగర సందర్శనకు వచ్చే పర్యాటకులు పద్మనాభం మండలంలోని అల్లూరి జన్మస్థలం, పద్మనాభ యుద్ధ స్థలం, పొట్నూరు శ్రీకృష్ణదేవరాయల విజయస్థూపం వంటి చారిత్రక స్థలాలతో పాటు, ఆలయాలను పర్యాటకులు సందర్శించే విధంగా ప్రత్యేక ప్యాకేజీ రూపొందిస్తామని ప్రకటించారు. కానీ, ఆ హామీ ప్రకటనలకే పరిమితమయ్యింది. ఇక అల్లూరి జనన గృహ అభివృద్ధి పనులు కూడా గత ఏడాది నుంచి ఇప్పటికీ కొనసా...గుతూనే ఉన్నాయి. 2014లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఉన్న సమయంలోనే అల్లూరి జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని జీవో జారీచేశారు. ఆయన హయాంలోనైనా ఈ ప్రాంతానికి పర్యాటకంగా ప్రాచుర్యం కల్పించి, అల్లూరి జనన స్థలాన్ని భావితరాలు సందర్శించి స్ఫూర్తిని పొందే విధంగా తీర్చిదిద్దాలని జిల్లావాసులు కోరుకుంటున్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం

▸ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ▸ పలు ప్రాంతాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' ▸ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరుపై ప్రచారం

ఎంవీపీ కాలనీ : ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు వివరిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

ఆరిలోవ : 12వ వార్డులో కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు

మద్దిలపాలెం : ప్రజలకు పథకాలు వివరిస్తున్న బొట్టా వెంకటరమణ

ఎంవీపీ కాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని మరోసారి రుజువైందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు. తూర్పు నియోజకవర్గం పరిధిలోని 18వ వార్డులో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి ఎంవీపీ కాలనీ తొమ్మిదో సెక్టరులో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల కరపత్రాలను ఇంటింటికీ అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పథకాలు అర్హులకు అందుతున్నాయో లేదో ఆరా తీశారు. వీఎమ్మార్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కార్పొరేటరు గొలగాని మంగవేణిపోలారావు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 12వ వార్డులోని గణబాబు నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? ఆరా తీశారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చుతామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ 12వ వార్డు ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు, అధ్యక్షుడు గాడి సత్యం, పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలారావు, పార్లమెంటరీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, టీడీపీ 12వ వార్డు కార్యదర్శి పోతిన భరత్, నంబారు గోపి తదితరులు పాల్గొన్నారు.

అలాగే 10 వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ వార్డు ఇన్‌చార్జి మద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. వివేకానందనగర్, ఎస్ఐజీ నగర్, ఇందిరానగర్, సుందర నగర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు గాడు అప్పల నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి మద్దిల రాజేష్, నేతలు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే 13వ వార్డులో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ పాలన గురించి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ 10వ వార్డు అధ్యక్షుడు పత్రకుండ ధర్మారావు, కార్యదర్శి యల్లమల్లి సురేష్, తెలుగు మహిళా వార్డు అధ్యక్షురాలు మజ్జి రమణి, కస్టర్ ఇన్‌చార్జి తురకపూడి బాలస్వామి పాల్గొన్నారు.

మద్దిలపాలెంలో..

మద్దిలపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో టీడీపీ నాయకులు జీవీఎంసీ 22వ వార్డులో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ సారథ్యంలో ప్రభుత్వ కార్యక్రమాలు వివరించి, ఏడాదిలో అమలు చేసిన పథకాలు, భవిష్యత్‌లో ఏం చేస్తారో అనే అంశాలను ప్రజలకు వివరించారు. నాయకులు కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటికి తిరిగారు. సమస్యలు అడిగి తెలుసుకుని యాప్‌లో నమోదు చేసి పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా బొట్టా వెంకటరమణ మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగన్ దోచుకోవడం,దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలయ్యాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దువ్వి వెంకటస్వామి, ఒమ్మి అప్పారావు, డొక్కరి శ్రీను, కోడిబోయిన ఆనంద్, దువ్వి రాజ్‌కుమార్, నాగూర్, బర్ల రాజు, డేవిడ్, జనసేన నాయకులు పోతు వెంకట ప్రసాద్, రఘు పాల్గొన్నారు.

వెంకోజీపాలెంలో..

వెంకోజీపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) :గ్రేటర్ పరిధిలోని 16వ వార్డులో టీడీపీ వార్డు అధ్యక్షులు నార గోపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇసుకతోటలో ఇంటింటికి తిరిగి ఏడాదిలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వాటి కారణాలు ఏమిటో తెలుసుకుని టీడీపీ సెంట్రల్ కార్యాలయానికి తెలియజేసి లబ్ధిదారునికి సంక్షేమ పథకం అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంటింటికి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ తూర్పు నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు పల్లా ఉమారాణి, విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ, నాయకులు మొల్లి శంకర్, ముగడ వాసు, జి.అప్పన్న, బంగార్రాజు ఇతర నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకోజీపాలెం : కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

ప్రతి ఇంటి వద్దకూ వెళ్లాలి

▸ సుపరిపాలనలో తొలి అడుగుపై టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే వెలగపూడి దిశానిర్దేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు. వేదికపై వివిధ వార్డుల నాయకులు

ఎంవీపీ కాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సుపరిపాలన, తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి, వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించాలని, వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తెలుగుదేశం పార్టీ తూర్పు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గురువారం సాయంత్రం ఎంవీపీ ఒకటో సెక్టరులోని వీఎమ్మార్డీఏ కల్యాణమండపంలో సుపరిపాలన కార్యక్రమం నిర్వహించాల్సిన తీరుపై నాయకులకు వివిధ అంశాలను వివరించారు. బూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, కేఎస్ఎస్ సభ్యులు, కార్పొరేటర్లు పాల్గొన్న సమావేశంలో ఈ నెల రోజుల పాటు అందరూ ప్రజల్లో ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తెలుగుదేశం యాప్‌లో ప్రజల అభిప్రాయాలను నమోదు చేయాని తెలిపారు. ప్రభుత్వం అధికారంలో ఉందని ఎవరూ ధీమాగా ఉండరాదని, పార్టీ అభివృద్ధికి అందరూ పాటుపడాలని సూచించారు. నాయకులు చోడె పట్టాభిరాం, ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, గాడి సత్యం, మద్దిల రామలక్ష్మి, గొలగాని మంగవేణి, గేదెల లావణ్య, కెల్ల సునీత, పొత్రకొండ ధర్మారావు పాల్గొన్నారు.

నేటి నుంచి అనస్థీషియన్ల సదస్సు

వెంకోజీపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రోగులకు శస్త్ర చికిత్స సమయంలో మత్తు ఇంజక్షన్లు ఇవ్వడంలో వస్తున్న నూతన పోకడలు, అధునాతన వైద్య విధానాలపై చర్చించేందుకు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు మధురవాడలోని వైజాగ్ కన్వెన్షన్‌లో ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజీ 40వ సౌత్ జోన్, ఏపీ రాష్ట్ర 30వ వార్షిక సదస్సు నిర్వహిస్తున్నట్టు సదస్సు చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ కుచేల్ బాబు, చైర్మన్ డాక్టర్ డి.రాజశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.రవి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ కూర్మనాథ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాలయాన్ని వెంకోజీపాలెం మెడికవర్ ఆస్పత్రిలో డాక్టర్ కూర్మనాథ్, ఇతర డాక్టర్‌లు ప్రారంభించారు. ఈ వార్షిక సదస్సుకు ఏడు రాష్ట్రాల నుంచి 1500 మంది మత్తుమందు వైద్య నిపుణులు హాజరవుతారని తెలిపారు. మత్తు మందు వైద్య నిపుణులు పెద్ద సంఖ్యలో సదస్సుకు హాజరు కావాలని కోరారు.

సముద్రంలోకి కలుషిత నీరు

▸ మత్స్యకారుల ఆగ్రహం

మురుగునీటి శుద్ధి కేంద్రం నుంచి సముద్రంలోకి వదులుతున్న కలుషిత నీరు

ఎంవీపీ కాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సాక్షాత్తు ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్రం నుంచి మురుగు నీటిని సముద్రంలోకి వదిలేశారు. ప్రైవేటు సంస్థలు ఇలాంటి పనులకు పాల్పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటారు. మరి ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యవస్థలే ఇలాంటి పనులకు పాల్పడితే చర్యలు తీసుకునేదెవరు... ఎంవీపీ కాలనీ అప్పుఘర్ వద్ద సూవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్(మురుగు నీటి శుద్ధి కేంద్రం) నుంచి శుద్ధి చేసిన నీటిని మాత్రమే సముద్రంలోకి వదలాలి. కానీ అధికారుల పర్యవేక్షణ కొరవడిందో, వారే ఇలా మార్గదర్శనం చేశారో గాని, అక్కడి సిబ్బంది శుద్ధి చేసిన నీటిని సముద్రంలోకి వదిలుతూనే, మిగిలిన మురుగునూ తీర ప్రాంతంలోని ఇసుకలోకి విడిచిపెట్టేశారు. దీంతో అక్కడి పరిసరాలన్నీ కలుషితమై, తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. ఇదేంటని స్థానికులు అడిగితే, అక్కడ గొయ్యితీసి, అందులోకి మురుగు నీటిని వదిలేస్తామని సిబ్బంది చెబుతుండడం ఆశ్చర్యకరం.

'ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం'

ఎంవీపీ కాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : 'విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం' అంటూ విద్యార్థులు నినదించారు. ఒకసారి వినియోగించి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గ్రీన్ క్లైమెట్ స్వచ్ఛంద సంస్థ, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఎంవీపీ కాలనీలోని సమతా డిగ్రీ కళాశాల, శివాజీపాలెం, పెదవాల్తేరులోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలల్లో ప్లాస్టిక్ బ్యాగ్స్ ఫ్రీ డే అవగాహన కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. కోరమండల్ ఫెర్టిలైజర్స్ సంస్థ అందించిన సంచులను పంపిణీ చేశారు. గ్రీన్ క్లైమెట్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం, కళాశాల డైరెక్టర్ శ్రీనివాసరావు, జీవీఎంసీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దుర్గాకుమారి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సింగయ్య మృతి జగన్‌పై నెట్టే ప్రయత్నం : వైసీపీ నేత జూపూడి

మద్దిలపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సత్తెనపల్లిలో విగ్రహావిష్కరణకు వెళ్లే క్రమంలో జరిగిన సింగయ్య మృతిని జగన్‌పై నెట్టే ప్రయత్నాన్ని కూటమి ప్రభుత్వం చేస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్‌రావు ఆరోపించారు. మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి నాయకులు సింగయ్య భార్యను బెదిరించి జగన్‌కు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ తీసుకుంటున్నారని ఆరోపించారు. జగన్ పర్యటన రోజు ఎక్కడో కారు కింద మీ భర్త పడిపోయినట్టు ఎస్పీ చెప్పారని, ఆయనకు 108లో ఎక్కించి చంపివుంటారని అనుమానంగా ఉన్నట్టు సింగయ్య భార్య జగన్ వద్దకు వచ్చి చెప్పినట్టు జూపూడి అన్నారు.

ఇంజనీరింగ్ ప్రాజెక్టులపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమైన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

వెంకోజీపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి) : విశాఖ నగరాభివృద్ధి ప్రాజెక్టులపై దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన బీచ్ సమీపంలో ఉన్న స్మార్ట్ సిటీ కార్యాలయంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో విశాఖ నగరాభివృద్ధి దిశగా పలు ఇంజనీరింగ్ ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరాభివృద్ధి దిశగా జీవీఎంసీ అన్ని జోన్లలో ఇప్పటికే ప్రతిపాదించిన రోడ్లు యాన్యుటి మోడల్ ప్రతిపాదనలు, అభివృద్ధిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. రోడ్లు, కాలువలు, కల్వర్టులు, కూడళ్ల అభివృద్ధి, రోడ్డు సెంటర్ మీడియన్లు, విద్యుత్ దీపాలు, నీటి సరఫరా నిర్వహణ, డిశాలినేషన్ ప్లాంటు తదితర ఇంజనీరింగ్ పనుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నగరంలో పలు పార్కులను అభివృద్ధి చేసుందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, తాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని, నగరంలో నిర్మాణంలో ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రుషికొండ వద్ద డ్రైనేజీ స్కీమ్ పనులపై కార్యాచరణ చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తూ విశాఖ నగరాన్ని సుందరంగా, ఆకర్షణీయంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ ఇంజనీరింగ్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ పల్లమరాజుకు కమిషనర్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, అందరు పర్యవేక్షక ఇంజనీర్లు, స్మార్ట్ సిటీ మేనేజరు ఆనంద్, ఏపీ యూఐఎంఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏయూతో పరిశోధనా భాగస్వామ్యంపై ఎన్ఎస్‌టీఎల్ చర్చలు

సమావేశంలో పాల్గొన్న ఏయూ వీసీ రాజశేఖర్, ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్తలు

వెంకోజీపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏయూతో పరిశోధన రంగంలో కలిసి పని చేసే దిశగా ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్తలు చర్చించారు. గురువారం ఏయూ పాలకమండలి సమావేశ మందిరంలో ఏయూ ఉపకులపతి జీపీ రాజశేఖర్ సమక్షంలో ఏయూ అధికారులతో ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్తలు వీఎఫ్ సాజీ, వి.శ్రీనివాసరావు, టి.వేణుగోపాలరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏయూ మెరైన్ ఇంజనీరింగ్ విభాగంతో పాటు ఇంజనీరింగ్ కళాశాలలోని పలు విభాగాలతో సంయుక్తంగా కలిసి పని చేయడంపై చర్చించారు. త్వరలో ఒక సాంకేతిక సమ్మేళనం (కాంక్లేవ్) నిర్వహించే దిశగా చర్చలు జరిపించారు. అలాగే భవిష్యత్తులో వివిధ అంశాలతో పరిశోధనా సంబంధంగా పని చేసే దిశగా అవసరమైన అవగాహన ఒప్పందాలు చేసుకోవడంపై ప్రాథమిక చర్చలు జరిపారు. ఎంటెక్ నావెల్ ఆర్కిటెక్చర్ (ఈవెనింగ్ కోర్సు) ఎన్ఎస్టీఎల్ శాస్త్రవేత్తలు, సిబ్బందికి భాగస్వామ్యం కల్పించే దిశగా చర్చలు జరిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఎన్.కిషోర్‌బాబు, రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.శశిభూషణరావు, డీన్ ఔట్ రీచ్ ఆచార్య కె.రమాసుధ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర కారాగారంలో డి-అడిక్షన్ సెంటర్ ప్రారంభం

డి-అడిక్షన్ సెంటర్ ప్రారంభిస్తున్న అంజన్‌కుమార్

ఆరిలోవ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జైలులో ఖైదీలకు నైపుణ్యాభివృద్ధి, పునరావాసంపై జైలు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర జైళ్ళశాఖ డీజీపీ అంజనీకుమార్ ఆదేశించారు. ఆయన గురువారం కేంద్రకారాగారంలో గల ఆస్పత్రి బ్లాకులో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో జైలులో ఖైదీలకు ఉపాధి అవకాశాలను కల్పించాలని సూచించారు.

అనాథ మృతదేహం కేజీహెచ్‌కు తరలింపు

పెదవాల్తేరు, జూలై 3 : (ఆంధ్రజ్యోతి) విజయనగరం జిల్లాకు చెందిన లక్ష్మణ్ (34) అనే వ్యక్తి గురువారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని రెడ్ క్రాస్ సిబ్బంది, పోలీసుల సహాయంతో కేజీహెచ్‌కు తరలించారు. లక్ష్మణ్ హెచ్‌బీ కాలనీ లాస్ట్ బస్టాప్ వద్దనున్న ఓ మద్యం దుకాణం వద్ద గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నారనే సమాచారం ఎంవీపీ పోలీసులకు అందింది. దీంతో సీఐ మురళీ ఇదే సమాచారాన్ని పెదవాల్తేరులోని జీవీఎంసీ అధ్వర్యం లో నడుస్తున్న రెడ్‌క్రాస్ సిబ్బందికి మురళీకు సమాచారం తెలియజేశారు. రెడ్‌క్రాస్ సిబ్బంది అక్కడకు చేరుకుని వివరాలు ఆరా తీయగా మృతుడి పేరు లక్ష్మణ్ (34) అని అయనది విజయనగరం జిల్లా అని స్థానికులు తెలిపారు. కొన్నాళ్లుగా చెత్త ఏరుకుని వాటిని విక్రయించుకుంటూ కాలం గడిపేవాడని తెలుసుకున్నారు.

ఎంవీపీ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ ప్రశాంత్ కుమార్ సమక్షంలో లక్ష్మణ్ మృతదేహాన్ని రెడ్ క్రాస్ సిబ్బంది సహాయంతో పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

దివ్యాంగుల పాఠశాలలో ఎంవీవీఎస్ మూర్తి జయంతి వేడుకలు

మానసిక దివ్యాంగులకు పుస్తకాలు అందజేస్తున్న చోడె వెంకట పట్టాభిరామ్ తదితరులు

పెదవాల్తేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గీతం విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎంపీ స్వర్గీయ ఎంవీవీఎస్ మూర్తి 87వ జయంతి వేడుకలు టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరామ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు పుస్తకాలు, భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గీతం వంటి విద్యాసంస్థను ఎంవీవీఎస్ మూర్తి ఉన్నత సరస్వతి పీఠంగా తీర్చిదిద్దారన్నారు. విశాఖ, హైదారాబాద్, బెంగళూరు తదితర నగరాల్లోని ప్రాంగణాల్లో ఉన్నత విద్య అభ్యసించిన వేలాది మంది విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బైరెడ్డి పోతన్నరెడ్డి, కాళ్ల శంకర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులను ఆకట్టుకునేలా బస్సులుండాలి

▸ ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

అధికారులతో మాట్లాడుతున్న ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, జులై 3 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులను ఆకట్టుకునేలా బస్సులు పరిశుభ్రంగా ఉండాలని, ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు విశాఖపట్నం డిపో అధికారులకు సూచించారు. గురువారం డిపో కార్యాలయాన్ని, గ్యారేజీని, బస్సుల వాషింగ్ పాయింట్‌ను సందర్శించారు. నిర్వాహణ, పరిశుభ్రతలో ఆర్టీసీ బస్సులు కనీసస్థాయిలో ఉంటున్నాయని ప్రయాణికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయన్నారు. డిపో మేనేజర్ గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలు అందజేత

ఎంవీపీ కాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : తీవ్ర అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందింది. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాలను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు గురువారం సంబంధిత వ్యక్తులకు అందజేశారు.

శివాజీపాలేనికి చెందిన కొర్రయి రవిశంకర్‌కు రూ. 1,62,654లు, గొలగాని ఆద్యకు రూ.2,50,000లు మంజూరయ్యాయి. కార్యక్రమంలో కార్పొరేటర్లు గొలగాని మంగవేణి పోలారావు, గేదెల లావణ్యానాగరాజు, తెలుగుదేశం నాయకులు బొట్టా వెంకటరమణ, కాళ్ల శంకర్, వెలగపూడి ప్రతాప్ రుద్ర, నక్క కనకరాజు, తెడ్డురాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తూర్పు పరిశీలకుడిగా రమేశ్‌కుమార్

వెలగపూడిని మర్యాదపూర్వకంగా కలిసిన రమేశ్‌కుమార్

అచ్యుతాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ పరిశీలకుడిగా అచ్యుతాపురానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం రమేశ్‌కుమార్ విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఇంటింటికీ తెలుగుదేశంలో వెలగపూడి తో కలిసి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విమ్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు జోన్-3 ఈఈ (ఆపరేషన్స్) పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ సరఫరా నిలిపి వేయనున్నట్టు తెలిపారు. కైలాసగిరి ఫీడర్ నిర్వహణ, చెట్ల నరికివేత చేపడతుండడంతో సరఫరా నిలిపి వేస్తున్నట్టు పేర్కొన్నారు. తోటగరువు, బీఎస్ఆర్ నగర్, హనుమంతవాక కొండవాలు ప్రాంతం, విశాలాక్షినగర్, రెవెన్యూ కాలనీ, కైలాసగిరి రోడ్డు తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని వెల్లడించారు.

చెత్త కుప్పలు తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ప్రజా ఆరోగ్య కేంద్రం రోడ్డులో చెత్త కుప్పలు తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

పెదవాల్తేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 19వ వార్డు పెదజాలారిపేట ప్రజా ఆరోగ్య కేంద్రం రోడ్డుపై వారం రోజులుగా తరలించని చెత్తను గురువారం జీవీఎంసీ పారిశుధ్య కార్మికులు తొలగించారు.

ఈ సమస్యపై 'రోడ్డుపైనే చెత్తకుప్పలు' శీర్షికన గురువారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ గల చెత్త కుప్పల తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పనులను పర్యవేక్షించారు.

సినిమా గైడ్

- **తమ్ముడు** : మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)
- **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి
- **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),
- **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,
- **మార్గన్ :** శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 30, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 40, పచ్చిమిర్చి 46, కాకరకాయలు 38, బీరకాయలు 38, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 22, క్యారెట్ 40, దొండకాయలు 38, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 50, బద్దచిక్కుడు 50, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 28, బీన్స్ (పెన్సిల్) 95, కీరదోస 34, కాప్సికమ్ 74, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 32, చిలగడదుంపలు 36, కంద 54, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 42, కూర పెండలం 30, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)	(వంద - రూ.లలో)
విశాఖపట్నం	585
విజయనగరం	589
శ్రీకాకుళం	589

బ్యాగ్	
రైతు ధర	72
లైవ్ ధర	90
విత్ స్కిన్	154
స్కిన్‌లెస్	164

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **SANABOYENA PRAKASA RAO** (Old Name) S/o. Sanaboyina Suranna, Resident of: 40-1-16/48/1, Kasthurunagar-1, Kailasapuram, Visakhapatnam. Change my name from SANABOYENA PRAKASA RAO (Old Name) to **SANABOYINA SURYAPRAKASA RAO** (New Name) hence forth I am being Called as **SANABOYINA SURYAPRAKASA RAO** (New Name) for all purposes.
AJV_241692

CHANGE OF NAME

★ I, **PYDI SAI SIREESHA** (Old Name) W/o. Dumpala Vidya Sagar, Resident of: 1-119, Pedda Veedhi, Tholapi, Srikakulam. Change my name from PYDI SAI SIREESHA (Old Name) to **DUMPALA SAI SIRISHA** (New Name) hence forth I am being Called as **DUMPALA SAI SIRISHA** (New Name) for all purposes.
AJV_241693

CHANGE OF NAME

★ I, **CHILAKALAPALLI CHANDRIKA** (Old Name) W/o. Raghupatruni Durgaprasad Patnaik, Resident of : 1-191/1, GF-101, Sarswathi Nilayam, Susarla Col., Gopalapatnam, VSP. Change my name from CHILAKALAPALLI CHANDRIKA (Old Name) to **RAGHUPATRUNI CHANDRIKA** (New Name) hence forth I am Being Called as **RAGHUPATRUNI CHANDRIKA** (New Name) for all purposes.
AJV_241694

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact :
9963231176
9966165093

పారిశుధ్యం పక్కాగా చేపట్టండి: కలెక్టర్

మహారాణిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య చర్యలు పక్కాగా చేపడుతూ, అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన మాట్లాడుతూ తాగునీటి ట్యాంకులు, మురుగు కాలువల పక్కన ఉండే పైపులైన్లు శుభ్రపరచాలని ఆదేశించారు. పూడికలు తొలగిస్తూ, నీటినిల్వలు లేకుండా చూడాలని సూచించారు. బాల సంజీవని పథకాన్ని పక్కాగా అమలు చేయాలని, తల్లులకు, గర్భిణులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేయాలని, అన్నక్యాంటీన్లు పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్, డీఆర్వో భవానీ శంకర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మురళీనగర్‌లో జగన్నాథ తిరుగు రథయాత్ర రేపే

మురళీనగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శ్రీ జగన్నాథుని తిరుగు రథోత్సవాన్ని హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. మురళీనగర్‌లో ఈ నెల 5న సాయంత్రం 5 గంటలకు రథయాత్ర వైభవ వేంకటేశ్వరుని ఆలయం నుంచి ఎన్‌జీజీఓస్ కాలనీ, మురళీనగర్ 48ఎ బస్ రూట్ ప్రధాన రహదారిలో

అలంకరణలో జగన్నాథస్వామి

చేపడతారు. యాత్ర మాధవధార వీఎంఆర్డీఏ కల్యాణమండపం వద్ద ముగించనున్నట్లు హరేకృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధి యదురాజ దాస తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మంగళహారతుల మధ్య వైభవంగా జరిగే రథయాత్రలో పాల్గొనాలని కోరారు.

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం రేపు

మహారాణిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో ఉన్న న్యాయస్థానాల్లో జూలై 5న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయస్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, మోటారు ప్రమాదాల నష్టపరిహారాలు, కుటుంబ తగాదాలు, విడాకులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు తదితర కేసులను పరిష్కరించుకోవచ్చునని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా న్యాయసేవాధికారసంస్థ న్యాయసేవా సదన్‌లో మండల న్యాయసేవా సంఘాలు సంప్రదించాలని కోరారు.

రవీంద్రభారతి స్కూల్ జప్తు

అక్కయ్యపాలెం, జూలె 3 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్‌లోని రవీంద్ర భారతి స్కూల్‌ను జప్తు చేసినట్లు కార్మిక రాజ్య బీమా సంస్థ రికవరీ అధికారి జి.వేణు తెలిపారు. రవీంద్ర భారతి స్కూల్ యాజమాన్యం తమ ఉద్యోగులకు సంబంధించిన ఈఎస్‌ఐ బకాయిలు చెల్లించకపోవడంతో పాఠశాల భవనాన్ని జప్తు చేసినట్లు చెప్పారు. వివిధ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఈఎస్‌ఐ బకాయిలు వెంటనే చెల్లించి వారి సంక్షేమానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధికారి అభిజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్తేరు రాణి ట్రస్ట్ వార్షికోత్సవం

సీతమ్మధార, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎస్తేరు రాణి ఫౌండేషన్ ట్రస్ట్ 9వ వార్షికోత్సవం గురువారం బుదిల్ పార్క్ సమీపంలోని ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగింది. గౌరవ అతిథిగా హాజరైన ప్రజాపిత బ్రహ్మాకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి రామేశ్వరి మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల్లో ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. కులమతాలకు అతీతంగా ఈ ట్రస్ట్ సేవలకు తమవంతు సహాయ సహకారాలందిస్తామన్నారు. ఈ కార్యక్రమలో భారత్ బచావ్ విజయనగరం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ కరీం, టీడీపీ నాయకుడు ఎర్రబిల్లి ప్రభాకరరావు, ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎస్తేరు రాణి సుబ్బారెడ్డి, బుద్ధ బాబు పాల్గొన్నారు.

శ్రీ కుసుమ హరనాథ నామ సప్తాహం ప్రారంభం



అలంకృత మూర్తుల వద్ద ప్రముఖులు

డాబాగార్డెన్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహా విశాఖ పరిధిలోని శ్రీ కుసుమ హరనాథ నామ సప్తాహం గురువారం ప్రారంభమైంది. మందిరంలో దివ్యమంగళమూర్తులను సుందరంగా అలంకరించి అఖండ జ్యోతి వెలిగించిన అనంతరం ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. బృందగానంతో నామ సప్తాహాన్ని ప్రారంభించారు. భక్త బృందాలు షోడశాక్షరిని గానం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. ఆశ్రమ కమిటీ సభ్యులు బీవీ బాబాజీ, ఆర్‌వీఎస్ రమేష్, ఎస్.అన్నాజీరావు, ఎం.వి.రాజశేఖర్, కె.మంగరాజు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికి కృషి

- రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.వై.కల్యాణ చక్రవర్తి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రోటరీ గవర్నర్ కల్యాణ చక్రవర్తి, ఇతర ప్రతినిధులు

డాబాగార్డెన్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పోలియో రహిత సమాజానికి రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం నిరంతరం కృషి చేస్తుందని డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.వై.కల్యాణ చక్రవర్తి అన్నారు. గురువారం డాబాగార్డెన్స్ ఎల్ఐసీ దరి ఓ హోటల్‌లో రోటరీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నామిని గవర్నర్ శోభన్‌ప్రకాష్, నూతన అధ్యక్షుడు పీవీ రఘుపతి, కార్యదర్శి ఎన్.వంశీమోహన్, మాజీ అధ్యక్షుడు డి.మధుసూదన్‌రావు, జగన్‌మోహన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ 2025-2026 ప్రాజెక్టులో భాగంగా తొమ్మిది నుంచి 14 ఏళ్ల బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ వాక్సిన్ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వేసేందుకు నిర్ణయించామన్నారు. శోభన్ ప్రకాష్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు మరింత విస్తరించేలా కృషి చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల్లోని నిరక్షరాస్యులు, మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. నూతన అధ్యక్షుడు పీవీ రఘుపతి మాట్లాడుతూ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీతోపాటు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యదర్శి వంశీ మోహన్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులకు చేయూత ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు వినయ్‌గాంధీ బిల్లాపాటి, మణిమాల బోగవిళ్ళ, రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది.

రూ.2.5 కోట్లతో స్కేట్ బోర్డింగ్ పార్క్

- నేడు వీఎంఆర్డీఏ బోర్డు సమావేశంలో చర్చ

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహా నగర ప్రాంతాభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ) బీచ్‌రోడ్డులోని వుడా పార్కులో 70 సెంట్ల విస్తీర్ణంలో రూ.2.5 కోట్లతో స్కేట్ బోర్డింగ్ పార్క్‌ను నిర్మించనుంది. త్వరలో ఇక్కడ ఒలింపిక్ స్కేటింగ్ పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు పూర్తిస్థాయి స్కేటింగ్ పార్క్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు. ఇందులో స్కేటింగ్, రోలర్ స్కేటింగ్ అన్నింటికీ అవకాశం ఉంటుంది. వర్చువల్‌గా శుక్రవారం నిర్వహించనున్న బోర్డ్ సమావేశంలో దీనిపై చర్చించనున్నారు. అదేవిధంగా మధ్య తరగతి, ఉన్నత వర్గాల వారికి హౌసింగ్ నిర్మాణం, కైలాసగిరి రోప్‌వే అప్‌గ్రెడేషన్ వంటి అంశాలు చర్చిస్తారు. ఇదిలావుండగా తీర ప్రాంతం కోతకు గురి కాకుండా రూ.200 కోట్లతో చర్యలు చేపట్టేందుకు ఒక ప్రతిపాదన కేంద్రానికి పంపగా, దానికి టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి లభించినట్టు తెలిసింది.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎంపికై, గురువారం నగరానికి వచ్చిన పీవీఎన్ మాధవ్‌కు అఖండ స్వాగతం లభించింది. ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, నేతలు, కార్యకర్తలు, విమానాశ్రయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు.

డిపోల్లో జోరుగా రేషన్ సరఫరా

శ్రీనివాసనగర్ డిపోలో సరుకుల కోసం వచ్చిన కార్డుదారులు

మాధవధార, జులై 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని డిపోల్లో జోరుగా రేషన్ సరుకుల సరఫరా కొనసాగుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ డిపోలతో సంబంధాలు తెగిపోయిన కార్డుదారులు తిరిగి కూటమి సర్కారు ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ అధికారుల పర్యవేక్షణలో సర్కిల్-1 పరిధి కంచరపాలెం, మాధవధార, మురళీనగర్ ప్రాంత డిపోల్లో కార్డుదారులకు డీలర్లే దుకాణాల వద్ద సరుకులు అందిస్తున్నారు. జోరు వానలోనూ సాంకేతిక ఇబ్బందుల్ని అధిగమించి ఈపాస్ యంత్రాల్లో కార్డుల అర్హతను తనిఖీ చేసి కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరికీ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం, అర కిలో పంచదార ప్యాకెట్లను డీలర్లు అందజేస్తున్నారు. ఇప్పటికే జూన్ 28 నుంచి జూలై 1 వరకు ఈ ప్రాంత డిపోల్లో 65 ఏళ్లు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇళ్ల వద్దకే డీలర్లు సరుకుల్ని అందించారు. 1వ తేదీ నుంచి సాధారణ కార్డుదారులంతా డిపోల వద్ద సరుకుల్ని స్వయంగా తీసుకెళ్తున్నారు. ఈ నెల 15 వరకు డిపోల్లో యథావిధిగా సరుకుల సరఫరా సాగుతుందని అర్బన్-1 పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

జనసైనికుల కోలాహలం మధ్య హరిహరవీరమల్లు ట్రైలర్

మహారాణిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రఖ్యాత సినీనటుడు పవన్ కల్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' చిత్ర ట్రైలర్‌ను గురువారం రాత్రి ఇక్కడ థియేటర్‌లో ప్రదర్శించారు. ఈ చిత్రం త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో అభిమానులు, జనసైనికుల కోసం జగదాంబ జంక్షన్ వద్ద ఉన్న శ్రీకాంతి హాల్‌లో ఆర్భాటంగా ప్రదర్శించారు. ఈ వేడుకలకు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్‌తో పాటు పలువురు జనసేన నాయకులు, పవన్ అభిమానులు హాజరయ్యారు. ట్రైలర్ విడుదల సమయంలో ఉత్సాహంతో అభిమానులు కేరింతలు కొడుతూ ఈలలు, కేకలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ పవన్ అభిమానులకు పండుగ వాతావరణమని, ఈ సినిమా ట్రైలర్ అద్భుతంగా ఉందని అన్నారు. సినిమా కూడా సూపర్ హిట్ అవుతుందని భావిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఎంవీవీఎస్ మూర్తికి టీడీపీ నేతల నివాళి

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సీతంరాజు సుధాకర్

అక్కయ్యపాలెం/సీతమ్మధార/జ్ఞానాపురం, జూలె 3 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖపట్నం మాజీ ఎంపీ, గీతం విద్యా సంస్థల వ్యవస్థాపకుడు ఎంవీవీఎస్ మూర్తి మార్గదర్శి అని పలువురు పేర్కొన్నారు. ఎంవీవీఎస్ మూర్తి జయంతి కార్యక్రమాన్ని గురువారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కయ్యపాలెం పరిధి గ్రేటర్ 45వ వార్డు తాటిచెట్లపాలెం వైఎస్సార్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన టీడీపీ సంస్థాగత ఎన్నికల సమావేశంలో ఎంవీవీఎస్ మూర్తి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు, పైలా ముత్యాలనాయుడు, భరణికాన రాజు, సుభాని, వాసుపల్లి రాజు, అప్పన్న, సౌజన్య, మధుసూదనరావు, షేక్ బాబ్జి పాల్గొన్నారు. ఉత్తర నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఎంవీవీఎస్ మూర్తికి నివాళులర్పించారు. మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేశారు. బీజేపీ నాయకురాలు శ్యామలా దీపిక తదితరులు పాల్గొన్నారు. అల్లిపురంలోని 33వ వార్డు టీడీపీ నాయకులు విల్లూరి చినతల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విల్లూరి తిరుమలాదేవి, చక్రవర్తి ఆధ్వర్యంలో అల్లిపురం మోడల్ స్కూల్, సీబీఎం హైస్కూల్, న్యూమోడల్ స్కూల్‌లో 300మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యాసామగ్రిని ఎన్టీఆర్ వైద్యసేవా చైర్మన్, దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్ అందజేశారు. ట్రస్టు సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో విల్లూరి డాక్టర్ చక్రవర్తి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.ఆనంద్, ఎ.కనకరాజు, బి.సూర్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి పూజా మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

అక్కయ్యపాలెం, జూలె 3 (ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి పూజా మహోత్సవాన్ని ఈ నెల 10న రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీసాయి ధ్యానమందిరంలో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు తెలిపారు. ఆలయ ఆవరణలో గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి భక్తుల స్వహస్తాలతో సాయిబాబాకు క్షీరాభిషేకం, 11 గంటల నుంచి బాబా ప్రసాదం వితరణ చేయనున్నట్లు చెప్పారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేఎంఎల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ నాగభూషణం దంపతులు, ఆళ్ళ శ్రీనివాస్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'9న ఆటోల బంద్‌ను విజయవంతం చేయండి'

రైల్వేస్టేషన్ ప్రధాన ద్వారం వద్ద మాట్లాడుతున్న వామనమూర్తి

అల్లిపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట ప్రభుత్వాల మోటారు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న విశాఖ నగరంలో జరిగే రవాణా రంగ సమ్మెను, ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆటో డ్రైవర్లు రైల్వేస్టేషన్ ప్రధానద్వారం వద్ద ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వామనమూర్తి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన హిట్ అండ్ రన్ 12 చట్టాన్ని రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మోటారు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ వాహన మిత్ర కింద రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్టాండ్ అధ్యక్షులు వై.వెంకట్, జె.గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడల్లో పతక విజేతలకు నగదు ప్రోత్సాహకాలు

ప్రోత్సాహకాల చెక్కు ప్రతిని .కె.మణికంఠరాజు, ఎల్.దివ్యసాయిలకు అందిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

విశాఖపట్నం స్పోర్ట్సు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జాతీయ క్రీడల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి పతకాలు సాధించిన క్రీడాకారులకు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ నగదు ప్రోత్సాహాలను అందించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్‌లో జరిగిన 38వ జాతీయ క్రీడల్లో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహాలు అందిస్తామని ముందుగానే ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం, వాగ్దానాన్ని నిలబెటుకుంది. అథ్లెటిక్స్ ఆర్చరీ, బ్యాడ్మింటన్, కయాకింగ్, తైక్వాండో, బీచ్ వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, జిమ్నాస్టిక్స్ క్రీడాంశాల్లో పతకాలు సాధించిన 15 మంది క్రీడాకారులకు రూ.91.75 లక్షలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. నగదు బహుమతులు పొందిన క్రీడాకారులలో విశాఖకు చెందిన అంతర్జాతీయ అథ్లెట్, ఒలింపియన్ ఎర్రాజీ జ్యోతి, వాలీబాలర్లు కె.మణికంఠ రాజు, ఎల్.దివ్యసాయి ఉన్నారు. అథ్లెటిక్స్ మహిళల 100 మీ. హర్డిల్స్, 200 మీ. రేస్‌లో స్వర్ణ పతకాలు సాధించిన ఎర్రాజీ జ్యోతికి రూ.15 లక్షలు, పురుషుల బీచ్ వాలీబాల్‌లో స్వర్ణ పతకం అందించిన కె.మణికంఠరాజు, ఎల్.దివ్యసాయి చెరొక రూ.7.5 లక్షలు పొందారు. నగదు ప్రోత్సాహాన్ని అందుకున్న కె.మణికంఠరాజు, ఎల్.దివ్యసాయిలకు వాలీబాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు గురువారం తన కార్యాలయంలో అభినందించారు.

కేజీహెచ్‌లో ఆర్‌వో ప్లాంట్లు ప్రారంభం

ఆర్‌వో ప్లాంట్ల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, అధికారులు

మహారాణిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కేజీహెచ్‌లో వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. కేజీహెచ్‌లో రోగులు, వారి సహాయకులు, ఆసుపత్రి సిబ్బంది దాహం తీర్చేలా దివీస్ ల్యాబ్ సంస్థ సమకూర్చిన ఆర్‌వో ప్లాంట్లను గురువారం ఆయన ప్రారంభించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద దివీస్ సంస్థ రూ.1.28 కోట్లు వెచ్చించి 12 యూనిట్ల స్వచ్ఛమైన తాగునీరు అందించే 8 ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేసింది. రూ.45 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ముఖద్వారాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రోగులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నూతన నిర్మాణాలు ప్రారంభించామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వాసవిలతా, ఆర్‌ఎంవో డాక్టర్ బంగారయ్య పాల్గొన్నారు.

మొరాయించిన సర్వర్

(5వ పేజీ తరువాయి)

వాటిని రద్దు చేసి, డిపోలకు అప్పగించడంతో వీలున్నప్పుడు సరకులు తీసుకోవచ్చునని సంబరపడ్డామని, సర్వర్ మొరాయింపుతో తిరగాల్సి వస్తోందని అక్కయ్యపాలెం పరిధిలోని ఓ డిపో వద్దకు సరకుల కోసం వచ్చిన సరస్వతి వాపోయారు. రోజుకు 50 నుంచి 60 మందికే సరకులు అందుతున్నాయన్నారు. సర్వర్ సమస్యను సత్వరం పరిష్కరించాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పి.చిట్టిరాజు అధికారులను కోరారు. దీనిపై జిల్లా పౌర సరఫరాల అధికారి వి.భాస్కర్ వద్ద ప్రస్తావించగా సర్వర్ నెమ్మదిగా పనిచేస్తోందని, ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. జిల్లాలోని 5.24 లక్షల కార్డులకుగాను మూడు రోజుల్లో 2,02,710 మందికి సరకులు పంపిణీ చేశామన్నారు.

వీఎంఆర్‌డీఏ వేలం పాటల్లో బినామీలు

(5వ పేజీ తరువాయి)

చేయకపోవడంతో అధికారులు స్వాధీనం చేసుకొని మళ్లీ పాట నిర్వహించారు. ఇలాంటి సమయాల్లో గతంలో వేలంలో ఎంత ధర పలికిందో అదే అప్‌సెట్ ధరగా నిర్ణయిస్తారు. కానీ ఇక్కడ ఆ దుకాణదారుడు అద్దెకు తీసుకోలేదు కాబట్టి దానిని పరిగణనలోకి తీసుకోలేదని అధికారులు చెబుతున్నారు. అదే భవనంలో అంతే విస్తీర్ణం కలిగిన దుకాణాలకు ఒక్కొక్కరు సగటున నెలకు రూ.80 వేలు కడుతుంటే...రింగ్ అయినవారు రూ.14 వేలకు దక్కించుకోవడంతో విషయాన్ని చైర్మన్ ప్రణవ్ గోపాల్ దృష్టికి తీసుకువెళ్లారు. సంస్థకు ఆ ఒక్క దుకాణం వల్లే నెలకు రూ.70 వేలు నష్టం వస్తున్నట్టు గమనించి, ఆయన అధికారులను పిలిచి మాట్లాడగా తప్పు జరిగినట్టు అంగీకరించారు. ఆ దుకాణం కేటాయింపును పెండింగ్‌లో పెట్టి మళ్లీ వేలం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ ఫిర్యాదు వచ్చింది కాబట్టి విషయం బయట పడిందని, ఇలా ఇంకెన్ని ఉన్నాయో చూడాలని ఆయన ఆదేశించడంతో అధికారులు ఆ పనిలో నిమగ్నమయ్యారు. ఇలాంటివి నివారించడానికి వేలం పెట్టకుండా నిర్ణీత ధర పెట్టి లాటరీ ద్వారా కేటాయిస్తే అక్రమాలకు అవకాశం ఉండదని వ్యాపారులు సూచిస్తున్నారు. అధికారులు పునరాలోచన చేయాల్సి ఉంది.

కేకే లైన్‌లో కొనసాగుతున్న రైళ్ల రద్దు

(5వ పేజీ తరువాయి)

సింఘాల్ పర్యవేక్షణలో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ మార్గంలో గురువారం కొన్ని రైళ్లను రద్దు చేయగా, మరికొన్నింటి గమ్యాలను కుదించారు. జగదల్‌పూర్-రూర్కెల ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (18108), జగదల్‌పూర్-భువనేశ్వర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ (18448) రైళ్లను శుక్రవారం (4న) కూడా రద్దు చేశారు.

నేడు కిరండూల్ రైలు అరకు వరకే...

విశాఖ-కిరండూల్ పాసింజర్ (58501) శుక్రవారం విశాఖలో బయలుదేరి అరకులోయ వరకూ వెళుతుంది. తిరుగు ప్రయాణంలో కిరండూల్-విశాఖ పాసింజర్ (58502) రైలు అరకులోయలో బయలుదేరి విశాఖ చేరుతుంది. అరకులోయ, కిరండూల్ మధ్య రాకపోకలు రద్దు చేశారు. అలాగే కిరండూల్-విశాఖ నైట్ ఎక్స్‌ప్రెస్ (18516) శుక్రవారం కోరాపుట్ నుంచి బయలుదేరి విశాఖ చేరుతుంది. ఇక హౌరా-జగదల్‌పూర్-హౌరా మధ్య రాకపోకలు సాగించే సమలేశ్వర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను (18005/18006) ఈనెల 4, 5 తేదీల్లో హౌరా-కోరాపుట్ మధ్య నడిచే విధంగా చర్యలు చేపట్టారు. కోరాపుట్-జగదల్‌పూర్ మధ్య రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేశారు.

అసంపూర్తిగానే అల్లూరి మ్యూజియం

(5వ పేజీ తరువాయి)

అల్లూరి పశువైద్యశాల వంటి వాటిని నెలకొల్పారు. 2001లో నాటి పర్యాటక శాఖా మంత్రి గౌతు శ్యామసుందరశివాజీ మంజూరుచేసిన నిధులతో అల్లూరి జనన గృహాన్ని నిర్మించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించారు. అనంతర కాలంలో పాలకులు ఈ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారు. 2014లో భీమిలి ఎమ్మెల్యేగా ఎన్నికైన గంటా శ్రీనివాసరావు చొరవతో మరికొన్ని అభివృద్ధి పనులను కొంతవరకూ చేపట్టారు. అల్లూరి సామాజిక వేదిక ఆధునికీకరణ, అల్లూరి పార్కులో నూతన విగ్రహం ఏర్పాటు, అల్లూరి పార్కు అభివృద్ధి వంటి పనులను అప్పటి ఎంపీ కంభంపాటి హరిబాబు ఎంపీ నిధులు, ఇతర నిధులతో చేయించారు. అల్లూరి మ్యూజియానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసింది. అనంతరం వైసీపీ ప్రభుత్వం రావడంతో ఆ నిధుల కేటాయింపును రద్దు చేసింది. మళ్లీ తాము కొత్తగా నిధులు మంజూరు చేశామని ప్రకటించి 2019 డిసెంబరు 23న రూ.2 కోట్లతో అల్లూరి మ్యూజియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ మ్యూజియం నిర్మాణం నేటికీ పూర్తికాలేదు. ఈ గ్రామాన్ని ఒక శ్రద్ధా కేంద్రంగా నిలిపి అల్లూరి జన్మ స్థలాన్ని పర్యాటకులు, ఇతర ఔత్సాహికులు, చరిత్ర పరిశోధకులు సందర్శించే విధంగా తీర్చిదిద్దడంలో గత ప్రభుత్వ పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. నాడు పర్యాటక శాఖ మంత్రిగా పనిచేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు నగర సందర్శనకు వచ్చే పర్యాటకులు పద్మనాభం మండలంలోని అల్లూరి జన్మస్థలం, పద్మనాభ యుద్ధ స్థలం, పొట్నూరు శ్రీకృష్ణదేవరాయల విజయస్థూపం వంటి చారిత్రక స్థలాలతో పాటు, ఆలయాలను పర్యాటకులు సందర్శించే విధంగా ప్రత్యేక ప్యాకేజీ రూపొందిస్తామని ప్రకటించారు. కానీ, ఆ హామీ ప్రకటనలకే పరిమితమయ్యింది. ఇక అల్లూరి జనన గృహ అభివృద్ధి పనులు కూడా గత ఏడాది నుంచి ఇప్పటికీ కొనసా...గుతూనే ఉన్నాయి. 2014లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఉన్న సమయంలోనే అల్లూరి జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని జీవో జారీచేశారు. ఆయన హయాంలోనైనా ఈ ప్రాంతానికి పర్యాటకంగా ప్రాచుర్యం కల్పించి, అల్లూరి జనన స్థలాన్ని భావితరాలు సందర్శించి స్ఫూర్తిని పొందే విధంగా తీర్చిదిద్దాలని జిల్లావాసులు కోరుకుంటున్నారు.

నీటి సరఫరా టెండర్లలో రింగ్

(5వ పేజీ తరువాయి)

వివరించారు. దీనికి కొందరు కాంట్రాక్టర్లు విముఖత చూపగా, మరికొందరు స్వాగతించారు. యూనియన్‌లోని నేతలు తమ బినామీలకు, అనుచరులకు పనులు కట్టబెట్టేందుకే ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారని కొందరు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో ఇటీవల 15 పనులకు ఒకసారి, మరో 15 పనులకు ఇంకొకసారి వేర్వేరుగా టెండర్లు పిలిచారు. 30 వర్కులను ఒక్కొక్క కాంట్రాక్టర్‌కు వాటాలుగా పంచుతామని, ఎవరూ తొందరపడి టెండర్లు వేయొద్దని యూనియన్‌లోని ఒక నాయకుడు ఆదేశించినట్టు తెలిసింది. ఎవరైనా తమను కాదని టెండర్ వేస్తే మాత్రం వారికి క్వాలిటీ కంట్రోల్‌వారితోనూ, ఎంబుక్ రికార్డింగ్ సమయంలోనూ ఇబ్బందులు తప్పవని హెచ్చరించినట్టు సమాచారం. టెండర్ వేయడానికి ఆసక్తి ఉన్నవారు తమకు పేర్లు ఇస్తే తామే వారికి ఏదో ఒక వర్కును కేటాయించి, ఆ వర్కుకు మరొకరు టెండరు వేయకుండా చూస్తామని భరోసా ఇస్తున్నారని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. బాగా మిగిలే పనులను తాము ఉంచుకుని పెద్దగా గిట్టుబాటు కాని పనులు మాత్రం తమలాంటి వారికి కేటాయించేందుకు ఎత్తుగడ వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్లకు లాభసాటిగానే ఉంటున్నప్పటికీ, జీవీఎంసీకి లెస్‌ల రూపంలో మిగలాల్సిన ఆదాయం కోల్పోతుందని అధికారులు చెబుతున్నారు. కాంట్రాక్టర్లు రింగ్ అయిపోవడంపై అధికారులు సీరియస్‌గా చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ వారితో అంతర్గతంగా అవగాహన కుదుర్చుకోవడంతో నోరెత్తకుండా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయాన్ని జీవీఎంసీ కాంట్రాక్టర్ల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.రమేష్ వద్ద ప్రస్తావించగా, కాంట్రాక్టర్లకు ఏడాదికి పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. మేలు జరిగేలా చూసేందుకే తక్కువకు వర్కులు చేసుకునేలా అందరినీ ఏకతాటిపైకి తెచ్చి ఒక్కోవర్కుని ఒకరు చొప్పున పంచుకునేలా చేస్తున్నామన్నారు.

ఘటాలు ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా పెద్దింటమ్మ ఉత్సవం

మల్కాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం గ్రామ దేవత పెద్దింటమ్మ (గోనాలమ్మ) పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో అమ్మవారి చదనుపట్టు వద్ద తొలుత పూజలు చేసి, అనంతరం పెద్దింటమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఘటాలతో గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పల్గొన్నారు.

9న వెంకటేశ్వర గిరి ప్రదక్షిణ

ఉక్కుటౌన్‌షిప్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న ఆషాడ పౌర్ణమి సందర్భంగా స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ చేపట్టనున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆరు గంటల నుంచి గిరి ప్రదక్షిణ ప్రారంభం కానుందని, ఆరోజు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నామని తెలిపారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులు టార్చులైట్లు తెచ్చుకోవాలని సూచించారు.

సోలార్‌తో తక్కువ ధరకే విద్యుత్

గాజువాక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సోలార్ వాడడం వల్ల అతి తక్కువ ధరకే విద్యుత్ లభిస్తుందని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీకే. నాయుడు అన్నారు. గురువారం గాజువాకలో సోలార్ రూఫ్ టాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి 'సూర్యఘర్ యోజన' పథకం ద్వారా సోలార్ రూఫ్ నిర్మించుకుంటే విద్యుత్ ఆదా అవుతుందని, వీటి ఏర్పాటుకు అతి తక్కువ వడ్డీలకే బ్యాంకు రుణం ఇస్తుందని అన్నారు. సోలార్ రూఫ్ టాప్ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వీటిని ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 72వ వార్డు కార్పొరేటర్ ఏజే.స్టాలిన్, డిప్యూటీ ఈఈ పార్థసారథి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

గోపాలపట్నం, జూలై 3(ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్ల మరమ్మతులు, నిర్వాహణలో భాగంగా గోపాలపట్నం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని జోన్ - 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు. బంక్ ఏరియా, నరసింహనగర్, ఉడా కాలనీ, టైలర్స్ కాలనీ, శ్రీరామ్‌నగర్, ప్రశాంతినగర్, నాగేంద్రకాలనీ, సూర్యనగర్, సంతోష్‌నగర్, డీఏఆర్ నగర్‌బాజీజంక్షన్ ప్రాంతాల్లో ప్రజలు సహకరించాలని కోరారు.

సినిమా గైడ్

- **తమ్ముడు**: మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)
- **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి
- **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),
- **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,
- **మార్గన్** : శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 34, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 40, పచ్చిమిర్చి 52, కాకరకాయలు 38, బీరకాయలు 38, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 22, క్యారెట్ 40, దొండకాయలు 44, బంగాళ దుంపలు 20, అరటికాయ 10, మునక్కాడలు (కిలో) 86, అల్లం 50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 50, బద్ధచిక్కుడు 50, దోసకాయలు 18, వెల్లుల్లి 90, కొబ్బరికాయ 28, బీన్స్ (పెన్సిల్) 90, కీరదోస 34, కాప్సికమ్ 74, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 34, చిలగడ దుంపలు 40, కంద 74, దేముడు చిక్కుడు 76, గోరు చిక్కుడు 44, కూర పెండలం 30, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	585
విజయనగరం	589
శ్రీకాకుళం	589

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	72
లైవ్ ధర	92
విత్ స్కిన్	154
స్కిన్‌లెస్	164

సుపరిపాలనలో తొలి అడుగు సభలో మాట్లాడుతున్న పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు, సుపరిపాలనలో ఏడాది కరపత్రాలతో టీడీపీ నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు

ఆర్పీపేట (కంచరపాలెం), జూలై 3 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు తరాలకు వనరులు, ఉపాధి కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. జీవీఎంసీ 57వ వార్డులో భవానీ గార్డెన్, సిద్ధార్థనగర్, శ్రీరామ్‌నగర్ తదితర గ్రామాల్లో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి.గణబాబు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తుతరాల మనుగడకు అవసరమైన వనరుల కల్పన కోసం ముందుచూపుతో చంద్రబాబు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఏడాది పాలనలో నగరానికి మూడు ఐటీ దిగ్గజ కంపెనీలను తీసుకువచ్చిన ఘనత బాబుకే చెందుతుందని అన్నారు. వైసీపీ హయాంలో చేసిన అప్పులతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందన్నారు. అయినప్పటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఉద్యోగుల జీతాలు ఒకటో తారీఖున వస్తునాయన్నారు. మరింత మెరుగైన పాలనను అందించడానికి ప్రభుత్వం ప్రణాళికలతో ముందుకు వెళుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం

గోపాలపట్నం/ఎన్ఏడీ జంక్షన్ : జీవీఎంసీ 90, 91వ వార్డుల్లో ఎమ్మెల్యే పి.గణబాబు తనయుడు మౌర్యసింహ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసిందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి పథంలో నడిపించేలా కూటమి నాయకులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్యసింహ

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

గాజువాక: రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం టీడీపీ యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రాంపురంలో తొలి అడుగు

పెందుర్తి : మండలంలోని రాంపురం గ్రామంలో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ సభ్యుడు రెడ్డి నారాయణరావు హాజరైయారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందన్నారు. ఏడాదిలో కూటమి సాధించిన విజయాలను ప్రజలకు వివరించి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి అజెండా

కూర్మన్నపాలెం: వైసీపీ హయాంలో గాడి తప్పిన రాష్ట్ర అభివృద్ధిని కూటమి హయాంలో గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని 86 వార్డు టీడీపీ అధ్యక్షుడు నల్లూరు సూర్య నారాయణ అన్నారు. ఐవీఏసీ మాతృశ్రీ నగర్‌లో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి హయాంలో అమలు చేసిన పథకాలు ప్రజలకు సంతృప్తినిచ్చాయని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి అజెండాగా కూటమి ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఏడాదిలో కూటమి ఎంతో చేసింది

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. జీవీఎంసీ 87 వార్డులో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో ఎంతో చేశామని అన్నారు.

కూటమి హయాంలోనే సుపరిపాలన

అగనంపూడి: కూటమి ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందుతోందని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పేర్కొన్నారు. వార్డులోని గొల్లపేట గ్రామంలో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ప్రయాణికులను ఆకట్టుకునేలా బస్సులుండాలి

- ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులను ఆకట్టుకునేలా బస్సులు పరిశుభ్రంగా ఉండాలని, ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు విశాఖపట్నం డిపో అధికారులకు సూచించారు. గురువారం డిపో కార్యాలయాన్ని, గ్యారేజీని, బస్సుల వాషింగ్ పాయింట్‌ను సందర్శించారు. నిర్వాహణ, పరిశుభ్రతలో ఆర్టీసీ బస్సులు కనీసస్థాయిలో ఉంటున్నాయని ప్రయాణికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయన్నారు. డిపో మేనేజర్ గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.

డిపో అధికారులతో మాట్లాడుతున్న ఆర్ఎం బి.అప్పలనాయుడు

గోతులమయంగా పెందుర్తి - అరకు రహదారి

పెందుర్తి, జూలై 3(ఆంధ్రజ్యోతి): పెందుర్తి కొత్తవలస ప్రధాన రహదారి ఎన్‌హెచ్ 16 బ్రిడ్జ్ సమీపంలో గల రోడ్డుపై పడిన గుంతలు ప్రయాణికులను బెంబేలెత్తిస్తున్నాయి. విశాఖ నుంచి అరుకు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం అవ్వడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తుంటాయి. ఎన్‌హెచ్ 16 రోడ్డు బైపాస్ రోడ్డు నుంచి వాహనాలు మళ్లీ ఈ మార్గంలోనే నగరానికి, అనకాపల్లికి రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగా ఈ రోడ్డులో భారీ లారీలు వెళ్లడం వల్ల అధ్వానంగా మారిందని స్థానికులు అంటున్నారు. అలసలే వర్షా కాలం అవడంతో గుంతల్లో నీరు చేరి, వాహనదారులు ఆ గుంతల్లో పడిపోతున్నారు. అధికారులు స్పందించి ఈ రహదారికి మరమ్మతులు చేయించాలనికోరుతున్నారు.

సరిపల్లి బ్రిడ్జి సమీపంలో రహదారిపై గోతులు

బంటా కాలనీలో కార్డన్ సెర్చ్

వేపగుంట, జూలై 3(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 94వ వార్డు బంటా కాలనీ పరిసరాల్లో గురువారం ఉదయం పెందుర్తి పోలీసులు కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ఆయా కాలనీల్లోని ఇళ్లలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో పత్రాలు లేని 7 ద్విచక్ర వాహనాలను గుర్తించినట్లు పెందుర్తి సీఐ సతీశ్‌కుమార్ తెలియజేశారు. ఆనంతరం కాలనీవాసులకు నేరాలు వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సెర్చ్‌లో పెందుర్తి పోలీస్‌స్టేషన్ నుంచి 15 పోలీసులు పాల్గొన్నారు.

దుకాణంలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

21 మంది మెకానికల్ విద్యార్థులకు ఉద్యోగాలు

గాజువాక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ స్టీల్‌సిటి ఐటీఐలో గురువారం హ్యూందాయ్ సంస్థ ఆధ్వర్యంలో 21మంది మెకానికల్ విద్యార్థులకు ట్రైనింగ్ సర్టిఫికేట్‌లతో పాటు ప్లేస్‌మెంట్ ఆర్డర్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహపాత్రుడు మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగాలు రావడం సంతోషకరమైన విషయమని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐటీఐ ఉప సంచాలకులు ఆర్‌వీ.రమణ మాట్లాడుతూ సాంకేతిక విద్యకు ప్రాధాన్యం ఉందని, నేటి టెక్నాలజీకు అనుగుణంగా విద్యను బోధిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ కేఎస్.శ్రీనివాస్, హ్యూందయ్ రీజనల్ హెడ్ మనోజ్ బోతమ్, తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

గోపాలపట్నం, జూలై 3(ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీనగర్‌లోని భవిత కేంద్రాన్ని ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కో-ఆర్డినేటర్ డి.అప్పలనాయుడు గురువారం సందర్శించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆరా తీశారు. అనంతరం పిల్లలతో మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది భవిత కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కో- ఆర్డినేటర్ అప్పలనాయుడు

'అఖిల భారత కార్మిక సమ్మె జయప్రదం చేయండి'

సమ్మె పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

గాజువాక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న చేపట్టనున్న అఖిల భారత కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని గాజువాక జోన్ సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు డి.రమణ, ఎ.నూకేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా గురువారం గాజువాక కార్యాలయంలో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికలను బానిసలుగా మార్చే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు మంచి చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

అధ్వానంగా హెచ్‌బీ కాలనీ రోడ్డు

పెదగంట్యాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెదగంట్యాడ హెచ్‌బీ కాలనీ రోడ్డు అధ్వానంగా తయారైంది. ఎక్కడికక్కడ రోడ్డు మీద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బం దులు పడుతున్నారు. హౌసింగ్‌బోర్డు కాలనీ నుంచి పెదగంట్యాడ బాలచెరువు రోడ్డుకు అనుసంధానంగా ఉన్న ఈ రోడ్డు దశాబ్దాల క్రితం వేశారు. సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో రోడ్డు శిథిల స్థితికి చేరుకుంది. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు పెరిగిపో వడంతో మలుపు తిరిగే ప్రాంతంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదం టూ స్థానికలు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితిలో రోడ్డుమీద వర్షం నీరు నిలిచి పోవడంతో బురదమంగా మారింది. జీవీఎంసీ 75, 76 వార్డుల కార్పొరేటర్లు కూడా రోడ్డు మరమ్మతులకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు స్పందించి ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని హౌసింగ్ బోర్డు కాలనీ, నీలాపు నగర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

పూర్తిగా పాడైపోయిన హెచ్‌బీ కాలనీ రోడ్డు

విశాఖ విమల విద్యాలయం తెరిచేదెన్నడో?

ఉక్కుటౌన్‌షిప్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉక్కుటౌన్‌షిప్‌లో ఉన్న విశాఖ విమల విద్యాలయం ఇప్పటివరకు తెరవకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యాయి. కానీ విమల విద్యాలయం మాత్రం తెరవలేదు. దీంతో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలో జూన్ 23న ఉక్కు యాజమాన్యంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాలకు వచ్చే నిధులతో పాఠశాల నడపటానికి అంగీకరించారు. పాఠశాల తెరిచేందుకు జిల్లా విద్యాశాఖాధికారుల అనుమతి కోసం లేఖ రాశారు. పాఠశాల తెరుచుకుంటుందని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు భావించారు. పాఠశాలలు పునఃప్రారంభమై 20 రోజులు అవుతున్నా ప్లాంట్‌లో మాత్రం తెరుచుకోలేదు. ఆ తరువాత అధికారుల నుంచి ఎటువంటి అనుమతి రాలేదని తెలిసింది. ఈ విషయం తమ దృష్టికి తీసుకురాలేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రంలోగా పాఠశాల తెరిచే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో శనివారం ఉక్కు ప్రధాన పరిపాలన భవనం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని చేస్తామని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి తెలియజేశారు.

ఉక్కు కర్మాగారంలోని విశాఖ విమల విద్యాలయం

బలరామావతారంలో దర్శనమిస్తున్న జగన్నాథుడు

బలరామావతారంలో జగన్నాథుడు

అగనంపూడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జగన్నాథుడి రథయాత్ర సందర్భంగా గురువారం స్వామివారు బలరామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఇంద్రద్యుమ్న మందిరంలో కొలువుదీరిన జగన్నాథస్వామి, సుభద్ర, బలభద్రలను అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పరిసర ప్రాంత ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. బొర్రమాంబ పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు లలితా, విష్ణు సహస్రనామ పారాయణ చేపట్టారు. కామాక్షి భజన మండలి ఆధ్వర్యంలో భజను చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

6న నిర్వాసితుల సమస్యలపై సమవేశం

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఉక్కు నిర్వాసిత నేతలు

అగనంపూడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం తమ విలువైన భుములను దారాదత్తం చేసిన ఉక్కు నిర్వాసితల సమస్యలపై ఈనెల 6న స్థానికంగా సమావేశం నిర్వహించనున్నారు. ఈమేరకు గురువారం ఉక్కు నిర్వాసితుల ఆధ్వర్యంలో సమావేశానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సదర్భంగా నిర్వాసిత నాయకులు మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించడానికి తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో నిర్వాసితులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

పెంచిన పార్కింగ్ ఫీజు రద్దు చేయాలని వినతి

ఉక్కుటౌన్‌షిప్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల సౌకర్యార్థం కూర్మన్నపాలెం ఆర్చ్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో పెంచిన పార్కింగ్ ఫీజులను తగ్గించాలని కోరుతూ ఉక్కు కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు. ఇప్పటి వరకు నిర్వాసిత దివ్యాంగులకు పార్కింగ్ స్థలం అప్పగించి కేవలం రెండు రూపాయలు మాత్రమే వసూళ్లు చేసేవారని, కానీ ఒకేసారి రూ.36కు పెంచడం సరికాదని అన్నారు. వాణిజ్య దృక్పథంతో కాకుండా కార్మిక ప్రయోజనాల కోసం ఆలోచించాలని కోరారు.

షిప్‌యార్డు సీఎండీ విజయాలపై పుస్తకావిష్కరణ

మల్కాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ ఈనెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఐదేళ్లలో సాధించిన విజయాలపై గురువారం ఓ పుస్తకాన్ని ఆవిష్కరించారు. నౌక నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో నిర్మించి సంబంధిత సంస్థలకు అప్పగించడంలో ఆయన ముందుండి నడిపించారు. మరమ్మతులను పూర్తిచేసిన నౌకలను పంపించారు. జలాంతర్గాములకు మరమ్మతులు చేయడంతో పాటు మినీ రత్నం హోదాను సాధించడమే ధ్యేయంగా సీఎండీ ప్రణాళికలను సిద్ధం చేశారని పుస్తకంలో పేర్కొన్నారు.

రేషన్ డిపో అదనపు కౌంటర్ ప్రారంభం

అక్కిరెడ్డిపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రేషన్ సరకుల కోసం ఎదురవుతున్న ఇబ్బందులనుస్థానికులు పౌర సరఫరాల శాఖాధికారులకు విన్నవించడంతో రేషన్ డిపో అదనపు కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. వార్డులోని కాళికానగర్, గిరిప్రసాద్ కాలనీ, రాజీవ్‌నగర్ కాలనీల ప్రజలు రేషన్ సరకుల కోసం దూరంలో ఉన్న డిపో వద్దకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాళికానగర్‌లో అదనపు కౌంటర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కౌంటర్ ద్వారా నెలలో 15 రోజులు సరకులు పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.

పార్టీలకు అతీతంగా రైతుల తరపున పోరాడాలి

ఉడా అధికారులు చేపట్టిన పనులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న రైతులు

వేపగుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వేపగుంట ఉడా భూవివాదం కొనసాగుతోంది. ఉడా అధికారులు రైతులపై ఫిర్యాదు చేయడంతో వివాదం మరింత తీవ్రంగా మారింది. వర్షాలు కురుస్తుండడంతో తమ భూముల్లో మొక్కలు నాటుకుంటున్న రైతులను గార్డులు అడ్డుకున్నారు. దీంతో మొదలైన వివాదం పోలీస్ ఫిర్యాదు వరకు వెళ్లింది. గార్డులైపై రైతులు, రైతుల పై గార్డులు ఫిర్యాదు చేసుకున్నారు. ఉడా భూములు తమవేనని రైతులు భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. నాయకులు పార్టీలకు అతీతంగా తమ తరపున పోరాడాలని రైతులు డిమాండ్ చేశారు. ఇప్పటికే దేవస్థానం భూవివాదం పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రాజకీయ పార్టీలు పోరాడాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు బల్ల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

గోపాలపట్నం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 88వ వార్డు నరవలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వశిక్షా అధికారులు గురువారం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వశిక్షా అధికారులు జి.శ్రీనివాసరావు, జి.లక్ష్మి గ్రామంలోని పాఠశాలను సందర్శించి విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన విద్యార్థుల వివరాలు సేకరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన, వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

AJC CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SANABOYENA PRAKASA RAO (Old Name) S/o. Sanaboyina Suranna, Resident of: 40-1-16/48/1, Kasthurunagar-1, Kailasapuram, Visakhapatnam. Change my name from SANABOYENA PRAKASA RAO (Old Name) to SANABOYINA SURYAPRAKASA RAO (New Name) hence forth I am being Called as SANABOYINA SURYAPRAKASA RAO (New Name) for all purposes.
AJV_241692

CHANGE OF NAME

★ I, PYDI SAI SIREESHA (Old Name) W/o. Dumpala Vidya Sagar, Resident of: 1-119, Pedda Veedhi, Tholapi, Srikakulam. Change my name from PYDI SAI SIREESHA (Old Name) to DUMPALA SAI SIRISHA (New Name) hence forth I am being Called as DUMPALA SAI SIRISHA (New Name) for all purposes.
AJV_241693

CHANGE OF NAME

★ I, CHILAKALAPALLI CHANDRIKA (Old Name) W/o. Raghupatruni Durgaprasad Patnaik, Resident of : 1-191/1, GF-101, Sarswathi Nilayam, Susarla Col., Gopalapatnam, VSP. Change my name from CHILAKALAPALLI CHANDRIKA (Old Name) to RAGHUPATRUNI CHANDRIKA (New Name) hence forth I am Being Called as RAGHUPATRUNI CHANDRIKA (New Name) for all purposes.
AJV_241694

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact :
9963231176
9966165093



విప్లవ జ్యోతి

స్వాతంత్ర్యోద్యమంలో చరిత్ర సృష్టించిన అల్లూరి

- పద్మనాభం మండలం పాండ్రంగిలో అమ్మమ్మ ఇంట జననం
- ఆదివాసీలపై బ్రిటీష్ పాలకుల అకృత్యాలను నిలదీసిన మన్యం వీరుడు
- సాయుధ పోరాటంతో ఆంగ్లేయులను వణికించిన ధీరుడు
- రంప తిరుగుబాటుతో స్వాతంత్ర్యోద్యమానికి శ్రీకారం
- నేడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి

చింతపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): **స్వాతంత్ర్యోద్యమంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం చరిత్ర సృష్టించింది. కేవలం రెండేళ్ల ఉద్యమంలో బ్రిటిష్ పాలకులను గడగడలాడించి, వారి వెన్నులో వణుకు పుట్టించాడు. ఆంగ్లేయుల అకృత్యాలు, దురాగతాలను ఎదిరించి, ఆదివాసీలనే అనుచరులుగా మార్చుకుని, రంప తిరుగుబాటుతో ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.**

అల్లూరి సీతారామరాజు అసలు పేరు శ్రీరామరాజు. కాలక్రమంలో సీతారామరాజుగా స్థిరపడింది. పద్మనాభం మండలం పాండ్రంగిలోని అమ్మమ్మ ఇంట జన్మించాడు. అతని తండ్రి వెంకటరామరాజుది పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు. ఫొటో స్టూడియో నడిపేవారు. 1890లో అనకాపల్లి వచ్చి కొంతకాలం ఉన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ నుంచి బతుకుదెరువు కోసం పాండ్రంగికి వచ్చిన వెంకటరామరాజు (శ్రీరామరాజు తాత) కుమార్తె సూర్యనారాయణమ్మతో 1895లో వివాహం జరిగింది. ఆమె మొదటి కాన్పు కోసం 1896లో పాండ్రంగి వచ్చింది. 1897 జూలై 4 సాయంత్రం 4.10 గంటలకు పాండ్రంగిలో శ్రీరామరాజు జన్మించారు. అతనికి ఏడాది వయసు వచ్చాక తల్లిదండ్రులు స్వగ్రామం మోగల్లు వెళ్లిపోయారు. వీరికి 1901లో కూమార్తె సీతమ్మ, 1906లో రెండో కుమారుడు సూర్యనారాయణరాజు జన్మించారు.

కలరాతో తండ్రి మృతి..

సీతారామరాజు తండ్రి రామరాజు రాజమండ్రిలో ఫొటో గ్రాఫర్‌గా స్థిరపడ్డారు. 1908లో జరిగిన గోదావరి పుష్కరాల సందర్భంగా కలరా సోకి మృతిచెందారు. ఆ సమయంలో సీతారామరాజు ఆరో తరగతి చదువుతున్నారు. తండ్రి మరణంతో కుటుంబానికి స్థిరాదాయంలేక, వివిధ ప్రదేశాలకు వెళ్లాల్సి వచ్చింది. ఇది అతని చదువుపై తీవ్ర ప్రభావం చూపింది.

కృష్ణాదేవిపేటలో అల్లూరి సీతారామరాజు, గంటన్నదొర సమాధులు

చిన్న వయసులో సీతారామరాజు

కృష్ణాదేవిపేటలో మకాం

కొంతకాలం తరువాత శ్రీరామరాజుకు కృష్ణాదేవిపేటలో చిటికెల భాస్కరనాయుడు ఆశ్రయం కల్పించారు. స్నేహితుడు పేరిచర్ల సూర్యనారాయణతో కలిసి 1917లో కాషాయ వస్త్రాలు ధరించి నీలకంఠేశ్వరుని ఆలయంలో మకాం పెట్టారు. ఆదివాసీలపై బ్రిటిష్ పాలకుల దురాగతాలు, అకృత్యాలపై రగిలి పోరాట పంథాను ఎంచుకున్నాడు. అదే సమయంలో నర్సీపట్నం నుంచి లంబసింగి ఘాట్ రోడ్డు నిర్మాణంలో పనిచేస్తున్న గిరిజనులకు తగిన కూలీ దక్కడం లేదని తెలుసుకున్నాడు. అత్యంత క్రూరుడైన చింతపల్లి తహసీల్దార్ బాస్టియన్ కాంట్రాక్టరుతో కుమ్మక్కై గిరిజనులకు ఆరు అణాలకు బదులుగా రెండు అణాలు మాత్రమే చెల్లించేవాడు. ప్రశ్నించిన వారిని కొరడాలతో కొట్టించేవాడు. దీనిపై సీతారామరాజు బ్రిటిష్ పాలకులకు లేఖ రాసినా చర్యలు తీసుకోలేదు. పైగా ఫిర్యాదుచేశాడనే కోపంతో బాస్టియన్ సీతారామరాజు ఉద్యమాన్ని లేవదీస్తున్నాడని ఫిర్యాదు చేశాడు. దీంతో వారు పైడిపుట్టి, నర్సీపట్నం ప్రభుత్వ అధికారులతో నిఘా పెట్టారు. అప్పటి ప్రభుత్వ ఉద్యోగి ఫజులుల్లాఖాన్ అల్లూరిని అభిమానించి సహాయం చేసేవాడు. దీంతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేయనని మాట ఇచ్చి కట్టుబడి ఉన్నాడు.

ఉద్యమానికి శ్రీకారం

ఫజులుల్లాఖాన్ 1922 జూలై 27న ఆకస్మికంగా మృతిచెందడంతో సీతారామరాజు ఉద్యమానికి శ్రీకారంచుట్టాడు. గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండుపడాల్, సత్యనారాయణ రాజు, అగ్గిరాజు, గోకిరి ఎర్రేసుతో సహా 150 మంది గిరిజనులను పోరాటానికి సమాయత్తం చేశాడు. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి బ్రిటిష్ పాలకులపై పోరాటానికి సిద్ధమయ్యాడు.

చింతపల్లి స్టేషన్‌పై దాడితో నాంది

అల్లూరి సీతారామరాజు 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి సాయుధ పోరాటానికి శ్రీకారం చుట్టాడు. స్టేషన్‌లో 11 తుపాకులు, 5 కత్తులు, 1,390 తుపాకీ గుళ్లు, 11 బాయనెట్లు స్వాధీనం చేసుకుని, వాటి వివరాలను రికార్డులో నమోదు చేశాడు. అదే క్రమంలో 23న కష్ణాదేవిపేట, 24న రాజవొమ్మంగి పోలీసుస్టేషన్‌లపై దాడిచేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాడు. అత్యంత సాహసోపేతంగా అక్టోబరు 15న ముందస్తు సమాచారం ఇచ్చి మరీ అడ్డతీగల పోలీసుస్టేషన్‌పై దాడిచేశాడు. అదే నెల 19న రంపచోడవరం పోలీసుస్టేషన్‌ని పట్టపగలే ముట్టడించాడు. అదే ఏడాది డిసెంబరు 6 నుంచి రెండో దశ ఉద్యమాన్ని ప్రారంభించి బ్రిటిష్ పాలకులను ముప్పుతిప్పలు పెట్టాడు.

రూథర్‌ఫర్డ్ నియామకం..

సీతారామరాజు చేపట్టిన ఉద్యమాన్ని అణచివేసేందుకు 1924 ఏప్రిల్ 17 మన్యానికి రూథర్‌ఫర్డ్‌ని కలెక్టర్‌గా నియమించారు. అతడు విప్లవాలను అణచివేయడంలో నిపుణుడు. కృష్ణాదేవిపేటలో సభను ఏర్పాటుచేసి వారం రోజుల్లో విప్లవకారుల ఆచూకీ తెలియకపోతే ప్రజలను కాల్చివేస్తామని హెచ్చరించాడు. విషయం తెలుసుకున్న సీతారామరాజు మే 7న పశువులకాపరి ద్వారా తానున్న ప్రాంతాన్ని పోలీసులకు చేరవేసి మంప చెరువులో స్నానం చేస్తూ పట్టుబడ్డాడు. దీంతో సీతారామరాజుపై విచారణ లేకుండానే కొయ్యూరులోని చింతచెట్టుకు కట్టి గుడాల్ కాల్చిచంపాడు. మే 8న రాజు మృతదేహాన్ని ఫొటో తీయించి, కృష్ణాదేవిపేటలో దహనం చేశారు.

నేడు పాండ్రంగిలో వేడుకలు

పద్మనాభం: అల్లూరి జన్మస్థలం పాండ్రంగిలో శుక్రవారం జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తదితరులు జయంత్యుత్సవంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు.

క్రైం... crime news

బెంగళూరులో 13మంది బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

- నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి వెల్లడి

వివరాలు వెల్లడిస్తున్న సీపీ, స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలు

మహారాణిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బెట్టింగ్‌లు నిర్వహించి డబ్బులు కాజేసే వారిపై పోలీసు కమిషనర్ ఉక్కుపాదం మోపారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన 13 మంది ముఠాను బెంగళూరులో అరెస్టు చేశారు. కమిషనరేట్‌లో గురువారం మీడియా సమావేశంలో సీపీ శంఖబ్రతబాగ్చి వివరాలు వెల్లడించారు. ఇటీవల సైబర్‌క్రైమ్ పోలీసులు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న కశింకోట వాసిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఆసమాచారం ఆధారంగా సాంకేతిక సాయంతో బెంగళూరు బిలేకహళ్ళిలో బెట్టింగ్ నిర్వహిస్తున్న ప్రాంతాన్ని గుర్తించారు. ప్రత్యేక బృందం వెళ్లి 13 మంది ముఠాను గుర్తించింది. వీరిలో మధ్యప్రదేశ్‌వాసి ఒకరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 8 మంది, ఝార్ఖండ్, బిహార్ వాసులు నలుగురిని అరెస్టు చేసి విశాఖ తీసుకువచ్చారు. వారి నుంచి 57 సెల్‌ఫోన్‌లు, 137 బ్యాంక్ పాసుపుస్తకాలు, 11 ల్యాప్‌టాప్‌లు, 132 ఏటీఎం కార్డులు, 4 సీసీ కెమెరాలు, నగదు లెక్కించే యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరు ఆన్‌లైన్‌లో పరిచయాలు పెంచుకుని మ్యూల్ బ్యాంక్ అకౌంట్‌లను కొరియర్ ద్వారా సేకరించి బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు సీపీ వివరించారు. అమాయకులను బెట్టింగ్ ఊబిలోకి లాగుతున్నారన్నారు. పంటర్స్, క్యాసినో తదితర గేమ్స్ ఆడుతున్నారన్నారు.

అప్పుల పాలై..మనో వేదనతో వ్యక్తి ఆత్మహత్య

డోలా రాము (ఫైల్‌ఫోటో)

ఎండాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బెట్టింగులు ఆడుతూ అప్పులపాలైన ఓ వ్యక్తి గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన గొల్లల ఎండాడలో జరిగింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. విజయనగరం జిల్లాకు చెందిన డోలా రాము (38) పదేళ్ల క్రితం రామాటాకీస్ సమీపంలో స్క్రాప్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. నాలుగు నెలల క్రితం గొల్లల ఎండాడలో ఇల్లు అద్దెకి తీసుకుని ఉంటున్నాడు. మూడేళ్లుగా ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటుపడి అప్పులపాలయ్యాడు. అప్పులు తీర్చే మార్గం లేక గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. భార్య లావణ్య వచ్చి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. స్థానికుల సహాయంతో ఆరిలోవ పోలీసులకు సమాచారం అందించారు. వారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతుబజార్లలో డ్వాక్రా స్టాళ్లకు ముగిసిన గడువు

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రైతుబజార్లలో డ్వాక్రా గ్రూపులకు కేటాయించిన దుకాణాలు ఈ నెలాఖరున ఖాళీ అవుతున్నాయి. టమోటా, బంగాళాదుంపలు, ఉల్లి, వెల్లుల్లి తదితర రకాలను విక్రయించుకునేందుకు డ్వాక్రా మహిళలకు అవకాశం కల్పించారు. ప్రతి గ్రూపునకు మూడేళ్లు అనుమతిస్తారు. ఈ క్రమంలో 69 దుకాణాలకు ఈ నెల 31తో గడువు ముగుస్తుంది. ఆగస్టు నుంచి కొత్త వారికి ఇస్తారు. దీంతో జేసీ, రైతు బజార్ల చైర్మన్ మయూర్ అశోక్ దరఖాస్తులు ఆహ్వానించారు. 29 దివ్యాంగులకు స్టాళ్లు ఖాళీ కానున్నాయి. ఈ నెల 11లోగా గోపాలపట్నం రైతుబజారు పక్కనున్న వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలి. వివరాలకు 9959592474, 9030819082 నంబర్లలో సంప్రతించాలి.

లారీ డ్రైవర్‌కు జైలు, జరిమానా

విశాఖపట్నం, జులై 3 (ఆంధ్రజ్యోతి): లారీని నిర్లక్ష్యంగా నడిపి ఒక వ్యక్తి మృతికి కారణమైన డ్రైవర్‌కు ఏడాది కఠిన కారాగార శిక్ష, రూ.6 వేల జరిమానా విధిస్తూ జ్యుడీషియల్ ప్రధాన మేజిస్ట్రేట్ ఎం.ప్రదీప్‌కుమార్ గురువారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించ కుంటే మరో రెండునెలలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. సీనియర్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలపల్లి ఆదినారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సాగర్‌నగర్‌కు చెందిన పల్లా అప్పలరాజు (40)లారీ డ్రైవర్. 2022 డిసెంబరు 21న జార్ఖండ్‌కు చెందిన జనార్దన్‌ఝా విశాఖ ఓడరేవు సమీప లక్ష్మీ కాటా వద్ద లారీలోని సరకును చూసుకుంటున్నాడు. ఇదే సమయంలో అప్పలరాజు మరో లారీతో వేగంగా వచ్చి అతడిని ఢీకొట్టాడు. దీంతో జనార్దన్‌ఝా మృతి చెందాడు. హార్బర్ పోలీసులు విచారణ అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ముద్దాయిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

దేవదాయ భూముల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు

- అధికారులకు కలెక్టర్ ఆదేశం

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో దేవదాయశాఖ భూముల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం పలు శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవదాయశాఖ భూముల తాజా పరిస్థితులపై ఈనెల 20వ తేదీలోగా నివేదిక ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులుంటే వివరాలు నివేదికలో పొందుపర్చాలన్నారు. టైటిల్‌డీడ్ నమోదు, ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, రీసర్వేపై దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ ప్రస్తావించారు. మ్యుటేషన్ల ప్రక్రియలో జాప్యం నివారించేందుకు రెవెన్యూ సహకారం అవసరమన్నారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్‌లకు త్వరితగతిన దరఖాస్తులివ్వాలని, దేవదాయశాఖ నుంచి ప్రతినిధిని నియమించి చర్యలు తీసుకోవాలన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

టీడీఆర్‌లకు దరఖాస్తు చేయండి

నగరంలో పలు ఆలయాల పరిధిలో రోడ్ల విస్తరణ కోసం జీవీఎంసీ తీసుకున్న భూములకు టీడీఆర్‌లకు దరఖాస్తుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్ణామార్కెట్ నుంచి సత్యనారాయణస్వామి ఆలయం చేరుకునే మార్గంలో కేజీహెచ్ వైపు అనధికారికంగా రెండు దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ వివరించారు. వాటిని వెంటనే తొలగించాలని కలెక్టర్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. పూర్ణామార్కెట్ విఘ్నేశ్వర ఆలయం వద్ద ప్రైవేటు వ్యక్తికి చెందిన భవనం కూలిపోయేస్థితిలో ఉన్నందున తక్షణమే యజమానికి నోటీసులు ఇవ్వాలన్నారు. దక్షిణ నియోజకవర్గంలో దేవదాయశాఖకు ప్రత్యామ్నాయ భూముల కేటాయింపుపై ప్రస్తావించగా రాష్ట్రస్థాయి అధికారులకు నివేదించాలని భూపరిపాలన విభాగం సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. భీమిలి లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూముల సందిగ్ధతపై విచారణ చేపట్టాలని ధర్మకర్త ప్రస్తావించగా రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్ విశాఖ, భీమిలి ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్‌మాధుర్, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర, సర్వేశాఖ ఏడీ సూర్యారావు, డీపీవో ఎంఎన్‌వీ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

బెంగళూరు-నారంగి మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దువ్వాడ మీదుగా ఎస్ఎంవీ బెంగళూరు-నారంగి మధ్య ప్రత్యేక రైలు ప్రవేశపెడుతున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 06559 నంబరు రైలు ఈ నెల 8, 15 తేదీల్లో రాత్రి 11.40 గంటలకు బెంగళూరులో బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 6.18కు దువ్వాడ, శుక్రవారం వేకువజామున 5 గంటలకు నారంగి చేరుతుంది. 06560 నంబరు గల రైలు 12, 19నఉదయం 5.30కు నారంగిలో బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 3.08కు దువ్వాడ, సోమవారం ఉదయం 9.45కు బెంగళూరు చేరుతుందన్నారు.

సాంకేతికతకు అనుగుణంగా మార్పులు అవసరం

- పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు జేడీ రామచంద్రరావు సూచన

మాట్లాడుతున్న జేడీ రామచంద్రరావు

కంచరపాలెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డిప్లొమా కరిక్యులం రివిజన్‌పై ప్రాంతీయ సదస్సు గురువారం నగరంలోని దసపల్లా హోటల్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా సాంకేతిక విద్యాశాఖ ఏయూ రీజియన్ సంయుక్త డైరెక్టర్ జీవీ రామచంద్రరావు హాజరయ్యారు. డిప్లొమా కరిక్యులంలో సాంకేతికతకు అనుగుణంగా మార్పులు చేయాలన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శి జీవీవీ.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ తొమ్మిది టెమ్‌లైన్ దశలను వివరించారు. అకాడమిక్స్ సంయుక్త కార్యదర్శి రవికుమార్ పారిశ్రామికీకరణ, సాంకేతికత ప్రకారం కరిక్యులంలో మార్పులు తీసుకురావాలన్నారు. సాంకేతిక విద్య సంయుక్త డైరెక్టర్ వి.పద్మారావు కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. సదస్సులో రాష్ట్ర వ్యాప్తంగా 62 పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పరిశ్రమల ప్రతినిధులు అకాడమీల నిర్వాహకులు పాల్గొన్నారు.

రూ.45 లక్షల ఆర్టీసీ ఆదాయానికి గండి

ద్వారకాబస్‌స్టేషన్, జులై 3(ఆంధ్రజ్యోతి): నగరంలోమూడు రోజుల పాటు ఎడతెరిపిలేని వర్షాలు కురవడంతో ఆర్టీసీ విశాఖ రీజియన్ రూ.45 లక్షల మేర ఆదాయానికి గండి పడింది. ఉదయం నుంచి రాత్రివరకు జల్లులు కురుస్తుండటంతో బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య తగ్గింది. సాధారణ రోజుల్లో సగటున రోజువారీ రూ.కోటి ఆదాయం వస్తుండగా మూడు రోజులుగా రోజుకు రూ. 85 లక్షలు మాత్రమే వచ్చింది. గత నెలాఖరు వరకు సగటు ఆక్యుపెన్సీ రేషియో 66శాతం నమోదవగా, ఈ మూడు రోజుల సగటు 56 శాతంగా నమోదయింది.

అసంపూర్తిగా ముగిసిన 'ఉక్కు' చర్చలు

ఉక్కుటౌన్‌షిప్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం, కాంట్రాక్టు కార్మిక సంఘాల మధ్య ఆర్ఎల్‌సీ (రీజనల్ లేబర్ కమిషనర్) సమక్షంలో గురువారం జరిగిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికులను తొలగించరాదని, తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కార్మిక నాయకులు కోరారు. దీనిపై యాజమాన్యం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో చర్చలు ముగిశాయి.

ఎంవీవీఎస్ మూర్తికి టీడీపీ నేతల ఘన నివాళి



మూర్తి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నేతలు

మహారాణిపేట, జులై 3 (ఆంధ్రజ్యోతి): గీతం విద్యా సంస్థల చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి 87వ వర్ధంతిని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర పరిశీలకుడు పప్పు రాజారావు మూర్తి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో ఈగల్ టీం విస్తృత తనిఖీలు

విశాఖపట్నం, జూలై 3 (ఆంధ్ర జ్యోతి): గంజాయి, మత్తు పదార్థాల రవాణాపై పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. గురువారం రైల్వే స్టేషన్లలో డీసీపీ అజిత వేజండ్ల ఆధ్వర్యంలో ఆర్పీఎఫ్, జీఆర్పీ బృందాలతో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. కోచ్‌ల్లో జాగిలాలతో ప్రయాణికుల లగేజిని తనిఖీ చేశారు. అనుమానితులను విచారించి, బ్యాగ్‌లను సోదా చేశారు. ప్రయాణికులకు అవగాహన కల్పించారు. తనిఖీలో ఏసీపీ (ఈస్ట్) లక్ష్మణమూర్తి, జీఆర్పీ డీఎస్పీ రామచంద్రరావు, ఈగల్ సీఐ కల్యాణి, జీఆర్పీ సీఐ ధనుంజయనాయుడు, ఆర్పీఎఫ్ సీఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

హాస్య లఘు నాటిక పోటీలకు ఆహ్వానం

విశాఖపట్నం, జులై 3 (ఆంధ్రజ్యోతి): రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర స్థాయి హాస్య లఘునాటిక పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. కామెడీ స్కిట్స్ నిడివి పది నిమిషాలకు మించకూడదు. మేకప్‌కిట్స్, దుస్తులు, ఇతర సామగ్రి వారే తెచ్చుకోవాలని రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రథమ బహుతి రూ. 25వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు, తృతీయబహుమతి రూ.10వేలు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తామన్నారు. కన్సొలేషన్‌గా మూడు నాటికలకు రూ.2వేలు, జ్ఞాపిక అందజేస్తామన్నారు. ఈనెల పదో తేదీలోగా దరఖాస్తులు రైటర్స్ అకాడమీ, లీడర్ కార్యాలయం, వుడా లేఅవుట్ మర్రిపాలెం, విశాఖ -530009కు పంపాలని కోరారు. వేదికను 20న ప్రకటిస్తామని, వివరాలకు 94413 44365, 96760 40165 నంబర్లలో సంప్రతించాలన్నారు.

పరవాడలో కల్తీ మద్యం తయారీ

- గుట్టురట్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు
- తయారీకి వినియోగిస్తున్న స్పిరిట్, ఖాళీ సీసాలు, మూతలు, లేబుల్స్, యంత్ర సామగ్రి సీజ్ : అదుపులో ఇద్దరు

పరవాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా పరవాడ కొత్తకాలనీ కల్తీ మద్యం తయారీకి కేంద్రంగా మారింది. ఈ వ్యవహారాన్ని ఎక్సైజ్ అధికారులు బుధవారం అర్ధరాత్రి రట్టు చేశారు. కల్తీ మద్యం తయారీకి వినియోగిస్తున్న స్పిరిట్, ఖాళీ సీసాలు, మూతలు, లేబుల్స్, యంత్ర సామగ్రిని సీజ్ చేశారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు గురువారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొత్తకాలనీలో ఓ ఇంటిని వెంకటేష్ అద్దెకు తీసుకొని కల్తీ మద్యం తయారీకివినియోగించుకుంటున్నాడు. నాసిరకం మద్యాన్ని ఖరీదైన సీసాల్లో పోసి బెల్ట్ దుకాణాల ద్వారా అమ్ముతున్నాడు. అమలాపురంలో జరిపిన దాడుల్లో పట్టుబడిన ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించారు. 50 లీటర్ల స్పిరిట్, 500కు పైగా ఖాళీ సీసాలు, లేబుల్స్ బండిల్స్, మూతలు, బాటిళ్లకు సీళ్ల వేసే పరికరాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడినఇద్దరినిఎలమంచిలి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు.

తయారీ ఎలా చేస్తున్నారంటే....

మద్యం తయారీకి ముడిసరుకు అయిన ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ డిస్టిలరీల మధ్య రవాణా అవుతుంది. దీన్ని స్పిరిట్ అని పిలుస్తారు. రవాణా సమయంలో లారీల నుంచి వందల లీటర్లు పక్కదారి పడుతుంది. ఇలా తెచ్చిన స్పిరిట్‌లో నీరు, రంగు కలిపి మద్యం తయారుచేస్తున్నారు. ఖరీదైన బ్రాండ్ల సీసాలను సేకరిస్తున్నారు. ఆ సీసాల్లో నాసిరకం మద్యం పోసి ఒరిజినల్ తరహా మూతలు బిగిస్తున్నారు. వాటిపై నకిలీ లేబుల్స్ అతికిస్తున్నారు. ఈ మద్యం తాగిన వారికి తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని ఎక్సైజ్ శాఖ అధికారి తెలిపారు. పట్టుబడిన వెంకటేష్ అచ్యుతాపురంలోని ఓ మద్యం షాపులో పనిచేస్తున్నాడు. ఇక్కడ తయారుచేసిన కల్తీ మద్యాన్ని పరవాడ, అచ్యుతాపురం మండలాల పరిధిలో పలు బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలావుంటే ఈ వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉందన్న సమాచారాన్ని అదుపులో ఉన్న వ్యక్తుల ద్వారా రాబట్టే పనిలో ఎక్సైజ్ పోలీసులు నిమగ్నమయ్యారు. పరవాడకు చెందిన మరో ఇద్దరిని విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. కాగా నకిలీ మద్యం తయారీకి పరవాడకు చెందిన ఓ వ్యక్తి అండదండలు ఉన్నాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. సదరు వ్యక్తిని మాత్రం ఈ కేసు నుంచి తప్పించేందుకు ఎక్సైజ్ శాఖలో ఓ అధికారి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది.

వైజాగ్	: మెలోడి AC (BARCO HDR)	రాజాం	: సీతారామ-1 AC DTS	సోంపేట	: శివ AC DTS
వైజాగ్	: శ్రీవెంకటేశ్వర-1 AC DTS	చీపురుపల్లి	: వంశీ AC DTS	పాలకొండ	: వెంకటగౌరి-1 AC DTS
వైజాగ్	: శ్రీరామ AC DOLBY ATMOS 4K	బొబ్బిలి	: SVC TBR-1 AC DTS	పొందూరు	: కళాంజలి AC DTS
వైజాగ్	: కామేశ్వరి AC DOLBY ATMOS 4K	పార్వతీపురం	: SVC TBR-1 AC DTS	ఆముదాలవలస	: శ్రీదేవి AC DTS
వైజాగ్	: SVC గోకుల్ AC DTS	రామభద్రపురం	: SVC TBR AC DTS	నెల్లిమర్ల	: SVC శ్రీసత్య AC DTS
వైజాగ్	: CMR ఐనాక్స్	సాలూరు	: శ్రీరామ AC DTS	ఇచ్ఛాపురం	: పూర్ణ AC DTS
వైజాగ్	: వరుణ్ ఐనాక్స్	ఎస్.కోట	: శ్రీనివాస AC DTS	పి.ధర్మవరం	: SBTS కళామందిర్-1 AC DTS
వైజాగ్	: చిత్రాలయ ఐనాక్స్	కొత్తవలస	: జయ AC DTS	వీరఘట్టం	: BMR AC DTS
వైజాగ్	: మిరాజ్ AC DTS	గజపతినగరం	: సూర్యమహల్ AC DTS	హీరమండలం	: వరలక్ష్మి AC DTS
వైజాగ్	: ముక్తాస్ ఎ2 సినిమాస్	చోడవరం	: శ్రీసాయిలక్ష్మి-1 AC DTS	కొత్తూరు	: గౌరీశంకర్-1 AC DTS
104ఏరియా	: శ్రీలక్ష్మినరసింహ-1 AC DTS	వడ్డాది	: శ్రీవెంకటేశ్వరమహల్ AC DTS	భోగాపురం	: గోపాలకృష్ణ AC DTS
గోపాలపట్నం	: సౌజన్య AC DTS	నరసన్నపేట	: రాజేశ్వరి AC DTS	పూసపాటిరేగ	: సాయికృష్ణ-2 AC DTS
గాజువాక	: మినీమోహినీ AC DTS	టెక్కలి	: సుదర్శన్ AC DTS	కోటబొమ్మాళి	: శివకృష్ణ AC DTS
గాజువాక	: CMR ఐనాక్స్	పలాస	: వెంకటేశ్వర AC DTS	జామి	: శ్రీలక్ష్మినరసింహ AC DTS
అగనంపూడి	: ఏసియన్‌ముక్తాస్ AC DTS			బలిజిపేట	: రామకృష్ణ AC DTS
మధురవాడ	: శ్రీకన్యసినీపోలీస్ AC DTS			పాతపట్నం	: జగజ్జనని AC DTS
మధురవాడ	: STBL-2 AC DTS				
షీలానగర్	: STBL-2 AC DTS				
అచ్యుతాపురం	: STBL-2 AC DTS				
సబ్బవరం	: STBL-2 AC DTS				
శ్రీహరిపురం	: SVC లిఖిత AC DTS				
పరవాడ	: SVC సీతారామయ్య AC DTS				
కూర్మన్నపాలెం	: అన్నపూర్ణ AC DTS				
పెదగంట్యాడ	: అరుణ AC DTS				
పెందుర్తి	: నటరాజ్-2 AC DTS				
రుషికొండ	: కృష్ణమినీప్లెక్స్ AC DTS				
విజయనగరం	: హిమగిరి AC DTS				
విజయనగరం	: SVC మల్టీప్లెక్స్ AC DTS				
విజయనగరం	: NCS ఐనాక్స్ AC DTS				
విజయనగరం	: LGT సినిమాస్ AC DTS				
శ్రీకాకుళం	: సన్‌మేక్స్ AC DTS				
తగరపువలస	: సప్తగిరి AC DTS				
అనకాపల్లి	: శిరిడీసాయి AC DTS				
పాయకరావుపేట	: SVC శ్రీలక్ష్మి AC DTS				
యలమంచిలి	: తులసి AC DTS				
నర్సీపట్నం	: PVR శ్రీకన్యమాల్ AC DTS				

రిలీజ్: శ్రీ వెంకటేశ్వర ఫిలింస్, ఫోన్: 0891-2515757

వైజాగ్	: సంగమ్ AC DOLBY ATMOS 4K	నరసన్నపేట	: శ్రీదేవి AC DTS
వైజాగ్	: CMR ఐనాక్స్	పలాస	: భాస్కరరామ AC DTS
వైజాగ్	: వరుణ్ ఐనాక్స్	పాలకొండ	: వెంకటగౌరి-2 AC DTS
వైజాగ్	: చిత్రాలయ ఐనాక్స్	పొందూరు	: KVR సినిమాస్-1 AC DTS
వైజాగ్	: మిరాజ్‌సినిమాస్ AC DTS	దేవరాపల్లి	: మహేశ్వరి AC DTS
వైజాగ్	: ముక్తాస్ AC DTS		
కంచరపాలెం	: ఊర్వశి AC DTS		
గోపాలపట్నం	: సుకన్య AC DTS		
గాజువాక	: మోహినీ 70MM AC DTS		
గాజువాక	: CMR ఐనాక్స్ AC DTS		
అగనంపూడి	: ఏసియన్‌ముక్తాస్ AC DTS		
మధురవాడ	: శ్రీకన్యసినీపోలీస్ AC DTS		
మధురవాడ	: STBL 1 AC DTS		
షీలానగర్	: STBL 4 AC DTS		
అచ్యుతాపురం	: STBL 1 AC DTS		
సబ్బవరం	: STBL 1 AC DTS		
విజయనగరం	: SVC లీలామహల్ AC DTS		
విజయనగరం	: SVC మల్టీప్లెక్స్ AC DTS		
విజయనగరం	: NCS ఐనాక్స్ AC DTS		
విజయనగరం	: NCS సినిమాస్ AC DTS		
శ్రీకాకుళం	: SVC రామలక్ష్మణ AC DTS		
తగరపువలస	: తాతా AC DTS		
అనకాపల్లి	: పర్తిసాయి AC DTS		
పాయకరావుపేట	: గౌతమ్ AC DTS		
యలమంచిలి	: సీతాచిత్రమందిర్ AC DTS		
నర్సీపట్నం	: PVR శ్రీకన్య మాల్ AC DTS		
రాజాం	: మినీసీతారామ-2 AC DTS		
చీపురుపల్లి	: వైభవ్ AC DTS		
బొబ్బిలి	: SVC TBR-2 AC DTS		
పార్వతీపురం	: SVC TBR-2 AC DTS		
సాలూరు	: శ్రీలక్ష్మి AC DTS		
చోడవరం	: పూర్ణ AC DTS		



వైజాగ్ : శ్రీకన్య AC 4K DOLBY ATMOS
Christie 4420 XE New Projector
టైమింగ్స్: 11.15, 2.45, 6.30, 9.45
మార్నింగ్ షో & ఫస్ట్ షో | మ్యాట్నీ షో & సెకెండ్ షో

జగదాంబ
DOLBY ATMOS LASER 4K
6.30 PM, 10.00 PM
రమాదేవి
4K DOLBY
11.00 AM, 2.30 PM

శారద
4K DOLBY ATMOS
11.00, 2.30, 6.30, 10.00

జగదాంబ
DOLBY ATMOS LASER 4K
8.00 AM - ENGLISH 3D
11.00 AM, 2.30 PM - తెలుగు 3D
రమాదేవి
4K DOLBY - తెలుగు 2D
6.30 PM, 10.00 PM

వివిధ కోర్సుల్లో16 నుంచి శిక్షణ ప్రారంభం

విజయనగరం రింగురోడ్డు, జూలై 3(ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ సర్వీసెస్, రిపేర్లు, డ్రైవింగ్ కోర్సులకు సంబంధించి ఈనెల 16 నుంచి శిక్షణ ప్రారంభిస్తున్నట్టు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుబంధ విభాగం గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఉమ్మడి జిల్లా సంచాలకుడు డి.భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ 30రోజులు ఉంటుందని, ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 99595 21662, 94939 07505, 99857 87820 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆ కంపెనీ మందులే రాయాలట

- వైద్యులపై ఒత్తిడి
- ఎన్టీఆర్ నెట్‌వర్క్ అనుబంధ ఆసుపత్రులకూ ఆదేశం
- డొల్ల కంపెనీకి ఆదాయం చేకూర్చే ప్రయత్నం
- తెరవెనుక నడిపిస్తున్న ప్రధాన అధికారి?

విజయనగరం రింగురోడ్డు, జూలై 3 (ఆంధ్రజ్యోతి)

ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఒక ఆందోళనకరమైన పరిణామం వెలుగులోకి వచ్చింది. ఆ ఆసుపత్రుల్లో ఒక నిర్దిష్ట ఫార్మాసూటికల్ కంపెనీకి చెందిన ఔషధాలనే తప్పనిసరిగా సూచించాలని వైద్యులపై ఓ అధికారి తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం. ఎన్టీఆర్ వైద్యసేవకు చెందిన ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రులు జిల్లాలో 26 ఉన్నాయి. ఆ ఆసుపత్రుల వైద్యులందరికీ ప్రభుత్వ అధికారి నుంచి అనధికార ఆదేశాలు అందుతున్నట్టు సమాచారం. రోగులకు మందులు సూచించేటప్పుడు ఆ కంపెనీకి చెందిన మందులనే రాస్తున్నారని తెలిసింది.

- ఆ ఫార్మా కంపెనీ విశ్వసనీయతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఇది కేవలం డొల్ల కంపెనీ అయి ఉండవచ్చునని లేదా నాణ్యత లేని ఔషధాలను సరఫరా చేసే కంపెనీ అయి ఉండవచ్చునని పేరు చెప్పేందుకు ఇష్టపడని కొందరు వైద్యులు చెబుతున్నారు. ఆ కంపెనీ ఔషధాలను ప్రమోట్ చేయడం ద్వారా కొంతమంది వ్యక్తులు పెద్ద ఎత్తున లాభాలు పొందుతున్నారని, ఇందులో కొందరు ప్రభుత్వ ఉన్నతాధికారుల పాత్ర సైతం ఉందని తెలిపారు. ఇదొక పెద్ద కుంభకోణంగా వారు భావిస్తున్నారు. తెలిసినా తాము ఏమీ చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం వెనుక ఎన్టీఆర్ వైద్య సేవకు చెందిన ఓ పెద్ద అధికారి పాత్ర ఉన్నట్టు తెలుస్తోంది.
- ఇతర రాష్ట్రానికి చెందిన ఓ ఫార్మా కంపెనీ పెయిన్ కిల్లర్లు, యాంటీ బయోటిక్స్, కంటి చుక్కల మందులు, ప్రొటీన్ పౌడర్లు, విటమిన్ మాత్రలను తయారు చేస్తోంది. వీటిని మాత్రమే ఆసుపత్రుల్లో ఆయా వ్యాధులకు వైద్యులు ప్రిస్క్రిప్షన్‌లో రాయాలని ఒత్తిడి తీసుకువస్తున్నారు. చేసేది లేక వైద్యులు అలాగే చేస్తున్నారని తెలిసింది.
- వైద్యులు రోగి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా అత్యుత్తమ నాణ్యత కలిగిన ఔషధాలను సూచించాలి. అయితే ఒక నిర్దిష్ట కంపెనీ మందులనే రాయాలని ఒత్తిడి చేయడం వల్ల రోగులకు సరైన చికిత్స అందకపోవచ్చు. వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడవచ్చు. ఇది వైద్య నైతికతకు విరుద్ధమని కొందరు వైద్యులు వాపోతున్నారు. తెరవెనుక అధికారి ఆదేశాలకు భయపడి అందరూ అదే దారిలో వెళ్తున్నారు. కొందరు వైద్యులు మాత్రం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలన్న ఉద్దేశంతో ఉన్నారు.
- ఆ కంపెనీ మార్కెట్లో పెద్దగా పేరున్నది కాదని, దాని (మిగతా 8వ పేజీలో..)

చర్యలు ఉంటాయా?

- ఎన్టీఆర్ వైద్య సేవలో ప్రక్షాళనకు శ్రీకారం
- ఇటీవల జరిగిన అక్రమాలపై ప్రాథమిక నిర్ధారణ
- సూత్రధారులు, పాత్రదారులపై ఆరా

మెంటాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ఎన్టీఆర్ వైద్య సేవ (ఆరోగ్య శ్రీ)లో ప్రక్షాళనకు రంగం సిద్ధమౌతున్నది. రెండు, మూడు రోజుల్లో ఆచరణకు దిగుతారని సమాచారం. ఈ నేపథ్యంలో ఆ విభాగానికి చెందిన కొందరు ఉద్యోగుల్లో గుబులు మొదలైంది. ఉమ్మడి జిల్లాల్లోని ఎన్టీఆర్ వైద్య సేవలో కొన్నేళ్లుగా మేట వేసిన అవినీతి, అక్రమాలను వరుస కథనాలతో ఆంధ్రజ్యోతి ఇటీవల వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. దీంతో స్థానికంగా రేగిన ప్రకంపనలు రాష్ట్రస్థాయికి చేరి చర్చనీయాంశంగా మారాయి. కథనాలతో కలవరపాటుకు గురైన జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ అధికారులు, నెట్‌వర్క్ ఆసుపత్రుల వర్గాలు అక్రమాల పర్వానికి సూత్రధారులుగా ప్రచారంలో ఉన్న టీం లీడర్లతో పలు మార్లు సమావేశం అయ్యారు. బయటపడేందుకు అత్యవసర సమావేశాలు కూడా నిర్వహించారు. ఇంకోవైపు ఎన్టీఆర్ వైద్య సేవ వ్యవహారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికార వర్గాల్లో కూడా కలకలం రేపింది. చిలికి, చిలికి గాలివానలా మారి కలెక్టర్ అంబేడ్కర్ వద్దకు చేరింది. దీనిపై సమగ్ర నివేదికకు ఆదేశాలు వచ్చినట్టు కూడా విస్తృత ప్రచారం జరిగింది. ఇంకోవైపు ఆరోగ్య మిత్రల ద్వారా సమాచారం తెలుసుకున్న సంఘ నాయకులు విషయాన్ని రాష్ట్రస్థాయి అధికారులకు తీసుకువెళ్లగా ఈ విషయం తమ దృష్టికి చేరిందని విచారణకు ఆదేశించామని తగిన సమయంలో స్పందన ఉంటుందని సమాధానంరావడంతో ఇక (మిగతా 8వ పేజీలో..)

బురదరోడ్డులో బడికి..

గోపాలరాయుడుపేట పంచాయతీ పరిధిలోని బట్టివలస గిరిజన గ్రామానికి వెళ్లే రోడ్డు ఇది. ఇటీవల వర్షాలకు దారుణంగా తయారైంది. బడికి వెళ్లే చిన్నారులకు ఈ రోడ్డే ఆధారం. రోజులాగే గురువారం పాఠశాలకు బయలుదేరిన పిల్లలు బురదలో అవస్థలు పడడం కనిపించింది. ద్విచక్ర వాహనాలు మట్టిలో కూరుకుపోతున్నాయి. తమ ఊరికి రోడ్డు వెయ్యండి మహాప్రభో అని కోరి కోరి విసిగిపోయామని బట్టివలస గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.

- బొబ్బిలి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

ఐదేళ్లలో రెండింతల అభివృద్ధి

మాట్లాడుతున్న మంత్రి అనిత, పక్కన మరో మంత్రి శ్రీనివాస్, కలెక్టర్ అంబేడ్కర్

- స్వర్ణాంధ్ర విజన్-2047లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- హోం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనిత
- 264 కుటుంబాలను దత్తత తీసుకుంటా: మంత్రి శ్రీనివాస్

విజయనగరం/కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లా వెనుకబడినది కాదని అన్ని వనరులతో ఐదేళ్లలో రెండింతల అభివృద్ధి చెందుతుందని హోంశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రణాళిక, పీ4 కార్యక్రమాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రులు అనిత, కొండపల్లి శ్రీనివాస్ గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజన్ 2047లో భాగంగా పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రానున్న ఐదేళ్లలో రెట్టింపు అభివృద్ధి సాధించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని నిర్దేశించారు. మూడు సెక్టార్లు, 5 సబ్‌సెక్టార్లలో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. వ్యవసాయానికి సంబంధించి సాగులో లేకుండా ఉన్న భూములను గుర్తించి వాటిలో ప్రత్యామ్నాయ పంటలు, అంతర పంటలు వేసుకోవాలని.. దిగుబడిని కూడా పెంచి మార్కెటింగ్‌కు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు వ్యవసాయ, అనుబంధ శాఖలు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జిల్లాకు వ్యవసాయాధారిత పరిశ్రమలు వచ్చేలా క్షేత్రస్థాయిలో ప్లానింగ్ ఉండాలని, ప్రణాళికలను కార్యాచరణలోకి తీసుకురావాలని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. వర్షాకాలంలో డయేరియా, మలేరియా ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామాల్లో పైపులైన్లు తనిఖీ చేయాలని, మరుగునీరు కుళాయిల్లో కలవకుండా చూడాలని ఆదేశించారు. వసతిగృహాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పిల్లలకు తాజా ఆహారం పెట్టేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలకు అవకాశం ఉందని, అందులో వాణిజ్య పంటలైతే మరీ మంచిదన్నారు. సర్వీసు సెక్టారు కింద (మిగతా 8వ పేజీలో..)

గంజాయి ఏరులైపారింది: మంత్రి అనిత

గత ప్రభుత్వ హయాంలో గంజాయి ఏరులై పారిందని మంత్రి అనిత అన్నారు. జిల్లాకు గురువారం వచ్చిన ఆమె తొలుత విలేకరులతో మాట్లాడారు. అప్పట్లో 10 వేల ఎకరాల్లో ఉన్న గంజాయి సాగును ఇటీవల నిర్వీర్యం చేశామన్నారు. ప్రస్తుతం 90 ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నట్లు గుర్తించామని, గంజాయి సాగు నుంచి బయటకు వచ్చిన వారికి వివిధ రకాల పంటలు సాగు చేసేందుకు 44 వేల బస్తాల విత్తనాలు అందించామని చెప్పారు.

అట్రాసిటీ కేసుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- కలెక్టర్ అంబేడ్కర్

6లో

అభివృద్ధి కోసమే ప్రభుత్వం ఆలోచన

- హోంమంత్రి వంగలపూడి అనిత

రైతుల కోసం మొక్కలు సిద్ధం

- జిల్లాలో 20 లక్షల సరఫరాకు సన్నాహాలు
- అటవీ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ
- జిల్లా వ్యాప్తంగా 31 నర్సరీల ఏర్పాటు

6లో

రైతులూ త్వరపడండి

- పీఎంఎఫ్‌బీవై బీమా ప్రీమియం తేదీ ఖరారు
- వచ్చే నెల 15లోగా చెల్లించాలి

బొబ్బిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

ఖరీఫ్ సీజన్‌లో ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకం కింద వివిధ పంటలకు బీమా ప్రీమియం చెల్లించేందుకు గడువును ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఆగస్టు 15లోగా ప్రీమియం చెల్లించాలని పేర్కొన్నాయి. వరి, మొక్కజొన్న, పత్తి, కందులు, రాగులు, ఆముదం, నువ్వులు తదితర పంటలకు బీమా వర్తింపజేస్తున్నారు. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ బీమా పథకం అమలవుతోంది. ప్రకృతి వైపరీత్యాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు సంభవించినప్పుడు రైతులను ఆర్థిక ఇబ్బందుల నుంచి ఆదుకోవడానికి ఈ పథకం దోహదపడుతోంది.

- బ్యాంకుద్వారా కిసాన్ కార్డు పొందినవారు, వ్యవసాయ రుణం తీసుకున్న వారు బీమా సౌకర్యం పొందవచ్చు. రుణం తీసుకోనివారు బ్యాంకుకుగాని, కామన్‌సర్వీసుసెంటరు, బీమా ఏజెంట్లు, రైతులు నేరుగా పీఎంఎఫ్‌బీవై పోర్టల్‌లో మొబైల్ అప్లికేషన్ ద్వారా బీమా పొందవచ్చు.
- జిల్లా రైతులు వరి పంట ఎకరాకు రూ.40 వేల బీమా మొత్తానికైతే ఎకరాకు రూ.200 చొప్పున ప్రీమియం చెల్లించాలి. మొక్కజొన్న పంటల కోసం ఎకరాకు రూ.33వేల బీమా కోసం రూ.165 చొప్పున ప్రీమియం చెల్లించాలి. ఒక్కో పంటకు ఒక్కోలా ప్రీమియం ఉంది.
- రైతులంతా బీమా పథకాన్ని (మిగతా 8వ పేజీలో..)

మండల సమాఖ్యలకు ఆత్మనిర్భర్ అవార్డులు

- వచ్చేనెల 15న ఢిల్లీలో ప్రదానం

7లో

క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి

- వైసీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ బొత్స

7లో

ఏఎంసీ చైర్మన్‌గా నర్సింగరావు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

పారిశుధ్యంపై అవగాహన కల్పించండి

- జడ్పీ సీఈవో సత్యనారాయణ

7లో

జిల్లా పరిషత్ పేరుకే..

- వైసీపీ పాలనలో నిర్వీర్యం
- ఆర్థిక సంఘం నిధులు వృథా
- కనీస బాధ్యతలు నెరవేర్చలేని స్థితిలో యంత్రాంగం

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

విజయనగరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):

ఐదేళ్ల వైసీపీ పాలనలో నిధులు లేక.. విధులు లేక జిల్లా పరిషత్ పాలకవర్గం ఉత్సవ విగ్రహంలా మారింది. రాష్ట్రంలోనే రాజకీయ వేదికంగా మారిన ఏకైక జిల్లా పరిషత్ విజయనగరం అని ముద్ర పడింది. వైసీపీ హయాంలోనే కాదు.. ఇప్పుడు కూడా జడ్పీ వేదికగానే రాజకీయాలు నడుస్తున్నాయన్నది బహిరంగ రహస్యం. వైసీపీ హయాంలో ఏకంగా జడ్పీలోనే రాజకీయ ప్రెస్‌మీట్లు పెట్టిన సందర్భాలున్నాయి. ఈ విధంగా నిర్వీర్యం చేశారన్న విమర్శలున్నాయి. ఆ ఐదేళ్లు కనీస స్థాయిలో కూడా నిధులు ఖర్చుపెట్టలేదు. ఆర్థిక సంఘం నిధులన్నింటినీ లాగేశారు. పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. ఫలితంగా పల్లెపాలన పూర్తిగా పడకేసింది.

ఉమ్మడి జిల్లాగానే జడ్పీ..

జిల్లాల విభజన జరిగినా.. జిల్లా పరిషత్ మాత్రం ఉమ్మడిగానే సాగుతోంది. విజయనగరం జిల్లాలో 777, మన్యం జిల్లాలో 451 పంచాయతీలున్నాయి. వీటిలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఆర్థిక సంఘం నిధులతోనే వేయాల్సి ఉంటుంది కానీ వైసీపీ ప్రభుత్వం ఈ నిధులన్నింటినీ దారి మళ్లించింది. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.29.27 కోట్లు విడుదలైతే పూర్తిగా పక్కదారి పట్టించేశారు. రెండో విడత నిధులు సైతం వివిధ పద్దుల కింద సర్దుబాటు చేసేశారు. ప్రజలకు అందించే తాగునీటికి పరీక్షలు, క్లోరినేషన్ వంటి చర్యలు పూర్తిగా లోపించాయి. రెండు జిల్లాల పరిధిలో 10 ప్రయోగ శాలలు (మిగతా 8వ పేజీలో..)

అభివృద్ధి కోసమే ప్రభుత్వం ఆలోచన

● హోం మంత్రి అనిత

సమావేశంలో మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

బొండపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి అభివృద్ధి, సంక్షేమం కోసమే ఆలోచిస్తోందని రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం బొండపల్లిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం ప్రతి పల్లెకు చేరాలన్న లక్ష్యంతో ప్రజావసరాలు తెలుసుకునేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. తొలుత గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల జీవన ప్రమాణాలు, ప్రభుత్వం నుంచి అందే సహాయ సహకారాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి పరదాలు కట్టించుకొని ప్రజల్లోకి రావడం హాస్యాస్పదమన్నారు. అలాంటి వ్యక్తి తెలుగుదేశం ప్రభుత్వం భయపడుతోందని చెప్పడం విచారకరమన్నారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో నియోజకవర్గ కేంద్రంలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని, నిరుద్యోగులకు 3 నెలల్లో నిరుద్యోగ భృతి అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, జిల్లా పార్టీ పరిశీలకుడు కోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ కృష్ణ, నాయకులు రాపాక అచ్చంనాయుడు, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

జామి: తాండ్రంగిలో మహిళతో కలిసి పార్టీ జెండా పట్టుకున్న మంత్రి శ్రీనివాస్

పేదలను ఆదుకోవడమే లక్ష్యం..

జామి/దత్తిరాజేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన సాగుతోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జామి మండలంలోని తాండ్రంగి, దత్తిరాజేరు మండలంలోని వి.కృష్ణాపురం, ఇంగిలాపల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్థానిక నేతలతో గ్రామానికి చేరుకున్నారు. గ్రామస్తులు ఆయనకు మంగళహారతులిచ్చి స్వాగతం పలికారు. మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలన గురించి వివరించారు. మహిళా కార్యకర్తలతో జెండాలు ఎగురవేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండారు పెదబాబు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, నాయకులు స్వామినాయుడు, వర్రి రమణ, ముకుంద శ్రీను, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్ర శేఖర్, ఏఎంసీ చైర్మన్ పీవీవీ గోపాలరాజు, క్లస్టర్ ఇన్‌చార్జిలు బోడసింగి సత్తిబాబు, మిత్తిరెడ్డి ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లూరి సత్యారావు, మాజీ సర్పంచ్ మంత్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కరపత్రాలు అందిస్తున్న విప్ జగదీశ్వరి

కూటమి పాలనపై ప్రజల్లో సంతోషం..

గుమ్మలక్ష్మీపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి పాలనలో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. కేదారిపురం పంచాయతీలో గురువారం జోరువానలోనే 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకుల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్‌చంద్రదేవ్, మండల పార్టీ అధ్యక్షుడు అడ్డాకుల నరేష్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బిడ్డిక పద్మావతి, ఏఎంసీ చైర్‌పర్సన్ కడ్రక కళావతి, ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్‌రావు, నాయకులు మండంగి భూషణరావు, కోలా రంజిత్‌కుమార్, వెంకటరావు, బుజ్జేశ్వరరావు, మురళి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

సీతానగరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాలను అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మండలంలోని బూర్జ గ్రామంలో గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి.. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించారు. దీనికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ఉచిత గ్యాస్, తల్లికి వందనం, తదితర సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలోని వివిధ సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. వాటిని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, సత్యనారాయణ, బలరాం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

ఏడాది పాలనలో ఎంతో అభివృద్ధి..

లక్కవరపుకోట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజల ఎంతో అభివృద్ధి సాధించామని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ ఓర్వలేక పోతోందని విమర్శించారు. గురువారం ఆమె పార్టీ నేతలతో కలిసి ఎల్.కోటలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షాన్ని లెక్క చేయకుండా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో రూ.135 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, సీఎం ఆర్‌ఎఫ్ ద్వారా రూ.రెండు కోట్ల ఆర్థికసాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లు రమణమూర్తి, జీఎస్.నాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్లా రామకృష్ణ, కొట్యాడ ఈశ్వరరావు, భూపాల్ నాయుడు, సర్పంచ్ కెర్రు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కోడిశలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు

ప్రగతికి బాటలు వేస్తున్న సీఎం..

రేగిడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం టీడీపీ ప్రభుత్వ అజెండా అని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఈ దిశగా సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. మండలంలోని కోడిశ, కందిశ, తునివాడ, వెంకమ్మపేట గ్రామాల్లో గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లుల పెండింగ్ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి స్థానికులుత తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దూబ ధర్మారావు, కిమిడి అశోక్‌కుమార్, పరిశీలకులు గురవాన ధనుంజయరావు, కోడిశ సర్పంచ్ గురవాన రమేష్, గురువాన నారాయణరావు, బాలమురళి, పాలూరి రామినాయుడు, కర్రి రమణ, నారు జనార్దనరావు, తదితరులు పాల్గొన్నారు.

చుక్కవలసలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కళావెంకటరావు

గ్రామాల బాగుకు సీఎం యత్నం

గరివిడి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. చుక్కవలస గ్రామంలో గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాలను పూర్తిగా అభివృద్ధి పరచడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు, మండల నేతలు పైలా బలరాం, సారిపాక సురేష్‌కుమార్, వెంపడాపు రమణమూర్తి, బోడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే సంక్షేమం సాధ్యం..

నెల్లిమర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చా ర్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. రామతీర్థంలోఓని దేవుని నిలవాడ గ్రామంలో గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కోటపాటి తిరుపతి రావు, తాడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న బంగార్రాజు, రవిశేఖర్ తదితరులు

మాట్లాడుతున్న కలెక్టర్ అంబేడ్కర్

అట్రాసిటీ కేసుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

● కలెక్టర్ అంబేడ్కర్

విజయనగరం కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ హెచ్చరించారు. నిందితులపై వెంటనే కేసులు నమోదు చేయడంతో పాటు బాధితులకు ప్రభుత్వ పరంగా పరిహారం అందజేయాలని సూచించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు శ్మశాన వాటికలు లేని చోట వెంటనే స్థలాలు కేటాయించాలని ఆదేశించారు. శ్మశాన వాటికలకు పది రోజుల్లో స్థలాలు అందజేయాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు సుమారు రూ.4 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. వసతి గృహాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించి.. పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ సేతు మాధవన్, ఇన్‌చార్జి డీఆర్వో మురళి పాల్గొన్నారు.

67 మందికి కారుణ్య నియామకాలు..

వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన వారి వారసులు 67 మందికి కారుణ్య నియామక పత్రాలను గురువారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత చేతులు మీదుగా కలెక్టర్ చాంబర్‌లో అందించారు. రెవెన్యూ శాఖలో పని చేస్తూ 16 మంది, ఆర్టీసీలో పని చేస్తూ 10 మంది, ఇతర ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన వారి కుటుంబసభ్యులను ఉద్యోగాల్లో నియమించారు. వీరిలో 63 మందికి జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులుగా, నలుగురికి ఆఫీసు సబార్డినేట్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రైతుల కోసం మొక్కలు సిద్ధం

● జిల్లాలో 20 లక్షల సరఫరాకు సన్నాహాలు
● అటవీ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ
● జిల్లా వ్యాప్తంగా 31 నర్సరీల ఏర్పాటు

రాజాం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా వర్షాకాలం ప్రారంభంలోనే మొక్కలు నాటుతారు. ఆ సమయంలో నాటితేనే మొక్కకు పుష్కలంగా నీరు అందుతుంది. బతికేందుకు అవసరమైన అన్ని వనరులు అందుతాయి. అందుకే రైతులు పొలం గట్లు, మెట్ట ప్రాంతాల్లో ఎక్కువగా ఈ కాలంలోనే మొక్కలు నాటుతారు. అటువంటి వారికి శుభవార్త చెప్పింది అటవీ శాఖ. 20 లక్షల మొక్కలను ఉచితంగా అందించేందుకు నిర్ణయించింది. మండలాల వారీగా ఏర్పాటు చేసిన నర్సరీల నుంచి వీటిని సేకరించి రైతులకు అందించాలని నిర్ణయించింది. ఇతరులకు సైతం నామమాత్రపు ధరకు అందించనున్నారు.

● ఏ మొక్కలు అంటే...

జిల్లావ్యాప్తంగా 33 వన నర్సరీలను ఏర్పాటు చేసింది అటవీ శాఖ. వీటిలో 20 లక్షలకుపైగా మొక్కలను పెంచింది. ప్రస్తుతం అవి అందుబాటులోకి వచ్చాయి. అందుకే నర్సరీల నుంచి తరలించి రైతులకు అందించే పనిలో పడ్డారు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది. ప్రధానంగా మర్రి, రావి, వేప, అశోక, మారేడు, బాదం, కానుక, చింత, దానిమ్మ, తెల్లమద్ది, రేలా, ఉసిరి, పనస, సరుగుడు, నీలగిరి, టేకు, నేరేడు, వేప, యేగిస, ఎర్రచందనం మొక్కలను పంపిణీ చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో మొక్కలు నాటనున్నారు. రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటనున్నారు. రైతుల అవసరాలకు ఉచితంగా అందించేందుకు అటవీ శాఖ నిర్ణయించింది. మరోవైపు అడవుల విస్తరణకు సంబంధించి మొక్కలు నాటనుంది. జిల్లా వ్యాప్తంగా 17,306 హెక్టార్లలోని అటవీ భూముల్లో లక్ష వరకూ కొత్తగా మొక్కలు నాటనుంది. దాదాపు ప్రతి మండలంలోనూ నర్సరీలు ఉన్నాయి. మొక్కలు కావాల్సిన వారు ఆధార్ కార్డు, దానితో లింకు అయిన సెల్‌ఫోన్, తెల్ల రేషన్ కార్డు, 1బీ అడంగల్ తప్పనిసరిగా అందించాలి. అక్కడ అందించే దరఖాస్తులో వివరాలు నమోదు చేయాలి. అలా అందించిన వెంటనే మొక్కలు పంపిణీ చేస్తారు.

● నర్సరీల వద్దకు వెళితే..

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీర ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అలాగే జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. అందులో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి మండలంలో నర్సరీలను అభివృద్ధి చేసింది. ప్రస్తుతం మొక్కలు నాటే సీజన్ కావడంతో పెద్ద ఎత్తున నర్సరీల నుంచి తరలిస్తున్నారు. రైతులతో పాటు ప్రభుత్వ శాఖలకు ఉచితంగా అందిస్తారు. పరిశ్రమలు, ఇతర ప్రైవేటు సంస్థలకు మాత్రం కలెక్టర్ నిర్ణయించిన ధరకు అందిస్తున్నారు. రైతుకు గరిష్ట స్థాయిలో 3 వేల మొక్కలు అందించనున్నారు. ప్రస్తుతం నర్సరీల వద్ద మొక్కల పంపిణీ శరవేగంగా జరుగుతోంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అటవీ శాఖ అధికారులు కోరుతున్నారు.

20 లక్షల మొక్కలు పంపిణీ చేయాలని...

జిల్లా వ్యాప్తంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటి వరకూ 5 లక్షల మొక్కలను పంపిణీ చేశాం. రైతులకు ఉచితంగా అందిస్తున్నాం. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రాధాన్యమిస్తున్నాం. స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు సంస్థలకు నామమాత్రపు ధరకు అందిస్తున్నాం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

-కొండలరావు, డీఎఫ్‌వో, విజయనగరం

మాట్లాడుతున్న జేసీ సేతు మాధవన్

రహదారులపై ఆక్రమణలు తొలగించండి

● ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలి ● జేసీ సేతు మాధవన్

విజయనగరం కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని... రహదారులపై ఆక్రమణలు తొలగించాలని జేసీ సేతు మాధవన్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం జేసీ చాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రహదారిపై ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలు, నిబంధనలు కఠినంగా అమలు చేయాలన్నారు. జాతీయ రహదారిపై గల గ్రామాల వద్ద రైలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అనధికార పార్కింగ్‌ను నివారించాలని సూచించారు. రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జేసీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సౌమ్యలత, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ కాంతిమతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి

● జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు

పెదబుడ్డిడిలో గ్రామస్థులతో మాట్లాడుతున్న డీపీవో కొండలరావు

జియ్యమ్మవలస, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించడం అందరి బాధ్యత అని జిల్లా పంచాయతీ అధికారి కె.కొండలరావు ఉద్యోగులను ఆదేశించారు. పెదబుడ్డిడి పంచాయతీలో ఆయన గురువారం పర్యటించారు. పారిశుధ్య పరిస్థితిని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో వారంలో ప్రతి ఐదు రోజులు తడి చెత్త సేకరణ, ప్రతి శనివారం పొడి చెత్త సేకరణ విధిగా జరగాలన్నారు. ప్రస్తుత వర్షా కాలంలో రక్షిత తాగునీటి పథకం ట్యాంకుల శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ చేయాలన్నారు. అయితే గ్రామంలో సచివాలయం ప్రైవేటు భవనంలో కొనసాగడం చాలా ఇబ్బందిగా ఉందని, వాటర్ ట్యాంకులోకి పెచ్చులు ఊడి పడుతున్నాయని, దీనికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ మాజీ సభ్యుడు బాబూ భువనమోహనరావు డీపీవో దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాల యంలో డీపీవో కొండలరావు విద్యుత్‌శాఖ అధికారి, సిబ్బందితో సోలార్ ఎనర్జీపై చర్చించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం పరిస్థితి మెరుగుపర్చడం పంచా యతీలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లదే బాధ్యత అన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ఏఈ ఎల్.ఉమామహేశ్వరరావును ఆదేశించారు. ఈయన వెంట ఎంపీడీవో కె.ధర్మారావు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుధారాజు

ప్రభుత్వంపై నిర్వాసితులకు నమ్మకం

శృంగవరపుకోట రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిందాల్ నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు అన్నారు. గురువారం ఎస్.కోటలో ఎంపీపీ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నిర్వాసితులకు న్యాయపరంగా అందవలసిన పరిహారం, ప్రయోజనాల సంగతి ప్రభుత్వానికి తెలియకపోవచ్చన్నారు. ఈ విషయాలను తెలిపేందుకు మంత్రి లోకేశ్ అపాయింట్‌మెంట్ కోరామని తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు చేయాలని తాము 2008 నుంచి కోరుతున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ రఘురాజు ఈ పరిశ్రమను వ్యతిరేకించిన వారిని ఒప్పించి భూములు ఇప్పించారని గుర్తు చేశారు. ఈవిషయాలను లోకేశ్‌కు వివరిస్తామన్నారు. ఆమెతో పాటు నాయకులు వసి వెంకటరావు, వీర నారాయణం గోవింద తదితరులు ఉన్నారు.

ఉదయాన్నే చెత్త సేకరణ

- గ్రామాల్లో కార్యదర్శుల పర్యవేక్షణ
- పైలట్ ప్రాజెక్ట్ కింద ఆరు గ్రామాల ఎంపిక
- పచ్చదనం-పరిశుభ్రతే సర్కారు లక్ష్యం

గజపతినగరం, జూలై3 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల్లో పచ్చదనం, పరిశుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. గ్రామాల్లో చెత్త లేకుండా ప్రతిరోజు పరిశుభ్రత పాటించాలని ప్రభుత్వం యాంగిల్ కేమ్ యాప్‌ను అమల్లోకి తీసుకువచ్చింది. ప్రతిరోజు పంచాయతీల్లో గ్రామ కార్యదర్శులు ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్లతో చెత్తను సేకరించే ఏర్పాటు చేయడంతో పాటు తడి, పొడి చెత్తను వేరు చేసి వాటిని చెత్త సంపద కేంద్రాలకు విధిగా తరలించే ఏర్పాటు చేయాలి. ఇందుకోసం పంచాయతీ కమిషనర్ కార్యాలయం పంచాయతీ వాసులకు వారానికి రెండు రోజులు ఐవీఆర్ఎస్‌తో కచ్చితమైన సమాచారం సేకరించనుంది. మండలంలోని 30 పంచాయతీలు ఉండగా, తొలుత గజపతినగరం, పురిటిపెంట, పాతబగ్గాం మరుపల్లి, గుడివాడ, సీతారామపురం గ్రామాలను పైలట్ గ్రామాలుగా ఇందుకు ఎంపిక చేశారు. దీంతో గ్రామాల్లో ఉదయాన్నే పారిశుధ్య పనులను కార్యదర్శులు పర్యవేక్షిస్తున్నారు. ఫొటోలను తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.

కార్యదర్శుల ఆవేదన..

ఇదిలా ఉండగా గ్రామాల్లో పారిశుధ్య పనులపై కార్యదర్శులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 6గంటలకే గ్రామాలకు చేరుకోవడం ఇబ్బందిగా ఉందని మహిళా ఉద్యోగులు వాపోతున్నారు. ఉదయం పారిశుధ్య పనులు పర్యవేక్షించి, ఆ తర్వాత 10 గంటలకు సచివాలయంలో హాజరు నమోదు చేసుకోవాల్సి వస్తోందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించాలని వారు కోరారు.

మరుపల్లిలో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న కార్యదర్శులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీపురుపల్లి, జూలై3 (ఆంధ్రజ్యోతి): గరివిడి విద్యుత్ ఉపకేంద్రంలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం మండలంలోని పుర్రేయవలస, గచ్చలవలస, పీకే పాలవలస సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ పి.త్రినాథరావు ఒక ప్రకటనలో తెలిపారు. రామలింగపురం, అలజంగి, మెట్టపల్లి, కర్లాం, కరకాం, పీకే పాలవలస, నిమ్మలవలస, పెదనడిపల్లి, గొల్లల ములగాం పంచాయతీ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

● లక్కవరపుకోట: మండలంలోని 11 కేవీ ఫీడర్ నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని విజయనగరం రూరల్ ఈఈ జి.సురేష్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. గొల్జాం, కల్లెంపూడి, పాటూరు, బొద్దాం, ఎల్‌కేఏస్ పురం, కొత్తబొద్దాం, ఓబులయ్యపాలెం, ముకుందపురం గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

● గజపతినగరం: చల్లపేట ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం 12 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు బొబ్బిలి డివిజన్ ఈఈ ఎ.అనంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గంగచోళ్లపెంట, పట్రువాడ, కొత్తబగ్గాం, పాతబగ్గాం, బంగారమ్మపేట, భూదేవిపేట, దావాలపేట, బూడిపేట, చిట్టయ్యవలస, మెంటాడ, మర్రివలస, కొనిస గ్రామాల్లో ఉదయం 8 నుంచి 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు నెలాఖరు వరకు అవకాశం

నెల్లిమర్ల, జూలై3 (ఆంధ్రజ్యోతి): నెల్లిమర్లలోని సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఈ నెలాఖరు వరకూ అవకాశం ఉందని ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రవేశాలకు ప్రభుత్వం జూలై 31 వరకు గడువు పొడిగించిందన్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులతో పాటు వృత్తి విద్య కోర్సుల్లో ప్రవేశాలకు సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

గురుకులంలో మిగులు సీట్లకు నోటిఫికేషన్

రేగిడి, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఉంగరాడ మెట్టలోని బాలుర గురుకులంలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందన్నారు. ఆసక్తి గల వారు కళాశాలను సంప్రదించాలని కోరారు.

12న మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ ఎన్నిక

చీపురుపల్లి, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ ఎన్నికను ఈ నెల 12న నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు టి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. తాలూకా యూనిట్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఆయన గురువారం విడుదల చేశారు. 12న అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి, జిల్లా కౌన్సిలర్లకు ఎన్నికలు జరుగుతాయన్నారు. చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న ఎన్నికలో ఉద్యోగులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

తాటిపూడి నీటిని రైతులకు కేటాయించండి

శృంగవరపుకోట రూరల్, జూలై3 (ఆంధ్రజ్యోతి):తాటిపూడి రిజర్వాయర్ నీటిని పూర్తిగా రైతులకు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు గురువారం విజయనగరంలో మంత్రి శ్రీనివాస్‌కు లేఖ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎంఎస్ఎఈ పార్క్‌కు జీవో 14 ద్వారా తాటిపూడి జలాలు కేటాయిస్తున్నారనే విషయంపై రైతుల ఆందోళన చెందుతున్నారన్నారు. ఆ జీవోను సవరించి రిజర్వాయర్ నీటిని పూర్తిగా రైతులకే కేటాయించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి.. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతానన్నారు.

దోషులను శిక్షించడంలో జిల్లా ప్రథమం

- హోం మంత్రి అనిత

మంత్రి అనితకు పూలమొక్కను అందజేస్తున్న ఎస్పీ

విజయనగరం క్రైం, జూలై3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మహిళలపై జరిగే దాడుల్లో నమోదైన కేసుల్లో దోషులను శిక్షించడంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శక్తి మొబైల్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అగ్గిరాజు, హారిక టీం సహకారంతో రూపొందించిన షార్ట్ ఫిల్మ్, గోడ పత్రికను ఆమె ఆవిష్కరించారు. అనంతరం మంత్రి అనిత మాట్లాడుతూ ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు అధికారులు మహిళల భద్రతకు చేపడుతున్న చర్యలు ఫలితంగానే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ సేవలను ఆమె కొనియాడారు. షార్ట్ ఫిల్మ్ రూపొందించిన అగ్గిరాజు, హారిక టీంను మంత్రి అనిత ప్రశంసించారు.

ఏఎంసీ చైర్మన్‌గా నర్సింగరావు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

విజయనగరంలో ఏఎంసీ కార్యాలయం

విజయనగరం రూరల్, జూలై3 (ఆంధ్రజ్యోతి): విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని విజయనగరం మార్కెటింగ్ శాఖ ఏడీ బి. రవికిరణ్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏఎంసీకి గౌరవ చైర్మన్‌గా ఎమ్మెల్యే అదితి గజపతిరాజు వ్యవహరిస్తారన్నారు. ఏఎంసీ చైర్మన్‌గా కర్రోతు నర్సింగరావు, వైస్ చైర్మన్‌గా బొబ్బాది చంద్రినాయుడు (జనసేన) పేర్లను ప్రభుత్వం ఖరారు చేసిందన్నారు. డైరెక్టర్లుగా రామోలు అప్పలనాయుడు, వర్రి సంతోష్, సుంకరి సన్యాసప్పడు, చింతపల్లి రమణ, వేలిచేటి మణికుమారి, షేక్ హుస్సేన్, మద్దాల దేవీశ్రీ, నారంశెట్టి రమణమ్మ, చెన్నా రూపావాణి, లక్కిడాపు గౌరి, ఉప్పాడ వెంకట అప్పారావు, సాగి సాయిరామ్, చందక తాతయ్యలను నియమించిందన్నారు. ఏఎంసీకి మార్కెటింగ్ శాఖ ఏడీ, విజయనగరం నగరపాలక సంస్థ మేయర్, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు.

● విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఈనెల 8న నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చిన వెంటనే మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన కర్రోతు నర్సింగరావు టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజులను కలిశారు. ప్రమాణ స్వీకార తేదీపై చర్చించినట్టు సమాచారం. ఈ నెల 8 లేదా 9న పాలకవర్గం కొలువుదీరే అవకాశంఉంది.

బీసీసీఐ ఎంపైర్ పరీక్షలో విజయ్ ఉత్తీర్ణత

విజయనగరం దాసన్నపేట, జూలై3 (ఆంధ్రజ్యోతి): భారత క్రికెట్ బోర్డు నిర్వహించిన ఎంపైర్ పరీక్షల్లో విజయనగరానికి చెందిన తోట విజయ్ ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి అర్హత పొందిన ఏకైక అభ్యర్థి విజయ్ కావడం విశేషం. విజయం సాధించిన ఘనత విజయనగరం క్రికెట్‌కు గర్వకారణం కాకుండా భవిష్యత్తు ఎంపైర్లకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఇప్పటికే విజయ్ అంతర్జాతీయ మ్యాచ్‌లకు స్కోరర్‌గా వ్యవహరిస్తున్నారు.

గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగమాధవి

భోగాపురం, జూలై3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సమస్యలు లేకుండా పర్యవేక్షిస్తుండాలని అధికారులకు ఎమ్మెల్యే లోకం నాగమాదవి సూచించారు. ముంజేరు సమీపంలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో గురువారం ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం,తాగునీటి సరఫరా, పారిశుధ్యం తదితర అంశాలపై చర్చించారు. అలాగే ప్రతీఒక్కరు పంచాయతీల అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు.

పనుల్లో నాణ్యత పాటించండి

విజయనగరం రింగురోడ్డు, జూలై3 (ఆంధ్రజ్యోతి): నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గురువారం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను డీఈ శ్రీనివాసరావు, ఏఈ సుధాకర్‌తో కలిసి కమిషనర్ పరిశీలించారు. 42వ డివిజన్‌లోని కామాక్షినగర్‌లో సీసీ డ్రైన్, ఆదిత్య థియేటర్ వద్ద కల్వర్టు పనులను వారు పరిశీలించారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

రాజాం, జూలై3 (ఆంధ్రజ్యోతి): వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. డయేరియా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సురక్షితమైన తాగునీటిని అందించాలన్నారు. సమావేశంలో వైద్యులు భార్గవి, సిద్ధేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కనే తవ్వేస్తున్నారు

సంతకవిటి, జూలై3 (ఆంధ్రజ్యోతి): మామిడిపల్లి నుంచి లింగాపురం వెళ్లే రహదారి పక్కనే రైతులు తవ్వేస్తున్నారు. దీంతో రోడ్డుకు వేసిన మెటల్ జారుతోంది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. మామిడిపల్లి నుంచి లింగాపురం వరకు రూ.1.95 కోట్లతో ఇటీవలే రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ క్రమంలో రోడ్డు పక్కనే పొలాల గట్టు సరిచేసుకోవడంలో భాగంగా రైతులు రోడ్డు అంచు వెంబడి తవ్వేస్తున్నారు. ఈ తరహా చర్యలను నిలువరించకపోతే ఆ ప్రాంతంలో రోడ్డు కుంగే అవకాశం లేకపోలేదు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

రోడ్డును తవ్వేసిన దృశ్యం

మండల సమాఖ్యలకు ఆత్మనిర్భర్ అవార్డులు

- వచ్చేనెల 15న ఢిల్లీలో ప్రదానం

గంట్యాడ, జూలై3 (ఆంధ్రజ్యోతి):గంట్యాడ, రాజాం మండలాల మహిళ సమాఖ్యలు ఆత్మనిర్భర్ సంఘటన్ అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ద్వారా 2024 సంవత్సరానికి దేశవ్యాప్తంగా ఉత్తమ పనితీరు కనబరిచిన క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లకు ఆత్మనిర్భర్ సంఘటన్ అవార్డులు ప్రకటించారు. గంట్యాడ మండల సమాఖ్య ఉత్తమ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్‌గా, రాజాం మండల సమాఖ్య తృతీయ ఉత్తమ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్‌గా ఎంపికయ్యాయి. గంట్యాడ మండల సమాఖ్యకు రూ.3 లక్షలు, రాజాం మండల సమాఖ్యకు రూ.లక్ష నగదు బహుమతి లభించనున్నాయి. ఈ అవార్డులను వచ్చేనెల 15న ఢిల్లీలో ప్రదానం చేయనున్నారు. గంట్యాడ మండల సమాఖ్యకు 2022, 2023లో ఉత్తమ ఫెడరేషన్ అవార్డులు లభించాయి. రాష్ట్రస్థాయిలో మూడుసార్లు ఉత్తమ మహిళా సమాఖ్యగా గుర్తింపు పొందింది. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి, సామాజిక సమీకరణ, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు సృష్టించడంతో పాటు ఎస్‌హెచ్‌సీలను మహిళా సంఘాలను సంఘటితం, ఆర్థిక సేవలు, నైపుణ్య శిక్షణ, మార్కెట్ లింకేజీల అందజేతకు అవార్డుకు ఎంపిక చేశారు. రాజాం మండల సమాఖ్య.. గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సాధికారతను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించడంతో అవార్డుకు ఎంపిక చేశారు. దీంతోరెండు సమాఖ్యల ప్రతినిధులను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ అంబేద్కర్, డీఆర్‌డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి అభినందించారు.

పారిశుధ్యంపై అవగాహన కల్పించండి

చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఈవో

కొత్తవలస, జూలై3 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను జడ్పీ సీఈవో బి.వి.సత్యనారాయణ ఆదేశించారు. గురువారం నిమ్మలపాలెంలో నిర్వహించిన మాన్సూన్ ప్రత్యేక డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పక్కా ప్రణాళికతో గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. మురుగునీరు ఎప్పటికప్పుడు బయటకు పోయేలా పూడిక తీయించాలన్నారు. తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ చేయించాలన్నారు. పైప్‌లైన్ లికేజీలు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో తడి చెత్త, పొడిచెత్తలను డంపింగ్ యార్డులకు చేర్చడం అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ఈ సందర్భంగా నిమ్మలపాలెంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, రక్షిత నీటి పథకాలను పరిశీలించారు. ఆయనతో పాటు ఎంపీడీవో రమణయ్య, కార్యదర్శి వెంకటలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి

- వైసీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ బొత్స

విజయనగరం దాసన్నపేట, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఈ ప్రభుత్వ లోపాలపై నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని క్యాడర్‌కు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం నగర శివార్లలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా స్థాయి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా బొత్స హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హామీలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడల్లా మహిళలు, రైతులు నష్టపోతారని విమర్శించారు. ఎప్పుడైనా అధికార పార్టీ తప్పులు చేస్తుంటే ప్రతిపక్షం పోరాడటం, ప్రశ్నించడం సహజమన్నారు. నేడు ప్రశ్నిస్తుంటే కేసులు పెడుతున్నారని, తాట తీస్తామని బెదిరిస్తున్నారన్నారు. అయితే ఇటువంటి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. ఉత్తరాంధ్ర వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో అన్ని కోతలు, వాతలేనన్నారు. స్పౌజ్ కోటాలో పెన్షన్ ఇస్తామని మూడు నెలల క్రితం ప్రకటించినా నేటికీ ఇవ్వలేదన్నారు. ప్రతిపక్ష నాయకుడు ఎక్కడికి పరామర్శకు వెళ్లినా, ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు. ప్రతిపక్ష హోదాలో సెక్యూరిటీ ఇవ్వడం లేదని ఆరోపించారు. జగన్ ఎప్పుడూ జనం మనిషని, జగన్ ఎక్కడికి వెళ్లినా, జనం వేలాది మంది తరలి వస్తున్నారన్నారు. సమావేశంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, మాజీ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, మాజీ ఎమ్మెల్యేలు శంబంగి చినప్పల నాయుడు, బొత్స అప్పలనర్సయ్య, బడుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, పాలవలస విక్రాంత్, మేయర్ లక్ష్మీ, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, వైసీపీ నాయకులు సముద్రపు రామారావు, శోభా హైమావతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

ఇంటింటా ప్రచారంలో రామ్‌మల్లిక్ నాయుడు

గుర్ల, జూలై3 (ఆంధ్రజ్యోతి): సమస్యలు లేని సంపూర్ణ గ్రామాలుగా చూసేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి రామ్‌మల్లిక్ నాయుడు అన్నారు. గురువారం మండలంలోని పీఆర్.పేట, కోటగండ్రేడు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి వెన్నె సన్యాసినాయుడు, నాయకులు కిరణ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు సీహెచ్.మహేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి దాసరి శివప్రసాద్, పిల్లా అప్పలనాయుడు, కిలారి సూర్యనారాయణ, కర్రోతు గోవిందు, పి.శ్రీనివాసరావు, త్రినాథ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చంద్రబాబుతో అభివృద్ధి సాధ్యం

ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు

గజపతినగరం, జూలై3 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని ఏఎంసీ చైర్మన్ పి.వి.వి.గోపాలరాజు అన్నారు. గురువారం కాళంరాజపేటలో ఆయన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలన జరిగిన మంచిని ఇంటింటికీ వివరించారు. ఈ సందర్భంగా వారి సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలుచేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రాజెక్ట్ చైర్మన్ కోడి సతీష్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు మక్కువ శ్రీధర్, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, పార్టీ నాయకులు శీరంరెడ్డి రామ్‌కుమార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో కష్టాలకు కారణమని..

- పిన్నినే హతమార్చిన యువకుడు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ భవ్యారెడ్డి

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ భవ్యారెడ్డి

బొబ్బిలి, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఇంట్లోని కష్టాలు, ఆర్థిక ఇబ్బందులన్నింటికీ తన పిన్ని కారణమని భావించిన ఓ యువకుడు ఆమెను హతమార్చాడు. ఆ యువకుడిని స్థానిక పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గురువారం రాత్రి స్థానిక పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ భవ్యారెడ్డి విలేకరులకు వెల్లడించారు. బొబ్బిలి పట్టణంలోని బండారు వీధికి చెందిన కరగాని పద్మ(46) బుధవారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఇళ్లల్లో పని చేసుకుని జీవనం సాగిస్తున్న ఆమె ఇంట్లో తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడి ఉంది. స్థానికులు గుర్తించి ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి ఆమె మృతి చెందినట్టు నిర్ధారించారు. ఇంట్లో కత్తిపీటపై పడి పద్మ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు చెప్పినప్పటికీ అక్కడ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. మెడికల్ రిపోర్టు, క్లూస్ టీం సేకరించిన ఆధారాలతో ఇది హత్యగా నిర్ధారించి ఆ కోణంలో పోలీసులు దర్యాప్తు చేశారు. పద్మను కత్తితో పొడించి చంపింది స్వయానా ఆమె సమీప బంధువైన కరగాని సంతోష్‌కుమార్ అని గుర్తించామన్నారు. ఐదేళ్ల నుంచి వీరికి కుటుంబ తగాదాలున్నాయి. ఇటీవల సంతోష్‌కుమార్ భార్య పావని ప్రసవం సమయంలో మృతి చెందింది. సుమారు 50 రోజుల వయస్సు కలిగిన పసిబిడ్డ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. విశాఖ కేజీహెచ్‌లో ఆ బాలుడికి చికిత్స జరుగుతోంది. ఈ కష్టాలన్నింటికీ, ఆర్థిక ఇబ్బందులకు తమ పిన్ని కారణమని కక్ష పెంచుకున్న సంతోష్ ఆమెను హతమార్చాలనుకున్నాడు. బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూలేని సమయంలో కత్తితో దాడి చేసి పద్మను హత్యచేశాడు. మృతురాలి భర్త పైడిరాజు పశువుల కాపరి. వీరికి ఇద్దరు కుమారులు. వారు పెళ్లిళ్లు అయ్యాయి. వేరు కాపురం ఉంటున్నారు. పద్మ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి గురువారం బంధువులకు అప్పగించారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీతో సీఐ కటకం సతీష్‌కుమార్, ఎస్ఐ రమేష్ ఉన్నారు.

పాము కాటుతో యువకుడి మృతి

సీతంపేట రూరల్, జూలై3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొయిది పంచాయతీ పత్తికగూడకు చెందిన నిమ్మక కిరణ్(21) పాము కాటుతో గురువారం ఉదయం మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ వై.అమ్మనరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పత్తికగూడ గ్రామానికి చెందిన నిమ్మక కిరణ్ గత నెల 28న తన ఇంట్లో నిద్రిస్తుండగా పాముకాటు వేసింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు కిరణ్‌ను సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కిరణ్ అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. ఒక్కగానొక్క కొడుకు మృతితో తల్లిదండ్రులు నిమ్మక రాము, రమలు గుండెలవిసేలా రోదిస్తున్నారు. దీనిపై ఎస్ఐ కేసు నమోదు చేశారు.

అట్రాసిటీ కేసు నమోదు

భోగాపురం, జూలై3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెరుకుపల్లికి చెందిన వాకాడ త్రినాథ్‌పై గురువారం అట్రాసిటీ కేసు నమోదు చేశామని సీఐ దుర్గాప్రసాదరావు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. అదే గ్రామానికి చెందిన గోకా సీతాదేవికి గతంలో ప్రభుత్వం అక్కడే ప్రభుత్వం సెంటున్నర ఇంటి స్థలం మంజూరు చేసింది. అయితే ఆమెకు ఇంటి స్థలం పొందే అర్హత లేదని, అధికంగా ఆస్తులు ఉన్నాయని వాకాడ త్రినాథ్ కలెక్టరేట్ గ్రీవెన్స్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు కులం పేరుతో దూషించాడు. దాంతో సీతాదేవి ఫిర్యాదు చేసిందని సీఐ తెలిపారు.

8 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

డెంకాడ, జూలై3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అక్కివరం సమీపంలో పేకాట శిబిరంపై గురువారం దాడిచేసి 8 మందిని అరెస్టు చేశామని ఎస్ఐ సన్యాసినాయుడు తెలిపారు. వారి నుంచి రూ.15,100 నగదు, రెండు ఆటోలు, నాలుగు ద్విచక్ర వాహనాలు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

భర్త కనిపించడం లేదని ఫిర్యాదు

రాజాం రూరల్, జూలై3 (ఆంధ్రజ్యోతి): తన భర్త ధర్మవరపు వెంకటరమణ ఈ నెల 2 నుంచి కనిపించడం లేదని మున్సిపాలిటీ పరిధిలోని కొండంపేట గ్రామానికి చెందిన మీనాకుమారి గురువారం రాత్రి రాజాం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజాంలో ఓ హోటల్‌లో పనిచేస్తున్న తన భర్త ఈ నెల 2న సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐ అశోక్‌కుమార్ కేసు నమోదు చేశారు.

ఆక్రమణల గుర్తింపు

మాట్లాడుతున్న అధికారులు

శృంగవరపుకోట రూరల్, జూలై3 (ఆంధ్రజ్యోతి): విశాఖ-అరుకు రోడ్డులో ఆక్రమణల వల్ల రోడ్డుపై మురుగునీరు నిలుస్తుండటంతో ఎట్టకేలకు గురువారం అధికారులు స్పందించారు. ఎంపీడీవో సతీష్, తహసీల్దార్ శ్రీనువాసరావు, ఈవోపీఆర్‌డీ లక్ష్మి, పంచాయతీ ఈవో అనురాధ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధాన రహదారి ఆక్రమణలకు గురికావడం, వరదనీరు వెళ్లే మదుములు మూసుకుపోయినట్టు గుర్తించారు. సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధి పనులపై అవగాహన

కొత్తవలస, జూలై3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఉపాధి పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ చేసే ముందు ఇన్‌ఫార్మ్, ఎడ్యుకేట్ అండ్ కమ్యూనికేట్ (ఐఈసీ)పై అవగాహన కల్పిస్తున్నామని ఎస్ఆర్‌పీ ఎం.గోవింద తెలిపారు. గురువారం ఐఈసీ బృందం సభ్యులు గొల్లలపాలెంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గోవింద మాట్లాడుతూ గతంలో మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించే పనులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించడం జరిగేదన్నారు. కొత్త నిబంధనల ప్రకారం ముందుగా తమ బృందం గ్రామాలకు వెళ్లి అక్కడ పనులను ప్రత్యక్షంగా పరిశీలన చేస్తారన్నారు. ఉపాధి వేతనదారులు హక్కులు, విధులు, బాధ్యతలు వివరిస్తామన్నారు. జాబ్ కార్డుల అప్‌డేషన్‌తో పాటు పనులకు సంబంధించిన ఏడు రకాల రికార్డులను పరిశీలన చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏపీఎం జనార్దనరావు, ఐఈసీ సభ్యులు సురేష్, రమేశ్ సింహాచలం, రామమూర్తి, సర్పంచ్ నంబారు మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి సహనాజ్ షేక్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

మాట్లాడుతున్న భానుమూర్తి

విజయనగరం రింగురోడ్డు, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 4, 5 తేదీల్లో పలు సమస్యలపై నిరసన చేపడుతున్నట్టు యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ కార్యదర్శి పి.భానుమూర్తి అన్నారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను వెంటనే కల్పించాలన్నారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న రూ.10వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం తక్షణమే అనుమతులు ఇవ్వాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆప్కాస్‌లో చేర్చాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు రవికుమార్, ఎన్.స్వామి, శ్రీనివాసరావు, పి.పట్నాయక్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఎ.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఉత్తమ పాలన

కరపత్రాలు పంపిణీ చేస్తున్న బుడా చైర్మన్ తెంటు

బాడంగి, జూలై 3 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం ఉత్తమ పాలన అందిస్తు న్నదని బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం రామచం ద్రాపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు యదావిధిగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ డైరక్టర్ కొల్లి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, ఎంపీటీసీ రమేష్, లచ్చుపతుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లేఅవుట్‌లో మొక్కల పెంపకం

● అడ్డుకున్న అధికారులు

బొబ్బిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలోని రామన్నదొరవలస టిడ్కో కాలనీ సమీపంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల కోసం కేటాయించిన ఖాళీ స్థలంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా మొక్కలు నాటుతున్నారు. సుమారు మూడున్నర ఎకరాలకు పైగా లేఅవుట్ స్థలంలో గురువారం మొక్కలు నాటేందుకు ఉపక్రమించారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ మలపరెడ్డి శ్రీను వెంటనే స్పందించి తమ సిబ్బందిని అక్కడికి పంపించారు. ప్రభుత్వ గయ్యాల భూమిగా ఉన్న ఈ లేఅవుట్ స్థలంలో ఎవరూ చొరబడరాదని హెచ్చరిస్తూ మొక్కలు వేసే పనులను అడ్డుకున్నారు. లేబర్‌ను వెనక్కి పంపించివేశారు. నాటిన మొక్కలను తీయించేశారు. ఈ స్థలంలో మొక్కలు నాటడం, ఆక్రమించడం వంటివి చేయరాదని హెచ్చరించారు. ఈ స్థలానికి సంబంధించి తమకు ఎటు వంటి కోర్టు ఉత్తర్వులు రాలేదని, ఇది ప్రభుత్వ స్థలమని తహసీల్దార్ స్పష్టం చేశారు.

మెకానిక్‌లు బాధ్యతగా మెలగాలి

మాట్లాడుతున్న సీఐ అశోక్‌కుమార్

రాజాం, జూలై3 (ఆంధ్రజ్యోతి): బైక్ మెకానిక్‌లు బాధ్యతగా మెలగాలని పట్టణ సీఐ కె.అశోక్‌కుమార్ సూచించారు. చెడు అలవాట్లకు బానిస కావద్దని హితవు పలికారు. గురువారం ప్రపంచ టూవీలర్స్ మెకానిక్ డే సందర్భంగా గురువారంపట్టణంలో టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బైక్ ర్యాలీని నిర్వహించింది. అనంతరం ఓ కల్యాణమండపంలో నిర్వహించిన సమావేశా నికి సీఐ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో బైక్ మెకానిక్‌ల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కాలం చెల్లిన బైక్‌లను వినియోగించడంపై మెకానిక్‌లు కూడా ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. అనుమానిత వ్యక్తులు ద్విచక్రవాహనం తీసుకు వస్తే సమాచారం అందించాలన్నారు. ఎవరైనా అటువంటి వాహనాలను కొనుగోలు చేయడాని కి యత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున బైక్ మెకానిక్‌లు పాల్గొన్నారు.

కొత్తగా రెండు పోలింగ్ కేంద్రాలు

కొత్తవలస, జూలై3 (ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తగా మరో రెండు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అంగీకారం తెలిపారని తహసీల్దార్ అప్పలరాజు తెలిపారు.గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలోరాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం 1300 మందిఓటర్లు దాటితే కొత్త పోలింగ్ కేంద్ర ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.మండలంలోని చింతలపాలెం, కొత్తవలస 200 పోలింగ్ కేంద్రాలలో 1300 మంది ఓటర్లు దాటడంతో కొత్తగా రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించామన్నారు.ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను కలెక్టర్‌కు పంపించడం జరుగుతుందన్నారు. సమావేశానికి టీడీపీ నాయకుడు కోళ్ల వెంకటరమణ, గొంప దుర్గామహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ

బొబ్బిలి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దిబ్బగుడ్డివలస గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవిపై గజపతినగరం ఏపీడీ రమామణి గురువారం బహిరంగ విచారణ చేపట్టారు. మూడేళ్ల కిందట శ్రీదేవి ఉపాధి కార్మికుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో విచారణ చేసి సస్పెండ్ చేశారు. ఆమె ఇటీవల కలెక్టర్‌ని కలిసి తమకు మరో ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. పరిశీలించిన కలెక్టర్ మరోసారి ఆమెపై విచారణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏపీడీ రమామణి గురువారం దిబ్బగుడ్డివలస పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ విచారణ చేపట్టారు. శ్రీదేవి అక్రమ వసూళ్లకు పాల్పడినట్టు ఉపాధి కూలీలు తెలియజేశారు. ఈ నివేదికను కలెక్టర్‌కు అందిస్తామని ఏపీడీ తెలిపారు.

ఆర్‌ఎస్‌ఈటీఐ సంచాలకుడిగా భాస్కరరావు

విజయనగరం రింగురోడ్డు, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఎస్‌బీఐ గ్రామీణ ఉపాధి స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌ఎస్‌ఈటీఐ) ఉమ్మడి జిల్లా సంచాలకుడిగా డి.భాస్కరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీకాకుళం జిల్లా ఫైనాన్స్ ఇన్‌క్లూజివ్ మేనేజర్‌గా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకూ సంచాకుడిగా విధులు నిర్వహించిన జీవీబీ రమణ రాజమహేంద్రవరం బదిలీపై వెళ్లారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

బొబ్బిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి పట్టణంలో గల పలు ఎరువుల దుకాణాలను స్థానిక వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మజ్జి శ్యామ్‌సుందర్ గురువారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలకు సంబంధించిన రికార్డులు, లభ్యత, ధరలు వంటి వాటిని పరిశీలించారు. బొబ్బిలి ప్రాంతంలో ఎటువంటి ఎరువుల కొరత లేదని, రైతులు ఫేక్ వార్తలు విని ఆందోళనకు గురికావద్దని హితవు పలికారు. ఎరువుల లభ్యత విషయంలో రైతులు ఎటువంటి వదంతులు, అపోహలు నమ్మవద్దన్నారు. రైతుల అవసరాలకు తగ్గట్టుగా ఎరువులను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. రైతు సేవా కేంద్రాల్లో ఉన్న ఎరువులను ఈనెల 10 తర్వాత నుంచి రైతులకు పంపిణీ చేస్తామన్నారు.

21న రెడ్‌క్రాస్ సొసైటీ సమావేశం

బొబ్బిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి మండలంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచిని ఏర్పాటు చేయనున్నట్టు సొసైటీ చైర్మన్, తహసీల్దార్ మలపురెడ్డి శ్రీను తెలిపారు. ఈ మేరకు ఈనెల 21 మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెడ్‌క్రాస్ సొసైటీ పేట్రన్స్, వైస్ పేట్రన్స్, శాశ్వత సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్టు ఆయన చెప్పారు.

అన్నసమారాధనకు సామగ్రి వితరణ

పూసపాటిరేగ, జూలై3 (ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి సందర్భంగా కందివలసలోని సాయిబాబా మందిరంలో నిర్వహించనున్న అన్నసమారాధనకుజనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు గురువారం సామగ్రి వితరణ చేశారు. రూ.70 వేల విలువైన బియ్యం, నూనె డబ్బాలు, ఇతర సరుకులను ఆయన సమకూర్చారు.వాటిని ఆలయ నిర్వాహకుడు బొడ్డు విజయరామయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా రఘుకు సేవాసంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయానికి దారేది?

● బురదమయంగా పరిసరాలు ● అక్కడే నగర పంచాయతీ వాహనాల పార్కింగ్

● అవస్థలు పడుతున్న పాఠకులు

ఇదీ గ్రంథాలయ ఆవరణలో పరిస్థితి

పాలకొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పాలకొండ పట్టణంలో ఉన్న గ్రంథాలయానికి వెళ్లేందుకు సరైన మార్గం లేక పాఠకులు, నిరుద్యోగ యువత, విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా గ్రంథాలయానికి దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మరింత అవస్థలు పడాల్సి వస్తోంది. అలాగే నగర పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్లు కూడా ఇక్కడే నిలుపుదల చేయడంతో గ్రంథాలయానికి వెళ్లేందుకు దారి లేకుండా అవుతోంది. నగర పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఈ గ్రంథాలయానికి తాత్కాలిక రోడ్డు అయినా సరే ఏర్పాటుచేయాలని పుస్తక ప్రియులు కోరుతున్నారు.

రాయితీ విత్తనాలను వినియోగించుకోండి

● ప్రభుత్వ విప్ జగదీశ్వరి
● ఎమ్మెల్యే జయకృష్ణ

గుమ్మలక్ష్మీపురం: విత్తనాలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

సీతంపేట రూరల్: విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

గుమ్మలక్ష్మీపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆమె రాయితీపై కందులు, రాగులు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అడ్డాకుల నరేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, కొమరాడ మండల రైతు అధ్యక్షుడు బత్తిలి శ్రీను, కురుపాం ఏడీఏ రెడ్డి అన్నపూర్ణ, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాల ఏవోలు పాల్గొన్నారు.

● సీతంపేట రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): గిరిజన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. కుసిమి గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శతశాతం రాయితీతో కందులు, రాగులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. ఒక్కో రైతుకు ఎకరాకు 500గ్రాముల కందులు, 2 కేజీల రాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంధ్యారాణి, ఎంపీడీవో బీబీ మిశ్రో, వ్యవసాయ శాఖ ఏడీ రత్నకుమారి, ఏవో వై.వాహిని, కూటమి నాయకులు ఎన్.నాగేశ్వరరావు, హెచ్ ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు ఉంటాయా?

(ఐదో పేజీ తరువాయి)

ప్రక్షాళనే తరువాయి అనే సంకేతాలు వెలువడ్డాయి. ఎన్టీఆర్ వైద్య సేవ విభాగానికి కొద్ది రోజుల క్రితమే సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన దినేష్ జిల్లాల వారీగా పథకం తీరుతెన్నులపై సమీక్ష సందర్భంగా విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వస్తున్న ఆరోపణలు ప్రస్తావనకు వచ్చాయని తెలిసింది. ఆంధ్రజ్యోతి కథనాలపై రూపొందించిన ఫైలును అందజేసినట్టు సమాచారం. వాటిని నిశితంగా పరిశీలించిన ఆయన అందులోని అంశాలను అసాంతం చదివి విస్తుపోయినట్టు తెలిసింది. బాధ్యులైన అధికారులు, సిబ్బంది, టీం లీడర్లు, ఆరోగ్య మిత్రలపై ఇంత వరకూ చర్యలు లేకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా విజయనగరం జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ కో-ఆర్డినేటర్‌ను వివరణ కోరినట్టు తెలియవచ్చింది.

అంతేకాకుండా ఉన్నచోటే దశాబ్దాల తరబడి తిష్టవేసిన టీంలీడర్లు, ఆరోగ్య మిత్రలు, సిబ్బంది, జిల్లా అధికారుల వ్యవహారాన్ని కూడా ఆయన తీవ్రంగా ఆక్షేపిస్తూ, అక్రమాలకు బాధ్యులైన వారిని విధుల నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్టు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో జిల్లా కో-ఆర్డినేటర్ ఓ సమావేశం ఏర్పాటు చేసి హాజరైన అధికారులు, టీం లీడర్లకు సీఈఓ ఆదేశాలను స్పష్టంచేస్తూ, బదిలీలు లేదా విధుల నుంచి శాశ్వత తొలగింపునకు సిద్ధంగా ఉండాలని సంకేతాలు ఇచ్చినట్టు తెలియవచ్చింది. తాజా పరిణామాల నేపథ్యంలో వీలైనంత త్వరలోనే ఎన్టీఆర్ వైద్య సేవలో ప్రక్షాళన ఖాయమని ఆ శాఖ వర్గాలు భావిస్తున్నాయి. ● ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టరు సాయిరాం ఏమన్నారంటే.. ఎన్టీఆర్ వైద్య సేవలో జరిగిన, జరుగుతున్న అక్రమాల గురించి సీఈఓ వివరణ అడిగా రని, సమగ్ర విచారణ చేపడతామని చెప్పారు. దీర్ఘకాలం గా ఒకేచోట పనిచేస్తున్నవారిపై నిఘా వుంటుందని, టీం లీడర్లకు కూడా బదిలీలు చేపట్టే ఆలోచనలో ఉన్నామన్నా రు. అక్రమాలకు చోటు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

జిల్లా పరిషత్ పేరుకే..

(ఐదో పేజీ తరువాయి)

ఉండేవి. వాటి పరిధిలో మండలాల్లో ఏడాదికోసారి కెమికల్, రెండుసార్లు బ్యాక్టీరియా పరీక్షలు నిర్వహించాలి. ఇవి కాకుండా అత్యవసర సమయాల్లో సైతం చేపట్టాలి. పంచాయతీలకు ఫీల్డ్ టెస్ట్ కిట్లు అందించాలి. ఇవన్నీ ఆర్థిక సంఘం నిధులతోనే సర్దుబాటు చేయాల్సి ఉంటుంది.

తాగునీటికీ కష్టం..

ఉమ్మడి జిల్లాలో 33 సీపీడబ్ల్యూఎస్ పథకాలున్నాయి. వీటి ద్వారా సుమారు 10 లక్షల మంది జనాభాకు తాగునీరు అందిస్తున్నారు. వీటి నిర్వహణకు ఆర్థిక సంఘం నిధులనే కేటాయించేవారు. ఏటా రూ.40 కోట్లు ఉంటే కానీ వీటి నిర్వహణ సాధ్యం కాదు. కానీ జిల్లా పరిషత్ ద్వారా కేవలం రూ.16 కోట్లు మాత్రమే ఇస్తున్నారు. మిగతా వాటిని బకాయిగా పెడుతుండడంతో సంబంధిత నిర్వాహకులకు పెద్ద ఎత్తున బకాయిలు పేరుకుపోయాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహణకుగాను రూ.168కోట్ల వ్యయం కాగా..జడ్పీకి ఆర్థిక సంఘం నిధులు రూ.52.20 కోట్లు మాత్రమే వచ్చాయి. మిగిలిన రూ.116.63 కోట్లు అందించాలి. కానీ వైసీపీ ప్రభుత్వం మొండిచేయి చూపింది. ఇలా గత ఐదేళ్లలో జడ్పీ పాత్ర నామమాత్రమే.

● జడ్పీ పాలకవర్గానికి కేవలం పది నెలల పదవీకాలం మాత్రమే ఉంది. గడిచిన నాలుగేళ్లలో జిల్లా పరిషత్ జిల్లా అభివృద్ధిలో ఎటువంటి ముద్ర చూపలేకపోయింది. పోనీమండల పరిషత్‌ల్లో ఆశించిన స్థాయిలో నిధులు లేవు. కొన్ని మండలాల్లో అయితే బ్యాంక్ అకౌంట్లలో నిల్ బ్యాలెన్స్ చూపిస్తోంది.

ఆదాయం లేకుండానే..

రిజిస్ట్రేషన్ సర్‌చార్జీలు, నీటి తీరువా పన్నుల్లో కొంత మొత్తం స్థానిక సంస్థలకు ఆదాయం వచ్చేది. ఎకరాకు నీటి తీరువా రూ.200 వసూలు చేస్తే అందులో 5 నుంచి 10 శాతం పంచాయతీలకు జమ అయ్యేది. పంచాయతీ పరిధిలో ఎవరైనా భూములు విక్రయించి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టయితే రిజిస్ట్రేషన్ శాఖ నుంచి సర్ చార్జీల రూపంలో కొంత మొత్తం పంచాయతీలకు వచ్చేది. కొన్నేళ్లుగా ఈ చెల్లింపులు నిలిచిపోయాయి. అటు ఆదాయం లేక ఎమ్మెల్యేలు, ఎంపీల నిధులపై ఆధార పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యేల నిధుల అంతంతమాత్రమే.

ఐదేళ్లలో రెండింతల అభివృద్ధి

(ఐదో పేజీ తరువాయి)

పర్యాటక రంగంలో సన్‌రే రిసార్ట్స్ వద్ద 150 కోట్లతో, ఎయిర్‌పోర్ట్ నందు జీఎంఆర్ వారు రూ.150 కోట్లతో, అదానీ గ్రూపు 100 కోట్లతోనూ హోటళ్ల ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఎకో టూరిజం కింద తాటిపూడి జలాశయాన్ని అభివృద్ధి చేయడానికి రూ.23 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక కేంద్రాల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలని, గ్రామీణ ప్రాంతాలను కూడా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలన్నారు.

264 కుటుంబాలను దత్తత తీసుకున్న మంత్రి శ్రీనివాస్

పీ4లో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ 264 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. తన గజపతినగరం నియోజకవర్గంలో 264 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, బూత్‌కు ఒక కుటుంబం చొప్పున దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు. డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ మాట్లాడుతూ తాను 20 కుటుంబాలను పీ4 కింద దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు. కలెక్టర్ అంబేడ్కర్ మాట్లాడుతూ జిల్లాలో బంగారు కుటుంబాలు-మార్గదర్శకుల వివరాలతో ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సీపీవోకి సూచించారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఒక డిజిటల్ ల్యాబ్, యోగా సెంటర్, రీడింగ్ రూంను ఎంపీ నిధులతో చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం మహిళల, ఆడపిల్లల రక్షణ కోసం పోలీస్ శాఖ రూపొందించిన శక్తియాప్ పోస్టర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. సమావేశంలో ఎంఎల్‌సీలు ఇందుకూరి రఘురాజు, గాదె శ్రీనివాసులునాయుడు, ఎమ్మెల్యేలు అదితిగజపతిరాజు, లోకం మాధవి, ఎస్పీ వకుల్‌జిందాల్, జేసీ సేతుమాధవన్ తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలకు నిధులు మంజూరు చేయాలి

● మంత్రి లోకేశ్‌ను కోరిన ఎమ్మెల్యే బేబీనాయన

మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బేబీనాయన

బొబ్బిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలిలో గల ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల అభివృద్ధికి రూ.4.3 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బేబీనాయన విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. ఈ మేరకు గురువారం అమరావతిలో లోకేశ్‌ను కలిసి, ప్రతిపాదనలను, వినతిపత్రాన్ని అందజేశారు. ఈ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే బేబీనాయన ఇటీవల దత్తత తీసు కున్న సంగతి తెలిసిందే. పాఠశాల కు అత్యవసరంగా కావల్సిన సౌకర్యాలను తన సొంత నిధులతో సమకూర్చారు. పూర్వ విద్యార్థులు ఇంతవరకు సుమారు రూ.50 లక్షలకు పైగా నిధు లను పోగుచేసి పలు మౌలిక వసతులు కల్పించారు. గురుకులంలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇంకా రూ.4.30 కోట్ల నిధులు అవసరమని మంత్రికి వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, స్థానిక అధికారులతో కలిపి ఓ కమిటీని వేసి, గురుకుల బాగోగులను పర్యవేక్షిస్తున్నట్టు ఎమ్మెల్యే వివరించగా, మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉందాం

రామభద్రపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉందామని రోటరీ జిల్లా అధ్యక్షుడు జేసీ రాజు పిలుపునిచ్చారు. నాయుడువలస గ్రామంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం నిర్వహించారు. ఈసందర్భంగా పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ బాటిల్స్‌ను ప్రదర్శించి అవగాహన కల్పించారు.

జాతీయ స్థాయి సమావేశంలో మున్సిపల్ చైర్మన్

బొబ్బిలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ బద్ధత, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం అంశంపై హర్యానాలోని గురుగ్రామ్‌లో గురువారం నిర్వహించిన మొదటి రోజు జాతీయ స్థాయి సమావేశంలో బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు పాల్గొన్నారు. తొలిసారి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన తనకు ఈ వర్క్‌షాపు ఎంతో ఉపయోగ పడుతోందని ఆయన అన్నారు.

ఆ కంపెనీ మందులే రాయాలట

(ఐదో పేజీ తరువాయి)

ఉత్పత్తులు కూడా విస్తృతంగా అందుబాటులో లేవని, అలాంటి కంపెనీ మందులను రాయాలని ఒత్తిడి చేయడం సరికాదని ఓ సీనియర్ వైద్యుడు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఇదే విషయంపై ఎన్టీఆర్ వైద్యసేవ కో-ఆర్డినేటర్ డాక్టర్ సాయిరామ్‌ను వివరణ కోరగా, ఈ విషయం తన దృష్టికి రాలేదని, పరిశీలించి విచారణ చేపడ్తామని అన్నారు.

రైతులూ త్వరపడండి

(ఐదో పేజీ తరువాయి)

వినియోగించుకోవాలని వ్యవసాయశాఖ బొబ్బిలి ఏడీ మజ్జి శ్యామ్‌సుందర్ సూచించారు. జిల్లాలో పత్తిపంట బీమా పథకాన్ని వాతావరణ ఆధారిత పథకం కింద టిఫ్కో అమలు చేస్తోందని, మిగిలిన పంటలకు అగ్రికల్చర్ బీమా సంస్థ ఇన్సూరెన్స్ అమలు చేస్తోందని చెప్పారు. రైతులంతా స్వచ్ఛందంగా బీమా పథకాలను వినియోగించుకోవాలని కోరారు.

మహిళా సర్పంచ్‌లకు శిక్షణ

బొబ్బిలి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి.రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం మహిళా సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ తరగతులలో బొబ్బిలి, గజపతినగరం, రామభద్రపురం, మండలాలకు చెందిన 20 మంది మహిళా సర్పంచ్‌లు పాల్గొన్నారు. డెంకాడ మండలం ప్రతినిధి టీవోటీ తులసి పాల్గొని, మహిళా సర్పంచ్‌లకు అవగాహన కల్పించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే గ్రామాలు అభివృద్ధి బాటన పయనిస్తాయని తెలిపారు.

నేడు విజన్-2047పై సమీక్ష

బొబ్బిలి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలిలో మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు విజన్ 2047పై సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో పి.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బేబీనాయన పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి మండల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని సూచించారు.

చెత్త సేకరణ పక్కాగా జరగాలి

బొబ్బిలి రూరల్ జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రతిరోజూ ప్రతి ఇంటి నుంచి తడి, పొడి హానికర చెత్తను వేరువేరుగా పారిశుధ్య సిబ్బంది తప్పకుండా సేకరించాలని ఎంపీడీవో పి.రవికుమార్ ఆదేశించారు. నారాయణప్పవలస గ్రామాన్ని ఆయన గురువారం ఉదయం సందర్శించారు. సచివాలయ కార్యదర్శి జి.సుగుణ సమక్షంలో పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలిచ్చారు. క్లాప్ మిత్రలను పర్యవేక్షించాలని కార్యదర్శికి సూచించారు. డెప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బొబ్బిలి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి డివిజన్ పరిధిలోని 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఏఈ అనంతరావు గురువారం తెలిపారు. జగన్నాథపురం, పిరిడి, కలవరాయి, పినపెంకి, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

లైన్ క్లియర్

కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ పనులు వేగవంతం

- భూసేకరణపై వున్న స్టేను ఎత్తివేసిన హైకోర్టు
- వచ్చే ఏడాదికి పూర్తి కావచ్చని రైల్వే అధికారుల అంచనా

(నరసాపురం-ఆంధ్రజ్యోతి):

భూసేకరణలో నెలకొన్న అడ్డంకులు తొలగిపోవడంతో కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ పనులు జోరందుకోనున్నాయి. కోనసీమ జిల్లాలో భూసేకరణ నిలిపి వేయాలంటూ కొందరు రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఏడాది కాలంగా పనులు నిలిచిపోయాయి. బుధవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం రీఅలైన్‌మెంట్, భూసేకరణను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై ఉన్న స్టేను ఎత్తివేసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించింది. దీంతో ఈ ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి.

నరసాపురం-కోటిపల్లి రైల్వేలైన్ ఉభయగోదావరి జిల్లాలవాసుల చిరకాల కోరిక. ఈ ప్రాజెక్టుకు 2014లో అప్పటి కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రూ.2,200 కోట్ల అంచనాలతో చేపట్టే ఈ ప్రాజెక్టు పనులు 2015లో ప్రారంభించారు. ఐదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రాజెక్టు అంచనా వ్యయంలో 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం, మిగిలినది కేంద్రం భరించాలి. 57 కిలోమీటర్ల మేర చేపట్టే ఈ రైల్వేలైన్‌లో వంతెన నిర్మాణాలకే భారీ వ్యయాన్ని వెచ్చించాల్సి వచ్చింది. ఇందులో చించినాడ-దిండి వద్ద వశిష్ఠ గోదావరిపై నిర్మించే వంతెనకు వేయాల్సిన 20 పిల్లర్లలో ఇప్పటికే 18 పూర్తయ్యాయి. అతిపెద్ద వంతెన ముక్తేశ్వరం-కోటిపల్లి మధ్య నిర్మిస్తున్నారు. ఇందులో 43 పిల్లర్లు పూర్తయ్యాయి. మూడో వంతెన పాసర్లపూడి-బోడసకుర్రు మధ్య నిర్మించాల్సిన వంతెనకు 20 పిల్లర్లలో 16 పూర్తయ్యాయి. పశ్చిమలో నరసాపురం నుంచి చించినాడ వరకు భూసేకరణ పూర్తయింది. రైతులకు పరిహారం చెల్లించారు. కోనసీమ జిల్లాలో గతంలో ప్రతిపాదించిన ట్రాక్ రూట్‌ను మార్చడంతో కొందరు రైతులు తాము నష్టపోతున్నామంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. భూసేకరణ పనులపై హైకోర్టు స్టే విధించింది. ఈ కారణంగా వంతెన పనులు మినహా మిగిలినవి ముందుకు సాగలేదు. తాజాగా ప్రభుత్వానికి అనుకూలంగా న్యాయస్థానం తీర్పు ఇవ్వడంతో ప్రాజెక్టుకు వున్న అడ్డంకులన్నీ తొలగినట్లే.

వచ్చే ఏడాదికి పూర్తి చేయాలన్న లక్ష్యం

షెడ్యూల్ ప్రకారం 2020లో ఈ ప్రాజెక్టు పూర్తి కావాలి. కొవిడ్, గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా చెల్లించకపోవడం తదితర కారణాల వల్ల పనులు వేగవంతం కాలేదు. ప్రస్తుతం విజయవాడ-రాజమండ్రి మధ్య ట్రాఫిక్ పెరిగింది. మూడోలైన్ నిర్మిస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ రూట్‌లో ట్రాఫిక్ మరింత పెరిగినా.. ఇబ్బం దులు లేకుండా కోటిపల్లి రైల్వేలైన్ మీదుగా మళ్లించాలని రైల్వే శాఖ భావిస్తోంది. దీనికి అనుగుణంగా ఈ పనులు పూర్తి చేస్తే నరసాపురం-కోటిపల్లి-సామర్లకోట మీదుగా కొంత ట్రాఫిక్‌ను మళ్లించేందుకు ఛాన్స్ ఉంటుంది. కొత్త రైళ్లను ఈ రూట్‌లో ప్రవేశపెట్టవచ్చు. ఇటు కోనసీమకు కొత్త రైలు మార్గం ఏర్పడనుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలనుకున్నారు. కోర్టు స్టే కారణంగా పనులు పెండింగ్‌లో పడ్డాయి. ప్రస్తుతం క్లియర్ కావడంతో వచ్చే ఏడాది నాటికైనా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని రైల్వే అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

కలెక్టర్ నాగరాణిని కలిసిన స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం

నేటి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన

భీమవరం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి):స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేసేందుకు కేంద్ర బృందం గురువారం నుంచి జిల్లాలో పర్యటించనున్నట్టు కలెక్టర్ సీహెచ్ నాగరాణి తెలిపారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ అధికారి రామ్‌నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కేంద్ర బృందం కలెక్టర్ నాగరాణిని కలిసిమాట్లాడారు. బృందం రోజుకు రెండు గ్రామాలు చొప్పున 20 రోజులపాటు 25 గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. బృంద సభ్యులు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల వినియోగం ఎలా వుంది ? పంచాయతీలు, పాఠశాలలు, సచివాలయాలు, మార్కెట్లు, మురుగు కాలువలు, చెత్త సేకరణ, డంపింగ్ యార్డుకు తరలింపు, ప్లాస్టిక్ నిషేధం, వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై సమాచారం సేకరిస్తారు. స్టేట్ నోడల్ అధికారి ఎస్. సందీప్, డీపీఆర్‌సీ ఫీల్డ్ టెక్నికల్ కో-ఆర్డినేటర్ ఎన్.ఎడ్వర్డ్, ఎస్‌డబ్ల్యుఎస్ కన్సల్టెన్సీ ఎం.సం తోష్, ఎం.దినేష్, రామకృష్ణ, మధుమతి తదితరులు ఉన్నారు. పరిశ్రమల స్థాపనకు అందిన దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా అను మతులను మంజూరు చేయాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో మాట్లాడారు.

సైబర్ నేరాలకు యువత దూరంగా ఉండాలి



మొగల్తూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): యువత సైబర్ నేరాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి సూచించారు. గురువారం సీతారామపురం స్వర్ణాంధ్ర కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత ఉజ్వల భవిష్యత్ కోసం ఆచరించాల్సిన విధానాలపై దిశా నిర్దేశం చేశారు. మహిళల కోసం రూపొందించిన శక్తియాప్ ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలని, 112 (అత్యవసర సహాయం), 100 (పోలీసు), 181(మహిళా హెల్ప్‌లైన్) నంబర్ల ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. సైబర్ నేరానికి గురైతే 1903 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. ఏఎస్పీ డి.భీమారావు, డీఎస్పీ డాక్టర్ శ్రీవేద, సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐలు వాసు, నాగలక్ష్మీ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు రోజూ స్పెషల్ క్లాస్‌లు

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులకు రోజూ సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల వరకూ స్పెషల్ క్లాసులు నిర్వహించాలని డీఈవో నారాయణ సూచించారు. గురువారం తాడేపల్లిగూడెం జడ్పీ హైస్కూలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జూలై 10న నిర్వహించే టీచర్స్ పేరెంట్స్ మీటింగ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులంతా హాజరయ్యేలా చూడాలన్నారు. నెలవారీ సిలబస్‌ను, రోజువారీ వర్క్‌ను పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఎంఈవో వి.హనుమ, ఎంఈవో 2 పీఎంకే జ్యోతి, క్లస్టర్ హెచ్ఎం ఎం.సత్యనారాయణ, శ్రీనివాస్, కనకదుర్గ పాల్గొన్నారు.

రూ.210 ప్రీమియంతో రూ.42 వేలకు బీమా

భీమవరంటౌన్ జూలై 3(ఆంధ్రజ్యోతి):ప్రధానమంత్రి పసల్ బీమా యోజన కింద వరి పండించే రైతులు ఎకరానికి 210 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే రూ.42 వేల వరకు బీమా పొందవచ్చునని లీడ్ బ్యాంకు మేనేజర్ నాగేంద్ర ప్రసాద్ భీమవరంలోని లీడ్ బ్యాంకు కార్యాలయంలో గురువారం సమాచార పత్రాలను విడుదల చేశారు. జిల్లాలోని వరి పండించే రైతులందరూ తమ పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని బ్యాంకులను వచ్చే నెల 15వ తేదీలోగా సంప్రదించి బీమా సౌకర్యం పొందాలని కోరారు. జిల్లా, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ సంపత్‌కుమార్, కో ఆర్డినేటర్ పాల్గొన్నారు

సంక్షేమం, అభివృద్ధితో ఏడాది పాలన

భీమవరం టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి):ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధితో ముందుకు వెళుతున్నామని రాజ్యసభ మాజీ సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ తోట సీతారామలక్ష్మి అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. భీమవరం టీడీపీ అధ్యక్షుడు మద్దుల రాము అధ్యక్షతన చినరంగనిపాలెం కంకరదొడ్డి వద్ద నుంచి 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం జరిగింది. పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా ఇంటిలో ఎంత మంది విద్యార్థులు వుంటే అందరికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, మెరగాని నారాయణమ్మ ఏడాది పాలనలో సాధించిన విజయాలను వివరించారు. చెల్లబోయిన గోవిందు, మామిడిశెట్టి ప్రసాద్, ఇందుకూరి రామలింగరాజు మైలాబత్తుల ఐజాక్‌బాబు, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఆక్వా రైతులు

ఆక్వా రైతులందరికి సబ్సిడీపై కరెంట్ ఇవ్వాలి

పాలకోడేరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న ఆక్వా రైతులను ఆదుకునే విధంగా సబ్సిడీపై జోన్, ఆక్వా జోన్ అనే తేడా లేకుండా ప్రతి రైతుకు సబ్సిడీపై విద్యుత్‌ను అందించాలని ఫ్రాన్స్ ఫార్మర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శి ఎన్.గజపతిరాజు, సుబ్బరాజు కోరారు. కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులకు హామీ ఇచ్చినట్లు రూపాయిన్నర సబ్సిడీపై విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు. గొల్లలకోడేరులో ఆక్వా రైతుల విలేకరులతో మాట్లాడుతూ ఆక్వా సాగు ఇప్పటికే సంక్షోభంలో ఉందని, వాతావరణ ప్రభావం, వైరస్‌లు, వివిధ రకాల తెగుళ్లతో కొట్టుమిట్టాడుతున్న ఆక్వా రైతులకు కాటాల మోసం, మేత ధరల పెరుగుదలతో తీవ్ర నష్టాల ఊబిలో కూరుకుపోయారన్నారు. ఓ వైపు చెరువుల లీజు ధరలు పెరిగిపోవడం, వాతావరణ ప్రభావంతో రొయ్యలు చనిపోవడం, సరైన ధర లేకపోవడంతో పెట్టిన పెట్టుబడులు రావడం కష్టమైందన్నారు. తమ బాధలను గుర్తించాలన్నారు. తులసి రాంబాబు, చినబాబు, వీరవల్లి చంద్రశేఖర్, ఈతకోట బాబి, బుజ్జి, నాని, వర్మ తదితరులు పాల్గొన్నారు.

లెక్క తేలింది

- ఒకటో తరగతి 19,636 మంది, ఇంటర్ విద్యార్థులు 18 వేల మందికి త్వరలో తల్లికి వందనం

భీమవరం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి):విద్యార్థులకు సహకారం అందించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన తల్లికి వందనం పథకం అర్హులందరికీ అందించే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఈ పథకం ద్వారా పాఠశాలలోని రెండు నుంచి పదో తరగతి విద్యార్థులందరికీ సొమ్ములు అందించారు. సొమ్ములు పడని అర్హుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని సరిచేయనున్నారు. ఇక ఈ విద్యా సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా ఒకటో తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన 4,554 మందికి, ప్రైవేట్ పాఠశాలల్లో చేరిన 15,082 మంది మొత్తం 19,636 మందికి సొమ్ములు అందనున్నాయి. వారి పూర్తి వివరాలు విద్యా శాఖ సేకరించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సొమ్ములు పడనున్నాయి. నెలాఖరు వరకు ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ జరిగింది. జిల్లాలోని 130 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో 18 వేల మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో చేరారు. వీరందరికి తల్లికి వందనం లబ్ధి చేకూరనుంది.

ఎన్‌హెచ్165
డీపీఆర్‌లో మార్పు

- పాలకొల్లు వద్ద ఆర్వోబీ ఎనిమిది మీటర్లకు పెంపు
- సరిచేసి కేంద్రానికి నివేదిక పంపిన అధికారులు

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని 165 జాతీయ ప్రధాన రహదారి డీపీఆర్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. కృష్ణా జిల్లా పామర్రు నుంచి పాలకొల్లు మండలం దగ్గులూరు వరకు అభివృద్ధి చేస్తున్న ఈ రహదారిలో ఒకే ఒక్క ఆర్వోబీ ఉండేలా డీపీఆర్ సిద్ధం చేసి, కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపారు. ప్రాథమిక అనుమతులు లభించాయి. కాని, పాలకొల్లు వద్ద ఆర్వోబీ 6.5 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి పంపిన ప్రతిపాదనలను సవరించాలని కేంద్రం సూచించింది. రైల్వే మార్గంలో ఈ ఆర్వోబీ ఎత్తును ఎనిమిది మీటర్లు ఉండాలని సూచించింది. ఈ మేరకు దీనిని సవరించి పంపించారు. దీనికి కేంద్రమంత్రి మండలి ఆమోద ముద్ర వేయాల్సి వుంది.

గత ప్రభుత్వ హయాంలో ఆకివీడు-ఉండి-భీమవరం బైపాస్ మీదుగా వీరవాసరం వెళ్లేందుకు అలైన్‌మెంట్ సిద్ధం చేశారు. ఈ మార్గంలో నాలుగు ఆర్వోబీలు నిర్మించాలి. ఖర్చు పెరుగుతుంది. 65 కిలోమీటర్ల పరిధిలో నాలుగు ఆర్వోబీలు నిర్మించలేమంటూ కేంద్రం తేల్చేసింది. మట్టి స్వభావాన్ని బట్టి వీటి నిర్మాణం శ్రేయస్కరం కాదని నిర్ధారణకు వచ్చింది. కేవలం రెండు లైన్ల రహదారికి ప్రతిపాదనలు చేశారు. అయినా అలైన్‌మెంట్‌పై ఎటూ తేల్చలేకపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారి రెండో ఫేజ్‌లో కదలిక వచ్చింది. త్వరితగతిన నిర్ణయాలు తీసుకున్నారు. అలైన్‌మెంట్‌ను మార్చేశారు. ఆకివీడు-కాళ్ల, భీమవరం రూరల్ మండలాల మీదుగా దగ్గులూరు వరకు నాలుగు లైన్‌ల రహదారికి ప్రతిపాదన చేశారు. రెండు లైన్‌ల రహదారికి రూ.1,200 కోట్లు వ్యయం కానుందని అంచనా వేశారు. తాజాగా నాలుగు లైన్‌ల రహదారికి రూ.2400 కోట్లతో డీపీఆర్ రూపకల్పన చేశారు. నాలుగు ఆర్వోబీల సమస్య తీరింది. ఒక్క ఆర్వోబీతోనే రెండో ఫేజ్ జాతీయ రహదారి ఏర్పడనుంది. కేంద్ర ప్రభుత్వం సూచినట్టు ఆర్వోబీ ఎత్తు పెంచుతూ కొత్త డీపీఆర్‌ను పంపారు. త్వరలోనే కేంద్ర మంత్రి మండలికి చేరుకోనుందని ఆశిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే టెండర్లు పిలుస్తారు.

ఆటో కనిపిస్తే
మాయం

- జల్సాలకు అలవాటుపడి అపహరణ..
- వేర్వేరు ప్రాంతాల్లో దొంగతనాలు..
- 17 లక్షల విలువైన.. పది ఆటోలు స్వాధీనం.. ఇద్దరి అరెస్టు : ఏఎస్పీ భీమారావు

భీమవరం క్రైం, జూలై 3(ఆంధ్రజ్యోతి):చిన్ననాటి నుంచి విందులు, వినోదాలు, విలాసాలతో జల్సాలకు అలవాటు పడ్డాడు. చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. మొదట్లో చేతి గడియారాలు, బంగారు ఉంగరాలు దొంగిలించేవాడు. తర్వాత మోటార్ సైకిళ్లు, ఆటోలు అపహరించడం మొదలుపెట్టాడు. తాజాగా పది ఆటోలను దొంగిలించి పోలీసులకు చిక్కాడు. గురువారం భీమవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ భీమారావు కేసు వివరాలు వెల్లడించారు. భీమవరంతోపాటు కొన్ని ప్రాంతాల్లో ఆటోల దొంగతనాలపై కొందరు పోలీసులను ఆశ్రయించారు. టూ టౌన్ సీఐ జి.కాళీచరణ్ కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రత్యేక సిబ్బందితో ఈ నెల 2వ తేదీ రాత్రి బైపాస్ రోడ్డులో రాయలం వద్ద తనిఖీలు చేపట్టారు. దొంగతనం చేసిన ఆటోతో అటుగా వస్తున్న మండవల్లి మండలం పెర్కిగూడెంకు చెందిన పరసా నాగరాజును అరెస్ట్ చేశారు. అతను చెప్పిన వివరాల ప్రకారం విశాఖపట్నం దగ్గర సబ్బవరంలో వున్న పోలిశెట్టి గణేశ్ నడుపుతున్న తొమ్మిది ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. రూ.17 లక్షలు విలువైన పది ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. నాగరాజుతోపాటు గణేశ్‌ను అరెస్టు చేశారు.

వారు బ్యాటరీలను వదలరు

భీమవరం వన్ టౌన్, టూ టౌన్, కాళ్ల, ఆకివీడు, ఉండి, వీరవాసరం, పాలకోడేరు పోలీస్ స్టేషన్ల పరిధిలో 65 బ్యాటరీలు దొంగిలించిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏఎస్పీ ఎస్పీ వి.భీమారావు తెలిపారు. వీరవాసరానికి చెందిన కంచర్ల శ్రీరామ్‌కుమార్ తన మూడు లారీలను కిరాయికి తిప్పుతూ భీమవరం మెంటే వారితోట బైపాస్ రోడ్డులోని లారీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసులో రాత్రి పూట పార్క్ చేసేవారు. గత నెల 14న మూడు లారీలకు చెందిన 100 ఏహెచ్ కెపాసిటీ గల ఆరు బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయినట్లు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. దీనిపై కేసు నమోదు చేసిన వన్‌టౌన్ ఎస్ఐ కృష్ణాజీ దర్యాప్తు ప్రారంభించారు. రైల్వే అండర్ టన్నెల్ వద్ద ముగ్గురు వ్యక్తులు రెండు బైక్‌లపై ఆరు బ్యాటరీలతో అనుమానాస్పదంగా వెళుతున్న భీమవరానికి చెందిన తీగల నరేంద్ర భవాని, పైలా రాకేష్ (సాయి), యలగడ కోదండ శివసాయి వెంకట సత్యనారాయణలను అదుపులోకి తీసుకుని విచారించగా బ్యాటరీలు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. గత ఆరు నెలలుగా భీమవరం పరిసర ప్రాంతాల్లో రోడ్డు బయటపెట్టిన లారీలు, ఐషర్ వ్యాన్లు, జనరేటర్లు, ట్రాక్టర్లు వద్ద బ్యాటరీలు దొంగతనం చేసినట్లుగా, వాటిని మొహమ్మద్ సిరాజ్‌కు అమ్ముతున్నట్లుగా తెలిపారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న మొహమ్మద్ సిరాజ్ వద్దకు వెళ్ళి 59 బ్యాటరీలను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశారు. భీమవరం, కాళ్ళ పోలీస్ ఆకివీడు, ఉండి, వీరవాసరం, పాలకోడేరు పోలీసు స్టేషన్ల పరిధిలోని రూ.6 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామని ఏఎస్పీ తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసై జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని నేరాలకు పాల్పడుతున్నట్లుగా తెలిపారు. డీఎస్పీ జయసూర్య, సీఐలు నాగరాజు, కాళీచరణ్, ఎస్సైలు కృష్ణాజీ, రెహ్మాన్, సిబ్బందిని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించినట్లు తెలిపారు.

దొంగ దొరికిన తర్వాతే కేసులంటూ

భీమవరం వన్‌టౌన్, టూ టౌన్ స్టేషన్ల పరిధిలో ఆటోలు, బ్యాటరీల దొంగతనాలపై బాధితులు ఫిర్యాదులు చేసినప్పటికి కేసులు నమోదు చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. నిందితులు దొరికి, సొత్తు స్వాధీనం చేసుకున్న తర్వాత కేసులు నమోదు చేస్తున్నారని చెబుతున్నారు. లేకుంటే పోలీసు హిస్టరీలో ఎక్కువ కేసులు పెండింగ్‌లో ఉంటే పై అధికారుల నుంచి ఒత్తిడి పెరుగడమే కారణమని ఇలా చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. గతంలోను బైక్ దొంగతనాల కేసుల్లో వాహనాలు రికవరీ చేసి అప్పుడు కేసులు నమోదు చేసినట్టు చెబుతున్నారు.

పుష్కరాలకు ఏం చేద్దాం ?

సిద్ధమవుతున్న అంచనాలు

- నరసాపురంలో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
- స్నానాల రేవులకు రూ.7 కోట్లు
- విద్యుత్ పనులకు రూ.15 కోట్లు
- ఆచంటలో 14 ఘాట్‌లు.. 39 ఆలయాలకు రూ.10 కోట్లు
- పెనుగొండలో 4 ఘాట్‌లకు రూ.5 కోట్లు

6

పెదమల్లంలో గోదావరి రేవు

టెంపుల్ టూరిజంపై
దృష్టేది ?

- పుష్కరాలకైనా పట్టించుకుంటారా ?
- ఇప్పటికీ ప్రతిపాదనల ఊసేలేదు
- ఉమ్మడి జిల్లాలో ఎన్నో ప్రసిద్ధ ప్రాంతాలు

6

పట్టిసీమ ఎత్తిపోతల పరవళ్లు

- నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల

7

అత్తెసరు.. ఆరాటం!

కేడర్‌లో ఉత్సాహం లేకున్నా అదేతీరు..

గోదావరి జిల్లాల్లో వైసీపీ కొత్త సీను

భీమవరం పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం.12(1744533)/2019/డి.బి తేది.02.07.2025

షార్ట్ టెండర్ నోటీసు

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో షార్ట్ టెండరు నోటీసు నెం.06(1-8)/BHI/Genaral/NPS/2025-26/E1/E2, షార్ట్ టెండరు నోటీసు నెం.06(9-11)/BHI/Genaral/2025-26/E1/E2 & టెండరు నోటీసు నెం.06(12-25)/BHI/Genaral/2025-26/E1/E2, లోని జనరల్ నిధుల నుండి 23 పనులకు గాను **రూ.192.52లక్షలు** మరియు ఎన్.పి.ఎస్.నిధుల నుండి 2 పనికి గాను **రూ.7.74లక్షతో** ఇ-ప్రొక్యురుమెంటు ద్వారా టెండర్లు జి.వో.ఎమ్.ఎస్. నెం.94 లేక దానిపై ఇతర అనుబంధ జి.వోల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్ నుండి కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇప్రొక్యూరుమెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమీషనరు,భీమవరం పురపాలక సంఘం, ప.గో.జిల్లా (**సెల్:98499 06540, 98499 06543**) వారిని సంప్రదించగలరు.

కమిషనర్
భీమవరం పురపాలక సంఘము

టెంపుల్ టూరిజంపై దృష్టేది ?

పుష్కరాలకైనా పట్టించుకుంటారా ?
ఇప్పటికీ ప్రతిపాదనల ఊసేలేదు
ఉమ్మడి జిల్లాలో ఎన్నో ప్రసిద్ధ ప్రాంతాలు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పుణ్యక్షేత్రాలకు కొదవే లేదు. వీటిని అనుకునే పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. టెంపుల్ టూరిజానికి అనువుగా తీర్చిదిద్దితే పర్యాటక, దేవదాయశాఖలకు ఆదాయం సమకూరుతుంది. మరోవైపు వేలాది మందికి ఈ ప్రాంతాల్లో ఉపాధి మార్గాలు ఏర్పడతాయి. త్వరలో గోదావరికి పుష్కరాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనైనా జిల్లాలో టెంపుల్ టూరిజానికి అడుగులు పడితే సందర్శకులు పెరిగే అవకాశాలున్నాయి. జిల్లాలో టెంపుల్ టూరిజం అభివృద్ధి వైపు దృష్టి సారించడం లేదు. ప్రకృతి రమణీయ ప్రదేశాలకు నిలయంగా ఇప్పటికీ పలు ప్రాంతాలు అలరారుతున్నాయి. దేవాలయాల పరిధిలోనే సర్క్యూట్ టెంపుల్స్‌ను కలుపుకుని పర్యాటకుల్ని ఆకర్షించడానికి, వారికి వసతులు కల్పించడానికి పొరుగు జిల్లాలో ఎంతో కొంత ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏలూరు జిల్లాలో ఈ దిశగా ఒక్క అడుగు ముందుకు పడలేదు.

చిన్నతిరుపతి నుంచి కొల్లేటి కోట వరకు..

రాష్ట్రంలో ప్రముఖమైన తిరుమల తిరుపతి తర్వాత అంతే ప్రాధాన్యతను భక్తులు జిల్లాలోని చిన్నతిరుపతికి ఇస్తుంటారు. కొన్నేళ్లుగా ఇక్కడ ఆలయ పరిసరాలను భక్తులకు అనువుగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయ పరిసరాల్లోనే పలు ఉపాలయాలు కుంకుళ్లమ్మ ఆలయం, ఈస్ట్ యడవల్లి రామాలయం, ఐఎస్ జగన్నాథపురంలోని లక్ష్మీనరసింహ ఆలయాలను భక్తులు సందర్శిస్తుంటారు. వీటిని కలిపి సందర్శించేలా టూరిజం మ్యాప్‌ను రూపొందించడంతో పాటు రిస్టార్టు, ఇతర వసతి సౌకర్యాలను విస్తరిస్తే టూరిజం వృద్ధి చెందుతుంది. కైకలూరు మండలంలోని కొల్లేరు పరీవాహక ప్రాంతంలోని ఆటపాక వద్ద పక్షుల విహార కేంద్రం ఉంది. బోట్ షికారు చేస్తుంటారు. దీని పరిధిలోనే కొల్లేటి కోట పెద్దింటమ్మ గుడి ఉంది. ఈ రెండింటి దూరం కేవలం 20 కిలోమీటర్లే ఉంటుంది. సందర్శకులకు అనువుగా ఈ రెండు ప్రాంతాలున్నాయి.

ఏజెన్సీలో ప్రాంతంలో ఎన్నో...

ఏజెన్సీ ప్రాంత మండలాల పరిధిలో బుట్టాయగూడెంలో గుబ్బలమంగమ్మగుడి ప్రఖ్యాతి గాంచింది. ఇక్కడ రిసార్ట్సు, ఇతర వసతులు కల్పిస్తే పర్యాటకుల్ని విశేషంగా ఆకర్షించవచ్చు. జంగారెడ్డిగూడెం టౌన్‌లో ఒకవైపు కొండపై పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయం, మరోవైపు గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి గుడి మధ్య దూరం సుమారు ఏడు కిలోమీటర్లు. ఇక్కడికి సమీప కామవరపుకోట మండలంలోని జీలకర్రగూడెంలో బౌద్ధ ఆరామాలు ఉన్నాయి. ఇక్కడ పర్యాటకులకు ఎలాంటి సౌకర్యాల్లేవు. వీటిని ఒక సర్క్యూట్ పరిధిలోకి తీసుకుని రూట్‌మ్యాప్ తీర్చిదిద్దితే ఉపయుక్తంగా ఉంటుంది. పోలవరం పరిసరాల్లో పట్టిసం వద్ద వీరేశ్వరస్వామి గుడి నుంచి పాపికొండల వరకు పర్యాటకంగా అభివృద్ధి చేసినా సందర్శకులకు వసతులు లేవు. పాపికొండలు ఒకటే పర్యాటక ప్యాకేజీలో ఉంది. పట్టిసంను శివరాత్రికే కాకుండా మిగిలిన రోజుల్లోనే అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

పశ్చిమలో ప్రసిద్ధ ఆలయాలెన్నో..

భీమవరం టౌన్, (ఆంధ్రజ్యోతి) : గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఇప్పటికే నిర్ణయించారు. ఇప్పటి నుంచి ఆలయాల అభివృద్ధికి దృష్టి పెట్టకపోతే భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించలేని పరిస్థితి.. జిల్లాలో చారిత్రాత్మక, ప్రసిద్ధ ఆలయాల అభివృద్ధికి ఇంత వరకు పర్యాటక శాఖ ప్రత్యేక దృష్టి సారించిన దాఖలాలు లేవు. పుష్కరాలకు సంబంధించి ముఖ్యంగా నరసాపురం, సిద్ధాంతం, పరిసర ప్రాంతాల్లో భక్తులు స్నానాలు, తీర్థ విధులు నిర్వహించడంతో పాటు అక్కడే ఉన్న దేవాలయాలను సందర్శించుకుంటారు. మార్గంలో ప్రముఖ దేవాలయాలను దర్శించుకుంటారు.పాలకొల్లులో పంచారామ క్షేత్రమైన క్షీరారామంలింగేశ్వరస్వామి ఆలయం ఉంది.ఈ మార్గం ద్వారానే నరసాపురం పుష్కర ఘాట్‌లకు వెళ్తారు. ఖచ్చితంగా వచ్చేటప్పుడు భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. నరసాపురంలో ఎంబేరుమన్నార్ ఆలయం, అమరేశ్వరస్వామి ఆలయం ఉంది. ఆచంటలో అమరేశ్వర స్వామి, సిద్ధాంతంలోని పుష్కరఘాట్‌లకు దాదాపు 10 కిలో మీటర్ల దూరంలో వాసవీ కన్యాక పరమేశ్వరీ ఆలయం ఉంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల ఈ ఆలయాన్ని తప్పక దర్శించుకుంటారు. ఈ ఆలయాలకు సబంధించి ఇప్పటివరకు పర్యాటక శాఖ నుంచి ఎటువంటి ప్రతిపాదనలు లేవు. కాళ్ళకూరు వేంకటేశ్వరస్వామి, భీమవరంలో పంచారామ క్షేత్రమైన సోమేశ్వరజనార్దనస్వామి, మావుళ్ళమ్మ ఆలయం, పర్యాటక శాఖ గుర్తించిన భీమేశ్వర స్వామి ఆలయం ఉన్నాయి. ఈ ప్రాంతానికి వచ్చిన భక్తులు తప్పనిసరిగా ఆ ఆలయాలను దర్శించుకుంటారు. ఇక్కడ కూడా వసతులకు సంబంధించి దృష్టి పెట్టలేదు. పుష్కరాలు జరిగే ప్రాంతాలతో పాటు దగ్గరలో 5 కిలోమీటర్ల పరిధిలోని దేవాలయాల అభివృద్ధికి దేవదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 65 పనులకు గాను రూ.11 కోట్ల 70 లక్షలతో ప్రతిపాదించారు.

ఎలాంటి ప్రతిపాదనలు లేవు

జిల్లాలో టెంపుల్ టూరిజం అభివృద్ధి విషయంలో మా నుంచి ఎలాంటి ప్రతిపాదనలు కోరలేదు. పర్యాటకశాఖ మమ్మల్ని సంప్రదించిందీ లేదు. ఈ అంశం ఉన్నతాధికారులు పరిధిలో ఉంటుంది. జిల్లాలో ఆలయాల పరిధిలో పర్యాటక వసతులు కల్పిస్తే అందరికీ మేలు జరుగుతుంది. జిల్లా పరంగా మరిన్ని వసతులు పెరుగుతాయి.

- కూచిపూడి శ్రీనివాస్, జిల్లా దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్, ఏలూరు

2027లో జరగబోయే గోదావరి పుష్కరాలను కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. దానిలో భాగంగానే ఇప్పటి నుంచే గోదావరి పరివాహక ప్రాంతాల్లో పుష్కరఘాట్‌లు, రహదారులు, దేవాలయాల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల పుష్కరఘాట్లు ఆనవాళ్లే లేకుండా పోయాయి. కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేయాల్సి ఉంది.. పుష్కరాలకు ఏమేం పనులు చేయాలనే దానిపై అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నారు.

నరసాపురం వలందర్ రేవు

పుష్కరాలకు ఏం చేద్దాం ?

అంచనాలు సిద్ధం చేస్తున్న అధికారులు

నరసాపురంలో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
స్నానాల రేవులకు రూ.7 కోట్లు
విద్యుత్ పనులకు రూ.15 కోట్లు

నరసాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మరో రెండేళ్లలో వచ్చే గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తమైంది. ఇటీవల యూపీలో జరిగిన కుంభ మేళాను దృష్టిలో ఉంచుకుని ఈసారి గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నది. దానికి అనుగుణంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రధానంగా ట్రాఫిక్ జామ్ కాకుండా పుష్కర ఘాట్‌లకు వచ్చే రోడ్లు, పార్కింగ్ పైనే దృష్టి పెట్టారు. వీటితో పాటు స్నానాల రేవులు, యాత్రికుల బస వంటి వాటిపై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో జరిగిన గోదావరి పుష్కరాలకు నరసాపురం వశిష్ఠ గోదావరిలో సుమారు కోటిపైనే భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ఈసారి ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. గతం కంటే హైవే రోడ్లు పెరగడంతో ఈసారి 216 జాతీయ రహదారి గుండా కొన్ని జిల్లాల భక్తులు నరసాపురంలోనే పుణ్యస్నానాలు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వసతి, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, బస, డ్రైనేజీలు, లైటింగ్, పార్కింగ్, బారికేడ్లు తదితర పనులకు సుమారు రూ.200 కోట్లు అవుతాయని అంచనా వేసింది. దీనికి సంబంధించి జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపించారు.

రూ.7 కోట్లతో స్నానాల రేవులు

ఏటిగట్టు శాఖ ఆధ్వర్యంలో స్నానాల రేవుల నిర్మాణానికి ఆ శాఖ రూ.7 కోట్లతో అంచనాలను ప్రభుత్వానికి నివేదించింది. ప్రస్తుతం పట్టణ, మండలంలో 14 స్నానాల రేవులు ఉన్నాయి. ఈ సంఖ్యను 20కి పెంచనున్నారు. అలాగే బాపు ఘాట్ నుంచి వలంధర్ రేవు వరకు ఒకే పెద్ద రేవును అభివృద్ధి చేయనున్నారు. మండలంలో కూడా ఈసారి రేవుల సంఖ్యను రెట్టింపు చేయనున్నారు.

రూ.15 కోట్లతో ట్రాన్స్‌కో..

ట్రాన్స్‌కో రూ.15 కోట్లతో అంచనాలను రూపొందించింది. రేవుల్లో విద్యుత్ పెంపు, కొత్తలైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, సబ్‌స్టేషన్ నిర్మాణం, స్థంబాల కొను గోలు వంటి పనులకు ఈ ప్రతిపాదనలు చేశారు. జాతీయ రహదారి ఉన్నందున మొగల్తూరు చించినాడ వరకు చేపట్టే పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నాయి.

ఆచంట మండలంలో 14 ఘాట్‌లు 39 ఆలయాల అభివృద్ధికి ప్రతిపాదనలు

ఆచంట (ఆంధ్రజ్యోతి): ఆచంట మండలంలో 14 పుష్కరఘాట్‌లు ఉన్నాయి. వాటి అభివృద్ధికి సుమారు రూ. 10 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. మండలంలో ఉన్న 39 దేవాలయాలకు సంబంధించి మరమ్మతులు, అభివృద్ధి పనులకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆచంటలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం శిథిలావస్థకు చేరింది. ఈ ఆలయం పునర్ నిర్మాణానికి సుమారు కోటీ 8 లక్షలు, పెదమల్లంలో ఉన్న పల్లాలమ్మ అమ్మవార్ల ఆలయం పునర్‌నిర్మాణానికి కోటి రూపాయలు ఖర్చు అవుతుందని ప్రతిపాదనలు పంపించారు. వీటితో పాటు సిద్ధాంతం నుంచి దొడ్డిపట్ల వరకు కూడా ఏటిగట్టు రహదారిని అభివృద్ధి చేయాలి. ప్రస్తుతం ఏటిగట్లు కొన్నిచోట్ల నడవడానికి వీలు లేకుండా ఉంది. వర్షం వస్తే ఏటిగట్టు రహదారి మొత్తం బురదమయంగా మారుతుంది.

నాలుగు ఘాట్‌లకు రూ.5 కోట్లు..

పెనుగొండ (ఆంధ్రజ్యోతి): పెనుగొండ మండలంలో 4 పుష్కర ఘాట్‌లకు రూ.5 కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపాదనలు పంపించారు. మండలంలో సుమారు 25 దేవాలయాలకు సంబంధించి మొత్తం అన్ని దేవాలయాలు మరమ్మతులు, అభివృద్ధి పనులకు రూ. 18 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నెల రోజులు క్రితం ఇంజనీరింగ్ అధికారులు ఆలయాలను సందర్శించి అసౌకర్యంగా ఉన్న వాటిని గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. రామన్నపాలెం రామలింగేశ్వర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో ఆలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అంచనాలు తయారు చేశారు. దీని నిమిత్తం కోటీ 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని నివేదించారు.

పుష్కర ఘాట్లు కనుమరుగు

కుక్కునూరులో శిథిలావస్థకు..

కుక్కునూరు (ఆంధ్రజ్యోతి): కుక్కునూరు గోదావరి తీరప్రాంతంలో భక్తులు స్నానాలు చేసేందుకు 2015 పుష్కరాలకు ప్రభుత్వం సౌకర్యాలు ఏర్పాటు చేసింది. పుష్కర్‌ఘాట్ ఏర్పాటు చేయడంతో పాటు రహదారులను నిర్మించింది. కుక్కునూరు మండలంలో కుక్కునూరు, వింజరం, పెదరావిగూడెం, గోదావరి తీరప్రాంతాల్లో ప్రముఖ శివాలయాలు ఉన్నాయి. ఇక్కడ కొత్తగా మూడు పుష్కర్ ఘాట్‌లు ఏర్పాటు చేశారు. గోదావరి వద్ద నుంచి కింద వరకు దిగి స్నానం చేసేందుకు మెట్లను ఏర్పాటు చేసింది. అలాగే పుష్కర్‌ఘాట్‌కు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్లను సీసీ రహదారులుగా మార్చారు. ప్రస్తుతం పుష్కర్‌ఘాట్‌లో మెట్లన్నీ పగిలిపోయి శిథిలావస్థకు చేరాయి. సీసీ రహదారులు సైతం ప్రతీఏటా గోదావరి నీట మునుగు తుండటంతో పలుచోట్ల కుంగిపోయి దెబ్బతిన్నాయి. కుక్కునూరు మండల గోదావరి తీరం తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకు దగ్గరగా ఉండటంతో ఇక్కడ స్నానాలు చేసేందుకు భక్తులు తరలివస్తారు.

కుక్కునూరులో ధ్వంసమైన పుష్కర ఘాట్ మెట్లు

వేలేరుపాడులో ఆనవాళ్లే లేవు

వేలేరుపాడు (ఆంధ్రజ్యోతి): వేలేరుపాడు మండలంలో ఐదు పుష్కర్ ఘాట్‌లను గత పుష్కరాల సమయంలో నిర్మించారు. రుద్రమ్మకోట, తాటుకూరుచిగొమ్ము, కట్కూరు, గ్రామాల వద్ద ఒక్కో పుష్కర్‌ఘాట్‌ను నిర్మించగా కోయిదా గ్రామం వద్ద రెండు పుష్కర్‌ఘాట్‌లు కోటిన్నర వ్యయంతో నిర్మించారు. పుష్కరాలు ముగిసిన అనంతరం వాటి ఆలనపాలనా పట్టించుకోకపోవడంతో ఆ ఘాట్‌లు శిథిలాస్థకు చేరుకుని అనవాళ్లు లేకుండా మారిపోయాయి. గడిచిన సంవత్సరాల్లో గోదావరి నదికి సంభవించిన వరదల కారణంగా గోదావరి గట్లు కోతకు గురవడంతో అక్కడ నిర్మించిన పుష్కర్‌ఘాట్‌లు శిథిలమయ్యాయి. వీటన్నిటినీ నిర్మించాల్సి ఉంది. దీనికి సంబంధించి ఎంపీడీవో శ్రీహరిని వివరాలు కోరగా పుష్కర ఏర్పాట్ల పై ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

పోలవరంలో అస్తవ్యస్తం

పోలవరం (ఆంధ్రజ్యోతి): పోలవరం మండలంలో గోదావరి నదీ తీరం వెంబడి గత పుష్కరాలకు కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన పుష్కరఘాట్లు నిర్వహణ లేక కొన్ని భూస్థాపితమై మరికొన్ని వరదలకు కొట్టుకుపోయి అస్తవ్యస్తంగా మారాయి. పోలవరం మండల కేంద్రంలో పాతపోలవరం నుంచి యడ్లగూడెం వరకూ నిర్మించిన మూడు పుష్కరఘాట్లలో నెక్లెస్ బండ్ నిర్మాణంలో రెండు పుష్కరఘాట్లు మట్టి గట్టు కింద భూస్థాపితమయ్యాయి. నూతనగూడెంలో మరొక ఘాట్ నిర్వహణ లేక వరద మట్టి శకలాల కింద భూస్థాపితమై కొంతమేర పైకి కనిపిస్తున్నది. నెక్లెస్ బండ్ నిర్మాణం తర్వాత మహా శివరాత్రి,కార్తీకమాసం పుణ్య స్నానాలకు కూడా పుష్కరఘాట్లు అనుకూలంగా లేకపోవడంతో పోలవరం ప్రజలంతా పుణ్యస్నానాల కోసం పట్టిసీమ ఫెర్రీ రేవుకు వెళ్లేవారు. కృష్ణా రావు పేట నుంచి గూటాల వరకూ ఉన్న మరో 20 ఘాట్లు మెట్లు గచ్చు పగిలిపోయి, రైలింగ్ గొట్టాలు విరిగి అస్తవ్యస్తంగా మారాయి. దీనికి తోడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తర్వాత స్పిల్వే జలాల తాకిడికి పాతపోలవరం నుంచి గూటాల వరకూ మండలంలో గోదావరి నదీ తీరం పొడవునా గట్టు కోతకు గురై రేవులు లోతుగా మారి ప్రమాదకరంగా మారాయి. రానున్న పుష్కరాలకు రేవులను, ఘాట్‌లను నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

మట్టిలో కూరుకుపోయిన నూతనగూడెం పుష్కరఘాట్

రుద్రమ్మకోటలో శిథిలావస్థకు చేరిన పుష్కర్‌ఘాట్

జగదభిరామునిగా జగన్నాథుడు

ద్వారకా తిరుమల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జగదభిరామునిగా జగన్నాథుడు గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారి దత్తత దేవాలయమైన లక్ష్మీపురంలోని ఆలయంలో జరుగుతున్న జగన్నాథ రథోత్సవాల్లో భాగంగా స్వామివారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో సీతా సమేత శ్రీరామచంద్రమూర్తిగా జగన్నాథుని దర్శనం భక్తజనులను అలరించింది. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించారు.

కౌన్సెలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ముగిసిన అడ్మిషన్ల ప్రక్రియ

నూజివీడు టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా నూజివీడు మండలం రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోగల నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసింది. గత నెల 30 నుంచి ప్రారంభమైన అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి రెండో రోజు మొత్తం 547 మంది విద్యార్థులకు కాల్ లెటర్లు పంపించగా 447 మంది రిజిస్టర్ అయ్యారు. వీరిలో 429 మంది అడ్మిషన్లు పొందగా బాలురు 116 మంది, బాలికలు 313 మంది అడ్మిషన్లు పొందారు.

జేఎన్‌టీయూలో పట్టాభిషేకం

- నేడు 11వ స్నాతకోత్సవం
- విద్యార్థులకు పట్టాల ప్రదానం
- హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్

కాకినాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అతిపెద్ద సాంకేతిక విశ్వవిద్యాలయమైన కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవం నిర్వహ ణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. గతేడాది జనవరి 31న పదో స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ ఏడాది 11వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమం నిర్వహణకు విశ్వవిద్యాలయ కులపతి, గవర్నర్ ఎస్.అ బ్దుల్ నజీర్, ఏపీఎస్సీహెచ్ఈ ఛైర్మన్ కె.మధుమూర్తి ఆమోదం తెలిపారు.

గవర్నర్‌కు ఆహ్వాన పత్రిక

2008లో విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకున్న జేఎన్టీయూకే మొదటి ఉప కులపతిగా అల్లం అప్పారావు, రెండో వీసీగా జి.తులసీరామ్‌దాస్, 3వ వీసీగా వీఎస్ఎస్ కుమార్, 4వ వీసీగా ఎం.రామలింగరాజు, 5వ వీసీగా జీవీఆర్ ప్రసాదరాజు, కొంతకాలం ఇన్చార్జి వీసీగా కేవీ ఎస్‌జీ మురళీకృష్ణ పనిచేశారు. ప్రస్తుతం 6వ వీసీగా ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ కొనసాగుతున్నారు. స్నాతకోత్సవానికి కులపతి హోదాలో హాజరుకావాలని వీసీ ఆధ్వర్యంలోని బృందం గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రిక అందించింది. మాజీ ఉపకులపతి అల్లం అప్పారావు హయాంలో జేఎన్టీయూకే 1వ, డాక్టర్ జి.తులసీరామ్‌దాస్ హయాంలో 2, 3,4 స్నాతకోత్సవాలను, వీఎస్ఎస్ కుమార్ హయాంలో 5, 6 ఎం.రామలింగరాజు హయాంలో 7వ, ప్రొఫెసర్ ప్రసాదరాజు హయాంలో 8, 9,10 స్నాతకోత్సవాలు నిర్వహించారు. 11వ స్నాతకోత్సవాన్ని ప్రొఫెసర్ సీఎస్ ఆర్కే ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పట్టాల ప్రదానం ఇలా..

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్-41,258, బి.ఫార్మసీ-2,081, బీబీఏ-115, ఫార్మా-డి- 274, బీఆర్క్-83.. మొత్తం యూజీలో 43,811 (ఒరిజినల్ డిగ్రీ) పట్టాలు ప్రదానం చేయనున్నారు. ఎంటెక్-1659, ఎంబీఏ- 3,797, ఎంసీఏ-1,115, ఎం.ఫార్మసీ-458.. మొత్తం పీజీలో 7,029 ఓడీ పట్టాలు, 40 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులను, 99 మందికి పీహెచ్‌డీ పట్టాలను అతిథులు అందజేస్తారు. స్నాతకోత్సవంలో పట్టాలు తీసుకునేందుకు 4 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం.

హాజరయ్యే అతిథులు

జేఎన్టీయూకే కులపతి, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారు. బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా విచ్చేసి స్నాతకోత్సవ ఉపన్యాసం ఇస్తారు. మాజీ ఉప కులపతులు, పాలకమండలి సభ్యులు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఉన్నత విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని అధికారులు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులను ఆహ్వానించారు.

స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం: వీసీ

జేఎన్టీయూకే, జూలై 3(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూకే 11వ స్నాతకోత్స వాన్ని శుక్రవారం నిర్వహించనున్నామని, దీనికి సంబంధించిన ఏర్పాట్ల న్నీ పూర్తి చేశామని ఉపకులపతి సీఎస్ఆర్కేప్రసాద్ తెలిపారు. యూనివర్సిటీ అలూమ్నీ ఆడిటోరియంలో నిర్వహించే స్నాతకోత్సవం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమవుతుందని, ఛాన్సలర్ హోదాలో విచ్చేస్తున్న రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ పట్టభద్రులకు పట్టాలను ప్రదానం చేయనున్నారన్నారు. స్నాతకోత్సవ నిర్వహణకు సంబంధించిన వివరాలను వీసీ వెల్లడించారు. అనంతరం ఆయన స్నాతకోత్సవ రిహార్సల్స్‌ను ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ఉదయ్‌భాస్కర్, మాజీ వీసీ జీవీఆర్ ప్రసాదరాజు తదితర అధికారులతో కలిసి గురువారం నిర్వహించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులు వారికి కేటాయించిన సీట్లలో కూర్చోవాలని సూచించారు. సమావేశంలో రెక్టార్ కేవీరమణ, ఓఎస్డీ కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాద్, డైరెక్టర్లు కృష్ణప్రసాద్, పద్మజారాణి పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్

నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక

సామర్లకోట,జూలై 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జేఎన్‌టీయూకే స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు శుక్రవారం కాకినాడ జిల్లాకు రానున్నారు. ఉదయం 11.15 గంటలకు వందేభారత్ సూపర్ ఎక్స్‌ప్రెస్ రైలులో సామర్లకోట రైల్వేస్టేషన్‌కు చేరుకోనున్నారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారులకు అమరావతినుంచి గురువారం రాత్రి ఆదేశాలు అందాయి. సామర్లకోట రైల్వేస్టేషన్‌లో కాకినాడ జిల్లా జేసీ రాహుల్‌మీనా, అడిషనల్ ఎస్పీ, పలువురు ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు. ఇక్కడి నుంచి రోడ్డు మార్గం మీదుగా కాకినాడకు చేరుకోనున్నారు. కాకినాడ జేఎన్‌టీయూలో స్నాతకోత్సవం కార్యక్రమాలు ముగిసిన అనంతరం రాత్రి 7.15 గంటలకు కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్ నుంచి గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి విజయవాడ చేరుకుంటారు.

కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్

అమెరికాలోని బోస్టన్ గ్రూపు చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట) శుక్రవారం నిర్వహించే కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జేఎన్టీయూకే గౌరవ డాక్టరేట్‌ను అందజేయనున్నారు. ఈయన స్వస్థలం విజయవాడ. తండ్రి కోట నాగేశ్వరరావు సహకార సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేయగా తల్లి కనకదుర్గాంబ గృహిణి. ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. ఆయన కాకినాడలో ఇంజనీరింగ్, ఖరగ్‌పూర్ ఐఐటీలో పీజీ పూర్తి చేశారు. 1971లో న్యూయార్క్‌లోని బఫెలోలో పాస్‌వర్డ్ సిస్టమ్ విభాగాన్ని, 2003లో ఎన్ఈడీ ఎనర్జీని, 2013లో సౌత్ బోరోమాస్‌ను స్థాపించారు. ప్రస్తుతం బోస్టన్ గ్రూపు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

విద్యార్థులకు మరిచిపోలేని వేడుక



ప్రతి విద్యార్థి జీవితంలో మరిచిపోలేని వేడుక ఇది. అమెరికాకు చెందిన బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తాం. కులపతి హోదాలో హాజరవుతున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్ విద్యార్థులకు పట్టాలు, పతకాలు, పరిశోధక విద్యా ర్థులకు పీహెచ్‌డీ పట్టాలు అందజేస్తారు. స్నాతకోత్సవాన్ని ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లుచేస్తున్నాం.

-సీఎస్ఆర్కే ప్రసాద్, ఉపకులపతి

పట్టిసీమ ఎత్తిపోతల పథకం వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకట్రాజు పూజలు

పట్టిసీమ పరవళ్లు

ఎత్తిపోతల పథకం నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల

పోలవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి పరవళ్లు తొక్కింది. భారీ జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకట్రాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గురువారం పంప్ హౌస్‌లో 8, 13, 17, 26, 33, 35 నెంబర్ల మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ముందుగా వేద పండితులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పట్టిసీమ ఎత్తిపోతల మోడల్ హౌస్‌లో పట్టిసీమ డెలివరీ ఛానల్ నమూనా ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించారు. తర్వాత మంత్రి తాడిపూడి ఎత్తిపోతల పథకాన్ని స్విచాన్ చేసి ప్రారంభించి పట్టిసీమ ఎత్తిపోతల పథకం డెలివరీ ఛానల్ వద్ద గోదావరి మాతకు చీరసారెలు సమర్పించారు. ప్రాజెక్టు ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఈఈ ఏసుబాబు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు గడ్డమనుగు సాయి, గునపర్తి చిన్ని, బొడ్డు కృష్ణ, నునకాని రాంబాబు, కుంచే దొరబాబు, కరిబండి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బట్రస్ డ్యాం పనుల పరిశీలన

పోలవరం ప్రాజెక్టులో బట్రస్ డ్యాం నిర్మాణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ప్రాజెక్టు పనుల ప్రగతిని ఎస్ఈ రామచంద్రారెడ్డి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎగువ కాఫర్ డ్యాం సీపేజీ అవాంతరాలతో పనులు జాప్యం కాకుండా బట్రస్ డ్యాం నిర్మాణం చేపట్టామన్నారు. వర్షాల సీజనులో సైతం డయాఫ్రంవాల్ పనులు నిరాటకంగా కొనసాగడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డయాఫ్రంవాల్ నిర్మాణం 360 మీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.

తహసీల్దార్‌కు సమస్యలు వివరిస్తున్న తాట్కూరుగొమ్మ కాలనీ నిర్వాసితులు

కాంటూరు మార్పుతో అన్యాయం

అధికారుల నిర్లక్ష్యం.. పోలవరం నిర్వాసితుల గగ్గోలు..

వేలేరుపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ముంపునకు గురయ్యే తమ గ్రామాన్ని 41వ కాంటూరులో చేర్చకుండా 45వ కాంటూరులో చేర్చడంతో తీవ్ర అన్యాయం జరుగుతుందని పోలవరం నిర్వాసితులు గగ్గోలు పెడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న పరిష్కరించకపోవడంతో తాట్కూరుగొమ్మ కాలనీ ప్రజలు తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. అధికారుల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. తహసీల్దార్ సత్యనారాయణ నిర్వాసితులను పిలిచి మాట్లాడారు. ఎనిమిదేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులకు సమస్య వివరించినప్పటికి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. గత జనవరిలో రోడ్డు పక్క వీధిలో ఉంటున్నవారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇచ్చిన ప్రభుత్వం తమ విషయంలో అన్యాయంగా వ్యవహరిస్తుందన్నారు. తమ గ్రామాన్ని 41వ కాంటూర్‌లో చేర్చాలని అనేకసార్లు జిల్లా కలెక్టర్‌కు విన్నవించామన్నారు. దీనిపై తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ ఈవిషయం తన పరిధిలో లేదని నీటిపారుదల శాఖ అధికారులు పరిష్కరించాలన్నారు. దీనిపై కలెక్టర్‌కు నివేదిక పంపాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. ఇప్పుడు వరద సమయం ఆసన్నమైందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

సమస్యలు పరిష్కరించండి

కుక్కునూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్‌ను ధవళేశ్వరంలోని ఆయన కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు గురువారం కలిశారు. జనవరి 3న 41.15 కాంటూరు ముంపుకు గురవుతున్న నిర్వాసితులకు వ్యక్తిగత పునరావాస పరిహారం కోల్పోతున్న ఇళ్లకు పరిహారం జమ చేశారని అన్నారు. కొంత మందికి ఇంకా నష్టపరిహారం అందలేదన్నారు. వరదలకు ముందే మునిగే మరో నాలుగు గ్రామాలను కూడా ముంపు ప్రాంతంలో కలిపి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సమస్యలపై అడ్మినిస్ట్రేటర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చుంచు సత్యనారాయణ, గుర్రం ఉదయ్, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన కారులో చిక్కుకుపోయిన దంపతులు

కారు టైరు పేలి.. అదుపు తప్పింది

» ఈతకోట వద్ద ప్రమాదంలో పాలకొల్లు వాసి మృతి

రావులపాలెం, జూలై 3(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై కారు టైరు పేలడంతో అదుపు తప్పి మరో కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పాలకొల్లుకు చెందిన కొండా వెంకట లక్ష్మి నరసింహగుప్త(51) అతని భార్య వీరవెంకటలక్ష్మిదేవి గురువారం కారులో రాజమహేంద్రవరం బయలుదేరారు. రాజమహేంద్రవరానికి చెందిన కర్రి వెంకట సత్యసాయి రామారెడ్డి అతని భార్య దివ్యపద్మజ్యోతి కారులో పెనుగొండలో శుభ కార్యక్రమానికి బయలుదేరారు. రావులపాలెం మండలం ఈతకోట సమీపంలో నరసింహగుప్త ప్రయాణిస్తున్న కారు టైరు పేలిపోవడంతో అదుపు తప్పి డివైడర్‌ను దాటి రామారెడ్డి కారును ఢీకొంది. గుప్తా ప్రయాణిస్తున్న కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో భార్యభర్తలు కారులోనే ఇరుక్కున్నారు. వారిని స్థానికులు పోలీసులు, హైవే సిబ్బంది అతికష్టంతో బయటకు తీశారు. వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రగాయాలతో నరసింహ గుప్త అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. అదే సమయంలో మరోక కారులో ఉన్న రామారెడ్డి, పద్మజ్యోతికి గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని ఎస్ఐ రాము పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

రైలు నుంచి జారిపడి ఉపాధ్యాయుడి మృతి

ఏలూరు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయుడు జారిపడడంతో మృతి చెందాడు. ఏలూరులోని ఫిల్‌హౌస్‌పేటనకు చెందిన నేతల చంద్రశేఖర్ అజాద్ (51) రూరల్ మండలం శ్రీపర్రులో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఈ నెల 2న రాత్రి విజయవాడ వెళ్లడానికి కాకినాడ-తిరుపతి రైలు ఎక్కాడు. వట్లూరు వద్ద జారిపడి మృతి చెందాడు. రైల్వే ఎస్ఐ సైమన్ గురువారం ఉదయం పరిశీలించి మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

అత్తెసరు.. ఆరాటం!

అవునంటే కాదని.. కాదంటే అవునని.. ఆది నుంచి వైసీపీ తీరే ఇది. ఏడాది పొడవునా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి నానా తిప్పలు పడ్డారు. కూటమి ఏడాది పాలనపై టీడీపీ పెద్దఎత్తున ప్రజాక్షేత్రం వైపు కదిలింది. జనం నీరాజనాలు పడుతున్నారు. అదే సమయంలో బాబు షూరిటి.. మోసం గ్యారంటీ అంటూ వైసీపీ కొత్తదారి వెతుక్కుంది. అత్తెసరు నుంచి కాస్త ఎదగాలని తాపత్రయపడుతోంది. అధినాయకత్వం పిలుపునిచ్చింది కదా.. ఏదోచేస్తే పోలా అనే భావనలో అత్యధికులు ఉన్నారు.

- » కేడర్‌లో ఉత్సాహం లేకున్నా అదేతీరు
- » దుమ్మెత్తిపోయడమే అసలు లక్ష్యం
- » పెద్దల మెప్పుకోసమే తంటాలు
- » గోదావరి జిల్లాల్లో వైసీపీ కొత్త సీను

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

అధికారం కోల్పోయిన వైసీపీ ఏదోరకంగా జనం ముందుకు వెళ్లేందుకు ముప్పతిప్పలు పడుతోంది. నిస్తేజంగా ఉన్న కేడర్‌లో కాస్త ఉత్సాహం నింపేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఒక్కస్థానం కూడా గెలవలేక వైసీపీ చతికిలపడింది. దీనికితోడు నియోజకవర్గ స్థాయిలో ఐదేళ్లపాటు ఎమ్మెల్యేలుగా కొనసాగిన వారు ఇప్పుడు ఎక్కడో ఉన్నారు. ఏలూరు జిల్లాలో మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుకు జిల్లా సారథ్య పగ్గాలు అప్పగించారు. అప్పటి నుంచి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కొంతలో కొంత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు పార్టీకి అత్యంత విధేయుడైన ఆళ్లనాని టీడీపీలో చేరడంతో వైసీపీ పూర్తిగా పట్టు తప్పింది. అధికారంలో ఉన్నన్నాళ్లు ఎవరికి అందనంత స్థాయిలో వెలగబెట్టిన నేతలంతా పూర్తిగా సైలెంట్ అయ్యారు. ఒకవైపు పార్టీ పలు ఆందోళనలకు పిలుపునిచ్చినప్పటికీ మొక్కుబడిగా కానిస్తున్నారు. ఇప్పుడేమో ఏడాది పాలన పూర్తైన సందర్భంగా తెలుగుదేశం నేరుగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో పరుగులు పెడుతోంది. పల్లె, పట్టణం తేడా లేకుండా జనం కూడా నేతలకు ఎదురేగుతున్నారు. అత్యంత కీలకమైన తల్లికి వందనం పేరిట లబ్ధిదారులను ఆకట్టుకోవడంలో టీడీపీ కొంత సక్సెస్ అయ్యింది. దీనికి భిన్నంగా చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందనే కోణంలో వైసీపీ జనం మధ్యకు వెళ్లాలని భావిస్తోంది. పార్టీ అధ్యక్షుడు జగన్ ఆదేశాలతో తొలుత తొట్రుపాటు కనిపించింది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, వైసీపీకి సానుకూలంగా కార్యాచరణ రూపొందించుకుంది. నియోజకవర్గస్థాయిలో కార్యక్రమాలు చేసే సత్తువ కొన్నిచోట్ల కనిపించకపోవడంతో సీనియర్ నేతలకు బాధ్యతలను అప్పగించారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఈ నెలాఖరు వరకు నాలుగంచెలుగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అదీ కూడా సంఖ్యాపరంగా గతంలో కంటే భిన్నంగా వ్యవహరించాలని వైసీపీ తాపత్రయపడుతోంది. గత పాలన సమయంలో తమ తప్పిదాలను కప్పిపుచ్చుకుని ఇప్పుడేమో కొత్తగా రంధ్రాన్వేషణ చేయడానికి ఆ పార్టీ సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమం ప్రకటించిన వెంటనే పార్టీ కేడర్‌లో పెద్దగా స్పందన కనిపించలేదన్న విషయాన్ని ఆ పార్టీలో కొంత మంది గుసగుసలాడారు. ఏడాది స్వల్పకాలంలోనే కూటమి విజయాలు కనిపిస్తున్నా, ఇదేమి పట్టనట్లుగా హామీలన్నీ డొల్ల అనే విధంగా క్షేత్రస్థాయిలో జనానికి చూపించేందుకు వైసీపీ సిద్ధమవుతోంది.

బలహీనంగా ఉన్నా..

నియోజక వర్గాల్లో వైసీపీ పూర్తిగా బలహీనంగా ఉన్న తరుణంలోనే భారీ కార్యక్రమాలకు పార్టీ పిలుపునివ్వడంపై కొందరు నివ్వెరపోతున్నారు. ఈ కార్యక్రమాలను ఏదో రూపంలో విజయవంతం చేసే దిశగా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ సారథ్యంలో శుక్రవారం ఏలూరు, భీమవరంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. సీనియర్ నేతలను రంగంలోకి దింపి కొంతలో కొంత నియోజకవర్గాల్లో కదలిక తేవాలని భావిస్తున్నారు. తొలుత ఏలూరులో సమావేశం నిర్వహించాలని తలపెట్టినా, దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి క్యాంపు కార్యాలయం ఉన్న కొండలరావుపాలెంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇటీవల అబ్బయ్యచౌదరి విదేశాల నుంచి వచ్చి నియోజకవర్గ రాజకీయాల్లో పాలుపంచుకుంటున్నారు. పోలవరం నియోజకవర్గంలో తెల్లం బాలరాజు వెనుకబడిన తర్వాత అక్కడ పార్టీ కార్యక్రమాలే మందగించాయి. ఉంగుటూరుకు సంబంధించి అడపాదడపా కార్యక్రమాల్లో కేడర్ పాలుపంచుకుంటున్నారు. చింతలపూడి నియోజకవర్గంలో పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఇలాంటి తరుణంలో ఎదురేగి కార్యక్రమాలు చేయడం ఎంత క్లిష్టమో పార్టీ నేతలకు అర్థం కావడం లేదని సీనియర్లే వ్యాఖ్యానిస్తున్నారు. సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కలుగజేసుకుంటే తప్ప ముందుకు సాగడం కష్టమనే భావన లేకపోలేదు. జిల్లా విస్తృతస్థాయి సమావేశం పేరిట తొలి యత్నాలు ప్రారంభించారు.

ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదు

మాజీ మంత్రి కారుమూరి

తణుకు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని, భీమవరంలో శుక్రవారం జరిగే బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తణుకులోని వైసీపీ కార్యాలయంలో గురువారం పార్టీ నాయకుల సమావేశం అనంతరం విలేకరుల తో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏడాదైనా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేకపోయిందన్నారు. ఒక్క ఏడాదిలోనే రూ. 1లక్ష 60 వేల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. వీటిలో రూ. 1లక్ష 7 వేల కోట్లు ఏమైపోయాయో చెప్పడం లేదన్నారు. ప్రతీ మంగళవారం అప్పుల కోసం తిరిగే రోజుగా నిలిచిపోయిందన్నారు.

మహిళా సాధికారిత ధ్యేయం

శక్తి సదన్, గురుకుల పాఠశాల, వన్ స్టాప్ సెంటర్ పరిశీలించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

ఏలూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారిత ధ్యేయంగా ప్రభుత్వం, తాము పనిచేస్తున్నామని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఏలూరు జిల్లాలో గురువారం ఆమె విస్తృతంగా పర్యటించారు. హనుమాన్ జంక్షన్‌లో శక్తిసదన్, ముసునూరు గురుకుల పాఠశాల సందర్శించారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి వన్‌స్టాప్ సెంటర్‌లో మహిళలకు అందుతున్న సేవలను పరిశీలించారు. వన్‌స్టాప్ సెంటర్‌లో నమోదవుతున్న కేసులు, వైద్య సదుపాయంపై ఆరా తీశారు. టీటీడీ కల్యాణమండపం వద్ద ఉన్న వర్కింగ్ ఉమెన్ హాస్టల్‌ను సందర్శించారు. యువతులు ఎక్కువగా మోసపూరిత మాటలు, సోషల్ మీడియాకు ప్రభావితులై సమస్యలు ఎదుర్కొంటున్నారని శైలజ అన్నారు. గృహహింస, వేధింపులు, మహిళల అక్రమ రవాణా, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, కిడ్నాప్, బాల్య వివాహాలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆమె వెంట మహిళా, శిశు సంక్షేమశాఖ ఆర్జేడీ సుజాతరాణి, నోడల్ అధికారి స్వరాజ్యలక్ష్మి, సీడీపీవో రాజశేఖర్, ఈవో మల్లిక, సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ నిర్మల, మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఎం.సుబ్బారావు, తహసీల్దార్ గాయత్రి ఉన్నారు.

దెందులూరులో బాలికలతో మాట్లాడుతున్న రాయపాటి శైలజ

మహిళలు, ఆడపిల్లలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాయపాటి శైలజ అన్నారు. ముసునూరు గురుకుల బాలికల పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు, బోధన, భోజనం, రక్షణ, సమస్యలు తదితర విషయాలపై బాలికలతో మాట్లాడారు. అనంతరం భోజనశాలను, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి చైర్‌పర్సన్ బాలికలకు స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, సీడీపీవో పి.విజయకుమారి పాల్గొన్నారు.

బాలికల హక్కులు తెలుసుకోవాలి

దెందులూరు: బాలికలు హక్కులను తెలుసుకోవాలని, పట్టుదల ప్రణాళికతో కష్టపడి చదివితే బాల సదనం నుంచి అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని శైలజ అన్నారు. దెందులూరులోని ప్రభుత్వ బాలికల వసతి గృహం (బాలసదనం) పరిశీలించి సూపరింటెండెంట్ బేబి సరోజిని నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించి వారి డ్యాన్స్‌లను చూసి మెచ్చుకున్నారు. సీడీపీవో సునీల్ రాజశేఖర్, తహసీల్దార్ బత్తుల సుమతి ఉన్నారు.

అనంతరం దెందులూరులో రోజుకు 10 వేల మందికి ఎన్‌టీఆర్ అన్న క్యాంటీన్ ద్వారా భోజనాలు అందిస్తున్న అక్షయ పాత్రను శైలజ పరిశీలించారు.

అభయాంజనేయుడికి పూజలు

పెదపాడు: అప్పనవీడులో అభయాంజనేయస్వామిని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి చిత్రపటాన్ని చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు అందజేశారు.

కొవ్వూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్ట్‌లో జ్ఞాపిక అందజేసిన నియోజకవర్గ నాయకుడు ఎస్.రాజీవ్‌కృష్ణ

జంగారెడ్డిగూడెం కేంద్రంలో పొగాకు వేలం

వర్జీనియా పొగాకు ధరలో హెచ్చు తగ్గులు

జంగారెడ్డిగూడెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వర్జీనియా పొగాకు ధరలు గురువారం స్వల్పంగా పెరిగాయి. వారం రోజుల నుంచి హై గ్రేడ్ పొగాకు రూ.290 నుంచి రూ.300 ధర ఉండగా గురువారం రూ.315 పలికింది. జంగారెడ్డిగూడెం -1 వేలం కేంద్రంలో హై గ్రేడ్ పొగాకు ధర రూ.314 ఉండగా లోగ్రేడ్ పొగాకు రూ.220 నుంచి రూ.200కు తగ్గింది. జంగారెడ్డిగూడెం-2వ వేలం కేంద్రంలో హై గ్రేడ్ పొగాకు రూ.315 చేరగా లోగ్రేడ్ పొగాకు రూ.220 నుండి రూ.207 తగ్గింది. దేవరపల్లి వేలం కేంద్రంలో హై గ్రేడ్ పొగాకు రూ.314, లోగ్రేడ్ పొగాకు రూ.200, గోపాలపురం కేంద్రంలో హై గ్రేడ్ పొగాకు రూ.314, లోగ్రేడ్ పొగాకు రూ. 220, కొయ్యలగూడెంలో హై గ్రేడ్ పొగాకు రూ.314, లోగ్రేడ్ పొగాకు రూ.200కు తగ్గింది. హైగ్రేడ్ పొగాకు రూ.25 పెరిగిందని సంతోషించాలో లేదా లోగ్రేడ్ పొగాకు రూ.20 తగ్గిందని బాధపడాలో అర్థం కావడంలేదని రైతులు వాపోతున్నారు. కంపెనీల ఆటలో రైతులు నష్టపోకుండా చూడాలని రైతు నాయకులు పరిమి రాంబాబు, సత్రం వెంకట్రావు, ఘంటశాల గాంధీ, పొన్నగంటి అనిల్ కోరుతున్నారు.

గంజాయి నిర్మూలనకు ఆపరేషన్ విజయ్

- » రైళ్లలో కూలీలతో రవాణా
- » ఈగల్ టీమ్ నిఘా
- » ఏలూరు రైల్వే స్టేషన్‌లో తనిఖీ

ఏలూరు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వలస కూలీల ఆర్థిక పరిస్థితిని ఆసరా చేసుకుని కొంతమంది అక్రమార్కులు రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గంజాయి నిర్మూలించడానికి ఆపరేషన్ విజయ్ ప్రారంభించామని ఈగల్ టీమ్ ఐజీ కె.రవికృష్ణ తెలిపారు. ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో గురువారం ఉదయం పోలీసులు, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీసు జాగిలాలతో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలను ఏలూరు నుంచి విజయవాడకు వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఏలూరు పెద రైల్వే స్టేషన్‌లో ఐజీ రవికృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్నారు. వారానికి రెండుసార్లు తనిఖీలు జరుగుతాయని స్పష్టం చేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో డ్రోన్, శాటిలైట్ సర్వేల ద్వారా గంజాయి ప్రాంతాన్ని గుర్తించి గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించామన్నారు. ఆ జిల్లాలో డ్రోన్ కనబడితే పోలీసులు ఉన్నట్లేనన్న భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. గంజాయి ఎవరైనా తాగినా ఎవరి వద్ద అయినా చూసినా వెంటనే 1972కు సమాచారం అందించాలని సూచించారు. ఎస్పీ కేపీఎస్ కిశోర్ మాట్లాడుతూ ఆపరేషన్ విజయ్‌లో భాగంగా ఏలూరు రైల్వే స్టేషన్లలో రైళ్ల తనిఖీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లాను గంజాయి రహిత జిల్లా తీర్చిదిద్దేందుకు అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జిల్లాలో 20 కేసుల్లో 700 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 45 మంది అరెస్టు చేసి 11 మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఏలూరు రైల్వే స్టేషన్

జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ బ్రో అనే కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లలు మత్తుపదార్థాలకు అలవాటుపడితే పోలీసులకు సమాచారం అందించాలని, వారిపై ఎలాంటి కేసులు పెట్టబోమన్నారు. వారికి గం జాయి, మత్తు పదార్థాలు ఎవరు సరఫరా చేస్తున్నారో ఆరా తీసి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలను కౌన్సెలింగ్ సెంటర్లకు పంపిస్తామని ఎస్పీ తెలిపారు. తనిఖీల్లో ఈగల్‌టీమ్ ఎస్పీ నగేష్‌బాబు, ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్, రైల్వే డీఎస్పీ రత్నరాజు, రైల్వే పోలీసులు, జీఆర్‌పి పోలీసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలవరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత

» మలేరియా జ్వరాలుగా నిర్ధారణ

పోలవరం, జూలై 3(ఆంధ్రజ్యోతి): చేగొండపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 11 మంది విద్యార్థులు గురువారం అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురి కాగా హాస్టల్ వార్డెన్ కుంజం సంకురుడు వారిని పోలవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యాధికారి గుణశేఖర్ మలేరియా జ్వరాలుగా నిర్ధారించి వైద్యసేవలందించారు. మధ్యాహ్నం నుంచి మరో 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా వారిని కూడా పోలవరం సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో అస్వస్థతకు గురి కావడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మలేరియా నివారణకు రెండు విడతలు హాస్టల్‌లో మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారని హాస్టల్ వార్డెన్ తెలిపారు. మిగిలిన విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించి వైద్య సేవలందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

యువతి అనుమానాస్పద మృతి

- **గంటలోనే దహన సంస్కారాలు!**
- **పోలీసులకు అందని సమాచారం**
- **మృతిపై భిన్న కథనాలు**

ఏలూరు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఏలూరు నగరంలో ఒక యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతి చెందిన గంట వ్యవధిలోనే దహన సంస్కారాలు ఆ కుటుంబం మాత్రమే నిర్వహించడంపై మరిన్ని అనుమానాలు రేకెత్తించాయి. నగరంలోని శనివారపుపేటలో ఒక యువతి (20) గురువారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. సాధారణంగా పోలీసులకు ఫిర్యాదు అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియలు, దహన సంస్కారాలు నిర్వహిస్తారు. కానీ ఆ యువతి మరణించిన గంట వ్యవధిలోనే హడావుడిగా బంధువులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారు రాకుండానే దహన సంస్కారాలు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రంలోనే ఒక యువతి మరణంపై పోలీసులు ప్రాథమికంగా ఛేదించడంలో విఫలం చెందారనే విమర్శలు వస్తున్నాయి. సాధారణంగా యుక్త వయస్సులో ఉన్న వారు మరణిస్తే ఒక వేళ అనారోగ్యంతో మరణిస్తే వారికి ఉన్న వ్యాధులను, అందుకు సంబంధించి వాడుతున్న మందులను పరిశీలిస్తారు. ఇంకా అనుమానం కలిగితే అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి తదుపరి చర్యలు తీసుకుంటారు. 20 ఏళ్ల యువతి మరణిస్తే ఆ కుటుంబం తల్లడిల్లిపోతారు. బంధువులు, స్నేహితులు కడసారి చూపు వరకు మృతదేహాన్ని ఉంచుతారు. గంట వ్యవధిలోనే దహన సంస్కారాలు నిర్వహించారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉరి వేసుకున్న ఆనవాళ్లు కూడా లేవని ఆమె స్నేహితులు చెప్తున్నారు. యువతి మరణంపై స్నేహితులు పలు రకాలుగా కథనాలు చెబుతున్నారు. ఆమె మృతిపై పోలీసులు విచారణ చేస్తే అనుమానాలు నివృత్తి చేసిన వారు అవుతారని ఆమె స్నేహితులు చెబుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఈసంఘటనపై ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ఆన్‌లైన్ మోసం

1930కు బాధితురాలి ఫిర్యాదు

పోగొట్టుకున్న సొమ్ము రికవరీచేసి అందించిన ఎస్పీ

ఏలూరు క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ట్రేడింగ్, బిట్ కాయిన్, క్రిప్టోకరెన్సీ వంటి ఆన్‌లైన్ ట్రేడింగ్‌ల్లో పెట్టుబడులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయన్న ఆశతో ఒక యువతి మోసపోయింది. రూ.2.56 లక్షలు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు 1930కు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటనపై ఏలూరు టూటౌన్ పోలీసులు 2024లో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి దర్యాప్తు చేపట్టి చివరకు ఆ సొమ్ము మొత్తం రూ.2,56,000 రికవరీ చేసి బాధితురాలికి నగదు రూపంలో ఎస్పీ కేపీఎస్ కిశోర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందించారు. దీంతో బాధితురాలు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ కె.అశోక్ కుమార్, ఎస్ఐ మధువెంకట రాజా, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ దాసు, ఎస్ఐ వల్లి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేస్తే అభివృద్ధి

నరసాపురం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మహిళా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అందర్నీ కలుపుకుని సమన్వయంతో పని చేస్తే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని డీఎల్‌పీవో జ్యోతిర్మయి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి సర్పంచ్‌ల శిక్షణ తరగతులకు ఆమె విచ్చేశారు. సర్పంచ్‌లు రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సోని, ఇన్‌చార్జి ఎంపీడీవో వీరభద్రరావు, ఎంపీడీవో త్రిశూలణి, ఈవోపీఆర్డీ నాగేంద్ర పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి సహాయం

పాలకోడేరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పాలకోడేరుకు చెందిన ఆటో డ్రైవర్ ఆవాల వెంకటేశ్వరరావు గత సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తోటి ఆటో కార్మికులు మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. ముందుగా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి భీమవరం కొత్త బస్టాండ్ చైతన్య యూనియన్ రూ. 5 వేలు, పాలకోడేరు మహాత్మా గాంధీ ఆటో యూనియన్ రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

కొడమంచిలిలో వారాహి హోమం

ఆచంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కొడమంచిలి వెంకటేశ్వరస్వామి ఆలయ సన్నిధి వద్ద కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున వారాహి హోమాలు జరుగుతున్నాయి. 7వ రోజు అయిన గురువారం వారాహి హోమం ప్రత్యేక పూజలు వేడుకగా నిర్వహించారు. ఆధ్యాత్మిక గురువు మానేపల్లి ఉమా రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెద్దింట్లమ్మకు వెండి ఆభరణాలు

పెనుగొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పెనుగొండలోని చెరుకువాడలో పెద్దింట్లమ్మ అమ్మవారికి కిరీటం, నాలుగు భుజాలతో కూడిన హస్తములు సుమారు 2 కేజీల బరువు కలిగిన మొత్తం ఐదు వెండి ఆభరణాలను గురువారం సమర్పించారు. మండలంలోని వెంకట్రామపురం గ్రామానికి చెందిన వంకమామిడి బాల సూర్యనారాయణ కుమారుడు శ్రీనివాస రమేష్ అందజేసినట్లు తెలిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి డి. పుష్ప భాను దాతలను అభినందించారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం: భరత్

సుపరిపాలన బ్రోచర్లు చూపుతున్న భరత్

ఆకివీడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధే తమ కుటుంబ ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ ఆర్‌ఆర్‌ఆర్ తనయుడు భరత్ అన్నారు. మండలంలో రహదారుల అభివృద్ధికి రూ.4,54కోట్లు నిధులు విడుదలయ్యాయని తెలిపారు. త్వరలో పనులు చేపడతారన్నారు. పార్టీ సీనియర్ నాయకులు కొపల్లె సాయి, మేడవరపు వీరభద్రరావు పాల్గొన్నారు. బాధితురాలు కుసుమకుమారికి రూ.5లక్షల చెక్కును భరత్ అందజేశారు. స్థానిక మాదివాడకు చెందిన నేతల మైఖల్‌రాజు టీడీపీ క్రియాశీలక సభ్యత్వ కార్యకర్త. ఇటీవల మోటారు సైకిల్ ఢీకొని మైఖల్‌రాజు మరణించడంతో బీమా చెక్కు అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు మోటుపల్లి రామవర ప్రసాద్, మాజీ సర్పంచ్ గొంట్లా గణపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం ఉమా పాల్గొన్నారు. సాలిపేటలోని వీవర్స్ హాల్‌లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని భరత్ ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బత్తుల శ్యామల, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నౌకట్ల రామారావు పాల్గొన్నారు. అనంతరం సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ఆచంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జాతీయ పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం కొడమంచిలి సొసైటీ వద్ద మొక్కలు నాటి నీరు పోశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సొసైటీ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ కాళ్ళకూరి నాగేశ్వరరావు, డీసీసీబీ సూపర్‌వైజర్ శ్రీనివాసు పాల్గొన్నారు.

మెకానిక్ ఇంజనీర్‌తో సమానం

తాడేపల్లిగూడెంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న మెకానిక్‌లు

భీమవరం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఒక మెకానిక్ ఒక ఇంజనీర్ తో సమానమని, ఎంతో ఆలోచన శక్తి ఉన్న వ్యక్తులు మెకానికలేనని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. గురువారం భీమవరం కిషోర్ థియేటర్ వద్ద ది భీమవరం మోటార్ సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మెకానిక్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జిల్లా ఇన్‌ఛార్జి అధికారిణి ఆకన లక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షుడు బందెల హనుమంత్, కార్యదర్శి ముమ్మన విజయ్ కుమార్ పాల్గొన్నారు

నరసాపురం టౌన్: ప్రపంచ మెకానిక్స్‌డేను గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నరసాపురం, మొగల్తూరు మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ప్రభుత్వ విప్ నాయకర్ కేక్ కట్ చేశారు. అనంతరం సంఘం నాయకులు మారిష్, మద్దిశెట్టి శ్రీనివాస్, మహేష్‌లు పలు సమస్యల్ని నాయకర్ దృష్టికి తీసుకొచ్చారు.

తాడేపల్లిగూడెం రూరల్: పట్టణంలో మోటారుసైకిల్స్ ర్యాలీని జనసేన యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ ప్రారంభించారు. అనంతరం మండలంలోని కుంచనపల్లిలో సంఘ సమావేశం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు నల్లమోహనరావు, గౌరవ అధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, పాపారావు పాల్గొన్నారు.

మొగల్తూరు మండలం కడలివారిపాలెంలో టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి.. మెట్టఉప్పరగూడెంలో తాడేపల్లిగూడెం టీడీపీ ఇన్‌చార్జి వలవల బాబ్జి బ్రోచర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అభివృద్ధి, సంక్షేమంపై టీడీపీ ఇంటింటి ప్రచారం

మొగల్తూరు. జూలై 3 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తోందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు తెలిపారు. గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కడలివారిపాలెంలో ఇంటింటి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు గుత్తుల సాయి, మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు బొల్లా చంటి, కలిదిండి కుమార్ బాబు, కత్తిమండ ముత్యాలరావు, మామిడిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

పెంటపాడు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, భవన, కార్మిక సంక్షేమమండలి ఛైర్మన్ వలవల బాబ్జి అన్నారు. కోరుమిల్లి గ్రామంలో పార్టీ పరిశీలకుడు నక్కా చిట్టిబాబు ఆధ్వర్యంలో సర్పంచ్ గారపాటి ఉదయభాస్కరరావు అధ్యక్షతన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, పిచ్చికల వెంకటేశ్వరరావు, వల్లూరి సాయిరమేష్, పుట్టా దేవివరప్రసాద్, నాగవీరవెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం రూరల్: ప్రజలకు సంపూర్ణ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని భవన నిర్మాణ, కార్మిక సంఘ బోర్డు ఛైర్మన్, టీడీపీ తాడేపల్లిగూడెం ఇన్‌చార్జ్ వలవల బాబ్జి పేర్కొన్నారు. మెట్టఉప్పరగూడెంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వాడపల్లి వెంకట సుబ్బరాజు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నక్కా చిట్టిబాబు, మండల అధ్యక్షుడు పరిమి రవి కుమార్, గొన్నూరి శ్రీను, మర్లపూడి నాగభూషణం పాల్గొన్నారు.

పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి: ఆరిమిల్లి

వార్డు కమిటీలను అభినందిస్తున్న ఆరిమిల్లి

తణుకు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వార్డు కమిటీల్లో నూతనంగా ఎన్నికైన సభ్యులు పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. గురువారం క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని 14, 16, 18, 32 వార్డులకు సంబంధించిన నూతన కమిటీలకు ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులుగా దేవిశెట్టి వీరకృష్ణ, కట్టా రామకృష్ణ, గొల్తి నాగవెంకట కామేశ్వరరావు, ఇమ్మణ్ణి శ్రీనివాస రాయుడు, నందా శ్రీనివాసరావు, కొండేపూడి సూర్యనారాయణ, నల్లా వీరవెంకటసత్యనారాయణ, ఉండ్రాజవరపు వేణుబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికైన వారిని ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు.

మురుగు వసతి ఉన్న భూములకే అనుమతులు

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీపీఎం జ్ఞానకుమార్

కాళ్ళ, జులై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మురుగు వసతి ఉన్న భూములకే చెరువులు తవ్వుకోవడానికి అనుమతులు ఇస్తామని మత్స్యశాఖ అధికారి ఎం. ఇందిరా ప్రియదర్శిని, ఎస్‌ఏఆర్‌డీఎస్ డీపీఎం జి.జ్ఞానకుమార్ తెలిపారు. జక్కరం, కాళ్ళ గ్రామాల్లో ఆక్వా జోన్ ఏర్పాటుపై గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో ఆక్వా జోన్ లో లేని సర్వే నెంబర్లకు ఎటువంటి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. తమ పంట పొలాలకు మురుగు వెళ్ళేందుకు బోదెలు ఉండి చెరువులు తవ్వుకోవడానికి అనుకూలంగా ఉన్న భూములను మాత్రమే ఆక్వా జోన్‌లో పెడుతున్నామని ఆమె తెలిపారు. సంబంధిత సర్వే నెంబర్లు జాబితా పంచాయతీ కార్యాలయాల్లోని నోటీసు బోర్డుల్లో పెడుతున్నామని, వీటిపై ఎవరికైనా అనుమానాలు, సమస్యలు ఉంటే తమను సంప్రదించాలని కోరారు. అదే విధంగా ఆక్వా చెరువుల నుంచి వ్యర్థ జలాలను నేరుగా పంట కాలువలోకి వదిలితే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్పంచ్‌లు బందా విజయ, కూచంపూడి పద్మావతి, మన్నే వరలక్ష్మి, వీఎఫ్‌వోలు జ్యోతి, రాజబాబు పాల్గొన్నారు.

9, 10 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ్య వర్శిటీ క్యాంపస్‌లో ఈనెల 9, 10 తేదీల్లో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఆర్గానిక్ అనలాటికల్, ఫార్మాసుటికల్ డెవలప్‌మెంట్‌పై అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ టి.అశోక్ తెలిపారు. స్థానిక క్యాంపస్‌లో సదస్సుకు సంబంధించిన ప్రచార పత్రాలను గురువారం ఆవిష్కరించారు. సదస్సుకు వర్శిటి వీసీ ఎస్.ప్రసన్నశ్రీ పాల్గొంటారని వివరించారు.

వర్మ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

విద్యార్థులకు సామాజిక స్పృహ ఉండాలి

తణుకు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బాల్యం నుంచే విద్యార్థులు గొప్ప వ్యక్తుల జీవితాలు, వారి త్యాగాలు, సేవలు గురించి తెలుసుకోవడం గొప్ప అవకాశమని ప్రముఖ సామాజిక వేత్త డీవీవీఎస్. వర్మ అన్నారు. గురువారం ఏకేటీపీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండి, సమ సమాజస్థాపన కోసం కృషి చేయాలని చెప్పారు. సామాజిక కార్యకర్త సంకు మనోరమ మాట్లాడుతూ ఆడ పిల్లలు ఉన్నత విద్యనభ్యసించాలని, తల్లిదండ్రులును వారే అక్షరాస్యులుగా మార్చాలన్నారు. ఈ సందర్భంగా వర్మ పుట్టినరోజును పురస్కరించుకుని వడ్డి సుబ్బారావు బృందం, స్కూలు సిబ్బంది సన్మానించారు. వడ్డి సుబ్బారావు స్వీయ రచన తాపీ చెక్కిన శిల్పం గ్రంథాన్ని స్కూలుకు బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం టి.రామకృష్ణ, ఇంటి వీర్న, సామాజిక వేత్త మురళీ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ధర్నా

ఆకివీడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : అజ్జమూరు కాలువ గట్టున నివాసముంటున్న పేదలకు న్యాయం చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. గురువారం తహసీల్దార్ కార్యాలయం దగ్గర బాధితులతో కలిసి ధర్నాచేసి మాట్లాడారు. యాభై ఏళ్ళ పైబడి కాలువగట్టుపై నివాసముంటున్న పేదలను ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇవ్వడం జరిగిందని, అయితే స్థలాలు చూపించిన అనంతరం ఖాళీ చేయించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆకివీడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ 33/11కేవి ఉపకేంద్రం పరిధిలో ట్రీ కటింగ్ నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. పరిశ్రమలు, ధర్మాపురం అగ్రహారం, దుంపగడప ప్రాంతాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు సరఫరా ఉండదన్నారు.

ఆకివీడు రూరల్: చినకాపవరం సబ్ స్టేషన్ పరిధిలోని పెదకాపవరం, చినకాపవరం, గొల్లగూడెం, క్షత్రియపురం, కోళ్ళపర్రు, మహాలక్ష్మీపురం, గుమ్ములూరు, తరటావ, ఆరేడు, కలిగొట్ల, పాములుపర్రు గ్రామాలలో శుక్రవారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ప్రాంతాలలోని విద్యుత్ వైర్లపై ఉన్న కొమ్మలు తొలగిచేందుకు విద్యుత్ కోతలు విధించినట్లు తెలిపారు.

నరసాపురం: విద్యుత్ మరమ్మతులు కారణంగా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పట్టణంలోని సబ్‌కలెక్టర్ రోడ్, రాయపేట, ఉమెన్స్‌కాలేజీ, సీకిలీ స్కూల్ రోడ్, అశ్విని అస్పత్రి రోడ్, మొగల్తూరు, పార్కు రోడ్, రాజా ఐస్ ఫ్యాక్టరీ, ఎన్టీఆర్‌కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఈఈ మధుకుమార్ తెలిపారు. మొగల్తూరు మండలంలో పేరుపాలెం నార్త్, సౌత్, కేపిపాలెం నార్త్,సౌత్, మెట్రిరేవు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

పెంటపాడు: విద్యుత్ మరమ్మతులు కారణంగా మండలంలోని ప్రత్తిపాడు, అలంపురం, బీ.కొండేపాడు ఇండస్ట్రీలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఈఈ నర్సింహమూర్తి తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎక్సైజ్ తనిఖీలు

భీమవరం క్రైం/ఆకివీడు/నరసాపురం, జులై 3 (ఆంధ్రజ్యోతి): భీమవరం పట్టణంలోని ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసులు, ఆర్టీసీ ట్రాన్స్‌పోర్ట్ గొడౌన్లు తదితర వాటిలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ కె.బలరామరాజు, సిబ్బంది పాల్గొన్నారు. ఆకివీడులోని లారీ, ఆక్వా ట్రాన్స్‌పోర్టులు, ఆర్టీసీ కార్గో తదితర పార్శిల్ కార్యాలయాల యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్టు ఎక్సైజ్ సీఐ మర్రి శ్రీనివాసరావు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం, స్పిరిట్,మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. నరసాపురం పట్టణంలోని ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసులు, గొడౌన్లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. సీఐ రాంబాబు మాట్లాడుతూ ఎప్పుడైనా అనుమానిత పార్శిల్స్ వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భీమవరం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇంజనీరింగ్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని మునిసిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం నాయకులు ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులుకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఘనంగా వంగవీటి జయంతి

నరసాపురం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ఎమ్మెల్యే వంగవీటి రంగా జయంతిని గురువారం పట్టణ, మండలంలో ఘనంగా నిర్వహించారు. స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో నిర్వహి ంచిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు జానకీ రామ్, బండారు మాదవనాయుడు ముఖ్య అతి థులుగా విచ్చేశారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. బైక్ ర్యాలీ నిర్వహి ంచారు.

డీఎన్‌వో ట్రేడ్‌లపై ఫోన్ వస్తే స్పందించ వద్దు

భీమవరం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొన్ని కమర్షియల్ ప్రాంతాల్లో దుకాణాల యజమానులకు 91210 97923 నెంబరు ద్వారా, ఇతర ఫోన్ నెంబర్ల ద్వారా డీఎన్‌వో ట్రేడ్ లైసెన్స్ రుసుము చెల్లించాలని, లేకపోతే షాపులు మూయించి వేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని మునిసిపల్ కమిషనర్ కె రామచంద్రారెడ్డి తెలిపారు. అటువంటి ఫోన్‌లు వస్తే తక్షణమే వార్డు సచివాలయంలో శానటరీ సెక్రటరీ ద్వారా సమమాచారం అందించాలని, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. డీఎన్‌వో ట్రేడ్‌లకు సంబంధించిన బకాయిలు నేరుగా మునిసిపాలిటీలో చెల్లించాలని, లేదా సచివాలయంలో చెల్లించాలని కోరారు.

సమస్యలు ప్రభుత్వం దృష్టికి

నరసాపురం టౌన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సమ్మె చేయడం వల్ల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. మీరు నా మాట విని సమ్మెను విరమించండి, మీ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని విప్ నాయకర్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. గురువారం మునిసిపల్ కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న సిబ్బందిని కలిశారు.

విద్యా కిట్‌ల పంపిణీ

పెంటపాడు, జూలై 3(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని ఎంఈవో-2 టీవీ.రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు అన్నారు. గురువారం పెంటపాడు మోడల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం శిరుమామిళ్ళ పెద్దిరాజు అధ్యక్షతన విద్యార్థులకు విద్యా కిట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాసరి అప్పన్న, కొవ్వూరి లక్ష్మణరెడ్డి, వైఎస్ ప్రెసిడెంట్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి , కసిరెడ్డి మధులత పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు

ఆకివీడు రూరల్ జూలై 3(ఆంధ్రజ్యోతి): అయిభీమవరంలో పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. మేకలు, గొర్రెలకు ఈ వర్షాకాలంలో నట్టల నివారణ మందులు వెయ్యడం వలన జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉండి వేగంగా పెరుగుతాయని పశువైద్యా . దికారి భార్గవి సత్య తెలి పారు. పశు వులకు వెయ్య డం వలన పాలదిగుబడి పెరుగుతుందని తెలిపారు.

సాగుదారు హక్కు పత్రం పొందాలి

పెంటపాడు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కౌలు రైతులందరూ తమ భూ యజమానుల అంగీకారంతో తప్పనిసరిగా పంట సాగుదారు హక్కు పత్రాలను పొందాలని తహసీల్దార్ రాజరాజేశ్వరి అన్నారు. గురువారం పెంటపాడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏవో చీర్ల రవికుమార్ అధ్యక్షతన వీఆర్‌వోలు, వీఏఏలు, బీఎల్‌వోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కౌలు రైతులు పంట సాగుదారు హక్కు పత్రం తీసుకోవడం వల్ల భూ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు.

దస్తావేజు పోయినది
పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం పెంటపాడు గ్రామ కాపురస్తులు,జంప వెంకటరామ చంద్ర రావు(లేటు) తండ్రి: గోపాలరావుకు చెందిన ఒరిజి నల్ దస్తావేజు నెం. 1252/1997 పెండపాడు గ్రామంలో మార్కెట్టు నుండి గేటు సెంటర్ కు ఆటోలో వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున దొరికిన వారు క్రింది నెంబర్‌కు సంప్ర దించగలరు.
సెల్: 9866324675

నేడు అధికారికంగా అల్లూరి జయంతి

భీమవరం టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని అన్ని అల్లూరి సీతారామరాజు విగ్రహాలను శుభ్రం చేసి ఆయా ప్రాంతాల్లోని ఉన్న అన్ని పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులతో కలిసి అల్లూరి జయంతి వేడుకలను నిర్వహించాలని అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల జిల్లా సమాఖ్య అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి తెలిపారు. శుక్రవారం అల్లూరి జయంతి వేడుకలను జరపాలని ప్రభుత్వం జీవో ఇవ్వడం జరిగిందని, వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. అధికారులు, ప్రజలు, నాయకులు పాల్గొనాలని తెలిపారు.

జయంతి ఏర్పాట్ల పరిశీలన

అల్లూరి సీతారామరాజు స్మృతివనం వద్ద నిర్వహించనున్న జయంతి కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం భీమవరం పట్టణంలోని 32,33,34 వార్డుల్లో శానిటేషన్ పరిశీలించారు.

విద్యార్థుల ర్యాలీ: పట్టణంలో అల్లూరి విద్యాభాస్యం చేసిన లూథరన్ హైస్కూల్, ఎస్‌సీహెచ్ బీఆర్‌ఎం హైస్కూల్, కొవ్వాడ జడ్పీ హైస్కూల్లో ర్యాలీ, ప్రతిజ్ఞ, వక్తృత్వ పోటీలు నిర్వహి ంచారు. అల్లూరి సీతారామరాజు యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ విప్లవవీరుడు అతి తక్కువ కాలంలో మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు. అనంతరం విద్యా ర్థులకు అల్లూరి ఆశయాలు నెరవేరుద్దాం .. అనే అంశంపై పోటీలను నిర్వహించారు.

ఘనంగా వెంకటావధాని జయంతి

ఉండి, జూలై 3: తెలుగుభాష కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు దివాకర్ల వేంకటావధాని, తిరుపతి వేంకటకవులు అని ప్రముఖ కవి, సహస్రావధాని బ్రహ్మశ్రీ కోట వేంకట లక్ష్మీనరసింహ అన్నారు. గురువారం యండగండిలో దివాకర్ల వెంకటావధాని 113వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటావధాని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దివాకర్ల సాహితీ సంస్థ అధ్యక్షుడు సీహెచ్ అప్పలరామకృష్ణవర్మ అధ్యక్షత వహించారు. దివాకర్ల సాహితీ పురస్కారాన్ని బ్రహ్మశ్రీ కోట వెంకటలక్ష్మీ నరసింహంకు అందజేశారు. గ్రామానికి చెందిన ఆడపడుచు కంచకచర్ల రాధాకుమారికిని ఘనంగా సత్కారించారు.

ఇళ్లకు స్మార్ట్ మీటర్లు ప్రతిపాదన విరమించాలి

తణుకు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వచ్చేనెల 6,7 తేదీలలో ఉండిలో జరిగే సీపీఐ 27వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. గురువారం సీపీఐ కార్యాలయంలో తణుకు ఏరియా మహాసభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం అదానితో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందం రద్దుచేసి ప్రజలపై మోపిన భారాలను తొలగించి, స్మార్టు మీటర్లు పెట్టే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ ఈనెల 5న అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు, నిరసనలు విజయవంతం చేయాలని కోరారు.

రైతుల సంక్షేమం కోసమే సహకార సంఘాలు

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం కోసమే విశాల పరపతి సహకార సంఘాలు పని చేస్తున్నాయని జిల్లా సహకార అధికారి ఎస్.మురళికృష్ణ పేర్కొన్నారు. గురువారం కొమ్ముగూడెంలో సహకార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అందిస్తున్న సేవలను, వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శించారు. అనంతరం సహకార సంఘం ప్రాంగణంలో మొక్కలు నాటారు. జిల్లా సహకార బ్యాంకు జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ ఏజీఎం శంకరనారాయణ, పర్సన్ ఇన్‌చార్జ్ లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల నిర్మిస్తారా..

పాలకొల్లు అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): దగ్గులూరులో నెలకొల్పనున్న ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయడానికే పనులు నిలిపి వేశారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొలుకులూరి అర్జునరావు, పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ కౌరు ఆంజనేయులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం విలేకర్లతో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణ పనులు నిలిచిపోవడంతో పాటు నిర్మాణ సంస్థ యంత్రాలను, నిర్మాణ సామగ్రిని తీసుకువెళ్ళిపోవడం జరిగిందని అన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటు విషయంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం వెల్లడించాలని డిమాండ్ చేశారు.

చేనేత దినోత్సవానికి ఏర్పాట్లు

పాలకొల్లు అర్బన్, జూలై 3(ఆంధ్రజ్యోతి): చేనేత దినోత్సవాన్ని ఆగస్టు 7వ తేదీన నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు చేనేత కులాల సమాఖ్య అధ్యక్షుడు గణేష్ తెలిపారు. స్థానిక వీవర్స్ కాలనీలోని సంస్థ భవనంలో గురువారం గణేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేనేత దినోత్సవం రోజున పలు సేవా కార్యక్రమాలు చేపట్టడానికి తీర్మానం చేశారు.